ఈనాడు
అల్లూరి సీతారామరాజు

గురువారం 29 జనవరి 2026

బ్యాటర్ల వీరవిహారం!!
నగరంలో భారత్-న్యూజిలాండ్ టీ-20 కోలాహలం

అర్ధసెంచరీ చేసిన శివమ్ దూబెకు హర్షిత్‌రాణా అభినందన

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో బుధవారం భారత్- న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన నాలుగో టీ-20 మ్యాచ్‌లో భారత జట్టు పరాజయం పాలైనా, భారత్ క్రీడాకారుడు శివమ్‌దూబె ఆటకు అభిమానులు ఫిదా అయ్యారు. అతడు 23 బంతుల్లో 3 బౌండరీలు, 7 సిక్సర్లతో 65 పరుగులు చేశాడు. మరి కొద్దిసేపు క్రీజులో ఉంటే జట్టు విజయం సాధించేదని అభిమానులు అభిప్రాయపడ్డారు.

■ ఇతర ఆటగాళ్లు రింకూసింగ్, సంజు శాంసన్ సిక్సర్లు, బౌండరీలు కొట్టినప్పుడు అభిమానులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. ■ మ్యాచ్‌ను తిలకించేందుకు 22,233 మంది ప్రేక్షకులు స్టేడియానికి వచ్చారు. జాతీయ జెండాలు చేత పట్టుకుని, భారత్ క్రీడాకారుల జెర్సీలు ధరించి అభిమాన క్రికెటర్లకు మద్దతుగా నిలిచారు. ■ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, ఎంపీలు కేశినేని శివనాథ్, సానా సతీష్‌బాబు బుధవారం మ్యాచ్ ప్రారంభానికి ముందు స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించారు. ప్రేక్షకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తాగునీరు, వైద్యశిబిరాలు, మరుగుదొడ్లతోపాటు అగ్నిమాపక భద్రత అంశాలపై ఆరా తీశారు.

జాతీయ జెండాలతో స్టేడియంలో అభిమానుల సందడి

విజయ వీరులు

మన్యానికి చెందిన పలువురు కఠోర సాధనతో గ్రూప్-2 ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. పేదరికాన్ని జయించి, కష్టాలకు ఎదురీది కొలువులు సాధించారు.

– పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

గ్రూప్-2 ఫలితాల్లో సత్తా

కుటుంబసభ్యులతో శెట్టి అనిల్‌కుమార్

నాలుగు ప్రభుత్వ కొలువులు

పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శెట్టి అనిల్ కుమార్ కోఆపరేటివ్ సొసైటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా కొలువు దక్కించుకున్నారు. ఇది ఈయనకు నాలుగో ఉద్యోగం. ముంచంగిపుట్టు మండలం దారెలకు చెందిన అనిల్‌కుమార్ తండ్రి పాడేరు మండలంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తుండడంతో చిన్నప్పటి నుంచి ఇక్కడే ఉండేవారు. ఇంజినీరింగ్ చదివిన ఈయన సచివాలయ కార్యదర్శి, చింతపల్లి కోర్టులో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించారు. రెవెన్యూ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం రావడంతో రెండేళ్ల నుంచి పాడేరు సబ్ కలెక్టరేట్‌లో పనిచేస్తున్నారు. తాజాగా విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో సత్తాచాటారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. సివిల్స్, గ్రూప్-1 లక్ష్యంగా తర్ఫీదు పొందడంతో ఈ ఉద్యోగాలు సాధించానన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం తథ్యమని పేర్కొన్నారు.

వ్యవసాయ కుటుంబం నుంచి..

కొయ్యూరు, న్యూస్‌టుడే: పట్టు వదలకుండా చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చని నిరూపించారు మంప గ్రామ సచివాలయ కార్యదర్శిగా పనిచేస్తున్న లోకారపు రవి. వ్యవసాయ కుటుంబానికి చెందిన రవి.. అన్నయ్య నాయుడు ప్రోత్సాహంతో చదివి గ్రూప్-2 కొలువు సాధించారు. నర్సీపట్నం మండలం బంగారయ్యపేట గ్రామానికి చెందిన లోకారపు తాతయ్య, చిట్టెమ్మ దంపతుల కుమారుడు రవి. ఈయన 2019 అక్టోబర్‌లో పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2019లో గ్రూప్- 2 పరీక్ష రాయగా రెండు మార్కుల్లో లక్ష్యాన్ని చేరుకోలేకపోయారు. మళ్లీ కష్టపడి చదివి అమరావతి సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్) ఉద్యోగం సాధించారు. తోటి పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో ప్రసాదరావు, ఎంపీపీ రమేష్‌బాబు, మంప సర్పంచి త్రినాథ మూర్తిపడాల్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శివ రామరాజు తదితరులు అభినందించారు.

లోకారపు రవి

పంచాయతీ కార్యదర్శి విజయ కేతనం

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: గోమంగి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న పెనుమాల **గుణశేఖర్** అసిస్టెంట్ కార్మికశాఖ అధికారిగా కొలువు సాధించారు. జోన్-1 నుంచి మొదటి స్థానంలో నిలిచారు. ఈయన స్వస్థలం హుకుంపేట మండల మత్స్యపురం పంచాయతీ భైరొడివలస. తండ్రి పెనుమాల లింగమూర్తి, తల్లి శశిరేఖ, కుటుంబసభ్యులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు.

కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో..

పాడేరు, న్యూస్‌టుడే: హుకుంపేట మండలం సంతారి పంచాయతీ పరిధిలోని గొందిరాపేట గ్రామానికి చెందిన సంతారి ఇంద్రకుమారి అబ్కారీ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యారు. నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన బొంజురాజు, రత్నాలమ్మ దంపతుల కుమార్తె ఈమె. చిన్న వయస్సులోనే తండ్రి చనిపోయినా తల్లి వ్యవసాయం చేస్తూ ఇద్దరు పిల్లలను చదివించింది. అన్నయ్య లోవరాజు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఇంద్రకుమారి గతంలో గ్రూప్-1 పరీక్షలో విఫలమైనా కష్టపడి చదివి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికై ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు. తాజాగా గ్రూప్-2 ఫలితాల్లోనూ సత్తా చాటారు. ఈమెను పలువురు అభినందించారు. కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో తాను విజయం సాధించినట్లు ఇంద్రకుమారి తెలిపారు.

ఇంద్రకుమారి

మారుమూల ప్రాంతాల్లో సేవల్లో లక్ష్యం

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండ గ్రామానికి చెందిన రెడ్డి ధర్మయ్య కుమార్తె రెడ్డి విజయశాంతి సహాయ సెక్షన్ అధికారిగా ఉద్యోగం సాధించారు. 2018లో పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. తాజాగా గ్రూప్-2 ఫలితాల్లోనూ సత్తా చాటారు. ఈమె తండ్రి ధర్మయ్య గూడెంకొత్తవీధి తహసీల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్నారు. సోదరీమణులు విజయలక్ష్మి సీఆర్పీగా, కమలకుమారి హిందీ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. విజయశాంతి మాట్లాడుతూ.. డిప్యూటీ కలెక్టర్ పోస్టుకు ఎంపికై మారుమూల ప్రాంతంలో సేవ చేయడమే తన లక్ష్యమన్నారు.

రెడ్డి విజయశాంతి

అరకు ఉత్సవాలకు అంతా సిద్ధం

సీఎం చంద్రబాబు పర్యటన రద్దు

అరకులోయ, న్యూస్‌టుడే: అరకు ఉత్సవాలకు అరకులోయ సిద్ధమైంది. గురువారం ఈ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం రావాల్సి ఉండగా.. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ అంత్యక్రియలకు హాజరుకానుండటంతో ఈ పర్యటన రద్దయింది. పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈ ఉత్సవాలను ప్రారంభించనున్నారు. అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అరకు, లంబసింగి, పాడేరు, మారేడుమిల్లి ప్రాంతాల్లోని 5 ప్రదేశాల్లో కారవాన్ టూరిజాన్ని మంత్రులు ప్రారంభించనున్నారు. లంబసింగిలో టెంట్‌సిటీ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నారు.

డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న వేదిక

ప్రధాన ఆకర్షణగా స్టారీ స్కైరూమ్స్

ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా స్టారీ స్కై రూమ్స్ (ఇగ్లూ హౌస్‌లు) నిలవనున్నాయి. విజయవాడకు చెందిన ఎకో పాలిస్టీన్ సంస్థ వీటిని తయారు చేస్తోంది. స్కైరూమ్ ధర సుమారు రూ. 7లక్షలు. వీటిని ప్రదర్శనగా ఉంచనున్నారు. పర్యాటకశాఖ ఎండీ ఆమ్రపాలి ఉత్సవ ఏర్పాట్లని గురువారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలను చేశారు. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ ఏర్పాట్లని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

ఉత్సవ ప్రారంభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, పీఓ తిరుమణి శ్రీపూజ

స్థానికులు, తెదేపా శ్రేణుల్లో నిరాశ

చివరి నిమిషంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరకు పర్యటన రద్దవ్వటంతో స్థానికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అరకు అభివృద్ధికి పలు కార్యక్రమాలు ప్రకటిస్తారని భావించిన గిరిజనులు ఎంతో ఆశపడ్డారు. మరోవైపు చంద్రబాబు రాకతో అరకులోయ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం వస్తుందని భావించిన కార్యకర్తలు.. పర్యటన రద్దు కావడంతో నిరుత్సాహానికి గురయ్యారు.

ప్రభుత్వ సొమ్మే కదా.. మాకేంటి?

ప్రజాధనాన్ని వృథా చేయడంలో తమకు తామే సాటని పలువురు అధికారులు నిరూపిస్తున్నారు. అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ సిరలమామిడివలస గ్రామంలో సౌర తాగునీటి పథకంతోపాటు రక్షిత తాగునీటి పథకాలను గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ఏర్పాటు చేశారు. సోలార్ తాగునీటి పథకం నుంచి తక్కువగా నీరు వస్తుందన్న కారణంగా రెండో పథకం ఏర్పాటు చేశారు. రెండింటికీ వేర్వేరుగా.. పక్కపక్కనే ప్రతి ఇంటికీ రెండేసి కుళాయిలను ఏర్పాటు చేయడం గమనార్హం.

✦ పద్మాపురం పంచాయతీ భీముడువలస గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి సంబంధించిన గతంలో మరుగుదొడ్డి నిర్మించారు. దీన్ని కనీసం వినియోగించనే లేదు. దీని పక్కనే నూతనంగా మరోటి అధికారులు నిర్మించారు. ఈ రెండింటినీ చిన్నారులు వినియోగించకపోవడం గమనార్హం.

– అరకులోయ, న్యూస్‌టుడే

భీముడువలసలో అంగన్‌వాడీ కేంద్రం మరుగుదొడ్లు రెండూ పక్కపక్కనే...

సిరలమామిడి వలసలో పక్కపక్కనే ఉన్న రెండు పథకాల కుళాయిలు

చెట్టు కింద బాలల వద్ద గ్రామస్థులు, గిరిజన సంఘ నాయకులు

చెట్టు కింద చదువు

పెదబయలు మండలం ఇంజరి పంచాయతీ మారుమూల తల్లాబు గ్రామంలో బడికి భవనం లేక విద్యార్థులు చెట్టు కింద చదువుకోవాల్సి వస్తోంది. ఇక్కడ సుమారు 30 మంది విద్యార్థులు చదువుతున్నారు. చుట్టుపక్కల నాలుగు గ్రామాల నుంచి ఎండ, వాన సైతం లెక్క చేయక.. వేరే దిక్కు లేక ఈ పాఠశాలకు రావాల్సిన పరిస్థితి. ఈ పాఠశాలకు ఉపాధ్యాయులు మూడురోజులకు ఒకసారి వస్తున్నారని విద్యార్థులు చెబుతున్నారు. గత రెండు నెలలుగా మధ్యాహ్న భోజనానికి బియ్యం ఇవ్వడం లేదని వంట సిబ్బంది చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బడికి భవనం నిర్మించాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిదే బాబూరావు, గిరిజన విద్యార్థి సంఘ నాయకులు మణుగూరు బాబూజీ, రాంబాబు, పార్థు, గ్రామస్థులు కోరారు.

– పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

స్వా'గతి' ద్వారం.. ఇంతేనా

అరకు చలి ఉత్సవాల సందర్భంగా సుందరీకరణ, పారిశుద్ధ్య నిర్వహణ, సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రభుత్వం రూ.కోట్లు నిధులు వెచ్చిస్తోంది. ఇంతచేస్తున్న ప్రభుత్వం.. అరకులోయ ప్రాంత స్వాగత ద్వారం దశాబ్దాలుగా కళావిహీనంగా ఉన్నా పట్టించుకోవడం లేదు. దీనికి నిర్వహణ లేక తుప్పుపట్టి, రంగులు వెలిసిపోయి అధ్వానంగా కనిపిస్తోంది. ఈమార్గంలోనే ఉత్సవాల ప్రధాన వేదిక, మాడగడ పారాగ్లైడింగ్ తదితర ఈవెంట్లకు వెళ్లాలి. పర్యాటకులు, అతిథులు, అధికారులు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిసుత్తన్నా.. ఎవరూ దృష్టి సారించడం లేదు. గత ఏడాది ఉత్సవాల సమయంలోనూ దీనిని విస్మరించారు.

– అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే

రహదారి.. బాగుపడదా మరి!

చింతపల్లి నుంచి గూడెంకొత్తవీధి మండలంలో మారుమూలనున్న జెర్రెల మీదుగా మొండిగెడ్డకు సరైన రహదారి సౌకర్యం లేక గిరిజనులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఈ మార్గంలో 15 కి.మీ. దూరం రోడ్డు నిర్మిస్తే 30 వేల మందికి ఉపయోగకరంగా ఉంటుంది. ఈ రహదారిలోని పలు ప్రాంతాలు, ఘాటీలో మలుపులు అధ్వానంగా ఉన్నాయి. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్డు బాగోలేక అంబులెన్సులు రావడం లేదు. దశాబ్దాలుగా సమస్య ఉన్నా.. పరిష్కారంపై పాలకులు దృష్టిసారించడం లేదు. జెర్రిల రహదారి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని గిరిజన జాగృతి సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటరమణ, స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సీలేరు

ఒడిశాలో అరకులోయ యువకుల మృతి

అరకులోయ, న్యూస్‌టుడే: ఒడిశాలోని దేవ్‌మాలి సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అరకులోయకు చెందిన కొర్రా జేమ్స్ (18), శామ్యూల్ సుధీర్ (18) మృతి చెందడంతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి. దేవ్‌మాలి అందాలను వీక్షించేందుకు యువకులు వెళ్లారు. ద్విచక్రవాహనం, బొలెరో ఢీకొన్న ప్రమాదంలో వీరిద్దరూ మృతి చెందారు. అరకులోయకు చెందిన గుజ్జల ప్రశాంత్ తీవ్రంగా గాయపడి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. చేతికందొచ్చిన ఇద్దరు యువకులు ప్రమాదంలో మృతి చెందటంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

మామిడి.. పూల చావిడి!

మామిడి చెట్టుకు బంతి పూలు పూశాయేంటని అనుకుంటున్నారా.. హుకుంపేటలో పెట్రోల్ బంక్ ఎదురుగా రామలింగం ఇంటి వద్ద మామిడి చెట్టుపై ఈ ఆరెంజ్ పూల పాదు పాకి ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ఇది ఆరెంజ్ ట్రంపెట్ వైన్ (పైరోస్టెజియా వెనుస్టా), దీనిని ఫ్లేమ్ వైన్ అని కూడా పిలుస్తారని, దక్షిణ అమెరికాకు చెందిన ఒక శక్తిమంతమైన సతత హరిత లియానా అని జీవశాస్త్ర అధ్యాపకురాలు ఓలేశు సువర్ణకుమారి తెలిపారు. ఇది అద్భుతమైన, ప్రకాశవంతమైన నారింజ, గొట్టపు పూలకు ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. ఇది తడి ఉష్ణ మండల, ఉప ఉష్ణమండల వాతావరణాల్లో వృద్ధి చెందుతుందని వివరించారు. ఇవి సాధారణంగా శీతాకాలం, వసంతరుతువు ప్రారంభంలో వికసిస్తాయి.

– హుకుంపేట, న్యూస్‌టుడే

పక్కాగా వంద రోజుల ప్రణాళిక అమలు

కశింకోట, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర పాఠశాలల పరిశీలకులు, సంయుక్త సంచాలకులు ఎన్.గీత సూచించారు. కశింకోట డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆమె సందర్శించారు. తరగతి గదులు పరిశీలించి పదో తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక ఏ విధంగా అమలవుతుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆరో తరగతి విద్యార్థుల ప్రగతి పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి చూసి శుభ్రమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. స్పోర్ట్స్ క్లబ్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణాధికారి ఎ.శ్రీధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎన్‌జేవీ ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



లంబసింగిలో లెక్క.. పక్కాగా తెలిసేలా

వాతావరణ పరిశీలనా కేంద్రం

చింతపల్లి, న్యూస్‌టుడే: లంబసింగి.. ఇది ఒకప్పుడు మన్యంలో ఎవ్వరికీ తెలియని ఒక చిన్న కుగ్రామం. కేవలం వందకు మించని కుటుంబాలు, వెయ్యికి మించి జనాభా ఇక్కడ నివసిస్తున్నారు. అటువంటి లంబసింగి ఇక్కడ నమోదయ్యే అత్యల్ప ఉష్ణోగ్రతల కారణంగానే.. ఆంధ్రా కశ్మీర్‌గా ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంది. సముద్రమట్టానికి సుమారు 3,600 అడుగుల ఎత్తులో ఉంది ఈ గిరి పల్లె. ఇక్కడ ఉన్న భిన్నమైన భౌగోళిక వాతావరణ పరిస్థితుల కారణంగా ఏటా ఇక్కడ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఏటా చలికాలంలో ఇక్కడ మంచు వర్షంలా కురుస్తుంటుంది. ఎముకలు కొరికే చలి, దట్టంగా కురిసే పొగమంచు అందాలను ఆస్వాదించేందుకు దూరప్రాంతాల నుంచి పర్యాటకులు ఏటా లక్షల్లో తరలివస్తున్నారు.

✦ భారత వాతావరణ పరిశోధనాకేంద్రం ఆధ్వర్యంలో చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానంలో ఇప్పటికే వాతావరణ పరిశీలనాకేంద్రం ఉంది. వాతావరణ ఆధారిత వ్యవసాయంపై ఇక్కడ ప్రత్యేక ప్రాజెక్టు అమలవుతోంది. చింతపల్లికి 20 కిలోమీటర్ల దూరంలోని లంబసింగిలో అతి తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా.. దాన్ని లెక్కగట్టి అధికారికంగా గుర్తించే పరికరాలేవీ లేవు.

లంబసింగిలో దట్టంగా కురుస్తున్న పొగమంచులో పర్యాటకులు

స్థలం కేటాయిస్తే ఏర్పాటుచేస్తాం... లంబసింగిలో వాతావరణాన్ని పరిశీలించేందుకు ఐఎండీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించాం. గతంలోనే ఈ ప్రతిపాదన ఉన్నప్పటికీ అవసరమైన స్థలాన్ని మాకు అప్పగించకపోవడంతో కొంత జాప్యం జరిగింది. ఇప్పుడు మళ్లీ తాజాగా లంబసింగిలో వాతావరణ పరిశీలనాకేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. స్థలాన్ని ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు లేఖలు రాశాం. స్థలం కేటాయిస్తే ఈకేంద్రం ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. – ఎస్.వి.జె.కుమార్, విశాఖ తుపాను హెచ్చరికలకేంద్రం అధికారి

దశలవారీగా డొంకరాయి నీటి విడుదల

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు కాంప్లెక్స్‌లోని డొంకరాయి పవర్ కెనాల్ నుంచి ఏపీ జెన్‌కో అధికారులు దశలవారీగా నీటిని విడుదల చేస్తున్నారు. రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో నెలరోజులపాటు పవర్ కెనాల్ నిర్వహణ పనులు పూర్తిచేసిన అనంతరం కెనాల్ సామర్థ్యం పరిశీలించి నీటిని విడుదల చేస్తున్నారు. వాస్తవానికి ఈ నెల 18 నాటికే పవర్ కెనాల్ పనులు పూర్తయినప్పటికీ.. నీటి విడుదలపై యాజమాన్యం నుంచి స్పష్టత రాలేదు. పొల్లూరు జలవిద్యుత్తు కేంద్రం 5, 6 యూనిట్ల అనుసంధాన పనుల్లో భాగంగా ఫోర్‌బై జలాశయం వద్ద అండర్ టన్నెల్‌లో నూతన గేట్లు నిర్మించారు. వాల్వ్ ఏర్పాటు చేసి.. పెన్‌స్టాక్ పైప్‌లైన్‌కు అనుసంధానించారు. ఈ రెండు యూనిట్లకు సంబంధించి నాలుగు వికెట్ గేట్లను ఏర్పాటు చేయడంతో మంగళవారం నుంచి ట్రయల్ రన్ ద్వారా మొదట 500 క్యూసెక్కులు విడుదల చేశారు. దశలవారీగా నీటిస్థాయిని పెంచారు. ప్రస్తుతం కెనాల్ నుంచి 11 అడుగుల మేరకు స్లూయిస్ గేట్ల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 3300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తూ.. లీకేజీలు ఉన్నాయేమోనని సిబ్బంది పరిశీలిస్తున్నారు.



పవర్ కెనాల్‌లో జలాల ఉరకలు

56 రోజుల అనంతరం ఉత్పత్తి ప్రారంభం... పొల్లూరు జలవిద్యుత్తు కేంద్రంలో రెండో దశ యూనిట్ల పెన్‌స్టాక్ గేట్ల ఏర్పాటు కోసం గత నెల 2వ తేదీ నుంచి నిలిపేసిన ఉత్పత్తిని.. అధికారులు పునఃప్రారంభించారు. పెన్‌స్టాక్ పైప్‌లైన్ అనుసంధానం పూర్తికావడంతో పొల్లూరులో ఉత్పత్తి ప్రారంభించాలని ఏపీ జెన్‌కో కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు రావడంతో జలవిద్యుత్తు కేంద్రంలో నాలుగు యూనిట్లను అనుసంధానం చేసి ఒక్కో యూనిట్ నుంచి ఉత్పత్తి ప్రారంభించారు. కెనాల్ నుంచి దశలవారీగా వచ్చిన నీటిని ఫోర్‌బై వద్ద నిల్వ ఉంచి.. ఉత్పత్తి ప్రారంభించారు.

(c) eenadu

విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తం

సమావేశంలో మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలని ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి అన్నారు. స్థానిక గిరిజన సహాయ సంక్షేమ కార్యాలయంలో చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాలకు చెందిన వార్డెన్లతో సమావేశం నిర్వహించారు. యాప్‌లో అన్ని వివరాలు అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. పరీక్షలు దగ్గరపడుతున్న కారణంగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డెన్లు వినాయకరావు, నూకరత్నం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి చర్యలు

వర్క్ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడుతున్న సర్పంచి, గ్రామస్థులు

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాజేంద్రపాలెం గ్రామంలో శ్మశానవాటికకు వెళ్లేదారి మధ్యలో వంతెన, రహదారి నిర్మాణానికి రూ.కోటి అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ సమస్యపై సర్పంచి పీటా సింహాచలం, తెదేపా నేత ఖాన్ తదితరులు ఇటీవల జిల్లా కలెక్టర్‌ను పాడేరులో వినతి పత్రం అందించారు. కలెక్టర్ ఆదేశాలతో గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ శివ వంతెన నిర్మించాల్సిన ప్రదేశాన్ని సందర్శించారు. ఈ మేరకు ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించారు.

డోలీమోతలు పట్టవా?

కొయ్యూరు, న్యూస్‌టుడే: నడింపాలెం జాతీయ రహదారి నుంచి ఎం.మాకవరం గ్రామానికి తారురోడ్డు నిర్మించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష బుధవారం మూడోరోజుకు చేరింది. వైకాపా మండల అధ్యక్షుడు బి.అప్పారావు, సర్పంచి చినతల్లి, ఎంపీటీసీ సభ్యురాలు పి.రత్నం దీక్షా శిబిరంలో పాల్గొన్నారు. అప్పారావు మాట్లాడుతూ.. గిరిజనుల డోలీమోతలు ప్రభుత్వానికి పట్టవా అని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించి తక్షణమే తారురోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేముడు, మండల కార్యదర్శి సూరిబాబు, నేతలు జి.రాంబాబు, రాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న ఆందోళనకారులు

ఎన్నాళ్లకెన్నాళ్లకు!

అరకులోయలోని మండల పరిషత్ కార్యాలయ దుకాణ సముదాయంలో ఎస్‌బీఐ ఏటీఎం తెరుచుకుంది. సాంకేతిక సమస్యలతో సుమారు నాలుగు నెలలుగా ఇది మూతపడింది. ఎట్టకేలకు బుధవారం నుంచి సేవలు ప్రారంభం కావడంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– అరకులోయ, న్యూస్‌టుడే

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner
ఈనాడు.నెట్

TV Partner
ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by
ఈనాడు హుషారుక్లబ్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ | లీలాసాయి | ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

మాయమాటలు.. మారుబేరాలు!

జగనన్న కాలనీల్లో ఇళ్లస్థలాల అమ్మకాలు

దళారులతో కలిసి వైకాపా నాయకుల అక్రమాలు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

» ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని తులసీనగర్‌లో పేదల పేరుతో ఇచ్చిన జగనన్న కాలనీ స్థలాలు చేతులు మారాయి. ఇక్కడ 93 మంది లబ్ధిదారులకు స్థలాలు ఇవ్వగా వీటిలో 90 మంది ఇతరులకు విక్రయించేశారు. లబ్ధిదారుల్లో చాలామంది వైకాపా నాయకుల కుటుంబ సభ్యులు, మున్సిపల్ పాలకవర్గానికి చెందిన వారుకావడం వారందరికీ సొంత ఇళ్లు ఉండటంతో వీటిని ఇతరులకు అమ్మేసుకున్నారు. ఇక్కడ సెంటు స్థలం రూ. 8 నుంచి రూ. 10 లక్షల చొప్పున విక్రయించారు.

» పాయకరావుపేట మండలం పి.ఎల్.పురంలో జగనన్న లేఅవుట్ వేశారు. 1200 మందికి స్థలాలు ఇచ్చారు. ఇందులో చాలావరకు నిర్మాణాలు చేపట్టలేదు. దీంట్లో 80 వరకు ఇళ్లు, స్థలాలు చేతులు మారాయి. ఇంటి స్థలం రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు అమ్ముకున్నారు. నిర్మించిన ఇళ్లు రూ. 8 లక్షలకు పైనే అమ్మకాలు చేస్తున్నారు.

కుంచంగి రెవెన్యూలో వేసిన భారీ లేఅవుట్

గత ప్రభుత్వంలో ఇళ్లు కాదు.. ఊళ్లే నిర్మిస్తామని అప్పటి పాలకులు ఊదరగొట్టారు. శివారులో, జనావాసం లేని ప్రాంతాల్లో ఇంటి స్థలాలిచ్చారు. కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదు. అప్పట్లో లబ్ధిదారుల ముసుగులో ఆ పార్టీ నేతల అనుచరులకు స్థలాలు, ఇళ్లు కట్టబెట్టారు. వాటిని ఇప్పుడు అమ్మి రూ. లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. కొనుగోలుదారులకు స్టాంపు పేపర్లపై ఒప్పంద పత్రాలు ఇస్తూ అందినకాడికి తీసుకుంటున్నారు. ఈ క్రయ విక్రయాలు చేసేందుకు స్థానికంగా స్థిరాస్తి వ్యాపారులు చాపకింద నీరుగా విస్తరించి లబ్ధిదారులతో మంతనాలు చేస్తున్నారు.

అనుచరులకే కీలక ప్రాంతాల్లో స్థలాలు..

జిల్లాలోని చోడవరం, ఎలమంచిలి, పాయకరావుపేట, నక్కపల్లి, అనకాపల్లి మండలాల్లోని ప్రధాన రహదారులకు సమీపంలో లేఅవుట్లు వేశారు. గత పాలకులు, వారి అనుచరులకు కీలక ప్రాంతాల్లో స్థలాలు, ఇళ్లు పొందారు. వారి అనుచరులు అధికంగా లబ్ధి పొందారు. వాటిని ఇప్పుడు అమ్మకానికి పెట్టారు. అనకాపల్లి గ్రామీణ ప్రాంతంలోని సంపతిపురంలో ఏకంగా స్థానిక ముఖ్య ప్రజాప్రతినిధి కుమారుడే నకిలీ పట్టాలు సృష్టించి 60 వరకు పట్టాలు అమ్మేశారు. ఇప్పుడు ఖాళీ ఇంటిస్థలాలపై కన్నేశారు. కుంచంగి రెవెన్యూ పరిధిలో వేసిన భారీ లేఅవుట్‌లో విశాఖవాసులకే అధికంగా ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఇందులో 30 శాతానికి పైగా స్థలాలు చేతులు మారినట్లు తెలుస్తోంది.

➤ చోడవరం నుంచి చీడికాడ వెళ్లే రహదారి పక్కన నర్సయ్యపేట రెవెన్యూ భూమిలో మూడు లేఅవుట్లు వేశారు. ఇందులో 528 మందికి ఇళ్లు కేటాయించారు. ఇందులో దాదాపు 264 ఇంటి స్థలాలు ఇప్పటికే చేతులు మారిపోయాయి. మరికొన్నింటికి బేరాలు సాగుతున్నాయి. ఇక్కడ ఇంటిస్థలం రూ. 1.5 నుంచి రూ. 2 లక్షల వరకు విక్రయిస్తున్నారు.

విక్రయిస్తే చర్యలు

గత ప్రభుత్వంలో మంజూరు చేసిన స్థలాలు, ఇళ్లకు సంబంధించి విక్రయాలు అధికారికంగా చెల్లవు. ఆ స్థలాలను లబ్ధిదారులకు గతంలో రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు అందించారు. భవిష్యత్తులో గృహ పథకానికి సంబంధించి అర్హత ఉండదు. మాకు ఇప్పటివరకు దీనిపై ఎటువంటి ఫిర్యాదులు అందలేదు. ఆధారాలతో ఫిర్యాదులు చేస్తే.. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాస్, గృహనిర్మాణ సంస్థ జిల్లా అధికారి, అనకాపల్లి

గోవాడ స్థాయి తగ్గింపు

ఇకపై గ్రేడ్-2 పంచాయతీ

చోడవరం, న్యూస్‌టుడే: ఉరిమి ఉరిమి మంగళం మీద పడినట్లుగా మారింది గోవాడ పంచాయతీ పరిస్థితి. నియోజకవర్గ కేంద్రమైన చోడవరం తర్వాత మండలంలో గ్రేడ్-1 పంచాయతీగా గోవాడ ఉండేది. ప్రస్తుతం ఆ స్థాయిని గ్రేడ్-2గా అధికారులు కుదించారు. ఆదాయం తగ్గిపోవడం, తగినంత జనాభా లేకపోవడంతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు పంచాయతీ వర్గాలు 'న్యూస్‌టుడే'కు తెలిపాయి. గోవాడలోని చక్కెర కర్మాగారం మూసేయడమే పంచాయతీ గ్రేడ్ తగ్గిపోవడానికి ప్రధాన కారణమని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

» చక్కెర కర్మాగారం గత మూడేళ్లుగా పన్ను సక్రమంగా చెల్లించడం లేదు. ఇకపై పన్నుల భారం మోయలేమని యజమాన్యం స్పష్టం చేయడంతో పంచాయతీకి వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గింది. ఏటా కర్మాగారం నుంచి పంచాయతీకి రూ. 18.2 లక్షల మేర ఆదాయం వచ్చేది. దానికితోడు గ్రామంలో వివిధ పన్నుల ద్వారా వచ్చేది రూ. 6.5 లక్షల వరకు ఉంది. ఇప్పటికే పన్ను బకాయి రూ. 34 లక్షలకు చేరింది. ఇటీవల ఎంపీడీఓ సీతారామ స్వామి యాజమాన్యంతో చర్చించి రూ. మూడున్నర లక్షలు చెల్లించేలా చొరవ తీసుకున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి కమలకుమార్ మాట్లాడుతూ గ్రేడ్ తగ్గించిన విషయం వాస్తమేనని చెప్పారు.

★ భీమిలి-నర్సీపట్నం (బీఎన్) రోడ్డును ఆనుకొని శారదా నది ఒడ్డున ఉన్న గోవాడ గ్రామంలో కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో నివసించేవారు. చక్కెర పరిశ్రమ విషయమై ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాల కారణంగా పంచాయతీకి వచ్చే ఆదాయం క్రమంగా తగ్గిపోతూ వచ్చింది. పంచాయతీరాజ్ శాఖ నిబంధనల ప్రకారం గ్రేడ్-1 పంచాయతీగా కొనసాగాలంటే 20 వేల జనాభా, రూ. 20 లక్షలకు పైగా పంచాయతీకి ఆదాయం రావాల్సి ఉంది. జనాభా తగినంతగా లేకపోయినా గ్రామంలోని కర్మాగారం కట్టే పన్నుల ద్వారా వచ్చే ఆదాయం రూ. లక్షల్లో ఉండటంతో అధికారులు గోవాడను గ్రేడ్-1 పంచాయతీగా పరిగణిస్తూ వచ్చారు.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

అనకాపల్లి జిల్లా కె కోటపాడుకు 6 కి.మీ. విశాఖ రోడ్ 4 గదుల పాత ఇల్లు 9 ల. రిజి. ఇంటి స్థలం సెంటు 5ల. మొబైల్: 8885610722

సజావుగా సర్వే

జి.మాడుగుల, న్యూస్‌టుడే: అక్షర ఆంధ్ర సర్వేను సజావుగా నిర్వహించాలని డిప్యూటీ ఎంపీడీవో సన్యాసిరావు పేర్కొన్నారు. నుర్మతి గ్రామ సచివాలయంలో సర్వే తీరును బుధవారం పరిశీలించారు. ప్రతి కుటుంబంలో అర్హులను గుర్తించాలన్నారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్ర సర్వేను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో సన్యాసిరావు

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
8008709638

వస్తాయ్.. మరిన్ని బోగీలు!

'డివిజన్'లో రైల్వే మార్గాల విస్తరణకు భారీ ప్రణాళిక

విశాఖ స్టేషన్‌లో పెరగనున్న ప్లాట్‌ఫాంల సంఖ్య

ఈనాడు, విశాఖపట్నం: కొత్త రైల్వే లైన్ల నిర్మాణంతో వాల్తేరు డివిజన్‌కు మహర్దశ కలగనుంది. ప్రధాన రైల్వే స్టేషన్‌ను 14 ప్లాట్‌ఫాంలకు విస్తరించనున్నారు. ప్లాట్‌ఫాంల కొరత వల్ల ఇప్పటి వరకు దువ్వాడ, అనకాపల్లికే పరిమితమవుతున్న ప్రత్యేక రైళ్లు... ఈ పనులు పూర్తయితే నేరుగా విశాఖ స్టేషన్‌కు చేరుకుంటాయి. ఫలితంగా ఎంతో మందికి ప్రయోజనం కలగనుంది.

అలా సమస్య తీరినట్లే..

కొత్త లైన్లు లేకపోవడంతో వివిధ ప్రాంతాల నుంచి విశాఖ రైల్వేస్టేషన్‌కు వచ్చే రైళ్లు గమ్యానికి చేరుకోవడంలో ఆలస్యమవుతోంది. కొన్ని పాసింజర్ రైళ్లను పెందుర్తి, గోపాలపట్నం, సింహాచలం స్టేషన్లలో చాలా సమయం నిలిపేస్తున్నారు. సరకు రవాణా రైళ్లకూ జాప్యం తప్పడం లేదు. అందుకే కొత్త లైన్లపై దృష్టిసారించారు. భూసేకరణ కొలిక్కి రావడంతో పనులు ఊపందుకున్నాయి.

దువ్వాడ-ఉత్తర సింహాచలం : ఈ మార్గంలో 20.5 కిలోమీటర్లలో మూడు, నాలుగో లైన్లను రూ.302.25 కోట్లతో నిర్మిస్తారు. విజయవాడ వైపు రాకపోకలు వేగవంతమవుతాయి. ఇది అత్యంత ప్రయోజనకర మార్గం.

దువ్వాడ వద్ద నూతన లైన్ పనులు

విశాఖ-గోపాలపట్నం: ఈ రెండు స్టేషన్ల మధ్య 15.31 కి.మీ.లలో మూడు, నాలుగో లైన్లు రూ.159.47 కోట్లతో నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ మార్గంలో కొన్ని రైళ్లను అవుటర్‌లో నిలిపేస్తున్నారు. ఒకేసారి రెండు, మూడు రైళ్లు రాలేకపోతున్నాయి. కొత్త లైన్లతో ఆ సమస్య తీరుతుంది.

పెందుర్తి- ఉత్తర సింహాచలం : ఈ మార్గంలో 7.13 కి.మీ.లలో ఒక భారీ 'పైవంతెన మార్గం' నిర్మించనున్నారు. దీనికి సంబంధించి సర్వే పనులు పూర్తయ్యాయి. భూసేకరణ దాదాపు పూర్తయింది. ఉత్తర సింహాచలం నుంచి దువ్వాడ వెళ్లే సరకు రవాణా రైళ్లను ఆపకుండా పంపొచ్చు. దీన్ని రూ.183.65 కోట్లతో నిర్మిస్తారు.

వడ్లపూడి- గేట్ కేబిన్ కూడలి: గంగవరం పోర్టు, విశాఖ స్టీల్‌ప్లాంట్ మీదుగా ఈ మార్గంలో మూడు, నాలుగో లైన్లను రూ.154.28 కోట్లతో నిర్మిస్తున్నారు. 12.5 కి.మీ. పరిధిలోని ఈ కొత్త లైన్లతో పోర్టు, స్టీల్‌ప్లాంట్, రైల్వే మెకానికల్ డిపోలకు ప్రయోజనం చేకూరనుంది.

8 నుంచి 14కు: ప్రస్తుతం విశాఖ స్టేషన్‌లో 8 ప్లాట్‌ఫాంలు మాత్రమే ఉన్నాయి. ఇవి ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదు. ఇటీవల రైల్వేబోర్డు అధికారులు క్షేత్రస్థాయిలో రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసి 8 ప్లాట్‌ఫాంలను 14కు పెంచాలని నిర్ణయించారు. రెండు రైల్వే ట్రాక్‌లు అదనంగా నిర్మించనున్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో ప్రహరీ వైపు 13, 14 నంబరు ప్లాట్‌ఫాంల నిర్మాణానికి మార్కింగ్ వేశారు.

మెడ్‌టెక్ జోన్‌లో.. మరో కోర్సు

ఈనాడు, విశాఖపట్నం: వైద్య పరికరాల తయారీలో ప్రపంచ దృష్టిని ఆకర్షించి.. 2030 నాటికి నాటికి 30 బిలియన్ డాలర్ల ఎగుమతి కేంద్రంగా భారత్ మారడానికి అనుగుణంగా విశాఖ మెడ్‌టెక్ జోన్ కీలకంగా వ్యవహరించనుంది. ఇక్కడి కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ టెక్నాలజీ (కేఐహెచ్‌టీ) ఆధ్వర్యంలో వైద్య పరికరాల విదేశీ వాణిజ్య కార్యకలాపాలు, మార్కెట్ యాక్సెస్ కోసం పీజీ డిప్లమో కోర్సును ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ విధానంలో సాగే బోధనలో వైద్య సాంకేతికతపై చర్చలు కూడా నిర్వహించనున్నారు. కోర్సు పూర్తయిన తర్వాత ధ్రువపత్రాలు అందిస్తారు.

కోర్సు పేరు: పీజీ డిప్లమో ఇన్ ఫారిన్ ట్రేడ్ మేనేజ్‌మెంట్ ఫర్ మెడికల్ డివైజెస్
ప్రారంభం: 2026 జూన్
వ్యవధి: 6 నెలలు
అర్హులు: ఎగుమతి, దిగుమతిదారులు, ఎంఎస్ఎంఈలు, ఆంత్రప్రెన్యూర్స్, విద్యార్థులు, అధ్యాపకులు (అంతర్జాతీయ వ్యాపారం).

లక్ష్యం: వాణిజ్య వ్యూహాలను రూపొందించడంలో నైపుణ్యాభివృద్ధి, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, నాన్-టారిఫ్ అడ్డంకులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులతో సహా అంతర్జాతీయ వాణిజ్య పరిస్థితులను అర్థం చేసుకునేలా శిక్షణ ఇవ్వడం.

ప్రయోజనాలు: అంతర్జాతీయ విద్యావేత్తలు, అధ్యాపకులతో 12 వారాల పాటు 24 సెషన్లు, ఎంపికైన అభ్యర్థులకు 2026 డిసెంబరులో జరిగే వరల్డ్ హెల్త్ ఇన్నోవేషన్ ఫోరంలో ఉచితంగా భాగస్వాములయ్యే అవకాశం

అర్ధరాత్రి.. అడవిలో శిశువు మృతి

అనంతగిరి గ్రామీణం: గుమ్మ పంచాయతీ పరిధిలోని కర్రిగుడ గ్రామానికి చెందిన సారా దేముడు, దేముడమ్మ దంపతుల నాలుగు నెలల కుమారుడు సకాలంలో వైద్యం అందక మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ బాబుకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవడంతో ఇటీవల శృంగవరపుకోట ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆర్థిక స్థోమత లేక ఇంటికి తీసుకొచ్చేశారు. మంగళవారం అర్ధరాత్రి పరిస్థితి విషమించడంతో సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం నడిచి వస్తుండగా మార్గమధ్యలో అడవిలో బాలుడు మృతి చెందాడు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. రోడ్డు సదుపాయం లేక సకాలంలో ఆసుపత్రికి వెళ్లలేకపోయామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

మతిస్థిమితంలేని యువకుడి ఆత్మహత్యాయత్నం

హుకుంపేట, న్యూస్‌టుడే: మతిస్థిమితం లేని యువకుడు ఆత్మహత్యకు యత్నించిన ఘటన హుకుంపేటలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సూకూరు గ్రామానికి చెందిన స్టాలిన్ బుధవారం ఉదయం స్థానిక ఒకేషనల్ కళాశాల వద్ద గంజాయి మత్తులో ఉండి తనకు తాను కత్తితో మెడ, చేతులు బలంగా పొడుచుకున్నాడు. కళాశాల సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులకు సంఘటన స్థలానికి చేరుకుని రక్తం మడుగులో, గంజాయి మత్తులో మతిస్థిమితం లేకుండా ఉన్న స్టాలిన్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అక్కడినుంచి పాడేరు జిల్లా ఆసుపత్రి, విశాఖపట్నం ఆసుపత్రికి తరలించారు.

కాళ్లు వంకరతో శిశువు జననం

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కివర్ల పంచాయతీ పరిధిలోని టెంకలబంద గ్రామానికి చెందిన ఓ గర్భిణి మంగళవారం రెండుకాళ్లు వంకర తిరిగిన శిశువుకు జన్మనిచ్చింది. మెరుగైన వైద్యసేవల కోసం పినకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు.. విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. పుట్టుకతోనే రెండు కాళ్లు మెలితిరిగి జన్మించడం ఈ ఆసుపత్రిలో ఇదే మొదటిసారని వైద్యులు వెంకటేష్ తెలిపారు.

తిరుగు పయనమైన మత్స్యకారులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : బంగ్లాదేశ్ జైలు నుంచి విడుదలైన 9 మంది మత్స్యకారులు బుధవారం అక్కడి మొంగ్లా పోర్టు నుంచి ఏపీ వీఎస్ఎంఎం 735 బోటులో బయలుదేరారు. బంగ్లాదేశ్ కోస్టుగార్డు అధికారుల పర్యవేక్షణలో గురువారం ఉదయానికి భారత సరిహద్దు సముద్ర జలాల్లోకి ప్రవేశిస్తారు. అక్కడ బంగ్లాదేశ్ అధికారులు బోటుతో సహా మత్స్యకారులను భారత్ కోస్టుగార్డు అధికారులకు అప్పగిస్తారు. 30వ తేదీ ఉదయానికి విశాఖ చేరుకునే అవకాశాలు ఉన్నాయని తూర్పుకోస్తా మరపడవల ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు వాసుపల్లి జానకిరామ్, ఏపీ మరపడవల ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు తెలిపారు.



మోంగ్లాపోర్టు నుంచి బయలుదేరిన బోటు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	135	130
లైవ్	162	150
డ్రెస్డ్	235	270
స్కిన్‌లెస్	267	280

(c) eenadu

పండ్ల ఊరికి రెండు పంచాయతీలు

మీకు తెలుసా?

చింతపల్లి మండలంలోని చిట్రాళ్లగుప్పు గ్రామం పేరు తెలియని వారుండరు. పండ్ల వాణిజ్య కేంద్రంగా ఈ గిరిపల్లెకు పేరుంది. ఏటా సీజనులో ఇక్కడ రూ. కోట్లలో పండ్ల వ్యాపారం జరుగుతుంది. పనస, అనాసపనస, మామిడి, జామ, కమలా, బత్తాయి, బొప్పాయి, అరటితోపాటు కాలానుగుణంగా స్ట్రాబెరీ, ఆవకాడో, డ్రాగన్, లిచీ వంటి అనేక రకాల విదేశీ పండ్లను ఇక్కడ విక్రయిస్తుంటారు. ఈ గ్రామానికి మరో ప్రత్యేకత కూడా ఉంది. ఈ గ్రామానికి రెండు పంచాయతీలున్నాయి. ఒకటి లంబసింగి, మరొకటి గొందిపాకలు. లంబసింగి పంచాయతీలో సుమారు 5 వేల మంది, గొందిపాకలు పంచాయతీలో 3 వేలకు పైగా జనాభా ఉన్నారు. ఈ రెండు గ్రామాలకు మధ్య వారధిలో ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న చిట్రాళ్లగుప్పు గ్రామంలో 50 కుటుంబాలున్నాయి. ఐదువందల వరకూ జనాభాఉన్నారు. సరిహద్దులపరంగా సగం కుటుంబాలు గొందిపాకలు పంచాయతీలో, మరికొన్ని లంబసింగి పరిధిలో ఉన్నాయి. - న్యూస్‌టుడే, చింతపల్లి

మోదకొండమ్మ గుడి.. వడివడిగా అభివృద్ధి!

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

మన్యం ప్రజల ఆరాధ్య దైవం పాడేరు మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి అదనపు హంగులు సమకూరుతున్నాయి. అమ్మవారి సందర్శనార్థం వచ్చే భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఆలయాభివృద్ధి కమిటీ పలు ఏర్పాట్లు చేస్తోంది. పాడేరులో గతేడాది పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు మోదకొండమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం నుంచి రూ. రెండు కోట్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఆయా నిధులతో చేపట్టబోయే పనులకు సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలు పంపారు.

కొత్తగా ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకులు

✦ భక్తులు, దాతలు, ప్రభుత్వ సహకారంతో ఆలయంలో ఒక్కొక్కటిగా సదుపాయాలు సమకూరుతున్నాయి. ప్రస్తుతం ఆలయ కమిటీ నిధులు సుమారు రూ. 40 లక్షల వరకూ ఖర్చు చేసి పలు అభివృద్ధి పనులు చేపట్టారు. తాత్కాలిక అన్న ప్రసాద కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఆది, మంగళ, గురు, శుక్రవారాల్లో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్, ట్యాంకులు ఏర్పాటు చేశారు.

రూ.రెండు కోట్లతో ప్రతిపాదనలు

ఆలయ ప్రాంగణంలో ఒక ఇండోర్ కల్యాణ మండపంతో పాటు.. అవుట్ డోర్ వేదిక అందుబాటులో ఉంది. సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించిన రూ. రెండు కోట్ల నిధులతో భక్తులకు శాశ్వతంగా ఉపయోగపడేలా పనులకు ప్రతిపాదనలు రూపొందించారు. దేవాలయ సిబ్బంది క్వార్టర్ నిర్మాణంతోపాటు అమ్మవారికి స్థిర ఆదాయం సమకూరేలా దుకాణ సముదాయం, జనరేటర్ వంటి పరికరాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించామని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు తెలిపారు. ఈ నిధులు సమకూరితే ఆలయం మరింత అభివృద్ధి చెందనుందని పేర్కొన్నారు.

మోదకొండమ్మ

గ్రూప్‌-2 ఫలితాల్లో ఉపాధ్యాయుడి సత్తా

అనంతగిరి, న్యూస్‌టుడే: గుమ్మకోట గురుకుల పాఠశాలలో పీజీటీ సోషల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రమణ గ్రూప్‌-2 ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం సాధించారు. విజయనగరం జిల్లా గుర్ల మండలానికి చెందిన ఈయన ప్రస్తుతం గుమ్మకోటలో పీజీటీగా పనిచేస్తున్నారు. 2014 డీఎస్సీలో ఎస్జీటీగా ఉద్యోగం సాధించారు. ఉపాధ్యాయుడిగా తన వృత్తిని కొనసాగిస్తూ.. డిప్యూటీ తహసీల్దార్‌గా ఉద్యోగం పొందారు. ఈయన్ను సహ ఉపాధ్యాయులు అభినందించారు.

అరకులోయలో 7.7 డిగ్రీల ఉష్ణోగ్రత

చింతపల్లి, న్యూస్‌టుడే: అరకులోయలో బుధవారం 7.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. జి.మాడుగులలో 8, హుకుంపేటలో 8.5 పెదబయలు 8.6, ముంచంగిపుట్టు 8.9, చింతపల్లిలో 9.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొన్నారు.

మత్స్యగెడ్డకు మరిన్ని హంగులు!

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల సరిహద్దున ఉన్న జోలాపుట్టు జలాశయం పరిధిలో విస్తరించి ఉన్న మత్స్యగెడ్డ పరివాహక ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందనుంది. మత్స్యగెడ్డ మధ్యలో కొండలను వీక్షించేందుకు వాటర్ ఏరోడ్రోమ్స్ ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మత్స్యగెడ్డ పరివాహకంలో ఉన్న సుజనకోట ప్రాంతాన్ని స్వదేశీ దర్శన్ కింద పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రకటించారు. అటవీశాఖ అధికారులు జోలాపుట్టు జలాశయంలో వాటర్‌ఏరోడ్రోమ్స్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఇక్కడ బోటుషికారు ఏర్పాటుకు పరిశీలించారు.

మైమరిపించే అందాలు

జోలాపుట్టు జలాశయం పరిధిలో విస్తరించి ఉన్న మత్స్యగెడ్డ పరివాహక ప్రాంతం ఇప్పటికే పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తోంది. ముంచంగిపుట్టు మండలంలోని జోలాపుట్టు, సుజనకోట, దారెల, పనసపుట్టు, పెదగుడ, ఏనుగురాయి పంచాయతీల్లోని గ్రామాలు ఈ మత్స్యగెడ్డ పరివాహకంలో ఉన్నాయి. సుజనకోట సమీపంలో పచ్చనికొండల నడుమ విస్తరించి ఉన్న మత్స్యగెడ్డ నీరు సముద్రపు అందాలను తలపిస్తోంది. నాలుగువైపులా నీరు, మధ్యలో పచ్చని కొండలు ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. తెలుగు, ఒడియా సినిమాల చిత్రీకరణకు అనువైన ప్రాంతం కావడంతో అభివృద్ధి చేస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

మత్స్యగెడ్డ మధ్యలో కనిపిస్తున్న కొండలు

అద్దంలా అరకు ముస్తాబు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: నెలల తరబడి నిర్వహణకు నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలు ప్రస్తుతం అందంగా దర్శనమిస్తున్నాయి. అరకు చలి ఉత్సవాలకు ముఖ్యమంత్రి వస్తున్నారన్న ప్రచారంతో అరకులోయ పట్టణంలో ఆధునికీకరణ, సుందరీకరణ పనులు చేపట్టారు. వానాకాలం నుంచి పిచ్చిమొక్కలతో నిండిన డివైడర్లు, ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ప్రాంతాల్లో తుప్పలు తొలగించడంతో అరకులోయ రహదారులు కొత్తగా దర్శనమిస్తున్నాయి. మొన్నటి వరకు మందుబాబులకు అడ్డాగా మారిన ఎన్టీఆర్ మైదానం.. ప్రస్తుతం అందంగా ముస్తాబయింది. చొంపి రహదారిలో గోతులు మాయమయ్యాయి. అరకులోయ డిగ్రీ కళాశాల సమీపంలోని ప్రధాన రహదారి నుంచి రాజధాని కూడలి వరకు దాదాపు నాలుగు కిలోమీటర్లు, అరకులోయ ప్రధాన రహదారి మధ్యలో డివైడర్లపై రకరకాల పూలమొక్కలు, ఇతర నీడచెట్లను నాటారు.

శుభ్రపడిన డివైడర్

ఎన్టీఆర్ మైదానం ఆవరణలో ఆధునికీకరణ పనులు

వన్యప్రాణులను సంరక్షిద్దాం

పెదబయలు, న్యూస్‌టుడే: వన్యప్రాణులను ప్రతిఒక్కరూ సంరక్షించాలని పశువైద్యాధికారి మోక్షారెడ్డి అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. జంతువులపై కరుణ, దయ, జాలి కలిగి ఉండాలన్నారు. జంతు సంపదకు నష్టం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువైద్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారి మోక్షారెడ్డి

పూర్తవ్వని వంతెన.. శ్రమదానంతో సాంత్వన

పెదబయలు, న్యూస్‌టుడే

మూడేళ్లుగా అసంపూర్తిగా వంతెన నిర్మాణం

» ఆంధ్రా- ఒడిశా సరిహద్దును ఆనుకొని ఉన్న జామిగుడ పంచాయతీ జామిగుడ నుంచి గుంజివాడకు వెళ్లే మార్గంలో మత్స్యగెడ్డపై వంతెన నిర్మాణం మూడేళ్లుగా అసంపూర్తిగా ఉండిపోయింది. ఇక్కడ వంతెన నిర్మించాలని ఏళ్ల తరబడిగా ప్రజలు మొరపెట్టుకున్నారు.

» అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి.. ఆనప తూరలు నడుముకు కట్టుకుని.. గిన్నెల్లో గెడ్డపై ప్రయాణం చేసేవారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో వంతెన నిర్మాణానికి రూ. కోటి మంజూరైంది.

» అప్పటి ఎమ్మెల్యేలు చెట్టి ఫాల్గుణ, కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఎంపీ మాధవి, ప్రస్తుత జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర తదితరులు శంకుస్థాపన చేశారు. తమ కష్టాలు తీరుతాయని ఆశపడిన గిరిజనులకు చివరకు నిరాశే మిగిలింది.

» మూడేళ్లుగా పునాదుల స్థాయిలోనే దర్శనమిస్తుండడంతో వారంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పట్లో వంతెన పూర్తవ్వదని భావించిన గిరిజనులు.. శ్రమదానంచేసి తూరలతో మత్స్యగెడ్డపై కాలిబాట తయారుచేసుకున్నారు.

వైకాపా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నామని అప్పటి నేతలు ప్రగల్భాలు పలికారు. ఆయా పనులను అసంపూర్తిగా వదిలేయడంతో ప్రజల కష్టాలు తీరలేదు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఉమ్మడి జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ శంకుస్థాపనలు చేసి పనులను పట్టించుకోకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. గిరిజనులు శ్రమదానంతో సమస్యలు పరిష్కరించుకుంటున్నారు.

» ఈ బాటపైనే తారాబు జలపాతానికి పర్యాటకుల వాహనాలు వెళుతున్నాయి. అధికారులు, కూటమి ప్రభుత్వం స్పందించి తక్షణమే వంతెన పనులు పూర్తిచేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. నిధులున్న వరకు పనులు పూర్తిచేయాలని, ప్రభుత్వానికి అదనపు నిధులకోసం ప్రతిపాదనలు పంపుతామని గుత్తేదారుకు సూచించామని గిరిజన సంక్షేమశాఖ జేఈ రాము తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

అందుబాటులోకి అతిథిగృహం!

చింతపల్లి జిల్లా పరిషత్ అతిథిగృహం గత కొన్నేళ్లుగా పాలకుల నిర్లక్ష్యానికి గురై చెత్తాచెదారంతో అధ్వానంగా తయారైంది. జిల్లాస్థాయి అధికారులు, పర్యాటకులతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో సరైన అతిథిగృహాలు లేక ఇబ్బందులు పడేవారు. కూటమి ప్రభుత్వం రూ.20 లక్షల జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేసి.. అన్ని సౌకర్యాలు సమకూర్చి దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. త్వరలో ప్రజాప్రతినిధులు దీన్ని ప్రారంభించనున్నారు. - న్యూస్‌టుడే, చింతపల్లి గ్రామీణం

ఏడేళ్లుగా.. ఇదే రీతిలో!

పెదబయలు మండలం లక్ష్మీపేటలో వైద్యశాఖ భవన నిర్మాణం ఏడేళ్లుగా పూర్తి కాక అసంపూర్తిగా దర్శనమిస్తోంది. అధికారుల నిర్లక్ష్యమో, గుత్తేదారు లోపమో కానీ నేటికీ ఈ భవనం వినియోగంలోకి రాకపోవడంతో సిబ్బంది ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో చివరి ఏడాది ఈ భవనం మంజూరైంది. తరువాత వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నేటికీ అలానే ఉంది. వైద్యశాఖ అధికారులు స్పందించి ఈ భవనాన్ని పూర్తిచేయాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెదబయలు

శిథిల భవనంలో భయంభయం

పాఠశాల సముదాయాలు(స్కూల్ కాంప్లెక్స్)లకు వసతి సమకూరక ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముంచంగిపుట్టు, పెదుగడ, కిలగాడ, లబ్బూరు, జోలాపుట్టు, బంగారుమెట్ట, జోలాపుట్టు గ్రామాల్లో స్కూల్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేశారు. పదేళ్ల క్రితం పాఠశాల సముదాయ భవనాలు నిర్మించారు. వాటిలో రూ.లక్షల ఖర్చుతో కుర్చీలు, జనరేటర్, టేబుళ్లు, పుస్తకాలు తదితర సామగ్రి ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ భవనాలు శిథిలమై నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థుల తరగతి గదుల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. - న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు

శిథిలావస్థలో పాఠశాల సముదాయ భవనం

ఆశలన్నీ జీడిమామిడిపైనే!

కొయ్యూరు మండలంలోని రైతులంతా జీడిమామిడి తోటలపైనే ఆశలు పెట్టుకున్నారు. మొత్తం 33 పంచాయతీల్లో సుమారు 30 వేలకుపైగా జీడిమామిడి తోటలు సాగులో ఉన్నాయి. వీటిపైనే ఎక్కువగా ప్రజలు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఏటా డిసెంబర్ నుంచి జీడిమామిడి చెట్లు చిగురించి పూత పూసేవి. ఈ ఏడాది జనవరిలో పూత పూస్తున్నాయి. ఈ దశలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తపై ఉద్యానశాఖాధికారులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కొయ్యూరు

నిండుగా జలం.. రబీకి శ్రీకారం!

కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటు నిస్తోంది. భూగర్భ జలాల పెంపునకు పంట కుంటలు, చెరువుల అభివృద్ధికి చర్యలు చేపడుతోంది. గతేడాది గిరిజన గ్రామాల్లో పంట కుంటలు, చెరువుల అభివృద్ధితో ప్రస్తుతం అవి సాగునీటితో నిండుగా దర్శనమిస్తున్నాయి. రబీ పంటకు గిరిజనులు శ్రీకారం చుట్టారు. గుంటసీమ పంచాయతీ గంగవలస గ్రామంలో చెరువు నిండుగా ఉండడంతో దిగువన ఉన్న పొలాల్లో రైతులు రబీ పంటలు సాగు చేస్తున్నారు. - న్యూస్‌టుడే, డుంబ్రిగుడ

గంగవలసలో నిండుగా చెరువు

చందాలతో తాగునీటి పథకానికి మరమ్మతు

డుంబ్రిగుడ: ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురుచూడకుండా గ్రామస్థులు శ్రమదానంతో సమస్యలు పరిష్కరించుకుంటున్నారు. అడపవలస గ్రామంలో తాగునీటి పథకం మరమ్మతు గురైంది. గ్రామస్థులంతా ఇంటింటికీ చందాలు వేసుకుని.. శ్రమదానంతో బాగు చేసుకున్నారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ.. వేసవికి ముందే తాగునీటి పథకాలు మూలకు చేరుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. గ్రామస్థులు నూకరాజు, రాజేష్, గోపాలచంద్ర, రామన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం చేస్తున్న గిరిజనులు

ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాల్సిందే

పాడేరు, న్యూస్‌టుడే: అరకు ఉత్సవానికి వస్తున్న సీఎం చంద్రబాబునాయుడు ఆదివాసీ నిరుద్యోగుల సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పాడేరు ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా ఆదివాసీ నిరుద్యోగుల సంఘం, ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు అప్పలనర్సయ్య మాట్లాడుతూ.. మన్యంలో గిరిజనులకు శతశాతం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రత్యేక డీఎస్సీ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల ఉద్యోగ రిజర్వేషన్‌పై నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. డీఎస్సీ సాధన కమిటీ కన్వీనర్ కూడా రాధాకృష్ణ, జిల్లా కన్వీనర్ ధర్మాన్నపడాల్, వివిధ సంఘాల నాయకులు సత్యనారాయణ, చిన్నారావు, కృష్ణంపడాల్, భరత్, కిరణ్, మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దీక్ష శిబిరంలో ఆదివాసీ గిరిజన, డీఎస్సీ సాధన కమిటీ ప్రతినిధులు

ఆశ్రమ విద్యార్థులకు రక్త పరీక్షలు

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇటీవల మన్యంలోని సంక్షేమ ఆశ్రమాల్లో విద్యార్థులు రక్తహీనత, సికెల్‌సెల్ ఎనిమియాతో బాధపడుతూ మృత్యుఒడికి చేరుతున్నారు. దీనిపై తల్లిదండ్రులు, గిరిజన సంఘాలనుంచి పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల సిబ్బంది ఆశ్రమాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారు. బుధవారం చింతపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థినులకు హిమోగ్లోబిన్ రక్తపరీక్షలు చేశారు.

చింతపల్లి బాలికల ఆశ్రమంలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

చిన్నారులకు వితరణ

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: సాగర పంచాయతీ అడపవలస గిరిజన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విశాఖపట్నంకు చెందిన సుప్రీం ఆర్కెస్ట్రా అధినేత శేఖర్ సౌజన్యంతో నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, విద్యాసామగ్రి అందించారు. 20 మంది విద్యార్థులకు పీఆర్‌టీయూ నాయకులు రమేష్, క్రిష్ణ వీటిని అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

బ్యాంకు పథకాలపై అవగాహన

సీలేరు, న్యూస్‌టుడే: నాబార్డు సహాయంతో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీలేరు బ్రాంచి మేనేజర్ దేవదత్త సాహూ ఆధ్వర్యంలో గుమ్మిరేవుల పంచాయతీ కాకనూరులో కళాజాత నిర్వహించారు. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా పథకాలు, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కళాజాతలో గ్రామస్థులు, సిబ్బంది

ర.భ.శా. డీఈకి అదనపు బాధ్యతలు

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు డివిజన్ రహదారులు, భవనాల శాఖ ఈఈగా డీఈ జడ్. సామ్సన్ విజయ్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటీవల ర.భ.సా.ఈఈ బాలసుందరం బాబు మృతి చెందారు. ఆయన స్థానంలో తాత్కాలికంగా ఈఈకి బాధ్యతలు అప్పగిస్తూ.. కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

సీలేరు, న్యూస్‌టుడే: ఫిబ్రవరి నెలకు సంబంధించి ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని గూడెంకొత్తవీధి ఎంపీడీవో రమణబాబు తెలిపారు. ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో ఈనెల 31నే సామాజిక భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్నామన్నారు. మండలంలోని 7404 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.3.92 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని బ్యాంకుల నుంచి తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించామన్నారు.

హైడ్రో ప్రాజెక్టులతో తీవ్ర నష్టం

హుకుంపేట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు అరకు ఉత్సవాలకు వచ్చే ముందే హైడ్రో పవర్ ప్రాజెక్టు ఒప్పందం రద్దు చేయాలని హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ కోకన్వీనర్ మజ్జి కృష్ణంరాజు డిమాండ్ చేశారు. మజ్జివలస గ్రామంలో కమిటీ సభ్యులు, గ్రామస్థులతో కలసి బుధవారం ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. హైడ్రోప్రాజెక్టులతో తమకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వెంటనే వీటి జీవోలు రద్దు చేయాలని కోరారు. మజ్జివలస ప్రాంతాల్లో రాత్రి పూట డ్రోన్లతో సర్వే చేస్తున్నారని వివరించారు. రమేష్, అప్పలస్వామి, బాలరాజు పాల్గొన్నారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: హైడ్రోప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ, గిరిజన సంఘం నాయకులు అరకులోయ మండలం బస్కి పంచాయతీ గ్రామాల్లో బుధవారం ప్రచారం చేపట్టారు. పవర్‌ప్రాజెక్టు నిర్మాణం చేపట్టొద్దని డిమాండ్ చేశారు. గిరిజన సంఘ నాయకులు దశరథ్, రామారావు పాల్గొన్నారు.

మజ్జివలసలో ఆందోళన చేస్తున్న హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ సభ్యులు, గ్రామస్థులు

పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉచిత పశువైద్య శిబిరాలు, బీమా సౌకర్యం గిరిరైతులు సద్వినియోగం చేసుకోవాలని లోతుగెడ్డ పశు వైద్యాధికారి సౌజన్యదేవి అన్నారు. చౌడుపల్లి పంచాయతీ ఈదులబయలు గ్రామంలో బుధవారం పశువైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పశువులు, దూడలు, గొర్రెలకు నులిపురుగు నివారణ మందులు, కోళ్లకు టీకాలు వేశారు. సర్పంచి గెమ్మెలి లలిత, వైద్యులు అర్జున్, సిబ్బంది దైవరత్నం, శివ, సంధ్య, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఈదులబయలులో గోడప్రతులతో పశువైద్య సిబ్బంది ప్రచారం

ఏపీ జెన్‌కో ఈఈగా బాలసుబ్రహ్మణ్యం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు ఏపీ జెన్‌కో ఈఈగా యు. బాలసుబ్రహ్మణ్యం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నార్ల తాతారావు థర్మల్ విద్యుత్కేంద్రంలో(విజయవాడ) డీఈఈగా పనిచేస్తున్న ఈయనకు పదోన్నతి కల్పించి ఇక్కడ నియమించారు. ఇన్‌ఛార్జి ఈఈ జయపాల్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ఈఈగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈయన్ను డీఈఈలు అప్పలనాయుడు, భాస్కరరావు, నాగార్జున, ఏఈఈలు సీహెచ్ సురేష్, కె.ఎస్.అనుదీప్, శ్యాంసన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈఈగా బాధ్యతలు స్వీకరించిన బాలసుబ్రహ్మణ్యంకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు	అరకులోయ: 63034 86346
89853 66570	చింతపల్లి: 94404 07658

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు కాఫీ హౌస్ సమీపంలోని ప్రధాన రహదారిలో డ్రైనేజీ లేకపోవడంతో రోడ్డుపైనే వ్యర్థాలు ప్రవహిస్తున్నాయి. - ఎస్.సంజీవ్ స్థానికుడు,

✓: డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడతాం. - ఉషారాణి, సర్పంచి, పాడేరు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: పోతంగి పంచాయతీ తోటవలస గ్రామంలో గ్రావిటీ పథకం ద్వారా రక్షిత నీరు పైవీధికి సరఫరా కావడం లేదు. కుళాయిలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. - మధురావు, స్థానికుడు, ✓: రెండు వారాల్లోగా సమస్య పరిష్కరిస్తాం. - గౌతమి, పంచాయతీ కార్యదర్శి

నీటివృథాకు అడ్డుకట్ట

స్పందనకు వందనం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద గత కొద్దిరోజులుగా తాగునీటి పైపులు పగిలిపోయి నీరు వృథాగా పోతోంది. దీనిపై ఈనాడులో 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన వచ్చిన వార్తకు ఎంపీడీవో సీతామహాలక్ష్మి స్పందించారు. సిబ్బందితో నీటివృథాకు అడ్డుకట్ట వేశారు.

కొత్త పంచాయతీ ఏర్పాటుకు తీర్మానం

అనంతగిరి, న్యూస్‌టుడే: పెదకోట పంచాయతీ పరిధిలోని వేలమామిడి కేంద్రంగా కొత్త పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం జరిగిన గ్రామసభలో తీర్మానం చేశారు. చుట్టుపక్కల 12 గ్రామాల ప్రజలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి పనికోసం పెదకోట రావడం కష్టంగా ఉందన్నారు. వేలమామిడి, గుమ్మంతి, బొడ్డాపుట్టు, పెదబయలు, తొంకోట, తునిసేబు, మద్దెబు, చీడివలస, పాటిపల్లి, బంధకొండ, మద్దిగరువు, కొండగరువు గ్రామాలను కలిపి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలన్నారు. మాజీ సర్పంచి లక్ష్మి, లక్ష్మయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచికు వినతిపత్రం అందిస్తున్న గిరిజనులు

విద్యార్థినులకు టైలరింగ్ శిక్షణ

కొయ్యూరు, న్యూస్‌టుడే: మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు పీఎం ఉషా పథకంలో టైలరింగ్, బొటిక్ కోర్సులను బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. 15 రోజులపాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్ సూర్యకుమారి విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్నారు.

శిక్షణను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

గోతిలో దిగిన పోలీసు వాహనం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పెట్రోలింగ్ కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసు వాహనం అదుపుతప్పి డ్రైనేజీలో టైరు దిగిపోయింది. జడ్పీ అతిథిగృహం, టీటీడీ కళ్యాణమండపం ఆనుకుని ఉన్న మలుపులో వాహనాన్ని సరిగా తిప్పకపోవడంతో ప్రమాదానికి గురైంది. మరో వాహనం సహాయంతో పోలీసు వాహనాన్ని బయటకు లాగారు

(c) eenadu

అవును.. మేం సాధించాం

గ్రూప్-2 ఫలితాల్లో ఉమ్మడి జిల్లా యువతకు కొలువులు

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ (గుంటూరు), ఏటీ అగ్రహారం, కలెక్టరేట్: కఠోర శ్రమతో ఎంతటి లక్ష్యాన్నైనా సాధించొచ్చు. లక్షలాదిమంది పోటీ పడే ప్రభుత్వ కొలువు సాధించాలంటే సబ్జెక్టుపై పూర్తి అవగాహన, సమకాలీన అంశాలపై పట్టు, సాధించగలనన్న ఆత్మవిశ్వాసం తప్పనిసరి. ప్రణాళికాబద్ధంగా సాధన చేయాలి. మంచి ఉద్యోగం దక్కాలన్న పట్టుదలతో చదివి ఆశించిన కొలువులు సాధించారు ఉమ్మడి జిల్లాకు చెందిన యువకులు. వీరందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే కావడం గమనార్హం.

సబ్జెక్టులపై పట్టు.. వారాంతపు పరీక్షలతో విజయం

పేరు: కుంభ ఎలమందయ్య
ఎంపికైన పోస్టు: ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్
ఊరు: పెదపలకలూరు, గుంటూరు రూరల్
ప్రస్తుత ఉద్యోగం: ఒంగోలు జిల్లా జైలులో డిప్యూటీ జైలర్. **కుటుంబం:** భార్య వైష్ణవి

ఆరు నెలల వయసున్నప్పుడు తండ్రి రామయ్య, 11 ఏళ్ల వయసులో తల్లి ఆదలక్ష్మి కాలం చేశారు. బంధువుల ప్రోత్సాహంతో చదువుకున్న ఎలమందయ్య పదో తరగతి వరకు పెదపలకలూరు జడ్పీ హైస్కూల్‌లో చదివారు. మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ (మెకానికల్) పూర్తి చేశారు. 2018 నోటిఫికేషన్‌లో 2020లో డిప్యూటీ జైలర్‌గా ఎంపికయ్యారు. 2023లో గ్రూప్-2 నోటిఫికేషన్ రాగా.. ఉద్యోగానికి సెలవు పెట్టి సాధన చేశారు. ప్రతివారం ఆన్‌లైన్ పరీక్షకు హాజరుకావడం బాగా ఉపకరించిందని ఆయన చెప్పారు. ఏపీ హిస్టరీ కొంత కష్టంగా ఉండేదని, నిత్యం 5 గంటలపాటు దృష్టి పెట్టానని వివరించారు. అత్తా,మామల ప్రోత్సాహం ఉపకరించిందన్నారు. గ్రూప్-1 నోటిఫికేషన్‌కు సన్నద్ధమవుతున్నానని చెప్పారు.

ఎలాగైనా గెలిచి నిలవాలని..

పేరు: వరికూటి పట్టాభిరామయ్య
ఊరు: మంగళగిరి **ఎంపికైన పోస్టు:** ఏఎస్‌వో
ప్రస్తుత ఉద్యోగం: కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్

2012లో వీఆర్వోల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించి ప్రభుత్వ కొలువులో అడుగుపెట్టారు. శాఖాపరమైన పరీక్షల్లో ఉత్తీర్ణులై కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. ఓవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే గ్రూప్-2కు సన్నద్ధమయ్యారు. గతంలో రెండు పర్యాయాలు ప్రయత్నం చేసినా.. లక్ష్యాన్ని సాధించలేకపోయారు. ఈసారి గ్రూప్-2 సాధించాలన్న సంకల్పంతో మూడు నెలల ముందు నుంచే పరీక్షలపై దృష్టి పెట్టారు. షెడ్యూల్ విడుదలయ్యాక గ్రంథాలయాలను వినియోగించుకున్నారు. ఏఎస్‌వోగా పోస్టింగ్ లభించడం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు.

పేరు: దోకెన వెంకటరావు
ఎంపికైన పోస్టు: అసిస్టెంట్ కార్మికశాఖ అధికారి
ఊరు: రాజుగారిపాలెం (నాదెండ్ల మండలం, పల్నాడు జిల్లా) **కుటుంబం:** తల్లిదండ్రులు గోపాలం, మల్లేశ్వరి వ్యవసాయ కూలీలు. భార్య సౌమ్య (గృహిణి)
ప్రస్తుత ఉద్యోగం: కొండవీడు పంచాయతీ కార్యదర్శి

రోజువారీ నోట్స్.. ఐదారుగంటల సాధన

పదో తరగతి వరకు ఎండుగుంపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదివారు. తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ (ఈసీఈ) పూర్తి చేశారు. 2019 సంవత్సరంలో గ్రామ, వార్డు సచివాలయ పరీక్ష రాసి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఉద్యోగం చేస్తూనే నిత్యం ఐదారుగంటలపాటు గ్రూప్ - 2 సాధనపై దృష్టి పెట్టారు. సబ్జెకుల్లో పట్టు సాధించడంతోపాటు సమకాలీన అంశాలు, కరెంట్ అఫైర్స్‌కు సంబంధించి రోజువారీ నోట్సు తయారు చేసుకుని ప్రిపేర్ అయ్యానని వెంకటరావు చెప్పారు. రాష్ట్రంలో 28 అసిస్టెంట్ కార్మికశాఖ అధికారి పోస్టులు ఉండగా జోన్- 3 పరిధిలో ఎంపికయ్యారు.

పేరు: ముసిరిక బాలకోటిరెడ్డి
ఎంపికైన పోస్టు: వ్యవసాయ మార్కెటింగ్ కమిషనరేట్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం **ఊరు:** చీకటిగలపాలెం, వినుకొండ మండలం **కుటుంబం:** తల్లిదండ్రులు వెంకటేశ్వరరెడ్డి, వెంకటలక్ష్మి. వ్యవసాయదారులు, భార్య స్వర్ణలక్ష్మి గృహిణి
ప్రస్తుత ఉద్యోగం: పట్టాభిపురం 102 సచివాలయంలో అడ్మిన్.

పట్టు విడవకుండా.....

ఎంటెక్ పూర్తి చేసిన బాలకోటిరెడ్డి 2018 గ్రూప్-2లో 13 మార్కుల తేడాతో అవకాశం పోయింది. 2019లో గుంటూరు నగరంలోని పట్టాభిపురం జీఎస్‌డబ్ల్యూఎస్ సచివాలయ అడ్మిన్‌గా చేరారు. గతంలో గ్రూప్-1 మెయిన్స్ వరకు వెళ్లారు. అయినా నిరాశ చెందకుండా ఉద్యోగం చేస్తూనే ఉదయం 5 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 6 నుంచి రాత్రి 12 గంటల వరకు ప్రణాళికాబద్ధంగా సాధన చేశారు. 2011 నుంచి 2019 వరకు ఫుల్‌టైమ్ కోచింగ్ సెంటర్లలో తరగతులు బోధించిన అనుభవం పనికొచ్చింది.

సైబర్ నేరగాళ్ల నుంచి రూ. 20.49 లక్షలు రికవరీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో సైబర్ నేరగాళ్లు కొట్టేసిన నగదులో రూ. 20.49 లక్షలను పోలీసులు రికవరీ చేశారు. బుధవారం ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా బాధితుడికి నగదు అందించారు. మంగళగిరికి చెందిన వ్యక్తికి జీజీఎఫ్‌పీ ఎక్స్ఛేంజ్ అనే ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫాం ద్వారా పరిచయమైన నీరజ్‌కుమార్, ప్రియాంకరెడ్డి, హర్షవర్ధన్ రూ. 81.20 లక్షలకు ముంచేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేశామని సైబర్ క్రైం సీఐ నిస్సార్ బాషా తెలిపారు.

పట్టాలెక్కనున్న గుంటూరు వాహిని విస్తరణ

7 గ్రామాల్లో భూసేకరణకు అవార్డు

ఈనాడు - అమరావతి

గుంటూరు వాహిని విస్తరణ ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. పనులు చేయడానికి రూ. 161.14 కోట్లతో గుత్తేదారు ఒప్పందం చేసుకున్నారు. కొత్తగా కాలువ తవ్వేందుకు గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 686 ఎకరాలను సేకరించాల్సి ఉంది. గుంటూరు జిల్లాలో వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు, పెదనందిపాడు మండలాల్లో 11 గ్రామాల పరిధిలో భూసేకరణకు తొలివిడతలో రూ. 75.1 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో రెవెన్యూ యంత్రాంగం ఏడు గ్రామసభలు నిర్వహించి రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరించింది. ఇందులో నాలుగు గ్రామాలకు సంబంధించి రైతులకు ఎంత చెల్లించాలో బిల్లులు తయారు చేసి కలెక్టరేట్‌కు పంపింది. మరో మూడు గ్రామాల బిల్లుల తయారీ ప్రక్రియ కొనసాగుతోంది. జలవనరులశాఖ తాజాగా మరో 4 గ్రామాలకు ఎల్‌పీ షెడ్యూల్స్‌ను రెవెన్యూ యంత్రాంగానికి పంపింది. వీటి ఆధారంగా భూసేకరణ ప్రకటనలిచ్చి తదుపరి ప్రక్రియ పూర్తి చేయనున్నారు. సీఎఫ్ఎంఎస్ నుంచి రైతుల ఖాతాకు సొమ్ము జమైన వెంటనే భూమిని రెవెన్యూశాఖ జలవనరులశాఖకు స్వాధీనం చేస్తుంది. ఈ ప్రక్రియ పూర్తయితే పనులు మొదలవుతాయి. బాపట్ల జిల్లాలో మలివిడతలో భూసేకరణ చేస్తారు.

ప్రాజెక్టు	: గుంటూరు వాహిని విస్తరణ
ఎక్కడి నుంచి	: 47వ కిలోమీటరు నుంచి 76.400 కిలోమీటరు వరకు
కొత్తగా కాలువ తవ్వకం	: 29.400 కిలోమీటర్లు
అవసరమైన భూమి	: 686 ఎకరాలు
దీనికి నిధుల కేటాయింపు	: రూ.113.39 కోట్లు
మొత్తం ప్రాజెక్టు వ్యయం	: రూ.274.53 కోట్లు

ఆయకట్టు (ఎకరాల్లో) : గుంటూరు జిల్లాలో 27,416, బాపట్లలో 20,526, పల్నాడులో 58

దశాబ్దాల కలకు మోక్షం

నాగార్జునసాగర్ కాలువలు, ప్రకాశం బ్యారేజీ నుంచి వచ్చే గుంటూరు వాహిని నుంచి నీరందని పెదనందిపాడు, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు మండలాల్లోని కొన్ని గ్రామాల రైతులు ఎప్పట్నుంచో విస్తరించాలని కోరుతున్నారు. దశాబ్దాలుగా ఆందోళనలు చేసినా ప్రభుత్వాలు స్పందించలేదు. గత ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చిన చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం వచ్చాక నిధులు మంజూరు చేశారు. జలవనరులశాఖ ఎస్ఈ వెంకటరత్నం మాట్లాడుతూ రెవెన్యూ యంత్రాంగం భూములు అప్పగించిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

25 బ్లాకులు.. 152 గంటలు

- ప్రణాళికతో శంకర్‌విలాస్ ఆర్వోబీ కూల్చివేత పనులు
- రైళ్ల రాకపోకలకు ఆటంకం లేకుండా ఏర్పాట్లు

ఈనాడు - అమరావతి

రైళ్ల రాకపోకలు ఆగలేదు.. పైవంతెన కూల్చివేతకు ఆటంకం కలగలేదు...

ఇరువైపులా ఎత్తైన భారీ క్రేన్లు.. వంతెనపై యంత్రాలతో నిపుణులు.. నిరంతర పర్యవేక్షణలో ఇంజినీర్లు.. వివిధ విభాగాల సమన్వయంలో సీనియర్ అధికారులు..

గుంటూరు నగరంలోని శంకర్‌విలాస్ పైవంతెన నిర్మాణంలో కీలకమైన పాత ఆర్వోబీ కూల్చివేత ఘట్టం వద్ద కనిపించిన దృశ్యాలివి. ఇంజినీర్లు అనుసరిస్తున్న పని విధానం..సమన్వయం వారి ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది.

పాతవంతెన బ్లాకును బయటికి తరలిస్తున్న క్రేన్

పక్కాగా అంచనా వేసి..

రైల్వే మార్గంలో రెండు లేదా మూడు ట్రాక్‌లపై వంతెనలు తొలగించడం చూస్తుంటాం. గుంటూరు రైల్వేస్టేషన్‌కు సమీపంలోనే ఏడు ట్రాక్‌లపై ఉన్న 35 మీటర్ల పొడవైన వంతెన తొలగింపునకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. వంతెన బరువు? ఎంత సామర్థ్యం ఉన్న క్రేన్లు ఉపయోగించాలి? ఎన్ని బ్లాకులుగా విభజించి కట్ చేయాలి? ఒక్కో బ్లాకు ఎన్ని టన్నుల బరువు ఉంటుంది? ఏ ట్రాక్‌పై ఎంతసేపు రైళ్లను ఆపాలి? రోజుకు ఎన్ని గంటలు పని చేస్తే ఎన్ని రోజుల్లో తొలగింపు పూర్తవుతుందో సమగ్ర వివరాలతో ప్రణాళిక రూపొందించారు.

కూల్చివేత పనుల్లో నిమగ్నమైన నిపుణులు

బ్లాకులుగా కట్ చేసి....

కూల్చివేతకు ముందురోజు ఆర్‌అండ్‌బీ అధికారులు రైల్వే అనుమతి తీసుకున్నారు. ఆయా ట్రాక్‌లలో రైళ్ల రాకపోకలను అనుసరించి రైల్వేశాఖ రెండు గంటలపాటు అనుమతిస్తుంది. ఈ సమయంలోనే సంబంధిత ఏజెన్సీ వంతెన కాంక్రీటును బ్లాకులుగా కట్ చేసి క్రేన్ల ద్వారా బయటకు తరలిస్తుంది. రైళ్లను వేరే ట్రాక్ ద్వారా పంపుతారు. రైల్వే సిగ్నలింగ్, ఇంజినీరింగ్, ఆపరేషన్, నిర్వహణ, విద్యుత్తు విభాగాలను సీనియర్ అధికారి పర్యవేక్షిస్తారు.

★ వంతెనను 25 బ్లాకులుగా విభజించాలని ఆర్‌అండ్‌బీ నిర్ణయించింది. తొలుత ఫుట్‌పాత్ కాంక్రీట్‌ను కట్ చేసి తరలిస్తున్నారు. ఇందుకు ప్రత్యేకంగా ఆరు యంత్రాలను వినియోగిస్తున్నారు. ఒక్కో బ్లాకు 5.50 టన్నుల నుంచి 30 టన్నుల బరువు ఉంటుంది. ఈ పనుల పూర్తికి రైల్వేశాఖ 152 గంటల సమయం కేటాయించింది. రైళ్ల రాకపోకలను ఆయా మార్గాల్లో ఆపడానికి అనుమతిచ్చింది.

★ ఒక ట్రాక్‌పై రైళ్లు ఆపి కూల్చివేత పనులు చేసేటప్పుడు మిగిలిన ట్రాక్‌లపై ఇబ్బంది లేకుండా చూస్తున్నారు.

★ కాంక్రీటు బ్లాకులు తరలించడానికి జీజీహెచ్‌వైపు 500 టన్నుల సామర్థ్యం, శంకర్‌విలాస్‌వైపు 350 టన్నుల సామర్థ్యం ఉన్న భారీ క్రేన్లు ఉపయోగిస్తున్నారు.

అనుక్షణం... అప్రమత్తం

రైల్వేట్రాక్‌పై విద్యుత్తు లైను 25 కిలోవాట్ల సామర్థ్యంతో ఉంటుంది. కూల్చివేత సమయంలో సంబంధిత ట్రాక్‌పై కరెంటు సరఫరా నిలిపేస్తారు. అదే సమయంలో మిగిలిన ట్రాక్‌లకు సరఫరా ఉంటుంది. పరికరాలను ఆ లైన్లకు మీటరుకుపైగా దూరం ఉండేలా చూసి పనులు చేస్తున్నారు. ప్రణాళిక ప్రకారం పనులు జరుగుతున్నందున అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని ఆర్‌అండ్‌బీ ఇంజినీరు ఒకరు తెలిపారు.

30న ఎంసీహెచ్ బ్లాక్ ప్రారంభం

సీఎం రాక నేపథ్యంలో ఏర్పాట్ల పరిశీలన

నగరంపాలెం, న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాలలో చదివి అమెరికాలో స్థిరపడిన వైద్యులు (జింకానా) గుంటూరు సర్వజనాసుపత్రి ప్రాంగణంలో నిర్మించిన కానూరి-జింకానా మాతా శిశు సంరక్షణ కేంద్రం(ఎంసీహెచ్) భవనాన్ని ఈ నెల 30న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ ఎంసీహెచ్ బ్లాక్‌లో పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం జీజీహెచ్‌లోని శుశ్రుత హాల్లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఎంసీహెచ్ బ్లాక్‌లో పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. బందోబస్తు, ట్రాఫిక్, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ, డీఆర్వో శ్రీనివాసరావు, తూర్పు డీఎస్పీ అబ్దుల్ అజీజ్, జింకానా ప్రతినిధులు బాబుల్‌రెడ్డి, రామకోటేశ్వరరావు, డీఎస్‌వో పి.కోమలి పద్మ, డీటీసీ సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లోని ఎంసీహెచ్ బ్లాక్ పరిసర ప్రాంతంలో పర్యటిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, ఇతర అధికారులు

నిత్య నరకం.. ఇక్కడ ప్రత్యేకం

ముందుకు కదల్లేం... వెనక్కి వెళ్లలేం.. ఒకటే హారన్ల హోరు.. నిత్యం అదొక నరకం. అదే గుంటూరు ఆర్టీసీ బస్టాండు ప్రాంతం. నగరవాసులు ఈ రహదారి మీదుగా వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. ఆటోలు రహదారిపైనే ఉంటాయి. ప్రైవేటు వాహనాలవారూ మేమేమీ తక్కువ తిన లేదని రోడ్డుపైనే పాగా వేస్తున్నారు. మరోవైపు బస్టేషన్ నుంచి ఆర్టీసీ బస్సుల రాకపోకలు. ట్రాఫిక్ నియంత్రణ లేక పరిస్థితి అదుపు తప్పుతోంది. ఎన్టీఆర్ కూడలి నుంచి మణిపురం రైల్వే వంతెన వరకు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోతోంది. బుధవారం వాహనాలు ఎటూ కదలకపోవడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. **- ఈనాడు అమరావతి**

400 ఎకరాల భూ సేకరణకు త్వరలో నోటిఫికేషన్ ఇస్తాం

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతిలో రహదారుల నిర్మాణాలకు ఆటంకంగా ఉన్న మరో 400 ఎకరాల భూమికి త్వరలో భూ సేకరణ నోటిఫికేషన్ ఇస్తామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాజధాని గ్రామం తుళ్లూరులో బుధవారం సాయంత్రం మౌలిక వసతుల కల్పనపై జరిగిన ప్రత్యేక గ్రామ సభలో స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబుతో కలసి మంత్రి పాల్గొన్నారు.

★ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రహదారులు, భవనాల శాఖ అధికారులతో మాట్లాడి తుళ్లూరు నుంచి గుంటూరు రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేస్తామన్నారు. భారీ వాహనాల రాకపోకలతో విపరీతంగా దుమ్ము వస్తోందని, తాగు నీరు పైపులు పగులుతున్నాయని గ్రామస్థులు ఫిర్యాదు చేయగా.. పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఫిబ్రవరి చివరి నాటికి గ్రామ కంఠాలు, జరీబు, మెట్ట సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉందని చెప్పారు. రాజధాని సమస్యలపై బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు, కలెక్టర్‌తో చర్చించామన్నారు.

సభలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు

రైతులు ఏమన్నారంటే.. గ్రామంలో రాజధాని రహదారుల్లో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారి సమస్యలు పరిష్కరించాలి. ★ సామాజిక భవనాలు, కల్యాణ మండపాలు నిర్మించాలి. ★ ఈ-5 రోడ్డు కారణంగా రెండుగా చీలిపోతున్న గ్రామాన్ని అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలి. ★ అసైన్డ్ రైతుల సమస్యలను పరిష్కరించాలి. డీపీఆర్ చేర్చని రోడ్లను కూడా ఆధునికీకరించాలి. ★ సమావేశంలో సీఆర్‌డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.పద్మావతి, సీఈ ధనుంజయ్, పంచాయతీ కార్యదర్శి ఆర్.రమణ, సీఆర్‌డీఏ, పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

★ అనంతరం రాజధానిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు మొదటి దశ స్లాబ్ పనులను మంత్రి నారాయణ ప్రారంభించారు. పనులు వేగంగా జరుగుతున్నాయని, మార్చి 16న విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. అమరావతిలో భూములు పొందిన ప్రైవేటు సంస్థలు తమ నిర్మాణ పనులను వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అధునాతనం.. విజ్ఞానదాయకం

ఆదర్శంగా మంగళగిరి గ్రంథాలయం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

పుస్తకం.. భవితను మలిచే నేస్తం. మస్తకానికి పదును పెట్టే అస్త్రం. ఆబాల గోపాలానికి జ్ఞానాన్ని అందించే గ్రంథాలు అనేకం ఉన్నా.. సరైన సదుపాయాలు లేక ఆదరణ తగ్గుతోంది. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు కొరత కూడా దీనికి ఓ కారణం. ఈ నేపథ్యంలో మంగళగిరిలోని పాత లైబ్రరీని అధునాతనంగా తీర్చిదిద్ది ఆదర్శంగా మార్చారు మంత్రి నారా లోకేశ్. రూ.1.75 కోట్ల వ్యయంతో ఆసాంతం ఆధునిక సొబగులు అద్దారు. ఫలితంగా యువత నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో పత్రికల విభాగం ఏర్పాటు చేసి 11 రకాల దినపత్రికలు అందుబాటులో ఉంచారు. నిత్యం సుమారు 100 మంది ఈ విభాగాన్ని సందర్శిస్తున్నారని గ్రంథపాలకుడు తిరుపతయ్య తెలిపారు.

లోపల చదువుకుంటున్న చిన్నారులు

సౌకర్యాలు ఇలా.. విద్యార్థుల చదవడానికి అనుకూలమైన లైటింగ్, ఫ్యాన్లు, ఎక్కువసేపు చదవడానికి వీలుగా కుర్చీలు, వైఫై, తాగునీటి వసతి, విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరు మరుగుదొడ్లు, 11 ఏసీలు, సీసీ కెమెరాలు ఉన్నాయి. 100 మందికి సరిపడే రెండు సెమినార్ హాళ్లు నిర్మించారు.

★ పై అంతస్తులో ప్రభుత్వ పోటీ పరీక్షలు, ఆధ్యాత్మిక, ప్రముఖుల జీవిత చరిత్రలు, నవలలు తదితర గ్రంథాలు అందుబాటులో ఉంచారు. చిన్నపిల్లలకు 3 వేలు, ప్రభుత్వ ఉద్యోగార్థుల కోసం 10 వేలు, మహిళలకు 18 వేల పుస్తకాలు ఇక్కడ ఉన్నాయి. రూ.100 డిపాజిట్ చేసి సభ్యత్వం తీసుకోవచ్చు. 14 రోజులకు కావాల్సిన పుస్తకాన్ని ఇంటికి తీసుకొని వెళ్లవచ్చు.

డిజిటల్ లైబ్రరీ: ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు 20 కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. హాల్‌టికెట్లు, స్టడీ మెటీరియల్స్ ఇక్కడి నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

అదనపు సమయం.. ప్రతిరోజు సుమారు 70 మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతుంటారని, వారి కోసం రాత్రి 11 గంటల వరకు చదువుకునే వీలుకల్పించామని, కాపలాదారుడిని భద్రతగా ఉంచామని గ్రంథాలయాధికారి సీతారామయ్య తెలిపారు.

ఆహ్లాదం పంచేలా.. ఆసక్తి పెంచేలా.. చిన్నారులకు చెస్, క్యారమ్స్, డ్రాయింగ్, ఫజిల్ గేమ్స్, బొమ్మల పుస్తకాలు అందుబాటులో ఉంచారు. ఆదివారం 'చదవడం మాకిష్టం' నిర్వహిస్తున్నారు. విశ్రాంత ఉద్యోగులు వారి విజ్ఞానాన్ని పిల్లలకు పంచుతున్నారు.

అప్పాపురం కాలువపై వంతెన నిర్మాణం

రూ.89 లక్షల నిధులు మంజూరు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: వంగిపురం వద్ద అప్పాపురం కాలువపై 27.150 కిలోమీటరు వద్ద సింగిల్ లైన్ వంతెన నిర్మాణానికి రూ.89 లక్షల నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జీవో జారీ చేసింది. ఈ కాలువ ద్వారా పొన్నూరు నియోజకవర్గం నుంచి కాకుమాను మండలానికి సాగు నీరు చేరాల్సి ఉంది. ఈ క్రమంలో వంగిపురం వద్ద దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ వంతెన దెబ్బతింది. కాలువలో పూడిక తీసేందుకు వీలు లేకుండా పోయింది. దీంతో శివారు భూములకు సాగు నీరు అందని పరిస్థితి ఏర్పడింది. అధిక వర్షాలు, వరదల సమయంలో పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వంతెన నిర్మించాలని ఎప్పటి నుంచో ఈ ప్రాంత వాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సమస్యను ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సహకారంతో అప్పాపురం కాలువ డీసీ ఛైర్మన్ ఎన్. సునీల్ చౌదరి, రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేలకు నిధులు మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కృష్ణానదిలో చినజీయర్‌స్వామి, పండితుల ప్రత్యేక పూజలు

లక్ష్మీ వల్లభాయ.. శ్రీవేంకటేశాయ..

తాడేపల్లి, న్యూస్‌టుడే: సీతానగరం కొండపై విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. బుధవారం చినజీయర్‌స్వామి ఆధ్వర్యంలో శ్రీవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. తొలుత స్వామివారికి తిరుమంజన సేవ నిర్వహించి..ఊరేగింపుగా కృష్ణానది వద్దకు తోడ్కొనివెళ్లారు. వేదపండితులు అర్చకులతో కలసి జీయర్‌స్వామి అవభృత స్నానం ఆచరించారు. అనంతరం స్వామివారికి నదిలో చక్రస్నానం నిర్వహించారు. అనంతరం కృష్ణమ్మకు చీర, పసుపు, కుంకాలను సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అధికారుల విందు.. కౌన్సిలర్లకు పసందు!

రూ.2 లక్షల సొంత నిధులతో భోజనాలు పెట్టిన అధికారులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: జిల్లాలో ఏకైక సెలక్షన్ గ్రేడు మున్సిపాలిటీ తెనాలి బడ్జెట్ సమావేశం బుధవారం కౌన్సిల్ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు పాలకవర్గానికి, ఇతర కౌన్సిలర్లకు సొంతంగా నిధులు వెచ్చించి మాంసం, శాఖాహార విందు ఇవ్వడం చర్చనీయాంశమైంది. ఈ విందుకు రావాలని తనకు ఆహ్వానం అందలేదని, ఎందుకు ముందు చెప్పలేదని 15వ వార్డు కౌన్సిలర్, మాజీ వైస్‌ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు సమావేశంలో ప్రశ్నించడంతో ఈ ఘటన వెలుగుచూసింది. ఇది గౌరవంతో చేసుకునే కార్యక్రమమని చర్చ వద్దని ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక బదులివ్వడంతో సద్దుమణిగింది. ఎట్టకేలకు కమిషనర్ రామ అప్పలనాయుడు విందుకు అందరూ రావాలని ఆహ్వానించారు. ఇదిలా ఉంటే ఈ విందుకు రూ.2 లక్షల పైగా సొంత నిధులను అధికారులు వెచ్చించటం ముడుపులు ఇచ్చి పుచ్చుకునే ధోరణికి నిదర్శనంగా నిలిచిందని కొందరు సిబ్బంది వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ విందును ఒకరిద్దరు అధికారులు వ్యతిరేకించినా కీలక అధికారి జోక్యం చేసుకుని పట్టుబట్టి మరీ ఏర్పాటు చేయించారని తెలిసింది. ఇప్పటికే పలు అభివృద్ధి పనులు, ఇతర టెండర్లు అనుకూల గుత్తేదార్లకు వచ్చేలా చేసినందుకు కౌన్సిలర్లు, అధికారుల మధ్య రూ.లక్షల్లో ముడుపులు చేతులు మారుతున్నట్లు జనం బాహాటంగానే చెప్పుకోవటం గమనార్హం.

DELHI PUBLIC SCHOOL
AMARAVATI
[Under the Aegis of the Delhi Public School Society, New Delhi]
[Affiliated to CBSE, New Delhi] Affiliation No: 130628 School No: 56298

WALK-IN INTERVIEWS FOR TEACHING & NON-TEACHING STAFF REQUIRED FOR 2026-27 — *Attractive Salaries are Offered!*

NTT	Graduation with NTT / Montessori Training
PRT	(Maths, English, Social Science, Hindi, EVS) Graduation with B. Ed. & 3+ Years of Experience
TGT	(Telugu, Social Science, Maths, Chemistry, Hindi, Science, Physics Biology, English, Computer Science & French) Graduation / Post Graduation with B.Ed. & 3+ Years of Experience
PGT	(Physics, Chemistry, Maths, Biology, Economics, English, Accountancy Business Studies, and Legal Studies) Post Graduation with B.Ed. & 3+ Years of Experience
TECHNOLOGY TRAINERS	AI & Robotics Bachelor's Degree with Experience in the field of Robotics
SPECIAL EDUCATOR	Graduation / Post Graduation with B.Ed. (Special Education)
COUNSELLOR	Graduation / Post Graduation with B.Ed. & 3+ Years of Counselling Experience
FRONT OFFICE EXECUTIVE	Graduation with excellent English Communication Skills, Computer Literacy with Work Experience
ART TEACHER	Art Teacher with 3+ years of experience and a BFA/BVA, B.Ed. in Fine Arts, or Art Teacher Diploma (ATD).
FRENCH TEACHER	Graduate / Post Graduate with Diploma in French – B2 level with 3+ years of experience

Get Your Updated CV Along With Relevant Documents And Latest Passport Size Photograph For Walk In Interview.
Venue: DPS Amaravati Campus, Guntur | Date: Sunday, 01 Feb 2026
Time: 9:00 am to 3:00 pm | Reporting Time: 09:00 am
+91 91218 42444, +91 91218 45444 | www.dpsamaravati.com

(c) eenadu

జోన్‌లో 64 బార్‌లకు దరఖాస్తుల స్వీకరణ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 64 బార్‌లకు లైసెన్సుల జారీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఎక్సైజ్ శాఖ గుంటూరు జోన్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గుంటూరు మున్సిపల్ పరిధిలో 26, మంగళగిరి-తాడేపల్లి పరిధిలో 6, తెనాలి మున్సిపాలిటీలో 9, పొన్నూరు మున్సిపాలిటీలో 1, పల్నాడు జిల్లా నరసరావుపేట మున్సిపాలిటీలో 7, చిలకలూరిపేటలో 5, పిడుగురాళ్లలో 4, మాచర్లలో 3, వినుకొండలో 3 బార్‌లకు దరఖాస్తు చేయొచ్చన్నారు. లైసెన్సు ఫీజు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ. 75 లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో రూ. 55 లక్షలుగా నిర్ణయించారని తెలిపారు. దరఖాస్తు రుసుం రూ. 5 లక్షలు (నాన్ రిఫండ్). ఒక్కో బార్‌కు కనీసం నాలుగు దరఖాస్తులు నమోదైతేనే లాటరీకి అర్హత ఉంటుందన్నారు. ఫిబ్రవరి 4న సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్‌తోపాటు ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లలో దరఖాస్తు ఇవ్వొచ్చని చెప్పారు. ఫిబ్రవరి 5న ఉదయం కలెక్టర్ కార్యాలయంలో లాటరీ తీస్తామని చెప్పారు. గతంలో డిపో నుంచి కొనుగోలు చేసిన మద్యంపై వసూలు చేసే 15 శాతం అడిషనల్ రిటైల్ ఎక్సైజ్ టాక్స్ (ఏఆర్ఈటీ)ను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. సమావేశంలో ఈఎస్ అరుణకుమారి, ఏఈఎస్ మారయ్యబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, ఈఎస్ అరుణకుమారి, ఏఈఎస్ మారయ్యబాబు

మాజీ ఎంపీ నందిగం సురేష్ నుంచి ప్రాణహాని

★ ఇచ్చిన డబ్బులు అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారు

★ సమీప బంధువు జగదీష్ ఆవేదన

ఈనాడు-అమరావతి, తుళ్లూరు, న్యూస్‌టుడే: మాజీ ఎంపీ నందిగం సురేష్, అతని భార్య నుంచి తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆయన సమీప బంధువు జగదీష్ సెల్ఫీవీడియోను, లేఖను విడుదల చేయడం సామాజిక మాధ్యమాల్లో సంచలనమైంది. రాజధాని పరిధిలోని ఉద్దండరాయునిపాలెం గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు ప్రాతూరి జగదీష్ వాటిని సోషల్ మీడియా వేదికగా, బుధవారం ఒక బహిరంగ లేఖను విడుదల చేశారు. తనతోపాటు తన కుటుంబ సభ్యులు ఎవరైనా ప్రాణాలు కోల్పోతే దానికి బాధ్యులు నందిగం సురేష్ అని, తన లేఖను మరణ వాంగ్మూలంగా భావించాలని పేర్కొన్నారు. 2019 ఎన్నికల సమయంలో సురేష్‌కు కొంత డబ్బు అప్పుగా ఇచ్చానని, ఆ సొమ్మును తిరిగి ఇమ్మన్నందుకు ఏడాది నుంచి చంపుతానని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. అతని అనుచరులు కార్లలో వెంబడిస్తున్నారని, ఎప్పటికైనా చంపుతానంటూ సురేష్ భయానక వాతావరణం సృష్టిస్తున్నారన్నారు. 'నన్ను హత్య చేసి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారు. నేనూ వైకాపా నాయకుడినే. వేరే పార్టీ కాదు. నందిగం సురేష్ నన్ను వ్యతిరేకించినంత మాత్రాన వేరే పార్టీ వ్యక్తిని ఎలా అవుతాను. జగన్ మీద ఉన్న అభిమానంతో మాత్రమే అతనికి డబ్బులు ఇచ్చాను. అతని కోసం పనిచేశాను. నందిగం సురేష్ నా కుటుంబసభ్యులపై అసభ్యంగా మాట్లాడుతూ బెదిరింపులకు దిగుతున్నారు. డబ్బులు ఎగ్గొట్టడమే కాకుండా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా లైవ్‌లోకి వస్తే అన్ని విషయాలు చర్చించడానికి సిద్ధంగా ఉన్నా'నని సవాల్ విసిరారు. నీ వెంట తిరిగే 20 మందిని పిలిచి మాట్లాడితే ఎవరేంటో తెలుస్తుంది. 8వ తరగతి చదివిన నీవే అంతవరకు వెళ్తే ఎంఫార్మసీ చదివిన తానెంతవరకు వెళ్లాలని.. జగదీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు రాకపోవడంతో కేసు నమోదు కాలేదు.

నీట్‌లో 186వ ర్యాంకు

డాక్టర్ లోకేశ్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: నీట్ సూపర్ స్పెషాలిటీలో తెనాలికి చెందిన డాక్టర్ జవ్వాజి లోకేశ్ జాతీయ స్థాయిలో 186వ ర్యాంకు సాధించారు. తెనాలికి చెందిన డాక్టర్ జవ్వాజి కోటి నాగయ్య, డాక్టర్ లక్ష్మీ దంపతుల కుమారుడైన లోకేశ్ కర్ణాటకలోని కోలార్‌లో ఎంబీబీఎస్‌లో సర్జరీ, బయోకెమ్ విభాగాల్లో రెండు బంగారు పతకాలతో 2020లో పూర్తి చేశారు. అనంతరం విజయవాడ సిద్ధార్థ మెడికల్ కళాశాల్లో ఎం.ఎస్ (జనరల్) పట్టాను అత్యుత్తమ ప్రదర్శనతో బంగారు పతకాన్ని 2025లో అందుకున్నారు. ఇప్పుడు నీట్‌లో తొలి ప్రయత్నంలోనే జాతీయ స్థాయిలో సత్తా చాటారు. సర్జికల్ గ్యాస్ట్రో విభాగంలో సూపర్ స్పెషాలిటీ చేయాలన్న తన కల నెరవేరనుందని, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తగిన కార్యాచరణతోనే ఇదంతా సాధ్యపడిందని డాక్టర్ లోకేశ్ పేర్కొన్నారు.

పశువుల బీమా.. పాడి రైతుకు ధీమా

రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న పశువుల బీమా పథకం పాడి రైతులను అవసరమైన సమయంలో ఆదుకుంటోంది. ఇటీవల అంతుపట్టని వ్యాధులు, విద్యుదాఘాతాలు, చెరువులు, నదీ జలాల్లో పశువులు మునిగి చనిపోవడం వంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఆసరాగా ఉంటున్న పాడి పశువు మృతితో పోషకులు జీవనోపాధి కోల్పోతున్నారు. ఆయా సమస్యలకు బీమా పథకంలో చేరడం ఒక్కటే పరిష్కార మార్గమని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు సాంబశివరావు సూచిస్తున్నారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే. ☛ 80 శాతం రాయితీపై గేదెలు, ఆవులకు పథకం అమలు చేస్తారు. ☛ ఎస్సీ, ఎస్టీ, దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు వర్తిస్తుంది. ☛ ఒకసారి బీమా చెల్లిస్తే మూడేళ్లపాటు అమల్లో ఉంటుంది. ☛ పశువుకు చెవి పోగు వేయించి బీమా నమోదు చేసుకోవాలి. ☛ పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రం, సమీప పశు వైద్యశాలలో సంప్రదించాలి. **- చేబ్రోలు, న్యూస్‌టుడే**

లబ్ధి పొందాలంటే అన్నదాతలు చెల్లించాల్సిన నగదు వివరాలు (రూ.ల్లో)

పశువు బీమా	ప్రీమియం సొమ్ము	ప్రభుత్వ రాయితీ	రైతు వాటా (పన్నులతో కలిపి)
15,000	960	816	149
30,000	1920	1632	298
40,000	2560	1632	961
50,000	3200	1632	1624
75,000	4800	1632	3280
1,00,000	6400	1632	4937

మొక్కజొన్నలో జింక్ లోపం నివారణ ఇలా..

మొక్కజొన్నలో జింక్ లోపం నివారణ చర్యలను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు రామకోటేశ్వరి సూచించారు. మొక్కజొన్న పైరు 20 నుంచి 25 రోజుల దశలో మొక్క పైనుంచి రెండు, మూడు ఆకుల మొదలు భాగంలో ఈ లక్షణాలు కనిపిస్తాయి. ఆకు ఈనె మధ్య భాగాలు పాలిపోయి పసుపు, తెలుపు రంగుగా మారతాయి. కణువులు మధ్య దూరం తగ్గిపోవడంతో మొక్కలు చిన్నవిగా అవుతాయి. మొక్కలు ఎదుగుదల లేకపోవడంతో దిగుబడులపై ప్రభావం చూపుతాయి. మొక్కల్లో కొత్తగా వచ్చిన ఆకులకు జింక్ సరిగా అందకపోవడంతో అవి తెల్లగా మారతాయి. జింక్ లోప నివారణకు క్రమం తప్పకుండా సేంద్రియ ఎరువులు వాడాలి. 2 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను ఒక లీటరు నీటిలో కలిపి 4 నుంచి 5 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయలి. **- పొన్నూరు, న్యూస్‌టుడే**

బీర సాగులో మెలకువలు, సస్యరక్షణ చర్యలు

బీర సాగు లాభదాయకమని, నీటి వసతిని ఉపయోగించుకుని కొద్దిపాటి భూమిలో సాగుచేసి అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానశాఖాధికారి శ్రీనిత్య తెలిపారు. నల్లరేగడి, సేంద్రియ ఎరువు సమృద్ధిగా ఉన్న నేలలు అనుకూలం. హెక్టారుకు 5 నుంచి 7 కిలోల విత్తనం అవసరం. మొక్కల మధ్య 1.5 నుంచి 3 మీటర్ల దూరం ఉండాలి. బారులు 60 నుంచి 120 సెం.మీ ఉండాలి. విత్తిన 20 రోజుల తర్వాత మొదటి కలుపు తీయాలి. అనంతరం 35 నుంచి 45 రోజులలోపు మరోసారి తీయాలి. నాటిన 60 రోజుల తర్వాత పంట చేతికొస్తుంది. ఎకరాకు 5 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.



సస్యరక్షణ చర్యలు: చలికాలంలో బీర తోటలను బూజు, లీఫ్‌బ్లైట్స్ తెగుళ్లు ఆశిస్తాయి. వీటి నివారణకు అమిస్టార్ టాప్ మి.లీ. లీటరు నీటిలో లేదా శాఫ్ పొడి మందు 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి మొక్కలు తడిసేలా పిచికారీ చేయాలి. ఆకు పురుగు నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. రసం పీల్చే పురుగు నివారణకు థయోమిథాక్సిన్ 0.3 మి.లీ లీటరు నీటిలో కలిపి 15 రోజులకోసారి పిచికారీ చేయాలి. **- కొల్లిపర, న్యూస్‌టుడే**

పొద చిక్కుడు సేద్యానికి సూచనలు

ఘంటసాల, న్యూస్‌టుడే: పొద చిక్కుడు సాగుకు ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త వి.మంజువాణి సూచనలు చేశారు. పొద చిక్కుడు అర్కజయ రకం విత్తిన 50- 60 రోజులకు కోతకు వస్తుంది. నేలను పదును వచ్చే వరకు 4- 5 సార్లు దుక్కి దున్ని చదును చేయాలి. విత్తే ముందు కిలో విత్తనానికి గ్రాము కార్బండిజమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. నైట్రోజన్‌ను స్థాపించే రైజోబియం కల్చర్‌తో విత్తనశుద్ధి చేయాలి. (కిలో విత్తనానికి 200 గ్రాముల రైజోబియం కల్చర్ కలపాలి). పొద విత్తన రకాలను ఖరీఫ్‌లో అయితే 60× 30 సెం.మీ., వేసవిలో అయితే 45×15 సెం.మీ. దూరంలో నాటాలి. వేసవిలో జనవరి, ఫిబ్రవరి కాలాల్లో విత్తుకోవచ్చు. ఎకరాకు 16 కిలోలు విత్తవచ్చు. కాయలు లేతగా ఉన్నప్పుడే కోయాలి.

వరి మాగాణుల్లో మినుము, పెసర పంటల్లో పూత, కాయలను మారుకా మచ్చల పురుగు ఆశించి నష్ట పరుస్తోంది. నివారణకు ఏం చేయాలి? – వెంకటేశ్వర్లు, పెదరావూరు, తెనాలి మండలం.

శాస్త్రవేత్త సలహా: జిల్లాలో మినుము, పెసర పంటలను 15 వేల నుంచి 20 వేల ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. ఈ పంటలు ప్రస్తుతం పూత, కాయ దశలో ఉన్నాయి. మారుకా మచ్చల పురుగు పూతలు, మొగ్గలను గూడుగా చేసి గూడు లోపల ఉండి పూత, మొగ్గ, కాయలను తినేయడం వలన దిగుబడి తగ్గుతుంది. దీని నివారణకు రైతులు ఈ చర్యలు తీసుకోవాలి. ★ పంటలు మొగ్గ దశలో ఉన్నప్పుడు 5 శాతం వేప గింజల కషాయం లేదా అజాడిరాక్టిన్ 10000 పీపీఎం అయితే ఎకరానికి 200 మి.లీ. లేదా 10000 కంటే తక్కువ అయితే 400 మి.లీ. పిచికారీ చేయాలి. ★ ఒకవేళ మొగ్గ దశలో వేప మందును పిచికారీ చేయకపోతే ఎకరానికి ట్రేసర 60 మి.లీ. లేదా కరాటే 200 మి.లీ. లేదా ఫ్లూబెండమైడ్ 40 మి.లీ. లేదా ప్రొక్లెమ్ 80 గ్రా లేదా రిమాను 200 మి.లీ.తోపాటు పైన చెప్పిన వేప మందును కలిపి పిచికారీ చేసుకోవాలి. ఉద్ధృతి బట్టి వారం రోజుల వ్యవధిలో పైన పేర్కొన్న మందులను మరోసారి పిచికారీ చేయాలి. ★ ఒక ఎకరానికి కోరాజెన్ 60 మి.లీ. లేదా ఫేమ్ 40 మి.లీ. లేదా ప్రొక్లెమ్ లేదా నోవాలురాన్ 200 మి.లీ.తోపాటు పైన చెప్పిన వేప మందును కలిపి పిచికారీ చేసుకోవాలి. ★ కాయ దశలో కూడా ఈ పురుగు ఆశించినట్లయితే పైన పేర్కొన్న పురుగు మందులను పిచికారీ చేసుకోవాలి.

మారుకా మచ్చల పురుగు

-డాక్టర్ ఎం.నగేష్, ఆంగ్రూ ఏరువాక కేంద్రం సమన్వయకర్త – జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సేవలు ఆదర్శనీయం

డాక్టర్ గోపాలకృష్ణ గోఖలేను సత్కరిస్తున్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: జింకానా సభ్యుల సహకారంతో అభివృద్ధి చెందిన గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల రాష్ట్రంలోని ఇతర కళాశాలలకు రోల్‌మోడల్‌గా నిలిచిందని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. వైద్యకళాశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సభలో పద్మశ్రీ అవార్డులు అందుకున్న వైద్యులను సన్మానించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కామినేని మాట్లాడుతూ.. ఇక్కడ చదివిన విద్యార్థులు కళాశాల, ఆసుపత్రి అభివృద్ధికి రూ.కోట్ల నిధుల ఆర్థిక సహాయం అందించడంతోపాటు తమ విలువైన సమయం కేటాయించడం అభినందనీయమన్నారు. కళాశాలపై ప్రేమతో పలు దేశాల నుంచి జింకానా సభ్యులు ఇక్కడకు రావడం గొప్ప విషయమన్నారు. ఇక్కడ చదివిన ఎనిమిది మంది వైద్యులు పద్మశ్రీ పురస్కారాలు అందుకోవడం వారి ప్రతిభకు నిదర్శనమని ప్రశంసించారు. మరో అతిథి పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులు జింకానా సభ్యులను ఆదర్శంగా తీసుకుని కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఇటీవల కాలంలో పిల్లల్లో ఆటిజమ్ కేసులు పెరిగాయని, చికిత్స అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణుల కొరత ఉందని చెప్పారు. ప్రైవేటు సెక్టార్‌లో ఉన్న వైద్య నిపుణులు వారికి సేవలందించాలని సూచించారు. ఈ కళాశాలలో చదివి పద్మశ్రీ అవార్డులు అందుకున్న వైద్యులు నాయుడమ్మ, గోపీచంద్, ప్రసాదరావు, గోపాలకృష్ణ గోఖలేలను ఘనంగా సత్కరించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎండోమెంట్ అవార్డులు అందజేశారు. ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ, జింకానా ప్రతినిధులు డాక్టర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ రామరాజు, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆఫీస్ చిరునామా : జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీ నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన రిజిస్టర్డు ఆఫీసును మరియు శాఖా కార్యాలయాన్ని గుంటూరు-1 వద్ద కలిగి, నాన్ - బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు/హామీదార్లు/ దిగువ తెలుపబడినవారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదార్లు/తనఖా రుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిపిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది
Loan A/c No.: GUNBRTF1812310008	ఋణ మొత్తం	తేది.10.01.2026 నాటికి బకాయి మొత్తం
1. సూరగాని రవి కుమార్, తండ్రి : శ్రీనివాసరావు, డి.నెం.1-55, 2-1 నుండి 3-55, కొత్తూరు, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా - 522501. 2. సూరగాని వెంకట శేష కుమారి, భర్త : రవి కుమార్, డి.నెం.1-55, 2-1 నుండి 3-55, కొత్తూరు, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా - 522501. 3. పులి శ్రీనివాసరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం.13-7-11, 6వ లైన్, గుంటూరు వారి తోట, బస్ స్టాండ్ ఎదురుగా, గుంటూరు - 522001.	31.03.2021 రూ. 25,00,000/-	10.01.2026 రూ.46,25,232/- (అక్షరాల నలభై ఆరు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి షెడ్యూల్లు వివరములు : సూరగాని రవి కుమార్ గారికి చెందిన ఆస్తి : ఐటమ్ నెం.1: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్ డిస్ట్రిక్ట్, నూజివీడు మండలం, నూజివీడు మున్సిపల్ పరిధి, నూజివీడు పట్టణం, ఆర్.ఎస్.నెం.206లో మొత్తం ఎకరాలు 2.12 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న భూమిని, AP CRDA వారు L.P.No.29/2017/VJA, ఫైల్ నెం.CRDA-12023(35)/7/2017 ద్వారా ఆమోదించిన లే అవుట్ ప్రకారం ప్లాట్లుగా విభజించబడినది. అందులో భాగంగా డోర్ నెం.23-231/28 సమీపంలో, ప్లాట్ నెం.45కు చెందిన 326.88 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ ఇంటి స్థలం. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.46 లోని స్థలం - 68 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.44 లోని స్థలం - 45 అ॥లు, పడమర : 40 అ॥ల వెడల్పు గల రోడ్డు - 62.9 అ॥లు, ఉత్తరం : 100 అ॥ల వెడల్పు గల రోడ్డు - 45.4 అ॥లు.,

ఐటమ్ నెం.2: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్ డిస్ట్రిక్ట్, నూజివీడు మండలం, నూజివీడు మున్సిపల్ పరిధి, నూజివీడు పట్టణం, ఆర్.ఎస్.నెం.206లో మొత్తం ఎకరాలు 2.12 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న భూమిని, AP CRDA వారు L.P.No.29/2017/VJA, ఫైల్ నెం.CRDA-12023(35)/7/2017 ద్వారా ఆమోదించిన లే అవుట్ ప్రకారం ప్లాట్లుగా విభజించబడినది. అందులో భాగంగా డోర్ నెం.23-231/28 సమీపంలో, ప్లాట్ నెం.46కు చెందిన 353.13 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ ఇంటి స్థలం. హద్దులు: తూర్పు : 40 అ॥ల వెడల్పు గల రోడ్డు - 73.3 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.47 లోని స్థలం - 45 అ॥లు, పడమర : ప్లాట్ నెం.45 లోని స్థలం - 68 అ॥లు, ఉత్తరం : 100 అ॥ల వెడల్పు గల రోడ్డు - 45.4 అ॥లు.,

ఐటమ్ నెం.3: కృష్ణాజిల్లా, నూజివీడు సబ్ డిస్ట్రిక్ట్, నూజివీడు మండలం, నూజివీడు మున్సిపల్ పరిధి, నూజివీడు పట్టణం, ఆర్.ఎస్.నెం.206లో మొత్తం ఎకరాలు 2.12 సెంట్లు విస్తీర్ణంలో ఉన్న భూమిని, AP CRDA వారు L.P.No.29/2017/VJA, ఫైల్ నెం.CRDA-12023(35)/7/2017 ద్వారా ఆమోదించిన లే అవుట్ ప్రకారం ప్లాట్లుగా విభజించబడినది. అందులో భాగంగా డోర్ నెం.23-231/28 సమీపంలో, ప్లాట్ నెం.54కు చెందిన 304.60 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ ఇంటి స్థలం. హద్దులు: తూర్పు : ల్యాండ్ సీలింగ్ ల్యాండ్ - 54.6 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.53 లోని స్థలం - 51.9 అ॥లు, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు - 47.11 అ॥లు, ఉత్తరం : 100 అ॥ల వెడల్పు గల రోడ్డు - 56 అ॥లు.,

పైన పేర్కొన్న మూడు ఐటమ్‌లు మొత్తం కలిపి 984.61 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలం మాత్రమే, అది ప్లాట్ నెం.లు 45, 46 మరియు 54లకు చెందినది. (ఈ ఆస్తి నూజివీడు ఎస్.ఆర్.ఓ పరిధిలోని డాక్యుమెంట్ నెం.7334/2015లోని భాగానికి సంబంధించినది)

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి గ్యారంటార్ల (వర్తించినచోట)కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ రుణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : గుంటూరు | అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అలా చెబితే.. ఇలా చేశారు!

దరఖాస్తు చూపుతున్న లక్ష్మి

పొన్నూరు, న్యూస్‌టుడే: రేషన్ కార్డులో తల్లితోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. పొరుగు రాష్ట్రంలో స్థిరపడ్డ పెద్ద కుమారుడు పేరును రేషన్ కార్డులో తొలగించమని తల్లి దరఖాస్తు చేస్తే.. పౌరసరఫరాల శాఖ అధికారులు ఆయన పేరు తొలగించకుండా తల్లి, చిన్న కుమారుడు పేర్లు తొలగించారు. ఈ ఘటన పొన్నూరు పట్టణ 11వ వార్డులో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే ప్రత్తిపాటి లక్ష్మి, చిన్న కుమారుడు సురేష్ పొన్నూరులో జీవనం కొనసాగిస్తున్నారు. ఆమె పెద్ద కుమారుడు వెంకటేశ్వరరావు హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పాటుచేసుకున్నారు. డిసెంబరు 30న లక్ష్మి వార్డు సచివాలయానికి వెళ్లి రేషన్ కార్డులో ఉన్న వెంకటేశ్వరరావు పేరును తొలగించమని దరఖాస్తు చేశారు. అధికారులు ఆమె దరఖాస్తును పూర్తిగా పరిశీలించకుండా లక్ష్మి, సురేష్ పేర్లను తొలగించి కార్డు వెంకటేశ్వరావు పేరు మీద ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సురేష్‌కు అనుమానం వచ్చి పరిశీలించగా విషయం బయటపడింది. సురేష్ పౌరసరఫరా శాఖాధికారులను కలిసి ఫిర్యాదు చేస్తే సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేయమన్నారు. సచివాలయానికి వెళ్లగా వెబ్‌సైట్ అందుబాటులో లేదని సిబ్బంది చెప్పడంతో సురేష్ నిరాశగా వెనుదిరిగాడు. అధికారులు చేసిన తప్పిదం వల్ల అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, రిటైల్ ధర - 170, చికెన్ విత్‌స్కిన్ - 247, చికెన్ స్కిన్‌లెస్ - 281.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 158, 167, 178 చికెన్ విత్ స్కిన్ - 306 చికెన్ స్కిన్‌లెస్ - 316.

వ్యవసాయ ఎగ్జిబిషన్ ప్రారంభం నేడు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: అఖిల భారత కిసాన్ సభ జాతీయ సమావేశాల సందర్భంగా ఈనెల 29న వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వ్యవసాయ ఎగ్జిబిషన్ ప్రారంభమవుతుందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ తెలిపారు. బ్రాడీపేటలోని కార్యాలయంలో మీడియాతో బుధవారం మాట్లాడారు.

ఎం ఫార్మసీ ఫలితాల విడుదల

ఏఎన్‌యూ: ఏఎన్ యూ పరిధిలోని ఫార్మసీ కళాశాలల్లో ఎం ఫార్మసీ 3, 4 సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ బుధవారం విడుదల చేశారు. రెండు సెమిస్టర్లు కలిపి 395 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నమీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును.(స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph : 8142292071.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్కం. ✆ 9050130793.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

60అ॥ రోడ్డుని ఆనుకుని 4ఎ॥ గన్నవరం ఎయిర్‌పోర్టు నుండి 12KM ఇండస్ట్రియల్ జోన్ వీరపనేని గూడెంకి 1KM 4ఎకరాలు 5కోట్లు. ✆ 83175 28192.

గుంటూరు సిటీ, విత్ LRS 1500 చ॥గ॥, E/F, 2 ప్లాట్స్ సేల్, గోరంట్ల, ఆదిత్రి యెల్లోరా ప్రక్కన, శిల్పారామంకు 1 KM. గ॥ 16000. 87908 94569.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

JOBS

Wanted Office Admins, Drivers, Field Officers for Yellow Intelligence, Cherukupally Mdl, Work Location @ Dehradun. Salary: 25,000 + Accomodation. 63020 25305.

Kesava Techno hub hearing Marketing Executive Qul: Degree, 1 to 2 Years Sales & Marketing Exp, Sal: 13k - 18k, GNT. 8712126699.

నరసరావుపేటలో ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ టీచర్స్ టీమ్ లీడర్స్ టెలికాలర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి. సెల్: 77020 22906.

ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గుంటూరు నందు పనిచేయుటకు ఇంటర్ విద్యార్హతో వివాహిత స్త్రీలకు మార్కెటింగ్ మరియు ఆఫీసు జాబు చేయుటకు పోస్టులు కలవు. ✆ 90309 93895, 86396 89939.

ప్రణవ్ హోండా, తెనాలి షోరూమ్‌కు సేల్స్ మేనేజర్; సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Tally తెలిసిన కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F) కావలెను. ✆ 98662 32474.

గుంటూరు నారాకోడూరు ప్రముఖ కంపెనీ, So, సెక్యూరిటీ గార్డ్స్, 8 గ॥ శాలరీ 14000-10000, 4Wk, ఫోన్ నెంబర్లు 85209 77729, 85209 77759.

గుంటూరులో గల కాలేజి నందు పనిచేయుటకు 25 సంవత్సరాల పైబడిన ఇంటర్, డిగ్రీ చదివిన రెసిడెన్షియల్ లేడి వార్డెన్ కావలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 81224 61164.

SVR ఎలక్ట్రికల్స్ ప్రై.లి. గుంటూరు & జడ్చర్ల బ్రాంచిలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, డిప్లొమో ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, ఐటిఐ హెల్పర్స్, వెల్డర్స్, ఫిట్టర్స్ కావలెను. 91333 55781 (10 AM-5 PM) svrelectricalsgnt@gmail.com.

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. Weekly 5000 to10,000 సంపాదించుకునే అవకాశం. ✆ 99482 38555.

అకౌంట్స్ మేనేజర్ కావలెను. బికాం, 5 సం॥లు అకౌంట్స్‌పై అనుభవం, ఇన్‌కంటాక్స్, GST రిటన్స్ వేయగలిగినవారు kamathamjob@gmail.com కు పంపగలరు.

గుంటూరు శ్రీ మేధ కాలేజినందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన టెలీకాలర్లు (F), హాస్టల్ వార్డెన్స్ (M) మరియు కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. సంప్ర॥ 9032004632.

DRIVERS

లగ్జరీ కార్లు నడిపించగల డ్రైవర్లకు గోల్డెన్ ఛాన్స్! ప్రముఖ సంస్థలో స్థిరమైన ఉద్యోగం, 40 లోపు వయస్సు, 5 సం॥ల అనుభవం, ఆకర్షణీయమైన జీతం, గుంటూరు పరిసర ప్రాంతాలవారికే ప్రాధాన్యత. ఫో: 7075476853.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

(c) eenadu

తెనాలి
•తెనాలి •పొన్నూరు

వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: సువర్చలా సమేత పంచముఖ ఆంజనేయస్వామి వార్షిక

పూజలు చేస్తున్న అర్చకులు

బ్రహ్మోత్సవాలు బుధవారం పట్టణ షరాబ్ బజార్‌లోని ఆలయంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు స్వామి వారిని పెండ్లికుమారుడిని చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం భక్తిశ్రద్ధలతో చేశారు. ఏడు రోజుల పాటు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ఈవో హరిప్రసాద్ కోరారు.

నాయకత్వ లక్షణాలపై కార్యశాల

తెనాలి టౌన్: తెనాలి జేఎంజే మహిళా కళాశాలలో బుధవారం వాణిజ్య శాస్త్ర, కంప్యూటర్ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నాయకత్వ లక్షణాలపై కార్యశాలను నిర్వహించారు. అమెరికాలో ఐటీ నిపుణుడిగా విధులు నిర్వహిస్తున్న సుమన్ హాజరై మాట్లాడారు. కరస్పాండెంట్ సిస్టర్ థెరెసమ్మ, ప్రిన్సిపల్ సిస్టర్ శాంత, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ రోజ్లిన్, అధ్యాపకులు పర్యవేక్షించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గుంటూరు ఈగల్ ఎస్సై సునీల్‌బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మామిళ్లపల్లి జడ్పీ హైస్కూల్, పట్టణంలోని నిడుబ్రోలు హైస్కూల్‌లో గుంటూరు ఈగల్ సెల్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేకతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మత్తు పదార్థాల వాడకంతో భవిష్యత్తు నాశనం అవుతోందన్నారు. అర్బన్ ఎస్సై లక్ష్మి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

తెనాలిటౌన్: ? తెనాలి పట్టణ పినపాడు ఐదు చెట్ల బజారు, నాజరుపేట బొమ్మదేవర వారి వీధిలో చెట్లకొమ్మలు, నిర్మాణ వ్యర్థాలతో కాలువలు మూసుకుపోతున్నాయి. **- పినపాడు, నాజరుపేట స్థానికులు** ✔ వ్యర్థాలను తరలిస్తాం. **- రామఅప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్** ? జగ్గడిగుంటపాలెం కేంద్రీయ విద్యాలయం ప్రధాన రోడ్డులో కల్వర్టు వద్ద మురుగు పారడం లేదు. **- రమణ, జగ్గడిగుంటపాలెం** ✔ పూడిక తీయిస్తాం. **- ఏ.దీప్తి, ఎంపీడీవో** - పొన్నూరు, న్యూస్‌టుడే

? పొన్నూరు పట్టణ పరిధిలోని క్యాబిన్‌పేటలో వీధి దీపం వెలగడం లేదు. రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్నాం. **- పి.రాంబాబు, క్యాబిన్‌పేట.** ✔ మరమ్మతులు చేయిస్తాం. **- షేక్ హసీనా, సహాయ ఇంజినీర్** ? వడ్డిముక్కల రోడ్డులో మూడ్రోజుల నుంచి చెత్తను తొలగించలేదు. **- అబ్రహాం, స్థానికుడు** ✔ **పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి.**

స్పందనకు వందనం: తెనాలి పట్టణ 20వ వార్డులో ఇంటింటి చెత్త సేకరణ సిబ్బంది రావడం లేదని స్థానికులు ఈ నెల 28న మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే తెనాలి టౌన్

★ పట్టణ పరిధిలోని షరాఫ్‌బజారులోని మురుగు నీటి కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. – న్యూస్‌టుడే పొన్నూరు

రక్తదానం ప్రాణ దానంతో సమానం

శిబిరాన్ని ప్రారంభిస్తున్న క్రిష్ణ కిషోర్

పొన్నూరు, న్యూస్‌టుడే: రక్తదానం ప్రాణ దానంతో సమానమని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి ఉపకులపతి కేవీ క్రిష్ణకిషోర్ అన్నారు. బుధవారం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నేటి యువత రక్తదానం చేసే ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పి.ఫణీంద్రబాబు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమించి.. అద్దెలకిచ్చి!

న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)

ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కాపాడాల్సిన అధికారులు చూసీచూడనట్లు ఉంటున్నారనటానికి పట్టణంలో జరిగిన ఆక్రమణలే ఉదాహరణ. రహదారుల పక్క నిర్మించిన భవనాలు నిర్మించుకున్న యజమానులు నిబంధనల ప్రకారం వదిలిన సెట్‌బాక్స్ స్థలాలను ఆక్రమించి వాటిలో దుకాణాలు నిర్మించి అద్దెకిచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. ఆక్రమణదారులను ఖాళీచేయించేందుకు వెళితే రాజకీయ పలుకుబడి ఉపయోగిస్తున్నారు. పాలకవర్గాలు, కౌన్సిలర్లు, రాజకీయ నాయకులకు స్థలాల ఆక్రమణ విషయం తెలుసని వారు సహకరిస్తే కచ్చితంగా తొలగిస్తామని అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి ఇటీవల నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ మాట్లాడకుండా గమ్మున ఉన్నారు. పట్టణంలోని బోసు రోడ్డు, శివాజీ చౌక్, చెంచుపేట, మున్సిపల్ మార్కెట్ ఏరియా, ఐతానగర్, లక్ష్మీనగర్, కొత్తపేట ఏరియాలలో మున్సిపల్, ఇరిగేషన్ శాఖల భూమి ఉంది. మహాత్మాగాంధీ మున్సిపల్ కాంప్లెక్స్, ప్రభుత్వ కార్యాలయాలు, రైతు బజార్ ఉన్న ప్రాంతాల్లో ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయి.

లక్ష్మీనగర్ కాలనీ వద్ద పంట కాలువపై నిర్మించిన రేకుల షెడ్డు

శివాజీచౌక్ కూడలిలో సీసీ రోడ్డు ఆక్రమించిన తోపుడు బండి వ్యాపారి

➡ శివాజీచౌక్ కూడలిలో ఇటీవల సుమారు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు వేశారు. ఈ రోడ్డును తోపుడు బండి వ్యాపారి ఆక్రమించి అమ్మకాలు సాగిస్తున్నాడు. ముడుపులు తీసుకుని అయన్ను కొనసాగిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి.

➡ గాంధీ చౌక్‌లో ఓ యజమాని భవనంలోకి వెళ్లేందుకు లోపలవైపు కట్టాల్సిన మెట్లను బయట మున్సిపాలిటీ కాలువ పక్క ఐరన్‌తో బిగించారు. దీనిపై పురపాలక ఉద్యోగి ప్రశ్నించగా, తాను తను రాజకీయ నేతలతో మాట్లాడుకుని నిర్మించానని చెప్పడంతో కంగుతిన్నారు.

➡ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల రోడ్డు పక్కన వెలిసిన బంకులను తొలగించకుండా పురపాలక ఉద్యోగులకు రాజకీయ నాయకుల నుంచి ఫోన్‌లు రావడం పరిపాటి అయింది.

➡ చెంచుపేట డొంక రోడ్డులో మున్సిపల్ మురుగు కాలువపై బంకులు పెట్టి అద్దెకిచ్చి సొమ్ముచేసుకుంటున్నా కదిలించిన వారు లేరు.

➡ బుర్రిపాలెం రోడ్డు పక్కన పంట కాలువలపై కల్వర్టులు నిర్మించి రేకుల షెడ్డులు వేసి వ్యాపారాలు సాగిస్తున్నారు.

➡ ఐతానగర్ రహదారిపై వెలిసిన ఆక్రమణలతో రోడ్డు ఇరుగ్గా మారింది. మున్సిపల్ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద మున్సిపల్ స్థలం ఆక్రమణ జరిగింది.

రహదారి పనులకు భూమి పూజ

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

చేబ్రోలు, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తోందని చేబ్రోలు మండల తెదేపా అధ్యక్షుడు మైలా రామరాజు అన్నారు. వేజండ్లలో ముస్లింల శ్మశానవాటికకు వెళ్లే మార్గం సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వం నుంచి ఉపాధి హామీ నిధులు రూ.25 లక్షలు మంజూరు చేయించారు. తెదేపా నాయకులు బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ముస్లిం సోదరులు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

దార్శనికుడు నన్నపనేని వెంకట్రావు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: విలువలతో కూడిన రాజకీయాలతో తెనాలి మున్సిపల్ ఛైర్మన్‌గా, పొన్నూరు ఎమ్మెల్యేగా, విద్యావేత్తగా నన్నపనేని వెంకట్రావు అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. నన్నపనేని వెంకట్రావు వర్ధంతి సందర్భంగా బుధవారం తెనాలి సమతావనంలోని ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు. నన్నపనేని సుధాకర్, సుగన, రాజేశ్వరి, ముకుందరావు, సీతారామయ్య, సుబ్బారావు, నాగేశ్వరరావు, సాంబశివరావు తదితరులు ఉన్నారు. అనంతరం స్థానిక వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాలల్లో వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్స్ షీలా, విజయ్ ప్రకాష్, అధ్యాపకులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నన్నపనేని రాజకుమారి, కుటుంబ సభ్యులు, అభిమానులు

కౌన్సిల్ సమావేశం.. సమస్యలపై లేదు సమాధానం!

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి పురపాలక సంఘ సాధారణ, బడ్జెట్ సమావేశం అధికార, ప్రతిపక్ష సభ్యుల నిలదీత, అధికారుల ఎదురుదాడుల మధ్య రసాభాసగా ముగిసింది. బుధవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు కౌన్సిలర్లు కేఎస్ఎం ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించక పిల్లలు ఇబ్బందులు పడుతున్నట్లు కౌన్సిలర్లు చెప్పి వాపోయారు. బుర్రిపాలెం రోడ్డులోని ఆక్రమణలు తొలగించిన చోట మహిళలకు ఉపాధి పేరుతో వ్యాపారాలకు అనుమతించటాన్ని తప్పుపట్టారు. ఈద్గా రోడ్డులో నిర్మాణ పనులు తాత్సారంపై అధికారుల తీరును ఎండగట్టారు. రెండేళ్ల కిందట పనుల అంచనాలు రూ.9లక్షలుకాగా తాజాగా వీటికే రూ.18లక్షలని అధికారులు అంచనాలు తయారు చేయడాన్ని సభ్యులు ప్రశ్నించారు. పెండింగ్ పనులు సత్వరం పూర్తి చేయాలని కోరారు. అనంతరం 2026-27వ సంవత్సరానికి పురపాలిక ఆదాయ వ్యయాలపై ప్రవేశపెట్టిన రూ.94 కోట్ల బడ్జెట్ అంచనాలపై సభ్యులు చర్చించి ఆమోదించారు. సాధారణ నిధులు మున్సిపాలిటీ నిర్వహణకే సరిపోతుంటే వీటితో అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి గుత్తేదార్లను ఇబ్బంది పెట్టడం ఎందుకని సభ్యులు కమిషనర్‌ను ప్రశ్నించారు. మున్సిపాలిటీ నిర్వహణ ఖర్చులో దుబారాను తగ్గించుకోవాలని సూచించారు. అజెండాలోని అంశాలన్నీ సాధారణ నిధులు, ప్రభుత్వ గ్రాంటుతో పిలిచిన అభివృద్ధి పనులేనని గుర్తు చేశారు. ఎందుకిలా చేస్తున్నారని అధికారులను నిలదీశారు. గతంలో రద్దు చేసిన పనులే ఈనెల అజెండాలోనివని కమిషనర్ బదులిచ్చారు. అనేక వార్డుల్లోని కుళాయిలలో నీరు రాక పోటానికి గల కారణాలను గుర్తించేందుకు వార్డు సచివాలయాల ఉద్యోగులు అధ్యయనం చేస్తున్నట్లు వివరించారు. సీఆర్డీఏ నిధులు రూ.35 కోట్లతో ఆటంకాల్లేకుండా మురుగునీరు పారేలా కాలువలు నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశం సందర్భంగా ఇంజినీరింగు, హెల్త్ సెక్షన్ అధికారులు సొంత డబ్బులు సుమారు రూ.2 లక్షలతో కౌన్సిలర్లు ఇతరులకు భోజనం పెట్టించటం పై సమాచారం లేదని కౌన్సిలర్లు ప్రశ్నించారు. సభ్యులు అజెండాలోని 20 అంశాలను, బడ్జెట్ అంచనాలను ఆమోదించినట్లు ఛైర్‌పర్సన్ ప్రకటించి, సమావేశం ముగిసిందని గంట మోగించారు.

వివరాలు వెల్లడిస్తున్న కమిషనర్ రామ అప్పలనాయుడు

నిర్లక్ష్యానికి ఇదే 'సిగ్నల్'

న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ఆంధ్రాప్యారిస్ తెనాలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు 2024 ఫిబ్రవరిలో సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో తెనాలి బోస్ రోడ్డు, పాత ప్రభుత్వ వైద్యశాల రోడ్డు, నెహ్రూ రోడ్డు, నాలుగు వరుసల ప్రధాన రోడ్డు, చెంచుపేట వంటి నిత్యం రద్దీగా ఉండే 8 చోట్ల వీటిని ఏర్పాటుచేశారు. ఇందుకు అప్పట్లో సుమారు రూ.30 లక్షల వరకు వెచ్చించారు. ట్రాఫిక్ సిబ్బందికి ప్రత్యేక జాకెట్లు, పరికరాలు అందించారు. ఘనమైన ప్రారంభోత్సవం తర్వాత నిర్వహణ మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. ఎన్నికల హడావుడి ముగిసిన తర్వాత వాటి గురించి పట్టించుకున్న వారు లేరు. కనీసం ఆ ఆస్తిని కాపాడుకునే పరిస్థితి కూడా లేదు. అనేక సిగ్నల్స్ వద్ద కింది భాగంలోని పెట్టెపైన రేకు ఊడిపోయి విలువైన వస్తువులు రోడ్డుపై పడి ఉంటున్నాయి. వీటిని పక్కాగా వినియోగంలోకి తేవాలంటే 8 సిగ్నల్స్ పాయింట్ల వద్ద కనీసం 16 మంది సిబ్బంది అవసరం. ప్రస్తుతం అంతమంది అందుబాటులో లేకపోవడమూ ట్రాఫిక్ విభాగాన్ని ఇబ్బంది పెడుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

తెనాలి బోస్ రోడ్డులో వెలగకుండా..

అభినందన సత్కారం

తెనాలి టౌన్: కార్యాలయ ఆధునికీకరణ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి అభినందనలు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రం అందుకున్న తెనాలి తహసీల్దార్ గోపాలకృష్ణను తోటి అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రాత్రి జరిగిన ఆత్మీయ వేడుకలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పలువురు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

గంజాయి సరఫరాపై విచారణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: స్వల్ప మొత్తంలో గంజాయి కలిగి ఉన్న ఇద్దరిని బుధవారం తెనాలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారికి ఎక్కడ నుంచి సరకు వచ్చింది తదితర విషయాలపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

అమర్‌బాబుకు అశ్రు నివాళి

మౌనం పాటిస్తున్న కమిషనర్, అధికారులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మరణానంతరం అవయవ దానం చేసిన పినపాడుకు చెందిన పెరుగు అమర్ బాబు ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ బుధవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో తెనాలి పురపాలిక ఛైర్మన్ తాడిబోయిన రాధిక, కౌన్సిలర్లు, కమిషనర్ రామ అప్పలనాయుడు నిమిషం పాటు మౌనం పాటించారు.

ఉర్దూ పుస్తకాల పంపిణీ

ఏఎన్‌యూ: ముంబయి కేఎమ్‌హెచ్ కళాశాల ఉర్దూ విభాగాధిపతి ఆచార్య సాధిక్ నవాబ్ సహర్ బుధవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పర్యటించి, రెక్టార్ ఆచార్య శివరామ్ ప్రసాద్‌తో సమావేశమయ్యారు. ఏఎన్‌యూలోని గ్రంథాలయాన్ని పరిశీలించి.. ఉర్దూ విద్యార్థుల కోసం తాను రచించిన ఏడు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. సాధిక్ నవాబ్‌ను రెక్టార్ శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, లైబ్రేరియన్ ఆచార్య వెంకట్రావు సత్కరించారు.

జూద శిబిరంపై దాడి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: నేలపాడు సమీపంలో జూద శిబిరం నిర్వహిస్తున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, స్థానిక పోలీసులు బుధవారం దాడి చేశారు. నిర్వాహకుడు దేవదానంతో పాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురు పారిపోయారు. రూ.10 వేల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, నాలుగు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు.

పనులు కదలవు.. ప్రమాదాలు వదలవు!

న్యూస్‌టుడే, పెదకాకాని

పెదకాకాని వై జంక్షన్ వద్ద జాతీయ రహదారి పైవంతెన నుంచి గుంటూరు నగరంలోకి ప్రవేశించే మలుపు వద్ద జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు బొమ్మిడాల క్యాన్సర్ ఆసుపత్రి వద్ద గుంటూరు నగరంలోకి రాకపోకలు సాగించేందుకు హైవే అధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి గతంలో రూ.5కోట్లకు పైగా నిధులు కేటాయించారు. ఏళ్లు గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కావటం లేదు. పైవంతెన మలుపులో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఎన్నో ప్రాణాలు పోతున్నాయి. పదుల సంఖ్యలో వాహనదారులు దివ్యాంగులుగా మారుతున్నారు. విజయవాడ వైపు నుంచి గుంటూరుకు వెళ్లే వాహనాలు పైవంతెన వద్దకు చేరుకోగానే కుడి వైపు నుంచి ఒక్కసారిగా ఎడమ వైపునకు తిప్పడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతోపాటు చిలకలూరిపేట నుంచి విజయవాడకు వైపు వెళ్లేందుకు సర్వీసు రోడ్డు నుంచి హైవేలోకి ఒక్కసారిగా వాహనాలు ప్రవేశించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పనులు ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలని వాహనదారులు, పెదకాకాని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పెదకాకాని వైజంక్షన్ వద్ద ప్రమాదాలకు కారణమవుతున్న మలుపు

✿ గతంలో చిలకలూరిపేట వైపు నుంచి విజయవాడకు ద్విచక్ర వాహనంపై కుమార్తెతో కలిసి దంపతులు వెళుతున్నారు. వైజంక్షన్ పైవంతెన వైపునకు వెళ్లేందుకు సర్వీసు రోడ్డు నుంచి లారీ ఒక్కసారిగా హైవే లోకి ప్రవేశించింది. దీంతో ముగ్గురూ అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ద్విచక్ర వాహనానికి లారీ నంబరు ప్లేటు ఇరుక్కుపోవంతో పోలీసులు వాహనాన్ని గుర్తించారు.

✿ గత అక్టోబర్‌లో పైవంతెన నుంచి ద్విచక్ర వాహనదారుడు గుంటూరులోకి ప్రవేశిస్తున్న సమయంలో వెనక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం బస్సు కింద ఇరుక్కుపోయింది. తేలికపాటి గాయాలతో వాహనదారులు బయటపడ్డారు.

✿ కొన్ని నెలల క్రితం పైవంతెన నుంచి గుంటూరులోకి ప్రవేశిస్తుండగా లారీ ఢీకొట్టింది. అక్కడికక్కడే ఓ యువకుడు మృతి చెందారు. మరొక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి.

'యంగ్ ఇన్నోవేటర్స్ లీగ్'లో వివా విద్యార్థుల ప్రతిభ

నంబూరు(పెదకాకాని), న్యూస్‌టుడే: పంజాబ్ రాష్ట్రం మొహాలీలోని ప్లాక్షా యూనివర్సిటీ నిర్వహించిన 'యంగ్ ఇన్నోవేటర్స్ లీగ్' పోటీల్లో 'వివా' విద్యార్థులు ప్రతిభ చూపారు. బండి మిత్రశ్రీ, అక్కినేని రన్విత రూపొందించిన 'స్మార్ట్ సెల్ఫ్ క్లీనింగ్ యూరినల్ సిస్టమ్ యూజింగ్ ఫొటో కెటాలసిస్ ఫర్ సస్టైనబుల్ శానిటేషన్ ప్రథమ స్థానం సాధించినట్లు వివా దిస్కూల్ వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. దేశవ్యాప్తంగా 680కి పైగా పాఠశాలలు ఈ లీగ్‌లో పాల్గొనగా ప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. కాంతి ప్రభావంతో ఫొటో కెటాలసిస్ విధానంలో యూరినల్ ఉపరితలాలను ఆటోమేటిక్‌గా శుభ్రం చేసే ఆవిష్కరణను విద్యార్థులు రూపొందించటం అభినందనీయమన్నారు. విద్యార్థులను ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, పాలక సభ్యురాలు వాసిరెడ్డి ప్రత్యూష, డైరెక్టర్ ఎల్‌టీ కమాండర్ కేఎస్.రావు, ప్రధానోపాధ్యాయురాలు సరళ, ప్రాజెక్టు మెంటార్ వై.ప్రసాదరావు ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రధానోపాధ్యాయురాలు సరళ

ఉత్తమ సేవలతో పదోన్నతులు

కొల్లిపర, న్యూస్‌టుడే: విశేష సేవలతో ప్రజల మన్ననలు పొంది పదోన్నతులు పొందారని ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి అధికారులను అభినందించారు. అత్తోట, కొల్లిపర గ్రామ కార్యదర్శులుగా సేవలందించి మండల జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారులుగా పదోన్నతులు పొందిన లక్ష్మి, ఎం.అలకనందలను శాలువాలతో సత్కరించారు. కొల్లిపర మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం జరిగిన సభకు ఎంపీడీవో వి.విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. లక్ష్మి పత్తిపాడు, అలకనంద తాడేపల్లి మండలాల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

అధికారులను సత్కరిస్తున్న ఎంపీపీ పద్మావతి

ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

చేబ్రోలు,న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుగాభివృద్ధి సంస్థ ఈవో సుధాకర్ అన్నారు. కొత్తరెడ్డిపాలెంలో పశుసంవర్ధకశాఖ, సంగం డెయిరీ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పశుగ్రాసాల ప్రాముఖ్యత, పశు బీమ తదితరాలపై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం లేగ దూడల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. చేబ్రోలు ఏడీ సాంబశివరావు, సొసైటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

'నిఘానేత్ర' దానం.. సత్ఫలితం

న్యూస్‌టుడే, కొల్లిపర

జీవితకాలం సంపదను దొంగలు దోచుకుంటున్నారు., కన్నీరు పెట్టుకుంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నాం. నేరాల నివారణలో పోలీసులకు నిఘా నేత్రాలు తోడ్పడుతున్నాయి. ఆ నిఘానేత్రాల ఏర్పాటుకు దానం చేసి..మన ప్రాంతంలో ఏర్పాటు చేసుకుందాం' అంటూ గ్రామస్థులు ముందుకొస్తున్నారు. ప్రజా భాగస్వామ్యం సత్ఫలితాలిచ్చాయనేందుకు అనేక నేరాలు కట్టడయ్యాయి. దీంతో పల్లెల్లో తమవంతు భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొస్తున్నారు.

✣ **అంతర్రాష్ట్ర దొంగను పట్టించింది:** మున్నంగి గ్రామంలోని ఓఇంట్లో దొంగలు బంగారు నగలు, నగదు దోచుకున్నారు. గ్రామ వీధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో దొంగను గుర్తించారు. ఆధునిక సాంకేతికత, చరవాణి కదలికలను సేకరించారు. దొంగతనానికి పాల్పడింది అంతర్రాష్ట్ర దొంగగా గుర్తించి అదుపులోకి తీసుకొన్నారు. పోలీసులు సొమ్ము, బంగారు నగలు రికవరీ చేశారు.

✣ **ధైర్యాన్ని నింపింది:** తూములూరులో జరిగిన దొంగతనం కేసులో సీసీ కెమెరా దృశ్యాలు దొంగను పట్టించాయి. దోచుకున్న రూ.10 లక్షల విలువైన బంగారు నగలు పోలీసులు రికవరీ చేశారు.

గ్రామస్థులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరా..

ప్రజల భాగస్వామ్యం: దొంగతనాలు అరికట్టేందుకు, దొంగల గుర్తింపునకు సీసీ కెమెరాల ఏర్పాటుకై గ్రామస్థుల తోడ్పాటును కోరుతున్నాం. అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. పల్లె నిద్ర కార్యక్రమంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ వీధికో సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నాం. సత్ఫలితాలు ఇవ్వడంతో పలుగ్రామాల ప్రజలు ముందుకొస్తున్నారు. **- ఎన్‌సి.ప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టరు ఆఫ్ పోలీసు, కొల్లిపర**

సమస్యల వలయంలో వెనిగండ్ల

వెనిగండ్ల (పెదకాకాని), న్యూస్‌టుడే : వెనిగండ్లలో పంచాయతీ పాలన అస్తవ్యస్తంగా మారింది. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సౌకర్యాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. గుంటూరు ఛానల్(కాలువ) నీరు విద్యుత్తు మోటారు సహాయంతో పైపు లైన్ ద్వారా గ్రామ చెరువుకు సరఫరా అవుతోంది. మార్గం మధ్యలో జీపీఆర్ వెంచర్ వద్ద పైపులైన్ మరమ్మతులకు గురవ్వడంతో నీరు వృథాగా పోతోంది. గ్రామంలోని ఎస్టీ, బీసీ కాలనీలో ఫిల్టర్ చేసిన నీరు సరఫరా అయ్యే పైపులైన్ లీకేజీ కారణంగా పూర్తిస్థాయిలో అందటం లేదు. ఈ కారణంగా విద్యుత్తు బిల్లు అధికంగా నమోదవ్వటంతో పాటు ప్రజలు తీవ్ర తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. నెల క్రితం పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పదవీ విరమణ చేయగా ప్రస్తుతం ఇన్‌ఛార్జి పాలన నడుస్తోంది.

పంప్‌హౌస్‌కి వెళ్లే మార్గంలో వృథాగా పోతున్న నీరు

ఇతర సమస్యలు

❖ మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోయింది. ఫలితంగా దోమల వ్యాప్తి ఎక్కువై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

❖ ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలతోపాటు సుందరయ్య కాలనీలో వీధి దీపాలు సక్రమంగా వెలగకపోవటంతో రాత్రి పూట విష పురుగులు సంచరిస్తున్నాయి. ❖ అపరిశుభ్ర ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లటం లేదని ఆరోపణలున్నాయి.

❖ గ్రామంలో తాగునీటి పైప్ లీకేజీ వాస్తవమే. త్వరలో మరమ్మతులు నిర్వహించి సమస్యను పరిష్కరిస్తాను. వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాను అని ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు తెలిపారు.

పంపు హౌస్ పరిశీలన

పెదకాకాని, న్యూస్‌టుడే: తక్కెళ్లపాడులోని పంపు హౌస్‌ని బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ సలహాదారు ప్రభాకర్, ఎస్‌ఈ కల్యాణ్ చక్రవర్తి పరిశీలించారు. ఫిబ్రవరి 7న కేంద్ర బృందం గ్రామంలోని తాగునీటి వ్యవస్థను పరిశీలించేందుకు వస్తున్న తరుణంలో ఇక్కడికి వచ్చినట్లు వారు తెలిపారు. నీరు ఎక్కడ నుంచి వస్తోంది, ఏవిధంగా ఫిల్టర్ చేస్తున్నారు, ఫిల్టర్ బెడ్‌లను, వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేస్తున్న పని తీరు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తీరు మార్చుకొని నిబంధనలు పాటించాలని సూచించారు. డీఈ యాసిన్, ఏఈ సారిక, ఉప సర్పంచి మోపర్తి వేణు పాల్గొన్నారు.

మ్యాప్ పరిశీలిస్తున్న ప్రభాకర్, కల్యాణ్ చక్రవర్తి పక్కన ఉప సర్పంచి

రేషన్ బియ్యం స్వాధీనం

చేబ్రోలు: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన ఇది. పోలీసుల కథనం మేరకు సుద్దపల్లి వైపు నుంచి ఓ ఆటోలో 20 బస్తాల రేషన్ బియ్యం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కింద నుంచి ప్రధాన రహదారి వైపు తరలిస్తున్నారు. వంతెన వద్దకు వచ్చేసరికి వాహనం పాడైపోవడంతో వాటిని తరలిస్తున్న వారు అక్కడే వదిలేసి వెళ్లారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అక్కడ ఎవరూ లేకపోవడంతో బియ్యం బస్తాలను ఆటోలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బియ్యం ఎక్కడ నుంచి ఎక్కడకు తరలిస్తున్నారు అనే కోణంలో విచారిస్తున్నట్లు ఎస్సై వీరనారాయణ తెలిపారు.

ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చేబ్రోలు: నారాకోడూరు శివారులో బుధవారం రాత్రి ఓ ద్విచక్రవాహనం మరో రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన కారణంగా గుంటూరు చీరాల ప్రధాన రహదారిలో సుమారు రెండు కి.మీ వాహనాలు నిలిచాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108లో వైద్యశాలకు తరలించి, ట్రాఫిక్‌ను సరిచేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు పుచ్చా శంకరరావు గారి కుమారుడు పుచ్చా విజయకుమార్ గుంటూరు జిల్లా, తెనాలి పట్టణం, రామలింగేశ్వర పేట, భాగవతుల వారి వీధి, డోర్ నెం.21-9-8/ఎ గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా.

హైదరాబాద్ సిటీ, అలకాపురిలోని అన్విత ఇన్‌ఫ్రా వారి తరుపున ప్రొప్రయిటర్ అయిన పుచ్చా విజయ కుమార్ అను నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి పసుమర్తి ప్రభాకర శ్రీనివాసమూర్తి వగైరాల వలన ది.24-09-2025వ తేదీన సరూర్ నగర్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ద.నెం.6687/2025రుగా ఒక డెవలప్మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజును రిజిష్టరు చేయించుకొనియున్నాను. రిజిష్టరు జరుగు సమయమందు సదరు డాక్యుమెంటుకు లింకు డాక్యుమెంటుగా యున్న ద.నెం.515/1964రు విక్రయ దస్తావేజును నా క్లయింటు అయిన విజయ కుమార్ గారు పసుమర్తి ప్రభాకర శ్రీనివాసమూర్తి గారి వద్ద నుండి తీసుకొనియున్నారు. కానీ సదరు ద.నెం.515/1964రు ఒరిజినల్ దస్తావేజును పోగొట్టుకొని సంబంధిత పోలీసు వారికి రిపోర్టు ఇచ్చి సర్టిఫికేట్టు కూడా పొందియున్నారు. సదరు దస్తావేజును ఏ విధమైన దుర్వినియోగము చేయలేదు. షెడ్యూలు దాఖలా ఆస్థి నా క్లయింటు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో వుండియున్నది. సదరు ఆస్థి యందు నా క్లయింటు అపార్టుమెంటు నిర్మాణము చేయుచున్నారు. సదరు ఆస్థి విక్రయము పట్ల ఎవ్వరికైనా ఎటువంటి అభ్యంతరమువున్నను ఈ బహిరంగ ప్రకటన తేదీ నుండి ఏడు రోజులలోగా నాకు లిఖితపూర్వకముగా తెలియజేయవలెను. తదుపరి క్లయిములు నా క్లయింటును గాని సదరు రుణదాతలైన నేషనలైజ్డ్ బ్యాంకు, కార్పోరేట్/ప్రైవేటు బ్యాంకు ఇతర ఋణసంస్థలను గాని, వ్యక్తులను గానీ బైండు చేయజాలవు.

షెడ్యూలు:– (ద.నెం.515/1964) రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, సరూర్ నగర్, సర్కిల్-5 అండర్ ఎల్.బి.నగర్, జి.హెచ్.యమ్.సి. సరూర్ నగర్ విలేజ్ అండ్ మండల్, అలకాపురి కాలనీ, రోడ్డు నెం.1, వార్డు నెం.11, బ్లాకు నెం.13, సర్వే నెం.9 (ఓల్డ్), సర్వే నెం.9/1/ఎఫ్ (న్యూ), ప్లాటు నెం.19, 21, హౌస్ నెం.11-13-44, యందు గల చ.గ.1000లు లేక చ.మీ.836-1ర్లు స్థలమునకు **హద్దులు:– ఉత్తరం:–** ప్లాటు నెం.23 అ.100లు, **దక్షిణం:–** ప్లాటు నెం.17 అ.100లు, **తూర్పు:–** ఇతరుల స్థలము అ.90లు, **పడమర:–** అ.40లు వెడల్పు గల రోడ్డు అ.90లు. సదరు హద్దుల మధ్య గల చ.గ. 1000లు చ.మీ. 836-1ర్లు స్థలము.

తెనాలి,
ది.27-01-2026

ఇట్లు: యలవర్తి కృష్ణ జ్యోతి, న్యాయవాది,
డోర్ నెం. 12-14-4 పాండురంగపేట, తెనాలి,
ఫోన్ నెం. 90325 63589.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

ఆర్థిక సాయం అందజేత

చెక్కును అందజేస్తున్న పడవల మహేష్

మంగళగిరి గ్రామీణం: పట్టణంలోని ఎల్‌బీ నగర్‌కు చెందిన బాదంగంటి దావీదుకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.3,50,867 విలువైన చెక్కును బుధవారం బాధిత కుటుంబానికి మంగళగిరి పట్టణ తెదేపా అధ్యక్షుడు పడవల మహేష్ అందజేశారు. తమకు చేయూత అందించిన మంత్రి లోకేశ్‌కు లబ్ధిదారు కృతజ్ఞతలు తెలిపారు.

మట్టి అక్రమ తరలింపుపై కేసు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధానిలో తవ్వి తీసిన నల్లమట్టిని అనుమతులు లేకుండా తరలిస్తున్న లారీపై తుళ్లూరు పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం, చింతలూరు గ్రామానికి చెందిన బోడపాటి మణికంఠ బుధవారం రాజధానిలోని కృష్ణాయపాలెం, వెంకటపాలెం గ్రామాల మధ్య అక్రమంగా లారీలో నల్లమట్టిని లోడ్ చేసుకొని తరలిస్తున్న సమయంలో వెంకటపాలెం సమీపంలోని విజయవాడ పశ్చిమ బైపాస్ వద్ద ఎస్.ఐ మురళీధర్ సిబ్బందితో కలసి పట్టుకున్నారు. ఈ ఘటనలో నల్లమట్టి లోడుతో ఉన్న లారీని స్వాధీనం చేసుకొని డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తుళ్లూరు సి.ఐ కె.శ్రీనివాసరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన: పెదనందిపాడు: పెదనందిపాడు దక్షిణపు వీధిలోని మురుగు కాలువలో నీరు సక్రమంగా ముందుకు వెళ్లడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా కార్యదర్శి శ్వేత దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆమె కార్మికులతో పూడిక తీయించారు. ★ వరగాని ప్రధాన రహదారిలో మురుగు కాలువలో పూడిక ఏర్పడిందని స్థానికులు కార్యదర్శి అపర్ణ కృష్ణకుమారి దృష్టికి తీసుకెళ్లారు. ఆమె స్పందించి పూడిక తీయించారు.

నారీ శక్తి.. అవకతవకలకు స్వస్తి

డ్వాక్రా సంఘాల బలోపేతానికి చర్యలు

న్యూస్‌టుడే, మేడికొండూరు, ఫిరంగిపురం

శిక్షణకు హాజరైన మహిళలు

రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ సభ్యులకు పలు రకాలుగా తోడ్పాటు అందిస్తోంది. ఈ నేపథ్యంలో అనేక చర్యలు చేపట్టింది. దీంట్లో ముఖ్యంగా మొట్ట మొదటిసారిగా డ్వాక్రా వ్యవస్థలో వివిధ రకాల అవకవతలు, లోపాలను సరి చేస్తూ పారదర్శకంగా ఉండేలా కార్యాచరణ అమలుకు శ్రీకారం చుట్టింది. ఇందుకు గాను జిల్లా పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) - జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ), వెలుగు సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఈ-నారీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు వచ్చారు.

నియోజకవర్గంలో ఇలా..

మండలం	సంఘాలు	ఈ-నారీలు
తాడికొండ	1,600	160
మేడికొండూరు	1,388	138
తుళ్లూరు	1,034	103
ఫిరంగిపురం	1,495	140

ఎవరు అర్హులు..

పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉంటూ 10వ తరగతి చదువుకుని చురుకుగా ఉండే డ్వాక్రా మహిళను ఈ- నారీలుగా నియమించారు. 10 గ్రూపులు పర్యవేక్షించేందుకు గాను ఒక్కొక్కరిని కేటాయించారు. ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు అధికారులు వారికి శిక్షణ కూడా ఇచ్చారు. ప్రతి నెలా గౌరవ వేతనం రూపంలో కొంత సొమ్ము చెల్లించనున్నారు.

ఏం చేస్తారంటే..

ప్రతి నెలా 1 నుంచి 10వ తేదీ వరకు వరుసగా ఈ - నారీలు తమ పరిధిలోని డ్వాక్రా గ్రూపులతో సమావేశం అవుతారు. దాంట్లో ముఖ్యంగా ప్రభుత్వ పథకాల గురించి సభ్యులకు వివరిస్తారు. వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎలా బలోపేతం కావాలో స్పష్టంగా చెబుతారు. ● ఆ సంఘం పొదుపు, అప్పుల కోసం సభ్యులందరికీ తెలియజేస్తారు. లావాదేవీల్లో అవకతవకలకు ఆస్కారం లేకుండా ఇది దోహదపడుతుంది. ● లావాదేవీల పూర్తి వివరాలు కంప్యూటర్లో నమోదు చేస్తారు. ఈ కొత్త విధానం వల్ల అవతవకలకు అడ్డుకట్ట పడడంతోపాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఉపయోగపడుతుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

వసతి గృహ నిర్మాణం వేగవంతం

కొనసాగుతున్న పనులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: మంత్రి లోకేశ్ చొరవతో దుగ్గిరాలలో రూ.3.5 కోట్లతో నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలికల వసతిగృహం పనులు వేగంగా జరుగుతున్నాయి. సీఎస్ఆర్ నిధులతో నిర్మాణం చేపట్టారు. గతం ప్రభుత్వ హయాంలో ఎన్నిసార్లు బాలికలు నేరుగా ప్రజాప్రతినిధులకు, అధికారులకు చెప్పినా ప్రయోజనం లేకపోయింది. అప్పటి ఎమ్మెల్యే ఆర్కే వసతిగృహంలో రాత్రి బస చేశారు. అయినా ఆయన ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేరలేదు. దీంతో కూటమి ప్రభుత్వం వచ్చాక స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు లోకేశ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఎట్టకేలకు సీఎస్ఆర్ నిధులతో నిర్మాణం జరుగుతోంది. పార్టీ నాయకులు గూడూరు వెంకట్రావ్ పనులు పర్యవేక్షిస్తున్నారు.

దాహం తీర్చిన దాతలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: మందడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎంకేఆర్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు, పాఠశాల పూర్వ విద్యార్థి ముప్పవరపు కృష్ణారావు, రూ.4 లక్షల ఖర్చుతో శుద్ధజల ప్లాంటును వితరణ చేశారు. తద్వారా పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీరు అందుబాటులోకి వచ్చింది. దీని కోసం ఎన్టీఆర్ సుజల స్రవంతి ట్రస్ట్‌తో ఒప్పందం కుదుర్చుకోవటం జరిగిందని కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు దాత కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కాజ గ్రామానికి చెందిన బొమ్ము రామిరెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఉచిత ఆల్క్‌లైన్ తాగునీటి వాటర్ ప్లాంట్‌ను బుధవారం కుటుంబసభ్యులు ప్రారంభించారు. పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఏఐతో పరిశోధన సామర్థ్యాల పెంపు

శిక్షణ ఇస్తున్న నిపుణుడు

తాడికొండ, న్యూస్‌టుడే: ఏఐ శిక్షణతో విద్యార్థులలో పరిశోధన సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చని చలపతి విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.వి ఆంజనేయులు తెలిపారు. స్థానిక లాం చలపతి కళాశాలలో కంప్యూటర్స్ విభాగం, సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో 'జనరేటివ్ ఏఐ' పై రెండు రోజుల శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీయవచ్చని తెలిపారు. ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు ఏఐతో సాంకేతిక నైపుణ్యాలతో హ్యాండ్స్ ఆన్ ప్రాక్టికల్ వర్క్‌షాప్‌ను నిర్వహించామని తెలిపారు. ఎల్.హెచ్.జి సంస్థ ప్రతినిధులను సన్మానించారు. కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి ఎ.బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం నేడు

మేడికొండూరు, న్యూస్‌టుడే: పేరేచర్ల కూడలిలోని శిర్డీ సాయిబాబా ఆలయ 20వ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహించనున్నారు. ఉదయం కాగడా హారతి, అభిషేకం, విఘ్నేశ్వర పూజ, మండపారాధన, అగ్ని, ప్రతిష్ఠ, లక్ష్మీ గణపతి హోమం వంటి ప్రత్యేక పూజలు చేయనున్నారు. మధ్యాహ్నం భారీ అన్న సంతర్పణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

బోధన సామర్థ్యాలు పెంచాలి

మాట్లాడుతున్న నాగేశ్వరరావు, పక్కన వీరయ్య తదితరులు

మేడికొండూరు, న్యూస్‌టుడే: మేడికొండూరు ఎంఈవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా టీచ్ టూల్ ఇన్‌ఛార్జి వీరయ్య పాల్గొని పలు సూచనలు చేశారు. బోధన, అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

పశువులకు వైద్యపరీక్షలు

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: యర్రగుంట్లపాడు గ్రామంలో బుధవారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 47 జీవాలకు వివిధ పరీక్షలు చేసినట్లు పశువైద్యాధికారి షేక్ అహ్మద్ తెలిపారు. సిబ్బంది వినీల, పోకల స్వాములు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు

వివరాలు తెలుసుకుంటున్న డ్వామా పీడీ శంకర్, ఎంపీడీవో ప్రభాకర్, తదితరులు

మేడికొండూరు, న్యూస్‌టుడే: ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడితే వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శంకర్ పేర్కొన్నారు. మేడికొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం జరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలోని అప్పట్లో 13 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు రూ. 4.70 కోట్లతో జరిగిన ఉపాధి పనులపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు విచారణ చేపట్టారు. నీటి కుంటలు, మొక్కలు నాటడం, మచ్చర్లు, వేలిముద్రలు లేకుండా డబ్బులు చెల్లించి అక్రమాలకు పాల్పడ్డారు. పెళ్లి అయ్యి ఇతర ప్రాంతాల్లో ఉన్న మహిళలు, వృద్ధులు, ప్రయివేట్ ఉద్యోగులు, చంటి పిల్లల తల్లులను కార్మికులుగా చూపుతూ మోసానికి తెరలేపారు. ఈ క్రమంలో అవినీతి జరిగిందని జిల్లా రీసోర్స్ పర్సన్స్ ఆయా వివరాలు అధికారులు ముందు వెల్లడించారు. ఈ దశలో స్థానికుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు కలగజేసుకోవడంతో విషయం సద్దుమణిగింది. ఈ సందర్భంగా చివర్లో శంకర్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో విచారించి నిజనిజాలు తేలుస్తామన్నారు. ఎంపీడీవో డేవిడ్ ప్రభాకర్, ఎంపీపీ మన్నవ స్వప్న, గ్రామ సర్పంచ్ నాగమణి, అంబుడ్స్‌పర్సన్ లలిత, డీపీసీ హనుమంతురావు, ఏఈవో ఎన్ఎల్ఎస్ స్వామి యాజులు, ఎస్ఆర్‌పీ విజయభాస్కర్, ఏపీవోలు విజయభారతి, జయకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం పరిశీలన

పెదనందిపాడు, న్యూస్‌టుడే: కొప్పర్రు సమీపంలో నక్కవాగుపై ఉన్న కొప్పర్రు ఎత్తిపోతల పథకాన్ని బుధవారం రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఈఈ భాగ్యలక్ష్మి పరిశీలించారు. నియోజకవర్గంలోని 13 ఎత్తిపోతల పథకాల మరమ్మతుల నిర్వహణకు రూ.9.21 కోట్ల అంచనాలతో తయారు చేసి మంజూరు నిమిత్తం ఉన్నతాధికారులకు పంపామన్నారు. జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఏఈఈలు బాలస్వామి, గోపి, రైతు పెద్దన్న తదితరులు ఉన్నారు.

సైన్స్ ప్రదర్శనలో సత్తా

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల చౌడవరంలోని చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆత్మకూరులోని నిర్మలా ఫార్మసీ కళాశాల విద్యార్థులు 25మంది పోస్టర్ ప్రజెంటేషన్‌లో ప్రతిభ చూపి బహుమతులు అందుకున్నారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారిని కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ పాములరెడ్డి అభినందించారు.

పంట మార్పిడితో తెగుళ్ల నివారణ

ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు: శనగ పంటలో ఎండు తెగుల నివారణకు పంట మార్పిడి పద్ధతులు చేపట్టాలని రైతులకు జిల్లా వ్యవసాయాధికారిణి పద్మావతి సూచించారు. ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలెం, వట్టిచెరుకూరు మండలం, కాకుమాను మండలం కొమ్మూరు, పెదనందిపాడు మండలం వరగానిలో బుధవారం ఆమె పర్యటించి ఈ-క్రాప్ బుకింగ్ చేసిన తీరును తనిఖీ చేశారు. ఏవోలకు పలు సూచనలు చేశారు. రైతులతో మాట్లాడి సస్యరక్షణ చర్యలు వివరించారు.

కాలమానిని ఆవిష్కరణ

మేడికొండూరు, న్యూస్‌టుడే: మేడికొండూరు ప్రభుత్వ కార్యాలయాల వద్ద బుధవారం ఏపీ ఎన్జీవో అమరావతి యూనిట్ ప్రతినిధులు కాలమానిని విడుదల చేశారు. కార్యక్రమంలో అమరావతి యూనిట్ అధ్యక్షుడు అశోక్‌కుమార్, కార్యదర్శి ఎస్‌కే కరీం, ట్రెజరర్ ఏ.పూర్ణయ్య, సంయుక్త కార్యదర్శి చిన్న అంకమ్మరావు, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగేశ్వరరావు, మండల అధికారులు, పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నులకపేటలో మురుగు సమస్యకు మోక్షం

తాడేపల్లి: మంత్రి లోకేశ్ చొరవతో తాడేపల్లి పరిధిలోని నులకపేటలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ మేరకు రూ.26 లక్షలతో చేపట్టిన డ్రెయిన్ నిర్మాణ పనులను బుధవారం తెదేపా నాయకులు ప్రారంభించారు. మంత్రి లోకేశ్‌కు ఆయా ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి దాసు, మాజీ కౌన్సిలర్ నిర్మల పాల్గొన్నారు.

మానసిక వికాసానికి చదరంగం దోహదం

చదరంగం ఆడుతున్న విద్యార్థులు

తాడికొండ, న్యూస్‌టుడే: స్థానిక మోతడక చలపతి కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర కళాశాలల చదరంగం పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కళాశాల ప్రధానోపాధ్యాయులు నాగశ్రీనివాసరావు, నల్లాని వెంకట రామారావులు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదరంగం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని తెలిపారు. విద్యార్థుల ప్రతిభ వెలికితీసేందుకే ఈ పోటీలు ఏర్పాటు చేశామని తెలియజేశారు. సత్తా చాటిన వారిని వర్సిటీ జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఈ పోటీలలో ఏఎన్‌యూ అనుబంధ కళాశాలల విద్యార్థులు 25 జట్లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి ఆంజనేయులు మాట్లాడుతూ.. చదరంగం విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడుతుందన్నారు.

దారి మారదు.. అవస్థలు తీరవు..

అప్పాపురం నుంచి కొండపాటూరు వెళ్లే రహదారి గుంతలు పడి, అంచులు కోతకు గురై వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. కాకుమాను నుంచి కొండపాటూరు వెళ్లే ప్రధాన రహదారిలో కొన్ని చోట్ల గుంతలు పడ్డాయి. గతేడాది తూతూ మంత్రంగా తిరునాళ్లకు ముందు కంకర పొడి తోలించి వదిలేశారు. ఏటా ఏప్రిల్‌లో జరిగే పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్లకు లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఇప్పటికైనా శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. - **కొండపాటూరు (కాకుమాను), న్యూస్‌టుడే**

భారీ వాహనాలు ఆగవేంటో..!

పెదవడ్లపూడి గ్రామం నుంచి నూతక్కి వెళ్లే ప్రధాన వంతెనపై భారీ వాహనాల రాకపోకలను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు. దీని వల్ల తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, ఉదయం, సాయంత్రం సమయంలో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారు చెబుతున్నారు. వంతెన దెబ్బతినక ముందే సంబంధిత అధికారులు స్పందించాలి కోరుతున్నారు. - **మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే**

మూడేళ్లుగా మూలనే..

నడింపాలెంలో చెత్త సేకరణ వాహనం నిరుపయోగంగా మారింది. గత వైకాపా ప్రభుత్వం హయాంలో దీన్ని కొనుగోలు చేశారు. గత వైకాపా ప్రభుత్వం పంచాయతీ నిధులను మళ్లించడంతో డీజిల్‌కు నిధుల్లేక వాహనం మూలకు చేరింది. మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. - **ప్రత్తిపాడు, న్యూస్‌టుడే**

కూలే దాకా.. కదలరు

పెదవడ్లపూడి గ్రామ పోస్టాఫీస్ సమీపంలో విద్యుత్తు స్తంభం వాలిపోయింది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇటుగా నిత్యం వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించాలని కోరుతున్నారు. - **మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే**

రోడ్డుకు కోత

అన్నపర్రు - కొప్పర్రు రహదారి కోతపడి ప్రమాదకరంగా ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి రోజు ఈ రహదారిపై రైతులు, కూలీలు రాకపోకలు సాగిస్తుంటారు. వెంటనే ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి మరమ్మతులు నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. -**పెదనందిపాడు, న్యూస్‌టుడే**

సామాన్యుల వేదిక.. అదిరేలా వేడుక..

మంగళగిరిలో సీఎస్ఆర్ నిధులతో సామాజిక భవనాలు ★ మంత్రి లోకేశ్ చొరవ

మంగళగిరి, తాడేపల్లి, న్యూస్‌టుడే

నులకపేటలో కొత్తగా నిర్మించిన ముస్లిం సామాజిక భవనం

ప్రస్తుతం సామాన్యులు శుభకార్యక్రమాలు నిర్వహించుకోవాంటే ఫంక్షన్ హాళ్లకే రూ. వేలల్లో అద్దె చెల్లించాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని పేదలకు అందుబాటులో ఉండేలా మంత్రి లోకేశ్ చొరవతో వివిధ సంస్థల సీఎస్ఆర్ నిధులతో అధునాతన సామాజిక భవనాలు నిర్మిస్తున్నారు. సుమారు 300 మంది సౌకర్యవంతంగా వేడుకలో పాల్గొనేలా వసతులు కల్పిస్తున్నారు. ఇందుకోసం ఒక్కోదానికి రూ. 40 లక్షలు నుంచి రూ. 50 లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఈ తరహాలో మొత్తం 30 సామాజిక భవనాలను నిర్మించాలని సంకల్పించారు. ఇందుకోసం ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి కులమతాలకు అతీతంగా ప్రజలు వీటిని వినియోగించుకునేలా కట్టిస్తున్నారు.

ఎక్కడెక్కడంటే..: నులకపేటలో ఇప్పటికే రెండు సామాజిక భవనాల నిర్మాణం పూర్తైంది. మంగళగిరిలో రెండు, పెదవడ్లపూడి, చినకాకానిలో మరో రెండింటి పనులు కొనసాగుతున్నాయి. పెదవడ్లపూడిలో ఒక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రతిపాదించారు.

వ్యాయామ పరికరాల అందజేత

కాకుమాను, న్యూస్‌టుడే: కాకుమాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామస్థుల కోసం ఏర్పాటు చేసిన జిమ్‌ను ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త, పూర్వ విద్యార్థి సత్యనారాయణ ప్రారంభించారు. జిమ్ పరికరాల కోసం రాజేంద్రప్రసాద్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.4 లక్షలు విరాళం ఇచ్చారన్నారు. వెలగ జగదీష్, హరిత దంపతులు రూ.లక్ష అందించారన్నారు. సర్పంచి బి.ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు బి.వి.వెంకటరావు, విశ్రాంత ఉపాధ్యాయులు గోపీచంద్, జవహర్‌రాణి పాల్గొన్నారు.

కిల్కారి సేవలపై అవగాహన

ఫిరంగిపురం న్యూస్‌టుడే: మేరికపూడి గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి. లింగరాజు యాదవ్ బుధవారం గర్భిణులు, బాలింతలకు కిల్కారి సేవలపై అవగాహన కల్పించారు. ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టీకాలు, పౌష్టికాహారం తదితర అంశాలపై సూచనలను వివరించారు. ఏఎన్ఎం దేవకృప, రమణ, అనుష పాల్గొన్నారు.

అవీ ఇవీ

కాలమానిని ఆవిష్కరణ

ఫిరంగిపురం: న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవో అమరావతి యూనిట్ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా క్యాలెండర్ బుధవారం తహసీల్దార్ జె.ప్రసాదరావు, ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం, ఏవో వాసంతి, ఏపీ ఎన్జీవో అమరావతి అధ్యక్షుడు బి. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

శ్రీరాముడి ప్రత్యేక పూజలు

ముట్లూరు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: మండలంలోని ముట్లూరు శ్రీ పట్టాభి రామస్వామి దేవస్థానంలో భక్తులు అమ్మవారికి బుధవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. వసంత నవ రాత్రులను పురస్కరించుకుని లలితా సహస్ర నామ పారాయణం చేశారు.

ఆంజనేయస్వామికి మెట్ల నిర్మాణం

ఏటుకూరు (ప్రత్తిపాడు): ఏటుకూరు జాతీయ రహదారి అనుకుని ఉన్న 79 అడుగుల అభయాంజనేయ స్వామికి మెట్ల మార్గ నిర్మాణ పనులు బుధవారం చేపట్టారు. రానున్న హనుమంత్ జయంతికి ఆలయంలో 25 ఏళ్ల వేడుకలు అవుతాయని ఆలయ ధర్మకర్త బండారు సాంబశివరావు చెప్పారు.

నూతన తరగతి గదులు ప్రారంభం

విద్యార్థుల నృత్య ప్రదర్శన

గారపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: గారపాడు జడ్పీ పాఠశాలలో 1964-1967 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమావేశం బుధవారం జరిగింది. వీరి ఆర్థికసాయంతో రెండు తరగతి గదులు, మీటింగ్ హాల్‌లను నిర్మించారు. ప్రవాసాంధ్రులు, పూర్వ విద్యార్థులు భాస్కరరావు, రవికుమార్, వేమారెడ్డిలు వాటిని ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధికి భవిష్యత్‌లో కృషిచేస్తామని చెప్పారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు స్థానికులను ఆకట్టుకున్నాయి. ఎంఈవో సత్యనారాయణమూర్తి, హెచ్ఎం హనుమంతరావు, సర్పంచి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వీరయ్య పాల్గొన్నారు.

రైతు ఆవేదన

మేడికొండూరు : తాను 75 సెంట్ల విస్తీర్ణంలో సాగు చేసిన పత్తి పంటను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పీకేశారని పేరేచర్లకు చెందిన రైతు షేక్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో బుధవారం ఓ వీడియో పెట్టారు. పోలీసులు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సిద్ధమైన అన్న క్యాంటీన్

దుగ్గిరాల: దుగ్గిరాలలో అన్న క్యాంటీన్ నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. స్థానిక రైలుపేటలో దీన్ని నిర్మించారు. వాస్తవానికి దాతల తోడ్పాటుతో దాదాపు రెండేళ్లుగా కొనసాగుతోంది. ప్రస్తుతం నిర్మాణం జరిగిన ప్రదేశం పక్కనే దీన్ని అప్పట్లో ఏర్పాటు చేశారు. అనుకున్న దాని ప్రకారం గురువారం ప్రారంభోత్సవం జరగాల్సి ఉంది. అయితే మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి జరిగిన ప్రమాద విషయం తెలియగానే మంత్రి లోకేశ్ అక్కడికి వెళ్లారు. దీంతో కార్యక్రమం వాయిదా పడింది. తదుపరి తేదీని త్వరలో తెలియజేస్తామని పార్టీ శ్రేణులు వెల్లడించాయి.

సమస్యలు పరిష్కరించండి సారూ..!

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

రోడ్డుపై పారవేసిన చెత్త

యర్రబాలెం నుంచి నవులూరు టిడ్కో ఇళ్లకు వెళ్లే రహదారి వెంబడి వ్యర్థాలు పేరుకుపోయాయి. నిత్యం వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఇటుగా రాకపోకలు సాగించేవారు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఇక్కడి రహదారి వీధిదీపాలో సక్రమంగా వెలగకపోవడంతో చీకటి పడితే ఇటుగా వెళ్లేవారు వణికిపోతున్నారు. రాత్రి వేళల్లో మందుబాబులు తిష్ఠ వేసి హల్‌చల్ చేస్తున్నారని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంపులుగా చేరి మందు తాగుతూ ప్రశ్నిస్తున్న స్థానికులతో గొడవకు దిగుతున్నారని స్థానికులు చెబుతున్నారు. దూరం ప్రాంతాల నుంచి ఆకతాయిలు వచ్చి పుట్టిన రోజుల పేరుతో అర్ధరాత్రి వేళల్లో కేకులు కోస్తూ..అరుస్తూ కంటిమీద కునుకు ఉంచడం లేదని స్థానికులు తెలియజేశారు.

రోడ్డు గుంతలమయం: ఈ మార్గం గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ఎదురుగా భారీ లారీ వస్తే తప్పుకొనేందుకు కూడా చోటు ఉండడం లేదని, చెరువును పక్క నుంచి బిక్కుబిక్కుంటూ వెళ్లాల్సి వస్తోందని నిత్యం ఇటుగా ప్రయాణించే వారు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని టిడ్కో ప్రాంతవాసులు కోరుతున్నారు.

ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్.,

నోటీసు

ప్రియమైన ఖాతాదారులకు, మీకు మెరుగైన సేవలు అందించుటకు **ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, మంగళగిరి బ్రాంచ్** త్వరలో కొత్త భవనానికి మార్చబడుతున్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

కొత్త చిరునామా :

ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ మంగళగిరి బ్రాంచ్, డి నెం.5-511/ఎ, గ్రౌండ్ ఫ్లోర్, నారాయణ కాలేజి ప్రక్కన, తెనాలి రోడ్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. ఫోన్ : 63039 16321, 08645-233222.

శ్రద్ధాంజలి

నిస్వార్థ ప్రేమకు నిలువెత్తు రూపం నాన్న నువ్వు...

శేఖర్ & శ్రీనివాస్

కీ॥శే॥ జమ్ముల నరేంద్ర బాబు గారు

(c) eenadu

గుంటూరు తూర్పు

హిందీ పండిట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అరండల్‌పేట 10/4లోని ఆదివాసీ రెసిడెన్షియల్ ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న ఎయిడెడ్ హిందీ పండిట్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో సలీం బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ కేటగిరీవారు అర్హులని తెలిపారు. హిందీ పండిట్ శిక్షణ పొంది, టెట్ ఉత్తీర్ణులైనవారు పాఠశాల కరస్పాండెంట్‌కు వ్యక్తిగతంగాగానీ, http//cse.ap.in/aidedrecruitmentnotification వెబ్‌సైట్‌లోగానీ ఫిబ్రవరి 4లోగా దరఖాస్తు చేయాలని తెలిపారు. జీవోనెం.58 ప్రకారం తాత్కాలిక ఒప్పంద పద్ధతిపై మూడేళ్లపాటు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.

ఎన్టీఆర్ రైతు బజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 14, వంగ 24, బెండ 24, పచ్చిమిర్చి 35, కాకర 42, క్యారెట్ 25, క్యాబేజీ 20, బీర 22, దొండ 45, బంగాళ దుంప 22, ఉల్లిపాయలు 25, గోరుచిక్కుళ్లు 34, దోస 30, పొట్ల 24, చామ 22, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 22, కీర 39, క్యాప్సికం 54, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 64, సొర 10, అరటి 8.
- న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

★ అలీనగర్ ప్రధానరోడ్డులో చెత్త కుప్పలు రోజులుగా అలాగే ఉండటంతో వీధులు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికుడు అనిల్‌కుమార్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో ట్రాక్టర్ పంపి చెత్తకుప్పలు తీయించి తరలించారు.

★ జాకీర్‌హుస్సేన్‌నగర్ రెండోలైన్‌లో సైడుకాలువల్లో పూడికలు పేరుకుపోయి మురుగునీరు పారుదలకాక దోమలవ్యాప్తి అధికమౌతోందని స్థానికుడు మొహిద్దీన్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కాలువల్లో పూడికలు తీయించారు.
- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

మంచినీటి ఇక్కట్లు తీరినట్లేనా..!

మరుగున పడ్డ మంచినీటి పైపులైనుకు మోక్షం

విషయం: పాత మంచినీటి పైపులైనును పదేళ్లుగా వినియోగించకుండా మరుగున పడేసిన వైనం

సమస్య: వేసవిలో కృష్ణనగర్, రాజేంద్రనగర్, బృందావన్ గార్డెన్స్, చంద్రమౌళీనగర్, పట్టాభిపురం తదితర ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడితో ప్రజల ఇక్కట్లు.

ప్రస్తుతం ఏం చేస్తున్నారు: పదేళ్లుగా వాడకుండా పక్కన పెట్టిన ఆ మంచినీటి పైపులైనును వినియోగంలోకి తీసుకొస్తున్నారు. దీనికోసం గార్డెన్స్ అయ్యప్పస్వామి దేవాలయం వద్ద మంచినీటి పైపులైను అనుసంధాన పనులు చేపట్టారు.

ఎంత ఖర్చు పెడుతున్నారంటే..: రూ.3 లక్షలు

పట్టాభిపురం, నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

వేసవి కాలం వస్తుందంటే ఆ కాలనీల ప్రజలు మంచినీటి కోసం పడరాని పాట్లు పడాల్సిందే. అరగంటకు మించి మంచినీరు సరఫరా కాదు. అదీ రోజు విడిచి రోజు. గత్యంతరం లేక కృష్ణనగర్, రాజేంద్రనగర్, బృందావన్ గార్డెన్స్, చంద్రమౌళీనగర్, పట్టాభిపురం ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు మంచినీటి ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లు అధికంగా ఉన్నాయి. నిర్వహణ ఖర్చుల కింద వేసవి కాలం ముగిసే వరకు రెట్టింపు ఛార్జీలు చెల్లించాల్సిందే. అందుకు వేలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సిందే. అయినప్పటికీ సరిపడా తాగునీరు అందదు. ట్యాంకర్ల ద్వారా బహుళ అంతస్తుల భవనాల్లోని సంపులను నింపుతుంటారు.

గార్డెన్స్ అయ్యప్పస్వామి దేవాలయం వద్ద మంచినీటి పైపులైను అనుసంధాన పనులు

పైపులైను అనుసంధానంతో..

- ప్రపంచ బ్యాంకు నిధులతో 2015లో మంచినీటి పైపులైను ఏర్పాటు చేసిన దగ్గర నుంచి అంతకుముందున్న పైపులైనును మరుగున పడేశారు. ఫలితంగా మంచినీటి సరఫరా కొన్ని ప్రాంతాలకు సక్రమంగా లేకపోవడంతో వేసవిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది.
- వేసవి కార్యాచరణలో భాగంగా మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉండే ప్రాంతాలను గుర్తించిన జీఎంసీ అధికారులు అందుకోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు.
- ఇప్పటి వరకు స్తంభాలగరువు రిజర్వాయర్ల నుంచి ఈ ప్రాంతాలకు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. వేళాపాళా లేకుండా అర్ధరాత్రి, వేకువ జామున సరఫరా చేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇకపై ఆ సమస్యలు తీరనున్నాయి.
- లక్ష్మీపురం హెచ్‌ఎల్‌ఆర్ రిజర్వాయర్ల నుంచి గుజ్జనగుండ్ల రిజర్వాయర్లకు ఉన్న మంచినీటి పైపులైనును వినియోగంలోకి తీసుకొస్తున్నారు. ఇందుకోసం రాజేంద్రనగర్, కృష్ణనగర్, చంద్రమౌళీనగర్ తదితర ప్రాంతాల్లో ప్రధాన పైపులైనును అనుసంధానించి నేరుగా మంచినీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని జీఎంసీ ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. హెచ్‌ఎల్‌ఆర్‌లో వినియోగించకుండా పడేసిన మోటార్లను సైతం వినియోగంలోకి తీసుకొస్తున్నామని ఆయన వివరించారు.

తితిదేకు రూ.10 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే శ్రీబాలాజీ ఆరోగ్యవరప్రసాదిని పథకానికి గుంటూరుకు చెందిన ఏఎస్ఆర్ కన్వెన్షన్ సంస్థ రూ.10 లక్షల విరాళం అందించింది. స్థానిక కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరిని కలిసి విరాళం డీడీ సమర్పించారు.

శ్మశానవాటికల అభివృద్ధికి ప్రత్యేక చొరవ

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: శ్మశానవాటికల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ తెలిపారు. షబేబరాత్ పండుగకు కబరస్థాన్‌లో వసతులు మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆనందపేట ముస్లిం శ్మశానవాటికను ఆయన పరిశీలించారు. మంచినీటి సరఫరా, శానిటేషన్ తదితర అంశాలపై అధికారులతో మాట్లాడారు. తాగునీటి పైపులైన్ల వద్ద తక్షణమే శుభ్రం చేయించాలన్నారు. ఈ పండుగకు మైనార్టీలు రాత్రంతా జాగారం ఉండి ప్రత్యేక దువా చేస్తారన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

శివునికి 101 కలశాలతో అభిషేకం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నెహ్రూనగర్ 4వ వీధిలోని శివాలయంలో బుధవారం 101 కలశాలతో అభిషేకం నిర్వహించారు. మహిళలు తలపై కలశాలతో బుచ్చయ్యతోట, నెహ్రూనగర్ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు

పూజా వేడుకల్లో పాల్గొన్న మైలా అంజయ్య

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు యాదవ హైస్కూల్ ప్రాంగణంలో శ్రీకృష్ణ మందిరం నిర్మించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 8 గంటలకు గణపతి పూజ నిర్వహించి అనంతరం శ్రీకృష్ణునికి ప్రత్యేక పూలు, పండ్లతో అభిషేకాలు చేశారు. యాదవ హైస్కూల్ సెక్రటరీ మైలా అంజయ్య, ప్రధానోపాధ్యాయురాలు కన్నెబోయిన రాజ్యలక్ష్మి, గుమ్మా శివయ్య, శ్రీలక్ష్మి, బాదినేడి రమాదేవి, నల్లమేకల శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై స్క్రీనింగ్

నెహ్రూనగర్: నెహ్రూనగర్‌లోని అక్షుపర్లు పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్య స్క్రీనింగ్ నిర్వహించారు. హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, ఎక్స్‌పోలారిటీ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కార్తీక్, గంగాధర్‌రెడ్డి, ప్రవీణ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రతిభ కనపర్చిన విద్యార్థులను అభినందించిన ఏజీఎం అంజయ్య, ప్రిన్సిపల్ వినీత

విద్యార్థులు విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎం అంజయ్య సూచించారు. లక్ష్మీపురం శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవల్-2 పరీక్షల్లో 60 మంది ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. అంజయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వినీత, అకడమిక్ సమన్వయకర్త సచ్చిదానందమూర్తి, డీన్స్ హరిబాబు, పణికుమార్, ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతి హిందువు బొట్టు పెట్టుకోవాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రతి హిందువు ఏదో ఒక రకమైన బొట్టు పెట్టుకోవాలని మహా సహస్రావధాని గరికపాటి నరసింహారావు సూచించారు. పట్టాభిపురంలోని శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వాల్మీకి మహర్షి రచించిన యోగవాశిష్టంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. గరికపాటి మాట్లాడుతూ జీవి పుట్టగానే మాయతో నిండి ఉంటుందని, దాని నుంచి బయటపడేసేదే యోగవాశిష్టం అన్నారు. మన మనోభావాలను బట్టే మన ఆలోచనా విధానం ఉంటుందన్నారు. జీవి ఒక శరీరాన్ని విడిచి మరొక శరీరంలోకి ఎందుకు ప్రవేశించాలని రాముడు వశిష్ట మహర్షిని అడిగారన్నారు. జన్మనెత్తడానికి, దుఃఖానికి కారణం నేను అనేది వదిలిపెట్టాలని, బంధాల వల్ల వినాశనం తప్పదని ఆయన తెలియజేశారన్నారు. భారతదేశం కొన్ని కారణాల వల్ల విశ్వగురు స్థానాన్ని కోల్పోయిందని, దానిని మళ్లీ నిలబెట్టుకునేందుకు ప్రయత్నం చేయాలని గరికపాటి స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న డాక్టర్ గరికపాటి నరసింహారావు

బోధనలో ప్రమాణాలు పాటించండి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: తరగతి గదిలో ప్రతి విద్యార్థిని తీర్చిదిద్దేలా బోధనలో ప్రమాణాలు పాటించాలని డీఈవో సలీంబాషా ఆదేశించారు. బుధవారం డీఈవో నగరంలోని కేవీఎస్ఆర్ నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, యాదవ ఉన్నత పాఠశాల, నల్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదోతరగతి వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక తరగతులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. హిందూ కాలేజీ హైస్కూల్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకం పరిశీలించారు. కోడిగుడ్లు, చిక్కీల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు.

విద్యార్థుల సామర్థ్యం పరిశీలిస్తున్న డీఈవో సలీం బాషా

లేబర్‌కోడ్‌లు రద్దు చేయండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం గుంటూరులోని కార్యాలయంలో కార్మిక, రైతు సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఫిబ్రవరి 12న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు బాబుప్రసాద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 5, 6, 7 తేదీల్లో జీపు యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి హనుమంతరావు, ఐఎఫ్‌టీయు నాయకుడు కృష్ణ, ఎఫ్‌టియు నాయకుడు కోటయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ కేంద్రాల్లో బైక్ యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు రంగారెడ్డి, నరసింహారావు, రమణ, చెంగయ్య, శ్రీనివాస్, రమణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాధాకృష్ణమూర్తి

ఇరుక్కుపోయిన టిప్పర్

నగరంలో అసంపూర్తి పనులతో ఇబ్బందులు తప్పడం లేదు. శారదా కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించి కంకర పోసి వదిలేశారు. దీంతో ఇటువైపు వచ్చే లోడు వాహనాలు గుంతల్లో ఇరుక్కుపోతున్నాయి. తాజాగా కంకర లోడు టిప్పర్ గుంతలో దిగిపోయింది. డ్రైవర్ ఎంత ప్రయత్నించినా వాహనం బయటకు రాలేదు. జేసీబీని తీసుకొచ్చి టిప్పర్‌ను బయటకు తీశారు. **- న్యూస్‌టుడే, గుంటూరు నగరం**

గుంపులుగా ఆవులు... రాకపోకలకు ఇబ్బందులు



పాతగుంటూరు సత్యనారాయణ స్వామి గుడి వీధిలో రహదారులపై ఆవులు గుంపులుగా చేరుతున్నాయి. ఒక్కోసారి అవి జనంపై దాడి చేస్తున్నాయి. ఇటీవల సుధాకర్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. ఆవులు పొడవడంతో అతని తలకు తీవ్రగాయమైంది. రోడ్లపై ఆవుల సంచారాన్ని కట్టడి చేయాలని స్థానికులు పలుమార్లు కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

చెట్ల కొమ్మల తొలగింపు ఎప్పుడు?

ఆర్టీసీ బస్టాండులో ఇటీవల విద్యుత్తు వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు. రోజులు గడుస్తున్నా.. ప్రాంగణంలో ఉన్న చెట్ల కొమ్మల్ని తొలగించలేదు. ఒక్కోసారి వీటిని ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు చెప్పారు.
- న్యూస్‌టుడే, పట్నంబజారు

మురుగునీటితో అవస్థలు

కొత్తపేట చినమహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద రహదారిపై మురుగునీరు ప్రవహించడంతో ఇబ్బందిగా మారిందని స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. కాలువలు నిండిపోయి మురుగునీరు రోడ్లపైకి చేరింది. వాహనాలు వెళ్లేటప్పుడు మురుగునీరు చిందిమీద పడుతోందని వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు**

ఆటో డ్రైవర్లకు పోలీసు నంబరు తప్పనిసరి

మీకోసం



నగరంలో వేలాది ఆటోలు తిరుగుతున్నాయి. ఇంకా చాలా మంది ట్రాఫిక్ పోలీసు నంబరు తీసుకోలేదు. తూర్పు పరిధిలో ఇప్పటివరకు సుమారు 13 వేల మందికి వీటిని మంజూరు చేశాం. మిగిలినవారు బస్టాండులోని తూర్పు విభాగపు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలి. ఇందుకు డ్రైవింగ్ లైసెన్సు, పర్మిట్, ఆధార్ నంబరు, ఇన్సూరెన్స్ కాపీలతో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు రావాలి. పోలీసు నంబరు తీసుకోవడం వల్ల ఆటోల్లో ప్రయాణించే వారు ఏదైనా విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు మరచిపోయినప్పుడు లేదా చోరీలు జరిగినప్పుడు సదరు ఆటోలను తేలిగ్గా గుర్తించొచ్చు. ప్రయాణికులు ఆటోల్లో ప్రయాణించేటప్పుడు వాటి వెనుక భాగంలో ఉన్న పోలీసు నంబర్లను నమోదు చేసుకోవాలి. ఆటోలో ఉన్న స్కానర్‌ను సెల్‌ఫోన్‌లో స్కాన్ చేసుకుని, గమ్యస్థానాలకు చేరాక ఆ సమాచారం తొలగించొచ్చు. **- ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్**
- న్యూస్‌టుడే, పట్నంబజారు

ఏఐతో పరిశోధనా సామర్థ్యాల పెంపు



శిక్షణ ఇస్తున్న నిపుణుడు

తాడికొండ, న్యూస్‌టుడే: ఏఐ శిక్షణతో విద్యార్థులలో పరిశోధనా సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చని చలపతి విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.వి ఆంజనేయులు తెలిపారు. స్థానిక లాం చలపతి కళాశాలలో కంప్యూటర్స్ విభాగం, సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో 'జనరేటివ్ ఏఐ' పై రెండు రోజుల శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీయవచ్చని తెలిపారు. ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు ఏఐతో సాంకేతిక నైపుణ్యాలతో హ్యాండ్స్ ఆన్ ప్రాక్టికల్ వర్క్‌షాప్‌ను నిర్వహించామని తెలిపారు. ఎల్.హెచ్.జి సంస్థ ప్రతినిధులను సన్మానించారు. కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి ఎ.బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని నాశనం చేయాలని తప్పుడు ప్రచారం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: దుర్మార్గపు పాలన భరించలేక ప్రజలు జగన్‌ను, వైకాపాను 11 సీట్లకే పరిమితం చేశారని తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు విమర్శించారు. 'ఇప్పటికే జగన్ తీరు ప్రజలకు అర్థమైంది. ఇక జగన్ 2.0 అంటే అరాచకం, విధ్వంసం.. ఏ స్థాయిలో ఉంటుందో ప్రజలు ఊహించగలరు. విజ్ఞులైన ప్రజలు ఇక జగన్‌ను నాయకుడిగా అసలు ఊహించుకోలేరు. జగన్ వైకాపా నాయకుల్ని అరాచక శక్తులుగా తయారుచేస్తున్నారు. అధికారం కోసం రాష్ట్రాన్ని నాశనం చేయాలని పూటకో అబద్ధంతో జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు'.. అని బుధవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటాలి

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబర్చాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్‌ఖాన్ సూచించారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి కూడో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన క్రీడాకారుల్ని బుధవారం ఆయన అభినందించారు. అఫ్రోజ్‌ఖాన్ మాట్లాడుతూ ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు వైజాగ్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

రహదారుల విస్తరణకు అంతా ఓకే

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

నగరం నలువైపులా విస్తరించడంతో రహదారులన్నీ రద్దీగా మారుతున్నాయి. ట్రాఫిక్ సమస్యల కట్టడికి జీఎంసీ పరిధిలోని తూర్పు నియోజకవర్గంలో రోడ్ల విస్తరణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. బృహత్తర ప్రణాళిక (మాస్టర్ ప్లాన్)కు అనుగుణంగా అభివృద్ధి చేస్తే రానున్న మూడు, నాలుగు దశాబ్దాల వరకు ఇబ్బందులుండవని భావిస్తున్నారు. ఇప్పటికే పలు రహదార్లను అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. ప్రాధాన్యం ఉన్న మిగిలిన రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నారు. ముందుగా అడ్డంకులు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. సేకరించనున్న స్థలాల్లో నిర్మాణాలుంటే నోటీసులిచ్చి నష్టపరిహారం, టీడీఆర్ బాండ్లను జారీ చేయాల్సి ఉంటుంది. ఇటీవల తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ జీఎంసీ కమిషనర్ మయూర్ అశోక్‌ను కలిసి రహదారుల అభివృద్ధిపై చర్చించారు.

అభివృద్ధి చేయనున్న శారదాకాలనీ రోడ్డు

ప్రతిపాదిత రహదారులు	పొడవు కి.మీ.	వెడల్పు అడుగులు
డొంకరోడ్డు నుంచి శారదాకాలనీ వరకు	1.20	60
నెహ్రూనగర్ గేటు - సంజీవయ్యనగర్ గేటు	0.65	60
సంజీవయ్యనగర్ గేటు-ఎంజీ ఇన్నర్‌రింగురోడ్డు	2.10	80
మల్లికార్జునపేట నుంచి ఇన్నర్ రింగురోడ్డు	2.78	40
డొంకరోడ్డు నుంచి శ్రీనగర్ 7/5 వరకు	0.45	60
సుద్దపల్లిడొంక రోడ్డు జాతీయ రహదారి వరకు	3.23	60

పూర్తయితే చాలావరకు సమస్యల పరిష్కారం..

ఈ రహదారుల విస్తరణ పూర్తయితే.. తూర్పు నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు చాలావరకు పరిష్కారమవుతాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక నందివెలుగు రహదారితోపాటు సుద్దపల్లి డొంకరోడ్డులో మురుగునీటి పంపింగ్ స్టేషన్ వరకు పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం శారదాకాలనీ, నెహ్రూనగర్, సంజీవయ్యనగర్, మల్లికార్జునపేట రహదారుల పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది. కాకుమానువారితోట వెల్ఫేర్ సెంటర్ పక్క రోడ్డు పనులు మధ్యలో నిలిచిపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయి. అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

యాదవబజారులో చోరీ

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు యాదవబజారు 1/5 లైనులోని ఒక ఇంట్లో చోరీ జరిగింది. పాతగుంటూరు పోలీసుల కథనం ప్రకారం.. వల్లాభపురం శ్రీనివాసరావు ఈ నెల 24న ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికెళ్లారు. దొంగలు ఇంటి తాళాలు పగులకొట్టి బీరువాలోని 52 గ్రాముల బంగారపు ఆభరణాలు, రూ.6 వేల నగదు చోరీ చేశారు. పాతగుంటూరు ఎస్.ఐ. రోశయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అసంపూర్తి పనులు... తప్పని అవస్థలు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

తూర్పు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులతో ప్రజలు కొత్త ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తోంది. కాలువలు, రహదారుల నిర్మాణ సమయంలో గుత్తేదారులు నిబంధనలు పాటించకపోవటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. శారదాకాలనీ, మల్లికార్జునపేట, వసంతరాయపురం, శ్రీనగర్ తదితర ప్రాంతాల్లో రూ. కోట్ల నిధులతో సీసీ రోడ్డు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు. ఇంజినీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణ లేక.. గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పనులు చేశారు. శారదాకాలనీ నుంచి భారతపేట వైపునకు వెళ్లే ప్రధాన రోడ్లు గుంతలమయంగా ఉన్నాయి. నాలుగు రోడ్లు కలిసే చోట సీసీ రోడ్డు పనులు చేయకుండా వదిలేశారు. శారదాకాలనీ నుంచి అమరావతి రోడ్డుకు వచ్చే ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. నాలుగురోడ్ల కూడలిలో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గుంతలను తప్పించే క్రమంలో ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు ప్రమాదాలకు గురవుతున్నారు.

వసంతరాయపురం వెళ్లే రోడ్డులో గుంతలు

బాలలు వాహనాలు నడపకూడదు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బాలలు వాహనాలు నడపకూడదని పశ్చిమ ట్రాఫిక్ సీఐ సింగయ్య చెప్పారు. బుధవారం నగరంలోని ఎస్ఆర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండినవారు డ్రైవింగ్ లైసెన్సు తీసుకొని వాహనాలు నడపాలన్నారు.

బంగారు ఆభరణాలు తీసుకొని ప్రియుడితో ఉడాయించిన యువతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: బంగారు ఆభరణాలు తీసుకొని తన కుమార్తె ప్రియుడితో ఉడాయించినట్లు ఓ తల్లి అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మల్లికార్జునపేట 5వ లైనుకు చెందిన ఓ యువతి కొన్ని నెలల క్రితం ఎవరికీ చెప్పకుండా ఇంట్లో ఉన్న 32 గ్రాముల గొలుసు, ఉంగరం, చెవి దుద్దులు తీసుకొని ప్రేమించిన వ్యక్తితో వెళ్లిపోయింది. తిరిగి బుధవారం ఇంటికి వచ్చి మళ్లీ తన మెడలోని 28 గ్రాముల నానుతాడు లాక్కొని వెళ్లిపోయినట్లు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తాం



బస్టాండులో ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు కోరారు. బుధవారం మధ్యాహ్నం ఆర్టీసీ ఉద్యోగులు డిపో కార్యదర్శి రత్నాకర్ ఆధ్వర్యంలో రెడ్ బ్యాడ్జీలు ధరించి రెండో రోజు బస్టాండులో నిరసన కార్యక్రమం చేపట్టారు. నరసింహారావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టోపీ శ్రీను మాట్లాడుతూ కొందరు అధికారులు నిబంధనల్ని తుంగలో తొక్కి ఉద్యోగులతో పనులు చేయించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కరీముల్లా, మస్తాన్‌వలి, రామమ్మ, కృష్ణవేణి, స్వామి, ఎన్వీ రెడ్డి, ఎస్.ఎస్.రెడ్డి, మణికుమార్, ఎమ్మెస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్వాంటమ్ కంప్యూటింగ్‌పై కార్యశాల

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో క్వాంటమ్ కంప్యూటింగ్‌పై డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థినులకు బుధవారం కార్యశాల జరిగింది. క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్, ఐక్యూఏసీ వారు వర్క్‌షాప్ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సంధ్య.టి తెలిపారు. రిసోర్స్‌పర్సన్ డాక్టర్ డి.వి.చంద్రశేఖర్ క్వాంటమ్ కంప్యూటింగ్‌లో బేసిక్స్, క్యూబిట్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.



వర్క్‌షాప్ అనంతరం అతిథులతో కళాశాల ప్రిన్సిపల్ సంధ్య, విద్యార్థినులు

(c) eenadu

గుంటూరు పశ్చిమ

హిందీ పండిట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అరండల్‌పేట 10/4లోని ఆదివాసీ రెసిడెన్షియల్ ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న ఎయిడెడ్ హిందీ పండిట్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో సలీం బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ కేటగిరీవారు అర్హులని తెలిపారు. హిందీ పండిట్ శిక్షణ పొంది, టెట్ ఉత్తీర్ణులైనవారు పాఠశాల కరస్పాండెంట్‌కు వ్యక్తిగతంగాగానీ, http//cse.ap.in/aidedrecruitmentnotification వెబ్‌సైట్‌లోగానీ ఫిబ్రవరి 4లోగా దరఖాస్తు చేయాలని తెలిపారు. జీవోనెం.58 ప్రకారం తాత్కాలిక ఒప్పంద పద్ధతిపై మూడేళ్లపాటు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

కాలువలో పూడికతీత: నగరంపాలెం సమీపంలోని మస్తాన్ దర్గా ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి మస్తాన్‌దర్గా వీధుల్లోని కాలువల్లో పూడిక తీయించారు.

చెత్త, వ్యర్థాల తొలగింపు: రామనామక్షేత్రం సమీపంలోని ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వీధుల్లో చెత్త, వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకున్నారు. -న్యూస్‌టుడే, నగరంపాలెం

ఈవీఎం గోదాము భద్రతపై అప్రమత్తత తప్పనిసరి

గోదాము భద్రత వివరాలను నోడల్ అధికారి ఆంజనేయులుకు తెలుపుతున్న డీఆర్వో ఖాజావలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఈవీఎం గోదాము భద్రత విషయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర డిప్యూటీ చీఫ్ ఎలక్షన్ అధికారి ఎస్.ఆంజనేయులు అన్నారు. కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదామును బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈవీఎం భద్రత వివరాలడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ఆర్‌అండ్‌బీ డిప్యూటీ ఎస్ఈ హాజ రత్తయ్య, ఎస్ఎఫ్ఓ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తితిదేకు రూ.10 లక్షల విరాళం

అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళం డీడీ అందిస్తున్న ఏఎస్ఆర్ కన్వెన్షన్ సంస్థ ప్రతినిధులు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే శ్రీబాలాజీ ఆరోగ్యవరప్రసాదిని పథకానికి గుంటూరుకు చెందిన ఏఎస్ఆర్ కన్వెన్షన్ సంస్థ రూ.10 లక్షల విరాళం అందించింది. స్థానిక కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరిని కలిసి విరాళం డీడీ సమర్పించారు.

మంచినీటి ఇక్కట్లు తీరినట్లేనా..!

మరుగున పడ్డ మంచినీటి పైపులైనుకు మోక్షం

విషయం: పాత మంచినీటి పైపులైనును పదేళ్లుగా వినియోగించకుండా మరుగున పడేసిన వైనం

సమస్య: ఫలితంగా వేసవిలో కృష్ణనగర్, రాజేంద్రనగర్, బృందావన్ గార్డెన్స్, చంద్రమౌళీనగర్, పట్టాభిపురం తదితర ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడితో ప్రజల ఇక్కట్లు.

ప్రస్తుతం ఏం చేస్తున్నారు: పదేళ్లుగా వాడకుండా పక్కన పెట్టిన ఆ మంచినీటి పైపులైనును వినియోగంలోకి తీసుకొస్తున్నారు. దీనికోసం గార్డెన్స్ అయ్యప్పస్వామి దేవాలయం వద్ద మంచినీటి పైపులైను అనుసంధాన పనులు చేపట్టారు.

ఎంత ఖర్చు పెడుతున్నారంటే..: రూ.3 లక్షలు

పట్టాభిపురం, నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

వేసవి కాలం వస్తుందంటే ఆ కాలనీల ప్రజలు మంచినీటి కోసం పడరాని పాట్లు పడాల్సిందే. అరగంటకు మించి మంచినీరు సరఫరా కాదు. అదీ రోజు మార్చి రోజు. గత్యంతరం లేక కృష్ణనగర్, రాజేంద్రనగర్, బృందావన్ గార్డెన్స్, చంద్రమౌళీనగర్, పట్టాభిపురం ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు మంచినీటి ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లు అధికంగా ఉన్నాయి. నిర్వహణ ఖర్చులు కింద వేసవి కాలం ముగిసే వరకు రెట్టింపు ఛార్జీలు చెల్లించాల్సిందే. అందుకు వేలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సిందే. అయినప్పటికీ సరిపడా తాగునీరు అందదు. ట్యాంకర్ల ద్వారా బహుళ అంతస్తుల భవనాల్లోని సంపులను నింపుతుంటారు.

గార్డెన్స్ అయ్యప్పస్వామి దేవాలయం వద్ద జరుగుతున్న మంచినీటి పైపులైను అనుసంధాన పనులు

పైపులైను అనుసంధానంతో..

- ప్రపంచ బ్యాంకు నిధులతో 2015లో మంచినీటి పైపులైను ఏర్పాటు చేసిన దగ్గర నుంచి అంతకుముందున్న పైపులైనును మరుగున పడేశారు. ఫలితంగా మంచినీటి సరఫరా కొన్ని ప్రాంతాలకు సక్రమంగా లేకపోవడంతో వేసవిలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది.
- వేసవి కార్యాచరణలో భాగంగా మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉండే ప్రాంతాలను గుర్తించిన జీఎంసీ అధికారులు అందుకోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు.
- ఇప్పటి వరకు స్తంభాలగరువు రిజర్వాయర్ల నుంచి ఈ ప్రాంతాలకు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. వేళాపాళా లేకుండా అర్ధరాత్రి, వేకువ జామున సరఫరా చేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇకపై ఆ సమస్యలు తీరనున్నాయి.
- లక్ష్మీపురం హెచ్ఎల్ఆర్ రిజర్వాయర్ల నుంచి గుజ్జనగుండ్ల రిజర్వాయర్లకు ఉన్న మంచినీటి పైపులైనును వినియోగంలోకి తీసుకొస్తున్నారు. ఇందుకోసం రాజేంద్రనగర్, కృష్ణనగర్, చంద్రమౌళీనగర్ తదితర ప్రాంతాల్లో ప్రధాన పైపులైనును అనుసంధానించి నేరుగా మంచినీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని జీఎంసీ ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు తెలిపారు. హెచ్ఎల్ఆర్‌లో వినియోగించుకుండా పడేసిన మోటార్లను సైతం వినియోగంలోకి తీసుకొస్తున్నామని ఆయన వివరించారు.

ప్రతి హిందువు బొట్టు పెట్టుకోవాలి



మాట్లాడుతున్న గరికపాటి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రతి హిందువు ఏదో ఒక రకమైన బొట్టు పెట్టుకోవాలని మహా సహస్రావధాని గరికపాటి నరసింహారావు సూచించారు. పట్టాభిపురంలోని శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వాల్మీకి మహర్షి రచించిన యోగవాశిష్టంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. గరికపాటి మాట్లాడుతూ జీవి పుట్టగానే మాయతో నిండి ఉంటుందని, దాని నుంచి బయటపడేసేదే యోగవాశిష్టం అన్నారు. మన మనోభావాలను బట్టే మన ఆలోచనా విధానం ఉంటుందన్నారు. జీవి ఒక శరీరాన్ని విడిచి మరొక శరీరంలోకి ఎందుకు ప్రవేశించాలని రాముడు వశిష్ట మహర్షిని అడిగారన్నారు. జన్మనెత్తడానికి, దుఃఖానికి కారణం నేను అనేది వదిలిపెట్టాలని, బంధాల వల్ల వినాశనం తప్పదని ఆయన తెలియజేశారన్నారు. భారతదేశం కొన్ని కారణాల వల్ల విశ్వగురు స్థానాన్ని కోల్పోయిందని, దానిని మళ్లీ నిలబెట్టుకునేందుకు ప్రయత్నం చేయాలని గరికపాటి స్పష్టం చేశారు.

విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై స్క్రీనింగ్

నెహ్రూనగర్: నెహ్రూనగర్‌లోని అక్కుపర్తు పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్య స్క్రీనింగ్ నిర్వహించారు. హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, ఎక్స్‌పోలారిటీ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కార్తీక్, గంగాధర్‌రెడ్డి, ప్రవీణ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

స్పందించారు.. లీకులు అరికట్టారు

మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

టెలికంనగర్ 7వ లైన్‌లో నీటి సరఫరా సక్రమంగా జరగకపోగా.. వస్తున్న నీరు సైతం బురద రంగులో ఉంటోంది. దుర్వాసన కూడా వస్తున్నందున స్థానికులు తాగలేకపోతున్నారు. ఈ సమస్యపై ఈనెల 28న 'ఈనాడు'లో 'తేనీరు కాదు.. తాగునీరే..' శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనికి జీఎంసీ ఎస్ఈ వెంకటేశ్వరరావు స్పందించి ఇంజినీరింగ్ సిబ్బందితో లీకులకు మరమ్మతులు చేయించారు. సమస్య పరిష్కారం కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. -న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలో రూ.ల్లో): టమాట 14, వంగ 25, బెండ 24, పచ్చిమిర్చి 35, కాకర 42, బీర 42, క్యాలిఫ్లవర్ 20, క్యాబేజి 20, క్యారెట్ 25, దొండ 45, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 25, గోరుచిక్కుళ్లు 34, దోస 30, సొర 12, పొట్ల 24, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 40, చామదుంప 22, బీట్‌రూట్ 22, కీరదోసకాయ 39, బీన్స్ 64, క్యాప్సికమ్ 54, కొత్తిమీర 20, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 30, అల్లం 75, వెల్లుల్లి 170. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే గల్లా మాధవి చెప్పారు. నగరంలోని 20వ డివిజన్‌లో రూ.1.15 కోట్ల అభివృద్ధి పనులకు ఆమె బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ గతంలో మౌలిక సదుపాయాలకు నోచుకోని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పెద్ద ఎత్తున సిమెంటు రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తున్నామన్నారు. సంపత్‌నగర్ మెయిన్ రోడ్డు నుంచి రామనామక్షేత్రం మెయిన్ రోడ్డు, పీకలవాగు ఔట్‌ఫాల్ డ్రెయిన్ వరకు రూ.80 లక్షలతో సీసీ డ్రెయిన్లు, ఆర్‌సీసీ కల్వర్టు నిర్మాణం, కొబ్బరితోట వంటి ప్రాంతాల్లో డ్రెయిన్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున రెండు వైపులా డ్రెయిన్లు నిర్మిస్తున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల్ని క్లియర్ చేయించేందుకు ప్రయత్నిస్తామని వివరించారు.

ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గల్లా మాధవి సూచించారు. నూతనంగా నియమితులైన తెదేపా అనుబంధ సంఘాల నేతలతో బుధవారం ఆమె సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ అనుబంధ సంఘాల నాయకులు వారికి అప్పగించిన బాధ్యతల్ని సమర్థంగా నిర్వర్తించాలన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించి తెదేపాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం కమిటీ నేతలు ఎమ్మెల్యే మాధవిని కలిసి తమకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆమె వారికి సూచించారు.

క్వాంటమ్ కంప్యూటింగ్‌పై కార్యశాల

వర్క్‌షాప్ అనంతరం అతిథులతో కళాశాల ప్రిన్సిపల్ సంధ్య, విద్యార్థినులు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో క్వాంటమ్ కంప్యూటింగ్‌పై డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థినులకు బుధవారం కార్యశాల జరిగింది. క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్, ఐక్యూఏసీ వారు వర్క్‌షాప్ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సంధ్య.టి తెలిపారు. రిసోర్స్‌పర్సన్ డాక్టర్ డి.వి.చంద్రశేఖర్ క్వాంటమ్ కంప్యూటింగ్‌లో బేసిక్స్, క్యూబిట్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

వినియోగించరు.. తొలగించరు..

శిథిలావస్థలో పోలీసు క్వార్టర్స్

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: నగరం మధ్యలో ఉన్న పోలీసు క్వార్టర్స్ ప్రాంగణం చిట్టడవిని తలపిస్తోంది. తాలూకా కార్యాలయం ప్రాంగణంలోని ఉపకారాగారం వెనుక భాగంలో పోలీసు క్వార్టర్స్ ఉన్నాయి. కాలక్రమేణా ఇవి శిథిలావస్థకు చేరుకున్నాయి. కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో నివాసయోగ్యంగా లేక ఇక్కడ పోలీసులు ఎవరూ నివాసం ఉండడంలేదు. దీంతో పోలీసు క్వార్టర్స్ ప్రాంగణమంతా పిచ్చిచెట్లు పెరిగిపోయి.. వ్యర్థాలు పేరుకుపోయి చిట్టడవిలా మారింది. సమీపంలోని వ్యాపారులు వ్యర్థాలు తీసుకొచ్చి ఇక్కడే పడేస్తున్నారు. దీంతో ఎదురుగా ఉంటున్న ప్రజలు, వ్యాపారులు క్వార్టర్స్ నుంచి వచ్చే దుర్వాసనతో అల్లాడుతున్నారు. నివాసానికి పనికి రాకపోయినా వాటిని కూల్చకుండా వదిలేయడంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రయితే మందుబాబులకు అడ్డాగా మారుతుంది.

బోర్డు సభ్యుడికి నియామకపత్రం అందజేత

స్పైసెస్ బోర్డు సభ్యుడిగా ఎంపికైన కొత్తూరు వెంకట సుబ్బారావుకు చుట్టుగుంటలోని స్పైసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ అనన్ దేవ్ వర్మ నియామక పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ అప్పగించిన బాధ్యతల్ని సమర్థంగా నిర్వర్తిస్తానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, భాజపా నాయకురాలు దగ్గుపాటి పురందేశ్వరి, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్, జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావుకు ధన్యవాదాలు తెలిపారు. -న్యూస్‌టుడే, మిర్చియార్డు

బాలలు వాహనాలు నడపకూడదు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బాలలు వాహనాలు నడపకూడదని పశ్చిమ ట్రాఫిక్ సీఐ సింగయ్య చెప్పారు. బుధవారం నగరంలోని ఎస్ఆర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండినవారు డ్రైవింగ్ లైసెన్సు తీసుకొని వాహనాలు నడపాలన్నారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA
I.P. No.25/2024
Migada Srinivasulu Reddy ...Petitioner
Vs
K.Samba Siva Rao & others ...Respondents
The hon'ble court directed the Petitioner to publish summons of Respondent 13: B.Rama Chandrudu, S/o B.Surya Narayana, Territory Manager, Meghamani Industries, Auto Nagar, Guntur City. Under Order V Rule 20 C.P.C. Hence you are directed to appear in I.P. No.25/2024 before this Hon'ble on **05.02.2026** at 10:00 AM and submit his reply failing which the case will be proceeded ex-parte as per law.
V.Subba Reddy
Advocate for Petitioner

ఏఐతో పరిశోధన సామర్థ్యాల పెంపు

శిక్షణ ఇస్తున్న నిపుణుడు

తాడికొండ, న్యూస్‌టుడే: ఏఐ శిక్షణతో విద్యార్థులలో పరిశోధనా సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చని చలపతి విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.వి ఆంజనేయులు తెలిపారు. స్థానిక లాం చలపతి కళాశాలలో కంప్యూటర్స్ విభాగం, సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో 'జనరేటివ్ ఏఐ' పై రెండు రోజుల శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీయవచ్చని తెలిపారు. ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు ఏఐతో సాంకేతిక నైపుణ్యాలతో హ్యాండ్స్ ఆన్ ప్రాక్టికల్ వర్క్‌షాప్‌ను నిర్వహించామని తెలిపారు. ఎల్.హెచ్.జి సంస్థ ప్రతినిధులను సన్మానించారు. కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి ఎ.బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోధనలో ప్రమాణాలు పాటించండి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: తరగతి గదిలో ప్రతి విద్యార్థిని తీర్చిదిద్దేలా బోధనలో ప్రమాణాలు పాటించాలని డీఈవో సలీం బాషా ఆదేశించారు. బుధవారం డీఈవో నగరంలోని కేవీఆర్ నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, యాదవ ఉన్నత పాఠశాల, నల్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక తరగతులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. హిందూ కాలేజీ హైస్కూల్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకం పరిశీలించారు. కోడిగుడ్లు, చిక్కీల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు.

అడ్డదిడ్డంగా మొదలెట్టారు..ఆపై వదిలేశారు..

స్తంభాలు అడ్డుగా ఉండడంతో జాప్యం

ఇన్నర్ రింగ్‌రోడ్డులో కాలువ నిర్మాణ పనులు ప్రారంభించి వదిలేశారిలా..

గోరంట్ల, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో ఇన్నర్ రింగ్‌రోడ్డు మొదటి ఫేజ్ పరిధిలో ఓ వైపు కాలువలు తవ్వి.. అప్పటికప్పుడు నీరు పారేలా చర్యలు చేపట్టారు. తర్వాత క్రమంగా కాలువల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. అప్పటి నుంచి కాలువ పక్కన ఉన్న స్థానికులకు, దుకాణదారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ముందుచూపు లేకుండా పనులు మొదలుపెట్టడంతో ఆటంకాలు ఎదురై పనులు నత్తనడకన సాగుతున్నాయి.

ఇన్నర్ రింగ్‌రోడ్డులో ఓవైపు కాలువల నిర్మాణాన్ని చేపట్టారు. కాలువలు నిర్మించాల్సిన ప్రదేశంలో విద్యుత్తు స్తంభాలు అడ్డుగా ఉన్నాయి. పనులు ప్రారంభించక ముందే అడ్డుగా ఉన్నాయన్న విషయం తెలిసినా పట్టించుకోకుండా కాలువల్లో మురుగునీటి పారుదలను నిలిపివేశారు. దీంతో మురుగు నీరంతా స్థానికంగా ఉన్న ఖాళీ స్థలాల్లో చేరి దుర్గంధం వెదజల్లుతోంది. బాలాజీనగర్ సమీపంలో నిర్మిస్తున్న కాలువ పనులు మొదలుపెట్టి రెండు నెలలవుతోంది. కాలువలో కింద కాంక్రీటు వేసి వాటికి ఇనుప మెస్ కట్టారు. మిగిలిన పనులు చేపట్టేందుకు విద్యుత్తు స్తంభాలు అడ్డుగా ఉన్నాయి. దీంతో పనులు చేపట్టడంతో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. ఇటువంటి ఆటంకాలను ముందస్తుగానే సరిచేసుకుని పనులు మొదలు పెట్టినట్లయితే ప్రజలకు ఇబ్బందులు తప్పేవని స్థానికులంటున్నారు. ఇప్పటికైనా నిర్మాణ పనులు వేగవంతం చేయాలని వారు కోరుతున్నారు.

విద్యార్థి నరేష్‌ని అభినందిస్తున్న ప్రిన్సిపల్ కామేశ్వర శాస్త్రి

ఎన్ఎస్ఎస్ విద్యార్థికి అభినందన

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: టీజేపీఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ నల్లగొండ నరేష్ అమరావతిలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కవాతులో గుంటూరు జిల్లా రెడ్ క్రాస్ తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ డాక్టర్ బీవీహెచ్ కామేశ్వర శాస్త్రి బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వాలంటీర్ నరేష్ పరేడ్‌కి ఎంపికవ్వడం చాలా సంతోషమన్నారు.

విద్యార్థులు విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో అంజయ్య, వినీత

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎం అంజయ్య సూచించారు. లక్ష్మీపురం శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవల్-2 పరీక్షలో 60 మంది ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. అంజయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వినీత, అకడమిక్ సమన్వయకర్త సచ్చిదానందమూర్తి, డీన్స్ హరిబాబు, ఫణికుమార్, ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అత్యున్నత విద్యా ప్రమాణాలు నెలకొల్పడం ప్రశంసనీయం

మాట్లాడుతున్న కిలారి రోశయ్య

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: పేద, మధ్యతరగతి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ అత్యున్నత విద్యా ప్రమాణాలు నెలకొల్పడం ప్రశంసనీయమని పొన్నూరు మాజీ శాసనసభ్యులు కిలారి రోశయ్య పేర్కొన్నారు. స్థానిక నగరంపాలెం ప్రజ్ఞా పాఠశాలలో సంఘరాజు అశ్విని, చదువుల డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు విద్యార్థులకు రెండు చేతులతో రాసే శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్లినికల్ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవ మేధస్సుకు ఏదీ సాటి రాదని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటాలి

క్రీడాకారుల్ని అభినందిస్తున్న అఫ్రోజ్‌ఖాన్

గుంటూరు క్రీడలు: రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబర్చాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అఫ్రోజ్‌ఖాన్ సూచించారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి కూడో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన క్రీడాకారుల్ని బుధవారం ఆయన అభినందించారు. అఫ్రోజ్‌ఖాన్ మాట్లాడుతూ ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు వైజాగ్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా కూడో అధ్యక్షుడు కృష్ణ, కార్యదర్శి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

లేబర్‌కోడ్‌లు రద్దు చేయండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం గుంటూరులోని కార్యాలయంలో కార్మిక, రైతు సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఫిబ్రవరి 12న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు బాబుప్రసాద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 5, 6, 7 తేదీల్లో జీపు యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు.

రాష్ట్రాన్ని నాశనం చేయాలని తప్పుడు ప్రచారం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: దుర్మార్గపు పాలన భరించలేక ప్రజలు జగన్‌ను, వైకాపాను 11 సీట్లకే పరిమితం చేశారని తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు విమర్శించారు. 'ఇప్పటికే జగన్ తీరు ప్రజలకు అర్థమైంది. ఇక జగన్ 2.0 అంటే అరాచకం, విధ్వంసం.. ఏ స్థాయిలో ఉంటుందో ప్రజలు ఊహించగలరు. విజ్ఞులైన ప్రజలు ఇక జగన్‌ను నాయకుడిగా అసలు ఊహించుకోలేరు. జగన్ వైకాపా నాయకుల్ని అరాచక శక్తులుగా తయారుచేస్తున్నారు. అధికారం కోసం రాష్ట్రాన్ని నాశనం చేయాలని పూటకో అబద్ధంతో జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు'.. అని బుధవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.

బంగారు ఆభరణాలు తీసుకొని ప్రియుడితో ఉడాయించిన యువతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: బంగారు ఆభరణాలు తీసుకొని తన కుమార్తె ప్రియుడితో ఉడాయించినట్లు ఓ తల్లి అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మల్లికార్జునపేట 5వ లైనుకు చెందిన ఓ యువతి కొన్ని నెలల క్రితం ఎవరికీ చెప్పకుండా ఇంట్లో ఉన్న 32 గ్రాముల గొలుసు, ఉంగరం, చెవి దుద్దులు తీసుకొని ప్రేమించిన వ్యక్తితో వెళ్లిపోయింది. తిరిగి బుధవారం ఇంటికి వచ్చి మళ్లీ తన మెడలోని 28 గ్రాముల నానుతాడు లాక్కొని వెళ్లిపోయినట్లు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తాం

బస్టాండులో ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు కోరారు. బుధవారం మధ్యాహ్నం ఆర్టీసీ ఉద్యోగులు డిపో కార్యదర్శి రత్నాకర్ ఆధ్వర్యంలో రెడ్ బ్యాడ్జీలు ధరించి రెండో రోజు బస్టాండులో నిరసన కార్యక్రమం చేపట్టారు. నరసింహారావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టోపీ శ్రీను మాట్లాడుతూ కొందరు అధికారులు నిబంధనల్ని తుంగలో తొక్కి ఉద్యోగులతో పనులు చేయించుకుంటున్నారన్నారు. జిల్లా అధ్యక్షుడు కరీముల్లా, మస్తాన్‌వలి, రామమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలల క్రీడాపోటీలు ప్రారంభం

తిరుపతి, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ కళాశాలల 28వ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు బుధవారం తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడురోజులపాటు జరగనున్న ఈ పోటీలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సాంకేతిక విద్యాశాఖ అధికారులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తోందని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, ఉద్యోగాల్లో క్రీడాకోటాను మూడు శాతానికి పెంచిన ఘటన కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 1000 బాలురు, 500 మంది బాలికలు పాల్గొన్నారు. మొదటి రోజు జరిగిన పోటీల్లో బాలికల చందరంగం పోటీల్లో జాహ్నవి (భీమునిపట్నం), టి.తన్మయరెడ్డి (గుంటూరు), ఎ.తేజస్విని (ఏలూరు) వరుస బహుమతులు గెలుపొందారు.



(c) eenadu

ప్రజల సంతృప్తి మెరుగుపర్చేలా రెవెన్యూ సేవలు

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రెవెన్యూ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మెరుగుపర్చేలా సేవలందించాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో రెవెన్యూ అధికారులకు బుధవారం కార్యశాల నిర్వహించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ శాఖలో ఇటీవల మార్పులు చేసిందన్నారు. నిషేధిత భూముల జాబితాలోని కొన్ని రకాల భూములు తొలగింపునకు జేసీ నుంచి ఆర్డీవో, తహసీల్దార్ స్థాయిల్లోనే అవకాశం కల్పించారన్నారు. రెవెన్యూ సేవలు, దరఖాస్తుల సత్వర పరిష్కారంపై ప్రతి నెలా రెవెన్యూ కార్యశాల నిర్వహించి సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అంశాలకు సంబంధించి ఐవీఆర్ఎస్‌లో ప్రజాభిప్రాయం గతం కంటే మెరుగ్గా ఉందని, దీనిని మరింతగా మెరుగుపర్చాలన్నారు. పీజీఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్‌లలో వచ్చిన దరఖాస్తుల్లో పరిష్కరించే అంశాలను క్షేత్ర స్థాయిలో విచారణను సత్వరమే పూర్తి చేయాలన్నారు. పరిష్కరించలేని అంశాలను దరఖాస్తుదారులకు వివరించాలన్నారు. వీఆర్వోలకు పొజిషన్ పత్రాలు జారీ చేసే అధికారం లేదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మండల స్థాయిలో ప్రతి మంగళవారం సమావేశం నిర్వహించి సమీక్షించాలన్నారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ నిషేధిత భూముల జాబితా తొలగింపునకు సంబంధించిన దరఖాస్తులను మూడు నెలల్లో నూరు శాతం పరిష్కరించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి అన్ని రెవెన్యూ దస్త్రాలను ఈ-ఆఫీస్ ద్వారానే కచ్చితంగా పంపించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ఎన్.ఎస్.కె. ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, తెనాలి ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ లక్ష్మీకుమారి, సర్వే ఏడీ పవన్‌కుమార్, గుంటూరు ఆర్డీవో కె. శ్రీనివాసరావు, తహసీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	86,859
అమ్మకాలు:	84,540
నిల్వలు:	17,560

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	13,500-23,000
నంబర్ 5	13,500-22,000
341	14,000-25,000
సూపర్ 10	13,600-22,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-20,000
బాడిగ	14,000-23,000
దేవనూరు డీలక్స్	14,000-25,000
ఆర్మూర్	12,000-17,000

ఏసీ కామన్ వెరైటీ

334	13,500-20,500
నెంబర్5	13,500-21,000
341	13,000-22,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-19,000
బాడిగ	13,500-22,000
దేవనూరు డీలక్స్	14,000-22,000
తాలు	7,000-10,500

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

సమస్యలు పరిష్కరించకపోతే ముట్టడి

నిరసనలో సహకార సంఘాల నాయకులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సహకార ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార ఉద్యోగ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని సహకార కార్యాలయం ఎదుట ఉద్యోగులు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉండగా మరణిస్తే ఉద్యోగి కుటుంబానికి రూ. 20 లక్షల టర్మ్ పాలసీ ఇవ్వాలన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఫిబ్రవరి 13న కార్యాలయాల ముట్టడి, అప్పటికీ స్పందన రాకపోతే 16 నుంచి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నాయకులు వెంకట్రామయ్య, రామానాయుడు, చిరంజీవిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, హరికృష్ణ, ప్రతాప్, ఆంజనేయులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్‌పై దాడి ఘటనలో మరో నిందితుడి అరెస్టు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రస్తుత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌పై 2023 మార్చిలో రాజధానిలో మూడు రాజధానుల శిబిరం నిర్వహించిన ప్రాంతంలో వైకాపా నాయకులు దాడి చేశారు. ఈ ఘటనపై మొత్తం 17 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం 12వ నిందితుడైన తాళ్ళాయపాలెం గ్రామానికి చెందిన గడ్డం జాన్ (29)ను బుధవారం తుళ్లూరు సి.ఐ కొంకా శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి అతడి గృహంలో అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

టాస్ వేసి, క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో రమేష్ హస్పిటల్ మేనేజర్ కార్తిక్

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

Aster Ramesh HOSPITALS
EENADU SPORTS LEAGUE 2025
Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్, Mee FM
Organised by ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎస్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్	**మ్యాచ్-1:** సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్	**మ్యాచ్-2:** రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

ఉద్యోగ మేళా నేడు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో వింజనంపాడు కిట్స్ కళాశాలలో గురువారం ఉద్యోగ మేళా ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే రామాంజనేయులు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 వరకు జాబ్ మేళా కొనసాగుతుందన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్ , బీఫార్మసీ, ఎంబీఏ, పీజీ విద్యార్హత ఉన్న 18 నుంచి 35 ఏళ్ల లోపు ఉన్నవారు హాజరుకావచ్చని తెలిపారు. మేళాకు 36 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై.. 1150 ఖాళీలు భర్తీ చేసేందుకు ముఖాముఖీలు నిర్వహిస్తారన్నారు.



గురువారం శిరిడీ సాయి భక్తులకు విశేషమైన రోజు. అర్చన, హారతి, అన్నదానాలతో ప్రతి గురువారం బాబా మందిరాలు కళకళలాడతాయి. మరణం శరీరానికే కానీ ఆత్మకు కాదని సద్గురుసాయి నిరూపించినట్లయ్యింది. భౌతికంగా తాను ఈ లోకాన్ని వీడినా.. నిరంతరం భక్తులపై తన అనుగ్రహాన్ని వర్షిస్తూనే ఉంటానని అభయమిచ్చారు సాయి. ఎందరెందరో భక్తులు తమకు బాబా దర్శనమైందని, ఆ సాయినాథుడు ప్రశాంత చిత్తాన్ని ప్రసాదించాడని చెబుతుంటారు.

కర్మ, భక్తి, జ్ఞాన యోగాల సమన్వయం సద్గురు సాయినాథుడు. నిరాడంబరత, మానవీయత, శ్రద్ధ, సహనాలు పరమ ఆదర్శాలని ఆచరించి చూపిన ఆధ్యాత్మిక పురుషుడు. 'దైవం మానుష రూపేణ..' అని అశేష భక్తజనుల ఆరాధనలు అందుకున్న మహనీయుడు. మతాలకు అతీతమైన వారి బోధనలు ఎప్పటికీ అనుసరణీయమే. శిరిడీలో భౌతికంగా దాదాపు అరవై ఏళ్ల తన మాహాత్మ్యాన్ని ప్రదర్శించిన బాబా 1918లో తనువు చాలించారు. మృత్యువు మహోన్నతం, పర్వదినంతో సమానమని నిరూపించారాయన. వారు ఈ లోకాన్ని విడిచిన రోజును సమాధి మహోత్సవంగా జరపడం ఆనవాయితీ.

అజ్ఞానమే పెద్ద జబ్బు..

శిరిడీ సాయి ప్రబోధాలు పారలౌకిక జీవితానికే కాదు, లౌకిక జీవనానికి కూడా మార్గదర్శకాలు. 'జీవితం దుఃఖమయం కావటానికి అజ్ఞానమే కారణం, జ్ఞానం కొరవడటం పెద్ద జబ్బు'- అనేవారు. 'వ్యాధి శరీరాన్నే బాధపెడుతుంది. అజ్ఞానం జీవితాన్నే నాశనం చేస్తుంది' అని హెచ్చరించేవారు. అందుకే వ్యాధులు తగ్గించమని అడిగే భక్తులను ప్రోత్సహించకపోయేవారు. బాధలను ధైర్యంగా ఓర్చుకోవడం అలవాటు చేసుకోవాలనేవారు. ఒకరోజు విజయానందస్వామి అనే సాధువు తమిళనాడు నుంచి మానససరోవరానికి వెళ్తూ బాబా దర్శనార్థమై శిరిడీ వచ్చారు. అతను కుటుంబం గురించే ఆలోచించటం చూసి 'ఇంటిపై ఇంత మమకారముంటే ఎలా సన్యసించావు? వసతి గృహంలో ద్వారాలు గట్టిగా బిగించు. ఓర్పుతో, జాగ్రత్తగా నిరీక్షించు. దొంగలు సర్వం దోచుకుపోతారు. ధనం, శరీరం అశాశ్వతాలని గుర్తుంచుకో. సుఖాపేక్షను వదిలిపెట్టు. భాగవతం శ్రద్ధగా పారాయణం చేయి. సత్ఫలితాలను పొందుతావు' అని ఉపదేశించారు. ఆ ఉపదేశాలను పాటించి ఆధ్యాత్మిక సాధనలను కొనసాగించిన సాధువు.. మూడురోజుల్లో బాబా చెంతనే ప్రాణాలు విడిచారు. విజయానందతో బాబా చెప్పిన వసతిగృహం మరేదో కాదు, నశించిపోయే ఈ శరీరమే! యమదూతలే దొంగలు. ఆయన మూయమన్న ద్వారాలు ఇంద్రియాలు. భాగవత పారాయణం ద్వారా భగవంతునిపై మనసు నిలిపి, శరీరాన్ని విడవమని నర్మగర్భంగా చెప్పారు సాయిబాబా. ఆయా సందర్భాల్లో భగవద్గీత, రామాయణ, భారత, భాగవతాలను ప్రబోధించేవారు.

దైవం.. మానుష రూపంలో!

అమిత ఆకర్షణ శక్తి..

శిరిడీసాయి తన హృదయలాలిత్యంతో, అవ్యాజమైన ప్రేమతో, అంతులేని కారుణ్యంతో ఆబాలగోపాలాన్నీ అక్కున చేర్చుకున్నారు. ఓ సందర్భంలో బాధాతప్తుడైన భక్తుడితో 'నా దృష్టి ఎవరి మీద పడుతుందో.. వారు ఎక్కడున్నా సరే.. పిచ్చుక కాలికి దారం కట్టి లాక్కున్నట్టుగా నా వద్దకు చేర్చుకుంటాను. కాపాడమంటూ చేతులు చాపితే.. రాత్రింబవళ్లు మీ చెంతనే ఉంటాను. మీ హృదయమే నా నివాసస్థలం' అన్నారు. నిర్మలమైన మనసు, ఆడంబరాలు లేకపోవడం ఆధ్యాత్మిక జీవనానికి అత్యంత ఆవశ్యకమని తెలియజెప్పేవారాయన. అలాగే సహనం, వినయం, ప్రేమ కలిగినవారే లౌకికంగానైనా, పారలౌకికంగా నైనా పురోగతిని సాధించగలరని హితవు పలికేవారు సాయిబాబా.

వాటిని అర్పిస్తేనే ఆత్మజ్ఞానం..

ఒక శ్రీమంతుడు శిరిడీ వచ్చి ఆత్మజ్ఞానం ప్రబోధించమని అడిగాడు. సాయి అతనితో మాట్లాడుతూనే.. అప్పుగా 5 రూపాయలు తీసుకురమ్మని తన సేవకుడిని ఊళ్లోకి పంపారు. అతడొచ్చి అప్పు లభించలేదని చెప్పాడు. ఆ తతంగమంతా చూసి కూడా శ్రీమంతుడు స్పందించలేదు, తన వద్దనున్న ధనాన్ని బయటకు తీయలేదు. పైగా 'బాబా! నేను వెళ్లాలి. దయచేసి జ్ఞానభిక్షను ప్రసాదించండి' అని తొందరపెట్టసాగాడు. బదులుగా సాయి- 'నేను బోధిస్తూనే ఉన్నాను. కానీ నువ్వు అర్థం చేసుకోవడం లేదు. ఆత్మజ్ఞానం పొందాలంటే పంచప్రాణాలు, జ్ఞానేంద్రియాలు, మనసు, బుద్ధి, అహంకారం- వీటన్నింటినీ భగవంతుడికి అర్పించాలి. అదెంతో కష్టం. నీ వద్ద నేను చెప్పిన దాని కంటే యాభై రెట్ల పైకం ఉంది. కానీ నేను ఫకీరుని కనుక.. నీకు అప్పుగా ఇవ్వబుద్ధి కాలేదు. డబ్బే నీకు సర్వస్వం. దానిపై మోహం నశిస్తే గానీ జ్ఞానం కలగదు' అని వివరించారు. 'అశాశ్వతమైన ధనాన్ని ఇంకొకరికి ఇవ్వటానికే అర్హత ఉందో లేదో చూస్తారే! మరి శాశ్వతమైన ఆత్మజ్ఞానం ప్రసాదించాలంటే ఎదుటివారికి అర్హత ఉందో లేదో ఆలోచించకూడదా?' అని ఎదురుప్రశ్న వేశారు.

కోరికలు తీరాకే..

భక్తుడు ప్రాథమిక దశలో భగవంతుణ్ణి ధర్మబద్ధమైన ప్రాపంచిక కోర్కెల్ని కోరటంలో తప్పులేదనేవారు సాయిబాబా. శిరిడీకి వచ్చిన ఓ గృహస్థ భక్తుడు కష్టాలు ఏకరువు పెడుతూ, ఆ బాధల నుంచి తనను బయటపడేయమని ప్రార్థించాడు. అక్కడే ఉన్న సాయి సేవకుడు బాబాని అలాంటి కోర్కెలు కోరవద్దని సూచించాడు. అప్పుడు బాబా 'అలా అనకు. నా వద్దకు మొదట అందరూ కోరికలతోనే వస్తారు. కష్టాలు తీరి జీవితంలో ఓ స్థాయికి వచ్చాక.. నన్ను అనుసరిస్తారు' అన్నారు. ఆ భక్తుడి కష్టాలు త్వరలోనే తీరతాయని అభయమిచ్చారు. ప్రాపంచిక జీవితంలో సంతృప్తి చెందాక, ఆధ్యాత్మిక సాధన వైపు మరలాలని అన్యాపదేశంగా ఉపదేశించారు.

స్వధర్మాచరణ.. సద్గురు సేవ

పుస్తకాలు చదివినంతలో లాభం లేదని, ఆ జ్ఞానాన్ని జీవితానికి అన్వయించుకుని ఆచరించినప్పుడే సార్థకత చేకూరుతుందని సాయి తరచూ చెబుతుండేవారు. అలాగే 'స్వధర్మాన్ని విడిచిపెట్టిన వారి ఆధ్యాత్మిక సాధనలు ఫలించవు' అనేవారు. తన వద్దకు వచ్చిన ఓ గృహస్థ భక్తుడితో 'కేవలం గ్రంథ పాండిత్యం వ్యర్థం. స్వధర్మాన్ని ఆచరిస్తూ, గురువుపై విశ్వాసంతో, ఆయన బోధనల్ని అనుసరించినప్పుడే ఆధ్యాత్మిక పురోగతి' అన్నారు. గురుకటాక్షం, అనుభవజ్ఞానం కలిగినవారే ఆ మార్గంలో సాగగలరని ఉద్ఘాటించారు.

- బి.సైదులు

మకరందం
makarandam@eenadu.in

గద్దకు నమస్కరించిన సాధువు!

ఒక గద్ద ముక్కున చేపను కరచుకొని ఎగిరిపోతోంది. అది చూసిన అనేక కాకులు గద్ద వెంటబడి అరుస్తూ, ముక్కులతో పొడుస్తూ.. చేపను లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అది చెట్టు చుట్టూ తిరుగుతూనే ఉంది. కాకులు దాన్ని తరుముతూనే ఉన్నాయి. ఆ బాధ పడలేక విసిగిపోయిన గద్ద ముక్కున ఉన్న చేపను నేల మీదికి జారవిడిచింది. అది చూసిన మరో గద్ద వెంటనే ఆ చేపను అందుకుని వాయువేగంతో చెట్టుకొమ్మపై చేరింది. అందాకా మొదటి గద్దను వెంబడించిన కాకులు ఇప్పుడు రెండో గద్దను వెంటాడాయి. ఇక మొదటి గద్ద ఏ భయమూ, బాధా, అలజడీ, ఆందోళనా లేకుండా నిశ్చింతగా కొమ్మ మీద వాలి, శాంతంగా చూస్తోంది. ఆ చెట్టు కిందే ఉండి.. ఈ తతంగమంతా చూస్తున్న సాధువు చిరునవ్వు చిందించాడు. 'ఇప్పుడు నీ ముఖంలో ఎంత ప్రశాంతత పక్షిరాజా! నువ్వే నా గురువు. ఐహిక విషయాల పట్ల వ్యామోహం అనే భారాన్ని విడిచిపెట్టనంత వరకూ మనిషికి శాంతి, సౌఖ్యం ఉండదు. సంసార బాధల నుంచి విముక్తి లభించదు. ఆందోళనే తప్ప ఆనందం అనుభూతికి రాదు- అని బోధించావు. ఇంతకంటే తత్వజ్ఞానం ఇంకేముంటుంది?!' అంటూ ఖగరాజుకు చేతులెత్తి నమస్కరించాడు.

యుద్ధం ఎవరితో?

అనునిత్యం అనేక విషయాల గురించి మనం యుద్ధం చేస్తుంటాం. భక్తుడైన పౌలు చెప్పినట్లు.. జీవితాన్ని పాడుచేసే వ్యతిరేక శక్తులతోనే పోరాడాలి. మన శత్రువైన సాతానుతో చేసే యుద్ధంలో ఆయుధాలు కనిపించవు. మనల్ని కాపాడేందుకు ఏసుక్రీస్తు మానవరూపంలో జన్మించాడు. కంటికి కనిపించని ఆయుధాలతో పోరాడాడు. మనం కూడా ఆ స్ఫూర్తిని పొందాలి. మానవత్వం మరచి రాక్షస కృత్యాలు సాగిస్తున్న వారిపై పోరాటం సాగించాలి. ఏసును విశ్వసించినప్పుడు మన శక్తియుక్తులకు తోడు ఆయన అనుగ్రహం లభిస్తుంది. అలా దేవుడు కరుణించిన కొన్ని ఉదంతాలు...

జెరుబ్బాబెల్ అనే భక్తుడికి పర్వతం అడ్డు వచ్చింది. అప్పుడతడు దేవుని సహాయం కోరగా.. ఆ పెద్ద పర్వతం కాస్తా చదునుభూమిగా మారిపోయింది. (జెకర్యా 4:7) జెరుబ్బాబెలును అడ్డగించేందుకు వచ్చిన శత్రువులు పర్వతం లేకపోవడం చూసి ఆశ్చర్యపోయారు. దైవశక్తి తోడైనప్పుడు అనుకున్నవి నెరవేరతాయి. కాబట్టి ఆందోళనకు గురైనప్పుడు ఏసును ప్రార్థించాలి.

గిద్యోను అనే భక్తుడు రాజుగా ఉన్నప్పుడు.. సైన్యాన్ని వెంటబెట్టుకుని యుద్ధభూమికి వెళ్లాడు. ఎదురుగా ఉన్న మహాసైన్యాన్ని చూసేసరికి తమ సేన చిన్న గొర్రెల మందగా కనిపించింది. దేవుడి వాగ్దానాన్ని గుర్తు చేసుకుని.. ఆ మహా సైన్యాన్ని ఎదిరించాడు, విజయం పొందాడు. (న్యాయాధిపతులు 7:16)

యెహోషాపాతు యుద్ధభూమికి వెళ్లినప్పుడు 'నువ్వు పోరాడాల్సిన అవసరం లేదు. కేవలం నిలబడు! యుద్ధం చేసేది నేనే' అన్నాడు దేవుడు. రాజైన యెహోషాపాతుతో పాటు యూదా యెరూషలేం ప్రజలు కూడా దేవునికి హృదయపూర్వకంగా నమస్కరించారు. ఆ యుద్ధంలో వాళ్లు విజయం సాధించారు.

క్రీస్తువాణి

ఫరో ఇశ్రాయేలీయులను సంహరిద్దామని.. ఐగుప్తీయులతో కలిసి బయల్దేరాడు. ఎర్రసముద్రం వద్దకు వెళ్లాక.. ఇక ముందుకు సాగలేకపోయారు. తమ పనైపోయిందని ఇశ్రాయేలీయులు నిరుత్సాహం చెందినప్పుడు.. దేవుడు 'మీరు నిలబడి చూస్తుండండి. ఈ ఐగుప్తీయులు ఇక మళ్లీ మీకు కనిపించరు' అన్నాడు. దైవాజ్ఞ ప్రకారం సముద్రం రెండు పాయలుగా చీలింది. దైవప్రజలైన ఇశ్రాయేలీయులకు దారి ఇచ్చింది. వారు ఆ సముద్రంలో పొడినేల మీద నడిచి.. ముందుకు సాగారు. వారిని ఐగుప్తీయులు తరుముతూ అనుసరించారు. ఇశ్రాయేలీయులు సముద్రం దాటేశారు. ఐగుప్తీయులు సముద్రం మధ్యలో ఉన్నప్పుడు దారి మూసుకుపోయింది. ఫరోతో సహా అందరూ సముద్రంలో జలసమాధి అయ్యారు. మనం సన్మార్గాన్ని అనుసరిస్తే.. దైవం శక్తి సామర్థ్యాలను అందిస్తుంది. అలా ప్రేమ, భక్తి అనే ఆయుధాలతో జీవన సమరంలో పోరాడి విజయం పొందుదాం.

- మర్రి ఎ.బాబ్జి

అల్లాహ్ క్షమాపణ పొందే అరుదైన రాత్రి

ఫిబ్రవరి 4 షబ్-ఎ-బారాత్

ఇస్లాం సందేశం

మనం ఎంత నియమ నిష్ఠలతో ఆధ్యాత్మిక క్రమశిక్షణతో జీవితాన్ని గడుపుతున్నా.. తెలిసో తెలియకో చేసిన తప్పులు, పాపాలు మనల్ని వెంటాడుతుంటాయి. వాటిని గుర్తించి పశ్చాత్తాపం చెందినవారు అల్లాహ్ క్షమాపణ పొందుతారు. అలాంటి అవకాశాన్ని 'షబ్-ఎ-బారాత్' ఇస్తుంది. ఇది ఇస్లామిక్ క్యాలెండర్‌లో ఎనిమిదోది అయిన షాబాన్ నెలలో 15వ తేదీన వస్తుంది. దీన్ని ప్రాయశ్చిత్తం, ప్రార్థన, క్షమాపణలకు సంబంధించిన రాత్రిగా పరిగణిస్తారు. రాబోయే సంవత్సరానికి మన జీవన గమనాన్ని అల్లాహ్ నిర్ణయించేదిగా, పాపాలను క్షమించే అదృష్ట రాత్రిగా విశ్వసిస్తారు. రాబోయే పవిత్ర రంజాన్ మాసానికి ఆధ్యాత్మిక సన్నాహకంగా ఇది పనిచేస్తుంది. ఓ రోజు రాత్రి దైవ ప్రవక్త ముహమ్మద్ (స) భార్య ఆయిషా (ర.అ.) నిద్ర నుంచి మేల్కొని చూడగా ఆయన కనిపించలేదు. మృతుల క్షమాపణ కోసం ప్రార్థిస్తూ మదీనాలోని జన్నత్- అల్- బాఖీ శ్మశాన వాటికలో ఉండటాన్ని గుర్తించారు. ఈ కారణంగానే ఆ రాత్రికి పవిత్రత చేకూరింది. అదేరోజు రాత్రి దైవ ప్రవక్త మక్కాలో విజయవంతంగా ప్రవేశించారని మరికొన్ని కథనాలు సూచిస్తున్నాయి. ఈ రోజున అల్లాహ్ అపార కరుణను ప్రసాదిస్తాడు, పాపాలను క్షమిస్తాడు, పశ్చాత్తాపం చెందినవారి బాధలను తొలగిస్తాడు- అని ముస్లింలు విశ్వసిస్తారు. అందుకే దీన్ని క్షమాపణ రాత్రి (లైలత్-అల్-బారాత్) అంటారు. రాబోయే సంవత్సర కాలానికి మన విధిరాత ఈ రాత్రికే నిర్ణయం అవుతుందని, అందులో జనన, మరణ వివరాలు, జీవనోపాధి అంశాలు ఉంటాయని ఇస్లామిక్ గ్రంథాలు పేర్కొన్నాయి. షబ్-ఎ-బారాత్ రోజు రాత్రి మసీదుల్లో లేదా ఇళ్లలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. దివ్య ఖురాన్ పఠిస్తారు. మరణించిన తమ ఆత్మీయుల ఆత్మశాంతి కోసం వారి సమాధులను సందర్శించి ప్రార్థిస్తారు. రాత్రంతా దైవ చింతన, ధార్మిక కార్యకలాపాల్లో గడిపి మరుసటిరోజున ఉపవాసం ఉంటారు. షియా ముస్లింలు దీనిని 12వ ఇమామ్ ముహమ్మద్ అల్ మహ్దీ జన్మదినంగా జరుపుతారు. ఆయనను శాంతి, న్యాయాన్ని పునరుద్ధరించే విమోచకుడిగా భావిస్తారు. ఇది దైవం నోహ్ ఓడను జలప్రళయం నుంచి రక్షించిన రాత్రిగా సున్నీలు భావిస్తారు. షబ్-ఎ-బారాత్ సందర్భాన్ని వ్యక్తిగతంగా ప్రత్యేక ప్రార్థనలు ఆచరించటం కంటే నిర్దిష్ట, వ్యవస్థీకృతమైన వేడుకగా జరపాలని కొందరు ఇస్లామిక్ పండితుల సూచన. దానధర్మాలకు సరైన సమయమిది. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక తీపి వంటకాలు చేసి బంధుమిత్రులు, పేదలకు పంచుతారు. పూర్వీకుల సమాధుల సందర్శన, దైవ ప్రార్థనలు, ఉపవాసం, మిఠాయిలు పంచటం వంటివి దీనిలో భాగమైనా.. చేసిన పాపాలకు అల్లాహ్ క్షమాపణను పొందటమే ఈ పవిత్ర రాత్రి అసలైన పరమార్థం.

- ఖాసిం పీరా

(c) eenadu

వీరమ్మతల్లికి నీరాజనం

ఉయ్యూరు వీరమ్మతల్లి తిరునాళ్లు బుధవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. మంత్రి కొలుసు పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్‌లు అమ్మవారి విగ్రహాన్ని మెట్టినింటి నుంచి వెలుపలికి తీసుకొచ్చి అమ్మవారి పల్లకిలో కూర్చోపెట్టారు. ఊరేగింపులో వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన వేలాది మంది భక్త జనం గండదీపాలతో మొక్కులు తీర్చుకున్నారు. - ఉయ్యూరు, న్యూస్‌టుడే

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో..

జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలు రేపు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం జరగనున్నాయి. విజయవాడ లబ్బీపేటలోని శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, గన్నవరం, విస్సన్నపేట, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, పెనమలూరు, విజయవాడలోని 25 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వారంతా ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు. - విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

కొత్త టెండరులో.. కీలక మార్పులు

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ మిగులు పనుల పూర్తికి కొత్తగా మళ్లీ టెండర్లు పిలిచారు. జనవరి 28 నుంచి బిడ్ల దాఖలుకు వీలు కల్పించారు. ఫిబ్రవరి 12న బిడ్లను తెరవనున్నారు. గతసారి పిలిచిన టెండర్‌లో పలు నిబంధనలను సడలించారు. ప్రధానంగా టెండర్ విధానం, కాలపరిమితి విషయంలో కీలక మార్పులు చేశారు. డిసెంబరులో టెండర్లకు ఎవరూ బిడ్లను దాఖలు చేయలేదు. దీంతో భారత విమానయాన సంస్థ పునరాలోచించి... నిబంధనలను సవరించింది.

పనులు ఆగిన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్

గత మాదిరి.. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్(ఈపీసీ) విధానంలో కాకుండా తాజాగా.. పని విలువ(ఐటమ్ రేట్) ఆధారంగా టెండర్లను ఆహ్వానించారు. ఏ పని ఎంత జరిగింది? ఇంకా ఎంత చేపట్టాలి? బడ్జెట్ అంచనాలు ఎంతనేది నిర్ణయించాకే.. పనులను అర్హత సాధించిన గుత్తేదారులకు అప్పగించనున్నారు. రూ.470 కోట్లతో చేపడుతున్న టెర్మినల్ పనుల్లో ఇప్పటికే ఎన్‌కేజీ ఇన్‌ఫ్రా సంస్థ 80 శాతం పూర్తిచేసింది. మిగతా 20 శాతం ప్రస్తుతం కొత్త గుత్తేదారు సంస్థ చేపట్టాలి. ఈ పనులనూ ఒకటిగా కాకుండా వేర్వేరుగా కేటాయించనున్నారు.

నెలన్నరగా ఆగిన పనులు.. పాత గుత్తేదారును తప్పించి.. నెలన్నర కావొస్తోంది. కొత్త వారి ఎంపికలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో టెర్మినల్ పనులు ఎక్కడికక్కడే ఆగాయి. వాస్తవంగా గత డిసెంబరులోనే టెండర్ ప్రక్రియ పూర్తిచేసి.. కొత్త గుత్తేదారుతో పనులు ఆరంభించి.. మార్చి ఆఖరుకు పూర్తిచేయించాలనేది లక్ష్యం. కానీ.. గుత్తేదారులు ముందుకు రాక తీవ్ర జాప్యం జరుగుతోంది. - ఈనాడు, అమరావతి

గడువు ఐదు నెలలకు పొడిగింపు..

గత టెండర్లలో మూడు నెలల్లోనే పనులు పూర్తిచేయాలని లక్ష్యం నిర్దేశించారు. గుత్తేదారులు ముందుకు రాకపోవడానికి ఇదీ ఒక కారణమే. అందుకే.. కాలపరిమితి ఐదు నెలలకు పొడిగించారు. ఇంకా ఫ్లోరింగ్, సీలింగ్ పనులున్నాయి. ఈ భవనం స్టీల్ స్ట్రక్చర్ పూర్తయింది. వీటికి గ్లాస్‌లను బిగించే పనులు సగంలో ఆగాయి. విద్యుత్తు, సెంట్రల్ ఏసీ పనులు చేపట్టాలి. ఇవికాక మరికొన్ని తుదిదశ పనులు మిగిలాయి.

మీ పిల్లలకూ ఇలాగే చదువు చెబుతారా?

ఉపాధ్యాయులను ప్రశ్నించిన కలెక్టర్

విద్యార్థితో రాయిస్తున్న బాలాజీ

పెడన, న్యూస్‌టుడే: స్థానిక బంగ్లా స్కూలును కలెక్టర్ బాలాజీ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న గ్యారెంటీడ్ ఫౌండేషన్ ఇన్ లిటరసీ, న్యూమరసీ(జీఎఫ్ఎల్ఎన్) 75 రోజుల కార్యక్రమాన్ని పరిశీలించేందుకు వచ్చిన కలెక్టర్ ముందుగా విద్యార్థుల సామర్థ్యాలను అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమం కింద చదువులో విద్యార్థుల స్థాయిని మూడు గ్రేడ్లుగా విభజించి తక్కువ గ్రేడ్‌లో ఉన్న వారిని మొదటి స్థానానికి తీసుకెళ్లాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ నేపథ్యంలో విద్యార్థులకు పరీక్ష నిర్వహించిన కలెక్టర్ చదువులో వెనుబడిన వారిని గుర్తించి అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులను తమ పిల్లలుగా భావించి తీర్చిదిద్దాలన్నారు. మీ పిల్లలకూ ఇలాగే పాఠాలు చెబుతారా అంటూ ప్రశ్నించారు. అంతకుముందు కలెక్టర్ గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థులకు అమలవుతున్న 100 రోజుల ప్రణాళికను పరిశీలించారు. పెడనలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎఫ్ఎన్ఎన్ కార్యక్రమం విద్యాశాఖలో వినూత్నమైందన్నారు. ఆయన వెంట డీఈవో సుబ్బారావు, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంఈవోలు సలోమి, హరినాథ్, ప్రధానోపాధ్యాయిని గమిడి భాగ్యలక్ష్మి ఉన్నారు.

31న ఉద్యోగ మేళా

కరెన్సీనగర్: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డీఆర్‌డీఏ-సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో 31వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు హెల్త్ యూనివర్సిటీ ఎదురు వరుణ్ మోటార్స్‌లో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి శ్రీనివాసరావు, ఉపాధి కల్పన అధికారి మధుభూషణ్‌రావు తెలిపారు. పదో తరగతి, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్ చేసిన 18-30 ఏళ్ల యువత అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.12 వేలు నుంచి రూ.28 వేల వరకు వేతనం, ఇతర సౌకర్యాలు ఉంటాయన్నారు. వివరాలకు 99854-44333 నంబరులో సంప్రదించాలని సూచించారు.

కలల వీర... కొలువుధీర!

వీరు.. సమున్నత లక్ష్యం నిర్దేశించుకున్నారు.. ఆశయ సాకారానికి సంకల్ప దీక్షతో అడుగేశారు.. చక్కటి ప్రణాళిక, నిరంతర సాధన, కార్యాచరణతో శ్రమించారు.. ప్రతీ క్షణం సద్వినియోగం చేసుకున్నారు.. సకల నైపుణ్యాలు అందిపుచ్చుకొన్నారు.. లక్షల మందితో పోటీపడి.. సరిలేరు మాకెవ్వరు అనేలా.. కలల కొలువును సొంతం చేసుకున్నారు. గ్రూప్-2 పరీక్షల తుది ఎంపిక జాబితాను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తాజాగా వెలువరించగా.. ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి విజయులుగా నిలిచిన వారి కృషిపథమిది.

ఐఏఎస్ కావడమే లక్ష్యం..

కొచ్చర్ల అశోక్‌కుమార్

మాది పెనుగంచిప్రోలు మండలంలోని ముచ్చింతాల గ్రామం. సాధారణ రైతు కుటుంబంలో జన్మించాను. అసోంలోని సల్చార్ యూనివర్సిటీలోని ఎన్ఐటీలో ఇంజినీరింగ్ పూర్తి చేశాను. గత ఐదేళ్లుగా సివిల్స్‌కు సిద్ధమవుతున్నా. ఈ క్రమంలో ఏపీపీఎస్సీ గ్రూపు-2 నోటిఫికేషన్ రాగా దరఖాస్తు చేశాను. తుది ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దారు ఉద్యోగానికి ఎంపికయ్యాను. ఐఏఎస్ కావడమే నా లక్ష్యం. ఈ నేపథ్యంలోనే గ్రూపు-2 పరీక్షలు రాసి ఉద్యోగం పొందాను. సివిల్స్‌లో మెయిన్స్ వరకు వెళ్లాను.. చివర్లో ఉద్యోగం సాధించలేకపోయాను. మళ్లీ సివిల్స్ రాస్తా. - న్యూస్‌టుడే, పెనుగంచిప్రోలు

ఉద్యోగం చేస్తూనే సన్నద్ధమై

రాహుల్‌రెడ్డి

మాది మచిలీపట్నం. ప్రస్తుతం మచిలీపట్నం ఆర్డీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నా. మా అమ్మ శ్రీశశ్రీరాణి తాళ్లపాలెం జడ్పీ హైస్కూల్లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. బీటెక్ చేసిన నేను 2021 నోటిఫికేషన్‌లో గ్రూప్-4 పరీక్షలో ఉమ్మడి కృష్ణాలో ప్రథమ ర్యాంకు సాధించి జూనియర్ అసిస్టెంట్ అయ్యాను. ఓ వైపు విధులు నిర్వహిస్తూనే కార్యాలయ ఖాళీ సమయాల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేకంగా సమయం కేటాయించుకొని పరీక్షలకు సన్నద్ధమయ్యా. 2023 నోటిఫికేషన్‌లో గ్రూప్-2 రాశాను. మంగళవారం రాత్రి విడుదలైన ఫలితాల్లో సాధారణ పరిపాలన శాఖలో సెక్షన్ అధికారి పోస్టు దక్కించుకున్నాను. - ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

పంచాయతీ కార్యదర్శి నుంచి సబ్ రిజిస్ట్రార్‌గా..

బి.కిరణ్మయి

మాది జగ్గయ్యపేట మండలం తక్కెళ్లపాడు. నాన్న రామారావు ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. తల్లి విజయకుమారి గృహిణి. జగ్గయ్యపేటలో ఎంకాం పూర్తి చేశాను. గెజిటెడ్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌లో ఐదు నెలలు శిక్షణ తీసుకున్నాను. 2019లో సచివాలయం ఉద్యోగాల పరీక్షకు హాజరై వార్డు పరిపాలన కార్యదర్శిగా ఎంపికయ్యాను. 2020లో గ్రూప్-3 పరీక్ష రాసి పంచాయతీ కార్యదర్శి పోస్టుకు ఎంపికయ్యాను. 2023లో గ్రూప్-2 నోటిఫికేషన్ రాగా.. ఏడు నెలలు సెలవు తీసుకుని ఇంట్లోనే సన్నద్ధమయ్యాను. ఈ క్రమంలో గ్రూప్-2లో సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగానికి ఎంపికయ్యాను. తల్లిదండ్రులు, సోదరుడి ప్రోత్సాహంతోనే విజయం సాధించాను. - న్యూస్‌టుడే, చందర్లపాడు

వ్యవసాయ కూలీ కుటుంబం నుంచి ఎస్సై పోస్టుకు..

చలపాటి వీర వెంకటేశ్వరరావు

మాది పెదపారుపూడి మండలం చినపారుపూడి. ప్రస్తుతం కూచిపూడిలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నా. వ్యవసాయ కూలీ కుటుంబం నుంచి వచ్చాను. బాల్యం నుంచి కష్టసుఖాలు తెలుసు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పది వరకు చదివా. కుటుంబ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని డిప్లొమాలో చేరి పాసయ్యాను. తల్లిదండ్రులకు సహకరిస్తూ నాగార్జున ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ పూర్తిచేశాను. కానిస్టేబుల్‌గా ఎంపికైన అనంతరం తొలుత గుడ్లవల్లేరులో విధుల్లో చేరాను. అక్కడ పనిచేస్తూనే మిగిలిన సమయాన్ని ఏపీపీఎస్సీ గ్రూప్-2కు కేటాయించాను. విజయం సాధించి ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యా. నా చదువుకు అంతరాయం లేకుండా నాపై అధికారులు కూడా సహకరించారు. నేను గ్రూప్-2కు స్వయంగానే సాధన చేశా. ఎలాగైనా ఉన్నతి సాధించాలనే లక్ష్యంతో చదివి అనుకున్నది సాధించా. - కూచిపూడి, న్యూస్‌టుడే

విశ్రాంత ఉపాధ్యాయుడికి రూ.24 లక్షలు టోకరా

విజయవాడ నేరవార్తలు: తక్కువ పెట్టుబడులకు ఎక్కువ లాభాలంటూ సైబర్ నేరస్థులు విశ్రాంత ఉపాధ్యాయుడి నుంచి రూ.24 లక్షలు దోచేశారు. నగరానికి చెందిన ఆయనతో గత ఏడాది నవంబరు 17న గుర్తుతెలియని వ్యక్తులు చరవాణి ద్వారా ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ప్రతినిధులమంటూ పరిచయం చేసుకున్నారు. తమ కంపెనీ 'ఐఎఫ్ఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్'లో పెట్టుబడులు పెడితే లాభాలు వస్తాయని నమ్మించారు. కంపెనీ వెబ్‌సైట్ లింక్‌ను పంపించారు. వివరాలు చూసి ఆకర్షితుడై ఆయన విడతల వారీగా రూ.24 లక్షలు పెట్టుబడి పెట్టారు. ఆపై లాభాలను తీసుకునేందుకు ప్రయత్నించినా వీలుకాక మోసపోయినట్లు గుర్తించి సైబర్ క్రైం పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రియాంక కదలికలపై నిఘా!

ఈనాడు, అమరావతి: పిల్లల విక్రయాల కేసులో కీలక నిందితురాలు ప్రియాంక కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. ఇటీవల దిల్లీ వెళ్లిన ప్రత్యేక బృందం నుంచి ఆమె త్రుటిలో తప్పించుకుంది. ఈ నేపథ్యంలో ఈసారి గురితప్పకుండా ఉండేందుకు అక్కడి పోలీసుల సహకారం తీసుకుంటున్నారు. త్వరలో పోలీసుల ఎదుట నిందితురాలు లొంగిపోనున్నట్లు కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం ఇచ్చింది. అయినా లొంగిపోకుండా తప్పించుకు తిరుగుతోంది. ఈ కేసులో దిల్లీకి సంబంధించి ఈమె దొరికితేనే మూలాలు వెలుగుచూసే వీలుంది. విజయవాడ పోలీసులు యూపీలోని మేరఠ్‌లోని ఆమె ఇంటికి వెళ్లారు. అప్పటికే ఆమె తప్పించుకుని ఉత్తరాఖండ్ పారిపోయినట్లు గుర్తించారు. దీంతో విజయవాడ తిరిగి వచ్చిన పోలీసులు.. మళ్లీ ఆమె ఆచూకీ కోసం ఫోకస్ పెట్టారు. ఆమె ఫోన్ లొకేషన్లపై నిఘా పెట్టగా.. యూపీలోని పలు ప్రాంతాల్లో తిరుగుతున్నట్లు తేలింది.

అరెస్టుకు అడుగులు: ప్రియాంక నుంచే తాను పిల్లలను తీసుకుని.. విజయవాడకు విక్రయాలకు పంపిస్తున్నట్లు కిరణ్‌శర్మ వెల్లడించింది. ఇటీవల పోలీసు కస్టడీలో వివరాలను వెల్లడించింది. ఈ నేపథ్యంలో ప్రియాంకను అదుపులోకి తీసుకుని విచారిస్తే.. ఆమె వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనేది వెలుగు చూసే వీలుంది. ఈనేపథ్యంలో ఆమెను అరెస్టు చేసేందుకు అక్కడి పోలీసులతో సమన్వయం చేసుకుంటున్నారు. త్వరలో అరెస్టు చేసే వీలుంది. ఇదేకేసులో నూరి అరెస్టు కావాల్సి ఉంది. ఆమె థానే సమీపంలో ఉందనీ.. పిల్లల రవాణాలో కవితకు తోడ్పడినట్లు గుర్తించారు. అంతకు మించి పాత్ర లేదని దర్యాప్తులో తేలింది. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న అనిల్‌ను కస్టడీకి తీసుకుని విచారించేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. మహారాష్ట్ర ముఠా మూలాలు అనిల్ విచారణతో బయటకు వస్తాయని భావిస్తున్నారు.

ఆమాత్రం... ఆదుకోలేరా?!

★ వేధిస్తున్న కీలక మందుల కొరత

ఈనాడు, అమరావతి

కిడ్నీ బాధితులకిచ్చే కీలక ఔషధాల్లో ఒకటైన.. సోడియం బై కార్బొనేట్ మాత్రల కొరత వేధిస్తోంది. ఉమ్మడి కృష్ణాలో ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో ఎక్కడికి వెళ్లినా ఈ మందులు లేవనే చెబుతున్నారు. ప్రధానంగా ఎ.కొండూరు మండలంలో 270 మందికి పైగా ప్రస్తుతం దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి బాధిత రోగులున్నారు. వీరిలో డయాలసిస్ చేయించుకునే వారూ ఉన్నారు. గత 15 రోజులుగా ఎ.కొండూరు పీహెచ్‌సీలో ఈ మందులు లేవని బాధితులను తిప్పి పంపిస్తున్నారు. నిత్యం ఓపీకి వచ్చే కిడ్నీ వ్యాధి బాధితుల్లో కనీసం పది మంది ఈ మందుల కోసమే వస్తున్నారు. ఇంకా మాత్రలు రాలేదని.. రోగులను తిప్పుతూనే ఉన్నారు.

ఎ.కొండూరు డయాలసిస్ కేంద్రంలో కిడ్నీ బాధిత రోగులు

ఎ.కొండూరు పీహెచ్‌సీ పరిధిలోనే డయాలసిస్ యూనిట్ పెట్టారు. గతంలో విజయవాడకు వచ్చే కిడ్నీ బాధితుల్లో వంద మందికిపైగా ప్రస్తుతం ఎ.కొండూరు పీహెచ్‌సీకే వెళుతున్నారు. కీలకమైన సోడియం బై కార్బొనేట్ మాత్రలు లేక.. బయట మెడికల్ షాపుల్లో కొంటున్నారు. దీనికి అనుబంధంగా కిడ్నీ బాధితులకు ఇచ్చే మిగతా సపోర్టింగ్ డ్రగ్స్ అందుబాటులో ఉన్నా, కీలకమైనవి లేక ఇబ్బంది పడుతున్నారు.

రోజూ వేసుకోవాల్సిందే..

రెండు జిల్లాలకు మందులను సరఫరా చేసే మచిలీపట్నం సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచే ఈ మాత్రలు రావడం లేదనీ, తాము ఇండెంట్లు పెడుతున్నామనీ.. పీహెచ్‌సీ కేంద్రాల్లో వైద్య సిబ్బంది చెబుతున్నారు. ఎ.కొండూరులో ఈ మందు లేక.. తిరువూరు, విస్సన్నపేట, వత్సవాయిలకు వెళ్లినా.. అక్కడా అందుబాటులో లేవనే చెబుతున్నారు. దీర్ఘకాలికంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ మందులు వాడుతున్న వారిలో వ్యాధి తీవ్రత పెరగకుండా ఈ మందు ఆపుతుంది. బాధితులు రోజూ వేసుకోవాల్సిన మందు కావడంతో.. తప్పనిసరిగా కొనాల్సిందే.

అశ్రునివాళి
మా తండ్రి గారైన
శ్రీ బొడ్డు యోహాను గారు
ది. 27-01-2026 మంగళవారం సాయంత్రం ప్రభువు నందు నిద్రించినారని తెలియజేయుటకు చింతించుచున్నాము.
జననం 10-3-1933 మరణం 27-01-2026
శ్రీ బొడ్డు యోహాను గారు
CSI కృష్ణా గోదావరి అధ్యక్ష మండల పూర్వపు కార్యదర్శి
శ్రీనివాసనగర్, బ్యాంకు కాలనీ, విజయవాడ
శోకతప్త హృదయాలతో..
భార్య: ఎస్. హేమలత
కుమారులు, కుమార్తెలు మరియు కుటుంబ సభ్యులు
ఆరాధన : ది. 29-01-2026 గురువారం మ॥ 2 గంటలకు ప్లాట్ నెం. 374, శ్రీనివాసనగర్, బ్యాంక్ కాలనీ 6వ క్రాస్ రోడ్డులోని మా స్వగృహము నుండి బయలుదేరి సాయంత్రం 3 గంటలకు విజయవాడ 2టౌన్ గోపాల్‌రెడ్డి రోడ్‌లో స్టేట్ గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న సెయింట్ పాల్స్ బసిలికా నందు జరుగును.
భూస్థాపన కార్యక్రమం : ది. 29-01-2026 గురువారం సా॥ 4 గంటలకు గుణదల ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ ఎదురుగా ఉన్న బరియల్ గ్రౌండ్ నందు జరుగును. ✆ 82975 55101, 94401 21626

(c) eenadu

సృజన చాటారు.. బహుమతులు పట్టారు

విద్యార్థులతో వైస్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు

హాజరైన విద్యార్థులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పోటీతత్వం అవసరమని ప్రతిభను వెలికితీయడానికి పోటీలు దోహదపడతాయని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత వైస్ ప్రిన్సిపల్ బోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు చెప్పారు. స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో 'ఈనాడు', ఈటీవీ ఆధ్వర్యంలో బుధవారం రీజనల్ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'నీటి సంరక్షణ, నిర్వహణ, ప్రతి నీటిబొట్టు విలువైనది' అనే అంశంపై చిత్రలేఖనం, మాతృభాష ప్రాముఖ్యత, దాని పరిరక్షణకు చేపట్టాల్సినే చర్యలపై వ్యాసరచన, ఆరోగ్యమే మహాభాగ్యం, మానసిక, శారీరక ఆరోగ్యానికి పాటించాల్సిన ఆహారపు అలవాట్లు, జీవనశైలి అంశాలపై ఉపన్యాస, కరెంట్ అఫైర్స్ విభాగంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. గత నాలుగు మాసాలుగా ప్రతి నెలకు ఇక అంశంపై ఒక విభాగంలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులు రీజనల్ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు.

విజేతలు వీరే (ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు)

వ్యాసరచన పోటీలో.. అవనిగడ్డ నుంచి సనకా చంద్రిక (విజ్ఞాన్ విహార్ పాఠశాల), రాహుల్ కుమార్ గౌడ్ (నారాయణ స్కూలు), ఉద్దండి హసిత (నారాయణ). **చిత్రలేఖనంలో..** తోట అమృత (విద్యానికేతన్), ఆర్. పార్థివ్‌కృష్ణ (శ్రీచైతన్య స్కూల్). అవనిగడ్డ నుంచి ఎం. కావ్య (సెయింట్ ఆన్స్ స్కూలు), సీహెచ్ పృథ్వీ (ప్రభుత్వ ఉన్నత), కె. రేచల్(జడ్పీహెచ్ఎస్). **ఉపన్యాస విభాగంలో..** అవనిగడ్డకు చెందిన ఎం. మనస్వీ (విద్యానికేతన్), ఎం. నాగసుబ్బారావు (ప్రభుత్వ ఉన్నత), ఎం. అమృత (సెయింట్ ఆన్స్ స్కూలు). **క్విజ్‌లో..** జె. వెంకట బాలాజీ (ప్రభుత్వ ఉన్నత), ★ అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత వైస్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, గ్రంథాలయ అధికారిణి ప్రభతో కలిసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విశ్రాంత ఉపాధ్యాయుడు డాక్టర్ విష్ణుప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకుడు సుబ్బారావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల చిత్రలేఖనం ఉపాధ్యాయుడు ఆంజనేయదాసులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

పట్టుదలతో చదివితే విజయం

విద్యార్థులకు సూచనలిస్తున్న కలెక్టర్ బాలాజీ

వడ్లమన్నాడు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు మిగిలి ఉన్నది 46 రోజులేనని ఇకనైనా క్రమశిక్షణ, పట్టుదల చదివితే మంచి మార్కులతో విజయం సాధించవచ్చని కలెక్టర్ బాలాజీ పేర్కొన్నారు. మండలంలోని వడ్లమన్నాడు జడ్పీహైస్కూల్‌ను బుధవారం ఆయన డీఈవో సుబ్బారావుతో కలిసి సందర్శించి విద్యార్థులతో సమావేశమయ్యారు. ఇప్పటి వరకు ఏ సబ్జెక్ట్ బాగా చదివారో, ఇంకా ఏ సబ్జెక్టులు బాగా చదవాల్సి ఉందో ఎవరికి వారే అంచనా వేసుకోవాలన్నారు. తెల్లవారుజామున మనసు ప్రశాంతంగా ఉంటుందని, ఆ సమయంలో చదవితే చక్కని ఫలితాలు సాధించవచ్చన్నారు. మిగిలిన నెలన్నర రోజులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఎంఈవో జగన్మోహన్‌రావు అధికారులు పాల్గొన్నారు.

కొండలమ్మ హుండీ ఆదాయం రూ.22.34 లక్షలు

కానుకలు లెక్కిస్తున్న కమిటీ సభ్యులు, భక్తులు

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని ప్రసిద్ధ వేమవరం శ్రీకొండలమ్మతల్లి దేవస్థాన హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 49 రోజులకు రూ. 22,34,097 నగదుతో పాటు 150 మి.గ్రా బంగారం, 82 గ్రాముల వెండి, 31 యూఎస్ డాలర్లు వచ్చినట్లు ఈవో కొండలరావు వెల్లడించారు. పర్యవేక్షణాధికారి శిరీష, ఆలయ ఛైర్మన్ ఈడే మోహన్, సభ్యులు మన్నెం వీరనాగేంద్రరావు, తూము రాజ్యలక్ష్మి, ముంగం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్ జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ఈవో పి. తారకేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు హుండీలు తెరిచి, భక్తులు కానుకగా సమర్పించిన నగదును లెక్కించారు. 85 రోజులకు గాను రూ. 12,44,579 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. పాలకమండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెకు సన్నద్ధం కావాలి

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెకు సన్నద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె. వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని జ్యోతిబాపులే విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పు, మహిళలకు పనిగంటల పెంపు, కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్చడం తదితర సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సమ్మె చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అనుబంధ సంఘాల నాయకులు అందరూ ఎక్కడికక్కడ కార్యక్రమాలు నిర్వహించి సభ్యులతో పాటు ప్రజలను చైతన్యం చేసి ఎక్కువ మంది సమ్మెలో పాల్గొనేలా చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కళ్లు తెరపించేలా సమ్మె చేయాలని కోరారు. నాయకులు ఎండీ కరీముల్లా, ఒడుగు గంగాధర్, బూర సుబ్రహ్మణ్యం, రమాదేవి, మాజేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ మాఫీ సద్వినియోగం చేసుకోండి

లబ్ధిదారులతో మాట్లాడుతున్న నాయక్

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషన్ నుంచి రుణాలు పొందిన లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వడ్డీ మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం వైస్‌ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఎం.నాయక్ కోరారు. బుధవారం నాయక్ జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీతో కలిసి కలెక్టరేట్‌లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో భూమి కొనుగోలు పథకం లబ్ధిదారులు, ఎన్.ఎస్.ఎఫ్.డి.సి, ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి పథకాల లబ్ధిదారులతో సమావేశమై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ 2015-16 నుంచి 2018-19 మధ్యకాలంలో రుణాలు పొందిన నిరుపేద ఎస్సీ లబ్ధిదారులు 2025 డిసెంబరు 31 నుంచి 2026 ఏప్రిల్ 30వ తేదీ వరకు రుణం మొత్తం చెల్లించిన వారికి వడ్డీ మాఫీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ తీసుకున్న రుణానికి వడ్డీ కాకుండా అసలు మాత్రమే చెల్లించే విధంగా ప్రభుత్వం లబ్ధిదారులకు అవకాశం కల్పించిందన్నారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ కృష్ణవేణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జి. రమేష్, సోషల్ వెల్ఫేర్ డీడీ షాహిద్‌బాబు, గిరిజన సంక్షేమాధికారి ఫణిధూర్జటి, ఎస్సీ కార్పొరేషన్ ఈవో సెల్వి పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

పక్కకు ఒరిగిన పాఠశాల బస్సు

ముదునూరు(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే : ఎదురుగా వచ్చే వాహనానికి దారిచ్చే క్రమంలో డ్రైవర్ బస్సును పక్కకు తీయడంతో ఒరిగిపోయింది. ఈ ఘటనలో ఎవరికి ప్రమాదం జరగక పోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఉయ్యూరు మండలం ముదునూరు శివారు దూసర పాలెం రోడ్డులో విద్యార్థులను ఎక్కించుకొని ఉయ్యూరు పట్టణానికి చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు బుధవారం ఉదయం వస్తుండగా ఎదురుగా వరిగడ్డి ట్రాక్టరు వచ్చింది. రోడ్డు చిన్నది కావడంతో దానికి దారి ఇచ్చేందుకు డ్రైవర్ బస్సును రహదారి పక్కకు దింపగా బస్సు పక్కకు ఒరిగిపోయింది. అప్రమత్తమైన డ్రైవర్, క్లీనర్ వెంటనే లోపల ఉన్న 15 మంది విద్యార్థులను బయటకు దింపేశారు. అనంతరం స్థానికుల సాయంతో బస్సును బయటకు తీశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 182 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్సులు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి. ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు ఉత్తరం క్లబ్

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

పారని మురుగు.. పడని అడుగు

ఆటోనగర్- సనత్‌నగర్ వెళ్లే దారి ఇలా..

మురుగునీటిలో ప్రయాణం

ఆటోనగర్ నుంచి సనత్‌నగర్ వెళ్లే రహదారి ఒకవైపు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుమారు 2అడుగుల మేర తవ్వారు. సనత్‌నగర్ మసీదు ఎదురుగా తవ్విన గుంతలోకి పక్కనే ఉన్న మురుగు కాలువ నుంచి నీరు వచ్చి పెద్దఎత్తున చేరింది. వాడుకలో ఉన్న రహదారిని సైతం ముంచెత్తింది. దుర్వాసన వస్తున్నా మురుగు నీటిలోనే వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు.

- ఈనాడు, అమరావతి

జిల్లాలో 11 బార్లకు నోటిఫికేషన్ జారీ

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: కృష్ణా జిల్లాలో 11 బార్లకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. గంగాధరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం కార్పొరేషన్‌లో 4, పెడన మున్సిపాలిటీలో 1, మంగినపూడిలో 1, గుడివాడ మున్సిపాలిటీలో 5 బార్లకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో, జిల్లా ప్రొహిబిషన్‌అండ్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం, మచిలీపట్నంలో, హైబ్రిడ్ మోడ్‌లో వేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు రుసుము రూ. 5లక్షలు, ప్రాసెసింగ్ ఫీజు రూ. 10వేలు చెల్లించాలన్నారు. దరఖాస్తు దాఖలు చేయడానికి ఫిబ్రవరి 4 ఆఖరు తేదీ అని, ఫిబ్రవరి 5వ తేదీ ఉదయం 8గంటలకు కలెక్టర్ సమక్షంలో కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌హాల్‌లో లాటరీ తీయనున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించేవారు https:///oc.hpfsproject.com వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి బారుకు 4 దరఖాస్తులు వచ్చినపుడే లాటరీ తీయనున్నట్లు తెలిపారు. లైసెన్స్ ఫీజు, ఇతర వివరాలకు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సెల్ నంబరు: 99636 04239, అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సెల్ నంబరు 84669 81837లో సంప్రదించాలని సూచించారు.

సముద్ర స్నానాలకు ఏర్పాట్లు

సమావేశంలో అధికారులు

కోడూరు, న్యూస్‌టుడే: మాఘ పౌర్ణమికి హంసలదీవిలోని కృష్ణా సాగర సంగమం వద్ద భక్తులు స్నానాలు ఆచరించడానికి వారి శ్రేయస్సు దృష్ట్యా అనుమతిలేదని, సముద్రం వద్ద సురక్షిత ప్రాంతంలోనే పుణ్య స్నానాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఫిబ్రవరి ఒకటో తేదీన జరిగే సముద్ర స్నానాల ఏర్పాట్లపై బుధవారం కోడూరు మండల పరిషత్తు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సముద్ర స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఎంపీడీవో జి. సుధాప్రవీణ్ సూచించారు. హంసలదీవి, పాలకాయతిప్ప సముద్రం వద్ద పారిశుద్ధ్య పనులకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక పోలీసు బందోబస్తుతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించనున్నట్లు అవనిగడ్డ సీఐ యువకుమార్ వివరించారు. సముద్ర స్నానాలు చేసే ప్రాంతంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెరైన్ ఎస్ఐ పూర్ణమాధురి తెలిపారు. సాగర సంగమంలో భక్తులు స్నానాలు చేసేలా అనుమతించాలని హంసలదీవి మాజీ సర్పంచి శివాజీ అధికారులను కోరారు. తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, సీఐ యువకుమార్, కోడూరు ఎస్ఐ కె. చాణక్య, అటవీశాఖ రేంజి అధికారి శ్రీసాయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వెంకటకృష్ణారావు సేవలు ఎనలేనివి

మాట్లాడుతున్న నారాయణరావు, వేదికపై ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తదితరులు

ఘంటసాల, న్యూస్‌టుడే: దివిసీమ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు అని ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. ఘంటసాల దిరిశంవాని ఎస్సీ కాలనీలో వెంకట కృష్ణారావు శత జయంతి మహోత్సవాలు సందర్భంగా తెదేపా రాష్ట్ర సాంస్కృతిక శాఖ ప్రధాన కార్యదర్శి దిరిశం బాలకోటయ్య ఆధ్వర్యంలో వెంకటకృష్ణారావు చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. నారాయణరావు మాట్లాడుతూ 1977లో దివిసీమకు పెను ఉప్పెన వచ్చినప్పుడు వెంకటకృష్ణారావు అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తన తండ్రి వెంకటకృష్ణారావు అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. జానపద కళాకారుల మాజీ ఛైర్మన్ పొట్లూరి హరికృష్ణారావు, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, కూటమి నాయకులు వెంకటరామకృష్ణ, పరాత్పరరావు, కనకదుర్గ, వెంకటేశ్వరమ్మ, కృష్ణకుమారి, నాగమణి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

ఉయ్యూరు, న్యూస్‌టుడే : ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరునాళ్లలోని ఏర్పాట్లు, పోలీసు బందోబస్తును జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు బుధవారం పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లపై ఆలయ కమిటీ అధ్యక్షుడు పి. వీరవెంకట ప్రసాద్, ఇతర సభ్యులకు సూచించారు. అలాగే పోలీసులు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్షించారు. పట్టణ సీఐ టీవీవీ రామారావు బందోబస్తు అంశాలను ఎస్పీకి వివరించారు. పట్టణ ఎస్సైలు మల్లికాసులు, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

91.9FM Vijayawada ఈ FM Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

PLOT FOR SALE

60అ|| రోడ్డుని ఆనుకుని 4ఎ|| గన్నవరం ఎయిర్‌పోర్టు నుండి 12KM ఇండస్ట్రియల్ జోన్ వీరపనేని గూడెంకి 1KM 4 ఎకరాలు 5 కోట్లు. ✆ 83175 28192.

JOBS

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమస్తాలుగా పనిచేయుటకు 10ఆపై చదివి 30సంలోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర|| ✆ 81798 68999.

Wanted Telecallers, Field Executives for University Office at Vijayawada. Qlf: Degree/ B.Tech/ MBA, Age: 20-25 Yrs. Cont: 77027 54944.

విజయవాడ ప్రముఖ హోటల్‌నందు కంప్యూటర్ నాలెడ్జి గల రిసెప్షనిస్ట్‌లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 96180 88336.

లక్ష్మీభవానీ ఏజెన్సీస్ భవానీపురం నందు Degree, MBA+Tally Accounts 15K-18K, OC అభ్యర్థులు కావలెను. ✆ 94408 39728, 90320 89366

విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. ఫ్రంట్ ఆఫీసు అసిస్టెంట్ (Male) ★ హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్ (Need) Hotel Experience ★ హౌస్‌కీపింగ్ బాయ్స్ ★ సెక్యూరిటీ గార్డ్స్ ★ ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 85598

విజయవాడలో అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవం కలిగిన వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే కావలెను. వంట సమయం 5AM to 7PM. ✆ 91004 27894

విజయవాడలోని ప్రముఖ ఆఫీస్ నందు లేడి టెలికాలర్స్ కావలెను. అ: 10th, ఇంటర్, 30 సం|| లోపు. జీ: 9K - 12K. 93814 69087, 93909 16550.

ప్రముఖ AD AGENCYలో పనిచేయుటకు Computer Operator, Marketing Executive, Corel Draw Designer, Supervisor కావలెను. ✆ 98665 01439.

SVR ఎలక్ట్రికల్స్ ప్రై.లి. గుంటూరు&జడ్చర్ల బ్రాంచిలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, డిప్లొమో ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, ఐటిఐ హెల్పర్స్, వెల్డర్స్, ఫిట్టర్స్ కావలెను. 91333 55781 (10 AM-5 PM) svrelectricalsgnt@gmail.com

ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ పటమట, విజయవాడ నందు పనిచేయుటకు అనుభవం గల కలెక్షన్ సిబ్బంది కావలెను. జీతం:15K To 20K. ✆ 63098 80999

అకౌంటెంట్/ఆఫీసు అసిస్టెంట్‌కావలెను. బికాం, 3సం||లు కంప్యూటర్ అకౌంట్స్‌పై అనుభవం, తెలుగు, ఇంగ్లీష్ భాషలపై పరిజ్ఞానం, రెజ్యూములను kamathamjob@gmail.comకు పంపగలరు.

ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ పటమట, విజయవాడ నందు పనిచేయుటకు RTA అనుభవం గల ఆఫీసు సేల్స్ & మార్కెటింగ్ అభ్యర్థులు కావలెను. జీతం:15K To 20K. ✆ 88366 55588

30- 65 Yrs బ్యాంక్ అనుబంధ సంస్థలో జీతం+ INC 35 వేలు (టీం మేనేజర్ ఎగ్జిక్యూటివ్స్) Q: 10th/ డిగ్రీ, రిటైర్డ్, బిజినెస్, ఇన్సూరెన్స్ ఏజెంట్స్. నో టార్గెట్. ✆ 90524 70111

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేద్దాం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా ఎల్ఐసీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నట్లు ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్ తెలిపారు. బుధవారం మచిలీపట్నంలోని ఎల్ఐసీ డివిజన్ కార్యాలయం ఎదుట సమ్మెకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్మికుల త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్చడాన్ని నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ రంగాలకు చెందిన కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చారని పేర్కొన్నారు. సంఘ నాయకులు వై.స్వామినాథ్, ఎ.మల్లికార్జునప్రసాద్, ఎ.శ్రీనివాసరావు, ఎస్వీ రత్నారావు, పి.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర వరలు

టమాట 17, వంగ 24, బెండ 30, పచ్చిమిర్చి 30, కాకర 36, క్యాబేజీ 18, క్యారెట్ 32, దొండ 40, బంగాళదుంప 23, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 32, దోస 38, సొర 10, అరటికాయ 7,6, చిక్కుళ్లు 40, బీర 26, చామదుంప 26, మునగ 12/10, కంద 42, బీట్‌రూట్ 26, కీరదోస 40, బీన్స్ 58, క్యాప్సికం 60, అలసందలు 30, చిలకడదుంప 32, కొత్తిమీర 12/06, పుదీనా 15/05. గురువారం ఉదయం 7గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి.

-మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

సినిమాలు

రేవతి: భర్తమహాశయులకు విజ్ఞప్తి
మినీరేవతి: అనగనగా ఒకరాజు
సిరికృష్ణ: మనశంకరవరప్రసాద్ సిరి
వెంకట్: రాజాసాబ్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: నగరంలోని శ్రీనివాసనగర్ కాలనీకి వెళ్లే దారిలో రోడ్డు పక్కన వేసిన చెత్త తొలగించకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్యను ఆ ప్రాంత వాసులు మేమున్నాం మీకుతోడుగా ద్వారా అధికారులకు వివరించగా సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ★ నగరంలోని ఈడేపల్లి సాయిబాబా ఆలయ సమీపంలో రహదారి పక్కన డ్రెయిన్‌లో వ్యర్థాలు మేటవేసుకుపోయి మురుగు దిగువకు పారడం లేదు. సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

-మచిలీపట్నం కార్పొరేషన్,న్యూస్‌టుడే

★ 16వ వార్డు గ్రంథాలయం పక్క వీధిలో రోడ్డుపై మురుగు ప్రవహిస్తూ రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికుడు వాహబ్‌ఖాన్ 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా సమస్యను శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరికిషోర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపి డ్రెయిన్‌లోని అడ్డంకులను తొలగించి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. -న్యూస్‌టుడే, పెడన

ఎలా వెళ్లాలి.. ఎన్నేళ్లు తిరగాలి

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, బంటుమిల్లి

పరిశీలన

◆ బందరు మండలం చిన్నాపురం గ్రామ ప్రధాన రహదారి నుంచి ఐదో నంబరు కాలువ వెంబడి దాదాపు 600 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. ఆ రోడ్డులో వెళ్లాలంటేనే రైతులు హడలిపోతున్నారు. దాదాపు 5 కి.మీ మేర ఉండే ఈ డొంక రోడ్డు గతంలో సగం మేర నిర్మించి వదిలేశారు. దారంతా అధ్వానంగా తయారైంది. పొలాలకు ఎరువులు తీసుకెళ్లాలన్నా.. పచ్చగడ్డి తెచ్చుకోవాలన్నా రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

◆ గూడూరు మండలం ముక్కొల్లు నుంచి షాఅబ్దుల్లాపాలెం వెళ్లే డొంక రోడ్డును తెదేపా హయాంలో సగం వరకు అభివృద్ధి చేశారు. మిగిలిన దారి బురదకయ్యగా మారడంతో కనీసం ద్విచక్ర వాహనం వెళ్లడానికీ అవకాశం లేదు. ముక్కొల్లు గ్రామస్థులు ఈ రోడ్డు అభివృద్ధి చేయాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ బాలాజీకి అర్జీ అందించారు.

వ్యవసాయ ఉత్పత్తులు ఇంటికి చేరాలన్నా.. రైతులకు సాగుకు అవసరమైన సామగ్రి పొలంలోకి తీసుకెళ్లాలన్నా డొంక రోడ్డు అత్యవసరం. బందరు, పెడన నియోజకవర్గాల్లోని డొంక రోడ్లను ఏళ్ల తరబడి పట్టించుకోకపోవడంతో అధ్వానంగా తయారయ్యాయి. రోడ్డు సౌకర్యం లేక పంటను ఒడ్డుకు చేర్చుకునేందుకు అన్నదాతలు ఎన్నో అవస్థలు పడుతున్నారు. వర్షాల వేళ సమయానికి పంట ఇంటికి చేర్చలేక రైతులు రూ.లక్షల్లో నష్టపోతున్నారు.

అన్ని రోడ్లూ అధ్వానం.. రెండు నియోజకవర్గాల పరిధిలోని 85వేల ఎకరాలకు పైగా వ్యవసాయ ఆయకట్టు ఉంది. పొలాలకు వెళ్లాలంటే డొంక రోడ్లనే రైతులు ఆశ్రయిస్తారు. గత వైకాపా ప్రభుత్వం ఈ రోడ్ల గురించి అసలు పట్టించుకోలేదు.

గూడూరు మండలంలో అధ్వానంగా ముక్కొల్లు-షాఅబ్దుల్లాపాలెం డొంక రోడ్డు

అత్యవసరమైన డొంక రోడ్లు ఇలా..

మండలం	కావాల్సినవి
బందరు	50
పెడన	35
గూడూరు	30
బంటుమిల్లి	40
కృత్తివెన్ను	30

ఎక్కడెక్కడ పాడయ్యాయి.. **బందరు మండలం:** చిన్నాపురం, అరిశేపల్లి, గుండుపాలెం, భోగిరెడ్డిపల్లి. ☛ **గూడూరు మండలం:** మల్లవోలు పంచాయతీ పరిధిలోని గుండుపాలెం. ☛ **పెడన మండలం:** ఉప్పలకలవగుంట- లంకలకలవగుంట, సాయిలంకకాలువ- కవిపురం రోడ్డు. ☛ **బంటుమిల్లి మండలం:** మల్లేశ్వరంలోని చిన్నకాలువ- కొర్లపాటు, పెందుర్రులో ఎస్సీవాడకు వెళ్లే డొంక, బంటుమిల్లి విద్యుత్ ఉపకేంద్రం- రామన్నమోడి డొంక. ☛ **కృత్తివెన్ను మండలం:** సంగమూడి- నీలిపూడి, మాట్లం-పెన్నమ్మదిబ్బ, గొల్లగూడెం- కొమళ్లపూడి, చెరుకుమిల్లి-ఉప్పులూరు.

డొంక రోడ్లు లేక తిప్పలు

బందరు మండలం చిన్నాపురంలో అస్తవ్యస్తంగా..

ఏం చేయాలి: సగంలో వదిలేసిన డొంక రోడ్లు పూర్తి చేయాలి. కొత్తగా వేయాల్సిన రోడ్లకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలి. పాడైన వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలి.

900 గొర్రెలకు నట్టల నివారణ మందు

పెదపట్నం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పెదపట్నం గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరంలో 900 గొర్రెలకు నట్టల నివారణ మందు, 400 గొర్రెలకు టీకాలు వేశారు. 50 మంది పాడి రైతులు వైద్యశిబిరాన్ని వినియోగించుకున్నారు.

ఫిబ్రవరి 15లోపు పన్ను వసూళ్లు పూర్తి చేయండి

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో వచ్చే నెల 15 లోపు ఇళ్ల పన్ను వసూళ్లు పూర్తి చేయాలని డిప్యూటీ ఎంపీడీవో హేమ ప్రకాష్ తెలిపారు. 12వేల గృహాలకు రూ.58లక్షలు వసూలు కావాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటి వరకూ రూ.28 లక్షలు పన్ను వసూళ్లు అయ్యాయని పేర్కొన్నారు. గురువిందగుంట నూరు శాతం పన్ను వసూలు సాధించినట్లు చెప్పారు. అచ్చయ్యవారిపాలెం, కమలాపురం నూరు శాతం పన్ను వసూళ్లకు దగ్గరగా ఉందని పేర్కొన్నారు. స్వామిత్వ సర్వే వంద శాతం పూర్తి చేయాలని కోరారు.

వైభవంగా దొంతులమ్మ ఉత్సవాలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని ఉల్లింగిపాలెంలో దొంతులమ్మ ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన భక్తి సంగీత కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారు

స్పందించిన హృదయం.. వృద్ధులకు ఆశ్రయం..

కడుపున పుట్టిన వారికి భారంగా మారి ఫుట్‌పాత్‌లపై దయనీయంగా జీవితం గడుపుతున్న ఇద్దరు వృద్ధులకు హెల్పింగ్ హ్యాండ్స్ వెంకట్ ఆశ్రయం కల్పించారు. తెలంగాణకు చెందిన గోవాడ మూర్తి(61), విజయవాడకు చెందిన ఈది జయకుమార్‌లకు పట్టెడన్నం పెట్టే వారు కరవై విజయవాడ ఫుట్‌పాత్‌లపై జీవిస్తూ, ఎవరన్నా ఆహారం ఇస్తే కడుపు నింపుకొంటూ జీవిస్తున్నారు. వీరి దీనస్థితిని గమనించిన చందన వెంకట్ మచిలీపట్నం మండలం మేకావానిపాలెంలోని ఆశ్రమంలో వారికి ఆశ్రయం కల్పించారు. బిడ్డలు ఉన్నా లేకపోయినా వృద్ధాప్యంలో నీడ లేక తినడానికి తిండి లేక ఇబ్బంది పడే వారికి తమ ఆశ్రమంలో వసతి కల్పిస్తామని, అవసరమైన వారు 99499 26465 నంబరులో సంప్రదించాలని వెంకట్ సూచించారు.

మూర్తి, జయకుమార్‌లతో వెంకట్

-న్యూస్‌టుడే, మేకావానిపాలెం (మచిలీపట్నం రూరల్)

గజమాల యాత్ర ప్రారంభం

పల్లెపాలెం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మవర్మ విగ్రహం వద్ద నుంచి అగ్నికుల క్షత్రియులు గజమాల యాత్రను రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు ప్రారంభించారు. బుధవారం మధ్యాహ్నం పల్లెపాలెంలోని శ్రీకనకపెన్నమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కృష్ణమ్మవర్మగారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అగ్నికుల క్షత్రియులు ఒడుగు తులసీరావు, తిరుమలశెట్టి చంద్రమౌళి, అంద్రాజు శ్రీనివాసరావు, అద్దంకి కంచివరదరాజు, మోకా రామకృష్ణ, నాగిడి చెన్నకేశవరావు, నాగిడి గోవిందు, పెదసింగు ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీపై అవగాహన ఉండాలి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: దోమల మందు పిచికారీపై అవగాహనతో ఉండాలని కీటకజనిత వ్యాధుల నియంత్రణాధికారి కొండారెడ్డి అన్నారు. బుధవారం మచిలీపట్నంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మలేరియా విభాగాన్ని సందర్శించి సిబ్బందికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కీటక జనిత వ్యాధులు ఎక్కువగా నమోదు అవుతున్నందున ఉద్యోగులు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డీఎంవో రామారావు తదితరులు పాల్గొన్నారు.

వృథాగా నీరు.. ఇదేనా తీరు

నగరంలోని మూడు స్తంభాల సెంటరుకు వెళ్లే దారిలో బైపాస్ రోడ్డు పక్కన వాల్వ్ వద్ద ఏర్పడిన లీకు నుంచి తాగునీరు వృథాగా పోతోంది. లీకు వద్ద ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. నీటి వృథాతో శివారు ప్రాంతాల ప్రజలకు సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీకు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

మురుగు... ఎప్పటికో కనుమరుగు

నగరంలోని పంబలగూడెంలో ప్రధాన రహదారి పక్కన డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో ఇళ్ల నుంచి మురుగు పారే దారిలేక రోడ్డుపైకి చేరుతోంది. మురుగు కారణంగా సాయంత్రమైతే చాలు దోమలు దాడి చేస్తున్నాయని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి మురుగు రోడ్డుపై చేరకుండా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. -మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

తొలగించారు.. రోడ్డుపై వదిలేశారు

బైపాస్ రోడ్డు నిజాంపేట సమీపంలో ప్రధాన రహదారి పక్కన డ్రెయిన్‌లో ఉన్న తూములను తొలగించి రోడ్డు పక్కన పడేశారు. రోజుల తరబడి ఇవి అలాగే ఉండడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే రహదారి అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. -మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

మలుపులో అగాథం.. వదిలేస్తే ప్రమాదం

మండల పరిధిలోని రామరాజుపాలెం అడ్డరోడ్డు కూడలిలో పంటబోదె పక్కన రోడ్డు కోతకు గురై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. మండలంలోని ఆకుమర్రు, మల్లవోలు, ఐదుగుళ్లపల్లి, పోలవరం, రాయవరం గ్రామాలకు చెందిన ప్రజలు, మొవ్వ మండలంలోని కోళ్లపాలెం, కాజ గ్రామాలకు చెందిన స్థానికులు ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తారు. అధికారులు స్పందించి గుంతను పూడ్చేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. -గూడూరు, న్యూస్‌టుడే



శివరాత్రి ఏర్పాట్లపై సమావేశం

గుడిదిబ్బ (కృత్తివెన్ను): కృత్తివెన్ను గుడిదిబ్బలో వచ్చే నెల శ్రీదుర్గాపార్వతీ సమేత నాగేశ్వరస్వామి సన్నిధిలో నిర్వహించే మహాశివరాత్రి వేడుకల సందర్భంగా తహసీల్దార్ లక్కాప్రగడ శశికుమార్ ఆధ్వర్యంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. తాత్కాలిక దుకాణాలు, వాహన పార్కింగ్ వేలం పాటను వచ్చే నెల 5కు వాయిదా వేసినట్లు ఆలయ ఈవో తెలిపారు.

మంత్రి దృష్టికి రోడ్డు సమస్య

చోరంపూడి (బంటుమిల్లి), న్యూస్‌టుడే: మండలంలోని చోరంపూడి పంచాయతీ పరిధిలోని వడ్లగరువు రోడ్డు నిర్మించాలని సర్పంచి రేవు నాగలక్ష్మి, ఆమె భర్త తెదేపా నాయకుడు రేవు గోపాలకృష్ణ సమస్యను మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. అమరావతిలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రిని కలిసి పలు సమస్యలను వివరించారు. గ్రామ పరిధిలోని ఆముదాలపల్లి డ్రెయిన్‌పై వంతెన నిర్మించాలని కోరారు. దీని వల్ల ఆక్వా రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

మంత్రి నారా లోకేశ్‌తో సర్పంచి రేవు నాగలక్ష్మి, గోపాలకృష్ణ దంపతులు

అక్రమ నిర్మాణాలు కట్టడి చేస్తారా?

రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ సమీక్ష నేడు

న్యూస్‌టుడే, పెడన : మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ (ఆర్డీడీటీపీ, రాజమహేంద్రవరం) గడ్డం సుబ్బారావు గురువారం పెడన రానున్నారు. మండలంలో టౌన్ ప్లానింగ్ పనితీరు, బీఆర్ఎస్, ఎల్ఆర్ఎస్ అమలు తదితర అంశాలపై మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షిస్తారు. బీఆర్ఎస్ కింద 352 దరఖాస్తుల లక్ష్యం కాగా బుధవారం నాటికి 23 అందాయి. పట్టణంలో అనధికార లేఔట్లు 43 ఉన్నట్లు గతంలో విజిలెన్స్ తెలిపింది. ఎల్ఆర్ఎస్ 24 దరఖాస్తులతో వెనుకంజలో ఉంది. ఈ రెండు పథకాల అమలు విషయంలో వెనకబడటానికి కారణాలపై సమావేశంలో ప్రధానంగా చర్చిస్తారు. అక్రమ భవనాల నిర్మాణం, మాస్టర్ ప్లాన్ అమలు తదితర అంశాలపై సమీక్షించనున్నారు. కమిషనర్ కొండయ్య, టీపీవో సాంబశివరావు, ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొంటారు.

పూర్తయిన శుద్ధ జలం ప్లాంటు

మండలంలో లంకలకలువగుంట, బల్లిపర్రు, మడక గ్రామాల్లో మైక్రోవాటర్ ఫిల్టర్లు పూర్తి అయ్యాయి. లంకలకలువగుంట, బల్లిపర్రులల్లో పీడబ్ల్యూడీ పథకాలు అమలులో ఉన్నాయి. బల్లిపర్రులో పథకం ఉన్నప్పటికీ రక్షిత చెరువు సమీపంలో రొయ్యల చెరువులు ఉండడంతో నీరు ఉప్పగా మారి గ్రామస్థులు తాగలేకపోతున్నారు. మడక గ్రామానికి ఉప్పలకలువగుంట(యూకేజీ) సామూహిక రక్షిత మంచినీటి పథకానికి అనుసంధానంగా తాగునీరు అందాల్సి ఉండగా అందట్లేదు. దీంతో గ్రామస్థులకు తాగునీరు అందకపోవడంతో బందరు ఎంపీ బాలశౌరి రూ.45 లక్షల విలువైన మైక్రోవాటర్ ఫిల్టర్లకు ఆర్నెల్ల కిందట సీఎస్ఆర్ నిధులు మంజూరు చేశారు. ఒక్కొక్క గ్రామానికి రూ.15లక్షలు మంజూరయ్యాయి. లంకలకలువగుంట మైక్రోవాటర్ ఫిల్టర్ నిర్మాణం పూర్తి అయిందని ఇన్‌ఛార్జి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణు తెలిపారు. మిగిలిన రెండు పథకాలు ఫిబ్రవరి ఒకటో తేదీ నాటికి పంచాయతీకి అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. -న్యూస్‌టుడే, పెడన గ్రామీణం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పూర్తయితే మణిహారం.. పనుల్లో జాప్యం

★ అసంపూర్తిగా కూడూరు సబ్‌స్టేషన్
★ ఇసుక కొరతతో ఏడాదిగా లేని పురోగతి

న్యూస్‌టుడే, పెడన



పిల్లర్ల దశలో నిలిచిన 132/33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం

పెడన నియోజకవర్గానికి మణిహారంగా నిలిచే మండలంలోని కూడూరు సబ్‌స్టేషన్ నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. 2024 అక్టోబరులో సీఎం చంద్రబాబునాయుడు సబ్‌స్టేషన్ నిర్మాణానికి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఏపీ ట్రాన్స్‌కో చేపట్టిన ఈ పనుల్లో గత ఏడాదిగా పురోగతి కన్పించట్లేదు. దీనికి ఇసుక కొరత ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

రైల్వే, పోర్టులకు సరఫరా: కూడూరు నుంచి రైల్వే ట్రాక్షన్ సబ్‌స్టేషన్లు, మచిలీపట్నం పోర్టుకు విద్యుత్తు సరఫరా చేయాలని ట్రాన్స్‌కో నిర్దేశించింది. తొలి దశలో 132/33 కేవీ స్విచింగ్ సబ్‌స్టేషన్ నిర్మించి దశలవారీగా 220/132 కేవీకి అప్‌గ్రేడ్ చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనికిగాను తొలిదశలో రూ.50కోట్ల వరకు బడ్జెట్ కేటాయింపు జరిగింది. సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు లోవోల్టేజీ, అంతరాయల సమస్య తీరుతుందని భావించారు. ప్రధానంగా కృత్తివెన్ను మండలంలో ఏర్పడుతున్న విద్యుత్తు అంతరాయల సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కానుంది. బంటుమిల్లిలో ఉన్న 132/33 కేవీ సబ్‌స్టేషన్‌కు కూడూరు సబ్‌స్టేషన్ అనుసంధానం చేసి వినియోగదారులకు నిరంతరం విద్యుత్తు సరఫరా చేయాలని ప్రతిపాదించారు. గుడివాడ 230 కేవీ నుంచి ప్రత్యేక టవర్ లైన్లు ఏర్పాటు చేసి కూడూరుకు విద్యుత్తును తీసుకురానున్నారు.

ఇసుక కొరత: సబ్‌స్టేషన్ నిర్మాణానికి బరంతు ఇసుక తీవ్ర కొరతగా మారింది. నిర్మాణాల్లో ప్రధానమైన పరిపాలన భవనాన్ని పూర్తిచేశారు. సబ్‌స్టేషన్ టవర్ల ఏర్పాటుకు పిల్లర్లు నిర్మించారు. పెడన ప్రాంతంలో ఇసుక రీచ్‌లు గణనీయంగా విస్తరించారు. టిప్పర్ ఇసుకను రూ.10- రూ.15వేల వరకు విక్రయిస్తున్నారు. మైనింగ్ అనుమతులు లేకుండానే తవ్వేస్తున్నారు. దీంతో సబ్‌స్టేషన్‌కు అవసరమైన ఇసుక సరఫరా చేయట్లేదు. ధరల నియంత్రణ కారణంగా ఇసుక వ్యాపారులు ఆసక్తి చూపించట్లేదు. కడపకు చెందిన గుత్తేదారు ఇప్పటికే ఈ సమస్యను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. అయినప్పటికీ పరిష్కారం కాలేదు.

జాప్యంపై సమీక్ష: పనుల్లో జాప్యంపై ఇటీవల ఉన్నత స్థాయిలో సమీక్ష జరిగింది. సమస్య పరిష్కారానికి ఏపీ ట్రాన్స్‌కో చర్యలు చేపట్టింది. త్వరలో ప్రతిబంధకాల్ని అధిగమించి పనులు వేగవంతం చేస్తామంది. కూడూరు సబ్‌స్టేషన్‌తో ఈ ప్రాంతంలో దీర్ఘకాల విద్యుత్తు సమస్యలకు పరిష్కారం కానుంది.

-సీహెచ్.మాణిక్యాలరావు, డీఈఈ, పెడన

దేశీయ విత్తనం.. సంప్రదాయ భోజనం

న్యూస్‌టుడే, గూడూరు

శిక్షణకు వచ్చిన రైతులు భోజనాలు చేస్తూ..

ప్రకృతి సాగు, దేశీయ విత్తనం ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించేందుకు సేవ్ సంస్థ నిర్వాహకులు మేకపోతుల విజయరామ్ మండలంలోని పినగూడూరులంకలోని సౌభాగ్య సదన్‌లో దశలవారిగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రకృతి సేద్యాన్ని దేశీయ విత్తనంతో సాగు చేయాలని చెబుతున్నారు. మాపిళ్లైసాంబ, నవారా, గని, మైసూర్‌మల్లెలు, బహురూపి ఈ ఐదు వరి రకాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా అందరూ ఆరోగ్యం ఉండవచ్చని వివరిస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో దేశీయ విత్తనాలను సంరక్షిస్తున్నారని, దేశీయ వరి రకాలను సంరక్షించే రాష్ట్రాల్లో ఒడిశా ముందంజలో ఉందని తెలియజేస్తున్నారు. కాలాబట్ విత్తనాలతో చేసిన బెల్లం పొంగలి, గని, నవారా, మాపిళ్లైసాంబ, చింతలూరు సన్నాలతో చేసిన అన్నం, దేశీయ గుమ్మడితో స్వీటు, బహురూపి రకంతో చేసిన అరిసెలు, సేంద్రియంగా పండించిన తోటకూర, పప్పు, గొంగూర పచ్చడి పలు రకాల వంటలతో భోజనాలు ఏర్పాటు చేయడం ద్వారా దేశీయ విత్తనాల ప్రత్యేకత వివరిస్తున్నారు.

నవారా అన్నం

సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటం



కరపత్రాల ఆవిష్కరణలో నాయకులు, ఉపాధ్యాయులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనుదారుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ దశల వారీ పోరాటం చేయనున్నట్లు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి యూవీ కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం నగరంలోని చిలకలపూడి పాండురంగ నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిరసన కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 30న తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించనున్నామన్నారు. ఫిబ్రవరి 10న కలెక్టరేట్ వద్ద ధర్నా, 25న చలో విజయవాడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున, సంఘ నాయకులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

గూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఆకులమన్నాడు పంచాయతీ చినఆకులమన్నాడు గ్రామంలో అభయ కోదండరామస్వామి ఆలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం వేదపండితుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయం విష్వక్సేనపూజ, నిత్యహోమం, బలిహరణ, చూర్ణోత్సవం, వసంతోత్సవం, చక్రస్నానం తదితర పూజాక్రతువులు జరిపించారు. సాయంత్రం ధ్వజావరోహణ, ద్వాదశ ప్రదక్షిణలు, డోలా ఉత్సవం, నీరాజనం పలు పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో దైవదర్శనం చేసుకున్నారు.

పూజలందుకున్న దేవతామూర్తులు

శోభాయమానంగా తీర్చిదిద్దిన ఆలయం

పూర్తయి ఆరు నెలలు.. ప్రారంభానికి ఇంకెన్నాళ్లు

స్థానిక పీహెచ్‌సీలో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ఆర్నెళ్లుగా నిరుపయోగంగా ఉంది. జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ.50లక్షల నిధులతో యూనిట్‌ను పూర్తి చేసినప్పటికీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. 2024 జులై 7న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గతేడాది జులై నాటికే నిర్మాణం పూర్తవడంతో భవనాన్ని వైద్యారోగ్య శాఖకు అప్పగించారు. అప్పటి నుంచి ప్రారంభానికి నోచుకోవట్లేదు. క్షయ నిర్ధారణ పరీక్షలు సమర్థంగా నిర్వర్తించేందుకు బ్లాక్ యూనిట్‌ను నిర్మించారు. ప్రస్తుతం పీహెచ్‌సీలో కొనసాగుతున్న లేబొరేటరీని నూతన భవనంలోకి మార్చాల్సి ఉండగా ఈ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనిపై స్థానిక వైద్యాధికారి డా.పర్వేజ్ హైదర్ బఖరీ వివరణ ఇచ్చారు. త్వరలో ఎమ్మెల్యేతో ప్రారంభోత్సవం చేయిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, పెడన



సిద్ధమైన పబ్లిక్ హెల్త్ యూనిట్

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం



మాట్లాడుతున్న న్యాయమూర్తి కేవీఆర్ కృష్ణయ్య, వేదికపై ఎంపీపీ, జడ్పీటీసీ తదితరులు

గూడూరు,న్యూస్‌టుడే: బాల్యవివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య అన్నారు. బుధవారం గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వాసవ్య మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన ప్రసంగించారు. బాల్యదశలోనే వివాహాలు చేయడం వల్ల బాలికలు శారీరకంగా, మానసికంగా అనేక ఇబ్బందులు పడతారని చెప్పారు. ఆయనతో పాటు న్యాయవాది చీలి ముసలయ్యలు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఎంపీపీ సంగా మధుసూదనరావు, జడ్పీటీసీ సభ్యులు వేముల సురేష్, ఎంపీడీవో శైలజ కుమారి, సీడీపీవో గ్లోరి తదితరులు పాల్గొన్నారు.

పరుగు పందెంలో పారాఅథ్లెట్ అదుర్స్

విద్యార్థినికి జ్ఞాపిక అందిస్తున్న డీవైఈవో, ఎంఈవో తదితరులు

గూడూరు, న్యూస్‌టుడే: కష్టపడి కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని డీవైఈవో శేఖర్‌సింగ్ పేర్కొన్నారు. పొట్టిశ్రీరాములు నెల్లూరులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన అమీనాతబస్సుమ్ ప్రతిభ చాటింది. 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా బుధవారం గూడూరు భవిత కేంద్రంలో ఆమెకు సన్మానం నిర్వహించారు. డీవైఈవో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తోందన్నారు. ఆత్మవిశ్వాసం ఉంటే వైకల్యం అడ్డు కాదని అమీనాతబస్సుమ్ నిరూపించిందని, ఆమెను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎంఈవో పి.సుబ్రహ్మణ్యం, జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయినులు జి.విజయకుమారి, పీవీ భారతి విద్యార్థిని సత్కరించారు. ఐఈఆర్పీలు పి.రమాదేవి, సాజినీబేగం, ఫిజియోథెరపిస్ట్ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

మాట్లం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణస్ఫూర్తి స్టడీ మెటీరియల్ అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు మైలా రత్నకుమారి, ఏఎంసీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, మండల వైస్ ఎంపీపీ రేవు సత్యనారాయణ తదితరులు. -మాట్లం(కృత్తివెన్ను),న్యూస్‌టుడే

(c) eenadu

పెనమలూరు
• పెనమలూరు • గన్నవరం

ఈ-పంట నమోదుతో ప్రయోజనం

అధికారితో మాట్లాడుతున్న డీఏవో పద్మావతి

పునాదిపాడు(కంకిపాడు), న్యూస్‌టుడే : ఈ- పంట నమోదుకు రైతులు సహకరించాలని వ్యవసాయాధికారిణి పద్మావతి అన్నారు. పునాదిపాడులో జరుగుతున్న ప్రక్రియను ఆమె బుధవారం పర్యవేక్షించారు. పథకాల అమలు, ఉత్పత్తుల విక్రయం, రుణాలు పొందడానికి నమోదు అవసరం అవుతుందన్నారు. మంతెనలో మినుము పైరు పరిశీలించి స్థానిక అధికారులకు సూచనలిచ్చారు. ఏడీవో స్వర్ణలత, ఎంఏవో ఉషారాణి, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందన: కానూరు తులసీనగర్‌లో కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరించారు. **- న్యూస్‌టుడే, కానూరు**

సేంద్రియ కూరగాయల పంపిణీ

మంతెన(కంకిపాడు), న్యూస్‌టుడే : మంతెన మహిళా మండలి ఆధ్వర్యంలో బుధవారం సుమారు 50 కిలోల సేంద్రియ కూరగాయలను గ్రామస్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్తలు పెండ్యాల విజయలక్ష్మి, రామారావు దంపతులు 40 సెంట్ల స్థలంలో గోఆధారిత, వానపాముల ఎరువులతో వీటిని సాగు చేస్తున్నామన్నారు.

30న మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ

గన్నవరం గ్రామీణం: గన్నవరం పట్టణం గాంధీ బొమ్మ కూడలిలో రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించిన మహాత్మాగాంధీ, ఎన్టీఆర్ విగ్రహాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. ఆ విగ్రహాలను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు బుధవారం పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు పనులపై అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈనెల 30వ తేదీ మహాత్మాగాంధీ విగ్రహం ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విగ్రహం పరిసరాల్లో సుందరీకరణ పనులు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నేతలు, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

పనులు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

ప్రజారోగ్య పరిరక్షణలో అలసత్వం వద్దు

వైద్య సేవలపై ఆరా తీస్తున్న డీఎంహెచ్‌వో యుగంధర్

ఉప్పులూరు(కంకిపాడు), న్యూస్‌టుడే : మండలంలోని ఉప్పులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి యుగంధర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాధారణ వ్యక్తిలా ఆసుపత్రికి వచ్చి రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. మందుల నిల్వలు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ప్రజారోగ్య పరిరక్షణలో అలసత్వం వద్దని సిబ్బందిని ఆదేశించారు. వైద్యాధికారిణి సంతోషి చంద్రిక, ఎస్‌వో ఆనంద్ ఆయన వెంట ఉన్నారు.

నిబంధనలు పాటిస్తేనే ప్రయాణం సురక్షితం

తేలప్రోలు(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంవీఐ సంగీతరావు మాట్లాడుతూ ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారానే ప్రమాదాల బారిన పడకుండా ఉంటామన్నారు. ఈసందర్భంగా డ్రైవర్లు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జీవీకే ఎస్వీ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీహరి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ సంగీతరావు

ఎవరిదీ తప్పిదం.. ఆర్టీసీకి నష్టం

హనుమాన్‌జంక్షన్, గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే

❖ ఏటా రూ.లక్షల్లో ఆదాయానికి గండి

జిల్లాలో కీలకమైన గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికేతర ఆదాయంలో బాగా వెనకపడింది. వాణిజ్య కార్యకలాపాలకు అనువుగా స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ గతంలో ఎవరూ అంతగా శ్రద్ధ వహించకపోవడంతో ఎలాంటి పురోగతి లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీలో ఖాళీ స్థలాలను లీజుకు ఇచ్చి రాబడి పెంచే దిశగా కార్యాచరణ చేపట్టింది. ఈ క్రమంలోనే గన్నవరం బస్టాండ్‌కు చెందిన స్థలానికి లీజుకు ఇవ్వడానికి ప్రయత్నించగా సదరు స్థలం నిషేధిత భూముల (22ఎ)జాబితాలో ఉండటంతో చిక్కొచ్చిపడింది. కానీ నెలలు గడుస్తున్నా పరిష్కారం లభించడం లేదు.

ఇదీ కథ.. : గన్నవరంలో 16వ ఎన్‌హెచ్‌ను ఆనుకుని ఆర్టీసీ డిపో, బస్టాండ్ నిర్మించారు. వీటి నిర్మాణం అనంతరం వాణిజ్య కార్యకలాపాలకు లీజుకిచ్చేందుకు 1,534 చ.గజాలు, 980 చ.గజాలు, 715 చ.గజాల చొప్పున ఖాళీ స్థలాలున్నాయి. దాదాపు ఏడాదిన్నర క్రితం వీటికి టెండర్లు పిలవగా.. రెండింటిని తణుకుకు చెందిన ఓ వ్యక్తి నెలకు రూ.లక్షన్నర చొప్పున చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. లీజు ఒప్పందం రిజిస్ట్రేషన్ ప్రక్రియకు వెళ్లినప్పుడు ఆ స్థలాలు 22ఎ జాబితాలో ఉన్నట్లు తెలియడంతో టెండరు ప్రక్రియను రద్దు చేయాల్సి వచ్చింది.

ఎలా జరిగింది: దశాబ్దాలుగా ఆర్టీసీ ఆధీనంలో ఉన్న స్థలం నిషేధిత భూముల జాబితాలోకి ఎలా చేరిందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏన్నేళ్ల క్రితం దీనిని 22ఎలో చేర్చారు, ఉద్దేశపూర్వకంగానా, లేక పొరపాటు జరిగిందా అనేది స్పష్టత లేకుండా పోయింది. మరో వైపు లీజు ప్రక్రియ నిలిచిపోవడంతో ఆర్టీసీకి రూ.లక్షల్లో వచ్చే ఆదాయానికి గండి పడింది.

లీజుకు తీసుకుని వదిలేసిన స్థలం

దరఖాస్తు చేశాం

లీజు ఒప్పందం కుదుర్చుకునేప్పుడు ఆర్టీసీ ఉన్నతాధికారులు స్థలాన్ని 22ఎలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే తగిన ఆధారాలతో రెవెన్యూ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా దరఖాస్తు చేశారు. సమస్య పరిష్కారమవ్వగానే కొత్త టెండర్లు పిలుస్తాం.
- శివాజీ, ఆర్టీసీ డీఎం

ప్రతిపాదనలు పంపాం

ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఈ స్థలాన్ని ఆర్టీసీ కొనుగోలు చేసి నిర్మాణాలు చేసుకుంది. మొదట్నుంచి ప్రభుత్వ స్థలం కావడంతో ఆన్‌లైన్‌లో 22ఎ జాబితాలో ఉండిపోయింది. ఆర్టీసీ అధికారుల నుంచి దరఖాస్తు రావడంతో పరిశీలన చేసి జాబితాలోంచి తొలగించేలా ప్రతిపాదనలు పంపించాం. **- శివయ్య, తహసీల్దార్**

శాంతిభద్రతలకు సహకరించండి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : గ్రామాల్లో శాంతిభద్రతల నిర్వహణకు రాజకీయ నాయకులు సహకరించాలని వీరవల్లి ఎస్సై సత్యం సురేష్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఆయన్ను సింగన్నగూడెం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు బుధవారం కలిశారు. ఉప సర్పంచి బెజవాడ కృష్ణారావు నేతృత్వంలో ఎస్సైను సత్కరించారు. మాదకద్రవ్యాల వినియోగం, జూదం నిర్వహణపై సమాచారం అందించాలని ఎస్సై కోరారు. బెజవాడ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకు అభినందనలు

సురేష్‌ను సన్మానిస్తున్న సత్యప్రసాద్

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారం అందుకున్న హనుమాన్‌జంక్షన్ ఎస్సై వెలుగుల సురేష్‌ని పలువురు అభినందించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐని బుధవారం సత్కరించారు. స్రవంతి ట్రస్ట్ ఛైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్, సహకార సంఘం ఛైర్మన్లు వడ్డి నాగేశ్వరరావు, వడ్డి అశోక్, నాయకులు వీరమాచనేని బుజ్జి, దాసరి బెనర్జీ, షేక్ అహ్మద్, గొట్టాపు వాసుదేవరావు వేర్వేరుగా కలిసి అభినందనలు తెలియజేశారు.

వీరమ్మ తల్లీ నమోస్తుతే..

ఉయ్యూరు, న్యూస్‌టుడే : వైభవంగా జరిగే ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరునాళ్లు బుధవారం ప్రారంభమయ్యాయి. మెట్టింటి నుంచి బయలుదేరిన అమ్మవారు గురువారం రాత్రి ఊయల ఉత్సవం అనంతరం విజయవాడ- మచిలీపట్నం రహదారి పక్కనున్న ఉత్సవ ఆలయ ప్రవేశం చేస్తారు. పక్షం రోజుల పాటు జరిగే తిరునాళ్లకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు వస్తారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ కమిటీతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు పర్యవేక్షిస్తున్నాయి.

పట్టణ పోలీసు స్టేషన్లో పూజలు : పోలీసు శాఖ సంప్రదాయం మేరకు.. పట్టణ పోలీసు స్టేషన్ రైటర్ వెంకట రెడ్డి దంపతులు ప్రథమ పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలకు స్టేషన్లో పూజలు నిర్వహించారు. అనంతరం డీజేలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా అమ్మవారి మెట్టినింటికెళ్లి ప్రథమ సారెను వీరమ్మ తల్లికి సమర్పించారు. ప్రదర్శనకు పోలీసు అధికారులతో పాటు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

కట్టుదిట్టమైన చర్యలు : అమ్మవారి గ్రామోత్సవం సందర్భంగా పట్టణంలో వందలాది మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పట్టణంలోకి ప్రవేశించే వాహనాలను దారి మళ్లించారు. అమ్మవారితో పాటు వేలాది మంది భక్తులు గండదీపాలు చేతపట్టి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచే మొక్కులు తీర్చుకునే భక్తులు ఉపవాస దీక్షలో ఉంటారు. కావున భక్తులకు అనేక మంది దాతలు వివిధ ప్రాంతాల్లో ఫలహారాలు, పాలు, మజ్జిగ అందించారు. గురువారం సాయంత్రం ఉయ్యూరు ప్రధాన కూడలిలో జరిగే ఊయల ఉత్సవానికి వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తారు. డీఎస్పీ డి.శ్రీనివాస్, పట్టణ సీఐ టీవీవీ రామారావు బందోబస్తు పర్యవేక్షించారు.

విద్యుత్తు వెలుగుల్లో ఆలయం

కాటూరు రోడ్డులో భక్తులకు ఫలహారం, పాలు అందిస్తున్న దాతలు

వైభవంగా కల్యాణోత్సవం

మడిచర్ల శ్రీభ్రమరాంబ సమేత శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానంలో బుధవారం రాత్రి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఉదయం స్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు చేశారు. రాత్రి కనుల పండువగా స్వామి కల్యాణం జరిగింది. గురువారం అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. **- హనుమాన్‌జంక్షన్**

ప్రకటన

గుంటూరు జిల్లా, గుంటూరు గుజ్జనగుండ్ల, జెకెసి కాలేజి రోడ్, M.P. రెసిడెన్సీ, ప్లాట్ నెం: 402 (Plot No-5) కాపురస్తురాలు ధూళిపాళ్ళ శైలజ, భర్త వెంకట కోటేశ్వరరావు గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది. నా క్లయింటు, ఉంగుటూరు మండలం పెద ఆవుటపల్లి గ్రామ కాపురస్తులు నందమూరి వెంకట పాపారావు, తండ్రి బసవ పూర్ణచంద్రరావు వద్ద నుండి ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని (పొలం) కొనుగోలు చేయుటకు నిశ్చయించుకొని కొంత నగదు బయానాగా ఇచ్చియున్నారు. సదరు షెడ్యూలు ఆస్తిని కొనుగోలు దస్తావేజు వ్రాయించుకొనుటకు ఆసక్తి చూపుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎటువంటి చట్టపరమైన హక్కులు గాని, వారసత్వపు తగాయిదాలు గాని, భాగాల పంపిణీ గాని, ఋణ లావాదేవీలు గాని, దావా తగాయిదాలు గాని మరియు ఇతర చట్టపరమైన క్లయిములు వున్నయెడల వారం రోజులలో ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు. గడువు తరువాత వచ్చు ఆక్షేపణలు నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు:- విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ జిల్లా వారి పరిధిలో చేరిన గన్నవరం S.R.O, పెద ఆవుటపల్లి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన పెద ఆవుటపల్లి గ్రామ రీ సర్వే నెం. 28/5బి సబ్ డివిజన్ దాఖలా R.S.No. 28/5బి లోని య॥ 1.14ట్లు లేక హె॥ 0.461రు శేరీ మెరక భూమికి హద్దులు. **తూర్పు:** ఎర్ర కాలువ, **దక్షిణం:** నా తాలూకు భూమి, **పడమర:** డొంక, **ఉత్తరం:** వేగే వెంకటేశ్వరరావు గారి భూమి. ఈ హద్దుల మధ్య వున్న య. 1.14 సెంట్లు.
అడ్రసు: ధూళిపాళ్ళ శైలజ, W/o వెంకట కోటేశ్వరరావు, గుంటూరు. సెల్: 96321 09914

ఇట్లు: **T. VENKAIAH,** BA., B.L.,
Advocate
Sindhura Orchid, Flat No: 105,
Panchayat Office Road, Gannavaram,
Krishna District, A.P. Pin-521 101.
Cell No: 73865 68299

ప్రకటన

నా క్లయింటున్నూ, గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, తాడేపల్లి, సులకపేట, చైతన్యతపోవనం, డోర్ నెం. 14-270/1రు దాఖలా ఈమని శ్రీనివాసరెడ్డి గారి భార్యయున్నూ అయిన వనమా కృష్ణ ప్రియ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా... దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని మల్లంపాటి ముక్తేశ్వరరావు గారి కుమారుడు అయిన మల్లంపాటి వెంకటేశ్వరరావు గారు మరియు వీరి భార్య అయిన వెంకటరావమ్మ గారు, రావులపల్లి కోటేశ్వరరావు వగైరాల వలన క్రయం పొంది శ్రీ గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 1704/1989గా రిజిస్టరు క్రయ దస్తావేజు పొందినారు. తదాది దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి వారి నిర్వివాద, యాజమాన్య, హక్కు భుక్తములలో ఉండియున్నది. అట్టి స్థితిలో ది. 30-11-2020వ తేదీన మల్లంపాటి వెంకటరావమ్మ గారు మరణించినారు. దరిమిలా ది. 05-12-2022వ తేదీన మల్లంపాటి వెంకటేశ్వరరావు గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి యందు య. 0-22 సెంట్లు భూమిని మల్లంపాటి మోహన్ చంద్ర గారి భార్య అయిన అవిర్నేని శర్వాణి గారికి దస్తావేజు నెం. 11942/2022రుగా గల రిజిస్టరు క్రయ దస్తావేజు ద్వారా విక్రయించి శ్రీ గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ది. 05-12-2022వ తేదీన రిజిస్టర్ చేసియున్నారు. యిట్టి స్థితిలో మల్లంపాటి వెంకటేశ్వరరావు గారు వారి ఇతర వారసులు అవిర్నేని శర్వాణి గారు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ఆర్థిక అవసరముల వగైరా కారణముల వలన విక్రయింపచూపగా నా క్లయింటు విక్రయం పొందుటకు ఖరారు పడినారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిపై ఎవరికైనా దీర్ఘకాలిక లీజులు, యింజక్షన్లు, తనఖా బాకీలు, యింగ్లీషు తనఖాలు, బ్యాంకు బాకీలు, వ్యవసాయ సంబంధిత స్వల్పకాల ఋణములు, మనోవర్తి బాకీలు, ఛార్జిలు, జప్తులు, భాగలబ్ధతగాయిదాలు, ఏదేని చెల్లదగిన క్లయిములు ఉన్నయెడల దిగువ తెలిపిన నా క్లయింటు చిరునామాకు ఈ ప్రకటన తేది లగాయితు పదిరోజుల లోగా లిఖిత పూర్వకముగా రిజిస్టరు పోస్టులో తిరుగు రశీదు సహా తమ అభ్యంతరములు తెలుపవలెను. లేనియెడల దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నిష్పేచీ ఆస్తిగా భావించి నా క్లయింటు క్రమమైన విక్రయ దస్తావేజు పొందగలరు. దరిమిలా వచ్చు ఆక్షేపణలు నా క్లయింటును కానీ, దిగువ షెడ్యూలు స్థిరాస్తిని కానీ బైండు చేయవని అందరికి యిందుమూలముగా తెలియచేయడమైనది. **షెడ్యూలు:** కృష్ణాజిల్లా, మచిలీపట్నం రిజిస్ట్రేషను జిల్లా (లోగడ విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ జిల్లా), గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, గన్నవరం మండలం, గోపవరపుగూడెం గ్రామ పంచాయితీ ఏరియా, ఆర్.ఎస్.నెం. 182-1, 182-2ర్లు, దరిమిలా గవర్నరుపేట వారి రీ సర్వే దాఖలా ఎల్.పి.నెం. 803రు పట్టా దాఖలా య. 0-22 సెంట్లున్నూ, ఎల్.పి.నెం. 804రు పట్టా దాఖలా య. 2-18 సెంట్లున్నూ, వెరశీ య. 2-40 సెంట్లున్నూ గల స్థిరాస్తి శేరీ మెరక భూమికి **హద్దులు: తూర్పు:** రాయి రత్తయ్య వగైరాల భూమి, **దక్షిణం:** నెర్సు ములయ్య వగైరాల భూమి, **పడమర:** డొంక రోడ్డు, **ఉత్తరం:** మేడిశెట్టి వెంకట వరప్రసాద్ గారి భూమి. ఈ హద్దుల మధ్య య. 2-40 సెంట్ల శేరీ మెరక భూమి, దీని తాలూకు యావత్తు యీజ్‌మెంట్ హక్కులతో సహా.

నా క్లయింటు చిరునామా: వనమా కృష్ణ ప్రియ, భర్త. ఈమని శ్రీనివాసరెడ్డి, డోర్ నెం. 14-270/1, సులకపేట, చైతన్య తపోవనం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.

పి. శేషు మోహన్, అడ్వకేట్,
విజయవాడ-520002
విజయవాడ ది. 28-01-2026

తీరు మారదు.. నీరు పారదు

కేసరపల్లి(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో పంటకాలువల్లోని నీరు ముందుకు కదలని దుస్థితి గన్నవరం మండలంలోని కేసరపల్లిలో నెలకొంది. స్థానిక ఏలూరు కాలువలో ఇరువైపులా గుర్రపుడెక్క భారీగా మేట వేసింది. దీంతో సాగునీరు సరిగ్గా పారక.. దిగువ ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తొలగించాలని పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి బుడమేరులో వ్యర్థాలను తొలగించి సాగునీరు సక్రమంగా సాగేలా చర్యలు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు.

కాల్వలో పైపులు తొలగించరూ..

కానూరు ఎస్‌బీఐ కాలనీ వీవీ పండిట్ రోడ్డులో తాగునీటి పైపులైన్లు మురుగు కాల్వలో ఏర్పాటు చేయడంతో కలుషిత నీరు వస్తోందని స్థానికులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. కొంత కాలంగా ఇదే పరిస్థితి నెలకొందని నీరు తాగలేక పోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కానూరు**

అసంపూర్తి నిర్మాణం.. పాల సేకరణ శూన్యం

వైకాపా హయాంలో అమూల్ పాల కేంద్రాలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించి భవనాలకు గ్రామీణ ఉపాధి హామీ నిధులు మంజూరు చేసింది. నిర్మాణం మొదలుపెట్టాక వివిధ కారణాలతో పనులు ఆగిపోయాయి. గొడవర్రులోని భవనం రూ.18.5 లక్షలతో నాలుగేళ్లుగా నిర్మిస్తూ ఇలా అసంపూర్తిగానే ఉంది. ఆ సంస్థ ద్వారా పాల సేకరణ ప్రక్రియ చేపట్టే పరిస్థితి లేదని అధికారులు చెబుతున్నారు. దీంతో ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఆ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గొడవర్రు (కంకిపాడు)

మూలకు చేరి.. వృథాగా మారి..!

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: రైతులకు ఆధునిక విధానంలో సేవలు అందించడానికి గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రతి రైతు సేవా కేంద్రంలోనూ 'కియోస్క్' యంత్రం ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 657 కేంద్రాల్లోనూ ఒక్కొక్కటి రూ.67 వేలు చొప్పున వెచ్చించారు. ఎరువులు, విత్తనాల కొనుగోళ్లు, మార్కెట్ సమాచారం తెలుసుకోవడం వంటి ఎన్నో సేవలు వీటి ద్వారా పొందవచ్చని ఆర్భాటంగా ప్రచారం చేశారు. ఎక్కడా వీటిని సక్రమంగా వినియోగించిన పరిస్థితి లేదు. క్రమేణా ఇవి మూలకు చేరి, రైతు సేవా కేంద్రాల్లో వృథాగా పడి ఉన్నాయి. ప్రజాధనం దుర్వినియోగానికి ఇవి ప్రత్యక్ష నిదర్శనంగా దర్శనమిస్తున్నాయి.

కృత్రిమ మేధస్సుపై అవగాహన

గంగూరు(పెనమలూరు), న్యూస్‌టుడే : గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో రెండ్రోజుల పాటు నిర్వహించే 'స్టూడెంట్ - లెడ్ ఏఐ ఇన్నోవేషన్స్' ఏఐ ఆవిష్కరణల ప్రదర్శన బుధవారం ప్రారంభమైంది. ధనేకుల కళాశాల, ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్(ఐఐసీ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో కృత్రిమ మేధస్సుపై అవగాహన కలిగించి జాతీయాభివృద్ధిలో నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కడియాల రవి తెలిపారు. కళాశాల ఛైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, కార్యదర్శి భవానీ ప్రసాద్, డైరెక్టర్ డీకే ఆర్‌కే రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవి, అధ్యాపకులు

జాతీయ సైన్స్ పోటీల్లో ప్రతిభ

జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో గన్నవరం వీఎస్ సెయింట్ జాన్స్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఎన్‌సీఈఆర్‌టీ, ఎన్‌సీఎస్ఎం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన విజ్ఞానభారతి డిజిటల్ పోటీ పరీక్షల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎ.రుచిత, కేవీవీఎన్ చౌదరి, ఎస్.అన్వికాదేవీలు సత్తా చాటారు. ఆయా విద్యార్థులను ప్రిన్సిపల్ సంతోష్‌కుమార్, డైరెక్టర్ బాలశౌరి, జిమ్మికురియోకోస్, జయబాలన్, ఉపాధ్యాయులు బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. **- న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం**

బాల్య వివాహాలు అనాగరికం

గోసాలలో అంగన్‌వాడీ కార్యకర్తల ప్రదర్శన

పెనమలూరు, న్యూస్‌టుడే : బాల్య వివాహాలు అనాగరికమని ఐసీడీఎస్ కంకిపాడు ప్రాజెక్టు సీడీపీవో సుకన్య అన్నారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తూ బుధవారం గోసాలలో అంగన్‌వాడీ కార్యకర్తలు పలు కార్యక్రమాలు చేపట్టారు. మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సూపర్‌వైజర్ సులోచన, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: తీగల మరమ్మతుల కారణంగా ఉంగుటూరు సబ్ స్టేషన్ పరిధిలో గురువారం పలుచోట్ల విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నారు. ఉంగుటూరు, వెంకట్రామపురం, జె.కండ్రిక పరిధిలో ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

బాలుడిపై శునకం దాడి

కానూరు, న్యూస్‌టుడే : కానూరు వరలక్ష్మీపురం కాలనీ 4వ రోడ్డులో ఓ బాలుడిపై వీధి కుక్క దాడి చేసింది. నల్లూరు వెంకట భానుత్రినాథ్ కుమారుడు ద్విజేష్(3) బుధవారం ఉదయం వీధిలోకి రాగానే కుక్క మీదకొచ్చి తీవ్రంగా గాయపరిచింది. ప్రస్తుతం చిన్నారి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ప్రాంతంలో శునకాలు అటుగా వెళ్లే వారిపై దాడులు చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

నవదిన ప్రార్థనలు

దివ్య బలిపూజ సమర్పిస్తున్న విచారణ గురువులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ జ్యోతినగర్‌లోని అద్భుత దివ్య బాలయేసు నవదిన ప్రార్థనలు ఘనంగా కొనసాగుతున్నాయి. 9 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఏడో రోజు బుధవారం గుడివాడ గుడ్‌మెన్‌పేట విచారణ గురువులు మందపాటి లూయిస్ దివ్యపూజాబలి సమర్పించారు. పెరికీడు, ఆంధ్రేయపురం, ఏపూరు గ్రామాల భక్తులు పాల్గొన్నారు. స్థానిక మత గురువులు చేబ్రోలు జోసెఫ్ తంబి, జేఎంజే విద్యాసంస్థల నిర్వాహకులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలి


అవగాహన కల్పిస్తున్న కార్యదర్శి ఆంజనేయులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అపరిశుభ్రతకు తావివ్వకుండా జాగ్రత్తలు పాటించాలని రేమల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి సీహెచ్.ఆంజనేయులు సూచించారు. స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో గ్రామంలోని మహిళలకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధాన రహదారి వెంబడి వ్యర్థాలు వేయరాదని చెప్పారు. ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్‌కు సక్రమంగా స్పందించాలని కోరారు.

సహచరులకు బాసటగా ఉంటాం

ఉప్పులూరు(కంకిపాడు), న్యూస్‌టుడే : అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న సహచరులకు బాసటగా ఉంటామని మంతెన జడ్పీ ఉన్నత పాఠశాల 1975-76 పదో తరగతి పూర్వ విద్యార్థులు అన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పులూరుకు చెందిన కోలా గాబ్రియేలుకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు నగదును అందించామని సంఘ కన్వీనర్ డాక్టర్ నెరుసు వెంకటేశ్వరరావు తెలిపారు. నెక్కలపూడి బాలప్రసాద్, ముసునూరు శారద, అన్నే రజని, నెరుసు గోపాలకృష్ణ, కొణతం ప్రసాద్ పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని వినతి

పోరంకి, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ బుధవారం కమిషనర్ షేక్ నజీర్‌కు వినతిపత్రం అందించారు. లేని పక్షంలో కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొంటారని సీఐటీయూ నాయకుడు షేక్ ఖాసీం తెలిపారు.

ఇలా నిలిపేస్తే ఎలా?

విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై నిలిపిన వాహనాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. గంగూరు, కంకిపాడు, దావులూరు, ప్రొద్దుటూరు, చలివేంద్రపాలెం, నెప్పల్లి ప్రాంతాల్లో ఎన్నో పరిశ్రమలు విస్తరించాయి. ఎగుమతి, దిగుమతుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే టిప్పర్లు, లారీలను రోడ్డుపైనే రాత్రంతా ఆపుతున్నారు. మంచు కప్పేయడంతో దగ్గరకు వచ్చే వరకు ఈ వాహనాలను గుర్తించలేక పోతున్నామని ఇతర వాహన చోదకులు చెబుతున్నారు. పోలీసులు తగిన చర్యలు తీసుకుని వారికి అవగాహన కల్పించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కంకిపాడు**

ఓం సాయి! శ్రీ సాయి!! జయ జయ సాయి!!!
శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా
విఘ్నేశ్వర మరియు దత్తాత్రేయ స్వామి వార్ల
25వ వార్షిక మహోత్సవ ఆహ్వానము
తేది : 29-1-2026 గురువారం
అందరూ ఆహ్వానితులే..
శ్రద్ధ సబూరి
మహోత్సవ విశేషములు
ఉదయం గం॥ 6.00 లకు - విఘ్నేశ్వరస్వామి పూజ, పుణ్యాహవాచనము, 100 లీటర్ల క్షీరాభిషేకము.
ఉదయం గం॥ 7.00 లకు - హారతి
ఉదయం గం॥ 7.30 ని॥లకు - ధుని పూజ, సహస్రనామ పూజ మరియు భజనా కార్యక్రమము.
ఉదయం గం॥ 8.30 ని॥లకు - విశేష పూజా కార్యక్రమము జరుపబడును.
ఉదయం గం॥ 9.00 లకు - భజన కార్యక్రమములు
ఉదయం గం॥ 11.00 లకు - అన్నదాన కార్యక్రమము జరుపబడును.
సాయంత్రం గం॥ 4.00 లకు - భాజా భజంత్రీలతో గ్రామ పుర వీధులలో స్వామి వారి ఊరేగింపు జరుగును.
ప్రతి గురువారం సాయినాథుని దర్శించి ఉచిత తీర్థప్రసాదములు స్వీకరించండి!
అన్నదానమునకు విరాళములు ఇచ్చు దాతలు ఆలయము దగ్గర సంప్రదించగలరు.
శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయము
ఇందుపల్లి, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా.
ఆలయ ఛైర్మన్ : శ్రీ ఉయ్యూరు మురళి
మరియు ఆలయ కమిటి, ఇందుపల్లి. సెల్ : 98480 33854

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

మల్లేశ్వరస్వామికి వెండి సింహాసనం బహూకరణ

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: కొండిపర్రులో మల్లేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి కల్యాణ సింహాసనం సమకూరిందని ఈవో వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ అల్లాడ వెంకట శ్రీనివాస్, పార్వతి దంపతులు రూ.లక్ష విలువైన సింహాసనాన్ని అందించారన్నారు.

కల్యాణ సింహాసనం వద్ద దాత వెంకటశ్రీనివాస్ దంపతులు

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

అర్జీ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

పామర్రు, న్యూస్‌టుడే: ప్రజలకు జవాబుదారీ తనంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి పనిచేస్తున్నామన్నారు. 16 అర్జీలు రాగా వాటిలో ఏడు అర్జీలపై అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపించారు. మిగతా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? నాగాయలంక పల్లెపాలెం రామాలయం వద్ద మురుగు కాలువ పూడి మురుగు నిలిచింది.- **స్థానికులు** ✔ కాలువలో పూడిక తీసి మురుగు పారుదలకు చర్యలు తీసుకుంటాం.-**జి.పవన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, నాగాయలంక** ? నాగాయలంకలో కుక్కలు అధికంగా ఉన్నాయి. నివారణకు చర్యలు తీసుకోవాలి. -**గ్రామస్థులు** ✔ ఉన్నతాధికారులతో చర్చించి.. కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం.-జి.పవన్ పవన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి – నాగాయలంక, న్యూస్‌టుడే

భాజపాలో చేరిక

గుడివాడ: దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రజారంజక పాలనకు ఆకర్షితులై గుడివాడ పట్టణంలోని రైలుపేటలో 25 మంది భాజపాలో చేరారని పట్టణ భాజపా 2వ అధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక రైలుపేటలో పార్టీ జిల్లా నేత మేక శ్రీనివాసరావు, రామకృష్ణల అధ్వర్యంలో బుధవారం వారు పార్టీలో చేరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనల ఉల్లంఘన.. దరఖాస్తుల తిరస్కరణ

ఎల్ఆర్ఎస్‌లో అనుమతించినవి రెండే

గుడివాడ, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం ప్రారంభించిన లేఔట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్)కు వచ్చిన దరఖాస్తులను ఏపీ సీఆర్డీఏ తిరస్కరిస్తోంది. కారణం వీటిలో చాలా వరకు లేఔట్లను ఏర్పాటు చేసిన వారు నిబంధనలను గాలికి వదలడమే. ప్రతి లేఔట్‌లో తప్పనిసరిగా ప్రభుత్వ రహదారికి అప్రోచ్ రోడ్డును కనీసం 30 అడుగులు ఉండేలా నిర్మాణం చేయాలి. కానీ చాలాచోట్ల ఈ నిబంధన పాటించలేదు. మాస్టర్ ప్లానుకు అనుగుణంగా ఉన్న అత్యవసర స్థలాలు కాకుండా లేఔట్‌లో ఎక్కడా ఖాళీ స్థలాన్ని వదలకపోతే అలాంటి వాటిని కూడా ఏపీ సీఆర్డీఏ తిరస్కరిస్తోంది. ఎల్ఆర్ఎస్ కోసం పురపాలక సంఘానికి దరఖాస్తు చేయగానే వాటిని ఇన్ ప్రిన్సిపుల్ లేఔట్ ప్యాటర్న్(ఐపీఎల్‌పీ) కోసం ప్రతిపాదనలు ఏపీ సీఆర్డీఏకు పంపుతారు. అధికారులు వాటిని పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికి అనుమతులు మంజూరు చేస్తారు.

అనుమతి పొందని లేఔట్

గుడివాడ పురపాలక సంఘం పరిధిలో 23 కొత్తవి, 61 పాతవి అనుతులు లేని లేఔట్‌లు ఉన్నట్లు పురపాలక ప్రణాళికా విభాగం గుర్తించింది. కానీ వాటిలో ఎల్ఆర్ఎస్‌కు 52 దరఖాస్తులను ఐపీఎల్‌పీ కోసం పంపగా.. ఏపీసీఆర్డీఏ వారు 24 దరఖాస్తులను తిరస్కరించగా.. 26 దరఖాస్తులకు సరిగా అప్రోచ్ రోడ్లు లేవని అభ్యంతరం తెలిపారు. వీటిలో కేవలం రెండు మాత్రమే అనుమతి పొందాయి. వచ్చిన దరఖాస్తులన్నింటికీ అనుమతులు వస్తే పురపాలికకు రూ.కోట్లలో ఆదాయం వస్తుంది. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు సమకూరతాయి. ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోవాల్సిన వారు రూ.10 వేలు చెల్లించి ఏప్రిల్ 23వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి.

కొనుగోలుదారులకు తప్పని అవస్థలు

పట్టణంలో చాలాకాలంగా రాజకీయ నేతల అండదండలతో ఎలాంటి అనుమతులు లేకుండా లేఔట్లు ఏర్పాటు చేస్తున్నారు. పురపాలక అధికారులు వీటిపై కన్నెత్తి చూడడం లేదు. మరోపక్క అక్రమ లేఔట్లపై సరైన అవగాహన లేక ప్రజలు స్థలం కొని ఇల్లు కట్టలేక, స్థలానికి రుణాలు రాక నానా అవస్థలు పడుతున్నారు. మరికొన్ని లేఔట్లలో ప్రజా అవసరాలకు స్థలం విడిచి పెట్టకపోవడం వల్ల లేఔట్ ఏర్పాటు చేసిన వారు చెల్లించాల్సిన నాలాతో పాటు పలు రకాల పన్నులను ప్లాట్ల కొనుగోలుదారులే చెల్లించాల్సి వస్తోంది. దీనిపై పలువురు కోర్టులకు సైతం వెళ్లారు. కొంతమంది లేఔట్ నిర్మాణం చేసిన వారు తమను మోసం చేసి స్థలాలు అమ్ముకున్నారని ప్రభుత్వం నిబంధనలు సడలించి తమకు న్యాయం చేయాలని పలువురు వేడుకుంటున్నారు.

ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికైన కానిస్టేబుల్

వీరవెంకటేశ్వరరావును సత్కరిస్తున్న ఎస్ఐ, సహచర ఉద్యోగులు

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో ఈకాప్స్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చలపాటి వీరవెంకటేశ్వరరావు ఏపీపీఎస్సీ గ్రూప్-2లో విజయం సాధించి ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యారు. బుధవారం స్థానిక ఎస్ఐ చావా సురేష్, సహచర ఉద్యోగులు చలపాటిని అభినందిస్తూ సత్కరించారు.

సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: కనుమూరులో అంజయ్యకు రూ.20 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ పంపిణీ చేశారు. సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా ఉంటోందన్నారు.

'పేర్ని నాని, జోగి రమేష్‌లు నోరు అదుపులో పెట్టుకోవాలి'

చల్లపల్లి, న్యూస్‌టుడే: వైకాపా నేతలు, మాజీ మంత్రులు పేర్ని నాని, జోగి రమేష్‌లు నోరు అదుపులో పెట్టుకోవాలని నారా లోకేశ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం చల్లపల్లి ఎన్టీఆర్ పార్కులో తెదేపా నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. నకిలీ మద్యం కేసులో అరెస్టు అయిన జోగి రమేష్ బెయిల్‌పై విడుదలై ఏదో ఘనకార్యం చేసినట్లుగా పెద్దఎత్తున ఊరేగింపుగా వెళ్లడం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసులను బెదిరిస్తూ వెళ్లడం మంచి పద్ధతి కాదన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఉపేక్షించేదిలేదన్నారు. తితిదేలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన నకిలీ నెయ్యి విషయంపై ఛార్జిషీటు దాఖలు చేస్తే పవన్ కల్యాణ్‌పై వైకాపా నాయకులు అవాకులు, చవాకులు పేలుతూ మెట్లు మళ్లీ కడగాలని విమర్శించడంపై శ్రీనివాసరావు మండిపడ్డారు. చల్లపల్లి మండల తెదేపా అధ్యక్షుడు మోర్ల రాంబాబు మాట్లాడుతూ బీసీలు తలదించుకునే విధంగా జోగి రమేష్ ప్రవర్తన ఉందన్నారు. సమావేశంలో డీసీ నిడమానూరి దిలీప్‌కుమార్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరి పాల్గొన్నారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: జోగి రమేష్, పేర్నినానిలు నోరు అదుపులో పెట్టుకోవాలని దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక వంతెన కూడలిలో బుధవారం జోగి, పేర్ని చిత్రాలను దగ్ధం చేశారు. బండే రాఘవ, దుర్గాప్రసాద్, మండలి రామమోహన్‌రావు, కొండవీటి మధుసూదన్‌రావు, దాసినేని శ్రీనివాసరావు, బండే కనకదుర్గ, వి.పాప, సీతామహలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపడం నేరం

ఘంటసాల, న్యూస్‌టుడే: వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని ఎస్ఐ వేమన చందన తెలిపారు. బుధవారం లంకపల్లిలో జాతీయ రహదారి వద్ద వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.

నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సమన్వయకర్త కె.నిర్మల అధ్యక్షతన ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి, ఉద్యోగావకాశాలపై బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో శివపార్వతి మాట్లాడారు. నైపుణ్యాలను పెంచుకుంటే స్వయం ఉపాధి పొందవచ్చని చెప్పారు. గుంటూరు యూనియన్ బ్యాంకు శిక్షణా కేంద్రం సమన్వయకర్త అంజలి మాట్లాడుతూ.. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యం ఉంటుందని చెప్పారు. పలువురు యువకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

పెదపారుపూడి, చల్లపల్లి: మోపర్రులో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు, గొర్రెలకు టీకాలు వేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చల్లపల్లి మండలం పాగోలులో పశు ఆరోగ్య (మొబైల్) శిబిరం నిర్వహించారు. ఘంటసాల కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ డి.సుధారాణి, కృషివిజ్ఞాన కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ నందకిషోర్‌లు పాల్గొన్నారు.

ఘంటసాల, న్యూస్‌టుడే: ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహించే పశువైద్య శిబిరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి హరీష్ తెలిపారు. బుధవారం చిట్టూర్పులో 362 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన నేడు

పెదకళ్లేపల్లి(మోపిదేవి): పెదకళ్లేపల్లి, వెంకటాపురం గ్రామాలతో పాటు అనుసంధాన కుగ్రామాల ప్రజల కల 20 ఏళ్ల తర్వాత నెరవేరబోతోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పలుమార్లు గ్రామస్థులు ఈ సమస్యను గుర్తు చేశారు. నాబార్డు నిధులు రూ.2.60 కోట్లు కేటాయించగా టెండరు ఖరారు అయ్యాయి. గురువారం సాయంత్రం శంకుస్థాపన జరగనుంది.

రోడ్డు ఆక్రమించి.. ర్యాంపు నిర్మించి..

స్థానిక గంగానమ్మ గుడి బజారులో ఓ ఇంటి యాజమాని ఆర్అండ్‌బీ రహదారి ఆక్రమించి ర్యాంపు నిర్మించాడు. నీరు వెళ్లడానికి కింద తూములు వేసుకుని నిర్మాణం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. కానీ తూము ఏర్పాటు చేయక నీరు అక్కడే నిలుస్తోంది. స్థానికులు పదేళ్ల నుంచి ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవటం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావును అడుగగా తూములు ఏర్పాటు చేయాలని ఇంటి యజమానికి సూచించామని, వేయకపోతే పంచాయతీ ద్వారా ర్యాంపు తొలగించి తూములు ఏర్పాటు చేస్తామని తెలిపారు. **- తోట్లవల్లూరు, న్యూస్‌టుడే**

పథకం పని చేయదు.. దాహం తీరదు

స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం-2లో సురక్షిత మంచినీటి పథకం చెడిపోయి వారం రోజులుగా మూడు వసతి గృహాల విద్యార్థులు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. పంచాయతీ కుళాయి నీరు తాగుతున్నారు. దీంతో విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుందేమోనని తల్లిదండ్రులు భయపడుతున్నారు. దీనిపై వసతి గృహ సంక్షేమాధికారి బాబూరావు మాట్లాడుతూ బుధవారం పథకం మరమ్మతు చేయిస్తామని పేర్కొన్నారు. **- అవనిగడ్డ, న్యూస్‌టుడే**

డొంక దారి.. దారుణంగా మారి

సుమారు 150 ఎకరాల పైగా ఆయకట్టు రైతులకు అవసరమైన పీర్లమాన్యం డొంక రహదారి చినుకు పడితే బురదతో నడకకు వీలు లేకుండా మారుతోంది. దాన్ని సడక్ యోజనలో అభివృద్ధి చేయాలని అలీనఖీపాలెం, లంకపల్లి, శ్రీరంగపురం పరిసర గ్రామాల రైతులు కోరుతున్నారు. అలీనఖీపాలేనికి చెంది శ్రీరంగపురం పరిధిలో గల పీర్ల మాన్యం నుంచి రాజాగారి పొలాల వరకు కిలోమీటరు నిడివి గల డొంక రహదారి ఇరువైపులా ఉన్న ఆయకట్టులో వ్యవసాయ పనులకు వ్యవసాయ పరికరాలు తీసుకెళ్లేందుకు, వ్యవసాయ ఉత్పత్తులు ఇళ్లకు చేరటానికి ఏకైక మార్గం. దీన్ని అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అలీనఖీపాలెం (పమిడిముక్కల)**

తాగునీరు నేలపాలు

మొవ్వ మండలం నిడుమోలు శివాలయం రోడ్డు ప్రారంభంలో తాగునీటి పైప్‌లైన్ పగిలి తాగునీరు నిరుపయోగంగా పోతోంది. పంచాయతీ పైప్‌లైన్ పగిలినా అధికారులు, సిబ్బంది పట్టించుకోలేదు. అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- నిడుమోలు (కూచిపూడి), న్యూస్‌టుడే**

నూతన పాలకవర్గం ఎంపిక



సత్యవతి సౌజన్య వరలక్ష్మి

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రు వనితా క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎంపిక చేశామని జోన్ ఛైర్మన్ కోటేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. నూతన అధ్యక్షురాలిగా జ్యోతి సత్యవతి, ప్రధాన కార్యదర్శిగా సౌజన్య, కోశాధికారిగా వరలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. జిల్లా ప్రతినిధులు భరతుడు, సాయిబాబు, నాంచారయ్యల పర్యవేక్షణలో జరిగిందన్నారు.

30, 31 తేదీల్లో జాతీయ స్థాయి పోటీలు

తుమ్మలపాలెం(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: తుమ్మలపాలెంలో శ్రీమిట్టపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 30, 31 తేదీల్లో మిట్టపల్లీస్ మిరాకిల్- 2026 పేరుతో జాతీయ స్థాయిలో సాంకేతిక, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి ఎంవీఎస్ సత్యనారాయణ చెప్పారు.

సర్పంచి భర్త జోక్యంతో నిలిచిన బోర్డు సమావేశం

పాలకవర్గ సభ్యులకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్న కార్యదర్శి, పక్కనే వాగ్వాదానికి దిగిన సర్పంచి భర్త

పామర్రు గ్రామీణం: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని కొందరు అడ్డుకుని నీరు కార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో పామర్రు మండలం ఐనంపూడిలో రూ.11.30 కోట్ల వ్యయంతో ఎంఎస్ఎంఈ(సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు) పార్కు నిర్మాణం జరుగుతుండగా సదరు పార్కుకు గ్రామంలో 10.50 ఎకరాల సీలింగ్ భూమి కేటాయించి ఏపీఐఐసీ వారికి బదలాయించారు. ఈ నేపథ్యంలో పామర్రు తహసీల్దార్ కార్యాలయం సదరు పంచాయతీ అభిప్రాయం కోరగా.. బుధవారం మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శి పాలకవర్గ సమావేశం నిర్వహించారు. సర్పంచి బట్టు పరంజ్యోతి, ఉప సర్పంచి నంబూరి పావనితో పాటు 4వ వార్డు సభ్యుడు పెద్రెస్, 5వ వార్డు సభ్యురాలు నక్షత్రంలు హాజరయ్యారు. ఆతర్వాత 1వ వార్డు సభ్యురాలు అట్లూరి రాణి, 2వ వార్డు సభ్యురాలు ఎం.లక్ష్మీహేమశ్రీలు హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి.. ఎంఎస్ఎంఈ భూమి బదలాయింపు గురించి ఎజెండా ప్రవేశపెట్టారు. 4, 5వ వార్డుల సభ్యులు గ్రామంలోని సీలింగ్ భూమిని పేదలకు పంచితే గ్రామ ప్రజలకు ఉపయోగకరమని అభిప్రాయం వ్యక్తపర్చారు. దీనికి పంచాయతీ కార్యదర్శి ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుతో గ్రామస్థులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఆ సమయంలో సర్పంచి భర్త కల్పించుకుని ఉపన్యసించడానికి మీరెవ్వరంటూ పంచాయతీ బోర్డు సభ్యులను వాకౌట్ చేయించారు. దీంతో సమావేశం మధ్యలో నిలిచిపోయింది. కార్యాలయం నుంచి బయటకొచ్చిన సర్పంచిని, వార్డు సభ్యులను సర్దుచెప్పి తిరిగి సమావేశం కొనసాగించేందుకు కార్యదర్శి ప్రయత్నిస్తుండగా అతడిని సర్పంచి భర్త పరుష పదజాలతో అవమానపర్చి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

రహదారి భద్రత సామాజిక బాధ్యత

గుడివాడ, న్యూస్‌టుడే: రహదారి భద్రత సామాజిక బాధ్యత అని, కేవలం నిర్లక్ష్యం వల్ల చాలా ప్రమాదాలు జరిగి ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని గుడివాడ ఎంవీఐ ఎం.సంగీతరావు పేర్కొన్నారు. స్థానిక బస్ స్టాండ్ సెంటర్‌లో రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అతివేగం ప్రాణాంతకమని, నిదానమే ప్రధానమని యువతకు సూచించారు. ఆటో డ్రైవర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రదర్శనలో ఎంవీఐ సంగీతరావు

వాహనాల వల్ల ప్రజలకు ఇబ్బంది ఉండరాదు

లోడు, కమర్షియల్ వాహనాల వల్ల పట్టణంలో ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ పూడి నాగరాజు పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్టేడియం తదితర ప్రాంతాల్లో మినీ లారీలు, వ్యాన్ డ్రైవర్లకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎగుమతులు, దిగుమతుల పేరుతో రోడ్లపై వాహనాలు నిలుపరాదన్నారు.

కనుల పండువగా స్వామివారి కల్యాణోత్సవం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లిలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వామివారి 48వ వార్షిక కల్యాణ మహోత్సవం బుధవారం కనుల పండువగా జరిగింది. ధ్వజప్రతిష్ఠ, ఉత్సవ విగ్రహమూర్తులకు పూజలు నిర్వహించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ఘంటసాల: ఘంటసాల ఘోటకం కాలనీలో భద్రావతి సమేత భావనారుషి ఆలయ నిర్మాణానికి ప్రవాస భారతీయుడు గొర్రెపాటి రంగనాథబాబు రూ.50 వేలు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వెంకటరామకృష్ణ రూ.10వేలు.. మొత్తం రూ.60 వేలు నగదు ఆలయ నిర్వాహకులకు బుధవారం అందజేశారు. ఆలయ నిర్మాణ నిర్వాహకులు ఆకురాతి సుబ్రహ్మణ్యం, పడవల బాబూరావు, మునగాల దొరబాబు, గుత్తికొండ శ్రీనివాసరావు, బి.శేషు, నల్లమోలు నాగేశ్వరరావు, పోలన రమణయ్య, తుమ్మలచర్ల దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: 8వ తరగతి చదువుతున్న బాలికపై వానపాముల గ్రామానికి చెందిన యువకుడు ఈనెల 12వ తేదీన అత్యాచారానికి పాల్పడినా అతడిపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వెంటనే కేసు నమోదు చేయాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు రజని డిమాండు చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ.. బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ చుట్టూ పలుమార్లు తిరిగినా పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం పాల్గొన్నారు.

'నివాస ప్రాంతాల్లో చెరువులు వద్దు'

గుడివాడ, న్యూస్‌టుడే: నందివాడ మండలం తుమ్మలచెరువు గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల వద్ద చెరువులకు ఇచ్చిన అనుమతులు తక్షణం రద్దు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో బుధవారం సీపీఎం పార్టీ నేతలు ఈ మేరకు ఏవో బాలాజీకి వినతిపత్రం సమర్పించారు. ఆర్‌సీపీ రెడ్డి మాట్లాడుతూ జనావాసాల మధ్య చెరువులు ఉంటే వారు తాగే నీరు కలుషితమవుతుందన్నారు. గ్రామస్థులు కనపర్తి సుందరరావు, సంజీవరావు, ప్రశాంత్, ప్రదీప్, రాజు, రజిని తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల దొంగల అరెస్టు

గుడివాడ: మండలంలోని బిళ్లపాడులో నాగమల్ల పెద్దిరాజులుకు చెందిన నాలుగు గొర్రెలను గుర్తుతెలియని వ్యక్తులు ఈ నెల 25వ తేదీన అపహరించుకుని పోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులు విజయవాడకు చెందిన వేముల సురేంద్ర అలియాస్ తరుణ్, సూర అర్జున్‌లను బుధవారం అరెస్టు చేసి కోర్టుకు తరలించగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని గుడివాడ గ్రామీణ పోలీసులు తెలిపారు.

భక్తితో వార్షిక బ్రహ్మోత్సవాలు

స్వామివారిని పెండ్లికుమారుని చేస్తున్న పండితులు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక సంతరోడ్డులో రెండో అన్నవరంగా ప్రసిద్ధి చెందిన రమా సహిత సత్యనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు ఫిబ్రవరి 3 వరకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం అర్చకుడు శ్రీనివాసాచార్యులు స్వామివారిని పెండ్లికుమారునిగా అలంకరించారు. తెదేపా నేతలు మురాల నరేశ్, కొప్పురావూరి రవీంద్ర, కోడే శారద తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

30 నుంచి వేణుగోపాలస్వామి ఆలయంలో..

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వలో వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 30 నుంచి మూడు రోజులు జరుగుతాయని ఈవో వెంకట సుబ్బారావు తెలిపారు. 31న స్వామివారి కల్యాణం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

31వ తేదీ నుంచి కూడేరులో..

కూడేరు(పమిడిముక్కల): ఈనెల 31 నుంచి కూడేరులో ఆదిలక్ష్మీకామేశ్వరీ ఉత్సవాలు మూడు రోజులు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

వీరబ్రహ్మేంద్ర స్వామివారి కల్యాణ మహోత్సవం

మామిళ్లపల్లి(పమిడిముక్కల), న్యూస్‌టుడే: మామిళ్లపల్లిలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి కల్యాణం ఆలయంలో బుధవారం జరిగింది. 15 మంది దంపతులు పాల్గొన్నారు. వైభవంగా భావనారుషి స్వామివారి కల్యాణం

కార్యక్రమంలో దంపతులు

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాలలో జలధీశ్వరస్వామి ఆలయ సమీపంలోని భద్రావతి సమేత భావనారుషి స్వామి వారి కల్యాణ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. కమిటీ ఛైర్మన్ అందె జగదీష్-మాజీ ఎంపీపీ సూర్యభవానీ దంపతులు స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు.

వీరమ్మతల్లికి ప్రత్యేక పూజలు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: మండలం నుంచి పలువురు భక్తులు గండ దీపాలు తీసుకుని కాలినడకన ఉయ్యూరు వీరమ్మతల్లిని దర్శించుకునేందుకు బుధవారం రాత్రి బయలుదేరి వెళ్లారు.



తోట్లవల్లూరు: గండ దీపాలు తీసుకెళుతున్న భక్తులు

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

మాట్లాడుతున్న నరేష్‌కుమార్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు చక్కని స్పందన లభించింది. తొలుత జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్‌కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఉద్యోగ మేళా ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం వివిధ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 114 మంది నిరుద్యోగులు హాజరుకాగా వారిలో 74 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు, 9 మంది వైటింగ్ లిస్టులో ఉన్నట్లు ప్లేస్‌మెంటు ఆఫీసర్ మధుకుమార్ చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ ఉమారాణి, ఎస్‌పీవోసీ వెంకటేశ్వరరావు, కో-ఆర్డినేటర్లు పృథ్వీజ, ప్రశాంత్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రం ప్రభుత్వ స్థలంలోనే నిర్మించాలి

మోపిదేవి,న్యూస్‌టుడే: వెంకటాపురం పంచాయతీకి మంజూరైన ఆరోగ్య ఉప కేంద్రంను ప్రభుత్వ స్థలంలోనే నిర్మించాలని మాజీ ప్రజాప్రతినిధి అబ్బూరి నాంచారయ్య నేతృత్వంలో డిప్యూటీ తహసీల్దార్ వాణికి వినతిపత్రం గ్రామస్థులు బుధవారం అందించారు. పంచాయతీ పక్కన, ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ ఖాళీ స్థలంలో నిర్మిస్తే అందరికి ఉపయోగపడుతుందన్నారు. ఈ మేరకు పంచాయతీ పాలకమండలి తీర్మానించారని ఉదహరించారు.

శ్రీవారి సేవకు భక్తుల పయనం

కోడూరు: తిరుమలలో శ్రీవారి సేవకు కోడూరు, వివిధ గ్రామాలకు చెందిన 100 మంది భక్తులు బుధవారం స్థానిక వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుంచి పయనమయ్యారు. పూడివాడ వేణుగోపాలస్వామి సేవాశ్రమాధిపతులు మొవ్వ రఘుశేఖరప్రసాద్, శ్రీభాష్యకార భక్త సమాజ సభ్యులు కోట దేవరాజ ప్రసాద్, పాంచజన్య గీతా పారాయణ సంఘం వ్యవస్థాపకులు అన్నం సురేంద్రనాథ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈయాత్ర ప్రారంభించారు.

కొలువులకు ఎంపిక

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రాంగణ ఎంపికల్లో చివరి సంవత్సరం చదువుతున్న బీఎస్సీ, బీకాం విద్యార్థులు 26 మంది చెన్నైలోని టాటా ఎలక్ట్రానిక్స్‌లో ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపల్ పెమ్మసాని రమేష్‌బాబు తెలిపారు. బుధవారం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపల్ రమేష్‌బాబు, అధ్యాపకులు పి.శంకర్‌లు అభినందలు తెలిపారు.

అక్రమ తవ్వకాల నిలిపివేత

హంసలదీవి (కోడూరు), న్యూస్‌టుడే: మండలంలోని సముద్ర తీరప్రాంతమైన హంసలదీవిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తవ్వుతున్న చెరువుల తవ్వకాలను మత్స్యశాఖ ఏడీ ప్రతిభ బుధవారం నిలుపుదల చేశారు. ఆమె మాట్లాడుతూ.. అనుమతుల్లేకుండా అక్రమంగా రొయ్యలు, చేపల చెరువులు తవ్వితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా చెరువులు తవ్వుతున్న యజమానులతో మాట్లాడి వాటిని నిలుపుదల చేయాలని ఆదేశించారు. ఎఫ్‌డీవో వేదమణి, సిబ్బంది ప్రశాంత్ పాల్గొన్నారు.

స్వచ్ఛతకు సహకరించాలని వినతి

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ బోర్డు సమావేశంలో డైరెక్టర్ బోలెం నాగమణి బుధవారం పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత జరిగిన తొలి సమావేశంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, అధికారులతో చర్చించినట్లు నాగమణి తెలిపారు. చల్లపల్లి గ్రామానికి ట్రాక్టర్, ట్రక్కు అవసరమని, స్వచ్ఛతా కార్యక్రమాల నిర్వహణకు పంచాయతీ సమావేశంలో ప్రస్తావించి అర్జీలు అందించినట్లు తెలిపారు.

కలుషితం జలం తాగేదెలా?

మండలంలోని నంగేగడ్డ గ్రామంలో కలుషిత నీరు సరఫరా అవుతోంది. కుళాయిల నుంచి గత వారం రోజులుగా రంగుమారిన నీరు వస్తోందని దుర్గంధం వెదజల్లుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంగేగడ్డ (నాగాయలంక)

రీసైకిల్ పద్ధతితో భూమికి రక్షణ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: వినియోగించిన కాగితాన్ని పునర్వినియోగం చేయడం ద్వారా భూమిని అనేక విధాలుగా రక్షించుకోవచ్చని వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్(వావ్) ప్రతినిధి హరీష్ అన్నారు. బుధవారం స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో ఐటీసీ, వావ్ సంయుక్తంగా నిర్వహించిన ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. వారు సేకరించిన పాత పుస్తకాలను ఏజీఎస్-ఐటీసీ నిర్వాహకులకు అందించారు. కరస్పాండెంట్ లంకమ్మ ప్రసాద్, ప్రిన్సిపల్ లంకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విజేలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు.

ఉద్యోగ విరమణ సత్కారం

అవనిగడ్డ: స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాంబశివరావు ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా బుధవారం స్థానిక ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్కరించి వీడ్కోలు తెలిపారు. జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగభూషణం, మొవ్వ ఏడీ డాక్టర్ రవీంద్రరావు, చల్లపల్లి ఏడీ డాక్టర్ చిన వెంకటరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

చల్లపల్లి, న్యూస్‌టుడే: లక్ష్మీపురం, పురిటిగడ్డ విద్యుత్తు సబ్ స్టేషన్‌ల పరిధిలో గురువారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ బసవశాస్త్రులు తెలిపారు. పురిటిగడ్డ పరిధిలో యార్లగడ్డ, నిమ్మగడ్డ, వెలివోలు గ్రామాలు, లక్ష్మీపురం పరిధిలో చింతలమడ, శ్రీనగర్, బిరుదుగడ్డ గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.

(c) eenadu

మకరందం

■ makarandam@eenadu.in



గురువారం శిరిడీ సాయి భక్తులకు విశేషమైన రోజు. అర్చన, హారతి, అన్నదానాలతో ప్రతి గురువారం బాబా మందిరాలు కళకళలాడతాయి. మరణం శరీరానికే కానీ ఆత్మకు కాదని సద్గురుసాయి నిరూపించినట్లయ్యింది. భౌతికంగా తాను ఈ లోకాన్ని వీడినా.. నిరంతరం భక్తులపై తన అనుగ్రహాన్ని వర్షిస్తూనే ఉంటానని అభయమిచ్చారు సాయి. ఎందరెందరో భక్తులు తమకు బాబా దర్శనమైందని, ఆ సాయినాథుడు ప్రశాంత చిత్తాన్ని ప్రసాదించాడని చెబుతుంటారు.

కర్మ, భక్తి, జ్ఞాన యోగాల సమన్వయం సద్గురు సాయినాథుడు. నిరాడంబరత, మానవీయత, శ్రద్ధ, సహనాలు పరమ ఆదర్శాలని ఆచరించి చూపిన ఆధ్యాత్మిక పురుషుడు. 'దైవం మానుష రూపేణ..' అని అశేష భక్తజనుల ఆరాధనలు అందుకున్న మహనీయుడు. మతాలకు అతీతమైన వారి బోధనలు ఎప్పటికీ అనుసరణీయమే. శిరిడీలో భౌతికంగా దాదాపు అరవై ఏళ్ల తన మాహాత్మ్యాన్ని ప్రదర్శించిన బాబా 1918లో తనువు చాలించారు. మృత్యువు మహోన్నతం, పర్వదినంతో సమానమని నిరూపించారాయన. వారు ఈ లోకాన్ని విడిచిన రోజును సమాధి మహోత్సవంగా జరపడం ఆనవాయితీ.

అజ్ఞానమే పెద్ద జబ్బు..

శిరిడీ సాయి ప్రబోధాలు పారలౌకిక జీవితానికే కాదు, లౌకిక జీవనానికి కూడా మార్గదర్శకాలు. 'జీవితం దుఃఖమయం కావటానికి అజ్ఞానమే కారణం, జ్ఞానం కొరవడటం పెద్ద జబ్బు'- అనేవారు. 'వ్యాధి శరీరాన్నే బాధపెడుతుంది. అజ్ఞానం జీవితాన్నే నాశనం చేస్తుంది' అని హెచ్చరించేవారు. అందుకే వ్యాధులు తగ్గించమని అడిగే భక్తులను ప్రోత్సహించకపోయేవారు. బాధలను ధైర్యంగా ఓర్చుకోవడం అలవాటు చేసుకోవాలనేవారు. ఒకరోజు విజయానందస్వామి అనే సాధువు తమిళనాడు నుంచి మానససరోవరానికి వెళ్తూ బాబా దర్శనార్థమై శిరిడీ వచ్చారు. అతను కుటుంబం గురించే ఆలోచించటం చూసి 'ఇంటిపై ఇంత మమకారముంటే ఎలా సన్యసించావు? వసతి గృహంలో ద్వారాలు గట్టిగా బిగించు. ఓర్పుతో, జాగ్రత్తగా నిరీక్షించు. దొంగలు సర్వం దోచుకుపోతారు. ధనం, శరీరం అశాశ్వతాలని గుర్తుంచుకో. సుఖాపేక్షను వదిలిపెట్టు. భాగవతం శ్రద్ధగా పారాయణం చేయి. సత్ఫలితాలను పొందుతావు' అని ఉపదేశించారు. ఆ ఉపదేశాలను పాటించి ఆధ్యాత్మిక సాధనలను కొనసాగించిన సాధువు.. మూడురోజుల్లో బాబా చెంతనే ప్రాణాలు విడిచారు. విజయానందతో బాబా చెప్పిన వసతిగృహం మరేదో కాదు, నశించిపోయే ఈ శరీరమే! యమదూతలే దొంగలు. ఆయన మూయమన్న ద్వారాలు ఇంద్రియాలు. భాగవత పారాయణం ద్వారా భగవంతునిపై మనసు నిలిపి, శరీరాన్ని విడవమని నర్మగర్భంగా చెప్పారు సాయిబాబా. ఆయా సందర్భాల్లో భగవద్గీత, రామాయణ, భారత, భాగవతాలను ప్రబోధించేవారు.

దైవం.. మానుష రూపంలో!

అమిత ఆకర్షణ శక్తి..

శిరిడీసాయి తన హృదయలాలిత్యంతో, అవ్యాజమైన ప్రేమతో, అంతులేని కారుణ్యంతో ఆబాలగోపాలాన్నీ అక్కున చేర్చుకున్నారు. ఓ సందర్భంలో బాధాతప్తుడైన భక్తుడితో 'నా దృష్టి ఎవరి మీద పడుతుందో.. వారు ఎక్కడున్నా సరే.. పిచ్చుక కాలికి దారం కట్టి లాక్కున్నట్టుగా నా వద్దకు చేర్చుకుంటాను. కాపాడమంటూ చేతులు చాపితే.. రాత్రింబవళ్లు మీ చెంతనే ఉంటాను. మీ హృదయమే నా నివాసస్థలం' అన్నారు. నిర్మలమైన మనసు, ఆడంబరాలు లేకపోవడం ఆధ్యాత్మిక జీవనానికి అత్యంత ఆవశ్యకమని తెలియజెప్పేవారాయన. అలాగే సహనం, వినయం, ప్రేమ కలిగినవారే లౌకికంగానైనా, పారలౌకికంగా నైనా పురోగతిని సాధించగలరని హితవు పలికేవారు సాయిబాబా.

వాటిని అర్పిస్తేనే ఆత్మజ్ఞానం..

ఒక శ్రీమంతుడు శిరిడీ వచ్చి ఆత్మజ్ఞానం ప్రబోధించమని అడిగాడు. సాయి అతనితో మాట్లాడుతూనే.. అప్పుగా 5 రూపాయలు తీసుకురమ్మని తన సేవకుడిని ఊళ్లోకి పంపారు. అతడొచ్చి అప్పు లభించలేదని చెప్పాడు. ఆ తతంగమంతా చూసి కూడా శ్రీమంతుడు స్పందించలేదు, తన వద్దనున్న ధనాన్ని బయటకు తీయలేదు. పైగా 'బాబా! నేను వెళ్లాలి. దయచేసి జ్ఞానభిక్షను ప్రసాదించండి' అని తొందర పెట్టసాగాడు. బదులుగా సాయి- 'నేను బోధిస్తూనే ఉన్నాను. కానీ నువ్వు అర్థం చేసుకోవడం లేదు. ఆత్మజ్ఞానం పొందాలంటే పంచప్రాణాలు, జ్ఞానేంద్రియాలు, మనసు, బుద్ధి, అహంకారం- వీటన్నింటినీ భగవంతుడికి అర్పించాలి. అదెంతో కష్టం. నీ వద్ద నేను చెప్పిన దాని కంటే యాభై రెట్ల పైకం ఉంది. కానీ నేను ఫకీరుని కనుక.. నీకు అప్పుగా ఇవ్వబుద్ధి కాలేదు. డబ్బే నీకు సర్వస్వం. దానిపై మోహం నశిస్తే గానీ జ్ఞానం కలగదు' అని వివరించారు. 'అశాశ్వతమైన ధనాన్ని ఇంకొకరికి ఇవ్వటానికే అర్హత ఉందో లేదో చూస్తారే! మరి శాశ్వతమైన ఆత్మజ్ఞానం ప్రసాదించాలంటే ఎదుటివారికి అర్హత ఉందో లేదో ఆలోచించకూడదా?' అని ఎదురుప్రశ్న వేశారు.

కోరికలు తీరాకే..

భక్తుడు ప్రాథమిక దశలో భగవంతుణ్ణి ధర్మబద్ధమైన ప్రాపంచిక కోర్కెల్ని కోరటంలో తప్పులేదనేవారు సాయిబాబా. శిరిడీకి వచ్చిన ఓ గృహస్థ భక్తుడు కష్టాలు ఏకరువు పెడుతూ, ఆ బాధల నుంచి తనను బయటపడేయమని ప్రార్థించాడు. అక్కడే ఉన్న సాయి సేవకుడు బాబాని అలాంటి కోర్కెలు కోరవద్దని సూచించాడు. అప్పుడు బాబా 'అలా అనకు. నా వద్దకు మొదట అందరూ కోరికలతోనే వస్తారు. కష్టాలు తీరి జీవితంలో ఓ స్థాయికి వచ్చాక.. నన్ను అనుసరిస్తారు' అన్నారు. ఆ భక్తుడి కష్టాలు త్వరలోనే తీరతాయని అభయమిచ్చారు. ప్రాపంచిక జీవితంలో సంతృప్తి చెందాక, ఆధ్యాత్మిక సాధన వైపు మరలాలని అన్యాపదేశంగా ఉపదేశించారు.

స్వధర్మాచరణ.. సద్గురు సేవ

పుస్తకాలు చదివినంతలో లాభం లేదని, ఆ జ్ఞానాన్ని జీవితానికి అన్వయించుకుని ఆచరించినప్పుడే సార్థకత చేకూరుతుందని సాయి తరచూ చెబుతుండేవారు. అలాగే 'స్వధర్మాన్ని విడిచిపెట్టిన వారి ఆధ్యాత్మిక సాధనలు ఫలించవు' అనేవారు. తన వద్దకు వచ్చిన ఓ గృహస్థ భక్తుడితో 'కేవలం గ్రంథ పాండిత్యం వ్యర్థం. స్వధర్మాన్ని ఆచరిస్తూ, గురువుపై విశ్వాసంతో, ఆయన బోధనల్ని అనుసరించినప్పుడే ఆధ్యాత్మిక పురోగతి' అన్నారు. గురుకటాక్షం, అనుభవజ్ఞానం కలిగినవారే ఆ మార్గంలో సాగగలరని ఉద్ఘాటించారు.

– బి.సైదులు

గద్దకు నమస్కరించిన సాధువు!

ఒక గద్ద ముక్కున చేపను కరచుకొని ఎగిరిపోతోంది. అది చూసిన అనేక కాకులు గద్ద వెంటబడి అరుస్తూ, ముక్కులతో పొడుస్తూ.. చేపను లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అది చెట్టు చుట్టూ తిరుగుతూనే ఉంది. కాకులు దాన్ని తరుముతూనే ఉన్నాయి. ఆ బాధ పడలేక విసిగిపోయిన గద్ద ముక్కున ఉన్న చేపను నేల మీదికి జారవిడిచింది. అది చూసిన మరో గద్ద వెంటనే ఆ చేపను అందుకుని వాయువేగంతో చెట్టుకొమ్మపై చేరింది. అందాకా మొదటి గద్దను వెంబడించిన కాకులు ఇప్పుడు రెండో గద్దను వెంటాడాయి. ఇక మొదటి గద్ద ఏ భయమూ, బాధా, అలజడీ, ఆందోళనా లేకుండా నిశ్చింతగా కొమ్మ మీద వాలి, శాంతంగా చూస్తోంది. ఆ చెట్టు కిందే ఉండి.. ఈ తతంగమంతా చూస్తున్న సాధువు చిరునవ్వు చిందించాడు. 'ఇప్పుడు నీ ముఖంలో ఎంత ప్రశాంతత పక్షిరాజా! నువ్వే నా గురువు. ఐహిక విషయాల పట్ల వ్యామోహం అనే భారాన్ని విడిచిపెట్టనంత వరకూ మనిషికి శాంతి, సౌఖ్యం ఉండదు. సంసార బాధల నుంచి విముక్తి లభించదు. ఆందోళనే తప్ప ఆనందం అనుభూతికి రాదు- అని బోధించావు. ఇంతకంటే తత్వజ్ఞానం ఇంకేముంటుంది?!' అంటూ ఖగరాజుకు చేతులెత్తి నమస్కరించాడు.

అనునిత్యం అనేక విషయాల గురించి మనం యుద్ధం చేస్తుంటాం. భక్తుడైన పౌలు చెప్పినట్లు.. జీవితాన్ని పాడుచేసే వ్యతిరేక శక్తులతోనే పోరాడాలి. మన శత్రువైన సాతానుతో చేసే యుద్ధంలో ఆయుధాలు కనిపించవు. మనల్ని కాపాడేందుకు ఏసుక్రీస్తు మానవరూపంలో జన్మించాడు. కంటికి కనిపించని ఆయుధాలతో పోరాడాడు. మనం కూడా ఆ స్ఫూర్తిని పొందాలి. మానవత్వం మరచి రాక్షస కృత్యాలు సాగిస్తున్న వారిపై పోరాటం సాగించాలి. ఏసును విశ్వసించినప్పుడు మన శక్తియుక్తులకు తోడు ఆయన అనుగ్రహం లభిస్తుంది. అలా దేవుడు కరుణించిన కొన్ని ఉదంతాలు...

యుద్ధం ఎవరితో?

క్రీస్తువాణి

జెరుబ్బాబెల్ అనే భక్తుడికి పర్వతం అడ్డు వచ్చింది. అప్పుడతడు దేవుని సహాయం కోరగా.. ఆ పెద్ద పర్వతం కాస్తా చదునుభూమిగా మారిపోయింది. (జెకర్యా 4:7) జెరుబ్బాబెలును అడ్డగించేందుకు వచ్చిన శత్రువులు పర్వతం లేకపోవడం చూసి ఆశ్చర్యపోయారు. దైవశక్తి తోడైనప్పుడు అనుకున్నవి నెరవేరతాయి. కాబట్టి ఆందోళనకు గురైనప్పుడు ఏసును ప్రార్థించాలి.

గిద్యోను అనే భక్తుడు రాజుగా ఉన్నప్పుడు.. సైన్యాన్ని వెంటబెట్టుకుని యుద్ధభూమికి వెళ్లాడు. ఎదురుగా ఉన్న మహాసైన్యాన్ని చూసేసరికి తమ సేన చిన్న గొర్రెల మందగా కనిపించింది. దేవుడి వాగ్దానాన్ని గుర్తు చేసుకుని.. ఆ మహా సైన్యాన్ని ఎదిరించాడు, విజయం పొందాడు. (న్యాయాధిపతులు 7:16)

యెహోషాపాతు యుద్ధభూమికి వెళ్లినప్పుడు 'నువ్వు పోరాడాల్సిన అవసరం లేదు. కేవలం నిలబడు! యుద్ధం చేసేది నేనే' అన్నాడు దేవుడు. రాజైన యెహోషాపాతుతో పాటు యూదా యెరూషలేం ప్రజలు కూడా దేవునికి హృదయపూర్వకంగా నమస్కరించారు. ఆ యుద్ధంలో వాళ్లు విజయం సాధించారు.

ఫరో ఇశ్రాయేలీయులను సంహరిద్దామని.. ఐగుప్తీయులతో కలిసి బయల్దేరాడు. ఎర్రసముద్రం వద్దకు వెళ్లాక.. ఇక ముందుకు సాగలేకపోయారు. తమ పనైపోయిందని ఇశ్రాయేలీయులు నిరుత్సాహం చెందినప్పుడు.. దేవుడు 'మీరు నిలబడి చూస్తుండండి. ఈ ఐగుప్తీయులు ఇక మళ్లీ మీకు కనిపించరు' అన్నాడు. దైవాజ్ఞ ప్రకారం సముద్రం రెండు పాయలుగా చీలింది. దైవప్రజలైన ఇశ్రాయేలీయులకు దారి ఇచ్చింది. వారు ఆ సముద్రంలో పొడినేల మీద నడిచి.. ముందుకు సాగారు. వారిని ఐగుప్తీయులు తరుముతూ అనుసరించారు. ఇశ్రాయేలీయులు సముద్రం దాటేశారు. ఐగుప్తీయులు సముద్రం మధ్యలో ఉన్నప్పుడు దారి మూసుకుపోయింది. ఫరోతో సహా అందరూ సముద్రంలో జలసమాధి అయ్యారు. మనం సన్మార్గాన్ని అనుసరిస్తే.. దైవం శక్తి సామర్థ్యాలను అందిస్తుంది. అలా ప్రేమ, భక్తి అనే ఆయుధాలతో జీవన సమరంలో పోరాడి విజయం పొందుదాం.

– మర్రి ఎ.బాబ్జి

అల్లాహ్ క్షమాపణ పొందే అరుదైన రాత్రి

ఇస్లాం సందేశం

ఫిబ్రవరి 4 షబ్-ఎ-బారాత్

మనం ఎంత నియమ నిష్ఠలతో ఆధ్యాత్మిక క్రమశిక్షణతో జీవితాన్ని గడుపుతున్నా.. తెలిసో తెలియకో చేసిన తప్పులు, పాపాలు మనల్ని వెంటాడుతుంటాయి. వాటిని గుర్తించి పశ్చాత్తాపం చెందినవారు అల్లాహ్ క్షమాపణ పొందుతారు. అలాంటి అవకాశాన్ని 'షబ్-ఎ-బారాత్' ఇస్తుంది. ఇది ఇస్లామిక్ క్యాలెండర్‌లో ఎనిమిదోది అయిన షాబాన్ నెలలో 15వ తేదీన వస్తుంది. దీన్ని ప్రాయశ్చిత్తం, ప్రార్థన, క్షమాపణలకు సంబంధించిన రాత్రిగా పరిగణిస్తారు. రాబోయే సంవత్సరానికి మన జీవన గమనాన్ని అల్లాహ్ నిర్ణయించేదిగా, పాపాలను క్షమించే అదృష్ట రాత్రిగా విశ్వసిస్తారు. రాబోయే పవిత్ర రంజాన్ మాసానికి ఆధ్యాత్మిక సన్నాహకంగా ఇది పనిచేస్తుంది. ఓ రోజు రాత్రి దైవ ప్రవక్త ముహమ్మద్ (స) భార్య ఆయిషా (ర.అ.) నిద్ర నుంచి మేల్కొని చూడగా ఆయన కనిపించలేదు. మృతుల క్షమాపణ కోసం ప్రార్థిస్తూ మదీనాలోని జన్నత్- అల్- బాఖీ శ్మశాన వాటికలో ఉండటాన్ని గుర్తించారు. ఈ కారణంగానే ఆ రాత్రికి పవిత్రత చేకూరింది. అదేరోజు రాత్రి దైవ ప్రవక్త మక్కాలో విజయవంతంగా ప్రవేశించారని మరికొన్ని కథనాలు సూచిస్తున్నాయి. ఈ రోజున అల్లాహ్ అపార కరుణను ప్రసాదిస్తాడు, పాపాలను క్షమిస్తాడు, పశ్చాత్తాపం చెందినవారి బాధలను తొలగిస్తాడు- అని ముస్లింలు విశ్వసిస్తారు. అందుకే దీన్ని క్షమాపణ రాత్రి (లైలత్-అల్-బారాత్) అంటారు. రాబోయే సంవత్సర కాలానికి మన విధిరాత ఈ రాత్రికే నిర్ణయం అవుతుందని, అందులో జనన, మరణ వివరాలు, జీవనోపాధి అంశాలు ఉంటాయని ఇస్లామిక్ గ్రంథాలు పేర్కొన్నాయి. షబ్-ఎ-బారాత్ రోజు రాత్రి మసీదుల్లో లేదా ఇళ్లలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. దివ్య ఖురాన్ పఠిస్తారు. మరణించిన తమ ఆత్మీయుల ఆత్మశాంతి కోసం వారి సమాధులను సందర్శించి ప్రార్థిస్తారు. రాత్రంతా దైవ చింతన, ధార్మిక కార్యకలాపాల్లో గడిపి మరుసటిరోజున ఉపవాసం ఉంటారు. షియా ముస్లింలు దీనిని 12వ ఇమామ్ ముహమ్మద్ అల్ మహ్దీ జన్మదినంగా జరుపుతారు. ఆయనను శాంతి, న్యాయాన్ని పునరుద్ధరించే విమోచకుడిగా భావిస్తారు. ఇది దైవం నోహ్ ఓడను జలప్రళయం నుంచి రక్షించిన రాత్రిగా సున్నీలు భావిస్తారు. షబ్-ఎ-బారాత్ సందర్భాన్ని వ్యక్తిగతంగా ప్రత్యేక ప్రార్థనలు ఆచరించటం కంటే నిర్దిష్ట, వ్యవస్థీకృతమైన వేడుకగా జరపాలని కొందరు ఇస్లామిక్ పండితుల సూచన. దానధర్మాలకు సరైన సమయమిది. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక తీపి వంటకాలు చేసి బంధు మిత్రులు, పేదలకు పంచుతారు. పూర్వీకుల సమాధుల సందర్శన, దైవ ప్రార్థనలు, ఉపవాసం, మిఠాయిలు పంచటం వంటివి దీనిలో భాగమైనా.. చేసిన పాపాలకు అల్లాహ్ క్షమాపణను పొందటమే ఈ పవిత్ర రాత్రి అసలైన పరమార్థం.

– ఖాసిం పీరా

గుణదల ఠాణా పరిధిలోకి.. ఆ ఐదు గ్రామాలు?

న్యూస్‌టుడే, రామవరప్పాడు, ప్రసాదంపాడు, నిడమానూరు

ప్రతిపాదిత గ్రామాలు: రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి, జనాభా: సుమారు లక్ష మంది.

రామవరప్పాడు కేంద్రంగా నూతన పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలనేది పోలీసు ఉన్నతాధికారుల ప్రతిపాదన. దశాబ్దాల నుంచి ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. ఫలితంగా పటమట పోలీస్‌స్టేషన్ పరిధి ఎక్కువగా ఉండడంతో రామవరప్పాడు వైపు గ్రామాల్లో నిఘా కొరవడుతోంది. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు పోలీసు ఉన్నతాధికారులు రంగంసిద్ధం చేస్తున్నారు. రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి గ్రామాలను గుణదల పోలీస్‌స్టేషన్‌లో కలిపేందుకు హోంశాఖకు పోలీసు ఉన్నతాధికారులు నివేదిక కూడా పంపారని సమాచారం. హోంశాఖ నుంచి ఆదేశాలు వస్తే రామవరప్పాడుతో పాటు మిగిలిన గ్రామాలను గుణదల పోలీస్‌స్టేషన్‌లో కలపడం లాంఛనమే.

పరిధి ఎక్కువై.. నిఘా కొరవడి..

నగరంలోనే కీలకమైంది పటమట పోలీస్‌స్టేషన్. దీని పరిధి కూడా అన్ని వైపులా విస్తరించి ఉంది. స్క్యూబ్రిడ్జి నుంచి గూడవల్లి వరకు, బెంజిసర్కిల్ నుంచి అశోక్‌నగర్ వరకు ఉంది. దీంతో పరిధి ఎక్కువై పర్యవేక్షణ ఇబ్బందిగా మారుతోంది. ఎనికేపాడు, నిడమానూరు ప్రాంతాల్లో ఏవైనా నేరాలు జరిగినా ఇక్కడి నుంచి పోలీసులు వెళ్లడానికి అరగంటకు పైగా సమయం పడుతుంది. దీనికితోడు సీఎం, గవర్నర్ రూట్ బందోబస్తుకు స్క్యూబ్రిడ్జి నుంచి గూడవల్లి వరకు జాతీయ రహదారిపై స్టేషన్‌లో ఉన్న 80 శాతం సిబ్బంది దిని కేటాయించాల్సి వస్తోంది.

ఎమ్మెల్యే అంగీకరిస్తే..

విజయవాడ రూరల్ మండలంలోని 9 గ్రామాలు గన్నవరం నియోజకవర్గంలో ఉన్నాయి. రామవరప్పాడు వైపు గ్రామాలు పటమట స్టేషన్ పరిధిలో.. అంబాపురం, పాతపాడు, పి.నైనవరం గ్రామాలు కొత్తపేట స్టేషన్ పరిధిలో. . నున్న గ్రామం నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్నాయి. ఈ మూడు పోలీస్‌స్టేషన్లు ఎన్టీఆర్ కమిషనరేట్‌లో ఉన్నాయి. దీంతో ఈ గ్రామాలన్నిటిని కలిపి కొత్తగా ఒక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలనేది గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆలోచన. ప్రస్తుతం ఐదు గ్రామాలను మళ్లీ గుణదల పోలీస్‌స్టేషన్‌లో కలిపేందుకు ఆయన ఒప్పుకుంటారా లేదా అనేది చూడాలి.

సెంట్రల్ జోన్‌లోనే ఈ ఐదు గ్రామాలు..

సెంట్రల్ జోన్‌లో మొత్తం పటమట, మాచవరం, గుణదల పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. మాచవరం స్టేషన్ నుంచి కొంత పరిధి, సత్యనారాయపురం స్టేషన్ నుంచి కొంత పరిధి తగ్గించి 2022 మేలో ఒక సీఐ, ఇద్దరు ఎస్ఐలు, 25 మంది సిబ్బందితో గుణదల పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించారు. రామవరప్పాడు కేంద్రంగా నూతన పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసే అవకాశం లేకపోవడం.. పటమట పోలీస్‌స్టేషన్ పరిధి ఎక్కువవ్వడం.. గుణదల పోలీస్‌స్టేషన్ పరిధి తక్కువగా ఉండడంతో రామవరప్పాడుతో పాటు మిగిలిన గ్రామాలను గుణదలలోకి కలిపేందుకు పోలీసు ఉన్నతాధికారులు అడుగులు వేస్తున్నారు.

తిరుమల తరహాలో.. దుర్గమ్మ ప్రసాదం!

అన్నదాన భవనంలోనూ ఆధునిక మార్పులు

ఈనాడు, అమరావతి: ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులకు అందించే అమ్మవారి ప్రసాదం, అన్నదానంలో మరింత నాణ్యత పెంచడంపై అధికారులు దృష్టిసారించారు. ప్రస్తుతం దుర్గగుడిలో నూతనంగా అన్నదానం, ప్రసాదాల తయారీ భవనాలను కడుతున్నారు. వచ్చే దసరా నాటికి వీటిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలనేది లక్ష్యం. భవన నిర్మాణాలు తుది దశకు చేరుతున్న నేపథ్యంలో.. దుర్గగుడి ఈవో శీనానాయక్ ఆధ్వర్యంలో ఓ అధికారుల బృందం.. తిరుమలలో అమలవుతున్న విధానాలను పరిశీలించేందుకు వెళ్లింది.

నిశిత పరిశీలన...: తిరుమల కొండపై లడ్డూ ప్రసాదం తయారీని ఈ బృందం బుధవారం క్షుణ్నంగా పరిశీలించింది. వినియోగిస్తున్న అత్యాధునిక యంత్రాలు, ముడి పదార్థాల నాణ్యత, తయారీ విధానాన్ని పరిశీలించి.. అక్కడి సిబ్బంది దిని అడిగి వివరాలు సేకరించారు. అన్నప్రసాదం తయారీ, భోజనశాల విస్తీర్ణం, భక్తులకు సౌకర్యాలు, ఒక్కో బంతికి ఎంతమంది కూర్చుకుంటున్నారు, వడ్డించే ఉత్తమ విధానాలు.. అన్నీ తెలుసుకున్నారు. తిరుమల ఇంజినీరింగ్ అధికారులు. . అక్కడి అన్నప్రసాద భవన నిర్మాణం, యంత్రాల పనితీరుపై సమగ్ర సమాచారాన్ని విజయవాడ బృందానికి అందజేశారు.

తిరుమల కొండపై అన్నదానం, ప్రసాదాల తయారీని పరిశీలిస్తున్న ఈవో శీనానాయక్ ఆధ్వర్యంలోని దుర్గగుడి అధికారుల బృందం

ఇప్పటికే భవనాలు కట్టేదయంతో...: దుర్గగుడి ప్రాంగణంలోని కనకదుర్గానగర్‌లో ఇప్పటికే ప్రసాదాల తయారీ, అన్నదాన భవనాలను 80 శాతంపైగా కట్టేశారు. తిరుపతి తరహాలో ఇక్కడ అధునాతన సాంకేతిక విధానంలో యంత్ర పరికరాలను పెట్టాలంటే.. భవన నిర్మాణం ఆరంభించడానికి ముందే పక్కాగా ప్రణాళిక ఉండాలి. ప్రస్తుతం అక్కడి విధానాలను ఎలా ఇక్కడ అమలు చేస్తారనేది.. వేచి చూడాలి. ● అన్నదానం, ప్రసాదాల తయారీ కోసం ఉత్తమ విధానాలపై అధ్యయనం చేయాలని దేవాదాయశాఖ మంత్రి, కమిషనర్‌లు తాజాగా సూచించడంతో.. తాము తిరుమలకు వెళ్లామని ఈవో శీనానాయక్ తెలిపారు. భక్తులకు నాణ్యమైన, రుచికరమైన ప్రసాదాలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. పర్యటనకు వెళ్లిన బృందంలో.. ఈఈలు కోటేశ్వరరావు, రాంబాబు, ఏఈవోలు చంద్రశేఖర్, రమేష్‌బాబు ఉన్నారు.

ఘనంగా ప్రారంభమైన వీరమ్మ తల్లి తిరునాళ్లు

సారె ఊరేగింపులో గన్నవరం డీఎస్పీ శ్రీనివాస్, కంకిపాడు సీఐ

ఉయ్యూరు: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరునాళ్లు బుధవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ.రాజేంద్రప్రసాద్ అమ్మవారి విగ్రహాన్ని మెట్టినింటి నుంచి వెలుపలికి తీసుకొచ్చి అమ్మవారి పల్లకీలో కూర్చోపెట్టారు. అక్కడి నుంచి అమ్మవారు పట్టణంలో గ్రామోత్సవానికి బయలుదేరింది. అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం ఉయ్యూరు పట్టణ పోలీసులు అమ్మవారికి ప్రథమ పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం మెట్టినింటిలో మంత్రి పార్థసారథి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారు మెట్టినింటి నుంచి బయలుదేరే సమయంలో జరిగిన ఊరేగింపులో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు గండదీపాలతో మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని నూతన వస్త్రాలు సమర్పించిన వారిలో ఉయ్యూరు పురపాలక సంఘం ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తనయుడు బోడే వెంకట్రామ్ ఉన్నారు.

అమ్మవారిని మెట్టినింటి నుంచి వెలుపలికి తీసుకొస్తున్న మంత్రి పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

ఎదురుగండ దీపాలతో భక్తులు

నకిలీ మద్యం కేసులో.. ఐదుగురు నిందితులకు బెయిల్

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో ఐదుగురు నిందితులకు బెయిల్ మంజూరైంది. గత ఏడాది ఇబ్రహీంపట్నంలో వెలుగుచూసిన నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులు సయ్యద్ హాజి (ఏ5), కట్టా రాజు (ఏ6), మిథున్‌దాస్ (ఏ9), అంతదాస్ (ఏ10), షేక్ అల్లాబక్ష్ (ఏ16)లకు విజయవాడలోని ఎక్సైజ్ కోర్టు న్యాయాధికారి లెనిన్‌బాబు బెయిల్ ఇస్తూ బుధవారం సాయంత్రం ఉత్తర్వులిచ్చారు. బెయిల్ కోసం వీరు దాఖలు చేసిన పిటిషన్లపై ఇటీవల ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. ఒక్కొక్కటి రూ.20 వేలు చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఉత్తర్వుల్లో న్యాయాధికారి పేర్కొన్నారు.

అనిల్ చోక్రా, రోనక్ బెయిల్ పిటిషన్లపై వాదనలు పూర్తి

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో ఇద్దరు నిందితుల బెయిల్ పిటిషన్లపై వాదనలు పూర్తయ్యాయి. బెయిల్ మంజూరు చేయాలని అనిల్ చోక్రా, రోనక్ కుమార్ దాఖలు చేసుకున్న పిటిషన్లు విజయవాడ ఏసీబీ కోర్టులో బుధవారం విచారణకు వచ్చాయి. వీటిపై న్యాయస్థానంలో ఇరుపక్షాల వాదనలు జరిగాయి. వీటిపై తీర్పు నిమిత్తం వచ్చే నెల 4కు న్యాయాధికారి వాయిదా వేశారు.

కార్గోను విస్తరిస్తే మరింత ఆదాయం

ఆర్టీసీ కార్గో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే: కొరియర్ అండ్ కార్గోను మరింత విస్తరిస్తే ఆర్టీసీకి అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉందని రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం పండిట్ నెహ్రూ బస్టేషన్ అరైవల్ బ్లాక్‌లో నూతనంగా అభివృద్ధి చేసిన ఏసీ కార్గో బుకింగ్, డెలివరీ కౌంటర్లను ప్రారంభించారు. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకు కార్గో కౌంటర్లను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కార్గో ప్రారంభించిన తొలి ఏడాది రూ.58 కోట్ల ఆదాయం రాగా, గత ఏడాది 209 కోట్లకు చేరిందని ప్రస్తుతం ఈ ఏడాది చివరకు 230 కోట్లు ఆదాయం రావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోన్ -2 జి విజయరత్నం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజినీరింగ్ జి.రవివర్మ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ రాక

గన్నవరం గ్రామీణం: ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ బుధవారం రాత్రి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. దిల్లీ నుంచి వచ్చిన ఆయనకు ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో ఉండవల్లి బయలుదేరి వెళ్లారు.

భారత్‌పై అమెరికా దురహంకార వైఖరి తగదు

పోస్టర్ విడుదల చేస్తున్న వెంకటేశ్వరరావు, ఈశ్వరయ్య, సుబ్బారావు, సతీష్‌కుమార్ తదితరులు

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక): తాము చెప్పినట్లుగా భారత్ నడుచుకోవాలంటూ అమెరికా ప్రదర్శిస్తున్న దురహంకార వైఖరిని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపీఎస్‌వో)ఖండించింది. సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలను ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు విజయవాడలో నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా అమెరికా యుద్ధోన్మాదం-ప్రపంచ శాంతి-సవాళ్లు అంశంపై ఫిబ్రవరి 1న ఏర్పాటు చేసిన జాతీయ సదస్సుకు సంబంధించిన వివరాలను సంఘం ప్రతినిధులు వై.వెంకటేశ్వరరావు, జి.ఈశ్వరయ్యలు ఎంబీ విజ్ఞాన కేంద్రంలో బుధవారం వెల్లడించి పోస్టర్‌ను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ వెనెజువెలాపై అమెరికా దాడికి పాల్పడి అధ్యక్షుడు మదురో, ఆయన భార్యని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గ్రీన్‌లాండ్ ఇవ్వాలని పట్టుబట్టడం, ఇరాన్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం లాంటి ఘటనలు అమెరికా దురుద్దేశపూరిత వైఖరికి నిదర్శనమన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేసిన దాడిలో వేలాది మంది చిన్నారులు, మహిళలు, అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా వైఖరిపై ప్రధాని మోదీ వ్యవహరిస్తున్న తీరు సమంజసంగా లేదన్నారు. అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా అందరూ కలిసి రావాల్సిందిగా కోరారు. శాంతి సంఘం రాష్ట్ర కన్వీనర్లు మహంకాళి సుబ్బారావు, నరమాల సతీష్‌కుమార్, చంద్రనాయక్, వై.కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రంగుల ఉత్సవం.. భక్తజన సంబరం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీగోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మ పరివార దేవతామూర్తులు రంగుల ఉత్సవాన్ని పూర్తిచేసుకుని బుధవారం పెనుగంచిప్రోలుకు తిరిగి బయలుదేరారు. జనవరి 5న రంగుల ఉత్సవానికి పెనుగంచిప్రోలు నుంచి జగ్గయ్యపేటకు బయలుదేరిన దేవతామూర్తులు 6వ తేదీ సాయంత్రానికి మండపం చేరుకున్నారు. 25 రోజులపాటు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించిన మహోత్సవాన్ని పూర్తిచేసుకుని పెనుగంచిప్రోలుకు బయలుదేరారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా దేవతామూర్తుల పల్లకిలు వెళ్తుండగా.. భక్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళా కళాకారుల నృత్యాలు, కోలాట ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ తిలక్ పర్యవేక్షణలో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

పెనుగంచిప్రోలు వెళ్తున్న అమ్మవారి పల్లకీలు

నృత్యాలు చేస్తున్న కళాకారులు

(c) eenadu

ఈనాడు అమరావతి
ఎన్టీఆర్

గురువారం జనవరి 29, 2026

వీరమ్మతల్లికి నీరాజనం

ఉయ్యూరు వీరమ్మతల్లి తిరునాళ్లు బుధవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. మెట్టినింటిలో మంత్రి పార్థసారథి పూజలు చేశారు. అనంతరం ఊరేగింపులో వేలాది మంది భక్తజనం గండదీపాలతో తరలివచ్చారు. - ఉయ్యూరు, న్యూస్‌టుడే

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో..
జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలు రేపు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం జరగనున్నాయి. విజయవాడ లబ్బీపేటలోని శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, గన్నవరం, విస్సన్నపేట, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, పెనమలూరు, విజయవాడలోని 25 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వారంతా ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు. - **విజయవాడ సిటీ, న్యూస్‌టుడే**

కలల వీర... కొలువు ధీర!

వీరు.. సమున్నత లక్ష్యం నిర్దేశించుకున్నారు.. ఆశయ సాకారానికి సంకల్ప దీక్షతో అడుగేశారు.. చక్కటి ప్రణాళిక, నిరంతర సాధన, కార్యాచరణతో శ్రమించారు.. ప్రతీ క్షణం సద్వినియోగం చేసుకున్నారు.. సకల నైపుణ్యాలు అందిపుచ్చుకొన్నారు.. లక్షల మందితో పోటీపడి.. సరిలేరు మాకెవ్వరు అనేలా.. కలల కొలువును సొంతం చేసుకున్నారు. గ్రూప్-2 పరీక్షల తుది ఎంపిక జాబితాను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తాజాగా వెలువరించగా.. ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి విజయులుగా నిలిచిన వారి కృషిపథమిది.

ఐఏఎస్ కావడమే లక్ష్యం..

కొచ్చర్ల అశోక్‌కుమార్

మాది పెనుగంచిప్రోలు మండలంలోని ముచ్చింతాల గ్రామం. సాధారణ రైతు కుటుంబంలో జన్మించాను. అసోంలోని సల్చార్ యూనివర్సిటీలోని ఎన్ఐటీలో ఇంజినీరింగ్ పూర్తి చేశాను. గత ఐదేళ్లుగా సివిల్స్‌కు సిద్ధమవుతున్నా. ఈ క్రమంలో ఏపీపీఎస్సీ గ్రూపు-2 నోటిఫికేషన్ రాగా దరఖాస్తు చేశాను. తుది ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దారు ఉద్యోగానికి ఎంపికయ్యాను. ఐఏఎస్ కావడమే నా లక్ష్యం. ఈ నేపథ్యంలోనే గ్రూపు-2 పరీక్షలు రాసి ఉద్యోగం పొందాను. సివిల్స్‌లో మెయిన్స్ వరకు వెళ్లాను.. చివర్లో ఉద్యోగం సాధించలేకపోయాను. మళ్లీ సివిల్స్ రాస్తా. - **న్యూస్‌టుడే, పెనుగంచిప్రోలు**

పంచాయతీ కార్యదర్శి నుంచి సబ్ రిజిస్ట్రార్‌గా..

బి.కిరణ్మయి

మాది జగ్గయ్యపేట మండలం తక్కెళ్లపాడు. నాన్న రామారావు ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. తల్లి విజయకుమారి గృహిణి. జగ్గయ్యపేటలో ఎంకాం పూర్తి చేశాను. గెజిటెడ్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌లో ఐదు నెలలు శిక్షణ తీసుకున్నాను. 2019లో సచివాలయం ఉద్యోగాల పరీక్షకు హాజరై వార్డు పరిపాలన కార్యదర్శిగా ఎంపికయ్యాను. 2020లో గ్రూప్-3 పరీక్ష రాసి పంచాయతీ కార్యదర్శి పోస్టుకు ఎంపికయ్యాను. 2023లో గ్రూప్-2 నోటిఫికేషన్ రాగా.. ఏడు నెలలు సెలవు తీసుకుని ఇంట్లోనే సన్నద్ధమయ్యాను. ఈ క్రమంలో గ్రూప్-2లో సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగానికి ఎంపికయ్యాను. తల్లిదండ్రులు, సోదరుడి ప్రోత్సాహంతోనే విజయం సాధించాను. - **న్యూస్‌టుడే, చందర్లపాడు**

ఉద్యోగం చేస్తూనే సన్నద్ధమై

రాహుల్‌రెడ్డి

మాది మచిలీపట్నం. ప్రస్తుతం మచిలీపట్నం ఆర్డీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నా. మా అమ్మ శ్రీశశ్రీరాణి తాళ్లపాలెం జడ్పీ హైస్కూల్లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. బీటెక్ చేసిన నేను 2021 నోటిఫికేషన్‌లో గ్రూప్-4 పరీక్షలో ఉమ్మడి కృష్ణాలో ప్రథమ ర్యాంకు సాధించి జూనియర్ అసిస్టెంట్ అయ్యాను. ఓ వైపు విధులు నిర్వహిస్తూనే కార్యాలయ ఖాళీ సమయాల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేకంగా సమయం కేటాయించుకొని పరీక్షలకు సన్నద్ధమయ్యా. 2023 నోటిఫికేషన్‌లో గ్రూప్-2 రాశాను. మంగళవారం రాత్రి విడుదలైన ఫలితాల్లో సాధారణ పరిపాలన శాఖలో సెక్షన్ అధికారి పోస్టు దక్కించుకున్నాను. - **ఈనాడు డిజిటల్, మచిలీపట్నం**

వ్యవసాయ కూలీ కుటుంబం నుంచి ఎస్సై పోస్టుకు..

చలపాటి వీర వెంకటేశ్వరరావు

మాది పెదపారుపూడి మండలం చినపారుపూడి. ప్రస్తుతం కూచిపూడిలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నా. వ్యవసాయ కూలీ కుటుంబం నుంచి వచ్చాను. బాల్యం నుంచి కష్టసుఖాలు తెలుసు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పది వరకు చదివా. కుటుంబ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని డిప్లొమాలో చేరి పాసయ్యాను. తల్లిదండ్రులకు సహకరిస్తూ నాగార్జున ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ పూర్తిచేశాను. కానిస్టేబుల్‌గా ఎంపికైన అనంతరం తొలుత గుడ్లవల్లేరులో విధుల్లో చేరాను. అక్కడ పనిచేస్తూనే మిగిలిన సమయాన్ని ఏపీపీఎస్సీ గ్రూప్-2కు కేటాయించాను. విజయం సాధించి ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యా. నా చదువుకు అంతరాయం లేకుండా నాపై అధికారులు కూడా సహకరించారు. నేను గ్రూప్-2కు స్వయంగానే సాధన చేశా. ఎలాగైనా ఉన్నతి సాధించాలనే లక్ష్యంతో చదివి అనుకున్నది సాధించా. - **కూచిపూడి, న్యూస్‌టుడే**

31న ఉద్యోగ మేళా

కరెన్సీనగర్: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డీఆర్‌డీఏ-సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో 31వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు హెల్త్ యూనివర్సిటీ ఎదురు వరుణ్ మోటార్స్‌లో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి శ్రీనివాసరావు, ఉపాధి కల్పన అధికారి మధుభూషణ్‌రావు తెలిపారు. పదో తరగతి, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్ చేసిన 18-30 ఏళ్ల యువత అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.12 వేలు నుంచి రూ.28 వేల వరకు వేతనం, ఇతర సౌకర్యాలు ఉంటాయన్నారు. వివరాలకు 99854-44333 నంబరులో సంప్రదించాలని సూచించారు.

కొత్త టెండరులో.. కీలక మార్పులు

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ మిగులు పనుల పూర్తికి కొత్తగా మళ్లీ టెండర్లు పిలిచారు. జనవరి 28 నుంచి బిడ్ల దాఖలుకు వీలు కల్పించారు. ఫిబ్రవరి 12న బిడ్లను తెరవనున్నారు. గతసారి పిలిచిన టెండర్‌లో పలు నిబంధనలను సడలించారు. ప్రధానంగా టెండర్ విధానం, కాలపరిమితి విషయంలో కీలక మార్పులు చేశారు. డిసెంబరులో టెండర్లకు ఎవరూ బిడ్లను దాఖలు చేయలేదు. దీంతో భారత విమానయాన సంస్థ పునరాలోచించి... నిబంధనలను సవరించింది.

పనులు ఆగిన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్

గత మాదిరి.. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్(ఈపీసీ) విధానంలో కాకుండా తాజాగా.. పని విలువ(ఐటమ్ రేట్) ఆధారంగా టెండర్లను ఆహ్వానించారు. ఏ పని ఎంత జరిగింది? ఇంకా ఎంత చేపట్టాలి? బడ్జెట్ అంచనాలు ఎంతనేది నిర్ణయించాకే.. పనులను అర్హత సాధించిన గుత్తేదారులకు అప్పగించనున్నారు. రూ.470 కోట్లతో చేపడుతున్న టెర్మినల్ పనుల్లో ఇప్పటికే ఎన్‌కేజీ ఇన్‌ఫ్రా సంస్థ 80 శాతం పూర్తిచేసింది. మిగతా 20 శాతం ప్రస్తుతం కొత్త గుత్తేదారు సంస్థ చేపట్టాలి. ఈ పనులనూ ఒకటిగా కాకుండా వేర్వేరుగా కేటాయించనున్నారు.

గడువు ఐదు నెలలకు పొడిగింపు..

గత టెండర్లలో మూడు నెలల్లోనే పనులు పూర్తిచేయాలని లక్ష్యం నిర్దేశించారు. గుత్తేదారులు ముందుకు రాక పోవడానికి ఇదీ ఒక కారణమే. అందుకే.. కాలపరిమితి ఐదు నెలలకు పొడిగించారు. ఇంకా ఫ్లోరింగ్, సీలింగ్ పనులున్నాయి. ఈ భవనం స్టీల్ స్ట్రక్చర్ పూర్తయింది. వీటికి గ్లాస్‌లను బిగించే పనులు సగంలో ఆగాయి. విద్యుత్తు, సెంట్రల్ ఏసీ పనులు చేపట్టాలి. ఇవికాక మరికొన్ని తుదిదశ పనులు మిగిలాయి.

నెలన్నరగా ఆగిన పనులు.. పాత గుత్తేదారును తప్పించి.. నెలన్నర కావొస్తోంది. కొత్త వారి ఎంపికలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో టెర్మినల్ పనులు ఎక్కడికక్కడే ఆగాయి. వాస్తవంగా గత డిసెంబరులోనే టెండర్ ప్రక్రియ పూర్తిచేసి.. కొత్త గుత్తేదారుతో పనులు ఆరంభించి.. మార్చి ఆఖరుకు పూర్తిచేయించాలనేది లక్ష్యం. కానీ.. గుత్తేదారులు ముందుకు రాక తీవ్ర జాప్యం జరుగుతోంది. - **ఈనాడు, అమరావతి**

ఆ మాత్రం... ఆదుకోలేరా?!

★ వేధిస్తున్న కీలక మందుల కొరత ★ 15 రోజులుగా వైద్యకేంద్రాల్లో లేవాయె

ఈనాడు, అమరావతి

కిడ్నీ బాధితులకిచ్చే కీలక ఔషధాల్లో ఒకటైన.. సోడియం బై కార్బొనేట్ మాత్రల కొరత వేధిస్తోంది. ఉమ్మడి కృష్ణాలో ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో ఎక్కడికి వెళ్లినా ఈ మందులు లేవనే చెబుతున్నారు. ప్రధానంగా ఎ.కొండూరు మండలంలో 270 మందికి పైగా ప్రస్తుతం దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి బాధిత రోగులున్నారు. వీరిలో డయాలసిస్ చేయించుకునే వారూ ఉన్నారు. గత 15 రోజులుగా ఎ.కొండూరు పీహెచ్‌సీలో ఈ మందులు లేవని బాధితులను తిప్పి పంపిస్తున్నారు. నిత్యం ఓపీకి వచ్చే కిడ్నీ వ్యాధి బాధితుల్లో కనీసం పది మంది ఈ మందుల కోసమే వస్తున్నారు. ఇంకా మాత్రలు రాలేదని.. రోగులను తిప్పుతూనే ఉన్నారు.

ఎ.కొండూరు పీహెచ్‌సీ పరిధిలోనే డయాలసిస్ యూనిట్ పెట్టారు. గతంలో విజయవాడకు వచ్చే కిడ్నీ బాధితుల్లో వంద మందికిపైగా ప్రస్తుతం ఎ.కొండూరు పీహెచ్‌సీకే వెళుతున్నారు. కీలకమైన సోడియం బై కార్బొనేట్ మాత్రలు లేక.. బయట మెడికల్ షాపుల్లో

ఎ.కొండూరు డయాలసిస్ కేంద్రంలో కిడ్నీ బాధిత రోగులు

కొంటున్నారు. దీనికి అనుబంధంగా కిడ్నీ బాధితులకు ఇచ్చే మిగతా సపోర్టింగ్ డ్రగ్స్ అందుబాటులో ఉన్నా, కీలకమైనవి లేక ఇబ్బంది పడుతున్నారు.

రోజూ వేసుకోవాల్సిందే.. రెండు జిల్లాలకు మందులను సరఫరా చేసే మచిలీపట్నం సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచే ఈ మాత్రలు రావడం లేదనీ, తాము ఇండెంట్లు పెడుతున్నామనీ.. పీహెచ్‌సీ కేంద్రాల్లో వైద్య సిబ్బంది చెబుతున్నారు. ఎ.కొండూరులో ఈ మందు లేక.. తిరువూరు, విస్సన్నపేట, వత్సవాయిలకు వెళ్లినా. . అక్కడా అందుబాటులో లేవనే చెబుతున్నారు. దీర్ఘకాలికంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ మందులు వాడుతున్న వారిలో వ్యాధి తీవ్రత పెరగకుండా ఈ మందు ఆపుతుంది. బాధితులు రోజూ వేసుకోవాల్సిన మందు కావడంతో.. తప్పనిసరిగా కొనాల్సిందే.

విశ్రాంత ఉపాధ్యాయుడికి రూ.24 లక్షలు టోకరా

తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభమంటూ సైబర్ నేరస్థుల మోసం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: తక్కువ పెట్టుబడులకు ఎక్కువ లాభాలంటూ సైబర్ నేరస్థులు అరచేతిలో వైకుంఠం చూపి రూ.లక్షలు కొట్టేస్తున్నారు. ఒక విశ్రాంత ఉపాధ్యాయుడి నుంచి పెట్టుబడుల పేరుతో రూ.24 లక్షలు దోచేశారు. వివరాలు ఇలా ఉన్నాయి..నగరానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడిని గత ఏడాది నవంబరు 17న గుర్తుతెలియని వ్యక్తులు చరవాణి ద్వారా ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ప్రతినిధులమంటూ పరిచయం చేసుకున్నారు. తమ కంపెనీ 'ఐఐఎఫ్ఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్'లో పెట్టుబడులు పెడితే లాభాలు ఎక్కువగా వస్తాయని నమ్మించారు. తమ కంపెనీ వెబ్‌సైట్ లింక్‌ను పంపించారు. తమ కంపెనీలో చేరిన వారికి ఎంతెంత లాభాలు వచ్చాయో వాటి వివరాలు కూడా పంపించడంతో విశ్రాంత ఉపాధ్యాయుడు ఆకర్షితులయ్యారు. విడతల వారీగా వారు చెప్పిన మేరకు రూ.24 లక్షలు పెట్టుబడులుగా పెట్టారు. ఆ తరువాత లాభాలను తీసుకునేందుకు ప్రయత్నించినా వీలుకాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి సైబర్ క్రైం పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





ప్రియాంక కదలికలపై నిఘా!

ఈనాడు, అమరావతి: పిల్లల విక్రయాల కేసులో కీలక నిందితురాలు ప్రియాంక కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. ఇటీవల దిల్లీ వెళ్లిన ప్రత్యేక బృందం నుంచి ఆమె త్రుటిలో తప్పించుకుంది. ఈ నేపథ్యంలో ఈసారి గురితప్పకుండా ఉండేందుకు అక్కడి పోలీసుల సహకారం తీసుకుంటున్నారు. త్వరలో పోలీసుల ఎదుట నిందితురాలు లొంగిపోనున్నట్లు కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం ఇచ్చింది. అయినా లొంగిపోకుండా తప్పించుకు తిరుగుతోంది. ఈ కేసులో దిల్లీకి సంబంధించి ఈమె దొరికితేనే మూలాలు వెలుగుచూసే వీలుంది. విజయవాడ పోలీసులు యూపీలోని మేరఠ్‌లోని ఆమె ఇంటికి వెళ్లారు. అప్పటికే ఆమె తప్పించుకుని ఉత్తరాఖండ్ పారిపోయినట్లు గుర్తించారు. దీంతో విజయవాడ తిరిగి వచ్చిన పోలీసులు.. మళ్లీ ఆమె ఆచూకీ కోసం ఫోకస్ పెట్టారు. ఆమె ఫోన్ లొకేషన్లపై నిఘా పెట్టగా.. యూపీలోని పలు ప్రాంతాల్లో తిరుగుతున్నట్లు తేలింది.

అరెస్టుకు అడుగులు: ప్రియాంక నుంచే తాను పిల్లలను తీసుకుని.. విజయవాడకు విక్రయాలకు పంపిస్తున్నట్లు కిరణ్‌శర్మ వెల్లడించింది. ఇటీవల పోలీసు కస్టడీలో వివరాలను వెల్లడించింది. ఈ నేపథ్యంలో ప్రియాంకను అదుపులోకి తీసుకుని విచారిస్తే.. ఆమె వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనేది వెలుగు చూసే వీలుంది. ఈనేపథ్యంలో ఆమెను అరెస్టు చేసేందుకు అక్కడి పోలీసులతో సమన్వయం చేసుకుంటున్నారు. త్వరలో అరెస్టు చేసే వీలుంది. ఇదేకేసులో నూరి అరెస్టు కావాల్సి ఉంది. ఆమె థానే సమీపంలో ఉందనీ.. పిల్లల రవాణాలో కవితకు తోడ్పడినట్లు గుర్తించారు. అంతకు మించి పాత్ర లేదని దర్యాప్తులో తేలింది. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న అనిల్‌ను కస్టడీకి తీసుకుని విచారించేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. మహారాష్ట్ర ముఠా మూలాలు అనిల్ విచారణతో బయటకు వస్తాయని భావిస్తున్నారు.

మత్తు పదార్థాల నిర్మూలన సామాజిక బాధ్యత

కృష్ణలంక, న్యూస్‌టుడే: మత్తు పదార్థాల నిర్మూలన సామాజిక బాధ్యతగా అందరూ స్వీకరించాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పిలుపునిచ్చారు.

సైకిల్ ర్యాలీలో ఎమ్మెల్యే గద్దె, డీసీపీ కృష్ణకాంత్ తదితరులు

కృష్ణలంక పోలీసుల ఆధ్వర్యంలో స్క్యూబ్రిడ్జి సమీపంలో బుధవారం నిర్వహించిన డ్రగ్స్‌పై దండయాత్ర సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... గంజాయిని పాఠశాలల వరకు తీసుకొచ్చిన ఘనత గత వైకాపా ప్రభుత్వానిదేనని విమర్శించారు. పోలీసులు జిల్లా వ్యాప్తంగా సైకిళ్లపై పర్యటించి డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని వెల్లడించారు. డీసీపీ కృష్ణకాంత్ పాటిల్ మాట్లాడుతూ.. తమ పరిధిలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నా, కొనుగోలు చేస్తున్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జనసేన నాయకుడు అమ్మిశెట్టి వాసు మాట్లాడారు. డీసీపీ సీఎస్‌డబ్ల్యూ ఎస్‌వీడీ ప్రసాద్, ఏడీసీపీ మురళీకృష్ణ, సౌత్‌జోన్ ఏసీపీ డి.పావన్‌కుమార్, సీఐ నాగరాజు, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, కూటమి నాయకులు ఉమ్మడిశెట్టి బహదూర్, సింగంశెట్టి రమేష్, రాయి రంగమ్మ, కొక్కెర తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ప్రతిభ చాటారు.. బహుమతులు గెలిచారు

ప్రశంసాపత్రాలు, బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఆర్డీవో బాలకృష్ణ, రవీంద్రనాథ్, సత్యమూర్తి తదితరులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీలు దోహదపడతాయని ఆర్డీవో కె.బాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం నందిగామ కాకతీయ అకాడమీ సీబీఎస్ఈ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయిలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. మాతృభాష ప్రాముఖ్యత, దాని పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై నిర్వహించిన పోటీల్లో ఎం.థెరిస్సా (కాకతీయ అపోలో పాఠశాల), ఎల్.లక్ష్మీదీపక్ (ప్రతిభ ఆంగ్లమాధ్యమ పాఠశాల), కె.రుత్విక(చందాపురం శ్రీతపస్య ఆంగ్లమాధ్యమ పాఠశాల) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. చిత్రలేఖనం పోటీల్లో టి.తనూష, కె.శ్రావ్య (శ్రీవిద్య ఆంగ్లమాధ్యమ పాఠశాల), అమీన అనజమ్(ప్రతిభ ఆంగ్లమాధ్యమ పాఠశాల) వరుస స్థానాల్లో నిలిచారు. ఆహారపు అలవాట్లు, జీవన శైలిపై ఉపన్యాసం పోటీల్లో ఎం.స్నేహజ (శ్రీతపస్య ఆంగ్లమాధ్యమ పాఠశాల, చందాపురం), ఎన్.సాత్విక (శ్రీవిద్య ఆంగ్లమాధ్యమ పాఠశాల), వి.బాలశ్రీవెన్నెల (శ్రీతపస్య ఆంగ్లమాధ్యమ పాఠశాల, చందాపురం) వరుస స్థానాల్లో నిలిచారు. క్విజ్ పోటీల్లో బి.మేఘన (కాకతీయ అపోలో ఉన్నత పాఠశాల), బాణాల పవన్‌కల్యాణ్, మామిళ్ల జయరామకృష్ణారెడ్డి (శ్రీవిద్య ఆంగ్లమాధ్యమ పాఠశాల) వరుస స్థానాల్లో నిలిచారు. వ్యాసరచన పోటీలకు అమర్లపూడి సుందరరావు, చిత్రలేఖనానికి ద్విభాష్యం శ్రీవల్లి, ఉపన్యాన పోటీలకు కేవీ సాయిరమకుమార్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విజేతలకు ఆర్డీవో కె.బాలకృష్ణ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. అనంతరం ఆర్డీవోను పాఠశాల ఛైర్మన్ కాపా రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ సత్యమూర్తి, డైరెక్టర్లు కార్తికేయ, సుష్మ, ఉపాధ్యాయులు సన్మానించారు.

పీ4 కోసం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం

టీషర్టులు ఆవిష్కరిస్తున్న మంత్రులు సుభాష్, రాంప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : బంగారు కుటుంబాల సంక్షేమం కోసం క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్ అన్నారు. చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్చిలో విశాఖపట్నంలో నిర్వహించనున్న ఎలైట్ క్రికెట్ లీగ్ సీజన్-2 టోర్నమెంట్ జట్ల టీషర్టులను బుధవారం ఎంజీ రోడ్డులోని ఓ హోటల్‌లో మంత్రులు ఆవిష్కరించారు. రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎలైట్ క్రికెట్ లీగ్ రెండో సీజన్ ఏపీలో నిర్వహించాలని నిర్ణయించడం ఆనందంగా ఉందని అన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశం మొత్తం ఎలైట్ క్రికెట్ లీగ్ నిర్వహిస్తే.. ఛారిటీ ద్వారా అందరినీ ఆదుకోవచ్చని సూచించారు. పొలిటికల్ టీమ్ కూడా క్రికెట్ ఆడనుందని, యువ మంత్రుల జట్టు కప్ సాధిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. సుభాష్ మాట్లాడుతూ.. ఎలైట్ క్రికెట్ లీగ్ రెండో సీజన్ ఏపీలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. చామల ఫౌండేషన్ ఛైర్మన్ చామల ఉదయ్ చందర్‌రెడ్డి మాట్లాడుతూ.. టోర్నీలో ఆంధ్రా పొలిటికల్ కింగ్స్, టాలీవుడ్ టండర్స్, బుల్లితెర రేంజర్స్, మీడియా మాస్టర్స్, శిరి ఇన్ఫోమిసైల్స్, పోలీస్ లయన్స్ జట్లు పాల్గొంటాయని తెలిపారు. టోర్నీ ద్వారా వచ్చిన నగదును సైనికులు, బంగారు కుటుంబాల సంక్షేమానికి వినియోగిస్తామని చెప్పారు. బుల్లితెర నటుడు ప్రభాకర్, చామల ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు భానుచందర్‌రెడ్డి, డైరెక్టర్లు రవీందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తరుణ్, అమిగోస్ తదితరులు పాల్గొన్నారు.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్ | TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్ | Mee FM | Organised by ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ | లీలాసాయి | ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

1న జీఆర్‌సీ సైకిల్ రైడ్ ప్రారంభం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జైంట్ సైకిల్స్, అమరావతి రన్నర్స్ సంయుక్తంగా వచ్చే నెల 1వ తేదీన జీఆర్‌సీ-2026 సైకిల్ రైడ్‌ను.. . లీడ్ రైడర్ నిషికాంత్ నర్రా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అమరావతి రన్నర్స్ అధ్యక్షుడు రమేష్ రావి తెలిపారు. ఈ రైడ్‌లో మొత్తం 200 కి.మీ. సైక్లింగ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వచ్చే నెల 1, 8 తేదీల్లో 50 కి.మీ. చొప్పున, మార్చిలో మరో రెండు రైడ్స్ ఉంటాయని, నాలుగింటిని దిగ్విజయంగా పూర్తి చేసిన వారికి పతకం, ధ్రువపత్రంతో పాటు జీఆర్‌సీ సైక్లింగ్ జెర్సీ 50 శాతం రాయితీతో అందజేస్తామని రమేష్ తెలిపారు. ఒకటో తేదీన ఉదయం 5 గంటలకు తొలి రైడ్ యలమంచిలి కాంప్లెక్స్ సమీపంలోని కాకా హోటల్ వద్ద ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు 98495 62793 నంబరులో సంప్రదించాలని సూచించారు.

సాయంత్రం 6- అర్ధరాత్రి 12 మధ్యే అధిక ప్రమాదాలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: సాయంత్రం 6 నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్యే అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్టు నివేదికల ద్వారా స్పష్టమవుతోందని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. గత ఏడాది రోడ్డు ప్రమాద మృతుల సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగామనీ, వీటిని పూర్తిస్థాయిలో అరికట్టేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని కలెక్టరేట్‌లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, మరణాలు ఎక్కువగా ద్విచక్ర వాహనాల వల్లే జరుగుతున్నట్టు తెలిపారు. జాతీయ రహదారి-65పై అధికంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. వేగ పరిమితులను తెలిపే సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని గత సమావేశంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఆచరణలోకి తీసుకు రాకపోవడం సరికాదన్నారు. అధిక లోడుతో వెళుతున్న వాహనాలను నియంత్రించాలని, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.

139 బ్లాక్ స్పాట్ల గుర్తింపు: నగరం వెలుపల పశ్చిమ బైపాస్ రోడ్డు పనులు పూర్తయ్యాయని, త్వరలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తే నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయన్నారు. వివిధ రహదారులపై మొత్తం 139 బ్లాక్ స్పాట్లను గుర్తించినట్టు చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ఒక్క ప్రమాదం కూడా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌లపై ప్రతిపాదనలను రూపొందించాలన్నారు. ట్రాఫిక్ డీసీపీ షేక్ షెరీన్ బేగం, ఏసీపీలు రామచంద్రరావు, వంశీ, డీటీసీ ఎ.మోహన్, ఎన్‌హెచ్ పీడీ విద్యాసాగర్, ఆర్టీవో ఆర్.ప్రవీణ్, డీపీవో పి.లావణ్యకుమారి, డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని పాల్గొన్నారు.

30న బాల్‌బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక పోటీలు

విజయవాడ క్రీడలు: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 30న ఏలూరులోని ఆశ్రం వైద్య కళాశాలలో వర్సిటీ మహిళా బాల్ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి బుధవారం వెల్లడించారు. వర్సిటీ అనుబంధ వైద్య, దంత, ఆయుర్వేద, హోమియోపతి, యునానీ, బీఎన్‌వైఎస్, ఫిజియోథెరపీ, బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ ఎంఎల్‌టీ కళాశాలల విద్యార్థినులు పోటీలకు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారిణులు వచ్చే నెల 11 నుంచి 15వ తేదీ వరకు చెన్నైలో జరిగే ఆలిండియా అంతర్ వర్సిటీ పోటీల్లో ఆడతారని వివరించారు. ఆసక్తిగల క్రీడాకారిణులు 30వ తేదీ ఉదయం 10 గంటలకు అర్హత పత్రాలతో ఆశ్రం కళాశాల వ్యాయామ సంచాలకుడికి రిపోర్టు చేయాలని సూచించారు.

ఆటోనగర్- సనత్‌నగర్ వెళ్లే దారి ఇలా..

మురుగునీటిలో ప్రయాణం

పారని మురుగు.. పడని అడుగు

ఆటోనగర్ నుంచి సనత్‌నగర్ వెళ్లే రహదారి ఒకవైపు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుమారు 2అడుగుల మేర తవ్వారు. సనత్‌నగర్ మసీదు ఎదురుగా తవ్విన గుంతలోకి పక్కనే ఉన్న మురుగు కాలువ నుంచి నీరు వచ్చి పెద్దఎత్తున చేరింది. వాడుకలో ఉన్న రహదారిని సైతం ముంచెత్తింది. దుర్వాసన వస్తున్నా మురుగు నీటిలోనే వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు.

- ఈనాడు, అమరావతి

మిరప సాగుకు రూ.1.20 లక్షల రుణం అవసరం

సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ, బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులు, రైతులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎకరా మిరప సాగు చేయడానికి రూ.1.20 లక్షల పంట రుణం అవసరమని మైలవరం మండలం అనంతవరానికి చెందిన అభ్యుదయ రైతు కె.నరసింహారావు కోరారు. పత్తికి రూ.60,000, వరికి రూ.46,000, మొక్కజొన్నకు రూ.45,000 చొప్పున మంజూరు చేయాలని విన్నవించారు. కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ (కేడీసీసీ), ఎన్టీఆర్ జిల్లా సాంకేతిక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ జి.లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించారు. సమావేశంలో అభ్యుదయ రైతులు క్షేత్ర స్థాయి వివరాలను నివేదించారు. గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో వివిధ పంటల సాగు వ్యయం, పంటల దిగుబడి విలువ, రుణ పరిమితి వివరాలను పరిశీలించి, 2026-27 ఆర్థిక సంవత్సరంలో సాగు ఖర్చు, దిగుబడి విలువ అంచనాల ఆధారంగా నిర్ణయించాల్సిన రుణ పరిమితిపై వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖల అధికారులు తమ అభిప్రాయాలను సమావేశం దృష్టికి తెచ్చారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితరాల కొనుగోలు, పంట కోతల వరకు రైతుల కయ్యే ఖర్చు వివరాలను తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సాంకేతిక కమిటీ ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరానికి వరి, మిర్చి, మామిడి, ఆయిల్‌పామ్, వేరుశనగ, పత్తి వంటి పంటలతోపాటు పట్టు పురుగుల పెంపకం, చేపలు, రొయ్యల సాగుదారులకు వ్యవసాయానుబంధ కార్యకలాపాలకు రుణ పరిమితి ప్రతిపాదించినట్టు పేర్కొన్నారు. గత ఏడాది కంటే రుణ పరిమితి పెంచినట్టు చెప్పారు. రుణ పరిమితికి అదనంగా 30 శాతం వరకు బ్యాంకులు రుణాలు మంజూరు చేసే అవకాశం ఉన్నట్టు వివరించారు. కేడీసీసీ బ్యాంకు సీఈవో ఎం.శ్యామ్‌మనోహర్, జీఎం ఎ.రంగబాబు, ఎల్డీఎం ఎం.ప్రియాంక, డీఏవో విజయకుమారి, జిల్లా ఉద్యానాధికారి పి.బాలాజీకుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారిణి చక్రాణి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎం.హనుమంతరావు, అభ్యుదయరైతులు పి.నాగేశ్వరరావు, ఎ.అజయ్‌కుమార్, బ్యాంకర్లు పాల్గొన్నారు.

అథ్లెట్లకు 'ప్రోకాం స్లామ్' పతకాలు

ప్రతిభ చూపిన అథ్లెట్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: దేశంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో జరిగిన మారథాన్‌ల్లో నగర అథ్లెట్లు వరుసగా పాల్గొని 'ప్రోకాం స్లామ్' పతకాలు అందుకున్నారని విజయవాడ రన్నర్స్ సొసైటీ వ్యవస్థాపకులు మణి దీపక్, బాబీ తెలిపారు. గత ఏడాది ఏప్రిల్‌లో బెంగళూరులో జరిగిన 10 కి.మీ., అక్టోబరులో దిల్లీలో జరిగిన 21 కి.మీ., డిసెంబరులో కోల్‌కతాలో జరిగిన 25 కి.మీ., ముంబయ్‌లో జరిగిన 42.2 కి.మీ.మారథాన్‌ను డాక్టర్ విజయ్ చంద్రారెడ్డి (ఎయిమ్స్, మంగళగిరి), శివగణేష్‌బాబు (న్యాయవాది, విజయవాడ), రామ కిషోర్ (ఫార్మా, రామవరప్పాడు), శ్రావణ్‌కుమార్ (సర్టిఫైడ్ ఫిట్‌నెస్ కోచ్, తెనాలి), రామకృష్ణ (ఆర్టీసీ, విజయవాడ), గోపి సువారి (ఫార్మా, విజయవాడ), శివరామ్ (హైకోర్టు న్యాయవాది, విజయవాడ), జయ కామేశ్వరి (సుందరం ఫైనాన్స్, విజయవాడ), శివలీల (హైకోర్టు న్యాయవాది, విజయవాడ), జక్కంశెట్టి భానుప్రసాద్ (సబ్ ఇన్‌స్పెక్టర్, కృష్ణలంక) పూర్తి చేశారని వివరించారు. ముంబయిలో పతకాలు అందుకున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం అంబేడ్కర్ విగ్రహం వద్ద అథ్లెట్లను అభినందించి జ్ఞాపికలు బహూకరించామని తెలిపారు.

లేబర్ కోడ్‌లపై నిరసన

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రెండు రోజులుగా లేబర్ కోడ్‌లపై విజయవాడ నోవోటెల్‌లో జరిగిన సమావేశాలను అడ్డుకునేందుకు బుధవారం కార్మిక సంఘాల నాయకులు ప్రయత్నించారు. నాయకులు ప్రదర్శనగా హోటల్ వద్దకు రాగా పోలీసులు అడ్డుకోవడంతో లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నా చేపట్టారు. హోటల్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా.., కేవలం ఐదుగురికి అనుమతి ఇచ్చారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పోలారి, రామకృష్ణ, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సుధీర్ హోటల్ లోపలికి వెళ్లి లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అందించారు. వాటిని రద్దు చేసే వరకు పోరాటాలు చేస్తామని, ఫిబ్రవరి 12న చేపట్టిన సమ్మె జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. నిరసనలో కార్మిక సంఘాల నాయకులు మరీదు ప్రసాద్, ఆర్.వి.నరసింహారావు, ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సి.హెచ్.శ్రీనివాస్, కె.దుర్గారావు, ఎన్.నాగేశ్వరరావు, ఎం.సాంబయ్య, కె.ఆంజనేయులు, శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నోవోటెల్ హోటల్ వద్దకు ప్రదర్శనగా వెళ్తున్న కార్మిక సంఘాల నాయకులు

హత్య కేసులో నిందితుల అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న సీఐ చంద్రశేఖర్, ఎస్సై సుధాకర్

మైలవరం, న్యూస్‌టుడే : ఒక కుటుంబంపై దాడి చేయగా, మహిళ మృతి చెందిన కేసులో నిందితులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఆయా కేసు వివరాలను స్థానిక సీఐ కార్యాలయంలో ఎస్సై సుధాకర్‌తో కలిసి, సీఐ చంద్రశేఖర్ వెల్లడించారు. మండలంలోని దాసుళ్లపాలేనికి చెందిన వింజమూరి అనిల్, తన భార్యకు ఫోన్ చేస్తున్నాడన్న అనుమానంతో, అదే గ్రామానికి చెందిన వింజమూరి లక్ష్మయ్య, అతని కుమారుడు సనత్ ఈ నెల 21వ తేదీ రాత్రి అనిల్ కుటుంబ సభ్యులను కొట్టి తీవ్రంగా గాయపరిచారు. దాడిలో అనిల్ తల్లి సారమ్మ తీవ్ర గాయాలతో విజయవాడలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించింది. ఈ నేపథ్యంలో హత్య కేసుగా నమోదు చేసి నిందితులిద్దరినీ అరెస్టు చేసినట్లు వివరించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 182 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

క్షణికావేశంలో బాలుడు బలవన్మరణం

కొండపల్లి, న్యూస్‌టుడే : క్షణికావేశంలో ఓ మైనర్ బలవన్మరణానికి పాల్పడిన సంఘటన కొండపల్లి కోటయ్య నగర్‌లో బుధవారం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల మేరకు.. కోటయ్య నగర్‌కు చెందిన ఐటీఐ విద్యార్థి కొంతకాలంగా పదో తరగతి చదివే ఓ బాలికను ప్రేమించాడు. ఇదిలా ఉంటే మంగళవారం అతను మద్యం తాగి బాలికతో మాట్లాడగా ఆమె అతనిపై మండిపడింది. అదే సమయంలో బాలుడి తల్లి సైతం అతడిని మందలించింది. ఈ నేపథ్యంలో ఇరువురు తనను మందలించారని భావించిన మైనర్ ఇంట్లోనే ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. విషయం తెలిసిన బాలిక తీవ్ర మనస్తాపానికి గురై సమీపంలోని చెరువులోకి దూకింది. స్థానికులు గమనించి వెంటనే బాలికను కాపాడి ఆమెను వారించారు. అయితే ఈ విషయాలపై బాధితులు ఎవరూ తమకు ఫిర్యాదు చేయలేదని సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

91.9FM Vijayawada Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

PLOT FOR SALE

60అ|| రోడ్డుని ఆనుకుని 4ఎ|| గన్నవరం ఎయిర్‌పోర్టు నుండి 12KM ఇండస్ట్రియల్ జోన్ వీరపనేని గూడెంకి 1KM 4 ఎకరాలు 5 కోట్లు. ✆ 83175 28192.

JOBS

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమస్తాలుగా పనిచేయుటకు 10వపై చదివి 30సంలోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర|| ✆ 81798 68999.

Wanted Telecallers, Field Executives for University Office at Vijayawada. Qlf: Degree/ B.Tech/ MBA, Age: 20-25 Yrs. Cont: 77027 54944.

విజయవాడ ప్రముఖ హోటల్‌నందు కంప్యూటర్ నాలెడ్జి గల రిసెప్షనిస్టులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 96180 88336.

లక్ష్మీభవానీ ఏజెన్సీస్ భవానీపురం నందు Degree, MBA+Tally Accounts 15K-18K, OC అభ్యర్థులు కావలెను. ✆ 94408 39728, 90320 89366

విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. ఫ్రంట్ ఆఫీసు అసిస్టెంట్ (Male) ★ హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్ (Need) Hotel Experience ★ హౌస్‌కీపింగ్ బాయ్స్ ★ సెక్యూరిటీ గార్డ్స్ ★ ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 85598

విజయవాడలో అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవం కలిగిన వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే కావలెను. వంట సమయం 5AM to 7PM. ✆ 91004 27894

విజయవాడలోని ప్రముఖ ఆఫీస్ నందు లేడి టెలికాలర్స్ కావలెను. అః 10th, ఇంటర్, 30 సం|| లోపు. జీ: 9K - 12K. 93814 69087, 93909 16550.

ప్రముఖ AD AGENCYలో పనిచేయుటకు Computer Operator, Marketing Executive, Corel Draw Designer, Supervisor కావలెను. ✆ 98665 01439.

SVR ఎలక్ట్రికల్స్ ప్రై.లి. గుంటూరు&జగ్గయ్యపేట బ్రాంచిలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, డిప్లమో ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, ఐటిఐ హెల్పర్స్, వెల్డర్స్, ఫిట్టర్స్ కావలెను. 91333 55781 (10 AM-5 PM) svrelectricalsgnt@gmail.com

ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ పటమట, విజయవాడ నందు పనిచేయుటకు అనుభవం గల కలెక్షన్ సిబ్బంది కావలెను. జీతం:15K To 20K. ✆ 63098 80999

అకౌంటెంట్/ఆఫీసు అసిస్టెంట్‌కావలెను. బి.కాం, 3సం||లు కంప్యూటర్ అకౌంట్స్‌పై అనుభవం, తెలుగు, ఇంగ్లీష్ భాషలపై పరిజ్ఞానం, రెజ్యూములను kamathamjob@gmail.comకు పంపగలరు.

ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ పటమట, విజయవాడ నందు పనిచేయుటకు RTA అనుభవం గల ఆఫీసు సేల్స్ & మార్కెటింగ్ అభ్యర్థులు కావలెను. జీతం:15K To 20K. ✆ 88866 55588

30- 65 Yrs బ్యాంక్ అనుబంధ సంస్థలో జీతం+ INC 35 వేలు (టీం మేనేజర్ ఎగ్జిక్యూటివ్స్) Q: 10th/ డిగ్రీ, రిటైర్డ్, బిజినెస్, ఇన్సూరెన్స్ ఏజంట్స్. నో టార్గెట్. ✆ 90524 70111

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

లాలా లజపతిరాయ్ సేవలు అజరామరం

పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని పెనుగొలనులో బుధవారం స్వాతంత్య్ర సమరయోధుడు పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి చిన్నారులు, గ్రామస్థులు నివాళులర్పించారు. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా, బ్రిటీష్ పోలీసుల లాఠీ దెబ్బలకు బెదరకుండా దేశం కోసం పోరాడిన యోధుడని వక్తలు అన్నారు.

సుబ్బారెడ్డికి నివాళి.. మైలవరం, న్యూస్‌టుడే : మండలంలోని చిలుకూరివారిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల దాత అప్పిడి సుబ్బారెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం పాఠశాలలో ఘనంగా నివాళులర్పించారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ సత్యనారాయణ రెడ్డి, రామిరెడ్డి, అప్పిడి రామిరెడ్డి, సర్పంచి నాగమల్లేశ్వరి, ప్రధానోపాధ్యాయురాలు కుసుమ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రంగుల ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేశారు. కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డించారు. కాకతీయ కమ్మ సేవా సమితి అధ్యక్షుడు కొల్లి స్టాలిన్, ఇంటూరి రంగారావు, నెట్టెం శివరాం తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో సబ్‌జైలు ఏర్పాటు చేయండి

జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్‌కు పూలమొక్క అందిస్తున్న తిరువూరు న్యాయవాదులు

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు పట్టణంలో సబ్ జైలు, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు, సబ్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఉమ్మడి కృష్ణా జిల్లా పోర్టు పోలియో జడ్జి జస్టిస్ సీహెచ్.మానవేంద్రనాథ్ రాయ్‌ను తిరువూరు సీనియర్ న్యాయవాదులు కోరారు. అమరావతిలోని ఆయన కార్యాలయంలో వీరు బుధవారం కలిసి మొక్క అందించి సత్కరించారు. ఇటీవల తిరువూరు కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధి కేంద్రం ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. న్యాయవాదులు వెంకట రెడ్డి, రవి, జనార్దన్‌రావు, కుమార్, శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, ఆనంద్ స్వరూప్, రమేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

తిరువూరు పట్టణం 6వ వార్డులోని డ్రెయిన్లలో పిచ్చిమొక్కలు పెరిగి, దోమలతో సమస్యగా ఉందని స్థానికుడు అర్జునరావు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన శానిటరీ అధికారి సంతోష్ తమ సిబ్బందిని పంపి దోమల మందు ఫాగింగ్ చేయించారు. ◆ తిరువూరు పట్టణం 10వ వార్డులోని డ్రెయిన్లలో వ్యర్థాలు పేరుకున్నాయని స్థానికుడు ప్రకాశరావు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన శానిటరీ అధికారి సంతోష్ తమ సిబ్బందిని పంపి పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, తిరువూరు**

? జి.కొండూరు బీసీ కాలనీలోని కాలువల్లో పూడిక పేరుకుని మురుగు పారక దుర్వాసన, దోమలతో అవస్థలు పడుతున్నాం. తక్షణమే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. **- బి.కిశోర్, గ్రామస్థుడు** ✔ సమస్య మా దృష్టికి వచ్చింది. సిబ్బందితో తక్షణమే కాలువల్లో పూడిక తొలగించి మురుగు పారేందుకు చర్యలు చేపడతాం. **- బసవ లింగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, జి.కొండూరు

పాడి పరిశ్రమ పురోగతికి తోడ్పాటు

ప్రచార పత్రాలు చూపుతున్న పశువైద్యాధికారిణి దివ్య, విజయ్‌కుమార్

మైలవరం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పశువుల అభివృద్ధి, పాడి పరిశ్రమ పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ డి.విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని కీర్తిరాయునిగూడెంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ముద్రించిన ప్రచార పత్రాలను పశువైద్యాధికారిణి దివ్యతో కలిసి ఆవిష్కరించారు.

ఉపాధి పనుల బకాయిలు వచ్చేస్తున్నాయ్!

● వివరాలు అందించేందుకు రెండు రోజులే గడువు

గంపలగూడెం, న్యూస్‌టుడే

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పదేళ్లుగా గ్రామాల్లో నిర్వహించిన పనులకు సంబంధించిన బకాయిలు చెల్లించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ చర్యలు చేపట్టింది. దీంతో ఈ నెల 30లోపు పనులకు సంబంధించిన బకాయిల వివరాలు(పెండింగ్ బిల్లులు) ఎంబుక్‌లను మండల పరిషత్ కార్యాలయాల్లో ఉపాధి హామీ అధికారులకు అందజేయాల్సి ఉంది. వారు ఎంబుక్ ఆధారంగా పదేళ్లలో జరిగిన పనులకు నిలిచిన నిధులు, బకాయిలు ఉంటే నిర్ధారించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. కేంద్రం నుంచి నిధులు మంజూరు కాగానే బకాయిలు పూర్తిగా చెల్లించి ఉపాధి పథకం సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తారు. ఇదే విధానం ఎన్ఆర్ఈజీఎస్ పనులకు వర్తిస్తోంది. పనులు చేసిన గుత్తేదారులు గడువులోపు బిల్లుల సమస్య పరిష్కరించుకోకపోతే ఆపైన పనులకు బకాయి చెల్లింపులు ఉండవని అధికారులు చెబుతున్నారు.

బిల్లుల చెల్లింపుపై సమీక్షిస్తున్న ఈజీఎస్ అధికారులు

మార్గదర్శకాల మేరకు..

2015- 25 మధ్య విస్సన్నపేట క్లస్టర్ పరిధిలోని ఎ.కొండూరు, గంపలగూడెం, రెడ్డిగూడెం, తిరువూరు, విస్సన్నపేట మండలాల్లోని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులతో 1,546 వరకు పనులు నిర్వహించగా ఇప్పటికే కొన్నింటిని 'క్లోజ్డ్ వర్క్స్'గా నమోదు చేశారు. ఉపాధి హామీ పథకంలో 9,190 పనులు చేయగా ఇప్పటికే 1,757 పనులు 'క్లోజ్డ్ వర్క్స్'గా ఆన్‌లైన్‌లో నమోదయ్యాయి. ఈజీఎస్ నిధులతో పీఆర్ ఆధ్వర్యంలో గ్రామాల్లో సీసీ రోడ్లు, పాఠశాలలకు ప్రహరీలు, గ్రామ సచివాలయాలు, రైతు సేవా, ఆరోగ్య కేంద్రాలను నిర్మించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మార్గదర్శకాల మేరకు పనులు పూర్తయి విత్‌హెల్డ్‌లో ఉన్న నగదు, మెజర్‌మెంట్ బుక్ రికార్డు అయినప్పటికీ వివిధ సాంకేతిక కారణాలతో ఆగిన నిధులను వెంటనే పరిష్కరించాలి. నాణ్యత పరిశీలించిన తర్వాత పనులకు సంబంధించిన నిధులు విడుదల చేసి సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయాలి. జీఎస్టీ చెల్లింపులో జాప్యాన్ని నివారించి బిల్లులు చెల్లించాలి. అపరిష్కృత బిల్లులకు చెందిన ఎంబుక్‌లను ఈజీఎస్ కార్యాలయంలో అందజేసిన వెంటనే వాటికి చెందిన బకాయిలను నిర్మాణదారులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీ ఎ.రాము అధికారులను ఆదేశించారు.

పదేళ్లలో చేసిన పనుల వివరాలు..

మండలం పేరు	పంచాయతీరాజ్	ఉపాధి హామీ పథకం
ఎ.కొండూరు	264	1746
గంపలగూడెం	482	2040
రెడ్డిగూడెం	209	1725
తిరువూరు	376	1920
విస్సన్నపేట	215	1759

ప్రధానోపాధ్యాయుడికి అభినందన

లక్ష్మీనారాయణకు పుష్పగుచ్ఛం ఇస్తున్న విద్యార్థులు

మైలవరం, న్యూస్‌టుడే : గణతంత్ర దినోత్సవంలో ఉత్తమ అవార్డు అందుకున్న స్థానిక లీలావతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉడతా లక్ష్మీనారాయణ దంపతులను ఆ పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించి, అభినందించారు.

'ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వం'

మహిళ సమస్య తెలుసుకుంటున్న మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

గొల్లపూడి, న్యూస్‌టుడే : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మైలవరం శాసన సభ్యుడు వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. గొల్లపూడిలోని కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనాలకు జవాబుదారీతనంతో కూడిన పరిపాలనను అందిస్తున్నట్లు చెప్పారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

● నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీ పత్రాలను శాసన సభ్యుడు అందజేశారు.

రైతు సమస్యలను తీర్చాలని వినతి

జి.కొండూరు, న్యూస్‌టుడే : రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని భాజపా కిసాన్ మోర్చా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌ను కోరారు. భాజపా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా బుధవారం ఆయన కిసాన్ మోర్చా సభ్యుల బృందంతో కలిసి ఎమ్మెల్యే కార్యాలయంలో కృష్ణప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా రైతు కూలీల వ్యవస్థ, రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎఫ్‌పీవోల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భాజపా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు కూనల యుగంధర్, పోసాని గురునాథం, అల్లూరి రవి, రావూరి రమేష్, ఆరేపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర వైద్యానికి విజయవాడ తరలింపు

నందిగామ : నందిగామ ఏరియా వైద్యశాల నుంచి అత్యవసర వైద్యానికి విజయవాడకు రోగులను పంపిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.వి.సత్యనారాయణప్రసాద్ తెలిపారు. 'ఈనాడు'లో బుధవారం 'బెజవాడకు తెచ్చేలోపే ప్రాణాలు పోతున్నాయ్' శీర్షికన వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల్లో తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని మాత్రమే విజయవాడకు రిఫర్ చేస్తున్నామని వెల్లడించారు.

విద్యుత్తు సమస్యకు శాశ్వత పరిష్కారం

స్థలం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, అధికారులు

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: నెమలిలో 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం నిర్మాణం త్వరలోనే పూర్తి చేసి ఈ ప్రాంత వినియోగదారులకు విద్యుత్తు సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలో విద్యుత్తు ఉప కేంద్రం నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. స్థానిక తెదేపా నాయకులు, డిస్కం జేఈ కె.వాసు, సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి దుందిరాలపాడు, సత్యాలపాడు తదితర గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీనివాసరావు అనారోగ్యానికి, ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించారు.

ఈవీఎం గోదాముకు పటిష్ఠ భద్రత

రికార్డు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

గొల్లపూడి, న్యూస్‌టుడే : ఈవీఎం, వీవీ ప్యాట్లను భద్రపరిచిన గోదాముకు పటిష్ఠమైన భద్రత కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలోని ఈవీఎం గోదామును కలెక్టర్ బుధవారం పరిశీలించి మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి నివేదికను అందించడం జరుగుతుందని చెప్పారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలన చేస్తామన్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు రామయ్య, పరమేశ్వరరావు, వెంకటరత్నం, జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి వితరణ

కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మి, పుల్లారావు తదితరులు

జి.కొండూరు, న్యూస్‌టుడే : చెవుటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో గ్రామంలోని తెదేపా నాయకులు వారికి సామగ్రి వితరణ చేశారు. వై.పుల్లారావు, ఆర్.రామస్వామి నిధులు సమకూర్చగా హెచ్ఎం కేఎన్‌జే లక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం వీటిని అందజేశారు. కార్యక్రమంలో గొల్లపూడి వెంకట నారాయణ, ప్రత్తిపాటి ఆదాం, షేక్ జిలానీ, లింగాల చింతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిప్ డిజైన్‌లో ఉద్యోగావకాశాలు

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అప్పారావు

మైలవరం, న్యూస్‌టుడే : వీఎల్ఎస్ఐ చిప్ డిజైన్‌లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు పేర్కొన్నారు. కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో వీఎల్ఎస్ఐ, చిప్ డిజైన్‌పై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. బెంగళూరు సంస్థ, లీడ్ ఎస్ఓసీ టెక్నాలజీస్ డైరెక్టర్ వీణా ఎస్.చక్రవర్తి, విభాగాధిపతి జి.శ్రీనివాసులు, కోఆర్డినేటర్లు జీఎల్ఎన్ మూర్తి, ఎంవీఎల్ భవానీ పాల్గొన్నారు.

రోడ్లు అధ్వానం.. ప్రమాదాలే నిత్యం

తిరువూరు, న్యూస్‌టుడే

తిరువూరు నుంచి మధిర వెళ్లే రహదారి పరిస్థితి ఇలా..

తిరువూరు పట్టణంలోని ప్రధాన రహదారులు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. పట్టణాభివృద్ధికి కీలకంగా ఉన్న రోడ్లపై గుంతలు పడడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎప్పుడైనా ప్రమాదాలు సంభవించే పరిస్థితులు ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా తిరువూరు- విజయవాడ, నూజివీడు, మధిర, కోకిలంపాడు మార్గాలతో పాటు పట్టణంలోకి వెళ్లే పలు రోడ్లపై జారిపడి గాయాల పాలవుతున్నామని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాసుపత్రికి వచ్చే అంబులెన్సులు సైతం నెమ్మదిగా సాగాల్సి వస్తుండటంతో అత్యవసర సేవలకు సైతం ఆటంకం కలుగుతోంది. రాత్రి వేళల్లో సరైన వీధి దీపాలు లేకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది.

హామీలకే పరిమితం

రోడ్లను అభివృద్ధి చేస్తామని హామీలిచ్చిన ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తర్వాత వాటిని పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యలపై పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన, తాత్కాలికంగా గుంతలు పూడ్చి వదిలేయడం తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్ల కారణంగా వాహనాలు దెబ్బతినడంతో పాటు అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. వ్యాపార కార్యకలాపాలపై కూడా ప్రభావం చూపుతోందని వ్యాపారులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి రహదారులకు మరమ్మతులు చేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైకాపా నాయకుల తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

మాట్లాడుతున్న రాజేశ్వరరావు, పక్కన నాయకులు

గంపలగూడెం, న్యూస్‌టుడే : ప్రభుత్వం మండలంలోని రైతులు అవసరాల మేరకు యూరియాను సమృద్ధిగా సరఫరా చేస్తున్నట్లు తెదేపా నాయకులు స్పష్టం చేశారు. వైకాపా నాయకులు కావాలనే సాగుదారులు ఆందోళన చెందేలా యూరియా కొరత ఉందని దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. గంపలగూడెం సహకార బ్యాంకు వద్ద బుధవారం మండలంలోని పీఏసీఎస్ అధ్యక్షులు, సీఈవోలతో యూరియా సరఫరాపై నిర్వహించిన సమీక్షలో తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు సీహెచ్.రాజేశ్వరరావు, తెదేపా మండల అధ్యక్షుడు ఎం.రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు ఆర్.వీరారెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు డీవీ.కృష్ణారావు మాట్లాడారు. యూరియా సరఫరాపై వైకాపా నాయకులు, కార్యకర్తలు తప్పుడు ప్రచారం చేస్తూ లబ్ధి పొందేందుకు చూస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికీ మండల పరిధిలోని 10 పీఏసీఎస్‌ల్లో ఎరువులు నిల్వ ఉన్నాయన్నారు. పీఏసీఎస్‌ల అధ్యక్షులు కె.సత్యం బాబు, కావూరి బాబు, టి.అప్పిరెడ్డి, ఎ.శేషగిరిరావు, కె.అజయ్ బాబు, ఎస్.శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

జీట్ వెబ్‌సైట్ విద్యార్థులకు ఉపయుక్తం


కార్యక్రమంలో మణికుమార్, రఘుపిలక, కిశోర్ బాబు తదితరులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విస్సన్నపేటలోని గిరిజన సంక్షేమ పాఠశాల, కళాశాలకు గురుకులం కార్యదర్శి సి.ఎ.మణికుమార్, జీట్ వెబ్‌సైట్ డైరెక్టర్ రఘుపిలక, డి.ఎస్.అకాడమీ డైరెక్టర్ కిశోర్ బాబు బుధవారం విచ్చేసి జీట్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. జీట్ వెబ్‌సైట్ విశిష్టత, దాని ప్రాధాన్యం, భవిష్యత్తు అవసరాలకు ఎలా ఉపయోగపడుతుందో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. జీట్ వెబ్‌సైట్‌ను ఎస్.బి.ఐ సహకారంతో గురుకులం విద్యార్థులకు అందించారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాదాలు 50 శాతం తగ్గించేందుకు చర్యలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో రహదారి ప్రమాదాలను 50 శాతం తగ్గించాలనే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎ.మోహన్ తెలిపారు. బెంజ్ సర్కిల్ సమీపంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో అధ్యక్షుడు నాగుమోతు రాజా ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో సదస్సు నిర్వహించారు. మోహన్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు.

15 నుంచి మల్లయ్య స్వామి గట్టు తిరునాళ్లు

సమావేశమైన కొండపర్వ గ్రామ పెద్దలు, ప్రజలు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : కొండపర్వలోని శ్రీభ్రమరాంబిక మల్లేశ్వర స్వామి దేవస్థానం(మల్లయ్య స్వామి గట్టు) తిరునాళ్లు ఫిబ్రవరి 15,16,17 తేదీల్లో జరుగుతుందని గ్రామ పెద్దలు, గ్రామస్థులు తెలిపారు. గట్టుపై బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సర్పంచి రమేష్, ఎంపీటీసీ సభ్యుడు గాజుల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మట్టా వేణుగోపాల్‌రావు, తెదేపా గ్రామ అధ్యక్షుడు ములుగుమాటి శ్రీధర్, నాయకులు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తే మేలు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : రైతులు సాగు చేస్తున్న పంటలకు రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తే మేలు జరుగుతుందని రెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం అన్నేరావుపేట, రెడ్డిగూడెం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో సాగు చేసిన మొక్కజొన్న, వరిపైర్లను పరిశీలించారు. రైతులు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నేరావుపేటలో రైతులకు సూచనలిస్తున్న ఏవో శ్రీనివాసరావు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : కొండపర్వలో నిర్వహించిన కార్యక్రమంలో విస్సన్నపేట మండల వ్యవసాయ అధికారి షేక్ టిప్పుసుల్తాన్, ఏఈవో జి.ఉషారాణి, రైతు సేవా కేంద్ర సిబ్బంది విజయ, రైతులు పాల్గొన్నారు.

కొండపర్వలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది

తిరువూరు, న్యూస్‌టుడే : మండలంలోని మునుకుళ్ల, అక్కపాలెం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి పద్మ, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మునుకుళ్లలో పొలం పరిశీలిస్తూ..

అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేయండి

కరపత్రాలు చూపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మైలవరం, న్యూస్‌టుడే : దీర్ఘకాలంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సీహెచ్ సుప్రజ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్.సుధాకర్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమ్మె కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పుష్పకుమారి, శారద, సరోజిని, ఉష, బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బుల్లయ్యకు ఘన నివాళి

విస్సన్నపేట, న్యూస్‌టుడే : మండల పరిధి తాతకుంట్ల గ్రామంలో గద్దల బుల్లయ్య వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి గద్దల రాము సీపీఎం జెండాను ఎగరవేశారు. అనంతరం బుల్లయ్య చిత్రపటానికి ఆయన భార్య మరియమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. సీపీఎం మండల కార్యదర్శి నాగరాజు, విస్సన్నపేట పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం, సీఐటీయూ మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు, గద్దల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాతకుంట్లలో బుల్లయ్య స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం శ్రేణులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

తిరువూరు, న్యూస్‌టుడే : మండలంలోని లక్ష్మీపురం పాల కేంద్రం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. లక్ష్మీపురం రోడ్డు కూడలి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా స్థానికులు స్పందించి అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఈ సంఘటనలో తిరువూరు మండలం కాకర్ల రామన్నపాలేనికి చెందిన మున్నాకు స్వల్ప గాయాలవ్వగా, మైలవరం మండలం నరసింహపాలేనికి చెందిన వెంకట రెడ్డి తలకు బలమైన గాయమైనట్లు స్థానికులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం తిరువూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంకట రెడ్డిని మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం

తిరువూరు, న్యూస్‌టుడే : మండలంలోని వావిలాలకు చెందిన వైకాపా నాయకుడు గ్రామంలోని సెల్‌ఫోన్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం చేశారు. స్థానికుల వివరాల ప్రకారం.. మడిపల్లి.వీరయ్య(గ్రామ మాజీ సర్పంచి) కుమారుడు పున్నయ్య వావిలాల గ్రామ వైకాపా అధ్యక్ష పదవిని ఆశించాడు. ఈ క్రమంలో ఆ పదవి అదే గ్రామానికి చెందిన పిడపాటి.వేంకటేశ్వరరావుకు కేటాయించడంతో, తిరువూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి నల్లగట్ల.స్వామిదాసు తనకు అన్యాయం చేసినట్లు గ్రహించి, దీనిపై ప్రశ్నించగా జిల్లా ఇన్‌ఛార్జి దేవినేని.అవినాష్‌ను వెళ్లి అడగమని చెప్పినందుకు తీవ్ర మనస్తాపానికి గురై సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు వచ్చి అతడితో మాట్లాడి సురక్షితంగా కిందకు దించారు.

మృతుడి నేత్రాలు దానం

నరసింహారావు (పాతచిత్రం)

ఆర్లపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని ఆర్లపాడుకు చెందిన మరీదు నరసింహారావు(48) బుధవారం మృతి చెందగా అతని నేత్రాలను కుటుంబ సభ్యులు విజయవాడ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకుకు దానం చేశారు. తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడు కిలారు కిశోర్ నేత్రదానంపై అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యులు అంగీకరించారు. ఐ బ్యాంకుకు చెందిన నిపుణులు వచ్చి మృతుని కళ్లల్లోని కార్నియాలను సేకరించి తీసుకెళ్లారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మైలవరం బ్రాంచి-32990
గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ గణేష్ టవర్స్, ఆల్ఫా సెంటర్ దగ్గర, నూజివీడు రోడ్డు, మైలవరం, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521230.

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9 నిబంధనతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మైలవరం బ్రాంచి (32990) కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా ది. 13-02-2026న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం: 13-02-2026, ఉ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు)/హామీదారు(లు)/కో ఆబ్లిగెంట్(లు) పేర్లు మరియు చిరునామా: ఋణగ్రహీత: మెస్సర్స్ దేవా జనరల్ స్టోర్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి వజ్రాల శిరీష, భర్త: శ్రీ సీతారామిరెడ్డి, చిరునామా: డి.నెం. 15-163, రామకృష్ణ కాలనీ, లీలావతి పబ్లిక్ స్కూల్ ఎదురుగా, మైలవరం, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521230. తనఖాదారు: శ్రీమతి వజ్రాల శిరీష, భర్త: శ్రీ సీతారామిరెడ్డి. చిరునామా: డి.నెం. 15-163, రామకృష్ణ కాలనీ, లీలావతి పబ్లిక్ స్కూల్ ఎదురుగా, మైలవరం, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521230. కో ఆబ్లిగెంట్: శ్రీ కల్లం సాయి రెడ్డి, తండ్రి: బాసిరెడ్డి. చిరునామా: డి.నెం. 15-48/2, కోట వెనుక వైపు, మైలవరం, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521230.

బకాయి మొత్తం: ది. 01.05.2019 నాటికి రూ. 5,63,010.83 (అక్షరాలా ఐదు లక్షల అరవై మూడు వేల పది రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే) మరియు ది. 01.05.2019 నుండి అదనపు కాంట్రాక్టెడ్ రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు

ఎన్.టి.ఆర్ జిల్లా, మైలవరం సబ్-జిల్లా రిజిస్ట్రేషన్, సర్వే నెం. 138/1, డి.నెం. 15-3 లో గల 203 చదరపు గజముల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి స్లాబ్ వేసిన గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనం మరియు స్థలం శ్రీమతి వజ్రాల శిరీష గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: జొన్నల సుబ్బమ్మ గారికి చెందిన స్థలం, దక్షిణం: జొన్నల కోటిరెడ్డి గారికి చెందిన స్థలం, తూర్పు: కొంత మేర జి. సత్యనారాయణ రెడ్డి గారికి చెందిన గోడ మరియు స్థలం, పడమర: 9 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి స్థలం.

రిజర్వు ధర (రూ.): రూ. 24,15,000/-, ధరావత్తు ధర (రూ.): రూ. 2,41,500/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ మొబైల్ నెం. 9372132990, మెయిల్ ఐడి: ubin0532991@unionbankofindia.bank.in లలో సంప్రదించవచ్చు.

తేది: 28-01-2026 అధీకృత అధికారి
ప్రదేశము: మైలవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ తూర్పు

విద్యుత్తు ఉండని ప్రాంతాలు నేడు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: గుణదల సెక్షన్ పరిధిలో హైటెన్షన్ విద్యుత్తు తీగల మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు శ్రీరామచంద్ర నగర్, నాగార్జున నగర్, ఆయుష్ హాస్పిటల్ ప్రాంతాల్లో సర్వీసులకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నామని, వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని గుణదల కార్యనిర్వాహక ఇంజినీరు పి.హరిబాబు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కరెన్సీనగర్ 80085 74652

స్పందన: గుణదల ఎస్సీ కాలనీలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానిక నివాసి రాబర్ట్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు. ❖ క్రీస్తురాజపురం ప్రధాన రహదారిలో 5-19/59, 61 విద్యుత్తు స్తంభాలకున్న వీధి దీపాలు వెలగడం లేదని స్థానిక నివాసి నాగేంద్ర ప్రసాద్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు. ❖ గుణదల సెంటర్, కుమ్మరి బజార్ ప్రాంతాల్లో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానిక నివాసి రాజ్యలక్ష్మి మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్. శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో మందులు, పొగ పెట్టించారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

ఈత రాక... మృత్యుకేక

నాలుగేళ్లలో 20 మంది దుర్మరణం

కృష్ణలంక, న్యూస్‌టుడే

ప్రమాదకరంగా మారిన కృష్ణవేణి ఘాట్ సమీపంలోని నది

కృష్ణా నదీ తీరం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. దశాబ్దాలుగా నదీ గర్భంలో ఇసుక తోడేస్తున్నారు. ఆ గుంతల్లో నీరు చేరుతోంది. అవి మృత్యు కుహరాలుగా మారుతున్నాయి. నిండు జీవితాలను బలి తీసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈత సరదాతో నదిలోకి దిగుతున్న యువత, బాలలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రకాశం బ్యారేజీ మొదలు కనకదుర్గమ్మ వారధి దిగువ నదీ పాయల్లోకి ఈతకు దిగి కొందరు మృత్యువాత పడ్డారు. తాజాగా ఓ బాలుడు మృతి చెందాడు. తీరంలో పటిష్ఠ భద్రత చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.

విషాద ఘటనలు కొన్ని..

★ న్యూరాజీవ్‌నగర్‌కు చెందిన 14 ఏళ్ల గణేష్ మణికంఠ.. అదే ప్రాంతానికి చెందిన స్నేహితులతో కలిసి ఈ నెల 24న కృష్ణవేణి ఘాట్ సమీపంలో నదిలోకి దిగాడు. ఈత కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయాడు. ఆ కుటుంబంలో అంధకారం నెలకొంది. ★ కృష్ణలంక వల్లూరి వారి వీధికి చెందిన సాయి సందీప్ (15) గతేడాది సెప్టెంబరులో స్నేహితుడితో కలిసి కృష్ణలంక పాత పోస్టాఫీసు వీధి చివర నదిలోకి ఈత నిమిత్తం దిగి మృత్యువాత పడ్డాడు. కళ్ల ముందు చలాకీగా తిరిగే కుమారుడు కానరాని లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు దుఃఖంలో మునిగిపోయారు. ★ అవనిగడ్డ ప్రాంతానికి చెందిన రేపల్లె రాజు (20) లబ్బీపేటలోని ఓ వసతి గృహంలో ఉంటూ సీఏ చదువుతున్నాడు. గతేడాది సెప్టెంబరులో స్నేహితులతో కలిసి స్నానం చేద్దామని కృష్ణలంక స్వర్గపురి సమీపంలో కృష్ణా నదిలోకి దిగాడు. మృత్యువాత పడ్డాడు. అందివస్తాడనుకున్న కొడుకు అందనంత దూరానికి వెళ్లడంతో ఆ కుటుంబం కుంగిపోయింది.

రక్షణ చర్యలు అవసరం

★ ఈత కొట్టాలని, స్నానం చేయాలనే సరదాతో యువకులు, బాలలు బ్యారేజీ దిగువ ప్రాంతంలో నదిలోకి దిగి దిగుతున్నారు. ఈత రాక లోతైన గుంతల్లో చిక్కుకొని విగతజీవులుగా మారుతున్నారు.
★ కృష్ణవేణి ఘాట్, ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గమ్మ వారధి పరిసరాల్లో నాలుగేళ్ల వ్యవధిలో నదిలోకి దిగి 20 మందికిపైగా మృత్యువాత పడినట్లు పోలీసు గణాంకాలు చెబుతున్నాయి.
★ నదిలోకి దిగకుండా కృష్ణవేణి ఘాట్ సమీపంలో ఇటీవల ఇనుప కంచె ఏర్పాటు చేశారు. అది నాణ్యతగా లేదు. సక్రమంగా అమర్చలేదు.
★ యువకులు పెద్ద సంఖ్యలో నదీ తీరానికి వస్తున్న నేపథ్యంలో వారిని అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.
★ ఘాట్ల వద్ద సీసీ కెమెరాలు అమర్చి నిరంతరం పర్యవేక్షించడమే కాకుండా పటిష్ఠమైన బారికేడింగ్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే కొంతవరకు ప్రమాదాలను అరికట్టవచ్చు.

రోడ్డు ప్రమాదాలు 50 శాతం తగ్గించేందుకు చర్యలు

మాట్లాడుతున్న మోహన్

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో రహదారి ప్రమాదాలను 50 శాతం తగ్గించాలనే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎ. మోహన్ తెలిపారు. బెంజ్ సర్కిల్ సమీపంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో అధ్యక్షుడు నాగుమోతు రాజా ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో సదస్సు నిర్వహించారు. మోహన్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు కేసుల భయంతో వెనుకడుగు వేయకుండా.. మానవతా దృక్పథంతో గాయపడిన వారికి సాయం చేయాలని సూచించారు. సంయుక్త రవాణా కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు, జాతీయ రహదారుల అథారిటీ పీడీ ఎం.విద్యాసాగర్, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జోన్ 2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో అమృత్ పనులు పూర్తి

భవానీపురం, న్యూస్‌టుడే: అమృత్ నిధులతో విజయవాడ నగరంలో జరుగుతున్న పనులను ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీయూఎఫ్ఐడీసీ) ఛైర్మన్ పీలా గోవిందసత్యనారాయణ, డైరెక్టర్లు బుధవారం పరిశీలించారు. రామలింగేశ్వరనగర్, రాజీవ్‌నగర్, కండ్రిక, తదితర ప్రాంతాల్లో అమృత్ పథకం కింద పనులను చేపడుతున్నారు. పీల గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలోని రామలింగేశ్వరనగర్‌లో 10ఎంఎల్‌డీ ఎస్‌టీపీ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కండ్రికలోని రాజీవ్‌నగర్ కట్ట రోడ్డు, రాధానగర్‌లో రహదారి, కల్వర్టు నిర్మాణ పనులను చేస్తున్నట్లు వెల్లడించారు. అమృత్ పనులను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పనుల నిర్మాణంపై సంతృప్తి వ్యక్తం చేశారు. డైరెక్టర్లు చందన స్రవంతి, మార్కండేయబాబు, చీఫ్ ఇంజినీరు పి.సత్యకుమారి, నగరపాలక సంస్థ ఈఈ సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న సత్యనారాయణ, డైరెక్టర్లు, అధికారులు

మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

పటమట, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీలో పలు ఉత్పత్తుల తయారీపై బుధవారం శిక్షణ ప్రారంభమైంది. ఎంపీ శివనాథ్ సారథ్యంలో కేశినేని ఫౌండేషన్, ఎన్ఐఆర్‌డీ సంయుక్త ఆధ్వర్యంలో పంపిన పదో బ్యాచ్ మహిళలకు ఐదు రోజుల పాటు శిక్షణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

వర్సిటీ క్రికెట్ జట్టుకు ఎంపిక

విద్యార్థులతో ప్రిన్సిపల్ ఏడుకొండలరావు, పీడీ రాము తదితరులు

విజయవాడ వైద్యం: ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు మైసూర్ జేఎస్ఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ పోటీలకు వెళ్లే వర్సిటీ జట్టులో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు నితిన్, పి.చరణ్, ప్రజాపతి చోటు సంపాదించారని ప్రిన్సిపల్ ఏడుకొండలరావు తెలిపారు. బుధవారం పీడీ రాము తదితరులు వారిని అభినందించారు.

నాటకరంగ అభివృద్ధికి కృషి చేద్దాం

విజయవాడ సాంస్కృతికం: నాటక రంగం అభివృద్ధికి ప్రతి కళాకారుడు కృషి చేయాలని ఆంధ్ర నాటక కళాసమితి గౌరవాధ్యక్షుడు కామినేని పట్టాభిరామయ్య అన్నారు. తపస్వి కల్చరల్ ఆర్ట్స్, ఆంధ్ర నాటక కళాసమితి, డాక్టర్ నందమూరి తారకరామారావు కళాపరిషత్, కొడాలి బ్రదర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏపీ సృజనాత్మక సమితి సౌజన్యంతో బుధవారం నిర్వహించిన తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాలు వాస్తవ సంఘటనలకు అద్దం పట్టాయి. గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీప్రణవి కూచిపూడి నృత్యం ప్రదర్శించారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటించకుంటే ఉద్యమం

మాట్లాడుతున్న లక్ష్మణరావు, పక్కన రామన్న, కృష్ణ తదితరులు

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15 లోగా జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు ఉద్ధృతం చేస్తామని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్ విడుదలను కాంక్షిస్తూ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బాలోత్సవ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీ పోస్టులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టి మాట్లాడుతూ ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామంటూ ఇచ్చిన హామీ అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో పదివేలకు పైగా కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు హోంమంత్రి ఇటీవల ప్రకటించారని..కానీ నోటిఫికేషన్ ఎప్పుడు ఇచ్చేది ప్రకటించలేదన్నారు. సూపర్-6 హామీల్లో భాగమైన నిరుద్యోగ భృతిని ప్రభుత్వం అమలు జరపాలన్నారు. ఫిబ్రవరి 5 నుంచి 15 వరకు అన్ని జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి, 15 నుంచి 20 వరకు అన్ని కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఫిబ్రవరి 25న చలో విజయవాడ నిర్వహిస్తామన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లయోల విద్యార్థికి అరుదైన గౌరవం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ, మై-జీవోవీ వేదిక సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి వ్యాస రచన పోటీలో ఆంధ్రా లయోల కళాశాల విద్యార్థి నల్లిబోయిన అనంత రాయుడు పాల్గొన్నాడు. దేశ వ్యాప్తంగా 30 వేల మంది విద్యార్థులతో వాగ్దాలో నిర్వహించిన 'మాతరం' పోటీకి హాజరయ్యాడు. ఫలితంగా ఇటీవల గణతంత్ర దినోత్సవంలో పాల్గొనడానికి అధికారికంగా ఆహ్వానం అందగా.. వెళ్లివచ్చాడు. ఈ మేరకు బుధవారం కళాశాలలో ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్, విభాగాధిపతి పూర్ణిమ, అధ్యాపకులు అతన్ని అభినందించారు.

రాయుడిని అభినందిస్తున్న ఫాదర్ మిల్కీయోర్, పూర్ణిమ

పిల్లల చదువుకు చేయూతనిచ్చేందుకే ప్రదర్శన

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: కృష్ణలంక మెట్ల బజారులో నివసించే 120 మంది పేద పిల్లల చదువుకు విరాళంగా ఇచ్చేందుకు ఈ నెల 31న ఎంజీ రోడ్డులోని వివంత హోటల్లో వర్ధిక ఫిక్కీ ఫ్లో బజార్ పేరుతో బంగారు, వజ్రాభరణాలు, వస్త్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు విజయవాడ చాప్టర్ ఛైర్‌పర్సన్ అమ్రిత కుమార్ తెలిపారు. ప్రదర్శన గోడప్రతులను ఎంజీ రోడ్డులోని వివంత హోటల్లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 31, ఫిబ్రవరి 1 తేదీల్లో నిర్వహించే ప్రదర్శనలో 32 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వాటిని కొనుగోలు చేసి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఫిక్కీ ఫ్లో విజయవాడ చాప్టర్ సీనియర్ ఛైర్‌పర్సన్ సుప్రియ మలినేని, దీప్తి చలసాని, కోశాధికారి దేవినేని తులజా భవాని, దుర్గా సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న అమ్రిత కుమార్ తదితరులు

18న నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం

భవానీపురం, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశాలను ఫిబ్రవరి 18వ తేదీన నిర్వహించనున్నామని మేయర్ రాయన భాగ్యలక్ష్మి తెలిపారు. ఈనేపథ్యంలో కౌన్సిల్ ఎజెండా, ప్రశ్నావళిని కార్యదర్శి విభాగం అధికారులు సిద్ధం చేస్తున్నారు.

దారిపైనే చెత్త.. వాహనదారుల అవస్థ

ఆటోనగర్ నుంచి రామవరప్పాడు వెళ్లే గుంటతిప్ప కాలువ రోడ్డు చెత్తాచెదారంతో నిండిపోయింది. తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. మాస్టర్ ప్లాన్‌లో 80 అడుగులున్న రహదారి... ప్రస్తుతం 20 అడుగులు కూడా లేదు. ఏనాడో విస్తరణకు ప్రతిపాదనలు పంపినా.. కార్యరూపం దాల్చడం లేదు. అధికారులు ఆక్రమణలు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. **- ఆటోనగర్, న్యూస్‌టుడే**

కార్ల నిలిపివేత.. రాకపోకలకు వెత

బెంజ్ సర్కిల్ రెండో పైవంతెన పక్కన పకీర్‌గూడెం సర్వీస్ రోడ్డుపై రెండు వైపులా వాహనాలు నిలుపుతున్నారు. రాకపోకలు కొనసాగించే వాహనదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. తరచూ ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. వాహనాలు తప్పుకోవడం కష్టం అవుతోందని వాహనదారులు చెబుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు స్పందించాలని కోరుతున్నారు. **- విజయవాడ సిటీ, న్యూస్‌టుడే**

వ్యర్థాల తిష్ఠ... పారని మురుగు

ఆటోనగర్ వందడుగుల రోడ్డులోని కాలువలు వ్యర్థాలతో నిండిపోతున్నాయి. ముఖ్యంగా ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోకి వెళ్లే రోడ్డులోని కాలువలో కొన్నాళ్లుగా పూడిక తీయడం లేదు. మురుగు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతుంది. స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇలా అధికారులు వెంటనే స్పందించి పూడిక తీయించాలని కోరుతున్నారు. **- ఆటోనగర్, న్యూస్‌టుడే**

రహదారిపై పొంచి ఉన్న ప్రమాదం

స్థానిక న్యూఆర్టీసీ కాలనీలోని 1వ క్రాస్ రోడ్డులో భూగర్భ మురుగు కాలువ మ్యాన్‌హోల్‌కు అమర్చిన కాంక్రీట్ శ్లాబ్ పగిలిపోయి లోతైన రంధ్రం పడింది. రాత్రి వేళ ఆ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేసి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు. **- పటమట, న్యూస్‌టుడే**

పరిశోధన.. బహుమతుల సాధన

ప్రతిభ చాటుతున్న ఫార్మాడీ విద్యార్థినులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే



ఆరోగ్యకర సమాజం కోసం విద్యార్థినులు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఫార్మసీ కళాశాల విద్యార్థులు వివిధ అంశాలపై పరిశోధనలు చేశారు. పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు చేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని ప్రతిభ చూపుతున్నారు. బహుమతులు సొంతం చేసుకుంటున్నారు.

పత్రం ప్రదర్శనకు ప్రథమ, అదే కళాశాలలో గుండె వ్యాధులపై సమర్పించిన పత్రానికి ప్రథమ, ఆర్టికల్ రైటింగ్ పోటీలో ద్వితీయ స్థానం సాధించింది. పరిశోధన రంగంలో రాణించాలనేది తన లక్ష్యమని చెబుతోంది.

వైరస్‌ల నియంత్రణకు టీకాలు

ఫార్మాడీ చదువుతున్న **నాళం వినీల నిర్మల** ప్రమాదకరమైన వైరస్ వ్యాధులకు వ్యాక్సిన్ తయారీపై పరిశోధనలు చేస్తోంది. దోమ కాటు వల్ల లేక్రాసి వైరస్, హంట్లాండ్ వైరస్ వస్తోంది. వాటి వల్ల మెదడు దెబ్బ తింటుంది. వాటి నియంత్రణకు టీకా అభివృద్ధి చేసింది. నొప్పుల నుంచి ఉపశమనం పొందేందుకు డైక్లోమెంతోల్ జెల్ తయారు చేసింది. వాటిపై పేటెంట్ కోసం దరఖాస్తు చేసింది. గతేడాది విశాఖపట్నంలో సిద్వి ఫౌండేషన్ నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో అనాఫిలాక్టిక్ కైనిస్‌పై పరిశోధన పత్రం ప్రదర్శించి ప్రథమ బహుమతి పొందింది. గుడ్లవల్లేరు వీవీఐపీ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన జాతీయ సదస్సులో హార్ట్ ల్యాండ్ వైరస్ ఔషధం తయారీపై పరిశోధన

అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురణలు..



ఫార్మాడీ విద్యార్థిని **అలవర్తి భావన** ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ రంగాల్లో పరిశోధనలు చేస్తోంది. ఇప్పటికే స్ప్రింగర్, ఎల్సెవియర్, అట్లాంటిక్ లాంటి అంతర్జాతీయ జర్నల్స్‌లో ఆమె రాసిన ఐదు సమీక్షా వ్యాసాలు, రెండు పుస్తక అధ్యాయాలు, ఒక పరిశోధన వ్యాసం ప్రచురితమయ్యాయి. మధుమేహం నివారణ, ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, చిరుధాన్యాల్లో పోషక విలువలు, క్వాంటం కంప్యూటింగ్, నానోపార్టికల్ సింథసిస్ తదితర అంశాలపై ప్రచురితమైనట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేసి సమాజ ఆరోగ్యానికి, శాస్త్రీయ పురోగతికి తన వంతు కృషి చేయాలనేది లక్ష్యమని వివరించింది.

ఉన్నత లక్ష్యాలు విజయానికి పునాది

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవడమే విజయానికి పునాది అని వ్యక్తిత్వ వికాస నిపుణులు అన్నపురెడ్డి కోటిరెడ్డి అన్నారు. కొత్తపేట, కేబీఎన్ జూనియర్ కళాశాలలో బుధవారం లక్ష్య- 2026 సదస్సు నిర్వహించారు. ప్రతి వ్యక్తి తనలోని శక్తి సామర్థ్యాలను గుర్తించి విశ్వసించినప్పుడే విజయం దిశగా సాగవచ్చన్నారు. ప్రతి అపజయం విజయానికి తొలి మెట్టుగా నిలుస్తుందని చెప్పారు. సదస్సులో లయన్స్ క్లబ్ ఆఫ్ బెజవాడ అధ్యక్షులు కోటేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

హిందూ, ముస్లింల ఐక్యతకు కృషి

గాంధీనగర్: హిందూ, ముస్లింల ఐక్యత కోసం కృషి చేయాలని జయహో సంస్థ అధ్యక్షురాలు సత్యవతి కోరారు. జైభారత్ మూమెంట్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇతర మతాలను గౌరవిస్తూ సోదరభావంతో మెలగాలని సూచించారు. సంస్థ సభ్యులు తోలేటి శ్రీకాంత్, పి.శ్రీనివాస్, మరీదు ప్రసాద్, చంద్రశేఖర్, ఎల్.ప్రసాద్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్స్‌పై వివక్ష తగదు

విజయవాడ సాంస్కృతికం: సమాజంలో ట్రాన్స్‌జెండర్స్‌పై వివక్ష తగదని, వారికి సమాన హక్కులు కల్పించాలని వక్తలు పేర్కొన్నారు. బుధవారం గవర్నర్‌పేటలోని బాలోత్సవ భవన్ మొదటి అంతస్తులో 'అదే ప్రేమ' పుస్తక పరిచయ సభ నిర్వహించారు. సమన్విత కోపూరి ట్రస్టు, జి.ఆర్.కె.పోలవరపు సాంస్కృతిక సమితి సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పి.సత్యవతి, ఆకాశవాణి పూర్వ సంచాలకురాలు ముంజులూరి కృష్ణకుమారి, పుస్తక సంపాదకురాలు అపర్ణ తోట పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. కృష్ణకుమారి మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్స్‌పై జరుగుతున్న వివక్షకు అద్దం పట్టేలా పుస్తకం ఉందన్నారు. సాహితీ సేవకులు గొళ్ల నారాయణరావు మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్స్‌ను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో మొహమ్మద్ షకీలా బేగం, శాంతిశ్రీ, కోపూరి పుష్పాదేవి పాల్గొన్నారు.

8న కవి సమ్మేళనం

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ వారు ఫిబ్రవరి 8న కృష్ణానదిలో బోధిసిరి పడవపై 'కృష్ణాతీరం-కవితాహారం' కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నారు. సదరు సమ్మేళన గోడపత్రికను కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశ బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ..తెలుగు సాహిత్యాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు, ముఖ్యంగా సరికొత్తగా రూపాంతరం చెందిన, చెందుతున్న నేటి నైరూప్య కవిత్వాన్ని భద్రపరిచి, ముందు తరాలకు అందించేందుకు రికార్డు చేయాల్సిన అవసరం ఉందని, లేకుంటే అది కాలగర్భంలో కలిసే ప్రమాదం ఉందన్నారు. సేవా సంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ మాట్లాడుతూ..నాటి, నేటి తరం కవుల నుంచి ఎంపిక చేసుకున్న 50 మందితో వినూత్న కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని వివరించారు.

అడుగుకో గుంత.. ప్రయాణం తంటా!

ఆటోనగర్, న్యూస్‌టుడే



ఆటోనగర్ వందడుగుల రోడ్డు.. మహానాడు రోడ్డుకు కలిసే చోట అధ్వానంగా..

ఆటో నగర్ వందడుగుల రోడ్డు అధ్వానంగా మారింది. భారీ గుంతల వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వర్షం పడినప్పుడు గుంతల్లో నీరు నిల్వ ఉంటోంది. లోతు తెలియక ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. కనీసం రాత్రి పూట వీధి దీపాలు కూడా వెలగడం లేదు. రోడ్డు మొత్తం దెబ్బతినడం వల్ల వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో విపరీతంగా దుమ్ము రేగుతోంది. ద్విచక్ర వాహనదారుల కళ్లల్లో పడుతోంది. ఎంత జాగ్రత్తగా వెళ్లినా.. అడుగుకో గుంతతో తంటాలు తప్పడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

★ ఆటోనగర్ వందడుగుల రోడ్డు చివర.. మహానాడు రోడ్డుకు కలిసే ప్రాంతంలో రహదారి పూర్తిగా గుంతలమయంగా మారింది. సన్‌లైట్ సెంటర్, పంట కాలువ రోడ్డు కూడలి, గుంటతిప్ప కాలువ రోడ్డు, కేంద్ర కార్యాలయాల భవనాల సమీపంలో పూర్తిగా ధ్వంసమైంది.★ ఐలాకు పాలకవర్గం లేదు. ప్రభుత్వం రెగ్యులర్ కమిషనర్‌ని కూడా నియమించలేదు. ఆటోనగర్‌పై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. ఫలితంగా రోడ్లకు కనీసం మరమ్మతులు కూడా చేయించలేని పరిస్థితి నెలకొంది.
★ యూనియన్ నాయకులు, స్థానికులు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. పట్టించుకున్న దాఖలా లేదు. వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని వారంతా కోరుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ధర వరలు



వంకాయలు-20/24, టమాట-15, బెండ-30, పచ్చిమిర్చి-32, కాకర-36, బీర-24/36, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజీ-18, క్యారెట్-30, దొండ-44, బంగాళాదుంప-22, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-34, దోస-26/36, సొర-8/10, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-24, అల్లం-72, మునగ-10/12, ఆకుకూరలు (కట్ట)-2.50, కంద-42, బీట్‌రూట్-26, కీరదోస-45, బీన్స్-58, క్యాప్సికమ్-60, చింతకాయలు-60, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 **(నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.** – ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ.

స్వర్ణకార గోల్డ్ క్లస్టర్ పరిశీలన

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: స్వర్ణకారులకు ఉపయోగపడే గోల్డ్ క్లస్టర్ విజయవాడలో అందుబాటులో ఉండటం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ కమ్మరి పార్వతమ్మ పేర్కొన్నారు. బుధవారం గవర్నర్‌పేటలోని స్వర్ణకార గోల్డ్ క్లస్టర్ విశ్వకర్మ గోల్డ్‌స్మిత్ లిమిటెడ్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బంగారు నగల తయారీ, స్వర్ణకారులకు అందిస్తున్న శిక్షణ, బంగారునగల హాల్‌మార్కింగ్ తదితర అంశాలను పరిశీలించారు. విజయవాడ స్వర్ణకారులు దేశంలోనే మొట్టమొదటి స్వర్ణకార క్లస్టర్ సాధించటంపై హర్షం వెలిబుచ్చారు. రాష్ట్రంలోని విశ్వ బ్రహ్మణులకు కావాల్సిన అన్ని రకాల క్లస్టర్ల ఏర్పాటును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విజయవాడలో
డైరెక్ట్ వీవర్స్ ఎగ్జిబిషన్ & అమ్మకం
KANCHIPURAM
A.G. BABU SAH
SILK CLOTH MERCHANT
శ్రీ శేష సాయి కళ్యాణ వేదిక,
బందర్ రోడ్,
Near Benz Circle,
ఆచార్య రంగా నగర్, విజయవాడ.
జనవరి 30, 31 & ఫిబ్రవరి 1, 2వ తేదీలలో
Timings: 11.00 AM to 7.00 PM
No Exchange - No Returns

(c) eenadu

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

అత్యవసర వైద్యానికి విజయవాడకు రోగులు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ ఏరియా వైద్యశాల నుంచి అత్యవసర వైద్యానికి విజయవాడకు రోగులను పంపిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.వి.సత్యనారాయణప్రసాద్ తెలిపారు. 'ఈనాడు'లో బుధవారం 'బెజవాడకు తెచ్చేలోపే ప్రాణాలు పోతున్నాయ్' శీర్షికన వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల్లో తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని మాత్రమే రిఫర్ చేస్తున్నామన్నారు. వైద్యశాలలో సిటీ స్కాన్ అందుబాటులో లేదని.. దీనివల్ల విజయవాడలోని ప్రభుత్వ వైద్యశాలకు పంపిస్తున్నామని తెలిపారు. నందిగామలో ట్రామా కేర్ సెంటర్ మంజూరు గురించి స్థానిక ఎమ్మెల్యే, విప్ తంగిరాల సౌమ్య ద్వారా ప్రయత్నం చేస్తామన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య బుధవారం 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్స్‌ను రూపొందించిందని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవచ్చని వివరించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

రామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు ప్రారంభం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ శివాలయంలో బుధవారం శుకశ్యామలాంబ సమేత రామలింగేశ్వరస్వామి మాఘ మాస కల్యాణ మహోత్సవాలను ప్రారంభించారు. స్వామివారి ఉత్సవమూర్తులను పెండ్లి కుమారునిగా.. శుకశ్యామలాంబను బాలాత్రి పురసుందరిగా అలంకరించారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, హోమం, అంకురార్పణ, ధ్వజారోహణ కనులపండువగా నిర్వహించారు. సంతానం లేని మహిళలకు నంది ముద్దల ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం స్వామివారికి నందివాహన సేవ నిర్వహించారు. విజయవాడ కళాకారుల కూచిపూడి, జానపద నృత్యాలు అలరించాయి. శివాలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీరాఘవకుమార్, ఈవో కంచర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలాత్రిపురసుందరీ దేవిగా శుకశ్యామలాంబ

అంగన్‌వాడీ భవనాల నిర్మాణం.. అడుగడుగునా నిర్లక్ష్యం

నందిగామ, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే

తుది దశలో పనుల నిలిపివేత

అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణాలు చివరి దశలో నిలిచిపోయి మూడేళ్లు అవుతుంది. దీంతో అద్దె గదుల్లో చిన్నారులకు ఇబ్బందులు తప్పడం లేదు. మిగిలిన పనులు పూర్తి చేస్తే సొంత భవనాల్లోకి వెళ్లవచ్చు. నందిగామ డివిజన్ పరిధిలో నందిగామ, చిల్లకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 530 కేంద్రాలు ఉన్నాయి. వీటిల్లో 295 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. పాఠశాలలు, సామాజిక భవనాల్లో 107 కేంద్రాలు నిర్వహిస్తున్నారు. మరో 128 కేంద్రాలు అద్దె గదుల్లో నిర్వహిస్తున్నారు. అక్కడ సరైన వసతులు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో గతంలో మన బడి నాడు-నేడు ఫేజ్-2లో 52 అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వీటి నిర్మాణాలు చివరి దశలో ఉండగా 2024లో నిలిపివేశారు.

వెంటనే పూర్తి చేస్తే మేలు.. పెనుగంచిప్రోలు మండలంలో 12, జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో 15 ఉన్నాయి. నందిగామ ప్రాజెక్టు పరిధిలోని నందిగామ, వీరులపాడు, చందర్లపాడు, కంచికచర్ల మండలాల్లో 23 ఉన్నాయి. వీటిల్లో విద్యుదీకరణ పనులు చేపట్టలేదు. మరుగుదొడ్లు నిర్మించినా నీటి సౌకర్యం కల్పించలేదు. కనీసం రంగులు వేయకుండా వదిలేశారు. పెనుగంచిప్రోలులో ఒకటో వార్డులోని భవనం అసంపూర్తిగానే ఉన్నా అందులోకి అంగన్‌వాడీ కేంద్రాన్ని మార్చారు. దీంట్లో విద్యుత్ కనెక్షన్ తీసుకున్న మిగిలిన పనులు చేయలేదు. వెంటనే నిర్మాణాలను పూర్తి చేయాలని కోరుతున్నారు.

ప్రాజెక్టుల వారీగా పరిస్థితి ఇలా..

ఐసీడీఎస్ ప్రాజెక్టు	కేంద్రాలు	సొంత భవనాలు	అద్దె గదులు	అద్దె లేనివి	అసంపూర్తిగా ఉన్నవి
నందిగామ	263	174	15	74	23
చిల్లకల్లు	267	121	113	33	29
మొత్తం	530	295	128	107	52

పెనుగంచిప్రోలులో సౌకర్యాలు లేకుండా..

మిగిలిన పనులు చేయాలి

భవనాల నిర్మాణ పనులు చివరి దశలో నిలిచాయి. నిర్మాణాలకు అవసరమైన నిధులు ఉన్నాయి. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తే మిగిలిన పనులు పూర్తిచేస్తాం.

- లక్ష్మీభార్గవి, సీడీపీవో, నందిగామ

గ్రామీణ ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి భూమిపూజ

పొన్నవరం (వీరులపాడు), న్యూస్‌టుడే: గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను(వీహెచ్‌సీ) ఏర్పాటు చేస్తోందని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మండల పరిధి పొన్నవరంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36 లక్షలతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవనానికి మండల తెదేపా నాయకులతో కలిసి ఆమె బుధవారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్, నాయకులు, పంచాయతీ, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన పూజలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య

కార్మిక వ్యతిరేక విధానాలు సహించం

ఈవో ప్రియాంకకు సమ్మె నోటీసు అందిస్తున్న పంచాయతీ కార్మికులు

కంచికచర్ల, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కటారపు గోపాల్ విమర్శించారు. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వచ్చే నెల 9న పంచాయతీ కార్మికులు చేపట్టనున్న సమ్మె నోటీసును స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఈవో ప్రియాంకకు బుధవారం అందజేశారు. ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను సహించమని అన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి బి.భూషణం, కార్మికులు పాల్గొన్నారు.

'న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు'

రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందిస్తున్న ఓఆర్ఆర్ బాధిత రైతులు

కంచికచర్ల, న్యూస్‌టుడే: అభివృద్ధి పేరుతో రైతులకు అన్యాయం చేస్తే సహించమని.. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కల్యాణ్ తెలిపారు. బాహ్యవలయ రహదారి(ఓఆర్ఆర్) భూసేకరణ నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ బాధిత రైతులతో కలిసి ఆయన స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన నిర్వహించారు. రైతు ప్రతినిధులు మాట్లాడుతూ... తమకు వారసత్వంగా సంక్రమించిన భూములను ప్రభుత్వం అన్యాయంగా తీసుకోవడం సరికాదన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం అభ్యంతరాలు తెలిపేందుకు రైతులకు 60 రోజులు గడువు ఇవ్వాలని, ప్రభుత్వం కేవలం 21 రోజులు మాత్రమే గడువు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. మొదట 70 మీటర్ల సేకరణ అని చెప్పిన అధికారులు ఇప్పుడు 250 మీటర్లు సేకరిస్తున్నట్లు తెలిపారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు, ఓఆర్ఆర్ బాధిత రైతులు పాల్గొన్నారు.

రాయితీలు సద్వినియోగం చేసుకోండి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: పాడి రైతులు పశుసంవర్ధకశాఖ ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.హనుమంతరావు కోరారు. బుధవారం మండలంలోని కేతవీరునిపాడులో పశుఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం రాయితీపై పశుగ్రాస విత్తనాలు, గోకులం షెడ్లు మంజూరు చేస్తోందని అన్నారు. శిబిరంలో 89 పశువులకు గర్భకోశ వ్యాధులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. పశుసంవర్ధకశాఖ నందిగామ డిప్యూటీ డైరెక్టర్ మోజెస్ వెస్లీ, ఏడీ బత్తుల వెంకట్రావు, లింగాలపాడు వీఏఎస్ చంద్రశేఖర్ నాయక్, సర్పంచి శిరీష, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న హనుమంతరావు

రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కంచికచర్ల, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు నిరంతరం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. కంచికచర్లలో బుధవారం నిర్వహించిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొని భూమి పూజ చేశారు. స్థానిక ఎంపీపీ మెయిన్(సత్రం బడి) పాఠశాల ఆవరణలో దివ్యాంగుల కోసం నిర్మించనున్న భవిత నూతన భవన సముదాయం, సచివాలయం-3 వద్ద నిర్మించనున్న ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్ర భవనానికి శంకుస్థాపన చేశారు. గ్రామాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి బాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వరిగడ్డికి పెరిగిన డిమాండ్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ ప్రాంతంలో వరిగడ్డికి డిమాండ్ పెరిగింది. ఖరీఫ్‌లో వరి నూర్పిడిలు పూర్తవ్వగా.. రైతులు యంత్రాలతో నూర్పిడి చేయించిన గడ్డిని కట్టలుగా చుట్టిస్తున్నారు. ఒక్కో వరి గడ్డి కట్ట ట్రాక్టరులో ఇంటికి చేరేసరికి రూ.70 అవుతోంది. ఎకరానికి 80 కట్టల వరిగడ్డి వస్తోంది. ట్రాక్టరు వరిగడ్డి రూ.7 వేలు ఖర్చవుతోంది. ప్రస్తుతం వరిగడ్డి దొరక్క పశుపోషకులు ఇబ్బంది పడుతున్నారు.

ట్రాక్టరులో గడ్డిని తరలిస్తున్న కార్మికులు

దేశవ్యాప్త సమ్మె విజయవంతానికి పిలుపు

కంచికచర్ల, న్యూస్‌టుడే: కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా వచ్చే నెల 12న నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కంచికచర్ల ఎన్జీవోస్ భవనంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్మిక చట్టాల వలన కలిగే ఇబ్బందులను వివరించారు. సమ్మె విజయవంతం కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కోట కల్యాణ్, సీఐటీయూ మండల కార్యదర్శి బి.భూషణం తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

నిత్యాన్నదానానికి విరాళం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని తిరుమలగిరిలో కొలువైన వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిత్యాన్నదానానికి బుధవారం దాతలు రూ.60 వేలు విరాళంగా అందించారు. అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన సోమశేఖర్ రెడ్డి-అనురాధ దంపతులు రూ.25 వేలు, హేమంత్‌రెడ్డి రూ.10 వేలు బోనకల్లు మండలం లక్ష్మీపురానికి చెందిన రామకోటేశ్వరరావు సైదమ్మ కుమారుడు నరేంద్రచౌదరి రూ.25 వేలు విరాళంగా అందించారు. ఆలయ అర్చకులు దాతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.

ఆలయ అర్చకులకు విరాళం అందిస్తున్న దాతలు

శిథిలం.. వంతెన దాటాలంటే భయం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే

జగ్గయ్యపేట పట్టణ శివారులో పాలేటిపై ఉన్న కె.అగ్రహారం వంతెన శిథిలావస్థకు చేరింది. దానిపై ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. జగ్గయ్యపేట-ముక్త్యాల మార్గంలో అంతరాష్ట్ర రహదారిగా ఉన్న ఈ వంతెన మీదుగా రోజు వేలాదిగా భారీ వాహనాలు వెళ్తుంటాయి. గత మూడు దశాబ్దాల్లో వచ్చిన వరదలు, అలాగే గతేడాది, ఇటీవల కాలంలో వచ్చిన వరదలతో వంతెన పూర్తిగా ధ్వంసమైంది. ఇటీవల వరదల సమయంలో కుంగిపోయింది. అప్పటినుంచి కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు చేస్తున్నా.. అవి కార్యరూపం దాల్చడం లేదు.

అలసత్వంగా ఉంటే ప్రమాదమే... ఫిబ్రవరిలో మహాశివరాత్రికి శ్రీభవాని ముక్తేశ్వరస్వామి, కోటిలింగాల హరిహర మహాక్షేత్రాన్ని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ప్రస్తుతం వంతెనపై రెయిలింగ్‌లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వాహనదారులు ఏమాత్రం అలసత్వంగా ఉన్నా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి నూతన వంతెన నిర్మించాలని, అప్పటి వరకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రెయిలింగ్‌లు ఏర్పాటు చేయాలని, గుంతలు పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

అగ్రహారం వంతెనపై దెబ్బతిన్న రెయిలింగ్

మర్రిచెట్టు తొలగించరూ..!

ప్రజలకు మంచినీరు అందించే వాటర్ ట్యాంకు, సంపు, విద్యుత్తు నియంత్రికలకు రక్షణగా ఉన్న గోడ నిర్లక్ష్యానికి గురవుతోంది. మండల పరిధి పొన్నవరంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న రక్షణ గోడలో మర్రి చెట్టు మొలిచి గోడను చీల్చుకుంటూ పెద్దది అవుతోంది. మర్రి చెట్టును తొలగించకపోతే గోడ పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం పక్కనే ఈ గోడ ఉన్నప్పటికీ అధికారులు, సిబ్బంది చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి మర్రిచెట్టును తొలగించి గోడకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పొన్నవరం(వీరులపాడు)

చెత్త ఇవ్వండి.. సరకులు పొందండి

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రభుత్వం మండలానికి స్వచ్ఛ రథాన్ని ఏర్పాటు చేసింది. ఈ రథాన్ని అడవిరావులపాడు గ్రామంలో ఇటీవల ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. గ్రామంలో పౌరులు పాత ఇనుము, ప్లాస్టిక్, పాతపేపర్లు తీసుకుని వాటికి బదులు కిరాణా సరకులు ఇస్తారు. ఇలా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి చెత్త ద్వారా సంపద సృష్టించడానికి స్వచ్ఛ రథాన్ని గ్రామాల్లో తిప్పుతున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో నామేశ్వరరావు తెలిపారు.

- న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

రథంలో సిద్ధంగా ఉంచిన నిత్యావసర వస్తువులు

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో ఫిబ్రవరి 1న జరిగే శ్రీగోపయ్య తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల మహోత్సవాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్డీవో కె.బాలకృష్ణ కోరారు. ఆలయం వద్ద కల్యాణ మండపం పనులను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆలయంలో లడ్డు, పులిహోర నాణ్యతను పరిశీలించారు. కల్యాణ వేదిక, క్యూలైన్లు, భక్తుల గ్యాలరీల నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. ఎక్కడా ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. ఈసారి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆ మేరకు గ్యాలరీ విస్తీర్ణం పెంచాలని ఆదేశించారు. భక్తులకు విక్రయించే ప్రసాదాల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రసాదాల తయారీ వద్ద పరిశుభ్రత పాటించాలని కోరారు. తహసీల్దారు శాంతలక్ష్మి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో కె.బాలకృష్ణ, తహసీల్దారు శాంతలక్ష్మి

నట్టల నివారణకు మందులు తప్పనిసరి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: జీవాల్లో నట్టల నివారణకు సకాలంలో మందులు ఇవ్వాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ హనుమంతరావు తెలిపారు. మండలంలోని శనగపాడులో బుధవారం పశుఆరోగ్య శిబిరం నిర్వహించారు. 52 పశువులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. 400 జీవాలకు నట్టల నివారణ మందులు వేశారు. హనుమంతరావు మాట్లాడుతూ.. పశువులు, జీవాలను రోజూ గమనిస్తూ ఉండాలన్నారు. ప్రభుత్వం పశుపోషణ, జీవాల సంరక్షణకు అనేక పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. డిప్యూటీ డైరెక్టర్ మోసెస్ వెస్లీ, పశువైద్యాధికారి అనీల్ తదితరులు పాల్గొన్నారు.

లేగదూడకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న జాయింట్ డైరెక్టర్ హనుమంతరావు

పాడి పరిశ్రమ పురోగతికి తోడ్పాటు

మైలవరం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పశువుల అభివృద్ధి, పాడి పరిశ్రమ పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ డి.విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని కీర్తిరాయునిగూడెంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ముద్రించిన ప్రచార పత్రాలను పశువైద్యాధికారిణి దివ్యతో కలిసి ఆవిష్కరించారు.

ప్రచార పత్రాలు చూపుతున్న పశువైద్యాధికారిణి దివ్య, విజయ్‌కుమార్

భక్తులకు అన్నదానం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రంగుల ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేశారు. కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు భోజనం వడ్డించారు. కాకతీయ కమ్మ సేవా సమితి అధ్యక్షుడు కొల్లి స్టాలిన్, ఇంటూరి రంగారావు, నెట్టెం శివరాం, కోటేశ్వరరావు, కనపర్తి పద్మజ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ❈ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, యువ నాయకుడు శ్రీరాం చిన్నబాబు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు ప్రారంభించారు. అనంతరం డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ తిలక్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు అమ్మవారిని దర్శించుకుని బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఉత్సవంలో అమ్మవారిని జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, కమల సెంటర్ వద్ద కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం దర్శించుకున్నారు.

అల్పాహారం వడ్డిస్తున్న నెట్టెం రఘురాం తదితరులు

రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు చర్యలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో రహదారి ప్రమాదాలను 50 శాతం తగ్గించాలనే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎ.మోహన్ తెలిపారు. బెంజ్ సర్కిల్ సమీపంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో అధ్యక్షుడు నాగుమోతు రాజా ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సదస్సు నిర్వహించారు. మోహన్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు కేసుల భయంతో వెనుకడుగు వేయకుండా.. మానవతా దృక్పథంతో గాయపడిన వారికి సాయం చేయాలని సూచించారు. సంయుక్త రవాణా కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు, జాతీయ రహదారుల అథారిటీ పీడీ ఎం.విద్యాసాగర్, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జోన్ 2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాముకు పటిష్ఠ భద్రత

గొల్లపూడి, న్యూస్‌టుడే : ఈవీఎం, వీవీ ప్యాట్లను భద్రపరిచిన గోదాముకు పటిష్ఠమైన భద్రత కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలోని ఈవీఎం గోదామును కలెక్టర్ బుధవారం పరిశీలించి మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి నివేదికను అందించడం జరుగుతుందని చెప్పారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలన చేస్తామన్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు రామయ్య, పరమేశ్వరరావు, వెంకటరత్నం, జె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

రికార్డు పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

తెదేపా సీనియర్ నాయకుడు లక్ష్మీనర్సయ్య మృతి

నందిగామ గ్రామీణం: మండలంలోని చెర్వుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు, సొసైటీ మాజీ అధ్యక్షుడు మార్తి లక్ష్మీనర్సయ్య(74) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆయన మృతిపట్ల ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, సొసైటీ అధ్యక్షులు జముల్లమూడి విష్ణు, గర్నిడి సురేష్, ఇంటూరి సీతారామయ్య, కడియాల శేఖర్, కుటుంబరావు తదితరులు సంతాపం తెలిపారు. మాజీ మంత్రి దివంగత ముక్కపాటి వెంకటేశ్వరరావు, మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావుకు అనుచరుడిగా కొనసాగారు.



లక్ష్మీనర్సయ్య (పాతచిత్రం)

సత్యమ్మతల్లి దేవాలయ మాజీ ఛైర్మన్ నానయ్య కన్నుమూత

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అంబారుపేట సత్యమ్మతల్లి దేవాలయ మాజీ ఛైర్మన్ గరికపాటి భాస్కరం అలియాస్ నానయ్య (65) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి కన్నుమూశారు. దేవాలయ ఛైర్మన్‌గా ఆయన సుదీర్ఘకాలం పనిచేశారు. భార్య గాయత్రి, సోదరుడు భగవంతం సర్పంచులుగా పనిచేశారు. గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడానికి కీర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు కృషిచేశారు. ఆయన మృతిపట్ల మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు సంతాపం తెలిపారు.

భాస్కరం(నానయ్య) పాతచిత్రం

డెమొక్రటిక్ పీఆర్‌టీయూ శాఖ అధ్యక్షునిగా పాల్

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: డెమొక్రటిక్ పీఆర్‌టీయూ వీరులపాడు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు ఆ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట సుందరరావు తెలిపారు. మండల పరిధి జుజ్జూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలశాఖ ఎన్నికకు ముఖ్య అతిథిగా ఆ శాఖ రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీను హాజరయ్యారు. నూతన అధ్యక్షునిగా బి.ఎస్ పాల్, ప్రధాన కార్యదర్శిగా ఎన్ గోవర్ధన్ ఆచారి, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వివిధ గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటించకుంటే ఉద్యమం

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15 లోగా జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు ఉద్ధృతం చేస్తామని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్ విడుదలను కాంక్షిస్తూ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బాలోత్సవ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీ పోస్టులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టి మాట్లాడుతూ.. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామంటూ ఇచ్చిన హామీ అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో పదివేలకు పైగా కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు హోంమంత్రి ఇటీవల ప్రకటించారని..కానీ నోటిఫికేషన్ ఎప్పుడు ఇచ్చేది ప్రకటించలేదన్నారు. ఫిబ్రవరి 5 నుంచి 15 వరకు అన్ని జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి, 15 నుంచి 20 వరకు అన్ని కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఫిబ్రవరి 25న చలో విజయవాడ నిర్వహిస్తామన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు ఎబేటి రామచంద్ర, నాగార్జున, శంకర్, జగన్నాథరావు, సరళ, నాగబాబు, అజయ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

ఎన్.టి.ఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామ కాపురస్తుడు శ్రీమతి కోడి అన్నపూర్ణ అనే అన్నపూర్ణమ్మ గారు W/o వెంకటేశ్వరరావు వీరికి సంబంధించిన పెనుగంచిప్రోలు గ్రామ లిమిట్స్‌లో R.S.No. 539/1 య. I-60 సెం॥ సంబంధించిన దస్తావేజు నెం: 2453/1989 మరియు 1724/1998 దస్తావేజులు పోయినవి అని తెలిపినారు. వీరికి పెనుగంచిప్రోలు PACS ద్వారా రైతునేస్తం అప్పు ఇచ్చుచున్నాము. దీనిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల వారం రోజులలోగా తెలియచేయగలరు.

ఇట్లు:
C.E.O., పెనుగంచిప్రోలు PACS
ఫోన్: 97015 11143

దస్తావేజులు పోయినవి

ఎన్.టి.ఆర్. జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామ కాపురస్తులు శ్రీమతి పొడుగు జ్యోతి W/o లక్ష్మణరావు వీరికి సంబంధించిన పెనుగంచిప్రోలు గ్రామ లిమిట్స్‌లో R.S.No. 485/3B య. I-49 సెం॥ సంబంధించిన దస్తావేజు నెం: 3277/2011 దస్తావేజులు పోయినవి అనియు మరియు పొడుగు లక్ష్మణరావు S/o వెంకయ్య వీరికి సంబంధించిన పెనుగంచిప్రోలు గ్రామ లిమిట్స్‌లో R.S. No. 485/3Aలో య. 0-77సెం॥ దస్తావేజు నెం: 2635/2011 దస్తావేజులు పోయినవి అని తెలిపినారు. వీరి ఇరువురికి విడివిడిగా పెనుగంచిప్రోలు PACS ద్వారా LT LOANS అప్పులు ఇచ్చుచున్నాము. దీనిపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల వారంరోజులలోగా తెలియజేయగలరు.

ఇట్లు:
C.E.O., పెనుగంచిప్రోలు PACS
ఫోన్: 97015 11143

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ పశ్చిమ

'రాజకీయ కక్షతోనే పనులు అడ్డుకున్నారు'

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యాధరపురం చెరువు సెంటర్ కొండపైన ఉన్న రిజర్వాయర్‌కు మరమ్మతు పనులను మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి రాజకీయ కక్షతో అడ్డుకున్నారని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి పేర్కొన్నారు. రిజర్వాయర్‌ను కార్పొరేటర్ రత్నకుమారి బుధవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రిజర్వాయర్ శిథిలావస్థకు చేరిందని, మరమ్మతులు చేయించాలని రెండేళ్లుగా కోరుతున్నా పట్టించుకోవటం లేదన్నారు. స్టాండింగ్ కమిటీ తీసుకోవాల్సిన నిర్ణయాలను మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తన ఇంట్లో ఉండి తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే తాము తెదేపాలో చేరామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? కేఎల్‌రావు నగర్ రాకేష్ పబ్లిక్ స్కూల్ ఆవరణలోని రోడ్డు మార్గంపై చెత్త దర్శనమిస్తోంది. **-సంజీవరావు.** ✔ చెత్తను తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. **- ఆనంద్‌కృపాల్, శానిటరీ అధికారి** ? సామారంగం చౌక్ ప్రాంతంలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతోంది. **- రమేష్, స్థానికుడు** ✔ మంచినీటి పరీక్షలు నిర్వహిస్తాం. **- రామకృష్ణ, మంచినీటి విభాగం ఏఈ** - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

స్పందన: చిట్టినగర్ విశ్వబ్రాహ్మణ కల్యాణమండపం పక్కనే రోడ్డుపై చెత్త దర్శనమిస్తోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనిపై బుధవారం వార్త ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్తను తరలించారు. - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఎల్‌ఓసీ అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి సహకారంతో ఎల్‌ఓసీ మంజూరైంది. 49వ డివిజన్ వైజర్‌పేటకు చెందిన భోగవల్లి గాయత్రి కాలేయం సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. ఆమెకు చికిత్స నిమిత్తం రూ.2 లక్షల ఎల్‌ఓసీ మంజూరైంది. ఎల్‌ఓసీ పత్రాన్ని భవానీపురంలోని కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కార్పొరేటర్లు బుల్లా విజయ్‌కుమార్, మైలవరం రత్నకుమారి, అప్పాజీ, నాయకులు బుధవారం అందజేశారు.

ఉన్నత లక్ష్యాలు విజయానికి పునాది

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవడమే విజయానికి పునాది అని వ్యక్తిత్వ వికాస నిపుణులు అన్నపురెడ్డి కోటిరెడ్డి అన్నారు. కొత్తపేట, కేబీఎన్ జూనియర్ కళాశాలలో బుధవారం లక్ష్య- 2026 సదస్సు నిర్వహించారు. ప్రతి వ్యక్తి తనలోని శక్తి సామర్థ్యాలను గుర్తించి విశ్వసించినప్పుడే విజయం దిశగా సాగవచ్చన్నారు. అపజయం వచ్చినప్పుడు కుంగిపోకుండా ఉండాలన్నారు. ప్రతి అపజయం విజయానికి తొలి మెట్టుగా నిలుస్తుందని చెప్పారు. సదస్సులో లయన్స్ క్లబ్ ఆఫ్ బెజవాడ అధ్యక్షులు కోటేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నాడు చేపట్టారు.. నేడు ఇలా ఉన్నాయి!

న్యూస్‌టుడే, చిట్టినగర్

నాడు- నేడు పేరుతో చేపట్టిన పాఠశాలల భవనాల నిర్మాణ పనులు 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా ఉన్నాయి. నూతన భవనాలు నిర్మాణాలు చాలా ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్నాయి. మూడేళ్లకు పైగా పనులకు అడుగు ముందుకు పడలేదు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని పాఠశాలల భవన నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

చిట్టినగర్‌లో.. మట్టా లాజరస్ నగరపాలక ప్రాథమిక పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం చేపట్టారు. ఫ్లోరింగ్, తలుపులు, కిటికీలు, ఎలక్ట్రికల్ వర్క్, బ్లాక్ బోర్డులు, రంగులు వంటి పనులు చేయాల్సి ఉంది. మూడేళ్లకు పైగా ఒక పనీ ముందుకు సాగలేదు.

- విద్యార్థులు: 110 మంది • నిధులు: రూ.35 లక్షలు
- ఖర్చు చేసింది: రూ.25 లక్షలు
- కావాల్సిన నిధులు సుమారు రూ.12 లక్షలు

మట్టా లాజరస్ పాఠశాలలో

వీఎంసీ కాలనీలో.. కలరా ఆసుపత్రి సెంటర్ ఎదురు వీధిలో పుచ్చలపల్లి లీలా సుందరయ్య నగరపాలక ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పథకం కింద అదనపు గదుల నిర్మాణం చేపట్టారు. పనులు పునాదులచ పిల్లర్స్ స్థాయిలో ఆగిపోయాయి. స్లాబు, తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ వర్క్, రంగులు, బ్లాక్ బోర్డు వంటి పనులు చేయాలి. గదులు సరిపోక వంట గదినే తరగతి గదిగా వినియోగిస్తున్నారు.

పిల్లర్లకే పరిమితం

- విద్యార్థులు 63 మంది
- నాడు-నేడు నిధులు రూ.42 లక్షలు
- ఖర్చు చేసింది రూ.30 లక్షలు
- కావాల్సిన నిధులు రూ.15 లక్షలు

18న నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం

భవానీపురం, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశాలను ఫిబ్రవరి 18వ తేదీన నిర్వహించనున్నామని మేయర్ రాయన భాగ్యలక్ష్మి తెలిపారు. ఈనేపథ్యంలో కౌన్సిల్ ఎజెండా, ప్రశ్నావళిని కార్యదర్శి విభాగం అధికారులు సిద్ధం చేస్తున్నారు.

హిందూ, ముస్లింల ఐక్యతకు కృషి

గాంధీనగర్: హిందూ, ముస్లింల ఐక్యత కోసం కృషి చేయాలని జయహో సంస్థ అధ్యక్షురాలు సత్యవతి కోరారు. జైభారత్ మూమెంట్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇతర మతాలను గౌరవిస్తూ సోదరభావంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు తోలేటి శ్రీకాంత్, పి.శ్రీనివాస్, మరీదు ప్రసాద్, చంద్రశేఖర్, ఎల్.ప్రసాద్, ఎస్.కె.బాషా, ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

కొండ ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలి

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొండప్రాంతాల్లో సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు కొండప్రాంతంలో డీఈ మాధవి, ఏఈ రాజేష్‌లతో కలిసి సత్యబాబు బుధవారం పర్యటించారు. పలు సమస్యలను వారికి ప్రత్యక్షంగా చూపించారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయడంతో పాటు దెబ్బతిన్న కాలువల, మెట్లు మరమ్మతులు చేయాలని కోరారు. రక్షణ గోడ నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలన్నారు. క్వారీ ప్రాంతానికి తాగునీటి ఇబ్బందులు లేకుండా ఇంటర్ కనెక్షన్ వాల్వ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక భవన నిర్మాణం శంకుస్థాపనతోనే నిలిచి పోయిందన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన కోరారు.

దెబ్బతిన్న మెట్లను పరిశీలిస్తున్న డీఈ మాధవి, ఏఈ రాజేష్‌తో సీపీఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు

ఆక్రమణల తొలగింపు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ట్రాఫిక్ అర్బనిజంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించామని, వీధి వ్యాపారులకు చట్టంపై అవగాహన కల్పించామని ట్రాఫిక్ సీఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. పాతబస్తీలోని కేఆర్ మార్కెట్, భావన్నారాయణ వీధి, తదితర ప్రాంతాలలో 1వ పట్టణ పోలీసుస్టేషన్ సీఐ గుణరామ్‌తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని తొలగించి కౌన్సెలింగ్ ఇచ్చారు. మరోమారు ఆక్రమణలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వీధి వ్యాపారులకు సూచనలిస్తున్న సీఐ గుణరామ్, ట్రాఫిక్ పోలీసులు, తదితరులు

సకాలంలో 'అమృత్' పనులు పూర్తి

భవానీపురం, న్యూస్‌టుడే: అమృత్ నిధులతో విజయవాడ నగరంలో జరుగుతున్న పనులను ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీయూఎఫ్ఐడీసీ) ఛైర్మన్ పీలా గోవిందసత్యనారాయణ, డైరెక్టర్లు బుధవారం పరిశీలించారు. రామలింగేశ్వరనగర్, రాజీవ్‌నగర్, కండ్రిక, తదితర ప్రాంతాల్లో అమృత్ పథకం కింద పనులను చేపడుతున్నారు. పీల గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలోని రామలింగేశ్వరనగర్‌లో 10ఎంఎల్‌డీ ఎస్‌టీపీ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కండ్రికలోని రాజీవ్‌నగర్ కట్ట రోడ్డు, రాధానగర్‌లో రహదారి, కల్వర్టు నిర్మాణ పనులను చేస్తున్నట్లు వెల్లడించారు. అమృత్ పనులను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పనుల నిర్మాణంపై సంతృప్తి వ్యక్తం చేశారు. డైరెక్టర్లు చందన స్రవంతి, మార్కండేయ బాబు, చీఫ్ ఇంజినీరు పి.సత్యకుమారి, నగరపాలక సంస్థ ఈఈ సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న గోవింద సత్యనారాయణ, డైరెక్టర్లు, అధికారులు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

8న కవి సమ్మేళనం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ వారు ఫిబ్రవరి 8న కృష్ణానదిలో బోధిసిరి పడవపై 'కృష్ణాతీరం-కవితాహారం' కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నారు. సదరు సమ్మేళన గోడపత్రికను కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశ బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ..తెలుగు సాహిత్యాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు, ముఖ్యంగా సరికొత్తగా రూపాంతరం చెందిన, చెందుతున్న నేటి నైరూప్య కవిత్వాన్ని భద్రపరిచి, ముందు తరాలకు అందించేందుకు రికార్డు చేయాల్సిన అవసరం ఉందని, లేకుంటే అది కాలగర్భంలో కలిసే ప్రమాదం ఉందన్నారు. సేవా సంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ మాట్లాడుతూ..నాటి, నేటి తరం కవుల నుంచి ఎంపిక చేసుకున్న 50 మందితో వినూత్న కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని వివరించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కృష్ణకుమారి, సత్యవతి, అపర్ణ తదితరులు

ట్రాన్స్‌జెండర్స్‌పై వివక్ష తగదు

విజయవాడ సాంస్కృతికం: సమాజంలో ట్రాన్స్‌జెండర్స్‌పై వివక్ష తగదని, వారికి సమాన హక్కులు కల్పించాలని వక్తలు పేర్కొన్నారు. బుధవారం గవర్నర్‌పేటలోని బాలోత్సవ భవన్ మొదటి అంతస్తులో 'అదే ప్రేమ' పుస్తక పరిచయ సభ నిర్వహించారు. సమన్విత కోపూరి ట్రస్టు, జి.ఆర్.కె.పోలవరపు సాంస్కృతిక సమితి సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పి.సత్యవతి, ఆకాశవాణి పూర్వ సంచాలకురాలు ముంజులూరి కృష్ణకుమారి, పుస్తక సంపాదకురాలు అపర్ణ తోట పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. కృష్ణకుమారి మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్స్‌పై జరుగుతున్న వివక్షకు అద్దం పట్టేలా పుస్తకం ఉందన్నారు. సాహితీ సేవకులు గొల్ల నారాయణరావు మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్స్‌ను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో మొహమ్మద్ షకీలా బేగం, శాంతిశ్రీ, కోపూరి పుష్పాదేవి పాల్గొన్నారు.

లయోల విద్యార్థికి అరుదైన గౌరవం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ, మై-జీవోవీ వేదిక సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి వ్యాస రచన పోటీలో ఆంధ్రా లయోల కళాశాల విద్యార్థి నల్లిబోయిన అనంత రాయుడు పాల్గొన్నాడు. దేశ వ్యాప్తంగా 30 వేల మంది విద్యార్థులతో వాగ్దాలో నిర్వహించిన 'మాతరం' పోటీకి హాజరయ్యాడు. ఫలితంగా ఇటీవల గణతంత్ర దినోత్సవంలో పాల్గొనడానికి అధికారికంగా ఆహ్వానం అందగా.. వెళ్లివచ్చాడు. ఈ మేరకు బుధవారం కళాశాలలో ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్, విభాగాధిపతి పూర్ణిమ, అధ్యాపకులు అతన్ని అభినందించారు.


రాయుడిని అభినందిస్తున్న ఫాదర్ మిల్కీయోర్, పూర్ణిమ

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అదుపు తప్పుతూ.. ఉసురు తీస్తూ

న్యూస్‌టుడే, భవానీపురం

➡ బేతపూడి జోజి అనే ఓ విశ్రాంత ఉద్యోగి ఈ నెల 19న గొల్లపూడి వద్ద ఉదయపు నడకకు వెళ్లగా వేగంగా వచ్చిన టూవీలర్ ఆయనను ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే చనిపోయాడని వైద్యులు నిర్ధారించారు.

➡ గొల్లపూడి మార్కెట్ యార్డు, నల్లకుంట వద్ద ఇటీవల రెండు లారీలు వేగంగా వెళ్లూ ప్రమాదానికి గురయ్యాయి.

భవానీపురం స్టేషన్ పరిధిలో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వాహన చోదకుల అజాగ్రత్తకు రహదారుల పరిస్థితి తోడై ప్రమాదాలు నిత్యకృత్యంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఎన్‌హెచ్-65, బైపాస్ రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రాజధానికి పెరిగిన రాకపోకల నేపథ్యంలో నగరంలోకి వచ్చే వాహనాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అందుకు తగినట్లుగా రహదారుల అభివృద్ధి లేకపోవటం వాహనచోదకుల ప్రయాణికుల ప్రాణాలకు భద్రత లేకుండా పోతోంది.

వాహనాల వేగానికి పడని కళ్లెం...

రహదారులపై వాహనాలు దూసుకెళ్తున్నాయి. విజయవాడ నగర పరిధిలో జాతీయ రహదారిపై 40 కిలోమీటర్ల వేగంతో మాత్రమే వెళ్లాల్సి ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా 80 కి.మీ అంతకు మించి వేగంతో దూసుకెళ్తున్నారు. జాతీయరహదారిపై అనేక చోట్ల మలుపులు ఉండగా, వేగంగా వెళ్లే వాహనాలను వాటి వద్ద అదుపు చేయలేక డివైడర్‌లను ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. జాతీయ రహదారితో పాటు గొల్లపూడి, భవానీపురం పరిధిలోని ప్రధాన, అంతర్గత రహదారులపై ఆ విధంగా వేగంగా వాహన చోదకులు వెళ్తున్నారు. వాహనాల వేగాన్ని కొంత మేర నియంత్రించేలా ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగా వెలగని పరిస్థితి. గొల్లపూడి పరిధిలో వన్‌సెంటర్ రోడ్డు, భవానీపురంలో క్రాంబ్వే రహదారి, ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులో వాహన చోదకుల వేగానికి అడ్డు అదుపు ఉండట్లేదు. బైపాస్ రహదారిపై అనేక గోతులు ఉండటం వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. గోతులను తప్పించబోయి ప్రమాదాల బారిన పడుతున్నాయి. రహదారుల వెంబడి మార్జిన్‌లలో లారీలు, ఇతర వాహనాలను నిలపటం వల్ల వాహనచోదకులు వాటిని ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు.

గొల్లపూడిలోని ఓ ఆసుపత్రి సమీపంలో జరిగిన ప్రమాదం

కుదించుకుపోతున్న రహదారులు

నిత్యం వేలాది వాహనాలు వెళ్లే ఎన్‌హెచ్-65 జాతీయ రహదారి పొడవునా అనేక చోట్ల ఆక్రమణలున్నాయి. గొల్లపూడి, భవానీపురం పరిధిలో ఈ ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో రహదారి కుదించుకుపోయి వాహనాల రాకపోకలకు కష్టంగా మారింది. ఫలితంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

రోడ్డు ప్రమాదాలు 50 శాతం తగ్గించేందుకు చర్యలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో రహదారి ప్రమాదాలను 50 శాతం తగ్గించాలనే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎ.మోహన్ తెలిపారు. బెంజ్ సర్కిల్ సమీపంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో అధ్యక్షుడు నాగుమోతు రాజా ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో సదస్సు నిర్వహించారు. మోహన్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు కేసుల భయంతో వెనుకడుగు వేయకుండా.. మానవతా దృక్పథంతో గాయపడిన వారికి సాయం చేయాలని సూచించారు. సంయుక్త రవాణా కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు, జాతీయ రహదారుల అథారిటీ పీడీ ఎం.విద్యాసాగర్, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జోన్ 2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మోహన్

వర్సిటీ క్రికెట్ జట్టుకు ఎంపిక

విజయవాడ వైద్యం: ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు మైసూర్ జేఎస్ఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ పోటీలకు వెళ్లే వర్సిటీ జట్టులో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు నితిన్, పి.చరణ్, ప్రజాపతి చోటు సంపాదించారని ప్రిన్సిపల్ ఏడుకొండలరావు తెలిపారు. బుధవారం పీడీ రాము తదితరులు వారిని అభినందించారు.

సినిమాలు

నారీ నారీ నడుమ మురారి: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణ కాంప్లెక్స్(గవర్నర్‌పేట), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు)

అనగనగా ఒకరాజు: అలంకార్, జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు)

భర్త మహాశయులకు విజ్ఞప్తి: జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణా కాంప్లెక్స్(గవర్నర్‌పేట), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు)

మన శంకరవరప్రసాద్‌గారు: అలంకార్, జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), నవరంగ్, స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు)

ది రాజాసాబ్: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు)

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

పటమట, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీలో పలు ఉత్పత్తుల తయారీపై బుధవారం శిక్షణ ప్రారంభమైంది. ఎంపీ శివనాథ్ సారథ్యంలో కేశినేని ఫౌండేషన్, ఎన్ఐఆర్‌డీ సంయుక్త ఆధ్వర్యంలో పంపిన పదో బ్యాచ్ మహిళలకు ఐదు రోజుల పాటు శిక్షణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటించకుంటే ఉద్యమం

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15 లోగా జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు ఉద్ధృతం చేస్తామని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్ విడుదలను కాంక్షిస్తూ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బాలోత్సవ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీ పోస్టులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టి మాట్లాడుతూ ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామంటూ ఇచ్చిన హామీ అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొడ్డిదారిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పోస్టులు భర్తీ చేస్తూ యువతకు అన్యాయం చేస్తున్నాయన్నారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు మాదిరిగా వయోపరిమితి సడలింపు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో పదివేలకు పైగా కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు హోంమంత్రి ఇటీవల ప్రకటించారని.. కానీ నోటిఫికేషన్ ఎప్పుడు ఇచ్చేది ప్రకటించలేదన్నారు. సూపర్-6 హామీల్లో భాగమైన నిరుద్యోగ భృతిని ప్రభుత్వం అమలు జరపాలన్నారు. ఫిబ్రవరి 5 నుంచి 15 వరకు అన్ని జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి, 15 నుంచి 20 వరకు అన్ని కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఫిబ్రవరి 25న చలో విజయవాడ నిర్వహిస్తామన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు ఎబేటి రామచంద్ర, నాగార్జున, శంకర్, జగన్నాథరావు, సరళ, నాగబాబు, అజయ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న లక్ష్మణరావు, పక్కన రామన్న, కృష్ణ తదితరులు

డబ్బులివ్వడం లేదని ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: సరకులు తీసుకుని వాటికి సంబంధించి డబ్బులు ఇవ్వడం లేదంటూ ఓ వ్యాపారి భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భవానీపురం హెచ్‌బీకాలనీలో దాముల వెంకటహరిప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. పప్పులు వ్యాపారం చేస్తున్నారు. పులిపాటి సత్యనారాయణ, విశాలాక్షికి రూ.78లక్షల విలువైన సరకులకు కొన్నాళ్ల క్రితం పంపించారు. వీటికి సంబంధించి డబ్బులు ఇవ్వాలని కోరుతున్నా స్పందన లేదు. దీంతో వెంకటహరిప్రసాద్ భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహితను బెదిరిస్తున్న యువకుడిపై కేసు

భవానీపురం, న్యూస్‌టుడే: మహిళ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరిస్తున్న యువకుడిపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి...భవానీపురం ఊర్మిళానగర్ ప్రాంతంలో మహిళ(24) కుటుంబ సభ్యులతో కలిసి ఉంటోంది. ఆరేళ్ల క్రితం ఆమెకు వివాహమైంది. ఆరు నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో గుంటూరుకు చెందిన సాయితో పరిచయం ఏర్పడింది. కొన్ని రోజుల క్రితం సాయితో కలిసి ఆమె బైటకు వెళ్లిన సమయంలో ఫొటోలు తీశాడు. ఆ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానంటూ సాయి బెదిరిస్తున్నాడు. ఈనెల 28న ఆమె భర్త వాట్సప్‌కు ఫొటోలను సాయి పంపాడు. దీంతో మహిళ భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: పాత ప్రభుత్వాసుపత్రి రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి (40) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. రోడ్డు మీద వ్యక్తి పడి ఉండగా స్థానిక వీఆర్వో షేక్ మస్తాన్‌కు స్థానికులు సమాచారం అందించారు. ఆయన వచ్చి చూసి వ్యక్తి చనిపోయినట్లుగా నిర్ధారించి గవర్నర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈత రాక... మృత్యుకేక

నాలుగేళ్లలో 20 మంది దుర్మరణం

కృష్ణలంక, న్యూస్‌టుడే

కృష్ణా నదీ తీరం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. దశాబ్దాలుగా నదీ గర్భంలో ఇసుక తోడేస్తున్నారు. ఆ గుంతల్లో నీరు చేరుతోంది. అవి మృత్యు కుహరాలుగా మారుతున్నాయి. నిండు జీవితాలను బలి తీసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈత సరదాతో నదిలోకి దిగుతున్న యువత, బాలలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రకాశం బ్యారేజీ మొదలు కనకదుర్గమ్మ వారధి దిగువ నదీ పాయల్లోకి ఈతకు దిగి కొందరు మృత్యువాత పడ్డారు. తాజాగా ఓ బాలుడు మృతి చెందాడు. తీరంలో పటిష్ఠ భద్రత చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.

ప్రమాదకరంగా మారిన కృష్ణవేణి ఘాట్ సమీపంలోని కృష్ణా నది

విషాద ఘటనలు కొన్ని.

★ న్యూరాజీవ్‌నగర్‌కు చెందిన 14 ఏళ్ల గణేష్ మణికంఠ.. అదే ప్రాంతానికి చెందిన స్నేహితులతో కలిసి ఈ నెల 24న కృష్ణవేణి ఘాట్ సమీపంలో నదిలోకి దిగాడు. ఈత కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయాడు. ఆ కుటుంబంలో అంధకారం నెలకొంది. ★ కృష్ణలంక వల్లూరి వారి వీధికి చెందిన సాయి సందీప్ (15) గతేడాది సెప్టెంబరులో స్నేహితుడితో కలిసి కృష్ణలంక పాత పోస్టాఫీసు వీధి చివర నదిలోకి ఈత నిమిత్తం దిగి మృత్యువాత పడ్డాడు. కళ్ల ముందు చలాకీగా తిరిగే కుమారుడు కానరాని లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు దుఃఖంలో మునిగిపోయారు. ★ అవనిగడ్డ ప్రాంతానికి చెందిన రేపల్లె రాజు (20) లబ్బీపేటలోని ఓ వసతి గృహంలో ఉంటూ సీఏ చదువుతున్నాడు. గతేడాది సెప్టెంబరులో స్నేహితులతో కలిసి స్నానం చేద్దామని కృష్ణలంక స్వర్ణపురి సమీపంలో కృష్ణా నదిలోకి దిగాడు. మృత్యువాత పడ్డాడు. అందివస్తాడనుకున్న కొడుకు అందనంత దూరానికి వెళ్లడంతో ఆ కుటుంబం కుంగిపోయింది.

రక్షణ చర్యలు అవసరం

★ ఈత కొట్టాలని, స్నానం చేయాలనే సరదాతో యువకులు, బాలలు బ్యారేజీ దిగువ ప్రాంతంలో నదిలోకి దిగుతున్నారు. ఈత రాక లోతైన గుంతల్లో చిక్కుకొని విగతజీవులుగా మారుతున్నారు.

★ కృష్ణవేణి ఘాట్, ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గమ్మ వారధి పరిసరాల్లో నాలుగేళ్ల వ్యవధిలో నదిలోకి దిగి 20 మందికిపైగా మృత్యువాత పడినట్లు పోలీసు గణాంకాలు చెబుతున్నాయి.

★ నదిలోకి దిగకుండా కృష్ణవేణి ఘాట్ సమీపంలో ఇటీవల ఇనుప కంచె ఏర్పాటు చేశారు. అది నాణ్యతగా లేదు. సక్రమంగా అమర్చలేదు.

★ యువకులు పెద్ద సంఖ్యలో నదీ తీరానికి వస్తున్న నేపథ్యంలో వారిని అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

★ ఘాట్ల వద్ద సీసీ కెమెరాలు అమర్చి నిరంతరం పర్యవేక్షించడమే కాకుండా పటిష్ఠమైన బారికేడింగ్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే కొంతవరకు ప్రమాదాలను అరికట్టవచ్చు.

(c) eenadu

విజయవాడ మధ్య

వంకాయలు-20/24, టమాట-15, బెండ-30, పచ్చిమిర్చి-32, కాకర-36, బీర-24/36, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజీ-18, క్యారెట్-30, దొండ-44, బంగాళాదుంప-22, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-34, దోస-26/36, సొర-8/10, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-24, అల్లం-72, మునగ-10/12, ఆకుకూరలు (కట్ట)-2.50, కంద-42, బీట్‌రూట్-26, కీరదోస-45, బీన్స్-58, క్యాప్సికమ్-60, చింతకాయలు-60, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 **(నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. -ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ.**

8న కవి సమ్మేళనం

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ వారు ఫిబ్రవరి 8న కృష్ణానదిలో బోధిసిరి పడవపై 'కృష్ణాతీరం-కవితాహారం' కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నారు. సదరు సమ్మేళన గోడపత్రికను కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశ బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ..తెలుగు సాహిత్యాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు, ముఖ్యంగా సరికొత్తగా రూపాంతరం చెందిన, చెందుతున్న నేటి నైరూప్య కవిత్వాన్ని భద్రపరిచి, ముందు తరాలకు అందించేందుకు రికార్డు చేయాల్సిన అవసరం ఉందని, లేకుంటే అది కాలగర్భంలో కలిసే ప్రమాదం ఉందన్నారు. సేవా సంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ మాట్లాడుతూ..నాటి, నేటి తరం కవుల నుంచి ఎంపిక చేసుకున్న 50 మందితో వినూత్న కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని వివరించారు.

ట్రాన్స్‌జెండర్స్‌పై వివక్ష తగదు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కృష్ణకుమారి, సత్యవతి, అపర్ణ తదితరులు

విజయవాడ సాంస్కృతికం: సమాజంలో ట్రాన్స్‌జెండర్స్‌పై వివక్ష తగదని, వారికి సమాన హక్కులు కల్పించాలని వక్తలు పేర్కొన్నారు. బుధవారం గవర్నర్‌పేటలోని బాలోత్సవ భవన్ మొదటి అంతస్తులో 'అదే ప్రేమ' పుస్తక పరిచయ సభ నిర్వహించారు. సమన్విత కోపూరి ట్రస్టు, కామ్రేడ్ జి.ఆర్.కె.పోలవరపు సాంస్కృతిక సమితి సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పి.సత్యవతి, ఆకాశవాణి పూర్వ సంచాలకురాలు ముంజులూరి కృష్ణకుమారి, పుస్తక సంపాదకురాలు అపర్ణ తోట పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. కృష్ణకుమారి మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్స్‌పై జరుగుతున్న వివక్షకు అద్దం పట్టేలా పుస్తకం ఉందన్నారు. సాహితీ సేవకులు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్స్‌ను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో మొహమ్మద్ షకీలాబేగం, శాంతిశ్రీ, కోపూరి పుష్పాదేవి తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులపై దందా

బీసెంట్ రోడ్డులో అనధికార అనుమతులతో రూ.లక్షల వసూలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

బీసెంట్‌రోడ్డులో చిరువ్యాపారులపై దందా కొనసాగుతోంది. ఇక్కడ చిన్న తోపుడు బండి పెట్టాలన్నా, కర్రకు బొమ్మలు వేలాడ తీసి అమ్ముకోవాలన్నా చోటా నాయకులకు కప్పం కట్టాల్సిందే. నాయకుల అండదండలతో చెలరేగుతున్న వీరు ముందుగా ఒక బండి పెట్టిస్తారు. దానికి అనుబంధంగా మరొకటి పెట్టిస్తారు. ఇలా ఒకటికి రెండు, రెండుకు నాలుగు బళ్లు పెరిగిపోతున్నాయి. లెనిన్‌కూడలి నుంచి ప్రారంభమైన ఈ దందా మహాత్మాగాంధీరోడ్డు వరకు కొనసాగుతోంది. ఇది ఎంతగా ఉందంటే పోలీస్ అవుట్ పోస్టులు సైతం కనిపించకుండా ఆక్రమించుకునే స్థాయికి చేరింది. ఇక బళ్లు పెట్టే విషయమై ఒక్కొక్కసారి గొడవలు జరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగే పరిస్థితి నెలకొంటోంది.

బీసెంట్‌రోడ్డులో గత ఏడాది నవంబరు 10వ తేదీ రాత్రి తోపుడు బండ్లు పెట్టే విషయమై పెద్ద గొడవ జరిగింది. ఇరువర్గాలు మోహరించి ఒకరిపై ఒకరు దాడులకు ప్రయత్నించడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఇరువర్గాలను చెదరగొట్టి గొడవకు కారణమైన 6 తోపుడు బళ్లను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీసెంట్‌రోడ్డును అన్ని పార్టీల నాయకులు వంతులు వేసుకుని పంచేసుకున్నారు. నాయకుల అండదండలతో కొంతమంది చేతుల్లోనే పదుల సంఖ్యలో బళ్లు ఉన్నాయి. ఒక్కో బండికి రూ.500 నుంచి రూ.1000 వరకు రోజు వారీ మామూలు వసూలు చేస్తారు. బండి పెట్టుకునేందుకు ప్రాంతాన్ని బట్టి రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు అడ్వాన్స్ తీసుకుంటారు. ఇలా ఒక కర్రపై వాచీలు అమ్ముకునే వ్యక్తి రోజుకు ఒక చోటా నాయకుడికి రూ.500 కడుతున్నారు.

లెనిన్‌సెంటరులో పోలీస్ ఔట్ పోస్టు కనిపించకుండా అడ్డుగా బండ్లు..

గుర్తింపు కార్డుల జారీ ఎప్పుడో?

నగరంలో తోపుడు బళ్లపై వ్యాపారం చేయాలంటే గుర్తింపు కార్డు ఉండాలని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో హాకర్ల సర్వే కూడా జరిగింది. అయితే గుర్తింపు కార్డుల పంపిణీ జరగలేదు. నగరాన్ని జోన్లుగా విభజించి ఆయా ప్రాంతాల్లోనే వ్యాపారాలు చేసుకునేలా అనుమతులు ఇస్తామని ప్రకటించారు. ఇది అమల్లోకి రావడం లేదు. రోజువారీ వ్యాపారాలు చేసుకునే అసలైన వారిని గుర్తించి వారి పేరునే గుర్తింపు కార్డు ఇస్తే నాయకుల అండదండలతో చెలరేగే వారికి చెక్ పెట్టవచ్చుని అంటున్నారు. ఇప్పటికే వన్‌టౌన్ ప్రాంతంలో రోడ్డును ఆక్రమించుకున్న చిరు వ్యాపారులను కట్టడి చేసిన ట్రాఫిక్ పోలీసులు ఈ ప్రాంతంలో కూడా ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

18న నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం

భవానీపురం, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశాలను ఫిబ్రవరి 18వ తేదీన నిర్వహించనున్నామని మేయర్ రాయన భాగ్యలక్ష్మి తెలిపారు. ఈనేపథ్యంలో కౌన్సిల్ ఎజెండా, ప్రశ్నావళిని కార్యదర్శి విభాగం అధికారులు సిద్ధం చేస్తున్నారు.

హిందూ, ముస్లింల ఐక్యతకు కృషి

గాంధీనగర్, న్యూస్‌టుడే: హిందూ, ముస్లింల ఐక్యత కోసం కృషి చేయాలని జయహో సంస్థ అధ్యక్షురాలు సత్యవతి కోరారు. జైభారత్ మూమెంట్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇతర మతాలను గౌరవిస్తూ సోదరభావంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు తోలేటి శ్రీకాంత్, పి.శ్రీనివాస్, మరీదు ప్రసాద్, చంద్రశేఖర్, ఎల్.ప్రసాద్, ఎస్.కె.బాషా, ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ లక్ష్మీశకు వినతిపత్రం అందజేస్తున్న యశస్వి, చిత్రంలో సామినేని ఉదయభాను తదితరులు

సమస్యల పరిష్కారానికి వినతి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తూర్పు కాపులకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టర్ జి.లక్ష్మీశకు తూర్పు కాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పాలవలస యశస్విని బుధవారం వినతిపత్రం సమర్పించారు. కార్పొరేషన్ నిధులు, ఓబీసీ, తూర్పు కాపు విద్యార్థుల సమస్యలు తదితరాలపై కలెక్టర్‌తో చర్చించారు. జనసేన జిల్లా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, తూర్పు కాపు జిల్లా అధ్యక్షుడు కొన శ్రీహరి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ బీసీ నేత ఇప్పిలి రామ్మోహన్‌రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వర్సిటీ క్రికెట్ జట్టుకు ఎంపిక

విద్యార్థులతో ప్రిన్సిపల్ ఏడుకొండలరావు, పీడీ రాము తదితరులు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు మైసూర్ జేఎస్ఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ పోటీలకు వెళ్లే వర్సిటీ జట్టులో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు నితిన్, పి.చరణ్, ప్రజాపతి చోటు సంపాదించారని ప్రిన్సిపల్ ఏడుకొండలరావు తెలిపారు. బుధవారం పీడీ రాము తదితరులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

ఉన్నత లక్ష్యాలు విజయానికి పునాది

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవడమే విజయానికి పునాది అని వ్యక్తిత్వ వికాస నిపుణులు అన్నపురెడ్డి కోటిరెడ్డి అన్నారు. కొత్తపేట, కేబీఎన్ జూనియర్ కళాశాలలో బుధవారం లక్ష్య-2026 సదస్సు నిర్వహించారు. ప్రతి వ్యక్తి తనలోని శక్తి సామర్థ్యాలను గుర్తించి విశ్వసించినప్పుడే విజయం దిశగా సాగవచ్చన్నారు. అపజయం వచ్చినప్పుడు కుంగిపోకుండా ఉండాలన్నారు. ప్రతి అపజయం విజయానికి తొలి మెట్టుగా నిలుస్తుందని చెప్పారు. సదస్సులో లయన్స్ క్లబ్ ఆఫ్ బెజవాడ అధ్యక్షులు కోటేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నాటకరంగ అభివృద్ధికి కృషి చేద్దాం

విజయవాడ సాంస్కృతికం: నాటక రంగం అభివృద్ధికి ప్రతి కళాకారుడు కృషి చేయాలని ఆంధ్ర నాటక కళాసమితి గౌరవాధ్యక్షుడు కామినేని పట్టాభిరామయ్య అన్నారు. తపస్వి కల్చరల్ ఆర్ట్స్, ఆంధ్రనాటక కళాసమితి, డాక్టర్ నందమూరి తారకరామారావు కళాపరిషత్, కొడాలి బ్రదర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏపీ సృజనాత్మక సమితి సౌజన్యంతో చివరిరోజు బుధవారం నిర్వహిచిన తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాలు వాస్తవ సంఘటనలకు అద్దం పట్టాయి. గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో తొలుత చింతలపూడి శ్రీప్రణవి కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. అనంతరం వై.భాస్కరరావు రచించిన, గంగోత్రి సాయి దర్శకత్వం వహించిన 'దేవుణ్ణి చూశా' నాటికను అరవింద ఆర్ట్స్ తాడేపల్లి బృందం ప్రదర్శించింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎల్.ఆర్.కృష్ణబాబును 'తపస్వి' కళాసేవ పురస్కారంతో సత్కరించారు. రెండో నాటికగా పోలుదాసు శ్రీనివాసరావు రచించి, దర్శకత్వం వహించిన 'నిశి' నాటికను వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ బృందం ప్రదర్శించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టాభిరామయ్య మాట్లాడుతూ ప్రేక్షకుల ఆదరణ పొందాలంటే కళాకారులు ఎంతగానో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తపస్వి కల్చరల్ ఆర్ట్స్ అధ్యక్షుడు వేముల హజరత్తయ్యగుప్తా, గౌరవాధ్యక్షుడు వేమూరి నాగేశ్వర శర్మ, వ్యవస్థాపకుడు సూర్యదేవర జగన్నాథరావు, కోశాధికారి బాయన శ్రీనివాసరావు, ఆంధ్ర నాటకకళాసమితి అధ్యక్షుడు నన్నపనేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణబాబును సత్కరిస్తున్న పట్టాభిరామయ్య, గుప్తా, నాగేశ్వరరావు, జగన్నాథరావు తదితరులు

స్వర్ణకార గోల్డ్ క్లస్టర్ పరిశీలన


పార్వతమ్మను సన్మానించిన ధనాలకోట శ్రీనివాసరావు తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: స్వర్ణకారులకు ఉపయోగపడే గోల్డ్ క్లస్టర్ విజయవాడలో అందుబాటులో ఉండటం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ కమ్మరి పార్వతమ్మ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం గవర్నర్‌పేటలోని స్వర్ణకార గోల్డ్ క్లస్టర్ విశ్వకర్మ గోల్డ్‌స్మిత్ లిమిటెడ్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బంగారు నగల తయారీ, స్వర్ణకారులకు అందిస్తున్న శిక్షణ, బంగారునగల హాల్‌మార్కింగ్ తదితర అంశాలను పరిశీలించారు. విజయవాడ స్వర్ణకారులు దేశంలోనే మొట్టమొదటి స్వర్ణకార క్లస్టర్ సాధించటంపై హర్షం వెలిబుచ్చారు. రాష్ట్రంలోని విశ్వ బ్రహ్మణులకు కావాల్సిన అన్ని రకాల క్లస్టర్లు ఏర్పాటును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పార్వతమ్మను సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఛైర్మన్ ధనాలకోట శ్రీనివాసరావు, జవ్వాది కూర్మాచారి, తునికిపాటి శివ, కడారి వెంకటేశ్వరరావు, తాడికొండ రంగబాబు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

వీధి వ్యాపారులకు సూచనలిస్తున్న సీఐ గుణరామ్, ట్రాఫిక్ పోలీసులు, తదితరులు

విజయవాడ వన్‌టౌన్: ట్యాక్టికల్ అర్బనిజంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించామని, వీధి వ్యాపారులకు చట్టంపై అవగాహన కల్పించామని ట్రాఫిక్ సీఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. పాతబస్తీలోని కేఆర్ మార్కెట్, భావన్నారాయణ వీధి, తదితర ప్రాంతాలలో 1వ పట్టణ పోలీసుస్టేషన్ సీఐ గుణరామ్‌తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని తొలగించి కౌన్సెలింగ్ ఇచ్చారు. మరోమారు ఆక్రమణలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటించకుంటే ఉద్యమం

మాట్లాడుతున్న లక్ష్మణరావు, పక్కన రామన్న, కృష్ణ తదితరులు

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15లోగా జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు ఉద్ధృతం చేస్తామని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్ విడుదలను కాంక్షిస్తూ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బాలోత్సవ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీ పోస్టులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టి మాట్లాడుతూ ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామంటూ ఇచ్చిన హామీ అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొడ్డిదారిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పోస్టులు భర్తీ చేస్తూ యువతకు అన్యాయం చేస్తున్నాయన్నారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు మాదిరిగా వయోపరిమితి సడలింపు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో పదివేలకు పైగా కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు హోంమంత్రి ఇటీవల ప్రకటించారని..కానీ నోటిఫికేషన్ ఎప్పుడు ఇచ్చేది ప్రకటించలేదన్నారు. సూపర్-6 హామీల్లో భాగమైన నిరుద్యోగ భృతిని ప్రభుత్వం అమలు జరపాలన్నారు. ఫిబ్రవరి 5 నుంచి 15 వరకు అన్ని జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి, 15 నుంచి 20 వరకు అన్ని కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఫిబ్రవరి 25న చలో విజయవాడ నిర్వహిస్తామన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు ఎబేటి రామచంద్ర, నాగార్జున, శంకర్, జగన్నాథరావు, సరళ, నాగబాబు, అజయ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో 'అమృత్' పనులు పూర్తి

పనులు పరిశీలిస్తున్న గోవింద సత్యనారాయణ, డైరెక్టర్లు, అధికారులు

భవానీపురం, న్యూస్‌టుడే: అమృత్ నిధులతో విజయవాడ నగరంలో జరుగుతున్న పనులను ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీయూఎఫ్ఐడీసీ) ఛైర్మన్ పీలా గోవిందసత్యనారాయణ, డైరెక్టర్లు బుధవారం పరిశీలించారు. రామలింగేశ్వరనగర్, రాజీవ్‌నగర్, కండ్రిక, తదితర ప్రాంతాల్లో అమృత్ పథకం కింద పనులను చేపడుతున్నారు. పీల గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలోని రామలింగేశ్వరనగర్‌లో 10ఎంఎల్‌డీ ఎస్‌టీపీ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కండ్రికలోని రాజీవ్‌నగర్ కట్ట రోడ్డు, రాధానగర్‌లో రహదారి, కల్వర్టు నిర్మాణ పనులను చేస్తున్నట్లు వెల్లడించారు. అమృత్ పనులను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పనుల నిర్మాణంపై సంతృప్తి వ్యక్తం చేశారు. డైరెక్టర్లు చందన స్రవంతి, మార్కండేయబాబు, చీఫ్ ఇంజినీరు పి.సత్యకుమారి, నగరపాలక సంస్థ ఈఈ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల చదువుకు చేయూతకే ప్రదర్శన

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఫిక్కీ ఫ్లో విజయవాడ ఛాప్టర్ ఛైర్‌పర్సన్ అమ్రిత కుమార్ తదితరులు

లబ్బీపేట(విజయవాడ సిటీ) : కృష్ణలంక మెట్ల బజారులో నివసించే 120 మంది పేద పిల్లల చదువుకు విరాళంగా ఇచ్చేందుకు ఈ నెల 31న ఎంజీ రోడ్డులోని వివంత హోటల్లో వర్ణిక ఫిక్కీ ఫ్లో బజార్ పేరుతో బంగారు, వజ్రాభరణాలు, వస్త్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు విజయవాడ చాప్టర్ ఛైర్‌పర్సన్ అమ్రిత కుమార్ తెలిపారు. ప్రదర్శన గోడప్రతులను ఎంజీ రోడ్డులోని వివంత హోటల్లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 31, ఫిబ్రవరి 1 తేదీల్లో నిర్వహించే ప్రదర్శనలో 32 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వాటిని కొనుగోలు చేసి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఫిక్కీ ఫ్లో విజయవాడ ఛాప్టర్ సీనియర్ ఛైర్‌పర్సన్ సుప్రియ మలినేని, దీప్తి చలసాని, కోశాధికారి దేవినేని తులజా భవాని, దుర్గా సౌజన్య పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గవర్నర్‌పేట: పాత ప్రభుత్వాసుపత్రిరోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి (40) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. రోడ్డు మీద వ్యక్తి పడి ఉండగా స్థానిక వీఆర్వో షేక్ మస్తాన్‌కు స్థానికులు సమాచారం అందించారు. ఆయన వచ్చి చూసి వ్యక్తి చనిపోయినట్లుగా నిర్ధారించి గవర్నర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహితను బెదిరిస్తున్న యువకుడిపై కేసు

భవానీపురం: మహిళ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరిస్తున్న యువకుడిపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి...భవానీపురం ఊర్మిళానగర్ ప్రాంతంలో మహిళ(24) కుటుంబ సభ్యులతో కలిసి ఉంటోంది. ఆరేళ్ల క్రితం ఆమెకు వివాహమైంది. ఆరు నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో గుంటూరుకు చెందిన సాయితో పరిచయం ఏర్పడింది. కొన్ని రోజుల క్రితం సాయితో కలిసి ఆమె బైటకు వెళ్లిన సమయంలో ఫొటోలు తీశాడు. ఆ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానంటూ సాయి బెదిరిస్తున్నాడు. ఈనెల 28న ఆమె భర్త వాట్సప్‌కు ఫొటోలను సాయి పంపాడు. దీంతో మహిళ భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదాలు 50 శాతం తగ్గించేందుకు చర్యలు

మాట్లాడుతున్న మోహన్

సూచనలు చేస్తున్న మహమ్మద్ అలీ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో రహదారి ప్రమాదాలను 50 శాతం తగ్గించాలనే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎ.మోహన్ తెలిపారు. బెంజ్ సర్కిల్ సమీపంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో అధ్యక్షుడు నాగుమోతు రాజా ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో సదస్సు నిర్వహించారు. మోహన్ మాట్లాడుతూ... రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు కేసుల భయంతో వెనుకడుగు వేయకుండా.. మానవతా దృక్పథంతో గాయపడిన వారికి సాయం చేయాలని సూచించారు. సంయుక్త రవాణా కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు, జాతీయ రహదారుల అథారిటీ పీడీ ఎం.విద్యాసాగర్, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జోన్ 2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం, ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

మాచవరం: ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో బుధవారం కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అలీ ముఖ్యవక్తగా విచ్చేసి.. రోడ్డు భద్రత నియమ నిబంధనలు, భద్రతా మార్గదర్శకాలను విద్యార్థులకు వివరించారు. రోడ్డు నిబంధనలు పాటించకున్నా.. హెల్మెట్ ధరించకున్నా..ప్రమాదాలు కొని తెచ్చుకున్నట్లేనని హితవు పలికారు. రిసోర్స్‌పర్సన్ దుర్గాప్రసాద్.. రోడ్డు భద్రత నియమ నిబంధనలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎస్ఐ త్రిమూర్తులు మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు పద్మనాభం, ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త, కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి కె.రమేష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

'రాజకీయ కక్షతోనే పనులు అడ్డుకున్నారు'

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యాధరపురం చెరువు సెంటర్ కొండపైన ఉన్న రిజర్వాయర్‌కు మరమ్మతు పనులను మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి రాజకీయ కక్షతో అడ్డుకున్నారని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి పేర్కొన్నారు. రిజర్వాయర్‌ను కార్పొరేటర్ రత్నకుమారి బుధవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రిజర్వాయర్ శిథిలావస్థకు చేరిందని, మరమ్మతులు చేయించాలని రెండేళ్లుగా కోరుతున్నా పట్టించుకోవటం లేదన్నారు. స్టాండింగ్ కమిటీ తీసుకోవాల్సిన నిర్ణయాలను మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తన ఇంట్లో ఉండి తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే తాము తెదేపాలో చేరామన్నారు.

ప్రకటన నా క్లయింటు UCO Bank, Main Branch, rep by its Branch Manager, Eluru Road, Vijayawada వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా.. M/s. Manikanta Constructions, rep by its Managing Partner, Meesala Chandra Rao and partner Meesala Sudhista అను వారు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని తనఖా ఉంచి షెడ్యూలు ఆస్తిలో కన్‌స్ట్రక్షన్ చేయుటకుగాను లోను కొరకు నా క్లయింటు బ్యాంకు వారిని సంప్రదించియున్నారు. సదరు పై తెలిపిన Firm వారు తెలియచేసినది ఏమనగా దేవినేని వెంకట సీతారామాంజనేయులు గారికి వారి మేనత్త గారు విజయవాడ రిజిస్ట్రారు ఆఫీసునందు రిజిస్టరు అయిన దఖలు దస్తావేజు నెం. 1646/1963, Dt. 7/5/63, ద్వారా Ac. 1.00 సెంట్లు భూమి దఖలు పరచినారని మరియు వారు సర్వ హక్కులతో అనుభవిస్తూ ది. 5/12/2008 తేదీన ఇంటెస్టేటుగా మరణించగా వారి వారసులు అయిన దేవినేని సీతాకుమారి మరియు వారి సంతతి సదరు Ac. 1.00 సెంట్లు భూమిని ప్లాట్లుగా విభజించి ప్లాటు నెం.2గా గల దిగువ షెడ్యూలు ఆస్తిని M/s. Manikanta Construction వారికి అమ్మి రిజిస్టరు క్రయ దస్తావేజు నెం. 7908/2025 వ్రాసియున్నారని తెలిపియున్నారు. కావున నా క్లయింటు బ్యాంకు వారు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని తనఖా చేసుకొని ఋణమును మంజూరు చేయుటలో ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములుగాని, క్లయిమ్‌లుగాని తగాదాలు గాని మరియు కోర్టు జప్తులు గాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో రిజిస్టరు పోస్టు విత్ అకనాలెడ్జ్‌మెంటు ద్వారా తెలియచేయగలరు. లేనియెడల తదుపరి వచ్చు క్లయిమ్‌లు నా క్లయింటు బ్యాంకును బైండు చేయజాలవని తెలియపరచడమైనది.
షెడ్యూలు: లోగడ కృష్ణా జిల్లా, ప్రస్తుతం యన్.టి.ఆర్. జిల్లా విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో విజయవాడ గుణదలలో గల ఆస్తికి గ్రామ రీ సర్వే నెం. 132/2B, ప్లాటు నెం. 2 దాఖలా **హద్దులు: తూర్పు:** మాతాలాకు ఆస్తి, **దక్షిణం:** వెల్లంకి సుబ్రమణ్యం గారి ఆస్తి, **పడమర:** దేవిరెడ్డి ఆదినారాయణరెడ్డి గారి ఆస్తి, **ఉత్తరం:** 33 అడుగుల వెడల్పు గల రోడ్డు. ఈ నాలుగు హద్దుల మధ్య చ॥గ॥ 180.0 లేక చ॥మీ॥ 150.50 స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము అందలి ఈజ్‌మెంట్ హక్కులతో సహా.
V. RAJA SURESH, M.Com., LLB, Advocate, # 41-18-53, Tirumala Rao Street, Krishnalanka, Vijayawada-520 013. Cell: 93962 21022

లయోల విద్యార్థికి అరుదైన గౌరవం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ, మైజీవోవీ వేదిక సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి వ్యాస రచన పోటీలో ఆంధ్రా లయోల కళాశాల విద్యార్థి నల్లిబోయిన అనంత రాయుడు పాల్గొన్నాడు. దేశ వ్యాప్తంగా 30 వేల మంది విద్యార్థులతో వాగ్దాలో నిర్వహించిన 'మాతరం' పోటీకి హాజరయ్యాడు. ఫలితంగా ఇటీవల గణతంత్ర దినోత్సవంలో పాల్గొనడానికి అధికారికంగా ఆహ్వానం అందగా.. వెళ్లివచ్చాడు. ఈ మేరకు బుధవారం కళాశాలలో ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్, విభాగాధిపతి పూర్ణిమ, అధ్యాపకులు అతన్ని అభినందించారు.

మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

పటమట, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీలో పలు ఉత్పత్తుల తయారీపై బుధవారం శిక్షణ ప్రారంభమైంది. ఎంపీ శివనాథ్ సారథ్యంలో కేశినేని ఫౌండేషన్, ఎన్ఐఆర్‌డీ సంయుక్త ఆధ్వర్యంలో పంపిన పదో బ్యాచ్ మహిళలకు ఐదు రోజుల పాటు శిక్షణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

సినిమాలు

నారీ నారీ నడుమ మురారి: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణ కాంప్లెక్స్(గవర్నర్‌పేట), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) **అనగనగా ఒకరాజు:** అలంకార్, జీ-3(రాజ్-యువరాజ్), జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాం ప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) **భర్త మహాశయులకు విజ్ఞప్తి:** జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాం ప్లెక్స్(గవర్నర్‌పేట), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) **మన శంకరవరప్రసాద్‌గారు:** అలంకార్, జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), నవరంగ్, స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు) **ది రాజాసాబ్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు)

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

విజయవాడలో
డైరెక్ట్ వీవర్స్ ఎగ్జిబిషన్ & అమ్మకం
KANCHIPURAM
A.G. BABU SAH
SILK CLOTH MERCHANT
శ్రీ శేష సాయి కళ్యాణ వేదిక, బందర్ రోడ్,
Near Benz Circle,
ఆచార్య రంగా నగర్, విజయవాడ.
జనవరి 30, 31 & ఫిబ్రవరి 1, 2వ తేదీలలో
Timings: 11.00 AM to 7.00 PM
No Exchange - No Returns

(c) eenadu

మకరందం

makarandam@eenadu.in



గురువారం శిరిడీ సాయి భక్తులకు విశేషమైన రోజు. అర్చన, హారతి, అన్నదానాలతో ప్రతి గురువారం బాబా మందిరాలు కళకళలాడతాయి. మరణం శరీరానికే కానీ ఆత్మకు కాదని సద్గురుసాయి నిరూపించినట్లయ్యింది. భౌతికంగా తాను ఈ లోకాన్ని వీడినా.. నిరంతరం భక్తులపై తన అనుగ్రహాన్ని వర్షిస్తూనే ఉంటానని అభయమిచ్చారు సాయి. ఎందరెందరో భక్తులు తమకు బాబా దర్శనమైందని, ఆ సాయినాథుడు ప్రశాంత చిత్తాన్ని ప్రసాదించాడని చెబుతుంటారు.

దైవం.. మానుష రూపంలో!

కర్మ, భక్తి, జ్ఞాన యోగాల సమన్వయం సద్గురు సాయినాథుడు. నిరాడంబరత, మానవీయత, శ్రద్ధ, సహనాలు పరమ ఆదర్శాలని ఆచరించి చూపిన ఆధ్యాత్మిక పురుషుడు. 'దైవం మానుష రూపేణ..' అని అశేష భక్తజనుల ఆరాధనలు అందుకున్న మహనీయుడు. మతాలకు అతీతమైన వారి బోధనలు ఎప్పటికీ అనుసరణీయమే. శిరిడీలో భౌతికంగా దాదాపు అరవై ఏళ్ల తన మాహాత్మ్యాన్ని ప్రదర్శించిన బాబా 1918లో తనువు చాలించారు. మృత్యువు మహోన్నతం, పర్వదినంతో సమానమని నిరూపించారాయన. వారు ఈ లోకాన్ని విడిచిన రోజును సమాధి మహోత్సవంగా జరపడం ఆనవాయితీ.

అజ్ఞానమే పెద్ద జబ్బు..

శిరిడీ సాయి ప్రబోధాలు పారలౌకిక జీవితానికే కాదు, లౌకిక జీవనానికి కూడా మార్గదర్శకాలు. 'జీవితం దుఃఖమయం కావటానికి అజ్ఞానమే కారణం, జ్ఞానం కొరవడటం పెద్ద జబ్బు'- అనేవారు. 'వ్యాధి శరీరాన్నే బాధపెడుతుంది. అజ్ఞానం జీవితాన్నే నాశనం చేస్తుంది' అని హెచ్చరించేవారు. అందుకే వ్యాధులు తగ్గించమని అడిగే భక్తులను ప్రోత్సహించకపోయేవారు. బాధలను ధైర్యంగా ఓర్చుకోవడం అలవాటు చేసుకోవాలనేవారు. ఒకరోజు విజయానందస్వామి అనే సాధువు తమిళనాడు నుంచి మానససరోవరానికి వెళ్తూ బాబా దర్శనార్థమై శిరిడీ వచ్చారు. అతను కుటుంబం గురించే ఆలోచించటం చూసి 'ఇంటిపై ఇంత మమకారముంటే ఎలా సన్యసించావు? వసతి గృహంలో ద్వారాలు గట్టిగా బిగించు. ఓర్పుతో, జాగ్రత్తగా నిరీక్షించు. దొంగలు సర్వం దోచుకుపోతారు. ధనం, శరీరం అశాశ్వతాలని గుర్తుంచుకో. సుఖాపేక్షను వదిలిపెట్టు. భాగవతం శ్రద్ధగా పారాయణం చేయి. సత్ఫలితాలను పొందుతావు' అని ఉపదేశించారు. ఆ ఉపదేశాలను పాటించి ఆధ్యాత్మిక సాధనలను కొనసాగించిన సాధువు.. మూడురోజుల్లో బాబా చెంతనే ప్రాణాలు విడిచారు. విజయానందతో బాబా చెప్పిన వసతిగృహం మరేదో కాదు, నశించిపోయే ఈ శరీరమే! యమదూతలే దొంగలు. ఆయన మూయమన్న ద్వారాలు ఇంద్రియాలు. భాగవత పారాయణం ద్వారా భగవంతునిపై మనసు నిలిపి, శరీరాన్ని విడవమని నర్మగర్భంగా చెప్పారు సాయిబాబా. ఆయా సందర్భాల్లో భగవద్గీత, రామాయణ, భారత, భాగవతాలను ప్రబోధించేవారు.

అమిత ఆకర్షణ శక్తి..

శిరిడీసాయి తన హృదయలాలిత్యంతో, అవ్యాజమైన ప్రేమతో, అంతులేని కారుణ్యంతో ఆబాలగోపాలాన్నీ అక్కున చేర్చుకున్నారు. ఓ సందర్భంలో బాధాతప్తుడైన భక్తుడితో 'నా దృష్టి ఎవరి మీద పడుతుందో.. వారు ఎక్కడున్నా సరే.. పిచ్చుక కాలికి దారం కట్టి లాక్కున్నట్టుగా నా వద్దకు చేర్చుకుంటాను. కాపాడమంటూ చేతులు చాపితే.. రాత్రింబవళ్లు మీ చెంతనే ఉంటాను. మీ హృదయమే నా నివాసస్థలం' అన్నారు. నిర్మలమైన మనసు, ఆడంబరాలు లేకపోవడం ఆధ్యాత్మిక జీవనానికి అత్యంత ఆవశ్యకమని తెలియజెప్పేవారాయన. అలాగే సహనం, వినయం, ప్రేమ కలిగినవారే లౌకికంగానైనా, పారలౌకికంగా నైనా పురోగతిని సాధించగలరని హితవు పలికేవారు సాయిబాబా.

వాటిని అర్పిస్తేనే ఆత్మజ్ఞానం..

ఒక శ్రీమంతుడు శిరిడీ వచ్చి ఆత్మజ్ఞానం ప్రబోధించమని అడిగాడు. సాయి అతనితో మాట్లాడుతూనే.. అప్పుగా 5 రూపాయలు తీసుకురమ్మని తన సేవకుడిని ఊళ్లోకి పంపారు. అతడొచ్చి అప్పు లభించలేదని చెప్పాడు. ఆ తతంగమంతా చూసి కూడా శ్రీమంతుడు స్పందించలేదు, తన వద్దనున్న ధనాన్ని బయటకు తీయలేదు. పైగా 'బాబా! నేను వెళ్లాలి. దయచేసి జ్ఞానభిక్షను ప్రసాదించండి' అని తొందర పెట్టసాగాడు. బదులుగా సాయి- 'నేను బోధిస్తూనే ఉన్నాను. కానీ నువ్వు అర్థం చేసుకోవడం లేదు. ఆత్మజ్ఞానం పొందాలంటే పంచప్రాణాలు, జ్ఞానేంద్రియాలు, మనసు, బుద్ధి, అహంకారం- వీటన్నింటినీ భగవంతుడికి అర్పించాలి. అదెంతో కష్టం. నీ వద్ద నేను చెప్పిన దాని కంటే యాభై రెట్ల పైకం ఉంది. కానీ నేను ఫకీరుని కనుక.. నీకు అప్పుగా ఇవ్వబుద్ధి కాలేదు. డబ్బే నీకు సర్వస్వం. దానిపై మోహం నశిస్తే గానీ జ్ఞానం కలగదు' అని వివరించారు. 'అశాశ్వతమైన ధనాన్ని ఇంకొకరికి ఇవ్వటానికే అర్హత ఉందో లేదో చూస్తారే! మరి శాశ్వతమైన ఆత్మజ్ఞానం ప్రసాదించాలంటే ఎదుటివారికి అర్హత ఉందో లేదో ఆలోచించకూడదా?' అని ఎదురుప్రశ్న వేశారు.

కోరికలు తీరాకే..

భక్తుడు ప్రాథమిక దశలో భగవంతుణ్ణి ధర్మబద్ధమైన ప్రాపంచిక కోర్కెల్ని కోరటంలో తప్పులేదనేవారు సాయిబాబా. శిరిడీకి వచ్చిన ఓ గృహస్థ భక్తుడు కష్టాలు ఏకరువు పెడుతూ, ఆ బాధల నుంచి తనను బయటపడేయమని ప్రార్థించాడు. అక్కడే ఉన్న సాయి సేవకుడు బాబాని అలాంటి కోర్కెలు కోరవద్దని సూచించాడు. అప్పుడు బాబా 'అలా అనకు. నా వద్దకు మొదట అందరూ కోరికలతోనే వస్తారు. కష్టాలు తీరి జీవితంలో ఓ స్థాయికి వచ్చాక.. నన్ను అనుసరిస్తారు' అన్నారు. ఆ భక్తుడి కష్టాలు త్వరలోనే తీరతాయని అభయమిచ్చారు. ప్రాపంచిక జీవితంలో సంతృప్తి చెందాక, ఆధ్యాత్మిక సాధన వైపు మరలాలని అన్యాపదేశంగా ఉపదేశించారు.

స్వధర్మాచరణ.. సద్గురు సేవ

పుస్తకాలు చదివినంతలో లాభం లేదని, ఆ జ్ఞానాన్ని జీవితానికి అన్వయించుకుని ఆచరించినప్పుడే సార్థకత చేకూరుతుందని సాయి తరచూ చెబుతుండేవారు. అలాగే 'స్వధర్మాన్ని విడిచిపెట్టిన వారి ఆధ్యాత్మిక సాధనలు ఫలించవు' అనేవారు. తన వద్దకు వచ్చిన ఓ గృహస్థ భక్తుడితో 'కేవలం గ్రంథ పాండిత్యం వ్యర్థం. స్వధర్మాన్ని ఆచరిస్తూ, గురువుపై విశ్వాసంతో, ఆయన బోధనల్ని అనుసరించినప్పుడే ఆధ్యాత్మిక పురోగతి' అన్నారు. గురుకటాక్షం, అనుభవజ్ఞానం కలిగినవారే ఆ మార్గంలో సాగగలరని ఉద్ఘాటించారు.

– బి.సైదులు

గద్దకు నమస్కరించిన సాధువు!

ఒక గద్ద ముక్కున చేపను కరచుకొని ఎగిరిపోతోంది. అది చూసిన అనేక కాకులు గద్ద వెంటబడి అరుస్తూ, ముక్కులతో పొడుస్తూ.. చేపను లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అది చెట్టు చుట్టూ తిరుగుతూనే ఉంది. కాకులు దాన్ని తరుముతూనే ఉన్నాయి. ఆ బాధ పడలేక విసిగిపోయిన గద్ద ముక్కున ఉన్న చేపను నేల మీదికి జారవిడిచింది. అది చూసిన మరో గద్ద వెంటనే ఆ చేపను అందుకుని వాయువేగంతో చెట్టుకొమ్మపై చేరింది. అందాకా మొదటి గద్దను వెంబడించిన కాకులు ఇప్పుడు రెండో గద్దను వెంటాడాయి. ఇక మొదటి గద్ద ఏ భయమూ, బాధా, అలజడీ, ఆందోళనా లేకుండా నిశ్చింతగా కొమ్మ మీద వాలి, శాంతంగా చూస్తోంది. ఆ చెట్టు కిందే ఉండి.. ఈ తతంగమంతా చూస్తున్న సాధువు చిరునవ్వు చిందించాడు. 'ఇప్పుడు నీ ముఖంలో ఎంత ప్రశాంతత పక్షిరాజా! నువ్వే నా గురువు. ఐహిక విషయాల పట్ల వ్యామోహం అనే భారాన్ని విడిచిపెట్టనంత వరకూ మనిషికి శాంతి, సౌఖ్యం ఉండదు. సంసార బాధల నుంచి విముక్తి లభించదు. ఆందోళనే తప్ప ఆనందం అనుభూతికి రాదు- అని బోధించావు. ఇంతకంటే తత్వజ్ఞానం ఇంకేముంటుంది?!' అంటూ ఖగరాజుకు చేతులెత్తి నమస్కరించాడు.

యుద్ధం ఎవరితో?

అనునిత్యం అనేక విషయాల గురించి మనం యుద్ధం చేస్తుంటాం. భక్తుడైన పౌలు చెప్పినట్లు.. జీవితాన్ని పాడుచేసే వ్యతిరేక శక్తులతోనే పోరాడాలి. మన శత్రువైన సాతానుతో చేసే యుద్ధంలో ఆయుధాలు కనిపించవు. మనల్ని కాపాడేందుకు ఏసుక్రీస్తు మానవరూపంలో జన్మించాడు. కంటికి కనిపించని ఆయుధాలతో పోరాడాడు. మనం కూడా ఆ స్ఫూర్తిని పొందాలి. మానవత్వం మరచి రాక్షస కృత్యాలు సాగిస్తున్న వారిపై పోరాటం సాగించాలి. ఏసును విశ్వసించినప్పుడు మన శక్తియుక్తులకు తోడు ఆయన అనుగ్రహం లభిస్తుంది. అలా దేవుడు కరుణించిన కొన్ని ఉదంతాలు...

జెరుబ్బాబెల్ అనే భక్తుడికి పర్వతం అడ్డు వచ్చింది. అప్పుడతడు దేవుని సహాయం కోరగా.. ఆ పెద్ద పర్వతం కాస్తా చదునుభూమిగా మారిపోయింది. (జెకర్యా 4:7) జెరుబ్బాబెలును అడ్డగించేందుకు వచ్చిన శత్రువులు పర్వతం లేకపోవడం చూసి ఆశ్చర్యపోయారు. దైవశక్తి తోడైనప్పుడు అనుకున్నవి నెరవేరతాయి. కాబట్టి ఆందోళనకు గురైనప్పుడు ఏసును ప్రార్థించాలి.

గిద్యోను అనే భక్తుడు రాజుగా ఉన్నప్పుడు.. సైన్యాన్ని వెంటబెట్టుకుని యుద్ధభూమికి వెళ్లాడు. ఎదురుగా ఉన్న మహాసైన్యాన్ని చూసేసరికి తమ సేన చిన్న గొర్రెల మందగా కనిపించింది. దేవుడి వాగ్దానాన్ని గుర్తు చేసుకుని.. ఆ మహా సైన్యాన్ని ఎదిరించాడు, విజయం పొందాడు. (న్యాయాధిపతులు 7:16)

యెహోషాపాతు యుద్ధభూమికి వెళ్లినప్పుడు 'నువ్వు పోరాడాల్సిన అవసరం లేదు. కేవలం నిలబడు! యుద్ధం చేసేది నేనే' అన్నాడు దేవుడు. రాజైన యెహోషాపాతుతో పాటు యూదా యెరూషలేం ప్రజలు కూడా దేవునికి హృదయపూర్వకంగా నమస్కరించారు. ఆ యుద్ధంలో వాళ్లు విజయం సాధించారు.

క్రీస్తువాణి

ఫరో ఇశ్రాయేలీయులను సంహరిద్దామని.. ఐగుప్తీయులతో కలిసి బయల్దేరాడు. ఎర్రసముద్రం వద్దకు వెళ్లాక.. ఇక ముందుకు సాగలేకపోయారు. తమ పనైపోయిందని ఇశ్రాయేలీయులు నిరుత్సాహం చెందినప్పుడు.. దేవుడు 'మీరు నిలబడి చూస్తుండండి. ఈ ఐగుప్తీయులు ఇక మళ్లీ మీకు కనిపించరు' అన్నాడు. దైవాజ్ఞ ప్రకారం సముద్రం రెండు పాయలుగా చీలింది. దైవప్రజలైన ఇశ్రాయేలీయులకు దారి ఇచ్చింది. వారు ఆ సముద్రంలో పొడినేల మీద నడిచి.. ముందుకు సాగారు. వారిని ఐగుప్తీయులు తరుముతూ అనుసరించారు. ఇశ్రాయేలీయులు సముద్రం దాటేశారు. ఐగుప్తీయులు సముద్రం మధ్యలో ఉన్నప్పుడు దారి మూసుకుపోయింది. ఫరోతో సహా అందరూ సముద్రంలో జలసమాధి అయ్యారు. మనం సన్మార్గాన్ని అనుసరిస్తే.. దైవం శక్తి సామర్థ్యాలను అందిస్తుంది. అలా ప్రేమ, భక్తి అనే ఆయుధాలతో జీవన సమరంలో పోరాడి విజయం పొందుదాం.

– మర్రి ఎ.బాబ్జి

అల్లాహ్ క్షమాపణ పొందే అరుదైన రాత్రి

ఫిబ్రవరి 4 షబ్-ఎ-బారాత్

ఇస్లాం సందేశం

మనం ఎంత నియమ నిష్ఠలతో ఆధ్యాత్మిక క్రమశిక్షణతో జీవితాన్ని గడుపుతున్నా.. తెలిసో తెలియకో చేసిన తప్పులు, పాపాలు మనల్ని వెంటాడుతుంటాయి. వాటిని గుర్తించి పశ్చాత్తాపం చెందినవారు అల్లాహ్ క్షమాపణ పొందుతారు. అలాంటి అవకాశాన్ని 'షబ్-ఎ-బారాత్' ఇస్తుంది. ఇది ఇస్లామిక్ క్యాలెండర్‌లో ఎనిమిదోది అయిన షాబాన్ నెలలో 15వ తేదీన వస్తుంది. దీన్ని ప్రాయశ్చిత్తం, ప్రార్థన, క్షమాపణలకు సంబంధించిన రాత్రిగా పరిగణిస్తారు. రాబోయే సంవత్సరానికి మన జీవన గమనాన్ని అల్లాహ్ నిర్ణయించేదిగా, పాపాలను క్షమించే అదృష్ట రాత్రిగా విశ్వసిస్తారు. రాబోయే పవిత్ర రంజాన్ మాసానికి ఆధ్యాత్మిక సన్నాహకంగా ఇది పనిచేస్తుంది. ఓ రోజు రాత్రి దైవ ప్రవక్త ముహమ్మద్ (స) భార్య ఆయిషా (ర.అ.) నిద్ర నుంచి మేల్కొని చూడగా ఆయన కనిపించలేదు. మృతుల క్షమాపణ కోసం ప్రార్థిస్తూ మదీనాలోని జన్నత్- అల్- బాఖీ శ్మశాన వాటికలో ఉండటాన్ని గుర్తించారు. ఈ కారణంగానే ఆ రాత్రికి పవిత్రత చేకూరింది. అదేరోజు రాత్రి దైవ ప్రవక్త మక్కాలో విజయవంతంగా ప్రవేశించారని మరికొన్ని కథనాలు సూచిస్తున్నాయి. ఈ రోజున అల్లాహ్ అపార కరుణను ప్రసాదిస్తాడు, పాపాలను క్షమిస్తాడు, పశ్చాత్తాపం చెందినవారి బాధలను తొలగిస్తాడు- అని ముస్లింలు విశ్వసిస్తారు. అందుకే దీన్ని క్షమాపణ రాత్రి (లైలత్-అల్-బారాత్) అంటారు. రాబోయే సంవత్సర కాలానికి మన విధిరాత ఈ రాత్రికే నిర్ణయం అవుతుందని, అందులో జనన, మరణ వివరాలు, జీవనోపాధి అంశాలు ఉంటాయని ఇస్లామిక్ గ్రంథాలు పేర్కొన్నాయి. షబ్-ఎ-బారాత్ రోజు రాత్రి మసీదుల్లో లేదా ఇళ్లలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. దివ్య ఖురాన్ పఠిస్తారు. మరణించిన తమ ఆత్మీయుల ఆత్మశాంతి కోసం వారి సమాధులను సందర్శించి ప్రార్థిస్తారు. రాత్రంతా దైవ చింతన, ధార్మిక కార్యకలాపాల్లో గడిపి మరుసటిరోజున ఉపవాసం ఉంటారు. షియా ముస్లింలు దీనిని 12వ ఇమామ్ ముహమ్మద్ అల్ మహ్దీ జన్మదినంగా జరుపుతారు. ఆయనను శాంతి, న్యాయాన్ని పునరుద్ధరించే విమోచకుడిగా భావిస్తారు. ఇది దైవం నోహ్ ఓడను జలప్రళయం నుంచి రక్షించిన రాత్రిగా సున్నీలు భావిస్తారు. షబ్-ఎ-బారాత్ సందర్భాన్ని వ్యక్తిగతంగా ప్రత్యేక ప్రార్థనలు ఆచరించటం కంటే నిర్దిష్ట, వ్యవస్థీకృతమైన వేడుకగా జరపాలని కొందరు ఇస్లామిక్ పండితుల సూచన. దానధర్మాలకు సరైన సమయమిది. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక తీపి వంటకాలు చేసి బంధుమిత్రులు, పేదలకు పంచుతారు. పూర్వీకుల సమాధుల సందర్శన, దైవ ప్రార్థనలు, ఉపవాసం, మిఠాయిలు పంచటం వంటివి దీనిలో భాగమైనా.. చేసిన పాపాలకు అల్లాహ్ క్షమాపణను పొందటమే ఈ పవిత్ర రాత్రి అసలైన పరమార్థం.

– ఖాసిం పీరా

గుణదల ఠాణా పరిధిలోకి.. ఆ ఐదు గ్రామాలు?

న్యూస్‌టుడే, రామవరప్పాడు, ప్రసాదంపాడు, నిడమానూరు

ప్రతిపాదిత గ్రామాలు: రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి, **జనాభా:** సుమారు లక్ష మంది.

రామవరప్పాడు కేంద్రంగా నూతన పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలనేది పోలీసు ఉన్నతాధికారుల ప్రతిపాదన. దశాబ్దాల నుంచి ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. ఫలితంగా పటమట పోలీస్‌స్టేషన్ పరిధి ఎక్కువగా ఉండడంతో రామవరప్పాడు వైపు గ్రామాల్లో నిఘా కొరవడుతోంది. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు పోలీసు ఉన్నతాధికారులు రంగంసిద్ధం చేస్తున్నారు. రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి గ్రామాలను గుణదల పోలీస్‌స్టేషన్‌లో కలిపేందుకు హోంశాఖకు పోలీసు ఉన్నతాధికారులు నివేదిక కూడా పంపారని సమాచారం. హోంశాఖ నుంచి ఆదేశాలు వస్తే రామవరప్పాడుతో పాటు మిగిలిన గ్రామాలను గుణదల పోలీస్‌స్టేషన్‌లో కలపడం లాంఛనమే.

పరిధి ఎక్కువై.. నిఘా కొరవడి..

నగరంలోనే కీలకమైంది పటమట పోలీస్‌స్టేషన్. దీని పరిధి కూడా అన్ని వైపులా విస్తరించి ఉంది. స్క్యూబ్రిడ్జి నుంచి గూడవల్లి వరకు, బెంజిసర్కిల్ నుంచి అశోక్‌నగర్ వరకు ఉంది. దీంతో పరిధి ఎక్కువై పర్యవేక్షణ ఇబ్బందిగా మారుతోంది. ఎనికేపాడు, నిడమానూరు ప్రాంతాల్లో ఏవైనా నేరాలు జరిగినా ఇక్కడి నుంచి పోలీసులు వెళ్లడానికి అరగంటకు పైగా సమయం పడుతుంది. దీనికితోడు సీఎం, గవర్నర్ రూట్ బందోబస్తుకు స్క్యూబ్రిడ్జి నుంచి గూడవల్లి వరకు జాతీయ రహదారిపై స్టేషన్‌లో ఉన్న 80 శాతం సిబ్బంది కేటాయించాల్సి వస్తోంది.

ఎమ్మెల్యే అంగీకరిస్తే..

విజయవాడ రూరల్ మండలంలోని 9 గ్రామాలు గన్నవరం నియోజకవర్గంలో ఉన్నాయి. రామవరప్పాడు వైపు గ్రామాలు పటమట స్టేషన్ పరిధిలో.. అంబాపురం, పాతపాడు, పి.నైనవరం గ్రామాలు కొత్తపేట స్టేషన్ పరిధిలో. . నున్న గ్రామం నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్నాయి. ఈ మూడు పోలీస్‌స్టేషన్లు ఎన్టీఆర్ కమిషనరేట్‌లో ఉన్నాయి. దీంతో ఈ గ్రామాలన్నిటిని కలిపి కొత్తగా ఒక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలనేది గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆలోచన. ప్రస్తుతం ఐదు గ్రామాలను మళ్లీ గుణదల పోలీస్‌స్టేషన్‌లో కలిపేందుకు ఆయన ఒప్పుకుంటారా లేదా అనేది చూడాలి.

సెంట్రల్ జోన్‌లోనే ఈ ఐదు గ్రామాలు..

సెంట్రల్ జోన్‌లో మొత్తం పటమట, మాచవరం, గుణదల పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. మాచవరం స్టేషన్ నుంచి కొంత పరిధి, సత్యనారాయపురం స్టేషన్ నుంచి కొంత పరిధి తగ్గించి 2022 మేలో ఒక సీఐ, ఇద్దరు ఎస్ఐలు, 25 మంది సిబ్బందితో గుణదల పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించారు. రామవరప్పాడు కేంద్రంగా నూతన పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసే అవకాశం లేకపోవడం.. పటమట పోలీస్‌స్టేషన్ పరిధి ఎక్కువవ్వడం.. గుణదల పోలీస్‌స్టేషన్ పరిధి తక్కువగా ఉండడంతో రామవరప్పాడుతో పాటు మిగిలిన గ్రామాలను గుణదలలోకి కలిపేందుకు పోలీసు ఉన్నతాధికారులు అడుగులు వేస్తున్నారు.

తిరుమల తరహాలో.. దుర్గమ్మ ప్రసాదం!

ఈనాడు, అమరావతి: ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులకు అందించే అమ్మవారి ప్రసాదం, అన్నదానంలో మరింత నాణ్యత పెంచడంపై అధికారులు దృష్టిసారించారు. ప్రస్తుతం దుర్గగుడిలో నూతనంగా అన్నదానం, ప్రసాదాల తయారీ భవనాలను కడుతున్నారు. వచ్చే దసరా నాటికి వీటిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలనేది లక్ష్యం. భవన నిర్మాణాలు తుది దశకు చేరుతున్న నేపథ్యంలో.. దుర్గగుడి ఈవో శీనానాయక్ ఆధ్వర్యంలో ఓ అధికారుల బృందం.. తిరుమలలో అమలవుతున్న విధానాలను పరిశీలించేందుకు వెళ్లింది.

తిరుమల కొండపై అన్నదానం, ప్రసాదాల తయారీని పరిశీలిస్తున్న ఈవో శీనానాయక్ ఆధ్వర్యంలోని దుర్గగుడి అధికారుల బృందం

నిశిత పరిశీలన...: తిరుమల కొండపై లడ్డూ ప్రసాదం తయారీని ఈ బృందం బుధవారం క్షుణ్నంగా పరిశీలించింది. వినియోగిస్తున్న అత్యాధునిక యంత్రాలు, ముడి పదార్థాల నాణ్యత, తయారీ విధానాన్ని పరిశీలించి.. అక్కడి సిబ్బందిని అడిగి వివరాలు సేకరించారు. అన్నప్రసాదం తయారీ, భోజనశాల విస్తీర్ణం, భక్తులకు సౌకర్యాలు, ఒక్కో బంతికి ఎంతమంది కూర్చుంటున్నారు, వడ్డించే ఉత్తమ విధానాలు.. అన్నీ తెలుసుకున్నారు. తిరుమల ఇంజినీరింగ్ అధికారులు. . అక్కడి అన్నప్రసాద భవన నిర్మాణం, యంత్రాల పనితీరుపై సమగ్ర సమాచారాన్ని విజయవాడ బృందానికి అందజేశారు.

అన్నదాన భవనంలోనూ ఆధునిక మార్పులు

ఇప్పటికే భవనాలు కట్టేదయంతో..: దుర్గగుడి ప్రాంగణంలోని కనకదుర్గానగర్‌లో ఇప్పటికే ప్రసాదాల తయారీ, అన్నదాన భవనాలను 80 శాతంపైగా కట్టేశారు. తిరుపతి తరహాలో ఇక్కడ అధునాతన సాంకేతిక విధానంలో యంత్ర పరికరాలను పెట్టాలంటే.. భవన నిర్మాణం ఆరంభించడానికి ముందే పక్కాగా ప్రణాళిక ఉండాలి. ప్రస్తుతం అక్కడి విధానాలను ఎలా ఇక్కడ అమలు చేస్తారనేది.. వేచి చూడాలి. ● అన్నదానం, ప్రసాదాల తయారీ కోసం ఉత్తమ విధానాలపై అధ్యయనం చేయాలని దేవాదాయశాఖ మంత్రి, కమిషనర్‌లు తాజాగా సూచించడంతో.. తాము తిరుమలకు వెళ్లామని ఈవో శీనానాయక్ తెలిపారు. భక్తులకు నాణ్యమైన, రుచికరమైన ప్రసాదాలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. పర్యటనకు వెళ్లిన బృందంలో.. ఈఈలు కోటేశ్వరరావు, రాంబాబు, ఏఈవోలు చంద్రశేఖర్, రమేష్‌బాబు ఉన్నారు.

ఘనంగా ప్రారంభమైన వీరమ్మ తల్లి తిరునాళ్లు

సారె ఊరేగింపులో గన్నవరం డీఎస్పీ శ్రీనివాస్, కంకిపాడు సీఐ

ఉయ్యూరు: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఉయ్యూరు వీరమ్మ తల్లి తిరునాళ్లు బుధవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ.రాజేంద్రప్రసాద్ అమ్మవారి విగ్రహాన్ని మెట్టినింటి నుంచి వెలుపలికి తీసుకొచ్చి అమ్మవారి పల్లకీలో కూర్చోపెట్టారు. అక్కడి నుంచి అమ్మవారు పట్టణంలో గ్రామోత్సవానికి బయలుదేరింది. అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం ఉయ్యూరు పట్టణ పోలీసులు అమ్మవారికి ప్రథమ పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం మెట్టినింటిలో మంత్రి పార్థసారథి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారు మెట్టినింటి నుంచి బయలుదేరే సమయంలో జరిగిన ఊరేగింపులో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు గండదీపాలతో మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని నూతన వస్త్రాలు సమర్పించిన వారిలో ఉయ్యూరు పురపాలక సంఘం ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తనయుడు బోడే వెంకట్రామ్ ఉన్నారు.

అమ్మవారిని మెట్టినింటి నుంచి వెలుపలికి తీసుకొస్తున్న మంత్రి పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

ఎదురుగండ దీపాలతో భక్తులు

నకిలీ మద్యం కేసులో.. ఐదుగురు నిందితులకు బెయిల్

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో ఐదుగురు నిందితులకు బెయిల్ మంజూరైంది. గత ఏడాది ఇబ్రహీంపట్నంలో వెలుగుచూసిన నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులు సయ్యద్ హాజి (ఏ5), కట్టా రాజు (ఏ6), మిథున్‌దాస్ (ఏ9), అంతదాస్ (ఏ10), షేక్ అల్లాబక్ష్ (ఏ16)లకు విజయవాడలోని ఎక్సైజ్ కోర్టు న్యాయాధికారి లెనిన్‌బాబు బెయిల్ ఇస్తూ బుధవారం సాయంత్రం ఉత్తర్వులిచ్చారు. బెయిల్ కోసం వీరు దాఖలు చేసిన పిటిషన్లపై ఇటీవల ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. ఒక్కొక్కటి రూ.20 వేలు చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఉత్తర్వుల్లో న్యాయాధికారి పేర్కొన్నారు.

అనిల్ చోక్రా, రోనక్ బెయిల్ పిటిషన్లపై వాదనలు పూర్తి

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో ఇద్దరు నిందితుల బెయిల్ పిటిషన్లపై వాదనలు పూర్తయ్యాయి. బెయిల్ మంజూరు చేయాలని అనిల్ చోక్రా, రోనక్ కుమార్ దాఖలు చేసుకున్న పిటిషన్లు విజయవాడ ఏసీబీ కోర్టులో బుధవారం విచారణకు వచ్చాయి. వీటిపై న్యాయస్థానంలో ఇరుపక్షాల వాదనలు జరిగాయి. వీటిపై తీర్పు నిమిత్తం వచ్చే నెల 4కు న్యాయాధికారి వాయిదా వేశారు.

కార్గోను విస్తరిస్తే మరింత ఆదాయం

ఆర్టీసీ కార్గో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే: కొరియర్ అండ్ కార్గోను మరింత విస్తరిస్తే ఆర్టీసీకి అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉందని రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం పండిట్ నెహ్రూ బస్టేషన్ అరైవల్ బ్లాక్‌లో నూతనంగా అభివృద్ధి చేసిన ఏసీ కార్గో బుకింగ్, డెలివరీ కౌంటర్లను ప్రారంభించారు. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకు కార్గో కౌంటర్లను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కార్గో ప్రారంభించిన తొలి ఏడాది రూ.58 కోట్ల ఆదాయం రాగా, గత ఏడాది 209 కోట్లకు చేరిందని ప్రస్తుతం ఈ ఏడాది చివరకు 230 కోట్లు ఆదాయం రావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోన్ -2 జి విజయరత్నం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజినీరింగ్ జి.రవివర్మ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

భారత్‌పై అమెరికా దురంహకార వైఖరి తగదు

పోస్టర్ విడుదల చేస్తున్న వెంకటేశ్వరరావు, ఈశ్వరయ్య, సుబ్బారావు, సతీష్‌కుమార్ తదితరులు

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక): తాము చెప్పినట్లుగా భారత్ నడుచుకోవాలంటూ అమెరికా ప్రదర్శిస్తున్న దురహంకార వైఖరిని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపీఎస్‌వో)ఖండించింది. సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలను ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు విజయవాడలో నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా అమెరికా యుద్ధోన్మాదం-ప్రపంచ శాంతి-సవాళ్లు అంశంపై ఫిబ్రవరి 1న ఏర్పాటు చేసిన జాతీయ సదస్సుకు సంబంధించిన వివరాలను సంఘం ప్రతినిధులు వై.వెంకటేశ్వరరావు, జి.ఈశ్వరయ్యలు ఎంబీ విజ్ఞాన కేంద్రంలో బుధవారం వెల్లడించి పోస్టర్‌ను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ వెనెజువెలాపై అమెరికా దాడికి పాల్పడి అధ్యక్షుడు మదురో, ఆయన భార్యని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గ్రీన్‌లాండ్ ఇవ్వాలని పట్టుబట్టడం, ఇరాన్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం లాంటి ఘటనలు అమెరికా దురుద్దేశపూరిత వైఖరికి నిదర్శనమన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేసిన దాడిలో వేలాది మంది చిన్నారులు, మహిళలు, అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా వైఖరిపై ప్రధాని మోదీ వ్యవహరిస్తున్న తీరు సమంజసంగా లేదన్నారు. అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా అందరూ కలిసి రావాల్సిందిగా కోరారు. శాంతి సంఘం రాష్ట్ర కన్వీనర్లు మహంకాళి సుబ్బారావు, నరమాల సతీష్‌కుమార్, చంద్రనాయక్, వై.కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ రాక

గన్నవరం గ్రామీణం: ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ బుధవారం రాత్రి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. దిల్లీ నుంచి వచ్చిన ఆయనకు ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో ఉండవల్లి బయలుదేరి వెళ్లారు.

రంగుల ఉత్సవం.. భక్తజన సంబరం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీగోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మ పరివార దేవతామూర్తులు రంగుల ఉత్సవాన్ని పూర్తిచేసుకుని బుధవారం పెనుగంచిప్రోలుకు తిరిగి బయలుదేరారు. జనవరి 5న రంగుల ఉత్సవానికి పెనుగంచిప్రోలు నుంచి జగ్గయ్యపేటకు బయలుదేరిన దేవతామూర్తులు 6వ తేదీ సాయంత్రానికి మండపం చేరుకున్నారు. 25 రోజులపాటు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించిన మహోత్సవాన్ని పూర్తిచేసుకుని పెనుగంచిప్రోలుకు బయలుదేరారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా దేవతామూర్తుల పల్లకిలు వెళ్తుండగా.. భక్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళా కళాకారుల నృత్యాలు, కోలాట ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ తిలక్ పర్యవేక్షణలో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

పెనుగంచిప్రోలు వెళ్తున్న అమ్మవారి పల్లకీలు

నృత్యాలు చేస్తున్న కళాకారులు

(c) eenadu

బ్యాటర్ల వీరవిహారం!!

నగరంలో భారత్-న్యూజిలాండ్ టీ-20 కోలాహలం

అర్ధ సెంచరీ చేసిన శివమ్ దూబెకు హర్షిత్ రాణా అభినందన

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో బుధవారం భారత్- న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన నాలుగో టీ-20 మ్యాచ్‌లో భారత జట్టు పరాజయం పాలైనా, భారత్ క్రీడాకారుడు శివమ్‌దూబె ఆటకు అభిమానులు ఫిదా అయ్యారు. అతడు 23 బంతుల్లో 3 బౌండరీలు, 7 సిక్సర్లతో 65 పరుగులు చేశాడు. మరి కొద్దిసేపు క్రీజులో ఉంటే జట్టు విజయం సాధించేదని అభిమానులు అభిప్రాయపడ్డారు.

జాతీయ జెండాలతో స్టేడియంలో అభిమానుల సందడి

★ రింకూసింగ్, సంజు శాంసన్ సిక్సర్లు, బౌండరీలు కొట్టినప్పుడు అభిమానులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు.

★ మ్యాచ్‌ను తిలకించేందుకు 22,233 మంది ప్రేక్షకులు స్టేడియానికి వచ్చారు. జాతీయ జెండాలు చేత పట్టుకుని, భారత్ క్రీడాకారుల జెర్సీలు ధరించి అభిమాన క్రికెటర్లకు మద్దతుగా నిలిచారు. ★ హనుమంతువాక నుంచి స్టేడియానికి వెళ్లే మార్గంలో భారత జట్టు జెర్సీలు, టోపీలు, త్రివర్ణ జెండాలు విక్రయించారు.

అప్పన్న సన్నిధిలో భారత క్రికెటర్లు, ఎమ్మెల్యే గంటా

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

మాయమాటలు.. మారుబేరాలు!

జగనన్న కాలనీల్లో ఇళ్లస్థలాల అమ్మకాలు

దళారులతో కలిసి వైకాపా నాయకుల అక్రమాలు

» ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని తులసీనగర్‌లో పేదల పేరుతో ఇచ్చిన జగనన్న కాలనీ స్థలాలు చేతులు మారాయి. ఇక్కడ 93 మంది లబ్ధిదారులకు స్థలాలు ఇవ్వగా వీటిలో 90 మంది ఇతరులకు విక్రయించేశారు. లబ్ధిదారుల్లో చాలామంది వైకాపా నాయకుల కుటుంబ సభ్యులు, మున్సిపల్ పాలకవర్గానికి చెందిన వారుకావడం వారందరికీ సొంత ఇళ్లు ఉండటంతో వీటిని ఇతరులకు అమ్మేసుకున్నారు. ఇక్కడ సెంటు స్థలం రూ. 8 నుంచి రూ. 10 లక్షల చొప్పున విక్రయించారు.

» పాయకరావుపేట మండలం పి.ఎల్.పురంలో జగనన్న లేఅవుట్ వేశారు. 1200 మందికి స్థలాలు ఇచ్చారు. ఇందులో చాలావరకు నిర్మాణాలు చేపట్టలేదు. దీంట్లో 80 వరకు ఇళ్లు, స్థలాలు చేతులు మారాయి. ఇంటి స్థలం రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు అమ్ముకున్నారు. నిర్మించిన ఇళ్లు రూ. 8 లక్షలకు పైనే అమ్మకాలు చేస్తున్నారు.



కుంచంగి రెవెన్యూలో వేసిన భారీ లేఅవుట్

గత ప్రభుత్వంలో ఇళ్లు కాదు.. ఊళ్లే నిర్మిస్తామని అప్పటి పాలకులు ఊదరగొట్టారు. శివార్లల్లో, జనావాసం లేని ప్రాంతాల్లో ఇంటి స్థలాలిచ్చారు. కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదు. అప్పట్లో లబ్ధిదారుల ముసుగులో ఆ పార్టీ నేతల అనుచరులకు స్థలాలు, ఇళ్లు కట్టబెట్టారు. వాటిని ఇప్పుడు అమ్మి రూ. లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. కొనుగోలుదారులకు స్టాంపు పేపర్లపై ఒప్పంద పత్రాలు ఇస్తూ అందినకాడికి తీసుకుంటున్నారు. ఈ క్రయ విక్రయాలు చేసేందుకు స్థానికంగా స్థిరాస్తి వ్యాపారులు చాపకింద నీరులా విస్తరించి లబ్ధిదారులతో మంతనాలు చేస్తున్నారు.

అనుచరులకే కీలక ప్రాంతాల్లో స్థలాలు..

జిల్లాలోని చోడవరం, ఎలమంచిలి, పాయకరావుపేట, నక్కపల్లి, అనకాపల్లి మండలాల్లోని ప్రధాన రహదారులకు సమీపంలో లేఅవుట్లు వేశారు. గత పాలకులు, వారి అనుచరులకు కీలక ప్రాంతాల్లో స్థలాలు, ఇళ్లు పొందారు. వారి అనుచరులు అధికంగా లబ్ధి పొందారు. వాటిని ఇప్పుడు అమ్మకానికి పెట్టారు. అనకాపల్లి గ్రామీణ ప్రాంతంలోని సంపతిపురంలో ఏకంగా స్థానిక ముఖ్య ప్రజాప్రతినిధి కుమారుడే నకిలీ పట్టాలు సృష్టించి 60 వరకు పట్టాలు అమ్మేశారు. ఇప్పుడు ఖాళీ ఇంటిస్థలాలపై కన్నేశారు. కుంచంగి రెవెన్యూ పరిధిలో వేసిన భారీ లేఅవుట్‌లో విశాఖవాసులకే అధికంగా ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఇందులో 30 శాతానికి పైగా స్థలాలు చేతులు మారినట్లు తెలుస్తోంది.

➤ చోడవరం నుంచి చీడికాడ వెళ్లే రహదారి పక్కన నర్సయ్యపేట రెవెన్యూ భూమిలో మూడు లేఅవుట్లు వేశారు. ఇందులో 528 మందికి ఇళ్లు కేటాయించారు. ఇందులో దాదాపు 264 ఇంటి స్థలాలు ఇప్పటికే చేతులు మారిపోయాయి. మరికొన్నింటికి బేరాలు సాగుతున్నాయి. ఇక్కడ ఇంటిస్థలం రూ. 1.5 నుంచి రూ. 2 లక్షల వరకు విక్రయిస్తున్నారు.

విక్రయాలు చేస్తే చర్యలు

గత ప్రభుత్వంలో మంజూరు చేసిన స్థలాలు, ఇళ్లకు సంబంధించి విక్రయాలు అధికారికంగా చెల్లవు. ఆ స్థలాలను లబ్ధిదారులకు గతంలో రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు అందించారు. భవిష్యత్తులో గృహ పథకానికి సంబంధించి అర్హత ఉండదు. మాకు ఇప్పటివరకు దీనిపై ఎటువంటి ఫిర్యాదులు అందలేదు. ఆధారాలతో ఫిర్యాదులు చేస్తే.. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాస్, గృహనిర్మాణ సంస్థ జిల్లా అధికారి, అనకాపల్లి

అరకు ఉత్సవాలకు అంతా సిద్ధం

సీఎం చంద్రబాబు పర్యటన రద్దు

అరకులోయ, న్యూస్‌టుడే: అరకు ఉత్సవాలకు అరకులోయ సిద్ధమైంది. గురువారం ఈ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం రావాల్సి ఉండగా.. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్‌పవార్ అంత్యక్రియలకు హాజరుకానుండటంతో ఈ పర్యటన రద్దయింది. పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈ ఉత్సవాలను ప్రారంభించనున్నారు. అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అరకు, లంబసింగి, పాడేరు, మారేడుమిల్లి ప్రాంతాల్లోని 5 ప్రదేశాల్లో కారవాన్ టూరిజాన్ని మంత్రులు ప్రారంభించనున్నారు. లంబసింగిలో టెంట్‌సిటీ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నారు.

ప్రధాన ఆకర్షణగా స్టారీ స్కైరూమ్స్

ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా స్టారీ స్కై రూమ్స్ (ఇగ్లూ హౌస్‌లు) నిలవనున్నాయి. విజయవాడకు చెందిన ఎకో పాలిస్టెన్ సంస్థ వీటిని తయారు చేస్తోంది. స్కైరూమ్ ధర సుమారు రూ. 7లక్షలు. వీటిని ప్రదర్శనగా ఉంచనున్నారు. పర్యాటకశాఖ ఎండీ ఆమ్రపాలి ఉత్సవ ఏర్పాట్లని గురువారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలను చేశారు. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ ఏర్పాట్లని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

తెదేపా శ్రేణుల్లో నిరాశ: చివరి నిమిషంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరకు పర్యటన రద్దవ్వటంతో స్థానికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అరకు అభివృద్ధికి పలు కార్యక్రమాలు ప్రకటిస్తారని భావించిన గిరిజనులు నిరాశ చెందారు. తెదేపా శ్రేణుల్లోనూ నిరుత్సాహం అలుముకుంది.

ఉత్సవ ప్రారంభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, పీవో తిరుమణి శ్రీపూజ

సారెతో కదిలిన నారి

అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీపరమేశ్వరుల జాతర సందర్భంగా బుధవారం స్థానిక మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు. ఆనవాయితీ ప్రకారం స్థానిక మహిళలంతా రకరకాల పిండివంటలు, పూలు, అరటి గెలలు, పండ్లతో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారి కోవెలకు ప్రసాదం నివేదించారు.

6లో

నాతవరం, మాకవరపాలెం, నక్కపల్లి, మునగపాక, దేవరాపల్లి, రావికమతం, న్యూస్‌టుడే

గట్టి పట్టు.. ఎక్కించింది పైమెట్టు!

గ్రూప్-2 పోస్టింగులు దక్కించుకున్న యువత

సాధించిన దానికి సంతృప్తి పడి ఆగిపోతే కలలను నిజం చేసుకోలేం. వీడని పట్టుదల, పైకెదగాలన్న తపన, నిరంతర కృషి తోడుంటే ఎంత పెద్ద గమ్యాన్నైనా చేరుకోవడం అసాధ్యమేం కాదు. అందుకు ఈ నవతరం ఉద్యోగులే నిదర్శనం. ప్రభుత్వ ఉద్యోగం సాధించినా.. ఏమాత్రం విశ్రమించలేదు. మరింత ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేసి తమ కలను సాకారం చేసుకున్నారు. గ్రూప్-2 విజేతలకు పోస్టింగులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో జిల్లాకు చెందిన పలువురు ఉద్యోగులు, యువత చోటు దక్కించుకున్నారు.

★ **పేరు :** ఆదిరెడ్డి కన్నతల్లి
● **స్వగ్రామం :** దేవరాపల్లి మండలం కాశీపురం ❖ **ప్రస్తుత ఉద్యోగం :** మంగళగిరిలోని చేనేత జౌళి శాఖ ప్రధాన కార్యాలయంలో సహాయ అభివృద్ధి అధికారి
■ **సాధించింది :** అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్‌ఓ)
▲ **నేపథ్యం:** కాశీపురానికి చెందిన ఆదిరెడ్డి నాయుడు, మహాలక్ష్మి దంపతులది సాధారణ రైతు కుటుంబం. వీరి పెద్ద కుమార్తె విజయ రామలక్ష్మి డివిజనల్ అకౌంట్స్ అధికారిగా పని చేస్తుండగా.. రెండోకుమార్తె సంధ్య ఉప తహసీల్దారుగా సేవలందిస్తున్నారు. చిన్నకుమార్తె కన్నతల్లి ఇప్పుడు గ్రూప్-2లో జయకేతనం ఎగురవేసింది.

★ **లగుడు సంతోషి**
● నర్సీపట్నం మండలం సుబ్బారాయుడుపాలెం
❖ జూనియర్ అసిస్టెంట్, మాకవరపాలెం తహసీల్దారు కార్యాలయం
■ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, సెక్రటేరియట్
▲ 'మా నాన్న వ్యవసాయ శాఖలో పనిచేసేవారు. నా చిన్నతనంలోనే చనిపోయారు. నా భర్త గట్రెడ్డి గోపి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఆయనది రావికమతం మండలం దొండపూడి. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగం సాధించినా ఉన్నతస్థాయి ఉద్యోగం చేయాలని అనుకునే దానిని. ఆ తపనే ముందుకు నడిపించింది. కల నెరవేర్చుకోవడం ఆనందంగా ఉందని' సంతోషి తెలిపారు.

★ **గంట్యాడ రాజు** ● నక్కపల్లి మండలం రేబాక
❖ ప్రైవేటు కళాశాలలో ఉద్యోగి ■ ఏఎస్‌ఓ, సెక్రటేరియట్
▲ రాజు తండ్రి అప్పారావు రేబాకలో స్వీపర్‌గా పనిచేస్తుండగా, తల్లి కొండమ్మ కూలికి వెళుతుంటారు. 'బీఎస్సీ కెమిస్ట్రీ తర్వాత హైదరాబాద్‌లో రెడ్డీస్ ల్యాబ్‌లో రెండేళ్లపాటు ఉద్యోగం చేశాను. గ్రూప్-4 నోటిఫికేషన్ రావడంతో ఆ ఉద్యోగం మానేసి విజయవాడ వచ్చి, ఓ ప్రైవేటు కళాశాలలో పనిచేస్తూనే సొంతంగా సన్నద్ధమయ్యా. ఈ క్రమంలోనే గ్రూప్-2 నోటిఫికేషన్ రావడంతో దానికి సిద్ధమయ్యా. ఓఎన్‌జీసీలోనూ ఉద్యోగం వచ్చింది. గ్రూప్-2లో గెలుస్తాననే నమ్మకంతో దాన్ని వదులుకున్నా. మంచి ఉద్యోగం సాధిస్తానంటూ తల్లిదండ్రులకిచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు ఆనందంగా ఉందని' రాజు తెలిపారు.

★ **వై.వి.రమణ**
● విశాఖపట్నం
❖ మల్లు భూపాలపట్నం పంచాయతీ కార్యదర్శి
■ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్
▲ గ్రూప్-2 పరీక్షల్లో విజయం సంతృప్తి ఇచ్చింది. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి ప్రజలకు సేవలందిస్తానని రమణ తెలిపారు.

★ **కాకర శ్రీను**
● రావికమతం
■ సబ్ ఇన్‌స్పెక్టర్ (జోన్-1), ఎక్సైజ్ శాఖ
▲ శ్రీను తండ్రి ప్రైవేట్ ఎలక్ట్రీషియన్. తల్లి చినమ్మలు గృహిణి. చదువు రావికమతం, కొత్తకోట, చోడవరంలోనే సాగింది. గ్రూప్-2 పరీక్ష కోసం విశాఖపట్నంలో కోచింగ్ తీసుకున్నారు. తొలి ప్రయత్నంలోనే కొలువుకు ఎంపికవడం విశేషం.

★ **కోరిబిల్లి జయరాజ్**
● మునగపాక మండలం గణపర్తి
❖ అచ్యుతాపురం మండలం చోడపల్లి సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్
■ ఏపీ ఖజానా, అకౌంట్స్‌లో సీనియర్ అకౌంటెంట్
▲ నిరుపేద కుటుంబంలో పుట్టిన జయరాజ్ చదువంతా ప్రభుత్వ పాఠశాలలోనే సాగింది. తండ్రి గోపాలరావు పాస్టర్. తల్లి సత్యవతి గృహిణి. వీరికి ఒక కుమార్తె, ఇద్దరు మగ పిల్లలు. ఇందులో చిన్నవాడు జయరాజ్. 'వెల్ఫేర్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చినా జీవితంలో ఏదైనా సాధించాలని అనుకున్నా. గ్రూప్-2లో రాణించాలని ప్రణాళికాబద్ధంగా ప్రయత్నించడంతో విజయం వరించిందని' తెలిపారు.

★ **ఎలిశెట్టి రవి**
● రావికమతం మండలం మర్రివలస. ❖ ఈఓపీఆర్‌డీ, పంచాయతీరాజ్ శాఖ
▲ రవి తండ్రి వరహాలు కొన్నేళ్ల క్రితం చనిపోవడంతో తల్లి పాప దినసరి కూలీగా పనిచేస్తూ రెక్కల కష్టంపై కొడుకుని చదివించింది. 'నా చదువంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే కొనసాగింది. గ్రూపు-4, రైల్వే, ఎస్.ఐ. పోస్టులకు పరీక్షలు రాసినా కొద్దిపాటి మార్కుల తేడాతో అర్హత కోల్పోయాను. నిరుత్సాహ పడకుండా మరింత పట్టుదలతో గ్రూపు-2 పరీక్షలకు సన్నద్ధం అయ్యా. కాకినాడ కోచింగ్ తీసుకున్నా. ఎట్టకేలకు విజయం సాధించడం ఆనందంగా ఉందని రవి తెలిపారు.

★ **సిద్ధా రవిప్రసాద్**
● రావికమతం మండలం గుమ్మళ్లపాడు. ❖ విప్రోలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి
■ సబ్ ఇన్‌స్పెక్టర్ (జోన్-1), ఎక్సైజ్ శాఖ
▲ రవిప్రసాద్ తల్లిదండ్రులు సిద్ధా సత్యారావు, వరలక్ష్మీలది సాధారణ రైతు కుటుంబం. కొడుకు చిన్నప్పటి నుంచి చదువులో ముందుండటంతో కష్టపడి చదివించారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించడంతో నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో సీటు లభించింది. 'చదువు పూర్తయ్యాక హైదరాబాద్‌లోని విప్రో కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చింది. కానీ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే కోరిక ఉండేది. అందుకే ఉద్యోగం చేస్తూనే గ్రూపు-2 పరీక్షకు సన్నద్ధం అయ్యా. నా కల నెరవేరిన రోజిది' అని రవిప్రసాద్ తెలిపారు.

నగరానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి

విశాఖపట్నం, న్యూస్‌టుడే : నగర పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి బుధవారం రాత్రి చేరుకున్నారు. దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో స్థానిక విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకి.. జిల్లా ఉన్నతాధికారులు, పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక వాహనశ్రేణిలో రోడ్డు మార్గాన నగరంలోకి బయలుదేరారు.

విశాఖ విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న పవన్‌కల్యాణ్

గోవాడ స్థాయి తగ్గింపు

ఇకపై గ్రేడ్-2 పంచాయతీ

చోడవరం, న్యూస్‌టుడే: ఉరిమి ఉరిమి మంగళం మీద పడినట్లుగా మారింది గోవాడ పంచాయతీ పరిస్థితి. నియోజకవర్గ కేంద్రమైన చోడవరం తర్వాత మండలంలో గ్రేడ్-1 పంచాయతీగా గోవాడ ఉండేది. ప్రస్తుతం ఆ స్థాయిని గ్రేడ్-2గా అధికారులు కుదించారు. ఆదాయం తగ్గిపోవడం, తగినంత జనాభా లేకపోవడంతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు పంచాయతీ వర్గాలు 'న్యూస్‌టుడే'కు తెలిపాయి. గోవాడలోని చక్కెర కర్మాగారం మూసేయడమే పంచాయతీ గ్రేడ్ తగ్గిపోవడానికి ప్రధాన కారణమని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

★ భీమిలి-నర్సీపట్నం (బీఎన్) రోడ్డును ఆనుకొని శారదా నది ఒడ్డున ఉన్న గోవాడ గ్రామంలో కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో నివసించేవారు. చక్కెర కర్మాగారం విషయమై ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాల కారణంగా పంచాయతీకి వచ్చే ఆదాయం తగ్గిపోతూ వచ్చింది. పంచాయతీరాజ్ శాఖ నిబంధనల ప్రకారం గ్రేడ్-1 పంచాయతీగా కొనసాగాలంటే 20 వేల జనాభా, రూ. 20 లక్షలకు పైగా పంచాయతీకి ఆదాయం రావాల్సి ఉంది. జనాభా తగినంత లేకపోయినా చక్కెర కర్మాగారం కట్టే పన్నుల ద్వారా వచ్చే ఆదాయం రూ. లక్షల్లో ఉండటంతో అధికారులు గోవాడను గ్రేడ్-1 పంచాయతీగా పరిగణిస్తూ వచ్చారు.

» చక్కెర కర్మాగారం గత మూడేళ్లుగా పన్ను సక్రమంగా చెల్లించడం లేదు. ఇకపై పన్నుల భారం మోయలేమని యజమాన్యం స్పష్టం చేయడంతో పంచాయతీకి వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గింది. ఏటా కర్మాగారం నుంచి పంచాయతీకి రూ. 18.2 లక్షల మేర ఆదాయం వచ్చేది. దానికితోడు గ్రామంలో వివిధ పన్నుల ద్వారా వచ్చేది రూ. 6.5 లక్షల వరకు ఉంది. ఇప్పటికే పన్ను బకాయి రూ. 34 లక్షలకు చేరింది. ఇటీవల ఎంపీడీఓ సీతారామస్వామి యాజమాన్యంతో చర్చించి రూ. మూడున్నర లక్షలు చెల్లించేలా చొరవ తీసుకున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి కమలకుమార్ మాట్లాడుతూ గ్రేడ్ తగ్గించిన విషయం వాస్తమేనని చెప్పారు.

మత్స్యకారులకు జీవనోపాధి కల్పించే చేపపిల్లల పెంపకం క్రమేపీ లక్ష్యానికి దూరంగా జరుగుతోంది. ఏడాదంతా తమ ఉపాధికి సరిపడా చేపపిల్లలు జలాశయాల్లో వేస్తారని ఆశగా ఎదురు చూసిన మత్స్యకారులకు ప్రభుత్వం మొండిచేయి చూపించింది.

చేపాచేపా... ఏమైపోయావ్?

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

కొండకర్ల ఆవతోపాటు జిల్లాలోని రావణాపల్లి (గొలుగొండ), కొమరవోలు ఆవ (రోలుగుంట), తాండవ, మేహాద్రిగెడ్డ వంటి పెద్ద జలాశయాలు... మరో 54 చెరువుల్లో మత్స్యశాఖ ఏటా తొమ్మిది లక్షలకుపైగా చేప పిల్లలను విడుదల చేసేది. శీలావతి, బొచ్చు, గడ్డిచేప వంటి రకాలైన చేపలను కైకలూరు హేచరీల నుంచి ఒక్కో చేప పిల్ల రూ. 1.60కి కొనుగోలు చేసి జిల్లావ్యాప్తంగా జలాశయాలు, చెరువుల్లో విడుదల చేస్తారు. మత్స్యకారులు వీటిని సంరక్షించుకుని పెరిగి పెద్దవయ్యాక వేట సాగించుకొని ఏడాదంతా ఉపాధి పొందేవారు. ఈ ఏడాది తొమ్మిది లక్షల పిల్లలు ఇవ్వాలని జిల్లా మత్స్యశాఖ అధికారులు రాష్ట్రాధికారులకు నివేదిక పంపించారు. అయితే 1.3 లక్షల చేపపిల్లలకు సరిపడా నిధులు మాత్రమే ఉన్నతాధికారులు మంజూరు చేశారు. కొండకర్ల ఆవలో అధికభాగం చేపపిల్లలు వేశారు. మిగిలిన చెరువులు, రిజర్వాయర్లలో ఏవిధంగా వేయాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

ఆవలోనూ అరకొరే...: రాష్ట్రంలో కొల్లేరు తర్వాత అతిపెద్ద మంచినీటి సరస్సు కొండకర్ల ఆవ. 2500 ఎకరాల మేర ఇది విస్తరించి ఉంది. దీనిపై 250 మంది మత్స్యకార కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. ఆవలో ఏటా 4 లక్షల నుంచి 5 లక్షల వరకు చేప పిల్లలను మత్స్యశాఖ కొనుగోలు చేసి వేస్తోంది. కాగా ఆవ లక్ష్యం తొమ్మిది లక్షల చేపపిల్లలు. అధికారులు వేసిన వాటికి అదనంగా మరో అయిదు లక్షలు మత్స్యకారులు సొంతంగా కొనుగోలు చేసి ఆవలో విడిచిపెడతారు. ఈ ఏడాది అనుకున్న లక్ష్యంలో సగం సైతం మత్స్యశాఖ విడుదల చేయలేకపోయింది. కేవలం 1.3 లక్షలు విడుదల చేసి చేతులు దులుపుకొంది.

➤ **ఏడాదంతటికీ సరిపోదు:** కేవలం ప్రభుత్వం విడుదల చేసిన చేప పిల్లలతో ఏడాదంతా ఉపాధి లభించే పరిస్థితి ఉండదు. తలోకొంత నగదును వేసుకొని అయిదు లక్షల వరకు కొనుగోలు చేస్తున్నాం. ప్రభుత్వ ధర ఒకటి రూ. 1.6 ఉంటే ప్రైవేటు ధర రూ. 4 వరకు ఉంటుంది. కనీసం రాయితీపైనా అయినా సరఫరా చేస్తే బాగుంటుంది.

– పిల్లి గోవింద, మత్స్యకారుడు, కొండకర్ల

➤ **ప్రభుత్వానికి నివేదిక పంపాం:** జిల్లాలో 54 చెరువులు, రిజర్వాయర్లలో ఏటా తొమ్మిది లక్షల వరకు చేప పిల్లలు వేస్తున్నాం. ఈ ఏడాది ఇదే సంఖ్యలో పిల్లలు వేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నా రాష్ట్రం నుంచి 1.3 లక్షలే వచ్చాయి. మిగిలిన వాటికోసం ఉన్నతాధికారులతో సంప్రదింపులు చేస్తున్నాం.

– జి.విజయ, జిల్లా మత్స్య అభివృద్ధి అధికారిణి, అనకాపల్లి

బాలకార్మికులు కాదు..విద్యార్థులే

బడికి వచ్చే పిల్లలకు చక్కగా విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే వారితో ఇతరత్రా పనులు చేయిస్తున్నారు. బుచ్చెయ్యపేట మండలం వడ్డాది జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో బుధవారం మట్టిపనులు చేయించారు. పుస్తకాలు చేతపట్టి చదువుకోవాల్సిన పిల్లలు ఉపాధ్యాయుల ఆదేశాల మేరకు పలుగు పార పట్టుకుని మట్టి తవ్వారు. తరగతులకు హాజరుకావల్సిన సమయంలోనే పాఠశాల గేటు ముందు మట్టిదిబ్బలను వీరితో చదును చేస్తున్న సమయంలో వ్యాయామ ఉపాధ్యాయులే దగ్గరే ఉండటం గమనార్హం. – బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే

నాటి అరెండాల్ డ్యాం.. నేటి రైవాడ

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మన దేశాన్ని ఆంగ్లేయులు పాలనలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించారు. అందులో ఒకటి అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం లోవ ముకుందపురం సమీపంలో శారదానదిపై నిర్మించిన అరెండాల్ డ్యాం. అప్పట్లో ఈ ప్రాంతాన్ని పాలించిన గిల్‌మేన్ దొర హయంలో శారదానది మధ్యలో పెద్దపెద్ద గోడలు నిర్మించి నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు అడ్డుకట్ట వేశారు. దీనికి ఎగువ ప్రాంతంలో మదుంలు నిర్మించి ఈ నీటిని వాటి ద్వారా పొలాలకు నీటిని మళ్లించేవారు. తదనంతర కాలంలో వచ్చిన వరదలకు ఇది పూర్తిగా ధ్వంసమైంది. స్వాతంత్ర్యం అనంతరం దీని గురించి తెలుసుకున్న నాటి పాలకులు దీని ఆధారంగానే రైవాడ జలాశయం నిర్మించాలని సంకల్పించారు. నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఆధ్వర్యంలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ప్రస్తుతం జలాశయం ద్వారా జిల్లాలో 15,344 ఎకరాలకు సాగునీరు... విశాఖ నగర పాలక సంస్థకు తాగునీరు అందుతోంది.

బ్రిటిష్ కాలంలో నిర్మించిన అరెండాల్ డ్యాం ఇదే...

శ్రద్ధాంజలి

జననం : 15-07-1939

మరణం : 21-01-2026

కీ॥శే॥ శ్రీ గట్రెడ్డి అప్పారావు గారు
రిటైర్డ్ టీచర్, కొత్తకోట

కుటుంబ అభ్యున్నతికి అహర్నిశలూ కృషిచేసి, మమ్ములను ఉన్నతులుగా తీర్చిదిద్ది, ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన శ్రీ గట్రెడ్డి అప్పారావు గారు తేది 21-01-2026 బుధవారం స్వర్గస్థులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటూ.. శోకతప్త హృదయాలతో..

భార్య : శ్రీమతి : గట్రెడ్డి సరోజిని

కుమారులు - కోడళ్ళు, కుమార్తెలు - అల్లుళ్లు

మనుమలు, మనుమరాళ్లు, ముని మనుమరాళ్లు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ : తేది. 31-01-2026 శనివారం ఉదయం : 10:00 గం॥ల నుండి ప్లాట్ నెం. 78, VJ రెసిడెన్సీ ఎదురుగా, రత్నగిరి కాలనీ, సుజాత నగర్, విశాఖపట్నం వద్ద జరుగును.

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..

పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.

మరిన్ని వివరాలకు :
8008709638

(c) eenadu

గవరపాలెం గౌరమ్మకు భారీ సారె

సారె ఊరేగింపు ప్రాంభిస్తున్న రాంకీ

అనకాపల్లి, న్యూస్‌టుడే: చూస్తేనే తినాలనిపించే బెల్లం అరిసెలు... నోరూరించే పంచదార చిలకలు.. చూడ ముచ్చటైన జిలేబీలు... ఇలా ఒకటా రెండా దాదాపు వంద కిపైగా పిండివంటలు ఒక చోట చేర్చారు. అనకాపల్లి గవరపాలెం గౌరీపరమేశ్వ రుల జాతర సందర్భంగా బుధవారం అమ్మవారికి సారె సమర్పించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రాంకీ సారె ఊరేగింపు ప్రారంభిం చారు. ఏటా జాతరకు ముందు సారె ఊరేగింపు నిర్వహించడం ఆనవాయితీ. ఒక్కో ప్రాంతం నుంచి మహిళలంతా రకరకాల తీపిపదార్థాలు తీసుకొచ్చి గౌరమ్మకు సమర్పించారు. సన్నాయి మేళం, తాడుపెద్ద సేవ, తీన్మార్ బ్యాండ్‌తో కోవెల నుంచి ఊరేగింపు ప్రారంభమైంది. చినరా మస్వామి కోవెల, విజ్ఞాన సమితి, పెదరామ స్వామి, దిబ్బవీధి, అగ్గిమర్రి చెట్టు, వేగివీధి, చింతావారివీధి మీదుగా చిన్న నాలుగురోడ్ల కూడ లికి చేరుకుంది. అక్కడ నుంచి ప్రధాన రహదారి మీదుగా రింగ్‌రోడ్డు కూడలి, బాలకృష్ణ బస్టాప్, పార్కు సెంటర్, సతకం పట్టు మీదుగా తిరిగి కోవెలకు చేరుకుంది. ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొణ తాల సంతోషి అప్పారావునాయుడు, నిర్వాహ కులు కొణతాల మురళి, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల మహాలక్ష్మినాయుడు, పి.వి.రమణ, కొణతాల ప్రసాద్, దాడి కృష్ణ తదితరులు పాల్గొ న్నారు. ముందుగా ఆలయంలో పురోహితులు నేతేటి సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో వార్షిక కల్యాణం నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్య క్షులు కొణతాల సంతోషి అప్పారావునాయుడు, సింధుజ దంపతులు దీనిలో పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతో ఉత్సవ్ పనులు

సమీక్షలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేప ట్టిన అనకాపల్లి ఉత్సవ్‌ను పక్కా ప్రణా ళికతో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జిల్లా అధికారులను కోరారు. కొత్తూరులోని ఆర్డీఓ కార్యాలయ సమావేశ మంది రంలో బుధవారం ఉత్సవ్‌పై ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ ఆధ్వర్యంలో 30, 31 తేదీల్లో అనకాపల్లి ఉత్సవ్ జరుగుతుందన్నారు. గడువు సమీపించినందున ఏర్పాట్లను వేగ వంతం చేయాలన్నారు. ఏర్పాట్లలో ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆర్డీఓ ఆయిషా, పర్యాటక శాఖ ప్రాంతీయ అధికారి కల్యాణి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, సీఐలు ప్రేమ్ కుమార్, వెంకట నారాయణ, సినీ దర్శకుడు చిన్ని, కూటమి నాయకులు సకలా గోవింద, వాసు, భాస్కరరావు పాల్గొన్నారు.

కొండకర్ల ఆవ వద్ద చకచకా ఏర్పాట్లు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అనకాపల్లి ఉత్సవం సందర్భంగా కొండకర్ల ఆవ వద్ద ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయి. ఈ ఏర్పా ట్లను బుధవారం సాయంత్రం ఉత్తరాంధ్ర జిల్లాల జనసేన కన్వీనర్ సుందరపు సతీష్‌కు మార్, ఎమ్మెల్యే విజయ్‌కుమార్ వేరువేరుగా పరిశీలించారు. ఒకప్పుడు విశాఖ ఉత్సవం మాత్రమే జరిగేదని.. జిల్లాలో మొదటిసారిగా దీనిని ఏర్పాటు చేశారన్నారు. జనసేన జిల్లా కార్యదర్శి శ్రీవేణి, కరెడ్ల ప్రకాశ్, ద్వారపురెడ్డి బాబ్జీ, కొరుపోలు చిన్నారావు, జనపరెడ్డి శ్రీనివా సరావు తదితరులు పాల్గొన్నారు.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్‌ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్

TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

నిర్వాసితులకు మార్కెట్‌ధర ప్రకారం పరిహారం చెల్లించాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: నిర్వాసితు లందరికి ఆ ప్రాంత మార్కెట్ ధర ప్రకారం పరి హారం చెల్లించడంతోపాటు పునరావాసం కల్పించా లని అఖిల భారత కిసాన్ సభ ప్రతినిధి కృష్ణ ప్రసాద్ డిమాండ్ చేశారు. అనకాపల్లిలో బుధ వారం 'మా భూమి-మా హక్కు-మా ఊపిరి' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. పర్యావరణ అను మతులు అతిక్రమించి రాజ్యాంగ విరుద్ధంగా ప్రభు త్వాలు నిర్ణయాలు తీసుకుంటున్నాయని మండిప డ్డారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం రైతు వ్యతి రేకంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపిం చారు. బాధితులకు అండగా ఉన్న సీపీఎం నేత అప్పలరాజు వంటివారిపై పీడీ చట్టాలను నమోదు చేయిస్తున్నారన్నారు. సీపీఎం జాతీయ కమిటీ సభ్యుడు కె లోకనాథం మాట్లాడుతూ గణతంత్ర వేడుకల వేదికపై జిల్లా యంత్రాంగం జిల్లాలో భూములను ప్రైవేటు వ్యక్తు లకు ధారాదత్తం చేసేలా ప్రకటన చేయడం దురదృష్టకరం అన్నారు. జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు అధ్య క్షతన జరిగిన సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న, కోశాధికారి గండి నాయనబాబు, ఆర్ శంకరరావు, గంటా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న కృష్ణప్రసాద్

బాధ్యాతాయుత పౌరులను తీర్చిదిద్దేలా విద్యాబోధన

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: విద్యా ర్థులను సమతుల్య వ్యక్తిత్వంతో బాధ్యతా యుత పౌరులుగా తీర్చిదిద్దేలా విద్యాబోధన ఉండాలని సివిల్ సర్వీస్ శిక్షకులు, ధనిక్‌భా రత్ విద్యాసంస్థల డైరెక్టర్ బాలలత పేర్కొ న్నారు. అనకాపల్లిలో బుధవారం నిర్వహిం చిన అవగాహన సదస్సులో ఆమె మాట్లా డారు. మారుతున్న విద్యారంగం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు తగ్గట్టుగా విద్యార్థులు విద్యను అభ్యసించాలన్నారు. ధనిక్ భారత్ విద్యాసంస్థలను ఈ ఏడాది నుంచి ప్రారంభిస్తు న్నట్లు తెలిపారు. ధనిక్ అంటే కేవలం ఆర్థిక సంపదే కాదని జ్ఞాన సమృద్ధి, సాంకే తిక ప్రావీణ్యం, విలువ ఆధారిత జీవనం, కుటుంబ, సామాజిక వ్యవ స్థల బలోపేతం ఉండాలన్నారు. ఇది విద్యార్థులకు నేర్పించాలన్నారు. ఒత్తిడిలేని విద్యావిధానంతో ప్రయో జనం ఉంటుందన్నారు. విద్యార్థులు. తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేశారు. సదస్సులో డైరెక్టర్లు విక్రమ్ సురేంద్రబాబు, పెండేలా మస్తాన్ రావు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న సివిల్‌సర్వీస్ శిక్షకులు బాలలత

ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళన

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో మీటర్ రీడర్లు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్య దర్శి దొరబాబు మాట్లాడుతూ 20 ఏళ్లుగా సంస్థలో పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత కల్పించలే దన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు లేక పోవడం వల్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొ న్నారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శంకరరావు, బి.శ్రీనివాసరావు మాట్లా డుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఏడాది కావొస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయ ణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ నాయకులు వియ్యపు రాజు, తులసీరావు, అప్పలకొండ, చిరంజీవి పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మీటర్ రీడర్స్

గంజాయి నిందితులకు పదేళ్ల జైలు

చోడవరం, న్యూస్‌టుడే: గంజాయి అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడిన నలుగు రికి కఠిన కారాగార జైలు శిక్ష విధిస్తూ చోడవరం తొమ్మిదో అదనపు జిల్లా కోర్టు(ఫాస్ట్ ట్రాక్) బుధ వారం తీర్పు వెల్లడించింది. దొరికిన అయిదుగు రిలో షేక్ ఖాసింను నిర్దోషిగా ప్రకటించగా మిగతా నలుగురు ముద్దాయిలకు ఒక్కొక్కరికి పదేళ్లపాటు జైలుశిక్ష జడ్జి ఎం.హరినారాయణ తీర్పులో పేర్కొన్నారు. జైలుశిక్షతో పాటు ఒక్కొ క్కరికి రూ.లక్ష జరిమానా విధించారు.

ద్విచక్రవాహన చోరీ నిందితుడికి 18 నెలలు..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి మండలం దర్జీనగర్‌లో గత ఏడాది జనవరిలో ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసిన నిందితుడు ఎస్. గంగాధర్‌కు 18 నెలల జైలుశిక్ష విధిస్తూ న్యాయ మూర్తి నికిత సెంగర్ బుధవారం తీర్పు ఇచ్చినట్లు గ్రామీణ ఎస్సై రవికుమార్ తెలిపారు. నిందితుడికి జైలుశిక్ష పడేలా చేసిన గ్రామీణ ఎస్సైను జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా ప్రత్యేకంగా అభినందించారు.

పక్కాగా వంద రోజుల ప్రణాళిక అమలు

కశింకోట, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర పాఠశాలల పరిశీ లకులు, సంయుక్త సంచాలకులు ఎన్.గీత సూచించారు. కశింకోట డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆమె సందర్శించారు. తరగతి గదులు పరిశీలించి పదో తరగతి విద్యా ర్థుల వంద రోజుల ప్రణాళిక ఏ విధంగా అమలవుతుందని విద్యా ర్థులను అడిగి తెలుసుకున్నారు. ఆరో తరగతి విద్యార్థుల ప్రగతి పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి చూసి శుభ్రమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. స్పోర్ట్స్ క్లబ్‌ను పరి శీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణాధికారి ఎ. శ్రీధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎన్‌జేవీ ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కశింకోట డీపీఎన్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకులు గీత

పశువుల పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరి

పాడి రైతులకు మందులు అందజేస్తున్న ఏడీ గణేష్

మునగపాక, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పశువుల పెంప కంలో జాగ్రత్తలు పాటించి అధిక పాల దిగుబడి సాధించాలని పశుసంవర్ధకశాఖ ఏడీ గణేష్ రైతులకు సూచించారు. మునగపాక మండలం తిమ్మరాజుపేట, అచ్యుతాపురం మండలం కొండకర్లలో బుధవారం ఉచిత పశువైద్య శిబి రాలు నిర్వహించారు. ఏడీ పశువుల పెంపకానికి పలు సూచనలు చేశారు. వైద్యులు జగదీశ్, వెటర్నరీ అసిస్టెంట్ మౌనిక, కోదండరావు, గవర కార్పొరేషన్ డైరెక్టరు భీమరశెట్టి శ్రీను పాల్గొన్నారు.

కశింకోట, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పశువులు ఆరోగ్యంగా పెరిగితే రైతన్నకు అధిక ఆదాయం వస్తుందని పశువైద్యాధికారిణి దయానా సూచించారు. కశింకోట మండలం జి.భీమవరంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఆవులు, గేదెలు, మేకలకు ఉచితంగా మందులు అందించారు. అచ్యుతాపురం మండలం కొండకర్లలో నిర్వహించిన శిబిరంలో పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు గణేష్ పాల్గొన్నారు. వైద్యులు జగదీశ్ సేవలందించారు.

నిర్వాసితులకు అండగా కూటమి ప్రభుత్వం

నక్కపల్లి, న్యూస్‌టుడే: పెదబోదుగల్లం పునరావాస కాలనీ వద్ద ఇళ్ల నిర్మాణాలకు నిర్వాసితులంతా ముందుకు రావాలని తెదేపా నియోజక వర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంక టేష్ కోరారు. ఇక్కడ ఇళ్ల నిర్మాణ పనులను పార్టీ నాయ కులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించి, పలు ఇళ్ల స్లాబుల నిర్మాణాలకు కొబ్బరి కాయ కొట్టారు. ప్రభుత్వం నిర్వాసితులకు అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు. తెదేపా మండల శాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొప్పిశెట్టి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మట్టి నాణ్యత పరీక్షల పనుల అడ్డగింత

వాహనాల వద్ద రైతులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కాగిత సమీపంలో కొందరు వ్యక్తులు యంత్రాలతో చేస్తున్న మట్టినాణ్యత పరీక్షలను స్థానికులు బుధవారం అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన నాయకులు, రైతులు పనులు చేస్తున్న వారి వద్దకు చేరుకుని రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా భూముల్లోకి ఎందుకు వచ్చారు, మీరెవరంటూ ప్రశ్నించారు. ఓఎన్జీసీకి సంబంధించి వచ్చామని వారు వివరించగా, ఏదేమైనా తమ అనుమతి లేకుండా తనిఖీలు చేయడానికి వీల్లేదంటూ భీష్మించారు. తర్వాత యంత్రాలను బయటకు రప్పించారు. సర్పంచి పోతంశెట్టి రాజేశ్, పోతంశెట్టి బాబ్జీ, వీరబాబు, జమీల్ పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్

నక్కపల్లి, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతంలో కలెక్టర్ విజయకృష్ణన్ బుధవారం పర్యటించారు. ఈ పర్యటనకు సంబంధించి మండలస్థాయి అధికారులకు, ప్రెస్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఇక్కడ జరుగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను పరిశీలించారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

SOLAR PRODUCTS

Franchise Partner Opportunity to promote Renewable Energy Projects. For more details email to franchise@mslsolar.in

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తిపై సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

FLAT FOR SALE

TAGARAPUVALASA

2 BHK & 3 BHK Flats for Sale, Beside ANITS College, Tagarapuvalasa. ✆: 96429 78696, 94406 75916.

GENERAL

3 BHK Flat for Sale Near Swarna Bharathi Indoor Stadium Resapuvanipalem Contact: 9948477979.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు ఫైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

ATCHYUTAPURAM

DTCP Approved Plot (1120 Sq.Yds) Cheemalapalli, Atchutapuram, Vizag. Contact: 9923879631

JOBS

Wanted (1) Accounts Manager - (M) having knowledge in Tally (2) Executive Manager - (M/F) having fluency in English. Email Resume to: info@premcoals.in

@@ Multinational Co. Needs 1. Admn. Manager (Rtd./VRS) Experience in Office. 2. Telecaller. Good Salary. Ph: 9848551846.

Wanted Maths Teacher for Classes: VII to IX Timings 8:25AM to 4:30PM. Contact: MSM School Ph: 2711649, 93915 88015

Require Managers for Vizag Corporate Office, Housewives above 35 Years with experience or interested to earn & work from Office. Interviews: 29, 30 & 31 Jan. ✆ 9121519874, 8885435455.

WANTED
Steel Trading Company Requires
MANAGER/ OFFICER (Accounts & Taxation)
ACCOUNTANT (GST& E Invoicing & E Waybill)
MANAGER/ OFFICER (Sales)
OFFICE ATTENDER cum DRIVER
CONTACT: saisampathprofilespvtltd@gmail.com
B.S.LAYOUT, SEETAMMADHARA, VSP

ప్రైవేటు బ్యాంకులోకి 10th, ఇంటర్, All (డిగ్రీ, B.Tech., Dip. & ITI) కావలెను. Sal:18-25K, Age: 35 లోపు స్పాట్ జాయిన్. ✆ 7995439539.

డాక్‌యార్డ్‌లో పనిచేయుటకు హౌసెకీపింగ్ బాయ్స్ కావలెను. PVC తప్పనిసరి. జీ: 16,000 (26 రో) + PF. ✆ 8332968270, 8686026333.

డెంటల్ క్లినిక్‌లో పని చేయుటకు డెంటల్ అసిస్టెంట్స్ కావలెను. (ఫుల్‌టైం / పార్ట్‌టైం) సీబీఎం కాంపౌండ్, వైజాగ్. 6300442703.

MARKETING/ SALES

Experienced sales executives required for Sleepzing manufacturing company, Autonagar, Vizag. Ph: 6303817808

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

లారీ ఢీకొని యువకుడి మృతి

కశింకోట, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై కశింకోట మండలం నర్సింగబిల్లి జీడిపిక్కల కర్మాగారం వద్ద లారీ ఢీకొని యువకుడు మృతిచెందాడు. ఎస్సై పి.మనోజ్‌కుమార్ కథనం ప్రకారం.. ఎస్.రాయవరం మండలం బురుగుపాడు గ్రామానికి చెందిన **భూపతి ప్రవీణ్‌కుమార్** (25) ద్విచక్ర వాహనంపై మంగళవారం రాత్రి నర్సింగబిల్లి సాయిబాబా తీర్థానికి వచ్చి తిరిగి స్వగ్రామం వెళ్తున్నాడు. కూడలి వద్ద ఎలమంచిలి నుంచి ఒడిశా వైపు వెళుతున్న లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

చికిత్స పొందుతూ లారీ డ్రైవర్...

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 13న లైనుకొత్తూరు శివారు సోమన్నపాలెం వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తూ డివైడర్‌ను ఢీకొని గాయపడ్డ వ్యక్తి బుధవారం మృతి చెందినట్లు గ్రామీణ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రేగుపాలెం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ ఎన్నేటి రమణ (53) సోమన్నపాలెం వెళ్తూ డివైడర్‌ను ఢీకొని పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి బావమరిది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఓపీ టికెట్ల జారీకి అంతరాయం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కేజీహెచ్ ఓపీ విభాగంలో బుధవారం సాంకేతిక పరమైన ఇబ్బందులు తలెత్తడంతో ఓపీ టికెట్ల జారీ ప్రక్రియ గంటకుపైగా నిలిచిపోయింది. దీంతో రోగులు, వారి సహాయకులు నిరీక్షించాల్సి వచ్చింది. ఓపీ టికెట్లు లేకుండా వైద్యసేవలు అందవు. టికెట్లకు సంబంధించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసేందుకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ అందుబాటులో ఉన్నప్పటికీ ప్రయోజనం లేకపోయింది. సిబ్బంది స్పందించి తగిన చర్యలు తీసుకుని, సేవల్ని పునరుద్ధరించారు. తరచూ ఇదే సమస్య ఎదురవుతోందని, అధికారులు స్పందించి. . శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు కోరారు.

కోడి పందేలపై దాడులు

కశింకోట, న్యూస్‌టుడే: సోమవరం గ్రామ శివార్లలో కోడి పందేలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. సీఐ అల్లు స్వామినాయుడు పర్యవేక్షణలో ఎస్సై పి.మనోజ్‌కుమార్ సిబ్బందితో దాడులు నిర్వహించి పందేలు నిర్వహిస్తున్న ముగ్గురు నిందితులను పట్టుకొని వారి నుంచి రెండు కోళ్లు, రూ.1120 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

అయిదుగురు జూదరుల అరెస్టు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం శివార్లలోని తోటల్లో జూద శిబిరంపై దాడి చేసి అయిదుగురు జూదరులను అరెస్టు చేసినట్లు బుధవారం ఎస్సై విభీషణరావు తెలిపారు. వీరి నుంచి రూ.4800 స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

కుటుంబాలతో అనకాపల్లి ఉత్సవ్‌లో పాల్గొనాలి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తొలిసారిగా ఈ నెల 30, 31 తేదీలలో జరుగుతున్న అనకాపల్లి ఉత్సవ్‌లో కుటుంబాలతో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీ డీవో ఆశాజ్యోతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో సినీ గాయకుల మ్యూజికల్ నైట్ షో, బెల్లం మార్కెట్‌లో ఫ్లవర్ షో, పరవాడ మండలంలోని ముత్యాలమ్మపాలెం బీచ్, అచ్యుతాపురం కొండకర్ల ఆవలో ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు.

నక్కపల్లి: అనకాపల్లి ఉత్సవ్‌ను అంతా జయప్రదం చేయాలని ఎంపీడీఓ బి.చైతన్య కోరారు. అనకాపల్లి, అచ్యుతాపురంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత విభావరి, పూల ప్రదర్శన, కొండకర్ల ఆవ బోటు షికార్ తదితర కార్యక్రమాలుంటాయన్నారు. ప్రజలంతా తమ కుటుంబాలతో వచ్చి పాల్గొనాలని కోరారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్రాయిలర్
ఫారం గేటు	135	130
లైవ్	162	150
డ్రెస్డ్	235	270
స్కిన్‌లెస్	267	280

అనకాపల్లి
• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

రాజా: **రాజాసాబ్**, రామచంద్ర: **జన్**, వెంకటేశ్వర: **భర్త మహాశయులకు విజ్ఞప్తి**, సత్యనారాయణ స్క్రీన్1: **అనగనగా ఒకరాజు**, స్క్రీన్2, పర్తిసాయి: **మన శంకర వరప్రసాద్‌గారు**, షిర్డిసాయి: **నారీనారీ నడుమమురారి**
అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **మన శంకర వరప్రసాద్‌గారు** స్క్రీన్-2: **నారీనారీ నడుమమురారి**

విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక నేడు

రాంబిల్లి, న్యూస్‌టుడే: అచ్యుతాపురం సబ్ డివిజన్ కార్యాలయంలో గురువారం నిర్వహించే విద్యుత్తు వినియోగదారుల పరిష్కారం వేదికను సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి తూర్పుప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ ఈఈ కె.రాజశేఖర్, ఏఈ ఎస్.నాగరాజు ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు నిర్వహించే ఈ వేదికలో పాల్గొనే ఉన్నతాధికారులు వినియోగదారుల నుంచి అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తారని చెప్పారు.

కలెక్టర్. ఎస్పీ కార్యాలయాలు పట్టణంలో నెలకొల్పాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు పట్టణంలోనే సొంత భవనాలను సమకూర్చాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్ కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. లేఖ వివరాలను బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రైవేటు భవనాల్లో అద్దెకు ఉంటున్న జిల్లా కార్యాలయాలను జీవీఎంసీ, డీసీఎంఎస్ స్థలాల్లో భవనాలు నిర్మించి తరలిస్తే ప్రజలకు ప్రయోజనంతోపాటు ఈ శాఖలకు ఆర్థికంగా ప్రయోజనం ఉంటుందని రత్నాకర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో డీసీఎంఎస్ స్థలాన్ని పెట్రోల్ బంకికి అప్పగించాలని చేశారని, ఎంపీ సీఎం రమేశ్ ప్రమేయంతో అడ్డుకున్నామన్నారు. తిరిగి ఈ పనులు మొదలు పెట్టి స్థల విలువను తగ్గించి క్రమేపీ ఆక్రమించాలని చూస్తున్నారన్నారు. దీనివల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు.

పల్లె పరిశుభ్రం.. యువతకు ఉపాధి మార్గం

కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమం

పల్లెల్లో పేరుకుపోతున్న పొడి చెత్తకు చరమగీతం పాడుతూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి నాంది పలికింది. స్వచ్ఛ రథాలను యువతకు అందించి వాటి ద్వారా వారికి ఉపాధి కల్పించడంతోపాటు పల్లెలో పారిశుద్ధ్యం మెరుగుపర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పనికిరాదని బయటపడేసే ఎటువంటి వస్తువునైనా ఈ వాహనం వద్దకు తీసుకొచ్చి అందిస్తే వారికి నిత్యావసర సరకులు అందిస్తారు.
– న్యూస్‌టుడే, అచ్యుతాపురం

జిల్లాలో 24 మండలాలు ఉండగా ప్రతి మండలానికి ఒక స్వచ్ఛరథం చొప్పున కూటమి ప్రభుత్వం సమకూర్చింది. తడి వ్యర్థాలను పారిశుధ్య కార్మికులు సంపద కేంద్రానికి తీసుకెళ్లి వర్మీ కంపోస్టుగా మార్చుతూ పంచాయతీలకు ఆదాయాన్ని అందిస్తున్నారు. పల్లెల్లో మిగిలిపోయిన పొడి వ్యర్థాలను సేకరించడానికి ఇప్పుడు స్వచ్ఛ రథాలను తీసుకొచ్చారు. వారానికి ఒకరోజు స్వచ్ఛ రథం ప్రతి పంచాయతీకి వెళ్లేలా షెడ్యూల్ రూపొందించారు. నిర్వాహకులు అన్ని వీధుల్లో వాహనంతో తిరుగుతూ వారు అందించే పనికిరాని వస్తువులను సేకరించాల్సి ఉంటుంది. వాహనాలను నడిపేవారికి మండల పరిషత్తు నుంచి నెలకి రూ. 25 వేల చొప్పున వేతనం ఇవ్వనున్నారు. ప్లాస్టిక్ వస్తువులు, పేపర్లు, అట్టలు, ఇనుము, స్టీల్, చెక్కలు, ఎలక్ట్రికల్ వ్యర్థాలు, దుస్తులు ఇలా ప్రతి వస్తువుకు కేజీల చొప్పున ధర నిర్ణయించి దీనికి ప్రతిగా నిత్యావసర సరకులు, ఉల్లిపాయలు, కూరగాయలు, పప్పులు, చాక్లెట్లు, నూనెలు, సబ్బులు, షాంపూలు ఇలా ఉపయోగపడే వస్తువులను వారికి అందివ్వనున్నారు. 20 వేల జనాభా ఉంటే పంచాయతీలకు సొంతంగా ఒక వాహనం ఇవ్వనున్నారు. వీరికి రూ. 21 వేలు వేతనం అందిస్తారు. నాలుగు ఆదివారాలు మినహా మిగిలిన అన్ని రోజుల్లోనూ వీరు పనిచేయాల్సి ఉంటుంది.

దోసూరులో ప్లాస్టిక్ వ్యర్థాలను తూకం వేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

పల్లె ప్రగతిలో ముందడుగు : పల్లెల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు భారీగా పేరుకుపోయాయి. స్వచ్ఛరథాల ద్వారా పల్లెల్లో ప్లాస్టిక్‌ను తగ్గించడంతో పాటు శుభ్రమైన పల్లెలను కళ్లముందు ఉంచనున్నారు. దీంతోపాటు యువతకు ఉపాధి కల్పించడం ద్వారా పేద కుటుంబాల్లో ఆర్థిక భరోసా కల్పించినట్లు అవుతుంది. సేకరించిన వస్తువుల పునర్వినియోగానికి అవకాశం ఏర్పడుతుంది. జిల్లాలో అచ్యుతాపురం, రావికమతం, అనకాపల్లి మండలాల్లో నమూనాగా ఈ కార్యక్రమం జరుగుతోంది. ఇది విజయవంతమైతే జిల్లా వ్యాప్తంగా మరింత విస్తరించనున్నారు. కేజీ ప్లాస్టిక్ వస్తువులకు రూ. 20 చొప్పున కొనుగోలు చేస్తున్నాం.

– సందీప్, జిల్లా పంచాయతీ అధికారి

బస్టాప్ ఇక్కడ.. నిలిపేది అక్కడ..

ప్రయాణికుల అవస్థలు

నక్కపల్లి, న్యూస్‌టుడే

స్త్రీశక్తి పథకం అమలులోకి వచ్చిన తర్వాత ప్రధాన రహదారుల్లో ఆర్టీసీ ప్రయాణం చేసే మహిళలకు కష్టాలు తప్పడంలేదు. ముఖ్యంగా పల్లెవెలుగు బస్సులు తిరిగే ప్రాంతాల్లో కొందరు డ్రైవర్లు బస్టాప్‌ల్లో కాకుండా, దూరంగా నిలుపుతుండటంతో వీరంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అనకాపల్లి - పాయకరావుపేట మధ్య నిత్యం వందలాది మంది ప్రయాణం చేస్తుంటారు. నక్కపల్లి, వేంపాడు, అడ్డురోడ్డు, ధర్మవరం, పులపర్తి, తాళ్లపాలెం తదితర కూడళ్లలో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారంతా బస్సుల కోసం ఎదురు చూస్తుండగా, కొందరు డ్రైవర్లు రద్దీని చూసి జనాలు ఎక్కే ప్రాంతాల్లో కాకుండా ముందు గాని, తర్వాత గాని బస్సులను తీసుకెళ్లి ఆపుతున్నారు. ఈ స్టాప్‌లో దిగాల్సిన వారంతా దిగగానే బస్సులు వెళ్లిపోతున్నాయి. దూరంగా ఆపిన బస్సును ఎక్కేందుకు మహిళలతోపాటు, ఇతరులు లగేజీలతో పరుగులు తీస్తున్నారు. ఈ క్రమంలో కొందరు పట్టు తప్పి కింద పడుతున్నారు. కొందరైతే చోదకులైతే వాహనం నిండిపోగానే ప్రయాణికులు ఎక్కుతుండగానే లాగించేస్తున్నారు. ఫలితంగా బస్సుల నుంచి జారి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ పరిస్థితి తెలిసినా అధికార యంత్రాంగం ఈ పరిస్థితిని చక్కదిద్దే దిశగా చర్యలు చేపట్టడంలేదు. ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు పాఠశాలలకు, ఉద్యోగులు విధులు, కార్మికులు పనిలోకి వెళ్తుండటంతో రద్దీ అధికంగా ఉంటుంది. ఎక్కువమంది ఆర్టీసీ ప్రయాణమే చేస్తుంటారు. దీన్ని గుర్తించి ఆర్టీసీ అధికారులు ఆయా సమయాల్లో కనీసం అదనపు బస్సులు నడిచేలా చూడగలిగితే చాలా వరకు ఇబ్బందులు తీరతాయి. ప్రయాణికులు వేచి ఉన్న బస్టాపుల్లోనే బస్సు ఆగేలా చూడగలిగితే మహిళలు పరుగులు తీసే కష్టం తప్పుతుంది. ఈ దిశగా చోదకులతో అధికారులు మాట్లాడి సమన్వయం చేయగలిగితే సత్ఫలితాలు వస్తాయి. అవకాశాన్ని బట్టి ఇలాంటి చోట్ల ఇబ్బందులు తలెత్తకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి పోలీసుల సహకారాన్ని తీసుకోగలిగితే చాలా మేలు జరుగుతుంది.

అడ్డురోడ్డు కూడలిలో ప్రయాణికుల రద్దీ

శాఖా గ్రంథాలయం తనిఖీ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని శాఖా గ్రంథాలయాన్ని బుధవారం కార్యదర్శి బి. కుమార్‌రాజా తనిఖీ చేశారు. ఎలమంచిలి గ్రంథాలయాధికారి వి.ఆనంద్, వి.లక్ష్మణరావు, సీతారామ్మూర్తి, షేక్ సలీం పాల్గొన్నారు.

పాడి రైతుల శ్రేయస్సే లక్ష్యం

నక్కపల్లి, న్యూస్‌టుడే: పాడిరైతుల శ్రేయస్సే ధ్యేయంగా విశాఖ డెయిరీ నడుస్తోందని డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ అన్నారు. చినదొడ్డిగల్లులో డొంకాడ, డీజీ కొత్తూరు, చినదొడ్డిగల్లు, కాగిత ప్రాంతాలకు చెందిన 70 మంది పాడి రైతులకు వడ్డీలేని రుణాలు బుధవారం పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, డెయిరీ తుని యూనిట్ మేనేజరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: దిబ్బపాలెం, వేటజంగాలపాలెం తదితర గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం తెదేపా మండల శాఖ అధ్యక్షుడు కర్రి వెంకట సన్యాసిరావు బాధితుల నివాసాలకు వెళ్లి అందజేశారు. పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జి బత్తుల రమేష్, గ్రామ పార్టీల అధ్యక్షులు పీలా అప్పారావు, ప్రసాద్, హరిబాబు, సర్పంచి పీలా ఉష పాల్గొన్నారు.

మునగపాకలో సిమెంట్ రోడ్ల నిర్మాణం

మునగపాక: మునగపాకలోని పలు వార్డుల్లో పంచాయతీ, మండల పరిషత్ నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టారు. శెట్టిబలిజపేటలో రూ.2.23 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి జడ్పీటీసీ సభ్యుడు స్వామి సత్యనారాయణ, సర్పంచి దిమ్మల అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు గణేష్ బుధవారం భూమిపూజ చేశారు.

సభ్యులకు 24 శాతం డివిడెండ్

అనకాపల్లి: సంఘ సభ్యులకు 24 శాతం డివిడెండ్ అందిస్తామని గౌరీ పీఏసీఎస్ అధ్యక్షులు కర్రి మహాలక్ష్మినాయుడు తెలిపారు. సంఘ ఆవరణలో బుధవారం నిర్వహించిన మహాజన సభలో ఆయన మాట్లాడారు. ఏటా సంఘం లాభాలబాటలో నడుస్తోందని వివరించారు. డైరెక్టర్లు కాండ్రేగుల నూకేశ్వరరావు, యల్లపు శ్రీనివాసరావు, కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

డివైడర్ దాటేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: డివైడర్లు దాటే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని గ్రామీణ ఎస్సై రవికుమార్ తెలిపారు. కొత్తూరు నర్సింగరావుపేటలో బుధవారం రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. వాహనాల రాకపోకలు పరిశీలించకుండా డివైడర్లు దాటడం వల్ల చాలామంది ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలన్నారు. గ్రామీణ ఎస్సై నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి సామాజిక తనిఖీ సమావేశం నేడు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం గురువారం మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఏపీఓ భాగ్యలత తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొంటారన్నారు.

ఆదమరిస్తే ప్రమాదమే..!

ఎస్.రాయవరం: గెడ్డపాలెం కూడలి సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని క్రషర్ మట్టికుప్ప ప్రమాదకరంగా మారింది. రహదారిపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ముందు వెళ్తున్న వాహనాన్ని అధిగమిస్తూ క్రషర్ మట్టి కుప్పను ఢీకొట్టే ప్రమాదం ఉంది. క్రషర్ మట్టి రవాణా చేస్తున్న వాహనాలు అధిక లోడ్‌తో తనిఖీలకు భయపడి, ఇలా రహదారిపై కొంత మట్టిని పోగులుగా వేసి, వెళ్లిపోతుయన్నారు. దీంతోఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. క్రషర్ మట్టి పోగువేసి 10 రోజులు దాటుతున్నా తొలగింపు చర్యలు చేపట్టలేదు.

మూడురోజుల ముచ్చటే..!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: తుమ్మపాల నుంచి బొజ్జన్నకొండకు వెళ్లే మార్గం మరమ్మతుకు గురైంది. రహదారిపై గోతులు పడ్డాయి. ఇటీవల గోతులను క్రషర్ బుగ్గితో పూడ్చి తాత్కాలిక మరమ్మతు చేపట్టారు ఈ ప్రాంతంలో క్వారీ వాహనాల రాకపోకల వల్ల కొద్ది రోజులకే రోడ్లు పాడవుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో రహదారికి శాశ్వత మరమ్మతు చేపట్టి సమస్యను పరిష్కరించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

సంచులే స్లూయిస్‌లుగా...

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తాండవ నది నుంచి వచ్చే నీటి లభ్యత రబీలో అంతంతమాత్రమే. పంట కాలువల్లో ఉన్న నీరు నేరుగా భూములకు చేరాలంటే స్లూయిస్‌లదే కీలకపాత్ర. ఇవి లేకపోవడంతో రైతులు నానాపాట్లు పడుతున్నారు. పెదరామభద్రపురంలో పంట కాలువలో తాటి మొదళ్లు, కర్రలు అడ్డుగా పెట్టి దానికి ప్లాస్టిక్ గోనె సంచులను కట్టారు. దీంతో నీరు వృథాగా పోవడం లేదని రైతులు పేర్కొంటున్నారు. కాలువల్లో నిల్వ ఉన్న నీటిని మోటారు ద్వారా పంటలకు అందిస్తున్నామని తెలిపారు.

ప్రతి ఇంటికి సంతోషాన్ని పంచడమే లక్ష్యం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ప్రతి ఇంటికి సంతోషాన్ని అందివ్వడమే లక్ష్యంగా అనకాపల్లి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ తెలిపారు. అచ్యుతాపురంలో బుధవారం ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో కూటమి నాయకులతో ఎమ్మెల్యే ఉత్సవాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొండకర్ల ఆవ లో పడవల పోటీలు, బోటు షికారు, ఫుడ్‌స్టాల్స్‌తో పాటు ఆటలు, పాటలతో ఆనందంగా గడిపే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నాయకులు దిన్‌బాబు, బైలపూడి రాందాసు, దాడి ముసిలినాయుడు, జనపరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

దేవస్థానం రోడ్డులో ఆక్రమణల తొలగింపు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని గౌతమ్ కూడలి నుంచి పాండురంగ స్వామి దేవస్థానానికి వెళ్లే రోడ్డులో ఆక్రమణల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. తెదేపా మండల, పట్టణ శాఖల అధ్యక్షులు చించలపు ప్రదీప్, యాళ్ల వరహాలబాబు సమక్షంలో తహసీల్దారు మహేశ్వరరావు బుధవారం ఆక్రమణలను పరిశీలించారు. ఆక్రమణదారులతో మాట్లాడారు. రెండు రోజుల్లో అన్ని తీసివేయాలని ఆదేశించారు. మండలశాఖ అధ్యక్షుడు ప్రదీప్ మాట్లాడుతూ ఈనెల 31న పేట ప్రధాన రహదారికి హోంమంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేస్తారని చెప్పారు. రెండు వరుసల రాదారికి రూ.10 కోట్లు వెచ్చించనున్నారని వివరించారు.

ఆక్రమణలు పరిశీలిస్తున్న తహసీల్దార్ మహేశ్వరరావు

స్థానిక ఎన్నికలకు శ్రేణులను సిద్ధం చేయండి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: స్థానిక ఎన్నికలకు తెదేపా శ్రేణులను సిద్ధం చేయాలని ఏపీ రహదార్ల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు సూచించారు. బుధవారం కార్యకర్తలు, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ నెల 30, 31వ తేదీల్లో జరిగే అనకాపల్లి ఉత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. తెదేపా అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్‌కుమార్, మండలాధ్యక్షులు పీలా తులసీరామ్, పెంటకోట విజయ్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లి శివనారాయణమూర్తి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రగడ నాగేశ్వరరావు

రహదారి భద్రతపై ర్యాలీ

కోటవురట్ల, నక్కపల్లి, న్యూస్‌టుడే: రహదారులపై వాహనాలను జాగ్రత్తగా నడిపితే ప్రమాదాలను నివారించుకోవచ్చని ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌కుమార్ అన్నారు. బుధవారం కొడవటిపూడిలో జాతీయ రహదారి భద్రతపై మాసోత్సవాలను సీఫా సంస్థ డైరెక్టర్ శశిప్రభ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫ్లెక్సీలు పట్టుకొని, నినాదాలు చేస్తూ ర్యాలీ చేసి మానవహారంగా ఏర్పడ్డారు. సీఫా కో ఆర్డినేటర్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. నక్కపల్లి మండలం వేంపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. టోల్‌ప్లాజా మేనేజరు డీపీ కృష్ణ హెచ్ఎం వరలక్ష్మి, సేఫ్టీ మేనేజరు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కొడవటిపూడిలో విద్యార్థులు, ఉపాధ్యాయల ర్యాలీ

భక్తిశ్రద్ధలతో అమ్మవార్ల జాతరలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గొలగాం పంచాయతీ శివారు బీసీ కాలనీలో ఎల్లారమ్మ తల్లి జాతరను బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. పురవీధుల్లో అమ్మవారిని ఊరేగించారు.

ఎల్లారమ్మ

నక్కపల్లి: రేబాకలో గూడుపమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం పండితుల ప్రత్యేక పూజల తర్వాత భక్తులకు దర్శనాలు కల్పించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధనజరిగింది.

కశింకోట: సోమవరంలో అభయాంజనేయస్వామి తీర్థం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి తెదేపా మండల అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, సర్పంచి గొంతిన నాగరత్నం ఆధ్వర్యంలో తమలపాకుల అర్చన, అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం దేవాలయం వద్ద అన్నసమారాధన చేశారు.

వైభవంగా బ్రహ్మలింగేశ్వర స్వామి కల్యాణం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పెదఉప్పలంలోని బ్రహ్మలింగేశ్వరస్వామి వార్షిక కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. రాజరాజేశ్వరి సమేత ఉమా బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు నాగ పార్వతీశం ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామివారి కల్యాణ వేడుక నిర్వహించారు. తెదేపా నాయకులు పినపాత్రుని గణేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అలంకరణలో గూడుపమ్మతల్లి

అయ్యప్పస్వామి ఆలయంలో ఉచిత అన్నప్రసాదాలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: భక్తులు, దాతల సహకారంతో ఐదేళ్లుగా అన్నసమారాధన, ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ఛైర్మన్ కటకం లక్ష్మణరావు అన్నారు. పట్టణంలోని కన్యకాపరమేశ్వరి అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న గురుస్వామి (తెలంగాణ) అనుదీప్‌ను సత్కరించి, స్వామి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన అర్చకులు ప్రసాద్, ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాకలో చేపట్టిన వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు బుధవారం విరాళాలు అందజేశారు. అనకాపల్లికి చెందిన మళ్ల దేవరాజ్ వారి కుమారులు రూ. 50 వేలు, మునగపాకకు చెందిన ఆడారి రామచంద్రరావు, ఆరతి దంపతులు రూ. 50 వేల చొప్పున విరాళాలు అందజేశారు.

నేడు సీతారామాలయ వార్షికోత్సవం

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక మండలం తిమ్మరాజుపేటలో సీతారామాలయం ప్రథమ వార్షికోత్సవం గురువారం నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. రాత్రి తొమ్మిది గంటలకు అనకాపల్లి శ్రీనటరాజ యువజన కళానాట్యమండలి వారిచే 'లక్ష్మణగీత' నాటకం ప్రదర్శిస్తారన్నారు.

రైల్వే ట్రాక్‌పై ప్రమాదాల నివారణకు రెయిలింగ్

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రైలు ట్రాక్‌లపై ప్రమాదాల నివారణకు ఆ శాఖ అధికారులు ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నారు. విశాఖ - సికింద్రాబాద్ మార్గంలో రైళ్ల సంఖ్య, రాకపోకలతో ట్రాఫిక్ పెరిగింది. దీంతో పాటు అధిక వేగంతో నడిచే వందేభారత్, ఉదయ్, దురంతో వంటి పలు ఎక్స్‌ప్రెస్‌లు రైళ్లకు ఆటంకం లేకుండా ఉండేలా పట్టాలపైకి మూగజీవాలు, ఇతరులు రాకుండా ఉండేందుకు ఇనుప కమ్మలతో రెయిలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు విశాఖపట్నం నుంచి విజయవాడ వరకు చేపడుతున్నారు. ఇందులో భాగంగా పాయకరావుపేట, నామవరం, పీఎల్ పురం, దేవవరం, గుల్లిపాడు, నర్సీపట్నం రోడ్డు వంటి గ్రామీణ ప్రాంతాల్లో రైలు పట్టాలకు ఆనుకుని ఉన్న ప్రదేశాల్లో అనధికార ద్వారాలను రెయిలింగ్ అమర్చి మూసి వేస్తున్నారు. ఈ వ్యవస్థ ద్వారా రైల్వే ట్రాక్‌లపై ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు వీలుంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

రైల్వే ట్రాక్‌పైకి పశువులు, ఇతరులు రాకుండా ఏర్పాటు చేస్తున్న ఇనుప కమ్మలతో రెయిలింగ్

జనవాణిలో వినతులన్నీ పరిష్కరిస్తాం

ఎలమంచిలి: జనవాణిలో వచ్చిన వినతులన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలో బుధవారం ఆయన జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. విద్యార్థులు, వృద్ధులు తమ సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. వినతులను శాఖలవారీగా అధికారులకు పంపారు. కూటమి నాయకులు బొద్దపు శ్రీను, ఊటకోటి రమేష్ కుమార్, పిట్టా శ్రీను, కొఠారు శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

మాఘపౌర్ణమి జాతరకు ఏర్పాట్లు

అచ్యుతాపురం: ప్రశాంత జాతరకు అందరూ సహకరించాలని సీఐ చంద్రశేఖరరావు, ఎస్సై సుధాకరరావు కోరారు. పూడిమడక తీర ప్రాంతంలో ఫిబ్రవరి ఒకటిన జరిగే మాఘపౌర్ణమి జాతర, పుణ్య స్నానాలపై చర్చించడానికి బుధవారం పోలీసు అధికారులు గ్రామంలో పర్యటించారు. వాహనాల పార్కింగ్, స్నానాలకు వచ్చే భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, తీసుకోవాల్సిన భద్రతా పరమైన చర్యలపై చర్చించారు. భక్తులు సముద్రం లోపలికి వెళ్లకుండా బోట్లను అడ్డుగా పెడుతున్నట్లు తెలిపారు. నాయకులు మేరుగు బాపునాయుడు, కొండబాబు, వెంకటరావుపాల్గొన్నారు. కాగా మాఘపౌర్ణమి పేరుతో కొందరు నాయకులు కంపెనీల వద్ద దందాలను నిర్వహిస్తున్నారని వీరిని అడ్డుకోవాలని గ్రామానికి చెందిన మత్స్యకార నాయకులు కోరారు. ఏపీఐఐసీ వన్‌స్టాప్ కార్యాలయంలో జెడ్ఎం నరసింగరావును కలిసి ఫిర్యాదు చేశారు.

మత్స్యకారులతో మాట్లాడుతున్న సీఐ

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726

అనకాపల్లి పట్టణం: గాంధీనగరంలో వీధిలైట్లు మరమ్మతుకు గురయ్యాయి. –రాజు, గాంధీనగరం ✓:సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.– చక్రవర్తి, జీవీఎంసీ జోనల్ కమిషనర్, అనకాపల్లి.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: యర్రవరంలో సరిపడ తాగునీటి కుళాయిలు లేవు. దీంతో ఎక్కువ మంది ఒక దగ్గరే నిరీక్షించాల్సి వస్తోంది. – సత్యవతి, యర్రవరం ✓: పంచాయతీ నిధులతో తాగునీటి కుళాయిలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. – చిరంజీవి, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

పాయకరావుపేట: పట్టణంలో దోమల బెడద ఎక్కువైంది. డ్రైనేజీల్లోనూ, ఖాళీ స్థలాల్లో మురుగుతో ఎక్కువగా వస్తున్నాయి. – సుబ్బారావు, స్థానికుడు ✓: దోమల ఉద్ధృతి తగ్గించేందుకు ఫాగింగ్ చేయిస్తాం. – కె.డేవిడ్, ఈవో

అనకాపల్లి: నర్సింగరావుపేటలో కల్వర్టు దెబ్బతింది. – కొయిలాడ రాముడు ✓: కల్వర్టు బాగు చేయిస్తాం. – కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్, అనకాపల్లి.

ఎలమంచిలి: పట్టణంలోని దిమిలి రోడ్డులో ఆక్రమణలు పెరిగిపోయాయి. వన్‌వే ట్రాఫిక్ అమలు కావడంలేదు. – పి.సతీష్, ఎలమంచిలి ✓: వన్ వే ట్రాఫిక్ అమలు చేశాం. పాటించని వారిపై కేసులు నమోదు చేస్తాం. – రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్సై ఎలమంచిలి

స్పందనకు వందనం

గోతులు పూడ్చారు: ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: గోకులపాడు సమీపంలో జాతీయ రహదారి పక్కన తాగునీటి పైపులైను కోసం తవ్వి వదిలేసిన గోతులు పూడ్చివేశారు. దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 26న 'పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికన వార్త ప్రచురితమైంది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి గుత్తేదార్‌తో గోతులు పూడ్చించి సమస్య పరిష్కరించారు.

డ్రోన్‌తో నిఘా

ఎలమంచిలి గ్రామీణం: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, గంజాయి తీసుకోవడం, అసాంఘిక చర్యలకు పాల్పడటం వంటి కార్యకలాపాలను నియంత్రించడం కోసం డ్రోన్‌తో నిఘా పెడుతున్నామని గ్రామీణ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. బుధవారం వెంకటాపురం, చినగొల్లలపాలెం, పెదగొల్లలపాలెం గ్రామాల్లో డ్రోన్‌తో పరిశీలించారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మున్సిపల్ కమిషనర్‌కి సమ్మె నోటీసు

ఎలమంచిలి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12 నుంచి సమ్మె చేస్తున్నామని స్థానిక మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజుకు బుధవారం మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు ఆధ్వర్యంలో వీరంతా కమిషనర్‌ని కలిశారు. పాత కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్త కార్మిక చట్టాలు తీసుకురావడం అన్యాయమన్నారు. యూనియన్ నాయకులు వెంకటరమణ, నూకరాజు, సూరిబాబు, సోంబాబు, పవన్, రాజేష్ కుమారి పాల్గొన్నారు. లేబర్ కోడ్స్ రద్దుచేయాలని అచ్యుతాపురం సెజ్‌లోని వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు సీఐటీయూ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రొంగలి రాము, సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కి సమ్మె నోటీసు అందిస్తున్న కార్మిక సంఘాల నాయకులు కార్మికులు

పూరిల్లు దగ్ధం..

నక్కపల్లి: దోసలపాడులో జరిగిన అగ్నిప్రమాదంలో ఓ పూరిల్లు దగ్ధమైంది. ప్రమాదంలో భారీ నగదు కాలిపోయినట్లు బాధితులు వాపోయారు. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నంబారు అప్పలనర్స ఇద్దరు పిల్లలతో కలిసి పూరింట్లో ఉంటున్నారు. కూలి పనిచేసుకుని జీవిస్తుండగా, బుధవారం ఉదయం విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు రేగి ఇల్లు కాలిపోయింది. ప్రమాదంలో ఇల్లు నిర్మించుకోవడానికి అప్పుచేసి తెచ్చిన రూ.5 లక్షల నగదు కాలిపోయినట్లు బాధితురాలు విలపించారు.

ప్రథమ వర్ధంతి

మీరు లేని లోటు తీరనిది మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య : కోటిపల్లి శ్రీదేవి
కుమారులు: కోటిపల్లి శ్రీనివాస్, సంజీవ్‌రావు
మరియు కుటుంబ సభ్యులు
కీ॥శే॥ కోటిపల్లి జేజిబాబు గారు (1961-2025), అనకాపల్లి

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

ప్రతిభ చూపారు.. ప్రశంసలు పొందారు

ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు

వ్యాసరచన విజేతలకు బహుమతులు అందజేసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, న్యాయవాది రమణ

చోడవరం, న్యూస్‌టుడే: చదువుతోపాటు ఇతర విజ్ఞాన అంశాలపై విద్యార్థులు సత్తా చాటుతున్నారు. ఎంచుకున్న అంశాలపై విషయ పరిజ్ఞానంతో రాసి, మాట్లాడి మెప్పించారు. చిత్రాలతో గీయడంలో ప్రతిభ కనబరిచారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఉషోదయ విద్యా సంస్థల ప్రాంగణంలో రీజినల్ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీలల్లో ఈ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.పి. కిరణ్‌కుమార్ బహుమతులతోపాటు ప్రశంసాపత్రాలు అందించారు. న్యాయనిర్ణేతలుగా విశ్రాంత గురుకుల విద్యాలయం అధ్యాపకులు డా.ప్రాత రాజశేఖర్, న్యాయవాది తానవరపు వెంకట రమణ, విశ్రాంత చిత్రలేఖన ఉపాధ్యాయుడు బి. సూర్యనారాయణమూర్తి వ్యవహరించారు. ఉషోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.ఎన్. నాయుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగాధిపతి డా. బి. మల్లిబాబు సహకరించారు.

విజేతలు వీరే: ✦ **వ్యాసరచన :** జి. దక్ష (చలపతి), ఎ. పావని (సూర్యమహతి), నాగపాల్గుణ (శ్రీ విజ్ఞాన స్కూల్) ✦ **చిత్రలేఖనం:** కె. శ్రీహాషిత (శ్రీ విజ్ఞాన స్కూల్), కె.తేజశ్రీ (శ్రీ విజ్ఞాన్ స్కూల్), బి.జశ్వంత్‌కుమార్ (జడ్పీ ఉన్నత పాఠశాల, పిఎస్. పేట).

✦ **వక్తృత్వం:** ఆర్. గాయత్రి (చలపతి స్కూల్), కె. జ్యోత్స్న (ఏడమ్స్ స్కూల్), బి. లోహిత (ఏడమ్స్ స్కూల్). ✦ **క్విజ్:** ఎం. తేజేశ్వరి(పి.ఎస్. పేట జడ్పీహైస్కూలు), ఎం. సత్యహేమంత్ (చోడవరం జడ్పీ), హెచ్. జ్ఞానదీప్ (చోడవరం జడ్పీ ఉన్నత పాఠశాల)

వక్తృత్వ పోటీల్లో విజేతలు

చిత్రలేఖన పోటీలలో..

క్విజ్‌లో గెలుపొందినవారు

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** నారి నారి నడుమ మురారీ, భర్త మహాశయులకు విజ్ఞప్తి, **ఆడి2:** మన శంకర వర ప్రసాద్ గారు, **ఆడి3:** అనగా అనగా ఓ రోజు, **ఆడి4:** మన శంకర వర ప్రసాద్ గారు, **రాజు:** మన శంకర వరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, **బంగార్రాజు:** అనగా అనగా ఓ రోజు **చోడవరం:** సాయిలక్ష్మి: భర్త మహాశయలకు విజ్ఞప్తి, శ్రీ సాయిలక్ష్మి: రాజాసాబ్, అనగనగా ఒకరాజు, **పూర్ణా:** మన శంకర వర ప్రసాదు గారు

అటోఇటో అయితే అంతే..

వాహనం నిండా ధాన్యం బస్తాలు.. వాటిపై కొందరు ప్రమాదకరంగా కూర్చొని రాకపోకలు సాగిస్తున్నారు. డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేకులు వేసినా.. మలుపులు వద్ద ఏమరపాటుగా ఉన్నా జారి పడి తీవ్ర ప్రమాదం జరగక తప్పదు. నిర్లక్ష్యంగా రాకపోకలు సాగిస్తున్న ఈ చిత్రాన్ని చీడికాడ - జైతవరం రోడ్డులోని ఉప్పరగూడెం సమీపంలోనిది.

– న్యూస్‌టుడే, చీడికాడ

అదనపు ఓపీలు.. రోగులకు ఊరట

ప్రాంతీయ ఆసుపత్రి రోగులతో కిటకిటలాడుతోంది. ఇక్కడ నాణ్యమైన సేవ లందుతుండటంతో వైద్యశాలకు పరిసర మండలాల ప్రజల తాకిడి పెరిగింది. దీంతో ప్రస్తుత ఔటు పేషెంట్ (ఓపీ) కౌంటర్లు సరిపోవడం లేదు. ఈ ఇబ్బందులను గుర్తించిన సభాపతి అయ్యన్నపాత్రుడు అదనపు ఓపీల ఏర్పాటుకు చొరవ తీసుకున్నారు. ఆయన ఆదేశాల మేరకు వీటిని సమకూర్చే నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.

– న్యూస్‌టుడే, నర్సీపట్నం

» ఆభా ఐడీ తప్పనిసరి చేయడంతో కొంతకాలం నుంచి ఈ ఓపీల్లోనే ముందుగా రోగులకు ఐడీ నమోదు పనులు చేపడుతున్నారు. అసలే కౌంటర్లు చాలని పరిస్థితికి ఈ అదనపు పనులతో రద్దీ అధికమైంది. ఇక్కడికి వచ్చే వారికి ఓపీ పొందడం భారంగా మారింది. ఈ సమస్య సభాపతి అయ్యన్న దృష్టికి రావడంతో అదనపు ఓపీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

ప్లాట్‌ఫాం నిర్మాణం

» వైద్యశాల మెరుగైన సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి చెందుతోంది. తొలి రోజుల్లో పది పడకల ఆసుపత్రిగా ఉన్నా ప్రస్తుతం ఇప్పుడు 150 పడకల ఆసుపత్రి స్థాయికి చేరింది. రాష్ట్రంలోనే అత్యధిక కాన్పుల కేసులతో ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. గతంలో రోజు ఇక్కడ మూడు వందల ఓపీలు నమోదయ్యేవి. ఇప్పుడది ఆరు వందలకు దాటిందని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. నిత్యం ఇక్కడ ఇతర రోగులతో పాటు గర్భిణులు, బాలింతలు, పసి పిల్లలతో ఆసుపత్రిలో అన్ని విభాగాలు కిక్కిరిసి ఉంటున్నాయి. ఓపీల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఆరు కౌంటర్లతోనే సేవలందిస్తున్న పరిస్థితి ఇబ్బందులకు కారణమవుతోంది.

» ఇటీవల డైరక్టర్ ఆఫ్ సెంకడరీ గ్రేడ్ హెల్త్ నుంచి ఈ వైద్యాలయానికి రూ.23 లక్షల నిధులు మంజూరయ్యాయి. వీటిలోని కొంత సొమ్ముతో ఇందులోని ప్రహరీకి రంగులు వేశారు. ఈ నిధులనే ఇప్పుడు ఆసుపత్రిలోని కొత్తబ్లాక్‌లో అదనంగా ఆరు ఓపీ కౌంటర్ల నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్నారు. ఇవి వచ్చే ఫిబ్రవరి నెల మొదట వారంలో పూర్తవుతాయని ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నాయుడు తెలిపారు. ఇవి అందుబాటులోకి వస్తే పాత ఆరు కౌంటర్లను ప్రసవాలకు సంబంధించి గైనిక్‌కు మాత్రమే వినియోగిస్తామని ఆసుపత్రి సూపరింటెండెంట్ సుధాశారద తెలిపారు. కొత్త వాటిని ఇతర రోగులు ఉపయోగించుకునేలా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

మట్టిదారుల గతిమారేనా ?

పంటపొలాలకు వెళ్లే మట్టిదారులు ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదు. ప్రజాప్రతినిధులు ప్రధాన రోడ్ల గురించి పట్టించుకుంటున్నారే తప్ప పోలాలకు, కల్లాలకు చేరే మట్టిదారుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వీటిని పల్లె పండగ 2.0లో చేర్చి సిమెంటు రోడ్లుగా అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కె.కోటపాడు

అధ్వానంగా గుల్లిపల్లిలో పంటపొలాలకు చేరే దారి

శివాలయంలో అయ్యన్న పూజలు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: చెట్టుపల్లిలోని ఐశ్వర్యాంబికా సమేత అనంతేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు దంపతులు రుద్రహోమంలో పాల్గొన్నారు. ధర్మకర్త సుంకర గోపాలకృష్ణ తదితరులు స్వాగతం పలికి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్‌తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం చెట్టుపల్లి పైడితల్లి అమ్మవారి జాతర ప్రచార గోడపత్రికని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి విశాఖ ఉపాధ్యక్షుడు చక్రవర్తి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ మోపాడ సత్యప్రసాద్, ఆలయ ఛైర్మన్ మోపాడ మురళీ పాల్గొన్నారు.

అయ్యన్నకు స్వామివారి చిత్రపటం అందజేత

సిరిజాంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

చీడికాడ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరిలో సేవాభావం ఉండాలని, సత్యం అనే మార్గంలోనే నడుచుకోవాలని దివ్యామృత సాయి సూచించారు. విజయనగరం జిల్లా ఎస్. కోట మండలం సాయిపల్లెకు చెందిన సత్యసాయి ట్రస్ట్ ఫర్ యూనివర్సల్ వెల్ఫేర్ సహకారంతో శ్రీ సత్యసాయి దివ్య జలం (సురక్షిత, శుద్ధ తాగునీటి ప్లాంటు) చీడికాడ మండలం సిరిజాం గ్రామంలో నిర్మించారు. ఆధ్యాత్మికవేత్త కన్నూరి శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఆర్వో ప్లాంటు ప్రారంభోత్సవానికి దివ్యామృత సాయి ముఖ్య అతిథిగా హాజరై ప్లాంటును ప్రారంభించారు. ఆయనతో పాటు ప్రవచన వాచస్పతి రామకృష్ణానంద, ఆచార్య ముద్ర ముత్యాలనాయుడును, విద్యుత్తు సంస్థ మండల లైన్‌మెన్ బొత్సా వరహాలు, పలువురు ప్రముఖులను సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి ఇ.శంకరరావు తదితరులు హాజరయ్యారు.

ప్రసంగిస్తున్న దివ్యామృత సాయి

కార్యక్రమానికి హాజరైన భక్తజనం

నేటి నుంచి దేవరాపల్లి తీర్థాలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లిలోని ఉమామహేశ్వరీదేవి కల్యాణ తీర్థ మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమై ఫిబ్రవరి-2 వరకు ముగియనున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం జిల్లాస్థాయి గుర్రం పోటీలు, సోమవారం జిల్లాస్థాయి ఎడ్లపోటీలు జరగనున్నాయి. అమ్మవారి కల్యాణం గురువారం రాత్రి జరుగుతుందని, కల్యాణం చేయించుకోవాలనుకున్న దంపతులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

✦ దేవరాపల్లిలోని వేంకటేశ్వర స్వామి కల్యాణం గురువారం ఉదయం జరుగుతుందని ఆలయ అర్చకులు నాగేశ్వరరావు శర్మ తెలిపారు.

చోడవరం గ్రామీణం: అడ్డూరు గ్రామంలో గాదేలమ్మ తీర్థమహోత్సవం గురువారం నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: మేడిచర్ల అభయాంజనేయస్వామి తీర్థం గురువారం జరగనుంది. ఎ. భీమవరం చినతల్లమ్మ, దాలివలస ఎరుకులమ్మ తీర్థాలు జరగుతాయి.

కృష్ణదేవిపేట: కొత్తమల్లంపేటలో ఏటా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే జానికిలమ్మ అమ్మవారి జాతర ఫిబ్రవరిలో ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం వీరంతా బుధవారం రాత్రి రచ్చబండ వద్ద సమావేశమయ్యారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఆలయం వద్ద భద్రత ఏర్పాట్లపై చర్చించారు.

ఉమామహేశ్వరీ దేవి

మిగిలిన బార్‌లకు రీనోటిఫికేషన్

మాధవధార, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని రెండు బార్‌లకు నోటిఫికేషన్ జారీ చేశారు. గతంలో రెండుసార్లు ఇచ్చిన నోటిఫికేషన్‌కు ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో మళ్లీ రీనోటిఫికేషన్ ఇచ్చినట్లు డీసీ డి. శ్రీరామచంద్రమూర్తి తెలిపారు.

అవంతిలో సాంకేతిక సదస్సులు

మాకవరపాలెం, న్యూస్‌టుడే : స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ అధ్యక్షతన ఈనెల 30, 31 తేదీల్లో సినర్జీ 2026 పేరుతో సాంకేతిక సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.మోహనరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రముఖ వ్యక్తులు సదస్సుల్లో పాల్గొంటారన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

చీడికాడ, న్యూస్‌టుడే: రాష్ట్ర విపత్తు సహాయనిధి (ఎస్డీఆర్ఎఫ్) పేరుతో అన్నదాతలను సైబర్ ముఠా మాయ చేస్తుందని, రైతులంతా అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ సహాయం పశుసంవర్ధక శాఖ అధికారిక శాఖల ద్వారానే సమాచారం వస్తుందని, అనుమానాస్పదమైన ఫోన్‌కాల్స్ వస్తే అందుబాటులోని పశువైద్యశాలల్లో సంప్రదించాలని సూచించారు.

విద్యుత్తు సరఫరా నిలుపుదల రేపు

చోడవరం, న్యూస్‌టుడే: వెంకన్నపాలెం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని పంచాయతీలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ నర్సీపట్నం డీఈఈ ఎస్.రామకృష్ణ తెలిపారు.

చెరువు గట్లపై మొక్కల పెంపకం

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం పెద్దిరాజు చెరువు గట్లపై బుధవారం మొక్కలు నాటారు. అనకాపల్లి డివిజన్ అటవీ అధికారి సోమసుందర్ ఆదేశాల మేరకు చోడవరం సామాజిక అటవీశాఖ ఆధ్వర్యంలో ఆకృతి సంస్థ సహకారం, ఎన్టీపీసీ సింహాద్రి నిధులతో పెద్దిరాజు చెరువు గట్లపై మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. సంస్థ కార్యదర్శి బి.వి.రవి ప్రసాద్ చెప్పారు. సర్పంచి గెంజి మంగ మోదినాయుడు, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీ నాగేశ్వరరావు, సూర్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ ముక్కా మహాలక్ష్మినాయుడు, మాజీ సర్పంచి కంచిపాటి జగన్నాథరావు, వ్యాపారులు వెచ్చా రాజు, గెల్లి బుజ్జి, బండారు రాజారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభ్యాసన సామగ్రి అందజేత

కృష్ణదేవిపేట న్యూస్‌టుడే: గొలుగొండ కొత్తమల్లంపేట జడ్పీఉన్నత పాఠశాలలో బుధవారం పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. సాయంత్రం వరకూ ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఇక్కడే చదువుకున్న పూర్వ విద్యార్థి పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు చిటికెల రమణ, ఉపాధ్యాయులు మూర్తిరాజు మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

జలం.. గరళం

చోడవరం, న్యూస్‌టుడే : నియోజకవర్గ కేంద్రమైన చోడవరం పట్టణంలో కుళాయిల ద్వారా కుళ్లనీరు రావడంతో స్థానికులు దిగ్భ్రాంతి చెందారు. మంగళ, బుధవారాల్లో రెండు తాగునీటి పథకాల నుంచి నల్లగా మురుగునీరు సరఫరా అవుతుండటంతో దాన్ని బిందెల్లో పట్టుకునేందుకు వెళ్లిన వారంతా అవాక్కయ్యారు.

✦ దుద్దువీధి, కోనాం అతిథి గృహం సమీపంలో ఉన్న తాగునీటి పథకాల నుంచి గత అయిదు రోజులుగా పట్టణంలోని పలు నివాసిత ప్రాంతాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. గౌరీపట్నం సమీపంలోని పంప్ హౌస్ నుంచి వచ్చే ప్రధాన పైప్‌లైన్‌కు గతంలో రంధ్రం పడింది. దీనికి సంబంధించిన మరమ్మతు పనులు గత శనివారం నుంచి జరుగుతున్నాయి. సోమవారం సాయంత్రానికి పూర్తవడంతో మంగళవారం నుంచి నీటి సరఫరా చేశారు. తీరా కుళాయిల వద్ద నీటికోసం వెళ్లినవారికి ఈ పరిస్థితి తలెత్తింది.

✦ దీనిపై సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ పంచాయతీ పెద్దలు, సిబ్బందికి తాగునీటి సరఫరాపై ఉన్న నిర్లక్ష్యం దీని ద్వారా కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వద్ద విషయాన్ని ప్రస్తావించగా బుధవారం నీటి పథకాలను పరిశుభ్రం చేయడంతోనే ఈ ఇబ్బంది తలెత్తిందన్నారు. మరోసారి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

కుళాయిల నుంచి వచ్చిన తాగునీరు ఇలా..

చెత్తాచెదారం నదుల్లోనే..

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దేరు, తాచేరు జలాలు కలుషితమవుతున్నాయి. కోళ్లు, చేపలు వ్యర్థాలు, చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి. వడ్డాది వంతెన దగ్గర చేపలు, మాంసం దుకాణాలు ఎక్కువగా ఉన్నాయి. వీటి నుంచి వచ్చే వ్యర్థాలన్నింటినీ తీసుకువచ్చి పెద్దేరులో పడేస్తున్నారు. వీటివల్ల నీరంతా కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి తాగునీరు అందించే ఊటబావులు పెద్దేరులోనే ఉన్నాయి. చేపలు, కోళ్ల వ్యర్థాలు నీటిలో తేలుతూ కనిపిస్తున్నాయి. ప్రవహించే స్వచ్ఛమైన నీళ్లు కాస్త రంగుమారిపోయి దుర్వాసన వస్తున్నాయి. వంతెన దగ్గర వ్యర్థాలన్నీ పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తుండడంతో రోడ్డు మార్గంలో వెళ్లేవారు ముక్కులు మూసుకుని వెళ్తున్నారు. కలుషిత జలాలను తాగి మూజీవాలు అనారోగ్యం పాలవుతున్నాయి. అధికారులు రోజూ ఆ పక్క నుంచే తిరుగుతున్నా పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అలాగే విజయరామరాజుపేట దగ్గర తాచేరు చెత్తాచెదారంతో నిండిపోతుంది. ఊరి చెత్తాచెదారం తీసుకువచ్చి నదిలో పడేస్తున్నారు. నదీగర్భం చెత్తకుప్పలా తయారైంది. నదుల స్వచ్ఛతను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

విజయరామరాజుపేట దగ్గర తాచేరులో చెత్త

విద్యతోనే ఉన్నత భవిష్యత్

మాకవరపాలెం, న్యూస్‌టుడే : బాలికలు విద్యలో రాణిస్తే ఉన్నత భవిష్యత్తు లభిస్తోందని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కన్వీనర్ శుభాశర్మ అన్నారు. బుధవారం మాకవరపాలెం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని సందర్శించారు. పాఠశాలలో అమలు చేస్తున్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించారు. పాఠ్యాంశాలపై విద్యార్థులతో చర్చించారు. విశాఖపట్నంలో నిర్వహించిన స్పెల్‌బీ జోనల్ మీట్‌లో ద్వితీయస్థానం సాధించిన లక్ష్మీలావణ్యను సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ త్రివేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంటకాలను పరిశీలిస్తున్న శుభాశర్మ

అభివృద్ధికి చేసిన కృషి స్ఫూర్తిదాయకం

దమయంతి దంపతులను సత్కరిస్తున్న గ్రంథాలయ అధికారులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: గ్రంథాలయం రూపురేఖలను మార్చడంలో నర్సీపట్నం గ్రంథాలయ అధికారిణి దమయంతి కృషి స్ఫూర్తిదాయకమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కె.త్రిమూర్తులు అన్నారు. గణతంత్ర దినోత్సవాన ఉత్తమ అధికారిణిగా ఎంపికైన ఆమెను డివిజన్‌లోని గ్రంథాలయ అధికారులు, పుస్తక నిక్షిప్త కేంద్రాల నిర్వాహకులు బుధవారం సాయంత్రం ఇక్కడ సత్కరించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులకు రూ.24 కోట్ల ఖర్చు

గొలుగొండ, న్యూస్‌టుడే: 2024-25 ఆర్థిక సంవత్సరంలో మండలంలో 27 పంచాయతీల్లో సుమారుగా రూ. 24 కోట్లు విలువైన పనులు చేపట్టినట్టు డ్వామా పీడీ పూర్ణిమాదేవి తెలిపారు. బుధవారం ఇక్కడ మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీల ప్రజా వేదిక నిర్వహించి వివిధ గ్రామాల్లో చేపట్టిన పనులు, అందులోని లోపాలను వివరించారు. దాదాపు రూ.8లక్షలకు సరైన లెక్కలు చూపక పోవడం గుర్తించామన్నారు. ఈ సొమ్మును బాధ్యుల నుంచి రికవరీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఏపీఓ సూర్యమణి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీపీ మణికుమారి, ఉప ఎంపీపీ బాబ్జీతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న పీడీ పూర్ణిమాదేవి

పెచ్చులూడుతోంది

తిరగని ఫ్యాన్లు, పెచ్చులూడిపోతున్న వసతిగృహం లోపలి భాగం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కొరువాడలోని బీసీ బాలుర వసతిగృహం క్రమంగా శిథిలమవుతోంది. భవనం పైకప్పు పెచ్చులూడి ఇనుపచువ్వలు కనిపిస్తున్నాయి. కిటికీలు, ద్వార మందాలు దెబ్బతిన్నాయి. ఫ్యాన్లు పనిచేయక విద్యార్థులు దోమలతో నానా ఇబ్బందులు పడుతున్నారు. కొరువాడలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు చెందిన 48 మంది విద్యార్థులు ఇక్కడ బస చేస్తున్నారు. 1987లో నిర్మించిన ఈ భవనం ఎప్పుడు పడిపోతుందో తెలియక బిక్కుబిక్కుమంటున్నారు.

కస్పా కాలువకి సిమెంటు లైనింగ్ చెయాలి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది కస్పా కాలువకి సిమెంటు లైనింగ్ పనులు చేయించాలని సాగునీటిసంఘం అధ్యక్షుడు దాడి పెదగోవిందరావు అధికారులను కోరారు. కస్పా కాలువపై బుధవారం గేట్లు ఎత్తి రెండోపంట కోసం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టికాలువ కావడంతో తరచూ పూడికపోయి సాగునీటి కోసం రైతులంతా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రబీలో పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తలారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డాది కస్పా కాలువపై గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్న గోవిందరావు

బాలికలతో అనుచితంగా ప్రవర్తించవద్దు

చోడవరం, న్యూస్‌టుడే: ఎదుగుతున్న బాలికల విషయంలో ఇతరులెవరూ అనుచితంగా ప్రవర్తించకూడదని స్థానిక సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కె.గౌరీశంకరరావు అన్నారు. ఏమీ తెలియని వయసులో వివాహాలు చేయవద్దని చేయవద్దని ఆయన హితవు పలికారు. పట్టణంలోని భాష్యం స్కూల్లో బుధవారం బాలికల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు మండల న్యాయ సేవాధికార సంస్థ సారథ్యంలో జరిగింది. సదస్సులో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ సంతోష్ కుమార్, విద్యాశ్రీ పాల్గొన్నారు.

✦ ఉపకారాగారాన్ని సివిల్ జడ్జి కె.గౌరీశంకర్ పరిశీలించారు. రిమాండు ఖైదీలకు పెట్టే ఆహార పదార్థాలు నిల్వచేసే గదిలో వస్తువులను పరిశీలించారు. ప్యానల్ న్యాయవాది భూపతి రాజు, సూపరింటెండ్ వై.బాబురావు, వీర్రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి గౌరీ శంకరరావు తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ఎ.భీమవరానికి పంచాయతీ భవనం లేక సేవలకు గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. – **అప్పారావు, ఎ. భీమవరం,** ✓: పంచాయతీ తీర్మానించిన మేరకు ప్రతిపాదనలు పంపించాం. మరోసారి ఉన్నతాధికారుల వద్ద ప్రస్తావించి ప్రతిపాదనలు పంపుతాం. – తర్రా సన్యాసమ్మ, సర్పంచి, ఎ.భీమవరం

జీడికి మద్దతు ధర ప్రకటించాలి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: జీడి పిక్కలకు కేజీ రూ.200 మద్దతు ధర ప్రకటించి, ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి.వెంకన్న, మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, కె.భవాని డిమాండ్ చేశారు. మండలంలోని బుధవారం శంకరం పంచాయతీలో పర్యటించి గిరిజన జీడిరైతులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి పాలకులు చొరవ చూపాలని నినాదాలు చేశారు.

న్యాయం చేయండి సారూ..

మాకవరపాలెం, న్యూస్‌టుడే : రాచపల్లి రెవెన్యూ సర్వే నంబరు 556/1-ఎ-1లోని స్థిరాస్తికి సంబంధించి కొందరు నాయకులు కాజేసేందుకు యత్నిస్తున్నారంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం తహసీల్దారు కార్యాలయం వద్ద దళిత మహిళలు భూములు ఆన్‌లైన్ చేయించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆన్‌లైన్‌లో తమ పేర్లు మార్పు చేసి న్యాయం చేయాలని బాధితులు రావాడ నూకరత్నం, అప్పారావు, అచ్చియ్యమ్మ జిల్లా కాంగ్రెస్ నాయకుడు బొంతు రమణ ఆధ్వర్యంలో ఉపతహసీల్దారు నూకరాజుకు వినతిపత్రం అందించారు.

దారమల్లేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి సహకారం

గొలుగొండ: ప్రముఖ శైవక్షేత్రం దారమఠం దారల్లేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి ప్రత్యేకంగా సహకారం అందిస్తామని తెదేపా రాష్ట్ర కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. బుధవారం కేరళ నుంచి వచ్చిన శిల్పాలు చెక్కేవారితో కలిసి స్థానిక శివలింగాన్ని దర్శించుకున్నారు. జలపాతం వరకు నిర్మించిన మెట్ల మార్గంలో కొండపైకి చేరుకున్నారు. పవిత్రమైన ఈ పరిసరాల్లో ఎటువంటి మద్యం, మాంసాహార పదర్థాలు చేరకుండా పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరారు.

ప్రధాన ఆలయం వరకు వాహనాలకు అనుమతి

రావికమతం, న్యూస్‌టుడే: ఈ ఏడాది మహాశివరాత్రికి కల్యాణపులోవ పోతురాజుబాబు జాతరకు భక్తులతో వచ్చే వాహనాలను ప్రధాన ఆలయం వరకు అనుమతించనున్నట్లు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చెప్పారు. ఆర్టీసీ జాతర ప్రత్యేక సర్వీసులతో పాటు ఫోర్ వీలర్స్, ద్విచక్ర వాహనాలను పోతురాజు బాబు ఆలయం దగ్గరగా వచ్చేలా అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెల 15, 16, 17 వరకు జరగనున్నన్నాయి. విషయమై జాతర నిర్వహణ, రక్షణ చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, చేపట్టాల్సిన పనులపై సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కొండనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు శంకరరావు, విశాఖ డెయిరీ డైరెక్టర్ సత్యనారాయణ, సీఐ కోటేశ్వరరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాసరావు, గోవిందరావు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే రాజు

వడ్డాది కొండపై భారీ శంఖుచక్ర నామాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది వెంకటేశ్వరస్వామి కొండపై దాతల సహకారంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే రేకులషెడ్లు, సింహద్వారం నిర్మాణం, గ్రానైట్ గచ్చులు, మెట్లమార్గం అభివృద్ధి వంటి పనులు చాలావరకు పూర్తయ్యాయి. తాజాగా సుమారు రూ. 6 లక్షల వ్యయంతో ఆలయం ఎదురుగా భారీ శంఖుచక్రనామాలను ఏర్పాటు చేయనున్నారు. ఉత్సవాల నాటికి పనులు పూర్తిచేయడానికి కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు.

శంఖుచక్రాల నమూనా

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్
స్క్రీన్-1: **అనగనగా ఒకరాజు**
స్క్రీన్-2: **మన శంకర వరప్రసాద్ గారు**

డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వర రావు జిల్లాలోని మింది, దువ్వాడ, లంకెలపాలెం, గాజువాక, కొత్త గాజువాక పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్ల ఉష్ణోగ్రతలు, ఫ్రిజ్‌లు పరిశీలించారు. ప్రతిరోజు కోల్డ్ స్టోరేజ్ యూనిట్ రిజిస్టర్‌లో ఉష్ణోగ్రతలు నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఓపీ సేవలు, అ.భ. ఐడీ రిజిస్ట్రేషన్, ఏఎన్ఎం సేవల గురించి సమీక్షించారు. గర్భిణుల వివరాలు నమోదు చేయాలని సూచించారు.

ఫోన్ చేయండి.. సమస్య తెలపండి

పెందుర్తి జోనల్ కమిషనర్‌తో 'ఫోన్‌ఇన్' నేడు

ఈనాడు మీతోడు

వేపగుంట, న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గం, జీవీఎంసీ పెందుర్తి జోనల్ కార్యాలయం పరిధిలోని 93, 94, 95, 96, 97 వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఆయా ప్రాంతాల ప్రజలు జోనల్ కమిషనర్ హెచ్.శంకరరావు దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' అవకాశం కల్పిస్తోంది. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, అర్హులైన వారికి అందని సంక్షేమ పథకాలు తదితర వాటిపై జెడ్సీకి నేరుగా తెలియజేస్తే ఆయన తగు సమాధానాలు ఇస్తారు.

తేదీ: 29-01-2026 (గురువారం)
సమయం: ఉదయం 9.00 నుంచి 10.30 గంటల వరకు
ఫోన్ చేయాల్సిన నంబరు: 93472 79909

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం న్యూస్‌టుడే: ?: సబ్బవరం-వంగలి రహదారి విస్తరించకపోవడంతో మారిటైం, పెట్రో యూనివర్సిటీలకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. -ఆకుల గణేశ్, వంగలి ✓: ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. -పి.పద్మజ, ఎంపీడీవో, సబ్బవరం

?: సబ్బవరం సాయినగర్ కాలనీకి వెళ్లే దారిలో వృక్షాలు పేరుకుపోయి దోమల బెడద అధికంగా ఉంది. -వై.రామారావు, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం.-పి.ఆనంద రావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే : ?: పల్లినారాయణపురంలో యూజీడీ పనులు సక్రమంగా జరగక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. -నాగేశ్వరరావు ✓: స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరిగేలా చర్యలు తీసుకుంటాం. -శంకరరావు, జోనల్ కమిషనర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ సంతబయలు సమీప ఉద్యానవనం పిచ్చిమొక్కలు, తుప్పలతో అధ్వానంగా తయారైంది. ఆట పరికరాలు తుప్పు పడుతున్నాయి. -శేఖర్, పరవాడ ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి శుభ్రత చర్యలు చేపడతాం. -మల్లికార్జునరావు, ఎంపీడీవో, పరవాడ

వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందడుగు

పరవాడ, న్యూస్‌టుడే

విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి పరీక్షలు కీలకం. అందుకే మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తోంది. గత నెల 6న ప్రారంభమైన ఈ ప్రక్రియ మార్చి 15వ తేదీ వరకు కొనసాగనుంది. నియోజకవర్గంలోని 33 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 2297 మంది పదో తరగతి చదువుతున్నారు. వీరికి అదనపు తరగతులు నిర్వహించి పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. ఒత్తిడిని దూరం చేయడానికి యోగా, ధ్యానంతోపాటు ఆటలాడిస్తున్నారు. ఈ సందర్భంగా 100 రోజుల ప్రణాళిక, పరీక్షల సన్నద్ధతపై పలువురు విద్యార్థుల మనోగతం వారి మాటల్లోనే..

నియోజకవర్గంలోని ప్రభుత్వ బడుల్లో చదువుతున్నవారి వివరాలు ఇలా..

మండలం	పాఠశాలలు	విద్యార్థుల సంఖ్య
పెందుర్తి	12	1032
పరవాడ	13	793
సబ్బవరం	08	472
మొత్తం	33	2297

పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి..

లంకెలపాలెం పాఠశాలలో అదనపు తరగతుల నిర్వహణ

“అదనపు తరగతులు నిర్వహించడం వల్ల సబ్జెక్టులో సందేహాలు నివృత్తి చేసుకుంటున్నా. దీనివల్ల భయం లేకుండా పరీక్షలు రాయగలనన్న ధైర్యం కలుగుతోంది. ప్రతిరోజు ఉదయాన్నే నిద్ర లేచి చదవడం వల్ల పాఠ్యాంశాలు గుర్తుంటున్నాయి. పరీక్షల్లో పదికి పది పాయింట్లు సాధించడానికి ప్రణాళికతో చదువుతున్నా. -ఈగల ప్రణీత, లంకెలపాలెం జడ్పీ హైస్కూల్

“మెరుగైన మార్కులు సాధించడానికి 100 రోజుల ప్రణాళిక ఉపయోగపడుతోంది. పాఠ్యాంశాలు రివిజన్ చేయడం వల్ల సందేహాలన్నీ తొలగిపోతున్నాయి. విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా కేటగిరీ వారీగా విభజించి చదివిస్తున్నారు. మంచి మార్కులు సాధిస్తానన్న నమ్మకం కలిగింది. -లాలం శివజాహ్నవి, పరవాడ జడ్పీ ఉన్నత పాఠశాల

“సబ్జెక్టుల్లో ఉపాధ్యాయులు నేర్పించే మెలకువలు మంచి మార్కుల సాధనకు దోహదపడతాయి. భయం, ఒత్తిడితో చదివితే మర్చిపోయే అవకాశం ఉంది. అందువల్ల ఏ భయం లేకుండా ఉండేందుకు ప్రత్యేక తరగతులకు హాజరై సాధన చేస్తున్నా. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపి పరీక్షలంటే భయాన్ని పోగొడుతున్నారు. -రాంగి దినేష్, లంకెలపాలెం జడ్పీ హైస్కూల్

“గురువులు సూచించిన మెలకువలు ఎంతో సహకరిస్తున్నాయి. దస్తూరి పట్ల అవగాహన కల్పిస్తున్నారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించి ఆహారం కూడా సమకూరుస్తున్నారు. విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నారు. ప్రతి సబ్జెక్టుపై మాదిరి పరీక్షలు నిర్వహించడంతో తప్పులు సరిదిద్దుకుంటున్నాం. -దుంగల విఘ్నేష్‌నాయుడు, పరవాడ జడ్పీ ఉన్నత పాఠశాల

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పరిధి పురుషోత్తపురంలోని గౌరీవిశ్వేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు లక్ష పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని గౌరీపరమేశ్వరులను దర్శించుకున్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆయా పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, నాయకులు దాట్ల మధు, శ్రీనుయాదవ్, కోరాడ శ్రీను, దాకారపు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గౌరీవిశ్వేశ్వరుని సన్నిధిలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, తెదేపా నాయకులు

అప్పన్నస్వామి హుండీ ఆదాయం రూ.1.85కోట్లు

హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది, సేవా కార్యకర్తలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి హుండీల ఆదాయం లెక్కింపు బుధవారం సింహగిరి పరకామణి కేంద్రంలో జరిగింది. ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పర్యవేక్షించారు. 21రోజులకుగాను రూ.1,85,15,811 నగదు, 55.500గ్రాముల బంగారం, 6.140కిలోల వెండి, 11దేశాలకు చెందిన విదేశీ నగదు లభ్యమైనట్లు ఈవో వివరించారు.

1న అధివాస మహోత్సవం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఆరిపాక పంచాయతీలో వెలసిన భువనేశ్వరి అమ్మవారి అధివాస మహోత్సవం ఫిబ్రవరి 1వ తేదీన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆ రోజున అమ్మవారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపడతామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

మణికంఠ (పాతచిత్రం)

పరవాడ, న్యూస్‌టుడే: ఊటగెడ్డ కూడలి-వాడచీపురుపల్లి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందినట్లు పరవాడ ఎస్సై కృష్ణారావు తెలిపారు. ఆ వివరాలిలా.. పరవాడ మండలం వాడచీపురుపల్లికి చెందిన వడ్లపూడి మణికంఠ (26) కొంతకాలంగా ముత్యాలమ్మపాలెంలో సెలూన్ దుకాణం నిర్వహిస్తున్నాడు. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో స్వగ్రామం నుంచి పని మీద ద్విచక్రవాహనంపై పరవాడ వెళ్తుండగా ఎన్టీపీసీ స్వాగత బోర్డు సమీపంలో అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి తల్లి, తమ్ముడు ఉన్నారు. ఈ ఘటనతో కుటుంబీకులు బోరున విలపించారు. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురీలో బుధవారం పోస్టుమార్టం జరిగాక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పాఠశాలకు సామగ్రి వితరణ

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వవార్డు పరిధి ఇస్లాంపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు అగనంపూడికి చెందిన శ్రీపద్మమార్కండేయ సేవా సంఘం, వాసవీ క్లబ్ ప్రతినిధులు సంయుక్తంగా రూ.23వేల విలువ గల జెండా పోల్స్, జెండాలు తదితర సామగ్రిని వితరణగా సమకూర్చారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొలిపాక అప్పారావు, క్లబ్ అధ్యక్షుడు వరహాలుశెట్టి చేతులమీదుగా వీటిని హెచ్ఎం ప్రమీలకు అందజేశారు. ఈసందర్భంగా దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం, క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయినికి సామగ్రి అందజేస్తున్న దృశ్యం

సంప్రదాయబద్ధంగా లక్ష్మీనరసయ్యమ్మ తీర్థం

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: సుజాతనగర్ పరిసర ప్రాంతాల ఆరాధ్య దైవం శ్రీలక్ష్మీనరసయ్యమ్మ పేరంటాలు అమ్మవారి తీర్థం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారు కొలువైన వేపచెట్టుకు పసుపు కుంకుమలతో అలంకరించారు. విద్యుద్దీపాలతో ఆలయాన్ని ముస్తాబు చేశారు. తెల్లవారుజాము నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. మహిళలు నూతన వస్త్రాలు, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణం, 80అడుగుల రహదారి ప్రాంతాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

శారదాపీఠంలో ముగిసిన వార్షికోత్సవాలు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: విశాఖ శారదాపీఠంలో అయిదు రోజుల పాటు జరిగిన వార్షికోత్సవాలు బుధవారం రాజశ్యామల యాగం మహాపూర్ణాహుతితో ముగిశాయి. తొలుత పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పండితులు వేదమంత్రాల నడుమ యాగశాలలోని హోమగుండంలో యజ్ఞ ద్రవ్యాలు సమర్పించి మహా పూర్ణాహుతి జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాగశాల ప్రదక్షిణ చేశారు. పండితులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి యజ్ఞ ప్రసాదం వితరణ చేశారు.

సంపత్ వినాయకుడికి జేజేలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయతీ పందివానిపాలెం గ్రామంలో బుధవారం శ్రీసంపత్‌వినాయక ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులు స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 12గంటల నుంచి అన్నసమారాధన చేపట్టారు. సాయంత్రం ఊరేగింపు నిర్వహించారు. రాత్రి 7 గంటల నుంచి ఆలయం వద్ద పరస నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఇలా ఉంటే రాకపోకలెలా..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ-లంకెలపాలెం ప్రధాన మార్గంలో తహసీల్దార్ కార్యాలయ సమీపంలో రోడ్డు అంచులు ప్రమాదకరంగా మారాయి. బెర్ముల కోసం వేసిన మట్టి వర్షాలకు కొట్టుకుపోవడంతో ప్రస్తుతం ఇలా తయారైంది. ఎదురెదురుగా వాహనాలు వచ్చేటపుడు ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

తవ్వారు.. వదిలేశారు..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం-గుల్లేపల్లి రోడ్డు నుంచి రావులమ్మపాలెం, అంతకాపల్లి మీదుగా లా యూనివర్సిటీకి వెళ్లే రహదారి మరమ్మతులకు ప్రభుత్వం రూ.1.94 కోట్లు మంజూరు చేయడంతో పనులు చేపట్టేందుకు రోడ్డు తవ్వి వదిలేశారు. రెండు వారాలుగా పనులు కొనసాగించకపోవడంతో పాదచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డు పనులు తొందరగా పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

పునరావాస కేంద్రానికి తరలింపు

పెందుర్తి, న్యూస్‌టుడే: మద్యానికి బానిసై భార్యను వేధిస్తున్న వ్యక్తిని బుధవారం పునరావాస కేంద్రానికి తరలించినట్లు సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. వేపగుంట సమీప కృష్ణరాయపురం ప్రాంతానికి చెందిన జగదీశ్ అనే వ్యక్తి మద్యానికి బానిసై తరచూ భార్య భారతిని కొడుతూ వేధిస్తున్నాడు. ఈ మేరకు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు జగదీశ్‌కు కౌన్సెలింగ్ నిర్వహించి చినముషిడివాడలోని న్యూలైఫ్ డ్రగ్ పునరావాస కేంద్రంలో అతడిని చేర్పించారు.

ఘనంగా క్రీడా సంబరాలు

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

విజేతకు బహుమతి అందిస్తున్న అతిథులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి భాష్యం పాఠశాలలో బుధవారం జోనల్ క్రీడా సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ దీపిక ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వేడుకలను బ్యాడ్మింటన్ కోచ్ ఎం.వి.మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ విభాగాల్లో జరిగిన క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందిన పలువురు బాధితులకు తెదేపా నాయకులు బుధవారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. రాంపురంలోని పెందుర్తి తెదేపా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో 13మంది లబ్ధిదారులకు రూ.9లక్షలకు సంబంధించిన చెక్కులు, మంజూరు పత్రాలు అందజేశారు. తెదేపా నాయకులు రెడ్డి నారాయణరావు, కునిగంటి కనకరాజు, గొలగాని సత్యనారాయణ, గండి వంశీదీప్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తున్న తెదేపా నాయకులు

అ వీ ఇ వీ

నేడు పరవాడలో చుక్క అక్కులు తీర్థం

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ సీతారామ కల్యాణ మండపం వద్ద గురువారం శ్రీచుక్క అక్కులు తీర్థ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గండి నమోబాబు తెలిపారు. ఈ సందర్భంగా తీర్థంలో సప్తస్వర భక్తి గీతాంజలివారిచే సంకీర్తనలు, కోలాటం, భజనలు, తోడ పెద్దు గరిడీలు, కూచిపూడి నృత్యం తదితర ప్రదర్శనలు ఉంటాయన్నారు. సాయంత్రం 7గంటల నుంచి అన్నసమారాధన ఉంటుందన్నారు. భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

విద్యుత్తు సరఫరా ఉండని ప్రాంతాలు

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ పి.మురళీకృష్ణ తెలిపారు. దీనివల్ల వాడచీపురుపల్లి, దళాయిపాలెం, తిక్కవానిపాలెం, నాయుడుపాలెం, ముత్యాలమ్మపాలెం, దోసూరు, ఊటగెడ్డపాలెం తదితర ప్రాంతాలకు ఆయా సమయాల్లో సరఫరా ఉండదని వెల్లడించారు.

1 నుంచి మండల స్థాయి వాలీబాల్ పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక గ్రామంలో శ్రీదుర్గమాంబ పండగను పురస్కరించుకుని ఫిబ్రవరి 1 నుంచి మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు యూత్ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేత జట్లకు వరుసగా రూ.6వేలు, రూ.4వేలు, రూ.3వేలు నగదు బహుమతులతోపాటు జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ఆసక్తి గలవారు 84999 34031 నంబరుకు ఫోనులో సంప్రదించాలని కోరారు.

ముత్యాలమ్మపాలెం బీచ్ ఫెస్టివల్‌కు ఏర్పాట్లు

పరవాడ, న్యూస్‌టుడే: అనకాపల్లి ఉత్సవ్‌లో భాగంగా ముత్యాలమ్మపాలెం తీరం వద్ద నిర్వహించనున్న బీచ్ ఫెస్టివల్‌కు పక్కాగా ఏర్పాట్లు చేయాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు సూచించారు. ఈనెల 30, 31 తేదీల్లో రెండు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలకు సంబంధించి ఆయన బుధవారం స్వయంగా తీరాన్ని సందర్శించి జరుగుతున్న ఏర్పాట్లపై ఆరా తీసి పలు సూచనలు చేశారు. ప్రజలు కుటుంబ సమేతంగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. పలువురు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏర్పాట్ల వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పంచకర్ల

తీరంలో సిద్ధం చేస్తున్న విద్యుత్తు దీపాలు

పశుబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పరవాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం 85 శాతం రాయితీపై అందిస్తున్న పశు బీమా పథకాన్ని పాడి రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని పరవాడ పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు కీర్తి రామకృష్ణ అన్నారు. వెన్నెలపాలెం గ్రామంలో బుధవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడిరైతుల సంక్షేమం నిమిత్తం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వాడచీపురుపల్లి పశువైద్యాధికారి సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో మూగజీవాలకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జెర్రిపోతులపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: జెర్రిపోతులపాలెంలో బుధవారం పశు వైద్య శిబిరం జరిగింది. నరవ, జెర్రిపోతులపాలెం పశువైద్య కేంద్రాల వైద్యులు మూగజీవాలకు చికిత్స చేశారు. తొలుత సర్పంచి మడక అప్పలరాజు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుబీమా, వ్యాధి నిరోధక టీకాలపై రైతులకు అవగాహన కల్పించి సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు.

మూగజీవాలకు ఆరోగ్య పరీక్షలు..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో ఈ నెల 19 నుంచి ప్రారంభమైన పశు వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. మండలంలోని నారపాడు గ్రామంలో బుధవారం మూగజీవాలకు చికిత్స చేశారు. నట్టల నివారణ మందులు ఇచ్చారు. అనంతరం ఈ శిబిరాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. డాక్టర్ ఎస్.స్వర్ణలత, పశుసంవర్ధక శాఖ సహాయకులు లక్ష్మణరావు, సంతోష్‌కుమార్, రమణరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సాగర తీరాన.. సాంస్కృతిక సంబరాలు

గ్రామీణభీమిలి, భీమునిపట్నం, న్యూస్‌టుడే: విశాఖ ఉత్సవ్‌లో భాగంగా భీమిలి తీరాన బుధవారం సాయంత్రం సాంస్కృతిక సంబరాలు ఘనంగా నిర్వహించారు. బీచ్‌లోని కళావేదికపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. పెందుర్తికి చెందిన జోషితశ్రీ బృందం చేసిన నేపాలీ నృత్యం, అనకాపల్లి నుంచి వచ్చిన లక్ష్మి, స్నేహిత బృందం ప్రదర్శించిన అస్సామీ నృత్యం, శ్రీకాకుళానికి చెందిన విష్ణుప్రియ, గీతికల తెలంగాణ జానపద నృత్యం, ఇందిరా బృందం చేసిన బెంగాలీ నృత్యాలు ఆహూతులను అలరించాయి. విశాఖ గాయకులు ఆలపించిన సినీ గీతాలు ఆహ్లాదం కలిగించాయి. భీమిలి మండలం తాటితూరు గ్రామానికి చెందిన జానపద నృత్య కళాకారుడు చినరెడ్డి బృందం చేసిన జాలరి, రైతన్నల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలువురు హీరోలను అనుకరిస్తూ రాజు చేసిన మిమిక్రీ, ప్రదీప్ మ్యాజిక్ షో ఆకట్టుకున్నాయి. నాగరాజు పట్నాయక్, హేమ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. జూనియర్ రాజబాబు జోక్‌లతో నవ్వించారు. పోటాపోటీగా సాగిన నృత్యాలు, గీతాలాపనలు, వైవిధ్య సాంస్కృతిక ప్రదర్శనలు మైమరిపించాయి. తహసీల్దారు రామారావు, డీడీవో నిర్మలాదేవి, మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు, ఎంపీడీవో నరసింహరావు, జెడ్పీ నాగేంద్ర కుమార్, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్నికుమారిలక్ష్మి, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

నవ్వులు పూయిస్తున్న జూనియర్ రాజబాబు

జానపద నృత్య ప్రదర్శన

నేడు పడవల పోటీలు

గ్రామీణభీమిలి, భీమునిపట్నం, న్యూస్‌టుడే: విశాఖ ఉత్సవ్‌లో భాగంగా భీమిలి తీరంలో గురువారం పడవల పోటీలు నిర్వహించనున్నారు. మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు, జిల్లా పర్యాటక అధికారి మాధవి, జిల్లా క్రీడాధికారి జూన్ గాల్లోయట్ సంబంధిత ఏర్పాట్లను బుధవారం పర్యవేక్షించారు. పోటీల సన్నాహాల్లో భాగంగా నిర్వహించిన ట్రయల్ రన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీలను మోటరైజ్డ్, నాన్ మోటరైజ్డ్ విభాగాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. భీమిలి ఎగువపేట, బోయివీధి ప్రాంతాలకు చెందిన పదిహేను మోటారు ఫైబర్ బోట్లు, తెప్పలు మంగమారిపేట గంభీరం గెడ్డ నుంచి భీమిలి ఉప్పుటేరు వరకూ సముద్రంలో సాగే పోటీల్లో పాల్గొంటాయన్నారు. అదేవిధంగా నాన్ మోటారు తెప్పలు, పడవల పోటీ గోస్తనీ నది ఉప్పుటేరులో నిర్వహిస్తామన్నారు. ఇందులో తోటవీధి మత్స్యకార గ్రామానికి చెందిన 15 మంది పోటీ పడనున్నారన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరై పోటీలను ప్రారంభించనున్నారు.

జనచైతన్య కాలనీలో ఎట్టకేలకు రహదారి నిర్మాణం

ఈనాడు కథనానికి స్పందన

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పరిధిలోని జనచైతన్య లేఅవుట్ శ్రీరామ్ నగర్ కాలనీలో రహదారులు అధ్వానంగా మారడంతో స్థానికులు కొన్నేళ్లుగా ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యపై 'రోడ్లు అధ్వానం.. వీధుల్లో అంధకారం', 'ఈ రహదారిలో ప్రయాణం నరకం' శీర్షికలతో గతంలో 'ఈనాడు'లో ప్రచురించిన కథనాలకు వార్డు కార్పొరేటర్, మేయర్ పీలా శ్రీనివాసరావు స్పందించారు. సంబంధిత కాలనీలో రోడ్ల నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేశారు. తర్వాత గుత్తేదారు కారణంగా నిర్మాణంలో తీవ్ర జాప్యం తలెత్తింది. ఆ సమస్యపైనా 'ఈనాడు'లో కథనాలు వెలువడడంతో సంబంధిత యంత్రాంగంలో కదలిక వచ్చింది. ఇటీవల జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు బీటీ రహదారి నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

కొత్తగా రోడ్డు నిర్మించాక ఇలా..

అభివృద్ధి పనుల తీరుపై ఆరా..

వేపగుంట, న్యూస్‌టుడే: ప్రజాధనంతో వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టకుంటే సంబంధిత గుత్తేదారులను బ్లాక్‌లిస్టులో పెట్టేందుకు వెనుకాడబోమని కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు హెచ్చరించారు. 'కాలువల పనుల్లో నాణ్యతకు తిలోదకాలు' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో వెలువడిన కథనానికి కార్పొరేటర్, ఇంజినీరింగు విభాగం అధికారులు స్పందించారు. వేపగుంట బీసీకాలనీలో శిథిలావస్థకు చేరిన పాత కాల్వలను తొలగించి కొత్తగా నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఆ మేరకు మళ్లీ పనులు జరగడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

(c) eenadu

మలుపు.. భీతిగొలుపు

పెద్ద కొండ.. దానిపై మలుపుల దారి.. భీతిగొలుపుతున్న ఘాట్ రోడ్డు.. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ప్రదేశం. రోడ్డు ఎంతో పటిష్ఠంగా ఉందను కుంటే పొరపాటే. రెయిలింగ్ కూలి అధ్వాన స్థితిలో ఉంది. పొరపాటున రోడ్డు అంచుకు వెళ్తే అంతే సంగతులు.. గతంలో ఇలా అంచువరకు వచ్చి పలు వాహనాలు ప్రమాదాలకు గురైనా రోడ్డు మరమ్మతులు చేపట్టనేలేదు. రాత్రి వేళ ఈ దారిలో రావడం కష్టమైన వ్యవహారమే. వెంటనే గోడ నిర్మించాల్సిందిగా వాహనదారులు కోరుతున్నారు.

- ఈనాడు, అనంతపురం

లేఖ తెచ్చుకో.. సర్దుబాటు చేసుకో!

నిబంధనలకు విరుద్ధంగా వైద్యఉద్యోగుల విధులు

ధర్మవరం, గుంతకల్లు తదితర ప్రాంతీయ, సామాజిక ఆసుపత్రుల్లో పని చేయాల్సిన ఆరుగురు ఉద్యోగులు.. అనంతలోని డీసీహెచ్ఎస్ కార్యాలయంలో పని సర్దుబాటు పేరిట విధులు నిర్వర్తిస్తున్నారు.

హిందూపురం ప్రాంతీయ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ ఉద్యోగికి నల్లమాడ, తనకల్లు సీహెచ్‌సీలో వారంలో ఒక రోజు పని చేసేలా వర్క్‌ఆర్డర్ ఇచ్చారు. సుదూర ప్రాంతం నుంచి కాకుండా కదిరి ప్రాంతీయ ఆసుపత్రి నుంచి సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. అలా చేయలేదు.

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: డీసీహెచ్ఎస్ పరిధిలో ఉన్న జిల్లా, ప్రాంతీయ, సామాజిక ఆసుపత్రుల్లో పని చేసే శాశ్వత, ఒప్పంద ఉద్యోగులకు నిబంధనలకు విరుద్ధంగా పని సర్దుబాటు (వర్క్ అడ్జస్ట్‌మెంట్) ఉత్తర్వులు ఇవ్వటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సర్దుబాటు చేయాలని కోరే ఉద్యోగులకు మంత్రి లేదంటే ఎమ్మెల్యే సిఫార్సు లేఖ తెచ్చుకోవాలని అధికారులు చెబుతుండటం గమనార్హం. లేఖలు తెచ్చుకున్న వారికి ఉత్తర్వులు జారీ చేస్తున్నారు. ఇప్పటివరకు ఉమ్మడి అనంత జిల్లాలో 30 మందికిపైగా ఉత్తర్వులు ఇవ్వటంపై ఆరోపణలు వస్తున్నాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం

- డాక్టర్ డేవిడ్ సిల్వరాజ్, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త, అనంతపురం

కొంతమందికి ఉత్తర్వులు ఇచ్చింది వాస్తవమే. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. వారి ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటాం.

కష్టానికి ఫలితం.. విజయం సాక్షాత్కారం

బెళుగుప్ప, కళ్యాణదుర్గం, గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కష్టాలకు కలవరపడి నీరస పడితే ఏముంటుంది.. కంగారు ప్రయాసలు తప్ప.. ఎదురీది తీరాలు చేరినపుడే తెలుస్తుంది విజయమాధుర్యం.. ఈ మాటల్ని నిజం చేస్తూ.. ఎన్నో కష్టాలను భరించి గ్రూప్ 2లో ప్రతిభ చూపి విజయ బావుటా ఎగరేశారు జిల్లాకు చెందిన కొందరు..

బాధ్యతలు మోస్తూ..

పేరు, గ్రామం: సుధాకర్ నాయక్, ఆత్మకూరు మండలం వేపచెర్ల

తల్లిదండ్రులు : రామచంద్ర నాయక్, రామలక్ష్మి, చిన్నతనంలో మృతి చెందారు

"బాల్యంలోనే బాధ్యతల బరువును మోయాల్సి వచ్చింది. ఇద్దరు చెల్లెళ్లు, ఒక తమ్ముడితో కూడిన కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో కష్టాలు ఎదురయ్యాయి. ఈ పరిస్థితిలో ఆర్డీటీ సహకారం అందించింది. ఈ సహకారంతో బీటెక్ పూర్తి చేసి ఉరవకొండ మండలం నెరమెట్ల గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారిగా ఎంపికయ్యా. తాజాగా గ్రూప్-2 ఫలితాల్లో నాన్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో పౌరసరఫరాల కమిషనరేట్‌లో జూనియర్ అసిస్టెంటుగా ఎంపికయ్యాను. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం కింద రూ.2 లక్షలు ఉపకార వేతనానికి ఎంపికయ్యా. 2019లో గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యాను. లక్ష్యం ఇది అని అనుకున్నాక పట్టువదలకుండా ముందుకెళ్లినందునే ఈ విజయం దక్కింది."

సాఫ్ట్‌వేర్ నుంచి కార్మికశాఖకు

పేరు, గ్రామం : పుష్ప పరిగి మండలం బసవన్నపల్లి

తల్లిదండ్రులు : ఆదినారాయణ, రామాంజనమ్మ

ప్రభుత్వ ఉద్యోగమే ధ్యేయంగా పట్టువదలకుండా కష్టాలకోర్చి నెగ్గించుకుంది పుష్ప. ఇంజినీరింగ్‌లో ప్లేస్మెంట్ ఇంటర్వ్యూ జరిగినపుడు విప్రో కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించింది. 2019 సంవత్సరంలో సచివాలయ వార్డు అడ్మిన్‌గా ఉద్యోగం సాధించింది. అప్పటికే వివాహం జరిగి తొమ్మిది నెలల పాప ఉంది. ఆ చిన్నారి ఆలనా, పాలనా చూసుకుంటూ మరోవైపు ఉద్యోగ విధులను నిర్వహిస్తూ పరీక్షకు సంసిద్ధమై విజయతీరాలు చేరింది. కార్మిక శాఖలో సహాయ అధికారిణిగా ఎంపికైంది.

ట్రాక్‌మెన్ కొలువు వదిలేసి..

పేరు, గ్రామం : సోమశేఖర్, పాతగుంతకల్లులో అంకాలమ్మగుడి ఏరియా.

తల్లిదండ్రులు : రామాంజినేయులు, ఎర్రమ్మ

"కుటుంబ పోషణ కష్టంగా ఉన్న సమయంలోనూ అమ్మ, తమ్ముడు ప్రోత్సహించారు. జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు విభాగంలో ఏఎస్‌వో పోస్టు సాధించడం ఆనందంగా ఉంది. రైల్వేలో గ్రూప్-డి పోస్టు రాతపరీక్షలో పాస్ కావడంతో ట్రాక్‌మెన్‌గా ఉద్యోగంలో చేరాను. తర్వాత ఆ ఉద్యోగం వదిలేసి గ్రూప్-2కు ప్రిపరేషన్ ప్రారంభించా.. రోజుకు 8 నుంచి 10 గంటలు ఇంట్లో ఉండి చదివాను."

యాప్ వచ్చింది.. కష్టాలు తీర్చింది

రైల్‌వన్ యాప్‌తో టికెట్లు, ఇతర సమాచారం, సేవలు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: రైలు ప్రయాణికులు రిజర్వేషన్, సాధారణ, ప్లాట్‌ఫాం టికెట్లను యాప్‌లో పొందే సౌకర్యాన్ని రైల్వేశాఖ తీసుకొచ్చింది. తొలిసారి స్వయంగా ప్రయాణికుల కోసం 'రైల్ వన్' యాప్‌ను రూపకల్పన చేసింది. ప్రయాణికులకు రైల్వేశాఖ యాప్ నుంచే టికెట్లు తీసుకునే సదుపాయాన్ని కల్పించింది.

పలు విధాలుగా...

రైల్ వన్ యాప్‌తో టికెట్లు తీసుకోవచ్చు. ఏ మార్గంలో ఏఏ రైళ్లు వెళుతున్నాయో.. రైళ్ల లభ్యత, ఏ రైలు ఎక్కడ వస్తుందో తెలుసుకోవచ్చు. యాప్‌తో అనేక సౌకర్యాలు ఉన్నాయి. రిజర్వు టికెట్లు, సాధారణ టికెట్లు పొందవచ్చు. ప్రయాణికులతోపాటు సహాయకులుగా రైలు ఎక్కించడానికి వెళ్లిన వారు ప్లాట్‌ఫాం టికెట్‌ను ఇందులోనే తీసుకోవచ్చు.

✦ ఏ నగరానికి వెళ్లడానికి ఏఏ సమయాల్లో ఏఏ రైళ్లు ఉన్నాయో రైళ్ల లభ్యత సమాచారం లభిస్తుంది. ప్రయాణం చేసే సమయంలో ఆహారాన్ని ఆర్డర్ చేయవచ్చు. సీజన్ టికెట్లు (పాస్) తీసుకోవచ్చు. వెయింటింగ్ లిస్టులో ఉన్న టికెట్ పీఎన్ఆర్ స్థితిని తెలుసుకోవచ్చు.

డౌన్‌లోడ్ ఇలా..

గూగుల్ ప్లే స్టోర్‌కు వెళ్లి రైల్ వన్ అని నొక్కాలి. యాప్ డౌన్‌లోడ్ అవుతుంది. అందులో మొబైల్ నంబరు నమోదు చేసి రిజిస్టర్ చేసుకోవాలి. తర్వాత యాప్‌నకు ఒక పిన్ నంబరు లేదా బయోమెట్రిక్‌ను జోడించాలి. తర్వాత యాప్ ఓపెన్ అవుతుంది. యాప్ తెరపై రిజర్వ్డ్, అన్ రిజర్వ్డ్, ప్లాటుఫాం అని 3 చిహ్నాలు ఉంటాయి. వాటిపై మీటితే ఆయా టికెట్లను పొందవచ్చు. వాటి కిందనే సెర్చ్ ట్రైన్, పీఎన్ఆర్ స్టేటస్, కోచ్ పొజిషన్, ట్రాక్ యువర్ ట్రైన్, ఆర్డర్ ఫుడ్, ఫైల్ రీఫండ్ (రద్దు చేసుకున్న టికెట్ల నగదు వెనక్కి వచ్చిన స్థితి) లాంటి వివరాలు యాప్‌లో అందుబాటులో ఉంటాయి.

ఫిర్యాదులకూ ఆప్షన్..

రైల్ మదద్ అనే ఆప్షన్ ఉంటుంది. ఫిర్యాదు చేయడానికి వీలుగా ఆప్షన్లు ఏర్పాటు చేశారు. తొలుత మీకు సహాయం రైలులోనా, లేక రైల్వేస్టేషన్‌లోనా అనే ప్రశ్న అడుగుతుంది. తర్వాత వీడియో, ఆడియో, ఫొటో పంపడానికి మూడు రకాల సౌలభ్యాలు ఉన్నాయి. సమస్య ఏ తరహా విభాగానికి చెందినది అంటూ 17 రకాల ఐచ్ఛికాలు వస్తాయి. ఉదాహరణకు మెడికల్, సెక్యూరిటీ, మహిళల ప్రత్యేక సౌకర్యాలు ఇలా 17 విభాగాలు కనిపిస్తాయి. వాటిపై నొక్కి తర్వాత సమస్యను డిస్క్రిప్షన్‌లో రాయడానికి అవకాశం ఉంది. ఈ ఫిర్యాదులపై రైల్వేశాఖ సకాలంలో స్పందించి సహాయాన్ని అందిస్తోంది.

గుత్తి ప్రాంతంలో రెన్యు ఎనర్జీ రూ.22 వేల కోట్లతో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తోంది. 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2 వేల మెగావాట్ల బ్యాటరీ స్టోరేజీ సామర్థ్యంతో నిర్మాణ పనులు సాగుతున్నాయి.

కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం వద్ద విద్యుత్తు ఎయిర్ ట్యాక్సీల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు సర్లా ఏవియేషన్ ముందుకొచ్చింది. మొదటి విడతలో రూ.330 కోట్లతో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తారు.

అనంత అనుకూలతలతో పెట్టుబడులు

ఏర్పాటవుతోన్న పరిశ్రమలు

ఈనాడు, అనంతపురం: వేలాది ఎకరాల భూమి లభ్యత, సమీపాన బెంగళూరు నగరం.. ఉమ్మడి అనంత జిల్లాకు కలిసొస్తున్నాయి. మ్యానుఫ్యాక్చరింగ్, డిఫెన్స్, ఆటోమొబైల్, రెన్యువబుల్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు అత్యంత అనుకూలంగా ఉండటంలో కంపెనీలు క్యూ కడుతున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా రాష్ట్రప్రభుత్వం సైతం అనంతపురం వైపే చూస్తోంది. విమానాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

భూబ్యాంకు సిద్ధం

ఉమ్మడి జిల్లాలో ఏపీఐఐసీ ఇప్పటికే 7వేల ఎకరాలను సేకరించగా 5 వేల ఎకరాలు ఖాళీగా ఉన్నాయి. 33 పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనువుగా తీర్చిదిద్దారు. దీంతోపాటు రెండు జిల్లాల అధికారులు భూబ్యాంకును సిద్ధం చేసి ఉంచారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే వారికి గంటల వ్యవధిలోనే భూమి కేటాయించేలా చర్యలు తీసుకున్నారు.

బెంగళూరుతో అనుసంధానం

పెనుకొండ, హిందూపురం, మడకశిర ప్రాంతాల నుంచి గంట, గంటన్నర ప్రయాణం చేస్తే బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం వస్తుంది. బెంగళూరు నుంచి చిక్కబళ్లాపుర వరకు భూమి అందుబాటులో లేకపోవడంతో భారీ పరిశ్రమల ఏర్పాటుకు ఉమ్మడి జిల్లా అత్యంత అనువైన ప్రాంతంగా మారింది. ఇప్పటికే నాసిన్, బీహెచ్ఈఎల్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటయ్యాయి.

పోర్టులను కలిపేలా మార్గాలు

గుంతకల్లు రైల్వే జంక్షన్ ఉండటం అత్యంత అనుకూల అంశం. తమిళనాడు, కర్ణాటకలోని పోర్టులను కలిపేలా గుంతకల్లు నుంచి రైలు మార్గాలను అనుసంధానం చేశారు. కృష్ణపట్నం పోర్టును కలిపే ఎన్‌హెచ్-67, బళ్లారి నుంచి ఏపీ మీదుగా చెన్నైను కలిపే ఎన్‌హెచ్-42 ఉమ్మడి అనంత జిల్లా మీదుగానే వెళ్తున్నాయి. ఇక్కడే ఏర్పాటయ్యే పరిశ్రమలకు సరకు రవాణా చేయడానికి సులభంగా ఉంటుంది.

3నే పింఛన్ల పంపిణీ

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం ద్వారా పింఛన్‌దారులకు ఒక రోజు ముందుగానే పింఛన్ సొమ్ము అందజేయనున్నారు. ఫిబ్రవరి 1న ఆదివారం కావడంతో సెలవు దినం కావడం వల్ల జనవరి 31న (శనివారం) పింఛన్ సొమ్ము అందజేయనున్నారు. ఉదయం 7 గంటలకే సిబ్బంది ఇళ్ల వద్దకు వెళ్లి సొమ్ము అందజేస్తారు. జిల్లాలో 2,77,685 మందికి రూ.123.88 కోట్లు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. సాంకేతిక కారణాలతో మొదటి రోజు పింఛన్ అందుకోలేని వారు ఫిబ్రవరి 2న మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల్లోగా సచివాలయం వద్దకు వెళ్లి పింఛన్లు పొందాల్సి ఉంటుందని ఇన్‌ఛార్జి కలెక్టరు విష్ణు చరణ్, డీఆర్‌డీఏ పీడీ శైలజ తెలిపారు.

సమస్యల్లో.. భూ రీసర్వే!

రోవర్లు, ల్యాప్‌టాప్‌ల కొరత

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'భూ రీసర్వే' సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. క్షేత్రస్థాయిలో పరికరాల కొరత వేధిస్తోంది. ప్రతి రోజూ ఒక్కో బృందం 30 ఎకరాలు రీసర్వే చేయాలన్న లక్ష్యం ఆమడదూరంలో ఉంది. ఇందుకు రోవర్లు తగిన సంఖ్యలో లేకపోవడమే కారణం. ల్యాప్‌టాప్‌ల సమస్య వెంటాడుతోంది.

లక్ష్యం.. 4.88 లక్షల ఎకరాలు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు విడతల్లో 79 గ్రామాల్లో సర్వే తుదిదశకు చేరింది. ప్రస్తుతం 31 మండలాల పరిధిలో 90 గ్రామాల్లో నాలుగో విడత రీసర్వేకు శ్రీకారం చుట్టారు. రానున్న 180 రోజుల్లో 4.88లక్షల ఎకరాలు సర్వే పూర్తి చేసి పట్టాలు ఇవ్వాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. మండల, గ్రామ సర్వేయర్లు, వీఆర్‌ఓ, ఆర్ఐ.. తదితరులతో మొత్తం 153 బృందాలను నియమించారు. ప్రస్తుతం జిల్లాలో 70 రోవర్లు, ప్రతి మూడు మండలాలకు ఒక ల్యాప్‌టాప్ మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా గ్రామ సర్వేయర్లు నిరసనబాట పట్టారు. ఈనెల 27 నుంచి రీసర్వేను బహిష్కరించారు. పదోన్నతులు, టీఏ, డీఏ, స్టేషనరీ, సీనియార్టీ జాబితా.. తదితర సమస్యలపై ఆందోళనకు దిగారు.

ఖర్చు.. రూ.40లక్షలు ఫలితం.. నిరుపయోగం

సర్వజన వైద్యశాలలో మల్టీలెవల్ పార్కింగ్ స్టేషన్ ఇదే

తెచ్చారు: అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నాలుగు చక్రాల వాహనాల (కార్లు) పార్కింగ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.40 లక్షలు వెచ్చించి ఆధునిక యంత్రంతో మల్టీలెవల్ పార్కింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు.

అనుకున్నారు: ఈ స్టేషన్‌లో కింది భాగంలో ఆరు, పైభాగంలో ఆరు కార్లు రొటేషన్ పద్ధతి ద్వారా పార్కింగ్ చేసే వీలుంటుందని భావించారు. సంబంధిత స్టేషన్‌లో యంత్ర సామగ్రి అంతా సిద్ధం చేశారు.

వదిలేశారు: మల్టీలెవల్ పార్కింగ్ స్టేషన్‌ను ప్రారంభించకపోవడంతో పూర్తి స్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. కింది భాగంలో మాత్రమే ఆరు వాహనాలను నిలుపుతున్నారు. పైభాగంలోకి వాహనాలను రొటేట్ చేసే అవకాశమున్నప్పటికీ చేయటం లేదు. **- న్యూస్‌టుడే, అనంతపురం (లక్ష్మీనగర్)**

వస్తుందంటున్నారు

రూ.లక్షలు వెచ్చించిన పార్కింగ్ స్టేషన్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. ఆసుపత్రి ఆవరణలో అడ్డదిడ్డంగా వాహనాలు నిలపకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రోగులు, వారి సహాయకులు కోరుతున్నారు. ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అధికారులుతో మాట్లాడి స్టేషన్‌ను అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

కుష్ఠు నిర్మూలనకు కదులుదాం

కరపత్రాలు విడుదల చేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణు చరణ్, జనరల్ ఆస్పత్రి పర్యవేక్షకురాలు మల్లీశ్వరి, డీసీహెచ్ఎస్ పాల్ సెల్వరాజ్, తదితరులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 దాకా కుష్ఠు వ్యాధిపై విస్తృత అవగాహన ప్రచారం చేపట్టాలి. దీనికి ప్రత్యేక బృందాలుగా ఏర్పడాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణు చరణ్ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం నుంచి కుష్ఠువ్యాధి నిర్మూలనకు నడుం బిగించాలన్నారు. బుధవారం తన కార్యాలయంలో 'స్పర్శ' కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు, ఫ్లెక్సీలను విడుదల చేశారు. విద్యాసంస్థలు, మహిళా సంఘాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రచార పత్రాలను అంటించాలి. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి. ఎక్కడికక్కడ ఈ వ్యాధి అనర్థాలు, నిర్మూలనపై సభ, సదస్సులు పెట్టాలన్నారు. సర్వజనాస్పత్రి వైద్య పర్యవేక్షకురాలు ఆచార్య మల్లీశ్వరి, డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ సెల్వరాజ్, పరిపాలనాధికారి మల్లికార్జునరెడ్డి, పారా మెడికల్ అధికారి నాగన్న, గణంకాల అధికారి రఫీ, డీటీసీ వీర్రాజు, పౌర సరఫరాల సంస్థ డీఎం రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

అసలు చెల్లిస్తే.. వడ్డీ మాఫీ

మాట్లాడుతున్న గంగాధర్, కుముద, కమలమ్మ

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన షెడ్యూల్డ్ కులాల వారు ఎన్ఎస్ఎఫ్‌డీసీ (నేషనల్ షెడ్యూల్ క్యాస్ట్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్), ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ (నేషనల్ సఫాయి కర్మచారిస్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) పథకాల ద్వారా రుణాలు పొందిన వారు అసలు చెల్లిస్తే రుణాలు మాఫీ చేసే అవకాశం కల్పించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎస్సీ వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్లు గంగాధర్, కమలమ్మ, కార్యనిర్వాహక కార్యదర్శి కుముద వెల్లడించారు.

ఎప్పటి నుంచి ఎప్పటిదాకా: 2015-2016 నుంచి 2018-2019 వరకు రుణాలు పొందిన వారు

వడ్డీ మాఫీ కావాలంటే ఎప్పటిలోగా చెల్లించాలంటే: 30 ఏప్రిల్ 2026 లోపు

అంశం	ఎన్ఎస్ఎఫ్‌డీసీ	ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ
రుణాలు పొందిన వారి సంఖ్య:	686	354
మొత్తం:	రూ.14,85,20,186	రూ.9,26,07,088
అసలు:	రూ.12,82,18,928	రూ.7,33,35,047
మాఫీ అయ్యే వడ్డీ:	రూ.2,03,01,258	రూ.47,00,150

సాయీ.. ఎప్పటికీ మీ విద్యార్థులమే

విద్యార్థుల నృత్య ప్రదర్శన

పుట్టపర్తి, న్యూస్‌టుడే: "సాయి.. మానవత విలువల విద్యను అందించి ఉన్నతికి బాటలు వేశారు. మేము ఎప్పటికి మీ విద్యార్థులమే. మీరు చూపిన మార్గంలో పయనిస్తాం" అనే సందేశాన్ని విద్యార్థులు తెలియజేశారు. పుట్టపర్తిలోని సాయికుల్వంత్ మందిరంలో బుధవారం ఈశ్వరమ్మ ఆంగ్ల పాఠశాల విద్యార్థులు పదో తరగతి విద్యాభ్యాసం ముగించుకుని కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా నృత్య కార్యక్రమాన్ని ప్రదర్శించారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం కావాలి

ఉరవకొండ: ఇంటర్ ప్రధాన పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు ప్రణాళికతో చదువుకోవాలని జిల్లా వృత్తి విద్యాధికారి గురవయ్యశెట్టి పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రీఫైనల్-2 పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని సబ్జెక్టుల వారీగా సాధన చేయాలన్నారు. అనంతరం అధ్యాపకులు ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, అధ్యాపకులు ప్రసాదరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, శివప్రసాద్, సాయి పాల్గొన్నారు.

సమన్వయంతోనే పార్టీ బలోపేతం

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: గత ఎన్నికల్లో వైకాపాకు జిల్లా ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు. అన్ని స్థానాల్లో తెదేపాకే పట్టం కట్టారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. బుధవారం అనంతపురం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఇప్పటికే అన్ని వర్గాలకు నామినేటెడ్ పోస్టులతో పాటు వివిధ కమిటీల్లో అవకాశం కల్పించామన్నారు. అందులో యువతకే ప్రాధాన్యమిచ్చామన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా జెండా ఎగురవేయాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ఆదేశించినట్లు పూల నాగరాజు తెలియజేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతో తెదేపా జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు

గుట్టుగా తవ్వేసి.. గుట్టలు కరిగించి

యంత్రంతో టిప్పరుకు మట్టి నింపుతూ..

గాండ్లపెంట, న్యూస్‌టుడే: జిల్లాలో మట్టి దందా ఆగడం లేదు. అక్రమార్కులు అధికారం అండతో రెచ్చిపోతున్నారు. కొండలు, గుట్టలు, చెరువులను లక్ష్యంగా చేసుకొని భారీగా తవ్వేస్తూ జేబులు నింపుకొంటున్నారు. అధికార యంత్రాంగానికి తెలిసినా కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. గాండ్లపెంట మండలంలోని కదిరి-రాయచోటి ప్రధాన రహదారి నుంచి వద్దిరెడ్డిపల్లి మీదుగా బోగాదమ్మ కనుమకు 2 కిలోమీటర్ల మేర రూ.కోటితో రోడ్డు పనులు ప్రారంభించారు. ఇందుకోసం గుత్తేదారుడు కదిరి-రాయచోటి ప్రధాన రహదారిలో ఉన్న గుట్టలను నిత్యం పొక్లెయిన్‌లతో తవ్వి మట్టిని టిప్పర్లు, ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. వీటికి ఎలాంటి అనుమతులు లేవు. తవ్వకాలతో గుట్టలు కాస్త కనుమరుగై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈ విషయమై పీఆర్ జేఈ రెడ్డివరప్రసాద్‌ను అడగగా మండల అధికారుల నుంచి మట్టి తరలింపునకు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. రహదారి పనుల్లో కొంత సొమ్ము మైనింగ్ అనుమతులకు తీసుకోవడం జరుగుతుందన్నారు. విషయాన్ని తహసీల్దార్ బాబురావు దృష్టికి తీసుకెళ్లగా ఎవరు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, సిబ్బందిని పంపి నిలిపి వేయిస్తామని చెప్పారు. అనుమతి పొందిన తర్వాతే మట్టి తరలింపు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.

లోతైన గుంతలు ఏవీ హెచ్చరిక బోర్డులు?

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని వడ్డుపల్లి టోల్‌గేట్ సమీపంలో జాతీయ రహదారి పక్కన పీఏబీఆర్ నీటితో చెక్‌డ్యాంని నింపారు. రోడ్డు పక్కనే ఉండటంతో పంపనూరుకు వెళ్లే వారు ఎక్కువగా ఇక్కడ ఆగి సరదాగా గడుపుతున్నారు. అయితే చెక్‌డ్యాం లోపల దాదాపు 15అడుగుల వరకు గుంతలు ఉన్నాయి. గత ఏడాది అనంతపురానికి చెందిన ఓ తండ్రి, కుమారుడు నీటిలో పడి మృతి చెందారు. ఇలాంటి ఘటనలు జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు లోపలికి వెళ్లే మార్గాన్ని అధికారులు మూసివేయాలని పలువురు కోరుతున్నారు.



గుంతల్లో నిండిన నీరు



(c) eenadu

శేష వాహనంపై రంగనాథుడు

పూజలందుకున్న దేవతామూర్తులు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శేషవాహనంపై స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. వేకువజామున నుంచి రంగనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు రవికుమార్, నవీన్ కుమార్, లిఖిల్‌వర్మ, ఉదయ్‌కుమారులు శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించారు. అనంతర ఉత్సవ విగ్రహాలకు అర్చనలు, అభిషేకాలు, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి ఇచ్చారు. సాయంత్ర ఉత్సవ విగ్రహాలను చిన్న రథంపై ప్రతిష్ఠించి గ్రామ సమీపంలోని జమ్మి చెట్టు వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కదిరి ఆలయ సమాచారం

కదిరి: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి దర్శనం గురవారం ఉదయం ఆరు నుంచి 6.30 గంటల వరకు ఉంటుంది. ఖాద్రీశునికి 7 గంటల నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణ కవచ సేవలు. తర్వాత 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం ఉంటుంది.

ప్రయోగ పరీక్షలకు 760 మంది హాజరు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ఒకేషనల్ విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షల్లో బుధవారం 760 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 415 మందికిగానూ 389 మంది హాజరు కాగా 26 మంది గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 371 మందికి 363 మంది హాజరయ్యారు. 8 మంది గైర్హాజరయ్యారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

పదోతరగతి విద్యార్థినులతో చర్చిస్తున్న డీఈవో ప్రసాద్‌బాబు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబు ఉపాధ్యాయులను ఆదేశించారు. డీఈవో బుధవారం నగరంలోని కేఎస్ఆర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. పదోతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక ఆరా తీశారు. విద్యార్థులకు నిర్వహించే ప్రత్యేక తరగతులు పరిశీలించారు. విద్యార్థులంతా ఉత్తీర్ణులు కావడానికి అవసరమైన బోధన అందించాలన్నారు. పరీక్షలపై సాధన చేయించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.

ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్

రొళ్ల, న్యూస్‌టుడే: రొళ్ల ఎంపీపీతో పాటు ఇద్దరు ఉప ఎంపీపీల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ఎంపీడీవో నాగేశ్వరశాస్త్రి తెలిపారు. నాలుగు నెలల క్రితం వైకాపా ఎంపీటీసీ సభ్యులు తమ పార్టీకే చెందిన ఎంపీపీ, ఉప ఎంపీపీలపై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన విషయం తెలిసిందే. ఎంపీపీ కవిత, ఉప ఎంపీపీలు నాగరాజు, నాగరత్నమ్మ ఒప్పందం మేరకు తమ పదవులకు రాజీనామా చేసి, మిగిలిన వారికి అవకాశం ఇవ్వకుండా నాలుగేళ్ల పాటు కొనసాగుతూ వచ్చారు. విసుగు చెందిన ఆ పార్టీ ఎంపీటీసీలు అవిశ్వాసం పెట్టాలని జిల్లా అధికారులకు విన్నవించి గెలిచారు. గత నెలలో రెండుసార్లు మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినా ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరవడంతో నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 31 వరకు దరఖాస్తుల పరిశీలన, ఫిబ్రవరి 4న ఎన్నికలు ఉంటాయని ఎంపీడీవో వెల్లడించారు.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్సులు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్

TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు ఉత్సాహం క్లబ్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిప్పింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

JOBS

గూడ్స్ ఆటో డ్రైవర్ - 1 No. (టౌన్‌లో డెలివరీ చేయుటకు) Tally బిల్లింగ్ person -1 no. సేల్స్ పర్సన్స్ - 2 No's కావలెను. Con: 9703402722

మా ఆఫీస్ నందు వర్క్ చేయుటకు యువతి, యువకులు కావలెను. Q: 10th to డిగ్రీ. శాలరీ 08K to 30K. Contact: 9703131570

అనంతపురంలోని ప్రముఖ Jr. కాలేజిలో Maths/ Physics/ Chemistry/ Botany/ Zoology/ Civics/ Economics/ Commerce/ Sanskrit/ English Sr & JR Faculty, Accountant, Computer Operator Hostel Incharge, Receptionist, Wardens, Attender, MEOs కావలెను. ✆ 9704271270

అనంతపురం, ధర్మవరం టౌన్‌లో ఎడ్యుకేషన్ ఆఫీసులో జాబ్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Q:Any డిగ్రీ, జీతం: 10K-15K+ఇన్సెంటివ్స్ ✆ : 7416471633.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

'శిశుగృహ'కు 12 దరఖాస్తులు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఐసీడీఎస్ అనుబంధ శిశుగృహలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి 12 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పీడీ అరుణకుమారి తెలిపారు. పార్ట్‌టైం డాక్టర్, ఆయా పోస్టులు రెండు, చౌకీదార్ పోస్టుకు ఈనెల 22 నుంచి 28 దాకా దరఖాస్తులు స్వీకరించామన్నారు. పార్ట్‌టైం డాక్టర్ పోస్టుకు ఒక్క దరఖాస్తు రాలేదు. త్వరలోనే మౌఖిక పరీక్ష నిర్వహిస్తామన్నారు.

రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని గుంతకల్లు రైల్వే డివిజన్ వినియోగదారుల కౌన్సిల్ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం సభ్యుల సమావేశం డీఆర్ఎం కార్యాలయంలోని సమావేశపు మందిరంలో సీనియర్ డీసీఎం మనోజ్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి కౌన్సిల్‌కు చెందిన 15 మంది సభ్యులు హాజరయ్యారు. డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు, స్టేషన్ల ఆధునికీకరణ, డివిజన్ ఆర్జించిన ఆదాయం, చేపడుతున్న పనుల గురించి సభ్యులకు డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్ తెలియజేశారు. అనంతపురం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల కోసం ఎస్కలేటర్లను ఏర్పాటు చేయాలని, రాజధాని, బీదర్, దురంత్, లాథుర్ రైళ్లను అనంతపురంలో ఆపాలని సభ్యులు విజ్ఞప్తిచేశారు. గుంతకల్లులోని ధర్మవరం, బళ్లారి రైల్వే గేట్ల స్థానంలో వంతెనలు నిర్మించాలని సభ్యులు సూచించారు. కరోనా సమయంలో రద్దుచేసిన హుబ్బళీ - విజయవాడ, బెంగళూరు - విజయవాడ రైళ్లను పునరుద్ధరించాలని, ప్రస్తుతం హుబ్బళీ - విజయవాడ మధ్య రాత్రి సమయంలో నడుపుతున్న ఎక్స్‌ప్రెస్ రైలును పగటి సమయంలో నడపాలన్నారు. వైఎస్సార్ కడప జిల్లా నుంచి రాజధానికి రైతులు తాజా పండ్లు, కూరగాయలను తరలించడానికి కిసాన్ రైలును ప్రవేశపెట్టాలని సభ్యులు కోరారు. గతంలో కొత్త రైల్వే లైన్ల నిర్మాణం కోసం చేసిన సర్వేలతో సరిపెట్టకుండా కొత్తలైన్లను నిర్మించాలన్నారు. అన్నింటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు సమాధానమిచ్చారు. సీనియర్ డీఓఎం శ్రావణ్‌కుమార్, డీసీఎం మోహన్‌కృష్ణ, ఇతర అధికారులు, కౌన్సిల్ సభ్యులు కోటిరెడ్డి, వెంకట్రామయ్య, శివప్రసాద్, రమేష్‌బాబు, శ్రీనివాసులు, విజయకుమార్ రెడ్డి, సహదేవ్‌రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కియాకు రెండోసారి జీపీటీడబ్ల్యూ పత్రం

బల్బీర్‌సింగ్ నుంచి ధ్రువపత్రం అందుకుంటున్న కియా ఇండియా ఎండీ, సీఈవో గ్వాంగులీ

పెనుకొండ: ప్రజలు వారి అభిప్రాయాలు వ్యక్తం చేసేలా, ఉద్యోగులు బాధ్యతతో వ్యవహరించేలా విశ్వాసం కల్పించినప్పుడే ఏవైనా సంస్థలు పురోగమిస్తాయని కియా ఇండియా ఎండీ, సీఈవో గ్వాంగులీ పేర్కొన్నారు. ఈ నెల 26న గురుగ్రామ్‌లోని సేల్స్ హెడ్ ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో జీపీటీడబ్ల్యూ (గ్రేట్ ప్లేస్ టు వర్క్) ధ్రువపత్రం వరుసగా రెండోసారి పొందినట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గుర్తింపు తమ బృందాలు రోజూ తీసుకునే నిర్ణయాలు, చూపే సమష్టితత్వం, పరస్పర సహకారం, ఉన్నత ప్రమాణాలపట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తోందని అన్నారు. కియా ఇండియా ఉద్యోగులు ఆత్మవిశ్వాసంతో ఎదగడానికి, గొప్ప విజయాలు సాధించడానికి అనుకూలమైన పని వాతావరణాన్ని సృష్టించడంపై నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జీపీటీడబ్ల్యూ ధ్రువపత్రం పొందిన సంస్థల్లో పనిచేయడానికి ఉద్యోగులు ఆసక్తి చూపుతారన్నారు. ఈ పత్రం పొందిన సంస్థల్లో సంతృప్తికర వేతనాలు, అభివృద్ధి, పదోన్నతి అవకాశాలు రెండింతలుంటాయని జీపీటీడబ్ల్యూ సీఈవో బల్బీర్‌సింగ్ పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్

విజేతలతో డీఐజీ షిమోషీ

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: చిలకలూరిపేటలో జరిగిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో జిల్లాకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ దక్కింది. పలువురు క్రీడాకారులు పతకాల పంట పండించడంతో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. సీనియర్ విభాగంలో వినీల, వాణి, రాఘవేంద్ర, నవీన్‌నాయక్‌లు జూనియర్ విభాగంలో అనూష, ఎస్.స్పందన, వెంకట్‌మనోజ్, జగన్నాథం, శాంతులు పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. అలాగే ప్రకాశ్‌రెడ్డి, చంద్రకాంత్, హమాన్‌వలి, యశస్విని, పి.నాగమణిలు రజత పతకాలు కైవసం చేసుకున్నారు. గౌతమి, నందిని, మౌనేశ్వర, నాగరాజు, రమాదేవి, ఎస్.మాబులు కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను డీఐజీ షిమోషీ, డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు క్రాంతి, ధరణికిశోర్, డీఎస్‌డీఓ మంజుల అభినందించారు.

వైభవం.. కొండమీదరాయుడి బ్రహ్మోత్సవం

అలంకరణలో కొండమీదరాయుడు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : కొండమీదరాయుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీనివాసుడు బుధవారం రాత్రి శేషవాహన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మైసూరు దత్త పీఠం ఉత్తరాధికారి విజయానందస్వామి బుధవారం ఉదయం దేవరకొండపైకి ఎక్కి శ్రీవారిని దర్శించుకున్నారు. దేవాదాయశాఖ అధికారి రమేష్‌బాబు, నారాయణస్వామి ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం రాత్రి లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శ్రీవారిని శేషావాహన అలంకరణలో గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి హనుమద్వాహనంపై విహరిస్తారని అర్చకులు శ్రీనాథ్ స్వామి తెలిపారు.

మైసూరు దత్త పీఠాధిపతి పర్యటన

అనుగ్రహ భాషణం చేస్తున్న గణపతి సచ్చిదానంద స్వామీజీ

అనంత సాంస్కృతికం: మైసూరు దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ, పీఠం ఉత్తరాధికారి విజయానంద తీర్థ స్వామీజీలు బుధవారం జిల్లాలో పర్యటించారు. పామిడి, అనంతపురం, బొమ్మేపర్తిలలో జరిగిన పలు వైదిక కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. నగరానికి చేరుకున్న స్వామీజీలకు స్థానిక జ్ఞానసాగర దత్తాత్రేయ పీఠం నిర్వాహకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్థానిక దత్తమందిరంలోని 'అనంత వేదిక' కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. రాప్తాడు మండలంలోని జయలక్ష్మీ పురం బొమ్మేపర్తిలో 29 నుంచి 31 వరకు జరిగే దత్త క్రియా తరగతులకు వెళ్లారు.

భోజనంలో విష గుళికలు: ఏడుగురికి అస్వస్థత

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మరువపల్లిలో నివసిస్తున్న దేవరాజు ఇంట్లో ఊహించని సంఘటన చోటుచేసుకుంది. మంగళవారం రాత్రి ఇంట్లో ఆహారం వండుతుండగా కిటికిలో ఉంచిన విషపు గుళికల (మొక్కజొన్నలో పురుగుల నియంత్రణకు వాడే గుళికలు) డబ్బా దొర్లి అందులో పడ్డాయి. తెలియకుండా అలాగే వండేశారు. అనంతరం ఆ భోజనాన్ని తిన్న ఏడుగురు కుటుంబ సభ్యులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం మడకశిర ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ఆసుపత్రికి తీసుకెళ్లారు. బుధవారం ఆసుపత్రి నుంచి ముగ్గురు బాధితులు డిశ్చార్జ్ కాగా, మిగిలిన నలుగురు కడుపులో మంట తగ్గకపోవడంతో చికిత్స కొనసాగుతున్నట్లు బంధువులు తెలిపారు.

ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 39 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. టీసీఎస్ సంస్థ ప్రాంగణ నియామకాలు నిర్వహించింది. 35 మంది విద్యార్థులకు రూ.3.60 లక్షలు, నలుగురికి రూ.7.02 లక్షలు వార్షిక వేతనం ప్రకటించారు. వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపల్ చెన్నారెడ్డి వారిని అభినందించారు.

14వ బెటాలియన్‌లో క్రీడాపోటీలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : బెటాలియన్‌లో పనిచేసే పోలీసు ఉద్యోగులకు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగించడానికి ఏటా క్రీడల పోటీలు నిర్వహిస్తున్నామని కమాండెంట్ ప్రభుకుమార్ తెలిపారు. బుధవారం బెటాలియన్‌లో మూడు రోజుల పాటు నిర్వహించే 4వ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉద్యోగులకు పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో బెటాలియన్ అధికారులు కేశవరెడ్డి, వెంకటశివారెడ్డి, మహబూబ్‌బాషా, ఆదిశేషు, రమణ, బెటాలియన్ పోలీసు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కమాండెంట్ ప్రభుకుమార్

ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జననం

అనంత సర్వజన వైద్యశాలలో ఘటన

శిశువులతో తల్లిదండ్రులు, సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, వైద్యుల బృందం

అనంతపురం(వైద్యం),న్యూస్‌టుడే: ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు (ఇద్దరు మగ, ఒక ఆడపిల్లకు) తల్లి జన్మనిచ్చిన సంఘటన అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చోటు చేసుకుంది. ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి వివరాలను వెల్లడించారు. బ్రహ్మసముద్రం మండలం నంజాపురం గ్రామానికి చెందిన కవిత(36), రమేశ్ దంపతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి నలుగురు కుమార్తెలు. కుమారుడు కావాలన్న ఉద్దేశంతో అయిదోసారి ఆమె గర్భం దాల్చారు. ఆమె గతేడాది డిసెంబరు 30న సర్వజన వైద్యశాలలో చేరగా పరిశీలించిన వైద్యులు గర్భంలో ముగ్గురు శిశువులు ఉన్నట్లు గుర్తించి వైద్యసేవలు అందించారు. 19న సిజేరియన్ చేయగా ఇద్దరు మగ శిశువులు (1.75కేజీ చొప్పున), ఒక ఆడ శిశువు 1.4కేజీ ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఒక శిశువు ఎస్ఎన్‌సీయూలో చికిత్స పొందుతోందని అందరి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని ఆమె వివరించారు. దీంతో వీరిని బుధవారం డిశ్చార్జ్ చేసినట్లు సూపరింటెండెంట్ చెప్పారు.

రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం

రోడ్డు భద్రత పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ట్రైనీ ఐపీఎస్ అశ్విని మణిదీప్, డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రమాద రహిత అనంతపురం సాధనలో భాగంగా పోలీసు శాఖ రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టింది. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. పాఠశాలు, కళాశాలలకు వెళ్లి అక్కడి విద్యార్థులకు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. వాణిజ్య సముదాయాలు, మాల్స్, వాహన విక్రయ దుకాణాలు, బ్యాంకుల యజమానులు వారి యాజమాన్యంలో పనిచేసే ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ఉపయోగించేలా అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలోని సర్కిళ్ల వారీగా సీఐలు, ఎస్సైలు స్థానిక ఆటోలు, లారీలు, ఇతర వాహనాలకు పోస్టర్లను అతికిస్తున్నారు. అనంతపురం నగరంలో ఇండియన్ డ్రైవింగ్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అశ్విని మణిదీప్, డీఎస్పీ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్‌నాయక్, టూటౌన్ సీఐ శ్రీకాంత్‌లు పాల్గొని పోస్టర్లను విడుదల చేశారు. నాలుగో పట్టణ సీఐ జగదీశ్ ఆధ్వర్యంలో ఆటోలకు రోడ్డు భద్రతను సూచించే పోస్టర్లను అతికించారు. అనంతపురం గ్రామీణంలోని ఎస్ఆర్ డిఫెన్స్ అకాడమీలో స్థానిక విద్యార్థులు, ఆటో డ్రైవర్లతో సీఐ శేఖర్, ఎస్సై రాంబాబులు కలిసి అవగాహనతో పాటు పోస్టర్లు రిలీజ్ చేశారు.

సెల్‌ఫోన్ చోరుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ, పోలీసులు

అనంతపురం(రైల్వే), న్యూస్‌టుడే: వ్యసనాలకు అలవాటు పడి రైళ్లలో సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్న ముఠాను రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు వివరాలను ఆర్పీఎఫ్ సీఐ నాగేశ్వరరావు, జీఆర్పీ ఎస్సై వెంకటేశులు వెల్లడించారు. నిందితులు కంబదూరు మండలం ఎర్రమలెపల్లెకు చెందిన ముత్తరాసి వెంకటేశు, తాడిపత్రికి చెందిన రాయచోటి మణికంఠలుగా గుర్తించారు. నిందితులు రైళ్లలో ప్రయాణిస్తూ నిద్రిస్తున్న ప్రయాణికుల సెల్‌ఫోన్లను చోరీ చేస్తూ వాటిని విక్రయించగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. పోలీసులు నిందితులపై నిఘా ఉంచి అనంతపురం రైల్వే స్టేషన్‌లో అరెస్టు చేశారు. వారి నుంచి 19 చరవాణులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

పోషించలేక.. ఆడశిశువును మరొకరి చేతికి

గంటల వ్యవధిలోనే చెంతకు చేర్చిన పోలీసులు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నాలుగో సంతానంగా జన్మించిన ఆడ శిశువును పోషించలేక ఓ తండ్రి చిన్నారిని సంతానం లేని జంటకు ఇచ్చిన ఘటన బుధవారం అనంతపురం నగరంలో చోటు చేసుకుంది. రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు. . కంబదూరు మండలం నూతిమడుగుకు చెందిన శివలక్ష్మి, సూరి దంపతులు నగరంలోని బీజేపీ కొట్టాల్లో నివాసముంటున్నారు. వీరికి ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు సంతానం. శివలక్ష్మి నాలుగోసారి గర్భం దాల్చగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తీసుకెళ్లారు. గత సోమవారం మహిళ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అప్పటికే ముగ్గురు పిల్లలు ఉండటం, ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో పోషించలేమని, ఎవరికైనా ఇవ్వాలని భార్యాభర్తలు నిర్ణయించుకున్నారు. బీజేపీ కాలనీకి చెందిన మహిళ మెహతాజ్‌ను సంప్రదించారు. ఆమెకు సమీప బంధువు హిందూపురంలో నివాసమున్నారు. సంతానం లేని రహీమ్‌కు ఇవ్వాలని సమాచారం ఇచ్చారు. రహీమ్, తన భార్య శిశువును తీసుకెళ్లడానికి బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు కారులో వచ్చారు. ఆసుపత్రిలో డిశ్చార్జి అవకుండానే శిశువును బయటకు తీసుకువచ్చి కారులో ఉన్నవారికి ఇచ్చారు. వారు చిన్నారిని హిందూపురం తీసుకెళ్లారు. శిశువు తల్లిదండ్రులు సైతం ఆసుపత్రిలో సిబ్బందికి సమాచారం ఇవ్వకుండానే వెళ్లిపోయారు. తల్లీబిడ్డ లేకపోవడం సిబ్బంది గమనించారు. ఆ సమాచారం సోషల్ మీడియాలో హల్‌చల్ కావడంతో టూటౌన్ సీఐ శ్రీకాంత్, ఔటు పోస్టు ఎస్సై త్రిలోక్‌నాథ్‌లు సిబ్బందితో వెళ్లి. సీసీ ఫుటేజీలు పరిశీలించారు. తల్లిదండ్రులను విచారించి శిశువును వారి చెంతకు చేర్చారు.

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

దుర్గంలో వరుస చోరీలు.. పోలీసులకు సవాళ్లు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కొందరు యువకులు వ్యసనాలకు బానిసలై పెడదోవ పడుతున్నారు. దీంతో కళ్యాణదుర్గం పట్టణంలో వరుస చోరీలు జరుగుతున్నాయి. ఇవి పోలీసులకు సవాళ్లుగా మారుతున్నాయి. రోజురోజుకు పలు దుకాణాలు, ఇళ్లల్లో దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పగలు పలు చోట్ల రెక్కీ నిర్వహించి, తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని రాత్రిళ్లు చోరీలకు పాల్పడుతూ నగదు, నగలు ఎత్తుకెళ్తున్నారు. చోరీలపై బాధితులు పోలీసులకు ఫిర్యాదులు చేశారు. ఇప్పటికైనా సంబంధిత పోలీసు శాఖ ప్రత్యేక చొరవ తీసుకొని వీటిని అరికట్టేలా చూడాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

మారెంపల్లి: ఇంట్లోని బీరువాలోని వస్తువులు చిందరవందరగా..

ఇటీవల జరిగిన ఘటనలు

- ఈ నెల 14న ఆర్డీటీ ఆస్పత్రి ఎదురుగా శివ అనే వ్యక్తి వ్యవసాయ మోటార్ల మరమ్మతు దుకాణంలో చోరీ జరిగింది. అందులోని రూ.లక్ష నగదు, రూ.1.80 లక్షలు విలువ చేసే రెండు క్వింటాళ్ల రాగి తీగలు, ఇతర పరికరాలు ఎత్తుకెళ్లారు.
- ఈ నెల 25న కనకదాస సర్కిల్‌లో నూర్‌మహమ్మద్ అనే వ్యక్తికి చెందిన వ్యవసాయ మోటార్ల మరమ్మతు దుకాణంలోని వెనుక భాగాన్ని దొంగలు పెకిలించి, రూ.3 లక్షలు విలువ చేసే 250 కేజీల రాగి తీగలు, పరికరాలు చోరీ చేశారు.
- ఈ నెల 26న మారెంపల్లి కాలనీలోని షఫీ అనే వ్యక్తికి అనారోగ్యంగా ఉండగా వైద్యం కోసం అనంతపురం వెళ్లారు. పట్టపగలే ఇంటికి వేసిన తాళాలు పగలగొట్టి, రెండు బీరువాల్లోని 12 తులాల బంగారం, కిలో వెండి ఎత్తుకెళ్లారు.
- ఈ విషయమై పట్టణ సీఐ హరినాథ్‌ను వివరణ కోరగా గస్తీ ముమ్మరం చేశామన్నారు. రాత్రి, పగలు పలు ప్రాంతాల్లో నిఘా ఉంచామని, చోరీల జరిగిన ప్రాంతాల్లో తనిఖీ బృందాలతో పరిశీలించామన్నారు. దొంగతనాలను అరికట్టేలా చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు.

అభివృద్ధిని జీర్ణించుకోలేక విమర్శలా?

కళ్యాణదుర్గం గ్రామీణం: నియోజకవర్గం అభివృద్ధి వైపు దూసుకెళ్తోందని, దీనిని చూసి ఓర్వలేకనే వైకాపా నేతలు విమర్శలు చేస్తున్నారని తెదేపా నాయకులు మండిపడ్డారు. బుధవారం ప్రజావేదికలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వై.పి.రమేష్, మండల కన్వీనర్లు గొల్ల వెంకటేశులు, శ్రీరాములు, శివన్న, టి.ఆర్.తిప్పేస్వామి, మాజీ సర్పంచు శ్రీరాములు మాట్లాడారు.

సీఎం సహాయ నిధితో పేదలకు లబ్ధి

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారి అత్యవసర చికిత్స నిమిత్తం మంజూరైన రూ.22.87 లక్షల విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు స్వగృహంలో 45 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇప్పటివరకు రాయదుర్గంలో 255 మందికి రూ.1.90 కోట్ల ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం పట్టణ తెదేపా అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, తెదేపా మండల కన్వీనర్లు కె.హనుమంతు, వన్నారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు లాలెప్ప, రాష్ట్ర వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు ఉప్పర ఆనంద్, పురుషోత్తం, నాగళ్లి రాజు, వీరేష్, ధనుంజయ పాల్గొన్నారు.

కష్టపడ్డారు.. కొలువు పట్టారు

■ గ్రూప్-2లో విజయం సాధించిన యువత

వారంతా ప్రభుత్వ విద్యాలయాల్లోనే చదువుకున్నారు. చిన్నప్పటి నుంచి తల్లిదండ్రుల కష్టాలు చూసిన వీరు ప్రభుత్వ ఉద్యోగ సాధనే లక్ష్యంగా ముందుకు సాగారు. ఇటీవల విడుదలైన గ్రూప్-2 పరీక్షల్లో విజయం సాధించి మరెందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ, కళ్యాణదుర్గం గ్రామీణం, రాయదుర్గం గ్రామీణం, కంబదూరు**

సాధారణ కుటుంబం నుంచి...

ఉరవకొండ మండలం లత్తవరం తండాకు చెందిన **రమావత్ రాముడు నాయక్** తల్లిదండ్రులు సంకేనాయక్- సుంకమ్మలు వ్యవసాయ కూలీలు. వీరి ఆర్థిక పరిస్థితులు అంతంతే. రాముడు చదువంతా ప్రభుత్వ విద్యాలయాల్లోనే సాగింది. 11 ఏళ్ల కిందట హిందూపురం రైల్వేలో ట్రాక్‌మెన్‌గా ఉద్యోగం సాధించినా.. ఉన్నత కొలువే లక్ష్యంగా పట్టుదలను మాత్రం వదలలేదు. గ్రూప్-2 పరీక్షను కసితో రాయగా.. తాజాగా ఫలితాల్లో ఆయన రాష్ట్ర సచివాలయంలో సాధారణ పరిపాలన విభాగం(జీఏడీ)లో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. తల్లిదండ్రులు, అర్ధాంగి, తోటి రైల్వే సహచర ఉద్యోగుల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధించినట్లు రాములు నాయక్ 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు.

పక్కా ప్రణాళికతో చదివి...

విడపనకల్లు తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న **గౌసియా బేగం** గ్రూప్-2లో విజయం సాధించి రాష్ట్ర ప్రభుత్వ ఆడిట్ విభాగంలో సీనియర్ ఆడిటర్ పోస్టుకు ఎంపికయ్యారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆమెను అభినందించారు. సహచర ఉద్యోగుల ప్రోత్సాహంతో ప్రణాళికబద్ధంగా సాధన చేసి విజయం సాధించినట్లు ఆమె పేర్కొన్నారు. ఎంపికైన ఉద్యోగాన్ని సమర్థంగా నిర్వహిస్తానని గౌసియా తెలిపారు.

పట్టువదలకుండా కృషి

విడపనకల్లుకు చెందిన తెదేపా నాయకుడు హనుమంతప్ప- లీలావతి దంపతుల కుమారుడు **ధనుంజయ** గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపికయ్యాడు. బీ-టెక్ (సీసీఈ) పూర్తిచేశాక 2019లో గ్రూప్-1 రాసిన ఆయనకు 3 మార్కులతో పోస్టు మిస్సయింది. పట్టు వదలకుండా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తపనతో మరింతగా కష్టపడ్డాడు. ప్రస్తుత గ్రూప్-2లో ధనుంజయ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ అధికారి(ఏఎస్‌వో)గా ఎంపికయ్యాడు. ఈ విజయంతో కుటుంబ సభ్యులు, బంధువులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

డీజీపీ కార్యాలయంలో...

కంబదూరు మండలం ఎర్రబండకు చెందిన అలివేలమ్మ- మర్రిస్వామి దంపతుల కుమారుడు **రాజశేఖర్** గ్రూప్-2 ఫలితాల్లో విజయం సాధించారు. రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం పొందిన ఆయనను స్థానికులతోపాటు ఎరుకుల సేవా సంఘం మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, నవీన్, వెంకటేశులు ఘనంగా సన్మానించారు.

ఎక్సైజ్ ఎస్సైగా..

రాయదుర్గం మండలం మల్లాపురంతండాకు చెందిన శంకర్‌నాయక్ కుమారుడు **గంగాధర్ నాయక్** ఎక్సైజ్ శాఖలో ఎస్సైగా కొలువు సాధించాడు. ఆయన ప్రస్తుతం రాయదుర్గం ఫైర్ ఆఫీస్‌లో అగ్నిమాపక శకటం కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. గ్రూప్-2 వరించిన శంకర్‌నాయక్‌ను పలువురు అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: మహంతపురంలో సీసీ దారులపై మురుగు చేరడంతో అపరిశుభ్రంగా మారింది.
-ఈరన్న, గ్రామస్థుడు
సమాధానం: సైడ్ కాలువలకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు రాగానే నిర్మిస్తాం.
- రామాంజినేయులు, ఇన్‌ఛార్జి ఈఓఆర్డీ
సమస్య: బండమీదపల్లి పాఠశాల వద్ద అపరిశుభ్రత నెలకొంది. శుభ్రం చేయించండి
-యువకులు
సమాధానం: పరిశీలించి శుభ్రం చేయిస్తాం.
-యల్లక్క, గ్రామ కార్యదర్శి
సమస్య: కుందుర్పిలో పశువుల తాగునీటి తొట్టెలు వృథాగా మారాయి. **-కాపర్లు**
సమాధానం: తొట్టెలకు మరమ్మతులు చేయించి నీటితో నింపుతాం.
-మురళీధర్, ఏపీవో
– న్యూస్‌టుడే, కుందుర్పి

పనితీరు మెరుగుపర్చుకోవాలి: డీఎస్పీ

దస్త్రాలు తనిఖీ చేస్తున్న డీఎస్పీ రవిబాబు

శెట్టూరు, న్యూస్‌టుడే: సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలని డీఎస్పీ రవిబాబు పేర్కొన్నారు. శెట్టూరు పోలీస్‌స్టేషను బుధవారం తనిఖీ చేశారు. మూడేళ్లకు సంబంధించిన కేసుల దస్త్రాలు పరిశీలించారు. కర్ణాటక సరిహద్దు మండలం కావడంతో నిత్యం అప్రమత్తంగా ఉండాలని, మట్కా, జూద, చోరీలు, నేరాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎస్సై సుమన్‌కు సూచించారు.

దివ్యాంగుల అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయి అవార్డు

అవార్డు చూపుతున్న వెంకటేశులు

కుందుర్పి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి దివ్యాంగుల అథ్లెటిక్స్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన సజ్జల వెంకటేశులు షార్ట్‌పుట్ విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ద్వితీయ అవార్డు, జ్ఞాపిక. ప్రశంసాపత్రం అందుకున్నట్లు దివ్యాంగుల సంఘ నాయకులు తెలిపారు. నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో రెండు రోజులుగా పారా అథ్లెటిక్స్ పోటీలు జరుగుతున్నాయి. షార్ట్‌పుట్ విభాగంలో అనంతపురం జిల్లాకు ద్వితీయ అవార్డు సాధించినట్లు తెలిపారు. అవార్డును రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా అందుకున్నట్లు క్రీడాకారుడు వెంకటేశులు తెలిపారు.

రోజుల వ్యవధిలోనే వృద్ధ దంపతుల విషాదాంతం

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: గోవిందవాడలో ఐదు రోజుల వ్యవధిలోనే వృద్ధ దంపతులు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన మేటి హనుమక్క(57) అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 24న మృతిచెందింది. ఆమె అంత్యక్రియల అనంతరం కర్మకాండ పూర్తికాకమందే భర్త మేటి సిద్ధేశ్వర(65) సైతం అనారోగ్యంతో బళ్లారి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉండగా వారిలో ఒకరికి వివాహమైంది.

ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

కంబదూరు, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం నుంచి పావగడ వైపు కూరగాయల లోడుతో వెళ్తున్న ఆటో కంబదూరు సమీపాన పాత పెట్రోల్ బంక్ వద్ద బ్రేక్ తీగ తెగి అదుపు తప్పి బోల్తాపడింది. డ్రైవర్, మరో ఇద్దరికి గాయాలపాలయ్యారు.

మట్కా రాయుళ్ల అరెస్టు

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండల కేంద్రంలో మట్కా నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.15200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు: ఎంవీఐ

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: రోడ్డు భద్రత నియమాలు అతిక్రమించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఆటోడ్రైవర్లు, ప్రజలకు అవగాహన కల్పించారు. అతివేగం, లోడు వల్ల కలిగే నష్టాలు వివరించారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.

కణేకల్లు: రహదారి భద్రతా నియమాలు పాటించి ప్రయాణం చేసి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఎస్సై నాగమధు పేర్కొన్నారు. బుధవారం ఆటో, ద్విచక్ర వాహనదారులు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ విజయసింహారెడ్డి, ఎంఈఓలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం గ్రామీణం: అప్రమత్తతో వాహనాలు నడపాలని గొల్ల, తిమ్మసముద్రం, పాలవాయి, కుర్లపల్లి, బాలవెంకటాపురం, తగువ, ఎగువతండా, బోరంపల్లి గ్రామాల్లో బుధవారం గ్రామీణ స్టేషన్ సీఐ గణేష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వన్నూరస్వామి, ఆంజనేయులు, హనుమప్ప, రామకృష్ణారెడ్డి, లాలూస్వామి, పవన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

హెల్మెట్‌పై అవగాహన

విడపనకల్లు, న్యూస్‌టుడే: 42వ జాతీయ రహదారిపై రాష్ట్ర సరిహద్దులో విడపనకల్లు చెక్‌పోస్టు వద్ద పోలీసులు వినూత్న రీతిలో హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. ఎస్ఐ ఖాజాహుసేన్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు.

ఆర్‌బీకే భవనం.. పిల్లర్లకే పరిమితం!

వజ్రకరూరు మండలం పీసీ కొత్తకోట గ్రామంలో రైతు భరోసా కేంద్రం భవనం పనులు పిల్లర్ల దశలోనే ఉన్నాయి. కిందటి ప్రభుత్వంలో పనులు చేపట్టి అర్ధాంతరంగా నిలిపివేశారు. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న భవనంలో అరకొర సౌకర్యాలతో అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వమైనా రైతు భరోసా కేంద్రం భవనం పనులు పూర్తిచేసే చర్యలు చేపట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, వజ్రకరూరు**

మినీ ట్యాంకుకు దారేది?

విడపనకల్లు మండలం కడదరబెంచి గ్రామంలో చుట్టూ ముళ్ల పొదల మధ్య మినీ ట్యాంకును నిర్మించారు. ట్యాంకుకు నీరు వస్తున్నా.. ప్రజలు అక్కడకు వెళ్లడానికి దారి లేదు. నెల రోజులుగా ట్యాంకు వద్దకు వెళ్లినవారు లేరు. పొదలు తొలగించడంలో అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ట్యాంకు చుట్టూ ముళ్ల పొదలు తొలగించి నీటి ట్యాంకుకు దారి చూపాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, విడపనకల్లు**

ఇలాగైతే నీరు కలుషితం కాదా?

ఉరవకొండలో కనేకల్ రహదారి వద్ద తాగునీటి పైపు లైన్ ఎయిర్‌వాల్వ్‌లో నీరు లీకవుతుంది. నీళ్లన్ని అక్కడే నిల్వ ఉండటంతో ఆకులు, అలములు చేరి కుళ్లుతున్నాయి. నీటి సరఫరా ఆగినపుడు తిరిగి వ్యర్థపు నీరు పైపులైన్‌లోకి వెళ్తుండటంతో తాగునీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉంది. దీనిని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చూస్తున్నా.. సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా సంబంధిత సిబ్బంది స్పందించి, తాగునీరు కలుషితం కాకుండ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

శిథిల వంతెన.. ప్రమాదం అంచున...

కణేకల్లు- ఉరవకొండ దారిలో మాల్యం వద్ద హెచ్చెల్సీ వంతెన శిథిలమై ప్రమాదకరంగా మారింది. పిల్లర్ గోడ అడుగున కూలిపోగా.. పైకప్పు దెబ్బతింది. ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడంతో భద్రత కరవైంది. సమీప గ్రామాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించి వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. హెచ్చెల్సీ డీఈ దివాకర్‌రెడ్డి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. **-న్యూస్‌టుడే, కణేకల్లు**

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: రాష్ట్ర సమగ్ర అభివృద్ధితోపాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని జనసేన జిల్లా అధ్యక్షుడు, అహుడా ఛైర్మన్ టి.సి.వరుణ్ పేర్కొన్నారు. బుధవారం ఎస్.కోనాపురంలో జనసేన పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్ఫూర్తితో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజేష్, జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అహుడా ఛైర్మన్ టి.సి.వరుణ్

పురస్కార గ్రహీతలకు సన్మానం

కళ్యాణదుర్గం గ్రామీణం: విధులు సక్రమంగా నిర్వహిస్తేనే గుర్తింపు లభిస్తుందని తహసీల్దారు భాస్కర్ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవంలో అవార్డు అందుకున్న తూర్పుకోడిపల్లి వీఆర్‌వో నారాయణస్వామిని సత్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

బొమ్మనహాళ్: గణతంత్ర దినోత్సవం అవార్డులు పొందిన తహసీల్దార్ మునివేలు, సీఆర్ఎమ్‌టీ అమరేష్‌ను, ఎంఆర్‌సీ కార్యాలయంలోనూ ఎంఈవోలు వీరన్న, మల్లికార్జున, హెచ్‌ఎం, ఉపాధ్యాయులను సత్కరించారు.

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: గణతంత్ర వేడుకల్లో ప్రతిభ చూపి పతకాలు కైవసం చేసుకున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు లీలావతి, ఆసియాభాను, సుప్రియలను బుధవారం అభినందించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సీటీవో కిరణ్ జక్కుల, అధ్యాపకులు, నారాయణ, గురుమూర్తి, బాబు, ఫిర్దోస్, కోదండరాములు పాల్గొన్నారు.

శెట్టూరు, న్యూస్‌టుడే: నాణ్యమైన వేరుసెనగను పండించిన శెట్టూరు మండలం చెర్లోపల్లి రైతులు నాగభూషణం, పెన్నప్ప, మంజులను కర్ణాటకలోని చెళ్లకెర మార్కెట్‌లో వ్యాపారులు, అధికారులు బుధవారం సన్మానించారు.

సంక్షిప్త సమాచారం

సమయపాలన పాటించండి

విడపనకల్లు: విడపనకల్లు మండల కేంద్రంలోని ఉరవకొండ సీడీపీఓ శ్రీదేవి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమయపాలన పాటించాలని కోరారు. ఆహార పదార్థాలు ఎఫ్‌ఆర్‌ఎస్‌లో ద్వారానే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు విజయ, పుష్ప, పద్మా, ప్రాజెక్ట్ బీపీసీ కల్పన, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

రాయదుర్గం గ్రామీణం: కురుబ సంఘం డైరెక్టర్, నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షుడు మంజునాథ గౌడ్ కారు బుధవారం బొమ్మక్కపల్లి గ్రామం సమీపంలో ప్రమాదానికి గురైంది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

అభివృద్ధి పనులకు ఆమోదం

రాయదుర్గం పట్టణం: పట్టణంలోని పలు కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులతోపాటు ఈ-ఆటోల కొనుగోలు తీర్మానాలను బుధవారం కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప అధ్యక్షతన సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది అంశాలకు సంబంధించిన తీర్మానాలు ప్రవేశపెట్టారు. కౌన్సిలర్లు గోవిందరాజులు, బండి అజయ్, కమిషనర్ దివాకర్‌రెడ్డి, డీఈ సురేష్, సీఐ జయనాయక్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం చీకలగురి జడ్పీ ఉన్నత పాఠశాలలో రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసినట్లు హెచ్‌ఎం రాఘవ ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యక్ష నియామకాలు చేపట్టాలి

రాయదుర్గం పట్టణం: సచివాలయ వ్యవస్థ నుంచి సిబ్బందిని వినియోగించుకునేందుకు ప్రభుత్వం జీవో తీసుకురావడం తగదని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ బాబు బుధవారం స్థానికంగా వాపోయారు.

'సర్వే నివేదిక మార్చి ఇచ్చారు'

కళ్యాణదుర్గం: నారాయణపురంరైతులకు పాలవాయి పొలంలో 255, 254 సర్వే నంబర్లలో అధికారులు స్కెచ్ మార్చి నివేదిక ఇచ్చారని బాధిత రైతులు లక్ష్మీదేవి, వనజాక్షి, ఛాయాదేవి బుధవారం వాపోయారు. తహసీల్దార్ భాస్కర్ మాట్లాడుతూ తగిన న్యాయం చేస్తామన్నారు.

'అనుచిత వ్యాఖ్యలు తగవు'

డి.హీరేహాళ్: మచిలీపట్నంలో మంగళవారం మాజీ మంత్రి పేర్నినాని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, ఆమనను తక్షణమే అరెస్టు చేయాలని ఓబుళాపురం మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు కోరి మల్లికార్జున స్థానికంగా డిమాండ్ చేశారు.

30న కణేకల్లులో ప్రజాదర్బారు

కణేకల్లు: ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 30న శుక్రవారం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమస్యలపై ప్రజాదర్బారు నిర్వహించనున్నట్లు తెదేపా మండల కన్వీనర్ వన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రజలు సమస్యలు ఎమ్మెల్యేకు విన్నవించుకోవాలని సూచించారు.

వేమన పద్యాలపై ప్రచారం

శెట్టూరు: శెట్టూరు మండలం అయ్యగార్లపల్లిలో వేమన పద్యాల గురించి కళ్యాణదుర్గం త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి సభ్యులు బుధవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు పాల్గొన్నారు.

'ఉపాధి చట్టం పేరు మార్పు తగదు'

ఉరవకొండ, న్యూస్‌టుడే: కేంద్రం ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి ఆరోపించారు. జీరామ్‌జీ పేరు మార్పు తగదన్నారు. దీనిపై చేపట్టే ఆందోళనలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం సీపీఐ కార్యాలయంలో విడుదల చేశారు. మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పార్వతి, సీపీఐ తాలూకా కార్యదర్శి చెన్నరాయుడు, సహాయ కార్యదర్శులు నాగేంద్ర, సుల్తాన్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ దేవరాయల జయంతి

కలశాలు, డప్పుచప్పుళ్లలో ఆలయానికి వస్తున్న భక్తులు

కుందుర్పి: బండమీదపల్లిలో బలిజల ఆరాధ్య దైవం శ్రీకృష్ణ దేవరాయల జయంతిని గ్రామంలోని బలిజలు, గ్రామస్థులు బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని అలంకరించి, పూజలు నిర్వహించారు. యువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE: ANANTAPURAMU
E.P. 158/2024 O.S. 825/2023

Between:
S.Indiramma .. PETITIONER
And
A.Rajasekhar .. RESPONDENT
To,
A.Rajasekhar S/o A.Krishna Murthy, Line Man, O/o A.P.C.P.D.C.L, Sub Station, Kanekal (V) & (M), ANANTAPURAMU Dist.

పై దావాలో అర్జీదారురాలు **E.P.** లోని బాకీ మొత్తము రాబట్టు నిమిత్తము నీమీద అర్జీదాఖలు చేసివున్నది. ఇందులకు నీకేమైన ఆక్షేపణలువున్న యెడల పైకోర్టువారి ఎదుట తేది: 19-02-2026 ఉ:10-30 గం॥లకు ఖుద్దునగాని లేక వకీలు ద్వారా గాని తెలుపుకొనవచ్చును లేనంతట నీ పరోక్షమందు తీర్మానించబడును.

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

T.RANGA REDDY
ADVOCATE FOR PETITIONER, ANANTAPURAMU

అర్హులకే మత్స్యశాఖ లైసెన్సులు

గుమ్మఘట్ట: చేపలు పట్టేందుకు అర్హతలు తప్పనిసరి అని మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గుమ్మఘట్ట చెరువులో మత్స్యకారులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బీటీపీ రిజర్వాయర్‌లో 10 లక్షల చేప పిల్లలు వదిలామన్నారు. ప్రతిభా పరిశీలకులు సంధ్యారాణి, ఏడీ మల్లరాయుడు, మత్స్యకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ, ఎఫ్‌డీవోలు పాల్గొన్నారు.

చిరు వ్యాపారాలతో అభివృద్ధి పథం

మహిళా సంఘం సభ్యురాలి ఉన్నతి

న్యూస్‌టుడే, ఉరవకొండ, బెళుగుప్ప: ఉండేది గ్రామీణ ప్రాంతంలోనే అయినా స్వయం ఉపాధిలో రాణించడానికి ఆమె పట్టణస్థాయిలో కొత్తగా ఆలోచించారు. అలా ముందుకు సాగి అభివృద్ధి పథంలో నడుస్తున్నారు. బెళుగుప్ప మండలం గంగవరం గ్రామానికి చెందిన అమిలినేని శ్రీవాణి పదో తరగతి చదివారు. పదేళ్లుగా పద్మావతి మహిళా సంఘంలో సభ్యురాలిగా కొనసాగుతున్న ఆమె ప్రస్తుతం మండల సమాఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈమె ఇప్పటి వరకు విడతల వారీగా రూ.8 లక్షల రుణం తీసుకుని ఇంటివద్దే ఊరగాయులు, కారం, మునగాకు, వేరుసెనగ తదితర పొడులు తయారు చేస్తున్నారు. వీటిని హైదరాబాద్ లాంటి పెద్ద పట్టణాలకు సరఫరా చేస్తూ లాభాలు గడిస్తున్నారు. ఈ వ్యాపారంలో శ్రీవాణికి భర్త సత్యనారాయణ సహకారం అందిస్తున్నారు. గతేడాది పీఎంఎఫ్ఎంఈ కింద రూ.1.80 లక్షల రాయితీ రుణం తీసుకుని పిండి మిషన్లు ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుత సమాజంలో మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం తదితర దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రించడానికి చిరుధాన్యాల(మిల్లెట్లు) ఉత్పత్తులు తయారు చేసి పట్టణాలకు ఎగుమతి చేస్తున్నారు.

చిరుధాన్యాల ప్రదర్శనలో శ్రీవాణి

శిక్షణతో ఎంతో మేలు: అమిలినేని శ్రీవాణి

మహిళా సంఘాల సభ్యులకు గతేడాది డీఆర్‌డీఏ, వెలుగు అధికారులు ఇచ్చిన ఇచ్చిన శిక్షణలో తర్ఫీదు పొందా. తద్వారా చిరుధాన్యాలతో జనం ఆరోగ్య రక్షణకు ఉపయోగపడే వస్తువులు తయారు చేసే విధానం తెలిసింది. వెంటనే మహిళా సంఘం నుంచి రుణం తీసుకుని మిషనరీ కొనుగోలు చేసి తాను ఉపాధి పొందడంతోపాటు ఇతరులకూ పని కల్పిస్తున్నా.

వైభవంగా దేవర ఉత్సవం

బొమ్మనహాళ్: ఏళంజిలో దేవమ్మ దేవర కార్యక్రమం బుధవారం వైభవంగా సాగింది. దేవమ్మ దేవతను పవిత్రజలంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన, పంచామృతాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు తెదేపా యువనాయకుడు కాలవ భరత్, తెదేపా నాయకులు పాల్గొని మొక్కులు చెల్లించారు. ఎస్సై నబిరసూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు.

మహా కుంబాభిషేకం

ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం మహా కుంబాభిషేకం నిర్వహించారు. విగ్రహాన్ని ప్రతిష్ఠించి 24 ఏళ్లు అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బాబా సేవా సమితి ప్రతినిధులు చెప్పారు.

వన్నూరుస్వామి ఉరుసు

కణేకల్లు: జక్కలవడికిలో బుధవారం వన్నూరుస్వామి ఉరుసు వైభవంగా సాగింది. ఆలయంలో చక్కెర చదివింపు చేసి ప్రార్థనలు చేశారు. షంషేర్‌ను అశ్వంపై ఉంచి గ్రామ వీధుల్లో ఉరుసు ఊరేగింపు నిర్వహించారు. కాలవ భరత్, తెదేపా మండల కన్వీనర్ వన్నారెడ్డి, ఉపాధ్యక్షులు లాలెప్ప పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో...

రాయదుర్గం గ్రామీణం: విప్రమలై లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఈనెల 30 నుంచి ఉత్సవం ప్రారంభిస్తున్నట్లు బీటీ తిప్పేస్వామి, ధర్మారెడ్డి తెలిపారు.

అధిక యూరియా వాడకం తగదు

రైతులకు సూచనలు ఇస్తున్న జేడీఏ

కణేకల్లు: పంటలకు అధిక యూరియా వాడితే మంచి కంటే చెడే ఎక్కువగా ఉంటుందని జేడీఏ రవి పేర్కొన్నారు. బుధవారం బ్రహ్మసముద్రంలో ఏఓ జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. పచ్చిరొట్ట పైర్ల ద్వారా పంటకు నత్రజని అందుతుందన్నారు. వ్యవసాయ వరి విత్తనోత్పత్తి క్షేత్రం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని జేడీఏ పేర్కొన్నారు. ఏడీఏ నారాయణనాయక్, ఏఓ మహేష్, ఏఈఓ మణికంఠ పాల్గొన్నారు.

చళ్ళకెరె సివిల్ జడ్జి మరియు JMFC జడ్జి కోర్టులో
FDP : 8/2022

దరఖాస్తుదారులు : మహారుద్రప్ప S/o లేట్ వీరన్న, సుమారు 43 సంవత్సరాలు, బైరాపూర్ గ్రామం, ఆలూర్ తాలూకా, కసబా హుబ్లి, హసన్ జిల్లా.

వ్యతిరేకంగా

ప్రతివాదులు : సుమంగళ మరియు ఇతరులు 4వ ప్రతివాది పేరు మరియు చిరునామా: ప్రకాష్ ఉర్ఫ్ కల్లుగోడు ప్రకాష్, బిన్ లేట్ వీరమ్మ వయస్సు సుమారు 65 సంవత్సరాలు, 74ఉడేగోళం రాయదుర్గం తాలూకా, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. : **సెల్: 8332035415**

పత్రికా ప్రకటన

పిటిషనర్ ప్రతివాదికి వ్యతిరేకంగా పైన పేర్కొన్న దరఖాస్తును తీసుకువచ్చారు మరియు పైన పేర్కొన్న కేసులో 4వ ప్రతివాది అయిన మీ వాదనను కోర్టు నిర్ణయించిన విచారణ తేది : 11/03/2026న విచారిస్తారు. ఆ రోజు, ఈ దరఖాస్తులోని పార్టీలు, ఆసక్తి ఉన్నవారు, ఆ రోజు ఉదయం 11.00 గంటలకు స్వయంగా లేదా వారి న్యాయవాదుల ద్వారా హాజరు కావాలని ఇందుమూలంగా ప్రకటించబడింది. ఈ కోర్టు ముద్ర మరియు ముద్రతో, తేదీ : 28/01/2026

కోర్టు ఆదేశంపై శరస్తేదార్
న్యాయమూర్తి మరియు సివిల్ లో J.M.F.C వారి ఆస్థానం చళ్ళకెరె.

పిటిషనర్ తరపు న్యాయవాది
బి.ఆర్.మోహన్ కుమార్, న్యాయవాది, కోనేపేట్, బి.ఎం. రోడ్, ఆలూర్.

(c) eenadu

గుంతకల్లు

• గుంతకల్లు • శింగనమల • తాడిపత్రి

భక్తిశ్రద్ధలతో భాగవత పారాయణం

సహస్ర భాగవత పారాయణం చేస్తున్న గ్రామస్థులు

శింగనమల, న్యూస్‌టుడే : మండలంలోని పెద్దమట్లగొంది గ్రామంలో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు భాగవత పారాయణం చేశారు. ఇది వరకు తాతయ్య గూడు దగ్గర భాగవత సహస్ర శ్రవణ యజ్ఞం చేయించిన గ్రామస్థులు ఏడు రోజుల పాటు భాగవత పారాయణం చేశారని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో వర్షాలు బాగా వచ్చి పంటలు బాగా పండాలని భాగవతాన్ని చదివించామన్నారు.

అడవికి నిప్పు.. భవితకు ముప్పు

గోడ పత్రాలు విడుదల చేస్తున్న అటవీ శాఖ అధికారులు

యాడికి, న్యూస్‌టుడే : అడవికి నిప్పు పెట్టడం వల్ల మానవాళికి, జంతువులు, పక్షులకు ముప్పు ఏర్పడుతుందని గుత్తి రేంజ్ అటవీ శాఖ అధికారి వి.నారపరెడ్డి పేర్కొన్నారు. బుధవారం యాడికి మండలం కోనఉప్పలపాడులో అటవీ సంరక్షణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గోడ పత్రాలు విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఏబీవోలు వి.చంద్రశేఖర్, డి.తిమ్మప్ప, ఎఫ్‌బీవోలు ఇ.రామాంజినేయులు, ప్రతాప్, తెదేపా నాయకుడు ఎం.రామాంజినేయులు పాల్గొన్నారు.

మేమున్నాం.... మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: మండలంలోని తిప్పారెడ్డిపల్లిలో వీధి దీపాలు వెలగడం లేదు. నెల రోజుల నుంచి చెబుతున్నా అధికారులు పట్టించుకోవట్లేదు.
- రామంజులరెడ్డి, తిప్పారెడ్డిపల్లి.
సమాధానం: గ్రామంలో వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.
- అరుణ్‌కుమార్, ఇన్‌ఛార్జి కార్యదర్శి, యాడికి
-న్యూస్‌టుడే, యాడికి

సమస్య: గుంతకల్లులో అంజుమాన్ వీధిలో డీఎంఎం గేటు సమీపంలో రోడ్డులో గుంత ఉండటంతో ద్విచక్ర వాహనాల్లో వెళ్తున్నప్పుడు ఇబ్బందిగా ఉంటోంది. **-కిశోర్.**
సమాధానం: మట్టివేసి గుంతను పూడ్చివేతకు చర్యలు తీసుకుంటాం.- **హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం.**
- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

ఎనిమిదేళ్లుగా ఎదురుచూపులు

• అందని మామిడి మొక్కల బిల్లులు

సాగు చేసిన మామిడి తోట

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : ఎనిమిదేళ్ల కిందట ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులకు బిల్లుల కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. 2017-18 సంవత్సరంలో గుత్తి మండలంలో 196 మందికి పైగా రైతులు మామిడి చెట్లను సాగు చేశారు. అప్పట్లో మామిడి మొక్కలు, బిల్లులు ఉపాధి హామీ కింద ఒక్కొక్క రైతుకు మొక్కలను బట్టి దాదాపు రూ.2లక్షల నిర్ణయించి సాగు లక్ష్యాన్ని వెలుగు అధికారులకు అప్పగించారు. దీంతో మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఆసక్తితో మామిడి తోటలను సాగు చేశారు.

> • గతంలో కొంత మేర బిల్లులు రైతులకు కేంద్ర ప్రభుత్వం అందజేసింది. మిగతా బిల్లులు దాదాపు రూ.9.42 లక్షల వరకు ప్రభుత్వం బిల్లులు పెండింగ్ పెట్టింది. కొంత మంది రైతులకు చెందిన మామిడి చెట్లు కాపు దశకు వచ్చాయి. రైతులు తమ సొంత డబ్బులు పెట్టుకొని చెట్లను కాపాడుకుంటున్నారు. అప్పట్లో ఊబిచెర్ల క్లస్టర్ కింద దాదాపు 30 మందికి పైగా మామిడి మొక్కలు నాటుకున్నారు.

ఖాతాలోకి బిల్లులు పడినా?

మామిడి మొక్కలను నాటుకున్న రైతులకు దాదాపు ప్రభుత్వమే మొక్కలు, సంరక్షణ, గుంతల బిల్లులు అన్ని కలిపి రైతుకు రూ.2లక్షలుగా నిర్ణయించింది. గతేడాది నవంబర్ మొదటి వారంలో వెలుగు సమాఖ్య ఖాతాలో మామిడి తోటలు సాగు చేసిన పెండింగ్ బిల్లులు జమ అయినట్లు సమాచారం. ఆ శాఖ అధికారులు, సిబ్బంది రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. పెండింగ్‌లో ఉన్న రూ.9.42 లక్షలకు గాను రూ.6లక్షలు మండల సమాఖ్య(ఎంఎస్) ఖాతాలో జమ అయినట్లు తెలిసింది. రైతులు మండల సమాఖ్య కార్యాలయం చుట్టు రెండు నెలలుగా తిరుగుతున్నారు. అధికారులు సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

రైతులకు సమాచారమిచ్చాం

మామిడి మొక్కల పెండింగ్ బిల్లులు సుమారు రూ.6లక్షలు ఖాతాలో జమ అయ్యాయి. రైతుల జాబితా ఆధారంగా అన్నదాతలకు తెలియజేస్తున్నాం. పరిశీలించి వారికి బిల్లులు అందజేస్తాం. రైతులను కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం లేదు. **-అరుణ, ఏపీఎం, గుత్తి**

సాయిసంయుక్త.. తైక్వాండోలో భళా!

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రిలోని కృష్ణాపురం 6వ రోడ్డుకు చెందిన బాబురావు, అపర్ణల దంపతుల కుమార్తె **సాయిసంయూక్త** తైక్వాండో సత్తా చాటుతోంది. ఈ ఆరేళ్ల చిన్నారి ఒకటో తరగతి చదువుతోంది. తండ్రి ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తైక్వాండోలో కుమార్తె ఆసక్తిని గమనించి ఆ దిశగా ఉత్తమ శిక్షణ ఇప్పిస్తున్నారు. చిన్నారి తైక్వాండోలో ఎంతో కష్టసాధ్యమైన బ్లాక్ బెల్టును సాధించడం విశేషం. అంతేకాకుండా గతేడాది జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించి అబ్బురపరిచింది.

పరిమళించిన మానవత్వం

గుంతకల్లు : గుంతకల్లులోని గోహిత సేవాసమితి నాయకులు బుధవారం మానవత్వాన్ని చాటుకున్నారు. కోదండరామస్వామి ఆలయం సమీపంలో గోవు మృతి చెందిన విషయం తెలుసుకుని వారు గోవుకు శాస్త్రోక్తంగా పూజలు చేసి ఖననం చేశారు. ఈకార్యక్రమంలో సమితి సభ్యులు వరప్రసాద్, పురుషోత్తం, వంశీ, గోవిందు, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీవవైవిధ్యంపై సదస్సు

శింగనమల, న్యూస్‌టుడే : శింగనమల ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో భాస్కర్, ఐసీటీసీ ప్రతినిధులతో కలిసి ఉమ్మడి వనరుల జీవ వైవిధ్య పరిరక్షణపై సదస్సు నిర్వహించారు. ఐసీటీసీ మిషన్ ద్వారా తొమ్మిది గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా వనరుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఐసీటీసీ ప్రతినిధులు, ఏపీఎం భాగ్యలక్ష్మి ఈసీ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

వస్త్ర దుకాణంలో అగ్ని ప్రమాదం

గుంతకల్లు పట్టణం: గుంతకల్లులోని ఎన్టీఆర్ కూడలిలో బుధవారం రాత్రి మమ్మీ డాడీ గార్మెంట్స్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. రూ.లక్షల విలువ చేసే దుస్తులు కాలిపోయాయి. దుకాణం మూడు అంతస్థుల్లో ఉంది. రెండో ఫ్లోర్‌లో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు వచ్చి ప్రమాదం జరిగింది. రెండు అగ్నిమాపక వాహనాలు వచ్చి మంటలను అదుపు చేశాయి. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తహసీల్దార్ రమాదేవి అక్కడికి చేరుకుని అగ్నిప్రమాదం వివరాలను తెలుసుకున్నారు. పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు.

లక్ష్యమే నడిపించింది!

● గ్రూప్-2లో యువకుల విజయం

సోదరుడి ప్రోత్సాహంతో ..

నార్పలకు చెందిన ఇద్దరు యువకులు గ్రూప్-2 పరీక్షల ఫలితాల్లో జయభేరి మోగించారు. ఒకరు నార్పల మసీదు కట్ట వీధి కొత్త పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న మొరుసు శ్రీనివాస్ రెడ్డి కుమారుడు మొరుసు అనిల్ కుమార్‌రెడ్డి. చదువు అంతా ప్రభుత్వ విద్యాలయాల్లోనే పూర్తి చేశాడు. ఈయన తాజాగా విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టుకు ఎంపికయ్యారు. ఇతని సోదరుడు అమర్‌నాథ్ రెడ్డి ప్రోత్సాహంతో విజయం సాధించానని చెబుతున్నాడు. కష్టపడితే విజయాలు మన దరి చేరుతాయని విజేత పేర్కొన్నాడు.

> గ్రూప్-2 ఫలితాల్లో మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువకులు విజయం సాధించారు. చక్కటి ప్రణాళికతో చదివి ప్రభుత్వ కొలువుల్లో ఒదిగారు. లక్ష్యంతో సాగితే విజయం దరి చేరుతుందని వీరి విజయాలతో నిరూపితమైంది.

అమ్మానాన్నల కష్టం తీరింది!

మరో యువకుడు షేక్ షేక్షావలి గ్రూప్-2 ఫలితాల్లో సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపికయ్యారు. తండ్రి సిలార్ బాషా టైలర్ వృత్తితో కుమారుడిని చదివించారు. అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. గతంలో ఎస్బీఐ బ్యాంకులో హెడ్ క్యాషియర్ ఉద్యోగం చేసి తర్వాత రాజీనామా చేశారు. అనంతరం గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమయ్యాడు. చక్కటి ప్రణాళికతో సాధన చేయడంతో కొలువు దక్కిందని చెబుతున్నారు. అమ్మానాన్నల కష్టమే తనని విజయం వైపు నడిపించిందని చెబుతున్నాడు. **-న్యూస్‌టుడే, నార్పల**

రైతు బిడ్డ అదరగొట్టాడు!

గోవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి మండలంలోని గంగాదేవిపల్లికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి, సరోజ దంపతుల కుమారుడు గోవర్ధన్‌రెడ్డి గ్రూప్-2లో జయకేతనం ఎగరవేశాడు. తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ కుమారుడిని బీటెక్ వరకు చదివించారు. తల్లిదండ్రుల కష్టానికి తగ్గట్టుగా కష్టపడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించారు. తర్వాత పట్టుదలతో ప్రభుత్వ కొలువు సాధించాలని గ్రూప్-2 పరీక్షలకు ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు. తాజాగా విడుదలైన ఫలితాల్లో ప్రతిభ చాటి సబ్‌రిజిస్ట్రార్‌గా ఎంపికయ్యారు. **-న్యూస్‌టుడే, తాడిపత్రి**

చేనేత కుమారుడు ఉపతహసీల్దారు అయ్యారు

పామిడి మండలం ఎద్దులపల్లికి చెందిన శివప్రసాద్ ప్రస్తుతం గార్లదిన్నె మండలం ముంటిమడుగు సచివాలయంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూనే గ్రూప్-ఈకు సన్నద్ధమై తాజా ఫలితాల్లో ఉపతహసీల్దారు కొలువుకు ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు చేనేత కార్మికులు. అమ్మానాన్నల కష్టంతోనే ఇంతటి విజయం సాధ్యమైందని చెబుతున్నాడు. ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది సైతం తనకు సహాయసహకారాలు అందించారన్నారు. భవిష్యత్తులో ప్రజల సేవలో తరిస్తానని చెబుతున్నారు. **-న్యూస్‌టుడే, గార్లదిన్నె, పామిడి**

మగువ.. స్వయం ఉపాధితో దర్జాగా!

విక్రయానికి సిద్ధంగా ఉన్న నైటీలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లులోని మహబూబ్‌నగర్ కాలనీలో చాలామంది మహిళలు టైలరింగ్ వృత్తిలో రాణిస్తున్నారు. ఇంటి పట్టునే ఉంటూ కుటుంబ పోషణకు స్వయం ఉపాధితో నాలుగు రాళ్లు సంపాదిస్తున్నారు.

● ఇక్కడి మహిళలంతా కలిసికట్టుగా ఉంటూ సమీపంలోని పామిడికి ఆటోల్లో వెళ్లి అక్కడి వస్త్ర వ్యాపారుల నుంచి మహిళలు ధరించే నైటీలకు సంబంధించి ముడి సరకును తీసుకొని ఇంటి వద్దే కుట్టి ఇస్తుంటారు. వీరికి వ్యాపారులు ఒక నైటీ కుట్టినందుకు రూ.12 ఇస్తున్నారు. ఒక్కో మహిళ రోజుకి 30 దాకా కుడుతుంటారు. కుట్టులో ప్రత్యేక శిక్షణ పొందిన సుమారు 1400 మంది మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారు. కొందరు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నాలుగు నెలల కిందట శిక్షణ పొందారు.

ఇంటి పట్టునే సంపాదన

పదేళ్లుగా కుట్టుపై ఆధారపడి జీవిస్తున్నా. గతంలో రకరకాల దుస్తులను కుట్టేదాన్ని. ఇప్పుడు పామిడికి చెందిన వ్యాపారుల ఆర్డరుపై మహిళలు ధరించే నైటీలను మాత్రమే కుడుతున్నారు. రోజుకి రూ.400 వరకు సంపాదిస్తున్నా. నాతోపాటు మరికొందరు ఉపాధి పొందుతున్నారు. **- కాశింబీ, మహబూబ్‌నగర్ కాలనీ**

'ప్రజల రుణం తీర్చుకుంటా'

గుంతకల్లు, న్యూస్‌టుడే : హంద్రీనీవా కాలువలో ప్రవహిస్తున్న కృష్ణజలాలను 2026 సంవత్సరంలో గుంతకల్లు మండలంలోని చెరువులు, కుంటలకు సరఫరా చేసి రైతుల నుంచి ఆశీర్వాదాలు పొందుతానని ఎమ్మెల్యే జయరాం అన్నారు. నెలగొండ గ్రామం నుంచి నల్లదాసరిపల్లికి రూ.50 లక్షలతో నిర్మించిన తారురోడ్డును ఎమ్మెల్యే బుధవారం సాయంత్రం ప్రారంభించారు. నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకుంటానన్నారు. తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి, మండల అధ్యక్షుడు రామన్నచౌదరి, నాయకులు శివన్న, హిమబిందు పాల్గొన్నారు.

తేనెటీగల దాడిలో ఇద్దరికి గాయాలు

గార్లదిన్నె : మండలంలోని పెనకచెర్ల గ్రామానికి చెందిన నాగేంద్ర, జిలాన్‌బాషా వ్యవసాయ పనుల నిమిత్తం చీనీ తోటకు వెళ్లగా వారిపై బుధవారం తేనెటీగలు దాడి చేసి గాయపరిచాయి. తోటి రైతులు గమనించి గార్లదిన్నె పీహెచ్‌సీకి తరలించారు.

పవర్ బోర్ల నిర్వహణ గాలికి!

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి పురపాలికలో పవర్‌బోర్ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. బోర్లు సక్రమంగా పనిచేయడం లేదు. కొన్ని బోర్లలో నీటి లభ్యత తగినంత లేకపోతుండంతో ఒట్టిపోతున్నాయి. గుత్తి, గుత్తిఆర్.ఎస్, చెట్నేపల్లి, సూరశింగనపల్లిలో సుమారు 124 పవర్ బోర్లు ఉన్నాయి. గుత్తిఆర్.ఎస్.లోని ఓ ఫంక్షన్‌హాల్ వద్ద బోరు పనిచేయడం లేదు. గుత్తిలోని చెర్లోపల్లికాలనీ, గాంధీనగర్‌లో పరిస్థితి దారుణంగా ఉంది. దీంతో నీటి సమస్య ఉత్పన్నమవుతోంది. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

రక్షణగోడ కూలుతోంది!

గుంతకల్లు - గుంతకల్లుకొట్టాల గ్రామం రోడ్డులోని తుంగభద్ర ఎగవకాలువలో భాగమైన గుత్తి ఉనకాలువపై నిర్మించి వంతెనకు చెందిన రక్షణగోడ కూలుతోంది. ఇప్పటికే నాలుగు చోట్ల పడిపోయింది. రక్షణ గోడ రోడ్డు వైపు పడితే వాహన చోదకులు, పాదచారులు ప్రమాదానికి గురయ్యే అవకాశముంది. పూర్తిగా పడిపోకముందే అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. త్వరలో వంతెనను పటిష్టపర్చే పనులను చేపడతామని గుంతకల్లు డివిజన్ ఈఈ వెంకటరమణ తెలిపారు.

-న్యూస్‌టుడే, గుంతకల్లు

రోడ్డెక్కితే.. టైరు ఊడాల్సిందే!

కేశవాపురం నుంచి కొప్పలకొండ గ్రామానికి వెళ్లే రోడ్డు గోతులతో అధ్వానంగా తయారైంది. వాహనదారులు రాకపోకలు సాగించడం కష్టతరంగా మారింది. రహదారి పూర్తిగా తారు లేచిపోయి రాళ్లు తేలాయి. ఈమార్గంలో వెళ్లే వాహనాల టైర్లు ఊడిపోయే పరిస్థితి ఉందని చోదకులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని వారు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, గార్లదిన్నె గ్రామీణం

తాగునీటి సమస్యను పరిష్కరించండి

మాట్లాడుతున్న ఎంపీడీవో దేవదాసు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: వేసవి సమీపిస్తోందని, పంచాయతీల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవో దేవదాసు కార్యదర్శులను కోరారు. బుధవారం గుంతకల్లులో మండల పరిషత్తు కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. దీనికి ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ కదిరప్ప, ఎంపీడీవో హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు అభివృద్ధి పనులపై చర్చించారు. నెలగొండ, ఓబుళాపురం, గుండాల గ్రామాల్లో రీసర్వే జరుగుతుందని ఉపతహసీల్దార్ నారాయణస్వామి చెబుతుండుగా రీసర్వే జరుగుతున్నట్లు సమాచారం లేదని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు ఆరోపించారు. అనంతరం పలు సమస్యలపై సభ్యులు సభలో చర్చించారు. ఎంఈవో-1 మస్తాన్‌రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తివిద్యా కోర్సులతో సత్ఫలితాలు

మాట్లాడుతున్న కోర్సు టెక్నికల్ ఇంజినీరు అఖిల్ హర్ష

గుంతకల్లు, న్యూస్‌టుడే : డిగ్రీ చదువుతున్న మహిళలకు ప్రభుత్వం పీఎం ఉషా పథకం కింద ఇస్తున్న వృత్తి విద్యా శిక్షణతో ఉపాధి అవకాశాలు ఉంటాయని త్రీడీ ప్రింటింగ్, వివిధ కోర్సులకు చెందిన టెక్నికల్ ఇంజినీర్లు అఖిల్ హర్ష, శివమణి పేర్కొన్నారు. స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రెండు రోజుల పాటు జరిగే శిక్షణ ప్రారంభమయింది. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణ భావాలను పెంపొందించడానికి కోర్సులు దోహద పడతాయని కోర్సు కో-ఆర్డినేటర్ పావని అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు వాణిశ్రీ, గోపీనాయక్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి మండలంలోని వెంకటాంపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. గ్రామీణ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు యాడికి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన అంకాలు(50) భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. అంకాలు, వెంకటేష్ సొంత పనిమీద ఆటోలో తాడిపత్రికి బయలుదేరారు. వెంకటాంపల్లి గ్రామం వద్ద రాగానే ప్రమాదవశాత్తు ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. అంకాలు మీద ఆటో పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వెంకటేష్‌కు స్వల్పగాయాలయ్యాయి. అంకాలు భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఇదేం.. కాలనీ బాబోయ్!

సాయినగర్‌లో మూతపడిన శుద్ధజల కేంద్రం

గుంతకల్లు, న్యూస్‌టుడే : పన్నుల రూపంలో పెద్దఎత్తున మున్సిపాలిటీకి ఆదాయాన్ని అందిస్తున్న కాలనీ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. దెబ్బతిన్న మురుగు కాలువలు కాలనీకి పెద్ద సమస్యగా మారాయి. ప్రధాన రోడ్ల మధ్య డివైడర్‌ను ఏర్పాటు చేయడానికి స్థలాన్ని వదిలిపెట్టారు. ఆయా పనులు చేయక పోవడంతో పురపాలిక సుందరీకరణ అటకెక్కింది.

★ కాలనీలో ఒక్క పార్కు లేకపోవడం గమనార్హం. ఖాళీగా ఉన్న స్థలాలు పిచ్చిమొక్కలు, చెత్తచెదారంతో దర్శనమిస్తున్నాయి. దీంతో పాములు, తేళ్ల బెడదతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కాలనీలో శుద్ధజల కేంద్రం మూతపడింది. ఇక్కడి పాఠశాలను మూసివేయడంతో 300 మంది పిల్లలు దూరంలో ఉన్న మరో పాఠశాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడి పాల శీతలీకరణ కేంద్రం పని చేయడం లేదు.

> ★ పురపాలిక : గుంతకల్లు
> ★ సాయినగర్(సంపన్న కాలనీ)
> ★ మొత్తం ఇళ్లు : 1400
> ★ మొత్తం జనాభా : 6 వేలు

రూ.60 కోట్లతో ప్రతిపాదనలు

సాయినగర్‌లో సౌకర్యలను కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. ఎమ్మెల్యే గుమ్మనూరు కాలనీల్లో పర్యటించి గుర్తించిన సమస్యలకు సంబంధించి రూ. 60 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశాం. నిధుల మంజూరు కోసం నివేదించాం .- **హరికృష్ణ, ఏఈ**

ఇంటి వద్దకే ఓటరు గుర్తింపు కార్డులు

మాట్లాడుతూన్న ఎన్నికల అధికారి హామీబాఖాన్

శింగనమల : శింగనమల తహసీల్దారు కార్యాలయంలోని నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులకు డిప్యూటీ ఎన్నికల అధికారి హామీబా ఖాన్ కోరారు. బుధవారం వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. 2025 జనవరి నుంచి 2026 జనవరి వరకు ఓటరు జాబితాలో 6096 క్లెయిమ్‌లు, అభ్యంతరాలు వచ్చాయన్నారు. వీటిలో 5142 వరకు అంగీకరించామన్నారు. మరికొన్ని తిరస్కరించామన్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి గుర్తింపు కార్డులను వారి చిరునామాలకు పంపిస్తామన్నారు.

ఉత్సవ ఏర్పాట్లు పూర్తి చేయండి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: కొండమీరాయుడి రథోత్సవానికి మూడు రోజులు మాత్రమే సమయం ఉందని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో కేశవనాయుడు దేవాదాయశాఖ, మండల అధికారులకు సూచించారు. బుధవారం దేవరకొండ వద్ద ఆర్డీవో ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీపీ సునీత, తహసీల్దారు శ్రీధరమూర్తి, ఎంపీడీవో సదాశివ, ఈవో రమేష్‌బాబు, విద్యుత్తుశాఖ ఇంజినీరు ప్రతాప్, డాక్టర్ స్వాతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరులో ట్రాఫిక్ చిక్కులు!

● రోడ్డు విస్తరణకు మోక్షమెన్నడో?

పెద్దవడుగూరులో ఇరుకుగా మారిన ప్రధాన రహదారి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: పెద్దవడుగూరులో రోడ్డు విస్తరణ పనులకు మోక్షం కలిగేలా లేదు. ఫలితంగా నిత్య ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రధాన రహదారిని వెడల్పు చేసేందుకు అరవై అడుగుల మేరకు కొలతలు వేసి ఉంచారు. మిడుతూరు నుంచి కోటకొండ వరకు రోడ్డు విస్తరణకు 54 ఎకరాలను గుర్తించినా ఇంకా ఆయా పనులు మొదలు కాలేదు.

టోల్‌గేట్ తప్పించుకునే నెపంతో..

పెద్దవడుగూరుకు సమీపంలో ఉన్న 44వ జాతీయరహదారిలో టోల్‌గేట్‌ను తప్పించుకునేందుకు మిడుతూరు నుంచి పెద్దవడుగూరు మీదుగా వెళ్లేందుకు కొందరు లారీ, పలు వాహనదారులు పెద్దవడుగూరు దారిని అడ్డాగా మార్చుకుని రాకపోకలు సాగిస్తూ ట్రాఫిక్ సమస్యను తీవ్రం చేస్తున్నారు. ప్రధానంగా శివాలయానికి వెళ్లే దారిలో ట్రాఫిక్‌ను నియంత్రించమని పలుమార్లు ప్రజలు, భక్తులు పోలీసులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

మనసున్నోళ్లు దయాగుణం చాటారు!

ఆర్థిక సాయం అందజేస్తున్న తురకపల్లివాసులు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : అమ్మానాన్నలను కోల్పోయిన అక్కాచెల్లెళ్లకు కొందరు అండగా నిలిచారు. గుత్తి మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామ పంచాయతీ పరిధి పూలకుంటకు చెందిన బాలికల పరిస్థితిపై ఈనెల 27న 'ఈనాడు'లో 'పాపం ఎంత కష్టం' అనే శీర్షికన కథనం ఇవ్వడంతో పలువురు స్పందించారు. తురకపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు విజయ్ భరత్ రెడ్డి బాలికలు యశోద, మనీషాలకు గుత్తి తెదేపా బాధ్యుడు గుమ్మనూరు ఈశ్వర్ సహకారంతో పండ్లు, రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. తురకపల్లికి చెందిన చౌక దుకాణం డీలర్ జైపాల్‌రెడ్డి 50 కిలోల బియ్యం బస్తా అందజేశారు. తురకపల్లి గ్రామస్థులు నాగిరెడ్డి, హనుమంత్‌రెడ్డి, బోయ శంకర్, మహేష్ కుమార్, జయరాముడు, లక్ష్మీనారాయణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక విలువలు బోధించాలి

పామిడి, న్యూస్‌టుడే: రామాయణం, మహాభారతం, భగవద్గీత వంటి మహాగ్రంథాల్లోని ధార్మిక - ఆధ్యాత్మిక విలువలను పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని మైసూర్ అవధూత దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ తెలిపారు. బుధవారం పట్టణానికి వచ్చిన స్వామిజీకి అనఘా దత్త పాదుకా క్షేత్రంలో పూర్ణకుంభంతో ఆలయ కమిటీ అధ్యక్షురాలు సీతమ్మ, కార్యదర్శులు లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీధర్ ఘన స్వాగతం పలికారు. పూజలు నిర్వహించిన అనంతరం స్వామిజీ భక్తులకు సందేశమిచ్చారు.

సైన్స్ మాస్టారు.. ప్రత్యేక తీరు!

మైక్రోస్కోప్ పని తీరును వివరిస్తున్న శామ్యూల్ ప్రతాప్

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి పురపాలికలోని చెట్నేపల్లి ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడు శామ్యూల్ ప్రతాప్ ఉత్తమ బోధనతో పిల్లల్ని ఆకట్టుకుంటున్నారు. పనికిరాని వస్తువులతో బోధనోపకరణాలు తయారు చేయడం ఇతని ప్రత్యేకత. విధి నిర్వహణలో భాగంగా సెలవులను పెద్దగా వాడుకోవడం లేదు. సొంతంగా పాఠశాల విద్యార్థుల కోసం మైక్రోస్కోప్‌ను కొనుగోలు చేశారు. 30 ఏళ్ల సర్వీసులో కేరళ, చెన్నై, విజయవాడ తదితర ప్రాంతాల్లో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనలకు పిల్లల్ని తీసుకెళ్తుంటారు. ఇప్పటి వరకు జాతీయ ప్రదర్శనకు 6సార్లు, రాష్ట్ర స్థాయి పోటీలకు 20సార్లు విద్యార్థులను తీసుకువెళ్లారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడమే తన లక్ష్యమని చెబుతున్నారు. ఇతని జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌కు ఉన్నతాధికారులు రిసోర్స్ పర్సన్‌గా గుర్తించడం విశేషం. ఈయన భార్య జలజాక్షి గుత్తికోటలోని ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు.

In the Court of the Principal Junior Civil Judge Cum Judicial Magistrate of First Class, Ananthapuramu.
O.S. No: 518/2024
Between:
Canara Bank, Branch Manager, Canara Bank, Singanamala Branch, Singanamala Mandal **...Plaintiff**
And
P.Peddana Ramadas and another **..Defendants**
Notice to Defendant No:1 and 2
D1: P.Peddana Ramadas S/o Peddanna, R/at Karnapudiki (V), Narpala (M), Ananthapuramu Dist.
D2: P.Peddana Hari S/o P.Ramadas, R/at Karnapudiki (V), Narpala (M), Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 08-04-2026వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
కోర్టు ఉత్తర్వుల మేరకు
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell: 9398549442

(c) eenadu

అనంతపురం
• అనంతపురం • రాప్తాడు

కాశీ విశ్వేశ్వరాలయానికి రూ.1.66 లక్షల వితరణ

ఆలయ ఛైర్మన్, ఈవోలకు విరాళం అందిస్తున్న దాతలు

అనంత సాంస్కృతికం: నగరంలోని మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర, కోదండరామాలయ పునర్నిర్మాణానికి బుధవారం దాతలు రూ.1,66,464ల విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అమిలినేని నరేంద్రచౌదరి, ఈవో నాగేంద్రుడు తెలిపిన మేరకు.. నవ్య మారుతి షోరూం మల్లు ప్రసాదరెడ్డి, వెంకట్ నారాయణరెడ్డి (రూ.1,01,116), భాజపా రాష్ట్ర కార్యదర్శి నందిరెడ్డి శ్రీనివాసులు (రూ.50,116), పెద్దయ్యగారి ఆదిత్య, ఇషిక (రూ.10,116) విరాళం అందించారని తెలిపారు.

మార్కెట్ సుంకం వసూళ్లకు వేలం వాయిదా

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో మార్కెట్, మాంసపు మార్కెట్ సుంకం వసూలుకు బుధవారం నగరపాలక రెవెన్యూ విభాగంలో డిప్యూటీ కమిషనర్ అంజయ్య వేలం నిర్వహించారు. మార్కెట్ సుంకం వసూళ్లకు ముందుగా రూ.7.50 లక్షలు ధరావత్తు, నగదు డిపాజిట్ రూ.5 లక్షలు చెల్లించి వేలంలో పాల్గొనడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో వాయిదా పడింది. మాంసపు మార్కెట్‌కు మూడేళ్లకుగానూ సరాసరిగా లెక్కించి సర్కారు వారి పాట రూ.6.50 లక్షలుగా నిర్ణయించారు.

మాంసపు మార్కెట్‌కు.. సర్కారు వారి పాట: **రూ. 6.50 లక్షలు**
పోటీ పడింది: ముగ్గురు
దక్కించుకున్నది : డి.సిద్దయ్య
గతేడాది పాట: రూ.6.80 లక్షలు

మాదే పెత్తనం.. మేమే బిల్లులు రాస్తాం..


బిల్లు కౌంటర్‌లో మకాం వేసిన ముగ్గురు వ్యక్తులు

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డులో గొర్రెలు, మేకల సంతలో ప్రైవేట్ వ్యక్తులు పెత్తనం చెలాయించి, సంతల బిల్లులు, పుస్తకాల్లో మేమే రాస్తామని హుకుం జారీ చేశారు. ఇవ్వడానికి కుదరదని యార్డు ఉద్యోగులు చెప్పినా వినలేదని సమాచారం. గేట్లు, బిల్లు కౌంటర్‌లో మేము చెప్పినట్లు బిల్లులు రాసి వసూలు చేయాలన్నారు. యార్డు ఉద్యోగులు, వ్యాపారులు, రైతులంతా బెంబేలెత్తిపోయారు. 15 మంది యార్డుకు చేరుకోగా.. ప్రధాన గేటులో ఆరుగురు, బిల్లు కౌంటర్‌లో నలుగురు, రెండో గేటులో ఐదుగురు చొప్పున పాగా వేసి వాహనాలను అడ్డుకున్నారు. బిల్లులు చూపించకపోతే కదలనివ్వబోమని గద్దించారు.

సూపర్‌వైజర్ స్థానంలో..

ఇటీవల యార్డు ఉద్యోగులంతా బదిలీపై వెళ్లగా కొత్తవారు వచ్చారు. సంత ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్‌ను పక్కనబెట్టి వారికి కావాల్సిన మరో సూపర్‌వైజర్‌ను కూర్చోబెట్టారు. తెదేపాకు చెందిన ఓ విభాగంలో పనిచేస్తున్న రాష్ట్ర నాయకుడికి వరుసకు సోదరుడు కావడంతో అనుమానాలకు తావిస్తోంది.

మా దృష్టికి రాలేదు: యార్డు ఎంపిక శ్రేణి ఇన్‌ఛార్జి కార్యదర్శి

యార్డు నూతన కమిటీని 12 మంది సభ్యులతో నియమించారు. వారిలో ఎవరైనా పర్యవేక్షించవచ్చు. వారు కాకుండా బయట వ్యక్తులు పెత్తనం చెలాయించడం ఏమిటని మార్కెటింగ్‌శాఖ అధికారి ఒకరు పేర్కొనడం గమనార్హం. ఈ విషయాన్ని యార్డు ఎంపిక శ్రేణి ఇన్‌ఛార్జి కార్యదర్శి రాఘవేంద్రకుమార్‌ను సంప్రదించగా తమ దృష్టికి రాలేదని కొట్టిపారేశారు.

హోటల్ నిర్వాహకురాలిపై దాడి చేసిన మహిళ అరెస్టు

అనంత నేరవార్తలు: నగరంలోని వన్‌టౌన్ పరిధిలో ఓ హోటల్ నిర్వాహకురాలిపై దాడి చేసిన మహిళను పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు పంపారు. జూటూరు ఈశ్వరమ్మ నగరంలోని ఎస్వీ సినిమా థియేటర్ వద్ద ఫాస్ట్‌ఫుడ్ కేంద్రం నిర్వహిస్తోంది. ఈ నెల 1న వేణుగోపాల్‌నగర్‌కు చెందిన గీతాంజలి అలియాస్ గీత ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్దకు వెళ్లి నిర్వాహకురాలితో గొడవపెట్టుకుంది. అసభ్యంగా దూషిస్తూ ఆమెపై దాడి చేసింది. అనంతరం బాధితురాలి చరవాణిని తీసుకెళ్లడంతో బాధితురాలు వన్‌టౌన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితురాలిని పోలీసులు బుధవారం అరెస్టు చేసి జిల్లా కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

రెవెన్యూ సమస్యలపై దృష్టి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణుచరణ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్సు హాలులో వివిధ శాఖల అధికారులతో వీక్షణ సమీక్ష జరిపారు. రెవెన్యూలో ఏ సమస్య పెండింగ్ లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. మ్యుటేషన్, అడంగల్, 1బీ, వంటి సమస్యలు త్వరగా పరిష్కరించాలి. 22ఏ, చుక్కల భూములపై వచ్చిన వాటిని కూడా పరిశీలించాలి. భూ రీసర్వేలోనూ వేగం పెరగాలి. నాలుగో విడతలో 90 గ్రామాల్లో నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి. ఇప్పటికే ఒకటి, రెండు, మూడు విడతల్లో వివిధ దశల్లో ఉన్న రీసర్వే పనులు కూడా పూర్తి చేసేందుకు చొరవ చూపాలని ఆయన చెప్పారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాగిన సాధన.. సార్థకమైన క్షణాన

ఉన్నత లక్ష్యాన్ని సాధించుకోవాలనే తపన ఉంటే విజయతీరానికి చేరువవుతారని అనడానికి సాక్ష్యాలుగా నిలిచారు జిల్లాకు చెందిన గ్రూప్-2 అభ్యర్థులు. తాజాగా విడుదలైన ఫలితాల్లో ఎంపికవ్వడంతో కల నిజమైన వేళ వారి కుటుంబాల్లో చిగురించిన ఆనందాలు వారి మాటల్లోనే..

నెరవేరిన 23 ఏళ్ల ఆకాంక్ష!

పేరు: చిగిచెర్ల కిరణ్‌కుమార్ (అనంతపురం: రుద్రంపేట)
“నాన్న మృతితో 18 ఏళ్లకే కారుణ్య నియామకం కింద 2002లో కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిగా ఉద్యోగంలో చేరాను. రెండు సార్లు గ్రూప్1 పరీక్ష రాశాను. అవగాహన లేక విఫలమైనా.. భార్య సహకారంతో గ్రూపు-2లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాను. గ్రూపు-1 సాధించాలన్నదే లక్ష్యం. **- న్యూస్‌టుడే, అనంత సంక్షేమం**

ఆరేళ్ల కష్టం

పేరు: యస్.సాయి ప్రతాప్ (కొట్టివారిపల్లి)
“ప్రస్తుతం నగరంలో వేణుగోపాల్‌నగర్ వార్డు సంక్షేమ, అభివృద్ధి కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నాను. ఆరేళ్ల క్రితం నుంచి గ్రూప్స్‌కు సన్నద్ధం అయ్యాను. అలా వార్డు సంక్షేమ కార్యదర్శి పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకుతో సచివాలయం ఉద్యోగం వచ్చింది. ఐదు నెలలుగా సెలవు పెట్టి ప్రణాళికాబద్ధంగా చదివి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసరుగా ఎంపికయ్యాను.”
- న్యూస్‌టుడే, అనంతపురం (అశోక్‌నగర్)

రైతు బిడ్డకు గ్రూప్ 2

పేరు: గంజి పూర్ణిమ (రాప్తాడు)
రాప్తాడు: మండల కేంద్రానికి చెందిన పూర్ణిమ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ‘పూర్ణిమ చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉండేది. ఇడుపులపాయలో ట్రిపుల్ ఐటీ చదివింది. నాలుగేళ్ల నుంచి కష్టపడింది.’ **- తండ్రి రైతు పండయ్య**

గ్రామీణ స్థాయి నుంచి

పేరు: మల్లికార్జునరెడ్డి, (తలపూరు)
ఆత్మకూరు: “గుమ్మగట్ట మండలంలో గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూనే గ్రూప్-2కు సన్నద్ధమయ్యాను. జూనియర్ అకౌంట్స్ ఇన్ ఏపీ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ సబ్ సర్వీస్ విభాగానికి ఎంపికయ్యాను. చిన్నతనంలో తండ్రి మృతిచెందారు. అప్పటి నుంచి మా అమ్మ, సోదరుడు నన్ను చదివించారు.”

సివిల్ సర్వీస్‌కు సన్నద్ధమవుతూ

పేరు : హర్షిణి (ఆత్మకూరు మండలం, సిద్దరాంపురం)
తపోవనం, జేఎన్‌టీయూ: తండ్రి కె.సుధాకర్‌బాబు ట్రాన్స్‌కోలో పదవీ విరమణ చేశారు. హర్షిణి ఖజానాలో సీనియర్ అకౌంటెంట్‌గా ఎంపికయ్యారు. గ్రూప్-2 పరీక్షలు రాసి సీనియర్ అకౌంటెంట్‌గా ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఆత్మకూరు: 9701452321,
ఎస్కే, జేఎన్‌టీయూ: 8008573005
శారదానగర్: 8008573049

సమస్య: హౌసింగ్ బోర్డు ఆర్టీఓ కార్యాలయానికి వెళ్లే దారిలో చెత్త రోడ్డుపై, కాలువలో పడి ఉన్నా తొలగించలేదు. **-ఎన్.చెన్నకేశవులు**
సమాధానం: వెంటనే చెత్తను తొలగించి శుభ్రం చేయిస్తాం.
సమస్య: నీరుగంటి వీధి నాలుగో క్రాస్‌లో మూడు రోజులుగా చెత్త సేకరణ లేదు. కాలువ తీయకపోవడంతో దుర్వాసన వస్తోంది. **- వెంకటేష్**
సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందితో కాలువలో పూడిక తీయిస్తాం. చెత్త వాహనాలు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటాం.
/పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానాలు ఇచ్చారు./ - న్యూస్‌టుడే, అశోక్‌నగర్

నీలిరంగు పైపులు నీరందక చిక్కులు

ఇంటింటికీ తాగునీరు అందివ్వాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు /ఏపీఎండీపీ/, ఆర్థిక సంఘం ద్వారా రూ.210 కోట్లు నిధులు వెచ్చించారు. ఎనిమిదేళ్ల క్రితమే పనులు ప్రారంభించినా ఇంకా నీలి రంగు పైపుల ద్వారా తాగునీరు అందిస్తున్నారు. పాతూరు, ఉమానగర్, నీరుగంటి వీధి, వేణుగోపాల్‌నగర్, సాయినగర్, గౌసుల్‌వార వీధి, ఫెర్రర్‌నగర్, రాజమ్మ కాలనీ, వినాయకనగర్, రాణినగర్, భవాని నగర్, శ్రీకృష్ణదేవరాయనగర్ ప్రాంతాల్లో కొత్త పైపులైను నుంచి నీరు సరఫరా చేయడం లేదు. **- న్యూస్‌టుడే, అనంత నగరపాలక**

చెత్త తొలగించి శుభ్రం చేశారు

స్పందనకు వందనం

అనంత నగరపాలక: నగరంలోని పీటీసీకి వెళ్లే రోడ్డులో చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈనెల 25న ‘బుట్ట తీశారు..చెత్త వదిలేశారు’ శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితం కావడంతో స్పందించిన ఇన్‌ఛార్జి ఎంహెచ్ఓ నరసింహా సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నదే లక్ష్యం

స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, డీపీవో నాగరాజునాయుడు

రాంనగర్, తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. బుధవారం అనంతపురం క్యాంపు కార్యాలయం వద్ద స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా ఇంటింటా చెత్త సేకరణకు ఐదు పంచాయతీలకు ఐదు ట్రాక్టర్లు, స్వచ్ఛ రథాలను జెండా ఊపి ప్రారంభించారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులు కొందరు రుణాలను బ్యాంకుకు చెల్లించకుండా స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారని, అలాంటి వాటిపై దృష్టిపెట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

ఆత్మకూరు: కందుల విక్రయానికి వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. మండలానికి చెందిన వినయ్ కుమార్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపి గోల్డ్‌మెడల్ సాధించడంతో విద్యార్థిని ఆమె సన్మానించారు.

తెదేపాపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలకు డిమాండ్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో తెదేపా, ప్రభుత్వంపై గత కొన్నిరోజులుగా దుష్ప్రచారం, అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆ పార్టీ నగర అధ్యక్షుడు సుధాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం ఎస్పీ జగదీశ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియా వేదికగా కొందరు వ్యక్తులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. కరపత్రాలు, వీడియోలు, మీడియా కథనాల ద్వారా ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపుతున్నారన్నారు. పలు సోషల్ మీడియా పోస్టులు, కరపత్రాలను ఎస్పీకి అందజేశారు. లక్ష్మీనరసింహ, వెంకటనారాయణ, చేపల హరి, వన్నూరప్ప, గోపాల్, నరేంద్రచౌదరి, శ్రీనివాస్‌చౌదరి, కేశవనాయుడు పాల్గొన్నారు.

ఎస్పీకి ఫిర్యాదు చేసి వస్తున్న నగర తెదేపా నాయకులు

కాయగూరల ధరలు

అరవిందనగర్: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండోరకం 10, ఉల్లిగడ్డలు 35, రెండోరకం 25, బంగాళాదుంపలు 35, మిరపకాయలు 35, బెండకాయలు 20, వంకాయలు 20, ముల్లంగి 20, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళేకాయలు 30, క్యాప్సికమ్ 35, చిక్కుడుకాయలు 35, అనపకాయలు 40, క్యారెట్ 40, బీన్స్ 40, క్యాబేజీ 40, మునగకాయలు 60, నిమ్మకాయలు (వంద)250, అల్లం 75.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గౌరి : **రాజా సాబ్,** గాయత్రి : **బోర్డర్-2,** నీలిమ : **అనగనగా ఒక రాజు,** శాంతి, త్రివేణి : **మన శంకర వరప్రసాద్..** సుధా : **భర్త మహాశయులకు విజ్ఞప్తి,** ఎస్వీ సినిమా, గౌతమి : **నారీ నారీ నడుమ మురారి.**

నగరంలో నేడు..

అనంత సాంస్కృతికం: నగరంలోని హౌసింగ్ బోర్డు వేంకటేశ్వరాలయంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని ఉదయం 9 నుంచి పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.
- రాంనగర్ రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆలయంలో 29న ఉదయం 8 గంటలనుంచి భక్తులు మూలమూర్తుల పాద స్పర్శ చేసుకునే అవకాశాన్ని ఆలయ ప్రతినిధులు తెలిపారు.

కలుషిత నీరు.. తాగేదెలా?

రుద్రంపేట పంచాయతీ పరిధి శివారు కాలనీల్లో తాగునీరు కలుషితమవుతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. రుద్రంపేట- ఆలమూరు ప్రధాన రహదారి, మాయావతి కాలనీ, ఏడీసీ బ్యాంక్ కాలనీల్లో తాగునీటి సరఫరాకు భూమిలో ఏర్పాటు చేసిన పైపులు పగలడంతో తాగునీరు మట్టిలో కలసి కలుషితమవుతోంది. దీంతో వ్యాధులు ప్రబలే అవకాశముందని మహిళలు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రుద్రంపేట**

నిర్వహణకు నోచుకోక.. అధ్వానం

అనంతపురం గ్రామీణ పరిధిలో ఏర్పాటు చేసిన మినీ తాగునీటి ట్యాంకులు చాలాచోట్ల నిర్వహణకు నోచుకోవడం లేదు. ఆకుతోటపల్లి పంచాయతీ చిన్నకుంట గ్రామంలో తాగునీటి ట్యాంకును శుభ్రం చేయకపోవడంతో పాచి పట్టి నీరు అపరిశుభ్రంగా ఉంటోంది. ట్యాంకు చుట్టూ అపరిశుభ్రత నెలకొని ఉండటంతో నీరు పట్టుకోవడానికి వచ్చిన వారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ట్యాంకును శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాప్తాడు**

ముళ్ల పొదే.. విభాగిని

రహదారుల విభాగినుల మధ్యలో పూల మొక్కలు పెంచడం సహజం. కానీ పంగల్ రోడ్డు నుంచి రాప్తాడు మీదుగా బెంగళూరుకు వెళ్లే 44 జాతీయ రహదారి డివైడర్లు మధ్యలో కంపచెట్లు ఏపుగా పెరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. రహదారిపై ప్రయాణించే వాహనదారులు కంపలు తగిలి గాయాల పాలవుతున్నారు. దీంతో ఈ రహదారి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. అధికారులు స్పందించి ముళ్లపొదలు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాప్తాడు**

హైమాస్ట్ స్తంభాలు.. వెలగని దీపాలు

రుద్రంపేట సమీపంలోని శ్రీనగర్ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన హైమాస్ట్ దీపాలు వెలగడం లేదు. గతంలో పార్కు మధ్యలో స్తంభానికి మూడు దీపాలు ఏర్పాటు చేశారు. అందులో ప్రస్తుతం ఒకటి మాత్రమే వెలుగుతోంది. దీంతో రాత్రిళ్లు సేదతీరడానికి పార్కుకు వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. వెలగని దీపాలకు మరమ్మతులు చేపట్టేందుకు నగర కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, రుద్రంపేట

కల్వర్టు పైపు ఇలా.. వెళ్లేదెలా?

రుద్రంపేట పంచాయతీ పరిధి ఏడీసీసీ బ్యాంకు కాలనీలో ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన కల్వర్ట్ పైపు రెండుచోట్ల శిథిలమైంది. కల్వర్ట్‌పై వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోయారు. కల్వర్ట్‌పై భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తే కూలిపోయే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ అధికారులు మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు. **- న్యూస్‌టుడే, రుద్రంపేట**

హెల్మెట్‌తో ప్రాణాలకు రక్ష

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌తో ప్రాణాలను కాపాడుకోవచ్చని ఎస్సై గౌతమ్ పేర్కొన్నారు. మండల కేంద్రానికి సమీపంలోని బుధవారం జాతీయ రహదారిపై రోడ్డు భద్రత చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్ కొనుగోలు చేయాలని సూచించారు.

‘అక్రమ నిర్మాణాలపై ఎందుకీ ఉదాసీనత’

అనంత నగరపాలక: అక్రమంగా నిర్మించిన జెండా కట్టలు, పీర్ల చావిడిలు, దర్గాలను వెంటనే తొలగించాలని హిందూ చైతన్య వేదిక జిల్లాఅధ్యక్షుడు విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నగరపాలక వద్ద ధర్నా నిర్వహించారు. వారంలోపు తొలగించకుంటే తామే తొలగిస్తామని హెచ్చరించారు. గోపి, శంకర్, విజయ్, రమేష్, భాజపా నాయకులు వీరాంజినేయులు, వెంకటేశ్వరరెడ్డి, రత్నమయ్య పాల్గొన్నారు.

గంజాయికి వ్యతిరేకంగా సైకిల్‌యాత్ర

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని డీఈవో ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయికి వ్యతిరేకంగా 29 నుంచి సైకిల్ యాత్ర నిర్వహించనున్నారు. బుధవారం ఇందుకు సంబంధించిన పోస్టర్లను డీఈవో చేతులమీదుగా ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ తరిమెల గిరి, పరమేష్, శివ, మహేష్ పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న డీఈవో ప్రసాద్ బాబు తదితరులు

రీల్స్‌తో సందేశం.. మంచి చేసే ఉద్దేశం

అవార్డులు అందుకునే స్థాయికి అనంతనగర యువకులు

న్యూస్‌టుడే : అనంతపురం (కమలానగర్)

సమాజానికి మంచి చేయాలని సదుద్దేశంతో అనంత నగర యువకులు కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. కుటుంబాల మధ్య ఉన్న ప్రేమానురాగాలు, నలుగురికి ఉపయోగపడే సందేశాలతో రీళ్లు చేస్తూ ముందుకు సాగుతున్నారు. అందులోనే కాసింత హాస్యం జోడించి సందేశాత్మక రీల్స్ చేస్తూ పలు అవార్డులు సైతం అందుకుని.. లక్షల్లో ఫాలోవర్స్‌ను పొందుతూ రూ. వేలల్లో సంపాదిస్తూ నలుగురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

ఏటీపీ సోగ్గాడుగా సుపరిచితుడు.

ఓ సన్నివేశంలో యువకుడు గణేశ్

అనంత నగరంలోని రాణినగర్‌కు చెందిన గణేశ్ ఎంబీఏ పూర్తి చేశారు. చిన్నప్పటి నుంచి ఎన్టీఆర్ అభిమాని, అలా నటనపై ఆసక్తి పెంచుకున్నారు. చదువు పూర్తయిన తర్వాత ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ సందేశాత్మక వీడియోలు చేసేవారు. ఏటీపీ సోగ్గాడు పేరుతో ఐడీ ఏర్పాటు చేసుకొని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లో తన వీడియోలు పోస్ట్ చేసేవారు. మూడేళ్ల క్రితం ప్రారంభించి.. తన రీల్స్‌తో లక్ష మంది ఫాలోవర్స్‌ను, వీక్షకులను సంపాదించుకున్నారు. ఉద్యోగాన్ని వదిలేసి పూర్తిగా రీల్స్ చేస్తూ ఆదాయం పొందుతున్నారు. నిరుద్యోగులను, పేదలను చిన్న చూపు చూస్తున్న వారి మనస్తత్వాన్ని మార్చటం, ప్రమాదాలు జరగకుండా హెల్మెట్ ఉండాలని, కుటుంబంలో తండ్రి, కుమారుల కష్టాలు.. ఇలా సందేశాత్మక వీడియోలతో రాణిస్తున్నారు. సాంస్కృతిక కళావిభాగం ఆధ్వర్యంలో బెస్ట్ కంటెంట్ క్రియేటర్ అవార్డును అందుకున్నారు. నెలకు రూ.15 నుంచి రూ.25 వేల వరకు ఆర్జిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఓ చిత్రంలో అవకాశం వచ్చినట్లు చెప్పుకొచ్చారు.

హాస్యంతో అలరిస్తారు..

నటుడు పృథ్వీరాజ్‌తో అవార్డు అందుకుంటున్న షేక్షావలి

విద్యుత్తునగర్ సర్కిల్‌కు చెందిన షేక్షావలి ఎం.ఎస్.వలి ఐడీతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ఇలా దాదాపు 4 లక్షల మంది ఫాలోవర్స్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. అబ్బాటీవీతో తన పరిచయాన్ని ప్రారంభించి.. కుటుంబాల మధ్య ప్రేమానురాగాలు, వారి మధ్య వచ్చే మనస్పర్థలతో బంధాలకు దూరం కాకుడదే వంటి అంశాలతో పాటు, హాస్య సన్నివేశాలతో తన శైలిలో సందేశాత్మక రీల్స్‌తో అలరిస్తున్నారు. దాదాపు 80 లఘు చిత్రాల్లోను, 5 పెద్ద చిత్రాల్లో నటించే అవకాశం దక్కింది. ఉత్తమ నటుడిగా తెలంగాణలో నిర్వహించి ఎన్టీఆర్ అవార్డులో తన ప్రతిభను చాటుకున్నారు. తెలుగు మహాసభల్లోను ఉత్తమ నటుడు, సోసియావుట్ అవార్డులను అందుకున్నారు. ఇలా రీల్స్ లఘు చిత్రాల్లో నటిస్తూ నెలకు రూ.30 నుంచి రూ.50 వేలు వరకు సంపాదిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని చిత్రాల్లో నటించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

In the Court of the II nd Addl. Junior Civil Judge, Ananthapuramu.
O.S. No: 842/2024
Between:
Canara Bank, Branch Manager, Canara Bank, Main Branch- II, Ananthapuramu ...**Plaintiff**
And
K.Sreehari and another ...**Defendants**
Notice to Defendant No:1 and 2
D1. **K.Sreehari** S/o K.Nadipanna, R/at D.No. 9/200, Gulzarpeta, Ananthapuramu.
D2. **K.Nadipanna,** R/at D.No. 9/200, Gulzarpeta, Ananthapuramu
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 03-04-2026 వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.RAMESH BABU, Advocate, Ananthapuramu. Cell : 9398549442

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

అనంత సంక్షేమం: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే యువతకు ఉచితంగా పుస్తకాలను వితరణ చేశారు. విష్ణు ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో గ్రూపు 1,2, సివిల్స్‌కు సన్నద్ధం అయ్యే విద్యార్థులకు అందజేయడం అభినందనీయం అని ఛైర్మన్ వెంకట్, కార్యదర్శి రమ పేర్కొన్నారు.

మాలధారణ భక్తులకు దుప్పట్ల పంపిణీ

కమలానగర్: నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఛైర్‌పర్సన్ నిర్మల మురళి ఆధ్వర్యంలో మాలధారణ భక్తులకు రూ.10 వేల విలువజేసే దుప్పట్లు, తువాళ్లు, తాగునీటి సీసాలు పంపిణీ చేశారు. నగరంలో ఉన్న మాలధారణ భక్తులకు బుధవారం ఆదర్శనగర్‌లోని పుట్టినిల్లు ఆశ్రమంలో 30 మంది భక్తులకు అందించారు.

రాచానపల్లి: విజయాస్ ఎస్వీ ఆసుపత్రి వ్యవస్థాపకులు సుంకు చలపతి 63వ జయంతి సందర్భంగా అనంత గ్రామీణం కురుగుంట గ్రామంలో ఉన్న వృద్ధాశ్రమానికి బాలాజీ, అభిషేక్, గౌతమ్, రేష్మా కుటుంబ సభ్యులతో కలిసి రూ.10 వేలు అందజేశారు.

అ వీ.. ఇ వీ..

ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

బళ్లారిరోడ్డు: గత 30 ఏళ్ల నుంచి ఒక్క ప్రమాదం చేయకుండా ఆర్టీసీలో డ్రైవర్లుగా సేవలందించిన 20 మంది డ్రైవర్లను సత్యసాయి జిల్లా ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ మెకానిక్ ఇంజినీర్ రమేష్‌బాబు, అసిస్టెంట్ మెకానిక్ ఇంజినీర్ నారాయణస్వామి, సూపరింటెండెంట్ సాయికుమార్, నిర్వాహకులు విరుపాక్షరెడ్డి, నాగార్జునరెడ్డి సన్మానించారు.

30న సైన్స్ ప్రదర్శన

రుద్రంపేట: రుద్రంపేట పీవీకేకే డిప్లొమా కళాశాలలో స్వాధ్యాయ-2026 పేరుతో నిర్వహిస్తున్న సైన్స్ ప్రదర్శన 30న ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ వైభవ్ తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి 8 ఏళ్లుగా సాంకేతిక ప్రదర్శనగా స్వాధ్యాయ-2026ను ఏర్పాటు చేసినట్లు ఛైర్మన్ పల్లె కృష్ణకిశోర్ తెలిపారు.

ఎస్ఈగా ఉద్యోగోన్నతి

అనంత నగరపాలక: అనంతపురం ప్రజారోగ్య విభాగంలో ఈఈగా విధులు నిర్వహిస్తున్న ఆదినారాయణకు ఎస్ఈగా ఉద్యోగోన్నతి లభించింది. ఆయన డిప్యూటేషన్‌పై విజయవాడలో ఏపీటిడ్కోకు ఎస్ఈగా బదిలీ అయ్యారు.

పది విద్యార్థులకు మెటీరియల్ అందజేత



అనంతపురం విద్య: పదో తరగతి విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించాలనే ఉద్దేశంతో ఎస్టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీమెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. బీసీ, ఎస్సీ వసతిగృహాల్లోని 100 మంది విద్యార్థులకు బుధవారం పుస్తకాలు అందజేశారు. డీఈవో ప్రసాద్‌బాబు, ఏడీలు మునీర్‌ఖాన్, శ్రీనివాసులు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా కక్షిదారులయిన **శ్రీలత,** తండ్రి **మూలా వెంకటరంగయ్య** గారు, అనంతపురములో వుండు సర్వేనెంబరు 309 పైకి A.C. 3.8 1/2 ఈ పైకి A.C. 0.05 1/2 అనుభవములో యున్నది. ఈ ఆస్తి నా కక్షిదారునికి 22-01-1997 వీలునామా ద్వారా సంక్రమించినది. ఈ ఆస్తికి సంబంధించి లింక్‌డాక్యుమెంట్ విక్రయపత్రము 06-01-1984 Vide Doct No.86/84 (ఒరిజినల్) పోగొట్టుకొన్నారు. కావున ఎవరికైనా సదరి ఒరిజినల్ విక్రయపత్రము దొరికిన యెడల క్రింద తెలిపిన మొబైల్ నంబరుకు తెలిపిన యెడల మేము వచ్చి దానిని తీసుకుంటాము అని ఈ ప్రకటన మూలకంగా తెలియజేయడమైనది.
A.N. గురుప్రసాద్, వకీలు, అనంతపురము
మొబైల్ నెం: 94407 77779

(c) eenadu

☛ విలువిద్యలో రాణిస్తున్న అభినయ్

☛ జాతీయ స్థాయిలో సత్తా

పోటీకెళ్తే పతకమే!

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: విలుకాడి చూపు పక్షి కంటిపై ఉండాలని.. మహాభారతంలో అర్జునుడి వృత్తాంతాన్ని అందరికీ ఆదర్శంగా చెబుతారు. ఈ గాథను స్ఫూర్తిగా తీసుకొని లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామం ఈడిగపల్లెకు చెందిన అభినయ్ విల్లుతో గురిపెట్టి పతకాలు పట్టేస్తున్నాడు. ఏ స్థాయి పోటీలకు వెళ్లినా ప్రశంసలతో పాటు పతకాల పంట పండిస్తున్నాడు.

చింతమాను హరినాథ, లక్ష్మీప్రసన్నల కుమారుడు అభినయ్. పదేళ్ల వయసు నుంచి విలువిద్యలో దూసుకెళ్తున్నాడు. బాల్యం నుంచి ఇతని ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు శిక్షణ ఇప్పించారు. నాటి నుంచి పోటీకెళితే కచ్చితంగా పతకంతోనే తిరిగి వస్తున్నాడు. ఇతని సాధన కోసం తల్లిదండ్రులు కడప నగరంలో ఉంటున్నారు. తండ్రి హరినాథ డిజిటల్ సైన్ మేకర్‌గా పని చేస్తుండగా.. తల్లి లక్ష్మీప్రసన్న పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అభినయ్ ప్రస్తుతం నాగార్జున మోడల్ పాఠశాలలో చదువుతూ ఆర్చరీలో సాధన చేస్తున్నాడు. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన నేషనల్ ఫీల్డ్ ఇండోర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ అండర్-19 విభాగంలో పసిడి, రజత పతకాలతో సత్తా చాటాడు.

విజయాలు

2022 నుంచి ఇప్పటివరకు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అభినయ్ ఏడు పసిడి, 6 రజత, 3 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నాడు. ● 2023, 2025లో జరిగిన బృంద పోటీల్లో ఆరు పసిడి పతకాలు దక్కాయి.

ఒలింపిక్స్‌లో గెలుపే లక్ష్యం

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇప్పటి వరకు ఎన్ని పోటీలు జరిగినా పతకాలు సాధించగలిగాను. ఇప్పటి నుంచి ఆర్చరీలో నా శైలి ఉండేలా ప్రయత్నం మొదలు పెట్టా. ఒలింపిక్స్‌లో పసిడి పతకం సాధించడమే నా లక్ష్యం. **- అభినయ్**

ఆర్టీసీ చోదకుల వివరాలు పంపండి

మదనపల్లె అర్బన్: తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లోని డిపోల్లో పనిచేసే 25 మంది సీనియర్ డ్రైవర్లకు ఏడీసీ, కంట్రోలర్లుగా ఉద్యోగోన్నతి కల్పించేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టింది. సిబ్బందికి ఉద్యోగోన్నతి కల్పించాలని కోరుతూ ఆర్టీసీ బోర్డు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి మంగళవారం విజ్ఞప్తి చేశారు. దీనిలో భాగంగా యాజమాన్యం ఆదేశాల మేరకు జిల్లాలోని డ్రైవర్ల వివరాలను పంపించాలని తిరుపతి జిల్లా ప్రజారవాణాధికారి జగదీశ్ డీఎంలను ఆదేశిస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో..

జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు రేపు

కడప విద్య, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం జరగనున్నాయి. కడప నగరం కొత్త బస్టాండ్ సమీపంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా కడప నగరం, ప్రొద్దుటూరు, ఖాజీపేట, మైదుకూరు, రైల్వేకోడూరు, రాయచోటి పట్టణాల్లోని 16 ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు హాజరవుతారు. మొత్తంగా 192 మంది ఈనాడు ప్రతిభా పాటవ పోటీలకు హాజరు కావాల్సి ఉంది. విద్యార్థులు ఉదయం తొమ్మిది గంటలకల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుందని నిర్వాహకులు సూచించారు.

గురిపెట్టారు.. గ్రూప్స్ కొట్టారు

మదనపల్లె విద్య, చౌడేపల్లె, పుంగనూరు, గ్రామీణం, గాలివీడు, న్యూస్‌టుడే: ఓ వైపు విధి నిర్వహణలో నిమగ్నం కావడంతో పాటు.. కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే వారు విజయబావుటా ఎగురవేశారు. ఉన్న కొంచెం సమయాన్ని సద్వినియోగం చేసుకొని గెలుపు తలుపు తట్టారు. మంగళవారం అర్ధరాత్రి విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటారు అన్నమయ్య జిల్లాకు చెందిన పలువురు గ్రామీణ కెరటాలు.

పిల్లలకు పాఠాలు చెబుతూనే..

కుసుమకుమారి

పుంగనూరు మండలం పట్రపల్లెకు చెందిన ప్రతాపరెడ్డి, లక్ష్మీదేవమ్మ కుమార్తె కుసుమకుమారి. ప్రస్తుతం చౌడేపల్లె మండలం చారాల జడ్పీ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోధిస్తున్నారు. భర్త సుబ్రహ్మణ్యంరెడ్డి పుంగనూరులో ఉపాధ్యాయుడు. ఇద్దరు పిల్లలు ఉన్నారు. 2008 డీఎస్సీలో ఎస్జీటీగా, 2014 సహాయకురాలిగా ఎంపికయ్యారు. 2018లో ఏపీపీఎస్సీ గ్రూప్-2లో అసిస్టెంట్ లేబర్ అధికారిణిగా ఎంపికైనా ఉపాధ్యాయినిగా కొనసాగారు. తాజా ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దారుగా అవకాశం వచ్చింది.

పుంగనూరు నుంచి అమరావతికి..

పుంగనూరుకు చెందిన ఉప్పు అశ్విని చౌడేపల్లె మండలం కాటిపేరి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. భర్త వెంకటేష్ రంపచోడవరం డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడు. అశ్విని కుమార్తెను చూసుకుంటూనే ఆశయ సాధనకు కృషి చేస్తున్నారు. తాజాగా అమరావతి సచివాలయంలో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు.

అశ్విని

పంచాయతీ నుంచి ఎక్సైజ్‌కు..

బాలాజీ

పెద్దమండ్యం మండలం రెక్కలకొండకు చెందిన చిన్నప్ప, కోటేశ్వరిల కుమారుడు బాలాజీ. వ్యవసాయ కుటుంబం. 2019లో పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. చీకలబైలులో పనిచేస్తున్న ఈయన గ్రూప్-2 పరీక్షల కోసం ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు. డిప్యూటీ తహసీల్దారు లేదా సబ్ రిజిస్ట్రార్ లక్ష్యంగా చదివి ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగం సాధించారు. ఇకపైనా ఉన్నత పరీక్షలకు హాజరవుతానని పేర్కొన్నారు.

రైతు బిడ్డ ఏఎస్వోగా

ఖాదర్‌వలి

గోరాన్‌చెరువు ఎంపీయూపీ పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు చిలకల ఖాదర్‌వలి ఏపీపీఎస్సీ గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో ఆయన అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్వో) పోస్టుకు ఎంపికయ్యారు. చిన్నమండెం మండలం చాకిబండ స్వగ్రామం. వీరిది వ్యవసాయ కుటుంబం.

రమణయ్యను సత్కరిస్తున్న తెదేపా నాయకులు, ఉపాధ్యాయులు

గణిత ఉపాధ్యాయుడిగా ఉంటూ..

గుర్రంకొండ మండలం నడిమికండ్రిగకు చెందిన రమణయ్య రామకుప్పం మండలం ఆనిగానూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. గ్రూప్-2 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు.

రూ.1.10 కోట్ల సంపద బుగ్గి!

☛ తడి, పొడి చెత్త ఊసేలేని కేంద్రాలు

☛ నిర్వహణ విస్మరించి తగలబెడుతున్న వైనం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: డబ్బంటే ఎవరికి చేదు.. అలాగని ఊరికే రావు. వచ్చే అవకాశాన్ని మాత్రం జిల్లా యంత్రాంగం బుగ్గి చేస్తోంది. చెత్త నుంచి సంపద సృష్టించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళికతో సాగాలని ఆదేశిస్తుంటే.. క్షేత్రస్థాయిలో లక్ష్యానికి తేలికగా నిప్పు పెట్టేస్తున్నారు. జిల్లాలోని పల్లె ప్రాంతాల్లో సంపద కేంద్రాలను పరికిస్తే ఇదే విషయం అవగతమవుతుంది.

జిల్లాలోని 361 సంపద కేంద్రాల పరిధిలో 1,101 మంది హరిత రాయబారులు పనిచేస్తున్నారు. ఒక్కొక్కరు సేకరించిన చెత్త నుంచి ఏడాదికి వర్మీ కంపోస్టు తయారు చేసి సుమారు రూ.10 వేలకు విక్రయించాలని లక్ష్యం నిర్దేశించారు. దీనివల్ల ఏటా రూ.1.10 కోట్ల ఆదాయం పంచాయతీలకు సమకూరాలి.

చెత్తకు నిప్పంటించడంతో అలుముకున్న పొగలు

మరేం జరుగుతోంది..

చాలా మండలాల్లో తడి, పొడి చెత్త సేకరణ పూర్తిస్థాయిలో జరగడం లేదు. పంచాయతీ కేంద్రాల్లోని ముఖ్యమైన వీధుల్లోనే పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటా చెత్త సేకరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో సేకరించిన చెత్తను తీసుకెళ్లి డంపింగ్‌యార్డు పరిసర ప్రాంతాలతో పాటు, చెరువుల్లో గుట్టలుగా వేస్తున్నారు. ట్రాక్టర్లు, ఆటోల్లో వ్యర్థాలను ఇష్టానుసారంగా వేసి చెత్తకు నిప్పంటిస్తున్నారు.

ఇక్కడెలా సాధ్యమైంది

ఎక్కడా వర్మీకంపోస్టు తయారు చేయలేదా అని ప్రశ్నిస్తే చేశారనే సమాధానం బలహీనంగా వస్తుంది. ఎందుకంటే 150 పంచాయతీల్లో ఆరు టన్నుల ఎరువు తయారు చేసి.. రూ.60 వేల ఆదాయం పొందారు.

ఫిర్యాదులు వెళ్తున్నా..

ప్రభుత్వానికి పారిశుద్ధ్య నిర్వహణపై జిల్లాలోని 36 గ్రామపంచాయతీలపై అత్యధికంగా ఫిర్యాదులు వెళ్లాయి. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్‌ఎస్ ద్వారా 50.3 శాతం వరకు ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేశారు. దీనిపై పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టారు.

అదనపు ఆదాయానికి కార్యాచరణ

గ్రామాల్లో సంపద కేంద్రాల, పారిశుద్ధ్య నిర్వహణపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తాం. రోజు మార్చి రోజు ఇంటింటా ప్రతి గ్రామంలో చెత్త సేకరించి.. సంపద కేంద్రాల్లో తడిపొడి చెత్త వేరు చేసేలా చూస్తాం. పంచాయతీకి ఆదాయం సమకూర్చేలా చర్యలు చేపడతాం.

- రాధమ్మ, జిల్లా పంచాయతీ అధికారిణి

పాడి వెన్నెల జావళి

◗ జిల్లా ఉత్తమ రైతు ఈశ్వర్‌రెడ్డి విజయగాథ

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: ఎంతగా శ్రమించినా వ్యవసాయం వ్యయసాయమైన వేళ ఆ కర్షకుడిని, ఆయన కుటుంబాన్ని నిలబెట్టింది పాడి పరిశ్రమే.. అదే ఇప్పుడాయనకు జిల్లా ఉత్తమ పాడి రైతుగా పురస్కారాన్ని సాధించి పెట్టింది. ఇదీ కంభంవారిపల్లి మండలం మహల్‌రాజుపల్లెకు చెందిన పాడి రైతు ఈశ్వర్‌రెడ్డి విజయగాథ.

మొదట్లో వరి సాగు చేసి వరుస నష్టాలు చవిచూసిన ఈశ్వర్‌రెడ్డి. . వ్యవసాయం కన్నా, పాలతో మంచి లాభాలు ఉన్నాయని గ్రహించారు. అలా పాడి పరిశ్రమ వైపు దృష్టి సారించి 30 ఏళ్లుగా ఈ పరిశ్రమతోనే జీవనం సాగిస్తున్నారు. ప్రారంభంలో నాలుగు పాడి పశువులతో పాల ఉత్పత్తిని ప్రారంభించిన ఈయన వద్ద ప్రస్తుతం 10 పశువులు ఉన్నాయి. నిత్యం వంద లీటర్ల వరకు పాలు పితికి, డెయిరీకి పోస్తున్నారు.

ఇదే జీవనాధారం

“నాకున్న కొద్దిపాటి పొలంలో పశుగ్రాసం సాగు చేశా. పశువుల పెంపకంలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నా. రోజుకు వంద లీటర్ల పాలు విక్రయిస్తున్నా. జీవనాధారంగా సాగడంతో పిల్లల చదువులు, శుభకార్యాలకు పాల డబ్బులే ఉపయోగిస్తున్నా.”

- ఈశ్వర్‌రెడ్డి, పాడి రైతు

ఆ రెండు అంశాలే నిలబెట్టాయి

పశువుల పోషణలో రెండు అంశాలే ఈ రంగంలో ఈశ్వర్‌రెడ్డి విజయానికి కారణాలయ్యాయి. ● అధిక పాల దిగుబడి కోసం మేలు జాతి పశువులను ఎంపిక చేయడం. ● సకాలంలో అవసరమైన టీకాలు వేయించడం.

సూచనలకు అనుగుణంగా.. పశువులకు వ్యాధులు సోకితే మా సూచనలతో రైతు ఈశ్వర్‌రెడ్డి సకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అవసరమైన సమయంలో నట్టల నివారణ మందు తాపిస్తున్నారు. గాలికుంటు టీకాలు, బొబ్బల నివారణ టీకాలు వేయిస్తున్నారు. అధిక సంఖ్యలో పెయ్య దూడలు పుట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. **- గుణశేఖర్ పిళ్లై, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి**

శస్త్రచికిత్సాలయానికే సుస్తీ

మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని పశు ఆసుపత్రి శస్త్రచికిత్స గది శిథిలావస్థకు చేరింది. గతంలో ఇక్కడ మూగజీవాలకు చిన్నపాటి శస్త్ర చికిత్సలు చేసేవారు. దీన్ని కొన్నేళ్లుగా వినియోగించకపోవడంతో పైకప్పు రేకులు పడిపోయాయి. గదిలోని సామగ్రి పనికి రాకుండా పోయింది. ప్రస్తుతం చిన్న జంతువులకు కార్యాలయం ఎదుట చెట్టు కింద స్వల్పపాటి శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. ఈ గదికి మరమ్మతులు చేయించి.. అందుబాటులోకి తేవాలని జంతుప్రేమికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం**

మామిడికి తెగుళ్ల పూత

చిన్నమండెం, న్యూస్‌టుడే: వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఆలస్యంగా వస్తున్న పూతకు తెగుళ్లు ఆశిస్తుండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే రెండు మూడు సార్లు సస్యరక్షణ చర్యలు చేపట్టినా బెడద తీరలేదు.



మందు పిచికారీ చేస్తున్న రైతు

జిల్లా వ్యాప్తంగా 25 వేల హెక్టార్లలో మామిడి పంట సాగులో ఉంది. రాయచోటి, లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ డివిజన్లలో పంట సాగు అధికం. నవంబరు నెల చివర్లో పూతకు రావాల్సిన చెట్లు ఈ సారి కురిసిన వర్షాలకు భూమిలో తేమశాతం ఎక్కువై ఆలస్యమైంది. డిసెంబరు చివర్లో అక్కడక్కడ పూత కనపడింది. ఈ తరుణంలో మంచు విపరీతంగా కురవడం, పగటి ఉష్ణోగ్రతలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో పూత రావడం ఆలస్యమైంది. ప్రస్తుతం తోటల్లో 60 శాతం వరకు పూత వచ్చినా దోమ, తేనెమంచు పురుగు, బంక వంటి తెగుళ్లు సోకాయి. మిగిలిన 40 శాతం పూత ఆలస్యంగా వచ్చినా ఎండలు అధికమైతే పిందె ఏర్పడుతుందో లేక ఏకంగా పూతగానే రాలిపోతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

అధికారులను సంప్రదించాలి: తెగుళ్ల నివారణకు మందులు సూచిస్తున్నాం. అన్నదాతలు రైతు సేవా కేంద్రాల పరిధిలోని సహాయకులు లేదా ఉద్యానాధికారులను సంప్రదించి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి.

- సురేష్‌బాబు, రాయచోటి ఉద్యానాధికారి

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 77,049 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.73 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద బుధవారం భక్తులకు పదివేల సర్వదర్శన టోకెన్లు జారీచేశారు. వీరికి గురువారం ఉదయం 11 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు దారిలోని భక్తులకు మరో రెండువేల టోకెన్లు ఇచ్చారు.

1న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో అరుదైన శ్రీరామకృష్ణ తీర్థం సందర్శనకు తితిదే ఏర్పాట్లు చేస్తోంది. ఫిబ్రవరి 1వ తేదీన నిర్వహించనున్న రామకృష్ణ తీర్థ ముక్కోటి ఏర్పాట్లపై స్థానిక పద్మావతి అతిథిగృహంలో తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి బుధవారం సమీక్షించారు.

వీరికి అనుమతి లేదు: అధిక బరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న యాత్రికులు, చిన్నపిల్లలను అనుమతించరు. పాపవినాశనం వద్ద భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాతే అనుమతించనున్నారు. భక్తుల అత్యవసర వైద్య చికిత్సలకు రెండు అంబులెన్సులు, నాలుగు వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు.

ప్రయాణం ఇలా.. ఆరోజున ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలను పాపవినాశనానికి అనుమతించరు. గోగర్భం పాయింట్ నుంచి యాత్రికులను తరలించేందుకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయనున్నారు.

సందర్శన సమయం: ఆరోజు ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.

కేంద్రీయ విద్యాలయానికి 6.09 ఎకరాలు

ఈనాడు- తిరుపతి: మదనపల్లె మండలం వలసపల్లెలోని 6.09 ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయ సంఘటన్‌కు కేటాయిస్తూ బుధవారం కేబినెట్‌లో తీర్మానం చేశారు. తద్వారా స్థానిక విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్య అందుతుందని కేబినెట్ అభిప్రాయపడింది.

వ్యవసాయ శాఖ వెబ్ పోర్టల్ ప్రారంభం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ వెబ్ పోర్టల్ ప్రారంభమైందని ఏడీఏ శివకుమార్ బుధవారం తెలిపారు. రైతులకు సంబంధించిన సాగు, చీడ పీడల నివారణ వివరాలు, వాతావరణం, మార్కెట్ సమాచారం తదితరాలను పొందుపరిచినట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు రైతులు వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

తవ్వుకున్నోళ్లకు.. తోలుకున్నంత..!

☛ చెలరేగుతున్న మట్టి మాఫియా

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే చాలు అక్రమార్కుల ఆగడాలకు అడ్డు లేకుండాపోతోంది. భూముల్లోని మట్టిని అక్రమంగా తరలించి రూ.కోట్లు గడిస్తున్నారు. పట్టణాల్లోని నిర్మాణాలకు మట్టి డిమాండు ఏర్పడటంతో అధికార, అంగబలం కలిగిన వారు అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. టిప్పరు మట్టి రూ.5-10 వేలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. మట్టి తవ్విన భూమిని ఆక్రమించి అక్రమ రిజిస్ట్రేషన్లకు తెగబడుతున్నారు. రెవెన్యూ అధికారులు అలసత్వాన్ని ఆసరా చేసుకొని మట్టిమాఫియా ఇంతలా చెలరేగిపోతోంది. ఉమ్మడి జిల్లా పరిధిలో మట్టి అక్రమ రవాణా అధికంగా ఉంటోంది. అధికారుల కదలికలు లేని సెలవు రోజులు, రాత్రివేళల్లో అక్రమంగా తరలిస్తున్నారు.

రాయచోటి రింగ్ రోడ్డులోని మున్సిపల్ నీటి ట్యాంకు వద్ద మట్టి తవ్వకం

● రాయచోటి-రాజంపేట మార్గంలోని శిబ్యాల, ఓదివీడు, జంగంపల్లి వద్ద కొండగట్టు ప్రాంతాలను తవ్వేసి ఎర్రమట్టిని పట్టణాలకు తరలిస్తున్నారు. సుండుపల్లి మార్గంలోని అనుంపల్లి వద్ద చెరువు మట్టిని విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు.

నకిలీ పత్రాలు సృష్టించి మరీ..

రాయచోటి రింగ్ రోడ్డు వద్ద వెలిగల్లు నీటి పథకం ట్యాంకు నిర్మాణ ప్రదేశంలోని మట్టి కుప్పలను గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. ఆపై చదునుగా ఏర్పడిన స్థలాలపై కొందరు కన్నేశారు. నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. మట్టి మాఫియాకు భూకబ్జాదారులు తోడు కావడంతో ప్రభుత్వ స్థలాలను కాపాడే వారు కరవయ్యారు.

అంగ బలంతో..

వేంపల్లి మార్గంలోని పాతగొల్లపల్లి చెరువులో రేయింబగళ్లు మట్టి తరలిస్తున్నారు. ఇప్పటికే ఈ చెరువు స్థలం ఆక్రమణకు గురికాగా మట్టి తరలింపుతో ఏర్పడిన చదునైన భూమిని ఆక్రమించేందుకు అధికార బలం కలిగిన నేతలు యత్నిస్తున్నారు.

శ్రీవారికి పుష్పయాగం

తంబళ్లపల్లె, న్యూస్‌టుడే: బ్రహ్మోత్సవాల్లో భాగంగా తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం చివరి రోజు పుష్పయాగం నిర్వహించారు. ఉదయం స్నపన తిరుమంజనం జరిగింది. తితిదే ప్రధాన అర్చకులు కృష్ణప్రసాద్ భట్టార్, రమేష్‌స్వామి బృందం సుప్రభాతసేవ, ప్రత్యేక పూజలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. సిబ్బంది నగేష్, కృష్ణమూర్తి, మురళి, భక్తులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరం.. మేలుపట్లలో అంబరం

పుంగనూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి వేడుకలు జనవరి మూడో వారంలో నిర్వహించగా.. పుంగనూరు పురపాలిక పరిధిలోని మేలుపట్లలో మాత్రం శివరాత్రి ముందు వచ్చే పౌర్ణమి రోజున చేయడం ఆనవాయితీ. ఈ ప్రాంతంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో సుగుటూరు గంగమ్మ జాతర జరుగుతుంది. ఈ సంబరాలు సైతం ఈ గ్రామంలో ముందుగానే చేస్తారు. దీనిలో భాగంగా మంగళవారం రాత్రి నుంచి బుధవారం వేకువజాము వరకు గ్రామంలోని చౌడేశ్వరిదేవి, కుంతి గంగమ్మ, బోయకొండ గంగమ్మ, నడివీధి గంగమ్మకు మహిళలు దివ్వెలు సమర్పించారు. బుధవారం పశువులను అలంకరించి ఊరేగించారు. సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

అమ్మవారి ఆలయం ఎదుట దివ్వెలతో మహిళలు



(c) eenadu

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్సులు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET

Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner
ఈనాడు.నెట్

TV Partner
ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM

Organised by
ఈనాడు హుషారెత్తించే క్లబ్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రేహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి అదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)

మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)

మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

వందశాతం లక్ష్య సాధనకు కృషి

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర వార్షిక ఆదాయం పెంచేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. వార్షిక ఆదాయ లక్ష్యాలను అధిగమించాలన్నారు. నకిలీ మద్యం, నాటుసారా విక్రయాలు అరికట్టాలన్నారు. వాణిజ్య పన్ను చెల్లించని ప్రైవేటు వాహనాల యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్ లీజులు పరిశీలించి పునరుద్ధరించాలన్నారు. ఇంజినీరింగ్ శాఖలో చేసే బిల్లులకు జీఎస్టీ ఉండేలా చూడాలన్నారు. పురపాలక, పంచాయతీల్లో పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. అనధికార లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని, ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇకపై ప్రతినెలా సమీక్షలు ఉంటాయని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

చదువుపై భయంతో విద్యార్థుల పరారీ

కౌన్సెలింగ్ ఇచ్చిన అధికారులు

విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో చర్చిస్తున్న ఎంఈవో భీమేశ్వరాచారి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మండలంలోని చంద్రమాకుపల్లె సాంఘిక సంక్షేమ గురుకులానికి చెందిన ఎనిమిది మంది విద్యార్థులు గోడ దూకి పరారై.. కొన్ని గంటల్లోనే తిరిగి వచ్చారు. ఈ ఘటనపై ఎంఈవోలు రెడ్డి శేఖర్, భీమేశ్వరాచారి విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే..

గురుకులంలో ఇంటర్ చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థులు ప్రిన్సిపల్ ప్రసాద్ అనుమతి లేకుండా మంగళవారం బయటకు వెళ్లారు. సిబ్బంది గుర్తించి ఆరా తీయగా తిరుపతి చేరినట్లు ధ్రువీకరించి పిలిపించారు. కానీ అక్కడ నుంచి వారు కదిరి వెళ్లడంతో అదే రోజు రాత్రి కారులో ఏడుగురిని బి.కొత్తకోట తీసుకొచ్చారు. ఒకరు ఇంటి వద్ద ఉన్నారు.

స్నేహితులు పిలవడంతో.. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులను గురుకులానికి పిలిపించి కారణాలు ఆరా తీశారు. ఇంటర్‌లో ఫెయిల్ అవుతామనే భయంతో ఒకరు, చదువు మానేయాలని మరొకరు, బాగా చదవాలని అధ్యాపకులు ఒత్తిడి చేస్తున్నారని, ఇటీవల పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని ఇద్దరు చెప్పగా, స్నేహితులు పిలిస్తే వెళ్లిపోయినట్లు మిగిలిన వారు తెలిపారు. వారికి ఎంఈవోలు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రణాళికతో చదివితే ఒత్తిడి ఉండదని, మంచి మార్కులు సాధించేలా బోధిస్తామని అధ్యాపకులు హామీ ఇవ్వడంతో వ్యవహారం సద్దుమణిగింది. విద్యార్థుల పరారీ విషయం సకాలంలో చెప్పని ప్రిన్సిపల్‌పై డీఈవో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

తలకోన-కాణిపాకం బస్సు సర్వీసు ప్రారంభం

పీలేరు, న్యూస్‌టుడే: తలకోన-కాణిపాకం సర్వీసును పీలేరు డీఎం రోషన్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్సు రోజూ పీలేరులో ఉదయం తొమ్మిది గంటలకు బయలుదేరి తలకోనకు 10.30 గంటలకు చేరుతుందని అక్కడి నుంచి తిరిగి పీలేరుకు మధ్యాహ్నం పన్నెండు గంటలకు వస్తుందన్నారు. మళ్లీ అదే బస్సు పీలేరులో బయలుదేరి కాణిపాకానికి మధ్యాహ్నం 2 గంటలకు చేరుతుందన్నారు. అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం నాలుగు గంటలకు పీలేరుకు చేరుతుందన్నారు. పీలేరు నుంచి మళ్లీ తలకోన వెళ్తుంది. అక్కడ సాయంత్రం 5.30కు బయలుదేరి పీలేరు చేరుతుందని వివరించారు. ఆర్టీసీ సీఐ ధనంజయులు, బస్టాండు మేనేజరు బాబునాయక్ పాల్గొన్నారు.

కొత్త సభ్యత్వాలు పెంచాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: ఎన్జీవో అసోసియేషన్‌లో కొత్త సభ్యులను చేర్చేందుకు పాత సభ్యులు, నాయకులు కృషి చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.వేణుగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎన్జీవో హోంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో చొరవ తీసుకుంటామన్నారు. జిల్లాలో మహిళా విభాగం, తాలూకా కార్యవర్గాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఫిబ్రవరి 8న నామినేషన్ వేయనున్న అలపర్తి విద్యాసాగర్, డీవీ రమణ ప్యానల్‌కు జిల్లా తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించామన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసులు, కార్యదర్శి నిత్యపూజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.ప్రసాద్‌యాదవ్, జిల్లా కార్యదర్శి జె.శ్రీనివాసన్ సభ్యులు పాల్గొన్నారు.

స్వర్ణ పంచాయతీ యాప్‌తో పన్ను వసూలు

మాట్లాడుతున్న డీపీవో రాధమ్మ, సచివాలయాల అధికారి లక్ష్మీపతి, డీఎల్‌డీవో అమర్‌నాథ్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇళ్లు, నీటి పన్నుల వసూళ్లు ఫిబ్రవరి నెలాఖరుకు వంద శాతం పూర్తి చేయాలని డీపీవో రాధమ్మ ఆదేశించారు. బుధవారం మదనపల్లెలో జిల్లాలోని అన్ని పంచాయతీల అధికారులతో సమావేశమయ్యారు. ట్యాక్స్, నాన్‌ట్యాక్స్ లక్ష్యం రూ.14.80 కోట్లు కాగా ప్రస్తుతం రూ.4.66 కోట్లు మాత్రమే వసూలు చేశారన్నారు. మరో రూ.10.22 కోట్లు ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల పన్నులను స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా సేకరించాలన్నారు. కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీవోలు బాధ్యత వహించాలని సూచించారు. సచివాలయాల పర్యవేక్షణాధికారి లక్ష్మీపతి, డీఎల్‌డీవో అమర్‌నాథ్‌రెడ్డి, డీఎల్‌పీవో నాగరాజ, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ఛార్జీల నుంచి మినహాయింపు ఇవ్వండి

అనగాని సత్యప్రసాద్‌కు మండిపల్లి వినతి



మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతి అందజేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి ప్రజలు, రియల్టర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు.. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. బుధవారం అమరావతిలో ఆయన్ను కలిసి మాట్లాడారు. గతంలో అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో 200- 300 శాతం భూముల మార్కెట్ విలువ పెరిగిందన్నారు. జిల్లా కేంద్రం మదనపల్లెకు మార్చినప్పటికీ అవే ఛార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. బహిరంగ మార్కెట్‌లోని భూముల ధరల కంటే రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం ఎక్కువై రియల్టర్లు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. రిజిస్ట్రేషన్లు తగ్గి ప్రభుత్వానికి ఆదాయం పడిపోయిందని వివరించారు. ఈ సమయంలో ఫిబ్రవరి నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచే ప్రతిపాదన అమలులోకి వస్తే.. ఈ ప్రాంతంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, రాయచోటికి భూముల విలువ పెంపు నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. అందుకు అనగాని సానుకూలంగా స్పందించినట్లు మండిపల్లి తెలిపారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి మహేష్, పక్కన న్యాయమూర్తులు జియావుద్దీన్, శారద

లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

పీలేరు, న్యూస్‌టుడే: మార్చి 14న జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పీలేరు 11వ జిల్లా అదనపు న్యాయమూర్తి ఎ.మహేష్ కోరారు. బుధవారం న్యాయస్థానంలో పోలీసు అధికారులతో సమావేశమై మాట్లాడారు. ఏళ్ల తరబడి పెండింగ్ కేసుల్లోని ఇరువర్గాలకు అవగాహన కల్పించాలన్నారు. రాజీమార్గం వైపు వచ్చేలా చూడాలన్నారు. లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కేసులు రాజీ చేసుకోవడం వల్ల ఇరుపార్టీలకు సమన్యాయం జరుగుతుందని చెప్పారు. జూనియర్ సివిల్ న్యాయమూర్తి జియావుద్దీన్, మరో న్యాయమూర్తి శారద, రాయచోటి డీఎస్పీ ఎంఆర్ కృష్ణమోహన్, ఏపీపీ శారద, కలకడ, పీలేరు సీఐలు యుగంధర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మార్కెట్లోకి సుజుకి ఈ-యాక్సెస్

స్కూటర్‌ను ఆవిష్కరిస్తున్న షోరూమ్ ప్రతినిధులు

తిరుపతి (ఆటోనగర్): తిరుపతి నగరంలోని ఎస్‌అండ్‌ఎస్, గరుడ సుజుకి షోరూమ్ నిర్వాహకులు సరికొత్త సుజుకి ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ-యాక్సెస్‌ను బుధవారం తిరుపతి స్టేట బ్యాంకు ఎస్ఎంఈ బ్రాంచి ఏజీఎం విజయరాఘవన్ మార్కెట్లోకి విడుదల చేశారు. ఎలక్ట్రిక్ స్కూటర్ల విభాగంలో ఈ-యాక్సెస్ అత్యుత్తమమైనదిగా నిలుస్తుందని షోరూమ్ డైరెక్టర్లు జి.సురేష్, ఎస్.సురేష్ తెలిపారు. ఎస్బీఐ రిలేషన్‌షిప్ మేనేజర్ శ్రీనివాస్, క్రెడిట్ ఆఫీసర్ ప్రణీత్, సుజుకీ మోటార్స్ ఏరియా మేనేజర్ శివప్రసాద్, రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

సంబేపల్లె: సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని, ఉత్తమ సేవలు అందించినప్పుడే వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మోటకట్ల జడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని పద్మావతికి జాతీయ ఉత్తమ విద్యావేత్త పురస్కారం దక్కిన సందర్భంగా బుధవారం పాఠశాలలో ఆమెకు అభినందన సభ ఏర్పాటు చేశారు. సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని వివరించారు. పాఠశాల హెచ్ఎం చప్పిడి పద్మజ ఆధ్వర్యంలో పద్మావతిని సన్మానించారు. డైట్ అధ్యాపకులు ఓబుల్‌రెడ్డి, నిర్మల, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాల్సిందే

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం రెండు నెలల కిందట తెచ్చిన లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేయాలని మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ పుర కమిషనర్‌కు బుధవారం సమ్మె నోటీసు ఇచ్చారు. ఫిబ్రవరి 12వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని చెప్పారు. జీవో 36 అమలు చేసి పురపాలక కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేసింది. సీఐటీయూ జిల్లా కార్యదర్శి అబ్బవరం రామాంజులు, కార్మిక సంఘం నేతలు బీవీ రమణ, రాంబాబు, శంకరయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రయోగాలకు సర్వం సిద్ధం

ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

మదనపల్లె విద్య, పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రయోగ పరీక్షలకు జిల్లాలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం నియమించిన కమిటీ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో తనిఖీలు చేసి సౌకర్యాలు ఉన్న వాటిని ఎంపిక చేసింది. ఆయా చోట్ల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సన్నాహాలు చేస్తున్నారు.

10,719 మంది హాజరు..

జిల్లాలో ఫిబ్రవరి 1 నుంచి ప్రయోగ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 1 నుంచి 5 వరకు తొలి విడత, 5 నుంచి 10 వరకు రెండో విడతలో పరీక్షలు ఉంటాయి. జిల్లా వ్యాప్తంగా 136 ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో ద్వితీయ ఇంటర్ చదువుతున్న 10,719 మంది ప్రయోగ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరికి 67 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఒకేషనల్ విద్యార్థులు 2,159 మందికి 19 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయి. రెగ్యులర్ విద్యార్థులు 8,560 మంది హాజరుకానున్నారు. జిల్లాలో 46 కళాశాలల్లో సరైన సౌకర్యాలు లేకపోవడంతో అనుమతులు ఇవ్వలేదు.

పుంగనూరు బసవరాజ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల తరగతి గదిలో ల్యాబ్

సౌకర్యాలున్న కళాశాలల్లోనే..

జిల్లాలో ఇప్పటికే కమిటీ వేసి ప్రయోగ పరీక్షలు నిర్వహించే కళాశాలలను పరిశీలించారు. ఒకేషనల్, రెగ్యులర్ విద్యార్థులకు 86 కేంద్రాలు గుర్తించాం. ఫిజిక్స్, కెమిస్ట్రీకి ఒక ల్యాబ్, బోటనీ, జువాలజీకి ఒక ల్యాబ్ ఉంటేనే అనుమతులు ఇచ్చాం. అన్ని కళాశాలల్లో సీసీ కెమెరాలతో నిఘా వేస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలుంటే చర్యలు చేపడతాం.

- రవి, ఇంటర్ విద్యాశాఖ అధికారి, అన్నమయ్య జిల్లా

అక్కడక్కడ సమస్యలు..

- పుంగనూరు బసవరాజ బాలుర జూనియర్ కళాశాలలో తరగతి గదిలోనే ప్రయోగశాల ఏర్పాటు చేశారు. కెమిస్ట్రీ, బోటనీ ల్యాబ్‌లను తరగతి గదిలో ఏర్పాటు చేశారు. ప్రయోగాల సమయంలో విద్యార్థులు ఇబ్బంది పడే అవకాశం ఉంది.
- మదనపల్లె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బోటనీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ ల్యాబ్‌లు నాలుగు గదుల్లో ఉన్నాయి. ఇటీవల జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయం ఈ కళాశాలలో ఏర్పాటు చేశారు. దీంతో గదుల కొరత ఏర్పడింది. ల్యాబ్‌లో సీసీ కెమెరాలతో పాటు లైటింగ్ సౌకర్యం కల్పించారు. జిల్లాలోని పలు ప్రైవేటు కళాశాలల్లో తరగతి గదుల్లోనే ల్యాబ్‌లు ఉన్నాయి.

అనుమానంతో భార్యపై హత్యాయత్నం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అనుమానంతో భార్య గొంతు కోసి హత్యకు యత్నించిన ఘటన పుంగనూరు మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై రమణ కథనం మేరకు.. భైరెడ్డిపల్లె పాతపేటకు చెందిన అశోక్, మంగళం గ్రామానికి చెందిన మౌనిక భార్యాభర్తలు. వీరికి ఆరేళ్ల కిందట వివాహమైంది. మూడేళ్ల పాప ఉంది. వీరంతా మౌనిక పుట్టింట్లోనే ఉంటూ కొబ్బరి బొండాల వ్యాపారం చేస్తున్నారు. మద్యానికి బానిసైన అశోక్ అనుమానంతో కొన్నాళ్లుగా భార్యను వేధిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఆమెపై కత్తితో దాడి చేసి గొంతు కోశాడు. కుటుంబ సభ్యులు గుర్తించి మౌనికను పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

ఇరువర్గాల దాడులు: 12 మందిపై కేసులు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: చింతచెట్ల నరికివేతపై గొడవపడి దాడి చేసుకున్న ఘటనలో 12 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎస్సై రామకృష్ణ వివరాల మేరకు.. మండలంలోని దిన్నిమీద జంగంపల్లెలో జి.శ్రీరాములు, జి.రమేష్ మధ్య పాత గొడవలున్నాయి. ఈనెల 26న విద్యుత్తు తీగలు ఏర్పాటు చేస్తున్న క్రమంలో సిబ్బంది చింత చెట్ల కొమ్మలు తొలగించారు. ఈ క్రమంలో రెండు వర్గాలు దాడులు చేసుకున్నాయి. ఈ ఘటనలో రమేష్, హరిబాబు, నారప్ప, బాలాజీ, అరుణ, సుబ్రహ్మణ్యం, శ్రీరాములు, రవిబాబు, శ్రావణ్, కృష్ణవేణి, రమణమ్మ, చంద్రప్పపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

పశుబీమాతో రైతులకు మేలు

ములకలచెరువు, న్యూస్‌టుడే: పాడి పశువులున్న రైతులు బీమాను సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ డీడీ డాక్టర్ రసూల్‌సాబ్ సూచించారు. బుధవారం తంబళ్లపల్లె మండలంలోని గుండ్లపల్లి, ఎగువబోయపల్లిలో శిబిరాలు నిర్వహించారు. డీడీ మాట్లాడుతూ.. ఈనెల 31 వరకు గ్రామాల్లో శిబిరాలు ఉంటాయన్నారు. బీమా కింద పాడి రైతులు మూడేళ్ల కాలానికి రూ.300 చెల్లిస్తే రూ.3వేలు, గొర్రెలకు రూ.60 చెల్లిస్తే రూ.6 వేలు పొందవచ్చన్నారు. పశువైద్య శిబిరంలో 187 పశువులకు బ్యాటెక్స్ పిచికారీ, 38 పశువులకు గర్భకోశ చికిత్సలు, 130 పశువులకు నట్టల నివారణ మందులు వేశామని ఏడీ సుమిత్ర, వైద్యాధికారి విక్రమ్‌రెడ్డి తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాలల క్రీడాపోటీలు ప్రారంభం

క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ కళాశాలల 28వ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు బుధవారం తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. పోటీలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సాంకేతిక విద్యాశాఖ అధికారులు ప్రారంభించారు.

- 13 జిల్లాల నుంచి 1000 మంది బాలురు, 500 మంది బాలికలు పాల్గొన్నారు. మొదటిరోజు బాలికల చదరంగం పోటీల్లో జాహ్నవి (భీమునిపట్నం), టి.తన్మయరెడ్డి (గుంటూరు), ఎ.తేజస్విని (ఏలూరు).. బాలుర 1,500 మీటర్ల పరుగులో వై.మహేష్ (అనంతపురం), బి.రమేష్ (విశాఖపట్నం), వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి (వైఎస్సార్ కడప).. 800 మీటర్ల బాలికల పరుగులో సీహెచ్ శిరీష (వైఎస్సార్ కడప), కె.చంద్రకళ (విశాఖపట్నం), టి.యూన్సీ (శ్రీకాకుళం) వరుసగా మొదటి మూడు బహుమతులు గెలుపొందారు.

విద్యుత్తు పనుల్లో వేగం పెంచాలి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆయా డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్తు పనులను వెంటనే పరిష్కరించేందుకు ఈఈ, ఏడీఈ, ఏఈలు కృషి చేయాలని విద్యుత్తుశాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీరు కె.సోమశేఖర్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా కార్యాలయంలో వివిధ శాఖల అధిపతులు, ఆయా డివిజన్లకు చెందిన ఇంజినీర్లతో బుధవారం సాయంత్రం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి సెక్షన్‌లో ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈఈలు గంగాధరం, చంద్రశేఖర్‌రెడ్డి, యుగంధర్, ఈశ్వర్‌రెడ్డి, విజయభాస్కర్, ఏడీఈలు హరికుమార్, సురేంద్రనాయక్, గోవిందు రెడ్డి, ఎస్ఏఓ బ్రహ్మయ్యాచారి, టెక్నికల్ ఏఈ ఉత్తన్న, వివిధ సెక్షన్ల ఏఈలు పాల్గొన్నారు.

EENADU Classifieds

EDUCATION

DISTANCE EDUCATION

10th/Inter, BA, B.Com., B.Sc,BBA, BCA, BLIS, MA,M.Com, M.Sc, MCA, MBA,MLIS, Dip, B.Tech,M.Tech, Ph.D, BNYS, BPT, Pharmacy, LLB, BA LLB. 9032030124

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్కం. ✆ 9050130793.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, SIVAKUMAR AMMULURU, S/o Murali Naidu Ammuluru, Residing atD.No.19-9-61, Jaya Lakshmi Colony, Opp to Current Office, Tirupati, Tirupati District - 517505, India. Henceforth be known asSIVAKUMAR AMMULURU (New Name)Instead of AMMULURU SOMA SIVA KUMAR(Old Name).

JOBS

Wanted MPT/ BPT/ M.Sc. Bio-Chem/ M.Sc. MLT/ MA-Psychology/ M.A.- Sociology, Qualified Lecturers for Vijayawada. ✆ 9133340140.

ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థనందు Job చేయుటకు Male/ Female (House Wifes) & లైసెన్స్ కలిగిన LIC & Bank ఏజెంట్స్ కావలెను. Q: 10th & Above, తిరుపతి. ✆ 9505850438.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసి ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాయచోటి

• రాయచోటి • పీలేరు

ఈకేవైసీ తప్పనిసరి

కలికిరి, న్యూస్‌టుడే: రైతులు ఈకేవైసీని తప్పకుండా నమోదు చేయించాలని జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ సూచించారు. బుధవారం మండలంలోని అద్దవారిపల్లెలో ఈ-పంట నమోదును పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు. సమగ్ర వ్యవసాయం, మిశ్రమ వ్యవసాయంతో రైతులు పేదరికం నుంచి బయట పడవచ్చని తెలిపారు. వాల్మీకిపురం ఏడీఏ నాగప్రసాద్, కేవీకే ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మంజుల, ఏవోఎం హేమలత, కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ

యూరియా అందాలంటే ఇబ్బందులు పడాల్సిందే

బారులుదీరిన రైతులు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో యూరియా అందాలంటే రైతులకు అవస్థలు తప్పడం లేదు. బుధవారం స్థానిక గ్రోమోర్ ఎరువుల దుకాణం వద్ద యూరియా స్టాకు వచ్చిందని తెలుసుకుని పెద్ద ఎత్తున రైతులు చేరుకున్నారు. దీంతో కాస్తంత తొక్కిసలాట ఏర్పడింది. చుట్టు పక్కల మండలాల నుంచి వందల సంఖ్యలో రైతులు తరలి రావడంతో చేసేది ఏమీ లేక పోలీసుల పర్యవేక్షణలో పంపిణీ చేశారు. ఏవో మురళి మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల వద్ద యూరియా పంపిణీ జరుగుతుందన్నారు.

దీపాలు వెలగక.. అవస్థలు తీరక

స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ. లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ దీపాలు వెలగడం లేదు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి మార్కెట్‌కు వచ్చే రైతులు రాత్రి వేళ అవస్థలు పడుతున్నారు. మరమ్మతుల విషయం ఇప్పటికైనా మార్కెట్ అధికారుల దృష్టికి రైతులు తీసుకెళ్లారు. అయినా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. వేలాది రైతులు, కూలీలతో కిటకిటలాడే యార్డులో దీపాలు నిరుపయోగంగా మారటంతో ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలి.

– న్యూస్‌టుడే, గుర్రంకొండ

గుంత పూడ్చి.. వ్యర్థాలు వదలేసి

పట్టణ పరిధి గాలివీడు మార్గం నుంచి కె. రామాపురానికి వెళ్లే వీధిలో తాగునీటి పైపులైను మరమ్మతులకు రహదారిని తవ్వారు. మరమ్మతులు చేసి గుంత పూడ్చారు. కానీ చుట్టూ రాళ్లు, మట్టి తదితర వ్యర్థాలను రహదారిపైనే వదిలేశారు. నడిరోడ్డులో అవి ఉండటంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పది రోజులుగా ఈ పరిస్థితి ఉందని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.

– న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

రాణా ఎదుటే ట్రాఫిక్

మండల కేంద్రంలో ఎంపీడీవో, తహసీల్దార్, 11వ అదనపు జిల్లా కోర్టు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, పోలీసు స్టేషన్, సివిల్ కోర్టులు ఒకే ప్రాంగణంలో ఉన్నాయి. ఇక్కడ ఉదయం 10 గంటలు దాటితే రద్దీగా మారుతుంది. ఇక్కడి వచ్చేవారు తమ వాహనాలను రహదారిపైనే పార్కింగ్ చేస్తున్నారు. అంతే కాకుండా ఆటోలు సైతం రోడ్డుపైనే నిలుపుతున్నారు. పోలీస్ స్టేషన్ ఎదుట వాహనాలు నిలపడంతో నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తుంది. రోడ్డు దాటేందుకు ఇబ్బందులు పడుతున్నామని అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. –న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

మనం మారాలి.. స్వచ్ఛంగా ఉంచాలి

పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర పేరిట రూ. కోట్ల నిధులు ఖర్చు చేస్తోంది. ఈ స్ఫూర్తిని పట్టణ పాలక వర్గాలు అందిపుచ్చుకోవడం లేదు. రాయచోటి పట్టణంలో పారిశుద్ధ్యం పడకేసింది. ఎక్కడ చూసినా చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. అధికారుల అలసత్వం.. ప్రజల నిర్లక్ష్యం వెరిసి ఈ పరిస్థితి కనిపిస్తుందని పలువురు పెదవి విరుస్తున్నారు. పట్టణంలోని పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన కుండీల వద్ద ఇదే పరిస్థితి ఉంది. ఈ చిత్రం కొత్తపేట ప్రాంతంలోనిది. – న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

చెన్నై ప్రభావం.. గుర్రంకొండలో ఫలితం

టమాటా ధరలు రోజురోజుకూ పడిపోతున్నాయి. స్థానిక వ్యవసాయ మార్కెట్‌కు చుట్టు పక్కల మండలాల నుంచి భారీగా టమాట వస్తుంది. తంబళ్లపల్లె, పెద్దమండ్యం, వాల్మీకిపురం, కలకడ, కురబలకోట, గుర్రంకొండ, గాలివీడుల నుంచి నిత్యం 50 టన్నులకు పైగా సరకు వస్తుంది. కాయలను ఏ, బీ, సీ గ్రేడ్లుగా విభజించి ధరలు నిర్ణయిస్తారు. అయితే ఇక్కడి మార్కెట్ నుంచి అధికంగా చెన్నైకు సరుకు వెళ్తుంది. అక్కడి మార్కెట్‌లో విక్రయాలు మందకొడిగా ఉండటంతో ఆ ప్రభావం ఇక్కడ పడింది. దళారులు కొనుగోళ్లకు విముఖత చూపడంతో డిమాండ్ తగ్గి కిలో ధర రూ. 2- రూ. 10 మధ్యకు పడిపోయింది. – న్యూస్‌టుడే, గుర్రంకొండ

డివిజన్‌కు 15 లక్షల చేప పిల్లలు

పీలేరు, న్యూస్‌టుడే: డివిజన్ పరిధిలోని 34 చేపల చెరువుల్లో దాదాపు 15 లక్షల చేప పిల్లలు వదిలేందుకు ప్రణాళికలు తయారు చేసినట్లు పీలేరు మత్స్యశాఖ అధికారి గడారి మోహన్ కృష్ణ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటి వరకు రాయచోటి వద్ద వెలిగల్లు ప్రాజెక్టులో 4.08 లక్షలు, నందలూరు వద్ద సోమశిల బ్యాక్ వాటర్‌లో 1.5 లక్షల చేపపిల్లలు వదిలినట్లు తెలిపారు. పెద్ద చెరువుల్లోనూ వదులుతామని వివరించారు.

మద్యం స్వాధీనం.. కంభంవారిపల్లి: మండలంలోని జంగంపల్లెకు చెందిన జయప్రసాద్ వద్ద నిల్వ ఉంచిన 16 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ శివ కుమార్ బుధవారం తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

వివాహిత అదృశ్యం.. గాలివీడు: మండలంలోని గ్రామానికి చెందిన వివాహిత (31) అదృశ్యమైంది. ఈనెల 21 తేదీన మండల కేంద్రంలోని వారపు సంతకు వెళ్లి.. తిరిగి ఇంటికి రాలేదని భర్త బుధవారం పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు.

బాలిక.. మండల కేంద్రానికి చెందిన బాలిక (17) అదృశ్యంపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతూ కళాశాలకు వెళ్లి తిరిగి ఇంటి రాలేదని తండ్రి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదైంది.

ఒకరికి గాయాలు.. చిన్నమండెం: చిన్నమండెం-రాయచోటి ప్రధాన రహదారిలోని వండాడి క్రాస్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రొద్దుటూరుకు చెందిన గుర్రప్ప గాయపడ్డాడు. చిన్నమండెం వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సీఎంను కలిసిన వెంకటరమణ

రామాపురం, న్యూస్‌టుడే: రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గంపాల వెంకటరమణ బుధవారం సీఎం చంద్రబాబును కలిశారు. బుధవారం అమరావతి పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన్ను కలిసి పలు విషయాలు తెలిపారు. అనంతరం ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా తెలిపారు. పార్టీలో కష్టపడే వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని అధినేత వివరించారని ఆయన తెలిపారు.

ఉద్యోగుల హామీలు నెరవేర్చాలి.. రాయచోటి: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎస్టీయూ నాయకులు కోరారు. బుధవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో హామీలపై ముద్రించిన కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు సమీపిస్తున్నా ఇంత వరకు హామీలు అమలుపై దృష్టి సారించడం లేదని జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి అన్నారు. వేతన సవరణ కమిషన్ ఏర్పాటు చేయకపోవడంపై రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు దశల వారీగా ఉద్యమం చేస్తామన్నారు. రవీంద్రనాథరెడ్డి, మురళీకుమార్, అంజాద్‌బాషా పాల్గొన్నారు.

అర్హులకు నివాస స్థలాలు కేటాయించాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని అర్హులందరికీ నివాస స్థలాలు కేటాయించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ నరసింహ కుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. రంగారెడ్డి, వెంకటరమణ, ఓబులేషు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో క్షయ దూరం

వాల్మీకిపురం: ముందస్తు జాగ్రత్తలతో క్షయను దూరం చేయవచ్చునని మండల వైద్యాధికారిణి జులేఖ బేగం అన్నారు. బుధవారం మండలంలోని విఠలం పంచాయతీలో గ్రామస్థులకు, తల్లులకు న్యూమోనియాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లల మరణాలకు న్యూమోనియా వ్యాధి కారణమన్నారు. రఫి, అరుణ, రెడ్డెమ్మ, భానుబి పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

వాల్మీకిపురం: తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో మనోహర్‌రాజు అన్నారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ అరుణమ్మ గైర్హాజరు కావడంతో వైస్ ఎంపీపీ వెంకట్రమణ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల వెంకట్రమణ మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని కోరారు. జడ్పీటీసీ సభ్యురాలు నిర్మల, రెండో వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రోత్సాహం

లక్కిరెడ్డిపల్లె: నైతిక విలువలతో కూడిన విద్య అందించాలని మానవతా సంస్థ ఛైర్మన్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో నైతిక విలువలపై సంస్థ ఆధ్వర్యంతో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి రూ. 25 వేల నగదును అందజేశారు. శివయ్య, పక్కీరయ్య పాల్గొన్నారు.

తెదేపాలో చేరిన వైకాపా కౌన్సిలర్

పార్టీలో చేరినవారితో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: పురపాలిక 4వ వార్డు కౌన్సిలర్ కొలిమి హరూన్‌బాషా బుధవారం తెదేపాలో చేరారు. మైనార్టీ నాయకులతో కలిసి ఆయన బుధవారం విజయవాడలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కార్యాలయానికి వెళ్లారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణంలోని కొత్తపల్లికు చెందిన కొలిమి ఇనాయత్ బాషా, ఖాతీబ్ సోహరాబ్, మొగల్ ఫైజాన్, అడమ్, అలీనవాజ్, గణి, నోరుల్లాహ్ పార్టీలో చేరినవారిలో ఉన్నారు. అన్ని వర్గాలకు తెదేపా అండగా నిలుస్తుందని భావించి వైకాపాను వీడి తెదేపాలో చేరినట్లు వారు తెలిపారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు ఖాదర్‌వలీ, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

వేగం కన్నా ప్రాణం విలువైనది

గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న రవాణా శాఖ అధికారులు

మాసాపేట (రాయచోటి), న్యూస్‌టుడే: వేగం కన్నా ప్రాణం చాలా విలువైందని ఎంవీఐ అనిల్‌కుమార్ తెలిపారు. 37వ జాతీయ భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం మాసాపేటలోని శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ద్విచక్ర వాహనంపై పరిమిత సంఖ్యలో ప్రయాణిస్తూ హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు. మద్యం, డ్రగ్స్ వాడి వాహనాలు అతి వేగంతో నడపరాదన్నారు. అవగాహన గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఏఎంవీఐ అజయ్‌కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటరమణ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
రాయచోటి : 9703622242
పీలేరు : 8008574958
చిన్నమండెం: 9440170752

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం పక్కన బండ్లవంక ప్రాంతానికి వెళ్లే మార్గంలో చెత్త, వ్యర్థాలు కుప్పలు కుప్పలుగా వేస్తున్నారు. – మస్తాన్, స్థానికుడు

సమాధానం: పరిశీలించి వెంటనే పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటాం. – బ్రహ్మారెడ్డి, ఈవో, పీలేరు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: సమస్య: ఎంపీడీవో కార్యాలయం వెనుక ఎస్సీ వసతి గృహం, జడ్పీ ఉన్నత పాఠశాలకు దక్షిణ వైపు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. దుర్వాసన వస్తోంది. దోమలు బెడద ఎక్కువైంది. – విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్

సమాధానం: పరిసరాలు శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటాం. – శంకరయ్య, వార్డెన్, ఎస్సీ వసతి గృహం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: పట్టణ పరిధి కొత్తపల్లిలో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. వ్యర్థాలు పొంగి రోడ్డుపైకి వచ్చి దుర్వాసన వస్తోంది. – పఠాన్, స్థానికుడు

సమాధానం: వెంటనే పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. – రవి, పుర కమిషనర్, రాయచోటి

త్వరలో నూతన భవనం నిర్మిస్తాం

ఈనాడు కథనానికి స్పందన

సంబేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక పశువైద్యశాల సమస్యపై 'ప్రమాదపుటంచున పశు వైద్యశాల' శీర్షికన ఈనెల 26న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి గుణశేఖర్‌పిళ్లై బుధవారం స్పందించారు. మోటకట్ల పశువైద్యశాలకు నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు. టెండర్లు పూర్తి చేసి త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అందులో ఆయన వివరించారు.

S & S SUZUKI	TIRUPATI (AIR Bypass Road) 7093129333 / 6304906917	CHITTOOR (Palamaner Road) 6304906918 / 6304906927	CHITTOOR Branch (Kattamanchi) 6304906927 / 6304906918	MADANA PALLI (Sri Sai Enterprises) 8179213999 / 9948091929	SRIKALAHASTI (Sri Sivasai Enterprises) 9908030011 / 9390030011
TIRUPATI (Renigunta Road) 7995012592 / 9866999313	PILERU (Raghavendra Automobiles) 8106829345 / 9581017048	PUNGANUR (Sunethra Automobiles) 8142333777 / 7799967666	PALAMANERU (Sapthagiri Automobiles) 8985137132 / 9688881147	PUTTUR (Eagle Automobiles) 9985076288 / 8074775398	CHANDRAGIRI (S&S Suzuki) 7995012595 / 0877-2236999

(c) eenadu

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

EENADU SPORTS LEAGUE 2025

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్సులు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగులు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner
CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series
Hero
Digital Partner
ఈనాడు.నెట్
TV Partner
ETV BHARAT
ETV ఆంధ్ర ప్రదేశ్
ఈ FM Mee FM
Organised by
ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రేహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

వంద శాతం లక్ష్యసాధనకు కృషి

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర వార్షిక ఆదాయం పెంచేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. వార్షిక ఆదాయ లక్ష్యాలను అధిగమించాలన్నారు. నకిలీ మద్యం, నాటుసారా విక్రయాలు అరికట్టాలన్నారు. వాణిజ్య పన్ను చెల్లించని ప్రైవేటు వాహనాల యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్ లీజులు పరిశీలించి పునరుద్ధరించాలన్నారు. ఇంజినీరింగ్ శాఖలో చేసే బిల్లులకు జీఎస్టీ ఉండేలా చూడాలన్నారు. పురపాలక, పంచాయతీల్లో పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. అనధికార లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని, ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇకపై ప్రతినెలా సమీక్షలు ఉంటాయని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

చదువుపై భయంతో విద్యార్థుల పరారీ

కౌన్సెలింగ్ ఇచ్చిన అధికారులు

విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో చర్చిస్తున్న ఎంఈవో భీమేశ్వరాచారి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మండలంలోని చంద్రమాకులపల్లె సాంఘిక సంక్షేమ గురుకులానికి చెందిన ఎనిమిది మంది విద్యార్థులు గోడ దూకి పరారై.. కొన్ని గంటల్లోనే తిరిగి వచ్చారు. ఈ ఘటనపై ఎంఈవోలు రెడ్డి శేఖర్, భీమేశ్వరాచారి విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే..

గురుకులంలో ఇంటర్ చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థులు ప్రిన్సిపల్ ప్రసాద్ అనుమతి లేకుండా మంగళవారం బయటకు వెళ్లారు. సిబ్బంది గుర్తించి ఆరా తీయగా తిరుపతి చేరినట్లు ధ్రువీకరించి పిలిపించారు. కానీ అక్కడ నుంచి వారు కదిరి వెళ్లడంతో అదే రోజు రాత్రి కారులో ఏడుగురిని బి.కొత్తకోట తీసుకొచ్చారు. ఒకరు ఇంటి వద్ద ఉన్నారు.

స్నేహితులు పిలవడంతో.. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులను గురుకులానికి పిలిపించి కారణాలు ఆరా తీశారు. ఇంటర్‌లో ఫెయిల్ అవుతామనే భయంతో ఒకరు, చదువు మానేయాలని మరొకరు, బాగా చదవాలని అధ్యాపకులు ఒత్తిడి చేస్తున్నారని, ఇటీవల పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని ఇద్దరు చెప్పగా, స్నేహితులు పిలిస్తే వెళ్లిపోయినట్లు మిగిలిన వారు తెలిపారు. వారికి ఎంఈవోలు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రణాళికతో చదివితే ఒత్తిడి ఉండదని, మంచి మార్కులు సాధించేలా బోధిస్తామని అధ్యాపకులు హామీ ఇవ్వడంతో వ్యవహారం సద్దుమణిగింది. విద్యార్థుల పరారీ విషయం సకాలంలో చెప్పని ప్రిన్సిపల్‌పై డీఈవో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

కార్యకర్తలకు కిట్లు ఇస్తున్న నాగవేణి, సునీత

అంగన్‌వాడీ కేంద్రాలకు కిట్లు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్‌లు పంపిణీ చేపట్టినట్లు మదనపల్లె ప్రాజెక్టు సీడీపీవో నాగవేణి పేర్కొన్నారు. జిల్లాలోని 8 ప్రాజెక్టుల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు మంగళవారం సీడీపీవో కార్యాలయాలకు చేరాయి. ఈ మేరకు బుధవారం ఆయా ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు సీడీపీవోలు అంగన్‌వాడీ కార్యకర్తలు పంపిణీ చేపట్టారు.

పన్నుల వసూళ్లపై దృష్టి

మాట్లాడుతున్న డీపీవో రాధమ్మ, సచివాలయాల అధికారి లక్ష్మీపతి, డీఎల్‌డీవో అమర్‌నాథ్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇళ్లు, నీటి పన్నుల వసూళ్లు ఫిబ్రవరి నెలాఖరుకు వంద శాతం పూర్తి చేయాలని డీపీవో రాధమ్మ ఆదేశించారు. బుధవారం మదనపల్లెలో జిల్లాలోని అన్ని పంచాయతీల అధికారులతో సమావేశమయ్యారు. ట్యాక్స్, నాన్‌ట్యాక్స్ లక్ష్యం రూ.14.80 కోట్లు కాగా ప్రస్తుతం రూ.4.66 కోట్లు మాత్రమే వసూలు చేశారన్నారు. మరో రూ.10.22 కోట్ల లక్ష్యం ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల పన్నులను స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా సేకరించాలన్నారు. కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీవోలు బాధ్యత వహించాలని సూచించారు. సచివాలయాల పర్యవేక్షణాధికారి లక్ష్మీపతి, డీఎల్‌డీవో అమర్‌నాథ్‌రెడ్డి, డీఎల్‌పీవో నాగరాజ, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పశు శిబిరాలతో పాడి అభివృద్ధి

పశువులకు మందులు వేస్తున్న వైద్యులు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై సూచించారు. ఈనెల 31 వరకు శిబిరాలు ఉంటాయన్నారు. ఏడీ డాక్టర్ వి.శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ సుజనశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు. ❖ **ములకలచెరువు:** పాడి పశువులున్న రైతులు బీమాను సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ డీడీ డాక్టర్ రసూల్‌సాబ్ సూచించారు. బుధవారం తంబళ్లపల్లె మండలంలోని గుండ్లపల్లి, ఎగువబోయపల్లిలో శిబిరాలు నిర్వహించారు. డీడీ మాట్లాడుతూ.. ఈనెల 31 వరకు గ్రామాల్లో శిబిరాలు ఉంటాయన్నారు. బీమా కింద పాడి రైతులు మూడేళ్ల కాలానికి రూ.300 చెల్లిస్తే రూ.3వేలు, గొర్రెలకు రూ.60 చెల్లిస్తే రూ.6 వేలు పొందవచ్చన్నారు. పశువైద్య శిబిరంలో 187 పశువులకు బ్యాటెక్స్ పిచికారీ, 38 పశువులకు గర్భకోశ చికిత్సలు, 130 పశువులకు నట్టల నివారణ మందులు వేశామని ఏడీ సుమిత్ర, వైద్యాధికారి విక్రమ్‌రెడ్డి తెలిపారు.

సుమతీ శతకం చిత్రబృందం సందడి

నృత్యాలు చేస్తున్న చిత్రబృందం, విద్యార్థులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: కుటుంబ సమేతంగా వీక్షించే చిత్రం సుమతీ శతకం అని చిత్ర కథానాయకుడు అమరదీప్ అన్నారు. బుధవారం సాయంత్రం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో ప్రమోషన్ కార్యక్రమం నిర్వహించారు. విశ్వవిద్యాలయం ప్రో ఛాన్సులర్ ద్వారకనాథ్, వీసీ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రోత్సాహాన్ని అందిస్తాయన్నారు. హీరోయిన్ సైలి ఎం చౌదరి, చిత్ర యూనిట్, విశ్వవిద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశం

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గురువారం ఉదయం 11.30 గంటలకు మండల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు రాము తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కమిటీ నాయకులు పాల్గొనాలని కోరారు.

మార్కెట్లోకి సుజుకి ఈ-యాక్సెస్

స్కూటర్‌ను ఆవిష్కరిస్తున్న షోరూమ్ ప్రతినిధులు

తిరుపతి (ఆటోనగర్), న్యూస్‌టుడే: తిరుపతి నగరంలోని ఎస్అండ్ఎస్, గరుడ సుజుకి షోరూమ్ నిర్వాహకులు సరికొత్త సుజుకి ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ-యాక్సెస్‌ను బుధవారం తిరుపతి స్టేట్ బ్యాంకు ఎస్ఎంఈ బ్రాంచి ఏజీఎం విజయరాఘవన్ మార్కెట్లోకి విడుదల చేశారు. ఎలక్ట్రిక్ స్కూటర్ల విభాగంలో ఈ-యాక్సెస్ అత్యుత్తమమైనదిగా నిలుస్తుందని షోరూమ్ డైరెక్టర్లు జి.సురేష్, ఎస్.సురేష్ తెలిపారు. ఎస్బీఐ రిలేషన్‌షిప్ మేనేజర్ శ్రీనివాస్, క్రెడిట్ ఆఫీసర్ ప్రణీత్, సుజుకీ మోటార్స్ ఏరియా మేనేజర్ శివప్రసాద్, రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగాలకు సర్వం సిద్ధం

ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

మదనపల్లె విద్య, పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రయోగ పరీక్షలకు జిల్లాలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం నియమించిన కమిటీ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో తనిఖీలు చేసి సౌకర్యాలు ఉన్న వాటిని ఎంపిక చేసింది. ఆయా చోట్ల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సన్నాహాలు చేస్తున్నారు.

10,719 మంది హాజరు..

జిల్లాలో ఫిబ్రవరి 1 నుంచి ప్రయోగ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 1 నుంచి 5 వరకు తొలి విడత, 5 నుంచి 10 వరకు రెండో విడతలో పరీక్షలు ఉంటాయి. జిల్లా వ్యాప్తంగా 136 ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో ద్వితీయ ఇంటర్ చదువుతున్న 10,719 మంది ప్రయోగ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరికి 67 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఒకేషనల్ విద్యార్థులు 2,159 మందికి 19 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయి. రెగ్యులర్ విద్యార్థులు 8,560 మంది హాజరుకానున్నారు. జిల్లాలో 46 కళాశాలల్లో సరైన సౌకర్యాలు లేకపోవడంతో అనుమతులు ఇవ్వలేదు.

పుంగనూరు బసవరాజ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో తరగతి గదిలో ల్యాబ్

సౌకర్యాలున్న కళాశాలల్లోనే..

జిల్లాలో ఇప్పటికే కమిటీ వేసి ప్రయోగ పరీక్షలు నిర్వహించే కళాశాలలను పరిశీలించారు. ఒకేషనల్, రెగ్యులర్ విద్యార్థులకు 86 కేంద్రాలు గుర్తించాం. ఫిజిక్స్, కెమిస్ట్రీకి ఒక ల్యాబ్, బోటనీ, జువాలజీకి ఒక ల్యాబ్ ఉంటేనే అనుమతులు ఇచ్చాం. అన్ని కళాశాలల్లో సీసీ కెమెరాలతో నిఘా వేస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలుంటే చర్యలు చేపడతాం.

- రవి, ఇంటర్ విద్యాశాఖ అధికారి, అన్నమయ్య జిల్లా

అక్కడక్కడ సమస్యలు..

● పుంగనూరు బసవరాజ బాలుర జూనియర్ కళాశాలలో తరగతి గదిలోనే ప్రయోగశాల ఏర్పాటు చేశారు. కెమిస్ట్రీ, బోటనీ ల్యాబ్‌లను తరగతి గదిలో ఏర్పాటు చేశారు. ప్రయోగాల సమయంలో విద్యార్థులు ఇబ్బంది పడే అవకాశం ఉంది. ● మదనపల్లె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బోటనీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ ల్యాబ్‌లు నాలుగు గదుల్లో ఉన్నాయి. ఇటీవల జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయం ఈ కళాశాలలో ఏర్పాటు చేశారు. దీంతో గదుల కొరత ఏర్పడింది. ల్యాబ్‌లో సీసీ కెమెరాలతో పాటు లైటింగ్ సౌకర్యం కల్పించారు. జిల్లాలోని పలు ప్రైవేటు కళాశాలల్లో తరగతి గదుల్లోనే ల్యాబ్‌లు ఉన్నాయి.

ఎక్సైజ్ పోలీసుల కస్టడీలో నిందితులు!

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఇద్దరు నిందితులను ఎక్సైజ్ పోలీసుల కస్టడీకి తీసుకోనున్నారు. నకిలీ మద్యం తయారీలో పాత్ర ఉన్న జయచంద్రారెడ్డి పీఏ రాజేష్, అకౌంటెంట్ అన్బురాసును కస్టడీకి ఇవ్వాలని ఎక్సైజ్ పోలీసులు తంబళ్లపల్లె కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో రెండు రోజుల పాటు కస్టడీకి ఇస్తూ కోర్టు బుధవారం అనుమతి ఇచ్చింది. గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పాటు వీరిని ఎక్సైజ్ పోలీసులు మదనపల్లెలో విచారించనున్నారు.

పురస్కార గ్రహీతలకు సత్కారం

ఎంఈవో శంకరయ్య, ఉపాధ్యాయులకు సన్మానం

రామసముద్రం, న్యూస్‌టుడే: గణతంత్ర వేడుకల్లో జిల్లా స్థాయి పురస్కారాలు పొందిన మండలంలోని పెద్దకురప్పల్లె, మాలేనత్తం వీఆర్వోలు జగదీష్, రెహమాన్‌ను ఉద్యోగులు, తెదేపా నాయకులు బుధవారం సత్కరించారు. అంకిత భావంతో పని చేస్తూ ప్రశంసలు అందుకున్న వారిని అభినందించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరమణారెడ్డి, కృష్ణప్ప, కార్యదర్శి సాకమ్మ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. (ములకలచెరువు: ఉత్తమ సేవలందించి కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న ములకలచెరువు ఎంఈవో-2 శంకరయ్య, సోంపాళ్యం పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటరమణను ఎంఈవో వెంకటరమణ, ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనందరెడ్డి, అమరనాథ్‌రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీరాములు, వెంకటరమణనాయక్, జనార్దన్‌రెడ్డి, రాధ, సుభాషిణి ఉన్నారు.

ఏపీయూఎస్ కార్యవర్గం ఎన్నిక

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రంలో ఏపీయూఎస్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి రమణారెడ్డి, ఎన్నికల అధికారిణి రాజేశ్వరి ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. మండలాధ్యక్షుడిగా మట్లవారిపల్లె ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు హరినాథ్, ప్రధాన కార్యదర్శి: వెంకటరమణ, కోశాధికారి: అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు: రవీంద్ర, మహిళా కార్యదర్శిగా వాణి ఎన్నికైనట్లు చెప్పారు. నాయకులు సందీప్, కల్యాణ్, చక్రవర్తి, సిద్ధారెడ్డి, భార్గవి, రవీంద్ర, భాస్కర్ పాల్గొన్నారు. ❖ **నియామకం.. నిమ్మనపల్లె:** మండల మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా షఫీ ఉల్లా నియమితులయ్యారు. అధిష్ఠానం నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

అనుమానంతో భార్య గొంతుకోసిన భర్త

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అనుమానంతో భార్య గొంతు కోసి హత్యకు యత్నించిన ఘటన పుంగనూరు మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై రమణ వివరాల మేరకు.. భైరెడ్డిపల్లె మండలం పాతపేటకు చెందిన అశోక్, మంగళం గ్రామానికి చెందిన మౌనిక దంపతులు. వీరికి ఆరేళ్ల కిందట వివాహమైంది. మూడేళ్ల పాప ఉంది. వీరు మౌనిక పుట్టింట్లోనే ఉంటూ కొబ్బరి బొండాల వ్యాపారం చేస్తున్నారు. మద్యానికి బానిసైన అశోక్ అనుమానంతో భార్యను వేధిస్తున్నాడు. బుధవారం ఆమెపై కత్తితో దాడి చేసి గొంతు కోశాడు. కుటుంబ సభ్యులు గుర్తించి మౌనికను పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

ఇరువర్గాల దాడులు: 12 మందిపై కేసులు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: చింతచెట్ల నరికివేతపై గొడవపడి దాడి చేసుకున్న ఘటనలో 12 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎస్సై రామకృష్ణ వివరాల మేరకు.. దిన్నిమీద జంగంపల్లెలో జి.శ్రీరాములు, జి.రమేష్ మధ్య పాత గొడవలున్నాయి. ఈనెల 26న రెండు వర్గాలు దాడులు చేసుకున్నాయి. ఈ ఘటనలో రమేష్, హరిబాబు, నారప్ప, బాలాజీ, అరుణ, సుబ్రహ్మణ్యం, శ్రీరాములు, రవిబాబు, శ్రావణ్, కృష్ణవేణి, రమణమ్మ, చంద్రప్పపై కేసులు నమోదు చేశారు. * **చెత్త వేయొద్దంటే.. మదనపల్లె నేరవార్తలు:** కృష్ణానగర్‌కు చెందిన కమలమ్మ ఇంటి ముందు కొందరు చెత్త వేస్తుండగా ఆమె మందలించారు. ఆగ్రహించిన వారు కమలమ్మపై దాడి చేశారు. అడ్డు వెళ్లిన కోడలు దేవకి, మనవడు యువతేజను కొట్టడంతో ముగ్గురికీ గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రెండో పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

ఆస్తి కోసం సోదరిపై హత్యాయత్నం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆస్తి విషయంలో అక్కపై తమ్ముడు దాడి చేసిన ఘటన మండలంలో జరిగింది. రాచవేటివారిపల్లెకు చెందిన రెడ్డెమ్మ, సోదరుడు మంజునాథ్ మధ్య భూ వివాదం సాగుతోంది. బుధవారం మంజునాథ్ భార్య, రెడ్డెమ్మ మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన మంజునాథ్ రెడ్డెమ్మను కొట్టాడు. గాయాలైన ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.

వాహనం ఢీ: జింక మృతి

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతి చెందిన ఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. బి.కొత్తకోట-పీటీఎం సమీప పొలాల్లోకి వెళ్లేందుకు బుధవారం రోడ్డు దాటుతున్న జింకను బాంబే ఎస్టేట్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిందని సమీప పొలాల రైతులు తెలిపారు.

ఆరుగురు బైండోవర్

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: దళిత కుటుంబంపై దాడులు చేసి బెదిరించిన ఆరుగురిని తహసీల్దారు తపస్విని ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఊసలదిన్ని గ్రామస్థుడు భరత్ ఫిర్యాదుతో పారేశువారిపల్లెకు చెందిన వారిపై కేసు నమోదు చేశామన్నారు.

విద్యుదాఘాతంతో రైతుకు గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో రైతు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. కోటవారిపల్లెకు చెందిన పాండు(45) పొలం వద్ద బోరు మోటారు స్విచ్ వేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. ❖ **నాటుబాంబు పేలి ఆవుకు.. చౌడేపల్లె:** బుటకపల్లెకు చెందిన వెంకటరమణ పాడిఆవును మేతకు తీసుకొని సమీప అటవీ ప్రాంతానికి బుధవారం వెళ్లారు. ఆవు మేస్తుండగా నాటుబాంబు పేలడంతో ముఖ భాగానికి గాయాలయ్యాయి. అడవిలో వన్యప్రాణుల కోసం నాటుబాంబులు అమర్చడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన మదనపల్లె మండలంలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. గుడిసివారిపల్లెకు చెందిన ఎలిజా ప్రేమకుమారి (40) భర్త శ్యాంసన్ కొంత కాలం క్రితం మృతి చెందారు. కుమారుడు విల్సన్ ఉన్నాడు. కొన్నాళ్లుగా ఆమె స్థానికుడు చలపతితో సహజీవనం చేస్తున్నారు. రాత్రి ఇంట్లోనే ఉరి వేసుకుని ఆమె మృతి చెందారు. చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. గ్రామస్థులు చలపతిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసినట్లు సీఐ కళా వెంకటరమణ తెలిపారు.

EENADU Classifieds

EDUCATION
DISTANCE EDUCATION
10th/Inter, BA, B.Com., B.Sc,BBA, BCA, BLIS, MA,M.Com, M.Sc, MCA, MBA,MLIS, Dip, B.Tech,M.Tech, Ph.D, BNYS, BPT, Pharmacy, LLB, BA LLB. 9032030124
B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

FINANCIAL SERVICES
సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

PERSONAL CLASSIFIEDS
CHANGE OF NAME
I, SIVAKUMAR AMMULURU, S/o Murali Naidu Ammuluru, Residing atD.No.19-9-61, Jaya Lakshmi Colony, Opp to Current Office, Tirupati, Tirupati District - 517505, India. Henceforth be known asSIVAKUMAR AMMULURU (New Name)Instead of AMMULURU SOMA SIVA KUMAR(Old Name).

JOBS
Wanted MPT/ BPT/ M.Sc. Bio-Chem/ M.Sc. MLT/ MA-Psychology/ M.A.- Sociology, Qualified Lecturers for Vijayawada. ✆ 9133340140.
ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థ నందు Job చేయుటకు Male/ Female (House Wifes) & లైసెన్స్ కలిగిన LIC & Bank ఏజెంట్స్ కావలెను. Q: 10th & Above, తిరుపతి. ✆ 9505850438.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

చోదకులకు ఆరోగ్య పరీక్షలు

పుంగనూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా అందరూ నియమాలు పాటించాలని ఎమ్వీఐ సుప్రియ పేర్కొన్నారు. రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా బుధవారం పుంగనూరులో చోదకులకు వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు చేశారు. అనంతరం అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలన్నారు. ఎస్వీ అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.



పాండురంగ స్వామిగా జనార్దనుడు

రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రామసముద్రంలోని లక్ష్మీ జనార్దనుడిని పాండురంగ స్వామిగా అలంకరించారు. ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు చేపట్టారు. స్వామివారికి కుంకుమార్చనలు చేశారు. భక్తులు స్వామి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

– న్యూస్‌టుడే, రామసముద్రం

CHANGE OF NAME

I, GUNDLURU MUNEER (Old Name), S/o GUNDLURU KHADERVALLI, Door No. 17-468, NVR Street, Opp. Seshmahal, Madanapalli Town and Mandal, Annamayya Dist., A.P., i have changed my name as GUNDLURU SHAIK MUNEER (New Name).

రోగులకు శుద్ధజలం అందించకపోతే ఎలా..?

శుద్ధజల ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: రోగులకు శుద్ధజలం అందించకపోతే ఎలా అని ఆసుపత్రి అధికారులపై ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మదనపల్లె ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేశారు. వార్డుల్లో రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. కొన్ని రోజులుగా వాటర్ ప్లాంట్ పాడైందని, బయట దుకాణాల్లో నీరు కొంటున్నట్లు పలువురు తెలియజేశారు. ఎందుకు ప్లాంట్ బాగు చేయలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధులు వినియోగించి బిల్లులు కలెక్టర్‌కు నివేదించాలన్నారు. వేసవి రానున్నందున నీటి సమస్య లేకుండా చూడాలన్నారు.

చెరువుల్లో చెత్త.. వంకల్లో వ్యర్థాలు

సీటీఎం క్రాస్‌లో వంకలో పారుతున్న మురుగు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రధాన జల వనరులైన చెరువులు, వంకలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు వ్యర్థాలను వనరుల్లో వేయడంతో నీరు కలుషితం అవుతుంది.

పట్టించుకోని అధికారులు..

✤ కురబలకోట మండలం తెట్టు గ్రామం నుంచి దుబ్బిగానిపల్లె, సీటీఎం క్రాస్ మీదుగా తెట్టు, కొండ వంకలు పారుతున్నాయి. సీటీఎం క్రాస్, గుడిసివారిపల్లె వద్ద వ్యర్థాలతో పూడ్చేశారు. ఈ ప్రాంతంలో మురుగు పారుతోంది. ✤ నేతాజీకాలనీ సమీపంలోని కాలువల్లో ఇళ్లు, మాంసం దుకాణాల్లోని వ్యర్థాలు వేస్తున్నారు. ✤ రేగడగొల్లపల్లె నుంచి వచ్చే వంక, పొన్నూటిపాళ్యం పంచాయతీలోని కుర వంక, బెంగళూరు రోడ్డులోని ఎర్రగన్నేరిచెరువు చెత్తతో నిండింది.

పరిశ్రమల ప్రభావంతో..

✤ మదనపల్లె మండలంలోని బసినికొండ పరిధిలోని రామాచర్లపల్లె వద్ద నేరేళ్లచెరువు, పొంతలచెరువు, నక్కలకుంట, కొండామర్రిపల్లె పంచాయతీ బైపాస్‌రోడ్డులోని సామిచెరువు చుట్టూ వ్యర్థాలు వేస్తున్నారు. ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ✤ కొత్తవారిపల్లె పంచాయతీకి చెందిన పెద్దచెరువు, ఇసుకనూతిపల్లె చెరువు అధ్వానంగా మారాయి. ✤ వలసపల్లె పంచాయతీ పారిశ్రామికవాడ సమీపంలోని చెరువులో పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు వేస్తున్నారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ✤ కోళ్లబైలు పంచాయతీలోని అమ్మచెరువు, కురబలకోట మండలంలోని అంగళ్లలో వంక పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి.

పరిశీలిస్తాం..

పంచాయతీ కార్యదర్శులతో గ్రామాల్లోని చెరువులు, వంకలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయిస్తాం. పాడైన వాటిలో పారిశుద్ధ్య పనులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం. వ్యర్థాలు చెరువుల్లో వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తాం. - **నాగరాజు, డీఎల్‌పీవో, మదనపల్లె**

ఓబన్న విగ్రహ ఏర్పాటుకు వినతి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: తంబళ్లపల్లెలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మండల వడ్డెర సంక్షేమ సంఘాధ్యక్షుడు మల్లికార్జున బుధవారం కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్న విగ్రహాన్ని తంబళ్లపల్లె- మదనపల్లె రోడ్డులోని కూడలిలో ఏర్పాటు చేయాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణ, గ్రామీణ మండలానికి చెందిన బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం అందజేశారు. నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి సిఫార్సుతో పట్టణానికి చెందిన నాగరాజుకు రూ.1.23 లక్షలు, ముస్తఫాకు రూ.62 వేలు, ప్రతాప్‌కు రూ.66 వేలు విలువైన చెక్కులను వైద్యసేవల నిమిత్తం మంజూరు చేశారు.

పాఠశాలకు సీసీ కెమెరాల వితరణ

రామసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని మట్లవారిపల్లె ఉన్నత పాఠశాలకు ఆ గ్రామ మాజీ సర్పంచి వెంకటరమణారెడ్డి రూ.25 వేలు విలువ చేసే సీసీ కెమెరాలను ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణకు బుధవారం అందజేశారు. దాతకు పాఠశాల పర్యవేక్షణాధికారి జాఫర్, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION); MADANAPALLE

I.A.NO. 547 OF 2025; O.S. NO. 04 OF 2024

Petitioner : Gangarapu Venkateswara & other

Respondents: Mudimadugu Pushpa, W/o M.Rambabu, aged about 38 years, Hindu, R/a D.No. 9-115-F-2-1-3, Penchupadu Road extension, Madanapalle town, Annamayya District.

నోటీసు

పిటీషనరు దాఖలు చేసిన పై తెలిపిన I.A.NO.547 OF 2025 పిటీషనులో రెస్పాండెంట్ ముదిమడుగు పుష్పకు నోటీసు పత్రికలో ప్రకటన మూలముగా జారీ చేయుటకు కోర్టు వారి అనుమతి తీసుకొని ఈ ప్రకటన ఇవ్వడమైనది.

సదరు పిటీషనులో రెస్పాండెంట్‌కు ఏదైనా ఆక్షేపణ ఉన్న యెడల పై కోర్టులో నేరులో గాని వకీలు ద్వారాగాని లేక వివరములు తెలుపు మనిషి ద్వారాగాని **10-02-2026**వ తేదీ ఉదయం 10:30 గంటలకు హాజరయి తెలుపుకొనవలయును.

పై చెప్పబడిన దినము నందు నీవు హాజరు కానియెడల నీ పరోక్ష మందు పిటీషను విమర్శ చేసి పరోక్షముగా తీర్మానించబడును.

Sd/-SRI S.V.BHARATHWAAZ
ADVOCATE
D.No. II-272, SOCIETY COLONY
MADANAPALLE. Ph: 9440583579

దేవాదాయశాఖ భూమి ఆక్రమణపై విచారణకు ఆదేశం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట దేవాదాయశాఖ భూముల ఆక్రమణపై విచారణ నిర్వహించి నివేదిక పంపాలని సీఎంవో నుంచి తహసీల్దారు బావాజాన్‌కు బుధవారం ఆదేశాలు అందాయి. భూ ఆక్రమణలతో పాటు వివిధ అంశాలపై తంబళ్లపల్లె తెదేపా ఎస్సీసెల్ అధ్యక్షుడు సురేంద్రబాబు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఇసుక అక్రమ తవ్వకాలతో ఆలయ భూమి గుంతలుగా మారిందన్నారు. స్థానిక జంతువధశాల ఆక్రమణకు గురైనా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయి పరిశీలన చేసి వివరాలు నివేదించాలని ఉత్తర్వులు అందాయి.

తెదేపాపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

ములకలచెరువు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెదేపాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వైకాపా నాయకులకు తగదని, వెంటనే క్షమాపణ చెప్పాలని రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి జి.త్యాగరాజు, నాయకులు సురేష్, రమణ అన్నారు. బుధవారం ములకలచెరువులో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబుపై పేర్నినాని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక వైకాపా నాయకులు విమర్శలకు దిగుతున్నారన్నారు. నాయకులు నరసింహారెడ్డి, రామాంజులు, రమణారెడ్డి, రషీద్, శివారెడ్డి, గంగాదేవి ఉన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: నిమ్మనపల్లెలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం నిమ్మనపల్లె బస్టాండులో ప్రజలకు, వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ.. అంగళ్ల వద్ద వాహనాలు నిలపొద్దని సూచించారు. నిమ్మనపలె బస్టాండు నుంచి తవలం క్రాస్ వరకు రోడ్డుకు ఇరువైపులా వాహనాలు ఉండటంతో ట్రాఫిక్ సమస్య వస్తోందన్నారు.

పండ్ల తోటలతో ఆదాయం పెంపు

పెద్దమండ్యం, న్యూస్‌టుడే: రైతులు పండ్ల తోటలు పెంచితే అధిక ఆదాయం సొంతం అవుతుందని వీబీజీ రాంజీ పథకం పీడీ వెంకటరత్నం సూచించారు. కలిచెర్ల పంచాయతీలోని ఉరుసుమాను గుట్టలో నీటి నిల్వ కందకాల తవ్వకాలను బుధవారం పరిశీలించారు. వేతనదారులకు రూ.300 వచ్చేలా ఐదు గంటల పాటు పనులు కల్పించాలన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు. సీసీ రోడ్లు, నీటి తొట్టెలు, ఉద్యానవన పనులకు బిల్లులు చెల్లించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏపీడీ నందకుమార్, ఎంపీడీవో శ్రీధర్‌రావు, ఏపీవో సురేంద్రనాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రాయితీపై పరికరాల అందజేత

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని కె.ఎన్.కురవపల్లెలో బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువైద్యాధికారిణి ఉష ఆధ్వర్యంలో 108 పశువులకు పరీక్షలు చేసి, నట్టల నివారణ మందులు అందజేశారు. అవసరమైన పశువులకు గర్భకోశ పరీక్షలు చేసినట్లు అధికారిణి ఉష తెలిపారు. రాయితీపై చాఫ్‌కట్టర్ పరికరాలు అందించామన్నారు. గోపాలమిత్రలు, పాడి రైతులకు అవగాహన కల్పించారు.

ఒత్తిడిని జయిస్తే విజయం సొంతం

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ లీసానందిని, సీఐ గోపాల్‌రెడ్డి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: విద్యార్థులు ఒత్తిడిని జయించి పరీక్షలు రాస్తే మంచి మార్కులు సొంతం అవుతాయని సీఐ గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం బి.కొత్తకోట ఆదర్శ ప్రభుత్వ విద్యాలయంలో సరస్వతి పూజలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. స్థానికులు ప్రసాద్, వెంకటేశ్వర్లు విద్యార్థులకు పెన్నులు, అట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లీసానందిని, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు వెంకటరమణ, స్థానికులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

కమిషనర్ ప్రమీలకు నోటీసు ఇస్తున్న నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, పనికి తగిన వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు మస్తాన్ కోరారు. బుధవారం పుర కమిషనర్ ప్రమీలకు ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మె నోటీసు అందించారు. పది గంటల పని విధానం రద్దు చేయాలన్నారు. కొత్తగా తీసుకొచ్చిన కార్మిక చట్టాలతో నష్టం జరుగుతుందన్నారు. ఏఐటీయూసీ నాయకులు తిరుమల, దేవా, శ్రీనివాసులు, జానకి, ప్రసాద్, వాసు, ఇంద్రాణి పాల్గొన్నారు.

S & S SUZUKI	**TIRUPATI** (AIR Bypass Road) 7093129333 / 6304906917	**CHITTOOR** (Palamaner Road) 6304906918 / 6304906927	**CHITTOOR Branch** (Kattamanchi) 6304906927 / 6304906918	**MADANA PALLI** (Sri Sai Enterprises) 8179213999 / 9948091929	**SRIKALAHASTI** (Sri Sivasai Enterprises) 9908030011 / 9390030011
TIRUPATI (Renigunta Road) 7995012592 / 9866999313	**PILERU** (Raghavendra Automobiles) 8106829345 / 9581017048	**PUNGANUR** (Sunethra Automobiles) 8142333777 / 7799967666	**PALAMANERU** (Sapthagiri Automobiles) 8985137132 / 9688881147	**PUTTUR** (Eagle Automobiles) 9985076288 / 8074775398	**CHANDRAGIRI** (S&S Suzuki) 7995012595 / 0877-2236999

(c) eenadu

ఈనాడు బాపట్ల
గురువారం జనవరి 29, 2026
5

ప్రభ పండగ..
ఐక్యత మెండుగ

కావూరు ప్రభ (పాత చిత్రం)

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: వందల సంవత్సరాల కిందట కరవు కాటకాలు రావడంతో చిలకలూరిపేట ప్రాంత రైతులు కోటప్పకొండపై కొలువుదీరిన త్రికోటేశ్వర స్వామికి పూజలు చేశారు. తమ కష్టాలు తొలగి.. లోగిళ్లు ధనధాన్యాలతో కళకళలాడితే ఏటా ప్రభలు కట్టి కొండకు వస్తామని మొక్కుకున్నారు. అలా ప్రభలు కట్టి కొండకు వెళ్లే ఆనవాయితీ పూర్వీకుల నుంచి వారసత్వంగా చిలకలూరిపేట ప్రాంతంలోని కావూరు, అప్పాపురం, అమీన్‌సాహెబ్‌పాలెం, గోవిందపురం, కమ్మవారిపాలెం, మద్దిరాల, యడవల్లి, బొప్పూడి, కోమటినేనివారిపాలెం, గంగన్నపాలెం, పురుషోత్తమపట్నం గ్రామాల్లో ఇప్పటికీ కొనసాగుతోంది. కావూరు గ్రామంలో ప్రభ పండగను ఊరి పండగలా నిర్వహిస్తారు. గ్రామంలోని ఇంటి పేర్ల వారీగా ఆరు బృందాలుగా పెద్దలు విభజించారు. ఏటా ఒక్కో బృందం చొప్పున వారికున్న పొలాన్ని బట్టి ఎకరాకు కొంత మొత్తం ప్రభ నిర్మాణానికి సమర్పిస్తారు. ఈ సంవత్సరం రూ.8 వేల చొప్పున కేటాయించారు. ఇలా సేకరించిన నగదును ప్రభ నిర్మాణానికి ఉపయోగిస్తారు. కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా ఊరంతా ఒక్కటే అనే సంకేతాన్ని ఇస్తూ ప్రభతో పాటు ఐకమత్యంగా చేదుకో కోటయ్య.. మమ్ము ఆదుకో కోటయ్య అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగుతారు. మనుషులంతా ఒక్కటే అనే భావనను ప్రభ పండగ గుర్తు చేస్తుంది.

ఒకరోజు ముందుగానే పింఛన్లు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఈ నెల 31న శనివారం పింఛన్లు అందజేయడానికి ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. జిల్లాలో వివిధ రకాల పింఛన్లు పొందుతున్న వారు 1,83,464 మంది ఉన్నారు. వీరి కోసం ప్రభుత్వం రూ.78,28,45,000 విడుదల చేసింది. ఈ మొత్తాన్ని ఆయా మండలాల్లో ఉన్న సచివాలయ సిబ్బంది బ్యాంకుల నుంచి ఒకరోజు ముందుగా అంటే శుక్రవారమే డ్రా చేసి మరుసటి రోజు ఉదయం నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఆ రోజు తీసుకోని వారికి రెండో తేదీన నగదు అందజేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

పట్టుదలతో చదివి.. ఫలితాలతో మెరిసి..

గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు

పట్టుదలతో శ్రమించారు. ప్రతికూల పరిస్థితులను అధిగమించారు. గ్రూప్-2 పరీక్షల్లో సత్తా చాటారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో కలల కొలువును సాధించారు. ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారు. జిల్లా నుంచి ప్రతిభ కనబరిచి గ్రూప్ అధికారులుగా ఎంపికైన వారి గురించి తెలుసుకుందాం.

భర్త ప్రోత్సాహం.. భార్య విజయం

చీరాల మండలం ఈపూరుపాలెం సీతారామపేటకు చెందిన **జంపాని సుమన** డిప్యూటీ తహసీల్దార్(డీటీ)గా ఎంపికయ్యారు. సుమనకు 12 ఏళ్ల వయసులో అనారోగ్యంతో తల్లిదండ్రులు మృతిచెందారు. అమ్మమ్మ సీతమ్మ అన్నీ తానై పెంచింది. పదో తరగతి పరీక్షల్లో 549 మార్కులు సాధించిన సమనకు వెంటనే మేనమామతో వివాహం కావడంతో చదువు ఆగిపోయింది. భార్యకు చదువుపై ఉన్న మక్కువను గుర్తించిన భర్త పాండురంగారావు ఆమెను ప్రోత్సహించారు. చీరాల సెయింట్‌ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు. 2020లో గ్రామ సర్వేయర్ పోస్టు సాధించారు. తోటవారిపాలెం-1 సచివాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తూనే గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమయ్యారు. డీటీగా ఎంపిక కావడంపై సుమన ఆనందం వ్యక్తంచేశారు. భర్త ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. **- న్యూస్‌టుడే, ఈపూరుపాలెం (చీరాల గ్రామీణం)**

తొలి ప్రయత్నంలో..

వేమూరుకు చెందిన **కోగంటి లక్ష్మీసాయిప్రసన్న**ను తల్లిదండ్రులు లవకుమార్, శివజ్యోతి వ్యవసాయం చేస్తూ చదివించారు. ఈమె ప్రాథమిక విద్య స్థానిక స్కూలులో పూర్తి చేశారు. విజయవాడలోని ఓ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివారు. 2018లో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. రెండేళ్లపాటు ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేసి 2021 నుంచి హైదరాబాద్‌లో సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రూప్-2 పరీక్ష రాసి తొలి ప్రయత్నంలోనే జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంట్‌లో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. **- న్యూస్‌టుడే, వేమూరు**

రైతు బిడ్డ జయకేతనం

నగరం మండలం సిరిపూడికి చెందిన **పాగోలు దామోదర్** సచివాలయంలో ఉద్యోగం వచ్చినా చేరలేదు. నాలుగు నెలలపాటు గ్రూప్-4 ఉద్యోగం చేసి వదిలేశారు. సివిల్స్ సాధించాలన్న పట్టుదలతో దిల్లీలో కోచింగ్ తీసుకున్నారు. స్వల్పమార్కుల తేడాతో ఎంపిక కాలేకపోయారు. గ్రూప్-2 పరీక్షల్లో డీటీగా ఎంపికయ్యారు. ఈయన తండ్రి శ్రీనివాసరావు వ్యవసాయం చేస్తూ కుమారులు ఇద్దరిని చదివించారు. పెద్ద కుమారుడు రైల్వేలో ఉద్యోగం పొందారు. **- న్యూస్‌టుడే, నగరం**

వ్యవసాయ కూలీ తనయ

నగరం మండలం కారంకివారిపాలేనికి చెందిన **కారంకి భార్గవి** బీఎస్సీ చదివారు. హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకున్నారు. తల్లిదండ్రులు రాజేశ్వరి, శ్రీనివాసరావులు వ్యవసాయ కూలీ పనులు చేస్తుంటారు. కష్టపడుతూనే కుమారుడు సునీల్, కుమార్తె భార్గవిలను చదివించారు. కుమారుడు సచివాలయంలో ఉద్యోగం సాధించగా.. కుమార్తె డీటీగా ఎంపికయ్యారు. **- న్యూస్‌టుడే, నగరం**

సచివాలయంలో పనిచేస్తూ..

మండలానికి చెందిన **అంచా ఓంకారమూర్తి** ఆళ్లవారిపాలెం సచివాలయంలో డిజిటల్ సహాయకునిగా పనిచేస్తున్నారు. గ్రూప్-2లో విజయం సాధించి సెక్రటేరియట్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఇతని తండ్రి శ్రీహరిరావు సన్నకారురైతు. తల్లి గృహిణి. తాత రామ్మోహన్‌రావు వద్ద గుంటూరులో ఉంటూ ఎమ్మెస్సీ పూర్తిచేశారు. కొన్నాళ్లు జేకేసీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేశారు. 2019లో సచివాలయ ఉద్యోగం సాధించారు. అమ్మానాన్నలు, తాత ప్రోత్సాహంతో విజయం సాధించినట్లు మూర్తి తెలిపారు. **- న్యూస్‌టుడే, చెరుకుపల్లి**

పోలీసు శిక్షణ పొందుతూ..

ఇంకొల్లుకు చెందిన **యెడ్లూరి అశోక చక్రవర్తి**ని గ్రూప్-2 ఫలితాల్లో ఆబ్కారీ ఎస్సై ఉద్యోగం వరించింది. స్టాలిన్‌పేటకు చెందిన ఇతను పదో తరగతి వరకు ఇంకొల్లు పాఠశాలలో చదివారు. ఒంగోలు ప్రగతి కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ఇటీవల కానిస్టేబుల్ పోస్టుకు ఎంపికై విశాఖలో శిక్షణ తీసుకుంటున్నారు. అశోక్ తండ్రి రమేష్ స్థానిక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. తల్లి సువార్త గృహిణి, సోదరుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. **- న్యూస్‌టుడే, ఇంకొల్లు**

కానిస్టేబుల్ నుంచి ఎక్సైజ్ ఎస్సైగా..

నిజాంపట్నం మండలం గుణ్ణంతిప్పకు చెందిన **వీరంకి పుష్పవెంకటకుమారి** గ్రూప్2 ఫలితాల్లో ఎగ్జిక్యూటివ్ విభాగంలో సత్తాచాటారు. ఎక్సైజ్‌శాఖలో ఎస్సై ఉద్యోగానికి అర్హత సాధించారు. 2018లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికై రేపల్లె మండలం చోడాయపాలెం పోలీస్‌స్టేషన్‌లో విధుల్లో చేరారు. 2020 జులై వరకు అక్కడ పని చేశారు. అనంతరం ఇంటి నుంచే పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో గ్రూప్ 2 ఫలితాల్లో మెరిసి ఎక్సైజ్‌శాఖలో ఎస్సై ఉద్యోగానికి అర్హత పొందారు. తల్లిదండ్రులు శివనాగులు, శివయ్య వ్యవసాయం చేస్తుంటారు. కుమారుడు గోపిసుబ్బారావు, కుమార్తె పుష్పవెంకటకుమారిని చదివించారు. కుమారుడు బాపట్ల సచివాలయంలో పని చేస్తుండగా కుమార్తె ఎస్సైగా ఎంపికయ్యారు. **- న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్**

ఎట్టకేలకు కరకట్ట దారికి మరమ్మతులు

కొల్లూరు, న్యూస్‌టుడే: ప్రయాణించేందుకు వీలులేకుండా ధ్వంసమై, ప్రమాదాలకు నిలయంగా మారిన కొల్లూరు- ఈపూరు మధ్య కిలోమీటరు దూరం కరకట్ట రహదారి మరమ్మతులు ఎట్టకేలకు బుధవారం ప్రారంభమయ్యాయి. న్యాయపరమైన అడ్డంకులతో విస్తరణకు నోచుకోకపోవడంతో పాటు దారుణంగా దెబ్బతిన్నా ఏడేళ్లుగా కనీసం మరమ్మతులు చేపట్టపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆయా ఘటనల్లో కొందరు మృత్యువాత పడగా, పలువురు క్షతగాత్రులయ్యారు. కూటమి ప్రభుత్వం ఇటీవల రూ.10 లక్షలు మంజూరుచేయడంతో పనులు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. వీలైనంత త్వరగా మరమ్మతులు పూర్తిచేయాలనే లక్ష్యంతో ఈ రహదారిలోకి వాహనాల ప్రవేశాన్ని నిలిపివేసినట్లు నదీ పరిరక్షణశాఖ జేఈ విజయరాజు తెలిపారు.

కొల్లూరు-ఈపూరు మధ్య ఇలా..

సూర్యలంక మెరైన్ స్టేషన్ భూమికి ఎసరు

నగదు చెల్లించలేదని వెనక్కి తీసుకున్నామంటున్న అధికారులు

న్యూస్‌టుడే, బాపట్ల

సముద్ర మార్గం నుంచి తీవ్రవాదులు, అసాంఘిక శక్తులు చొరబడకుండా నిరోధించాలన్న లక్ష్యంతో మెరైన్ పోలీస్‌స్టేషన్‌ను సూర్యలంకలో 2005లో తాత్కాలికంగా రేకుల షెడ్డులో ఏర్పాటు చేశారు. స్టేషన్‌కు భవనం, అధికారులు, సిబ్బందికి వసతి గృహాల నిర్మాణానికి సర్వే నంబరు 547/3ఏ5లో 3.03 ఎకరాల జడ్పీ భూమిని 2006లో కేటాయించారు. ఎకరాకు రూ.55 వేల చొప్పున చెల్లించాలని అప్పటి జడ్పీ డిప్యూటీ ఉత్తర్వులిచ్చారు. ఆ ధర చెల్లించడానికి మెరైన్ పోలీసు విభాగం అంగీకారం తెలిపింది. 2008లో 30 సెంట్లలో మెరైన్ స్టేషన్ నిర్మించారు. వసతిగృహ భవనాలు నిర్మించకపోవడంతో 2.73 ఎకరాలు ఖాళీగా ఉంది. ప్రస్తుతం మెరైన్ పోలీసు అధికారులు, సిబ్బంది కలిపి 25 మంది పని చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం స్వదేశీ దర్శన్ కింద రూ.97.52 కోట్లతో బీచ్‌లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టింది. లెమన్‌ట్రీ, ఐటీసీ తదితర ప్రముఖ సంస్థలకు హోటళ్లు, రిసార్టుల నిర్మాణానికి భూములు కేటాయిస్తున్నారు. మెరైన్ స్టేషన్‌కు చెందిన ఖాళీ భూమిని రెవెన్యూ అధికారులు ఇటీవల వెనక్కి తీసుకున్నారు. దీనిపై స్థానిక మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి అభ్యంతరం తెలిపారు. విషయాన్ని మెరైన్ పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారికంగా భూమి కేటాయింపు ప్రక్రియ పూర్తికావాలంటే ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం రూ.95 లక్షలు చెల్లించాలని జడ్పీ అధికారులు చెప్పారు. డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాను మెరైన్ డీఐజీ గోపీనాథ్ జెట్టీ కలిసి సూర్యలంకలోని భూమిని మెరైన్ పీఎస్‌కే దక్కేలా చూడాలని, జడ్పీకి నగదు చెల్లించడానికి నిధులు విడుదల చేయాలని కోరారు. మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భద్రతా అవసరాల దృష్ట్యా భూమిని ఇతర అవసరాలకు కేటాయించరాదని కలెక్టర్‌ను కలిసి కోరినట్లు తెలిపారు.

మెరైన్ స్టేషన్‌కు చెందిన ఖాళీ భూమి

తీర ప్రాంత భద్రత కోసం సూర్యలంకలో ఏర్పాటైన మెరైన్ పోలీస్ స్టేషన్‌కు 20 ఏళ్ల కిందట కేటాయించిన జడ్పీ భూమికి ఆ శాఖ కొనుగోలు ధర నగదు చెల్లించలేదన్న కారణంతో అధికారులు వెనక్కి తీసుకున్నారు. మెరైన్ సౌత్ కోస్టల్ డీఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాల్సి ఉన్నందున తమకే భూమి ఇవ్వాలని రెవెన్యూ అధికారులను మెరైన్ పోలీసు అధికారులు కోరుతున్నారు. సూర్యలంకలో పర్యాటక రంగం వేగంగా అభివృద్ధి చెంది పర్యాటకుల సంఖ్య మూడు, నాలుగురెట్లు పెరిగే అవకాశం ఉంది. భద్రత దృష్ట్యా మెరైన్ పోలీసు అవసరాలకు అనుగుణంగా గతంలో కేటాయించిన భూమిని వారికే ఇవ్వాలని తీర ప్రాంత భద్రతా నిపుణులు సూచిస్తున్నారు.

అతీగతి లేని మార్గం

కోటప్పకొండ ప్రముఖ పుణ్యక్షేత్రంగానే కాక పర్యాటక కేంద్రంగా పరిఢవిల్లేందుకు.. పర్యాటకులను ఆకర్షించేందుకు తెదేపా ప్రభుత్వం చేసిన ప్రయత్నాలకు వైకాపా ప్రభుత్వ రాకతో అడ్డుకట్ట పడింది. కోటప్పకొండపై త్రికోటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు తీగ మార్గాన కొండపైకి చేరేలా తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రణాళికలు రూపొందించారు. 2016లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.4 కోట్లతో తీగ మార్గం (రోప్‌వే) పనులకు శంకుస్థాపన చేశారు. పనుల్ని కోల్‌కతాకు చెందిన ఓ సంస్థకు అప్పగించారు. ఆ సంస్థ పనులు ప్రారంభించింది. అందులో భాగంగా కొండ దిగువన రోప్‌వే నిర్మాణానికి అవసరమైన పునాదులకు పెద్ద దిమ్మెలు నిర్మించింది. తర్వాత వైకాపా ప్రభుత్వం రాకతో పనులు నిలిచిపోయాయి. నాటి పిల్లర్లు ఆ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచాయి. **-ఈనాడు, అమరావతి**

కొటప్పకొండపైకి రోప్‌వే నిర్మాణానికి వేసిన పిల్లర్లు

మిగిలింది 60 రోజులే!

మార్కెట్ సెస్సు వసూళ్లలో వెనుకబాటు

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే

జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెస్సు వసూలు ఆశించిన స్థాయిలో జరగడంలేదు. ఈ ఏడాది (2025-26) లక్ష్యం రూ.26.82 కోట్లు కాగా ఇప్పటివరకు వసూలుచేసింది రూ.18.25 కోట్లు. లక్ష్య సాధనకు ఇంకా 60 రోజులే మిగిలి ఉంది. ఈ క్రమంలో లక్ష్యాన్ని సాధిస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లాలోని ఆరు మార్కెట్ కమిటీల పరిధిలో ఏటా వ్యవసాయ ఉత్పత్తుల నుంచి సెస్సు వసూలు చేస్తుంటారు. ధాన్యానికి 2 శాతం, మొక్కజొన్న, మిర్చి తదితర పంటలకు ఒక శాతం, రొయ్యలకు (రూపాయికి) 0.25 పైసలు, చేపలకు 0.50 పైసలు చొప్పున వే-బిల్లుల్లో ఉన్న మొత్తానికి సిబ్బంది వసూలు చేస్తుంటారు. అలాగే చెక్ పోస్ట్‌లతో పాటు వ్యాపారులు టర్నోవర్‌పై వేసిన రిటన్స్ ద్వారా కమిటీలకు ఆదాయం సమకూరుతోంది.

ఈ విషయమై జిల్లా మార్కెటింగ్ అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ మార్చి 31లోపు లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే 68 శాతం సెస్సు వసూలు చేశామని, మిగిలిన మొత్తం వసూలు చేయడానికి ఇప్పటికే సిబ్బందితో ప్రత్యేక సమావేశాలు నిర్వహించామని తెలిపారు.

మార్కెట్ కమిటీ పేరు	లక్ష్యం	వసూలు
	(రూ.కోట్లలో)	
బాపట్ల	4.80	3.52
చీరాల	4.08	3.00
పర్చూరు	4.00	2.27
రేపల్లె	5.54	3.31
కూచినపూడి	2.88	2.35
వేమూరు	5.52	3.99

ముందుగానే మేల్కొన్నారు

సాగర్ కాలువల అభివృద్ధికి ప్రతిపాదనలు!

సత్తెనపల్లి: వైకాపా ప్రభుత్వంలో అయిదేళ్లు సాగునీటి కాలువల మరమ్మతులు, అభివృద్ధిని పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాలువల అభివృద్ధి పనులపై దృష్టిసారించింది. కాలువలకు నీటి విడుదల ఆగిపోగానే పనులు చేపట్టేలా ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. ఏ కాలువ అభివృద్ధికి ఎంత నిధులు అవసరమో గుర్తించి నివేదిక పంపించాలని జలవనరులశాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి అధికారులకు మార్గదర్శకాలు జారీచేశారు. ఈ క్రమంలో సాగునీటి సంఘాల బాధ్యులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సంప్రదింపులు జరిపి కీలక పనులకు నిధులు రాబట్టేందుకు జలవనరుల శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు.

జిల్లాలో ఇలా..
నీటి వినియోగదారుల సంఘాలు : 274
ప్రాదేశిక సంఘాలు : 2,958
డిస్ట్రిబ్యూటరీ కమిటీలు (డీసీ) : 32

భళా బాలలు

తైక్వాండోలో రాణిస్తున్న అన్నాచెల్లెలు

కోచ్ సురేష్, తండ్రి విజయ్‌తో పతకాలు గెలిచిన రంజయ లోచన్, నిక్షిప్త విజయ్

న్యూస్‌టుడే, బాపట్ల

నాన్న తైక్వాండోలో అంతర్జాతీయ స్థాయిలో, పెదనాన్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఛాంపియన్లుగా నిలిచారు. వారిని స్ఫూర్తిగా తీసుకున్న చిన్నారులు తైక్వాండోపై ఆసక్తి పెంచుకున్నారు. కఠోర సాధన చేసి నైపుణ్యం సాధించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి పతకాలు సాధిస్తూ భళా బాలలు అనిపించుకుంటున్నారు.

చీరాలకు చెందిన మల్లెల విజయ్ ఏఆర్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. విజయ్ అన్న సురేష్ హోంగార్డుగా సేవలందిస్తున్నారు. విజయ్ తైక్వాండోలో అంతర్జాతీయ, జాతీయస్థాయిలో పతకాలు గెలిచి క్రీడా కోటాలో పోలీసు శాఖలో ఉద్యోగం సాధించారు. సురేష్ సైతం తైక్వాండోలో ప్రముఖ క్రీడాకారుడిగా పేరొందారు. చిన్నారులకు ఈ క్రీడలో శిక్షణ ఇచ్చి మెరికలుగా తీర్చిదిద్దుతున్నారు. విజయ్ కుమారుడు రంజయ లోచన్ నాలుగో తరగతి, కుమార్తె నిక్షిప్త విజయ్ రెండో తరగతి చదువుతున్నారు. వీరికి చిన్నతనం నుంచే పెదనాన్న, నాన్న శిక్షణ ఇస్తున్నారు.

● తెనాలిలో గత డిసెంబరులో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో బాలుర, బాలికల విభాగాల్లో అన్నాచెల్లెలు విజేతలుగా నిలిచి పసిడి పతకాలు గెలిచారు. జైపూర్‌లో ఈ నెల 18 నుంచి 23 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. రంజయ లోచన్ రజత, నిక్షిప్త విజయ్ కాంస్య పతకం సాధించారు. రంజయ్ చదరంగంలోనూ శిక్షణ తీసుకుంటున్నాడు. విజయవాడలో నిర్వహించిన అండర్-12 రాష్ట్రస్థాయి చదరంగ పోటీల్లో వేగంగా ఎత్తులు వేసి విజేతగా నిలిచి పసిడి పతకం కైవసం చేసుకున్నాడు. తైక్వాండో సాధనతో ఆత్మరక్షణ సామర్థ్యం, చదరంగంతో ఆలోచనా శక్తి, ఏకాగ్రత పెంపొందుతాయని బాలుడు రంజయ్ చెబుతున్నాడు. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు గెలవాలని, భవిష్యత్తులో సివిల్స్ రాసి ఐపీఎస్ అధికారులుగా ఎంపిక కావాలని అన్నాచెల్లెలు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. బాలలను కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు.

చరిత్రను చాటేలా కొండవీడు ఉత్సవాలు

కొండవీడులో పర్యటిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

యడ్లపాడు, న్యూస్‌టుడే: కొండవీడు కోట ఘన చరిత్రను చాటి చెప్పేలా ఫిబ్రవరి 7, 8 తేదీల్లో కొండవీడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. ఉత్సవాల నిర్వహణపై ఆమె ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి కొండవీడులో జిల్లా స్థాయి అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులను ఆకట్టుకునేలా యోగా, బోటింగ్, కయాకింగ్, గుర్రపు స్వారీ, రాక్ క్లైంబింగ్, జిప్ లైనర్ వంటి సాహస క్రీడలతో పాటు హెలీరైడ్, లేజర్ షో ఏర్పాటు చేస్తామన్నారు. కొండ దిగువన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పిల్లలకు ప్రత్యేక ఎగ్జిబిషన్, వినోద కార్యక్రమాలు ఉంటాయన్నారు. పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు ఏర్పాటు చేస్తామని వివరించారు. పర్యాటకుల సౌకర్యార్థం కొండ దిగువన వాహనాల పార్కింగ్ ఏర్పాటుచేస్తామని, కొండపైకి ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఉత్సవాలకు రాష్ట్ర మంత్రులు వస్తున్నట్లు వివరించారు. జాతీయ రహదారి పక్కనున్న చౌడవరం నుంచి కొండవీడుకు రూ.220 కోట్లతో టన్నెల్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారన్నారు. కొండవీడును 'డెస్టినేషన్ వెడ్డింగ్' వేదికగా మార్చేందుకు శాశ్వత రిసార్టులు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో కృష్ణప్రియ, ఆర్డీవో మధులత, అదనపు ఎస్పీ సంతోష్, జిల్లా పర్యాటక అధికారి నాయుడమ్మ, తెదేపా నేతలు పాల్గొన్నారు.

హైదరాబాద్-సూర్యలంక మధ్య కారవాన్

అందుబాటులోకి తెచ్చిన పర్యాటక శాఖ

బాపట్ల, న్యూస్‌టుడే: పర్యాటకులకు సరికొత్త అనుభూతి పంచేలా హైదరాబాద్- సూర్యలంక మధ్య ప్రభుత్వం కారవాన్‌ను ప్రవేశపెట్టిందని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్లో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాలకు కారవాన్లను ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ కేటాయించిందన్నారు. ఓ కారవాన్ సూర్యలంక, హైదరాబాద్ మధ్య రాకపోకలు సాగిస్తుందన్నారు. ఏపీటీడీసీ ద్వారా వాహనాలను పర్యాటకులు బుక్ చేసుకోవచ్చన్నారు. ఇంటి వాతావరణంలాగా వాహనం లోపల అన్ని సౌకర్యాలు కల్పించారన్నారు. పర్యాటకుల భద్రత కోసం వాహనాన్ని పర్యాటక శాఖ హోటళ్లు, రిసార్టులు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు, పోలీస్ స్టేషన్ సమీపంలో పార్కింగ్ చేస్తారని వివరించారు. రెండ్రోజుల ప్రయాణానికి 12 సీట్లకు రూ.85 వేల ఖర్చు అవుతుందని తెలిపారు. కారవాన్ పర్యాటకంపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యాటకుల కోసం హౌస్ బోట్లను త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. పేరలి కాలువ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. పర్యాటక శాఖాధికారి అలి అస్గర్, ఆర్డీవో గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

జై ఆంజనేయ

లైమ్‌సిటీలో ప్రసన్నాంజనేయస్వామి రథోత్సవం బుధవారం కనులపండువగా జరిగింది. స్వామి ఉత్సవ విగ్రహాలను రథంపై కొలువుదీర్చి ప్రత్యేకంగా అలంకరించారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకటసుబ్బారావు, ఆర్డీవో మురళీకృష్ణ, డీఎస్పీ జగదీష్ తదితరులు పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. జై ఆంజనేయ.. శ్రీఆంజనేయ.. నామస్మరణతో పట్టణం మార్మోగింది. రథానికి ముందు ప్రత్యేక వాహనంపై సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. **- న్యూస్‌టుడే పిడుగురాళ్ల**

ప్రసన్నాంజనేయస్వామి

పట్టణంలో రథోత్సవం

పట్టాలెక్కనున్న గుంటూరు వాహిని విస్తరణ

ఏడు గ్రామాల్లో భూసేకరణకు అవార్డు

ఈనాడు – అమరావతి

గుంటూరు వాహిని విస్తరణ ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. పనులు చేయడానికి రూ.161.14 కోట్లతో గుత్తేదారు ఒప్పందం చేసుకున్నారు. కొత్తగా కాలువ తవ్వేందుకు గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 686 ఎకరాలను సేకరించాల్సి ఉంది. గుంటూరు జిల్లాలో వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు, పెదనందిపాడు మండలాల్లో 11 గ్రామాల పరిధిలో భూసేకరణకు తొలివిడతలో రూ.75.1 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో రెవెన్యూ యంత్రాంగం ఏడు గ్రామసభలు నిర్వహించి రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరించింది. ఇందులో నాలుగు గ్రామాలకు సంబంధించి రైతులకు ఎంత చెల్లించాలో బిల్లులు తయారు చేసి కలెక్టరేట్‌కు పంపింది. మరో మూడు గ్రామాల బిల్లుల తయారీ ప్రక్రియ కొనసాగుతోంది. జలవనరులశాఖ తాజాగా మరో 4 గ్రామాలకు ఎల్‌పీ షెడ్యూల్స్‌ను రెవెన్యూ యంత్రాంగానికి పంపింది. వీటి ఆధారంగా భూసేకరణ ప్రకటనలిచ్చి తదుపరి ప్రక్రియ పూర్తి చేయనున్నారు. సీఎఫ్‌ఎంఎస్ నుంచి రైతుల ఖాతాకు సొమ్ము జమైన వెంటనే భూమిని రెవెన్యూశాఖ జలవనరులశాఖకు స్వాధీనం చేస్తుంది. ఈ ప్రక్రియ పూర్తయితే పనులు మొదలవుతాయి. బాపట్ల జిల్లాలో మలివిడతలో భూసేకరణ చేస్తారు.

ప్రాజెక్టు	: గుంటూరు వాహిని విస్తరణ
ఎక్కడి నుంచి	: 47వ కిలోమీటరు నుంచి 76.400 కిలోమీటరు వరకు
కొత్తగా కాలువ తవ్వకం	: 29.400 కిలోమీటర్లు
అవసరమైన భూమి	: 686 ఎకరాలు
దీనికి నిధుల కేటాయింపు	: రూ.113.39 కోట్లు
మొత్తం ప్రాజెక్టు వ్యయం	: రూ.274.53 కోట్లు

ఆయకట్టు (ఎకరాల్లో) : గుంటూరు జిల్లాలో 27,416, బాపట్లలో 20,526, పల్నాడులో 58

గుంటూరు వాహిని

దశాబ్దాల కలకు మోక్షం..
నాగార్జునసాగర్ కాలువలు, ప్రకాశం బ్యారేజీ నుంచి వచ్చే గుంటూరు వాహిని నుంచి నీరందని పెదనందిపాడు, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు మండలాల్లోని కొన్ని గ్రామాల రైతులు ఎప్పట్నుంచో విస్తరించాలని కోరుతున్నారు. దశాబ్దాలుగా ఆందోళనలు చేసినా ప్రభుత్వాలు స్పందించలేదు. గత ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చిన చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం వచ్చాక నిధులు మంజూరు చేశారు. జలవనరులశాఖ ఎస్ఈ వెంకటరత్నం మాట్లాడుతూ రెవెన్యూ యంత్రాంగం భూములు అప్పగించిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

30న ఎంసీహెచ్ బ్లాక్ ప్రారంభం

సీఎం రాక నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలన

జీజీహెచ్‌లోని ఎంసీహెచ్ బ్లాక్ పరిసర ప్రాంతంలో పర్యటిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, అధికారులు

గుంటూరు (నగరంపాలెం), న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాలలో చదివి అమెరికాలో స్థిరపడిన వైద్యులు (జింకానా) సర్వజనాసుపత్రి ప్రాంగణంలో నిర్మించిన కానూరి - జింకానా మాతా శిశు సంరక్షణ కేంద్రం(ఎంసీహెచ్) భవనాన్ని ఈనెల 30న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఈనేపథ్యంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ ఎంసీహెచ్ బ్లాక్‌లో జరుగుతున్న పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం జీజీహెచ్‌లోని శుశ్రుత హాల్లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఎంసీహెచ్‌లో బ్లాక్‌లో పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఈనెల 30న ముఖ్యమంత్రి చంద్రబాబు జీజీహెచ్ ప్రాంగణంలోని ఎంసీహెచ్ భవనాన్ని ప్రారంభిస్తారన్నారు. బందోబస్తు, ట్రాఫిక్, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఆయా విభాగాల్లో పూర్తి స్థాయి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ, డీఆర్వో శ్రీనివాసరావు, తూర్పు డీఎస్పీ అబ్దుల్ అజీజ్, జింకానా ప్రతినిధులు బాబుల్‌రెడ్డి, రామకోటేశ్వరరావు, డీఎస్‌వో పి.కోమలి పద్మ, డీటీసీ సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

వినూత్న పద్ధతుల్లో బోధన అభినందనీయం

మనబడి పత్రికను ఎంఈవో నిరంజన్‌కు అందిస్తున్న హెచ్‌ఎం యాతం సౌజన్య

బాపట్ల, న్యూస్‌టుడే: వినూత్న పద్ధతుల్లో విద్యార్థులకు బోధన చేస్తూ వారి సమగ్ర వికాసానికి వెదుళ్లపల్లి వృక్షనగర్ ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం యాతం సౌజన్య చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఎంఈవో నిరంజన్ అన్నారు. ఏపీ సమగ్ర శిక్ష ప్రచురిస్తున్న మనబడి మాసపత్రికలో సౌజన్య బోధన విధానాలను వివరిస్తూ ప్రత్యేక కథనం ప్రచురించారు. ఎంఈవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మనబడి పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా ఆధునిక బోధన పద్ధతులు అవలంబించటం ద్వారా ఉపాధ్యాయులకు సౌజన్య ఆదర్శంగా నిలిచారన్నారు. ఆమె రూపొందించిన టీఎంఎలకు యూట్యూబ్, ఫేస్‌బుక్‌లో విశేష ప్రాచుర్యం లభించిందన్నారు. లక్షల మంది వీక్షకులు ఉన్నారని పేర్కొన్నారు. ఆర్పీలు నాగరాజు, హరిత, ఇందిర పాల్గొన్నారు.

ఆలయాల భూముల రక్షణకు చర్యలు

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాగయ్య

బాపట్ల, న్యూస్‌టుడే: ఆలయాల భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా దేవాదాయ శాఖాధికారి ఎం.నాగయ్యను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టర్‌ను బుధవారం నాగయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్యాక్రాంతమైన భూములను గుర్తించి స్వాధీనం చేసుకోవాలన్నారు. ఆలయాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.

యూరియా అధిక వాడకంతో అనర్థం

మాట్లాడుతున్న విజయనిర్మల

పేటేరు(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: పరిమితికి మించి యూరియా వినియోగిస్తే భూమి సారాన్ని కోల్పోతుందని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి విజయనిర్మల అన్నారు. రేపల్లె మండలం పేటేరులో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరియా అధికంగా వాడటం వల్ల భూమిలోని నత్రజని, భాస్వరం, పొటాషియం సమతుల్యత దెబ్బతింటుందని సూక్ష్మజీవులు తగ్గి మట్టి జీవం కోల్పోతుందని తెలిపారు. మొక్కజొన్న, అపరాల సాగులో కత్తెర పురుగు, బంగారు తీగ నివారణ గురించి ఏడీఏ లక్ష్మి వివరించారు. అధిక పంట దిగుబడులు సాధించే పద్ధతులను విశదీకరించారు. ఏవో మహేష్‌బాబు, వీఏఏ రాయల్‌బాబు పాల్గొన్నారు.

బరిలో దిగి.. బండ లాగి

బండ లాగుతున్న మంత్రి పార్థసారథి ఎడ్ల జత

రెంటచింతల, న్యూస్‌టుడే: రెంటచింతల తిరునాళ్ల సందర్భంగా నిర్వహిస్తున్న ఎడ్ల పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. పెద్దసంఖ్యలో తరలివచ్చిన జనం ఈలలతో ప్రాంగణం దద్దరిల్లింది. బుధవారం నాలుగు పళ్ల విభాగంలో పోటీలు నిర్వహించారు. 12 జతలు బరిలో నిలిచాయి. తెలంగాణ రాష్ట్రం మేళ్లచెరువుకు చెందిన కొప్పుల గోవర్ధన్‌రెడ్డి జత 4391.6 అడుగులు, కృష్ణా జిల్లా నూజివీడుకు చెందిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి జత 4379.3 అడుగులు, ప్రకాశం జిల్లా కంభం మండలం ఎర్రబాలెం చెందిన వెంకటగిరి హేమలతనాయుడు జత 4,208.9 అడుగులు, దాచేపల్లి మండలం కేసానుపల్లికి చెందిన నెల్లూరి రామకోటయ్య జత 4,066 అడుగులతో తొలి నాలుగు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు ప్రోత్సాహకాలను నిర్వాహకులు అందజేశారు.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్‌ఎల్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు): ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్) క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

Aster Ramesh HOSPITALS We'll Treat You Well
EENADU SPORTS LEAGUE 2025
Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

యువత ఓటరుగా నమోదు కావాలి

ఏఎంజీ విద్యా సంస్థ ప్రాంగణంలో మై భారత్.. మై ఓటు అక్షరాకృతిలో విద్యార్థులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : యువత ఓటరుగా తప్పనిసరిగా నమోదు కావాలని మేరా భారత్ గుంటూరు జిల్లా ఉప సంచాలకురాలు కిరణ్మయి సూచించారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ (గుంటూరు), ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని స్థానిక ఏఎంజీ విద్యాసంస్థ ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు నమోదు ప్రక్రియను ఎన్నికల కమిషన్ సులభతరం చేసిందన్నారు. ఏఎంజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.వీరరాఘవులు మాట్లాడుతూ ఓటు ఎంతో విలువైనదని... ఓటు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు మై భారత్.. మై ఓటు అక్షరాకృతిలో చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఓటు హక్కుపై విద్యార్థులు ప్లకార్డులతో అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఏఎంజీ పాఠశాల, ఐటీఐ ప్రిన్సిపల్స్ కె.కృపాదానం, ఎం.మణిదీప్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కందిమళ్లకు కందుకూరి రాష్ట్ర పురస్కారం


సాంబశివరావుకు పురస్కారాన్ని అందజేస్తున్న మంత్రి దుర్గేశ్

మార్టూరు, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: నాటక రచయిత డాక్టర్ కందిమళ్ల సాంబశివరావుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చలనచిత్ర, టెలివిజన్, నాటక రంగాభివృద్ధి సంస్థ కందుకూరి రాష్ట్ర పురస్కారం లభించింది. బుధవారం అమరావతిలోని సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ నుంచి పురస్కారం అందుకున్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులు ప్రదానం చేసే సమయంలో సాంబశివరావు విదేశాల్లో ఉండటంతో బుధవారం మంత్రి దుర్గేశ్ పురస్కారం, జ్ఞాపిక, రూ.లక్ష నగదు అందించి అభినందించారు. అనంతవరం ఎన్టీఆర్ కళా పరిషత్ అధ్యక్షుడు గుదే పాండురంగారావు పురస్కార ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

చికిత్స పొందుతూ హెడ్‌కానిస్టేబుల్ మృతి

బాపట్ల: మూలపాలెంలో ఆరు నెలల క్రితం గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలై చికిత్స పొందుతున్న హెడ్‌కానిస్టేబుల్ దేవరకొండ ఏడుకొండలు(53) బుధవారం మృతి చెందారు. పట్టణంలోని 14వ వార్డు కారుమూరి హనుమంతరావునగర్ కాలనీకి చెందిన ఆయన పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పోలీస్‌స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. గత జులైలో సెలవుపై స్వస్థలం బాపట్ల వచ్చిన ఏడుకొండలు వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై మూలపాలెం వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ హెడ్ కానిస్టేబుల్ కొద్ది రోజులు ఆసుపత్రిలో ఉన్నాడు. బాపట్లలోని స్వగృహంలో ఉంటూ చికిత్స తీసుకుంటున్నాడు. పరిస్థితి విషమించటంతో మృతిచెందాడు. బాపట్ల గ్రామీణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

చీరాల అర్బన్: గుర్తు తెలియని మృతదేహం లభ్యం కావడంతో చీరాలలో కలకలం రేపింది. ఈ ఘటన బుధవారం వెలుగు చూసింది. పట్టణంలోని హరిప్రసాద్ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద రైల్వే పట్టాలకు దగ్గరగా మద్యం దుకాణానికి సమీపంలో సుమారు 40 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి మృతదేహం ఉందనే సమాచారం రావడంతో ఒకటో పట్టణ సీఐ సుబ్బారావు తన సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతుడి మెడపై పదునైన ఆయుధంతో దాడి చేయడంతో పాటు రాయితో తలపై కొట్టినట్లుగా ఉంది. ఆ ప్రాంతంలో నిత్యం మందుబాబులు సంచరిస్తుంటారు. ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా... ఎవరైనా హత్యచేసి ఇక్కడ పడేశారా అనేది పోలీసులు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పరీక్ష నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు.

ప్రమాదంలో బుద్దాం వాసికి తీవ్రగాయాలు

బాపట్ల: చీలురోడ్డు కూడలి సమీపంలో జీబీసీ రోడ్డులో సాయిబాబా ఆలయం వద్ద బుధవారం రాత్రి ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో కర్లపాలెం మండలం బుద్దాం గ్రామానికి చెందిన పరిశా అంకమ్మ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని తొలుత ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేశారు. మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు తరలించారు. ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనదారుడి పరారీలో ఉన్నాడు.

టీబీ రోగులకు మెరుగైన చికిత్స

బాపట్ల: ఆధునిక వైద్య పరికరాల ద్వారా టీబీ రోగులకు మెరుగైన చికిత్స అందించనున్నట్లు డీఎంహెచ్‌వో విజయమ్మ అన్నారు. జిల్లాకు కేటాయించిన టీబీ ఏఐ ఈ-ఎక్సరే పరికరాన్ని ప్రాంతీయ ఆసుపత్రిలోని టీబీ చికిత్సా కేంద్రంలో ఆమె బుధవారం ప్రారంభించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ క్షయ విముక్త సమాజం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. టీబీ నివారణకు ఆధునిక వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అదనపు డీఎంహెచ్‌వో సోమ్లా నాయక్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, రిటైల్ ధర - 170, చికెన్ విత్‌స్కిన్ - 247, చికెన్ స్కిన్‌లెస్ - 281.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 158, 167, 178 చికెన్ విత్ స్కిన్ - 306 చికెన్ స్కిన్‌లెస్ - 316.

యువత క్రీడల్లో రాణించేలా వసతులు

బాపట్ల, న్యూస్‌టుడే: యువత క్రీడల్లో రాణించేలా సాధనకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఇండోర్ స్టేడియాన్ని ఆయన బుధవారం రాత్రి పరిశీలించారు. క్రీడాకారులు, కోచ్‌లతో మాట్లాడి సాధన జరుగుతున్న తీరు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేస్తూ నైపుణ్యాలు పెంచుకుని రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో విజేతలుగా నిలవాలన్నారు. ఆసక్తి ఉన్న క్రీడల్లో విద్యార్థులు శిక్షణ పొంది ఛాంపియన్లుగా ఎదగాలన్నారు. క్రీడా వసతుల మెరుగుకు చేపట్టాల్సిన చర్యలపై శాప్ అధికారులకు సూచనలు చేశారు. జిల్లా క్రీడల అధికారి శ్రీనివాసరావు, కోచ్‌లు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల పతక విజేతలకు అభినందన

జైపూర్‌లో నిర్వహించిన జాతీయ తైక్వాండో పోటీల్లో ప్రతిభ చూపి రజత, కాంస్య పతకాలు గెలిచిన చీరాలకు చెందిన బాలలు రంజయ లోచన్, నిక్షిప్త విజయ్‌లను కలెక్టర్ వినోద్‌కుమార్ బుధవారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ బాలలు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచి బాపట్లకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. పిల్లలకు శిక్షణ ఇచ్చి క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్న తండి, ఏఆర్ కానిస్టేబుల్ మల్లెల విజయ్‌బాబు, కోచ్ సురేష్‌ను అభినందించారు.

సేవా సేతుతో ప్రజలకు అభివృద్ధి ఫలాలు

బాపట్ల, న్యూస్‌టుడే: బాపట సేవా సేతుతో జిల్లా ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందనున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ వసతిగృహాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజల భాగస్వామ్యంతో ముందుకెళుతున్నామన్నారు. దీని కోసం bapatla.EL91.com అనే వెబ్‌సైట్‌ను ఆవిష్కరించామన్నారు. ప్రజలందరికీ ఈ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతిగృహాల్లోని విద్యార్థుల సమస్యలు గుర్తించి వెబ్‌సైట్లో నిక్షిప్తం చేయాలన్నారు. విరాళమిచ్చే దాతలకు వెబ్‌సైట్ వేదికగా నిలుస్తుందన్నారు. పూర్వ విద్యార్థుల ఫోన్ నంబర్లు సేకరించి వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖాధికారులు సత్యనారాయణ, అబ్బులు, శివలీల, గ్రామవార్డు సచివాలయాల జిల్లా సమన్వయకర్త యశ్వంత్ పాల్గొన్నారు.

రహదారులు నాణ్యంగా నిర్మించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: పర్యాటక రంగం మాస్టర్‌ప్లాన్‌లో ఉన్న రహదారుల నిర్మాణానికి సమగ్ర ప్రణాళికలు, అంచనాలు రూపొందించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. చీరాల వద్ద 167ఏ ఎన్‌హెచ్ ఆర్వోబీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని చెప్పారు. రహదారుల నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలతో చేయాలని అధికారులకు చెప్పారు. దెబ్బతిన్న రోడ్ల అత్యవసర మరమ్మతులకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. 31 గ్రామీణ ప్రాంత ఆరోగ్య కేంద్రాలకు స్థలాలు గుర్తించి రెండు వారాల్లో నిర్మాణ పనులు ప్రారంభించాలని చెప్పారు. అక్వా పార్కు నిర్మాణ పనులు మేలోగా పూర్తి చేయాలన్నారు. ఆర్‌అండ్‌బీ ఈఈ నళిని, డీఈలు అరుణకుమారి, రాజేష్, మత్స్యశాఖ జేడీ గాలిదేముడు పాల్గొన్నారు.

31న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఈ నెల 31న ఉదయం 6.30 గంటల నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ అందుబాటులోని లబ్ధిదారులకు ఫిబ్రవరి 2న పింఛన్ల నగదు అందించాలన్నారు. వేటపాలెం మండలంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని పేర్కొన్నారు. నిజాంపట్నం మండలంలో కేవలం 56 శాతమే పింఛన్లు పంపిణీ చేయటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేటపాలెం ఎంపీడీవోకు షోకాజు నోటీజు జారీ చేయాలని ఆదేశించారు. డీఆర్డీఏ పీడీ సింగయ్య పాల్గొన్నారు.

నంద్యాల జిల్లా తెదేపా ఎంపీటీసీ సభ్యుడి కిడ్నాప్

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): నంద్యాల జిల్లాకు చెందిన తెదేపా ఎంపీటీసీ సభ్యుడు నరసరావుపేటలో మంగళవారం రాత్రి అపహరణకు గురయ్యారు. ఈ మేరకు ఒకటో పట్టణ పోలీసుస్టేషన్లో బుధవారం కేసు నమోదైంది. బాధితులు, పోలీసుల కథనం మేరకు.. నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలంలో 11 మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. ఇటీవల ఒక ఎంపీటీసీ సభ్యుడు మృతిచెందగా, మరొకరు రాజీనామా చేశారు. మరో ఇద్దరు వైకాపా నుంచి తెదేపాలోకి వచ్చారు. దీంతో తెదేపా బలం ఆరుకు చేరింది. ఇటీవల ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఈనెల 31న ఎన్నిక జరగంది. ఈ నేపథ్యంలో వైకాపా నాయకుల నుంచి ఒత్తిడి ఉండొచ్చనే ఉద్దేశంతో తెదేపాలోకి మారిన ఇద్దరు ఎంపీటీసీలు పెద్దన్న, కృపాకర్ మంగళవారం నరసరావుపేట వచ్చి ఓ లాడ్జిలో దిగారు. రాత్రి ఓ హోటల్‌లో భోజనం చేసి వస్తుండగా నందికొట్కూరు మండలం బొల్లవరానికి చెందిన వైకాపా నాయకుడు సురేష్ యాదవ్ మరికొందరు కారులో వచ్చి ఎంపీటీసీ కృపాకర్‌ను కిడ్నాప్ చేశారు. వైకాపా నుంచి తెదేపాలో చేరామనే అక్కసు, అవిశ్వాస తీర్మానంతో తెదేపా గెలుస్తుందనే కోపంతో ఎంపీటీసీని వైకాపా నేతలు కిడ్నాప్ చేశారని పెద్దన్న ఆరోపించారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES
బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నమీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును.(స్పాట్ క్యాష్) ✆ 87907 41166.
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph : 8142292071.

FINANCIAL SERVICES
సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
60అ|| రోడ్డుని ఆనుకుని 4ఎ|| గన్నవరం ఎయిర్‌పోర్టు నుండి 12KM ఇండస్ట్రియల్ జోన్ వీరపనేని గూడెంకి 1KM 4ఎకరాలు 5కోట్లు. ✆ 83175 28192.
గుంటూరు సిటీ, విత్ LRS 1500 చ||గ||, E/F, 2 ప్లాట్స్ సేల్, గోరంట్ల, ఆదిత్రి యెల్లోరా ప్రక్కన, శిల్పారామంకు 1 KM. గ|| 16000. 87908 94569.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

JOBS
Wanted Office Admins, Drivers, Field Officers for Yellow Intelligence, Cherukupally Mdl, Work Location @ Dehradun. Salary: 25,000 + Accomodation. 63020 25305.
Kesava Techno hub hearing Marketing Executive Oul: Degree, 1 to 2 Years Sales & Marketing Exp, Sal: 13k - 18k, GNT. 8712126699.
నరసరావుపేటలో ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ టీచర్స్ టీమ్ లీడర్స్ టెలికాలర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి. సెల్: 77020 22906.
ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గుంటూరు నందు పనిచేయుటకు ఇంటర్ విద్యార్హతో వివాహిత స్త్రీలకు మార్కెటింగ్ మరియు ఆఫీసు జాబు చేయుటకు పోస్టులు కలవు. ✆ 90309 93895, 86396 89939.
ప్రణవ్ హోండా, తెనాలి షోరూమ్‌కు సేల్స్ మేనేజర్; సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Tally తెలిసిన కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F) కావలెను. ✆ 98662 32474.
గుంటూరు నారాకోడూరు ప్రముఖ కంపెనీ, So, సెక్యూరిటీ గార్డ్స్, 8 గ|| శాలరీ 14000-10000, 4Wk, ఫోన్ నెంబర్లు 85209 77729, 85209 77759.
గుంటూరులో గల కాలేజి నందు పనిచేయుటకు 25 సంవత్సరాల పైబడిన ఇంటర్, డిగ్రీ చదివిన రెసిడెన్షియల్ లేడి వార్డెన్ కావలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 81224 61164.
SVR ఎలక్ట్రికల్స్ ప్రై.లి. గుంటూరు & జడ్చర్ల బ్రాంచిలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, డిప్లమో ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, ఐటిఐ హెల్పర్స్, వెల్డర్స్, ఫిట్టర్స్ కావలెను. 91333 55781 (10 AM-5 PM) svrelectricalsgnt@gmail.com.
మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. Weekly 5000 to10,000 సంపాదించుకునే అవకాశం. ✆ 99482 38555.
అకౌంట్స్ మేనేజర్ కావలెను. బికాం, 5 సం||లు అకౌంట్స్‌పై అనుభవం, ఇన్‌కంటాక్స్, GST రిటన్స్ వేయగలిగినవారు kamathamjob@gmail.com కు పంపగలరు.
గుంటూరు శ్రీ మేథ కాలేజినందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన టెలీకాలర్లు (F), హాస్టల్ వార్డెన్ల (M) మరియు కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. సంప్ర|| 9032004632.

DRIVERS
లగ్జరీ కార్లు నడిపించగల డ్రైవర్లకు గోల్డెన్ ఛాన్స్! ప్రముఖ సంస్థలో స్థిరమైన ఉద్యోగం, 40 లోపు వయస్సు, 5 సం||ల అనుభవం, ఆకర్షణీయమైన జీతం, గుంటూరు పరిసర ప్రాంతాలవారికీ ప్రాధాన్యత. ఫో: 7075476853.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

సాఫీగా రాకపోకలు

ముళ్లపొదలు తొలగించిన తర్వాత..

స్పందనకు వందనం: ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డిపాలెం కూడలి వద్ద జాతీయ రహదారి నుంచి ఖాజీపాలెం వెళ్లే ప్రధాన రహదారిపై ముళ్లపొదలు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. రెండులైన్ల రహదారి కాస్త ముళ్లపొదలు కమ్మేయడంతో సాధారణ రహదారిగా మారింది. దీనిపై ఎదురుగా వచ్చే వాహనాలు తప్పుకోవాలంటే వాహనచోదకులు భయాందోళన చెందుతున్నారు. ఈవిషయమై 'ఈనాడు'లో వరుసగా కథనాలు రావటంతో స్పందించిన అధికారులు రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను యంత్రసాయంతో తొలగించారు.

ముగిసిన నవరాత్ర మహోత్సవాలు

అమ్మవారి అలంకరణ

చందోలు(పిట్టలవానిపాలెం): చందోలు బండ్లమ్మ దేవస్థానంలో నిర్వహిస్తున్న నవరాత్ర మహోత్సవాలు పూర్ణాహుతితో ముగిశాయని ఈవో ఘంటసాల నరసింహమూర్తి తెలిపారు. బుధవారం అమ్మవారికి మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రదక్షిణ చేయించి ధూపసేవ, సహస్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారు 'రాజమాతంగేశ్వరి'గా దర్శనమిచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? రేపల్లె మండలం పేటేరు నయాగర కల్యాణ మండపం రోడ్డులో తాగునీటి పైపు లీకై నీరు వృథా అవుతోంది. **-మల్లేశ్వరరావు, స్థానికుడు** ✔ వెంటనే మరమ్మతులు చేయిస్తాం. **- బొర్రా ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి**

? రేపల్లె మండలం బేతపూడి పంచాయతీ తురకపాలెంలో రెండు చేతిపంపులు పనిచేయడంలేదు. **-వెంకటరమణ, స్థానికుడు** ✔ తక్షణం చేతిపంపులను బాగు చేసేలా కృషి చేస్తాం. **-నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, బేతపూడి**

? రేపల్లె 17వ వార్డులో మూడు చోట్ల వీధిదీపాలు వెలగడం లేదు.- రాఘవయ్య, స్థానికుడు ✔ వెలగని దీపాలను గుర్తించి వెంటనే ఏర్పాటు చేయిస్తాం. **- శామ్యూల్, మున్సిపల్ ఏఈ రేపల్లె** – న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

పెరిగిన మొక్కజొన్న సాగు.. మద్దతు ధరపైనే ఆశ

న్యూస్‌టుడే, చుండూరు, మూల్పూరు, గోవాడ (అమృతలూరు)

మొక్కజొన్నకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.2400 ఉండటంతో రైతులు ఈ ఏడాది రబీలో మొక్కజొన్న సాగుపై మక్కువ చూపారు. గతంతో పోల్చుకుంటే ఈసారి 3వేల హెక్టారుల్లో విస్తీర్ణం పెరిగింది. ప్రస్తుతం వాతావరణం ఆరుతడి పంటలకు అనుకూలంగా ఉండడంతో దిగుబడి ఆశాజనకంగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. వ్యవసాయాధికారుల అంచనా ప్రకారం బాపట్ల జిల్లాలో 1.14 లక్షల హెక్టారుల సాగుభూమి ఉంది. ఇందులో 30 వేల హెక్టారుల్లో మొక్కజొన్న, 10 వేల హెక్టారుల్లో తెల్లజొన్న, 33 వేల హెక్టారుల్లో శనగా, 10 వేల హెక్టారుల్లో వరి, మిగతా దానిలో అపరాలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం దాదాపుగా అన్ని పైర్లు 20 నుంచి 40 రోజుల దశలో ఉన్నాయి.

ఎరువుల ధర పెరగడంతో.. నిరుడితో పోల్చుకుంటే మొక్కజొన్న సాగులో పెట్టుబడి బాగా పెరిగింది. ప్రధానంగా డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరిగాయి. వీటికితోడు పురుగు మందులు, కలుపు నివారణ మందులదీ అదే పరిస్థితి. అన్నదాతల చెబుతున్న వివరాల ప్రకారం ఎకరా మొక్కజొన్న సాగుకు 50కిలోల డీఏపీ, 100 కిలోల కాంప్లెక్స్, 150 నుంచి 200 కిలోల యూరియా వాడుతున్నారు. డీఏపీ ధర గత ఏడాది 50 కిలోల బస్తా రూ.1200 ఉంటే ప్రస్తుతం రూ.1350 అయింది. ఇక కాంప్లెక్స్ ఎరువులు 50 కిలోల బస్తాకు గతంతో పోల్చుకుంటే రూ.200 నుంచి రూ.400 వరకు పెరిగినట్లు రైతులు వివరిస్తున్నారు. విత్తనాలు విత్తే దగ్గర నుంచి పంట కోసే వరకు మొత్తంగా రూ.40 వేలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. నిరుడు రూ.30 వేల నుంచి రూ.35 వేల ఖర్చుతో పంట చేతికందేదని, ప్రస్తుతం ఖర్చు పెరిగిందని చెబుతున్నారు.

వేమూరు ప్రాంతంలో 40 రోజుల దశలో ఉన్న మొక్కజొన్న పైరు

అరకొరగా సాగునీరు

డెల్టాలోనూ బాపట్ల, చీరాల ప్రాంతాలకు సాగునీరు కొన్నిచోట్ల అరకొరగా అందుతోంది. పంటకాలువల్లో గుర్రపుడెక్క, తూటుకాడ, తదితర కలుపుజాతి మొక్కలు పెరగడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకంగా మారాయి. ఈ క్రమంలో దిగువకు నీరందడం లేదు. ఈ విషయమై సాగునీటి శాఖ అధికారులు దృష్టి సారించాలని అన్నదాతలు కోరుతున్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

వేంకటేశ్వరస్వామి మూల విరాట్

బాపట్ల, బాపట్ల వెస్ట్: పట్టణంలోని టీనగర్ శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వార్షిక కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఉత్సవమూర్తులను అలంకరించి వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణాన్ని కనుల పండువగా చేశారు. ఉదయం సుప్రభాత సేవ, హోమం నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

పూజలు చేస్తున్న భక్తులు

గ్రామీణాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

కొలగానివారిపాలెంలో రహదారికి శంకుస్థాపన చేస్తున్న అనగాని శివప్రసాద్

నగరం, కొలగానివారి పాలెం(నగరం), నిజాంపట్నం, న్యూస్‌టుడే: సంపూర్ణ పారిశుద్ధ్యం అందరి లక్ష్యం కావాలని తెదేపా నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 35 రిక్షాలను మండలంలోని సచివాలయ పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం ఆయన పంపిణీ చేశారు.

★ గ్రామీణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగుదేశం నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. పమిడిమర్రు నుంచి కొలగానివారిపాలెం గ్రామాన్ని కలుపుకొని ధూళిపూడి వరకు రూ.2 కోట్లతో నిర్మించే రోడ్డుకు బుధవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ★ నిజాంపట్నం మండలం ఆముదాలపల్లిలో రూ. 2 కోట్ల ఉపాధి నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు, రూ. 42 లక్షల జల్‌జీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న వాటర్ ట్యాంకు నిర్మాణానికి, రూ.2 కోట్లతో నిర్మించనున్న దిండి బీటీ రోడ్డుకు అనగాని శివప్రసాద్ శంకుస్థాపనలు చేశారు.

బీమాతో పశు పోషకులకు ధీమా

మాట్లాడుతున్న వేణుగోపాల్

చందోలు (పిట్టలవాని పాలెం): ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పశువులు మృత్యువాత పడితే ఆర్థికంగా నష్టపోకుండా పశు బీమా పథకం ఆదుకుంటుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి.వేణుగోపాల్ చెప్పారు. మండలంలోని చందోలులో బుధవారం నిర్వహించిన పశువైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఈనెల 31 వరకు నిర్వహించే పశువైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. శిబిరంలో 74 పశువులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. 320 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేశారు. ఏడీ శ్రీనివాసరావు, వైద్యులు శివకుమారి, తిరుమల తేజ, వెంకటేశ్వరరావు, బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు సయ్యద్ నిజాం, తెదేపా మండల కన్వీనర్ అఫ్జల్, ఖాశిం, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల పవిత్రత, పరిరక్షణకు కృషి

ప్రమాణ స్వీకారం చేస్తున్న కొల్లూరు శ్రీ అనంతభోగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, చిత్రంలో ఎమ్మెల్యే ఆనందబాబు

కొల్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని హిందూ దేవాలయాల పవిత్రత, పరిరక్షణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. శ్రీఅనంతభోగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిందని ఆరోపించారు. దొడ్డపనేని రమేష్ (పెద్దబుజ్జి) ఛైర్మన్‌గా తొమ్మిది మందితో నూతనంగా ఏర్పాటైన కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు. దేవస్థానం అభివృద్ధితోపాటు భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి కృషి చేయాలని కోరారు. తొలుత బస్టాండు కూడలిలో నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను ఆయన ప్రారంభించారు. స్థానిక పంచాయతీ పరిధిలోని గ్రీన్ అంబాసిడర్లకు కొత్త రిక్షాలను ఎమ్మెల్యే అందజేశారు. వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, తెదేపా మండల కన్వీనర్ మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాలమధుసూదన్ ప్రసాద్, తెదేపా నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, శిగిలిశెట్టి రాఘవరావు పాల్గొన్నారు.

కూటమి పాలనతోనే అభివృద్ధి

కొల్లూరు: కూటమి పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. కొల్లూరులో బుధవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. బస్టాండు సెంటరులో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గంగాపార్వతి సమేత అనంతభోగేశ్వర స్వామి దేవస్థానంలో నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన 33 రిక్షాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు. తడి, పొడి చెత్తలను వేరుచేసి పంచాయతీకి ఆదాయ వనరులు పెంచాలన్నారు. వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, పార్టీ నాయకులు మైనేని మురళీకృష్ణ, డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కౌన్సిల్ సమావేశాల కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాల ఆవిష్కరణలో రైతు సంఘ నాయకులు

కొల్లూరు, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం.. రైతులను రక్షించుకుందాం.. అనే నినాదంతో గుంటూరులో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన కరపత్రాలను కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో అనంతవరం గ్రామంలో ఆవిష్కరించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ జనవరి 29 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు గుంటూరులో జరిగే సమావేశాల్లో రైతుల సమస్యలపై చర్చిస్తామన్నారు. దిల్లీ రైతు ఉద్యమంలో భూమి కోల్పోయిన 300 మంది రైతు ఉద్యమ నాయకులు సమావేశానికి హాజరవుతారని పేర్కొన్నారు. అందరూ ఐక్యంగా పోరాడి వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్, నాయకులు బి.సుబ్బారావు, అగస్టీన్, డి.సాంబశివరావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

బాపట్లటౌన్, బాపట్ల వెస్ట్: న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని న్యాయవాది ఆంజనేయులు అన్నారు. మండలంలోని స్టువర్టుపురంలో బుధవారం మండల న్యాయసేవ సాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, మత్తు పదార్థాలతో నష్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు బాల్యంలో వివాహాలు చేయటం వల్ల వారు శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. కార్యక్రమంలో న్యాయవాది కిరణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోవాలి

అద్దంకివారిపాలెం(నగరం), న్యూస్‌టుడే: నూరుశాతం పంట నమోదు కావాలని ఏవో రమేష్ అన్నారు. అద్దంకివారిపాలెంలో బుధవారం నిర్వహించిన రైతు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 60 శాతం మాత్రమే ఈ పంట నమోదు జరిగిందన్నారు. పంట వేసినా వేయకపోయినా నమోదు తప్పనిసరన్నారు. పంట నమోదు చేయడంలో వ్యవసాయ అధికారులకు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

రాకపోకలకు ఇబ్బంది

జంపని(వేమూరు), న్యూస్‌టుడే: జంపని సహకార చక్కెర కర్మాగారం నుంచి ఇటుకరాయి ముక్కల ట్రాక్టర్, పెదరావూరు నుంచి వెల్లటూరు వెళ్లే మార్గంలో స్థానిక చివుకులవారి చెరువు మూలమలుపులో బోల్తాపడింది. ఇటుక ముక్కలు రహదారిపై పడటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఇది జరిగి రెండు రోజులవుతున్నా వాటిని రోడ్డుపై నుంచి తొలగించిన వారు లేరు. అధికారులు చొరవ తీసుకుని వాటిని తొలగించాలని వాహన చోదకులు కోరుతున్నారు. ఈ విషయమై వేమూరు ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ రహదారిపై పడిన ఇటుక ముక్కలను తొలగిస్తామని చెప్పారు.

కంకర పరిచి.. తారు మరిచి..

కొత్తపాలెం నుంచి దేగలవారిపాలెం మీదుగా పిట్టలవానిపాలెం వెళ్లే రహదారికి తారు వేసేందుకు పనులు చేపట్టి తొమ్మిది నెలలైనా పూర్తి కాలేదు. సదును చేసిన రహదారిపై కంకర వేసి పనులు ఆపేశారు. ప్రస్తుతం ఆ దారిలో నడవలేకపోతున్నామని, కనీసం ద్విచక్ర వాహనాలు నడపలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తారువేసి నిర్మాణం పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కొత్తపాలెం (పిట్టలవానిపాలెం)**

ఇదేనా చెత్త శుద్ధి

పిట్టలవానిపాలెం నుంచి మంతెనవారిపాలెం వెళ్లే అంతర్గత రహదారి పక్కన చెత్త నిల్వలు పేరుకుపోయాయి. గ్రామంలో సేకరించిన చెత్తనంతా రహదారి పక్కన వేయడంతో అధ్వానంగా మారుతోంది. దీంతో రాకపోకలు సాగించే ప్రజలు దుర్వాసన భరించలేకపోతున్నారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వరరావు వద్ద ప్రస్తావించగా స్థానిక కార్యదర్శితో మాట్లాడి చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

పొంచి ఉన్న ప్రమాదం

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: బాపట్ల-అప్పికట్ల మధ్యలో రోడ్డు గుంతలతో ప్రమాదకరంగా ఉంది. ఆదమరిచి వాహనం నడిపితే గుంతలో పడే ప్రమాదం పొంచి ఉంది. రోడ్డుపై గుంతలకు మరమ్మతులు నిర్వహించాలని వాహనదారులు కోరుతున్నారు. ఈవిషయమై ఆర్‌అండ్‌బీ డీఈ నళిని మాట్లాడుతూ బాపట్ల నుంచి అప్పికట్ల వైపు వెళ్లే రోడ్డును పరిశీలించి గుంతలు ఉన్న చోట వెంటనే మరమ్మతులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

నాగండ్ల బాధితులకు పరామర్శ

ఇంకొల్లు, న్యూస్‌టుడే: నాగండ్లలో బలహీన వర్గాలపై జరిగిన దాడిని వైకాపా నాయకులు ఖండించారు. బుధవారం పర్చూరు నియోజకవర్గ నాయకులు నాగండ్లలో పర్యటించి బాధితులకు సంఘీభావం తెలిపారు. నియోజకవర్గ బాధ్యుడు గాదె మధుసూదనరెడ్డి మాట్లాడుతూ దాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పచ్చదనం కాదు గుర్రపుడెక్క

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం గంగడిపాలెం సమీపంలో రేపల్లె ఛానల్‌లో గుర్రపుడెక్క పెరిగి నీటి ప్రవాహానికి అవరోధంగా మారింది. రబీ సాగులో మినుము, పెసర పంటలకు నీరందక అడవిపాలెం, రాజు కాలువ, లంకెవానిదిబ్బ గ్రామాల రైతులు ఇబ్బంది పడుతున్నారు. మోటారు ఇంజిన్లతో నీరందించి పంట కాపాడుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అధికారులు వెంటనే కాలువలో పేరుకున్న గుర్రపు డెక్కను తొలగించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గంగడిపాలెం శివారులో రేపల్లె ఛానల్‌లో పెరిగిన గుర్రపుడెక్క

సేవతో సంతృప్తి

బాపట్ల, న్యూస్‌టుడే: సేవతో మానసిక సంతృప్తి లభిస్తుందని రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు, విశ్రాంత శాస్త్రవేత్త రావూరి వీరరాఘవయ్య అన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో సిమెంటు బల్లలను బుధవారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌కు వచ్చే వారు, వాహనాల డ్రైవర్లు కూర్చోవటానికి బల్లలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ఎస్టీ కాలనీలో కరెంటు దీపాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నిరుపేదల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రోటరీ క్లబ్ కృషి చేస్తుందన్నారు. రోటరీ క్లబ్ కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, ప్రతినిధులు ఏలూరి హరిబాబు, జాగర్లమూడి లక్ష్మి, కొల్లా శ్రీనివాసరావు, జిట్టా శ్రీనివాసరావు, జేవీ కృష్ణారావు, మోరిశెట్టి సుధీర్ కుమార్, ఎస్.రమేష్‌బాబు, టి.మల్లికార్జునరావు పాల్గొన్నారు.


కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన బల్ల వద్ద రోటరీ ప్రతినిధులు

యువత ఆరోగ్యంగా ఉండేలా!

రూ. 45 లక్షల ఎమ్మెల్యే ఏలూరి సొంత నిధులతో జిమ్‌ల ఏర్పాటు

న్యూస్‌టుడే, మార్టూరు

జిమ్‌లో వ్యాయామం చేస్తున్న యువత

గ్రామీణ యువత శారీరకంగా దృఢంగా ఉండాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సొంత నిధులు రూ. 45 లక్షలతో వ్యాయామశాలలు ఏర్పాటు చేశారు. ఇటీవల కాలంలో యువత చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్నారు. దీన్ని గమనించిన ఎమ్మెల్యే ఇసుకదర్శి క్యాంపు కార్యాలయ ఆవరణలో రెండు వ్యాయామశాల ఏర్పాటు చేశారు. ప్రజల్లో ఫిట్‌నెస్ పెంపొందించాలనే తలంపుతో ఆరుబయట ఆహ్లాదకర పచ్చిక వాతావరణంలో ఓపెన్ జిమ్, 350 మీటర్ల వాకింగ్ ట్రాక్, మూడో అంతస్తుల్లో సెంట్రల్ ఏసీ, ఆధునాతన పరికరాలతో ఇండోర్ జిమ్ ఏర్పాటు చేశారు.

ఆహ్లాదకర వాతావరణంలో.. ముందుగా ప్రాంగణంలో వాకింగ్ చేసిన పిదప వ్యాయామం చేయాలి. ఇందుకు ప్రత్యేకంగా శిక్షకుడికి ప్రతినెల సొంతంగా ఎమ్మెల్యే ఏలూరే జీతం సమకూర్చుతున్నారు. పచ్చిక పరుచుకున్న ఓపెన్ జిమ్‌లో 40-60 మధ్య వయసు వారు, ఇండోర్ జిమ్‌లో యువత వ్యాయామం ఉదయం, సాయంత్రం చేసేందుకు ప్రత్యేక వసతులు కల్పించారు.

ఈ పరికరాలు ఉన్నాయి

క్యాంపు కార్యాలయంలోని మూడో అంతస్తులో అద్దాలతో రూపొందించిన శీతల గదిలో యువత కోసం రూ.35 లక్షల వ్యయంతో కూడుకున్న వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేశారు. మల్టీప్రెస్, కేబుల్ క్రాస్ ఓవర్, లెగ్ ఎక్స్ టెన్షన్ అండ్ క్లార్, లెగ్ ప్రెస్, లాట్‌పుల్ డౌన్ అండ్ రో, డెడ్ లిఫ్ట్‌మౌట్, బార్‌బెల్స్, స్మిత్, ట్రెడ్‌మిల్, ఎయిర్ బైక్, వంటి 30 రకాల యంత్రాలు వ్యాయామశాలలో ఉన్నాయి. అవుట్ డోర్ జిమ్‌లో సైక్లిలింగ్, ట్రిబుల్ ట్విసర్, క్రాస్ వాకర్, లెగ్ ప్రెస్, హారిబల్‌టక్ లెడర్, ఆమ్‌వీల్, ఎయిర్ వాకర్, చెస్ట్‌ప్రెస్ ఫోర్డర్ ప్రెస్ వంటి 8 రకాల యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఇందుకు రూ.5 లక్షల వ్యయాన్ని వెచ్చించారు. శిక్షకుడి పర్యవేక్షణలో ఉదయం, సాయంత్రం షెడ్యూలు మేరకు యువత, మధ్య వయసు వారు వ్యాయామాలను చేపట్టడం ప్రత్యేకతను చాటుతోంది. అంతేకాక ప్రతినెల జిమ్‌కి వచ్చేవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, వారి ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపడం ఇక్కడ ప్రత్యేకం.

అనుసంధాన రోడ్డుకు మోక్షం

ఆరుంబాక (చెరుకుపల్లి గ్రామీ): మండలంలోని బలుసులపాలెం-చెరుకుపల్లి ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి పొదిలివారిపాలెం మీదుగా కామినేనివారిపాలెం అడ్డరోడ్డు వరకు ఉన్న జాతీయ రహదారిని కలిపే తారురోడ్డు వరకు ఉన్న మట్టిరోడ్డుకు మోక్షం లభించింది. దశాబ్దాలుగా తీరని రోడ్డు కలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోంది. బుధవారం మండలంలోని ఆరుంబాక పంచాయతీ పరిధి పొదిలివారిపాలెం వద్ద తెదేపా నేతలు అనగాని శివప్రసాద్, తాతా ఏడుకొండలు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. రూ.1.50 కోట్లతో దాదాపు కి.మీ మేర మట్టి రోడ్డును తారురోడ్డుగా ఏర్పాటు చేయనున్నారు. ఈ మార్గంలోని తుమ్మలపాలెం పంచాయతీ పరిధి పులిగడ్డవారిపాలెంలో 265 మీటర్ల మేరకు సీసీ రహదారి ఏర్పాటు చేస్తారు. ఉపాధి నిధులతో పనులను చేపట్టినట్లు పీఆర్‌ఏఈ శేఖర్ తెలిపారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే దాదాపు 18 గ్రామాలకు మేలు.తలు ఎమ్మార్కేమూర్తి, మల్లాది రామకృష్ణ, పుషడపు కుమారస్వామి, కొనకళ్ల రవికిరణ్, ఈవూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించండి

నగరం: ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువలతో కూడిన విద్య అందుతుందని విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు జొన్నలగడ్డ జయరామ్ శర్మ అన్నారు. ధూళిపూడి శ్రీతడవర్తి బాపయ్య ఉన్నత పాఠశాల పది విద్యార్థులకు బుధవారం ఆయన పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా తెలుగు ఉపాధ్యాయుడిగా సేవలందించి అనంతరం పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందివ్వడం అభినందనీయమన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

భట్టిప్రోలు: గ్రామానికి చెందిన పాలకుర్తి సీతారామయ్య వర్ధంతి పురస్కరించుకొని ఆయన కుమార్తె మానేపల్లి లక్ష్మీసరోజని పదో తరగతి విద్యార్థులకు బుధవారం పరీక్ష సామగ్రి అందజేశారు. తూను గుంట్ల సాయిబాబా, ఆర్యవైశ్య సంఘ మహిళలు పాల్గొన్నారు.

పురపాలక మేనేజర్‌గా పదోన్నతి

బాపట్ల: పురపాలక సంఘం పట్టణ ప్రణాళికా విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రాఘవేంద్రకు పురపాలక మేనేజర్‌గా పదోన్నతి లభించింది. చిలకలూరిపేట పురపాలక మేనేజరుగా నియమితులయ్యారు. పురపాలక కార్యాలయంలో బుధవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో రాఘవేంద్రను పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి, టీపీవో మల్లికార్జునరావు సత్కరించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. డీఈ కృష్ణారెడ్డి, ఆర్వో జబ్బార్, పురపాలక అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డులు పొందిన వారికి సత్కారం

అవార్డు పొందిన వారిని సన్మానిస్తున్న నేతలు, అధికారులు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రవి, కార్యాలయ అటెండర్‌గా పనిచేస్తున్న పురం వెంకటేష్‌లు గణతంత్ర వేడుక పురస్కరించుకొని ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఎంపీపీ దావూరి వెంకటలలితకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, ఎంపీడీవో ఎస్.వి.రమణ వారిని సత్కరించారు. ఏవో జలజ, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా వంతెన నిర్మాణ పనులు

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: బాపట్ల, కర్లపాలెం మండలాలను కలిపే వంతెన నిర్మాణ పనులు కప్పలవారిపాలెం, పేరలి సమీపంలో నల్లమడవాగుపై ముమ్మరంగా జరుగుతున్నాయి. వంతెన 194 మీటర్ల పొడవు, 25 అడుగుల వెడల్పుతో ఏర్పాటు చేస్తున్నారు. నిర్మాణం పూర్తయితే కర్లపాలెం మండలంలోని పేరలి, సమ్మెటవారిపాలెం, పేరలిపాడు, తుమ్మలపల్లి, పెదపులుగువారిపాలెం, నర్రావారిపాలెం, పెదగొల్లపాలెం గ్రామాల వారికి బాపట్ల, సూర్యలంక చేరుకోవటం సులువవుతుంది. ఆయా గ్రామాల వారికి 10 నుంచి 15 కి.మీ దూరం తగ్గనుంది. రూ.14.10 కోట్లతో నిర్మించే ఈ వంతెన 2027 మార్చికి పూర్తవుతుందని పంచాయతీరాజ్ ఏఈఈ (స్పెషల్ ప్రాజెక్టు) శివరామకృష్ణ తెలిపారు.

CHANGE OF NAME

I, **AMBATI SAIBABU** Father of Army No **2615291M** Rank HAV Name: **VENKATESWARARAO AMBATI** presently residing at House No.4-36, Pillalavaripalem Village, Kuchinapudi POST: Tehsil - Nizampatnam, Dist: Bapatla State: Andhra Pradesh, PIN 522262., have changed my Name from **SAIBABU** To **AMBATI SAIBABU** Vide affidavit dt: 27-01-2026 before **AREPALLI MADHUSUDAN RAO,** Advocate & Notary Repalle, Bapatla District AP.

CHANGE OF NAME

I, **AMBATI NANCHARAMMA** Mother of Army No **2615291M** Rank HAV Name: **VENKATESWARARAO AMBATI** presently residing at House No.4-36, Pillalavaripalem Village, Kuchinapudi POST: Tehsil - Nizampatnam, Dist: Bapatla State: Andhra Pradesh, PIN 522262., have changed my Name from **NANCHARAMMA** To **AMBATI NANCHARAMMA** Vide affidavit dt: 27/01/2026 before **AREPALLI MADHUSUDAN RAO,** Advocate & Notary Repalle, Bapatla District AP.

(c) eenadu

చీరాల

•చీరాల •పర్చూరు

వైద్యశాలకు మందులు అందజేత

మందులు అందజేస్తున్న గౌతమ బుద్ధ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు

కారంచేడు, న్యూస్‌టుడే: గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హోమియో కేంద్రానికి గౌతమ బుద్ధ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం హోమియో మందులు అందజేశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో మందులు అందించినట్లు సొసైటీ అధ్యక్షుడు చుండూరు రామయ్య తెలిపారు. దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తులకు ఈ హోమియో మందులు ఎంత గానో ఉపశమనం కలిగిస్తాయని, వృద్ధులు వీటిని సద్విని యోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.

మేదూరి సేవలు వెలకట్టలేనివి

సత్యనారాయణను సన్మానిస్తున్న ఉపాధ్యాయినులు, సిబ్బంది

ఇంకొల్లు, న్యూస్‌టుడే: విద్యా రంగానికి మేదూరి అందించిన సేవలు వెలకట్టలేనివని వక్తలు పేర్కొన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు భారత హేతువాద సంఘ కార్యదర్శి మేదూరి సత్యనారాయణ సేవలకు గుర్తింపుగా బుధవారం స్థానిక బాలికోన్నత పాఠశాల యాజమాన్యం ఆయన్ను సత్కరించింది. ఉపాధ్యాయిని పుష్పావతి మాట్లాడుతూ పాఠశాలలో సైన్స్ ప్రయోగశాల, గ్రంథాలయం, ఫర్నిచర్ ఏర్పాటు చేశారన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ 60 పుస్తకాలు రచించి ప్రజల్లో మూఢనమ్మకాలు తొలగించేందుకు మేదూరి చేసిన కృషి ప్రశంసనీయమన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 915484713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 8919838695 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

? రావూరిపేట నుంచి సర్వోదయ కాలనీకి వెళ్లే దారిలోని మలుపులో చెత్త పేరుకుపోయింది. దుర్వాసన వస్తోంది. **- రాజు, స్థానికుడు** ✔ వెంటనే సిబ్బందిని పంపి బాగుచేయిస్తాం **-బాలిగ సురేంద్ర, పంచాయతీ కార్యదర్శి, వేటపాలెం** –న్యూస్‌టుడే, వేటపాలెం

? పెదగంజాం పంచాయతీ పరిధిలోని కాటంవారిపాలెంలో వీధి దీపాలు వెలగడం లేదు. **-వెంకట్రావు, పెదగంజాం** ✔ పరిశీలించి, రెండు రోజుల్లో వీధి దీపాలకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం **-కె.కృపారావు, ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి, పెదగంజాం** –న్యూస్‌టుడే, పెదగంజాం (చినగంజాం)

విద్యుత్తు దహన వాటిక వాడుకలోకి వచ్చేనా?

కారంచేడు గేటు(చీరాల అర్బన్), న్యూస్‌టుడే

కరోనా సమయంలో అనేక మంది మృత్యువాత పడగా మృతదేహాలను ఖననం చేయడం పెద్ద సవాలుగా మారింది. ఆ సమయంలో మున్సిపల్ ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో లక్ష జనాభా దాటిన పురపాలక సంఘాల్లో విద్యుత్తు దహన వాటికల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. చీరాల పట్టణంలోని జయంతిపేటలో నిర్మించగా ఇది నేటికీ ఉపయోగంలోకి రాలేదు. దీంతో ఉన్న స్థలంలో శవాలకు అంత్యక్రియలు

వాడుకలోకి రాని విద్యుత్తు దహనవాటిక

చేయాల్సిన దుర్భర పరిస్థితి నెలకొందని బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రూ.1.70 కోట్లతో నిర్మాణం.. కారంచేడు గేటు సమయంలో ఉన్న హిందూ శ్మశాన వాటికలో విద్యుత్తు దహనవాటికకు అవసరమైన భవన నిర్మాణంతో పాటు ఇతర పనులను మున్సిపల్ శాఖ రూ. 1.30 కోట్లతో పూర్తిచేసింది. రూ.40 లక్షలతో విద్యుత్తు దహన వాటికకు అవసరమైన పరికరాల ఏర్పాటు ప్రక్రియ ఇటీవల పూర్తయింది. ఇంకా భవనంలో విద్యుత్తు పనులు, నీటి సంపు నిర్మించాల్సి ఉందని ఏఈ రవికుమార్ తెలిపారు. అధికారులు దీన్ని త్వరగా పూర్తి చేసి వాడుకలోకి తీసుకొస్తే మృతదేహాల దహనానికి ఇబ్బందులు ఉండవనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు రూ.90 లక్షలు మంజూరు

ఫిల్టర్ బెడ్ మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

పర్చూరు, న్యూస్‌టుడే: మండల పరిధి అన్నంభొట్లవారిపాలెంలో మరమ్మతులకు గురైన నెదర్లాండ్స్ ఎయిడెడ్ నీటి పథకం ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు రూ. 90 లక్షలు మంజూరయ్యాయి. ఈ నెల 14న ఫిల్టర్ బెడ్లు మరమ్మతులకు గురికావడంతో మండలంలోని పలు గ్రామాలకు తాగునీరు అందని పరిస్థితిపై ఈనాడు దినపత్రికలో 'గ్రామాలకు తాగునీరు అందేనా...?' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంచినీటి పథకంలోని మూడు ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు డీఎంఎఫ్ కింద రూ. 30 లక్షలు, జడ్పీ ప్రత్యేక నిధుల కింద రూ. 60 లక్షలు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సతీష్‌చంద్ర బుధవారం తెలిపారు. మరమ్మతులు కొనసాగుతున్నాయి. ఫిల్టర్ బెడ్ల మరమ్మతులు జరుగుతుండటంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వ్యర్థం.. అనర్థం

చీరాల మండలం దేవాంగపురి పంచాయతీ నుంచి అక్కాయపాలెం, జాతీయ రహదారికి వెళ్లే ప్రధాన రహదారి కుందేరు సమీపంలో రోడ్డుకు ఇరువైపులా చెత్త, ప్లాస్టిక్, ఖాళీ కొబ్బరి బొండాల వ్యర్థాలతో నిండిపోయింది. సమీపంలోని గ్రామాల నుంచి సేకరించిన చెత్తను పంచాయతీ సిబ్బంది ఇక్కడే వేస్తున్నారు. మరోవైపు కొబ్బరి బొండాల వ్యాపారులు ఖాళీ బొండాలను కూడా ఇక్కడే పారవేయడంతో రహదారి వెంట అపరిశుభ్రమైన వాతావరణం నెలకొనడంతో పాటు దుర్వాసన వెదజల్లుతోంది. రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పేరాల**

విభాగినులు మరిన్ని ఏర్పాటు చేయరూ

ఇంకొల్లు పాతచెన్నై రహదారిలో రోటరీ ప్రతినిధులు, రోటరీ క్లబ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన విభాగినులు ట్రాఫిక్ నియంత్రణకు ఉపకరిస్తున్నాయని, వీటిని మరిన్ని పెంచాలని గ్రామస్థులు కోరుతున్నారు. స్తూపం కూడలిలోని రోటరీ పోలీసు ఔట్ పోస్టు దగ్గర ఆరింటిని ఏర్పాటు చేశారు. దీంతో పర్చూరు, బస్‌స్టేషన్, ఒంగోలు, ముప్పవరం వైపు వెళ్లే ప్రయాణికులు ఎవరిదారిన వారు వెళుతున్నారు. గతంలో వాహనదారులు అడ్డదిడ్డంగా ప్రయాణిస్తూ ప్రమాదాల బారినపడేవారు. ప్రస్తుతం పోలీసులకు నియంత్రణ సులభంగా ఉంది. ఇదేవిధంగా జెండా చెట్టు సెంటరు, సినిమాహాళ్ల కూడలి, రామమందిరం, మసీదు సెంటర్లలోనూ వీటిని ఏర్పాటు చేస్తే వాహనదారులకు మరింత సౌలభ్యంగా ఉంటుంది. రోటరీ క్లబ్ ప్రతినిధులు, దాతలు విభాగినుల ఏర్పాటుకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, ఇంకొల్లు**

పిచ్చిమొక్కలతో ఇబ్బందులు

విద్యుత్తు నియంత్రికకు పిచ్చిమొక్కలు ఎగబాకి ప్రమాదకరంగా మారింది. మండల పరిధి అడుసుమల్లి నుంచి చెరుకూరు వెళ్లే మార్గంలో మలుపు పక్కనే ఉన్న ఈ నియంత్రిక చుట్టూ ఇవి పెరిగి తీగలను తాకుతున్నాయని, విద్యుదాఘాతం సంభవించి గృహోపకరణాలు పాడయ్యే ప్రమాదం ఉందని మహిళలు వాపోతున్నారు. వీటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, అడుసుమల్లి (పర్చూరు)**

మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రవికుమార్

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించండి

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: పర్చూరు, కారంచేడు, మార్టూరు మండల వెలుగు కార్యాలయాల్లో బుధవారం ఈ-నారీపై స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. పర్చూరులో జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం, మహిళల జీవనోపాధుల కల్పన, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఈ-నారీ సభ్యులపై ఉందన్నారు. ప్రతి 10 సంఘాలకు అనుబంధంగా సభ్యులు పనిచేయాలన్నారు. ఏపీఎంలు కె.రామకృష్ణ, టి. మోహనరావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

సిబ్బందితో సమీక్షిస్తున్న ఆర్డీవో గ్లోరియా

మార్టూరు, న్యూస్‌టుడే: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆర్డీవో పి.గ్లోరియా మండలంలోని రెవెన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ క్లినిక్, ఐవీఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. తహసీల్దారు ప్రశాంతి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న శారద

మార్టూరు, న్యూస్‌టుడే: వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఉద్దేశమని సీఏజీ సభ్యురాలు బి.శారద అన్నారు. బుధవారం మార్టూరులో టెలికాం వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడమే టెలికాం నియంత్రణ ప్రాధికార సంస్థ లక్ష్యమన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. జేటీవో సురేంద్ర, స్థానికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినికి సత్కారం

వేటపాలెం: జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న బత్తుల నీలిమ 'ప్రకృతి వనరులతో సుస్థిర అభివృద్ధి' అనే అంశంపై తయారు చేసిన ప్రాజెక్ట్ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విషయం తెలిసిందే. వీటితో పాటు సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు కూడా ఎంపికై అక్కడ నిర్వహించిన ప్రదర్శనలో ప్రాజెక్ట్ అందర్నీ ఆకట్టుకుంది. బుధవారం పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఆమెను సత్కరించారు.

తహసీల్దారుకు అభినందనలు

చినగంజాం, న్యూస్‌టుడే: కలెక్టర్ వినోద్‌కుమార్ నుంచి ఉత్తమ తహసీల్దారుగా ఎంపికై ప్రశంసాపత్రాన్ని అందుకున్న కె.ప్రభాకరరావును పలు ప్రజా సంఘాలు, పార్టీలకు చెందిన నాయకులు, రెవెన్యూ శాఖ సిబ్బంది బుధవారం రెవెన్యూ కార్యాలయంలో కలిసి సత్కరించి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర కార్యదర్శి పి.ఆంజనేయప్రసాద్, బహుజన సమాజ్‌వాద్ పార్టీ, జైభీమ్ భారత్ పార్టీ, అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతికి తోడ్పడాలి

మంత్రి ఫరూక్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న అబ్దుల్‌రజాక్

మార్టూరు, న్యూస్‌టుడే: ముస్లింల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని కోరుతూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వినతితో కూడిన లేఖను రాష్ట్ర ముస్లిం మైనార్టీ శాఖ మంత్రి ఎండీ ఫరూక్‌కు అందజేసినట్లు తెదేపా ముస్లిం మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అబ్దుల్ రజాక్ తెలిపారు. బుధవారం మంత్రి కార్యాలయంలో కలిసి మార్టూరు ప్రాంతంలో ముస్లింల అకాడమీ ఏర్పాటు చేయాలని, మైనార్టీల కోసం ప్రత్యేక గ్రంథాలయం నెలకొల్పి కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరామన్నారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

పగలే వెలుగులు



పుల్లరిపాలెం పంచాయతీ సాయి కాలనీలో 12 వరకు విద్యుత్తు స్తంభాలున్నాయి. వీటిలో రెండింటికి అమర్చిన వీధి దీపాలు రెండు వారాలుగా పగలు రాత్రి వెలుగుతూనే ఉన్నాయి. దీనిపై పంచాయతీ సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు వాపోతున్నారు. సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. **–న్యూస్‌టుడే, పందిళ్లపల్లి (వేటపాలెం)**

అక్కడ వేగం తగ్గకపోతే.. జారి పడతారు!

మలుపులో రహదారిపైకి చేరిన కంకరరాళ్లు

నాలుగు గ్రామాలను కలిపే కూడలి అది. అక్కడ ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన గాయపడక తప్పని పరిస్థితి. కారంచేడు నుంచి మండల పరిధిలోని దగ్గుబాడు, స్వర్ణ, కేశవరప్పాడు, ఇంకొల్లు మండలంలోని వంకాయలపాడు గ్రామాలను కలిపే కూడలిలో భారీగా కంకరరాళ్లు కుప్పగా వేశారు. ఇక్కడ పొలాల్లో నిర్మాణాలు చేపడుతున్న కొందరు వ్యక్తులు వీటిని రోడ్డుకు పక్కనే ఉంచడంతో జారి రహదారిపైకి వచ్చాయి. రాత్రి సమయంలో విద్యుత్తు దీపాలు లేకపోగా మూలమలుపు కావడం ఒక కారణమైతే కేశవరప్పాడు నుంచి వచ్చే మార్గంలో ఈ దారి ఒకవైపు గుంతలమయంగా మారింది. ఈ మార్గంలో వెళ్లే వాహనదారులు ఆ రాళ్లపైనే ప్రయాణిస్తూ జారిపడుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. ఈ విషయంపై ఆర్అండ్‌బీ ఏఈ శ్రీకాంత్‌ను వివరణ కోరగా కంకరరాళ్లు రోడ్డుపైకి చేరాయని, వెంటనే తొలగించాలని నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులకు సూచించామని చెప్పారు. లేని పక్షంలో ఆ ప్రాంతాన్ని పరిశీలించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. **– న్యూస్‌టుడే, కారంచేడు**

తరగతి గదికి తాళం.. ఎలా చదవగలం

మూసి ఉన్న తరగతి గది

పర్చూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 1 నుంచి 9వ తరగతి వరకు తరగతులు జరుగుతున్నాయి. గతేడాది ఈ పాఠశాలలో మహిళలకు కుట్టు శిక్షణ నిమిత్తం ఓ గదిని కేటాయించగా ఆ శిక్షణ ముగిసి నెలలు గడుస్తున్నా అందులోని కుట్టు మిషన్లను ఇంకా తరలించలేదు. దీంతో మొత్తం ఎనిమిది గదులు ఉన్న ఈ పాఠశాలలో 7 గదుల్లోనే తరగతులు జరుగుతుండగా 3, 5 తరగతుల విద్యార్థులకు ఒకే తరగతి గదిలో పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. ఇటీవల పాఠశాలకు వచ్చిన జిల్లా విద్యాశాఖాధికారి డి.శ్రీనివాస్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లగా వెంటనే ఖాళీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించినా వారు పట్టించుకోలేదు. పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదులు ప్రారంభించకపోవడం, ఉన్న గది ఖాళీగా లేకపోవడంతో విద్యార్థులకు తిప్పలు తప్పటం లేదు. ఈ విషయంపై ఎంఈవో-2 వెంకట్రామయ్యను వివరణ కోరగా మండల ప్రజా పరిషత్తు అధికారులతో చర్చించి తరగతి గదిని ఖాళీ చేయించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. **– న్యూస్‌టుడే, పర్చూరు**

వంతెన.. ఇంతేనా?

చీరాల మండలం బుర్లవారిపాలెంలోని ఈపూరుపాలెం స్ట్రయిట్ కట్ కాలువపై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. దశాబ్దాల క్రితం దీన్ని నిర్మించారు. ఈ వంతెనకు అనుసంధానంగానే గ్రామం నుంచి పిట్టువారిపాలెం, గవినివారిపాలెం తదితర గ్రామాలకు రాకపోకలు సాగుతుంటాయి. వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు దెబ్బతినడంతో పాటు ఇటీవల కురిసిన భారీవర్షాలకు వంతెన చుట్టుపక్కల భారీగా ఇసుక కోతకు గురై, వారధి దెబ్బ తింది. ఇదే క్రమంలో వంతెనకు రెండు వైపులా వేసిన రోడ్లు పూర్తిగా దెబ్బతిని, వాహన రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ముఖ్యంగా రక్షణ గోడలు లేక రాత్రి వేళ ఇటుగా ప్రయాణించాలంటే వాహనచోదకులు జంకాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి వంతెనకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, పేరాల**

యువత ఆరోగ్యంగా ఉండేలా!

ఎమ్మెల్యే ఏలూరి సొంత నిధులు రూ.45 లక్షలతో జిమ్‌ల ఏర్పాటు

జిమ్‌లో వ్యాయామం చేస్తున్న యువత

న్యూస్‌టుడే, మార్టూరు

గ్రామీణ యువత శారీరకంగా దృఢంగా ఉండాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సొంత నిధులు రూ. 45 లక్షలతో వ్యాయామశాలలు ఏర్పాటు చేశారు. ఇటీవల కాలంలో యువత చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్నారు. దీన్ని గమనించిన ఎమ్మెల్యే ఇసుకదర్శి క్యాంపు కార్యాలయ ఆవరణలో రెండు వ్యాయామశాల ఏర్పాటు చేశారు. ఆరుబయట ఆహ్లాదకర పచ్చిక వాతావరణంలో ఓపెన్ జిమ్, 350 మీటర్ల వాకింగ్ ట్రాక్, మూడో అంతస్తుల్లో సెంట్రల్ ఏసీ, ఆధునాతన పరికరాలతో ఇండోర్ జిమ్ ఏర్పాటు చేశారు.

ఆహ్లాదకర వాతావరణంలో.. ముందుగా ప్రాంగణంలో వాకింగ్ చేసిన పిదప వ్యాయామం చేయాలి. ఇందుకు ప్రత్యేకంగా శిక్షకుడికి ప్రతినెల సొంతంగా ఎమ్మెల్యే ఏలూరే జీతం సమకూర్చుతున్నారు. పచ్చిక పరుచుకున్న ఓపెన్ జిమ్‌లో 40-60 మధ్య వయసు వారు, ఇండోర్ జిమ్‌లో యువత వ్యాయామం ఉదయం, సాయంత్రం చేసేందుకు ప్రత్యేక వసతులు కల్పించారు. స్థానికులు రోజూ వచ్చి వ్యాయామాలు చేసుకుంటున్నారు.

ఈ పరికరాలు ఉన్నాయి

క్యాంపు కార్యాలయంలోని మూడో అంతస్తులో అద్దాలతో రూపొందించిన శీతల గదిలో యువత కోసం రూ.35 లక్షల వ్యయంతో కూడుకున్న వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేశారు. మల్టీప్రెస్, కేబుల్ క్రాస్ ఓవర్, లెగ్ ఎక్స్ టెన్షన్ అండ్ కర్ల్, లెగ్ ప్రెస్, లాట్‌పుల్ డౌన్ అండ్ రో, డెడ్ లిఫ్ట్‌మౌట్, బార్‌బెల్స్, స్మిత్, ట్రెడ్‌మిల్, ఎయిర్ బైక్, వంటి 30 రకాల యంత్రాలు వ్యాయామశాలలో ఉన్నాయి. అవుట్ డోర్ జిమ్‌లో సైక్లింగ్, ట్రిబుల్ ట్రైసర్, క్రాస్ వాకర్, లెగ్ ప్రెస్, హారిబల్‌టక్ లేడర్, ఆమ్‌వీల్, ఎయిర్ వాకర్, చెస్ట్‌ప్రెస్ ఫోర్డర్ ప్రెస్ వంటి 8 రకాల యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఇందుకు రూ.5 లక్షల వ్యయాన్ని వెచ్చించారు. శిక్షకుడి పర్యవేక్షణలో ఉదయం, సాయంత్రం షెడ్యూలు మేరకు యువత, మధ్య వయసు వారు వ్యాయామాలను చేపట్టడం ప్రత్యేకతను చాటుతోంది. అంతేకాక ప్రతినెల జిమ్‌కి వచ్చేవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, వారి ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపడం ఇక్కడ ప్రత్యేకం.

నాగండ్ల బాధితులకు పరామర్శ

ఇంకొల్లు, న్యూస్‌టుడే: నాగండ్లలో బలహీన వర్గాలపై జరిగిన దాడిని వైకాపా నాయకులు ఖండించారు. బుధవారం పర్చూరు నియోజకవర్గ నాయకులు నాగండ్లలో పర్యటించి బాధితులకు సంఘీభావం తెలిపారు. నియోజకవర్గ బాధ్యుడు గాదె మధుసూదనరెడ్డి మాట్లాడుతూ బలహీన వర్గాలపై తెదేపా నాయకులు దాడి చేయటం హేయమైన చర్య అని అన్నారు. దాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వృద్ధుడి అనుమానాస్పద మృతి

వాడరేవు(చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: సముద్ర తీరం వద్ద వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చీరాల మండలం వాడరేవులో బుధవారం వెలుగు చూసింది. ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాలు మేరకు.. రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గ్రంధి గణపతిరావు (70) చీరాల ఎంజీసీ మార్కెట్‌లో గుమస్తాగా పని చేసి ప్రస్తుతం ఇంట్లో ఉంటున్నారు. అతడు కొంత కాలంగా మోకాళ్ల సమస్యతో బాధపడుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లారు. తిరిగి ఇంటికి రాలేదు. బుధవారం ఉదయం గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం తీరం వెంట లభ్యమైంది. పోలీసుల విచారణలో అది గణపతిరావుదని తెలిసింది. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

బాపట్లటౌన్, బాపట్ల వెస్ట్: న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని న్యాయవాది ఆంజనేయులు అన్నారు. మండలంలోని స్టూవర్టుపురంలో బుధవారం మండల న్యాయసేవ సాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, మత్తు పదార్థాలతో నష్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు బాల్యంలో వివాహాలు చేయటం వల్ల వారు శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. కార్యక్రమంలో న్యాయవాది కిరణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించండి

నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువలతో కూడిన విద్య అందుతుందని విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు జొన్నలగడ్డ జయరామ్ శర్మ అన్నారు. ధూళిపూడి శ్రీతడవర్తి బాపయ్య ఉన్నత పాఠశాల పది విద్యార్థులకు బుధవారం ఆయన పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా తెలుగు ఉపాధ్యాయుడిగా సేవలందించి అనంతరం పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందివ్వడం అభినందనీయమన్నారు.

ఉప్పు నిల్వలు.. రాకపోకలకు అవస్థలు

చినగంజాం మండలం కొత్తపాలెం గ్రామంలో సిమెంటు రోడ్డు పక్కన కొందరు ఉప్పు నిల్వలు పోశారు. గ్రామ ముఖద్వారం వద్ద రోడ్డు పక్కన వీటిని నిల్వ చేయడం వల్ల వర్షాలు కురిసిన సమయంలో అవి తడిచి భూగర్భ జలాలకు ఇబ్బందులు వస్తాయని పలువురు అంటున్నారు. ఉప్పు నీరు తాగినా, ఉపయోగించినా పలు రకాల చర్మ సంబంధ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వాపోతున్నారు. గ్రామానికి కాస్త దూరంగా పోసుకుంటే ఇబ్బంది ఉండదని అంటున్నారు. రోడ్డు వెంట ఉప్పు నిల్వ కుప్పలు పోయడం వల్ల ముఖ్యంగా రాత్రుళ్లు రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు పరిశీలించి ఉప్పు నిల్వలు గ్రామంలోని రోడ్డు వెంట పోయకుండా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. **–న్యూస్‌టుడే, చినగంజాం**

ఓటు హక్కు ప్రాధాన్యం వివరించి.. విజేతలుగా నిలిచి

సత్తా చాటిన గ్రామీణ విద్యార్థినులు

న్యూస్‌టుడే, పర్చూరు

ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఎన్నికల సంఘం ఏర్పాటు వంటి అంశాలపై ఈ విద్యార్థులు తమదైన శైలిలో వివరించి విజేతలుగా నిలిచారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ఈ ఏడాది విద్యార్థులను ఈ వేడుకల్లో భాగస్వాములను చేశారు. నియోజకవర్గ కేంద్రాల్లో విద్యార్థులకు 'నా భారతదేశం- నా ఓటు' అనే అంశంపై వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పర్చూరు మండలంలోని ఉప్పుటూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జిల్లాలో జరిగిన వ్యాసరచన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించగా ఇద్దరు విద్యార్థినులు ఆయా పోటీల్లో ప్రథమ స్థానాలు కైవసం చేసుకున్నారు.

జిల్లాలో ద్వితీయ స్థానం సాధించా..



ఓటర్ల దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నా. ఓటు హక్కు వల్ల కలిగే ప్రయోజనాలు, ఎన్నికల సంఘం విధానాలు, అధికారాలను వివరిస్తూ వ్యాసం రాశాను. జిల్లాలో ద్వితీయస్థానం సాధించాను. ఉపాధ్యాయుల సహకారంతోనే ఈ విజయాన్ని సాధించాను.

-కందుల నిషి, 9వ తరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, ఉప్పుటూరు

18 ఏళ్లు నిండిన వారు అర్హులు..



మండల స్థాయిలో జరిగిన వక్తృత్వ పోటీలో పాల్గొన్నా. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్యంలో గుర్తింపు లభిస్తుందని తెలిపాను. నూతన ఓటర్ల నమోదుపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించటంతో మండల స్థాయిలో ప్రథమ బహుమతి దక్కింది.

- షేక్ షఫియా, ఆరో తరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, ఉప్పుటూరు

ప్రథమ స్థానంలో నిలిచా..



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని మండల స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీల్లో వ్యాసం రాశాను. దేశవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సంఘం విధులు, రాజ్యాంగ సూత్రాలను తెలిపేలా వివరించారు. మండలస్థాయి పోటీల్లో వ్యాసరచన విభాగంలో ప్రథమ బహుమతి లభించింది.

- పఠాన్ సుహానా, 8వ తరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, పర్చూరు

సేవతో సంతృప్తి

బాపట్ల, న్యూస్‌టుడే: సేవతో మానసిక సంతృప్తి లభిస్తుందని రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు, విశ్రాంత శాస్త్రవేత్త రావూరి వీరరాఘవయ్య అన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో సిమెంటు బల్లలను బుధవారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌కు వచ్చే వారు, వాహనాల డ్రైవర్లు కూర్చోవటానికి బల్లలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ఎస్టీ కాలనీలో కరెంటు దీపాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నిరుపేదల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రోటరీ క్లబ్ కృషి చేస్తుందన్నారు. రోటరీ క్లబ్ కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, ప్రతినిధులు ఏలూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

మకరందం

makarandam@eenadu.in



గురువారం శిరిడీ సాయి భక్తులకు విశేషమైన రోజు. అర్చన, హారతి, అన్నదానాలతో ప్రతి గురువారం బాబా మందిరాలు కళకళలాడతాయి. మరణం శరీరానికే కానీ ఆత్మకు కాదని సద్గురుసాయి నిరూపించినట్లయ్యింది. భౌతికంగా తాను ఈ లోకాన్ని వీడినా.. నిరంతరం భక్తులపై తన అనుగ్రహాన్ని వర్షిస్తూనే ఉంటానని అభయమిచ్చారు సాయి. ఎందరెందరో భక్తులు తమకు బాబా దర్శనమైందని, ఆ సాయినాథుడు ప్రశాంత చిత్తాన్ని ప్రసాదించాడని చెబుతుంటారు.

కర్మ, భక్తి, జ్ఞాన యోగాల సమన్వయం సద్గురు సాయినాథుడు. నిరాడంబరత, మానవీయత, శ్రద్ధ, సహనాలు పరమ ఆదర్శాలని ఆచరించి చూపిన ఆధ్యాత్మిక పురుషుడు. 'దైవం మానుష రూపేణ..' అని అశేష భక్తజనుల ఆరాధనలు అందుకున్న మహనీయుడు. మతాలకు అతీతమైన వారి బోధనలు ఎప్పటికీ అనుసరణీయమే. శిరిడీలో భౌతికంగా దాదాపు అరవై ఏళ్ల తన మాహాత్మ్యాన్ని ప్రదర్శించిన బాబా 1918లో తనువు చాలించారు. మృత్యువు మహోన్నతం, పర్వదినంతో సమానమని నిరూపించారాయన. వారు ఈ లోకాన్ని విడిచిన రోజును సమాధి మహోత్సవంగా జరపడం ఆనవాయితీ.

అజ్ఞానమే పెద్ద జబ్బు..

శిరిడీ సాయి ప్రబోధాలు పారలౌకిక జీవితానికే కాదు, లౌకిక జీవనానికి కూడా మార్గదర్శకాలు. 'జీవితం దుఃఖమయం కావటానికి అజ్ఞానమే కారణం, జ్ఞానం కొరవడటం పెద్ద జబ్బు'- అనేవారు. 'వ్యాధి శరీరాన్నే బాధపెడుతుంది. అజ్ఞానం జీవితాన్నే నాశనం చేస్తుంది' అని హెచ్చరించేవారు. అందుకే వ్యాధులు తగ్గించమని అడిగే భక్తులను ప్రోత్సహించకపోయేవారు. బాధలను ధైర్యంగా ఓర్చుకోవడం అలవాటు చేసుకోవాలనేవారు. ఒకరోజు విజయానందస్వామి అనే సాధువు తమిళనాడు నుంచి మానససరోవరానికి వెళ్తూ బాబా దర్శనార్థమై శిరిడీ వచ్చారు. అతను కుటుంబం గురించే ఆలోచించటం చూసి 'ఇంటిపై ఇంత మమకారముంటే ఎలా సన్యసించావు? వసతి గృహంలో ద్వారాలు గట్టిగా బిగించు. ఓర్పుతో, జాగ్రత్తగా నిరీక్షించు. దొంగలు సర్వం దోచుకుపోతారు. ధనం, శరీరం అశాశ్వతాలని గుర్తుంచుకో. సుఖాపేక్షను వదిలిపెట్టు. భాగవతం శ్రద్ధగా పారాయణం చేయి. సత్ఫలితాలను పొందుతావు' అని ఉపదేశించారు. ఆ ఉపదేశాలను పాటించి ఆధ్యాత్మిక సాధనలను కొనసాగించిన సాధువు.. మూడురోజుల్లో బాబా చెంతనే ప్రాణాలు విడిచారు. విజయానందతో బాబా చెప్పిన వసతిగృహం మరేదో కాదు, నశించిపోయే ఈ శరీరమే! యమదూతలే దొంగలు. ఆయన మూయమన్న ద్వారాలు ఇంద్రియాలు. భాగవత పారాయణం ద్వారా భగవంతునిపై మనసు నిలిపి, శరీరాన్ని విడవమని నర్మగర్భంగా చెప్పారు సాయిబాబా. ఆయా సందర్భాల్లో భగవద్గీత, రామాయణ, భారత, భాగవతాలను ప్రబోధించేవారు.

దైవం.. మానుష రూపంలో!

వాటిని అర్పిస్తేనే ఆత్మజ్ఞానం..

ఒక శ్రీమంతుడు శిరిడీ వచ్చి ఆత్మజ్ఞానం ప్రబోధించమని అడిగాడు. సాయి అతనితో మాట్లాడుతూనే.. అప్పుగా 5 రూపాయలు తీసుకురమ్మని తన సేవకుడిని ఊళ్లోకి పంపారు. అతడొచ్చి అప్పు లభించలేదని చెప్పాడు. ఆ తతంగమంతా చూసి కూడా శ్రీమంతుడు స్పందించలేదు, తన వద్దనున్న ధనాన్ని బయటకు తీయలేదు. పైగా 'బాబా! నేను వెళ్లాలి. దయచేసి జ్ఞానభిక్షను ప్రసాదించండి' అని తొందర పెట్టసాగాడు. బదులుగా సాయి- 'నేను బోధిస్తూనే ఉన్నాను. కానీ నువ్వు అర్థం చేసుకోవడం లేదు. ఆత్మజ్ఞానం పొందాలంటే పంచప్రాణాలు, జ్ఞానేంద్రియాలు, మనసు, బుద్ధి, అహంకారం- వీటన్నింటినీ భగవంతుడికి అర్పించాలి. అదెంతో కష్టం. నీ వద్ద నేను చెప్పిన దాని కంటే యాభై రెట్ల పైకం ఉంది. కానీ నేను ఫకీరుని కనుక.. నీకు అప్పుగా ఇవ్వబుద్ధి కాలేదు. డబ్బే నీకు సర్వస్వం. దానిపై మోహం నశిస్తే గానీ జ్ఞానం కలగదు' అని వివరించారు. 'అశాశ్వతమైన ధనాన్ని ఇంకొకరికి ఇవ్వటానికే అర్హత ఉందో లేదో చూస్తారే! మరి శాశ్వతమైన ఆత్మజ్ఞానం ప్రసాదించాలంటే ఎదుటివారికి అర్హత ఉందో లేదో ఆలోచించకూడదా?' అని ఎదురుప్రశ్న వేశారు.

కోరికలు తీరాకే..

భక్తుడు ప్రాథమిక దశలో భగవంతుణ్ణి ధర్మబద్ధమైన ప్రాపంచిక కోర్కెల్ని కోరటంలో తప్పులేదనేవారు సాయిబాబా. శిరిడీకి వచ్చిన ఓ గృహస్థ భక్తుడు కష్టాలు ఏకరువు పెడుతూ, ఆ బాధల నుంచి తనను బయటపడేయమని ప్రార్థించాడు. అక్కడే ఉన్న సాయి సేవకుడు బాబాని అలాంటి కోర్కెలు కోరవద్దని సూచించాడు. అప్పుడు బాబా 'అలా అనకు. నా వద్దకు మొదట అందరూ కోరికలతోనే వస్తారు. కష్టాలు తీరి జీవితంలో ఓ స్థాయికి వచ్చాక.. నన్ను అనుసరిస్తారు' అన్నారు. ఆ భక్తుడి కష్టాలు త్వరలోనే తీరతాయని అభయమిచ్చారు. ప్రాపంచిక జీవితంలో సంతృప్తి చెందాక, ఆధ్యాత్మిక సాధన వైపు మరలాలని అన్యాపదేశంగా ఉపదేశించారు.

స్వధర్మాచరణ.. సద్గురు సేవ

పుస్తకాలు చదివినంతలో లాభం లేదని, ఆ జ్ఞానాన్ని జీవితానికి అన్వయించుకుని ఆచరించినప్పుడే సార్థకత చేకూరుతుందని సాయి తరచూ చెబుతుండేవారు. అలాగే 'స్వధర్మాన్ని విడిచిపెట్టిన వారి ఆధ్యాత్మిక సాధనలు ఫలించవు' అనేవారు. తన వద్దకు వచ్చిన ఓ గృహస్థ భక్తుడితో 'కేవలం గ్రంథ పాండిత్యం వ్యర్థం. స్వధర్మాన్ని ఆచరిస్తూ, గురువుపై విశ్వాసంతో, ఆయన బోధనల్ని అనుసరించినప్పుడే ఆధ్యాత్మిక పురోగతి' అన్నారు. గురుకటాక్షం, అనుభవజ్ఞానం కలిగినవారే ఆ మార్గంలో సాగగలరని ఉద్ఘాటించారు.

అమిత ఆకర్షణ శక్తి..

శిరిడీసాయి తన హృదయలాలిత్యంతో, అవ్యాజమైన ప్రేమతో, అంతులేని కారుణ్యంతో ఆబాలగోపాలాన్నీ అక్కున చేర్చుకున్నారు. ఓ సందర్భంలో బాధాతప్తుడైన భక్తుడితో 'నా దృష్టి ఎవరి మీద పడుతుందో.. వారు ఎక్కడున్నా సరే.. పిచ్చుక కాలికి దారం కట్టి లాక్కున్నట్టుగా నా వద్దకు చేర్చుకుంటాను. కాపాడమంటూ చేతులు చాపితే.. రాత్రింబవళ్లు మీ చెంతనే ఉంటాను. మీ హృదయమే నా నివాసస్థలం' అన్నారు. నిర్మలమైన మనసు, ఆడంబరాలు లేకపోవడం ఆధ్యాత్మిక జీవనానికి అత్యంత ఆవశ్యకమని తెలియజెప్పేవారాయన. అలాగే సహనం, వినయం, ప్రేమ కలిగినవారే లౌకికంగానైనా, పారలౌకికంగా నైనా పురోగతిని సాధించగలరని హితవు పలికేవారు సాయిబాబా.

– బి.సైదులు

గద్దకు నమస్కరించిన సాధువు!

ఒక గద్ద ముక్కున చేపను కరచుకొని ఎగిరిపోతోంది. అది చూసిన అనేక కాకులు గద్ద వెంటబడి అరుస్తూ, ముక్కులతో పొడుస్తూ.. చేపను లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అది చెట్టు చుట్టూ తిరుగుతూనే ఉంది. కాకులు దాన్ని తరుముతూనే ఉన్నాయి. ఆ బాధ పడలేక విసిగిపోయిన గద్ద ముక్కున ఉన్న చేపను నేల మీదికి జారవిడిచింది. అది చూసిన మరో గద్ద వెంటనే ఆ చేపను అందుకుని వాయువేగంతో చెట్టుకొమ్మపై చేరింది. అందాకా మొదటి గద్దను వెంబడించిన కాకులు ఇప్పుడు రెండో గద్దను వెంటాడాయి. ఇక మొదటి గద్ద ఏ భయమూ, బాధా, అలజడీ, ఆందోళనా లేకుండా నిశ్చింతగా కొమ్మ మీద వాలి, శాంతంగా చూస్తోంది. ఆ చెట్టు కిందే ఉండి.. ఈ తతంగమంతా చూస్తున్న సాధువు చిరునవ్వు చిందించాడు. 'ఇప్పుడు నీ ముఖంలో ఎంత ప్రశాంతత పక్షిరాజా! నువ్వే నా గురువు. ఐహిక విషయాల పట్ల వ్యామోహం అనే భారాన్ని విడిచిపెట్టనంత వరకూ మనిషికి శాంతి, సౌఖ్యం ఉండదు. సంసార బాధల నుంచి విముక్తి లభించదు. ఆందోళనే తప్ప ఆనందం అనుభూతికి రాదు- అని బోధించావు. ఇంతకంటే తత్వజ్ఞానం ఇంకేముంటుంది?!' అంటూ ఖగరాజుకు చేతులెత్తి నమస్కరించాడు.

యుద్ధం ఎవరితో?

అనునిత్యం అనేక విషయాల గురించి మనం యుద్ధం చేస్తుంటాం. భక్తుడైన పౌలు చెప్పినట్లు.. జీవితాన్ని పాడుచేసే వ్యతిరేక శక్తులతోనే పోరాడాలి. మన శత్రువైన సాతానుతో చేసే యుద్ధంలో ఆయుధాలు కనిపించవు. మనల్ని కాపాడేందుకు ఏసుక్రీస్తు మానవరూపంలో జన్మించాడు. కంటికి కనిపించని ఆయుధాలతో పోరాడాడు. మనం కూడా ఆ స్ఫూర్తిని పొందాలి. మానవత్వం మరచి రాక్షస కృత్యాలు సాగిస్తున్న వారిపై పోరాటం సాగించాలి. ఏసును విశ్వసించినప్పుడు మన శక్తియుక్తులకు తోడు ఆయన అనుగ్రహం లభిస్తుంది. అలా దేవుడు కరుణించిన కొన్ని ఉదంతాలు...

జెరుబ్బాబెల్ అనే భక్తుడికి పర్వతం అడ్డు వచ్చింది. అప్పుడతడు దేవుని సహాయం కోరగా.. ఆ పెద్ద పర్వతం కాస్తా చదునుభూమిగా మారిపోయింది. (జెకర్యా 4:7) జెరుబ్బాబెలును అడ్డగించేందుకు వచ్చిన శత్రువులు పర్వతం లేకపోవడం చూసి ఆశ్చర్యపోయారు. దైవశక్తి తోడైనప్పుడు అనుకున్నవి నెరవేరతాయి. కాబట్టి ఆందోళనకు గురైనప్పుడు ఏసును ప్రార్థించాలి.

గిద్యోను అనే భక్తుడు రాజుగా ఉన్నప్పుడు.. సైన్యాన్ని వెంటబెట్టుకుని యుద్ధభూమికి వెళ్లాడు. ఎదురుగా ఉన్న మహాసైన్యాన్ని చూసేసరికి తమ సేన చిన్న గొర్రెల మందగా కనిపించింది. దేవుడి వాగ్దానాన్ని గుర్తు చేసుకుని.. ఆ మహా సైన్యాన్ని ఎదిరించాడు, విజయం పొందాడు. (న్యాయాధిపతులు 7:16)

యెహోషాపాతు యుద్ధభూమికి వెళ్లినప్పుడు 'నువ్వు పోరాడాల్సిన అవసరం లేదు. కేవలం నిలబడు! యుద్ధం చేసేది నేనే' అన్నాడు దేవుడు. రాజైన యెహోషాపాతుతో పాటు యూదా యెరూషలేం ప్రజలు కూడా దేవునికి హృదయపూర్వకంగా నమస్కరించారు. ఆ యుద్ధంలో వాళ్లు విజయం సాధించారు.

క్రీస్తువాణి

ఫరో ఇశ్రాయేలీయులను సంహరిద్దామని.. ఐగుప్తీయులతో కలిసి బయల్దేరాడు. ఎర్రసముద్రం వద్దకు వెళ్లాక.. ఇక ముందుకు సాగలేకపోయారు. తమ పనైపోయిందని ఇశ్రాయేలీయులు నిరుత్సాహం చెందినప్పుడు.. దేవుడు 'మీరు నిలబడి చూస్తుండండి. ఈ ఐగుప్తీయులు ఇక మళ్లీ మీకు కనిపించరు' అన్నాడు. దైవాజ్ఞ ప్రకారం సముద్రం రెండు పాయలుగా చీలింది. దైవప్రజలైన ఇశ్రాయేలీయులకు దారి ఇచ్చింది. వారు ఆ సముద్రంలో పొడినేల మీద నడిచి.. ముందుకు సాగారు. వారిని ఐగుప్తీయులు తరుముతూ అనుసరించారు. ఇశ్రాయేలీయులు సముద్రం దాటేశారు. ఐగుప్తీయులు సముద్రం మధ్యలో ఉన్నప్పుడు దారి మూసుకు పోయింది. ఫరోతో సహా అందరూ సముద్రంలో జలసమాధి అయ్యారు. మనం సన్మార్గాన్ని అనుసరిస్తే.. దైవం శక్తి సామర్థ్యాలను అందిస్తుంది. అలా ప్రేమ, భక్తి అనే ఆయుధాలతో జీవన సమరంలో పోరాడి విజయం పొందుదాం.

– మర్రి ఎ.బాబ్జి

అల్లాహ్ క్షమాపణ పొందే అరుదైన రాత్రి

ఫిబ్రవరి 4 షబ్-ఎ-బారాత్

ఇస్లాం సందేశం

మనం ఎంత నియమ నిష్ఠలతో ఆధ్యాత్మిక క్రమశిక్షణతో జీవితాన్ని గడుపుతున్నా.. తెలిసో తెలియకో చేసిన తప్పులు, పాపాలు మనల్ని వెంటాడుతుంటాయి. వాటిని గుర్తించి పశ్చాత్తాపం చెందినవారు అల్లాహ్ క్షమాపణ పొందుతారు. అలాంటి అవకాశాన్ని 'షబ్-ఎ-బారాత్' ఇస్తుంది. ఇది ఇస్లామిక్ క్యాలెండర్‌లో ఎనిమిదోది అయిన షాబాన్ నెలలో 15వ తేదీన వస్తుంది. దీన్ని ప్రాయశ్చిత్తం, ప్రార్థన, క్షమాపణలకు సంబంధించిన రాత్రిగా పరిగణిస్తారు. రాబోయే సంవత్సరానికి మన జీవన గమనాన్ని అల్లాహ్ నిర్ణయించేదిగా, పాపాలను క్షమించే అదృష్ట రాత్రిగా విశ్వసిస్తారు. రాబోయే పవిత్ర రంజాన్ మాసానికి ఆధ్యాత్మిక సన్నాహకంగా ఇది పనిచేస్తుంది. ఓ రోజు రాత్రి దైవ ప్రవక్త ముహమ్మద్ (స) భార్య ఆయిషా (ర.అ.) నిద్ర నుంచి మేల్కొని చూడగా ఆయన కనిపించలేదు. మృతుల క్షమాపణ కోసం ప్రార్థిస్తూ మదీనాలోని జన్నత్- అల్- బాఖీ శ్మశాన వాటికలో ఉండటాన్ని గుర్తించారు. ఈ కారణంగానే ఆ రాత్రికి పవిత్రత చేకూరింది. అదేరోజు రాత్రి దైవ ప్రవక్త మక్కాలో విజయవంతంగా ప్రవేశించారని మరికొన్ని కథనాలు సూచిస్తున్నాయి. ఈ రోజున అల్లాహ్ అపార కరుణను ప్రసాదిస్తాడు, పాపాలను క్షమిస్తాడు, పశ్చాత్తాపం చెందినవారి బాధలను తొలగిస్తాడు- అని ముస్లింలు విశ్వసిస్తారు. అందుకే దీన్ని క్షమాపణ రాత్రి (లైలత్-అల్-బారాత్) అంటారు. రాబోయే సంవత్సర కాలానికి మన విధిరాత ఈ రాత్రికే నిర్ణయం అవుతుందని, అందులో జనన, మరణ వివరాలు, జీవనోపాధి అంశాలు ఉంటాయని ఇస్లామిక్ గ్రంథాలు పేర్కొన్నాయి. షబ్-ఎ-బారాత్ రోజు రాత్రి మసీదుల్లో లేదా ఇళ్లలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. దివ్య ఖురాన్ పఠిస్తారు. మరణించిన తమ ఆత్మీయుల ఆత్మశాంతి కోసం వారి సమాధులను సందర్శించి ప్రార్థిస్తారు. రాత్రంతా దైవ చింతన, ధార్మిక కార్యకలాపాల్లో గడిపి మరుసటిరోజున ఉపవాసం ఉంటారు. షియా ముస్లింలు దీనిని 12వ ఇమామ్ ముహమ్మద్ అల్ మహ్దీ జన్మదినంగా జరుపుతారు. ఆయనను శాంతి, న్యాయాన్ని పునరుద్ధరించే విమోచకుడిగా భావిస్తారు. ఇది దైవం నోహ్ ఓడను జలప్రళయం నుంచి రక్షించిన రాత్రిగా సున్నీలు భావిస్తారు. షబ్-ఎ-బారాత్ సందర్భాన్ని వ్యక్తిగతంగా ప్రత్యేక ప్రార్థనలు ఆచరించటం కంటే నిర్దిష్ట, వ్యవస్థీకృతమైన వేడుకగా జరపాలని కొందరు ఇస్లామిక్ పండితుల సూచన. దానధర్మాలకు సరైన సమయమిది. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక తీపి వంటకాలు చేసి బంధు మిత్రులు, పేదలకు పంచుతారు. పూర్వీకుల సమాధుల సందర్శన, దైవ ప్రార్థనలు, ఉపవాసం, మిఠాయిలు పంచటం వంటివి దీనిలో భాగమైనా.. చేసిన పాపాలకు అల్లాహ్ క్షమాపణను పొందటమే ఈ పవిత్ర రాత్రి అసలైన పరమార్థం.

– ఖాసిం పీరా

చదువు

e-mail: edc@eenadu.in

ఎంఈసీ గ్రూపుతో ఇంటర్ చదువుతున్నాను. బీబీఏలో బిజినెస్ అనలిటిక్స్ కోర్సుతో ప్రయోజనమేనా? మేటి సంస్థలు, ఉద్యోగ అవకాశాల వివరాలు తెలపండి? -కాత్యాయని

బీబీఏ బిజినెస్ అనలిటిక్స్ ప్రయోజనం ఎంత?

■ ఎంఈసీ గ్రూపుతో ఇంటర్మీడియట్ తర్వాత సీఏ, సీఎంఏ, బీబీఏ, బీకాం, బీఏ ఎకనామిక్స్, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ లాంటి కోర్సులను ఎంచుకోవచ్చు. ప్రస్తుత డిజిటల్ యుగంలో డేటా ఆధారిత నిర్ణయాలకు ప్రాధాన్యం పెరిగింది. ఈ నేపథ్యంలో బీబీఏ బిజినెస్ అనలిటిక్స్ కోర్సు ఎంఈసీ విద్యార్థులకు ఆధునిక, భవిష్యత్తు అవకాశాలతో కూడిన డిగ్రీగా మారింది. వ్యాపార నిర్ణయాలను డేటా విశ్లేషణ ఆధారంగా తీసుకోవడం ఈ కోర్సు ప్రధాన లక్ష్యం.

◗ బీబీఏ బిజినెస్ అనలిటిక్స్.. మేనేజ్‌మెంట్ విద్యతో పాటు స్టాటిస్టిక్స్, లాజికల్ అనాలిసిస్, డేటా అర్థం చేసుకునే నైపుణ్యాలను కలిపి నేర్పించే కోర్సు. ఎంఈసీ గ్రూపులో చదివిన మ్యాథ్స్, ఎకనామిక్స్, కామర్స్ ఈ ప్రోగ్రాంకు బలమైన పునాదిని ఇస్తాయి. సంఖ్యలతో పని చేయడం, లాజికల్ థింకింగ్, వ్యాపార పరిస్థితులను విశ్లేషించడం లాంటి లక్షణాలు ఉన్న విద్యార్థులకు బీబీఏ బిజినెస్ అనలిటిక్స్ చాలా అనుకూలంగా ఉంటుంది.

బీబీఏ బిజినెస్ అనలిటిక్స్ చదివిన వారికి సాధారణ బీబీఏతో పోలిస్తే ఎక్కువ ప్రయోజనాలే ఉంటాయి. కేవలం మేనేజ్‌మెంట్ సిద్ధాంతాలకే పరిమితం కాకుండా, వ్యాపార సమస్యలను డేటా ద్వారా ఎలా పరిష్కరించాలి అనే దానిపై ప్రాక్టికల్ అవగాహన వస్తుంది. మార్కెట్ ట్రెండ్స్ విశ్లేషణ, వినియోగదారుల ప్రవర్తనను అర్థం చేసుకోవడం, ఖర్చులు–లాభాల విశ్లేషణ చేయడం లాంటి నైపుణ్యాలు ఈ కోర్సు ద్వారా అభివృద్ధి చెందుతాయి.

◗ భారతదేశంలో బీబీఏ బిజినెస్ అనలిటిక్స్ లేదా అనలిటిక్స్ ఫోకస్ ఉన్న అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు అందిస్తున్న మేటి సంస్థలెన్నో ఉన్నాయి. ఈ కోర్సును పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నాయి. ఈ సంస్థల్లో ఇండస్ట్రీ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు ఉండటం వల్ల విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం లభిస్తుంది. క్రైస్ట్ యూనివర్సిటీ-బెంగళూరు, సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ-పుణె, ఫ్లేమ్ యూనివర్సిటీ-పుణె, గీతం యూనివర్సిటీ-విశాఖపట్నం, కేఎల్ యూనివర్సిటీ-గుంటూరు, జైన్ యూనివర్సిటీ-బెంగళూరు, ప్రెసిడెన్సీ యూనివర్సిటీ-బెంగళూరు..ఈ కోర్సు అందించే సంస్థల్లో ముఖ్యమైనవి.

◗ బీబీఏ బిజినెస్ అనలిటిక్స్ పూర్తిచేసిన తర్వాత ఉద్యోగ అవకాశాలు కూడా విస్తృతంగా ఉన్నాయి. జూనియర్ బిజినెస్ అనలిస్టు, డేటా అనాలిసిస్ ఎగ్జిక్యూటివ్, మార్కెట్ రిసెర్చ్ అనలిస్టు, ఆపరేషన్స్ అనలిస్టు, మేనేజ్‌మెంట్ ట్రెయినీ లాంటి ఉద్యోగాల్లో చేరవచ్చు. ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఈ-కామర్స్, రిటైల్, కన్సల్టింగ్ సంస్థలు వీరిని ఎక్కువగా నియమిస్తున్నాయి. ప్రారంభ దశలోనే సాధారణ బీబీఏతో పోలిస్తే మెరుగైన వేతనమూ పొందే అవకాశం ఉంటుంది.

◗ డిగ్రీ తర్వాత ఉన్నత విద్య వైపు వెళ్లాలనుకునే వారికీ ఈ కోర్సు మంచి దారి చూపిస్తుంది. ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్, ఫైనాన్స్, మార్కెటింగ్ లాంటి కోర్సులు చేయవచ్చు. అలాగే డేటా అనలిటిక్స్, ఫైనాన్షియల్ అనలిటిక్స్‌కు సంబంధించిన సర్టిఫికేషన్ కోర్సులు చేస్తే ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగవుతాయి. ఉద్యోగం చేస్తూనే పార్ట్‌టైమ్ లేదా ఆన్‌లైన్ పీజీ కోర్సులు చేయడం ద్వారా కెరియర్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లవచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఉద్యోగికీ ఉండాలి బ్రాండింగ్

కార్పొరేట్ స్కిల్స్

కాలేజీ నుంచి నేరుగా కార్పొరేట్ సంస్థలో కొలువులో చేరింది మానస. ఉత్పత్తులతో పాటు ప్రతి ఉద్యోగీ ఒక బ్రాండింగ్ ఏర్పర్చుకోవాలని సీనియర్స్ అనడం విని ఆశ్చర్యపోయింది. అప్పటి వరకూ ప్రొడక్ట్ బ్రాండింగ్ గురించి వినటమే తప్ప వ్యక్తిగత బ్రాండింగ్‌పై కాలేజీలో ఎప్పుడూ చెప్పలేదని గుర్తించింది. కార్పొరేట్ సంస్థల్లోనూ నేరుగా చెప్పరని గ్రహించింది.

ప్రచార ఆర్భాటం

ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ పూర్తిచేసిన అఖిల్ ఒక బహుళ జాతి సంస్థలో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీగా చేరాడు. విద్యార్థి దశ నుంచే అందరికంటే ప్రత్యేకంగా ఉండాలని తపించేవాడు. ఉద్యోగంలోనూ ట్రెయినీల్లో ఒకడిగా కాకుండా అందరికంటే భిన్నంగా, ప్రత్యేకంగా కనిపించాలనుకున్నాడు. ఇందుకోసం ఉద్యోగంలో చేరిన తొలి రోజు నుంచే తన ప్రతిభను అతిగా ప్రదర్శించే ప్రయత్నాలు మొదలుపెట్టాడు.

సమావేశాల్లో అవసరానికి మించి మాట్లాడేవాడు. ఇతర బృంద సభ్యుల పనుల్లో కల్పించుకునేవాడు. వారి విజయాలను తన ఖాతాలో వేసుకునేవాడు. సందర్భం లేకపోయినా అందరితో తన గురించి గొప్పలు చెప్పేవాడు. ఇలా చేయడమే వ్యక్తిగత బ్రాండింగ్ అని భావించేవాడు. ఈ విపరీత ప్రవర్తనతో అతడిపై ప్రతికూల అభిప్రాయం ఏర్పర్చుకున్నారు. బృందం దృష్టిలో కేవలం ప్రచార ఆర్భాటం ఉన్న ఉద్యోగిగా మిగిలిపోయాడు.

అతి విశ్వాసం

ఒక ప్రాజెక్టుకు సంబంధించిన విశ్లేషణలో ముఖ్యమైన డేటాను అనుసంధానించడాన్ని అఖిల్ మర్చిపోయాడు. సమీక్షలో ఈ పొరపాటును గుర్తించిన మేనేజర్ అతడిని వివరణ కోరారు. దీంతో జరిగిన తప్పిదాన్ని అతడు తెలుసుకున్నాడు. మేనేజర్ ఇచ్చిన కౌన్సెలింగ్‌తో అతి విశ్వాసం కారణంగానే ఇలా జరిగిందని, వ్యక్తిగత బ్రాండింగ్ అంటే కేవలం మాటలు మాత్రమే కాదని గ్రహించాడు. ఫలితంగా సమావేశాల్లో అవసరమైన మేరకే మాట్లాడేవాడు. జట్టుగా చేసిన పనిని బృంద విజయంగా ప్రస్తావించడం మొదలుపెట్టాడు. చివరగా అఖిల్‌లో గణనీయమైన మార్పు కనిపించింది.

ప్రవర్తన ద్వారా సహజంగా సంక్రమించే వ్యక్తిగత బ్రాండింగ్ దీర్ఘకాలం ఉంటూ, ఉద్యోగి ఎదుగుదలకు సహకరిస్తుంది. కృత్రిమంగా వచ్చే బ్రాండింగ్ కెరియర్‌ను దెబ్బతీస్తుందని తెలుసుకున్నాడు అఖిల్.

కార్పొరేట్ సంస్థల్లో చేరే యువ ఉద్యోగులు పొరపాట్లను స్వీకరించాలి. తమను తాము మెరుగుపరచుకోవడం వ్యక్తిగత బ్రాండింగ్‌కు సహకరిస్తుంది. అలాంటి ఉద్యోగులు సరైన బ్రాండింగ్‌తో గుర్తింపు పొందుతారు.

విశ్వసనీయత

ఒక తయారీ రంగ సంస్థలో ప్రవీణ్ అసిస్టెంట్‌గా చేరాడు. టీమ్ లీడర్ అప్పగించిన పనిని నిర్దేశిత గడువులోగా నాణ్యతా లోపాలు లేకుండా పూర్తిచేసేవాడు. ఇచ్చిన టాస్క్ పూర్తయిన వెంటనే ఆ విషయాన్ని టీమ్ లీడర్‌కు తెలియజేసేవాడు. పనిలో సమస్య ఎదురైతే టీమ్ లీడర్ దృష్టికి తీసుకెళ్లేవాడు. పరిష్కారం గురించీ ఆలోచించేవాడు. అతడి పని తీరుతో ప్రవీణ్ అంటే నాణ్యత, నిబద్ధత అనే నమ్మకం సంస్థలో అందరికీ ఏర్పడింది. ఇది ఒక బ్రాండ్‌గా మారి అతడు తక్కువ సమయంలోనే కార్పొరేట్ కెరియర్‌లో టీమ్ లీడర్‌గా ఎదిగాడు.

అదే టీమ్‌లోని రాహుల్ తనకు అప్పగించిన పనిని టీమ్ లీడర్ అడిగే వరకూ పూర్తి చేసేవాడు కాదు. ఏదైనా అడిగితే సరైన సమాధానమూ చెప్పేవాడు కాదు. బాధ్యత తీసుకోవడానికీ వెనకడుగు వేసేవాడు. దీంతో అతడు ఏది చేసినా, చివరి నిమిషం వరకూ హడావిడి తప్ప పని జరిగేది కాదు. ఈ ప్రవర్తనతో రాహుల్ అంటే 'బాధ్యతా రాహిత్యం' అనే నెగటివ్ బ్రాండ్ ఏర్పడింది. ఫలితంగా అతడు ఉద్యోగంలో అభివృద్ధి సాధించలేకపోయాడు.

కొత్తగా ఉద్యోగంలో చేరినవారు అప్పగించిన పనిని బాధ్యతతో పూర్తి చేయాలి. దీంతో యాజమాన్యం నమ్మకాన్ని పొందవచ్చు. కొద్ది రోజుల్లోనే సొంత గుర్తింపూ ఏర్పర్చుకోవచ్చు.

నిరంతర ప్రక్రియ



▲ వ్యక్తిగత బ్రాండింగ్ ఒకరోజులో సాధ్యమయ్యేది కాదు. ప్రవర్తన, పనితీరు, పాటించే విలువలతో క్రమానుగతంగా రూపొందుతుంది.

▲ కార్పొరేట్ కెరియర్‌లో అతి త్వరగా తమకంటూ ఒక బ్రాండ్ సృష్టించుకుని ఎదగాలనుకునే యువ ఉద్యోగార్థులు చిన్న చిన్న పనులకూ అతిగా ప్రచారం చేసుకోకూడదు. ప్రతి చిన్న పనినీ గొప్పగా చూపించుకోవడం సహోద్యోగుల్లో అసహనాన్ని కలిగిస్తుంది. చేస్తోన్న పనిలో నిబద్ధత, మంచి ప్రవర్తనలతో ఏర్పడే వ్యక్తిగత బ్రాండింగ్ ఎదుగుదలకు సహకరిస్తుందని గుర్తించాలి.

▲ సంస్థల్లో సొంత బ్రాండింగ్ పొందడానికి చాలా సమయం పడుతుంది. ఓర్పు లేకుండా తొందరపడి తీసుకునే నిర్ణయాలు వ్యక్తిగత బ్రాండ్‌కు శాశ్వతంగా నష్టం కలిగించవచ్చు.

▲ మీరు ఏమి చేస్తున్నారన్న అంశంపై కాకుండా ఏమి చేయకూడదో తెలుసుకోవడం పైనా వ్యక్తిగత బ్రాండింగ్ ఆధారపడి ఉంటుంది.

వ్యక్తిగత బ్రాండింగ్ అంటే కేవలం నైపుణ్యాల ప్రదర్శన మాత్రమే కాదు. అది మీ చైతన్యం, నైపుణ్యం, విలువలకు ప్రతిరూపం. మీ ప్రవర్తన బ్రాండ్‌గా మారినప్పుడే మీరు కార్పొరేట్ నిచ్చెనలో అత్యున్నత శిఖరాలకు చేరుకుంటారు.



– దొరైరాజ్
సీనియర్ జనరల్ మేనేజర్,
ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్

సైంటిఫిక్ ఆఫీసర్లు

బాబా అణు పరిశోధనా కేంద్రం, ముంబయి.. సైంటిఫిక్ ఆఫీసర్, టెక్నికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

● సైంటిఫిక్ ఆఫీసర్-(ఈ/డీ/సీ): 19
● టెక్నికల్ ఆఫీసర్-డీ: 02

విభాగాలు: కార్డియాలజీ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ఈఎన్‌టీ, రేడియో డయాగ్నోస్టిక్స్, రేడియాలజీ, ఆప్తల్మాలజీ, జనరల్ డ్యూటీ, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్, న్యూక్లియర్ మెడిసిన్, న్యూక్లియర్ మెడిసిన్ టెక్నాలజీ.
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఎంబీబీఎస్, ఎండీ, డీఎన్‌బీ, ఎంఎస్, పీజీ డిప్లొమా, ఎమ్మెస్సీతో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
మూల వేతనం: నెలకు సైంటిఫిక్ ఆఫీసర్-ఈకు రూ.78,800; సైంటిఫిక్ ఆఫీసర్-డీ, టెక్నికల్ ఆఫీసర్-డీకు రూ.67,700; సైంటిఫిక్ ఆఫీసర్-సీకు రూ.56,100. **వయసు:** సైంటిఫిక్ ఆఫీసర్-ఈకు 50 ఏళ్లు; సైంటిఫిక్ ఆఫీసర్-డీ, టెక్నికల్ ఆఫీసర్-డీకు 40 ఏళ్లు; సైంటిఫిక్ ఆఫీసర్-సీకు 35 ఏళ్లు మించకూడదు. ఎంపిక: ఇంటర్వ్యూతో. **ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** 27-02-2026. **వెబ్‌సైట్:** https://barc.gov.in/careers/recruitment.html

సీసీఎంబీలో టెక్నీషియన్లు

సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ), హైదరాబాద్.. 80 పోస్టుల భర్తీకి ప్రకటన వెలువరించింది. ● టెక్నికల్ అసిస్టెంట్: 25 ● టెక్నికల్ ఆఫీసర్: 05 ● టెక్నీషియన్(1)/గ్రేడ్-II(1): 50 **అర్హత:** టెక్నీషియన్ పోస్టులకు 50 శాతం మార్కులతో పదో తరగతి లేదా తత్సమాన విద్యార్హత. సంబంధిత విభాగంలో ఐటీఐ సర్టిఫికెట్ లేదా నేషనల్/ స్టేట్ ట్రేడ్ సర్టిఫికెట్, టెక్నికల్ అసిస్టెంట్, ఆఫీసర్ పోస్టులకు సంబంధిత విభాగంలో డిప్లొమా, బీఈ/ బీటెక్, బీఎస్సీ, ఎమ్మెస్సీలతో పాటు పని అనుభవం ఉండాలి. **వయసు:** పోస్టు ప్రకారం 28-30 ఏళ్లు మించకూడదు. **వేతనం:** టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.72,240; టెక్నికల్ ఆఫీసర్‌కు రూ.90,100; టెక్నీషియన్‌కు రూ.39,545. ఎంపిక: ట్రేడ్ టెస్టు, రాత పరీక్షలతో. **దరఖాస్తు ఫీజు:** రూ.500. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 23.02.2026. **చిరునామా:** ఆన్‌లైన్ దరఖాస్తు హార్డ్‌కాపీలపై సంతకం చేసి, సంబంధిత ధ్రువపత్రాలను జత చేసి సెక్షన్ ఆఫీసర్, సీసీఎంబీ, ఉప్పల్ రోడ్, హబ్సిగూడ, హైదరాబాద్ చిరునామాకు పోస్టు ద్వారా పంపాలి. **హార్డ్‌కాపీ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ:** 02.03.2026. **వెబ్‌సైట్:** https://www.ccmb.res.in/Careers/RegularnPositions

(c) eenadu

ఈనాడు
చిత్తూరు
గురువారం జనవరి 29, 2026

కెమెరా నిఘా.. డ్రోన్ నీడ

- సాంకేతికత వినియోగంతో శేషాచలం రక్షణ
- స్మగ్లర్ల ఆగడాలకు అడ్డుకట్ట
- వన్యప్రాణుల సంచారంపైనా దృష్టి

డ్రోన్ ఎగరేస్తున్న అటవీశాఖ సిబ్బంది

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: శేషాచలం అడవులపై మూడో కన్ను నిఘా పెట్టింది. ఎర్రచందనం చెట్ల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్మగ్లర్లకు అడ్డుకట్ట వేయడంతో పాటు.. ఎర్రచందనం చెట్ల నరికివేతను జీరో ఫెల్లింగ్ స్థాయికి తీసుకొచ్చేందుకు అటవీ శాఖ, ఏపీ టాస్క్‌ఫోర్స్ బలగాలు నిరంతరం శ్రమిస్తున్నాయి.

సిబ్బందికి శిక్షణ

శేషాచలం అడవుల రక్షణ, భద్రత వ్యవస్థల నిర్వహణ, వన్యప్రాణుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడానికి డ్రోన్ల ప్రయోగాన్ని అటవీశాఖ కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. డ్రోన్ సాంకేతికత వినియోగానికి ఇతరులపై ఆధారపడకుండా, అధికారులు, సిబ్బందికే శిక్షణ ఇప్పించింది. స్మగ్లర్లు ఉపయోగించే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లలో రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశారు.

జీపీఎస్‌తో పని చేసేలా..

• 200 కి.మీ.ల పరిధిలోని 35 పాయింట్లలో జీపీఎస్‌తో పనిచేసే 40 కెమెరాలను ఏర్పాటు చేశారు. • వన్యప్రాణుల గుర్తింపు, లెక్కింపు కోసం మరో 70 లైవ్ కెమెరాలు అమర్చారు. • రాత్రిళ్లూ చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి ప్రమాదకర జంతువులు జనావాసాల్లోకి రావడాన్ని గుర్తించేలా థర్మల్ కెమెరాలు పెట్టారు. • 5 మైక్రో డ్రోన్లు, ఒక థర్మల్ డ్రోన్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ డ్రోన్ 400 మీటర్ల ఎత్తులో 1 నుంచి 5 కి.మీ.ల వరకు అటవీ పరిధిని కవర్ చేస్తుంది. • తిరుపతి, తిరుమలలోని బేస్ కేంద్రాల ద్వారా డ్రోన్లు, లైవ్ కెమెరాలను నిరంతరం పర్యవేక్షిస్తారు. • స్మగ్లర్లు కనిపించినా, అడవుల్లోకి అన్యులు ప్రవేశిస్తున్నా బేస్ స్టేషన్ నుంచి తక్షణమే అటవీ, టాస్క్‌ఫోర్స్ బలగాలకు సమాచారం వెళ్తోంది.

సిద్ధమవుతున్న ప్రతిపాదనలు

తిరుపతి డివిజన్‌లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్లలోనూ ఈ సాంకేతికతను వినియోగించుకోవాల్సి ఉంది. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి, కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ల ప్రయోగాలు నిర్వహించాలి. ఇందుకు అటవీశాఖ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

– సాయిబాబా, తిరుపతి జిల్లా అటవీఅధికారి

ప్రతిభాపాటవ పోటీలు రేపు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాస్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు శుక్రవారం జరగనున్నాయి. నాలుగు నెలలుగా తిరుపతి, శ్రీకాళహస్తి, పుత్తూరు, చిత్తూరు, పలమనేరు, మదనపల్లె కేంద్రాల్లోని 24 జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో పోటీలు జరిగాయి. ప్రతినెలా జరిగిన ఈ పోటీల్లో ఒక్కో కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు బహుమతులు అందుకుని జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. పోటీల అనంతరం వెనువెంటనే జిల్లాస్థాయి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేయనున్నారు.

వేదిక: తిరుపతిలోని ఓరియంటల్ కళాశాల
సమయం: ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు

పోతేపోని.. మన సొమ్ము కాదుగా..!

పుత్తూరు పురపాలిక పరిధిలో వినాయకపురం వద్ద టిడ్కో గృహాలు గతంలో తెదేపా హయాంలో నిర్మించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల్లో భాగంగా డ్రెయిన్లు, సీసీరోడ్ల నిర్మాణం చేపట్టారు. పనుల కోసం సిమెంటు బస్తాలను ఆరుబయట ఉంచడంతో అవన్నీ గడ్డకట్టి ఎందుకూ పనికిరాకుండా పోయాయి. వీటిలో వంద బస్తాలు ఇలా పాడైపోయాయి. అవి వినియోగానికీ పనికిరావు. ఇదంతా మన సొమ్ముకాదనుకున్నారని, అధికారుల తీరుతో ఇలా జరిగిందని ప్రజలు విమర్శిస్తున్నారు. –న్యూస్‌టుడే, పుత్తూరు

పలమనేరు ఏఎంసీకి 33 ఎకరాల బదలాయింపు

ఈనాడు– తిరుపతి: శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి పలమనేరులోని పశు పరిశోధన కేంద్రంలో ఉన్న భూమిలో 33 ఎకరాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ)కి బదలాయిస్తూ బుధవారం కేబినెట్‌లో తీర్మానం చేశారు. ఎకరా భూమికి రూ.4.40 లక్షలు పరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న ఏఎంసీని రైతు బజార్ సొసైటీకి అప్పగించారు. తిరుపతి శిల్పారామంలో కన్వెన్షన్, అతిథి గృహాలు, స్పా ఏర్పాటుకు గతంలో గార్డెన్ సిటీ రియాలిటీ సంస్థకు జారీ చేసిన ఎల్‌వోఐ(లెటర్ ఆఫ్ ఇంటెంట్) రద్దు చేశారు. తితిదే వైద్య విభాగంలో ల్యాబ్ టెక్నీషియన్, రేడియోగ్రాఫర్, ఫిజియోథెరపిస్ట్ పోస్టులను సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్, చీఫ్ రేడియోగ్రాఫర్, చీఫ్ ఫిజియోథెరపిస్ట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసేందుకు అనుమతి ఇచ్చారు.

MIOT HOSPITALS
OUTREACH CLINIC
TIRUPATI

MIOT హాస్పిటల్స్, చెన్నై నుంచి
స్పెషలిస్టులు విచ్చేయుచున్నారు
@ MIOT హాస్పిటల్స్ అవుట్‌రీచ్ క్లినిక్, తిరుపతి

న్యూరాలజీ
రోగ లక్షణాలు మరియు రుగ్మతలు: • స్ట్రోక్ / పక్షవాతం • తలనొప్పితో కూడిన వాంతులు • ఫిట్స్ / మూర్ఛ • ఆకస్మిక అంధత్వం • ముఖం / మెడ / వెనుక భాగాలలో నొప్పి • శరీర అవయవాల బలహీనత • చెవుల్లో శబ్దం / వినికిడి లోపం • డిప్రెషన్ • నిద్ర రుగ్మతలు • ఆందోళన • వణుకు/ అసాధారణ కదలికలు • పార్కిన్సన్స్ • మెదడు కణితులు
Dr. Chandan Y S MBBS, MCh Neurosurgery
Neurosurgeon

నెఫ్రాలజీ
రోగ లక్షణాలు: • ముఖం వాపు/ కాళ్ళ వాపు • మూత్రంలో రక్తం పడటం • మూత్ర విసర్జన చేసేటప్పుడు మంట / నొప్పి • ఆకలి లేకపోవడం • అధిక రక్త పోటు • కిడ్నీ వైఫల్యం / కిడ్నీ మార్పిడి సమస్యలు
Dr. Sanjeev V Nair MD, DM, FISN
Senior Nephrologist & Transplant Physician

సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్‌రీచ్ క్లినిక్
D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501
తేదీ మరియు సమయం: 30 జనవరి 2026 శుక్రవారం (10am - 4pm)
కన్సల్టేషన్ ఫీజు: Rs. 400/-
అపాయింట్‌మెంట్‌ల కొరకు*: +91 70953 85111, +91 70953 85333
*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి
Email: tic@miotinternational.com | www.miotinternational.com

గడువు పొడిగింపు

చిత్తూరు(న్యాయవిభాగం): ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక ఆదేశాల మేరకు.. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల డేటా ఎంట్రీ ఆపరేటర్, రికార్డు అసిస్టెంట్, ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ పోస్టులకు భర్తీకి దరఖాస్తు గడువు ఈ నెల 30 వరకు పొడిగించామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎస్.భారతి బుధవారం తెలిపారు.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

హంద్రీ-నీవాకు మంచి తరుణం

- ప్రాజెక్టు పూర్తికి ప్రపంచ బ్యాంకు నిధులు
- 10 నెలల్లో ప్రధాన, నీవా కాలువను కొలిక్కి తేవాలని ప్రణాళిక

ఈనాడు– చిత్తూరు, తిరుపతి: ఉమ్మడి చిత్తూరు జిల్లా వరప్రదాయినిగా ఉన్న హంద్రీ- నీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే కుప్పం బ్రాంచి కాలువ (కేబీసీ) పెండింగ్ పనులు పూర్తి చేసి కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని చెరువులను నింపుతున్నారు. అనంతరం పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లోని జలవనరులకూ నీరందించనున్నారు. ఇదేక్రమంలో మిగిలిన ప్రధాన, నీవా బ్రాంచి కాలువలనూ పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నిధుల కొరత ఉన్నా ప్రపంచ బ్యాంకు నుంచి రుణం తీసుకుని పనులు చేపట్టాలని నిర్ణయించారు.

వైకాపా హయాంలో పట్టించుకోక

2014- 19 మధ్య తెదేపా హయాంలో ప్రధాన కాలువ, నీవా కాలువలను దాదాపు 80 శాతం పూర్తి చేశారు. వైకాపా ప్రభుత్వం ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పానికి తామే కృష్ణా జలాలు అందిస్తున్నట్టు చెప్పుకోవడానికి అంతంతమాత్రంగానే చేసిన కేబీసీలోకి నీరు వదిలారు. రామకుప్పం మండలంలో సీఎం హోదాలో జగన్ నీళ్లు వదిలిన తర్వాత 10- 15 రోజులే పంప్‌హౌస్‌లు పనిచేశాయి. ఆపై ప్రస్తుత ప్రభుత్వం కేబీసీ పనులు పూర్తి చేసింది. పీలేరు, చంద్రగిరి, పూతలపట్టు, గంగాధర నెల్లూరు, చిత్తూరు నియోజకవర్గాలు, పుంగనూరులోని పులిచెర్ల, సదుం మండలాలకు ప్రధాన, నీవా కాలువలపైనా శ్రద్ధ తీసుకోనున్నారు.

అధ్వానంగా ఉన్న నీవా బ్రాంచి కాలువ

ఇప్పటికే శంకుస్థాపన

నీవా బ్రాంచి కాలువ పూర్తయితేనే తిరుమలకు నీరందించే కల్యాణి జలాశయానికి కృష్ణా జలాలు చేరుకుంటాయి. చంద్రగిరి మండలం మూలపల్లి వద్ద సీఎం చంద్రబాబు ఈనెల 13న ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఇందుకు రూ.126 కోట్ల వ్యయమవుతుందని పేర్కొన్నారు. తద్వారా తిరుమల, తిరుపతిలో 5 లక్షల మందికి తాగునీరుతోపాటు 1,154 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

డిస్ట్రిబ్యూటరీలపైనా దృష్టి పెడితే

ప్రధాన, నీవా బ్రాంచి కాలువలు పూర్తి చేస్తే చెరువుల్లోకి కృష్ణా జలాలు వెళతాయి. అదే చివరి ఆయకట్టుకు నీరందాలంటే డిస్ట్రిబ్యూటరీలనూ అందుబాటులోకి తేవాలి. అప్పుడే హంద్రీ- నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ఏర్పాటుకు సార్థకత చేకూరుతుంది.

రెండింటికి రూ.925 కోట్లు

ప్రధాన కాలువలో పెండింగ్ పనులకు రూ.420 కోట్లు, నీవా కింద రూ.505 కోట్ల అవసరమని హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికే సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు నిధులు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సమాలోచనలు చేశారు. ఈనేపథ్యంలోనే హెచ్ఎన్ఎస్ఎస్‌కు అటవీ భూమి సేకరణ, పునరావాసం లాంటి సమస్యలు లేనందున ఆ సంస్థ కూడా సానుకూలంగా స్పందించే అవకాశముంది. ఒక్కసారి నిధులు మంజూరైతే 10 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తద్వారా 1.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.

S & S SUZUKI	TIRUPATI (AIR Bypass Road) 7093129333 / 6304906917	CHITTOOR (Palamaner Road) 6304906918 / 6304906927	CHITTOOR Branch (Kattamanchi) 6304906927 / 6304906918	MADANA PALLI (Sri Sai Enterprises) 8179213999 / 9948091929	SRIKALAHASTI (Sri Sivasai Enterprises) 9908030011 / 9390030011
TIRUPATI (Renigunta Road) 7995012592 / 9866999313	PILERU (Raghavendra Automobiles) 8106829345 / 9581017048	PUNGANUR (Sunethra Automobiles) 8142333777 / 7799967666	PALAMANERU (Sapthagiri Automobiles) 8985137132 / 9688881147	PUTTUR (Eagle Automobiles) 9985076288 / 8074775398	CHANDRAGIRI (S&S Suzuki) 7995012595 / 0877-2236999

RS
(c) eenadu

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్‌ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్ TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM

Organised by ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రేహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రేహాన్

లీలాసాయి

ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-I (జూనియర్స్)

మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)

మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

గురిపెట్టారు.. గ్రూప్స్ కొట్టారు

ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షల్లో పలువురు అభ్యర్థులు సత్తాచాటారు. పేదరికం కష్టాలు చూస్తూ ఉద్యోగమే లక్ష్యంగా శ్రమించి విజయం సాధించారు. పలువురు ఉపాధ్యాయులు సైతం కలల కొలువుల వేటలో ముందడుగు వేసి మురిపించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు ఎంపికై మెప్పించారు. **-న్యూస్‌టుడే, రామకుప్పం, గాలివీడు**

రమణయ్యను సత్కరిస్తున్న తెదేపా నాయకులు, ఉపాధ్యాయులు

గణిత ఉపాధ్యాయుడిగా ఉంటూ... : గుర్రంకొండ మండలం నడిమికంద్రిగ గ్రామానికి చెందిన రమణయ్య రామకుప్పం మండలం ఆనిగానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికైనట్లు తెలిపారు. ఎంపీపీ సులోచన గుర్రప్ప, వైస్ ఎంపీపీ వెంకట్రామేగౌడు, మాజీ సర్పంచి రామమూర్తి, తెదేపా నాయకులు రమణయ్యను బుధవారం సత్కరించారు.

పేదింటి బిడ్డ.. : రామకుప్పం మండలంలోని ననియాల తండాకు చెందిన రవినాయక్, ఇంద్రాణి దంపతుల కుమార్తె **హేమశ్రీ** రాష్ట్ర సచివాలయంలో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. మంగళవారం రాత్రి విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో ప్రతిభ చాటారు. సివిల్స్‌కు సిద్ధమవుతూ ఇటీవల జరిగిన ఏపీపీఎస్సీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చాటారు.

ఉపాధ్యాయుడి నుంచి ఏఎస్వోగా : అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గోరాన్‌చెరువు ఎంపీయూపీ పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు **చిలకల ఖాదర్‌వలి** ఏపీపీఎస్సీ గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో ఆయన అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్వో) పోస్టుకు ఎంపికయ్యారు. జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం చాకిబండ స్వగ్రామం. వీరిది వ్యవసాయ కుటుంబం. ఉత్తమ సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. సహ ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

ఒకటి నుంచి వరసిద్ధుడి ఆలయంలో అంతరాలయ దర్శనం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సామాన్య భక్తులకు అంతరాలయ దర్శనం కల్పించనున్నామని ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈవో పెంచల కిశోర్ బుధవారం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఇటీవలి పాలకమండలి సమావేశంలో సామాన్య భక్తులకు అంతరాలయ దర్శనం కల్పించాలని సభ్యులు తీర్మానించారన్నారు. ఈ క్రమంలో టిక్కెట్ ధర రూ.500గా నిర్ణయించామన్నారు. అంతరాలయ దర్శనం చేసుకున్న భక్తులకు ఉచితంగా అభిషేక లడ్డూ ఇవ్వనున్నట్లు వారు వివరించారు. ఉదయం 10-11, సాయంత్రం 3-4 గంటల మధ్య భక్తులకు ఈ అవకాశాన్ని కల్పిస్తామన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఫిబ్రవరి ఐదో తేదీన నిర్వహించే సంకటహర గణపతి వ్రతాన్ని రెండు నుంచి మూడు విడతల్లో భక్తుల కోరిక మేరకు మార్పు చేశామన్నారు. గతంలో రూ.350 టిక్కెట్‌ను రూ.500కు పెంచామన్నారు. గతంలో కేవలం ఒకరిని అనుమతించే వారని, ప్రస్తుతం ఇద్దరిని వ్రతానికి అనుమతించనున్నట్లు తెలిపారు. వ్రతం ఉదయం 10-11, మధ్యాహ్నం 2-3, సాయంత్రం 5-6 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

సౌర విద్యుత్తుత్పత్తి ప్లాంట్లకు భూముల కేటాయింపు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: పీఎం కుసుమ్ కింద విద్యుత్తు ఫీడర్ల స్థాయిలో సౌర విద్యుదుత్పత్తి కేంద్రాల(ఫీడర్ లెవల్ సోలరైజేషన్ ప్లాంట్లు) ఏర్పాటుకు దేవాదాయ శాఖకు సంబంధించిన 73.41 ఎకరాల భూమి కేటాయించారు. నెడ్‌క్యాప్ సంస్థకు 30 ఏళ్ల లీజు ప్రాతిపదికన ఈ భూములు కేటాయిస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యాదమరి మండలం దాసరాపల్లె శ్రీధర్మరాజుల స్వామి ఆలయానికి చెందిన 10.60 ఎకరాలు, తవణంపల్లె మండలం అరగొండ అర్ధగిరి వీరాంజనేయస్వామి ఆలయానికి చెందిన 20 ఎకరాలు, రామకుప్పం మండలం తిమ్మసముద్రంలోని శ్రీకోదండరామస్వామి దేవాలయ భూములు 42.81 ఎకరాలు నెడ్‌క్యాప్ సంస్థకు కేటాయించారు.

ఇదే చివరి రోజంటూ స్టేటస్

కళాశాల వసతిగదిలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థి కళాశాల వసతిగృహంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. ఉప్పరపల్లిలోని ఎస్వీ డిఫెన్స్ అకాడమీ బీఎస్ఆర్ కళాశాలలో వెదురుకుప్పం మండలం పాతగుంట గ్రామానికి చెందిన తులసిరెడ్డి (17) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లిన విద్యార్థి మంగళవారం మధ్యాహ్నం హాస్టల్‌కు వచ్చాడు. సహచర విద్యార్థులు సాయంత్రం 5.30 గంటలకు క్లాసుకు వెళ్లగా తులసిరెడ్డి అలసటగా ఉందని. . వైస్ ప్రిన్సిపల్ మురళి అనుమతి తీసుకున్నానని చెప్పి గదిలోనే ఉండిపోయాడు. రాత్రి 10 గంటలకు సహచరులు తిరిగివచ్చి పిలిచినా స్పందించకపోవడంతో కిటికీ నుంచి చూడగా లోపలకు ఉరికి వేలాడుతూ కనిపించాడు.

తులసిరెడ్డి (పాత చిత్రం)

తలుపులు పగులగొట్టి రుయా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి తండ్రి మునిరత్నంరెడ్డికి ముగ్గురు కుమారులు. మొదటి అబ్బాయి బీటెక్ పూర్తిచేసి అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉన్నాడు. చిన్న కుమారుడు పదో తరగతి చదువుతున్నాడు. రెండో కుమారుడైన తులసిరెడ్డి చదువుపై అనాసక్తితో ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అయితే తులసిరెడ్డి తన ఫోన్ స్టేటస్‌లో లాస్ట్‌డే, ఐలవ్ యూ దెయ్యం, నేను వచ్చేస్తున్నా అని మెసేజ్ పెట్టినట్లు సమాచారం. మంగళవారం రాత్రి విద్యార్థి మృతి చెందితే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంలో జాప్యం చేశారని, న్యాయం చేయాలంటూ బాధిత కుటుంబ సభ్యులు, విద్యార్థులు బుధవారం కళాశాల వద్ద ధర్నాకు దిగారు.

కొత్త సొబగులతో బాలబడులు

నడింపల్లెలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్డి

పలమనేరు, బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో మగ్గుతున్నాయి. చిన్నారులు గర్భిణులు, బాలింతల పోషణతో పాటు వారి ఆరోగ్య అవసరాలు తీర్చేందుకు ఏర్పాటు చేసిన కేంద్రాల్లో వసతులు సక్రమంగా లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. ఇరుకు గదులు అసౌకర్యాల నడుమ చిన్నారులు సతమతమవుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యలపై దృష్టి సారించింది. సంజీవని, పోషణ్ ట్రాకర్ యాప్‌ను నవీకరించడంతో పాటు ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడుతోంది. ● ఇప్పటికే మినీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చి ఉద్యోగుల జీతాలు పెంచింది. చిన్నారుల సంఖ్య ఆధారంగా కొన్ని కేంద్రాలను ఎంపిక చేసి వాటిని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రధానంగా మరుగుదొడ్ల సమస్య వేధిస్తోంది. ప్రభుత్వం ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.36 వేలు, టాయిలెట్‌కు రూ.17 వేలు కేటాయించింది. ఇందుకు సంబంధించి నిధులు కూడా మంజూరయ్యాయి. ఇప్పటికే చాలా వరకు పనులు పూర్తవగా కొన్ని కొనసాగుతున్నాయని స్త్రీశిశు సంక్షేమశాఖ పీడీ వెంకటేశ్వరి తెలిపారు.

మంజూరైన పనులు ఇవే(2025-26)

నియోజకవర్గం	మరుగుదొడ్లు	తాగునీటి పథకాలు
చిత్తూరు	14	27
పూతలపట్టు	79	72
పలమనేరు	92	110
కుప్పం	93	102
జీడీనెల్లూరు	70	46
నగరి	10	17

మార్కెట్లోకి సుజుకి ఈ-యాక్సెస్

స్కూటర్‌ను ఆవిష్కరిస్తున్న షోరూమ్ ప్రతినిధులు

తిరుపతి (ఆటోనగర్), న్యూస్‌టుడే: తిరుపతి నగరంలోని ఎస్అండ్ఎస్, గరుడ సుజుకి షోరూమ్ నిర్వాహకులు సరికొత్త సుజుకి ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ-యాక్సెస్‌ను బుధవారం తిరుపతి స్టేట్‌బ్యాంకు ఎస్ఎంఈ బ్రాంచి ఏజీఎం విజయరాఘవన్ మార్కెట్లోకి విడుదల చేశారు. ఎలక్ట్రిక్ స్కూటర్ల విభాగంలో ఈ-యాక్సెస్ అత్యుత్తమమైనదిగా నిలుస్తుందని షోరూమ్ డైరెక్టర్లు జి.సురేష్, ఎస్.సురేష్ తెలిపారు. ఎస్బీఐ రిలేషన్‌షిప్ మేనేజర్ శ్రీనివాస్, క్రెడిట్ ఆఫీసర్ ప్రణీత్, సుజుకి మోటార్స్ ఏరియా మేనేజర్ శివప్రసాద్, రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి విజయానికి నాంది : డీఈవో

ఉత్సాహంగా 'ఈనాడు' రీజనల్ ప్రతిభా పాటవ పోటీలు

'ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు... విజేతలతో డీఈవో రాజేంద్రప్రసాద్, విజయం విద్యాసంస్థల ఛైర్మన్ తేజోమూర్తి, ఉపాధ్యాయులు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: పోటీల్లో పాల్గొని ఓటమి చెందామని బాధపడకుండా కృషి, పట్టుదలతో విజయం సాధించాలని డీఈవో రాజేంద్రప్రసాద్ కోరారు. ఒక విజయం.. మరిన్ని విజయాలకు బాసటగా నిలవాలని విజయం విద్యాసంస్థల ఛైర్మన్ తేజోమూర్తి సూచించారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ ప్రాంతీయ స్థాయి పోటీలు స్థానిక విజయం పాఠశాలలో బుధవారం నిర్వహించారు. పాఠశాల స్థాయి విజేతలకు క్విజ్, చిత్రలేఖనం, వక్తృత్వ, వ్యాసరచన అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు ముఖ్య అతిథి డీఈవో, విజయం విద్యాసంస్థల ఛైర్మన్ బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీలో.. పల్లవి(రెయిన్‌బో పాఠశాల), హిమాన్షు గుప్తా(శ్రీ చైతన్య పాఠశాల, సాజిద్(వరదప్ప నగరపాలకోన్నత పాఠశాల) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. చిత్రలేఖనం పోటీలో.. జ్ఞానప్రియ(రెయిన్‌బో పాఠశాల), పుష్పశ్రీ(విజయం పాఠశాల), సాత్విక(శ్రీ చైతన్య పాఠశాల) తొలి మూడు స్థానాల్లో విజేతలయ్యారు. ఉపన్యాసం పోటీలో.. ఫాతిమా నైసబ(సంసిద్ధ క్యాంఫర్డ్ పాఠశాల), నవ్యశ్రీ(కస్తూర్బా నగరపాలకోన్నత పాఠశాల), వైష్ణవి(రెయిన్‌బో పాఠశాల) తొలి మూడు బహుమతులు కైవసం చేసుకున్నారు. క్విజ్ పోటీలో.. మేధాప్రజ్వల(విజయం పాఠశాల), మోక్షితసాయి(శ్రీ చైతన్య పాఠశాల), టెండుల్‌సాయి(రెయిన్‌బో పాఠశాల) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. న్యాయ నిర్ణేతలుగా అరుణకుమారి, శ్రీరంజని, లక్ష్మీప్రియ వ్యవహరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు రహదారి భద్రతకు కట్టుబడాలి

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: సాంకేతిక యుగ వారసులైన ఇంజినీరింగ్ విద్యార్థులు వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రతకు కట్టుబడాలని జిల్లా రవాణా శాఖాధికారి కొర్రపాటి మురళీమోహన్ కోరారు. యంగ్‌ఇండియా సంస్థ ఛైర్మన్ నితిన్, కోఛైర్మన్ బాలాజీ హేచరీస్ డైరెక్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో అమర హాస్పిటల్ సౌజన్యంతో రహదారి భద్రత.. అత్యవసర సేవలపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. డీటీసీ మాట్లాడుతూ.. వాహనాలతో రోడ్డుపైకి వచ్చిన ప్రతిఒక్కరూ మోటారు వాహన నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. యువత అధిక వేగానికి ఆకర్షితులై తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయవద్దని హితవు పలికారు. హెల్మెట్‌ను భారంగా భావించకుండా జీవితాలకు భరోసాగా తలవాలని సూచించారు. అంతకుముందు అమర ట్రామా అండ్ ఎమర్జెన్సీ సిస్టమ్ నిపుణులు సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు. అమర్‌రాజ ఎనర్జీ అండ్ మొబిలిటీ అందజేసిన 50 హెల్మెట్లను విద్యార్థులకు అందజేశారు. ఎంవీఐలు శ్రీనివాసులు, స్వర్ణలత, అమర వైద్యుడు అశోక్, రహదారి భద్రతా వైద్యురాలు పూజవాణి, యంగ్ ఇండియా ప్రతినిధులు హోషిమ, హర్షద్, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి శిరస్త్రాణం అందజేస్తున్న డీటీవో మురళీమోహన్, యంగ్ ఇండియా సంస్థ కోఛైర్మన్ ప్రణీత్

కేసు 6కు వాయిదా

చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే : చిత్తూరు నగర మేయరు దంపతులు కఠారి అనురాధ, మోహన్ హత్య కేసు విచారణలో తప్పుడు సాక్ష్యం కేసును ఫిబ్రవరి 6కు వాయిదా వేస్తూ బుధవారం స్థానిక ఆరో అదనపు జిల్లా కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. 14 మంది నగర పాలక సంస్థ ఉద్యోగులు బుధవారం కోర్టుకు హాజరయ్యారు. 14 మంది ఉద్యోగులు సంజాయిషీ ఇచ్చారు. సంజాయిషీపై కోర్టు విచారణ చేపట్టనుంది.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

పెనుమూరు, న్యూస్‌టుడే: చెర్లోపల్లె ఎస్టీ కాలనీ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడని ఎస్సై వెంకటనరసింహం తెలిపారు. ఆయన కథనం మేరకు.. జీడీనెల్లూరు మండలం పెద్దదామరగుంటకు చెందిన జ్యోతిబాబు(42) తన ద్విచక్ర వాహనంపై పెనుమూరు మండలం ఉగ్రాణంపల్లెకు వస్తున్నాడు. అదే సమయంలో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ అతడిని ఢీకొంది. ఈ ఘటనలో అక్కడికక్కడే మృతి చెందగా.. ట్రాక్టర్ డ్రైవర్ వాహనంతో పాటు పరారయ్యాడన్నారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి..

వడమాలపేట, న్యూస్‌టుడే: రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన వడమాలపేట మండలం పాదిరేడు సమీపంలో జరిగింది. రైల్వే పోలీసుల కథనం మేరకు.. గుర్తుతెలియని వ్యక్తి పాదిరేడు సమీపంలోని రైలు కిందపడి మృతి చెందాడు. అతడు తెల్ల షర్టు, కాఫీ కలర్ ప్యాంట్, ఎర్ర టవలు ధరించి ఉన్నాడు. మృతుడి వయస్సు సుమారు 60 సంవత్సరాలు ఉంటుంది. ఎడమ కంటిపై రెండు పుట్టుమచ్చలు ఉన్నట్లు రేణిగుంట రైల్వే పోలీసులు తెలిపారు.

భూ విలువల సవరణపై ప్రతిపాదనలు

జిల్లా కమిటీ ఆమోదించాక ఒకటో తేదీ నుంచి అమలు

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: భూముల విలువల సవరణపై ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఏటా పట్టణ, నగర పరిధిలో భూవిలువల్ని సవరించడం సాధారణంగా జరిగే ప్రక్రియ. ఇందులో భాగంగా జిల్లాలోని పట్టణ, నగరపాలక ప్రాంతాలతో పాటు పట్టణాభివృద్ధి ప్రాంత పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లోనూ భూవిలువల సవరణకు చేపట్టిన కసరత్తు కొలిక్కివచ్చింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వారీగా బహిరంగ మార్కెట్, ప్రభుత్వ విలువ మధ్య తేడా గుర్తించారు. వాణిజ్య ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ సరళి ఎలా ఉంది..? నివాస ప్రాంతాల్లో ఎలా ఉంది..? తదితర వివరాలు పరిశీలించారు. భవిష్యత్తులో ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి, స్థిరాస్తి రంగ అభివృద్ధి అంశాల్ని పరిగణనలోకి తీసుకున్నారు.

చిత్తూరు రిజిస్ట్రేషన్ భవనం

నేటి నుంచి అభ్యంతరాల స్వీకరణ..: విలువల సవరణకు జిల్లా మార్కెట్ వాల్యూ రివిజన్ కమిటీ పచ్చజెండా ఊపింది. వివిధ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ సరళిని గమనించి విలువలు 10 నుంచి 20 శాతం లోగా సవరించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటిపై గురువారం అభ్యంతరాలు స్వీకరించి పరిశీలించనున్నారు. ఈ నెల 31న కలెక్టర్ అధ్యక్షతన జరిగే రివిజన్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకుని పెంపు శాతాన్ని ఖరారు చేయనున్నారు. సవరించిన విలువల్ని ఐజీఆర్ఎస్ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి.

విలువ ప్రకారం రుసుములు..: సాధారణంగా భూ విలువ ప్రకారం స్టాంపు డ్యూటీ చెల్లింపులు ఉంటాయి. సేల్ డీడ్, గిఫ్ట్ డీడ్, అగ్రిమెంట్, ఇలా వివిధ రకాల రిజిస్ట్రేషన్లు నమోదవుతుంటాయి. భూ విలువల సవరణ తర్వాత చెల్లించే రుసుములు స్వల్పంగా పెరగనున్నాయి.

'నెయ్యి కల్తీ చేయలేదని ప్రమాణం చేయగలరా..?'

చిత్తూరు(జిల్లా పంచాయతీ): వైకాపా హయాంలో తితిదే లడ్డూ ప్రసాదంలో వినియోగించే నెయ్యిలో కల్తీ చేయలేదని నాటి తితిదే ఛైర్మన్, వైకాపా నాయకులు ప్రమాణం చేయగలరా అని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ బుధవారం ఓ ప్రకటనలో సవాల్ విసిరారు. నెయ్యిలో కల్తీ జరిగిందని దర్యాప్తు సంస్థ సిట్ నిగ్గుతేల్చిన విషయమై వైకాపా నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

జిల్లాకు 1,184 టన్నుల యూరియా

చిత్తూరు(వ్యవసాయం): రబీ సాగు అవసరాల నిమిత్తం బుధవారం జిల్లాకు 1,184 టన్నుల యూరియా చేరిందని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మురళి తెలిపారు.

27,922 పశువులకు వైద్య సేవలు

చిత్తూరు(వ్యవసాయం): జిల్లాలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాల ద్వారా బుధవారం ఒక్కరోజే 2,118 పశువులకు వైద్యసేవలు అందించినట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ ఉమామహేశ్వరి తెలిపారు.

పోస్టాఫీసులతో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిపుష్టి

పుత్తూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబంలో పొదుపుతో ఆర్థికంగా పరిపుష్టి సాధించడానికి పోస్టాఫీసులు కీలకంగా వ్యవహరించాలని కర్నూలు రీజియన్ పోస్టు మాస్టర్ జనరల్ ఉపేందర్ పేర్కొన్నారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో తిరుపతి తపాలా డివిజనల్ సీనియర్ సూపరింటెండెంట్ మేనేజరు తన్వీర్ అధ్యక్షతన వార్షిక ప్రగతి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో కేంద్రం రూ.5 వేల కోట్లు తపాలాశాఖ సమకూర్చనుందన్నారు. తమ కార్యాలయాలను లాభాల బాటలో నడిపించే బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్ వసంత, ఏఎస్పీలు ఆర్ముగం, నాగరాజు, పోస్టల్ ఇన్‌స్పెక్టర్లు సతీష్, రామ్మోహన్, బాలాజీ, మణికంఠ, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి **టెండరు ప్రకటన**

శ్రీ కే.టి దేవాలయాల సమూహం, టిటిడి, తిరుపతి

1) శ్రీ కోదండ రామస్వామి దేవాలయం, చంద్రగిరి, 2) శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయం, తొండమాన్‌పురం, 3) శ్రీ కరిమాణిక్య & నీలకంఠేశ్వర స్వామి దేవాలయాలు, తుమ్మూరుకు పుష్పాలు మరియు అలంకరణ పుష్పాలు సరఫరా చేయుటకు సీల్డు ఆఫ్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూళ్ల జారీ ప్రారంభ తేది: 28.01.2026 నుండి మరియు టెండరు దాఖలుకు చివరి తేది: 02.02.2026 వరకు. టెండరుదారు ఏవేని తదుపరి వివరాలకు O/o Dy EO (శ్రీ కెటి), టిటిడి, తిరుపతి వారిని 9000488968 పై సంప్రదించవచ్చును.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No.376), Dt: 28-01-2026 కార్యనిర్వహణాధికారి

EENADU Classifieds

EDUCATION

DISTANCE EDUCATION

10th/Inter, BA, B,Com., B.Sc,BBA, BCA, BLIS, MA,M.Com, M.Sc, MCA, MBA,MLIS, Dip, B.Tech,M.Tech, Ph.D, BNYS, BPT, Pharmacy, LLB, BA LLB. 9032030124

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే

తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి



B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, SIVAKUMAR AMMULURU, S/o Murali Naidu Ammuluru, Residing atD.No.19-9-61, Jaya Lakshmi Colony, Opp to Current Office, Tirupati, Tirupati District - 517505, India. Henceforth be known asSIVAKUMAR AMMULURU (New Name)Instead of AMMULURU SOMA SIVA KUMAR(Old Name).

JOBS

Wanted MPT/ BPT/ M.Sc. Bio-Chem/ M.Sc. MLT/ MA-Psychology/ M.A.- Sociology, Qualified Lecturers for Vijayawada. ✆ 9133340140.

ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థనందు Job చేయుటకు Male/ Female (House Wifes) & లైసెన్స్ కలిగిన LIC & Bank ఏజెంట్స్ కావలెను. Q: 10th & Above, తిరుపతి. ✆ 9505850438.

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. Weekly 5000 to10,000 సంపాదించుకునే అవకాశం. ✆ 99593 78908.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

ఇటు వచ్చారో.. జారిపడతారు

ఇది చిత్తూరు-తిరుపతి జాతీయ రహదారి.. చిత్తూరుకు తలమానికంగా ఉన్న ఈ మార్గంలో రోడ్డు వెంట మురుగు ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతోంది. మురకంబట్టు శివారులో రోడ్డు వెంట ప్రవహిస్తోన్న ఈ మురుగుతో రోడ్డు అంతా పాచిపట్టి పోయింది. పొరపాటున ద్విచక్ర వాహన చోదకులు, పాదచారులు ఇటుగా వచ్చారంటే జారి కింద పడిపోతున్నారు. అధికారులు సదరు మురుగు నిలవకుండా చూడాలి. -ఈనాడు, చిత్తూరు

20 మందికి రూ.2 లక్షల జరిమానా

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన 20 మందిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. వారిలో ఒకొక్కరికి రూ. పది వేలు చొప్పున రూ.2 లక్షలు జరిమానా న్యాయమూర్తి విధించారని ట్రాఫిక్ సీఐ లక్ష్మీ నారాయణ బుధవారం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం: సమస్య: దుర్గానగర్ కాలనీ కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. **-స్థానికులు**

సమాధానం: డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులు చేపడతాం. **-లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ**

సమస్య: బుట్టిరెడ్డికండ్రిగలో కాల్వల్లో చెత్తాచెదారం నిండి దుర్వాసన వెదజల్లుతోంది. **- ప్రవీణ్, స్థానికుడు.**

సమాధానం: రెండ్రోజుల్లో కాలువలు శుభ్రం చేయిస్తాం. **- దిలీప్, పంచాయతీ కార్యదర్శి**

న్యూస్‌టుడే, వడమాలపేట: సమస్య: నెట్టేరి విద్యుత్తు ఉపకేంద్రం నుంచి చవరంబాకం వ్యవసాయ నియంత్రికలకు సరఫరా అయ్యే 11 కేవీ తీగలను సిబ్బంది తొలగించారు. **-రైతులు**

సమాధానం: సిబ్బందిని క్షేత్రస్థాయికి పంపి సమస్య పరిష్కరింపజేస్తాం. **- ప్రభాకర్‌రెడ్డి, ఏడీఈ, ట్రాన్స్‌కో**

చిత్తూరు నగరం: సమస్య: లక్ష్మీనగర్‌కాలనీలోని కాలువల్లో చెత్త పేరుకుపోయింది. **- స్థానికులు**

సమాధానం: పూడికతీత పనులు చేపడతాం. **-లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ**

సీసీరోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

మల్లేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

పూతలపట్టు, న్యూస్‌టుడే: కోట్లపల్లె స్వయంభు శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయాన్ని తమిళనాడులోని అరుణాచలం ఆలయ తరహాలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. కోట్లపల్లె నుంచి శ్రీమల్లేశ్వరస్వామి ఆలయానికి.. అయ్యప్పగారిపల్లె, పోటుకనుమ గ్రామస్థుల సహకారంతో రూ.70 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును ఆయన బుధవారం ప్రారంభించారు. అరుణాచలం నిత్యం గిరిప్రదక్షిణ భక్తులతో రద్దీగా ఉంటుందని, ఆ తరహాలో ఇక్కడా గిరి ప్రదక్షిణ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆలయాభివృద్ధికి రూ.1.65 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇటీవల డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు అందజేశామని చెప్పారు. తితిదే నిధులు సైతం ఈ ఆలయానికి మంజూరు చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చిత్తూరు నుంచి కాణిపాకం, పాటూరు, అయ్యప్పగారిపల్లె, పాకాల మీదుగా తిరుపతికి ఆర్టీసీ బస్సును అయ్యప్పగారిపల్లెలో ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో పేటమిట్ట సర్పంచి గల్లా రాధాకృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు దొరబాబు చౌదరి, నాయకులు యువరాజులు, బాబురావు, గోపి, మురళీమోహన్, చంద్రబాబు, వినోద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కారకాంపల్లెలో పశువైద్య శిబిరం.. తవణంపల్లె: మండలంలోని కారకాంపల్లెలో ఉచిత పశువైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ జేడీ ఉమామహేశ్వరి ఈ శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పాడిరైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మండల పశువైద్యాధికారి శ్రీధర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సమకూరిన ఆదాయం..

చవటపల్లిలో అనధికార లేఅవుట్ తొలగిస్తున్న నగరపాలక సిబ్బంది

- ముగిసిన గడువు
- మరిన్ని దరఖాస్తులపై దృష్టి
- గత ప్రభుత్వంలో ఇబ్బడి ముబ్బడిగా లేఅవుట్లు

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

అనుమతులు తీసుకోని లేఅవుట్లలో ఇళ్ల స్థలాల(ప్లాట్ల) క్రమబద్ధీకరణకు దరఖాస్తు గడువు ముగిసింది.. ఈ పథకానికి నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటివరకు 299 ప్లాట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు అందాయి.. ఈ గడువు పెంచాలన్న విజ్ఞప్తులపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. . మరోవైపున ఆయా దరఖాస్తుల ద్వారా నగర పాలక సంస్థకు రూ.2.34 కోట్లు ఆదాయం సమకూరింది. . ఈ గడువు పెంచితే వచ్చే అదనపు దరఖాస్తులతో ఆదాయం మరింత పెరగనుంది.

మొత్తం దరఖాస్తులు: 229
అనుమతి ఇచ్చినవి: 65
తిరస్కరించినవి: నాలుగు
షార్ట్ ఫాల్: రెండు
ఆదాయం: రూ.-2.34 కోట్లు

గతంలో ఇష్టానుసారంగా..

అనధికార లేఅవుట్లలోని ప్లాట్ల క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్)కు కూటమి ప్రభుత్వం గతేడాది జులైలో అవకాశం ఇవ్వగా.. నగరపాలక సంస్థ ఈ పథకంపై వివిధ మార్గాల్లో ప్రచారాన్ని నిర్వహించింది. ప్రజల్లో అవగాహన కోసం నగర కూడళ్లలో ఫ్లెక్సీలు, బ్యానర్ల ఏర్పాటుతో పాటు.. మైక్‌సెట్, కరపత్రాల ద్వారా ప్రచారాలు నిర్వహించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇబ్బడి ముబ్బడిగా నగరంలో అక్రమంగా లేఅవుట్లు ఏర్పాటు చేశారు. కొందరికి నగరపాలక సంస్థ అనుమతి తీసుకోవాలన్న అంశంపై సక్రమంగా అవగాహన లేకపోవడంతో.. అనధికార లేవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేశారు. తీరా వీటిని క్రమబద్ధీకరించు కోవడానికి కూటమి ప్రభుత్వం గతేడాది జులై నుంచి అవకాశం కల్పించడంతో ఈ మేరకు దరఖాస్తులు చేసుకున్నారు.

మరింత పెరగనున్న ఆదాయం..

అటు ప్లాట్ల యజమానుల స్థలాలు క్రమబద్ధీకరించుకోవడంతో పాటు, దరఖాస్తుల ద్వారా ఇటు నగరపాలక సంస్థకు రూ.2.34 కోట్లు ఆదాయం వచ్చింది. ఇది దరఖాస్తు చేయడానికి ప్రారంభ రుసుము(ఇనీషియల్ అమౌంట్) మాత్రమే. క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తయితే వివిధ రకాల ఛార్జీలు యజమానులు చెల్లించడం ద్వారా ఆదాయం మరింత పెరుగుతుంది. నగరంలోని వివిధ అనధికార లేఅవుట్లలో మరో 300 ప్లాట్లకు దరఖాస్తులు రావలసి ఉంది. మొత్తం 600 దరఖాస్తులు అందితే.. నగరపాలక సంస్థకు రూ.8 కోట్ల వరకు ఆదాయం వస్తుందని భావిస్తున్నారు. 2019లో ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఎర్ఎస్ పథకానికి నగరంలో కేవలం 37 దరఖాస్తులే అందాయి. గత వైకాపా ప్రభుత్వంలో నగరంలో దాదాపు 30 లేఅవుట్ల వరకు అనధికారికంగా ఏర్పాటు చేసినట్లు సమాచారం.

> **అనుమతి తప్పనిసరి..**
>
> యజమానులు నగరపాలక సంస్థ అనుమతి తీసుకుని నగరంలో లేఅవుట్లు ఏర్పాటు చేసుకోవాలి. లేకుంటే అనధికారంగా ఉన్న వాటిని చట్టప్రకారం వెంటనే తొలగిస్తాం.
>
> **- నరసింహ ప్రసాద్, కమిషనర్, నగరపాలక సంస్థ**

ఆర్టీసీ చోదకుల వివరాలు పంపించండి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: తిరుపతి, చిత్తూరు, మదనపల్లె జిల్లాల్లోని డిపోల్లో పనిచేసే 25 మంది సీనియర్ డ్రైవర్లకు ఏడీసీ, కంట్రోలర్లుగా ఉద్యోగోన్నతి కల్పించేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టింది. ఉద్యోగోన్నతి కల్పించాలని కోరుతూ ఆర్టీసీ బోర్డు సభ్యులు ప్రభుత్వానికి మంగళవారం విజ్ఞప్తి చేశారు. డ్రైవర్ల వివరాలను పంపాలని తిరుపతి జిల్లా ప్రజారవాణాధికారి జగదీశ్ డీఎంలను ఆదేశిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సురేష్ యాదవ్‌ను సత్కరిస్తున్న రమేష్ నాయుడు

జిల్లా అధ్యక్షుడికి సత్కారం

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సురేష్ యాదవ్ చిత్తూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఛైర్మన్ రమేష్ నాయుడిని బుధవారం కలిశారు. బ్యాంకు ప్రధాన కార్యాలయంలో సురేష్‌యాదవ్‌ను. . ఛైర్మన్ సత్కరించి అభినందనలు తెలియజేశారు. బీసీల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాశీ, మంజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఎంఈవో విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని కత్తెరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. వివిధ క్రీడా పోటీల విజేతలకు హెచ్ఎం చెంగల్రాజు బహుమతులు అందజేశారు. విద్యాకమిటీ ఛైర్మన్ ఉమాపతి, కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు మోహనమురళి, చలపతిరావు పాల్గొన్నారు.

పురాతన ఆలయాలను కాపాడుకోవాలి

పాలసముద్రం, న్యూస్‌టుడే: పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తితిదే పాలకమండలి సభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి కోరారు. గంగమాంబాపురం శ్రీనాగవల్లీ సమేత నాగేశ్వరస్వామి ఆలయ మహా కుంభాభిషేక వేడుకల్లో ఆయన బుధవారం పాల్గొని మాట్లాడారు. అందరూ సనాతన ధర్మాన్ని పాటించాలని చెప్పారు. ఉత్సవాల సందర్భంగా స్వామి వారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు, ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థ అధినేత రమేష్ రాజు, తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి వాసునాయుడు, సర్పంచి హరి, ఉత్సవాల నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

కుంభాభిషేకం నిర్వహిస్తున్న పండితులు

ఉత్సవాల్లో పాల్గొన్న తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి, తెదేపా రాష్ట్ర నేత చిట్టిబాబునాయుడు

ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈవో పెంచల కిశోర్

గణనాథుడి సేవలో ఎమ్మెల్యే

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈవో పెంచల కిశోర్ రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శనం అనంతరం వారికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. ఏఈవో రవీంద్రబాబు, తెదేపా ఐరాల, పూతలపట్టు మండలాల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, దొరబాబు, కాణిపాకం మాజీ సర్పంచి కేసీ మధుసూదన్ రావు, నాయకులు యువరాజులు నాయుడు, గోపీ పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం అందజేస్తున్న నిత్యాన్నదాన పథకానికి తవణంపల్లె మండలం ముత్తరపల్లెకు చెందిన గురప్ప నాయుడు రూ.లక్ష మొత్తాన్ని ఆలయ ఏఈవో రవీంద్రబాబుకు బుధవారం అందజేశారు. అధికారులు.. దాతకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దాత గురప్పనాయుడు

సంపద కేంద్రం.. మందుబాబులకు నిలయం

అధికారుల నిర్లక్ష్య వైఖరితో మండలంలోని చీలాపల్లె సంపద కేంద్రం మందుబాబులకు నిలయంగా మారింది. గ్రామాల్లో సేకరించిన తడి, పొడి చెత్తతో సంపద కేంద్రాల్లో వర్మీ కంపోస్టు తయారుచేయాలి. దాన్ని రైతులకు విక్రయించి పంచాయతీలు ఆదాయాన్ని పెంచుకోవాలనే ఉద్దేశంతో నెలకొల్పిన ఈ కేంద్రాలను అధికారులు గాలికొదిలేయడంతో ఈ దుస్థితి నెలకొంది. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుడిపాల

పేరుకే బోర్డు.. ఊరి పేరు అడగొద్దు..

చిత్తూరు నగర శివారులోని పెనుమూరు క్రాస్ వద్ద ఆర్అండ్‌బీ అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో వెళ్తే వచ్చే ప్రాంతాల పేర్లు, ఎంత దూరం ఉందో తెలిపేందుకు దీన్ని ఏర్పాటు చేశారు. బోర్డు ఏర్పాటు ఉద్దేశం వాహన చోదకులకు ఎంతో ముఖ్యం. అందులో అక్షరాలు చెదిరిపోవటంతో ఏ ఊరు ఎటువెళ్లాలో తెలియని స్థితిలో చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. -ఈనాడు, చిత్తూరు

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.. పుత్తూరు, న్యూస్‌టుడే: దేశవ్యాపంగా సీఐటీయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న నిర్వహించే సమ్మెలో అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని అంగన్‌వాడీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. యూనియన్ కార్యదర్శి మునికుమారి, అధ్యక్షురాలు విజయకుమారి, కమల, దుర్గ, అంబిక పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడి .. పూతలపట్టు, న్యూస్‌టుడే: రైతులు తమ పంటలకు సమగ్ర పోషక, సస్యరక్షణ పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త సుధాకర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో రాస్ కృషివిజ్ఞాన కేంద్రం, కోకోకోలా ఇండియా సహకారంతో బుధవారం మామిడిలో సమగ్ర పంట యాజమాన్యంపై రైతులకు శిక్షణ నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి రామాంజనేయులు, కేవీకే శాస్త్రవేత్త అనిల్‌కుమార్, ఉద్యానశాఖ అధికారిణి లక్ష్మీప్రసన్న, రాస్ ప్రాజెక్టు సిబ్బంది చంద్రబాబు, నీరజ్ పాల్గొన్నారు.

నూతన పరిశ్రమలతో పేదరిక నిర్మూలన .. పుత్తూరు, న్యూస్‌టుడే: చిన్న, కుటీర పరిశ్రమల స్థాపన ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం పెరుగుతుందని, నిరుద్యోగం, పేదరికం తదితర సమస్యలు తగ్గించడంలో సహాయ పడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమౌళి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. కళాశాలల్లో జరిగే శిక్షణలో ఆసక్తి, ప్రతిభ చూపిన విద్యార్థులకు అమరావతిలో టాటా ఇన్నోవేషన్ హబ్‌లో ప్రత్యేక శిక్షణ పొందే అవకాశం లభిస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య, కన్వీనర్ తిరుమలయ్య, అధ్యాపకులు గంగయ్య, వెంకటేశన్, వెంకట కృష్ణయ్య, వసంత్‌కుమార్, బాబురావు, గాయత్రి, శ్రీదేవి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి.. కార్వేటినగరం, న్యూస్‌టుడే: పాడి రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ గోవిందయ్య కోరారు. మండలంలోని ముక్కరవానిపల్లిలో గోపాలమిత్ర కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం లేగదూడల ప్రదర్శనలో పాల్గొని వాటి ఆరోగ్యంపై సలహాలు, సూచనలిచ్చారు. ఏడీ వాసు, సర్పంచి గుణవతి, పశువైద్యాధికారులు కృష్ణ, హేమకుమార్, శ్రీవిద్య, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆయన మృతి తీరనిలోటు.. చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: భాజపా సీనియర్ నేత మణినాయుడు మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిబాబు, చిత్తూరు సెంట్రల్ అధ్యక్షుడు షణ్ముగం తెలిపారు. బుధవారం తేనెబండలోని మణినాయుడు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యారంగం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి రోజా, కరుణాకర్‌రెడ్డి తదితరులు

విభేదాలు వద్దు.. సమష్టిగా పనిచేయండి

నగరి, న్యూస్‌టుడే: విభేదాలు వద్దు.. కలిసికట్టు పనిచేయాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరిలో వైకాపా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మాజీ మంత్రి రోజా అధ్యక్షతన బుధవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నిర్వీర్యమైందని, ప్రజా సమస్యలపై మాట్లాడితే అక్రమ కేసులు, బెదిరింపులు పెరిగాయన్నారు. మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ.. నగరి ఎమ్మెల్యే స్థానికులపై పడి దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. చేనేత కార్మికులకు 500 యూనిట్లు విద్యుత్తు ఇస్తామని చెప్పి జీవో ఇచ్చి రెండేళ్లయినా ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ✦ రాసలీలలకు పాల్పడిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి ఆర్కే రోజా డిమాండ్ చేశారు. స్థానిక ఏజేఎస్ కల్యాణ మండపం వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేశారు. మహిళలపై నేరాలు చేస్తున్న కీచక ఎమ్మెల్యేను వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డెప్ప, మున్సిపల్ ఛైర్మన్లు హరి, నీలమేఘం పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE
DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR
OF REGISTRATION OF CHITS)
TIRUPATI TOWN
Arbitration Claim Petition No.92/2024
Between : Shriram Chits India Private Ltd., Tirupati-1 Branch, Rep by its GPA / Sr. Manager ... Disputant
Vs
And : S.Mich Talin & others ... Opponents
To
2) Kalluri Jagadeesh Kumar, S/o Veeraiahachary, R/at D.No.2-14, Bound Street, Puttur.
NOTICE TO OPPONENT-2
The above named Disputant filed a case against you No.2 for recovery of amount of Rs.11,51,936/- and the above case is posted to 07.02.2026 for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 A.M without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.
By Order of Dy. Registrar of Chits
O/o The District Registrar (R & S), Tirupati District.

'సమస్యల పరిష్కారానికి ఉద్యమం తప్పదు'

కార్వేటినగరం, న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయక తప్పదని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి యువరాజు అన్నారు. కార్వేటినగరంలో ఎస్టీయూ ఉద్యమ కరపత్రాలను బుధవారం ఆయన ఆవిష్కరించారు. దశల వారీగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఎస్టీయూ మండల అధ్యక్షుడు శివశంకర్, కార్యదర్శి సురేష్, జిల్లా నాయకులు చంద్రశేఖర్, నాగేంద్రరాజు, సర్దార్, నాయకులు కార్తికేయులు, వేణు, వాసు, విశ్రాంత ఉపాధ్యాయులు హేమాద్రి, పొన్ను రంగం పాల్గొన్నారు.

ఉద్యమ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కార్యదర్శి యువరాజు, ప్రతినిధులు

రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ

నగరి, న్యూస్‌టుడే: పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థి ఇషాక్ స్కేటింగ్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపారని ఏజీఎం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆ విద్యార్థిని బుధవారం డీజీఎం కొండలరావు, ప్రిన్సిపల్ కార్తీక్ అభినందించారు. ఆర్ఐ కిరణ్, ఇషాక్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇషాక్‌ను అభినందిస్తున్న పాఠశాల ప్రతినిధులు

పాడిరైతులకు భరోసా

పల్లెచెరువు శిబిరంలో పశువులకు చికిత్స చేస్తున్న వైద్యుడు

తవణంపల్లె, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పాడిరైతులకు అండగా నిలిచింది. పశువైద్య శిబిరాలు, బీమాలో 85 శాతం రాయితీ కల్పిస్తోంది.

పూతలపట్టు నియోజకవర్గంలో ఇలా..					
మండలం	పశువులు	గేదెలు	గొర్రెలు	మేకలు	ఇతర జీవాలు
తవణంపల్లె	15,538	19	2,927	3,610	4,13,163
ఐరాల	16,30	2	6,417	5,289	18,707
పూతలపట్టు	14,738	0	5,189	3,909	2,43599
బంగారుపాళ్యం	22,602	11	4,612	4,982	4,69,283
యాదమరి	15,648	7	2,863	3,722	3,88,256

ఉచిత శిబిరాలతో సత్ఫలితాలు

రైతు కుటుంబాలు వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతంలో అధిక శాతం ఇప్పుడు పాడి పెంపకం ద్వారా కుటుంబాలను పోషిస్తున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పశువులు పలు రకాల వ్యాధులతో మృత్యువాత పడుతున్నాయి. ఒకవైపు నష్టపోయిన రైతులకు సాయం అందిస్తూనే మరోవైపు గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది.

ముమ్మర సేవలు..

వైద్యులు పశువులను పరీక్షించాక అవసరమైన వాటికి శస్త్రచికిత్సలు నిర్వహిస్తారు. ఎదకు రాని, చూడి కట్టని, ఇతర గర్భకోశ వ్యాధులకు చికిత్స అందజేస్తారు. కృత్రిమ గర్భధారణ, చూడి పరీక్షలు చేసి సూచనలు చేస్తారు. గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు, వ్యాధి నివారణ టీకా వేస్తారు. పశుపోషకులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తారు. 85 శాతం రాయితీపై బీమా అందుబాటులో ఉంది.

> **83 శాతం పూర్తిచేశాం..**
>
>
>
> ఈ నెలాఖరు వరకు నిర్వహించనున్న ఉచిత పశు వైద్య శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలి. గొర్రెలు, మేకలకు సంబంధించి ఏ సమస్య ఉన్నా వైద్యులు పరీక్షించి చికిత్స చేస్తారు. ఐదు మండలాల్లో 147 ఉచిత వైద్య శిబిరాలకు గాను.. 122 నిర్వహించాం. 6.344 మంది రైతులు సద్వినియోగం చేసుకున్నారు.
>
> **-శ్రీధర్, పశువైద్యాధికారి, తవణంపల్లె**

రెండు ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

గుడిపాల: చిత్తూరు నగరం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు తమ స్వాధీనంలో ఉన్నాయని ఎస్సై రామ్మోహన్ బుధవారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. మురకంబట్టు ఇసుక రీచ్ నుంచి స్థానింగా నివసిస్తున్న విజయ్.. రెండు ట్రాక్టర్లతో ఇసుక తమిళనాడుకు తరలిస్తుండగా చిత్తూరు గ్రామీణ మండలం గంగాసాగరం వద్ద చిత్తూరు తాలూకా పోలీసులు స్వాధీనం చేసుకుని తమకు అప్పగించారని చెప్పారు.

రుణం ఇప్పిస్తామని మోసం

బంగారుపాళ్యం: దిగువ బందార్లపల్లెకు చెందిన శారదమ్మ.. కొద్దికాలంగా బంగారుపాళ్యంలోని గంగమ్మ ఆలయం వద్ద కూరగాయల వ్యాపారం చేస్తోంది. ఆమెను ఈ నెల 22న గుర్తుతెలియని వ్యక్తి పరిచయం చేసుకుని వ్యాపారాభివృద్ధికి రూ.లక్ష రుణం ఇప్పిస్తామని నమ్మించాడు. ఆమె ఫోన్ తీసుకుని రూ.15 వేలు కాజేశాడు. ఆమెను.. మోసగించిన వ్యక్తి తిరుపతికి చెందిన రాజేష్‌గా గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు.

చెరువులో పడి యువకుడి మృతి

చిత్తూరు క్రైం: మండలంలోని పాతవెంకటాపురం చెరువులో అదే గ్రామానికి చెందిన కపిల్ దేవ్(32) బుధవారం శవమై తేలాడు. గత సోమవారం చేపల వేటకు అని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన అతడు మళ్లీ తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ప్రయోజనం కనిపించలేదు. బుధవారం స్థానిక చెరువులో శవమై తేలాడు. మూర్ఛ వ్యాధి ఉన్న అతడు.. చెరువు వద్ద ఎవరూ లేనపుడు చేపలు పడుతూ అందులో పడి మృతిచెంది ఉంటాడని కుటుంబసభ్యులు భావిస్తున్నారు.

ఎర్రచందనం కేసులో ఏడాది జైలు

తిరుపతి (లీగల్): తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్ డివిజన్ పరిధిలో నమోదైన ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందితులు ఒక్కొక్కరికి ఏడాది జైలుశిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ తిరుపతిలోని ఎర్రచందనం ప్రత్యేక మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి ఎస్.శ్రీకాంత్ బుధవారం తీర్పు వెలువరించారు. 2010లో నమోదైన ఈ కేసులో చిత్తూరు జిల్లా మురకంబట్టు గ్రామం పాతవీధికి చెందిన సుబ్రహ్మణ్య గణేష్, అదే ప్రాంతం అగ్రహారం గ్రామానికి చెందిన షేక్ మౌలానాను అరెస్టు చేసి 12 ఎర్రదుంగలు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచారు.

IN THE COURT OF THE HON'BLE PRL. FAMILY JUDGE AT KOLAR
G & WC 14/2025
PETITIONER : K.R. Madhu Jnanendra
V/S
RESPONDENT: M.R. Madhuri
NOTICE UNDER ORDER 5 RULE 20 OF C.P.C TO THE RESPONDENT BY ADVERTISEMENT IN NEWS PAPER
To
M.R. Madhuri
W/o K.R. Madhu Jnanendra
D/o late Ramesh Babu
Aged about 33 years
17-511, Ponnaiman Kovil Street
Chittoor, Andhra Pradesh - 517001
Mob: 7760533321
IN THE MATTER OF THE WARD
Master Virajith K.M.
S/o K.R. Madhu Jnanendra
Aged about 03 years
Where as the above petitioner has instituted the above petition against the respondent for the custody of the child You are hereby noticed to appear in this court in person or Through an advocate on 16-03-2026 at 11.00 o'clock in the forenoon to answer the same, failing which you will be placed exparte and the suit will be disposed.
Given Under my hand and the seal of the court, on this day of 24th January-2026.
By order of the Court
Sd/- Cheif Ministrial Officer, Prl Family Court,Kolar
B. Sadashivachari
Advocate, Kolar
The Advocate for the petitioner

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం

సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలకు అన్నదమ్ముల ఎంపిక

సురేశ్, నవీన్

రామకుప్పం, న్యూస్‌టుడే: ఐదవ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలకు అన్నదమ్ములు సురేశ్, నవీన్ కెప్టెన్, వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. మండల పరిధిలోని వీర్లమలకు చెందిన శివలింగం, జ్యోతి దంపతుల కుమారులు సురేశ్, నవీన్ తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు. గత నెల నెల్లూరు జిల్లా కావలిలో జరిగిన షూటింగ్ బాల్ పోటీల్లో ఉమ్మడి జిల్లా తరఫున పాల్గొని రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి 7, 8 తేదీల్లో తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో జరుగనున్న పోటీల్లో ఏపీ తరఫున పాల్గొననున్నారు.

క్వారీల్లో పేలుళ్లు.. భయాందోళనలో ప్రజలు

❖ దెబ్బతింటున్న నిర్మాణాలు ❖ పట్టించుకోని అధికారులు

శాంతిపురం మండలం సి.బండపల్లె సమీపంలోని క్వారీల్లో భారీ పేలుళ్ల కారణంగా స్థానికంగా నిర్మాణాలు దెబ్బతింటున్నాయి. జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల భవనాలు పేలుళ్ల తీవ్రతకు నెర్రెలు ఏర్పడి ప్రమాదభరితంగా మారడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భవనాలు, విద్యాలయాలకు కూతవేటు దూరంలో క్వారీల్లో యథేచ్ఛగా పేలుళ్లు జరుపుతున్నారని స్థానికులు వాపోతున్నారు. రాళ్లబూదుగూరు పంచాయతీ సాతు గ్రామానికి దగ్గర్లో పేలుళ్ల వల్ల నివాస భవనాలకు పగుళ్లు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

సి.బండపల్లెకు సమీపంలో క్వారీ

కుప్పం, న్యూస్‌టుడే: కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పదుల సంఖ్యలో అధికారిక క్వారీలు.. అదే సంఖ్యలో అనధికారిక క్వారీలు కొనసాగుతున్నాయి. పలుచోట్ల గ్రామాలు, నివాసాలకు అతి సమీపంలోనే క్వారీల నిర్వహణకు అడ్డగోలు అనుమతులిచ్చారని స్పష్టమవుతోంది. నివాస గృహాలకు కనీసం 500 మీటర్ల దూరంలోనే క్వారీల్లో రాతి బండలను పెకలించేందుకు మందుగుండు సామగ్రితో పేలుళ్లు జరుపుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రానైట్ దిమ్మెల కోసం రాతి బండలను భూమిలో నుంచి వేరు చేసేందుకు ఏర్పాటు చేస్తున్న పేలుళ్ల ధాటికి నివాస గృహాలు దెబ్బతింటున్నాయంటున్నారు.

భారీ శబ్దాలతో హడలుతున్న జనం

ప్రభుత్వ, ప్రైవేటు బీడు భూములతో పాటు అటవీ ప్రాంతంలోనూ పలుచోట్ల క్వారీలు కొనసాగుతున్నాయి. బండలను విడగొట్టేందుకు మోతాదుకు మించి మందుగుండు సామగ్రిని వినియోగిస్తున్నందున.. భారీ శబ్దాలు వెలువడుతున్నాయి. దీంతో స్థానికులు హడలిపోతున్నారు. ముఖ్యంగా పొలాల వద్ద నివాసాలు ఏర్పరచుకున్న రైతులు నిత్యం భయం నీడన బతుకులు సాగిస్తున్న దుస్థితి ఏర్పడింది. అటవీ ప్రాంతాల్లో వన్య ప్రాణుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు అంటున్నారు.

ఎక్కడెక్కడంటే..

శాంతిపురం మండలంలో సాతు, రాళ్లబూదుగూరు, పెద్దూరు, సోమాపురం, గెసికపల్లె, గుడుపల్లె మండలంలో యామగానిపల్లె, కనమనపల్లె, ఓఎన్ కొత్తూరు, ద్రవిడ వర్సిటీ, కుప్పం మండలంలో శీగలపల్లె, గుడ్లనాయనపల్లె, కృష్ణదాసనపల్లె, నడుమూరు, ఉర్లఓబనపల్లె తదితర చోట్ల జనావాసాలకు సమీపంలో క్వారీల్లో తరచూ పేలుళ్లు జరుపుతున్నారు.

తట్టెడు మట్టి వేయలేరా..?



గుడుపల్లె మండలం దాసిమానిపల్లెకు వెళ్లే దారి కంకర తేలి అధ్వానంగా దర్శనమిస్తోంది. కి.మీ. దూరం వరకు కంకరతేలిన రోడ్డు ఉండటంతో ఆ దారిన రాకపోకలు సాగించే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. తట్టెడు మట్టి వేసేందుకు అధికారులు చొరవ చూపడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డును బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గుడుపల్లె

పురస్కారాలకు ఎంపిక

పలమనేరు, న్యూస్‌టుడే: మలిశెట్టి సీతారామ్ స్మారక జీవన సాఫల్య సాహితీ పురస్కారాన్ని కథా, నవలా రచయిత, విమర్శకులు రాజారామ్‌కు రూ.11,116 నగదుతో పాటు పురస్కారం ఇవ్వనున్నట్లు నిర్వాహకులు మలిశెట్టి శ్యామ్‌ప్రసాద్ బుధవారం తెలిపారు. కథా రచయిత్రి ఊహ కూడా పురస్కారానికి ఎంపికయ్యారని తెలిపారు. ఫిబ్రవరి 14న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పురస్కారాలు ప్రదానం చేస్తామన్నారు. అలాగే మలిశెట్టి సీతారామ్ స్మారక జాతీయస్థాయి కథల పోటీ ఫలితాలను ప్రకటించారు.

వైభవంగా గంగమ్మ జాతర

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని శెట్టిపల్లెలో బుధవారం గంగమ్మ జాతర వైభవంగా జరిగింది. స్థానిక శ్రీబాటగంగమ్మ ఆలయం వద్ద మంగళవారం రాత్రి అమ్మవారి శిరస్సును అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. నృత్య ప్రదర్శనలతో అమ్మవారి శిరస్సు ఊరేగించారు. బుధవారం ఆలయం వద్ద అమ్మవారి శిరస్సు ప్రతిష్ఠించి పూజలు చేశారు. మహిళలు పిండి దీపాలతో దీపారాధన చేశారు.

పడకేసిన.. పల్లెల ప్రగతి

గుడుపల్లె,న్యూస్‌టుడే: గుడుపల్లె మండలంలోని పలు గ్రామాల్లో ఏళ్ల తరబడి సామాజిక సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పల్లె ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నా పాలకులు, అధికారులు పరిష్కారానికి చొరవ చూపడం లేదు. ప్రధానంగా తాగునీటి సరఫరా సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక గ్రామాల్లో అంతిమయాత్రకు శ్మశానవాటిక స్థలాలు లేకపోగా... ఉన్న వాటికి రోడ్డు వసతి ఉండటం లేదు. పలు గ్రామాల్లోని పాఠశాలల్లో చేపట్టిన నాడునేడు కింద భవనాలు పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

మిట్టూరులో అధ్వానంగా కాలువలు

మండలంలోని మిట్టూరులో ఏళ్ల తరబడి డ్రైనేజీ సమస్య వేధిస్తోంది. ఏళ్లనాటి కాలువలు ధ్వంసం కావడంతో మురుగు సాఫీగా సాగక నిల్వ ఉంటోంది. మురుగు నిల్వ కారణంగా దోమలు విజృంభిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.

విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన భవన నిర్మాణం అర్ధంతరంగా నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. గుడుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం వైకాపా హయాంలో అదనపు తరగతుల భవనం పనులు ప్రారంభించారు. పనులు పూర్తికాకపోవడంతో పిల్లలకు అవస్థలు తప్పడం లేదు. ఉన్న గదులు చాలకపోవడంతో ఆరుబయట చదువులు కొనసాగించాల్సిన పరిస్థితి ఉంటోంది.

మోడల్ మార్కెట్‌కు ఆమోదం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో క్యాటిల్‌ఫారం వద్ద తలపెట్టిన మోడల్ మార్కెట్ కోసం ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నిర్మాణం కోసం ప్రభుత్వం ఇప్పటికే 33 ఎకరాలను కేటాయిస్తే సర్వే నంబరు సమస్యతో కొంత ఆలస్యమైందన్నారు. ఇప్పుడు అడ్డంకులు తొలగిపోవడంతో త్వరలోనే పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. విజయవాడలో నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో మంత్రి వర్గం ఈ అంశాన్ని ఆమోదించినట్లు ఆయన వివరించారు.

ప్రజలకు సౌకర్యంగా ఆర్టీసీ సర్వీసులు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఆర్టీసీ యాజమాన్యం ప్రజలకు సౌకర్యంగా బస్సు సర్వీసులు నడపాలని తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు పేర్కొన్నారు. 30 ఏళ్లగా నిరుపయోగంగా మారిన ఆర్టీసీ బస్సు సముదాయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. బస్సు సముదాయ ప్రాంగణంలో బస్సులు ఆపి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేలా ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని బస్సులు ఆగేలా చర్యలు తీసుకుని ప్రయాణికులు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. పలమనేరు డిపో మేనేజరు అల్తాఫ్, పలమనేరు గ్రామీణ సీఐ పరశురాముడు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పురపాలిక పరిధిలోని శాంతి లే-అవుట్‌ల విద్యుత్తు స్తంభం ఉన్నప్పటికీ వీధిదీపాలు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రిళ్లు చీకట్లు కమ్ముకుంటున్నాయి. **- అరుణ్, కుప్పం**

సమాధానం: వీధిదీపాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసులురావు, కమిషనర్**

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని షరాబు వీధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది.

– స్థానికులు, పలమనేరు

సమాధానం: సిబ్బందిని పంపి శుభ్రత పనులు చేయిస్తాం. – ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: సమస్య: పెద్దపంజాణి కాలనీలో మురుగునీటి కాలువలు లేక మురుగు వీధుల్లో పారుతోంది. కాలువల నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలి. – మహ్మమద్‌రఫీ

సమాధానం: అవసరమైన మురుగునీటి కాలువల నిర్మాణాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం – లత, కార్యదర్శి, పెద్దపంజాణి

వీధులు శుభ్రం

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సారాయిఅంగడి వీధిలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువలు అధ్వానంగా ఉండటంతో సమస్యపై 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ఆ మేరకు శుభ్రత పనులు చేయించారు.

శిక్షణ.. భవితకు నిచ్చెన

✦ ఉచిత బోధనతో ఉద్యోగావకాశాలు

కోర్సులు:
సైబర్ సెక్యూరిటీ, సోషియల్ మీడియా అనలిస్టు
అవకాశం: 30 మందికి
శిక్షణ కాలం: 3 నెలలు

శిక్షణ పొందుతున్న యువత

వయోపరిమితి
18 నుంచి 40 సంవత్సరాల వయసు వారు అర్హులు. ఇంటర్, డిగ్రీ, పీజీ చేసి ఉండాలి.

మీకోసం

పలమనేరు, న్యూస్‌టుడే: పలమనేరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ హబ్ ఏర్పాటైంది. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దీన్ని నిర్వహిస్తోంది. దీని ద్వారా యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చి తద్వారా వారు ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారు. పరిసర ప్రాంతాల యువకులు ఈ కోర్సులో చేరి అవకాశాలను అందుకోగలరు.

ఎప్పుడు ప్రారంభించారు

కేంద్రాన్ని 2022 అక్టోబరులో ప్రారంభించారు. ఇప్పటివరకు 10 బ్యాచ్‌ల యువతకు శిక్షణ ఇచ్చారు. ప్రతి బ్యాచ్‌కి 30 మందికి అవకాశం ఉంటుంది. ఇప్పటివరకు మొత్తం 300 మంది శిక్షణ పొందితే అందులో 238 మందికి ఉద్యోగాలు లభించాయి. ఇంకా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌ను 54 మంది సృష్టించుకున్నారు. ప్రస్తుతం రెండు కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఇందులో చేరడానికి యువతకు 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల వరకు వయోపరిమితి ఉంటుంది. ఇంటర్, డిగ్రీ, పీజీ, చేసిన వారు అర్హులు.

గుర్తింపు పొందిన కంపెనీల్లో ఉద్యోగాలు

ఇది నాన్ రెసిడెన్షియల్ శిక్షణ పథకం, అడ్వాన్స్డ్ టెక్నాలజీతో శిక్షణ ఇచ్చి పీఎంకేవీవై ద్వారా ధ్రువపత్రం కూడా ఇస్తాం. విద్యార్హత, ఆధార్, పాస్‌పోర్టు ఫొటోలు సమర్పించాలి. శిక్షణ పూర్తయ్యాక గుర్తింపు పొందిన కంపెనీల్లో ఉద్యోగాలు పొందవచ్చు. దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా, లేదా కళాశాలలో నేరుగా చేసుకోవచ్చు.

- సిసింద్రీయాదవ్, కళాశాల సమన్వయకర్త

నిర్మాణం.. నిరుపయోగం

కుప్పం పురపాలిక పరిధిలోని గుండ్లపల్లె గ్రామ సమీపంలో ఏళ్ల కిందట నిర్మించిన బస్సు షెల్టరు నిరుపయోగంగా మారింది. పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో విషసర్పాలకు నిలయంగా ఉంటోంది. బస్సుల కోసం వేచి ఉండేందుకు నీడ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

గడ్డి పెట్టాలంటే రూ.320 ఇవ్వాల్సిందే..!

గుడుపల్లె మండలంలో పశుగ్రాసం కొరత వేధిస్తోంది. ఆకాశాన్నంటిన గ్రాసం, పశుదాణా కొనుగోలు చేయలేక రైతులు ఆందోళన చెందుతున్నారు. నాలుగు నెలల కిందటే రాయితీపై పశుదాణా కోసం అధికారులు ప్రతిపాదనలు పంపినా నేటికీ సరఫరాకు నోచుకోకపోవడం శోచనీయం. దీంతో చేసేదేమీ లేక ఊర్లలోకి వచ్చే ప్రైవేటు వ్యక్తుల నుంచి ఒక గడ్డి కట్టను రూ.320లకు కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, గుడుపల్లె

'మురుగు' కంపు..!

కుప్పం మండలం మార్వాడ ప్రాథమిక పాఠశాల వద్ద డ్రైనేజీ కాలువలో మురుగు పేరుకుపోయింది. దుర్వాసనతో పాటు దోమల బాధను ఎదుర్కొంటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను అధికారులెవరూ పరిష్కరించకపోవడంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కుప్పం గ్రామీణ

గుంతలు పూడ్చారంతే..!

కుప్పం నుంచి కమతమూరు మీదుగా కత్తిమానుపల్లె, గుండ్లపల్లెకు వెళ్లే మార్గంలో ఇటీవల వర్షాలకు తారులేచిపోయి గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల గుంతలను కంకరతో పూడ్చారు. రాకపోకలు సాగించే సమయంలో కంకర కారణంగా పట్టుతప్పి వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావు వివరణ కోరగా.. రోడ్లను బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

నమ్మండి.. ఇది చెత్త సంపద కేంద్రమే..?

మండలంలోని చలమంగళం పంచాయతీకి చెందిన చెత్త సంపద తయారీ కేంద్రం ఆనవాళ్లు కోల్పోయింది. గతంలో షెడ్డు రేకులు పెనుగాలులకు కొట్టుకుపోయాయి. అప్పటి నుంచి ఈ కేంద్రం పిచ్చిమొక్కలకు నిలయంగా మారింది. ఇక్కడ నిర్మించిన తొట్టెలు దుస్థితికి చేరాయి. కేంద్రం ఇలా ఉంటే చెత్త సంపద సృష్టి ఎలా చేస్తారో పంచాయతీ పాలకులకే తెలియాలి. ప్రభుత్వ లక్ష్యసాధనకు పాలకులు దృష్టి సారించి కేంద్రానికి షెడ్డు నిర్మించాల్సిన అవసరముంది.

– న్యూస్‌టుడే, పెద్దపంజాణి

ముఖ్యమంత్రి పర్యటనకు చకచకా ఏర్పాట్లు

కుప్పం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన ఖరారు కావడంతో ఏర్పాట్లను చురుకుగా చేపడుతున్నారు. ఈ నెల 30, 31తో పాటు ఫిబ్రవరి 1న సీఎం కుప్పం, శాంతిపురం, గుడుపల్లె మండలాల్లో పర్యటించనున్నారు. ఆయన పర్యటన విజయవంతానికి అధికారులు, నాయకులు చర్యలు చేపడుతున్నారు. శాంతిపురం మండలం తుమ్మిశి పంచాయతీ తులసినాయనపల్లె వద్ద ప్రజావేదిక బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కుప్పంలో నైపుణ్యత శిక్షణ కేంద్రాన్ని ముస్తాబు చేస్తున్నారు. పర్యాటక హోటల్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు. ❖ శాంతిపురం మండల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ బుధవారం పరిశీలించారు.

క్రైం కార్నర్

అనుమానంతో భార్యపై హత్యాయత్నం

పుంగనూరు గ్రామీణ: అనుమానంతో భార్య గొంతు కోసి హత్యకు యత్నించిన ఘటన పుంగనూరు మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై రమణ కథనం మేరకు.. బైరెడ్డిపల్లెకు చెందిన అశోక్, మంగళం గ్రామానికి చెందిన మౌనిక భార్యాభర్తలు. వీరికి మూడేళ్ల పాప ఉంది. వీరంతా మౌనిక పుట్టింట్లోనే ఉంటూ కొబ్బరి బొండాల వ్యాపారం చేస్తున్నారు. మద్యానికి బానిసైన అశోక్ అనుమానంతో కొన్నాళ్లుగా భార్యను వేధిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఆమెపై కత్తితో దాడి చేసి గొంతు కోశాడు. మౌనికను పుంగనూరు ఆసుపత్రికి తరలించారు.

మూడు కేసుల పరిష్కారం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదైన మూడు కేసులను పుంగనూరు కోర్టు పరిష్కరించిందని పెద్దపంజాణి ఎస్సై మారెప్ప తెలిపారు. వివిధ కేసుల్లో అక్రమంగా పట్టుబడిన టపాసులను కోర్టు ఆదేశాలతో సురక్షిత ప్రాంతంలో ధ్వంసం చేసినట్లు ఎస్సై చెప్పారు.

దాడి ఘటనలో నిందితుడి అరెస్టు

పెద్దపంజాణి: మందలించడం అవమానంగా భావించి వ్యక్తిపై దాడి చేసిన కేసులో నిందితుడ్ని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్సై మారెప్ప తెలిపారు. 2025 జనవరిలో కమ్మినాయునిపల్లెకు చెందిన మునస్వామిపై అదే గ్రామానికి చెందిన విష్ణు కత్తితో దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటినుంచి పరారీలో ఉన్న నిందితుడ్ని బుధవారం రాజుపల్లె చెక్‌పోస్టు వద్ద అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు పేర్కొన్నారు.

ఆలయంలో చోరీ

పలమనేరు, న్యూస్‌టుడే: ఎగువకల్లాడులో గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలో చోరీకి పాల్పడ్డారు. మంగళవారం రాత్రి గ్రామంలోని ఆరిమాను గంగమ్మ గుడి తలుపులు పగులకొట్టి బీరువాలోని బంగారు నగలు, అమ్మవారి మంగళసూత్రం, వెండి సామగ్రి తీసుకెళ్లినట్లు గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మహిళా సమాఖ్య సభ్యురాలికి సాయం


బాధితురాలికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన మహిళా సమాఖ్య సభ్యురాలు ముష్‌రత్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో స్పందించిన సూర్యోదయ పట్టణ సమాఖ్య సభ్యులు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1.25 లక్షలు సేకరించారు. ఆ మొత్తాన్ని బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి చేతులమీదుగా బాధితురాలికి అందించారు. కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యంగౌడు, కౌన్సిలర్ కుమార్, నాయకులు పాల్గొన్నారు. ❖ కర్ణాటకలోని ముళబాగల్ తాలూకా శనిగపల్లెలో బుధవారం నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే అమరనాథరెడ్డికి నిర్వాహకుడు ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు గజమాలతో స్వాగతం పలికారు.

ముళ్లపొదల తొలగింపు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని గోరీ తోపు ప్రాంతాన్ని పోలీసులు శుభ్రం చేయించారు. బుధవారం యంత్రాలతో ముళ్లపొదలను, చెత్తా చెదారాన్ని తీయించారు. అసాంఘిక కార్యక్రమాలు జరిగే ప్రాంతాలు గుర్తించి పొదలను, ముళ్లకంపలను తొలగిస్తున్నారు.

ఉత్తమ లక్షణాలు అలవర్చుకోవాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై మారెప్ప

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు ఉత్తమ లక్షణాలు అలవర్చుకోవాలని పెద్దపంజాణి ఎస్సై మారెప్ప అన్నారు. బుధవారం శ్రీరామాపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు.

సీసీరోడ్డు పనుల ప్రారంభం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్లుగా ఉన్న మట్టిరోడ్డుకు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి చొరవతో మోక్షం కలిగింది. బుధవారం రాజుపల్లె పంచాయతీ సొన్నేపల్లెకు మంజూరైన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను తెదేపా పంచాయతీ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి భానుప్రతాప్‌రెడ్డి భూమిపూజ చేసి ప్రారంభించారు. రూ.30లక్షల వ్యయంతో పనులు చేపట్టినట్లు చెప్పారు. కార్యదర్శి రిజ్వానా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న నాయకులు

ఈ-సైకిళ్ల లక్ష్యాలు అధిగమించాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ-సైకిళ్ల వినియోగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తోందని మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఐటీడీపీ విభాగం సమావేశంలో వారు మాట్లాడారు. మండల పరిధిలో బ్యాటరీ సైకిళ్ల కొనుగోలు లక్ష్యాలను అధిగమించాలని కోరారు. సైకిళ్లు అవసరమైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు క్షేత్రస్థాయిలో నాయకులు కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 31న శాంతిపురం మండలంలో సీఎం పర్యటన సందర్భంగా సైకిళ్లను అందజేస్తారని తెలిపారు. నాయకులు మంజునాథ్‌గౌడు, రాజేంద్ర, చంద్ర, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామమూర్తి, శివకుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్

చిన్నారులు.. క్రీడల్లో చిరుతలు

◆ సత్తా చాటుతున్న గ్రామీణ విద్యార్థులు ◆ జాతీయస్థాయిలో రాణింపు

చదువులోనే కాదు... క్రీడల్లోనూ ఆ విద్యార్థులు సత్తా చాటుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. పెద్దపంజాణి, బైరెడ్డిపల్లె మండలాలకు చెందిన విద్యార్థులు ఇటీవల జరిగిన 69వ స్కూల్‌గేమ్స్ పోటీల్లో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటారు. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి, బైరెడ్డిపల్లె**

క్రీడా కోటలో ఉద్యోగం

లోకేశ్వరి

బైరెడ్డిపల్లె మండలం తీర్థం జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న లోకేశ్వరి ఖోఖో క్రీడలో రాణిస్తోంది. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో రాష్ట్రజట్టుకు ఎంపిక చేశారు. విజయనగరం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొని జట్టుకు విజయాన్ని అందించింది. క్రీడా విభాగంలో ఉద్యోగం సాధించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నట్లు విద్యార్థిని తెలిపారు.

తనదైన ప్రతిభ చూపుతూ..

చరణ్

పెద్దపంజాణి మండలం రాజుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న చరణ్ అండర్-14 వాలీబాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో రాణించాడు. హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి వాలీబాల్ పోటీలో రాష్ట్రం తరఫున ఆడి తనదైన ప్రతిభ చూపాడు.

రాష్ట్రస్థాయిలో విజయం

మౌనిక

పెద్దపంజాణి మండలం నేలపల్లెకు చెందిన మౌనిక శంకర్రాయలపేట మహాత్మా జ్యోతిబాపులె బాలికల గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. అండర్-14 బాలికల 600 మీటర్ల అథ్లెటిక్ పోటీల్లో జిల్లాస్థాయిలో చక్కటి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి పరుగుపందెంలో విజయం సాధించింది.

హైజంప్‌లో సత్తా

బిందు

పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బిందు అండర్-17 బాలికల అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపుతూ జిల్లా జట్టుకు ఎంపికైంది. పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన రాష్ట్రస్థాయి హైజంప్ పోటీల్లో విజయం సాధించింది.

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) TIRUPATI TOWN
Arbitration Claim Petition No.120/2024
Between : Shriram Chits India Private Ltd., Sri Kalahasthi Branch, Rep by its GPA / Sr. Manager ... **Disputant**
Vs
And : I.Renuka Lakshmi & others ... **Opponents**
To
3) N.Jayaprakash, S/o B. Nagabhushanam, R/at D.No.1-74, Athikuppam, Manendram, Ramakuppam Mandal.
NOTICE TO OPPONENT-3
The above named Disputant filed a case against you No.3 for recovery of amount of **Rs.65,104/-** and the above case is posted to **07.02.2026** for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 A.M without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.
By Order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S), Tirupati District.

(c) eenadu

నరసన్న పరిణయోత్సవం.. భక్తజన పారవశ్యం

అంతర్వేదికి తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు

న్యూస్‌టుడే, అంతర్వేది, మామిడికుదురు

కల్యాణ క్రతువు

విద్యుత్తు వెలుగుల్లో ఆలయం

అంతర్వేది లక్ష్మీనరసింహుడి దివ్య కల్యాణోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. క్షేత్ర స్థలి తళుకు లీనింది. మాఘమాసం దశమి రోహిణి నక్షత్ర యుక్త వృశ్చిక లగ్న పుష్కరాంశ సమయాన బుధవారం రాత్రి 1.56 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం రమణీయంగా జరిగింది. స్వర్ణ రాత్రి 11 గంటలకు దివ్యాభరణాలతో అలంకరించిన మూర్తులను పుష్పశోభిత వేదిక వద్ద కొలువుదీర్చింది మొదలు ప్రతిఘట్టం పరమానందభరితంగా అలరించింది. ముఖ్య అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాసకిరణ్, స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు, అర్చకులు, పండితులు ఈ క్రతువును వేదోక్తంగా నిర్వహించారు. సుముహూర్త సమయాన జీలకర్ర, బెల్లాన్ని కల్యాణమూర్తుల శిరస్సులపై పెట్టగానే భక్తజనం గోవింద నామస్మరణలు చేశారు. మాంగల్యధారణ, తలంబ్రాల ఘట్టాల మహత్కార్యం అందర్నీ పులకింపజేసింది.

కంచుగరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

ధ్వజస్తంభం వద్ద పుష్పాలంకరణ

సాయంత్రం 5.20 గంటలకు , రాత్రి 10.05 గంటలకు మంగళ వాయిద్యాలతో ఉత్సవ మూర్తులను మాడవీధుల్లో ఊరేగించారు. అంతకు ముందు అర్చక స్వాములు, పొలమూరుసత్రం వారు, దేవాదాయశాఖ అధికారులు, ఆలయ ఛైర్మన్ బహదూర్ తదితరుల మధ్య జరిగిన ఎదుర్కోలు ఉత్సవం ఆధ్యాత్మిక సందడిని నెలకొల్పింది. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, కలెక్టర్ మహేశ్‌కుమార్, అమలాపురం ఆర్డీవో కె.మాధవి, ఆలయ ఛైర్మన్ కలిదిండి కుమారరామ గోపాలరాజాబహద్దూర్, ఉత్సవ సేవాకమిటీ ఛైర్మన్ రమేష్‌రాజు, జిల్లా ఏసీ వి.సత్యనారాయణ, ఆలయ ఏసీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి రథోత్సవానికి సకల ఏర్పాట్లు

కల్యాణం జరిగిన మరుసటి రోజు స్వామి, అమ్మవార్ల దివ్య మూర్తులకు రథోత్సవం నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఆలయానికి సమీపంలోని మెరకవీధిలో సిద్ధం చేసిన రథాన్ని పలురకాల పూలు, అరటి గెలలు, వివిధ అలంకారాలతో తీర్చిదిద్దారు. గురువారం మధ్యాహ్నం 2.05 గంటలకు రథయాత్ర ప్రారంభం కానుంది. ప్రత్యేక పోలీసు బందోబస్తు సిద్ధమైంది. గుర్రాలక్కమ్మ ఆలయం నుంచి పదహారు కాళ్ల మండపం వరకు రథోత్సవం జరగనుంది.

కల్యాణోత్సవాలకు విచ్చేసిన భక్తులు

ఉత్సాహంగా బ్యాండు బృందం

కమనీయం.. భీమేశ్వరుని కల్యాణోత్సవం

కల్యాణమూర్తులు భీమేశ్వరస్వామి, మాణిక్యాంబ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి, క్షేత్ర పాలకులు లక్ష్మీ సమేత నారాయణస్వామి, చండికా సమేత సూర్యేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవాన్ని బుధవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించారు. రాత్రి 10.17 గంటల సుముహూర్తంలో కల్యాణం జరిగింది. ఉదయం ముత్తైదువలు స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలుగా అలంకరించి కల్యాణ తిలకం దిద్దారు. లక్ష రుద్రాక్షలతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 3.30 గంటలకు అంకురార్పణ, ధ్వజారోహణ, మండపారాధన జరిపారు. సాయంత్రం పుష్పాలతో అలంకరించారు. 6 గంటలకు నందివాహనంపై భీమేశ్వరస్వామిని, మూడు పల్లకీలలో కల్యాణమూర్తులను ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు కల్యాణోత్సం ప్రారంభమైంది. తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ప్రతినిధులు తీసుకొచ్చిన పట్టు వస్త్రాలను ఆలయ ఈవో దుర్గాభవానికి అందజేశారు. విద్యుద్దీపాలంకరణ భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. గరిమెళ్ల నిఖితశ్రీవల్లి, అనిరుద్ సుస్వరం ఆలపించిన గీతాలు అలరించాయి. ఏర్పాట్లను ఆలయ ఈవో పర్యవేక్షించగా.. అర్చకులు జుత్తుక శ్రీకాంత్ శర్మ, కళ్లేపల్లి విశ్వప్రకాష్, బుల్లి ఇతర పురోహితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

హాజరైన భక్తులు

కల్యాణఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

56,287 ఎకరాల్లో 'ఈ-పంట' నమోదు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ప్రతి రైతు తప్పనిసరిగా 'ఈ-పంట' నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఎం.వెంకటరామారావు సూచించారు. జిల్లాలో ఇంతవరకు 1,43,610 ఎకరాల్లో రబీ వరినాట్లు పూర్తయ్యాయని తెలిపారు. దీంట్లో 56,287 ఎకరాల విస్తీర్ణంలో 'ఈ-పంట' నమోదు పూర్తయిందని ఆయన వెల్లడించారు. బుధవారం ముంగండపాలెంలో ఏర్పాటు చేసిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా నాట్లు వేసిన 40 రోజుల వరకు ఏవిధమైన పురుగు మందులు వాడకూడదన్నారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు పరిమిత మోతాదులో వేయాలన్నారు. ఫిబ్రవరి 10 నాటికి నూరు శాతం నాట్లు పూర్తవుతాయని విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సీహెచ్‌డీ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుట్టుగా దోచేస్తున్నారు..

రాత్రి సమయాల్లో ఇసుక, లంకమట్టి తరలింపు

నిఘా

న్యూస్‌టుడే, పి.గన్నవరం, అంబాజీపేట

వైనతేయ గోదావరి నదీపాయ నుంచి రాత్రి సమయంలో కొందరు అక్రమార్కులు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ ప్రదేశంలో రెవెన్యూ అధికారులు ఇటీవల సిబ్బందికి 24 గంటలూ నిఘా ఉండేలా విధులు కేటాయించారు. అయినప్పటికీ దందా ఆగలేదు. పి.గన్నవరం మండలం నాగుల్లంక శివారు ప్రాంతానికి చెందిన కొందరు ట్రాక్టర్ల యజమానులు ఈ అక్రమ రవాణాను కొనసాగిస్తున్నారు. మొండెపులంక గ్రామ పరిధిలో లంకభూముల్లోంచి గోదావరిలోకి అక్రమ బాటలు ఏర్పాటు చేసుకుని అర్ధరాత్రి దాటినప్పటి నుంచి తెల్లవారుజాము 5 గంటల వరకు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు.

మొండెపులంక పరిధి వైనతేయ గోదావరి తీరంలో ఇసుక అక్రమ రవాణా బాట

గోదావరి నదిలో నుంచి ఇసుక ట్రాక్టర్లు కొంతదూరం బయటకు వచ్చాక ఎత్తుగా ఉన్న కొబ్బరి తోటను దాటాలి. ఇందు కోసం సదరు తోటకు తూర్పువైపున గట్టును కొట్టేసి ట్రాక్టరు ఎక్కేవిధంగా మార్గం ఏర్పాటు చేసుకున్నారు. రాత్రి సమయంలో అధికారులు ఎవరైనా వస్తే వారికి తెలియకుండా జాగ్రత్త పడేందుకు అక్రమార్కులు సిబ్బందిని సైతం నియమించుకున్నారు. వారు ఎప్పటికప్పుడు చరవాణుల్లో సమాచారం చేరవేస్తున్నారు. దీంతో అధికారులు వచ్చే సమయంలో చోదకులు ఉన్నపళంగా ఇసుకను దించేసి ట్రాక్టర్లను దాచేస్తున్నారు.

అధికారులు ఎవరైనా వస్తే..

లంకమట్టిని సైతం..

లంకలగన్నవరం శివారు నడిగాడి వద్ద భూముల్లోంచి కొందరు అక్రమార్కులు లంకమట్టిని రాత్రివేళల్లో రవాణా చేస్తున్నారు. ఇటీవల గనుల శాఖ అధికారులు ఈ ప్రదేశాన్ని పరిశీలించి ఒక పొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయినప్పటికీ తవ్వకాలు ఆగలేదు.

జరిమానాలతో సరి..

అధికారులు అక్రమ రవాణాకు సంబంధించిన వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించి విడిచిపెడుతున్న సందర్భాలు ఉన్నాయి. ఇలా చేస్తుంటే అక్రమార్కులకు అసలు భయం ఉండటం లేదు. జరిమానాలను లెక్క చేయకుండా వాహనాలను విడిపించుకుని వెళ్లిపోయి మళ్లీ అదే దందా కొనసాగిస్తున్నారు.

ఎటువంటి అనుమతులు లేవు

ఇసుక, లంకమట్టి తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవు. ఇటీవల కొన్ని ప్రదేశాలను గుర్తించి 24 గంటలూ విధులు నిర్వహించేలా సిబ్బందికి డ్యూటీలు వేశాం. అక్రమ రవాణాపై పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాం.

- పి.శ్రీపల్లవి, తహసీల్దార్, పి.గన్నవరం

ప్రతిభకు ప్రోత్సాహం..!

ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు బుధవారం జరిగాయి. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని బి.ఆర్.అంబేడ్కర్ సెమినార్ హాలు ఇందుకు వేదికైంది. పోటీల్లో విజేతలకు బహుమతులందించారు. –న్యూస్‌టుడే, దేవీచౌక్, శ్యామలా సెంటర్

బహుమతులు పొందిన విజేతలతో డీవీఈవో విజయశ్రీ, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీరామ్మూర్తి, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం

కమ్మేసిన పొగమంచు

కోనసీమను పొగమంచు కమ్మేసింది. రావులపాలెం మండలం ఈతకోట వద్ద బుధవారం ఉదయం 8.30 గంటలకు సైతం జాతీయ రహదారిపై వాహనాలు దీపాల వెలుగులోనే ప్రయాణం చేయాల్సి వచ్చింది. దీంతో చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. **- న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం**

ఆక్వా చెరువులకు అనుమతి తప్పనిసరి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా సాగు జరుగుతున్న ఆక్వా చెరువులకు విధిగా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ మహేశ్‌కుమార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు మత్స్య శాఖ వద్ద అనుమతులు తీసుకున్న చెరువులకు మాత్రమే ప్రభుత్వం నుంచి రాయితీలు వస్తాయన్నారు. ఇప్పటికీ జిల్లాలో రిజిస్ట్రేషన్ పూర్తి కాకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మత్స్యశాఖ అధికారులు మాట్లాడుతూ పట్టా భూముల యజమానులకు, క్షేత్ర స్థాయిలో సాగులో ఉన్న వ్యక్తులకు వ్యత్యాసాలు ఉండటం, వంటి కారణాల వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కాలేదని తెలిపారు.

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

పదికి ముందస్తు ప్రణాళిక

మార్చి 16 నుంచి 9వ తరగతి విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు

జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు: 237
తొమ్మిదో తరగతి విద్యార్థుల సంఖ్య: 14,200

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటి వరకు జూన్‌లో విద్యా సంవత్సరం ప్రారంభమైన నుంచి, పరీక్షలకు కొన్నాళ్ల ముందు నుంచి ప్రత్యేక దృష్టి పెట్టేవారు. ఇకపై 9వ తరగతిలో పదికి సన్నద్ధం చేసేలా ప్రణాళిక రూపొందించారు. మార్చి 16 నుంచి బ్రిడ్జి కోర్సు ప్రారంభించాలని నిర్ణయించారు. ఇప్పటికే మార్గదర్శకాలు అందాయి.

ఎస్ఏ-2 ముగిసిన వెంటనే..

సాధారణంగా సెలవులకు ముందు సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు నిర్వహించి.. తర్వాత వేసవి సెలవులు ఇస్తారు. ఈ ఏడాది 9వ తరగతి విద్యార్థులకు మార్చి 2 నుంచి ఎస్ఏ-2 పరీక్షలు ప్రారంభించి 14తో ముగిస్తారు. 16వ తేదీ నుంచి వేసవి సెలవుల వరకు నెల రోజుల పాటు పదో తరగతి బ్రిడ్జి కోర్సును బోధించనున్నారు. మిగిలిన తరగతలకు యథాతథంగా మార్చి 16 నుంచి ఎస్ఏ-2 నిర్వహించనున్నారు.

ఏం బోధిస్తారంటే..

పదో తరగతి సిలబస్‌లోని ముఖ్యాంశాలు, పరీక్ష విధానం, మాదిరి ప్రశ్నపత్రాలతో అవగాహన కల్పిస్తారు. ముందుగానే పుస్తకాలను అందించడానికి కార్యాచరణ రూపొందిస్తున్నారు. బ్రిడ్జి కోర్సుకు మార్గదర్శకాలు విడుదలయ్యాయని డీఈవో పి.నాగేశ్వరరావు తెలిపారు.

పరీక్షా కాలం

ఇంటర్ పరీక్షలకు పూర్తి సన్నద్ధత

రామచంద్రపురం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అధికారులు సన్నాహాలు పూర్తి చేశారు. మొత్తం 50 రోజుల పాటు జరగనున్న ప్రయోగ, థియరీ పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంట్ అధికారులను ఇప్పటికే నియమించారు. ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు మూడు విడతల కింద మొత్తం 40 కేంద్రాల్లో ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు ఉంటాయి.

- ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభమయ్యే జనరల్ కోర్సుల ప్రయోగ పరీక్షలు రెండు విడతలుగా నిర్వహిస్తారు. ఇందుకు 51 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 9,166 మంది ఎంపీసీ, బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హాజరవుతారు.

ఫిబ్రవరి 23 నుంచి..

ఇంటర్ థియరీ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు జరగనున్నాయి. పరీక్షల నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా, సంయుక్త కలెక్టర్ వైస్ ఛైర్మన్‌గా, డీఐఈవో చంద్రశేఖరబాబు కన్వీనర్‌గా ఉంటారు. మొత్తంగా 25,675 మంది హాజరవుతున్నట్లు పరీక్షల విభాగం అధికారి డీఈసీ-1 లక్ష్మణరావు వెల్లడించారు. 13,137 మంది ప్రథమ, 12,542 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు వీరిలో ఉన్నారు.

సీసీ కెమెరాల పర్యవేక్షణలో..

ఇటు ప్రయోగ, అటు పబ్లిక్ పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణ నడుమ జరుగుతాయి. రాష్ట్ర ఇంటర్‌బోర్డు, రాజమహేంద్రవరం ఆర్జేడీ కార్యాలయాలతోపాటు జిల్లా కేంద్రం అమలాపురం నుంచి అధికారుల ప్రత్యక్ష నిఘా ఉంటుంది.

-కె.చంద్రశేఖరబాబు, ఇంటర్ విద్యాధికారి, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

ఆత్మ కమిటీలొస్తున్నాయ్..!

జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఇప్పటికే పూర్తి

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించి వ్యవసాయ రంగంలో సమగ్రాభివృద్ధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. వైకాపా పాలనలో వీటి జాడ కనిపించ లేదు. 2014-19 మధ్య తెదేపా హయాంలో ఈ కమిటీలు పనిచేశాయి.

అవగాహన కార్యక్రమాలు

పంటలకు అనుగుణంగా రైతులను సిద్ధం చేసేందుకు ఈ ఆత్మ కమిటీలు ఎంతగానో దోహదపడనున్నాయి. అన్నదాతలకు సాగుపై సలహాలు సూచనలు ఇవ్వనున్నారు. యంత్రాలతో ప్రదర్శనలు ఏర్పాటు చేసి సాంకేతికతపై అవగాహన కల్పించనున్నారు. ప్రస్తుతం జిల్లాలోని కొత్తపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో ఈ కమిటీలు పూర్తయ్యాయని, మిగిలిన నియోజకవర్గాల్లో జాబితాలను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటరామారావు తెలిపారు.

పథకం ఎప్పుడొచ్చిందంటే..

ఆత్మ పథకాన్ని 2014లో ప్రవేశపెట్టారు. 2019 వరకు నిరాటంకంగా సాగిన ఈ కమిటీలు వైకాపా పాలనలో మరుగున పడ్డాయి. ప్రస్తుతం మళ్లీ వీటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రావడంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఆ మేరకు చర్యలు చేపడుతున్నారు. జిల్లా కమిటీకి కలెక్టర్ ఛైర్మన్‌గా, జిల్లా వ్యవసాయాధికారి కన్వీనర్‌గా ఉంటారు. సబ్‌డివిజన్‌స్థాయిలో ఆయా ఏడీలు కన్వీనర్లుగా వ్యవహరిస్తారు.

కళాశాలకు వెళ్లొస్తానంటూ.. తిరిగిరాని లోకాలకు..

టోల్‌ప్లాజా వద్ద కుమారుడి మరణంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు

ప్రమాద స్థలంలో బస్సు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: కళాశాలకు వెళ్లొస్తానని కొద్ది నిమిషాల క్రితమే ఇంటి వద్ద చెప్పి బయలుదేరిన కుమారుడు.. ఇంతలోనే ప్రమాదానికి గురై మరణించాడని తెలుసుకుని ఆ తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. ఇంటికి కూత వేటు దూరంలోని అన్నంపల్లి టోల్ ప్లాజా వద్ద ఇనుప రాడ్డు రూపంలో మృత్యువు కబళించడంతో కన్నీరుమున్నీరయ్యారు. అన్నంపల్లి పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిలంకకు చెందిన సోంపల్లి వెంకట రవీంద్ర(16) రోజూ మాదిరిగానే ఆర్టీసీ బస్సులో అమలాపురంలోని కళాశాలకు బయలుదేరాడు. ఉమ్ము వేసేందుకు టోల్ ప్లాజా వద్ద బస్సు కిటికీ నుంచి తల బయటకు పెట్టడంతో అక్కడి ఇనుప రాడ్డు తగిలి మృతి చెందాడు. ముమ్మిడివరం ఎస్సై డి.జ్వాలాసాగర్ ఘటనా చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

తెలివైన విద్యార్థి..

శ్రీనివాసరావు, వరలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు. మృతుడు రవీంద్ర చిన్నవాడు. అమలాపురంలోని ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. పెద్ద కుమారుడు ఇంటర్ ద్వితీయ ఏడాదిలో ఉన్నాడు. తల్లిదండ్రులు కష్టపడి ఇద్దరినీ చదివిస్తున్నారు. రవీంద్ర తెలివైనవాడని, పదోతరగతిలో 576 మార్కులు వచ్చాయని సహచర విద్యార్థులు చెప్పారు.

వార్షిక వృద్ధిరేటు పెంపునకు చర్యలు

అమలాపురం కలెక్టరేట్: స్వర్ణాంధ్ర వికసిత్ భారత్ సంకల్ప సాధనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ మహేశ్‌కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఉద్యాన, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి నినాదంతో జిల్లాలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మామిడికుదురు, ఉప్పలగుప్తం మండలాల్లో కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొబ్బరి నూనె, కోప్రా, ఫైబర్ ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమల స్థాపన ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటుగా వార్షి వృద్ధి రేటు సాధించే వీలు కలుగుతుందన్నారు. మార్కెటింగ్ శాఖ విశాలాక్షి, ఉద్యాన శాఖ అధికారి రమణ పాల్గొన్నారు.

అమ్మకానికి జగనన్న ఇంటి స్థలాలు..!

రంగంలోకి వడ్డీ వ్యాపారులు, దళారులు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్, అంబాజీపేట

గ్రామాల్లో ఇళ్లు కాదు.. ఊళ్లనే నిర్మిస్తామని గొప్పలు చెప్పిన వైకాపా ప్రభుత్వం అమలులో విఫలమైంది. గతేడాది జగనన్న కాలనీల్లో ఇంటి స్థలాలపై సర్వే నిర్వహించారు. 1062 మంది అనర్హులు ఉన్నట్లు తేల్చారు. ఇప్పటి వరకు వీరిపై చర్యలు లేవు.

- అల్లవరం మండలం బోడసకుర్రులో సుమారు 8.5 ఎకరాల్లో జగనన్న లే అవుట్ ఏర్పాటు చేశారు. ఇక్కడ 308 మందికి ఇంటి స్థలాలు కేటాయించారు. సుమారు 100 మంది నిర్మాణాలు పూర్తి చేశారు. మిగిలిన వాటిలో 90 వరకు స్థలాలు చేతులు మారినట్లు సమాచారం.

- అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారంలో 334 మందికి సెంటన్నర చొప్పున స్థలాలు కేటాయించారు. ఒక్క ఇంటినీ నిర్మించలేదు. సుమారు 20 శాతం మంది స్థలాలను తనఖా పెట్టినట్లు సమాచారం. మరి కొంతమంది విక్రయించారు.

జిల్లాలో వివరాలు	
మొత్తం లేఅవుట్లు	766
పంపిణీచేసిన పట్టాలు	67,418
పూర్తయిన నిర్మాణాలు	7,557
ఇప్పటి వరకు గుర్తించిన అనర్హులు	1,062

గంగలకుర్రు అగ్రహారంలో ఖాళీగా ఉన్న లేఅవుట్

దళారుల దందా.. : ప్రాంతాల వారీగా జగనన్న లేఅవుట్లను కొంత మంది నాయకుల చేతుల్లో పెట్టుకున్నారు. కొంత మంది వడ్డీ వ్యాపారులు తమపేరిట రాయించుకుని స్థలాలపై అప్పులు ఇస్తున్నారు.

ఫిర్యాదుల ఆధారంగా చర్యలు:

జగనన్న లేఔట్లలో ఇంటి స్థలాల మ్యాపింగ్ ప్రక్రియ చేస్తున్నాం. లబ్ధిదారులు కాకుండా ఇతరులు ఉన్నట్లయితే చర్యలు తీసుకుంటాం. ఇంటి స్థలాల అమ్మకాలకు సంబంధించి ఫిర్యాదులు వస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-కె.మాధవి, డీఆర్వో**

(c) eenadu

శోభాయమానంగా గజమాల యాత్ర

తాటిపాకలో మహాగజమాల యాత్ర

రాజోలు, మలికిపురం, మామిడికుదురు: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దివ్య కల్యాణోత్సవాలను పురస్కరించుకుని ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ 16వ మహాగజమాల యాత్ర బుధవారం శోభాయమానంగా జరిగింది. గజమాల యాత్ర వ్యవస్థాపకుడు చింతా మహా నాగరాజు ఆధ్వర్యంలో ఓడలరేవులో ప్రారంభమై మామిడికుదురు, తాటిపాక, రాజోలు, మలికిపురం మీదుగా అంతర్వేది వరకు సాగింది. తాటిపాక కూడలి, రాజోలులో ఉన్న విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తాటిపాకలో తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య సంఘీభావం తెలిపారు. ద్విచక్ర వాహనాలతో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ● పాశర్లపూడిలోని వైనతేయ వారధి నుంచి తాటిపాక, రాజోలు మీదుగా అంతర్వేది వరకు భారీ జనసందోహంతో సాగింది.

కోట రామచంద్రపురం విశేషాల సమాహారం

రామచంద్రపురం రాజుగారి కోట

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రాజుగారి కోట రామచంద్రపురంలో ఉంది మీకు తెలుసా. . 17వ శతాబ్దంలో కులీకుతుబ్‌షాతో కలిసి వచ్చి రాజా కాకర్లపూడి రాజవంశీయులు కోటిపల్లి కోటలో నివాసముండేవారు. గోదావరి కారణంగా అప్పట్లో పెంకులపాడు గ్రామంగా ఉన్న ప్రాంతానికి రాజాకాకర్లపూడి రామచంద్రరాజు బహుదూర్ వలస వచ్చారు. 1860లో ఇక్కడ కోటను నిర్మించారు. ఈ ప్రాంతం రామచంద్రరాజు రాజుతో అభివృద్ధి చెందడంతో రామచంద్రపురం అనే పేరు వచ్చింది. రాజుగారి కోటలో చిన్న, పెద్ద కలిపి మొత్తం 16 పడక గదులు, 2 భోజనశాలలు, 3 హాలులు, 4 మండువాలు, 42 కిటికీలను గానుగ సున్నంతో నిర్మించారు.

రాజకీయాలకు వేదికగా..

రాజా కాకర్లపూడి రాజగోపాల నర్సరాజు, 1934-38లో జిల్లా బోర్డుకు అధ్యక్షులుగా జస్టిస్ పార్టీ నుంచి ఎన్నికయ్యారు. ఆయనపై మల్లిపూడి పళ్లంరాజు కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 1951లో రాజగోపాల నర్సరాజు ప్రజా మజ్దూర్ పార్టీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం కాకర్లపూడి రామచంద్రరాజు 1956-62లో ప్రజా మజ్దూర్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన్ని పోటీ చేయించేందుకు అప్పటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు కోటకు వచ్చారు. రామచంద్రరాజు 1983లో తెదేపా తరఫున గెలిచిన సమయంలో ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఇక్కడకు వచ్చారు. బెజవాడ గోపాలరెడ్డి, నీలం సంజీవరెడ్డి, కోట్ల విజయభాస్కరెడ్డి, వైఎస్. రాజశేఖరరెడ్డి, నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి మొత్తం ఆరుగురు ముఖ్యమంత్రులు ఈ కోటను సందర్శించారు.

120 సినిమాలు

సినీ నటుడు కృష్ణ నటించిన ఊరికిమొనగాడు, మురళీమోహన్, కోడిరామకృష్ణల సినిమాలు, స్వాతికిరణం, భోగిమంటలు వంటి హిట్ చిత్రాలు, మురారి, మాయాబజార్, వీడే వంటి చిత్రాలను సైతం ఇక్కడ చిత్రీకరించారు. ఇప్పటి వరకు తెలుగు సినిమాలతో పాటు హిందీ, తమిళం, కన్నడం, ఒరియా, బెంగాలీ మొత్తం 120 సినిమాలు కోటలో తీశారు. టీవీ సీరియల్స్, షార్ట్ ఫిలింలు ఎక్కువగానే చిత్రీకరించారు. ఇంతటి చరిత్ర కలిగిన కోట రామచంద్రపురంలో ఉండడంతో కోట రామచంద్రపురంగా పిలుస్తారు.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి. ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET

Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner
ఈనాడు.నెట్

TV Partner
ETV BHARAT ETV ఆంధ్రప్రదేశ్ ఈ FM Mee FM

Organised by
ఈనాడు ఉత్సాహం క్లబ్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

తమలపాకుల 'ధర'హాసం

లంకలగన్నవరంలో తమలపాకులు కోస్తున్న కూలీలు

తగ్గిపోయిన ఉత్పత్తి

న్యూస్‌టుడే, పి.గన్నవరం

తమలపాకులకు మార్కెట్‌లో ధర బాగున్నా ఉత్పత్తి లేని పరిస్థితి నెలకొంది. జిల్లాలో పి.గన్నవరం, అయినవిల్లి, రావులపాలెం, ఆత్రేయపురం, మామిడికుదురు తదితర మండలాలతో పాటు సరిహద్దు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన లంక భూముల్లో విస్తారంగా సాగు చేసేవారు. 2015 ముందు వరకు సుమారు వెయ్యి నుంచి 1500 ఎకరాల విస్తీర్ణం ఉండేది. క్రమేణా ఖర్చులు పెరిగిపోయి గిట్టుబాటుగాక చాలామంది విరమించుకున్నారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో వందలోపు ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు.

పెరిగిన ఖర్చులు

ఈ తోటలు సాగు చేయాలంటే ఖర్చు ఎక్కువగా ఉంటుంది. ముందుగా అవిసె తోటలు పెంచాలి. ఆ తరువాత పాదులు నాటాలి. ఒకప్పుడు ఎకరా విస్తీర్ణంలో పెట్టుబడి రూ.2 లక్షలు ఉంటే నేడు రూ.4 లక్షలు దాటిపోయిందని చెబుతున్నారు.

మునుపెన్నడూ లేనివిధంగా..

ప్రధానంగా గోదావరి వరదలు, తుపాన్ల కారణాలతో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం మునుపెన్నడూ లేనివిధంగా ధర పలుకుతోంది. ఒక మోదకు 100 నుంచి 120 ఆకులు ఉంటాయి. 20 మోదలు ఒక బుట్ట. ప్రస్తుతం బుట్ట తమలపాకులకు రూ.1500 నుంచి రూ.2000 వరకు ధర ఉంది. సగటున రైతుకు ఆకు సైజును బట్టి 75 పైసలు తీసిపోకుండా వస్తుంది.

గిట్టుబాటు కావడం లేదు

మునుపెన్నడూలేని విధంగా మంచి ధర ఉంది. ఖర్చులు పెరిగిపోవడంతో పాటు ప్రతికూల పరిస్థితుల కారణంగా ఉత్పత్తి తగ్గిపోయింది. 80 శాతం మంది ఈ సాగును మానేశారు. ధర ఉన్నా ఉత్పత్తి తగ్గిపోయి గిట్టుబాటు కావడం లేదు.

– మంచాల నాయుడు, రైతు, పి.గన్నవరం

ప్రతిభకు వేదిక.. విజ్ఞాన దీపిక ..!

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

దేవీచౌక్, శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సెమినార్ హాలులో జరిగిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా డీవీఈవో డి.విజయశ్రీ హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు ఈనాడు-ఈటీవీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు అన్ని పోటీల్లోనూ పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ఈనాడు-ఈటీవీ ప్రోత్సహిస్తోందన్నారు. 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 120 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో డివిజన్‌స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. అందులోని విజేతలకు ఇక్కడ జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

మాట్లాడుతున్న డీవీఈవో విజయశ్రీ వేదికపై 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి

పోటీలకు హాజరైన విద్యార్థులు

నాలుగు విభాగాల్లో..

రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం, తుని, మండపేట, కొవ్వూరు పట్టణాల్లోని 23 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ప్రతి కళాశాల నుంచి వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో ముగ్గురు చొప్పున జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

విజేతలు వీరే..

● వ్యాసరచన: ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎ.హాసిని (కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల), కె.లితిక (శశి జూనియర్ కళాశాల, మండపేట), ఎస్.కీర్తి భావన (శశి జూనియర్ కళాశాల, మండపేట) నిలిచారు.

● చిత్రలేఖనం: వి.శివలీల (విజ్ఞాన జూనియర్ కళాశాల, మండపేట), ఎం.ప్రణీత, (కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల), వి.దుర్గా శ్యామల (విజ్ఞాన జూనియర్ కళాశాల, మండపేట) తొలి మూడు స్థానాలు సాధించారు.

● ఉపన్యాసం: డి.శేషశ్రీ (ఆదిత్య జూనియర్ కళాశాల, మండపేట), ఎం.దయాసాగర్ (ఆదిత్య జూనియర్ కళాశాల, మండపేట), కె.భాగ్యలక్ష్మి (ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజమహేంద్రవరం) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. ● క్విజ్: జి.లీలా లహరి (ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాకినాడ), ఎం.జోత్స్న (కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల), వెంకట్ నవీన్ (శశి జూనియర్ కళాశాల, మండపేట) మొదటి మూడు స్థానాలు సాధించారు.

భయం పోయింది

ప్రసంగం, వక్తృత్వ పోటీల్లో విజేతగా నిలిచాను. ఈ పోటీల ద్వారా నాలో ఆత్మస్థైర్యం రెట్టింపైంది. ఎటువంటి పోటీల్లోనైనా పాల్గొని నలుగురిలో ధైర్యంగా మాట్లాడే చొరవ వచ్చింది.

– శేషశ్రీ, ఆదిత్య జూనియర్ కళాశాల

చిత్రలేఖనంలో బహుమతి అందుకున్నా..

చిన్ననాటి నుంచి చిత్రలేఖనం అంటే ఇష్టం. చదువుతోపాటు హాబీగా పలు రకాల చిత్రాలు గీయడం నేర్చుకున్నా. ఇటీవల 'ఈనాడు' ఆధ్వర్యంలో మా కళాశాలలో పోటీలు నిర్వహించారు. అక్కడ విజయం సాధించటంతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఇక్కడ కూడా విజేతగా నిలిచి, బహుమతి అందుకోవడం ఆనందంగా ఉంది.

– వంకల శివలీల, విజ్ఞాన్ జూనియర్ కళాశాల

పోటీతత్వం అలవడింది..

వ్యాసరచన పోటీల్లో బహుమతి సాధించటం ఆనందంగా ఉంది. 'ఈనాడు' యువతకు క్రీడలతోపాటు చదువుకు సంబంధించిన పలు అంశాలపై ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల మాలోని పోటీతత్వం పెరిగింది. ఇటువంటి పోటీలు మరిన్ని నిర్వహించాలి.

– కీర్తి భావన, శశిజూనియర్ కళాశాల

సామాజిక అంశాలపై అవగాహన

'యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం' అనే అంశంపై ప్రసంగించి, బహుమతి సాధించాను. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువతపై ఎటువంటి అంశాలు ప్రభావం చూపుతున్నాయి. వాటివల్ల కలిగే నష్టాలు వివరించా. 'ఈనాడు' ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని పోటీలు నిర్వహించటం అభినందనీయం. దీని వల్ల యువతకు సామాజిక అంశాలపై అవగాహన పెరుగుతుంది.

– కె.భాగ్యలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాల

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph : 8142292071.

SOLAR PRODUCTS
Franchise Partner Opportunity to promote Renewable Energy Projects. For more details email to franchise@mslsolar.in

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్కం. ✆ 9050130793.

EENADU for Advertisement Contact: 8008597607

REAL ESTATE
FLAT FOR SALE
RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి సిటీలో అపార్ట్మెంట్ నందు 2nd ఫ్లోర్‌లో 3 BHK Flats అమ్మకమునకు ఉన్నవి. లిఫ్ట్, కార్స్ పార్కింగ్, జనరేటర్స్ కలవు. Cont: 82970 66516.

JOBS

ల్యూమినైన్ Pvt. Ltd., రావులపాలెంలో పనిచేయుటకు 1. లైన్ సూపర్‌వైజర్, 2. పర్చేజ్ అసిస్టెంట్ (MBA/ BBA/ B.Tech./ ఏదైనా డిగ్రీ) Fresher, 3. RM స్టోర్స్ అసిస్టెంట్ (స్టోర్‌లో 2Y అనుభవం), 4. అకౌంట్స్ అసిస్టెంట్ (ఫ్రెషర్ లేదా అనుభవం ఉన్నవారు, అకౌంటింగ్‌పై అవగాహన అవసరం). కాల్స్/ వాట్సాప్: 70328 76262.

రాజమండ్రిలో ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు ★క్యాషియర్ ★ స్టీవార్డ్స్ ★ స్టాల్ బోయ్స్ ★ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 90 5962 3320.

Rjy, శ్రీలక్ష్మి వెంకటేశ్వర వెహికల్ ఫైనాన్స్ నందు అనుభవం గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ & టెలీకాలర్స్(F) వ: 35 సం|| పైన వారు కావలెను. ✆ 9666219999

తణుకు- లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూం)లో పని చేయుటకు లేడీ క్యాషియర్, సేల్స్ టెలికాలర్, సర్వీస్ టెలికాలర్ కావలెను. కాంటాక్ట్ సెల్: 96667 14613.

రాజమండ్రి అశోక థియేటర్‌వద్ద గోదావరి ఫిష్ షాపునందు పని చేయుటకు డ్రైవర్ మరియు వర్కర్స్ కావలెను. భోజనం+వసతి కల్పించబడును. Cont. Cell: 9000 33 9911.

RJYలో కన్‌స్ట్రక్షన్ ఆఫీస్‌కు సీనియర్ అకౌంటెంట్ (3 సం|| Exp), సివిల్ ఇంజినీర్స్ (2 సం|| Exp), రిసెప్షనిస్ట్, లోన్స్ డాక్యుమెంటేషన్ చూడటానికి లేడీ స్టాఫ్ (వ: 30 లోపు) కావలెను. 8099191919

అన్ని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో స్కూల్స్, బ్యాంక్స్, హాస్పిటల్స్‌లోకి సూపర్‌వైజర్స్, ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, సెక్యూరిటీ, హెల్పర్స్. 10th-డిగ్రీ, MBA, ITI, డిప్లొమో, B.టెక్. జీ: 18K-28K ✆ 9030569428, 9573635594.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-15 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వరాలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఏలూరు జిల్లా నూజివీడు పట్టణానికి చెందిన చిలక మర్రి వైజయంతి 104 చదరపు గజాలలో ఉన్న తన పెంకుటిల్లును విరాళంగా అందజేశారు. తన భర్త సత్యసారథి మరణించడంతో పిల్లలు లేని ఈమె తన ఆస్తిని స్వామివారి నిత్యాన్నదాన పథకానికి విరాళంగా ఇస్తూ దానికి సంబంధించిన వీలునామా పత్రాలను ఆలయ ఈవో, సహాయ కమిషనరు ఏవీ దుర్గాభవానికి బుధవారం కార్యాలయంలో అందజేశారు. ఈమెకు స్వామి వారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేసి అభినందించారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	19,000
పాతకాయ: గండేరా	32,500
గటగట	30,000
కొత్తకాయ: గండేరా	30,500
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	143-00
రిటైల్ లైవ్	170-00
డ్రెస్డ్	247-00
స్కిన్‌లెస్	281-00

నిత్యాన్నదాన పథకానికి ఇల్లు విరాళం

దాతకు చిత్రపటం బహూకరిస్తున్న ఈవో

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టిన పాఠశాల బస్సు

విద్యార్థులు సురక్షితం

సఖినేటిపల్లి, మలికిపురం, న్యూస్‌టుడే: ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు పెనుప్రమాదం తప్పింది. వారు ప్రయాణిస్తున్న బస్సు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టి నిలిచిపోయింది. ఎవరికీ ఎటువంటి ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం ఉదయం సఖినేటిపల్లి మండలం టేకిశెట్టిపాలెంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. రోజూ మాదిరిగానే మలికిపురంలోని ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు సఖినేటిపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 23 మంది విద్యార్థులను ఎక్కించుకుని తీసుకెళ్తుండగా అదుపుతప్పింది. ప్రధాన పంటకాలువ చెంతనున్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. ఆ సమయంలో విద్యుత్తు తీగలు బస్సుపై పడకుండా ఉండటం, కాలువలోకి వెళ్లకుండా ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యార్థులు హుటాహుటిన కిందకి దిగిపోయి ప్రాణాలు దక్కించుకున్నారు. వీరిని వేరే బస్సులో పాఠశాలకు తరలించారు. అధికారులు చేరుకుని బస్సును పక్కకు తొలగించి విద్యుత్తు స్తంభాన్ని పునరుద్ధరించారు.


స్తంభాన్ని ఢీకొట్టి ఆగిన పాఠశాల బస్సు

ఘటనపై ఎమ్మెల్యే ఆరా

రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ గుడిమెళ్లంకలోని పాఠశాలను సందర్శించారు. బస్సులో ప్రయాణించిన విద్యార్థులతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. విద్యార్థులను తరలించే వాహనాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ జాగ్రత్తలు పాటించాలని యాజమాన్యానికి సూచించారు. బస్సు డ్రైవరు లైసెన్సు, బస్సు పర్మిట్‌ను జిల్లా రవాణా అధికారి రద్దు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో వసతులు, బస్సుల పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అంబేడ్కర్ విగ్రహాన్ని అవమానించారంటూ ఆందోళన

రాజోలు: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా నిర్వహించిన గజమాల యాత్రలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. చింతలపల్లి కలింగుల వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం దగ్గర యాత్రలోని ఓ యువకుడు అత్యుత్సాహం ప్రదర్శించాడు. పాదరక్షలతో మెట్లు ఎక్కి అంబేడ్కర్ విగ్రహం ముఖభాగాన్ని కొద్దిసేపు రుద్ది తన మెడలోని కండువాను విగ్రహం మెడలో వేశాడు. యాత్ర అక్కడ నుంచి అంతర్వేదికి వెళ్లిన తర్వాత విషయం తెలుసుకున్న ఓ సామాజికవర్గం అక్కడకు చేరుకుని నిరసన తెలిపారు. రోడ్డుపై బైఠాయించి, యువకుడిని అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. రాజోలు సీఐ నరేష్‌కుమార్ సిబ్బందితో అక్కడకు చేరుకుని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. రాత్రి 11 గంటలకు కూడా నిరసన కొనసాగించారు. అనంతరం ఆ యువకుడిని తీసుకొచ్చి ఆ యువకుడితో క్షమాపణ చెప్పించి, విగ్రహానికి పాదాభివందనం చేయడంతో పరిస్థితి సర్దుమణిగింది.

రోడ్డుపై నిరసన తెలుపుతున్న నాయకులు

అక్రమ కేసులు ఎత్తివేయాలని నిరసన

కొత్తపేట: గంటి గ్రామంలో దళిత యువకులపై ఇటీవల జరిగిన దాడిని ఖండిస్తూ, వారిపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం 'చలో గంటి'లో భాగంగా కొత్తపేట ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. ఆర్డీవో పి.శ్రీకర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ దళిత యువకులపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులపై అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని, అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని, బాధిత యువకులకు మెరుగైన వైద్యం, భద్రత కల్పించాలని కోరారు. కొత్తపేట ఎస్సై, సీఐని సస్పెండ్ చేయాలని కోరారు. వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు, మాలమహానాడు నాయకులు జక్కల అరుణ్‌కుమార్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చికురుమెల్లి మంగరాజు, జాతీయ ఉపాధ్యక్షుడు పెయ్యల పరశురాముడు, భీమ్ సైనిక్ రాష్ట్ర అధ్యక్షుడు తొర్లపాటి శీతల్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో దళిత నాయకులు

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పిద్దాం

ముంజవరపుకొట్టులో ఎస్టీయూ నాయకుల ఇంటింటి ప్రచారం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని అవగాహన కల్పిస్తూ ఎస్టీయూ పి.గన్నవరం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ముంజవరపుకొట్టు గ్రామంలో 'మన ఊరు-మన బడి' కార్యక్రమం చేపట్టారు. రానున్న విద్యాసంవత్సరానికి సంబంధించి విద్యార్థుల చేరికను పెంచేవిధంగా తల్లిదండ్రులను కలుసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల గురించి వివరిస్తూ కరపత్రాలు అందించారు. సర్పంచి శృంగవరపు లక్ష్మణరావు, మండలశాఖ గౌరవాధ్యక్షుడు కొమ్మర జాన్‌ప్రసాద్, అధ్యక్షురాలు కొప్పుల సత్యవేణి, ప్రధాన కార్యదర్శి కాపవరపు గోపాలకృష్ణ, స్టేట్ కౌన్సిల్ నల్లా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండాలమ్మ జాతర

మామిడికుదురు, న్యూస్‌టుడే: పాశర్లపూడిలో కొండాలమ్మవారి జాతర బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గరగ నృత్యాలు, బాణసంచా, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఫిబ్రవరి 3 వరకు ఉత్సవాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారికి స్థానిక గంధం లక్ష్మీనరసింహస్వామి, లక్ష్మీపార్వతి దంపతులు రూ.4 లక్షల విలువైన వెండి గరగను సమర్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు:
ఉ॥ 10 - మ॥ 1 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

స్పందనకు వందనం

చెత్తాచెదారం తొలగింపు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వసంతవాడలో పలు చోట్ల చెత్తాచెదారం పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి గాదిరాజు రామకృష్ణంరాజు వద్ద ప్రస్తావించగా సిబ్బందితో తీయించారు.

రావులపాలెం గ్రామీణం: దేవరపల్లిలో రహదారి చెంత వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి శర్మ దృష్టికి తీసుకుని వెళ్లగా సిబ్బందితో తరలించారు.

డ్రెయినేజీ శుభ్రం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: కొమరాజులంక శ్రీనివాస్‌నగర్ వద్ద డ్రెయిన్ పూడిపోవడంతో మురుగుపారక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందితో శుభ్రం చేయించారు.

'శ్రీనివాస కల్యాణం' కరపత్రాల ఆవిష్కరణ

రాజోలు, న్యూస్‌టుడే: జిల్లాలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోందని శృంగవృక్షం దత్త పీఠాధిపతి సాయిదత్త నాగానంద సరస్వతిస్వామీజీ అన్నారు. వేగివారిపాలెంలో ఫిబ్రవరి 14న తితిదే ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీనివాస కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తాటిపాకలో బుధవారం జరిగిన కార్యక్రమంలో దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కల్యాణం నిర్వహణకు ముందుకు వచ్చిన సోమిశెట్టి ఆంజనేయులు, నాగలక్ష్మి దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు అక్కిరెడ్డి సుబ్రహ్మణ్యం, తాటిపాక సర్పంచి కోటిపల్లి రత్నమాల, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు అడబాల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి వస్తున్న భక్తులు

కొపనాతి కృష్ణమ్మ విగ్రహానికి గజమాల అలంకరణ

ఉత్సవానికి సిద్ధం చేస్తున్న రథం

అంతర్వేది.. భక్తజన సందడి

నరసన్న పెళ్లికి పోటెత్తిన భక్తులు

అంతర్వేది, మామిడికుదురు, మలికిపురం, న్యూస్‌టుడే: అంతర్వేది దివ్యక్షేత్రంలో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగిన లక్ష్మీనారసింహస్వామి కల్యాణోత్సవానికి వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తజనంతో తీర్థ స్థలి కళకళలాడింది. ఆలయ గోపురాలు విద్యుద్దీపాలతో వెలుగులు విరజిమ్మాయి. కల్యాణ వేదిక, ఆలయ ప్రాంగణం, ముఖద్వారాన్ని పరిమళభరిత పూలతో శోభాయమానంగా అలంకరించారు. జిల్లా అధికార యంత్రాంగం, దేవస్థానం అధికారులు, పోలీసులు, స్కౌట్ విద్యార్థులు, పలు స్వచ్ఛంద సంఘాల వారు భక్తులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా సేవలందించారు. ఆవరణంతా కోలాహలంతో కళకళలాడింది.

వేడుకగా జనార్దనస్వామి కల్యాణం

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆలమూరులో వేంచేసిన శ్రీదేవి భూదేవి సమేత జనార్దనస్వామి కల్యాణాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ట్రస్టుబోర్డు ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో ఉదయం అమ్మవార్లకు కుంకుమ పూజలు, ఆర్జిత సేవలు నిర్వహించారు. అర్చకులు సూర్యనారాయణాచార్యులు, భగవాన్, రంగాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం నిర్వహించారు. బాణసంచా కాల్పుల నడుమ స్వామి, అమ్మవార్లను గరుడ వాహనంపై ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

అన్నప్రసాద పంపిణీ ప్రారంభం

అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలకు వచ్చే భక్తులకు అన్నప్రసాదాన్ని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పాలమూరువారి సత్రంలో ప్రారంభించారు. సుమారు 60 సత్రాల్లో అన్నదానం చేయడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు.

అన్నప్రసాదాన్ని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్

ఆలయాల వద్ద విద్యుత్ దీపాల అలంకరణ

కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

సత్యసాయి సేవా కేంద్రం వార్షికోత్సవం

ధ్రువపత్రాలతో కుట్టుశిక్షణ పొందిన మహిళలు

ఆత్రేయపురం: ఆత్రేయపురం అగ్రహారంలో గల శ్రీ సత్యసాయి సేవాకేంద్రం 19వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పతాకావిష్కరణ, నగర సంకీర్తన జరిపారు. అనంతరం మెగా వైద్యశిబిరం నిర్వహించి 357 మందికి వివిధ వ్యాధులకు పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. సంస్థ ద్వారా 90 రోజులు కుట్టుశిక్షణ పొందిన 47 మందికి చిన్నం తేజారెడ్డి దంపతుల చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు ప్రదీప్తికరుణ, సత్యశ్రీ, ఉదయభాస్కరరావు, కరీం, ట్రస్టు సభ్యులు మేకాయల రామారావు, మన్యం పర్వతవర్ధనరావు, కొవ్వూరి వివేకానందరెడ్డి, ఒంటెద్దు బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

అరకు ఉత్సవ్‌కు ముక్కామల కళాకారులు

అంబాజీపేట, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వం ఈ నెల 29న నిర్వహించే అరకు ఉత్సవ్‌లో ప్రదర్శన ఇచ్చేందుకు అంబాజీపేట మండలం ముక్కామలకు చెందిన పసులేటి అయ్యప్పస్వామి గరగనృత్య కళాకారుల బృందం ఎంపికైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవ్‌లో పాల్గొననున్నట్లు ఆయన బుధవారం 'న్యూస్‌టుడే'కు వివరించారు.



గడ్డకట్టిన నిర్లక్ష్యం

✦ 'నాడు-నేడు' పనుల్లో జాప్యంతో నష్టం

పరిశీలన

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం, రావులపాలెం పట్టణం, కొత్తపేట

పాఠశాలలను అభివృద్ధి చేసి అన్ని సదుపాయాలు సమకూరుస్తామని గత ప్రభుత్వం ఊదరగొట్టింది. నాడు-నేడు పేరిట చేపట్టిన పనులకు నిధుల చెల్లింపులో నిర్లక్ష్యం వహించింది. దీంతో ఎక్కడివక్కడే ఆగిపోయాయి. అసంపూర్తి నిర్మాణాలతో ప్రస్తుతం విద్యార్థులు, ఉపాధ్యాయులు నిత్యం అవస్థలతో కాలం వెళ్లదీస్తున్నారు. అప్పుడు తెచ్చిన సిమెంట్ బస్తాలు గడ్డకట్టి ఎందుకూ పనికిరాకుండా పోగా ఇతర వస్తువులు పాడైపోయాయి.

పలు పాఠశాలల్లో ఇలా..

● ఆత్రేయపురం మండలంలో 53 పాఠశాలలు ఉండగా 2,800 మంది చదువుతున్నారు. వీటిల్లో 27 చోట్ల పనులు చేపట్టారు. రూ.2.39 కోట్లు కేటాయించగా రూ.2.16 కోట్లు ఖర్చుచేశారు. రూ.23 లక్షలు మంజూరు చేయకపోవడంతో ర్యాలి, పేరవరం, వాడపల్లి, లొల్ల తదితర గ్రామాల్లో అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఇంకా రూ.40 లక్షలు పైబడి నిధులు అవసరమవుతాయని అంచనా. పనులకు 7,514 బస్తాలు కేటాయించగా 6,360 వినియోగించారు. మిగతావన్నీ ఎందూ పనికిరాకుండా గడ్డకట్టిపోయాయి. ● రావులపాలెం మండలంలో 52 పాఠశాలలలో 3,800 విద్యార్థులు ఉన్నారు. 37 పాఠశాలల్లో ఆధునికీకరణ పనులు చేపట్టారు. మొదటి విడతలో రూ.5.40 కోట్లు ఖర్చుచేశారు. రెండవ విడతలో రూ.5 కోట్లు మంజురయ్యాయి. గోపాలపురం జడ్పీ బాలుర, బాలికోన్నత పాఠశాలల్లో పనులు పూర్తి కావాల్సి ఉంది. ● ఆలమూరు మండలంలో సూర్యారావుపేట, చింతలూరు ఎస్సీకాలనీ, పినపళ్ల, ఆలమూరు ఇంద్రిగపేట, గుమ్మిలేరు, నర్సిపూడి, పెనికేరు, చిలకలపాడు, కలవచర్ల గ్రామాల్లోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఆలమూరు, సంధిపూడి, నర్సిపూడి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో కూడా పూర్తికాలేదు. ఆలమూరులో సిమెంట్ బస్తాలు గడ్డకట్టి పాడైపోయాయి. ● కొత్తపేటలో 83 పాఠశాలలు ఉండగా మొదట విడతలో 15 పాఠశాలలకు గాను 15 చోట్ల పనులు పూర్తిచేశారు. రెండ విడతలో 48 పాఠశాలు ఆధునికీకరణ చేసేందుకు అనుమతులు రాగా వీటిలో 33 పనులు పూర్తిచేశారు. మిగిలినవి పూర్తి కాలేదు.

ఉన్నతాధికారులకు నివేదించాం

నాడు-నేడు పనుల్లో భాగంగా అసంపూర్తిగా మిగిలిన పాఠశాలల్లో పనులు పూర్తి చేసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాం. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాం.
– ప్రసాదరావు, శ్రీనివాసరాజు, ఆత్రేయపురం, రావులపాలెం, ఎంఈవోలు.

ర్యాలి ఎస్సీపేటలో గడ్డకట్టిన సిమెంట్ బస్తాలు

ముంపునీరు తొలగిస్తే మేలు

అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం జరిగే రహదారి చెంత ముంపునీరు అధికంగా ఉంది. రథోత్సవం సమయంలో లక్షలాది మంది రథాన్ని లాగుతూ ముందుకు సాగుతారు. రోడ్డు ఇరుగ్గా ఉండటంతో భక్తులకు ఇబ్బంది ఏర్పడుతుంది. దీనిపై ఎంపీడీవో సూర్యనారాయణను వివరణ కోరగా ముంపునీటిని తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.
– న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

ఇనుప చట్రం లేక భయాందోళన



మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో 424 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. భవనం పైభాగంలోని వరండాకు గతంలో చేసిన ఇనుప చట్రం పనులు దాదాపు 25 మీటర్ల మేర పూర్తి కాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వరండా పక్కన రాకపోకలు చేసేటప్పుడు భయాందోళనగా ఉంటోందని, ఇక్కడ రక్షణగా ఇనుప చట్రాన్ని చివరి వరకు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవిరావు దృష్టికి తీసుకువెళ్లగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

శిథిల వంతెన.. ప్రయాణం ఎలా భద్రం?

రాజోలు ప్రధాన పంటకాలువపై వందేళ్ల నాటి పురాతన వంతెన శిథిలావస్థకు చేరింది. ఇనుప ఊచలు తుప్పుపట్టి గోడలు బీటలు వారాయి. వశిష్ఠ గోదావరి రేవు దాటి మధ్యలంక వెళ్లే రైతులు, ఏటిగట్టును ఆనుకుని ఉన్న మేకలపాలెం ప్రజలు నిత్యం దీనిపై నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. దీనిపై ఇరిగేషన్ ఏఈ రమేష్‌ను వివరణ కోరగా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనన్నారు. – న్యూస్‌టుడే, రాజోలు

ఇప్పటికీ అవే బోర్డులా..

ప్రభుత్వ కార్యాలయాల వద్ద గత ప్రభుత్వ పథకాలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఇప్పటికీ దర్శనం ఇవ్వడంతో స్థానిక అధికారుల తీరుపట్ల పలువురు మండిపడుతున్నారు. నేదునూరులో ఆరోగ్యం ఉపకేంద్రం వద్ద గత ప్రభుత్వ సమయంలో ఏర్పాటు చేసిన ప్రచార పథకాల బోర్డు నేటికీ తొలగించలేదని అక్కడివారు వాపోతున్నారు. అధికారులు పరిశీలించి వాటిని తక్షణమే తొలగించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

అవీ ఇవీ అన్నీ

పాఠశాలకు విద్యార్థుల వితరణ

మలికిపురం, న్యూస్‌టుడే: గుడిమెళ్లంక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 29 మంది విద్యార్థులు రూ.17,500 మొత్తంతో షామియానా కొనుగోలు చేసి ప్రధానోపాధ్యాయుడు కొమ్మిరెడ్డి శ్రీరామకృష్ణకు అందించారు. మార్చిలో పరీక్షలు రాసి వెళ్లిపోయే ముందు తమ గుర్తుగా పాకెట్ మనీని ఇందుకోసం వినియోగించినట్లు వారు తెలిపారు.

15.38 ఎకరాల సీలింగ్ భూమి స్వాధీనం

అయినవిల్లి, న్యూస్‌టుడే: నేదునూరులో 15.38 ఎకరాల సీలింగ్ వ్యవసాయ భూమిని కలెక్టర్ ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ విద్యాపతి తెలిపారు. ఆ భూమిలో బుధవారం హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేశామన్నారు. రికార్డులు పరిశీలించి మిగిలిన భూమిని కూడా స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. వీఆర్వోలు ఉన్నారు.

మిఠాయి దుకాణంలో అగ్నిప్రమాదం

కొత్తపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఓ మిఠాయి దుకాణం దగ్ధమైన ఘటన మందపల్లిలో చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో స్థానిక దుర్గాగణేష్ స్వీట్ హోంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే ఫర్నీచర్, మిఠాయి తయారీ యంత్రాలు, ముడిసరకులు పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.6 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు దుకాణ యజమాని తెలిపారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగాయని అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ తెలిపారు.

ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని మొర

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం-అమలాపురం జాతీయ రహదారి వెడల్పు నేపథ్యంలో నష్టపోతున్న వారిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రావులపాలెం మండలం వెదిరేశ్వరం వాసులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. బుధవారం ఆప్రాంత వాసులు కలెక్టర్ మహేష్‌కుమార్‌ను కలిశారు. 24 మీటర్ల రోడ్డు వెడల్పు కాలువ వైపు పెంచాలన్నారు. వెదిరేశ్వరంలోని సోమసుందర్‌రెడ్డినగర్ నుంచి రాళ్లగండి వరకు సుమారు వంద కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. వీరికి ఇంటిస్థలం మంజూరు చేయడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అనంతరం ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భూపతిరాజు, రామకృష్ణంరాజు, గుమ్మిడి బాలకృష్ణ, నాగచంద్ర, రత్నరాజు, నాగరాజు, ఏడుకొండలు, టేకి రాముడు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

చెడుగుడు పోటీల విజేత ఆర్ఆర్ బ్రదర్స్ జట్టు

మలికిపురం, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శంకరగుప్తంలో సీసీఎఫ్ సొసైటీ అధ్యక్షుడు చింతా కుమారరాజు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన చెడుగుడు పోటీలు బుధవారం ముగిశాయి. స్థానిక ఆర్ఆర్ బ్రదర్స్ జట్టు ఛాంపియన్ షిప్, ట్రోఫీతో పాటు రూ.20 వేల ప్రథమ బహుమతిని గెల్చుకుంది. ద్వితీయ స్థానంలో నిలిచిన పసకటీం రూ.15 వేలు, మూడో స్థానంలో లెవన్‌స్టార్స్ జట్టు రూ.10 వేల నగదు బహుమతులను గెల్చుకున్నాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, రోడ్డు రవాణా అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు, సర్పంచి రాపాక ఆనందకుమార్, ఎంపీటీసీ మానుకొండ ప్రమీల, శిరిగినీడి నాని, చింతా కుమారరాజు, ముత్యాల కాశీ, నల్లి శివ, అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

విజేతలతో నిర్వాహకులు

మోరి శివాలయం అభివృద్ధికి విరాళం

సఖినేటిపల్లి, మలికిపురం, న్యూస్‌టుడే: మోరి శివాలయం పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన అడ్డాల కనకం(బాబ్జి), వరలక్ష్మి దంపతుల కుమార్తె జ్యోష్ణమణి, కుమారుడు ప్రవీణ్‌సాయి రూ.5 లక్షల విరాళంగా సమకూర్చారు. బుధవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఈ మొత్తాన్ని నిర్వాహకులకు అందజేశారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శివాలయం పునర్నిర్మాణానికి విరాళం ఇస్తున్న దాత

మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులపై కన్నెర్ర

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ర్యాలి జడ్పీ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల తీరుపై బుధవారం విద్యార్థులు కన్నెర్ర చేశారు. సమయానికి అన్నం వడ్డించకపోగా పదార్థాలు రుచికరంగా ఉండటం లేదంటూ ఆందోళనకు దిగారు. 245 మందికి కోడిగుడ్లు వేయాల్సి ఉండగా కేవలం 70 మందికే వడ్డించారు. ఇదేమిటని ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వారు చేరుకుని సిబ్బందిని నిలదీశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో భోజనం ఏమాత్రం బాగోకపోవడం, మెనూ ప్రకారం వడ్డించకపోవడం, నాసిరకంగా పదార్థాలు ఉండటం, ఆలస్యంగా వడ్డించడం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఒక్కోసారి తినకుండా పస్తు ఉండాల్సి వస్తోందని వాపోయారు. ఈ విషయాన్ని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు మూర్తి వద్ద ప్రస్తావించగా వంట నిర్వాహకులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు.

నిర్వాహకులను ప్రశ్నిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి అమలాపురం వారి కోర్టులో అమలాపురం
G.O.P. No. 131/2025

Between
1. శ్రీఘూకోళ్లపు సాయివరుణ్ మైనరు అయినందున తల్లి గార్డియన్ 2వ పిటీషనర్
2. శ్రీఘూకోళ్లపు అనంతలక్ష్మి మంగతాయారు ... పిటీషనర్లు
and
Nil ... రెస్పాండెంట్

1వ పిటీషనర్, 2వ పిటీషనర్‌కు కుమారుడు మైనరు అయినందున 1వ పిటీషనర్‌కు చెందిన పిటీషనర్ షెడ్యూల్ ఆస్తి మైనరయినందున గార్డియన్ తల్లిగా 2వ పిటీషనరు, 1వ పిటీషనర్ విద్య మరియు ఇతర ఖర్చుల నిమిత్తం పిటీషనరు షెడ్యూల్ ఆస్తి ఇతరులకు అనగా Agreement Holder's కు క్రయపరుచుటకు 2వ పిటీషనరుకు పర్మిషన్ ఇప్పించవలసినదిగా పిటీషనర్లు పైన తెల్పిన వారి కోర్టులో గార్డియన్ పిటీషన్ దాఖలు చేసినారు.
కావున ఈ ఆస్తి విషయంలో ఎవరికైననూ అభ్యంతరములు ఉన్న యెడల ది.04-02-2026 వ తేదీన ఉదయం గం॥10.30 ని॥లకు అమలాపురం పైన తెలిపిన వారి కోర్టు సందు హాజరై తెలియపరుచుకోవలెను.

షెడ్యూల్ ఆస్తి

Dr. B.R. Ambedkar Konaseema District, Kothapeta SRO, Kothapeta Mandal, Vanapalli Grampanchayat, Vanapalli village, Zeroiti Dry Lanka
1. ac.0.72 cents out of full ac.0.89 cents in R.S.No.17-2 bounded by East: Land of Moram Veerabhadrarao and others South: Land in R.S.No.18-1 West: Land of Ganisetti Suryanarayana and others North: Land in this number
2. ac.0.33 cents out of full ac.2.55 cents in R.S.No.18-1 bounded by East: Land of Moram Veerabhadrarao and others South: Chenneti Kaluva West: Land of Ganisetti Suryanarayana and others North: Land in R.S.No.17-2
3. ac.0.75 cents out of full ac.9.04 cents in R.S.No.34 bounded by East: Land of Bandaru Ramarao and others South: Land of Parasa Satyavani West: Land of petitioners North: Land of petitioners
4. ac.0.14 cents out of full ac.1.61 cents in R.S.No.19-2 bounded by East: Land of Bandaru Ramudu and brothers South: Land of petitioners West: Land of petitioners North: Land of petitioners

అమలాపురం
తేది:19-01-2026
K. మల్లపరాజు, K.S. శ్రీరామ్
అడ్వకేట్స్, అమలాపురం.

ప్రకటన

కీ॥శే॥ మామిడిశెట్టి అప్పలస్వామి, S/o. సుబ్బారాయుడు, డా॥ B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం, గుడిమెళ్లంక గ్రామ కాపురస్తులు మామిడిశెట్టి సూర్యప్రకాశరావు ఇచ్చిన ప్రకటన. మా తండ్రి గారైన మామిడిశెట్టి అప్పలస్వామి గారు ది.29-08-2017న మలికిపురం మండలం, గుడిమెళ్లంక గ్రామంలో అనారోగ్య కారణంగా మృతి చెందినారు. మా తండ్రి గారి మరణం గ్రామ పంచాయతీ రికార్డుల్లో నమోదు కాలేదు. దీనిపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలో తెలియజేయగలరు.
మామిడిశెట్టి సూర్యప్రకాశరావు
S/o. అప్పలస్వామి, సెల్: 95429 67792
గుడిమెళ్లంక, మలికిపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా



(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

పొటాష్‌పై రైతులకు అవగాహన

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: పొటాష్ లోపం దిగుబడిపై ప్రభావం చూపుతుందని రామచంద్రపురం ఏడీఏ బి.నాగకుమార్ తెలిపారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం, అన్నాయిపేట గ్రామాల్లో రైతులకు పొటాష్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఏవో మణిదీప్ పాల్గొన్నారు.

పామర్రు : రైతులందరూ ఈ పంట నమోదును వచ్చే నెల 20 లోపు తప్పనిసరిగా చేయించుకోవాలని రామచంద్రపురం ఏడీఏ బి.నాగకుమార్ తెలిపారు. బుధవారం కె.గంగవరం మండలం కోట, కుందూరుల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాలు నిర్వహించారు.

తప్పులులేని పాసుపుస్తకాలు అందించాలి

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తప్పులులేని పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందించాలని కాకినాడ ఆర్డీవో మల్లిబాబు ఆదేశించారు. బుధవారం ఆయన పిల్లంక సచివాలయాన్ని సందర్శించారు. గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీపై ఆరా తీశారు. దీనికి సంబంధించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ నెల 31 నాటికి పిల్లంక పరిధిలోని 550 పట్టాదారు పాస్ పుస్తకాల వివరాలను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సూరిబాబు, ఆర్ఐ రామకృష్ణ, రీసర్వే డిప్యూటీ తహసీల్దారు వీరబాబు, వీఆర్వో వెంకట దుర్గాప్రసాద్, గ్రామ సర్వేయర్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదుర్రులో విద్యార్థుల పర్యటన

అమలాపురం గ్రామీణం: ఆదుర్రులోని బౌద్ధ స్థూపాలను అమలాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం సందర్శించారు. విజ్ఞాన యాత్రలో భాగంగా ఇక్కడ పర్యటించి ఈ ప్రాంతం విశిష్టతను తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ విన్నా నరసింహస్వామి మాట్లాడుతూ ప్రపంచంలోని 84వేల బౌద్ధ స్థూపాల్లో మూడింటిని మాత్రమే దివ్య స్థూపాలుగా పిలుస్తున్నారన్నారు. అందులో ఆదుర్రు మొదటి స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో ఇంటర్న్‌షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.బాలాస్వామి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బి.అశిష్‌బాబు, అధ్యాపకులు శేఖర్, త్రిమూర్తులు, సీనియర్ అసిస్టెంట్ తోట మురళీకృష్ణ పాల్గొన్నారు.

కుష్ఠు రహిత సమాజ స్థాపనే ధ్యేయం

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కుష్ఠు రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని కలెక్టర్ మహేష్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కుష్ఠు వ్యాధి నివారణ ప్రచార పత్రికను ఆవిష్కరించారు. జిల్లాలో ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కుష్ఠు వ్యాధి నియంత్రణ అధికారి భారతలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌లపై చైతన్యం అవసరం

ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ రవివర్మను సన్మానిస్తున్న ఉద్యోగులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌లపై ప్రత్యేక దృష్టి సారించి.. ప్రజల్లో అవగాహన కల్పించాలని ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ సూచించారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని విభాగాలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ విభాగం ఇంటి పన్నుల వసూలులో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉన్నామని.. మార్చి నాటికి వంద శాతం పన్నుల వసూలు సాధించాలన్నారు. గణతంత్ర దినోత్సవం రోజు పురస్కారం అందుకున్న కమిషనర్‌ను, సీనియర్ అసిస్టెంట్ నుంచి మేనేజర్‌గా పదోన్నతి పొందిన రామకృష్ణ ప్రసాద్‌ను సత్కరించారు.

ఆక్రమించినా.. అడిగేవారెవరు..?

● రహదారులపై అక్రమ నిర్మాణాలు
● వాహన చోదకులకు అవస్థలు

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

మహిపాలవీధిలోని మలుపులో ఇలా..

కాలేజీరోడ్డులో..

జిల్లా కేంద్రం అమలాపురంలో అసలే రహదారులు ఇరుకుగా ఉన్నాయి. ఇటీవల ఇళ్లు, దుకాణాల ఎదుట పలువురు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో మరింత కుశించుకుపోతున్నాయి. వీటిని అడ్డుకోవాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. దీంతో ఆక్రమణలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. ఫలితంగా తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

దారంతా మాదే..

పట్టణంలో మహిపాల వీధి ప్రధాన రహదారి మీద నిత్యం వందల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇక్కడి మలుపులో ప్రమాదం పొంచి ఉంది. ఈ ప్రాంతంలో రహదారి అక్రమణలకు గురైంది. రాత్రిపూట ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. వడ్డిగూడెంలో ఓ భవన నిర్మాణం నిర్మిస్తున్నారు. నిర్మాణ సామగ్రిని రహదారిపై ఇష్టారాజ్యంగా వదిలేశారు. ఇక్కడ పాఠశాలలు, ఆసుపత్రులు ఉన్నాయి. కాలేజీరోడ్డులోనూ ఇదే పరిస్థితి ఉంది. కొందరు రహదారిపైకి నిర్మాణాలు చేపడుతున్నారు. ఆ మార్గంలో వెళ్లకుండా తాళ్లు సైతం కట్టేశారు.

ఈ ప్రాంతాల్లో సైతం..

ముస్లింవీధి, సినిమారోడ్డు, ముమ్మిడివరంగేట్ రోడ్డు, హైస్కూల్ సెంటర్, నల్లవంతెన రోడ్డు, ఎర్రవంతెన రోడ్డు, కె.అగ్రహారం తదితర ప్రాంతాల్లో ఇదే పరిస్థితి ఉంది. 300 చదరపు మీటర్లలోపు స్థలంలో కేవలం జీ+2 నిర్మాణానికి మాత్రమే అనుమతిస్తారు. అలా అనుమతి తీసుకున్న స్థలంలో పార్కింగ్, సెట్ బాక్స్ (చుట్టూ ఖాళీ స్థలం), అగ్నిమాపక రక్షణ చర్యలు నిబంధనలకు లోబడి ఉండాలి. దరఖాస్తుదారుడు ఆన్‌లైన్‌లో పొందుపరిచిన అంశాలకు, క్షేత్రస్థాయిలో పరిస్థితికి పొంతన ఉండటం లేదు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో అమలాపురం పట్టణంలో లెక్కకు మించి బహుళ అంతస్థుల భవనాల నిర్మాణంలో నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు.

చర్యలు తీసుకుంటాం...

రోడ్డుకు అడ్డంగా కట్టే నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం. భవనాలు, లేఅవుట్ల ఏర్పాటులో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. పురపాలక చట్టానికి లోబడే నిర్మాణాలు ఉండాలి. అనధికార లేఅవుట్ల, అక్రమ నిర్మాణాలను గుర్తించేందుకు పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాం.

–వి.నిర్మల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్, అమలాపురం

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
ఉ॥ 10 - మ॥ 1
అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948 అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166 కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

సమస్య: ప్రధాన తపాలా కార్యాలయం ఎదురుగా రహదారిలో చెత్త పేరుకుపోయింది. తొలగించేలా చర్యలు తీసుకోవాలి. - కళ్యాణ్, వ్యాపారి

సమస్య: కె.అగ్రహారం రహదారి మురుగు కాలువలో చెత్తను పడేస్తున్నారు. మురుగు కదలక ఇబ్బందులు పడుతున్నాం - రాజా, స్థానికుడు

సమస్య: మార్కెట్ వీధిలో చెత్త పేరుకుపోయింది. ఆవులు చెల్లాచెదురు చేయడంతో దుర్వాసన వస్తోంది. - భార్గవ్, స్థానికుడు

పరిష్కారం: ప్రధాన తపాలా కార్యాలయం, కె.అగ్రహారం, మార్కెట్ వీధిలో చెత్త సమస్యలపై సచివాలయ కార్యదర్శులు స్పందించారు. వారు సిబ్బందితో చెత్తను తొలగింపజేసి బ్లీచింగ్ చల్లించారు.

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

సమస్య: పామర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోడకు ఆనుకొని ఉన్న కాల్వ గట్టుపై చెత్త వేస్తున్నారు. దుర్వాసనతో పరిసరాల్లో ఉండలేకపోతున్నాం. - కొప్పిశెట్టి చంద్రరావు, పామర్రు

సమాధానం: చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. - ఎం.సీతారామయ్య, గ్రామకార్యదర్శి, పామర్రు – న్యూస్‌టుడే, పామర్రు

యానాంలో చిత్తూరు యువత సందడి

యానాం, న్యూస్‌టుడే: కాకినాడలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల యువజన సమ్మేళనం (ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం)లో పాల్గొనేందుకు వచ్చిన 40 మంది చిత్తూరు జిల్లా యువత బుధవారం యానాం వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధులతో మాట్లాడి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లాడి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాజీవ్‌బీచ్‌లో పర్యటించారు.

విద్యపై ఆసక్తి పెంచాలి

ఉపాధ్యాయులతో ప్రాజెక్ట్ డైరెక్టర్

యానాం, న్యూస్‌టుడే: ప్రాథమిక స్థాయి నుంచే ప్రతి విద్యార్థిలో విషయ అవగాహన, పోటీతత్వం పెరిగేలా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని పుదుచ్చేరి సమగ్రశిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కల్పన అన్నారు. స్థానిక సమగ్రశిక్ష సమావేశ మందిరంలో బుధవారం నుంచి ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. విద్యాశాఖాధికారి లక్ష్మణప్రవీణ్, సమగ్రశిక్ష అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు అధికారి కమిడి ప్రభాకరరావు, పి.రుద్రరామగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్‌నర్సులకు నియామక పత్రాల అందజేత

యానాం: పుదుచ్చేరిలోని ఇందిరాగాంధీ ప్రభుత్వ వైద్య కళాశాలలో కొత్తగా ఎంపికైన 226 మంది స్టాఫ్ నర్సులకు ముఖ్యమంత్రి ఎన్.రంగసామి బుధవారం నియామక పత్రాలను అందజేశారు. యానాం నుంచి 14 మంది ఎంపిక కాగా.. వారు సీఎం నుంచి నియామక పత్రాలను అందుకున్నారు.

అసంపూర్తిగా వదిలేశారు

అమలాపురం మండలం జనుపల్లెలోని రైతు సేవా కేంద్రం భవన నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ఏడాదిన్నరగా ఇదే పరిస్థితి ఉంది. ప్రస్తుతం రైతు సేవా కేంద్రం సిబ్బంది సచివాలయంలోనే విధులు నిర్వహిస్తున్నారు. త్వరితగతిన భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పొగతో ఉద్యోగుల అవస్థలు

సబ్‌స్టేషన్ వద్ద డంపింగ్‌యార్డులో కాలుతున్న చెత్త

మెట్టకూరు వార్డులోని 132 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ పక్కన ఉన్న పురపాలక డంపింగ్‌యార్డులో చెత్త మూడు రోజులుగా దగ్ధమవుతోంది. పొగ కారణంగా ఆ ప్రాంత ప్రజలు, సబ్‌స్టేషన్ ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని వాపోతున్నారు. 24 గంటలూ విధులు నిర్వహించే సబ్‌స్టేషన్ ఉద్యోగుల ఇక్కట్లు వర్ణించలేని విధంగా ఉన్నాయి. సబ్‌స్టేషన్ ప్రాంగణంలో డంపింగ్‌యార్డు వద్దని ఆ ప్రాంత ప్రజలు పెద్దఎత్తున ఆందోళన చేసినా అక్కడే ఏర్పాటు చేశారు. - న్యూస్‌టుడే, యానాం

రహదారి చెంతన చెత్త

కొన్ని గ్రామాల్లో చెత్త నుంచి సంపద కేంద్రాలు లేవు. వ్యర్థాలు రహదారుల చెంతనే వేస్తున్నారు. సన్నవిల్లి- పెదగాడవిల్లి రహదారిలో కనిపించిన దృశ్యమిది. స్థానికులు రోడ్డు పక్కనే ప్లాస్టిక్ కవర్లు, చెత్త, వ్యర్థాలు వేయడంతో అటుగా వెళ్లేవారికి ఇబ్బందిగా మారింది. ఇక్కడి సంపద కేంద్రాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

శిథిల ఇంట్లో అంగన్‌వాడీ కేంద్రం

అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతున్న పెంకుటిల్లు

కాట్రేనికోన మండలంలోని పల్లంకుర్రు శివారు కొత్త ఆది ఆంధ్రపేటలో శిథిల పెంకుటింట్లో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇక్కడి 181వ కేంద్రంలో ఆరుగురు పిల్లలు ఉన్నారు. కేంద్రం గోడలకు పగుళ్లు ఏర్పడ్డాయి. వర్షాలు, గాలుల సమయంలో ప్రమాదం పొంచి ఉంది. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

కోటిపల్లి వారధి నిర్మించేందుకు తీర్మానం చేయాలి

ఎంపీపీకి వినతిపత్రం ఇస్తున్న వారధి సాధన సమితి సభ్యులు, భాజపా నాయకులు

పామర్రు, న్యూస్‌టుడే: డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు ముఖద్వారంగా.. గోదావరి నదిపై ఉన్న కోటిపల్లి-ముక్తేశ్వరం వారధి నిర్మించేందుకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేయాలని వారధి సాధన సమితి సభ్యులు, భాజపా నాయకులు బుధవారం ఎంపీపీ పంపన నాగమణి, అధికారులను మండల పరిషత్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి ఎంపీపీ సానుకూలంగా స్పందించారని.. వారధి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు సలాది సతీష్ నాయుడు, భాజపా నాయకులు అవసరాల వెంకటరమణమూర్తి, కొప్పిశెట్టి చంద్రరావు, ఆకేటి కృష్ణ, ఎ.నరాయణమూర్తి, నున్న సత్యనారాయణ, పంపన సుబ్బారావు పాల్గొన్నారు.

వాసంశెట్టి సత్యంను సత్కరిస్తున్న జనసేన ఇన్‌ఛార్జి చంద్రశేఖర్, జనసైనికులు

వాసంశెట్టికి సన్మానం

రామచంద్రపురం : గవర్నర్ భవన్ జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో పాల్గొని రామచంద్రపురం వచ్చిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యంకు పలువురు బుధవారం సత్కరించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, జనసైనికులు కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, కొండ్రెడ్డి శ్రీనివాసరావు, దొడ్డా ప్రసాద్, ఏపీఎస్జీఎ జిల్లా అధ్యక్షుడు మాధవరపు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు చిక్కాల సూర్యారావు పాల్గొన్నారు.

సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌కు : రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ పూర్తిచేసిన ఐ.కిరణ్ కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం(సీఐఎస్ఎఫ్) కానిస్టేబుల్‌గా ఎస్ఎస్‌సీ రిక్రూట్‌మెంట్-2025 ద్వారా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్‌లో ప్రిన్సిపల్ డా.సీహెచ్.రామకృష్ణ ఆధ్వర్యంలో అధ్యాపకులు కిరణ్‌ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.రమణ, గణిత విభాగాధిపతి వై.పద్మజ, తెలుగు అధ్యాపకులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవ ఘట్టం

పల్లకీలు, నందివాహనంలో నగరోత్సవం

పట్టువస్త్రాలు తీసుకొస్తున్న తితిదే ప్రతినిధులు

ఆధ్యాత్మిక వైభవం : ద్రాక్షారామలో శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి కల్యాణోత్సవం బుధవారం రాత్రి కనులపండవగా నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. ఆలయంలో ఎటుచూసినా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. –న్యూస్‌టుడే, ద్రాక్షారామ

అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

అలంకరణలో అమ్మవారు

కాట్రేనికోన: స్థానిక కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ 33వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పూలమాలలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పార్వతీసమేత కుండలేశ్వరాలయం క్షేత్రపాలకుడు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణమహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాలు ఆరు రోజుల పాటు నిర్వహించనున్నామని ఆలయ అర్చకుడు కామేశ్వరరావు తెలిపారు. కాళ్లకూరి సూరిపండు, కాళ్లకూరి కామేశ్వరరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.

వైభవంగా కల్యాణం

అమలాపురం పట్టణం: రవణం వీధిలో శ్రీసర్వమంగళ రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామి కల్యాణ మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఛైర్మన్ మాచిరాజు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు

మాట్లాడుతున్న ఆర్జేడీ నాగమణి

ముమ్మిడివరం: పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) జి.నాగమణి సూచించారు. ముమ్మిడివరం ఎయిమ్స్‌లోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు అధ్యక్షతన జిల్లాలోని ఎంఈఓలు, జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో బుధవారం నిర్వహించిన వార్షిక సమీక్ష సమావేశంలో ఆర్జేడీ మాట్లాడారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపర్చడానికి ఎఫ్ఎల్ఎన్ (ఫండమెంటల్ లిటరసీ న్యూమరసీ) కార్యాచరణ పకడ్బందీగా ప్రతి పాఠశాలలో అమలు చేయాలన్నారు. విద్యార్థుల భద్రతకు సంబంధించి ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ఆర్జేడీ సూచించారు. సమావేశంలో రామచంద్రపురం, కొత్తపేట డీవైఈఓలు రామలక్ష్మణమూర్తి, కె.వెంకటేశ్వరరావు, డీసీఈబీ కార్యదర్శి బి.హనుమంతరావు, డీఈవో కార్యాలయ, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ లాభదాయకం కావాలి

పామర్రు, న్యూస్‌టుడే: పాడిపరిశ్రమ రైతులకు లాభదాయకం కావాలని ప్రవాస భారతీయురాలు పి.సైనోరా అన్నారు. ఆమె ఇచ్చిన విరాళంతో కె.గంగవరం మండలం కోటలో బుధవారం పశుసంవర్ధకశాఖ ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించింది. కూటమి నాయకులు రామచంద్రరావు, తాడి శ్రీనివాసు, వైద్యులు భావనజ్యోతి, సంయుక్తలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు కుర్చీల అందజేత

అమలాపురం గ్రామీణం : సాకుర్రులోని వేదుల విశ్వనాథం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు మోసుగంటి గంగయ్య మెమోరియల్, రుద్రరాజు మెమోరియల్ ట్రస్టుల ఆధ్వర్యంలో కుర్చీలు, విద్యాసామగ్రి బుధవారం అందజేశారు. ఆ ట్రస్టుల నిర్వాహకులు మోసుగంటి వెంకటేశ్వరరావు, విజయకుమారి, రుద్రరాజు రమేష్‌రాజు ప్రధానోపాధ్యాయుడు పోతంశెట్టి దొరబాబు, సర్పంచి గుత్తుల చిరంజీవిరావు, వైస్ ఎంపీపీ పొలమూరి బాలకృష్ణ పాల్గొన్నారు.

చదువుకు ప్రోత్సాహం

పిల్లలకు బహుమతులు అందించిన సభ్యులు

న్యూస్‌టుడే, కాట్రేనికోన : గల్ఫ్‌లోని కొందరు కార్మికులు, స్థానిక సేవా సంస్థలు పిల్లలకు బాసటగా నిలుస్తున్నాయి. పాఠశాల తర్వాత ముగిసిన తర్వాత సాయంత్రం వేళ విద్యార్థులు సెల్‌ఫోన్లకు, ఇతర వ్యసనాల వైపు వెళ్లకుండా చూస్తున్నారు. కాట్రేనికోనలోని రామస్వామితోటలో గల్ఫ్ కార్మికుల ఆర్థిక సహకారంతో గతేడాది అంబేడ్కర్ ఉచిత ట్యూషన్ కేంద్రం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ఉరం రాంబాబు గల్ఫ్‌లో పనిచేస్తున్నారు. తమ గ్రామంలోని పిల్లలు ఉన్నత చదువులు చదువుకుని రాణించేలా ఏదైనా చేయాలని సంకల్పించారు. శిక్షణ పొందిన మహిళను నియమించి సొంత ఖర్చుతో ఏడాదిగా ట్యూషన్ కేంద్రం నిర్వహిస్తున్నారు. రోజూ సాయంత్రం వేళ రెండు గంటలపాటు ఈ కేంద్రం నిర్వహిస్తున్నారు. 30 నుంచి 40 మంది పిల్లలు ఈ కేంద్రంలో చదువుతున్నారు. ఇటీవల కేంద్రం మొదటి వార్షికోత్సవం సందర్భంగా పిల్లలకు వివిధ రకాల బహుమతులు అందజేశారు.

● మలబారు గ్రూపు ఛారిటీ ఆధ్వర్యంలో కాట్రేనికోనలోని చెంచులగరువు, వెంకమ్మచెరువులో మైక్రో లెర్నింగ్ సెంటర్ (ఎమ్మెల్సీ)లను ఏర్పాటు చేశారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమించారు. రోజూ సాయంత్రం రెండుగంటల పాటు ఈ కేంద్రంలో 70 మందికి పైగా పిల్లలు చదువుకుంటున్నారు. హాజరైన ప్రతి పిల్లాడికి రోజూ కోడిగుడ్డు, గ్లాసు పాలు అందిస్తారన్నారు.

అవార్డు గ్రహీతలకు సత్కారం

అల్లవరం, న్యూస్‌టుడే: గణతంత్ర వేడుకల్లో భాగంగా కలెక్టర్ మహేష్‌కుమార్ చేతుల మీదుగా అవార్డుల అందుకున్న ఉద్యోగులను బుధవారం సన్మానించారు. బోడసకుర్రు పంచాయతీ పరిధిలో గ్రేడ్-5 కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న దూనబోయిన బాబ్జి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు బొంతు శ్యామలను సర్పంచి రొక్కాల విజయలక్ష్మి, పాలకవర్గ సభ్యులు సన్మానించారు.

పారిశ్రామిక విధానంపై అవగాహన పెంచుకోవాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పారిశ్రామిక విధానాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని తారా విద్యా సంస్థల ఛైర్మన్ సుమంత్ అన్నారు. స్థానిక కళాశాలలో రైజింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ (రాంప్) కార్యక్రమంలో భాగంగా 20 రోజుల పాటు విద్యార్థులకు నిర్వహించే అవగాహన కార్యక్రమాన్ని బుధవారం సుమంత్ ప్రారంభించారు. బ్యాచ్‌ల వారీగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఆసక్తి ఉన్న విద్యార్థులు వినియోగించుకోవాలని సుమంత్ సూచించారు.

మాట్లాడుతున్న సుమంత్

రూ.కోట్లు ఖర్చుచేసినా అభివృద్ధి ఏదీ..?

● అధికారులపై అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల ధ్వజం

అమలాపురం కౌన్సిల్ సమావేశంలో ఛైర్‌పర్సన్ సత్యనాగేంద్రమణి, కమిషనర్ నిర్మల్‌కుమార్, సమాధానమిస్తున్న రామకృష్ణ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో ఏటా రూ. కోట్లు వెచ్చిస్తున్నా అభివృద్ధి కనిపించడం లేదని తెదేపా, జనసేన కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అమలాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి అధ్యక్షతన పురపాలక సంఘ బడ్జెట్ అంచనాలపై బుధవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. 2025-26 వరకు సవరించిన అంచనా బడ్జెట్ ప్రకారం ప్రారంభ నిల్వ రూ.17.41 కోట్లు, సాధారణ నిధులు, గ్రాంట్లు రూ.52.95 కోట్లు కలిపి 70.36 కోట్లు ఆదాయం చూపారు. అభివృద్ధి పనులకు రూ.62.96 కోట్లు ఖర్చు చేయగా.. మిగులు నిధులు రూ.7.40 కోట్లు చూపించారు. 2026-27 అంచనా బడ్జెట్ ప్రారంభ నిల్వ రూ.7.40 కోట్లు, వచ్చే సాధారణ నిధులు, గ్రాంట్ల ఆదాయం రూ.60.79 కోట్లు కలిపి ఆదాయం రూ.68.19 కోట్లుగా చూపించారు. ప్రధాన అంశాల్లో భాగంగా. మంచినీటి సరఫరాకు రూ.1.80 కోట్లు, మురుగుకాలువలకు రూ.1.20 కోట్లు, రహదారులకు రూ.1.90 కోట్లు, వీధి దీపాలకు రూ.75 లక్షలు, పార్కులు, వినోదం కోసం రూ.80 లక్షలు, మరుగుదొడ్లకు రూ.2.05 కోట్లు కేటాయించారు. అజెండాలో 83 అంశాలను, పలు అభివృద్ధి పనులను ఆమోదించారు. బడ్జెట్‌లో అంకెల్లో తేడాలపై ప్రతిపక్ష కౌన్సిలర్లు పురపాలిక అకౌంటెంట్ రామకృష్ణను ప్రశ్నించారు. ప్రధాన మురుగుకాలువలో పూడికలు తీయడానికి రూ.40లక్షలు ఖర్చు పెట్టినా ఇంకా ఎందుకు ముంపు బారిన పడుతున్నాయని తెదేపా కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. సరిగా పనిచేయని వికాస ఉద్యోగుల కోసం రూ.1.72 కోట్లు ఎందుకు కేటాయించారని కొందరు నిలదీశారు. అది తప్పు పడిందని, తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్ తెలిపారు. పెద్దపెద్ద భవంతులు వెలుస్తున్నా ఆమేరకు ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు అన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ తిక్కిరెడ్డి వెంకటేష్, అధికారులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
తూర్పుగోదావరి
గురువారం జనవరి 29, 2026

ప్రతిభకు ప్రోత్సాహం..!

బహుమతులు పొందిన విజేతలతో డీవీఈవో విజయశ్రీ, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీరామ్మూర్తి, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం

ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు బుధవారం జరిగాయి. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని బి.ఆర్.అంబేడ్కర్ సెమినార్ హాలు ఇందుకు వేదికైంది. పోటీల్లో విజేతలకు బహుమతులందించారు.
-న్యూస్‌టుడే, దేవీచౌక్, శ్యామలా సెంటర్

నృసింహుని అధ్యయనోత్సవాలకు నేడు శ్రీకారం

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి అధ్యయనోత్సవాలకు గురువారం శ్రీకారం చుట్టనున్నారు. మొదటి అయిదు రోజులు నారసింహుని ఆలయం, తర్వాత రెండు రోజులు రంగనాథస్వామి ఆలయం, మరో రెండు రోజుల పాటు అనంతపద్మనాభస్వామికి అధ్యయనోత్సవాలు నిర్వహిస్తారు. అయిదు రోజుల పాటు వరుసగా రాత్రి గరుడ, ఆంజనేయ, గజ, అశ్వ, శేష వాహనాలపై గ్రామోత్సవం నిర్వహిస్తారు. వచ్చే నెల 3వ తేదీ కొండపై బేడా ఉత్సవం, పరమపదోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.

గుట్ట..గట్టు.. కనిపిస్తే ఒట్టు..!

నిఘా

- కాలువలు కనలేం.. చెరువులు మాయం..
- యథేచ్ఛగా ఆక్రమణల పర్వం

ప్రభుత్వ స్థలాలు.. కాలువలు.. చెరువులు.. ఏమైనా సరే.. లెక్కేలేదు. తాత్కాలిక నిర్మాణాలతో పాగా వేస్తున్నారు. ఆ తర్వాత శాశ్వత నిర్మాణాలతో ఆక్రమించేస్తున్నారు. వారికి కొంతమంది నాయకుల అండదండలు ఉండటంతో అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లాలోని పలుచోట్ల సర్కారు స్థలాల ఆక్రమణలపై పరిశీలన కథనం.
- కోరుకొండ, ధవళేశ్వరం, రాజానగరం, కడియం

100 ఎకరాల చెరువు సైతం..

రాజానగరం మండలం నందరాడలో 366 ఎకరాల్లోని అడుసుమిల్లి వెంకయ్య చెరువు (ఏవీ ట్యాంకు) ఆక్రమణకు గురవుతోంది. దీని పరిధిలో సుమారు 500 ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. ఆక్రమణలపై రెండు గ్రామాల ప్రజలు అప్పటి కలెక్టర్ ప్రశాంతికి ఫిర్యాదు చేశారు. తహసీల్దారు జీఏఎల్ఎస్ దేవి సర్వే చేశారు. సుమారు 100 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించి, ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశారు.

ఆక్రమణకు గురైన నందరాడలోని అడుసుమిల్లి వెంకయ్య చెరువు

సర్కారు భూమిలో సాగు..

కోరుకొండ మండలంలోని బూరుగుపూడి సమీపంలోని గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాలుగా సేకరించిన వందల ఎకరాలు పరాయిపంచన ఉన్నాయి. బూరుగుపూడి- గుమ్ములూరు ప్రాంతాల మధ్య ఇళ్ల స్థలాలకు కేటాయించిన సుమారు 200 ఎకరాల భూమిలో ఆక్రమించి వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు. వీటితో రూ. లక్షల ఆదాయం ఆర్జిస్తున్నారు. ● కోరుకొండ- శ్రీరంగపట్నం రహదారికి ఆనుకుని సుమారు 7 ఎకరాల భూమి ఆక్రమణలో ఉంది. కోరుకొండ గ్రామపంచాయతీ పరిధిలోకి వస్తుందని, ఆక్రమణకు గురైందని ఫిర్యాదులు వచ్చినా నాయకుల అండదండలతో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. రూ. కోట్ల విలువైన భూమిని పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

హెచ్చరికలు జారీ చేసినా..

ధవళేశ్వరం ఎర్రకొండ ప్రాంతంలో సచివాలయం పక్కన ఖాళీ స్థలాన్ని ఓ వైకాపా నాయకుడి అండతో 70 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు నిర్మాణాలకు అనుమతులు సైతం మంజూరు చేశారు. గతేడాది రెవెన్యూ అధికారి, పంచాయతీ కార్యదర్శి నిర్మాణాన్ని అడ్డుకొని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినా ప్రయోజనం లేదు. ● ధవళేశ్వరం పరిధిలోని కొత్తపేటలో ప్రభుత్వ స్థలాన్ని రాఖీ ఛానల్‌ను ఆక్రమించి శాశ్వత నిర్మాణాలు చేపట్టారు. వీటిపై రాజమహేంద్రవరం గ్రామీణం తహసీల్దారు పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

31న పింఛన్ల పంపిణీ

కోరుకొండ, న్యూస్‌టుడే: ఒకటో తేదీన జరగవలసిన పింఛన్ల పంపిణీ ఒక రోజు ముందుగానే అందజేయాలని ఇన్‌ఛార్జి కలెక్టరు మేఘస్వరూప్ నుంచి బుధవారం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మండలాలకు ఉత్తర్వులు అందగా, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం రావడంతో జనవరి 31న పింఛన్లు పంపిణీ చేయాలని అధికారులు ఆయా గ్రామాల పరిధిలోని క్షేత్ర సిబ్బందిని ఆదేశించారు.

డీఆర్‌డీఏ పీడీగా నగేష్

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (డీఆర్‌డీఏ పీడీ)గా బుడ్డెపు నగేష్ రాజమహేంద్రవరం వైటీసీ ప్రాంగణంలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పీడీగా పనిచేసిన ఎన్.వి.వి.ఎస్.మూర్తిని డిప్యూటేషన్‌పై టూరిజం డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. నగేష్‌కు పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

సచివాలయం.. సేవలు దూరం..!

- పడకేసిన సామగ్రి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, దేవరపల్లి, న్యూస్‌టుడే:

- రాజమహేంద్రవరంలో 96 సచివాలయాలు ఉన్నాయి. వీటిలో సగానికి పైగా సక్రమంగా పని చేయడం లేదు. ప్రస్తుతం ఉద్యోగులు సొంత ల్యాప్‌టాప్‌లతో విధులు నిర్వహిస్తున్నారు.
- దేవరపల్లి సచివాలయం-2లో కంప్యూటర్లు మూలకు చేరాయి. సచివాలయం-3లో ప్రింటర్లు పని చేయడం లేదు.

512 : జిల్లాలోని సచివాలయాలు
4000 : ఉద్యోగులు (సుమారు)

నాసిరకం యంత్రాలతో..

గత వైకాపా ప్రభుత్వంలో ఒక్కో సచివాలయానికి రెండు కంప్యూటర్లు, ప్రింటర్, లామినేషన్ యంత్రం, యూపీఎస్ అందజేశారు. ఆ సమయంలో వైకాపా గుత్తేదారులు, ఆ పార్టీ పెద్దలు కాసులకు కక్కుర్తి పడి నాణ్యత విస్మరించారు. దీంతో అవన్నీ ప్రారంభం నుంచి మొరాయిస్తూ, ప్రస్తుతం చాలా సచివాలయాల్లో మూలకు చేరిన పరిస్థితి నెలకొంది.

దేవరపల్లిలో మూలకు చేరిన కంప్యూటర్

హడావుడి పనులతో..

సచివాలయాల్లో కంప్యూటర్లు అందుబాటులోకి లేకపోవడంతో సేవలు అందడం లేదు. గత ప్రభుత్వం ఫర్నీచర్ కోసం ఒక్కొక్క సచివాలయానికి రూ. 2 లక్షలు చొప్పున కేటాయింపులు చేసినా.. నిధులు విడుదల చేయలేదు. సర్వేలకు ఉద్యోగులు సొంత ఫోన్‌లు వినియోగిస్తున్నారు. వాటి అంతర్జాల ఛార్జీలు తామే భరిస్తున్నామని వాపోతున్నారు. సచివాలయాల నిర్వహణ ఖర్చులు ఏ శాఖ భరించాలో స్పష్టం చేయకుండా గత ప్రభుత్వం హడావిడిగా ఈ వ్యవస్థను తెరపైకి తెచ్చింది.

వివక్షకు తావులేకుండా సంక్షేమ ఫలాలు : జవహర్

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: వివక్షకు తావులేకుండా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ జిల్లా అధికారులకు సూచించారు. షెడ్యూల్డ్ కులాలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై బుధవారం కలెక్టరేట్‌లో శాఖల వారీగా సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలకు అందాల్సిన ప్రయోజనాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనేది రాష్ట్ర ఎస్సీ కమిషన్ పర్యవేక్షిస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలో ఇంకా అసమానతలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా అధికారులు పని చేస్తూ పేద షెడ్యూల్డ్ కులాల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందించాలని సూచించారు. ఎస్సీ కమిషన్ కార్యదర్శి చిన్నరాముడు మాట్లాడుతూ కమిషన్‌కు ప్రజలు అందించిన అర్జీలను శాఖల వారీగా విభజించి, పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్, ఎస్పీ నరసింహకిషోర్, డీఆర్వో సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్‌రెడ్డి, ఆర్డీవో రాణిసుస్మిత, సాంఘిక సంక్షేమాధికారి గయాజుద్దీన్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎస్పీ

నరసన్న పరిణయోత్సవం.. భక్తజన పారవశ్యం

అంతర్వేదికి తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు

న్యూస్‌టుడే, అంతర్వేది, మామిడికుదురు

అంతర్వేది లక్ష్మీనరసింహుడి దివ్య కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. క్షేత్రస్థలి తళుకులీనింది. మాఘ మాసం దశమి రోహిణి నక్షత్రయుక్త వృశ్చిక లగ్న పుష్కరాంశ సమయాన బుధవారం రాత్రి 1.56 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం రమణీయంగా జరిగింది. స్వర్ణా రాత్రి 11 గంటలకు దివ్యాభరణాలతో అలంకరించిన మూర్తులను పుష్పశోభిత వేదిక వద్ద కొలువు దీర్చింది మొదలు ప్రతి ఘట్టం పరమానందభరితంగా అలరించింది. ముఖ్య అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాసకిరణ్, స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు, అర్చకులు, పండితులు ఈ క్రతువును వేదోక్తంగా నిర్వహించారు. సుముహూర్త సమయాన జీలకర్ర, బెల్లాన్ని కల్యాణమూర్తుల శిరస్సులపై పెట్టగానే భక్తజనం గోవింద నామస్మరణలు చేశారు. మాంగల్యధారణ, తలంబ్రాల ఘట్టాల మహత్కార్యం అందర్నీ పులకింపజేసింది. సాయంత్రం 5.20 గంటలకు , రాత్రి 10.05 గంటలకు మంగళ వాయిద్యాలతో ఉత్సవ మూర్తులను మాడవీధుల్లో ఊరేగించారు. అంతకుముందు అర్చకస్వాములు, పొలమూరుసత్రం వారు, దేవాదాయశాఖ అధికారులు, ఆలయ ఛైర్మన్ బహదూర్ తదితరుల మధ్య జరిగిన ఎదుర్కోలు ఉత్సవం ఆధ్యాత్మిక సందడిని నెలకొల్పింది.

విద్యుత్తు వెలుగుల్లో ఆలయం

స్వామివారి కల్యాణ క్రతువు

నేటి రథోత్సవానికి ఏర్పాటు పూర్తి

కల్యాణం జరిగిన మరుసటి రోజు స్వామి, అమ్మవార్ల దివ్యమూర్తులకు రథోత్సవం నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. మెరకవీధిలో సిద్ధం చేసిన రథాన్ని పలురకాల పూలు, అరటి గెలలు, వివిధ అలంకారాలతో తీర్చిదిద్దారు. గురువారం మధ్యాహ్నం 2.05 గంటలకు రథయాత్ర ప్రారంభం కానుంది.

కల్యాణోత్సవాలకు విచ్చేసిన భక్తులు

కంచుగరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

ఇనాం.. వినం..!

- మారుతున్న నేతలు.. మారని తలరాతలు
- 12 ఏళ్లుగా తప్పని వెతలు

కోరుకొండ, న్యూస్‌టుడే: ఏళ్లు గడుస్తున్నాయి.. నేతలు మారుతున్నారు.. మారిన ప్రతిసారి తమ భూముల సమస్య తీరుతుందని అనుకుంటున్నారు.. కానీ అదే కథ.. తీరని వ్యథ. ఇదీ కోరుకొండ ఆలయం పేరుతో ఉన్న ఇనాం భూముల సమస్య. భూముల క్రయవిక్రయాల నిషేధం సమస్య 12 ఏళ్లు అవుతున్నా నేటికీ తీరలేదు.

చట్టం పరిధిలోకి రావని

కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం పరిధిలో సుమారు 1,200 ఎకరాల భూమి 2015లో నిషేధిత జాబితాలోకి చేర్చారు. దేవస్థానం భూముల చట్టం పరిధిలోకి ఈ నిషేధిత భూములు రావనే వాదన కూడా ఉంది. నౌకరీలకు ఇచ్చిన ఇనాం భూములకు రైతువారీ పట్టాలు ఇచ్చి 1956లోనే విక్రయించుకోవచ్చుని చట్టం అమల్లోకి రావడంతో క్రయవిక్రయాలు జరిగాయి. ఆ తర్వాత 2013లో సవరణ చట్టం అమల్లోకి వచ్చిన క్రమంలో కోరుకొండ భూములను నిషేధిత జాబితాలోకి తీసుకొచ్చారు. ఈ భూములు చట్టం పరిధిలోకి రావని బాధితులు కోర్టును ఆశ్రయించారు.

గ్రామమంతా చేర్చడంతో..

ఇనాం కింద ఇచ్చిన భూములు దేవస్థానానికి చెందినవిగా నిర్ణయించి క్రయ, విక్రయాల నిషేధిత జాబితా 22ఏ రికార్డుల్లో ఎక్కించారు. అప్పటి నుంచి ఇవి రైతులు దగ్గరే ఉన్నా, వాటిని విక్రయించే హక్కు కోల్పోయారు. నిషేధిత జాబితాలోకి పంట భూములే కాకుండా కోరుకొండ గ్రామం అంతా చేర్చారు. అక్కడ నివాసం ఉంటున్న ఇళ్లు, స్థలాలపై నిషేధం విధించడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. అధికారికంగా క్రయ, విక్రయాలు ఆగిపోయాయి.

ఇనాం భూములు

వస్తే తరిమేశారు

కోరుకొండ ఆలయ భూములను పరిశీలించడానికి ఇటీవల అధికారుల బృందం వచ్చింది. తమ భూములను స్వాధీనం చేసుకోవడానికి మీరెవరు అంటూ రైతులు అధికారులను నిలదీశారు. తమ భూముల్లోకి అడుగు పెట్టనివ్వబోమని తరిమేశారు. దీనిపై రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను సంప్రదించగా సమస్య పరిష్కారానికి అన్నివిధాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే ఓ కొలిక్కి రానున్నట్లు చెప్పారు.

అత్యవసర పనులకూ మీనమేషాలు

- వెంటాడుతున్న ఎర్రకాలువ ముంపు సమస్య

న్యూస్‌టుడే, నిడదవోలు, చాగల్లు : కనీస ముందస్తు చర్యలు తీసుకుంటే వర్షాకాలంలో ఎర్రకాలువ ముంపు నుంచి బయటపడే అవకాశం ఉన్నా, ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని నిడదవోలు, నల్లజర్ల, గోపాలపురం, తాడేపల్లిగూడెం మండలాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల కాలువ ఏ మాత్రం పొంగినా ఇటు తూర్పు, అటు పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో సుమారు 20 వేల ఎకరాలు నీట మునగడంతోపాటు పలు గ్రామాలు పూర్తిగా జలమయమవుతున్నాయి.

కంసాలిపాలెం వద్ద కోతకు గురైన ఎర్రకాలువ గట్టు

టెండర్ల దశలోనే...

ఎర్రకాలువ ముంపు సమస్య నివారణకు రూ. 295 కోట్లు అవసరమని అధికారులు గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు. ఈ నిధులు రావడానికి సమయం పట్టే అవకాశం ఉండటంతో అత్యవసర పనులను గుర్తించి నివేదించాలని ఉన్నతాధికారుల నుంచి స్థానిక అధికారులకు ఆదేశాలు రావడంతో నిడదవోలు నియోజకవర్గ పరిధిలో రూ.2 కోట్ల మేర పనులకు ప్రతిపాదనలు పంపించారు. ఆ నిధులు విడుదలై ప్రస్తుతం టెండర్ల దశలో ఉన్నాయి.

చేయాల్సిన తాత్కాలిక పనులు

● సింగవరం వద్ద రెండు ప్రాంతాల్లో 8 ఇన్‌లెట్ గేట్లు ఏర్పాటు చేయాలి. ఇవి పూర్తయితే ఎర్రకాలువకు వరదనీరు వచ్చినా సుమారు 1000 నుంచి 2 వేల ఎకరాలకు ముంపు సమస్య తప్పుతుంది. ● 28వ కి.మీ వద్ద అయిదు ఖానాలు, 26 నుంచి 27వ కిమీల మధ్య మూడు ఖానాలకు గేట్లు ఏర్పాటు చేస్తారు. కంసాలిపాలెం డ్యాం వద్ద గట్టు పటిష్ఠం చేయాలి.

30 నుంచి 'స్పర్శ' అవగాహన కార్యక్రమాలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 30 నుంచి వచ్చేనెల 13 వరకు కుష్ఠు నివారణకు 'స్పర్శ' పేరిట అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్ తెలిపారు. దీనికి సంబంధించిన ప్రచార గోడపత్రాలు బుధవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిపై ప్రజల్లో అపోహలను పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా నయం చేయవచ్చన్నారు. ఎవరికైనా లక్షణాలు కల్పిస్తే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు. వైద్య ఆరోగ్య అధికారి వెంకటేశ్వరరావు, డీఎల్ఏటీ అధికారి వసుంధర, జిల్లా విద్యాధికారి వాసుదేవరావు, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగ పరీక్షలకు 1050 మంది హాజరు

శ్యామలాసెంటర్: ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు జిల్లాలో 9 కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయి. 1187కు 1050 విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐవో శారద ఒక ప్రకటనలో తెలిపారు.

కమ్మేసిన పొగమంచు

కోనసీమను పొగమంచు కమ్మేసింది. రావులపాలెం మండలం ఈతకోట వద్ద బుధవారం ఉదయం 8.30 గంటలకు సైతం జాతీయ రహదారిపై వాహనాలు దీపాల వెలుగులోనే ప్రయాణం చేయాల్సి వచ్చింది. దీంతో చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. - న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం

గోదాం.. నిరుపయోగం..!

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, గోపాలపురం, చాగల్లు

రైతులు పండించిన ఉత్పత్తులకు సరైన ధరలు లేనప్పుడు నిల్వ చేసుకోవడంతోపాటు వ్యవసాయ, ఉద్యాన శాఖల విత్తనాలు, ఎరువులు వంటి వాటిని పంపిణీ చేసేందుకు వీలుగా గత వైకాపా ప్రభుత్వం బహుళ ప్రయోజన సౌకర్య గోదాముల (ఎంపీఎఫ్‌సీ) నిర్మాణం చేపట్టింది. 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల గోదాములకు రూ.40 లక్షలు, వెయ్యి మెట్రిక్ టన్నుల గోదాములకు రూ. 80 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. వీటిలో పూర్తయినవి చాలా వరకు అప్పగించక, అప్పగించినవి అక్కరకు రాక నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

ప్రయోజనమేదీ..

● కొవ్వూరు డివిజన్ పరిధిలోని కురుకూరు సొసైటీకి చెందిన గోదామును రైతులకు లీజుకు ఇచ్చారు. నిర్మాణం పూర్తయి అప్పగించిన మిగిలిన ఆరుచోట్ల గోదాములు నిరుపయోగంగా ఉన్నాయి. లీజుకు తీసుకునేందుకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి. పనులు పూర్తయినా సంఘాల చేతికి చేరని వాటి ప్రయోజనం ప్రశ్నార్థకంగా మారింది.
● ఆర్భాటంగా కట్టి అలంకారంగా ఉన్న గోదాములకు కనీసం నెలకు రూ.30 వేలు లీజు వస్తే తప్ప వ్యయం చేసిన మొత్తానికి న్యాయం జరగదు. దీంతో సహకార సంఘాలకు ఇవి భారంగా మారాయి.

దొమ్మేరులో నిర్మించి ఇలా వదిలేశారు..

అవన్నీ ఆగిపోయినట్లే..

జిల్లాలో 15 చోట్ల 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణం పట్టాలెక్కలేదు. కొన్నిచోట్ల పునాదుల వరకు నిర్మించినా అవన్నీ నిలిచిపోయినట్లేనని తెలుస్తోంది. మరికొన్ని చోట్ల సరైన స్థలం లేక, రెవెన్యూ నుంచి ఆ స్థలం అందక, వివిధ రకాల అభ్యంతరాలు వెంటాడుతున్నాయి.

వినియోగంలోకి వస్తున్నాయి..

నిర్మాణాలు పూర్తయిన గోదాములను సొసైటీలు ఉపయోగించుకుంటున్నాయి. అయితే ఇంకా అప్పగించాల్సిన వాటిపై దృష్టి సారిస్తున్నాం. ప్రాథమిక సహకార సంఘాల కమిటీలతో చర్చించనున్నాం.
- ఎం.వెంకట రమణ, జిల్లా సహకార అధికారి

● జిల్లాలో మంజూరైన గోదాములు : 30
● నిర్మాణం పూర్తయినవి : 15 ● సహకార శాఖకు అప్పగించినవి : 7
● నిరుపయోగంగా ఉన్నవి : 8 ● అసలు ప్రారంభం కానివి : 15

శ్రమించారు.. సాధించారు..

- గ్రూపు-2 ఫలితాల్లో సత్తా చాటిన యువత

ఎన్నో నమూనా పరీక్షలకు హాజరయ్యారు..సిలబస్‌ను ముందేసుకుని కఠోర సాధన చేశారు.. ఎట్టకేలకు వారి శ్రమ ఫలించింది. గ్రూప్-2 ఫలితాల్లో కొలువు సాధించారు. ఈ సందర్భంగా న్యూస్‌టుడేతో వారి అనుభవాలు పంచుకున్నారు.
- న్యూస్‌టుడే, పెరవలి, ఏలేశ్వరం, ప్రత్తిపాడు

పంచాయతీ కార్యదర్శి నుంచి ఎక్సైజ్ ఎస్సైగా..

ముక్కామలలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నా. మాది మధ్యతరగతి కుటుంబం. తండ్రి నాగరాజు పదేళ్ల కిందట మృతి చెందారు. 2019లో గ్రూప్-3లో పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యా. తాజాగా విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యా. భార్య శ్రీఅనురాధ, కుమార్తె సుభిక్ష ఉన్నారు.
-ప్రవీణ్‌కుమార్, ముక్కామల, పెరవలి

నాన్న తలచినట్టుగానే..

అమరావతి జీఏడీలో ఏఎస్‌వోగా కొలువు సాధించా. నాన్న వరప్రసాదరావు పెద్దగా చదువుకోకపోయినా చిరు వ్యాపారం సాగిస్తూ ముగ్గురు పిల్లలనూ ప్రభుత్వ ఉద్యోగాల్లో చూడాలని తపించారు.. ఏయూలో ఆంత్రోపాలజీలో రీసెర్చ్ స్కాలర్‌గా ఉంటూ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ పరీక్షలకు సన్నద్ధమై ఇలా విజేతనయ్యా. -ముద్రగడ తేజస్వి, లింగంపర్తి, ఏలేశ్వరం

అమ్మ కష్టం చూసి..

ప్రస్తుతం డిజిటల్ సహాయకుడిగా జగపతినగరంలో పని చేస్తున్నా. సర్వీసు కమిషన్ పరీక్షలపై దృష్టి పెట్టాను. అమ్మ రామయ్యమ్మ కష్టం.. సోదరుడు, మేనమామల ప్రోత్సాహంతో సమున్నత లక్ష్యం పెట్టుకుని శ్రమించా. గ్రూప్-2లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యాను. -సాదె సుదర్శన్‌కుమార్, ధర్మవరం

(c) eenadu

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్న పాఠశాల బస్సు

సఖినేటిపల్లి, మలికిపురం: ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు పెనుప్రమాదం తప్పింది. బుధవారం ఉదయం సఖినేటిపల్లి మండలం టేకిశెట్టిపాలెంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. రోజూ మాదిరిగానే మలికిపురంలోని ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు సఖినేటిపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 23 మంది విద్యార్థులను ఎక్కించుకుని తీసుకెళ్తుండగా అదుపుతప్పి ప్రధాన పంటకాలువ చెంతనున్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. ఆ సమయంలో విద్యుత్తు తీగలు బస్సుపై పడకుండా ఉండటం, కాలువలోకి వెళ్లకుండా ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యార్థులు కిందకి దిగిపోయి ప్రాణాలు దక్కించుకున్నారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన

(SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు)

రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. RAJA2TF2112290006:

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022 న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం డి.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది). మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు:**

1. **మెరిపే శ్రీకాంత్, తండ్రి: గంగరాజు,** నిడదవోలు హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ బిజినెస్, డి.నెం.7-1, MDO ఆఫీస్, సమిస్రగూడెం, నిడదవోలు-534301, పశ్చిమ గోదావరి జిల్లా.
2. **మెరిపే దివ్యసాగరి, భర్త: శ్రీకాంత్,** డి.నెం.7-1, MDO ఆఫీస్, సమిస్రగూడెం, నిడదవోలు-534301, పశ్చిమ గోదావరి జిల్లా.
3. **రాచర్ల చైతన్యబాబు, తండ్రి: లాజర్,** హెచ్‌పి పెట్రోల్ బంక్ బిజినెస్, డి.నెం.16-2-2, ఔరంగాబాద్, కొవ్వూరు-534350, పశ్చిమ గోదావరి జిల్లా.

వారు చెల్లించవలసిన బకాయిమొత్తం **లోన్ అకౌంట్ నెం. RAJA2TF2112290006** క్రింద **18.05.2023 తేదీనాటికి రూ.37,44,424/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్చువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.18.05.2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సదరు చట్టములోని అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని (అనగా ఖాళీ స్థలము) **తేది. 24 జనవరి 2026న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందులమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయిమొత్తం **లోన్ అకౌంట్ నెం. RAJA2TF2112290006** క్రింద **18.05.2023 తేదీనాటికి రూ.37,44,424/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)** + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

RAJA2TF2112290006- దస్తావేజు నెం. 101/2022 నిడదవోలు సబ్-రిజిస్ట్రార్ వారి ప్రకారం మెరిపే శ్రీకాంత్ గారు తనఖాపుంచబడిన స్థిరాస్తి షెడ్యూలు వివరములు

ఆస్తి యొక్క షెడ్యూలు

పశ్చిమ గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు సబ్-జిల్లా, నిడదవోలు మునిసిపల్ ఏరియా, నిడదవోలు టౌన్, ఆర్.యస్.నెం.357/3 నందు అసెస్‌మెంట్ నెం.1078000975, డి.నెం.3-1-2 కలిగిన విస్తీర్ణము 126 చ॥గ॥ లేదా 105.336 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము. **సరిహద్దులు: తూర్పు:** పెన్నాడ వీరపండు యొక్క స్థలము ...46.0 అ., **దక్షిణం:** కొప్పుల కాశీపతిరావు యొక్క స్థలము ...24.8 అ., **పడమర:** పొన్నాడ వెంకట నారాయణ యొక్క స్థలము ...46.0 అ., **ఉత్తరం:** 30 అ॥ వెడల్పుగల రోడ్డు ...24.8 అ.

ప్రదేశం: రాజమండ్రి | సం/- అధీకృత అధికారి
తేది: 24.01.2026 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన

(SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు)

రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. RAJA2TF2012240003:

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022 న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం డి.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది). మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు:**

1. **గనిశెట్టి వెంకట గిరిబాబు (మరణించినారు)**
2. **గనిశెట్టి వెంకట కళ్యాణి, భర్త: లేటు వెంకట గిరిబాబు, గృహిణి,** డి.నెం.113-3-733, స్పిన్నింగ్ కాలనీ-2, హెచ్‌బి కాలనీ, లాలాచెరువు, రాజమహేంద్రవరం - 533106, తూర్పు గోదావరి జిల్లా. (లేటు గనిశెట్టి వెంకట గిరిబాబు యొక్క చట్టబద్ధవారసులు మరియు హామీదారు)
3. **కొవ్వాడ హరిబాబు, తండ్రి: వీరభద్రరావు,** కార్ ఆడియో వర్క్స్, డి.నెం.57-9-36, బ్రహ్మం గారి గుడి దగ్గర, కోట వీధి, మల్లిఖార్జున నగర్, రాజమండ్రి-533101, తూర్పు గోదావరి జిల్లా.
4. **గనిశెట్టి కావ్యాంజలి, తండ్రి: లేటు గనిశెట్టి వెంకట గిరిబాబు,** డి.నెం.113-3-733, స్పిన్నింగ్ కాలనీ-2, హెచ్‌బి కాలనీ, లాలాచెరువు, రాజమహేంద్రవరం - 533106, తూర్పు గోదావరి జిల్లా. (లేటు గనిశెట్టి వెంకట గిరిబాబు యొక్క చట్టబద్ధవారసులు)
5. **గనిశెట్టి సూర్యప్రభావతి, భర్త: విజయ భాస్కర్,** డి.నెం.113-3-733, స్పిన్నింగ్ కాలనీ-2, హెచ్‌బి కాలనీ, లాలాచెరువు, రాజమహేంద్రవరం - 533106, తూర్పు గోదావరి జిల్లా. (లేటు గనిశెట్టి వెంకట గిరిబాబు యొక్క చట్టబద్ధవారసులు)
6. **గనిశెట్టి విజయభాస్కర్,** డి.నెం.113-3-733, స్పిన్నింగ్ కాలనీ-2, హెచ్‌బి కాలనీ, లాలాచెరువు, రాజమహేంద్రవరం - 533106, తూర్పు గోదావరి జిల్లా. (లేటు గనిశెట్టి వెంకట గిరిబాబు యొక్క చట్టబద్ధవారసులు)

(లేటు గనిశెట్టి వెంకట గిరిబాబు (మరణించిన ఋణగ్రహీత), నంబర్ 3 హామీదారు మరియు నెంబర్ 2, 4, 5 మరియు 6 లు లేటు గనిశెట్టి వెంకట గిరిబాబు యొక్క చట్టబద్ధవారసులు మరియు నంబర్ 2 ఇప్పటికే హామీదారుగా రికార్డులో ఉన్నారు మరియు చట్టపరమైన వారసులు కూడా)

వారు చెల్లించవలసిన బకాయిమొత్తం **లోన్ అకౌంట్ నెం. RAJA2TF2012240003** క్రింద **19.06.2025 తేదీనాటికి రూ.19,54,866/- (అక్షరాల పంతొమ్మిది లక్షల యాభై నాలుగు వేల ఎనిమిది వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్చువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.20.06.2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సదరు చట్టములోని అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని (అనగా ఖాళీ స్థలము) **తేది. 24 జనవరి 2026న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందులమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయిమొత్తం **లోన్ అకౌంట్ నెం. RAJA2TF2012240003** క్రింద **19.06.2025 తేదీనాటికి రూ.19,54,866/- (అక్షరాల పంతొమ్మిది లక్షల యాభై నాలుగు వేల ఎనిమిది వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే)** + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

RAJA2TF2012240003- దస్తావేజు నెం. 115/2021 పిడింగొయ్య యస్ఆర్ఓ వారి ప్రకారం గనిశెట్టి వెంకట గిరిబాబు గారు తనఖాపుంచబడిన స్థిరాస్తి షెడ్యూలు వివరములు

ఆస్తి యొక్క షెడ్యూలు

ఐటమ్ నెం.01: (డాక్యుమెంట్ నెం.3524/2013 క్రింద కవర్ చేయబడిన ఆస్తి). తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్-జిల్లా, రాజానగరం మండలం, దివాన్‌చెరువు గ్రామపంచాయతీ, పాలచెర్ల గ్రామ ఖాతాలు, జిరాయితీ పొడి భూమి, సమీప డి.నెం.2-200, ఆర్.యస్.నెం.313/1A నందు మొత్తం య॥ 9.93 సెంట్లలో ఉత్తర దిశలో య॥ 1.70 సెంట్లు విస్తీర్ణములో య॥ 1.63 సెంట్ల స్థలమును ఇంటి ప్లాట్లుగా విభజించి మరియు ఇతర స్థలము మరియు అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో 203.5 చ॥గ॥ విస్తీర్ణము గల **ప్లాట్ నెం.33** తూర్పు పార్ట్‌లో 113.73 చ॥గ॥ లేదా 95.08 చ॥మీ॥ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 20 అ॥ వెడల్పుగల లేఅవుట్ రోడ్డు - 39.1 అ॥; **దక్షిణం:** 10 అ॥ వెడల్పుగల లేఅవుట్ రోడ్డు - 29.0 అ॥; **పడమర:** యమ్.నాగు గారికి చెందిన ఇదే ప్లాట్‌లో మిగిలిన స్థలము - 32.1 అ॥; **ఉత్తరం:** 30 అ॥ వెడల్పుగల లేఅవుట్ రోడ్డు - 28.0 అ॥.

ఐటమ్ నెం.02: (డాక్యుమెంట్ నెం.5221/2019 క్రింద కవర్ చేయబడిన ఆస్తి). తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్-జిల్లా, రాజానగరం మండలం, దివాన్‌చెరువు గ్రామపంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, జిరాయితీ పొడి భూమి, సమీప డి.నెం.2-173, ఆర్.యస్. నెం.368 నందు మొత్తం య॥ 2.81 సెంట్లలో య॥ 0.15 సెంట్లు, ఆర్.యస్.నెం.369 నందు మొత్తం య॥ 4.69 సెంట్లలో ఉత్తర దిశలో య॥ 0.22 సెంట్లు, ఆర్.యస్.నెం.366/3 నందు మొత్తం య॥ 2.67 సెంట్లలో య॥ 2.42 సెంట్లు మరియు ఆర్.యస్.నెం.370/2 నందు మొత్తం య॥ 2.36 సెంట్లలో య॥ 2.15 సెంట్లు వెరశి మొత్తము య॥ 4.04 సెంట్ల స్థలమును లేఅవుట్‌గా అభివృద్ధి చేయబడింది మరియు LP No.51/2003, RC No.1434/2003 ద్వారా డిటిసిపి ఆమోదం పొందినది మరియు సుందర్ నగర్ పేరుతో దివాన్‌చెరువు గ్రామ పంచాయతీ ఆమోదించబడినది, ఇందులో 318 చ॥గ॥ విస్తీర్ణముగల **ప్లాట్ నెం.23** తూర్పుదిశలో 158.69 చ॥గ॥ లేదా 132.72 చ॥మీ॥ ఖాళీస్థలమున కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.22 స్థలము - 50.0 అ॥; **దక్షిణం:** ఇతరుల స్థలము - 29.0 అ॥; **పడమర:** జివి గిరిబాబుకు అమ్మిన ఇదే నెంబరులో మిగిలిన ప్లాట్ - 48.6 అ॥; **ఉత్తరం:** 33 అ॥ వెడల్పుగల లేఅవుట్ రోడ్డు - 29.0 అ॥.

ప్రదేశం: రాజమండ్రి | సం/- అధీకృత అధికారి
తేది: 24.01.2026 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రతిభకు వేదిక.. విజ్ఞాన దీపిక ..!

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

దేవీచౌక్, శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సెమినార్ హాలులో జరిగిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా డీఈవో డి.విజయశ్రీ హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు ఈనాడు-ఈటీవీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు అన్ని పోటీల్లోనూ పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ఈనాడు-ఈటీవీ ప్రోత్సహిస్తోందన్నారు. 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 120 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో డివిజన్‌స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. అందులోని విజేతలకు ఇక్కడ జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

మాట్లాడుతున్న డీఈవో విజయశ్రీ వేదికపై 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి

పోటీలకు హాజరైన విద్యార్థులు

నాలుగు విభాగాల్లో..

రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం, తుని, మండపేట, కొవ్వూరు పట్టణాల్లోని 23 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ప్రతి కళాశాల నుంచి వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో ముగ్గురు చొప్పున జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

విజేతలు వీరే..

● **వ్యాసరచన:** ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎ.హాసిని (కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల), కె.లితిక (శశి జూనియర్ కళాశాల, మండపేట), ఎస్.కీర్తి భావన (శశి జూనియర్ కళాశాల, మండపేట) నిలిచారు.

● **చిత్రలేఖనం:** వి.శివలీల (విజ్ఞాన జూనియర్ కళాశాల, మండపేట), ఎం.ప్రణీత, (కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల), వి.దుర్గా శ్యామల (విజ్ఞాన జూనియర్ కళాశాల, మండపేట) తొలి మూడు స్థానాలు సాధించారు.

● **ఉపన్యాసం:** డి.శేషశ్రీ (ఆదిత్య జూనియర్ కళాశాల, మండపేట), ఎం.దయాసాగర్ (ఆదిత్య జూనియర్ కళాశాల, మండపేట), కె.భాగ్యలక్ష్మి (ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజమహేంద్రవరం) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. ● **క్విజ్:** జి.లీలా లహరి (ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాకినాడ), ఎం.జోత్స్న (కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల), వెంకట్ నవీన్ (శశి జూనియర్ కళాశాల, మండపేట) మొదటి మూడు స్థానాలు సాధించారు.

భయం పోయింది

ప్రసంగం, వక్తృత్వ పోటీల్లో విజేతగా నిలిచాను. ఈ పోటీల ద్వారా నాలో ఆత్మస్థైర్యం రెట్టింపైంది. ఎటువంటి పోటీల్లోనైనా పాల్గొని నలుగురిలో ధైర్యంగా మాట్లాడే చొరవ వచ్చింది.

– శేషశ్రీ, ఆదిత్య జూనియర్ కళాశాల

చిత్రలేఖనంలో బహుమతి అందుకున్నా..

చిన్ననాటి నుంచి చిత్రలేఖనం అంటే ఇష్టం. చదువుతోపాటు హాబీగా పలు రకాల చిత్రాలు గీయడం నేర్చుకున్నా. ఇటీవల 'ఈనాడు' ఆధ్వర్యంలో మా కళాశాలలో పోటీలు నిర్వహించారు. అక్కడ విజయం సాధించటంతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఇక్కడ కూడా విజేతగా నిలిచి, బహుమతి అందుకోవడం ఆనందంగా ఉంది.

– వంకల శివలీల, విజ్ఞాన్ జూనియర్ కళాశాల

పోటీతత్వం అలవడింది..

వ్యాసరచన పోటీల్లో బహుమతి సాధించటం ఆనందంగా ఉంది. 'ఈనాడు' యువతకు క్రీడలతోపాటు చదువుకు సంబంధించిన పలు అంశాలపై ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల మాలోని పోటీతత్వం పెరిగింది. ఇటువంటి పోటీలు మరిన్ని నిర్వహించాలి.

– కీర్తి భావన, శశిజూనియర్ కళాశాల

సామాజిక అంశాలపై అవగాహన

'యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం' అనే అంశంపై ప్రసంగించి, బహుమతి సాధించాను. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువతపై ఎటువంటి అంశాలు ప్రభావం చూపుతున్నాయి. వాటివల్ల కలిగే నష్టాలు వివరించా. 'ఈనాడు' ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని పోటీలు నిర్వహించటం అభినందనీయం. దీని వల్ల యువతకు సామాజిక అంశాలపై అవగాహన పెరుగుతుంది.

– కె.భాగ్యలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాల

నేడు పట్టు రైతుల సదస్సు

గొల్లప్రోలు: చేబ్రోలులోని పట్టు పరిశ్రమ కేంద్రంలో పట్టు రైతుల సదస్సు గురువారం ఉదయం 9.30 గంటలకు జరుగుతుందని శాస్త్రవేత్త భువనేశ్వరి తెలిపారు. కేంద్రీయ పట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పట్టు రైతులంతా హాజరుకావాలని కోరారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక దరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph : 8142292071.

SOLAR PRODUCTS

Franchise Partner Opportunity to promote Renewable Energy Projects. For more details email to franchise@mslsolar.in

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

EENADU for Advertisement Contact: 8008597607

REAL ESTATE

FLAT FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి సిటీలో అపార్ట్‌మెంట్ నందు 2nd ఫ్లోర్‌లో 3 BHK Flats అమ్మకమునకు ఉన్నవి. లిఫ్ట్, కార్స్ పార్కింగ్, జనరేటర్స్ కలవు. Cont: 82970 66516.

JOBS

ల్యూమిరైస్ Pvt. Ltd., రావులపాలెంలో పనిచేయుటకు 1. లైన్ సూపర్‌వైజర్, 2. పర్చేజ్ అసిస్టెంట్ (MBA/ BBA/ B.Tech./ ఏదైనా డిగ్రీ) Fresher, 3. RM స్టోర్స్ అసిస్టెంట్ (స్టోర్‌లో 2Y అనుభవం), 4. అకౌంట్స్ అసిస్టెంట్ (ఫ్రెషర్ లేదా అనుభవం ఉన్నవారు, అకౌంటింగ్‌పై అవగాహన అవసరం). కాల్స్/ వాట్సాప్: 70328 76262.

రాజమండ్రిలో ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు ★క్యాషియర్ ★ స్టీవార్డ్స్ ★ స్టాల్ బోయ్స్ ★ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 90 5962 3320.

Rjy, **శ్రీలక్ష్మి** వెంకటేశ్వర వెహికల్ ఫైనాన్స్ నందు అనుభవం గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ & టెలీకాలర్స్(F) వ: 35 సం॥ పైన వారు కావలెను. ✆ 9666219999

తణుకు- లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూం)లో పని చేయుటకు లేడీ క్యాషియర్, సేల్స్ టెలికాలర్, సర్వీస్ టెలికాలర్ కావలెను. కాంటాక్ట్ సెల్: 96667 14613.

రాజమండ్రి అశోక థియేటర్‌వద్ద గోదావరి ఫిష్ షాపునందు పని చేయుటకు డ్రైవర్ మరియు వర్కర్స్ కావలెను. భోజనం+వ సతి కల్పించబడును. Cont. Cell: 9000 33 9911.

RJYలో కన్‌స్ట్రక్షన్ ఆఫీస్‌కు సీనియర్ అకౌంటెంట్ (3 సం॥ Exp), సివిల్ ఇంజనీర్స్ (2 సం॥ Exp), రిసెప్షనిస్ట్, లోన్స్ డాక్యుమెంటేషన్ చూడటానికి లేడీ స్టాఫ్ (వ: 30 లోపు) కావలెను. 8099191919

అన్ని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో స్కూల్స్, బ్యాంక్స్, హాస్పిటల్స్‌లోకి సూపర్‌వైజర్స్, ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, సెక్యూరిటీ, హెల్పర్స్, 10th డిగ్రీ, MBA, ITI, డిప్లమో, బి.టెక్. జీ: 18K-28K ✆ 9030569428, 9573635594.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **5-15** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గౌతమానంద మహరాజ్‌కు స్వాగతం

భక్తులతో స్వామి గౌతమానంద మహరాజ్

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రామకృష్ణ మఠం సర్వాధ్యక్షులు స్వామి గౌతమానంద మహరాజ్ బుధవారం మధ్యాహ్నం రాజమహేంద్రవరం నగరానికి వచ్చారు. కోరుకొండ రోడ్డులోని మఠం వద్ద స్వామీజీకి మఠం స్వాములు, భక్తులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి స్వామీజీ ప్రసంగించారు. జనవరి 24న రామకృష్ణ మిషన్ ఉద్యోగులకు స్వామి వివేకానంద జీవితం - సందేశం అంశంపై నిర్వహించిన పరీక్షలో విజేతలకు రూ.1,27,000 నగదు బహుమతులు అందజేశారు.

లోకేశ్ పర్యటన విజయవంతానికి పిలుపు

కోరుకొండ: రాష్ట్ర మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పర్యటనను జయప్రదం చేయాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు బీవీఆర్ చౌదరి పిలుపునిచ్చారు. బూరుగుపూడి గేటు వద్ద తెదేపా కార్యాలయంలో బుధవారం ఆయన పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈనెల 30న లోకేశ్ విమానాశ్రయానికి చేరుకుని, రోడ్డు మార్గంలో కాకినాడ వెళ్లనున్నారన్నారు. స్థానిక తెదేపా కార్యాలయం వద్దకు వస్తారని, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలుకుదామన్నారు. కార్యక్రమంలో అడపా వీరబాబు, కంటే కేశవరావు, దూది కాంతారావు, చంటిబాబు, నూనె వెంకన్న, మల్ల అప్పలనరసారావు, వలవల రాజా, తెలగంశెట్టి శ్రీను, రొంగల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయంలో పలు విభాగాల ప్రారంభం నేడు

బొమ్మూరు, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో గురువారం ఉదయం మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం, సంగీత శాఖ, నృత్య శాఖ, పరీక్షల విభాగం తదితర విభాగాల ప్రారంభోత్సవం జరగనుంది. ఈ మేరకు వీసీ డా.డి.మునిరత్నం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామాల అధ్యయనానికి తమిళనాడు బృందం

సామర్లకోట: ఆంధ్రప్రదేశ్‌లోని పంచాయతీల పరిపాలన అధ్యయనానికి తమిళనాడు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఉద్యోగుల బృందం బుధవారం సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రానికి చేరుకున్నారు. తమిళనాడు రాష్ట్ర శిక్షణ సంస్థ 30మందిని ఉద్యోగులను పంపించారు. ఈటీసీ ప్రిన్సిపల్ కేఎన్‌వీ.ప్రసాదరావు ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు పలు గ్రామాల్లో పర్యటించనున్నారన్నారు. తొలిరోజు సామర్లకోట మండలం జి.మేడపాడు గ్రామ పంచాయతీని సందర్శించి పరిపాలన, సమావేశాలు, పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఈటీసీ ఫ్యాకల్టీ సభ్యులు శేషుబాబు, నిహారిక పంచాయతీల పాలన తీరును వివరించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కరిడే (వెయ్యింటికి)	19,000
పాతకాయ: గండేరా	32,500
గటగట	30,000
కొత్తకాయ: గండేరా	30,500
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	143-00
రిటైల్ లైవ్	170-00
డ్రెస్ట్	247-00
స్కిన్‌లెస్	281-00

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ బుధవారం తెలిపిన వివరాల మేరకు.. అనపర్తి మండలం కుతుకులూరుకు చెందిన కర్రి శ్రీనివాసరెడ్డి(39) కొంతకాలంగా కాకినాడలో ఉంటున్నారు. ఆయనకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. శీతలపానియాలు, తాగునీటి సీసాలు సరఫరా చేసే వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. మంగళవారం రాత్రి శ్రీనివాసరెడ్డి రాజానగరం వైపు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనుక నుంచి మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ అర్ధరాత్రి దాటాక మృతిచెందారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు గ్రామ కాపురస్తులు చల్లా ప్రభాకర్ రావు తరఫున చేసిన ప్రకటన. రాజమహేంద్రవరం, తాడితోట, వీరభద్రనగర్‌లో ఇంటి నెం.41-2-43 గల స్థలము అందులో గల G+2 బిల్డింగ్ పొనగంటి అప్పలకొండ W/o నాగరాజు మరియు వారి కుమారులు సత్యనారాయణ, శ్రీనులకు సంబంధించి వారి సంపూర్ణ హక్కు భుక్తములలో అనుభవిస్తున్న ఆస్తి అమ్మ చూపగా మేము క్రయమును పొందుటకు అంగీకారము జరిగినది. అందువల్ల సదరు ఆస్తిపై ఎవ్వరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వచ్చిన 10 రోజులలోగా ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగోరుచున్నాము గడువు దాటిన తరువాత ఏవిధమైన అభ్యంతరములు అంగీకరించబడవని ఈ ప్రకటన ద్వారా తెలియచేయుచున్నాము.

ఆస్తి షెడ్యూలు వివరములు: రాజమహేంద్రవరం, వీరభద్రనగర్, తాడితోట నివాస భవనము, ఇంటి నెం. 41-2-43 మరియు 41-2-44 గల స్థల విస్తీర్ణము 160 చ.గ. లో G+2 కు హద్దులు: **తూర్పు:** ఈ ఇంటికి మరియు జలగడుగుల రాముడు గారి ఇంటికి గల ఉమ్మడి గోడ, **దక్షిణం:** సంగంరెడ్డి చినరాముడు గారి ఆస్తి, **పడమర:** జలమడుగుల తాతబ్బాయి ఉమ్మడి గోడ, **ఉత్తరం:** మోరంపూడి రోడ్డు ఈ హద్దుల మధ్య గల చ.గ. 160 స్థలములో గల ఇల్లు వగైరాలు

Sd/- **M.K.Narayana Murthy,** Advocate
D.No. 36-5-13, Mobile: 9347934110.
Chakka vari street, Tanuku-534211, W.G.Dt.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: డి.నెం. 6-12-5/1, రెండవ అంతస్తు, కోటిపల్లి బస్ స్టాండ్ ఎదురుగా, ఇన్నీస్ పేట, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09.11.2022న సి.పి.నెం: 69-76 ఆఫ్ 2022 లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేశారు. తదనంతరం డి.30.11.2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) కంపెనీల చట్టం క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్.బి.ఐ లో కూడా నమోదు చేయబడిన కంపెనీ. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచి ఆఫీస్ చిరునామా: **రాజమండ్రి-IV,** డి.నెం. 6-12-5/1, 1వ అంతస్తు, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, ఇన్నీస్‌పేట, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఇందుమూలంగా ఈ క్రింది నోటీసును జారీ చేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదిల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదిలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీతలు / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1. **మేడిశెట్టి రాంబాబు,** తండ్రి: సూర్యనారాయణ, శ్రీ కన్య ఇన్ హోటల్, డి.నెం. 79-7-33, వార్డు నెం.30, పాత సోమాలమ్మ గుడి రోడ్డు, శ్యామల నగర్, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా. 2. **మేడిశెట్టి భవాని,** భర్త: రాంబాబు, గృహిణి, డి.నెం.79-7-33, వార్డు నెం.30, పాత సోమాలమ్మ గుడి రోడ్డు, శ్యామల నగర్, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా. 3. **మేడిశెట్టి గంగరాజు,** తండ్రి: సూర్యనారాయణ, హోటల్ శ్రీ కన్య ఇన్, డి.నెం. 82-18-4/1, ప్లాట్ నెం.జి-1, అసెండ్ ప్రైమ్ అపార్ట్‌మెంట్స్, శారదా నగర్, గెయిల్ ఆఫీస్ ఎదురు వీధి, దానవాయిపేట, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా.	07-02-2025 రూ. 50,00,000/- (అక్షరాలా యాభై లక్షల రూపాయలు మాత్రమే)	24-12-2025 డి. 24-12-2025 తేది నాటికి రూ. 56,10,115/- (అక్షరాలా యాభై ఆరు లక్షల పది వేల నూట పదిహేను రూపాయలు మాత్రమే)
4. **లక్కాకుల రామ దుర్గారావు,** తండ్రి: లక్ష్మీనారాయణ, ఆటోమొబైల్స్ వ్యాపారం, డి.నెం.2-18, మెయిన్ రోడ్డు, కొవ్వూరుపాడు-534318, గోపాలపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.		

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **RAJA4TF2401300001, తేది: 30.01.2024**

ఆస్తి వివరములు: ఐటమ్ నెం.1: (లేట్ మేడిశెట్టి సూర్యనారాయణ గారి కుమారుడైన శ్రీ మేడిశెట్టి రాంబాబు గారి పేరున ఉన్న డాక్యుమెంట్ నెం.3614/2023 కింద గల ఆస్తి) తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్-జిల్లా, రాజమహేంద్రవరం రూరల్, హుకుంపేట గ్రామ పంచాయతీ మరియు గ్రామ అకౌంట్స్ లోని ఆర్.ఎస్. నెం. 91/1 మరియు 91/2 నందు ఇళ్ళ ప్లాట్‌లుగా అభివృద్ధి చేశారు, ప్లాట్ నెం. 35 లో గల మొత్తం 300 చదరపు గజములలో పడమర భాగం వైపున ఉన్న 150 చదరపు గజములు లేదా 125.41 చదరపు మీటర్ల ఖాళీ స్థలం డోర్ నెం. 104-6-314 సమీపంలో ఉన్నది. **కొలతలు మరియు హద్దులు: తూర్పు:** ఎం. గంగరాజు గారికి గిఫ్ట్ గా ఇవ్వబడిన ఆస్తి-60.0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 25 స్థలం-22.6 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 34 స్థలం-60.0 అడుగులు, **ఉత్తరం:** రోడ్డు-22.6 అడుగులు.

ఐటమ్ నెం.2: (లేట్ మేడిశెట్టి సూర్యనారాయణ గారి కుమారుడైన శ్రీ మేడిశెట్టి గంగరాజు గారి పేరున ఉన్న డాక్యుమెంట్ నెం.3613/2023 కింద గల ఆస్తి) తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్-జిల్లా, రాజమహేంద్రవరం రూరల్, హుకుంపేట గ్రామ పంచాయతీ మరియు గ్రామ అకౌంట్స్ లోని ఆర్.ఎస్.నెం. 91/1 మరియు 91/2 నందు ఇళ్ళ ప్లాట్‌లుగా అభివృద్ధి చేశారు, ప్లాట్ నెం. 35 లో గల మొత్తం 300 చదరపు గజములలో తూర్పు భాగం వైపున ఉన్న 150 చదరపు గజములు లేదా 125.41 చదరపు మీటర్ల ఖాళీ స్థలం డోర్ నెం. 104-6-314 సమీపంలో ఉన్నది. **కొలతలు మరియు హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 36 స్థలం-60.0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 25 స్థలం-22.6 అడుగులు, **పడమర:** ఎం. రాంబాబు గారికి గిఫ్ట్ గా ఇవ్వబడిన ఆస్తి- 60.0 అడుగులు, **ఉత్తరం:** రోడ్డు-22.6 అడుగులు.

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ అస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ అస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

ప్రదేశం: రాజమండ్రి | సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

దోపిడీ కేసులో ఐదుగురికి రెండేళ్ల జైలు, జరిమానా

నల్లజర్ల, న్యూస్‌టుడే: దోపిడీ కేసులో ఐదుగురికి రెండేళ్ల జైలు శిక్ష, రూ.5 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తాడేపల్లిగూడెం 11వ అడిషనల్ సెషన్స్ కోర్టు జడ్జి ఎస్.కె.సికిందర్ బాషా బుధవారం తీర్పు ఇచ్చినట్లు నల్లజర్ల సీఐ వై.రాంబాబు తెలిపారు. వివరాల ప్రకారం.. వివిధ జైళ్లల్లో శిక్ష అనుభవిస్తూ, పరిచయాలు పెంచుకుని, ముఠాగా ఏర్పడిన షేక్ మొహిద్దీన్ ఆలీ (ఏలూరు), అడపా ఆనందకుమార్ (పెదకల్లేపల్లి, కృష్ణా జిల్లా), నక్క లవరాజు (మాలగాదెం పాలెం, విశాఖపట్టణం జిల్లా), ఊర్ల దుర్గాప్రసాద్ (జోగుంపేట, విశాఖపట్టణం జిల్లా), కొల్లంగుంట జగన్మోహన్ (డి.యర్రవరం, విశాఖపట్టణం జిల్లా) 2021లో దూబచర్ల వసంతకాలనీకి చెందిన చేబ్రోలు పెద్దిరాజు ఇంట్లోకి అర్ధరాత్రి వేళ ప్రవేశించి భయపెట్టి వెండి ఆభరణాలు, నగదుతోపాటు చరవాణులను లాక్కొని పరారయ్యారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి నల్లజర్ల ఎస్సై అవినాశ్ కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ నరసింహకిశోర్, డీఎస్పీ దేవకుమార్ పర్యవేక్షణలో నల్లజర్ల సీఐ రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు నిందితుల కోసం గాలింపు చేపట్టి, చరవాణుల సిగ్నల్స్ ఆధారంగా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రెండేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.5 వేలు జరిమానా విధించారు. దీంతో నిందితులను రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి తరలించారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన

(SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు)

రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. RAJA2TF2110120003 :

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022 న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం డి.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది). మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు:**

1. **పట్నాల మురళీకృష్ణ, తండ్రి: సత్యనారాయణ, జాస్విత ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్స్,** డి.నెం.115-17-162, శ్రీరామ్‌నగర్, కొంతమూరు-533102, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా.
2. **పట్నాల తారక మహాలక్ష్మి, భర్త: మురళీకృష్ణ,** డి.నెం.115-17-162, శ్రీరామ్‌నగర్, కొంతమూరు-533102, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా.
3. **పట్నాల సాయిరామ్, తండ్రి: సత్యనారాయణ,** డి.నెం.115-17-162, శ్రీరామ్‌నగర్, కొంతమూరు-533102, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా.

వారు చెల్లించవలసిన బకాయిమొత్తం **లోన్ అకౌంట్ నెం. RAJA2TF2110120003** క్రింద **03.07.2023 తేదీనాటికి రూ.39,50,450/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల యాభై వేల నాలుగు వందల యాభై రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్చువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.03.07.2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సదరు చట్టములోని అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని (అనగా ఖాళీ స్థలము) **తేది. 24 జనవరి 2026న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందులమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయిమొత్తం **లోన్ అకౌంట్ నెం. RAJA2TF2110120003** క్రింద **03.07.2023 తేదీనాటికి రూ.39,50,450/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల యాభై వేల నాలుగు వందల యాభై రూపాయలు మాత్రమే)** + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

RAJA2TF2110120003 - దస్తావేజు నెం. 7621/2021 పిడింగొయ్య సబ్-రిజిస్ట్రార్ వారి ప్రకారం పట్నాల మురళీకృష్ణ గారు తనఖాపుంచబడిన స్థిరాస్తి షెడ్యూలు వివరములు

ఆస్తి యొక్క షెడ్యూలు

తూర్పు గోదావరి జిల్లా, పిడింగొయ్య సబ్-డిస్ట్రిక్ట్, రాజమహేంద్రవరం రూరల్ మండలం, వెంకటనగరం గ్రామ పంచాయతీ, కాతేరు రెవెన్యూ గ్రామం, డోర్‌నెం.2-1 సమీపంలో, ఆర్.ఎస్.నం.155/1A పరిధిలోని జిరాయితీ మెట్ట భూమి మొత్తం విస్తీర్ణం ఎ.2.26 సెంట్లు రాజమండ్రి సబ్-కలెక్టర్ వారి ప్రొసీడింగ్స్ నెం.E/7372/2016 ప్రకారం వ్యవసాయేతర ప్రయోజనానికి మార్చబడినది మరియు ఆర్.ఎస్.నెం.155/1B, 155/1C, 155/2A1, 155/2A2, 155/2C, 144/1B, 144/3B, 155/1D లలో గల ఇతర భూమి ఇళ్ళ ప్లాట్లుగా అభివృద్ధి చేయబడినది, దీనిలో ఆర్.ఎస్.నెం.155/1A పరిధిలో గల షెడ్యూల్ **ప్లాట్ నెం.7,** విస్తీర్ణం 225.3 చ.గ. లేదా 189.25 చ.మీ. ఖాళీ స్థలము. **దీని కొలతలు మరియు సరిహద్దులు: తూర్పు:** 30 అ. వెడల్పు గల లేఅవుట్ రోడ్డు ...30.0 అ., **దక్షిణం:** ప్లాట్ నెం.8 స్థలం ...68.6 అ., **పడమర:** ఇతరుల భూమి ...30.1 అ., **ఉత్తరం:** ప్లాట్ నెం.6 స్థలం ...66.6 అ.

ప్రదేశం: రాజమండ్రి | సం/- అధీకృత అధికారి
తేది: 24.01.2026 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మకరందం

■ makarandam@eenadu.in



గురువారం శిరిడీ సాయి భక్తులకు విశేషమైన రోజు. అర్చన, హారతి, అన్నదానాలతో ప్రతి గురువారం బాబా మందిరాలు కళకళలాడతాయి. మరణం శరీరానికే కానీ ఆత్మకు కాదని సద్గురుసాయి నిరూపించినట్లయ్యింది. భౌతికంగా తాను ఈ లోకాన్ని వీడినా.. నిరంతరం భక్తులపై తన అనుగ్రహాన్ని వర్షిస్తూనే ఉంటానని అభయమిచ్చారు సాయి. ఎందరెందరో భక్తులు తమకు బాబా దర్శనమైందని, ఆ సాయినాథుడు ప్రశాంత చిత్తాన్ని ప్రసాదించాడని చెబుతుంటారు.

దైవం.. మానుష రూపంలో!

కర్మ, భక్తి, జ్ఞాన యోగాల సమన్వయం సద్గురు సాయినాథుడు. నిరాడంబరత, మానవీయత, శ్రద్ధ, సహనాలు పరమ ఆదర్శాలని ఆచరించి చూపిన ఆధ్యాత్మిక పురుషుడు. 'దైవం మానుష రూపేణ..' అని అశేష భక్తజనుల ఆరాధనలు అందుకున్న మహనీయుడు. మతాలకు అతీతమైన వారి బోధనలు ఎప్పటికీ అనుసరణీయమే. శిరిడీలో భౌతికంగా దాదాపు అరవై ఏళ్ల తన మాహాత్మ్యాన్ని ప్రదర్శించిన బాబా 1918లో తనువు చాలించారు. మృత్యువు మహోన్నతం, పర్వదినంతో సమానమని నిరూపించారాయన. వారు ఈ లోకాన్ని విడిచిన రోజును సమాధి మహోత్సవంగా జరపడం ఆనవాయితీ.

అజ్ఞానమే పెద్ద జబ్బు..

శిరిడీ సాయి ప్రబోధాలు పారలౌకిక జీవితానికే కాదు, లౌకిక జీవనానికి కూడా మార్గదర్శకాలు. 'జీవితం దుఃఖమయం కావటానికి అజ్ఞానమే కారణం, జ్ఞానం కొరవడటం పెద్ద జబ్బు'- అనేవారు. 'వ్యాధి శరీరాన్నే బాధపెడుతుంది. అజ్ఞానం జీవితాన్నే నాశనం చేస్తుంది' అని హెచ్చరించేవారు. అందుకే వ్యాధులు తగ్గించమని అడిగే భక్తులను ప్రోత్సహించకపోయేవారు. బాధలను ధైర్యంగా ఓర్చుకోవడం అలవాటు చేసుకోవాలనేవారు. ఒకరోజు విజయానందస్వామి అనే సాధువు తమిళనాడు నుంచి మానససరోవరానికి వెళ్తూ బాబా దర్శనార్థమై శిరిడీ వచ్చారు. అతను కుటుంబం గురించే ఆలోచించటం చూసి 'ఇంటిపై ఇంత మమకారముంటే ఎలా సన్యసించావు? వసతి గృహంలో ద్వారాలు గట్టిగా బిగించు. ఓర్పుతో, జాగ్రత్తగా నిరీక్షించు. దొంగలు సర్వం దోచుకుపోతారు. ధనం, శరీరం అశాశ్వతాలని గుర్తుంచుకో. సుఖాపేక్షను వదిలిపెట్టు. భాగవతం శ్రద్ధగా పారాయణం చేయి. సత్ఫలితాలను పొందుతావు' అని ఉపదేశించారు. ఆ ఉపదేశాలను పాటించి ఆధ్యాత్మిక సాధనలను కొనసాగించిన సాధువు.. మూడురోజుల్లో బాబా చెంతనే ప్రాణాలు విడిచారు. విజయానందతో బాబా చెప్పిన వసతిగృహం మరేదో కాదు, నశించిపోయే ఈ శరీరమే! యమదూతలే దొంగలు. ఆయన మూయమన్న ద్వారాలు ఇంద్రియాలు. భాగవత పారాయణం ద్వారా భగవంతునిపై మనసు నిలిపి, శరీరాన్ని విడవమని నర్మగర్భంగా చెప్పారు సాయిబాబా. ఆయా సందర్భాల్లో భగవద్గీత, రామాయణ, భారత, భాగవతాలను ప్రబోధించేవారు.

అమిత ఆకర్షణ శక్తి..

శిరిడీసాయి తన హృదయలాలిత్యంతో, అవ్యాజమైన ప్రేమతో, అంతులేని కారుణ్యంతో ఆబాలగోపాలాన్నీ అక్కున చేర్చుకున్నారు. ఓ సందర్భంలో బాధాతప్తుడైన భక్తుడితో 'నా దృష్టి ఎవరి మీద పడుతుందో.. వారు ఎక్కడున్నా సరే.. పిచ్చుక కాలికి దారం కట్టి లాక్కున్నట్టుగా నా వద్దకు చేర్చుకుంటాను. కాపాడమంటూ చేతులు చాపితే.. రాత్రింబవళ్లు మీ చెంతనే ఉంటాను. మీ హృదయమే నా నివాసస్థలం' అన్నారు. నిర్మలమైన మనసు, ఆడంబరాలు లేకపోవడం ఆధ్యాత్మిక జీవనానికి అత్యంత ఆవశ్యకమని తెలియజెప్పేవారాయన. అలాగే సహనం, వినయం, ప్రేమ కలిగినవారే లౌకికంగానైనా, పారలౌకికంగా నైనా పురోగతిని సాధించగలరని హితవు పలికేవారు సాయిబాబా.

వాటిని అర్పిస్తేనే ఆత్మజ్ఞానం..

ఒక శ్రీమంతుడు శిరిడీ వచ్చి ఆత్మజ్ఞానం ప్రబోధించమని అడిగాడు. సాయి అతనితో మాట్లాడుతూనే.. అప్పుగా 5 రూపాయలు తీసుకురమ్మని తన సేవకుడిని ఊళ్లోకి పంపారు. అతడొచ్చి అప్పు లభించలేదని చెప్పాడు. ఆ తతంగమంతా చూసి కూడా శ్రీమంతుడు స్పందించలేదు, తన వద్దనున్న ధనాన్ని బయటకు తీయలేదు. పైగా 'బాబా! నేను వెళ్లాలి. దయచేసి జ్ఞానభిక్షను ప్రసాదించండి' అని తొందర పెట్టసాగాడు. బదులుగా సాయి- 'నేను బోధిస్తూనే ఉన్నాను. కానీ నువ్వు అర్థం చేసుకోవడం లేదు. ఆత్మజ్ఞానం పొందాలంటే పంచప్రాణాలు, జ్ఞానేంద్రియాలు, మనసు, బుద్ధి, అహంకారం- వీటన్నింటినీ భగవంతుడికి అర్పించాలి. అదెంతో కష్టం. నీ వద్ద నేను చెప్పిన దాని కంటే యాభై రెట్ల పైకం ఉంది. కానీ నేను ఫకీరుని కనుక.. నీకు అప్పుగా ఇవ్వబుద్ధి కాలేదు. డబ్బే నీకు సర్వస్వం. దానిపై మోహం నశిస్తే గానీ జ్ఞానం కలగదు' అని వివరించారు. 'అశాశ్వతమైన ధనాన్ని ఇంకొకరికి ఇవ్వటానికే అర్హత ఉందో లేదో చూస్తారే! మరి శాశ్వతమైన ఆత్మజ్ఞానం ప్రసాదించాలంటే ఎదుటివారికి అర్హత ఉందో లేదో ఆలోచించకూడదా?' అని ఎదురుప్రశ్న వేశారు.

కోరికలు తీరాకే..

భక్తుడు ప్రాథమిక దశలో భగవంతుణ్ణి ధర్మబద్ధమైన ప్రాపంచిక కోర్కెల్ని కోరటంలో తప్పులేదనేవారు సాయిబాబా. శిరిడీకి వచ్చిన ఓ గృహస్థ భక్తుడు కష్టాలు ఏకరువు పెడుతూ, ఆ బాధల నుంచి తనను బయటపడేయమని ప్రార్థించాడు. అక్కడే ఉన్న సాయి సేవకుడు బాబాని అలాంటి కోర్కెలు కోరవద్దని సూచించాడు. అప్పుడు బాబా 'అలా అనకు. నా వద్దకు మొదట అందరూ కోరికలతోనే వస్తారు. కష్టాలు తీరి జీవితంలో ఓ స్థాయికి వచ్చాక.. నన్ను అనుసరిస్తారు' అన్నారు. ఆ భక్తుడి కష్టాలు త్వరలోనే తీరతాయని అభయమిచ్చారు. ప్రాపంచిక జీవితంలో సంతృప్తి చెందాక, ఆధ్యాత్మిక సాధన వైపు మరలాలని అన్యాపదేశంగా ఉపదేశించారు.

స్వధర్మాచరణ.. సద్గురు సేవ

పుస్తకాలు చదివినంతలో లాభం లేదని, ఆ జ్ఞానాన్ని జీవితానికి అన్వయించుకుని ఆచరించినప్పుడే సార్థకత చేకూరుతుందని సాయి తరచూ చెబుతుండేవారు. అలాగే 'స్వధర్మాన్ని విడిచిపెట్టిన వారి ఆధ్యాత్మిక సాధనలు ఫలించవు' అనేవారు. తన వద్దకు వచ్చిన ఓ గృహస్థ భక్తుడితో 'కేవలం గ్రంథ పాండిత్యం వ్యర్థం. స్వధర్మాన్ని ఆచరిస్తూ, గురువుపై విశ్వాసంతో, ఆయన బోధనల్ని అనుసరించినప్పుడే ఆధ్యాత్మిక పురోగతి' అన్నారు. గురుకటాక్షం, అనుభవజ్ఞానం కలిగినవారే ఆ మార్గంలో సాగగలరని ఉద్ఘాటించారు.

- బి.సైదులు

గద్దకు నమస్కరించిన సాధువు!

ఒక గద్ద ముక్కున చేపను కరచుకొని ఎగిరిపోతోంది. అది చూసిన అనేక కాకులు గద్ద వెంటబడి అరుస్తూ, ముక్కులతో పొడుస్తూ.. చేపను లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అది చెట్టు చుట్టూ తిరుగుతూనే ఉంది. కాకులు దాన్ని తరుముతూనే ఉన్నాయి. ఆ బాధ పడలేక విసిగిపోయిన గద్ద ముక్కున ఉన్న చేపను నేల మీదికి జారవిడిచింది. అది చూసిన మరో గద్ద వెంటనే ఆ చేపను అందుకుని వాయువేగంతో చెట్టుకొమ్మపై చేరింది. అందాకా మొదటి గద్దను వెంబడించిన కాకులు ఇప్పుడు రెండో గద్దను వెంటాడాయి. ఇక మొదటి గద్ద ఏ భయమూ, బాధా, అలజడీ, ఆందోళనా లేకుండా నిశ్చింతగా కొమ్మ మీద వాలి, శాంతంగా చూస్తోంది. ఆ చెట్టు కిందే ఉండి.. ఈ తతంగమంతా చూస్తున్న సాధువు చిరునవ్వు చిందించాడు. 'ఇప్పుడు నీ ముఖంలో ఎంత ప్రశాంతత పక్షిరాజా! నువ్వే నా గురువు. ఐహిక విషయాల పట్ల వ్యామోహం అనే భారాన్ని విడిచిపెట్టనంత వరకూ మనిషికి శాంతి, సౌఖ్యం ఉండదు. సంసార బాధల నుంచి విముక్తి లభించదు. ఆందోళనే తప్ప ఆనందం అనుభూతికి రాదు- అని బోధించావు. ఇంతకంటే తత్వజ్ఞానం ఇంకేముంటుంది?!' అంటూ ఖగరాజుకు చేతులెత్తి నమస్కరించాడు.

యుద్ధం ఎవరితో?

అనునిత్యం అనేక విషయాల గురించి మనం యుద్ధం చేస్తుంటాం. భక్తుడైన పౌలు చెప్పినట్లు.. జీవితాన్ని పాడుచేసే వ్యతిరేక శక్తులతోనే పోరాడాలి. మన శత్రువైన సాతానుతో చేసే యుద్ధంలో ఆయుధాలు కనిపించవు. మనల్ని కాపాడేందుకు ఏసుక్రీస్తు మానవరూపంలో జన్మించాడు. కంటికి కనిపించని ఆయుధాలతో పోరాడాడు. మనం కూడా ఆ స్ఫూర్తిని పొందాలి. మానవత్వం మరచి రాక్షస కృత్యాలు సాగిస్తున్న వారిపై పోరాటం సాగించాలి. ఏసును విశ్వసించినప్పుడు మన శక్తియుక్తులకు తోడు ఆయన అనుగ్రహం లభిస్తుంది. అలా దేవుడు కరుణించిన కొన్ని ఉదంతాలు...

జెరుబ్బాబెల్ అనే భక్తుడికి పర్వతం అడ్డు వచ్చింది. అప్పుడతడు దేవుని సహాయం కోరగా.. ఆ పెద్ద పర్వతం కాస్తా చదునుభూమిగా మారిపోయింది. (జెకర్యా 4:7) జెరుబ్బాబెలును అడ్డగించేందుకు వచ్చిన శత్రువులు పర్వతం లేకపోవడం చూసి ఆశ్చర్యపోయారు. దైవశక్తి తోడైనప్పుడు అనుకున్నవి నెరవేరతాయి. కాబట్టి ఆందోళనకు గురైనప్పుడు ఏసును ప్రార్థించాలి.

క్రీస్తువాణి

గిద్యోను అనే భక్తుడు రాజుగా ఉన్నప్పుడు.. సైన్యాన్ని వెంటబెట్టుకుని యుద్ధభూమికి వెళ్లాడు. ఎదురుగా ఉన్న మహాసైన్యాన్ని చూసేసరికి తమ సేన చిన్న గొర్రెల మందగా కనిపించింది. దేవుడి వాగ్దానాన్ని గుర్తు చేసుకుని.. ఆ మహా సైన్యాన్ని ఎదిరించాడు, విజయం పొందాడు. (న్యాయాధిపతులు 7:16)

యెహోషాపాతు యుద్ధభూమికి వెళ్లినప్పుడు 'నువ్వు పోరాడాల్సిన అవసరం లేదు. కేవలం నిలబడు! యుద్ధం చేసేది నేనే' అన్నాడు దేవుడు. రాజైన యెహోషాపాతుతో పాటు యూదా యెరూషలేం ప్రజలు కూడా దేవునికి హృదయపూర్వకంగా నమస్కరించారు. ఆ యుద్ధంలో వాళ్లు విజయం సాధించారు.

ఫరో ఇశ్రాయేలీయులను సంహరిద్దామని.. ఐగుప్తీయులతో కలిసి బయల్దేరాడు. ఎర్రసముద్రం వద్దకు వెళ్లాక.. ఇక ముందుకు సాగలేకపోయారు. తమ పనైపోయిందని ఇశ్రాయేలీయులు నిరుత్సాహం చెందినప్పుడు.. దేవుడు 'మీరు నిలబడి చూస్తుండండి. ఈ ఐగుప్తీయులు ఇక మళ్లీ మీకు కనిపించరు' అన్నాడు. దైవాజ్ఞ ప్రకారం సముద్రం రెండు పాయలుగా చీలింది. దైవప్రజలైన ఇశ్రాయేలీయులకు దారి ఇచ్చింది. వారు ఆ సముద్రంలో పొడినేల మీద నడిచి.. ముందుకు సాగారు. వారిని ఐగుప్తీయులు తరుముతూ అనుసరించారు. ఇశ్రాయేలీయులు సముద్రం దాటేశారు. ఐగుప్తీయులు సముద్రం మధ్యలో ఉన్నప్పుడు దారి మూసుకు పోయింది. ఫరోతో సహా అందరూ సముద్రంలో జలసమాధి అయ్యారు. మనం సన్మార్గాన్ని అనుసరిస్తే.. దైవం శక్తి సామర్థ్యాలను అందిస్తుంది. అలా ప్రేమ, భక్తి అనే ఆయుధాలతో జీవన సమరంలో పోరాడి విజయం పొందుదాం.

- మర్రి ఎ.బాబ్జి

అల్లాహ్ క్షమాపణ పొందే అరుదైన రాత్రి

ఫిబ్రవరి 4 షబ్-ఎ-బారాత్

ఇస్లాం సందేశం

మనం ఎంత నియమ నిష్ఠలతో ఆధ్యాత్మిక క్రమశిక్షణతో జీవితాన్ని గడుపుతున్నా.. తెలిసో తెలియకో చేసిన తప్పులు, పాపాలు మనల్ని వెంటాడుతుంటాయి. వాటిని గుర్తించి పశ్చాత్తాపం చెందినవారు అల్లాహ్ క్షమాపణ పొందుతారు. అలాంటి అవకాశాన్ని 'షబ్-ఎ-బారాత్' ఇస్తుంది. ఇది ఇస్లామిక్ క్యాలెండర్‌లో ఎనిమిదోది అయిన షాబాన్ నెలలో 15వ తేదీన వస్తుంది. దీన్ని ప్రాయశ్చిత్తం, ప్రార్థన, క్షమాపణలకు సంబంధించిన రాత్రిగా పరిగణిస్తారు. రాబోయే సంవత్సరానికి మన జీవన గమనాన్ని అల్లాహ్ నిర్ణయించేదిగా, పాపాలను క్షమించే అదృష్ట రాత్రిగా విశ్వసిస్తారు. రాబోయే పవిత్ర రంజాన్ మాసానికి ఆధ్యాత్మిక సన్నాహకంగా ఇది పనిచేస్తుంది. ఓ రోజు రాత్రి దైవ ప్రవక్త ముహమ్మద్ (స) భార్య ఆయిషా (ర.అ.) నిద్ర నుంచి మేల్కొని చూడగా ఆయన కనిపించలేదు. మృతుల క్షమాపణ కోసం ప్రార్థిస్తూ మదీనాలోని జన్నత్- అల్- బాఖీ శ్మశాన వాటికలో ఉండటాన్ని గుర్తించారు. ఈ కారణంగానే ఆ రాత్రికి పవిత్రత చేకూరింది. అదేరోజు రాత్రి దైవ ప్రవక్త మక్కాలో విజయవంతంగా ప్రవేశించారని మరికొన్ని కథనాలు సూచిస్తున్నాయి. ఈ రోజున అల్లాహ్ అపార కరుణను ప్రసాదిస్తాడు, పాపాలను క్షమిస్తాడు, పశ్చాత్తాపం చెందినవారి బాధలను తొలగిస్తాడు- అని ముస్లింలు విశ్వసిస్తారు. అందుకే దీన్ని క్షమాపణ రాత్రి (లైలత్-అల్-బారాత్) అంటారు. రాబోయే సంవత్సర కాలానికి మన విధిరాత ఈ రాత్రికే నిర్ణయం అవుతుందని, అందులో జనన, మరణ వివరాలు, జీవనోపాధి అంశాలు ఉంటాయని ఇస్లామిక్ గ్రంథాలు పేర్కొన్నాయి. షబ్-ఎ-బారాత్ రోజు రాత్రి మసీదుల్లో లేదా ఇళ్లలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. దివ్య ఖురాన్ పఠిస్తారు. మరణించిన తమ ఆత్మీయుల ఆత్మశాంతి కోసం వారి సమాధులను సందర్శించి ప్రార్థిస్తారు. రాత్రంతా దైవ చింతన, ధార్మిక కార్యకలాపాల్లో గడిపి మరుసటిరోజున ఉపవాసం ఉంటారు. షియా ముస్లింలు దీనిని 12వ ఇమామ్ ముహమ్మద్ అల్ మహ్దీ జన్మదినంగా జరుపుతారు. ఆయనను శాంతి, న్యాయాన్ని పునరుద్ధరించే విమోచకుడిగా భావిస్తారు. ఇది దైవం నోహ్ ఓడను జలప్రళయం నుంచి రక్షించిన రాత్రిగా సున్నీలు భావిస్తారు. షబ్-ఎ-బారాత్ సందర్భాన్ని వ్యక్తిగతంగా ప్రత్యేక ప్రార్థనలు ఆచరించటం కంటే నిర్దిష్ట, వ్యవస్థీకృతమైన వేడుకగా జరపాలని కొందరు ఇస్లామిక్ పండితుల సూచన. దానధర్మాలకు సరైన సమయమిది. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక తీపి వంటకాలు చేసి బంధుమిత్రులు, పేదలకు పంచుతారు. పూర్వీకుల సమాధుల సందర్శన, దైవ ప్రార్థనలు, ఉపవాసం, మిఠాయిలు పంచటం వంటివి దీనిలో భాగమైనా.. చేసిన పాపాలకు అల్లాహ్ క్షమాపణను పొందటమే ఈ పవిత్ర రాత్రి అసలైన పరమార్థం.

- ఖాసిం పీరా

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగులు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC
Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగులు చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)

మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)

మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

వేన్‌లో హిమపాతం

● మంచులో చిక్కుకుని జిల్లావాసుల విలవిల
● పదేళ్లలో ఇదే తొలిసారని వెల్లడి

బిక్కవోలు, న్యూస్‌టుడే: అమెరికాలోని పలు రాష్ట్రాల్లో హిమపాతం వణికిస్తోంది. మంచు ధాటికి అక్కడి తెలుగువారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందులో మన జిల్లావారు కూడా ఉన్నారు. దాదాపు 48 గంటల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన మంచుతో 1.5 అడుగుల ఎత్తులో గడ్డగా పేరుకుపోయిందని, ఇంటి నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదని చెబుతున్నారు. న్యూజెర్సీ రాష్ట్రంలోని వేన్ ప్రాంతంలో జిల్లాకు చెందిన 25 కుటుంబాలు పదేళ్లుగా అక్కడే ఉంటున్నారు. ఇప్పటివరకు ఇలాంటి తీవ్రత చూడలేదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిక్కవోలుకు చెందిన రాధేశ్ మాట్లాడుతూ వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందన్నారు. మంచు తుపాను తీవ్రతపై అక్కడి ప్రభుత్వం ముందస్తుగా హెచ్చరికలు జారీచేయడంతో నెల రోజులకు సరిపడా నిత్యావసరాలు తెచ్చుకునేందుకు ఎగబడటంతో షాపింగ్ మాల్స్‌లో సరకుల కొరత ఏర్పడి ఇబ్బందిపడ్డామని వివరించారు. ప్రస్తుతం తీవ్రత తగ్గుతోందని ఇళ్ల ముందు, వీధుల్లో పార్కుచేసిన కార్లపై మంచుగడ్డలను తొలగించుకునే పనుల్లో పడ్డామన్నారు. మరో వారం వరకు ఇంటి నుంచి బయటకు వెళ్లే అవకాశం ఉండకపోవచ్చని, ఉష్ణోగ్రత మైనస్ 20 డిగ్రీలకు పడిపోయిందన్నారు. మంచు ఒకపట్టాన కరగదని, ప్రభుత్వం వివిధ రసాయనాల సాయంతో ముఖ్యమైన రహదారులపై గడ్డలను తొలగించే పనులు చేపట్టిందని పేర్కొన్నారు.

కారుపై మంచు తొలగిస్తున్న బిక్కవోలుకు చెందిన రాధేశ్

20 అంగుళాల మందంలో మంచు..

చిన్న మంచు తుపానులు వచ్చినపుడు 5 నుంచి 8 అంగుళాల ఎత్తులో మంచు పేరుకుపోతుందని, ఈసారి 17 నుంచి 20 అంగుళాల మందంలో ఉందన్నారు. సాధారణంగా ప్రతి నాలుగు, ఐదేళ్లకోసారి పెద్ద తుపానులు వస్తుంటాయని, ఈసారి అమెరికాలోని చాలా రాష్ట్రాల్లో తీవ్రంగా రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు రాధేశ్ వెల్లడించారు. విద్యుత్తు సరఫరాలో లోపాలు తలెత్తకపోవడంతో హీటర్ల సాయంతో రోజులు గడుపుతున్నామని పేర్కొన్నారు.

కుటుంబ వ్యవస్థ గొప్పతనంపై నాటికల ప్రదర్శన

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో శ్రీమార్కండేయ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో 19వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటికల పోటీల్లో మంగళవారం రాత్రి రెండో రోజు తొలి ప్రదర్శనగా విశాఖపట్నం ఉక్కునగరం చైతన్య కళాస్రవంతి సభ్యులు 'అసత్యం' నాటికను ప్రదర్శించారు. కంటికి కనిపించేదంతా సత్యం కాదని, కనిపించనిదంతా అసత్యం కాదని నాటికలో వివరించారు. పి.బాలాజీనాయక్ ఈనాటికకు దర్శకత్వం వహించారు.

'కిడ్నాప్' నాటికలో ఒక సన్నివేశం

పెద్దల మాటల్లో ఎంతో విజ్ఞానం..

నేటి సమాజంలో యువత స్వార్థ జీవనానికి అలవాటుపడి తల్లిదండ్రులను దూరంగా ఉంచుతున్నారు. వందలకొద్దీ పుస్తకాలు చదివితే లభించే విజ్ఞానంకన్నా మన ఇళ్లల్లో ఉండే పెద్దవాళ్లు చెప్పే మాటల్లో అంతకంటే ఎక్కువ విజ్ఞానం లభిస్తుంది. కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని తెలుపుతూ కిడ్నాప్ నాటిక ప్రదర్శన కొనసాగింది. ఈ నాటికను చెరుకూరి సాంబశివరావు రచించి దర్శకత్వం వహించారు.

ప్రకృతి సాగుతో ఆరోగ్యం సొంతం

రాజానగరం: యూరియాను ఉపయోగించవద్దని, ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటను దిగుబడిగా పొందవచ్చని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ బేస్డ్ ఫార్మింగ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి.తాతారావు, ఏడీఏ కె.సూర్యరమేష్ అన్నారు. మండలంలోని నరేంద్రపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలపై రైతులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ యూరియా ఉపయోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచిస్తూ ఘనజీవామృతం, సేంద్రియ పొటాషియం, బెల్లం, ఇంగువ వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను వివరించారు. సుమారు 200 మందికి పైగా రైతులతో డ్రోన్ ద్వారా కషాయం స్ప్రే చేయించారు. సర్పంచ్ టి.ముసలయ్య, భాజపా మండలశాఖ అధ్యక్షుడు ఆళ్ల శివనాగరాజు, బీటీఎం రాజశేఖర్, సుంకర వెంకటేష్, చాట్ల ఏసు తదితర రైతులు పాల్గొన్నారు.



డ్రోన్‌తో పిచికారీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నిత్యాన్నదాన పథకానికి ఇల్లు విరాళం

దాతకు చిత్రపటం బహూకరిస్తున్న ఈవో

ద్రాక్షారామ: ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వరాలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఏలూరు జిల్లా నూజివీడు పట్టణానికి చెందిన చిలకమర్రి వైజయంతి 104 చదరపు గజాలలో ఉన్న తన పెంకుటిల్లును విరాళంగా అందజేశారు. తన భర్త సత్యసారథి మరణించడంతో పిల్లలు లేని ఈమె తన ఆస్తిని స్వామివారి నిత్యాన్నదాన పథకానికి విరాళంగా ఇస్తూ దానికి సంబంధించిన వీలునామా పత్రాలను ఆలయ ఈవో, సహాయ కమిషనరు ఏవీ దుర్గాభవానికి బుధవారం కార్యాలయంలో అందజేశారు. ఈమెకు స్వామి వారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేసి అభినందించారు.

సూర్యనారాయణస్వామి కల్యాణోత్సవం.. సర్వం సిద్ధం

పెదపూడి: ప్రత్యక్ష దైవం సూర్యనారాయణమూర్తి కల్యాణోత్సవానికి గొల్లలమామిడాడలోని ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. గురువారం స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు వేశారు. తాగునీరు, ప్రసాద వితరణలకు ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని ఈవో పాటి సత్యనారాయణ తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రథోత్సవం ప్రారంభమవుతుందని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కొవ్వూరి శ్రీనివాస బాలకృష్ణారెడ్డి తెలిపారు. రాత్రి 7 గంటల నుంచి కల్యాణ మహోత్సవం జరుగుతుందని వివరించారు.

(c) eenadu

రాజమహేంద్రవరం

ఇసుక ర్యాంపుల ఏర్పాటుపై అవగాహన

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మండలంలోని ఆయా ప్రాంతాల్లో ఇసుక ర్యాంపుల ఏర్పాటుపై బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ముగ్గళ్ల, ములకల్లంక, సీతానగరం గ్రామాల్లో నిర్వహించిన సభల్లో అవగాహన కల్పించారు. గ్రామస్థుల నుంచి ఫిర్యాదులు, ఇబ్బందులు స్వీకరించారు. పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా ర్యాంపుల నిర్వహణ గురించి వివరించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసరావు, వీఆర్వో నందీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ విద్యతో మనోబలం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: శారీరకంగా, మానసికంగా బలంగా ఉండేందుకు ఆత్మరక్షణ విద్య నేర్చుకోవాలని పిల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆత్మరక్షణ అంశంపై శిక్షణ శిబిరం ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపల్ స్వర్ణశ్రీ మాట్లాడుతూ ప్రమాదకర పరిస్థితిల్లో తమను తాము కాపాడుకోవడానికి ఆత్మరక్షణ విద్య తెలిసి ఉండాలన్నారు. అధ్యాపకులు డి.వి.రమణమూర్తి, జి.శరత్‌బాబు, కోటమ్మ, పి.వి.బి.సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలపై ప్రత్యేక దృష్టి: జవహర్

టి.నగర్,కలెక్టరేట్, ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: దళితుల సమస్యలపై ఎస్సీ కమిషన్ దృష్టి సారించిందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్ తెలిపారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బుధవారం బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. 2018 తర్వాత కమిషన్ రాష్ట్రంలో ఎక్కడా పర్యటించిన సందర్భాలు లేవన్నారు. అట్రాసిటీ కేసుల్లో పోలీసుల వైఫల్యం కనిపిస్తోందన్నారు.

ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో నడవ లేని బాధితురాలి వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్

● నగరానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్‌కు పలువురు అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు, మొక్కకుండీలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మాట్లాడారు. అధికారులు, ఉద్యోగ సంఘాలు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా చూడాలని సూచించారు. * కలెక్టరేట్‌లో ఎస్పీ నరసింహకిషోర్ జవహర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్క అందజేశారు.

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు జ్ఞాపిక అందిస్తున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు

బ్రాహ్మణులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: బ్రాహ్మణులకు అండగా ఉంటామని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. బుధవారం సాయంత్రం శ్రీరామనగర్‌లోని దువ్వూరి ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన బ్రాహ్మణ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. బ్రాహ్మణ సమాజానికి చేసిన వాగ్దానాలు అమలు చేస్తామన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. నగరంలో 15చోట్ల కమిటీలు వేసి, వాటిలో బ్రాహ్మణులకు స్థానం కల్పించామన్నారు. బ్రాహ్మణ సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు జ్ఞాపిక బహూకరించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు, భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, జనసేన ఇన్‌ఛార్జి అత్తి సత్యనారాయణ చేతుల మీదుగా పలు దేవాలయాల ధర్మకర్తల మండలిలో స్థానం పొందిన సభ్యులను సత్కరించారు. వై.శ్రీనివాస్, బ్రాహ్మణ ఆహ్వాన కమిటీ భమిడిపల్లి వెంకట రమణమూర్తి, బోడెం రవికుమార్, దువ్వూరి గోపి, కల్లూరి వెంకటేష్, నిముషకవి వెంకటేష్ పాల్గొన్నారు.

టి.నగర్: కూటమి హయాంలో పదవుల నియామకాలపై సమతుల్యత పాటిస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన న్యాయవాదులు ప్రసాద్, సునీల్ లియోనెల్, రాణిలను ఎమ్మెల్యే అభినందించారు.

నగరం.. ఓ పద్మవ్యూహం..!

వీడని ట్రాఫిక్ చిక్కుముళ్లు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో ట్రాఫిక్ చిక్కుముళ్లు వీడటం లేదు. ఎక్కడ చూసినా ట్రాఫిక్ అంతరాయంతో వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. నగర విస్తీర్ణం 49.5 చ.కి.మీ ఉండగా, చుట్టుపక్కల 5 కి.మీ పరిధిలో అనధికారికంగా నగరానికి ఆనుకొని పలు గ్రామాలు ఉన్నాయి. 2017 మాస్టర్ ప్లాన్ అమల్లోకి వచ్చినా.. అందుకు అనుగుణంగా రోడ్ల విస్తరణ జరగలేదు.

దానవాయి పేట, ప్రకాశంనగర్ ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోంది. నగరంలో ప్రధాన జంట ప్రాంతాలుగా ఈ ప్రాంతాల్లోనే ఉన్నాయి. వ్యాపార సముదాయాలు, ప్రైవేటు ఆస్పత్రులు ఉన్నాయి. డయాలసిస్, ఫిట్‌నెస్ సెంటర్లు, రక్తపరీక్షల కేంద్రాలు, రక్తనిధి కేంద్రాలు ఔషధ దుకాణాలు సైతం ఈ ప్రాంతాల్లోనే ఎక్కువగా ఏర్పాటు చేశారు.

పట్టింపులేని నిబంధనలు

నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలకు అనుమతులు ఇవ్వడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రులకు సెల్లార్లు సైతం లేవు. రాజకీయ ఒత్తిళ్లు, అధికారులు కాసులకు కక్కుర్తి పడడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్న ఆరోపణలు ఉన్నాయి.

వేంకటేశ్వర మార్కెట్ కూడలిలో అడ్డదిడ్డంగా రాకపోకలు

ఇదీ పరిస్థితి

● వై-జంక్షన్, కంబాలచెరువు, నందం గనిరాజు సెంటర్ మీదుగా తాడితోట, జాంపేట వెళ్లే వాహనాలు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయి. ఈ ప్రాంతాల్లో సుమారు 40 అడుగుల రోడ్డు విస్తరించినా.. సమస్య తీరడం లేదు. నడక మార్గాలు ఆనుకొని వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. పుష్కర ప్రణాళికలో ఈ రోడ్లు ప్రతిపాదించినప్పటికీ యంత్రాంగం చలించడం లేదు. ఇప్పటికీ కనీసం ఆక్రమణలు తొలగించకపోయారు.

● స్టేడియం రోడ్డు, తాడితోట, షెల్టాన్ హోటల్, వీఎల్‌పురం మీదుగా వెళ్లే వాహనాలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయి. ఈ రోడ్డులో ఆర్టీసీ కాంప్లెక్స్‌తోపాటు, పక్కనే పెద్ద షాపింగ్ మాల్స్, హోటళ్లు, ఫైనాన్స్ కంపెనీలు ఉన్నాయి. ఇక్కడ రోడ్డు విస్తరణకు చేసిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. రోడ్డు విస్తరణలో భాగంగా టీడీఆర్ బాండ్లు ఇచ్చేందుకు తగిన ఏర్పాట్లు చేయగా సంబంధిత యజమానులు ఆసక్తి చూపడం లేదు.

● ఎగువ గోకవరం బస్టాండ్, గోదావరి బండ్ రోడ్డు, మెయిన్ రోడ్డు జంక్షన్‌ల మీదుగా దిగువకు చేరే వాహనాలు కోటిపల్లి బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా వెళ్లాల్సి ఉంది. అయితే ఇక్కడ రోడ్ల విస్తరణ జరగలేదు. మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించిన రోడ్డు ప్రకారం విస్తరణ జరకపోవడం వల్ల రోడ్లన్నీ ఇరుగ్గా మారాయి. మెయిన్ రోడ్డు చుట్టుపక్కల వీధుల్లో ఇంకా 10, 15 అడుగుల రోడ్లు ఉన్నాయి.

బ్లాక్‌స్పాట్ల పరిశీలన

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా జాతీయ రహదారుల్లో బ్లాక్‌స్పాట్లపై తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. కలవచర్ల జంక్షన్, జీఎస్‌ఎల్ మెడికల్ కళాశాల, గైట్ ఇంజినీరింగ్ కళాశాల జంక్షన్లు, ఏవీ అప్పారావు రోడ్డు, జేఎన్‌రోడ్డు, ఐటీసీ రోడ్డు జంక్షన్లలో బ్లాక్‌స్పాట్‌ల వద్ద సైన్‌బోర్డులు, రోడ్డు మార్కింగ్, సర్వీసురోడ్లు, హైవే లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. దివాన్‌చెరువు అటవీ ప్రాంతంలో తొమ్మిది డబుల్ ఆర్మ్ సోలార్ హైవే లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు.

శాటిలైట్ సిటీ అభివృద్ధికి కృషి

మోరంపూడి : శాటిలైట్ సిటీ నుంచి రాజమహేంద్రవరానికి డబుల్ రోడ్డు, విభాగినిని ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి హామీ ఇచ్చారు. బుధవారం శాటిలైట్ సిటీలో ఎంపీ పురందేశ్వరి, మండల పరిషత్ నిధులు రూ.30 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పై అంతస్తు, రెండు రోడ్లను ప్రారంభించి, మాట్లాడారు.

పుష్కర నిధులతో శాశ్వత అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే గోరంట్ల

టి.నగర్, న్యూస్‌టుడే: రానున్న పుష్కరాల నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడుతున్నట్లు గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. బుధవారం కోటిపల్లి బస్టాండ్ వద్ద రూ 87.45 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ బాలుర వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ ఆశ్రయం పొందే బాలలకు కౌన్సిలింగ్, శిక్షణ ద్వారా మంచి అలవాట్లు అలవర్చుకోవచ్చన్నారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాలు, గంజాయి, నేరాల రహితంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గంజాయి విక్రయాలు, రవాణా అరికట్టగలుగుతున్నామన్నారు. రానున్న పుష్కరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కుంభమేళా తరహాలో నిర్వహించాలని నిర్ణయించారన్నారు. కేంద్రం కూడా నిధులు విడుదల చేస్తుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే పుష్కరాల నిర్వహణ మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.

కార్యక్రమంలో రాజమహేంద్రవరం గ్రామీణం ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

బాల్య వివాహాలతో అనర్థాలు: ఎన్.శ్రీలక్ష్మి

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో అనేక అనర్థాలు చోటు చేసుకుంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి అన్నారు. బొమ్మూరులో బాల్యవివాహాల నివారణ, పోక్సో చట్టం, ఉచిత న్యాయ సహాయం, మధ్య వర్తిత్వం అంశాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ పిల్లల అమాయకత్వాన్ని అవకాశంగా తీసుకుని కొంత మంది వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. న్యాయ పరమైన సలహాలు, సూచనలకు టోల్ ఫ్రీ నంబరు 15100ను సంప్రదించాలన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి

భూముల మార్కెట్ విలువ తగ్గించాలని వినతి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: నగర శివారు కోలమూరు పంచాయతీ పరిధిలోని భూముల మార్కెట్ విలువ తగ్గించాలని రాజమహేంద్రవరం గ్రామీణం, కోరుకొండరోడ్డు స్థిరాస్తి రంగ(రియల్ ఎస్టేట్) ఏజెంట్ల కమిటీ సభ్యులు, పలువురు భూయాజమానులు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను కోరారు. నగరంలోని జిల్లా రిజిస్ట్రార్, మోరంపూడి జంక్షన్ వద్ద ఉన్న పిడింగొయ్యి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు అందించారు. గతంలో ప్రభుత్వ మార్కెట్ విలువ పెంపుతో కోలమూరు పరిధిలో భూముల క్రయ,విక్రయాలు 50 శాతానికి పడిపోయాయన్నారు. మళ్లీ ఇప్పుడు మార్కెట్ విలువ పెంపుతో మరో 20 శాతం వరకు భూముల క్రయ,విక్రయాలు తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థిరాస్తి ఏజెంట్ల కమిటీ సభ్యులు, కె.ఎన్.రావు, గాబ్రియల్, చౌదరి, రాము, కె.వి.రావు, కిషోర్, సోమరాజు, బి.సత్యనారాయణ, సాసి, అప్పారావు, రాజేష్, రాంబాబు, అర్జున్ తదితరులు ఉన్నారు.

మోరంపూడి : సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న సభ్యులు

ఒరిజినల్ దస్తావేజు పోయినది

పులి సురేష్, S/o. పులి రామ సుబ్బయ్య, 517, 5వ ఫ్లోర్, ఇంద్రప్రస్థ రెసిడెన్సీ, నిజాంపేట, బాచుపల్లి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, తెలంగాణాలో నివసిస్తున్న నా యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం. 2926/2021, Dt. 24-03-2021, SRO, శ్రీ కోరుకొండ నెంబర్లు గల దస్తావేజు ది. 20-01-2026వ తేదీన నేను నా ఆస్తిని చూడటానికి వచ్చి తిరిగి ప్రకాష్‌నగర్ రౌండ్ పార్కు వైపు వెళ్ళుచుండగా పడిపోయినది. ఎంత వెతికిన దొరకలేదు. కనుక ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది ఫోన్ నెంబరుకి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

పులి సురేష్
517, 5వ ఫ్లోర్, ఇంద్రప్రస్థ రెసిడెన్సీ
నిజాంపేట, బాచుపల్లి, మేడ్చల్, మల్కాజ్‌గిరి
తెలంగాణ, సెల్: 9502756929

ప్రకటన

నా క్లయింట్ శొంఠి వెంకటరామగోపాలకృష్ణ, S/o లేటు వెంకట సుబ్రమణ్యం, కాకినాడ వారిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునదేమనగా,

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి నా క్లయింట్ రిజిస్టర్ పారీఖత్తు దస్తావేజు ది. 29-04-2019 (3742/2019) రీత్యా వార్కి 'A' మార్కు ద్వారా సంపూర్ణ హక్కులు పొంది, వారు అనుభవించుచూ ఆరవపల్లి సౌజన్య తదితరులకు క్రయ అగ్రిమెంట్ రాసినారు. ఈ క్రయాస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ దస్తావేజులు అనగా క్రయ దస్తావేజు ది.23-01-1891 (67/1891) & ది. 25-04-1891 (355/1891 లు మరియు శొంఠి గోపాలం & శొంఠి వీరమ్మ, శొంఠి వెంకటకృష్ణయ్య & శొంఠి సుబ్బమ్మల Death Certificates (DC) మరియు Family Member Certificates (FMC)లు అప్పటిలో వాడుకలో లేనందున వారి మరణం సంభవించి చాలా సంవత్సరములు అయినందున, కావున అందుబాటులో లేనందున ఇవ్వలేకపోతున్నారు. కాని నా క్లయింట్ తండ్రి గారైన శొంఠి వెంకట సుబ్రమణ్యం గారి DC & FMC లు అందుబాటులో కలవు. కావున పైన పేర్కొన్న విషయములపై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో ఆధారములతో తెలియపర్చవలెను. దర్మిలా తెలియపర్చు అభ్యంతరములు పరిగణింపబడవు.

షెడ్యూల్: రాజమండ్రి, మంగళవారపుపేట, T.S.No.485, వడ్డాది సుబ్బారాయకవి వీధి, D.No.35-10-8లో 303.34 చ॥గ॥ల RCC డాబా ఇల్లు.

P.V.S.K.శోభనాద్రిశాస్త్రి
రాజమండ్రి, Advocate
ది. 28-1-2026. Rajahmundry

పొంచి ఉన్న ప్రమాదం

నగరంలోని నిత్యం రద్దీగా ఉండే మల్లయ్యపేట నుంచి క్వారీ మార్కెట్‌కు వెళ్లే మార్గంలో పార్కు సమీపంలో వీధి మలుపులో పలక విరిగి ప్రమాదకరంగా మారింది. కొన్ని చోట్ల పలకలు సరిగా లేకపోవడంతో చోదకులకు ఇబ్బంది తప్పడం లేదు. ఈ ప్రాంతంలో పార్కుతో పాటు రెండు పాఠశాలలు ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి వీటికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

రహదారులే పార్కింగ్ స్థలాలు

నగరంలోని నాగులచెరువు బజారు, కొబ్బరి కాయల మార్కెట్ ప్రాంతాల్లో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. ఈ ప్రాంతంలో మాంసాహార, కొబ్బరికాయల మార్కెట్‌లు ఉండటంతో రద్దీగా ఉంటుంది. స్టేడియం చుట్టూ సుమారు అరకిలోమీటరు మేర రహదారికి ఇరువైపులా వాహనాలు నిలుపుదల చేస్తున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

కాలువ ఇలా..మురుగు పారేదెలా..?

నగరంలోని మురుగు కాలువలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయాయి. రహదారికి సమానంగా కాలువలు ఉన్నాయి. కొన్నిచోట్ల మట్టి పూడిక పేరుకుపోయి మురుగు పారక రహదారిపైకి చేరుతోంది. ఆవ ప్రాంతంలోని ప్రధాన మురుగు కాలువ కూడా వ్యర్థాలతో మేట వేసింది. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

క్రీడామైదానం అభివృద్ధికి విరాళం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: బొమ్మూరు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని క్రీడామైదానం అభివృద్ధికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి రూ.లక్ష విరాళం ప్రిన్సిపాల్ మురళికి బుధవారం అందజేశారు.

రైతు బజారులో ధరలు (రూ.లో)

దేవీచౌక్: టమాట-18, వంకాయలు నలుపు-20/గులాబీ-30/తెలుపు-24/దొమ్మేరు-32, బెండ-34, కాకర-40, బీర పందిరి-34, దొండ-44, క్యారెట్-24, బీట్‌రూట్-26, గోరు చిక్కుళ్లు-36, దోస-30, ఆనబకాయ-15/17, చిక్కుళ్లు-46, పచ్చిమిర్చి-40, బంగాళదుంపలు-18, ఉల్లిపాయలు-21

పర్యావరణంపై సదస్సు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ రాఘవకుమారి ఆధ్వర్యంలో తెలుగు, హిందీ, సంస్కృత విభాగాల నిర్వహణలో వెబినార్ నిర్వహించారు. 'భారతీయ సాహిత్యంలో పర్యావరణ విమర్శ' అంశంపై ఆన్‌లైన్లో నిర్వహించిన సదస్సులో భారతీయ సాహిత్యంలో పర్యావరణ అవగాహన, ప్రకృతి సంరక్షణ, పర్యావరణ సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించారు. కన్వీనర్లు పి.శ్రీవల్లి, కె.నీరజ, కె.అన్నపూర్ణాదేవి పర్యవేక్షించారు.

అన్న సమారాధన

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తిలక్‌రోడ్డు శ్రీషిరిడీ సాయి రామ మందిరం వార్షికోత్సవం సందర్భంగా ఆలయం వద్ద బుధవారం అన్న సమారాధన నిర్వహించారు. రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ● కోరుకొండరోడ్డు సింహాచలనగర్ శ్రీవరాహ లక్ష్మీనృసింహ క్షేత్రంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్వామివారి నిజరూపాన్ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీస్సులు పలికారు.

సాగునీటి విడుదలకు వంతుల వారీ విధానం

పెరవలి : రబీలో వరి పొలాలకు సాగునీరు అందించేందుకు వచ్చేనెల ఒకటి నుంచి ఏప్రిల్ 19వ తేదీ వరకు వంతుల వారీ విధానం అమలు చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ పెరవలి సెక్షన్ ఏఈ ఎన్.బాలమురళితెలిపారు. మొదటి వంతు బ్యాంకు, నరసాపురం కాలువలు, పెరవలి లాకు నుంచి కవిటం లాకు వరకు, బ్యాంకు కాలువ సిద్ధాంతం లాకు నుంచి లక్ష్మీపాలెం వరకు, రెండో వంతు కాకరపర్రు లాకు నుంచి పెరవలి లాకు వరకు, బ్యాంక్ కాలువ నుంచి సిద్ధాంతం వరకు, నరసాపురం కాలువ కవిటం లాకు నుంచి మొగల్తూరు లాకు వరకు ఒక్కొక్క వంతు 7 రోజులపాటు ఉంటుందన్నారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

ఏవీఏ రోడ్డు,: నగరంలో నిత్యం రద్దీగా ఉండే డీలక్స్ సెంటరు ప్రాంతంలో రహదారి మలుపులో ఉన్న మ్యాన్‌హోల్ మరమ్మతుకు గురై ప్రమాదకరంగా మారింది. దీనిపై గతంలో 'ఈనాడు'లో ప్రచురించిన చిత్ర కథనానికి సంబంధిత శాఖ అధికారులు స్పందించి బాగు చేశారు.

14 నుంచి మార్కండేయుడి కల్యాణ మహోత్సవాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రామహేంద్రవరం గోదావరి గట్టున ఉన్న శ్రీఉమా మార్కండేయస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఫిబ్రవరి 14 నుంచి 18 వరకు స్వామివారి పాంచాహ్నిక దివ్య కల్యాణ మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు ఈనెల 29న పందిరిరాట ముహూర్తం జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

మార్కండేయస్వామి

శివరాత్రి ఉత్సవాలు ఇలా

● ఫిబ్రవరి 14 సాయంత్రం 3.50 గంటలకు మహాశివరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ, ధ్వజారోహణం, స్వామివారికి నీరాజన మంత్రపుష్పం ఉంటుంది. ● 15న శివరాత్రి సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున 1 గంట నుంచి సాయంత్రం 3 గంటల వరకు స్వామివారికి అభిషేకాలు, లక్షబిల్వార్చన, పార్వతీదేవి అమ్మవారికి కుంకుమార్చన. సాయంత్రం ధూప ప్రాకార సేవలు, స్వామివారి కల్యాణ మహోత్సవం. 16న సాయంత్రం సదస్యం, వేదపఠనం, నీరాజనం, పండిత సత్కారం, స్వామివారి రథోత్సవం. 17న ఉదయం హోమం, అభిషేకం, సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక అలంకరణతో వాహనోత్సవం, ఊంజల్ సేవ ఉంటాయి. 18న ఉదయం 6.15 గంటలకు మార్కండేయ ఘాట్‌లో త్రిశూల స్నానం, రాత్రి 7.40 గంటలకు పుష్పోత్సవం ఉంటుంది.

నారసింహుని నిజరూప దర్శనం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: కోరుకొండ రోడ్డులోని సింహాచలనగర్‌లో శ్రీలక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రంలో చందన యాత్ర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు సుప్రభాతం, ఆరాధన, చందనోత్తరణ, సువర్ణ పుష్పార్చన జరిగాయి. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం కల్పించారు. ఆలయ ధర్మకర్తలు సూర్యసింహాచలం, కాలెపు నాగేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు నాయకులు, భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి 8 గంటలకు నిజరూప స్వామికి అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించి చందనం సమర్పించారు.

దర్శనానికి బారులుదీరిన భక్తులు

శ్రీవారికి ప్రత్యేక అలంకరణ

రాజమహేంద్రవరం కంబాలచెరువు సమీపంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దశమి తత్కాల ఏకాదశి బుధవారం సాయంత్రం 6.30 గంటలకు అంకురార్పణ, ధ్వజారోహణ, వేంకటేశ్వర ప్రధాన హోమం, గరుడ హోమం నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు.

మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ

రాజానగరం, న్యూస్‌టుడే: ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని డా.వినయ్ సుంకర ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని నరేంద్రపురంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. 50 మంది మహిళలు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. వారికి అవసరమైన మెటీరియల్‌ను అందజేశామన్నారు. ప్రగడ భవానీ శిక్షకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఫౌండేషన్ సభ్యులు భారతి, లత, కుమారి, మీనా, లక్ష్మి, దేవి హాజరయ్యారు. ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ సుంకర వీరాస్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అశ్లీల నృత్యాలు నిర్వహించిన అయిదుగురి అరెస్ట్

గోకవరం, న్యూస్‌టుడే: జాతరలో అశ్లీల నృత్యాలు నిర్వహించిన అయిదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోకవరం పోలీస్‌స్టేషన్ వద్ద బుధవారం కోరుకొండ సీఐ ఎస్‌వీవీ సత్యనారాయణమూర్తి, ఎస్సై పవన్‌కుమార్ విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. తంటికొండ గ్రామంలోని కుంతీదేవి అమ్మవారి జాతరలో ఈనెల19 తెల్లవారుజామున అశ్లీల నృత్యాలు నిర్వహించిన కమిటీ సభ్యులు కండేపల్లి అశోక్‌కుమార్, సుంకర దుర్గాప్రసాద్‌లతో పాటు ముగ్గురు డ్యాన్సర్లను అదుపులోకి తీసుకున్నారు. సౌండ బాక్సులు, ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. వీరిని రాజమహేంద్రవరంలోని 1వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారు. జాతరలు, పండగలు ఆధ్యాత్మిక చింతనతో చేసుకోవాలని ఆ ముసుగులో ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ సత్యనారాయణ హెచ్చరించారు.

మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం

రాజానగరం: విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలైతే భవిష్యత్తు నాశనం అవుతుందని ఈగల్ టీమ్ సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై నరేష్‌కుమార్ అన్నారు. రాజానగరం మండలం నరేంద్రపురం జడ్పీహెచ్ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం మాదకద్రవ్యాలతో కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో వ్యామోహాలకు గురికాకుండా చదువుపైనే దృష్టి పెట్టాలన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటు USA కాపురస్థులు HBV Sarma గారి కుమారుడు హోతా నవీన్ గారి తరపున GPA ఏజెంట్ అయిన విశ్వనాధం భాస్కర్‌రామ్ గారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటు ది.30-11-2025 సం॥రం. తేదిన బ్యాంక్ లోను నిమిత్తం వెళ్ళుచుండగా కటారినగర్ జంక్షన్ వద్ద చిన్న యాక్సిడెంట్‌కు గురై వారికి చెందిన దానవాయిపేట డోరు నెం.46-22-13/A దాఖలా చ.గ.663లు ఆస్తికి చెందిన ది.12-01-1972 సం॥రం. తేదీ గల గిఫ్ట్ దస్తావేజు (నెం.78/1972 యస్.ఆర్.వో. రాజమండ్రి) గల ఫోల్డర్ పడిపోయి నాటి నుండి సదరు దస్తావేజు కనుబడుటలేదు.

కావున సదరు గిఫ్ట్ దస్తావేజు ఎవరికైనను దొరికిన యెడల మాకు గాని, మా క్లయింటుకు గాని అందజేయగలరు. సదరు దస్తావేజును ఎవరైనను దుర్వినియోగ పరచుటకు ప్రయత్నించిన యెడల మా క్లయింటు తీసుకొనబోవు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

ముద్దూరి సాయి భాస్కర్ శంకర్,
అడ్వకేట్,
దానవాయిపేట, రాజమహేంద్రవరం,
28-01-2026. 98482 57690

PUBLIC NOTICE

This is to inform the General Public that the Original Title Deeds Viz., (1) Registered Sale Deed bearing Document No 3863/1968, dated 08-10-1968 which was registered in the Office of the Sub Registrar, Rajahmundry standing in the name of Boda Lakshmana Murthy i.e., an extent of Ac 13.38 cents of land in R S No 60 which was situated at Morampudi Village,
(2) Registered Sale Deed bearing Document No 4554/1968, dated 15-12-1968 which was registered in the Office of the Sub Registrar, Rajahmundry standing in the name of Boda Lakshmana Murthy i.e., an extent of Ac 7.07 cents of land in R S No 59/1 and 59/2 which was situated at MorampudiVilllage
(3) Registered Partition Deed bearing Document No 6797/1994 dated 06-10-1994 which was registered in the Office of the Sub Registrar, Rajahmundry standing in the name of Boda Lakshmana Murthy and others i.e., an extent of Ac 7.07 cents of land in RS No 59/1 and 59/2 and an extent of Ac 9.84 cents of land in R S No 60 which was situated at Morampudi Village, an extent of 675 square yards of site bearing Door No 2-40-10, Alcot Gardens, Rajahmundry and an extent of 44.61 square yards of site along with shop bearing Door No 7-28-8, Wygram Road, Rajahmundry
(4) Registered Partition Deed bearing Document No 6408/1995, dated 31-03-1995 (E) and 27-07-1995 (R) which was registered in the Office of the Sub Registrar, Rajahmundry standing in the name of Boda Lakshmana Murthy and Sons in which the share of Boda China Suryanarayana comes to an extent of Ac 8.46 cents of land i.e., an extent of ac 4.03 cents of land in R S No 59/1 and an extent of Ac 4.43 cents of land in RS No 60 which was situated at Morampudi Village and an extent of 337.5 square yards ofsite along with RCC roofed building bearing Door No 2-40-10 which was situated at AlcotGardens, Rajahmundry and Boda Venkat Ramana Rao share comes to an extent of Ac8.45 cents of land i.e., an extent of Ac 3.04 cents of land in R S No 59/2 and an extent ofAc 5.41 cents of land in R S No 60 which was situated at Morampudi Village, an extentof 337.5 square yards of site along with RCC roofed building bearing Door No 2-40-10which was situated at Alcot Gardens, Rajahmundry.
(5) Registered Sale Deed bearing Document No 2889/1968 dated 20-07-1968 which was registered in the Office of the Sub Registrar Rajahmundry standing in the nameof Boda China Suryanarayana and Boda Venkata Ramana Rao i.e., an extent of 44.61square yards of site along with Shop bearing Door No 7-28-8 which was situated atWygram Road, Rajahmundry were deposited with STATE BANK OF INDIA, INNESPETABranch, RAJAHMUNDRY for OD MORTGAGE Loan by M/s Maheswari Fishnet PrivateLimited vide A/c No 0165001014600 and the same is closed in the year 2006 arelost/ misplaces in the bank's records.
6) Registered sale Deed bearing No-1492/1959 Dt- 3-4-1959 Stands in the name of Boda Lakshmana Murthy for an extent of 1350 Sq yards at ALCOT Gardens Door No 2-40-10.
If any person(s) has notice/possession of the above said Original Title Deed along with the Link Deed is requested to return the same to the bank within 15 days from the date of this publication, otherwise the bank will take appropriate steps to issue certified copy of the title deeds in lieu of the Original to the depositors

REGIONAL MANAGER, STATE BANK OF INDIA, RBO-1, RAJAHMUNDRY

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

నేటినుంచి కానవరంలో కల్యాణోత్సవాలు

రాజానగరం : కానవరంలో కొలువైన సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాలు గురువారం నుంచి అయిదు రోజులు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఏటా భీష్మఏకాదశి సందర్భంగా రెండోరోజు అన్నసమారాధన, మూడోరోజున పండితు సదస్యం, నాలుగో రోజు స్వామిఅమ్మవార్లకు పల్లకీలో గ్రామోత్సవం (వసంతోత్సవం), అయిదో రోజు శ్రీపుష్పయాగం జరుగుతాయన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు..

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో అనేక అనర్థాలు చోటు చేసుకుంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి అన్నారు. బొమ్మూరులో బాల్యవివాహాల నివారణ, పోక్సో చట్టం, ఉచిత న్యాయ సహాయం, మధ్యవర్తిత్వం అంశాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ పిల్లల అమాయకత్వాన్ని అవకాశంగా తీసుకుని కొంత మంది వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. న్యాయ పరమైన సలహాలు, సూచనలకు టోల్ ఫ్రీ నంబరు 15100ను సంప్రదించాలన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముత్యాల కొబ్బరి బొండాలు

ధవళేశ్వరం : ధవళగిరిపై కొలువైన శ్రీలక్ష్మీజనార్దన స్వామి కల్యాణ మహోత్సవానికి స్థానికులు దార్ల శివాజీ ప్రత్యేకంగా అలంకరించిన కొబ్బరి బొండాలను అందించారు. వీటిని ముత్యాలు, రంగు రాళ్లతో స్వయంగా సిద్ధం చేశారు. ఏటా జరిగే కల్యాణానికి వీటిని అందిస్తున్నట్లు తెలిపారు.

వీధి దీపాలు వెలుగుతున్నాయ్

బొమ్మూరు: హుకుంపేట సాయిబాబా మందిరం సమీపంలో వీధి దీపాలు కొద్ది రోజుల నుంచి వెలగడం లేదు. రాత్రుళ్లు సంచరించాలంటే కాలనీవాసులు భయపడుతున్నారు. సమస్యపై ఈనాడులో 'మేమున్నాం మీకు తోడుగా' వేదికగా మంగళవారం వార్త ప్రచురితమైంది. సిబ్బంది వెంటనే స్పందించి సమస్య పరిష్కరించారు.

స్పందనకు వందనం

బొమ్మూరు,(హుకుంపేట), న్యూస్‌టుడే: హుకుంపేట రామకృష్ణ నగర్ 8వ వీధిలో 20 రోజుల నుంచి వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నారు. సమస్యపై ఈనాడులో 'హుకుంపేట సమస్యల మేట' శీర్షికన మంగళవారం వార్త ప్రచురితమైంది. గ్రామ కార్యదర్శి శ్రీదేవి వెంటనే స్పందించి వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు. కొద్ది రోజుల్లో మేకప్ చెరువును జేసీబీలతో శుభ్రం చేయిస్తామన్నారు.

సైబర్ దొంగలతో జర జాగ్రత్త

నేటి ఆధునిక జీవనశైలిలో చరవాణి వినియోగం రోజువారీ అవసరంగా మారింది ప్రతి ఖర్చుకు చరవాణి ద్వారా యూపీఐ రూపంలో చెల్లింపులు జరుగుతున్నాయి. వీటిని ఆసరాగా మార్చుకుని కొందరు సైబర్ కేటుగాళ్లు సామాజిక మాధ్యమాల్లో ఏపీకే ఫైళ్లను, పలు నకిలీ ప్రకటనలు పెడుతూ వినియోగదారుల ఖాతాల్లోని నగదును క్షణాల్లో మాయం చేస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి లింకులు, క్యూఆర్ కోడ్‌లను తెరవకూడదని, ఆ సమాచారాన్ని వెంటనే తమకు పంపాలని పోలీసులు అవగాహన కల్పించినా మోసాలు ఆగడం లేదు. –న్యూస్‌టుడే, కడియం

అధిక కమీషన్ ఎరగా వేసి..

ధవళేశ్వరం పరిధిలో రైల్వే ఉద్యోగిగా పనిచేస్తున్న ఓ యువకుడు అధిక కమీషన్ అంటూ సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ఓ ప్రకటనకు ఆకర్షితుడయ్యాడు. ఆ ఖాతాకు తొలుత రూ.5 వేలు పంపించి రూ.6,500 రెండు దఫాలు పొందాడు. దాంతో రూ.10 వేలు ఆపై రూ.35 లక్షల వరకూ వేశాడు. కమీషన్‌తో కలిపి నగదు మొత్తం తిరిగి తన ఖాతాకు జమ కాకపోవడంతో మోసపోయానని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

బైకు నచ్చిందని లైక్‌చేశా..అంతే

వేమగిరి గ్రామానికి చెందిన ఓ యువకుడికి ఆన్‌లైన్‌లో ఓ ద్విచక్రవాహనం నచ్చడంతో దాని వివరాలు అడిగాడు. వెంటనే ఆ సంస్థకు చెందిన ప్రతినిధిని అంటూ ఓ వ్యక్తి ఫోన్ చేసి బైకు కావాలంటే ముందుగా చెల్లింపులు చేయాలని చెప్పడంతో రూ.1.60 లక్షల నగదును ఆన్‌లైన్‌లో మూడు విడతలుగా చెల్లించాడు. తరువాత ఆ యువకుడి నంబర్‌ను బ్లాక్ చేయడంతో మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించాడు.

వాటిని చూసి మోసపోవద్దు

నేటి యువత సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అత్యాశను కలిగించే ప్రకటనలు చూసి మోసపోవద్దు. కొత్తగా పరిచయమైన వ్యక్తులు పంపే లింకులను ఎన్నడూ విశ్వసించవద్దు. వాటిని తెరవకుండా బ్లాక్ చేయడం మంచిది. ఖాతాల్లో నగదు మళ్లించబడితే పోలీసు సిబ్బందికి తక్షణం సమాచారం అందించాలి.

-బి.నాగదుర్గాప్రసాద్, ఎస్.ఐ కడియం

అడ్డుకట్ట ఇలా వేద్దాం..

☛ ఏదైనా అవాంఛిత సందేశం చరవాణికి వస్తే దానిని ఏ మాత్రం తెరిచే సాహసం చేయొద్దు. వెంటనే ఆ నంబరును బ్లాక్‌లిస్టులో పెడితే చాలా ఉత్తమమని పోలీసులు చెబుతున్నారు.

☛ సామాజిక మాధ్యమాల్లో అనేక ఆఫర్లు అంటూ వచ్చే స్పిన్నింగ్ వీల్ తదితర యాడ్‌లను టాప్ చేయకుండా జాగ్రత్తపడాలి.

☛ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వాట్సాప్, ఈ-మెయిల్స్‌కు వచ్చే లింకులను తెరవకూడదు.

☛ ఆన్‌లైన్‌లో ఇంటి నుంచి చేసుకునే ఉద్యోగాల పేరిట సామాజిక మాధ్యమాల్లో మోసాలు అధికమయ్యాయి. ప్రముఖ కంపెనీలలో ఉద్యోగం అంటూ నిరుద్యోగులకు గాలం వేసేందుకు సైబర్ నేరగాళ్లు మాల్‌వేర్‌ను చరవాణిలో ప్రవేశపెట్టి పిన్, బ్యాంకు వివరాలను తస్కరిస్తున్నారు. వీరితో జాగ్రత్తగా ఉండాలి.

శాటిలైట్ సిటీ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే గోరంట్ల

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

మోరంపూడి, న్యూస్‌టుడే: శాటిలైట్ సిటీ నుంచి రాజమహేంద్రవరానికి డబుల్ రోడ్డు, విభాగినిని ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి హామీ ఇచ్చారు. బుధవారం శాటిలైట్ సిటీలో ఎంపీ పురందేశ్వరి, మండల పరిషత్ నిధులు రూ.30 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పై అంతస్తు, రెండు రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దత్తత తీసుకున్న ఈ గ్రామంలో రాబోయే పుష్కరాల నాటికి సమస్యలన్నింటిని పరిష్కరించి, డ్రెయిన్ల వ్యవస్థను సమూలంగా మారుస్తానన్నారు. కార్యక్రమంలో వాసిరెడ్డి రాంబాబు, మార్ని వాసుదేవ్, పండూరి అప్పారావు, దాలిపర్తి వేమన తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానం అభివృద్ధికి రూ.లక్ష విరాళం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: బొమ్మూరు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని క్రీడా మైదానం అభివృద్ధికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి రూ.లక్ష విరాళం ప్రిన్సిపల్ మురళికి బుధవారం అందజేశారు.

ఇసుక ర్యాంపుల ఏర్పాటుపై అవగాహన

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మండలంలోని ఆయా ప్రాంతాల్లో ఇసుక ర్యాంపుల ఏర్పాటుపై బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ముగ్గళ్ల, ములకల్లంక, సీతానగరం గ్రామాల్లో నిర్వహించిన సభల్లో అవగాహన కల్పించారు. గ్రామస్థుల నుంచి ఫిర్యాదులు, ఇబ్బందులు స్వీకరించారు. పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా ర్యాంపుల నిర్వహణ గురించి వివరించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసరావు, వీఆర్వో నందీశ్వరరావు తదిరతులు పాల్గొన్నారు. ● సీతానగరంలోని 9వ నంబరు చౌక దుకాణాన్ని ఆర్డీవో కృష్ణ నాయక్ తనిఖీ చేశారు.

నారసింహుని నిజరూప దర్శనం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : కోరుకొండ రోడ్డులోని సింహాచలనగర్‌లో శ్రీలక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రంలో చందన యాత్ర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు సుప్రభాతం, ఆరాధన, చందనోత్తరణ, సువర్ణ పుష్పార్చన జరిగాయి. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్వామి వారి నిజరూప దర్శనం కల్పించారు.

దర్శనానికి బారులుదీరిన భక్తులు

ఆలయ ధర్మకర్తలు సూర్య సింహాచలం, కాలెపు నాగేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు నాయకులు, భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి 8 గంటలకు నిజరూప స్వామికి అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించి చందనం సమర్పించారు.

అమరజీవి జలధార పథకం మంజూరుకు వినతి

రాజానగరం: రాజానగరం నియోజకవర్గంలోని ప్రజలకు సమగ్ర రక్షిత తాగునీటి సరఫరా కోసం రూ.681.90 కోట్లు మంజూరు చేయాలని, అమరజీవి జలధార పథకంతో రాజానగరంతో పాటు అనపర్తి, జగ్గంపేట నియోజకవర్గాలకు సైతం ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజకు బుధవారం అమరావతిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి మంచినీటి పథకాన్ని సైతం పునరుద్ధరించాలన్నారు. రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల్లో సమగ్ర డ్రెయినేజీ వ్యవస్థకు నిధులు మంజూరు చేయాలని, కొత్త డ్రెయినేజీలు నిర్మించాలని కృష్ణతేజకు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి పురుషోత్తపట్నం వద్ద పోలవరం ఎడమకాలువ నుంచి లభించే నీటి వనరును ఉపయోగించి వాటర్ గ్రిడ్ తాగునీటి సరఫరా ప్రాజెక్టును మంజూరు చేయాలన్నారు.

కృష్ణతేజకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

రాజానగరం, న్యూస్‌టుడే: ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని డా.వినయ్ సుంకర ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని నరేంద్రపురంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. 50 మంది మహిళలు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. వారికి అవసరమైన సామగ్రిని అందజేశామన్నారు. ప్రగడ భవానీ శిక్షకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఫౌండేషన్ సభ్యులు భారతి, లత, కుమారి, మీనా, లక్ష్మి, దేవి హాజరయ్యారు. శిక్షణ శిబిరం ప్రారంభ కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ సుంకర వీరాస్వామి, గ్రామపెద్దలు దేశాల శ్రీను, వడ్డి చిన్నబాబు, ఎస్.అరుణ్, వి.ముత్యాలరావు, ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై మంత్రికి వినతి

కడియం : చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని మంత్రి లోకేశ్‌కు రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సేవా సంఘం రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి కర్రా వీరభద్రరావు కోరారు. మురమండ గ్రామానికి చెందిన ఆయన మంగళగిరిలో మంత్రిని బుధవారం కలిశారు.

ఆందోళన ఉద్ధృతం చేస్తాం

గోకవరం : గుమ్మళ్లదొడ్డి గ్రామంలోని అస్సాగో ఇథనాల్ పరిశ్రమ నుంచి వచ్చే కాలుష్యంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మరోతి శివగణేష్ అన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ కాలుష్య సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. ఈనెల 31వ తేదీలోపు సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం

రాజానగరం, న్యూస్‌టుడే: విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలైతే భవిష్యత్తు నాశనం అవుతుందని ఈగల్ టీమ్ సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై నరేష్‌కుమార్ అన్నారు. రాజానగరం మండలం నరేంద్రపురం జడ్పీ హెచ్ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం మాదకద్రవ్యాలతో కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో వ్యామోహాలకు గురికాకుండా చదువుపైనే దృష్టి పెట్టాలన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అశ్లీల నృత్యాలు నిర్వహించిన అయిదుగురి అరెస్టు

గోకవరం : జాతరలో అశ్లీల నృత్యాలు నిర్వహించిన అయిదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోకవరం పోలీస్‌స్టేషన్ వద్ద బుధవారం కోరుకొండ సీఐ ఎస్‌వీవీ సత్యనారాయణమూర్తి, ఎస్సై పవన్‌కుమార్ విలేకర్లతో సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. తంటికొండ గ్రామంలోని కుంతీదేవి అమ్మవారి జాతరలో ఈనెల19 తెల్లవారుజామున అశ్లీల నృత్యాలు నిర్వహించిన కమిటీ సభ్యులు కండేపల్లి అశోక్‌కుమార్, సుంకర దుర్గాప్రసాద్‌లతో పాటు ముగ్గురు కళాకారిణులను అదుపులోకి తీసుకున్నారు. సౌండు బాక్సులు, ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. వీరిని రాజమహేంద్రవరంలోని 1వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారు. జాతరలు, పండగలు ఆధ్యాత్మిక చింతనతో చేసుకోవాలని ఆ ముసుగులో ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ సత్యనారాయణ హెచ్చరించారు.

వివరాలను వెల్లడిస్తున్న సీఐ, ఎస్సైలు

శ్మశానవాటిక స్థలంలో వంతెన నిర్మాణమా?

గోకవరం : శ్మశానవాటికగా ఉపయోగిస్తున్న స్థలంలో వంతెన నిర్మాణాలు ఏవిధంగా చేపడుతున్నారని జనసేన నాయకులు నీటిపారుదల శాఖాధికారులపై బుధవారం మండిపడ్డారు. వివరాలివి.. గోకవరం శివారున రాజమహేంద్రవరం వెళ్లే దారిలో లేఅవుట్‌ను ఆనుకొని ఉన్న కల్యాణ మండపానికి వెళ్లేందుకు వంతెన నిర్మిస్తున్నారు. ఈ మేరకు ప్రధాన రహదారికి ఈ మండపానికి మధ్య ఉన్న కాలువపై నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వంతెన నిర్మాణ పనులతో పాటు అక్కడ కాలువ భూమి ఆక్రమణకు గురైందనే ఆరోపణలు రావడంతో నీటిపారుదలశాఖ ఏఈ సత్యనారాయణ, మండల సర్వేయర్ శివ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి కాలువ భూమి ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. అదే సమయంలో జనసేన నాయకులు గాజింగం నాని, పదిలం మురళీ, ప్రగడ ప్రభ, దోసపాటి సుబ్బారావు తదితరులు అక్కడకు చేరుకుని కాలువను ఆనుకుని ఉన్న ఈ స్థలం పూర్వం నుంచి శ్మశానవాటికగా వినియోగించేవాళ్లమని.. ఇక్కడ వంతెన నిర్మించేందుకు అనుమతులు ఎలా ఇస్తారని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికే కాలువలు ఆక్రమణలకు గురవ్వడంతో గోకవరంలోని పలు ప్రాంతాలు ముంపు బారిన పడుతున్నాయన్నారు.

CHANGE OF NAME

I JAGATA AJA RUSHIKESH S/o J. Narayanarao Alias Adinarayana D.No. 6-57, Jagatha vari Veedhi, Kadiyam (M), E.G.Dt, A.P.533126. I have changed my Name from **JAGATA SRINIVASU** (Old Name) to **JAGATA AJA RUSHIKESH** (New Name). Henceforth I am being called as **JAGATA AJA RUSHIKESH** S/o J. Narayanarao Alias Adinarayana for all purposes.

ప్రకటన

మా క్లయింటు అయిన ఇన్నీసు పేట, పాత రామాలయం వీధి, డోరు రాజమహేంద్రవరం కాపురస్తులు చొక్కాకుల వీరబాబు S/o. పెద్ద సత్యనారాయణ గారు ఇచ్చిన ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి తూర్పుగోదావరిజిల్లా, రాజమండ్రి రూరల్ మండలం, ధవళేశ్వరం గ్రామం, ఉడతావారి వీధి, డోరు నెం. 17-19/2రు కాపురస్తులు నూకల రామకృష్ణారావు గారి కుమారుడు నూకల తారకేశ్వరరావు గారు ది.28-11-2006 సం.రం తేదీన కడియం సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసునందు 1వ పుస్తకం నెం. 4104/2006రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా క్రయం పొందిన ఆస్థియై వారు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నా ఆస్థి అయి వున్నదని వారు రూఢీగా తెలియజేసినందువలన నేను వారితో క్రింది తెలిపిన ఆస్థిని క్రయం పొందుటకు వారితో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగినది.

కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిపై తనఖాలు, కోర్టు కేసులు, వారసత్వపు హక్కులు, బ్యాంకు లోన్లు, క్రయ అగ్రిమెంట్లు వగైరాలు గాని ఎటువంటి లావాదేవీలు గాని పైన తెలిపిన ఆస్థిని మాకు అమ్ముటకు ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న ఎడల 15 రోజుల వ్యవధిలో వ్రాతపూర్వకముగా తగిన ఆధారములతో ఈ క్రింది అడ్రస్కి రిజిష్టరు పోస్టుద్వారా తెలియజేయవలెను. గడువు తేదీ తరువాత వచ్చు అభ్యంతరములు పైన తెలిపిన ఆస్థిని బైండు చేయవని, గడువు తేదీలోపు ఏవిధమైన అభ్యంతరములు రాని యెడల పైన తెలిపిన ఆస్థిని నిర్వివాద నిష్పేచి ఆస్థి అని భావించి కొనుగోలు చేయుదుమని తెలియజేయడమైనది.

ఆస్థి షెడ్యూలు: తూర్పుగోదావరిజిల్లా, కడియం సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమండ్రి రూరల్ మండలం, బొమ్మూరు గ్రామ పంచాయితీ ఏరియకు చెందిన, బొమ్మూరు గ్రామం తాలూకు ఆర్.యస్.నెం. 130/2రులో పూరా య.4.52ట్లులో నాకు హక్కుగా గల య.2.00ట్లులో గల చ.గ.453.33లు లేక చ.మీ.379.02ల్లు యల్. పినెం.26/2005/ఆర్ దాఖలాలో గల ప్లాటు నెం.670రులో చ.గ.453.33లుకు హద్దులు

తూర్పు : 68 అడుగులు ప్లాటు నెం.669రు; **దక్షిణం** : 60 అడుగులు 33 అడుగుల రోడ్డు; **పడమర** : 68 అడుగులు 33 అడుగుల రోడ్డు; **ఉత్తరం** : 60 అడుగులు ప్లాటు నెం.671రు

ఈ హద్దుల మధ్య గల చ.గ.453.33లు ఖాళీ స్థలము, అందలి మామూలు మార్గములు జలాధారములు, నీటి వనరుల యావత్తు మామూలు యాజమెంటు హక్కుల సహాయున్నా యీ ఆస్థి విక్రయానికి అంగీకారం జరిగినది.

ది. 28-01-2026 **చొక్కాకుల వీరబాబు**
రాజమహేంద్రవరం. సెల్ నెం. 9963408053, 9963328710
ఎం.డి.వి.భానుచంద్ర, అడ్వకేట్, రాజమండ్రి

PUBLIC NOTICE

This is to inform the General Public that the Original Title Deeds Viz., (1) Registered Sale Deed bearing Document No 3863/1968, dated 08-10-1968 which was registered in the Office of the Sub Registrar, Rajahmundry standing in the name of Boda Lakshmana Murthy i.e., an extent of Ac 13.38 cents of land in R S No 60 which was situated at Morampudi Village,
(2) Registered Sale Deed bearing Document No 4554/1968, dated 15-12-1968 which was registered in the Office of the Sub Registrar, Rajahmundry standing in the name of Boda Lakshmana Murthy i.e., an extent of Ac 7.07 cents of land in R S No 59/1 and 59/2 which was situated at MorampudiVilllage
(3) Registered Partition Deed bearing Document No 6797/1994 dated 06-10-1994 which was registered in the Office of the Sub Registrar, Rajahmundry standing in the name of Boda Lakshmana Murthy and others i.e., an extent of Ac 7.07 cents of land in RS No 59/1 and 59/2 and an extent of Ac 9.84 cents of land in R S No 60 which was situated at Morampudi Village, an extent of 675 square yards of site bearing Door No 2-40-10, Alcot Gardens, Rajahmundry and an extent of 44.61 square yards of site along with shop bearing Door No 7-28-8, Wygram Road, Rajahmundry
(4) Registered Partition Deed bearing Document No 6408/1995, dated 31-03-1995 (E) and 27-07-1995 (R) which was registered in the Office of the Sub Registrar, Rajahmundry standing in the name of Boda Lakshmana Murthy and Sons in which the share of Boda China Suryanarayana comes to an extent of Ac 8.46 cents of land i.e., an extent of ac 4.03 cents of land in R S No 59/1 and an extent of Ac 4.43 cents of land in RS No 60 which was situated at Morampudi Village and an extent of 337.5 square yards ofsite along with RCC roofed building bearing Door No 2-40-10 which was situated at AlcotGardens, Rajahmundry and Boda Venkat Ramana Rao share comes to an extent of Ac8.45 cents of land i.e., an extent of Ac 3.04 cents of land in R S No 59/2 and an extent ofAc 5.41 cents of land in R S No 60 which was situated at Morampudi Village, an extentof 337.5 square yards of site along with RCC roofed building bearing Door No 2-40-10which was situated at Alcot Gardens, Rajahmundry.
(5) Registered Sale Deed bearing Document No 2889/1968 dated 20-07-1968 which was registered in the Office of the Sub Registrar Rajahmundry standing in the nameof Boda China Suryanarayana and Boda Venkata Ramana Rao i.e., an extent of 44.61square yards of site along with Shop bearing Door No 7-28-8 which was situated atWygram Road, Rajahmundry were deposited with STATE BANK OF INDIA, INNESPETABranch, RAJAHMUNDRY for OD MORTGAGE Loan by M/s Maheswari Fishnet PrivateLimited vide A/c No 0165001014600 and the same is closed in the year 2006 arelost/misplaces in the bank's records.
6) Registered sale Deed bearing No-1492/1959 Dt- 3-4-1959 Stands in the name of Boda Lakshmana Murthy for an extent of 1350 Sq yards at ALCOT Gardens Door No 2-40-10.
If any person(s) has notice/possession of the above said Original Title Deed along with the Link Deed is requested to return the same to the bank within 15 days from the date of this publication, otherwise the bank will take appropriate steps to issue certified copy of the title deeds in lieu of the Original to the depositors

REGIONAL MANAGER, STATE BANK OF INDIA, RBO-1, RAJAHMUNDRY

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గోకవరం బ్రాంచ్, గోకవరం, తూర్పు గోదావరి జిల్లా

స్వాధీనత ప్రకటన

(చర మరియు స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోకవరం బ్రాంచ్, గోకవరం, తూర్పు గోదావరి జిల్లా.**, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 సందలి సెక్షన్13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ మంత్రెడ్డి రాంబాబు,** తండ్రి : వెంకట రమణ, డి.నెం.3-81/7, గోకవరం, గోకవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా. **(హెచ్‌టిఎల్, టాప్ అప్ & సురక్ష అకౌంట్ నెం. 35360692309, 37470256022 & 35360804321)** వారు **తేది.24-11-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.38,51,444/-** (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల యాభై ఒక్క వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.25-11-2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత/ హామీదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.24-01-2026** దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.24-11-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.38,51,444/-** (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల యాభై ఒక్క వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

చర మరియు స్థిరాస్తుల వివరములు

శ్రీ మంత్రెడ్డి రాంబాబు, తండ్రి : వెంకట రమణ గారికి చెందిన ఆస్తి: ఐటమ్ నెం.1: తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, సంజీవ్ నగర్ ఏరియా, గోకవరం గ్రామం, గోకవరం ఎస్ఆర్ఓ వద్ద ఆర్.ఎస్.నెం.286/1 లోని జిరాయితీ డ్రై ఎ.10.81 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఎ.4.00 సెంట్లు మొత్తంలో ఎ.1.33 సెంట్లు మొత్తంలో తూర్పు వైపున 287 చ॥గ॥లు (ఖాళీ స్థలం) విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : చిన్నిబిల్లి నాగ చంద్ర భాస్కరం & ఇతరుల స్థలం – 41'0", **దక్షిణం** : ఐటమ్ నెం.2, ప్లాట్ నెం.19 – 64'0', **పడమర** : 6 గజముల వెడల్పు గల రాజా వీధి – 40'0", **ఉత్తరం** : 6 గజముల వెడల్పు గల రాజా వీధి – 63'0".

ఐటమ్ నెం.2: తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, సంజీవ్ నగర్ ఏరియా, గోకవరం గ్రామం, గోకవరం ఎస్ఆర్ఓ వద్ద ఆర్.ఎస్.నెం.286/1 లోని జిరాయితీ డ్రై ఎ.10.81 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఎ.4.00 సెంట్లు మొత్తంలో ఎ.1.33 సెంట్లు మొత్తంలో తూర్పు వైపున 302 చ॥గ॥లు (ఖాళీ స్థలం) విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : చిన్నిబిల్లి నాగ చంద్ర భాస్కరం & ఇతరుల స్థలం – 41'.0", **దక్షిణం** : ఐటమ్ నెం.2, ప్లాట్ నెం.20 – 65'.0', **పడమర**: 6 గజముల వెడల్పు గల రాజా వీధి – 42'.0", **ఉత్తరం** : ఐటమ్ నెం.1, ప్లాట్ నెం.18- 64'.0".
ఐటమ్ నెం.1 & 2 మొత్తం కలిపి 589 చ॥గ॥లు అందు డి.నెం.1-202/13తో గల ఆర్‌సిసి భవనం కలదు.

తేది : 24-01-2026 అధీకృత అధికారి
ప్రదేశం : గోకవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రద్ధాంజలి
మంచితనం, ప్రేమ, ఆప్యాయతతో మా అందరి మనస్సులలో చిరస్థాయిగా నిలిచిన మంచిమనిషి శ్రీ కూటి వీరభద్రరావు (బాలాజీ) గారి మృతికి చింతిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తున్నాం.
శ్రీ కూటి వీరభద్రరావు (బాలాజీ) గారు, వెలుగుబంద
జక్కంపూడి రాజా Ex.MLA, రాజానగరం | ముత్యం గంగరాజు వెలుగుబంద | ముత్యం నరశింహమూర్తి వెలుగుబంద

ఆదర్శమూర్తికి అశ్రుతాంజలి
మంచితనం, ప్రేమ, ఆప్యాయతతో అందరి మనస్సులలో చిరస్థాయిగా నిలిచిన శ్రీ కూటి వీరభద్రరావు (బాలాజీ) గారి మృతికి చింతిస్తూ.. వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తున్నాం.
శ్రీ కూటి వీరభద్రరావు (బాలాజీ) గారు, వెలుగుబంద
నాతిఫాం శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు) ఉపసర్పంచ్, వెలుగుబంద
నాతిఫాం జాన్ MPTC, వెలుగుబంద
దాసరి శివ వెలుగుబంద దేవార్షి రియల్ ఎస్టేట్
యవ్వాకుల చిట్టిబాబు జనసేన పార్టీ నాయకులు, వెలుగుబంద
వాడ్రేవు శ్రీనివాసకుమార్ కానవరం సొసైటీ మాజీ అధ్యక్షులు, వెలుగుబంద
చంద్రు కొండలరావు కర్రి వీరభద్రరావు వెలుగుబంద
ప్రగడ గోవిందు YSR పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, వెలుగుబంద
ముక్కపాటి గోపాలం జనసేన నాయకులు ముక్కపాటి దేవి MPP స్కూల్ విద్యా కమిటీ చైర్మన్, వెలుగుబంద
కర్రి బూరిబాబు (రామాలయం పెద్దకాపు) వెలుగుబంద

శ్రీ లక్ష్మీ జనార్దనస్వామి వారి కల్యాణ మహోత్సవ ఆహ్వానం
ధవళేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ శ్రీలక్ష్మీ జనార్దన స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవమునకు కనులారా వీక్షించి, స్వామి వారి కృపకు పాత్రులు కండి. నేడు రథోత్సవానికి విచ్చేయుచున్న భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.
TVS TREAD Sundaram Industries Pvt. Limited
Dowlaiswaram, Ph: 0883-2417448, 93979 17374

శ్రీ లక్ష్మీజనార్దన స్వామివారి కల్యాణ మహోత్సవ ఆహ్వానం
ధవళేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ శ్రీ లక్ష్మీజనార్దన స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవమును కనులారా వీక్షించి, స్వామివారి కృపకు పాత్రులు కండి. నేడు రథోత్సవానికి విచ్చేస్తున్న భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.
ధవళేశ్వరం గ్యాస్ కంపెనీ మామిడి అప్పాజీ, పోలీస్‌స్టేషన్ రోడ్, ధవళేశ్వరం, 2417216, 2418216
HP GAS your friendly gas
మామిడీస్ పెట్రో స్టేషన్ క్వాయర్‌బోర్డు దగ్గర, మెయిన్‌రోడ్, ధవళేశ్వరం

శ్రీ లక్ష్మీజనార్దన స్వామివారి కల్యాణ మహోత్సవ ఆహ్వానం
ధవళేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ శ్రీ లక్ష్మీజనార్దన స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవమును కనులారా వీక్షించి, స్వామివారి కృపకు పాత్రులు కండి. నేడు రథోత్సవానికి విచ్చేస్తున్న భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.
శ్రీమతి మేడబోయిన కాశీవిశాలాక్షి, సెక్రటరి & కరస్పాండెంట్
ANKURA E.M. SCHOOL DOWLESWARAM
అంకుర ఇంగ్లీష్ మీడియం స్కూల్ (ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)
రథం వీధి, ధవళేశ్వరం NURSERY, LKG, UKG & 1st to 7th Class

శ్రీ లక్ష్మీ జనార్దనస్వామి వారి కల్యాణ మహోత్సవ ఆహ్వానం
ధవళేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ శ్రీలక్ష్మీ జనార్దన స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవమునకు కనులారా వీక్షించి, స్వామి వారి కృపకు పాత్రులు కండి. నేడు రథోత్సవానికి విచ్చేయుచున్న భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.
గోల్డెన్ ఫిల్లింగ్ స్టేషన్
IOCL పెట్రోల్ బంక్, మెయిన్‌రోడ్, ధవళేశ్వరం

శ్రీ లక్ష్మీజనార్దన స్వామివారి కల్యాణ మహోత్సవ ఆహ్వానం
ధవళేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ శ్రీ లక్ష్మీజనార్దన స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవమును రథోత్సవానికి విచ్చేయుచున్న భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.
Regd. No. AMC/EG/DCO-RJY/2025/21 ©0883-2454996/7989970638
SVB SOCIETY
SHIVA VENKATA BHAVANI NIDHI MULTI PURPOSE MUTUALLY AIDED CO-OPERATIVE SOCIETY LIMITED
Deposits | Loans | Remittances | Lockers | Gold Loans
నెలవారీ ఆదాయ పథకం రూ.1లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై రూ.1142/- నెలవారీ ఆదాయం పొందండి. 3 సంవత్సరాల కాలపరిమితి
గోల్డ్ లోన్స్ బంగారు ఆభరణాలపై ఋణం ఇవ్వబడును
❖ ప్రతి గ్రాముకు అత్యధిక రేటు
❖ తక్షణమే ఋణ సౌకర్యం
❖ తక్కువ వడ్డీరేటు
❖ లోన్ EMIలో చెల్లించవచ్చు
❖ కాలపరిమితి 12 నెలలు
అడ్రస్: సాయిబాబా గుడి దగ్గర, ధవళేశ్వరం
0883-2454997, 90100 48343

శ్రీ లక్ష్మీజనార్దన స్వామివారి కల్యాణ మహోత్సవ ఆహ్వానం
ధవళేశ్వరం గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ శ్రీ లక్ష్మీజనార్దన స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవమును కనులారా వీక్షించి, స్వామివారి కృపకు పాత్రులు కండి. నేడు రథోత్సవానికి విచ్చేస్తున్న భక్తులకు స్వాగత శుభాకాంక్షలు.
DreamS EDUCATIONAL INSTITUTIONS
డ్రీమ్స్ నర్సరీ నుంచి పదవ తరగతి వరకు విద్యా సంస్థలు
ఉడతా వారి వీధి, ధవళేశ్వరం, Cell: 85228 44448
పంచాయతీ కార్యాలయం దగ్గర, వేమగిరి, Cell: 85228 33338

(c) eenadu

కొవ్వూరు

●కొవ్వూరు ●నిడదవోలు ●గోపాలపురం

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

నల్లజర్ల : యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీఐ రాంబాబు సూచించారు. నల్లజర్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడడం వల్ల జీవితం, ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. చదువుపై దృష్టి సారించి మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయిని కోమలిచిత్ర, విద్యా కమిటీ ఛైర్మన్ కోడూరి నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన బలోపేతానికి సమష్టి కృషి

తాళ్లపూడి : జనసేన బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని నియోజకవర్గం ఇన్‌ఛార్జి టి.వి.రామారావు శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. పార్టీ మండలస్థాయి సమావేశం బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అడుగు జాడల్లో అంతా నడవాలని సూచించారు. తొలుత ఆయనను పార్టీ శ్రేణులు సత్కరించారు. ఎంపీటీసీ సభ్యుడు హరిబాబు, చెవ్వూరి బంగార్రాజు, పూలపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్కదేవతల అమ్మవార్ల ఉత్సవం నేడు

గోపాలపురం : మండలంలోని భీమోలు గ్రామ శివారులో కొలువై ఉన్న అక్కదేవతల అమ్మవార్ల ఉత్సవం గురువారం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కోలాటం, భజన, అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

సమ్మె గోడ పత్రిక ఆవిష్కరణ

కొవ్వూరు పట్టణం : కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికుల జీవితాలను కేంద్ర ప్రభుత్వం చిన్నాభిన్నం చేస్తోందని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుందరబాబు అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గోడపత్రికను బుధవారం ఆవిష్కరించారు. కొవ్వూరు బస్టాండు కూడలిలో జరిగిన కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షుడు మైగాపుల నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య, జిల్లా కమిటీ సభ్యులు మానికిరెడ్డి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498
ఉంద్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112
ఉ॥ 10 - మ॥ 1

ప్రధాన మురుగు కాలువ శుభ్రం

స్పందనకు వందనం

తాళ్లపూడి : అన్నదేవరపేట సచివాలయానికి వెళ్లే మార్గంలో ఉన్న ప్రధాన కాలువను ఎట్టకేలకు శుభ్రం చేశారు. మురుగు పారక అటుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికుల ఆవేదనను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి కాలువను శుభ్రం చేయించారు.

రహదారి వెంబడి వ్యర్థాలు

సమస్య: తాళ్లపూడి నుంచి వేగేశ్వరపురం వెళ్లే ర.భ.శాఖ రహదారి పక్కన చెత్త చెదారం పేరుకుపోయాయి. దుర్వాసన వస్తుండడంతో అటుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - స్థానికుడు

సమాధానం: రహదారి వెంబడి వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - సుభద్ర, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, తాళ్లపూడి

షట్టర్లు లేక.. నీటి సరఫరా సక్రమంగా జరగక

ఆయకట్టు రైతులకు ఏటా తప్పని అవస్థలు

న్యూస్‌టుడే, పెరవలి, నిడదవోలు

బ్యాంకు కాలువపై పెరవలి నుంచి సిద్ధాంతం వరకు సుమారు 37 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ కాలువపై గతంలో ఏర్పాటు చేసిన షట్టర్లు దెబ్బతిన్నాయి. దీనివల్ల నీటి నియంత్రణ, సరఫరాకు ఇబ్బందులు తప్పడం లేదు. శివారు భూములకు నీరు వదిలితే ముందున్న వరి పొలాలు జలమయమవుతున్నాయి. వదలకపోతే శివారు భూముల్లోని పంటలు ఎండిపోతున్నాయి. గతంలో విజ్జేశ్వరం బ్యారేజి నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలోని మొగల్తూరు వరకు సక్రమంగా సాగునీటి విడుదలకు స్థాయిని బట్టి ఉప కాలువలు తవ్వి, అవసరమైన చోట్ల షట్టర్లు ఏర్పాటు చేశారు. అవే ఇప్పటి వరకు సేవలు అందిస్తున్నాయి. కాలక్రమంలో శిథిలావస్థకు చేరినా ప్రభుత్వాలు, అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. విధిలేని పరిస్థితుల్లో నీటిపారుదలశాఖ సిబ్బంది వాటికి అడ్డుగా బరకాలు తదితరాలు అడ్డం వేసి సాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. అయినా ఒక్కసారిగా నీరు వదిలినప్పుడు కాలువలను ఆనుకునున్న పల్లపు ప్రాంతాల పొలాలు నీటిమునిగిపోతున్నాయి.

రబీలో మరిన్ని ఇబ్బందులు..

ప్రధాన కాలువలో నీటి మట్టంతో సంబంధం లేకుండా భూములకు సక్రమంగా సాగునీరు అందించడంలో షట్టర్లు కీలక పాత్ర వహిస్తాయి. అవి లేకపోవడం వల్ల వర్షాకాలంలో నీరు దిగువకు వెళ్లిపోతోంది. రబీ సీజన్ కాలువను ఆనుకుని ఉన్న భూములకు నీరు బాగానే అందుతున్నా, శివారు భూములకు ఇబ్బందులు తప్పడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం గోదావరి నీటి సరఫరాలో కొరత ఏర్పడుతుండడమే, ఈ కారణంగా ఏటా వంతుల వారీ విధానం అమలు చేస్తున్నారు. ఇది వచ్చే నెల నుంచి ప్రారంభమవుతుంది. పెరవలి నీటిపారుదలశాఖ సెక్షన్ ద్వారా జిల్లాలోని పెరవలి, నిడదవోలు, ఉండ్రాజవరం, చాగల్లు మండలాలతోపాటు పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆచంట, తణుకు, ఉంగుటూరు పాలకొల్లు నియోజకవర్గాల వరకు పంట పొలాలకు సాగునీరు అందిస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఉప కాలువలకు షట్టర్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

షట్టర్ లేని గరపకాలువ లాకు

అంచనాలు తయారు చేశాం..

పెరవలి నీటిపారుదలశాఖ పరిధిలోని నీటి సంఘాల వారీగా కాలువలకు 25 షట్టర్ల ఏర్పాటుకు రూ.20 లక్షలతో అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు సమకూరిన వెంటనే పనులు పూర్తి చేస్తాం.
– ఎన్.బాలమురళి, ఏఈ, నీటిపారుదలశాఖ పెరవలి సెక్షన్

ఇసుక కుప్పలు తొలగించారు..

కొవ్వూరు పట్టణం : రాష్ట్ర రహదారి మధ్య విభాజకానికి చేర్చి ఉన్న ఇసుక, మట్టి కుప్పలు తొలగించే పనులు చేపట్టారు. ఈనెల 28న ‘ఈనాడు’లో ‘ఆర్డీ చెప్పినా అంతేనా’ శీర్షికన ప్రచురితమైన కథనానికి కమిషనర్ వెంకటేశ్వర్లు స్పందించి ఈ పనులు చేపట్టారు. ● మెరకవీధి కూడలిలో ప్రమాదభరితంగా మారిన వేగ నిరోధకాలను సరిచేసే పనులను ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి చేయించారు.

తుప్పు పట్టిన తొట్టె..

చెత్త నిర్వహణ తీరుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ‘దెబ్బతిన్న తొట్టెలు.. మూలకు చేరిన రిక్షాలు’ శీర్షికన ‘ఈనాడు’లో ప్రచురితమైన కథనానికి స్పందించి గోష్పద క్షేత్రంలో తుప్పు పట్టి నిరుపయోగంగా పడి ఉన్న చెత్త తొట్టెను తొలగించే పనులు బుధవారం చేపట్టారు.

..న వైశ్య ఫెడరేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కొవ్వూరు పట్టణం : ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) రాష్ట్ర విభాగం కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం వచ్చేనెల 1న తాడేపల్లిగూడెంలో నిర్వహిస్తున్నట్లు కొవ్వూరు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు నాళం శ్రీనివాసరావు తెలిపారు. కొవ్వూరుకు చెందిన తనతోపాటు మట్టే ప్రసాద్, మాజేటి ప్రసాద్, కొత్త నాగరాజు పాండురంగారావు, ఉప్పల శ్రీవల్లి, వంకాయల శివరామకృష్ణ, గ్రంధి ప్రవీణ్, గ్రంధి గౌతమ్, కాకి అనిల్ సూర్య, పెరుమాళ్ల మణికంఠలకు కార్యవర్గంలో స్థానం దక్కిందన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గోలింగేశ్వరస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

నిడదవోలు : పట్టణంలోని గోలింగేశ్వరస్వామి ఆలయ హుండీని బుధవారం దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో తెరచి లెక్కించారు. రూ.1,52,999 ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ బచ్చు వీరవెంకట లక్ష్మణరావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి నామా సూర్యప్రకాశ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించాలని డాక్టర్ జయశ్రీ అన్నారు. నిడదవోలు ఎస్వీడీ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం కమ్యూనిటీ పారా మెడికల్ అండ్ ప్రైమరీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వికల్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానాచార్యురాలు డాక్టర్ డి.రుద్ర అధ్యక్షతన జరిగిన సదస్సులో డాక్టర్ జయశ్రీ క్యాన్సర్ గుర్తింపు విధానాలను వివరించారు. సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

పెరవలి : మండలం కానూరులో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించి, నట్టల నివారణకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరించారు. 83 పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్యుడు చరణ్, సర్పంచి భావన మధుపూర్ణ చందు, రైతులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో కషాయాల పిచికారీ

పెరవలి : మండలంలోని ముక్కామల, ముత్యాలవారిపాలెంలోని 3,500 ఎకరాల్లో తెగుళ్ల నివారణకు డ్రోన్‌తో బుధవారం కషాయాలు పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూర్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

సాగునీటి విడుదలకు వంతుల వారీ విధానం

పెరవలి : రబీలో వరి పొలాలకు సాగునీరు అందించేందుకు వచ్చేనెల ఒకటి నుంచి ఏప్రిల్ 19వ తేదీ వరకు వంతుల వారీ విధానం అమలు చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ పెరవలి సెక్షన్ ఏఈ ఎన్.బాలమురళితెలిపారు. మొదటి వంతు బ్యాంకు, నరసాపురం కాలువలు, పెరవలి లాకు నుంచి కవిటం లాకు వరకు, బ్యాంకు కాలువ సిద్ధాంతం లాకు నుంచి లక్ష్మీపాలెం వరకు, రెండో వంతు కాకరపర్రు లాకు నుంచి పెరవలి లాకు వరకు, బ్యాంక్ కాలువ నుంచి సిద్ధాంతం వరకు, నరసాపురం కాలువ కవిటం లాకు నుంచి మొగల్తూరు లాకు వరకు ఒక్కొక్క వంతు 7 రోజులపాటు ఉంటుందన్నారు.

రూ.87.02 లక్షల మిగులు బడ్జెట్ ఆమోదం

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పురపాలక సంఘం రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.87,02,826 మిగులు బడ్జెట్‌ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఛైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రారంభ నిల్వ రూ.13,05,33,981, జమలు రూ.22,51,27,255, ఖర్చు రూ.34,69,58,255లుగా చూపారు. రాబడి ఆదాయం రూ.12,36,97,100, మూలధన ఆదాయం 6,60,00,000, డిపాజిట్లు 3,54,30,000, రాబడి మూలధన ఆదాయాలు, డిపాజిట్ల వసూళ్ల మొత్తం రూ.22,51,27,100లుగా చూపారు. రాబడి వ్యయం రూ.9,72,05,000, మూలధన వ్యయం 21,73,73,255, రాబడి, మూలధన వ్యయాలు, డిపాజిట్ల చెల్లింపుల మొత్తం రూ.34,69,58,255లుగా చూపారు. రెవెన్యూ, అక్కౌంట్స్, అడ్మినిస్ట్రేషన్, టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, ఇంజినీరింగ్ సెక్షన్ల ద్వారా రూ.12.36 కోట్ల మేర ఆదాయం రావచ్చుని అంచనా వేశారు. రాబడి వ్యయం రెవెన్యూ, అడ్మినిస్ట్రేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్ సెక్షన్ల ద్వారా రూ.9.72 కోట్ల మేర వ్యయం కావచ్చునని అంచనా వేశారు.

మాట్లాడుతున్న పురపాలక సంఘ చైర్మన్ భూపతి ఆదినారాయణ

సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

పూడిక తీయకుండానే బిల్లులు..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పట్టణంలోని మురుగుకాలువల్లో పూడిక తీయకుండానే బిల్లులు చేసుకుంటున్నారని 27వ వార్డు కౌన్సిలర్ కారింకి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. అన్న క్యాంటీన్ పక్కన రూ.5 లక్షలు ఖర్చు చేసినట్లు చూపారని ఎక్కడ పూడిక తీశారో ఆధారాలు ఉంటే చూపించాలన్నారు. దీనిపై ఏఈ హేమంత్ మాట్లాడుతూ పూడికతీత చేపట్టామని, అయితే అవుట్‌లెట్లు సక్రమంగా లేకపోవడం వల్ల సమస్య ఎదురవుతోందన్నారు. ఛైర్మన్ ఆదినారాయణ జోక్యం చేసుకుని రికార్డులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

దోమల నివారణపై దృష్టి సారించాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : కొవ్వూరు పట్టణంలో దోమలు నివారణపై దృష్టి సారించాలని భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర కోరారు. ఈ మేరకు 9వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, నాయకులతో కలసి పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లును బుధవారం కలసి వినతిపత్రం అందించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారడం వల్లే దోమలు విపరీతంగా పెరిగాయన్నారు. ఈ అంశాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే ప్రజల తరపున పోరాటానికి దిగుతామన్నారు. దోమల నివారణ, పారిశుద్ధ్య నిర్వహణకు కార్యాచరణ చేపడతామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బీవీ ముత్యాలరావు, తురగా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలక కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర

ప్రారంభించేది ఎన్నడో..?

గోపాలపురం పంచాయతీ పరిధిలోని పెద్దగూడెంలో నిర్మించిన రైతు సేవా కేంద్రం భవనం ఇది. ఏడాది కిందటే పనులు పూర్తయినా ఇంత వరకు ప్రారంభించలేదు. ఎందుకు జాప్యం చేస్తున్నారో, ఎప్పుడు ప్రారంభిస్తారో కూడా తెలియని పరిస్థితి. భవనాన్ని నిరుపయోగంగా వదిలేయడంతో ఇప్పటికే కిటికీల అద్దాలు పగిలిపోయాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. సత్వరమే ప్రారంభించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గోపాలపురం



రద్దీ ప్రాంతం.. గుంతతో సతమతం

యర్నగూడెం ప్రధాన సెంటర్‌లో రహదారి మధ్యలో గుంత పడడంతో వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. యర్నగూడెం నుంచి నిడదవోలు వెళ్లడానికి కీలక మార్గం కావడంతో వాహనాలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. రద్దీ ప్రాంతంలో గుంత వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. దీనిపై ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ విజయ్‌ని సంప్రదించగా గుంత పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

ఆదమరిస్తే కాలువలోకే..!

ఉండ్రాజవరం, వడ్లూరు, తీపర్రు రహదారిలో కాకరపర్రు ప్రధాన కాలువపై నిర్మించిన వంతెన పడమర భాగంలో కోతకు గురైంది. వాహనదారులు వంతెన ఎక్కి, దిగేటప్పుడు ఏమాత్రం ఆదమరపుగా ఉన్నా కాలువలోకి బోల్తాపడే ప్రమాదం ఉంది. ఉండ్రాజవరం నుంచి రాజమహేంద్రవరం, నిడదవోలు, నర్సాపురం వైపు వెళ్లే వాహనాలతో రహదారి రద్దీగా ఉంటుంది. ఈ ప్రాంతంలో ఉద్యాన సాగు ఎక్కువగా ఉండటంతో అరటి, కొబ్బరి, పామాయిల్, కోకో, కోడిగుడ్లు తదితర లోడు లారీలు ప్రయాణిస్తుంటాయి. పరిశీలించి అభివృద్ధి పనులు చేయిస్తామని ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

ఉండ్రాజవరం విద్యార్థుల ప్రతిభ

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: తెలుగులో మాట్లాడడం, కథలు చెప్పటం, క్విజ్ తదితర పోటీల్లో ఉండ్రాజవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి బహుమతులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు పి.రామకృష్ణ తెలిపారు. తణుకులో శ్రీశ్రీసేవా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం బాలోత్సవం నిర్వహించారు. ఇందులో జి.ఇషిత కథలు చెప్పటంలో ప్రథమ, డి.సత్యవేణి, బి.శాంతి, డి.కుందనదేవిగౌరి క్విజ్ పోటీల్లో ద్వితీయ, ఎం.సత్యవేణి వ్యాసరచన, ఎం.నీలిమ తెలుగులో మాట్లాడడం, బి.హర్ష ఫ్యాన్సీ డ్రెస్, శాంతిప్రియ పద్యం భావం చెప్పటంలో ద్వితీయ స్థానాల్లో నిలిచి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందుకున్నారన్నారు.

జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

సోమేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా రవికుమార్

నిడదవోలు: స్థానిక సోమేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా కేదారిశెట్టి రవికుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా ఎ.హేమవతి, గంగుమళ్ల వెంకటపద్మావతి, ఏకా లక్ష్మి, జగన్మోహన్, ప్రసన్న లక్ష్మి, మధురబోయిన గణపతి, టి.శ్రీనివాస్, కె.ఉమాసత్యనారాయణలను నియమించారు. నూతన మండలి సభ్యులు ఈనెల 29న ప్రమాణస్వీకారం చేయనున్నారు.

డెమోక్రటిక్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా రాంబాబు

నిడదవోలు: గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నిడదవోలు డెమోక్రటిక్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా సీఐటీయూ నాయకుడు జువ్వల రాంబాబును బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలని పలువురు నాయకులు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ టి.దుర్గాప్రసాద్, జిల్లా అధ్యక్షుడు జీవన్‌సాగర్, ఎం.తాతారావు, గణపతి, మోను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి..

గోపాలపురం : వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వెంకటరమణ సూచించారు. గోపాలపురంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణంలో మండల పరిధిలోని ఆటో, లారీ డ్రైవర్లు, యజమానులకు శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన అనే అంశంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుపై వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, మండల పరిధిలోని ఆయా ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంవీఐ వెంకటరమణ

అతివిశ్వాసంతో అనర్థాలు

కొవ్వూరు పట్టణం : రహదారి భద్రత నిబంధనలు క్షేమదాయకమని.. అతివిశ్వాసంతో వాహనాలు నడిపితే అనర్థాలు తప్పవని కొవ్వూరు ఎంవీఐ కేవీ శివప్రసాద్ అన్నారు. రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా వాడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రయాణంలో కనిపించే చిహ్నాలు, వాటి అర్థాలను వివరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిస్థితులు, చట్టపరమైన చర్యలను వివరించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం.విష్ణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

ఉండ్రాజవరం : మండలంలోని వేలివెన్నులో కొలువైన పార్వతీ సమేత సోమేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని బుధవారం రాత్రి కనుల పండువుగా నిర్వహించారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, అధిక సంఖ్యలో భక్తులు కల్యాణోత్సవాన్ని తిలకించారు.

వేలివెన్నులో కల్యాణ క్రతువు

గౌరీపట్నంలో ..

దేవరపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని గౌరీపట్నంలో కొలువైన గౌరీ సమేత మహాలింగేశ్వరస్వామి వారి ఆలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం గణపతి హోమం, పుణ్యాహవచనం, తిశూలపూజ, రుద్రాభిషేకం, రుద్రహోమం, తిరువీధి ఉత్సవం, రాత్రికి శ్రీ గౌరీ సమేత మహాలింగేశ్వర, శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల దివ్య కల్యాణ మహోత్సవాలు నిర్వహించారు.. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు స్వామివార్లను దర్శించుకున్నారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణాన్ని తిలకించారు.

కల్యాణాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి, తదితరులు

పురస్కారాలతో నిడదవోలుకు గుర్తింపు

నిడదవోలు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏడుగురు మున్సిపల్ ఉద్యోగులకు జిల్లాస్థాయిలో పురస్కారాలు రావడం నిడదవోలు పట్టణానికే గుర్తింపు అన్ని ఛైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. పురస్కార గ్రహీతలు కమిషనర్ తోట కృష్ణవేణి, పట్టణ ప్రణాళికాధికారి ఎస్.సుప్రియ, జూనియర్ అసిస్టెంట్ ఎ.లక్ష్మీజి, డ్రాఫ్ట్స్‌మెన్ పి.గణేశ్వరరావు, మెప్మా సీఎంఎం ఎ.జ్యోతి, వార్డు ఎమినిటీ కార్యదర్శి ఎ.ప్రసాద్, వార్డు వెల్ఫేర్ కార్యదర్శి ఎస్.సుబ్బారావులను మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో బుధవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్లు వజీరుద్దీన్, బాలరాజు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి

చాగల్లు, న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.సుందరబాబు డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లోని ఉపాధి హామీ కార్మికులకు బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. చాగల్లులో ర్యాలీ నిర్వహించి, పాత చట్టాన్ని కొనసాగించాలని నినాదాలు చేశారు. దేశంలో 20 ఏళ్లుగా అమలవుతున్న చట్టాన్ని రద్దు చేసి కేంద్రం వీబీజీ రాంజీగా పేరు మార్పు చేసి పేద, బలహీన వర్గాలకు ఉపాధి హామీ గ్యారంటీని దూరం చేసిందని సుందరబాబు విమర్శించారు. ఇది కార్మికుల హక్కులు, గ్రామీణ ప్రజల జీవన భద్రత, రాజ్యాంగంపై నేరుగా చేసిన దాడిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గారపాటి సుబ్బారావు, కె.బుద్ధుడు, కార్మికులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఉపాధి హామీ కూలీలు, నాయకులు

బాలుడి అదృశ్యంపై కేసు

నల్లజర్ల: మండలంలోని పోతవరానికి చెందిన 14 ఏళ్ల కోన రోషి అనే బాలుడు అదృశ్యమయ్యాడు. మంగళవారం ఉదయం సైకిల్ వేసుకుని బయటకు వెళ్లి ఎంతకూ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసరాల్లో గాలించారు. ఆచూకీ లభించకపోవడంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయబాబు తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి స్వల్ప గాయాలు

దేవరపల్లి: అరటి పండ్ల లోడుతో వెళుతున్న వ్యాన్, కారు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో నలుగురికి స్వల్పగాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం గోపాలపురం నుంచి తుని అరటి పండ్ల లోడుతో వెళుతున్న వ్యాన్, రాజమహేంద్రవరం నుంచి గోపాలపురం వైపు వెళుతున్న కారు దేవరపల్లిలోని అవంతి కర్మాగారం వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. వ్యాన్‌లో డ్రైవర్‌తోపాటు ఐదుగురు కూలీలు, కారులో ఇద్దరు ఉండగా వీరిలో నలుగురికి స్వల్పగాయాలయ్యాయి. దేవరపల్లిలోని గురుప్రీత్ దాబా సమీపంలో రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టింది. ఈ రెండు ఘటనలపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై వి.సుబ్రహ్మణ్యం తెలిపారు.

ఆశ నిరాశల నడుమ మామిడి రైతులు

నిడదవోలు, న్యూస్‌టుడే: జిల్లాలో డెల్టా, మెట్ట ప్రాంతాల్లో మామిడి తోటలు సాగు చేస్తున్న రైతులు ఆశనిరాశల నడుమ కొట్టుమిట్టాడుతున్నారు. గోపాలపురం, రాజానగరం, దేవరపల్లి, చాగల్లు, నల్లజర్ల, రంగంపేట, గోకవరం, కోరుకొండ తదితర ప్రాంతాల్లో సుమారు 17 వేల హెక్టార్లలో మామిడి తోటలు సాగులో ఉన్నాయి. ప్రస్తుతం కొన్ని చెట్లు పిందె దశలో ఉండగా, మరికొన్ని పూత దశలో ఉన్నాయి. సహజంగా నవంబరు చివరి వారం నుంచి పూత రావడం మొదలవుతుంది. జనవరి నెల మొదలైనా ఇంకా చాలా చెట్లకు పూత రాలేదు. ప్రస్తుతం కురుస్తున్న మంచుతోపాటు పగటి, రాత్రి ఉష్ణోగ్రతల్లో వచ్చే వ్యత్యాసాల కారణంగా కూడా పూత రాలిపోయే అవకాశం ఉంది. ప్రస్తుతం గత కొద్ది రోజులుగా కురుస్తున్న మంచు కారణంగా మామిడి పూత మాడుతోందని రైతులు అంటున్నారు.

మాడిపోయిన మామిడి పూత

సాగులో ఉన్న రకాలు ఇవే..

జిల్లాలో ప్రధానంగా చెరకు రసాలు, బంగినపల్లి, నీలం, అంటుమామిడి, అల్లి పసంద్, కొబ్బరిబొండాలు తదితర రకాల తోటలు సాగులో ఉన్నాయి. ప్రస్తుతం కొన్ని చోట్ల పూత ఆశాజనకంగా ఉన్నప్పటికీ మంచు ఉద్ధృతి ఎక్కువగా ఉన్న రోజుల్లో పూత రాలుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఆ సమయంలో సస్య రక్షణ చర్యలు చేపట్టి కాపాడుకుంటున్నామని పలువురు రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది పూత కూడా కొంత ఆలస్యమైంది. ఇప్పటికే పంట పిందె దశలో ఉండాల్సి ఉండగా, ఇప్పుడే పూత వేస్తుంది. రైతులు పూతను కాపాడుకునేందుకు అధికారుల సూచనలతో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవన అధికారులు సూచిస్తున్నారు. తోటకు ఎక్కువగా తడులు పెట్టవద్దని, పూత రాలిపోకుండా పోటాష్‌నైట్రేట్‌ను లీటరు నీటిలో 5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. బోరాన్‌ను ఐదు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పూత కోసం చెట్టుకు 10 లీటర్ల నీటిలో 3ఎంఎల్ ప్లోనోఫిక్స్ మందును పిచికారి చేయాలి. పండుఈగ నివారణకు లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

●సీనియర్ సివిల్ జడ్జి శ్రీలక్ష్మి

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో అనేక అనర్థాలు చోటు చేసుకుంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి అన్నారు. బొమ్మూరులో బాల్యవివాహాల నివారణ, పోక్సో చట్టం, ఉచిత న్యాయ సహాయం, మధ్య వర్తిత్వం అంశాలపై బుధవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. పిల్లల అమాయకత్వాన్ని అవకాశంగా తీసుకుని కొంత మంది వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. న్యాయ పరమైన సలహాలు, సూచనలకు టోల్ ఫ్రీ నంబరు 15100ను సంప్రదించాలన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

మండపేట

•మండపేట • అనపర్తి

లాలా లజపత్‌రాయ్ జయంతి

జయంతి వేడుకల్లో విద్యార్థులు

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం వల్లూరు మండల పరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో లాలా లజపత్‌రాయ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి వెంకటశ్రీధర్ ఆధ్వర్యంలో లజపతిరాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు భీష్మ ఏకాదశి పూజలు

పూజలు చేస్తున్న భక్తులు

బిక్కవోలు: భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని సౌరయాగం నిర్వహిస్తున్న వేదిక వద్ద ప్రత్యేక పూజలు చేసేందుకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లుచేశారు. వివిధ పూజలు, అర్చనలతో పాటు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించనున్నారు. అనంతరం విష్ణు సహస్రనామ పారాయణం అర్ధరాత్రి వరకు కొనసాగుతుందని వెల్లడించారు. సౌర యాగం బుధవారానికి పదో రోజుకు చేరింది.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
మండపేట: 80085 74183 ద్వారపూడి: 98490 93850
అనపర్తి: 95333 66637 అంగర: 97044 16418
రాయవరం: 80085 74185

వ్యర్థాలు తొలగించారు..

సమస్య: మండపేట మండలం జడ్.మేడపాడు రజకవీధిలో రహదారి పక్కన వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయాయి. దుర్వాసనతో పాటు దోమలు విజృంభిస్తున్నాయి.
- గంటి నరసింహ, జడ్.మేడపాడు

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి పలివెల శ్రీరామ చంద్రమూర్తికి తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగించే పనులు చేయించారు.
- న్యూస్‌టుడే, ద్వారపూడి

మురుగు పారదేమి..?

సమస్య: కేపీరోడ్డులోని డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోతోంది.
- సూరిబాబు, మండపేట

సమాధానం: సమస్యను మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్తిరాజు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సిబ్బందిని పంపించి శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, మండపేట**

అర్హులకే పథకాలు చేరేలా..

ఫిబ్రవరి 2 నుంచి ఏకీకృత కుటుంబ సర్వే

సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న మేనేజరు శ్రీనివాస్

మండపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు చేరడంలో ఎన్నో అడ్డంకులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం నిఘా పెడుతున్నా పూర్తిస్థాయిలో చేరడం లేదు. ఎక్కడ లోపముందో సంతృప్తికర సమాధానం చెప్పేవారు లేకపోవడంతో పలువురు లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇకపై ఎవరూ పథకాలు అందడం లేదని ఇలా తిరగకుండా అధికారులు ఏకీకృత కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) చేపట్టనున్నారు. స్వర్ణవార్డు సచివాలయ మేనేజరు పర్యవేక్షణలో సచివాలయ కార్యదర్శుల ద్వారా వచ్చే ఫిబ్రవరి 2వ తేదీ నుంచి పారదర్శకంగా సర్వే కొనసాగుతుంది.

నమోదు చేసే వివరాలు..

సర్వేలో కుటుంబ పెద్ద పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, వయస్సు, ఆధార్, రేషన్‌కార్డుల వివరాలు, నివాస చిరునామా, వృత్తి, ఆదాయం, భూమి, విద్యార్హతల సర్టిఫికెట్లు, విద్యుత్ బిల్లు, ఇంటి పన్ను, కుళాయి పన్ను, ద్విచక్ర వాహనం, కారు ఉంటే రిజిస్ట్రేషన్ నంబరు, గ్యాస్ పుస్తకం, ఇల్లు, ఇతరత్రా ఆస్తుల వివరాలు, పింఛన్ పథకాలు, ఇతర సంక్షేమ పథకాల నుంచి లబ్ధి పొందితే వాటి పూర్తి వివరాలు సేకరిస్తారు.

ఇవీ ప్రయోజనాలు..

ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందడానికి అర్హత ఉన్నదీ లేనిదీ ఈ సర్వేలో సేకరించే వివరాల ద్వారా తెలుస్తుంది. కొత్త పథకాలు చేపట్టినపుడు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉండదు. కుటుంబానికి ఒకే గుర్తింపు ఉంటుంది. గ్రామస్థాయి లేదా పట్టణ స్థాయిలో అధికారుల వద్ద కచ్చితమైన డేటా అందుబాటులో ఉంటుంది.

సర్వే ఎందుకంటే..

నకిలీ, అర్హత లేని లబ్ధిదారులను తొలగించడంతో పాటు అర్హులైన కుటుంబాలకు పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటారు. కావాల్సిన పథకాల కోసం పదే పదే వివరాలు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. కుటుంబ డేటా ఆధారంగా అర్హతలను ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత పెరుగుతుంది. రాష్ట్రంలో ఎక్కడైనా స్థలం లేదా, ఆస్తులు, వాహనాలు కొనాలన్నా సర్వే చేయించుకున్నవారికి ప్రాముఖ్యత ఉంటుంది. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ప్రతి సంవత్సరం తీసుకునే లైఫ్ సర్టిఫికెట్ కావాలన్నా ఈ సర్వే పూర్తిచేస్తేనే వస్తుంది. సొంత ఇంట్లో ఉన్నా, అద్దె ఇంట్లో ఉన్నా సమీపంలోని సచివాలయంలో సంప్రదించి సర్వే పూర్తి చేసుకోవాలి.

నిర్దేశిత సమయంలో పూర్తిచేయాలి..

మండపేట పట్టణంలోని 30 వార్డుల పరిధిలో 14 వార్డు సచివాలయాల్లోని 94 మంది కార్యదర్శుల ద్వారా క్లస్టర్ల పరిధిలో సర్వే నిర్వహిస్తాం. ఒకే కుటుంబంలో సర్వేకి 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతుంది. అందరూ ఒకేసారి యాప్ ద్వారా సర్వే చేయడం వల్ల త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నాం.
- దంటు శ్రీనివాస్, స్వర్ణ వార్డు సచివాలయ మేనేజరు, మండపేట

ఆదాయ వ్యయాలపై చర్చ

మండపేట, న్యూస్‌టుడే: మండపేట మున్సిపల్ రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మాచిరాజు రవి బుధవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణిని మర్యాద పూర్వకంగా కలిశారు. పట్టణంలో రెవెన్యూ వసూళ్లు, దుకాణాల అద్దెలు, ఆదాయ, వ్యయాలపై కాసేపు చర్చలు చేశారు. అద్దెలు, పన్నులు నూరు శాతం వసూలుచేసేలా చర్యలు తీసుకోవాలని ఛైర్‌పర్సన్ ఆయనకు సూచించారు.

ఇసుక ర్యాంపుల ఏర్పాటుపై అవగాహన

సీతానగరం (కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మండలంలోని ఆయా ప్రాంతాల్లో ఇసుక ర్యాంపుల ఏర్పాటుపై బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ముగ్గళ్ల, ములకల్లంక, సీతానగరం గ్రామాల్లో నిర్వహించిన సభల్లో అవగాహన కల్పించారు. గ్రామస్థుల నుంచి ఫిర్యాదులు, ఇబ్బందులు స్వీకరించారు. పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా ర్యాంపుల నిర్వహణ గురించి వివరించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసరావు, వీఆర్వో నందీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● సీతానగరంలోని 9వ నంబరు చౌక దుకాణాన్ని ఆర్డీవో కృష్ణ నాయక్ తనిఖీ చేశారు.

జనార్దనస్వామి రథోత్సవానికి సిద్ధం

రథాన్ని అలంకరిస్తున్న సిబ్బంది

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత జనార్దనస్వామి రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రథాన్ని పుష్పాలతో ముస్తాబుచేశారు. అలంకరణ పనులు పూర్తిచేసి గణపతి పూజలతో సిద్ధం చేయనున్నారు. గురువారం తెల్లవారుజామున జనార్దన స్వామి కల్యాణం అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు రథోత్సవం నిర్వహించనున్నారు. కలువపువ్వు సెంటరులో రెండు రోజుల పాటు రథాన్ని నిలిపి ఈనెల 30వ తేదీ సాయంత్రం స్వామివారిని గరుడ వాహనంపై రథం వద్దకు తోడ్కొని వస్తారు. ఈ సందర్భంగా జరిగే తీర్థంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. రాత్రి 8 గంటలకు ద్రాక్షారామకు చెందిన కళాకారుడు రాంబాబు బృందం బుర్రకథ ఏర్పాటుచేశారు. ఉత్సవాల్లో మూడో రోజు, 31వ తేదీ ఉదయం 6 గంటలకు స్వామివారు తిరిగి రథంపై ఆలయానికి చేరుకుంటారు. ఆరోజు రాత్రి చోరోత్సవం, సోమవారం శ్రీపుష్పయాగం నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణ అధికారి కామేశ్వరరావు తెలిపారు.

కార్మికుల సమస్యలపై మంత్రికి వినతి

కడియం: చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని మంత్రి లోకేశ్‌కు రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సేవా సంఘం రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి కర్రా వీరభద్రరావు కోరారు. మురమండకి చెందిన ఆయన మంగళగిరిలో మంత్రిని బుధవారం కలిశారు.

కల్యాణానికి సిద్ధమైన లక్ష్మీనృసింహుడు

ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనృసింహస్వామి

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం పుట్టకొండ గ్రామంలోని పవిత్ర తుల్యభాగ నదీతీరంలోని శ్రీలక్ష్మీ నృసింహుని దివ్య కల్యాణోత్సవం గురువారం నిర్వహించనున్నారు. తెల్లవారుజామున భీష్మ ఏకాదశి ప్రభాతసేవ, నిత్య హోమం, సంప్రదాయార్చన, మధ్యాహ్నం రథోత్సవం, రాత్రి గరుడసేవ, పుష్పవాహన సేవ, సముద్ర మహర్షి సంవాతం, తెల్లవారుజామున స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీన ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానం, శ్రీపుష్పయాగంతో కల్యాణక్రతువు ముగుస్తుందని ఆలయ కార్యదర్శి వి. సత్యనారాయణ తెలిపారు.

ప్రసాదాల దేవుడిగా ప్రసిద్ధి..

ఈ దేవుడిని ప్రసాదాల దేవుడిగా కొలుస్తారు. నెలకు అయిదుసార్లు స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహిస్తారు. రోజూ ఉదయం చక్రపొంగలి, లేదా పులిహోర, దద్ధోజనం, సాయంత్రం శనగలు, దోసెలు నైవేద్యంగా సమర్పిస్తారు. దీనికోసం ప్రత్యేకంగా తహాళిస్వామిని (వంట స్వామి) నియమించారు. ఉగ్రరూపంలో ఇక్కడ కన్పించే లక్ష్మీనృసింహుడు భక్తవల్లభుడు. ఆయనను ప్రసన్నం చేసుకోవడానికే అయిదుసార్లు అభిషేకాలు నిర్వహిస్తామని అర్చకులు పి.ఎ.గోపాలాచార్యులు, వంశపారంపర్య ధర్మకర్త పి.ఎ. అనంతాచార్యులు తెలిపారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

30 నుంచి సత్తెమ్మ తీర్థం

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు జువ్వలదొడ్డిలోని సత్తెమ్మ అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలు ఈనెల 30 నుంచి ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు వేడుకను ఘనంగా నిర్వహించాలని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 30న ఉదయం పవిత్ర గోదావరి జలాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారి మూలవిరాట్‌ను అభిషేకిస్తామని వివరించారు. అనంతరం హరిద్ర జలాభిషేకం, మహిళలతో కుంకుమార్చనలు నిర్వహిస్తామని చెప్పారు. 31వ తేదీ రాత్రి 8 గంటలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో జాతర మహోత్సవం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఒకటో తేదీన అమ్మవారి తీర్థమహోత్సవం, అదే రోజు రాత్రి రాజనర్తకి నాటకం ప్రదర్శిస్తామని వెల్లడించారు.

పశు పోషకులకు దాణా పంపిణీ

దాణా పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

రాయవరం, న్యూస్‌టుడే: మండలంలోని చెల్లూరులో బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక కృష్ణమ్మ చెరువులో పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని సర్పంచి పాలిక రాఘవ ప్రారంభించారు. పశు వైద్యాధికారి పి.విజయ్ పర్యవేక్షణలో పశువులకు గర్భకోశ వ్యాధి, నట్టల నివారణకు టీకాలు వేశారు. పశు పోషకులకు ప్రభుత్వం సరఫరా చేసిన దాణా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ తెదేపా అధ్యక్షుడు చుండ్రు వీర్రాజు, మాజీ వైస్ ఎంపీపీ దేవు శ్రీను, వైద్య సిబ్బంది డి.సుధాకరరావు, పి.శ్రీనివాస్, ఎం.మురళీరెడ్డి హాజరయ్యారు.

జాతీయ రహదారిపై తనిఖీలు

వి.ఎల్.పురం: రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా జాతీయ రహదారుల్లో బ్లాక్‌స్పాట్లపై తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. కలవచర్ల జంక్షన్, జీఎస్ఎల్ మెడికల్ కళాశాల, గైట్ ఇంజినీరింగ్ కళాశాల జంక్షన్లు, ఏవీ అప్పారావు రోడ్డు, జేఎన్‌రోడ్డు, ఐటీసీ రోడ్డు జంక్షన్లలో బ్లాక్‌స్పాట్‌ల వద్ద సైన్‌బోర్డులు, రోడ్డు మార్కింగ్, సర్వీసురోడ్లు, హైవే లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు.

ముత్యాల కొబ్బరిబొండాలు

పెదపూడి: జి.మామిడాడలోని సూర్యనారాయణమూర్తి, పుట్టకొండ లక్ష్మీనృసింహస్వామివార్ల కల్యాణాలకు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాఖండాల కళాకారుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు ద్వారంపూడి యువరాజారెడ్డి బుధవారం ప్రత్యేకంగా కొబ్బరిబొండాలు సమర్పించారు. శంఖుచక్రాలు, తిరునామంతో తీర్చిదిద్దిన బొండాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సుమారు 16 ఏళ్లుగా స్వామివార్ల కల్యాణానికి అందిస్తున్నట్లు ఆయన వివరించారు. జి.మామిడాడ సూర్యనారాయణస్వామి ఆలయ అర్చకులు, పుట్టకొండ నృసింహస్వామి అర్చకులు పి.ఎ.గోపాలాచార్యులకు బుధవారం వీటిని అందించామన్నారు.

పంటకాలువ.. పూడికతో ఇలా

మండపేటలోని తాపేశ్వరం లాకుల సమీపం నుంచి శ్రీలక్ష్మినగర్ మీదుగా వెళ్లే పంటకాలువ పూర్తిగా పూడికతో నిండిపోయింది. కాలువంతా గుర్రపుడెక్క పేరుకుపోయింది. దీనివల్ల నీటి ప్రవాహం ఆగిపోయిందని రైతులు వాపోతున్నారు. వెంటనే పూడిక తొలగించి నీరు పారేలా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. ఈ విషయాన్ని జేఈఈ అజీజ్ వద్ద ప్రస్తావించగా ప్రతిపాదనలు పంపామని, ఆమోదం పొందిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, మండపేట**

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలి

పెదపూడి: రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయ శాఖ కాకినాడ ఏడీ దుర్గాలక్ష్మి అన్నారు. బుధవారం పెదపూడిలో చేపడుతున్న ఈపంట నమోదును ఆమె పరిశీలించారు. డివిజన్ పరిధిలో ఎక్కడా యూరియా కొరత లేదన్నారు. పంటలో యూరియా తక్కువ వాడితే పైరును తెగుళ్ల నుంచి సంరక్షించుకోవచ్చని వివరించారు. అనంతరం గ్రామంలో ఈపంట నమోదు తీరును పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏవో సత్యప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తాజుద్దీన్‌బాబా గంధోత్సవం

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండలం పసలపూడిలోని నాగూర్‌మీర్ దర్గా వద్ద హజరత్ తాజుద్దీన్‌బాబా గంధోత్సవాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దర్గా నిర్వాహకులు ఖాదర్‌వలీ ఆధ్వర్యంలో బిందెలతో గంధాన్ని గుర్రాలపై తరలిస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవ సమయంలో ఫకీర్లు ఆలపించిన ఖవ్వాలీ గానం భక్తులను ఆకట్టుకుంది. తొలుత ముస్లిం మతపెద్దలు, స్థానిక హిందువులు దర్గా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జవహర్‌కు దళిత నాయకుల వినతి

రంగంపేట: రాజమహేంద్రవరంలో ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్‌ను బుధవారం రంగంపేట మండల దళిత నాయకులు కలిశారు. దళితులకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందించినట్లు సంఘం నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, దూళ్ల అంబేడ్కర్ తెలిపారు.

బకాయిలు విడుదల చేయాలి

రంగంపేట: ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఎస్టీయూ ఆధ్వర్యంలో దశలవారీగా నిరసనలతో పోరాటం చేస్తామని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.సి.జాకబ్ తెలిపారు. ఈనెల 30న తహసీల్దారు కార్యాలయాల్లో వినతుల సమర్పణ, ఫిబ్రవరి 10న కలెక్టరేట్ల వద్ద నిరసనలు, 25న విజయవాడలో ఆందోళన చేయనున్నట్లు బుధవారం ఆయన రంగంపేటలో చెప్పారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి అన్నారు. బొమ్మూరులో బాల్యవివాహాల నివారణ, పోక్సో చట్టం, ఉచిత న్యాయ సహాయం, మధ్య వర్తిత్వం అంశాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ పిల్లల అమాయకత్వాన్ని అవకాశంగా తీసుకుని కొంత మంది వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. న్యాయ పరమైన సలహాలు, సూచనలకు టోల్ ఫ్రీ నంబరు 15100ను సంప్రదించాలన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ద్వారపూడి రైల్వేస్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి సమయంలో రైలు ఢీకొని సుమారు 40 సంవత్సరాల వ్యక్తి మృతిచెందినట్లు బుధవారం రాజమహేంద్రవరం జీఆర్పీ హెచ్‌సీ గంగరాజు తెలిపారు. మృతుడి ముఖం గుర్తుపట్టలేనంతగా ఛిద్రమైందని, గచ్చకాయ రంగు ప్యాంటు, తెల్లచొక్కా ధరించిన ఆ వ్యక్తి వివరాలు తెలిసినవారు ఫోన్ 9440779249 నంబర్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

నల్లూరులో అగ్ని ప్రమాదం

అంగర: కపిలేశ్వరపురం మండలం నల్లూరులో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానిక కొత్తవీధి సమీపంలో తారాజువ్వ పడి పాడి రైతు విత్తనాల వెంకటరమణకు చెందిన పశువుల పాక, రెండెకరాల గడ్డివాము కాలి బూడిదయ్యాయి. స్థానికుల సమాచారంతో మండపేట అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రూ.50 వేల వరకు నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక అధికారి పి.లోవరాజు తెలిపారు.

ఎంఈవోని సత్కరించిన ఎస్టీయూ సభ్యులు

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు ఎంఈవో సత్యనారాయణను బుధవారం ఎస్టీయూ శాఖ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు సన్మానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఎంఈవోగా ఆయన్ను ప్రభుత్వం ఎంపికచేసి పురస్కారం, ప్రశంసాపత్రం అందించిన నేపథ్యంలో మండల శాఖ సభ్యులు సత్కరించారు.

ఏడిద పాఠశాల వార్షికోత్సవం

బహుమతులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట మండలం ఏడిద జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని హెచ్ఎం చింతా జయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచి బూరిగ ఆశీర్వాదం, తెదేపా గ్రామ అధ్యక్షుడు పర్వతిన వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ గొడవర్తి సత్యనారాయణ, మేకా జేజిబాబు, విద్యా కమిటీ ఛైర్మన్ రాజేష్, గెడా శ్రీనివాస్ పాల్గొన్నారు.

పుష్కర నిధులతో శాశ్వత అభివృద్ధి పనులు

టి.నగర్, న్యూస్‌టుడే: రానున్న పుష్కరాల నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడుతున్నట్లు గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. బుధవారం కోటిపల్లి బస్టాండ్ వద్ద రూ 87.45 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ బాలుర వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ ఆశ్రయం పొందే బాలలకు కౌన్సిలింగ్, శిక్షణ ద్వారా మంచి అలవాట్లు అలవర్చుకోవచ్చన్నారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాలు, గంజాయి, నేరాల రహితంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గంజాయి విక్రయాలు, రవాణా అరికట్టగలుగుతున్నామన్నారు. రానున్న పుష్కరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కుంభమేళా తరహాలో నిర్వహించాలని నిర్ణయించారన్నారు. కేంద్రం కూడా నిధులు విడుదల చేస్తుందని పేర్కొన్నారు.

క్రీడా మైదానం అభివృద్ధికి రూ.లక్ష విరాళం

ధవళేశ్వరం: బొమ్మూరు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని క్రీడా మైదానం అభివృద్ధికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి రూ.లక్ష విరాళం ప్రిన్సిపాల్ మురళికి బుధవారం అందజేశారు.

పేదల వైద్యానికి భరోసా

- అనపర్తి ఏరియా ఆసుపత్రిలో రూ.1.25 కోట్లతో అత్యాధునిక ల్యాబ్
- ఏప్రిల్ నుంచి 134 రకాల పరీక్షలు ఉచితం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: పేదవారికి ఆధునిక వైద్యాన్ని కూటమి ప్రభుత్వం చేరువలోకి తెస్తోంది. కార్పొరేట్ తరహా వైద్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు చేరుస్తోంది. అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రూ.1.25 కోట్లతో ప్రజా ఆరోగ్య ల్యాబ్ ఏర్పాటు చేస్తోంది. యుద్ధప్రాతిపదికన చేపట్టిన పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

రోగ నిర్ధారణలో కీలకపాత్ర పోషించే చిన్నపాటి పరీక్షల కోసం రూ.వేలు వెచ్చించాల్సి వస్తున్న తరుణంలో కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో పీఎం అభిమ్ పథకం ద్వారా 13 ఏరియా ఆసుపత్రులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తోంది. ఇందులో అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కూడా ఉంది. దీన్ని మోడల్ హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారు.

ల్యాబ్‌తో ప్రయోజనమేంటీ..?

ఇది కేవలం సాధారణ రక్త పరీక్షల కేంద్రం మాత్రమే కాదు. వ్యాధుల మూలాలను గుర్తించే అత్యాధునిక పరిశోధనశాల. ఇందులో మొత్తం 134 పరీక్షలు ఉచితంగా చేయనున్నారు. సంక్రమిత వ్యాధులైన డెంగీ, మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలతో పాటు క్షయ, హెపటైటీస్ తదితర అంటువ్యాధులను గుర్తించేందుకు పరీక్షలు, జీవనశైలి వ్యాధులైన మధుమేహం, రక్తపోటు, కిడ్నీ, కాలేయ సంబంధిత రోగాల నిర్ధారణకు అవసరమైన పూర్తిస్థాయి బయోకెమిస్ట్రీ పరీక్షలు చేయనున్నారు. బ్యాక్టీరియా, వైరస్‌ల ఉనికిని కనిపెట్టే కల్చర్ పరీక్షలు, గర్భిణులకు అవసరమైన అన్ని రకాల స్క్రీనింగ్ పరీక్షలు చేయనున్నారు. అలాగే పశు సంవర్ధక శాఖ, నీటి నాణ్యత, అటవీ, పర్యావరణ శాఖల సమన్వయానికి ఈ ల్యాబ్ వేదిక కానుందని, తాగునీటి కలుషితాన్ని గుర్తించే పరీక్షలు కూడా నిర్వహించే అవకాశం ఉంది. ఇది కేవలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికే పరిమితం కాకుండా చుట్టుపక్కల అనేక గ్రామాలకు రెఫరల్ సెంటర్‌లా సేవలందిస్తుంది. అనపర్తి నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల పీహెచ్‌సీల నుంచి వచ్చే రోగులకు అవసరమయ్యే సేవలు అందిస్తారు.

అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సిద్ధమవుతున్న ల్యాబ్

వచ్చే మార్చి నాటికి పనులు పూర్తి..

ల్యాబ్ పనులు శరవేగంగా పూర్తిచేసి వచ్చే మార్చి నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తాం. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోని సర్వజన ఆసుపత్రి తరవాత అనపర్తి ఆసుపత్రి ఏరియా ఆస్పత్రి కీలకం కానుంది. ఇప్పటికే ఆసుపత్రిలోని 100 పడకల భవన నిర్మాణం చురుగ్గా సాగుతున్నాయి.
- డా.రామగురుడ్డి, సూపరింటెండెంట్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, అనపర్తి

మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం

రాజానగరం, న్యూస్‌టుడే: విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలైతే భవిష్యత్తు నాశనం అవుతుందని ఈగల్ టీమ్ సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై నరేష్ కుమార్ అన్నారు. రాజానగరం మండలం నరేంద్రపురం జడ్పీ హెచ్ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం మాదకద్రవ్యాలతో కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో వ్యామోహాలకు గురికాకుండా చదువుపైనే దృష్టి పెట్టాలన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

వైద్య విద్యార్థిని ఆత్మహత్య

ధార్వాడ, న్యూస్‌టుడే : ధార్వాడ డిమ్హాన్స్‌లో పీజీ విద్యార్థిని డాక్టర్ ప్రజ్ఞా పాలేగర్ (24) తన హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సెలవులకు ఊరికి వెళ్లి రెండు వారాల అనంతరం కళాశాలకు తిరిగి వచ్చింది. ఆమె తల్లిదండ్రులు శివమొగ్గ నుంచి వచ్చి మంగళవారం పలకరించి, ఆమెతోనే ఉంటామని చెప్పడంతో ఆమెతో కలిసి ఉంటున్న ప్రియ అనే విద్యార్థిని మరో గదిలో ఉన్నారు. వేకువజామునే ఆమె తల్లిదండ్రులు ఊరికి తిరిగి వెళ్లారు. ఆ తరువాతే ప్రజ్ఞ ఆత్మహత్య చేసుకుందని గుర్తించారు. ఆత్మహత్యకు కారణాలను గుర్తించవలసి ఉందని ఉపనగర ఠాణా పోలీసులు తెలిపారు.

రెప్పపాటులో పెనునిప్పు

మంటల్లో కాలిపోయిన స్లీపర్‌బస్సు

రహదారిపై దగ్ధమవుతున్న బస్సు

శివమొగ్గ, న్యూస్‌టుడే : శివమొగ్గ జిల్లా హొసనగర నుంచి బెంగళూరుకు వస్తున్న నాన్ ఏసీ స్లీపర్ బస్సులో మంగళవారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. డ్రైవరు, సిబ్బంది అప్రమత్తమై బస్సులోని 36 మంది ప్రయాణికులను కిందకు దించడంతో ప్రాణాపాయం తప్పింది. బస్సు దిగే హడావిడిలో గాయపడిన 12 మందికి శివమొగ్గ మెగ్గాన్ ఆసుపత్రిలో, మరో 24 మందిని రిప్పన్‌పేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. ప్రయాణికులకు ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యులు స్పష్టం చేశారు. హొసనగర దాటి సూడూరు గ్రామం వచ్చేసరికి బస్సులో మంటలు కనిపించాయి. ప్రయాణికులను కిందకు దించిన అనంతరం మంటల్ని ఆర్పేందుకు సిబ్బంది విఫల యత్నం చేశారు. రిప్పన్‌పేట నుంచి అగ్నిమాపకదళ సిబ్బంది రెండు వాహనాలతో వచ్చేసరికి బస్సు పూర్తిగా కాలిపోయింది. రిప్పన్‌పేట ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గోడలకు చెవులు.. రాజకీయ చురకలు

సభాపర్వంలో రోజంతా 'ఫోన్ ట్యాపింగ్' వివాదం

సర్కారును దిగువసభలో నిలదీస్తున్న విపక్షనేత అశోక్

ఈనాడు, బెంగళూరు : ప్రత్యేక సమావేశాలు దాదాపు ముగింపు దశకు వచ్చినా అసలైన చర్చలకు సభ సిద్ధం కాలేదు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై చర్చ, విపక్షాలు లేవనెత్తిన అబ్కారి అక్రమాల వ్యవహారాలపై ఇప్పటి వరకు ఎవరూ నోరుమెదిపే అవకాశం దక్కలేదు. సభాపర్వం.. బుధవారం ముగిసే నాటికి అరకొర ప్రశ్నోత్తరాలు, కాలింగ్ అటెన్షన్ కార్యకలాపాలు, మధ్యలో గవర్నర్ ప్రసంగంపై వాగ్వాదాలకు మాత్రమే సభా సమయం హరించుకుపోయింది. ప్రకటించిన సమయానికి దాదాపు గంటన్నర ఆలస్యంగా ప్రారంభమై.. వచ్చి రాగానే గవర్నర్ ప్రసంగంపై చర్చ మొదలై ఆ తర్వాత అంతరాయాలతో ముగిసిపోయిన తీరుకు.. బుధవారం ఫోన్ ట్యాపింగ్ కాస్త తోడై సభ గందరగోళంగా మారింది. ఇప్పటికే గవర్నర్ ప్రసంగంపై ఓసారి రూలింగ్ ఇచ్చిన స్పీకర్ బుధవారం మరోసారి రూలింగ్ ఇవ్వాల్సి వచ్చింది.

హోంశాఖ మౌనమేల?

విధానసభలో మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్ని చదవకుండా గవర్నర్ రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించారు. ఆయన ఏదో ఒత్తిడిలో ఉన్నారు. చివరకు జాతీయ గీతాన్ని పట్టించుకోకుండా వడివడిగా సభ నుంచి బయటకు వెళ్లారని.. అధికార పక్షం ఆరోపించింది. గత వారం రోజులుగా సభలో ఇదే విషయంపై చర్చిస్తున్నా లోకభవన్ నుంచి ఎలాంటి స్పందన రాలేదని శాసనసభ వ్యవహారాల మంత్రి హెచ్.కె.పాటిల్ బుధవారం అన్నారు. బుధవారం సభలో సంతాప తీర్మానం తర్వాత విపక్షనేత ఆర్.అశోక్‌తో పాటు సీనియర్లు సురేశ్ కుమార్, సునీల్ కుమార్ తదితరులు గవర్నర్‌ను పదేపదే అవమానించటం సరికాదని సూచించారు. ఆయన ఏదో ఒత్తిడికి లోనైనట్లు, సభను నుంచి పారిపోయినట్లు సభా ముఖంగా ఆరోపించటం ఏమిటని ప్రశ్నించారు. ఆయనకు కేంద్రం నుంచి ఒత్తిడి వచ్చినట్లు చేస్తున్న ఆరోపణలకు రుజువులేమిటని ప్రశ్నించారు.

మీరు గవర్నర్ స్థాయి వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేస్తున్నారా? అని నిలదీశారు. గతంలో హెచ్.ఆర్.భరద్వాజ్‌కు మీ నుంచి ఒత్తిడి రావటంతోనే ప్రసంగం చేయకుండా వెళ్లారా? అంటూ ప్రశ్నించారు. ఈ సమయంలో హెచ్‌కే పాటిల్ బదులిస్తూ మేము రుజువులు చూపించాల్సిన అవసరం లేదు. గవర్నర్ ఒత్తిడిలో ఉన్నట్లు స్పష్టమైనట్లు మేము ఆరోపిస్తున్నాం. ఈ ఆరోపణలను ఖండించేలా కేంద్ర హోంమంత్రి కానీ, లోకభవన్ కానీ ఎందుకు వివరణ ఇవ్వలేదన్నారు. వీరే మా ఆరోపణలు ఖండించాల్సి ఉందన్నారు.

ఆవేశంగా ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

ఫోన్ల ట్యాప్ ఒట్టిదే

చర్చలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కలగజేసుకుని మా ప్రభుత్వం ఎవరి ఫోన్లూ ట్యాప్ చేయలేదని వివరణ ఇచ్చారు. పైగా మా మంత్రులు, సభ్యులెవరూ గవర్నర్‌కు అడ్డుగా వెళ్లి ఆయనను అవమానించేలా ప్రవర్తించలేదన్నారు. ప్రసంగాన్ని త్వరగా ముగించి వెళ్తుండగా నేనే మా మంత్రులను వెళ్లి గవర్నర్‌ను గౌరవంగా పంపాలని సూచించానని విపక్షాల ఆరోపణలకు బదులిచ్చారు. జాతీయగీతం పూర్తి కాకుండానే వెళ్లటం సరికాదన్నారు. గతంలో గవర్నర్ భరద్వాజ్ అప్పటి భాజపా ప్రభుత్వం గనుల అక్రమాలతో నిండా మునిగిపోగా ఆ ప్రభుత్వం గురించి మాట్లాడకూడదనే భావించారన్నారు. తాను అప్పటికే బళ్లారికి పాదయాత్ర చేసి ఉండగా ప్రభుత్వ అవినీతిని గవర్నర్ గుర్తించారన్నారు. ఈ సమయంలో గాలి జనార్దనరెడ్డి జోక్యం చేసుకుని మీరు పాదయాత్ర చేసింది 2010లో ఆ సమయంలో ఆరోపణలు ఎదుర్కొన్న సంతోశ్ లాడ్ ప్రస్తుతం మీ ప్రభుత్వంలో మంత్రిగా ఉండటం సిగ్గు చేటని ఆరోపించారు. ఈ సమయంలో కాసేపు సభ వాయిదా పడింది. తర్వాత మొదలైన సభలో మంత్రి ప్రియాంక్ ఖర్గే మాట్లాడుతూ గవర్నర్‌కు సభకు వచ్చే ముందుగానే కార్యక్రమ నియమావళి గురించి సమాచారం ఇచ్చామన్నారు. ఆయనలాంటి అనుభవజ్ఞులకు ఎప్పుడు జాతీయ గీతం అవుతుందో కూడా తెలియకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. ఆయనకు 'కేశవ కృప' (ఆర్ఎస్ఎస్ కార్యాలయం) నుంచి ఫోను రాకుండా ఉంటుందా అని మరోసారి ఆరోపించారు. ఈ సమయంలోనూ సభలో గందరగోళం నెలకొంది. చివరకు స్పీకర్ యు.టి.ఖాదర్ ఇకపై గవర్నర్ ప్రసంగంపై చర్చించకుండా కేవలం రాజ్యాంగ నిబంధనల గురించే మాట్లాడాలని రెండోసారి రూలింగ్ ఇచ్చారు.

అజిత్‌పవార్‌కు సభ నివాళి

ఈనాడు, బెంగళూరు : విమాన ప్రమాదంలో ప్రాణాలొదిన మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్‌కు విధానసభ ఘనంగా నివాళి అర్పించింది. స్పీకర్ యు.టి.ఖాదర్ బుధవారం సభ ప్రారంభం కాగానే అజిత్ పవార్ మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై మంత్రి హెచ్‌కే పాటిల్ మాట్లాడుతూ అజిత్ పవార్ కర్ణాటక సమస్యలపై సానుకూలంగా స్పందించే నేతగా వివరించారు. తాను మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సమయంలో ఆయనతో సన్నిహితంగా ఉండే అవకాశం లభించిందన్నారు. ఆయన ముక్కుసూటి తనం, ఇచ్చిన మాట నెరవేర్చే తత్వం వల్లనే రాజకీయంగా ఉన్నత స్థానాలకు వెళ్లారన్నారు. దూద్‌సాగర్ పథకం నుంచి పలు జలాశయాల ప్రాజెక్టులు, చక్కెర కర్మాగారాల విషయంలోనూ ఆయన పొరుగు రాష్ట్రం పట్ల నిబద్ధత చూపారన్నారు. విపక్ష నేత ఆర్.అశోక్, రాష్ట్ర మహిళాశిశు సంక్షేమ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ తదితరులు అజిత్ పవార్ రాజకీయ వ్యూహాలు, ఆయన వ్యక్తిత్వం గురించి స్మరించుకున్నారు. అనంతరం సభ నిమిషం పాటు పవార్‌కు నివాళి అర్పించింది.

విధానసభ వీక్షణకు విచ్చేసిన విద్యార్థులూ అజిత్‌పవార్‌కు సంతాపం ప్రకటించారిలా..

'కావేరి' సమస్యకు పరిష్కారం

ఈనాడు, బెంగళూరు : అక్రమ సక్రమ, ఖాతాల బదిలీ కోసం రూపొందించిన 'కావేరి' 2.0 సాఫ్ట్‌వేర్‌కు సాంకేతిక సమస్యలున్నట్లు గ్రామీణ, పంచాయతీ రాజ్ మంత్రి ప్రియాంక్ ఖర్గే అంగీకరించారు. కొత్త సాఫ్ట్‌వేర్ తయారు కాగానే కొన్ని సమస్యలు సహజమే. ఈ సాఫ్ట్‌వేర్ నిర్వహణ బాధ్యత జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ)కి ఇవ్వగా ఇంకా కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాయన్నారు. మరో రెండు వారాల్లో ఈ సాఫ్ట్‌వేర్ సమస్యలు తొలగి ఖాతాల బదిలీ ప్రక్రియ వేగంగా పూర్తి చేసే వీలుందన్నారు. పాత విధానాన్ని మరోసారి వినియోగించే వీలు లేదని ఓ ప్రశ్నకు బదులిచ్చారు.

మరిన్ని అంశాలు

- మధ్యాహ్న భోజనానికి నాసిరకం బియ్యం, పప్పుతో ఆహారాన్ని తయారు చేస్తున్నారన్న సభ్యుల ఆరోపణలకు మంత్రి మధు బంగారప్ప బదులిస్తూ ఇకపై పాఠశాలల ఎస్‌డీఎంల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పర్యవేక్షించి ఆహార నాణ్యతను పరీక్షించే వెసులుబాటు కల్పిస్తామన్నారు. స్థానికంగానే ఈ ఆహార నాణ్యతను గుర్తించి సమాచారం ఇవ్వాలన్నారు.
- పిల్లలు, బాలికలపై లైంగిక దౌర్జన్యాలను అరికట్టేందుకు అక్కదళాన్ని ఏర్పాటు చేయగా ఇకపై 181, 112 సహాయవాణి ద్వారా ఫిర్యాదులను గంటల వ్యవధిలోనే పరిష్కరిస్తామని మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్, తుళుకు రెండో భాష హోదాను కల్పించాలని అశోక్‌రై చేసిన ప్రతిపాదనకు మంత్రి శివరాజ్ తంగడిగె హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్ మాదిరి ప్రాంతీయ భాషకు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

మలప్రభ నదిలోకి దూకి ప్రేమికుల బలవన్మరణం

బెళగావి, న్యూస్‌టుడే : కలిసి జీవించలేకపోతున్నామన్న బాధ తీవ్రమై జగదీశ్ యల్లప్ప కవళేకర (27), గంగమ్మ త్యాపి (25) అనే ప్రేమికులు మలప్రభ నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. రామదుర్గ తాలూకా మల్లాపుర గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న వీరి మృతదేహాలు బుధవారం నది ఒడ్డుకు కొట్టుకు వచ్చాయి. వీరిద్దరి ప్రేమను ఇరువైపులా కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. ఏడాది కిందట జగదీశ్‌కు మరో యువతితో వివాహం చేయించారు. అప్పటి నుంచి వారి పరిస్థితి మరింత వేదనగా మారినట్లు చెబుతున్నారు. మల్లాపుర వద్ద బ్రిడ్జ్ కమ్ బ్యారేజ్ పైనుంచి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. రామదుర్గ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఊపిరి తీసిన 'రుణ'పీడ

హాసన, న్యూస్‌టుడే : తాను తీసుకున్న రుణానికి వడ్డీపై వడ్డీ చెల్లించకలేకపోతున్నానని సెల్ఫీ వీడియో తీసుకుని కృష్ణప్ప (47) అనే వ్యక్తి విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. నెలమంగలకు చెందిన బాధితుడు హాసన శివార్లలోని దొడ్డపుర వద్ద విషం తాగి పడిపోయాడు. ఆ వీడియోను తన భార్య కాంచనకు పంపించాడు. ఆమె ఆ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లింది. బాధితుడ్ని చికిత్స కోసం బుధవారం ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు. రమేశ్, మంజు అనే వ్యక్తుల వద్ద తాను రూ.లక్ష రుణాన్ని తీసుకున్నానని, హామీగా ఉంచిన ఒక ఖాళీ చెక్కుపై రూ.40 లక్షలు రాసుకుని నన్ను వేధిస్తున్నారని సెల్ఫీ వీడియోలో కృష్ణప్ప ఆరోపించారు. హాసన గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అన్న మరణంతో.. సోదరుడి విషాదాంతం

కలబురగి, న్యూస్‌టుడే : అఫ్జలపుర తాలూకా బడదాళ గ్రామంలో బసవంతరాయ (81) అనే పెద్దాయన వయో సహజమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ గత సోమవారం కన్నుమూశారు. తన అన్న మరణాన్ని భరించలేక ఆయన సోదరుడు శివరాయ (79) వెంటనే మంచం పట్టారు. బసవంతరాయ భౌతికకాయానికి మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో పాల్గొని వచ్చి గదిలో నిద్రపోయిన శివరాయకు అదే చిరనిద్ర అయింది. శివరాయ భౌతికకాయానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆస్తుల కోసం బంధాలను తెంచుకుంటున్న అన్నదమ్ములు ఉన్న ఈ కాలంలో అన్నపై ప్రేమతో ఆయన దూరమయ్యారన్న వ్యధతో సోదరుడు మరణించాడని స్థానికులు చెప్పుకున్నారు.

మంకీఫీవర్‌తో యువకుడి మృతి

శివమొగ్గ, న్యూస్‌టుడే : మంకీ ఫీవర్‌గా వ్యవహరించే క్యాసనూరు ఫారెస్ట్ డిసీజ్ బారిన పడి తీర్థహళ్లి తాలూకా కటెగారు గ్రామానికి చెందిన ఓ యువకుడు (29) మరణించాడు. జనవరి 21న జ్వరం రావడంతో తీర్థహళ్లిలోని జయచామరాజేంద్ర ఆసుపత్రిలో చికిత్సకు చేర్పించారు. జ్వరం నియంత్రణకు రాకపోవడంతో మెరుగైన చికిత్స కోసం మణిపాల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించాడు. గ్రామంలో మంకీ ఫీవర్ బాధితులను గుర్తించేందుకు ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

అన్నదాతల ఉద్యమ పథం

ఆందోళనలో పాల్గొన్న రైతు సంఘ ప్రముఖులు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : భూసంస్కరణల చట్టం- 2020 సవరణను రద్దు చేయాలని కోరుతూ కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం, హసిరుసేన కార్యకర్తలు స్వాతంత్ర్య ఉద్యానవనంలో బుధవారం ధర్నాకు దిగారు. చట్టంలో సవరణతో రైతులకు అన్యాయం జరుగుతోందని ఆందోళనకు నేతృత్వం వహించిన రైతు నాయకుడు కోడిహళ్లి చంద్రశేఖర్ ఆరోపించారు. కృష్ణ, కావేరి, మహదాయి పరీవాహక ప్రదేశాల్లో జరుగుతున్న ప్రాజెక్టు పనులకు కేంద్రం నుంచి అనుమతి తీసుకోవడం, పాడైన క్రస్ట్ గేట్లను సరి చేయడం, కుసుమ పథకం కింద సౌర విద్యుత్తు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

కార్పొరేషన్ల అధ్యక్షుల కొనసాగింపు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : వివిధ కార్పొరేషన్లు, మండళ్ల అధ్యక్షుల రెండేళ్ల పాలన అవధి సోమవారంతో ముగిసింది. తదుపరి ఆదేశాల వరకు వారే అధ్యక్షులుగా కొనసాగుతారని సర్కారు ప్రకటించింది. ఎస్ఆర్ శ్రీనివాస్ (కేఎస్ఆర్టీసీ), ఎన్ఏ హ్యారిస్ (బీడీఏ), కేఎం శివలింగేగౌడ (కర్ణాటక గృహ మండలి), అప్పాజి సీఎస్ నాడగౌడ (కర్ణాటక సబ్బులు, డిటర్జెంట్ లిమిటెడ్), బీకే సంగమేశ్వర్ (ల్యాండ్ ఆర్మీ), అబ్బయ్య ప్రసాద్ (కర్ణాటక మురికివాడల అభివృద్ధి మండలి), బసవనగౌడ దద్దల్ (షెడ్యూల్డు తెగల అభివృద్ధి మండలి), ఎం.రూపకళ (హస్తకళల అభివృద్ధి మండలి), శరత్ కుమార్ బచ్చేగౌడ (కియోనిక్స్) తదితరులు పదవుల్లో కొనసాగుతారు.

పొగచూరిన చదువులు

రూ.4 కోట్ల మాదక ద్రవ్యాలతో పది మంది యువకుల అరెస్టు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : మాదక ద్రవ్యాల విక్రయం, సరఫరాలో మునిగి తేలుతున్న ఇద్దరు ఇంజినీర్లు, న్యాయశాస్త్రం అభ్యసిస్తున్న విద్యార్థి, బౌన్సర్లతో కలిపి పది మందిని అమృతహళ్లి ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.36 వేల నగదు, 3 కిలోల హైడ్రో గంజాయి, 50 గ్రాముల ఎండీఎంఏ, 500 గ్రాముల చరస్, 500 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్, 10 కిలోల గంజాయి, రెండు కార్లు, 14 చరవాణులను జప్తు చేసుకున్నారు. వీటి విలువను రూ.4 కోట్లుగా అంచనా వేశామని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. కోగిలు లేఅవుట్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ విద్యార్థి కుశాల్ గౌడ (23), రాజానుకుంటెకు చెందిన న్యాయ విద్యార్థి శశాంక్ (28), మరళవాడి బౌన్సర్ సాగర్, దొడ్డ కమ్మనహళ్లికి చెందిన క్యాబ్ డ్రైవరు విల్సన్ (48), అక్షయ నగర నివాసి ఆశిర్ అలి (36), రియాజ్ (38), బేగూరు నివాసి జాద్ (34), ఎలక్ట్రానిక్ సిటీ నివాసి శిహాబ్ కేపీ (30), దొడ్డ గమ్మనహళ్లి నివాసి అబ్దుల్ నాసిర్ (28), దేవరాజ అరసు నగరకు చెందిన టెకీ డి అభినవ్ (21) అనే యువకులను నిందితులుగా గుర్తించారు. వీరిలో ఒకడు దిల్లీ, ఏడుగురు కేరళకు చెందిన వారు కాగా, ఇద్దరు బెంగళూరు నివాసులు. జక్కూరు రైల్వే ట్రాక్ వద్ద మాదక ద్రవ్యాన్ని విక్రయించే ప్రయత్నంలో నలుగురిని మొదట అరెస్టు చేశారు. విచారణ అనంతరం మరో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నైజీరియన్ల నుంచి మాదక ద్రవ్యాలను కొనుగోలు చేసి, స్థానికంగా వీరు విక్రయిస్తున్నారని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. ఈశాన్య విభాగం డీసీపీ జీకే మిథున్, అమృతహళ్లి ఠాణా ఇన్‌స్పెక్టర్ ఎం అంబరీశ్ నేతృత్వంలో సిబ్బంది కార్యాచరణ నిర్వహించి నిందితులను పట్టుకున్నారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసు బృందాన్ని సీమంత్ కుమార్ సింగ్ అభినందించారు.

స్వాధీనం చేసుకున్న మాదక ద్రవ్యాలను పరిశీలిస్తున్న కొత్వాలు

అనుమానంతో దాడులు

మైసూరు : రాచనగరిలోని హెబ్బాళు పారిశ్రామికవాడలో మాదక ద్రవ్యాలను తయారు చేస్తున్నారన్న అనుమానంతో ఒక పరిశ్రమపై దాడులు చేశారు. 'టుక్ టుక్ హౌస్‌హోల్డ్ కెమికల్స్ ప్రొడక్షన్ సొల్యూషన్' పరిశ్రమపై సీసీబీ, మాదక ద్రవ్యాల నియంత్రణ దళం సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు. డిటర్జెంట్, సోడా, ఉప్పు, ఫినాయిల్ తయారీకి ఉపయోగపడే ముడి సరకులు మాత్రమే లభించాయని నగర పోలీసు కమిషనర్ సీమా లాట్కర్ స్పష్టం చేశారు. ఇది 'ఫాలో అప్ కేసు' అని ఆమె తెలిపారు.

శివుడి సంబరం

బెంగళూరు దక్షిణ జిల్లా కనకపురలో బుధవారం ప్రారంభమైన 'కనకోత్సవం' వివిధ ప్రదర్శనలకు వేదికగా మారింది. గాజు గదులతో ఏర్పాటు చేసిన మత్స్య మేళాను ఆసక్తిగా వీక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు. కనకపుర ఆయన సొంత నియోజకవర్గం కావడం ప్రస్తావనార్హం.

- న్యూస్‌టుడే, రామనగర

వెండితెర వెలుగులకు వేళాయె!

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలు గురువారం విధానసౌధ ముంగిట ప్రారంభం కానున్నాయి. వరుసగా 17వ ఏడాది నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు ఫిబ్రవరి 6 వరకు కొనసాగనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విధానసౌధ మెట్ల వద్ద భారీ వేదిక నిర్మాణ పనులను సిబ్బంది చకచకా పూర్తి చేస్తున్నారు. కన్నడ కంఠీరవ డాక్టర్ రాజ్‌కుమార్ అభినయించిన ఐదు ఉత్తమ చిత్రాలు, పోలెండ్ దర్శకుడు ఆంద్రె వాజ్దా దర్శకత్వం వహించిన ఏడు పోలిష్ చిత్రాలు, నెదర్లాండ్స్ దేశం నుంచి వచ్చిన 'పోర్ట్ బ్యాగేజ్'తో పాటు 65 దేశాల నుంచి వచ్చిన 225 చిత్రాలను రాజాజీనగర సినీపోలిస్, బనశంకరిలోని సుచిత్ర ఫిలిం సొసైటీ, కర్ణాటక చలనచిత్ర కళాకారుల సంఘం ఆవరణలోని థియేటర్‌లో ఈ చిత్రాలను ప్రదర్శిస్తామని సమాచార శాఖ అధికారులు తెలిపారు.

విధానసౌధ ముంగిట వేదిక నిర్మాణ పనులు

చారిత్రక లక్కుండి గుహలో బంగారం?

గదగ, న్యూస్‌టుడే : లక్కుండి సమీపంలోని కణవిహొసూరులో ఒక గుహను గుర్తించారు. బ్రిటిష్ పాలనలో ఈ గుహలో బంగారం ఖనిజాన్ని తవ్వేవారని చెప్పుకొనేవారు. ప్రస్తుతం ఈ గుహ చుట్టుపక్కల పెద్ద చెట్లు, కంపలు పెరిగి, అక్కడకు వెళ్లేందుకు మార్గమే లేకుండా పోయింది. లక్కుండి గ్రామం నుంచి కి.మీ. దూరంలో ఉన్న ఈ గుహలోనూ అధ్యయనం చేస్తే బంగారు నిక్షేపాలు లభిస్తాయని పురావస్తు శాఖ అధికారులు అంచనాకు వచ్చారు. ఇప్పటికే లక్కుండిలో పురావస్తు, రెవెన్యూ అధికారులు తవ్వకాలు కొనసాగిస్తుండటం ప్రస్తావనార్హం.



శ్రీలంక బృందం రాక

ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో శ్రీలంక పార్లమెంట్ సభ్యులు నమల్ రాజపక్సే, గీతానాథ్ కాసిలింగమ్ బుధవారం బుధవారం బెంగళూరులో చర్చలు జరిపారు. సీఎం అధికార నివాసం 'కావేరి'లో వారిద్దరినీ సత్కరించి, కర్ణాటక ప్రభుత్వస్వామ్య సంస్థల ఉత్పత్తులను వారికి అందించారు. వారిది స్నేహపూర్వక భేటీ అని సీఎం కార్యాలయ అధికారులు తెలిపారు. **(న్యూస్‌టుడే, సదాశివనగర)**

ఇంటిని కొల్లగొట్టిన నేపాలీ దంపతుల జాడేదీ?

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : యమలూరులోని శివకుమార్ అనే బిల్డర్ నివాసంలో దొంగతనానికి పాల్పడి పరారైన నేపాలీ దంపతుల కోసం మారతహళ్లి ఠాణా పోలీసులు గాలింపు చేపట్టారు. నిందితుల కోసం మూడు పోలీసు బృందాలను రంగంలోకి దించారు. శివకుమార్ నివాసంలో 20 రోజుల కిందటే నేపాల్‌కు చెందిన దినేశ్, కమల అనే వారు పనిలో చేరారు. గత ఆదివారం తన కుటుంబ సభ్యులతో శివకుమార్ బయటకు వెళ్లిన సమయంలో వీరు రూ.18 కోట్ల విలువైన సొత్తును దోచుకుని పరారయ్యారని బుధవారం పోలీసులకు ఫిర్యాదు అందింది. రూ.11.5 లక్షల నగదు, ఐదు కిలోల వెండి వస్తువులు, 11 కిలోల బంగారు, వజ్రాభరణాలను వీరు దొంగిలించారు. బాధితుని ఫిర్యాదుతో నిందితుల కోసం గాలింపు చేపట్టామని పోలీసులు తెలిపారు.

బీదర్ చుట్టుపక్కల భూకంప భయం

బీదర్, న్యూస్‌టుడే : బీదర్ సమీపంలోని హుచకనహళ్లి, సీరకటహళ్లి గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం 1.30కి భూమి స్వల్పంగా కంపించింది. ఈ గ్రామాలకు వాయువ్యంగా ఒక కి.మీ. దూరంలో కంపన కేంద్రం ఉందని గుర్తించారు. భూమి కంపించేందుకు ముందుగా తమకు కొన్ని శబ్దాలు వినిపించాయని గ్రామస్థులు తెలిపారు. బీదర్ తహసీల్దారు, రెవెన్యూ శాఖ అధికారులు ఆ గ్రామాలకు వెళ్లి స్థానికులకు ధైర్యం చెప్పారు.

కార్మికనేత సుబ్బారావు కన్నుమూత

అనంత సుబ్బారావు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : సీనియరు కార్మిక నాయకుడు హెచ్‌వీ అనంత సుబ్బారావు గుండెపోటుతో బుధవారం కన్నుమూశారు. ఆర్టీసీ కార్మికులు గురువారం నిర్వహించనున్న ధర్నా, నిరసన ప్రదర్శనల్లో పాల్గొంటానని వారికి ఆయన ఇప్పటికే హామీ ఇచ్చారు. హఠాత్తుగా ఆయన కన్నుమూశారని కేఎస్ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది సమాఖ్య ప్రకటించింది. సమాఖ్యకు ఆయన అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. అనంతసుబ్బారావు మృతితో తమ 'బెంగళూరు చలో' కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నామని సమాఖ్య ప్రతినిధులు తెలిపారు. నేడు అంత్యక్రియలు నిర్వహిస్తామని ప్రకటించారు.

గుత్తేదార్లకు భారీ బకాయి

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : గత మూడేళ్లలో ప్రభుత్వం తమకు రూ.36 వేల కోట్ల బకాయి పడిందని గుత్తేదారుల సంఘం ఆరోపించింది. సంఘం అధ్యక్షుడు ఆర్.మంజునాథ్ నేతృత్వంలోని సభ్యులు బుధవారం సమావేశమయ్యారు. తమకు బకాయిలు విడుదల చేయకపోతే కొత్తగా పనులు చేపట్టడం సాధ్యం కాదని, ఇప్పుడు చేస్తున్న పనులను కూడా నిలిపి వేస్తామని మంజునాథ్ హెచ్చరించారు.

సముద్ర పయనంలో నిబంధనలు గాలికి

ఉడుపి, న్యూస్‌టుడే : కోడిబెంగ్రె సమీపాన బోటు బోల్తా కొట్టి ఇటీవల ముగ్గురు పర్యాటకులు మరణించారు. ప్రతి ఒక్కరూ లైఫ్ జాకెట్లు ధరించాలని జిల్లాధికారి ఆదేశించినా, ఆ నిబంధనను మంత్రులు, ఉన్నతాధికారులే ఉల్లంఘిస్తున్నారని ఇటీవల వెలుగులోకి వచ్చిన వీడియోలు తేటతెల్లం చేస్తున్నాయి. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆచరించేందుకు సెయింట్ మేరీస్ ద్వీపానికి వెళుతున్న సమయంలో బోటులో మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్‌తో పాటు పలువురు లైఫ్ జాకెట్లు ధరించలేదని గుర్తించారు. దీనిపై వైరల్‌గా మారిన వీడియోను వీక్షించిన నెటిజన్లు అధికారులు, మంత్రి తీరును తప్పుపట్టారు. ఆమె ఓ దీవిలో పతాకావిష్కరణకు హంగామాగా, ఎలాంటి భద్రత లేకుండా ప్రయాణం చేయడాన్ని ఎత్తిచూపుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

మెట్రోలో ప్రయాణించిన అమాత్యుడు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : బెంగళూరు వాహన రద్దీలో ప్రయాణం కన్నా మెట్రోలో ప్రయాణం సౌకర్యంగా ఉందని వైద్య విద్య మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్‌పాటిల్ పేర్కొన్నారు. విధానసౌధ నుంచి బొమ్మసంద్ర వరకు మెట్రోలో ప్రయాణించి నారాయణ హెల్త్ సిటీకి వెళ్లారు. అక్కడ కార్యక్రమంలో పాల్గొని మళ్లీ విధానసౌధకు మెట్రోలో తిరిగి వచ్చారు. సాధ్యమైనంత వరకు మెట్రో సేవలను వినియోగించుకోవాలని నగరవాసులకు ఆయన సూచించారు.



రైల్లో నిలుచున్న మంత్రి

మెరిసిన వేరుసెనగ

● రికార్డ్ స్థాయిలో పలికిన ధర ● క్వింటాల్ రూ.13,269

తరలివచ్చిన వేరుసెనగ పంట ఉత్పత్తి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ (ఏపీఎంసీ) చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో వేరుసెనగ ధర రూ.13,269 పలికింది. రోజు రోజుకు ధర పెరుగుతుండటంతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుండగా, వినియోగదారులు మాత్రం కొనుగోలు చేయడానికి భయపడే పరిస్థితి నెలకొంది. బళ్లారి ఏపీఎంసీ మార్కెట్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి వేరుసెనగ సరకు వస్తోంది. బుధవారం అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మండలం మల్లికుర్తి గ్రామానికి చెందిన రైతు హనుమంత 45 బస్తాలను బళ్లారి ఏపీఎంసీ మార్కెట్‌కు తీసుకుని వచ్చారు. దొడ్డనగౌడ అండ్ సన్స్ కమిషన్ దుకాణం వద్ద సరకు దింపారు. వ్యాపారులు ఉదయం శ్యాంపిల్ వేరుసెనగ కాయలను తీసుకుని పరిశీలించారు. 100 గ్రాముల వేరుసెనగ కాయలను విత్తనాలు చేయగా 76 గ్రాములు వచ్చింది. దీంతో పాటు విత్తనాల్లో నూనె శాతం ఎక్కువగా ఉండటంతో శివ ఇండస్ట్రియల్ యజమాని కృష్ణ క్వింటాల్ ధర రూ.13,269తో టెండర్ వేశారు. మార్కెట్ చరిత్రలో రికార్డ్ స్థాయిలో ధర నమోదైంది. మంగళవారం కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు మార్కెట్‌లో క్వింటాల్ ధర రూ.13,100 రికార్డ్ స్థాయిలో నమోదైంది.

వేలం వేసిన సరకు

3.50 ఎకరాల్లో పంట సాగు చేశా

మాది అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మండలం మల్లికుర్తి గ్రామం.. బోరుబావి కింద 3.50 ఎకరాల్లో గిడ్డ ట్యాగ్ అనే రకం వేరుసెనగ సాగు చేశాను. పశువుల ఎరువు ఎక్కువగా ఉపయోగించాను. రసాయన ఎరువులు తక్కువగా వాడాను. పూత, పిందె స్థాయిలో వేరుకుళ్ల తెగులు రావడంతో కొద్దిగా దిగుబడి తగ్గినా.. 3.50 ఎకరాలకు 65 బస్తాలు వేరుసెనగ, 25 క్వింటాళ్ల ఆలసంద దిగుబడి వచ్చింది. బుధవారం బళ్లారి ఏపీఎంసీ మార్కెట్‌కు 45 బస్తాలు వేరుసెనగ కాయలను తీసుకొచ్చాను. నూనె శాతం అధికంగా ఉండటంతో వ్యాపారులు ముందుకు వచ్చి రికార్డ్ స్థాయిలో క్వింటాల్ ధర రూ.13,269 ధరతో కొనుగోలు చేశారు. నా జీవితంలో ఈ ధర చూడలేదు. మార్కెట్ చరిత్రలో కూడా ఈ ధర ఎప్పుడు రాలేదు. అధిక ధర పలకడం సంతోషంగా ఉంది - **హనుమంత, రైతు**



ఈ ధర ఏపీఎంసీలోనే రికార్డ్

బళ్లారి ఏపీఎంసీ మార్కెట్ చరిత్రలో క్వింటాల్ ధర రూ.13,269 రికార్డ్‌గా నిలిచింది. ప్రస్తుతం సీజన్ కాదు. దీంతో మార్కెట్‌కు కూడా తక్కువ సరకు వస్తోంది. ట్రేడర్స్ రైతులను ప్రోత్సహించడానికి ఎక్కువ ధరతో కొనుగోలు చేస్తున్నారు. బుధవారం కొనుగోలు చేసిన వేరుసెనగ కాయల్లో నూనె శాతం ఎక్కువగా ఉంది.. నాణ్యతగా ఉండటంతో ధర ఎక్కువ పెట్టారు.

- **జయకుమార్, ఏపీఎంసీ, కార్యదర్శి, బళ్లారి**

ఏపీఎంసీ మార్కెట్‌లో వేరుసెనగ కాయలను తూకం వేస్తున్న హమాలీలు

బుధవారం బళ్లారి ఏపీఎంసీ మార్కెట్‌లో రికార్డ్ స్థాయిలో రూ.13,269 ధర నమోదైంది.

బళ్లారి ఏపీఎంసీ ప్రత్యేకత

బళ్లారి ఏపీఎంసీ మార్కెట్ వేరుసెనగకు ప్రత్యేకత ఉంది. దీంతో సరిహద్దులోని అనంతపురం, కర్నూలు రైతులు బళ్లారికి మార్కెట్‌కు సరకు తీసుకొస్తారు. బళ్లారి ఏపీఎంసీ మార్కెట్‌కు మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన ట్రేడర్స్ వస్తున్నారు. రైతుల నుంచి వేరుసెనగ కొనుగోలు చేసిన తక్షణమే నగదు ఇచ్చి పంపుతారు. దీంతో రైతులు ఎక్కువ మంది బళ్లారి రావడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం అన్ సీజన్ కావడంతో సరకు తగ్గుముఖం పట్టింది. సీజన్ సమయంలో నిత్యం 25 నుంచి 30 వేల బస్తాల వేరుసెనగ కాయలు కూడా వస్తాయి.

దేశాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అధ్యక్షుడు అవ్వారు మంజునాథ్, గౌరవ ప్రధాన కార్యదర్శి కె.సి.సురేష్‌బాబు, బ్యాంకు అధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశాభివృద్ధిలో ప్రాముఖ పాత్ర పోషించింది. గ్రామీణాభివృద్ధి, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహం, మహిళా సాధికారత, యువ పారిశ్రామిక వేత్తలకు మద్దతు ఇస్తున్నట్లు బళ్లారి వాణిజ్య పరిశ్రమల మండలి అధ్యక్షుడు అవ్వారు మంజునాథ్ తెలిపారు. బళ్లారి వాణిజ్య, పరిశ్రమల మండలి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా బుధవారం బి.డి.సి.సి.ఐ. భవనంలో ఏర్పాటు చేసిన బిజినెస్ డెవలప్‌మెంట్ మీట్‌ను అధ్యక్షుడు ప్రారంభించి మాట్లాడారు. వ్యాపార రంగంలో ధారాసింగ్ నాయక్ మార్గదర్శనం, దొడ్డ రంగప్ప నాయకత్వ లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకుని జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. మండలి గౌరవ ప్రధాన కార్యదర్శి కె.సి.సురేష్ బాబు మాట్లాడుతూ నేడు నిర్వహిస్తున్న బిజినెస్ డెవలప్‌మెంట్ మీట్ కార్యక్రమం లక్ష్యం, బ్యాంకు వ్యాపారాన్ని మెరుగుపరచడం, ఖాతాదారులకు ఉత్తమ సేవలు, భవిష్యత్తులో వచ్చే సవాళ్లను సమర్థంతంగా ఎదుర్కోవడానికి సాంకేతికత, నైపుణ్యంతో ముందుకు వెళ్లాలన్నారు. హుబ్బళ్లి ప్రాంతీయ విభాగం జనరల్ మేనేజర్ దొడ్డ రంగప్ప మాట్లాడుతూ జట్టు కృషితో విజయం సాధించవచ్చు. ప్రతి ఒక్కరూ శ్రమించినప్పుడు అనుకున్న లక్ష్యం చేరుకుంటారని తెలిపారు. వ్యాపార రంగంలో వృద్ధి సాధించడానికి ప్రతి ఒక్కరూ శ్రమ చాలా ముఖ్యమన్నారు. ఖాతాదారులకు అనుగుణంగా బ్యాంకు అధికారులు సేవలకు ప్రాధాన్యం ఇవ్వాలి. సాంకేతికత, నైపుణ్యం ఉపయోగించాలన్నారు. హైదరాబాద్ జోనల్ జనరల్ మేనేజర్ ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ బ్యాంకు వ్యాపార వృద్ధికి ఖాతాలు, కేంద్రీకృత సేవ చాలా ముఖ్యమన్నారు. సాంకేతికత ఆధారిత బ్యాంకింగ్ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తే బ్యాంకు పనితీరు పెరుగుతుందన్నారు. వ్యవస్థాపకులకు అవసరమైన ఆర్థిక సాయాన్ని సకాలంలో అందించడం ద్వారా బ్యాంకు ఆర్థిక వృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో చిత్రదుర్గం బ్యాంకు మేనేజర్ శ్రీధర్, బళ్లారి బ్రాంచ్ మేనేజర్ ప్రభు శ్రీనివాస్‌లు ఖాతాదారులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దొడ్డనగౌడ, సొంతగిరిధర్, సహాయ కార్యదర్శి రామచంద్ర, కోశాధికారి నాగల్లి రమేష్, మాజీ అధ్యక్షుడు డా.రమేష్‌బాబు, సభ్యులు, ఈసీ సభ్యులు, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బీడీసీసీఐ సభ్యులు, వ్యాపారులు

కావేరి తీరంలో కిలకిలారావాలు

రంగనతిట్టులో విదేశీ పక్షుల సందడి

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : చలికాలం పరిసమాప్తమయ్యే సమయం ఆగమిస్తోంది. ఈలోగానే.. కావేరి నదీతీర రంగనతిట్టులో మరింత ఉల్లాసంగా గడిపి సొంత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు వివిధ జాతుల పక్షులు మునిగాళ్లపై నిలిచాయి. మండ్య జిల్లా శ్రీరంగపట్టణకు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోని రంగనతిట్టు దేశ, విదేశీ రెక్కల జీవులకు ఆలవాలం. వానాకాలం ప్రారంభంలోనే ఇక్కడికి వచ్చి వాలే వివిధ జాతుల పక్షులు కావేరి జల ఆధారిత ఆహారాన్ని ఆరగించి, పరిసరాల్లో సంచరించి సందడి చేస్తుంటాయి. చలికాలం ముగిశాక.. మళ్లీ ఉత్తర భారతం, సైబీరియన్ ప్రాంతాలకు వెళ్లిపోతుంటాయి. ఇక్కడ ఉన్నన్నాళ్లూ తోటి పక్షులతో కలిసి సంతానోత్పత్తి సాగించి వెనుదిరగడంతో స్థానికంగా వాటి జాతులు అభివృద్ధి చెందుతున్నాయి. ఒక్కోపక్షి ఒక్కో తరహా గూడు సిద్ధం చేసుకోవడం ఇక్కడ చూడొచ్చు. ప్రస్తుతం వేల సంఖ్యలో రెక్కల రెపరెపలు చూడొచ్చు. నదీతీరంలోని వందలాది వృక్షాల ఆధారంగా అవి మనుగడ సాగిస్తున్నాయి. వ్యవసాయ క్షేత్రాల్లోనూ వాటి కదలికలు ముచ్చటగొలుపుతాయి. ఆఫ్రికన్, సైబీరియన్ పక్షిజాతుల వీక్షణకు స్థానికులూ పెద్ద సంఖ్యలో కదలివస్తుంటారు. కనీసం 150కి పైగా పక్షిజాతులు ఇక్కడ మనుగడ సాగిస్తున్నట్లు జంతుశాస్త్ర నిపుణులు విశ్లేషిస్తున్నారు. పెయింటెడ్ స్టార్క్, ఆసియన్ ఓపెన్ బిల్‌స్టార్క్, కామన్ స్పూన్ బిల్, కింగ్‌ఫిషర్, హెరాన్ తదితర జాతుల మనుగడకు ఇక్కడ చక్కని వాతావరణం కనిపిస్తోంది. పెద్దసంఖ్యలో పెలికాన్లు కానవస్తాయి. మొసళ్లు, గబ్బిలాలు విపరీతంగా జీవనం సాగిస్తున్న నేపథ్యంలో అటవీ శాఖ నిపుణుల సాయంతో ఈ క్షేత్రాన్ని వీక్షించడానికి పడవలను అందుబాటులో ఉంచారు. సుమారు 40 ఎకరాలకుపైగా విస్తరించిన రంగనతిట్టు సందర్శనకు కావేరి నదిలో పడవ ప్రయాణం తప్పనిసరి. ఫిబ్రవరి ఆఖరు వరకూ ఇక్కడికి సందర్శకులు వస్తుంటారని అధికారులు వివరించారు.

చెట్టుకొమ్మలపై ఆకట్టుకునే పెలికాన్ పక్షుల జీవన సంబరం

ఆహారం పట్టుకోవడానికి దూకుడు..

నదీనీటిలో.. నీరెండలో రెక్కల జీవుల విలాసం

ఉద్యాననగరిలో 'న్యూసౌత్‌వేల్స్' విద్య!

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : కర్ణాటకతో ఆస్ట్రేలియా ప్రభుత్వం తన సంబంధాలను మరింత మెరుగుపరుచుకుంటోందని బెంగళూరు ఛేంబర్ ఆఫ్ ఇండస్ట్రి అండ్ కామర్స్ (బీసీఐసీ) సంతోషం వ్యక్తం చేసింది. ఉద్యాననగరిలో న్యూసౌత్‌వేల్స్ తన శాఖా విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైందని బీసీఐసీ సీనియరు ఉపాధ్యక్షుడు కె.రవి వెల్లడించారు. ఆస్ట్రేలియా వ్యాపార, పెట్టుబడుల కమిషన్ ప్రతినిధి విక్ సింగ్, బీసీఐసీ ప్రతినిధులతో కలిసి బుధవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ఎగుమతుల మార్కెట్‌లో భారత్ తన స్థానాన్ని కాపాడుకుంటూ వస్తోందని తెలిపారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఆస్ట్రేలియాకు వందకు పైగా ఉత్పత్తులను సుంకం చెల్లించకుండా ఎగుమతి చేసేందుకు అనుమతులు లభించాయని గుర్తు చేశారు. జౌళి, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, ఔషధాలు, రత్నాభరణాలు, వ్యవసాయ ఉత్పత్తుల్లో ఎగుమతులకు కొత్త అవకాశాలు విస్తృతం అవుతాయని వివరించారు.

సమావేశంలో ఇరు సంస్థల ప్రతినిధులు

ఉద్యోగుల ఇంట దొంగలుపడ్డారు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : తాను పని చేస్తున్న ఇంట్లో రూ.కోటి విలువైన ఆభరణాలు, సొత్తును దొంగిలించిన పశ్చిమ బెంగాల్‌కు చెందిన చందన్ రౌల్ అనే నిందితుడ్ని జీవనబీమా నగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన మెరియల్ మోరెనో, ఆమె భర్త బెంగళూరులోని ఒక టెక్ కంపెనీలో ఉద్యోగులు. కోడిహళ్లి రుస్తుంభాగ్‌లోని ఒక విల్లాలో బాడుగకు ఉంటున్నారు. మెరియల్ భర్త అమెరికాకు వెళ్లగా, ఆమె విధులకు వెళ్లినప్పుడు నిందితుడు నగదు, నగలు దోచుకుని పరారయ్యాడు. అమెరికా ఎంబసీ సహాయంతో డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా జీవనబీమానగర ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేసి చందన్‌రాల్‌ను అరెస్టు చేసి, అతని నుంచి చోరీ సొత్తును జప్తు చేసుకున్నారు.

రూ.8.4 కిలోల గంజాయి స్వాధీనం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి రైల్వేస్టేషన్ మీదుగా వెళ్తున్న వాస్కోడిగామా - అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలులో అక్రమంగా రవాణా చేస్తున్న రూ.4.20 లక్షల విలువైన 8.4 కిలోల గంజాయిని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అమరావతి ఎక్స్‌ప్రెస్ రైల్లో గంజాయి రవాణాపై గణతంత్ర దినోత్సవానికి ముందు రోజు రైల్వే పోలీసులకు సమాచారం అందింది. దీనిపై ప్రణాళిక ప్రకారం రైల్వే ఎస్పీ సారా పాతిమా ఆదేశాల మేరకు ఏఎస్ఐ నాగరాజు నేతృత్వంలో తమ సిబ్బంది రైల్లో సోదాలు చేసి ప్యాక్ చేసిన గంజాయిని స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. గంజాయి మాత్రమే కనిపించిందని, తరలిస్తున్న వ్యక్తులు పరారయ్యారని రైల్వేపోలీసులు పేర్కొన్నారు.

రైల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి, చిత్రంలో రైల్వే అధికారులు, పోలీసులు

జప్తు చేసుకున్న గంజాయి మూటలు

గుప్పుమన్న గంజాయి మూటలు

బెంగళూరు (జేపీనగర్) : స్థానికులకు మాదక ద్రవ్యాన్ని విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రూ.60 లక్షల విలువైన గంజాయిని జప్తు చేసుకున్నామని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ వెల్లడించారు. వీరి నుంచి 78.450 కిలోల గంజాయిని తలఘట్టపుర ఠాణా పోలీసులు జప్తు చేసుకున్నారని చెప్పారు. నిందితులకు గంజాయి సరఫరా చేసిన వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని నైరుతి విభాగం డీసీపీ అనితా బి.హద్దణ్ణనవర్ తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసు బృందాన్ని ఏసీపీ గిరీశ్, తలఘట్టపుర ఠాణా ఇన్‌స్పెక్టర్ ఆర్ఎస్ చౌదరి అభినందించారు.

పుణ్యక్షేత్రాలకు వెళ్తే .. మొత్తం దోచేశారు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : ఉత్తరహళ్లికి చెందిన ఒక కుటుంబం ప్రయాగరాజ్‌లో జరిగిన కుంభమేళాకు వెళ్లిన విషయాన్ని గుర్తించి, దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేశామని సుబ్రహ్మణ్యపుర ఠాణా పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి 350 గ్రాముల ఆభరణాలు, కొన్ని వెండి నాణేలు, రూ.50 వేల నగదు దొంగిలించారు. నిందితులను అరెస్టు చేసి చోరీ సొత్తును జప్తు చేసుకున్నారు. దొంగలించిన ఆభరణాలను పీణ్యలోని ఒక నగల దుకాణంలో తాకట్టు పెట్టారని గుర్తించి, జప్తు చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

నగల దుకాణంలో దోపిడీ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఆభరణాలు కొనుగోలు పేరిట వచ్చిన ముగ్గురు ఆగంతకులు 30 గ్రాముల ఆభరణాలు, రూ.50 వేల నగదుతో పరారయ్యారు. దాసనపురలోని రామ్‌దేవ్ నగల దుకాణానికి మంగళవారం సాయంత్రం రెండు ద్విచక్రవాహనాల్లో వచ్చిన నిందితులు చెవి పోగులు చూపించి, ఇదే డిజైన్‌లో మరో జత పోగులు చూపించమన్నారు. తమ వద్ద ఆ డిజైన్ లేదని దుకాణం యజమాని కుమారులు గౌతమ్, విష్ణు చెబుతుండగానే నిందితుల్లో ఒకడు తుపాకీ తీసి బెదిరించాడు. మరొకడు వారి మొహాలపై పిడిగుద్దులు కురిపించాడు. చేతికి దొరికిన ఒక ఆభరణం, పెట్టెలోని నగదును తమ సంచిలో నింపుకొని పరారయ్యారు. దుకాణం యజమాని మాణిక్ రామ్ ఫిర్యాదుతో మాదనాయకనహళ్లి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రంజీ ట్రోఫీ సారథిగా దేవదత్ పడికల్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: మొహాలీలో గురువారం నుంచి ప్రారంభం కానున్న రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న రాష్ట్ర జట్టుకు దేవదత్ పడికల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఫిబ్రవరి 1 వరకు కొనసాగే పోటీలో కర్ణాటక ప్రత్యర్థి పంజాబ్ జట్టుతో తలపడనుంది. జట్టును రాష్ట్ర క్రికెట్ సంఘం బుధవారం ప్రకటించింది. సభ్యులు: దేవదత్ (కెప్టెన్), కె.ఎల్.రాహుల్, కె.వి.అనీశ్, మాయాంక్ అగర్వాల్, ఆర్.సమర్థ్, శ్రేయస్‌గోపాల్, కృతిక్‌కృష్ణ (వికెట్‌కీపర్), ఎం.వెంకటేశ్, విద్యాధర్‌పాటిల్, విద్వత్ కావేరప్ప, ప్రసిద్ధకృష్ణ, మొహిన్‌ఖాన్, శిఖర్‌శెట్టి, కె.ఎల్.శ్రీజిత్ (వికెట్‌కీపర్), ధ్రువ్‌ప్రభాకర్.

దేవదత్‌పడికల్

గవర్నర్ చుట్టూ.. సభాపర్వం

పెద్దలసభ పోడియం వద్ద నిరసనకు దిగిన భాజపా ఎమ్మెల్సీలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : విధానసభ, విధాన పరిషత్తులో అధికార, విపక్ష సభ్యుల మధ్య బుధవారం వాగ్వాదాలు కొనసాగాయి. రెండు సభలను ఉద్దేశించి ప్రసంగించేందుకు వచ్చిన గవర్నర్ గహ్లోత్ తీరు పైనే పాలకపక్షం మాటలు సంధించగా.. వాటిని గట్టిగా తిప్పికొట్టేందుకు భాజపా సభ్యులు పడిన శ్రమ దిగువసభలో ప్రత్యేక ఆసక్తికర అంశం. ఎగువ సభలోనూ గవర్నర్ ప్రసంగంపై వాడిగా, వేడిగా చర్చ జరిగింది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఐవాన్ డిసౌజా చర్చను ప్రారంభించారు. గవర్నర్ ప్రసంగం తీరును వ్యతిరేకించిన అధికార పార్టీ సభ్యులు.. ఆయన సభకు క్షమాపణలు చెప్పాలని విపక్షాలు పట్టుబట్టారు. సభను సజావుగా కొనసాగించాలని సభాధ్యక్షుడు బసవరాజ హొరట్టి సూచిస్తున్న సమయంలోనే విపక్ష సభ్యులు పోడియం ముందుకు వచ్చి ధర్నాకు దిగారు. ఇలానే ఆందోళన కొనసాగిస్తే సభ నుంచి బయటకు పంపిస్తానని హొరట్టి హెచ్చరించారు. సభ్యులను ఉద్దేశించి ప్రసంగించలేదంటూనే, దానికి ధన్యవాదాల తీర్మానాన్ని ఎలా ప్రవేశపెడతారని ఎగువసభలో విపక్ష సభ్యుడు చలువాది నారాయణ స్వామి ప్రశ్నించారు. ఎక్సైజ్ శాఖలో అక్రమాలకు బాధ్యత వహించిన మంత్రి ఆర్‌బీ తిమ్మాపుర్ రాజీనామా చేసేంత వరకు తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. గవర్నర్, రాష్ట్రపతి ఇద్దరినీ ఏ పార్టీ నాయకుడికీ విమర్శించే హక్కు ఉండదని హొరట్టి స్పష్టం చేశారు. అప్పటికీ ఆందోళన కొనసాగించడంతో ఎగువ సభను అరగంట పాటు వాయిదా వేశారు. సభ ప్రారంభమైన అనంతరమూ అదే తరహాలో వాగుద్ధం కొనసాగడంతో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మరణానికి ఉభయ సభల్లో సభ్యులు సంతాపాన్ని ప్రకటించి, మౌనాన్ని ఆచరించారు.

ప్రసంగిస్తున్న మంత్రి చెలువరాయస్వామి

సభ్యులకు నమస్కరిస్తున్న స్పీకర్ యూటీ ఖాదర్

ఓ ప్రశ్నకు బదులిస్తున్న మంత్రి హెచ్‌కే పాటిల్

దిగువ సభలో మాట్లాడుతున్న మంత్రి ప్రియాంక్‌ఖర్గే

ఎగువ సభలో మాట్లాడుతున్న మంత్రి ఎన్ బోసురాజు

దిగువ సభలో హెచ్‌డీ రేవణ్ణ ప్రశ్నల వర్షం

మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ ప్రసంగం

విధానసభలో మంత్రి శివరాజ్ తంగడగి

ఆవేశంగా బదులిస్తున్న మంత్రి సంతోశ్ లాడ్



ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్

EENADU Classifieds

JOBS

Required Civil Site Supervisors/ Engg/ Diploma with or without Experience. Location Karnataka. Contact: 9347083151.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

ప్రదర్శనలో పుస్తకాలను పరిశీలిస్తున్న ఉపకులపతి మునిరాజు చిత్రంలో రిజిస్ట్రార్, అధ్యాపకులు తదితరులు

వీఎస్కేయూలో పుస్తక ప్రదర్శన ప్రారంభం

వీఎస్కేయూ(బళ్లారి), న్యూస్‌టుడే: బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయంలో ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనను విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.మునిరాజు పాల్గొని బుధవారం ప్రారంభించి మాట్లాడారు. మూడు రోజులపాటు నిర్వహించే పుస్తక ప్రదర్శనలో 13 వేర్వేరు పుస్తక కంపెనీలు పాల్గొన్నాయి. ప్రతి నిత్యం 10 నుంచి సాయంత్రం 5.30గంటలకు అందుబాటులో ఉంటుంది. విద్యార్థులు, బోధన సిబ్బంది తదితరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రార్లు, ఆచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి కమ్మవారి శిక్షణ సంస్థ విజయనగర ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయి ప్రతిభా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. గజల్ విభాగంలో బి.బి. ఖతీజా, చర్చా పోటీలో కె.మోక్షిత, ఖవ్వాలీలో ఖైరున్నిసా బృంద సభ్యులు సబియా బేగం, బి.బి.ఖతీజా, బి.బి.హజర, సానినిశా, ముబినా ప్రథమ స్థానాల్లో నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. విద్యా సంస్థ అధ్యక్షుడు, పాలక మండలి సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులు

బసవేశ్వరునికి ప్రత్యేక పూజలు

బసవణ్ణ క్యాంపు (కారటగి), న్యూస్‌టుడే: కారటగి తాలూకా బసవణ్ణ క్యాంపు ప్రజల ఆరాధ్య దైవం ఉణ్ణి బసవేశ్వర ఆలయంలో బుధవారం భీష్మ ఏకాదశి పూజలు ప్రారంభమయ్యాయి. స్వామి విగ్రహాన్ని ఉదయం అలంకరించి పూజలు జరిపారు. వినాయక పూజ, దీక్షాధారణ, ధ్వజారోహణం, తదితర పూజలు జరిగాయి. భీష్మ ఏకాదశి నాడు గురువారం ప్రత్యేక పూజలు జరగనున్నాయి. మధ్యాహ్నం అన్న సంతర్పణ జరిగింది. క్యాంపు పెద్దలు, నాయకులు, రైతులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఉణ్ణి బసవేశ్వరుడు

మహిళల మరుగుదొడ్డి నిర్మించరూ...

శ్రీరామ రంగాపురం (కంప్లి), న్యూస్‌టుడే: కంప్లి తాలూకా శ్రీరామ రంగాపురం గ్రామంలో మహిళల మరుగుదొడ్డి నిర్మించాలని మాదిగ రక్షణ వేదిక నాయకులు అధికారులను కోరుతున్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. వేదిక తాలూకా అధ్యక్షుడు ఇ.ధనుంజయ మాట్లాడుతూ గ్రామంలో మాదిగ సముదాయ జనాభా అధికంగా ఉంది. అందరూ ఆర్థికంగా వెనుకబడిన వారు కావడం వల్ల వ్యక్తిగత మరుగుదొడ్లు లేవు. వెంటనే మహిళల మరుగు దొడ్డి నిర్మించాలి. పెద్దమ్మ ఆలయం వద్ద సీసీ రోడ్డు, మురుగు కాలువలు నిర్మించాలన్నారు. నాయకులు జయణ్ణ, ఓబలేశ్, రాకేశ్, వీరాంజనేయులు, సత్యనారాయణ, శ్రీనివాస్, మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పిస్తున్న మాదిగ రక్షణ వేదిక నాయకులు

ఖాతాలు ఖాళీ .. కనిపెట్టేవాళ్లేరీ?

➤ పెరుగుతున్న సైబర్ నేరాలు ➤ మూడేళ్లలో 277 కేసులు, రూ.32 కోట్ల వంచన

సీఈఎన్ పోలీస్ స్టేషన్

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి సీఈఎన్ (సైబర్ ఎకనామిక్ అండ్ నార్కోటిక్) స్టేషన్ డీఎస్పీ పదవి మూడు నెలలుగా ఖాళీగా ఉంది. ఉన్నతాధికారి లేకపోవడంతో సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోంది. దర్యాప్తు పూర్తిగా తగ్గుముఖం పట్టడం బాధితులకు ఆందోళన కలిగిస్తోంది. డీఎస్పీగా ఉన్న సంతోష్ చౌహాన్ 2025 నవంబరులో బదిలీపై హరపనహళ్లి ఉపవిభాగానికి వెళ్లారు. స్టేషన్ బాధ్యతలను ఒక సీపీఐకి అప్పగించారు. ఆయన అనారోగ్యం కారణంగా సెలవుపై వెళ్లారు. ఎస్ఐ సైతం వేరే స్టేషన్‌కు బదిలీ అయ్యారు. సీఈఎన్ స్టేషన్‌కు నాయకుడు లేకపోవడంతో ఉన్న సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. కేసులను దర్యాప్తునకు మార్గదర్శకత్వం లేక ముందుకు సాగడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.

ఏమరుపాటుతో నేరాగళ్లకు అవకాశం

మూడేళ్లలో సైబర్, ఆర్థిక మాదక ద్రవ్య నేరాలకు సంబంధించి బళ్లారి సీఈఎన్ స్టేషన్‌లో మొత్తం 277 కేసులు నమోదయ్యాయి. మొత్తం రూ.32 కోట్ల వరకు బాధితులు వంచనకు గురయ్యారు. 2023లో 78 కేసులు నమోదవగా రూ.3,14,40,581 సొమ్ము కోల్పోయారు. వీటిలో 30 కేసులు గుర్తించి నగదును వసూలు చేశారు. 2024లో 119 కేసులు నమోదు కాగా వాటిలో రూ.16,62,08,442 మోసం జరిగింది. వాటిలో 14 కేసులు పరిష్కరించారు. 2025లో 80 కేసులకుగాను రూ.13,04,99,163 మోసం జరగగా కేవలం 8 కేసులు మాత్రమే పరిష్కారమయ్యాయి.

సీఈఎన్ ప్రక్షాళనకు ప్రయత్నాలు

బళ్లారి సీఈఎన్ పోలీస్ స్టేషన్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. సీఈఎన్‌లో అధికారులు, సిబ్బంది ఉంటే సరిపోదు, సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండే అధికారులు, సిబ్బంది అవసరం. బళ్లారి పోలీస్ విభాగం వ్యాప్తిలోకి వచ్చే నాలుగు జిల్లాల్లోని పోలీస్ స్టేషన్లలో ఇంజినీరింగ్, కంప్యూటర్ కోర్సులు, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉన్న కానిస్టేబుళ్లు, పోలీస్ అధికారులను గుర్తించి వారిని విధుల్లో నియమించే కార్యాచరణ ప్రారంభమైంది. వీరికి దిల్లీలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి పంపుతున్నారు.

హద్దుల్లేని నేరాలు

దేశంలోని ఏ మూలనైనా కూర్చున్న వ్యక్తి బళ్లారి ప్రజలు ఖాతాలను మోసం చేయవచ్చు. సుదూర ప్రాంతాలకు వెళ్లి నేరస్థులను కనుగొని దర్యాప్తు చేసే బాధ్యత సీఈఎన్ స్టేసన్‌పై ఉంటుంది. గతంలో అధికారులు, సిబ్బంది ఇతర రాష్ట్రాలకు వెళ్లి బళ్లారిలో నమోదైన కొన్ని కేసుల్లో నిందితులను తిరిగి తీసుకొచ్చిన ఉదాహరణలు ఉన్నాయి. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. సరైన బృందం లేదు. గత కేసుల దర్యాప్తునకు సలహా ఇవ్వడానికి, మార్గనిర్దేశం చేయడానికి ఎవరు లేరని సిబ్బంది మాట్లాడుతున్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం

డీఎస్పీ పోస్టు ఖాళీగా ఉన్న అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నాం. దీనిపై ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించాం. వెంటనే ఒక అధికారిని నియమించాలని ఎస్పీకి ఇప్పటికే సమాచారం ఇచ్చాం. కేసులు పెరుగుతున్నాయి. వాటిని దర్యాప్తు చేస్తున్నాం.

- డా.పి.ఎస్.హర్ష, ఐజీపీ, బళ్లారి పోలీస్ విభాగం

దర్యాప్తులో భాగంగా గుజరాత్ పోలీస్ స్టేషన్ ముందు అధికారులు, సిబ్బంది

పెరుగుతున్న మోసాలు

ఆన్‌లైన్ ఆర్థిక నేరాలు, డిజిటల్ అరెస్టులు ఇటీవల చాలా కేసులు వెలుగులోకి వస్తున్నాయి. కేసులు కూడా నమోదు అవుతున్నాయి. దానితో పాటు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా విస్తరిస్తోంది. ఆన్‌లైన్ మోసం కారణంగా ప్రజలు ఏట వేల కోట్ల రూపాయలు కోల్పోతున్నారు. ఇంతలో యువత మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌లో చిక్కుకుని బానిసలుగా మారుతున్నారు. దీనిని నివారించడానికి పోలీస్ శాఖ ప్రతి జిల్లాలో సీఈఎన్ స్టేషన్ ప్రారంభించింది. సైబర్ ఆర్థిక నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి సీఈఎన్ స్టేషన్‌కు ఎస్పీ స్థాయి అధికారులను నియమించాలని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోంది. 2024 డిసెంబరులో ధార్వాడలో హోంమంత్రి స్వయంగా ఈ విషయాన్ని ప్రస్తావించారు. నేటి వరకు బళ్లారిలో ఎస్పీ స్థాయి అధికారి కాదు కదా.. కనీసం డీఎస్పీ, సీఐ, ఎస్ఐలు కూడా లేరు.

హొస యరగుడి బడిని కొనసాగించాలని ధర్నా

హొస యరగుడి(బళ్లారి), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం కేపీఎస్ మ్యాగ్నెట్ పేరుతో బళ్లారి తాలూకా హొస యరగుడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మూసివేయాలని చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ ఏఐడీఎస్‌వో నేతృత్వంలో బుధవారం హొస యరగుడి గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనలో ఏఐడీఎస్‌వో సభ్యులతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. హొస యరగుడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల్లో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికుల కుటుంబీకులు ఉన్నారు. పాఠశాలను మూసివేసి కిలోమీటర్ల ఉన్న పాఠశాలలకు వెళ్లడానికి ఇబ్బందిగా మారుతుంది. హొస యరగుడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏఐడీఎస్‌వో సభ్యులు శాంతి, కంబళి మంజునాథ, కాంతేశ్, తిప్పేస్వామి, నాగమ్మ, పాఠశాల సమితి అధ్యక్షురాలు పార్వతి, కార్యదర్శి అంబణ్ణ, సభ్యులు శేఖర్, పూతప్ప, లక్ష్మమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హొస యరగుడి గ్రామంలో నిరసన తెలియజేస్తున్న ఏఐడీఎస్‌వో సభ్యులతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు

జిల్లాలో మొదటి ఈ-ఖాతా పత్రం అందజేత

సిరివార, (మాన్వి): పంచాయతీల (కర్ణాటక ఒన్) ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆస్తికి సంబంధించి ఈ-ఖాతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చింది. జిల్లాలోనే మొదటి ఈ-ఖాతాను సిరివారలో కర్ణాటక ఒన్ కేంద్రం ద్వారా లబ్ధిదారుడికి అందించారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో ముఖ్యాధికారి సురేశ్ శెట్టి ఈ-ఖాతా ధ్రువపత్రాన్ని ప్రదర్శించారు. ప్రజలు తమ వద్ద ఉన్న సరైన రికార్డుల్ని కర్ణాటక ఒన్ కేంద్రంలో అప్‌లోడ్ చేసి ఈ-ఖాతాలు సులభంగా పొందొచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పంచాయతీ అధ్యక్షుడు హాజిచౌద్రి, సభ్యులు సూరిదురుగణ్ణ, మార్కప్ప, ఆర్ఐ గోపాల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-ఖాతా ధ్రువపత్రం అందిస్తున్న ముఖ్యాధికారి సురేశ్ శెట్టి

ఏడీసీ మహమ్మద్ ఝుభేరకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యుడు డా.ప్రమోద్ తదితరులు

సమస్యల పరిష్కారానికి భోజన కార్మికుల వినతి

బళ్లారి, న్యూస్‌టుడే: మూడు దశాబ్దాలుగా దేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో కోట్లాది మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తూ విద్యార్థుల ఆరోగ్యం కోసం శ్రమిస్తున్న మధ్యాహ్న (బీసీయూట) పథకం కార్మికులను ఆదుకోవాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే నూతన బడ్జెట్‌లో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కర్ణాటక రాజ్య సంయుక్త అక్షర దాసోహ కార్మికర సంఘం (సీఐయూటీయూసీ) నేతృత్వంలో బుధవారం ఏడీసీ మహమ్మద్ ఝుభేరకు ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉంది. ఇలాంటి విద్యార్థులకు పౌష్టికాహారం అందజేస్తున్న కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. మధ్యాహ్న భోజనం కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలి. కనీస వేతనం ఇవ్వాలి, ప్రస్తుతం అందజేస్తున్న గౌరవ వేతనం పెంచాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలి. సుదీర్ఘ కాలం విధులు నిర్వహించి విశ్రాంతి పొందిన కార్మికులకు రూ.5లక్షల ప్రోత్సాహధనం ఇవ్వాలన్నారు. జిల్లా కార్యదర్శి డా.ప్రమోద్ నేతృత్వంలో సభ్యులు నాగరత్న, సురేశ్, మంజుళ, సంధ్య, అమ్మమేరి, అంబికా, నీలమ్మ, బసమ్మ, సౌమ్య, లత పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

28-01-2026 (ఉ. 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1603.92	1618.09
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	507	11,099
నీటి నిల్వ (టి.ఎం.సి)	27.022	56.132

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ఆరోగ్యవంతమైన జిల్లా నిర్మాణానికి కృషి

హొసపేటె, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన జిల్లా నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి పిలుపునిచ్చారు. జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన నులిపురుగుల నిర్మూలన జాగృతి గోడపత్రికలను ఆమె విడుదల చేసి మాట్లాడారు. వచ్చే నెల 10న నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం నేపథ్యంలో 1నుంచి 19 ఏళ్ల పిల్లలందరికీ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలను మింగించాలని ఆమె సూచించారు. కడుపులో నులిపురుగులుంటే శారీరక పెరుగుదల కుంటుపడుతుందని హెచ్చరించారు. నులి పురుగుల నిర్మూలన మాత్రలను వైద్యశాఖ ఉచితంగా అందిస్తుందని తెలిపారు. అంగన్‌వాడీలు, ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలకు సమయానికి సరిగ్గా మాత్రలను వితరణ చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో మొహ్మదలి అక్రం షా, జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారి డాక్టర్ శంకర్‌నాయక్, వైద్యాధికారి జంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగు నిర్మూలనా జాగృతి గోడపత్రికలను విడుదల చేస్తున్న డీసీ, వైద్యశాఖ అధికారులు

★ **గ్రహణమొర్రికి ఉచిత చికిత్స:** గ్రహణ మొర్రి సమస్యకు ఇప్పుడు హొసపేటెలోనే ఉచితంగా చికిత్స సౌకర్యాలు కల్పించామని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ శంకర్‌నాయక్ తెలిపారు. ఇన్నేళ్లు ఈ సమస్యల పరిష్కారానికి బళ్లారి విమ్స్‌కు వెళ్లాల్సి ఉండేది, ఇప్పుడా సౌకర్యం ఇక్కడే అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. సమస్య ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో అంబాదేవి రథోత్సవం

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: గుత్తిగనూరు గ్రామంలోని అంబాదేవి రథోత్సవం బుధవారం సాయంత్రం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా దేవస్థానంలో స్వామికి ఉదయం అభిషేకం, అలంకరణ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు దర్శనం చేసుకున్నారు. సాయంత్రం ఉత్సవ మూర్తిని విశేషంగా అలంకరించి రథంలో ప్రతిష్ఠించి నగరంలో ఎదురు బసవణ్ణ దేవస్థానం వరకు తీసుకుని వెళ్లి వెనక్కి లాగారు. తరలివచ్చిన భక్తులు స్వామికి పండ్లు, పూలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తాలూకాలోని ఓర్వాయి, పట్టణశెరగు, హెచ్.వీరాపురం, సోమలాపురం, కల్లుకంభ, హొళే నెల్లుడి, సిద్ధమ్మనహళ్లి, ఏళుబెంచి, ముద్దటనూరు, కుడతిని, ఎమ్మిగనూరు, కురుగోడు తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

అంబాదేవి రథోత్సవం, తరలివచ్చిన భక్తులు

విద్యార్థులూ.. మాదక ద్రవ్యాలతో జాగ్రత్త

మాట్లాడుతున్న అబ్కారి శాఖ డీసీ మంజునాథ

బళ్లారి, న్యూస్‌టుడే: యుక్త వయస్సులో ఉన్న విద్యార్థులు చెడు అలవాట్లకు వెంటనే ఆకర్షితులవుతారు. మాదక ద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని బళ్లారి అబ్కారి శాఖ డీసీ మంజునాథ విద్యార్థులకు సూచించారు. జిల్లా అబ్కారి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువతపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కళాశాలలో, ఆవరణలోకి మాదక ద్రవ్యాలు తీసుకొచ్చినా.. ఉపయోగించినా తమకు సమాచారం ఇస్తే అలాంటి వారికి కౌన్సెలింగ్ చేసి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగిస్తే తలెత్తే అనారోగ్య సమస్యలు, సమాజంపై ప్రభావాలను వివరించారు. అబ్కారి శాఖాధికారులు, కళాశాల ప్రధాన ఆచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిషేధంపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

బాలికలను ప్రోత్సహిద్దాం

బళ్లారి, న్యూస్‌టుడే: లింగ అసమానతను తొలగించడానికి మహిళలకు సమాన అవకాశాలతో పాటు ప్రోత్సాహం ఇవ్వాలని జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖాధికారి డాక్టర్ యల్లా రమేష్‌బాబు పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని డీహెచ్‌వో ప్రారంభించి మాట్లాడారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని మొదటిసారిగా 2008లో జరుపుకోవడం ప్రారంభించారన్నారు. భారతీయ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని జరుపుకొంటున్నామన్నారు. జాతీయ బాలికల దినోత్సవం ప్రధాన లక్ష్యం మహిళల్లో విద్య, ఆరోగ్యానికి ప్రాముఖ్యత ఇస్తున్నట్లు వివరించారు. లింగ నిష్పత్తి బాలికలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించిందన్నారు. బాలికలను రక్షించడం, విద్యావంతులను చేయడంపై అవగాహన ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు వీరేంద్రకుమార్, విరూపాక్షి, గోపాల్, సిబ్బంది తిప్పేస్వామి, మహేష్, మేఘరాజ్, ఓబుల్‌రెడ్డి, వీరేష్ పాల్గొన్నారు.

మాజీ సైనికుల సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ రెహాన్ పాషా

మాజీ సైనికులకు సాగుభూమి కేటాయించలేని పరిస్థితి

చెళ్లకెర (చిత్రదుర్గ), న్యూస్‌టుడే: మాజీ సైనికులకు సాగుభూమి మంజూరుకు తాలూకాలో ప్రభుత్వ భూముల కొరత తీవ్రంగా ఉందని, ప్రస్తుతం భూములను కేటాయించలేని పరిస్థితులు ఉన్నాయని తహసీల్దార్ రెహాన్ పాషా పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో కలిసిన మాజీ సైనికులతో మాట్లాడుతూ సైన్యంలో పనిచేసి విశ్రాంత జీవనం గడుపుతున్న మాజీ సైనికులపై రాష్ట్ర ప్రభుత్వానికి అపారమైన గౌరవం ఉందన్నారు. వారికి వ్యవసాయ భూములను కేటాయించడానికి ప్రభుత్వ భూములు అందుబాటులో లేవన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో మాజీ సైనికులకు ఇంటి స్థలాలను మంజూరు చేయించడానికి కృషి చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. చెళ్లకెరలో మాజీ సైనికుల సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహించడానికి ఒక సభా భవనం అవసరం ఉందన్నారు. ఇందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

'మాకు పట్టాలిస్తేనే గట్టు ఖాళీ చేస్తాం'

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు పట్టణ పరిధిలోని 40వ కాలువ గట్టు పొడవునా ఇరువైపులా జీవిస్తున్న నిరాశ్రయులు బుధవారం పోరాటానికి దిగారు. తమకు సుక్కాలపేట, బప్పూరు రోడ్డు, ఏళురాగి క్యాంపుల్లో ఏర్పాటు చేస్తున్న ఆశ్రయ యోజన స్థలాల్లో నివాస పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కాలువ గట్టు నివాసులంతా నగరసభకు వెళ్లి ముట్టడించారు. ముఖ్య ద్వారానికి అడ్డంగా కూర్చుని పోరాటం చేశారు. వీరికి కర్ణాటక రైతు సంఘం బాసటగా నిలిచింది. ఈ కాలువ గట్టును ఆనుకుని దాదాపు 30 ఏళ్లుగా మొత్తం 204 కుటుంబాలు నివాసముంటున్నాయి. రైల్వే స్టేషను దారి, ఏపీఎంసీ బైపాస్ మార్గాలుగా ఉన్న ఈ కాలువ గట్టును విస్తరించి అభివృద్ధి చేయదలచి నగరసభ ఈ గట్టును ఆనుకుని ఉన్న షెడ్లు, తాత్కాలిక గృహాలవాసులను ఖాళీ చేయాలని నగరసభ కోరుతోంది. మీ బెదిరింపులకు మేం బెదరం..మాకు ఆశ్రయ యోజనలో నివాసాలు ఇస్తే ఖాళీ చేస్తామని చెబుతూ..నగరసభ అధికారులకు వినతిపత్రం అందించారు. కర్ణాటక రైతు సంఘం నాయకులు చిట్టిబాబు, ఖాసీంసాబ్, షామీద్‌సాబ్ తదితరులు పోరాటంలో పాల్గొన్నారు.



నగరసభ వద్ద పోరాటం చేస్తున్న నిరాశ్రయులు

ఆసుపత్రి వద్ద గొడవ.. 25 మందికి జైలు శిక్ష

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్సుపై రాళ్లతో దాడి చేసి పోలీసుల విధుల నిర్వహణకు ఆటంకం కలిగించిన ఆరోపణలు నిర్ధారణ కావడంతో 25 మంది దోషులకు జిల్లా కోర్టు కారాగార శిక్షను విధిస్తూ తీర్పు చెప్పినట్లు ప్రభుత్వ న్యాయవాది మల్లయ్య తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. 2018 ఏప్రిల్ 30వ తేదీ సాయంత్రం హిరియూరుకు చెందిన 25 మంది వ్యక్తులు జిల్లా ఆసుపత్రి వద్దకు వచ్చి హిరియూరుకు చెందిన బాలికకు ఆసుపత్రిలో సరిగా చికిత్స అందించలేని పేర్కొంటూ వైద్యులు, సిబ్బందిపై దాడికి దిగారు. ఆసుపత్రి బయట అంబులెన్సు, రహదారిలో వెళ్తున్న వాహనాలపై రాళ్లు విసిరారు. ఈ సంఘటనపై నగర పోలీసు ఠాణాలో కేసు నమోదు చేసుకొని ఘర్షణలకు పాల్పడిన వారిని గుర్తించి వారిపై కోర్టుకు అభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. కేసును విచారించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రోణ్‌వాసుదేవ్ దోషులకు రెండు నెలల కారాగారశిక్ష, రూ.7 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

31న కాగినెలె స్వామీజీ సంస్మరణ

మాన్వి: ఈ నెల 31న కాగినెలె సిద్ధరామానం పురి స్వామీజీ సంస్మరణ కార్యక్రమాన్ని తిందిణి బ్రిడ్జి వద్ద శాఖా మఠం నిర్వహిస్తున్న క్రమంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్, మంత్రులు, లోక్‌సభ సభ్యులు, శాసనసభ్యులు వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు హాజరవుతున్నట్లు మాన్వి తాలూకా కురుబ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ ముస్టూరు, సిరివార తాలూకా హాలుమత సంఘం అధ్యక్షుడు శివజ్ఞాని వెల్లడించారు. బుధవారం మాన్వి, సిరివారల్లో వేర్వేరుగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 15న పరమపదించిన స్వామీజీ రాష్ట్రవ్యాప్తంగా కాగినెలె కనకగురు పీఠం తిందిణి బ్రిడ్జి శాఖామఠం ద్వారా అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సముదాయం అభివృద్ధి కోసం కూడా నిరంతర పోరాడారని గుర్తుచేశారు. సంస్మరణ సభ ప్రచార పత్రికలు, గోడపత్రికలు విడుదల చేశారు. మహంతేశ్ ఓలేకార్, రాహుల్ కల్లంగేర, చంద్రశేఖర్, శరణప్ప, కరియప్ప, చన్నబసవ, ఆంజనేయ, నాగరాజ్, శివశంకరగౌడ, ఈరణ్ణ మర్లట్టి, చంద్రు, మల్లికార్జున, బసవరాజ్ కన్నారి, రవికుమార్ పాల్గొన్నారు.



సిరివారలో గోడపత్రికలు విడుదల చేస్తున్న సముదాయం ప్రముఖులు

వీబీ-జీ రామ్ జీ పథకం రద్దుకు ఆందోళన



బళ్లారి: డీసీ కార్యాలయం ఆవరణలో నిరసన తెలియజేస్తున్న ఏఐకేకేఎంఎస్ సంఘటన సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: వీబీ-జీ రామ్ జీ పథకం పేరును రద్దు చేసి గతంలో ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా మార్చాలని కోరుతూ అఖిల భారత రైతు కృషి కార్మికర సంఘటన (ఎ.ఐ.కె.కె.ఎం.ఎస్.) నేతృత్వంలో నగరంలో ఆందోళన నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రం డీసీ కార్యాలయం అధికారికి అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గోవింద్ నేతృత్వంలో కార్యదర్శి గరుళ్లి రాజ, సభ్యులు కాసీంసాబ్, మల్లేశ్, బసవనగౌడ, హనుమంత, ప్రమోద్ తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు వచ్చింది. ఈ పథకం రాబోయే రోజుల్లో నీరుగార్చడానికి పథకం పేరు మార్పు చేయడం తగదన్నారు.

గంగావతి: మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కొప్పళలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని గతంలో లాగా యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేరు మార్చి పథకం రూపురేఖలు మార్చి రాష్ట్రాలకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆరోపించారు. గతంలో వంద శాతం నిధులు కేంద్రమే భరించేదంటూ ప్రస్తుతం నలభై శాతం రాష్ట్రాలపై మోపారన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కక్ష సాధింపు కోసం పథకాన్ని మార్చిందన్నారు. దీన్ని మునుపటిలా జారీ చేసేదాకా పోరాటం ఆపేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లాధ్యక్షురాలు జ్యోతి గొండబాళ, కాంగ్రెస్ అధికార ప్రతినిధి శైలజా హిరేమఠ, కిశోరి బూదనూరు, ఆయేషాఖానం, గంగమ్మ చికేనకొప్ప, శిల్పా గుడ్లానూరు, సావిత్రి గొల్లర్, శరణమ్మ పూజార్, అంజలి, రేఖా పాల్గొన్నారు.

కొప్పళలో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు

రూ.5 లక్షల నగదు, నగల చోరీ

మాన్వి, న్యూస్‌టుడే: తాలూకాలోని కురిడి గ్రామంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. సుమారు రూ.అయిదు లక్షల సొమ్ము, సొత్తు ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన రైతు వెంకటేశ్ కుటుంబ సభ్యులు కంబళత్తి గ్రామంలో సంబంధీకులు నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు. వెంకటేశ్ ఇటీవల పత్తిని విక్రయించారు. దీనికి సంబంధించి రూ. 3 లక్షలు తీసుకొచ్చి ఇంట్లోని బీరువాలో పెట్టారు. అదేవిధంగా రెండు తులాల బంగారు ఆభరణాలు కూడా ఇంట్లోనే భద్రపర్చుకున్నారు. ఎవరూలేని విషయాన్ని పసిగట్టిన దొంగలు రాత్రి ఇంట్లోకి ప్రవేశించి డబ్బు, బంగారం ఆభరణాలు దొంగిలించారు. వెంకటేశ్ కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చేసరికి వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి స్థల పరిశీలన చేశారు. అయితే ఇందుకు సంబంధించి బుధవారం రాత్రి వరకు ఎటువంటి కేసు నమోదు కాలేదు.

కురిడిలో ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసు

(c) eenadu

గవర్నర్ చుట్టూ.. సభాపర్వం

పెద్దలసభ పోడియం వద్ద నిరసనకు దిగిన భాజపా ఎమ్మెల్సీలు

ప్రసంగిస్తున్న మంత్రి చెలువరాయస్వామి

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : విధానసభ, విధాన పరిషత్తులో అధికార, విపక్ష సభ్యుల మధ్య బుధవారం వాగ్వాదాలు కొనసాగాయి. రెండు సభలను ఉద్దేశించి ప్రసంగించేందుకు వచ్చిన గవర్నర్ గహ్లోత్ తీరుపైనే పాలకపక్షం మాటలు సంధించగా.. వాటిని గట్టిగా తిప్పికొట్టేందుకు భాజపా సభ్యులు పడిన శ్రమ దిగువసభలో ప్రత్యేక ఆసక్తికర అంశం. ఎగువ సభలోనూ గవర్నర్ ప్రసంగంపై వాడిగా, వేడిగా చర్చ జరిగింది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఐవాన్ డిసౌజా చర్చను ప్రారంభించారు. గవర్నర్ ప్రసంగం తీరును వ్యతిరేకించిన అధికార పార్టీ సభ్యులు.. ఆయన సభకు క్షమాపణలు చెప్పాలని విపక్షాలు పట్టుబట్టారు. సభను సజావుగా కొనసాగించాలని సభాధ్యక్షుడు బసవరాజ హొరట్టి సూచిస్తున్న సమయంలోనే విపక్ష సభ్యులు పోడియం ముందుకు వచ్చి ధర్నాకు దిగారు. ఇలానే ఆందోళన కొనసాగిస్తే సభ నుంచి బయటకు పంపిస్తానని హొరట్టి హెచ్చరించారు. సభ్యులను ఉద్దేశించి ప్రసంగించలేదంటూనే, దానికి ధన్యవాదాల తీర్మానాన్ని ఎలా ప్రవేశపెడతారని ఎగువసభలో విపక్ష సభ్యుడు చలువాది నారాయణ స్వామి ప్రశ్నించారు. ఎక్సైజ్ శాఖలో అక్రమాలకు బాధ్యత వహించిన మంత్రి ఆర్‌బీ తిమ్మాపుర్ రాజీనామా చేసేంత వరకు తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. గవర్నర్, రాష్ట్రపతి ఇద్దరినీ ఏ పార్టీ నాయకుడికీ విమర్శించే హక్కు ఉండదని హొరట్టి స్పష్టం చేశారు. అప్పటికీ ఆందోళన కొనసాగించడంతో ఎగువ సభను అరగంట పాటు వాయిదా వేశారు. సభ ప్రారంభమైన అనంతరమూ అదే తరహాలో వాగ్యుద్ధం కొనసాగడంతో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది.

దిగువ సభలో హెచ్‌డీ రేవణ్ణ ప్రశ్నల వర్షం

మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ ప్రసంగం

సభ్యులకు నమస్కరిస్తున్న స్పీకర్ యూటీ ఖాదర్

ఓ ప్రశ్నకు బదులిస్తున్న మంత్రి హెచ్‌కే పాటిల్

దిగువ సభలో మాట్లాడుతున్న మంత్రి ప్రియాంక్‌ఖర్గే

ఎగువ సభలో మాట్లాడుతున్న మంత్రి ఎన్ బోసురాజు

అప్పుడే విద్వేష నియంత్రణ కేసులా?

ఈనాడు, బెంగళూరు : రాష్ట్రం గత విధానసభ సమావేశాల్లో ప్రవేశపెట్టిన విద్వేష ప్రసంగ నియంత్రణ బిల్లు ఇంకా గవర్నర్ ఆమోదం పొందకపోయినా కేసులు నమోదు చేస్తున్నారని విపక్ష సభ్యులు సర్కారును నిలదీశారు. బుధవారం కాలింగ్ అటెన్షన్‌లో భాజపా సభ్యులు సునీల్ కుమార్ ఈ ప్రస్తావన తెస్తూ ఇటీవల చిక్కమగళూరు జిల్లా తరికెరె వద్ద నిర్వహించిన సమాజోత్సవ్ సమావేశంలో ప్రసంగించిన డాక్టర్ ప్రభాకర్ భట్, శరణ్ పంప్‌వెల్, చక్రవర్తి సులిబెలె వంటి నేతలపై అక్కడి పోలీసులు సుమోటో కేసు వేసి నోటీసులు పంపారని ఆరోపించారు. ఈ బిల్లు ఇంకా చట్టరూపం పొందక ముందే పోలీసులకు ఏ అధికారంతో ఈ కేసులు వేశారని ప్రశ్నించారు. ఇందుకు శాసనసభ వ్యవహారాల మంత్రి హెచ్.కె.పాటిల్ బదులిస్తూ తాను ఈ పోలీసుల విషయంపై చర్చించేందుకు హోంమంత్రికి సమాచారం ఇస్తానన్నారు.

రంజీ ట్రోఫీ సారథిగా దేవదత్ పడికల్

దేవదత్‌పడికల్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: మొహాలీలో గురువారం నుంచి ప్రారంభం కానున్న రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న రాష్ట్ర జట్టుకు దేవదత్ పడికల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఫిబ్రవరి 1 వరకు కొనసాగే పోటీలో కర్ణాటక ప్రత్యర్థి పంజాబ్ జట్టుతో తలపడనుంది. జట్టును రాష్ట్ర క్రికెట్ సంఘం బుధవారం ప్రకటించింది. సభ్యులు: దేవదత్ (కెప్టెన్), కె.ఎల్.రాహుల్, కె.వి.అనీశ్, మాయాంక్ అగర్వాల్, ఆర్.సమర్థ్, శ్రేయస్‌గోపాల్, కృతిక్‌కృష్ణ (వికెట్‌కీపర్), ఎం.వెంకటేశ్, విద్యాధర్‌పాటిల్, విద్వత్ కావేరప్ప, ప్రసిద్ధకృష్ణ, మొషిన్‌ఖాన్, శిఖర్‌శెట్టి, కె.ఎల్.శ్రీజిత్ (వికెట్‌కీపర్), ధ్రువ్‌ప్రభాకర్.

ఉద్యోగుల ఇంట దొంగలుపడ్డారు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : తాను పని చేస్తున్న ఇంట్లో రూ.కోటి విలువైన ఆభరణాలు, సొత్తును దొంగిలించిన పశ్చిమ బెంగాల్‌కు చెందిన చందన్ రౌల్ అనే నిందితుడ్ని జీవనబీమా నగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన మెరియల్ మోరెనో, ఆమె భర్త బెంగళూరులోని ఒక టెక్ కంపెనీలో ఉద్యోగులు. కోడిహళ్లి రుస్తుంభాగ్‌లోని ఒక విల్లాలో బాడుగకు ఉంటున్నారు. మెరియల్ భర్త అమెరికాకు వెళ్లగా, ఆమె విధులకు వెళ్లినప్పుడు నిందితుడు నగదు, నగలు దోచుకుని పరారయ్యాడు. అమెరికా ఎంబసీ సహాయంతో డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా జీవనబీమానగర ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేసి చందన్‌రౌల్‌ను అరెస్టు చేసి, అతని నుంచి చోరీ సొత్తును జప్తు చేసుకున్నారు.

ఉద్యాననగరిలో ‘న్యూసౌత్‌వేల్స్’ విద్య!

సమావేశంలో ఇరు సంస్థల ప్రతినిధులు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : కర్ణాటకతో ఆస్ట్రేలియా ప్రభుత్వం తన సంబంధాలను మరింత మెరుగుపరుచుకుంటోందని బెంగళూరు ఛేంబర్ ఆఫ్ ఇండస్ట్రి అండ్ కామర్స్ (బీసీఐసీ) సంతోషం వ్యక్తం చేసింది. ఉద్యాననగరిలో న్యూసౌత్‌వేల్స్ తన శాఖా విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైందని బీసీఐసీ సీనియరు ఉపాధ్యక్షుడు కె.రవి వెల్లడించారు. ఆస్ట్రేలియా వ్యాపార, పెట్టుబడుల కమిషన్ ప్రతినిధి విక్ సింగ్, బీసీఐసీ ప్రతినిధులతో కలిసి బుధవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ఎగుమతుల మార్కెట్‌లో భారత్ తన స్థానాన్ని కాపాడుకుంటూ వస్తోందని తెలిపారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఆస్ట్రేలియాకు వందకు పైగా ఉత్పత్తులను సుంకం చెల్లించకుండా ఎగుమతి చేసేందుకు అనుమతులు లభించాయని గుర్తు చేశారు. జౌళి, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, ఔషధాలు, రత్నాభరణాలు, వ్యవసాయ ఉత్పత్తులలో ఎగుమతులకు కొత్త అవకాశాలు విస్తృతం అవుతాయని వివరించారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	45
క్యారెట్-	50
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	72
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	35
టమాటా-	25
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	180
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	255
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	115
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

EENADU eClassifieds

JOBS

Required Civil Site Supervisors/ Engg/ Diploma with or without Experience. Location Karnataka. Contact: 9347083151.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

గోడల నిండా నవ్వుల పువ్వులే

ప్రకాశ్ ఇంట కళా సొబగులు

కార్టూన్ నెస్ట్ వివరాలు చెబుతున్న ప్రకాశ్ శెట్టి

మంగళూరు, న్యూస్‌టుడే : ప్రముఖ వ్యంగ్యచిత్రకారుడు ప్రకాశ్ శెట్టి తన ఇంటి గోడలను పూర్తిగా వ్యంగ్య చిత్రాలతో నింపారు. తన నివాసానికి ‘కార్టూనెస్ట్’ అని పేరు పెట్టుకున్నారు. ఈ గోడలపై చిత్రాలు ప్రతి ఒక్కరినీ నవ్విస్తాయి, ఆలోచించేలా చేస్తాయి, పలకరిస్తాయని ప్రకాశ్ శెట్టి పేర్కొన్నారు. మంగళూరు శక్తినగరలోని ఆయన నివాసం ముందు కంబళ దున్నలను పరుగు పెట్టించే చిత్రం, వసారాలో కూర్చుని మాట్లాడుకుంటున్న అవ్వ-మనవరాలి చిత్రం ఉంటాయి. తన వృత్తి జీవితంలో చక్కని స్పందన అందుకున్న వ్యంగ్య చిత్రాలతో గదుల గోడలపై మరోసారి భారీ స్థాయిలో ఆయన గీచారు. స్విచ్ బోర్డుల పక్కన ఉన్న స్థలంలోనూ చిన్న పిట్టలు, చేపల బొమ్మలు, మంగళూరు ప్రాంతంలోని ప్రజల జీవనశైలికి అద్దం పట్టే చిత్రాలను ఆయన గీచారు. ఇల్లు కట్టడం ఒక్కటే తన కల కాదని, ఇంట్లోకి వచ్చిన వెంటనే అందరినీ ఆకట్టుకునేలా, నా వృత్తి జీవితాన్ని వారి కళ్ల ముందుకు తీసుకురావాలన్న ఆశయంతో ఇలా వ్యంగ్య చిత్రాలు గీచానని తెలిపారు. అన్నీ నలుపు, తెలుపు చిత్రాలు కాగా, వాటి మధ్యలో చార్లీ చాప్లిన్‌ది ఒక్కటే వర్ణ చిత్రం. వీటన్నింటినీ పూర్తి చేసేందుకు నెలన్నర సమయం పట్టిందని ఆయన పేర్కొన్నారు.

చార్లీచాప్లిన్ నటనపై ఆకట్టుకునే వ్యంగ్యచిత్రం

గోడలపై వేసిన భారీ కార్టూన్లు

కావేరి తీరంలో కిలకిలారావాలు

రంగనతిట్టులో విదేశీ పక్షుల సందడి

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : చలికాలం పరిసమాప్తమయ్యే సమయం ఆగమిస్తోంది. ఈలోగానే.. కావేరి నదీతీర రంగనతిట్టులో మరింత ఉల్లాసంగా గడిపి సొంత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు వివిధ జాతుల పక్షులు మునిగాళ్లపై నిలిచాయి. మండ్య జిల్లా శ్రీరంగపట్టణకు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోని రంగనతిట్టు దేశ, విదేశీ రెక్కల జీవులకు ఆలవాలం. వానాకాలం ప్రారంభంలోనే ఇక్కడికి వచ్చివాలే వివిధ జాతుల పక్షులు కావేరి జల ఆధారిత ఆహారాన్ని ఆరగించి, పరిసరాల్లో సంచరించి సందడి చేస్తుంటాయి. చలికాలం ముగిశాక.. మళ్లీ ఉత్తర భారతం, సైబీరియన్ ప్రాంతాలకు వెళ్లిపోతుంటాయి. ఇక్కడ ఉన్నన్నాళ్లు తోటి పక్షులతో కలిసి సంతానోత్పత్తి సాగించి వెనుదిరగడంతో స్థానికంగా వాటి జాతులు అభివృద్ధి చెందుతున్నాయి. ఒక్కోపక్షి ఒక్కో తరహా గూడు సిద్ధం చేసుకోవడం ఇక్కడ చూడొచ్చు. ప్రస్తుతం వేల సంఖ్యలో రెక్కల రెపరెపలు చూడొచ్చు. నదీతీరంలోని వందలాది వృక్షాల ఆధారంగా అవి మనుగడ సాగిస్తున్నాయి. వ్యవసాయ క్షేత్రాల్లోనూ వాటి కదలికలు ముచ్చటగొలుపుతాయి. ఆఫ్రికన్, సైబీరియన్ పక్షిజాతుల వీక్షణకు స్థానికులూ పెద్ద సంఖ్యలో కదలివస్తుంటారు. కనీసం 150కి పైగా పక్షిజాతులు ఇక్కడ మనుగడ సాగిస్తున్నట్లు జంతుశాస్త్ర నిపుణులు విశ్లేషిస్తున్నారు. పెయింటెడ్ స్టార్క్, ఆసియన్ ఓపెన్ బిల్‌స్టార్క్, కామన్ స్పూన్ బిల్, కింగ్‌ఫిషర్, హెరాన్ తదితర జాతుల మనుగడకు ఇక్కడ చక్కని వాతావరణం కనిపిస్తోంది. పెద్దసంఖ్యలో పెలికాన్లు కానవస్తాయి. మొసళ్లు, గబ్బిలాలు విపరీతంగా జీవనం సాగిస్తున్న నేపథ్యంలో అటవీ శాఖ నిపుణుల సాయంతో ఈ క్షేత్రాన్ని వీక్షించడానికి పడవలను అందుబాటులో ఉంచారు. సుమారు 40 ఎకరాలకు పైగా విస్తరించిన రంగనతిట్టు సందర్శనకు కావేరి నదిలో పడవ ప్రయాణం తప్పనిసరి. ఫిబ్రవరి ఆఖరు వరకూ ఇక్కడికి సందర్శకులు వస్తుంటారని అధికారులు వివరించారు.

చెట్టుకొమ్మలపై ఆకట్టుకునే పెలికాన్ పక్షుల జీవన సంబరం

ఆహారం పట్టుకోవడానికి దూకుడు..

నదీనీటిలో.. నీరెండలో రెక్కల జీవుల విలాసం

విలాసవంత వాహనాల జప్తు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : దిల్లీలో కార్లను దొంగిలించి, బెంగళూరు, హైదరాబాద్‌లలో విక్రయిస్తున్న ఇద్దరిని గోవిందపుర ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. హైదరాబాద్ గోల్కొండ పరిధి నివాసి మహ్మద్ ముజాఫర్ అలియాస్ సమీర్ (26), బెంగళూరు ఫ్రేజర్ టౌన్ నివాసి నిజామ్ (37)లను నిందితులుగా గుర్తించారు. వీరి నుంచి 13 విలాసవంతమైన కార్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని జప్తు చేసుకున్నారు. వీటి విలువను రూ.2.31 కోట్లుగా అంచనా వేశామని కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. నిందితుల నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు గోవిందపుర ఠాణా పోలీసులు విచారణను తీవ్రం చేశారు.

పొలంలోనే రైతు ఆత్మహత్య

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : పొలం వివాదానికి సంబంధించి దిలీప్ కుమార్ (35) అనే రైతు తన పొలంలోనే ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. గౌరీబిదనూరు తాలూకా అల్లీపురకు చెందిన బాధితుడు పొలం వివాదానికి సంబంధించి కోర్టు మెట్లెక్కి విజయం దక్కించుకున్నారు. తీర్పును ప్రశ్నిస్తూ పొరుగు పొలాల యజమానులు వెంకటరాజు, గిరిజమ్మ, కృష్ణప్పలు డీసీ కోర్టులో అప్పీలుకు వెళ్లారు. గత ఆరు నెలలుగా ఇదే అంశమై వారు ముగ్గురూ తనను వేధిస్తున్నారని ఆరోపిస్తూ దిలీప్‌కుమార్ బుధవారం ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అల్లీపుర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పాతకక్షలతో ఇంటికి నిప్పు

కార్వార, న్యూస్‌టుడే : కుమటా తాలూకా దేవరహక్కల గ్రామ నివాసి దినకర్ ఇంటికి ఫైసాన్ జాఫర్ (18) అనే యువకుడు నిప్పు పెట్టాడు. తన కుటుంబ సభ్యులతో కలిసి కుమటాలో జరుగుతున్న వెంకటరమణ స్వామి జాతరకు దినకర్ వెళ్లిన సమయంలో నిందితుడు మంగళవారం రాత్రి నిప్పు పెట్టాడు. స్థానికులు అక్కడకు చేరుకుని నిందితుడ్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. సకాలంలో అగ్నిమాపకదళ సిబ్బంది తమ వాహనాలతో వచ్చి మంటల్ని అదుపు చేశారు. పాత కక్షలతోనే నిందితుడు ఇంటికి నిప్పు పట్టాడని కుమటా గ్రామీణ ఠాణా పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు.

కన్నుమూసిన ‘యువరాజా’

మైసూరు, న్యూస్‌టుడే : మైసూరు జంతు ప్రదర్శనశాలలో అతి పెద్ద జిరాఫీ ‘యువరాజా’ బుధవారం కన్నుమూసింది. గత ఏడాది డిసెంబరు 10న పాతికేళ్లకు చేరుకున్న జిరాఫీ వయోసహజ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటోంది. సాధారణంగా జిరాఫీలు 20-25 ఏళ్ల మాత్రమే జీవిస్తాయి. ఇది పాతికేళ్ల మీద ఒక నెల అదనంగా జీవించిందని జూ అధికారులు తెలిపారు.

నగల దుకాణంలో దోపిడీ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఆభరణాలు కొనుగోలు పేరిట వచ్చిన ముగ్గురు ఆగంతకులు 30 గ్రాముల ఆభరణాలు, రూ.50 వేల నగదుతో పరారయ్యారు. దాసనపురలోని రామ్‌దేవ్ నగల దుకాణానికి మంగళవారం సాయంత్రం రెండు ద్విచక్రవాహనాల్లో వచ్చిన నిందితులు చెవి పోగులు చూపించి, ఇదే డిజైన్‌లో మరో జత పోగులు చూపించమన్నారు. తమ వద్ద ఆ డిజైన్ లేదని దుకాణం యజమాని కుమారులు గౌతమ్, విష్ణు చెబుతుండగానే నిందితుల్లో ఒకడు తుపాకీ తీసి బెదిరించాడు. మరొకడు వారి మొహాలపై పిడిగుద్దులు కురిపించాడు. చేతికి దొరికిన ఒక ఆభరణం, పెట్టెలోని నగదును తమ సంచిలో నింపుకొని పరారయ్యారు. దుకాణం యజమాని మాణిక్ రామ్ ఫిర్యాదుతో మాదనాయకనహళ్లి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మెరిసిన వేరుసెనగ

క్వింటాల్ ధర రూ.13,269

బళ్లారి విపణికి తరలివచ్చిన వేరుసెనగ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ (ఏపీఎంసీ) చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో వేరుసెనగ ధర రూ.13,269 పలికింది. రోజు రోజుకు ధర పెరుగుతుండటంతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుండగా, వినియోగదారులు మాత్రం కొనుగోలు చేయడానికి భయపడే పరిస్థితి నెలకొంది. బళ్లారి ఏపీఎంసీ మార్కెట్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి వేరుసెనగ సరకు వస్తోంది. బుధవారం అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మండలం మల్లికుర్తి గ్రామానికి చెందిన రైతు హనుమంత 45 బస్తాలను బళ్లారి ఏపీఎంసీ మార్కెట్‌కు తీసుకుని వచ్చారు. దొడ్డనగౌడ అండ్ సన్స్ కమిషన్ దుకాణం వద్ద సరకు దింపారు. వ్యాపారులు ఉదయం సాంపిల్ వేరుసెనగ కాయలను తీసుకుని పరిశీలించారు. 100 గ్రాముల వేరుసెనగ కాయలను విత్తనాలు చేయగా 76 గ్రాములు వచ్చింది. దీంతో పాటు విత్తనాల్లో నూనె శాతం ఎక్కువగా ఉండటంతో శివ ఇండస్ట్రియల్ యజమాని కృష్ణ క్వింటాల్ ధర రూ.13,269తో టెండర్ వేశారు. మార్కెట్ చరిత్రలో రికార్డ్ స్థాయిలో ధర నమోదైంది. మంగళవారం కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు మార్కెట్‌లో క్వింటాల్ ధర రూ.13,100 రికార్డ్ స్థాయిలో నమోదైంది. బుధవారం బళ్లారి ఏపీఎంసీ మార్కెట్‌లో రికార్డ్ స్థాయిలో రూ.13,269 ధర నమోదైంది.



రైల్లో నిలుచున్న మంత్రి

మెట్రోలో ప్రయాణించిన అమాత్యుడు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : బెంగళూరు వాహన రద్దీలో ప్రయాణం కన్నా మెట్రోలో ప్రయాణం సౌకర్యంగా ఉందని వైద్య విద్య మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్‌పాటిల్ పేర్కొన్నారు. విధానసౌధ నుంచి బొమ్మసంద్ర వరకు మెట్రోలో ప్రయాణించి నారాయణ హెల్త్ సిటీకి వెళ్లారు. అక్కడ కార్యక్రమంలో పాల్గొని మళ్లీ విధానసౌధకు మెట్రోలో తిరిగి వచ్చారు. సాధ్యమైనంత వరకు మెట్రో సేవలను వినియోగించుకోవాలని నగరవాసులకు ఆయన సూచించారు.

పుణ్యక్షేత్రాలకు వెళితే.. ఇంట్లో దొంగలుపడ్డారు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : ఉత్తరహళ్లికి చెందిన ఒక కుటుంబం ప్రయాగరాజ్‌లో జరిగిన కుంభమేళాకు వెళ్లిన విషయాన్ని గుర్తించి, దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేశామని సుబ్రహ్మణ్యపుర ఠాణా పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి 350 గ్రాముల ఆభరణాలు, కొన్ని వెండి నాణేలు, రూ.50 వేల నగదు దొంగిలించారు. నిందితులను అరెస్టు చేసి చోరీ సొత్తును జప్తు చేసుకున్నారు. దొంగలించిన ఆభరణాలను పీణ్యలోని ఒక నగల దుకాణంలో తాకట్టు పెట్టారని గుర్తించి, జప్తు చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

గుప్పుమన్న గంజాయి మూటలు

జప్తు చేసుకున్న గంజాయి మూటలు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : స్థానికులకు మాదక ద్రవ్యాన్ని విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రూ.60 లక్షల విలువైన గంజాయిని జప్తు చేసుకున్నామని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ వెల్లడించారు. వీరి నుంచి 78.450 కిలోల గంజాయిని తలఘట్టపుర ఠాణా పోలీసులు జప్తు చేసుకున్నారని చెప్పారు. నిందితులకు గంజాయి సరఫరా చేసిన వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని నైరుతి విభాగం డీసీపీ అనితా బి.హద్దణ్ణనవర్ తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసు బృందాన్ని ఏసీపీ గిరీశ్, తలఘట్టపుర ఠాణా ఇన్‌స్పెక్టర్ ఆర్‌ఎస్ చౌధరి అభినందించారు.

చోర దంపతుల ఆటకట్టు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : జాతర, మార్కెట్లు, రద్దీగా ఉన్న ప్రదేశాలకు వచ్చిన మహిళలను లక్ష్యంగా చేసుకుని గొలుసు చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. మైసూరు హెచ్‌డీ కోటె తాలూకాకు చెందిన దంపతులు శ్రీకాంత్ (42), గాయత్రి (33)లను నిందితులుగా గుర్తించారు. వీరి నుంచి రూ.60 లక్షల విలువైన 398 గ్రాముల ఆభరణాలను జప్తు చేసుకున్నారు. కమ్మసంద్ర పరిధి వద్ద రఫాళ్యలో ఉంటున్న వీరిద్దరూ పాత్రలు విక్రయించుకుంటూ, శిరోజాలు కొనుగోలు చేసుకుంటూ ఇంటింటికీ తిరిగేవారు. ఆలయాల వద్ద జాతర జరిగే సమయంలో వీరు చోరీలకు పాల్పడుతూ వచ్చేవారని కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. వీరి అరెస్టుతో ఆరు కేసులు పరిష్కారమయ్యాయని కేఆర్‌పురం ఠాణా ఇన్‌స్పెక్టర్ రామమూర్తి తెలిపారు.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

స్టే ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే: బుద్ధిమాంద్యంతో బాధపడుతున్న యువకుని మూత్రపిండాల విక్రయం, అనుమానాస్పద రీతిలో మృతికి సంబంధించిన కేసులో ఎస్సై వి సంతోష్, హెడ్ కానిస్టేబుల్ కేవస్ గోపాల్‌కు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ విధించిన జరిమానాపై జస్టిస్ బీఎం.శ్యామ్‌ప్రసాద్ స్టే విధించారు. సిద్ధాపుర ఠాణాలో 2020లో యాదగిరికి చెందిన దివ్యాంగుడు శంకరప్ప (29) మూత్రపిండాల విక్రయం, అనుమానాస్పద స్థితిలో మృతి కేసులో వీరిద్దరూ నిర్లక్ష్యంగా వహించారని ఫిర్యాదులు వచ్చాయి. ఎస్సై నుంచి రూ.1.5 లక్షలు, కానిస్టేబుల్ నుంచి రూ.లక్ష జరిమానా వసూలు చేసి, శాఖాపరమైన దర్యాప్తు చేయాలని డీజీపీకి మానవహక్కుల సంఘం సిఫార్సు చేసింది. దాన్ని ప్రశ్నిస్తూ వారిద్దరూ వేసుకున్న అర్జీని విచారణ చేసి స్టే ఇచ్చిన న్యాయమూర్తి, తదుపరి విచారణను ఫిబ్రవరి 27కు వాయిదా వేశారు.

చెత్త.. నిర్లక్ష్యం కొండంత

వ్యర్థాలను తింటున్న ఆవు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: నగర జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో వ్యర్థాల తొలగింపు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోంది. పలు ప్రాంతాలలో వ్యర్థాలను తీసుకువెళ్లేందుకు వస్తున్న సిబ్బంది ఆలస్యంగా రావడంతో బస్టాపులు, సీసీ కెమెరాలు లేని కూడళ్లు, పాదచారి మార్గాల్లో వాటిని పడేసి వెళ్తున్నారు. అధికార పార్టీ నిర్లక్ష్యంతో గార్డెన్ సిటీ గార్బేజ్ సిటీగా మారిపోతుందని భాజపా నాయకులు దుయ్యబట్టారు. ఇలా పడేసిన వ్యర్థాల నుంచి తన ఆహారాన్ని వెతుక్కు తింటున్న ఆవును ఈ చిత్రంలో చూడవచ్చు.

హోసూరు కబుర్లు

మాజీ సీఎం రాకతో ఏఐఏడీఎంకే శ్రేణుల సందడి

పళనిస్వామికి స్వాగతం పలికిన నాయకులు

హోసూరు,న్యూస్‌టుడే: పట్టణానికి విచ్చేసిన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. పార్టీ కార్యదర్శి ఎడ్డెపాడి పళనిస్వామికి పార్టీ నాయకులు, ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. హోసూరు పారిశ్రామికవాడలోని హిల్స్ హోటల్ మండపంలో మాజీ మంత్రి, ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. పార్టీ కో-ఆర్డినేటరు కె.పి.మునిస్వామి ఇంట శుభ కార్యక్రమంలో పాల్గొనడానికి మంగళవారం రాత్రి ఆయన వచ్చారు. మాజీ మంత్రి పి.బాలకృష్ణారెడ్డి నేతృత్వంలో వేల సంఖ్యలో కార్యకర్తలు పళనిస్వామికి ఘనంగా స్వాగతం పలికారు. కృష్ణగిరి నుంచి హోసూరు పారిశ్రామికవాడ మూకండపల్లి వరకు 50 కి.మీ. మేర ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. పార్టీ జెండాలను ఎగురవేసి సందడి సృష్టించారు. పార్టీ సీనియరు నాయకులైన పాల్.ఎస్.నారాయణ్ నేతృత్వంలో ఆయనను ఘనంగా స్వాగతించారు. హోసూరు, వేపనహళ్ళి, తళి డెంకణీకోట, అంచెట్టి ప్రాంతాల నుంచి వేలు సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా హోసూరులో రాకపోకలు గంటలు సేపు స్తంభించాయి. వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం పళనిస్వామి సేలంలోని తన నివాసానికి తిరుగు ప్రయాణం అయ్యారు.

డీఎంకే ఎన్నికల హామీ నెరవేర్చాలని ఆందోళన

బీడీఓ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

హోసూరు,న్యూస్‌టుడే: స్థానిక బి.డి.ఒ. కార్యాలయం ఎదుట విశ్రాంత ప్రభుత్వోద్యోగుల సంఘం అధ్యక్షుడు దురై నేతృత్వంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆందోళనలో అధిక సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. డి.ఎం.కె. ప్రభుత్వం ఎన్నికల హామీ నెరవేర్చాలని పట్టుబట్టారు. పట్టణాభివృద్ధి శాఖలో దినసరి కూలీలుగా పని చేస్తున్న కార్మికులు, పౌష్టికాహార పథకం కింద పని చేస్తున్న ఉద్యోగులు,రెవెన్యూ సహాయకులు, అంగన్‌వాడీ ఉద్యోగులు, గ్రంథాలయ సహాయకులు, గ్రామ పంచాయతీ సహాయకులకు కనీసం రూ.7,850 పింఛన్ ఇవ్వాలని డిమాండు చేస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ శ్రీనివాసులు, విశ్రాంత సహాయ విద్యాధికారులైన ఐ.కెంపన్న, శ్రీనివాసన్, అటవీశాఖకు చెందిన రామలింగం తదితరులు పాల్గొన్నారు.

అడవి మధ్యలో కంచె వద్దని రాస్తారోకో

జె.సి.బి. యంత్రానికి అడ్డంగా నిలబడిన జనం

డెంకణీకోట న్యూస్‌టుడే: అడవి మధ్యలో కంచె నిర్మించడం వల్ల మళ్లీ ఏనుగుల గుంపు గ్రామాల వైపు వచ్చే ప్రమాదముందని గ్రామస్థులు ఆందోళనకు దిగారు. తమిళనాడు ప్రభుత్వం ఏనుగులు తమ గ్రామాలవైపు, పంటలవైపు కాకుండ ఉండటం కోసం కర్ణాటక సరిహద్దుల్లోని దేవరబెట్ట, జవళగిరి, డెంకణీకోట మార్గంలోని ఊడేదుర్గం వారకును, సాతనక్కల్, దడికల్, బసవనపల్లి, తట్టసంద్రం, గోవిందపల్లి రహదారి మీదుగా బేవనత్తం వరకు సుమారు 140 కి.మీ దూరం గుంతలు తవ్వి కంచె నిర్మాణం చేపట్టింది. తాజాగా బసవనపల్లి వద్ద ముందుగానే తవ్విన గుంతల్లో కాకుండా అడవి మధ్యలో వేరే మార్గంలో కంచె వేయడానికి జె.సి.బి యంత్రం తీసుకురాగా జనం అడ్డుగా నిలిచి నిరసన తెలిపారు. యథా ప్రకారం కంచె వేయకపోతే డెంకణీకోట తాలూకా కార్యాలయం ఎదుట రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు. విషయం తెలిసిన వెంటనే అడవీశాఖాధికారులు వచ్చి తగిన చర్యలు తీసుకొంటామని హామీ ఇవ్వడంతో ప్రజలు పోరాటం విరమించుకొన్నారు.

ఒంటరి ఏనుగు సంచారం

నడిరోడ్డుపై నిలిచి ఉన్న ఏనుగు

డెంకణీకోట న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం బన్నేరుగట్ట అడవి నుంచి వచ్చిన 100కు పైగా ఏనుగులు అక్కడక్కడ మకాం వేసి పగలు అడవిలో ఉంటూ రాత్రివేళల్లో రైతులు పండించిన పంటలను తిని, తొక్కి నాశనం చేస్తున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. వీటి వల్ల ప్రాణ నష్టం ఉంటుందేమోనని రైలులు భీతిల్లుతున్నారు. ఈ క్రమంలో గుంపు నుంచి విడిపోయి ఒక ఒంటరి ఏనుగు తాలూకాలోని అనేక ప్రాంతాల్లో సంచరిస్తుండంతో జనం హడలిపోతున్నారు. మంగళవారం రాత్రి ఈ ఏనుగు మరగట్ట ప్రధాన రోడ్డుపై నిలిచి హల్‌చల్ చేసింది.

బాలికపై అత్యాచారం..పోక్సో కేసు నమోదు

ముళబాగిలు, న్యూస్‌టుడే: బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడి గర్భవతిని చేసిన బంగారుపేట రైతు సంఘ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు త్యారనహళ్లి టి.ఎన్.రామేగౌడపై పోక్సో కేసు నమోదైంది. బంగారుపేట పోలీసులు నిందితుణ్ని మంగళవారం సాయంత్రం అరెస్ట్ చేశారు. తన 14 ఏళ్ల కుమార్తెపై అత్యాచారం జరిగిందని, ఆరోపిస్తూ బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతణ్ని బుధవారం బంగారుపేట కోర్టులో హాజరుపరిచారు. అనంతరం న్యాయనిర్బంధానికి తరలించారు.

సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

ఆందోళన చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: దివ్యాంగులకు నిర్వహిస్తున్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ బోధన, బోధనేతర సిబ్బంది స్వాతంత్ర్య ఉద్యానవనంలో బుధవారం ధర్నాకు దిగారు. ప్రభుత్వ నిధుల ద్వారా ప్రత్యేక పాఠశాలల బోధకులు రూ.80 వేల వరకు వేతనాలు అందుకుంటుండగా, ప్రభుత్వ పాఠశాలల్లో సేవలు అందిస్తున్న తాము రూ.40 వేలకే పరిమితమయ్యాయని ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు కాంతి హరీశ్ ఆవేదన వెలిబుచ్చారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సంఘాలు, సమాఖ్యల ప్రతినిధులు సోమనాథ్ మహాజన్ శెట్టర్, వసంతకుమార్ శెట్టి, సంజయ్ సరబద్ నేతృత్వంలో అన్ని జిల్లాల నుంచి 2500 మంది సభ్యులు ధర్నాలో పాల్గొన్నారు. దివ్యాంగ విద్యార్థులకు ఇవ్వవలసిన పింఛనులోనూ తారతమ్యం ఉందని ఆరోపించారు. కర్ణాటకలో 250 పాఠశాలల్లో 180వరకు మాత్రమే ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. తమకు సమాన వేతనం, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల వృద్ధి తదితర డిమాండ్లను పరిష్కరించకపోతే భవిష్యత్‌లో ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు.

క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

పరుగు పందెంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు

తుమకూరు, న్యూస్‌టుడే: మనిషి ఎల్లవేళలా క్రియాశీలంగా ఉండాలని ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లాధికారి శుభాకల్యాణ్ పిలుపునిచ్చారు. ఎం.జి.స్టేడియంలోని జి.పరమేశ్వర్ ఇండోర్ గేమ్ స్టేడియం సభాప్రాంగణంలో జిల్లా స్థాయి ప్రభుత్వ ఉద్యోగుల క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ పోటీలు రెండురోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సర్వత్తమ సేవా ప్రశస్తులను ఉద్యోగులు, అధికారులకు జిల్లాధికారి అందజేశారు. ఏ వయసు వారైనా క్రీడల్లో పాల్గొంటే శారీకంగా, మాసికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. తుమకూరు జిల్లాలో గత రెండు సంవత్సరాల్లో నిర్వహించిన అనేక అభివృద్ధి పనుల్ని జిల్లా వ్యాప్తంగా అన్ని హోదాల్లోని అధికారులు, ఉద్యోగులు సహకరించడంతోనే సాధ్యమైందన్నారు. రెండు సార్లు ముఖ్యమంత్రి కార్యక్రమాలు, రాష్ట్రస్థాయి ఒలింపిక్ క్రీడాపోటీలు, దసరా, సంక్రాంతి ఉత్సవాలు విజయవంతం చేయగలిగామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సి.ఎస్. షడాక్షరి మాట్లాడుతూ జిల్లా శరవేగంతో ఎదుగుతోందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని జీవితంలోనూ ఓటమికి నిరాశ చెందక గెలుపునకు మొదటి మెట్టుగా భావించాలన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పీఎస్‌కు బదులుగా ఓపీఎస్ అమలుకు ప్రభుత్వంతో చర్చిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తుమకూరుకు చెందిన జాతీయ ఖోఖో క్రీడాకారిణి చైత్రా స్కేటింగ్ క్రీడాకారిణి జయతీక్షణవీరాను సత్కరించారు. 2024, 2025 సంవత్సరాల సర్వోత్తమ సేవా ప్రశస్తుల్ని 20మందికి అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్, మహానగర పాలికె కమిషనర్ శుభా, మధుగిరి విద్యా జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రంగప్ప, యువసబలీకరణ క్రీడాశాఖ అధికారి రోహిత్ గంగాధర్, విద్యాధికారి హనుమంతప్ప వివిధ తాలూకాల సంఘం ప్రతినిధులు అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులను సర్వోత్తమ ప్రశస్తితో సత్కరిస్తున్న జిల్లాధికారి శుభాకల్యాణ్

ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదు

పుస్తకావిష్కరణలో ముకుందరాజ్, జయకర తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదు. దాన్ని వినియోగించే మనస్థితి ఉండాలని కేంద్ర సాహిత్య అకాడమి అధ్యక్షుడు ఎల్.ఎన్.ముకుందరాజు తెలిపారు. బుధవారం బెంగళూరు విశ్వవిద్యాలయం జ్ఞానభారతి సభాంగణంలో డాక్టర్ అప్పాజీ రచించిన చైత్రది కవన అనే పుస్తకాన్ని ముకుందరాజు, కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఎన్.ఎం. జయకర, కన్నడ అధ్యయన కేంద్రం ముఖ్యుడు డామ్నిక్ తదితర ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముకుందరాజు మాట్లాడుతూ సాహితీ ప్రముఖులు శేఖ్‌మస్తాన్-రిటైర్డ్, డాక్టర్ అప్పాజీ రాత్రీపగళ్లు శ్రమించి తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారన్నారు. ఉపకులపతి జయకర మాట్లాడుతూ అప్పాజీ వంటి సాహితీవేత్తలు తమ విశ్వవిద్యాలయంలో ఉండటం తమకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రముఖులు సునీత పుస్తక పరిచయం చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

సంఘానికి కొత్త అధ్యక్ష, ఉపాధ్యక్షులు

ఎన్నికైన వారికి అభినందనలు తెల్పుతున్న సభ్యులు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: ఆర్‌వీ రోడ్డులోని శ్రీనిధి సౌహార్ద సహకార బ్యాంకు బోర్డు ఎన్నికల్లో అధ్యక్షుడిగా సదాశివ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సి.చెన్నారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరు 2031 వరకు బ్యాంకు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కొనసాగనున్నారు. ఇతర బోర్డు డైరెక్టర్లు వీరిద్దరికీ పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల క్రికెట్ విజేత బీజీఎస్

ప్రిన్సిపల్ మాలిని దత్తాతో విజేత జట్టు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: కర్ణాటక క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కె.ఎం. రామప్రసాద్ షీల్డ్ అండర్-16 క్రికెట్ పోటీల్లో బీజీఎస్ నేషనల్ పబ్లిక్ స్కూల్ ఛాంపియన్ గౌరవాన్ని దక్కించుకొంది. రేవా మైదానంలో జరిగిన ఫైనల్ పోటీలో బీజీఎస్ జట్టు 48 పరుగుల తేడాతో వివేకానంద స్కూల్ జట్టుపై గెలిచింది. జె.యశస్‌రెడ్డి నాయకత్వంలో మొదట బ్యాటింగ్ చేసిన బీజీఎస్ జట్టు 38.5 ఓవర్లలో 218 పరుగులు సాధించింది. లక్ష్య ఛేదనలో వివేకానంద జట్టు 39.1 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌటయి ఓటమి చవిచూసింది. ఈ పోటీలో ముగింపు వేడుకల్లో పాల్గొన్న బీజీఎస్ జట్టు ప్రిన్సిపల్ డాక్టర్ మాలినీ ఎం.దత్తా, క్రీడా కో-ఆర్డినేటర్ డాక్టర్ రమేశ్‌కుమార్ దొరైరాజు, ప్రధాన కోచ్ నవీన్‌కుమార్, కోచ్ లోకేశ్ నాయక్ విజేత జట్టు సభ్యులను అభినందించారు.

క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు

బెంగళూరు(పిణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే: నేటి కంప్యూటర్ యుగంలో విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదువుకొంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకొంటారని ఐఏఎస్ అధికారి యతీష్ పేర్కొన్నారు. కమ్మగుండనహళ్లిలో అశోక్ అంతర్జాతీయ స్కూల్ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేబీసీ ట్రస్ట్ ఛైర్మన్ కె.సి.అశోక్‌తో కలిసి దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వార్షికోత్సవంలో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు ఉల్లాసంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకుడు మారసంద్ర మునియప్ప, భాజపా నాయకుడు మరిస్వామి, నటి నిమిషా, చంద్ర, కె.సి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

అజిత్‌పవార్‌కు ఒలింపిక్స్ సంఘం సంతాపం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్‌పవార్ కన్నుమూతకు కర్ణాటక ఒలింపిక్స్ సంఘం అధ్యక్షుడు కె.గోవిందరాజు సంతాపాన్ని వ్యక్తం చేశారు. బుధవారం విమాన ప్రయాణంలో అజిత్‌పవార్ మృతి చెందారు. మహారాష్ట్ర ఒలింపిక్ సంఘం అధ్యక్షుడిగా కూడా పవార్ విధులు నిర్వహించారని గోవిందరాజు శ్లాఘించారు.

ప్రభుత్వానికి తాఖీదులు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే: కర్ణాటక మహర్షి వాల్మీకి అభివృద్ధి మండలిలో అకౌంటెంట్ పి.చంద్రశేఖర్ ఆత్మహత్యకు సంబంధించి తనపై నమోదైన కేసు, న్యాయస్థానంలో దాఖలైన అభియోగపత్రాన్ని రద్దు చేయాలని కార్పొరేషన్ మాజీ ఎండీ జేజీ పద్మనాభ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై ఆక్షేపణలు వ్యక్తం చేసేందుకు అవకాశం కల్పించిన జస్టిస్ ఎం.నాగప్రసన్న ప్రభుత్వానికి నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 12కు వాయిదా వేశారు.

పోలీసు మాళప్పకు వీడ్కోలు

పావగడ,న్యూస్‌టుడే: పట్టణంలోని పోలీసుస్టేషన్‌లో మూడు సంవత్సరాల నుండి విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ మాళప్ప బద్దల్లి యాదగిరి జిల్లాకు బదిలీ కావడంతో పోలీసుస్టేషన్‌లోని అధికారులు, సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. విధుల్లో మాళప్ప చూపిన చొరవను సీఐ ఎం.ఆర్. సురేశ్ కొనియాడారు. కార్యక్రమంలో పీఎస్‌ఐ శివప్ప, ఏఎస్‌ఐలు ఈశ్వరప్ప, ఉమేశ్, హెడ్ కానిస్టేబుళ్లు నాగేశ్, రామకృష్ణ, శ్రీనివాసులు, సిబ్బంది దీపక్, ప్రవీణ్, నవీన్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం పేరిట బెంగళూరు వాకథాన్

టీషర్టులు ప్రదర్శిస్తున్న సంస్థ ప్రతినిధులు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే: అందరికీ ఆరోగ్యం పేరిట నగరంలో శనివారం 'బెంగళూరు వాకథాన్'ను నిర్వహిస్తున్నామని సమర్థనం ట్రస్ట్ ఫర్ ది డిజేబుల్ ప్రకటించింది. ఓపెన్ టెక్స్ట్ సహకారంతో 19వ ఏడాది వాకథాన్‌కు సంబంధించిన టీషర్టులను బుధవారం ఆవిష్కరించారు. రెండు సంస్థల ప్రతినిధులు మహంతేశ్ జి.కివడెసణ్ణవర్, మనోజ్ నాగపాల్‌లు విలేకరులతో మాట్లాడుతూ జయనగర కిత్తూరు రాణి చెన్నమ్మ క్రీడా మైదానం నుంచి ఆ రోజు ఉదయం 9 గంటలకు వాకథాన్ ప్రారంభమవుతుందని చెప్పారు. దివ్యాంగులు, వివిధ రంగాలకు చెందిన యువత, ఉద్యోగులు, స్థానికులు పెద్ద సంఖ్యలో వాకథాన్‌లో పాల్గొనేందుకు ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు.

ఉద్యానవనాలను పరిరక్షించుకోవాలి:ఎమ్మెల్యే

భూమిపూజలో పాల్గొన్న సోమశేఖర్ తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: ప్రజల ఉపయోగానికి ఉద్యానవనాలను అభివృద్ధి చేసి సిద్ధం చేస్తున్నట్టు ఎమ్మెల్యే ఎస్.టి.సోమశేఖర్ తెలిపారు. యశ్వంతపుర విధానసభా క్షేత్రం ఉల్లాళువార్డ్ పరిధి ఉపకార్ లేఔట్‌లో ఉద్యానవనానికి జీబీఏ తరఫున రక్షణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. జీబీఏ పరిధిలోని కెంగేరి ఉపనగరంలో ఉన్న ఉద్యానవనంలో మొక్కలు నాటి పాదచారుల మార్గం నిర్మాణం, కుర్చీల ఏర్పాటు పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఉపకార్ లేఔట్‌లో ఉద్యానవనం భూకబ్జా జరగకుండా ఉండేందుకు పార్క్ చుట్టూ కమ్మీలను పాతించనున్నామన్నారు. లేఔట్ నివాసులు ఉద్యానరక్షణ సమితిని ఏర్పాటు చేసుకొని ఈ పార్క్ బాధ్యతలను చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రోటరీ ఉల్లాళు సంస్థ తరఫున ఉద్యానవనంలో స్థానికుల కోసం కుర్చీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెరోహళ్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్, మహిళా విభాగం అధ్యక్షురాలు సుమజనార్దన్, వెనుకబడ్డ వర్గాల విభాగం అధ్యక్షుడు దాదాపీర్, వార్డ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్ గౌడ, రోటరీ పదాధికారులు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

నకిలీ పుస్తకాలపై ఫిర్యాదు

బెంగళూరు (జేపీనగర): దివంగత రచయిత రవి బెళగెరె రచించిన 'హేళి హోగు' కారణ పుస్తకం నకిలీ ప్రతులు ఆన్‌లైన్‌లో విక్రయానికి వచ్చాయని ఆయన కుమార్తె భావనా బెళగెరె గుర్తించారు. ప్రముఖ ఆన్‌లైన్ మార్కెట్లతో పాటు వివిధ పుస్తక విక్రయ పోర్టల్స్‌లోనూ ఈ నకిలీ పుస్తకం అందుబాటులో ఉందని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఒక్కో సంస్థ రూ.కోటి తమకు చెల్లించాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ముసుగుదొంగల భయం

బాగలకోటె: ముసుగు (మాస్క్)లు ధరించి దొంగతనాలకు పాల్పడుతున్న గ్యాంగ్ సభ్యులు మళ్లీ రెచ్చిపోతున్నారు. ఇళకల్ తాలూకా గోరబాళ గ్రామంలో ఆరు ఇళ్ల తలుపులు పగలగొట్టి నిందితులు దొంగతనాలకు పాల్పడి పరారయ్యారని గుర్తించారు. తాళాలు వేసుకున్న ఇళ్లే లక్ష్యంగా వీరు దొంగతనాలకు పాల్పడుతున్నారని ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు. హుచ్చప్ప రక్కసగి అనే వ్యక్తి నివాసంలో 8 గ్రాముల ఆభరణాలు, రూ.97 వేల నగదు దొంగతనమైంది. మిగిలిన వారి ఇళ్లలో వంటపాత్రలు, ఇతర వస్తువులు దొంగలపాలయ్యాయి. ఇళకల్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తొమ్మిది స్టేషన్ల వద్ద ఉచిత పార్కింగ్

మెట్రో స్టేషన్ సమీపంలో సైకిల్ స్టాండ్

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే: సైకిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు నమ్మ మెట్రో ముందుకు వచ్చింది. ఇప్పటి వరకు మెట్రోస్టేషన్ల వద్ద సైకిళ్లను నిలుపుకునేందుకు గంటకు రూ.1, గరిష్ఠంగా రూ.10 వసూలు చేస్తూ వచ్చిన నమ్మ మెట్రో ఇప్పుడు తొమ్మిది స్టేషన్ల వద్ద ఉచితంగా సైకిళ్లను నిలుపుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మైసూరు రోడ్డు, బైయప్పనహళ్లి, మాదవర, పీణ్య ఇండస్ట్రీ, జేపీనగర, బీటీఎం లేఅవుట్, ఎలక్ట్రానిక్ సిటీ, రాగిగుడ్డ, జయదేవ ఆసుపత్రి స్టేషన్ల ఆవరణలోని స్టాండ్లలో సైకిళ్లను ఉచితంగా నిలుపుకునే అవకాశాన్ని కల్పించింది. మిగిలిన స్టేషన్లలో పార్కింగ్ రుసుము ఇప్పుడు ఉన్న విధంగానే కొనసాగనుంది. మెట్రో స్టేషన్ వరకు సైకిల్‌పై వచ్చి, అక్కడి నుంచి తమ రాకపోకలను కొనసాగించేలా ప్రయాణికులను ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని అధికారులు తెలిపారు.

జోరుగా స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు

బెంగళూరు(జాలహళ్లి),న్యూస్‌టుడే: దేశీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ టెసినో ఇండియా తాజా స్మార్ట్‌ఫోన్ స్పార్క్ గో3 రిటైల్ లాంచ్‌ను టెక్నో ఇండియా ప్రాంతీయ డైరెక్టర్ దీపాంషు అరోరా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు జోరందుకొన్నాయన్నారు. తాము ఆఫ్‌లైన్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ పైన దృష్టి పెడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక డిస్ట్రిబ్యూటర్ అనీల్ సురానా, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు

అంబరీశ్ అభిమానుల ఆగ్రహం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : దివంగత నేత, నటుడు అంబరీశ్‌ను ఉద్దేశించి లోక్‌సభ మాజీ సభ్యుడు శివరామేగౌడ చేసిన వ్యాఖ్యలు మండ్య జిల్లాలో వైరల్‌గా మారాయి. డిప్యూటీ సీఎం డీకేకు శివరామేగౌడ అత్యంత ఆప్తుడు, బంధువు. అంబరీశ్‌ను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు ఇప్పటివి కాదని, తమ జిల్లాలో అందరూ ప్రేమతో మాట్లాడుకునే మాటలనే కొందరు వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ఆయన ఆక్రోశించారు. శివరామేగౌడ తీరును అంబరీశ్ అభిమానులు ఖండించారు.

చైతన్యకు ఉద్యోగభాగ్యం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : గత ఏడాది నవంబరు 25న రోడ్డు ప్రమాదంలో కన్నుమూసిన సీనియర్ ఐఏఎస్ అధికారి మహంతేశ్ బీళగి కుమార్తె చైతన్య ఎం.బీళగికి సీఎం సిద్ధరామయ్య ఉద్యోగ నియామకపత్రాన్ని బుధవారం విధానసౌధలో అందజేశారు.

వీబీ జీ రామ్ జీ పథకానికి జేడీఎస్ మద్దతు

నిఖిల్ కుమారస్వామి

శివాజీనగర, చింతామణి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వీబీ జీ రామ్ జీ పథకం కూలి, కార్మికుల ఆర్థికశక్తిని పెంచుతుందని జేడీఎస్ నుంచి ఇందుకు సంపూర్ణ మద్దతు ఉంటుందని పార్టీ నాయకుడు నిఖిల్ కుమారస్వామి వెల్లడించారు. జేకే భవన్‌లో మాజీ ఎమ్మెల్యే, జేడీఎస్ కోర్ కమిటీ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డితో పాటు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గాంధీని అవమానించారని ఆరోపిస్తున్న కాంగ్రెస్ దిల్లీ, హైదరాబాదు విమానాశ్రయాలకు ఎందుకు గాంధీ పేరు పెట్టలేదని దుయ్యబట్టారు. దళారులు, గుత్తేదారులకు మాత్రమే అనుకూలంగా ఉన్న మనరేగా వ్యవస్థ అక్రమాలకు, అవినీతికి ఉపయోగపడేదని వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జీరామ్‌జీ పథకం వల్ల 125 రోజులు ఉపాధితో పాటు కార్మికుడికి ఏటా రూ.46,800 నేరుగా సకాలంలో కార్మికుని ఖాతాలో జమ అవుతుందని, ప్రతి గ్రామంలో కార్మికులు సంతోషపడుతుంటే కాంగ్రెస్ మాత్రం వ్యతిరేకిస్తోందని, గ్యారంటీలకు రూ.51 వేలు వినియోగించే కాంగ్రెస్ జీ రామ్‌జీకి రూ.1000 ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. రాష్ట్రమంతటా ప్రతి గ్రామంలో ప్రచారం చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వివరించారు.

రహదారి ప్రమాదంలో యువకుడి దుర్మరణం



అభయ్

చింతామణి, న్యూస్‌టుడే: కారును ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలొదిలాడు. మృతుణ్ని కోలార్ సర్కిల్ వద్ద నివసించే అభయ్ (22)గా గుర్తించారు. కడప రహదారిలోని జె.కె. భవన్ వద్ద ప్రమాదం సంభవించింది. చిన్నసంద్ర వైపు నుంచి కోలారు సర్కిల్‌కు వస్తుండగా మదనపల్లె నుంచి వస్తున్న కారును ఢీకొన్నాడు. తీవ్రగాయాలకు గురైన అతణ్ని బెంగళూరుకు తరలించి చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. గ్రామీణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సైబర్ ఠాణాలో కేసు నమోదు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే: కర్ణాటక పోలీసు డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఏ సలీంను లక్ష్యంగా చేసుకుని తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్న ఆరోపణలపై హిందూ సంఘాల నాయకుడు పునీత్ కెరెహళ్లిపై సైబర్ ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. సోలదేవనహళ్లి సమీపంలోని శ్వేతా ఫారం, దాని చుట్టుపక్కల భూములు డీజీపీ బినామీ ఆస్తి అని ప్రచారం చేస్తున్నారనే ఫిర్యాదుతో సైబర్ ఠాణాలో కేసు నమోదైంది.

పిచ్చి కుక్క దాడిలో 15 మందికి గాయాలు

హుబ్బళ్లి, న్యూస్‌టుడే: కలఘటగి తాలూకా మిశ్రికోటి గ్రామంలో పిచ్చి కుక్క కరిచి 15 మంది గాయపడ్డారు. ఇళ్ల ముందు పిచ్చాపాటి మాట్లాడుకుంటున్న వారిపై జాగిలం దాడి చేసింది. కొంతమంది బాధితులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స ఇప్పించారు. మరికొందరిని కేఎంసీఆర్‌ఐ ఆసుపత్రిలో చేర్పించారు. బాధితులకు రేబిస్ ఇంజక్షన్లు ఇచ్చారు. వారికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు.

రాజీవ్‌గౌడకు రెండ్రోజుల పోలీసుకస్టడీ

శివాజీనగర, చింతామణి, న్యూస్‌టుడే: చింతామణి సబ్ జైల్లో ఉన్న శిడ్లఘట్ట కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ గౌడను విచారించేందుకు రెండ్రోజుల పోలీస్ కస్టడీకి న్యాయమూర్తి ఆదేశించారు. శిడ్లఘట్ట మునిసిపల్ మహిళా కమిషనర్ అమృతగౌడ ఫిర్యాదు మేరకు కేరళలో ఉన్న అతణ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. 27న శిడ్లఘట్ట న్యాయస్థానంలో హాజరుపరిచారు. విచారణ తర్వాత 14 రోజులు న్యాయ నిర్బంధానికి పంపుతూ న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు. చింతామణి సబ్ జైలుకు తీసుకొస్తున్న సమయంలో రాజీవ్‌గౌడ అనుచరులు అడ్డుపడ్డారు. పోలీసులు లాఠీఛార్జి చేసి అందర్నీ చెదరగొట్టి జైలుకు తరలించారు. బుధవారం పోలీసుల విజ్ఞప్తి మేరకు న్యాయస్థానం రాజీవ్ గౌడను రెండు రోజుల పోలీసుకస్టడీకి అప్పగించింది.

(c) eenadu

పుస్తకాలను పరిశీలిస్తున్న ఉపకులపతి మునిరాజు, రిజిస్ట్రార్, అధ్యాపకులు తదితరులు

బళ్లారి వీఎస్కేయూలో పుస్తక ప్రదర్శన ప్రారంభం

వీఎస్కేయూ(బళ్లారి), న్యూస్‌టుడే: బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయంలో ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనను విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.మునిరాజు పాల్గొని బుధవారం ప్రారంభించి మాట్లాడారు. మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనలో 13 వేర్వేరు పుస్తక కంపెనీలు పాల్గొన్నాయి. ప్రతి నిత్యం 10 నుంచి సాయంత్రం 5.30గంటలకు అందుబాటులో ఉంటుంది. విద్యార్థులు, బోధన సిబ్బంది తదితరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రార్లు, ఆచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బళ్లారి

● బళ్లారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి కమ్మవారి శిక్షణ సంస్థ విజయనగర ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయి ప్రతిభా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. గజల్ విభాగంలో బి.బి.ఖతీజా, చర్చా పోటీలో కె.మోక్షిత, ఖవ్వాలీలో ఖైరున్నిసా బృందం సబియా బేగం, బి.బి.ఖతీజా, బి.బి.హాజర, సానినిశా, ముబినా ప్రథమ స్థానాల్లో నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. విద్యా సంస్థ అధ్యక్షుడు, పాలక మండలి సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు.

పత్రాలు చూపుతున్న విద్యార్థినులు

గవర్నర్ చుట్టూ.. సభాపర్వం

పెద్దలసభ పోడియం వద్ద నిరసనకు దిగిన భాజపా ఎమ్మెల్సీలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : విధానసభ, విధాన పరిషత్తుల్లో అధికార, విపక్ష సభ్యుల మధ్య బుధవారం వాగ్వాదాలు కొనసాగాయి. రెండు సభలను ఉద్దేశించి ప్రసంగించేందుకు వచ్చిన గవర్నర్ గహ్లోత్ తీరుపైనే పాలకపక్షం మాటలు సంధించగా.. వాటిని గట్టిగా తిప్పికొట్టేందుకు భాజపా సభ్యులు పడిన శ్రమ దిగువ సభలో ప్రత్యేక ఆసక్తికర అంశం. ఎగువ సభలోనూ గవర్నర్ ప్రసంగంపై వాడిగా, వేడిగా చర్చ జరిగింది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఐవాన్ డిసౌజా చర్చను ప్రారంభించారు. గవర్నర్ ప్రసంగం తీరును వ్యతిరేకించిన అధికార పార్టీ సభ్యులు.. ఆయన సభకు క్షమాపణలు చెప్పాలని విపక్షాలు పట్టుబట్టారు. సభను సజావుగా కొనసాగించాలని సభాధ్యక్షుడు బసవరాజ హొరట్టి సూచిస్తున్న సమయంలోనే విపక్ష సభ్యులు పోడియం ముందుకు వచ్చి ధర్నాకు దిగారు. ఇలానే ఆందోళన కొనసాగిస్తే సభ నుంచి బయటకు పంపిస్తానని హొరట్టి హెచ్చరించారు. సభ్యులను ఉద్దేశించి ప్రసంగించలేదంటూనే, దానికి ధన్యవాదాల తీర్మానాన్ని ఎలా ప్రవేశపెడతారని ఎగువసభలో విపక్ష సభ్యుడు చలువాది నారాయణ స్వామి ప్రశ్నించారు. ఎక్సైజ్ శాఖలో అక్రమాలకు బాధ్యత వహించిన మంత్రి ఆర్‌బీ తిమ్మాపుర్ రాజీనామా చేసేంత వరకు తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. గవర్నర్, రాష్ట్రపతి ఇద్దరినీ ఏ పార్టీ నాయకుడికీ విమర్శించే హక్కు ఉండదని హొరట్టి స్పష్టం చేశారు. అప్పటికీ ఆందోళన కొనసాగించడంతో ఎగువ సభను అరగంట పాటు వాయిదా వేశారు. సభ ప్రారంభమైన అనంతరం అదే తరహాలో వాగుద్ధం కొనసాగడంతో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మరణానికి ఉభయ సభల్లో సభ్యులు సంతాపాన్ని ప్రకటించి, మౌనాన్ని ఆచరించారు.

సభ్యులకు నమస్కరిస్తున్న స్పీకర్ యూటీ ఖాదర్

పాత ముఖాలకే తిరిగి పట్టం

బసనగౌడ దద్దల్ (రాయచూరు గ్రామీణ)

బసనగౌడ తుర్విహాళ్(మస్కి)

రాయచూరు, న్యూస్‌టుడే: వివిధ కార్పొరేషన్లకు ప్రభుత్వం అధ్యక్షులను నియమించింది. తిరిగి మాజీలకే పదవులను కట్టబెట్టింది. లోక్‌సభ ఎన్నికల ముందు జనవరి 26, 2024న పదవుల పంపిణీ జరిగింది. ఈ నెల 26తో రెండేళ్ల పదవీ కాలం ముగిసింది. గవర్నర్ గహ్లోత్ ఆదేశాను సారం సిబ్బంది, పాలనా సంస్కరణల శాఖ (ప్రోటోకాల్) ఉప కార్యదర్శి అభిజిన్ బుధవారం ఆదేశాలు వెలువరించారు. జిల్లాలో రాయచూరు గ్రామీణ శాసనసభ్యుడు బసనగౌడ దద్దల్‌ను ఎస్టీ అభివృద్ధి నిగమ ఛైర్మన్‌గా, మస్కి ఎమ్మెల్యే బసనగౌడ తుర్విహాళ్‌ను ఖాదీ, గ్రామోద్యమ మండలి అధ్యక్ష పదవిలోనియమించారు. ఇంతకుముందే వీరు ఇదే పదవుల్లో కొనసాగారు. ఎస్టీ నిగమలో అక్రమాలకు పాల్పడ్డారని దద్దల్‌పై ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. దీంతో రెండో విడతలో అవకాశం దక్కడంపై అనుమానం ఉండేది. ముఖ్యమంత్రికి సన్నిహితుడైనందున మరోసారి నియమించారు. జిల్లా నుంచి మొత్తం నలుగురు కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్రంలో పేరుగాంచిన హట్టి బంగారు గనుల కంపెనీ అధ్యక్షుడిగా బాగలకోట జిల్లా బిళగి ఎమ్మెల్యే జె.టి. పాటిల్ కొనసాగుతున్నారు. మంత్రి పదవిపై ఆశలు ఉంచుకున్న సింధనూరు ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడ గతంలో పదవి ఇచ్చినా తిరస్కరించారు. హంపయ్యనాయక్‌కు పదవులపై మొగ్గు చూపడం లేదు.

ఇక పదవులు అంతేనా!

గతేడాది సెప్టెంబరు చివర్లో మొత్తం 39 నిగమ మండళ్లు, కార్పొరేషన్లకు అధ్యక్షులను నియమించినా జిల్లాకుఒక పదవీ దక్కలేదు. రాజకీయ సమీకరణాల్లో భాగంగా వసంతకుమార్(రాయచూరు), బసనగౌడ బాదర్లి(సింధనూరు)ను ఎమ్మెల్సీలు చేశారు. సీనియర్‌ను, పార్టీను నమ్ముకున్న వారికి రెండేళ్లగా మొండి చెయ్యి చూపిస్తున్నారు. నిస్వార్థంగా పనిచేసిన కార్యకర్తలకు రెండో విడతలో న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇస్తున్న హామీలను విస్మరిస్తున్నారని పార్టీ శ్రేణులు మండిపడుతున్నాయి. ప్రతిసారి సీనియర్లు కె.శాంతప్ప, ఖరీం, రుద్రప్ప అంగడి, మల్లికార్జున యద్దలిదిన్ని పేర్లు చర్చల్లో నానుతున్నాయి. జిల్లా పట్ల చూపిస్తున్న వివక్షను సీనియర్ నాయకుడు సుఖాని బహిరంగంగా ఎండగట్టారు. చిన్న నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా బాధ్య మంత్రి శరణ ప్రకాశ్ పాటిల్‌కు ముఖ్యమంత్రితో సాన్నిహిత్యం ఉన్నందున జిల్లాకు కీలక పదవులు కేటాయిస్తారన్న అంచనాలు నెరవేరడం లేదు. మంత్రులు ఉద్దేశపూర్వకంగానే పదవులు ఇప్పించుకోలేదన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఎమ్మెల్యేలు తమకు పదవులు వస్తే చాలన్న భావనతో ఉన్నారని విమర్శలు వస్తున్నాయి. పార్టీకి ఎంత చేసినా ఇంతేనా? అన్న చర్చ శ్రేణుల్లో మొదలైంది. ఇప్పట్లో పదవులు పందేరం అనుమానమే. జడ్పీ, తాలూకా, నగర, పట్టణ స్థానిక సంస్థలు ఈ ఏడాది జరిగే అవకాశముంది. కార్యకర్తలను పట్టించుకోని ప్రభావం ఎన్నికలపై పడుతుందని పార్టీ సానుభూతి పరులు, సీనియర్లు హెచ్చరిస్తున్నారు. దళ్, భాజపా అధికారంలో ఉన్నప్పుడు రాయచూరు జిల్లాకు పెద్ద పీట వేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

పాఠశాల్లో నియంత్రికను తొలగించరూ!

వినతిపత్రాన్ని సమర్పిస్తున్న ప్రతినిధులు

రాయచూరు, న్యూస్‌టుడే: స్థానిక దళితవాడ పరిధి గాజగార పేట ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఖాళీ స్థలంలో అనధీకృతంగా అమర్చిన నియంత్రికను తొలగించాలని 'నవ రత్న యువజన సంఘం' తాలూకా విద్యాశాఖపై ఒత్తిడి తెచ్చింది. ఈ మేరకు బుధవారం అధ్యక్షుడు శరణప్ప, ప్రధాన కార్యదర్శి నాగరాజ్ నాయకత్వంలో ప్రతినిధులు సంబంధిత అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. దీని వల్ల ఏదైనా ప్రమాదం ముంచుకొస్తుందేమోనన్న భయం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో నెలకొందన్నారు. సరస్వతీ నిలయం జాగాను ఆక్రమించడం చట్ట వ్యతిరేకమైనందున వెంటనే తీసి వేయించాలని కోరారు. విద్యా శాఖ అనుమతి లేకుండా బిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

ఉద్యోగుల ఇంట దొంగలుపడ్డారు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : తాను పని చేస్తున్న ఇంట్లో రూ.కోటి విలువైన ఆభరణాలు, సొత్తును దొంగిలించిన పశ్చిమ బెంగాల్‌కు చెందిన చందన్ రౌల్ అనే నిందితుడ్ని జీవనబీమా నగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన మెరియల్ మోరెనో, ఆమె భర్త బెంగళూరులోని ఒక టెక్ కంపెనీలో ఉద్యోగులు. కోడిహళ్లి రుస్తుంభాగ్‌లోని ఒక విల్లాలో బాడుగకు ఉంటున్నారు. మెరియల్ భర్త అమెరికాకు వెళ్లగా, ఆమె విధులకు వెళ్లినప్పుడు నిందితుడు నగదు, నగలు దోచుకుని పరారయ్యాడు. అమెరికా ఎంబసీ సహాయంతో డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా జీవనబీమాన గర ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేసి చందన్‌రౌల్‌ను అరెస్టు చేసి, అతని నుంచి చోరీ సొత్తును జప్తు చేసుకున్నారు.

ఊదరగొట్టే ప్రచారాలను నమ్మొద్దు

సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

రాయచూరు, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరిలో తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను బలహీనపరిచేందుకు జరుగుతున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఐయూటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ హెచ్చరించారు. తాజా చట్టాలను వ్యతిరేకిస్తూ బుధవారం నగరంలోని ప్రభుత్వ ఉద్యోగుల భవనంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. వేణుగోపాల్ ప్రసంగిస్తూ కొత్త చట్టాలతో కార్మికుల భవిష్యత్తు బంగారం అవుతుందని ఊదరగొట్టే ప్రచారాలను నమ్మొద్దని కోరారు. అవి కార్యరూపంలోకి వస్తే శాశ్వత ఉద్యోగ నియామకాలు ఆగిపోతాయని, మహిళా కార్మికులతో రాత్రి వేళల్లో పనిచేయించుకునే అవకాశం పరిశ్రమలకు లభిస్తుందని, కార్మికుల ఆరోగ్య రక్షణను గాలికి వదిలేసినా ప్రశ్నించటానికి వీలుండదని వివరించారు. మరో ఉపాధ్యక్షుడు ఎన్.ఎస్. వీరేశ్ ఉపన్యసిస్తూ పెట్టుబడిదారులకు స్వర్గధామంగా మార్చేందుకు మార్పులు తెచ్చారని ఆరోపించారు. ఎందరో పోరాటాలు, త్యాగాల ఫలితంగా సాధించిన హక్కులను కాలరాసేందుకు సిద్ధమైన కేంద్రాన్ని సమ్మె ద్వారా అడ్డుకుందామని పిలుపునిచ్చారు. జిల్లాధ్యక్షుడు తిరుమలరావు, ఉపాధ్యక్షుడు అణ్ణప్ప, కార్యదర్శి మహేశ్, సభ్యులు గాయత్రి, సలీం పాల్గొన్నారు.

సమస్యలపై అంగన్‌వాడీల ఆందోళన

అధికారినికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు

రాయచూరు, న్యూస్‌టుడే: వివిధ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు లింగసూగూరులో ప్రదర్శన నిర్వహించారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షురాలు సరస్వతి, కార్యదర్శి మహేశ్వరి, జిల్లా సీఐటీయూ సంయుక్త కార్యదర్శి రమేష్ వీరాపూరు నాయకత్వంలో బుధవారం తాలూకా సీడీపీవో (చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్) నాగరత్నకు వినతిపత్రాన్ని అందచేసి ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. 2023 నుంచి వేతన బకాయిలు, భత్యాన్ని విడుదల చేయాలని, 2024-25లో పదవీ విరమణ చేసిన కార్యకర్తలు, సహాయకులకు గ్రాట్యుటీ చెల్లించాలని ఒత్తిడి తెచ్చారు. సమాన పనికి సమాన వేతనాన్ని ఖరారు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పదవీ విరమణ వయసు పెంచాలని కోరారు. కేంద్రాల్లో మౌలిక వసతులు సమకూర్చాలని, దెబ్బతిన్న భవనాలను మరమ్మతులు చేయించాలన్నారు.

ప్రజా భాగస్వామ్యంతో స్వచ్ఛ రాయచూరు

సమావేశంలో మాట్లాడుతున్న జుబిన్

రాయచూరు, న్యూస్‌టుడే: ఉత్సవ్ నేపథ్యంలో రాయచూరును స్వచ్ఛ సుందర నగరంగా మార్చేందుకు నగర పాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కమిషనర్ జుబిన్ మహాపాత్ర పిలుపునిచ్చారు. బుధవారం మహిళా సమాజం మైదానంలో పౌర కార్మికుల సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రముఖులు విచ్చేస్తున్నందున ఇళ్ల పక్కన, చుట్టూ, వీధులు, రహదారులు, రద్దీ ఉండే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాజ కాల్వల నుంచి దుర్వాసన వెదజల్లకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, చెత్తరాసులు కన్పించరాదని వర్క్ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలు వేయకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవరణ, వాల్‌కాట్, మహాత్మా గాంధీ మైదానం, ఇండోర్ స్టేడియంలో శుభ్రతా పనులు ప్రారంభించి, ఉత్సవ్ ముగిసే వరకు ప్రతిరోజు చేయాలన్నారు. ఉత్సవ్ ద్వారా స్వచ్ఛతపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని నిర్దేశించారు. పర్యావరణ ఇంజినీర్ జయపాలరెడ్డి, అధికారి మల్లికార్జున ఉన్నారు.

పొగచూరిన చదువులు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : మాదక ద్రవ్యాల విక్రయం, సరఫరాలో మునిగితేలుతున్న ఇద్దరు ఇంజినీర్లు, న్యాయ శాస్త్రం అభ్యసిస్తున్న విద్యార్థి, బౌన్సర్లతో కలిపి 10 మందిని అమృతహళ్లి ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వీరి నుంచి రూ. 36 వేల నగదు, 3 కిలోల హైడ్రో గంజాయి, 50 గ్రాముల ఎండీఎంఏ, 500 గ్రాముల ఛరస్, 500 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్, 10 కిలోల గంజాయి, రెండు కార్లు, 14 చరవాణులను జప్తు చేసుకున్నారు. వీటి విలువను రూ.4 కోట్లుగా అంచనా వేశామని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. కోగిలు లేఅవుట్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ విద్యార్థి కుశాల్ గౌడ (23), రాజానుకుంటెకు చెందిన న్యాయ విద్యార్థి శశాంక్ (28), మరళవాడి బౌన్సర్ సాగర్, దొడ్డకమ్మనహళ్లికి చెందిన క్యాబ్ డ్రైవరు విల్సన్ (48), అక్షయ నగర నివాసి ఆశిర్ అలి (36), రియాజ్ (38), బేగూరు నివాసి జాద్ (34), ఎలక్ట్రానిక్ సిటీ నివాసి శిహాబ్ కేపీ (30), దొడ్డగమ్మనహళ్లి నివాసి అబ్దుల్ నాసిర్ (28), దేవరాజ అరసు నగరకు చెందిన టెకీ డి అభినవ్ (21) అనే యువకులను నిందితులుగా గుర్తించారు. వీరిలో ఒకడు దిల్లీ, ఏడుగురు కేరళకు చెందిన వారు కాగా, ఇద్దరు బెంగళూరు నివాసులు. నైజీరియన్ల నుంచి మాదక ద్రవ్యాలను కొనుగోలు చేసి, స్థానికంగా వీరు విక్రయిస్తున్నారని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. ఈశాన్య విభాగం డీసీపీ జీకే మిథున్, అమృతహళ్లి ఠాణా ఇన్‌స్పెక్టర్ ఎం అంబరీశ్ నేతృత్వంలో సిబ్బంది కార్యాచరణ నిర్వహించి నిందితులను పట్టుకున్నారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసు బృందాన్ని సీమంత్ కుమార్ సింగ్ అభినందించారు.

గ్యారంటీ పథకాల విజయగాథలు ప్రచారం

సమావేశంలో సూచనలిస్తున్న మురారీ

రాయచూరు, న్యూస్‌టుడే: 'జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 7న గ్యారంటీ పథకాల సమావేశాన్ని ఏర్పాటు చేశాం. విజయవంతానికి ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారం అవసరమని' పథకాల అమలు సమితి జిల్లాధ్యక్షుడు పామయ్య మురారీ అన్నారు. నిర్వహణపై బుధవారం జిల్లా పంచాయతీ జల నిర్మల సభా భవనంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. అధ్యక్షత వహించిన మురారీ మాట్లాడుతూ మంత్రులు శరణ ప్రకాష్ పాటిల్, బోసు రాజు, గ్యారంటీ యోజనల రాష్ట్ర అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఏడు తాలూకాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు హాజరవుతారని వివరించారు. లబ్ధిదారుల అభిప్రాయాలను, విజయాలను వీడియోలు చేయించి ప్రసారం చేస్తే ఇతర లబ్ధిదారులు స్ఫూర్తిగా తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. విజయగాథలను నాటకాలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రచారం చేయాలని కోరారు. ప్రతి తాలూకా నుంచి 25 మంది మహిళా సాధకులను సమావేశానికి ఆహ్వానించాలని సూచించారు. రాయచూరు ఉత్సవ్‌లో స్వయం సహాయ సంఘాల ఉత్పత్తుల్ని ప్రదర్శనలో ఉంచేందుకు ఎక్కువ దుకాణాలను తెరవటానికి అవకాశం ఇవ్వాలని కోరారు. జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్, ప్రణాళిక అధికారి రోణె, అధికారులు నవీన్‌కుమార్, చంద్రశేఖర్, చంద్రశేఖర్ దేశాయి, హుడేద్, నజీర్ అహ్మద్ హాజరయ్యారు.

ఉత్సవ్ విజయవంతానికి సంపూర్ణ సహకారం

సమాధానం ఇస్తున్న జిల్లా పాలనాధికారి

సూచనలు చేస్తున్న ఒక్కూట అధ్యక్షుడు శాంతప్ప

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు ఉత్సవ్ విజయవంతానికి సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రముఖులు హామీ ఇచ్చారు. జిల్లా పాలనాధికారి నీతీశ్, అదనపు పాలనాధికారి శివానంద జిల్లా పాలనాధికారి కార్యాలయం సభా భవనంలో బుధవారం వివిధ సమితిల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, సమన్వయ అధికారులతో సమావేశయ్యారు. రైతు సంఘం రాష్ట్ర నాయకుడు చామరస్ మాలిపాటిల్, వెనుకబడిన వర్గాల ఒక్కూట జిల్లా అధ్యక్షుడు కె.శాంతప్ప, ఎయిమ్స్ సాధనా సమితి సంచాలకుడు బసవరాజ కళస మాట్లాడుతూ సంఘాలు, సంస్థలు, మేధావులతో సమితుల ఏర్పాటును అభినందిస్తున్నామన్నారు. ఉత్సవ్ గురించి ప్రచారం చేయటానికి జిల్లా వ్యాప్తంగా రథ యాత్ర నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని పేర్కొన్నారు. యాత్రలో విద్యార్థులను భాగస్వామం చేయాలని సలహా ఇచ్చారు. రైతు మహిళా సంఘం ప్రతినిధి అనితా మాట్లాడుతూ ప్లాస్టిక్ సామగ్రిని వినియోగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రముఖులు వసంతకుమార్, అశోక్ జైన్, రవీంద్ర జల్దార్, శశికళ పలు సూచనలు చేశారు. చివరన జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఉత్సవ్ పనులు 80 శాతం పూర్తయ్యాయని వెల్లడించారు. డీవైఎస్పీ శాంతమూర్తి ప్రసంగిస్తూ ముందు జాగ్రత్తగా ప్రముఖ రహదారుల్లో సీసీ కెమెరాలను అమరుస్తున్నట్లు వివరించారు.

ఈ-ఖాతా ధ్రువపత్రం అందిస్తున్న ముఖ్యాధికారి సురేష్ శెట్టి

జిల్లాలో మొదటి ఈ-ఖాతా పత్రం అందజేత

సిరివార,(మాన్వి): పంచాయతీల (కర్ణాటక ఒన్) ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆస్తికి సంబంధించి ఈ-ఖాతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చింది. జిల్లాలోనే మొదటి ఈ-ఖాతాను సిరివారలో కర్ణాటక ఒన్ కేంద్రం ద్వారా లబ్ధిదారుడికి అందించారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో ముఖ్యాధికారి సురేశ్ శెట్టి ఈ-ఖాతా ధ్రువపత్రాన్ని ప్రదర్శించారు. ప్రజలు తమ వద్ద ఉన్న సరైన రికార్డుల్ని కర్ణాటక ఒన్ కేంద్రంలో అప్‌లోడ్ చేసి ఈ-ఖాతాలు సులభంగా పొందొచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పంచాయతీ అధ్యక్షుడు హాజిచౌద్రి, సభ్యులు సూరిదు రుగణ్ణ, మార్కప్ప, ఆర్ఐ గోపాల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

28-01-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1603.92	1618.09
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	507	11,099
నీటి నిల్వ (టి.ఎం.సి)	27.022	56.132

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ప్రేమికుల బలవన్మరణం

బెళగావి, న్యూస్‌టుడే : కలిసి జీవించలేకపోతున్నామన్న బాధ తీవ్రమై జగదీశ్ యల్లప్ప కవళేకర (27), గంగమ్మ త్యాపి (25) అనే ప్రేమికులు మలప్రభ నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. రామదుర్గ తాలూకా మల్లాపుర గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న వీరి మృతదేహాలు బుధవారం నది ఒడ్డుకు కొట్టుకు వచ్చాయి. వీరిద్దరి ప్రేమను ఇరువైపులా కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. ఏడాది కిందట జగదీశ్‌కు మరో యువతితో వివాహం చేయించారు. అప్పటి నుంచి వారి పరిస్థితి మరింత వేదనగా మారినట్లు చెబుతున్నారు. మల్లాపుర వద్ద బ్రిడ్జ్ కమ్ బ్యారేజ్ పైనుంచి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. రామదుర్గ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

'మాకు పట్టాలిస్తేనే గట్టు ఖాళీ చేస్తాం'


నగరసభ వద్ద పోరాటం చేస్తున్న నిరాశ్రయులు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు పట్టణ పరిధిలోని 40వ కాలువ గట్టు పొడవునా ఇరువైపులా ఆనుకుని ఉన్న నిరాశ్రయులు బుధవారం పోరాటానికి దిగారు. తమకు సుక్కాలపేట, బప్పూరు రోడ్డు, ఏళు రాగి క్యాంపుల్లో ఏర్పాటు చేస్తున్న ఆశ్రయ యోజన స్థలాల్లో నివాస పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కాలువ గట్టు నివాసులంతా నగరసభకు వెళ్లి ముట్టడించారు. ముఖ్య ద్వారానికి అడ్డంగా కూర్చుని పోరాటం చేశారు. వీరికి కర్ణాటక రైతు సంఘం బాసటగా నిలిచింది. ఈ కాలువ గట్టును ఆనుకుని దాదాపు 30 ఏళ్లుగా మొత్తం 204 కుటుంబాలు నివాసముంటున్నాయి. రైల్వే స్టేషను దారి, ఏపీఎంసీ బైపాస్ మార్గాలుగా ఉన్న ఈ కాలువ గట్టును విస్తరించి అభివృద్ధి చేయదలచి నగరసభ ఈ గట్టును ఆనుకుని ఉన్న షెడ్లు, తాత్కాలిక గృహాలవాసులను ఖాళీ చేయాలని నగరసభ కోరుతోంది. మీ బెదిరింపులకు మేం బెదరం..మాకు ఆశ్రయ యోజనలో నివాసాలు ఇస్తే ఖాళీ చేస్తామని చెబుతూ..నగరసభ అధికారులకు వినతిపత్రం అందించారు. కర్ణాటక రైతు సంఘం నాయకులు చిట్టిబాబు, ఖాసింసాబ్, షామీద్ సాబ్ తదితరులు పోరాటంలో పాల్గొన్నారు.

వెండితెర వెలుగులకు వేళాయె!

విధానసౌధ ముంగిట వేదిక నిర్మాణ పనులు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలు గురువారం విధానసౌధ ముంగిట ప్రారంభం కానున్నాయి. వరుసగా 17వ ఏడాది నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు ఫిబ్రవరి 6 వరకు కొనసాగనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విధానసౌధ మెట్ల వద్ద భారీ వేదిక నిర్మాణ పనులను సిబ్బంది చకచకా పూర్తి చేస్తున్నారు. కన్నడ కంఠీరవ డాక్టర్ రాజ్‌కుమార్ అభినయించిన ఐదు ఉత్తమ చిత్రాలు, పోలెండ్ దర్శకుడు ఆంద్రె వాజ్దా దర్శకత్వం వహించిన ఏడు పోలిష్ చిత్రాలు, నెదర్లాండ్ దేశం నుంచి వచ్చిన 'పోర్ట్ బ్యాగేజ్'తో పాటు 65 దేశాల నుంచి వచ్చిన 225 చిత్రాలను రాజాజీనగర సినీ పోలిస్, బనశంకరిలోని సుచిత్ర ఫిలిం సొసైటీ, కర్ణాటక చలనచిత్ర కళాకారుల సంఘం ఆవరణలోని థియేటర్‌లో ఈ చిత్రాలను ప్రదర్శిస్తామని సమాచార శాఖ అధికారులు తెలిపారు.

31న కాగినెలె స్వామీజీ సంస్మరణ

మాన్వి,న్యూస్‌టుడే: ఈ నెల 31న కాగినెలె సిద్ధరామానంపురి స్వామీజీ సంస్మరణ కార్యక్రమాన్ని తింథిణి బ్రిడ్జి వద్ద శాఖా మఠం నిర్వహిస్తున్న క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్, మంత్రులు, లోక్‌సభ సభ్యులు, శాసనసభ్యులు వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు హాజరవుతున్నట్లు మాన్వి తాలూకా కురుబ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ ముస్టూరు, సిరివార తాలూకా హాలుమత సంఘం అధ్యక్షుడు శివజ్ఞాని వెల్లడించారు. బుధవారం మాన్వి, సిరివారల్లో వేర్వేరుగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 15న పరమపదించిన స్వామీజీ రాష్ట్రవ్యాప్తంగా కాగినెలె కనకగురు పీఠం తింథిణి బ్రిడ్జి శాఖామఠం ద్వారా అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సముదాయం అభివృద్ధి కోసం కూడా నిరంతర పోరాడారని గుర్తుచేశారు. సంస్మరణ సభ ప్రచార పత్రికలు, గోడ పత్రికలు విడుదల చేశారు. మహంతేశ్ ఓలేకార్, రాహుల్ కల్లంగేర, చంద్రశేఖర్, శరణప్ప, కరియప్ప, చన్నబసవ, ఆంజనేయ, నాగరాజ్, శివశంకరగౌడ, ఈరణ్ణ మర్లట్టి, చంద్రు, మల్లికార్జున, బసవరాజ్ కన్నారి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిరివారలో గోడపత్రికలు విడుదల చేస్తున్న సముదాయం ప్రముఖులు

రూ.5 లక్షల నగదు, నగలు చోరీ

మాన్వి, న్యూస్‌టుడే: తాలూకాలోని కురిడి గ్రామంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. సుమారు రూ.అయిదు లక్షల సొమ్ము, సొత్తు ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన రైతు వెంకటేశ్ కుటుంబ సభ్యులు కంబళత్తి గ్రామంలో సంబంధీకులు నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు. వెంకటేశ్ ఇటీవల పత్తిని విక్రయించారు. దీనికి సంబంధించి రూ. 3 లక్షలు తీసుకొచ్చి ఇంట్లోని బీరువాలో పెట్టారు. అదేవిధంగా రెండు తులాల బంగారు ఆభరణాలు కూడా ఇంట్లోనే భద్రపర్చుకున్నారు. ఎవరూలేని విషయాన్ని పసిగట్టిన దొంగలు రాత్రి ఇంట్లోకి ప్రవేశించి డబ్బు, బంగారం ఆభరణాలు దొంగిలించారు. వెంకటేశ్ కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చేసరికి వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి స్థల పరిశీలన చేశారు. అయితే ఇందుకు సంబంధించి బుధవారం రాత్రి వరకు ఎటువంటి కేసు నమోదు కాలేదు.

కురిడిలో ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసు

రెప్పపాటులో తప్పిన పెనునిప్పు

మంటల్లో కాలిపోయిన స్లీపర్‌బస్సు


కాలిపోతున్న బస్సు

శివమొగ్గ, న్యూస్‌టుడే : శివమొగ్గ జిల్లా హోసనగర నుంచి బెంగళూరుకు వస్తున్న నాన్ ఏసీ స్లీపర్ బస్సులో మంగళవారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. డ్రైవరు, సిబ్బంది అప్రమత్తమై బస్సులోని 36 మంది ప్రయాణికులను కిందకు దించడంతో ప్రాణాపాయం తప్పింది. బస్సు దిగే హడావిడిలో గాయపడిన 12 మందికి శివమొగ్గ మెగ్గాన్ ఆసుపత్రిలో, మరో 24 మందిని రిప్పన్‌పేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. ప్రయాణికులకు ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యులు స్పష్టం చేశారు. హోసనగర దాటి సూడూరు గ్రామం వచ్చేసరికి బస్సులో మంటలు కనిపించాయి. ప్రయాణికులను కిందకు దించిన అనంతరం మంటల్ని ఆర్పేందుకు సిబ్బంది విఫలయత్నం చేశారు. రిప్పన్‌పేట నుంచి అగ్నిమాపకదళ సిబ్బంది రెండు వాహనాలతో వచ్చేసరికి బస్సు పూర్తిగా కాలిపోయింది. రిప్పన్‌పేట ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

(c) eenadu

ఈనాడు ఒడిశా

గురువారం జనవరి 29, 2026

బాహ్యవలయ రహదారితో సమగ్ర వికాసం

బ్రహ్మపుర పట్టణం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: దక్షిణ ఒడిశాలోని బ్రహ్మపుర ప్రముఖ వాణిజ్య, విద్య, సాంస్కృతిక కేంద్రం. 'గ్రేటర్ బ్రహ్మపుర' ప్రకటనతో ఈ ప్రాంతం సమగ్రాభివృద్ధికి బాటలు పడ్డాయి. రానున్న 50 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని బ్రహ్మపుర, ఛత్రపురంల చుట్టూ 'ఔటర్ రింగు రోడ్డు' నిర్మిస్తే గంజాం జిల్లా సమగ్ర వికాసం మరింత సాధ్యమని దక్షిణ మండల రెవెన్యూ డివిజనల్ కమిషనర్ (ఆర్డీసీ) సంగ్రాం కేసరి మహాపాత్ర్ చెప్పారు. ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఈ బాహ్య వలయ రహదారి అంశమై గంజాం పాలనాధికారితో చర్చించినట్లు తెలిపారు. బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) కమిషనర్‌తోనూ మాట్లాడతానని, త్వరలో ఈ మేరకు ఆయా అధికారులతో సమావేశం నిర్వహించి, మెగా ప్రాజెక్టుపై సమగ్రంగా చర్చిస్తానని పేర్కొన్నారు. బ్రహ్మపుర, ఛత్రపురం చుట్టూ ఔటర్ రింగు రోడ్డు నిర్మాణంతో బహుళ ప్రయోజనాలుంటాయన్నారు. పరిసరాలు అభివృద్ధి చెందుతాయని, కల్యాణ మండపాలు, ప్రజల వసతి, వినోద కేంద్రాల ఏర్పాటుకు దోహదపడతాయని, పరిశ్రమలు ఇతర ప్రగతికి బాటలు పడతాయని ఆర్డీసీ మహాపాత్ర్ తెలిపారు. ప్రస్తుతం నిర్మాణమవుతున్న బ్రహ్మపుర రింగు రోడ్డు పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. నగరంలో కొత్తగా నిర్మాణమవుతున్న గేటుబజారు, ఇతర ప్రాంతాల్లోని ప్లైవంతెనలు, అభివృద్ధి పనులకు అనుసంధానంగా బ్రహ్మపుర రింగు రోడ్డు అభివృద్ధిపై దృష్టి పెట్టినట్లు ఆర్డీసీ మహాపాత్ర్ చెప్పారు.

సంబరాల తీరం... ఉరకలెత్తిన ఉత్సాహం..!

కూచిపూడి కళాకారుల నృత్యాలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: గోపాల్‌పూర్ సాగర తీరం హోరెత్తింది. ఆట, పాటలతో సందడిమయంగా మారింది. మంగళవారం రాత్రి తీర సంబరాల్లో ప్రారంభం కావడంతో ఎటూ చూసినా.. జనాల్లో ఉత్సాహం కనిపించింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన గవర్నరు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ తూర్పు తీరంలో నౌకా వాణిజ్యానికి తెర తీసింది. గోపాల్‌పూర్ తీరమేనని తెలిపారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తీరం పారిశ్రామికవాడగా విస్తరిస్తోందన్నారు. కార్యక్రమంలో వాణిజ్య, రవాణా, ఉక్కుగనుల శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా, ప్రజా పనులు, ఆబ్కారీ, న్యాయ శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, మత్స్య పశుసంవర్ధక మంత్రి గోకులానంద మల్లిక్, గంజాం జిల్లా పాలనాధికారి వి.కీర్తివాసన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గవర్నరు పల్లెశ్రీ మేళా ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక వేడుకలు సందర్శకులను సమ్మోహనం చేశాయి. విజయవాడకు చెందిన బాలికల కూచిపూడి, పూరీ కళాకారుల సాహిజితో, సంబల్‌పూర్, కలహండి కళాకారుల జానపద, ఘుమ్రా నృత్యాలు, ఓలీవుడ్(ఒడియా సినీ పరిశ్రమ) కళాకారుల గాన నృత్యాలు పర్యాటకులను అలరించాయి.

పల్లెశ్రీ మేళా ప్రారంభిస్తున్న గవర్నరు, మంత్రులు

భక్తిశ్రద్ధలతో సముద్ర హారతి!

గోపాలపూర్, న్యూస్‌టుడే: సముద్ర హారతి ఘట్టం ఆధ్యాత్మిక శోభకు అద్దం పట్టింది. గోపాల్‌పూర్ తీర సంబరాల్లో భాగంగా మంగళవారం రాత్రి తీరం వద్ద సామూహిక వేద పారాయణ జరిగింది. గవర్నరు కంభంపాటి హరిబాబు, మంత్రులు బిభూతి భూషణ్ జెనా, పృథ్వీరాజ్ హరిచందన్, గోకులానంద్ మల్లిక్, ఇతర ఉన్నతాధికారులు, సందర్శకుల నడుమ హరిద్వార్ నుంచి వచ్చిన 11 మంది వేద పండితులు పారాయణ చేశారు. తర్వాత సామూహిక హారతి జరిగింది.

వ్యూహమా.. కొత్త స్నేహమా..!

మాజీ సీఎం నవీన్‌ను కలవనున్న పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ దాస్

నవీన్ పట్నాయక్

భక్తచరణ్ దాస్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాజ్యసభ ఎన్నికలు రాష్ట్రంలో సరికొత్త రాజకీయ సమీకరణాలకు దారి తీస్తాయా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. బిజద పార్టీ అధినేత, మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌ను కలిసేందుకు పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ దాస్ ప్రయత్నిస్తుండడంతో కొత్త స్నేహానికి మార్గం సుగమమైందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

★ రాజ్యసభ ఎన్నికల్లో గెలుపోటములు పక్కన పెడితే నాలుగో సీటుకు కాంగ్రెస్ పోటీ చేస్తుందని చెబుతూ వస్తున్న పీసీసీ అధ్యక్షుడు **భక్తచరణ్‌దాస్** బుధవారం భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడుతూ తాము నిలబెట్టే అభ్యర్థికి మద్దతు నిమిత్తం విపక్షనేత, బిజద అధినేత నవీన్‌పట్నాయక్‌ను కలవనున్నట్లు తెలిపారు. సమయం కేటాయించాలని ఆయనను కోరామని, వచ్చేనెల కలుస్తామని చెప్పారని వెల్లడించారు.

★ భాజపా, కాంగ్రెస్‌లకు బిజద సమానదూరంలో ఉందని, ఇది పార్టీ విధానమని లోగడ నవీన్ పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో బిజదకు మూడో స్థానం ఖాయం. నాలుగో సీటు సాధించేందుకు సంఖ్యాబలం లేదు. ఇది తెలిసిన నవీన్ మౌనంగా ఉన్నారు. నాలుగో స్థానం తమదేనని భాజపా పెద్దలంటున్నా బిజదలో స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో భక్తచరణ్ నవీన్‌ను కలిసి తమ అభ్యర్థికి మద్దతివ్వాలని కోరితే అంగీకరిస్తారా? అన్నది పుడు ఆసక్తికరం.

మద్దతా.. ఎత్తుగడ?

విపక్షంలో ఉన్నా భాజపాతో బిజదకు లోపాయికారీ బంధం ఉందంటున్న కాంగ్రెస్.. నవీన్‌ను ఇరకాటంలో పెట్టేందుకు మద్దతు పేరిట ఎత్తుగడ వేసిందని పరిశీలకులంటున్నారు. నవీన్ ఔనంటే రాజ్యసభలో కాంగ్రెస్‌కు ఒక బెర్తు ఖాయమవుతుంది. కాదంటే భాజపాతో చెలిమి కొనసాగుతోందని ప్రజలకు చెప్పొచ్చన్నది వ్యూహం కావొచ్చని అంటున్నారు. భాజపాకు ప్రత్యామ్నాయం బిజద కాదు, కాంగ్రెస్ అని నిరూపించేందుకే ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని అంతా భావిస్తున్నారు.

అధికారులకు పట్టదు..
భర్త జాడ కనిపించదు

ఫకీర్ మినియక

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బెంగళూరులో ఉపాధి కల్పిస్తానని గుత్తేదారుడి మాటలు నమ్మి వెళ్లిన భర్త అందుబాటులో లేడని, ఆయన ఆచూకీ కనుగొనాలని ఓ బాధిత మహిళ అధికారులను వేడుకుంటోంది. బాధితురాలు శాంతి మినియక తెలిపిన వివరాల మేరకు రాయగడ జిల్లా మట్టికోన పంచాయతీ పడకపాడు గ్రామానికి చెందిన ఫకీర్ మినియక(36) ఆచూకీ లభించడం లేదు. డిసెంబరులో ఓ గుత్తేదారుడు నెలకు రూ. 12 వేలు వేతనంతో ఉపాధి కల్పిస్తానని బెంగళూరు తీసుకెళ్లాడు. అలా బయల్దేరిన ఫకీర్ చరవాణి ఆ తరువాత అందుబాటులో లేదు. డిసెంబరు 21న ఫకీర్ ఇంకా పనిలో చేరలేదని గుత్తేదారుడు బాధిత కుటుంబానికి సమాచారం అందించారు. దీంతో రాయగడ పోలీసు స్టేషన్‌లో తన భర్త కనిపించడం లేదని డిసెంబరు 27న శాంతి ఫిర్యాదు చేసింది. అయినప్పటికీ ఇంతవరకు ఫకీర్ ఆచూకీ తెలియలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తోంది. అధికారులు చొరవ తీసుకొని తన భర్త జాడ కనిపెట్టాలని శాంతి వేడుకుంటోంది.

శిరస్త్రాణం.. కాపాడుతుంది నిండు ప్రాణం..!

శిరస్త్రాణం వినియోగంతో ప్రాణాలు కాపాడుకోవచ్చని, వాహనదారులు అజాగ్రత్త చేయొద్దన్న సందేశంతో ప్రముఖ శిల్పి పద్మశ్రీ సుదర్శన్ పట్నాయక్ గోపాల్‌పూర్ తీరంలో తీర్చిదిద్దిన సైకత శిల్పం ఆలోచింపజేశాయి.

–న్యూస్‌టుడే, గోపాలపూర్

రాష్ట్రపతి పర్యటన వివరాలు వెల్లడి

విలేకరులతో మాట్లాడుతున్న అరవిందపాఢి

గోపాలపూర్, న్యూస్‌టుడే: రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఫిబ్రవరి 4న పూరీ శ్రీక్షేత్రంలోని శ్వేతగంగ పుష్కరిణిలో దివంగత భర్త, కుమారులు, ఇతర పితృదేవతలకు పిండ ప్రదానాలు చేయనున్నారు. ఫిబ్రవరి 2న 6 రోజుల పర్యటనకు ఆమె రాష్ట్రానికి వస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ద్రౌపదీముర్ము శ్రీక్షేత్రంలో జగన్నాథుని సన్నిధిలో పూజలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి ఆలయ పాలనాధికారి అరవిందపాఢి అధ్యక్షతన శ్రీక్షేత్ర కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఉన్నతాధికారులంతా పాల్గొన్నారు. అనంతరం పాఢి విలేకర్లతో మాట్లాడుతూ ఉదయం 6.20 గంటలకు రాష్ట్రపతి శ్రీక్షేత్రానికి వస్తారని సింహద్వారం వద్ద పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ ఇతర ప్రముఖులు స్వాగతిస్తారని చెప్పారు. ఆలయంలో 8.30 గంటల వరకు ఉంటారని, ఈ సమయంలో భక్తుల దర్శనాలు నిలిపి వేస్తామన్నారు. ద్రౌపదీ ముర్ము రాక నేపథ్యంలో ఆలయం లోపల వెలుపల గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

నేడు కృష్ణసార జింకల గణన

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలో కృష్ణసార జింకల గణన గురువారం జరగనుంది. జిల్లాలోని దక్షిణ, ఉత్తర ఘుముసుర, బ్రహ్మపుర అటవీ డివిజన్‌లలో ఉదయం 6 నుంచి 9 గంటలు మళ్లీ సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకూ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఉత్తర ఘుముసుర డివిజన్ ఆధ్వర్యంలో లాల్‌సింగ్ నర్సరీలో బుధవారం శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. దక్షిణ, బ్రహ్మపుర డివిజన్‌లలోనూ శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. జిల్లాలో తొలుత దక్షిణ ఘుముసుర అటవీ డివిజన్ పరిధిలో కృష్ణసార జింకలు సంచరించేవి. క్రమేపీ వీటి సంతతి వృద్ధి చెంది, ఉత్తర ఘుముసుర, బ్రహ్మపుర అటవీ డివిజన్‌లకూ విస్తరించాయి. ఈ మూడు డివిజన్‌లలో వందల్లో ఉండే వీటి సంఖ్య ఇప్పుడు వేలకు చేరుకుంది. కృష్ణసార జింకల సంరక్షణకు అటవీ శాఖతోపాటు ప్రజలూ భాగస్వామ్యం కావడం గమనార్హం.

కొఠియా భూభాగాన్ని కాపాడండి

పట్టు చెన్నూరు గిరిజనులతో మహేశ్వరరావు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల మధ్య దశాబ్దాల కాలంగా వివాదస్పదంగా ఉన్న కొఠియా గ్రామాల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, ఒడిశాపై సుప్రీంకోర్టులో ధిక్కారణ కేసు వేయాలని కోరుతూ సాలూరు జనసేన పార్టీ నాయకులు, న్యాయవాది రేగు మహేశ్వరరావు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు లేఖ రాసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొఠియా గ్రామాల ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఒడిశా ప్రభుత్వం చేస్తున్న పనులను, ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విమర్శించారు. గత ఆదివారం ఒడిశా ఉప ముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్ దేవ్ వివాదస్పద కొఠియాలో ఎగువ సెంబి వద్ద విద్యుత్తు సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే. ఇది ఆ ప్రాంతవాసులకు ఇష్టం లేదని, అందువల్ల వారు అడ్డుకొనేందుకు ప్రయత్నించినట్లు మహేశ్వరరావు పేర్కొన్నారు. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం, ఒడిశా రాష్ట్రంతో పాటు కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటం వల్ల కొఠియా సమస్యను సులభంగా పరిష్కరించే అవకాశం ఉందని అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు.

పోలీసులని చెబుతారు.. నమ్మితే ముంచేస్తారు

పోలీసుల అదుపులో నిందితులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: పోలీసులుగా నమ్మిస్తూ ప్రజలను మోసగిస్తున్న నలుగురి నిందితులను కలహండి పోలీసులు మంగళవారం రాత్రి అరెస్టు చేశారు. ఎస్డీపీవో సందీప్ మాఝి తెలిపిన వివరాల మేరకు నిందితులు కొంతకాలంగా పోలీసులుగా చలామణి అవుతూ నేరాలకు పాల్పడుతున్నారు. రాత్రివేళ లక్ష్యంగా చేసుకొని పోలీసులుగా వ్యవహరిస్తూ ప్రజల నుంచి విపరీతంగా దోచుకుంటున్నారు. ఇందుకోసం ఎరుపు, నీలం రంగు లైట్లతో కూడిన వాహనాన్ని నిందితులు వినియోగించేవారు. ఆ వాహనాన్ని గంజాయి రవాణాకు కూడా వినియోగించినట్లు విచారణలో తేలింది. ఎం.రాంపూర్‌కు చెందిన ఆశిష్ మాఝి, నరేష్ హరిజాన్, గోపాల్ హరిజాన్, అజిత్ సాహూలను నిందితులుగా గుర్తించారు. నిందితుల నుంచి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

రైల్వే ఆసుపత్రికి వైద్య పరికరాలు అందజేత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: తూర్పుకోస్తా రైల్వే జోన్ కేంద్రంలో ఉన్న ఆసుపత్రికి అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చారు. మాంచేశ్వర్‌లోని సెంట్రల్ ఆసుపత్రిలో రూ. 86 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వీటిని జీఎం పరమేశ్వర్ ఫంక్వాల్ ప్రారంభించారు. రైల్వే ఉద్యోగులకు వైద్యసేవలు మరింత బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో వీటిని సమకూర్చినట్లు పేర్కొన్నారు. వీటిలో అనస్తీసియా వర్క్‌స్టేషన్, గ్యాస్ట్రో ఇంటెస్టినల్ వీడియో ఎండోస్కోపీ యూనిట్, అడ్వాన్స్‌డ్ డెంటల్ ఛైర్ ఉన్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో వైద్య సంచాలకుడు సతీష్ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరికరాలను పరిశీలిస్తున్న ఫంక్వాల్

బొలంగీర్‌లో ఏనుగు మృతి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బొలంగీర్ డివిజన్ మురిబాహల్ అటవీ రేంజ్ పరిధిలో ఓ ఏనుగు మృతి చెందింది. రేంజ్ అధికారి శివప్రసాద్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం చనిపోయిన ఏనుగు గత కొద్ది రోజులుగా టిట్లాగఢ్ నుంచి మురిబాహల్ వైపు సంచరిస్తుంది. మంగళవారం ఏనుగు కళేబరాన్ని గుర్తించిన సమీప గ్రామస్థులు అటవీ శాఖకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి సిబ్బంది చేరుకొని కరిరాజు కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఏనుగు మృతికి కారణాలు తెలియలేదని, పోస్టుమార్టం నివేదిక వచ్చాక వివరాలు తెలుస్తాయని నాయక్ వెల్లడించారు.

కళ్లికోట వర్సిటీ కూడలిలో వాహనాల్ని అడ్డుకుంటున్న కార్యకర్తలు

బ్రహ్మపురలో బంద్ ప్రభావం శూన్యం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: అన్ని ప్రాథమిక సహకార సమితుల్లో ధాన్యం సేకరణ, ప్రభుత్వం నిర్ధారించిన ధరలకు ధాన్యం కొనుగోలు ఇతర డిమాండ్లపై నవ నిర్మాణ కృషక సంఘటన్ బుధవారం ఒడిశా బంద్‌కు పిలుపునిచ్చింది. బ్రహ్మపురలో ప్రభావం పెద్దగా కనిపించలేదు. కాంగ్రెస్ కమిటీ మద్దతు ఇవ్వగా, ఆ పార్టీ గంజాం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ, తూర్పు) ఆధ్వర్యంలో నగరంలోని వివిధ చోట్ల పికెటింగ్ నిర్వహించింది. డీసీసీ (తూర్పు) అధ్యక్షుడు రశ్మిరంజన్ పట్నాయక్ నాయకత్వంలో పలువురు నాయకులు, కార్యకర్తలు బ్రహ్మపురలోని వివిధ బజార్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలల వద్ద ప్రదర్శన జరిపి, బంద్‌కు సహకరించాలని కోరారు. పలుచోట్ల కొంతసేపు వాహనాల్ని అడ్డుకున్నారు. బ్రహ్మపురతోపాటు గంజాం జిల్లాలోనూ బంద్ ప్రభావం పెద్దగా కనిపించలేదు.

బ్యాడ్మింటన్‌లో రాణించేలా ప్రోత్సహిద్దాం

సమావేశంలో పాల్గొన్న మంత్రి సూర్యవంశీ. పాల్గొన్న క్రీడాశాఖ కార్యదర్శి సచిన్ యాదవ్, కోచ్‌లు తదితరులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ఒడిశాలోని వివిధ జిల్లాల్లో బ్యాడ్మింటన్ అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర క్రీడా శాఖ, ఒడిశా బ్యాడ్మింటన్ సంఘం చర్యలు తీసుకోనుంది. ఈ నేపథ్యంలో భువనేశ్వర్‌లోని కళింగ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మంగళవారం సంబంధిత అధికారులతో క్రీడల మంత్రి సూర్యవంశీ సూరజ్ ప్రత్యేక సమావేశమయ్యారు. ఇందులో బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం, కోచ్‌లకు సాంకేతికతో కూడిన శిక్షణ కల్పించడం, వివిధ జిల్లాల్లో క్షేత్రస్థాయిలో బాలబాలికలు ఆసక్తి చూపుతూ రాణించేలా ప్రోత్సాహం, ఆధునిక శిక్షణ, ప్రతిభాన్వేషణ, సాధనసంపత్తి సౌకర్యాలు సమకూర్చడంపై చర్చించారు. క్రీడా శాఖ కార్యదర్శి సచిన్ యాదవ్, అదనపు కార్యదర్శి బిజయ కుమార్ స్వాయిన్, సంచాలకుడు విజయ్ ఎద్దుల, ద్రోణాచార్య అవార్డు గ్రహీత గంగూలీ ప్రసాద్, భారత జట్టు కోచ్‌లు ఎంవీ మురళీకృష్ణ, పి.గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర సంఘం ప్రతినిధులు పాల్గొని వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించారు.

పిల్లలకు పోషకాహారం అందించండి

మాట్లాడుతున్న ప్రభాతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తల్లులు పిల్లలపై శ్రద్ధచూపాలని, పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలని మహిళా శిశు సంక్షేమ శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ చెప్పారు. భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో అంగన్‌వాడీ రెండు రోజుల శిక్షణ సదస్సు ముగింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభాతి మాట్లాడుతూ ప్రభుత్వం మాలతీదేవి విద్యాలయ పరిధాన్ యోజన కింది బాలలకు దుస్తులు, చెప్పుల కోసం పెంచిన నిధులు సంగతి గుర్తు చేశారు. ఇబ్బందులుంటే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శోభాశర్మ, సంచాలకురాలు మోనాక్షి బెనర్జీ, సహాయ కార్యదర్శి అనంతనారాయణ సింగ్ అధికారులు పాల్గొన్నారు. అంగన్‌వాడీలకు సమగ్ర అవగాహన కల్పించారు.

అభివృద్ధి పథంలో ఒడిశా

కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎం మోహన్, ఆసీనులైన ఇతర అతిథులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: డబుల్ ఇంజిన్ పాలనలో అభివృద్ధికి బాటలు పడుతున్నాయని, నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని, సమగ్రాభివృద్ధి అజెండాగా ముందుకు సాగుతున్నట్లు సీఎం మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. మంగళవారం రాత్రి సంబల్‌పూర్ జిల్లా లపంగా పరిధిలోని ఆదిత్య అల్యూమినా కర్మాగారం విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ. 21 వేల కోట్ల వ్యయంతో జరగనున్న కర్మాగారం అందుబాటులోకి వస్తే ఏడాదికి 3.6 లక్షల టన్నుల అల్యూమినా ఉత్పత్తి చేస్తామన్నారు. రూ.4500 కోట్ల వ్యయంతో ఏడాదిలో 1.7 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన రోల్డ్ ప్లేట్ల తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. భవిష్యత్‌లో రాష్ట్రానికి రూ. 20 లక్షల కోట్లు పెట్టుబడులొస్తాయని 15 లక్షల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. పశ్చిమ ఒడిశాలోని వాణిజ్య కేంద్రం సంబల్‌పూర్ ఎకానమిక్ కారిడార్ కానుందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, విపత్తుల నివారణ శాఖ మంత్రి సురేష్‌పూజారి, పరిశ్రమల శాఖ మంత్రి సంపద్ స్వాయిన్, ఎమ్మెల్యేలు జయనారాయణ మిశ్ర, సుదర్శన హరిపాల్, హిండాల్కో పరిశ్రమ సంచాలకుడు సతీష్‌పాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగన్నాథుడికి 'బొనొకొలగి' సేవలు

పూరీ పురుషోత్తముడు

గోపాలపూర్, న్యూస్‌టుడే: మాఘమాసం శుక్లపక్షమి దశమి తిథి పురస్కరించుకుని బుధవారం పూరీ శ్రీక్షేత్రంలో జగన్నాథునికి 'బొనొకొలగి' గోప్యసేవ జరిగింది. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు యంత్రాంగం దర్శనాలు నిలిపి వేసింది. పూజా పండా, శింగార్, పుష్పాలక్, మేకప్ సేవాయత్‌లు ఆకు పసర్లు, మూలికల చూర్ణం, పరిమళాలు వెదజల్లే సుగంధ ద్రవ్యాలతో బలభద్ర, సుభద్రలకు పూత పూసి అలంకరించారు. దారు విగ్రహాలకు తరచు సేవలు చేస్తున్న సంగతి తెలిసిందే.

సమావేశంలో క్రీడాశాఖ కార్యదర్శి సచిన్ యాదవ్, ఇతర అధికారులు, ఫిఫా, ఏఐఎఫ్‌ఎఫ్ కోచ్‌లు

ఒడిశా ఫుట్‌బాల్ అభివృద్ధిపై
ఫిఫా, ఏఐఎఫ్‌ఎఫ్ దృష్టి

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఫుట్‌బాల్ ఆడేందుకు మైదానం, ఇతర సౌకర్యాలు సమకూర్చేందుకు రాష్ట్ర క్రీడా శాఖ సన్నద్ధమవ్వాలని అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘం (ఫిఫా), భారత ఫుట్‌బాల్ సంఘం (ఏఐఎఫ్‌ఎఫ్) ప్రతినిధులు సూచించారు. భువనేశ్వర్‌లోని కళింగ మైదానంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటైన సమావేశంలో క్రీడా శాఖ కార్యదర్శి సచిన్ యాదవ్, సంచాలకుడు విజయ్ ఎద్దుల, ఇతర అధికారులు, ఫిఫా సాంకేతిక నిపుణుడు, ముఖ్య కోచ్ విల్లిబాల్డ్ రుటెన్ స్టెయినర్, టాలెంట్ కోచ్ అలెగ్జాండర్ బౌవర్, ఏఐఎఫ్‌ఎఫ్ సాంకేతిక సంచాలకుడు సయ్యద్ సబీర్ పాషా తదితరులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. భవిష్యత్తులో రాష్ట్రం నుంచి ఉత్తమ క్రీడాకారులు వెలుగులోకి రావాలని, జాతీయ జట్టులో స్థానం పొందుతూ, మెరుగైన శిక్షణతో ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని కోచ్‌లు సూచించారు. తగిన క్రీడాన్వేషణ, శిక్షణ ఇతరత్రా సౌకర్యాలు ఫిఫా, ఏఐఎఫ్‌ఎఫ్‌లు సమకూర్చనున్నట్లు సమావేశంలో చర్చించారు.

అప్రమత్తతతో కార్చిచ్చు నివారణ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కార్చిచ్చు అటవీ సంపదను నాశనం చేస్తోంది. నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాల డీఎఫ్‌వోలు అప్రమత్తం ఉండాలని అటవీ పర్యావరణ శాఖ మంత్రి గణేష్ రామ్‌సింగ్ ఖుంటియా చెప్పారు. భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో రెండు రోజులపాటు జరగనున్న సదస్సు బుధవారం జరిగింది. అటవీ సంపద ధ్వంసం కాకుండా దృష్టి సారించాలన్నారు. విద్యుదాఘాతంతో ఇటీవల ఏనుగు మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రధాని నరేంద్రమోదీ 'ఏక అమ్మ పేరిట ఒక మొక్క' కార్యక్రమాన్ని ముందుకి తీసుకెళ్లాలని, వృక్ష సంపద సంరక్షించాలన్నారు.

సమావేశంలో పాల్గొన్న మంత్రి ఖుంటియా, అధికారులు

(c) eenadu

కుష్ఠుపై అపోహలను వీడుదాం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గ్రామాల్లో కుష్ఠువ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ముఖ్య వైద్యాధికారి ఎంఎం అలీ అన్నారు. బుధవారం జిల్లా ముఖ్య వైద్యాధికారి కార్యాలయ సమావేశ భవనంలో వైద్యాధికారులు, లెప్రసీ నోడల్ సూపర్‌వైజర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని, వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను దూరం చేయాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ముఖ్య వైద్యాధికారి ఎంఎం అలీ

సముద్ర జీవులకు ముప్పు.. మన తీరు తప్పు

కాలుష్యం మూలంగా సముద్ర జల చరాలకు ముప్పుగా పరిణమిస్తున్న తరుణంలో ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని సాగరంలో వ్యర్థాలు పారబోయకుండా భావితరాల వారికి ఆదర్శప్రాయంగా నిలవాలన్న సందేశంతో సుదర్శన్ పట్నాయక్ సైకత శిల్పం తీర్చిదిద్దారు. -న్యూస్‌టుడే, గోపాలపూర్

డబుల్ ఇంజిన్ పాలనలో రైతుల నిరాదరణ

మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే దాశరథి గమాంగ్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: నవనిర్మాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఒడిశా రాష్ట్రం బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో గజపతి జిల్లా పర్లాఖెముండి పట్టణ శివారు ప్రాంతంలోని ఫారెస్ట్ కూడలి వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. సంఘం జిల్లా కన్వీనర్ రంజిత్ మాట్లాడుతూ రైతులను డబుల్ ఇంజిన్ సర్కార్ మోసం చేస్తోందని మండిపడ్డారు. రెవెన్యూ ఏడీఎం మునీంద్రా, ఎమ్మెల్యే దాశరథి గమాంగ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగులకు జీఎం సన్మానం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రైల్వే శాఖలో విశేష సేవలందించిన నలుగురి ఉద్యోగులను తూర్పుకోస్తా రైల్వే జోన్ సన్మానించింది. ఈమేరకు జీఎం పరమేశ్వర్ ఫంక్వాల్ వారిని మంగళవారం సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ జాబితాలో కొల్లి జగన్మోహన్‌రావు ట్రాక్ మెయింటైనర్(పార్వతీపురం), కింజరాపు రమణమూర్తి టెక్నీషియన్(విజయనగరం), మహ్మద్ జాఫర్ లోకోపైలట్(టిట్లాగఢ్), ఆనంద్ ప్రకాష్ పాలక్ గూడ్స్ రైలు మేనేజర్(సంబల్‌పూర్) ఉన్నారు. వీరంతా ప్రమాదాలను ముందుగానే పసిగట్టి రైల్వే భద్రతకు దోహదపడినట్లు రైల్వేవర్గాలు పేర్కొన్నాయి.

సన్మానం అందుకున్న ఉద్యోగులతో జీఎం పరమేశ్వర్

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న వ్యాను

కుమారుడి మృతి, తల్లిదండ్రులకు గాయాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మయూర్‌భంజ్ నుంచి భువనేశ్వర్ వైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని 16వ నెంబరు రహదారి భద్రక పరిధిలోని డహానికొడియా జంక్షన్ వద్ద ఎదురుగా వస్తున్న వ్యాన్ బుధవారం మధ్యాహ్నం ఢీకొంది. ఈ ఘటనలో బైకులో ప్రయాణిస్తున్న దంపతులు తీవ్రంగా గాయపడగా, మూడేళ్ల బాబు మృతిచెందాడు. భద్రక్ పోలీసులు చేరుకుని గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్పించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘటనాస్థలంలో బోల్తాపడిన వాహనం

వాహనం బోల్తా: ఆరుగురికి గాయాలు

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలోని జోరిగావ్-చందహండి ఘాట్ రహదారిపై బుధవారం ట్రక్కు బోల్తాపడి ఆరుగురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే ముండిగూడలో జరుగుతున్న మా మంగళ ధను జాతరకు బరగఢ్, బొలంగీర్‌ల నుంచి వ్యాన్‌లో 8 మంది కళాకారులు వచ్చి తిరిగి వెళ్తుండగా, ఘాట్ రోడ్డుపై హనం అదుపు తప్పి బోల్తా పడింది. గాయపడిన వారిని చందహండి ఆసుపత్రికి తరలించగా, ఆరుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని జిల్లా ప్రధాన సుపత్రికి తరలించారు.

మా మొహురి కాళువా మందిరంలో చోరీ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం మా మొహురి కాళువా మందిరంలో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత చోరీ జరిగింది. అమ్మవారికి అలంకరించిన లక్షలాది రూపాయల విలువైన వెండి కిరీటం, బంగారం ఆభరణాలు, పూజా సామగ్రి మాయమయ్యాయి. అర్చకుడు దేబేంద్ర డకువా మంగళవారం నిత్య పూజల అనంతరం రాత్రి మందిరాన్ని మూసి వెళ్లారు. బుధవారం ఉదయం ఆయన వచ్చి చూసేసరికి చోరీ జరిగినట్లు గుర్తించారు. ఆయన సమాచారంతో మందిరం నిర్వహణ కమిటీ దిగపొహండి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రాణా అధికారి ప్రశాంత కుమార్ పాత్ర్ సిబ్బందితో మందిరానికి చేరుకొని, శాస్త్రీయ బృందంతో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. మందిరం పునర్నిర్మాణం పనులు జరుగుతుండగా, గుర్తు తెలియని వారు మందిరం ప్రహరీ గోడ దూకి లోపలకు ప్రవేశించి, దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు.

కారుకు దుండుగుల నిప్పు

గంజాం జిల్లా గొళంత్రా రాణా పరిధిలో రంఢ సమీపంలోని పొంచుమా రోడ్డులో మంగళవారం రాత్రి రహదారి పక్కన నిలిపి ఉన్న ఓ కారుకు గుర్తు తెలియని దుండగులు నిప్పుపెట్టారు. మంటల్లో కారు పూర్తిగా దహనమైంది. బాధితుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, దర్యాప్తు ప్రారంభించారు.

– న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

దోపిడీ కేసులో ఆరుగురి అరెస్టు

జయపురం, న్యూస్‌టుడే: దోపిడీ కేసులో జయపురం పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు. వారిలో ముగ్గురు మైనర్లు ఉండగా, మిగిలిన ముగ్గురు దశమంతపూర్ రాణా పరిధిలో గిర్లిగుమ్మ గ్రామానికి చెందిన శామ్యూల్ హియాల్, స్థానిక క్రిస్టియన్‌పేటకు చెందిన మనోజ్‌నాయక్, జయకుమార్‌లుగా గుర్తించారు. ఈనెల 24న జయనగర్ పాయక్ సాహికి చెందిన బామదేవ సాహును అడ్డగించి దోపిడీకి పాల్పడ్డారు. కత్తితో బెదిరించి వాహనం, డబ్బులు దోచుకున్నారు. ఈ మేరకు బాధితుడు పోలీసులను ఆశ్రయించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి దగ్గర నుంచి కత్తులు, చరవాణులు స్వాధీనం చేసుకొని, నిందితులకు కోర్టులో హాజరుపరచగా జామీను మంజూరు కాకపోవడంతో జైలుకు, మైనర్లను జువైనల్‌కు తరలించినట్లు ఐఐసీ ఉల్లాస్‌చంద్రరౌత్ తెలిపారు.

పోలీసుల అదుపులో నిందితులు

జిమ్నాస్టిక్స్‌లో సత్తాచాటిన విద్యార్థులు

జయపురం, న్యూస్‌టుడే: పూరీలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-10 జిమ్నాస్టిక్స్ పోటీల్లో జయపురం విద్యార్థులు సత్తా చాటారు. స్థానిక స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శిక్షణ పొందుతున్న ఐదుగురు విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో సాన్విసుయార్ బంగారు, రితికా రజతం, సాజిద్ హుస్సేన్ కాంస్య పతకాలు సాధించారు.

ప్రశంసా పత్రం అందుకుంటున్న క్రీడాకారిణి

కాంట్రాక్ట్ ఇప్పిస్తానని... డబ్బు కాజేసి

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో 9వ వార్డులో మురుగు నీటి శుద్ధి చేసే కాంట్రాక్ట్ ఇప్పిస్తామని, తమ వద్ద రూ.96 వేలు దోచుకుందని ఓ మహిళపై ఎనిమిది మంది మహిళలు బుధవారం సబ్‌కలెక్టర్ సస్యరెడ్డికి ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తోటసాహికి చెందిన దుర్గా టక్రి నెలరోజుల కిందట ఒక్కొక్కరి దగ్గర రూ.12 వేలు చొప్పున 8 మంది దగ్గర రూ.96 వేలు తీసుకుంది. ఇప్పటివరకు ఆ డబ్బులు తిరిగి ఇవ్వలేదు. కాంట్రాక్ట్ ఇప్పించలేదని మహిళలు వాపోతున్నారు. తమ డబ్బులు ఇప్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు.

కార్యాలయం వద్ద బాధితులు

ఆదివాసీ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కడం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఆదివాసీ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కడం పిలుపునిచ్చారు. సిమిలిగుడ సమితి రెంగా బాలిక ఉన్నత పాఠశాల వార్షికోత్సవం బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడం పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు విద్యాపరంగా అభివృద్ధి చెందేందుకు అనేక పథకాలు అమలు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వెలవెలబోతున్న ఐటీ పార్కు

జయపురం పట్టణం ఫుల్‌బాడ్‌లో ఐటీ పార్కు నిర్మించి 11 నెలలు గడిచినా నేటికీ ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ కూడా రాకపోవడంతో వెలవెలబోతోంది. జిల్లాలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ చేసేందుకు 2014లో ఐటీ పార్కును నిర్మించాలని ప్రభుత్వం యోచించింది. 2015లో స్థలాన్ని గుర్తించిన తర్వాత 2017లో నిర్మాణ పనులు ప్రారంభించారు. రూ.30 కోట్లు వెచ్చించి 17 గదుల గల భవనాన్ని నిర్మించి గతేడాది 2025 ఫిబ్రవరి 28న ప్రారంభించారు. అయితే ఒక్క కంపెనీ కూడా రాకపోవడంతో స్థానిక యువకులు అసంతృప్తి చెందుతున్నారు. త్వరగా హబ్ ప్రారంభమైతే తమ పిల్లలు ప్రయోజనం పొందుతారని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' రాష్ట్ర ఐటీ వారు నిర్దేశకుడు సూర్యకుమార్ పట్నాయక్‌ను అడగ్గా, పెద్ద కంపెనీలు వస్తున్నాయి, వాటికి 4-5 వేల అడుగుల విస్తీర్ణ గదులు కావాల్సి వస్తుంది. అలా లేకపోవడంతో తిరిగి వెళ్లిపోతున్నామని, త్వరలో ఐటీ పార్కులో కంపెనీలు ప్రారంభమవుతాయని తెలిపారు.

–న్యూస్‌టుడే, జయపురం

శివరాత్రికి సన్నాహాలు

గుప్తేశ్వర శైవక్షేత్రం వద్ద ఆకర్షిస్తున్న శివుని విగ్రహం

జయపురం, కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితిలో ప్రసిద్ధ శైవపీఠం అయిన గుప్తేశ్వరంలో ఫిబ్రవరి 15న జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాలకు సంబంధించి బుధవారం సమీక్షా సమావేశం జరిగింది. ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు, సబ్‌కలెక్టర్ సస్యరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్‌డీపీవో పార్థజగదీష్, పురాధ్యక్షుడు నరేంద్ర మహంతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ✦ జిల్లాలోని శైవక్షేత్ర ప్రాంగణంలో భక్తులకు మౌలిక సౌకర్యాలకు లోటు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ సూచించారు.

ఇళ్ల పట్టాలు అందించండి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: లక్ష్మీపూర్ సమితి బిరిగుడా కాలనీ ప్రజలకు ఇళ్ల పట్టాలు అందించాలని ఎమ్మెల్యే పవిత్ర శాంత డిమాండ్ చేశారు. సమితి పరిధిలో కన్‌స్టారీ గుడ బాక్సైట్ కర్మాగారం వల్ల ప్రభావితమైన బిరిగుడా కాలనీ ప్రజలకు ప్రభుత్వం ఇల్లు పట్టాలు ఇవ్వడం లేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా దీనిపై భారీ ఆందోళన చేపడతామని ఎమ్మెల్యే హెచ్చరిక జారీ చేశారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పవిత్ర

ఆలస్య ప్రకటనలతో ప్రయాణికులకు అవస్థలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో రైళ్లు వచ్చే చివరి క్షణంలో అవి ఏ ప్లాట్‌ఫాంపైకి వస్తాయన్నది ప్రకటిస్తున్నారని, తరచూ ప్లాట్‌ఫారాలు మారుస్తున్నారని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు వి.శేషగిరిరావు ఆరోపించారు. ఇలా చేయడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఎక్కడ వేచి ఉండాలని ఆలోచనలో తికమక పడుతున్నారన్నారు. రైలు వచ్చే సమయంలో లగేజీతో పరుగులు పెట్టాల్సి వస్తోందని, అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

ఘనంగా సరస్వతీదేవి నిమజ్జనం

అమ్మవారి విగ్రహం నిమజ్జనం చేస్తున్న భక్తులు

రాయగడ, న్యూస్‌టుడే: అయిదు రోజులుగా పూజలందుకున్న సరస్వతి విగ్రహ నిమజ్జనోత్సవం వేడుకగా నిర్వహించారు. మంగళవారం రాత్రి పట్టణ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి వంశధార నదిలో నిమజ్జనం చేశారు.

ఆహ్లాదం.. ఆనందం

రాయగడ, న్యూస్‌టుడే: వంశధార వసంతోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కళాకారులు చేసిన విన్యాసాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. కమిటీ అధ్యక్షుడు అక్షయదాస్ కళాకారులను సత్కరించి జ్ఞాపికలు అందించారు.

అబ్బురపరిచే విన్యాసంలో కళాకారులు

షోరూమ్‌లో అగ్ని ప్రమాదం

సహాయక చర్యల్లో జవాను

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఝార్‌గ్రామ్‌లోని సావిత్రి ఆలయానికి దగ్గర్లో ఉన్న (పాత ఝార్) ఓ మోటారు ద్విచక్ర వాహనం షోరూం పై అంతస్తులో మంగళవారం సాయంత్రం అగ్నిప్రమాదం జరిగింది. కొద్దిసేపట్లో పొగలు దట్టంగా కమ్ముకున్నాయి. సమాచారం సంబంధిత అధికారులకు తెలియజేయగా వెంటనే సిబ్బంది ఘటనా స్థలానికి వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు తెలియలేదు.

తాగేందుకు నీళ్లు ఇప్పించండి సారూ!

జయపురం, న్యూస్‌టుడే: అతి పురాతనమైన బావిలో నీటి శాతం తగ్గిపోయింది. సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసి దానికి ట్యాంకును, పైపులు అనుసంధానం చేసి తాగునీరు సరఫరా చేశారు. కాని అవి మూణ్నాళ్ల ముచ్చటగా పనిచేశాయి. ప్రస్తుతం ఆ పైపుల నుంచి సరిగా నీరు రాక కొరాపుట్ జిల్లా జయపురం సమితి ఏకంబ పంచాయతీ నందగూడ గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో దాదాపు 70-80 కుటుంబాలకు గాను 200 మందికి పైగా నివాసం ఉంటున్నారు. వారంతా రోజు కూలీ పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. కుళాయిలు, బావి వద్ద నీళ్ల కోసం వేచి ఉండాల్సి వస్తుందని, దాని వల్ల కూలి పనులకు వెళ్లలేకపోతున్నామని వాపోతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' ఇంజినీర్ రంజితారాణి పండాను అడగ్గా ఆ ప్రాంతంలో 9 సార్లు గొట్టపుబావిని తవ్వేందుకు ప్రయత్నించి విఫలమయ్యామని, పొరుగు గ్రామం నుంచి నీటి సరఫరా జరగటం వల్ల సమస్య ఎదురైందని, గ్రామంలో మెగా తాగునీటి ప్రాజెక్టు ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్టు తెలిపారు.

ఖాళీ బిందెలతో నీళ్ల కోసం వేచి ఉన్న మహిళలు

మాధ్యమిక పరీక్షలకు సిద్ధం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమబెంగాల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్వహించే మాధ్యమిక (పదో తరగతి) పరీక్షలు ఫిబ్రవరి 2 నుంచి 11 వరకు జరగనున్నాయి. తెలుగు పాఠశాలలైన పట్టణం ఆంధ్రా ఉన్నత మాధ్యమిక పాఠశాల నుంచి 24 మంది, తెలుగు విద్యాపీఠం నుంచి 72 మంది, మహాకవి గురజాడ విద్యాలయం నుంచి 30 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పాఠశాలల వారు తెలిపారు.

సీపీఐఎం ర్యాలీ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అనేకచోట్ల సేవ్ బంగ్లా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఝార్‌గ్రామ్‌లో సీపీఐఎం వారు మంగళవారం ర్యాలీ చేపట్టారు. దీనికి సీపీఐఎం నాయకుడు మహమ్మద్ సలీం నాయకత్వం వహించాడు. ర్యాలీ అనంతరం దుర్గా మైదానంలో ఒక సభ ఏర్పాటు చేశారు.

ర్యాలీలో పాల్గొన్న సభ్యులు

మాస్టర్ ప్రణాళిక.. ముప్పు ఉండదిక

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హుగ్లీ జిల్లాలోని సింగూర్ సభలో వరదలను అదుపులోకి తెచ్చే 'ఘటాల్ మాస్టర్ ప్లాన్'ను వర్చువల్‌గా బుధవారం ప్రారంభించారు. పశ్చిమ, తూర్పు, మిడ్నాపూర్ జిల్లాల 13 సమితులకు చెందిన ప్రాంతాలకు వరద ముప్పు దీంతో తప్పనుంది. శీలావతి, కంసావతి, రూప్ నారాయణ నదుల వల్ల ఏటా ఘటాల్, దాస్‌పూర్, చంద్రకోణా ఇతర ప్రాంతాలు వరద నీటితో ముంపునకు గురవడం వల్ల వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. ఈ మాస్టర్ ప్రణాళిక, ప్రాజెక్టు పనులు తామే స్వయంగా నిధులు వెచ్చించి చేసుకుంటామని కొద్ది నెలల కిందట మమతా బెనర్జీ ప్రకటించారు. ప్రకటించినట్లే మాస్టర్ ప్లాన్ ప్రాజెక్టు పనులను బుధవారం ప్రారంభించారు.

మాట్లాడుతున్న మమతా బెనర్జీ

కౌన్సిలర్లకు లేఖలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ పురపాలక బోర్డు రద్దయినట్లు కౌన్సిలర్లకు లేఖలు అందాయి. 35 మంది కౌన్సిలర్లు లేఖలు అందుకున్నారు. కొత్త బోర్డు ఏర్పడే వరకు ఎస్‌డీవో పురపాలక బాధ్యతలను నిర్వహిస్తారని మున్సిపాలిటీ ప్రకటించింది.

ఏనుగుల సంచారం విద్యార్థుల్లో భయం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఝార్‌గ్రామ్ పశ్చిమ మిడ్నాపూర్ జిల్లాల వాసులు ఏనుగుల సంచారంతో భయాందోళన చెందుతున్నారు. మాధ్యమిక పరీక్షలు జరగనున్న సమయంలో ఇలా జరగడం విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుని విద్యార్థులను తమ వాహనాల్లో పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్లి తిరిగి ఇంటికి సురక్షితంగా చేర్చేవారు. ఈసారి అటువంటి ఏర్పాట్లు ఇంతవరకు కనిపించడం లేదు.

విజేత కొట్పాడ్ జట్టు

కొరాపుట్, న్యూస్‌టుడే: కొట్పాడ్‌లో నెలరోజుల పాటు జరిగిన అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో నిర్వాహక కొట్పాడ్ జట్టు విజేతగా నిలిచింది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి మొత్తం 16 జట్లు పోటీలలో పాల్గొన్నాయి. విజేత జట్టుకు రూ.80 వేలు నగదు బహుమతి ట్రోఫీ, రన్నర్స్‌కు రూ.50 వేలు నగదు, ట్రోఫీ అందజేశారు.

ట్రోఫీతో విజేత జట్టు

39 మంది బాలలు, 178 మంది మహిళల ఆచూకీ లభ్యం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఆచూకీ లేని, తప్పిపోయిన బాలలు, మహిళల్ని కాపాడేందుకు గంజాం జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిన 'ఆపరేషన్ అన్వేషణ్-2'లో తాజాగా మరో 13 మంది బాలలు, 26 మంది మహిళల్ని కాపాడి, వారి కుటుంబ సభ్యులకు అప్పగించామని గంజాం ఎస్పీ కార్యాలయం అధికారులు బుధవారం తెలిపారు. ఈ పోలీసు జిల్లా ఆధీనంలోని వివిధ ఠాణాల పరిధుల్లో ఈ నెల 21 నుంచి ఇంత వరకు మొత్తం 39 మంది బాలలు (34 మంది బాలికలు, 5 బాలురు), 178 మంది మహిళల్ని కాపాడామని అధికారులు పేర్కొన్నారు.

EENADU Classifieds
JOBS
ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత: 10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్ ఉచితం 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232328.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

నెస్కో జేఈకి ఏడాది జైలు శిక్ష

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: లంచం కేసులో నెస్కో జూనియర్ ఇంజినీర్(జేఈ)కు కేంఝర్ ప్రత్యేక విజిలెన్స్ న్యాయస్థానం ఏడాది కారాగార శిక్షను విధించింది. కేసు వివరాల ప్రకారం కేంఝర్‌లోని ఎలక్ట్రికల్ సెక్షన్-3లో అనంతకుమార్‌సాహు జేఈగా విధులు నిర్వహించేవారు. ఆ సమయంలో ఓ కొత్త ఇంటికి విద్యుత్తు అనుసంధానం కోసం సాహు రూ.6 వేలు లంచం తీసుకుంటూ విజిలెన్స్ అధికారులకు చిక్కారు. దీనిపై కేసు నమోదు కాగా బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ఏడాది కారాగార శిక్ష విధించినట్లు తీర్పు వెల్లడించింది.

కేంఝర్ జిల్లా న్యాయస్థానం

జగన్నాథునికి ప్రత్యేక పూజలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజు వీధిలో ఉన్న జగన్నాథ మందిర ప్రాంతంలో శ్రీ జగన్నాథ పంచరాత్ర విశ్వ కల్యాణ యజ్ఞం పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి. పట్టణ పురవీధుల్లో జరిగిన కలశ యాత్రలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కలశయాత్రలో పాల్గొన్న భక్తులు

ఆలయానికి లక్ష విరాళం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజు వీధిలో నూతనంగా జగన్నాథ మందిర నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు అందజేస్తున్నారు. బుధవారం పట్టణానికి చెందిన నిసిగొండ సాహు రూ.లక్ష విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు.

సంప్రదాయాలను పరిరక్షిద్దాం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు రానున్న రోజుల్లో మహిళలు, విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, వినూత్న కార్యక్రమాలు నిర్వహించాలని బ్రహ్మపురలోని పురాతన ఆంధ్ర మహిళా సమాజం ప్రతినిధులు తీర్మానించారు. సమాజం అధ్యక్షురాలు మోణింగి కామేశ్వరి అధ్యక్షతన మంగళవారం రాత్రి కాపు వీధిలోని సమాజం ఆవరణలో ఓ సమావేశం జరిగింది. ఇందులో సమాజం ప్రతినిధులు ఈ.రత్నమాల, ఈ.విమల, ఈ.శ్రీదేవి, వై.అక్షయ తదితరులు పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక బృందాల నాయకులు హాజరయ్యారు. అలాగే ఇటీవల సమాజం నిర్వహించిన 119వ వార్షికోత్సవాలపైనా వారు సమీక్షించారు.

సమావేశమైన ఆంధ్ర మహిళా సమాజం ప్రతినిధులు, ఇతరులు

6న నాల్కోకు వ్యతిరేకంగా ఆందోళన

సిమిలిగుడ, న్యూస్‌టుడే: వివిధ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6న నాల్కోకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రూపక్ తురుక్ ప్రకటించారు. ఆందోళనకు సంబంధించి సిమిలిగుడలో హన్నా గార్డెన్‌లో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కడం, లక్ష్మీపూర్ ఎమ్మెల్యే పవిత్ర శాంత తదితరుల పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే

కనిపించని బంద్ ప్రభావం

నవనిర్మాణ కృషక్ సంఘటన్ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చిన సందర్భంగా పలు ప్రాంతాల్లో నిరసనలు నిర్వహించారు. కొన్ని చోట్ల ఇవి జోరందుకోగా, మరి కొన్ని చోట్ల అంతంత మాత్రంగా సాగాయి. మండీల నిర్వహణ తదితర డిమాండ్లతో రైతులు, అధికారులు ఆందోళన చేశారు –న్యూస్‌టుడే, బృందం

రాయగడలో బంద్‌కు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే అప్పలస్వామి

సిమిలిగుడలో ఆందోళన చేస్తున్న నిరసనకారులు

జయపురంలో రహదారిపై ఆందోళన చేస్తున్న రైతులు

(c) eenadu

జిల్లాకు కొత్తగా నాలుగు బార్లు

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాకు ప్రభుత్వం కొత్తగా నాలుగు బార్లు కేటాయించిందని ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారి బి.శ్రీనాథుడు ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం పట్టణంలో మూడు, సాలూరులో ఒకటి ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. పార్వతీపురానికి సంబంధించి ఒక్కో బారుకు రూ.55 లక్షలు, సాలూరుకు సంబంధించి రూ.35 లక్షలు చెల్లించాలన్నారు. ఫిబ్రవరి 4 సాయంత్రంలోగా దరఖాస్తులను పార్వతీపురం ఎక్సైజ్ అధికారి కార్యాలయానికి ఆన్‌లైన్/ఆఫ్‌లైన్లో సమర్పించవచ్చని తెలిపారు. 5న కలెక్టరు కార్యాలయంలో డ్రా తీసి దుకాణాలు కేటాయించనున్నట్లు తెలిపారు.

నారంశెట్టికి పురస్కారం



సత్కారం అందుకుంటున్న ఉమామహేశ్వరరావు

పార్వతీపురం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన బాలసాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావుకు పైనేని మునెమ్మ స్మారక పురస్కారం లభించింది. ఈనెల 25న చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన కార్యక్రమంలో గౌరవాన్ని అందుకున్నారు. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకుడు జి.పూర్ణచంద్, మునెమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తులసీనాథం నాయుడు, ప్రధాన కార్యదర్శి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల సన్నద్ధతకు సూచనలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం ఇంటర్ విద్యార్థులకు పట్టణ పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తి అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సీఐ వెంకటరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. విద్యార్థులకు పరీక్షలపై భయం పోగొట్టి, మంచి మార్కుల సాధనకు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమానికి ఎస్పీ మాధవరెడ్డి హాజరవుతారని తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మైనర్లు వాహనాలు నడపొద్దు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: 18 ఏళ్ల లోపు వారు వాహనాలు నడపకూడదని, చట్టరీత్యానేరమని సాలూరు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జేవీఎస్ఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని డాక్టర్. బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల కళాశాలలో రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుర్తుతెలియని వ్యక్తులకు లిఫ్ట్ ఇవ్వకూడదని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఏఎంవీఐ కాశీరామ్, ప్రిన్సిపల్ పి.ఎస్.ఎన్.మూర్తి, వైస్‌ప్రిన్సిపల్ వి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతం చేయాలి

కరపత్రాలు విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: కార్మిక వర్గాలకు నష్టం చేసే లేబర్ కోడ్ అమల్లోకి తీసుకురావడం అన్యాయమని, దీన్ని రద్దు చేయాలన్న డిమాండుతో ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కె.గౌరీశంకరరావు పిలుపునిచ్చారు. గుమ్మలక్ష్మీపురంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి, కరపత్రాలు విడుదల చేశారు. గిరిజన సంఘం గౌరవాధ్యక్షుడు రమణ తదితరులు ఉన్నారు.

పట్టించుకోరు.. పట్టుకోరు!

★ ఇటీవల పార్వతీపురం సంతలో కబేళాకు తరలించేందుకు ఆవుని సిద్ధం చేయగా.. అది అక్కడే దూడకు జన్మనిచ్చింది. అయినా వ్యాపారి కనికరం లేకుండా తల్లీబిడ్డను విడదీసి వాహనంలో తరలించేందుకు చూడగా స్థానిక యువకులు అడ్డుకున్నారు. అక్రమ రవాణా అని తేలడంతో అధికారులకు ఫిర్యాదు చేసినా.. చర్యలు లేవు.

కురుపాం సమీపంలో రాత్రి వేళ మూగజీవాల అక్రమ తరలింపు

యథేచ్ఛగా పశువుల అక్రమ రవాణా

చెక్ గేట్లు.. జిల్లాలు దాటించి వ్యాపారం

పశువుల అక్రమ రవాణాకు అంతు లేకుండా పోతోంది. నిబంధనలకు విరుద్ధంగా మన్యం జిల్లా నుంచి రోజుకు కనీసం 10 నుంచి 15 వాహనాలు సరిహద్దులు దాటుతున్నాయి. ముడుపుల అందజేత, పెద్దల ప్రమేయం ఉండటం, రాజకీయ ఒత్తిళ్లతో అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ఒకవేళ తప్పక పట్టుకున్నా.. జిల్లాస్థాయి అధికారుల నుంచి ఫోన్లు రావడంతో మిన్నకుండిపోతున్నారన్న విమర్శలున్నాయి. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం, కురుపాంగ్రామీణం

జిల్లాలో చిన్న, పెద్ద సంతలు 50 నుంచి 60 చోట్ల నిర్వహిస్తున్నారు. వీటిలో పశువుల విక్రయాలు 20 చోట్ల జరుగుతున్నాయి. పెద్ద సంతగా పార్వతీపురానికి గుర్తింపు ఉంది. అలాగే పక్కనే ఉన్న విజయనగరం జిల్లా మానాపురం సంత పశువుల విక్రయాలకు పేరున్నదే. ప్రతివారం జరిగే సంతల నుంచి అక్రమంగా వేలాది పశువులు కబేళాలకు తరలిపోతున్నాయి.

ఒడిశా నుంచి..

ఒడిశా సరిహద్దు నుంచి జిల్లా మీదుగా కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాలకు అక్రమంగా పశువులను తరలించడంలో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారుతున్నాయి. వ్యాపారులు అన్నిస్థాయిల్లో ముడుపులు అందిస్తున్నారు. చెక్‌గేట్లు ఉన్నప్పటికీ.. పట్టుకోకుండా కొందరు.. పట్టుబడకుండా మరికొందరు ఏర్పాట్లు చేసుకొని వేరే మార్గాల్లో సునాయాసంగా గేట్లను దాటించి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రధానంగా రాత్రుల్లో తంతు జరుగుతోంది. వాహనాల్లో కిక్కిరిసి ఎక్కించడంతో ఎన్నో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి.

లోపించిన సమన్వయం

పశుసంవర్ధక, పోలీసు శాఖల సమన్వయంతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి. కానీ వీరు కలిసి సాగిన దాఖలాలు లేవు. దీంతో ఈ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలు అన్న చందంగా సాగుతోంది. తూతూమంత్రంగా ఒకటి, రెండు వాహనాలపై కేసులు నమోదు చేసి.. వందల వాహనాలను వదిలేస్తున్నారు.

జిల్లాలో.. నమోదైన కేసులు

సంవత్సరం	కేసులు
2022	13
2023	11
2024	42
2025	16

చర్యలు తీసుకుంటాం

పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేసి, పోలీసులకు అప్పగిస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. – మన్మథరావు, జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి

కమిషనర్ దృష్టికి కాలనీ సమస్యలు

సమస్యలు వింటున్న పావని

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘం 14వ వార్డులోని రామానంద్‌నగర్ కాలనీ సమస్యలను పురపాలక మాజీ వైస్ ఛైర్మన్ బి.జయబాబు, కాలనీ పెద్దలు రామలింగస్వామి, తవిటినాయుడు, రవికుమార్ తదితరులు పుర కమిషనరు పావని దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు బుధవారం ఆమె కాలనీలో పర్యటించారు. కాలువలు లేక మురుగు నీటి నిల్వతో దోమలు, పందుల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వివరించారు. తక్షణం వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిబ్బందిని ఆమె ఆదేశించారు.

రారండోయ్ అరకు ఉత్సవ్‌కు

అరకులోయ, న్యూస్‌టుడే: చుట్టూ కొండలు.. ప్రకృతి సోయగాలే అరకుకు ఆకర్షణ. తెల్లవారు చలిదుప్పటి కప్పుకొనే అరకు చూడాలని ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు తరలివస్తారు. వారికి ఆహ్లాదంతోపాటు ఆనందం పంచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అలరించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉర్రూతలూగించే సాహస క్రీడలతో పర్యాటకులను ఆకట్టుకునేలా ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 1 వరకు అరకు ఉత్సవాలను నిర్వహిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం అధికారికంగా ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఉత్సవాలకు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్‌తోపాటు మరో ఇద్దరు మంత్రులు కానున్నారు. అరకు ఉత్సవాల పోస్టర్‌ని కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, డీఎస్పీ అభిషేక్ మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు.

సాహసికులూ సిద్ధం కండి

విశాఖ-అరకు ఘాట్ రహదారిపై గాలికొండ వ్యూపాయింట్ వద్ద ఔత్సాహికులతో ట్రెక్కింగ్‌ని ఈ నెల 30న ఏర్పాటు చేయనున్నారు.

❖ లోతేరు రహదారి నుంచి పద్మాపురం వరకు సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. 31న మారథాన్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో పాల్గొనదలచినవారి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

❖ హాట్ ఎయిర్ బెలూన్, పారా గ్లైడింగ్, పారా మోటరింగ్, హెలికాప్టర్ విహారాలు ఉంటాయి.

ప్రత్యేక ఆకర్షణలు

29 నుంచి నాలుగు రోజులపాటు సందడి

❖ 31న గాయని సునీతతో సంగీత విభావరి, ఒకటిన సంగీత దర్శకుడు తమన్ రాక

❖ ముగింపు కార్యక్రమంలో వివిధ రకాల డ్రోన్ల ప్రదర్శన ఉంటుంది.

సాంస్కృతిక సందడి

కార్నివాల్‌లో భాగంగా సుమారు 400 మంది కళాకారులు ప్రదర్శనలు ఇస్తున్నారు. మూడు రోజులపాటు ప్రతిరోజూ రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాల నుంచి వచ్చే కళాకారులతో గిరిజన సంప్రదాయ నృత్యాలు ఏర్పాటు చేస్తున్నారు. తప్పెటగుళ్లు, డప్పు వాద్యం, పులివేషాలు తదితరాలను ప్రదర్శిస్తారు.

★ పద్మాపురం ఉద్యానంలో ఫ్లవర్‌షో ఏర్పాటు చేయనున్నారు.

★ 30న హైదరాబాద్ నుంచి షహరీ బ్యాండ్ ప్రదర్శన ఉంటుంది.

సంప్రదాయాల పరిచయం

❖ దేశంలోని వివిధ గిరిజన ప్రాంతాల నుంచి వచ్చే హస్త కళాకారులతో స్టాళ్లు

❖ గిరిజన యువత ఫ్యాషన్ షో

❖ తిరుపతిలోని ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో గిరిజన వంటకాల తయారీపై అవగాహన కార్యక్రమం

విద్యార్థుల ప్రదర్శన

వీరఘట్టం, న్యూస్‌టుడే: వీరఘట్టం మండలం పీవీ ఆర్ పురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో సీవో2 ఉద్గారాలు తగ్గించడానికి పర్యావరణ పరిరక్షణ కోసం తీర్మానాలు గుర్తించే రోజును బుధవారం నిర్వహించారు. దీని ఆవశ్యకతను వివరిస్తూ సీవో-2 ఆకారంలో విద్యార్థులు కూర్చొని ప్రదర్శన ఇచ్చారు. హెచ్ఎం మరడాన సంపత్ కుమార్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు ఉద్యమ్ ఆధార్

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం, కాశీబుగ్గ

నిత్య జీవితంలో ఆధార్ కార్డు తప్పనిసరి అయిపోయింది. ప్రతి దానికి ఇది కీలకంగా మారింది. ఇదే విధానంలో చిరు వ్యాపారులు, కుటీర పరిశ్రమల వ్యవస్థాపకుల కోసం కేంద్ర ప్రభుత్వం అందించే గుర్తింపు కార్డే ఉద్యమ్ ఆధార్ కార్డు. ఇది తీసుకుంటే ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూఐఎన్) లభిస్తుంది. కొత్త వ్యాపారులు, ఇప్పటికే ఈ రంగంలో ఉన్న వారికి మరింత అండగా ఉండేందుకు కేంద్రం కొన్నేళ్ల కిందట దీన్ని ప్రవేశపెట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ఆసక్తి ఉన్నవారందరికీ రిజిస్ట్రేషన్ చేసి కార్డులు ఇస్తున్నారు.

కార్డు పొందడం ఇలా.. ఈ కార్డు అవసరమైన వారు వెలుగు కార్యాలయం, గ్రామ సచివాలయంలో వివరాలు నమోదు చేసుకోవాలి. పాన్, ఆధార్‌తో అనుసంధానమైన చరవాణి తీసుకెళ్లాలి. మీసేవ కేంద్రంలో నిర్ణీత రుసుం చెల్లిస్తే దరఖాస్తు చేస్తారు. వెలుగు ఆధ్వర్యంలో చిరు వ్యాపారులు, స్వయం ఉపాధి పొందే వారు పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో ఇప్పటికే సగం మందికి కార్డులు జారీ చేసినట్లు డీఆర్‌డీఏ అధికారులు తెలిపారు.

ఇవీ ప్రయోజనాలు

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపారాలు చేసుకునే వారికి ఈ ధ్రువపత్రాన్ని అందజేస్తారు. ఇందులో ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే వివరాలు పూర్తిగా వస్తాయి. బ్యాంకు రుణాలు సులువుగా లభిస్తాయి. ప్రభుత్వ పథకాల లబ్ధి ఉంటుంది. వ్యాపారాలకు చట్టపరమైన గుర్తింపు ఉంటుంది.

వ్యాపార విస్తరణకు దోహదం... చిరు వ్యాపారం చేసేవారిని గుర్తించడంతోపాటు తోడ్పాటుగా సీడ్ క్యాపిటల్ రుణాలు ఇప్పిస్తాం. ఉద్యమ్ ఆధార్ రిజిస్ట్రేషన్ చేసి, గుర్తింపు కార్డులు ఇస్తున్నాం. వీరి వ్యాపార విస్తరణకు బ్యాంకు రుణాలు పొందడానికి ఈ కార్డులు దోహదపడతాయి. – గోవిందరావు, ఏపీఎం, కవిటి

ఘనంగా ముత్యాలమ్మ అంపకోత్సవం

అమ్మవారి ఘటాలకు పూజలు చేస్తున్న మంత్రి సంధ్యారాణి

కవిరిపల్లి(మక్కువ), న్యూస్‌టుడే: పోలమాంబ తోబొట్టువుగా పిలిచే ముత్యాలమ్మ పండగ బుధవారంతో ముగిసింది. మక్కువ మండలం కవిరిపల్లి గ్రామంలో ముత్యాలమ్మ అంపకోత్సవ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించారు. శంబర పోలమాంబ, తోటవలస, ఎస్ఆర్‌పురం తదితర గ్రామాల్లో అంపకోత్సవాలు ఘనంగా జరిగాయి.

ఉద్యోగులు రాజకీయాలు చేయొద్దు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో జరిగే కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు అధికారులు సమాచారం ఇవ్వాలని సాలూరు మండలపరిషత్తు వైస్ ఎంపీపీ రెడ్డి సురేశ్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గరుగుబిల్లి రాములమ్మ అధ్యక్షతన సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఉద్యోగులు రాజకీయాలు చేయొద్దు అంటూ వైస్ ఎంపీపీ రెడ్డి సురేశ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఐసీడీఎస్ సీడీపీవో మంగమ్మ తదితరులు ఉన్నారు.

ఆధునికీకరణ ఉత్తిదే..!

న్యూస్‌టుడే, నరసన్నపేట

నారాయణవలస వద్ద వంశధార ఎడమ ప్రధాన కాలువ

వంశధార ప్రాజెక్టు నిర్మించి నాలుగు దశాబ్దాలు గడిచినా శివారు భూములకు సాగునీరందడం లేదు. ఇప్పటివరకు ప్రధాన కాలువ ఆధునికీకరణకు నోచుకోక ఆయకట్టు పరిధిలో సమస్యలు పెరుగుతున్నాయి. ఏటా నిధులు ఖర్చు చేస్తున్నా పరిస్థితిలో మార్పు రాకపోగా దయనీయంగా మారుతోంది.

మండలం	గ్రామాలు	ఆయకట్టు (ఎకరాల్లో..)
హిరమండలం	12	2,008
సారవకోట	13	2,782
జలుమూరు	57	16,347
నరసన్నపేట	44	21,463
పోలాకి	49	22,708
కోటబొమ్మాళి	29	8,884
సంతబొమ్మాళి	40	26,383
టెక్కలి	35	14,947
నందిగాం	51	12,492
పలాస	36	8,362
వజ్రపుకొత్తూరు	31	11,796

కునారిల్లుతున్న వంశధార కాలువ వ్యవస్థ

ఇదీ పరిస్థితి

● వంశధార ప్రాజెక్టు పరిధిలో ఎడమ, కుడి కాలువల దిగువన 2,30,510 ఎకరాల్లో ఆయకట్టుకు సాగు నీటి సమస్యలు తప్పడం లేదు. ● ఎడమ ప్రధాన కాలువ ద్వారా 2,480 క్యూసెక్కుల నీరు ప్రవహించాల్సి ఉండగా 1,800 క్యూసెక్కులు మాత్రమే ఇవ్వగలుగుతున్నారు. ● గొట్టా బ్యారేజీ నుంచి 104.82 కి.మీ. మేర ప్రవహించి పలాస మండలం ఈదురాపల్లి వద్ద శివారు భూములకు సాగునీరు ఇవ్వాలన్న లక్ష్యం ఇప్పటికీ నెరవేరలేదు. ● 2012 జులై 12న అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా రూ. 100 కోట్లతో ఆధునికీకరిస్తామని హామీ ఇవ్వడంతో ప్రతిపాదనలు రూపొందించారు. ● 2014లో రూ.425 కోట్లతో సవరించారు. 2018 నాటికి నిర్మాణ వ్యయం రూ.525 కోట్లకు చేరింది. 2022లో రూ.725 కోట్లకు, గతేడాది రూ.950 కోట్లతో ప్రతిపాదనలు పంపినా పనులు సాగడం లేదు.

ఎక్కడికక్కడ గండ్లు

ఎడమ కాలువకు ఎక్కడికక్కడ గండ్లు పడ్డాయి. మరోవైపు గొట్టా బ్యారేజీ నుంచి 10 కిలోమీటర్ల మేర పెద్దఎత్తున ఇసుక మేటలు నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కాలువలోకి నీటి విడుదల పరిమాణం తగ్గిస్తున్నారు.

రూ.9 కోట్లతో ప్రతిపాదనలు పంపాం..

వచ్చే ఖరీఫ్‌లో సాగునీరందించడానికి ఎడమ కాలువకు సంబంధించి అత్యవసర పనులు చేపట్టాలి. ఇందుకు రూ. 9 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదించాం. నిధులు మంజూరు కాగానే ఇసుక మేటలు తొలగిస్తాం. –మురళీమోహనరావు, ఈఈ, నరసన్నపేట డివిజన్

పొడవు (కి.మీ.ల్లో..) వంశధార నది 265 ఎడమ ప్రధాన కాలువ 104.826 కుడి కాలువ 55

నీటి సంఘాలు 54 డీసీలు 8 ప్రాజెక్టు కమిటీ 1

వ్యాప్తికి లేదు.. ప్రాప్తి

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ పట్టణ ప్రధాన రహదారి విస్తరణ మరో మారు తెరపైకి వచ్చింది. దీనికి సంబంధించి పూర్తి నివేదికతో అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఇటీవల ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ రోడ్డు విస్తరణ ఆవశ్యకతను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లిన సంగతి తెలిసిందే. దీంతో సీఎం పేషీ నుంచి విస్తరణపై సమగ్ర నివేదిక అందించాలని ఆర్ అండ్‌బీ అధికారులకు ఆదేశాలు అందాయి. అధికారులు డీపీఆర్‌ను పంపారు.

రూ.17 కోట్లు అవసరం

ప్రస్తుత 60 అడుగుల విస్తీర్ణంలో ఉన్నప్పటికీ బీటీ రహదారి మాత్రం కేవలం 25 నుంచి 30 అడుగుల మేర మాత్రమే ఉంది. దీంతో 80 అడుగుల మేర విస్తరించేందుకు ప్రతిపాదనలు అందించారు.

ప్రధాన రహదారిలో ట్రాఫిక్

దీనికి రూ.17 కోట్లు వరకు అవసరమని నివేదికలో పొందుపర్చారు. ఈ మొత్తంతో రోడ్డు నిర్మాణం, విద్యుత్తు స్తంభాలు, ఇతర పనులు చేయనున్నారు. ప్రధాన రహదారికి ఇరువైపులా భవనాల తొలగింపు ప్రక్రియకు సంబంధించి అవసరమైన వారికి నిబంధనల మేరకు సహాయం అందించనున్నారు.

చుట్టూ అభివృద్ధి

డివిజన్ కేంద్రమైన పాలకొండ పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందాయి. సమీపంలోని సీతంపేట ప్రధాన రహదారిని 4 లైన్లుగా ఇప్పటికే మార్పు చేశారు. వీరఘట్టం రోడ్డు సైతం విస్తరణకు నోచుకుంది. విజయనగరం జిల్లా రాజాం అభివృద్ధితో దూసుకుపోతోంది. పాలకొండకు మాత్రం ఆ పరిస్థితి లేదు. దీంతో రాకపోకలు సాగించే సమయాల్లో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఈ మార్గం విస్తరణ కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు.

ప్రతిపాదనలు పంపాం

పాలకొండ ప్రధాన రహదారికి సంబంధించి డీపీఆర్‌ను పంపాం. రూ.17 కోట్లు కావాలని నివేదించాం. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైతే.. విస్తరణకు చర్యలు తీసుకుంటాం. –జగన్నాథం, డీఈ, ఆర్అండ్‌బీ

వ్యాపారాభివృద్ధికి కృషిచేయాలి

వస్తువుల నాణ్యత పరిశీలిస్తున్న డీపీఎం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువుల విక్రయంపై ప్రజల్లో అవగాహన కల్పించి వ్యాపారాభివృద్ధికి కృషిచేయాలని డీపీఎం శ్రీనివాసరావు అన్నారు. ఎల్విన్‌పేటలోని మహిళామార్ట్‌ను బుధవారం సందర్శించి, సరకుల నాణ్యత, దస్త్రాలు నిర్వహణలను పరిశీలించారు. ఏపీఎం సతీష్, సీసీలు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

వేమన పద్యాలపై ప్రచారం

పాచిపెంట, న్యూస్‌టుడే: ఈనెల 19న వేమన జయంతిని పురస్కరించుకుని మండలంలో పాచిపెంట, పాంచాలి, కర్రివలస, మాతుమూరు తదితర గ్రామాల్లో బుధవారం వేమన పద్యాలపై విజయనగరం జిల్లా బొద్దాం గ్రామ త్రైత సిద్ధాంత ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి కమిటీ సభ్యులు ప్రచారం చేశారు. కమిటీ అధ్యక్షుడు రామినాయుడు, సభ్యులు సురేశ్, మజ్జిరాజు, పారంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు వేయాలి.. బస్సులు నడపాలి

నిరసన చేపడుతున్న సీపీఎం నాయకులు

కొమరాడ, న్యూస్‌టుడే: గిరిశిఖర ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణాలు చేపట్టి డోలి సమస్యలు తీర్చాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొల్లి సాంబమూర్తి అన్నారు. బుధవారం ఆకులు ధరించి డోలి మోతలతో వినూత్న నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్ ప్రభాకరరెడ్డి కలిసి వినతిపత్రాన్ని అందించారు. ప్రస్తుతం రహదారు లున్న మార్గంలో ఆర్టీసీ సర్వీసులను నడపాలన్నారు. మసిమండ, కూనేరు నైట్ హాల్ట్ బస్సులు వేయాలని కోరారు. మండలంలో కొన్ని చోట్ల భూ హక్కు పత్రాలు ఇచ్చారే తప్పా క్షేత్రస్థాయిలో భూమి అప్పగించడం లేదని వివరించారు. తహసీల్దారుతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
8008597609

అవిశ్రాంత విధులు.. ఆగని పరుగు

● సంక్రాంతి పండగ అనంతరం రాజాం నుంచి విజయనగరానికి వస్తున్న బస్సులో చోదకుడు గురువులకు ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన బోల్తాపడింది. ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

● 2024లో పార్వతీపురం నుంచి కురుపాం వైపు 17 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్‌లో డ్రైవర్‌కు గుండెపోటు వచ్చింది. అప్రమత్తమై నందివానవలస వద్ద పక్కన నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

ఉమ్మడి జిల్లాలో ఇలాంటి ఘటనలు ఆందోళన రేపుతున్నాయి. పనిభారం, తీవ్ర ఒత్తిడి కారణంగా ఆర్టీసీ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. విధి నిర్వహణలో కొందరు.. ఇళ్ల వద్ద మరికొందరు మృతిచెందుతున్నారు. మన్యం జిల్లాలో గత ఏడాది(2025)లో వివిధ కారణాలతో 21 ఆర్టీసీ బస్సులు ప్రమాదాలకు గురయ్యాయి.

ఉద్యోగుల వివరాలు

డిపో	విధుల్లో సిబ్బంది
పార్వతీపురం	268
సాలూరు	204
పాలకొండ	255

న్యూస్‌టుడే, కొమరాడ

ఆర్టీసీకి సిబ్బందికి తప్పని యాతన

ఆర్టీసీలో సిబ్బంది కొరత ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న వారికి భారంగా మారింది. మన్యం జిల్లావ్యాప్తంగా 727 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. పని భారం.. మానసిక ఒత్తిడి. . వెరసి విధి నిర్వహణలో అనారోగ్యానికి గురవుతున్నారు. ఇది వారితో పాటు ప్రయాణికుల ప్రాణాల మీదకు తెస్తోంది.

మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత బస్సుల్లో రద్దీ పెరిగింది. 50 మంది పట్టే బస్సులో 150 మందికి పైగా ప్రయాణిస్తుండడంతో వాహన నియంత్రణ చోదకులకు కత్తిమీద సాముగా మారుతోంది.

విజయనగరం: విశ్రాంత గదిలో ఇదీ మంచాల తీరు

■ కిక్కిరిసిన బస్సుల్లో టికెట్లు ఇవ్వడం, ప్రయాణికుల వాగ్వాదాలు.. కండక్టర్లను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయి.

■ కొన్ని సందర్భాల్లో రోజుకు 12 నుంచి 15 గంటల పాటు పనిచేయాల్సిన పరిస్థితి. సరైన సమయానికి భోజనం లేకపోవడం, నిద్రలేమి కారణంగా పలువురు బీపీ, మధుమేహం, న్యుమోనియా, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్, వెన్నునొప్పి వంటి సమస్యల బారినపడుతున్నారు.

■ స్టీరింగ్ పట్టుకున్న స్థితిలోనే డ్రైవర్లు గుండెపోటుకు గురవుతున్నారు.

గదులే లేవు

పార్వతీపురం, సాలూరు, పాలకొండ డిపోల్లో ఎక్కడా విశ్రాంతి గదుల్లేక బస్సుల్లోనే నిద్రించాల్సిన దుస్థితి. దీంతో పలువురు నిద్రలేక అలసటకు గురవుతున్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - వెంకటేశ్వరరావు, ప్రజా రవాణా అధికారి

(c) eenadu

1,728 రోజుల్లో 4వేల ఆలయాలకు కుంభాభిషేకం: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: అధికారంలోకి వచ్చిన 1,728 రోజుల్లో 4వేల ఆలయాలకు కుంభాభిషేకం నిర్వహించినట్లు ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో.. 1000వ కుంభాభిషేకం చెన్నై వెస్ట్ మాంబళంలోని కాశీ విశ్వనాథ ఆలయం(2023), 2000వ కుంభాభిషేకం మయిలాడుతురై జిల్లా కీళపరచలూర్ వీరటేశ్వర ఆలయం, 3000వ కుంభాభిషేకరం నాగపట్టినం జిల్లా తిరుప్పుగలూర్‌లోని అగ్నీశ్వర ఆలయం(2024), 4000వ కుంభాభిషేకం బుధవారం పెరంబూర్‌లోని సోమాత్తమ్మన్ ఆలయంలో జరిగిందని తెలిపారు. ఇలాంటి ఒక రికార్డు తమిళనాడు చరిత్రలో ఇప్పటివరకు లేదన్నారు. మతవాద రాజకీయాలు చేసే వారికి తమిళనాడులో చోటులేదని పేర్కొన్నారు.

చెన్నై పెరంబూర్ సోమత్తమ్మన్ ఆలయంలో బుధవారం మంత్రి శేఖర్‌బాబు నేతృత్వంలో మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు. చిత్రంలో జీసీసీ మేయర్ ప్రియ, దేవదాయశాఖ ఉన్నతాధికారులు

కుంభాభిషేకంలో పాల్గొన్న భక్తులు
-వేళచ్చేరి, న్యూస్‌టుడే

అటవీశాఖలో సైబర్ విభాగం

ప్యారిస్, న్యూస్‌టుడే: వన్యప్రాణుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అటవీశాఖలో సైబర్ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో వన్యప్రాణుల వేట, వాటి శరీర భాగాలను తరలించడంలాంటి ఘటనలు ఎక్కువయ్యాయి. అటవీ సంబంధిత నేరాలను విచారించేందుకు వన్య ప్రాణుల నేర నివారణ విభాగం పని చేస్తున్నా వన్య ప్రాణుల అక్రమ రవాణాకు సంబంధించిన విషయాలు ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కేసులను విచారించేందుకు, నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టేందుకు సైబర్ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు.

ఫిబ్రవరి 6న ఐఐటీఎంలో ఇ-సమ్మిట్ 2026

చెన్నై, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్ ప్రాంగణంలో ఫిబ్రవరి 6 నుంచి 8వరకు ఇ-సమ్మిట్ 2026 జరగనుంది. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో.. వెయ్యికిపైగా ప్రభావశీల స్టార్టప్‌లను 2030లోపు రూపొందించడమే ఐఐటీ మద్రాస్ ఇ-సెల్(ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెల్) లక్ష్యమని తెలిపింది. ఇ-సెల్, ఐడియాబాజ్ సంయుక్తంగా ఇ-సమ్మిట్ 2026లో స్టార్టప్ పిచ్ వేదిక ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. ప్రధాన కార్యక్రమం ఐఐటీఎం ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరగనుందని పేర్కొంది.

ఐక్యతారాగంలో అపశ్రుతి

- నోరు జారిన అధికార పార్టీ ఎమ్మెల్యే
- దీటుగా స్పందించిన కాంగ్రెస్
- ఉలిక్కిపడిన డీఎంకే అధిష్ఠానం

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే, కాంగ్రెస్ మధ్య చాపకింద నీరులా ప్రవహిస్తున్న అసంతృప్తి వ్యవహారం మరోమారు తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ గురించి, ఆ పార్టీ ఎంపీలపై అధికార పార్టీ అనుచిత వ్యాఖ్యలు చేయడం దానికి కారణమైంది. అందుకు దీటుగా కాంగ్రెస్ శ్రేణులు స్పందించాయి. సంబంధిత ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని స్టాలిన్‌ను టీఎన్‌సీసీ అధ్యక్షుడు డిమాండ్ చేశారు.

అధికారంలో భాగస్వామ్యం..

లోక్‌సభ ఎన్నికలప్పుడు రాష్ట్రంలో ఏర్పడిన డీఎంకే నేతృత్వంలోని 'ఇండియా' కూటమి ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లోనూ కొనసాగనుందని కూటమి నాయకత్వం, దాని మిత్రపక్షాలు మొదటినుంచి ఘంటాపథకంగా చెబుతున్నా పరిస్థితి మాత్రం వేరేలా ఉంది. అధికారంలో భాగస్వామ్యం కావాలని, రాబోయే శాసనసభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు ఇవ్వాలని డీఎంకే కూటమిని కాంగ్రెస్ ద్వితీయశ్రేణి నేతలు, నిర్వాహకులు బహిరంగంగా డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు రెండంకెల సీట్లను డిమాండ్ చేయనున్నట్లు మిగతా మిత్రపక్షాలు బహిరంగంగానే వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో కూటమిలో చీలికలు రాకుండా దానిని కాపాడుకోవడానికి స్టాలిన్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మదురైలో మూడు రోజుల కిందట జరిగిన భాషోద్యమ అమరుల సంస్మరణ సభలో డీఎంకే మదురై నగర కార్యదర్శి, మదురై ఉత్తర ఎమ్మెల్యే దళపతి. . కాంగ్రెస్ ఎంపీలు మాణికం ఠాగూర్, జ్యోతి మణిలపై విరుచుకుపడ్డారు. అధికారంలో భాగస్వామ్యం కావాలని కోరుతున్న వారికి ఇంకోసారి ఎన్నికల్లో సీటు ఇవ్వకూడదన్నారు. అంతటితో ఆగకుండా కాంగ్రెస్‌కు నియోజకవర్గానికి 4వేలు ఓట్లు కూడా లేవంటూ విమర్శించారు.

దళపతి

మాణికం ఠాకూర్

జ్యోతిమణి

నిరసన గళం..

ఎమ్మెల్యే దళపతి వ్యాఖ్యలను సంబంధిత ఎంపీలు తీవ్రంగా పరిగణించారు. ఎంపీ మాణికం ఠాగూర్ తన 'ఎక్స్' పేజీలో... ఈసారి మదురై నార్త్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని బరిలోకి దించాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కోరనున్నట్లు తెలిపారు. ఆత్మాభిమానం కాపాడుకోవడానికి కొందరికి గుణపాఠం చెప్పాలన్నారు. అధికారగర్వంతో ఉంటే మిత్రపక్షాలు మౌనంగా ఉండే కాలం చెల్లిందన్నారు. జ్యోతిమణి తన 'ఎక్స్' పేజీలో... బహిరంగ ప్రదేశాల్లో కాంగ్రెస్‌ను అవమానించడాన్ని చోద్యం చూస్తూ ఉండబోమని తెలిపారు. కాంగ్రెస్‌ను తక్కువగా అంచనా వేయకూడదని మరో ఎంపీ శశికాంత్ సెంథిల్ తెలిపారు. కూటమి పార్టీ కాంగ్రెస్‌ను కించపరిచిన ఎమ్మెల్యే దళపతి వ్యాఖ్యలు ఖండించదగినవని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుంతగై తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పటిష్ఠమైన వ్యవస్థతో కొనసాగుతోందన్నారు. దళపతిపై వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కూటమి అధ్యక్షుడైన ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కోరారు. కాంగ్రెస్ నేతల నుంచి నిరసనగళం వినిపించడంతో డీఎంకే అధిష్ఠానం వెంటనే స్పందించింది. కూటమి, నియోజకవర్గాల కేటాయింపులు, కూటమి పార్టీలకు సంబంధించిన అభిప్రాయాలను పార్టీ నిర్వాహకులు బహిరంగంగా చర్చించడాన్ని పూర్తిగా మానుకోవాలని డీఎంకే వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి కోరారు.

అందుకే సంయమనం

డీఎంకే కూటమిలో కొనసాగాలా? వద్దా? అనే విషయంపై కాంగ్రెస్ అధిష్ఠానం ఇంకా నిర్ణయం తీసుకోలేదని సత్యమూర్తిభవన్ వర్గాల సమాచారం. కూటమి చర్చల సందర్భంగా అత్యధిక సీట్లు, మంత్రివర్గంలో కనీసం ఐదుగురికి చోటు కావాలని స్టాలిన్‌ను రాహుల్‌గాంధీ డిమాండ్ చేసే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. దానికి వచ్చే సమాధానం మేరకు కూటమిలో కొనసాగాలా? వద్దా? అనే నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఇంకో వారంలో కూటమి విషయంపై స్పష్టత వస్తుందని, అప్పటివరకు సంయమనం పాటించక తప్పదని చెబుతున్నారు.

డీఎంకే మేనిఫెస్టో కమిటీకి 60వేల ప్రతిపాదనలు

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే మేనిఫెస్టో కమిటీకి పలు విధాలుగా ఇప్పటివరకు సుమారు 60వేల ప్రతిపాదనలు, అభ్యర్థనలు అందాయి. రాబోయే శాసనసభ ఎన్నికలకు డీఎంకే తరఫున మేనిఫెస్టో సిద్ధం చేయడానికి పార్టీ ఉప ప్రధానకార్యదర్శి, ఎంపీ కనిమొళి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ జిల్లాల్లో పర్యటిస్తూ ప్రజల ప్రతిపాదనలు, అభ్యర్థనలను పొందుతోంది. డెల్టా జిల్లాలకు అభిప్రాయసేకరణ సమావేశం మంగళవారం ఉదయం తంజావూర్‌లో, సాయంత్రం తిరుచ్చిలో జరిగింది. ప్రతిపాదనలు పొందడం ప్రారంభించిన 24 రోజుల్లో ఇప్పటివరకు ఫోన్, వాట్సాప్, ఇ-మెయిల్, ఏఐ మార్గంగా 59,486 అందాయి. 30న తిరునెల్వేలి, రామనాథపురంలలో ఆ జిల్లాల పార్టీ శ్రేణులను మేనిఫెస్టో కమిటీ కలవనుంది.

ప్రతిపాదనలు తెలుసుకుంటున్న కనిమొళి

ఎడప్పాడి ద్రోహాలు చైనా గోడ కంటే ఎక్కువ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ముస్లిం ప్రజలకు ఎడప్పాడి పళనిసామి చేసిన ద్రోహాలు చైనా గోడ కంటే ఎక్కువేనని ముఖ్యమంత్రి స్టాలిన్ విమర్శించారు. ఇండియా యూనియన్ ముస్లిం కట్చి మహానాడు తంజావూర్ జిల్లా కుంభకోణంలో బుధవారం సాయంత్రం జరిగింది. ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ.. ద్రావిడ మోడల్ ప్రభుత్వం అడగకుండానే పథకాలు అమలుచేసిందన్నారు. మహానాడులో తీర్మానాలు నెరవేర్చడం బాధ్యతగా భావిస్తానని చెప్పారు. కోయంబత్తూర్‌లో అదనంగా వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తామన్నారు. ముస్లింలకు సురక్షితమైన రాష్ట్రం తమిళనాడునే అన్నారు. మైనారిటీలను కాపాడగలిగే రక్షణ కవచం డీఎంకేనే అన్నారు.

ప్రసంగిస్తున్న సీఎం స్టాలిన్

సీపీఐ శతాబ్ది వేడుకలకు ఆహ్వానం

చెన్నై, న్యూస్‌టుడే: సీపీఐ శతాబ్ది సమాపక వేడుకల్లో పాల్గొనాలంటూ ముఖ్యమంత్రిని ఆ పార్టీ రాష్ట్ర నేతలు ఆహ్వానించారు. సీపీఐ శతాబ్ది సమాపక వేడుకలు నుంగంబాక్కంలోని వళ్లువర్‌కోట్టంలో ఫిబ్రవరి 1న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వీరపాండియన్, ఎంపీ సుబ్బరాయన్, ఉప కార్యదర్శి ఎం.రవి బుధవారం ముఖ్యమంత్రి స్టాలిన్‌ను క్యాంపు కార్యాలయంలో కలిశారు. ముఖ్యమంత్రికి ఆహ్వానపత్రిక అందించారు.

స్టాలిన్‌కు ఆహ్వానపత్రిక అందిస్తున్న వీరపాండియన్, సుబ్బరాయన్

పౌర్ణమి గిరి ప్రదక్షిణకు ప్రత్యేక రైలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై గిరి ప్రదక్షిణకు ప్రత్యేక రైలు నడుపుతున్నారు. విల్లుపురం-తిరువణ్ణామలై ప్రత్యేక అన్‌రిజర్వుడ్ రైలు(నెం.06130) ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 10.10 గంటలకు బయలుదేరి 11.45 గంటలకు తిరువణ్ణామలై చేరుకుంటుంది. అదే రోజు తిరువణ్ణామలై నుంచి మధ్యాహ్నం 12.40 గంటలకు బయలుదేరి 2.15 గంటలకు విల్లుపురం చేరుతుంది. ఈ రైలు వెంకటేశపురం, మాంబలపట్టు, అయందూర్, తిరుకోయిలూర్, ఆదిచ్చనూర్, అండంపల్లం, తండరై తదితర రైల్వే స్టేషన్లలో ఆగుతుందని దక్షిణ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

జయలలితను విజయ్ కలవడంలో తప్పేముంది? : నాంజిల్ సంపత్

చెన్నై, న్యూస్‌టుడే: తన సినిమా విడుదలలో ఏర్పడిన అవాంతరాలకు పరిష్కారం కోరేందుకు అప్పటి ముఖ్యమంత్రి జయలలితను నటుడు విజయ్ కలవడంలో తప్పేముందని టీవీకే సభ్యుడు, సినీ నటుడు నాంజిల్ సంపత్ ప్రశ్నించారు. ఆయన తన ప్రకటనలో.. ఒత్తిళ్లకు భయపడనని ఉద్ఘాటించిన తమ నాయకుడిని చూసి మంత్రి నెహ్రూ ఎందుకు ఆవేశపడుతున్నారని ప్రశ్నించారు. విజయ్‌ను విమర్శించడం పక్కనపెట్టి రూ.2వేల కోట్లకుపైగా అవినీతి వ్యవహారంలో ఈడీ పంపిన నోటీసులపై నెహ్రూ దృష్టి సారించాలన్నారు.

వినూత్న ప్రచారం చేపట్టనున్న అన్నాడీఎంకే

సైదాపేట, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికలకు కొత్త పంథాలో అన్నాడీఎంకే ప్రచారం చేపట్టనుంది. ఎడప్పాడి పళనిసామి విడుదల చేసిన ప్రకటనలో... డీఎంకే పాలనలో ఐదేళ్లుగా ప్రజలు పడే కష్టాలను ఇంటింటికీ తెలియజేస్తామన్నారు. తన నేతృత్వంలోని అన్నాడీఎంకే పాలన, ప్రస్తుత డీఎంకే పాలనను పోల్చుతూ ఐదేళ్లలో ధరల పెరుగుదలతో ప్రజలు పడుతున్న కష్టాలు, అదనపు రుసుములతో కూడిన బిల్లులను ముద్రించి ప్రచారం చేస్తామన్నారు.

ఫిబ్రవరిలో రాష్ట్రానికి కేంద్ర ఎన్నికల బృందం రాక

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఫిబ్రవరిలో కేంద్ర ఎన్నికల బృందం తమిళనాడుకు విచ్చేయనుంది. ఓటర్ల తుది జాబితా ఫిబ్రవరి 17న విడుదల కానున్న నేపథ్యంలో ఆ తర్వాత కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ నేతృత్వంలోని బృందం రాష్ట్రానికి విచ్చేయనుంది. చెన్నై వచ్చే బృందం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా ఎస్పీలు, ఆదాయపన్నుశాఖ, బ్యాంకుల అధికారులు, ఈడీ అధికారులు తదితరులతో సమాలోచన నిర్వహించనుంది. అంతకుముందు ఎన్నికల కమిషన్ డిప్యూటీ కమిషనర్లు రాష్ట్రానికి రానున్నారు.

క్రీడాకారులకు రూ.7.85 లక్షల ఆర్థికసాయం

సైదాపేట, న్యూస్‌టుడే: అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే 8 మందికి తమిళనాడు ఛాంపియన్స్ ట్రస్టు నిధి నుంచి రూ.7.85 లక్షల చెక్కులు ఉప ముఖ్యమంత్రి బుధవారం అందజేశారు. ఖేలో ఇండియా బీచ్ వాలీబాల్ పోటీలో పతకాలు సాధించిన తమిళనాడు క్రీడాకారులు దీపిక, పవిత్ర, స్వాతి, దర్శిని, రాజేష్, భరత్, అబిదన్, పూందమిళ్లు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధిని కలిసి శుభాకాంక్షలు పొందారు.

ఉప ముఖ్యమంత్రితో పతకాలు సాధించిన క్రీడాకారులు

విజయ్‌తో పోల్చకండి

మాట్లాడుతున్న శరత్‌కుమార్

ప్యారిస్, న్యూస్‌టుడే: తనను విజయ్‌తో పోల్చొద్దని నటుడు, భాజపా నిర్వాహకుడు శరత్‌కుమార్ తెలిపారు. తూత్తుకుడిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ .. రాబోయే శాసనసభ ఎన్నికల్లో తాను పోటీచేయడం లేదని, తనతో ప్రయాణించే సోదరులకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. భాజపా మతవాద పార్టీ అని డీఎంకే ప్రచారం చేస్తోందని, మైనారిటీ ప్రజలు, వారి భద్రత కోసం డీఎంకే ఏం చేసిందని ప్రశ్నించారు. శరత్‌కుమార్ పార్టీ ప్రారంభించేటప్పుడు పెద్ద సంఖ్యలో జనం వచ్చారని, టీవీకే అధ్యక్షుడు విజయ్‌కు జనం వస్తున్నారా అని విలేకరులు ప్రశ్నించారు. విజయ్‌తో పోల్చవద్దని, తనకు 28 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, ఎంపీ, ఎమ్మెల్యేగా వ్యవహరించానన్నారు. రజనీ, అజిత్ ఎక్కడికెళ్లినా జనం వస్తారని, వారందరూ ఓట్లు వేస్తారా అనేది ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎస్ఏ చంద్రశేఖర్

టీవీకేతో చేరితే కాంగ్రెస్‌కి పవర్ దక్కుతుంది

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: టీవీకేతో చేరితే కాంగ్రెస్‌కు పవర్ దక్కుతుందని విజయ్ తండ్రి ఎస్ఏ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన బుధవారం తిరువారూర్‌లో విలేకరులతో మాట్లాడారు. 60ఏళ్లకు పైగా ద్రావిడ పార్టీలు తమిళనాడులో పాలన కొనసాగిస్తున్నాయన్నారు. కొత్తగా ఎవరైనా గెలవాలంటే సవాళ్లను ఎదుర్కోవాలని చెప్పారు. జన నాయగన్ సినిమా విడుదలలో ఏం జరుగుతుందో తనకంటే ప్రజలకే ఎక్కువ తెలుసన్నారు. విజయ్ దేనికి భయపడేవారు కాదని, ఒంటరిగా పోటీ చేయడమే ఉత్తమమని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అధికారంలో భాగస్వామ్యం ఇస్తామని విజయ్ అంటున్నారని, ఆ అవకాశాన్ని కాంగ్రెస్ ఉపయోగించుకోవాలని సూచించారు.

పొత్తుపై నేడు ప్రకటన: ఓపీఎస్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరితో పొత్తు పెట్టుకోవాలనే విషయమై గురువారం కార్యనిర్వాహకులతో సంప్రదించిన తర్వాత ప్రకటిస్తానని ఓ.పన్నీరుసెల్వం తెలిపారు. బుధవారం తేని జిల్లా పెరియకుళంలోని తన నివాసం నుంచి పార్టీ కార్యాలయానికి బయలుదేరారు. అప్పుడు విలేకరులు అడిగిన ప్రశ్నకు పై సమాధానమిచ్చారు.

జన నాయగన్‌లో మతకల్లోలం సృష్టించే సన్నివేశాలు

- మద్రాసు హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: 'జన నాయగన్' సినిమాలో విదేశీ శక్తుల సాయంతో దేశంలో మత కల్లోలం సృష్టించే సన్నివేశాలు ఉన్నాయని మద్రాసు హైకోర్టు తెలిపింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం మంగళవారం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. తీర్పులోని ముఖ్య విషయాలు ప్రస్తుతం బయటికొచ్చాయి. అందులో.. సెన్సార్‌బోర్డు ఛైర్మన్ అధికారాలను వివరించేందుకు, బోర్డు జవాబిచ్చేందుకు సింగిల్ జడ్జి తగిన గడువు ఇవ్వలేదని ఉంది. సినిమాకు యూ/ఏ 16+ ఇచ్చేందుకు నిర్ణయించారన్నందుకు ఆధారాలను సినిమా నిర్మాణ సంస్థ కోర్టులో సమర్పించలేదని అభిప్రాయపడ్డారు. సెన్సార్ బోర్డు సమీక్ష కమిటీ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకే చిత్రాన్ని రివైజింగ్ కమిటీ పంపడానికి నిర్ణయించారన్నారు. మత సామరస్యానికి విఘాతం కలిగించేలా సన్నివేశాలు ఉన్నాయన్నారు. అందుకే 9 మంది సభ్యుల రివైజింగ్ కమిటీకి పంపాలని నిర్ణయించారన్నారు. భద్రతా దళాలకు సంబంధించిన చాలా సన్నివేశాలు ఉండడంతో మొదట సినిమాను చూసిన కమిటీలో ఆ నిపుణులు లేకపోవడంతో రివైజింగ్‌కు పంపేందుకు నిర్ణయించారన్నారు. సినిమా బృందం కొత్తగా పిటిషన్ దాఖలు చేసేందుకు అవకాశం ఇస్తున్నట్లు వెల్లడించారు. అన్ని తరఫు విచారణలు పూర్తయిన తర్వాత సినిమాను రివైజింగ్ కమిటీకి పంపాలా లేదా అనేది సింగిల్ జడ్జి నిర్ణయించవచ్చని న్యాయమూర్తులు తీర్పులో పేర్కొన్నారు.

ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న రాష్ట్ర విద్యార్థి సురక్షితం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న రాష్ట్ర విద్యార్థిని సురక్షితంగా స్వదేశానికి తీసుకొస్తున్నట్లు ఎంపీ దురైవైగో తెలిపారు. ఆయన బుధవారం తిరుచ్చిలో విలేకరులతో మాట్లాడుతూ.. కడలూర్ జిల్లా చిదంబరానికి చెందిన కిషోర్ అనే విద్యార్థి రష్యాలో వైద్య విద్య అభ్యసిస్తున్నాడని చెప్పారు. ఆయన్ను బలవంతంగా రష్యా సైన్యంలో చేర్చుకుందని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పి వాపోయాడని తెలిపారు. తల్లిదండ్రులకు తనకు తెలియజేయడంతో వెంటనే విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి, ప్రధానిని కలిసి మాట్లాడి విద్యార్థిని సురక్షితంగా తీసుకురావాలని కోరానని చెప్పారు. కిషోర్ ఇప్పుడు యుద్ధభూమి నుంచి రక్షించబడి రష్యాలోని ఓ వైద్య కళాశాలలో చదువుకోవడానికి అనుమతించారన్నారు. వైద్యవిద్యకు సంబంధించిన పత్రాల బదిలీ పూర్తయిన తర్వాత తమిళనాడుకు తిరిగొస్తారన్నారు.

12న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటాం

- వ్యవసాయ కార్మిక సంఘం

టీనగర్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాల సవరణలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించే అఖిలభారత సాధారణ సమ్మెలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పాల్గొంటుందని సంఘం నేత, ఎమ్మెల్యే ఎం.చిన్నదురై ప్రకటించారు. ఆయన బుధవారం విడుదల చేసిన ప్రకటనలో.. వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 25న అన్ని జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ కూలీలకు కేంద్ర ప్రభుత్వం వెంటనే కనీస వేతన చట్టాన్ని ప్రకటించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పాత పేరుతోనే కొనసాగించాలని కోరుతూ దేశవ్యాప్తంగా 10 లక్షల ఈ-మెయిళ్లను రాష్ట్రపతికి పంపే ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు చిన్నదురై పేర్కొన్నారు.

ఓపీఎస్ లేకున్నా కూటమి బలంగా ఉంది

సైదాపేట, న్యూస్‌టుడే: ఓ.పన్నీరుసెల్వం లేకుండానే ఎన్డీయే కూటమి బలంగా ఉందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. బుధవారం ఆయన చెన్నై విమానాశ్రయంలో విలేకర్లతో మాట్లాడారు. విజయ్ అన్నాడీఎంకేను అవినీతి పార్టీ అని విమర్శించడంపై స్పందించేందుకు నిరాకరించారు. ముందుగా విమానాశ్రయానికి వచ్చిన ముఖ్యమంత్రి సతీమణి దుర్గా స్టాలిన్‌ను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యమంత్రి సతీమణితో మాట్లాడుతున్న నయినార్ నాగేంద్రన్

మూడు మెట్రో మార్గాల విస్తరణ

- ప్రాజెక్టుల ప్రారంభానికి సీఎంఆర్ఎల్ సన్నాహాలు

- న్యూస్‌టుడే, వడపళని

చెన్నై నగరంలో మెట్రో రెండో దశ పనులు ఓ వైపు జరుగుతుండగా మరో మూడు మార్గాల్లో ప్రాజెక్టు ప్రారంభానికి సీఎంఆర్ఎల్ ప్రణాళికలు రచించింది. దీనిపై కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ పరిధిలో నడుస్తున్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ (ఐయూటీ) సీఎంఆర్ఎల్ ప్రతిపాదించిన మూడు విస్తరణ ప్రాజెక్టులపై కొన్ని సందేహాలను లేవనెత్తింది. ఎయిర్‌పోర్ట్ నుంచి కిళాంబాక్కం, పూందమల్లి నుంచి సుంగువారిసత్రం, కోయంబేడు నుంచి పట్టాభిరామ్ వరకు మూడు మార్గాలకు ప్రతిపాదనలు జరిగాయి. 2025లో చెన్నై మెట్రో రైలు లిమిటెడ్ ఈ మూడు ప్రాజెక్టుల సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. రూ.9,335 కోట్లతో విమానాశ్రయం నుంచి కిళాంబాక్కం వరకు 15.46 కిలోమీటర్ల దూరంలో 13 స్టేషన్లు, రూ.9,544 కోట్లతో కోయంబేడు - ఆవడి - పట్టాభిరామ్ వరకు 21.76 కిలోమీటర్ల మేర 19 స్టేషన్లతో నిర్మాణానికి నివేదికలు తయారయ్యాయి. పూందమల్లి - సుంగువారిసత్రం 27.9 కి.మీ దూరంలో 14 స్టేషన్ల నిర్మాణానికి రూ.8,779 కోట్ల వ్యయ అంచనాతో నిర్మాణం జరగనుంది.

నిధుల కోసం ఎదురుచూపు

ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక పనులు ప్రారంభించినా ఈ మూడు ప్రాజెక్టులపై ఐయూటీ ఇటీవల కొన్ని ప్రశ్నలను సంధించింది. వాటికి స్పందిస్తున్నామని, ప్రాజెక్టుపై ప్రతిపాదనలకు కేంద్రం నుంచి అనుమతులు అవసరముందని, అవి తమ చేతికందడానికి ఆరు నెలల నుంచి సంవత్సర కాలం పట్టొచ్చని సీఎంఆర్ఎల్ అధికారి ఒకరన్నారు. కేంద్రం నుంచి అధికారిక అనుమతి కోసం ఎదురు చూస్తున్నా పనులకు కావలసిన ముందస్తు ప్రక్రియలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ప్రాజెక్టుకి భూసేకరణ కోసం ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయని, యుటిలిటీలను మార్చే పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయని, ఎలాంటి అసౌకర్యాలు లేకుండా యుటిలిటీలను సురక్షితంగా తరలించడం ప్రాజెక్టులో మొదటి దశ పనులుగా ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులిచ్చే వరకు వేచి ఉన్నామని, చేతికందగానే యుటిలిటీలను మార్చేందుకు టాన్‌జెడ్కో, సీఎండబ్ల్యూఎస్ఎస్‌బీ సంబంధించిన ఏజెన్సీలకు బాధ్యతలు అప్పగిస్తామని పేర్కొన్నారు.

1,429 హెల్త్ ఇన్‌స్పెక్టర్ల పోస్టుల భర్తీకి మధ్యంతర స్టే

- మదురై ధర్మాసనం

ప్యారిస్, న్యూస్‌టుడే: హెల్త్ ఇన్‌స్పెక్టర్ల పోస్టుల భర్తీకి మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం మధ్యంతర స్టే విధించింది. కన్నియాకుమరికి చెందిన కదిర్ జాయ్‌సన్ దాఖలు చేసిన పిటిషన్‌లో.. ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖలో 1,429 హెల్త్ ఇన్‌స్పెక్టర్ల పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబరు 7న రాత పరీక్ష జరిగిందన్నారు. పరీక్షకేంద్రాల్లో బహిరంగంగానే సెల్‌ఫోన్ ఉపయోగించారని, కాపీ కొట్టేందుకు అనుమతిచ్చారని, నిబంధనలను ఉల్లంఘించారన్నారు. పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ పుగళేంది... 1,429 హెల్త్ ఇన్‌స్పెక్టర్ల పోస్టుల భర్తీకి మధ్యంతర స్టే విధించారు. పరీక్షల్లో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదులపై ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి జవాబు పిటిషన్ దాఖలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చి విచారణ వాయిదా వేశారు.

నాలుగు ప్రాజెక్టులకు శంకుస్థాపన

చెన్నై పోర్టును పరిశీలిస్తున్న విజయ్‌కుమార్

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై పోర్ట్ అథారిటీలో నాలుగు ప్రాజెక్టులకు కేంద్ర ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల మంత్రిత్వశాఖ కార్యదర్శి విజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. చెన్నై పోర్ట్ అథారిటీని విజయ్‌కుమార్ మంగళవారం సందర్శించి అక్కడ ఈ ఏడాది చివరలో అమలులోకి రానున్న మూడు ప్రాజెక్టులు స్వదేశీ వాహన ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ, క్రూయిజ్ టెర్మినల్, కస్టమ్ బౌండ్ ఏరియాలోని సీఫెరర్స్ క్లబ్‌ను పరిశీలించారు. భవిష్యత్తు అభివృద్ధి నిమిత్తం అక్కడ జరగనున్న ప్రాజెక్టు పనులు గురించి అధికారులతో సమీక్షించారు. రూ.54.27 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 4 ప్రాజెక్టులను శంకుస్థాపన చేశారు.

(c) eenadu

అరుదైన రాళ్ల గుర్తింపు

తిరుపత్తూరు జిల్లా తొక్కియం ప్రాంతంలో పుట్టగొడుగును పోలిన రాళ్లను గుర్తించారు. ఇందుకు సంబంధించి జిల్లాలోని కందిలి సమీపం పుత్తూరు ప్రాంతం తూయ్ నెంజయ్ కళాశాల ప్రొఫెసర్ ప్రభ ఇటీవల నిర్వహించిన అధ్యయనం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏళ్లుగా వీస్తున్న గాలులకు రాయి మృదువైన భాగం అరిగిపోతుందన్నారు. గట్టిభాగం మాత్రమే ఉంటుందన్నారు. పుట్టగొడుగుల రూపంలో ఉండటంతో వాటిని పుట్టగొడుగు రాయి అని పిలుస్తారని తెలిపారు. **- న్యూస్‌టుడే వేలూరు**

బ్రాయిలర్ కోళ్ల ధర పెంపు తాత్కాలికమే

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో బ్రాయిలర్ కోళ్ల రైతులకు చెల్లించే సగటు మొత్తం ఎక్కువగా ఉందని బ్రాయిలర్ ఉత్పత్తిదారుల సంఘం అసోసియేషన్ తెలిపింది. ఇది కాంట్రాక్ట్ పరిశ్రమ అని, ఉత్పత్తి 90శాతం కంటే ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో సహజంగానే ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతాయని పేర్కొన్నారు. రైతుల నిరసనలే బ్రాయిలర్ కోళ్ల ధరలు పెరగడానికి కారణమని వచ్చిన వార్తలను ఖండించారు. పరిస్థితి త్వరలోనే మెరుగుపడుతుందని తెలిపారు. నిజానికి 90శాతం రైతులు కిలోకు 7.50 నుంచి రూ.12 వరకు పొందుతున్నారని, కిలోకు రూ.6.50 మాత్రమే చెల్లిస్తున్నారనే సమాచారం తప్పు అని పేర్కొన్నారు.

ప్రభుత్వ వైద్యుల నిరసన

టీనగర్, న్యూస్‌టుడే: సేలం జిల్లా వైద్యులు మంగళవారం నుంచి మూడు రోజుల నిరసన ప్రారంభించారు. పదవీ విరమణ వంటి కీలక డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సేలం జిల్లా అధ్యక్షుడు అరుణాచలం ఆధ్వర్యంలో నిరసన మొదలైంది. ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖ మంత్రికి, ఉన్నతాధికారులకు డిమాండ్లతో వినతిపత్రాలను పంపుతున్నామన్నారు.

ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవం

ముఖ్య అతిథిని సత్కరిస్తున్న నిర్వాహకులు

టీనగర్: చెన్నై శ్రీ కన్యకా పరమేశ్వరి మహిళా ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో 27వ వార్షిక క్రీడా దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. రెన్నీ డా.కోబుడో ఏఎస్ కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. విద్యార్థుల జీవితంలో క్రీడలు అంతర్భాగం కావాలని పిలుపునిచ్చారు. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. కళాశాల కరెస్పాంటెండెంట్ చిన్నిబాలాజీ, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డా.పి.బి.వణిత, వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.వి.నప్పినై, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ భరణి కుమారి తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ సంఘం ఉద్యోగుల ఆందోళన

టీనగర్, న్యూస్‌టుడే: సేలం జిల్లాలో సహకార గృహ నిర్మాణ సంఘం ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఆందోళనబాట పట్టారు. అళగాపురం ప్రాంతంలోని రీజినల్ డిప్యూటీ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట బుధవారం భారీ ధర్నా నిర్వహించారు. వారానికి ఐదు రోజుల పని విధానం అమలు చేయాలని, గృహ రుణాలు తీసుకుని, వాటిని పూర్తిగా చెల్లించిన లబ్ధిదారులకు సంబంధిత ఆస్తిపత్రాలను జాప్యం లేకుండా వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు సహకార గృహ నిర్మాణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుగేశన్ నేతృత్వంలో జరిగిన నిరసన కార్యక్రమంలో అనేకమంది పాల్గొని తమ డిమాండ్లపై నినాదాలు చేశారు.

'బాడీ వార్న్' కెమెరాల అందజేత

టీనగర్: తిరునెల్వేలిలో పోలీసు అధికారుల కోసం సరికొత్త 'బాడీ వార్న్' కెమెరాలను కమిషనర్ మణివన్నన్ బుధవారం పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల్లో గస్తీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహన తనిఖీల్లో పాల్గొనే పోలీసుల కోసం వాటిని అందించారు. వాహన తనిఖీ సమయంలో జరిగే వాగ్వాదాలు, నేరపూరిత సంఘటనలను ఈ కెమెరాలు స్పష్టంగా రికార్డు చేస్తాయి.

తిరుచ్చి భారతిదాసన్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో బుధవారం విద్యార్థినికి పట్టా అందిస్తున్న గవర్నర్ ఆర్‌ఎన్ రవి **-ఆర్కేనగర్, న్యూస్‌టుడే**

లైంగిక వేధింపులకు గురి చేసినట్లు తండ్రిపై కుమార్తె అబద్ధపు సాక్ష్యం

ప్యారిస్, న్యూస్‌టుడే: తండ్రిపై కన్న కుమార్తె అబద్ధపు సాక్ష్యం చెప్పడం దురదృష్టకరమని మద్రాసు హైకోర్టు తెలిపింది. పుదుచ్చేరిలో కన్న కుమార్తెను లైంగిక వేధింపులకు గురిచేసినందుకు తండ్రికి ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు 2023లో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ మద్రాసు హైకోర్టులో తండ్రి అప్పీల్ చేశారు. కుటుంబ సమస్యల కారణంగా విడాకులు తీసుకున్న భార్య తనపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఈవిధంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు తండ్రిపై అబద్ధపు సాక్ష్యం చెప్పేందుకు కుమార్తెను తల్లి ప్రేరేపించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేసింది. తండ్రికి విధించిన ఐదేళ్ల జైలు శిక్షను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

ముఖ్యమంత్రికి ఫిబ్రవరి 8న సన్మానం

మాట్లాడుతున్న జాక్టో జియో నిర్వాహకులు

చెన్నై, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ఫిబ్రవరి 8న చెన్నై నందనంలోని వైఎంసీఏ గ్రౌండ్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జాక్టో జియో ప్రకటించింది. జాక్టో-జియో రాష్ట్ర ఆర్గనైజర్ల సమావేశం, ఉన్నతస్థాయి కమిటీ సభ్యుల సమావేశం చెన్నైలో జరిగింది. అనంతరం ఆర్గనైజర్లు సోమసుందరం, దాస్ తదితరులు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇంకా పలు శాఖల డిమాండ్లు పెండింగ్ ఉన్నాయన్నారు. పింఛన్ పథకాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రికి సన్మాన కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మరికొన్ని డిమాండ్లనూ స్టాలిన్ ప్రకటిస్తారనే నమ్మకం ఉందన్నారు. ● ఫిబ్రవరి 2, 3 తేదీల్లో గ్లోబల్ టూరిజం కాన్‌క్లేవ్ మామల్లపురం న్యూస్‌టుడే: గ్లోబల్ టూరిజం కాన్‌క్లేవ్‌ను మామల్లపురంలో ఫిబ్రవరి 2, 3 తేదీల్లో నిర్వహించడానికి పర్యాటకశాఖ సన్నాహాలు చేస్తోంది. పర్యాటక రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సదస్సు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఈశా ఫౌండేషన్‌పై పిటిషన్ కొట్టివేత

ప్యారిస్, న్యూస్‌టుడే: ఈశా ఫౌండేషన్ నిర్మించిన గ్యాస్ శ్మశాన వాటికను తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు కొట్టివేసింది. కోయంబత్తూరు జిల్లా ఇక్కరై పోళువాంపట్టిలో ఫౌండేషన్ తరఫున కాల భైరవ గ్యాస్ శ్మశానవాటికను నిర్మించేందుకు పంచాయతీ ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం తమిళనాడు గ్రామ పంచాయతీల శ్మశానవాటిక నిబంధనల ప్రకారం నిర్మించారని తెలిపి పిటిషన్ కొట్టివేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

అన్నాడీఎంకే బహిరంగ సభ

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా మణిపుదునగర్‌లో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అన్నాడీఎంకే బహిరంగ సభ మంగళవారం రాత్రి నిర్వహించారు. జిల్లా యువజన కార్యదర్శి రాజేష్ అధ్యక్షత వహించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యేలు బలరామన్, పొన్‌రాజా, యూనియన్ కౌన్సిలర్ భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రాజేష్ వెయ్యి మంది పేదలకు ధోవతులు, చీరలు, దుప్పట్లు అందజేశారు.

రూ.10 కోట్లతో పారా ఒలింపిక్ క్రీడామైదానం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోవై నెహ్రూ ఇండోర్ స్టేడియం వద్ద కార్పొరేషన్ స్పోర్ట్స్ మైదానంలో రూ.1.95 కోట్లతో వాలీబాల్ ఇండోర్ స్టేడియం, రూ.1.50 కోట్లతో అంతర్జాతీయ కబడ్డీ ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. దివ్యాంగ క్రీడాకారులు పాల్గొనేందుకు రూ.9.90 కోట్లతో వెస్ట్‌జోన్ 33వ వార్డు జీవా నగర్‌లో 1.10 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచస్థాయి పారా ఒలింపిక్ స్పోర్ట్స్ ప్రాంగణం నిర్మించాలని కార్పొరేషన్ నిర్ణయించింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిపాలనా అనుమతి పొందినట్లు జిల్లా కార్పొరేషన్ కమిషనర్ శివగురుప్రభాకరన్ తెలిపారు.

మైదానం నమూనా

ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న పోలీసు కమిషనర్ అరుణ్

అన్నానగర్, న్యూస్‌టుడే: ప్రజల ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని చెన్నై నగర పోలీసు కమిషనర్ అరుణ్ హితవు పలికారు. చెన్నై పోలీస్ కమిషనరేట్‌లో బుధవారం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమం జరిగింది. ప్రజల వినతులు స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. నగర డీసీపీ(పరిపాలన) జి.సుబ్బులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డీఎండీకే ఇండియా కూటమిలోకి రావాలి

ఎంపీ జ్యోతిమణి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఇండియా కూటమిలోకి డీఎండీకే రావాలని ఎంపీ జ్యోతిమణి తెలిపారు. తిరుచ్చి జిల్లా మణప్పారైలో ఆమె విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీని అవమానించడమే కర్తవ్యంగా రాష్ట్ర గవర్నర్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తమిళనాడుపై అపవాదును వ్యాప్తి చేసి గౌరవాన్ని దిగజార్చారని విమర్శించారు. భాజపాతో కూటమిని అన్నాడీఎంకే కార్యకర్తలే ఇష్టపడలేదన్నారు. అన్నాడీఎంకే ఏ కూటమిలో ఉన్నా రాష్ట్రానికి ప్రమాదం వస్తుందన్నారు. విజయకాంత్ రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చేవారని గుర్తు చేశారు.

ఎన్డీయేకు వ్యతిరేకంగా పోస్టర్లు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఎన్డీయేకు వ్యతిరేకంగా అంటించిన పోస్టర్లు కలకలం సృష్టించాయి. మదురాంతగంలో జరిగిన బహిరంగసభలో ప్రధాని మోదీ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ అధికారంలోకి వస్తుందని వ్యాఖ్యానించారు. అందుకు ముఖ్యమంత్రి స్టాలిన్.. డబుల్ ఇంజిన్ అనే డబ్బా ఇంజిన్ రాష్ట్రంలో నడవదని విమర్శించారు. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఈ నేపథ్యంలో ఈరోడ్‌లో అంటించిన పోస్టర్లు కలకలం సృష్టించాయి. డబుల్ ఇంజిన్.. డబ్బా ఇంజిన్ రాష్ట్రంలో నడవదు, బానిసలను పారదోలుతాం.. రాష్ట్రాన్ని కాపాడుకుంటాం అని అందులో ఉంది. కూటమి నేతలు ఎడప్పాడి పళనిసామి, టీటీవీ దినకరకన్, అన్బుమణి రామదాస్ చిత్రాలు వాటిలో ముద్రించారు.

ఆలయంలో అలంకరణ తొలగింపు

హిందూ మున్నని నిరసన

గిండి, న్యూస్‌టుడే: ఈరోడ్‌లోని కరుంగల్‌పాళయం కావిరి రహదారిలోని ఓం కాళియమ్మన్ ఆలయం పైకప్పునకు ఉన్న తామర ఆకార అలంకరణను తొలగించారు. భక్తుల భద్రత దృష్ట్యా బుధవారం తొలగించినట్లు హిందూ దేవాదాయ శాఖ సిబ్బంది తెలిపారు. విషయం తెలుసుకున్న భక్తులు, హిందూ మున్నని నిర్వాహకులు నిరసన తెలిపారు. హిందూ మున్నని నిర్వాహకులు మాట్లాడుతూ తామర ఆకారం హిందూ మతంలో పవిత్రత, దైవత్వానికి చిహ్నమన్నారు. ఆ అలంకరణను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కుంభాభిషేకానికి ముందు ఇలా జరగడం భక్తుల మనసుకు చాలా బాధ కలిగిస్తోందన్నారు. తామర ఆకార చిత్రాన్ని వేయొచ్చని దేవాదాయ శాఖ సిబ్బంది తెలిపారు.

తామర ఆకారాన్ని తొలగిస్తున్న దృశ్యం

జ్ఞానసుందరం మృతికి సీఎం సంతాపం

చెన్నై, న్యూస్‌టుడే: తమిళ భాషావేత్త, విశిష్ట తమిళ అధ్యయన కేంద్ర సంస్థ మాజీ వైస్ ఛైర్మన్ జ్ఞానసుందరం మృతికి ముఖ్యమంత్రి స్టాలిన్ సంతాపం ప్రకటించారు. తన సంతాప ప్రకటనలో... భక్తి సాహిత్యాలకు సంబంధించి పలు పరిశోధనా పుస్తకాలు రాయడంతో పాటు జ్ఞానసుందరం ఉత్తమ ఉపన్యాసికుడని ప్రశంసించారు. తుదిశ్వాస వరకు తమిళ సేవలను కొనసాగించిన ఆయన మృతి తమిళరంగానికి కలిగిన పెనునష్టమన్నారు.

ఏడీజీపీ జయరామ్ సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఏడీజీపీ జయరామ్ సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేస్తూ హోంశాఖ బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది. సాయుధదళ అదనపు ఏడీజీపీ జయరామ్ తన స్నేహితురాలు మహేశ్వరి అభ్యర్థన మేరకు ప్రేమ వ్యవహారంలో జోక్యం చేసుకుని యువకుడిని కిడ్నాప్ చేసేందుకు తన వాహనాన్ని ఇచ్చినట్లు ఆరోపణలు వచ్చాయి. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు ఏడీజీపీ జయరామ్ అరెస్టైన నేపథ్యంలో ఆయన్ను సస్పెండు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. శాఖాపరమైన దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేశారు. మే నెలలో ఆయన ఉద్యోగ విరమణ చేయనున్నారు.

ఎన్నికల పొత్తు వివరాలు ఫిబ్రవరిలో వెల్లడిస్తా: కృష్ణస్వామి

టీనగర్, న్యూస్‌టుడే: తమ పార్టీ ఎన్నికల పొత్తు వివరాలను ఫిబ్రవరిలో వెల్లడిస్తామని పుదియ తమిళగం అధ్యక్షుడు డా.కృష్ణస్వామి పేర్కొన్నారు. బుధవారం ఆయన చెన్నైలో విలేకర్లతో మాట్లాడారు. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి కచ్చితంగా బలమైన కూటమితోనే బరిలోకి దిగుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఒకే పార్టీ పాలనకు అంతం పలకాలన్నారు. ప్రస్తుతం ప్రధాన పార్టీలతో అంతర్గత చర్చలు జరుగుతున్నాయని, కార్యకర్తల అభీష్టం మేరకు తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

వీధి కుక్క దాడిలో 13 మందికి గాయాలు

ప్యారిస్, న్యూస్‌టుడే: కన్నియాకుమరి జిల్లా మణక్కుడి మత్స్యకార గ్రామంలో మంగళవారం రాత్రి ఓ వీధి కుక్క అకస్మాత్తుగా స్థానికులపై దాడిచేసింది. నివాస ప్రాంతాల్లోకి దూరి మహిళలు, ఆడుకుంటున్న పిల్లలను కరిచింది. శునకం దాడిలో 13 మందికి పైగా గాయపడ్డారు. ఆసారిపళ్లం ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురు చిన్నారులకు ఎమర్జెన్సీ వార్డులో చికిత్స అందిస్తున్నారు. జిల్లా కలెక్టరు అళగుమీనా ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు.

మహిళ వేలు కొరికిన పిచ్చికుక్క : విల్లివాక్కం: కరూర్ జిల్లా కుళిత్తలై నగర ప్రాంతం కలప్పుకాలనీకి చెందిన ఇస్మాయిల్ భార్య సౌరాభాను మంగళవారం సాయంత్రం ఇంటి సమీపంలో నిల్చుని ఉండగా వీధి కుక్క ఒకటి హఠాత్తుగా ఆమె కుడిచేతి ఉంగరపు వేలును కరిచింది. వేలు తెగిపోవడంతో స్థానికులు బాధితురాలిని కుళిత్తలై ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. పరీక్షించిన వైద్యులు వేలిని అతికించే అవకాశం లేదని చెప్పి వైద్యం అందించారు.

తారురోడ్డు నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజలో ఎమ్మెల్యే తదితరులు

వేలూరు,న్యూస్‌టుడే: వేలూరు సమీపంలోని గురువరాజ నుంచి పాలపడి కొండపైన కొలువై ఉన్న శ్రీధర్మకొండరాజ ఆలయం వరకు 3 కి.మీ మేర రూ.1.68 కోట్లతో తారురోడ్డు నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే విల్వనాథన్ బుధవారం భూమిపూజ చేశారు. కలెక్టర్ సుబ్బులక్ష్మి, పంచాయతీ అధ్యక్షురాలు ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

తిరుచ్చిలో భారీ మహానాడు నిర్వహిస్తాం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరుచ్చిలో 10లక్షల మంది పాల్గొనేలా అతిపెద్ద మహానాడు నిర్వహించనున్నామని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. తిరుచ్చి కలైజ్ఞర్ అరివాలయంలో తిరుచ్చి మున్సిపల్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ బాలకృష్ణన్ మనవడు, డీఎంకే మాజీ ఎమ్మెల్యే భరణికుమార్ కుమారుడు ఆదిత్య బాలా-మీనాక్షి వివాహ వేడుకలో ముఖ్యమంత్రి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భరణికుమార్ తనతో 20 ఏళ్లుగా కలిసి పయనిస్తున్నారని చెప్పారు. ఆయన తనతో కలిసి రాష్ట్రమంతటా పర్యటించారని గుర్తుచేసుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఇప్పటికే రెండు మహానాడులు ఘనంగా నిర్వహించామని తెలిపారు. తిరుచ్చిలో భారీ మహానాడు నిర్వహించనున్నామన్నారు.

వధూవరులతో ముఖ్యమంత్రి స్టాలిన్, మంత్రులు

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే : ఊత్తుకోట సబ్‌స్టేషన్లో మరమ్మతులు చేపట్టనుండడంతో గురువారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుంది. ఊత్తుకోట, తారాక్షి, పోందవాక్కం, అనందేరి, మాంబాక్కం, మామండూర్, వేలకాపురం, వెలమకండ్రిగ, పెన్నాలూరుపేట, కాశిరెడ్డిపేట తదితర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదు.

కుంభాభిషేకంలో సంస్కృతానికి సమానంగా తమిళం ఉపయోగించాలి: మదురై ధర్మాసనం

ప్యారిస్, న్యూస్‌టుడే: కరూర్ కల్యాణ వెంకట్రమణ స్వామి ఆలయ కుంభాభిషేకంలో సంస్కృతానికి సమానంగా తమిళం ఉపయోగించాలని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. కరూర్‌కి చెందిన తమిళ్ రాజేంద్రన్ దాఖలు చేసిన పిటిషన్‌లో... 28న కల్యాణ వెంకట్రమణ స్వామి ఆలయంలో కుంభాభిషేకం జరగనుందని, ఆ కార్యక్రమంలో సంస్కృతానికి సమానంగా తమిళ మంత్రాలను పఠించేందుకు అనుమతివ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ కృష్ణన్ రామసామి జారీచేసిన ఉత్తర్వుల్లో ఇదివరకే కరూర్ పసుపతీశ్వరర్ ఆలయంలో తమిళంలో కుంభాభిషేకం జరపాలని న్యాయమూర్తులు జస్టిస్ కృపాకరన్, జస్టిస్ పుగళేంది ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఈ ఉత్తర్వులకు అనుగుణంగా కల్యాణ వెంకట్రమణ స్వామి ఆలయ కుంభాభిషేకంలోనూ వ్యవహరించాలన్నారు. ఈ ఉత్తర్వులు పాటించారా లేదా అనే విషయమై కుంభాభిషేకం ముగిసిన తర్వాత కోర్టుకి నివేదిక దాఖలు చేయాలన్నారు.

ఫిబ్రవరి మూడో వారంలో ఆందోళన

విల్లివాక్కం: రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 3వ వారంలో ఆందోళన చేపట్టనున్నట్టు విద్యుత్మండలి ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి జయశంకర్ తెలిపారు. నగరంలోని బుధవారం విలేకరులతో మాట్లాడారు. వేతన పెంపు, ఖాళీ పోస్టుల భర్తీ, గ్యాంగ్‌మ్యాన్, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు.

శంకర కళాశాల-సీఐపీఈటీ అవగాహన ఒప్పందం

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం సమీప ఏనాత్తూర్‌లోని శ్రీ శంకర ఆర్ట్స్, సైన్స్ కళాశాల, సెంట్రల్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(సీఐపీఈటీ) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. నైపుణ్యాభివృద్ధి, రీసెర్చి విభాగాల్లో విద్యార్థులు లబ్ధిపొందేలా కళాశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కేఆర్ వెంకటేశన్ సీఐపీఈటీ నిర్వాహకులు ఒప్పందాలను మార్చుకున్నారు.

పీయూలో కాగితరహిత పరిపాలన

అన్నానగర్, న్యూస్‌టుడే: పాండిచ్చేరి యూనివర్సిటీ తన కంప్యూటర్ సెంటర్ ద్వారా ఈ-ఆఫీస్ సిస్టమ్(పేపర్ లెస్ అడ్మినిస్ట్రేషన్)ను, న్యూ ఇంటర్‌కాం సిస్టమ్, సీసీటీవీ పర్యవేక్షణతో కూడిన సేవలు అందుబాటులోకి తెచ్చింది. ఈ సేవలను ఉపకులపతి పి.ప్రకాష్‌బాబు ప్రారంభించారు.

గుర్రాలు, గాడిదల పెంపకందారులకు షాక్

కఠిన నిబంధనలు విధించిన ప్రభుత్వం

టీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో గుర్రాలు, గాడిదల పెంపకం, వాటిని వాణిజ్యపరంగా ఉపయోగించే వారిపై రాష్ట్ర ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. జంతు హింసను నిరోధించడానికి, వాటి సంక్షేమాన్ని కాపాడటానికి మద్రాస్ హైకోర్టు ఆదేశాల మేరకు కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఆ మేరకు గుర్రాలు, గాడిదలను సవారీలకు లేదా వస్తువుల రవాణాకు ఉపయోగించే వారు సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్, స్థానిక సంస్థల నుంచి అనుమతి తీసుకోవాలి. లేదంటే ఆ జంతువులను స్వాధీనం చేసుకుంటారు. గుర్రపు పెంపకం కేంద్రాలు, వ్యక్తిగత యజమానులు తమ వద్ద ఉన్న జంతువుల వివరాలను తమిళనాడు జంతు సంక్షేమ బోర్డులో నమోదు చేసుకోవాలి. గుర్రపు సవారీలను కేవలం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారు. తీవ్రమైన ఎండ, భారీ వర్షం లేదా ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో వాటిని వినియోగించడం నిషేధం. గుర్రాలకు సరైన ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించని యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

నిబంధనల మేరకే శకటంపై హిందీ రాతలు

ప్రభుత్వం వివరణ

చెన్నై: దిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర శకటంపై హిందీకి ప్రాధాన్యం ఇచ్చినట్లు వస్తున్న ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు తమిళనాడు ఫ్యాక్ట్ చెక్ విడుదల చేసిన ప్రకటనలో... గణతంత్ర దినోత్సవంలో పాల్గొనే శకటాల్లో భాషలు ఎక్కడ రాయాలనే నిబంధన ఉందని, ఆ మేరకు శకటం ముందు వైపు హిందీ, వెనుక వైపు ఆంగ్లం, ఇరువైపులా ప్రాంతీయ భాష ఉండాలని తెలిపింది. ఆ నిబంధనలను అనుసరించి రాష్ట్ర శకటానికి ఇరువైపులా తమిళంలో.. ముందు వైపు హిందీలో తమిళనాడు అని రాసినట్లు వెల్లడించింది.

అభివృద్ధి పనులు ప్రారంభం

టీనగర్: సేలం కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదో డివిజన్, భారతీ నగర్ ప్రాంతంలో రూ.35 లక్షలతో నూతన డ్రైనేజీ కాలువల నిర్మాణం, సేలం కుమారస్వామి పట్టిలో రూ.15 లక్షలతో నిర్మించిన చౌకదుకాణాన్ని మంత్రి రాజేంద్రన్ బుధవారం ప్రారంభించారు. స్థానికులకు నిత్యావసరాలు అందించారు.

ఎల్‌జేకే ప్రచార ప్రధాన కార్యదర్శిగా నటుడు దాడి బాలాజీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఎల్‌జేకే పార్టీ ప్రచార ప్రధానకార్యదర్శిగా నటుడు దాడి బాలాజీని నియమించారు. రానున్న ఎన్నికల్లో ఆయన ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

విజయ్‌ను పావుగా వాడుకుంటున్న భాజపా

స్పీకర్ అప్పావు

టీనగర్, న్యూస్‌టుడే: తమిళగ వెట్రి కళగం పార్టీ వెనుక భాజపా ఉందని శాసనసభాపతి అప్పావు ఆరోపించారు. తిరునెల్వేలిలో బుధవారం విలేకర్లతో మాట్లాడారు. డీఎంకే ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ దెబ్బతీయడానికి, మైనారిటీ ఓట్లను చీల్చడానికి భాజపా విజయ్‌ను పావుగా వాడుకుంటోందన్నారు. విజయ్ భాజపా విధానాలపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. రజనీకాంత్ రాజకీయాల్లోకి రాకపోవడంతో, ఇప్పుడు విజయ్‌ను ముందుకు నెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారని వ్యాఖ్యానించారు.

తాంబరంలో పెరుగుతున్న ఫ్లూ కేసులు

మామల్లపురం, న్యూస్‌టుడే: తాంబరం ప్రాంతంలో ఫ్లూ జ్వరాలు పెరుగుతున్నాయి. అస్తినాపురం ప్రాంతంలో క్రోంపేటకు చెందిన 16 ఏళ్ల బాలుడు విష జ్వరంతో మంగళవారం చికిత్స పొందుతూ మరణించాడు. ఫ్లూ జ్వరాలతో మృతి చెందిన వారి సంఖ్య రెండుకు పెరిగింది. దోమల నివారణకు అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ 70 వార్డుల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఆవిన్ పాల బుకింగ్‌కు కొత్త యాప్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఏజెంట్లు కొత్తగా రూపొందించిన యాప్ ద్వారా అవసరమైన ఆవిన్ పాలను బుక్ చేసుకోవచ్చు. నామక్కల్ జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం ద్వారా రోజుకు సగటున 82 వేల లీటర్ల పాలు కొనుగోలు చేస్తున్నారు. వాటిని ప్యాకెట్లలో నింపి 355 మంది ఏజెంట్ల ద్వారా విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 16న మంత్రి కొత్త ఆవిన్ యాప్‌ను ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఏజెంట్లందరూ రోజుకు అవసరమైన పాలు, అందుకు చెల్లించాల్సిన నగదు ఆవిన్ విక్రయ విభాగ కొత్త యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని కలెక్టర్ దుర్గామూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

కాంగ్రెస్ కూటమిపై నిర్ణయం అధిష్ఠానానిదే

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్ కూటమిని అధిష్ఠానం నిర్ణయిస్తుందని ఏఐసీసీ కమిటీ కార్యదర్శి, టీఎన్‌సీసీ ఇన్‌ఛార్జి నివేదిత్ ఆల్వా పేర్కొన్నారు. ఊటీలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా జిల్లా కార్యదర్శులను ఎంపిక చేసినట్లు గుర్తు చేశారు. రానున్న శాసనసభ ఎన్నికలు ఎదుర్కోవడానికి నిర్వాహకులు, కార్యకర్తల అభిప్రాయాలు సేకరించడానికి తాను వచ్చినట్లు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి కేంద్ర ప్రభుత్వం తప్పు చేసిందని ఆరోపించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ప్యారిస్, న్యూస్‌టుడే: సముద్రంలో మునిగి మృతి చెందిన ముగ్గురు బాలుర కుటుంబాలకు తలా రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని మంత్రి అనితా రాధాకృష్ణన్ బుధవారం అందించారు. తూత్తుకుడి జిల్లా తాళముత్తునగర్ బీచ్‌లో స్నానం చేసేందుకు వెళ్లిన ముగేంద్రన్, తిరుమణి, నరేన్‌శ్రీలు సముద్రపు అలల్లో చిక్కుకుని మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముగ్గురు బాలుర కుటుంబాలకు తలా రూ.3 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును మంత్రి అనితా రాధాకృష్ణన్ అందించి, వారిని పరామర్శించారు.

బాలుర తల్లిదండ్రులకు చెక్కు అందిస్తున్న మంత్రి అనితా రాధాకృష్ణన్

కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

టీనగర్, న్యూస్‌టుడే: తమిళనాడు యూనిఫామ్డ్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో గ్రేడ్-2 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా బుధవారం సేలంలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. కుమారస్వామిపట్టిలోని ఆయుధదళ మైదానంలో ఈ ప్రక్రియ కొనసాగింది. సుమారు 565 మంది అభ్యర్థులకు పిలుపునివ్వగా వారిలో 373 మంది హాజరయ్యారు. ఇందులో అర్హత సాధించిన అభ్యర్థులకు 1,500 మీటర్ల పరుగుపందెం నిర్వహించారు.

శ్రీకన్యకా పరమేశ్వరి విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు

విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందిస్తున్న మంత్రి పి.కె.శేఖర్‌బాబు

చెన్నై, న్యూస్‌టుడే: 'ఉలగం ఉంగళ్ కైయిల్' పథకం కింద శ్రీకన్యకా పరమేశ్వరి మహిళా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థినులకు ఉచితం ల్యాప్‌టాప్‌లు అందించే కార్యక్రమం రాయపురం జోన్ ప్రకాశం రోడ్డులోని భారతి మహిళా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగింది. మంత్రి పి.కె.శేఖర్‌బాబు పాల్గొని 284 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు అందించారు. మేయర్ ప్రియ, ఉత్తర ప్రాంతీయ డిప్యూటీ కమిషనర్ కట్టా రవితేజా తదితరులు పాల్గొన్నారు.

కాంచీపురం: కాంచీపురం కలెక్టరేట్‌లో బుధవారం సాయంత్రం విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లను కలెక్టరు కలైసెల్వి అందించారు. వివిధ కళాశాలల్లో ఆఖరి సంవత్సరం చదువుతున్న 2,831 మంది విద్యార్థులకు అందించారు. **తిరునెల్వేలి:** తిరునెల్వేలి జిల్లా పాళయంగోట్టయ్‌లో స్పీకర్ అప్పావు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించారు. కలెక్టర్ సుకుమార్, నగర మేయర్ రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

మౌంటెయిన్ రైలు రద్దు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: మేట్టుపాలయం-ఊటీ మధ్య నడుస్తున్న మౌంటెయిన్ రైలును బుధవారం రద్దు చేశారు. రెండు రోజులుగా నీలగిరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షం కురుస్తోంది. కల్లారు-హిల్‌గ్రోవ్ రైల్వే స్టేషన్ల మధ్య పలు ప్రాంతాల్లో భారీ చెట్లు విరిగిపడటం, మట్టి జారిపడటంతో ట్రాక్ దెబ్బతింది. అడర్లీ రైల్వేస్టేషన్ నుంచి కున్నూర్‌కు వెళ్లి అక్కడ ప్రయాణికులను బస్సుల ద్వారా మేట్టుపాలయంకు పంపారు. బుధవారం రైల్వే సిబ్బంది పునరుద్ధరణ పనులు చేపట్టారు.

(c) eenadu

శివన్న మెచ్చిన ఫ్లాగ్ ట్రైలర్

చెన్నై, న్యూస్‌టుడే: ఎస్‌.పి.పొన్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఫ్లాగ్'. ఐ అండ్ ఐ మూవీస్ పతాకంపై వైర ప్రకాశ్ నిర్మించారు. బాలీవుడ్ నటుడు మిక్కి మహిజా ముఖ్యమైన పాత్రలో నటించారు. 'ఇడ్లీ కడై'లో చిన్ననాటి ధనుష్ పాత్రను పోషించిన తీహాన్, అమీర్ మాలిక్, అభినవ్ గోసామి తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేయగా దానిని కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ చూసి అభినందించారు. ప్రతి భారతీయుడు తప్పకుండా చూడాల్సిన చిత్రం 'ఫ్లాగ్' అని తెలిపారు. తమిళంతో పాటు మలయాళం, తెలుగు, కన్నడ, హిందీ, మరాఠి తదితర భాషల్లో విడుదల కానుంది.

చిత్రంలోని ఓ సన్నివేశ దృశ్యం

గాంధీ టాక్స్ ట్రైలర్ విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: కిశోర్ బెలేకర్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి, అరవింద్ సామి, అదితిరావు హైదరి ముఖ్యపాత్రధారులుగా నటించిన చిత్రం 'గాంధీ టాక్స్'. సంభాషణలు లేకుండా మూకీగా రూపొందిన ఈ సినిమా డార్క్ కామెడీ జానర్‌లో ఉంటుందని చిత్ర బృందం వెల్లడించింది. జీ స్టూడియోస్ నిర్మించిన చిత్రానికి ఏ.ఆర్.రెహమాన్ సంగీతం అందించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా ఈనెల 30న విడుదల చేస్తున్న నేపథ్యంలో ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మణిరత్నం దర్శకత్వంలోని 'చెక్క సివంద వానం' తర్వాత ప్రస్తుత చిత్రంలో విజయ్ సేతుపతి, అరవింద్ సామి, అదితిరావు కలిసి నటిస్తుండటం గమనార్హం.

చిత్రం పోస్టరు

ఇదయం మురళి నుంచి రెండో సింగిల్

చెన్నై, న్యూస్‌టుడే: నిర్మాత ఆకాశ్ భాస్కరన్ దర్శకత్వంలో అధర్వ మురళీ నటించిన చిత్రం 'ఇదయం మురళీ'. తమన్ ఎస్, ప్రీతి ముకుందన్, కయాదు లోహర్, నిహారిక తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. ప్రేమికుల దినోత్సవం నాడు విడుదల చేయనున్నట్లు సమాచారం. చిత్రంలోని రెండో సింగిల్ 'తంగమే తంగమే'ను బుధవారం సాయంత్రం విడుదల చేశారు.

చిత్రం పోస్టరు

మండవెట్టి చిత్రీకరణ ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: చరణ్‌రాజ్ సెందిల్‌కుమార్ దర్శకత్వం వహించి నిర్మిస్తున్న చిత్రం 'మండవెట్టి'. ఇందులో 'కోమాలి' ఫేమ్ ప్రసాద్ కథానాయకుడిగా నటిస్తున్నారు. చిత్రీకరణ బుధవారం పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. డార్క్ సూపర్ నేచురల్ క్రైమ్ థ్రిల్లర్‌గా చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఓ మహిళ మానసిక, భావోద్వేగ ప్రయాణాన్ని చిత్రం వెల్లడించనుందని పేర్కొంది. తేనప్పన్, గజరాజ్, అమృత తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు.

పూజా కార్యక్రమంలో చిత్రబృందం

న్యాయమూర్తి స్వామినాథన్‌ను పదవి నుంచి తొలగించాలి: సీపీఎం

చెన్నై: న్యాయమూర్తి జి.ఆర్.స్వామినాథన్‌ను పదవి నుంచి తొలగించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం డిమాండ్ చేశారు. చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో న్యాయమూర్తి జి.ఆర్.స్వామినాథన్ మాట్లాడుతూ... తనకు ఇంకా నాలుగున్నరేళ్ల సర్వీసు ఉండగా సనాతన ధర్మాన్ని మనసులో ఉంచుకుని చక్కగా పనిచేస్తానని తెలిపారు. ఇందుకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం నిరసన వ్యక్తం చేశారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... సనాతనం అంటే వివక్ష అని, అది అసమానతలు ఆధారంగా కలిగిందని, కులానికి ఒక న్యాయాన్ని చెప్పేదని తెలిపారు. భారత రాజ్యాంగం దానికి పూర్తి విరుద్ధమన్నారు. సనాతనాన్ని ఆధారంగా చేసుకుని తీర్పునిస్తానని చెప్పడంతో న్యాయమూర్తిగా ఉండే అర్హతను ఆయన కోల్పోయారని తెలిపారు.

వాలాజాబాద్-ఉత్తిరమేరూర్ ఉమ్మడి తాగునీటి పథకం విస్తరణకు చర్యలు

కాంచీపురం, న్యూస్‌టుడే: వాలాజాబాద్-ఉత్తిరమేరూర్ ఉమ్మడి తాగునీటి పథకాన్ని రూ.29 కోట్లతో విస్తరించడానికి ట్వాడ్ బోర్డు చర్యలు తీసుకొంటోంది. ఈ పథకం ద్వారా వాలాజాబాద్, ఉత్తిరమేరూర్ యూనియన్లలో 9 పంచాయతీలు లబ్ధి పొందనున్నాయి. ట్వాడ్ బోర్డు ద్వారా పాలార్, చెయ్యార్ వేఘవతి నదీ పరీవాహక ప్రాంతాల నుంచి బోర్‌వెల్స్ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటిలో లవణీయత ఎక్కువగా ఉండటంతో గ్రామస్థులకు వ్యాధులు సంక్రమిస్తున్నాయి. ఈ సమస్యలు ఉన్న గ్రామాల్లో ప్రభుత్వం ఉమ్మడి తాగునీటి పథకాలను అమలు చేస్తోంది. ఆ మేరకు వాలాజాబాద్, ఉత్తిరమేరూర్ యూనియన్లలో 25 పంచాయతీలకు 2,242 మిలియన్ లీటర్ల తాగునీరు సరఫరా చేస్తున్నారు. అదనంగా కుండ్రత్తూర్ యూనియన్ సాల మంగళం పంచాయతీలో గ్రామాలకు పథకం అమలవుతున్నందున అక్కడి నుంచి సమీప ప్రాంతాలకు తాగునీటిని పంపిణీ చేయడం సులభమవుతుందని ప్రాజెక్టు పనులను విస్తరించారు.

120 టన్నుల మినపప్పు కొనుగోలు లక్ష్యం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ మద్దతు ధర పథకం కింద కరూర్ జిల్లాలో 120 టన్నుల మినపప్పు కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. 2025-26 ఏడాది సీజన్‌లో సాగుచేసిన మినప పంట కేంద్ర ప్రభుత్వ మద్దతు ధర పథకంలో కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం నాణ్యమైన మినపప్పు క్వింటాల్‌కు రూ.7,800 అందజేస్తున్నారు. రానున్న మార్చి 25 వరకు కుళిత్తలై క్రమబద్ధీకరణ విక్రయ కేంద్రంలో కొనుగోలు చేస్తారు. మినపప్పు విక్రయించిన రైతులకు చేరాల్సిన నగదును వారి బ్యాంకు ఖాతాకు పంపుతారు. ఇందుకు అవసరమైన వివరాలు, బ్యాంకు ఖాతా నెంబరుతో 80564-34475 నెంబరులో విక్రయ కేంద్రం సూపరింటెండెంట్ నటరాజన్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఎం.తంగవేల్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

టీఎన్‌పీఎస్సీ శిక్షణా కేంద్రం ప్రారంభం

విద్యార్థులతో ఇరైఅన్బు

గుమ్మిడిపూండి: తిరువళ్లూర్ జిల్లాలో గాంధీ వరల్డ్ ఫౌండేషన్, జీవితా ఐఏఎస్ అకాడమీ సంయుక్తంగా టీఎన్‌పీఎస్సీ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేశాయి. రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఇరైఅన్బు బుధవారం ప్రారంభించారు. పాఠశాల స్థాయి నుంచే టీఎన్‌పీఎస్సీతో పాటు ఇతర పోటీ పరీక్షలు సిద్ధం కావాలని ఆయన సూచించారు. గాంధీ వరల్డ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాజేష్, ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సెలవులకు అదనపు బస్సులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తైపూసం, వారాంతం రోజుల్లో చెన్నై నుంచి పలు ప్రాంతాలకు ప్రజలు వెళ్లనున్నందున ప్రత్యేక బస్సులు నడపాలని రవాణాశాఖ నిర్ణయించింది. చెన్నై కిళాంబాక్కం నుంచి 30న 360 బస్సులు, 31న 485, చెన్నై కోయంబేడు నుంచి 30న 60, 31న 60, మాధవరం నుంచి 30న 20, 31న మరో 20 బస్సులు తిరగనున్నాయి. ఆదివారం సొంతూళ్ల నుంచి చెన్నై, బెంగళూర్‌కు తిరిగి వచ్చేందుకు ప్రయాణికులకు తగ్గట్టుగా ప్రత్యేక బస్సులు నడుపుతామని ప్రభుత్వ ఎక్స్‌ప్రెస్ రవాణా సంస్థ ఎండీ ప్రభుశంకర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

నిజమైన లోక నాయకుడు ప్రధాని మోదీ

గిండి, న్యూస్‌టుడే: మదురై పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గంలోని పాపంకుడి పశ్చిమవీధిలో రూ.15 లక్షలతో మురుగునీటి కాలువల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన జరిగింది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సెల్లూర్ రాజు పాల్గొని మాట్లాడుతూ నటుడు కమలహాసన్ అవినీతి, వారసత్వ రాజకీయాన్ని అరికడతామని అన్నారన్నారు. ప్రస్తుతం ఆ లోక నాయకుడు హాస్య నాయకుడిగా మారారని విమర్శించారు. డీఎంకే బలమైన పార్టీ కాదన్నారు. తమ కూటమి ప్రభుత్వంలో నిజమైన లోకనాయకుడు ప్రధాని మోదీనేనని, తమిళనాడుకు రూ.11 లక్షల కోట్లు ఇచ్చారని తెలిపారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి సెల్లూర్ రాజా

అన్నాడీఎంకేలో టీవీకే నేతల చేరిక

టీనగర్, న్యూస్‌టుడే: తమిళగ వెట్రి కళగం(టీవీకే)కి చెందిన పలువురు అన్నాడీఎంకేలో చేరారు. సేలం నెడుంజాలైనగర్‌లోని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి నివాసంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఉదయనిధి నేతృత్వంలో నిర్వాహకుడి వివాహం

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే యువజన విభాగం కార్యదర్శి, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ నేతృత్వంలో ఆ పార్టీ నిర్వాహకుడి వివాహం జరిగింది. తిరువళ్లూర్ పశ్చిమ జిల్లా కడంబత్తూర్ యూనియన్ యువజన విభాగం ఆర్గనైజరు ప్రవీణ్‌కుమార్-పార్వతి వివాహం ఉదయనిధి స్టాలిన్ నేతృత్వంలో జరిగింది. చెన్నైలోని కురింజి ఇల్లంలో బుధవారం జరిగిన వివాహాన్ని ఉదయనిధి జరిపించారు.

ఆలయ ఉత్సవాల్లో ఉత్సాహంగా 'ఎరుదాట్టం'

టీనగర్, న్యూస్‌టుడే: సేలం జిల్లా తారమంగళం సమీపంలోని కరుక్కల్వాడి గ్రామంలో ప్రసిద్ధ పెరియ కరుమారియమ్మన్ ఆలయ తై మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన ఎరుదాట్టం(ఎద్దుల పరుగులు) ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సుమారు వందకు పైగా ఎద్దులు పాల్గొన్నాయి.

సామాజిక మాధ్యమాల్లో పోస్టులు ఆవేదన కలిగిస్తున్నాయి
మదురై ధర్మాసనం

ప్యారిస్, న్యూస్‌టుడే: భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసే వ్యాఖ్యలు ఆవేదన కలిగిస్తున్నాయని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం తెలిపింది. ఓ వ్యక్తి తన ఫేస్‌బుక్‌లో పోస్టు చేసిన తన 16 ఏళ్ల కుమార్తె ఫొటోను మార్తాండంకి చెందిన నగల దుకాణ యజమాని, భాజపా ప్రముఖుడు సురేష్‌కుమార్ దొంగిలించి, ఆ ఫొటోను తన ఫేస్‌బుక్‌లో పోస్టుచేసి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తండ్రి కుళచ్చల్ మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అనంతరం సురేష్‌కుమార్‌పై పోక్సో తదితర ఏడు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని సురేష్‌కుమార్ మదురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ మంగళవారం జస్టిస్ శ్రీమది ముందు విచారణకు వచ్చింది. విచారణ జరిపిన న్యాయమూర్తి సామాజిక మాధ్యమాల్లో పిటిషనర్ చేసిన వ్యాఖ్యలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయన్నారు. ఈ వ్యాఖ్యలు కోర్టుకు ఆవేదన కలిగిస్తున్నాయన్నారు. పిటిషనర్ జైల్లో ఉన్న కాలాన్ని పరిగణనలోకి తీసుకుని నిబంధనలతో కూడిన బెయిల్ మంజూరు చేస్తున్నట్లు, భవిష్యత్తులో సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేయనని పిటిషనరు ప్రమాణపత్రాన్ని దాఖలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు.

ఆన్‌లైన్‌లో వచ్చిన చినిగిన బూట్లు

పరిహారం చెల్లించాలని వినియోగదారుల కోర్టు ఆదేశం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఆన్‌లైన్‌లో వచ్చిన చినిగిన బూట్లకు రూ.60వేలు పరిహారం చెల్లించాలని పుదుచ్చేరి వినియోగదారుల కోర్టు ఆదేశించింది. మాహెకు చెందిన నిబిన్‌రాజ్ తన బంధువైన న్యాయవాది సజినాకు 2024లో ఆన్‌లైన్‌లో బూట్లను బహుమతిగా ఆర్డర్ ఇచ్చారు. వాటిని వేసుకుని సజినా కోర్టుకు వెళ్లగా అవి చినిగిపోవడంతో అదుపుతప్పి కిందపడ్డారు. ఈ విషయమై సజినా పుదుచ్చేరి జిల్లా వినియోగదారుల కోర్టులో కేసు దాఖలు చేశారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార కమిషన్ ఛైర్మన్ ముత్తువేల్, సభ్యులు కవిత, ఆర్ముగం ఈ కేసును దర్యాప్తు చేశారు. చెల్లించిన ధరను వడ్డీ సహా రూ.4,547 ఇవ్వాలని ఆదేశించారు. మానసిక వేదనకు పరిహారంగా రూ.50వేలు, న్యాయపరమైన ఖర్చులకు రూ.5వేలు చెల్లించాలని ఆదేశించింది.

అజిత్‌పవార్ మృతికి ఈపీఎస్, ఓపీఎస్ సంతాపం

సైదాపేట, న్యూస్‌టుడే: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ మృతికి అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి సంతాపం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ ఓ విషాద ఘటనలో మృతి చెందాడన్న వార్త దిగ్భ్రాంతి కలిగించిందని ప్రకటనలో తెలిపారు. ఇది మహారాష్ట్ర రాజకీయాలకు, ప్రజలకు తీరని లోటని చెప్పారు. అజిత్‌పవార్ మృతి వార్త వేదన కలిగించిందని మాజీ ముఖ్యమంత్రి ఓ.పన్నీర్‌సెల్వం ప్రకటనలో తెలిపారు.

ఆర్కేనగర్: కుంభాభిషేకం నిర్వహిస్తున్న దీక్షితులు ● విల్లివాక్కం: కలశాలపై పవిత్రజలాలు పోస్తున్న దృశ్యం

ఘనంగా కుంభాభిషేకం

ఆర్కేనగర్: మన్నార్‌కుడి రాజగోపాల స్వామి ఆలయంలో కుంభాభిషేకం బుధవారం ఘనంగా జరిగింది. 23 ఎకరాల విస్తీర్ణంలో 7 ప్రాకారాలు, 154 అడుగుల ఎత్తైన రాజగోపురం సహా మొత్తం 16గోపురాలు, 24 సన్నిధిలతో వెయ్యికాళ్ల మండపంతో ప్రసిద్ధి చెందిన రాజగోపాలస్వామి ఆలయం ఉంది. ఆలయంలో 15ఏళ్ల తర్వాత కుంభాభిషేకం నిర్వహణకు ప్రభుత్వం రూ.2.87కోట్లు కేటాయించింది. 2024లో పునరుద్ధరణ పనులు చేపట్టగా ముగించిన నేపథ్యంలో బుధవారం కుంభాభిషేకం జరిగింది. పరిశ్రమలశాఖ మంత్రి టీఆర్బీ రాజా సహా పలువురు పాల్గొన్నారు.

విల్లివాక్కం: కరూర్ తాంతోండ్రి మలై శ్రీకల్యాణ వెంకట్రమణస్వామి ఆలయంలో కుంభాభిషేకం కనులపండువగా జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కరూర్ ఎమ్మెల్యే సెందిల్ బాలాజి సమక్షంలో భట్టాచార్యులు వేదమంత్రాల మధ్య గోపుర కలశాలను పవిత్ర జలాలతో అభిషేకించారు. భక్తుల సౌకర్యార్థం కరూర్ పాత, కొత్త బస్టాండ్ల నుంచి ఉచిత బస్సులు నడిపారు. జిల్లా ఎస్పీ జోస్ తంగయ్య నేతృత్వంలో భద్రతా ఏర్పాట్లు చేశారు.

పళ్లిపట్టు: తిరువళ్లూర్ జిల్లా ఆర్కేపేట యూనియన్ పెద్ద నాగపూడి గ్రామంలో నాగవల్లి సమేత నాగేశ్వర స్వామి ఆలయ మహా కుంభాభిషేకం బుధవారం వైభవంగా జరిగింది. యాగశాలలో మూడు రోజులుగా వివిధ రకాల పూజలు, హోమాలు నిర్వహించారు. తిరుత్తణి ఆలయ సంయుక్త కమిషనర్ రమణి, ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీధరన్, సభ్యులు సురేష్ బాబు, ఉషారాణి, మోహనన్ తదితరులు పాల్గొన్నారు. ఏర్పాట్లను బెంగళూరుకు చెందిన పారిశ్రామికవేత్త డాక్టర్ నరసింహరాజు అలియాస్ రమేష్ రాజు పర్యవేక్షించారు.

పళ్లిపట్టు: వేడుకను తిలకించేందుకు తరలివచ్చిన భక్తులు

శిశువు విక్రయం కేసులో ఎనిమిది మంది అరెస్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: శిశువును విక్రయించిన తల్లిదండ్రులు సహా ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు కథనం మేరకు... చెన్నై కాశిమేడుకు చెందిన సగాయరాజ్, తిలకవతి దంపతులకు ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. గత ఏడాది డిసెంబరు 4వ తేదీ తిలకవతికి మగ శిశువు జన్మించగా విక్రయించాలని భావించి తండైయార్‌పేటకు చెందిన ప్రదీపతో సంప్రదించింది. ప్రదీప, కాశిమేడుకు చెందిన వెన్నిల, పుదువణ్ణారపేటకి చెందిన కౌసల్య.. కృష్ణగిరికి చెందిన దంపతులకు శిశువును రూ.3.80 లక్షలకు విక్రయించి నగదు పంచుకున్నారు. ఈ విషయంపై కాశిమేడు పోలీసులకి సమాచారం అందింది. తిలకవతి, సగాయరాజ్, ప్రదీప, వెన్నిల, కౌసల్య, రామన్, మాతమ్మాళ్, వీరికి సహాయపడిన ఈరోడుకు చెందిన కవిత తదితరులను అరెస్టు చేశారు. ఇంకా ఎవరికైనా సంబంధం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

సీఎంకు నల్లజెండా చూపిన రైతులు...

ఆర్కేనగర్: తంజావూర్ జిల్లా పాపనాశం తిరుమడంగుడిలోని ప్రైవేట్ చక్కెర పరిశ్రమ నిర్వాహకం చెరకు రైతులకు ఇవ్వాల్సిన బకాయిలను వడ్డీతో కలిపి చెల్లించాలని రైతులు కోరుతున్నారు. తిరు అరురాన్ షుగర్ మిల్లు యాజమాన్యం తమ పేరుతో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని కోరుతూ 2022 నవంబర్ నుంచి ఆందోళన చేస్తున్నారు. ఇండియా యూనియన్ ముస్లిం లీగ్ తరఫున జరిగే మహానాడులో పాల్గొనేందుకు కుంభకోణం వచ్చిన ముఖ్యమంత్రికి పాపనాశం వెప్పుక్కుడి టోల్‌గేట్ వద్ద నల్లజెండాలు చూపి తమ నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని అడ్డుకొని అరెస్ట్ చేశారు.

నల్లజెండా చూపుతున్న రైతులు

బాంబు బెదిరింపులకు పాల్పడిన మాజీ సైనికుడు...

ప్యారిస్: చెన్నై ఎగ్మూర్ పోలీసు కంట్రోల్ రూమ్‌కు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి ముఖ్యమంత్రి స్టాలిన్ ఇంట్లో బాంబు ఉన్నట్లు, కొంతసేపటిలో పేలుతుందని తెలిపి కట్ చేశాడు. పోలీసులు బాంబు స్క్వాడ్ సహాయంతో తనిఖీ చేయగా ఎలాంటి పేలుడు పదార్థం కనిపించలేదు. సైబర్ క్రైం పోలీసులు దర్యాప్తు చేపట్టి విరుదునగర్ జిల్లా శివకాశికి చెందిన మాజీ సైనికుడు బాలమురుగన్‌ను మంగళవారం అరెస్టు చేసి చెన్నై తీసుకొచ్చారు.

హుండీలో నగదు చోరీ నిందితుడు...

గిండి: చెన్నై పెరంబూరు రంగసాయి వీధిలోని వినాయకుడి ఆలయంలో జగన్నాథన్ అనే వ్యక్తి పూజలు చేస్తున్నారు. గత 19వ తేదీ పూజలు పూర్తిచేసి ఆలయానికి తాళం వేసి వెళ్లారు. మరుసటిరోజు తెల్లవారుజామున ఆలయం వద్దకు రాగా తలుపులు పగులగొట్టి హుండీలోని రూ.4 వేలు నగదు, 5 గ్రాముల వెండి, ఒక సెల్‌ఫోను చోరీ జరిగినట్లు గుర్తించి సెంబియం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో తంజావూరు తిరువైయ్యారుకు చెందిన సంతోష్‌కుమార్‌ను నిందితునిగా గుర్తించారు. మంగళవారం కోర్టులో హాజరు పరచి రిమాండుకు తరలించారు.

సంతోష్‌కుమార్

శ్రీనివాసన్ ● విఘ్నేష్ ● దినేష్ ● పాండియన్

పరారీ నిందితులు నలుగురు...

అన్నానగర్: కోర్టు ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి పరారీలో ఉన్న నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. హత్య కేసుకు సంబంధించి చెన్నై మయిలాపూర్‌కు చెందిన పాండియన్, దాడి కేసులో నిందితుడు విగ్నేష్, 2022, 2023లో మత్తు పదార్థాల తరలింపు కేసులో నిందితులైన ఎస్.ఎస్.పురం పురసైవాక్కానికి చెందిన దినేష్, పురసైవాక్కం బ్రిక్లిన్ రోడ్‌కు చెందిన శ్రీనివాసన్‌లను 27న అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచి రిమాండుకు తరలించారు.

హత్యాయత్నం కేసులో ఇద్దరు...

గిండి: చెన్నై సింగన్నచెట్టి వీధిలో నివసిస్తున్న చిన్నదురై(40)ని గతేడాది డిసెంబరు 18న గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంలో వచ్చి దుర్భాషలాడి కత్తితో దాడి చేశారు. చిన్నదురై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు పెరుంగుడికి చెందిన మణికండన్, షోళింగనల్లూరుకు చెందిన అరవింద్‌ను అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరొకరి కోసం గాలిస్తున్నారు. నిందితుల నుంచి కత్తి, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మణికండన్ ● అరవింద్

ద్విచక్ర వాహనం చోరీ చేసిన ముగ్గురు...

విల్లివాక్కం: ఈరోడ్ చూలై హౌసింగ్ యూనిట్ సమీపంలోని మల్లినగర్‌కు చెందిన పెరియసామి ఈనెల 10వ తేదీ తన ఇంటి ముందు ద్విచక్ర వాహనాన్ని నిలిపి తర్వాత వచ్చి చూడగా కనిపించలేదు. ఈరోడ్ నార్త్ పోలీసు స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సేలం మారియమ్మన్ కోయిల్ వీధికి చెందిన దినేష్‌కుమార్, అన్నదానపట్టి గాంధీ విగ్రహం మొదటి వీధికి చెందిన వేలవన్, అమ్మాపేట్టైకి చెందిన కార్తిని అరెస్ట్ చేసి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

యువకుడిపై నాలుగు కేసులు..

వేలూరు: వేలూరు సమీపంలోని పల్లికొండా కందనేరి ప్రాంతానికి చెందిన శక్తివేల్(25) కారు డ్రైవర్. మోటారుసైకిల్‌పై సాహస కృత్యాలు ప్రదర్శించి సోషల్ మీడియాలో పోస్టు చేస్తుంటారు. చెన్నై నుంచి బెంగుళూరు వెళ్లే జాతీయ రహదారిపై కందనేరి వద్ద టీవీకే జెండా పట్టుకుని, రోడ్డుపై నిప్పంటించి నోటి నుంచి పెట్రోల్‌ను నిప్పుపైన ఊదుతూ అగ్నిజ్వాలలు ఎగసిపడేలా వీడియో రికార్డుచేసి సోషల్‌మీడియాలో పోస్టు చేశాడు. ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా నడుపుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందాయి. పల్లికొండా పోలీసులు శక్తివేల్‌పై నాలుగు సెక్షన్ల కింద నాలుగు కేసులు నమోదు చేసుకుని పరారీలో ఉన్న శక్తివేల్ కోసం గాలిస్తున్నారు

సాహస కృత్యాలు ప్రదర్శిస్తున్న శక్తివేల్

నడి రోడ్డుపై కారు దగ్ధం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: చెన్నై క్రోంపేటకు చెందిన సెల్వకుమార్ కాంచీపురంలోని ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి బయలుదేరాడు. పారివాక్కం సిగ్నల్ వద్ద కారు ముందుభాగం నుంచి మంటలు చెలరేగడంతో రోడ్డు పక్కన ఆపి బయటకు దూకేయడంతో ప్రాణాపాయం తప్పింది. మంటలకు కారు పూర్తిగా దగ్ధమైంది. పూందమల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దగ్ధమైన కారు

బాంబు పేలి పోలీసుకు గాయాలు

ప్యారిస్, న్యూస్‌టుడే: బాంబు పేలి పోలీసు తీవ్రంగా గాయపడ్డాడు. చెన్నై కేకేనగర్‌లో స్వాధీనం చేసుకున్న నాటు బాంబులను కోర్టు ఆదేశాల మేరకు నిర్వీర్యం చేసే పనిని బుధవారం ఇన్‌స్పెక్టరు తంగేశ్వరన్, ఆయన బృందం సెయింట్ థామస్ మౌంట్ వద్ద ఉన్న ఆర్మీ షూటింగ్ శిక్షణా కేంద్రం వద్ద చేపట్టారు. బాంబులను తంగేశ్వరన్ పరిశీలిస్తుండగా ఒకటి అకస్మాత్తుగా భారీ శబ్దంతో పేలింది. తంగేశ్వరన్ తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం తరలించారు.

క్రిప్టోకరెన్సీ పేరిట మోసం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: క్రిప్టో కరెన్సీ పేరిట మోసానికి పాల్పడిన కోయంబత్తూరుకు చెందిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. వారి కథనం మేరకు.. నామక్కల్ జిల్లా పెరియమల్లికి చెందిన హరిప్రభు గతేడాది డిసెంబరు 4న తన టెలిగ్రామ్‌లో యూఎస్‌డీటీ గ్రూప్ పోస్టుకు స్పందించారు. క్రిప్టోకరెన్సీ అత్యవసరంగా అమ్మకానికి ఉందన్న సమాచారం నమ్మి మూడు విడతలుగా రూ.4.49 లక్షలు పంపాడు. అనంతరం క్రిప్టో కరెన్సీ ఇస్తామన్న అరుణ్ అనే వ్యక్తి స్పందించలేదు. మోసపోయానని గ్రహించిన హరిప్రభు నామక్కల్ సైబర్‌క్రైం విభాగంలో ఫిర్యాదు చేశాడు. మోసానికి పాల్పడిన కోయంబత్తూరులోని వెళ్లలూరు చెట్టిపాళైయంకి చెందిన అరుణ్‌కార్తిక్‌ను అరెస్టు చేసేందుకు వెళ్లగా అప్పటికే పరారయ్యాడు. సేలం జిల్లాలోని ఎడప్పాడిలో ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు మంగళవారం అక్కడికెళ్లి అరుణ్‌కార్తిక్‌ను అరెస్టు చేశారు. కంప్యూటర్, మొబైల్ ఫోన్, 560 గ్రాముల వెండి బార్, రూ.12వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు.

క్రైం కార్నర్

ముంగిస కరిచి బాలుడి మృతి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరువారూర్ జిల్లా అమ్మైయప్పన్ ప్రాంతానికి చెందిన ముత్తు, దేవి దంపతుల ఏడేళ్ల కుమారుడు ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాడు. వారి ఇంట్లో ఉన్న కోడి కోసం వచ్చిన ముంగిస ఇంట్లో నిద్రిస్తున్న బాలుడి చేతిని కరిచింది. చికిత్స నిమిత్తం బాలుడిని ఆస్పత్రికి తీసుకెళ్లగా ఇంజక్షన్ వేసిన వైద్యులు ఇంటికి పంపించారు. అనంతరం బాలుడికి నాలుగు రోజుల నుంచి జ్వరం రావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. మంగళవారం అర్ధరాత్రి జ్వరం ఎక్కువై మరణించాడు.

నీటిలో మునిగి పెయింటర్...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ సమీప గూడపాక్కానికి చెందిన గౌరిశంకర్(29) పెయింటర్. మురుగన్‌చేరిలోని చెరువులో స్నేహితులతో బుధవారం చేపలు పట్టేందుకు వెళ్లాడు. అదుపు తప్పి నీటిలో పడి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు.

మరదలిని గర్భవతి చేసిన బావకు 20 ఏళ్లు జైలుశిక్ష

విల్లివాక్కం, న్యూస్‌టుడే: బాలికను గర్భవతిని చేసిన కేసులో బావకు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ ఊటి మహిళా న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. సేలం జిల్లాకు చెందిన 16 ఏళ్ల బాలిక తల్లిదండ్రులను కోల్పోయింది. కొత్తగిరి వసతిగృహంలో ఉండి ప్లస్ వన్ చదివింది. ఈమె సోదరి నెయ్‌వేలి భర్త సుభాష్ 2021 మార్చిలో బాలిక ఉంటున్న వసతిగృహానికి వెళ్లి వార్డన్‌తో మాట్లాడి బాలికను ఇంటికి తీసుకుపోయి బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు గర్భం దాల్చినట్లు నిర్ధారించారు. కున్నూర్ మహిళా పోలీసులు దర్యాప్తు చేసి పోక్సో చట్టం కింద సుభాష్‌ను అరెస్ట్ చేశారు. ఈ కేసు మంగళవారం ఊటి మహిళా కోర్టులో విచారణకు వచ్చింది. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి సెందిల్‌కుమార్ నేరస్థుడు సుభాష్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. బాధిత బాలికకు ప్రభుత్వం తరఫున రూ.2 లక్షల పరిహారం అందజేయాలని నీలగిరి జిల్లా కలెక్టర్‌కు సూచించారు.

దాడి కేసులో నిందితుడికి ఏడాది...

గిండి: తిరునెల్వేలి జిల్లా తిరుంగుడి ప్రాంతంలో 2015లో పాత కక్షలతో సుందరరాజపురానికి చెందిన ఓ మహిళపై అదే ప్రాంతానికి చెందిన అరుల్‌మురుగన్ కర్రతో దాడి చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సాక్ష్యాధారాలతో నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసు వళ్ళియూర్ జుడిషియల్ కోర్టులో విచారణ జరిగింది. నేరం రుజువు కావడంతో జడ్జి మోసెస్ జెబసింగ్ నిందితుడికి ఏడాది జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

సగం కాలిన స్థితిలో మృతదేహం లభ్యం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ సణప్రట్టిలో ఆర్ఎస్ పుదూర్ సాలై సమీపంలో మంగళవారం మధ్యాహ్నం సుమారు 35 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి మృతదేహం సగం కాలిన స్థితిలో పడి ఉన్నట్లు పశుపతిపాలయం పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని శవ పంచనామా నిమిత్తం కరూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించారు.

132 కిలోల గుట్కా స్వాధీనం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ సమీప మనవాళనగర్‌లోని దుకాణాల్లో వ్యాపారులు కొందరు నిషేధిత గుట్కా విక్రయిస్తున్నారని జిల్లా ఎస్పీ వివేకానంద శుక్లాకు సమాచారం అందింది. ఆయన ఆదేశాల మేరకు డీఎస్పీ తమిళరసి నేతృత్వంలో పోలీసులు పట్టరై పెరుంబదూరులో బుధవారం తనిఖీ చేపట్టి 4 దుకాణాల నుంచి 132 కిలోల గుట్కాను స్వాధీనం చేసుకుని ఏళుమలై, వెంకటేశన్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

పుష్కరాల పనులకు శ్రీకారం

జిల్లాలో 44 ఘాట్లకు ఏర్పాట్లు

జంగారెడ్డిగూడెం (కుక్కునూరు), న్యూస్‌టుడే : గోదావరి పుష్కరాల పనులు ప్రారంభమయ్యాయి. 2027 జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకూ నిర్వహించే పుష్కరాల కోసం ఏర్పాట్లు భారీ స్థాయిలో చేపట్టబోతున్నారు. జిల్లాలో మొత్తం 44 ఘాట్ల ఏర్పాటుకు అంచనాలు రూపొందిస్తున్నారు. ఈ పనులను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని జలవనరులశాఖకు అప్పగించారు. జిల్లాలోని పనులను పోలవరం జిల్లా రంపచోడవరం జలవనరులశాఖ డివిజన్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు జిల్లాలో ప్రస్తుతం ఉన్నవాటితోపాటు కొత్తగా 16 ఘాట్లు రూ.16.41 కోట్లతో నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. పాతవాటికి మరమ్మతుల కోసం మరి కొన్ని ప్రతిపాదనలు పంపారు.

రద్దీని బట్టి ఇంకా..

పుష్కరాల సమయంలో ఏ ఘాట్లలో ఎక్కువ రద్దీ ఉంటుందో... వాటిని ఇంకా విస్తరించనున్నారు. వాటికి సమీపంలో కొత్తవాటిని నిర్మించే యోచన చేస్తున్నారు. గత పుష్కరాలలో పట్టిసీమ, పెదరావిగూడెం రేవుల్లో ఎక్కువ మంది పుణ్యస్నానాలు ఆచరించారు. 2027 పుష్కరాలకు కటుకూరులో కూడా రద్దీ పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. వీటితోపాటు పోలవరం మండలంలోని 36 ఘాట్లు ప్రధానమైనవని అధికారులు భావిస్తున్నారు. పుష్కరాలంటే రాజమహేంద్రవరానికే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తారు. అక్కడ రద్దీ ఎక్కువైనప్పుడు కొవ్వూరు, పోలవరం మండలంలోని పట్టిసీమ తదితర ఘాట్ల వైపు తరలుతారు. పోలవరం మండలంలోని ఘాట్లకు రాజమహేంద్రవరం, కొవ్వూరు సమీపంలో ఉండటంతో పుణ్యతిధులలో స్నానాలకు వచ్చే లక్షలాది భక్తులు ప్రత్యామ్నాయంగా సమీపంలోని పోలవరం ఘాట్లుకు వస్తారనే అభిప్రాయాలతో ఒక్క పోలవరం మండలంలోనే ఘాట్ల కోసం రూ. 25 కోట్లు ఖర్చు పెడుతున్నారు.

వేలేరుపాడులో మరొకటి

గత పుష్కరాల్లో వేలేరుపాడు మండలంలో నాలుగు ఘాట్లు ఉండగా, ఈ పుష్కరాల్లో సుప్రసిద్ధ పేరంటాలపల్లి మునివాటం వద్ద కొత్తవి నిర్మాణానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రుద్రంకోట, తాట్కూరుగొమ్ము, కటుకూరు, కోయిదాలో ఉన్న వాటిని అభివృద్ధి చేయబోతున్నారు. కుక్కునూరు మండలంలో పెదరావిగూడెం రేవును మరింత విస్తరించేందుకు అంచనాలు వేస్తున్నారు. కుక్కునూరు, కౌండిన్యముక్తి ఘాట్లు మరమ్మతులు చేసి, అదనపు వసతులు సమకూర్చబోతున్నారు.

కుక్కునూరులో రేవు నిర్మాణానికి కొలతలు తీసుకుంటున్న జలవనరుల శాఖ ఇంజినీరు

అంచనాలు రూపొందిస్తున్నాం : పోలవరం మండలంలో 36 ఘాట్లకు రూ.25 కోట్లు వ్యయం చేయనున్నాం. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 8 ఘాట్లకు సంబంధించి అంచనాలు రూపొందించే పనిలో ఉన్నాం.
-గోపీనాథ్, ఎస్ఈ, జలవనరులశాఖ, ధవళేశ్వరం

ఉగాది రోజున సామూహిక గృహ ప్రవేశాలు: కలెక్టర్

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉగాది నాటికి జిల్లాలో 15,521 గృహ నిర్మాణాలు పూర్తి చేసి.. సామూహిక ప్రవేశాలు చేయించాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి పేదల గృహ నిర్మాణ లక్ష్యాలపై అధికారులు, సిబ్బందితో బుధవారం దూర దృశ్య సమావేశం నిర్వహించారు. లక్ష్య సాధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా గృహ నిర్మాణ శాఖాధికారి జి.సత్యనారాయణ, జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.24 కోట్లు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో హుండీల ఆదాయం అధిక మొత్తంలో లభించింది. దేవస్థానం కల్యాణ మండపంలో అత్యంత భద్రతా ఏర్పాట్ల నడుమ ఆలయ అధికారులు బుధవారం హుండీలను తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. గడిచిన 20 రోజులకు రూ.2,24,23,765 , బంగారం 174గ్రాములు, వెండి 3.594 కిలోలు లభించినట్లు ఆలయ ఈవో వై.భద్రాజీ తెలిపారు. చెల్లని పాత కరెన్సీ నోట్లుతో పాటు, పలు దేశాల కరెన్సీ కూడా సమకూరినట్లు ఆయన పేర్కొన్నారు.

లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

పాపికొండలు అభయారణ్యంలోకి పులి?

గుమ్మలూరు సమీపంలో పాదముద్రలు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: అభయారణ్యాన్ని వీడి వారం రోజులకు పైగా కొయ్యలగూడెం, బుట్టాయగూడెం మండలాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన పెద్ద పులి పోలవరం మండలం పాపికొండల సమీపంలోకి చేరినట్లు తెలుస్తోంది. మంగళవారం సాయంత్రం వరకు బుట్టాయగూడెం మండలం లంకపల్లి సమీపంలో ఉన్నట్లు పాదముద్రలు గుర్తించిన అటవీశాఖ అధికారులు బుధవారం దాని గమనాన్ని పరిశీలిస్తూ వెళ్లారు. లంకపల్లి నుంచి పోలవరం మండలం రామసింగవరం దాటి రెండు కిలో మీటర్ల దూరంలో బాటదిగి పూరెళ్లగండి వరకు వెళ్లినట్లు తెలుస్తుంది. సమీపంలోని గుమ్మలూరు దగ్గర పులి పాదముద్రలను గుర్తించినట్లు చెబుతున్నారు. పాపి కొండలు ఇంకా ఐదు కి.మీ దూరంలో పులి సంచారానికి సంబంధించి ఆనవాళ్లు ఉన్నందున మరో ఐదు కి.మీ వెళితే నేషనల్ పార్కు పరిధిలోకి చేరినట్లేనని భావిస్తున్నారు. సబ్ డీఎఫ్‌వో వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రస్తుతానికి పాపికొండల అభయారణ్యం వరకు వెళ్లినట్లు తెలుస్తుందన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

న్యూస్‌టుడే, అంతర్వేది, మామిడికుదురు : అంతర్వేది లక్ష్మీనరసింహుడి దివ్య కల్యాణోత్సవం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఓం నమో నారసింహాయ నమః నామం ప్రతిధ్వనించింది. స్వర్ణాభరణాలతో వెలుగొందుతున్న కల్యాణమూర్తులను వీక్షించగానే అంతా భక్తిపారవశ్యంతో ప్రణామాలు చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులను పంచముఖ ఆంజనేయస్వామి వాహనంపై, రాత్రి కంచుగరుడ వాహనంపై అధిరోహింపజేసి మంగళ వాయిద్యాలతో మాడ వీధుల్లో ఊరేగించారు. వివిధ జిల్లాల నుంచి లక్షలాదిగా తరలివచ్చి కల్యాణోత్సవాన్ని వీక్షించిన భక్తులు సముద్ర స్నానాలకు భారీగా తరలివెళ్లారు.

కంచుగరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

ఉగ్గబట్టుకుంటేనే.. ఆత్మగౌరవం నిలిచేది!

అక్కరకు రాని సామూహిక మరుగుదొడ్లు

మండవల్లి, కైకలూరు, ముదినేపల్లి, కలిదిండి, ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్ కల సాకారానికి, అతివల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కోచోట రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన మరుగుదొడ్లు తాళాలతోనే దర్శనమిస్తున్నాయి. నూరు శాతం సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామాలుగా ప్రకటించిన పల్లెల్లో సైతం నేడు రోడ్లు, కాలువ గట్లపై బహిరంగ మల, మూత్ర విసర్జన పరిపాటిగా మారింది.

నిర్వహణే అసలు సమస్య

సామూహిక మరుగు దొడ్లు నిర్వహణే అసలు సమస్యగా మారింది. శుభ్రపరచక పోవడం, చిన్నపాటి మరమ్మతులను నెలల తరబడి చేయక పోవడంతో వాడేందుకు వీలు లేకుండా పోతున్నాయి. శౌచాలయాలకు తాళాలు వేసి ఉండటంతో మహిళలు ఉగ్గబట్టుకోవాల్సి వస్తోంది. మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాలు ముందుకు సాగక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

ముదినేపల్లి: వైవాకలో తాళాలు వేసి ఉన్న సామూహిక మరుగుదొడ్లు

- మండవల్లి ఎస్సీ బాలికల వసతి గృహాల్లో నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు అక్కడ చిన్నారులు ఉపయోగించుకుంటున్నారు. కానీ సమీప నిర్వాసితులు వెళ్లేందుకు వీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- ముదినేపల్లి వైవాక, వాడవల్లి, శ్రీహరిపురం నిర్మాణాలు పూర్తి చేసినా తాళాలు వేసి దర్శనమిస్తున్నాయి. పెయ్యేరులో చెత్త సంపద కేంద్రం సమీపంలోని మరుగుదొడ్డి అసంపూర్తిగా ఉంది.
- కలిదిండి గ్రామ సచివాలయంలో మరుగుదొడ్డి పిచ్చి మొక్కలతో అధ్వానంగా మారింది. కనీసం సచివాలయంలోని సిబ్బంది వినియోగించుకునే వీలు లేకుండా పోయింది.
- నూజివీడు నియోజకవర్గంలో అన్ని గ్రామ సచివాలయాల వద్ద సామూహిక మరుగుదొడ్లు నిర్మించారు. ఇవి గ్రామస్థుల కోసమే ఏర్పాటు చేసినట్లు వారికి తెలియకపోవడం గమనార్హం.

అపరిశుభ్రం చేస్తున్నారు..

తాళాలు వేయకపోతే బయట నుంచి వచ్చిన వారు ఇష్టానుసారంగా వాడుతూ అపరిశుభ్రం చేస్తున్నారు. ఎవరికైనా అవసరమైతే అక్కడే ఉన్న సిబ్బందిని అడిగి వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నారు. వసతి గృహాల్లో నిర్మించిన మరుగుదొడ్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయి.
- జి.త్రినాథ్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ

జిల్లాలో ఇలా	మంజూరు	పూర్తయినవి	నిర్మాణంలో ఉన్నవి	ప్రారంభం కానివి
సచివాలయం	335	234	101	0
అంగన్‌వాడీ	57	33	17	07
పాఠశాలలు	17	0	06	11
వసతి గృహాలు	51	45	0	06

ఇసుక దందా.. మారని పంథా!

చాట్రాయి, న్యూస్‌టుడే: ప్రభుత్వం తీసుకు వచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని ఆసరాగా తీసుకుని కొందరు అక్రమార్కులు దోపిడీకి తెగబడుతున్నారు. తెలంగాణలో ఇసుకకు డిమాండ్ ఉండటంతో అక్కడికి అక్రమ మార్గాన తరలిస్తున్నారు. చాట్రాయి మండలానికి సరిహద్దులో ఉన్న వేంసూరు మండలానికి ఇసుక యథేచ్ఛగా తరలిపోతోంది. సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఉన్నా అవేవీ అక్రమ రవాణాను అడ్డుకోలేక పోతున్నాయి. ద్వారకా తిరుమల, చాట్రాయి, చనుబండ మీదుగా ఈ వాహనాలు వెళ్తున్నాయి. ఇవి వచ్చే సమయంలో చాట్రాయిలో ఒకరిద్దరు కానిస్టేబుళ్లు మాత్రమే ఉంటారని, వారికి తెలిసే అక్రమ రవాణా జరుగుతోందన్న ఆరోపణలున్నాయి. 30 టన్నుల లారీల్లో ఇసుక అక్రమంగా తరలించేస్తున్నారు.

వేంసూరు స్టేషన్‌లో ఇసుక లారీలు

పోలీసుల తీరుపై అనుమానాలు : అనుమతి లేకున్నా స్టేషన్ మీదుగా వస్తున్నా అడ్డుకోని పోలీసుల తీరు విమర్శలకు తావిస్తోంది. ఇటీవల చాట్రాయిలో రెండు లారీలను కొందరు సిబ్బంది తనిఖీ చేసి వదిలేసినట్లు తెలిసింది. లారీ డ్రైవర్లు అక్రమ రవాణా చేసే 'వ్యక్తి' పేరు చెప్పి మరీ వెళ్తున్నట్లు సమాచారం. కృష్ణారావుపాలెం వద్ద తనిఖీ కేంద్రమున్నా రెవెన్యూ సిబ్బంది ఉండక రవాణాకు సులువైన మార్గంగా రాష్ట్రీయ రహదారి మారింది. ఎస్సై డి.రామకృష్ణను వివరణ కోరగా.. అనుమతి లేకుండా వస్తే నిలిపివేస్తామని, సిబ్బంది పాత్రపై నిఘా కెమెరాలు చూస్తామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హెచ్చరిస్తామన్నారు.

ఇంటి నుంచే.. ఫిర్యాదు చేయొచ్చు..

ఆన్‌లైన్‌లోనూ పీజీఆర్ఎస్ అర్జీలు

నూజివీడు, న్యూస్‌టుడే: సమస్యలపై ఫిర్యాదులు అందజేసేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు ప్రజలు బారులు తీరుతున్నారు. వ్యయప్రయాసలకు ఓర్చి జిల్లా, డివిజన్ కేంద్రాలకు వెళ్తున్నారు. ఆ అవసరం లేకుండా ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో, టోల్ ఫ్రీ నంబరు ద్వారా ఫిర్యాదులు అందజేసే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పిస్తోంది. కొందరు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలకు పరిష్కారం పొందుతున్నారు. మరికొందరు నేరుగా అధికారుల్ని కలిసి ఫిర్యాదు చేస్తేనే న్యాయం జరుగుతుందన్న అపోహలో ఉన్నారు.

దరఖాస్తు ఇలా..

తొలుత https:///pgrs.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు అందజేసి తిరుగు రసీదు పొందవచ్చు. పీజీఆర్ఎస్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి హోంను క్లిక్ చేసి తర్వాత లాగిన్ క్లిక్ చేయాలి. సిటిజన్‌ను ఎంపిక చేసుకోవాలి. ఆధార్ నంబరు నమోదు చేయగానే ఓటీపీ వస్తుంది. దాని ద్వారా లాగిన్ అవ్వాలి. ఫిర్యాదు వ్యక్తిగతమా లేక సమాజానికి సంబంధించిందో తెలియజేయాలి. ఫిర్యాదు చేయగానే సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారికి చేరుతుంది. గొడవలు, నేరాలకు సంబంధించినదైతే పోలీస్ స్టేషన్‌కు వెళ్తుంది. విచారణ చేసి నిర్దేశిత గడువులోపు సమస్యను పరిష్కరిస్తారు.

టోల్ ఫ్రీ నంబరు ద్వారా..

చరవాణితో 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే వారు ఫిర్యాదు స్వీకరిస్తారు. తర్వాత తగిన చర్యలు తీసుకుంటారు. టోల్ ఫ్రీ నంబరు ద్వారా కూడా సమస్యల్ని తెలియజేయవచ్చని ఏలూరు జిల్లా అధికారులు ప్రచారం చేస్తున్నారు.

కొత్తవి నిలవవు.. పాతవి నడవవు!

పలు రైళ్ల నిలుపుదలకు ఏళ్లుగా విజ్ఞప్తి

భీమడోలు, న్యూస్‌టుడే: సుదూర ప్రాంతాల నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమలకు రావాలన్నా.. స్వస్థలాలకు వెళ్లాలన్నా.. భీమడోలు రైల్వేస్టేషనే ఏకైక మార్గం. భీమడోలు, ద్వారకాతిరుమల, దెందులూరు, కామవరపుకోట మండలాల్లోని సుమారు 30కి పైగా గ్రామాలకు ఇదే ఆధారం. రోజూ వందలాది మంది రాకపోకలు సాగిస్తారు.

ప్రాధాన్యమున్నా.. కోల్‌కతా, చెన్నై రైలు మార్గంలో.. భీమడోలు రైల్వేస్టేషన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రతినెలా సుమారు రూ.15 లక్షలకు పైగా ఆదాయం వస్తోంది. ప్రాధాన్యమున్న రైల్వేస్టేషన్‌లో అతి తక్కువ రైళ్లు మాత్రమే ఆపుతున్నారు. ఫలితంగా చిన వేంకన్న దర్శనానికొచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్నవరం తరహాలో ద్వారకాతిరుమల స్టేషన్‌లోనూ ప్రధాన రైళ్లు ఆపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

నెలాఖరు వరకు రద్దు..

ఈ స్టేషన్‌లో మరో రెండు, మూడు ప్రధాన ఎక్స్‌ప్రెస్‌లను నిలుపుదల చేయాలని ఏళ్లుగా ప్రయాణికులు, ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నా. ఆ శాఖ ఉన్నతాధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఇక్కడ నిలుపుదల చేసే సింహాద్రి ఎక్స్‌ప్రెస్, కాకినాడ టౌన్- విజయవాడ ఫాస్టు ప్యాసింజర్, రాజమహేంద్రవరం- విజయవాడ మెమో రైళ్లను సాంకేతిక కారణాలతో నెలాఖరు వరకు రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ మేరకు స్టేషన్‌లో నోటీసు బోర్డు ఏర్పాటు చేశారు.


భీమడోలు రైల్వేస్టేషన్ నుంచి బయటకొస్తున్న ప్రయాణికులు

పెద్దింట్లమ్మ ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేరు ప్రజల ఆరాధ్య దైవం పెద్దింట్లమ్మ దేవస్థానం అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తెదేపా కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు. రాష్ట్ర వడ్డి సాధికారిక కన్వీనర్ బలే ఏసురాజు అధ్యక్షతన బుధవారం అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. ఛైర్మన్‌గా జల్లూరి వెంకన్నబాబును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, కూటమి నాయకుల సమక్షంలో ఈవో కె. శ్రీనివాస్ నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. గతం కంటే మిన్నగా అమ్మవారి జాతర నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ జాతరలో పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటికే అమ్మవారి దేవస్థాన ప్రాంతంలో రూ. 2 కోట్ల పైబడి పనులు నిర్వహించామన్నారు. అనంతరం కార్యవర్గ సభ్యులను సత్కరించి అభినందనలు తెలిపారు.

సభ్యులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే కామినేని, ఎమ్మెల్సీ జయమంగళ

మెరిసేదెంతో తెలుసుకో!

బంగారం కొనుగోలు వేళ జాగ్రత్తలు అవసరం

ఈనాడు డిజిటల్, భీమవరం, చింతలపూడి, నరసాపురం, తణుకు, న్యూస్‌టుడే: బంగారం, బంగారు ఆభరణాల విక్రయాల్లో మోసాలను అరికట్టేందుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్(బీఐఎస్) చర్యలు చేపట్టినా కొందరు అడ్డదారులు తొక్కుతూనే ఉన్నారు. బంగారం ధర పెరగడం, కొనుగోళ్లు తగ్గిన నేపథ్యంలో కొందరు వ్యాపారులు నాణ్యతలోనే కాదు తూకాల్లోనూ మోసాలకు దిగుతున్నారు.

గతేడాది భీమవరం, తణుకు, నరసాపురం, ఇతర ప్రాంతాల్లో పలు దుకాణాలను తనిఖీలు నిర్వహించగా హెచ్‌యూఐడీ అమలు చేయకపోవడంతో అపరాధ రుసుము విధించారు.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 800 దుకాణాలు ఉన్నాయి. వాటిలో సాధారణ రోజుల్లో రూ.15 కోట్ల వరకు క్రయ, విక్రయాలు జరిగితే సీజన్లో రెండింతలు ఉంటుంది. గతంలో తణుకు పట్టణంలో బంగారు దుకాణాల్లో తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించగా 25 మంది మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నరసాపురంలో పట్టణంలో ఓ మహిళ బంగారు ఆభరణాలు కొనుగోలు చేశారు. రెండు నెలల తర్వాత తనఖా పెట్టేందుకు వెళ్లగా నిర్ణీత బరువు కంటే తక్కువగా ఉంది. వ్యాపారి వద్దకెళ్లినా మోసం లేదంటూ వాటిపైన ఉన్న గుర్తులను చూపించారు. ఇలాంటివి నిత్యం ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి.

ఇవి తప్పనిసరి

నగల దుకాణాల్లో విక్రయించే గోల్డ్ జ్యూయలరీపై ఆరు డిజిట్ల హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్(హెచ్‌యూఐడీ) నంబరుతో పాటు బీఐఎస్, బంగారం స్వచ్ఛత(కేడీఎం) ఉండాలి. విక్రయదారులు విధిగా వీటిని ముద్రించాలి. ఇవి ప్రతి నగపై వేర్వేరుగా ఉంటాయి. నగలకు సంబంధించి బంగారం స్వచ్ఛత, హాల్‌మార్కింగ్‌పై ఖాతాదారులు ఏవైనా ఫిర్యాదులు లేవనెత్తితే పరిష్కరించేందుకు ఈ కోడ్ ఉపయోగపడుతుంది. నగలు ఎక్కడ తయారు చేశారు, హాల్‌మార్క్ ఎక్కడ వేశారు, స్వచ్ఛత వంటి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

✪ కొనుగోలు సమయంలో స్వచ్ఛతా ప్రమాణాల గురించి ఆరా తీయాలి అని తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు అన్నారు.

అవగాహన లేక: వినియోగదారుల రక్షణకు బీఐఎస్ కేర్ యాప్, వెబ్‌సైటు అందుబాటులో ఉన్నాయి. వాటిపై అవగాహన లేకపోవడంతో ఎవరూ ఉపయోగించడం లేదు.

ఉజ్వలంగా ఎదిగేలా.. ఉన్నతి సాధించేలా!

పీఎంశ్రీ పాఠశాలల్లో వృత్తివిద్యపై ప్రత్యేక శిక్షణ

ఉంగుటూరు, కొయ్యలగూడెం గ్రామీణ- న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణనిచ్చి.. పాఠశాల స్థాయిలోనే భవితకు బాటలు పడేలా కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ(ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికే పలు పాఠశాలలను ఎంపిక చేసి.. అధునాతన ప్రయోగశాలలతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించింది. ఆయా బడుల్లో వృత్తి విద్యా కోర్సులు బోధిస్తోంది. పిల్లలు స్వయం ఉపాధి పొందేలా వివిధాంశాల్లో శిక్షణనిస్తోంది.

బొమ్మిడి పాఠశాలలో ఆటోమోటివ్ శిక్షణ తరగతులు

బాలబాలికలకు వేర్వేరుగా.. పీఎంశ్రీ పాఠశాలల్లో 9, 10 తరగతుల విద్యార్థులకు స్థాయి-1, 2, ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్థాయి-3, 4లో శిక్షణనిస్తున్నారు. పిల్లలకు నచ్చిన కోర్సుల్లో వృత్తి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాలికలు ఎక్కువ మంది ఉన్న బడుల్లో 9, 10 తరగతుల వారికి కుట్టు, బాలురు అధికంగా ఉన్నచోట బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వ్యవసాయ వృత్తి విద్య, ఆటోమోటివ్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు.

మొత్తం 11 అంశాల్లో.. అపెరల్(కుట్టు), బ్యూటీ అండ్ వెల్‌నెస్, రిటైల్ మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్, హెల్త్ కేర్, రిటైల్ తదితర మొత్తం 11 అంశాల్లో ప్రత్యేక శిక్షకులను నియమించి శిక్షణనిస్తున్నారు. అవసరమైన ల్యాబ్‌ల ఏర్పాటుతో పాటు నిధులూ కేటాయించారు. 'పది, ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు శిక్షణలో నేర్చుకున్న అంశాలపై పరీక్ష నిర్వహించి ధ్రువపత్రం అందజేస్తాం' అని సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్ కుమార్ తెలిపారు.

జిల్లాలో ఉన్నత పాఠశాలలు	103
పీఎంశ్రీ బడులు	35
తొమ్మిదో తరగతి పిల్లలు	3,500
పది విద్యార్థులు	3,277
శిక్షకుల సంఖ్య	95

పీఏసీఎస్ త్రిసభ్య కమిటీల పదవీకాలం పొడిగింపు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల త్రిసభ్య కమిటీల పదవీ కాలాన్ని మరో ఆర్నెళ్లు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నెల 30తో వీటి గడువు ముగియనుండటంతో 31 నుంచి జులై 30 వరకు ఆరు నెలల పాటు గడువు పెంచింది. జిల్లాలో 135 సంఘాలకు పదవీ కాలం పొడిగించగా, 16 సంఘాలకు అధికారులనే పర్సన్ ఇన్‌ఛార్జులుగా కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. నూజివీడు, దిగవల్లి పీఏసీఎస్‌ల ఉన్న పర్సన్ ఇన్‌ఛార్జులు దీర్ఘకాలిక సెలవులో ఉండటంతో వేరేవారిని నియమించారు. మరో అయిదు సంఘాలకు వివిధ కారణాల వల్ల అధ్యక్షులను మార్చి సభ్యులలోని మరొకరిని ఛైర్‌పర్సన్‌గా ఎంపిక చేశారు. ముదినేపల్లి మండలం గోకినంపాడు సొసైటీ అధ్యక్షుడిగా నియమితులైన నాయుడు సీతారామయ్య మృతి చెందడంతో సభ్యుడు వెనిగళ్ల సురేశ్‌ను అధ్యక్షుడిగా నియమించారు.

సత్తా ఉన్నా.. సానబట్టేదెవరు!

➠ జూనియర్ కళాశాలలకు పీడీలు కరవు ➠ క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు

పాలకొల్లు, న్యూస్‌టుడే

పాలకొల్లుకు చెందిన డిగ్రీ విద్యార్థి దిల్లీలో గణతంత్ర దినోత్సవం కవాతులో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. అక్కడికి వెళ్లాక అక్కడ దక్షిణ భారతదేశం నుంచి వచ్చిన ఆరుగురిలో క్రీడల్లో రాణించిన ఇద్దరికి మాత్రమే కవాతులో పాల్గొనే అవకాశం ఇవ్వడంతో పాలకొల్లు విద్యార్థికి నిరాశ ఎదురైంది. ఉన్నత పాఠశాల స్థాయిలో క్రీడల్లో రాణించినా.. తర్వాత ఇంటర్మీడియట్ దశలో కళాశాలలో పీడీ లేకపోవడం క్రీడల్లో వెనుకబడటానికి కారణమని ఆ విద్యార్థి వాపోయారు.

❁✦ పాలకొల్లు ఏఎస్ఎన్ఎం కళాశాల క్రీడా మైదానం ఇది. విశాలమైన ప్రాంగణం ఉన్నా నిర్వహణ లేక క్రీడా సాధనకు అవకాశం లేక ఇలా వెలవెలబోతోంది. ఈ కళాశాలలో పీడీ కొలువు ఖాళీగా ఉండటంతో విద్యార్థులకు క్రీడా శిక్షణ ఊసే లేకుండా పోయింది.

చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పాలకులు, అధికారులు చెబుతున్నా జూనియర్ కళాశాలల స్థాయిలో ఇది అమలు కావడం లేదు. పదో తరగతి వరకు జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థులు ఇంటర్‌కు వచ్చేసరికి వారి ప్రతిభకు మెరుగులు దిద్ది సానబెట్టేవారు ఉండటం లేదు. క్రీడల్లో రాణించాలన్నా.. జాతీయ. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకోవాలన్నా యువతకు ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకం. క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం 2 శాతం రిజర్వేషన్ కల్పించాక క్రీడల ప్రాముఖ్యం మరింత పెరిగిన నేపథ్యంలో జూనియర్ కళాశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది.

ఉన్నది ఇద్దరే

పశ్చిమలో మొత్తం 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలుండగా తణుకు, తాడేపల్లిగూడెంలో మాత్రమే పీడీలు అందుబాటులో ఉన్నారు. మిగిలిన 14 కళాశాలల్లో పీడీ కొలువులు ఏళ్ల తరబడి ఖాళీగానే ఉన్నాయి. క్రీడలకు సంబంధించి వారానికి ఒక్క తరగతి కూడా ఉండటం లేదు. దీంతో విద్యార్థులకు ఖాళీ సమయం లభిస్తే చరవాణులకే పరిమితమవుతున్నారు.

జూనియర్ కళాశాలల్లో సబ్జెక్టు అధ్యాపకులను ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేస్తున్నారు. పీడీలను కూడా ఇదే తరహాలో నియమిస్తే విద్యార్థులకు మేలు జరుగుతుందని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో.. ➡ ప్రభుత్వ కళాశాలలు 34 ➡ ఎయిడెడ్ 04 ➡ విద్యార్థులు 5 వేలు (సుమారు)

సంతృప్తి ముప్పావు.. అసంతృప్తి పావు!

శ్రీవారి క్షేత్రంలో సేవల తీరుపై భక్తుల మనోగతం

జంగారెడ్డిగూడెం(ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయంలో ద్వారకాతిరుమల దేవస్థానం గతం కంటే కొంత మెరుగుపడింది. రాష్ట్రంలో ఏడు ప్రధాన దేవాలయాల్లో దర్శనం సంతృప్తికరంగా ఉందా.. తాగునీటి సదుపాయం బాగుందా.. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా.. ఆలయాల్లో పారిశుద్ధ్యం ఎలా ఉంది అని ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం భక్తుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టింది. శ్రీవారి ఆలయంలో ఆ సేవలన్నింటిపై సరాసరి సంతృప్తి శాతం గత నెల కంటే మెరుగుపడింది. చిన వేంకన్న ఆలయం తర్వాత శ్రీకాళహస్తి, అన్నవరం, కాణిపాకం, సింహాచలం, విజయవాడ, శ్రీశైలం ఆలయాలు నిలిచాయి.

భక్తుల అభిప్రాయాలు శాతాల్లో...

విభాగం	సంతృప్తి	అసంతృప్తి	స్థానం
అన్ని సేవలపై సరాసరి	75.6	24.4	1
దర్శనం సంతృప్తికరంగా జరిగిందా	67.7	32.3	3
తాగునీటి సదుపాయం	73.5	26.5	2
ప్రసాదం తాజాగా, రుచిగా	83.4	16.6	2
పారిశుద్ధ్యం	71.2	28.8	1

నేటి నుంచి శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురం సుందరగిరిపై శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలను తిలకించేందుకు వచ్చే భక్తుల కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులు ఎటువంటి తోపులాటలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో స్వామిని దర్శించుకునేలా తాత్కాలిక క్యూలు ఏర్పాటు చేశారు. ఆలయం చుట్టూ గుడ్డ పందిరి, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. శ్రీవారి అన్నదాన భవనం ముందు టెంట్లు ఏర్పాటు చేశారు. భక్తులు పాల పొంగళ్లు వండేందుకు ఆయా ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. ఇప్పటికే ఆలయం, ఆలయ ప్రాకారాలు, కొండపైకి వెళ్లే మార్గం విద్యుద్దీపాలతో కాంతులు వెదజల్లుతున్నాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో భద్రాజీ తెలిపారు. గురువారం ఉదయం స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లికుమార్తెలను చేయడంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీస్‌లో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి... వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు... తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు.

80080 12494

రైతుల ఇంట.. కొలువుల పంట!

గ్రూప్-2లో యువతకు ఉద్యోగాలు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఆ రైతుల ఇంట ఉద్యోగ కుసుమాలు విరబూశాయి. తాజాగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో ప్రతిభ చూపారు. ఒకరు డిప్యూటీ తహసీల్దారు, మరొకరు ఏఎస్‌వోగా కొలువులు సాధించారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరికి ఉద్యోగులు రావడంతో.. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ కావాలన్న లక్ష్యంతో..

ఆలపాటి పద్మ శ్రీవల్లికి చిన్ననాటి నుంచి కలెక్టర్ కావాలన్నదే లక్ష్యం. తండ్రి సోమేశ్వరరావు వ్యవసాయం చేస్తారు. తల్లి వెంకటలక్ష్మి గృహిణి. శ్రీవల్లి చిన్ననాటి నుంచి చదువులో ముందుండేవారు. ఇంజినీరింగ్ పూర్తి చేసి టీసీఎల్‌లో కొలువు పొందారు. హైదరాబాద్‌లో ఏడాది పాటు పని చేశారు. తన లక్ష్యానికి సాఫ్ట్‌వేర్ కొలువు అడ్డంకిగా ఉందన్న కారణంతో దాన్ని వదిలేశారు. 2023లో గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడగా.. ఇంటి వద్ద నుంచే సన్నద్ధమయ్యారు. పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా చదివి విజయం సాధించారు. రాష్ట్ర సచివాలయంలోని సాధారణ పరిపాలన విభాగం(జీఏడీ)లో ఏఎస్‌వో(అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్)గా కొలువు సాధించారు. ఈ విజయాన్ని కలెక్టర్ కావాలన్న లక్ష్యానికి వారధిగా నిర్మించుకుంటానని శ్రీవల్లి చెబుతున్నారు.

కల సాకారం

గజ్జరపు శ్రీనివాస్, నాగమణి దంపతులు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరి కుమార్తె శ్వేత చిన్ననాటి నుంచి చదువులో ముందుండేవారు. ఉన్నత స్థాయి ప్రభుత్వ కొలువు సాధించాలన్నది ఆమె కల. 2021లో వ్యవసాయ డిగ్రీ పట్టా పొందారు. అప్పట్లో ఉద్యోగావకాశాలు వచ్చినా.. అటువైపు దృష్టి సారించలేదు. గ్రూప్-1, 2 పరీక్షలకు ఇంటి వద్దే సన్నద్ధమయ్యారు. చివరకు గ్రూప్-2లో సత్తా చాటి డిప్యూటీ తహసీల్దారు కొలువు సాధించారు. ఈమె స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 9.3 జీపీఏతో పదో తరగతి పూర్తి చేశారు.

ఉపాధ్యాయుడిగా పని చేస్తూ..

చాట్రాయి, న్యూస్‌టుడే: చాట్రాయి మండలం పోతనపల్లి ఎల్‌టీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వడిత్యా రవీంద్ర గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం మారేమండకు చెందిన రవీంద్ర తాజా డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా ఎంపికై పోతనపల్లిలో పని చేస్తున్నారు, తల్లిదండ్రులైన లక్ష్మినారాయణ, లక్ష్మి వ్యవసాయ పనులు చేస్తారు. భార్య కల్యాణి గృహిణిగా ఉన్నారు. గ్రూప్-2కు ఎంపికైనా తాను ఉపాధ్యాయ వృత్తిలోనే కొనసాగాలనే నిర్ణయంతో ఉన్నానని, తనకు ఈ వృత్తి ద్వారా మన్ననతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చేలా తీర్చిదిద్దే అవకాశంగా ఉంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner ఈనాడు.నెట్
TV Partner ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
ఈ FM Mee FM
Organised by ఈనాడు ఛాంపియన్స్ క్లబ్

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్	**మ్యాచ్-1:** సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్	**మ్యాచ్-2:** రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

ట్రిపుల్ ఐటీకి చెద ముప్పు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ట్రిపుల్ ఐటీ భవనాలకు చెద ముప్పు వచ్చి పడింది. వసతి గృహాలతో పాటు తరగతి గదులు, క్యాంపస్‌లోని పలు భవనాలు, కార్యాలయ పరిసరాల్లో చెద విస్తరిస్తోంది. రూ.లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కిటికీలు, తలుపులు, కలప ఫర్నిచర్ చెద దాడితో వేగంగా దెబ్బతింటున్నాయి. అధికారులు క్రిమి సంహారక మందులు వినియోగిస్తున్నప్పటికీ సమస్య పూర్తిగా అదుపులోకి రావడం లేదు. పరిపాలన భవనంతో పాటు క్యాంపస్‌లో ఉద్యోగులు ఉండే భవనాలు, తరగతి గదులు ఇలా చెప్పుకుంటూ పోతే ట్రిపుల్ ఐటీని చెద పురుగులు నాలుగు వైపులా ముట్టడిస్తున్నాయి. తలుపులకు అడ్డుగా సింథటిక్ షీట్‌లను పెట్టుకుని కాలం నెట్టుకొస్తున్నారు. చెద పురుగుల నివారణకు అధికారులు విచ్చలవిడిగా పురుగు మందులు వినియోగించకుండా వ్యవసాయ, ఉద్యాన శాస్త్రవేత్తల సలహాలను సూచనలు తీసుకుని కీటక నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఎప్పటికప్పుడే చర్యలు తీసుకుంటున్నాం.. ఈ ప్రాంతంలో చెద పురుగులు బెడద అధికంగా ఉంది. ఎప్పటికప్పుడు క్రిమి సంహారక మందులు పిచికారీ చేయిస్తున్నాం. అయినప్పటికీ అదుపులోకి రావడం లేదు. నిపుణులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. **- లక్ష్మణరావు, ఏవో, ట్రిపుల్ ఐటీ**

పంట చేలు పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

వీరవాసరం, న్యూస్‌టుడే: వాతావరణ పరిస్థితులు, భూమిలో సల్ఫైడ్ గ్యాస్ కారణంగా వరి పైరులో జింకు లోపం, పైరు రంగు మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వీరవాసరంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఈ పరిస్థితి గమనించిన వ్యవసాయ శాఖ అధికారులు ఉండి కృషి విజ్ఞాన కేంద్రం అధికారులకు సమాచారం ఇవ్వడంతో శాస్త్రవేత్తల బృందం బుధవారం గ్రామంలో పర్యటించింది. జింక్ లోపం నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున ఎకరానికి 400 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను 200 లీటర్లలో నీటిలో కలిపి నేరుగా పిచికారీ చేయాలన్నారు. అలాగే సల్ఫైడ్ గ్యాస్‌ను పోగొట్టేందుకు పంట చేలల్లో నీటిని తొలగించి కొత్త నీరు పారించి గంధకం లేకుండా యూరియా, పొటాష్ వంటి సూటి ఎరువులను నేరుగా వేయాలని కేవీకే అధిపతి మల్లికార్జునరావు సూచించారు. శాస్త్రవేత్తలు వినయలక్ష్మి, బిందు ప్రవీణ, ఏవో బీస్సీబాబు, సొసైటీ అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సేవకు మారుపేరు పోలీసులు: ఎస్పీ

పెదవేగి, పెదపాడు, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, ప్రజా సేవ, నిజాయతీకి పోలీసు శాఖ మారుపేరని ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ అన్నారు. పెదవేగి జిల్లా పోలీసు శిక్షణ కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఇక్కడి శిక్షణ పొందుతున్న చిత్తూరు జిల్లా కానిస్టేబుళ్లకు వివిధాంశాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. పోలీసులుగా రాణించాలంటే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. నేరాల నివారణకు పెద్దపీట వేస్తూ ప్రజల్లో నమ్మకం పెంచాలన్నారు. సీనియర్ల సూచనలు పాటిస్తూ.. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. అంతకుముందు కళాశాలలోని వంటశాల, విశ్రాంత గదులు, శిక్షణ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆయన వెంట కళాశాల ప్రధానాచార్యుడు, ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, డీఎస్పీ ప్రసాద్, సీఐలు రామారావు, రఘు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

గెలిచారు.. మెరిశారు...!

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా ప్రాంతీయస్థాయి పోటీలను జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఇండియన్ స్కూల్ ఆవరణలో బుధవారం నిర్వహించారు. మాతృభాష ప్రాముఖ్యత- పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై (వ్యాసరచన), నీటి సంరక్షణ, నిర్వహణ-ప్రతీ నీటి బొట్టు విలువైంది అనే అంశంపై (చిత్రలేఖనం), ఆరోగ్యమే మహాభాగ్యం-మానసిక, శారీరక ఆరోగ్యానికి పాటించాల్సిన ఆహారపు అలవాట్లు, జీవనశైలిపై (ఉపన్యాసం), కరెంట్‌అఫైర్స్‌పై (క్విజ్) పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎస్.రామకృష్ణమూర్తి, ఎల్.రఘురాం, బీఆర్‌కే విశాలాక్షిలు వ్యవహరించారు. ఇండియన్ స్కూల్ ప్రిన్సిపల్ గడ్డమణగు సోమరాజుతోపాటు న్యాయనిర్ణేతలు విజేతలకు బహుమతులు అందించారు.

విజేతలు వీరే..

వ్యాసరచనలో.. ఎస్‌కే. సానియా (ప్రథమ), ఎం.శర్వాణి (ద్వితీయ), ఎల్.జోషిత (తృతీయ), చిత్రలేఖనంలో కె.శరణ్య(ప్రథమ), ఎ.కీర్తన (ద్వితీయ), బి.సౌదన్య (తృతీయ).. కింది వరుసలో.. (ఎడమ నుంచి కుడికి) ఉపన్యాసంలో సీహెచ్ లాస్యశ్రీ (ప్రథమ), జె.ఉషశ్రీ (ద్వితీయ), క్విజ్ పోటీల్లో వై.హైవీష్(ప్రథమ), ఎస్‌డీఏ.సాయిలక్ష్మి (ద్వితీయ), మోనిక (తృతీయ)...

తల్లి మందలించిందని యువతి ఆత్మహత్య

అనూష (పాత చిత్రం)

వెల్లమిల్లి(ఉంగుటూరు), న్యూస్‌టుడే: తేనీరు పెట్టలేదని తల్లి మందలించడంతో మనస్తాపానికి గురైన యువతి ఆత్మహత్య చేసుకున్నారు. వెల్లమిల్లి పంచాయతీ చింతాయిగూడేనికి చెందిన దండుబోయిన ఏసుబాబు, కృష్ణవేణి దంపతుల కుమార్తె అనూష(22) ఇంటర్ వరకు చదివి ఇంటి వద్దే ఉంటున్నారు. ఈ నెల 27న తేనీరు పెట్టాలని తల్లి కోరగా.. పెట్టనని అనూష మొండికేశారు. తల్లి మందలించడంతో.. అలిగి గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. ఎంతసేపటికీ రాకపోవడంతో.. కుటుంబ సభ్యులు కిటికీలో నుంచి చూడగా పంకాకు చీరతో ఉరేసుకొని వేలాడుతూ కనిపించారు. వెంటనే తలుపులు పగులగొట్టి బాధితురాలిని తాడేపల్లిగూడెంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఏడు బార్లకు దరఖాస్తుల స్వీకరణ

ఏలూరు వన్‌టౌన్, గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో కొత్తగా ఏడు బార్ల ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎక్సైజ్ జిల్లా అధికారి ఆవులయ్య తెలిపారు. ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో 6, జంగారెడ్డిగూడెం నగర పంచాయతీ పరిధిలో ఒక బార్ ఏర్పాటుకు ఉన్నతాధికారులు ప్రకటన జారీ చేశారన్నారు. ఈసారి బార్లకు లైసెన్సు రుసుం రూ.55 లక్షలుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఔత్సాహికులు వచ్చే నెల 4లోపు ఏలూరు శాతవాహన నగర్‌లోని జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. 5న కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో లైసెన్స్‌ల జారీకి డ్రా తీయనున్నట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కొల్లేరును ప్రభుత్వ సమస్యగా భావించాం: కామినేని

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ పక్కన జయమంగళ

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేరు చట్టపరమైన ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఈ సమస్యను ప్రభుత్వ సమస్యగా పరిగణించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. బుధవారం కొల్లేటికోటలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలిసి పాల్గొన్న ఆయన అక్కడకు వచ్చిన కొల్లేరు ప్రజానీకంతో మాట్లాడారు. కొల్లేరు ఇబ్బందిని చూస్తే అనారోగ్యంతో మంచం పట్టి అవస్థ పడుతున్న సొంత కొడుకును చూస్తున్నట్లు మనసు కలచి వేస్తుందన్నారు. భవిష్యత్తులో కొల్లేరు వాసులపై రాజకీయాల పెత్తనం ఉండకుండా స్వశక్తితో జీవించాలనేది తన తపనగా తెలిపారు. ఇది గిట్టని కొందరు ఉద్దేశపూర్వకంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, వీరంతా గడిచిన అయిదేళ్లు ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు.

మంత్రివర్గం ఆమోదంతో సీఈసీ ముందుకు.. ఇటీవల కొల్లేరులో జరిగిన పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నతాధికారులతో రెండు రోజుల కిందట సమావేశమై చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆ సమయంలో కొల్లేరు అంశాన్ని పూర్తిగా ప్రభుత్వం నుంచి పోరాటం చేద్దామని వారు తెలిపినట్లు చెప్పారు. ముఖ్యంగా కొల్లేరులోని 22 వేల ఎకరాల జిరాయితీ, డిపట్టా భూములతో పాటు రోడ్లు, తాగునీటి చెరువులు, శ్మశాన వాటికలను అటవీశాఖ పరిధి నుంచి తప్పించి సంబంధిత ప్రభుత్వ శాఖలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించగా.. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ఈ అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అధికారికంగా కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు, సీఈసీ కమిటీకి అందించనున్నారని తెలిపారు.

కామినేని వెంటే తాము: వెంకటరమణ.. కొల్లేరు ప్రజల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వారధిగా ఉన్న ఎమ్మెల్యే కామినేని వెంట తామంతా నిలుస్తామని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. వలసలు పెరుగుతున్న తరుణంలో శాశ్వత పరిష్కార వస్తే ఇక్కడ వారికి మేలు జరుగుతోందని కూటమి భావిస్తున్నట్లు చెప్పారు.

నిత్యాన్నదాన పథకానికి ఇల్లు విరాళం

దాతకు చిత్రపటం బహూకరిస్తున్న ఈవో దుర్గాభవాని

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామలోని మాణిక్యాంబ సమేత భీమేశ్వరాలయంలోని నిత్యాన్నదాన పథకానికి ఏలూరు జిల్లా నూజివీడు పట్టణానికి చెందిన చిలకమర్రి వైజయంతి 104 చదరపు గజాల పెంకుటిల్లును విరాళంగా అందజేశారు. తన భర్త సత్యసారథి మరణించడంతో పిల్లలు లేని ఈమె తన ఆస్తిని విరాళంగా ఇస్తూ దానికి సంబంధించిన వీలునామా పత్రాలను ఆలయ ఈవో, సహాయ కమిషనరు ఏవీ దుర్గాభవానికి బుధవారం కార్యాలయంలో అందజేశారు.

క్వాంటమ్ కంప్యూటింగ్‌లో వివిధ సాంకేతిక అంశాలు

మాట్లాడుతున్న విశ్రాంత శాస్త్రవేత్త భగవన్నారాయణ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: క్వాంటమ్ కంప్యూటింగ్‌లో వివిధ సాంకేతిక అంశాలు ఉన్నాయని దిల్లీలోని సీఎస్ఐఆర్- ఎన్‌పీఎల్ విశ్రాంత శాస్త్రవేత్త ఆచార్య జి.భగవన్నారాయణ తెలిపారు. బుధవారం నూజివీడు ట్రిపుల్ ఐటీలో 'క్వాంటమ్ కంప్యూటింగ్ అన్వేషణ, మౌలిక సూత్రాలు నుంచి అల్గరిథంల వరకు హ్యాండ్స్ అనుభవంతో' అనే అంశంపై కార్యశాల రెండో రోజు కొనసాగింది. భగవన్నారాయణ మాట్లాడుతూ తాము చేపట్టిన పరిశోధన, విద్య అనుభవం ఫ్యాకల్టీతో పాటు విద్యార్థులకు ఉపయోగపడాలన్నది తమ ఉద్దేశమని తెలిపారు. అన్ని రకాల విద్యలు ఇక్కడ అందుబాటులో వచ్చేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. సెంట్రల్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్‌లో సైంటిస్టులు, ఇంజినీర్ల అసోసియేషన్లు కలిసి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాయన్నారు. క్వాంటమ్ టెక్నాలజీలో ప్రయోగాత్మక పరిశోధన, మిషన్ టార్గెట్లు ఉన్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో సాంకేతికత పెరగాలన్నారు. ఇప్పటికే పలు అంశాల్లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలు వచ్చాయని తెలిపారు. కార్యశాల కన్వీనర్ దుర్గాబాబు, యు.పావని, రియాజ్ హుస్సేన్ షేక్ పలు అంశాలను వివరించారు. పి.వినోద్, ఎ.బ్రహ్మాస్వాములు, సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. డైరెక్టర్ అమరేంద్రకుమార్, ఏవో లక్ష్మణరావు, అకడమిక్ డీన్ చిరంజీవి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 182 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కోనా

శ్రీనివాసరావు

కైకరం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడిగా కైకరానికి చెందిన కోనా శ్రీనివాసరావు నియమితులయ్యారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఆయన సేవలందించారు. ఫిబ్రవరి 1న తాడేపల్లిగూడెం కమ్మ కల్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని శ్రీనివాసరావు తెలిపారు.

రెండో రోజు 190 మంది గైర్హాజరు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలోని పది కేంద్రాల్లో ఇంటర్మీడియట్ వృత్తి విద్య ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రెండో రోజైన బుధవారం మొత్తం 1,502కి 1,312 మంది విద్యార్థులు హాజరయ్యారు. 190 మంది పరీక్ష రాయలేదని ఆర్ఐవో, కన్వీనర్ కె.యోహను తెలిపారు.

ఇది గ్రాసం.. రవాణా కోసం

ఎగుమతికి సిద్ధంగా బండిళ్లు

ఎండాకాలంలో పచ్చగడ్డి దొరకనప్పుడు పోషకాలు తగ్గకుండా ఉండే పశుగ్రాసమిది. మొక్కజొన్న పంటకాలం మొదలవడంతో పెదవేగి మండలం విజయరాయిలో దీనిని తయారుచేస్తున్నారు. లేలేత మొక్కజొన్న పంటను యంత్రాలతో కత్తిరించి గాలి తగలకుండా ప్లాస్టిక్ సంచులతో నిల్వ చేస్తారు. కిలో ఒక్కింటికి రూ.7 చొప్పున 60 కిలోల బండిళ్లను యంత్రాలతో సిద్ధం చేసి ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా వెనువెంటనే మేతకోసం ప్యాకింగ్ చేయకుండా లారీల్లోనూ సరఫరా చేస్తున్నారు. **- ఈనాడు, పెదవేగి**

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్ బ్రాంచ్-64187
ఫస్ట్ ఫ్లోర్, రవి కాంప్లెక్స్ బిల్డింగ్, డి నెం.17-5-5, ఎ.ఎస్.ఆర్. స్టేడియం రోడ్డు, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-534005.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(1) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్ బ్రాంచ్, ఏలూరు, ఏలూరు జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది.20.11.2025 నాటికి రూ.60,33,653/- (అక్షరాల అరవై లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే)** (Housing Loan A/c No.42286918589 & Suraksha Loan A/c No.42289819868) + **తేది.21.11.2025** నుండి ఒప్పందపు రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : శ్రీ పమ్మి శ్యామ్ సుందర్, తండ్రి : పి. శామ్యూల్,** డోర్ నెం.1-11, జోన్ బొమ్మ సెంటర్, చాటపర్రు గ్రామం, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా వారిని కోరుతూ సదరు చట్టం నందలి సెక్షన్ 13(2) ప్రకారం **తేది.21.11.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **23.01.2026** న **లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత/హామీదారు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **తేది.20.11.2025 నాటికి రూ.60,33,653/- (అక్షరాల అరవై లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.21.11.2025** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్ బ్రాంచ్, ఏలూరు, ఏలూరు జిల్లా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

పశ్చిమ గోదావరి జిల్లా (ప్రస్తుతం ఏలూరు జిల్లా), ఏలూరు సబ్-రిజిస్ట్రీ ఆఫీస్, ఏలూరు మండలం, చాటపర్రు గ్రామ పంచాయితీ & గ్రామం, హెచ్.పి. పెట్రోల్ బంక్ దగ్గర, ఆర్ ఎస్ నెం.75 నందు విస్తీర్ణం పుర ఎకరా 1.16 సెంట్లులోని మధ్యలో విస్తీర్ణం ఎకరా 06 సెంట్లులోని విస్తీర్ణం 291 చ॥గ॥లు స్థలం నందు ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు రెసిడెన్షియల్ భవనం **శ్రీ పమ్మి శ్యామ్ సుందర్, తండ్రి : పి. సామ్యూల్ గారికి** చెందినది. **(రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.6683/2010, తేది.24.08.2010** ప్రకారం) **హద్దులు : తూర్పు** : చట్టుమాల ప్రేమచంద్రుడు గారి స్థలం, **దక్షిణం** : చట్టుమాల ప్రేమచంద్రుడు గారి స్థలం, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : వల్లమూడి అన్నపూర్ణ గారి స్థలం.

తేది : 23.01.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఏలూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

వెహికల్ ఫర్ సేల్ In as is where is condition 2022 మోడల్ Leyland ecomet 1615 రి.జి.నెం. AP39 UH6148 కాంటాక్ట్: సుందరం ఫైనాన్స్ లి., ఏలూరు, ✆ 94409 09793, 08812-233433.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph : 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, ఋణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

REAL ESTATE

LAND FOR SALE

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ళ మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

JOBS

తణుకు- లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూం)లో పనిచేయుటకు లేడీ క్యాషియర్, సేల్స్ టెలికాలర్, సర్వీస్ టెలికాలర్ కావలెను. కాంటాక్ట్ సెల్: 96667 14613.

ఒకప్రముఖ సంస్థలో సాఫ్ట్ వేర్ ట్రైనింగ్ఇచ్చి on Diff Technologies like Python, ML etc ప్లేస్‌మెంట్ చూపబడును. Based on Performance & టెలికాలర్స్ కావలెను(F). 7569395518

రాజమండ్రి ఆశోక థియేటర్‌వద్ద గోదావరి ఫిష్ షాపునందు పనిచేయుటకు డ్రైవర్ మరియు వర్కర్స్ కావలెను. భోజనం+వసతి కల్పించబడును. Cell: 9000 33 9911

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్‌టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. Weekly 5000 to 10,000 సంపాదించుకునే అవకాశం. ✆ 95157 06838

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

* For the Information of Trade & Industry
* గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.15 పై॥ తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ఉంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేసేందుకు నారాయణపురానికి చెందిన ఆర్నవ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత మనోజ్ కుమార్ సోంకార్ ముందుకొచ్చారు. ఉంగుటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలోని 94 మందికి బుధవారం సామగ్రి పంపిణీ చేశారు. సర్పంచి బండారు సింధు, ఎంపీడీవో రాజ్‌మనోజ్, ప్రధానోపాధ్యాయుడు రాజా రవీంద్ర పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ. 12.44 లక్షలు

అప్పనవీడు(పెదపాడు), న్యూస్‌టుడే: అప్పనవీడులోని అభయాంజనేయస్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. మొత్తం 85 రోజులకుగాను రూ. 12,44,579 భక్తులు కానుకగా సమర్పించారని ఆలయ పాలకమండలి ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు తెలిపారు. లెక్కింపు ప్రక్రియను ఈవో తారకేశ్వరరావు, పాలకమండలి సభ్యులు, సిబ్బంది పర్యవేక్షించారు.

ఆలయ సత్రంలో నగదు లెక్కిస్తున్న సిబ్బంది

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ? చానమిల్లి ఎంపీపీ పాఠశాల సమీప డ్రెయిన్‌లో మురుగు నిలిచిపోతోంది. పూడిక, వ్యర్థాలు తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. దోమల కారణంగా రాత్రివేళ నిద్రించలేకపోతున్నాం. **- సాయి, స్థానికుడు**

✔ సమస్య నా దృష్టికి రాలేదు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువలను శుభ్రం చేయిస్తాం. **- స్వామి, డిప్యూటీ ఎంపీడీవో**

ఆటంకాలు!

ఇండోర్ మైదానంలో వసతులు మృగ్యం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం ఏలూరులోని ఇండోర్ మైదానానికి ఘన చరిత్ర ఉంది. ఇక్కడ వివిధ క్రీడాంశాల్లో శిక్షణ పొందిన ఎందరో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించారు. పతకాలు సాధించి హేలాపురికి పేరుప్రఖ్యాతలు తీసుకొచ్చారు. మరెందరో క్రీడా కోటాలో కొలువులు సాధించారు. ప్రస్తుతం మైదానం ఖ్యాతి రోజురోజుకూ దిగజారుతోంది.

వ్యర్థాలు పోసి చదును చేశారిలా..

అయిదేళ్లు గాలికి వదిలేసి

గత వైకాపా ప్రభుత్వంలో అయిదేళ్లపాటు మైదానం నిర్వహణను గాలికి వదిలేశారు. శిథిలావస్థకు చేరిన శిక్షణ భవనం ఎప్పుడు కూలుతుందో తెలియక క్రీడాకారులు భయాందోళనకు గురయ్యేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాన్ని తొలగించారు. అంతర్జాతీయ స్థాయిలో మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించారు. నెలలు గడుస్తున్నా.. పనులు మాత్రం ప్రారంభం కాలేదు.

శాప్ ఛైర్మన్ ఆదేశించినా..

ఇటీవల శాప్ ఛైర్మన్ రవి నాయుడు, డైరెక్టర్లు ఇండోర్ మైదానాన్ని పరిశీలించారు. అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో మాత్రం పురోగతి లేకపోవడంతో.. క్రీడాకారులు, నగరవాసులు పెదవి విరుస్తున్నారు. అధికారులు స్పందించి మైదానం ప్రగతి పనులు వెంటనే ప్రారంభించి.. పునర్వైభవం తేవాలని కోరుతున్నారు. 'శాప్ ఆధ్వర్యంలో మరమ్మతుల పనులకు అంచనాలు రూపొందించాం. నూతన నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. వాటిని త్వరలోనే ప్రారంభిస్తాం' అని జిల్లా క్రీడాధికారి అజీజ్ తెలిపారు.

లింగ నిర్ధారణ చేస్తే కేసులు: కలెక్టర్

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ కేంద్రాలపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లాల సమన్వయ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, వీటిని నిరోధానికి పెద్ద ఎత్తున డెకాయ్ ఆపరేషన్లు చేపట్టాలని ఆదేశించారు. డీఎంహెచ్‌వో పీజే అమృతం, ఐసీడీఎస్ పీడీ శారద, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి డీవైఈవోలు, ఎంఈవోలు, ఉపాధ్యాయులతో పరీక్షల సన్నద్ధత, వంద రోజుల ప్రణాళికలపై బుధవారం దూర దృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. శత శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సత్కరిస్తామని ఆమె పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వంగాయగూడెం- కోటదిబ్బ ఫీడర్ పరిధిలో విద్యుత్తు తీగల మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగింపు పనుల కారణంగా గురువారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు. న్యూవెంకన్న ట్యాంకు, మెయిన్ బజారు, వైఎంహెచ్ఏ హాలు సెంటర్, వెన్నవల్లివారిపేట, కత్తేపు వీధి, అగ్రహారం, తూర్పువీధి, దక్షిణపు వీధి, కెనాల్‌రోడ్డు, బావిశెట్టి వారిపేట ప్రాంతాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు.

● చాటపర్రు సెక్షన్ మొండికోడులో 11కేవీ విద్యుత్తు తీగల మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు.

ఉంగుటూరు: యర్రమళ్ల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించనున్న నేపథ్యంలో.. గురువారం సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ అంబేడ్కర్ తెలిపారు. నాచుగుంట, కొత్తగూడెం, పాటిమీద గ్రామాలకు గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపేస్తామని పేర్కొన్నారు.

సమన్వయంతో పని చేద్దాం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా ప్రగతికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమి సమవేశ మందిరంలో బుధవారం వివిధ రాష్ట్ర, కేంద్ర పథకాల అమలుపై బుధవారం సమావేశం నిర్వహించారు. జేసీ అభిషేక్ గౌడ, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు హాజరయ్యారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన అమలుపై విద్యుత్తు శాఖాధికారులు, బ్యాంకర్లతో సమీక్షించారు. విద్యుత్తు శాఖ ఎస్ఈ సాల్మన్‌రాజు, నెడ్‌క్యాప్ అభివృద్ధి అధికారి హరీష్ పాల్గొన్నారు.

యువత నమోదు చేయించుకోవాలి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువత ఉపాధి కార్యాలయంలో తమ పేర్లు, విద్యార్హత వివరాలు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఉపాధి కార్యాలయాధికారి వరలక్ష్మి సూచించారు. జాలిపూడిలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యాన బుధవారం నిరుద్యోగులకు ఉద్యోగం, ఉపాధి నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వరలక్ష్మి మాట్లాడుతూ.. గూగుల్‌లోనూ వివరాలు నమోదు చేసుకునే సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. నిరుద్యోగులకు ఈ-మెయిల్ ద్వారా ఐడీ పంపిస్తామని ఆమె పేర్కొన్నారు. అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సమన్వయకర్త ఝాన్సీరాణి కోరారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

నాచుగుంట (ఉంగుటూరు), న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. నాచుగుంటలో నిర్వహిస్తున్న బైబిల్ మిషన్ మహా సభలకు ఆయన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో కలిసి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ.. తోటివారిని ప్రేమించాలనే క్రీస్తు సందేశం యావత్ ప్రపంచానికే ఆదర్శమన్నారు. వెంకటరాజు మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు బోధనలు ప్రజల్లో ప్రేమ, సామరస్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. అనంతరం బైబిల్ మిషన్ అధ్యక్షుడు రెవరెండ్ పి.సజీవరావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉపాధ్యక్షుడు ఏ.దైవరావు, కార్యదర్శి వైజడీ ఇమ్మానుయేలు, సంయుక్త కార్యదర్శి జీఆర్ ఇమ్మానుయేలు రాజులు, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు పత్సమట్ల, వెంకటరాజుతో సజీవరావు తదితరులు

శుక్ర, శనివారాల్లో కోకో సదస్సు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరులో ఉద్యాన శాఖ ఆధ్వర్యాన శుక్ర, శనివారాల్లో కోకో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ డీడీ సాజా నాయక్ తెలిపారు. కోకో సాగు విస్తరణాభివృద్ధి, నాణ్యతా ప్రమాణాలు, ఆహార శుద్ధి, కోకో సాగులో భాగస్వామ్యం, రైతులకు నిపుణుల సలహాలు, ఆధునిక సాగు విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, అధిక ఉత్పత్తి, నాణ్యత పెంపుపై, అంతర్జాతీయ మార్కెటింగ్ అనుసంధానం తదితరాలపై చర్చించనున్నట్లు చెప్పారు. జాతీయ సంస్థల డైరెక్టర్లు, వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, శాస్త్రవేత్తలు హాజరవుతున్నారని వివరించారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

సాంకేతికత అందిపుచ్చుకుందాం

ఏలూరు గ్రామీణ, పెదవేగి, న్యూస్‌టుడే: సాంకేతికతను అందిపుచ్చుకుని రైతులు ఉద్యాన పంటలు సాగు చేయాలని శాస్త్రవేత్త టి.సుశీల పిలుపునిచ్చారు. విజయరాయి వెంకటరామన్నగూడెం ఉద్యాన పరిశోధన కేంద్రంలో వ్యవసాయ బీఎస్సీ విద్యార్థులు, రైతులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ శాస్త్రవేత్త మాధవీలత, ఆచార్య చాందినీ, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం: చింతమనేని

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం జానంపేటలో ఆయుర్వేద ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి బుధవారం ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా రూ.30 లక్షలతో ఆసుపత్రి భవనం నిర్మిస్తున్నామన్నారు. ఈ నిధుల్లో కేంద్రం 80, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులను భరిస్తాయన్నారు. నిర్మాణ పనుల్లో గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి చింతమనేని పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

● దుగ్గిరాల విడిది కార్యాలయంలో పలువురు అనారోగ్య బాధితులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన చెక్కులు పంపిణీ చేశారు.

దరఖాస్తుల స్వీకరణ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: న్యాయ సేవాధికార సంస్థలో డేటా ఎంట్రీ ఆపరేటర్, ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి తెలిపారు. ఏలూరులోని సంస్థ కార్యాలయంలో ఈ నెల 30లోపు అభ్యర్థులు అందజేయాలని ఆమె బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

డిజిటల్ సేవలపై నైపుణ్యాలు అవసరం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఈ-గవర్నర్స్ డిజిటల్ సేవలపై ప్రభుత్వ ఉద్యోగులకు తగిన నైపుణ్యాలు అవసరమని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం శిక్షణ మేనేజర్ గుర్రాల ప్రసంగిరాజు సూచించారు. స్థానిక పంచాయతీ వనరుల శిక్షణ కేంద్రంలో డిప్యూటీ ఎంపీడీవోలు, మండల పరిషత్ ఏవోలు, సీనియర్, జూనియర్ సహాయకులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ-గవర్నర్స్ అప్లికేషన్లు, ఈ-గ్రామ స్వరాజ్, ఆడిట్ ఆన్‌లైన్, పంచాయతీ నిర్ణయ, స్వర్ణ పంచాయతీ, పీఆర్ వన్, ఎస్ఏఎస్ఏ అప్లికేషన్ తదితరాలపై అవగాహన కల్పించారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించండి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: వాహనదారులు, ప్రయాణికులు విధిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని రవాణా శాఖాధికారులు సూచించారు. స్థానిక జూట్ మిల్లు కూడలిలో బుధవారం ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. ఆదిత్య కళాశాల విద్యార్థులు రోడ్డుపై నృత్య ప్రదర్శనలతో అవగాహన కల్పించారు. అనంతరం ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ నగరంలో ప్రదర్శన చేపట్టారు. ఏఎంవీఐలు స్వామి, జగదీశ్‌బాబు, జమీర్, కల్యాణి, ప్రజ్ఞ, ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

నేత్రపర్వంగా అచ్చమ్మ ఉత్సవాలు

దెందులూరు, న్యూస్‌టుడే: గాలాయగూడెంలో అచ్చమ్మ పేరంటాల తల్లి ఉత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. బుధవారం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి ఆభరణాలు, పట్టువస్త్రాలు, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. కృష్ణా జిల్లా బిల్లనపల్లిలోని చాముండేశ్వరి అమ్మవారి పీఠానికి చెందిన హిమాలయస్వామి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామాంజనేయచౌదరి తదితరులు అమ్మవారిని దర్శించి పూజలు చేశారు.

పడమర వీధి గంగానమ్మకు పూజలు

ఏలూరు ఆధ్యాత్మికం: పడమర వీధిలో గంగానమ్మ జాతర కనులపండువగా సాగుతోంది. మేడలోని అమ్మవారిని బుధవారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మేడ ఆవరణలో ముగ్గు వేసి.. పంబలి జాతర కథ వినిపించారు. తంగెళ్లమూడిలోని గంగానమ్మకు మహిళలు సారె సమర్పించారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ఏలూరు ఆధ్యాత్మికం: స్థానిక తూర్పు వీధిలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం కల్యాణ బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణతో ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి, అమ్మవార్లను నవ వధూవరులుగా అలంకరించారు. అంతకుముందు మహిళలు పసుపు దంచారు. కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు.

సౌకర్యాల్లేక.. కూర్చోలేక

ఏలూరు నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్టాప్‌లు నిరుపయోగంగా మారాయి. నిర్వహణ లోపం కారణంగా బస్టాప్‌ల్లో ప్రయాణికులు కూర్చొనే బల్లలు దెబ్బతిన్నాయి. చెత్తాచెదారం నిండిపోయి, పిచ్చిమొక్కలు పెరిగిపోయి అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి.
- న్యూస్‌టుడే, ఏలూరు నగరం

గోడ నిర్మించక.. రక్షణ కల్పించక!

నిడమర్రు మండలం సిద్ధాపురంలో చినకాపవరం కాలువపై నిర్మించిన రెయిలింగ్ దెబ్బతింది. ఓవైపు రక్షణ గోడ కూలిపోయింది. చోదకులు ఏమాత్రం అజాగ్రత్త వహించినా మూల్యం చెల్లించక తప్పదు. రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు ఎదురొచ్చే వాహనాలకు దారిచ్చే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు.

- న్యూస్‌టుడే, నిడమర్రు

బాగు చేయక.. వినియోగంలోకి తేక!

నిడమర్రు తహసీల్దారు కార్యాలయం వెనుక వైపు చెత్త సేకరణ రిక్షాలు పడేశారు. స్వచ్ఛభారత్ కింద మండలానికి ప్రభుత్వం రిక్షాలు కేటాయించింది. కొన్నిచోట్ల చిన్నపాటి మరమ్మతులు చేయించలేక.. అయిదేళ్లుగా అలంకారప్రాయంగా వదిలేశారు. ఫలితంగా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తుప్పు పడుతున్నాయి.
- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

బాట లేక.. నడవలేక

గణపవరం మండలం వెలగపల్లి శివారులో రెండు దశాబ్దాల కిందట పేదలకు పక్కా గృహాలు నిర్మించారు. కనీసం దారి సౌకర్యం లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీని సందర్శించి అక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు.

- న్యూస్‌టుడే, గణపవరం

చెత్త తొలగక.. మురుగు సాగక

ఏలూరు సత్రంపాడు నెహ్రూనగర్ కాలనీ సమీప ప్రధాన రహదారి వెంబడి మురుగు కాలువలో చెత్తాచెదారాలు పేరుకుపోతున్నాయి. ఫలితంగా మురుగు సాఫీగా ముందుకెళ్లడం లేదు. కాలువ గట్టున సైతం వ్యర్థాలు మేట వేసి దుర్వాసన వస్తోంది. రాత్రివేళ దోమల బెడద ఎక్కువగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

లజపతిరాయ్ జీవితం ఆదర్శప్రాయం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: నేటితరం యువత లాలా లజపతిరాయ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆర్ఆర్ పేటలోని ఏఐటీయూసీ స్తూపం వద్ద బుధవారం లజపతిరాయ్ జయంతి వేడుక నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. దేశంలో తొలిసారిగా కార్మిక సంఘాన్ని స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి ఏ.అప్పలరాజు, కోశాధికారి బి.నారాయణరావు, నాయకులు శ్రీను, సుబ్బారావు, డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండ్

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఇఫ్టు జిల్లా కార్యదర్శి బద్దా వెంకట్రావు డిమాండ్ చేశారు. స్థానిక ఇఫ్టు జిల్లా కార్యాలయంలో బుధవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు శ్రీనివాసరావు, అప్పలరాజు, నాగబాబు, సోమయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఐక్యత చాటుతున్న నాయకులు

అభ్యసన సామర్థ్యాలు పెంచుదాం

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో-1 ఇ.శ్రీనివాసరావు అన్నారు. గుండుగొలనులోని ఎంపీపీ పాఠశాల-1ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల రాత పుస్తకాలు, ఉపాధ్యాయుల కరదీపికలు, బోధనా సామగ్రి, మధ్యాహ్న భోజన పథకం అమలు, మరుగుదొడ్ల నిర్వహణ తదితరాలను పరిశీలించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు పాశం పాండురంగారావు, సీఆర్పీ రమణ, ఉపాధ్యాయులున్నారు.

మార్కుల జాబితా పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

స్వయం ఉపాధి.. ఆర్థిక పెన్నిధి!

బ్యాంకు రుణాలతో వ్యాపారాలు చేస్తున్న మహిళలు

పెదపాడు, న్యూస్‌టుడే: కుటుంబ ఖర్చులు రోజురోజుకూ పెరుగుతోన్న తరుణంలో.. మహిళలు స్వయం ఉపాధి దిశగా పయనిస్తున్నారు. పిల్లల చదువు, కుటుంబ పోషణకు భరోసానిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరి.. ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకుంటున్నారు. పెదపాడు మండలంలోని పలువురు మహిళలు వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

మార్చి నెలాఖరుకు.. మండలంలో ఇప్పటి వరకు స్వయం సహాయక సంఘ సభ్యులకు బ్యాంకు అనుసంధాన రుణాలు 75 శాతం పంపిణీ చేశారు. మార్చి నెలాఖరుకు వంద శాతం పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే రుణాలు పొందిన మహిళలు తమ కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. బ్యాంకు అనుసంధానం, స్త్రీనిధి, ఉన్నతి, సామాజిక పెట్టుబడి నిధి పథకాల కింద రుణాలు తీసుకొని పెట్టుబడులు పెట్టి ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు. 'స్వయంశక్తి సంఘాల్లోని ప్రతి మహిళా వ్యాపారాన్ని విస్తరించి వ్యాపార రంగంలో రాణించాలి. వారికి పూర్తిస్థాయిలో రుణాలు మంజూరు చేస్తున్నాం. వాటిని సద్వినియోగం చేసుకోవాలి' అని ఏపీఎం బాబ్జి తెలిపారు.

మండల వివరాలిలా(రూ.కోట్లలో)..

విభాగం	సంఘాలు	సభ్యులు	రుణాలు
బ్యాంకు లింకేజీ	1,700	17,000	45.83
స్త్రీ నిధి	145	1,453	11.60

వ్యాపారం విస్తరిస్తా..

నా పేరు వెన్నల వెంకటేశ్వరమ్మ. పెదపాడు మండలం వేంపాడు గ్రామం. బ్యాంకు అనుసంధాన రుణం తీసుకొని రెడీమేడ్ వస్త్రదుకాణం పెట్టా. వ్యాపారం సజావుగా సాగుతోంది. విడతలవారీగా బ్యాంకు రుణం చెల్లిస్తున్నా. అప్పు తీరిన వెంటనే మళ్లీ రుణం తీసుకుంటా. వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు అడుగులు వేస్తున్నా. వ్యాపారంలో వచ్చే ఆదాయంతో పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నా.

మరో నలుగురికి ఉపాధి

నా పేరు కాపుదాసు కమల. మాది పెదపాడు మండలం వట్లూరు. బ్యాంకు అనుసంధాన రుణంతో నీటిశుద్ధి కేంద్రం ప్రారంభించా. ఈ వ్యాపారాన్ని దశలవారీగా విస్తరిస్తున్నా. మరో నలుగురికి ఉపాధి కల్పించా. వారు వ్యాన్లలో ఇంటింటికీ వెళ్లి శుద్ధి నీటిని మంచినీరు సరఫరా చేస్తున్నారు. ఈ ఆదాయంతో కుటుంబ పోషణకు నావంతు తోడ్పాటునందిస్తున్నా.

సైనికుల అభ్యున్నతికి తోడ్పాటు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సైనికులు, మాజీ సైనికుల అభ్యున్నతికి తోడ్పాటునందిస్తున్నట్లు న్యాయ సేవాధికార సంస్థ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. స్థానిక శ్రీరామ్‌నగర్ ఆరో రోడ్డులోని సైనిక సంక్షేమ కార్యాలయంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత పలువురు మాజీ సైనికులను సన్మానించారు. సైనిక బోర్డు వెల్ఫేర్ సూపరింటెండెంట్ రామయ్య మాట్లాడుతూ.. మాజీ సైనికుల పిల్లల వివాహ బహుమతిని రూ. 50 వేల నుంచి రూ.లక్షకు పెంచినట్లు చెప్పారు. మెడికల్ అలవెన్స్‌ను నెలకు రూ.వెయ్యి నుంచి రూ.4 వేలకు పెంచారని వివరించారు.



మాజీ సైనికుడిని సన్మానిస్తున్న రత్నప్రసాద్ తదితరులు

ఏలూరు గ్రామీణ: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ తోడ్పాటునివ్వాలని న్యాయ సేవాధికార సంస్థ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రత్నప్రసాద్ సూచించారు. స్థానిక శ్రీరామ్‌నగర్‌లో బుధవారం అవగాహన ప్రదర్శన చేపట్టారు. డీసీపీవో సూర్యచక్రవేణి, దిశ పోలీసుస్టేషన్ సీఐ సుబ్బారావు, ఏఎల్‌వో గోపాలకృష్ణ, సీడబ్ల్యూసీ సభ్యుడు పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

చేబ్రోలు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: కోళ్ల షెడ్డు కాపలాదారుగా పని చేస్తున్న యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. రాచూరుకు చెందిన భోగారపు శ్రీనివాసరెడ్డి చేబ్రోలులో కొంత స్థలం లీజుకు తీసుకుని కోళ్లు పెంచుతున్నారు. పెంటపాడు మండలం చింతపల్లికి చెందిన దొడ్డి పోసియ్య(32) షెడ్డు వద్ద ఇటీవల కాపలాదారుగా చేరారు. బుధవారం తెల్లవారుజాము యజమాని శ్రీనివాస్ రెడ్డి మకాం వద్దకొచ్చే సరికి పోసియ్య విగతజీవిగా పడి ఉన్నారు. పూటుగా మద్యం తాగారా? ఇతర కారణాలతో మృతి చెందారా? అన్నది తెలియాల్సి ఉంది. పోసియ్య మృతిపై అనుమానాలున్నాయని, తమకు న్యాయం చేయాలని బంధువులు ఆందోళన చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని తాడేపల్లిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు చేబ్రోలు పోలీసులు తెలిపారు.



పోసియ్య(పాతచిత్రం)

రైతులకు నష్టపరిహారం చెల్లించండి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నకిలీ మొక్కజొన్న విత్తనాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక అన్నే భవన్‌లో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. రైతులను మోసగిస్తున్న విత్తన కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కొయ్యలగూడెంలో ఓ కంపెనీ ఇచ్చిన నకిలీ విత్తనాలతో రైతులు పెట్టుబడి సైతం తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులను మోసం చేసిన కంపెనీ ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఉపాధ్యాయుల ఉన్నతికి తోడ్పాటు

నిడమర్రు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించి, వారి ఉన్నతికి ఎస్టీయూ కృషి చేస్తోందని ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పలు ఉన్నత పాఠశాలలను బుధవారం సంఘ నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంఘ నాయకులు మల్లేశ్వరరావు, ఏసుబాబు, రామాంజనేయులు, పుప్పాల ప్రకాశ్ పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బంది రానీయొద్దు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వేసవిలో నగరవాసులకు తాగునీటి ఇబ్బంది రానీయొద్దని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. ఆశ్రం సమీప వేసవి జలాశయం పనులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. జలాశయం చుట్టూ శాశ్వత గట్టు నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయించామన్నారు. తాజాగా రూ.2 కోట్లతో పనులు చేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ఎంఈ డి.సురేంద్రబాబు, విద్యుత్తు డీఈ నారాయణరావు, ఏఈలు సాయి, పవన్, కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు, పాము శామ్యూల్ తదితరులున్నారు.

స.హ.చట్టంతో పారదర్శకత: ఏఎస్పీ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చాక.. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, బాధ్యత, జవాబుదారీతనం పెరిగాయని ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు తెలిపారు. స్థానిక రెండో పట్టణ పోలీసు స్టేషన్ ఆవరణలో స.హ.చట్టంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. స.హ.చట్టం ద్వారా వివరాలు కోరిన పౌరులకు నిర్దిష్ట కాల పరిమితిలోపు సమాచారం అందించాలని సూచించారు. డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్, సీఐలు హబీబ్ బాషా, అశోక్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సూర్యచంద్రరావు

ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పెదనిండ్రకొలను కాలనీలో ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్, తహసీల్దార్ దుర్గాప్రసాద్ బుధవారం పర్యటించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో మాట్లాడుతూ.. మీ కోసం అందిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ జీవన్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



దస్త్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్

(c) eenadu

పోలవరం
•పోలవరం •చింతలపూడి

అయ్యప్పకు పూజలు

జంగారెడ్డి గూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డి గూడెం మండలం గురవాయి గూడెం అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

జాతీయ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక

పవన్ కుమార్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడేనికి చెందిన కస్సే పవన్ కుమార్ రాష్ట్ర సీనియర్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో ప్రతిభ కనబరిచి సీనియర్ జాతీయ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌కు ఎంపికయ్యాడు. నెల్లూరులోని సుబ్బారెడ్డి స్టేడియంలో ఈ నెల 27న జరిగిన ఈ పోటీల్లో లాంగ్ జంప్‌లో బంగారు, 100, 400 మీటర్ల పరుగులో రెండు రజత పతకాలు సాధించాడు. దీంతో ఫిబ్రవరిలో ఒడిశాలో భువనేశ్వర్‌లో జరగనున్న జాతీయ సీనియర్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైనట్లు పవన్ కుమార్ తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న ముగ్గురికి స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కృషితో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం అందజేశారు. ద్వారకాతిరుమల మండలం మారంపల్లిలో యండమూరి సుధారాణికి రూ. 31,395, పెద్దింటి చిరునాథ్ శ్రీసాయి అంజనకు రూ. 42,295, ఇంటి రాజేశ్వరికి రూ. 40,741 చెక్కులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, మట్టపర్తి రూపేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి ఉత్పత్తుల తయారీ శిక్షణతో మేలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రకృతి సాగుకు సంబంధించి కషాయాలు, ద్రావణాల తయారీ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు బి. వెంకటేష్ కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. బయ్యనగూడెం సుంకర సత్తిరాజు గోశాలలో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల కేంద్రాల నిర్వాహకులకు నాలుగు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను బుధవారం ఆయన ప్రారంభించి, ప్రసంగించారు. కార్యక్రమంలో రిసోర్సు పర్సన్లు బుజ్జిబాబు, గోపాలకృష్ణ, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు పట్టిసీమ ఆలయంలో స్వామి వారి కల్యాణం

పోలవరం, న్యూస్‌టుడే: పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం రాత్రి స్వామి వారి కల్యాణం నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కల్యాణానికి ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల నుంచి వచ్చే భక్తులను నది దాటించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.

'చింతలపూడి ఎత్తిపోతల పూర్తి చేయండి'

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎత్తిపోతలను త్వరితంగా పూర్తి చేసి మెట్ట రైతులకు న్యాయం చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడుని కోరినట్లు మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ ఒక ప్రకటనలో తెలిపారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ? జంగారెడ్డిగూడెం టీచర్స్ కాలనీలో మురుగు కాలువలు సక్రమంగా లేవు. - అశోక్

✔ పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - రమణ, మున్సిపల్ కమిషనర్

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం కొప్పులవారివీధిలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. - శ్రావణ్, స్థానికుడు

✔ వీధి కుక్కలకు చాలా వరకు కు.ని.ఆపరేషన్లు చేయించాం. దాడులు చేసే వాటిని దూరంగా తరలిస్తాం. - రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్.

చింతలపూడి, న్యూస్‌టుడే: ? రేచర్ల నుంచి యర్రగుంటపల్లి వెళ్లే రహదారి గోతులు పడి ప్రమాదకరంగా ఉంది. -సుదీప్, యర్రగుంటపల్లి.

✔ రహదారి అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. -శ్రీకర్, ఆర్అండ్‌బీ డీఈ

? పట్టణంలోని ఆంతోనీనగర్‌లోని వాటర్ ట్యాంక్‌ను ప్రతి నెలా సక్రమంగా శుభ్రం చేయడం లేదు. - జోజి, ఆంతోనీనగర్.

✔ప్రతి పదిహేను రోజులకు ఒకసారి విధిగా ట్యాంకును శుభ్రం చేసేలా చర్యలు చేపడతాం. - అంబటి రాంబాబు, కమిషనర్

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? గ్రామంలో విద్యుత్తుశాఖ పనుల కారణంగా తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. కనీసం రాత్రి వేళల్లో కూడా సరఫరా ఇవ్వడం లేదు. - ప్రసాద్, మంగపతిదేవిపేట

✔విద్యుత్తు సరఫరాకు అంతరాయం, అదే సమయంలో బోరు మరమ్మతులకు రావడం జరిగింది. గురువారం నుంచి యథావిధిగా తాగునీటి సరఫరా చేయడానికి పనులు చేపట్టాం. - సురేష్, పంచాయతీ కార్యదర్శి

? రాజమహేంద్రవరం, ఆపై పట్టణాలకు వెళ్లే ప్రజలకు బయ్యనగూడెంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపడం లేదు. దీంతో ఆసుపత్రులకు వెళ్లే రోగులు, ఇతర ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.- బాలం నరేశ్, బయ్యనగూడెం.

✔జంగారెడ్డిగూడెం డిపో నుంచి బయలుదేరే బస్సులన్నీ బయ్యనగూడెంలో ఆగుతున్నాయి. ఎక్స్‌ప్రెస్ సర్వీసుల నిర్వహణ రాజమహేంద్రవరం డిపో అధికారుల పర్యవేక్షణలో ఉంది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - పి.గంగాధరరావు, మేనేజరు, జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో

చిన్నారులకు ఆరోగ్య రక్ష

అంగన్‌వాడీ కేంద్రాలకు మందుల కిట్లు

వేలేరుపాడు గ్రామీణ, పోలవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవడంతోపాటు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. అందులో భాగంగా ఆరోగ్య పెట్టెలు (మెడిసిన్ కిట్లు) ఇచ్చింది. మన్యం మండలాల్లో చిన్నారులను కేంద్రాల్లో వదిలి తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్తుంటారు. ఇంతలోగా వారికి జ్వరం, గాయాలు వంటివి అయితే తల్లిదండ్రులు వచ్చే వరకు చికిత్స ఉండదు. ఇలాంటపుడు ఈ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయి. కొయ్యలగూడెం, కుక్కునూరు ప్రాజెక్టుల పరిధిలో 328 కేంద్రాలున్నాయి. వీటిల్లో 8,330 మంది మూడేళ్ల నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులు పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి ప్రాథమిక వైద్యం అందించడానికి ఉపయోగపడే మందుల కిట్లను ప్రభుత్వం ప్రతి కేంద్రానికి అందజేసింది. కేంద్రాలకు వచ్చిన తర్వాత వారు అనారోగ్యానికి గురైనా, గాయపడినా కార్యకర్తలు, ఆయాలు వైద్యం అందిస్తారు. చిన్నారులు చదువుపై శ్రద్ధ చూపేలా.. ఆటలు, కథలు, మంచి అలవాట్లు, పూర్వగణితం వంటి అంశాలున్న నవ చేతన, ఆధార్ శిల పుస్తకాలను సైతం అందజేయడంతో చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కేంద్రాలకు అందజేసిన పెట్టెలో ఉన్న మందులు

మొత్తం 11 రకాలు

కేంద్రాలకు అందజేసిన మందుల్లో పారాసిటమల్ సిరప్, గాయాలకు నియోమైసిన్, చెవిపోటుకు చుక్కల మందు, తెగిన గాయాలకు అయోడిన్, దగ్గు, జలుబు, నీళ్ల విరేచనాలకు సిరప్, చేతులు శుభ్రం చేసుకొనేందుకు ద్రావణం, కాటన్, రోలర్ బ్యాండేజ్ వంటి 11 రకాల మందులు ఉన్నాయి.

శిక్షణ ఇచ్చాం

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక్కో కేంద్రానికి 11 రకాల మందులను ప్రభుత్వం అందజేసింది. వీటిని ఎలా వినియోగించాలో ఇప్పటికే కార్యకర్తలు, ఆయాలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చాం. కిట్లను అన్ని కేంద్రాలకు పంపిణీ చేస్తున్నాం. ఈ మందులతో ప్రాథమిక వైద్యం మాత్రమే అందిస్తాం.
- అనంతలక్ష్మి, సీడీపీవో, కుక్కునూరు

అభివృద్ధికి సహకరించాలి

పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సురేశ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రోషన్ కుమార్

చింతలపూడి, న్యూస్‌టుడే: పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సురేశ్‌కుమార్‌ను ఉండవల్లిలోని సచివాలయంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం పురపాలక సంఘంతోపాటు చింతలపూడి నగర పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ● కలెక్టర్ వెట్రిసెల్విని ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఏలూరులోని కలెక్టరేట్‌లో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా చింతలపూడి మండలం పట్టాయిగూడెంలో నిర్మాణంలో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులో మౌలిక వసతులు కల్పనకు సహాయం అందించాలని విన్నవించారు.

సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: మండలంలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ ఎంపీడీవో కె.నాగలక్ష్మి సూచించారు. వెలగపాడులో బుధవారం సచివాలయ సిబ్బందితో కలిసి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 1 నుంచి కుటుంబాల ఆర్థిక, ఇతర పరిస్థితులపై సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఇప్పటికి 20 శాతం సర్వే అయ్యిందని, ఫిబ్రవరి నాటికి సర్వే పూర్తి స్థాయిలో అవుతుందని ఆమె తెలిపారు.

పోలవరం ఏఎంసీ కార్యవర్గం నియామకం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పోలవరం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ(ఏఎంసీ) కార్యవర్గ సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు గౌరవాధ్యక్షుడిగా, అధ్యక్షుడిగా పొట్టా రామారావు, ఉపాధ్యక్షుడిగా కొండేపాటి రామకృష్ణ, సభ్యులుగా గద్దే సుబ్రహ్మణ్యం, బొమ్మా రామగంట్లయ్య, కోన రాజకుమార్, కురిమెళ్ల సుధాకర్, కొయ్యల బాలకృష్ణ, మాదేపల్లి శ్రీను, ఘంటా విజయలక్ష్మి, తొమ్మిదిళ్ల శ్రీనివాసరావు, జెట్ల సత్యనారాయణ, మామిడిపల్లి వెంకటస్వాతి, జారం చాందిని విద్యాసాగరిక, జమ్మి కృష్ణ, తుష్టి చిన వెంకటేశ్వరరావులను నియమించారు. వీరితోపాటు కొయ్యలగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు, వ్యవసాయశాఖ కేఆర్‌పురం ఏడీ, పరింపూడి సర్పంచి, డీపీటీఎం జిల్లా అధికారి సభ్యులుగా ఉంటారు.

ఉపాధి పనులపై ప్రజావేదిక

నివేదికలు పరిశీలిస్తున్న అధికారులు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: మండలంలో ఉపాధి హామీ పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేసిన పనులపై జరిపిన సామాజిక తనిఖీల్లో గుర్తించిన అంశాలపై జీలుగుమిల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద నూజివీడు ఏపీడీ పి.శ్రీనివాస్ పర్యవేక్షణలో బుధవారం ప్రజావేదిక నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం మొత్తం మీద 12 పంచాయతీల పరిధిలో రూ.16.04 కోట్లతో 670 పనులు చేశారు. అందులో రూ. 8.54 కోట్లు వేతనాలు కాగా, మిగిలినది సామగ్రిగా సమకూర్చారు. ప్రజావేదికలో ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా చేసిన పనుల్లో రూ.5.80 లక్షలకు సంబంధించి దస్త్రాలు సక్రమంగా లేనట్లు గుర్తించి రికవరీకి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. రూ. 14 లక్షల వ్యయంతో చేసిన పనుల నిర్ధారణ కోసం విచారణకు ఆదేశించారు. లోపాలు ఉన్నట్లు గుర్తించి రూ.28,500 సిబ్బందికి జరిమానా విధించారు. మరో రూ.3,882 అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. డ్వామా విజిలెన్స్ అధికారిణి అపర్ణ, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, జంగారెడ్డిగూడెం ఏపీడీ దామోదర్, ఎంపీడీవో వెంకటలక్ష్మి, మండల ఏపీవో జాన్‌వెల్లెస్లీ తదితరులు పాల్గొన్నారు.

4న బుట్టాయగూడెం ఎంపీపీ ఎన్నిక

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండల పరిషత్తు అధ్యక్ష పదవికి ఫిబ్రవరి 4న ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.జ్యోతి తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ ఎన్నిక కోసం ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో ఉదయం 11 గంటలకు సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. గతేడాది నవంబరులో ఎంపీపీగా ఉన్న కారం శాంతికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించడంతో ఇటీవల ఆమెను ఉన్నతాధికారులు తొలగించారు. దీంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.

రేవు శుభ్రం..

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం పంచాయతీ పరిధిలోని ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఉన్న రేవులో వ్యర్థాలు వేయడంతో దుర్గంధం వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరుపై ఈ నెల 25న 'రేవు శుభ్రం లేదు' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన కథనానికి పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ స్పందించారు. రేవు శుభ్రం చేయించడంతోపాటు కోళ్ల వ్యర్థాలు అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

బస్సు నుంచి పొగలు

పొగలు రావడంతో నీటిని చల్లేందుకు యత్నిస్తున్న సిబ్బంది

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం బస్టాండ్‌లో ఆగి ఉన్న బస్సు నుంచి పొగలు రావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురైన ఘటన చోటుచేసుకుంది. జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపోనకు చెందిన బస్సు బుధవారం ద్వారకాతిరుమల వెళ్లి మధ్యాహ్నం స్థానిక కొత్తబస్టాండ్‌కు తిరిగి వచ్చింది. బస్సు చోదకుడు వాహనాన్ని బస్టాండ్‌లో ఓ పక్కగా నిలుపుదల చేసి భోజనం చేసేందుకు వెళ్లారు. కొద్ది సేపటికి బస్సు ముందు భాగం నుంచి పొగలు రావడాన్ని స్థానికులు గుర్తించి సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వారు ముందు జాగ్రత్తగా బకెట్లతో నీటిని చల్లి పొగను కట్టడి చేశారు. 'ఇంజిన్ వద్ద ఉన్న క్వాయిల్ వైర్లు డైరెక్ట్ కావడంతో పొగలు వచ్చాయి..వెంటనే బస్సును డిపోకు తరలించి క్వాయిల్ మార్చాము..' అని డీఎం గంగాధరరావు తెలిపారు.

రోడ్లపైనే మురుగు..!

చల్లవారిగూడెంలో రహదారిపై ఇలా..

తాడువాయి (జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి పంచాయతీ చల్లవారిగూడెంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. మురుగు కాలువల్లో పూడికతీత పనులు సక్రమంగా జరగకపోవడంతో ఎక్కడి మురుగు అక్కడే ఉంటోంది. సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు రోడ్లపైకి వచ్చి చేరుతోంది. దీంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చురుగ్గా మళ్లింపు దారి నిర్మాణం

ఆడమిల్లి వద్ద జరుగుతున్న పనులు

కామవరపుకోట, న్యూస్‌టుడే: ఏలూరు- జంగారెడ్డిగూడెం మార్గంలో ఆడమిల్లి సమీపంలో శిథిలమైన కల్వర్టు వద్ద తాత్కాలికంగా మళ్లింపు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మళ్లింపు దారి నిర్మాణానికి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం రూ.18 లక్షలు మంజూరు చేసిందని ర.భ.శాఖ ఏఈ సుందరరావు తెలిపారు. దారికి అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించి, నీటి పైపులు ఏర్పాటు చేసి తాత్కాలికంగా మళ్లింపు మార్గం ఏర్పాటు చేశారు. గోతులుగా ఉన్న దారిని తారు రోడ్డుగా నిర్మాణం చేస్తున్నారు. కల్వర్టుపై వంతెన నిర్మాణానికి రూ.1.32 లక్షలతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక పంపారు.

శుద్ధి లెక్కల్లో.. కలుషితం నీళ్లలో..!

కామవరపుకోట బాలికల వసతి గృహం వద్ద మురుగులో పైపులు

కామవరపుకోట, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా సురక్షిత నీరు సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పాలకులు చేస్తున్న ప్రకటనలు పలు చోట్ల ఆచరణకు నోచుకోవటం లేదు. కామవరపుకోట మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో శుభ్రమైన తాగునీరు సక్రమంగా అందటం లేదు. సాగిపాడు పంచాయతీలో రక్షిత మంచినీటి పథకం ఉన్నా.. మోటారుతో పైపుల ద్వారా నేరుగా ఇళ్లకు సరఫరా చేస్తున్నారు. దీంతో శుద్ధి చేయని నీరు తాగాల్సి వస్తోంది. తడికలపూడి ఎస్సీ కాలనీలో నీటి ట్యాంకు మెట్లు పాడవటంతో బ్లీచింగ్ వేయటం, ట్యాంకు శుభ్రపరచడం ప్రశ్నార్థకంగా మారింది. కామవరపుకోట పంచాయతీ పరిధిలో ఇటీవల బోరు మోటారు పాడవటంతో కొద్ది రోజులు తాగు నీటి సమస్య ఏర్పడింది. మరమ్మతుల తర్వాత కూడా కొద్ది రోజులు బోరు నుంచి బురద నీరు రావడంతో గ్రామస్థులు అవస్థలు పడ్డారు. జోగడిగూడెం బాలికల వసతి గృహం సమీపంలో మురుగునీటి కాలువలోనే మంచినీటి పైపులు ఉండటంతో లీకేజీల వల్ల తాగు నీరు కలుషితం అవుతోంది. ఈ పరిస్థితిపై పంచాయతీ కార్యనిర్వహణాధికారి రవినాయక్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ డ్రెయిన్లను చక్కదిద్ది, మంచినీటి సరఫరా పైపుల్లో మురుగు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు పట్నాల సోమశేఖర్ అన్నారు. రాజ్యాంగ ప్రచార సమితి ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగంపై అవగాహన పెంపొందించేందుకు పలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు.

ముగ్గురి బైండోవర్

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో సారా స్థావరాలపై దాడులు చేసినట్లు సీఐ అశోక్ బుధవారం తెలిపారు. ఈ దాడుల్లో కామవరపుకోట మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు సారా విక్రయిస్తూ.. తరచూ పట్టుబడటంతో వారిని తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేశారన్నారు. చింతలపూడి మండలం తలార్లపల్లికి చెందిన రాములు సారా విక్రయిస్తూ.. పట్టుబడటంతో అతడిపై కేసు నమోదు చేసి రెండు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దాడి చేసిన వారిపై..

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: దాడిచేసిన వ్యక్తులపై బాధితుల ఫిర్యాదు మేరకు జంగారెడ్డిగూడెం పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్సై వీరప్రసాద్ కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి పంచాయతీ చల్లవారిగూడెం పునరావాసకాలనీలో కాంట్రాక్టు పనులు చేసేందుకు వేరే ప్రాంతం నుంచి కొంత మంది కూలీలు వచ్చారు. అయితే వారిలో గారెల్ల శ్రీనివాస్‌గౌడ్, కొద్రు శివనాగప్రసాద్‌లు పనిచేసుకుంటుండగా..మరో వర్గానికి చెందిన వెంకటేశ్, గిరిలు కలిసి వారిపై దాడిచేశారు. దీంతో శ్రీనివాస్‌గౌడ్, శివనాగప్రసాద్‌లు తీవ్రంగా గాయపడటంతో మిగతా కూలీలను 108 వాహనంలో జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

జూద స్థావరంపై దాడి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెంలో జూద స్థావరంపై పోలీసులు బుధవారం దాడి చేశారు. ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.11వేలు, మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సుధీర్ తెలిపారు.

కోడి పందేలపై.. ఐఎస్ జగన్నాథపురంలో కోడి పందేల స్థావరంపై పోలీసులు బుధవారం దాడి చేశారు. ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5,300, ఒక కోడి పుంజును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు.

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడిగా..

నియామక ఉత్తర్వులు అందుకుంటున్న ముక్కయ్య

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ సభ్యుడిగా బుట్టాయగూడెం మండలం గొల్లగూడేనికి చెందిన సోడెం ముక్కయ్య నియమితులయ్యారు. ఈ మేరకు సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి విశ్వమోహన్‌రెడ్డి తనకు బుధవారం నియామక ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. తెదేపా ఎస్టీసెల్ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి, ఆదివాసీ ఐకాస జిల్లా ఉపాధ్యక్షుడు కుర్సం దుర్గారావు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఎస్సై క్రాంతికుమార్

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: పి.అంకంపాలెం పంచాయతీ పరిధిలోని చీడూరు పునరావాస కాలనీలో స్థానిక యువకుల ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు బుధవారం ముగిశాయి. నిర్వాసితుల పునరావాస కాలనీల నుంచి మొత్తం 15 బృందాలు పోటీల్లో పాల్గొనగా చీడూరు కాలనీ బృందం విజేతగా నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. రెండో స్థానం టేకూరు కాలనీ బృందం సాధించినట్లు పేర్కొన్నారు. ఎస్సై వి.క్రాంతికుమార్ విజేతలకు ట్రోఫీ, బహుమతులను ప్రదానం చేశారు. జీలుగుమిల్లి పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్ జ్ఞాపికలు, పతకాలు సమకూర్చారు. ఎంపీటీసీ సభ్యుడు నాలి శ్రీనివాసరావు, సర్పంచి ఇందెల గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర విధానాలపై నిరసన

కుక్కునూరు, వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం కుక్కునూరు, వేలేరుపాడులో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ప్రదర్శన చేశారు. దేశ వ్యాప్తంగా నిరసన దినంగా పాటిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లౌకికవాదులు, వామపక్ష, విప్లవ పార్టీలు, హక్కుల సంఘాలపై అనేక దాడులకు పాల్పడుతూ, నిర్బంధాలకు గురిచేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ ఆరోపించారు.

అటవీ కలప అక్రమ నిల్వ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కలప అక్రమ రవాణాకు మన్యం ప్రాంతం అడ్డాగా మారింది. బుట్టాయగూడెం మండలం వీరన్నపాలెం సమీపాన జల్లేరు వాగు ఎగువ ప్రాంతంలో తుమ్మ చెట్టు కింద అక్రమంగా కలప కర్రలను దాచి తరలించేందుకు సిద్ధంగా ఉంచడాన్ని కొంతమంది గుర్తించారు. కొండ తంగేడు, మద్ది జాతికి చెందిన సుమారు 25 బాదులు ఉన్నాయి. అటవీ శాఖకు చెందిన ఒక అధికారి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లగా పరిశీలించి, స్వాధీనం చేసుకుంటామన్నారు.

గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం (బాలికలు), కేఆర్‌పురం, జీలుగుమిల్లిలోని బాలుర గిరిజన గురుకుల పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరంలో అయిదో తరగతిలో చేరేందుకు గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ పీవో రాములు నాయక్ తెలిపారు. 80 సీట్ల చొప్పున ఉన్నాయని, కేటగిరీల వారీగా భర్తీ చేస్తామన్నారు. వచ్చే నెల 5 నుంచి 28వ తేదీలోగా అంతర్జాలం ద్వారా దరఖాస్తులు పంపాలన్నారు. ఏప్రిల్ 4న ఉదయం 11.30 గంటలకు ఆయా పాఠశాలలతో పాటూ ఏకలవ్య విద్యాలయంలో ప్రవేశపరీక్ష నిర్వహిస్తామన్నారు.

డ్రైవింగ్‌లో శిక్షణకు అవకాశం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కేఆర్‌పురం ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన యువత శిక్షణ కేంద్రం ద్వారా డ్రైవింగ్ శిక్షణ పొందేందుకు పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ముంపు గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పీవో రాములు నాయక్ తెలిపారు. 45 రోజుల పాటు ఈ శిక్షణ ఇస్తామని, పూర్తయ్యాక లైసెన్స్‌లు పొందేందుకు అర్హులవుతారని పేర్కొన్నారు. అర్హులైన వారు వచ్చే నెల 5లోగా ఐటీడీఏ, యువత శిక్షణ కేంద్రంలో దరఖాస్తులను అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు చరవాణి నంబరు: 9490285277లో సంప్రదించాలన్నారు.

హోమియో వైద్యశాలకు భవనం కేటాయించాలి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: టి.నరసాపురంలోని హోమియో వైద్యశాలకు భవనం కేటాయించాలని 'మేము సైతం మిత్ర బృందం' సేవాసంస్థ సభ్యులు ఎంపీడీవో మణికుమారిని బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ సభ్యుడు నాసర్‌పాషా మాట్లాడుతూ ఎంతో కాలంగా ప్రజలకు సేవలందిస్తున్న హోమియో వైద్యశాలకు సొంత భవనం లేదన్నారు. గ్రామంలో స్థలం కేటాయించి, భవన నిర్మాణం చేపట్టాలని కోరారు.

పుష్కరాల రేవులకు అంచనాలు

జలవనరుల శాఖ ఇంజినీర్ల పర్యటన

రుద్రంకోట రేవులో పరిశీలిస్తున్న ఇంజినీర్లు

కుక్కునూరు, న్యూస్‌టుడే: రానున్న గోదావరి పుష్కరాలలో భక్తులు స్నానాలు ఆచరించేందుకు స్నానఘట్టాలను నిర్మించే నిమిత్తం అంచనాల కోసం బుధవారం జలవనరుల శాఖ ఇంజినీర్లు కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పర్యటించారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో ఆ శాఖ డీఈఈ బి.శ్రీనివాసరావు, ఏఈఈ కె.హరిలు స్నానఘట్టాలను నిర్మించే ప్రదేశాలను పరిశీలించి, కొలతలు తీసుకున్నారు. వేలేరుపాడు మండలంలోని పేరంటాలపల్లి, కోయిదా, కటుకూరు, తాట్కూరుగొమ్ము, రుద్రంకోట, కుక్కునూరు మండలంలోని కుక్కునూరు, కౌండిన్యముక్తి, పెదరావిగూడెం గోదావరి రేవులను పరిశీలించారు. 2015 పుష్కరాలలో నిర్మించిన ఘాట్లు మరమ్మతులు, ఘాట్లు వద్ద మహిళలు దుస్తులు మార్చుకొనే గదులు, మరుగుదొడ్లు, జల్లుస్నానాలు, తాగునీటి వసతి వంటి ఏర్పాట్లపై అంచనాల తయారు చేసేందుకు కావాల్సిన కొలతలు తీసుకున్నారు. అంచనాలు పూర్తయి తేగానీ నిధులు ఏ మేరకు అవసరమో తెలుస్తుందని డీఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

ప్రమాదం అంచున జీవన పోరాటం

ట్రాక్టర్ ట్రక్కు వెనుక దోర్‌పై కూర్చుని ప్రయాణిస్తున్న కార్మికులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: వర్జీనియా పొగాకు పనులు చేసే కార్మికులు నిత్యం ప్రమాదం అంచున జీవన పోరాటం సాగిస్తున్నారు. పొగాకు తోటల్లో ఆకులను రేల్చి ట్రాక్టర్ ట్రక్కులోకి లోడు చేసి, వెనుక డోర్ పైనా, ఆకుల పైనా కూర్చుని ప్రయాణిస్తూ బ్యారన్ల వద్దకు చేరుతున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదాల బారిన పడుతున్నారు. బుట్టాయగూడెంలో బుధవారం కనిపించిన ఈ చిత్రాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

వరిలో కలుపు నివారణ కీలకం

సాగుపై సూచలిస్తున్న ఏవో శివశంకర్

చాట్రాయి, న్యూస్‌టుడే: రబీలో వరి సాగు చేసే రైతులు కలుపు నివారణ సకాలంలో చేపట్టక పోతే చీడ పీడలు వ్యాపించే అవకాశాలెక్కువగా ఉంటాయని ఏవో బండారు శివశంకర్ తెలిపారు. పోలవరంలో బుధవారం ఆయన వరి రైతులతో మాట్లాడి సస్యరక్షణపై సలహాలందించారు. చీడ పీడలపై అప్రమత్తంగా లేకపోతే పైరుకు మేలు చేసే మిత్ర పురుగులపై దాడి చేసి వాటిని నాశనం చేస్తాయన్నారు. పైరులో కాలిబాటను ఏర్పాటు చేయాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

కలిదిండి, న్యూస్‌టుడే : ? కలిదిండి ఆంజనేయస్వామి ఆలయం నుంచి జడ్పీ ఉన్నత పాఠశాల వరకు ప్రధాన రహదారికి రెండు వైపులా ఇసుక పేరుకుపోయింది. ఇది రోడ్డు అంచులపైకి వచ్చేయడంతో విద్యార్థులు బడికి వెళ్లే సమయంలో సైకిల్ చక్రాలు ఇసుకలో ఇరుక్కుపోయి కింద పడిపోతున్నారు. **- ఓ విద్యార్థి తల్లి, కలిదిండి**

✔ రోడ్డుకు రెండు పక్కలా అంచులపైకి చేరిన ఇసుక తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- కాలవ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి**

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని వరహాపట్నం నుంచి ఆటపాక వెళ్లే మార్గంలో రోడ్డు చెంత చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. దీనిపై గ్రామస్థుడు సుందర్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీవిద్య దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆమె సమస్య పరిష్కరించారు.

కార్యదర్శుల పోస్టుల భర్తీ ఎన్నడో

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు మండలంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ అస్తవ్యస్తంగా జరుగుతోంది. మండలంలో 29 గ్రామ పంచాయతీలున్నా 17 మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. మొత్తం 12 ఖాళీలు ఉన్నాయి. వీరిలో కొందరు సెలవులపై వెళ్తుండటంతో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ కత్తి మీద సాములా మారింది. మండల స్థాయి అధికారులు అంతా తామై వ్యవహరించాల్సిన పరిస్థితి. సచివాలయ ఉద్యోగులతోనే మండల స్థాయి అధికారులు కాలం నెట్టుకొస్తున్నారు. నూజివీడు మండలంలో వెంకటాయపాలెం, దేవరగుంట, దిగవల్లి, మిట్టగూడెం, యనమదల, గొల్లపల్లి, మీర్జాపురం, మొర్సపూడి, పల్లెర్లమూడి, పాతరావిచర్ల, పోలసానపల్లి, తుక్కులూరు గ్రామాల్లో కార్యదర్శులను నియమించాల్సి ఉంది.

శాస్త్రీయత కొరవడిన అదనపు బాధ్యతలు

మండలంలో జనాభా ప్రాతిపదికన పెద్ద గ్రామాలైన మీర్జాపురం, గొల్లపల్లి, పల్లెర్లమూడి వంటి గ్రామాలకు కార్యదర్శులు లేకపోవడంతో నిర్వహణ భారంగా మారింది. అదనపు బాధ్యతలను శాస్త్రీయంగా అప్పగించడంలేదు. ఉదాహరణకు బత్తులవారిగూడెంలో పనిచేసే కార్యదర్శి పల్లెర్లమూడికి ఇన్‌ఛార్జిగా నియమించారు. అక్కడకు వెళ్లాలంటే 30 కి.మీ. దూరం ప్రయాణించాలి. ఇదే పరిస్థితి మిగిలిన గ్రామాల్లో నెలకొంది. పలువురు కార్యదర్శులు ఈ విధులను నిర్వర్తించలేక నూజివీడు మండలం రావాలంటే వెనకడుగు వేస్తున్నారు. జిల్లా పరిషత్తు ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని అన్ని గ్రామాలకు కార్యదర్శుల నియామకం చేపట్టాల్సిన అవసరం ఉంది.

ఉన్నతాధికారులకు లేఖ రాశాం..

కార్యదర్శుల కొరత విషయం ఉన్నతాధికారులకు లేఖ ద్వారా సమాచారం అందించాం. అందుబాటులో ఉన్న కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితోనే ప్రభుత్వ కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. **- చెన్నా రాఘవేంద్రనాథ్, ఎంపీడీవో, నూజివీడు**

అధికారులూ వినండి.. నా గోడు

పద్నాలుగేళ్లుగా పూర్తికాని వంతెన

కలిదిండి, న్యూస్‌టుడే : నా పేరు వారధి. కలిదిండి మండలంలోని కోరుకొల్లు - ఆవకూరు సరిహద్దులో పెదలంక డ్రెయిన్‌పై పద్నాలుగేళ్ల కిందట నిర్మాణం ప్రారంభించారు. నేటికీ పూర్తి చేయలేదు. ముచ్చటగా మూడు ప్రభుత్వాలు మారాయి. ప్రతి ఎన్నికల్లోనూ నన్ను ప్రధాన హామీగా వాడుకున్నారు. గెలిచిన తరవాత ఏ ఒక్కరూ నన్ను పట్టించుకోలేదు. ఎంతో మంది అధికారులూ వచ్చారు.. వెళ్లారు. వాళ్లకీ నా బాధ పట్టలేదు. వంతెనకు బాధేంటి? అని ఆశ్చర్యపోతున్నారా..? వినండి.. చెబుతా..! ఇదే డ్రెయిన్‌పై నా పక్కనే శిథిలావస్థలో ఉన్న ఆ వారధి ని చూశారా? అది ఏ క్షణంలో కూలిపోతుందో తెలియని స్థితిలో ఉంది. దానిపై నిత్యం వేలాది మంది ప్రయాణిస్తున్నారు. ఏదైనా విపత్తు సంభవిస్తే.. ఆ తరవాత పరిణామాలు ఊహించడానికే భయంగా ఉంది. అధికారులన్నా.. నాయకులన్నా ప్రజలకు భయం పట్టుకుందేమో? పద్నాలుగేళ్లుగా ఈ వంతెనను ఎందుకు పూర్తి చేయలేకపోయారని ఎవరూ ఎవరినీ నిలదీసి అడగలేకపోతున్నారు. అందుకే నేనే మొరపెట్టుకుంటున్నా. ఇప్పటికైనా నా గోడు వినండి. నాకు అనుసంధాన రోడ్డు నిర్మించి.. నా సేవలను వినియోగంలోకి తీసుకురండి. **- ఇట్లు మొండి వారధి, కోరుకొల్లు - ఆవకూరు**

శిథిలావస్థలో పాత వారధి

చట్టాలపై అవగాహన తప్పనిసరి

మాట్లాడుతున్న శిక్షణ ఐపీఎస్ అధికారి జయశర్మ, పక్కన సీఐ రామకృష్ణ

కైకలూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు చట్టాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని శిక్షణ ఐపీఎస్ అధికారి జయశర్మ అన్నారు. కైకలూరు పట్టణ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక విజ్ఞాన్ కళాశాలలో విద్యార్థులకు పోక్సో, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఎక్కడైనా లైంగిక దాడులు, వేధింపులు జరిగితే 112 నంబరుకు సంప్రదించి సహాయం పొందవచ్చన్నారు. పోక్సో చట్టంలో అమలు చేసే శిక్షలను వివరించారు. సామాజిక మాధ్యమాలను జ్ఞాన పరిజ్ఞానం కోసమే వినియోగించాలన్నారు. అపరిచిత వ్యక్తులతో పరిచయాలు అనర్థాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. ఎస్సై వెంకట్ కుమార్, పోలీసు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సురక్షితంగా గమ్యం చేరండి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: వాహనదారులు సురక్షితంగా గమ్య స్థానాలకు చేరాలని నూజివీడు రూరల్ సీఐ కె. రామకృష్ణ తెలిపారు. బుధవారం నూజివీడు మండలంలోని తుక్కులూరులో నిబంధనలు పాటించకుండా వాహనాలు నడుపుతున్న వారిని రహదారిపై నిలిపి కౌన్సెలింగ్ ఇచ్చారు. హెల్మెట్ వినియోగించాలని, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టాలని, మద్యం తాగి వాహనాలు నడప వద్దని, రాత్రివేళల్లో హైబీమ్ లైట్లు వినియోగం అవసరమైతేనే చేయాలని సూచించారు. రూరల్ ఎస్ఐ జ్యోతిబాసు తదితరులు పాల్గొన్నారు.

పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి: కామినేని

కలిదిండి, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని పురాతన ఆలయాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తెలిపారు. కలిదిండిలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకవర్గ మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం బుధవారం నిర్వహించారు. కమిటీ ఛైర్మన్‌గా యలవర్తి వెంకటేశ్వరరావుతో పాటు మరో ఎనిమిది మంది సభ్యులు బాధ్యతలు చేపట్టారు. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా అగ్నిహోత్రం ఆత్రేయబాబు నియమితులయ్యారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, కూటమి నేతలు వీరమల్లు నరసింహారావు, పోకల జోగిరాజు, నున్న రమాదేవి, లంకా రత్నారావు, చిట్టూరి రవీంద్ర, ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్, చిత్రంలో కమ్మిలి, పాలక మండలి సభ్యులు

కబడ్డీ పోటీలో ట్రిపుల్ ఐటీ విద్యార్థికి కాంస్య పతకం

విద్యార్థిని అభినందిస్తున్న డైరెక్టర్ అమరేంద్రకుమార్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: కబడ్డీ పోటీల్లో ట్రిపుల్ ఐటీ నూజివీడు విద్యార్థికి కబడ్డీ పోటీలో కాంస్య పతకం దక్కింది. విశాఖపట్నం మెడ్ టెక్ జోన్లో జనవరి 21 నుంచి 26 వరకు జరిగిన మూడో జాతీయ పురుషుల కబడ్డీ పోటీల్లో కాంస్య పతకం సాధించినట్లు పీడీ సుబ్బలక్ష్మి తెలిపారు. బుధవారం కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో కాంస్య పతకం దక్కించుకున్న కెమికల్ ఇంజనీరింగ్ మూడో సంవత్సరం విద్యార్థి వై. శ్రీనివాస్‌ను నూజివీడు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ అభినందించారు.

కాపాకు గ్రామస్థుల సత్కారం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని రావిచర్ల పంచాయతీ అభివృద్ధితో పాటు పారదర్శకంగా పాలన నిర్వహించినందుకు గ్రామ సర్పంచి కాపా శ్రీనివాసరావు న్యూఢిల్లీలో కేంద్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా ఇటీవల పురస్కారం అందుకున్నారు. బుధవారం గ్రామంలోకి వస్తున్న ఆయనకు గ్రామస్థులు ద్విచక్ర వాహనాల ప్రదర్శనతో ఘన స్వాగతం పలికారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీ గజ మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీనివాసరావును సత్కరించిన రావిచర్ల గ్రామస్థులు

రేపటి నుంచి దుగ్గిరాల బాలరావమ్మ జాతర

ఏర్పాట్లు పూర్తి చేసిన దేవాదాయ శాఖ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న తోటపల్లిలోని దుగ్గిరాల బాలరావమ్మ మాఘ పౌర్ణమి జాతర శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. మండలంలోని తోటపల్లి, కనసానపల్లి, ఆగిరిపల్లి మూడు గ్రామాల్లో ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. తోటపల్లిలో జరిగే జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వస్తారు. 30న అమ్మవారికి పంచామృత అభిషేకాలు, పల్లకి సేవ, 31న సహస్ర కుంకుమార్చన, విద్యుద్దీపాలంకరణతో అమ్మవారి ప్రభ ఊరేగింపు, ఫిబ్రవరి 1న పాల పొంగళ్లు, అన్నదాన కార్యక్రమం, పూలంగి సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మాఘ పౌర్ణమి జాతర నిర్వహించడానికి దేవాదాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. పశు సంపద, పాడి పంటలు వృద్ధి చెందాలని అమ్మవారిని భక్తులు పూజిస్తారు. కొత్త పంట చేతికొచ్చే సమయంలో మాఘ పౌర్ణమి రోజు ఈ ఉత్సవాలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో సీహెచ్ సాయి తెలిపారు. నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నట్లు ఎస్సై కె. శుభశేఖర్ తెలిపారు.

చిన్న గరుడ వాహనంపై శోభనాచలుడు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి మాఘ మాస రథ సప్తమి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం శాంతి కల్యాణం నిర్వహించారు. రాత్రికి చిన్న గరుడ వాహనంపై స్వామి వారి గ్రామోత్సవం, నిత్య కల్యాణ మహోత్సవాలను అర్చకులు వేదాంతం శేషుబాబు, జి.అనంత కృష్ణలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో సీహెచ్ సాయి కార్యక్రమాలను పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

గ్రామోత్సవంలో కలశాలతో మహిళలు, చిన్నారులు

ఘనంగా గాయత్రీ దత్త క్షేత్రం వార్షికోత్సవం

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లిలోని గాయత్రీ దత్త క్షేత్రం నాలుగో వార్షికోత్సవం బుధవారం వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలను వేదమంత్రాల నడుమ నిర్వహించారు. 24 కలశాలతో మహిళలు గ్రామోత్సవంలో పాల్గొన్నారు. చిన్నారులు చేసిన కోలాటం విశేషంగా ఆకట్టుకుంది.

మంగళగిరికి పాదయాత్రగా సర్పంచి దంపతులు

సింగరాయపాలెం వద్దకు చేరిన బృందం

ముదినేపల్లి, కలిదిండి, న్యూస్‌టుడే: గ్రామ సమస్యలు, వైకాపా హయాంలో తనపై వ్యక్తిగతంగా పెట్టిన అక్రమ కేసులను మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లేందుకు పాదయాత్రగా తరలి వెళ్తున్నామని ఎస్ఆర్పీ అగ్రహారం సర్పంచి పరసా వెంకటస్వామి తెలిపారు. సేవ్ టీడీపీ.. సేవ్ కైకలూరు పేరిట కలిదిండి మండలం ఎస్ఆర్పీ అగ్రహారం నుంచి చేపట్టిన పాదయాత్ర బుధవారం సాయంత్రం ముదినేపల్లి మండలం సింగరాయపాలేనికి చేరింది. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో తనపై నాలుగు అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని, అధికారులు దగ్గర ఉండి తనకు చెందిన స్థలంలో ప్రహరీ కట్టేలా చేశారన్నారు. దీనిపై ఎన్నిసార్లు స్పందనకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, అలాగే గ్రామంలో పింఛన్లు, విద్యుత్తు స్తంభాలు వంటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన వివరించారు.

సేవా పథం.. గ్రామాల్లో చైతన్యం

సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థులు

నూజివీడు, న్యూస్‌టుడే: ఆగిరిపల్లిలోని ఎన్నారై కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు వారం రోజుల పాటు కనసానపల్లిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. వాలంటీర్లు సమాజ అభివృద్ధిలో భాగంగా తమ వంతు సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు, ప్రిన్సిపల్ డా.సి.నాగభాస్కర్, ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

చేసిన కార్యక్రమాలు.. ★ గ్రామంలో శుభ్రత, పచ్చదనం మెరుగుదల కార్యక్రమాలు చేపట్టారు. వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ★ ఇంటింటికి వెళ్లి ఉపాధి లేని యువతపై సర్వే నిర్వహించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సమాజంలో వాటి ప్రభావం గురించి వివరించారు. ★ ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే నష్టాలు, చెట్లను నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణపై ఆవశ్యకత గురించి వివరిస్తూ అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. ★ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందాయి

శిబిరం ద్వారా సామాజిక సేవ గురించి అవగాహన ఏర్పడింది. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకున్నాం. టీం వర్క్ చేయటం జీవితంలో గుర్తు ఉంటుంది. **- లహరి**

సర్వే చేశాం..

గ్రామంలో చదువుకున్న యువతీ యువకులు ఎంత మంది ఉన్నారనేది సర్వే చేశాం. యోగా తరగతుల ద్వారా ఆరోగ్యంపై అవగాహన ఏర్పడింది. **- దుర్గా ప్రశాంతి**

శ్రమదానంతో సంతృప్తి

శ్రమదానం చేయటం సంతృప్తినిచ్చింది. ప్రజలతో మాట్లాడి చాలా విషయాలు తెలుసుకున్నాం. వారి అవసరాలు, అసౌకర్యాలు తదితర అంశాల గురించి అవగాహన ఏర్పడింది. **- డి.సాయి నక్షత్ర**

బృంద పనితో ఎన్నో ప్రయోజనాలు

టీం వర్క్ చేస్తే ఎన్ని ప్రయోజనాలు ఉంటాయో తెలిసింది. చదువుతో పాటు సామాజిక సేవలో పాల్గొనటం వల్ల ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో అర్థమైంది. **- వేణుగోపాల్**

రైతులకు సత్వర సేవలు అందించాలి

మాట్లాడుతున్న హబీబ్ బాషా

కైకలూరు, న్యూస్‌టుడే: వ్యవసాయంలో రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న వ్యవసాయ శాఖ ఉద్యోగులు సత్వర సేవలు అందించి అండగా నిలవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ హబీబ్ బాషా అన్నారు. ఈ మేరకు మండలంలోని వేమవరప్పాడులో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొని పంటల సాగులో అవలంబించాల్సిన విధివిధానాలు, సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో రైతులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం నగదు జమపై ఆరా తీయగా 24 గంటల్లో ఖాతాల్లో పడినట్లు రైతులు తెలిపారు. యూరియా నిల్వలు, ఈపంట నమోదుపై ఆరా తీశారు. పంటల నమోదు వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ఇందులో ఏడీఏ పార్వతీ, ఈవో దివ్య, పలువురు కూటమి నాయకులు, వీఏఏలు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు త్వరగా పూర్తి చేయాలి..

మండవల్లి, న్యూస్‌టుడే: రబీలో ఈ-పంట నమోదును వీఏఏలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ బాషా సూచించారు. లింగాలలో బుధవారం ఈ-పంట నమోదును ఆయన పరిశీలించారు. రైతులు స్వయంగా ఏపీఏఐఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడు చేసుకుని పంట నమోదు వివరాలను వారే ధ్రువీకరించుకోవచ్చన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు సంబంధించి డబ్బు ఖాతాలో పడ్డాయా, యూరియా, ఎరువులు అందాయా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏడీఏ వెంకటమణి, ఏవో జి.శ్రీనివాసరావు, వీఏఏలు శివగంగ, శ్రీరామ్‌సాయి, కానుకొల్లు సొసైటీ అధ్యక్షుడు మాణిక్యాలరావు, పెరికేగూడెం పాల కేంద్రం అధ్యక్షుడు వెంకన్నబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: రైతులందరూ తప్పనిసరిగా రబీలో వేసిన పంటలను ఈ పంటలో నమోదు చేయించుకోవాలని మండవల్లి ఏడీఏ జి.వెంకటమణి తెలిపారు. గురజ, దాకరంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. భూసార పరీక్షా ఫలితాలకు అనుగుణంగానే ఎరువులు వినియోగించాలని సూచించారు. ఏవో బి.వేణుమాధవ్ మాట్లాడుతూ మినుము పైరులో సమయానుకూలంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, వాతావరణ పరిస్థితులు దృష్ట్యా బూడిద తెగులు కనిపిస్తుందన్నారు. దీని నివారణకు లీటరు నీటికి రెండు మిల్లీ మీటర్ల హెక్సాకొనజోల్ మందును పిచికారీ చేయాలని సూచించారు. భూసార పరీక్ష కార్డులు పంపిణీ చేశారు.

పేర్ని నాని వ్యాఖ్యలపై తెదేపా నాయకుల ఆగ్రహం

ముసునూరు, న్యూస్‌టుడే: మంత్రి కొలుసు పార్థసారథిపై మాజీ మంత్రి పేర్ని నాని అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమని తెదేపా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఆదివారం పేర్ని నాని చాట్రాయి మండలంలో చేసిన వ్యాఖ్యలపై తెదేపా నాయకులు మండిపడ్డారు. బుధవారం ముసునూరు మండలం కాట్రేనిపాడులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నూజివీడు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే పేర్ని నాని అసత్య ఆరోపణలు చేశారని అన్నారు. కార్యక్రమంలో ఎన్సెస్పీ డీసీ ఛైర్మన్ రాపర్ల బాలకృష్ణ, తెదేపా నాయకులు మొక్కపాటి వెంకట రామారావు, దేవరపల్లి సురేశ్, సుజాత, రాపర్ల చంద్రమోహన్, జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమానురాగాలతో జీవనం సాగించాలి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: క్రీస్తు చూపిన సన్మార్గంలో నడిచి తోటి వారితో ప్రేమానురాగాలతో జీవనం సాగించడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఎస్.ఎఫ్.ఎస్. జనరల్ కౌన్సిలర్ ఫాదర్ వై.మరియదాసు తెలిపారు. పునీత ఫ్రాన్సిస్ ది ఛాలెస్ ఆర్సీఎం చర్చి వార్షికోత్సవాన్ని ఫాదర్ అల్లం ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఫాదర్ రవికుమార్, టి.పావన జ్యోతి సుజన కుమారి, తాడి నరసింహారావు పాల్గొన్నారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	అనగనగా ఒక రాజు
సత్యనారాయణ మినీ	రాజాసాబ్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	భర్త మహాశయులకు విజ్ఞప్తి
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	మన శివశంకరవరప్రసాద్ గారు
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	నారీ నారీ నడుమ మురారి
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	మన శివశంకరవరప్రసాద్ గారు
కైకలూరు: శ్రీవిజయలక్ష్మి జీ3	రాజాసాబ్
మాగంటి సినిమాస్	అనగనగా ఒక రాజు
శ్రీవెంకటరమణ సినిమాస్	మన శివశంకరవరప్రసాద్ గారు
ముదినేపల్లి: పూర్ణిమ	నారీ నారీ నడుమ మురారి

చెరువు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

సబ్‌కలెక్టర్ వినూత్నకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం చింతలవల్లి నాగళ్ల రామయ్యకుంట చెరువును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. ఆ మేరకు నూజివీడు సబ్ కలెక్టర్ బి.వినూత్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ...ఎన్నో ఏళ్ల నుంచి రైతులకు ఈ చెరువు సాగుకు, పశువులు నీరు తాగేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కొంత మంది వ్యక్తులు చెరువు భూమిని ఆక్రమించి సాగు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ కుల వివక్షత పోరాట సమితి ప్రధాన కార్యదర్శి ఎ. మల్యాద్రి, సీపీఎం మండల కార్యదర్శి కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలందరూ పాఠశాలలోనే..

మండవల్లి, న్యూస్‌టుడే: దీర్ఘకాలికంగా బడికి దూరంగా ఉన్న పెరికేగూడెం జడ్పీ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులను బుధవారం తిరిగి బడిబాట పట్టించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కనకదుర్గా ప్రసాద్ విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులతో మాట్లాడారు. బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, వారి ఉజ్వల భవిష్యత్తు నాశనం చేయవద్దని సూచించారు. ఉపాధ్యాయురాలు రాహేలు, సీఆర్ఎంటీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది

మాట్లాడుతున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆర్డీ సుబ్బారావు, కమిషనర్ పీరయ్య తదితరులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సీఆర్‌డీఏ పరిధిలో ఉన్న నూజివీడుకు మాస్టర్ ప్లాన్‌ను మంత్రి కొలుసు పార్థసారథి సూచనల మేరకు సిద్ధం చేస్తున్నట్లు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆర్డీ గడ్డం సుబ్బారావు తెలిపారు. బుధవారం నూజివీడు వచ్చిన ఆయన టౌన్ ప్లానింగ్, లైసెన్స్ సర్వేయర్లు, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశమయ్యారు. బీపీఎస్(బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం), ఎల్ఆర్ఎస్(లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం), ఏపీడీపీఎంఎస్(ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ ప్లాన్ మానిటరింగ్ సిస్టం)లపై సమీక్ష నిర్వహించారు. రికార్డుల నిర్వహణపైన ఆరా తీశారు. గ్రేడింగ్‌ల గురించి ప్రస్తావిస్తూనే పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు నుంచి నాలుగు వైపులా కనెక్టివిటీ రహదార్ల నిర్మాణం ఉందన్నారు. హార్టికల్చర్, క్రీడలు, పరిశ్రమలు, ఫార్మా వంటి రంగాల ఏర్పాటుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తన పరిధిలో 34 పురపాలక సంఘాలు, 6 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలో బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మళ్లీ మూడు నెలల కాల పరిమితి పెంచిందని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ కె.పీరయ్య, ఏడీ రమణ, టీపీవో కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటానికి నమస్కరిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

బ్రిటిష్ పాలకులపై పోరాడిన లజపతిరాయ్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని మద్దాయికుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో లాలా లజపతిరాయ్ జయంతి నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పంజాబ్ కేసరిగా ఖ్యాతి గడించిన ఆయన బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి దేశాన్ని ఏకతాటిపై నడిపారని విద్యార్థులకు వివరించారు.

అసంపూర్తి భవనాలు.. అవస్థల్లో రైతులు

ఆర్ఎస్‌కే-2 దుస్థితి

ముసునూరు, న్యూస్‌టుడే: రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిరకాల సేవలు గ్రామ స్థాయిలోనే అందించాలని గత ప్రభుత్వం చేపట్టిన రైతు సేవా కేంద్రాల నిర్మాణాలు నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయి. ప్రభుత్వం మారినా వాటి నిర్మాణాలు ముందుకు సాగక మొండి గోడలకే పరిమితమయ్యాయి. కొన్ని చోట్ల నిర్మాణాలు పూర్తయినా వినియోగంలోకి లేకపోవడం గమనార్హం. చివరి దశలో ఉన్న భవన నిర్మాణాలు ఆకతాయిలకు అడ్డాగా మారాయి. ముసునూరు మండలంలో 16 రైతు సేవా కేంద్రాలకు 11 పూర్తికాగా మిగిలినవి వివిధ దశలో ఉన్నాయి. పూర్తయినా భవనాలు విద్యుత్తు సౌకర్యం కల్పించకపోవడంతో నిరుపయోగంగా మారాయి. ఆయా ప్రాంతాల్లో అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య కొనసాగిస్తున్నారు. దీనిపై ఏఈ దుర్గాప్రసాద్‌ను వివరణ కోరగా భవన నిర్మాణాలు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈ మలుపు.. ప్రమాద హేతువు

చాట్రాయి, న్యూస్‌టుడే: చాట్రాయి మండలం చింతలపూడి రోడ్డులో మలుపు అత్యంత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ మలుపు పక్కనే నేల బారు వ్యవసాయ బావి ఉంది. మరోవైపున కొత్తగా కరెంటు స్తంభం ఏర్పాటు చేశారు. అక్కడే మరో స్తంభం గతం నుంచీ ఉంది. ఇక్కడ ఎదురుగా వచ్చే వాహనం కనిపించక పోవడంతో నిత్యం ప్రమాదాలు పరిపాటిగా మారుతున్నాయి. ఏడాది కాలంలో ఇక్కడ మూడు వాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి. ఇటీవల పాఠశాల వాహనం కూడా త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకుంది. తాత్కాలిక సూచికలు ఏర్పాటు చేసినా అవీ కనిపించవు. నేలబారు బావి రైతులకు చెందిన సొంతది కావడంతో దీన్ని తొలగించే అవకాశం లేదు. ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట నుంచి ఏలూరు-చింతలపూడి మీదుగా పాతిమాపురం వరకు రోడ్డు ఉంది. నిత్యం వందలాది వాహనాలు ఈ రహదారిలో ప్రయాణిస్తుంటాయి. ద్వారకా తిరుమల, రంగాపురం, ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట, తిరువూరు, చాట్రాయి మండలాల ప్రజలు నిత్యం వాహనాలపై వెళ్లి వస్తుంటారు. అంతర్రాష్ట్ర వాహనాలు కూడా ఇదే రోడ్డులో ప్రయాణించి భీమడోలు వద్ద జాతీయ రహదారి పైకి చేరతాయి. ఇలాంటి రోడ్డులో ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవడంలో ర.భ.శాఖ విఫలమైంది. మలుపులో రెండు వేగ నిరోధకాలు నిర్మిస్తే చాలా మేరకు ప్రమాదాలు అరికట్టవచ్చు. ఇకనైనా ఆ దిశగా కృషి చేస్తే మేలని ప్రయాణికులు సూచిస్తున్నారు.

(c) eenadu

నరసన్న పరిణయోత్సవం..
భక్తజన పారవశ్యం
అంతర్వేదికి తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు

కంచుగరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

అంతర్వేది, మామిడికుదురు, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహుడి దివ్య కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఓం నమో నారసింహాయ నమః నామం ప్రతిధ్వనించింది. రాత్రి 11 గంటలకు దివ్యాభరణాలతో అలంకరించిన మూర్తులను పుష్పశోభిత వేదిక వద్ద కొలువుదీర్చింది మొదలు ప్రతిఘట్టం పరమానందభరితంగా అలరించింది. సుముహూర్త సమయాన జీలకర్ర, బెల్లాన్ని కల్యాణమూర్తుల శిరస్సులపై పెట్టగానే భక్తజనం గోవింద నామస్మరణలు చేశారు. మాంగల్యధారణ, తలంబ్రాల ఘట్టాల మహత్కార్యం అందరినీ పులకింపజేసింది.

స్వామివారి కల్యాణ క్రతువు ఘట్టం

నేడు రథోత్సవం

కల్యాణం జరిగిన మరుసటి రోజు స్వామి, అమ్మవార్ల దివ్య మూర్తులకు రథోత్సవం నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. గురువారం మధ్యాహ్నం 2.05 గంటలకు రథయాత్ర ప్రారంభం కానున్నందున మార్గం పొడవునా రక్షణ చర్యలు చేపట్టారు.

పాదగయ పుష్కరిణిలో నీరు తొలగింపు

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం పాదగయ క్షేత్రంలో పుష్కరిణి శుభ్రతకు కలుషితమైన నీటిని తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మరో రెండు, మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో అందులో చేరిన వ్యర్థాలు, మట్టిని తొలగిస్తున్నారు. వచ్చే నెల 13 నుంచి 18 వరకు మహాశివరాత్రి ఉత్సవాలు ఇక్కడ జరుగుతాయి. ఈలోపు పుష్కరిణిని శుభ్రం చేసి, కొత్తనీరు మళ్లిస్తారు. 16న శివరాత్రి సందర్భంగా 5 లక్షల మందికిపైగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఇక్కడికి వస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టినట్లు ఈవో జగన్మోహన్ శ్రీనివాస్ తెలిపారు.

ప్రతిభకు ప్రోత్సాహం..!

బహుమతులు పొందిన విజేతలతో డీవీఈవో విజయశ్రీ, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీరామ్మూర్తి, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం

ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సెమినార్ హాలు ఇందుకు వేదికైంది. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.
-న్యూస్‌టుడే, దేవీచౌక్, శ్యామలా సెంటర్

మిగిలిన సొమ్ము మింగేశారు..!

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

పింఛన్ల పంపిణీలో చేతివాటంపై చర్యలు శూన్యం

జిల్లాలో సామాజిక భద్రతా పింఛను సొమ్మును పంపిణీ సిబ్బంది బొక్కేశారు. ప్రతి నెలా పింఛన్లను పేదలకు అందజేయగా, మిగిలిన సొమ్మును మూడు రోజుల వ్యవధిలో తిరిగి ప్రభుత్వ ఖాతాకు చెల్లించాలి. కానీ ఏళ్లతరబడి జమ చేయకుండా వాడేసుకున్నారు. వీరిలో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందితో పాటు పంచాయతీ, పురపాలక, రెవెన్యూశాఖలకు చెందిన ఉద్యోగులున్నారు. నోటీసులిచ్చినా సరిగా స్పందించడం లేదు.

మళ్లీ తాఖీదులు జిల్లాలోని 15 మండలాల పరిధిలో రూ.29.45 లక్షల పింఛను సొమ్మును చెల్లించకుండా తాత్సారం చేస్తున్నారు. చేతివాటం ప్రదర్శించిన సిబ్బందిలో కొందరికి ఇతర శాఖల్లో ఉద్యోగాలు వచ్చి వెళ్లిపోయారు. వీరి నుంచి సొమ్మువసూలు చేసేందుకు తాజాగా నోటీసులిచ్చారు. ఈ నెలాఖరులోగా జమ చేయాలని ఆదేశించారు. లేకుంటే శాఖాపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు.

సంవత్సరం	చెల్లించాల్సిన సొమ్ము(రూ.ల్లో)
2020-21	5,40,970
2021-22	5,38,154
2022-23	44,750
2023-24	4000
2024-25	58,000
2025-26	17,60,000

ఇప్పటికి రూ.3.50 కోట్లు వసూలు

జిల్లాలో 2.70 లక్షల మంది పింఛను లబ్ధిదారులకు ప్రతినెలా రూ.117 కోట్ల వరకు సొమ్ము విడుదల చేస్తున్నారు. వీరిలో 95 శాతం మందికి అందజేస్తున్నారు. మిగతా 5 శాతంలో కొంత మొత్తాన్ని పంపిణీ సిబ్బంది సొంతానికి వినియోగించుకుంటున్నారు. ఇలా 2020-21 నుంచి 2025-26 వరకు ఏకంగా రూ.3.80 కోట్లు గోల్‌మాల్ అయ్యాయి. వీటిలో ఇప్పటికి రూ.3.50 కోట్లు తిరిగి వసూలు చేశారు. రూ.29.45 లక్షలు రావాల్సి ఉంది. గత వైకాపా పాలనలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక కట్టడి చేసినా, అక్కడక్కడా సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. డీఆర్‌డీఏ పీడీ జి.శ్రీనివాసరావును సంప్రదించగా నోటీసులకు స్పందించకపోతే ఆయా శాఖల ఉన్నతాధికారుల ద్వారా చర్యలకు సిఫార్సు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ సొమ్మును వసూలు చేస్తామని చెప్పారు.

● ఏలేశ్వరం మండలంలో ఒక వెల్ఫేర్ అసిస్టెంట్ రూ.2.44 లక్షలు తిరిగి చెల్లించకుండా తాత్సారం చేస్తున్నారు. సామర్లకోట మండలం పనసపాడులో ఒక వెల్ఫేర్ అసిస్టెంట్ రూ.2 లక్షలు చేతివాటం ప్రదర్శించారు. ఈ రెండు వ్యవహారాల్లో పోలీసులు కేసు నమోదు చేశారు.

రెండుచోట్ల పోలీసు కేసులు

● ఏలేశ్వరం మండలంలో రూ.9,41,500, ప్రత్తిపాడు మండలంలో రూ.5,31,500, రౌతులపూడి మండలంలో రూ.5,28,500, యు.కొత్తపల్లి మండలంలో రూ.2,74,000, తొండంగి మండలంలో రూ.2,11,500 చొప్పున తిరిగి చెల్లించారు.

● కాకినాడ నగరం, పిఠాపురం, సామర్లకోట పట్టణాలు, పెదపూడి, తుని, పిఠాపురం, కరప, శంఖవరం, సామర్లకోట, గొల్లప్రోలు మండలాల్లో రూ.5 వేల నుంచి రూ.92 వేల వరకు ఈ సొమ్ములు జమకావాల్సి ఉంది.

పట్టుదలతో శ్రమించి.. కొలువు సాధించి

గ్రూప్-2 కల సాకారం చేసుకున్న యువత

ఎన్నో నమూనా పరీక్షలకు హాజరయ్యారు..సిలబస్‌ను ముందేసుకుని కఠోర సాధన చేశారు..నిరాశ ఆవహించినప్పుడల్లా తమకు తామే ధైర్యం చెప్పుకొన్నారు. కళ్లముందు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. ఎట్టకేలకు వారి శ్రమ ఫలించింది. విజయం వరించింది.. తాజాగా విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో ఎంపికైన జిల్లా యువతను పలకరించినపుడు వారి అనుభవాలను ఇలా ఆవిష్కరించారు.
– న్యూస్‌టుడే-ప్రత్తిపాడు, ఏలేశ్వరం, తొండంగి, తుని, సర్పవరం, గొల్లప్రోలు, కొత్తపల్లి, కాకినాడ నగరం

నాన్న తలచినట్టుగానే..



గ్రూప్-2 ద్వారా అమరావతి జీడీఏలో ఏఎస్‌వోగా కొలువు సాధించా. నాన్న వరప్రసాదరావు పెద్దగా చదువుకోకపోయినా చిరు వ్యాపారం సాగిస్తూ ముగ్గురు పిల్లలనూ ప్రభుత్వ ఉద్యోగాల్లో చూడాలని తపించారు.. మా అక్క విజయలక్ష్మి స్కూల్ అసిస్టెంట్‌గా, అన్నయ్య రాజ్‌కుమార్ పంచాయతీ అభివృద్ధి అధికారిగా ఉద్యోగాలు సాధించారు. నేను ఏయూలో ఆంత్రోపాలజీలో రీసెర్చ్ స్కాలర్‌గా ఉంటూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు సన్నద్ధమై ఇలా విజేతనయ్యా.
-ముద్రగడ తేజస్వి, లింగంపర్తి, ఏలేశ్వరం

ఉద్యోగానికి సెలవు పెట్టి చదివా..



నాన్న రాఘవులు వ్యవసాయం చేస్తుంటారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా నన్ను బీటెక్ వరకు చదివించారు. కాకినాడలో ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తూనే పోటీ పరీక్షలకు సన్నద్ధమై సచివాలయ కార్యదర్శిగా ఉద్యోగం సాధించాను. 2023లో గ్రూప్-2కు దరఖాస్తు చేశాను. మూడు నెలలు ఉద్యోగానికి సెలవు పెట్టి శిక్షణ తీసుకున్నాను. ఇపుడు వ్యవసాయ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాను.
-నామ త్రిచరణ్, తూరంగి, కాకినాడ గ్రామీణం

అమ్మ కష్టం చూసి..



ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో బీటెక్ చేశాను. ప్రస్తుతం డిజిటల్ సహాయకుడిగా జగపతినగరంలో పనిచేస్తున్నా. సర్వీసు కమిషన్ పరీక్షలపై దృష్టి పెట్టాను. అమ్మ రామయ్యమ్మ కష్టం... సోదరుడు, మేనమామల ప్రోత్సాహంతో సమున్నత లక్ష్యం పెట్టుకుని శ్రమించా. గ్రూప్-2లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యాను. ఈ విజయాన్ని మరో ప్రయత్నానికి ఆలంబనగా చేసుకుంటాను.
-సాదె సుదర్శన్‌కుమార్, ధర్మవరం, ప్రత్తిపాడు

నిరంతరం శ్రమిస్తూ..



తండ్రి పాపారావు, తల్లి చక్రవేణి కూలి పనులు చేసుకుంటూ నన్ను చదివించారు. డిగ్రీ పూర్తయ్యాక ఓ ప్రైవేటు బ్యాంకులో పనిచేసేవాడిని. పగలంతా ఉద్యోగం..రాత్రి పూట పోటీ పరీక్షలకు చదివేవాడిని. 2016లో గ్రూప్ 2 రాసి 1:2 వరకు వెళ్లి పరాజయం పాలయ్యాను. ఆ తర్వాత గ్రూప్-3లో పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యాను. ప్రస్తుతం పీఈ చిన్నాయపాలెంలో పనిచేస్తున్నాను. ఇపుడు గ్రూప్-2కు పోటీపడి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించాను.
-చెయ్యేటి సూరిబాబు, పండూరు, కాకినాడ గ్రామీణం

వివిధ ఉద్యోగాలకు ఎంపికై..



మాది వ్యవసాయ కుటుంబం. తండ్రి భీమేశ్వరరావు కరోనా సమయంలో మృతి చెందారు. 2019లో సచివాలయ కార్యదర్శిగా (గ్రేడ్ 5), 2020లో పీఆర్ కార్యదర్శి (గ్రేడ్4)గా ఉద్యోగాలు సాధించి కొన్నేళ్లు పనిచేశాను. 2021లో రైల్వేలో లోకోపైలెట్‌గా ఎంపికయ్యాను. ఇప్పుడు గ్రూప్-2 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ఇన్ డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌లో (విజయవాడ) ఉద్యోగం సాధించాను.
- ఎల్. సూర్యతేజ, వాకాడ, కరప మండలం

డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపిక



గ్రూపు-2 ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్‌గా కొలువు సాధించాను. అంతకు ముందు 2008 డీఎస్సీలో ఉపాధ్యాయ కొలువు సాధించి అమరవిల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నా. ఉపాధ్యాయ విధుల సమయం మినహాయిస్తే మిగిలిన కాలంలో పరీక్షలకు సాధన చేసేవాడిని.
-మొగిలి సత్యనారాయణ, రవీంద్రపురం, యు.కొత్తపల్లి మండలం

రైతు కుటుంబం నుంచి..



గత ఏడాది కానిస్టేబుల్‌గా ఎంపికవడంతో విజయనగరంలో శిక్షణ పొందుతున్నాను. తాజా గ్రూప్-2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యా. తండ్రి తిరుపతిరావు రైతు. సోదరి గాయత్రి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఎంఎస్సీ వరకు చదివిన నేను కఠోర సాధన చేసి జోన్-2 విభాగంలో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికవడంతో ఆనందంగా ఉంది.
-మాదేపల్లి కృష్ణలీల, ఈబీసీకాలనీ, గొల్లప్రోలు

తొలుత ఎస్జీటీ.. ఇప్పుడు ఎక్సైజ్ అధికారి !



ప్రస్తుతం కాకినాడ అర్బన్ రమణయ్యపేట ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న నేను ఏ శిక్షణ లేకుండా తొలి ప్రయత్నంలోనే గ్రూప్-2లో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యా. మా అక్క జయశ్రీ స్కూల్ అసిస్టెంట్. ఇద్దరం ఒకేసారి 2018 డీఎస్సీలో ఉపాధ్యాయ కొలువులకు ఎంపికయ్యాం. తాజా విజయం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది.
-చేదులూరి లావణ్య రజిత, గొల్లప్రోలు

అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా



నేను ప్రస్తుత ఫలితాల్లో అసిస్టెంట్ లేబర్ అధికారిగా ఉద్యోగం సాధించారు. 2013లో సివిల్ కానిస్టేబుల్ ఎంపికయ్యా. ప్రస్తుతం పోలవరం జిల్లాలో విధులు నిర్వహిస్తున్నా. ఓవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే మిగతా సమయంలో గ్రూప్స్ పరీక్షలకు సాధన చేసేవాడిని. ఎట్టకేలకు కల నెరవేరింది.
-ఎం. వరహాలబాబు, పెరుమాళ్లపురం, తొండంగి

క్యాన్సర్‌ను తరిమికొట్టేందుకు 4.0 సర్వే

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జిల్లాలో గతేడాది సెప్టెంబర్ 17న ఎన్‌సీడీ 4.0 సర్వేకు శ్రీకారం చుట్టారు. క్యాన్సర్‌ను తరిమికొట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. 4.0 సర్వే ద్వారా పకడ్బందీగా అనుమానితులను గుర్తించనున్నారు. తొలిదశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే చికిత్స ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయాలనేది ప్రభుత్వం ఉద్దేశం. ఈ క్రమంలో ప్రతి సబ్‌సెంటర్‌కు రోజుకు కేవలం 15 మందికి మాత్రమే, వారానికి 75 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నారు. ఇప్పటివరకు 28 శాతం సర్వే పూర్తయిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. మరో ఏడు నెలల్లో పూర్తిచేయాల్సి ఉంది.

స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

జిల్లాలో 18 ఏళ్లు దాటిన పురుషులు, మహిళలకు ప్రతిఒక్కరికీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య వివరాలను వైద్య సిబ్బంది పొందుపరుస్తారు. ధూమపానం, మద్యపానం, గుట్కా, పొగాకు సేవించే వారిని గుర్తించి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారు. రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, ఇతర లక్షణాలు ఉన్న మహిళలకు పరీక్షలు నిర్వహిస్తారు. అనుమానం వస్తే కాకినాడ జీజీహెచ్‌లోని క్యాన్సర్ సస్పెక్ట్ యూనిట్‌కు రిఫర్ చేస్తారు. అక్కడ పూర్తిస్థాయిలో పరీక్షలు చేసి వ్యాధి ఉందో లేదో నిర్ధారిస్తారు.

కాకినాడ జిల్లాలో ఎన్‌సీడీ 4.0 సర్వేకు సంబంధించిన వివరాలిలా..

మొత్తం జనాభా	17,99,132
పురుషులు	8,88,623
మహిళలు	9,06,481

ఇప్పటివరకు సర్వే పూర్తయిన వారి సంఖ్య: 5,06,670

క్యాన్సర్ అనుమానితులు
నోటి: 10,375, రొమ్ము: 6,193
గర్భాశయ: 8,108

జీజీహెచ్‌కు పంపించినవి
నోటి: 66 రొమ్ము: 56
గర్భాశయ: 42

తొలిదశలో గుర్తించి చికిత్స అందిస్తే వ్యాధి నయం...

క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించి చికిత్స అందిస్తే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు. రోజూ జిల్లాలోని సబ్‌సెంటర్లలోని వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ప్రత్యేక దృష్టి సారించాం. సిబ్బందికి స్క్రీనింగ్‌పై ప్రత్యేక శిక్షణ ఇచ్చాం. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరిస్తే వ్యాధి లక్షణాలను గుర్తించవచ్చు. ప్రతిఒక్కరూ ఎన్‌సీడీ సర్వేలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి
- డా.అరుణకుమారి, పీవో, ఎన్‌సీడీ సర్వే 4.0

దివ్యాంగులకు వాహన యోగం..!
కలెక్టరేట్‌లో ధ్రువపత్రాల పరిశీలన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో 70 శాతం దివ్యాంగత్వం దాటిన విద్యార్థులు, స్వయం ఉపాధి యూనిట్ల నిర్వాహకులకు కూటమి ప్రభుత్వం మూడు చక్రాల మోటారు సైకిళ్లు అందజేయాలని నిర్ణయించింది. ఏడు నియోజకవర్గాలకు 70 వాహనాలు మంజూరయ్యాయి. వీటి కోసం 156 దరఖాస్తులు అందాయి. వీటిని సంయుక్త కలెక్టర్ అపూర్వభరత్ ఛైర్మన్‌గా ఉన్న కమిటీ ఆధ్వర్యంలో వైద్యులు, రవాణా, దివ్యాంగుల శాఖ అధికారుల సమక్షంలో క్షుణ్నంగా పరిశీలించారు. దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ సహాయ సంచాలకుడు ఏవై శ్రీనివాస్ తెలిపారు. డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ లక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమాధికారి నాగమల్లేశ్వరరావు, ఎంపీఏ హరనాథ్‌రెడ్డి, ఆర్థో సర్జన్ అశోక్‌కుమార్ తదితరులు ఉన్నారు.

737 పరిశ్రమల స్థాపనకు అనుమతులు
ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో గత త్రైమాసికంలో 737 పరిశ్రమల స్థాపనకు అనుమతులు జారీ చేసినట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన జిల్లాస్థాయి పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, ప్రగతిపై సమీక్షించారు. పరిశ్రమల స్థాపనకు 856 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 737 ఆమోదించామని, 119 వివిధ దశల్లో పరిశీలనలో ఉన్నాయన్నారు. ఏకగవాక్ష విధానంలో అనుమతులు జారీ చేస్తున్నామన్నారు. ఏపీఐఐసీ ద్వారా ప్రతిపాదించిన ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల్లో ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న కాంప్లెక్స్‌లను త్వరగా పూర్తి చేయాలన్నారు. 30వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2025కు సంబంధించి కాకినాడ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జరిగిన ఒప్పందాలపై చర్చించారు. ఆయా యాజమాన్యాలను సమన్వయం చేసుకుని త్వరగా పనులు చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జీవీవీఎస్ నారాయణ, భూగర్భ జలశాఖ డీడీ రాధాకృష్ణ, జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి సుబ్బారావు, సాంఘిక సంక్షేమశాఖ జేడీ శోభారాణి, తూనికలు, కొలతల శాఖ ఉప నియంత్రికులు జనార్దనరావు, డీటీసీ శ్రీధర్, ఎల్‌డీఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్, హాజరైన అధికారులు

అందుబాటులో యూరియా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం నాటికి 5,520 టన్నుల యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్‌కు గాను జిల్లాకు 35,576 టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికి 23,497 టన్నులు సరఫరా చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 3,111 టన్నులు, పీఏసీఎస్‌ల్లో 605 టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 1,477 టన్నులు, ఏపీ మార్క్‌ఫెడ్ వద్ద 287 టన్నులు, టోకు వ్యాపారుల వద్ద 40 టన్నులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మరో 870 టన్నుల యూరియాను జిల్లాకు కేటాయించారని, త్వరలో దిగుమతి అవుతుందని, ఎక్కడా కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నానో యూరియా 702 లీటర్లు అందుబాటులో ఉందన్నారు.

సేతుబంధన్ నుంచి గతిశక్తిలోకి..
పిఠాపురం ఆర్వోబీ పనులపై ఉపముఖ్యమంత్రి దృష్టి

పిఠాపురం వాసులను దీర్ఘకాలంగా వేధిస్తున్న సమస్యల పరిష్కారంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టిసారించారు. రైల్ ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని ఇటీవల స్థానికులతో ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తన దిల్లీ పర్యటనలో రైల్వేశాఖ మంత్రి అశ్విని శ్రీవైష్ణవ్‌ను కలిసి సేతు బంధన్ పథకంలో ఇదివరకు మంజూరైన పిఠాపురం ఆర్వోబీ పనులను ప్రధానమంత్రి గతిశక్తి పథకంలోకి మార్చాలని కోరారు. రైల్వే స్టేషన్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.
– ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, పిఠాపురం


ఆర్వోబీ నిర్మించాల్సింది ఈ రైల్వే గేటు వద్దనే

గత ప్రభుత్వంలో కదలిక లేక..

సేతుబంధన్‌లో పనులు రాష్ట్రాలే అమలు చేస్తుంటాయి. నిధులు దశలవారీగా విడుదలవుతాయి. ఉప్పాడ రైల్వే గేటు వద్ద ఆర్వోబీ నిర్మాణానికి గత ప్రభుత్వంలో రూ.40 కోట్లతో అంచనా వేసినా పనుల జోలికి పోలేదు. ఫలితంగా గత ఏడాది జనవరి నాటికి ఆ విలువ రూ.59.70 కోట్లకు పెరిగిపోయింది. అయినా భూసేకరణ జరగలేదు. గేటు పడిన ప్రతిసారీ ప్రయాణికులకు 20 నుంచి 30 నిమిషాల నిరీక్షణే. సేతు బంధన్‌లో ఉన్న ఈ పనులను పీఎం గతిశక్తిలోకి మార్చితే కేంద్రం నుంచి నిధులు వేగంగా, నేరుగా విడుదలవుతాయి. భూ సేకరణ, అటవీ అనుమతులు, రైల్వే క్లియరెన్స్‌లు ఒకే వేదికలో కొలిక్కివస్తాయి. ఆర్వోబీ పనులు నిర్ణీత గడువులో పూర్తవడానికి అవకాశం ఉంటుంది. దీంతో ఈ దిశగా ఉప ముఖ్యమంత్రి దృష్టి పెట్టారు.

ఆదర్శ స్టేషన్‌గా ..

పిఠాపురం ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతోంది. అష్టాదశ పీఠాల్లో ఒకటైన పురుహూతిక అమ్మవారు, శ్రీపాద వల్లభుడు కొలువైన ప్రాంతం కావడంతో మహారాష్ట్ర, కోల్‌కతా, ఒడిశా, కర్ణాటకతో పాటు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా వస్తుంటారు. వారి సౌకర్యార్థం స్థానిక రైల్వే స్టేషన్‌ను అమృత్ పథకం కింద అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే సుమారు రూ.2 కోట్లతో స్టేషన్‌ను ఆధునికీకరించారు. భక్తులకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని పవన్ కేంద్రాన్ని కోరుతున్నారు.

ఆర్వోబీ ఇలా

ఎక్కడ:	ఉప్పాడ రైల్వేగేటు వద్ద
వంతెన పొడవు:	700 మీటర్లు
గతంలో మంజూరుచేసిన నిధులు:	రూ.59.70 కోట్లు
భూసేకరణ విస్తీర్ణం:	3.80 ఎకరాలు
రైతులు:	40 మంది
ఇవ్వాల్సిన పరిహారం:	రూ.71.55 కోట్లు

(c) eenadu

సూర్యనారాయణస్వామి కల్యాణోత్సవం.. సర్వం సిద్ధం..

పెదపూడి, న్యూస్‌టుడే: ప్రత్యక్ష దైవం సూర్యనారాయణమూర్తి కల్యాణోత్సవానికి గొల్లలమామిడాడలోని ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. గురువారం స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు వేశారు. తాగునీరు, ప్రసాద వితరణలకు ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని ఈవో పాటి సత్యనారాయణ తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రథోత్సవం ప్రారంభమవుతుందని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కొవ్వూరి శ్రీనివాస బాలకృష్ణారెడ్డి తెలిపారు. రాత్రి 7 గంటల నుంచి కల్యాణ మహోత్సవం జరుగుతుందని వివరించారు.

జేఎన్‌టీయూకేలో 'హలో లోకేశ్'.. చకచకా ఏర్పాట్లు

గాంధీనగర్: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కాకినాడ పర్యటన నేపథ్యంలో జేఎన్‌టీయూకే ప్రాంగణంలో నిర్వహించే కార్యక్రమాల కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం మంత్రి లోకేశ్ పర్యటించే ప్రాంతాల్లో భాగంగా

యూనివర్సిటీలో పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే వనమాడి తదితరులు

జేఎన్‌టీయూకేలో ఏర్పాట్లను బుధవారం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వ భరత్, ఎస్పీ బిందు మాధవ్, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు తదితరులు పరిశీలించారు. జేఎన్‌టీయూకేలో రూసా నిధులతో నిర్మించిన పీజీ హాస్టల్ భవనాన్ని మంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో భవనాన్ని, ఏర్పాట్లు పరిశీలించారు. విద్యార్థులతో మమేకమయ్యేలా ఏర్పాటు చేసిన హాల్లో లోకేశ్ నిర్వహించే వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలించారు.

కోరమాండల్ ఆసుపత్రిలో..

సర్పవరం: కాకినాడ గ్రామీణం వలసపాకల బీచ్ రోడ్డులోని కోరమాండల్ ఆసుపత్రి నూతన భవనాన్ని బుధవారం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్, ఎస్పీ బిందుమాధవ్, కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తదితరులు పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు, లోపలి విభాగాల వివరాలు కోరమాండల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, హెచ్‌ఆర్ హెడ్ పద్మనాభం, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, నియోజకవర్గం కోకోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ కాకినాడ జిల్లా, కాకినాడ పట్టణ, డో.నెం.3-356-6, సర్పవరం, కాపురస్తులు తలాటం రెడ్డి నాయుడు గారి కుమారుడు వీరశంకరరావు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా:

దిగువ షెడ్యూలు ఆస్తులు మా క్లయింట్‌కి చెందిన స్వాధీన హక్కుభుక్తములలో యున్న స్వార్జితపు ఆస్తులు అయి ఉన్నవి. వాటిపై ఇతరులెవ్వరికీ ఎట్టి హక్కులు అధికారములు లేవు. ఇట్లుండగా మా క్లయింట్ కనిష్ఠ కుమారుడు పద్మనాభమూర్తి, వయస్సు 28 సం॥ చెడు వ్యసనాలకు మరియు చెడు అలవాట్లకు లోనై మా క్లయింట్‌కు చెందిన ఆస్తులను దుర్వినియోగం చేయు ప్రయత్నములు చేయుచున్నారు. అట్టి ప్రయత్నములు ఎంత మాత్రము చెల్లనేరవు. పద్మనాభమూర్తికి మా క్లయింట్ కుటుంబముతో ఎట్టి సంబంధము లేదు. పద్మనాభమూర్తి యొక్క చర్యలు మా క్లయింట్‌ను ఎంత మాత్రము బద్ధుడ్ని (బైండు) చేయవు.

ఆస్తి వివరం

కరప మండలం, కాకినాడ జిల్లా

గ్రామం స.నెం. పరిమితి

చిన మామిడాడ 26-1 ఎ.1.26ట్లు

చిన మామిడాడ 38-4 ఎ.0.16ట్లు

చిన మామిడాడ ఇ.నెం. 5-99 పెంకుటిల్లు 1598చ॥గ॥

చిన మామిడాడ స.నెం.112-7 - 587 చ॥గ॥

గాదం సత్యప్రభాకరరావు, న్యాయవాది 67-1-43/1, అశోక్‌నగర్, కాకినాడ

తేది: 26-01-2026 సెల్: 94417 12728

మాట్లాడుతున్న జ్యోతుల నవీన్, కూటమి నాయకులు

మంత్రి పర్యటన విజయవంతం చేయాలి

సామర్లకోట గ్రామీణం: మంత్రి నారా లోకేశ్ 30న జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో పర్యటనను విజయవంతం చేయాలని తెదేపా కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తెలిపారు. బుధవారం కొప్పవరంలోని ఎంపీ సానా సతీష్‌బాబు క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు ఎయిర్‌పోర్టులో లోకేశ్‌కు స్వాగతం పలికి కాకినాడ జేఎన్‌టీయూ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం, కార్యకర్తల సమావేశానికి హాజరవుతారని, 7గంటలకు తిరిగి ప్రయాణమవుతారన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, తెదేపా నాయకులు పెంకే శ్రీనివాస్‌బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, కటకంశెట్టి బాబి, కార్యాలయ ఇన్‌ఛార్జి మేకా లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం

చొల్లంగి గ్రామం, తాళ్లరేవు మండలం, కాకినాడ జిల్లా, దేవదాయ ధర్మదాయ శాఖ

ఖాళీ స్థలములు లైసెన్స్ హక్కునకు

ఈ టెండర్-కం-టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా, తాళ్లరేవు మండలం, చొల్లంగి గ్రామం లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు, కరప మండలం, పెనుగుదురు గ్రామంలో గల ఖాళీ స్థలములు 11 సంవత్సరముల కాలమునకు ఈ క్రింది పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం శ్రీయుత రీజనల్ జాయింట్ కమిషనర్, దేవదాయ ధర్మాదాయ శాఖ, రాజమహేంద్రవరం వారి పర్యవేక్షణలో ఈ టెండర్-కం-టెండర్ -కం-బహిరంగ వేలం నిర్వహించబడును.

వ.నెం.	ఆస్తి వివరములు	ధరావత్తు సొమ్ము.	వేలము జరుపు తేది సమయం ప్రదేశం	లీజు కాలము
1.	పెనుగుదురు గ్రామం, సర్వే నెం.176/1, గల ఖాళీ స్థలము, య.0.96.సెం॥	1,00,000/-	ది.12/2/2026 ఉదయం 10.00 గం॥లకు పెనుగుదురు గ్రామం సర్వే నెం.176/1 లోగల ఖాళీ స్థలమునందు.	నెల వారి అద్దె చెల్లించు పద్ధతి పైన అప్పగించిన కాలము నుండి 11 సంవత్సరములు. చెల్లిస్తున్న అద్దె పై ప్రతి 3 సం॥లకు 30% పెంపుదల చేయు నిబంధనపై తాత్కాలిక నిర్మాణమును నిర్మించుకుని వ్యాపారం చేసుకునే పద్ధతిపై
2.	పెనుగుదురు గ్రామం, సర్వే నెం.176/1, గల ఖాళీ స్థలము, య.0.97.సెం॥	1,00,000/-		

షరతులు:1) పాటలో పాల్గొనదలచిన వారు ఖాళీస్థలము ఒక్కంటికి పైన పేర్కొన్న ధరావత్తును నగదు రూపమున గాని డిడి రూపమున గాని, ఆన్‌లైన్ ద్వారా గాని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, చొల్లంగి వారి పేరట చెల్లించిన వారు మాత్రమే పాటలో పాల్గొనటకు అర్హులు.

2) e-టెండర్ వివరములకు http:tenderreprocurement.gov.in నందు ది.వి.31-01-2026నుండి చూడవచ్చును. E.Tender bid document download dt 31-01-2026 ఉదయం 10 గం॥ల నుండి Bid document submission closing date 12-02-2026 ఉదయం 9.00 గం॥ల వరకు.

3) సీల్డ్ టెండర్ కొరకు షెడ్యూలు రూ.500/- చెల్లించి 31-01-2026 నుండి 11-02-2026 సాయంత్రం 5 గం॥ల వరకు దేవస్థానం కార్యాలయమునందు పొందవచ్చును.

4) సీల్డ్ టెండర్ 12-02-2026 గురువారం ఉదయం 10 గం॥లోపు వేలం జరుగు ప్రదేశం నందలి టెండర్ బాక్స్ నందు దాఖలు చేయవలెను.

5) ఇతర షరతులు మరియు పూర్తి వివరాలకు కార్యనిర్వహణాధికారి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చొల్లంగి వారి కార్యలయము నందు స్వయముగా గాని సెల్ నెం. 8639615148 ద్వారా గాని తెలుసుకొనవచ్చును.

చొల్లంగి తేది : 28-01-2026 సం/- జి.శివబాబు కార్యనిర్వాహణాధికారి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం,చొల్లంగి

నేడు పట్టు రైతుల సదస్సు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలులోని పట్టు పరిశ్రమ కేంద్రంలో పట్టు రైతుల సదస్సు గురువారం ఉదయం 9.30 గంటలకు జరుగుతుందని శాస్త్రవేత్త భువనేశ్వరి తెలిపారు. కేంద్రీయ పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పట్టు రైతులంతా హాజరుకావాలని కోరారు.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్సులు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.అంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగులు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్ TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-I (జూనియర్స్)

మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)

మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

ప్రతిభకు వేదిక.. విజ్ఞాన దీపిక ..!

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

దేవీచౌక్, శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సెమినార్ హాలులో జరిగిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా డీవీఈవో డి.విజయశ్రీ హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు ఈనాడు-ఈటీవీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు అన్ని పోటీల్లోనూ పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ఈనాడు-ఈటీవీ ప్రోత్సహిస్తోందన్నారు. 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 120 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో డివిజన్‌స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. అందులోని విజేతలకు ఇక్కడ జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

మాట్లాడుతున్న డీవీఈవో విజయశ్రీ వేదికపై 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి

పోటీలకు హాజరైన విద్యార్థులు

నాలుగు విభాగాల్లో..

రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం, తుని, మండపేట, కొవ్వూరు పట్టణాల్లోని 23 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ప్రతి కళాశాల నుంచి వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో ముగ్గురు చొప్పున జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

విజేతలు వీరే..

● వ్యాసరచన: ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎ.హాసిని (కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల), కె.లితిక (శశి జూనియర్ కళాశాల, మండపేట), ఎస్.కీర్తి భావన (శశి జూనియర్ కళాశాల, మండపేట) నిలిచారు.

● చిత్రలేఖనం: వి.శివలీల (విజ్ఞాన జూనియర్ కళాశాల, మండపేట), ఎం.ప్రణీత, (కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల), వి.దుర్గా శ్యామల (విజ్ఞాన జూనియర్ కళాశాల, మండపేట) తొలి మూడు స్థానాలు సాధించారు.

● ఉపన్యాసం: డి.శేషశ్రీ (ఆదిత్య జూనియర్ కళాశాల, మండపేట), ఎం.దయాసాగర్ (ఆదిత్య జూనియర్ కళాశాల, మండపేట), కె.భాగ్యలక్ష్మి (ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజమహేంద్రవరం) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమలు పొందారు. ● క్విజ్: జి.లీలా లహరి (ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాకినాడ), ఎం.జోత్స్న (కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల), వెంకట్ నవీన్ (శశి జూనియర్ కళాశాల, మండపేట) మొదటి మూడు స్థానాలు సాధించారు.

భయం పోయింది

ప్రసంగం, వక్తృత్వ పోటీల్లో విజేతగా నిలిచాను. ఈ పోటీల ద్వారా నాలో ఆత్మస్థైర్యం రెట్టింపైంది. ఎటువంటి పోటీల్లోనైనా పాల్గొని నలుగురిలో ధైర్యంగా మాట్లాడే చొరవ వచ్చింది.

– శేషశ్రీ, ఆదిత్య జూనియర్ కళాశాల

చిత్రలేఖనంలో బహుమతి అందుకున్నా..

చిన్ననాటి నుంచి చిత్రలేఖనం అంటే ఇష్టం. చదువుతోపాటు హాబీగా పలు రకాల చిత్రాలు గీయడం నేర్చుకున్నా. ఇటీవల 'ఈనాడు' ఆధ్వర్యంలో మా కళాశాలలో పోటీలు నిర్వహించారు. అక్కడ విజయం సాధించటంతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఇక్కడ కూడా విజేతగా నిలిచి, బహుమతి అందుకోవడం ఆనందంగా ఉంది.

– వంకల శివలీల, విజ్ఞాన్ జూనియర్ కళాశాల

పోటీతత్వం అలవడింది..

వ్యాసరచన పోటీల్లో బహుమతి సాధించటం ఆనందంగా ఉంది. 'ఈనాడు' యువతకు క్రీడలతోపాటు చదువుకు సంబంధించిన పలు అంశాలపై ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల మాలోని పోటీతత్వం పెరిగింది. ఇటువంటి పోటీలు మరిన్ని నిర్వహించాలి.

– కీర్తి భావన, శశిజూనియర్ కళాశాల

సామాజిక అంశాలపై అవగాహన

'యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం' అనే అంశంపై ప్రసంగించి, బహుమతి సాధించాను. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువతపై ఎటువంటి అంశాలు ప్రభావం చూపుతున్నాయి. వాటివల్ల కలిగే నష్టాలు వివరించా. 'ఈనాడు' ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని పోటీలు నిర్వహించటం అభినందనీయం. దీని వల్ల యువతకు సామాజిక అంశాలపై అవగాహన పెరుగుతుంది.

– కె.భాగ్యలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాల

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph : 8142292071.

SOLAR PRODUCTS

Franchise Partner Opportunity to promote Renewable Energy Projects. For more details email to franchise@mslsolar.in

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్ట్‌గేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్ట్‌గేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్ట్‌గేజ్, బిజినెస్ రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

EENADU for Advertisement Contact: 8008597607

REAL ESTATE

FLAT FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి సిటీలో అపార్ట్మెంట్ నందు 2nd ఫ్లోర్‌లో 3 BHK Flats అమ్మకమునకు ఉన్నవి. లిఫ్ట్, కార్స్ పార్కింగ్, జనరేటర్స్ కలవు. Cont: 82970 66516.

JOBS

ల్యూమిరైన్ Pvt. Ltd., రావులపాలెంలో పనిచేయుటకు 1. లైన్ సూపర్‌వైజర్, 2. పర్చేజ్ అసిస్టెంట్ (MBA/ BBA/ B.Tech./ ఏదైనా డిగ్రీ) Fresher, 3. RM స్టోర్స్ అసిస్టెంట్ (స్టోర్‌లో 2Y అనుభవం), 4. అకౌంట్స్ అసిస్టెంట్ (ఫ్రెషర్ లేదా అనుభవం ఉన్నవారు, అకౌంటింగ్‌పై అవగాహన అవసరం). కాల్స్/ వాట్సాప్: 70328 76262.

రాజమండ్రిలో ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు ★క్యాషియర్ ★ స్టీవార్డ్స్ ★ స్టాల్ బోయ్స్ ★ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 90 5962 3320.

Rjy, శ్రీలక్ష్మి వెంకటేశ్వర వెహికల్ ఫైనాన్స్ నందు అనుభవం గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్(F) వ: 35 సం॥ పైన వారు కావలెను. ✆ 9666219999

తణుకు- లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూం)లో పని చేయుటకు లేడీ క్యాషియర్, సేల్స్ టెలికాలర్, సర్వీస్ టెలికాలర్ కావలెను. కాంటాక్ట్ సెల్: 96667 14613.

రాజమండ్రి అశోక థియేటర్‌వద్ద గోదావరి ఫిష్ షాపునందు పని చేయుటకు డ్రైవర్ మరియు వర్కర్స్ కావలెను. భోజనం+వ సతి కల్పించబడును. Cont. Cell: 9000 33 9911.

RJYలో కన్‌స్ట్రక్షన్ ఆఫీస్‌కు సీనియర్ అకౌంటెంట్ (3 సం|| Exp), సివిల్ ఇంజినీర్స్ (2 సం|| Exp), రిసెప్షనిస్ట్, లోన్స్ డాక్యుమెంటేషన్ చూడటానికి లేడీ స్టాఫ్ (వ: 30 లోపు) కావలెను. 8099191919

అన్ని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో స్కూల్స్, బ్యాంక్స్, హాస్పిటల్స్‌లోకి సూపర్‌వైజర్స్, ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, సెక్యూరిటీ, హెల్పర్స్. 10th-డిగ్రీ, MBA, ITI, డిప్లమో, B.టెక్. జీ: 18K-28K ✆ 9030569428, 9573635594.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-15 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

మసీదు సెంటర్ (కాకినాడ): జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమశిక్షణ పెంపే లక్ష్యంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్ష నిర్వహించారు. రోడ్డుప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో సంబంధిత పోలీసు స్టేషన్ల ఎస్సైలు, సీఐలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విచారణలో ఉత్తమ ప్రతిభ చూపిన పలువురు అధికారులు, సిబ్బందికి రివార్డులను అందజేశారు. ఏఎస్పీలు మనీష్ దేవరాజ్ పాటిల్, శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రాజానగరం: రాజానగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ బుధవారం తెలిపిన వివరాల మేరకు. అనపర్తి మండలం కుతుకులూరుకు చెందిన కర్రి శ్రీనివాసరెడ్డి(39) కొంతకాలంగా కాకినాడలో ఉంటున్నారు. ఆయనకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంగళవారం రాత్రి శ్రీనివాసరెడ్డి రాజానగరం వైపు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనుక నుంచి మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ అర్ధరాత్రి దాటాక మృతిచెందారు.

92.7 FM Rajamahendravaram ఈ FM Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
	19,000
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	32,500
గటగట	30,000
కొత్తకాయ: గండేరా	30,500
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	143-00
రిటైల్ లైవ్	170-00
డ్రెస్డ్	247-00
స్కిన్‌లెస్	281-00

కుటుంబ వ్యవస్థ గొప్పతనంపై నాటికల ప్రదర్శన

'కిడ్నాప్' నాటికలో ఒక సన్నివేశం

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో శ్రీమార్కండేయ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో 19వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటికల పోటీల్లో మంగళవారం రాత్రి రెండో రోజు తొలి ప్రదర్శనగా విశాఖపట్నం ఉక్కునగరం చైతన్య కళాస్రవంతి సభ్యులు 'అసత్యం' నాటికను ప్రదర్శించారు. కంటికి కనిపించేదంతా సత్యం కాదని, కనిపించనిదంతా అసత్యం కాదని నాటికలో వివరించారు. పి.బాలాజినాయక్ ఈనాటికకు దర్శకత్వం వహించారు.

పుస్తకాల్లో కన్నా పెద్దల మాటల్లోనే విజ్ఞానం

నేటి సమాజంలో యువత స్వార్థ జీవనానికి అలవాటుపడి తల్లిదండ్రులను దూరంగా ఉంచుతున్నారు. వందలకొద్ది పుస్తకాలు చదివితే లభించే విజ్ఞానంకన్నా మన ఇళ్లల్లో ఉండే పెద్దవాళ్లు చెప్పే మాటల్లో అంతకంటే ఎక్కువ విజ్ఞానం లభిస్తుంది. కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని తెలుపుతూ కిడ్నాప్ నాటిక ప్రదర్శన కొనసాగింది. ఈ నాటికను చెరుకూరి సాంబశివరావు రచించి దర్శకత్వం వహించారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కదిలిన రథం

కాకినాడ కలెక్టరేట్: బాల్య వివాహ రహిత కాకినాడ జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రచార రథంతో సిబ్బంది పయనమయ్యారు. ఐసీడీఎస్, ఛైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్, సీఆర్ఏఎస్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహ విముక్త భారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుధవారం ప్రచార రథాన్ని కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో బాల్య వివాహాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. 28 నుంచి ఫిబ్రవరి 12 వరకు వీటిలో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని సూచించారు. బాల్య వివాహాలు చేస్తే శిక్షలను వివరించాలన్నారు. ఐసీడీఎస్ పీడీ సీహెచ్.లక్ష్మి, జిల్లా బాలల పరరిక్షణాధికారి సీహెచ్.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్

గ్రామాల అధ్యయనానికి తమిళనాడు బృందం

సామర్లకోట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లోని పంచాయతీల పరిపాలన అధ్యయనానికి తమిళనాడు రాష్ట్రం పంచాయతీ రాజ్ ఉద్యోగుల బృందం బుధవారం సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రానికి చేరుకున్నారు. తమిళనాడు రాష్ట్ర శిక్షణ సంస్థ 30 మంది ఉద్యోగులను పంపించింది. ఈటీసీ ప్రిన్సిపల్ కేఎన్‌వీ.ప్రసాదరావు ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు పలు గ్రామల్లో పర్యటించనున్నారు. తొలిరోజు సామర్లకోట మండలం జి.మేడపాడు గ్రామ పంచాయతీని సందర్శించి పరిపాలన, సమావేశాలు, పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఈటీసీ ఫ్యాకల్టీ సభ్యులు శేషుబాబు, నిహారిక గ్రామ పంచాయతీల పాలన తీరును వివరించారు.

ఎల్ఆర్ఎస్, బీపీఎస్ లక్ష్యాలను పూర్తిచేయండి

కాకినాడ నగరం: కాకినాడ పట్టణాభివృద్ధి సంస్థ (కాడ) పరిధిలో భవనాల క్రమబద్ధీకరణ (బీపీఎస్), లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్)ల లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, జేసీ, కాడ వీసీ అపూర్వ భరత్ ఆదేశించారు. కాడ కార్యాలయంలో వైస్ ఛైర్మన్ (వీసీ) హోదాలో ఆయన బుధవారం సమీక్షించారు. ఆయన బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పురోగతిపై ఆరా తీశారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌లపై మరింత ప్రచారం చేసి మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. కాడ బీచ్ సుందరీకరణ, పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగు అధికారులను వీసీ ఆదేశించారు. కాడ పరిధిలో మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈట్ స్ట్రీట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అపూర్వ భరత్ ఆదేశించారు. వీసీ హోదాలో తొలిసారిగా కార్యాలయానికి వచ్చిన అపూర్వభరత్‌కు సంబంధిత విభాగాల అధికారులు స్వాగతం పలికారు.

(c) eenadu

కాకినాడ

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- ది రాజాసాబ్, మన శంకర వరప్రసాద్‌గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, అనగనగా ఒకరాజు, నారీనారీ నడుమ మురారీ, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- మన శంకర వరప్రసాద్‌గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, నారీనారీ నడుమ మురారీ, లక్ష్మీ- నారీనారీ నడుమ మురారీ(ఉ,సా), అనగనగా ఒకరాజు(మ,రా), సత్యగౌరి - మన శంకర వరప్రసాద్‌గారు, తిరుమల- మనశంకర వరప్రసాద్‌గారు, సీఅండ్‌సీ 1- అనగనగా ఒకరాజు, సీఅండ్‌సీ 2- నారీనారీ నడుమ మురారీ, శ్రీప్రియ - దిరాజాసాబ్, పద్మప్రియ- అనగనగా ఒకరాజు, సూర్య1(వాకలపూడి) - అనగనగా ఒక రాజు(ఉ,సా), నారీనారీ నడుమ మురారీ(మ,రా), సూర్య 2.- మనశంకర వరప్రసాద్‌గారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాటా- 13, 15, వంకాయలు- 30, 34, 46, బెండకాయలు- 40, పచ్చిమిర్చి- 52, 56, 58, కాకరకాయ- 56, బీర- 40, 46, క్యాలీఫ్లవర్- 20, 25, క్యాబేజీ- 20, క్యారెట్- 30, దొండకాయలు- 50, 54, బంగాళాదుంపలు- 18, 24, ఉల్లి- 25, 32, దోసకాయలు- 36, చిక్కుళ్లు- 32, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 28, కీరదోస- 36, బీన్స్‌కాయలు- 70, అల్లం- 70, క్యాప్సికం- 68, బొబ్బర్లు- 26, చిలకడదుంపలు- 40, ఒకటి చొప్పున ఆనపకాయ- 15, 17, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 6, 8, మునగకాడ- 14, 16, మామిడికాయ- 25, 30, నిమ్మకాయలు(డజన్) - 24, 30.

వైభవంగా వేంకటేశ్వరుడి కల్యాణోత్సవాలు ప్రారంభం

పెండ్లికుమారుడు, పెండ్లి కుమార్తెలకు నూతన వస్త్రాలను సమర్పిస్తున్న ఈవో, ఛైర్మన్, సభ్యులు, భక్తులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: జగన్నాథపురంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాలను బుధవారం వైభవంగా ప్రారంభించారు. ఉదయం శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీవేంకటేశ్వరస్వామి ధృవమూర్తులకు పంచామృతాభిషేకం జరిగింది. అనంతరం స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలను చేసేందుకు నూతన వస్త్రాలను మంగళ వాయిద్యాల నడుమ ఈవో సత్యవాణి, ఛైర్మన్ మల్లాడి ఏడుకొండలు, ధర్మకర్తల మండలి సభ్యులు సమర్పించారు. రాత్రి ఆలయ అర్చకులచే అంకురార్పణ నిర్వహించారు. ఆలయ ఈవో సత్యవాణి, ఛైర్మన్ ఏడుకొండలు మాట్లాడుతూ.. గురువారం భీష్మ ఏకాదశి సందర్భంగా ఉదయం ఆర్జిత సేవలు, హోమం, ధ్వజారోహణ, రాత్రి స్వామి అమ్మవార్ల దివ్య కల్యాణోత్సవం జరుగుతుందన్నారు.

గోదాముల్లోనే గోధుమ పిండి

సరకుల పంపిణీలో అధికారుల నిర్లక్ష్యం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాయితీ గోధుమ పిండి పంపిణీలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు విఫలం చెందుతున్నారు. పట్టణాలు, వాటికి ఆనుకుని ఉన్న మండలాల్లో రేషన్‌కార్డుదారులకు కిలో రూ.20 చొప్పున గోధుమ పిండిని ప్రభుత్వం సరఫరా చేస్తున్నా. . డీలర్లకు చేరవేయడంలో, పేదలకు అవగాహన కల్పించడంతో యంత్రాంగం చొరవ తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరాలు, పట్టణాల్లో ఆహార నియయావళిలో మార్పులతో గోధుమపిండి వినియోగం పెరిగింది. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.45 నుంచి రూ.60 ధర ఉండగా, చౌక దుకాణాల్లో కార్డుకు కిలో రూ.20 చొప్పున అందుబాటులోకి తెచ్చారు. జనవరిలో కాకినాడ నగరంలోని 80 వేల కార్డుదారులకు 33 వేల టన్నుల గోధుమ పిండిని సరఫరా చేయగా, కేవలం 13 టన్నులు మాత్రమే విక్రయించారు.

కాకినాడ ఎంఎల్ఎస్ పాయింట్‌లో గోధుమ పిండి నిల్వలు

వచ్చేనెల గ్రామీణం లోనూ..

ఫిబ్రవరిలో కాకినాడ నగరంతో పాటు కాకినాడ గ్రామీణ మండలంలోనూ రాయితీ గోధుమపిండి పంపిణీ చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఈ నేపథ్యంలో కాకినాడ అర్బన్, రూరల్ మండలాల్లో 172 చౌక దుకాణాల్లోని 1.34 లక్షల కార్డులకు 87 వేల టన్నుల సరకు సరఫరాకు అవకాశం ఉంది. ఆ మేరకు సరకు వచ్చింది. ఇక మూడు రోజులే వ్యవధి ఉన్నా.. 50 శాతం మంది డీలర్లు కూడా డీడీలు ఇవ్వలేదు. దీంతో వచ్చే నెలలోనూ పూర్తిస్థాయిలో కార్డుదారులకు రాయితీ సరకు అందే పరిస్థితి కనిపించడం లేదు. దీనిపై పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు ఎం.దేవులనాయక్ మాట్లాడుతూ డీలర్లకు అవగాహన కల్పిస్తున్నామని, ఎంత సరకైనా సరఫరాకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

మేజిస్ట్రేట్‌గా నాగేంద్ర

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ మూడో స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా సీహెచ్ నాగేంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు పలువురు పోలీసులు, సంబంధిత కోర్టు సిబ్బంది మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉద్యోగమేళా రేపు

కాకినాడ నగరం: జిల్లా ఉపాధి కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 10.30 గంటకు ఈ మేళా ప్రారంభమవుతుందన్నారు. ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొని ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసుకుంటాయన్నారు. పదో తరగతి, ఇంటర్, ఏదేని డిగ్రీ, ఎంబీఏ చదివిన యువతీ, యువకులు ఈ మేళాకు హాజరుకావచ్చునన్నారు. వివరాలకు కార్యాలయ పని వేళల్లో 86398 46568 నంబరును సంప్రదించాలి.

ఉద్యానంలో వ్యర్థాల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గాంధీనగర్ పార్కులో పేరుకుపోయిన వ్యర్థాలను బుధవారం తొలగించారు. ఈనెల 25న ఈనాడులో 'నడక దారి చెంత కలత' శీర్షికతో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. చెత్తను సిబ్బంది వాహనం ద్వారా తరలించి, పరిసరాలను శుభ్రం చేశారు.

గుంతలను పూడ్చారు..

మసీదుసెంటర్: రామారావుపేటలోని తెలుగుతల్లి కూడలి వద్ద రహదారి అధ్వానంగా ఉంది. గతంలో మంచినీటి పైపులైనుకు మరమ్మతులు చేసి గుట్టలా పూడ్చి వదిలేశారు. దీనిపై ఇటీవల ఈనాడులో వార్త ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

మరో 183 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

ఓటర్ల వివరాలను తెలియజేస్తున్న డీఆర్వో వెంకటరావు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఓటర్ల సౌలభ్యం, సంఖ్య, భవనాల పటిష్టత అంశాల దృష్ట్యా త్వరలో జిల్లాలో మరో 183 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని డీఆర్వో జె.వెంకటరావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా కార్యక్రమాలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ప్రత్యేక సంక్షిప్త సవరణ(సర్) వంటి అంశాలను వివరించారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,640 పోలింగ్ కేంద్రాల పరిధిలో 16,46,751 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 2026,జనవరి 1 నుంచి 26 వరకు కొత్తగా ఓటు నమోదు, తొలగింపు, చేర్పులు,మార్పులు, బదిలీకి 1,737 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. గదుల సాయి బాబా(తెదేపా), రావూరి వెంకటేశ్వరరావు (వైకాపా), ఏవీవీ సత్యనారాయణ (జనసేన), పోలిశెట్టి శ్రీనివాస్ (కాంగ్రెస్), పలివెల వీర బాబు(సీపీఎం), సబ్బారపు అప్పారావు(బీఎస్పీ), ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండబాబు, చిత్రంలో మెరైన్, మత్స్యశాఖ అధికారులు

ఆధునిక సాంకేతికతతో మత్స్యకారులకు భద్రత: ఎమ్మెల్యే

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు అందిస్తున్న ఆధునిక సాంకేతిక సాయం వారి భద్రతకు తోడ్పడుతోందని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. ఏటిమొగ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఆధ్వర్యంలో బోట్లకు సాంకేతికత వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని బోటు ఓనర్లను ఉద్దేశించి మాట్లాడారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. సముద్రంలో మత్స్య సంపద ఉనికి, తుపానుల సమాచారం తెలిపేందుకు అవసరమైన సాంకేతిక పరికరాలను ఉచితంగా అందిస్తున్నారన్నారు. జిల్లాలో ఈ పరికరాలను 1600 మందికి అందించారన్నారు. అయితే వీటిని కొందరే వినియోగిస్తున్నారని కొండబాబు గుర్తుచేశారు. ఇండియన్ కోస్ట్ గార్డు కమాండెంట్ రోహిత్ బి.శెట్టి మాట్లాడుతూ.. ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఆవిర్భవించి 50 ఏళ్లని, మత్స్యకారుల భద్రత కోసం పలు సాంకేతికపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మత్స్యశాఖ జేడీ కృష్ణారావు, ఏడీ కె.కరుణాకరరావు, కోరంగి ఎస్‌ఆర్వో వరప్రసాద్ వర్మ, బోటు యజమానుల సంఘ ఉపాధ్యక్షుడు మల్లాడి రాజు, కార్యదర్శి నాటి ధర్మారావు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు, అప్పడా డైరెక్టర్ లంకే నారాయణప్రసాద్, చింతా పేర్రాజు, తుమ్మల రమేష్ పాల్గొన్నారు.

రెండో రోజు ప్రయోగ పరీక్షలు ప్రశాంతం

కాకినాడ నగరం: ఇంటర్మీడియట్ రెండో రోజు బుధవారం నిర్వహించిన ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇంటర్ ఒకేషన్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పరీక్షలు జరిపారు. 8 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు ఉదయం పూట 642 మందికి గాను 568 మంది పరీక్ష రాశారు. మధ్యాహ్నం పూట 554 మందికి గాను 532 మంది పరీక్ష రాశారు. పరీక్షల పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఇంటర్ విద్య అధికారి వి.కేశవరావు ఎంఎస్ఎన్ జూనియర్ కళాశాల, బాలాజీ చెరువు ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాలలను పరిశీలించారు. రెండోరోజు పరీక్షలు ప్రశాంతంగానే ముగిసినట్లు ఆయన తెలిపారు.

ఎంఎల్ఎస్ పాయింట్ నిర్వహణపై అసంతృప్తి

తనిఖీ అనంతరం సిబ్బందికి సూచనలిస్తున్న మాలకొండయ్య

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ మండల స్థాయి సరకుల నిల్వ కేంద్రం (ఎంఎల్ఎస్ పాయింట్)ను బుధవారం రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వై.మాలకొండయ్య తనిఖీ చేశారు. ఫిబ్రవరి నెలకు చౌక దుకాణాలకు తరలిస్తున్న బియ్యం, పంచదార, గోధుమపిండిని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. కచ్చితమైన తూకంతో సరకులు ఇవ్వడం లేదని గుర్తించారు. తద్వారా డీలర్లు పేదలకు కోత పెడుతున్నారని, వేబ్రిడ్జి ద్వారానే సరకులు ఇవ్వాలని సూచించారు. ఇక్కడి నుంచి వాహనాల్లో తరలిస్తున్న సరకుల్లో మార్గం మధ్యలో తరుగు వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని, వీటిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించమన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సరకు రవాణా వాహనాలను సకాలంలో సమకూర్చకపోతే చర్యలు తప్పవన్నారు. ఇక్కడ గుర్తించిన లోపాలను రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పంతం నానాజీ ద్వారా కూటమి ప్రభుత్వానికి తెలియజేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. మండల సరఫరా అధికారి శ్రీనివాస్, భాజపా నాయకులు ఏడిద కృష్ణ, గాలిదేవర శేఖర్ తదితరులు ఉన్నారు.

పారా అథ్లెటిక్స్ క్రీడాకారుల ప్రతిభ

పతకాలు సాధించిన క్రీడాకారులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఈనెల 27న నెల్లూరులో నిర్వహించిన 8వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026 పోటీల్లో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలున్న క్రీడాకారులు ప్రతిభ చూపి పతకాలు సాధించారని కాకినాడ సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ పి.గిరిప్రసాద్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. కాకినాడ రూరల్‌కి చెందిన ఆర్.భరద్వాజ్ 1500, 400 మీటర్ల రన్నింగ్ రేసులో ద్వితీయ స్థానం, కాజులూరు మండలానికి చెందిన సింహాద్రి, శృతి షార్ట్‌పుట్‌లో తృతీయస్థానం కైవసం చేసుకున్నారన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను డీఈవో పి.రమేష్ అభినందించారు.

పాలు లేకుండా నెయ్యి తయారీ వైకాపాకే చెల్లు

తెదేపా జిల్లా అధ్యక్షుడు నవీన్‌కుమార్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పాలు లేకుండా నెయ్యి తయారు చేయడం వైకాపాకే సాధ్యమని తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ వ్యాఖ్యానించారు. నెయ్యి కల్తీకి ఇన్నోవేషన్ హబ్‌గా వైకాపా పేరుగాంచిందని ఆయన ఆరోపించారు. బుధవారం నవీన్‌కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. తెదేపా ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుమల లడ్డూపై అనుమానాలు వ్యక్తమయ్యాయన్నారు. సిట్ దర్యాప్తులో ఆ అనుమానాలు నిజమయ్యాయని పేర్కొన్నారు. కనీసం చుక్క పాలు కూడా లేకుండా రసాయనాలతో లడ్డూలు తయారు చేశారని గుర్తుచేశారు. టెండరు నిబంధనలను తుంగలో తొక్కి, డెయిరీ అనుభవం, టర్నోవర్ లేని కంపెనీలకు లడ్డూ తయారీ బాధ్యతలు అప్పగించి రూ.235 కోట్లు వైకాపా హయాంలో దోచేశారని ఆరోపించారు. వైకాపా అయిదేళ్ల కాలంలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60 లక్షల కిలోల నెయ్యి కల్తీదేనన్నారు. ఈ వ్యవహారంలో వైకాపా నేతల అందరి పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కల్తీగాళ్లు తప్పు తెలుసుకుని క్షమాపణ కోరాలని లేని పక్షంలో కలియుగ దైవం ఆగ్రహానికి గురికాకతప్పదని నవీన్ హెచ్చరించారు.

కళాకారులకు చేయూతనిద్దాం

కొనుగోలుదారులతో సందడిగా ఉన్న చేనేత హస్తకళా ప్రదర్శన

గాంధీనగర్, న్యూస్‌టుడే: కళాకారుల చేతుల్లో తయారైన కళాత్మక వస్తువులు కొనుగోలు చేసి చేనేత వస్త్రాలు, హస్తకళలను ప్రోత్సహించాలని మేనేజర్ ఖైజర్ అన్నారు. జేఎన్‌టీయూకే ఎదురుగా మైదానంలో ఆల్ ఇండియా హేండ్‌లూమ్, హేండీక్రాఫ్ట్ షాపింగ్ ఎక్స్‌పో-2026 పేరిట ప్రదర్శన, అమ్మకాలు నిర్వహిస్తున్నారు. క్రాఫ్ట్, వీవర్స్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఖైజర్, దిలీప్‌సింగ్‌లు మాట్లాడుతూ.. ఈప్రదర్శనలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభ్యమయ్యే వస్తువులను ఒకచోటకు చేర్చి విక్రయిస్తున్నామన్నారు. బెంగాల్ కాటన్ చీరలు, కళంకారీ వస్త్రాలు, డ్రెస్ మెటీరియల్స్, ఖాదీ చొక్కాలు, బెడ్‌షీట్స్, పెయింటింగ్స్, టెరికోటా ఐటమ్స్, 1గ్రామ్ గోల్డ్ జ్యూవలరీ, డ్రెస్ మెటీరియల్, చెప్పులు, తదితర వస్తువులు లభిస్తాయన్నారు. రోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 వరకు ప్రదర్శన ఉంటుంది. చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి చేయూత నివ్వాలన్నారు. ప్రవేశం ఉచితమని, సెలవురోజుల్లోనూ ప్రదర్శన ఉంటుందన్నారు.

ఆద్యంతం ఆకట్టుకున్న యక్షగానం

యక్షగానంలో కళాకారులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కర్ణాటకలో పేరుగాంచిన యక్షగానాన్ని కాకినాడలో చూసిన సంగీత ప్రియులు ఆనందపారవశ్యం చెందారు. యక్షగానంలో నరకాసుర వధ సంప్రదాయ జానపద నృత్య ప్రదర్శన ప్రేక్షకులను సమ్మోహితుల్ని చేసింది. సంగీత విద్వత్సభ వార్షికోత్సవ సంక్రాంతి గానసభల్లో, సభ వ్యవస్థాపక కార్యదర్శి మునుగంటి శ్రీరామ్మూర్తి శత జయంతి ఉత్సవాలను సూర్యకళామందిరంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం సంగీత కార్యక్రమాలను ముఖ్య అతిథిగా హాజరైన ఆర్‌ఏ.రావు, వంశీ, వాడ్రేవు వీరలక్ష్మీదేవి, డాక్టర్ కాళ్లకూరి శైలజ, పి.సుబ్రహ్మణ్యంలు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం కర్ణాటకకు చెందిన ధీమహి యక్షగాన కళాకేంద్ర వారిచే నరకాసుర వధే యక్షగాన సంప్రదాయ జానపద నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. సంస్థ కార్యదర్శి వక్కలంక రామకృష్ణ, ఎంవీజీ.కృష్ణంరాజు, గట్టి శ్రీకృష్ణదేవరాయ వెంకట్రావు, రామనాథం, కళాభిమానులు పాల్గొన్నారు.

అలరించిన నాటిక ప్రదర్శనలు

సత్యాన్వేషణ నాటికలోని సన్నివేశం

గాంధీనగర్, న్యూస్‌టుడే: ది యంగ్‌మెన్స్ హ్యాపీ క్లబ్ నెలవారీ కళార్చనలో భాగంగా బుధవారం దంటు కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమాలు అలరింపజేశాయి. తొలుత కార్యక్రమాలను సంస్థ ప్రధాన కార్యదర్శి పి.వి.రావు, కార్యదర్శి చిన్ని బిల్లి రవి ఆనంద్, మార్ని జానకిరామ్‌చౌదరి, పుల్లారావు, మణిబాల తదితరులు జ్యోతిని వెలిగించి, దంటు సూర్యారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. తొలుత నటరాజ కళామందిర్‌కు చెందిన నాట్యాచార్య ఆనెం ప్రసాద్ శిష్యబృందంచే జరిగిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తదుపరి కార్యక్రమంలో భాగంగా పి.టి.మాధవ్ రచించిన సత్యాన్వేషణ నాటికను ప్రదర్శించారు. పొన్నాడ ముత్యాలరావు దర్శకత్వంలో సాగిన నాటిక ప్రదర్శన ఆద్యంతం ప్రేక్షకులను ఆలోచింపజేస్తూ సాగింది. చివరిగా నంది, బంగారు గరుడ పురస్కారాల గ్రహీత డిఎస్‌పి.రావుచే మయసభ ఏకపాత్ర ప్రదర్శన రంజింపజేసింది. అనంతరం కళాకారులను సంస్థ తరపున సత్కరించారు. పంపన దయానంద బాబు, రఘుబాబు, శ్రీనివాసు కళాభిమానులు పాల్గొన్నారు.

అ వీ ఇ వీ అన్నీ

ఉచిత కంటి పరీక్షలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం రేచర్లపేటలోని కమ్యూనిటీ హాల్లో సిరి ఆప్టికల్స్‌చే సుమారు 250 మంది కంటి పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు మొండి రవికుమార్, ఆలీమ్‌లు ప్రారంభించారు. ఇందులో 154 మందికి కంటి దోషాలను గుర్తించి వారికి కళ్లజోళ్లు, మందులను అందజేశారు. ఎన్‌టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధి కెవిబి. ఆచారి, ముఖ్య అతిథి రవికుమార్ మాట్లాడారు. సిరి ఆప్టికల్స్ అధినేత ప్రసాద్‌ను సత్కరించారు. సంఘ నాయకులు భావరాజు, సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు, ఎ.రామకృష్ణ, మోహర్‌కుమార్, అప్పారావు, అచ్చన తదితరులు పాల్గొన్నారు.

జనగణనకు సన్నద్ధత

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో జనగణనకు సన్నద్ధం కావాలని జనాభా లెక్కల సంచాలకుడు నివాస్ ఆదేశించారు. బుధవారం ఆయన అమరావతి నుంచి జిల్లా అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి డీఆర్వో వెంకటరావు, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం హాజరయ్యారు. జిల్లాలోని గ్రామాలు, వార్డులు, పట్టణాలు, నగరాల్లో వార్డు, డివిజన్లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఈనెల 31లోగా నివేదించాలని ఆయన ఆదేశించారు.

నైపుణ్యాలు సాధించేందుకు దోహదం

సాంబమూర్తినగర్(కాకినాడ): క్వాంటమ్ కంప్యూటింగ్ మౌలిక నైపుణ్యాలు సాధించేందుకు ఎంతో దోహదపడుతుందని రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.బీవీ తిరుపణ్యం అన్నారు. కాకినాడ జగన్నాథపురం అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి అధ్యక్షతన క్వాంటమ్ కంప్యూటింగ్‌పై ఏర్పాటుచేసిన రెండురోజుల జాతీయస్థాయి కార్యశాల బుధవారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా తిరుపణ్యం పాల్గొని మాట్లాడారు. రిసోర్స్ పర్సన్లుగా క్వాంటమ్ రీసెర్చ్ సైంటిస్ట్ డా.జ్ఞాన్ యల్లా, పులివెందుల జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎస్.దామోదరయ్య వ్యవహరించారు. వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.సువర్చల, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం.వసంతలక్ష్మి, కన్వీనర్ డా.బి.సూర్యనారాయణ దేవర పాల్గొన్నారు.

ఆర్డీవోలతో అర్జీలపై సమీక్ష

కాకినాడ కలెక్టరేట్: కలెక్టరేట్‌లో బుధవారం ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ అర్జీలపై సమీక్షించారు. మ్యుటేషన్స్‌కు సంబంధించి ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

8 బార్లకు గెజిట్ నోటిఫికేషన్

కాకినాడ కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 2025-28 సంవత్సరానికి 8 బార్లకు బుధవారం ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. కాకినాడ నగపాలక సంస్థలో 4, సామర్లకోట, పిఠాపురం, పెద్దాపురం, తుని పురపాలక సంఘాల్లో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 8 బార్లకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్, హైబ్రీడ్ పద్ధతిలో దరఖాస్తులు దాఖలుకు ఫిబ్రవరి 4 సాయంత్రం 6 గంటల వరకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.

తవ్వి వదిలేశారిలా..!

కాకినాడ గొడారిగుంట మూడు గుళ్ల సమీపంలోని సురేష్‌నగర్ బైపాస్ రహదారిలో భూగర్భ పైపులైను నిమిత్తం తవ్వకాలు చేపట్టారు. పని పూర్తయిన తరువాత గుంతను పూడ్చలేదు. మట్టిని రోడ్డుపై వేసి వదిలేశారు. దీంతో రాకపోకల సమయంలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్**

జీజీహెచ్‌కు 100 పరుపుల వితరణ

సూపరింటెండెంట్‌కు పరుపులకు సంబంధించిన పత్రాన్ని అందజేస్తున్న దుగ్గన బాబ్జి తదితరులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం, మేము సైతం స్వచ్ఛంద సేవా సమితి రూ.2 లక్షలు విలువజేసే 100 పరుపులను అందజేశారు. బుధవారం జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారికి వీటిని అందజేశారు. ఉమ్మడి తూగో జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దుగ్గన బాబ్జి మాట్లాడుతూ.. పేద ప్రజలకు నిరంతరం వైద్య సహాయం అందించాలన్నదే సంస్థ ముఖ్య లక్ష్యమన్నారు. పరుపులను సమకూర్చిన దాతలు డా.కొండమూరి సత్యనారాయణ, చిక్కం రామచంద్రరావు, దుగ్గన నాగబాబు, సుంకర నాయుడు, కొలగాని మూర్తి, పుప్పాల కుమార్ తదితరులను జీజీహెచ్ సూపరింటెండెంట్ సత్కరించారు.

పోర్టు కార్యకలాపాలను అడ్డుకుంటాం

సీ పోర్టు సీఈవోకు సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పోర్టు కార్యకలాపాలను అడ్డుకుంటామని కార్మిక సంఘాల నేతలు తెలిపారు. ఈ మేరకు బుధవారం సీ పోర్టు సీఈవోకు సమ్మె నోటీసును అందజేసి రైతులు, కార్మికులు చేసే సమ్మెకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సీ పోర్టులను అదానీ పరం చేయడాన్ని కార్మిక, రైతు సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. కాకినాడ పోర్టు వ్యాపారాన్ని అదానీ తన పలుకుబడితో గంగవరం పోర్టుకు తరలించుకుపోవడం వల్ల ఇక్కడ పనిచేసే కార్మికులు, చిన్న కాంట్రాక్టర్లకు పనిలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు చెక్కల రాజ్‌కుమార్, మలకా రమణ, మేడిశెట్టి వెంకటరమణ, తోకల ప్రసాద్, తాళ్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ కలెక్టరేట్: ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెకు సంబంధించిన నోటీసును బుధవారం స్థానిక జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో చలమయ్యకు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రమళ్ల పద్మ, రాయుడు నాగలక్ష్మి అందజేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.

ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను అమలు కోరుతూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె చేయనున్నట్లు ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిట్ట శ్రీను, రొంగల ఈశ్వరరావులు పిలుపునిచ్చారు. బుధవారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. 2021లో జగన్ ప్రభుత్వం 1214 మెమో వల్ల భవన నిర్మాణ కార్మికులు నష్టపోతున్నారని అప్పటి ప్రతిపక్షాలైన తెదేపా, జనసేనలు విమర్శించాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే దాన్ని రద్దు చేస్తామని చెప్పి నేటికి రద్దు చేయలేదన్నారు. మోదీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల 13 రంగాల కార్మిక సంక్షేమ బోర్డులు రద్దు కాబడి, రూ.3 వేల కోట్లు సెస్ నిధులు దారిమళ్లనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ నిధులు, పథకాల కోసం దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సంఘ నాయకులు కె.విశ్వనాథం, నందీశ్వరరావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, ఆనందరావు, రవిబాబు పాల్గొన్నారు.

శెట్టి బలిజల మనోభావాలు దెబ్బతీయొద్దు


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: శెట్టిబలిజల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించరాదని రాజకీయ నాయకులను శెట్టి బలిజ జనజాగృతి జిల్లా అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు కోరారు. రామారావుపేట శెట్టిబలిజ సామాజిక భవనంలో జాగృతి కోశాధికారి రాయుడు సుధాకర్ తదితరులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కాకినాడ గ్రామీణ నియోజకవర్గానికి గత తెదేపా హయాంలో శెట్టిబలిజలకు టిక్కెట్టును కేటాయించారన్నారు. గత ఎన్నికల్లో ఆ సీటును జనసేనకు కేటాయించడంతో టిక్కెట్టు వేరే సామాజిక వర్గానికి దక్కిందన్నారు. అయినప్పటికీ నియోజకవర్గ సమన్వయకర్త (కోఆర్డినేటర్)గా శెట్టిబలిజకే కేటాయించారని నాగేశ్వరరావు గుర్తుచేశారు. ఇటీవల లోకేశ్ జన్మదిన వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తమ వర్గీయులను కించపరిచే విధంగా కొందరు వ్యవహరించారని ఆయన ఆరోపించారు. ఇది తెదేపా విధానాలకు విరుద్ధమన్నారు. తెదేపా శెట్టిబలిజలు, బీసీ వర్గీయులను ప్రోత్సహిస్తోందన్నారు. స్థానిక ఎన్నికల్లో తెదేపా బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పిస్తే జగన్ వాటిని 24 శాతానికి కుదించారన్నారు. గ్రామీణ నియోజకవర్గానికి పూర్తి ఇన్‌ఛార్జిగా శెట్టిబలిజ వర్గీయులనే నియమించాలని నాగేశ్వరరావు కోరారు. సంఘ నాయకులు ఆర్.సుధాకర్, కడలి సాయి, గోవిందరాజు, శివ, కృష్ణమూర్తి, నరాల శివ, పిల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఏదీ భద్రత..?

రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా ఓ వైపు రవాణా శాఖ, పోలీసు శాఖ అధికారులు ప్రకటనలతో హోరెత్తిస్తున్నారు. పెద్దఎత్తున ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే ఈ చిత్రాలను చూస్తుంటే.. కొందరు ఆటోవాలాలు ఇవేమీ తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే డెయిరీఫారం కూడలి వద్ద ఓ ఆటోలో బాలికలు పక్కన బ్యాగులు పెట్టుకుని వెనుక వైపు ప్రమాదకరంగా కూర్చున్నారు. డ్రైవరు సీటు పక్కన కూడా చిన్నారులను కూర్చోబెట్టుకుని ఆటోవాలా ప్రయాణిస్తున్నాడు. ఆటో అదుపు తప్పితే చిన్నారులకు భద్రత ఏదీ అంటూ పలువురు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రయాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్ (కాకినాడ)**

32 మందికి జైలు, జరిమానా

మసీదు సెంటర్ (కాకినాడ): మద్యం తాగి వాహనం నడిపిన 32 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా 13 మందికి జైలు శిక్ష 19 మందికి రూ.10 వేలు జరిమానా విధిస్తూ కాకినాడ మూడో స్పెషల్ అదనపు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చింతా నాగేంద్రరావు తీర్పు చెప్పారు. ఎస్పీ ఆదేశాల మేరకు నగర ట్రాఫిక్-1,2 విభాగ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 32 మందిపై కేసులు నమోదు చేశామని సీఐలు ఎన్.రమేష్, రామారావు తెలిపారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలి

పెదపూడి: రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయ శాఖ కాకినాడ ఏడీ దుర్గాలక్ష్మి అన్నారు. బుధవారం పెదపూడిలో చేపడుతున్న ఈపంట నమోదును ఆమె పరిశీలించారు. డివిజన్ పరిధిలో ఎక్కడా యూరియా కొరత లేదన్నారు. పంటలో యూరియా తక్కువ వాడితే పైరును తెగుళ్ల నుంచి సంరక్షించుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఏవో సత్యప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

నేడు కాలభైరవుడి తీర్థం

తాళ్లరేవు : కోరింగ పంచాయతీ సీతారామపురంలో కాలభైరవుడి తీర్థానికి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఏర్పాట్లు చేశారు. భీష్మఏకాదశి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

కాజులూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కాజులూరు, న్యూస్‌టుడే: రామచంద్రపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు వాసంశెట్టి సత్యం అధికారులతో కలిసి బుధవారం శంకుస్థాపనలు చేశారు. కాజులూరు మండలంలో రూ. 1.32 కోట్లతో, నియోజకవర్గంలో రూ.46లక్షలతో పనులు చేపట్టేందుకు భూమి పూజ చేశారు. మండలంలోని శలపాక విలేజ్ హెల్త్ క్లినిక్‌ను రూ.36 లక్షలతో నిర్మించనున్నారు. క్లినిక్ నిర్మాణానికి 6 సెంట్ల స్థలం దానం చేసిన దాత చంద్రు శ్రీహరిరావును పలువురు అభినందించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

భీష్మ ఏకాదశి పూజలకు ఏర్పాట్లు

విద్యుద్దీపాలతో అలంకరించిన గొల్లప్రోలు రామాలయం

గొల్లప్రోలు: గొల్లప్రోలులో భీష్మ ఏకాదశి పూజలకు ఆలయాలను సిద్ధం చేశారు. విద్యుద్దీపాలు, మామిడాకుల తోరణాలతో అలంకరించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు ప్రారంభిస్తారు. అధికసంఖ్యలో వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకం అమలుపై తనిఖీ

ఈనాడు కథనానికి స్పందన

చెందుర్తి ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేస్తున్న ఎంఈవో శివప్రసాద్

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం చెందుర్తిలోని ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ఎంఈవో-2 శివప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. బుధవారం ఈనాడులో 'ఆలస్యంగా అన్నం.. అలమటించే బాల్యం' శీర్షికతో వచ్చిన చిత్రకథనానికి విద్యా శాఖ అధికారులు స్పందించారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. పాఠశాలలకు మంగళవారం మధ్యాహ్న భోజనం ఆలస్యంగా రావడంపై వివరాలు తెసుకున్నారు. నివేదికను డీఈవో, ఆర్‌జేడీలకు పంపినట్లు ఎంఈవో -2 శివప్రసాద్ తెలిపారు.

టీవోటీలు పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలి

సామర్లకోట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో గ్రేడ్ 4, 5 పంచాయతీ రాజ్ అభివృద్ధి అధికారులకు శిక్షణ ఇచ్చే టీవోటీలు పూర్తి స్థాయిలో తర్ఫీదు పొంది ఆయా జిల్లాల్లో శిక్షణ ఇవ్వాలని ఎంపీడీవో సుశీల అన్నారు. బుధవారం సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రంలో టీవోటీలకు శిక్షణ కార్యక్రమాన్ని ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. మూడు రోజులపాటు ఇక్కడ నేర్చుకున్న టీవోటీలు ఆయా జిల్లాల్లోని పంచాయతీ అభివృద్ధి అధికారులకు ఆరు రోజుల పాటు శిక్షణ ఇస్తారన్నారు. రాష్ట్రంలో దాదాపు 10 వేల మంది పంచాయతీ అభివృద్ధి అధికారులు ఉన్నారని, వారికి ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు బ్యాచ్‌ల వారీగా తరగతులు జరగనున్నాయన్నారు. సభ్యులు చిన్నబ్బులు, రాజ్‌కుమార్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

జ్యోతి వెలిగించి శిక్షణను ప్రారంభిస్తున్న ఎంపీడీవో సుశీల

ఆహ్లాదం ఉండదు.. ఆట పరికరాలు కనిపించవు

పిఠాపురం, సర్పవరం, పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం, పిఠాపురం, కాకినాడ గ్రామీణం నియోజకవర్గాల్లో ఉద్యానాల అభివృద్ధిని అధికారులు గాలికొదిలేశారు. చిన్నారులు ఆడుకునేందుకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. దీంతో వారంతా ఆహ్లాదానికి దూరమవుతున్నారు. కొన్నేళ్లుగా అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించక ఉద్యానాల వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇప్పటికైనా వాటి అభివృద్ధిపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

కాకినాడ అర్బన్ లలితానగర్ ఉద్యానంలో శిథిలావస్థలో ఉన్న పరికరాలు

పిఠాపురంలో..

పిఠాపురంలో గడిచిన అయిదేళ్లలో అడపాదడపా నిధులు కేటాయించడం తప్పితే పూర్తిస్థాయిలో ఎక్కడా అభివృద్ధి చేసిన దాఖలాలు కనిపించలేదు. ముఖ్యంగా పట్టణంలో 30 వార్డుల జనాభాకు చిన్నమాంబ, ఆర్ఆర్ పార్కులున్నాయి. ఇక్కడ జిమ్ సామగ్రి నాలుగేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. కాని చిన్నారులు ఆడుకునే పరికరాలు అమర్చలేదు. కొన్ని శిథిలమైనప్పటికీ వాటిని మార్చి కొత్తవి పెట్టలేదు. మరోపక్క అగ్రహారం, పశువుల సంత ఎదురుగా, జీవన్ నగర్, రథాలపేట, ఇందిరానగర్, తదితర ప్రాంతాల్లో ఉద్యానం చుట్టూ ప్రహరీ ఉంటుంది తప్పితే అందులో క్రీడా సామగ్రి లేదు. ఆయా ఉద్యానాల్లో యువత వాలీబాల్, ఇతర క్రీడలకు వినియోగించుకుంటున్నారు. డీఈ రాజు త్వరలోనే అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.

కాకినాడ పరిధిలో..

కాకినాడ అర్బన్ పరిధిలోని 50 డివిజన్ లలితానగర్, స్టేట్‌బ్యాంక్ కాలనీల్లో ఉద్యానాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ రెండు చోట్లా చిన్నారుల కోసం స్థలం కేటాయించి, ప్రత్యేక పరికరాలు గతంలో నెలకొల్పారు. కాని విరిగిపోయి ప్రమాదకరంగా మారాయి. అక్కడికి వచ్చే చిన్నారులు ఆయా పరికరాలు తొలగించక గాయాలపాలవుతున్నారు. సౌకర్యాల కల్పన, చిన్నారుల క్రీడా సామగ్రికి మరమ్మతులు, కొత్తవి ఏర్పాటు చేయాలని ఆకాలనీ ప్రతినిధులు నగర పాలక సంస్థ అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఈ విషయంపై స్థానిక ఇంజినీరింగ్ కార్యదర్శి అప్పలరాజుని వివరణ కోరగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.

పెద్దాపురంలో పిచ్చి మొక్కలతో..

పెద్దాపురం పట్టణంలో పేరుకు ఉద్యానాలు తప్పా పిచ్చి మొక్కలతో అధ్వానంగా ఉన్నాయి. ప్రధానంగా బ్యాంకుకాలనీ, లెక్చరర్స్‌కాలనీ, టీచర్స్‌కాలనీ, వీఅండ్‌టీ, రెవెన్యూ, సుధాకాలనీ, కొండయ్య పేట, జవహర్ నగర్ కాలనీల్లో లేఅవుట్లు వేసినప్పుడు సుమారు 300 నుంచి 700 గజాల వరకు ఉద్యానాల అభివృద్ధికి స్థలాలను విడిచిపెట్టారు. వాటిని పట్టించుకోకపోవడంతో ఉద్యానాల గోడలు పడిపోయి జంతువులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఆయా కాలనీవాసులు సెలవుల్లో, ఆదివారం సమయంలో కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడపడానికి సరైనా ఉద్యానాలు లేకపోవడంతో వారంతా ఇళ్లకే పరిమితమవుతున్నారు.

8 బార్లకు గెజిట్ నోటిఫికేషన్

కాకినాడ కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 2025-28 సంవత్సరానికి 8 బార్లకు బుధవారం ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. కాకినాడ నగపాలక సంస్థలో 4, సామర్లకోట, పిఠాపురం, పెద్దాపురం, తుని పురపాలక సంఘాల్లో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 8 బార్లకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు రుసుం(తిరిగి చెల్లించనది) రూ.5లక్షలు, ప్రాసెసింగ్ ఫీజు రూ. 10వేలు చలానా జత చేసి దరఖాస్తులు దాఖలు చేసుకోవచ్చునని సూచించారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్, హైబ్రీడ్ పద్ధతిలో దరఖాస్తులు దాఖలుకు ఫిబ్రవరి 4 సాయంత్రం 6 గంటల వరకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 5న ఉదయం 8 గంటలకు కలెక్టరేట్‌లో డ్రా విధానంలో ఎంపికలు జరుగుతాయని తెలిపారు.

ముత్యాలమ్మకి రూ 1.29 లక్షల ఆదాయం

సామర్లకోట: సామర్లకోట - కాకినాడ రోడ్డులోని ముత్యాలమ్మ ఆలయానికి హుండీల ద్వారా రూ 1,29,806లు ఆదాయం చేకూరిందని ఆలయ ఈవో, ట్రస్టీ బీవీఆర్ చౌదరి అన్నారు. బుధవారం ఆలయ హుండీల ఆదాయాన్ని లెక్కించే కార్యక్రమం చేపట్టారు. భీమేశ్వరాలయ ఈవో నీలకంఠం ఆధ్వర్యంలో హుండీలను తెరిచారు. ఈనెల 20వ తేదీన నుంచి 28వ తేదీ వరకు 9 రోజులకు గాను రూ 1,29,806లు ఆదాయం వచ్చిందన్నారు. ఈవో టీవీ సూర్యనారాయణ, సిబ్బంది నాని, మనోజ్‌కుమార్, వీర్రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామసభ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో చెందుర్తిలో ఏడాదికాలంలో నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీ నివేదికను బుధవారం జరిగిన గ్రామసభలో డీఆర్పీ విద్యాసాగర్ వివరించారు. గ్రామంలో జరిగిన పనుల తనిఖీ నిర్వహించి ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లింపు అంశాలను బృందం పరిశీలించింది. పర్యవేక్షణాధికారిగా ఎంఈవో-2 శివప్రసాద్ పాల్గొన్నారు. ఉపాధి పథకం ఏపీవో గంగా భవాని, సిబ్బంది హాజరయ్యారు. చేబ్రోలులో గురువారం గ్రామసభ జరుగుతుందన్నారు.

శివాలయంలో అభిషేకాలు

తాళ్లరేవు : పి.మల్లవరం జాతీయ రహదారి చెంతన వెలసిన ఓం సదా శివ ఆలయంలో బుధవారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు డాక్టర్ సలాది రామన్నాయుడు, రత్నకుమారి, సలాది ఉమామహేశ్వరి, అన్నంనీడి రామకృష్ణ పర్యవేక్షణలో శివపార్వతుల విగ్రహాలను ప్రతిష్ఠించారు.

చినవేంకటేశ్వరస్వామి ఉత్సవాలు ప్రారంభం

వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద విద్యుత్తు అలంకరణ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: బాలాజీ నగర్‌లో అలివేలు మంగా సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు సందర్భంగా బుధవారం ఆలయం ప్రాంగణం విద్యుత్తు కాంతులతో కళకళలాడింది. ఫిబ్రవరి 2వ తేదీ వరకు ప్రత్యేక పూజలతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని వేంకటేశ్వర కల్యాణ కమిటీ ఛైర్మన్ సామా సత్యనారాయణమూర్తి (రాజారావు) బుధవారం తెలిపారు.

తెదేపాలోకి భారీ చేరికలు

కాజులూరు, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నాయుడుపై ప్రజలకు రోజురోజుకు విశ్వాసం పెరుగుతోందని వాసంశెట్టి సత్యం అన్నారు. బుధవారం శీల గ్రామంలో 50 మంది వైకాపా కార్యకర్తలు సర్పంచి కోమలి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆయన సమక్షంలో పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

కల్యాణానికి సిద్ధమైన లక్ష్మీనృసింహుడు

ప్రత్యేక అలంకరణలో శ్రీ లక్ష్మీనృసింహా స్వామి

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం పుట్టకొండ గ్రామంలోని పవిత్ర తుల్యభాగ నదీతీరంలోని శ్రీలక్ష్మీనృసింహుని దివ్య కల్యాణోత్సవం గురువారం నిర్వహించనున్నారు. తెల్లవారుజామున భీష్మ ఏకాదశి ప్రభాతసేవ, నిత్య హోమం, సంప్రదాయార్చన, మధ్యాహ్నం రథోత్సవం, రాత్రి గరుడసేవ, పుష్పవాహన సేవ, సముద్ర మహర్షి సంవాతం, తెల్లవారుజామున స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీన ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానం, శ్రీపుష్పయాగంతో కల్యాణక్రతువు ముగుస్తుందని ఆలయ కార్యదర్శి వి.సత్యనారాయణ తెలిపారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు అర్చకులు పి.ఎ.గోపాలాచార్యులు, వంశపారంపర్య ధర్మకర్త పి.ఎ.అనంతాచార్యులు తెలిపారు.

కల్యాణ కొబ్బరిబొండాలు

పెదపూడి: జి.మామిడాడలోని సూర్యనారాయణమూర్తి, పుట్టకొండ లక్ష్మీనృసింహస్వామి వార్ల కల్యాణాలకు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాఖండాల కళాకారుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు ద్వారంపూడి యువరాజారెడ్డి బుధవారం ప్రత్యేకంగా కొబ్బరిబొండాలు సమర్పించారు. శంఖుచక్రాలు, తిరునామంతో తీర్చిదిద్దిన బొండాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సుమారు 16 ఏళ్లుగా స్వామివార్ల కల్యాణానికి అందిస్తున్నట్లు ఆయన వివరించారు. జి.మామిడాడ సూర్యనారాయణస్వామి ఆలయ అర్చకులు, పుట్టకొండ నృసింహస్వామి అర్చకులు పి.ఎ.గోపాలాచార్యులకు బుధవారం వీటిని అందించామన్నారు.

బీసీలకు సామాజిక స్థలం కేటాయించాలి

గొల్లప్రోలు: గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలోని 15వ వార్డులో బహిరంగ మరుగుదొడ్డి స్థలం బీసీలకు సామాజిక భవన నిర్మాణానికి కేటాయించాలని కమిషనర్ శ్రీనివాసులును ఆప్రాంత ప్రజలు కోరారు. బుధవారం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తమకు ముందుగా కేటాయించిన స్థలంలో బీసీ సామాజిక భవనం నిర్మించాలని కోరారు. ఈర్లు సత్యవతి, బి.లక్ష్మి, గౌరి, దుర్గాలక్ష్మి, పార్వతి ఉన్నారు.

దేశభక్తి స్ఫూర్తి.. శ్రమతో కీర్తి

ఎం.మౌనిక చెరుకూరి మహేంద్ర జయహేమాంజలి కె.అలేఖ్య నల్లి గౌతమ్‌కుమార్

దిల్లీ గణతంత్ర వేడుకల్లో మెరిసిన ఎన్‌సీసీ క్యాడెట్లు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: దేశం కోసం మేము సైతం అంటూ నిలిచారు. దేశభక్తి స్ఫూర్తితో ముందుకు కదిలారు. కఠోర శ్రమతో శిక్షణ పొందారు. చదువుతో పాటుగా దేశభక్తిని చాటాలంటూ వారంతా ఎన్‌సీసీలో చేరారు. కోరింగలోని కైట్ ఇంజినీరింగ్ కళాశాలలో బి.టెక్ చదువుతున్న ఎం.మౌనిక, చెరుకూరి మహేంద్ర, జయహేమాంజలి, కె.అలేఖ్య, నల్లి గౌతమ్‌కుమార్ గత ఏడాది మూడు నెలల పాటు ఆర్మీ అధికారుల పర్యవేక్షణలో కాకినాడ, విజయవాడ, సికింద్రాబాద్‌లో శిక్షణ పొందారు. ఇటీవల దిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం దిల్లీలో ఉన్నవీరు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలవనున్నారు. వీరు క్రీడల్లో సైతం రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం మరచిపోలేని అనుభూతి అని వారు పేర్కొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బయో టాయిలెట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

పిఠాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆల్ ఇండియా పోర్ట్ ట్రస్ట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షుడు షేక్ ఖలీఫతుల్లా భాషా, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు పప్పు దుర్గా రమేష్ సూచించారు. బుధవారం పిఠాపురం నియోజకవర్గం పరిధిలో నెస్లే ఇండియా సంస్థ సహకారంతో ఈ నాయకులు ఏర్పాటు చేసిన బయో టాయిలెట్ బ్లాక్‌లను స్థానిక ఓబీఎస్ పాఠశాలలో ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రఫీ, పాడా పీడీ శ్రీనివాసరావు, ఎంఈవో శ్యాంబాబు, నెస్లే సంస్థ ప్రతినిధి వసీం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా కుంతీమాధవుడి కల్యాణం

గజవాహనంపై గ్రామోత్సవం

పిఠాపురం: పంచమాధవ క్షేత్రాల్లో ఒకటైన పిఠాపురం కుంతీ మాధవ స్వామి ఆలయంలో వార్షిక కల్యాణోత్సవ వేడుకలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం 5 గంటల నుంచి స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, గజవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి వేద పండితులు పిఠాపురం మహారాజా స్వామివారికి వారికి చేయించిన ఆభరణాలు అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ఉంచి కల్యాణం నిర్వహించారు. ఈవో ధనలక్ష్మీ ఏర్పాట్లు సమీక్షించారు. కాగా 29న శేష వాహనంపై, 30న పొన్నవాహనంపై గ్రామోత్సోవం ఉంటాయన్నారు.

జనసేన వార్డు ఇన్‌ఛార్జిల ఎన్నిక

గొల్లప్రోలు: గొల్లప్రోలు పట్టణంలో జనసేన వార్డు ఇన్‌ఛార్జిల ఎన్నిక ఉత్కంఠభరితంగా జరిగింది. చేబ్రోలులోని జనసేన కార్యాలయంలో ఉదయం నుంచి రాత్రి వరకూ ఈ ఎన్నికలు కొనసాగాయి. 20 వార్డులకు గాను 9 వార్డుల్లో ఎన్నికలు జరగ్గా 11 వార్డుల్లో ఇన్‌ఛార్జిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనసేన పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకే ప్రజాస్వామ్యబద్ధంగా రహస్యవిధానంలో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ తెలిపారు. ఎ.కె.మల్లవరం, ఎ.విజయనగరం గ్రామాల్లో వార్డు ఇన్‌ఛార్జిలు, గ్రామ ఇన్‌ఛార్జిల ఎన్నిక జరిగింది.

నేడు పిఠాపురం వార్డు ఇన్‌ఛార్జిల ఎన్నిక

పిఠాపురం పట్టణంలో జనసేన వార్డు ఇన్‌ఛార్జిల ఎన్నిక గురువారం ఉదయం నుంచి ప్రారంభమవుతుందని జనసేన నాయకులు తెలిపారు. 30 వార్డులకుగాను కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారం నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో వార్డులవారీగా ఎన్నికలు జరుగుతాయన్నారు.

మండల, పట్టణ కమిటీల ఎన్నికల షెడ్యూల్

నియోజకవర్గంలోని మూడు మండలాలు, రెండు పట్టణాలకు సంబంధించి అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలకు నామినేషన్ల పర్వం బుధవారం ప్రారంభమయ్యింది. సాయంత్రం 5గంటల నుంచి ప్రారంభమైన ఈకార్యక్రమం గురువారం సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగుతుందన్నారు. నామినేషన్లు వేసిన అభ్యర్థులకు 30న ఉదయం నుంచి ఎన్నికలు నిర్వహిస్తారన్నారు. పిఠాపురం పట్టణ జనసేన అధ్యక్ష పదవిని మహిళకు కేటాయించారు.

తప్పులు లేని పాస్‌పుస్తకాలు అందించాలి: ఆర్డీవో

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తప్పులులేని పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందించాలని కాకినాడ ఆర్డీవో మల్లిబాబు ఆదేశించారు. బుధవారం ఆయన పిల్లంక సచివాలయాన్ని సందర్శించారు. గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీపై ఆరా తీశారు. ఈ నెల 31 నాటికి పిల్లంక పరిధిలోని 550 పట్టాదారు పాస్ పుస్తకాల వివరాలను సేకరించాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ సూరిబాబు, ఆర్ఐ రామకృష్ణ, రీసర్వే డిప్యూటీ తహసీల్దారు వీరబాబు, వీఆర్వో వెంకట దుర్గాప్రసాద్, గ్రామ సర్వేయర్ రమ్య పాల్గొన్నారు.

'కల్తీ నెయ్యిపై వైకాపా నేతలు ఏం సమాధానం చెబుతారు'

సామర్లకోట గ్రామీణం: కల్తీ నెయ్యితోనే శ్రీవారి ప్రసాదాలు తయారు చేశారని సిట్ దర్యాప్తు ఛార్జిషీట్‌లో బట్టబయలవుతుంటే వైకాపా నేతలు ఏం సమాధానం చెబుతారని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఎద్దేవాచేశారు. బుధవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ చుక్కపాలు లేకుండా పూర్తి రసాయనాలతో నెయ్యి తయారు చేసి కోట్లాది లడ్డూలు సరఫరా చేసిన వైకాపా ముఠాకు నోబెల్ కెమిస్ట్రీ అవార్డు ఇవ్వాలన్నారు. తప్పు లేదని చెప్పేవారు ముందస్తు బెయిల్ కోసం ఎందుకు కోర్టుకు వెళతారని ప్రశ్నించారు. వైకాపా 5ఏళ్ళ పాలనలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా అందులో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20.01 కోట్ల లడ్డూలు, ఇతర ప్రసాదాలు తయారు చేసి మహాపాపం చేశారని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు.

మూర్ఛవ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

సామర్లకోట గ్రామీణం : మూర్ఛవ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి తెలిపారు. అచ్చంపేట ఏడీబీ రోడ్డులోని మెడికవర్ ఆసుపత్రిలో బుధవారం ఎపిఎప్సి క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. గోడపత్రికలను, ల్యాబ్‌ను ఆవిష్కరించారు. ఈ వ్యాధిపై అవగాహన లేకపోవటంతో అనేక మంది బాధపడుతున్నారని సకాలంలో వైద్యసేవలు పొంది సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు.

రీసర్వే తప్పులు సరిచేయాలని ఆందోళన

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: రీసర్వేలో చోటుచేసుకున్న తప్పులను సరిచేయకుండా అధికారులు తమకు అన్యాయం చేస్తున్నారని దుర్గాడకు చెందిన కొమ్మూరి గంగాధర్, చెందుర్తికి చెందిన యనమల గోవింద్ కుటుంబసభ్యులతో కలిసి బుధవారం ఆందోళన చేశారు. గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆందోళన కొనసాగించారు. గత నాలుగు తరాలుగా వస్తున్న తన 50 సెంట్లు భూమిని రీసర్వేలో 35 సెంట్లుగా ఆన్‌లైన్‌లో మార్చారని చెప్పారు. చిన్నాన్న కొమ్మూరి అర్జునుడు భూమి 63 సెంట్లకు 21 సెంట్లుగా చూపారన్నారు. సరిచేయాలని దరఖాస్తులు చేస్తే కుటుంబసభ్యుల మధ్య వివాదాలు సృష్టించారన్నారు. వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ప్రస్తుతం కొనసాగుతుండడంతో సమస్య పరిష్కరించడంలేదన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ॥ 10 - మ॥ 1 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: ఉప్పాడ పంచాయతీ సుబ్బంపేటలో తాగునీటి ట్యాంకు వద్ద తుప్పలు పెరిగిపోయాయి.
- స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి నాగన్నదొర సిబ్బందిని పంపి తుప్పలను తొలగింపజేశారు.
– న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: కాకినాడ అర్బన్ 1వ డివిజన్ రమణయ్యపేట ప్రకృతి ఆశ్రమం వద్ద మురుగుకాలువల్లో పూడిక తీయడం లేదు.
- రెడ్నం రాజా

పరిష్కారం: సమస్యను పారిశుధ్య బాధ్యుడు జగన్ దృష్టికి తీసుకువెళ్లగా శుభ్రం చేయించారు.
– న్యూస్‌టుడే, రమణయ్యపేట

సమస్య: కరపమండలం పెనుగుదురు నుంచి పాతర్లగడ్డ వెళ్లే రహదారి పక్కన వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. - సూర్యనారాయణ

పరిష్కారం: డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందితో వ్యర్థాలను తొలగించారు. – న్యూస్‌టుడే, కరప

సమస్య: స్థానిక కాకర్లవారివీధిలో కాలువలో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. చర్యలు తీసుకోవాలి.
- లక్ష్మణరావు, స్థానికుడు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలపగా కాలువలను శుభ్రం చేయించారు.
– న్యూస్‌టుడే, పెద్దాపురం

ముగిసిన మాఘ గుప్త నవరాత్రులు

సర్పవరం: కాకినాడ గ్రామీణం రమణయ్యపేట రాయుడుపాలెం కూడలి ప్రధాన రహదారిలోని హీం పీఠంలో ఈశ్వర్‌నాథ్ గురూజీ ఆధ్వర్యంలో మాఘ గుప్త నవరాత్రులు, హోమాలు, పూర్ణాహుతి కార్యక్రమంతో బుధవారం ముగిశాయి. ఈనెల 19 నుంచి బుధవారం వరకు నిర్వహించిన కార్యక్రమంలో రాజశ్యామల, లలితపరమేశ్వరి, మహావారాహి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హోమాలు నిర్వహించారు.

కాసుల వేట.. నిబంధనలకు పాతర

గ్రామాల్లో విచ్చలవిడిగా ప్రైవేటు ఆర్వో ప్లాంట్ల నిర్వహణ

కరప మండలంలోని ప్రైవేటు వాటర్‌ప్లాంట్

కరప, న్యూస్‌టుడే: ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకున్న ప్రైవేటు యజమానులు నిబంధనలకు నీళ్లొదిలి నీటిని సరఫరా చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఆరోగ్యం పేరిట జనం గొంతులో గరళం నింపుతున్నారు. నీటి శుద్ధి ప్రక్రియ విస్మరిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఇళ్ల మధ్యన ఉన్న ప్లాంట్లపై కనీస పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పలు చోట్ల ఇళ్ల బోరు నుంచే నీటిని తోడి శుద్ధి చేస్తున్నారు. ఇంటి బోరు వాణిజ్య అవసరాలకు వినియోగించుకోవడానికి వీల్లేదు. చుట్టూ ఉన్న ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటుతాయి. ఈ కేంద్రాల వద్ద రేయింబవళ్లు బోరు నుంచి నీటిని తోడుతున్నారు. వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన గ్రామీణ నీటి సరఫరా, రెవెన్యూ, పంచాయతీ అధికారులు పట్టించుకోక పోగా, మౌనంగా ఉంటున్నారు.

ప్రతి లీటర్ నీటిలో..

నాణ్యత ప్రమాణాల ప్రకారం ప్రతీ లీటర్ నీటిలో నిర్ణీత మోతాదులో రసాయనాలు, ఖనిజాలు లేకపోతే నాణ్యత లోపించినట్లేనని నిపుణులు సూచిస్తున్నారు. రసాయన శాస్త్రంలో మైక్రో బయాలజీలో కనీసం డిగ్రీ పట్టా ఉన్నవారు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నీటిని పరీక్షించాల్సి ఉంటుంది. ఎంత మోతాదులో కాల్షియం, మెగ్నీషియం ఉందో గమనించాలి. ప్రైవేటు నీటి శుద్ధి కేంద్రాల వద్ద ఇవేమి కనిపించడం లేదు. కెమిస్ట్‌ల జాడ అసలే ఉండదు.

క్యాన్లను పరిశుభ్రంగా కడిగి..

నీటిని నింపడానికి ముందు 20లీటర్ల క్యాన్‌ను పరిశుభ్రంగా కడిగి స్టెరిలైజ్ చేయాలి. రివర్స్ ఆస్మోసిస్ ద్వారా నీటిలో బ్యాక్టీరియా నిర్మూలించే వ్యవస్థ ఉండాలి. యూవీ ట్రీట్‌మెంట్ జరిగి మైక్రాన్ ఫిల్టరైజేషన్‌తో చనిపోయిన బ్యాక్టీరియాను బయటకు పంపాలి. ఆ తర్వాత బయాలజికల్, బ్యాక్టీరియా పరీక్షలు జరపాల్సి ఉన్నా ఇవేమీ లేకుండానే నీళ్లను శుద్ధి చేస్తున్నారు. కాకినాడ గ్రామీణ నియోజకవర్గ పరిధిలో సుమారు 128, పిఠాపురం నియోజకవర్గ పరిధిలో సుమారు 90, పెద్దాపురం నియోజకవర్గంలో 110 కేంద్రాల వరకు వీటిని ఏర్పాటు చేశారు. వీటికి ఎలాంటి అనుమతులు తీసుకున్న దాఖలాలు లేవు.

చర్యలు తీసుకుంటాం

వాటర్‌ప్లాంట్ల నిర్వాహకులు ప్రజలు తాగే నీటి విషయంలో తగిన ధ్రువీకరణ పత్రాలతో అనుమతులు తీసుకోవాలి. అనుమతులు తీసుకోకుండా ఏర్పాటుచేసిన వాటర్‌ప్లాంట్లపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటాం.

- ఎస్.వర్ధన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, కరప

వేధింపుల కేసులో వ్యక్తి ఆత్మహత్య

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలోని ఏడు కాలువల ప్రాంతానికి చెందిన జి.సతీష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై మణికుమార్ వివరాల ప్రకారం.. అదే ప్రాంతానికి చెందిన మైనర్ బాలికను వేధిస్తున్నాడని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సతీష్‌పై పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. బుధవారం విచారణకు పిలవగా అతడు ముందుగానే ఇంటి వద్ద ఉన్న గడ్డి మందు తాగి పోలీసుస్టేషన్‌కు వచ్చాడు. అపస్మారక స్థితిలో ఉండడంతో అతడిని పోలీసులు తొలుత పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించినట్లు చెప్పారు. కాగా సతీష్ గతంలో కూడా ఓ అమ్మాయిని వేధిస్తుండడంతో జైలుకు వెళ్లాడని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు.

కారు టైర్ల చోరీ

పిఠాపురం : పిఠాపురంలోని సీతయ్యగారి తోట ప్రాంతంలో కారు టైర్లు దుండగులు దొంగిలించుకుపోయారు. స్థానిక గండేపల్లి రాంప్రసాద్ అనే వ్యక్తి మంగళవారం రాత్రి కారును తన ఇంటి ముందు పార్కింగ్ చేశారు. ఉదయం చూసే సరికి ఎడమచేతివైపు ముందు, వెనుక భాగం కారు టైర్లు జాకీ పెట్టి తొలగించి చోరీకి పాల్పడ్డారు. టైర్లు తొలగించిన చోట చీకటిగా ఉంటుంది. కుడిచేతివైపు సీసీ రోడ్డు, జన సంచారం జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి ఒకవైపు టైర్లు పట్టుకుపోయారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు ఎస్సై మణికుమార్ తెలిపారు.

(c) eenadu

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం సత్యదేవుని సన్నిధిలో 100 మంది చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో బుధవారం రాత్రి కావ్యశ్రీ నృత్య కళాశాల ఆధ్వర్యంలో ఏలూరి దీపిక పర్యవేక్షణలో అన్నవరం పరిసర ప్రాంతాలకు చెందిన కళాకారులతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

చలో కలెక్టరేట్ విజయవంతానికి పిలుపు

ప్రత్తిపాడు: ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం అనే డిమాండ్‌తో ఫిబ్రవరి 25 తలపెట్టిన చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని సి.పి.ఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి కె.జనార్దన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు మానుకొండ లత్సబాబులు పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు లిబరేషన్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి చలో కలెక్టరేట్ కరపత్రాలను బుధవారం విడుదల చేశారు.

31న జాబ్‌మేళా

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రహదారిపై ఉన్న సత్యదేవ డిగ్రీ కళాశాలలో ఈనెల 31న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రామ్మోహనరావు తెలిపారు. పదోతరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమో, బీఎస్సీ, బీటెక్ ఉత్తీర్ణులై 36 ఏళ్లలోపు వారంతా అర్హులన్నారు. ఉదయం 9 గంటలకు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 80744 44217, 80088 72860కు సంప్రదించాలన్నారు.

ఆటస్థలం అనుకోనేరు

శృంగవృక్షం నుంచి కోడాడ వెళ్లే మార్గంలో ఉన్న ఈ క్షేత్రాన్ని చూసి ఏదో పంట అనుకుంటే పొరపడినట్లే.. ఇది శృంగవృక్షం గ్రామానికి చెందిన నడి చెరువు. వేసవిలో ఈ రెండు గ్రామాలతో పాటు మరి కొన్ని గ్రామాల్లో ఉన్న పాడి గేదెలు, గొర్రెలు, మేకలు తదితర జీవజాతులు దాహం తీర్చుకునేందుకు ఇదే ఆధారం. ప్రస్తుతం ఇది గుర్రపుడెక్కతో నిండి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి గుర్రపుడెక్క తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తొండంగి

చూపండి స్థలాలు.. మోగేను గుడిగంటలు

• ఆలయ నిర్మాణానికి తితిదే ఆర్థికసాయం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణాల్లో, పల్లెల్లో ఆలయాల నిర్మాణానికి రంగం సిద్ధమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి సామరస్యాలు వృద్ధి చెందేలా తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) ఆలయాల నిర్మాణానికి ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ప్రజా ప్రతినిధులు, దాతలు వీటికోసం స్థలం కేటాయిస్తే తక్షణం సొమ్ము మంజూరు కానుంది. స్థలం ఎక్కువగా ఉంటే రూ.20లక్షల వరకు సాయం అందుతుంది. వీటిపై అందిన మార్గదర్శకాలతో ఇప్పటికే దేవాదాయశాఖ అధికారులు ఎమ్మెల్యేల సహకారంతో తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో మొత్తం 150 ఆలయాలకు ప్రతిపాదనలు పంపించడంతో అనువైన స్థలాల సేకరణకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా తితిదే ఆధ్వర్యంలో శ్రీవాణి భజన మండపం పథకం కింద గ్రామానికి ఒకటి చొప్పున ఈ ఆలయాలు నిర్మించనున్నారు.

ఎలా చేయాలంటే..

ఆలయానికి అందజేసే స్థలం, గ్రామం, తదితర వివరాలు పేర్కొంటూ దేవాదాయశాఖ అధికారులకు ప్రతిపాదనలు పంపాల్సిందిగా కోరారు. ఇవి తప్పనిసరిగా ఎమ్మెల్యేల అనుమతితో మాత్రమే మంజూరు కానున్నాయి. దాతలు సైతం ముందుకు వచ్చి స్థలాలు జీపీఎస్ ఫొటోలతో శాసనసభ్యుల లేఖను జతచేసి పంపవచ్చు. గ్రామ కంఠాల్లోని స్థలాలకు ప్రాధాన్యం లభిస్తుంది. గ్రామాల్లోని ఎస్సీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో ఇవి నిర్మించాల్సివుంది. హిందూ దేవతలైన శ్రీవేంకటేశ్వరుడు, శ్రీరాముడు, శివుడు, ఇతర గ్రామ దేవతల ఆలయాలను ఈ పథకం కింద నిర్మించుకోవచ్చు.

నిర్మాణానికి (తితిదే) మంజూరు ఇలా..

స్థలం సెంట్లలో	నిధులు (రూ.లక్షల్లో)
5	10
8	15
10	20

ప్రతి గ్రామంలో నిర్మించుకోవచ్చు..

తితిదే అందిస్తున్న సహకారంతో ప్రతి గ్రామంలోనూ హిందూ ఆలయం నిర్మించుకునే అవకాశం ఉంటుంది. కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకు ఆలయాల నిర్మాణానికి 200వరకు దరఖాస్తులు అందగా వాటిలో 165 పరిశీలించడం జరిగింది. ఇప్పటి వరకు తితిదే నుంచి ఎటువంటి సహకారం పొందని ప్రతి గ్రామంలోనూ ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చు. గ్రామాల్లో శిథిలమైన ఆలయాల నుంచి పునర్నిర్మాణానికి దరఖాస్తులు వస్తున్నాయి. వాటిని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తాం.

– కె.నాగేశ్వరరావు, దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారి, కాకినాడ

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

రౌతులపూడి, న్యూస్‌టుడే: మండలంలోని ఎ.మల్లవరం గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ భూముల శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఐదు నుంచి పదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ప్రవేశాలకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

చిన్నారుల ఆరోగ్యానికి చేయూత

కోటనందూరు, న్యూస్‌టుడే: కోటనందూరు భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు వైద్యుడు సోమేశ్వరరావు బుధవారం నిర్వహించిన ఫిజియోథెరపీ శిబిరాన్ని ఎంఈవో2 శేఖర్ పరిశీలించారు. ఐఈఆర్పీలు గోవింద్, నారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వైద్య సేవలను మండలంలో చిన్నారులందరూ వినియోగించుకోవాలని సూచించారు.

400 మందికి నేత్ర పరీక్షలు

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన పీ4 ప్రణాళికలో భాగంగా ఎమ్మెల్యే సత్యప్రభ చొరవతో సిరిపురంలో సీపీఎఫ్ సంస్థ బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచి పీతల నూకరాజు, ఎంపీడీవో రవికుమార్ వర్మ, కార్యదర్శి గోవింద ప్రారంభించారు. 400 మందికి ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి ముందులు అందించామని నిర్వాహకులు తెలిపారు. ఉదయ్‌కిరణ్, సుమిత్ర, గణేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చాగంటి ప్రవచనం

తొండంగి, న్యూస్‌టుడే: మనసులో అనుకుంటే చాలు ఆ కోరికలను అనుగ్రహించే శక్తి వేంకటేశ్వరస్వామికి ఉంటుందని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఉద్ఘాటించారు. . ఏవీనగరం వేంకటేశ్వరస్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ వేంకటేశ్వరస్వామి వారిని స్మరించుకోవాలని, ఆయన కలియుగ దైవమని పేర్కొన్నారు. ఆలయ అధికారులు, ఎమ్మెల్యే యనమల దివ్య, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌యాదవ్, మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, యనమల రాజేష్ ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రవచనం చెబుతున్న కోటేశ్వరరావు

కల్యాణమహోత్సవం నేడు

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి శ్రీఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం కల్యాణమహోత్సవం జరగనుంది. స్వామి, అమ్మవార్ల దర్శనం, రథోత్సవం, కల్యాణం, అన్నదానం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

పశు వైద్యశిబిరం

కోటనందూరు, న్యూస్‌టుడే: కాకరాపల్లిలో స్థానిక తెదేపా నాయకులు వాసం నాగేశ్వరరావు, కృష్ణార్జున ఆధ్వర్యంలో బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశు వైద్యాధికారి రత్నతేజ గొర్రెలు, మేకలకు చికిత్స చేసి, పాడి రైతులకు మందులు అందించారు.

కోకో కాంక్లేవ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రత్తిపాడు, రౌతులపూడి, న్యూస్‌టుడే: ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఏలూరులో జనవరి 30, 31 తేదీల్లో జరిగే కోకో కాంక్లేవ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌వో దివ్యశ్రీ తెలిపారు. చింతలపూడి రోడ్డులోని బాలాజీ గార్డెన్స్‌లో కాంక్లేవ్ పేరిట నిర్వహించే ఈ సమావేశంలో కోకో సాగు విస్తరణ, అధిక ఉత్పత్తి సాధించడం తదితర అంశాలపై రైతులకు అవగాహన కలిగిస్తారని ఉద్యాన అధికారిణి తెలిపారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దివ్య, రామకృష్ణుడు

తొండంగి, న్యూస్‌టుడే: ఏవీనగరంలో కొలువై ఉన్న శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే యనమల దివ్య, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, సతీమణి, విజయలక్ష్మి, గోపీనాథ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ యనమల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

7న శ్రీనివాస కల్యాణం

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఇర్రిపాకలో ఫిబ్రవరి 7న తితిదే ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే, తితిదే పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఏలేరు నదీతీరాన వేంచేసి ఉన్న శివకేశవుల ఆలయాల వద్ద మూడు రోజుల పాటు వేద పండితుల మంత్రోచ్ఛరణలతో మార్మోగనుందని తెలిపారు.

10 వేలకు పైగా భక్తులు తిలకించేలా..

స్వామివారి కల్యాణం నిర్వహించేందుకు ఆలయ సమీపంలో అయిదు ఎకరాల సభా ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఒక రోజుకే పరిమితం కాకుండా ప్రతి సంవత్సరం స్వామివారి కల్యాణం నిర్వహించేలా శాశ్వతంగా కళాక్షేత్రం నిర్మిస్తున్నామని చెప్పారు. ఫిబ్రవరి 7న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయానికి తితిదే నుంచి ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చి శ్రీనివాస కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. 8న అన్నవరం సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు, సాయంత్రం స్వామివారి కల్యాణం, 9న శ్రీశైలం భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి వేద పండితులతో కల్యాణం నిర్వహిస్తామన్నారు. అతిథులుగా తితిదే ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, బోర్డు సభ్యులు, దేవస్థానం ఈవో వెంకయ్యనాయుడు, ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. సుమారు 10వేలకు పైగా భక్తులు తిలకించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు), జ్యోతుల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

ఉ॥ 10 - మ॥ 1

సమస్య: పైడికొండ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ పక్కనే పశువులను కడుతున్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. – నాని, స్థానికుడు

సమాధానం: పాఠశాల పరిసరాలలో పశువులను కట్టకుండా చర్యలు తీసుకుంటాం.

– నాగమణి, పంచాయతీ కార్యదర్శి న్యూస్‌టుడే, తొండంగి:

సమస్య: మండపం గ్రామంలో సీసీ రహదారులు లేక వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయి. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. శ్రీను, స్థానికుడు

సమాధానం: గ్రామంలో ఇప్పటికే కొన్ని చోట్ల సీసీ రహదారులు నిర్మించాం. అవసరమైన చోట్ల గుర్తించి ప్రతిపాదనలు పంపించాం.

–జగదీష్, కార్యదర్శి, మండపం న్యూస్‌టుడే, శంఖవరం

నీటి వృథా అరికట్టారు..

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రాజపూడి శివారు సీతారాంపురంలో పైపులైన్లకు లీకులు ఏర్పడి త్రాగునీరు వృథాగా పోతోందని కాలనీవాసులు వాపోతున్నారు. దీనిపై మేమున్నాం.. మీకు తోడుగాలో వచ్చిన వార్తకు స్పందించిన గ్రామ సర్పంచి భూసాల విష్ణుమూర్తి మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు.

చెట్టు తొలగించారు.. రోడ్డుపై వదిలేశారు

మండల కేంద్రం జగ్గంపేట-గోకవరం మార్గంలో రోడ్డుపై భారీ వృక్షాన్ని తొలగించి మోడును వదిలేయడంతో ప్రమాదకరంగా ఉంది. ఈ మార్గంలో నూతనంగా పెట్రోలు బంకు నిర్మాణ సమయంలో ఆ వృక్షాన్ని యంత్రాలతో ముక్కలుగా కోసి రోడ్డుకు చేర్చి వదిలేశారు. నాలుగు రోజులుగా అది రోడ్డుపైనే ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉండడంతో వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా..?

తుని పట్టణంలోని శ్రీనివాస థియేటర్, కొట్టాం సెంటర్ల నుంచి పాయకరావుపేట మార్గంలో ఉన్న పాదచారుల మార్గాలు అధ్వానంగా ఉన్నాయి. తాండవ నదిపై జాతీయ రహదారిలో నిర్మించిన వంతెనలపై ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లు శుభ్రం చేయకపోవడంతో వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో పాదచారులు రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో వేగంగా వస్తున్న వాహనాలతో ప్రమాదాల బారిన పడుతున్నారు. తక్షణం అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, తుని పట్టణం

మురుగు పోయేందుకు మార్గం చూపండి

కోటనందూరు మండలంలోని పి.కొట్టాంలో సంగవాక మార్గం నుంచి రహదారి వైపునకు మురుగు నీరు వస్తుంది. ఆ మార్గంలో వాహనాలు నిత్యం నడుస్తూనే ఉంటాయి. ద్విచక్రవాహనాలు జారి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. సంబంధింత అధికారులు చర్యలు తీసుకొని మురుగు నీరు వెళ్లే మార్గం చూపాలని ప్రజలు కోరుతున్నారు. కాలువలు నిర్మించేవరకు మురుగు నీరు పోయేందుకు ప్రత్యమ్నాయ మార్గం ఏర్పాటు చేస్తామని డిప్యూటీ ఎంపీడీవో జైరామ్ తెలిపారు. – న్యూస్‌టుడే, కోటనందూరు

నిర్మాణాలు.. పూర్తికాక అవస్థలు

కిర్లంపూడి, న్యూస్‌టుడే : గత ప్రభుత్వ హయాంలో ప్రతి సచివాలయం పరిధిలో అట్టహాసంగా సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్ల పేరుతో మూడింటికి భూమిపూజలు చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలోను సగంలోను, పునాది స్థాయిలోను, పూర్తయినా సౌకర్యాలు కల్పించక నిలిచిపోయిన భవనాలు కనిపిస్తున్నాయి. మండలంలోని 19 పంచాయతీలకు 25 సచివాలయాలను ఏర్పాటు చేశారు. 75 భవనాలు మంజూరు చేయగా వాటిలో 25 నిర్మాణాలు పూర్తయి అందుబాటులోకి రాలేదు. అప్పటి ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయకపోవడంతో ఆగిపోయాయి. పంచాయతీ రాజ్ డీఈఈ ఉమాశంకర్‌ను వివరణ కోరగా భవనాలు పూర్తికావడానికి అయ్యేఖర్చు అంచనాలను ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.

పల్లెలను పట్టించుకోని ఎన్‌హెచ్‌ఏఐ

• విద్యుత్తు వెలుగులు లేక గ్రామస్థుల అవస్థ

సూచిక గుర్తులు ఏర్పాటు చేసి, ఊరుపేరు బోర్డు పెట్టకుండా వదిలేసిన నిర్వాహకులు

గండేపల్లి,న్యూస్‌టుడే: హైవేకి ఆమడ దూరంలో గ్రామాన్ని సూచించే బోర్డు, కూడలి ఉన్నా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో అవస్థలు ఎదుర్కొంటున్నారు. గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామం పరిస్థితి ఇది. ఎన్‌హెచ్‌కు 500 మీటర్ల దూరంలోనే ఉంది. ఈ గ్రామానికి వెళ్లేందుకు కూడలి ఏర్పాటు చేసినప్పటికీ, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయలేదు. దీంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే, వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం పేరుమీదుగా బోర్డును నేటికి ఏర్పాటు చేయలేదని గ్రామస్థులు వాపోతున్నారు.

ఫిర్యాదులు పట్టించుకోని వైనం..

గ్రామ జనాభా 1500 మంది. గ్రామం పేరుమీదుగా బోర్డు లేదు. అక్కడ గ్రామం ఉన్నట్లు ఎవ్వరూ గుర్తించడం లేదు. దీంతో గ్రామస్థులు సమస్యను గుర్తించి సర్పంచి సుబ్బారావు సహాయంతో బస్‌షెల్టర్ నిర్మించినప్పటికీ అక్కడ ఎన్‌హెచ్ నిర్వాహకులు, ఆర్టీసీ అధికారులు గాని బస్సులు స్టాప్ బోర్డు ఏర్పాటు చేయలేదు. దీంతో రోజూ విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. దీపాలు లేకపోవడంతో కూడలి వద్ద రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీపాలు, ఊరుపేరు బోర్డు ఏర్పాటు చేయ్యాలని ఎన్‌హెచ్ అధికారులకు రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆదిత్యలో మెగా రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యాసంస్థల సభ్యులు

గండేపల్లి, న్యూస్‌టుడే: సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో బుధవారం శేషారెడ్డి సతీమణి, ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు లక్ష్మీరాజ్యం పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సేకరించిన 1689 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు అందించినట్లు ప్రొ-ఛాన్సలర్ శేషారెడ్డి తెలిపారు. ఏటా జనవరి, ఆగస్టు నెలల్లో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి, ఆసుపత్రులకు ఉచితంగా రక్తం అందిస్తున్నామన్నారు.

అన్నవరం దేవస్థానంలో వ్రతాలు

అన్నవరం: భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్నవరం దేవస్థానంలో గురువారం తెల్లవారుజామున ఒంటి గంట నుంచే వ్రతాలు, 2 గంటల నుంచి సర్వదర్శనాలు ప్రారంభించేలా అధికారులు ప్రణాళిక చేశారు. బుధవారం రాత్రికే కొండపైకి వేలాది మంది భక్తులు చేరుకున్నారు. టికెట్లు విక్రయం ముందుగానే చేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు దృష్టి సారించారు.

ఏకాహ మహోత్సవానికి ఏర్పాట్లు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మర్రిపాకలో వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద 79వ శ్రీరామ ఏకాహ మహోత్సవం నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఏటా భీష్మ ఏకాదశి పురస్కరించుకుని ఆలయం వద్ద భజన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

సత్యసాయి భక్తుల అఖండ జ్యోతి

ఏలేశ్వరం, ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: భగవాన్ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా అఖండ జ్యోతికి ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల్లో బుధవారం ఘనస్వాగతం లభించింది. ప్రత్తిపాడులో సత్యసాయి సేవాసమితి సభ్యులు భజనలు, మంగళవాయిద్యాలతో సాయి మందిరం నుంచి ప్రధాన రహదారులపై ప్రదర్శనగా తరలివెళ్లారు.

సత్తెమ్మకు నీరాజనం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: గ్రామదేవత సత్తెమ్మతల్లి జాతర ముగింపు సందర్భంగా అమ్మవారి ఊరేగింపు బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారిని సాగనంపేందుకు ఊరంతా కదిలివచ్చారు. ఊరేగింపులో అడుగడుగునా అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన శక్తి వేషాలు ఆకటుకున్నాయి.

అలరించిన శక్తి వేషాలు

కషాయాలతో చీడపీడలు నివారణ

శంఖవరం, న్యూస్‌టుడే: పంటల్లో చీడపీడలను కషాయాలతో నివారించవచ్చని వ్యవసాయాధికారి గాంధీ అన్నారు. మండలంలోని గౌరంపేట, ఎస్.జగ్గంపేట గ్రామాల్లో బుధవారం ఆయన చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించి సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ... ఆత్మరక్షణ

ఎన్‌సీసీలో రాణిస్తున్న విద్యార్థినులు

తుని జడ్పీహెచ్‌ఎస్‌లో శిక్షణ పొందుతున్న కేడెట్లు

తుని, న్యూస్‌టుడే: బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దుకునేందుకు నిత్యం పుస్తకాలతోనే కుస్తీపడకుండా విద్యార్థినులు తమకు ఆశక్తి ఉన్న రంగం వైపు దృష్టిసారించి సత్తాచాటుతున్నారు. ఎన్‌సీసీలో చేరి కష్టతరమైన శిక్షణను పూర్తి చేసి శారీరకంగా, మానసికంగా దృఢత్వం సాధిస్తున్నారు. ఏటా పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాల నుంచి అనేక మంది కేడెట్లు శిక్షణ పూర్తి చేసుకుని ఉజ్వల భవిష్యత్తు దిశగా ముందడుగు వేస్తున్నారు. ఈపాఠశాలలో 1971 నుంచి ఎన్‌సీసీ విభాగం కొనసాగుతోందని ఎన్‌సీసీ అధికారిణి వి.శ్రీదేవి తెలిపారు. దీనిలో చేరే కేడెట్లకు ఏకరూప దుస్తులు, బూట్లు, బెల్ట్‌లు, ఇతర సామగ్రితో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.

ఎం.జగదీశ్వరి

కష్టమైనా ఇష్టంగా చేస్తాం

ఎన్‌సీసీ శిక్షణ కష్టమైన రెండేళ్లుగా ఎంతో ఇష్టంగా పూర్తి చేస్తున్నాం. ముఖ్యంగా రైఫిల్ షూటింగ్, మ్యాప్ రీడింగ్, ఇతర శిక్షణతో మాలో ఎంతో ధైర్యసాహసాలు పెరుగుతున్నాయి. ఇవి మాకు సమాజంలో ఎదురయ్యే అనేక సవాళ్లను ఎదుర్కొవడంలో తోడ్పడుతున్నాయి. – ఎం.జగదీశ్వరి, కేడెట్, తుని

దశలవారీగా సర్టిఫికేట్లతో ఎంతో మేలు

పాఠశాల స్థాయిలో శిక్షణ పూర్తి చేస్తే 'ఏ', ఇంటర్‌లో బీ, డిగ్రీలో సీ సర్టిఫికేట్లు ఇస్తారు. ఉన్నత చదువులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో వీటికి ప్రాధాన్యత ఉంటుంది. సైనిక్ క్యాంపులు, గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొంటే మరిన్ని అవకాశాలు పెరుగుతాయని తెలుసుకుని దానికి అనుగుణంగా కృషిచేస్తున్నాను.



– జి.దాక్షాయణి,కేడెట్, తుని

వాకపల్లిలో ఇల్లు దగ్ధం

ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: వాకపల్లి గ్రామంలో తాటాకిల్లు మంగళవారం అర్ధరాత్రి దగ్ధమైంది. ఈ ప్రమాదంతో అంబేడ్కరు విగ్రహం సమీపంలోని దాట్ల నూకయ్య కుటుంబం నిరాశ్రయమైంది. సుమారు రూ.2లక్షలు నష్టం సంభవించింది. ప్రమాదానికి 11 కేవీ విద్యుత్ వైరు ఇంటిపైపడటమేనని స్థానికులు చెబుతున్నారు. మంటలు ఆర్పేందుకు గ్రామస్థులు విఫలయత్నం చేశారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

రహదారి భద్రతపై అవగాహన

వాహన చోదకులతో మాట్లాడుతున్న ఎంవీఐ బి.శ్రీనివాస్

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడిలో ఆటో, గూడ్స్ వాహన డ్రైవర్లకు రహదారి భద్రతపై బుధవారం కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టరు బి.శ్రీనివాస్ అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేశారు. పరిమితికి మించి ప్రయాణికులతో రాకపోకలు సాగించవద్దని, సరకుల రవాణా చేసే వాహనాల్లో పలు జాగ్రత్తలు పాటించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

గండేపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం బుధవారం రాత్రి గండేపల్లి గ్రామానికి చెందిన దాసరి దుర్గ గ్రామంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా ఉన్న కూడలి దాటుతుండగా రాజమహేంద్రవరం వైపు నుంచి జగ్గంపేట వైపుగా వస్తున్న కారు ఆమెను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె కాలికి బలమైన గాయమవ్వగా 108 అంబులెన్స్‌పై రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు.

మహిళను అంబులెన్స్ ఎక్కిస్తున్న స్థానికులు

(c) eenadu

ఈనాడు కర్నూలు

లక్ష్యంపై దృష్టి పెట్టి.. కొలువు పట్టి

● గ్రూప్‌-2లో మెరిసిన అభ్యర్థులు

ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన పలువురు అభ్యర్థులు గ్రూప్‌-2లో ప్రతిభ చాటారు. కలల కొలువులు సాధించారు. నెలల తరబడి కష్టపడి చదివిన వీరు అనుకున్న లక్ష్యం సాధించేందుకు సరదాలను పక్కన పెట్టారు. పుస్తకాలే లోకంగా భావించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా వాటన్నింటినీ అధిగమించి కలల తీరానికి చేరుకున్నారు. తమ కుటుంబాల్లో ఆనందం నింపారు.

పూలు అమ్మి చదివించారు

ముల్లా షేక్షావలి

నేను ప్రస్తుతం చింతకుంట గ్రామ సచివాలయంలో ఇంజినీరింగ్ సహాయకుడిగా పనిచేస్తున్నా. పత్తికొండ పట్టణం మడ్డిగేరి వీధిలో నివాసం ఉంటున్నాం. అమ్మానాన్న నూర్‌ బాషా, షంషాద్‌బేగం. తోపుడు బండిపై పూల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఉద్యోగానికి సెలవు పెట్టి గ్రూప్‌-2 పరీక్షలకు సన్నద్ధమయ్యా. కార్మిక శాఖ సహాయ అధికారిగా ఎంపికవడం ఆనందంగా ఉంది. తల్లిదండ్రుల కష్టం వృథా కాలేదు. ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తా' అని ముల్లా షేక్షావలి పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణం

- మరిన్ని వివరాలు 6లో

దరఖాస్తు గడువు పొడిగింపు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే: కర్నూలులోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఉద్యోగాలకు సంబంధించి దరఖాస్తు గడువు 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్లు ఆ సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు.

గేట్లకు మరమ్మతులు చేయక.. వృథాకు అడ్డుకట్ట వేయక

సుంకేసుల జలాశయం వద్ద కేసీ కాలువకు నీటి విడుదలను అధికారులు ఇటీవల ఆపేశారు. కాగా గేట్లు దెబ్బతినడంతో నీరంతా పెద్దఎత్తున వృథాగా పోతోంది. వీటికి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాల్సి ఉండగా దృష్టి సారించడం లేదు. అధికారులు స్పందించి నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాల్సిన అవసరం ఉంది. - ఈనాడు, కర్నూలు

ఇళ్ల నిర్మాణంలో సమస్యలా.. ఫోన్‌ చేయండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి గృహ నిర్మాణ సామగ్రి, ఇనుము రాకున్నా.. బిల్లులకు సంబంధించి సందేహాలున్నా 08518-257481కు ఫోన్‌ చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ టి.చిరంజీవి బుధవారం సూచించారు. గురువారం ఉదయం 10 నుంచి 11 వరకు ఫోన్‌ఇన్‌ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ముడితేనే మ్యుటేషన్

● లేకుంటే యథేచ్ఛగా తిరస్కరణ
● బాధితులకు తప్పని ఇబ్బందులు

డోన్‌ మండలం జగదుర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 114/జిలో భూమిని మ్యుటేషన్‌ చేయించుకునేందుకు నాగేంద్ర అనే వ్యక్తి మూడుసార్లు దరఖాస్తు చేసుకున్నారు. రెవెన్యూ అధికారులు తిరస్కరిస్తూ వచ్చారు. వీఆర్వో రూ.40 వేలు డిమాండ్‌ చేయగా బాధితుడు రూ.25 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి వీఆర్వోను పట్టుకున్నారు.

జిల్లా కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో భూముల విలువలు పెరిగిపోవడంతో కొందరు రెవెన్యూ సిబ్బంది మ్యుటేషన్లకు భారీగా ముడుపులు పెంచేశారు. ఒక్కోదానికి రూ.లక్ష నుంచి రూ.10 లక్షలకుపైగా డిమాండ్‌ చేస్తున్నారు. అడిగినంత ఇవ్వకుంటే దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. కొందరు రెవెన్యూ సిబ్బంది మధ్యవర్తులను అడ్డంపెట్టుకొని రూ.లక్షలు సంపాదిస్తున్నారు.

-న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

కలెక్టరేట్‌లో రెవెన్యూ సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చిన బాధితులు

ఏవేవో కారణాలు చెబుతూ..

భూమి కొలతల్లో తేడాలు ఉన్నాయని, సబ్‌ డివిజన్‌ కాలేదంటూ దరఖాస్తులను పక్కన పెట్టేస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఉన్నదానికంటే తక్కువ విస్తీర్ణం ఉందంటూ.. మరికొన్నింటిని పక్కన పెడుతున్నారు. కుటుంబ సభ్యుల మధ్య కలహాలు, లింకు డాక్యుమెంట్లు లేకపోవడంతో తిరస్కరించక తప్పడం లేదని సిబ్బంది చెబుతుండటం గమనార్హం.

చేయి తడిపితేనే..

● కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1,14,488 దరఖాస్తులు రాగా.. అందులో 20,203 వరకు తిరస్కరణకు గురయ్యాయి.
● గతేడాది డిసెంబరు 15 నుంచి ఈ ఏడాది జనవరి 15వ తేదీ వరకు కర్నూలు జిల్లా పరిధిలో 2,197 దరఖాస్తులు రాగా అందులో 1,420 వరకు పరిష్కరించారు.
● నంద్యాల జిల్లా పరిధిలో 1,559 దరఖాస్తులు రాగా 876 వరకు పరిష్కరించారు. 114 దరఖాస్తులను తిరస్కరించగా.. మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయి.

ఉమ్మడి జిల్లాలో 2024 జూన్‌ 15 నుంచి 2026 జనవరి 26 వరకు మ్యుటేషన్లకు వచ్చిన దరఖాస్తులు

జిల్లా	దరఖాస్తులు	ఆమోదించినవి	తిరస్కరించినవి	పెండింగ్
కర్నూలు	54,253	44,357	8,982	914
నంద్యాల	60,235	48,220	11,221	794

ఏం చేయాలి

మ్యుటేషన్లకు సంబంధించి మండల స్థాయిలో నెలకు కనీసం 200 వరకు దరఖాస్తులు వస్తున్నాయి.. నగర, పట్టణాలకు సమీపంలోని మండలాల పరిధిలో 400-500 వరకు ఉంటాయి. దరఖాస్తు చేసుకున్న రోజు నుంచి 15 దినాల్లోపు సంబంధిత వీఆర్వో. . గ్రామ సచివాలయం, పంచాయతీ, తహసీల్దారు, సబ్‌ రిజిస్ట్రార్‌ కార్యాలయాల్లోని బోర్డుల్లో నోటీసు ప్రదర్శించాలి. అమ్మినవారికి, కొన్నవారికి తాఖీదులు జారీ చేయాలి. అభ్యంతరాలు రాకుంటే.. వెబ్‌ల్యాండ్‌లో పేరు మార్చి పట్టాదారుకు పాసుపుస్తకం మంజూరు చేయొచ్చు.

పోషణ వాటిక.. నిర్వహణ పడక

సమగ్రశిశు అభివృద్ధి సేవల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బడి తోటల పెంపకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సొంత భవనాలున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో సమగ్ర పోషకాహార పథకం (సక్షం) కింద 'పోషణ వాటిక' పేరుతో ఆకుకూరలు, కూరగాయల సాగుకు వెసులుబాటు కల్పించింది. ఎంపిక చేసిన కేంద్రాలకు రూ.53 వేలు ఇవ్వగా అందులో పోషణ వాటికల ఏర్పాటుకు రూ.10 వేలు అందించింది. ఆ తర్వాత నిధులు కేటాయించలేదు. ఫలితంగా ఆయా కేంద్రాల్లో నిర్వహణ సరిగా లేక తోటలు దాదాపు కనుమరుగయ్యాయి. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ


రుద్రవరం మండలం నరసాపురం అంగన్‌వాడీ కేంద్రం వద్ద కానరాని పోషణ వాటిక

అధికార యంత్రాంగం పట్టించుకోక..

● చింతకొమ్మదిన్నె అంగన్‌వాడీ కేంద్రంలోని పోషణ వాటికలో ఆకుకూరలు, కూరగాయలు పండించడం లేదు. కేంద్రంలో మోటారు లేకపోవడంతో మొక్కలు పెంచలేకపోతున్నామని సిబ్బంది చెబుతున్నారు.
● ఆళ్లగడ్డ ప్రాజెక్టు పరిధిలో 19 సక్షం కేంద్రాలు ఉండగా కొన్నిచోట్ల మాత్రమే లబ్ధిదారులకు అందుతోంది.
● జి.జంబులదిన్నెలో పాఠశాల ఆవరణలో కేవలం సెంటున్నర స్థలంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. కూరగాయల మొక్కలు నామమాత్రంగా ఉండగా వీటిని రెండు కేంద్రాల లబ్ధిదారులకు ఎలా అందించాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.
● రుద్రవరం మండలం నరసాపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ వాటిక ఎండిపోయింది. ఆకుకూరలు, కూరగాయలు అందుబాటులో లేకపోవడంలో పిల్లలు, తల్లులు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందని పరిస్థితి నెలకొంది.

ఉమ్మడి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల వివరాలు

మొత్తం కేంద్రాలు	3,558
పోషణ వాటికలు ఉన్న ప్రాంతాలు	246
బాలింతలు, గర్భిణులు	70,772
చిన్నారులు	2,32,198

రమణీయం.. సిద్ధేశ్వరుడి రథోత్సవం

కౌతాళం మండలంలోని హాల్వి గ్రామంలో వెలసిన శ్రీసిద్ధేశ్వర స్వామి జాతర, రథోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా, రమణీయంగా సాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తుల నడుమ సిద్ధేశ్వరుడి రథోత్సవం ముందుకు సాగింది. ఉదయం స్వామివారికి అభిషేకం, అలంకరణ, మహామంగళ హారతి వంటి పూజలు నిర్వహించారు. సాయంత్రం హాల్వి గ్రామం నుంచి గండ దీపాన్ని ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం పల్లకిలో ఉత్సవమూర్తులను రథం వద్దకు మేళతాళాలతో తీసుకొచ్చారు. రథం వద్ద హాల్వి మఠం పీఠాధిపతి అభినవ మహంత మహాస్వామీజీ ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహించి ప్రత్యేక హారతి ఇచ్చారు. అనంతరం ఉత్సవమూర్తులను రథంపై ఉంచి రథోత్సవం నిర్వహించారు. దీనిని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు.

- న్యూస్‌టుడే, మంత్రాలయం గ్రామీణం (కౌతాళం)

కామాంధులకు కటకటాలు

● పోక్సో కేసులో కఠిన శిక్షలు

1 గోనెగండ్ల మండలం గంజహళ్లికి చెందిన షేక్షావలి కర్నూలులో పొక్లెయిన్‌ డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఇతను ఓ బాలికను కత్తితో బెదిరించి పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు 2021, ఆగస్టు 12న కర్నూలు మహిళా పోలీసు స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. నేరం రుజువుకావడంతో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు.

2 ఆదోని పట్టణం అమరావతినగర్‌కు చెందిన షేక్‌ చాంద్‌బాషా.. ఓ బాలికను ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి నమ్మించాడు. హైదరాబాద్‌కు తీసుకెళ్లి పెళ్లి చేసుకుని అత్యాచారానికి పాల్పడ్డాడు. 2021, ఫిబ్రవరి 7న పత్తికొండ పోలీసు స్టేషన్‌లో నిందితుడిపై పోక్సో, అత్యాచారం, ఇతరత్రా చట్టాల కింద కేసు నమోదైంది. కోర్టు విచారణలో నిందితుడిపై నేరం రుజువుకావడంతో 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.25 వేల వరకు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఈ తీర్పులను గమనిస్తే పోక్సో చట్టం కేసులు ఎంత తీవ్రమైనవో తెలుస్తుంది. - న్యూస్‌టుడే, కర్నూలు నేరవిభాగం

సంచలన తీర్పులు

ఉమ్మడి జిల్లాకు సంబంధించి పోక్సో కేసుల ప్రత్యేక కోర్టు కర్నూలులో ఉంది. రెండు జిల్లాల్లోని పోలీసుస్టేషన్ల పరిధిలో పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసులన్నీ ఇక్కడే విచారణ జరుగుతాయి. కర్నూలు జిల్లాకు సంబంధించి పోక్సో కోర్టు న్యాయమూర్తి గతేడాది ఇచ్చిన నాలుగు తీర్పులు సంచలనంగా మారాయి. రెండు కేసుల్లో నిందితులకు 20 ఏళ్లపాటు జైలుశిక్ష విధించగా, ఓ కేసులో మూడేళ్లు, మరో కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష విధించారు.

ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు

పోలీసు శాఖలో గుడ్‌ మానిటరింగ్‌ వ్యవస్థ క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. తీవ్రమైన నేరాల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చేసేందుకు గుడ్‌ ట్రయల్‌ మానిటరింగ్‌ వ్యవస్థను పోలీసు శాఖ ఏర్పాటు చేసింది. దీనికిగాను ఓ సీఐ స్థాయి అధికారితో కూడిన బృందాన్ని ఏర్పాటు చేశారు. సరైన సాక్ష్యాధారాలు సేకరించటం, సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టడం.. ఆయా అధికారి ప్రధాన విధి. సదరు వ్యవస్థ నేపథ్యంలో ఐదు వేర్వేరు కేసుల్లో 15 మందికి జీవితఖైదు శిక్ష పడింది. పోక్సో అత్యాచారం కేసుల్లో ఇద్దరికి 20 ఏళ్ల జైలుశిక్ష పడింది.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

మాట్లాడుతున్న కలెక్టర్‌ డా.ఎ.సిరి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేలా అందరూ కలసికట్టుగా పనిచేయాలని కలెక్టర్‌ డా.ఎ.సిరి అన్నారు. ఆదోని ఆర్ట్స్‌ అండ్‌ సైన్స్‌ కళాశాలలోని సమావేశ మందిరంలో ఆదోని డివిజన్‌ పరిధిలోని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. కలెక్టర్‌ మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం నాణ్యత బాగుండేలా చూడాలని కలెక్టర్‌ సూచించారు. పత్తికొండలోనూ సమావేశం నిర్వహించి పలు సూచనలు అందించారు.

వాయు వేగం.. మృత్యు మార్గం

మారని ప్రైవేటు ట్రావెల్స్‌ వైఖరి ● ప్రయాణికులకు భద్రత కరవు

1 చిన్నటేకూరు పరిధిలోని చెట్లమల్లాపురం వద్ద గతేడాది అక్టోబరు 24న వీకావేరీ బస్సు దగ్ధమై 19 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో పెద్దఎత్తున చరవాణులు దొరకడంతోపాటు గ్యాస్‌ సిలిండర్‌ కూడా ఉన్నట్లు గుర్తించారు.

2 శిరివెళ్లమెట్ట వద్ద ఈనెల 22న జరిగిన ప్రమాదంలో బస్సు నామరూపాల్లేకుండా కాలిపోయింది. టైరు పేలిపోవడంతో బస్సు అదుపు తప్పి విభాగిని పైకి దూసుకెళ్లి ఎదురు రోడ్డులో వెళ్తున్న లారీని ఢీకొని ఆహుతైంది.

- ఈనాడు, కర్నూలు,
- న్యూస్‌టుడే, కర్నూలు బీక్యాంపు

ఉమ్మడి జిల్లాలో 40, 44వ నంబరు జాతీయ రహదారులు వెళుతున్నాయి. ఆయా మార్గాల్లో ప్రతిరోజూ పెద్దసంఖ్యలో ప్రైవేటు బస్సులు నడుస్తుంటాయి. 120 కి.మీ.కుపైగా వేగంతో వెళుతుంటాయి. గతేడాది అక్టోబరులో చెట్లమల్లాపురం, ఈ ఏడాది జనవరిలో శిరివెళ్లమెట్ట వద్ద బస్సు ప్రమాదాలు జరిగి పలువురు సజీవ దహనమయ్యారు. ఈ నేపథ్యంలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సి ఉండగా. . పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి.

సమీక్షలతో సరి..

● ఉమ్మడి జిల్లాలో ప్రతి మూడు నెలలకోసారి రహదారి భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు. వివిధ పనులపై నివేదికలు అందజేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనులు కానరావడం లేదు. ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.
● ఏటా జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు రహదారి భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సులు, ర్యాలీలు జరుపుతున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదు.
● బస్సుల వేగాన్ని అంచనా వేసేందుకు 2008లో ఉమ్మడి కర్నూలు జిల్లాకు రెండు స్పీడ్‌ గన్‌ యంత్రాలు తెప్పించారు. ఇవి మూడు నెలలు మాత్రమే పనిచేశాయి. సాంకేతిక సమస్యలు రావడంతో వాటిని పక్కకు పడేశారు.

లోపాలున్నా పట్టించుకోరు

● బస్సు బయలుదేరే ముందు పూర్తిగా తనిఖీ చేయాల్సి ఉంది. కానీ పలు లోపాలున్నట్లు రోడ్డుపైకి తీసుకొస్తున్నారు. వీకావేరీ బస్సు. గతంలో పలుచోట్ల నిబంధనలు ఉల్లంఘించినట్లు అధికారుల దర్యాప్తులో వెలుగుచూసింది.
● అత్యవసర ద్వారాలు తెరిచే అవకాశం లేకుండా కొన్ని బస్సుల్లో సీట్లు, స్లీపర్లు అడ్డుగా ఉంటున్నాయి.
● బస్సు కింది భాగంలో ప్రయాణికుల లగేజీ భద్రపరిచేందుకు కంపార్ట్‌మెంట్లు ఉంటాయి. వీటిల్లో నిషేధిత పదార్థాలతో పలు పార్శిళ్లను సైతం రవాణా చేస్తున్నారు.

ఇష్టారాజ్యంగా డిజైన్ల మార్పు

● జాతీయ భద్రత ప్రమాణాలకు లోబడి బస్సును డిజైన్‌ చేయాలి. బస్సు తయారీ సంస్థలు ఆమేరకు తయారుచేస్తున్నా ట్రావెల్స్‌ యాజమాన్యాలు ఇష్టమొచ్చినట్లు మార్చేస్తున్నాయి.
● ప్రభుత్వ బస్సులకు స్పీడ్‌ లాక్‌ పరికరాలు అమరుస్తున్నారు. ఫలితంగా డ్రైవర్లు మితిమీరిన వేగంతో వెళ్లేందుకు అవకాశం ఉండదు. ప్రైవేటు బస్సుల్లో ఇవి కానరావడం లేదు.

ఎస్సైలు, కానిస్టేబుళ్లపై వేటు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : చిప్పగిరి ఎస్సై సతీష్‌కుమార్, పత్తికొండ ఎస్సై విజయ్‌కుమార్‌తో పాటు చిప్పగిరి పోలీసుస్టేషన్‌ కానిస్టేబుళ్లు షబ్బీర్‌బాషా, రామోజీలపై వేటు పడింది. ఈ మేరకు వీరిని వీఆర్‌కు పంపుతూ ఎస్పీ విక్రాంత్‌ పాటిల్‌ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గంజాయి సాగు చేసిన కేసులో నిందితుడైన ఆస్పరి మండలం డేగులపాడుకు చెందిన శివయ్య గత నెల డిసెంబరులో పత్తికొండ కోర్టులో లొంగిపోయేందుకు యత్నించారు. పోలీసు అధికారులు ఆయన్ను కోర్టు ఆవరణ నుంచి బలవంతంగా తీసుకెళ్లిపోయారు. అడ్డుకునేందుకు యత్నించిన న్యాయవాది పట్ల దురుసుగా ప్రవర్తించటం వివాదాస్పదంగా మారింది. పోలీసు తీరును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. హైకోర్టును ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. సదరు పోలీసులపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించటంతో నలుగురిని వీఆర్‌కు పంపుతూ ఎస్పీ చర్యలు తీసుకున్నారు.

వేరుసెనగ మెరవగా

● క్వింటా గరిష్ఠ ధర రూ.13,599

రైతు మధు, వ్యాపారి బాషాను సత్కరించిన మార్కెట్‌ కమిటీ వైస్‌ ఛైర్మన్‌ శేషగిరిరెడ్డి తదితరులు

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : వేరుసెనగ ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈనెల 25న ఎమ్మిగనూరు మార్కెట్‌లో క్వింటా గరిష్ఠ ధర రూ.10,940 పలికింది. ఈనెల 27న ఆదోని మార్కెట్‌లో రూ.12,098, అదేరోజు ఎమ్మిగనూరు మార్కెట్‌లో రూ.13,100కు వ్యాపారులు కొనుగోలు చేశారు. ఆదోని మార్కెట్‌లో బుధవారం క్వింటా గరిష్ఠ ధర రూ.12,777 పలకగా.. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో క్వింటా రూ.13,599కు వ్యాపారి తీసుకున్నారు. కృష్ణగిరి మండలం కర్లకుంట గ్రామానికి చెందిన రైతు బోయ మధు 16 బస్తాల వేరుసెనగకాయలను కర్నూలు మార్కెట్‌కు అమ్మకానికి తెచ్చారు. ట్రేడర్‌ బాషా క్వింటా రూ.13,599తో కొనుగోలు చేయడం విశేషం. ఈ సందర్భంగా రైతుతో పాటు వ్యాపారి బాషాను మార్కెట్‌ కమిటీ వైస్‌ ఛైర్మన్‌ శేషగిరిశెట్టి, డైరెక్టర్‌ ఇల్లూరు వెంకటేశ్‌లు సన్మానించారు. ధరలు రోజురోజుకు పెరుగుతుండటంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కమీషన్‌ ఏజెంట్ల సంఘం కార్యదర్శి కట్టా శేఖర్, కమీషన్‌ ఏజెంట్లు మురళి, వేదాంతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల విడుదల

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో జరిగిన డిగ్రీ 3, 5వ సెమిస్టర్‌ రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాలు విడుదల చేసినట్లు కంట్రోలర్‌ ఆఫ్‌ ఎగ్జామినర్‌ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. 3వ సెమిస్టర్‌లో 13,160 మందికి గాను 12,355, 5వ సెమిస్టర్‌లో 9,247 మందికిగాను 8,786 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. ఫలితాల కోసం ఆర్‌యూ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్‌) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్‌ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

EENADU SPORTS LEAGUE 2025

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్సులు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్

TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్

లీలాసాయి

ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)

మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ **X** నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ **X** హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)

మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ **X** నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ **X** హైదరాబాద్ హీరోస్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

జిల్లా స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీగా కిరణ్‌కుమార్

డీఐజీ కిరణ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగులు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీగా కిరణ్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక రామలింగేశ్వరనగర్‌లోని స్టాంప్స్, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆ శాఖాధికారులు, ఉద్యోగులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఈ జిల్లాలో సుమారు నాలుగేళ్లపాటు సేవలందించిన ఆయన, తిరిగి ఇదే జిల్లాకు రెండోసారి నియమితులు కావటం విశేషం. ఇంతకముందు ఇదే స్థానంలో ఉన్న డీఐజీ కల్యాణి గతేడాది సెప్టెంబరులో బదిలీ కావడంతో.. అనంతపురం జిల్లా డీఐజీ విజయలక్ష్మి ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన విషయం విదితమే.

పదిలో ఉత్తీర్ణత శాతం పెంచాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎ.సిరి

గోనెగండ్ల, కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు యజ్ఞంలా పని చేయాలని జిల్లా కలెక్టరు ఎ.సిరి అన్నారు. బుధవారం గోనెగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 250 మంది విద్యార్థులతో విద్యా ప్రమాణాలు, ఇంగ్లిష్, గణితం సబ్జెక్టు అంశాలపై విద్యార్థులతో చర్చించారు. గణితంలో 100 మంది విద్యార్థులు వెనుకబడటానికి కారణం ఏంటని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. వెనుకబడిన విద్యార్థులను గ్రూపులుగా విభజించి బోధనలు చేయాలన్నారు. సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి పిల్లల్లో పురోగతి పెంచాలని సూచించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. భోజన నాణ్యత, మెనూ, వంటగది పరిశుభ్రత, వంట ఏజెన్సీ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వంట ఏజెన్సీని మార్చమని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధ్వాన స్థితిలో ఉన్న మరుగుదొడ్ల మరమ్మతులకు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. కోడుమూరు పట్టణం శివారుల్లోని కేజీబీవీ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాల పరిశుభ్రత, తాగునీటి అంశాలపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల చేతులు చాలా చక్కగా ఉన్నాయని మెచ్చుకున్నారు. కార్యక్రమంలో డీఈవో సుధాకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, ప్రధానోపాధ్యాయుడు కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

అల్యూమినియం కర్మాగారంలో అగ్ని ప్రమాదం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని కల్లూరు ఎస్టేట్‌లో ఉన్న అల్యూమినియం సామగ్రి తయారు చేసే న్యూ కోటేశ్వరరావు మెటల్ ఇండస్ట్రీ కర్మాగారంలో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. ఎ.కోటేశ్వరరావు నిర్వహిస్తున్న ఈ కర్మాగారంలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సమీపంలోని ఐచర్ వాహనానికి కూడా మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న కర్నూలు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. కార్మికులు సురక్షితంగా బయటపడగా జంగాల ప్రసాద్ అనే కార్మికుడికి స్వల్ప గాయాలయ్యాయి. ఆయన్ను సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో దాదాపు రూ.23 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.

శ్రమ ఫలించింది.. గెలుపు పిలిచింది

★ గ్రూప్-2లో యువత సత్తా

ఆటంకాలు అధిగమించారు.. లక్ష్యం వైపు అడుగులేశారు. నిత్య సాధనతో.. లక్ష్యం చేరుకున్నారు. తల్లిదండ్రుల కష్టానికి సర్కారు కొలువును కానుకగా ఇచ్చారు. వారంతా పేద, మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారే. కృషి, పట్టుదలతో కలలు సాకారం చేసుకున్నారు. గ్రూప్-2 తుది ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. పలువురు యువతీయువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు.

ఉన్నత కొలువే ధ్యేయం

నా పేరు లావణ్య.. దేవనకొండ మండలం వరిముక్కల మా గ్రామం. అమ్మానాన్న భారతి, మురళీధర్ వ్యవసాయం చేస్తూ.. నన్ను చదివించారు. నేను ఒక్కగానొక్క కుమార్తెనని చదువులో ప్రోత్సహించారు. గ్రూప్-2లో ఉద్యోగం సాధించాలని నిరంతరం కష్టపడి చదివా. రెండేళ్ల పాటు హైదరాబాద్‌లో గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమయ్యా. ఉప తహసీల్దారు ఉద్యోగం రావడంతో ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. **- న్యూస్‌టుడే, దేవనకొండ**

శిక్షణ లేకుండానే ఉద్యోగం

నా పేరు గిరిప్రసాద్, పాలకుర్తి స్వగ్రామం. అమ్మానాన్నలు పరిమళాదేవీ, పాండురంగయ్య. నాన్న కరిడికొండలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. యూపీఎస్సీ పరీక్షలకు మూడు నెలల పాటు దిల్లీలో శిక్షణ తీసుకున్నా. ప్రస్తుతం ఎలాంటి శిక్షణ లేకుండా హైదరాబాద్‌లో ఓ గది తీసుకొని పరీక్షలకు సన్నద్ధమయ్యా. గ్రూప్-2 ఫలితాల్లో 218 మార్కులతో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగం వచ్చింది. **- న్యూస్‌టుడే, దేవనకొండ**

విధులు నిర్వహిస్తూనే..

నా పేరు హరిబాబు దేవనకొండ తహసీల్దారు కార్యాలయంలో ఏఎస్‌వోగా పనిచేస్తున్నా. మాది చెరుకులపాడు గ్రామం. అమ్మానాన్న సుంకులమ్మ, హనుమంతు వ్యవసాయం చేస్తారు. 2019లో సచివాలయ ఉద్యోగం వచ్చింది. తర్వాత 2020లో ఏపీపీఎస్సీ పరీక్షలు రాయగా ఏఎస్‌వో ఉద్యోగం వచ్చింది. విధులు నిర్వహిస్తూ.. మరో వైపు గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమయ్యా. 215 మార్కులతో అసిస్టెంట్ సెలక్షన్ ఆఫీసర్‌గా రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగానికి ఎంపికయ్యా. **- న్యూస్‌టుడే, దేవనకొండ**

లక్ష్యం సాధించారు

నా పేరు తేజేశ్వర్‌రెడ్డి. ప్రస్తుతం హొళగుంద జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్నా. గ్రూప్-2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైగా అర్హత సాధించా. మా స్వగ్రామం ఓర్వకల్లు. అమ్మానాన్న కృష్ణవేణమ్మ, వెంకటరామిరెడ్డి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. 2012 సంవత్సరంలో స్పెషల్ పోలీసుగా ఉద్యోగం సాధించి కర్నూలులో విధులు నిర్వర్తించా. తర్వాత మిడుతూరు పోలీసు ఠాణాకు బదిలీ అయ్యా. ఎలాగైనా ఉన్నత కొలువు సాధించాలని ఏడాది పాటు హైదరాబాద్‌కు వెళ్లి శిక్షణ తీసుకొని, లక్ష్యం సాధించా. **- న్యూస్‌టుడే, హొళగుంద, కర్నూలు గాయత్రి ఎస్టేట్**

అన్న సహకారం... నాన్న కల

నా పేరు పరమేశ్వరి. ఉప తహసీల్దారుగా ఎంపికయ్యా. వలగొండ స్వగ్రామం. అమ్మానాన్న పార్వతి, తలారి పరశురాముడు. మేము ముగ్గురం కుమార్తెలమున్నా.. చదువుకు ప్రోత్సహించారు. హైదరాబాద్‌లో శిక్షణ తీసుకొన్నా. అన్న మిత్ర సహకారంతో కష్టపడి చదివా. నాన్న కల నెరవేరింది. **- న్యూస్‌టుడే, ఆస్పరి**

తల్లిదండ్రుల కష్టం ఫలించింది

నా పేరు బి.రవళి. మాది చిప్పగిరి మండలం బంటనహాల్ గ్రామం. ప్రస్తుతం చిప్పగిరి రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ సహాయకురాలిగా విధులు నిర్వహిస్తున్నా. అమ్మానాన్న ఈశ్వరమ్మ, మారయ్య కష్టపడి ముగ్గురు కుమారులతో సమానంగా నన్నూ చదివించారు. అమ్మానాన్న, అన్నయ్యల ప్రోత్సాహంతో గ్రూపు-2 రాసి ఉప తహసీల్దారుగా ఉద్యోగం పొందడం సంతోషంగా ఉంది. **- న్యూస్‌టుడే, చిప్పగిరి**

ఇంట్లో అందరూ ఉద్యోగులే

నా పేరు నరేంద్ర. ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యా. ప్రస్తుతం చిప్పగిరి మండలం ఏరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నా. 2020లో గ్రూపు-2 పరీక్ష రాసినా.. సరైన ఫలితం రాలేదు. తర్వాత పట్టుదలతో చదివా. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో రెండో ప్రయత్నంలో ఉన్నత స్థాయి ఉద్యోగం పొందడం సంతోషంగా ఉంది. **- న్యూస్‌టుడే, చిప్పగిరి**

రైతు బిడ్డ ప్రతిభ

నా పేరు శివకుమార్. నా స్వస్థలం సి.బెళగల్ మండలంలోని పోలకల్లు. తల్లిదండ్రులు చిన్న సోమన్న, లక్ష్మీదేవి. వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇడుపులపాయలో ఐఐఐటీ చదివా. 2015లోనే పోలకల్లు బ్రాంచ్ పోస్టు మాస్టర్‌గా ఉద్యోగం సాధించాను. రెండేళ్లకు మల్టీటాస్కింగ్ స్టాఫ్‌గా పదోన్నతిపై ఆదోని పోస్టాఫీసులో విధులు నిర్వహిస్తున్నా. ప్రస్తుతం గ్రూప్-2లో కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించా. **- న్యూస్‌టుడే, పోలకల్లు (గూడూరు)**

ఆత్మస్థైర్యం కోల్పోకుండా..

నా పేరు సుధాకర్. నా స్వస్థలం సి.బెళగల్ మండలంలోని పోలకల్లు. తల్లిదండ్రులు చిన్నరాముడు యాదవ్, మద్దమ్మ. ఇంజినీరింగ్ చదివాను. 2019లో సచివాలయం పీఎస్‌గా ఉద్యోగం సాధించాను. ముడుమాల, కౌతాలంలో విధులు నిర్వహిస్తూ గ్రూప్స్‌కు సిద్ధమయ్యాను. గ్రూప్-2 పరీక్షలు రాసి సీసీఎల్ఏలో జూనియర్ అసిస్టెంటుగా ఉద్యోగం సాధించాను. మేనమామ సుంకన్న ఆర్థిక సహాయం చేయగా.. తమ్ముడు సురేష్ చదువు మానుకుని వ్యవసాయం చేస్తూ నన్ను ప్రోత్సహించారు. **- న్యూస్‌టుడే, సి.బెళగల్ గ్రామీణం**

అమ్మ ప్రోత్సాహంతో..

నా పేరు ధనుంజయ. నా స్వస్థలం పెద్దకడబూరు. తల్లిదండ్రులు రంగన్న, రాధమ్మ. సెంటు భూమి లేదు. నాన్న ఆటో నడుపుతుండగా.. అమ్మ తహసీల్దారు కార్యాలయం వద్ద టీకొట్టు నిర్వహిస్తూ.. నన్ను బీటెక్ వరకు చదివించారు. సివిల్స్‌పై దృష్టి సారించి హైదరాబాద్‌లో శిక్షణ తీసుకున్నా. గ్రూప్-1లో ఇంటర్వ్యూ వరకు వెళ్లాను. గ్రూప్-2లో మొదటి ప్రయత్నంలోనే ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యా. ఇందుకోసం నిత్యం 10 గంటలు కష్టపడ్డాను. **- న్యూస్‌టుడే, పెద్దకడబూరు**

పట్టు వదలకుండా చదివి..

నా పేరు ఆంజనేయులు.. మాది కోసిగి గ్రామం. తల్లిదండ్రులు మారయ్య, కోసిగమ్మ. నాతో పాటు మొత్తం పది మంది సోదరులు, సోదరీమణులు. తల్లిదండ్రులు కష్టపడి చదివించారు. గతంలో పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం సాధించాను. 2016 నుంచి 2019 వరకు గ్రూప్-1 కోసం హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకొని మెయిన్స్ ఫలితాల్లో విఫలమయ్యాను. పట్టు వదలకుండా చదివి గ్రూప్-2లో డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం సాధించా. **- న్యూస్‌టుడే, కోసిగి**

తప్పులపై శ్రద్ధ పెట్టా

నా పేరు జి.దిలీప్‌కుమార్.. స్వస్థలం ప్యాలకుర్తి. డిగ్రీలో బీఏ చదివి గ్రూప్స్ లక్ష్యంగా సాధన చేశా. 2018లో విఫలమై.. 2019లో సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించా. సెలవు పెట్టి ఇంటి దగ్గరే ఎలాంటి శిక్షణ లేకుండా సిద్ధమయ్యా. నమూనా పరీక్షలను క్రమం తప్పకుండా రాశా. తప్పులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కసరత్తు చేశాను. గ్రూప్-2లో సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ అధికారి ఏఎస్‌వోకు ఎంపికయ్యాను. **- న్యూస్‌టుడే, కోడుమూరు గ్రామీణం**

ఆర్ఎస్సై సత్తా

నా పేరు ఎం.సురేష్‌రెడ్డి. అనంతపురం జిల్లా బొందలదిన్నె మా స్వగ్రామం. తల్లిదండ్రులు సుబ్బమ్మ, వెంకటరామిరెడ్డి. మాది వ్యవసాయ కుటుంబం. నేను 2011లో బీటెక్ ట్రిపుల్‌ఈ పూర్తిచేశా. 2015 పోలీసుశాఖలో రాయలసీమ జోన్ ఆర్మ్‌డ్‌రిజర్వ్‌డ్ ఆర్ఎస్సైగా ఎంపికయ్యా. ప్రస్తుతం కర్నూలులో పనిచేస్తున్నా. ఒకవైపు విధులు నిర్వర్తిస్తూనే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నా. ఈ క్రమంలో గ్రూప్-2 పరీక్ష రాయగా 230 మార్కులు వచ్చాయి. ఏపీ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యా. గ్రూప్-1 ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం. **- న్యూస్‌టుడే, కర్నూలు గాయత్రీ ఎస్టేట్**

రోగి ఆరోగ్య సేవలు డిజిటలైజేషనే లక్ష్యం

మాట్లాడుతున్న వైద్యవిద్య ఉప సంచాలకురాలు డా.విజయలక్ష్మి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: బోధనా ఆసుపత్రుల్లో రోగి ఆరోగ్య సేవలు డిజిటలైజేషనే ప్రభుత్వం లక్ష్యమని వైద్య విద్య ఉప సంచాలకురాలు విజయలక్ష్మి తెలిపారు. కర్నూలు వైద్య కళాశాలలో న్యూ లెక్చరర్ గ్యాలరీలో బుధవారం వైద్యులకు, నర్సింగ్ స్టాఫ్, ఫార్మసీ, టెక్నికల్ సిబ్బందికి నెక్స్ట్ జనరేషన్ ఈ- హాస్పిటల్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్య సేవల కోసం వచ్చిన ప్రతి రోగి అభయ యాప్ డౌన్లోడ్ చేసుకొనే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యత తీసుకోవాలన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బుజ్జి మేకకు పెద్ద చెవులు

ఆదోని పట్టణంలో చిన్న మేకకు పెద్ద చెవులు అందరినీ ఆకర్షిస్తోంది. స్థానిక జేఎల్‌బీ మార్కెట్ ప్రాంతంలో ఏడాదిన్నర వయస్సు ఉన్న మేక పిల్లకు అరచేతి మించి పొడవుతో చెవులున్నాయి. సాధారణంగా మేకకు నాలుగైదు అంగుళాలు, మేక పిల్లకైతే రెండు, మూడు అంగుళాలు మేర చెవులుంటాయి. పిల్ల మేకకు పొడవైన చెవులతో అందరినీ ఆకట్టుకుంటోంది. **- న్యూస్‌టుడే, ఆదోని పాతపట్టణం**

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

Required Civil Site Supervisors/ Engg/ Diploma with or without Experience. Location Karnataka. Contact: 93470 83151.

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. Weekly 5000 to 10,000 సంపాదించుకునే అవకాశం. ✆ 99897 99736.

SECURITY GUARDS

కర్నూలు, ఉలిందకొండలోని ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను.12 గం|| డ్యూటీ, 15 వేల జీతం+ESI +PF. అర్హత: 10th (P/F) రూమ్‌వసతి కలదు. ✆ 79937 56772.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్ రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 90501 30793.

REAL ESTATE

మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలీ పసుపుల గ్రామ పరిధిలో నూతన వెంచర్ నందు ప్లాట్లు & ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును. శ్రీరామ్: 99853 43829.

JOBS

పారుల్ యూనివర్సిటీ బ్రాండ్ ప్రమోషన్ కొరకు లేడీ టెలికాలర్స్ కావలెను. వయస్సు: 18-28 సం|| బీటెక్, డిగ్రీ గ్రాడ్యుయేట్స్. నవీన్ చంద్, కొత్త అయ్యప్ప స్వామి గుడి, కె.సి. కెనాల్, కర్నూలు. 63000 97961.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భాజపాతోనే సుస్థిర పాలన సాధ్యం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: దేశంలో సుస్థిర పాలన భాజపాతోనే సాధ్యమని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.దయాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆవుల భాస్కర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ గత 11 ఏళ్లుగా దేశంలో మోదీ నేతృత్వంలో అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దేశానికి గుర్తింపు దక్కిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు రెండూ శరవేగంగా దూసుకెళ్తున్నాయన్నారు.

పట్టణంలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లా కేంద్రంలో ఎస్పీ సునీల్ షొరాణ్ మంగళవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌తోపాటు కమాండ్ కంట్రోల్ సిస్టం(సీసీఎస్) స్టేషన్‌ను పరిశీలించారు. 112కు ఎన్ని కాల్స్ వచ్చాయని, ఎన్నింటికి స్పందించారని తెలుసుకున్నారు. దస్త్రాలను తనిఖీ చేశారు. స్టేషన్‌లో సుమారు గంటసేపు ఉండి సిబ్బందికి సూచనలిచ్చారు.

దంపతుల ఆత్మహత్యాయత్నం

☛ భర్త మృతి, భార్య పరిస్థితి విషమం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: పెద్దకడబూరు మండలం కంబళదిన్నె గ్రామంలో బుధవారం భార్యాభర్తలు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా భర్త మరణించాడు. భార్య పరిస్థితి విషమంగా ఉంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కురువ బీరప్ప, బీరమ్మ దంపతులు అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలో బీరప్ప మృతి చెందగా, బీరమ్మను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. బీరమ్మ పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. కుమారుడు వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి పేర్కొన్నాడు.

వ్యవసాయ కూలీ బలవన్మరణం

పోలకల్లు (సి.బెళగల్, గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని పోలకల్లులో బోయ ప్రకాష్(55) అనే వ్యవసాయ కూలీ బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకు ఇద్దరు భార్యలు, నలుగురు సంతానం కాగా వీరంతా రోజు కూలీ వెళ్లి జీవనం సాగిస్తున్నారు. ఊరిలో పని లేనప్పుడు వలసలు వెళ్లేవారు. నెల రోజుల కిందట ప్రకాష్ అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేదని, దీంతో మతిస్థిమితం కోల్పోయి తిరిగే వారిని బంధువులు తెలిపారు. చీకటి పడిన ఇంటికి రాకపోతే కుటుంబీకులు వెతుకుతుండగా శివారులోని చెట్టుకు ఉరి వేసుకున్నట్లు గమనించామని తెలిపారు.

బాధ్యులపై చర్యలు తీసుకోండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కర్నూలు నగరంలో స్థానిక అశోక్‌నగర్‌లో మంగళవారం రోడ్డు పక్కన విద్యుత్తు స్తంభం కూలిన ఘటనలో బాలుడు త్రుటిలో తప్పించుకున్న ఉదంతంపై కలెక్టర్ స్పందించారు. గుత్తేదారుడు, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని నగరపాలక అదనపు కమిషనర్‌ను ఆదేశించారు. దీంతోపాటు గుత్తేదారుడిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టేలా ప్రతిపాదనలు పంపాలన్నారు. కార్పొరేషన్‌కు చెందిన ఏఈని, వార్డు అమెనిటీస్ సెక్రటరీపై ఛార్జెస్ ఫ్రేమ్ చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని కలెక్టర్ ఆదేశించారు.

గుత్తేదారుడిపై కేసు నమోదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు నగరపాలక సంస్థ గుత్తేదారుడు ఎ.నరసింగారావుపై బీఎన్ఎస్ 125, 289 సెక్షన్ల కింద కర్నూలు రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. విద్యుత్తు స్తంభం కూలిన ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో కర్నూలు నగరపాలక సంస్థ పరువుకు భంగం వాటిల్లిందని.. గుత్తేదారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేఎంసీ డీఈఈ పవన్‌కుమార్ రెడ్డి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

కాళ్లు మొక్కుతా.. సర్వే నివేదిక ఇవ్వండి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని మండలం గోనబావి గ్రామానికి చెందిన బషీర్ తన భూమికి సంబంధించిన సర్వే రిపోర్టు ఇవ్వాలని కోరుతూ సర్వేయర్ కాళ్లు మొక్కారు. ఈ వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది. ఈ ఘటన ఆదోని తహసీల్దారు కార్యాలయంలో జరిగింది. భూమి సర్వే రిపోర్టు ఇవ్వాలని కొంత కాలంగా తిరుగుతున్నా ఇవ్వకపోవడంతో మనస్థాపం చెంది సర్వేయర్ కాళ్లు మొక్కి వేడుకుంటున్న వీడియో వైరల్ అయింది.

కందుల కొనుగోలు కేంద్రం తనిఖీ

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలిలోని కందుల కొనుగోలు కేంద్రాన్ని జేసీ నూరుల్ ఖమర్ బుధవారం తనిఖీ చేశారు. కందులు నాణ్యత, తూకాలను పరిశీలించారు. మండలంలో ఎక్కడెక్కడ కందుల సేకరణ కేంద్రాల వివరాలను వ్యవసాయాధికారి సురేష్‌బాబు జేసీకి వివరించారు. తుగ్గలి తహసీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసి, రీ-సర్వే జరిగిన గ్రామాల్లో భూ దస్త్రాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో భరత్‌నాయక్, తహసీల్దారు రవి, ఏవో సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి ఏఎస్సై చేయూత

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి అయ్యప్ప స్వామి ఆలయంలో చేపడుతున్న నిత్యాన్నదానానికి వెల్దుర్తి ఏఎస్సై బాలకృష్ణ చేయూతనందించారు. కందిబ్యాళ్ల సంచిని బుధవారం ఆలయ కమిటీ సభ్యుడు చిరంజీవికి అందించారు. ఆయను కమిటీ ప్రతినిధులు సన్మానించారు. నిత్యాన్నదానంతో నిరుపేదల ఆకలి తీరుతుందని ఆయన పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణ శివారులోని ఎమ్మిగనూరు రహదారిపై పద్మశాలీ నగర్‌లో ఇళ్ల మధ్య మురుగు చేరి, రాకపోకలకు సమస్యగా మారింది. **- కృష్ణవేణి, కాలనీవాసి,** ✔: ప్రజారోగ్య విభాగం సిబ్బందికి సూచించి, సమస్య పరిష్కరిస్తాం. **- శ్రీనివాస్, కార్యదర్శి, మండగిరి పంచాయతీ, ఆదోని**

హొళగుంద, న్యూస్‌టుడే: ?: స్థానిక వీరభద్రేశ్వర ఆలయం మార్గం కాలనీవాసులకు నీటి సరఫరా వారం రోజులకోసారి జరుగుతుంది. **- సిద్దప్ప, హొళగుంద**

✔: పరిశీలించి, నీటి సరఫరాపై చర్యలు తీసుకుంటాం. ఇబ్బంది కలగకుండా చేస్తాం **- రాజశేఖర్ గౌడ, పంచాయతీ అభివృద్ధి అధికారి, హొళగుంద**

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: నేమకల్లులో దోమల బెడద అధికమైంది. నివారణకు చర్యలు చేపట్టాలి. **- నారాయణస్వామి, నేమకల్లు**

✔: దోమల నివారణకు మందు పిచికారి చేయిస్తాను. పంచాయతీ సిబ్బందితో పరిసరాలు శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లిస్తాం. **- బాలన్న, పంచాయతీ కార్యదర్శి నేమకల్లు, చిప్పగిరి మండలం**

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని సాయినగర్ కాలనీలో పలు ఇళ్లకు తాగునీరు అందడం లేదు. **- మురళీ, మద్దికెర,** ✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర**

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: స్థానిక చెరువు కట్ట వద్ద ఊరిలోని చెత్తాచెదారం వేసి అపరిశుభ్రంగా మార్చారు. **- మహేష్, రంగన్న, ఆస్పరి**

✔: చెరువు కట్ట వద్ద చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకుంటాం. వేసిన దానిని తొలగిస్తాం. **- విజయరాజు, పంచాయతీ కార్యదర్శి, ఆస్పరి**

అవార్డు గ్రహీతకు సన్మానం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఎంపీడీవో సుహాసిని ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడంతో పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఆమెకు సన్మానం చేశారు. గణతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోవడంతో ఎంపీడీవో సిబ్బంది, కార్యదర్శులు ఆమెను పూలమాలలు, శాలువాతో సత్కరించారు.

కుంట చుట్టూ ముళ్ల పొదల తొలగింపు

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర మద్దమ్మ జాతరను పురస్కరించుకుని స్థానిక మద్దమ్మకుంట చుట్టూ ఉన్న ముళ్లపొదలను తొలగించారు. పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సర్పంచి సుహాసిని పర్యవేక్షణలో బుధవారం పొక్లెన్ సాయంతో చుట్టూ ఉన్న వ్యర్థాలను, ఇతర అపరిశుభ్రతను తొలగించారు.

ఉన్నత శిఖరాలకు ఎదగాలి

ఆస్పరి, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి పరీక్షలంటే భయం లేకుండా శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు లక్ష్మన్న, కార్యదర్శులు బాబులు అన్నారు. వారు పదో తరగతిలో విద్యార్థులకు స్థానిక కస్తూర్బా పాఠశాలలో బుధవారం విద్యార్థినిలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు రంగన్న, పవన్, సత్యనారాయణ, నాగుర్‌బాషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు.. తప్పని అవస్థలు

☛ మొలగవల్లి రోడ్డుకు మోక్షం ఎప్పుడో? ☛ గతుకుల దారిలో ప్రజల ఇబ్బందులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ-ఆలూరు నియోజకవర్గాలను హోసూరు-మొలగవల్లి రహదారి కలుపుతోంది. పలు గ్రామాలకు ఇది దగ్గరి దారి. ఇటు హోసూరు, మొలగవల్లి, కొట్టాల రైతులకు ఉపయోగకరమైంది కూడా. రూ.7.20 కోట్లతో ఏడు కి.మీ. దూరం రహదారి పనులు చేపట్టారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాలుగున్నర కి.మీ. దూరం

సగం వరకు తారు వేసి.. వదిలేసిన హోసూరు-మొలగవల్లి రహదారి

మాత్రమే పూర్తిచేశారు. 2024 ఎన్నికల సమయంలో హడావుడిగా ప్రారంభించారు. నాటి నుంచి మిగిలిన రెండున్నర కి.మీ. రహదారిని పట్టించుకోకపోవటంతో ప్రస్తుతం దారుణంగా మారింది.

ఇదీ పరిస్థితి.. : దారంతా గుంతలు పడి రాళ్లు కనిపిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని రైతులు వాపోతున్నారు. ఈ దారిలో హోసూరు, మొలగవల్లి రైతులు సుమారు 4వేల ఎకరాల పొలాలకు వెళ్లటంతో పాటు మొలగవల్లి, ఆలూరు మీదుగా బళ్లారి వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. పంట దిగుబడులు ఇళ్లకు తరలించాలన్నా.. ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం దృష్టిసారించి రహదారి సమస్య పరిష్కరించాలని రైతులు, ప్రయాణికులు కోరుతున్నారు.

రెండు కి.మీ. ప్రయాణించాలంటే..



- దేవేంద్ర, మొలగవల్లి కొట్టాల

గ్రామం నుంచి రెండు కి.మీ. దూరంలో ఉన్న పొలానికి నిత్యం వెళ్లి రావాల్సి ఉంటుంది. రాళ్లు తేలి, గుంతల మయమైన రోడ్డులో ప్రయాణం చేయాలంటే అవస్థలు తప్పటంలేదు. ద్విచక్ర వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. మట్టిరోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలి.

రైతుల సమస్య గుర్తించాలి - బి.హరికృష్ణ, హోసూరు

రహదారి అసంపూర్తిగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నాం. వ్యవసాయ సామగ్రి, పంట దిగుబడులు ఇళ్లకు తరలించేందుకు అవస్థలు పడుతున్నాం. రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం రహదారి నిర్మాణం పూర్తిచేస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

వీబీ జీ రామ్‌జీ పేరు మార్చాలి

హాలహర్వి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తెచ్చిన వీబీ జీ రామ్‌జీ పేరుతో తెచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కృష్ణ అన్నారు. బుధవారం హాలహర్వి మండల కేంద్రంలో పని ప్రదేశం వద్ద ఉపాధి శ్రామికులతో సమావేశం నిర్వహించారు. పేరు రద్దు చేయకుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పేరును వీబీ జీ రామ్‌జీగా మార్చడంపై ఈనెల 30న ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సామూహిక నిరాహార దీక్ష చేపడుతున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ బుధవారం అన్నారు. గాంధీ వర్ధంతి రోజు కావడంతో నిరాహార దీక్ష చేస్తున్నామన్నారు. ప్రజాసంఘాలు సైతం దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని మైనారిటీ కాలనీలో మౌలిక వసతులు కల్పించి, సమస్యలను దూరం చేస్తామని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. బుధవారం 15వ ఆర్థిక సంఘం కింద రూ.21 లక్షలతో సీసీ రహదారి, కల్వర్టు నిర్మాణ పనులకు ఛైర్‌పర్సన్ లోకేశ్వరితో కలిసి భూమి పూజ చేసి మాట్లాడారు. ఆయన వెంట పురపాలక కమిషనర్ కృష్ణ, ఎంఈ సత్యనారాయణ, డీఈఈ రామ్మూర్తి, రాజశేఖర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు ఫయాజ్‌అహ్మద్, బాలాజీయాదవ్, సురేష్, పార్టీ నాయకులు ఉపేంద్ర, చంద్ర, నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దశల వారీగా పోరాటానికి సిద్ధం కావాలి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ ఆధ్వర్యంలో చేపట్టనున్న దశల వారీ పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్టీయూ రాష్ట్ర పురపాలక మాజీ కన్వీనరు వీరచంద్రయాదవ్ అన్నారు. ఆదోని పట్టణంలో పాఠశాల విరామ సమయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్టీయూ దశల వారీ పోరాటాలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, గిడ్డారెడ్డి, మధుసుదన్, నిర్మల, మహేశ్వరి, అఫ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

పేలిన బస్సు టైరు

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరు నుంచి హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి వెళుతున్న బస్సు టైరు ఒక్కసారిగా పేలిపోయింది. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ చాకచక్యంగా బస్సును నిలిపివేశారు. బుధవారం ఉదయం ఆదోని డిపోకు చెందిన బస్సు 30 మంది ప్రయాణికులతో వెళుతుండగా ఈ ఘటన జరిగింది. బస్సులో ప్రయాణికులు, కండక్టర్ భయంతో గట్టిగా అరిచారు. బస్సు రన్నింగ్‌లో ఉన్నా డ్రైవర్ ఎంతో సమయస్ఫూర్తితో బస్సును నిలిపేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని మండలం అరెకలు గురుకుల పాఠశాల సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదోని పట్టణం మండిగిరి ప్రాంతానికి చెందిన బి.చెన్నయ్య అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. గుర్తించిన స్థానికులు చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. ద్విచక్రవాహనంపై ములుగుందం వెళుతుండగా.. ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ఆస్పత్రి ఔట్‌పోస్టు పోలీసులు తెలిపారు.

ఆదోనిలో బైక్ చోరీ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రధాన రహదారి పక్కన వదిలిన బైక్ దొంగతనానికి గురైనట్లు బాధితుడు గోపికృష్ణ తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. కాగా.. గత మూడు రోజుల వ్యవధిలో ఈ ప్రాంతంలో మూడు బైక్‌లు చోరీ జరిగినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. పోలీసు అధికారులు స్పందించి బైక్ దొంగలను అరెస్టు చేయాలని కోరుతున్నారు.

కడమకుంట్లలో విద్యుత్తు మోటారు..

తుగ్గలి, న్యూస్‌టుడే: కడమకుంట్ల ప్రాథమిక పాఠశాల నీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్ చోరీకి గురైనట్లు పాఠశాల హెచ్ఎమ్ మౌనిక జొన్నగిరి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. గ్రామ శివారులో ఉన్న పాఠశాల భవనం తలుపుకు వేసిన తాళం పగలగొట్టి విద్యుత్ మోటార్‌ను రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకు పోయారని, చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదు చేశారు.

ఇరుకు దారిలో స్తంభించిన ట్రాఫిక్..

హాలహర్వి మండల కేంద్రంలోని ఇరుకు దారిలో బుధవారం వాహనాలు ఇరుక్కొని కాసేపు రాకపోకలకు అంతరాయం నెలకొంది. గూళ్యం నుంచి ఆలూరు వైపుగా జొన్నసొప్ప లోడుతో ట్రాక్టర్, దాని వెనకనే ఒక లారీ వచ్చాయి. ఎదురుగా ఆటో రావడంతో ఎటూ వెళ్లేందుకు వీలు లేకుండా మారింది. దీనికి తోడు అక్కడే బ్యాంకు ఉండటంతో ద్విచక్ర వాహనాలు సైతం నిలిపారు దాంతో ట్రాఫిక్ స్తంభించింది. చివరికి ఒక్కో వాహనం ముందుకు కదలడంతో కాసేపటికి వాహనాలు రాకపోకలు సాగించాయి. ఇలా నిత్యం కొనసాగుతూనే ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, హాలహర్వి**

ఉత్సాహంగా గిరక బండ్ల పోటీలు

కొత్తపల్లి(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: కొత్తపల్లిలో వెలసిన లాలుస్వామి, బాబా ఫక్రుద్దీన్ ఉరుసు ఉత్సవాల సందర్భంగా బుధవారం ఎడ్ల గిరక బండి పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల వృషభాలు పోటీల్లో పాల్గొన్నాయి. స్వామివార్ల దర్గా వద్ద భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. ఉత్సవాల నేపథ్యంలో దుకాణాలు వెలిశాయి.
◆ మద్దికెర గ్రామ దేవత మద్దమ్మ జాతర పురస్కరించుకొని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఫిబ్రవరి 2న రాయలసీమ స్థాయి అండర్-19 కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు బహుమతులు ఉంటాయన్నారు.

శిరస్సుపై గండం

మద్దికెరలోని బాలుర ఉన్నత పాఠశాల గదుల పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఈ పాఠశాలలోని 300 మంది విద్యార్థులు ఉండగా.. మూడు గదులు ఉన్నాయి. అన్ని గదుల్లోనూ ఇదే పరిస్థితి. 25 ఏళ్ల కిందట ఒక్కో గదిని రూ.6 లక్షలు వెచ్చించి నిర్మించారు. పైన వర్షం నీరు నిలుస్తుండటంతో ఈ గదులు త్వరగా దెబ్బతిన్నాయి. ఇప్పటికే పలు చోట్ల పూర్తిగా దెబ్బతిందని ప్రధానోపాధ్యాయుడు మోహన్ తెలిపారు. ఇలాగే వదిలేస్తే మరింతగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, మద్దికెర**

వంతెన దాటేదెలా.. పొలం చేరేదెలా

హాలహర్వి మండల పరిధిలో చింతకుంట గ్రామ శివారులో జాతీయ రహదారి వంతెన నిర్మాణ పనులు కొన్నేళ్లుగా సాగుతున్నాయి. ఈ పనులు పూర్తయ్యే వరకు వాహనాల రాకపోకలు సాగించేందుకు తాత్కాలిక వంతెన ఏర్పాటు చేశారు. వంతెన అడ్డుగా వర్షాలు కురిసిన ప్రతిసారి నీరంతా పొలాల్లోకి చేరి పంట నష్టం కలుగుతోంది. సుమారు ఐదారేళ్లుగా ఇదే పరిస్థితి చింతకుంట గ్రామంతో పాటు కొక్కరచేడు, శిరగాపురం గ్రామాల రైతులూ నష్టపోతున్నారు. ప్రస్తుతం పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. పనుల్లో వేగం పెంచి, రైతుల కష్టాలతో పాటు వాహనదారుల ఇక్కట్లు తీర్చాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, హాలహర్వి**

కనుల పండువగా సిద్ధేశ్వరుని రథోత్సవం

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుందలో సిద్ధేశ్వరస్వామి రథోత్సవం భక్తజన సందోహం నడుమ బుధవారం సాగింది. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు రాజ పంపన గౌడ, శివ శంకరగౌడ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఉత్సవం తిలకించేందుకు పశ్చిమ ప్రాంతంతో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది భక్తులు తరలివచ్చి మొక్కులను చెల్లించుకున్నారు. పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య ఆధ్వర్యంలో హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్, ఆలూరు, హాలహర్వి, చిప్పగిరి ఎస్సైలతో, పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అశేష భక్తజనుల మధ్య ముందుకు సాగుతున్న సిద్ధేశ్వరుని రథం

భద్రకాళీ వీరభద్రేశ్వరుల ఉత్సవం

హోసూరు(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: పత్తికొండ మండలం హోసూరులో వెలసిన భద్రకాళీ వీరభద్రేశ్వర స్వామి రథోత్సవం బుధవారం సాయంత్రం వైభవంగా సాగింది. అశేష భక్త జనం పాల్గొని ఉత్సవమూర్తుల ఊరేగింపును తిలకించారు. స్వామి వారి కల్యాణంలో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పత్తికొండ సీఐ జయన్న ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేశారు.

ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

మహిళా భద్రత.. పోలీసు బాధ్యత

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: మహిళల భద్రత, సంరక్షణ పోలీసు బాధ్యత అని.. ఎవరైనా ఆపదలో ఉంటే పోలీసులను సంప్రదిస్తే వెంటనే రక్షణ కల్పిస్తామని ఆదోని మూడో పట్టణ సీఐ రామలింగమయ్య అన్నారు. ఆదోని పట్టణంలోని హవన్నపేటలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళా భద్రతపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎవరైనా మహిళలను వేధించినా.. అసభ్యకరంగా ప్రవర్తించినా భయపడకుండా పోలీసులను సంప్రదిస్తే భద్రత కల్పిస్తామన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ రామలింగమయ్య

మెరుగైన వైద్యం అందించాలి

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని ప్రభుత్వ మాతా, శిశు ఆస్పత్రిని జిల్లా ఆస్పత్రుల సేవల సమన్వయకర్త (డీసీహెచ్ఎస్) డాక్టర్ జఫ్రుల్లా బుధవారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్న బాలింతలతో మాట్లాడి సేవలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే గర్భిణులు, బాలింతలతో పాటు సహాయకులు పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. కొందరు సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వారు పద్ధతి మారుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు డీసీహెచ్ఎస్ బాలాజీ, ఆస్పత్రి పర్యవేక్షకులు మధుసూదన్ రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ జఫ్రుల్లా

శ్మశాన వాటికలో సమస్యలు పరిష్కరించండి

శుక్రవారంపేట (ఆదోని పురపాలకం), న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని హిందూ శ్మశాన వాటికలో సమస్యలు పరిష్కరించాలని తెదేపా పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప పురపాలక కమిషనర్ కృష్ణకు బుధవారం వివరించారు. వార్డు పర్యటనకు వెళ్లిన కమిషనర్‌కు తెలిపారు. మురుగు కాలువలు లేక మురుగంతా రహదారులపై మేటవేసి రాకపోకలకు ఇబ్బందికి గురిచేస్తోందన్నారు. స్పందించి కమిషనర్ సమస్యలు పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డీఈ రామ్మూర్తిని ఆదేశించారు.

కమిషనర్‌కు సమస్యను వివరిస్తున్న తెదేపా పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప

పొగాకు రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: కంపెనీలతో ఒప్పందం చేసుకొని పొగాకు సాగుచేసిన రైతులకు ఇబ్బందులు కలగకుండా పొగాకు కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి అన్నారు. రామళ్లకోట గ్రామంలో సాగుచేసిన పొగాకు, వేరుసెనగ పంటలను బుధవారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. పొగాకు క్వింటం రూ.16,300, వేరుసెనగ రూ.10వేల ధర ఉండటంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. రబీలో సాగుచేసిన పంటలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. కంది కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాషా, కందుల కొనుగోలు కేంద్రం బ్రాంచ్ మేనేజర్ షేక్షావలి, ఏఈవో అజయ్‌భార్గవ్, రైతు సేవా కేంద్రం సిబ్బంది తనుజ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి

గ్రూప్-2 ఉద్యోగినికి సన్మానం

దేవనకొండ, న్యూస్‌టుడే: దేవనకొండకు మండలం వరిముక్కల గ్రామంలో మొదటిసారి గ్రూప్-2 ఉద్యోగం సాధించిన లావణ్యను గ్రామస్థులు సన్మానించారు. కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో ఆర్మీ, పోలీస్, రైల్వే, ఉపాధ్యాయ, విద్యుత్తు తదితర రంగాల్లో పదుల సంఖ్యలో ఉద్యోగాలు చేస్తున్నారు.

లావణ్యను అభినందిస్తున్న గ్రామస్థులు

గ్రామాల అభివృద్ధే ధ్యేయం కావాలి

జూటూరు(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసికట్టుగా పనిచేయాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. మీ ఇంటికి.. మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని జూటూరులో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెదేపా అధికారంలో ఉంటేనే గ్రామాలతో పాటు పట్టణాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని, ఆయనకు మనమంతా సహకరించాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో మన అభ్యర్థులు విజయం సాధించేలా పాటు పడాలన్నారు. పార్టీ మండల కన్వీనర్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచి జయశ్రీ, తెదేపా నాయకులు సాంబశివారెడ్డి, రామానాయుడు, ఈశ్వరప్ప, భాస్కర్ రెడ్డి, విజయమోహన్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, రంగప్ప, వెంకటపతి, మనోహర్‌చౌదరి, తిమ్మయ్య చౌదరి, తిరుపాల్‌నాయుడు, సుదర్శన్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

ఏకీకృత కుటుంబ సర్వే పరిశీలన

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వే నిర్వహణను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టరు ఎ.సిరి అన్నారు. ఆదోని పట్టణంలోని ఇంజినీర్స్ కాలనీలో చేపట్టిన ఇంటింటి ఏకీకృత కుటుంబ

సర్వే తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ ఎ.సిరి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి

సర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సర్వేను వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి, ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్, తహసీల్దారు శేషఫణి, పురపాలక కమిషనరు కృష్ణ ఉన్నారు.

పేదల ఆరోగ్యానికి చంద్రబాబు భరోసా

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తున్నారని తెదేపా ఆదోని నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు అన్నారు. ఆదోనిలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 18 మంది లబ్ధిదారులకు రూ.7,62,897 చెక్కులను అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రామస్వామి, రామకృష్ణ, శంకర్, శివప్ప, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఆర్థిక సాయం మంజూరు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండకు చెందిన ఈశ్వరయ్య అనే వ్యక్తి గుండె వ్యాధితో బాధపడుతుండగా ఆయన శస్త్ర చికిత్సకు అవసరమైన ఆర్థిక సాయం కోసం ఎమ్మెల్యేను బాధిత కుటుంబం సాయం కోరారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే కేఈ ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులతో మాట్లాడి సహాయ నిధి మంజూరు చేయించారు. ఆర్థిక సాయం రూ.3.29లక్షల విలువ చేసే చెక్కును బుధవారం వారికి అందజేశారు.

క్యాన్సర్ టీకాలపై అవగాహన కార్యక్రమం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ ఏపీ మోడల్ స్కూల్‌లో బుధవారం కళాశాల విద్యార్థినిలకు క్యాన్సర్ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మండల వైద్యాధికారిణి సుజాత పలు సూచనలు చేశారు.

పురంలో రద్దీ.. తొలగనున్న ఇబ్బంది

◆ అందుబాటులో ట్రాఫిక్ సిగ్నల్స్
◆ వాహనదారుల కష్టాలు తీరేనా!

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ట్రయల్ రన్ బుధవారం నిర్వహించారు. ఈ సిగ్నల్స్‌ను గురువారం ప్రారంభించేందుకు పురపాలక శాఖ అధికారులు సిద్ధం చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుతో ట్రాఫిక్ సమస్యకు కొంతవరకు కట్టడి చేయొచ్చని పోలీసు అధికారులు పేర్కొంటున్నారు.

ఆదోనిలోని కోట్ల కూడలి వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ట్రయల్ రన్..

పట్టణంలో నిత్యం ట్రాఫిక్ ఉండే పోలీసు కంట్రోల్ రూమ్ కూడలి, కోట్ల కూడలి వద్ద అధికారులు ఆదోని పురపాలక సంఘం సాధారణ నిధులు సుమారు రూ.30 లక్షలతో వీటిని ఏర్పాటు చేశారు. ట్రయల్ రన్ నిర్వహించి, గురువారం పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు అంతా సిద్ధం చేశారు.

అమలు సాధ్యమేనా

పట్టణం 2లక్షల జనాభా ఉంది. ట్రాఫిక్ సమస్య నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన సిగ్నల్స్ అమలు సాధ్యమేనా? అనే సందేహాలు కలుగుతున్నాయి. పదేళ్ల కిందట ఆదోని పురపాలక సంఘం అధికారులు పట్టణంలోని పాతబస్టాండు కూడలి, కోట్ల కూడలి, పోలీసు కంట్రోల్ రూమ్ కూడళ్లలో సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. అవి వారం రోజులు కూడా పని చేయకుండా పోయాయి. నిర్వహణ సరిగా లేకపోవడం.. ఆయా శాఖల అధికారులు పట్టించుకోకపోవడంతో సిగ్నల్స్ పని చేయక రూ.లక్షల ప్రజాధనం వృథా అయింది. కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ అయినా సవ్యంగా పనిచేసేలా అధికారులు చూడాలని పురవాసులు కోరుతున్నారు.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

మెరుగైన వైద్య సేవలు అందించాలి

రికార్డులను పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ జఫరుల్లా

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాలను(వైద్యసేవలు) ప్రజలకు సక్రమంగా అందేలా నిబద్ధతతో పనిచేయాలని వైద్య సిబ్బందికి డీసీహెచ్ఎస్ డాక్టర్ జఫరుల్లా సూచించారు. బుధవారం కోడుమూరు పట్టణ పరిధిలోని సీహెచ్‌సీ వైద్యశాలను ఆయన సందర్శించారు. పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు. కార్యక్రమంలో కోడుమూరు సీహెచ్‌సీ వైద్యాధికారి బి.నాగరాజు, సీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మిశ్రమ పంటలు సాగు చేయాలి

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు మిశ్రమ పంటలను సాగు చేయాలని ఎంఏవో రవిప్రకాశ్ అన్నారు. బుధవారం గోరంట్ల గ్రామంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వహించారు.

వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.11,809

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ. 11,809 మధ్యస్థ ధర రూ. 10,859 కనిష్ఠ ధర రూ. 4,850లకు వ్యాపారులు కొన్నారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ. 6,032 మధ్యస్థ ధర రూ. 6,002 కనిష్ఠ ధర రూ. 5,782 పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: సాయినగర్ కాలనీలో విద్యుత్తు స్తంభం వేసినా వీధి దీపాలు లేవు. కొత్త వీధి దీపాలు వేయండి. **-గోవిందు కాలనీవాసి** ✓: కొత్త వీధి దీపాలు వేయిస్తాం. **-నీరజా, డీఈ** ?: అంబేడ్కర్ సర్కిల్ నుంచి మెయిన్ రోడ్డు గుంతలుపడిన దారికి మరమ్మతులు చేపట్టండి **-నరసింహులు, ఆంజనేయస్వామి వీధి** ✓: రహదారికి మరమ్మతులు చేయిస్తాం **-గంగిరెడ్డి, పురపాలక కమిషనర్** ?: మిలటరీ కాలనీ ఏరియాలో లోఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉంది. **-నాగరాజు** ✓: సమస్యను పరిష్కరిస్తాం **-ప్రసన్నాంజనేయ, విద్యుత్తు ఏఈ** ?: లక్ష్మణ్‌టాకీస్ ఏరియాలో మురుగు కాల్వలు లేవు. నిత్యం ఇబ్బందులు పడుతున్నాం**-హరిబాబు** ✓: కొత్తగా డ్రైనేజీ పనుల కోసం నిధులు మంజూరు చేశాం **-గంగిరెడ్డి, పురపాలక కమిషనర్** ?: రాధాకృష్ణ కాలనీలో కాల్వలు లేక మురుగు నీరంతా రోడ్లపై ప్రవహిస్తోంది. **-వెంకటేశ్వరరెడ్డి** ✓: కొత్తగా డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేశాం **-గంగిరెడ్డి, పురపాలక కమిషనర్**

కొనసాగుతున్న ఏకీకృత సర్వే

ఇంటికి గంట సమయం

ఎమ్మిగనూరు పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఇళ్లు, ప్రజల వివరాలను సేకరిస్తున్నారు. వాస్తవంగా ఈ సర్వే జనవరి 12 నాటికి పూర్తి చేయాలన్నది ప్రభుత్వ ఆదేశం. యాప్‌నకు సంబంధించిన కొన్ని ఇబ్బందులతో ఫిబ్రవరి 10వ తేదీ వరకు పొడిగించారు. అయినప్పటికీ పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. ఒక్కో ఇంటికి వెళ్లి 20 రకాల సమాచారం సేకరించాలి. అందులో కుటుంబాల ధ్రువపత్రాలు స్కాన్ చేయాలి. కుటుంబ సభ్యుల పేర్లు, వృత్తి, ఆధార్, చరవాణి, నంబర్లు, విద్యార్హతలు తదితర వివరాలు నమోదు చేయాలి. ఇన్నీ చేసిన తరువాత సర్వర్ నెమ్మదించి పని ముందుకు సాగడం లేదు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి ఇంటి వద్ద గంట సమయం పడుతోందని సిబ్బంది వాపోతున్నారు. వాట్సప్ మెసేజ్‌ల రూపంలో పంపాల్సిన పరిస్థితి నెలకొంది. ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాల పరిధిలో ఏకీకృత సర్వే కోసం అధికారులు కుస్తీలు పడుతున్నారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో రోజూ ఉదయం, సాయంత్రం చేస్తున్నారు.

సర్వర్ సమస్యతో ఇబ్బంది పడుతున్న సిబ్బంది

సర్వే చేస్తున్న సిబ్బంది

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ సక్రమంగా అందించడానికి కుటుంబ స్థితిగతులు, ఆర్థిక పరిస్థితి, వారి అవసరాలు తెలుసుకోవటానికి ప్రభుత్వం చేయిస్తున్న ఏకీకృత కుటుంబ సర్వే వేగంగా సాగుతోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన సర్వేలో వివరాలు సక్రమంగా నమోదుకాలేదని, కొందరు అనర్హులు.. అర్హులయ్యారనే ఆరోపణలతో పాటు మ్యాపింగ్‌లో తప్పులు రావడంతో ఇబ్బందులు పడుతున్నారు. వీటిని సరిదిద్దడానికి కూటమి ప్రభుత్వం ఏకీకృత సర్వేను ప్రారంభించింది. వాస్తవంగా ఈ సర్వేను డిసెంబరులోనే చేయాలని నిర్ణయించారు. అయితే యాప్ అందుబాటులోకి రాకపోవడంతో గత నెలలో చేపట్టలేదు. ప్రస్తుతం సర్వే సాగుతోంది.

వైకాపా హయాంలో కొన్ని వదిలేశారు

వైకాపా హయాంలో కొన్ని ఇళ్ల మ్యాపింగ్ చేయకుండా వాలంటీర్లు చేతులెత్తేశారు. వాస్తవంగా ఎమ్మిగనూరు పట్టణ శివారు ప్రాంతాల్లో ఉన్న కొన్నింటికి ఇంటి నంబర్లు వేయకుండా వదిలేశారు. ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యుల వివరాలు లేవని కనిపిస్తున్నాయి. అప్పట్లో సర్వేలు చేయకుండా దాదాపు 200లకు పైగానే ఇళ్లు వదిలేశారు. వీటిపై గతంలో బాధితులు ఆయా సచివా

ఎమ్మిగనూరు పట్టణం: 26 సచివాలయాలు
సిబ్బంది: 190 ప్రస్తుత టీంలు: 430
మొత్తం కుటుంబాలు: 28,900
ఇప్పటి వరకు చేసిన సర్వేలు: 7300
ప్రస్తుతం శాతం: 25%

ఉదయం, సాయంత్రం నిర్వహిస్తూ.. - గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

అంతా ఒకేసారి సర్వే చేయడంతో సర్వర్‌కు లోడ్ పెరుగుతోంది. అందువల్ల ఉదయం, సాయంత్రం మాత్రమే క్షేత్రాలకు వెళ్లి సర్వే చేయాలని సిబ్బందికి సూచనలు ఇచ్చాం. అలా చేయడంతో కొంత మేర పని జరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సర్వేల్లో టాప్‌లో ఉంది. మా సిబ్బందికి అన్నీ సూచనలు ఇస్తున్నాం.

ముగిసిన క్రికెట్ టోర్నమెంటు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కూటమి నాయకులు

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని హాల్వి గ్రామంలో వెలసిన శ్రీసిద్ధేశ్వర స్వామి జాతర, రథోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటు బుధవారం ముగిసింది. తుది పోరులో మాన్వి జట్టు, హాల్వి జట్టు తలపడగా హాల్వి జట్టు విజేతగా నిలిచింది. మొదటి బహుమతి రూ. 60 వేలను తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ఉలిగయ్య అందించగా, రెండో బహుమతి రూ. 40 వేలను కూటమి నాయకులు కురువ నాగేష్, ఈడిగ హనుమంతుగౌడు, మెహబూబ్, పకీరయ్య, సోము అందజేశారు. ముఖ్య అతిథిలుగా సతీష్‌నాయుడు పాల్గొని ట్రోఫీ బహుమతులను అందజేశారు.

రహదారిలో గుంతలు పూడ్చాలని ధర్నా

గంజహళ్లి రోడ్డులో ధర్నా చేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: గుంతల రహదారులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి చిన్ని ప్రసాద్ ఆరోపించారు. పట్టణంలోని గంజహళ్లి రహదారిలో బుధవారం గుంతలుపడిన చోట ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వైకాపా హయాంలో ఐదేళ్లుగా రోడ్డు పనులు చేపట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నా కనీసం గుంతలు పూడ్చలేదని ధ్వజమెత్తారు. పేరుకే ఏవన్ గ్రేడ్ మున్సిపాలిటీ తప్ప అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడి ఉందన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, వెంకటేశు, పరమేశు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ కల్పించాలని వినతి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఓబీసీ రిజర్వేషన్ గత పదేళ్లుగా అమలు చేయలేదని వీరశైవలింగాయత్ ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షులు రాయచోటప్ప ఆరోపించారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథికి బుధవారం ఆదోనిలో వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశంలో వీరశైవలింగాయత్‌ను ఓబీసీలో చేర్చేందుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపి కేంద్రాన్ని పంపాలని డిమాండు చేశారు. ఓబీసీ లేకపోవడంతో చాలా మంది విద్యార్థులు తీవ్ర అన్యాయాన్ని గురవుతున్నారని వాపోయారు. నాయకులు వీరప్ప, చంద్రన్న, మల్లికార్జున, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పార్థసారథికి వినతిపత్రం అందజేసిన లింగాయత్ బలిజ సంఘం సభ్యులు

సి.బెళగల్ ఆసుపత్రిలో అధునాతన వైద్యం

అధునాతన వైద్య పరికరాలు

సి.బెళగల్ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన పరికరాల ద్వారా ప్రసవాలు చేస్తామని వైద్యులు మిథున్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు ఫొటోథెరపీ యూనిట్లు, నాలుగు బేబీ వార్మర్లు సమకూర్చగా.. బుధవారం టెక్నీషియన్లు వాటిని అమర్చారు. వీటి సహాయంతో అవస్థలు లేకుండా ప్రసవాలు చేయడంతో పాటు పుట్టిన పిల్లలకు నాణ్యమైన వైద్యం చేయడం జరుగుతుందన్నారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని కోరారు.

మినుములో సస్యరక్షణ చర్యలు అవసరం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మినుములో నల్లజీడ ఆశించిందని నివారణకు ప్రొఫినో ఫాస్ 2మి.లీతో పాటు 0.5మి.లీ. జిగురు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శివశంకర్ అన్నారు. బుధవారం కోటేకల్, సోగనూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆకుముడత నివారణకు డైఫిన్ థురియాన్ 1.25గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో నరసింహుడు, వీఏఏ మౌనిక, రైతులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో చాకలి వీధిలో నివాసం ఉంటున్న ఉదయ్‌కుమార్ అనారోగ్యానికి గురికావడంతో ఆయన తండ్రికి సీఎం సహాయనిధి చెక్కును తెదేపా నాయకులు శ్రీనివాసరెడ్డి అందజేశారు. బుధవారం పట్టణంలో తెదేపా జిల్లా మాజీ అధ్యక్షులు పి.తిక్కారెడ్డి స్వగృహంలో బాధితుడి తండ్రికి రూ. 3లక్షల చెక్కు పంపిణీ చేశారు. తెలుగుయువత జిల్లా కార్యదర్శి దివాకర్‌రెడ్డి, సీపీఎం గోవింద, మహ్మద్‌హుస్సేన్ పాల్గొన్నారు.

ఎంపీడీవోను సన్మానించిన నాయకులు

ఎంపీడీవోను సన్మానిస్తున్న నాయకులు, అధికారులు

సి.బెళగల్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఉత్తమ సేవలందించిన ఎంపీడీవోగా గణతంత్ర దినోత్సవం రోజున ప్రశంసాపత్రం అందుకున్న రాణెమ్మను మండల తెదేపా నాయకులు, అధికారులు బుధవారం సన్మానించారు. అధికారులు సకాలంలో సమస్యలపై స్పందించడంతో ప్రజలకు మేలు జరుగుతుందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి.బెళగల్ ఎంపీటీసీ ఈరన్నగౌడ్, నాయకులు అమర్‌నాథ్, అధికారులు మంజుల తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి

సూచనలిస్తున్న డ్వామా ఏపీడీ లోకేశ్వర్

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలో వ్యవసాయ కూలీలు గ్రామాల నుంచి వలస వెళ్లకుండా ఉపాధి పనులు కల్పించాలని డ్వామా ఏపీడీ లోకేశ్వర్ అన్నారు. బుధవారం గోనెగండ్లలోని ఉపాధి హామీ కార్యాలయాన్ని సందర్శించి దస్త్రాలను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్తు సమావేశ భవనంలో ఉపాధిహామీ సిబ్బందితో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్చిలోగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో మహబూబ్‌బాషా, ఈసీ వెంకటేశ్వర్లు, టీఏలు రోగెన్న, అయ్యస్వామి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : పంట ఉత్పత్తుల తూనికల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్.జయలక్ష్మి కాటాదారులు, కమీషన్ ఏజెంట్లను హెచ్చరించారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో కాటాలను తనిఖీ చేశారు. తూకాల్లో మోసాలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం

గ్రామాల్లో పారిశుద్ధ్య అస్తవ్యస్తంగా మారింది. మండల పరిధిలోని ఏనుగుబాల, గార్లదిన్నె, పెసెలదిన్నె గ్రామాల్లో మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. దాంతో నిత్యం దుర్వాసనతో పాటు దోమల బెడద అధికమైందని గ్రామస్థులు వాపోతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామాల ప్రజలు తెలిపారు. గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు అందుబాటులో ఉండడం లేదని ఆరోపిస్తున్నారు. అధికారులు సమస్యలు పరిష్కరించాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

వినియోగంలోకి తెస్తేనే ప్రయోజనం

మండలంలోని కంబళదిన్నె గ్రామంలో గత వైకాపా హయాంలో రైతు భరోసా కేంద్రం నిర్మించారు. ఎన్నికల ముందు హుటాహుటిన భవనాన్ని వైకాపా నాయకులు నిర్మించి ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ భవన తలుపులు మూసినవి మూసినట్లే ఉన్నాయి. కేంద్రాన్ని ప్రారంభించి రెండున్నరేళ్లు కావస్తోంది. ఫలితంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం చొరవ చూపి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెద్దకడబూరు

అధికారుల అండ.. చెరువు మట్టి దందా

నియోజకవర్గంలో చెరువుల్లోని మట్టిని కొందరు అక్రమంగా దోచుకుంటున్నారు. కొన్నేళ్లుగా కొందరు సంబంధిత అధికారుల అండతో టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. కానీ ఆ మట్టిని పొలాల్లో వేసుకుంటే నెల సారవంతంగా మారుతుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. అధికారులు రైతులకు అవగాహన కల్పించి, ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే నేలల సారవంతంగా మారి దిగుబడులు వచ్చే అవకాశం ఉంది. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు వ్యవసాయం

మురుగు నిలిచి.. ముప్పు పెంచి

మండలంలోని కె.నాగలాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో రహదారిపై మురుగు నిలిచి కుంటను తలపిస్తోంది. ఆ మార్గంలో ప్రజలు, విద్యార్థులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై మురుగు నిల్వడంతో దోమలకు నిలయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. దోమలు వ్యాప్తి చెంది రోగాలు వచ్చే అవకాశం ఉందని, మురుగు నీటితో దుర్వాసన భరించలేకపోతున్నామని వాపోతున్నారు. దారిలో మురుగు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

హృద్రోగికి ప్రత్యేక ఇంజెక్షన్

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రికి యూనస్ అనే వ్యక్తి బుధవారం గుండెజబ్బుతో రాగా పరీక్షించి స్టెమి ఇంజెక్షన్ ఇచ్చినట్లు సూపరింటెండెంట్, ఫిజీషియన్ ఆది నాగేష్ తెలిపారు. మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. దాదాపు రూ. 50వేల విలువైన ఇంజెక్షన్లను జనవరిలో 8మంది రోగులకు వేసినట్లు చెప్పారు. ఆసుపత్రిలో ఇప్పటి వరకు 32 ఇంజెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మండలంలోని గుడేకల్ చెరువు వద్ద మంగళవారం లభ్యమైన గుర్తుతెలియని మృతదేహానికి బుధవారం ప్రజా సంఘాల నాయకులు, పోలీసులు సంయుక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఆసుపత్రి నుంచి శ్మశానవాటికకు తరలించి సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు చేశారు. కార్యక్రమంలో గణేష్, షాలేమ్, నరసన్న, హెడ్ కానిస్టేబుల్ బీరప్ప సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

పంటపై అవగాహన కల్పిస్తున్న ఏవో దస్తగిరి రెడ్డి

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో రైతులు తాము పండించే పంటలకు తప్పని సరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని ఏవో దస్తగిరి రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చనుగొండ్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కందులను క్వింటా రూ. 8000తో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు వాహనాలు నడిపితే జరిమానా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు ద్విచక్రవాహనాలు నడితే జరిమానా విధిస్తామని పోలీసులు హెచ్చరించారు. బుధవారం పట్టణంలో కూడళ్లలో ప్రత్యేక పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కొందరు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. పట్టణంలో ప్రతి రోజూ తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మొదటసారి జరిమానా విధిస్తామని.. రెండోసారి పిల్లల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు, ఎస్సై మధుసూదన్‌రెడ్డి, ఏఎస్సైలు బందేనవాజ్, కిష్టప్పనాయక్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

రహదారులపై చెత్త వేస్తే చర్యలు

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామంలో స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో నూర్జహాన్ పాల్గొని మాట్లాడుతూ.. వాతావరణ కాలుష్యం నివారించేందుకు గ్రామంలో ప్రజలు వ్యర్థాల నిర్వహణలో భాగస్వాములు కావాలన్నారు. రహదారులపై చెత్తను వేయకూడదని, ఇంట్లోని చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేయాలన్నారు. దళితవాడలో తాగునీరు రావడం లేదని గ్రామస్థులు తెలిపారు. కల్లుదేవకుంట గ్రామం నుంచి చిలకలడోణ వరకు పైపులైన్ ఏర్పాటుకు జడ్పీ నిధులు రూ. 40 లక్షలతో పనులు ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. త్వరలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో నూర్జహాన్

రైతుల భూములపై తహసీల్దారు విచారణ

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: పట్టాదారు పుస్తకాలను, రైతుల భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలంటూ ఆదోని సబ్ కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం మంత్రాలయం తహసీల్దారు కార్యాలయంలో 18 మంది రైతులకు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టారు. అనుభవంలో ఉన్నటువంటి భూమిని సర్వే చేయించి, ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని తహసీల్దారును రైతులు కోరారు. మండల సర్వేయర్ రెండు రోజుల్లో విచారణ పూర్తి నివేదిక సమర్పించాలని తహసీల్దారు ఆదేశించారు.

ఇంటి స్థలం కబ్జాకు యత్నిస్తున్నారని ఫిర్యాదు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మిలటరీ కాలనీలో తన ఇంటి స్థలాన్ని తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పిట్టజ్యోతి బుధవారం తహసీల్దారు శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. 2019లో అన్ని డాక్యుమెంట్లు సక్రమంగా ఉండటంతో కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల కొందరు దొంగ పత్రాలు సృష్టించి తన ఇంటి స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్‌అహ్మద్ ఉన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు మండలంలో వివిధ అభివృద్ధి పనులను శరవేగంగా చేపట్టినందుకు ఉత్తమ ఏఈగా ఎంపికైన జయన్నను సన్మానించడం ఎంతో గర్వకారణమని విశ్రాంత డీఈ లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఉత్తమ ఏఈ జయన్నకు బుధవారం పీఆర్ కార్యాలయంలో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని సేవలు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈలు మల్లయ్య, శివశంకర్, రామాంజనేయులు, మణికంత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత ఏఈ జయన్నను సన్మానించిన ఉద్యోగులు

మంత్రాలయంలో దొంగల హల్‌చల్

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మంత్రాలయంలో దొంగలు మారు వేషంలో తిరుగుతున్నారని, ముసుగులు వేసుకొని రెక్కీ నిర్వహిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. పది రోజుల క్రితం వరుస దొంగతనాలు జరగడంపై ప్రజలు భయాందోళనలతో ఇంటి నుంచి బయటకు వచ్చారు. రామచంద్రానగర్‌లో మత్తు మందు చల్లే క్రమంలో కొందరు కాలనీవాసులు అరవడంతో వారు పరారయ్యారని స్థానికులు తెలిపారు. పది రోజుల క్రితం రాఘవేంద్రపురంలో నరసింహయ్య శెట్టి, తిమ్మయ్య, శ్రీరాములు ఇళ్లలో దొంగతనాలు జరిగాయి. దొంగల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

మహిళ దుస్తుల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తి

వసూళ్లకు పాల్పడితే లైసెన్సులు రద్దు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో రవాణ శాఖ సిబ్బంది పేరుతో అదనపు వసూళ్లకు పాల్పడితే లైసెన్సులు రద్దు చేస్తామని జిల్లా రవాణ శాఖ ఉప కమిషనర్ శాంత కుమారి హెచ్చరించారు. అలా వసూలు చేస్తే వాహనదారులు ఆధారాలతో నేరుగా ఫిర్యాదు చేయొచ్చన్నారు. జిల్లా రవాణ శాఖ కార్యాలయంలో బుధవారం వాహన డీలర్ల సమావేశం నిర్వహించారు.

సమయానికి రాక.. సమస్యలు

వేళకు సచివాలయాల్లో ఉండని ఉద్యోగులు

మధ్యాహ్నం ఖాళీగా ఉన్న సి.బెళగల్ 2వ సచివాలయం

గూడూరు, సి.బెళగల్, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయ ఉద్యోగుల పని తీరు అధ్వానంగా మారింది. ఎక్కువ మంది ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యంగా నిర్వహిస్తున్నారు. రోజు వారి హాజరు నమోదు వారి పని తీరుకు అద్దం పడుతోంది. ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో అవసరాల కోసం సచివాలయాలకు వచ్చిన ప్రజలు వెనుదిరిగి వెళ్తున్నారు. అధికారులకు ఫోన్ చేస్తే క్షేత్రస్థాయిలో ఉన్నామని చెబుతున్నారు. అధికారులు హాజరు యాప్‌ను పరిశీలించి సచివాలయాల తనిఖీ నిర్వహించి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విధులకు డుమ్మా..

సి.బెళగల్ మండలంలో 16 సచివాలయాల్లో దాదాపు 130 మంది పైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వీరు ఉదయం 10.30 నుంచి 11 గంటలలోగా జీఎస్‌డబ్ల్యూఎస్ యాప్‌లో హాజరు నమోదు చేసుకోవాలి. నిర్దేశిత వేళకు ఎంత మంది వచ్చారు. రాలేదనే విషయం యాప్‌లో తేటతెల్లమవుతోంది. కొంత మంది ఉదయం వచ్చి మధ్యాహ్నమే వెళ్లిపోవడం. మరికొంత మంది మధ్యాహ్నం తరువాత వచ్చి సాయంత్రం 5గంటలకు హాజరు నమోదు చేసుకుంటున్నారు. సర్వర్ సమస్య, యాప్ పని చేయలేదనే నెపంతో విధులకు డుమ్మా కొడుతున్నారు. సకాలంలో వచ్చిన తర్వాత విధి నిర్వహణలో క్షేత్రస్థాయికి వెళ్లిన ఉద్యోగులు సచివాలయంలోని మూమెంట్ రిజిష్టర్‌లో వివరాలు నమోదు చేయాల్సి ఉంది. వీటన్నింటిపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

నది తీరాన ఇష్టానుసారంగా

మండలంలో తుంగభద్ర నదీతీరంలో తిమ్మందొడ్డి, సంగాల, గుండ్రేవుల, కొండాపురం, పల్దొడ్డి, ముడుమాల, ఈర్లదిన్నే, కె.శింగవరం, కొత్తకోట గ్రామాలు ఉన్నాయి. వీటితో పాటు బ్రాహ్మణదొడ్డి, మారందొడ్డి గ్రామాలు మండల కేంద్రానికి దూరంగా ఉన్నాయి. ఇక్కడి సచివాలయాలపై పర్యవేక్షణ కొరవడటంతో ఉద్యోగులు అందుబాటులో ఉండటం లేదని ప్రజలు చెబుతున్నారు. తహసీల్దార్, ఎంఈవో, ఎంపీడీవో, ఏవో కార్యాలయాల్లో పొందే సేవలు సమస్య పరిష్కారం, కులం, ఆదాయం, 1బీ, అడంగల్, మరణ, జనన ధ్రువీకరణ పత్రాలు, పంట నమోదు, ఇంటి పన్నులు వంటి సేవలు సచివాలయాల ద్వారా కొనసాగుతున్నాయి. సచివాలయాల ఉద్యోగుల పనితీరు దయనీయంగా ఉండటంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చర్యలు తీసుకుంటాం -రాణెమ్మ, ఎంపీడీవో

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. నిర్దేశించిన సమయంలో హాజరు లేకపోతే వేతనం రాదు. కొంత మంది సర్వేల కోసం ఉదయం 8 గంటలకు గ్రామాలకు వెళ్లి రాత్రి 6 గంటల వరకు ఉంటున్నారు. సచివాలయాలను తనిఖీలు నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

బార్ల అనుమతులకు రీ నోటిఫికేషన్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు-1, గూడూరు-1 బార్ల అనుమతి కేటాయింపునకు సంబంధించి మరోసారి నోటిఫికేషన్ వెలువడింది. మూడేళ్ల కాలపరిమితితో ఆయా బార్ల అనుమతి కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మద్య నిషేధ, అబ్కారీ శాఖ అధికారి సుధీర్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 4వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, 5వ తేదీన లక్కీ డ్రా విధానంలో జిల్లా కలెక్టర్ అనుమతులు ఖరారు చేస్తారన్నారు. ఒక్కో బార్‌కు కనీసం నాలుగు దరఖాస్తులు వస్తేనే అనుమతుల కేటాయింపు ఉంటుందన్నారు. తిరిగి ఇవ్వని రూ. 5 లక్షల రుసుంతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రిడ్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

అనుమతిలేని కట్టడాలపై విచారణ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో అనుమతి లేని కట్టడాలు నిర్మించిన వాటిపై గతంలో ఉన్న అధికారులపై విచారణకు ప్రత్యేక అధికారులను నియమించారు. బుధవారం ప్రత్యేక జీవో విడుదలైంది. విచారణ చేపట్టేందుకు ఏసీబీ అధికారులను నియమించింది. గతంలో పది మంది అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అమలు చేశారని ఆరోపణలు రావడంతో వీరిపై విచారణ చేపట్టనున్నారు.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు • పాణ్యం

మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

తూనిక యంత్రాలను పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ సెక్రెటరీ జయలక్ష్మి, సూపర్‌వైజర్లు

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : పంట ఉత్పత్తుల తూనికల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్.జయలక్ష్మి కాటాదారులు, కమీషన్ ఏజెంట్లను హెచ్చరించారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం ఆమె సిబ్బందితో కలిసి కాటాలను తనిఖీ చేశారు. తూకాల్లో మోసాలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. తనిఖీల్లో అసిస్టెంట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు శివన్న, నగేష్, కేశవరెడ్డి, క్రిష్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో జరుగుతున్న 46వ జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా వాసులు ప్రతిభ చాటారు. 45 ఏళ్ల విభాగంలో షాట్‌పుట్‌లో సీమ ఎలిగే రజతం, 85 ఏళ్ల విభాగంలో పరుగు పందెంలో మద్దిలేటిరెడ్డి బంగారు పతకం సాధించారు. వీరిని జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ జిల్లా సలహాదారుడు సురేందర్ అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: సీతారాంనగర్, చల్లావారివీధిలో మురుగు కాలువలు పూడిపోయాయి. శుభ్రం చేయాలి. - **సుందర్**

?: మమతానగర్, బాలాజీనగర్‌లో దోమల బెడద అధికంగా ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. - **స్థానికులు**

✔: సమస్యను పరిశీలించి పరిష్కరిస్తాం. - **నగరపాలక అధికారులు**

అదనంగా వసూలు చేస్తే లైసెన్సులు రద్దు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో రవాణా శాఖ సిబ్బంది పేరుతో అదనపు వసూళ్లకు పాల్పడితే లైసెన్సులు రద్దు చేస్తామని జిల్లా రవాణ శాఖ ఉప కమిషనర్ శాంతకుమారి హెచ్చరించారు. అలా వసూలు చేస్తే వాహనదారులు ఆధారాలతో నేరుగా ఫిర్యాదు చేయొచ్చన్నారు. జిల్లా రవాణ శాఖ కార్యాలయంలో బుధవారం వాహన డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫిబ్రవరి 1 నుంచి అన్ని వాహనాలకు వెహికల్ లోకేషన్ ట్రాకింగ్ డివైస్ అమర్చాలన్నారు. కార్యక్రమంలో కర్నూలు ప్రాంతీయ రవాణాధికారి ఎల్.భరత్‌చవాన్, మోటర్ వాహన తనిఖీ అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వంతో పనిచేయాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ, విద్యుత్తుశాఖ అధికారులు సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని పాలకొట్టాల ప్రజలు కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణతో కర్నూలు డివిజన్ ఈఈ టి.శేషాద్రి సమావేశమయ్యారు. అశోక్‌నగర్ పరిధిలోని పాలకొట్టాల కాలనీలో మంగళవారం విద్యుత్తు స్తంభాలు పడిపోయిన విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా పాలకొట్టాల ప్రజలు అధికారులకు వినతిపత్రం అందజేశారు.

బస్టాండు పరిసరాలు బాగుచేయండి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : కర్నూలు ఆర్టీసీ బస్టాండు పరిసరాలు అధ్వానంగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు నాగరాజు, ఇరిగినేని పుల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, షంషుద్దీన్, మహమ్మద్ యూనుస్, మానవతా సేవా సంస్థ ప్రతినిధి శోభన్‌బాబు పేర్కొన్నారు. బుధవారం వారు బస్టాండును పరిశీలించారు. అధికారులు పరిసరాలను శుభ్రం చేయాలని కోరారు.

విద్యార్థులకు వణుకు.. యంత్రాంగం కునుకు

■ సమస్యల నిలయాలుగా కళాశాల వసతిగృహాలు ■ శిథిలావస్థలో భవనాలు.. అరకొర సౌకర్యాలు

కర్నూలు సంక్షేమం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని బాలుర కళాశాల వసతిగృహాలు సమస్యల నిలయాలుగా మారాయి. కనీస సౌకర్యాలు కరవయ్యాయి. నిర్వహణా లోపంతో భవనాలు శిథిలావస్థకు చేరాయి. కిటికీల అద్దాలు పగిలిపోయాయి.. తలుపులు ఊడిపోయాయి. కొన్నిచోట్ల రేకుల షెడ్ల గదులు అస్తవ్యస్తంగా ఉన్నాయి.. దీంతో విద్యార్థులు చలికి వణుకుతూ.. దోమలతో కునుకు లేకుండా గడుపుతున్నారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మారాయి. శుద్ధినీరు కరవైంది. పిల్లలు ఇన్ని సమస్యలతో సతమతమవుతున్నా.. అధికారులు కన్నెత్తి చూడటం లేదు.

ఆ భవనాల్లోకి తరలిస్తే..

ఇది డాక్టర్స్ కాలనీలోని బీసీ బాలుర కళాశాల వసతిగృహం. ఇందులో 250 మంది విద్యార్థులు ఉంటున్నారు. ఈ హాస్టల్‌ను శిథిలావస్థకు చేరిన ప్రైవేటు భవనం, షెడ్లలో నిర్వహిస్తున్నారు. షెడ్ల పైకప్పు మొత్తం దెబ్బతింది. విద్యార్థులకు తగినన్ని గదులు, మరుగుదొడ్లు, స్నానపు గదులు లేవు. 2016లోనే దీనికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. బీసీ సంక్షేమశాఖ అధికారులు సరైన స్థలం చూపించకపోవడంతో నిధులు వెనక్కివెళ్లాయి. ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో మైదానంలో చాలా స్థలం ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ కొన్ని భవనాలు కూడా ఖాళీగా ఉన్నాయి. వాటిలో వసతిగృహాలు ఏర్పాటు చేయడమో లేదా అనువైన స్థలం కేటాయించి నూతన భవనాలు నిర్మించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

డాక్టర్స్ కాలనీ ఎగువన ఉన్న బీసీ బాలుర కళాశాల వసతిగృహంలో సుమారు 300 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులో కూడా గదులు, మరుగుదొడ్లు, స్నానపు గదుల కొరత వేధిస్తోంది. ఉదయం విద్యార్థులంతా స్నానం చేసేందుకు ఆలస్యమవుతోంది. దీంతో చాలామంది చలికి ఆరుబయటే స్నానం చేయాల్సి వస్తోంది. వసతిగృహం పరిసరాలు తీవ్ర అపరిశుభ్రంగా ఉన్నాయి. దీంతో దోమల బెడద తీవ్రంగా ఉంది.

అందరికీ అవస్థలే..

నగరంలో బీసీ బాలుర కళాశాల వసతిగృహాలు రెండు ఉన్నాయి. వీటిలో ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు 550 మందికిపైగా ఆశ్రయం పొందుతున్నారు. వీటికి సొంత భవనాలు లేవు. అరకొర వసతులున్న అద్దె గదుల్లో నిర్వహిస్తున్నారు. ఇక్కడ విద్యార్థుల సంఖ్యకు సరిపడా గదులు కూడా లేవు. మరుగుదొడ్లు, స్నానపు గదుల కొరత తీవ్రంగా ఉంది.

పరిశీలన

☛ కళాశాల బాలికల వసతిగృహాలు 6 ఉన్నాయి. డాక్టర్స్‌కాలనీలోని ఎస్సీ1, 2 హాస్టళ్లలో 550 మంది విద్యార్థినులు ఉన్నారు. ఇక్కడికి సమీపంలోని బీసీ కళాశాల బాలికల హాస్టల్‌లో 300 మంది, కృష్ణానగర్‌లోని అమ్మాయిల కళాశాల వసతిగృహంలో 250 మంది విద్యార్థినులు ఉంటున్నారు. వీటిలో కూడా సరిపడా మరుగుదొడ్లు, బాత్‌రూంలు లేక అమ్మాయిలు అవస్థలు పడుతున్నారు.

షూటింగ్‌బాల్ ఎంపిక పోటీలు

క్రీడాకారులతో అతిథులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని గుడ్‌షెప్పర్డ్ పాఠశాలలో బుధవారం జిల్లాస్థాయి సబ్‌జూనియర్ షూటింగ్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. రగ్బీ సంఘం రాష్ట్ర కార్యదర్శి రామాంజినేయులు, జిల్లా సంఘం ప్రతినిధులు మధు, కాశినాథ్ పోటీలు ప్రారంభించారు. బాలుర విభాగంలో గుడ్‌షెప్పర్డ్ పాఠశాల, బాలికల విభాగంలో ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ కంబాలపాడు పాఠశాల జట్లు విజేతలుగా నిలిచాయి. విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఆటగాళ్లు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు సూచించారు. స్థానిక డీఎస్ఏ స్టేడియంలో బుధవారం జిల్లాస్థాయి పవర్‌లిఫ్టింగ్ ఎంపిక పోటీలు ప్రారంభించారు. విజేతలకు ప్రశంసాపత్రాలను అతిథులు అందజేశారు. ఫిబ్రవరి 13 నుంచి 15వ తేదీ వరకు కర్నూలులో రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు మనోజ్‌కుమార్ తెలిపారు.

దారంతా గోతులు.. చేయరా మరమ్మతులు

నగరంలోని ఇందిరాగాంధీనగర్- అశోక్ నగర్ పంప్‌హౌస్ మధ్య సీతారాంనగర్ ఆటోస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారిపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. కొన్ని నెలల నుంచి ఇదే పరిస్థితి ఉన్నా మరమ్మతులు చేయించడం లేదు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో గోతుల కారణంగా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి తారుతో మరమ్మతులు చేయించాలని విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

చూడకుంటే దిమ్మెతిరుగుతుంది

ఎ.క్యాంపు సప్తగిరినగర్ సమీపంలో రహదారిపై విభాగినులకు సంబంధించిన కాంక్రీటు దిమ్మెలను అడ్డదిడ్డంగా ఉంచారు. దీంతో వాహనాల రాకపోకలు సాగే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని చోదకులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వీటిని సరిచేయాలని కోరుతున్నారు.

– కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే

నిబంధనలు పాటిస్తే సురక్షిత ప్రయాణం

అవగాహన కల్పిస్తున్న అధికారులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే సురక్షితంగా గమ్యం చేరుకోవచ్చని కర్నూలు ప్రాంతీయ రవాణాధికారి ఎల్.భరత్‌చవాన్ పేర్కొన్నారు. డాక్టర్స్ కాలనీలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో మోటర్ వాహన తనిఖీ అధికారులు మల్లికార్జున, ఆర్‌వి.మధుసూదన్, కె.రవీంద్రకుమార్, నాగరాజునాయక్, సుధాకర్‌రెడ్డి, సహాయ మోటర్ వాహన తనిఖీ అధికారులు బాబుకిషోర్, కళాశాల ప్రిన్సిపల్ ఇందిరా శాంతి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణోత్సవాలు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : కర్నూలు దేవనగర్‌లోని సత్యనారాయణ స్వామి ఆలయంలో మాఘ శుద్ధ దశమిని పురస్కరించుకుని బుధవారం రాత్రి రమా సహిత సత్యనారాయణస్వామి కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది.

దేవనగర్ సత్యనారాయణస్వామి ఆలయంలో రమా సహిత సత్యనారాయణస్వామి కల్యాణోత్సవం

హరిహరక్షేత్రంలో శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వర స్వామివార్లను దర్శించుకుంటున్న టీజీ వెంకటేష్

★ సంకల్‌బాగ్ హరిహర క్షేత్రంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి కల్యాణం జరిపించారు. మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ హాజరై దేవతామూర్తులను దర్శించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.

ఎంపీపై ఆరోపణలు చేయడం సరికాదు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుపై వాల్మీకి సోదరులు ఆరోపణలు చేయడం సరికాదని బీసీ సంఘాల నాయకులు హితవుపలికారు. నగరంలోని ఎంపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాంబాబు, రాష్ట్ర కురవ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడారు. రెండు కుటుంబాల మధ్య చోటుచేసుకున్న సమస్యను ఎంపీ నాగరాజుకు ఆపాదించడం సరికాదన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎంపీ పార్లమెంటులో నాగరాజు మాట్లాడిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సమావేశంలో వాల్మీకి సంఘం నాయకులు పి.కోటకొండ రామాంజనేయులు, బోయ హుసేనయ్య, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గూడూరు మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన యువకులపై నమోదైన పోక్సో కేసుతో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుకు ఎలాంటి సంబంధం లేదని జిల్లా కురువ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పత్తికొండ శ్రీనివాసులు, రంగస్వామి, అసోసియేట్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు చట్ట ప్రకారం నిందితులపై పోక్సో కేసు నమోదు చేశారని.. ఇందులో ఎంపీ ప్రమేయం లేదన్నారు. కేసును పక్కదారి పట్టించడానికి కొందరు ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

వందశాతం పన్ను వసూలు చేయండి

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కృష్ణతేజ బుధవారం అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు డీపీవో కార్యాలయం నుంచి డీపీవో భాస్కర్, డీఎల్‌డీవో రమణారెడ్డి, డీఎల్‌పీవోలు లక్ష్మి, తిమ్మక్క హాజరయ్యారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వచ్చే నెల 14వ తేదీ నాటికి వందశాతం ఇంటి పన్ను వసూలు చేయాలని, ఐవీఆర్ఎస్ కాల్స్‌కు సంబంధించి చెత్త సేకరణపై సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

పరిశ్రమల సందర్శనతో విజ్ఞానం

సందర్శనకు వెళ్లిన విద్యార్థులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : పరిశ్రమల సందర్శనతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ మురళి పేర్కొన్నారు. కర్నూలు ట్రిపుల్ ఐటీలో 4వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు అనంతపురంలోని కియా మోటార్స్ పరిశ్రమను బుధవారం సందర్శించారు. అత్యాధునిక ఆటోమొబైల్ తయారీ పద్ధతి, రోబోటిక్ ఆటోమెషన్ సిస్టమ్, నాణ్యత నియంత్రణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అక్తర్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వంగడాలు సృష్టించాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : నూతన వంగడాల సృష్టిపై పరిశోధనలు చేయాలని బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా దక్కన్ రీజినల్ సెంటర్ శాస్త్రవేత్త శంకర్‌రావు సూచించారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలోని బోటనీ విభాగంలో బుధవారం 'కెరీర్ ఆపర్చునుటీ అండ్ రిసోర్సెస్ ఇన్‌ప్లాంట్ సైన్సెస్' అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయంలో సేంద్రియ పద్ధతులపై విద్యార్థులు పరిశోధనలు చేయాలన్నారు. అనంతరం శాస్త్రవేత్తను ప్రొఫెసర్లు సత్కరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఎన్టీకే నాయక్, ప్రొఫెసర్లు కృష్ణారెడ్డి, విశ్వనాథరెడ్డి, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాల స్వాస్థ్య అమలుపై సమీక్ష

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో బుధవారం బాల స్వాస్థ్య కార్యక్రమం అమలుపై స్టేట్ కన్సల్టెంట్ డాక్టర్ వినయ్‌కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌రాజు సమీక్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు, రెఫరల్ కేసులపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే సమన్వయకర్త డాక్టర్ మహేశ్వరప్రసాద్, డీఐవో డాక్టర్ ఉమా, డీపీఎంవో డాక్టర్ శైలేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర చిరస్మరణీయం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : రాష్ట్రాభివృద్ధి కోసం మంత్రి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర చిరస్మరణీయమని తెదేపా నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందరెడ్డి పేర్కొన్నారు. యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఓర్వకల్లులో బుధవారం తెదేపా నాయకులు కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో ప్రజా సమస్యలను గుర్తించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు యాసిన్‌బాషా, శ్రీరాములు, వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుంకుమ వనం పుస్తకావిష్కరణ

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కర్నూలుకు చెందిన రచయిత అజీజ్ రచించిన కుంకుమ వనం పుస్తకాన్ని స్థానిక క్లస్టర్ విశ్వవిద్యాలయంలో బుధవారం రవీంద్ర విద్యా సంస్థల అధినేత పుల్లయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో గాడిచెర్ల ఫౌండేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ కల్కూర, రిజిస్ట్రారు జి.శ్రీనివాస్, కథా రచయిత ఇనాయతుల్లా, డా.దండబోయిన పార్వతి, వైస్ ప్రిన్సిపల్ డా.ప్రసాద్‌రెడ్డి, డా.మల్‌రెడ్డి, నాగఅరుణ్ తదితరులు పాల్గొన్నారు. రచయిత అజీజ్‌ను సత్కరించారు.

డాక్టర్ బాలరవితేజకు అభినందనలు

డాక్టర్ బాలరవితేజను అభినందిస్తున్న వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ఈనెల 24, 25 తేదీల్లో జరిగిన సదస్సుకు భారత దేశం తరఫున పాల్గొన్న కేఎంసీ యూరాలజీ విభాగం డాక్టర్ బాలరవితేజను వైద్య కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు. కర్నూలుకు తిరిగొచ్చిన ఆయన బుధవారం ప్రిన్సిపల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా చిట్టినరసమ్మ మాట్లాడుతూ.. త్వరలో ఇండోర్‌లో బ్లడ్‌క్యాన్సర్‌పై జరిగే సదస్సుకు డాక్టర్ బాలరవితేజ ఎంపికవడం గొప్ప విషయమన్నారు.

రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : పరిశ్రమలకు భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని మీదివేముల, పూడిచెర్లలో బుధవారం ఆయన రైతులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. మండలంలోని పలు గ్రామాల్లో రైతుల నుంచి పరిశ్రమలకు భూములు సేకరించిన ఏపీఐఐసీ అధికారులు నామమాత్రపు పరిహారం ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారని మండిపడ్డారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న రైతులు సాగులో లేరనే సాకుతో పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భూబాధిత రైతులతో పాటు ప్రభుత్వ భూములను సాగుచేసుకుంటున్న వారికి న్యాయమైన పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు దస్తగిరి, రామనాయుడు, కృష్ణుడు, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

'సుమతీ శతకం' సినిమా బృందం సందడి

మాట్లాడుతున్న సినిమా నటీనటులు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : నగర శివారు అశోకా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం 'సుమతీ శతకం' సినిమా బృందం సందడి చేసింది. హీరో అమర్‌దీప్, నటి శైలి ఎం.చౌదరి, నటులు తేజ, మహేష్ విట్టా, దర్శకుడు ఎం.ఎం.నాయుడు కళాశాలను విద్యార్థినులతో ముచ్చటించారు. సినిమాను విజయవంతం చేయాలని కోరారు.

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ఉలిందకొండ గ్రామంలో రిలయన్స్ బయోగ్యాస్ సోపాన్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో యువకులు చాకలి సురేంద్ర, బోయ మహేష్, వడ్డె చంద్రమోహన్‌ను పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా తెదేపా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి పరామర్శించారు. కర్నూలు నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని బుధవారం ఆమె తెదేపా సీనియర్ నేత గౌరు వెంకటరెడ్డితో కలిసి పరామర్శించారు. నష్ట పరిహారం అందేలా చూస్తామన్నారు.

బాధితుడిని పరామర్శిస్తున్న తెదేపా నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

విద్యాభివృద్ధికి దాతల సహకారం అవసరం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : విద్యాభివృద్ధికి దాతల సహకారం అవసరమని నన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల వసంతకుమారి పేర్కొన్నారు. స్థానిక పాఠశాల విద్యార్థులకు డాక్టర్ తిరుపాల్‌రెడ్డి బుధవారం క్రీడా దుస్తులు అందజేశారు. అనంతరం జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థి మైకేల్‌జాన్సన్‌ను అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, రాజీవ్‌కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాము క్వింటా గరిష్ఠ ధర రూ.27,142

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం క్వింటా వాము గరిష్ఠ ధర రూ.27,142 పలికింది. వేరుసెనగ కాయలు కనిష్ఠం రూ.6,969, మధ్యస్థం రూ.9,491, గరిష్ఠ ధర రూ.13,599 పలికాయి. మిర్చి- 5 రకాలు రూ.23,509, మిర్చి-341 రకాలు రూ.23,029, మిర్చి-సూపర్-10 రకాలను రూ.21,599తో వ్యాపారులు కొనుగోలు చేశారు. ఆముదాలు రూ.6,046, వాము పొట్టు రూ.4,509, మొక్కజొన్నలు రూ.1,760, కందుల గరిష్ఠ ధర రూ.8,500, కందుల వడకలు రూ.4,780, శనగలు రూ.5,572, ఉల్లి గరిష్ఠ ధర రూ.1,799, కొర్రలు రూ.2,690, మినుములు రూ.8,311, సజ్జలను రూ.2,200తో వ్యాపారులు ఈ-నామ్ పద్ధతిలో పంట ఉత్పత్తులను కొనుగోలు చేశారు.

కాలువల్లేక.. మురుగు తొలగక

● అభివృద్ధికి నోచుకోని కల్లూరు కాలనీలు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కల్లూరు పట్టణ పరిధిలోని కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. చాలా కాలనీల్లో మురుగు కాలువలు ఏర్పాటు చేయలేదు. కొన్నిచోట్ల ఏళ్ల కిందట నిర్మించిన కాలువలు శిథిలావస్థకు చేరి పూడిపోయాయి. కల్లూరు పరిధిలో 16 వార్డులున్నాయి. 3 లక్షల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతం నుంచి నగరపాలక సంస్థకు వివిధ రకాల పన్నుల రూపంలో ఏటా రూ.45 కోట్ల మేర ఆదాయం సమకూరుతోంది. రూ.కోట్లలో పన్నులు చెల్లిస్తున్నా వసతులు మాత్రం కల్పించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు స్పందించి కాలువలు నిర్మించాలని కోరుతున్నారు.

ఇరుకైన ఈ కాలువ కల్లూరులోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం సమీపంలోని వీధిలోనిది. ఈ ప్రాంతంలో చాలా ఏళ్ల కిందట నిర్మించిన కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా మురుగునీరు రహదారులపై ప్రవహిస్తోంది.

ఈ కచ్చా కాలువ కల్లూరు పట్టణం రాఘవేంద్రనగర్ సమీపంలోనిది. ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నిల్వచేరి దుర్వాసన, దోమల సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ ప్రాంతాలను విస్మరించారు

★ విలీన గ్రామాలైన లక్ష్మీపురం, పందిపాడు, దూపాడులో సైతం డ్రైనేజీ కాలువలు అధ్వానంగా మారాయి. గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించిన కాలువలే నేటికీ ఉన్నాయి. అవి దెబ్బతిని రూపుకోల్పోయాయి. నిర్వహణా లోపంతో పూడిపోయాయి.

★ వీకర్‌సెక్షన్ కాలనీ, బళ్లారిచౌరస్తా, గణేశ్‌నగర్, ఎఫ్‌సీఐ కాలనీ, శరీన్‌నగర్, కృష్ణానగర్, గుత్తి రోడ్డు, నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని పలు కాలనీల్లో మురుగు కాలువలు నిర్మించకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

రైల్వేస్టేషన్‌కు నిధులు కేటాయించాలని వినతి

ఏజీఎం సత్యప్రకాశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: 2026-27 బడ్జెట్‌లో కర్నూలు రైల్వే స్టేషన్‌కు అధిక నిధులు కేటాయించాలని కోరుతూ హైదరాబాద్‌లోని రైల్వే ఏజీఎం సత్యప్రకాశ్‌కు బుధవారం వామపక్ష పార్టీల నాయకులు వినతిపత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ.. వ్యాగన్ వర్క్‌షాపు నిర్మాణం పూర్తి చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నారు. కర్నూలు నుంచి అమరావతి ఇంటర్‌సిటీ రైలు నడపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, నగర కార్యదర్శి రాజశేఖర్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో అనుమానితుడి పట్టివేత

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు వైద్య కళాశాలలో బుధవారం మధ్యాహ్నం సమయంలో ఓ వ్యక్తి ప్రిన్సిపల్ ఛాంబరులో ప్రవేశించి బ్యాగును తెరుస్తుండగా సెక్యూరిటీ సిబ్బంది పట్టుకుని మూడో పట్టణ పోలీసులకు అప్పగించారు. గతంలో కూడా ప్రిన్సిపల్ ఛాంబరులో ల్యాప్‌టాప్ అపహరణకు గురైంది. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు

శ్రీ V.మాధవ ప్రసాద్ గారు, A.E.
PR క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్-2, కర్నూలు

విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసినందుకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీమతి డా॥ A.సిరి గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న శ్రీ V.మాధవప్రసాద్ గారికి మా హార్దిక శుభాకాంక్షలు.

పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది
సబ్ డివిజన్-2, కర్నూలు

జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణి సరెండర్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విధుల్లో నిర్లక్ష్యం వహించిన జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణి ఎస్.సువర్ణను రాష్ట్ర ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ పి.రాజాబాబు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాలసదన్‌లో ఆశ్రయం పొందు తున్న అనాధ బాలిక రోజుల తరబడి అనారోగ్య సమస్యతో బాధపడుతున్నా పరీక్షలు చేసి వైద్యం అందించడంలో ఐసీడీఎస్ సిబ్బంది నిర్లక్ష్యం వహించారు. ఇటీవల బాలిక జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందింది. దీంతో ఆమెను ప్రభుత్వానికి సరెండర్ చేశారు.

వైభవంగా శ్రీవారి గరుడోత్సవం

జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణ శివారులో గుండ్లకమ్మ నదీ తీరాన జంకెరామిరెడ్డి కాలనీలో శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శ్రీవారు బుధవారం రాత్రి గరుత్మంత వాహనంపై పట్టణ వీధుల్లో విహరించారు. స్వామిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా మహిళల కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

–న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

న్యాయవిద్య 2, 4 సెమిస్టర్ ఫలితాల విడుదల

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన న్యాయవిద్య 2, 4 సెమిస్టర్ ఫలితాలను బుధవారం ఉప కులపతి డాక్టర్ డీవీఆర్ మూర్తి, రిజిస్ట్రార్ బి.హరిబాబు విడుదల చేశారు. రెండో సెమిస్టర్ పరీక్షలకు మొత్తం 458 మంది విద్యార్థులు హాజరు కాగా, 424 మంది, నాలుగో సెమిస్టర్‌లో 332 మంది ఉత్తీర్ణులైనట్లు పరీక్షల విభాగం అధికారి జి.సోమశేఖర వెల్లడించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉప కులపతి అభినందించారు. కార్యక్రమంలో పీజీ పరీక్షల కోఆర్డినేటర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు మార్కాపురం

గురువారం 29 జనవరి 2026 5

అద్వితీయ ప్రతిభ

గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటిన ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసులు

వారందరూ శ్రమను నమ్ముకున్నారు. పట్టుదలతో ముందుకు కదిలారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా అవిశ్రాంత కృషి చేశారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి తాము కలలు కన్న కొలువును కైవసం చేసుకున్నారు. తాజాగా విడుదలైన గ్రూప్-2 పరీక్షల ఫలితాల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు ప్రతిభ చూపి ఉద్యోగాలు సాధించి తమ సత్తా చాటారు.

ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని..

కందుకూరు మండలం లింగసముద్రం గ్రామానికి చెందిన ఎలిపాటి శ్రీనివాసులు, సుజాత మొదటి సంతానం లోహితశ్రీ. తల్లిదండ్రుల కష్టాలను చూసి ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నదే తాను లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రణాళిక బద్ధంగా చదివి గ్రూప్-2 ఉద్యోగం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన విజయం వెనుక తల్లిదండ్రుల కష్టంగా ఉందని, తన శ్రమ వృథా కాలేదని లోహితశ్రీ సంతోషం వ్యక్తం చేశారు. –న్యూస్‌టుడే, కందుకూరు

అన్నాచెల్లెళ్లు అదరగొట్టారు

కుమారుడు, కుమార్తెతో తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, కనకమహాలక్ష్మి

జిల్లా పోలీసు శాఖలో ఇంటెలిజెన్స్ ఎస్సైగా పనిచేస్తున్న ఎస్.వెంకటేశ్వరరావు కుమారుడు సాయిసూర్య ఎక్సైజ్ ఎస్.ఐ.గా, కుమార్తె రమ్యశ్రీ డిప్యూటీ తహసీల్దార్ కొలువు పొందారు. ఇద్దరూ దిల్లీలో గ్రూప్ పరీక్షలకు శిక్షణ తీసుకున్నారు. ఇద్దరిలోనూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టదల ఉండేదని, దాని కోసం నిరంతరం కృషి చేసినట్లు తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు కనకమహాలక్ష్మి ఆనందం వ్యక్తం చేశారు. – న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఉదయించిన కిరణం

తర్లుపాడు గ్రామానికి చెందిన పెయింటింగ్ మేస్త్రి మెండెం యేసుదాసు కుమారుడు ఉదయ్ కిరణ్ గ్రూప్-2 ఫలితాల్లో పశు సంవర్ధకశాఖలో ఉద్యోగం సాధించారు. తల్లి విక్టోరియా రాణి మరణించినప్పటికీ తండ్రి యేసుదాసు తన ముగ్గురు పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. పెద్ద కుమారుడైన ఉదయ్ కిరణ్ గతంలో గ్రూప్-3లో పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం సాధించారు. అంతటితో ఆగిపోకుండా పట్టుదలతో గ్రూప్-2లో విజేతగా నిలిచారు. –న్యూస్‌టుడే, తర్లుపాడు

తండ్రి కల నెరవేర్చి...

గోపవరపువారిపల్లెకు చెందిన మూలే జయలక్ష్మీ పదేళ్ల కిందట డిగ్రీ పూర్తి చేశారు. శిక్షణ తీసుకునేందుకు వేరే చోటకు వెళ్లారు. వెళ్లిన పది రోజులకే... ఆమె తండ్రి రామచంద్రారెడ్డి రోడ్డు ప్రమాదానికి గురై నడవలేని స్థితి నెలకొంది. కుటుంబాన్ని ఆర్థిక కష్టాలు వెంటాడినా స్థైర్యాన్ని కోల్పోకుండా పట్టుదలగా ముందుకు సాగి పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం సాధించారు. ఆ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూనే... తండ్రి కల నెరవేర్చేందుకు గ్రూప్-2కు సిద్ధమై ఏఎస్‌వోగా ఎంపికై తండ్రి కళ్లల్లో ఆనందం నింపారు.

–న్యూస్‌టుడే, పీసీపల్లి

చిన్న ఉద్యోగం వదిలి.. లక్ష్యం వైపు కదిలి

పొదిలికి చెందిన శీతల పానీయాల దుకాణం నిర్వాహకుడు షేక్ బికారి కుమారుడు షేక్ అర్షద్‌బాషా గ్రూప్-2కు ఎంపికయ్యారు. 2019లో సచివాలయ కార్యదర్శి పోస్టు సాధించినా పెద్ద లక్ష్యంపైనే దృష్టి ఉండడంతో అందులో చేరలేదు. గ్రూప్-1 రాసి రెండు మార్కుల్లో అవకాశం కోల్పోయారు. 2023లో గ్రూప్-2 నోటిఫికేషన్ రావడంతో దరఖాస్తు చేసి సఫలీకృతుడయ్యారు. కొన్ని రోజులపాటు హైదరాబాద్‌లో, మరికొన్ని రోజులు ఇంట్లోనే ఉంటూ పరీక్షకు సిద్ధమై విజయం సాధించారు. –న్యూస్‌టుడే, పొదిలి

పారిశుద్ధ్య కార్మికురాలి కుమారుడు సబ్‌రిజిస్ట్రార్

త్రిపురాంతకం తహసీల్దారు కార్యాలయంలో జూనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న పి.సురేష్ కష్టపడి గ్రూప్-2 విజేతగా నిలిచి గ్రేడ్ 2 సబ్-రిజిస్ట్రార్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. కందుకూరుకు చెందిన సురేష్ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయారు. దీంతో తల్లి పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తూ నలుగురు పిల్లలను పెంచి పెద్దచేశారు. తల్లి కష్టం చూస్తూ పెరిగిన సురేష్ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. అనంతరం గ్రూప్-4లో ఉద్యోగాన్ని సాధించారు. తాజాగా గ్రూప్-2లో కొలువు సాధించి సత్తా చాటారు.

–న్యూస్‌టుడే, త్రిపురాంతకం

అమ్మ కష్టం... అన్న ప్రోత్సాహం

కనిగిరి మండలం దిరిశవంచ గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి తండ్రి చిన్నతనంలోనే చనిపోయారు. అప్పటి నుంచి అమ్మ సుబ్బరత్నమ్మ రెక్కల కష్టంతో పిల్లలను పెంచారు. అలా కనిగిరిలోనే డిగ్రీ పూర్తిచేసిన భాగ్యలక్ష్మి సోదరుడు సాయికృష్ణ ప్రోత్సాహంతో గ్రూప్స్ లక్ష్యం వైపు అడుగులు వేశారు. ఎటువంటి శిక్షణ లేకుండా ఇంటి వద్దే పట్టుదలతో పరీక్షలకు సిద్ధమయ్యారు. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించారు. ఈ విజయం తన అమ్మ, అన్నల కష్టం ఫలితమేనని భాగ్యలక్ష్మి ఎంతో ఆనందంగా తెలిపారు.

–న్యూస్‌టుడే, కనిగిరి

ఈ విజయం అమ్మానాన్నలదే

కనిగిరి మండలం కొత్తపాలేనికి చెందిన బోడిపోగు చేతయ్యది రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం. తల్లి దండ్రులు ఆదాము, సుజాత పచ్చాకు కూలీలు. ఆర్థికంగా ఇబ్బందులున్నా కొడుకును కష్టపడి చదివించారు. అలా కనిగిరిలోనే డిగ్రీ పూర్తి చేసిన చేతయ్య... ఇంటి వద్దే ఉండి సొంతంగా గ్రూప్స్‌కు సిద్ధమయ్యారు. తొలి ప్రయత్నంలోనే కొలువుకు ఎంపికయ్యారు. 'ఈ విజయం పూర్తిగా అమ్మానాన్నలదేన'ని చెప్పారు చేతయ్య. -న్యూస్‌టుడే, వెలిగండ్ల

బేల్దారి కుటుంబం నుంచి..

గుడ్లూరు మండలం మోచర్లకు చెందిన దారా మాల్యాద్రి, అచ్చమ్మల కుమారుడు ఆమోస్ కావలి చైతన్యకళాశాలలో బీఎస్సీ కంప్యూటర్స్ చదివారు. 2021 నుంచి ఉన్నతోద్యోగం సాధించాలనే లక్ష్యంతో చదివారు. గ్రూపు- 2 పరీక్షల్లో 200.1 మార్కులతో ఏఎస్‌వో (జీఏడీ)లో ఉద్యోగం సాధించారు. తల్లి దండ్రులు బేల్దారి పనులు చేస్తుంటారని, వారిని కష్టపడకుండా చూసుకోవాలన్నదే తన కోరిక అని తెలిపారు. –న్యూస్‌టుడే, గుడ్లూరు

అమ్మే కొండంత అండ

పీసీపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పీసీపల్లికు చెందిన జె.పోతురాజు ప్రయాణం కన్నీళ్లు, కష్టాల కలబోత. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోగా, ఆయనకు తల్లి జయమ్మ కొండంత అండగా నిలిచారు. రెక్కల కష్టం చేస్తూ, వీధుల్లో కూరగాయలు అమ్ముతూ కొడుకును చదివించారు. జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించినా... అక్కడితో ఆగిపోకుండా రాత్రింబవళ్లు శ్రమించి గ్రూప్-2లో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. –న్యూస్‌టుడే, పీసీపల్లి

గేట్‌మన్ నుంచి ఆబ్కారీ ఎస్సైగా..

వీరభద్రాపురంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన దొంగరి చెన్నకేశవులు (28) తర్లుపాడు మండలం బొడిచెర్లలో రైల్వే గేట్‌మన్‌గా విధులు నిర్వహిస్తూ గ్రూప్-2లో రాణించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు. ప్రభుత్వ ఉద్యోగంలో మంచి స్థితికి చేరాలనే ఆకాంక్షతో ప్రయత్నిస్తున్నానని, ఇన్నాళ్లకు ఫలితం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు.

–న్యూస్‌టుడే, వీరభద్రాపురం (యర్రగొండపాలెం)

ఏ గొంతు ఎండిపోకూడదని!

జిల్లా కేంద్రం మార్కాపురంలో రూ.కోటితో వేసవి ప్రణాళిక

న్యూస్‌టుడే, మార్కాపురం

రానున్న వేసవి దృష్ట్యా జిల్లా కేంద్రం మార్కాపురంలోని ప్రజలకు తాగునీటి కష్టాలు తలెత్తకుండా అధికార యంత్రాంగం ముందస్తుగా ప్రత్యేక సమగ్ర తాగునీటి కార్యాచరణపై కసరత్తు చేసింది. ఇక్కడున్న 35 వార్డుల్లోని లక్ష మంది జనాభాకు తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలకు ఉపక్రమించారు. విజయ సినిమా థియేటర్ ప్రాంతం, రాజ్యలక్ష్మీ కాలనీ, నానాజాతుల కాలనీ, పూలసుబ్బయ్య కాలనీ, బాపూజీ కాలనీతోపాటు తాగునీటి అవసరాలున్నచోట రూ.25 లక్షలతో డీప్ బోర్లు నిర్మించనున్నారు. భూగర్భజలాల మట్టం తగ్గిన ప్రాంతాల్లో ప్రతి ఇంటికి తాగునీరందించేందుకు ట్యాంకర్లతో 9,600 ట్రిప్పుల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు రూ.40 లక్షలు ఖర్చు చేయనున్నారు. ప్రస్తుతం పట్టణంలో ఉన్న 130 డీప్ బోర్లలో భూగర్భజలాల మట్టం తగ్గిన వాటికి అదనంగా కొత్త పైపులైన్లు వేసేందుకు రూ.10 లక్షలు ఖర్చు చేయనున్నారు. పట్టణంలో మరమ్మతులకు గురైన చేతి పంపులను బాగు చేయడానికి రూ.10 లక్షలు ఖర్చు చేపట్టనున్నారు. తాగునీటి పైపులైన్లు మరమ్మతులు చేయడంతో పాటు కొత్తవి ఏర్పాటు చేయడానికి మరో రూ.15 లక్షలు వెచ్చించనున్నారు. జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా ముందస్తుగా ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు కమిషనర్ నారాయణరావు తెలిపారు.

మార్కాపురం పట్టణానికి తాగునీరందించే దూపాడు ఎస్ఎస్ ట్యాంకు

రైతులూ... ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోండి!

భవిష్యత్తులో ఇదే ప్రామాణికం

న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

రైతులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'ఫార్మర్ రిజిస్ట్రీ' నమోదు ప్రక్రియ చేపట్టింది. దీంతో అసైన్‌మెంటు పొలాలు మినహా సాగు భూమి ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తారు. ఈ క్రమంలో పీఎం కిసాన్‌తో పాటు భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది తప్పనిసరి కానుంది.

రైతు సేవా కేంద్రాల్లో నమోదు: రైతుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు (యూనిక్ ఐడీ) సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రక్రియను గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో ఏడాది నుంచి వీవీఏలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 38 మండలాల్లో 3,37,736 మంది రైతులకు గానూ 2,52,513 మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఆధార్ కార్డు నంబరు, భూమి పట్టాదారు పాసు పుస్తకం వివరాలు, ఆధార్‌తో అనుసంధానించిన చరవాణి నంబరు వివరాలు ఇస్తే సిబ్బంది నమోదు చేస్తారు. అనంతరం రైతు ఇచ్చిన చరవాణికి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది.

ఇదీ ప్రయోజనం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం, ఎరువుల రాయితీలు, పంటల బీమా, పంట దిగుబడుల విక్రయాలతో పాటు అవసరమైన పంట రుణాలు పొందడానికి ఈ సంఖ్య తప్పనిసరి కానుంది. ఈ నేపథ్యంలో అందరూ తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు

గణపవరంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

తప్పనిసరిగా చేయించుకోవాలి: ప్రభుత్వ పథకాలు వర్తించేందుకు 'ఫార్మర్ రిజిస్ట్రీ' తప్పనిసరి. భవిష్యత్తులో దీనినే ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రైతులందరూ సకాలంలో చేసుకోవడం ద్వారా 'పీఎం కిసాన్' నిధులు సైతం రైతుల ఖాతాల్లో జమవుతాయి.

–ఎస్.శ్రీనివాసరావు, డీఏవో

అర్హత నిరూపించన్

దివ్యాంగుల పునఃపరీక్షలకు శ్రీకారం

న్యూస్‌టుడే, కలెక్టరేట్

ప్రభుత్వం గతంలో పింఛను పొందుతున్న దివ్యాంగుల్లో వైకల్య స్థాయిని పరిశీలించేందుకు వైద్య బృందాలను నియమించింది. ఆ బృందాల నివేదిక ఆధారంగా పింఛను పొందే అర్హత లేనివారికి గతేడాది ఆగస్టు నెలలో నోటీసు జారీ చేశారు. తర్వాత నెల నుంచి పింఛను నిలిపివేయనున్నట్లు తొలుత ప్రకటించినా వారి వైకల్యం పునః పరిశీలనకు మరో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అక్టోబరు 22 నుంచి 24 వరకు, 29 నుంచి 31 వరకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించారు. అప్పట్లో హాజరు కాని వారికి మరోసారి చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఎంపిక చేసిన వైద్యశాలల్లో ఈ నెల 30 వరకు నిర్వహించేలా షెడ్యూల్ ప్రకటించగా తొలిరోజు బుధవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నిర్వహించారు.

584 మందికి అవకాశం

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అప్పట్లో 2,533 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో అక్టోబరులో 1,080 మందికి, డిసెంబరులో మిగిలిన 1,453 మందికి పరీక్షలు చేస్తామని సమాచారం అందించారు. రెండు విడతల్లో 584 మంది గైర్హాజరయ్యారు. తాజాగా వారికి మరోసారి అవకాశం కల్పించారు. ఒంగోలు, మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలతో పాటు గిద్దలూరు, యర్రగొండపాలెం, చీమకుర్తి, కనిగిరి, దర్శి ప్రాంతీయ వైద్యశాలల్లో పరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్ ఇచ్చారు. గతంలో ఎక్కడ పరీక్ష చేయించుకుని సదరం ధ్రువపత్రం పొందారో ఇప్పుడు అక్కడ చేయరు. ఎవరు ఎక్కడికి వెళ్లాలో జంబ్లింగ్ పద్ధతిలో షెడ్యూల్ ఇచ్చారు. వినికిడి లోపం, మానసిక వైకల్యం గల వారికి ఒంగోలులోని జీజీహెచ్‌లో, దృష్టి లోపం ఉన్న వారికి ఒంగోలు, మార్కాపురంలో, అంగ వైకల్యం ఉన్న వారికి అన్ని చోట్లా నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు.

దరఖాస్తు చేసుకున్న వారు..
- అంగ వైకల్యం: 2,187
- దృష్టి లోపం : 306
- వినికిడి : 37
- మానసిక వైకల్యం : ముగ్గురు

ఉగాదికి అడుగుపెట్టేలా?

11,099 ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాల లక్ష్యం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివరాలు ఇలా...

నియోజకవర్గం	లక్ష్యం
ఒంగోలు	605
కందుకూరు	1,270
అద్దంకి	1,261
కొండపి	944
ఎస్ఎన్‌పాడు	884
దర్శి	966
వైపాలెం	1,140
కనిగిరి	589
మార్కాపురం	1,971
గిద్దలూరు	1,469

సింగరాయకొండ మండలం శానంపూడిలో పక్కా గృహాల నిర్మాణ పనులు

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పక్కా గృహ నిర్మాణాలను ప్రోత్సహిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పలు దశల్లో నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేసేందుకు అదనపు సాయం అందిస్తోంది. ఇందుకు సకాలంలో బిల్లులు విడుదల చేస్తూ వారికి ఆసరాగా నిలుస్తోంది. ఒక్కో ఇంటికి గత ప్రభుత్వ హయాంలో రూ.1.80 లక్షల చొప్పున ఇవ్వగా, తాజాగా కూటమి ప్రభుత్వం అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు; ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున అందిస్తోంది. నిర్మాణ దశల ఆధారంగా లబ్ధిదారుల ఖాతాలకు నిధులు జమ చేస్తోంది. గతేడాది నవంబరులో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించింది. తాజాగా మార్చి 19న ఉగాదిని పురస్కరించుకుని మరో విడత గృహ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు అన్ని నియోజకవర్గాల వారీగా లక్ష్యాలను కేటాయించారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో మొత్తం 11,099 పక్కాగృహాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసేవిధంగా క్షేత్రస్థాయిలో గృహనిర్మాణశాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

శరవేగంగా బీకేవీ రహదారి నిర్మాణం

పొదిలి, న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధానికి అనుసంధానంగా నిర్మాణమవుతున్న బెంగుళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్ జాతీయ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పొదిలి మండలం ఉప్పలపాడు వద్ద 130 ఎకరాల స్థలం రహదారి నిర్మాణానికి కేటాయించారు. జిల్లాలో సీఎస్‌పురం , కనిగిరి, మర్రిపూడి, ఉప్పల పాడు, నిప్పట్లపాడు, తాళ్లూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతోంది. ఈ మార్గంలో ఇప్పటికే రహదారి నిర్మాణ పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయి. అక్కడక్కడ వాగులు, నదులపై వంతెనలు నిర్మిస్తున్నారు. పొదిలి-ఒంగోలు మార్గంలో పెద్ద వంతెన, అక్కడే రింగ్‌రోడ్డుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. పక్కనే ఉన్న ముసీ వాగుపై భారీ వంతెన నిర్మాణ పనులు .చేపడుతున్నారు. ఈ మార్గంలోని వాహనాలన్నీ ఇక్కడ నుంచి ఈ జాతీయ రహదారిపైకి వెళ్లేవిధంగా అనుసంధానం చేస్తున్నారు. రహదారి సుమారు 20 అడుగుల ఎత్తులో ఉండటంతో వాహనాలు ఎక్కేందుకు, దిగేందుకు రింగ్ రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ రహదారి నిర్మాణ పనులు పూర్తయితే అటు బెంగళూరుకు, ఇటు విజయవాడకు జిల్లా ప్రజలకు ప్రయాణ దూరం తగ్గనుంది. సమయం ఆదా కానుంది.

పొదిలి మండలం ఉప్పలపాడు వద్ద జరుగుతున్న వంతెన నిర్మాణ పనులు

రహదారులు రక్తసిక్తం!

ఏడు నెలల్లో 25 మంది మృతి, 124 మందికి గాయాలు.

పశ్చిమ ప్రాంత రహదారులు నిత్యం రక్తసిక్తమవుతున్నాయి. నామమాత్రపు నిర్వహణ, నిర్లక్ష్యపు డ్రైవింగ్, భద్రతా ప్రమాణాలు లేమి వెరసి నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఏడు నెలల్లో జరిగిన రహదారి ప్రమాదాల్లో 25 మంది చనిపోగా, 124 మందికి పైగా క్షతగాత్రులయ్యారు. పొదిలి సామాజిక వైద్యశాలలో అధికారికంగా నమోదైన లెక్కలివి. అనధికారికంగా క్షతగాత్రుల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. చోదకుల నిర్లక్ష్యం, అతి వేగం, పరిమితికి మించి వాహనాల్లో సరకులు, ప్రయాణికుల రవాణా ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. ఒంగోలు - బేస్తవారపేట రాష్ట్రీయ రహదారి, పామూరు - హైదరాబాద్ జాతీయ రహదారి, ఆర్అండ్‌బీ రహదారులైన పొదిలి-దర్శి, పొదిలి-కొండపి మార్గాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. –న్యూస్‌టుడే, పొదిలి

ఒంగోలు - బేస్తవారపేట మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న కారు

పాటించని ప్రమాణాలు.. వాహన చోదకులు రహదారి భద్రతా ప్రమాణాలు విస్మరిస్తున్నారు. ప్రధానంగా రాత్రి వేళల్లో పొగాకు బ్యారన్ కట్టెల లోడుతో ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తుంటాయి. చీకట్లో వెనుక వెడల్పాటి ట్రక్కులో ఉండే కర్రలు ఎదురుగా వచ్చే వాహన చోదకులకు కనిపించవు. కట్టెలలోడు వెనుక భాగం స్పష్టంగా కనిపించేలా రేడియం స్టిక్కర్లు గానీ, ఎర్రటి వస్త్రం గానీ ఏర్పాటుచేస్తే ప్రమాదాలు నివారించవచ్చు. పెద్ద ఆటో చోదకులు కూలీలను పొలాలకు తీసుకెళ్లే క్రమంలో 15 మందికి పైగా ఎక్కించుకుంటున్నాడు. వాహన స్టీరింగ్‌కు అటు, ఇటు ప్రయాణికులు కూర్చొవడంతో మలుపుల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి.

పర్యవేక్షణ అంతంతమాత్రమే...: రహదారి ప్రమాదాల నివారణపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ప్రధానంగా ఒక్కొక్క ఎంవీఐ పరిధిలో సుమారు పది మండలాలు ఉండటంతో వారు ఎక్కువ కార్యాలయానికి పరిమితమవుతున్నారు. పెద్ద ప్రమాదాలు జరిగితే ఆ రోజు మాత్రమే ఆ మార్గంలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు.

అప్రమత్తతే శ్రీరామ రక్ష: నిబంధనలు పాటించని వాహన చోదకులకు జరిమానాలు విధిస్తున్నాం. అర్ధరాత్రి దూర ప్రయాణ వాహన చోదకులకు మధ్యలో ఆపించి టీ తాగించి ముఖం కడిగించి పంపిస్తున్నాం. ప్రమాదాల జోన్లలో నిదానంగా వెళ్లమని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశాం. చోదకుల అప్రమత్తతే వారికి శ్రీరామరక్ష. – ఎం.రాజేష్‌కుమార్, సీఐ, పొదిలి

శ్రద్ధాంజలి



ప్రేమ, ఆప్యాయత అనురాగాలను మాకు పంచి మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన అమృతమూర్తి శ్రీ మన్నం సుబ్బారావు గారి మరణం మాకు తీరనిలోటు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ మన్నం సుబ్బారావు గారు

జననం: 12-4-1968 మరణం: 13-1-2026

ఇట్లు

కుమారుడు: మన్నం వెంకట నరేంద్ర

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: ఈ రోజు 29-1-2026 గురువారం నాగులుప్పలపాడు (మం) వినోదరాయునిపాలెం గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

(c) eenadu

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET

Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
City Chalapathi Institute of Technology
AUTONOMOUS
MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner
ఈనాడు.net

TV Partner
ETV Bharat
ETV ఆంధ్రప్రదేశ్

Organised by
ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-I (జూనియర్స్)

మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)

మ్యాచ్-I: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

ఇంటి పన్ను వసూళ్లలో పురోగతి లేకపోతే చర్యలు

మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వరరావు, పక్కన అధికారులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 15వ తేదీ నాటికి జిల్లావ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని డీపీవో ఎం.వెంకటేశ్వరరావు ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో ప్రకాశం, మార్కాపురం జిల్లాలోని డీఎల్‌పీవోలు, డీఎల్‌డీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పన్ను వసూలుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. వారం రోజుల్లో పురోగతి కనిపించకపోతే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. వసూలు పట్ల నిర్లక్ష్యం వహించిన కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవోలపై చర్యల నిమిత్తం నివేదిక అందజేయాలని డీఎల్‌పీవోలను ఆదేశించారు. డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పించడంతో పాటు, గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఎల్‌పీవోలు కృష్ణమోహన్, ఆర్.పద్మ, డీఎల్‌డీవోలు బాలు నాయక్, రాంబాబు, శ్రీనివాసరెడ్డి, సువార్త పాల్గొన్నారు.

చెంచు గిరిజనులతో శ్రీశైలం ఐటీడీఏ పీవో శివప్రసాద్ తదితరులు

నైపుణ్యాభివృద్ధి శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: చెంచు గిరిజనుల ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని శ్రీశైలం ఐటీడీఏ పీవో కె.వెంకట శివప్రసాద్ కోరారు. స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో బుధవారం చెంచు గిరిజనులకు నన్నారి నుంచి షరబత్, వెదురు బొంగులతో వస్తువులు, ఉసిరికాయలతో ఆమ్లా క్యాండి స్వీట్, మిరప పొడి తయారీలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. చెంచు గిరిజనులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పలు విభాగాల్లో శిక్షణ నివ్వడంతో పాటు ముద్ర రుణాలు అందిస్తుందన్నారు. వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో మధుసూదనరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ లక్ష్మయ్య, 15 చెంచు గిరిజన గూడెల్లోని 60 మంది చెంచు గిరిజనులు పాల్గొన్నారు.

ఎల్‌టీ ఉద్యోగాలపై విచారణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలు పొందినట్లు వచ్చిన ఫిర్యాదుపై వైద్య ఆరోగ్య శాఖ గుంటూరు ఆర్డీ డాక్టర్ శోభారాణి విచారణ చేపట్టారు. బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయానికి వచ్చి దస్త్రాలు పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం తదితర పోస్టుల నియామకాలు జరిగాయి. ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎం పోస్టులపై ఫిర్యాదులందాయి. గుర్తింపు లేని సంస్థల నుంచి పొందిన సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందారని.. దానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని పిటిషనర్లు కోరారు. ఆ మేరకు ఆర్డీ విచారణ చేశారు. ఫిబ్రవరి మూడో తేదీన మరోసారి విచారణకు రానున్నారు.

ఉబికిన గంగ కాదు..
పగిలిన పైపులైను

మార్కాపురం నుంచి కొనకనమిట్లకు సాగర్ పైపుల ద్వారా నీరు సరఫరా అవుతోంది. పలు గ్రామాల మీదుగా వెళ్లే ఈ పైపులు అధికారుల పర్యవేక్షణ లోపంతో కొన్ని చోట్ల పగిలి నీరంతా వృథాగా పోతోంది. తాజాగా బుధవారం గార్లదిన్నె సమీపంలో పైపులైన్ పగిలి పోవడంతో సాగర్ నీళ్లు ఇలా పక్కనే పొలాల్లోకి పోతున్నాయిని రైతులు వాపోతున్నారు. పలుచోట్ల పైపులైన్ లీకులు విషయం తెలిసినా పర్యవేక్షణ అధికారులు పట్టించుకోక పోవడంతో పలు గ్రామాలకు నీరు అందడం లేదని ప్రజలు చెబుతున్నారు. - న్యూస్‌టుడే, కొనకనమిట్ల

ఆహార కల్తీ.. ఆరోగ్యానికి సుస్తీ..

❖ నివారణపై సరైన దృష్టి సారించని అధికారులు

న్యూస్‌టుడే, పొదిలి:

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆహార పదార్థాల కల్తీ పెరిగిపోతోంది. పొదిలిలో చికెన్ పకోడిలో ఇష్టానుసారంగా రంగులు కలుపుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఆహార భద్రతా అధికారుల తనిఖీలు నామమాత్రంగా మారాయి. జిల్లాకు ఒకరిద్దరు మాత్రమే అధికారులు ఉండటంతో వారు పూర్తిస్థాయిలో అన్ని మండలాల్లో తనిఖీలు చేయడం లేదు. వినియోగదారులు స్పష్టంగా ఫలానా దుకాణంలో కొనుగోలు చేసి నష్టపోయామని ఫిర్యాదు చేస్తే తప్ప జిల్లాస్థాయి అధికారులు కదలడం లేదు.

పొదిలిలో గడువు తీరిన బాదం పాలు సీజ్ చేసిన ఆహారభద్రతా అధికారి శివతేజ

రంగుల రూపంలో...

రంగుల చిల్లీచికెన్, మంచూరియా, బజ్జీలు వంటి పదార్థాల్లో రంగులు కలిపి నేరుగా మరిగే నూనెలో వేస్తున్నారు. 80-100 డిగ్రీల వేడి వద్ద ఈ కృత్రిమ రంగులు రసాయన చర్యకు గురై విషతుల్యంగా మారే ప్రమాదం ఉంది. ఆహారభద్రతా చట్టం ప్రకారం టార్ట్రజీన్, సన్‌సెట్ ఎల్లో వంటి రంగులు 100-200 పీపీఎం మించకూడదు. అలా ఉంటే కిడ్నీలు, లివర్ దెబ్బతినడానికి, చిన్నారుల్లో నాడీ వ్యవస్థ బలహీనపడటానికి కారణమవుతాయి.

గుర్తిస్తే ఫిర్యాదు చేయండి

జిల్లా వ్యాప్తంగా తమకు అనుమానం వచ్చిన దుకాణాల్లో తరచూ తనిఖీలు చేస్తున్నాం. అలాగే నెలకు 12 శాంపిల్స్ సేకరిస్తున్నాం. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా, తుదిగడువు ముగిసిన పదార్థాలు అమ్మినా కేసులు నమోదు చేస్తున్నాం. - శివతేజ, ఫుడ్ సేఫ్టీ అధికారి, ఒంగోలు

❖ పొదిలిలో నాలుగు రోజుల క్రితం ఓ దుకాణంలో బాదం పాలు తీసుకుని ఆరేళ్ల బాలుడికి తాగించారు. నాలుగు గంటల తరువాత వాంతులు, విరేచనాలతో ఆసుపత్రి పాలయ్యాడు. అనుమానం వచ్చి బాదంపాలు సీసాపై తుదిగడువు చూస్తే గడువుతీరి పది రోజులైంది.

❖ పొదిలిలో కొన్ని నెలల క్రితం ఐస్‌క్రీమ్ బండి వద్ద ఓ వ్యక్తి ఐస్‌క్రీం కొన్నాడు. తన కుమారుడికి తినిపించాడు. తిన్న గంట లోపలే అతనికి వాంతులు మొదలయ్యాయి. నాసిరకం ఐస్‌క్రీం వల్ల ఇలా జరిగిందని అనుమానించాడు. వెంటనే ఆహార తనిఖీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అప్పట్లో వారు వచ్చి ఐస్‌క్రీం నాసిరకమైనవిగా గుర్తించారు.

నిబద్ధతతో పనిచేయండి లేదా బదిలీ కండి

మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ పులి శ్రీనివాసులు

మార్కాపురం, న్యూస్‌టుడే: వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే వారు మాత్రమే మార్కాపురం జిల్లాలో ఉండాలని.. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు, పని చేయడానికి ఇష్టంలేని వారు ఇతర జిల్లాకు బదిలీపై వెళ్లిపోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ పులి శ్రీనివాసులు అధికారులను హెచ్చరించారు. బుధవారం స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానంలో జిల్లాలోని 21 మండలాలకు చెందిన తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు, ఆర్ఐలు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు అందరికీ రెవెన్యూ అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జేసీ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులను ఎలాంటి తప్పులు లేకుండా సజావుగా అర్హత కలిగిన రైతుల పేర్లు వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలన్నారు. పనులు చేయకుండా కాలక్షేపం కోసం ఉద్యోగాలు చేసేవారు, ప్రభుత్వ లక్ష్యం మేరకు పని చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు తక్షణమే ఇతర జిల్లాకు బదిలీ చేసుకుని వెళ్లాలని గట్టిగా హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కాపురం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, మార్కాపురం తహసీల్దారు చిరంజీవి, ఉప తహసీల్దారు శ్రీను, మండల సర్వేయరు సంజీవయ్య, జిల్లాలోని అధికారులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 143, రిటైల్ లైవ్ - 170, చికెన్ విత్ స్కిన్ - 247, చికెన్ స్కిన్‌లెస్- 281

తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

తెదేపాలో చేరిన 300 కుటుంబాలు

కనిగిరి, న్యూస్‌టుడే: పామూరు మండలంలో వైకాపాకు భారీ షాక్ తగిలింది. ఇనిమెర్ల సర్పంచి సిద్దమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, ఉప సర్పంచి బొమ్మన శ్రీనివాసులరెడ్డి, వార్డు సభ్యులతో పాటు 300 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరాయి. కనిగిరి అమరావతి మైదానంలో ఎమ్మెల్యే, తెదేపా ఒంగోలు పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి.. బుధవారం వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజకవర్గంలో రూ.కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోగా నియోజకవర్గంలో వైకాపా ఖాళీ అవడం ఖాయమని పేర్కొన్నారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

2న ఎడ్ల బలప్రదర్శన పోటీలు

రాచర్ల: చిన్నయ్య స్వామి జెండా మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆకవీడులో ఫిబ్రవరి 2న ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి ఆరు స్థానాల్లో నిలిచిన ఎడ్ల జతల యజమానులకు భారీ నగదు ప్రోత్సహకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు 99590 77158, 91779 74604 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు

బోటుపై చెరువులో గాలిస్తున్న పోలీసులు

కంభం, న్యూస్‌టుడే: అర్బన్‌కాలనీకి చెందిన అశోక్‌కుమార్ ఈ నెల 25న స్థానిక చెరువులో ఈతకు వెళ్లి గల్లంతయ్యారు. ఆచూకీ లభించకపోవడంతో సీఐ మల్లికార్జున, ఎస్సై శివకృష్ణారెడ్డి... అగ్నిమాపక సిబ్బంది, మత్స్యకారుల సహకారంతో బోటులో బుధవారం గాలించారు. ఫలితం లేకపోవడంతో సాయంత్రం వెనుదిరిగారు. అశోక్‌కుమార్ భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిప్పుతో వన్యప్రాణులకు ముప్పు

జమ్మనపల్లి ఎస్సీ కాలనీలో ప్రతిజ్ఞ చేస్తున్న డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాగరాజు, గ్రామస్థులు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: 'వన్యప్రాణుల సంరక్షణ - అడవిలో నిప్పు నివారణ' అనే అంశంపై బుధవారం మార్కాపురం రేంజ్ పరిధిలోని జమ్మనపల్లి(మార్కాపురం), కలనూతల(పెద్దారవీడు) గ్రామాల్లో అటవీశాఖ వారు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి నాగరాజు గ్రామస్థులకు అడవిలో నిప్పు నివారణకు అందరూ సహకరించాలని కోరారు. కొందరి స్వార్థ ప్రయోజనాలకోసం, అటవీ ఉత్పత్తుల కోసం నిప్పుపెడితే పులులు, చిరుతలు వంటి వన్యప్రాణులు సమీప గ్రామాల్లోకి వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. అదేవిధంగా వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా అడవులను కాపాడటం మన కర్తవ్యమని గ్రామస్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్యప్రాణి సంరక్షణ సమితి(వీఎస్ఎస్) సభ్యులు, ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి దుర్మరణం

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై వెంకట సూర్య

మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. ఒంగోలు ఎన్జీవో కాలనీకి చెందిన చాగంటి సుజన్ (32) పొలం పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. బుధవారం ద్విచక్ర వాహనంపై అద్దంకి వెళ్లి తిరిగి వస్తుండగా గుండ్లాపల్లి ఓల్డ్ పంజాబీ దాబా వద్ద అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టి విద్యుత్తు స్తంభానికి తగలడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, బాలుడు ఉన్నారు. మృతుని తండ్రి వీరరాఘవులు ఫిర్యాదు మేరకు మద్దిపాడు ఎస్సై వెంకటసూర్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని చిన్నబస్టాండ్ సమీపంలోని పెట్రోలు బంకు వద్ద ఆర్టీసి బస్సు ఢీకొన్న సంఘటనలో బాప్టిస్టుపాలెంకు చెందిన అనపర్తి పెద్ద యల్లమంద (65) మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున విజయవాడ నుంచి కనిగిరికి వస్తున్న ఆర్టీసి బస్సు రోడ్డు దాటుతున్న యల్లమందను ఢీకొంది. దీంతో అతను తీవ్రంగా గాయపడి చనిపోయాడు. మృతదేహాన్ని పొదిలి సీహెచ్‌సీకి తరలించారు. సంఘటన జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ బస్సును పొదిలి పోలీసుస్టేషన్ వద్దకు తీసుకుచ్చి సమాచారం ఇచ్చాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతునికి భార్య నరసమ్మ, కుమారుడు ప్రసాద్ ఉన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై సత్యనారాయణ తెలిపారు.

లారీ ఢీకొని వాహన చోదకుడు..

కొమ్మాలపాడు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: లారీ ఢీకొని ఓ ద్విచక్ర వాహనచోదకుడు మృతిచెందారు. ఈ సంఘటన సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడు నర్సరీ వద్ద బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై పట్టాభిరామయ్య తెలిపిన వివరాల ప్రకారం.. వినుకొండ మండలం, బ్రాహ్మణపల్లెకు చెందిన గుంటుపల్లి శ్రీనివాసరావు (40) ద్విచక్ర వాహనంపై బల్లికురవ మండలం అంబడిపూడికి బయలుదేరారు. ఆయన నామ్ రహదారిపై ప్రయాణిస్తుండగా కొమ్మాలపాడు నర్సరీ వద్ద, వేగంగా దూసుకొచ్చిన లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆయన తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తాళ్లూరు కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

తాళ్లూరు, న్యూస్‌టుడే : తాళ్లూరు పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్-3) ఐవీ.రమణారెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు. తాళ్లూరు సచివాలయంలో కార్యదర్శిగా పనిచేసిన సమయంలో అసభ్యంగా ప్రవర్తించారంటూ ఓ డిజిటల్ సహాయకురాలు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కార్యదర్శి రమణారెడ్డిని గిద్దలూరు మండలానికి, ఆ డిజిటల్ సహాయకురాలిని ఒంగోలుకు డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. తదనంతరం బాధితురాలి ఫిర్యాదుమేరకు జిల్లా కలెక్టరు ఉన్నతాధికారితో విచారణ చేయించారు. వారు అందించిన నివేదిక ఆధారంగా కార్యదర్శిపై సస్పెన్షన్ విధిస్తూ మండల పరిషత్ కార్యాలయానికి ఉత్తర్వులు పంపించారు.

పోలేరమ్మ తల్లి ఆలయ నూతన ట్రస్ట్ బోర్డు నియామకం

జరుగుమల్లి, న్యూస్‌టుడే: కామేపల్లిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పోలేరమ్మ తల్లి దేవాలయానికి నూతన ధర్మకర్తల మండలిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం తొమ్మిది మంది సభ్యులతో కూడిన ఈ బోర్డులో పి.శ్రీనివాస మురళీబాబు, డి. వెంకట నారాయణ, కె.సుబ్బారావు, డి.నరసింహారావు, బి.మాల్యాద్రి, ఐ. కల్యాణి, కె.రమణమ్మ, డి.ప్రశాంతి, కె.అనూష సభ్యులుగా నియమితులయ్యారు. వీరితో పాటు ఆలయ అర్చకులు ఎన్.చిన్న బ్రహ్మయ్య ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కొనసాగుతారు. ఈ నూతన పాలక మండలి రెండేళ్లపాటు పదవిలో ఉంటుందని, త్వరలోనే ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ జరుగుతుందని అధికారులు వెల్లడించారు.

బార్ల ఏర్పాటుకు దరఖాస్తులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో మూడు బార్ల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఆయేషాబేగం చెప్పారు. ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో ఒకటి, మార్కాపురంలో రెండు బార్ల ఏర్పాటుకు ఫిబ్రవరి నాలుగో తేదీ సాయంత్రం ఆరు గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయిదో తేదీ ఉదయం ఎనిమిది గంటలకు కలెక్టర్ కార్యాలయంలో లాటరీ తీసి బార్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph : 8142292071.

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

TO LET

COMMERCIAL

ఒంగోలు TDP ఆఫీసు కర్నూల్ రోడ్‌కు దగ్గరలో సత్యనారాయణపురం 2nd లైన్ 40x60 కొలతలులో గల గొడౌను అద్దెకు ఇవ్వబడును. Cell: 98661 36752

JOBS

ప్రకాశం జిల్లా ప్రముఖ పట్టణాల్లో పనిచేయుటకు నైపుణ్యం గల కొబ్బరి బోండాలు కొట్టే వారు కావలెను. జీతం 15 వేలు-20వేలు. సెల్: 79978 89555.

రాయల్‌మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు నందు పనిచేయుటకు అనుభవం కల్గిన Opthalmology Doctors, డ్యూటీ డాక్టర్, మేల్/ఫిమేల్ నర్సింగ్ స్టాఫ్, OT అసిస్టెంట్, PRO కావలెను. ✆ 9618800333, 9618460006.

3 నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీషు, మ్యాథ్స్, సైన్స్ (E.M)లో బోధించుటకు టీచర్స్ మరియు బస్ డ్రైవర్, ఆయా కావలెను. వెంటనే శ్రీవాణీనికేతన్, కరవది, ఒంగోలు (మం). ✆9949217836

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

పట్టు పట్టారు... కొలువు కొట్టారు!

తాజాగా విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల పరిధిలో పలువురు సత్తా చాటారు. వీరిలో ఎక్కువ మంది ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తుండడం విశేషం. ఉన్నత కొలువుల సాధనే లక్ష్యంగా ముందుకు సాగి విజయం సాధించారు. - న్యూస్‌టుడే, కంభం, సి.ఎస్.పురం, కొమరోలు గ్రామీణం, బేస్తవారపేట, పామూరు

వరుసగా అవకాశాలు...

మొదటి ప్రయత్నంలోనే 210 మార్కులు సాధించి ఆర్అండ్‌బీలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపిక య్యారు సింగరపల్లికి చెందిన **స్వర్ణలత.** గతంలో గిద్దలూరు కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్‌గా కొలువు సాధించి... వ్యక్తిగత కారణాలతో కొద్ది రోజుల్లోనే ఉద్యోగానికి రాజీనామా చేశారు. తరువాత గ్రూప్స్‌కు సిద్ధమయ్యారు. ఆ క్రమంలోనే మార్కాపురం సివిల్ కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికై... గత వారమే విధుల్లో చేరారు. తాజాగా వెల్లడైన గ్రూప్-2 ఫలితాల్లోనూ ప్రతిభ చాటారు. తండ్రి దుమ్మని మల్లికార్జున విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కాగా... తల్లి చంద్రకళ గృహిణి.

సాఫ్ట్‌వేర్ వద్దనుకుని...

కంభం పట్టణానికి చెందిన **దోమల రంగయశ్వంత్** జీఏడీ ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. బెంగళూరులో బీటెక్ పూర్తి చేశారు. సాఫ్ట్‌వేర్ కొలువు వచ్చినా వద్దనుకుని... ఆసక్తి కొద్దీ గ్రూప్స్‌కు సిద్ధమయ్యారు. ఇప్పటికే గ్రూప్-1 మెయిన్స్‌కు ఎంపికై ముఖాముఖికి సిద్ధమవుతున్నారు. ఇంతలో విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటారు. ఆయన తండ్రి అర్ధవీడు మండలం రంగాపురం ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడు కాగా... తల్లి రంగజ్యోతి గృహిణి.

సొంతంగానే సిద్ధమై...

వెలిగండ్ల తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉన్న **వెంకట గౌతమి...** డిప్యూటీ తహసీల్దారుగా ఎంపికయ్యారు. తండ్రి పిల్లి వెంకటరమణారెడ్డి కనిగిరి తహసీల్దారు కార్యాలయంలో సహాయ గణాంక అధికారిగా చేస్తున్నారు. తల్లి సావిత్రి గృహిణి. సొంతంగానే పరీక్షలు సిద్ధమైనట్లు చెప్పారు.

రెండో ప్రయత్నంలో విజయం

బేస్తవారపేటకు చెందిన **బొల్లా రవితేజారెడ్డి** ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. తండ్రి గురువారెడ్డి బీఈడీ కళాశాల కరస్పాండెంట్ కాగా... తల్లి పద్మావతి పూసలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని. గ్రూప్-2కు పట్టుదలగా సిద్ధమయ్యారు. రెండో ప్రయత్నంలో 220 మార్కులు సాధించి కొలువు సాధించారు.

విధులు నిర్వహిస్తూనే...

కొమరోలు తహసీల్దారు కార్యాలయంలో జూనియర్ సహాయకురాలిగా విధులు నిర్వహిస్తున్న **పులిగోటి శ్రీవిద్య** డిప్యూటీ తహసీల్దారుగా ఎంపికయ్యారు. తండ్రి సుబ్బరాయుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాగా... తల్లి రత్నమ్మ గృహిణి. 'వారితో పాటు కళాశాల ప్రధానాచార్యుడిగా చేసిన మేనమామ కోడూరి వెంకటేశ్వర్లు ప్రోత్సాహంతో... తొలి ప్రయత్నంలోనే విజయం సాధించిన'ట్లు ఆమె తెలిపారు.

ఇంటి నుంచే సన్నద్ధత

హరియాణాలో బీటెక్ పూర్తి చేసిన **మహమ్మద్ సమీర్...** ఇంటి వద్దే గ్రూప్-2కు సన్నద్ధమై తొలి ప్రయత్నంలోనే విజయం సాధించారు. ఓ ప్రణాళిక ప్రకారం అభ్యసన సాగించినట్లు తెలిపారు. తండ్రి సయ్యద్ సుభానీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాగా... తల్లి బషీరున్నీసాబేగం గృహిణి.

ముచ్చటగా మూడో ఉద్యోగం

పామూరు అబ్దుల్ కలాం వీధికి చెందిన **షేక్ రేష్మ** మున్సిపల్ కమిషనర్‌గా ఎంపికయ్యారు. ఏఎన్‌యూలో బీటెక్ పూర్తి చేసిన ఆమె తొలుత సచివాలయ ఉద్యోగానికి ఎంపికై ఎల్.ఎన్.పురం సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేశారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ ఎంపికై పెద్దారవీడు మండలంలో సేవలందించారు. పట్టుదలగా గ్రూపు-2కు సిద్ధమై తొలి ప్రయత్నంలోనే ఘన విజయం అందుకున్నారు. తల్లిదండ్రులు ఫయాజ్, బీబీజాన్. నిరుపేద కుటుంబమైనా కుమార్తెను బాగా చదివించారు. 'అమ్మానాన్నలతో పాటు ఉపాధ్యాయుడు మధుసూదన్ అన్ని ప్రోత్సాహించార'ని రేష్మ తెలిపారు.

బీటెక్ పూర్తిచేసి...

ఎస్ఆర్ఎం వర్సిటీలో బీటెక్ పూర్తి చేసిన **లక్ష్మీవైష్ణవి** ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో ఉంటూ శిక్షణ తీసుకున్నారు. తండ్రి కుంచాల శ్రీనివాసరెడ్డి కనిగిరి పోలీసు స్టేషన్‌లో ఎస్ హెచ్‌వోగా చేస్తున్నారు. గ్రూప్-1 తన లక్ష్యమని ఆమె తెలిపారు.

లక్ష్యం... గ్రూప్-I

కొమరోలు మండలం కృష్ణంపల్లెకు చెందిన పోసిన **రంగప్రసాద్ రెడ్డి** అబ్కారీ ఎస్సైగా ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తూ గ్రూప్స్‌కు సిద్ధమయ్యారు. తాజా ఫలితాల్లో విజయం సాధించారు. గ్రూప్-1 సాధించడం తన లక్ష్యమని తెలిపారు. తల్లితండ్రులు భూపాల్ రెడ్డి, కొండమ్మ. వీరిది వ్యవసాయ కుటుంబం.

కానిస్టేబుల్ జాబు కాదని...

తొలి ప్రయత్నంలోనే అబ్కారీ ఎస్సైగా ఎంపికయ్యారు **చాన్నావుల తిరుమలరెడ్డి.** ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగం సాధించినా వెళ్లలేదు. తొలుత గ్రూప్-1కు ప్రయత్నించి విఫలమైనా నిరాశ చెందకుండా గ్రూప్-2కు సిద్ధమై విజయం సాధించారు. యర్రపల్లెలో ఉంటూ పరీక్షలకు సిద్ధమయ్యారు. తల్లి తండ్రులు నారాయణరెడ్డి, బాల నారాయణమ్మ. వీరిది వ్యవసాయ కుటుంబం.

తొలి ప్రయత్నం విఫలమైనా...

గిద్దలూరు మండలం జయరామపురం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న **కూనపులి గంగాధర్** ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. తండ్రి గంగినాయుడు మోటారు మెకానిక్‌గా కాగా తల్లి వెంకట రత్నమ్మ గృహిణి. 2019లో గ్రూప్-2 రాసినా విఫలమయ్యారు. పట్టుదలగా సిద్ధమై రెండో ప్రయత్నంలో విజయం సాధించారు.

సేవలందిస్తూనే...

సి.ఎస్.పురం మండలం అంబవరానికి చెందిన **నవీన్** బీటెక్ పూర్తిచేశారు. ప్రభుత్వ కొలువు సాధించాలన్న లక్ష్యంతో పట్టుదలగా సిద్ధమై 2021లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ప్రస్తుతం వెలిగండ్ల ఎఫ్‌బీవోగా విధులు నిర్వహిస్తున్నారు. గ్రూప్-2 ప్రకటన వెలువడ్డాక సొంతంగానే పరీక్షలకు సన్నద్ధమయ్యారు. ఉప తహసీల్దారు పోస్టు సాధించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. తల్లిదండ్రులు చెవుల నాగేశ్వరరావు, పద్మావతి. వారి ప్రోత్సాహంతోనే కొలువు సాధించినట్లు నవీన్ తెలిపారు.

మామ స్ఫూర్తితో అడుగులు

పందిళ్లపల్లికి చెందిన **శ్యామకూరి మల్లికార్జునరెడ్డి** 218.15 మార్కులతో ఏఎస్‌వో (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్)గా ఎంపికయ్యారు. ప్రస్తుతం గిద్దలూరు కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు వెంకటకృష్టారెడ్డి, తిరుపతమ్మ. వీరిది రైతు కుటుంబం. మల్లికార్జునరెడ్డి మామయ్య చిలకల రాజేశ్వరరెడ్డి అడిషనల్ ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్‌గా పని చేస్తున్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని గ్రూప్స్‌కు సిద్ధమై తొలి ప్రయత్నంలోనే విజయం సాధించారు.

ఉపాధ్యాయిని... ఏఎస్‌వో

కనిగిరికి చెందిన **మారంరెడ్డి హిమ...** మద్రిపూడి మండలం గార్లపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినిగా చేస్తూ ఏఎస్‌వోగా ఉద్యోగం సాధించారు. తల్లిదండ్రులు రమణారెడ్డి, సరస్వతి. ఆసక్తి కొద్దీ గ్రూప్స్‌కు సిద్ధమై విజయం సాధించినట్లు తెలిపారు.

వేలం ఆదాయం రూ.1.07 లక్షలు

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని విజయమార్తాండేశ్వర ఆలయానికి చెందిన వాణిజ్య సముదాయంలోని 11 గదులకు బుధవారం వేలం పాట నిర్వహించారు. సాయిబాబా ఆలయంలో ఈ ప్రక్రియ చేపట్టారు. రూ.1.07 లక్షలకు ఔత్సాహికులు పాడుకున్నట్లు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.బి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మొత్తాన్ని ఆలయ అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణకు వెచ్చించనున్నట్లు చెప్పారు. ఈవోలు నరసింహబాబు, వంశీకృష్ణ, రవి, శ్రీనివాస్, దేవస్థానం అధ్యక్షుడు వాగిచెర్ల వెంకటేశ్వర్లు, సభ్యులు తులసి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిత

రాచర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. అనుమలవీడులోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో బుధవారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అట్లలు పంపిణీ చేశారు. గిద్దలూరు బీసీ వెల్ఫేర్ అధికారి హరిప్రసాద్, వార్డెన్ మురళి పాల్గొన్నారు.

పాఠశాల పరిశీలన: కంభం, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని ఎంపీడీవో వీరభద్రాచారి పేర్కొన్నారు. సూరేపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనంలో కూరలు ఎక్కువగా పెట్టాలని చెప్పారు. పాఠశాల ఆవరణలోని ముళ్లచెట్లను తొలగించాలని సూచించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టేబుల్ వితరణ: సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సి.ఎస్.పురంలోని మండల పరిషత్తు ఎస్టీ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన మాదినేని లక్ష్మయ్య... బుధవారం టేబుల్ అందజేశారు. దాతను ఎంఈవో ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయుడు ఆంథోని అభినందించారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కంభం, న్యూస్‌టుడే: బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మధురవాణి తెలిపారు. రానున్న విద్యాసంవత్సరానికి సంబంధించి అయిదో తరగతి, ఇంటర్మీడియట్‌లో చేరేందుకు అర్హులైన వారు... వచ్చే నెల 19లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **కంభం:** హజరత్‌గూడెం పంచాయతీలోని రెస్టారెంట్ వెనుక వైపు ఉన్న ఇళ్ల పరిసరాల్లోని వీధి దీపాలు వెలగడం లేదు. **- నారాయణ**

✓: సిబ్బందిని పంపి కొత్త దీపాలు ఏర్పాటు చేస్తాం.

- ఉమామహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి

?: **హనుమంతునిపాడు:** ఆవులవారిపల్లి - మల్లవరం రహదారి గుంతలమయంగా మారింది. ఇరువైపులా చిల్లచెట్లు పెరిగి దారిని కమ్మేయడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. **- టి.రామిరెడ్డి**

✓: రహదారి మరమ్మతులకు అంచనాలు పంపాం. అనుమతులు రాగానే పనులు చేపడతాం. **- బ్రహ్మయ్య, పీఆర్ ఏఈ**

?: **కొమరోలు గ్రామీణం:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఆర్వో ప్లాంటు మూలకు చేరడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

- గ్రామస్థులు

✓: ఆర్వో ప్లాంటుకు విద్యుత్తు సౌకర్యం లేక వినియోగించడం లేదు. సంబంధిత సిబ్బందికి తెలియజేసి సమస్య పరిష్కరిస్తాం.

- శివనారాయణ, ప్రధానోపాధ్యాయుడు

కనిగిరికి రైళ్లు నడపాలని సీఎంకు వినతి

ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను ఎమ్మెల్యే, తెదేపా ఒంగోలు పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి... రాజధాని అమరావతిలో బుధవారం రాత్రి కలిశారు. నడికుడి - శ్రీకాళహస్తి బ్రాడ్ గ్రేజ్ రైల్వేలైన్ పూర్తయినందున గుంటూరు నుంచి కనిగిరి వరకు పూర్తిస్థాయిలో రైలు సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. తద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపార వర్గాలకు ఎంతో మేలు కలుగుతుందని వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బల్లిపల్లి వద్ద నిర్మించనున్న ట్రిపుల్ ఐటీ భవనాలకు నిధులు మంజూరు చేయాలని మంత్రి లోకేశ్‌కు విన్నవించారు.

వేతనాలు చెల్లించాలని ఆర్పీల నిరసన

మెప్మా కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఆర్పీలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గత నాలుగు నెలలుగా వేతనాలు అందక మెప్మా ఆర్పీలు అవస్థలు పడుతున్నారని... ప్రభుత్వం స్పందించి వెంటనే చెల్లించాలని సంఘం అధ్యక్షురాలు పి.సాయి లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు గిద్దలూరు కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. ఫిబ్రవరి పదిలోగా చెల్లించకపోతే 12 నుంచి సమ్మె చేస్తామని హెచ్చరించారు. సంఘం నాయకులు వై.రమాదేవి, విమలమ్మ, కరీమున్నీసా, గౌసియా, భూలక్ష్మి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కాలువను ఆక్రమించి రహదారిపై వెలసిన రేకుల షెడ్డు

కాలువ కప్పేసి... రోడ్డుపై నిర్మాణాలు!

● బేస్తవారపేటలో ఇదో చోద్యం

న్యూస్‌టుడే - బేస్తవారపేట: బేస్తవారపేట మేజర్ పంచాయతీలో ప్రభుత్వ స్థలాలు, రహదారి పక్క స్థలాలు యథేచ్ఛగా ఆక్రమణకు గురవుతున్నాయి. కొందరు నాయకులూ వీటికి వంత పాడుతుండడం సమస్యగా మారింది. తహసీల్దార్ కార్యాలయం దారిలో మండల పరిషత్ కార్యాలయ ప్రహరీని ఆనుకుని... రహదారి కాలువను కప్పేసి కొందరు రేకుల షెడ్లు వేశారు. ప్రస్తుతం వాటిలో వ్యాపారాలు సాగిస్తున్నారు. వీరిని చూసి మరి కొందరు ఆక్రమణకు దిగుతున్నారు. అధికారులు సైతం చోద్యం చూస్తున్నారే తప్ప వీటిని అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదు. జఒబులరెడ్డి బీఈడీ కళాశాల ఎదుట ఓ వ్యక్తి పక్కా కాలువలను ఆక్రమించి తొలుత రేకుల షెడ్డు వేశారు. వ్యాపారం ప్రారంభించి అక్కడే ఇంటి నిర్మాణం మొదలు పెట్టారు. ఆయనను చూసి పరిసర నివాసితులు సైతం రహదారిని ఆక్రమించి సిమెంట్ నిర్మాణాలు చేపడుతున్నారు. విద్యుత్తు అధికారులు సైతం వీటికి మీటరు కనెక్షన్ ఇస్తుండడం విమర్శలకు తావిస్తోంది. దారి కుంచించుకుపోయి తహసీల్దార్ కార్యాలయంతో పాటు నేకునాంబాద్, పాపాయిపల్లి తదితర గ్రామాలకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

రహదారి నిబంధనలతో ప్రమాదాలు దూరం

అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ మాధవరావు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: యువత అతివేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని మార్కాపురం ఎంవీఐ ఎ.మాధవరావు తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం... గిద్దలూరు కారు స్టాండ్ వద్ద చోదకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, సీటు బెల్ట్ కచ్చితంగా ధరించాలని తెలిపారు. రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దరిచేరవన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. కారు డ్రైవర్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు, స్థానికులు

ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన

బేస్తవారపేట, న్యూస్‌టుడే: కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటినట్లు ప్రధానోపాధ్యాయిని సుభాషిణి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, 17, 19 విభాగాలకు సంబంధించి... కబడ్డీలో షేక్ సోహెబ్, బేస్‌బాల్.. వి.చిన్నబాబు, బి.సుధాకర్; హ్యాండ్‌బాల్‌లో కె.శివకుమార్, షాలెంరాజు, అఫ్సర్‌వలి, రాజు, అనిల్, షేక్ ఆషిక్, ఖాదర్‌వలి, చిన్నబాబు, సుధాకర్, మోషె తదితరులు సత్తా చాటారని వివరించారు. బుధవారం వీరితో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్‌ను స్థానికులు అభినందించారు.

ఇళ్ల స్థలాలివ్వాలని విశ్రాంత సైనికుల ఆందోళన

మార్కాపురం, న్యూస్‌టుడే: విశ్రాంత సైనికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అయిదేళ్లుగా ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విశ్రాంత సైనికుల గృహ బోర్డు సొసైటీ అధ్యక్షుడు ఎం.చిన్నయ్య విమర్శించారు. ఈ మేరకు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన చేపట్టారు. అర్హత కలిగిన విశ్రాంత సైనికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇన్‌ఛార్జి ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డికి అందజేశారు. ప్రతి విశ్రాంత సైనికుడికి 175 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని 2008లో జీవో ఇచ్చారని ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘం అధ్యక్షుడు హరినారాయణరెడ్డి, శేషసాయి, శ్రీను, వెంకటేశ్వర్లు, తిరుమలయ్య, నాగయ్య, సుమలత, శ్యామలాదేవి, వెంకట లక్ష్మి, రంగమ్మ పాల్గొన్నారు.

తూలుతూ తోలితే జైలుకే!

● ప్రమాదాల నివారణకు పోలీసుల కసరత్తు

న్యూస్‌టుడే - గిద్దలూరు పట్టణం

గిద్దలూరు పరిధిలో ఇటీవల జరిగిన ప్రమాదాల్లో ఎక్కువ శాతం మద్యం మత్తు కారణంగానే చోటుచేసుకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేసి... మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. తీవ్రతను బట్టి కోర్టులు వీరికి జైలు శిక్షలు విధిస్తున్నాయి.

శిక్షలూ పడుతున్నాయ్...: బ్రీత్ ఎనలైజర్ తనిఖీల్లో వాహన చోదకుడికి 35 కంటే ఎక్కువ రీడింగ్ వస్తే కేసు నమోదు చేస్తున్నారు. గిద్దలూరు అర్బన్ స్టేషన్ పరిధిలో ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 107 కేసులు నమోదు కావడం గమనార్హం. వీరిని కోర్టులో హాజరు పరచగా... తీవ్రతను బట్టి వంద రోజుల జైలు, రూ.10 వేల జరిమానా విధించిన సందర్భాలు ఉన్నాయి. కొందరికి ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్‌ను సైతం రద్దు చేస్తూ తీర్పులు వచ్చాయి. ఇరవై నుంచి 90 రోజుల జైలుశిక్ష పడినవారూ ఎక్కువగానే ఉన్నారు.

గిద్దలూరులో రాచర్ల గేటు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

అవగాహన కల్పిస్తున్నాం...

మద్యం మత్తులో ఉన్న వారు వారు ప్రమాదానికి గురవ్వడంతో పాటు... ఎటువంటి సంబంధం లేని వ్యక్తులకూ ముప్పు తెస్తున్నారని గిద్దలూరు సీఐ సురేష్ తెలిపారు. ఈ నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేసినట్లు వివరించారు. మందుబాబుల్లో పరివర్తన తెచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు వక్త-2026 పోటీలు

పామూరు, న్యూస్‌టుడే: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వక్త-2026 పేరిట విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. సంబంధిత ప్రచారపత్రాలను ఎంఈవో కోటిరెడ్డితో కలిసి బుధవారం ఆవిష్కరించారు. పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి వరకు జరిగే పోటీల్లో విద్యార్థులంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జేవీవీ నాయకులు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి

కంభం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని డిప్యూటీ డీఈవో శ్రీనివాసులు తెలిపారు. రావిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలను బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ఎంఈవో అబ్దుల్‌సత్తార్, ప్రధానోపాధ్యాయుడు బాలసుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు

అర్ధవీడు, న్యూస్‌టుడే: అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఒంగోలు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రవిబాబు హెచ్చరించారు. అర్ధవీడులోని ఎరువుల దాకాణాలను బుధవారం తనిఖీ చేశారు. ఓ దుకాణంలో దస్త్రాలు, నిల్వల్లో తేడా ఉండడంతో రూ.4,31,108 విలువైన ఎరువుల అమ్మకాలను నిలిపేశారు. ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. విజిలెన్స్ ఏవో శివనాగప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, టీసీఎం సురేష్ బాబు పాల్గొన్నారు.

పిక్కలు పడుతున్న కుక్కలు

హనుమంతునిపాడులో వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉంది. ముఖ్యంగా బస్టాండ్ కూడలిలో మాంసం మార్కెట్ ఉండడంతో ఆ ప్రాంతంలో గుంపులుగా తిష్ఠ వేస్తున్నాయి. అటుగా వెళ్లేవారిపై దాడి చేస్తున్నాయి. స్థానిక పీహెచ్‌సీలో నెలకు ఇరవైకి పైగా కుక్కకాటు కేసులు నమోదవుతున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమస్యపై ఎంపీడీవో రంగసుబ్బారాయుడు స్పందిస్తూ... సర్పంచితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, హనుమంతునిపాడు

ఇదో మురుగు దారి!



కంభం మండలం దరగా గ్రామ ప్రధాన రహదారిలో పరిస్థితి ఇది. కాలువలు సరిగా లేకపోవడంతో మురుగంతా రోడ్డుపైకి చేరి మడుగులు కడుతోంది. దీంతో తీవ్ర దుర్వాసనతో పాటు దోమల సమస్య పెరిగిందని స్థానికులు వాపోతున్నారు. రాకపోకలకూ అవస్థలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి ప్రసన్న దృష్టికి తీసుకెళ్లగా... రహదారిపైకి మురుగు చేరకుండా చర్యలు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, కంభం

డంపింగ్ యార్డు కాదు... వాగు వంతెనే!

బేస్తవారపేట మేజర్ పంచాయతీలో సేకరించిన వ్యర్థాలను గీతా మందిరం సమీపంలోని ఉప్పువాగు వంతెన దిగువన పారబోస్తున్నారు. దీంతో ఆ ప్రాంతం డంపింగ్ యార్డును తలపిస్తోంది. వ్యాపారులు సైతం ఇక్కడ చెత్త వేస్తున్నారు. తరలించకుండా నిప్పు పెడుతుండడంతో మరిన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. రోజువారీ వ్యర్థాలను కలగొట్లలోని యార్డుకు తరలించాల్సి ఉన్నా దూరమని ఇక్కడ పడేస్తున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, బేస్తవారపేట



(c) eenadu

మార్కాపురం
•మార్కాపురం • యర్రగొండపాలెం

అక్షర సేద్యం.. అందింది ఉద్యోగం

☛ గ్రూప్‌-2లో రాణించిన అభ్యర్థులు

న్యూస్‌టుడే, మార్కాపురం

ప్రభుత్వం 2023లో ఇచ్చిన గ్రూప్‌-2 నోటిఫికేషన్‌ ఫలితాలు తాజాగా వెలువడ్డాయి. వీటిలో మార్కాపురం, వై.పాలెం నియోజకవర్గాల నుంచి వ్యవసాయ కుటుంబ నేపథ్యం, ఉద్యోగాల్లో ఉన్న వారు ప్రతిభ చాటి మరింత ఉన్నతమైన ఉద్యోగాలు పొందారు.

తండ్రిలాగే ప్రభుత్వ ఉద్యోగి కావాలని..

తర్లుపాడుకు చెందిన షేక్‌ అబిద్‌ హుస్సేన్‌ కష్టాల మెట్టు నుంచి గ్రూప్‌-2 ఫలితాలతో విజయం పథంలోకి వచ్చారు. తండ్రి దాదాపీరా ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడంతో తానుకూడా ప్రభుత్వ ఉద్యోగంలో ఎదగాలనుకున్నాడు. ఇంజినీరింగ్‌ చేశాడు. 2018లో గ్రూప్‌-3లో పంచాయతీ కార్యదర్శి పోస్టు సాధించాడు. తాజాగా అసిస్టెంట్‌ సెక్షన్‌ అధికారిగా ఎంపికయ్యాడు.

తొలి యత్నంలోనే ఏఎస్‌వో..

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: దోర్నాల మండలం చింతల అగ్రహారానికి చెందిన బత్తుల శివనాగరాజు గ్రూపు-2లో సత్తా చాటాడు.. తొలి ప్రయత్నంలోనే ఏఎస్‌వో (ఏపీ సచివాలయం)గా ఎంపికయ్యాడు. చింతల అగ్రహారానికి చెందిన వెంకటనారాయణ వ్యవసాయంతో జీవనం సాగిస్తున్నారు. ఆయనకు కుమారుడు నాగరాజు వైజాగ్‌లో బీటెక్‌ ఎలక్ట్రానిక్స్‌ చదివాడు. గ్రూపు-2లో మంచి ర్యాంకు సాధించి ఏఎస్‌వోగా ఎంపికయ్యాడు.

వీఆర్వోతోనే ఆగిపోవద్దని..

దోర్నాల మండలంలోని చిన్నదోర్నాల గ్రామానికి చెందిన గుండారెడ్డి వెంకటరెడ్డి పట్టణంలోని 21వ వార్డు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఇతను బీటెక్‌ పూర్తి చేశారు. 2014లో మొదటి ప్రయత్నంలోనే వీఆర్వో (గ్రామ రెవెన్యూ అధికారి) పోస్టుకు ఎంపికయ్యారు. వీఆర్వోతోనే ఉద్యోగం ఆగిపోరాదని 2016లో మొదటిసారి గ్రూప్‌-2 రాసిన సమయంలో రెండు మార్కుల తేడాతో ఉద్యోగం రాకుండా పోయింది. తాజా ఫలితాల్లో ప్రొహిబిషన్‌- ఎక్సైజ్‌ ఎస్సైగా ఎంపిక అయ్యాడు.

విద్యార్థులకు భోజనం అందజేత

పొదిలి: స్నేహ చికెన్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ దండి రామిరెడ్డి జయంతి సందర్భంగా టీఎన్‌ఎస్‌ఎఫ్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్‌కుమార్‌ బుధవారం పొదిలి భవిత పాఠశాలలో విద్యార్థులకు భోజనం సమకూర్చారు. ముందుగా కేక్‌ కత్తిరించారు. విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. వారి వెంట తెదేపా నాయకులు వి.నిరంజన్‌, శ్రీకాంత్‌, భవిత పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీలు ఉన్నారు.

నిధులందక.. పనులు సాగక..

☛ షాదీ ఖానా నిర్మాణం కొలిక్కివచ్చేనా.. ☛ శుభకార్యాలకు పేద ముస్లింల ఇక్కట్లు

న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

పేద ముస్లింలు వివాహాది శుభకార్యాలు నిర్వహించుకునేందుకు వీలుగా చేపట్టిన షాదీ ఖానా నిర్మాణం.. 'మార్కాపురం పట్టణంలో రెండడుగులు ముందుకు..మూడడుగులు వెనక్కు' చందంగా మారింది.

నిలిచిపోయిన నిర్మాణం

18 సంవత్సరాలు, 5సార్లు శంకుస్థాపనలు

పాలకుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యంతో దాదాపు 18సంవత్సరాలైనా పూర్తికాకపోవడం శోచనీయం. పట్టణంలోని కంభం సెంటర్‌లో షాదీఖానా నిర్మాణానికి 2006వ సంవత్సరంలో స్థలం కేటాయించారు. తరువాత దీని నిర్మాణానికి దాదాపు 5సార్లు శంకుస్థాపనలు చేశారు. అయితే నిధులు కేటాయించకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. గత వైకాపా ప్రభుత్వంలో రూ.2కోట్లు కేటాయించి 2023వ సంవత్సరంలో మొదలు పెట్టారు. దాదాపు రూ.60లక్షలతో రెండంతస్థులు పూర్తి మేర పనులు చేశారు. ఒక్క రూపాయికూడా బిల్లు రూపంలో రాకపోవడంతో గుత్తేదారు పనులు ఆపివేశారు. దీంతో కూటమి ప్రభుత్వంలోనైనా నిధులు విడుదల చేసి షాదీఖానా నిర్మాణం పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని పట్టణంలోని ముస్లిం సోదరులు కోరుతున్నారు.

మందుబాబులకు నిలయం..

నిలిచిపోయిన షాదీఖానా..ఇప్పుడు మందుబాబులకు నిలయంగా మారింది. పగలు, రాత్రి తేడా లేకుండా అక్కడ తాగుబోతులు మద్యం మత్తులో అధ్వానంగా మారుస్తున్నారు. పట్టణ ప్రధాన కూడలి ఆపై కూతవేటు దూరంలో మసీదుతో పాటు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, అటవీశాఖ, బీఎస్‌ఎన్‌ఎల్‌ కార్యాలయాలు ఉన్నాయి. అయినప్పటికీ వారికి అడ్డుకట్ట పడటం లేదు. ఇప్పటికైనా పోలీసుశాఖ దృష్టి సారించి మందుబాబులు అక్కడ మద్యం సేవించకుండా తగు చర్యలు తీసుకోవాలని పురప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతోంది. ఇప్పటికైనా నిధులు కేటాయించి షాదీఖానాను పూర్తి చేస్తే పేద ముస్లింల శుభకార్యాలకు తోడ్పాటును అందించేందుకు ఇది ఉపయోగపడుతుంది. – ఎస్‌కె.కాశిం, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి, మార్కాపురం

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313

యర్రగొండపాలెం : 8008552658

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే:

?: పట్టణంలో పారిశుద్ధ్యంపై మున్సిపల్‌ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొన్నిచోట్ల మూడు రోజులకు ఒకసారి కూడా చెత్తను తొలగించడం లేదు. దీంతో దుర్వాసన పెరిగి పుర ప్రజలకు ఇబ్బందిగా మారుతోంది. ఇప్పటికైనా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలి.

– కె.సత్యనారాయణ, పట్టణవాసి

✓: పట్టణ పారిశుద్ధ్యం విషయంలో సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ సమస్యలు లేకుండా చూస్తున్నాం. ఎక్కడైనా తమ పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వెంటనే మా దృష్టికి తీసుకువస్తే వారిపై తగిన విధంగా చర్యలు తీసుకుంటాం. దీని విషయంలో ఎలాంటి రాజీలేదు.

– డీవీఎస్‌.నారాయణరావు, మున్సిపల్‌ కమిషనర్‌, మార్కాపురం

పొదిలి, న్యూస్‌టుడే

?: పొదిలి విశ్వనాథపురం రెండోలైను మొదటి మలుపు వద్ద చెత్తకుండీ ఏర్పాటు చేయాలి. అక్కడ వేసే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి. ఇలా చేయనందువల్ల చెత్త పేరుకుని తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. – స్థానిక ప్రజలు

✓: సిబ్బందిని పంపి చెత్తను శుభ్రం చేయిస్తాం. చెత్త కుండీ ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపడతాం.

– ఎ.మారుతీరావు, కమిషనరు, పొదిలి.

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే

?: పట్టణంలోని బీసీ కాలనీలో పలుచోట్ల వీధి దీపాలు పనిచేయడంలేదు. రాత్రిపూట ఇబ్బందిగా ఉంటోంది. వెంటనే బాగుచేయించాలి.

– సాంబయ్య, స్థానికుడు

✓: మరమ్మతులు చేయించి ఇబ్బందిలేకుండా చేస్తాం – రామసుబ్బయ్య, పీఎస్‌

మార్కాపురం, న్యూస్‌టుడే

?: మార్కాపురం పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలోని ఉన్నత పాఠశాలకు సమీపంలో కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి పూట ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించాలి.

–మరియదాసు, ఎస్సీబీసీ కాలనీ,మార్కాపురం

✓: మార్కాపురం ఎస్సీబీసీ కాలనీలోని వెలగని వీధి దీపాలను తక్షణమే మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకుంటాం. సిబ్బందిని పంపించి పరిశీలిస్తాం. – భూపాల్‌రెడ్డి, ఏఈ, మున్సిపల్‌, మార్కాపురం

?: మార్కాపురం పట్టణ శివారులోని కొండేపల్లి రోడ్డులో రహదారి గుంతలు పడి అధ్వానంగా ఉంది. రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. – సుబ్బయ్య, మార్కాపురం.

✓: కొండేపల్లి రోడ్డులో నూతనంగా సీసీ రోడ్లు వేయడానికి చర్యలు తీసుకుంటాం. నూతనంగా రహదారి నిర్మాణానికి నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. – షేక్‌ షబ్బీర్‌, ఏఈ, ఆర్‌అండ్‌బీ, మార్కాపురం

?: మార్కాపురం పట్టణంలోని ఎన్‌ఎస్‌నగర్‌లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. బయటకు రావాలంటే చిన్నపిల్లలు, పెద్దలు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే మున్సిపల్‌ అధికారులు చర్యలు తీసుకోగలరు.

– రమణయ్య, ఎన్‌ఎస్‌నగర్‌, మార్కాపురం

✓: పట్టణంలోని పలు ప్రాంతాల్లో సంచరిస్తూ ప్రజలపై దాడులు చేస్తున్న కుక్కలను పట్టుకుని సంరక్షణ కేంద్రానికి తరలిస్తున్నాం. దీనిలో భాగంగానే ఎన్‌ఎస్‌నగర్‌లోని కుక్కలను పట్టుకుని సంరక్షణ కేంద్రానికి తరలించడం జరుగుతుంది.– నారాయణరావు, మున్సిపల్‌ కమిషనర్‌, మార్కాపురం.

విశ్రాంత సైనికులకు ఇంటి స్థలాలివ్వండి

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురంలో విశ్రాంత సైనికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అయిదు ఏళ్లుగా ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విశ్రాంత సైనికుల గృహ బోర్డు సొసైటీ అధ్యక్షుడు ఎం.చిన్నయ్య డిమాండ్‌ చేశారు. బుధవారం స్థానిక సబ్‌ కలెక్టర్‌ కార్యాలయం ఎదుట విశ్రాంత సైనికులు భారీ ఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన విశ్రాంత సైనికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇన్‌ఛార్జి ఉప కలెక్టర్‌ వెంకట శివరామిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి విశ్రాంత సైనికుడికి 175 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని 2008లో నూతన జీవో ఇచ్చిందన్నారు. జీవోకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సైనికుల సంఘం అధ్యక్షుడు హరినారాయణరెడ్డి, నాయకులు శేషసాయి, శ్రీను, వెంకటేశ్వర్లు, తిరుమలయ్య, నాగయ్య, సుమలత, శ్యామలాదేవి, వెంకట లక్ష్మి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న విశ్రాంత సైనిక ఉద్యోగులు

దరఖాస్తుల ఆహ్వానం

కంభం: బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్‌ మధురవాణి తెలిపారు. అయిదో తరగతి, ఇంటర్మీడియట్‌లో చేరేందుకు వచ్చే నెల 19 లోగా దరఖాస్తు చేసుకోవాలి.

ఉత్తమ ఎంఈవోలకు సన్మానం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వై.పాలెం ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చైతన్య జ్యోతి ఫ్రెండ్‌ సర్కిల్‌ సభ్యులు బుధవారం ఉత్తమ అవార్డు అందుకున్న ఎంఈవో ఆంజనేయులు, సీఆర్పీ కోటేశ్వరరావులకు సన్మానం చేశారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువాలు, పూల దండలతో సన్మానం గావించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్‌ సర్కిల్‌ సభ్యులు విటా కోటేశ్వర్లు, మల్లిపెద్ది రవి, వీరాచారి, మురళీ కృష్ణ, పిచ్చయ్య, జ్యోతిప్రసాదు, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపండి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈవో బి.మస్తాన్‌ నాయక్‌ తల్లిదండ్రులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన బుధవారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల విద్యాప్రగతిపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో చర్చించారు. పాఠశాలకు, స్టడీకి హాజరు తక్కువగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారి గృహాలకు వెళ్లారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ...విద్యార్థులకు పదో తరగతి చాల కీలకమని వివరించారు. పిల్లల కదలికలపై దృష్టి సారించి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్యామ్‌ ప్రసన్నతాంజలి, వ్యాయామ ఉపాధ్యాయుడు రామానాయక్‌ పాల్గొన్నారు.

తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో మస్తాన్‌నాయక్‌

దేశవ్యాప్త కార్మిక సమ్మెకు మద్దతు

పొదిలి, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 12న జరగబోయే దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు సంబంధించి కార్మిక సంఘాలు బుధవారం పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులకు నోటీసులు అందజేశాయి. మున్సిపల్‌ కార్మికులు కమిషనరు ఎ.మారుతీరావుకు, ఎఫ్‌సీఐ గోదాము హమాలీల సంఘం నాయకులు గోదాం ఇన్‌ఛార్జికి, వైద్యఆరోగ్య శాఖ ఆశా వర్కర్లు సూపర్‌వైజర్లకు నోటీసులు ఇచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు.

సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

మొక్కజొన్న, సజ్జ పంటల సాగుపై అవగాహన

పెద్దదోర్నాల: కటకానిపల్లె, రామచంద్రకోట గ్రామాల్లో సాగు చేసిన సజ్జ, మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్‌నాయక్‌ బుధవారం పరిశీలించారు. ఆ పంటల సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ప్రతి పంటను ఈ -పంట నమోదు చేయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. డ్రోన్‌లతో పంటలపై పురుగు మందులు పిచికారీ చేయడం వల్ల కూలీల సంఖ్య తగ్గించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీసీఎన్‌ఎఫ్‌ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, ఆదెయ్య పాల్గొన్నారు.

కంది పంట కోసేటప్పుడు జాగ్రత్తలు అవసరం

పొదిలి, న్యూస్‌టుడే: కందిపంట కోసేటప్పుడు రైతులు, కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు చెప్పారు. బుధవారం మండలంలోని మాదాలవారిపాలెం, ఓబులక్కపల్లి గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. కంది పంట కాయలు పూర్తిగా ఎండిన తర్వాతనే కోయాలన్నారు. కాయల నుంచి గింజలను వేరుచేసి నిల్వ చేయాలన్నారు. పురుగులు ఆశించకుండా బాగా ఎండబెట్టిన బూడిద, వేపాకు కలపాలని చెప్పారు. రబీ సీజన్‌లో సాగుచేసిన పంటలను ఈపంట యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు

అర్ధవీడు, న్యూస్‌టుడే: అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఒంగోలు విజిలెన్స్‌, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ సీఐ రవిబాబు హెచ్చరించారు. అర్ధవీడులోని ఎరువుల దాకాణాలను బుధవారం తనిఖీ చేశారు.

వక్త-2026 పోటీలు

పామూరు, న్యూస్‌టుడే: జాతీయ సైన్స్‌ దినోత్సవం సందర్భంగా వక్త-2026 పేరిట విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు షేక్‌ నాయబ్‌ రసూల్‌ తెలిపారు. సంబంధిత ప్రచారపత్రాలను ఎంఈవో కోటిరెడ్డితో కలిసి బుధవారం ఆవిష్కరించారు.

పర్యావరణానికి పొగబెడుతున్నారు

జాతీయ రహదారి ఎదురాళ్లపాడు, కొనకనమిట్ల గ్రామాల్లో చెత్తకు నిప్పు పెడుతుండటంతో ఆ మార్గం ప్రయాణం ఓ సాహసంలా మారుతోంది. గ్రామంలోని గృహాల వ్యర్థాలను రహదారి పక్కన వేసి చెత్తకు నిప్పు పెడితే ఉదయం నుంచి సాయంత్రం వరకూ పొగ కమ్ముకునే ఉంటోంది. గృహాల వ్యర్థాలను డంపింగ్‌ యార్డులకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. - **కొనకనమిట్ల, న్యూస్‌టుడే**

పశువుల దాహార్తి తీరేదెలా..

పశువుల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం తొట్లు నిర్మించింది. వాటిల్లో నీరు పోసి పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఈ పరిస్థితి చింతల చెంచు గిరిజన గూడెంలో నెలకొంది. సచివాలయం వెనుక భాగంలో ఏడు తొట్లు నిర్మించారు. వాటిలో నింపేందుకు డీప్‌బోరు వేసి మోటారు బిగించారు. కొన్ని రోజుల పాటు తొట్లల్లో నీరు నింపి పశువుల దాహార్తి తీర్చారు. బోరు మోటారు అపహరణకు గురైంది. సంబంధిత అధికారులు దాని గురించి పట్టించుకోకపోవడంతో తాగునీరు అందుబాటులో లేక పశువులు ఇబ్బందులు పడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బోరు మోటారు బిగించి నీటి తొట్లు వినియోగంలోకి వచ్చేలా చూడాలని పశుపోషకులు కోరుతున్నారు. - **పెద్దదోర్నాల, న్యూస్‌టుడే**

కనుల పండువగా వెంకన్న కల్యాణం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం శివారు గుండ్లకమ్మ నదీ తీరాన వెలసిన శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో 19వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వేంకటేశ్వరుని కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవస్థానంలోని స్థానిక శ్రీనివాస కల్యాణమండపంలో ప్రత్యేక పుష్పాలంకృత మండపంలో శ్రీలక్ష్మీ, పద్మావతీ అమ్మవార్లు, శ్రీవారి మూర్తులను ప్రధాన అర్చకుడు నరసింహాచారి బృందం సభ్యులు శోభాయమానంగా ముస్తాబుచేశారు. ఎటువంటి ఆటంకాలు కలగకుండా అధ్యక్ష కార్యదర్శులు మాలకొండ నరసింహారావు, రామకృష్ణారావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

కార్యక్రమానికి హాజరైన భక్తజన సందోహం

వెలిగొండ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

మార్కాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం తక్షణమే వెలిగొండ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని నిర్వాసితుల సంఘం కన్వీనర్‌ గాలి వెంకటరామిరెడ్డి డిమాండ్‌ చేశారు. బుధవారం సబ్‌ కలెక్టర్‌ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ 18 ఏళ్ల దాటిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని వెలిగొండ నిర్వాసితులకు వర్తింప చేయాలని డిమాండ్‌ చేశారు. దేవాలయం భూములు సాగు చేసుకుంటున్న నిర్వాసితులకు భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నారు. గెజిట్‌లో పేర్లు లేని వారి పేర్లు నమోదు చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి అర్హత కల్పించాలని డిమాండ్‌ చేశారు. నిర్వాసితులు ముంపు గ్రామాల్లో మౌలిక వసతులు లేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్‌ కలెక్టర్‌ వెంకట శివరామిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు పాల్గొన్నారు.

సబ్‌ కలెక్టర్‌ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నిర్వాసితులు

పశు యజమానులకు నష్ట పరిహారం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: నల్లమల అడవిలోని గంజివారిపల్లె ఫారెస్ట్‌ రేంజ్‌ పరిధిలోని పాలుట్ల సమీపంలో 2025లో అడవి జంతువుల దాడిలో ఆవులు చనిపోయాయి. వాటి యజమానులైన దేశావత్‌ బస్సేనాయక్‌, కుడుముల అంకన్న, కె.సేవానాయక్‌లకు ఒక్కొక్కరికి రూ.35వేల చొప్పున రూ.1.5లక్షలు నష్ట పరిహారాన్ని అటవీ శాఖ అందజేసింది. బుధవారం ఫారెస్టు రేంజ్‌ కార్యాలయంలో అటవీ క్షేత్రాధికారి సూర్యనారాయణ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ వచ్చే వేసవిలో అడవిలో నిప్పు పెట్టకుండా ప్రజలకు అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. అడవి జంతువుల వల్ల ప్రమాదం జరిగితే అటవీ శాఖ అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీట్‌ అధికారి రోశయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న అటవీ క్షేత్రాధికారి సూర్యనారాయణ

ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణపై రవాణా శాఖ, పోలీస్‌ శాఖల సిబ్బంది సంయుక్తంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం బుధవారం యర్రగొండపాలెంలో నిర్వహించారు. స్థానిక బస్టాండ్‌ కూడలిలో జరిగిన కార్యక్రమంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమంలో సీఐ అజయ్‌కుమార్‌ మాట్లాడారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్‌ ధరించాలన్నారు. రవాణా శాఖ అధికారి మాధవరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి మైనర్‌ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అధిక వేగం మంచి కాదన్నారు. ట్రాఫిక్‌ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చౌడయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీస్‌ రవాణా శాఖ అధికారులు

కలిసొస్తుందని.. వరిసాగుపై మక్కువ

విశ్వనాథపురంలో వరిపైరు

న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

మార్కాపురం, వైపాలెం డివిజన్లలో ఈసారి వరిసాగు ఊపందుకుంది. ప్రత్యేకించి త్రిపురాంతకం మండలంలోని పలు గ్రామాల్లో రబీ వరిని ముమ్మరంగా సాగు చేశారు. ఖరీఫ్‌లో దాదాపు 1,500 ఎకరాల్లో వరి సాగు చేయగా రబీలో 2,500 ఎకరాల్లో నాట్లు వేశారు. ప్రధానంగా వెల్లంపల్లి, విశ్వనాథపురం, గొల్లపల్లి, మేడపి తదితర ప్రాంతాల్లో ఎక్కువ విస్తీర్ణంలో వరి వేశారు.

రెండో పంటతో ఆదాయం..

రెండో పంటగా రబీలో వరి సాగు రైతులకు ఊతం ఇస్తోంది. సాగర్‌ ఆయకట్టులో ఖరీఫ్‌లో మొదటి పంటగా వేసిన వరికి నెల క్రితం కోతలు పూర్తయ్యాయి. కోత దశలో ఉండగానే రబీ సాగుకు నార్లు పోయగా కొన్ని చోట్ల నాట్లు పూర్తి కాగా ఇంకా చాలా చోట్ల నాట్లు వేస్తున్నారు. ఖరీఫ్‌లో వరి సాగుకు అధిక కూలీల ఖర్చుతో పాటు పంటకు ఎక్కువగా తెగుళ్ల ఆశిస్తుంటాయి. ఈక్రమంలో అధిక పెట్టుబడులు వెచ్చిస్తున్నారు. కాలం కలిసొస్తే కొద్దో గొప్పో మిగులుతాయి తప్ప అల్పపీడనాలు, వాయుగుండాల ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షాలు కురిస్తే పెట్టుబడులు కూడా దక్కవు. రబీ సీజన్‌లో సాగు చేస్తే తెగుళ్లు, చీడపీడల ప్రభావం తక్కువగా ఉంటాయి. దీంతో ఓ మోస్తరు పెట్టుబడులతో వరి పండుతుంది. ఈనేపథ్యంలో రబీలోనూ వరి సాగు చేస్తుంటామని రైతులు అంటున్నారు. ఒక పంట పెట్టుబడులకు పోనూ రెండో పంట ఆదాయంగా మిగులుతుందని రైతులు పేర్కొంటున్నారు.

శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానం

జంకె రామిరెడ్డి నగర్‌, కంభం రోడ్‌, మార్కాపురం

19వ వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వానము

మార్కాపురం పట్టణంలో గుండ్లకమ్మ నదీ తీరాన వెలసి ఉన్న శ్రీ లక్ష్మీపద్మావతి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి 19వ వార్షిక బ్రహ్మోత్సవములు ★ తేది: 29-01-2026 గురువారం (నేడు) రాత్రి 7 గం॥లకు శ్రీవారి రథోత్సవము జరుగును.

★ తేది: 30-01-2026 శుక్రవారం (రేపు) రాత్రి 7 గం॥లకు శ్రీవారి అశ్వ వాహనోత్సవం జరుగును.

కావున భక్తులు శ్రీవారి రథోత్సవములో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మనవి..

ఆహ్వానించువారు

అధ్యక్షులు: చక్కా మాలకొండ నరసింహారావు

దేవస్థాన పాలకవర్గ కమిటీ మరియు మహిళా కమిటీ

(c) eenadu

పోషణ వాటిక.. నిర్వహణ పడక

సమగ్రశిశు అభివృద్ధి సేవల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బడి తోటల పెంపకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సొంత భవనాలున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో సమగ్ర పోషకాహార పథకం (సక్షం) కింద 'పోషణ వాటిక' పేరుతో ఆకుకూరలు, కూరగాయల సాగుకు వెసులుబాటు కల్పించింది. ఎంపిక చేసిన కేంద్రాలకు రూ.53 వేలు ఇవ్వగా అందులో పోషణ వాటికల ఏర్పాటుకు రూ.10 వేలు అందించింది. ఆ తర్వాత నిధులు కేటాయించలేదు. ఫలితంగా ఆయా కేంద్రాల్లో నిర్వహణ సరిగా లేక తోటలు దాదాపు కనుమరుగయ్యాయి. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

రుద్రవరం మండలం నరసాపురం అంగన్‌వాడీ కేంద్రం వద్ద కానరాని పోషణ వాటిక

అధికార యంత్రాంగం పట్టించుకోక..

- చింతకొమ్మదిన్నె అంగన్‌వాడీ కేంద్రంలోని పోషణ వాటికలో ఆకుకూరలు, కూరగాయలు పండించడం లేదు. కేంద్రంలో మోటారు లేకపోవడంతో మొక్కలు పెంచలేకపోతున్నామని సిబ్బంది చెబుతున్నారు.
- ఆళ్లగడ్డ ప్రాజెక్టు పరిధిలో 19 సక్షం కేంద్రాలు ఉండగా కొన్నిచోట్ల మాత్రమే లబ్ధిదారులకు అందుతోంది.
- జి.జంబులదిన్నెలో పాఠశాల ఆవరణలో కేవలం సెంటున్నర స్థలంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. కూరగాయల మొక్కలు నామమాత్రంగా ఉండగా వీటిని రెండు కేంద్రాల లబ్ధిదారులకు ఎలా అందించాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

ఉమ్మడి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల వివరాలు	
మొత్తం కేంద్రాలు	3,558
పోషణ వాటికలు ఉన్న ప్రాంతాలు	246
బాలింతలు, గర్భిణులు	70,772
చిన్నారులు	2,32,198

- రుద్రవరం మండలం నరసాపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ వాటిక ఎండిపోయింది. ఆకుకూరలు, కూరగాయలు అందుబాటులో లేకపోవడంతో పిల్లలు, తల్లులు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందని పరిస్థితి నెలకొంది.

పెసరవాయిలో పులి సంచారం

గడివేముల, న్యూస్‌టుడే: మండలంలోని పెసరవాయి గ్రామంలో పులి సంచరిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన రైతు స్వాములు బుధవారం పొలానికి వెళ్లగా తిరుపాడు రహదారిలో పులి కనిపించిందని వివరించారు. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారి కాశీం నాయక్ దృష్టికి తీసుకెళ్లగా ఆధారాలు సేకరించి గాలిస్తామని పేర్కొన్నారు.



బలికుంటన్నాయ్

మండల పరిధిలోని పలుకూరు గ్రామంలో నాపరాయి గనులను ఆనుకుని వాహనాలు ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నాయి. లోతైన గుంతలను ఆనుకునే వెళుతున్నాయి. ఏమాత్రం అదుపు తప్పినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రమాదాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

– న్యూస్‌టుడే, పలుకూరు (బనగానపల్లి గ్రామీణం)

దుకాణాలపై పెత్తనం.. వసూళ్ల పర్వం

- శ్రీశైలంలో వేలాన్ని బహిష్కరించిన కొందరు వ్యాపారులు
- పాల్గొందామనుకున్నవారికి బెదిరింపులు
- కీలక నేతకు రూ.కోటికి పైగా ముడుపులు

ఈనాడు, కర్నూలు

శ్రీశైలంలో దుకాణాల వేలానికి కొందరు అడ్డుపడుతున్నారు. పలువురు వ్యాపారులు సిండికేట్‌గా మారి అతి తక్కువ ధరకు దుకాణాలు సొంతం చేసుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు. మరికొందరు వేలంలో పాల్గొనాలని భావిస్తున్నప్పటికీ వారికి ఓ స్థానిక నేత నుంచి తీవ్రమైన బెదిరింపులు వస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తాము చెప్పినట్లు వింటే తక్కువ ధరకు దుకాణాలు ఇప్పిస్తామని సదరు నేత పలువురు వ్యాపారుల నుంచి రూ.కోటికి పైగా మామూళ్లు వసూలు చేసినట్లు చర్చ సాగుతోంది.

ఎవరూ ముందుకు రాక..

శ్రీశైలం ఆలయానికి అత్యంత సమీపంలో ఉన్న శ్రీలలితాంబికా షాపింగ్ కాంప్లెక్స్‌లోని 127 దుకాణాలు, సిద్ధరామప్ప షాపింగ్ కాంప్లెక్స్‌లోని 12 దుకాణాలతో పాటు శిఖరం దగ్గరున్న ఒక దుకాణాన్ని లీజుకు ఇచ్చేందుకు ఈనెల 19, 20 తేదీల్లో వేలం నిర్వహిస్తామని దేవస్థానం అధికారులు ఈనెల 1న ప్రకటన ఇచ్చారు. మొత్తం 140 దుకాణాల్లో మూడింటిని సొంతం చేసుకొనేందుకు వ్యాపారులు ముందుకు రాగా మిగిలిన వాటిని పాడుకోవడానికి ఒక్కరూ ముందుకు రాలేదు.

శ్రీశైలంలోని శ్రీలలితాంబికా వాణిజ్య సముదాయం

నెలకు రూ.45 వేల అద్దె

శ్రీశైలానికి సాధారణ రోజుల్లో 30 వేలు, సెలవులు, పర్వదినాల్లో 50 వేలు, ఉగాది, బ్రహ్మోత్సవాల సమయాల్లో లక్షలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. ఆలయానికి అత్యంత సమీపంలో ఉండే శ్రీ లలితాంబికా షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాల్లో ఎక్కువ వ్యాపారం జరుగుతుంది. దీంతో ఇక్కడి దుకాణాలకు వ్యాపారులు నెలకు రూ.45 వేల నుంచి రూ.50 వేల వరకు అద్దె చెల్లిస్తున్నారు. కాసుల వర్షం కురిపిస్తున్న ఆయా దుకాణాలను మళ్లీ సొంతం చేసుకొనేందుకు వ్యాపారులెవరూ ముందుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఓ స్థానిక నేత ఆధ్వర్యంలో జరుగుతున్న సిండికేట్ రాజకీయం, బెదిరింపులే ప్రధాన కారణమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

భయపడి.. వెనకడుగు

ప్రస్తుతం ఆయా దుకాణాల్లో వ్యాపారాలు చేస్తున్నవారు తమ లీజును పొడిగించుకోవాలంటే 30 శాతం అదనపు అద్దె చెల్లించడానికి అంగీకరిస్తే సరిపోతుంది. లేకుంటే ఖాళీ చేయాల్సి ఉంటుంది. కాగా స్థానిక నేతను కాదని అధిక అద్దె చెల్లించేందుకు ముందుకొస్తే వారి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందేమోనని భయపడి మిన్నకుంటున్నారు. మరోపక్క ఆయా దుకాణాలను దక్కించుకొనేందుకు సుమారు 300 మంది డీడీలు తీశారు. వేలంలో పాల్గొందామని రూ.లక్ష చొప్పున డీడీలు తీసినవారు ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహించిన వేలంలో ఎందుకు పాల్గొనలేదన్నది మిస్టరీగా మారింది.

ఏటా రూ.2 కోట్ల నష్టం

- దుకాణాల అద్దె పెంచకుండా.. ప్రస్తుతమున్న అద్దెకన్నా తక్కువకు కేటాయిస్తే శ్రీశైలం దేవస్థానానికి ఏటా రూ.2 కోట్లకు పైగా నష్టం వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని స్వేచ్ఛగా వేలంలో పాల్గొనే అవకాశం కల్పించాలని కోరుతున్నారు.
- కొందరు నేతల నుంచి వ్యాపారులకు బెదిరింపులు ఉండటంతోనే వేలం పాటల్లో పాల్గొనేందుకు ముందుకు రావడం లేదని వీహెచ్‌పీ శ్రీశైలం ప్రఖండ్ కాశయ్య తెలిపారు.

తక్కువకే కట్టబెట్టేలా..

బహిరంగ వేలంలో ఎవరూ ముందుకు రాలేదన్న సాకు చూపి ప్రస్తుతం ఆయా దుకాణాల్లో వ్యాపారం చేసుకుంటున్న వారికే వాటిని ఇప్పించేలా స్థానిక నేత చక్రం తిప్పుతున్నారు. ఇలా చేస్తే అందరికీ తక్కువ ధరకే దుకాణాలు వస్తాయని వ్యాపారులకు ఆశచూపారు. లేకుంటే ప్రస్తుతం చెల్లిస్తున్న అద్దెను 30 శాతం పెంచి తీసుకోవాల్సి ఉంటుందని, తాము చెప్పినట్లు చేస్తే ప్రతి నెలా రూ.15 వేల వరకు తక్కువ ధరకే దుకాణం వస్తుందని చెప్పి వ్యాపారులు దుకాణాలు పాడుకోకుండా అడ్డుపడుతున్నారు. తక్కువ అద్దెకు దుకాణం వచ్చేలా చేసేందుకు వీలుగా ఒక్కో దుకాణదారుడి నుంచి రూ.లక్ష వరకు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

లక్ష్యంపై దృష్టి పెట్టి.. కొలువు పట్టి

- గ్రూప్-2లో మెరిసిన అభ్యర్థులు

ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన పలువురు అభ్యర్థులు గ్రూప్-2లో ప్రతిభ చాటారు. కొలువులు సాధించారు. నెలల తరబడి కష్టపడి చదివిన వీరు అనుకున్న లక్ష్యం సాధించేందుకు సరదాలను పక్కన పెట్టారు. పుస్తకాలే లోకంగా భావించారు. ఆటంకాలు ఎదురైనా వాటన్నింటినీ అధిగమించి కలల తీరానికి చేరుకున్నారు.

- మరిన్ని వివరాలు 6లో

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి..

మహబూబ్‌బాషా

మాది ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామం. నా తల్లిదండ్రులు జాఫర్ వలి, హుసేన్‌బీ. వ్యవసాయం చేస్తూ నన్ను చదివించారు. 2022లో ఇంజినీరింగ్ పూర్తి చేశా. కళాశాలలో క్యాంపస్ ఎంపికల్లో భాగంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపికయ్యా. మా ఇద్దరు అన్నయ్యలు షరీఫ్ (కానిస్టేబుల్), రహమాన్ (ఆర్ఎస్సై)ను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవ చేయాలని నిర్ణయించుకున్నా. సివిల్స్ సాధించడమే లక్ష్యంగా ప్రైవేటు కొలువు వదులుకొని హైదరాబాద్‌లో శిక్షణ తీసుకున్నా. 2023లో సివిల్స్ రాసినా ఫలితం రాలేదు. అదే సమయంలో గ్రూప్-2 నోటిఫికేషన్ రావడంతో కష్టపడి చదివా. ప్రతిరోజూ 10 గంటల పాటు చదివి ప్రిలిమ్స్, మెయిన్స్‌లో అర్హత సాధించి డిప్యూటీ తహసీల్దారు ఉద్యోగానికి ఎంపికయ్యా. గ్రూప్-1 సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నా. డిప్యూటీ కలెక్టర్ లేదా డీఎస్పీ కొలువు సాధిస్తా' అని మహబూబ్‌బాషా తెలిపారు.

– న్యూస్‌టుడే, కోటకందుకూరు (ఆళ్లగడ్డ గ్రామీణం)

రైతులను మురిపించేను

- కేసీసీ ఆయకట్టుకు భరోసా

ఖరీఫ్‌లో అధిక వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయి. రబీలో సాగు చేసిన పంటలు కళకళలాడుతున్నాయి. ఇంతలో ఒక్కసారిగా నీటి సరఫరా నిలిచిపోయింది. ఒకటి, రెండు తడులు అందితే వేలాది ఎకరాల్లో పంట చేతికి వస్తుందనుకుంటున్న సమయంలో నీటి సరఫరా ఆగిపోవడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని గుర్తించిన కూటమి ప్రభుత్వం సాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంది. –న్యూస్‌టుడే, పాణ్యం

పెసరవాయి గ్రామం వద్ద కేసీ కాలువలో ప్రవహిస్తున్న నీరు

చివరి పొలానికి అందించేలా..

ప్రస్తుతం ముచ్చుమర్రి ఎత్తిపోతల నుంచి నాలుగు పంపుల ద్వారా 900 క్యూసెక్కులు, మల్యాల ఎత్తిపోతల ద్వారా 650 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు కాలువ పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు నీటిని విడుదల చేశారు. దీంతో రైతులు పంటలకు నీరు పెట్టుకుంటున్నారు.

పొదుపుగా వినియోగం

మరోవైపు నీరు వృథా కాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కాలువ వెంబడి పర్యవేక్షించేలా సిబ్బందికి బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఉన్నతాధికారులు సైతం నిరంతరం పరిశీలిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోనున్నారు.

వేలాది మందికి ఊరట

- కేసీ కాల్వ పరిధిలో 56-150 కి.మీ. వరకు సాగులో ఉన్న పంటలకు ఫిబ్రవరి 13వ తేదీ వరకు మల్యాల, ముచ్చుమర్రి పథకాల నుంచి నీటి విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాల పరిధిలో సుమారు 50 వేల ఎకరాలకు మేలు జరగనుంది. ఆయా నియోజకవర్గ పరిధిలో మిరప, జొన్న, మినుము తదితర పంటలను రైతులు సాగు చేస్తున్నారు. వాస్తవానికి కాలువ కింద జనవరి 15వ తేదీ వరకే సాగు నీరు అందిస్తామని అధికారులు ప్రకటించారు.
- అధిక వర్షాలతో రబీ సాగు ఆలస్యమైంది. ప్రస్తుతం జొన్న, మొక్కజొన్న తదితర పంటలు కంకి దశలో ఉన్నాయి. ఈ సమయంలో నీటి సరఫరా ఆగిపోవడంతో రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లారు. ఎత్తిపోతల ద్వారా సాగు నీరు అందించేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యేలు రైతుల సమస్యను మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లి పంటలకు నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకున్నారు.

నమో ఉగ్రసింహాయ.. భక్తవరదాయ

అలంకరణలో స్వామివార్లు

రుద్రవరం, న్యూస్‌టుడే: పార్వేటోత్సవాల్లో భాగంగా అహోబిలం ఉత్సవ పల్లకి బుధవారం పి.నాగిరెడ్డిపల్లెకు చేరుకుంది. గ్రామంలోని తెలుపుల వద్ద ప్రహ్లాదవరద, జ్వాలా నృసింహ స్వాములు కొలువుదీరి భక్తుల పూజలు అందుకున్నారు. స్వామివార్ల రాకతో గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది.

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి పార్వేట పల్లకి ఆళ్లగడ్డ పట్టణంలోకి ఈ నెల 30వ తేదీన ప్రవేశించనుంది. నాలుగు రోజుల పాటు స్వామి పర్యటించనున్నారు.

వాయు వేగం.. మృత్యు మార్గం

మారని ప్రైవేటు ట్రావెల్స్ వైఖరి • ప్రయాణికులకు భద్రత కరవు

1. చిన్నటేకూరు పరిధిలోని చెట్లమల్లాపురం వద్ద గతేడాది అక్టోబరు 24న వీకావేరి బస్సు దగ్ధమై 19 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో పెద్దఎత్తున చరవాణులు దొరకడంతోపాటు గ్యాస్ సిలిండర్ కూడా ఉన్నట్లు గుర్తించారు.

2. శిరివెళ్లమెట్ట వద్ద ఈనెల 22న జరిగిన ప్రమాదంలో బస్సు నామరూపాల్లేకుండా కాలిపోయింది. టైరు పేలిపోవడంతో బస్సు అదుపు తప్పి విభాగిని పైకి దూసుకెళ్లి ఎదురు రోడ్డులో వెళ్తున్న లారీని ఢీకొని ఆహుతైంది.

– ఈనాడు, కర్నూలు,
– న్యూస్‌టుడే, కర్నూలు బీక్యాంపు

ఉమ్మడి జిల్లాలో 40, 44వ నంబరు జాతీయ రహదారులు వెళుతున్నాయి. ఆయా మార్గాల్లో ప్రతిరోజూ పెద్దసంఖ్యలో ప్రైవేటు బస్సులు నడుస్తుంటాయి. 120 కి.మీ.కు పైగా వేగంతో వెళుతుంటాయి. గతేడాది అక్టోబరులో చెట్లమల్లాపురం, ఈ ఏడాది జనవరిలో శిరివెళ్లమెట్ట వద్ద బస్సు ప్రమాదాలు జరిగి పలువురు సజీవ దహనమయ్యారు. ఈ నేపథ్యంలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సి ఉండగా. పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి.

లోపాలున్నా పట్టించుకోరు

- బస్సు బయలుదేరే ముందు పూర్తిగా తనిఖీ చేయాల్సి ఉంది. కానీ పలు లోపాలున్నట్లు రోడ్డుపైకి తీసుకొస్తున్నారు. వీకావేరీ బస్సు. గతంలో పలుచోట్ల నిబంధనలు ఉల్లంఘించినట్లు అధికారుల దర్యాప్తులో వెలుగుచూసింది.
- అత్యవసర ద్వారాలు తెరిచే అవకాశం లేకుండా కొన్ని బస్సుల్లో సీట్లు, స్లీపర్లు అడ్డుగా ఉంటున్నాయి.
- బస్సు కింది భాగంలో ప్రయాణికుల లగేజీ భద్రపరిచేందుకు కంపార్ట్‌మెంట్లు ఉంటాయి. వీటిల్లో నిషేధిత పదార్థాలతో పలు పార్సిళ్లను సైతం రవాణా చేస్తున్నారు.

ఇష్టారాజ్యంగా డిజైన్ల మార్పు

- జాతీయ భద్రత ప్రమాణాలకు లోబడి బస్సును డిజైన్ చేయాలి. బస్సు తయారీ సంస్థలు ఆమేరకు తయారుచేస్తున్నా ట్రావెల్స్ యాజమాన్యాలు ఇష్టమొచ్చినట్లు మార్చేస్తున్నాయి.
- ప్రభుత్వ బస్సులకు స్పీడ్ లాక్ పరికరాలు అమరుస్తున్నారు. ఫలితంగా డ్రైవర్లు మితిమీరిన వేగంతో వెళ్లేందుకు అవకాశం ఉండదు. ప్రైవేటు బస్సుల్లో ఇవి కానరావడం లేదు.

సమీక్షలతో సరి..

- ఉమ్మడి జిల్లాలో ప్రతి మూడు నెలలకోసారి రహదారి భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు. వివిధ పనులపై నివేదికలు అందజేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనులు కానరావడం లేదు. ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.
- ఏటా జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు రహదారి భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సులు, ర్యాలీలు జరుపుతున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదు.
- బస్సుల వేగాన్ని అంచనా వేసేందుకు 2008లో ఉమ్మడి కర్నూలు జిల్లాకు రెండు స్పీడ్ గన్ యంత్రాలు తెప్పించారు. ఇవి మూడు నెలలు మాత్రమే పనిచేశాయి. సాంకేతిక సమస్యలు రావడంతో వాటిని పక్కకు పడేశారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మహానంది, న్యూస్‌టుడే: విద్యా ప్రమాణాలు పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మహానందిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల విద్యాప్రగతిని పరిశీలించారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బూట్లు తదితరాలు పంపిణీ చేశారు. వసతులు మరింత మెరుగుపరిచేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎంఈవో రామసుబ్బయ్య, సీఆర్పీ ఏసీ తిమ్మయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

ఉచిత సేవలు అందించకుంటే చర్యలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : డా.ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు సేవలు ఉచితంగా అందించాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. డా.ఎన్టీఆర్ వైద్య సేవ పథకంపై వైద్యాధికారులతో బుధవారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యం కోసం పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తోందన్నారు. వైద్య సేవ కింద రోగుల నుంచి డబ్బులు వసూలు చేయకూడదని పేర్కొన్నారు. సేవలు అందించకపోతే జరిమానా విధిస్తామన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

జామ ధరహాసం పెట్టె రూ.600

గత కొంత కాలంగా జామ రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధరలు ఆశాజనకంగా లేకపోవడం.. దిగుబడులు అంతంతమాత్రంగానే రావడంతో సతమతమయ్యారు. దీనికితోడు వివిధ రకాల తెగుళ్లతో నష్టాలను మూటగట్టుకొన్నారు. మూడు నెలల కిందట జామ పెట్టె (25 కిలోలు) రూ.200 నుంచి రూ.250 వరకు మాత్రమే పలికింది. ప్రస్తుతం రూ.600 వరకు ధర ఉండటం విశేషం.

–న్యూస్‌టుడే, చాగలమర్రి

400 హెక్టార్లలో సాగు

జిల్లావ్యాప్తంగా సుమారు 400 హెక్టార్లలో జామ సాగవుతోంది. ఒక్క ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో 250 ఎకరాల్లో తైవాన్ పింక్, తైవాన్‌రెడ్, వీఎన్ఆర్, అలహాబాదుసవేద్, లఖ్‌నవూ-49 రకాలను రైతులు పెంచుతున్నారు. చాగలమర్రి మండలంలో 140 ఎకరాల్లో సాగులో ఉంది. గతేడాది వైరస్ తీవ్రత కారణంగా దిగుబడులు తగ్గాయి. ప్రస్తుతం జామ తోటలు సిరులు కురిపిస్తున్నాయి. ఎకరాకు 13 టన్నుల మేర దిగుబడి వస్తోంది. ఈ లెక్కన 500 పెట్టెల వరకు వస్తుంది. పెట్టె రూ.600 చొప్పున రైతులు అమ్ముతున్నారు. ఖర్చులన్నీ పోనూ సుమారు రూ.2 లక్షల వరకు నికరంగా ఆదాయం లభిస్తుండటం విశేషం.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్సులు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి. ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET

Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner ఈనాడు.నెట్
TV Partner ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

మల్లన్నను దర్శించుకున్న చెంచు గిరిజనులు

చెంచు గిరిజనులను దర్శనానికి తీసుకువస్తున్న అధికారులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను బుధవారం చెంచు గిరిజనులు దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి సభ్యురాలు గుల్ల గంగమ్మ, ఐటీడీఏ అధికారుల ఆధ్వర్యంలో చెంచులు దర్శనానికి తరలివచ్చారు. ఆలయ అధికారులు చెంచులకు మల్లికార్జునస్వామి ఉచిత స్పర్శదర్శనం చేయించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ధర్మకర్తల మండలి నిర్ణయం మేరకు స్థానిక చెంచు గిరిజనులకు నెలకోసారి మల్లన్న ఉచిత స్పర్శదర్శనాన్ని దేవస్థానం అధికారులు కల్పిస్తున్నారు.

అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత, సమయపాలన తప్పనిసరి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతను కట్టుదిట్టంగా పాటిస్తూ నిర్ణీత సమయానికి భోజన సేవలు అందించాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని అన్న క్యాంటీన్‌ను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గది, భోజనశాల, ఆహార తయారీ విధానం, పరిశుభ్రత నిర్వహణ తీరును పరిశీలించారు. స్వయంగా క్యాంటీన్‌లో టోకెన్ తీసుకుని భోజనం చేశారు. లబ్ధిదారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

క్యాంటీన్‌లో తనిఖీ చేస్తున్న కలెక్టర్ రాజకుమారి

వసతిగృహాల్లో మెనూ పాటించాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ రాజకుమారి అన్నారు. నంద్యాల ఎన్జీవోస్ కాలనీలోని ప్రభుత్వ మైనార్టీ బాలుర వసతి గృహాన్ని బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహ విద్యార్థులతో మాట్లాడారు. వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను వార్డెన్లు, సిబ్బంది తమ బిడ్డల్లా చూసుకోవాలని సూచించారు. టాయిలెట్లు, మరుగుదొడ్లు, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వార్డెన్ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

నంద్యాల విద్య, న్యూస్‌టుడే: 12వ పీఆర్సీని వెంటనే ఏర్పాటు చేసి 30శాతం మధ్యంతర భృతిని తక్షణమే మంజూరు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, అజాంబేగ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు వేల కోట్లు పేరుకుపోయాయని, తక్షణం వాటి చెల్లింపులకు రోడ్‌మ్యాప్ ప్రకటించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్, జీపీఎస్ విధానాన్ని రద్దు చేసి మెరుగైన పెన్షన్ విధానం తీసుకురావాలన్నారు. లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేస్తామని, కరపత్రాలు ఆవిష్కరించారు. మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, రాష్ట్ర మాజీ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ జిల్లా అధ్యక్షులు మౌలాలి పాల్గొన్నారు.

భాజపాతోనే సుస్థిర పాలన సాధ్యం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: దేశంలో సుస్థిర పాలన భాజపాతోనే సాధ్యమని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.దయాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆవుల భాస్కర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ గత 11 ఏళ్లుగా దేశంలో మోదీ నేతృత్వంలో అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దేశానికి గుర్తింపు దక్కిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు రెండూ శరవేగంగా దూసుకెళ్తున్నాయన్నారు. పార్టీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, జిల్లా కార్యదర్శి మనుప్రియారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

మహదేవపురం (శిరివెళ్ల), న్యూస్‌టుడే: కష్టపడి చదివితేనే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని డీఈవో జనార్దన్‌రెడ్డి తెలిపారు. మహదేవపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం డీఈవో ఆకస్మిక తనిఖీ చేసి పదో తరగతి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలన్నారు. ఉత్తమ ఫలితాల సాధన ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీఈవో శంకర్ ప్రసాదు, ఎంఈవో నాగార్జునరెడ్డి, హెచ్ఎం రమణమ్మ ఉన్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

నేరాల కట్టడికి ప్రత్యేక నిఘా

డోన్, బేతంచెర్ల, న్యూస్‌టుడే: నేరాల కట్టడికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ సునీల్‌షొరాణ్ తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంతోపాటు బేతంచెర్ల పోలీసు స్టేషన్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం పలు కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. డోన్‌లో నేరాల నియంత్రణకు స్థానిక డీఎస్పీ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. అనంతరం ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన పలు క్రీడాకోర్టులు, అక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు.

క్రీడా కోర్టులను పరిశీలిస్తున్న ఎస్పీ సునీల్‌షొరాణ్

పట్టణంలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లా కేంద్రంలో ఎస్పీ సునీల్ షొరాణ్ మంగళవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌తోపాటు కమాండ్ కంట్రోల్ సిస్టం(సీసీఎస్) స్టేషన్‌ను పరిశీలించారు. 112కు ఎన్ని కాల్స్ వచ్చాయని, ఎన్నింటికి స్పందించారని తెలుసుకున్నారు. దస్త్రాలను తనిఖీ చేశారు. స్టేషన్‌లో సుమారు గంట సేపు ఉండి సిబ్బందికి సూచనలిచ్చారు.

సచివాలయ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: బిల్లలాపురం గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ మధుశేఖర్ బుధవారం కార్యాలయంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సీఐ ఈశ్వరయ్య తెలిపారు. మధ్యాహ్నం పైఅంతస్తులోకి వెళ్లి గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తోటి ఉద్యోగులు పైకి వెళ్లి చూడగా రక్తపు మడుగులో ఉన్నాడు. వెంటనే నంద్యాల పట్టణంలోని సర్వజన వైద్యశాలకు తరలించారు. గ్రామీణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తెదేపా ఎంపీటీసీ సభ్యుడి కిడ్నాప్

నందికొట్కూరు, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నంద్యాల జిల్లాకు చెందిన తెదేపా ఎంపీటీసీ సభ్యుడు పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో మంగళవారం రాత్రి అపహరణకు గురయ్యారు. నరసరావుపేట ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. బాధితులు, పోలీసుల కథనం మేరకు.. నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలంలో మొత్తం 11 మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. ఇటీవల ఒక ఎంపీటీసీ సభ్యుడు మృతిచెందగా, మరొకరు రాజీనామా చేశారు. ఇటీవల ఇద్దరు వైకాపా నుంచి తెదేపాలోకి వచ్చారు. దీంతో తెదేపా బలం ఆరుకు చేరింది. వైకాపాకు ముగ్గురు ఎంపీటీసీలే మిగిలారు. దీంతో మండల అధ్యక్షురాలిగా ఎంపికైన సువర్ణమ్మను పదవి నుంచి దింపేందుకు కొందరు ఎంపీటీసీ సభ్యులు ఆత్మకూరు ఆర్డీఓకు అర్జీ అందజేశారు. స్పందించిన ఆర్డీఓ ఎంపీటీసీ సభ్యులకు నోటీసులు జారీ చేశారు. ఈనెల 31వ తేదీన అవిశ్వాస తీర్మానం నిర్వహించాలని ఎంపీడీవోను ఆదేశించారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఊరిలోనే ఉంటే వైకాపా నాయకుల నుంచి ఒత్తిడి ఉండొచ్చనే ఉద్దేశంతో తెదేపాలోకి మారిన ఇద్దరు ఎంపీటీసీలు పెద్దన్న, కృపాకర్ మంగళవారం నరసరావుపేటకు వచ్చి ఓ లాడ్జిలో దిగారు. రాత్రి వినుకొండ రోడ్డులోని ఓ హోటల్‌లో భోజనం చేసి వస్తుండగా నందికొట్కూరు మండలం బొల్లవరానికి చెందిన వైకాపా నాయకుడు సురేష్ యాదవ్, మరికొందరు కారులో వచ్చి కృపాకర్‌ను కిడ్నాప్ చేశారు. వైకాపా నుంచి తెదేపాలో చేరామనే అక్కసు, అవిశ్వాస తీర్మానంలో తెదేపా గెలుస్తుందనే కోపంతో తమ పార్టీ ఎంపీటీసీని వైకాపా నేతలు కిడ్నాప్ చేశారని పెద్దన్న ఆరోపించారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు.

శ్రమ ఫలించింది.. గెలుపు పిలిచింది

★ గ్రూప్-2లో యువత సత్తా

ఆటంకాలు అధిగమించారు.. లక్ష్యం వైపు అడుగులేశారు. నిత్య సాధనతో.. లక్ష్యం చేరుకున్నారు. తల్లిదండ్రుల కష్టానికి సర్కారు కొలువును కానుకగా ఇచ్చారు. వారంతా పేద, మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారే. కృషి, పట్టుదలతో కలలు సాకారం చేసుకున్నారు. గ్రూప్-2 ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. పలువురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు.

గ్రామంలో మొదటిసారిగా..

నా పేరు లావణ్య.. దేవనకొండ మండలం వరిముక్కల మా గ్రామం. అమ్మానాన్న భారతి, మురళీధర్ వ్యవసాయం చేస్తూ.. నన్ను చదివించారు. నేను ఒక్కగానొక్క కుమార్తెనని చదువులో ప్రోత్సహించారు. గ్రూప్-2లో ఉద్యోగం సాధించాలని నిరంతరం కష్టపడి చదివా. రెండేళ్ల పాటు హైదరాబాద్‌లో గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమయ్యా. ఉప తహసీల్దారు ఉద్యోగం రావడంతో గ్రామంలో పలువురు అభినందనలు తెలిపారు. - న్యూస్‌టుడే, దేవనకొండ

శిక్షణ లేకుండానే ఉద్యోగం

నా పేరు గిరిప్రసాద్, పాలకుర్తి స్వగ్రామం. అమ్మానాన్నలు పరిమళాదేవీ, పాండురంగయ్య. నాన్న కరిడికొండలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. యూపీఎస్సీ పరీక్షలకు మూడు నెలల పాటు దిల్లీలో శిక్షణ తీసుకున్నా. ప్రస్తుతం ఎలాంటి శిక్షణ లేకుండా హైదరాబాద్‌లో ఓ గది తీసుకొని పరీక్షలకు సన్నద్ధమయ్యా. గ్రూప్-2 ఫలితాల్లో 218 మార్కులతో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగం వచ్చింది. - న్యూస్‌టుడే, దేవనకొండ

విధులు నిర్వహిస్తూనే..

నా పేరు హరిబాబు. దేవనకొండ తహసీల్దారు కార్యాలయంలో ఏఎస్‌వోగా బాధ్యతలు నిర్వహిస్తున్నా. మాది చెరుకులపాడు గ్రామం. అమ్మానాన్న సుంకులమ్మ, హనుమంతు వ్యవసాయం చేస్తారు. 2019లో సచివాలయ ఉద్యోగం వచ్చింది. తర్వాత 2020లో ఏపీపీఎస్సీ పరీక్షలు రాయగా ఏఎస్‌వో ఉద్యోగం వచ్చింది. విధులు నిర్వహిస్తూ.. గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమయ్యా. 215 మార్కులతో అసిస్టెంట్ సెలక్షన్ ఆఫీసర్‌గా రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగానికి ఎంపికయ్యా. - న్యూస్‌టుడే, దేవనకొండ

పోలీసు.. ఎక్సైజ్ ఎస్సైగా..

నా పేరు తేజేశ్వర్‌రెడ్డి. ప్రస్తుతం హొళగుంద జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్నా. గ్రూప్-2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైగా అర్హత సాధించా. మా స్వగ్రామం ఓర్వకల్లు. అమ్మానాన్న కృష్ణవేణమ్మ, వెంకటరామిరెడ్డి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. 2012 సంవత్సరంలో స్పెషల్ పోలీసుగా ఉద్యోగం సాధించి కర్నూలులో విధులు నిర్వర్తించా. తర్వాత మిడుతూరు పోలీసు ఠాణాకు బదిలీ అయ్యా. ఉన్నత కొలువు సాధించాలని హైదరాబాద్‌కు వెళ్లి శిక్షణ తీసుకొని, ఎక్సైజ్ ఎస్సై కొలువు సాధించా. - న్యూస్‌టుడే, హొళగుంద, కర్నూలు గాయత్రి ఎస్టేట్

అన్న సహకారం... నాన్న కల

నా పేరు పరమేశ్వరి. ఉప తహసీల్దారుగా ఎంపికయ్యా. వలగొండ స్వగ్రామం. అమ్మానాన్న పార్వతి, తలారి పరశురాముడు. మేము ముగ్గురం కుమార్తెలున్నా.. చదువులో ప్రోత్సహించారు. హైదరాబాద్‌లో శిక్షణ తీసుకొన్నా. అన్న మిత్ర సహకారంతో కష్టపడి చదివా. నాన్న కల నెరవేరింది. - న్యూస్‌టుడే, ఆస్పరి

తల్లిదండ్రుల కష్టం ఫలించింది

నా పేరు బి. రవళి. మాది చిప్పగిరి మండలం బంటనహాల్ గ్రామం. ప్రస్తుతం చిప్పగిరి రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ సహాయకురాలిగా విధులు నిర్వహిస్తున్నా. అమ్మానాన్న ఈశ్వరమ్మ, మారయ్య కష్టపడి ముగ్గురు కుమారులతో సమానంగా నన్నూ చదివించారు. అమ్మ నాన్న, అన్నయ్యల ప్రోత్సాహంతో గ్రూపు-2 రాసి ఉప తహసీల్దారుగా ఉద్యోగం పొందడం సంతోషంగా ఉంది. - న్యూస్‌టుడే, చిప్పగిరి

అండగా నిలిచిన కుటుంబం

నా పేరు నరేంద్ర. ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యా. ప్రస్తుతం చిప్పగిరి మండలం ఏరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నా. 2020లో గ్రూపు-2 పరీక్ష రాసినా.. సరైన ఫలితం రాలేదు. తర్వాత పట్టుదలతో చదివా. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో రెండో ప్రయత్నంలో ఉన్నత స్థాయి ఉద్యోగం పొందడం సంతోషంగా ఉంది. - న్యూస్‌టుడే, చిప్పగిరి

రైతు బిడ్డ ప్రతిభ

నా పేరు శివకుమార్. నా స్వస్థలం సి.బెళగల్ మండలంలోని పోలకల్లు. తల్లిదండ్రులు చిన్న సోమన్న, లక్ష్మీదేవి. వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇడుపులపాయలో ఐఐఐటీ చదివా. 2015లోనే పోలకల్లు బ్రాంచ్ పోస్టు మాస్టర్‌గా ఉద్యోగం సాధించాను. రెండేళ్లకు మల్టీటాస్కింగ్ స్టాఫ్‌గా పదోన్నతిపై ఆదోని పోస్టాఫీసులో విధులు నిర్వహిస్తున్నా. ప్రస్తుతం గ్రూప్-2లో కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించా. - న్యూస్‌టుడే, పోలకల్లు (గూడూరు)

ఆత్మస్థైర్యం కోల్పోకుండా..

నా పేరు సుధాకర్. నా స్వస్థలం సి.బెళగల్ మండలంలోని పోలకల్లు. తల్లిదండ్రులు చిన్నరాముడు యాదవ్, మద్దమ్మ. ఇంజినీరింగ్ చదివాను. 2019లో సచివాలయం పీఎస్‌గా ఉద్యోగం సాధించాను. ముదుమాల, కొతాళంలో విధులు నిర్వహిస్తూ గ్రూప్స్‌కు సిద్ధమయ్యాను. గ్రూప్-2 పరీక్షలు రాసి సీసీఎల్ఏలో జూనియర్ అసిస్టెంటుగా ఉద్యోగం సాధించాను. మేనమామ సుంకన్న ఆర్థిక సహాయం చేయగా.. తమ్ముడు సురేష్ చదువు మానుకుని వ్యవసాయం చేస్తూ నన్ను ప్రోత్సహించారు. - న్యూస్‌టుడే, సి.బెళగల్ గ్రామీణం

అమ్మ ప్రోత్సాహంతో..

నా పేరు ధనుంజయ. నా స్వస్థలం పెద్దకడబూరు. తల్లిదండ్రులు రంగన్న, రాధమ్మ. సెంటు భూమి లేదు. నాన్న ఆటో నడుపుతుండగా.. అమ్మ తహసీల్దారు కార్యాలయం వద్ద టీకొట్టు నిర్వహిస్తూ.. నన్ను బీటెక్ వరకు చదివించారు. సివిల్స్‌పై దృష్టి సారించి హైదరాబాద్‌లో శిక్షణ తీసుకున్నా. గ్రూప్-1లో ఇంటర్వ్యూ వరకు వెళ్లాను. గ్రూప్-2లో మొదటి ప్రయత్నంలోనే ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికయ్యా. నిత్యం 10 గంటలు కష్టపడ్డాను.- న్యూస్‌టుడే, పెద్దకడబూరు

పట్టు వదలకుండా..

నా పేరు ఆంజనేయులు.. మాది కోసిగి గ్రామం. తల్లిదండ్రులు మారయ్య, కోసిగమ్మ. నాతో పాటు మొత్తం పది మంది సోదరులు, సోదరీమణులు. తల్లిదండ్రులు కష్టపడి చదివించారు. గతంలో పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం సాధించాను. 2016 నుంచి 2019 వరకు గ్రూప్-1 కోసం హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకొని మెయిన్స్ ఫలితాల్లో విఫలమయ్యాను. పట్టువదలకుండా చదివి గ్రూప్-2లో డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం సాధించా. - న్యూస్‌టుడే, కోసిగి

బృంద చర్చలు దోహదపడ్డాయి

నా పేరు ప్రతాప్.. నందికొట్కూరు పట్టణం. బీటెక్ పూర్తి చేసి హైదరాబాద్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో సివిల్స్ కోచింగ్ తీసుకున్నా. రోజుకు 12 గంటలు చదివాను. మిత్రులతో బృంద చర్చలు చేయడం కలిసొచ్చింది. గ్రూప్-2 పరీక్షల్లో ఎంపికయ్యాను. జూనియర్ అసిస్టెంట్ ఇన్ డైరెక్టర్ ఆఫ్ సైనిక్ వెల్ఫేర్‌లో పోస్టింగ్ వచ్చింది. సివిల్స్ సాధించడమే నా లక్ష్యం. - న్యూస్‌టుడే, నందికొట్కూరు

రోజూ 10 గంటలు చదివా

నా పేరు యమునకుమారి. నాది డోన్ పట్టణంలోని నెహ్రూనగర్. 2018 నుంచి సివిల్ సర్వీసెస్‌కు సాధన చేస్తున్నా. ఇంటర్వ్యూకు ఎంపికైనా 15 మార్కులతో ర్యాంకు చేజారింది. 2022లో గ్రూప్-1 పరీక్ష రాసి.. ఇంటర్వ్యూకు వెళ్లినా అక్కడా ర్యాంకు నిరాశే ఎదురైంది. 2023లో గ్రూప్-2 నోటిఫికేషన్ రావడంతో సాధన చేశా. రోజూ 8 నుంచి 10 గంటల పాటు చదివా. దినపత్రికలను చదువుతూ సొంతంగా నోట్స్ రాసుకున్నా. గ్రూపు-2 ఫలితాల్లో డైరెక్టరేట్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చింది. సివిల్స్‌కు సన్నద్ధమవుతున్నా. - న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

EENADU Classifieds

BUSINESS SERVICES
Required Civil Site Supervisors/ Engg/ Diploma with or without Experience. Location Karnataka. Contact: 93470 83151.

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నది మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. Weekly 5000 to 10,000 సంపాదించుకునే అవకాశం. ✆ 99897 99736.

FINANCIAL SERVICES
సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 90501 30793.

SECURITY GUARDS
కర్నూలు, ఉలిందకొండలోని ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను.12 గం|| డ్యూటీ, 15 వేల జీతం+ESI +PF. అర్హత: 10th (P/F) రూమ్‌వసతి కలదు. ✆ 79937 56772.

REAL ESTATE
మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలి పసుపుల గ్రామ పరిధిలో నూతన వెంచర్ నందు ప్లాట్లు & ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును. శ్రీరామ్: 99853 43829.

JOBS
పారుల్ యూనివర్సిటీ బ్రాండ్ ప్రమోషన్ కొరకు లేడీ టెలికాలర్స్ కావలెను. వయస్సు: 18-28 సం|| బీటెక్, డిగ్రీ గ్రాడ్యుయేట్స్. నవీన్ చంద్, కొత్త అయ్యప్ప స్వామి గుడి, కె.సి. కెనాల్, కర్నూలు. 63000 97961.

THE ee WAY CLASSIFIEDS అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

ఖైదీలతో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి

ఉపకారాగారంలో ఆకస్మిక తనిఖీ

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు ఉప కారాగారాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి.లీలావెంకట శేషాద్రి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయనతోపాటు నందికొట్కూరు సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీలు శోభారాణి, దివ్యలతో వెళ్లి ఖైదీలతో సమావేశమయ్యారు. వారికి న్యాయ విజ్ఞాన సేవా సదస్సు ద్వారా అందుతున్న సేవల గురించి వివరించి, పరిసరాలను పరిశీలించారు. కారాగారం ఇన్‌ఛార్జి చంద్రశేఖర్, ఉచిత న్యాయవాది మద్దయ్య పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు : ఎస్పీ

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: కర్నూలు జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ సునీల్ షొరాణ్ పేర్కొన్నారు. పాణ్యం సర్కిల్ కార్యాలయానికి బుధవారం ఎస్పీ చేరుకుని ప్రమాదాలపై ఆరా తీశారు. ప్రమాద ప్రాంతాలను గుర్తించి నివారణకు హెచ్చరికల బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవల జరిగిన దొంగతనాలపై ఆరా తీశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) నందికొట్కూరు : 94403 61729 ఆత్మకూరు : 90149 09024 నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం: ?: పట్టణంలోని నీలివీధి, గణపతినగర్‌లో కాల్వలు శుభ్రం చేయడం లేదు. దోమల బెడద అధికంగా ఉంది. - **సుధా, రాజు** ?:పట్టణంలోని రైతునగర్‌కాలనీలో కుక్కల బెడద అధికమైంది. - **హరి**
✔: కాల్వలు శుభ్రం చేయించి, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయిస్తాం. కుక్కలను పట్టించి సమస్యను పరిష్కరిస్తాం.
- **లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

సౌర పరిశ్రమ భూములను పరిశీలించిన జేసీ

భూముల వివరాలు తెలుసుకుంటున్న జేసీ కార్తీక్

గడివేముల, న్యూస్‌టుడే : సౌర పరిశ్రమకు సేకరిస్తున్న భూములను జేసీ కార్తీక్ బుధవారం పరిశీలించారు. మండలంలోని గడిగరేవుల, చెన్నకపల్లె గ్రామాల పరిధిలో గ్రీన్‌కో సంస్థ సుమారు 220 ఎకరాల భూములు సేకరిస్తున్నారు. దీంతో సేకరిస్తున్న భూములను పరిశీలించి ఆరా తీశారు. పాసుపుస్తకాలు ఉన్న రైతులు ఆన్‌లైన్‌లో ఉన్నారా లేదా అని ఆరా తీశారు. భూముల ప్రస్తుత స్థితిపై విచారణ చేశారు. ఆర్డీవో విశ్వనాథ్, తహసీల్దారు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అంధులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : నంద్యాలలో అంధులకు 40 ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. పీజీఆర్‌ఎస్ హాల్‌లో లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు ఫాతిమా ముఖ్యఅతిథిగా పాల్గొని ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారిణి చింతామణి, జాతీయ అంధుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, మహేశ్వరరెడ్డి, అనిల్‌కుమార్, రాఘవయ్య, విశ్వనాథ్‌రెడ్డి, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో అంధులకు సేవలు అందించిన వలి బాషా, అఖిలను సన్మానించారు.

ప్రయాణ ప్రాంగణం.. సమస్యలమయం

★ నంద్యాలలో ప్రయాణికుల పాట్లు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నా.. మాటలకే పరిమితమవుతున్నాయి. నంద్యాల ఆర్టీసీ బస్టాండులో దుకాణాలు, బస్సులతో రూ.లక్షల ఆదాయం వస్తోంది. అధికారులు మౌలిక వసతులు కల్పించకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

● బస్టాండులో తగినన్ని కుర్చీలు లేవు. ఫ్యాన్లు తిరగడం లేదు. మూత్రశాలలు దుర్వాసన వెదజల్లుతున్నాయి. బస్టాండులో ఉన్న టాయిలెట్లలో స్లాబు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలుతుందోనని ప్రయాణికులు భయపడుతున్నారు. అవుట్‌పోస్టులో పోలీసులు ఉండటం లేదు. దొంగతనాలు అధికంగా జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బస్టాండులో తిరగని ఫ్యాన్లు

రోజూ 15 వేల మంది రాకపోకలు

నంద్యాల బస్టాండులో రోజూ 15 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. 800 బస్సులు వచ్చి వెళ్తుంటాయి. ఇవి 40 రూట్లలో 42 వేల కి.మీ. ప్రయాణించి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తుంటాయి. దీంతో రోజుకు రూ.16 లక్షల వరకు ఆదాయం సమకూరుతోంది. బస్టాండుకు సంబంధించి 90 దుకాణాలున్నాయి. వీటి ద్వారా నెలకు సుమారు రూ.13 లక్షల ఆదాయం వస్తుంది.

మౌలిక వసతుల్లేక..

● స్త్రీ శక్తి పథకం అమలైనప్పటి నుంచి మహిళల రద్దీ అధికంగా ఉంది. ● బస్టాండులో ఫ్యాన్లు తిరగక ఉక్కపోతలో ఎదురుచూడాల్సి వస్తోంది. ● కొత్త, పాత బస్టాండులో రెండు అవుట్ పోస్టులున్నాయి. వీటిలో సిబ్బంది లేక ఖాళీగా ఉంటున్నాయి. ● పోలీసుల గస్తీ లేకపోవడంతో ఇటీవల దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయి. ● దివ్యాంగుల కోసం ర్యాంపు సౌకర్యం ఏర్పాటు చేయాలి. ● మూత్రశాలలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. ● నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు పూర్తి కాకపోవడంతో మురుగు రహదారులపై పారుతోంది. ● దుకాణాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలున్నాయి.

పెచ్చులూడుతున్న స్లాబు

బస్టాండులో టాయిలెట్ల పైకప్పు శ్లాబు శిథిలావస్థకు చేరింది. పెచ్చులూడి ఇనుప కడ్డీలు కనిపిస్తున్నా.. అధికారులు మూసివేయలేదు. మూత్రానికి ఉచితం, మరుగుదొడ్డికి వెళ్తే రూ.3 అని రాసి ఉన్నా.. రూ.10 వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బస్టాండులో ఉచిత మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసినా నీటి సౌకర్యం లేక మూడేళ్లుగా నిరుపయోగంగా మారింది.

అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు : మాధవీలత, ఆర్టీసీ డీఎం

బస్టాండులోని దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయించినా.. టాయిలెట్లలో నిర్ణీత రుసుం కంటే ఎక్కువ తీసుకున్నా చర్యలు తీసుకుంటాం. ప్రయాణికులు ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేయాలి. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యమొద్దు

తహసీల్దారుతో ఆరా తీస్తున్న ఆర్డీవో నాగజ్యోతి

నందికొట్కూరు గ్రామీణం: భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయరాదని ఆర్డీవో నాగజ్యోతి రెవెన్యూ సిబ్బందికి సూచించారు. పాములపాడు తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం తనిఖీ చేశారు. పీజీఆర్‌ఎస్‌లో వచ్చిన అర్జీలపై ఆరా తీశారు.

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

సున్నిపెంట సర్కిల్: సున్నిపెంటలోని రెడ్ల కల్యాణ మండపంలో మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు మండలాధ్యక్షుడు వై.రాజు బుధవారం తెలిపారు. మండలాధ్యక్షుడిగా వై.రాజు, ఎంఎస్‌పీ మండలాధ్యక్షుడిగా జెడ్డా పాపయ్య, గౌరవ సలహాదారుడిగా దానియేలు, విజయ్‌లతో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో నెలకొన్న పలు సమస్యలపై ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డికి మండల జనసేన నాయకులు వినతి పత్రం అందజేశారు. నాయకులు కాకర్ల శివ, కొండమల చక్రపాణి, ప్రసాద్, మురళీ, వడ్డె శ్రీనివాసులు, మహేంద్ర, చందు, రమేష్, మోహన్‌లు ఈవోను బుధవారం కలిసి సమస్యలను వివరించారు. వాటిని పరిష్కరించాలని కోరారు.

రోడ్డుపై పశువులు.. వాహనదారులకు ఇబ్బందులు

నంద్యాల పట్టణంలో రహదారులపై పశువుల సంచారంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పట్టణంలోని పెద్ద చర్చి, నూనెపల్లె, టెక్కె, గాంధీచౌక్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై గుంపులుగా సంచరిస్తున్నాయి. రాత్రి సమయాల్లో వీటిని గమనించకుండా ప్రయాణిస్తూ పలువురు ప్రమాదాలకు గురయ్యారు. పశువులు సంచరించకుండా వాటి యజమానులకు నోటీసులిచ్చి, చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

దుమ్ము లేస్తూ.. కళ్లలో పడుతూ

నూనెపల్లె నుంచి బొమ్మలసత్రానికి వెళ్లే దారిలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయి. నిత్యం వందల వాహనాలతో రద్దీగా ఉండడంతో దుమ్ము లేచి, వాహనదారుల కళ్లలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి నూనెపల్లె సెంటర్ వద్ద ఉదయం, సాయంత్రం నీరు చల్లి దుమ్ము లేవకుండా తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

అదుపు తప్పితే ప్రమాదమే

నంద్యాల పట్టణంలోని నూనెపల్లె రోడ్డు వెడల్పులో భాగంగా కొత్తగా మురుగు కాల్వ పనులు జరుగుతున్నాయి. తవ్విన చోట ఎలాంటి జాగ్రత్తలు, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. నూనెపల్లె సెంటర్ వద్ద బస్సు దిగిన వారంతా.. పట్టణంలోకి రావడానికి ఇక్కడ చిన్న సిమెంటు దిమ్మెపై నుంచి ఇలా నడుస్తూ వెళ్తున్నారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

జ్వాలా వీరభద్రస్వామికి పూజలు

హారతి ఇస్తున్న అర్చకులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన జ్వాలా వీరభద్ర స్వామికి బుధవారం విశేష పూజలు చేశారు. జ్వాలా వీరభద్ర స్వామికి అర్చకులు పంచామృతాభిషేకం, పుష్పార్చనలు చేసి మంగళహారతులు ఇచ్చారు. సాక్షిగణపతిస్వామికి సైతం విశేష పూజలు చేశారు. లోకకల్యాణార్థం దేవస్థానం ఈ పూజలు జరిపిస్తోంది.

భీష్మఏకాదశి వేడుకలు విజయవంతం చేయాలి

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కొలను భారతిలో జరిగే భీష్మఏకాదశి వేడుకలు విజయవంతం చేయాలని కాకనూరు శారద పీఠం పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి స్వామి అన్నారు. వారు బుధవారం కొలను భారతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఏర్పాట్లపై ఆలయ సిబ్బందితో చర్చించారు. ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 1 వరకు ప్రత్యేక హోమాలు, పూజ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పూజలు చేస్తున్న పీఠాధిపతి శివయోగేంద్రసరస్వతి స్వామి

సంక్షిప్త సమాచారం

నంద్యాల రైతునగరం: నంద్యాలలో ఏప్రిల్ 17 నుంచి 19 వరకు నిర్వహించే సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు, కార్యదర్శి ధనలక్ష్మి పిలుపునిచ్చారు. సీపీఎం కార్యాలయంలో సీపీఎం నాయకులు బుధవారం నిర్వహించిన వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 12న సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు.

సున్నిపెంట సర్కిల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగంలో ఆధ్వర్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ దిల్లీ వారి ఆర్థిక సహకారంతో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా.పి.హుసేన్ బాషా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 29, 30వ తేదీల్లో డిజిటల్ యుగంలో ఉపాధి ప్రోత్సాహానికి సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల పాత్రపై సదస్సు ఉంటుందన్నారు.

పాణ్యం గ్రామీణం: సినీ నిర్మాత బండ్ల గణేష్ తిరుపతికి చేపట్టిన పాదయాత్ర బుధవారం పాణ్యం మండలానికి చేరింది. తెదేపా, జనసేన నాయకులు స్వాగతం పలికారు.

మిడుతూరు: రోళ్లపాడు సమీపాన వెలసిన శ్రీబరక సంజీవరాయ స్వామి వార్షికోత్సవాలు బుధవారం జరిగాయి. సీతారాముల ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహించారు.

మహానంది: చక్కటి అలవాట్లతోనే మంచి ఆరోగ్య పరిరక్షణ సాధ్యపడుతుందని వైద్యులు భగవాన్‌దాస్, కేఎస్‌పీ శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. మహానందిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు.

పగిడ్యాల: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని ఎస్సై నరేంద్ర తెలిపారు. ముచ్చుమర్రిలోని పల్లె రహదారిలో బుధవారం ద్విచక్ర వాహనాల తనిఖీ చేపట్టారు.

నంద్యాల పట్టణం: నంద్యాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక సాంస్కృతిక ప్రదర్శన పిల్లల మనసులపై పక్షపాత దృక్పథాలు నాటేలా ఉందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక పేర్కొంది. ఈ మేరకు బుధవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసింది.

నంద్యాల విద్య: విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో కామర్స్ విద్యార్థులకు 'పైథాన్‌ప్రోగ్రాం'పై బుధవారం శిక్షణ తరగతులను ప్రారంభించారు.

నంద్యాల పురపాలకం: పట్టణంలో తిరుగుతున్న వీధికుక్కలకు రేబిస్ టీకాలు వేస్తున్నట్లు పురపాలక కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ప్రతి బుధ, గురు, శుక్రవారాల్లో ఏ ప్రాంతంలో ఉండే కుక్కలకు ఆ ప్రాంతంలో టీకాలు వేసి అక్కడే వదిలేస్తామన్నారు.

నంద్యాల గాంధీచౌక్: ప్రథమ నందీశ్వరస్వామి ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ ప్రాంగణం కోసం రూ.15లక్షల అంచనా వ్యయంతో షెడ్డు నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్ చలం బాబు తెలిపారు.

చెంచుకాలనీలో సీఎండీ శివశంకర్

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలోని చెంచు కాలనీలో ఏపీ ఎస్పీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ బుధవారం పర్యటించారు. చెంచు గిరిజనులు కొన్ని గృహాలకు విద్యుత్ సర్వీసులను మంజూరు చేయాలని ఆయన దృష్టికి తీసుకురాగా.. చర్యలు తీసుకుంటామన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వి.శివప్రసాద్, నంద్యాల ఎస్‌ఈ సుధాకర్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

గిరిజనులతో మాట్లాడుతున్న శివశంకర్

దేవస్థానానికి రూ.1.5 లక్షల విరాళం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో దేవస్థానానికి దాత రూ.1.50 లక్షలు విరాళం అందజేసినట్లు ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. గడివేముల మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన కే.సత్యనారాయణశెట్టి రూ.1.లక్ష నిత్యాన్నదాన పథకానికి, రూ. 50 వేలు గోసంరక్షణకు అందజేశారు. అనంతరం గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు పూజలు చేశారు. ఈవో దాతలకు గుర్తింపు పత్రాలు, ప్రసాదాలు అందజేసి అభినందించారు.

ఘనంగా స్వర్ణోత్సవ సమ్మేళనం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు స్వర్ణోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఉదయం ప్రార్థనలో పాల్గొని, పాఠశాలలో పలు ప్రాంతాలను తిరిగి తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ప్రస్తుతం విద్యార్థులకు వక్తృ పోటీలు, వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. 1976 సంవత్సరం పదో తరగతి విద్యార్థుల తరపున స్వర్ణోత్సవ జ్ఞాపికను ప్రధానోపాధ్యాయురాలు ఎలిజబెత్ రాణికి అందజేశారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మల అన్నారు. నంద్యాల జిల్లా ఐసీడీఎస్ పీడీ లీలావతి దేవిని బుధవారం కలిసి సీఐటీయూ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సమ్మె నోటీసులు అందజేశారు. వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలన్నారు. ఐసీడీఎస్ సూపరిటెండెంట్ శమంతకమణి, ఏసురత్నం, నాగరాణి, రవణమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఐసీడీఎస్ పీడీ లీలావతి దేవికి సమ్మె నోటీసు ఇస్తున్న యూనియన్ నాయకులు

ఆదర్శ పాఠశాలల్లో ఉత్తీర్ణత పెంచాలి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ఆదర్శ పాఠశాలల్లో పది, ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని ఆదర్శ పాఠశాలల జాయింట్ డైరెక్టర్ తహెరా సుల్తానా ప్రిన్సిపల్‌కు సూచించారు. నంద్యాల డీఈవో కార్యాలయంలో బుధవారం నంద్యాల, కర్నూలు, కడప ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. డీఈవో జనార్దన్‌రెడ్డి, డిప్యూటీ డీఈవోలు శంకరప్రసాద్, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహెరా సుల్తానా

ఉత్తమ గ్రామ పంచాయతీకి అవార్డు

గడివేముల, న్యూస్‌టుడే : జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైన కొరటమద్ది సర్పంచి నాగేశ్వరరెడ్డి దిల్లీలో అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బాఘేల్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఆయను బుధవారం గ్రామానికి రావడంతో గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు: పీడీ

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సభ విచారణ చేపట్టారు. పాణ్యం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో బుధవారం డ్వామా పీడీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి చేపట్టిన 1374 పనుల్లో ఉపాధి పనులు రూ.7.24 కోట్లు, పంచాయతీరాజ్ కింద రూ.2.33 కోట్లు మొత్తం రూ. 9.57 కోట్లు ఖర్చు చేశారన్నారు. దీనికి సంబంధించి అన్ని గ్రామాల్లో విచారణ చేపట్టి.. రికవరీకి రూ.79,878, పెనాల్టీలు రూ.31,500 కలిపి రూ.1,22,376 అవకతకలు జరిపినట్లు వివరించారు. ఎంపీపీ ఉసేన్‌బీ, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏపీడీ సాంబశివరావు, విజిలెన్స్ అధికారులు పరమేశ్వరుడు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ఆక్రమణలు తొలగిస్తాం

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగిస్తామని, మురుగు సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నామని పురపాలక కమిషనర్ బండి శేషన్న స్పష్టం చేశారు. పట్టణంలోని ఆర్ఎస్‌రోడ్డు, బాలాజీ కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఆక్రమణల తొలగింపును దగ్గరుండి పరిశీలించారు. సీల్టును(కాల్వలో పేరుకుపోయిన వ్యర్థాలను) పూర్తిస్థాయిలో తొలగించాలని ఆదేశించారు. ఎంఈ గురప్ప యాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, ఆర్ఐ విక్రమ్, సచివాలయ సిబ్బంది ఈశ్వరయ్య ఉన్నారు.

బాలాజీ కాంప్లెక్స్‌లో కాల్వలను పరిశీలిస్తున్న కమిషనర్ శేషన్న

నీటి విడుదలతో పంట దిగుబడి

గడివేముల, న్యూస్‌టుడే : కేసీ కాల్వకు నీటిని విడుదల చేయడంతో పంట చేతికి వచ్చే పరిస్థితి వచ్చిందని సాగునీటి సంఘం అధ్యక్షులు పంటా రామచంద్రారెడ్డి, ఈశ్వరరెడ్డి అన్నారు. బూజునూరు గ్రామంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గిత్తా జయసూర్య నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో చర్చించి నీటిని విడుదల చేయించారని తెలిపారు. తెదేపా మండల కన్వీనర్ పంటా దిలీప్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జాతీయ విద్యావిధానాన్ని నిలిపేయాలి

గడివేముల, న్యూస్‌టుడే : జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్రంలో నిలిపివేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు కోరారు. గడివేములలో బుధవారం నిర్వహించిన ఏపీటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు మార్చాలని, పాఠశాల విద్యను విధ్వంసం చేసే జీవో 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1న విజయవాడ ధర్నాచౌక్‌లో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఏపీటీఎఫ్ నాయకులు గోపాల్‌రావు, మానపాటి రవి, మహబూబ్‌బాషా, ప్రతాపరెడ్డి, లింగాల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

మహానందీశునికి వేలాల ఆదాయం రూ.3.23కోట్లు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది దేవస్థానానికి పలు అంశాలకు వేలాలు నిర్వహించగా ఏడాది కాలపరిమితి నిబంధనలతో రూ. 3,23,65,406 ఆదాయం వచ్చినట్లుగా ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రత్యేకాధికారి జనార్దనశెట్టి పర్యవేక్షణలో బుధవారం 11 అంశాలకు సీల్డు టెండర్లు, బహిరంగ వేలాలు చేపట్టారు. సామూహిక వ్యాపార దుకాణంలోని 16వ నంబరు దుకాణానికి, అభిషేక పూజా సామగ్రి, కొబ్బరికాయలు విక్రయించుకునే హక్కుకు జరగాల్సిన వేలాలను వాయిదా వేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఏఈవో ఎర్రమల మధు, ఎస్సై ఎన్.రామమోహన్‌రెడ్డి, పర్యవేక్షకులు శశిధరరెడ్డి, నీలకంఠరాజు, నాగమల్లయ్య పాల్గొన్నారు.

పన్ను వసూళ్లకు ప్రత్యేక బృందాలు

★ ఆత్మకూరులో రూ.7.41 కోట్ల బకాయిలు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సంఘంలో ఆస్తి పన్ను బకాయిలు పేరుకుపోయాయి. అర్ధ వార్షిక పన్నుల గడువు ముగియడంతో పురపాలక అధికారులు, రెవెన్యూ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పన్ను వసూళ్లు చేస్తున్నారు. ప్రత్యేక బృందాలుగా విడిపోయి ఇంటింటి, దుకాణాల వద్దకు వెళ్లి పన్నులు చెల్లించాల్సిందేనని పట్టుబడుతున్నారు. మొండి బకాయిదారులకు రెడ్ నోటీసు అందజేసి గడువు ముగిసిన తర్వాత కోర్టు లోక్ అదాలత్‌లో ప్రవేశపెట్టనున్నారు. బకాయిలు పేరుకుపోవడంతో నిధుల సమస్య తలెత్తి అభివృద్ధి పనులపై ప్రభావం చూపుతుంది.

బకాయిదారుల ఇంటికి వెళ్లి..

ఆస్తి పన్ను వసూలు కోసం పురపాలక అధికారులు, ఉద్యోగులు, సచివాలయం ఉద్యోగులను బృందాలుగా విభజించారు. ఇంటి, కుళాయి, వాణిజ్య పన్నులు బకాయిదారుల వద్దకు వెళ్లి బకాయి ఎంత ఉంది, వడ్డీ మొత్తం, చెల్లించాల్సిన గడువును వివరిస్తున్నారు. రోజూ ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం వరకు క్షేత్రస్థాయిలోనే పర్యటిస్తూ వసూలు చేస్తున్నారు. అధికంగా పేరుకుపోయిన పన్నులు ఎందుకు చెల్లించడం లేదంటూ నమోదు చేసుకుంటున్నారు. రూ.లక్షల్లో పేరుకుపోయిన బకాయిదారుల వద్దకు స్వయంగా కమిషనరు వెళ్తున్నారు. మధ్యాహ్నం రెవెన్యూ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు ఫోన్ ద్వారా వివరించటం, మెసేజ్ పంపుతూ అవగాహన కల్పిస్తున్నారు. బకాయిదారులు అందుబాటులో లేకపోతే ఇంటి తలుపునకు నోటీసులు అతికిస్తున్నారు.

రెడ్ నోటీసు అందజేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

మున్సిపాలిటీలో పన్నుల వివరాలు	
మొత్తం ఆస్తి పన్నుల సంఖ్య	11,503
వార్షిక ఆస్తి పన్ను	రూ.2.25 కోట్లు
ఇప్పటి వరకు వసూళ్లు	1.82 కోట్లు
బకాయిలు	రూ.7.41 కోట్లు
వసూళ్ల శాతం	25 శాతం

రెండు శాతం వడ్డీ, నోటీసులు

ఏటా పన్ను బకాయిలు పేరుకుపోతుండటంతో రాష్ట్రస్థాయి పురపాలక అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొండి బకాయిదారులకు నోటీసులు జారీ చేయటం, రెండు శాతం వడ్డీ విధించటం, రెడ్ నోటీసు జారీ చేస్తున్నారు. అయిదేళ్లకుపైగా బకాయి పడ్డ పన్నుదారులకు రెడ్ నోటీసులు అందజేసి ఆస్తి జప్తు చేయనున్నారు. పట్టణంలో ఇప్పటివరకు దాదాపు వంద మందికి రెడ్ నోటీసులు జారీ చేశారు. నోటీసులు, రెడ్ నోటీసులకు స్పందించకపోతే కోర్టు లోక్ అదాలత్‌లో ప్రవేశపెట్టి వసూలు చేయనున్నారు.

కోర్టును ఆశ్రయించనున్నాం

- రమేష్‌బాబు, కమిషనరు.

పురపాలక సంఘంలో కొన్నేళ్లుగా పన్ను బకాయిలు పేరుకుపోయాయి. పన్ను వసూళ్లపై ప్రత్యేకంగా బృందాలు ఏర్పాటు చేసినా, నోటీసులు, రెడ్ నోటీసులు జారీ చేసినా స్పందించటం లేదు. పన్ను బకాయిల వివరాలతో కోర్టును ఆశ్రయించి ఆస్తులు జప్తు చేయడానికైనా వెనకాడం. వడ్డీతో బకాయిలు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలి.

ఆటో డ్రైవర్ నిజాయతీ

నంద్యాల నేరవిభాగం: ఆటోలో మరిచిపోయిన ల్యాప్‌టాప్‌ను ప్రయాణికుడికి అప్పగించి డ్రైవర్ నిజాయతీ చాటుకున్నాడు. ఒకటో పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. రాజమండ్రికి చెందిన చందు బుధవారం నంద్యాలకు వచ్చారు. భూమా వెంకటసుబ్బారెడ్డి ఆటో ఎక్కారు. గమ్యం చేరిన తర్వాత ఆటోలో ల్యాప్‌టాప్‌ను మరిచిపోయారు. తర్వాత ఆటో డ్రైవర్ గుర్తించి పోలీసులకు అప్పగించారు. అప్పటికే బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసుల సమక్షంలో అప్పగించారు. ఆటో డ్రైవర్‌ను పోలీసులు, బాధితులు అభినందించారు.

మామిడి రైతుపై కొడవలితో దాడి

పాణ్యం గ్రామీణం: తమ్మరాజుపల్లెలో మామిడి రైతుపై కొడవలితో దాడి చేసిన ఘటన పాణ్యంలో చోటుచేసుకుంది. ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి కథనం ప్రకారం.. పాణ్యంకు చెందిన షేక్ నజీర్‌అహ్మద్ తమ్మరాజుపల్లెలో 4 ఎకరాల మామిడితోటను కౌలుకు తీసుకున్నాడు. తోటలో పని కావాలంటూ బుధవారం నజీర్‌అహ్మద్ వద్దకు తోట లక్ష్మయ్య అనే వ్యక్తి భార్య, అత్తతో కలిసి వెళ్లాడు. పని గురించి ఫిబ్రవరిలో మాట్లాడుతామని చెప్పినా వినకుండా.. అడ్వాన్సు ఇవ్వాలని డిమాండ్ చేసి.. తన వద్ద ఉన్న కొడవలితో నజీర్‌అహ్మద్‌పై దాడి చేశాడు. నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వాహనం బోల్తా పడి శివభక్తులకు గాయాలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలోని క్షత్రియ రాజుల సత్రం వద్ద బుధవారం మినీ ట్రక్కు బోల్తా పడింది. మలుపు వద్ద డ్రైవర్ అతివేగం వల్ల వాహనం బోల్తా కొట్టినట్లు తెలుస్తోంది. వాహనంలో 20 మంది శివదీక్షా భక్తులు ప్రయాణిస్తుండగా.. నలుగురికి గాయాలయ్యాయి. వారికి శ్రీశైల దేవస్థానం వైద్యశాలలో ప్రథమ చికిత్స అందించారు. శాంతి కుమార్ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. ప్రమాదానికి గురైన భక్తులు తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకులం మండలం కందుకూరు గ్రామానికి చెందిన వారు.

11 మందిపై కేసులు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి ఆర్టీసీ బస్టాండు వద్ద సీఐ సుధాకర్‌రెడ్డి డ్రంకన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారికి మద్యం తాగి డ్రైవింగ్ చేయడంతో కలిగే నష్టాల గురించి వివరించారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: అందరూ సహకరిస్తేనే పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం అమలవుతుందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పాతబస్టాండులోని కూరగాయల మార్కెట్‌ను ఎమ్మెల్యే సందర్శించి వ్యాపారులు, వినియోగదారు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ప్లాస్టిక్ కన్పించకుండా నిషేధానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మార్కెట్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శులు కొట్రికె ఫణిరాజ్, వలసల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, మాజీ ఎంపీపీ శేషఫణిగౌడ్, పట్టణ అధ్యక్షుడు టీఈ రాఘవేంద్రగౌడ్ పాల్గొన్నారు.

వ్యాపారుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కోట్ల

అభివృద్ధి పనులు వేగవంతం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ప్రజల మధ్యనే ఉంటూ వారికి అన్నివిధాలుగా అండగా నిలుస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆరు మండలాల నుంచి వంద వినతులు ఆమె దృష్టికి ప్రజలు తీసుకుని వచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగవంతం చేశానన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానన్నారు. వెంటనే వీటిని అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. నిర్ణీత గడువులోగా అధికారులు వీటిని పరిష్కరించాలన్నారు. సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యం ఇస్తామన్నారు.

అర్జీదారుడి సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు అవకాశం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ ఆర్టీవో కార్యాలయానికి సంబంధించి ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర అన్ని సేవలకు ఆన్‌లైన్ ద్వారా గానీ, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మోటారు వాహనాల తనిఖీ అధికారి టి.క్రాంతికుమార్ వాహనదారులకు సూచించారు. స్థానిక ఎంవీఐ కార్యాలయంలో వాహనదారులకు ఆయన బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసిన అనంతరం ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా దరఖాస్తుతో నేరుగా డోన్ ఆర్టీవో కార్యాలయానికి రావాలని సూచించారు. ఎవరైనా మధ్యవర్తులు అదనపు డబ్బులు అడిగితే వెంటనే తమ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని సూచించారు.

క్రమశిక్షణతో చదువులో రాణించాలి

రామతీర్థం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో రాణించాలని జేకేఆర్ సంస్థ అధ్యక్షుడు బ్రహ్మానందచారి పేర్కొన్నారు. మండల పరిధిలోని రామతీర్థంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం చదువుపై అవగాహన సదస్సు నిర్వహించి 'విజయానికి వంద సూత్రాలు' అనే పుస్తకాల పంపిణీ చేశారు.

యంత్రముంది.. నిర్వహణ లోపించింది

డోన్, బనగానపల్లి నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థులు బోరు, తొట్టెలోని అపరిశుభ్రత నీటిని తాగుతున్నారు. మరి కొందరు ఇంటి నుంచి సీసాల్లో తెచ్చుకుంటున్నా అవి సరిపోకపోవడంతో పాఠశాల ఆవరణలోని నీటిని తాగకపోవడం తప్పడం లేదు. ఈ అపరిశుభ్రత నీటిని తాగితే రోగాల బారిన పడే అవకాశముందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ప్లాంట్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

విద్యార్థులకు తప్పని అవస్థలు

పరిశీలన

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ పట్టణంలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనబడి నాడు- నేడు కింద శుద్ధజల కేంద్రం మంజూరైంది. దానికి ఇంతవరకు పైప్‌లైన్ కల్పించలేదు. ఫలితంగా పిల్లలకు బోరు నీరే దిక్కైంది. కొంతమంది పిల్లలు ఇళ్ల వద్ద నుంచి బాటిళ్లలో నీరు తెచ్చుకుని దాహార్తి తీర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ 307 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. అలాగే పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెయ్యికి పైగా విద్యార్థులు ఉన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో 1,600లకు పైగా విద్యార్థినులు అభ్యసిస్తున్నారు. వారి సౌకర్యార్థం గత ప్రభుత్వ హయాంలో మన బడి నాడు- నేడు కింద శుద్ధినీటి ప్లాంట్లను ఏర్పాటు చేశారు. కానీ వాటి నుంచి చుక్క నీరు రాక ఆ యంత్రాలు పాఠశాలలో అలంకారప్రాయంగా మారాయి. పట్టణ శివారులోని డా. బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో బాలికల కోసం ఏర్పాటు చేసిన శుద్ధి నీటి ప్లాంటు మరమ్మతులకు గురైంది. ఇక్కడ 500లకు పైగా విద్యార్థినులు ఉన్నారు. నీటి యంత్రాన్ని మరమ్మతులు చేపట్టేవారే కరవయ్యారు.

నిరుపయోగంగా ప్లాంట్

పసుపల (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం పసుపల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 67 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులకు శుద్ధజలం అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం నాడు-నేడు కింద శుద్ధజల యంత్రాన్ని ఏర్పాటు చేసింది. కొంతకాలం తర్వాత మరమ్మతులకుగురై నిరుపయోగంగా ఉంది. దీంతో విద్యార్థులు సమీపంలోని గ్రామ శుద్ధజల కేంద్రం వద్ద నీరు తెచ్చుకుంటున్నారు. బిందెలతో పట్టుకుని విద్యార్థులకు తెస్తున్నారు. శుద్ధజల కేంద్రం మరమ్మతుల పనులు నిర్వహించాల్సిన అవసరం ఉంది. అలాగే ఎర్రగుడి గ్రామంలోనూ ఇటువంటి పరిస్థితులు న్నాయి. బనగానపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనూ నిరుపయోగంగా ప్లాంట్ దర్శనమిస్తుంది. ఇంటి నుంచే విద్యార్థులు నీటి సీసాలు తెచ్చుకుంటున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: ఇందిరానగర్‌లో ఆంజనేయస్వామి గుడి వద్ద పారిశుద్ధ్యం లోపించింది. - **మనోహర్, ఇందిరానగర్.** ✔: పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - **రంగన్న, ఇన్‌ఛార్జి శానిటరీ అధికారి**

?: శ్రీనివాసనగర్‌లో థియేటర్ సమీపంలో ప్రధాన రహదారికి మరమ్మతుల చేయాలి. - **రంగస్వామి, ఆటోనగర్.** ✔: మరమ్మతులు చేపట్టేందుకు కృషి చేస్తాం. - **సురేష్, మున్సిపల్ ఏఈ.**

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ?: అంకాలమ్మ గుడికి వెళ్లే దారిలో ఎడమ వైపు కాల్వ చెత్తాచెదారంతో నిండిపోయింది. - **చెన్నయ్య, స్థానికుడు.** ✔: పరిశీలించి పారిశుధ్య పనులు చేయిస్తాం. -**ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జీ ఈవో.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: గుంప్రమాన్‌దిన్నె గ్రామం బస్టాండు వద్ద ప్రధాన రహదారి పక్కన వ్యర్థాలను తొలగించాలి. -**రమేష్‌కుమార్.** ✔: అపరిశుభ్రతను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. -**రవిశంకర్, పంచాయతీ కార్యదర్శి.**

యాదవాడ(ఆళ్లగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే: ?: యాదవాడ గ్రామంలో ఎస్సీ కాలనీలో కాల్వలు పూడికకు గురయ్యాయి. - **ప్రసాద్, యాదవాడ.** ✔: కాల్వలు పూడిక తీయిస్తాం. - **నూర్జహాన్, ఎంపీడీవో.**

బనగానపల్లి, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని జమ్మిరెడ్డి కాలనీలో కాలువలో పూడిక పేరుకుపోయింది. - **రఘురామిరెడ్డి, కాలనీవాసి** ✔: సిబ్బందితో తగు చర్యలు తీసుకుంటాం. - **సతీష్‌కుమార్‌రెడ్డి, ఈవో**

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని యర్రగుంట్ల, శిరివెళ్ల గ్రామాల్లో రాత్రి సమయాల్లో దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 'ఈనాడు'లో 'మేమున్నాం- మీకు తోడుగా' లో వార్త ప్రచురితమైంది. డిప్యూటీ ఎంపీడీవోలు అశ్విన్ కుమార్, శ్రీనివాసశర్మలు స్పందించి బుధవారం పారిశుధ్య కార్మికుల ద్వారా మురుగు నీరు నిల్వలు ఉన్న ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా కీటకనాశని మందుల పిచికారీ, ఫాగింగ్ చర్యలు చేపట్టారు.

కల్వర్టు లేక అగచాట్లు

ఆళ్లగడ్డ పట్టణంలోని రామలక్ష్మికొట్టాలలో మొత్తం 8 వీధులు ఉన్నాయి. వాటిని అనుసంధానిస్తూ అడ్డ రోడ్లు వేశారు. అయితే వీధుల కలిపే రోడ్డు మధ్యలో ఉన్న మురుగు కాల్వలు ఉన్నాయి. వాటిపై కల్వర్టులు నిర్మించకపోవడంతో రాకపోకలు సాగించలేక ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులకు సమస్యను విన్నవించినా చర్యలు తీసుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. రూ.లక్షలు వెచ్చించి రోడ్లు వేసినా ఫలితం లేదని ప్రజలు వాపోతున్నారు. - **న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ**

బడి బాట అధ్వానం

ఆళ్లగడ్డ మండలంలోని ఓబులంపల్లె గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాల దారి అధ్వానంగా మారింది. సీసీ రోడ్డు నుంచి బడికి వెళ్లేందుకు వీలుగా మట్టి రోడ్డు ఉంది. ఇక్కడ పశువుల నీటి తొట్టెతో పాటు బోరు నుంచి వృథా నీరు రోడ్డుపై చేరుతోంది. ఫలితంగా దారి బురదతో నిండటంతో విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు బడి బాటను బాగు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఓబులంపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం)

సైకిల్ షెడ్‌కు మోక్షమెన్నడో?

పట్టణంలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సైకిల్ స్టాండుకు సంబంధించి షెడ్డు లేక తరగతి భవనం ఎదుట నిలపాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఆరుబయటే ఎండా, వానలకు ఉంచడంతో సైకిళ్లు దెబ్బతింటున్నాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. గతంలో నాడు-నేడు కింద నిధులు వచ్చినా.. పాఠశాల ప్రాంగణంలో స్థలం సమస్య నెలకొంది. పాఠశాలకు స్థలాన్ని కేటాయించి సమస్య తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, డోన్‌పట్టణం**

నిఘా నీడలో డోన్

డోన్ పట్టణంలో ప్రధాన ప్రాంతాలు, కూడళ్లలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిఘా కెమెరాలు బిగించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ఇప్పటికే పట్టణంలో 88 వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, మరో 50 కెమెరాలు త్వరలోనే ప్రధాన ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. పట్టణంలో మొత్తం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే కమాండ్ కంట్రోల్ రూంను అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. - **న్యూస్‌టుడే, డోన్**

నిర్మాణ పనులు పూర్తిచేయండి

కొత్తకోట(డోన్), న్యూస్‌టుడే: ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ అండ్ రిసెర్చ్ సెంటర్‌ను బుధవారం ఎమ్మెల్యే కోట్లసూర్య ప్రకాశ్‌రెడ్డి పరిశీలించారు. కొత్తకోట గ్రామ సమీపంలో నిర్మిస్తున్న భవనం పనులు ఆయన పరిశీలించారు. నాణ్యంగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు ఎందుకు పూర్తికావటంలేదని అడిగితెలుసుకున్నారు. భవనం పూర్తయితే ఇక్కడ ఎంతో మంది యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

డోన్ పట్టణం: పట్టణంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి బుధవారం సందర్శించారు. పాఠశాలకు ప్రభుత్వం సరఫరా చేసిన బియ్యం, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం నాణ్యత, మెనూ అమలుపై ఆరా తీశారు. భోజనాన్ని మరింత మెరుగ్గా తయారు చేసి అందించాలని, నాణ్యమైన విద్యనందించాలని పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయినులకు సూచించారు.

రాజకీయాలు చేయడం తగదు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: బలిజలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం తగదని బలిజ సంఘం నాయకుడు సూర రామా అన్నారు. మంగళవారం శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద బలిజ సంఘం నాయకులు, జనసేన నాయకుడు మైలేరి మల్లయ్య ఎమ్మెల్యే అఖిలప్రియపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బుధవారం సూర రామా మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవికి ఎమ్మెల్యే అడ్డుపడుతున్నారని చేసిన ఆరోపణలో వాస్తవం లేదన్నారు. బలిజలందరూ ఏకతాటిపైకి వస్తే వారికే ఆ పదవిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో సంజీవరాయుడు, సిద్ధిసత్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూర రామా

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

చాగలమర్రి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివశంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో దశల వారీ ఉద్యమ గోడ పత్రాలను ఎస్టీయూ నాయకులతో కలసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. నాయకులు సురేషప్ప, ఉస్మాన్, రాజశేఖర్‌రెడ్డి, గురుచంద్రుడు, శేషాద్రి, నరసింహులు, శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు నగదు బహుమతులు

బనగానపల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పదో తరగతి విద్యార్థులకు నగదు పురస్కారాలు ఇవ్వనున్నట్లు మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి ప్రకటించారు. బుధవారం ఇందుకు సంబంధించిన గోడపత్రాలను ఆయన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం మొత్తం రూ.4 లక్షల నగదు బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. పదోతరగతి పరీక్షల్లో నియోజకవర్గ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.50 వేలు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధిస్తే రూ.70 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి పాఠశాలలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.5 వేల నగదు ఇవ్వనున్నట్లు చెప్పారు. విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. జడ్పీ, ఆదర్శ, కేజీబీవీ, ఉర్దూ పాఠశాలలు, గురుకుల విద్యాలయాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నాగపుల్లయ్య, ఇస్మాయిల్, తెదేపా నాయకులు బొబ్బల మహేశ్వరరెడ్డి, నుసి విష్ణువర్ధన్ రెడ్డి, డి.మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

గోడ పత్రాలు విడుదల చేస్తున్న బీసీ రాజారెడ్డి తదితరులు

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

డోన్, న్యూస్‌టుడే: న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్‌కుమార్ కోరారు. జూనియర్ న్యాయవాదులకు రూ.15 వేలు స్టైపెండ్ ఇవ్వాలన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో బుధవారం భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో బార్‌కౌన్సిల్ సభ్యుడిగా పోటీ చేస్తున్నామని, ఇందుకోసం తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్రకార్యదర్శి రాగుల రాముడు, రాష్ట్ర ఈసీ సభ్యుడు జయమ్మ, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, డోన్ బార్ అసోషియేషన్ కార్యదర్శి మద్దయ్య, సహాయ కార్యదర్శి రవిమోహన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చలసాని అజయ్‌కుమార్

ఉచిత ఆదాయ పన్ను సేవలు ప్రారంభం

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఉచితంగా ఇన్‌కం ట్యాక్స్ సేవలను ఎస్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామమోహన్, విశ్వనాథ్‌లు బుధవారం ప్రారంభించారు. మండలంలోని ఉపాధ్యాయులందరికీ 2025-26 సంవత్సరానికి సంబంధించి ఇన్‌కమ్ ట్యాక్స్‌కు సంబంధించిన సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఉపాధ్యాయులందరికీ ఐటీ ఫారాలు పంపిణీ చేస్తామని, అందులో వివరాలను పూర్తి చేసి ఎస్టీయూ డోన్ మండల సంఘం బాధ్యులకు అందజేయాలని సూచించారు.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

యాగంటి (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ సునీల్‌కుమార్ పేర్కొన్నారు. యాగంటి ఆలయ ప్రాంగణంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టాలపై బుధవారం ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలనకు తోడ్పాటు అందించాలని ఆలయ సిబ్బంది, పూజారులను కోరారు.

ప్రచారం నిర్వహిస్తున్న సునీల్‌కుమార్ తదితరులు

సంక్షిప్త సమాచారం

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: కొలిమిగుండ్ల మండల తహసీల్దారుగా జయప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.

బేతంచెర్ల: నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 30న నిర్వహించనున్న 'చలో విజయవాడ నిరుద్యోగి రణభేరి' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వై.ఉదయ్ పిలుపునిచ్చారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: చిన్నకంబలూరులో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వ్యవసాయాధికారి సుమతి తెలిపారు. ఈ సందర్భంగా వరి సాగులో సస్య రక్షణ చర్యలను రైతులకు వివరించారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బుగ్గరస్తాలోని ఏవో రంగనేతాజీ పొలాలను పరిశీలించి రైతులకు సలహాలూ సూచనలిచ్చారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ తహసీల్దారుగా విజయ్‌కుమార్ కలెక్టరు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో బుధవారం విజయ్‌కుమార్‌ను వేణుగోపాల్, గుత్తినరసింహులు ఆధ్వర్యంలో సన్మానించారు.

డోన్, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రక్షించుకునేందుకు ఉద్యమించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్ అన్నారు.

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: సౌదరదిన్నె గ్రామంలో ఏడీఏ సుధాకర్ ఆధ్వర్యంలో సస్యరక్షణ చర్యలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులను అవగాహన కల్పించారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: నంద్యాలలో ఈ నెల 26న నంద్యాలలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బేతంచెర్ల మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ ఉత్తమ కమిషనర్‌గా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా బుధవారం పలువురు అధికారులు ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు.

డోన్ నేరవిభాగం: డోన్ మున్సిపాలిటీ పరిధిలో ఒక బార్ షాప్ కోసం 2026-28 కాలానికి బార్ లైసెన్స్ మంజూరుకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రొహిబిషన్ సీఐ వరలక్ష్మి తెలిపారు. ఫిబ్రవరి 4వ తేదీ 6 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: వాహనదారులు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై మల్లికార్జునరెడ్డి అన్నారు. బిజినవేముల, పెద్దకొప్పెర్ల గ్రామాల మధ్య బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు.

మసీదు నిర్మాణానికి స్థలం విరాళం

తుడుమల దిన్నె(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: సమన్వయంతో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ ప్రసాద్ బాబు అన్నారు. తుడుమలదిన్నెలో బుధవారం మసీదుకు స్థలం కేటాయించే అంశంపై గ్రామస్థులతో సమావేశమయ్యారు. మసీదు నిర్మాణానికి అవసరమైన పది సెంట్ల సొంత స్థలాన్ని విరాళంగా ఇస్తున్నట్లు గ్రామ తెదేపా నాయకుడు పేరెడ్డి మోహన్‌రెడ్డి ప్రకటించారు. గ్రామస్థులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సై రామిరెడ్డి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపీఆర్డీ నాగలక్ష్మి, పీఆర్ కార్యదర్శి గురుస్వామి పాల్గొన్నారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రసాదుబాబు

తల్లిదండ్రులకు బాలిక అప్పగింత

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల తహసీల్ పేట కాలనీకి చెందిన బాలలక్ష్మి అనే బాలిక బుధవారం ఉదయం ఇంట్లో నుంచి బయటికి వెళ్లిపోయింది. బాలిక ఆచూకీ కనిపించక పోవడంతో తల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రమేష్‌బాబు ప్రత్యేకంగా బృందాన్ని ఏర్పాటు చేసి పలు ప్రాంతాల్లో వెతికించారు. సీసీ కెమెరాల ఆధారంగా బాలిక బస్సు ఎక్కి నంద్యాలకు వెళ్లినట్లు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. సీఐ, ఎస్సై, సిబ్బంది దస్తగిరి, సురేష్, రాజునాయక్, బాలహుస్సేని, సూర్యలను డోన్ డీఎస్పీ శ్రీనివాసులు అభినందించారు.

బాలికను తల్లికి అప్పగిస్తున్న ఎస్సై రమేష్‌బాబు

గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

నేలంపాడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధకశాఖ ఏడీ డా.వరప్రసాదు తెలియజేశారు. నేలంపాడు గ్రామంలో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని పశువులకు గర్భకోశ వ్యాధికి చికిత్సలను అందజేశారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: పాడిరైతుల ప్రయోజనార్థం ప్రతి ఏటా జనవరిలో రాష్ట్రప్రభుత్వం పశువైద్య శిబిరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని మండల పశువైద్యశాఖ అధికారి దస్తగిరి పేర్కొన్నారు. కోటపాడు గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని బుధవారం పశువైద్యాధికారి, సిబ్బంది కలిసి ప్రారంభించారు. ఈనెల 31వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో పశువైద్య శిబిరాలను తేదీల వారీగా నిర్వహిస్తున్నామన్నారు.

వంతెన శిథిలం.. ప్రయాణ నరకం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల నుంచి ఆళ్లగడ్డకు వెళ్లే మార్గంలో భీమునిపాడు దాటాక కుందర వాగుపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెనకు రక్షణ గోడలు లేకుండా పోయాయి. గతంలో దెబ్బతిన్న వంతెన కారణంగా పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారు. నూతన వంతెన నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కూలీల వలస బాట

బేతంచెర్ల మండలంలోని ఉపాధి కూలీలు పనుల్లేక పిల్లాపాపలతో వలస వెళ్తున్నారు. బడికి వెళ్లే చిన్నారులను సైతం వారి వెంట తీసుకెళ్తున్నారు. మండలంలోని ఆర్.బుక్కాపురం, మద్దికుంట, ముద్దవరం, పెండేకల్లు, పలుకూరు, సంజీవనగర్, హనుమాన్‌నగర్ తదితర కాలనీలకు చెందిన ఉపాధి కూలీలు సైతం గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు మిరప కోతలకు తరలి వెళ్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వలసల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. - **న్యూస్‌టుడే, బేతంచెర్ల**

మహనీయుడు.. లాలాలజపతిరాయ్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలో స్వాతంత్ర్య సమరయోధుడు లాలాలజపతిరాయ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన భారతి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మానవతా సేవా సంస్థ కార్యదర్శి టి.అమీర్ బాషా లాలాలజపతిరాయ్ స్వాతంత్ర్య సమరంలో చేసిన త్యాగాలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ పాల్గొన్నారు.

పట్నం వస్తే.. ఉగ్గపట్టుకోవాల్సిందే..

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బనగానపల్లి పట్టణంలో రూ.28 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు, ప్రధాన రహదారిలో రూ.2 కోట్లకు పైగా వెచ్చించి సీసీరోడ్లు, రూ.5 కోట్లతో జుర్రేరు వాగు సుందరీకరణ పనులు చేపట్టారు.


బనగానపల్లి పట్టణంలోని పెట్రోలు బంకు ప్రధాన కూడలి

ముఖ్య కూడళ్లలో తప్పని తిప్పలు

☛ ఇతర ప్రాంతాల ప్రయాణికులు, పనుల నిమిత్తం నిత్యం మూడు వేలదాకా ప్రజలు ఇక్కడికి వస్తుంటారు. పట్టణంలో ప్రధానంగా ఆర్టీసీ బస్టాండు మినహాయిస్తే నాలుగు ప్రధాన కూడళ్లు ఉన్నాయి. పెట్రోలు బంకు కూడలిలో నంద్యాల, కర్నూలు, ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు నిత్యం బస్సుల కోసం వందల మంది ప్రయాణికులు ఎదురు చూస్తుంటారు.

☛ తాడిపత్రి, అనంతపురం, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు వెళ్లేందుకు పోలీస్ స్టేషన్ ఎదురుగా బస్సుల కోసం ప్రయాణికులు వేచి చూస్తారు. జీఎం టాకీస్ వద్ద నంద్యాలకు వెళ్లేవారు ఎదురు చూస్తుంటారు. పాతబస్టాండు, అవుకు మెట్ట వద్ద ప్రజలు నిత్యం బస్సుల రాకపోకల కోసం ప్రజలు వేచి ఉంటారు.

☛ ముఖ్య కూడళ్లలో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు దిక్కులు చూసే పరిస్థితి నెలకొంది. ఖాళీ స్థలాల కోసం వెతుకులాడే పరిస్థితి దాపురించింది. ఇతర ప్రాంతాల వారికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించలేక పోతున్నారు.

ప్రతిపాదనలకే పరిమితం

బనగానపల్లి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పంచాయతీ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని ప్రతిపాదనలు ఉన్నా ఆచరణలో మాత్రం వెనక్కి వెళ్లిపోతోంది. నాలుగేళ్ల కిందట నిర్మాణం చేపట్టాలని తీర్మానాలు చేసినా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. అత్యవసరమైతే పాతబస్టాండు నుంచి కిలో మీటరు దూరంగా ఉన్న ఆర్టీసీ బస్టాండుకు వెళ్లే పరిస్థితి నెలకొంది. ఇటీవలే దినసరి మార్కెట్‌లో మరుగుదొడ్ల సౌకర్యం కల్పించారే తప్ప ప్రధాన కూడళ్ల పట్టించుకోలేదు. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

త్వరలో చర్యలు తీసుకుంటాం

- సతీష్‌కుమార్‌రెడ్డి, ఈవో

మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. రోడ్ల నిర్మాణం పూర్తయితే తప్పకుండా పంచాయతీ ఆధ్వర్యంలో అవసరమైన చోట శౌచాలయాల సౌకర్యం కల్పిస్తాం. విషయాన్ని ఉన్నతస్థాయి అధికారులకు తెలియజేశాం. ఈ ఏడాది తప్పకుండా నిర్మాణం చేపడతాం.

(c) eenadu

జై తెలుగుదేశం జై చంద్రబాబు జైజై లోకేష్

ప్రమాణ స్వీకార మహోత్సవ
ఆహ్వానము

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి
ఆశీస్సులతో...
పల్నాడు జిల్లా తెలుగుదేశం
పార్టీ అధ్యక్షులుగా
శ్రీ షేక్ జానీసైదా గారు
మరియు **జిల్లా కమిటీ**
ప్రమాణ స్వీకారం మహోత్సవము
జరుగును. కావున పల్నాడు
జిల్లా తెలుగుదేశం పార్టీ
కుటుంబ శ్రేణులు,
నాయకులు, కార్యకర్తలు,
తెలుగుదేశం పార్టీ
అభిమానులు, కూటమి
నాయకులు అందరూ పాల్గొని
జయప్రదం చేయవలసినదిగా
కోరుచున్నాము.

వేదిక:
ది.29-01-2026 గురువారం
సా॥ 4.00 గం॥లకు
SSN కాలేజి గ్రౌండ్, నరసరావుపేట

భారీ ర్యాలీ
ది.29-01-2026 గురువారం మ॥3.00 గం॥ల నుండి
డా॥ చదలవాడ అరవిందబాబు గారి
పార్టీ ఆఫీసు నుండి భారీ ర్యాలీ బయలుదేరును.

ఇట్లు: పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ

(c) eenadu

శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు
చైర్మన్ పృధ్వీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్
డి.ఎన్.ఆర్. ఫౌండేషన్ అధినేత - సత్తెనపల్లి

పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ
ఉపాధ్యక్షులుగా నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న
డి.ఎన్.ఆర్. ఫౌండేషన్ అధినేత
శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారికి
ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు

M.R. శేషగిరిరావు చైర్మన్
దరువూరి శ్రావ్య పృధ్విరాజ్ డైరెక్టర్

MAM COLLEGES

PHARMACY | ENGINEERING (WOMEN) | MCA & MBA | LAW
DEGREE | D.ED,B.ED&M.ED | D.PED,B.PED&M.PED | ITI
B.SC (MLT) | PHYSIOTHERAPY (BPT) | NURSING | AG. POLYTECHNIC
KESANUPALLI, NARASARAOPET

'స్పర్శ'తో కుష్ఠుపై అవగాహన

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో కుష్ఠు వ్యాధి నివారించేందుకు స్పర్శ పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ రవి బుధవారం తెలిపారు. జిల్లాలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 'వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం' అనే నినాదం తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా కుష్ఠు వ్యాధి లక్షణాలు, చికిత్స గురించి తెలియజేస్తామన్నారు. పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు, చిత్రలేఖనం, వ్యాసరచన, తదితర అంశాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్ష చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను కలెక్టర్ కృతికాశుక్లా ఆవిష్కరించారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నియంత్రణ విభాగ అధికారిణి మాధవీలత ఉన్నారు.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు): ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్ జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

Aster Ramesh HOSPITALS We'll Treat You Well

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు ఉత్తరం క్లబ్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ **X** నార్త్ ఆంధ్రా నింజాస్	**మ్యాచ్-1:** సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ **X** నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ **X** హైదరాబాద్ హీరోస్	**మ్యాచ్-2:** రాయలసీమ రాకర్స్ **X** హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

బరిలో దిగి.. బండ లాగి

రెంటచింతల, న్యూస్‌టుడే: రెంటచింతల తిరునాళ్ల సందర్భంగా నిర్వహిస్తున్న ఎడ్ల పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. పెద్దసంఖ్యలో తరలివచ్చిన జనం ఈలలతో ప్రాంగణం దద్దరిల్లింది. బుధవారం నాలుగు పళ్ల విభాగంలో పోటీలు నిర్వహించారు. 12 జతలు బరిలో నిలిచాయి. తెలంగాణ రాష్ట్రం మేళ్లచెరువుకు చెందిన కొప్పుల గోవర్ధన్‌రెడ్డి జత 4391.6 అడుగులు, కృష్ణా జిల్లా నూజివీడుకు చెందిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి జత 4379.3 అడుగులు, ప్రకాశం జిల్లా కంభం మండలం ఎర్రబాలెం చెందిన వెంకటగిరి హేమలతనాయుడు జత 4,208.9 అడుగులు, దాచేపల్లి మండలం కేసానుపల్లికి చెందిన నెల్లూరి రామకోటయ్య జత 4,066 అడుగులతో తొలి నాలుగు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు ప్రోత్సాహకాలను నిర్వాహకులు అందజేశారు.

బండ లాగుతున్న మంత్రి పార్థసారథి ఎడ్ల జత

గులాబి పరిమళం ఆస్వాదించిన కలెక్టర్

కొండవీడు ఉత్సవాల నిర్వహణపై కలెక్టర్ కృతికాశుక్లా అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం తిరిగి వెళుతున్న క్రమంలో కొత్తపాలెంలో రోడ్డు పక్కన ఉద్యాన తోటలు కలెక్టర్ దృష్టిని ఆకర్షించాయి. అందులో ఓ విరబూసిన గులాబి తోట వద్ద కలెక్టర్ వాహనం ఆగింది. కారు దిగిన కలెక్టర్ బిందు సేద్య పద్ధతిలో సాగు చేస్తున్న గులాబి తోటలోకి నడిచి వెళ్లారు. గులాబి పూలను తాకి పరిమళాన్ని ఆస్వాదించారు. **- న్యూస్‌టుడే, యడ్లపాడు**

తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వైకాపా

పెదకూరపాడు, న్యూస్‌టుడే: పాలు లేకుండా నెయ్యి తయారీ చేసి, దాన్ని లడ్డూ తయారీకి వినియోగించి తిరుమల పవిత్రతకు వైకాపా మహాపాపం చేసిందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ తయారీలో జరిగిన కల్తీ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు స్పష్టంగా తేల్చిందన్నారు. సిట్ వేసిన ఛార్జిషీట్‌తో కల్తీ నెయ్యితోనే శ్రీవారి లడ్డూ తయారు చేశారనే విషయం బట్టబయలైందన్నారు. తప్పు చేయలేదని బుకాయిస్తున్న వైకాపా నేతలు ఇప్పుడు భక్తులకు ఏ సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రవీణ్

22 బార్లకు రీనోటిఫికేషన్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఓపెన్ క్యాటగిరీలో 22 బార్లకు సంబంధించి రీనోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ వెల్లడించారు. జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గతంలో బార్లకు నోటిఫికేషన్ ఇచ్చినా వాటికి సరిపడా దరఖాస్తులు రాలేదన్నారు. మున్సిపల్ ప్రాంతాల్లో బార్లకు ఫిబ్రవరి 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నరసరావుపేటలో 7, చిలకలూరిపేట 5, పిడుగురాళ్ల 4, వినుకొండలో 3 బార్లు ఉన్నాయన్నారు. దరఖాస్తు రుసుము రూ.5లక్షలు, ప్రాసెసింగ్ ఫీజు రూ.10వేలు చెల్లించాలన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో పంపవచ్చని పేర్కొన్నారు. కలెక్టర్ ఫిబ్రవరి 5న లాటరీ విధానంలో దుకాణాలు కేటాయిస్తారన్నారు. సమావేశంలో సీఐ సోమయ్య ఉన్నారు.

నంద్యాల జిల్లా తెదేపా ఎంపీటీసీ సభ్యుడి కిడ్నాప్

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): నంద్యాల జిల్లాకు చెందిన తెదేపా ఎంపీటీసీ సభ్యుడు నరసరావుపేటలో మంగళవారం రాత్రి అపహరణకు గురయ్యారు. ఈ మేరకు ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. బాధితులు, పోలీసుల కథనం మేరకు.. నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలంలో 11 మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. ఇటీవల ఒక ఎంపీటీసీ సభ్యుడు మృతిచెందగా, మరొకరు రాజీనామా చేశారు. మరో ఇద్దరు వైకాపా నుంచి తెదేపాలోకి వచ్చారు. దీంతో తెదేపా బలం ఆరుకు చేరింది. ఇటీవల ఎంపీపీపై అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టారు. ఈనెల 31న ఎన్నిక జరగంది. ఈ నేపథ్యంలో వైకాపా నాయకుల నుంచి ఒత్తిడి ఉండొచ్చనే ఉద్దేశంతో తెదేపాలోకి మారిన ఇద్దరు ఎంపీటీసీలు పెద్దన్న, కృపాకర్ మంగళవారం నరసరావుపేట వచ్చి ఓ లాడ్జిలో దిగారు. రాత్రి ఓ హోటల్‌లో భోజనం చేసి వస్తుండగా నందికొట్కూరు మండలం బొల్లవరానికి చెందిన వైకాపా నాయకుడు సురేష్‌యాదవ్ మరికొందరు కారులో వచ్చి ఎంపీటీసీ కృపాకర్‌ను కిడ్నాప్ చేశారు. వైకాపా నుంచి తెదేపాలో చేరామనే అక్కసు, అవిశ్వాస తీర్మానంతో తెదేపా గెలుస్తుందనే కోపంతో ఎంపీటీసీని వైకాపా నేతలు కిడ్నాప్ చేశారని పెద్దన్న ఆరోపించారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పిన్నెల్లి బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

గురజాల: గుండ్లపాడులో జంట హత్యల కేసులో నిందితులుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిల బెయిల్ పిటిషన్‌పై విచారణ సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు 10వ అదనపు జిల్లా కోర్టు జడ్జి జి.ప్రియదర్శిని ప్రకటించారు. బుధవారం కోర్టులో విచారణ నిర్వహించాల్సి ఉండగా, నెల్లూరు జిల్లా జైలులో నిందితుల నుంచి సేకరించిన సమాచారం పోలీసుల ద్వారా అందకపోవడంతో న్యాయవాదులు వాయిదా కోరడంతో జడ్జిపై విధంగా ప్రకటించారు.

వినుకొండ తాగునీటి అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండ పట్టణ తాగు నీటి పథకం అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నారు. ఇందుకు అవసరమైన కసరత్తులో భాగంగా ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు వివిధ శాఖల అధికారులతో కలిసి బుధవారం క్షేత్ర పర్యటన చేశారు. బొల్లాపల్లి మండలం వెల్లటూరు వద్ద ఎన్నెస్పీ కుడి ప్రధాన కాల్వ నుంచి సాగర్ జలాలను దొండపాడు చెరువు పక్కగా పట్టణ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వరకు పైపులైన్‌ల ద్వారా తీసుకొచ్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. తాగు నీటి పథకానికి నీరు తీసుకునేందుకు అనుమతులివ్వాలని ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నంకు సూచించారు. అవసరమైనప్పుడు దొండపాడు చెరువు నీటిని వినియోగించుకునేందుకు సహకరించాలని ఆయనను కోరారు. ఇందుకోసం నిరంతర విద్యుత్తు సరఫరాకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలని విద్యుత్తు శాఖ ఈఈ రాంబొట్లుకు సూచించారు. సింగరచెరువు పూర్తి విస్తీర్ణానికి సంబంధించిన మ్యాప్ తయారు చేయాలని తహసీల్దార్ సురేష్‌ను కోరారు. అంచనాలు పూర్తి చేసి త్వరలో టెండర్లు పిలుస్తామని ప్రజారోగ్యశాఖ ఎస్ఈ జి.శ్రీనివాసరావు తెలిపారు. అవసరమైన అన్నిశాఖల అధికారులు స్వయంగా పర్యటనలో పాల్గొని సానుకూలత వ్యక్తం చేశారని చెప్పారు. పర్యటనలో మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్, ఐడీసీ డైరెక్టర్ నాగేశ్వరరావు, డీసీ ఛైర్మన్ ఏడుకొండలు, మున్సిపల్ కౌన్సిలర్ షకీల, ఇరిగేషన్, విద్యుత్తు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేటకు చెందిన యువకుడు, వినుకొండకు చెందిన యువతి కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. నాదెండ్ల మండలం కనపర్రు చర్చిలో వీరు బుధవారం వివాహం చేసుకున్నారు. ఇద్దరూ మేజర్లు కావడంతో తమకు నచ్చిన విధంగా పెళ్లి చేసుకున్నామని, తమ తల్లిదండ్రుల నుండి రక్షణ కల్పించాలని రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు.

వ్యాపారవేత్త శ్రీనివాసులుకు ఆరు నెలల జైలు శిక్ష

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన వ్యాపారవేత్త కూనిశెట్టి శ్రీనివాసులుపై చెల్లని చెక్కు కేసులో ఆరోపణలు రుజువు కావడంతో ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ ప్రధాన జూనియర్ సివిల్ న్యాయాధికారి ఆశీర్వాదంపాల్ బుధవారం తీర్పు వెలువరించారు. శ్రీనివాసులు 2019లో పట్టణానికి చెందిన తూనుగుంట్ల సుబ్బారావు వద్ద రూ.10లక్షలు అప్పు తీసుకున్నారు. చెల్లింపులో భాగంగా చెక్కు ఇచ్చారు. దాన్ని సుబ్బారావు తన బ్యాంకు ఖాతాలో జమ చేయగా సరిపడా నిధులు లేకపోవడంతో చెల్లలేదు. దీనిపై ఆయన కోర్టులో కేసు దాఖలు చేయగా కేసు విచారణలో శ్రీనివాసులుపై ఆరోపణలు రుజువు కావడంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువరించింది.

బ్రాయిలర్ ధరలు (కిలో Iకి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 143, రిటైల్ ధర - 170, చికెన్ విత్‌స్కిన్ - 247, చికెన్ స్కిన్‌లెస్ - 281.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 158, 167, 178 చికెన్ విత్ స్కిన్ - 306 చికెన్ స్కిన్‌లెస్ - 316.

యువత ఓటరుగా నమోదు కావాలి


ఏఎంజీ విద్యా సంస్థ ప్రాంగణంలో మై భారత్.. మై ఓటు అక్షరాకృతిలో విద్యార్థులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : యువత ఓటరుగా తప్పనిసరిగా నమోదు కావాలని మేరా భారత్ గుంటూరు జిల్లా ఉప సంచాలకురాలు కిరణ్మయి సూచించారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ (గుంటూరు), ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని స్థానిక ఏఎంజీ విద్యాసంస్థ ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు నమోదు ప్రక్రియను ఎన్నికల కమిషన్ సులభతరం చేసిందన్నారు. ఏఎంజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.వీరరాఘవులు మాట్లాడుతూ ఓటు ఎంతో విలువైనదని... ఓటు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు మై భారత్.. మై ఓటు అక్షరాకృతిలో చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఓటు హక్కుపై విద్యార్థులు ప్లకార్డులతో అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఏఎంజీ పాఠశాల, ఐటీఐ ప్రిన్సిపల్స్ కె.కృపాదానం, ఎం.మణిదీప్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వినుకొండ వాసి మృతి

సంతమాగులూరు, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: లారీ ఢీకొని ఓ ద్విచక్ర వాహనచోదకుడు మృతిచెందిన సంఘటన ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు నర్సరీ వద్ద బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై పట్టాభిరామయ్య, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వినుకొండ సమీపంలోని రాజీవ్ రజక కాలనీకి చెందిన గుంటుపల్లి శ్రీనివాసరావు (40) స్వగ్రామం ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం అంబడిపూడి. ఇతను వినుకొండ మండలం బ్రాహ్మణపల్లిలో తన అత్తగారింటి వద్ద ఉంటూ లారీ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగించేవాడు. అంబడిపూడిలోని పొలంలో పంట వేసే విషయమై ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. నామ్ రహదారిపై ప్రయాణిస్తుండగా కొమ్మాలపాడు నర్సరీ వద్ద వేగంగా దూసుకొచ్చిన లారీ ఢీకొంది. ప్రమాదంలో ఆయన తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

శ్రీనివాసరావు (పాత చిత్రం)

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నమీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును.(స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph : 8142292071.

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

60అ|| రోడ్డుని అనుకుని 4ఎ|| గన్నవరం ఎయిర్‌పోర్టు నుండి 12KM ఇండస్ట్రియల్ జోన్ వీరపనేని గూడెంకి 1KM 4ఎకరాలు 5కోట్లు. ✆ 83175 28192.

గుంటూరు సిటీ, విత్ LRS 1500 చ||గ||, E/F, 2 ప్లాట్స్ సేల్, గోరంట్ల, ఆదిత్రి యెల్లోరా ప్రక్కన, శిల్పారామంకు 1 KM. గ|| 16000. 87908 94569.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

JOBS

Wanted Office Admins, Drivers, Field Officers for Yellow Intelligence, Cherukupally Mdl, Work Location @ Dehradun. Salary: 25,000 + Accomodation. 63020 25305.

Kesava Techno hub hearing Marketing Executive Qul: Degree, 1 to 2 Years Sales & Marketing Exp, Sal: 13k - 18k, GNT. 8712126699.

నరసరావుపేటలో ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ టీచర్స్ టీమ్ లీడర్స్ టెలికాలర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి. సెల్: 77020 22906.

ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గుంటూరు నందు పనిచేయుటకు ఇంటర్ విద్యార్హతతో వివాహిత స్త్రీలకు మార్కెటింగ్ మరియు ఆఫీసు జాబు చేయుటకు పోస్టులు కలవు. ✆ 90309 93895, 86396 89939.

ప్రణవ్ హోండా, తెనాలి షోరూమ్‌కు సేల్స్ మేనేజర్; సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Tally తెలిసిన కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F) కావలెను. ✆ 98662 32474.

గుంటూరు నారాకోడూరు ప్రముఖ కంపెనీ, So, సెక్యూరిటీ గార్డ్స్, 8 గ|| శాలరీ 14000-10000, 4Wk, ఫోన్ నెంబర్లు 85209 77729, 85209 77759.

గుంటూరులో గల కాలేజి నందు పనిచేయుటకు 25 సంవత్సరాల పైబడిన ఇంటర్, డిగ్రీ చదివిన రెసిడెన్షియల్ లేడి వార్డెన్ కావలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 81224 61164.

SVR ఎలక్ట్రికల్స్ ప్రై.లి. గుంటూరు & జడ్చర్ల బ్రాంచిలలో పనిచేయుటకు అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, డిప్లొమా ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీర్స్, ఐటిఐ హెల్పర్స్, వెల్డర్స్, ఫిట్టర్స్ కావలెను. 91333 55781 (10 AM-5 PM) svrelectricalsgnt@gmail.com.

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. Weekly 5000 to10,000 సంపాదించుకునే అవకాశం. ✆ 99482 38555.

అకౌంట్స్ మేనేజర్ కావలెను. బికాం, 5 సం||లు అకౌంట్స్‌పై అనుభవం, ఇన్‌కంటాక్స్, GST రిటన్స్ వేయగలిగినవారు kamathamjob@gmail.com కు పంపగలరు.

గుంటూరు శ్రీ మేథ కాలేజినందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన టెలికాలర్లు (F), హాస్టల్ వార్డెన్ (M) మరియు కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. సంప్ర|| 9032004632.

DRIVERS

లగ్జరీ కార్లు నడిపించగల డ్రైవర్లకు గోల్డెన్ ఛాన్స్! ప్రముఖ సంస్థలో స్థిరమైన ఉద్యోగం, 40 లోపు వయస్సు, 5 సం||ల అనుభవం, ఆకర్షణీయమైన జీతం, గుంటూరు పరిసర ప్రాంతాలవారికే ప్రాధాన్యత. ఫో: 7075476853.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

91.9FM Vijayawada Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

ఒకరోజు ముందే పింఛన్ల పండగ

జిల్లాలో 2,70,369 మందికి లబ్ధి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వరుసగా రెండో నెల ఒకటో తేదీ కాకుండా ఒకరోజు ముందే సామాజిక భద్రత పింఛన్ల నగదును లబ్ధిదారులకు అందజేయనున్నారు. ఫిబ్రవరి 1న ఆదివారం రావడంతో జనవరి 31న పింఛను నగదు పంపిణీ చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జనవరి 1న కొత్త సంవత్సరం సందర్భంగా డిసెంబరు 31నే నగదు పంపిణీ చేశారు. జిల్లాలోని 538 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 2,70,369 మందికి పింఛను లబ్ధి మంజూరైంది. రూ.118.54 కోట్లు పంపిణీ చేయనున్నారు. సిబ్బంది ఈ నెల 30లోపు బ్యాంకుల నుంచి నగదు తీసుకుని పంపిణీకి సిద్ధంగా ఉండాలని మార్గదర్శకాలు అందాయి. పింఛన్ల పంపిణీని 31న చేపట్టనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి తెలిపారు.

పట్టణంలో రథోత్సవం. అంతర చిత్రంలో ప్రసన్నాంజనేయస్వామి

జై ఆంజనేయ

లైమ్‌సిటీలో ప్రసన్నాంజనేయస్వామి రథోత్సవం బుధవారం కనులపండువగా జరిగింది. స్వామి ఉత్సవ విగ్రహాలను రథంపై కొలువుదీర్చి ప్రత్యేకంగా అలంకరించారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకటసుబ్బారావు, ఆర్డీవో మురళీకృష్ణ, డీఎస్పీ జగదీష్ తదితరులు పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. జై ఆంజనేయ.. శ్రీఆంజనేయ.. నామస్మరణతో పట్టణం మార్మోగింది. రథానికి ముందు ప్రత్యేక వాహనంపై సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

- న్యూస్‌టుడే పిడుగురాళ్ల

గురిపెట్టి కొలువుదీరారు

గ్రూప్-2కు ఎంపికైన పల్నాడు వాసులు

తాము అనుకున్నది సాధించడానికి ఏళ్లుగా నిరీక్షించారు. ఇతర ప్రభుత్వ కొలువులు వచ్చినా గ్రూప్స్ లక్ష్యంగా అహర్నిశలు కష్టపడ్డారు. ఒకవైపు ఉద్యోగాలు చేస్తూ కుటుంబాల్ని పోషించుకుంటూ సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత కొలువులు సాధించారు. గ్రూప్-2 పరీక్షల తుది ఎంపిక జాబితాను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం రాత్రి విడుదల చేసింది. జిల్లా నుంచి ఎంపికైన వారి విజయగాథలు ఇలా..

తాపీ పనిచేస్తూ..

రెంటచింతలకు చెందిన మర్రి సురేష్‌బాబు గ్రూప్-2లో సత్తా చాటి సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపికయ్యారు. బాల్యంలో తండ్రికి చేదోడుగా తాపీ పనిచేశారు. కూలీ పనులకు వెళుతూనే బీఈడీ పూర్తి చేశారు. 2008లో నిర్వహించిన డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా కొలువు సాధించారు. అంతటితో ఆగకుండా ఉన్నత ఉద్యోగానికి ఎంపికై ప్రశంసలు అందుకున్నారు. ప్రాథమిక, ఉన్నత విద్య రెంటచింతలలో పూర్తి చేశారు. డిగ్రీ నరసరావుపేట, బీఈడీ మచిలీపట్నంలో చదివారు. ఎటువంటి శిక్షణ లేకుండా ఇంటి వద్దనే చదివి గ్రూప్-2లో సబ్ రిజిస్ట్రార్ పోస్టు సాధించారు. పట్టుదలే తన విజయానికి కారణమని సురేష్ బాబు తెలిపారు.

గ్రూప్-1 ఉద్యోగమే లక్ష్యం

అగ్నిమాపకశాఖలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూనే.. ఉన్నతోద్యోగం సాధించాలన్న ఆశయంతో రాత్రింబవళ్లు కష్టపడి చదివి గ్రూప్-2లో సత్తా చాటారు కారంపూడి మండలం చినగార్లపాడుకు చెందిన జానపాటి మణికంఠ. చిన్నప్పుడే తండ్రి చనిపోయినా, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వెనుతిరిగి చూడలేదు. మణికంఠ తాత పెదవీరయ్య సంరక్షణలో పెరిగారు. ఉపాధ్యాయుడు చల్లా వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారం, బ్యాంకు రుణంతో బీటెక్‌ను 2018లో పూర్తి చేశారు. 2019లో పలు ఉద్యోగాలకు పరీక్షలు రాశారు. ఫైర్ కానిస్టేబుల్, సివిల్ కానిస్టేబుల్, సచివాలయం పంచాయతీ కార్యదర్శి, రైల్వేశాఖలో గ్రూప్-డి, ఎస్ఎస్‌సీ జీడీ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. చివరికి అగ్నిమాపకశాఖలో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరారు. ప్రస్తుతం పిడుగురాళ్లలో పనిచేస్తున్నారు. అంతటితో సంతృప్తి చెందక గ్రూప్-2లో వెలగపూడి సచివాలయంలో ఏఎస్‌వో ఉద్యోగం సాధించారు. గ్రూప్-1 ఉద్యోగం సాధించడమే లక్ష్యమని తెలిపారు.

ఇంజినీరింగ్ పూర్తి చేసి..

వినుకొండకు చెందిన వల్లెపు దీప్తి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఎన్ఐటీ గోవాలో 2019లో ఇంజినీరింగ్ పూర్తి చేసిన ఈమె ప్రభుత్వ ఉన్నతాధికారి కావాలన్న లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. సివిల్స్ శిక్షణ తీసుకొని గ్రూప్-1 పరీక్ష రాశారు. కొన్ని సాంకేతిక కారణాలతో ఉద్యోగం చేజారింది. మరో రెండుసార్లు చేసిన ప్రయత్నాలు సఫలం కానందున 2023లో గ్రూప్-2 పరీక్ష రాసి ఎంపికయ్యారు. ఉద్యోగంలో చేరి గ్రూప్-1 సాధించడమే తన లక్ష్యమని చెప్పారు. ఆమె తల్లి బ్రహ్మేశ్వరమ్మ గృహిణి కాగా తండ్రి వల్లెపు శ్రీరాములు నూజండ్ల మండలం కంభంపాడు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా పనిచేస్తున్నారు.

పట్టుదలే విజయ రహస్యం

పట్టుదలకు అవరోధాలు ఉండవని, బాధ్యతలు నెరవేరుస్తూనే తన కలను సాకారం చేసుకోవచ్చని నిరూపించారు ఓ ఇల్లాలు. కారంపూడి మండలం ఒప్పిచర్లకు చెందిన వల్లెపు వెంకట లక్ష్మి తల్లిదండ్రుల సహకారం, భర్త ప్రోత్సాహంతో గ్రూప్-2 ఉద్యోగం సాధించారు. ఎమ్మెస్సీ, బీఈడీ పూర్తి చేసిన ఈమె రాజును వివాహం చేసుకుంది. ఇద్దరు సంతానం. ఓ వైపు ఇంటి పనులు చేస్తూనే.. సచివాలయ ఉద్యోగం సాధించారు. నరమాలపాడులో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధం అయ్యారు. ప్రస్తుతం రాష్ట్ర సచివాలయంలోని జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంట్(జీఏడీ)లో ఏఎస్‌వో పోస్టుకు ఎంపికయ్యారు.

తొలి ప్రయత్నంలోనే..

నరసరావుపేట ప్రకాశ్‌నగర్‌కు చెందిన సమీర్ తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ఉద్యోగం చేస్తూనే గ్రూప్-2కు సిద్ధమయ్యారు. తాజా ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. నాన్న ప్రైవేట్ ట్రావెల్స్ వ్యాపారం చేస్తారు. అమ్మ గృహిణి. 2019లో సచివాలయ ఉద్యోగాలు మూడు, కోర్టులో 2 ఉద్యోగాలు సాధించారు. 2023లో డిప్యూటీ పోస్టుమాస్టర్‌గా ఉద్యోగం పొంది గోవాలో పోస్టింగ్ తీసుకున్నారు. బదిలీలో భాగంగా ప్రస్తుతం నరసరావుపేటలో చేస్తున్నారు. గ్రూపు-2 రాసి మొదటి ప్రయత్నంలోనే డీటీగా ఎంపికయ్యారు. గ్రూప్-1 సాధిస్తానని చెబుతున్నారు.

వీఆర్వో టు సబ్‌రిజిస్ట్రార్

మొదటి ప్రయత్నంలో ఆశించిన ఫలితం రాకున్నా కుంగిపోలేదు. మరింత పట్టుదలగా చదివి రెండో ప్రయత్నంలో విజయాన్ని సొంతం చేసుకున్నారు నకరికల్లు వీఆర్వోగా పనిచేస్తున్న బి.అబ్బిరెడ్డి. రెంటచింతల మండలం జెట్టిపాలేనికి చెందిన ఈయనకు చిన్నతనం నుంచి వినికిడి లోపమున్నా చదువులో ముందుండేవారు. 2014లో వీఆర్వో ఉద్యోగం సాధించారు. దానితో సంతృప్తిచెందక 2018లో గ్రూప్-2 రాశారు. కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగం దక్కలేదు. అయినా నిరాశ చెందకుండా 2023లో గ్రూప్-2 పరీక్ష రాసి 168 మార్కులు సాధించి సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. తన ప్రయత్నంలో భార్య రమ్య సహకారం మరువలేనిదంటున్నారు. ఆమె రొంపిచర్ల మండలం విప్పర్ల సచివాలయంలో ఉద్యోగం చేస్తున్నారు.

నాన్న కోసం..

తన భూ సమస్యల నిమిత్తం నాన్న తరచూ తహసీల్దారు దగ్గరకు వెళ్లడం.. అదే పెద్ద ప్రభుత్వ కొలువని ఇంట్లో అంటుండటంతో పెద్దయ్యాక తహసీల్దారు కావాలనే కోరిక బలపడింది. 2016లో మొదటిసారి గ్రూప్-2 రాసినా ఫలితం దక్కలేదు. ఇతర ప్రభుత్వ కొలువులొచ్చినా తన లక్ష్యం మరువలేదు. అనుకున్నది సాధించారు. అతనే నరసరావుపేట రెడ్డినగర్‌కు చెందిన పాలపర్తి చరణ్‌రాజ్. బీఫార్మసీ, ఎంఏ పొలిటికల్ సైన్స్ చదివారు. 2017లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. 2020లో గ్రూప్-3లో ఉద్యోగం పొందారు. పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ ప్రస్తుతం డీటీగా ఎంపికయ్యారు.

–ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, ఎన్జీవో కాలనీ, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), రొంపిచర్ల, వినుకొండ, రెంటచింతల, పిడుగురాళ్ల, కారంపూడి

నేడు తెదేపా జిల్లా కార్యవర్గ ప్రమాణం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జానీసైదా తెలిపారు. పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు హాజరవుతారన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు భారీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

చరిత్రను చాటేలా కొండవీడు ఉత్సవాలు

యడ్లపాడు, న్యూస్‌టుడే: కొండవీడు కోట ఘన చరిత్రను చాటి చెప్పేలా ఫిబ్రవరి 7, 8 తేదీల్లో కొండవీడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. ఉత్సవాల నిర్వహణపై ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి ఆమె బుధవారం కొండవీడులో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులను ఆకట్టుకునేలా యోగా, బోటింగ్, కయాకింగ్, గుర్రపు స్వారీ, రాక్ క్లైంబింగ్, జిప్ లైనర్ వంటి సాహస క్రీడలతో పాటు హెలీరైడ్, లేజర్ షో ఏర్పాటు చేస్తామన్నారు. కొండ దిగువన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పిల్లలకు ప్రత్యేక ఎగ్జిబిషన్, వినోద కార్యక్రమాలు ఉంటాయన్నారు. పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు ఏర్పాటు చేస్తామని వివరించారు. పర్యాటకుల సౌకర్యార్థం కొండ దిగువన వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేస్తామని, కొండపైకి ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఉత్సవాలకు రాష్ట్ర మంత్రులు వస్తారన్నారు. జాతీయ రహదారి పక్కనున్న చౌడవరం నుంచి కొండవీడుకు రూ.220 కోట్లతో టన్నెల్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారన్నారు. కొండవీడును 'డెస్టినేషన్ వెడ్డింగ్' వేదికగా మార్చేందుకు శాశ్వత రిసార్టులు నిర్మిస్తామని తెలిపారు. డీఎఫ్‌వో కృష్ణప్రియ, ఆర్డీవో మధులత, అదనపు ఎస్పీ సంతోష్, జిల్లా పర్యాటక అధికారి నాయుడమ్మ, తెదేపా నేతలు పాల్గొన్నారు.

కొండవీడులో పర్యటిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, అధికారులు

అతీగతి లేని మార్గం

కోటప్పకొండ ప్రముఖ పుణ్యక్షేత్రంగానే కాక పర్యాటక కేంద్రంగా పరిఢవిల్లేందుకు.. పర్యాటకులను ఆకర్షించేందుకు తెదేపా ప్రభుత్వం చేసిన ప్రయత్నాలకు వైకాపా ప్రభుత్వ రాకతో అడ్డుకట్ట పడింది. కోటప్పకొండపై త్రికోటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు తీగ మార్గాన కొండపైకి చేరేలా తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రణాళికలు రూపొందించారు. 2016లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.4 కోట్లతో తీగ మార్గం (రోప్‌వే) పనులకు శంకుస్థాపన చేశారు. పనుల్ని కోల్‌కతాకు చెందిన ఓ సంస్థకు అప్పగించారు. ఆ సంస్థ పనులు ప్రారంభించింది. అందులో భాగంగా కొండ దిగువన రోప్‌వే నిర్మాణానికి అవసరమైన పునాదులకు పెద్ద దిమ్మెలు నిర్మించింది. తర్వాత వైకాపా ప్రభుత్వం రాకతో పనులు నిలిచిపోయాయి. నాటి పిల్లర్లు ఆ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచాయి.

కొటప్పకొండపైకి రోప్‌వే నిర్మాణానికి వేసిన పిల్లర్లు

- ఈనాడు, అమరావతి

ప్రభ పండగ.. ఐక్యత మెండుగ..

కావూరు ప్రభ (పాత చిత్రం)

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: వందల సంవత్సరాల కిందట కరవు కాటకాలు రావడంతో చిలకలూరిపేట ప్రాంత రైతులు కోటప్పకొండపై కొలువుదీరిన త్రికోటేశ్వర స్వామికి పూజలు చేశారు. తమ కష్టాలు తొలగి.. లోగిళ్లు ధనధాన్యాలతో కళకళలాడితే ఏటా ప్రభలు కట్టి కొండకు వస్తామని మొక్కుకున్నారు. అలా ప్రభలు కట్టి కొండకు వెళ్లే ఆనవాయితీ పూర్వీకుల నుంచి వారసత్వంగా చిలకలూరిపేట ప్రాంతంలోని కావూరు, అప్పాపురం, అమీన్‌సాహెబ్‌పాలెం, గోవిందపురం, కమ్మవారిపాలెం, మద్దిరాల, యడవల్లి, బొప్పూడి, కోమటినేనివారిపాలెం, గంగన్నపాలెం, పురుషోత్తమపట్నం గ్రామాల్లో ఇప్పటికీ కొనసాగుతోంది. కావూరు గ్రామంలో ప్రభ పండగను ఊరి పండగలా నిర్వహిస్తారు. గ్రామంలోని ఇంటి పేర్ల వారీగా ఆరు బృందాలుగా పెద్దలు విభజించారు. ఏటా ఒక్కో బృందం చొప్పున వారికున్న పొలాన్ని బట్టి ఎకరాకు కొంత మొత్తం ప్రభ నిర్మాణానికి సమర్పిస్తారు. ఈ సంవత్సరం రూ.8 వేల చొప్పున కేటాయించారు. ఇలా సేకరించిన నగదును ప్రభ నిర్మాణానికి ఉపయోగిస్తారు. కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా ఊరంతా ఒక్కటే అనే సంకేతాన్ని ఇస్తూ ప్రభతోపాటు ఐకమత్యంగా చేదుకో కోటయ్య.. మమ్ము ఆదుకో కోటయ్య అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగుతారు. మనుషులంతా ఒక్కటే అనే భావనను ప్రభ పండగ గుర్తు చేస్తుంది.

ముందుగానే మేల్కొన్నారు

సాగర్ కాలువల అభివృద్ధికి ప్రతిపాదనలు!

సత్తెనపల్లి, విజయపురిసౌత్, న్యూస్‌టుడే : వైకాపా ప్రభుత్వంలో అయిదేళ్లు సాగునీటి కాలువల మరమ్మతులు, అభివృద్ధిని పట్టించుకోలేదు. కనీసం తట్ట మట్టి కూడా పోయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాలువల అభివృద్ధి పనులపై దృష్టిసారించింది. కాలువలకు నీటి విడుదల ఆగిపోగానే పనులు చేపట్టేలా ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. ఏ కాలువ అభివృద్ధికి ఎంత నిధులు అవసరమో గుర్తించి నివేదిక పంపించాలని జల వనరులశాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి అధికారులకు మార్గదర్శకాలు జారీచేశారు. ఈ క్రమంలో సాగునీటి సంఘాల బాధ్యులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సంప్రదింపులు జరిపి కీలక పనులకు నిధులు రాబట్టేందుకు జలవనరులశాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు.

జిల్లాలో ఇలా..

నీటి వినియోగదారుల సంఘాలు	274
ప్రాదేశిక సంఘాలు	2,958
డిస్ట్రిబ్యూటరీ కమిటీలు (డీసీ)	32

నాగార్జునసాగర్ కుడికాలువ కింద జిల్లాలో 4.16 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. కాలువలు అధ్వానంగా ఉండటంతో వృథాతోపాటు ఆయకట్టు చివరి భూములకు సాగు నీరు అందట్లేదు. గడిచిన ఏడాది రూ.37.50 కోట్లతో కాలువల అభివృద్ధి పనులు చేపట్టారు.

ఈ ఏడాది ముందుగానే కాలువల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. 2024 డిసెంబరులో నీటి సంఘాలు ఏర్పాటైనందున వాటి భాగస్వామ్యంతో పనులు చేపట్టబోతున్నారు. ఉన్నతస్థాయి నుంచి అందిన మార్గదర్శకాలకు అనుగుణంగా కాలువల అభివృద్ధికి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఈఈ మురళీధర్ తెలిపారు.

గ్రానైట్ రైట్ రైట్

జీఎస్టీ ఎగవేతకు ఎత్తుగడ

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, మాచవరం, నారాయణపురం, దాచేపల్లి : జీఎస్టీ బిల్లుల నుంచి తప్పించుకోవడానికి గ్రానైట్ వాహనాలు గ్రామాల మీదుగా సరిహద్దులు దాటిపోతున్నాయి. వ్యాపారులు అడ్డదారుల్ని వెతుక్కుంటూ రవాణా చేస్తున్నారు. ఇరుకురోడ్లపై.. పైగా రాత్రిళ్లు ఎక్కువగా వాహనాలు వెళుతుండటంతో ఏ ప్రమాదం వస్తుందోనని గ్రామీణులు ఆందోళన చెందుతున్నారు.

మాచవరం మీదుగా వెళ్తున్న గ్రానైట్ లారీలు

బాపట్ల జిల్లా మార్టూరు, ప్రకాశం జిల్లా బల్లికురవ ప్రాంతాల నుంచి నిత్యం పదుల సంఖ్యలో గ్రానైట్ లారీలు జిల్లా మీదుగా తెలంగాణ వైపు వెళుతున్నాయి. సాధారణంగా ఇవీ రాష్ట్రీయ రహదారి అద్దంకి-నార్కట్‌పల్లి మీదుగా సంతమాగులూరు, రొంపిచర్ల, నకరికల్లు అడ్డరోడ్డు, పిడుగురాళ్ల, తుమ్మల చెరువు టోల్‌గేటు, దాచేపల్లి, పొందుగల చెక్‌పోస్టు మీదుగా తెలంగాణలోకి ప్రవేశించాలి. తుమ్మల చెరువు టోల్‌గేట్ వద్ద తనిఖీలు, జీఎస్టీ అధికారులు ఉంటారు. జీఎస్టీ బిల్లులు లేకుండా కొన్ని, జీరో బిల్లులతో మరికొన్ని వచ్చే లారీలు అధికారుల నుంచి తప్పించుకోవడానికి బ్రాహ్మణపల్లి నుంచి మాచవరం, చెన్నాయపాలెం, తంగెడ మీదుగా వెళుతున్నాయి. మరికొన్ని వినుకొండ నుంచి కారంపూడి, సాగర్ మీదుగా నడుస్తున్నాయి.

వారైతే జరిమానా.. పోలీసులైతే మామూళ్లు.. తంగెడ వద్ద పోలీసు చెక్‌పోస్టు ఉంది. ఇక్కడ తనిఖీ అధికారులు ఉండరు. బిల్లులు లేకుండా గ్రానైట్ తరలిస్తే తనిఖీ అధికారులు రూ.లక్షకుపైగా జరిమానా విధిస్తారు. అదే పోలీసులకు ఎంతోకొంత చేతిలో పెట్టి వెళ్లిపోవచ్చు. అందుకే అడ్డదారుల్ని వెతుక్కుంటున్నారు. పోలీసుల కనుసన్నల్లోనే సరిహద్దులు దాటుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. పిడుగురాళ్ల, దాచేపల్లి పరిధిలోని పోలీసుస్టేషన్లలో పనిచేసేందుకు కొందరు ఎస్సైలు, సీఐలు పోటీ పడేది ఇలాంటి వసూళ్లకే అని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గ్రానైట్ వాహనాల రాకపోకలతో ప్రమాదాలు జరగకుండా, ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కందిమళ్లకు కందుకూరి రాష్ట్ర పురస్కారం

సాంబశివరావుకు పురస్కారం అందజేస్తున్న మంత్రి దుర్గేశ్

మార్టూరు, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేటకు చెందిన నాటక రచయిత డాక్టర్ కందిమళ్ల సాంబశివరావుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చలనచిత్ర, టెలివిజన్, నాటక రంగాభివృద్ధి సంస్థ కందుకూరి రాష్ట్ర పురస్కారం లభించింది. బుధవారం అమరావతిలోని సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ నుంచి పురస్కారం అందుకున్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులు ప్రదానం చేసే సమయంలో సాంబశివరావు విదేశాల్లో ఉన్నందున బుధవారం మంత్రి దుర్గేశ్ పురస్కారం, జ్ఞాపిక, రూ.లక్ష నగదు అందించి అభినందించారు. అనంతవరం ఎన్టీఆర్ కళా పరిషత్ అధ్యక్షుడు గుదే పాండురంగారావు పురస్కార ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

భవిత కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

నూజండ్ల, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల పిల్లలు భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వైకల్యాన్ని జయించవచ్చని వైద్యురాలు స్వాతి అన్నారు. బుర్రిపాలెం పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు బుధవారం అందించారు. ఈ సేవల ద్వారా దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలున్న చలన వైకల్యం, మానసిక వైకల్యం, ఆటిజం, వినికిడి లోపం ఉన్నవారికి శారీరక వ్యాయామాలు, శస్త్ర చికిత్సలు, పునరావాస సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగ బాలల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పిల్లలను తీసుకొచ్చి చికిత్స అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిసోర్స్ పర్సన్లు రంగారావు, యలమంద పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? నరసరావుపేట పట్టణ శివారున శ్రీనివాస గిరిజన కాలనీలో అన్ని వీధుల్లో పట్టపగలే వీధిదీపాలు వెలుగుతున్నాయి. - **సత్యనారాయణ, స్థానికుడు** ✔ స్థానిక సిబ్బందికి తెలిపి పగటి పూట వీధి దీపాలు వెలగకుండా చర్యలు తీసుకుంటాం. - **సురేంద్ర, ఏఈ** – న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట) ? చిలకలూరిపేట పట్టణం 38వ వార్డు ఆరీపుల్లానగర్‌లో కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో ఇళ్లలో వాడుకున్న నీరంతా రహదారిపైకి చేరుతోంది. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - **కరీముల్లా** ✔ కాలువల నిర్మాణానికి టెండర్లు పిలిచాం. ఆ ప్రక్రియ పూర్తయితే త్వరలో నిర్మాణ పనులు చేపడతాం. - **అల్తాఫ్, పురపాలక సంఘ ఏఈ** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

నేడు మునిస్వామి తిరునాళ్ల

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని మండలంలోని పేరూరిపాడు గ్రామ సమీపంలో కొండపై కొలువైన మునిస్వామి తిరునాళ్ల నేడు అత్యంత వైభవంగా జరగనుంది. తిరునాళ్ల పురస్కరించుకుని దేవాలయంలోని స్వామి వారి పావుకోళ్లు బుధవారం రాత్రి సమీప గ్రామాల్లో ఊరేగించారు. గురువారం రాత్రికి 2 భారీ విద్యుత్తు ప్రభలు ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్నదానానికి ఏర్పాట్లు చేశారు.

సామాజిక తనిఖీలకు సహకరించాలి

నూజండ్ల, న్యూస్‌టుడే: మండలంలో చేపట్టనున్న ఉపాధి పథకం సామాజిక తనిఖీలకు అందరూ సహకరించాలని స్టేట్ రిసోర్స్ పర్సన్ ఆవులయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి సిబ్బంది, అధికారులతో సమావేశం నిర్వహించారు. రికార్డులు అన్నీ ఇవ్వడంతో పాటు తనిఖీ బృందానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన పనుల తనిఖీ చేపడతామన్నారు. 664 పనులకు సంబంధించి వేతన, సామగ్రికి కేటాయించిన నిధులు వంటి వివరాలు పరిశీలించి లోపాలు నమోదు చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జునరావు, ఏపీవో ఆంజనేయరాజు, ఏఈలు అల్లాభక్షు, యలమంద ఉన్నారు.

సంకల్పంతో విజయపథం

నిజమైన విజయం సంకల్పంతోనే సాధ్యమని నిరూపించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అహర్నిశలు శ్రమించారు. ఏదో ఒక ఉద్యోగం వచ్చిందిలే అని సరిపెట్టుకోకుండా పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. గ్రూప్-2 పరీక్షల తుది ఎంపిక జాబితాలో చోటు దక్కించుకున్న వారి విజయగాథ ఇలా.. – **న్యూస్‌టుడే, సాతులూరు(చిలకలూరిపేట గ్రామీణ), యడ్లపాడు, శావల్యాపురం**

ఎన్టీఆర్ విద్యోన్నతితో..

యడ్లపూడి మండలం సందెపూడి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న **షేక్ బాబర్‌బాషా** గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో సెక్షన్ అధికారిగా ఎంపికయ్యారు. ఎంబీఏ (ఫైనాన్స్) పూర్తి చేసి 2019 నుంచి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఆయన స్వగ్రామం చిలకలూరిపేట మండలంలోని కావూరు. 2014-19లో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి పథకంలో ఎంపికై హైదరాబాద్‌లో సివిల్స్ శిక్షణ పొందిన ఈయన గ్రూప్స్ వైపు వచ్చారు. ఆ పథకం తన జీవితాన్ని మార్చేసిందని, ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే రూ.10వేలతో శిక్షణ తీసుకోగలిగానని తెలిపారు. ఈయన తండ్రి ఆర్ఎంపీ కాగా, తమ్ముడు బాపట్ల జిల్లా నిజాంపట్నం సీహెచ్‌సీలో వైద్యాధికారి.

తల్లిదండ్రుల కష్టం గుర్తెరిగి..

నాదెండ్ల మండలం రాజుగారిపాలెంకు చెందిన **దోకెన వెంకటరావు** అసిస్టెంట్ కార్మిక అధికారిగా ఎంపికయ్యారు. ఆయన తండ్రి గోపాలం, తల్లి మల్లీశ్వరి వ్యవసాయ కూలీలు. చిన్నతనం నుంచి చదువులో రాణించారు. ఇంజినీరింగ్ చదివిన ఈయన 2019లో సచివాలయం గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. మొదట నాదెండ్ల మండలం బుక్కాపురం అనంతరం బదిలీపై ప్రస్తుతం యడ్లపాడు మండలం కొండవీడు, కొత్తపాలెం కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగం చేస్తూనే ప్రతిరోజు 5గంటలు గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధం అయ్యారు. పరీక్షల సమయంలో 80 రోజులు సెలవు పెట్టి ప్రతిరోజూ 17, 18 గంటలు చదివి విజయం సాధించానని చెప్పారు. కష్టపడితే విజయం తథ్యమన్నారు. భవిష్యత్తులో గ్రూప్-1 సాధించి డిప్యూటీ కలెక్టర్ కావాలన్నదే లక్ష్యమన్నారు.

వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి..

శావల్యాపురం మండలం కారుమంచి ఎస్సీ కాలనీకి చెందిన కొమ్మాతోటి జ్ఞానయ్యకు ముగ్గురు కుమార్తెలు. దంపతులు ఇద్దరూ వ్యవసాయ పనులు చేస్తూ పిల్లలకు ఉన్నత విద్యాబుద్ధులు నేర్పించారు. రెండో అమ్మాయి సునీత చిన్నతనం నుంచి విద్యలో మంచి ప్రతిభ కనపరుస్తోంది. ఈమె ప్రాథమిక విద్య అంతా గ్రామంలో పూర్తిచేసి ఆరు నుంచి ఇంటర్ వరకు మద్దిరాల నవోదయలో అభ్యసించారు. కర్ణాటక రాష్ట్రం కలబురగిలో బీటెక్ పూర్తి చేసిన ఈమె గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటి అమరావతిలోని సెక్రటేరియట్‌లో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు.

రెండేళ్ల కష్టం ఫలించింది



కారుమంచికి చెందిన మన్నెం వేణు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాయలసీమ జోన్‌లో సబ్ రిజిస్ట్రార్‌గా అర్హత సాధించారు. చిన్నతనం నుంచి చదువులో మంచి ప్రతిభ కనబరిచేవారు. ప్రాథమిక విద్య గ్రామంలో పూర్తి చేసి, 5నుంచి పదో తరగతి వరకు నరసరావుపేట, ఇంటర్, ఇంజినీరింగ్ హైదరాబాదులో పూర్తి చేశారు. 2019లో సచివాలయంలో గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శిగా ఎంపికై, అనంతరం గ్రూప్-3లో గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శిగా ఈపూరు మండలం గుండేపల్లిలో విధులు నిర్వహించారు. 2019లో నిర్వహించిన గ్రూప్-2లో రాష్ట్ర స్థాయిలో 12వ ర్యాంకు సాధించి ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టరుగా మాచర్లలో శిక్షణ పూర్తి చేసి గిద్దలూరులో విధులు నిర్వహించారు. తాజా ఫలితాల్లో నాన్‌లోకల్ కేటగిరీలో సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపికయ్యారు. ఉద్యోగానికి రెండేళ్లు సెలవు పెట్టి గ్రూప్-2కు సిద్ధమయ్యానని తన కష్టం ఫలించిందన్నారు.

కొండగుర్నాథుడికి భారీ ప్రభలు సిద్ధం

విద్యుత్తు ప్రభ సిద్ధం చేస్తున్న భక్తులు

నూజండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని రవ్వారంలో కొలువైన కొండగుర్నాథస్వామి తిరునాళ్లకు భక్తులు భారీ విద్యుత్తు ప్రభల నిర్మాణం చేపట్టారు. వారం రోజుల నుంచి ప్రభల నిర్మాణ పనులు చేస్తున్నారు. ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని పలు గ్రామాల ప్రజలు స్వామికి ప్రభలు కట్టడం ఆనవాయితీ. ఫిబ్రవరి 1న జరగనున్న తిరునాళ్లకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. రూరల్ సీఐ బ్రహ్మయ్య, ఎస్సై కృష్ణారావు ప్రభల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతోపాటు ఎక్కడెక్కడ పనులు చేపట్టాలో సూచించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు వచ్చి స్థలాలు తీసుకున్నారు.

బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు

హోమ పూజల్లో భక్తులు, అర్చకులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట ఆర్యవైశ్య కల్యాణ మండప ఆవరణలోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం కొనసాగాయి. స్వామికి విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కుంభారాధన, నిత్యహోమం, బలిహరణ, చూర్ణోత్సవం, అవభృదోత్సవం తదితర పూజలు నిర్వహించారు. చక్రస్నానం, పూర్ణాహుతి కార్యక్రమాలు చేపట్టారు. స్వామిని అశ్వవాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు హోమ పూజల్లో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఆలయ, కల్యాణ మండప కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

రవ్వారంలో గాయత్రి హోమం

నూజండ్ల, న్యూస్‌టుడే: రవ్వారం శ్రీ వెంకటేశ్వర జగన్మాత పీఠం వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారు. మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. గాయత్రీ హోమం నిర్వహించారు. రామలింగేశ్వర, ఆంజనేయస్వామికి అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. నిర్వాహకులు దుర్గేశ్వరరావు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదానం నిర్వహించారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

రాతిచక్రాల బిగింపు పూర్తి

చిలకలూరిపేట మండలం కావూరు గ్రామంలో ప్రభ బండి పనులను బుధవారం పూర్తి చేశారు. ఆరు రాతి చక్రాల్లో రెండు కొత్తవి బిగించారు. మూడు ఇరుసులు, ఆరు డొలుపులు, 4 కమ్ములతో బండి నిర్మాణాన్ని పూర్తి చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ**

విద్యతో జీవితం ఉన్నతం

నూజండ్ల, న్యూస్‌టుడే: విలువలతో కూడిన విద్యతోనే ఉన్నతమైన జీవితం సాధ్యమని రైజ్ ఇండియా టీమ్ లీడర్ పుల్లారావు అన్నారు. నూజండ్ల ఆదర్శ పాఠశాల, కళాశాలల్లో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతికి అనుసరించాల్సిన విధానాలు వివరించారు. స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం, వల్లభాయిపటేల్, అంబేడ్కర్, ఎన్టీ రామారావు, జ్యోతిరావు పులె వంటి మహనీయుల జీవిత విశేషాలు వివరిస్తూ వారి అడుగు జాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపల్ పద్మజ, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు భాగవతుల రవికుమార్, సభ్యులు అజయ్‌కుమార్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: జిల్లా తెదేపా అధ్యక్షుడిగా షేక్ జానీ సైదా, కమిటీ సభ్యులు నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాలలో గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారని మండల తెదేపా నేతలు వడ్లమూడి కిషోర్, ఎం.రామారావు, గాడిపర్తి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను విజయవంతం చేయాలని మండలంలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు అభిమానులు తరలిరావాలని కోరారు.

ఖాతాదారులతో తపాలా కార్యాలయం కిటకిట

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: వరుస సెలవుల అనంతరం బ్యాంకులు, తపాలా కార్యాలయాలు బుధవారం ఖాతాదారులతో కిటకిటలాడాయి. దీంతో కొన్నిచోట్ల సర్వర్లు మొరాయించాయి. నరసరావుపేట తపాలాశాఖ కార్యాలయంలో ఖాతాదారులు నగదు జమ, తీసుకునేందుకు ఒక్క కౌంటర్ మాత్రమే కేటాయించడంతో గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. క్యూ లైన్‌లో తరచూ ఖాతాదారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంటుందని ఆవేదన వెలిబుచ్చారు. రద్దీ సమయంలో నైనా రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

మతుకుమల్లి (శావల్యాపురం), న్యూస్‌టుడే: మండలంలో మతుకుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు విశ్రాంత ఉపాధ్యాయురాలు, హిందీ పండిట్ బి.శకుంతలబాయి బీరువా అందచేసినట్లు ప్రధానోపాధ్యాయుడు కె.మురళీ మోహన్ తెలిపారు. ఉపాధ్యాయిని దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

అగ్నిప్రమాద బాధితురాలికి సాయం

వినుకొండ, న్యూస్‌టుడే: మసీదు మాన్యం రెండో వీధిలో పి.ఫాతిమాకు చెందిన ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో కాలిపోయింది. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సమకూర్చిన బియ్యం, వంటసామగ్రి, నగదును ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు చేతుల మీదుగా ఆమెకు బుధవారం అందజేశారు.

సహాయనిధి ఏర్పాటు అభినందనీయం

మాట్లాడుతున్న శివరామయ్య

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: సంగం డైరీ ఉద్యోగులు, పాల ఉత్పత్తిదారులకు ధూళిపాళ్ల వీరయ్య చౌదరి పేరిట మరణ సహాయనిధి, రిటైర్‌మెంట్ పథకాన్ని అందుబాటులోకి తీసుకురావటం అభినందనీయమని డైరీ డైరెక్టర్ కంచర్ల శివరామయ్య అన్నారు. పట్టణంలోని సంగం పాలశీతలీకరణ కేంద్రంలో బుధవారం జిల్లా బ్రాంచి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు వీరయ్య చౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పథకాల అమలు తీరు, ఆర్థిక పరిస్థితిని చర్చించారు. అనంతరం జిల్లా వేతన కార్యదర్శులు, వర్కర్ల యూనియన్ నూతన కమిటీని ఎంపిక చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన డైరెక్టర్లు, మేనేజర్లు, అధ్యక్షులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

70 కుటుంబాలు తెదేపాలో చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చీఫ్ విప్ ఆంజనేయులు

పొట్లూరు(శావల్యాపురం), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని పొట్లూరులో బీసీ, ఎస్సీ కాలనీలతో పాటు, గ్రామానికి చెందిన 70 కుటుంబాల వారు వైకాపాను వీడి తెదేపాలో చేరినట్లు పార్టీ మండల అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు తెలిపారు. వినుకొండలోని తన క్యాంపు కార్యాలయంలో చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు వారందరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అనేక పరిశ్రమలు తీసుకుని వస్తున్నారని, దీంతో యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావడంతో తట్టుకోలేక వైకాపా నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గడుపూడి విశ్వనాథం, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు గడుపూడి ప్రసాద్, యువత అధ్యక్షుడు గోనుగుంట్ల ధనుంజయ్, పొందూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ వ్యవస్థపై అవగాహన అవసరం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ విశ్లేషణ అంశాలపై మెంటార్లు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు కె.అమలకుమారి అన్నారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో బుధవారం 26 జిల్లాల నుంచి వచ్చిన మెంటార్లకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె పొలంబడి ప్రాముఖ్యత, దాని ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు, క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన విధానాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయం అమలుతో రైతుల ఉత్పత్తి వ్యయాలు తగ్గి, ఆదాయం పెరుగుతుందని, అదే సమయంలో నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో కిరణ్మయి, స్రవంతి, శృతి, సత్య, నీతూ ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

విజయనగరం, న్యూస్‌టుడే: విజయనగరం రెండో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో ఓ యువకుడు బుధవారం అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఎస్సై కృష్ణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ (20) ఏడాది క్రితం నగరంలోని ఎన్‌వీఎన్ బ్లడ్ బ్యాంక్‌లో పనికి చేరాడు. మంగళవారం రాత్రి భోజనం అనంతరం సమీప గదికి వెళ్లాడు. బుధవారం ఉదయం బయటకు రాకపోయే సరికి సహచర సిబ్బంది పరిశీలించగా ఉరేసుకున్న స్థితిలో కనిపించాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహారాజా ఆసుపత్రికి తరలించారు. మృతిపై అనుమానాలు ఉన్నాయని మృతుడి తండ్రి నారాయణస్వామి చెప్పినట్లు ఎస్సై తెలిపారు.

రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి ..

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి (55) మృతి చెంది ఉన్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వివరాలు తెలిసిన వారు వినుకొండ పట్టణ పోలీసులను సంప్రదించాలని సీఐ ప్రభాకర్ తలిపారు.

కొండ్రముట్ల వీఆర్వో మృతికి సంతాపం

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలో కొండ్రముట్ల వీఆర్వో ఓబులశెట్టి పిచ్చయ్య (39) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతిచెందారు. అగ్నిగుండాల గ్రామానికి చెందిన ఈయన ఆరేళ్లుగా కొండ్రముట్ల వీఆర్వోగా పనిచేస్తున్నారు. ఆరోగ్యం బాగా లేకపోవడంతో గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈయన మృతికి పలువురు, అధికారులు సంతాపం వెలిబుచ్చారు.

విద్యుదాఘాతంతో మహిళకు గాయాలు

గణపవరం (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం గణపవరం గ్రామ శివాలయం బజారు సమీపంలోని నూర్‌బాషా వీధిలో షేక్ ఫకీరమ్మ అనే మహిళ విద్యుదాఘాతానికి గురైంది. ఈమె దుస్తులు ఉతికి ఆరేసేందుకు ఇంటి పైకి వెళ్లింది. ఈ క్రమంలో దుస్తులు విదిలిస్తుండగా పైన ఉన్న విద్యుత్తు తీగలకు తగిలి విద్యుదాఘాతానికి గురైంది. వీపు భాగంలో 50శాతం కాలిపోయింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది హుటాహుటిన బాధితురాలిని చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు.

సమస్యలు ఏకరవు పెట్టిన కౌన్సిలర్లు

చైర్మన్ రఫాని

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్మన్ ఎస్కే రఫాని అధ్యక్షతన బుధవారం జరిగింది. పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లోని సమస్యలను ఏకరవు పెట్టారు. ఎన్నార్టీ సెంటర్ ఐటీసీ గోదాముల దగ్గర రోడ్డు పక్కన నిర్మిస్తున్న దుకాణాలు స్థానిక చిరు వ్యాపారులకే ఇవ్వాలని వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు కోరారు. దీనిపై ఛైర్మన్ మాట్లాడుతూ చిరు వ్యాపారుల కోసం తాత్కాలికంగా మొత్తం 56 దుకాణాల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. 34వ వార్డు కౌన్సిలర్ వడితే కోట్యానాయక్ మాట్లాడుతూ సుగాలీకాలనీ కమ్యూనిటీ భవనంపై కల్యాణ మండపం నిర్మాణం కొనసాగించాలని కోరారు. 22వ వార్డు కౌన్సిలర్ కూనల ప్రమీల మాట్లాడుతూ గాంధీపేటలో పైపులైన్ కోసం గుంతలు తవ్వి వదిలేశారని రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. పనులు త్వరగా అయ్యేలా చూస్తామని డీఈ రహీం తెలిపారు. సమావేశంలో పురపాలక సంఘ కమిషనర్ శ్రీహరిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అరకొర పనులతో అవస్థలు

నరసరావుపేట పట్టణ శివారున ఇస్సపాలెం నుంచి జొన్నలగడ్డ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు అరకొరగా చేయడంతో వాహనచోదకులు, అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు వెంట పంట పొలాలు ఉండటంతో నిర్మాణం పూర్తి కాని రోడ్డుపై మట్టి లేచి పంట పొలాలపై పడుతుండటంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. ఈ విషయాన్ని అధికారులకు చెప్పినా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పీఐయూ జేఈఈ ప్రసన్నకుమార్‌ను వివరణ కోరగా 2.5 కి.మీ దూరం రోడ్డు నిర్మాణ పనులకు రూ.కోటి నిధులు అవసరమని ప్రతిపాదనలు పంపామని, రూ.40 లక్షలు మాత్రమే వచ్చాయన్నారు. విడుదలైన నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేశామని, ఇంకా కొంత రోడ్డు పనులు చేయాల్సి ఉందని, నిధులు రాగానే పనులు పూర్తి చేస్తామని చెప్పారు. **- న్యూస్‌టుడే, ఇస్సపాలెం (నరసరావుపేట సెంట్రల్)**

అగ్రశ్రేణి పట్టణ స్థానిక సంస్థగా చిలకలూరిపేట

• ఆమోదించిన కౌన్సిలర్లు • ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు

పండరీపురం(చిలకలూరిపేట పట్టణం), గ్రామీణ, న్యూస్‌టుడే

పట్టణంలో ప్రధాన రహదారి

చిలకలూరిపేట పురపాలక సంఘం త్వరలో అగ్రశ్రేణి పట్టణ స్థానిక సంస్థ (సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీ)గా మారనుంది. దీనికి సంబంధించిన అన్ని అర్హతలు ఉండటంతో కౌన్సిల్ అజెండాలో తీర్మానం పెట్టడంతో కౌన్సిల్ సభ్యులు కూడా ఆమోదించారు. చిలకలూరిపేట 25 ఏళ్లుగా గ్రేడ్-1 మున్సిపాలిటీగా కొనసాగుతోంది. ప్రభుత్వ ఉత్తర్వులు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ నిబంధనల ప్రకారం రూ.8 కోట్లు లేదా అంతకు పైబడి వార్షిక ఆదాయం వస్తే సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్నతీకరించవచ్చు. ప్రస్తుతం చిలకలూరిపేట మున్సిపాలిటీ వార్షిక ఆదాయం రూ.22.10 కోట్లుగా ఉండటంతో పాటు 1,16,716 జనాభా ఉంది. పట్టణం నుంచే జాతీయ రహదారి వెళ్లడం, వ్యాపార వాణిజ్య సేవలు వేగంగా విస్తరిస్తుండటంతో గ్రేడ్-1 తర్వాత స్పెషల్ గ్రేడ్‌గా అప్‌గ్రేడ్ అవ్వాల్సి ఉన్నా.. ఏకంగా సెలక్షన్ గ్రేడ్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రతిపాదనలు పంపేందుకు సిద్ధమయ్యారు. సెలక్షన్ గ్రేడ్ అనంతరం కార్పొరేషన్ స్థాయికి వెళ్తుంది.

ఎన్నో ఉపయోగాలు

చిలకలూరిపేట సెలక్షన్ గ్రేడ్‌గా అప్‌గ్రేడ్ అయితే ఉద్యోగుల సంఖ్య పెరగడం, ఇంజినీరింగ్ సెక్షన్‌లో ఈఈ పోస్టు, గ్రేడ్-1, ప్రభుత్వం మంజూరు చేసే నిధుల వాటా పెరగడంతో పాటు మరెన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయి. తద్వారా తాగునీటి సౌకర్యం మరింత మెరుగుపడటం, రహదారుల విస్తరణ, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ వంటి వసతులు సమకూరనున్నాయి.

ఎమ్మెల్యే ప్రత్తిపాటి చొరవతో..

గ్రేడ్-1గా ఉన్న చిలకలూరిపేట పురపాలక సంఘం సెలక్షన్ గ్రేడ్‌గా మారేందుకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పూర్తి సహకారం అందిస్తున్నారని పురపాలక సంఘ కమిషనర్ శ్రీహరిబాబు తెలిపారు. ఆయన చొరవతోనే కౌన్సిల్‌లో తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు. చిలకలూరిపేట అభివృద్ధే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామని, సెలక్షన్ గ్రేడ్‌గా మారితే చిలకలూరిపేటకు మరిన్ని నిధులు సమకూరి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అవకాశం లభిస్తుందన్నారు.

మున్సిపాలిటీగా మారిందెప్పుడంటే: 30-01-1964
గ్రేడ్-2గా : 28-04-1980, గ్రేడ్-1గా : 18-05-2001

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల



ఎమ్మెల్యే చొరవతో కాలువ నిర్మాణం

అమరావతి, న్యూస్‌టుడే: వర్షాకాలంలో వచ్చే వరదలకు ధరణికోటలోని జైల్‌సింగ్ కాలనీ నీట మునుగుతోంది. దక్షిణం వైపున పంట పొలాల నుంచి వచ్చే వరద కాలనీలోకి చేరుతోంది. కొన్నేళ్లుగా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు వేడుకున్నా ఫలితం లేదు. ఇటీవల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దృష్టికి కాలనీ వాసులు తీసుకొచ్చారు. పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే వరద నీరు వెళ్లేలా కాలువ నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పరిషత్ నిధులు రూ.15 లక్షలతో కాలువ నిర్మాణం చేపడుతున్నారు. ముంపు సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

ప్రత్యేక ప్రార్థనలు

అచ్చంపేట: ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ స్థానిక యోరూషలేం చర్చి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెలుగు రాష్ట్రాల హెబ్రోను చర్చి ప్రతినిధులు కె.ఎస్.శ్యాంసన్, కె.డి.కృపావరం(హైదరాబాద్) ఆధ్వర్యంలో రెండురోజుల పాటు అచ్చంపేటలో పాస్టర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సందేశాలు వినిపించారు.

యువతకు ఉద్యోగావకాశాలు

మాచర్ల: కంపెనీల ప్రతినిధులతో కళాశాల బృందం

క్రోసూరులో యువతతో కంపెనీల ప్రతినిధులు, అధికారులు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మాచర్ల మండలం అలుగురాజుపల్లి సమీపంలోని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో 520 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కరస్పాండెంట్ జున్నా శ్రీనివాస రెడ్డి తెలిపారు. 2500 మంది విద్యార్థులు జాబ్‌మేళాలో రిజిస్ట్రేషన్ చేసుకోగా 1550 మంది హాజరయ్యారన్నారు. వీరిలో 520 మంది ఎంపిక కాగా.. ఇప్పటికే 268 మందికి ఆఫర్ లెటర్లు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

క్రోసూరు(అచ్చంపేట): రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు జాబ్‌మేళాల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, జిల్లా ఉపాధికల్పనాధికారి రవీంద్రనాయక్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో మాట్లాడారు. 12 రకాల కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై 52 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు పీవో రవీంద్ర తెలిపారు.

పాఠశాలకు విరాళం

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మదర్ థెరిస్సా సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌కేసీ కాలనీ మండల పరిషత్ పాఠశాలకు రూ.20 వేలు వితరణ చేశారు. సేవాసమితి ప్రోగ్రాం ఆర్గనైజర్ శ్రీనివాసరావు తండ్రి బాలవెంకయ్య జ్ఞాపకార్థం తరగతి గదులకు రంగులు వేయించి, గేటును అమర్చారు. తాగునీటి క్యాన్లు ఏర్పాటు చేశారు. అలాగే నరసరావుపేటలోని లిటిల్ హార్ట్స్ అనాథాశ్రమానికి రూ.5 వేలు అందజేశారు. సేవాసమితి అధ్యక్షుడు జక్కిరెడ్డి మర్రెడ్డి మరో రూ.10 వేలు విరాళాన్ని పాఠశాలకు ప్రకటించారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

దుర్గి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నామని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గంగాధరబాబు, కౌన్సిల్ సభ్యుడు అనంతరామయ్య తెలిపారు. బుధవారం పలువురు ఉపాధ్యాయులను కలిసి సమస్యలపై ఈనెల 30న తహసీల్దార్లకు వినతి పత్రాలు అందించాలని కోరారు.

ఎస్సీ కమిషన్ సభ్యులకు వినతి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని బేడ బుడగ జంగం సంఘీయులు ఎస్సీ కమిషన్ సభ్యులను కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఎస్సీ కమిషన్ సభ్యులు పిన్నెల్లి గ్రామానికి వెళ్లి, సాల్మన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. అనంతరం వారిని బేడ బుడగ జంగాల కుల ధ్రువీకరణ సమస్యపై విన్నవించారు. రాష్ట్ర విభజన నుంచి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం లేదని, న్యాయం చేయాలని కోరారు.

ఉద్యోగులకు న్యాయం చేయాలి

మాచర్ల పట్టణం: ఏపీ గృహనిర్మాణ కార్పొరేషన్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకుడు సాతులూరి మరియదాసు కోరారు. కార్పొరేషన్‌లో ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యతనిస్తూ, 20 ఏళ్లుగా తక్కువ వేతనాలతో సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలపై సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు.

రోడ్డు ప్రమాదంపై కేసు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు ఏఎస్సై శ్రీనివాసరావు బుధవారం కేసు నమోదు చేశారు. 19వ తేదీన హైదరాబాద్ నుంచి ఒంగోలు వెళుతున్న ఆర్టీసీ బస్సు పట్టణంలోని ఖలీల్ జంక్షన్ వద్ద ఆటోను ఢీకొంది. ఆటోడ్రైవర్ రామారావు, ప్రయాణికురాలు శివపార్వతికి తీవ్ర గాయాలయ్యాయి.







(c) eenadu

ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
పల్నాడు జిల్లా టి.డి.పి ఉపాధ్యక్షులు
ఛైర్మన్: DNR ఫౌండేషన్
మా గురువర్యులు, స్ఫూర్తి ప్రదాత DNR ఫౌండేషన్ ఛైర్మన్
"శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు" నేడు పల్నాడు జిల్లా టి.డి.పి
ఉపాధ్యక్షులుగా ప్రమాణస్వీకారం సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ...
జంపాల వెంకటేష్
DNR యూత్, సత్తెనపల్లి


ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
పల్నాడు జిల్లా TDP ఉపాధ్యక్షులు, ఛైర్మన్ : DNR ఫౌండేషన్
మాకు దైవసమానులు... స్ఫూర్తిప్రధాత, DNR ఫౌండేషన్ అధినేత
శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
నేడు పల్నాడు జిల్లా TDP
ఉపాధ్యక్షులుగా ప్రమాణస్వీకారం
చేయు శుభసందర్భంగా
శుభాకాంక్షలు తెలియజేస్తూ...
బత్తుల వెంకట్రామయ్య
DNR యూత్, సత్తెనపల్లి

ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
పల్నాడు జిల్లా TDP ఉపాధ్యక్షులు, ఛైర్మన్ : DNR ఫౌండేషన్
మాకు దైవసమానులు... స్ఫూర్తిప్రధాత,
DNR ఫౌండేషన్ అధినేత
శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
నేడు పల్నాడు జిల్లా TDP ఉపాధ్యక్షులుగా
ప్రమాణస్వీకారం చేయు శుభసందర్భంగా
శుభాకాంక్షలు తెలియజేస్తూ...
గింజుపల్లి సాయికృష్ణ
DNR యూత్, సత్తెనపల్లి

ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
పల్నాడు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు
ఛైర్మన్: DNR ఫౌండేషన్
మా ఆత్మీయ నాయకులు, మాకు వెన్నంటి ఉండి ప్రోత్సాహము
అందించి, మమ్ములను ఆదర్శవంతులుగా తీర్చిదిద్దిన గురుసమానులు
గౌ॥ శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
నేడు పల్నాడు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారము
చేస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ..
నలజాల అశోక్
DNR యూత్, సత్తెనపల్లి

ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
ఛైర్మన్: DNR ఫౌండేషన్, సత్తెనపల్లి
పల్నాడు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు
ప్రజా సంక్షేమం కోసం, రాజకీయ రంగంలోకి వచ్చిన
మా గురువర్యులు గౌ॥ శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
నేడు పల్నాడు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం
చేయుచున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ..
సయ్యద్ బాషు
DNR యూత్, సత్తెనపల్లి

ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
పల్నాడు జిల్లా టి.డి.పి ఉపాధ్యక్షులు
ఛైర్మన్: DNR ఫౌండేషన్
ప్రజా సేవలో పునరంకితమయ్యే ప్రజా నాయకులు... DNR ఫౌండేషన్
ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ... ఆపదలో ఉన్న వారికి చేయూతనిచ్చే
మంచి మనస్సు గల వ్యక్తి "శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు"
నేడు పల్నాడు జిల్లా టి.డి.పి ఉపాధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేయుచున్న
శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...
పులబోలు దినేష్
DNR యూత్


ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
పల్నాడు జిల్లా టి.డి.పి ఉపాధ్యక్షులు
ఛైర్మన్: DNR ఫౌండేషన్
నిగర్వి, సహృదయులు, మా అందరికి ఆదర్శమూర్తి,
పెద్దలు "శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు"
నేడు పల్నాడు జిల్లా టి.డి.పి ఉపాధ్యక్షులుగా ప్రమాణస్వీకారం
చేయుచున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...
మందడపు వినయ్
DNR యూత్

ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
పల్నాడు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు
ఛైర్మన్: DNR ఫౌండేషన్
నిబద్ధత కల్గిన నాయకులు, మాకు ఆత్మీయులు స్నేహశీలి
గౌ॥ శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారు
నేడు పల్నాడు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారము
చేస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ..
పేరం హరిబాబు
PACS డైరెక్టర్, పాకాలపాడు
DNR యూత్, సత్తెనపల్లి

(c) eenadu

సత్తెనపల్లి

•సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

రేషన్ సక్రమంగా అందించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

కారంపూడి, న్యూస్‌టుడే: చౌకధరల దుకాణాల డీలర్లు కార్డుదారులకు నిత్యావసర సరకులు సక్రమంగా అందించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచించారు. బుధవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో సీఎస్ డీటీ బాషా నేతృత్వంలో మాచర్ల పట్టణ రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దుకాణాలకు వచ్చే కార్డుదారులకు ఎటువంటి ఆటంకం లేకుండా సరకులు అందజేయాలన్నారు. 65 ఏళ్లు పైబడిన వారికి ఇళ్ల వద్దకే వెళ్లి సరకులు అందించాలన్నారు. డీలర్లు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

6న జాబ్‌మేళా

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: నిరుద్యోగ సమస్య నిర్మూలనకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చెప్పారు. వచ్చే నెల 6న నిర్వహించతలపెట్టిన జాబ్‌మేళా గోడపత్రికలు, కరపత్రాలను పట్టణంలోని తన కార్యాలయంలో బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో భాగం క్రమం తప్పకుండా జాబ్‌మేళాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు, పార్టీ నాయకులు నాగేశ్వరరావు, మస్తాన్‌వలి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తాం

రైతుల సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి

అమరావతి, న్యూస్‌టుడే: భూ సమీకరణ గ్రామాల్లో రైతుల భూ సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం భూ సమీకరణ గ్రామాలైన కర్లపూడి, యండ్రాయి, పెదమద్దూరు గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. రెవెన్యూ సమస్యలపై వీఆర్వోకి అర్జీ అందజేస్తే తహసీల్దార్ స్థాయిలో వెంటనే పరిష్కారం అవుతుందన్నారు. కర్లపూడి, పెదమద్దూరు గ్రామాల్లో సుమారు 30 ఎకరాలకు సంబంధించి సమస్య గుర్తించామన్నారు. న్యాయ సమస్యలు ఉన్న భూములను తీసుకోరని తెలిపారు. అనంతరం కొంతమంది రైతులు ఆర్డీవోకు భూ సమీకరణకు అంగీకార పత్రాలు అందజేశారు. తహసీల్దార్ డానియేలు, సీఆర్డీఏ అధికారి ఏసురత్నం, జాస్తి వీరాంజనేయులు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

కూడళ్ల కబ్జా.. వ్యాపారుల దర్జా

మాచర్ల క్రాస్‌లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన దుకాణాలు

నారాయణపురం, రైల్వేస్టేషన్ రోడ్డు (దాచేపల్లి), న్యూస్‌టుడే

దాచేపల్లి పట్టణ పరిధిలోని ప్రధాన కూడళ్లలో రహదారి స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. కొందరు వ్యాపారులు విలువైన ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుని దుకాణాలు నిర్మించి, అద్దెలకు ఇస్తున్నారు. మరికొందరు బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. ఫలితంగా వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఏర్పడి, కూడళ్ల వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య వెంటాడుతోంది.

☛ దాచేపల్లి వ్యాపార లావాదేవీలకు అనుకూలంగా ఉంది. దీంతో ఇక్కడి స్థలాలకు గిరాకీ పెరిగింది. సెంటు భూమి రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు పలుకుతోంది. ఈ క్రమంలో ప్రధాన రోడ్ల వెంట ఆక్రమణలకు తెరలేపుతున్నారు. రాత్రికి రాత్రే షెడ్లు, గదులు ఏర్పాటు చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు స్పష్టంగా కనిపిస్తున్నా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

☛ ప్రధానంగా మాచర్ల క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారి ఏర్పాటయ్యాక ఇరువైపులా స్థలాలను ఆక్రమించేశారు. ఇది రద్దీ ప్రాంతం కావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే ఆర్‌అండ్‌బి బంగ్లా సెంటర్, ప్రధాన సెంటర్లలో సర్వీస్ రోడ్డును పూర్తిగా పూలు, పండ్ల దుకాణదారులు కబ్జా చేశారు. అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత అధ్వానంగా తయారవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

పెరటి, తోటల పెంపకంపై అవగాహన

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఇంట్లో నుంచి వెలువడే తడిచెత్త వ్యర్థాలను బయట పారేయకుండా, వాటితో ఎరువు తయారుచేసి పెరటి, మిద్దె తోటల పెంపకాన్ని చేపట్టాలని ఏఐఐఎల్ఎస్‌జీ జిల్లా సమన్వయకర్త శివపార్వతి మహిళల్ని కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2026లో భాగంగా పట్టణంలోని 11, 12, 13, 14 వార్డుల్లో బుధవారం హోం కంపోస్టుపై మహిళలకు అవగాహన కల్పించారు. మెప్మా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పశుగణాభివృద్ధికి ప్రభుత్వం కృషి

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుసంపద అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆ శాఖ సహాయ సంచాలకులు అనిల్‌కుమార్, పుల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం భీమవరం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరంలో వారు మాట్లాడారు. శిబిరాన్ని సర్పంచి యోనా ప్రారంభించారు.

గురజాల: ప్రభుత్వం నిర్వహించే పశువైద్య శిబిరాలకు మంచి స్పందన వచ్చిందని ఏడీ సరోజదేవి, వైద్యులు ఉమామహేశ్వరి తెలిపారు. చర్లగుడిపాడు, అంబాపురం గ్రామాల్లో బుధవారం వైద్య శిబిరాలు నిర్వహించారు.

రుచి, శుచితో ఆహారం వడ్డించండి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రుచి.. శుచితో ఆహార పదార్థాలను ప్రజలకు వడ్డించాలని మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ సూచించారు. పట్టణంలోని తాలుకా సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. అల్పాహారం, భోజనం రుచిగా అందించాలని కోరారు. క్యాంటీన్‌లో అల్పాహారం తింటున్న వారితో మాట్లాడారు. ప్రజలు కోరుకునే విధంగా ఆహార పదార్థాల నాణ్యత ఉండాలని నిర్వాహకుల్ని కోరారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయసారథి పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

మాట్లాడుతున్న సీడీపీవో కృష్ణవేణి

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో ఎన్నో అనర్థాలు తలెత్తుతాయని, మహిళల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు దెబ్బతింటుందని సీడీపీవో కృష్ణవేణి తెలిపారు. బుధవారం మాచర్ల మండలం రేగులవరం తండాలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు 18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది షేక్ ఖాసిం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

చూసిన కనులదే భాగ్యం

స్వామి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

రథోత్సవం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని, డీఎస్పీ జగదీష్, ఆర్డీవో మురళీకృష్ణ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రజాశక్తినగర్‌లో ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల సందర్భంగా బుధవారం సీతారాముల కల్యాణం, రథోత్సవం వైభవంగా నిర్వహించారు. వేదికపై సీతారాముల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. పలువురు పుణ్యదంపతులు పీటలపై కూర్చోగా పూజారులు కల్యాణ క్రతువు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. మహాఅన్నదాన కార్యక్రమాన్ని దేవస్థానం కమిటీ సభ్యులు చేపట్టారు. సాయంత్రం రథోత్సవం వైభవంగా సాగింది. ఎమ్మెల్యే యరపతినేని, డీఎస్పీ జగదీష్, ఆర్డీవో మురళీకృష్ణ రథోత్సవం ప్రారంభించారు. భక్తులకు సృజన సహస్ర వారు మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేయగా, పట్టణ తెదేపా ఆధ్వర్యంలో, చలువాది ఫౌండేషన్, తిరుమల ఆక్స్‌ఫర్డు ఆధ్వర్యంలో మజ్జిగను పంపిణీ చేశారు.

డెమోక్రటిక్ పీఆర్‌టీయూ నూతన కార్యవర్గ ఎన్నిక

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: డెమోక్రటిక్ పీఆర్‌టీయూ జిల్లా నూతన అధ్యక్షుడిగా జువ్వా జ్ఞానేశ్వరరావు ఎన్నికయ్యారు. పట్టణంలోని అంజి మెమోరియల్ పాఠశాలలో బుధవారం ఆ ఉపాధ్యాయ సంఘ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ గౌరవాధ్యక్షుడిగా నర్రా సుధాకరరావు, ప్రధాన కార్యదర్శిగా చొప్పర కమలాకరరావు ఎన్నికయ్యారు. ఆర్థిక కార్యదర్శిగా దేవిరెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడిగా బుల్లా రామారావు, జిల్లా కార్యదర్శిగా ఎం.సుబ్బారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా వి.మురళీకృష్ణ, రాష్ట్ర కార్యదర్శిగా బంకా వాసుబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బెల్లంకొండ నాగసాయి ప్రసాద్, లాకు పిచ్చయ్యలను ఎన్నుకున్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

పల్నాడు జిల్లా గురజాల మండలం గంగవరం గ్రామానికి చెందిన చలవాది నాగేశ్వరరావు గారి భార్య వీరమ్మ గారికి సంబంధించిన ఒరిజినల్ ఇంటి డాక్యుమెంట్ నెం-865/2022 గురజాల నుండి పిడుగురాళ్ల బస్సులో ప్రయాణించుచుండగా పోయినది. ఈ డాక్యుమెంట్ ఎవరికైన దొరికినచో ఈ క్రింది అడ్రసుకు తెలియపరచగలరు.

చలవాది వీరమ్మ W/o నాగేశ్వరరావు, 4వ వార్డు, D.No. 4-23, గంగవరం గ్రామం, గురజాల (మం) పల్నాడు జిల్లా

✆ 7095192294

ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

అమరావతి, న్యూస్‌టుడే: వచ్చే నెల 12 నుంచి 21 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి సూచించారు. బుధవారం అమరేశ్వరాలయంలో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన సమీక్షించారు. 15న మహాశివరాత్రి, 17న రథోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. గతంలో జరిగిన లోటుపాట్లను దృష్టిలో ఉంచుకుని, తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో సూచించారు.

అధికారుల గైర్హాజరుపై అసహనం

మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై బుధవారం ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించగా, కొన్ని శాఖలకు చెందిన అధికారులు గైర్హాజరయ్యారు. దీనిపై ఆర్డీవో అసహనం వ్యక్తం చేస్తూ సాయంత్రం 4 గంటలకు సమావేశం వాయిదా వేశారు. సాయంత్రం సమావేశానికి వచ్చిన అధికారులతో ఆర్డీవో మాట్లాడుతూ గైర్హాజరైన వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈవో రేఖ, సీఐ అచ్చయ్య, తహసీల్దార్ డానియేల్, విద్యుత్తుశాఖ డీఈ వెంకటేశ్వరరావు, ఆర్టీసీ డీఎం రామకృష్ణ పాల్గొన్నారు.

కమనీయం.. కల్యాణం

లక్ష్మీనరసింహుడు

మోర్జంపాడు(మాచవరం), న్యూస్‌టుడే: శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం బుధవారం మోర్జంపాడులో వైభవంగా నిర్వహించారు. స్వామి దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించి, పెళ్లి కుమారుడు, కుమార్తెగా అలంకరించారు. ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన మండపంలో క్రతువు నిర్వహించారు. వేడుక తిలకించి భక్తజనం పరవశించారు. పెద్దసంఖ్యలో భక్తులు మూలవిరాట్టును దర్శించుకుని పూజలు చేశారు.

జడ్పీ పాఠశాల వార్షికోత్సవం

విజేతలతో నాయకులు, ఉపాధ్యాయులు

క్రోసూరు(అచ్చంపేట): ఆనందోత్సాహాల మధ్య బుధవారం క్రోసూరు జడ్పీ పాఠశాల వార్షికోత్సవం జరిగింది. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు యార్డు మాజీ ఛైర్మన్ కాశయ్య, ఎంపీపీ కోటయ్య, ఎంఈవో-2 గణేష్ పతకాలు అందజేశారు. గ్రంథాలయ కమిటీ ఛైర్మన్ మైసూరు బాబు, ప్రధానోపాధ్యాయుడు బాబూరావు, మరియదాస్ తదితరులు పాఠశాల ప్రగతి గురించి వివరించారు.



ఆదాయం బాగున్నా.. వసతులు లేవన్నా

పెచ్చులూడిన పెంకుల కప్పుతో కార్యాలయం

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వానికి రూ.లక్షల్లో ఆదాయం తెచ్చిపెడుతున్నా కనీస సౌకర్యాలు లేని దుస్థితికి మాచర్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం చేరింది. నిత్యం వందలాదిగా రిజిస్ట్రేషన్, స్టాంప్ అవసరాల నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. ప్రవేశ ద్వారం నుంచి కార్యాలయంలోకి వెళ్లడానికి వాహనాలతో అడ్డంకులు ఏర్పడుతున్నాయి. కార్యాలయం పైకప్పు పెచ్చులూడి శిథిలావస్థకు చేరింది. వినియోగదారులు కనీసం కూర్చోవడానికి కూడా సరైన వసతి లేదు. మరుగుదొడ్లు ఉన్నా వినియోగంలో లేవు. గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5,746 రిజిస్ట్రేషన్లు కాగా.. ప్రభుత్వానికి రూ.16.48 కోట్ల ఆదాయం సమకూరింది. రూ.కోట్లు సమకూర్చే శాఖలోని భవనాలే శిథిలావస్థలో ఉన్నాయని పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. 2013లో అప్పటి ప్రభుత్వ హయాంలో రూ.65 లక్షల వ్యయంతో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవు. గతంలో వచ్చిన వరదల కారణంగా కార్యాలయం నీట మునిగి, రికార్డులన్నీ తడిసిపోయాయి. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఖర్చు 'తడి'సి మోపెడు

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: పొలాల పక్కనే ప్రధాన కాలువ ఉంది. నీరు నిండుగా ప్రవహిస్తోంది. కానీ పొలాలకు అందని దుస్థితి నెలకొంది. దైద, గొట్టిముక్కల మేజర్ కాలువ పక్కనే పొలాలు ఉన్నాయి. పత్తి, మిరప, మాగాణి పంటలు రైతులు సాగు చేస్తున్నారు. తూములు ఏర్పాటు చేయకపోవడంతో పంటలకు నీరు అందించేందుకు కాలువకు ఇంజిన్లు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఖర్చు ఎకరాకు రూ.3 వేలకుపైగా అవుతోంది. తూములు ఏర్పాటు చేస్తే కష్టాలు తీరుతాయని రైతులు కోరుతున్నారు.

దైద మేజర్ కాలువపై ఏర్పాటు చేసిన ఇంజిన్

అతి వేగం వద్దు

అవగాహన కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు, అధికారులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: గామాలపాడు శివారులోని ఆంధ్ర సిమెంట్స్ (సాగర్ గ్రూప్) ఆధ్వర్యంలో 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవం-2025 ముగింపు కార్యక్రమాలు 'సడక్ సురక్ష - జీవన్ రక్ష' అనే నినాదంతో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీవో) సంజీవ్ కుమార్ భద్రత పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులు, కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమన్నారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు మాట్లాడుతూ 2026 నాటికి జీరో ప్రమాదాలు లక్ష్యంగా భద్రతా చర్యలు కట్టుదిట్టం చేస్తామన్నారు. మాచర్ల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేషురెడ్డి, ఉద్యోగులు, కార్మికులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం దుర్గ పబ్లిక్ స్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ మల్లికార్జున శాస్త్రి, సాగర్ సిమెంట్స్ ప్రతినిధులు మణిప్రసాద్, శంకర్‌నారాయణ రెడ్డి, రామకృష్ణ, భరత్ భూషణ్, నాగభూషణ్, వీర ప్రకాష్, కొండారెడ్డి, గణేష్, నరసింహులు, మనోజ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం

రాజుపాలెం, న్యూస్‌టుడే: పండిన పంటను దళారీ వ్యవస్థ లేకుండా నిర్దేశించిన ధరలకు నేరుగా కంపెనీ కొనుగోలు చేసే ఒప్పందంతోనే ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని నరసరావుపేట ఉద్యానశాఖాధికారి నబీరసూల్ అన్నారు. బుధవారం ఉప్పలపాడులో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నూరు శాతం రాయితీపై ప్రభుత్వం మొక్కలను అందిస్తుందని, రైతులు వినియోగించుకోవాలన్నారు.

బాలుడి దుర్మరణం

కుమారుడి మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి నందిని

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు మృతి చెందాడు. గురజాల మండలం దైద గ్రామానికి చెందిన నందిని భర్త గోపి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆమె దాచేపల్లిలో ఓ లాడ్జిలో పని చేస్తూ కుమారుడు మహేష్ (7)తో కలిసి జీవనం సాగిస్తోంది. అదే లాడ్జిలో పనిచేసే శ్రీను అనే వ్యక్తి ఆమె కుమారుడిని ఇంటి వద్ద దింపుతానని ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని బయలుదేరాడు. పట్టణంలోని కారంపూడి రోడ్డు సమీపంలో ముందు వెళ్తున్న ఆటోను తప్పించబోయి పక్కనే వస్తున్న లారీని ఢీకొట్టాడు. ఈ ఘటనతో మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లి నందిని అక్కడికి చేరుకుని బోరున విలపించింది. తనకు దిక్కెవరయ్యా అంటూ కన్నీటిపర్యంతమైంది. ఎస్సై ఖాసింవలి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

కేంద్రీయ విద్యాలయం సిద్ధం

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్లలో కేంద్రీయ విద్యాలయంలో తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. 2026-27 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు అనుమతి రావడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. తొలుత తాళ్లపల్లిలో విద్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదించినా, అక్కడ భవన నిర్మాణాలకు అనువైన భూమి అందుబాటులో లేకపోవడంతో మాచర్లకు మార్చారు. పట్టణంలోని ఎస్కేబీఆర్ కళాశాల సమీపంలో రెవెన్యూ అధికారులు భూమిని గుర్తించారు. భవన నిర్మాణాలు చేపట్టకపోవడంతో పీడబ్ల్యూడీ కాలనీలోని బాలుర ఉన్నత పాఠశాలలో కలెక్టర్ సూచనల మేరకు 9 పాత గదులు, నూతనంగా నిర్మించిన మరో 4 గదులను విద్యాలయానికి కేటాయించారు. మొత్తం 13 గదుల్లో విద్యాలయం ప్రారంభానికి సిద్ధమైంది. మార్చి నెల నుంచి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

విద్యాలయానికి కేటాయించిన గదులు

(c) eenadu

ఈనాడు పార్వతీపురం మన్యం

ఈనాడు జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు నేడు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాస్థాయి జూనియర్ కళాశాలల ప్రతిభా పాటవ పోటీలకు రంగం సిద్ధమైంది. విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఏజీఎల్ డిగ్రీ కళాశాలలో గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానున్నాయి. గత నాలుగు నెలలుగా విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పరిధిలో వివిధ కేంద్రాల్లోని 16 కళాశాలల్లో వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో కళాశాల స్థాయిలో(ప్రభుత్వ, ప్రైవేటు) పోటీలు జరిగాయి. ప్రతి నెలా ఒక్కో కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది బహుమతులు అందుకుని జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. విజయనగరం, రాజాం, పాలకొండ, సాలూరు, పార్వతీపురం, బొబ్బిలి, గజపతినగరం కేంద్రాల్లోని 16 కళాశాలల నుంచి విద్యార్థులు సిద్ధమయ్యారు. గురువారం ఉదయం 9 గంటలకల్లా విద్యార్థులు వేదిక వద్దకు చేరుకోవాలి. పోటీల అనంతరం జిల్లా స్థాయి విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

30న జిల్లాకు పవన్ కల్యాణ్?

పాలకొండ, సీతంపేట, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖా మంత్రి పవన్‌కల్యాణ్ జిల్లాకు రానున్నట్లు తెలిసింది. ఈ నెల 30న పాలకొండ నియోజకవర్గ పరిధిలో సీతంపేట మండలంలో ఆయన పర్యటించనున్నట్లు భోగట్టా. అడవితల్లి బాటలో భాగంగా సీతంపేట మండలంలో పూతికవలస, ద్వారబందం నుంచి మూలగూడ వరకు 800 మీటర్ల మేర రూ.90 లక్షలతో రహదారిని నిర్మించారు. దీనిని ప్రారంభించేందుకు ఆయన వస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. పోలీసులు, రెవెన్యూశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాలకొండలో హెలీప్యాడ్ ఏర్పాటుకు కోసం స్థల పరిశీలన చేపడుతున్నారు. మరోవైపు విశాఖ నుంచి రోడ్డు మార్గంలో సీతంపేట వచ్చేందుకు అవకాశాలున్నాయని స్థానిక నాయకులు చెబుతున్నారు.

నేడు వైద్య శిబిరం

విజయగనరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: 18 ఏళ్లలోపు వయసున్న గ్రహణ మొర్రి బాధితులకు విజయనగరంలోని ఘోషాసుపత్రి సమీపంలో ఉన్న బాలల సత్వర చికిత్స కేంద్రంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పిల్లల వైద్యనిపుణురాలు కె.భవ్యశ్రీ తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొంటారని, పరీక్షల అనంతరం ఉచితంగా శస్త్ర చికిత్సలకు అవకాశం కల్పిస్తామన్నారు. అవసరార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

స్ఫూర్తి అవగాహన సదస్సు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం ఇంటర్ విద్యార్థులకు పట్టణ పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తి అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సీఐ వెంకటరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. విద్యార్థులకు పరీక్షలపై భయం పోగొట్టి, మంచి మార్కుల సాధనకు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమానికి ఎస్పీ మాధవరెడ్డి హాజరవుతారని తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

30న ఉద్యోగ మేళా

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: విజయనగరంలోని శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 30న మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ప్రబంధకుడు ప్రశాంత్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీలో ఉత్తీర్ణత సాధించి, 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు గలవారు అర్హులన్నారు. 18 బహుళజాతి సంస్థలు కొలువులు ఇవ్వనున్నాయని, వివరాలకు 80994 61303, 79898 26953ను సంప్రదించాలని కోరారు.

గ్రూప్స్‌లో మెరిశారు.. విజయంతో మురిశారు..

చిన్నచిన్న ఉద్యోగాలు వదులుకున్నది కొందరు.. విధులు నిర్వర్తిస్తునే సాధన విడవనది మరికొందరు. కావాల్సిన కొలువు కోసం త్యాగాలు చేశారు.. ఏళ్లుగా శ్రమించారు. . అనుకున్నది సాధించారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ఫలితాల్లో ఉమ్మడి జిల్లా అభ్యర్థులు ప్రతిభ చూపారు. వారిలో కొందరి విజయప్రస్థానమిది.

లక్ష్యం కోసం నాలుగేళ్ల సాధన

దత్తిరాజేరు: ఎప్పటికైనా ఉన్నతోద్యోగం సాధించాలి.. ఆ పట్టుదలే ఎస్.చింతలవలసకు చెందిన ఆల్తి వాసు ఉప తహసీల్దారు అయ్యేలా చేసింది. పదో తరగతి వరకు దత్తి గ్రామంలో తాతగారి ఇంటి వద్ద చదువుకున్నారు. తండ్రి బంగారునాయుడు ఆర్ఎంపీ. వాసుకు 2019లో కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చినా చేరలేదు. 2022లో రైల్వేలో గ్రూప్-డి కొలువు సాధించారు. అనుకున్న లక్ష్యానికి దూరమవుతున్నాననే ఉద్దేశంతో కొద్ది రోజులకే దాన్ని విడిచిపెట్టి నాలుగేళ్లు గ్రూప్స్‌నకు సాధన చేశారు. అమ్మమ్మ, తాతయ్యల ప్రోత్సాహం, అమ్మానాన్నల స్ఫూర్తే ఈ విజయానికి కారణమని చెప్పారు.

డీప కొలువు వదిలి.. డీటీగా ఎదిగి

మెంటాడ: పిట్టాడ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సిరిపురం కృష్ణమూర్తి, సత్యవతిల కుమార్తె రేణుక మొదటి నుంచి గ్రూప్స్ సాధించాలనే కల. దీంతో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఉద్యోగానికి రాజీనామా చేసి మరీ గ్రూప్స్‌నకు సిద్ధమయ్యారు. 2023లో జరిగిన గ్రూప్-1 ఇంటర్వ్యూను సైతం పూర్తి చేశారు. అవకాశం త్రుటిలో తప్పినా.. కుంగిపోకుండా పట్టుదలతో చదివి నేడు ఉప తహసీల్దారు ఉద్యోగానికి ఎంపికయ్యారు.

ఈ ఉపాధ్యాయుడు.. ఎక్సైజ్ ఎస్ఐ

గజపతినగరం: ఇటీవల మెగా డీఎస్సీలో మూడు ఉద్యోగాలకు ఎంపికైన వేమలి గ్రామానికి చెందిన కొప్పల లక్ష్మణరావు కృష్ణా జిల్లా పులిగెడ్డ గురుకుల పాఠశాలలో పీజీటీ గణితం ఉపాధ్యాయుడిగా చేరారు. గ్రూప్ 2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు. వీరిది వ్యవసాయ కుటుంబం.

సాఫ్ట్‌వేర్ వదిలి... డీటీగా నిలిచి..

చీపురుపల్లి గ్రామీణం: దేవరపొదిలాం గ్రామానికి చెందిన గుణిదాపు సురేష్ గ్రూప్స్ సాధన కోసం ఓ ప్రముఖ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి రాజీనామా చేశారు. నేడు డిప్యూటీ తహసీల్దారుగా ఎంపికయ్యారు. తల్లిదండ్రులు సింహాచలం, వెంకటలక్ష్మి. వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూనే పిల్లలను ఉన్నతంగా చదివించారు.

పోలీసు.. పట్టువదలని విక్రమార్కుడు

దత్తిరాజేరు: కోమటిపల్లికి చెందిన సుంకరి సురేష్ అసిస్టెంటు సెక్షన్ అధికారి ఉద్యోగాన్ని సంపాదించారు. చింతలవలస 5వ బెటాలియన్‌లో 2010 నుంచి కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఎస్ఐగా గానీ, గ్రూప్-2 ఉద్యోగిగా గాని పనిచేయాలని పట్టుదల సురేష్‌ది. దీంతో విధులు నిర్వర్తిస్తునే.. మరోవైపు పోటీ పరీక్షలకు సాధన చేశారు. తల్లిదండ్రులు లక్ష్మి, అప్పన్న వ్యవసాయం చేస్తూ కుమారుడిని కష్టపడి చదివించారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

పరీక్ష	రాసినవారు	అర్హత
ప్రాథమిక	25,181	21,043
ప్రధాన	6,565	5,292

ఫలితాల్లో మనోళ్ల సత్తా

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్(ఏపీపీఎస్సీ) విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో ఉమ్మడి జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్రవ్యాప్తంగా 899 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారు. ప్రాథమిక పరీక్ష 2024 ఫిబ్రవరి 5న, మెయిన్స్ 2025 ఫిబ్రవరి 23న జరిగింది. అబ్కారీ ఎస్సై, జూనియర్ సహాయకులు, జూనియర్ అకౌంటెంట్, ఏఎస్‌వో, అసిస్టెంట్ సెక్షన్ అధికారి, డిప్యూటీ తహసీల్దార్లుగా పలువురు ఉద్యోగాలు కైవసం చేసుకున్నారు.

నాడు వదులుకున్నా... నేడు వరించింది..

పాలకొండ: పాలకొండ మండలం వాటపాగు గ్రామానికి చెందిన గొర్లె రాంబాబు ఏఎస్‌వో పోస్టు సాధించారు. 2008లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపికై ప్రస్తుతం పాలకొండ పట్టణంలో పనిచేస్తున్నారు. 2010లో గ్రూప్ 2లో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. తన తరువాత ఓ యువకునికి ఉద్యోగం అత్యవసరం కావడం, అప్పటికే తాను ఉపాధ్యాయుడిగా పనిచేస్తుండడంతో అప్పట్లో ఆ కొలువు వదులుకున్నారు. ఈయన తల్లిదండ్రులు రెయ్యమ్మ, దుర్గారావులకు వ్యవసాయమే జీవనాధారం.

సీఎంల ప్రశంసలు పొందినంత ప్రతిభ

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికైన రాంబాబుకు మిఠాయి తినిపిస్తున్న తల్లి సన్యాసమ్మ, పిన్ని రమణమ్మ

చీపురుపల్లి గ్రామీణం: పెదనడిపల్లికి చెందిన టొంపల రాంబాబు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యారు. నాలుగేళ్ల క్రితం పోస్టల్‌శాఖ భర్తీ చేసిన ఉద్యోగాల్లో బీపీఎంగా ఎంపికై ప్రస్తుతం నిమ్మలవలసలో విధులు నిర్వర్తిస్తున్నారు. రాంబాబు 8వ తరగతిలో ఉన్నప్పుడు 20 సూత్రాల పథకంపై అనర్గళంగా మాట్లాడి అప్పటి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి నుంచి పురస్కారం అందుకున్నారు. పదిలో చూపిన ప్రతిభకు 2015లో ప్రస్తుత సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పురస్కారం పొందారు. త్రుటిలో గ్రూప్ 1 అవకాశం కోల్పోయిన ఆయన ఆత్మవిశ్వాసంతో గ్రూప్2కు సిద్ధమై అనుకున్నది సాధించారు.

రెండు ఉద్యోగాలు వదులుకుని..

సంతకవిటి: జీఎన్ పురం పంచాయతీ పరిధిలోని పనసపేట గ్రామానికి చెందిన సింగిపురపు బలరాంనాయుడు గ్రూప్స్ కోసం రెండు ఉద్యోగాలను వదులుకుని మరీ సాధన చేశారు. 2018లో విజయవాడ సిటీ పోలీసు స్టేషన్‌లో సివిల్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించారు. 2023లో దానికి రాజీనామా చేశారు. 2024లో శ్రీకాకుళం కోర్టులో ఉద్యోగం వచ్చినా దాన్నీ వదులుకున్నారు. ప్రస్తుతం గ్రూప్2లో ఓపెన్ కేటగిరిలో సబ్ రిజిస్టర్ పోస్టుకు ఎంపికయ్యారు. నమ్మకం, పట్టుదల, లక్ష్యం పెట్టుకుని చదవటం వల్లే ఇది సాధ్యమైందని చెబుతున్నారు.

ఉత్సాహం నిండుగా.. ఉయ్యాల కంబాల

అమ్మవారికి ఉయ్యాల కంబాల

మక్కువ, న్యూస్‌టుడే: శంబర పోలమాంబ అమ్మవారి అంపకోత్సవ కార్యక్రమం బుధవారం కన్నుల పండువగా సాగింది. అమ్మవారి ఘటాలను ప్రత్యేకంగా అలంకరించి చదురుగుడి నుంచి యాత్రా స్థలానికి మేళతాళాలతో తీసుకువచ్చారు. అక్కడ ఉన్న గద్దెలో అమ్మవారి ఘటాలకు ప్రత్యేక పూజలు చేశారు. పాల చావిడితో అమ్మవారి ఘటాలకు ఉయ్యాల కంబాల నిర్వహించారు. గోముఖి నదీ తీరం వైపుగా వనం గుడికి తప్పెడుగుళ్లు, సాంస్కృతిక పాటలతో కొత్తచీరల మీదుగా ముందుకు సాగారు. అక్కడ అంపకోత్సవం నిర్వహించారు. ఫిబ్రవరి 3న మారు జాతర జరగనుంది. ట్రస్టుబోర్డ్ ఛైర్మన్ తిరుపతిరావు, ఈవో బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం తిలకించేందుకు వచ్చిన భక్తజనం

హనుమ.. అనుమా

వన్యప్రాణుల నుంచి రక్షణకు అడుగులు

● భామిని మండలంలో విద్యుత్తు షాక్‌కు గురై నాలుగు ఏనుగులు ఒకేసారి మృత్యువాత పడ్డాయి. కొమరాడలో కరెంట్ షాక్‌తో ఒకటి, ఊబిలో కూరుకుపోయి మరో ఏనుగు చనిపోయాయి.

● రెండేళ్ల క్రితం మన్యంలోని మైదాన ప్రాంతాల్లో పులి సంచరించింది. ఆవులను తినేయడం, గాయపర్చడం వంటి ఘటనలు జరిగాయి.

న్యూస్‌టుడే, పార్వతీపురం

ఇటువంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. జిల్లాలో అటవీ ప్రాంతం తగ్గి వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మనుషుల వల్ల వన్యప్రాణులకు.. మూగజీవాల వల్ల ప్రజలకు నష్టం జరుగుతోంది. దీన్ని అధిగమించడానికి అటవీ శాఖ కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టింది. 'హనుమ' (హీలింగ్ అండ్ నట్యూరింగ్ యూనిట్ ఫర్ మానిటరింగ్ ఎయిడ్ అండ్ నర్సింగ్ ఆఫ్ వైల్డ్‌లైఫ్) పేరుతో కార్యక్రమాన్ని తలపెట్టింది. త్వరలోనే ఇది పట్టాలెక్కనుంది.

పులులను పట్టుకునేందుకు ఏర్పాటు చేసిన టైగర్ ట్రాప్ సెట్

విశాఖ నుంచి కాకుండా..

వన్యప్రాణులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే ప్రస్తుతం విశాఖ నుంచి అటవీ శాఖ గుర్తింపు పొందిన వైద్య నిపుణులను తీసుకువచ్చి సేవలు అందిస్తున్నారు. ఇకపై స్థానికంగా జిల్లాలోనే వైద్యం అందించేందుకు ఆసక్తి ఉన్న ప్రభుత్వ పశువైద్యులను గుర్తించాలని అటవీశాఖ భావిస్తోంది.

జిల్లాలో పరిస్థితి

◆ ప్రస్తుతం మన్యం జిల్లాలో ఏనుగులు రెండు గుంపులుగా సంచరిస్తున్నాయి. వీటివల్ల ప్రజలకు, పంటలకు నష్టం వాటిల్లుతోంది.

◆ నల్ల త్రాచు(కింగ్ కోబ్రా), కొండ చిలువ జాతికి చెందిన పాములు అన్ని ప్రాంతాల్లో తరచూ పట్టుబడుతున్నాయి.

◆ ఈ రెండు వన్యప్రాణుల సంరక్షణ లక్ష్యంగా 'హనుమ' పథకాన్ని జిల్లాలో అమలు చేయనున్నారు.

ప్రత్యేక యూనిట్ ఏర్పాటు

◆ ఈ పథకం కింద ప్రత్యేకంగా యూనిట్‌ను ఏర్పాటు చేస్తారు. ఇందులో రేంజ్ అధికారి, అతనికి సాయంగా సహాయక సిబ్బంది ఉంటారు. ◆ వన్యప్రాణుల సంరక్షణకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారికి శిక్షణ ఇవ్వనున్నారు. ◆ పాములను పట్టుకోవడంలో అనుభవం ఉన్న వారి సహకారాన్ని తీసుకుంటారు. వీరికి శాస్త్రీయంగా శిక్షణ అవసరమైతే ఇస్తారు. ఇప్పటికే ముగ్గురిని గుర్తించి, సిద్ధం చేశారు.

అవసరమైన చర్యలు ప్రారంభించాం: 'హనుమ' పథకం కింద అవసరమైన చర్యలను జిల్లాలో ప్రారంభించాం. కంపాలో మంజూరైన నిధులతో పులులు, ఎలుగు బంట్లను పట్టుకొనేందుకు అవసరమైన సామగ్రిని సిద్ధం చేశాం. - జి.ఎ.పి.ప్రసూన, జిల్లా అటవీ సంరక్షణాధికారిణి

జిల్లాకు కొత్తగా నాలుగు బార్లు

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాకు ప్రభుత్వం కొత్తగా నాలుగు బార్లు కేటాయించిందని ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారి బి.శ్రీనాథుడు ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం పట్టణంలో మూడు, సాలూరులో ఒకటి ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. పార్వతీపురానికి సంబంధించి ఒక్కో బారుకు రూ.55 లక్షలు, సాలూరుకు సంబంధించి రూ.35 లక్షలు చెల్లించాలన్నారు. ఫిబ్రవరి 4 సాయంత్రంలోగా దరఖాస్తులను పార్వతీపురం ఎక్సైజ్ అధికారి కార్యాలయానికి ఆన్‌లైన్/ఆఫ్‌లైన్లో సమర్పించవచ్చని తెలిపారు. 5న కలెక్టరు కార్యాలయంలో డ్రా తీసి దుకాణాలు కేటాయించనున్నట్లు తెలిపారు.

నయా మోసాలు.. నమ్మొద్దు నిరుద్యోగి

☛ కురుపాం మండలానికి చెందిన ఒక నిరుద్యోగికి సూపర్‌వైజర్ ఉద్యోగం ఇప్పిస్తామని రూ.లక్ష, పదో తరగతి, ఇంటర్ ధ్రువపత్రాలు తీసుకున్నాడు ఓ మోసగాడు. ఉద్యోగం కోసం అడిగితే కేసు పెడతానని బెదిరించాడు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

☛ ఇన్‌స్టాగ్రామ్‌లో ఉద్యోగ ప్రకటన చూసి విజయనగరం జిల్లాకు చెందిన ముగ్గురు యువకులు ఉత్సాహం చూపారు. మోసగాళ్లు వీరిని మయన్మార్ తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టి ఆన్‌లైన్‌లో సైబర్ మోసాలు చేయించారు. కేంద్రం చొరవతో యువకులు బయటపడ్డారు.

☛ హోటల్ రివ్యూ పేరిట రేటింగ్ ఇస్తే కమీషన్ ఇస్తామన్న ప్రకటన చూసి విజయనగరం గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడొకరు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కాడు. తొలుత వారే యువకుడి బ్యాంకు ఖాతాకు రూ.5 వేలు చెల్లించారు. ఆ తర్వాత ఆయన నుంచి రూ.1.82 లక్షలు గుంజేశారు.

ఉమ్మడి జిల్లాలో ఈ తరహా నేరాలు పెరుగుతున్నాయి. నిరుద్యోగులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు వల విసురుతున్నారు. నకిలీ యాప్‌లతో నిలువునా ముంచేస్తున్నారు. -ఈనాడు, విజయనగరం

సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు

ఉద్యోగావకాశాలు కల్పిస్తామని వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్, ప్రత్యేక యాప్‌ల ద్వారా ప్రకటనలిస్తున్నారు. వర్క్ ఫ్రం హోం అని నమ్మబలుకుతారు. ఇంటర్వ్యూ నిర్వహించి.. విద్యార్హత ధ్రువపత్రాలు తీసుకుంటున్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచి నిరుద్యోగులను ఝార్ఖండ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని మారుమూల ప్రాంతాలకు తీసుకెళ్తున్నారు. అక్కడ రహస్య ప్రదేశాల్లో మరికొంత మందికి వల విసురుతున్నారు. వారి ద్వారా ఆన్‌లైన్‌లో ఉద్యోగాల ప్రకటన జారీ చేయిస్తున్నారు. ఏ భాష మాట్లాడే వారైతే ఆ ప్రాంత వాసులను నమ్మించి ఉచ్చులోకి దించుతున్నారు.

లింక్ నొక్కితే ఖాతా ఖాళీ

యూపీఐ ఖాతాలు తెరిపించి మరీ నగదు కాజేస్తున్నారు. ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో లాభాలు ఎరచూపి మహిళలనూ మోసగిస్తున్నారు. ఏపీకే లింక్ పంపి వ్యక్తిగత సమాచారం చోరీ చేస్తున్నారు. ఉద్యోగాలు, రుణాలిప్పిస్తామని మాయమాటలు చెబుతున్నారు.

గతేడాది రెండు జిల్లాల్లో ఉద్యోగాల పేరిట నమోదైన కేసులు: విజయనగరం: 5 మన్యం : 10

తస్మాత్ జాగ్రత్త

● ఆస్తి పత్రాలు తాకట్టు పెడితే పెద్ద మొత్తంలో అప్పులిస్తామంటూ నమ్మించి మోసం చేస్తారు.

● ఖాతాలో డబ్బు వేస్తారు. ఆ తర్వాత మీ ఖాతాలోని నగదు మాయం చేస్తారు.

● పార్సిల్ తీసుకోండంటారు. వద్దంటే ఆర్డర్ క్యాన్సిల్ చేయమంటారు. డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలు అడుగుతారు. ఓటీపీ చెప్పమంటారు. ఈ అంటే ఖాతా ఖాళీ చేసేస్తారు.

● క్యూఆర్ కోడ్ స్కాన్ చేయమంటారు. ఆ ఖాతాకు సంబంధించిన సమస్త సమాచారాన్ని తస్కరిస్తారు. ఇలాంటి మోసాలపై నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. - ఎస్.వి.మాధవరెడ్డి, ఎస్పీ, పార్వతీపురం మన్యం

రవాణా సేవలే లక్ష్యం

భూమి పూజ చేస్తున్న ప్రభుత్వ విప్, కలెక్టర్, జేసీ

కొమరాడ, న్యూస్‌టుడే: అత్యవసర సమయాల్లో మారుమూల గ్రామాల్లో వైద్యసేవలను అందించేందుకు వీలుగా రోడ్లను మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్ జగదీశ్వరి అన్నారు. కలెక్టర్ ప్రభాకరరెడ్డితో కలిసి తీగలపాడు, జొప్పంగి రోడ్డుకు బుధవారం ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.23.44 కోట్లతో 11 డోలీ గ్రామాల్లో 60 బీటీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరింతగా చేయూతనిస్తున్నామన్నారు. ఎన్నో దశాబ్దాలుగా రవాణాలేని గ్రామాలకు మార్గం సుగమం చేస్తున్నామన్నారు. అటవీశాఖ నుంచి అన్ని అనుమతులు లభించాయన్నారు. కుంతేసు పంచాయతీలోని సమస్యలపై రైతు కూలీ సంఘ నాయకులు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జేసీ యశ్వంత్ కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టర్ వైశాలి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పూర్ణపాడు-లాబేసు వంతెన పరిశీలన

పూర్ణపాడు-లాబేసు వంతెన పనులను ప్రభుత్వ విప్ జగదీశ్వరి, కలెక్టర్ ప్రభాకరరెడ్డి పరిశీలించారు. పనుల స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంతెనకు సంబంధించి ఉన్నతస్థాయి సమావేశంలో చర్చిస్తామన్నారు.

రోగులకు మిత్రులు.. ఆసుపత్రిలో ఆప్తులు

సేవలకు 'హెల్పింగ్ హ్యాండ్స్'

★ గరుగుబిల్లి మండలం రావుపల్లికి చెందిన సూరయ్య జిల్లా ఆసుపత్రికి ఒంటరిగా వచ్చారు. ఓపీ ఎలా తీసుకోవాలో, ఏ వైద్యుడిని సంప్రదించాలో, వ్యాధి నిర్ధారణ పరీక్షల విభాగం ఎక్కడో తెలియక తికమక పడ్డారు. ఇది నిన్నటి మాట.. ఇకపై ఇలాంటి ఇబ్బందులు రోగులకు లేకుండా సహాయంగా నిలుస్తున్నారు 'హెల్పింగ్ హ్యాండ్స్' సభ్యులు.

రోగిని ఓపీ విభాగానికి తీసుకెళ్తున్న సభ్యురాలు

న్యూస్‌టుడే, పార్వతీపురం, పట్టణం

ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న.. ఈ సూక్తిని ఆచరణలో చూపుతున్నారు జిల్లావాసులు. పెద్ద ఆసుపత్రులకు వచ్చే రోగులకు అండగా నిలిచి... దగ్గరుండి అన్ని సేవలు అందించేందుకు తలపెట్టిన 'హెల్పింగ్ హ్యాండ్స్' కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు. జిల్లావ్యాప్తంగా యువత, స్వచ్ఛంద సంస్థలు, రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులు ఇందులో సభ్యులుగా చేరారు. వీలున్న సమయంలో ఆసుపత్రికి వచ్చి స్వచ్ఛందంగా రోగులకు సేవలు అందిస్తున్నారు.

జిల్లాలో..

◆ వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులు: 7

◆ ప్రతి రోజూ ఓపీకి వచ్చే రోగులు: 3 వేల మంది (జిల్లా ఆసుపత్రిలో 1,000, ప్రాంతీయాసుపత్రుల్లో 1,200 వరకు(ఒక్కోచోట 4,00 చొప్పున), సీహెచ్‌సీల్లో 250 చొప్పున..)

◆ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు: 1,250 మంది (జిల్లా ఆసుపత్రిలో 9,00 మంది, సీతంపేట-150, సాలూరు-100, పాలకొండ-110, కురుపాం-80, భద్రగిరి-40, చినమేరంగిలో 30 మంది)

ఏం చేస్తారంటే..

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే ఓపీ సేవలు ఉంటాయి. ఆ లోపు చీటీ పొంది.. సంబంధిత వైద్యులను సంప్రదించి.. వారు రాసిన వ్యాధి నిర్ధారణ పరీక్షలు(రక్తం, కఫం, ఈసీజీ, యూరిన్, ఎక్స్‌రే, సీటీస్కాన్) చేయించుకోవాలి. తర్వాత రిపోర్టులు చూపించాలి. దీనిపై అవగాహన లేని గ్రామీణులు, గిరిజనులను వాలంటీర్లు గమనించి.. సాయం చేస్తున్నారు.

మరింత పక్కాగా అమలు

కార్పొరేట్ ఆసుపత్రుల్లోకి రోగి వెళ్లగానే అక్కడి సిబ్బంది దగ్గరుండి పర్యవేక్షిస్తారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 'హెల్పింగ్ హ్యాండ్స్'కు శ్రీకారం చుట్టాం. మంచి స్పందన వచ్చింది. మరింత పక్కాగా అమలయ్యేలా కృషి చేస్తాం. - నాగభూషణరావు, డీసీహెచ్ఎస్

(c) eenadu

విజేతలతో జిల్లా రెవెన్యూ అధికారిణి హేమలత, న్యాయనిర్ణేతలు

రీజనల్ స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విరిసెను ప్రతిభ

పార్వతీపురం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే పోటీల్లో పాల్గొనడం అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో బెరుకు, భయం లేకుండా స్వేచ్ఛగా పరీక్షలు రాయగలిగే స్థాయికి చేరుకుంటారని జిల్లా రెవెన్యూ అధికారిణి కె. హేమలత అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం పార్వతీపురం రీజనల్ స్థాయి పోటీలు వేదాంత జూనియర్ కళాశాలలో జరిగాయి. ఈ కార్యక్రమానికి డీఆర్వో ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రతిభా పోటీల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. వేదాంత విద్యాసంస్థల ప్రతినిధులు పి. అప్పారావు, ఎస్ఎల్ నాయుడు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా బెలగాం భీమేశ్వరరావు, ఎంవీ రఘునాథశర్మ, సీహెచ్ గోపాలరావు వ్యవహరించారు.

తొలి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలు

వ్యాసరచన: డి. కుశవర్షిణి (9వ తరగతి) టి. తన్మయి (10వ తరగతి), డి. హేమాని (9వ తరగతి)

చిత్రలేఖనం: బి. ఇందుజ (8వ తరగతి), ఎస్. కామేశ్వరి (9వ తరగతి), ఎ. శ్యామల (7వ తరగతి).

ఉపన్యాసం: జి. వేక్షానాయుడు (10వ తరగతి), టి. లేమ్యాలోచన (7వ తరగతి), వి. నిహారిక (8వ తరగతి).

క్విజ్: పి. రిషివర్ధన్ (8వ తరగతి) కె. నితీష్‌సాయి(7వ తరగతి), పి. శ్రీహిత (7వ తరగతి).

3 గంటలు.. కిలోమీటర్లు

పడిపోయిన లారీని తీస్తూ..

పారాది వద్ద నిలిచిన వాహనాలు

బొబ్బిలి మండలంలోని పారాది సమీపంలో లారీ బోల్తా పడడంతో బుధవారం ఆ దారిలో రాకపోకలకు వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడ్డారు. పారాది నుంచి మెట్టవలస వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర వందలాది వాహనాలు నిలిచిపోయాయి. బొబ్బిలి-విశాఖ మార్గంలో లారీలు, బస్సులు ఇతర వాహనాలు దాదాపు మూడు గంటల పాటు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పోలీసులు వచ్చి లారీని తొలగించి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి వాహనాల రాకపోకలు పునరుద్ధరించారు.

– న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

ఆవిష్కరణల మార్గదర్శకురాలు

జాతీయ, రాష్ట్రస్థాయి సైన్సు ఫెయిర్‌లో ఉపాధ్యాయిని ప్రతిభ

న్యూస్‌టుడే, శృంగవరపుకోట

బహుమతి అందుకుంటున్న స్వప్న

ఓ విద్యార్థి అద్భుత ప్రతిభ కనబర్చాలన్నా.. చదువులో రాణించాలన్నా.. నిబద్ధత గల గురువుండాలి. సైన్స్ విజ్ఞానంలో అవగాహన కల్పిస్తూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తూ.. తమ ప్రాజెక్టులతో రాష్ట్ర, జాతీయస్థాయిల్లో అవార్డులు, ప్రశంసలు సాధిస్తున్నారు.. ఉత్తమ గురువుగా పురస్కారాలు అందుకుని స్ఫూర్తిగా నిలుస్తున్నారు శృంగవరపుకోటకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు పొట్టా స్వప్న. తెలంగాణలోని కొల్లూరులో ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు జరిగిన దక్షిణ భారతస్థాయి సైన్స్ ప్రాజెక్టు ప్రదర్శనలో ఉపాధ్యాయ విభాగంలో తృతీయ స్థానం సాధించారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు..

స్వప్న ప్రస్తుతం కొట్టాం జడ్పీ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. విద్యార్థులకు ఓ వైపు పాఠాలు బోధిస్తూనే, విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి కలిగేలా ప్రాజెక్టులు తయారు చేయిస్తున్నారు. మన్యం జిల్లా జియ్యమ్మవలస బీజేపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 2009లో విధుల్లో చేరారు. ఏడేళ్లలో జాతీయ స్థాయి చిల్డ్రన్ సైన్సు కాంగ్రెస్‌లో ఈమె గైడ్ టీచర్‌గా విద్యార్థులతో నాలుగు ప్రాజెక్టులు ప్రదర్శించారు. రాజస్థాన్, జైపూర్, బెంగళూరు, దిల్లీలో జరిగిన ప్రదర్శనల్లో మొబైల్ ఫోన్ మైక్రోస్కోప్, సస్టైనబుల్ అగ్రికల్చర్, రీఛార్జి వెల్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఇవి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపిక కావడంతో ఇద్దరు విద్యార్థులకు రెండేళ్లపాటు రూ.5వేలు చొప్పున ఉపకారవేతనం మంజూరైంది.

రాష్ట్రపతి చేతులమీదుగా..

ఈమె జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా ఉన్న బీజేపురం పాఠశాలకు వరుసగా మూడేళ్ల పాటు పర్యావరణ మిత్ర, మిత్ర ప్లస్, మిత్ర ప్లస్ ప్లస్ అవార్డులు వరించాయి. 2012లో అప్పటి రాష్ట్రపతి చేతులమీదుగా వీటిని అందుకున్నారు. ● ఎస్.కోట జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఉన్నప్పుడు 2017 నుంచి 22 వరకు అయిదు సార్లు రాష్ట్రస్థాయి సైన్సు ఫెయిర్‌లు, రెండుసార్లు ఇన్‌స్పైర్ కార్యక్రమాల్లో విద్యార్థులతో ప్రాజెక్టులు ప్రదర్శింపజేశారు.

ఉత్తమ ఉపాధ్యాయినిగా..

గతేడాది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకున్నారు. అంతకు ముందు రెండుసార్లు దక్కించుకున్నారు. ఈమె 'ఈటీవీ లైఫ్'లో మానస, దూరదర్శన్‌లో ప్రసంగాలిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో మోటివేటర్‌గానూ పాల్గొంటున్నారు. ఈ ఏడాది 6వ తరగతి సైన్స్ సిలబస్‌లో ఈమె రాసిన పాఠ్యాంశానికి చోటుదక్కింది.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి. ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు ఈతరం క్లబ్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

మండలంలో పరిష్కరిస్తే.. కలెక్టర్ వరకు రావు!

ఉద్యోగులతో ప్రభాకరరెడ్డి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ప్రభుత్వ విప్ తదితరులు

కొమరాడ, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వస్తున్న సమస్యలను సంబంధిత శాఖాధికారులు మండలంలోనే పరిష్కరిస్తే తన వరకు రావని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. బుధవారం కొమరాడ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల నుంచి 113 వినతులను స్వీకరించారు. మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్తు సరఫరా ఉచితమైనప్పుడు రూ.వేలల్లో బిల్లులు ఎలా వస్తున్నాయని ఆ శాఖ అధికారులను ప్రశ్నించారు. వారు పదేళ్లగా చెల్లింపులు చేయలేదని అధికారులు చెప్పగా.. బిల్లులు ఒకటికి పదిసార్లు పరిశీలించి సరిచేయాలని ఆదేశించారు. గుణానపురం ఆర్అండ్ఆర్ కాలనీలో ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సబ్‌కలెక్టర్‌కు చెప్పారు. రీసర్వేలో వివాదాలు తలెత్తే చోట రెవెన్యూ కోర్టు న్యాయవాది సలహాలను తీసుకొని తదుపరి చర్యలు చేపట్టాలని తహసీల్దారు సత్యనారాయణకు సూచించారు. ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, ఎంపీడీవోలు తదితరులు ఉన్నారు.

సిబ్బంది తీరుపై మండిపాటు

ఆరోగ్య కార్యకర్త పేరు, చరవాణి నంబరు ప్రతి ఇంటి వద్ద ఉండేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందని కలెక్టరు అన్నారు. సంచి వైద్యుడి వద్దకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫీడర్ అంబులెన్సులు వెళ్లాల్సిన చోట డోలీ మోతలపై మండిపడ్డారు. సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. ఓ తాత్కాలిక ఉద్యోగిని విధుల నుంచి తొలగించాలన్నారు.

భాజపా సీనియర్ నేత మృతి

గజపతినగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి విజయనగరం జిల్లాలో భాజపా నాయకుడిగా సేవలు అందించి, నాలుగున్నర దశాబ్దాల కిందట రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పనిచేసిన నాగుమల్లి సుబ్రహ్మణ్యం(75) బుధవారం సాయంత్రం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఏఎంసీ అధ్యక్షుడు గోపాల రాజు, ఇతర నేతలు నివాళులు అర్పించారు. గురువారం అంత్యక్రియలు జరపనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బస్సు పాసుకోసం వెళ్లి విగతజీవిగా మారి

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి


సోమేశ్వరరావు (పాత చిత్రం)

కొత్తవలస, న్యూస్‌టుడే: బస్సు పాసు కోసం వెళ్లొస్తానని చెప్పిన కుమారుడు విగతజీవిగా మారడంతో ఆ తల్లి గుండెలవిసేలా రోదిస్తోంది. అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. సీఐ సీహెచ్.షణ్ముఖరావు వివరాల మేరకు.. రాజపాత్రునిపాలేనికి చెందిన వానపల్లి సోమేశ్వరరావు అలియాస్ చిట్టి(36) గాజువాకలోని ఓ కార్ల వీల్ అలైన్మెంట్ దుకాణంలో పని చేస్తున్నాడు. ఈయనకు వివాహమై కుమారుడు ఉన్నాడు. ఏడేళ్లకే భార్యతో విడాకులయ్యాయి. బస్సు పాసు కోసమని తల్లి సరస్వతి వద్ద డబ్బులు తీసుకుని మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. తమ కుమారుడు మృతి చెందాడని ఆమెకు కంచరాన అశోక్‌కుమార్ బుధవారం చెప్పారు. రాత్రి తుమ్మికాపల్లి పంచాయతీ శివారు జనార్దన్ నగర్‌లోని తన రూమ్‌లో నిద్రించేందుకు వచ్చాడని, మరునాడు ఉదయం నిద్ర లేపినా లేవలేదని, ఆర్ఎంపీ వచ్చి పరీక్షించి సోమేశ్వరరావు చనిపోయినట్లు చెప్పాడని తెలిపాడు. మృతుడి ఎడమ కన్ను పైభాగం, మెడపైన గాయాలున్నాయని, ముక్కు నుంచి రక్తస్రావం అవుతోందని, దీంతో పలు అనుమానాలకు తావిస్తోందని సీఐ పేర్కొన్నారు. మద్యం మత్తులో ఇద్దరూ తోసుకున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయని చెప్పారు. సోదరుడు నర్సింహమూర్తి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాన్ని ఎస్.కోట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించామన్నారు. అందొచ్చిన కుమారుడి మృతితో ఆ తల్లి కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది.

యువకుడి మృత్యువాత..

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరంలోని రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ యువకుడు మృతిచెందిన ఘటన బుధవారం వెలుగు చూసింది. ఎస్సై కృష్ణమూర్తి వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్(20) ఏడాది క్రితం నగరంలోని ఎన్‌వీఎన్ బ్లడ్ బ్యాంక్‌లో పనికి చేరాడు. మంగళవారం రాత్రి భోజనం అనంతరం సమీపంలోని గదికి వెళ్లాడు. బుధవారం ఉదయం బయటకు రాకపోయేసరికి తోటి సిబ్బంది పరిశీలించగా.. ఉరికి వేలాడుతూ కనిపించాడు. పోలీసులు చేరుకుని మృతదేహాన్ని మహారాజా ఆసుపత్రికి తరలించారు. మృతిపై అనుమానాలు ఉన్నాయని, గురువారం ఫిర్యాదు చేస్తామని అతడి తండ్రి నారాయణస్వామి చెప్పినట్లు ఎస్సై వెల్లడించారు. ప్రాథమికంగా ఆధారాలు లభించలేదని తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గజపతినగరం, న్యూస్‌టుడే: పురుగు మందు తాగి అస్వస్థతకు గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడు వివరాల ప్రకారం.. బూడిపేట గ్రామానికి చెందిన మజ్జి పెంటయ్య(50) అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురై సోమవారం పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు ఆయనను విజయనగరంలో ఓ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై భార్య సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

చింత చెట్టు పైనుంచి జారిపడి దుర్మరణం

గజపతినగరం, న్యూస్‌టుడే: సాలిపేట గ్రామానికి చెందిన కొడిసి ఆదినారాయణ(54) సోమవారం చింతచెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఆయనను విశాఖ కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడు తెలిపారు. అతని తల్లి పైడితల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆదినారాయణకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	270	280

EENADU Classifieds

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్ రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

REAL ESTATE

PLOT FOR SALE

విజయనగరం- వైజాగ్ NH-26 & రాయపూర్ హైవేకు ప్రక్కన VMRDA అప్రూవ్డ్‌తో గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో పాత ధరలో 70% లోన్‌తో ప్లాట్లు అమ్మబడును. ఈ ఆఫర్ 3 రోజులు మాత్రమే. ✆ విజయ: 9502911068.

600, 180 N/F VUDA Apprd. Plots for Sale at Pedatadiwada, Vizianagaram. Ready to construction. ✆ 9848276236, 9346723486.

JOBS

VZM, ఆక్వాగార్డ్ షోరూంలో పనిచేయుటకు సిస్టం ఆపరేటర్ (F) కావలెను. సాయి వాటర్ సొల్యూషన్స్, M.G.రోడ్, 9AM-3PM & 3PM-9PM Cont: 9885980790

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్ ఉచితం 10th, ఇంటర్, డిగ్రీ డిఫెన్స్ కోర్సులు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232328

డెయిరీ ఫారంనందు పనిచేయుటకు అనుభవం కలిగిన భార్యాభర్త రెండు జంటలు కావలెను. ఇంటి సదుపాయం వసతి కల్పించబడును. Cont:94409 81322.

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. Weekly 5000 to10,000 సంపాదించుకునే అవకాశం. ✆ 79951 40296

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

బాలలతో డీఈవో యు.మాణిక్యం నాయుడు తదితరులు

జాతీయస్థాయి విజేతలకు అభినందన

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఫెడరేషన్ కప్ జాతీయస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు సాధించిన నగరానికి చెందిన సయ్యద్ నిఖత్, బి.ఉన్నత్ కార్తికేయను బుధవారం డీఈవో యు.మాణిక్యం నాయుడు అభినందించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఇటీవల జరిగిన మీట్‌లో సబ్ జూనియర్ విభాగంలో నిఖత్ స్వర్ణం, మినీ సబ్ జూనియర్‌లో కార్తికేయ రజత పతకం దక్కించుకున్నారు. వీరిద్దరూ డిసెంబరులో తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయిలో ఆరు బంగారు పతకాలు సాధించారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

విద్యావిభాగం, న్యూస్‌టుడే: ధనిక్ భారత్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో గురువారం విజయనగరం కొత్తాగ్రహారంలోని ఇన్‌స్పైరో పాఠశాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉచితంగా కెరీర్ కౌన్సెలింగ్ సదస్సు నిర్వహించనున్నట్లు కరస్పాండెంట్ రవి మండా తెలిపారు. 9, 10 తరగతుల విద్యార్థులకు ఐఐటీ, జేఈఈ, నీట్ వంటి లక్ష్యాలను చేరుకునేందుకు విద్యాసంస్థల డైరెక్టర్, సివిల్స్ ర్యాంకర్, రక్షణ మంత్రిత్వశాఖ మాజీ ఉప సంచాలకురాలు బాలలత దిశానిర్దేశం చేస్తారన్నారు.

వసతి గృహాల పునరుద్ధరణకు చర్యలు

'న్యూస్‌టుడే'తో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అన్నపూర్ణమ్మ

– న్యూస్‌టుడే, కొత్తవలస

ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం విద్యార్థులుంటే గతంలో మూసివేసిన వసతి గృహాలను పునరుద్ధరించే అవకాశాలు ఉన్నాయని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు(డీడీ) ఎం.అన్నపూర్ణమ్మ తెలిపారు. వసతి గృహానికి 100 మంది విద్యార్థులుండాలని, కనీసం 70 మంది ఉన్నా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. ప్రీ మెట్రిక్ కన్నా పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలకు డిమాండు ఎక్కువగా ఉందన్నారు. ఇటీవల తహసీల్దారు కార్యాలయంలో 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో మాట్లాడారు.

మరమ్మతులు చేశాం..: జిల్లాలోని వసతి గృహాలన్నింటికీ రూ.4.65 కోట్లతో మరమ్మతులు చేయించాం. మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పించాం. కార్పెట్లు, బ్లాంకెట్లు, చాపలు ప్రభుత్వం అందించింది. మంచాలు ఇచ్చాం. కొరత ఉన్న చోట్లకు అధికంగా ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం.

ముఖాముఖి

విద్యార్థుల సంఖ్య పెంచుతాం..

జిల్లాలో 30 వసతి గృహాలున్నాయి. ఇందులో 14 ప్రీ మెట్రిక్, 16 పోస్ట్ మెట్రిక్. వీటిలో 20 బాలురు, పది బాలికల వసతి గృహాలు. మొత్తం మూడు వేల మంది విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో 2,098 మంది ఉన్నారు. వచ్చే ఏడాదిలో ఈ సంఖ్య పెంచడానికి కృషి చేస్తున్నాం.

కొత్త హాస్టళ్లకు ప్రతిపాదనలు..

పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు విజయనగరంలో నాలుగు, కొత్తవలస, ఎస్.కోట, గజపతినగరం, బొబ్బిలిలో రెండేసి, చీపురుపల్లి, రాజాంలో ఒక్కోటి ఉన్నాయి. వీటిలో ఇంటర్‌తో పాటు డిగ్రీ, బీఈడీ, డైట్, పాలిటెక్నికల్, ఐటీఐ, బీపీఈడీ, డీపీఈడీ విద్యార్థులున్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మాత్రమే వీటిలో ప్రవేశాలు కల్పిస్తున్నాం. కళాశాల విద్య అభివృద్ధి చెందుతుండడంతో ఆ వసతి గృహాలకు డిమాండు ఉంది. విద్యార్థుల సంఖ్య పెరిగితే కొత్తవాటికి ప్రతిపాదనలు చేస్తాం. ❖ వసతి గృహాల్లో ఉంటున్న పది, ఇంటర్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. పదో తరగతిలో 136 మంది, ఇంటర్‌లో 500 మంది వరకు విద్యార్థులున్నారు.

ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు

వసతి గృహాల్లో ఉండేందుకు విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రతి సోమవారం వసతి గృహ సంక్షేమాధికారులు సంబంధిత పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, ప్రగతి తెలుసుకునేలా చూస్తున్నాం. మంగళవారం పోటీలు, బుధవారం హెల్త్ అండ్ హైజనిక్, గురువారం లైబ్రరీ డే, శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు, శనివారం క్రీడలు అమలుచేస్తున్నాం. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, స్పోర్ట్స్ కిట్ టెన్నికాయిట్, క్యారమ్ బోర్డులను ప్రభుత్వం అందించింది. ఆదివారం 25 మార్కులకు స్లిప్‌టెస్ట్ నిర్వహిస్తున్నాం. ప్రతిభ చూపే వారికి బహుమతులిచ్చి ప్రోత్సహిస్తున్నాం.

యోగా అమలు చేయాలి

రోజూ యోగా అమలు చేసేలా సూచిస్తున్నాం. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన హెచ్‌పీటీఎఫ్ యాప్ ద్వారా రోజు, వారం, నెలరోజులకోసారి అప్‌లోడ్ చేయాల్సిన అంశాలున్నాయి. సీఎం డాష్‌బోర్డుకు అనుసంధానం చేయడంతో విధుల్లో నిర్లక్ష్యానికి అవకాశమే లేదు. ముస్తాబు అమలుచేస్తున్నాం.

(c) eenadu

మూడేళ్లకే మరమ్మతులు!

మండలంలోని అన్నంరాజువలస పంచాయతీ లక్ష్మీపురం గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. 2019-20లో కొత్తగా బీటీ రోడ్డు వేశారు. సుమారు 3 కి.మీ మేర నిర్మాణానికి రూ.75 లక్షల వరకు ఖర్చు చేశారు. అయితే.. మూడేళ్లకే తారు కొట్టుకుపోయింది. గోతులతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై ఐటీడీఏ ఏఈ సత్యనారాయణ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
–న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

కాలుష్యం వ్యాప్తి.. ఇంతేనా గతి

పాలకొండ-పార్వతీపురం ప్రధాన రహదారిలోని ఏలాం కూడలిలో ప్రమాదం పొంచి ఉంది. ఇక్కడ పాత వస్తువులు కొనుగోలు చేసే దుకాణాలు ఎక్కువగా ఉన్నాయి. వారు తరచూ వాహనాల టైర్లు కుప్పగా వేసి.. కాల్చడంతో వాయు కాలుష్యం ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమీపంలోనే పలు వ్యాపార దుకాణాలు ఉన్నాయి. ప్రమాదాలకు అవకాశం ఉంది. ఇకపై వ్యాపారులు ప్లాస్టిక్, టైర్లు కాల్చకుండా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రంగారావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

రక్షిత పథకం పాడై పాట్లు



పెదమేరంగి గ్రామానికి తాగునీటిని అందించాల్సిన మినీ రక్షిత పథకం పాడైంది. అయిదు వేల లీటర్ల సామర్థ్యం ఉన్న పథకాన్ని సుమారు పదేళ్ల కిందట ఏర్పాటు చేశారు. ట్యాంకు కాలం చెల్లడంతో ఓవైపు పాడైంది. చేసేది లేక గ్రామస్థులు దానికి తాత్కాలిక మరమ్మతులు చేసి ఉపయోగించారు. చివరికి అదీ పూర్తిగా పగిలిపోయింది. త్వరలో కొత్త ట్యాంకు ఏర్పాటు చేస్తామని పంచాయతీ కార్యదర్శి పి.గీదరి పేర్కొన్నారు.
– న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

కాలువ నిండా వ్యర్థాలే..

కురుపాం ఆదర్శ పాఠశాలకు వెళ్లే మార్గంలో ఉన్న కాలువ పరిస్థితి ఇది. పూడిక, చెత్త పేరుకుపోయి అధ్వానంగా దర్శనమిస్తోంది. పారిశుద్ధ్య సిబ్బంది రాకపోవడంతో కాలనీ వాసులు ఇలా కాలువ, రోడ్డు పక్కన వ్యర్థాలు కుప్పలుగా పడేస్తున్నారు. వర్షం పడితే కుళ్లి దుర్వాసన వస్తోందని ఉపాధ్యాయులు, విద్యార్థులు వాపోతున్నారు. వెంటనే చెత్త తొలగించి, ప్రజలకు అవగాహన కల్పిస్తామని పంచాయతీ ఈవో కె.సురేష్ చెప్పారు.
– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

చోటు చాలదు.. పుస్తకాలు ఉండవు

బలిజిపేటలోని శాఖా గ్రంథాలయం ఇరుకైన అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. దీంతో పాఠకులకు ఇబ్బందులు తప్పడం లేదు. పది మంది ఒకేసారి వెళ్తే కూర్చొనేందుకు కుర్చీలు, బెంచీలు లేవు. జిల్లా గ్రంథాలయ సంస్థ మూడేళ్ల క్రితం పంపించిన అరకొర పుస్తకాలే ఉన్నాయి. డీఎస్సీ, బ్యాంకు, ఏపీపీఎస్సీ పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్స్ అవసరం ఉంది. ఇక్కడి పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేశామని నిర్వాహకుడు రాజగోపాల్ తెలిపారు. – న్యూస్‌టుడే, బలిజిపేట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? పాలకొండ పట్టణం యాతవీధి రహదారిలో కొత్త విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయాలి. **- దిలీప్, ఉద్యోగి** ● అవసరం మేర ఏర్పాటు చేస్తాం. **- దేవీవరప్రసాద్, ఏఈ**
– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? ఆర్.వెంకంపేట శివారున చెత్త పేరుకుపోయి దుర్గంధం వస్తోంది. **- రామారావు** ● చెత్త తొలగిస్తాం **- కుమారవర్మ, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, సీతానగరం

? పాలకొండ బడ్డుకొండవారి వీధి అపరిశుభ్రంగా ఉండడంతో విషసర్పాలు చేరుతున్నాయి. **-జి.ప్రకాశరావు, ఉద్యోగి** ● శుభ్రం చేయిస్తాం. **- రత్నరాజ్, కమిషనర్**
– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

గోతులు పూడ్చారు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎమ్మార్‌నగరం నుంచి సంగంవలస రోడ్డు కూడలిలో వాడుక నీరు నిలిచి గోతులు ఏర్పడ్డాయి. ఈ సమస్యపై 'ఈనాడు'లో వచ్చిన కథనానికి ర.భ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. ఆ మేరకు గోతులు కప్పినట్లు ఏఈ రాజేంద్ర తెలిపారు.

కంచె ఏర్పాటు

స్పందనకు వందనం

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ వెంకటరాయుడు కోనేరులో ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయకుండా సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ చర్యలు చేపట్టారు. 'ఈనాడు'లో ఈనెల 21న వచ్చిన కథనానికి స్పందించారు. చుట్టూ వెదురు కర్రలతో కంచె ఏర్పాటు చేయించారు.

తొలగించారు.. బాగు చేశారు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండల కార్యాలయ భవనంపై పనికిరాని మొక్కలు పెరిగి, గోడలకు బీటలు ఏర్పడుతున్నాయి. దీనిపై ఈనెల 23న 'ఈనాడు'లో 'పాడైపోతున్నా.. పట్టదా?' శీర్షికతో చిత్ర వార్త ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో కె.ధర్మారావు వాటిని తొలగించారు.

తాగి నడిపితే.. తప్పదు భారీ మూల్యం

ఓ యువకుడు మద్యం తాగి వాహనం నడుపుతూ పాలకొండ మండలం వెలగవాడ కూడలి వద్ద పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాడు. బ్రీత్‌ఎనలైజర్‌తో పరీక్షలు చేస్తే 132 పాయింట్లు వచ్చాయి. దీంతో ఎఫ్ఐఆర్ నమోదైంది. రూ.పదివేలు జరిమానా వేశారు. డబ్బు చెల్లించని కారణంగా మూడు రోజులు జైలు శిక్ష విధించారు.

పాలకొండ సమీపంలో పోలీసుల తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఓ వ్యక్తిని బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించగా.. 178 పాయింట్లు నమోదైంది. ఆయనకు రూ.పదివేలు జరిమానా విధించారు.

– న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి.. దీనికి ప్రధాన కారణం నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం తాగి నడపడమేనని పోలీసు శాఖ గుర్తించింది. దీంతో ప్రమాదాల నివారణకు యంత్రాంగం కఠినమైన చర్యలకు ఉపక్రమించింది. మద్యం తాగి బండి నడిపేవాళ్లకు భారీ జరిమానా, జైలు శిక్ష విధిస్తోంది.

ఈ ఏడాది నుంచి అమలు..

గతంలో మద్యం తాగి నడుపుతూ పట్టుబడిన వారికి స్వల్ప మొత్తంలో జరిమానా వేసి వదిలేసేవారు. దీనివల్ల తగ్గుముఖం పట్టలేదు. కొత్త ఏడాదిలో పరిస్థితి మారింది. కఠిన చట్టాలు అమల్లోకి తీసుకొచ్చారు. జనవరి ఒకటి నుంచి ఈ కేసుల్లో దొరికిన వారికి రూ.10 వేల వరకు జరిమానా, లేకుంటే వారంపాటు జైలు శిక్ష విధిస్తున్నారు. ఎఫ్ఐఆర్‌లు సైతం నమోదు చేస్తున్నారు. ఇలా ఈ నెలలో కేవలం ఒక్క పాలకొండ సబ్‌డివిజన్ పరిధిలో 22 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. చినమేరంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు, పాలకొండలో తొమ్మిది, సీతంపేటలో ఏడు, వీరఘట్టంలో నాలుగు కేసులు ఉన్నాయి.

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

యువత భవిత ఏంటో?

ఇటీవల కాలంలో యువకులు ఎక్కువగా ఇటువంటి కేసుల్లో ఇరుక్కుపోతున్నారు. దీనివల్ల వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రభుత్వ కొలువు సాధించాలంటే ఎటువంటి కేసులు వారి పేరిట ఉండకూడదనే నిబంధన ఉంది. చాలామంది మద్యానికి బానిసై చేతులారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ప్రమాద ఘటనల్లోనూ వీరే ఎక్కువ ఉంటున్నారు.

చర్యలు కఠినతరం

తనిఖీలు మరింత విస్తృతం చేస్తాం. మద్యం తాగి వాహనాలు నడుపుతూ.. చిక్కితే చర్యలు తప్పవు. దీని వల్ల నిందితులతోపాటు ఎదుటి వారూ బాధితులుగా మారుతున్నారు. యువతలో మార్పు తెచ్చేందుకే కఠిన చట్టాలు అమలు చేస్తున్నాం.
- ఎం.రాంబాబు, డీఎస్పీ, పాలకొండ

రోడ్లు వేయండి.. బస్సులు నడపండి

కొమరాడ రహదారిపై నాయకుల వినూత్న నిరసన

కొమరాడ, న్యూస్‌టుడే: గిరిశిఖర ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణాలు చేపట్టి డోలీ సమస్యలు తీర్చాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొల్లి సాంబమూర్తి అన్నారు. బుధవారం కొమరాడలో ఆకులు ధరించి డోలీ మోతలతో వినూత్న నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్ ప్రభాకరరెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. ప్రస్తుతం రహదారులున్న మార్గంలో ఆర్టీసీ సర్వీసులను నడపాలన్నారు. తహసీల్దారుతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

పిల్లలూ.. చేతులు శుభ్రం చేసుకున్నారా?

కొమరాడ, న్యూస్‌టుడే: భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని.. తర్వాతే తినాలని జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం కొమరాడ గిరిజన సంక్షేమ పాఠశాల, వసతిగృహాన్ని తనిఖీ చేసి, మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి శతశాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలకు పలు సూచనలు చేశారు. సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న జేసీ

కొంగ బావ.. మేత చిక్కిందా

రబీలో వరి నాట్లు వేసేందుకు రైతులు దమ్ము చేస్తుంటే మట్టిలోని క్రిములు, కీటకాలను తినేందుకు కొంగలు ఎగబడుతున్నాయి. సీతానగరం మండలం బక్కుపేట పంట పొలాల్లో దమ్ము చేస్తున్న ట్రాక్టరు వెంట వాలుతూ మేతను సేకరిస్తూ వందల కొద్దీ కొంగలు దర్శనమిచ్చాయి. రైతుకు రబీ పంట పండక ముందే విహంగాలకు మేత పంట పండింది. – న్యూస్‌టుడే, సీతానగరం

వినతుల స్వీకరణ

గరుగుబిల్లి, గ్రామీణం, కొమరాడ, న్యూస్‌టుడే: గరుగుబిల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో కలెక్టరు ప్రభాకరరెడ్డి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఉప కలెక్టరు వైశాలి, తహసీల్దారు బాల, ఎంపీడీవో పైడితల్లి ఉన్నారు. ఆపై గరుగుబిల్లిలో పిల్లల పార్కును కలెక్టరు ప్రారంభించారు. **శంకుస్థాపన..** గరుగుబిల్లి నుంచి పెద్దూరు మీదుగా బీవీపురం గ్రామానికి రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. కొమరాడ మండలంలోని చినమార్కొండపుట్టి నుంచి పార్వతీపురం ఆర్అండ్‌బీ రోడ్డు పనులకు కూడా ఆమె భూమి పూజ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ రామారావు, నాయకులు నారాయణస్వామి, తవిటినాయుడు, శేఖర్‌పాత్రుడు, జి.సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ దృష్టికి కాలనీ సమస్యలు

పావనికి కాలువ పరిస్థితిని చూపుతున్న స్థానికులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘం 14వ వార్డులోని రామానంద్‌నగర్ కాలనీ సమస్యలను పురపాలక మాజీ వైస్ ఛైర్మన్ బి.జయబాబు, పెద్దలు రామలింగస్వామి, తవిటినాయుడు, రవికుమార్ తదితరులు కమిషనరు పావని దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు బుధవారం ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించారు. కాలువలు లేక మురుగు నీటి నిల్వతో దోమలు, పందుల బెడద ఎక్కువగా ఉందని వారు వివరించారు. తక్షణం వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు.

ఘనంగా అంపకోత్సవం

అమ్మవారి ఘటాలకు సంధ్యారాణి పూజలు

మక్కువ, న్యూస్‌టుడే: పోలమాంబ తోబుట్టువుగా పిలిచే ముత్యాలమ్మ పండగ బుధవారంతో ముగిసింది. మక్కువ మండలం కరివిపల్లి గ్రామంలో ముత్యాలమ్మ అంపకోత్సవ కార్యక్రమంలో మంత్రి జి.సంధ్యారాణి పాల్గొన్నారు. అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించారు. శంబర పోలమాంబ, తోటవలస, ఎస్ఆర్‌పురం తదితర గ్రామాల్లో అంపకోత్సవాలు ఘనంగా జరిగాయి.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

బాలికకు జ్ఞాపిక అందిస్తున్న శ్రీకాకుళం జిల్లా కలెక్టర్

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన సైన్స్ ఫెస్ట్‌లో గెలుపొందిన గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు, మాక్ పార్లమెంట్‌లో ప్రతిభ చూపిన వారికి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం క్యాంపు కార్యాలయంలో బహుమతులు అందజేశారు. ఐటీడీఏ పీవో పవర్ స్వప్నిల్ జగన్నాథ్, డీడీ ఎం.అన్నాదొర, డిప్యూటీ డీఈవో పి.నారాయుడు, జీసీడీవో ఎ.రాములమ్మ, సీఎంవో చిరంజీవులు, హెచ్ఎం వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో ఆర్థిక భారం మీదపడుతోందన్న బెంగతో గోళ్లకు వేసుకునే ద్రావణం తాగి మహిళ ఆత్మహత్యకు యత్నించిన ఘటన పార్వతీపురం మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. బందలుప్పికి చెందిన ఎ.రమాదేవి మూడేళ్లుగా వెన్నునొప్పితో బాధపడుతోంది. మందులు వాడినా తగ్గలేదు. పది రోజుల క్రితం విశాఖ వెళ్లారు. వైద్యులు శస్త్రచికిత్స చేయాలని చెప్పారు. అందుకు ఎక్కువ మొత్తంలో నగదు అవసరమని, పిల్లల భవిష్యత్తుకు ఇబ్బంది వస్తుందని భావించి ద్రావణం తాగింది. కుటుంబీకులు బాధితురాలిని జిల్లా ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు.

మద్యం మత్తులో..

పార్వతీపురం పట్టణం, సీతానగరం: మద్యం మత్తులో నీరు అనుకొని గచ్చులు శుభ్రం చేసే ద్రావణం తాగి వ్యక్తి అస్వస్థతకు గురైన ఘటన సీతానగరం మండలంలో బుధవారం చోటుచేసుకుంది. చినబోగిలికి చెందిన ఆటో చోదకుడు మద్యం మత్తులో రసాయన ద్రావణం తాగాడు. కుటుంబీకులు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

నీరు అనుకుని.. గడ్డి మందు తాగి..

పార్వతీపురం పట్టణం, మక్కువ: నీరు అనుకొని గడ్డి మందుతాగి యువతి అస్వస్థతకు గురైన ఘటన మక్కువ మండలంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. మునక్కాయవలసకు చెందిన ఎం.సుశీల వేకువజామున నిద్రలేచింది. దాహంగా అనిపించడంతో పొరపాటున గదిలో సీసాలో ఉన్న గడ్డిమందును తాగింది. కుటుంబీకులు గమనించి బాధితురాలిని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

పట్టువదలకుంటే.. విజయం మనదే

గ్రూప్-2లో మన్యం యువత మెరుపులు

✪ కర్రి రేవతి ▼ పార్వతీపురం ☛ సాంకేతిక విద్యా విభాగంలో జూనియర్ సహాయకుల స్థాయి ● బీటెక్ పూర్తి చేసిన రేవతి నాలుగేళ్లపాటు టీసీఎస్‌లో ఉద్యోగం చేశారు. వివాహమైన తర్వాత ఉద్యోగం వదిలి, గ్రూప్స్‌కు తర్ఫీదు పొందుతున్నారు. ఆమె భర్త కాగ్‌లో ఆడిట్ అధికారి. ★ తన ప్రయత్నాన్ని ఇంకా కొనసాగిస్తానని, గ్రూప్-1 సాధించే వరకు శ్రమిస్తానని ఆమె చెప్పారు.

✪ కుంబిరిక జయప్రకాశ్ ▼ భామిని మండలం మనుమకొండ ☛ డిప్యూటీ తహసీల్దార్ ● తల్లిదండ్రులు రమణ (వెలుగులో సీసీ) కాంట్రాక్ట్, సయుంతబీర్ ★ కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి, గ్రూప్స్‌లో కొలువు సాధించాలనే లక్ష్యంతో చదివా. చివరికి తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టగలిగాను.

✪ మర్రాపు హరికృష్ణ ▼ పార్వతీపురం మండలం నర్సిపురం ☛ కో-ఆపరేటివ్ రిజిస్ట్రరు(గెజిటెడ్) ● ప్రస్తుతం పొల్యూషన్ కంట్రోలు బోర్డులో పనిచేస్తున్నారు. తల్లిదండ్రులు జయలక్ష్మి, ధనుంజయ నాయుడు, అన్నదమ్ముల ప్రోత్సాహంతో ఈ ఘనత సాధించినట్లు వివరించారు. ★ పేద ప్రజలకు తన వంతు సహాయ, సహకారాలు అందించాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు.

మన్యం యువత గ్రూప్-2 పరీక్షల్లో మెరిశారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కృషి, పట్టుదలతో సాధన చేసి అనుకున్న లక్ష్యానికి చేరువ అయ్యామని వారు అంటున్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. – పార్వతీపురం,పట్టణం, గ్రామీణం, భామిని, మక్కువ

సూచిక: ✪ పేరు ▼ ఊరు ☛ సాధించిన ఉద్యోగం ● కుటుంబ నేపథ్యం ★ విజేత మాట

✪ గంట భాను ▼ శంబర, మక్కువ మండలం ☛ ఏఎస్‌వో ● తల్లిదండ్రులు బుచ్చయ్య, హేమకుమారి వ్యవసాయ కూలీలు. ఎంతో కష్టపడి కుమారుడిని చదివించారు. ★ పేదలకు ఉత్తమ సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు.

✪ ఆర్నిపల్లి సంతోష్ ▼ శంబర, మక్కువ మండలం ☛ ఏఎల్‌వో (అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్) ● తల్లిదండ్రులు పోలిరాజు, అప్పలనరసమ్మ కూలీలు. ★ పట్టుదలతో కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదన్నారు.

సీడీపీవోకు సమ్మె నోటీసు

బలిజిపేట, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం అందజేయాలని డిమాండు చేస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెలో పాల్గొంటామంటూ ఆ సంఘ నాయకులు సీడీపీవో రాజ్యలక్ష్మికి బుధవారం ముందస్తు నోటీసు అందజేశారు.

కార్యకర్తకు సత్కారం

బలిజిపేట: వంతరాంలో 24 ఏళ్లపాటు చిన్నారులకు సేవలందించిన అంగన్‌వాడీ కార్యకర్త మహదేవు గౌరీశ్వరి ఉద్యోగ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆమెను గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ సెక్టార్ పరిధిలోని కార్యకర్తలు సత్కరించారు. సీడీపీవో రాజ్యలక్ష్మి, సర్పంచి బెవర బాలసన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

దిల్లీలో మన్యం గిరిజనులు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: పార్వతీపురం మన్యం జిల్లాకి చెందిన పలువురు గిరిజనులు ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు 'ట్రైబల్ స్పెషల్ గెస్టు'లుగా దిల్లీకి వెళ్లారు. గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం పార్లమెంట్, లోక్‌సభ, రాజ్యసభ, పాత పార్లమెంట్, మ్యూజియం సందర్శించారు. అలాగే రాష్ట్రపతి, ప్రధాని, ఇతర సభ్యులతో కలిసి విందులో పాల్గొని, ఫొటోలు తీసుకున్నారు. ఇంతటి అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు పొడి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల పీడీ బి.భానుమూర్తి, జి.శివడ గ్రామానికి చెందిన భార్యాభర్తలు కె.మన్మథరావు, జగదీశ్వరి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

వ్యాపారాభివృద్ధికి కృషి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువుల విక్రయంపై ప్రజల్లో అవగాహన కల్పించి వ్యాపారాభివృద్ధికి కృషి చేయాలని డీపీఎం శ్రీనివాసరావు అన్నారు. ఎల్విన్‌పేటలోని మహిళా మార్ట్‌ను బుధవారం సందర్శించి, సరకుల నాణ్యత, దస్త్రాల నిర్వహణను పరిశీలించారు. ఏపీఎం సతీష్, సీసీలు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం గుమ్మలక్ష్మీపురంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 200 మందికి వైద్య పరీక్షలు చేసి, 60 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు. 40 మందిని శస్త్రచికిత్సలకు తీసుకెళ్లారు. విశ్రాంత వైద్యుడు ప్రభాకరరావు, సర్పంచి గౌరీశంకరరావు తదితరులు ఉన్నారు.

భాజపాలోకి విక్రమపురం సర్పంచి

వీరఘట్టం, న్యూస్‌టుడే: వీరఘట్టం మండలం విక్రమపురం సర్పంచి మాచర్ల మహేష్ వైకాపాని వీడి.. భాజపా తీర్థాన్ని పుచ్చుకున్నారు. విశాఖపట్నంలోని కార్యాలయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ బుధవారం ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. ప్రధాని మోదీ పాలనా విధానాలకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు మహేష్ తెలిపారు.

ఏనుగులకు ముప్పు తలపెట్టొద్దు

అవగాహన కల్పిస్తున్న కొండలరావు

సీతానగరం, న్యూస్‌టుడే: బక్కుపేట పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న ఏనుగులకు ముప్పు తలపెట్టొద్దని విజయనగరం జిల్లా అటవీశాఖ అధికారి కొండలరావు కోరారు. బుధవారం ఆ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన గ్రామస్థులతో మాట్లాడారు. పొలం పనులకు ఒంటరిగా వెళ్లొద్దని, ఏనుగులను రెచ్చగొట్టేలా ప్రవర్తించొద్దని సూచించారు. పంట, ఆస్తి నష్టాన్ని నమోదు చేసి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలోనే కరిరాజులను సంరక్షణ కేంద్రానికి తరలించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. రేంజర్లు రాంనరేష్, మణికంఠేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నారంశెట్టికి పురస్కారం

పార్వతీపురం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన బాలసాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావుకు పైనేని మునెమ్మ స్మారక పురస్కారం లభించింది. ఇటీవల చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన కార్యక్రమంలో ఈ గౌరవాన్ని అందుకున్నారు. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకుడు జి.పూర్ణచంద్, మునెమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తులసీనాథం నాయుడు, ప్రధాన కార్యదర్శి పుష్ప తదితరులు పాల్గొన్నారు.



సత్కారం అందుకున్న ఉమామహేశ్వరరావు

మైనర్లు వాహనాలు నడపకూడదు

మాట్లాడుతున్న ఎంవీఐ ప్రసాద్

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మైనర్లు వాహనాలు నడపకూడదని, అది చట్టరీత్యా నేరమని సాలూరు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జేవీఎస్ఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుర్తుతెలియని వ్యక్తులకు లిఫ్ట్ ఇవ్వకూడదని, మత్తుకు దూరంగా ఉండాలని చెప్పారు. ఏఎంవీఐ కాశీరామ్, ప్రిన్సిపల్ పీఎస్ఎన్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ వి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: చదువుతోపాటు వృత్తివిద్య నైపుణ్యాలు పెంపొందించుకుంటే స్వయం ఉపాధి వైపు దృష్టి సారించవచ్చని కేవీకే గృహవిజ్ఞాన విభాగ శాస్త్రవేత్త ఉమాజ్యోతి విద్యార్థులకు సూచించారు. గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జూట్ బ్యాగుల తయారీపై అవగాహన కల్పించారు. ఆసక్తి ఉన్న రంగాలవైపు అడుగులు వేసి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రిన్సిపల్ శ్రీవరం అన్నారు. మారుతున్న కాలానికి తగినట్లు నైపుణ్యం పెంచుకుంటే.. ఏ వృత్తిలోనైనా రాణించొచ్చని చెప్పారు. అధ్యాపకులు కల్పన, శ్రీవాణి, స్వరూప, రామయ్య తదితరులు ఉన్నారు.

సూచనలిస్తున్న ఉమాజ్యోతి

ఉద్యోగులు రాజకీయాలు చేయొద్దు

వెలుగు ఏపీఎంతో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రెడ్డి సురేశ్

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో జరిగే కార్యక్రమాలపై అధికారులు ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని సాలూరు మండల పరిషత్తు వైస్ ఎంపీపీ రెడ్డి సురేశ్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గరుగుబిల్లి రాములమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉద్యోగులు రాజకీయాలు చేయొద్దని అసహనం వ్యక్తం చేశారు. వెలుగు ఏపీఎంను పలు విషయాల గురించి అడిగి, తెలుసుకున్నారు. ఐసీడీఎస్ సీడీపీవో మంగమ్మ, మండల అధికారులు, నాయకులు ఉన్నారు.

(c) eenadu

నరసన్న పరిణయోత్సవం.. భక్తజన పారవశ్యం

అంతర్వేదికి తరలివచ్చిన భక్తులు

కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహుడి దివ్య కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. క్షేత్రస్థలి తళుకులీనింది. మాఘమాసం దశమి రోహిణి నక్షత్రయుక్త వృశ్చిక లగ్న పుష్కరాంశ సమయాన బుధవారం రాత్రి 1.56 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం రమణీయంగా జరిగింది. స్వర్ణా రాత్రి 11 గంటలకు దివ్యాభరణాలతో అలంకరించిన మూర్తులను పుష్పశోభిత వేదిక వద్ద కొలువుదీర్చింది మొదలు ప్రతిఘట్టం పరమానందభరితంగా అలరించింది. ముఖ్య అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాసకిరణ్, స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు, అర్చకులు, పండితులు ఈ క్రతువును వేదోక్తంగా నిర్వహించారు. సుముహూర్త సమయాన జీలకర్ర, బెల్లాన్ని కల్యాణమూర్తుల శిరస్సులపై పెట్టగానే భక్తజనం గోవింద నామస్మరణలు చేశారు. మాంగల్యధారణ, తలంబ్రాల ఘట్టాల మహత్కార్యం అందర్నీ పులకింపజేసింది. సాయంత్రం 5.20 గంటలకు , రాత్రి 10.05 గంటలకు మంగళ వాయిద్యాలతో ఉత్సవ మూర్తులను మాడవీధుల్లో ఊరేగించారు. అంతకుముందు జరిగిన ఎదుర్కోలు ఉత్సవంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

నేటి రథోత్సవానికి ఏర్పాట్లు

గురువారం మధ్యాహ్నం 2.05 గంటలకు రథ యాత్ర ప్రారంభం కానుంది. ఆలయానికి సమీపంలోని మెరకవీధిలో సిద్ధం చేసిన రథాన్ని పలురకాల పూలు, అరటి గెలలు, వివిధ అలంకారాలతో తీర్చిదిద్దారు. గుర్రాలక్కమ్మ ఆలయం నుంచి పదహారు కాళ్ల మండపం వరకు రథోత్సవం జరగనుంది.

బడికి మళ్లీ తాళం!

రోడ్డు పక్కనే విద్యార్థులకు బోధన

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: రామవరంపాడులోని గిరిజన ప్రాథమిక పాఠశాలకు మళ్లీ తాళం పడింది. స్థలదాత తరచూ పాఠశాల గేటుకు తాళం వేస్తుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు వీధిన పడుతున్నారు. పోలీసులు కల్పించుకుంటేగానీ లోపలికి వెళ్లలేకపోతున్నారు. కొంతకాలంగా ఈ సమస్య తరచూ ఉత్పన్నమవుతున్నా అధికారులు శాశ్వత పరిష్కారం చూపకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ బాలలు, ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం నాడు కూడా గేటుకు తాళం వేయడంతో బయటే జాతీయ జెండా ఎగురవేశారు. స్థానికులు, పోలీసులు చెప్పడంతో మంగళవారం తాళం తీయగా లోపల తరగతులు జరిగాయి. బుధవారం మళ్లీ పాఠశాల ప్రధాన గేటుకు తాళం వేయడంతో రహదారి పక్కన చెట్టు కింద విద్యార్థులను కూర్చోబెట్టి ఉపాధ్యాయులు పాఠాలు చెప్పారు. విషయాన్ని గ్రామస్థులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఎస్సై సంతోష్‌కుమార్ అక్కడికి చేరుకుని స్థలదాతను రప్పించి తాళం తీయించారు. ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, ఇలా పాఠశాలకు తాళం వేయడం తప్పని హెచ్చరించారు. మధ్యాహ్నం నుంచి తరగతులు పాఠశాలలో జరిగాయి.

రహదారి పక్కనే విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయినులు

మూడు శాఖలకు ఇబ్బంది..

ఈ ఆవరణలో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, జీసీసీ దుకాణం ఉంటాయి. ఈ మూడు భవనాలకు కలిపి ఒకటే ప్రహరీ ఉంది. ప్రజలు రేషన్ సరకులకు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రానికి, విద్యార్థులు పాఠశాలకు ప్రధాన గేటులో నుంచే వెళ్లాలి. ఈ భవనాల నిర్మాణానికి స్థలం తీసుకున్న అధికారులు చేసిన ఒప్పందాల్లో జరిగిన తేడాతోనే ఈ సమస్య వస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు. దీనిపై ఎంఈవో లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీతో కలిసి ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేశారు. ఐటీడీఏ అధికారులు ఇప్పటికైనా శాశ్వత పరిష్కారంవైపు దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

యంత్ర సాయం.. అధికాదాయం

■ మహిళా రైతులకు శిక్షణ

■ జాఫ్రా గింజల ప్రాసెసింగ్ సులభతరం

న్యూస్‌టుడే - రంపచోడవరం

గిరిజన మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించడంతోపాటు వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి వన్ ధన్ యోజన ద్వారా చర్యలు చేపట్టింది. అటవీ ఉత్పత్తులకు విలువను జోడించి మార్కెట్‌లోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మన్యంలో 14 వన్ ధన్ వికాస కేంద్రాలు (వీడీవీకే) ఏర్పాటు చేసింది. ఒక్కో కేంద్రంలో 300 మంది చొప్పున మొత్తం 4,200 మంది మహిళలు ఉన్నారు. వీరంతా మారేడుమిల్లి మండలంలో జాఫ్రా సాగు చేస్తున్నారు. కిలో గింజల ధర రూ.250 నుంచి రూ.500 వరకు పలుకుతుండటంతో ఈ సాగుపై ఆసక్తి చూపుతున్నారు.

ఉచితంగా నూర్పిడి యంత్రాలు

జాఫ్రా గింజల ప్రాసెసింగ్‌కు డీఆర్‌డీఏ వెలుగు విభాగం ద్వారా రూ. 5.20 లక్షల విలువైన రెండు యూనిట్లను పూసివాడ, కుట్రవాడ, జీఎం వలస గ్రామాల్లో ఉన్న వన్ ధన్ వికాస్ కేంద్రాల(వీడీవీకే)కు ఉచితంగా సమకూర్చారు. ఎమ్మెల్యే శిరీషాదేవి ఇటీవల ఈ కేంద్రాల్లో మహిళలకు నూర్పిడి యంత్రాలను అందజేశారు. వీటితో జాఫ్రా గింజలను వేరుచేసి వెలుగు విభాగం ఏర్పాటు చేసిన కనుగోలు కేంద్రాల వద్ద విక్రయిస్తారు. జాఫ్రాతోపాటు వరి, మినుము, పెసర తదితర పంటలకు కూడా ఈ యంత్రాన్ని ఉపయోగించవచ్చు. తద్వారా మహిళా రైతులు అధిక ఆదాయాన్ని పొందుతూ ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంది. గతంలో ఈ యంత్రాలు లేకపోవడంతో కోసిన కాయలను మైదాన ప్రాంతాలకు చెందిన వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి తీసుకెళ్లేవారు. ఇక్కడి రైతులకు నష్టం వచ్చేది. ప్రస్తుతం తూకాల్లో మోసాలను నివారించేందుకు, నేరుగా వెలుగు విభాగం ద్వారా గింజలు విక్రయించుకొనేందుకు చర్యలు చేపట్టారు.

నూర్పిడి యంత్రం ఖరీదు: రూ.2.60 లక్షలు	
వన్ ధన్ వికాస కేంద్రాలు :	14
మొత్తం మహిళలు	: 4,200 మంది
శిక్షణ పొందినవారు	: 900 మంది

మహిళా రైతులకు శిక్షణ

జాఫ్రా సాగు చేపట్టిన గిరిజన మహిళా రైతులకు నూర్పిడి యంత్రాలను ఉపయోగించేందుకు వెలుగు విభాగం ద్వారా శిక్షణ ఇచ్చారు. జాఫ్రా కాయలను కోసి వాటి నుంచి గింజలను నూర్పిడి యంత్రం ద్వారా ఏ విధంగా తీయాల్లో 900 మంది మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

మారేడుమిల్లిలో సాగవుతున్న జాఫ్రా కాయలు

మహిళలకు అందజేసిన నూర్పిడి యంత్రం

మరింత మందికి వర్తింపజేస్తాం..

మారేడుమిల్లి మండలంలోని వీడీవీకేల్లో సభ్యులుగా ఉన్న 900 మంది మహిళా రైతులకు ప్రధానమంత్రి వన్‌ధన్ యోజన ద్వారా ఒక్కొక్కటి రూ. 2.60 లక్షల విలువైన రెండు నూర్పిడి యంత్రాలను ఉచితంగా అందజేశాం. భవిష్యత్తులో మరింత మంది గిరిజన మహిళా రైతులకు వర్తింప చేసేందుకు కృషి చేస్తాం.

- రామరాజు, వీడీవీకే ప్రాజెక్టు కోఆర్డినేటర్, వెలుగు విభాగం, రంపచోడవరం

కమనీయం.. భీమేశ్వరస్వామి కల్యాణం

కల్యాణఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి, క్షేత్ర పాలకులు లక్ష్మీ సమేత నారాయణస్వామి, చండికా సమేత సూర్యేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవాన్ని బుధవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించారు. రాత్రి 10.17 గంటల సుముహూర్తంలో కల్యాణం జరిగింది. ఉదయం ముత్తైదువలు స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలుగా అలంకరించి కల్యాణ తిలకం దిద్దారు. లక్ష రుద్రాక్షలతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 3.30 గంటలకు అంకురార్పణ, ధ్వజారోహణ, మండపారాధన జరిగాయి. సాయంత్రం పుష్పాలతో అలంకరించారు. 6 గంటలకు నందివాహనంపై భీమేశ్వరస్వామిని, మూడు పల్లకీలలో కల్యాణమూర్తులను ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు కల్యాణోత్సం ప్రారంభమైంది. తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున ప్రతినిధులు తీసుకొచ్చిన పట్టు వస్త్రాలను ఆలయ ఈవో దుర్గాభవానికి అందజేశారు. విద్యుద్దీపాలంకరణ భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. గరిమెళ్ల నిఖితశ్రీవల్లి, అనిరుద్ సుస్వరం ఆలపించిన గీతాలు అలరించాయి. ఏర్పాట్లను ఆలయ ఈవో పర్యవేక్షించగా.. అర్చకులు జుత్తుక శ్రీకాంత్ శర్మ, కళ్లేపల్లి విశ్వప్రకాష్, బుల్లి ఇతర పురోహితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

క్షేత్ర సహాయకుడిపై విచారణ

రాజవొమ్మంగి: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమినాబాద్ ఫీల్డ్ అసిస్టెంట్ డి.జగదీష్‌ను రాజవొమ్మంగి మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం విచారించినట్లు డ్వామా ఏపీడీ తూతిక శ్రీనివాసవిశ్వనాథ్ తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలులో జగదీష్ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, తప్పుడు మస్తర్లు వేసి ప్రభుత్వ నిధులు స్వాహా చేస్తున్నారని మహిళ పి.చిన్ని ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదుదారు నుంచి వివరాలు సేకరించి దస్త్రాలను పరిశీలించినట్లు తెలిపారు. సాంకేతిక అంశాలు ముడిపడి ఉండటంతో విచారణ కొనసాగుతుందన్నారు. పూర్తి నివేదికను త్వరలో ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పారు. విచారణ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్‌కు అనుకూలంగా, వ్యతిరేకంగా శ్రామికులు, నాయకులు వచ్చారు. ఏపీడీ రాంబాబు, ఎంపీడీవో యాదగిరేశ్వరరావు, ఏపీవోలు సురేష్, రాంబాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

విచారణ చేస్తున్న శ్రీనివాసవిశ్వనాథ్

విజయవాడలోని రాష్ట్ర ఎస్టీ కమిషన్ కోర్టులో జడ్జి హోదాలో అధికారులను విచారిస్తున్న ఛైర్మన్ బొజ్జిరెడ్డి

ఎస్టీ కమిషన్ కోర్టుకు అధికారుల హాజరు

రంపచోడవరం, న్యూస్‌టుడే: వివిధ అంశాల్లో రంపచోడవరం సబ్ డీఎఫ్‌వో అనూష, గిరిజన సంక్షేమ శాఖ డీడీ రుక్మాంగదయ్య, డీఎస్పీ సాయిప్రశాంత్‌లకు గతంలో సమన్లు జారీ అయ్యాయి. వీరిలో సబ్ డీఎఫ్‌వో, గిరిజన సంక్షేమ శాఖ డీడీ బుధవారం విజయవాడలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ కోర్టుకు హాజరయ్యారు. జడ్జి హోదాలో కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి విచారణ నిర్వహించారు. వారు హియరింగ్‌కు హాజరై వాదనలు వినిపించగా, అవసరమైన సూచనలు, ఆదేశాలను జారీ చేసినట్లు ఛైర్మన్ తెలిపారు.

అరకు ఉత్సవాలకు సర్వం సిద్ధం

అరకులోయ, న్యూస్‌టుడే: అరకు ఉత్సవాలకు అరకులోయ సిద్ధమైంది. గురువారం ఈ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం రావాల్సి ఉండగా.. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ అంత్యక్రియలకు హాజరుకానుండటంతో ఈ పర్యటన రద్దయింది. పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈ ఉత్సవాలను ప్రారంభించనున్నారు. అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

విద్యుదుత్పత్తి ప్రారంభమైన నాలుగు యూనిట్లు

పొల్లూరులో జలవిద్యుదుత్పత్తి పునఃప్రారంభం

మోతుగూడెం, న్యూస్‌టుడే: లోయరు సీలేరు ప్రాజెక్టు పొల్లూరు జలవిద్యుత్కేంద్రంలో 48 రోజులపాటు నిలిచిపోయిన విద్యుదుత్పత్తి మంగళవారం రాత్రి నుంచి పునఃప్రారంభం అయిందని సీలేరు విద్యుత్తు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీరు కేవీ రాజారావు తెలిపారు. పొల్లూరు జలవిద్యుత్కేంద్రంలో నాలుగు యూనిట్లకు అదనంగా రూ.510 కోట్లతో నిర్మిస్తున్న 5, 6 యూనిట్ల అనుసంధాన పనుల్లో భాగంగా 460 మెగావాట్ల విద్యుదుత్పత్తిని గత నెల 2న నిలిపివేశారు. డ్రాఫ్ట్ ట్యూబ్ గేట్ల నిర్మాణం, పవర్ కెనాల్ నిర్వహణ పనులు పూర్తికావడంతో మంగళవారం రాత్రి 7 గంటలకు 1, 2 యూనిట్లలో, బుధవారం సాయంత్రం 3, 4 యూనిట్లలో విద్యుదుత్పత్తి ప్రారంభించినట్లు సీఈ చెప్పారు. ఇప్పటి నుంచి నిరంతరాయంగా విద్యుదుత్పత్తి జరుగుతుందన్నారు. డొంకరాయి మినీ జలవిద్యుత్కేంద్రంలో క్యాపిటల్ ఓవర్‌హాలింగ్ పనులు పూర్తయిన తర్వాత విద్యుదుత్పత్తి ప్రారంభిస్తామన్నారు. డొంకరాయి పవర్ కెనాల్ నుంచి నీటి సరఫరా యథావిధిగా కొనసాగుతోందని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

వినతులు స్వీకరిస్తున్న పీవో శుభం నోక్వాల్

చింతూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ పీవో శుభం నోక్వాల్ సూచించారు. బుధవారం ఐటీడీఏలో నిర్వహించిన దర్బార్ కార్యక్రమంలో నాలుగు మండలాల నుంచి వచ్చి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పీవో మాట్లాడుతూ అర్జీలను శాఖలవారీగా సంబంధిత అధికారులకు పంపిస్తామన్నారు. ఎక్కువగా పోలవరం ఆర్‌అండ్ఆర్, భూతగాదాల సమస్యలు వచ్చాయని, వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏపీవో తులసి పాల్గొన్నారు.

పట్టుపట్టారు.. కొలువు సాధించారు

గ్రూప్ 2లో యువతుల ఘనత

రాజవొమ్మంగి, చింతూరు, ఏలేశ్వరం, న్యూస్‌టుడే: వారంతా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే. ఉన్నతోద్యోగం సాధించాలని ఒకరు.. ప్రభుత్వ కొలువులో చేరాలని మరొకరు.. ఇష్టపడి చదివి పట్టుదలతో గ్రూప్2 పరీక్షలు రాశారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో మెరిసారు. నిర్దేశించుకున్న లక్ష్యం సాధించిన వారి వివరాలిలా..

పంచాయతీ కార్యదర్శి నుంచి ఎక్సైజ్ ఎస్సైగా..



రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న **వి. చంద్రవిజయలక్ష్మి** ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు. కాకినాడకు చెందిన ఆమె 2018 నుంచి 19 వరకు ఐడియల్ కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిన గణితశాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేశారు. 2019లో పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం సాధించారు. తొలుత పిఠాపురం మండలం విరవాడలో విధుల్లోకి చేరారు. అనంతరం కొన్ని ప్రాంతాల్లో విధులు నిర్వర్తించి 2025లో గ్రేడ్-4 కార్యదర్శిగా ఉద్యోగోన్నతి పొంది రాజవొమ్మంగి వచ్చారు. 2009లో కాకినాడకు చెందిన అనుసూరి సత్తిబాబుతో వివాహమైంది. రెండుసార్లు గ్రూప్-2 రాసినా త్రుటిలో చేజారింది. చివరకు ఎక్సైజ్ ఎస్సైగా ఎంపిక కావడం ఆనందంగా ఉందని విజయలక్ష్మి తెలిపారు. భర్త ప్రోత్సాహంతో ఈ ఉద్యోగం సాధించగలిగానన్నారు. సత్తిబాబు ప్రస్తుతం కాకినాడలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు.

ట్రెజరీలో జూనియర్ అసిస్టెంట్‌గా..

చింతూరు మండలం చట్టి గ్రామానికి చెందిన **తుర్రం దివ్య..** సెక్రటేరియట్‌లోని ట్రెజరీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. ప్రాథమికస్థాయి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్న ఆమె అమలాపురంలో బీటెక్ చేశారు. ప్రభుత్వం విజయవాడలో నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ తీసుకుంటున్నారు. సివిల్స్ కోచింగ్ తీసుకుంటూ గ్రూప్2 పరీక్షలు రాసి కొలువు సాధించారు. ఆమెకు తల్లిదండ్రులు శంకరయ్య, గౌరి, సోదరి, సోదరుడు ఉన్నారు. సోదరి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పాఠశాలలో ఇప్పటికే ఉద్యోగం సాధించగా, సోదరుడు ప్రస్తుతం సివిల్స్‌కు శిక్షణ పొందుతున్నారు.

జీడీఏలో ఏఎస్‌వోగా ఎంపిక



ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన **ముద్రగడ తేజస్వి** అమరావతి జీడీఏలో ఏఎస్‌ఓగా ఉద్యోగం సాధించారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఆంత్రోపాలజీలో రీసెర్చ్ స్కాలర్‌గా ఉంటూ లక్ష్యం సాధించారు. తల్లిదండ్రులు వరప్రసాదరావు, రాజేశ్వరి ప్రోత్సాహంతో అక్క విజయలక్ష్మి స్కూల్ అసిస్టెంటుగా, అన్నయ్య రాజ్‌కుమార్ పంచాయతీ అభివృద్ధి అధికారిగా 2018లోనే ఉద్యోగాలు సాధించారు. పెద్దగా చదువుకోని నాన్న సంచార వర్తకం చేస్తూ ముగ్గురినీ ప్రభుత్వ ఉద్యోగాల్లో చూడాలనే తపించారని తేజస్వి తెలిపారు. తన విజయం నాన్నకు అంకితమన్నారు. సివిల్స్ సాధించే దిశగా కృషి కొనసాగుతుందని తెలిపారు.

ప్రతిభకు ప్రోత్సాహం..!

ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు బుధవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సెమినార్ హాలులో నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

-న్యూస్‌టుడే, దేవీచౌక్, శ్యామలాసెంటర్

బహుమతులు పొందిన విజేతలతో డీవీఈవో విజయశ్రీ, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీరామ్మూర్తి, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం

చేపల పెంపకంతో గిరిజనుల ఆర్థికాభివృద్ధి

ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్


మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్, తదితరులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతంలోని చెరువుల్లో కార్ప్స్, మాగూరు చేపల సాగు ద్వారా గిరిజన మత్స్యకార రైతులు ఆర్థికంగా ఎదుగుతారని రంపచోడవరం ఐటీడీఏ పీవో, జేసీ స్మరణ్‌రాజ్ అన్నారు. బుధవారం మండలంలోని పందిరిమామిడి ఉద్యాన పరిశోధన స్థానం(హెచ్‌ఆర్‌ఎస్)లో బలభద్రపురానికి చెందిన ఐకార్ (ఐసీఏఆర్), సీఐఎఫ్ఈ మంచినీటి చేపల పెంపకం వారితో గిరిజనులకు అవగాహన కల్పించారు. స్మరణ్‌రాజ్ మాట్లాడుతూ బలభద్రపురానికి చెందిన మహామాగూర్ చేపల పెంపకంతో అధిక లాభాలు పొందుతారన్నారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ షమ్నా మాట్లాడుతూ చేపల సాగులో సస్యరక్షణతో పాటు పోషక విలువలతో కూడిన మేత, వ్యాధుల నివారణకు చర్యలు, యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. మత్స్యశాఖ శాస్త్రవేత్త డాక్టరు వీరాంజనేయులు, హెచ్‌ఆర్‌ఎస్ అధిపతి డాక్టరు వెంగయ్య, అలర్ట్ ఎన్‌జీవో ప్రతినిధులు చిన్నారావు, సత్యనారాయణ, సిబ్బంది రాజీవ్, రైతులు పాల్గొన్నారు.

పాడిపంటలు.. సాంకేతిక సేవలు

రైతుల కోసం యాప్‌లు, సమాచార మాధ్యమాలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. రైతులు పొలం గట్టుపై నిలబడి పరిష్కారం పొందేలా సాంకేతిక సేవలు లభిస్తున్నాయి. తెలుగులో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా సరళంగా ఉండే అనేక యాప్‌లు ఉచితంగా సేవలు అందిస్తున్నాయి. వాతావరణ సమాచారం, భూమి దుక్కి నుంచి విత్తనాల ఎంపిక, చీడపీడలు, వ్యాధులు, మార్కెటింగ్, బీమా, పంట కోత, తదుపరి అవసరాలు.. ఇలా సమగ్ర సమాచారం రైతు అరచేతిలోని చరవాణి నుంచి పొందే సౌకర్యం కల్పిస్తున్నాయి.

పాడి పంటలు

రాష్ట్ర వ్యవసాయ శాఖ 'పాడిపంటలు' పేరుతో యూ ట్యూబ్ ఛానల్ నిర్వహిస్తోంది. ప్రభుత్వ రాయితీలు, కొత్త వాణిజ్య పంటలు, రైతుల విజయ గాధలు, అన్ని పంటలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో పాటు ఎప్పటికప్పుడు సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై వీడియోలు అందుబాటులో ఉన్నాయి. పంట తెగుళ్లు, విత్తన శుద్ధి, నివారణ చర్యల గురించి ఈ ఛానల్ ద్వారా తెలుసుకోవచ్చు. ఉద్యాన, వ్యవసాయ పంటలు, పాడి పరిశ్రమ, పశువుల పెంపకంలో రైతుల అనుభవాలు ఇందులో చూడవచ్చు.

నా పంట..

వ్యవసాయ, ఉద్యాన పంటల సమాచారం నా పంట యాప్‌లో ఉంటుంది. యాప్‌లో నమోదు చేసిన పంటపై క్లిక్ చేస్తే ఆ పంటకు సంబంధించిన వివరాలు, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు తెలుసుకోవచ్చు. వివిధ రాష్ట్రాల్లో ప్రముఖ మార్కెట్లలో ఉన్న ధరలు తెలుసుకోవచ్చు. విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, వాటిని విక్రయించే డీలర్లు, పంట నిల్వ చేసే గోదాములు, వ్యవసాయ పరికరాలు అద్దెకిచ్చే వారి వివరాలు ఈ యాప్‌లో ఉంటాయి. ఇతర రైతులు, నిపుణులతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకునే సదుపాయం ఉంది.

ఫార్మర్ చాట్..

ప్రభుత్వం ఫార్మర్ చాట్ పేరుతో ప్రత్యేక యాప్‌ను రైతులకు అందుబాటులో తీసుకొచ్చింది. డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వ్యవసాయ, అనుబంధ రంగాలైన పాడి, కోళ్లు, చేపల పెంపకం, తెగుళ్ల నివారణ వంటి వివరాలు తెలుసుకోవచ్చు. చిన్న, సన్నకారు రైతులకు తక్కువ ఖర్చుతో కూడిన, నమ్మకమైన సలహాల ద్వారా దిగుబడులను పెంచడంలో సహాయపడుతుంది.

అగ్రి సెంట్రల్

పంట తెగుళ్ల ఫొటో తీసి పంపిస్తే వాటికి సంబంధించిన వివరాలు నిర్ధారించి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఈ యాప్ ద్వారా అధీకృత నిపుణులు అందిస్తారు. మార్కెట్‌లో పంట దిగుబడులు, ధరను ఎప్పటికప్పుడు తెలుసుకునే సౌలభ్యం ఉంటుంది. 15 రోజులకు సంబంధించిన వాతావరణ వివరాలు తెలుపుతుంది. తెగుళ్లను

(c) eenadu

సూర్యనారాయణస్వామి కల్యాణోత్సవం.. సర్వం సిద్ధం..

పెదపూడి, న్యూస్‌టుడే: ప్రత్యక్ష దైవం సూర్యనారాయణమూర్తి కల్యాణోత్సవానికి గొల్లలమామిడాడలోని ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. గురువారం స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు వేశారు. తాగునీరు, ప్రసాద వితరణలకు ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని ఈవో పాటి సత్యనారాయణ తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రథోత్సవం ప్రారంభమవుతుందని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కొవ్వూరి శ్రీనివాస బాలకృష్ణారెడ్డి తెలిపారు. రాత్రి 7 గంటల నుంచి కల్యాణ మహోత్సవం జరుగుతుందని వివరించారు.

జేఎన్‌టీయూకేలో 'హలో లోకేశ్'.. చకచకా ఏర్పాట్లు

గాంధీనగర్: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కాకినాడ పర్యటన నేపథ్యంలో జేఎన్‌టీయూకే ప్రాంగణంలో నిర్వహించే కార్యక్రమాల కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం మంత్రి లోకేశ్ పర్యటించే ప్రాంతాల్లో భాగంగా

యూనివర్సిటీలో పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే వనమాడి తదితరులు

జేఎన్‌టీయూకేలో ఏర్పాట్లను బుధవారం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వ భరత్, ఎస్పీ బిందు మాధవ్, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు తదితరులు పరిశీలించారు. జేఎన్‌టీయూకేలో రూసా నిధులతో నిర్మించిన పీజీ హాస్టల్ భవనాన్ని మంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో భవనాన్ని, ఏర్పాట్లు పరిశీలించారు. విద్యార్థులతో మమేకమయ్యేలా ఏర్పాటు చేసిన హాల్లో లోకేశ్ నిర్వహించే వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలించారు.

కోరమాండల్ ఆసుపత్రిలో..

సర్పవరం: కాకినాడ గ్రామీణం వలసపాకల బీచ్ రోడ్డులోని కోరమాండల్ ఆసుపత్రి నూతన భవనాన్ని బుధవారం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్, ఎస్పీ బిందుమాధవ్, కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తదితరులు పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు, లోపలి విభాగాల వివరాలు కోరమాండల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, హెచ్‌ఆర్ హెడ్ పద్మనాభం, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, నియోజకవర్గం కోఆర్డినేటర్ కటకం శెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు విరాళం

ద్రాక్షారామ: భీమేశ్వరాలయంలో నిత్యాన్నదాన పథకానికి ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన చిలకమర్రి వైజయంతి 104 చదరపు గజాలల్లోని పెంకుటిల్లును విరాళంగా అందజేశారు. తన భర్త సత్యసారధి మరణించడంతో పిల్లలు లేని ఈమె తన ఆస్తిని స్వామివారి నిత్యాన్నదాన పథకానికి విరాళంగా ఇస్తూ దానికి సంబంధించిన వీలునామా పత్రాలను ఆలయ ఈవో, సహాయ కమిషనరు ఏవీ దుర్గాభవానికి బుధవారం కార్యాలయంలో అందజేశారు.

దాతకు చిత్రపటం బహూకరిస్తున్న ఈవో

మాట్లాడుతున్న జ్యోతుల నవీన్, కూటమి నాయకులు

మంత్రి పర్యటన విజయవంతం చేయాలి

సామర్లకోట గ్రామీణం: మంత్రి నారా లోకేశ్ 30న జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో పర్యటనను విజయవంతం చేయాలని తెదేపా కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తెలిపారు. బుధవారం కొప్పవరంలోని ఎంపీ సానా సతీష్‌బాబు క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు ఎయిర్‌పోర్టులో లోకేశ్‌కు స్వాగతం పలికి కాకినాడ జేఎన్‌టీయూ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం, కార్యకర్తల సమావేశానికి హాజరవుతారని, 7గంటలకు తిరిగి ప్రయాణమవుతారన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, తెదేపా నాయకులు పెంకే శ్రీనివాస్‌బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, కటకం శెట్టి బాబి, కార్యాలయ ఇన్‌ఛార్జి మేకా లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్సులు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series: Hero
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM
Organised by ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

పబ్లిక్ నోటీస్

నా క్లయింట్స్ 1.మడక చిన్నస్వామి. S/o. వెంకటస్వామి, 2.మడక సూరయ్య, S/o. వెంకటస్వామి, కాపురం: కాకినాడ, స్వగ్రామం అడ్డతీగల గ్రామం, అడ్డతీగల మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా వారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి ఇవ్వుచున్న పబ్లిక్ నోటీస్.

నా క్లయింట్స్ తాలూకు పూర్వార్జితం కుటుంబ ఆస్తులు బీముడు పాకలు గ్రామం, అడ్డతీగల మండలం, ఎ.యస్.ఆర్.జిల్లా, సర్వే నెం.2/1లో య.4-30ట్లు, 2/3లో య.6-55ట్లు, 3/1లో య.0-12ట్లు, 3/4లో య.5-19ట్లు, 4/3లో య.4-47ట్లు, 4/3లో య.7-15ట్లు మొత్తం య.27-78 సెంట్లు భూమి కలదు. సదరు భూమి నా క్లయింట్స్ మరియు వారి కుటుంబీకుల మధ్య వాటాల పంపకము విషయం ఆయి ఏజెంట్ టు గవర్నమెంటు (కలెక్టర్) కోర్టులో పార్టిషన్ కొరకు ఓ.యస్. నెం.5/2025 మరియు ఓ.యస్. నెం.9/2022గా నమోదు అయ్యి విచారణలో వున్నవి. నా క్లయింట్స్ పెద్ద అన్న అయిన మడక వీరాస్వామి, వారి వారసులు మడక వెంకటస్వామి వగైరాలు మరియు 2వ అన్నగారైన మడక పెద్దస్వామి వారసులు మడక కృష్ణస్వామి వగైరాలు సదరు భూములను ఆధీనంలో ఉంచుకొని, సదరు భూముల తాలూకు రికార్డులను తారుమారు చేసి, సదరు మొత్తం ఆస్తికి తామే హక్కుదారులు అని సమ్మపలుకుతూ సదరు భూములను విభజించి లేఅవుట్లుగా చేయుటకు ఇండ్ల స్థలములు తదితరాదులుగాను చేసి, నా క్లయింట్స్ మరియు వారి మిగిలిన హక్కుదారులకు ప్రమేయం లేకుండా వారికి నష్టం కలుగచేయు ఉద్దేశంతో అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నం చేయుచున్నట్లుగా నా క్లయింట్స్ దృష్టికి వచ్చినది.

సదరు పైన ఉదహరించిన యావత్తు ఆస్తికి నా క్లయింట్స్ మరియు వారి ఇతర కుటుంబసభ్యులకు నాలుగు సమ బాగములుగా హక్కులు కలిగియున్నారు. సదరు మడక వెంకటస్వామి వగైరాలు, కృష్ణస్వామి వగైరాలకు సదరు ఆస్తిలో అనిర్దిష్ట 1/4వ వంతు హక్కు మాత్రమే కలదు.

మా క్లయింట్స్ సమ్మతి, ప్రమేయం లేకుండా పై భూముల పట్ల జరుపు ఎట్టి అన్యాక్రాంతములు చెల్లనేరవని, క్రయదారులు నష్టపోవుదురని మరియు మా క్లయింట్స్ తీసుకొనబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమైనది.

రాజమండ్రి, **రావిపాటి రాధాకృష్ణ,** అడ్వకేట్
ది.29-01-2026. ప్రకాష్‌నగర్, రాజమండ్రి. సెల్: 94401 19399

నేడు పట్టు రైతుల సదస్సు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలులోని పట్టు పరిశ్రమ కేంద్రంలో పట్టు రైతుల సదస్సు గురువారం ఉదయం 9.30 గంటలకు జరుగుతుందని శాస్త్రవేత్త భువనేశ్వరి తెలిపారు. కేంద్రీయ పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పట్టు రైతులంతా హాజరుకావాలని కోరారు.

ప్రతిభకు వేదిక.. విజ్ఞాన దీపిక ..!

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

దేవీచౌక్, శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సెమినార్ హాలులో జరిగిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా డీవీఈవో డి.విజయశ్రీ హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు ఈనాడు-ఈటీవీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు అన్ని పోటీల్లోనూ పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ఈనాడు-ఈటీవీ ప్రోత్సహిస్తోందన్నారు. 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 120 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో డివిజన్‌స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. అందులోని విజేతలకు ఇక్కడ జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

మాట్లాడుతున్న డీవీఈవో విజయశ్రీ వేదికపై 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి

పోటీలకు హాజరైన విద్యార్థులు

నాలుగు విభాగాల్లో..

రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం, తుని, మండపేట, కొవ్వూరు పట్టణాల్లోని 23 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ప్రతి కళాశాల నుంచి వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో ముగ్గురు చొప్పున జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

విజేతలు వీరే..

● **వ్యాసరచన:** ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎ.హాసిని (కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల), కె.లితిక (శశి జూనియర్ కళాశాల, మండపేట), ఎస్.కీర్తి భావన (శశి జూనియర్ కళాశాల, మండపేట) నిలిచారు.

● **చిత్రలేఖనం:** వి.శివలీల (విజ్ఞాన జూనియర్ కళాశాల, మండపేట), ఎం.ప్రణీత, (కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల), వి.దుర్గా శ్యామల (విజ్ఞాన జూనియర్ కళాశాల, మండపేట) తొలి మూడు స్థానాలు సాధించారు.

● **ఉపన్యాసం:** డి.శేషశ్రీ (ఆదిత్య జూనియర్ కళాశాల, మండపేట), ఎం.దయాసాగర్ (ఆదిత్య జూనియర్ కళాశాల, మండపేట), కె.భాగ్యలక్ష్మి (ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజమహేంద్రవరం) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమలు పొందారు. ● **క్విజ్:** జి.లీలా లహరి (ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాకినాడ), ఎం.జోత్స్న (కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల), వెంకట్ నవీన్ (శశి జూనియర్ కళాశాల, మండపేట) మొదటి మూడు స్థానాలు సాధించారు.

భయం పోయింది

ప్రసంగం, వక్తృత్వ పోటీల్లో విజేతగా నిలిచాను. ఈ పోటీల ద్వారా నాలో ఆత్మస్థైర్యం రెట్టింపైంది. ఎటువంటి పోటీల్లోనైనా పాల్గొని నలుగురిలో ధైర్యంగా మాట్లాడే చొరవ వచ్చింది.

– శేషశ్రీ, ఆదిత్య జూనియర్ కళాశాల

చిత్రలేఖనంలో బహుమతి అందుకున్నా..

చిన్ననాటి నుంచి చిత్రలేఖనం అంటే ఇష్టం. చదువుతోపాటు హాబీగా పలు రకాల చిత్రాలు గీయడం నేర్చుకున్నా. ఇటీవల 'ఈనాడు' ఆధ్వర్యంలో మా కళాశాలలో పోటీలు నిర్వహించారు. అక్కడ విజయం సాధించటంతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఇక్కడ కూడా విజేతగా నిలిచి, బహుమతి అందుకోవడం ఆనందంగా ఉంది.

– వంకల శివలీల, విజ్ఞాన్ జూనియర్ కళాశాల

పోటీతత్వం అలవడింది..

వ్యాసరచన పోటీల్లో బహుమతి సాధించటం ఆనందంగా ఉంది. 'ఈనాడు' యువతకు క్రీడలతోపాటు చదువుకు సంబంధించిన పలు అంశాలపై ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల మాలోని పోటీతత్వం పెరిగింది. ఇటువంటి పోటీలు మరిన్ని నిర్వహించాలి.

– కీర్తి భావన, శశిజూనియర్ కళాశాల

సామాజిక అంశాలపై అవగాహన

'యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం' అనే అంశంపై ప్రసంగించి, బహుమతి సాధించాను. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువతపై ఎటువంటి అంశాలు ప్రభావం చూపుతున్నాయి. వాటివల్ల కలిగే నష్టాలు వివరించా. 'ఈనాడు' ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని పోటీలు నిర్వహించటం అభినందనీయం. దీని వల్ల యువతకు సామాజిక అంశాలపై అవగాహన పెరుగుతుంది.

– కె.భాగ్యలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాల

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph : 8142292071.

SOLAR PRODUCTS

Franchise Partner Opportunity to promote Renewable Energy Projects. For more details email to franchise@mslsolar.in

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్ రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

EENADU for Advertisement Contact: 8008597607

REAL ESTATE

FLAT FOR SALE

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి సిటీలో అపార్ట్మెంట్ నందు 2nd ఫ్లోర్‌లో 3 BHK Flats అమ్మకమునకు ఉన్నవి. లిఫ్ట్, కార్స్ పార్కింగ్, జనరేటర్స్ కలవు. Cont: 82970 66516.

JOBS

ల్యూమిరైన్ Pvt. Ltd., రావులపాలెంలో పనిచేయుటకు 1. లైన్ సూపర్‌వైజర్, 2. పర్చేజ్ అసిస్టెంట్ (MBA/ BBA/ B.Tech./ ఏదైనా డిగ్రీ) Fresher, 3. RM స్టోర్స్ అసిస్టెంట్ (స్టోర్‌లో 2Y అనుభవం), 4. అకౌంట్స్ అసిస్టెంట్ (ఫ్రెషర్ లేదా అనుభవం ఉన్నవారు, అకౌంటింగ్‌పై అవగాహన అవసరం). కాల్స్/ వాట్సాప్: 70328 76262.

రాజమండ్రిలో ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు ★క్యాషియర్ ★ స్టీవార్డ్స్ ★ స్టాల్ బోయ్స్ ★ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 90 5962 3320.

Rjy, శ్రీలక్ష్మి వెంకటేశ్వర వెహికల్ ఫైనాన్స్ నందు అనుభవం గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ & టెలికాలర్స్(F) వ: 35 సం|| పైన వారు కావలెను. ✆ 9666219999

తణుకు- లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూం)లో పని చేయుటకు లేడీ క్యాషియర్, సేల్స్ టెలికాలర్, సర్వీస్ టెలికాలర్ కావలెను. కాంటాక్ట్ సెల్: 96667 14613.

రాజమండ్రి అశోక థియేటర్‌వద్ద గోదావరి ఫిష్ షాపునందు పని చేయుటకు డ్రైవర్ మరియు వర్కర్స్ కావలెను. భోజనం+వసతి కల్పించబడును. Cont. Cell: 9000 33 9911.

RJYలో కన్‌స్ట్రక్షన్ ఆఫీస్‌కు సీనియర్ అకౌంటెంట్ (3 సం|| Exp), సివిల్ ఇంజినీర్స్ (2 సం|| Exp), రిసెప్షనిస్ట్, లోన్స్ డాక్యుమెంటేషన్ చూడటానికి లేడీ స్టాఫ్ (వ: 30 లోపు) కావలెను. 8099191919

అన్ని అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో స్కూల్స్, బ్యాంక్స్, హాస్పిటల్స్‌లోకి సూపర్‌వైజర్స్, ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, సెక్యూరిటీ, హెల్పర్స్. 10th-డిగ్రీ, MBA, ITI, డిప్లొమా, B.టెక్. జీ: 18K-28K ✆ 9030569428, 9573635594.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ఫ్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-15 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

మసీదు సెంటర్ (కాకినాడ): జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమశిక్షణ పెంపే లక్ష్యంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్ష నిర్వహించారు. రోడ్డుప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో సంబంధిత పోలీసు స్టేషన్ల ఎస్సైలు, సీఐలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విచారణలో ఉత్తమ ప్రతిభ చూపిన పలువురు అధికారులు, సిబ్బందికి రివార్డులను అందజేశారు. ఏఎస్పీలు మనీష్ దేవరాజ్ పాటిల్, శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రాజానగరం: రాజానగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ బుధవారం తెలిపిన వివరాల మేరకు. అనపర్తి మండలం కుతుకులూరుకు చెందిన కర్రి శ్రీనివాసరెడ్డి(39) కొంత కాలంగా కాకినాడలో ఉంటున్నారు. ఆయనకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంగళవారం రాత్రి శ్రీనివాసరెడ్డి రాజానగరం వైపు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనుక నుంచి మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ అర్ధరాత్రి దాటాక మృతిచెందారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	19,000
పాతకాయ: గండేరా	32,500
గటగట	30,000
కొత్తకాయ: గండేరా	30,500
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	18,000-19,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	143-00
రిటైల్ లైవ్	170-00
డ్రెస్ట్	247-00
స్కిన్‌లెస్	281-00

కుటుంబ వ్యవస్థ గొప్పతనంపై నాటికల ప్రదర్శన

'కిడ్నాప్' నాటికలో ఒక సన్నివేశం

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో శ్రీమార్కండేయ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో 19వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటికల పోటీల్లో మంగళవారం రాత్రి రెండో రోజు తొలి ప్రదర్శనగా విశాఖపట్నం ఉక్కునగరం చైతన్య కళాస్రవంతి సభ్యులు 'అసత్యం' నాటికను ప్రదర్శించారు. కంటికి కనిపించేదంతా సత్యం కాదని, కనిపించనిదంతా అసత్యం కాదని నాటికలో వివరించారు. పి.బాలాజీనాయక్ ఈనాటికకు దర్శకత్వం వహించారు.

పుస్తకాల్లో కన్నా పెద్దల మాటల్లోనే విజ్ఞానం

నేటి సమాజంలో యువత స్వార్థ జీవనానికి అలవాటుపడి తల్లిదండ్రులను దూరంగా ఉంచుతున్నారు. వందలకొద్దీ పుస్తకాలు చదివితే లభించే విజ్ఞానంకన్నా మన ఇళ్లల్లో ఉండే పెద్దవాళ్లు చెప్పే మాటల్లో అంతకంటే ఎక్కువ విజ్ఞానం లభిస్తుంది. కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని తెలుపుతూ కిడ్నాప్ నాటిక ప్రదర్శన కొనసాగింది. ఈ నాటికను చెరుకూరి సాంబశివరావు రచించి దర్శకత్వం వహించారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కదిలిన రథం

కాకినాడ కలెక్టరేట్: బాల్య వివాహ రహిత కాకినాడ జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రచార రథంతో సిబ్బంది పయనమయ్యారు. ఐసీడీఎస్, ఛైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్, సీఆర్ఏఎస్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహ విముక్త భారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బుధవారం ప్రచార రథాన్ని కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో బాల్య వివాహాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. 28 నుంచి ఫిబ్రవరి 12 వరకు వీటిలో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని సూచించారు. బాల్య వివాహాలు చేస్తే శిక్షలను వివరించాలన్నారు. ఐసీడీఎస్ పీడీ సీహెచ్.లక్ష్మి, జిల్లా బాలల పరరిక్షణాధికారి సీహెచ్.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్

గ్రామాల అధ్యయనానికి తమిళనాడు బృందం

సామర్లకోట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లోని పంచాయతీల పరిపాలన అధ్యయనానికి తమిళనాడు రాష్ట్రం పంచాయతీ రాజ్ ఉద్యోగుల బృందం బుధవారం సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రానికి చేరుకున్నారు. తమిళనాడు రాష్ట్ర శిక్షణ సంస్థ 30 మంది ఉద్యోగులను పంపించింది. ఈటీసీ ప్రిన్సిపల్ కేఎన్‌వీ.ప్రసాదరావు ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు పలు గ్రామల్లో పర్యటించనున్నారు. తొలిరోజు సామర్లకోట మండలం జి.మేడపాడు గ్రామ పంచాయతీని సందర్శించి పరిపాలన, సమావేశాలు, పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఈటీసీ ఫ్యాకల్టీ సభ్యులు శేషుబాబు, నిహారిక గ్రామ పంచాయతీల పాలన తీరును వివరించారు.

ఎల్ఆర్ఎస్, బీపీఎస్ లక్ష్యాలను పూర్తిచేయండి

కాకినాడ నగరం: కాకినాడ పట్టణాభివృద్ధి సంస్థ (కౌడ) పరిధిలో భవనాల క్రమబద్ధీకరణ (బీపీఎస్), లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్)ల లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, జేసీ, కౌడ వీసీ అపూర్వ భరత్ ఆదేశించారు. కౌడ కార్యాలయంలో వైస్ ఛైర్మన్ (వీసీ) హోదాలో ఆయన బుధవారం సమీక్షించారు. ఆయన బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పురోగతిపై ఆరా తీశారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌లపై మరింత ప్రచారం చేసి మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. కౌడ బీచ్ సుందరీకరణ, పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగు అధికారులను వీసీ ఆదేశించారు. కౌడ పరిధిలో మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈట్ స్ట్రీట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అపూర్వ భరత్ ఆదేశించారు. వీసీ హోదాలో తొలిసారిగా కార్యాలయానికి వచ్చిన అపూర్వభరత్‌కు సంబంధిత విభాగాల అధికారులు స్వాగతం పలికారు.

(c) eenadu

సూచనలు చేస్తున్న రంపచోడవరం ఏడీఏ జేవీ రామ్మోహనరావు

వ్యవసాయ పథకాలను వినియోగించుకోవాలి

మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు మండలం మోతుగూడెం పంచాయతీ కార్యాలయంలో రంపచోడవరం ఏడీఏ జేవీ రామ్మోహనరావు ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయశాఖ అందిస్తున్న విత్తనాలు, ఎరువులు, పథకాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. రైతులు ఏక పంట మీదే ఆధారపడకుండా పొలాల గట్లపై కూరగాయలు, అరటిచెట్లు, అపరాలు సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందాలన్నారు. సర్పంచి ఆకేటి సీత, వ్యవసాయ అధికారి రత్నప్రభ, పెసా కమిటీ ఉపాధ్యక్షులు ఊలయ్య, వీఏఏలు శ్రీనివాస్‌రెడ్డి, దుర్గాప్రసాద్, రైతులు పాల్గొన్నారు..

పాఠశాలల్లో మెనూ అమలు తప్పనిసరి

గంగవరం, న్యూస్‌టుడే: విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని గంగవరం ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మర్రిపాలెం మండల పరిషత్తు పాఠశాలను సందర్శించి మధాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. నాణ్యమైన, రుచికర ఆహారం వండి వడ్డించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో పలు సమస్యలను ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిపాలెం ఎంపీపీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంపీపీ

శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

ఆత్మరక్షణ విద్యలో మెలకువలు

చింతూరు, న్యూస్‌టుడే: విద్యార్థినులు ఆపదలో ఆత్మరక్షణకు పాటించాల్సి మెళకువలపై శిక్షణ కార్యక్రమం డిగ్రీ కళాశాలలో బుధవారం మొదలయింది. ప్రిన్సిపల్ రత్నమాణిక్యం మాట్లాడుతూ బాలికలకు ఆత్మరక్షణలో శిక్షణ కార్యక్రమాన్ని పీఎం ఉషా పథకంలో చేపట్టినట్లు తెలిపారు. ఒంగోలుకు చెందిన రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. వైస్ ప్రిన్సిపల్ శేఖర్, ప్రోగాం కోఆర్డినేటర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అర్చకులుగా గుర్తింపు

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం మండలం ఐ.పోలవరంలో గోవింద గిరిపై కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు వెంకటరామ శ్రీనివాస్‌కు ఉత్తమ అర్చకులుగా అవార్డును అందుకున్నారు. ఆలయంలో స్వామివారికి నిత్య పూజ, అభిషేకాలు చేయడంతో పాటు సేవా నిరతిని గుర్తించి తిరుమలలో జరిగిన వేడుకల్లో ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు రూపుసాయి, ప్రసాద్, ధర్మ ప్రచార భక్త మండలి కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వెంకటరామారెడ్డి తదితరులు అభినందించారు.

అవార్డు అందుకుంటున్న వెంకటరామ శ్రీనివాస్

రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్ఎంపీ శ్రీనివాస్

బీఆర్‌సీ సెంటర్ సందర్శన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి మండలం ఉర్లాకులపాడు గ్రామంలోని జీవ వనరుల కేంద్రం (బీఆర్‌సీ) సెంటర్‌ను డీఎల్ఎంపీ శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. జీవామృతాల కషాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేంద్రియ పొటాషియం, బెల్లం, ఇంగువ వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది కోసూరి అప్పలరాజు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045
ఉ॥ 10 - మ॥ 1 దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: మారేడుమిల్లి నుంచి రంపచోడవరం వెళ్లే ప్రధాన రహదారిలోని గురుకుల జూనియర్ కళాశాల ఎదురుగా రహదారిపైకి చెట్టు ఒరిగిపోయి ప్రమాదకరంగా ఉంది.
- సత్యనారాయణ, మారేడుమిల్లి

సమాధానం: చెట్టు కొమ్మలు తొలగించేందుకు చర్యలు చేపడతాం. **- ప్రదీప్, ఏఈ, ర.భ.శాఖ, మారేడుమిల్లి**

– న్యూస్‌టుడే, మారేడుమిల్లి

? రాజవొమ్మంగి నుంచి బడదనాంపల్లి వెళ్లే మార్గంలో వంతెన లేదు. వర్షాల సమయంలో రాకపోకలు నిలిచిపోతున్నాయి.
–నరేష్, రాజవొమ్మంగి

● అధికారులతో చర్చిస్తాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. **- యాదగిరీశ్వరరావు, ఎంపీడీవో, రాజవొమ్మంగి**

– న్యూస్‌టుడే, రాజవొమ్మంగి

? మోతుగూడెం జడ్పీఉన్నత పాఠశాల సమీపంలోని రహదారి పక్కన చెట్టు ఎండిపోయి ప్రమాదకరంగా ఉంది.
- స్థానికులు, మోతుగూడెం

● చెట్టును తొలగిస్తాం.
- వెంకట నానాజీ, రేంజర్, లక్కవరం రేంజ్, మోతుగూడెం

– న్యూస్‌టుడే, మోతుగూడెం

దారులు ఛిద్రం.. ప్రయాణం నరకం

అడ్డతీగల, మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మన్యంలోని రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉంది. ఇప్పటికీ ఆయా గ్రామాలకు రహదారుల సౌకర్యం లేక గిరిజనులు ఇబ్బంది పడుతున్నారు. పలు చోట్ల రహదారుల నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయకుండా అర్ధాంతరంగా వదిలేశారు. దీంతో గిరిజనులు రాకపోకలు సాగించాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రభుత్వాలు మారుతున్నా గిరిజన ప్రాంతాలు మాత్రం అభివృద్ధి చెందడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

అడ్డతీగల: దుశ్చర్తి రహదారి

గుంతల మయం..

కోవెలపాలెం గ్రామానికి వెళ్లే రహదారిని సుమారు 20ఏళ్ల క్రితం నిర్మించారు. అప్పటి నుంచి మరమ్మతు చర్యలు చేపట్టలేదు. దీంతో పాతపాడు నుంచి కోవెలపాలెం వరకు ఉన్న సుమారు 3 కి.మీ రహదారి పూర్తిగా గుంతలతో నిండిపోయింది. ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలబారిన పడుతున్నారు. గుంతల కారణంగా వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని పలువురు ఆవేదన చెందుతున్నారు.

అడ్డతీగల మండలం డి.రామవరం జంక్షన్ నుంచి దుశ్చర్తి వరకు సుమారు పది కిలోమీటర్ల పొడవున ఉన్న రహదారి దారుణంగా ఉంది. వైకాపా ప్రభుత్వం హయాంలో బీటీ రోడ్డు నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. ముందు హడావుడి చేసి అనంతరం సార్వత్రిక ఎన్నికలు రావడంతో మధ్యలో వదిలేశారు. దీంతో నేటికీ నిర్మాణం పూర్తికాక ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అప్పటికే ఉన్న రోడ్డును తవ్వేసి కంకర, బూడిద వేయడంతో ప్రస్తుతం ఆ మార్గంలో గిరిజనులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారు 20గ్రామాల ప్రజలు నిత్యం ఈ మార్గంలో వివిధ పనులకు రాజవొమ్మంగి, కొయ్యూరు మండలాలకు వెళ్తుంటారు.

సుమారు 20 గ్రామాల ప్రజలు

ఏళ్లు గడుస్తున్నా..

జీఎంవలస కూడలి - కుండాడ వెళ్లే మార్గం

మారేడుమిల్లి మండలం గుజ్జుమామిడివలస కూడలి నుంచి కుండాడ వరకు రహదారి నిర్మాణ పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నాయి. కాని ఇంకా నిర్మాణం పూర్తి కాలేదు. కుండాడ, మల్లిసాల, ముంజిమామిడి, తూరుమామిడి, కడుమూరు తదితర గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన మారేడుమిల్లి, జిల్లా కేంద్రమైన రంపచోడవరం వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేకపోవడంతో నాబార్డు పథకంలో భాగంగా పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో గత పాలకులు రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించారు. మెటల్ పరిచి వదిలేశారు. మెటల్ పైకి లేవడంతో ఆటోలు, ద్విచక్ర వాహనాల చక్రాలు పేలిపోతున్నాయని.. మరమ్మతులకు గురవుతున్నాయని.. వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

నేడు మంచినీటి సరఫరా నిలిపివేత

వై.రామవరం, న్యూస్‌టుడే: వై.రామవరంలో మంచినీటి సరఫరాను గురువారం నిలిపివేస్తున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి సతీష్ తెలిపారు. వాటర్ ట్యాంకుల మరమ్మతుల నిర్వహణ కారణంగా సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

గుర్తేడు ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా బాపన్నదొర

వై.రామవరం, న్యూస్‌టుడే: గుర్తేడు మండలానికి అధికారులు పరిపాలనను ప్రారంభించారు. వై.రామవరం మండల ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న బాపన్నదొరను గుర్తేడు మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. వై.రామవరం మండల ఏపీఎంగా పనిచేస్తున్న ఆదినారాయణను మండల మహిళా సమాఖ్య (వెలుగు) ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా నియమించారు.

సాయం అందేలా కృషి చేస్తాం

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: మానసిక వైకల్యంతో బాధపడుతున్న ఇద్దరు పిల్లలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సాయం అందేలా కృషి చేస్తామని మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు బొర్రా నరేశ్, పాయం రామారావు పిల్లల కుటుంబానికి హామీ ఇచ్చారు. రేఖపల్లిలోని ఆ కుటుంబాన్ని బుధవారం వారు పరామర్శించారు. ముత్యాల రామారావు, మామిడి రాజు, రేఖపల్లి కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి తాగునీటి పైపులైనుకు మరమ్మతులు

ఎట్టకేలకు సత్యసాయి తాగునీటి పైపులైనుకు మరమ్మతు పనులు ప్రారంభించారు. పథకానికి సంబంధించి పురుషోత్తపట్నం వద్ద మోటార్లు ఇటీవల మరమ్మతులకు గురవడంతో దాదాపు మూడు నెలలుగా అయిదు మండలాల పరిధిలోని 84 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. సమస్య తీవ్రతను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. సంబంధిత అధికారులు స్పందించి సత్యసాయి తాగునీటి పైపులైన్ మరమ్మతులు వేగంగా చేస్తున్నారు. పురుషోత్తపట్నం పంపుహౌస్‌లో ఉన్న మోటార్లకు మరమ్మతులు చేయగా, ఇందుకూరుపేట నుంచి గోకవరం వెళ్లే పైపులైన్లకు చేస్తున్నారు. అనంతరం ఇందుకూరుపేట నుంచి నేలకోట, పురుషోత్తపట్నం వరకు పైపులైన్ల మరమ్మతులను పూర్తిచేస్తామని సత్యసాయి కార్మికులు తెలిపారు. మార్చి మొదటి వారానికి సత్యసాయి తాగునీటిని పునరుద్ధరించేలా అధికారులు సిద్ధం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, దేవీపట్నం

క్రికెట్ టోర్నీలో కాశీవర్మ హంటర్స్ విజయం

అడ్డతీగల, న్యూస్‌టుడే: క్రీడల్లో యువత రాణించాలని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు. అడ్డతీగల జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో సంక్రాంతి పురస్కరించుకుని నిర్వహించిన అల్లూరి సీతారామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో రంపచోడవరం, అడ్డతీగల టీంలు తలపడగా.. అడ్డతీగలకు చెందిన కాశీవర్మ హంటర్స్ జట్టు విజయం సాధించింది. విజేత జట్టుకు రూ.30వేలు, రన్నరప్ జట్టుకు రూ.20వేలు నగదు బహుమతిని కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు. టోర్నమెంట్‌లో పలు విభాగాల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున నగదు ప్రోత్సాహకం అందించారు. ఫైనల్ మ్యాచ్ తిలకించేందుకు వచ్చిన క్రీడాభిమానులు, ప్రేక్షకులు సుమారు 800 మందికి శ్రీనివాస్ భోజన సదుపాయం కల్పించారు. ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, తెలుగు యువత అధ్యక్షుడు విజయ భాస్కర్‌లు రూ.50వేలు, వేటమామిడి బేస్ క్యాంపస్ డైరెక్టర్ రూ.20వేలు, కంబాల శ్రీనివాసరావు రూ.50 వేలు టోర్నీ విజయవంతంగా నడిపించేందుకు అందించినట్లు నిర్వాహకులు బాలయోగి, ప్రసాదు తెలిపారు. కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన జిల్లా ఇన్‌ఛార్జి కడబాల సుధ, తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుతో కంబాల శ్రీనివాసరావు, తదితరులు

విద్యుత్తు బకాయిలు చెల్లించాలి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులు బకాయిలు చెల్లించాలని ట్రాన్స్‌కో ఏఈ అబ్బాయిదొర అన్నారు. రాజవొమ్మంగిలో విద్యుత్తు బకాయి వసూళ్ల కోసం అధికారులు బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు.

లక్షల వ్యయం.. ఫలించని లక్ష్యం

మూలకు చేరిన పరికరాలు

ఆశ్రమ బాలికోన్నత వసతి గృహంలోని సోలార్ వాటర్‌హీటర్ ప్లాంట్

గంగవరం, న్యూస్‌టుడే: ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థుల సౌకర్యార్థం తెదేపా హయాంలో లక్షల వ్యయం ఖర్చుచేసి ఏర్పాటు చేసిన పరికరాలు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. వైకాపా ప్రభుత్వం వీటి నిర్వహణను పూర్తిగా గాలికొదిలేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజా ధనం వృథాగా పోతుంది. పరికరాలు అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి.

నిరుపయోగంగా..

● గంగవరం ఆశ్రమ బాలిక, బాలుర ఉన్నత పాఠశాలలు, వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన సోలార్ హీట్ వాటర్ ప్లాంట్ (వేడినీటి పరికరాలు), తాగునీటి పథకం (ఆర్వో ప్లాంట్) చిన్నపాటి సమస్యలతో ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. గత పాలకులు వీటిని పట్టించుకున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. చిన్న చిన్న మరమ్మతులు కూడా చేయకుండా వదిలేయడంతో అవి ఇప్పుడు ఎందుకు పనికి రాకుండా పోయాయి. ఐటీడీఏలకు నిధులు కేటాయించకపోవడం.. పాలకవర్గ సమావేశాలు ఏర్పాటు చేయకపోవడం వంటి చర్యలే ఈ పరిస్థితికి కారణమని అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన పరికరాలు మూలకు చేరడంతో ఏర్పాటుచేసిన లక్ష్యం నీరుగారుతోంది. ఫలితంగా ఆయా పాఠశాలలు, వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

గంగవరం ఆశ్రమ బాలుర పాఠశాలలో పనిచేయని నీటి శుద్ధి పరికరాలు

మరమ్మతులు చేపడతాం..

అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. సంబంధిత సిబ్బందితో మాట్లాడి మరమ్మతు చర్యలు చేపట్టి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వినియోగంలోకి తీసుకొస్తాం.
- టి.మల్లేశ్వరరావు, ఎంఈవో2, గంగవరం

ఉచితంగా కుట్టు శిక్షణ

రాజానగరం, న్యూస్‌టుడే: ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని డా.వినయ్ సుంకర ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని నరేంద్రపురంలో బుధవారం కుట్టు శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 50 మంది మహిళలు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణకు వచ్చిన వారికి అవసరమైన సామగ్రిని అందజేశామన్నారు. ప్రగడ భవానీ శిక్షకురాలిగా వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ సుంకర వీరాస్వామి, ఫౌండేషన్ సభ్యులు భారతి, లత, కుమారి, మీనా, లక్ష్మి, దేవి, గ్రామపెద్దలు దేశాల శ్రీను, వడ్డి చిన్నబాబు, ఎస్.అరుణ్, వి.ముత్యాలరావు, ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన మహిళలు

మూడు రోజులుగా పనిచేయని బీఎస్ఎన్ఎల్ సేవలు

వై.రామవరం, న్యూస్‌టుడే: మండలంలో మూడు రోజులుగా బీఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోవడంతో వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. నెల రీఛార్జ్ వృధాగా పోతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. సేవల అంతరాయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరారు.

మండల సమావేశాన్ని బహిష్కరించిన ప్రజాప్రతినిధులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి మండలంలో ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులకు మధ్య ప్రొటోకాల్ విషయంలో వాగ్వాదం చోటుచేసుకోవడంతో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశాన్ని ప్రజాప్రతినిధులు బహిష్కరించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచిలు, కో-ఆప్షన్ సభ్యుడు రాకపోవడంతో హాజరైన వారంతా నిరీక్షించారు. చాలా సమయం తరవాత సమావేశ మందిరానికి వచ్చిన ఎంపీపీ సార్ల లలితకుమారి, కో-ఆప్షన్ సభ్యుడు ధర్మరాజు ప్రభుత్వ శాఖల అధికారులు మండలంలోని ప్రజాప్రతినిధులను పట్టించుకోవడం లేదని.. శంకుస్థాపనలకు పిలవకుండా పనులు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసి అక్కడ నుంచి వెళ్లిపోయారు. దీంతో సమావేశానికి ఏర్పాటు చేసిన వేదిక ఖాళీగా దర్శనమిచ్చింది. అనంతరం ఎంపీడీవో రవికిశోర్, డిప్యూటీ ఎంపీడీవో చంద్రశేఖర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమాచారాన్ని ప్రజాప్రతినిధులకు పక్కాగా తెలపాలని ఆదేశించారు. సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తామన్నది తెలియజేస్తామని తెలిపారు.

ఖాళీగా ఉన్న వేదిక

ఎంపీడీవోకు లేఖ అందిస్తున్న ఎంపీపీ

లేఖ అందజేత

ఎంపీపీ సార్ల లలితకుమారి సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు లేఖ ద్వారా ఎంపీడీవోకు తెలియజేసి అనంతరం ఆమె తన ఛాంబర్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ శాఖల పనితీరు సక్రమంగా లేదని, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నా అధికారులు ప్రజాప్రతినిధులకు కనీసం సమాచారం తెలపడం లేదని విమర్శించారు. అధికారుల తీరుపై గతంలో జరిగిన మండల సమావేశాల్లోనూ నిలదీయడం జరిగిందని.. అయినప్పటికీ వారి ప్రవర్తనలో ఎటువంటి మార్పు కనిపించడం లేదని ఆరోపించారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మండల కో-ఆప్షన్ సభ్యుడు ధర్మరాజు ఆమె వెంట ఉన్నారు.

పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు

'పది' విద్యార్థుల వీడ్కోలు

మోతుగూడెం, న్యూస్‌టుడే: గుర్తేడు మండలం బొడ్డగండి పంచాయతీలోని డొంకరాయి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలును ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు యర్రం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఆటపాటలతో సందడి చేశారు. తొమ్మిదో తరగతి విద్యార్థినులు పదో తరగతి విద్యార్థినులకు బహుమతులు అందజేసి, కొవ్వొత్తులతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీటీసీ కరకా వెంకటరమణ హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల గౌరవం నిలపాలని సూచించారు. ఏటా విద్యార్థినులు సంఖ్య, ఉత్తీర్ణత శాతం పెరుగుతూనే ఉందన్నారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎంపీటీసీని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వార్డెన్ జయలక్ష్మీ, మంగంపాడు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యుడు కరకా వెంకటరమణను సన్మానిస్తున్న..

అశ్లీల నృత్యాలు నిర్వహించిన అయిదుగురి అరెస్ట్

గోకవరం : జాతరలో అశ్లీల నృత్యాలు నిర్వహించిన అయిదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోకవరం పోలీస్‌స్టేషన్ వద్ద బుధవారం కోరుకొండ సీఐ ఎస్‌వీవీ సత్యనారాయణమూర్తి, ఎస్సై పవన్‌కుమార్ విలేకర్లతో సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. తంటికొండ గ్రామంలోని కుంతీదేవి అమ్మవారి జాతరలో ఈనెల19 తెల్లవారుజామున అశ్లీల నృత్యాలు నిర్వహించిన కమిటీ సభ్యులు కండేపల్లి అశోక్‌కుమార్, సుంకర దుర్గాప్రసాద్‌లతో పాటు ముగ్గురు కళాకారిణులను అదుపులోకి తీసుకున్నారు. సౌండు బాక్సులు, ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. వీరిని రాజమహేంద్రవరంలోని 1వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారు. జాతరలు, పండగలు ఆధ్యాత్మిక చింతనతో చేసుకోవాలని ఆ ముసుగులో ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ సత్యనారాయణ హెచ్చరించారు.

ధ్వంసం చేస్తున్నా పట్టించుకోరా..?

మారేడుమిల్లిలోని నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణ ఆకతాయిలకు అడ్డాగా మారింది. పాఠశాల చుట్టూ ఉన్న ప్రహరీకి పలుచోట్ల రంధ్రాలు చేసి లోపలికి వెళ్లేందుకు దారులు ఏర్పాటు చేసుకున్నారు. రాత్రిళ్లు మైదానంలో మద్యం తాగడం, జూదం ఆడడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పాఠశాలకు విశాలమైన క్రీడా మైదానం ఉంది. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో వ్యాయామం, నడకకు వచ్చే పలువురు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని.. తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, మారేడుమిల్లి

ప్రత్యేక ఆకర్షణగా వృక్షం

మారేడుమిల్లి నుంచి ఆకుమామిడికోట, బొడ్లంక మీదుగా గుర్తేడు వెళ్లే ప్రధాన రహదారిలోని ఉక్కులూరు సమీపంలో ఓ వృక్షం ఏపుగా పెరిగి.. దాని కొమ్మలు రహదారికి అవతల వైపు ఉన్న భూమిలోకి చొచ్చుకుపోయాయి. దీంతో ఆ వృక్షం స్వాగత ద్వారంలా కనిపిస్తోంది. దీనిపై మరో చెట్టు కూడా పెరుగుతోంది. ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన గుడిస, చావడికోటకు ఈ మార్గంలోనే వెళ్లాల్సి ఉంటుంది. దీంతో పర్యాటకులు ఇక్కడ వాహనాలు నిలిపి స్వీయ చిత్రాలు తీసుకుంటున్నారు. ఎక్కువ సమయం ఇక్కడ ఉండేందుకు ఇష్టపడుతున్నారు. – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

వంతెన నిర్మించరూ..

దేవీపట్నం మండలం ఇందుకూరుపేట- ఎం.రావిలంక గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ రహదారిపై ఉన్న ఈనుకొండ వాగు చిన్నపాటి వర్షానికే ఉప్పొంగడంతో వర్షాకాలంలో మన్యంతో పాటు మైదాన ప్రాంతాలకు వెళ్లే వారు రాకపోకలు సాగించ లేకపోతున్నారు. చిన్నపాటి వర్షానికే కొండవాగులు ఉద్ధృతంగా ప్రవహించడంతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. వంతెన నిర్మాణం చేపట్టాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకపోయిందని వాపోతున్నారు. ఫజుల్లాబాద్- గోకవరం మధ్య ఆర్అండ్‌బీ రహదారిపై ఇదే పరిస్థితి నెలకొందని.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వర్షాకాలానికి ముందే వంతెన నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, దేవీపట్నం

వేగ నియంత్రికలు ఎక్కడ..?

మోతుగూడెంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి శ్రీ కోదండ రామాలయం మధ్యలో సుమారు అయిదు వందల మీటర్ల పొడవు ఉన్న రహదారిలో ఎక్కడా వేగ నియంత్రికలు లేవు. మోతుగూడెం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడంతో ఈ మార్గంలో నిత్యం వాహనాలు ప్రవహిస్తున్నాయి. ఈ ప్రధాన రహదారిని ఆనుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పంచాయతీ కార్యాలయం, రేంజ్ కార్యాలయం, క్రైస్తవ మందిరం, నూకాలమ్మ, కోదండ రామాలయాలు ఉండడంతో ఇక్కడికి వెళ్లే వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. పాఠశాల వద్ద జోన్ బోర్డులు, వేగ నియంత్రణలు ఏర్పాటు చేయలేదు. దీంతో చిన్నారులు నడిచి పాఠశాలకు వెళ్లలేకపోతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులను స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, మోతుగూడెం

(c) eenadu

జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణి సరెండర్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విధుల్లో నిర్లక్ష్యం వహించిన జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణి ఎస్.సువర్ణను రాష్ట్ర ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ పి.రాజాబాబు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాలసదన్‌లో ఆశ్రయం పొందుతున్న అనాధ బాలిక రోజుల తరబడి అనారోగ్య సమస్యతో బాధపడుతున్నా పరీక్షలు చేసి వైద్యం అందించడంలో ఐసీడీఎస్ సిబ్బంది నిర్లక్ష్యం వహించారు. ఇటీవల బాలిక జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందింది. దీంతో ఆమెను ప్రభుత్వానికి సరెండర్ చేశారు.

వైభవంగా జ్వాలాముఖి కల్యాణం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు నగర పరిధిలోని పెళ్లూరులో జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న వార్షిక మహోత్సవాలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజు పూలంగి సేవ, మహాపూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం గురునాధేశ్వరస్వామి సమేత జ్వాలాముఖి అమ్మవారి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు వేద మంత్రాల నడుమ వైభవంగా చేశారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంగోలుతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు.

న్యాయవిద్య 2, 4 సెమిస్టర్ ఫలితాల విడుదల

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన న్యాయవిద్య 2, 4 సెమిస్టర్ ఫలితాలను బుధవారం ఉప కులపతి డాక్టర్ డీవీఆర్ మూర్తి, రిజిస్ట్రార్ బి.హరిబాబు విడుదల చేశారు. రెండో సెమిస్టర్ పరీక్షలకు మొత్తం 458 మంది విద్యార్థులు హాజరు కాగా, 424 మంది, నాలుగో సెమిస్టర్‌లో 332 మంది ఉత్తీర్ణులైనట్లు పరీక్షల విభాగం అధికారి జి.సోమశేఖర వెల్లడించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉప కులపతి అభినందించారు. కార్యక్రమంలో పీజీ పరీక్షల కోఆర్డినేటర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అద్వితీయ ప్రతిభ

గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటిన ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసులు

వారందరూ శ్రమను నమ్ముకున్నారు. పట్టుదలతో ముందుకు కదిలారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా అవిశ్రాంత కృషి చేశారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి తాము కలలు కన్న కొలువును కైవసం చేసుకున్నారు. తాజాగా విడుదలైన గ్రూప్-2 పరీక్షల ఫలితాల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు ప్రతిభ చూపి ఉద్యోగాలు సాధించి తమ సత్తా చాటారు.

ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని..

కందుకూరు మండలం లింగసముద్రం గ్రామానికి చెందిన ఎలిపాటి శ్రీనివాసులు, సుజాత మొదటి సంతానం లోహితశ్రీ. తల్లిదండ్రుల కష్టాలను చూసి ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నదే తాను లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రణాళిక బద్ధంగా చదివి గ్రూప్-2 ఉద్యోగం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన విజయం వెనుక తల్లిదండ్రుల కష్టంగా ఉందని, తన శ్రమ వృథా కాలేదని లోహితశ్రీ సంతోషం వ్యక్తం చేశారు. –న్యూస్‌టుడే, కందుకూరు

అన్నాచెల్లెళ్లు అదరగొట్టారు

కుమారుడు, కుమార్తెతో తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, కనకమహాలక్ష్మి

జిల్లా పోలీసు శాఖలో ఇంటెలిజెన్స్ ఎస్సైగా పనిచేస్తున్న ఎస్.వెంకటేశ్వరరావు కుమారుడు సాయిసూర్య ఎక్సైజ్ ఎస్.ఐ.గా, కుమార్తె రమ్యశ్రీ డిప్యూటీ తహసీల్దార్ కొలువు పొందారు. ఇద్దరూ దిల్లీలో గ్రూప్ పరీక్షలకు శిక్షణ తీసుకున్నారు. ఇద్దరిలోనూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టదల ఉండేదని, దాని కోసం నిరంతరం కృషి చేసినట్లు తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు కనకమహాలక్ష్మి ఆనందం వ్యక్తం చేశారు .– న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఉదయించిన కిరణం

తర్లుపాడు గ్రామానికి చెందిన పెయింటింగ్ మేస్త్రి మెండెం యేసుదాసు కుమారుడు ఉదయ్ కిరణ్ గ్రూప్-2 ఫలితాల్లో పశు సంవర్ధకశాఖలో ఉద్యోగం సాధించారు. తల్లి విక్టోరియా రాణి మరణించినప్పటికీ తండ్రి యేసుదాసు తన ముగ్గురు పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. పెద్ద కుమారుడైన ఉదయ్ కిరణ్ గతంలో గ్రూప్-3లో పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం సాధించారు. అంతటితో ఆగిపోకుండా పట్టుదలతో గ్రూప్-2లో విజేతగా నిలిచారు. –న్యూస్‌టుడే, తర్లుపాడు

తండ్రి కల నెరవేర్చి...

గోపవరపువారిపల్లెకు చెందిన మూలే జయలక్ష్మి పదేళ్ల కిందట డిగ్రీ పూర్తి చేశారు. శిక్షణ తీసుకునేందుకు వేరే చోటకు వెళ్లారు. వెళ్లిన పది రోజులకే... ఆమె తండ్రి రామచంద్రారెడ్డి రోడ్డు ప్రమాదానికి గురై నడవలేని స్థితి నెలకొంది. కుటుంబాన్ని ఆర్థిక కష్టాలు వెంటాడినా స్థైర్యాన్ని కోల్పోకుండా పట్టుదలగా ముందుకు సాగి పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం సాధించారు. ఆ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూనే... తండ్రి కల నెరవేర్చేందుకు గ్రూప్-2కు సిద్ధమై ఏఎస్‌వోగా ఎంపికై తండ్రి కళ్లల్లో ఆనందం నింపారు. –న్యూస్‌టుడే, పీసీపల్లి

చిన్న కొలువు వదిలి.. లక్ష్యం వైపు కదిలి

పొదిలికి చెందిన శీతల పానీయాల దుకాణం నిర్వాహకుడు షేక్ బికారి కుమారుడు షేక్ అర్షద్‌బాషా గ్రూప్-2కు ఎంపికయ్యారు. 2019లో సచివాలయ కార్యదర్శి పోస్టు సాధించినా పెద్ద లక్ష్యంపైనే దృష్టి ఉండడంతో అందులో చేరలేదు. గ్రూప్-1 రాసి రెండు మార్కుల్లో అవకాశం కోల్పోయారు. 2023లో గ్రూప్-2 నోటిఫికేషన్ రావడంతో దరఖాస్తు చేసి సఫలీకృతుడయ్యారు. కొన్ని రోజులపాటు హైదరాబాద్‌లో, మరికొన్ని రోజులు ఇంట్లోనే ఉంటూ పరీక్షకు సిద్ధమై విజయం సాధించారు. –న్యూస్‌టుడే, పొదిలి

పారిశుద్ధ్య కార్మికురాలి కుమారుడు సబ్‌రిజిస్ట్రార్

త్రిపురాంతకం తహసీల్దారు కార్యాలయంలో జూనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న పి.సురేష్ కష్టపడి గ్రూప్-2 విజేతగా నిలిచి గ్రేడ్ 2 సబ్-రిజిస్ట్రార్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. కందుకూరుకు చెందిన సురేష్ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయారు. దీంతో తల్లి పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తూ నలుగురు పిల్లలను పెంచి పెద్దచేశారు. తల్లి కష్టం చూస్తూ పెరిగిన సురేష్ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. అనంతరం గ్రూప్-4లో ఉద్యోగాన్ని సాధించారు. తాజాగా గ్రూప్-2లో కొలువు సాధించి సత్తా చాటారు. –న్యూస్‌టుడే, త్రిపురాంతకం

అమ్మ కష్టం... అన్న ప్రోత్సాహం

కనిగిరి మండలం దిరిశవంచ గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి తండ్రి చిన్నతనంలోనే చనిపోయారు. అప్పటి నుంచి అమ్మ సుబ్బరత్నమ్మ రెక్కల కష్టంతో పిల్లలను పెంచారు. అలా కనిగిరిలోనే డిగ్రీ పూర్తిచేసిన భాగ్యలక్ష్మి సోదరుడు సాయికృష్ణ ప్రోత్సాహంతో గ్రూప్స్ లక్ష్యం వైపు అడుగులు వేశారు. ఎటువంటి శిక్షణ లేకుండా ఇంటి వద్దే పట్టుదలతో పరీక్షలకు సిద్ధమయ్యారు. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించారు. ఈ విజయం తన అమ్మ, అన్నల కష్టం ఫలితమేనని భాగ్యలక్ష్మి ఎంతో ఆనందంగా తెలిపారు. –న్యూస్‌టుడే, కనిగిరి

ఈ విజయం అమ్మానాన్నలదే

కనిగిరి మండలం కొత్తపాలేనికి చెందిన బోడిపోగు చేతయ్యది రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం. తల్లి దండ్రులు ఆదాము, సుజాత పచ్చాకు కూలీలు. ఆర్థికంగా ఇబ్బందులున్నా కొడుకును కష్టపడి చదివించారు. అలా కనిగిరిలోనే డిగ్రీ పూర్తి చేసిన చేతయ్య... ఇంటి వద్దే ఉండి సొంతంగా గ్రూప్స్‌కు సిద్ధమయ్యారు. తొలి ప్రయత్నంలోనే కొలువుకు ఎంపికయ్యారు. 'ఈ విజయం పూర్తిగా అమ్మానాన్నలదేన'ని చెప్పారు చేతయ్య. -న్యూస్‌టుడే, వెలిగండ్ల

బేల్దారి కుటుంబం నుంచి..

గుడ్లూరు మండలం మోచర్లకు చెందిన దారా మాల్యాద్రి, అచ్చమ్మల కుమారుడు ఆమోస్ కావలి చైతన్యకళాశాలలో బీఎస్సీ కంప్యూటర్స్ చదివారు. 2021 నుంచి ఉన్నతోద్యోగం సాధించాలనే లక్ష్యంతో చదివారు. గ్రూపు- 2 పరీక్షల్లో 200.1 మార్కులతో ఏఎస్‌వో (జీఏడీ)లో ఉద్యోగం సాధించారు. తల్లి దండ్రులు బేల్దారి పనులు చేస్తుంటారని, వారిని కష్టపడకుండా చూసుకోవాలన్నదే తన కోరిక అని తెలిపారు. –న్యూస్‌టుడే, గుడ్లూరు

అమ్మే కొండంత అండ

పీసీపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పీసీపల్లికు చెందిన జె.పోతురాజు ప్రయాణం కన్నీళ్లు, కష్టాల కలబోత. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోగా, ఆయనకు తల్లి జయమ్మ కొండంత అండగా నిలిచారు. రెక్కల కష్టం చేస్తూ, వీధుల్లో కూరగాయలు అమ్ముతూ కొడుకును చదివించారు. జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించినా... అక్కడితో ఆగిపోకుండా రాత్రింబవళ్లు శ్రమించి గ్రూప్-2లో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. –న్యూస్‌టుడే, పీసీపల్లి

గేట్‌మన్ నుంచి ఆబ్కారీ ఎస్సైగా..

వీరభద్రాపురంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన దొంగరి చెన్నకేశవులు (28) తర్లుపాడు మండలం బొడిచెర్లలో రైల్వే గేట్‌మన్‌గా విధులు నిర్వహిస్తూ గ్రూప్-2లో రాణించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు. ప్రభుత్వ ఉద్యోగంలో మంచి స్థితికి చేరాలనే ఆకాంక్షతో ప్రయత్నిస్తున్నానని, ఇన్నాళ్లకు ఫలితం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. –న్యూస్‌టుడే, వీరభద్రాపురం (యర్రగొండపాలెం)

ద్వారబంధాల చంద్రయ్యనాయుడు నాటికలోని ఓ సన్నివేశం

అలరించిన నాటికలు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ కళా పరిషత్ నాటకోత్సవాలు అలరించాయి. జిల్లా పరిషత్ హైస్కూల్ కొణిజేడు విద్యార్థుల కోలాట ప్రదర్శనలు ప్రేక్షకులను రంజిపజేశాయి. మాస్టర్ కె. అంకమ్మరావు ఆధ్వర్యంలో జానపద, భక్తిరస గేయాలకు, విద్యార్థుల కోలాట నృత్యాలకు కళాపరిషత్ ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ రావినూతల విద్యార్థులు ప్రదర్శించిన 'మానవుడే భస్మాసురుడు', 'ద్వారబంధాల చంద్రయ్య నాయుడు' నాటికలు ఆకట్టుకున్నాయి.

ఆపదలో కొండంత శక్తి!

- యాప్ ద్వారా పోలీసుల సాయం పొందే అవకాశం
- మహిళలకు అవగాహన పెంపొందించేలా కార్యాచరణ

శక్తి యాప్.. ఈ అస్త్రం ఫోన్‌లో ఉంటే మహిళలు నిర్భయంగా ఉండొచ్చు.. ఎలాంటి కష్టం ఎదురైనా భయం లేకుండా ముందుకు సాగి పోవచ్చు. అత్యవసర సమయంలో సాయం పొందడమే కాకుండా పోలీసుస్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఫోన్‌లోనే ఫిర్యాదు చేయొచ్చు.–ఈనాడు, ఒంగోలు

ఆపత్కాలంలో మహిళలు, పిల్లలకు అండగా నిలిచేందుకు శక్తి యాప్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. యాప్‌లో చిన్న బటన్ నొక్కితే చాలు పోలీసులు నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకుని తక్షణ సాయమందించేలా రూపకల్పన చేశారు. వేధింపులు, ఇతరేతర సమస్యలు ఎదురైతే ఎఫ్ఐఆర్ నమోదును ఫోన్ ద్వారా కోరవచ్చు. మహిళలు, చిన్నారులు తప్పిపోయినప్పుడు వారి వివరాలు యాప్ ద్వారా తెలియజేస్తే ఫిర్యాదుగా తీసుకుని వెతికిపెట్టే పనిని పోలీసులు చేపడతారు. ఎన్నో ప్రయోజనాలున్న యాప్‌పై గ్రామస్థాయిలో అవగాహన కల్పించేందుకు పోలీసులు కసరత్తు చేస్తున్నారు. పొదుపు మహిళలు, మహిళా పోలీసులు, శక్తి బృందాలు కలిసి యాప్‌పై అవగాహన కల్పించేందుకు ప్రణాళిక రూపొందించారు.

శక్తి యాప్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

శక్తి యాప్ వినియోగం ఇలా (గతేడాది జనవరి నుంచి డిసెంబరు వరకు)

- డౌన్‌లోడ్, రిజిస్ట్రేషన్: 18,351
- ప్రయోగాత్మకంగా కాల్స్: 1048
- యాప్‌లో ఫిర్యాదులు: 93
- ఎఫ్ఐఆర్ నమోదైనవి: 15

చెంతనే బృందాలు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పోలీసు సబ్ డివిజన్‌కు ఒకటి చొప్పున, ఒంగోలులో రెండు బృందాలు మొత్తం ఆరు బృందాలు కేటాయించారు. వీళ్లు మఫ్టీలో కళాశాలలున్న ప్రాంతాల్లో, ఈవ్ టీజింగ్, వేధింపులు జరిగేచోట సంచరిస్తుంటారు. శక్తి యాప్‌లో ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంటారు. శక్తి యాప్‌పై బస్టాండ్లు, రద్దీ కూడళ్లల్లో ఈ బృందాలు మహిళలకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. వీరితో యాప్ డౌన్‌లోడ్ చేయించి ఎలా వినియోగించాలో వివరిస్తున్నాయి.

బాధితులకు ఓదార్పు

వేధింపులు వంటివి ఎదురైనప్పుడు మహిళలు కుంగుబాటుకు లోనవుతుంటారు. వీరిని కలిసి ధైర్యం చెప్పాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచిస్తున్నాం. వేధింపుల నుంచి తక్షణ రక్షణ పొందవచ్చునే విషయమై శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. – హర్షవర్ధన్‌రాజు, ఎస్పీ

అర్హత నిరూపించన్



- దివ్యాంగుల పునఃపరీక్షలకు శ్రీకారం

న్యూస్‌టుడే, కలెక్టరేట్

ప్రభుత్వం గతంలో పింఛను పొందుతున్న దివ్యాంగుల్లో వైకల్య స్థాయిని పరిశీలించేందుకు వైద్య బృందాలను నియమించింది. ఆ బృందాల నివేదిక ఆధారంగా పింఛను పొందే అర్హత లేనివారికి గతేడాది ఆగస్టు నెలలో నోటీసు జారీ చేశారు. తర్వాత నెల నుంచి పింఛను నిలిపివేయనున్నట్లు తొలుత ప్రకటించినా వారి వైకల్యం పునః పరిశీలనకు మరో అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అక్టోబరు 22 నుంచి 24 వరకు, 29 నుంచి 31 వరకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించారు. అప్పట్లో హాజరు కాని వారికి మరోసారి చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఎంపిక చేసిన వైద్యశాలల్లో ఈ నెల 30 వరకు నిర్వహించేలా షెడ్యూల్ ప్రకటించగా తొలిరోజు బుధవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నిర్వహించారు.

584 మందికి అవకాశం

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అప్పట్లో 2,533 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో అక్టోబరులో 1,080 మందికి, డిసెంబరులో మిగిలిన 1,453 మందికి పరీక్షలు చేస్తామని సమాచారం అందించారు. రెండు విడతల్లో 584 మంది గైర్హాజరయ్యారు. తాజాగా వారికి మరోసారి అవకాశం కల్పించారు. ఒంగోలు, మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలతో పాటు గిద్దలూరు, యర్రగొండపాలెం, చీమకుర్తి, కనిగిరి, దర్శి ప్రాంతీయ వైద్యశాలల్లో పరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్ ఇచ్చారు. గతంలో ఎక్కడ పరీక్ష చేయించుకుని సదరం ధ్రువపత్రం పొందారో ఇప్పుడు అక్కడ చేయరు. ఎవరు ఎక్కడికి వెళ్లాలో జంబ్లింగ్ పద్ధతిలో షెడ్యూల్ ఇచ్చారు. వినికిడి లోపం, మానసిక వైకల్యం గల వారికి ఒంగోలులోని జీజీహెచ్‌లో, దృష్టి లోపం ఉన్న వారికి ఒంగోలు, మార్కాపురంలో, అంగ వైకల్యం ఉన్న వారికి అన్ని చోట్లా నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు.

దరఖాస్తు చేసుకున్న వారు..

- అంగ వైకల్యం: 2,187
- దృష్టి లోపం : 306
- వినికిడి : 37
- మానసిక వైకల్యం : ముగ్గురు

ఉగాదికి అడుగుపెట్టేలా?

- 11,099 ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాల లక్ష్యం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివరాలు ఇలా...

నియోజకవర్గం	లక్ష్యం
ఒంగోలు	605
కందుకూరు	1,270
అద్దంకి	1,261
కొండపి	944
ఎస్ఎన్‌పాడు	884
దర్శి	966
వైపాలెం	1,140
కనిగిరి	589
మార్కాపురం	1,971
గిద్దలూరు	1,469

సింగరాయకొండ మండలం శానంపూడిలో పక్కా గృహాల నిర్మాణ పనులు

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పక్కా గృహ నిర్మాణాలను ప్రోత్సహిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పలు దశల్లో నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేసేందుకు అదనపు సాయం అందిస్తోంది. ఇందుకు సకాలంలో బిల్లులు విడుదల చేస్తూ వారికి ఆసరాగా నిలుస్తోంది. ఒక్కో ఇంటికి గత ప్రభుత్వ హయాంలో రూ.1.80 లక్షల చొప్పున ఇవ్వగా, తాజాగా కూటమి ప్రభుత్వం అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు; ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున అందిస్తోంది. నిర్మాణ దశల ఆధారంగా లబ్ధిదారుల ఖాతాలకు నిధులు జమ చేస్తోంది. గతేడాది నవంబరులో సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించింది. తాజాగా మార్చి 19న ఉగాదిని పురస్కరించుకుని మరో విడత గృహ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు అన్ని నియోజకవర్గాల వారీగా లక్ష్యాలను కేటాయించారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో మొత్తం 11,099 పక్కాగృహాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసేవిధంగా క్షేత్రస్థాయిలో గృహనిర్మాణశాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ముసిరుకున్న కాలుష్యం!

ముసి నదిలోకి వ్యర్థాలను వదలడంతో ఇలా గుట్టలుగా మారి..

చీమకుర్తి మండలం బుధవాడ, మర్రిచెట్టుపాలెం ప్రాంతాల్లో ముసి నది పక్కనున్న గ్రానైట్ పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థాలన్నీ నదిలోకి వదిలేస్తున్నారు. గ్రానైట్ పాలిష్ చేయగా వచ్చిన పౌడర్ నీటిని నదిలోకి నేరుగా వదిలేస్తున్నారు. దీంతో గుట్టలుగా పేరుకుపోవడంతో నది కలుషితమవుతోంది. మరోపక్క విరిగిన గ్రానైట్ రాళ్లను సైతం నదిలోనే పడేస్తున్నారు. ఈ నీటిని దిగువ ప్రాంతాల ప్రజలు తాగుతూరోగాల బారిన పడుతున్నారు. –ఈనాడు, ఒంగోలు

గ్రానైట్ పరిశ్రమల నుంచి నదిలోకి వదిలేస్తున్న వ్యర్థ జలాలు

రైతులూ... ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోండి!

- భవిష్యత్తులో ఇదే ప్రామాణికం

న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

రైతులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'ఫార్మర్ రిజిస్ట్రీ' నమోదు ప్రక్రియ చేపట్టింది. దీంతో అసైన్‌మెంటు పొలాలు మినహా సాగు భూమి ఉన్న ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తారు. ఈ క్రమంలో పీఎం కిసాన్‌తో పాటు భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది తప్పనిసరి కానుంది.

రైతు సేవా కేంద్రాల్లో నమోదు: రైతుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు (యూనిక్ ఐడీ) సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రక్రియను గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో ఏడాది నుంచి వీఏఏలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 38 మండలాల్లో 3,37,736 మంది రైతులకు గానూ 2,52,513 మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఆధార్ కార్డు నంబరు, భూమి పట్టాదారు పాసు పుస్తకం వివరాలు, ఆధార్‌తో అనుసంధానించిన చరవాణి నంబరు వివరాలు ఇస్తే సిబ్బంది నమోదు చేస్తారు. అనంతరం రైతు ఇచ్చిన చరవాణికి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది.

ఇదీ ప్రయోజనం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం, ఎరువుల రాయితీలు, పంటల బీమా, పంట దిగుబడుల విక్రయాలతో పాటు అవసరమైన పంట రుణాలు పొందడానికి ఈ సంఖ్య తప్పనిసరి కానుంది. ఈ నేపథ్యంలో అందరూ తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు

గణపవరంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

తప్పనిసరిగా చేయించుకోవాలి: ప్రభుత్వ పథకాలు వర్తించేందుకు 'ఫార్మర్ రిజిస్ట్రీ' తప్పనిసరి. భవిష్యత్తులో దీనినే ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రైతులందరూ సకాలంలో చేసుకోవడం ద్వారా 'పీఎం కిసాన్ నిధులు సైతం రైతుల ఖాతాల్లో జమవుతాయి. –ఎస్.శ్రీనివాసరావు, డీఏవో



(c) eenadu

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్‌ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner
ఈనాడు.నెట్

TV Partner
ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by
ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)

మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ **X** నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ **X** హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)

మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ **X** నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ **X** హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

ఇంటి పన్ను వసూళ్లలో పురోగతి లేకపోతే చర్యలు

మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వరరావు, పక్కన అధికారులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 15వ తేదీ నాటికి జిల్లావ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని డీపీవో ఎం.వెంకటేశ్వరరావు ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో ప్రకాశం, మార్కాపురం జిల్లాలోని డీఎల్‌పీవోలు, డీఎల్‌డీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పన్ను వసూలుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. వారం రోజుల్లో పురోగతి కనిపించకపోతే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. వసూలు పట్ల నిర్లక్ష్యం వహించిన కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవోలపై చర్యల నిమిత్తం నివేదిక అందజేయాలని డీఎల్‌పీవోలను ఆదేశించారు. డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పించడంతో పాటు, గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఎల్‌పీవోలు కృష్ణమోహన్, ఆర్.పద్మ, డీఎల్‌డీవోలు బాలునాయక్, రాంబాబు, శ్రీనివాసరెడ్డి, సువార్త పాల్గొన్నారు.

నేడు నూతన జేసీ రాక

ఒంగోలు గ్రామీణం: సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీగా విధులు నిర్వహిస్తున్న ఆమెను ఈ నెల 12న ప్రకాశం జేసీగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత జేసీ రోణంకి గోపాలకృష్ణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన రిలీవ్ అయ్యారు.

ఎల్‌టీ ఉద్యోగాలపై విచారణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలు పొందినట్లు వచ్చిన ఫిర్యాదుపై వైద్య ఆరోగ్య శాఖ గుంటూరు ఆర్డీ డాక్టర్ శోభారాణి విచారణ చేపట్టారు. బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయానికి వచ్చి దస్త్రాలు పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం తదితర పోస్టుల నియామకాలు జరిగాయి. ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎం పోస్టులపై ఫిర్యాదులందాయి. గుర్తింపు లేని సంస్థల నుంచి పొందిన సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందారని.. దానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని పిటిషనర్లు కోరారు. ఆ మేరకు ఆర్డీ విచారణ చేశారు. ఫిబ్రవరి మూడో తేదీన మరోసారి విచారణకు రానున్నారు.

శిరస్త్రాణంపై అవగాహన

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న యమధర్మరాజు, చిత్రగుప్తుడు వేషధారులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సింహపురి ఎక్స్‌ప్రెస్ హైవే లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగమూరు రోడ్డులో బుధవారం ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన కల్పించారు. యమధర్మరాజు, చిత్రగుప్తుడు వేషధారణలో శిరస్త్రాణం ప్రాధాన్యం గురించి వివరించారు. అనంతరం హర్షిణి కళాశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారి-16 పీడీ అనిల్‌కుమార్‌రెడ్డి, సింహపురి ప్రాజెక్ట్ అధికారి జైరామ్ అమరబాబు, ఎస్సై హరిబాబు, ఎంవీఐ జయప్రకాష్ పాల్గొన్నారు.

రూ.8 కోట్లకు కుచ్చుటోపీ

❖ పరారైన చిట్టీల నిర్వాహకుడు

తాళ్లూరు : ప్రజలను బాగా నమ్మించి..రూ.8 కోట్లు సేకరించిన ఓ చిట్టీల నిర్వాహకుడు మూడో కంటికి తెలియకుండా పరారయ్యాడు. బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. తాళ్లూరు మండలం రజానగరానికి చెందిన ఓ వ్యక్తి అయిదేళ్ల క్రితం అద్దంకి పట్టణంలో ఫైనాన్స్ వ్యాపారంతోపాటు చిట్టీ పాటలు ప్రైవేటుగా నిర్వహించేవాడు. తదుపరి రజానగరం, తాళ్లూరు పరిసర గ్రామాలకు చెందిన వ్యక్తులను సభ్యులుగా చేర్పించి చిట్టీలు నిర్వహిస్తున్నాడు. ఇలా దాదాపు రూ.8 కోట్ల వరకూ వివిధ గ్రామాల వారి నుంచి సేకరించాడు. వారం రోజుల క్రితం గుట్టుచప్పుడు కాకుండా కుటుంబీకులందరితో కలసి అర్ధరాత్రి వేళ ఆ గ్రామం నుంచి పరారయ్యాడు. అతని ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేదు. అయితే దీనిపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

రికవరీ అధికారి-I కార్యాలయం

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

ఆర్థిక సేవల శాఖ

ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము

31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం- 530020.

ఫోన్ నెం.0891-2957044, ఇమెయిల్: rol.drt_vskp@outlook.com

అధికారిక అమ్మకం మరియు ఇ-వేలం అమ్మకం ప్రకటన

(ఆదాయపన్ను చట్టం, 1961 యొక్క రెండవ షెడ్యూలు నందలి రూల్స్ 52(2) ను చూడండి)

ఓ.ఎ. నెం.290/2016లో ఆర్.పి.నెం.406/2017

1. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (ఇ-ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్), ఒంగోలు శాఖ, ప్రకాశం జిల్లా, సర్కిల్ శాస్త్ర సెంటర్ , 9-35, 1వ అంతస్తు, కావూరి టవర్స్, కామయ్య తోపు, కానూరు, విజయవాడ- 520007 ద్వారా పార్టీస్ శ్రీ సింఘు మోహన్ రావు మరియు మరొకరి మధ్య ఓ.ఎ. నెం.290/2016లో రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993 యొక్క సెక్షన్ 19లోని సబ్‌సెక్షన్ (22) క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే 25-9-2017 తేదీనాటి రికవరీ సర్టిఫికెట్ జారీ చేయబడినది మరియు అది ఎగ్జిక్యూషన్ కొరకు పంపబడినది.
2. దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెటార్స్ నుండి రికవరీ సర్టిఫికెట్‌లో పేర్కొనబడిన **రూ.16,97,203/- పై. (పదహారు లక్షల తొంబైఏడు వేల రెండువందల మూడు రూపాయలు మాత్రమే)** లను వడ్డీ, వ్యయాలు వగైరాలతో రాబట్టుకొనుటకు ఆర్.పి.నెం.406/2017లో ఎగ్జిక్యూషన్ ప్రొసీడింగ్స్ చేపట్టబడినవి:-

(సిడిఆర్- 1) శ్రీ సింఘు మోహన్ రావు తండ్రి స్వర్గీయ వెంకట స్వామి, ఇంటి నెం.3-172(ఎ), ఉలిచి పోస్ట్, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

(సిడిఆర్- 2) శ్రీ ప్రసన్నాంజనేయ మిల్క్ లేన్, ప్రాతినిధ్యం వహిస్తున్న దీని మేనేజింగ్ పార్ట్‌నర్, శ్రీ జాస్తి రవిచంద్ర బాను, సింగరకొండ పాలెం (మం), ఇంటి నెం.3-172(ఎ), ఉలిచి పోస్ట్, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

3. 30-11-2025 నాటికి బకాయి సొమ్ము **రూ.38,90,842/-** (30-11-2025 వరకు వడ్డీ లెక్కగట్టబడినది) ప్లస్ వసూలు తేది వరకు రికవరీ ప్రొసీడింగ్‌లో అయిన / కానున్న వ్యయం మరియు ఖర్చులు, భవిష్యత్ వడ్డీ.
4. కావున సర్వీసు ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం" పాటించడం ద్వారా రికవరీ సర్టిఫికెట్‌ను పరిష్కరించుటకు దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెటార్స్ యొక్క షెడ్యూలు ఆస్తులను విక్రయించాలని దిగువ సంతకందారు ఆదేశించారు. వేలం తేదీ, బిడ్ ఫారాల దాఖలుకు చివరి తేదీ, రిజర్వు ధర, ధరావతు, బిడ్ పెంపుదల సొమ్ము మరియు వేలం సమయం వివరాలు ఆస్తి షెడ్యూలు/ ఒక్కో ఐటంకెదురుగా పేర్కొనబడినవి:-

బిడ్స్‌కు చివరి తేదీ: 2.3.2026 (సా.4.00 గం.లు)
వేలం తేదీ: 5.3.2026

షెడ్యూలు	ఆస్తి విస్తీర్ణం	రిజర్వు ధర (రూ)	ధరావతు (రూ)	బిడ్ పెంపుదల సొమ్ము	వేలం సమయం*
షెడ్యూలు	477.70 చ.గ. విస్తీర్ణంలో ఆర్‌సిసి పైకప్పుగల జి+1 భవనం లొకేషన్ కొఆర్డినేట్స్: 15.545945, 80.156471	రూ. 23,86,000/-	రూ. 2,38,600/-	రూ. 10,000/-	ఉ.11.00 గం. నుండి మ.12.00 గం.లు

***వేలం సమయం-** ప్రతిసారి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో అనగా వేలం ముగింపునకు ముందుగా బిడ్ దాఖలు చేయబడిన పక్షంలో, ఇ-వేలం ముగింపు సమయం ప్రతిసారి 5 నిమిషాలు పొడిగింపబడును.

5. అమ్మకం పట్ల సర్వీసు ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా 'ఆన్‌లైన్ ఇ-వేలం' లో పాల్గొనవల్సిందిగా ప్రజానీకానికి విజ్ఞప్తి. సర్వీసు ప్రొవైడర్ యొక్క చిరునామా వివరాలు: మెసర్స్ సి1 ఇండియా ప్రై.లి., సంప్రదించబడవల్సిన వ్యక్తి: **శ్రీ ధరణి కృష్ణ, కాంటాక్ట్ నెం.9848182222, ఇ-మెయిల్ ఐడి: andhra@c1india.com.**
6. ఇ-వేలం అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.comను గమనించవల్సిందిగా పాల్గొనదలచినవారు/ బిడ్డర్లకు విజ్ఞప్తి మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు తమ బిడ్‌ఫారాలను దాఖలు చేయుటకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, విధానం, ఇ-వేలం వగైరా గురించి ఆన్‌లైన్ శిక్షణ కొరకు కూడా సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవల్సి ఉంటుంది.
7. పాల్గొనదలచినవారు పైపట్టికలో తెలిపిన చివరి తేదీ లోగా **అకౌంట్ నెం. 8333003171160, ఖాతా పేరు: ఎఆర్ఎంబి విశాఖపట్నం, బ్యాంక్ మరియు బ్రాంచి: పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎఆర్ఎంబి విశాఖపట్నం, ఐఎఫ్ఎస్‌సి కోడ్ : PUNB0833300**కు జమ అయ్యేలా ఆర్‌టిజిఎస్/ ఎన్ఇఎఫ్‌టి/ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ధరావతును డిపాజిట్ చేయవలెను మరియు అవసరమైన వివరాలు అనగా ధరావతు డిపాజిట్ రుజువు, పాన్ కార్డు, చిరునామా మరియు ఐడి రుజువుతో ఆన్‌లైన్‌లో బిడ్‌ఫారాలను దాఖలు చేయవలెను మరియు పూరించిన బిడ్ ఫారాల హార్డు కాపీతోపాటు పైడాక్యుమెంట్ల స్వీయ అటెస్టెడ్ కాపీలను కూడా **4-3-2026 సా.4.00 గం.**లోగా చేరేలా దిగువ సంతకందారుకు రిజిస్టర్డు పోస్టు/ స్పీడ్ పోస్ట్/ కొరియర్ ద్వారా పంపవలెను. తపాలా జాప్యాలు అంగీకరించబడవు.
8. పాల్గొనదలచినవారు సందేహాలు, షెడ్యూలు ఆస్తుల తనిఖీ కొరకు శ్రీ బి.అనిల్ కుమార్, చీఫ్ మేనేజర్, **(కాంటాక్ట్ నెం. 9831200669)**, ఇ-మెయిల్: **cs8333@pnb.bank.in** ను సంప్రదించవచ్చును, వేలం అమ్మకం క్రింద ఆస్తి టైటిల్ గురించి టైటిల్ డీడ్స్ కాపీలను ఇటీవలి ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్లను తగు జాగ్రత్తతో చదివి చూసుకొని వారే సమాధానపడవల్సిందిగా కూడా విజ్ఞప్తి. బ్యాంక్ యొక్క బ్రాంచి హెడ్ సదరు ఆస్తిని మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను దిగువ సంతకందారుచే అమ్మకం ఖరారు చేయబడిన సఫలీకృత బిడ్డరుకు అప్పగించును.

షెడ్యూలు ఆస్తుల వివరం

రిజిస్టర్డు సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.586/2008, 30-4-2008, ఎస్ఆర్ఓ- అమ్మనబ్రోలు ద్వారా శ్రీ సింఘు మోహన్ రావుకు చెందిన ఆస్తి.
ప్రకాశం జిల్లా, ఒంగోలు మండలం, ఉలిచి గ్రామంపద్ద సర్వే నెం.319/8ఎలో 477.63 చ.గ. విస్తీర్ణం నందు 1589.62 చ.అ. ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ అంతస్తుతోకూడిన డి.నెం.4-178గల ఆర్‌సిసి ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** పంచాయతీ రోడ్డు, **దక్షిణం:** దరఖాస్తుదారుల మిగతా భూమి, **పడమర:** కొమ్మనబోయిన కోటేశ్వర రావు మరియు ఇతరుల ఇల్లు మరియు స్థలం, **ఉత్తరం:** ఆర్ అండ్ బి రోడ్డు.

(నా చేవ్రాలుతో మరియు విశాఖపట్నంవద్ద ఈ ట్రిబ్యునల్ ముద్రతో 13 జనవరి 2026న ఇవ్వబడినది.)

సం/- (అవసరాల అనిల్)
రికవరీ అధికారి,
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం.

ఆహార కల్తీ.. ఆరోగ్యానికి సుస్తీ..

❖ నివారణపై సరైన దృష్టి సారించని అధికారులు

న్యూస్‌టుడే, పొదిలి:

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆహార పదార్థాల కల్తీ పెరిగిపోతోంది. పొదిలిలో చికెన్ పకోడిలో ఇష్టానుసారంగా రంగులు కలుపుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఆహార భద్రతా అధికారుల తనిఖీలు నామమాత్రంగా మారాయి. జిల్లాకు ఒకరిద్దరు మాత్రమే అధికారులు ఉండటంతో వారు పూర్తిస్థాయిలో అన్ని మండలాల్లో తనిఖీలు చేయడం లేదు. వినియోగదారులు స్పష్టంగా ఫలానా దుకాణంలో కొనుగోలు చేసి నష్టపోయామని ఫిర్యాదు చేస్తే తప్ప జిల్లాస్థాయి అధికారులు కదలడం లేదు.

పొదిలిలో గడువుతీరిన బాదం పాలు సీజ్ చేసిన ఆహారభద్రతా అధికారి శివతేజ

రంగుల రూపంలో...

రంగుల చిల్లీచికెన్, మంచూరియా, బజ్జీలు వంటి పదార్థాల్లో రంగులు కలిపి నేరుగా మరిగే నూనెలలో వేస్తున్నారు. 80-100 డిగ్రీల వేడి వద్ద ఈ కృత్రిమ రంగులు రసాయన చర్యకు గురై విషతుల్యంగా మారే ప్రమాదం ఉంది. ఆహారభద్రతా చట్టం ప్రకారం టార్ట్రజీన్, సన్‌సెట్ ఎల్లో వంటి రంగులు 100-200 పీపీఎం మించకూడదు. అలా ఉంటే కిడ్నీలు, లివర్ దెబ్బతినడానికి, చిన్నారుల్లో నాడీ వ్యవస్థ బలహీనపడటానికి కారణమవుతాయి.

గుర్తిస్తే ఫిర్యాదు చేయండి

జిల్లా వ్యాప్తంగా తమకు అనుమానం వచ్చిన దుకాణాల్లో తరచూ తనిఖీలు చేస్తున్నాం. అలాగే నెలకు 12 శాంపిల్స్ సేకరిస్తున్నాం. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా, తుదిగడువు ముగిసిన పదార్థాలు అమ్మినా కేసులు నమోదు చేస్తున్నాం. **– శివతేజ, ఫుడ్ సేఫ్టీ అధికారి, ఒంగోలు**

❖ పొదిలిలో నాలుగు రోజుల క్రితం ఓ దుకాణంలో బాదం పాలు తీసుకుని ఆరేళ్ల బాలుడికి తాగించారు. నాలుగు గంటల తరువాత వాంతులు, విరేచనాలతో ఆసుపత్రి పాలయ్యాడు. అనుమానం వచ్చి బాదంపాలు సీసాపై తుదిగడువు చూస్తే గడువుతీరి పది రోజులైంది.

❖ పొదిలిలో కొన్ని నెలల క్రితం ఐస్‌క్రీమ్ బండి వద్ద ఓ వ్యక్తి ఐస్‌క్రీం కొన్నాడు. తన కుమారుడికి తినిపించాడు. తిన్న గంట లోపలే అతనికి వాంతులు మొదలయ్యాయి. నాసిరకం ఐస్‌క్రీం వల్ల ఇలా జరిగిందని అనుమానించాడు. వెంటనే ఆహార తనిఖీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అప్పట్లో వారు వచ్చి ఐస్‌క్రీం నాసిరకమైనవిగా గుర్తించారు.

సూక్ష్మ సేద్యం పరికరాల మంజూరులో ప్రథమం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఏపీఎంఐపీ ప్రాజెక్టు ద్వారా రాయితీపై సూక్ష్మ సేద్యం పరికరాల మంజూరులో రాష్ట్రంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రథమస్థానంలో నిలిచింది. 2025-26లో 10 వేల హెక్టార్లలో డ్రిప్, స్ప్రింక్లర్ల ఏర్పాటు లక్ష్యంగా నిర్ణయించగా జిల్లాలో 17,700 మంది రైతులకు చెందిన 21,566 హెక్టార్లకు రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. దానిలో 7416 మంది రైతులకు చెందిన 9131 హెక్టార్లకు పాలనాపరమైన ఉత్తర్వులిచ్చారు. మొత్తం మీద 91.32 శాతం సాధించినందుకు జిల్లా ఏపీఎంఐపీ పీడీ సీహెచ్ శ్రీనివాసులు, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

తొమ్మిదో తరగతి విద్యార్థి అదృశ్యం

ప్రసన్నకుమార్‌రెడ్డి

తాళ్లూరు, న్యూస్‌టుడే : తాళ్లూరు మండలం తురకపాలేనికి చెందిన ఓ విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఆ గ్రామానికి చెందిన కుమ్మిత రమణారెడ్డి, విజయలక్ష్మి కుమారుడు ప్రసన్నకుమార్‌రెడ్డి. ఇతను తాళ్లూరులో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం తురకపాలెంలో వారింటికి సమీపాన మన్నేపల్లికి చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై ఎక్కి తూర్పుగంగవరం వెళ్లాడు. అనంతరం అతని ఆచూకీ లేదు. కుటుంబీకులు ఎంత వెతికినా ప్రయోజనం లేక పోవడంతో బుధవారం రాత్రి బాలుడి తండ్రి పోలీసులను ఆశ్రయించారు. దీనిపై విచారిస్తున్నట్లు వారు చెప్పారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 143, రిటైల్ లైవ్ - 170, చికెన్ విత్ స్కిన్ - 247, చికెన్ స్కిన్‌లెస్- 281

అందరి సహకారంతో రెవెన్యూ సమస్యల పరిష్కారం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సహకారంతో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న ఆయన్ను స్థానిక ప్రకాశం భవన్‌లో బుధవారం రాత్రి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు రెండేళ్లలో వివిధ శాఖలకు సంబంధించి తాను తీసుకున్న నిర్ణయాలు, అధికారులతో ఉన్న పరిచయాలు మరువ లేనివన్నారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించడంలో జేసీ గోపాలకృష్ణ తనదైన ముద్ర వేశారని అభినందించారు. అనంతరం జేసీ గోపాలకృష్ణ దంపతులను అధికారులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కందుకూరు ఉపకలెక్టర్ హిమవంశీ, డీఆర్వో ఓబులేసు, ఆర్డీవోలు లక్ష్మీప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, శివరామిరెడ్డి పాల్గొన్నారు.

జేసీ దంపతులను సత్కరించిన కలెక్టర్, సబ్ కలెక్టర్

ద్విచక్ర వాహనం అదుపు తప్పి దుర్మరణం

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై వెంకట సూర్య

మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. ఒంగోలు ఎన్జీవో కాలనీకి చెందిన చాగంటి సుజన్ (32) పొలం పనులు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. బుధవారం ద్విచక్ర వాహనంపై అద్దంకి వెళ్లి తిరిగి వస్తుండగా గుండ్లాపల్లి ఓల్డ్ పంజాబీ దాబా వద్ద అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టి విద్యుత్తు స్తంభానికి తగలడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, బాలుడు ఉన్నారు. మృతుని తండ్రి వీరరాఘవులు ఫిర్యాదు మేరకు మద్దిపాడు ఎస్సై వెంకటసూర్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని చిన్నబస్టాండ్ సమీపంలోని పెట్రోలు బంకు వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో బాప్టిస్టుపాలెంకు చెందిన అనపర్తి పెద్ద యల్లమంద (65) మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున విజయవాడ నుంచి కనిగిరికి వస్తున్న ఆర్టీసీ బస్సు రోడ్డు దాటుతున్న యల్లమందను ఢీకొంది. దీంతో అతను తీవ్రంగా గాయపడి చనిపోయాడు. మృతదేహాన్ని పొదిలి సీహెచ్‌సీకి తరలించారు. సంఘటన జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ బస్సును పొదిలి పోలీసుస్టేషన్ వద్దకు తీసుకుచ్చి సమాచారం ఇచ్చాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతునికి భార్య నరసమ్మ, కుమారుడు ప్రసాద్ ఉన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై సత్యనారాయణ తెలిపారు.

లారీ ఢీకొని వాహనచోదకుడు..

కొమ్మాలపాడు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: లారీ ఢీకొని ఓ ద్విచక్ర వాహనచోదకుడు మృతిచెందారు. ఈ సంఘటన సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడు నర్సరీ వద్ద బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై పట్టాభిరామయ్య తెలిపిన వివరాల ప్రకారం..వినుకొండ మండలం, బ్రాహ్మణపల్లెకు చెందిన గుంటుపల్లి శ్రీనివాసరావు (40) ద్విచక్ర వాహనంపై బల్లికురవ మండలం అంబడిపూడికి బయలుదేరారు. ఆయన నామ్ రహదారిపై ప్రయాణిస్తుండగా కొమ్మాలపాడు నర్సరీ వద్ద, వేగంగా దూసుకొచ్చిన లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆయన తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తాళ్లూరు కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

తాళ్లూరు, న్యూస్‌టుడే : తాళ్లూరు పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్-3) ఐవీ.రమణారెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు. తాళ్లూరు సచివాలయంలో కార్యదర్శిగా పనిచేసిన సమయంలో అసభ్యంగా ప్రవర్తించారంటూ ఓ డిజిటల్ సహాయకురాలు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కార్యదర్శి రమణారెడ్డిని గిద్దలూరు మండలానికి, ఆ డిజిటల్ సహాయకురాలిని ఒంగోలుకు డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. తదనంతరం బాధితురాలి ఫిర్యాదుమేరకు జిల్లా కలెక్టరు ఉన్నతాధికారితో విచారణ చేయించారు. వారు అందించిన నివేదిక ఆధారంగా కార్యదర్శిపై సస్పెన్షన్ విధిస్తూ మండల పరిషత్ కార్యాలయానికి ఉత్తర్వులు పంపించారు.

పోలేరమ్మ తల్లి ఆలయ నూతన ట్రస్ట్ బోర్డు నియామకం

జరుగుమల్లి, న్యూస్‌టుడే: కామేపల్లిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పోలేరమ్మ తల్లి దేవాలయానికి నూతన ధర్మకర్తల మండలిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం తొమ్మిది మంది సభ్యులతో కూడిన ఈ బోర్డులో పి.శ్రీనివాస మురళీబాబు, డి. వెంకట నారాయణ, కె.సుబ్బారావు, డి.నరసింహారావు, బి.మాల్యాద్రి, ఐ. కల్యాణి, కె.రమణమ్మ, డి.ప్రశాంతి, కె.అనూష సభ్యులుగా నియమితులయ్యారు. వీరితో పాటు ఆలయ అర్చకులు ఎన్.చిన్న బ్రహ్మయ్య ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కొనసాగుతారు. ఈ నూతన పాలక మండలి రెండేళ్లపాటు పదవిలో ఉంటుందని, త్వరలోనే ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ జరుగుతుందని అధికారులు వెల్లడించారు.

బార్ల ఏర్పాటుకు దరఖాస్తులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో మూడు బార్ల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఆయేషాబేగం చెప్పారు. ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో ఒకటి, మార్కాపురంలో రెండు బార్ల ఏర్పాటుకు ఫిబ్రవరి నాలుగో తేదీ సాయంత్రం ఆరు గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయిదో తేదీ ఉదయం ఎనిమిది గంటలకు కలెక్టర్ కార్యాలయంలో లాటరీ తీసి బార్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph : 8142292071.

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

TO LET

COMMERCIAL

ఒంగోలు TDP ఆఫీసు కర్నూల్ రోడ్డుకు దగ్గరలో సత్యనారాయణపురం 2nd లైన్ 40x60 కొలతలులో గల గొడౌను అద్దెకు ఇవ్వబడును. Cell: 98661 36752

JOBS

ప్రకాశం జిల్లా ప్రముఖ పట్టణాల్లో పనిచేయుటకు నైపుణ్యం గల కొబ్బరి బొండాలు కొట్టే వారు కావలెను. జీతం 15 వేలు-20వేలు. సెల్: 79978 89555.

రాయల్‌మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు నందు పనిచేయుటకు అనుభవం కల్గిన Opthalmology Doctors, డ్యూటి డాక్టర్, మేల్/ఫీమేల్ నర్సింగ్ స్టాఫ్, OT అసిస్టెంట్, PRO కావలెను. ✆ 9618800333, 9618460006.

3 నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీషు, మ్యాథ్స్, సైన్స్ (E.M)లో బోధించుటకు టీచర్స్ మరియు బస్ డ్రైవర్, ఆయా కావలెను. వెంటనే శ్రీవాణీనికేతన్, కరవది, ఒంగోలు (మం). ✆9949217836

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కందుకూరు

• కందుకూరు • కొండపి

పెద్దబజారు.. సమస్యలతో బేజారు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

పెద్దబజారులో లారీ రోడ్డుపై నిలిపి సరకు దించుతున్న కూలీలు

పట్టణంలో అధిక ప్రాంతాలు కలిగిన 20వ వార్డులో పలు రకాల సమస్యలతో ఆయా ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పెద్దబజారు, వెంకటనారాయణ బజారు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది.

నిత్యం రద్దీ ప్రాంతం..

చిల్లర సరకులు, వస్త్ర, కూరగాయలు తదితర దుకాణాలు ఉండే ప్రాంతాలు కావడంతో పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే వారితో ఈప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ కాలనీల్లో పెరుగుతున్న ట్రాఫిక్‌కు తగ్గట్లుగా రోడ్ల విస్తరణ జరగకపోవడంతో అటుగా రాకపోకలు చేసే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో బేల్దారీ కూలీలతో మార్కెట్ కూడలి నిండిపోతుంది. ఉదయం 9గంటల వరకు పిల్లల్ని పాఠశాలలకు పంపే తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. పెద్దబజారులో ఉన్న హోల్‌సేల్ దుకాణాల వద్దకు సరకు లోడింగ్, అన్‌లోడింగ్ చేసుకునేందుకు లారీలు రావడం, వాటిని రోడ్డుపైనే నిలుపుతుండటంతో ట్రాఫిక్ సమస్య మరింత జటిలమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వార్డులు: 20
కాలనీలు: పెద్దబజారు, మార్కెట్‌కూడలి, వెంకటనారాయణ బజారు, టెక్కలిపాలెం, నందావారివీధి, కాళిదాసువారివీధి, ఓవీరోడ్డు, మున్సిపల్ కార్యాలయం.
నివాసాలు: 500
జనాభా: 1,750

భారీ వాహనాలు రావద్దని ఆంక్షలు పెట్టినా..

ఉదయం 8 నుంచి రాత్రి 8గంటల లోపు పెద్ద వాహనాలు పట్టణంలోకి రాకూడదని పోలీసు అధికారులు ఆంక్షలు విధించినా అవేవీ అమలు కావడం లేదు. వినాయకుని గుడి నుంచి శివాలయం వెళ్లే కూడలి వరకు రోడ్డుకు ఇరువైపులా కాలువలు లేవు. టెక్కలిపాలెం వెళ్లే ప్రారంభంలో చేతిపంపు రోడ్డుకు అడ్డంగా ఉండటంతో కార్లు, ట్రాక్టర్లు వెళ్లేందుకు అంతరాయం ఏర్పడుతోంది. కాళిదాసువారివీధిలో పారిశుద్ధ్య సమస్య ఉంది. నందావారివీధిలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. మున్సిపల్, పోలీసు అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆయా కాలనీవాసులు కోరుతున్నారు.

నడిపించిన లక్ష్యం.. వరించిన విజయం..

ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన గ్రూపు-2 ఫలితాల్లో లింగసముద్రానికి చెందిన ఇద్దరు కృషి, పట్టుదల, సాధనతో విజయం సాధించారు. ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారు. - న్యూస్‌టుడే, లింగసముద్రం, గుడ్లూరు

◗ గుడ్లూరు మండలానికి చెందిన పరుసు సురేశ్ గ్రూప్-2 ఫలితాల్లో సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఇతను ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరింత ఉన్నత స్థానానికి చేరుకున్నారు. గుడ్లూరు మండలంలోని గుండ్లపాలెం, కొత్తపేటలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన **పరుసు సురేశ్** జీవితంలో అనుకున్నది సాధించానంటున్నాడు. గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ 2023లో గ్రూపు 4కు ఎంపికై మార్కాపురం జిల్లా త్రిపురాంతకంలో రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్నాడు. పట్టుదలతో చదివి గ్రూప్-2 పరీక్షల్లో జోన్-2 పరిధిలో సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. చిన్నపుడే తండ్రిని కోల్పోయిన సురేశ్‌ను పురపాలక సంఘంలో శానిటరీ వర్కర్‌గా పనిచేసే తల్లి చదివించింది. పట్టుదలే విజయానికి సోపానమని, తన చదువుల కోసం తల్లిపడిన కష్టాన్ని వమ్ముచేయకుండా విజయం సాధించానన్నారు.

అప్పుల ప్రోత్సాహంతో..

లింగసముద్రం గ్రామానికి చెందిన కుమారి మురళి, తిరుపతమ్మల రెండో సంతానం గణేష్. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఈ విజయం సాధించినట్లు తెలిపారు. గతంలో పంచాయతీ కార్యదర్శి, జ్యుడిషియల్ విభాగంలో కొలువు సాధించి కొంత కాలం విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఉన్నత స్థాయిలో ఉండాలనే లక్ష్యంతో గ్రూపు-2 పరీక్షలకు సిద్ధమైనట్లు వివరించారు. – కుమారి గణేష్

నిరక్షరాస్యుల కుటుంబమైనా..

మర్రిపూడి, న్యూస్‌టుడే: చిమట గ్రామానికి చెందిన **షేక్ ఇస్మాయిల్** గ్రూప్స్ ఫలితాల్లో సత్తా చాటి ఫిషరీస్ విభాగంలో ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఆయన ప్రస్తుతం వీఆర్వోగా పనిచేస్తున్నారు. ఈయన తండ్రి ఇమాం ఖాశిం. తల్లిదండ్రులిద్దరూ నిరక్షరాస్యులు. రైతు కుటుంబానికి చెందిన ఇస్మాయిల్ బీటెక్ పూర్తి చేసి వీఆర్వో ఉద్యోగానికి ఎంపికయ్యారు. కురిచేడు మండలంలోని బోధనంపాడు తదితర గ్రామాల్లో వీఆర్వోగా పనిచేశారు. ప్రస్తుతం మార్టూరు మండలంలో వీఆర్వోగా పనిచేస్తున్నారు. ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో అహరహం శ్రమించి గ్రూప్-2 పరీక్ష రాశారు. ఉన్నతోద్యోగం సాధించి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నది తన లక్ష్యమని ఆయన చెబుతున్నారు.

పంట నమోదుపై అశ్రద్ధ వద్దు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: రబీలో పంట నమోదు విషయంలో ప్రతి రైతు అశ్రద్ధ వహించకుండా రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని మండల వ్యవసాయాధికారి శేషారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శాఖవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పొగాకు, మినుము పంటలను పరిశీలించారు. పొగాకులో లద్దెపురుగు నివారణకు తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలను ఆయన వివరించారు.

అసత్య ఆరోపణలు తగవు

లింగసముద్రం, న్యూస్‌టుడే: కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చేసి ఓర్వలేకనే వైకాపా నాయకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండల తెదేపా అధ్యక్షుడు పి.గురునాథం అన్నారు. బుధవారం లింగసముద్రంలో మండల తెదేపా ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624
కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

కందుకూరుపట్టణం, న్యూస్‌టుడే:

?: పామూరు రోడ్డులో పొగాకుబోర్డు వైపు మురుగునీరు పారుదల సక్రమంగా లేక దుర్వాసన వస్తోంది. – జి.మణి, స్థానికుడు.
✓: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. – కె.అనూష, మున్సిపల్ కమిషనర్

ఉలవపాడు, న్యూస్‌టుడే

?: ఉలవపాడులోని పాతరైల్వేరోడ్డులో వీధిదీపాలు సక్రమంగా వెలగడంలేదు. – శ్రీకాంత్, ఉలవపాడు.
✓: పరిశీలించి వీధిదీపాలు వెలిగించే ఏర్పాటు చేయిస్తాను.–వీరయ్య, పంచాయతీ కార్యదర్శి.

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే:

?: చుండి గ్రామం నుంచి అంకభూపాలపురం వైపు వెళ్లే రహదారిలో 21, 22 నంబరు గల విద్యుత్తు స్తంభాలకు ఉన్న వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో అంధకారంగా మారుతోంది. – కోటయ్య, స్థానికుడు
✓: కొత్త స్తంభాలు వేయడంతో పలు చోట్ల ఇంకా దీపాలు బిగించలేదు. రెండు రోజులలో వీధి దీపాలను ఏర్పాటు చేయిస్తాను. – రవి, పంచాయతీ కార్యదర్శి

గుడ్లూరు, న్యూస్‌టుడే:

?: మండల కేంద్రం గుడ్లూరు కమ్మపాలెం నుంచి యాదవబజారు వచ్చే రహదారిలో వీధి దీపాలు వెలగడంలేదు. ఎం.మాలకొండయ్య
✓: ఇటీవలే గ్రామంలో దీపాలు ఏర్పాటు చేశాం. పరిశీలించి సరిచేయించి వెలిగించే విధంగా చూస్తాం. – నరేశ్, పంచాయతీ కార్యదర్శి

ప్రతిభా పోటీలతో నైపుణ్యం పెంపు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో శ్రీనివాసులు, ప్రిన్సిపల్ సౌజన్య

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందుతుందని ఎంఈవో 1 కత్తి శ్రీనివాసులు అన్నారు. సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో గతంలో పాఠశాల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ సౌజన్య, ఎంఈవో 1 శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. న్యాయ నిర్ణేతలుగా ఆర్. వెంకట్రావు, జి.వెంకట్, ఎస్ ఆంజనేయులు, తిరుమలరావు పాల్గొన్నారు. నిర్వాహకులుగా ఉపాధ్యాయులు ఎన్‌టి ప్రసాదు, శంకరరావు, మాల్యాద్రి పాల్గొన్నారు.

విజేతలు వీరే..: వ్యాసరచన పోటీల్లో షేక్ సమియా (శ్రీ విద్యానికేతన్), టి.లీలాక్షర (గురుకుల పాఠశాల), ఎం. కీర్తన (శ్రీవిద్యానికేతన్) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. చిత్రలేఖనంలో కె. సోమియా (బాలికల ఉన్నత పాఠశాల), పి.సమీక్ష (శ్రీవిద్యా నికేతన్), ఎం లక్ష్మీభార్గవి (గురుకుల పాఠశాల); ఉపన్యాసంలో ఎ వెన్నెల (ఊళ్లపాలెం ఉన్నత పాఠశాల), షేక్ గౌసియా సుహానా (శ్రీవిద్యానికేతన్), ఏవీ భార్గవి (శ్రీవిద్యానికేతన్); క్విజ్ పోటీల్లో కె.రిత్విక్ (శ్రీవిద్యానికేతన్), షేక్ రిహానా (భాష్యం పాఠశాల), ఎస్ రఘుపవన్‌జేయ (సెయింట్‌జోన్స్ పాఠశాల) సత్తా చాటారు.

సత్వర స్పందనతో ప్రాణదానం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు ఆ ప్రాంతంలో ఉన్న వారి సత్వర స్పందన వల్ల ఓ ప్రాణం కాపాడినట్లు అవుతుందని ఆర్డీవో టి.వి.నాగలక్ష్మి తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలో ఆసుపత్రులు, డిపో, పబ్లిక్ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తూ గోడపత్రాలను అంటించారు. ఆమె మాట్లాడుతూ సాయం చేసిన తరువాత పోలీసుల నుంచి తర్వాత రోజుల్లో విచారణ పేరుతో ఇబ్బందులు కలుగుతాయని అనేకమంది అపోహ పడుతున్నారని, సుప్రీంకోర్టు నిర్దేశం తర్వాత పూర్తిగా పరిస్థితి మారిందన్నారు. దీనిపై ప్రజలంతా అవగాహన చేసుకోవాలని కోరారు. బాధితులకు సాయం చేసిన వ్యక్తులకు జిల్లా కలెక్టర్ ద్వారా ఆర్థిక ప్రోత్సాహం అందజేసే అవకాశం ఉందన్నారు.

ఆర్టీసీ డిపోలో గోడపత్రాలు అంటిస్తున్న ఆర్డీవో నాగలక్ష్మి

తహసీల్దారు హనుమాయమ్మకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

శ్మశాన స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

లింగసముద్రం, న్యూస్‌టుడే: జంపాలవారిపాలెం ఎస్సీ కాలనీకు సంబంధించి శ్మశాన స్థలంను ఆక్రమించడంపై గ్రామస్థులు తహసీల్దారు హనుమాయమ్మ బుధవారం ఫిర్యాదు చేశారు. శ్మశానంలో గతంలో ఉన్న సమాధులను కూడా తొలగించి చదును చేశారన్నారు. ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. స్పందించిన తహసీల్దారు మాట్లాడుతూ వీఆర్వో, సర్వేయర్లను పంపి శ్మశానం చుట్టూ హద్దులు ఏర్పాటు చేయిస్తామన్నారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా

దర్శి, న్యూస్‌టుడే: దర్శి మాదాసు నారాయణ ఇండోర్ స్టేడియంలో పొదిలి షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఇందులో మొత్తం 94 జట్లు పాల్గొనగా ప్రథమ బహుమతిని తమిళనాడుకు చెందిన అజిత్, మణి, ద్వితీయ స్థానంలో పొదిలికి చెందిన రెహమాన్, రమేష్, తృతీయ స్థానంలో చిలకలూరిపేటకు చెందిన ఖాదర్‌మస్తాన్, నవీన్ నిలిచారు. యాభై ఏళ్లకు పైబడిన విభాగంలో ప్రథమ స్థానాన్ని పొదిలికి చెందిన అజీజ్, నాగేశ్వరరావు సాధించారు. దర్శికి చెందిన శ్రీను, పోలేశ్వరరావు ద్వితీయ, దర్శికి చెందిన రవికాంత్, సుబ్బారెడ్డి తృతీయ స్థానంలో నిలిచి ట్రోఫీలు అందుకున్నారు. టోర్నమెంట్ విజయవంతం అవటానికి సహకరించిన రవికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

పరిశుభ్రతపై పోలీసుల అవగాహన

ఉలవపాడు, న్యూస్‌టుడే: రోడ్ల పక్కనున్న చెత్తను పోలీసులు, గ్రామస్థులు తొలగించి పరిశుభ్రతను పాటించాలని అవగాహన కల్పించారు. ఉలవపాడులోని అలగాయపాలెం గేటుకు ఇరువైపులా రోడ్డుపక్కనున్న చెత్తను తొలగించారు. ఎస్సీకాలనీలోనూ చెత్తతొట్ల వద్ద పద్ధతి ప్రకారం చెత్తను కుండీల్లోనే వేయాలని ప్రజలకు తెలియజేశారు. అలాగే బహిరంగ ప్రాంతాల్లో మద్యం సేవించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతోపాటు, సిబ్బంది పాల్గొన్నారు.

అలగాయపాలెం రోడ్డులో చెత్తను కాల్చివేయిస్తున్న పోలీసులు

చిట్టడవిలా జగనన్న కాలనీ

పట్టణంలో ఇళ్లు లేని పేదల కోసం గత వైకాపా ప్రభుత్వంలో కొండి కందుకూరు పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ ప్రస్తుతం చిల్లచెట్లు మొలిచి చిట్టడవిని తలపిస్తోంది. సుమారు 450 మందికి నివేశనస్థలాలు మంజూరు చేసి అట్టహాసంగా పట్టాలు పంపిణీ చేశారు. అయితే పట్టణానికి 6 కి.మీ దూరంలో లేఅవుట్ ఏర్పాటు చేయడంతో లబ్ధిదారులెవరూ ఇళ్లు కట్టుకునేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో లేఅవుట్ కోసం ఖర్చు చేసిన సుమారు రూ.3.5కోట్లు వృథా అయ్యాయి. **కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే**

అంగన్‌వాడీల డిమాండ్ల సాధనకు సమ్మె నోటీస్

ఉలవపాడు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ డిమాండ్ల సాధనకై తలపెట్టిన సమ్మెను జయప్రదం చేసేందుకు అనుమతులు కోరుతూ సీడీపీవో మాధవీలతకు సమ్మెనోటీసును అందజేశారు. కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెలో ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని 183సెంటర్లనుంచి స్వచ్ఛందంగా పాల్గొంటారని నోటీసులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండల కన్వీనర్ వెంకయ్య పాల్గొన్నారు.

ఉలవపాడు సీడీపీవోకు సమ్మెనోటీస్ అందజేస్తున్న సీఐటీయు, ప్రాజెక్టు నాయకులు

ఏకీకృత కుటుంబ సర్వేపై సమీక్ష

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సుజాత

పొన్నలూరు, న్యూస్‌టుడే: పొన్నలూరు, సింగరబొట్లపాలెం, ఫైరెడ్డిపాలెం గ్రామ సచివాలయాలను బుధవారం ఎంపీడీఓ సుజాత సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయాలలో నిర్వహిస్తున్న ఏకీకృత కుటుంబ సర్వే పనితీరును పరిశీలించారు. గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతి రోజు రెండు సార్లు హాజరు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు గీత, నారాయణ, అరుణకుమారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత సైనికులకు ఇంటి స్థలాలివ్వండి

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురంలో విశ్రాంత సైనికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అయిదు ఏళ్లుగా ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విశ్రాంత సైనికుల గృహ బోర్డు సొసైటీ అధ్యక్షుడు ఎం.చిన్నయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట విశ్రాంత సైనికులు భారీ ఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన విశ్రాంత సైనికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇన్‌ఛార్జి ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి విశ్రాంత సైనికుడికి 175 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని 2008లో నూతన జీవో ఇచ్చిందన్నారు. జీవోకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు దాత చేయూత

పొన్నలూరు, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థిగా ఉన్న సయ్యద్ అహ్మద్ హుస్సేన్ బుధవారం రూ.40వేలను విరాళంగా అందజేశారు. విద్యార్థులకు శుద్ధ జలం అందించే ఆర్వో ప్లాంట్ మరమ్మత్తులకు గురైంది. వారి ఇబ్బందులు గుర్తించిన హుస్సేన్ సత్వరం స్పందించి ఈ నిధులు అందించారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.వెంకటేశ్వరరావు, దాత అహ్మద్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో వెంటనే ఆర్వో ప్లాంట్‌కు మరమ్మతులు చేయించి త్వరలో అందుబాటులోకి తెస్తానన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న అహ్మద్ హుస్సేన్

కనుల పండువగా వెంకన్న కల్యాణం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం శివారు గుండ్లకమ్మ నదీ తీరాన వెలసిన శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో 19వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వేంకటేశ్వరుని కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవస్థానంలోని స్థానిక శ్రీనివాస కల్యాణమండపంలో ప్రత్యేక పుష్పాలంకృత మండపంలో శ్రీలక్ష్మీ, పద్మావతీ అమ్మవార్లు, శ్రీవారి మూర్తులను ప్రధాన అర్చకుడు నరసింహాచారి బృందం సభ్యులు శోభాయమానంగా ముస్తాబుచేశారు. ఎటువంటి ఆటంకాలు కలగకుండా అధ్యక్ష కార్యదర్శులు మాలకొండ నరసింహారావు, రామకృష్ణారావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

కార్యక్రమానికి హాజరైన భక్తజన సందోహం

పశు పోషకులు ఆర్థిక వృద్ధి సాధించాలి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: పశు సంపద వృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు పశు సంవర్ధక శాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ టి.ఆర్.కె.ప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పి.తక్కెళ్లపాడులో ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పశు పోషకులు ప్రభుత్వ వనరులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. పాల ఉత్పత్తిని పెంచుకోవాలని తెలిపారు. పాడి రైతులకు పశుగ్రాసం పెంపకానికి ఎకరాకు రూ.66 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గొర్రెలు, మేకలకు డీవార్మింగ్ టీకాలు వేశారు. పశు సంవర్ధక శాఖ జేడీ వెంకటేశ్వరరావు, ఒంగోలు డివిజన్ డీడీ జయచంద్ర, పశు వైద్యాధికారిణి కె.అనూరాధ పాల్గొన్నారు.

నాచు పెంపకానికి సాయం

కొత్తపట్నం, న్యూస్‌టుడే: సముద్రంలో కనీసం ఉప్పు నీటి శాతం 30 నుంచి 36 ఉండే ప్రాంతంలో రాక్స్ ఏర్పాటు చేసి సముద్రపు నాచు ఎలా పెంచాలో మత్స్య శాఖ జేడీ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. బుధవారం కొత్తపట్నంలో మహిళా సమాఖ్య కార్యాలయంలో సముద్రపు నాచు పెంపకంపై మత్స్యకార గ్రామాల గ్రూపు లీడర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రూపులో ఆసక్తి ఉన్న సభ్యులను గుర్తించి ఆర్థిక సహాయం అందిస్తామని డీపీఎం రజనీకాంత్ అన్నారు.

పొగాకు బ్యారన్ దగ్ధం

మర్రిపూడి: ప్రమాదవశాత్తు పొగాకు బ్యారన్ దగ్ధమైన సంఘటన మండలంలోని గుండ్లసముద్రంలో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు..పరిమి వెంకటేశ్వర్లుకు చెందిన బ్యారన్‌లో పొగాకు క్యూరింగ్ జరుగుతుండగా ప్రమాదవశాత్తు కర్ర జారి గొట్టంపై పడటంతో మంటలు వ్యాపించి బ్యారన్ కాలిపోయింది. స్థానికులు మంటల ఆర్పేందుకు ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. ఫైరింజన్ వచ్చి మంటలు ఆర్పారు. రూ.రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

వలేటివారిపాలెం: పొగాకు క్యూరింగ్‌లో ఉన్న రెండు బ్యారన్‌లు అగ్నికి బుధవారం ఆహుతి అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చుండి గ్రామానికి చెందిన ఇరపని మాలకొండయ్య, రమణయ్యలకు రెండు జాయింట్ బ్యారన్‌లు కాలిపోయాయన్నారు. మాలకొండయ్య బ్యారన్‌లో అల్లుడు కర్రలు ప్రమాదవశాత్తు గొట్టాలపై పడటంతో మంటలు వ్యాప్తించి ఉంటాయని, అనంతరం జాయింట్ బ్యారన్‌లోకి మంటలు వ్యాప్తించి కాలిపోయాయన్నారు. ప్రమాదంలో సుమారు రూ.10లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధితులు చెప్పారు.

రెవెన్యూ కార్యాలయం తనిఖీ

పొన్నలూరు, న్యూస్‌టుడే: పొన్నలూరు తహసీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ హిమవంశీ బుధవారం సందర్శించారు. ఈ తనిఖీల్లో కార్యాలయంలో సిబ్బంది పనితీరు, ఫైళ్ల నిర్వహణ, రీ సర్వే రికార్డులను పరిశీలించారు. భూ సంబంధిత ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు తలెత్తకుండా సేవలను అందించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.పుల్లారావు, డీటీ స్రవంతి, ఆర్ఐ శివ, వీఆర్వోలు, సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ హిమవంశీ

గేట్ల సోకు.. నీరు లీకు

వృథాగా పోతున్న జలాలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: రామతీర్థం జలాశయం అవుట్‌ఫాల్ రెగ్యులేటర్ గేట్లకు ఎప్పుడు మరమ్మతులు చేస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. నాలుగు గేట్లకు ఇప్పటికే నిధులు మంజూరై టెండరు ప్రక్రియ కూడా పూర్తయి నెలలు గడుస్తున్నా ఇంత వరకు పనులు ప్రారంభించలేదు. రామతీర్థం జలాశయాన్ని 2009లో జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి అవుట్‌ఫాల్ రెగ్యులేటర్ గేట్ల ద్వారా విలువైన జలాలు లీకేజీల రూపంలో వృథాగా పోతున్నాయి. దీనిపై ఏటా 'ఈనాడు'లో వార్తలు ప్రచురితం కావడంతో తాత్కాలిక మరమ్మతులతో సరిపెడుతున్నారు. కూటమి ప్రభుత్వం డీఎంఎఫ్ నిధులు రూ.45 లక్షలు మంజూరు చేయగా టెండరు ప్రక్రియ జరిగి సుమారు నాలుగు నెలలు కావస్తోంది.

❐ ఈ ఏడాదైనా బాగు చేస్తారా?

తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు, మార్కాపురానికి చెందిన గుత్తేదారులు టెండరు దక్కించుకున్నట్లు సమాచారం. ఏడాది లోగా పనులు పూర్తి చేయాలి. జలాశయంలో నీటిమట్టం మరికొంత తగ్గిన తర్వాత పనులు ప్రారంభించనున్నారని అధికారులు చెబుతున్నారు. రామతీర్థం పూర్తిస్థాయి నీటి మట్టం 85.34 మీటర్లు కాగా ప్రస్తుతం 2.89 మీటర్లు ఉంది. గేట్లకు పైభాగంలో కట్ట ఏర్పాటు చేసి మరమ్మతులు చేసే అవకాశం ఉందని సమాచారం.

పత్రికా ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా నా క్లైంటుదారులు అయిన **తటపర్తి రమేష్ S/o. రాములు,** కావలి మరియు **మామిళ్ళపల్లి ఓంకార్ S/o. బ్రహ్మయ్య,** హైదరాబాద్ వాస్తవ్యులు సంజాయిషీ మేరకు ఈ పత్రికా ప్రకటన జారీచేయడమైనది.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లైంటుదారులు కొనుగోలు చేయదలచినారు. కావున ఆస్తిని గురించి ఎవ్వరికైనను ఎటువంటి ఆక్షేపణలు, క్లయిమ్‌లు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజులలోపు దిగువ చిరునామాకు వ్రాతపూర్వకంగా ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనియెడల ఈ ఆస్తి నిర్వాద, నిష్కళ్ళ ఆస్తి అని భావించి నా క్లైంటుదారులు కొనుగోలు చేయగలవారు అగుదురు.

షెడ్యూలు ఆస్తి

ఒంగోలు రి॥డి॥ ఏరియా, సింగరాయకొండ స॥రి॥ ఉలవపాడు మండలం, కె.రాజుపాలెం గ్రామం, సర్వే నెం. 142, రీసర్వే నెం. 142-4, పూర్తి విస్తీర్ణం: Ac. 13.48లో Ac. 0.52 1/4 సెంట్లు.

Item No:1 - తూర్పు: డొంక, **దక్షిణం:** కట్టా శ్రీనివాసులు గారి భూమి, **పడమర:** కట్టా మాలకొండయ్య గారి భూమి, **ఉత్తరం:** కట్టా వసంతరాజు భూమి.

Item No:2 - - do - Ac. 0.52 1/4 సెంట్లు. **తూర్పు:** డొంక, **దక్షిణం:** కట్టా రవి భూమి, **పడమర :** కట్టా మాలకొండయ్య గారి భూమి, **ఉత్తరం:** కట్టా మధుబాబు భూమి.

Item No:3 - - do - Ac. 0.52 1/4 సెంట్లు. **తూర్పు:** డొంక, **దక్షిణం:** గవర్నమెంటు పోరంబోకు భూమి, **పడమర :** కట్టా మాలకొండయ్య భూమి, **ఉత్తరం:** కట్టా రవి భూమి.

Item No: 4 - - do - Ac. 0.52 1/4 సెంట్లు. **తూర్పు:** డొంక, **దక్షిణం:** కట్టా వసంతరావు భూమి, **పడమర :** కట్టా మాలకొండయ్య భూమి, **ఉత్తరం:** జవ్వాజి సుబ్బరాయుడు భూమి.

ఇట్లు: N.S. Kiran Kumar, B.A.,L.B.L., Advocate,
బంగ్లావీధి, సబ్‌కోర్టు దగ్గర, కావలి

(c) eenadu

అద్దంకి

•అద్దంకి • దర్శి

అద్దంకి మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం

మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ ఎస్తేరమ్మ

అద్దంకి, న్యూస్‌టుడే : అద్దంకి మున్సిపల్ సమావేశంలో మిగులు బడ్జెట్‌ను పాలకమండలి ఆమోదించింది. మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం ప్రారంభమైంది. అంతకు ముందే బడ్జెట్ అంచనాలతో కూడిన అజెండాను సభ్యులకు అందించారు. ప్రారంభ నిల్వ, జమ కలిపి మొత్తం రూ. 36,26,29,840 కాగా, ఖర్చులుగా రూ. 24,27,65,000 తేల్చారు. దీంతో రూ. 11,98,64,840 మిగులు బడ్జెట్ ప్రతిపాదనల్ని సభ్యులు ఆమోదించారు. అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు, కమిషనర్ డి. రవీంద్ర, మేనేజరు వి. శ్రీదేవి, ఏఈ లోకేశ్, పురపాలక అధికారులు పాల్గొన్నారు. 2025-26 సవరించిన బడ్జెట్, 2026-27 బడ్జెట్ అంచనాలకు సంబంధించి గణాంకాలు మాత్రమే చదవడంతో సమావేశం ముగిసింది. బడ్జెట్ ఆమోదం జరిగినట్లు ఛైర్‌పర్సన్ ఎస్తేరమ్మ ప్రకటించిన తరువాత కొందరు సమావేశానికి హాజరుకావటం విశేషం.

పచ్చదనం పెంపునకు కృషి

మొక్కలతో ఆర్టీసీ డిపో మేనేజరు రామ్మోహనరావు, సిబ్బంది

అద్దంకి, న్యూస్‌టుడే : రోజుకో మొక్క.. ఇంటికో చెట్టు నినాదంతో బుధవారం ఉదయం అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ గ్యారేజీ వద్ద మొక్కలు నాటారు. 'ఆ నలుగురు' ఛారిటబుల్ ట్రస్టు తరపున సంఘ సేవకులు రాచుమల్లు శివాంజనేయులు నేతృత్వంలో ఆర్టీసీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ వద్ద 15 మొక్కలు నాటినట్లు శివాంజనేయులు తెలిపారు. గ్రీన్ అద్దంకిలో భాగంగా ఖాళీ ప్రదేశాల్లో పచ్చదనం పెంపునకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నీళ్లు పోసి వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. దాతలు మొక్కలు సమకూర్చేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు.

పూడిక తీయించాలని వినతి

దర్శి, న్యూస్‌టుడే: దర్శి పట్టణంలోని మూడో వార్డు సైడు కాలువల్లో మురుగు నిలిచి ప్రజలు అవస్థలు పడుతున్నారు. పూడిక తీసి, కాలువలను శుభ్రం చేయాలని మహిళా సంఘం మండల అధ్యక్షురాలు తాండవ లక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరీష్‌కు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో పద్మ, రంగమ్మ, భాగ్యలక్ష్మి, రైతుసంఘం నాయకులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

29 గ్రామాలకు నీటి సరఫరా నిలిపివేత

దొనకొండ, న్యూస్‌టుడే: దొనకొండ మండలంలోని చందవరం-1 చెరువు మరమ్మతులు బుధవారం నుంచి మొదలు కావటంతో 25 రోజులు సరఫరా నిలిపివేస్తున్నారు. దీంతో 29 గ్రామాలకు మంచినీరు సరఫరా కాదని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్‌కుమార్ చెప్పారు. సంపు, ఫిల్టర్‌బెడ్లు, పైపులైను మరమ్మతులకు రూ. 2.55 కోట్లు మంజూరయ్యాయని 1982లో నిర్మించిన చెరువు కావడంతో నిర్వహణ పనులు చేయిస్తున్నామన్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయించి నీటి సరఫరా పునరుద్ధరిస్తామన్నారు.

యువకుడికి గాయాలు

అద్దంకి : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి గాయాలయ్యాయి. ఈ సంఘటన శింగరకొండ రోడ్డులో బుధవారం జరిగింది. 108 సిబ్బంది సమాచారం మేరకు.. అద్దంకికి చెందిన హరిబాబు నడిచి వెళుతుండగా, లారీ ఢీకొనగా గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని అద్దంకి ఆసుపత్రిలో చేర్పించారు.

కలలు కన్నారు.. కొలువు పట్టారు

యువ

మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ఆ యువకులు ఉన్నత కొలువులే లక్ష్యంగా అడుగులేశారు.. ఆ మేరకు ప్రణాళిక రచించి అహరహం శ్రమించారు.. ఏపీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటి విజయతీరం చేరారు.

- న్యూస్‌టుడే, ముండ్లమూరు, మేదరమెట్ల, దర్శి

కుటుంబ నావ కష్టాల్లో చిక్కినా..

ముండ్లమూరు మండలం నూజెళ్లపల్లికి చెందిన జాష్టి వెంకటేశ్వర్లుది మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోవడంతో కుటుంబ నావ ఒక్కసారే తల్లకిందులైంది. తల్లి పద్మ, అన్నలు వ్యవసాయం చేస్తూ చదివించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి అన్నింటా ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రాథమిక విద్య గ్రామంలో సాగింది. ఆరు నుంచి ఇంటర్మీడియట్ వరకు అద్దంకిలో పూర్తిచేశారు. బీటెక్ ఒంగోలు చదివాక సివిల్ సర్వీసెస్ లక్ష్యంగా హైదరాబాద్‌లో శిక్షణ తీసుకున్నారు. ఆ సమయంలో గ్రూపు- 2 పరీక్షలు రాశారు. ఫలితాల్లో జనరల్ కేటగిరీలో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. గ్రూపు-1 లో ఇంటర్వ్యూ కూడా పూర్తయిందని, ఫలితాల కోసం వేచి చూస్తున్నానని ఆయన చెప్పారు. ఐఏఎస్ కావాలన్నదే తన లక్ష్యమని, ఆ మేరకు నిరంతరం శ్రమిస్తున్నానన్నారు.

అపజయం ఎదురైనా..నిరుత్సాహ పడక..

ఒకటి రెండూ కాదు ఏడేళ్ల నుంచి ఆయన పడిన శ్రమకు ఫలితం దక్కింది. అపజయం ఎదురైనా నిరాశ చెందక రెట్టించిన ఉత్సాహంతో ఆయన ప్రయత్నించారు. గ్రూప్-2 సాధించాలన్న కలను నెరవేర్చుకున్నారు. బుధవారం ప్రకటించిన ఏపీపీఎస్సీ గ్రూప్-2 ఫలితాల్లో కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామానికి చెందిన డాక్టర్ కొర్రపాటి సురేష్ డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. తల్లిదండ్రులు సుబ్బారావు, రామసీతమ్మ. పేద రైతు కుటుంబానికి చెందిన ఆయన ఎంతో శ్రమించి ఎంఎస్సీ..ఆ తర్వాత పీహెచ్‌డీ పూర్తిచేశారు. ఆయన ప్రస్తుతం కొరిశపాడు మండలంలోనే పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 2019 నుంచి గ్రూప్ ఏపీపీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

నిత్యం పదిహేను గంటలు శ్రమించి..

ఆయన నిత్యం పదిహేను గంటల పాటు శ్రమించారు. అనుకున్న ఉద్యోగం సాధించారు. ఆయనే పవన్‌కుమార్. తండ్రి రామారావు దర్శి మండల సామంతపూడికి చెందినవారు. ఆయన ప్రస్తుతం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. పవన్ చిన్ననాటి నుంచి చదువులో ప్రతిభ కనపరుస్తున్నారు. దర్శిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదివి 9.8 జీపీఏ సాధించారు. విజయవాడలో ఇంటర్ ఎంపీసీలో 983 మార్కులు పొందారు. అనంతరం జాతీయ స్థాయిలో మంచి ర్యాంకు సాధించి జలంధర్ నిట్‌లో సీఎస్సీ విభాగంలో ఇంజినీరింగ్‌లో పూర్తిచేశారు. సివిల్స్‌లో ర్యాంకు సాధించటమే లక్ష్యంగా తొలుత ఆన్‌లైన్‌లో.. అనంతరం హైదరాబాద్‌లో ఆరు నెలలుగా శిక్షణ తీసుకుంటున్నారు. రోజుకు పదిహేను గంటలు కష్టపడుతున్నట్లు పవన్‌కుమార్ తెలిపారు. కోచింగ్‌తో పాటు నిత్యం పత్రికలు చదివి మెటీరియల్ సిద్ధం చేసుకుంటున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో మంగళవారం విడుదల చేసిన గ్రూప్స్ ఫలితాల్లో సచివాలయ ఏఎస్వోగా ఎంపికయ్యారు. గ్రూప్-1 పరీక్షలో విజయం సాధించటమే లక్ష్యంగా శిక్షణ తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఎక్కడికీ పయనం.. ఎందుకీ చెలగాటం..

పొగాకు, కట్టెల ట్రాక్టర్ తొట్టి అంచులపై నిలబడి కూలీలు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. అద్దంకి ప్రాంతంలో తరచూ దుర్ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. పనులకు తీసుకెళ్లేవారు సైతం ఎలాంటి జాగ్రత్తలు పాటించడం లేదు. ట్రాలీకి ఇరువైపులా కూలీలను కూర్చోబెట్టుకుని ప్రయాణిస్తున్నారు. అప్పుడప్పుడు పోలీసులు అవగాహన కల్పిస్తున్నా ఫలితం ఉండటం లేదు. బుధవారం అద్దంకి పట్టణంలో కూలీలు నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తుండగా తీసిన చిత్రమిది. **- న్యూస్‌టుడే, అద్దంకి**

చెప్పినా చెవికెక్కదు.. బోర్డు పెట్టినా పట్టదు..

పరిశుభ్ర పల్లెల కోసం ప్రభుత్వం ఓ వైపు కృషిచేస్తున్నా.. స్థానికుల్లో సామాజిక స్పృహ కరవవుతోంది. చెత్త సంపద తయారీ కేంద్రాల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తున్నా గ్రామీణుల్లో స్పందన కరవవుతోంది. కొరిశపాడులో రోడ్డు పక్కన చెత్త వేయవద్దని పంచాయతీ అధికారులు బోర్డులు ఏర్పాటు చేసి.. ఉల్లంఘించిన వారిపై జరిమానా విధిస్తామని అందులో పేర్కొన్నారు. అయితే ఇవేమీ వారికి పట్టడం లేదు. స్థానికులకు అవగాహన కల్పిస్తున్నామని ఎంపీడీవో రాజ్యలక్ష్మి తెలిపారు. **- న్యూస్‌టుడే, మేదరమెట్ల**

పచ్చదనం పెంచమంటే.. మొక్కలు ఎండబెట్టారు

పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకంతో పాటు వాటిని పరిరక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. అయితే క్షేత్ర స్థాయిలో మాత్రం అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. కొరిశపాడులోని ఎంఈవో కార్యాలయం సమీపంలోని చెట్టు కింద పదుల సంఖ్యలో మొక్కలు ఎండిపోయి కనిపిస్తున్నాయి. ఇటీవల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటేందుకు అక్కడికి వాటిని తీసుకొచ్చారు. అయితే నాటకపోవడంతో అవి ఎండిపోయాయి.

- న్యూస్‌టుడే, మేదరమెట్ల

పేరుకే షెల్టరు.. బస్సులు మాత్రం నిలపరు



వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన బస్ షెల్టర్లు ప్రయాణికులకు ఏమాత్రం ఉపకరించడం లేదు. అద్దంకి- నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై వి. కొప్పెరపాడు వద్ద బస్సు షెల్టర్ ఏర్పాటుచేశారు. అయితే అక్కడ బస్సులు నిలపరు. దీంతో ఎండలో ఎండుతూ.. వానలో తడుస్తూ విద్యార్థులు రోడ్డు పక్కనే నిరీక్షిస్తున్నారు. దీనిపై అద్దంకి ఆర్టీసీ డిపో అధికారికి ఎస్ఎంసీ ఛైర్మన్ పలుసార్లు ఫిర్యాదుచేసినా స్పందన కరవైంది. ఆ ప్రాంతంలోని స్కూళ్లకు పెద్దసంఖ్యలో విద్యార్థులు వస్తుంటారు. అధికారులు వెంటనే స్పందించి షెల్టర్ వద్దే బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బల్లికురవ,**

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా

అందుకున్న ట్రోఫీలతో అజీజ్, నాగేశ్వరరావు

దర్శి, న్యూస్‌టుడే: దర్శి మాదాసు నారాయణ ఇండోర్ స్టేడియంలో పొదిలి షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఇందులో మొత్తం 94 జట్లు పాల్గొనగా ప్రథమ బహుమతిని తమిళనాడుకు చెందిన అజిత్, మణి, ద్వితీయ స్థానంలో పొదిలికి చెందిన రెహమాన్, రమేష్, తృతీయ స్థానంలో చిలకలూరిపేటకు చెందిన ఖాదర్‌మస్తాన్, నవీన్ నిలిచారు. యాభై ఏళ్లకు పైబడిన విభాగంలో ప్రథమ స్థానాన్ని పొదిలికి చెందిన అజీజ్, నాగేశ్వరరావు సాధించారు. దర్శికి చెందిన శ్రీను, పోలేశ్వరరావు ద్వితీయ, దర్శికి చెందిన రవికాంత్, సుబ్బారెడ్డి తృతీయ స్థానంలో నిలిచి ట్రోఫీలు అందుకున్నారు. టోర్నమెంట్ విజయవంతం అవటానికి సహకరించిన రవికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళ మృతిపై అధికారుల విచారణ

దస్త్రాలు పరిశీలిస్తున్న రెవెన్యూ, పోలీసు అధికారులు

తాళ్లూరు, న్యూస్‌టుడే : దోసకాయలపాడులో ఓ మహిళ మృతిపై బుధవారం అధికారులు విచారణ చేపట్టారు. తహసీల్దారు బీవీ. రమణారావు, ఎస్సై ఎస్. మల్లికార్జునరావు ఆధ్వర్యంలో సిబ్బంది దీనిపై ఆరా తీశారు. గ్రామానికి చెందిన పాలపర్తి వెంకటరత్నం, సుబ్బులు కుమార్తె పాలపర్తి కరుణమ్మ(35)ను తాళ్లూరుకు చెందిన చిన పేరయ్యకిచ్చి వివాహం చేయగా. .కొంతకాలం తర్వాత వారు విడిపోయారు. గతేడాది నవంబరు 21న ఆమె అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిలో మృతిచెందింది. సోదరి మృతిపై అనుమానాలున్నాయని సోదరుడు ఫిర్యాదు చేయడంతో ఆమె మృతదేహాన్ని బయటకు తీసి ఒంగోలు రిమ్స్ వైద్యశాల నుంచి విచ్చేసిన ప్రత్యేక వైద్యులతో పోస్టుమార్టం చేయించారు.

భూసారం ఆధారంగా ఎరువుల వినియోగం

దర్శి, న్యూస్‌టుడే: భూసారం ఆధారంగా ఎరువులు వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు అన్నారు. దర్శి కేవీకేలో రైతులకు బుధవారం మానవ వనరుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ డైరెక్టర్ రత్నమంజుల, విజయవాడ సస్యరక్షణ కేంద్రం సహాయ సంచాలకులు డా. కె. వీరయ్యచౌదరితో కలిసి పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో విత్తనశుద్ధి, తెగుళ్లను నివారించే ట్రైకోడెర్మా విరిడి తయారీ, వినియోగం గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో కేవీకే కోఆర్డినేటర్ డా. రమేష్, ఏపీపీవో అనిల్‌కుమార్, ఏవో రాధ, ఇతరులు పాల్గొన్నారు.

● దర్శి వ్యవసాయ పరిశోధనాకేంద్రంలో శిక్షణ, సందర్శన కార్యక్రమం ప్రధాన శాస్త్రవేత్త డా. సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. శాస్త్రవేత్తల సలహాలతో పంటల సాగు, సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని వక్తలు కోరారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

పాఠశాల నిధులపై సమీక్ష

సంతమాగులూరు, న్యూస్‌టుడే: సంతమాగులూరు ఎంఈవో కార్యాలయాన్ని అకౌంట్స్ అధికారి సైదావలీ బుధవారం సందర్శించారు. అనంతరం దస్త్రాలు పరిశీలించారు. మండలంలోని 22 పాఠశాలల నిధుల విడుదలకు సంబంధించిన ఖర్చుల వివరాలపై సమీక్షించి విద్యాశాఖ అధికారులకు సూచనలు చేశారు. పరిశీలనలో ఎంఈవోలు వి. కోటేశ్వరరావు, దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఎన్సీపాలెంలో పరిశుభ్రతా చర్యలు

స్పందనకు వందనం

తాళ్లూరు, న్యూస్‌టుడే : నాగంబొట్లపాలెంలో నెలకొన్న అపరిశుభ్రత కారణంగా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై 'ఈనాడు'లో పలు దఫాలుగా చిత్రవార్తలు ప్రచురితం కావడంతో ఎంపీడీవో అజిత, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు స్పందించారు. వెంటనే పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని సర్పంచి సీహెచ్. సుబ్బారావుకు సూచించారు. దీంతో ఆయన గత నాలుగైదు రోజులనుంచి పలువురు పారిశుద్ధ్య సిబ్బంది, మరికొందరు కూలీలతో కాలువల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారం తొలగింపజేయిస్తున్నారు.

ఉత్తమ అధికారులకు సత్కారం

దర్శి, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా ప్రశంసాపత్రాలు అందుకున్న ఎంఈవో రమాదేవి, ఎంపీఐ రవికుమార్‌ను మానవత సేవా సంస్థ సభ్యులు బుధవారం ఘనంగా సత్కరించారు. వారి కార్యాలయాల వద్ద శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు.

మోపర్తిని పరామర్శించిన గరటయ్య

లక్ష్మీకాంతమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న గరటయ్య

రావినూతల (మేదరమెట్ల): కొరిశపాడు మండలం రావినూతల గ్రామానికి చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ మోపర్తి శేషారావు తల్లి లక్ష్మీకాంతమ్మ కొద్దిరోజుల క్రితం మరణించారు. మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య బుధవారం శేషారావు కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మీకాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బాచిన కృష్ణచైతన్య, పీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ ఈదర మోహన్‌బాబు, నాదెండ్ల దశరథ రామయ్య, కంచర్ల శ్రీకృష్ణ, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ప్రణాళికతో మంచి ఫలితం

దర్శి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక రచించుకుని చదివితే మంచి ఫలితం దక్కుతుందని ఎంఈవో రమాదేవి అన్నారు. చందలూరు జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం హెచ్ఎం గురుప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వైద్యులు శ్రీనివాసరావు, బ్లెస్సీ, రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

జె.పంగులూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సురక్షిత జలాన్నే వినియోగించాలని దాతలు కక్కెర పద్మజ, వెంకటేశ్వర్లు దంపతులు అన్నారు. పంగులూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంట్ మరమ్మతుల నిమిత్తం పాఠశాల స్థల దాత వసంత నారాయణ మనవరాలు కక్కెర పద్మజ వెంకటేశ్వర్లు దంపతులు రూ. 25 వేలు విలువైన సామగ్రి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయుల బృందం కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా

తమ్మవరం (మేదరమెట్ల), న్యూస్‌టుడే: గ్రామాలకు నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నామని ఈఈ నల్లూరి మస్తాన్‌రావు అన్నారు. కొరిశపాడు మండలం తమ్మవరంలో పూర్తయిన విద్యుత్తు పనులను ఆయన బుధవారం పరిశీలించారు. మంత్రి గొట్టిపాటి ఆదేశంతో గ్రామంలో రూ. 1.32 కోట్లతో పనులు చేపట్టామని ఈఈ తెలిపారు. 425 నూతన స్తంభాలను, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయగా, వాటిని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో అద్దంకి డీఈఈ టి. దామోదరం, ఏఈ శ్రీనివాసరావు, కరిచేటి రాంబాబు, ఆర్. ఆంజనేయులు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి: ఉపకేంద్రాల ఏర్పాటుతో లో ఓల్టేజీ సమస్యకు పరిష్కారం లభించినట్లవుతుందని విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్‌రావు అన్నారు. అద్దంకి మండలం పేరాయపాలెంలో రూ. 4.63 కోట్లు, జె. పంగులూరు మండలం టి. కొప్పెరపాడులో రూ. 4.36 కోట్లు, మార్టూరు మండలం కోలలపూడిలో రూ. 4.04 కోట్ల అంచనాతో ఉపకేంద్రాలు మంజూరయ్యాయన్నారు. దీంతో విద్యుత్తు సమస్యలు తగ్గుతాయన్నారు.

మైలవరం రహదారి నిర్మాణం ప్రారంభం

వెంపరాల వద్ద జరుగుతున్న బీటీ రోడ్డు పనులు

వెంపరాల(అద్దంకి), న్యూస్‌టుడే : వెంపరాల-ఉప్పలపాడు-మైలవరం బీటీ రహదారి పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. నాబార్డు నిధులతో 10.2 కి.మీ. బీటీ రహదారి నిర్మాణానికి గతేడాది అక్టోబరులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ శంకుస్థాపన చేశారు. 2019 మార్చిలో ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఎన్నికల అనంతరం అధికారం చేపట్టిన వైకాపా నాయకులు నిర్మాణం గురించి పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత శాంతినగర్ నుంచి వెంపరాల, ఉప్పలపాడు మీదుగా మైలవరం వరకు తారు రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించారు. అలాగే మైలవరం నుంచి వెలమవారిపాలెం, కొత్తూరు మీదుగా వి. కొప్పెరపాడు వరకు కూడా మరో రహదారి నిర్మాణానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ శంకుస్థాపన చేశారు. రెండు రహదారుల గుత్తేదారు ఒకరే అయినందున వేగంగా బీటీ పనులు చేపట్టినట్లు పంచాయతీరాజ్ డీఈ నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం శాంతినగర్ నుంచి వెంపరాల వరకు నిర్మాణం పూర్తి అయినట్లు ఆయన చెప్పారు.

వేర్వేరుగా చెత్త సేకరణ

తాళ్లూరు, న్యూస్‌టుడే : మండలంలోని తూర్పుగంగవరం సచివాలయం వద్ద బుధవారం స్థానికులకు ప్లాస్టిక్ బకెట్లను పంపిణీ చేశారు. ప్రజలందరూ తడి, పొడి చెత్తలను వేర్వేరుగా వేసేందుకు వీలుగా రెండు రకాల బకెట్లను కార్యదర్శి నాగమల్లీశ్వరి అందజేశారు. మండల తెదేపా నాయకుడు జి. వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు అదుపుతప్పి..

అద్దంకి, న్యూస్‌టుడే : నామ్ రహదారిపై అద్దంకి భవానీకూడలి సమీపంలో బుధవారం త్రుటిలో ఓ భారీ ప్రమాదం తప్పింది. శింగరకొండ వైపు నుంచి అద్దంకి పట్టణం లోపలకు ఓ లారీ ప్రవేశిస్తోంది. ఇదే సమయంలో కలవకూరు రోడ్డు మలుపులో నుంచి ధాన్యం లోడుతో మరో వాహనం వస్తోంది. ఈ రెండు వాహనాలు దామావారిపాలెం మలుపు వద్ద ఒకదాన్నొకటి రాసుకుంటూ దూసుకుపోయాయి. దీంతో ఓ వాహనంలో ధాన్యం బస్తాలు ఎగిరి కిందపడ్డాయి. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. అయితే ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

కురిచేడు, న్యూస్‌టుడే

?: ఆవులమంద పంచాయతీలోని ఎం. గంగవరంలో దోమల బెడద ఎక్కువగా ఉంది. రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. నివారణకు చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం. **- రమణ, స్థానికుడు**

✓: రెండు రోజుల్లో గ్రామంలోని అన్ని కాలువల్లో బ్లీచింగ్ చల్లించి దోమల నివారణకు చర్యలు చేపడతాం.

- మధు, పంచాయతీ కార్యదర్శి

ముఖహాజరుతో సరి.. ఆపై పత్తా ఉండరు మరి

• సచివాలయాల్లో సిబ్బంది తీరు

తూర్పుచౌటపాలెం సచివాలయంలో ఇటీవల సకాలంలో విధులకు హాజరుకాకపోవడంతో ఖాళీగా కుర్చీలు

న్యూస్‌టుడే, దర్శి

నియోజకవర్గ కేంద్రమైన దర్శితో పాటు మండలంలోని పలు సచివాలయాల్లో ఉద్యోగులు, ముఖ్యంగా కార్యదర్శులు సకాలంలో విధులకు హాజరుకాకపోవడంతో సేవలకు అంతరాయం కలుగుతోంది. సమయానికి రాకపోవటం.. సర్వేల పేరుతో ముఖ హాజరు వేసుకుని వెళ్లటంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు అవస్థలు పడుతున్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, విద్యుత్తు మీటర్లు, ఇంటి పన్నుల చెల్లింపు, ఇతర పనుల కోసం సచివాలయాలకు వచ్చిన వారికి ఎవరూ సమాధానం చెప్పేవారే కరవయ్యారు. దీంతో కార్యాలయాల చుట్టూ పలుమార్లు తిరిగినా ఫలితం ఉండటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దీనికితోడు పలు గ్రామాల్లో ఇన్‌ఛార్జి కార్యదర్శులే దిక్కవటంతో ఎవరిని సంప్రదించాలో తెలియడంలేదు.

ఇన్‌ఛార్జులతో..

దర్శి మున్సిపాలిటీ పరిధిలో అయిదు, మండలంలో పద్దెనిమిది సచివాలయాలున్నాయి. దర్శి పట్టణంలో 17 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తుండగా, కేవలం రెండు సచివాలయాలకు మాత్రమే కార్యదర్శులు న్నారు. రెండో సచివాలయంలో కేవలం ఇద్దరు ఉద్యోగులు పనిచేస్తున్నారు. మండలంలోని 18 సచివాలయాల్లో 155 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. 12 సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో కార్యదర్శులు లేక ఇన్‌ఛార్జులే విధులు నిర్వర్తిస్తున్నారు. అయిదు సచివాలయాల్లో విద్యుత్తు లైన్‌మెన్‌లు లేరు. మూడు సచివాలయాల్లో వ్యవసాయ సహాయకులు లేరు. మేజరు గ్రామాల్లో ఇన్‌ఛార్జ్ కార్యదర్శులు విధులు చేపడుతుండటంతో ఎప్పుడో వస్తారో.. తెలియని పరిస్థితి. పలువురు సచివాలయానికి వచ్చి ముఖ హాజరు వేసుకుని వెళుతున్నారు. దర్శి మండలంలో సచివాలయ ఉద్యోగులు కేవలం 60 నుంచి 65 శాతం మంది ముఖ హాజరు వేస్తూ జిల్లాలో అడుగు భాగంలో ఉన్నారు. పనుల నిమిత్తం ప్రజలు ఫోన్‌చేస్తే సిబ్బంది సక్రమంగా స్పందించడం లేదన్న ఫిర్యాదులు న్నాయి. తరచూ ఉద్యోగులు ఎంపీడీవో కార్యాలయం లేదా మరో కార్యాలయానికి వెళ్లామని చెబుతున్నారని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విధి నిర్వహణలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్న వారిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో కల్పనను వివరణ కోరగా.. ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ముఖ హాజరు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.


శ్రద్ధాంజలి

ప్రేమా, ఆదరణ, ఆప్యాయతానురాగాలను మాకు పంచి
అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన
కీ॥శే॥ కోనేటి అంజయ్య గారి మరణం మాకు తీరని లోటు
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
శోకతప్త హృదయాలతో అంజలి ఘటిస్తూ...

భార్య: కోనేటి అంజమ్మ

కుమారులు - కోడళ్ళు
కోనేటి శ్రీనివాసరావు - హిమబిందు
కోనేటి నాగేశ్వరరావు - మాధవి

కుమార్తె - అల్లుడు
ఉన్నం అరుణ - రామచంద్రరావు(లేట్)
మనుమలు, మనుమరాళ్ళు, సోదరులు
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

కీ॥శే॥ కోనేటి అంజయ్య గారు
దామావారిపాలెం, అద్దంకి
మరణం: 15-01-2026

పెద్దకర్మ: నేడు ది 29-1-2026 గురువారం అద్దంకి దామావారిపాలెంలోని మా స్వగృహం నందు జరుగును.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చీమకుర్తి, కొత్తపట్నం: ఆర్ఎల్‌పురం ఉప కేంద్రం పరిధిలో నూతన విద్యుత్తు లైన్ పనులు జరుగుతున్నందున గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సరఫరా నిలిచిపోతుందని చీమకుర్తి డీఈ మోహన్‌రావు తెలిపారు. కొత్తపట్నంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదు.

గుజరాత్‌లో శిక్షణకు కమిషనర్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు గురు, శుక్రవారాల్లో గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగే నక్ష శిక్షణలో పాల్గొంటారు. నగరంలో నక్ష సర్వే పూర్తయింది. ప్రస్తుతం మ్యాప్‌ల తయారీ జరుగుతోంది. అన్ని దశలు పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తే రూ.50 కోట్లు విడుదల చేస్తారు. ఫిబ్రవరిలో ముందుగా రూ.30 కోట్లు రానున్నాయి.

కంప్యూటర్ శిక్షణ

సంతనూతలపాడు: ఎండ్లూరు డొంకలోని మహిళా ప్రాంగణంలో నిరుద్యోగ మహిళలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నట్లు ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జె.రవితేజ యాదవ్ పేర్కొన్నారు.

నేడు సత్యనారాయణస్వామి వ్రతం

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మల్లవరం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం ఉదయం 9 గంటలకు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించనున్నట్లు శ్రీ వేంకటేశ్వరస్వామి సేవా సమితి సభ్యులు తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీ వాసవి ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో భీష్మ ఏకాదశి సందర్భంగా వ్రతం చేయనున్నట్లు చెప్పారు.

నడిచే ధైర్యం.. ఆత్మస్థైర్యం

రవీంద్రను సత్కరిస్తున్న శ్రీహర్షిణి కళాశాల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్, డీన్ డి.ఆంజనేయులు, జరుగుమల్లి తహసీల్దార్ పసుపులేటి మురళి, టంగుటూరు ఎంఈవో ఆనందరావు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, ఏపీటీసీఏ జిల్లా అధ్యక్షుడు జయ్‌కుమార్, జీఎం శివరావు

మోతుకూరి రవీంద్రబాబు. ఇతను యువతకు ఓ ఐకాన్. ఇతని చిన్నప్పుడే పోలియోతో కాళ్లు పనిచేయకపోయినా.. తన సంకల్ప బలమే నడిపించింది. ఒంగోలు నగరానికి చెందిన ఈయన గ్రూప్-2లో మున్సిపల్ కమిషనర్ కొలువు ఎలా కొట్టారో చూస్తే.. అతని ఆత్మస్థైర్యం ముందు అన్నీ చిన్నబోతాయి.

పేదరికంలో పుట్టారు. తల్లిదండ్రుల కష్టంతో చదివి పది, ఇంటర్‌లో మంచి మార్కులతో ఉత్తీర్ణుడయ్యారు. డైట్ సెట్‌లో రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకు సాధించి మైనంపాడు డైట్‌లో టీటీసీ పూర్తి చేశారు. 2001లో ఓపెన్ కేటగిరీలో మెరిట్ సాధించి టీచర్ పోస్టులో చేరి తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేర్చారు. అంతటితో ఆగలేదు.. సివిల్స్ కొట్టాలనే ఆలోచన ఉన్నా గ్రాడ్యుయేషన్ పూర్తి కాలేదు. ఒక వైపు డీఎస్సీకి సాధన చేసే అభ్యర్థులకు ఉచితంగా జీకే, కరెంట్ అఫైర్స్ క్లాసులు చెబుతూ మరో వైపు డిగ్రీ పూర్తి చేశారు. తన సివిల్స్ కలను నిజం చేసుకోవాలని అప్పటికే టీచర్‌గా చేస్తున్న అతను ఏడాది పాటు సెలవు పెట్టి శిక్షణ పొందారు. త్రుటిలో సివిల్స్ కల చేజారింది. తర్వాత ఉపాధ్యాయ విధుల్లో చేరి సివిల్స్ సాధనలో తను నేర్చుకున్న జ్ఞానాన్ని సాయంత్రం వేళ పది మంది నిరుద్యోగ అభ్యర్థులకు చెబుతూ మరింత రాటుదేలారు. ఈ తరుణంలో ఏపీపీఎస్సీ నుంచి గ్రూప్-1 నోటిఫికేషన్ వచ్చింది. దానిలో ప్రిలిమ్స్ పాసై, మెయిన్స్ వరకు వెళ్లారు. దురదృష్టవశాత్తూ తీవ్ర అనారోగ్యం పాలై పరీక్షకు హాజరుకాలేకపోయారు. ఈ తరుణంలో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని భార్య గమనించి మానసిక స్థైర్యాన్ని నూరిపోసింది. 2016లో గ్రూప్-2 రాసి విజయం సాధించి ఆర్అండ్‌బీలో నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టు సాధించారు. కానీ ఇంతలోనే విధి వక్రీకరించింది. తండ్రి మరణాన్ని తట్టుకోలేకపోయారు. బాధలో ఉన్న తల్లి, ఇద్దరు చెల్లెళ్లకు ఆసరాగా నిలవాలని ఆ ఉద్యోగం వదులుకుని మళ్లీ ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. గ్రూప్స్ సాధించాలనే తన లక్ష్యాన్ని వీడలేదు. 2023లో నోటిఫికేషన్ రాగా పట్టువదలని విక్రమార్కునిలా కమిషనర్ పోస్టుకు సాధించారు.

– ఒంగోలు నగరం, న్యూస్‌టుడే

నమ్మకం నిలబెట్టింది.. ఉద్యోగం తెచ్చిపెట్టింది

ఒంగోలు, న్యూస్‌టుడే: శ్రమ నీ ఆయుధమైతే విజయం నీకు బానిస అవుతుందనే సూక్తిని అక్షరాలా నిజం చేశారు. అప్పటికే సాధించిన కొలువుతో సంతృప్తి చెందలేదు. అంతకు మించి సాధించాలని కలలు కన్నారు. దాన్ని సాకారం చేసుకోవడానికి తీవ్రంగా శ్రమించారు. భార్య, పిల్లలు, కుటుంబీకుల ప్రోత్సాహం, నిరంతర శ్రమతో గ్రూపు-2 ఉద్యోగాలు సాధించారు 2018 బ్యాచ్‌కు చెందిన సివిల్ కానిస్టేబుళ్లు కరవది వెంకటేశ్వర్లు, కుమ్మిత అశోక్‌రెడ్డి, కొల్లా సూర్యతేజ.

మామయ్య ప్రోత్సాహంతోనే..

మాది బేస్తవారిపేట మండలం కె.బి.కృష్ణాపురం. అమ్మానాన్న సరస్వతి, గంగాధరరావు. చిన్నప్పటి నుంచి మామయ్య పసుపులేటి శ్రీనివాసరావు దగ్గర పెరిగాను. ఆయన ఒంగోలు తాలూకా పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్. ఆయన ప్రోత్సాహంతో ఏడాది సెలవు పెట్టి కష్టపడి సాధన చేసి ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యా. – కొల్లా సూర్యతేజ

కుటుంబ సహకారంతోనే..

ఒంగోలులోనే నా బాల్యం కొనసాగింది. నాన్నది సెలూన్ షాపు. ఇక్కడే చదువుకున్నా. తర్వాత కానిస్టేబుల్‌గా ఎంపికై ప్రస్తుతం స్పెషల్ పార్టీలో పనిచేస్తున్నా. సొంతంగా గ్రూప్-2కు సాధన చేశా. అమ్మానాన్న పద్మావతి, వెంకట్రావు, భార్య చంద్రకళ ఎంతో సహకరించారు. ఏడాది సెలవుపెట్టినా పూర్వ ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఎంతో సహృదయంతో తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిది. ఎక్సైజ్ ఎస్సైగా ఎంపిక కావడం సంతోషంగా ఉంది. – కరవది వెంకటేశ్వర్లు

డబ్బులు పంపి తోడ్పాటునిచ్చింది

మాది తాళ్లూరు మండలం తురకపాలెం. అమ్మానాన్న నాగేంద్రం, చినకోటిరెడ్డి. వ్యవసాయ కుటుంబం మాది. 2018లో కానిస్టేబుల్ అయ్యా. తర్వాత వివాహమైంది. ఇద్దరు పిల్లలు. నా భార్య అనిత ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. నేను సెలవు పెట్టి హైదరాబాద్ వెళ్లి సన్నద్ధమయ్యా. ఆ సమయంలో నాకు జీతం వచ్చేది కాదు. నా భార్య డబ్బులు పంపుతూ సహకరించింది. డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం వచ్చింది. – అశోక్‌రెడ్డి కుమ్మిత

అనుకున్నారు.. సాధించారు

రావూరి సుబ్బారావు

వినయ్ కుమార్

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: నాగులుప్పలపాడు మండలం కొత్తకోట గ్రామానికి చెందిన రావూరి సుబ్బారావు ప్రస్తుతం మద్దిపాడు మండలం అన్నంగి మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేస్తున్నారు. ఈయన గ్రూప్-2లో అమరావతి సచివాలయంలో జేడీఏ విభాగంలో ఏఎస్‌వోగా ఉద్యోగం సాధించారు. అమ్మనబ్రోలు సచివాలయం-2లో గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మాచవరం గ్రామానికి చెందిన బెల్లం వినయ్‌కుమార్ అమరావతి సచివాలయంలో ఏఎస్‌వోగా కొలువు పొందారు. వీరిద్దరూ అనుకున్న కలలు సాకారం చేసుకున్నారు.

సందీప్

ఫణికుమార్

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: గ్రూప్-2లో మండలంలో ఇద్దరు ఉద్యోగాలు సాధించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న ఎన్.సందీప్ డిప్యూటీ తహసీల్దార్‌గా, లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి ఫణికుమార్ ఏఎస్‌వో ఎంపికయ్యారు. ఆయా శాఖాధికారులు వారికి అభినందనలు తెలియజేశారు.

పది విద్యార్థులకు గ్రామస్థుల బాసట

అల్పాహారం వడ్డిస్తున్న దాతలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: గుండ్లాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం పెట్టడానికి గ్రామస్థులు ముందుకు వచ్చారు. 9న 'ప్రత్యేక తరగతుల్లో ఆకలి చదువులు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి గ్రామస్థులు స్పందించి బుధవారం నుంచి పరీక్షలు ప్రారంభమయ్యే వరకు 46 రోజులు రోజుకొకరు అందిస్తామన్నారు. ఇందులో పాఠశాల సిబ్బంది కూడా ఉన్నారు. బుధవారం జెట్టి కోటేశ్వరరావు పెట్టారు. ప్రధానోపాధ్యాయుడు మండవ ప్రభాకర్, ఎస్ఎంసీ ఛైర్మన్ జమ్ములమూడి రవి పాల్గొన్నారు.

స్వచ్ఛ రథంపై అవగాహన

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఇళ్లలో పోగయ్యే పొడి చెత్తను వృథాగా పడేయకుండా స్వచ్ఛ రథానికి అందజేస్తే 17 రకాల సరకులు పొందవచ్చని అధికారులు సూచించారు. కె.వి.పాలెంలో విద్యార్థులకు గ్రామ కార్యదర్శి శ్యామ్‌కుమార్ తడి, పొడి చెత్త గురించి అవగాహన కల్పించారు. ఎంపీటీసీ సభ్యురాలు వేమా అశ్విని, ఉపసర్పంచి సోమినేని ప్రసాద్, ఎస్ఎంసీ వైస్ ఛైర్మన్ బందెల ప్రభాకర్ పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం

నాగులుప్పలపాడు: ఉప్పుగుండూరు పశువైద్యశాల ఆవరణలో పశువైద్యురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో జేడీఏ ఎన్.వెంకటేశ్వర్లు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. 700 గొర్రెలకు నట్టల నివారణ మందులు తాగించారు. అనంతరం లేగ దూడల ప్రదర్శన నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గొర్రెలు మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు కోరారు.

దరఖాస్తు గడువు పెంపు

ఒంగోలు న్యాయవిభాగం: ఒంగోలు జిల్లా కోర్టు ఆవరణలోని ప్రకాశం జిల్లా న్యాయసేవాధికార సంస్థలో ఉద్యోగాలకు దరఖాస్తు దాఖలు గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు ఇన్‌ఛార్జి జిల్లా జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ టి.రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ నెల 30వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయానికి రిజిస్టర్ పోస్టు లేదా స్పీడుపోస్టు ద్వారా పంపాలని సూచించారు.

మూడు రోజులు నీటి సరఫరా నిలిపివేత

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రంగారాయుడు చెరువు వద్ద రోడ్డు విస్తరణ చేపట్టినందున అక్కడున్న పైపులైన్లను మార్చే పనులు ప్రారంభించారు. ఈ కారణంగా వచ్చే నెల 3 నుంచి 5 వరకు కొన్ని ప్రాంతాలకు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. గాంధీరోడ్డు, గానుగపాలెం, దక్షిణం బజార్, ప్రత్తివారివీధి, ఈమనపాలెం, జక్రయ్య నగర్, ఎన్జీవో హోం, సీఆర్‌పీ క్వార్టర్స్ ఏరియా, గొడుగుపాలెం, రాజాపానగల్ రోడ్డు, కేశవస్వామిపేట, దేవుడు చెరువు, భీమరాజువారివీధి, కోట వీధి, వంటవారికాలనీ, బండ్లమిట్ట, లంబాడిడొంకకు నీరు అందదు. అలాగే బాలాజీరావుపేట, గోపాల్‌నగర్, కమ్మపాలెం, తూర్పు క్రిస్టియన్‌పాలెం, ఇందుర్తినగర్, నీలాయిపాలెం, ఇస్లాంపేట, క్లౌపేట, లారీలకుంట, కర్నూలు రోడ్డు, శ్రీనగర్ కాలనీ నాలుగు లైన్లు, మారుతి నగర్ నాలుగు లైన్లు, శ్రీనివాసా కాలనీ, ఆంధ్రకేసరి కాలనీ, శ్రీరామకాలనీ, సమతానగర్, సుజాతనగర్, రెవెన్యూ కాలనీ, వెంకటేశ్వర కాలనీలకు సరఫరా ఉండదు.

ఒంగోలులోనే ట్రిపుల్ ఐటీని కొనసాగించాలి

ఎమ్మెల్యే విజయకుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న జగదీశ్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీని ఒంగోలులోనే కొనసాగించాలని కోరుతూ విద్యార్థి, యువజన జేఏసీ ఆధ్వర్యంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలోని మారుమూల గ్రామంలో ఏర్పాటు చేస్తే సౌకర్యాలు లేక విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యను విద్యాశాఖ మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: కొత్తపట్నం మండలం రంగాయపాలెంలో కొంత కాలంగా వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. దీంతో రాత్రి పూట రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – గ్రామస్థులు

✓: రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం.

– అల్లయ్య, పంచాయతీ కార్యదర్శి

?: చీమకుర్తి ప్రధాన రహదారి గిన్నెల స్వామి బజారు ప్రారంభంలో వీధిదీపం గత కొన్ని రోజులుగా వెలగడం లేదు. రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. వెంటనే మరమ్మతులు చేయించగలరు.

– వెంకటేశ్వర్లు, చీమకుర్తి

✓: వెంటనే మరమ్మతులు చేయిస్తాం.

–వై.రామకృష్ణయ్య, కమిషనర్

?: నగరంలో జక్కరియ్య హాస్పటల్ నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిపూట చీకటిగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. – మధు, స్థానికుడు

✓: సమస్యను గుర్తించి వెంటనే పూర్తి చేయిస్తాం. – యేసయ్య, మున్సిపల్ ఇంజినీర్

–న్యూస్‌టుడే, ఒంగోలు కర్నూలు రోడ్డు, చీమకుర్తి

'ఈ-పంట'లో నమోదు చేయించుకోవాలి

సంతనూతలపాడు: రైతులు ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఈ ఫార్మర్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏవో పి.పావని పేర్కొన్నారు. గురవారెడ్డిపాలెం, రుద్రవరంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. రైతులందరూ ఫిబ్రవరి 25 లోపు పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఏఈవో కె.వి.సుబ్బారెడ్డి, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో డి.రాజశేఖర్‌కు ఒంగోలు మొబైల్ కోర్టు న్యాయమూర్తి వి.వెంకటేశ్వరరావు జైలుశిక్ష విధించారు. ఆయన తన అవసరాల నిమిత్తం పి.పరమేశ్వరరావు వద్ద రూ.10 లక్షలు అప్పు తీసుకున్నారు. బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన రూ.13 లక్షల చెక్కు చెల్లలేదు. ఈ విషయాన్ని నోటీసు ద్వారా తెలిపినా సరైన సమాధానం రాకపోవడంతో పరమేశ్వరరావు కోర్టులో ఫిర్యాదు దాఖలు చేశారు. విచారించిన న్యాయమూర్తి నేరం రుజువైనందున రెండేళ్ల జైలుశిక్ష విధించారు. రూ.20 లక్షలు జరిమానా వేశారు.

విజయస్తూపం రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

పనులను పరిశీలిస్తున్న పీఆర్ ఎస్ఈ అశోక్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు మండలం దేవరంపాడు గ్రామ సమీపంలోని ఉప్పు సత్యాగ్రహ విజయస్తూపం రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దేవరంపాడు నుంచి విజయస్తూపం వరకు 1.7 కి.మీ రహదారి గుంతలు పడి అధ్వానంగా ఉంది. ఏటా ఆగస్టు 23న టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి రోజున అక్కడికి కలెక్టర్, జేసీ, అధికారులు, ప్రజాప్రతినిధుల వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు తయారు చేశారు. ఆ క్రమంలో ముందస్తుగా మెటల్ రోడ్డు నిర్మాణం నిమిత్తం పూర్వ కలెక్టర్ తమీమ్ అన్సారియా గతేడాది నిధులు మంజూరుకు ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల కింద రూ.60 లక్షలు మంజూరయ్యాయి. బుధవారం పీఆర్ ఎస్ఈ జి.అశోక్ పనులను పరిశీలించారు. ఆయన వెంట మండల ఏఈ రామ్‌కుమార్, కరవది పీఏసీఎస్ ఛైర్మన్ శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రమాదాలకు 'కూడలి'

వెల్లంపల్లిలో బారులు తీరిన వాహనాలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై పలు కూడళ్లలో వాహనాలు నిలుపుతుండటంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాహనదారులు హోటళ్ల వద్ద అల్పాహారానికి, మధ్యాహ్న భోజనానికి కూడళ్లలో వాహనాలను అడ్డదిడ్డంగా నిలుపుదల చేస్తున్నారు. మండల పరిధిలోని జాతీయ రహదారిపై దొడ్డవరప్పాడు, ఎడుగుండ్లపాడు, సీతారామపురం, వెల్లంపల్లి, గుండ్లాపల్లి డాబాల వద్ద, పారిశ్రామిక కూడలి తదితర చోట్ల నిత్యం పదుల సంఖ్యలో లారీలను రోడ్ల పక్కన నిలుపుతున్నారు. వెల్లంపల్లిలో జామకాయలు, పుచ్చకాయలు కొనుగోలు చేయడానికి వాహనాలు ఆపి ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇటీవల కాలంలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొన్న సంఘటనలు అనేకం జరిగాయి. పోలీసులు స్పందించి హైవే పోలీసులను అప్రమత్తం చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

క్యాట్ పరీక్షల్లో ప్రతిభ

ప్రతిభ చూపిన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని వీఐపీ రోడ్డులో గల శ్రీచైతన్య ఐకాన్ అండ్ సీ బ్యాచ్ విద్యార్థులు క్యాట్ ఒలింపియాడ్ పరీక్షల్లో ప్రతిభ చూపారు. ప్రిన్సిపల్ అపర్ణ శిరీష మాట్లాడుతూ ఈ ఏడాది లెవల్-2లో ఎంపికైన 68 మంది హాజరు కాగా అందరూ విజయం సాధించారని చెప్పారు. వారిలో 14 మంది నగదు బహుమతి, 35 మంది పతకాలు, 19 మంది ప్రశంసా పత్రాలు సాధించారన్నారు. కార్యక్రమంలో డీన్ వై.శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ జి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి శ్రీచైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు 10 మంది ఒంగోలులో జరిగిన క్యాట్ స్థాయి ఫలితాల్లో ప్రతిభను చాటి నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు పొందినట్లు ప్రిన్సిపల్ నీలిమాదేవి, డీన్ అశోక్‌కుమార్ తెలిపారు. బుధవారం ప్రాంతీయ సమన్వయకర్త అనిల్‌కుమార్, జిల్లా సమన్వయకర్త జి.శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించారు.

నాచు పెంపకానికి ఆర్థిక సాయం

అవగాహన కల్పిస్తున్న మత్స్య శాఖ జేడీ శ్రీనివాసరావు

కొత్తపట్నం, న్యూస్‌టుడే: సముద్రంలో కనీసం ఉప్పు నీటి శాతం 30 నుంచి 36 ఉండే ప్రాంతంలో రాక్స్ ఏర్పాటు చేసి సముద్రపు నాచు ఎలా పెంచాలో మత్స్యశాఖ జేడీ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. బుధవారం కొత్తపట్నంలో మహిళా సమాఖ్య కార్యాలయంలో సముద్రపు నాచు పెంపకంపై మత్స్యకార గ్రామాల గ్రూపు లీడర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రూపులో ఆసక్తి ఉన్న సభ్యులను గుర్తించి ఆర్థిక సహాయం అందిస్తామని డీపీఎం రజనీకాంత్ అన్నారు.

పశు పోషకులు ఆర్థిక వృద్ధి సాధించాలి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: పశు సంపద వృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు పశు సంవర్ధక శాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ టి.ఆర్.కె.ప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పి.తక్కెళ్లపాడులో ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పశు పోషకులు ప్రభుత్వ వనరులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. పాల ఉత్పత్తిని పెంచుకోవాలని తెలిపారు. పాడి రైతులకు పశుగ్రాసం పెంపకానికి ఎకరాకు రూ.66 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గొర్రెలు, మేకలకు డీవార్మింగ్ టీకాలు వేశారు. పశు సంవర్ధక శాఖ జేడీ వెంకటేశ్వరరావు, ఒంగోలు డివిజన్ డీడీ జయచంద్ర, పశు వైద్యాధికారిణి కె.అనూరాధ పాల్గొన్నారు.

టీకా వేస్తున్న ప్రసాదరావు

దివ్యాంగుల కార్యవర్గం ఎన్నిక

కొత్తపట్నం, న్యూస్‌టుడే: మండల దివ్యాంగుల కార్యవర్గం ఎన్నిక కె.పల్లెపాలెంలో నిర్వహించారు. మాజీ అధ్యక్షులు నాంచార్లు అధ్యక్షత వహించారు. నూతన అధ్యక్షుడిగా పిన్ని శివయ్య, ఉపాధ్యక్షుడిగా విస్సారపు కాంతారావు, కార్యదర్శిగా పురిణి కుమారి, సంయుక్త కార్యదర్శిగా నాయుడు బాలకోటయ్య, కోశాధికారిగా కట్టా కోటేశ్వరరావు, సంయుక్త కోశాధికారిగా కృష్ణ, కమిటీ సలహాదారుడి కోడూరు వెంకటేశ్వరమ్మ ఎన్నికయ్యారు.

ఎంపికైన సభ్యులు

గేట్ల సోకు.. నీరు లీకు

□ ఈ ఏడాదైనా బాగు చేస్తారా?

వృథాగా పోతున్న జలాలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: రామతీర్థం జలాశయం అవుట్‌ఫాల్ రెగ్యులేటర్ గేట్లకు ఎప్పుడు మరమ్మతులు చేస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. నాలుగు గేట్లకు ఇప్పటికే నిధులు మంజూరై టెండరు ప్రక్రియ కూడా పూర్తయి నెలలు గడుస్తున్నా ఇంత వరకు పనులు ప్రారంభించలేదు. రామతీర్థం జలాశయాన్ని 2009లో జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి అవుట్‌ఫాల్ రెగ్యులేటర్ గేట్ల ద్వారా విలువైన జలాలు లీకేజీల రూపంలో వృథాగా పోతున్నాయి. దీనిపై ఏటా 'ఈనాడు'లో వార్తలు ప్రచురితం కావడంతో తాత్కాలిక మరమ్మతులతో సరిపెడుతున్నారు. కూటమి ప్రభుత్వం డీఎంఎఫ్ నిధులు రూ.45 లక్షలు మంజూరు చేయగా టెండరు ప్రక్రియ జరిగి సుమారు నాలుగు నెలలు కావస్తోంది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు, మార్కాపురానికి చెందిన గుత్తేదారులు టెండరు దక్కించుకున్నట్లు సమాచారం. ఏడాది లోగా పనులు పూర్తి చేయాలి. జలాశయంలో నీటిమట్టం మరికొంత తగ్గిన తర్వాత పనులు ప్రారంభించనున్నారని అధికారులు చెబుతున్నారు. రామతీర్థం పూర్తిస్థాయి నీటిమట్టం 85.34 మీటర్లు కాగా ప్రస్తుతం 2.89 మీటర్లు ఉంది. గేట్లకు పైభాగంలో కట్ట ఏర్పాటు చేసి మరమ్మతులు చేసే అవకాశం ఉందని సమాచారం.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్, బెంజ్ సర్కిల్, విజయవాడ.
ఫోన్: 8939163554, 9492389891.

ఒంగోలు కర్నూల్ రోడ్ బ్రాంచ్ కొరకు ఆవరణ లీజుకు ఇచ్చుటకు టెండర్లను ఆహ్వానిస్తూ ప్రకటన

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, ఓ ప్రముఖ పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ 2 బిడ్ సిస్టమ్‌లో (టెక్నికల్ & ఫైనాన్షియల్ బిడ్) స్థల యజమానుల నుండి లీజు ప్రాతిపదికన (ఇంతకుముందే నిర్మించబడ్డ/నిర్మాణములో ఉన్న ఆవరణ) ఒంగోలు కర్నూల్ రోడ్ లో సుమారుగా 1300 చ॥అ॥ల నుండి 1500 చ॥అ॥ల కార్పెట్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ ప్రాధాన్యం గల పార్కింగ్ సౌకర్యంతో బ్యాంకు శాఖ/ఆఫీస్‌ను నెలకొల్పుటకు 10 సంవత్సరాల కాలానికి లీజుకు ఇచ్చుటకు టెండర్లను ఆహ్వానిస్తున్నది. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, ఒంగోలు బ్రాంచ్ నుండి టెండర్ ఫారములను పొందగలరు. బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది : 09-02-2026. టెండరు వివరములు మా వెబ్‌సైట్ www.iob.in/tenderlist.aspx నుండి పొందవచ్చును. బ్యాంకు వారికి ఏదైనా లేదా అన్ని ఆఫర్లను ఏ కారణము చూపకనే తిరస్కరించుటకు హక్కు కలదు.
సం/- ఛీఫ్ రీజనల్ మేనేజర్

ద్వితీయ వర్ధంతి

మంచి మనిషి, అందరినీ ఆప్యాయంగా పలకరించే మా ఇంటి ఇలవేల్పు కీ॥శే॥ కుట్టుబోయిన పద్మావతి గారు మరణించి 2సం॥ గడిచినను మీ గత స్మృతులు మరువలేకున్నాము. శోకతప్త హృదయాలతో..

కీ॥శే॥ కుట్టుబోయిన పద్మావతి గారు
జననం: 15-6-1967 మరణం: 29-1-2024

భర్త: కుట్టుబోయిన లక్ష్మీనారాయణ, Rtd. D.D. మత్స్యశాఖ
కుమారులు - కోడళ్లు
కుట్టుబోయిన సురేష్ - లక్ష్మీదేవి
కుట్టుబోయిన సురేంద్ర USA - వెంకట గాయత్రి
మనుమళ్లు : జై ప్రతాప్, మహేంద్ర
మరియు బంధుమిత్రులు

(c) eenadu

గురి తప్పదు.. జాగ్రత్త!

వార్షిక ఫైరింగ్ సాధనలో భాగంగా బుధవారం కొత్తూరులోని ఫైరింగ్ కేంద్రంలో పోలీసు అధికారులకు ప్రత్యేక శిక్షణ జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎస్పీ అజిత వేజెండ్ల తుపాకీతో లక్ష్యాన్ని ఛేదించారు. సబ్‌డివిజనల్, జిల్లా స్థాయి పోలీసు అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజల, ప్రభుత్వ, ధన-ప్రాణ రక్షణ కోసం పోలీసు బలగాలు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని సూచించారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (నేరవిభాగం)

కేఎన్ఎం 1638 ధాన్యం.. పుట్టి రూ. 27వేలు

అల్లూరు : తెలంగాణ సన్నరకం కెఎన్ఎం- 1638 ధాన్యం ధరలు రైతులకు ఊరటనిస్తున్నాయి. ప్రస్తుతం పుట్టి రూ. 27వేలు పలుకుతోంది. గత ఏడాది ఎడగారులో ఈ రకం ఎక్కువ సాగు చేశారు. ఒక్క అల్లూరు డెల్టాలోనే 40వేల ఎకరాల్లో వేశారు. సెప్టెంబరులో వరి కోతలు మొదలవగా.. .. సరాసరిన నాలుగు పుట్ల వరకు దిగుబడి వచ్చింది. వర్షాల నేపథ్యంలో ఆ సమయంలోనే రైతులు దాదాపు అమ్మివేయగా.. పుట్టి రూ. 15వేలు మాత్రమే పలికింది. అతికొద్ది మందే నిల్వ ఉంచారు. ప్రస్తుతం రూ. 27వేలు పలుకుతున్నాయి. నిల్వ ఇతర వ్యయాలు రూ. నాలుగు వేలు పోయినా.. పుట్టికి రూ. ఏడు వేల చొప్పున మూడు నెలల వ్యవధిలోనే ఆదాయం వచ్చింది. ఈ ధాన్యం ఎక్కువగా తెలంగాణ, కోస్తా జిల్లాలకు ఎగుమతి అయింది.

ఆవేదనది.. ఆలోచనేదీ!

జొన్నవాడ మల్లికార్జునస్వామి దేవస్థానం వద్ద పెన్నానదిలో మురుగు, వృథా నీరు కలుస్తోంది. దీనిపై గతంలో పలువురు గ్రీన్ ట్రైబ్యునల్‌ను సైతం ఆశ్రయించారు. సమస్యకు పరిష్కారంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సీఎస్‌ఆర్ కింద రూ.20 లక్షలతో ఇంకుడు గుంతలు, కాలువలు నిర్మించారు. ఇసుకనేలలో నీరు ఇంకిపోవాల్సి ఉన్నా.. అలా జరగడం లేదు. మురుగు పొర్లి పెన్నానదిలోకి చేరుతోంది. పరిస్థితిని సమీక్షించి.. చేసిన పనులకు సార్థకత చేకూరేలా చక్కదిద్దాల్సి ఉంది. దీనిపై ఎంపీడీవో రంతులయ్య మాట్లాడుతూ.. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

ఖనిజం.. కాసుకు దాసోహం!

జిల్లాలో ప్రైవేటు సీనరేజీ వసూళ్ల సంస్థ దోపిడీ

● కొడవలూరు మండలం నాగమాంబపురం దగ్గర ఓ వ్యక్తి వాణిజ్య అవసరాల కోసం పట్టా పొలంలో గ్రావెల్ తవ్వకాలు చేపట్టారు. దానిపై కొందరు అధికారులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు వెళ్లి అడ్డుకున్నారు. ప్రశ్నిస్తే.. అనుమతులు ఉన్నాయని చెప్పారు. రెవెన్యూ, మైనింగ్ అధికారులు అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. సదరు వ్యక్తి దగ్గరున్న రసీదులు పరిశీలిస్తే.. అవి సీనరేజీ వసూలు సంస్థవిగా తేలింది. దాంతో కేసు నమోదు చేశారు.





● దగదర్తి మండలం తిరువీధిపాడులోని సర్వే నంబరు 118లో కొందరు గ్రావెల్ తవ్వుతుండగా.. కలెక్టర్‌కు ఫిర్యాదు వెళ్లింది. మైనింగ్ సిబ్బంది లోడుతో వెళుతున్న మూడు టిప్పర్లను పట్టుకున్నారు. వీరి వద్దా సదరు ప్రైవేటు సంస్థ ఇచ్చిన రసీదులే ఉన్నాయి. పైగా సదరు సంస్థ నిర్వాహకులు టిప్పర్లను వదిలేయాలంటూ.. అధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఆ క్రమంలో వాటిని దగదర్తి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లకుండా.. బుచ్చికి తీసుకురావడంపై విమర్శలు నెలకొన్నాయి.

"జిల్లాలో 210 మైనింగ్ లీజులు ఉండగా.. 114 పని చేస్తున్నాయి. ఏడాదికి రూ. 50 కోట్లపైనే ఆదాయం ఉంటుంది. 2024-25కు రూ. 95.03 కోట్ల వసూళ్ల లక్ష్యం కాగా.. రూ. 57.04 కోట్లు వసూలు చేశారు. 2025-26 ఆగస్టు వరకు రూ. 14. 76 కోట్లు వసూలు చేశారు. అనంతరం అక్టోబరు 8వ తేదీ నుంచి సీనరేజీ బాధ్యతలు తీసుకున్న ప్రైవేటు సంస్థ నెలకు రూ. 14 కోట్లు చెల్లించేలా ఒప్పందం చేసుకుంది."

ఈనాడు, నెల్లూరు: ఖనిజాల సీనరేజీ వసూళ్ల బాధ్యతను తీసుకున్న ప్రైవేటు గుత్తేదారు సంస్థ.. జిల్లాలో దోపిడీకి తెగబడుతోంది. ధనార్జనే ధ్యేయంగా అక్రమ తవ్వకాలను ప్రోత్సహిస్తోంది. అధికారులకు తెలియకుండానే.. గ్రావెల్, కంకర తరలింపునకు ప్రత్యేకంగా తెల్ల కాగితాలపై పర్మిట్లు జారీ చేస్తోంది. ఈ చర్యలపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో పాటు ఫిర్యాదులు వస్తుండగా- స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ఏకంగా సంబంధిత అధికారులు, సిబ్బందిపైనే బెదిరింపులకు పాల్పడుతోందనే ఆరోపణలు ఉన్నాయి.

ఎవరిచ్చారు అధికారం

సదరు సీనరేజీ సంస్థ వసూళ్ల ప్రారంభించినప్పటి నుంచి మైనింగ్ అధికారులు జిల్లాలో తనిఖీలే మానేశారు. ఆ బాధ్యతనూ సదరు సంస్థనే నిర్వహిస్తోంది. జిల్లా అంతటా తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి.. రోడ్లపైనే లారీలు, ట్రాక్టర్లను ఆపుతోంది. అక్కడికక్కడే డబ్బు కట్టించుకుని రసీదులు ఇస్తోంది. మట్టి, గ్రావెల్, కంకర తవ్వుకునేవాళ్లకు ఓ తెల్ల కాగితంపై పర్మిట్లు రాసిస్తుండగా.. వాటిపై సంస్థ పేరు, చిరునామా ఏమీ ఉండటం లేదు.

● దీనిపై జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాసరావుతో మాట్లాడగా.. అనుమతి ఉన్న లీజుల్లో జరిగే తవ్వకాల నుంచి మాత్రమే సీనరేజీ వసూలు చేయాలన్నారు. అక్రమ తవ్వకాలు చేయకూడదని, వాటికి అనుమతి ఇచ్చే అధికారం ప్రైవేటు సంస్థకు లేదన్నారు. పరిశీలించి.. తగు చర్యలు తీసుకుంటామన్నారు.

సిబ్బంది అధికారులతో ప్రాజెక్టును పరిశీలిస్తున్న ప్రత్యేక పోలీసుల బృందం

ప్రాజెక్టు భద్రతపై సెక్యూరిటీ ఆడిటింగ్

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయం భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహించింది. ఈ నేపథ్యంలో బుధవారం పలు విభాగాలకు చెందిన అధికారులు సెక్యూరిటీ ఆడిటింగ్ చేపట్టారు. నెల్లూరు ఇంటిలిజెన్స్ డీఎస్పీ చిన కొండయ్య, ఎస్బీ కంట్రోల్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆత్మకూరు డీఎస్పీ వేణు గోపాల్, ఇతర అధికారులు భద్రతాపరమైన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది కొరతతో ఇబ్బంది పడుతున్నామని.. సీసీ కెమెరాలు కూడా లేవని, ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులు వారికి తెలిపారు. అధికారులు స్పందిస్తూ వీటి పూర్తి నివేదిక, ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని వెల్లడించారు. సోమశిల ప్రాజెక్టు ఛైర్మన్ కేశవ చౌదరి, ఈఈ శ్రీనివాస్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'యూత్ ఎక్స్ఛేంజ్' నేటి నుంచి

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: మేరా యువ భారత్ ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర తెలిపారు. శ్రీకాకుళం యువత పాల్గొనే ఈ కార్యక్రమంలో... అవగాహన సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, విశ్వవిద్యాలయ పరిసరాల్లో సందర్శనలు ఉంటాయన్నారు.

మేతకు వాత!

అక్రమంగా ప్రభుత్వ, ప్రైవేటు భూములకు మ్యుటేషన్లు
14 మంది అధికారుల పాత్ర గుర్తింపు

ఈనాడు, నెల్లూరు: సైదాపురం, న్యూస్‌టుడే: అధికారమే అండగా అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై కూటమి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. దాంతో గత ప్రభుత్వంలో ఇష్టానుసారం ప్రభుత్వ, ప్రైవేటు భూములకు మ్యుటేషన్లు చేసిన అధికారుల్లో వణుకు మొదలైంది.

ఇదీ సంగతి.. సైదాపురం తహసీల్దారు కార్యాలయంపై '14400'కు పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో.. 2022 జులై 2, 3 తేదీల్లో అప్పటి ఏసీబీ డీఎస్పీ మోహన్‌రావు ఆధ్వర్యంలో 16 మంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 2017 నుంచి అన్ని రికార్డులు పరిశీలించారు. వెబ్‌ల్యాండ్ డేటా, ఆర్ఎస్ఆర్, డీ- రిజిస్టర్, 22ఏ జాబితాలతో పోల్చి చూసినప్పుడు భారీగా అక్రమ మ్యుటేషన్లు చేసినట్లు గుర్తించారు. డిజిటల్ కీని వినియోగించి.. రిజిస్ట్రేషన్ లేని పత్రాల ఆధారంగా భూ హక్కులు మార్పు చేసినట్లు నిర్ధారించారు. హాజరు, టైటిల్ డీడ్ జారీ, పొజిషన్, నీటి పన్ను రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించలేదని తేల్చారు. మొత్తం ఏడుగురు తహసీల్దార్లు, ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్లు, ఏఎస్వో, సర్వేయరు, ముగ్గురు వీఆర్వోలపై సిద్ధం చేసిన ఛార్జిషీట్‌ను ప్రభుత్వానికి అందించారు. ప్రస్తుతం ప్రభుత్వం దీనిపై స్పందించింది. పది రోజుల్లో రాత పూర్వకంగా వివరణ ఇవ్వకపోతే.. ఎక్స్ పార్టీగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ.. ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఆరోపణలు ఎదుర్కొంటున్నది వీరే...

తహసీల్దార్లు : కె.శ్రీనివాసులు, మునిలక్ష్మి, ఎం.వి.కె.సుధాకర్‌రావు, కాయల సతీష్‌కుమార్, కటారి జయజయరావు, వి.కోటేశ్వరరావు, పాల కృష్ణ..
ఉప తహసీల్దార్లు : కిషోర్‌రెడ్డి, వి.విజయలక్ష్మి, ఏఎస్వో కె. శ్రీనివాసులు..
సర్వేయరు షేక్ హజరత్, **వీఆర్వోలు :** ఎ.హరిబాబు, నెల్లూరు రమాదేవి, వి.మునిబాబు.

అక్రమాల్లో మచ్చుకు కొన్ని..

● 2020 మార్చి నుంచి సెప్టెంబరు వరకు ఇన్‌ఛార్జి తహసీల్దారుగా పనిచేసిన అధికారి రిజిస్ట్రేషన్ లేని డాక్యుమెంట్ల ఆధారంగా తన డిజిటల్ కీ ఉపయోగించి.. 25 సర్వే నంబర్లలో 36.77 ఎకరాలకు అక్రమ మ్యుటేషన్లు చేసినట్లు గుర్తించారు.

● పలు గ్రామాల్లో.. పట్టా భూముల్లో 10.04 ఎకరాల మేర స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు తప్పించి.. అక్రమ సవరణలు చేసినట్లు తేల్చారు. తద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 1.69 లక్షలు నష్టం చేకూర్చారు. తనిఖీ సమయంలో పది పట్టాదారు పాసుపుస్తకాలు, రూ.4,800 లెక్కల్లో లేని నగదు స్వాధీనం చేసుకున్నారు.

● డిప్యూటీ తహసీల్దారుగా పనిచేసిన ఓ అధికారి మొత్తం 83 సర్వే నంబర్లలో 99.11 ఎకరాలు, పట్టా భూముల్లో 4.76 ఎకరాలకు అక్రమ ఎంట్రీలు చేసినట్లు, చెన్నై నుంచి వచ్చిన పది పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయకుండా 2021 డిసెంబరు నుంచి తన దగ్గరే ఉంచుకున్నట్లు నివేదికలో ఉంది.

శ్రమే ఆయుధం.. విజయాక్షరం

(గ్రూప్2లో విజేతలు)

ఒక్కటే లక్ష్యం నిర్దేశించుకున్నారు. అకుంఠిత దీక్షతో శ్రమనే ఆయుధంగా చేసుకుని ముందుకు సాగారు. కోరుకున్న కొలువుల సాధనలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుని భళా అనిపించుకున్నారు. అనిర్వచనీయ ఆనందంతో పాటు కన్నవారి కళ్లలో సంతోషాన్ని నింపారు. యువతకు ఆదర్శంగానూ నిలిచారు జిల్లాలోని గ్రూప్-2 విజేతలు. – న్యూస్‌టుడే, ఉదయగిరి, కావలి, మనుబోలు, ఏఎస్‌పేట, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), అనంతసాగరం, ఆత్మకూరు

గుమాస్తా కుమారుడు.. డిప్యూటీ తహసీల్దారు

ఉదయగిరి కరీమా వీధికి చెందిన షేక్ యస్దానీబాషా, సాబీరా బేగం దంపతుల కుమారుడు నిస్సార్ అహ్మద్. తండ్రి స్థానిక ఆర్టీసీ డిపోలో గుమాస్తా. కుమారుడిని కష్టపడి చదివించగా- బీటెక్ చదివే సమయంలోనే కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. ఆపై చదువు ఆపేశారు. అనంతరం ఉన్నత ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో. . ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేశారు. కానిస్టేబుల్ ఉద్యోగానికి సెలవు పెట్టి.. పట్టుదలతో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. ఆ కష్టం ఫలించి.. డిప్యూటీ తహసీల్దారు పోస్టుకు ఎంపికయ్యారు.

తల్లిదండ్రుల కష్టమే ప్రేరణగా..

నెల్లూరు గ్రామీణ మండలం పెనుబర్తికి చెందిన పెళ్లూరు వెంకట శేషయ్య, రమణమ్మల కుమారుడు చెంచు కిషోర్. తండ్రి సన్నకారు రైతు. 2015లో ఇంటర్ పూర్తి చేసి ఇంజినీరింగ్‌లో చేరిన కిషోర్.. ఫీజులు చెల్లించలేక 2017లో మానేశారు. ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ.. 2020లో ఓపెన్ డిగ్రీ పూర్తి చేశారు. గ్రూప్-2 సాధనే ధ్యేయంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలోని పుస్తకాలను చదువుతూ.. సన్నద్ధమయ్యారు. 2024 స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా జాతీయ గణాంకశాఖలో కొలువు సాధించగా.. ఇప్పుడు సెక్రటేరియట్‌లో ఏఎస్వో ఉద్యోగం పొందారు.

ఎక్సైజ్ ఎస్సైగా తాపీ మేస్త్రీ కుమారుడు

కలువాయి మండలం పెనబద్వేల్‌కు చెందిన తాపీ మేస్త్రీ చంద్రశేఖర్ కుమారుడు వెంకటేశ్వర్లు. చిన్ననాటి నుంచి కష్టపడి చదువుకున్నారు. నిరుపేద తల్లిదండ్రుల కష్టానికి తగిన సార్థకత చేకూర్చాలనుకున్నారు. తొలుత 2015లో గ్రూప్-డి ద్వారా రైల్వే ట్రాక్ మెన్‌గా, 2016లో పోలీసు కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. 2018లో గ్రూప్-3లో పంచాయతీ కార్యదర్శిగా ఎంపికై అనంతసాగరం మండలంలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు.

కుగ్రామం నుంచి..

కావలి మండలం పేపాలవారిపాలేనికి చెందిన మొగిలిగుండ్ల కవిత నిరుపేద. తల్లిదండ్రులు మాల్యాద్రి, ప్రమీలమ్మ కూలీలు. కన్నవారి రెక్కల కష్టంతో ఎమ్మెస్సీ చేశారు. ముసునూరు సచివాలయంలో మహిళా పోలీసుగా చేరారు. భర్త రాంబాబు కూడా సచివాలయ ఉద్యోగే. ఉన్నత కొలువు సాధించాలని నిర్ణయించుకుని.. ఉద్యోగం చేస్తూనే పరీక్షలకు సన్నద్ధమయ్యారు. గ్రూప్-2 ఫలితాల్లో పే అండ్ అకౌంట్స్ విభాగంలో ఆడిటర్ ఉద్యోగం సాధించారు.

కొలువుల రారాజు.. అహమ్మద్

ఒక ప్రభుత్వ కొలువు సాధించడమే కష్టమవుతుంటే.. మనుబోలు తహసీల్దారు కార్యాలయంలో జూనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న లాల్ అహమ్మద్ ఏకంగా నాలుగు సాధించారు. తండ్రి షేక్ మస్తాన్ స్థానిక పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్. స్వగ్రామం అనంతసాగరం మండలం కొత్తపల్లి. అహమ్మద్.. 2019లో పంచాయతీ కార్యదర్శిగా.. తర్వాత జిల్లా కోర్టులో జూనియర్ సహాయకుడిగా ఎంపికయ్యారు. వెంటనే 2023 తహసీల్దారు కార్యాలయంలో జూనియర్ సహాయకుడిగా చేరారు. గ్రూప్-2 పరీక్షపై దృష్టి పెట్టారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా ఎంపికై.. భళా అనిపించుకున్నారు.

అక్క సూచనలు.. సహకారంతో..

అనంతసాగరం మండలం కచేరిదేవరాయపల్లికి చెందిన పోతల రామచంద్రయ్య-సుబ్బరత్నం కుమారుడు శ్రీనివాసులు. అనంతపురం జేఎన్‌టీయూలో 2013లో ఈసీఈ విభాగంలో బీటెక్ పూర్తి చేశారు. ఈయన సోదరి పద్మజాకుమారి ఆత్మకూరు తహసీల్దారుగా పని చేస్తున్నారు. గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమయ్యేలా తమ్ముడికి సూచనలు ఇచ్చారు. ఆమె సలహాలతో ప్రస్తుతం పే అండ్ అకౌంట్స్ విభాగంలో ఆడిటర్ కొలువు సాధించారు.

రైతు కుటుంబం.. డిప్యూటీ తహసీల్దారు కొలువు

ఏఎస్‌పేట మండలం రాజవోలు పంచాయతీ కార్యదర్శి బి.రవి డిప్యూటీ తహసీల్దారుగా ఎంపికయ్యారు. ఈయన స్వగ్రామం రాపూరు మండలం గోనుపల్లి. తల్లిదండ్రులు బి. దశయ్య, రమాదేవి. వ్యవసాయ కుటుంబం. కడపలో బీ-ఫార్మసీ చదివారు. 2018లో పంచాయతీ కార్యదర్శిగా చేరారు. దాంతో సరిపెట్టుకోలేదు. ఉన్నత ఉద్యోగమే ధ్యేయంగా ముందుకు సాగారు. గ్రూప్-2 ఫలితాల్లో అనుకున్నది సాధించి.. భళా అనిపించుకున్నారు.

ఆట.. ఆనందాల బాట

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలక సంస్థ వార్షిక స్పోర్ట్స్ మీట్-2026 బుధవారం ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఉత్సాహంగా ప్రారంభమైంది. సింహపురి జీఎస్‌డబ్ల్యూఎస్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కమిషనర్ వైఓ నందన్‌లు ప్రారంభించారు. నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు మురహరి, దామవరపు రాజశేఖర్‌లు క్రీడాకారులను పరిచయం చేసుకుని.. పోటీలు ప్రారంభించారు. తొలిరోజు పురుషులకు క్రికెట్, బ్యాడ్మింటన్, మహిళలకు లాంగ్ జంప్, 100 మీటర్ల పరుగు, షాట్‌పుట్, చెస్ పోటీలు నిర్వహించారు. ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఏడీసీ వాసు, జీఎస్‌డబ్ల్యూ ఏడీసీ హిమబిందు, అర్బన్ ఫ్యామిలీ హెల్త్ అధికారిణి జిజియాబాయి, జేఏసీ నాయకులు మురశీకృష్ణ, శశికిరణ్, భానుప్రకాష్, మోజెస్, షాహినా, రమ్య తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలు

మా ఇంటి వెలుగు, నా సతీమణి
శ్రీమతి చేలంచర్ల స్వాతి గారు
తేది: 28.01.2026న బుధవారం స్వర్గస్తులైనారని
చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు
శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ..
భర్త: చేలంచర్ల సుబ్బయ్య, తహశీల్దారు, కోవూరు
మరియు కుటుంబసభ్యులు
అంత్యక్రియలు.. తేది: 29.01.2026న జలదంకి మండలం కేశవరం గ్రామంలోని మా స్వగృహమునందు జరుగును. కావున తెలియజేయడమైనది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

TVS
ఫ్యూచర్ మొబిలిటీ సొల్యూషన్స్
ఇప్పుడు మీకు దగ్గరలో ఉన్న షోరూమ్

అన్నమయ్య సర్కిల్, మినీ బైపాస్ రోడ్, నెల్లూరులోని
మా సరికొత్త డీలర్‌షిప్ శివ శక్తి టీవీఎస్‌లో అత్యుత్తమమైన అనుభవం
పొందడానికి సిద్ధంగా ఉండండి. మీకు మృదువైన సేవలు అందించడానికి
మేము కట్టుబడి ఉన్నాము
షోరూమ్ ప్రారంభించువారు
శ్రీ శ్రీధర్ రెడ్డి – ఎంఎల్ఏ – రూరల్
శ్రీ కెంద్రాజ్ జోషి, – జనరల్ మేనేజర్ సేల్స్, టీవీఎస్ మోటార్ కంపెనీ లిమిటెడ్
జ్యోతి ప్రజ్వలన
శివ శక్తి గ్రూప్ ఎండీ మరియు కుటుంబ సభ్యులు
ఆటోమేటెడ్ వర్క్‌షాప్‌ని ప్రారంభించువారు
శ్రీ రావి వంశీ కృష్ణ – ఏరియా మేనేజర్, టీవీఎస్ మోటార్ కంపెనీ లిమిటెడ్
స్పేర్ పార్ట్స్ కౌంటర్ ప్రారంభించువారు
శ్రీ రోనాల్డ్ రాబర్ట్ – ఏరియా సర్వీస్ మేనేజర్ – టీవీఎస్ మోటార్ కంపెనీ లిమిటెడ్
సేల్స్ సర్వీసు మరియు స్పేర్స్
డెడికేటెడ్ కస్టమర్ లాంజ్
7 డే వర్క్ వీక్
నిపుణుల సిబ్బంది
తేదీ: గురువారం 29 జనవరి 2026 | సమయం: ఉదయం 10:00 గంటలకు
dentsu/sak nel/01/26
ప్లాట్ నెం. 48, మినీ బైపాస్ రోడ్, అన్నమయ్య సర్కిల్ సమీపంలో, నెల్లూరు – 524003 / ఫోన్: 90009 99555.

(c) eenadu

పని చేయకుండా.. సెల్‌ఫోన్లలో రీల్స్

సిబ్బందిపై డీఆర్వో ఆగ్రహం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. కొందరు సమయానికి వచ్చి హాజరు వేసుకుని వెళ్లిపోతున్నారు. వివిధ పనులకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్ బుధవారం పలు విభాగాలను తనిఖీ చేశారు. కొందరు ఉద్యోగులు సీట్లలో లేకపోవడాన్ని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విభాగాల్లో ఖాళీగా ఉన్న కుర్చీలకు సంబంధించిన ఉద్యోగి పేరు నమోదు చేయాలని ఏవో విజయకుమార్‌ను ఆదేశించారు. కొందరు సెల్‌ఫోన్లలో రీల్స్ చూడడాన్ని గుర్తించి మండిపడ్డారు. ఇక నుంచి ఫోన్లను స్వాధీనం చేసుకుని ఒక చోట భద్రపరచాలని ఆదేశించారు.

ఇంజినీరింగ్ కుర్రోళ్లు.. క్రీడల్లో ధీరులు

న్యూస్‌టుడే, కావలి

స్వతహాగా క్రీడలపై ఆసక్తి ఉన్న ఇద్దరు యువకులు ఇంటర్ వరకు వేర్వేరు ప్రాంతాల్లో చదివారు. కావలిలోని పీబీఆర్ విట్స్‌లో ఇంజినీరింగ్ చదువుతున్న వీరిద్దరూ వాలీబాల్ పోటీల్లో తమ కళాశాల జట్టును విజేతగా నిలిపారు. గతేడాది దక్షిణ జోన్ అంతర్ కళాశాలల పోటీల వరకు వెళ్లి, ఈదఫా అదే పంథాలో ప్రతిభ చాటారు. ఇటీవల నంద్యాలలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో జట్టును ప్రథమ స్థానంలో నిలిపి సత్తాచాటారు.

ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం..

అనంతసాగరం మండలం మంచాలపల్లి జంగాలకాలనీకి చెందిన **జాతికర్త బాలవెంకయ్య** జిల్లా స్థాయి పోటీల్లో వివిధ పతకాలు సాధించారు. తల్లిదండ్రులు బుజ్జయ్య, బుజ్జమ్మలు వ్యవసాయం చేస్తూ చదివిస్తున్నారు. ప్రస్తుతం సీఎస్ఈ విభాగంలో బీటెక్ చదువుతున్నారు. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా స్థిరపడాలని..

తిరుపతి జిల్లా కారేపాకం గ్రామానికి చెందిన **దిండు దినేశ్** ప్రస్తుతం సీఎస్ఈ చివరి సంవత్సరం చదువుతున్నారు. తల్లిదండ్రులు సురేష్, రాజేశ్వరీ వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. చదువుతో పాటు క్రీడల్లో మెరుగ్గా రాణిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా స్థిరపడతానని తెలిపారు.

ఏం చేస్తున్నారు.. బాధ్యత లేదా..!

పీహెచ్‌సీ సిబ్బందిపై డీఎంహెచ్‌వో ఆగ్రహం

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే : ఏం చేస్తున్నారు.. పనిచేయడం తెలియదా..! బాధ్యత లేదా అంటూ వైద్యాధికారిణి డాక్టర్ హేనతో పాటు సిబ్బందిపై డీఎంహెచ్‌వో సుజాత అసహనం వ్యక్తం చేశారు. తోటపల్లిగూడూరు మండలం కోడూరు పీహెచ్‌సీని బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దస్త్రాలు, ఫార్మసీ నిర్వహణ పరిశీలించి సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసవాల నమోదులో తేడాలు గుర్తించారు. పొట్లపూడిలో గర్భిణి వివరాలు పరిశీలించగా ప్రసవం జరగలేదని దస్త్రాల్లో నమోదైంది. ఆ మహిళకు సిబ్బందితో ఫోన్ చేయించారు. ఈ నెల 11న ప్రసవం జరిగినట్లుగా చెప్పడంతో వైద్యురాలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యం సహించేది లేదని హెచ్చరించారు. పనితీరు మార్చుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ హేన, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కోడూరు పీహెచ్‌సీలో దస్త్రాలు తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో సుజాత

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్సులు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్

TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు ఉత్సాహం క్లబ్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x నార్త్ ఆంధ్రా నింజాస్	**మ్యాచ్-1:** సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ x నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ x హైదరాబాద్ హీరోస్	**మ్యాచ్-2:** రాయలసీమ రాకర్స్ x హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

చివరి మజిలీకి దారివ్వరా..!

పలు ప్రాంతాల్లో వైకుంఠధామాలకు వెళ్లే రోడ్లు సరిగా లేక చివరి మజిలీకి అవస్థలు తప్పడం లేదు. పొదలకూరు మండలం భోగసముద్రం హరిజనవాడలో కొన్నేళ్లుగా శ్మశాన వాటికకు వెళ్లేందుకు దారి లేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో ఎవరైనా చనిపోతే పొలం గట్ల మధ్యలో నుంచి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. బుధవారం తిరుపాలయ్య అనే వృద్ధుడు మృతి చెందారు. కుటుంబ సభ్యులు సాగులో ఉన్న పొలం గట్లపై అనేక ఇబ్బందులు పడుతూ తరలించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దారి ఏర్పాటు చేయాలని గ్రామస్థులు విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, పొదలకూరు

మాజీ జవాన్ల సేవలు చిరస్మరణీయం!

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: దేశ రక్షణలో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వీర జవాన్ల సేవలను స్మరిస్తూ మాజీ సైనికుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో మాజీ సైనికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలో 30 మంది మాజీ సైనికులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. 1965, 1971 యుద్ధాలు, 1999 కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సైనికుల ధైర్యసాహసాలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి.హరికృష్ణ, అఖిల భారతీయ పూర్వ సైనిక సేవాసమితి రాష్ట్రకార్యదర్శి, మాజీ వింగ్ కమాండర్ శ్యాంప్రసాద్, మాజీ సైనికుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కరేటి కళాధర్, ఉపాధ్యక్షులు మేడేపల్లి రత్నయ్య, కావలి అసోసియేషన్ అధ్యక్షులు రాజారావు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

మాజీ సైనికులతో డీఆర్వో విజయకుమార్

భవనం సరే.. సిబ్బంది ఏరీ..?

ఇందుకూరుపేట మండలం మైపాడు తీరంలో ప్రమాదాల నివారణకు, సందర్శకులను అప్రమత్తం చేసేందుకు గతంలో ఒక భవనం నిర్మించారు. ఏళ్లు గడుస్తున్నా సిబ్బందిని నియమించలేదు. పేరుకే అవుట్ పోస్టు ఉంది. సిబ్బంది లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్ల నియామకానికి ప్రతిపాదనలు పంపామని, అనుమతి వచ్చిన వెంటనే నియమిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, ఇందుకూరుపేట

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 15,794
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,26,320
వెండి గ్రాము :	రూ. 382.00

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	146
లేయర్	90
బ్రాయిలర్స్	256
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	286
లేయర్ మాంసం	153

ఆత్మస్థైర్యంతో సాగితే ఉన్నత జీవితం : కలెక్టర్

పిల్లలతో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

నెల్లూరు(కలెక్టరేట్) : చదువు, క్రమశిక్షణ, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో కరోనా మహమ్మారి సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం తీసుకోవడానికి పోస్టాఫీసు పాస్ పుస్తకాలు, సర్టిఫికెట్లను విద్యార్థులకు అందించారు. పేరుపేరునా పలకరించి చదువు, ఆరోగ్యం, భవిష్యత్తు లక్ష్యాలు, ఎదురవుతున్న ఇబ్బందులపై మాట్లాడారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. అప్పుడే బలమైన వ్యక్తులుగా తయారవుతారన్నారు. ఎప్పుడైనా సహాయం అవసరమైతే నేరుగా సంప్రదించాలని తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన 24 మంది విద్యార్థులకు పీఎం కేర్స్ పథకంలో కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.10 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించగా.. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థుల పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్, బాలల సంరక్షణాధికారి సురేష్ పాల్గొన్నారు.

రెవెన్యూ భూముల పరిశీలన

సీతారామపురం: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలు సకాలంలో పరిష్కారించాలని జేసీ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని బుధవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. అంతకుముందు ఆయన గంగవరం రెవెన్యూగ్రామపరిధిలో సర్వేనంబరు 67-2లోని భూములను పరిశీలించారు. కండలేరు స్పిల్‌వేకు సంబంధించి 5.86 హెక్టార్లను అటవీశాఖ నుంచి తీసుకున్నందున ప్రతిగా సీతారామపురం మండలం గంగవరం రెవెన్యూ పరిధిలో 14.32 ఎకరాలు అప్పగించనున్నట్లు తెలిపారు. తహసీల్దారు ఫాజిహా, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

ఉదయగిరి: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో భూములు, పాసుపుస్తకాలు, హౌసింగ్ ఫర్ ఆల్, పీజీఆర్ఎస్, సుమోటో కుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన దస్త్రాలను జేసీ పరిశీలించించారు. తహసీల్దారు రామ్మోహన్, సిబ్బందికి సూచనలు చేశారు.

పెరిగిన బీమా.. కడలిపుత్రులకు ధీమా

న్యూస్‌టుడే, టీపీ గూడూరు

మత్స్యకారులకు పెరిగిన ప్రమాద బీమా పరిహారం వారి కుటుంబాలకు అండగా నిలుస్తోంది. గతంలో రూ.5 లక్షలు ఉండగా దీన్ని రూ.10 లక్షలకు పెంచారు. మొన్నటి వరకు ప్రమాదవశాత్తు మృతిచెందిన వారికి బీమా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దరఖాస్తు చేసిన 45 రోజుల్లోనే బీమా నగదు బ్యాంకు ఖాతాలకు జమయ్యేలా చర్యలు చేపట్టింది.

పొందడం ఎలా .. సముద్రం, నదులు, రిజర్వాయర్లల్లో వేట సాగించేవారు మత్స్య, సహకార సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఆ వివరాలు మత్స్యశాఖ వద్ద నమోదు చేయించుకోవాలి. చేపల వేటకు అనుమతి పొంది ఉండాలి. మృతుడి ఆధార్, మరణ ధ్రువీకరణ పత్రం, సంఘాలు ఇచ్చే పత్రాలు, రేషన్‌కార్డు జెరాక్స్, బ్యాంకు పాసు పుస్తకం నకళ్లను మత్స్యశాఖ కార్యాలయంలో కాని, సమీపంలోని రైతు సేవా కేంద్రంలో అందజేయాలి. బాధితులు బీమా పరిహారం కోసం నివేదిస్తే వారి బ్యాంకు ఖాతాకు పరిహారం జమవుతుందని మత్స్యశాఖ సహాయ సంచాలకులు చాంద్ బాషా తెలిపారు.

జిల్లాలో తీర ప్రాంతం	110 కి.మీ
మండలాలు	9
మత్స్యకార గ్రామాలు	98
మొత్తం జనాభా	1.35 లక్షలు
మత్స్యకారులు	13,512
రిజిస్టరైన బోట్లు	3,356

EENADU Classifieds

AGRI BUSINESS

వరి ఎండుగడ్డి 1000 కట్టలు కావలెను. వివరాలకు సంప్రదించండి. Cell : 94409 81322.

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, MBA, MCA, MSc, BSc, BCA, BBA, B.Com, BA, BLisc, MLisc, Ph.D, Para-medical, B.VOC, M.VOC - RIPS Nellore Ph : 8008010144

10th/Inter, BA, B.Com., B.Sc, BBA, BCA, BLIS, MA, M.Com, M.Sc, MCA, MBA, MLIS, Dip, B.Tech, M.Tech, Ph.D., BPT, Pharmacy, LLB, BA LLB. 9030030125

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

REAL ESTATE

FLAT FOR SALE

Property Type: 2BHK Apartment FN:305(3rd F) Sri Nilaya Residency, Near Iskcon City, Vanamthopu, Nellore. Cont: 94907 76540

JOBS

Wanted Experienced Manager for a repurted hospital. Contact: 98663 31257, 98663 70961

Wanted Sales Staff for Baskin Robbm & Ice Cream Store. Mini bypass, Nellore ✆ 9030092349

ఫోర్స్ మోటార్స్ కంపెనీ షోరూం (నెల్లూరు, ఆత్మకూరు, సూళ్లూరుపేట) నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అమృత మోటార్స్, బుజబుజ నెల్లూరు. ✆ 9581299916, 9492934103

ప్రముఖ వెజిటేరియన్ హోటల్‌లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన సూపర్‌వైజర్స్-4 No. (అనుభవం / ఫ్రెషర్స్) మరియు సప్లయర్స్, హెల్పర్స్-5 no's కావలెను. (M/F). ✆ 8885423099

కావలి వద్ద సున్నం బట్టీలో పనిచేయుటకు ASO, సెక్యూరిటీ సూపర్ వైజర్స్ & గార్డ్స్ కావలెను. మంచి జీతం. సంప్ర: ✆ 97044 14427, 95159 19991.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్/ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. నెల్లూరు, వెంకటాచలంలో పనిచేయుటకు 12Hr డ్యూటీ, జీతం: 13,000-20,000. ✆ 7288004477, 7288004466

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

ఆగంతకులు తవ్విన గొయ్యి..

దురాశకు పోయి.. వంద అడుగుల గొయ్యి తవ్వి

సంగం, న్యూస్‌టుడే: గుప్త నిధులుంటాయనే దురాశ కాబోలు.. కొద్దిరోజులుగా ఆగంతకులు సంగం కొండపై భారీ తవ్వకాలు చేపట్టారు. ఈ విషయం బుధవారం వెలుగుచూడడంతో సదరు వ్యక్తులు పరారయ్యారు. వివరాల మేరకు.. సంగం- కలిగిరి రహదారికి పడమరవైపున ఉన్న ప్రైవేట్ లేఅవుట్ వెనక భాగం నుంచి కొండ మీదకు చేరుకున్నారు. వెళ్లే మార్గంలో వరసగా గుర్తులు ఏర్పాటు చేసుకున్నారు. చుట్టూ రక్షణగా కర్రలతో బ్యారికేడు ఏర్పాటు చేసుకుని పూజలు చేసి ఎల్ ఆకారంలో గొయ్యి తవ్వుతున్నారు. మేకలు తోలుకెళ్లిన కేశవులు అనే వ్యక్తి వారిని చూసి ప్రశ్నించగా.. తమది నెల్లూరని, బావి తవ్వుతున్నామని చెప్పారు. మాంత్రిక వేషధారణలో ఉన్న వ్యక్తి చెట్లలోకి వెళ్లగా.. అలికిడి విని లోపల గొయ్యి తవ్వుతున్న వ్యక్తి నిచ్చెన సాయంతో బయటకు వచ్చారు. అనంతరం అక్కడి నుంచి జారుకున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై పి. రాజేష్, గ్రామస్థులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సుమారు 100 అడుగుల లోతున రాళ్లను తొలచి గొయ్యిని తవ్వడంతో విస్తుపోయారు. సమాచారాన్ని అటవీశాఖ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లారు.

ఆటోడ్రైవర్‌పై పోక్సో కేసు నమోదు

కోట, న్యూస్‌టుడే: బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన కోట మండలం తిన్నెలపూడికి చెందిన ఆటో డ్రైవర్ మురారి వెంకటయ్యపై బుధవారం పోక్సో కేసునమోదు చేసినట్లు సీఐ కిశోర్‌బాబు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరు పరుస్తామని పేర్కొన్నారు.

6.6 కిలోల గంజాయి స్వాధీనం

నెల్లూరు (వేదాయపాలెం) : ఇంట్లో దాచి విక్రయించేందుకు సిద్ధమవుతున్న గంజాయి ముఠాని వేదాయపాలెం పోలీసులు అరెస్టుచేసి 6.660 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వివరాలను నగర ఏఎస్పీ దీక్ష బుధవారం తన కార్యాలయంలో వెల్లడించారు. వైఎస్సార్ నగర్‌కు చెందిన అరవ ఓంరేష్, సయ్యద్ లియాఖత్, కపాడిపాలేనికి చెందిన జాన్‌వెస్లీ ముఠాగా ఏర్పడి గంజాయి విక్రయిస్తున్నారు. ఈసమాచారంతో వేదాయపాలెం ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు మంగళవారం రాత్రి సిబ్బందితో దాడి చేశారు. వైఎస్సార్ నగర్‌లోని 9వ వీధిలో ఓ ఇంట్లో తనిఖీ చేయగా దాచిపెట్టిన 6.660 కేజీల గంజాయిని గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులను ఏఎస్పీ అభినందించారు.

జగన్నాథ రథయాత్రకు వీపీఆర్ దంపతుల రూ.6 లక్షల విరాళం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఇస్కాన్ సంస్థ చేపట్టనున్న 13వ జగన్నాథ రథయాత్రకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విరాళం అందజేశారు. ఈనెల 31న నెల్లూరులో జరగనున్న రథయాత్రకు రూ.6 లక్షల విరాళం చెక్కును బుధవారం నెల్లూరులోని తమ నివాసంలో ఇస్కాన్ ప్రతినిధులకు అందించారు. రథయాత్ర సందర్భంగా ఏటా రూ.6 లక్షలు ఆర్థిక సహాయం అందించి భక్తులకు భోజన వసతి కల్పిస్తున్నారని ఇస్కాన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు కలెక్టరేట్ సమీపంలో ప్రారంభం కానున్న రథయాత్ర సాయంత్రం ఏడు గంటలకు తిరిదే కల్యాణ మండపం వరకు సాగుతుందని తెలిపారు.

చెక్కు అందజేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

పాతకక్షలతోనే హత్యాయత్నం: డీఎస్పీ

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే : కత్తులతో స్వైరవిహారం చేస్తూ హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితులను నెల్లూరు గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను నెల్లూరు గ్రామీణ డీఎస్పీ జి.శ్రీనివాసరావు బుధవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో వెల్లడించారు. నెల్లూరు గ్రామీణ మండలం కోడూరుపాడులో పదో తరగతి చదువుతున్న సుశాంత్‌కు అదే ప్రాంతానికి చెందిన కాసు మోహన్, కాకాని రాకేష్ అలియాస్ రాఖీ అలియాస్ రాఖీబాయికి పాతకక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో వేడుకలు ముగించుకొని సుశాంత్ వస్తుండగా మోహన్, రాఖీబాయి, శ్రీనివాసులు అలియాస్ శీను, కాసు కల్యాణ్, ఉమ్మయ్య అలియాస్ ఉమ, మరో ఇద్దరు మైనర్లు అడ్డగించారు. రాఖీబాయి తన చేతిలో ఉన్న కత్తులు చూపించి కత్తి పిడితో సుశాంత్‌పై దాడికి పాల్పడ్డాడు. ఆసమయంలో అడ్డు వచ్చిన సుశాంత్ అన్న హర్షవర్ధన్, స్నేహితుడు ఎస్‌కే అమీన్‌పై సైతం దాడికి పాల్పడ్డారు. స్థానికులు రావడాన్ని గుర్తించి నిందితులు అక్కడ నుంచి పరారయ్యారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన నెల్లూరు గ్రామీణ పోలీసులు దర్యాప్తు చేశారు. నిందితుల్లో శ్రీనివాసులు, ఉమ్మయ్య అలియాస్ ఉమపై నెల్లూరు గ్రామీణంలో మూడు కేసులు ఉన్నట్లు గుర్తించారు. వ్యసనాలకు బానిసలై నగదు కోసం దొంగతనాలకు పాల్పడుతున్నారు. బుధవారం నిందితులు నెల్లూరు గ్రామీణ మండలం అశోక్‌నగర్‌లోని ఖాళీ స్థలంలో ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, మూడు కత్తులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన నెల్లూరుగ్రామీణ ఎస్సైలు సుధీర్ కుమార్, బి.లక్ష్మణరావు, ఏఎస్సై రఫి, హెడ్ కానిస్టేబుల్ పి.ఆదినారాయణ, పీసీ మోహన్‌బాబును డీఎస్పీ అభినందించారు. పట్టుబడినఅయిదుగురిపై రౌడీ షీట్లు ఓపెన్ చేస్తున్నట్లు ప్రకటించారు.

వివరాలు వెల్లడిస్తున్న నెల్లూరుగ్రామీణ డీఎస్పీ జి.శ్రీనివాసరావు

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •ఆత్మకూరు

బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

క్రీడలతో మానసిక ఉల్లాసం

కావలి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రతిభ కలిగిన క్రీడాకారులకు కొదవలేదని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారం కావలి జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో ఏఏబీ మెమోరియల్ క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. నిర్వాహకులను అభినందించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం అలవరుతోందన్నారు. ఆయన వెంట జ్యోతి బాబురావు, వల్లేరి వెంకటకిరణ్, షేక్ హజరత్, సుకుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూలు చేయాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: మండలంలోని అన్నీ పంచాయతీల్లో నూరుశాతం ఇంటి పన్ను వసూలు చేయాలని డిప్యూటీ ఎంపీడీవో మోహన్‌రావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 15వ తేదీలోపు నూరుశాతం ఇంటి పన్ను వసూలు చేయాలని పనుల్లో జాప్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: సంగం మండలం పడమటిపాళెంలో దువ్వూరు బ్రాంచి కాలువ గట్టు దెబ్బతినడంతో రాకపోకలకు అసౌకర్యంగా ఉంది.– సురేష్

సమాధానం: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – వినయ్‌కుమార్, ఏఈ

? మర్రిపాడు మండలం ఇర్లపాడులో బొగ్గేరు గట్టున మూగజీవాల దాహార్తి తీర్చేందుకు నిర్మించిన తొట్టెలో నీటిని నింపకపోవడంతో నిరుపయోగంగా మారింది.– రమణయ్య

✓ నీటిని నింపమని పంచాయతీ కార్యదర్శికి సూచిస్తాం. – వెంకటనారాయణ, ఏపీవో

? అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని సింగపేటలో వీధి దీపాలు పలుచోట్ల వెలగడం లేదు. – రామారావు, స్థానికుడు

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాము. – ఉమామహేశ్వరరావు, కమిషనర్, అల్లూరు

? కావలి పట్టణం వెంగళరావునగర్ బాలాజీ వీధిలో పందులు,కుక్కలు,కోతులు, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. – రామకృష్ణ

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.– బషీర్, శానిటరీఇన్‌స్పెక్టర్, పురపాలకసంఘం

? ఏఎస్‌పేట మండలం కొత్తపల్లిలో వీధి దీపాలు వెలగడం లేదు. –శ్రీనివాసులురెడ్డి

✓ పరిశీలించి కొత్త దీపాలను వేయిస్తాం.

– కె. హరనాథ్, పంచాయతీ కార్యదర్శి

? అనంతసాగరంలోని గుంతబజారు వీధి మురుగు కాలువల్లో పూడిక తీయకపోవడంతో దోమలబెడద అధికంగా ఉంది. –ప్రసాద్

✓ పరిశీలించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయిస్తాం.

–ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి

సిబ్బందికి రూ.22,008.., రైతుకు రూ.26,861

ఉపాధి నిధుల రికవరీ చేయాలంటూ ఆదేశాలు

చేజర్లలో సామాజిక తనిఖీ ప్రజావేదికలో పీడీ గంగాభవాని

చేజర్ల, న్యూస్‌టుడే: మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించి రూ. 48,869 రికవరీ చేయాల్సిందిగా డ్వామా పీడీ గంగాభవాని ఆదేశించారు. 26 పంచాయతీల్లో రూ. 8.78 కోట్లతో 1022 పనులు జరిగాయి. వీటిపై సామాజిక తనిఖీ బృందాలు రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో, దస్త్రాలను పరిశీలించి నిధుల వినియోగంపై నివేదికలు రూపొందించాయి. సిబ్బంది నిర్లక్ష్యంగా కారణంగా రూ. 22,008 దుర్వినియోగమైనట్లు నిర్ధారించారు. చేజర్లకు చెందిన ఓ రైతు నిమ్మతోటల సాగుకు లబ్ధి పొంది. . రెండో ఏడాది ఆ పంటను తీసేసి సవక చెట్లు నాటిన కారణంగా రూ. 26,861 తిరిగి చెల్లించాల్సిందిగా సిఫారసు చేశారు. గ్రామాల వారీగా దుర్వినియోగమైన మొత్తాన్ని వసూలు చేయాలని పీడీ ఎంపీడీవోకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ ప్రతాప్‌రెడ్డి, విజిలెన్సు అధికారిణి విజయలక్ష్మి, ఏపీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అల్పాహారం అందక.. అర్ధాకలితో చదువులు

సెలవు రోజుల్లో అధికం

న్యూస్‌టుడే, అనంతసాగరం

పదోతరగతి పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో 100 రోజుల ప్రత్యేక ప్రణాళికను డిసెంబరు ఆరు నుంచి అమలు చేస్తున్నారు. అందులో భాగంగా రోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. లక్ష్యం బాగానే ఉన్నా.. విద్యార్థులు చాలా వరకు అర్ధాకలితోనే తరగతులకు హాజరవుతున్నారు. ఈ కారణంగా కొందరు చదువుపై దృష్టి సారించలేకపోతున్నారు.

ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు

వంద రోజుల ప్రణాళికను రెండో శనివారం, ఆదివారం, ఇతర సెలవుదినాల్లో సైతం అమలు చేస్తుండడంతో విద్యార్థులకు బస్సు పాసులు చెల్లడం లేదు. ఆ రోజుల్లో మధ్యాహ్న భోజనం అందడం లేదు. ఛార్జీలు పెట్టుకుని వస్తూ ఇళ్ల నుంచి భోజనం లేదా బయట డబ్బులు పెట్టి తినాల్సి వస్తోంది. అల్పాహారం అందించేలా ప్రభుత్వమే ప్రత్యేక నిధులు విడుదల చేస్తే బాగుంటుందని సెలవు దినాల్లో ఏజెన్సీల ద్వారా భోజనం అందజేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజనంతోనే..

ఆత్మకూరు నియోజకవర్గంలో 59 ప్రభుత్వ జడ్పీ ఉన్నత, గురుకులం, ఆదర్శ, కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయి. ఇందులో సుమారు 1,931 మంది పదోతరగతి చదువుతున్నారు. వీరిలో చాలామంది సమీప గ్రామాల నుంచి బస్సులు, ఆటోల్లో వస్తుంటారు. దాదాపు నిరుపేద కుటుంబాలకు చెందిన వారే అధికం. ఉదయం ప్రత్యేక తరగతులకు అల్పాహారం తీసుకోకుండానే వస్తున్నారు. మధ్యాహ్న భోజనంతోనే సరిపెట్టుకుంటున్నారు. రోజూ సాయంత్రం 4:15 గంటలకు పరీక్షలు రాయాల్సి ఉండగా.. అర్ధాకలితో ఇబ్బందులు పడుతున్నారు. తిరిగి ఇళ్లకు చేరే సరికి సాయంత్రం ఆరు గంటల పైనే అవుతుండడంతో నీరసించి పోతున్నారు.

ఉన్నతాధికారులకు తెలియజేస్తాం

జానకీ రామ్, డిప్యూటీ డీఈవో, ఆత్మకూరు డివిజన్

పదోతరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రత్యేక తరగతుల్లో అల్పాహారం అందించేందుకు కృషి చేస్తున్నాం. ఆత్మకూరు డివిజన్‌లో పలుచోట్ల దాతల సాయంతో ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఈ సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తాం.

ఎక్సైజ్ అధికారుల విస్తృత తనిఖీలు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలోని దుకాణాలను పరిశీలించటంతోపాటు గ్రామాల్లో అనధికార మద్యం విక్రయాలపై విజయవాడ ఎక్సైజ్ స్క్వాడ్ అధికారులు, సీఐ లక్ష్మణస్వామి రెండు బృందాలుగా ఏర్పడి బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఉదయగిరి, దుత్తలూరు, సీతారామపురం, మర్రిపాడు మండలాల్లో మద్యం దుకాణాల్లో దస్త్రాలను పరిశీలించటంతోపాటు గొలుసు దుకాణాల నిర్వహణపై ఆరా తీశారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా మద్యం విక్రయాలు ఏమైనా చేస్తున్నారా, గంజాయి విక్రయాలు జరుగుతున్నాయా అనే వివరాలు సేకరించారు.

‘అధికారులు ఇబ్బంది పెడుతున్నారు’

అనంతసాగరం, న్యూస్‌టుడే: తమకు సంబంధం లేని భూమి విషయంలో రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని ఇబ్బంది పెడుతున్నారంటూ ఉప్పలపాడుకు చెందిన రవిచంద్ర అనే వ్యక్తి ఆరోపిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ ఉప్పలపాడు జాతీయ రహదారి పక్కనే సొంతగా కొంత భూమి ఉందని.. గతంలో దాన్ని కమర్షియల్ కింద మార్చుకున్నానన్నారు. ఇటీవల నిర్మాణాలు చేపట్టేందుకు సన్నాహాలు చేపడుతున్నానన్నారు. పక్కనే ఎన్‌హెచ్‌ఏ విభాగానికి చెందిన స్థలాలు ఉన్నాయన్నారు. ఈ క్రమంలో అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడికి సైతం సమీపంలో భూమి ఉండగా.. అందులో డాబాను లీజుకు ఇచ్చారన్నారు. ఆయన వ్యాపార లావాదేవీలకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో మా భూమికి.. జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న మట్టి రోడ్డును తొలగించాలని రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చారన్నారు. అందులో భాగంగా బుధవారం అధికారులు వారి పరిధిలో లేకపోయినా భూమిలో మార్కింగ్ వేసి హద్దులు ఏర్పాటు చేశారన్నారు. దీనిపై ఇది వరకే జాతీయ రహదారి విభాగం అధికారులకు విన్నవించానని ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలన్నారు.

జలాశయానికి 3,341 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో బుధవారానికి ఎగువ ప్రాంతాల నుంచి 3,341 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 70.964 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 326.831 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, క్రస్ట్‌గేట్ల లీకేజీల ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 2,250 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టా లైన కండలేరు వరద కాలువకు 600, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

నూరుశాతం ఫలితాల సాధనకు కృషి

విద్యార్థులతో కలిసి విజయసంకేతం చూపుతున్న డిప్యూటీ డీఈవో జానకిరామయ్య

సీతారామపురం, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని ఆత్మకూరు డిప్యూటీ డీఈవో జానకిరామయ్య సూచించారు. మండలంలోని అయ్యవారిపల్లి, ఓగూరువాండ్లపల్లి ఉన్నతపాఠశాలలు, సీతారామపురంలోని ఏపీ ఆదర్శపాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలంటే భయపడకుండా నిర్భయంగా రాయాలని సూచించారు. ఏపీ ఆదర్శపాఠశాలలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు మధ్యనెలకొన్న వివాదంపై విచారణ చేపట్టారు. ఎంఈవో మస్తాన్‌వలి, ప్రిన్సిపల్ సమీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వరికుంటపాడు, న్యూస్‌టుడే: మండలంలోని తూర్పు రొంపిదొడ్లలో ఇటీవల విద్యుత్తు తీగ తగిలి మృతి చెందిన మేకల గణేష్, తలపల రమేష్ కుటుంబ సభ్యులను నెల్లూరు ఐటీడీఏ అధికారులు బుధవారం పరామర్శించారు. వారి కుటుంబాలకు రూ. 10వేల వంతున చెక్కుతోపాటు నెలకు సరిపడా నిత్యావసర సరకులను అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ తహసీల్దారు నిరంజన్, ఎఫ్‌వో శ్రీనివాసులు, స్థానిక వీఆర్వో మనోహర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు: అప్పారావుపాలేనికి చెందిన ధన్యాసి ఆనందం పక్షవాతంతో ఏడాది కాలంగా బాధపడుతుండడంతో వింజం దొరసానమ్మ ట్రస్ట్ ఛైర్మన్ ప్రణీత్ కుటుంబానికి మూడు నెలలకు సరిపడ నిత్యావసరాలు అందజేశారు. అనంతసాగరం మండలం బొమ్మవరానికి చెందిన కన్నెమరకల పెంచలమ్మకు రూ. 10వేలు సాయం అందజేశారు.

కావలిలో నేత్ర దానం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన శీలం పద్మావతి (74) మృతితో ఆమె నేత్రాలను రెడ్ క్రాస్ కావలి బ్రాంచి ప్రతినిధులు సేకరించారు. బుధవారం మరణ సమాచారం తెలియగానే ఆమె కుటుంబీకుల అనుమతితో సేకరించారు. ఈ సందర్భంగా బ్రాంచి ఛైర్మన్ రవిప్రకాష్, జిల్లా పాలకమండలి సభ్యులు శ్రీహరిరెడ్డిలు.. మృతురాలి తనయులు సురేష్‌రాజా, సునీల్‌లను అభినందించారు.

BEFORE THE HON'BLE
DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF
REGISTRATION OF CHITS)
TIRUPATI TOWN

Arbitration Claim Petition No. 130/2024

Between : Shriram Chits India Private Ltd., Tirupati-2 Branch, rep. by its GPA/Sr. Manager - Disputant

Vs

And : S.Ismail & others - Opponents

To 3) Sri Thanneeru Tirupati, S/o Malakondaiah, Fire Man, Fire Service Department, Vinjamur, SPSR Nellore District.

NOTICE TO OPPONENT - 3

The above named Disputant filed a case against you No: 3 for recovery of amount of Rs. 9,04,586/- and the above case is posted to **07.02.2026** for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 AM without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.

By order of Dy. Registrar of Chits
O/o The District Registrar(R & S)
Tirupati District

అందుబాటులో ఎరువులు

సీతారామపురం, న్యూస్‌టుడే: మండలంలో శుక్రవారం నుంచి యూరియా పంపిణీకి చర్యలు చేపట్టినట్లు ఏవో చెన్నారెడ్డి తెలిపారు. మారంరెడ్డిపల్లి సొసైటీ, పబ్బులేటిపల్లి, నెమళ్లదిన్నె రైతుసేవాకేంద్రాల్లో 400బస్తాల చొప్పున యూరియా అందుబాటులో ఉంచామన్నారు.

సామాజిక బాధ్యతగా జంతు సంరక్షణ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: జంతు సంరక్షణను ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్ అన్నారు. నెల్లూరు పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో బుధవారం జంతు సంరక్షణ పక్షోత్సవాలు జరిగాయి. జంతువులపై ఆదరణ, ప్రేమ చూపాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారి వసుమతి మాట్లాడుతూ జంతువులను ఆదరిస్తే విశ్వాసం చూపుతాయన్నారు.

కాలువ ఇలా.. సాగు నీరు పారేదెలా?

కావలి నియోజకవర్గంలోని మూడు మండలాల పరిధిలో 19 చెరువుల కింద 15వేల ఎకరాలకు సాగునీరు 25 గ్రామాల తాగునీటికి జీవనాడి అయినా డీఎం కాలువలో జమ్ము ఏపుగా పెరిగింది. ఎనిమిదేళ్ల కిందట అప్పటి తెదేపా ప్రభుత్వం ఆధునీకీకరణకు రూ. 33కోట్లు కేటాయించినా నిధులు మంజూరు కాలేదు. దీంతో నీటి ప్రవాహానికి అటంకాలు ఎదురవుతున్నాయి.

– న్యూస్‌టుడే, బిట్రగుంట

ఉదయ భానుడి సాగుబాట

మంచు కురిసే వేళలో మిలమిల మెరిసే సూర్యునికి పంట చేను అద్దంగా మారింది. పొలం గట్ల మీద నడిచేవారికి వరినాట్ల మధ్యలో తాను వెంట వస్తున్నట్లుగా ఆహ్లాదాన్ని పంచాడు. ఈ దృశ్యం బుధవారం న్యూస్‌టుడే కెమెరాకు చిక్కింది.

– న్యూస్‌టుడే, చేజర్ల

వక్త కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రతులను ఆవిష్కరిస్తున్న ఎంఈవో, జేవీవీ నాయకులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వచ్చే నెల 27, 28 తేదీల్లో గుంటూరు శంకర్‌రెడ్డి ప్రకృతి వైద్యశాలలో జరిగే రాష్ట్రస్థాయి వక్త 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేవీవీ సీనియర్ నాయకుడు దస్తగిరిఅహ్మద్ పేర్కొన్నారు. అందులో భాగంగా ఎంఈవో శ్రీనివాసులుతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ఉపన్యాస నైపుణ్యాలను వెలికితీసేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు పాల్గొన్నాలన్నారు. జేవీవీ నాయకుడు మున్నా తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి పట్టణంలో ఇటీవల నిర్మించిన భవనాల్లో నాణ్యతా ప్రమాణాలను బుధవారం క్వాలిటీ కంట్రోల్ డీఈ ప్రసాద్ బాబు, జేఈ బాబురావులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రూ. 91 లక్షలతో ఆధునికీకరించిన ఎంపీడీవో కార్యాలయ భవనాలను నిర్దేశించిన కొలతల ప్రకారం నిర్మాణం చేశారా, లేదా అని కొలతలు సేకరించారు. అలాగే స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో రూ. 20 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరాజు, ఇంజినీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

యూరియా.. పక్కదారేనయా!

కావలి, న్యూస్‌టుడే

వరికి ఇచ్చే యూరియా పక్కదారి పడుతోంది. జామాయిల్ సాగుకు మళ్లుతోంది. దీంతో డిమాండ్ నెలకొంది. సొసైటీలకు వచ్చే సరకు డోర్ డెలివరీ వ్యయం కూడా ప్రభుత్వమే భరిస్తోంది. ఇక్కడ పంపిణీలో నాయకుల సిఫార్సు మేరకు ఇస్తున్నారన్న విమర్శలు రేగుతున్నాయి. దీంతో రైతులకు అందడం లేదు. అధిక ధరకు వ్యాపారుల వద్ద కొనుగోలు చేస్తున్నారు. ఎకరా వరికి కనీసం మూడు బస్తాలు అవసరమవుతోంది. ఈమేరకు వ్యవసాయ శాఖ రైతులకు కార్డులు అందజేశారు. వాటితో నిమిత్తం లేకుండానే సరఫరా చేయడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

కావలి పట్టణ శివారుతో పాటు పరిసర ప్రాంతాల్లో ఏడు వేల ఎకరాలకు పైగా జామాయిల్ తోటలు ఉన్నాయి. వీటికి వేసేందుకు సాగుదారులు యూరియా కొనుగోలుకు పోటీపడ్డారు. ఫలితంగా కొరత ఏర్పడింది. వీరంతా సొసైటీ అధికారుల నుంచి కొనుగోలు చేయడం గమనార్హం. తాజాగా జిల్లాకు నిల్వలు వచ్చినా పంపిణీలో అక్రమాలు యథేచ్ఛగా జరిగాయి.

వరికే ప్రాధాన్యం

వరి సాగు చేసే రైతులకే యూరియా అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాకు నిల్వలు సమృద్ధిగా వచ్చాయి. రెండు రోజులపాటు వరుసగా సెలవులు రావడంతో కొన్ని చోట్ల అలజడి నెలకొంది. ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తాం.

– నరసోజీరావు, ఏడీఏ, జేడీ కార్యాలయం

ఉపాధ్యాయుడికి రాష్ట్రస్థాయి గుర్తింపు

అనంతసాగరం, న్యూస్‌టుడే: ఐ గాట్ కర్మయోగి ఈ లెర్నింగ్ కోర్సుల్లో జిల్లాలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు చిలకలమర్రి జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం రాష్ట్రస్థాయి అధికారుల నుంచి అభినందనలు అందుకున్నారు. 2,000కు పైగా కోర్సులు పూర్తి చేయడంతో ఏపీఎస్‌డీపీఎస్ ప్లానింగ్ డిపార్టుమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీఆర్ ఆలపర్తి అభినందన సందేశం పంపారు. ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, ఎంఈవోలు పద్మనాభం, ప్రభాకర్ రెడ్డిలు ఉపాధ్యాయుడిని అభినందించారు.

సొంత నిధులతో కంప్యూటర్ శిక్షణ

దగదర్తి, న్యూస్‌టుడే: మండలంలోని తురిమెర్ల ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు చిన్నతనం నుంచే కంప్యూటర్‌పై అవగాహన పెంచాలని నిర్ణయించారు. పాఠశాల సిబ్బంది తమ సొంత నిధులతో కంప్యూటర్‌తో పాటు శిక్షకుడిని నియమించారు. 6, 7, 8వ తరగతి విద్యార్థులకు వారానికి రెండు రోజుల పాటు కంప్యూటర్ తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు వంశీచరణ్, ఉపాధ్యాయులను గ్రామస్థులు అభినందించారు.

చికిత్స పొందుతూ మృతి

బిట్రగుంట: విద్యుదాఘాతానికి గురైన వ్యక్తి బుధవారం చికిత్స పొందుతూ మృతిచెందారు. వివరాల మేరకు బోగోలు మండలం ఏనుగులబావికి చెందిన జంపాని కొండయ్య(45) ఇటీవల గ్రామంలో విద్యుదాఘాతానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లారు. కుటుంబసభ్యులు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలందిస్తుండగా.. మృతిచెందారు. ఏఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్వితీయ వర్ధంతి

అందరిని ఆప్యాయంగా పలుకరించే
మనసున్న మంచిమనిషి,
మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన
శ్రీ కొప్పరపు వెంకట సత్యనారాయణ గారు
దైవసన్నిధికి చేరి రెండు సంవత్సరాలు గడిచినా..
వారి జ్ఞాపకాలను తలచుకుంటూ..
వారి పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

స్వర్గీయ శ్రీ కొప్పరపు వెంకట సత్యనారాయణ గారు
AMC మాజీ డైరెక్టర్, కావలి.
నెల్లూరు జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు

అల్లుడు - కుమార్తె
డా॥ దేసు మురళీకృష్ణ - డా॥ దేసు పద్మజ
M.S., ENT MBBS, DGO
మనుమలు : బాలాజీ యశ్వంత్‌సాయి,
M.B.B.S, (M.D Gen Medicine)
లోహిత్ రాఘవ రమణసాయి, BBA,
మరియు కుటుంబసభ్యులు

వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

దగదర్తి, న్యూస్‌టుడే: వేర్వేరు చోట్ల బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురు గాయాలపాలయ్యారు. స్థానికులు పోలీసుల వివరాల మేరకు.. హరియాణా నుంచి చెన్నై వెళుతున్న లారీ మరమ్మతులకు గురికావడంతో దగదర్తి మండలంలోని ఉలవపాళ్ల వద్ద ఆగింది. లారీ డ్రైవరు రహదారిని దాటుతుండగా గుర్తు తెలియని ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో ఆయన తలకు గాయమైంది. హైవేమొబైల్ సిబ్బంది ఆసుపత్రికి తరలించారు.

సంగం: తరుణవాయి గ్రామ పంచాయతీ ఉడ్‌హౌస్‌పేట వాసి బి. ప్రశాంత్ ద్విచక్రవాహనంపై బుచ్చిరెడ్డిపాళెం వైపు నుంచి స్వగ్రామానికి వస్తున్నారు. ఆ క్రమంలో దువ్వూరు గ్రామ శివారులో వేగనిరోధకాల వద్ద ముందుగా వెళ్తున్న మినీ లారీని ఢీ కొనడంతో గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి 108 వాహనంలో బుచ్చిరెడ్డిపాళెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్సై రాజేష్ కేసు నమోదు చేశారు.

కావలి: ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వాహనదారులు గాయాలపాలైన సంఘటన కావలి శివారులో చోటుచేసుకుంది. జలదంకి మండలం బ్రాహ్మణక్రాకకి చెందిన కండే హర్ష అనే యువకుడు బైక్‌పై గ్రామానికి వెళుతున్నారు. ఈ క్రమంలో రోడ్డు పక్కన ఖాళీ స్థలాల్లో నుంచి ఒక్కసారి వేగంగా ఆటో వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ఇరువురికి గాయాలయ్యాయి.

వింజమూరు: శంకవరంలో ఆశాకార్యకర్త లెక్కల వెంకటలక్ష్మి మేడపై నుంచి జారిపడడంతో తీవ్రగాయాలయ్యాయి. పక్కనున్న కరివేపాకు కోస్తుండగా రక్షణ గోడ విరిగి కింద పడిపోయారు. తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బంధువులు నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బాధ్యతల స్వీకరణ

దగదర్తి: డిప్యూటీ తహసీల్దార్‌గా భాగ్యలక్ష్మిని నియమించారు. ఆమె బుచ్చిరెడ్డిపాలెం డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తూ డిప్యుటేషన్‌పై దగదర్తికి వచ్చారు. గతంలో ఇక్కడ డీటీగా పనిచేసిన బాలాజీ సింగ్ మృతి చెందడంతో ఆ పోస్టు ఖాళీగా ఉంది.

శ్మశానం ఆక్రమించారంటూ ఫిర్యాదు

వరికుంటపాడు, న్యూస్‌టుడే: వేంపాడు ఎస్సీ కాలనీకి సంబంధించిన శ్మశానాన్ని గ్రామానికి చెందిన రెవెన్యూ శాఖలో పని చేస్తున్న ఓ చిరుద్యోగి ఆక్రమించారని తహసీల్దారు హేమంత్‌కుమార్‌కు బుధవారం కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. భూమిని ఆన్‌లైన్‌లో ఆయన పేరుపై నమోదు చేయించుకున్నారని విచారించి తగు న్యాయం చేయాలని కాలనీవాసులు కోరారు.

పేరుకే గొప్పలు.. ప్రయాణానికి తిప్పలు

న్యూస్‌టుడే, సంగం

నెల్లూరు-ముంబయి జాతీయ రహదారి నిర్వహణ కొరవడడంతో పల్లెరోడ్ల కన్నా అధ్వానంగా మారింది. అసలే వెడల్పు తక్కువ ఆపై దెబ్బతినడంతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. జిల్లా సరిహద్దు నుంచి పది మీటర్ల వెడల్పుతో ఆత్మకూరు మండలం జాలాయనగరం వరకు 60 కి.మీ మేర తారుతో, అక్కడ నుంచి నెల్లూరు నగరం వరకు 50 కి.మీ పొడవునా రూ. 150 కోట్ల వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మించారు.

9 కి.మీలు మాత్రమే..

మొత్తంగా 110 కి.మీ పొడవైన ఈ రహదారి.. మర్రిపాడు, ఆత్మకూరు, సంగం, బుచ్చిరెడ్డిపాళెం, కోవూరు మండలానికి చెందిన 30 గ్రామాలు, నెల్లూరు నగరంలో స్వల్ప భాగం విస్తరించి ఉంది. కాగా నాలుగు వరసలు కేవలం 9.4 కి.మీలు మాత్రమే ఉంది. సంగం మండలంలో వెంగారెడ్డిపాలెంనుంచి సిద్ధీపురం ఎస్సీ కాలనీ మధ్య 1.2 కి.మీ, బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగు నుంచి నెల్లూరు నగరంలో సాలుచింతలు కూడలి వరకు 8.2 కి.మీ వరకు 18.5 మీటర్ల వెడల్పుతో మధ్యలో విభాగినితో ఉంది. మిగిలిన 100.6 కి.మీ పది మీటర్ల వెడల్పుతోనే ఉంది.

సంగం– బుచ్చి మధ్యలో బీటలు వారిన జాతీయరహదారి

నిత్యం అయిదువేల వాహనాలు

ప్రస్తుతం ఈ రహదారిపై రోజుకూ సుమారు అయిదువేల వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. వాహన సాంద్రత అధికమవుతున్నందున అందుకు అనుగుణంగా నిర్వహణ జరగడం లేదు. దాంతో తారు రహదారి ధ్వంసమైంది. సిమెంటు రహదారి బీటలు వారడంతో ద్విచక్రవాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. వాస్తవంగా జాతీయ రహదారి విభాగం నిబంధనల ప్రకారం అయిదేళ్లకోసారి నిర్వహణ పనులు జరగాలి. ఇప్పటి వరకు రెండు సార్లు జరగాల్సి ఉండగా, ఆ ఊసే లేదు. జాతీయరహదారి విభాగం ఏఈ పాపారావు స్పందిస్తూ.. మరమ్మతుల కోసం పరిశీలన చేపట్టామన్నారు. రూ. 60 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, త్వరలో పనులు చేస్తామన్నారు.

వేలము నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డిప్యూటి రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ - నెల్లూరు వారి ఉత్తర్వులు మేరకు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణము నందలి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, కావలి బ్రాంచి నందు ఈ క్రింద తెలుపబడిన బకాయిదారుని తమ కుటుంబ అవసరముల నిమిత్తం అప్పు తీసుకొని ఇంతవరకు పూర్తిగా చెల్లించనందున వారిపై శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, కావలి బ్రాంచ్ వారు డిక్రీ పొందియున్నారు. సదరు డిక్రీ మొత్తములు రాబట్టుకొనుటకు గాను ఈ క్రింద చూపబడిన స్థిరాస్తిని సేల్ ఆఫీసరు, డిఆర్ / ఓయస్‌డి వారి కార్యాలయము, నెల్లూరు వారిచే ఈ క్రింద తెలుపబడిన తేదీన బహిరంగముగా ఆయా ప్రదేశములో వేలము వేయబడును. వేలము పాటకు సంబంధించిన ఇతర షరతులను బ్రాంచి మేనేజరు, కావలి బ్రాంచ్ వారి వద్ద నుండి గాని లేక సేల్ ఆఫీసర్/ ఓ.ఎస్.డి. వారి కార్యాలయము, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, గాంధీబొమ్మ వద్ద, ట్రంక్‌రోడ్డు, నెల్లూరు వారి నుండి గాని పొందవచ్చును.

వరుస సంఖ్య	తీర్పు, బకాయిదారుని పేరు, చిరునామా	జప్తు పిటిషను నెంబరు	రావలసిన బకాయి మొత్తము	వేలము వేయబడు స్థిరాస్తి వివరములు: సర్వే నెంబరు	విస్తీర్ణం (ఎకరాలలో)	వేలము వేయబడు తేది మరియు సమయము	వేలము వేయబడు స్థలము
01.	శ్రీ మామిళ్లపల్లి కోటయ్య S/o. వీరయ్య భీమవరప్పాడు గ్రామం కొండాపురం మండలం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	87/18–19	రూ. 11,39,968 + వడ్డీ + ఇతర ఖర్చులు	2/8 34/1B	2.29 0.28	తేది 04-02-2026 ఉదయం 11.00 గం॥లకు	గ్రామ సచివాలయం పార్లపల్లి గ్రామం, కొండాపురం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
				మొత్తము	2.57		

బ్రాంచి మేనేజర్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, కావలి బ్రాంచి
సెల్: 99515 30057

సం/– యస్.డి. షఫీ, సేల్ ఆఫీసర్
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు.
సెల్: 90106 35777

(c) eenadu

గూడూరు

• గూడూరు • కోవూరు • సర్వేపల్లి

కళాకారుడికి చేయూత

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని పల్లమాలలో అనారోగ్యంతో బాధపడుతున్న పండరి భజన కళాకారుడు చెందులూరు రమణయ్యకు సాటి కళాకారులు తమవంతు చేయూతనిచ్చారు. బుధవారం కళాకారులంతా గ్రామానికి చేరుకొని బాధితునికి రూ. 41,200 ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వం కళాకారులను గుర్తించి ఇబ్బందుల్లో ఉన్నవారిని ఆదుకోవాలని కోరారు. సంఘం నాయకులు కృష్ణదాసు, శీనయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గోనుపల్లిలో గ్రామోత్సవం

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెంచలకోన ఆలయానికి అనుసంధానంగా ఉన్న గోనుపల్లిలో వెలిసిన గొల్లబోయస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. అభిషేకాలు, హోమాలు ఘనంగా జరిగాయి. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

భూ ఆక్రమణదారులపై చర్యలకు వినతి

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని కడివేడు రెవెన్యూ పరిధిలో ఒక సర్వే నెంబరులో 40 ఎకరాల మిగులు భూములను కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ కమ్మవారిపాలెం వాసులు బుధవారం తహసీల్దారు శ్రీనివాసులుకు వినతిపత్రం సమర్పించారు. విలువైన భూములను ఆక్రమించి సాగు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని వివరించారు. ఆక్రమణలను అడ్డుకునేందుకు వెళ్లిన గ్రామస్థులపై దౌర్జన్యానికి దిగుతున్నారని వాపోయారు. విచారించి చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య : గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ఎస్సీ కాలనీ వద్ద రోడ్డుపై చెత్తాచెదారాలు అధ్వానంగా ఉండడంతో దుర్వాసన ఎక్కువగా ఉంది. – మాధవ్, చెన్నూరు.

సమాధానం : సమస్య పరిశీలించి సిబ్బంది ద్వారా తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్

? బుచ్చిరెడ్డిపాళెం పురపాలక పరిధిలోని అయిదో వార్డులో వీధిదీపం వెలగడం లేదు.– స్థానికులు

✓ వెలిగేలా చూస్తాం–బాలకృష్ణ, కమిషనర్

? కొడవలూరు పంచాయతీ పరిధిలో దోమల బెడద తీవ్రంగా ఉంది. – శీనయ్య

✓ పంచాయతీ సిబ్బందికి చెప్పి ఫాగింగ్ చేయిస్తాం– వెంకటసుబ్బారావు, ఎంపీడీవో

? తోటపల్లిగూడూరు మండలం కొత్తకోడూరు రోడ్డు గుంతలమయంగా మారింది. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – మనోహర్, స్థానికుడు

✓ మరమ్మతులు చేస్తాం.–రమేశ్, పీఆర్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండల పరిధిలోని వెంకన్నపాలెంలో మురుగు కాలువలు సరిగా లేవు. – శ్రీనివాసులు, స్థానికుడు

✓ సిబ్బందితో పారిశుద్ధ్య చర్యలు చేపడతాం.–లక్ష్మీనారాయణ,డిప్యూటీఎంపీడీవో

? పొదలకూరు రూరల్ పరిధిలోని చిట్టేపల్లి హరిజనవాడలోని పలు విద్యుత్తు దీపాలు మరమ్మతులకు గురై పది రోజులుగా వెలగడం లేదు. – చంద్ర, స్థానికుడు

✓ సిబ్బందికి చెప్పి వెలిగేలా చూస్తాం. – నరసింహారావు, ఎంపీడీవో

? కోట మండల కాంప్లెక్స్ మార్గంలో ఇరువైపులా వీధిదీపాలు లేవు. పలు కార్యాలయాలకు వెళ్లే మార్గంలో అంధకారంతో ఇబ్బందులు పడుతున్నారు. – గణేశ్, స్థానికుడు

✓ ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరలో ఏర్పాటు చేస్తాం. – రాజశేఖర్, ఈవో

? పొదలకూరు పట్టణ వీధుల్లో కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగు, పూడిక పేరుకుపోయి దోమల ఉద్ధృతి పెరుగుతోంది. జ్వరాల బారిన పడుతున్నారు. – పెంచలయ్య

✓చర్యలుతీసుకుంటాం. యశ్వంత్‌సింగ్,ఈవో

? తోటపల్లిగూడూరు మండలం చింతోపు నుంచి పేడూరుకు వెళ్లే మార్గంలో కోడూరు కాలువపై వంతెన నిర్మాణం అసంపూర్తిగా ఉంది. – చంద్రశేఖర్, స్థానికుడు

✓ పరిశీలించి త్వరలోనే నిర్మాణం పూర్తి చేస్తాం. – అలీ, నీటిపారుదలశాఖ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం పాతకోడూరు నుంచి కొత్తపట్టపు పాళేనికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. ద్విచక్ర వాహనాలు వెళ్లాలన్నా అవస్థలు తప్పడం లేదు. – రామలింగయ్య, స్థానికుడు

✓ నిధులు మంజూరు కాగానే మరమ్మతులు చేపడతాం. – రమేశ్, పీఆర్ ఏఈ

ప్రతిభ చాటారు.. బహుమతులు సాధించారు

విజేతలతో ఎంఈవో శోభనాద్రి, న్యాయనిర్ణేతలు

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో రీజనల్ స్థాయి ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. వివిధ విభాగాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. ● వ్యాస రచన విభాగంలో గాయక్‌రెడ్డి(ప్రథమ), మణిదీప్(ద్వితీయ), ఫరీనా(తృతీయ) స్థానాల్లో నిలిచారు. ● చిత్రలేఖనంలో సయ్యద్ ఆఫిషిన్ (ప్రథమ), నిహారిక(ద్వితీయ), సంతోష్ (తృతీయ) స్థానాలు సాధించారు. ● ఉపన్యాసంలో కుషాల్ (ప్రథమ), లక్షితా రెడ్డి(ద్వితీయ), విక్రమ్ దేవ్(తృతీయ) స్థానాల్లో రాణించారు. ● క్విజ్ పోటీల్లో బి. దీపక్ దేవా(ప్రథమ), మురళీమోహన్(ద్వితీయ), మహీధర్(తృతీయ) అబ్బురపరిచారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈవో శోభనాద్రి, కళాశాల ప్రిన్సిపల్ సుబ్బారావు విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. వివిధ విభాగాల్లో జరిగిన పోటీలకు న్యాయనిర్ణేతలుగా విశ్రాంత ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, పెంచలయ్య, రవీంద్ర వ్యవహరించారు.

వెంకటాచలంలో కార్డన్ సెర్చ్

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో నెల్లూరు గ్రామీణ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. కాలనీ మొత్తాన్ని తనిఖీ చేసి, వాహనాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని 13 ద్విచక్రవాహనాలను, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. సీఐ సుబ్బారావుతో పాటు పలువురు ఎస్సైలు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

సాకారం కానున్న సొంతింటి కల..!

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

పేదల సొంతింటి కల సాకారం కానుంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా గృహాలు మంజూరు చేస్తున్నారు. అందులో భాగంగా గతేడాది డిసెంబరు 14 వరకు గ్రామ సచివాలయాల్లోని ఇంజినీరింగ్ సహాయకులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇంటింటా సర్వే నిర్వహించారు. అర్హులను గుర్తించి యాప్‌లో నమోదు చేశారు. వీరిలో సొంత స్థలాలున్న వారిని పరిగణనలోకి తీసుకుని జాబితా సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు

2245 మందిపై రీసర్వే

మొత్తం 9428లో ఆరు మంది మాత్రమే అనర్హులుగా అధికారులు గుర్తించారు. దాంతో 9422 మంది మాత్రమే అర్హులుగా మిగిలారు. వీరిలో 2245 మందికి సంబంధించిన దస్త్రాలు, ఇతర లోపాలను గుర్తిస్తూ మళ్లీ డిప్యూటీ ఎంపీడీవో హోదా ఉన్న అధికారి ద్వారా రీసర్వే నిర్వహిస్తున్నారు. మొత్తంగా 9422 మందికి గృహాలు వస్తాయని గృహ నిర్మాణ శాఖ అధికారులు చెబుతున్నారు.

కల్లూరు వద్ద అసంపూర్తిగా ఇళ్లు

మండలాల్లో మొత్తం 9422 మంది అర్హులుగా తేలినట్లు గృహ నిర్మాణ శాఖ అధికారులు జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నారు. త్వరలో వీరందరికీ గృహాలు మంజూరు కానున్నాయి. పీఎం ఆవాస్ యోజనతోపాటు వీరికి కూటమి ప్రభుత్వం మరికొంత సాయం అందించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌కు నివేశన స్థలాలు కావాలంటూ కొందరు పేదలు దరఖాస్తులు పెట్టుకున్నారు.

గూడూరు నియోజకవర్గ పరిధిలో వివరాలు

మండలం	అర్హులు
గూడూరు	1137
చిల్లకూరు	1678
కోట	1915
వాకాడు	1832
చిట్టమూరు	2866

వైకాపా హయాంలో ఆగిన నిర్మాణాలు

వైకాపా ప్రభుత్వ పాలనలో పేదల ఇంటి నిర్మాణానికి జగనన్న లేఅవుట్లలో సెంటు, సెంటున్నర స్థలం మాత్రమే ఇస్తూ అందులో రూ. 1.80 లక్షలతో ఇల్లు నిర్మించారు. చాలా మంది ఇంటి నిర్మాణానికి స్థలం, నగదు చాలక నిలిపివేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు జరగక స్థలాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ, బీసీలకు మరో రూ. 50 వేలు అదనంగా సాయం అందించడంతో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను లబ్ధిదారులు పూర్తి చేసుకున్నారు.

● గృహనిర్మాణ శాఖ డీఈ షబ్బీర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 9422 మందికి ఇళ్ల మంజూరుకు జాబితాను సిద్ధం చేసినట్లు తెలిపారు.

అదనపులోడు క్రమబద్ధీకరించి.. ఆదాయం పెంచి

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్తు రంగంలో పలు మార్పులు తెచ్చింది. ప్రజలకు అనేక రాయితీలు కల్పించింది. ఈ క్రమంలోనే అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ కల్పించడంతో విశేష స్పందన లభించింది. గతేడాది మార్చి 1వ తేదీ నుంచి డిసెంబరు 31వ తేదీ వరకు క్రమబద్ధీకరణకు అవకాశాన్ని గూడూరు డివిజన్ పరిధిలో 1220 మంది వినియోగదారులు సద్వినియోగం చేసుకోగా రూ. 32.61 లక్షల ఆదాయం సమకూరింది.


తిప్పవరప్పాడులోని విద్యుత్తు ఉప కేంద్రం

● గూడూరు ఈఈ నరేంద్రరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పించిన రాయితీని వినియోగదారులు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా కొత్త లైన్లు, నియంత్రికలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గూడూరు, కోట విద్యుత్తు సెక్షన్ల పరిధిలో క్రమబద్ధీకరించుకున్న సర్వీసులు

సెక్షన్	సర్వీసులు	ఆదాయం (రూ.లక్షల్లో)
గూడూరు	726	17.38
కోట	494	15.23

● గూడూరు డివిజన్ పరిధిలో గూడూరు అర్బన్, రూరల్‌తో పాటు, చిల్లకూరు, కోట, చెందోడు, వాకాడు, చిట్టమూరు విద్యుత్తు ఉప కేంద్రాలున్నాయి. వినియోగదారులు గృహ విద్యుత్తు కనెక్షన్ తీసుకునే సమయంలో ఇంట్లో వినియోగించే ఏసీలు, ఇతర ఉపకరణాల ద్వారా ఎంత వినియోగిస్తారో అంచనా వేసి కిలోవాట్లలో లెక్కించి విద్యుత్తు ఛార్జీలు, డిపాజిట్ వసూలు చేస్తారు. సాధారణంగా కనెక్షన్ కావాలంటే అన్ని ఛార్జీలతో కలిపి రూ. 2500 వెచ్చించాలి. ప్రభుత్వం 50 శాతం రాయితీ రూ. 1250 చెల్లించి పొందే అవకాశమివ్వడంతో ఎక్కువ మంది క్రమబద్ధీకరించుకున్నారు. గడువు ముగిసినా మరో అవకాశమిచ్చారు. అందరూ సద్వినియోగం చేసుకుంటే ఆదాయం పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

ఉపాధ్యాయులే సమాజానికి గురువులు

ఇందుకూరుపేట, విడవలూరు, న్యూస్‌టుడే: విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులే సమాజానికి గురువులని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. ఇందుకూరుపేట మండలం పల్లిపాడులో బుధవారం డైట్ కళాశాలలో రూ. 13.50 కోట్లతో నిర్మించనున్న నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ విద్యా వ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. బలహీనమైన పెన్నా పొర్లుకట్టను పటిష్ఠం చేయాలని కోరుతూ పలువురు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. డీఈవో బాలాజీరావు, ఎస్ఎస్ఏ ఈఈ వెంకటరత్నం పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. ● ప్రజలకు మంచి చేస్తున్నాం కాబట్టే వారు మనవైపే ఉన్నారని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. విడవలూరులోని సాయి కల్యాణ మండపంలో తెదేపా కార్యకర్తల ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కొత్త, పాత నాయకులను సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. నా విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త నాయకుడేనని తెలిపారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటీవల మృతి చెందిన తెదేపా నాయకులకు స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. నాయకులు ఏటూరి శ్రీహరిరెడ్డి, చెముకుల కృష్ణచైతన్య, విజయభానురెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, క్లస్టర్, బూత్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు

దుర్గంధమయం

తోటపల్లిగూడూరు మండలంలోని ముంగలదొరువులో రోడ్డు మీదనే పలువురు పేడ దిబ్బలు, వ్యర్థాలు నిల్వ చేస్తున్నారు. దీంతో వ్యర్థ జలాలు రోడ్డుపై చేరి దుర్గంధంగా మారుతోంది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరిగే రోడ్డు కావడంతో స్థానికులతో పాటు వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి వ్యర్థాలు నిల్వ లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

రెండు నెలలైనా నిర్లక్ష్యమేనా..!

తోటపల్లిగూడూరు మండలం వరిగొండ సమీపంలో ఆర్అండ్‌బీ రోడ్డు మధ్యలో గుంత ఏర్పడింది. రెండు నెలలుగా నిత్యం వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నవారు అక్కడికి రాగానే గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహనదారులను అప్రమత్తం చేసేందుకు స్థానికులు గుంతలో కర్రపుల్ల ఉంచారు. ఈ మార్గంలో గతంలో పలువురు మృతి చెందారు. ర.భ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

శిథిల భవనం.. తొలగింపులో జాప్యం

పాటూరులోని బాలుర వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరింది. సుమారు 40 మంది విద్యార్థులు ఉండగా అధికారులు తాత్కాలికంగా మరో భవనంలోకి మార్చారు. చుట్టూ ఉన్న ప్రహరీ ధ్వంసం కావడంతో సమీప వ్యవసాయ భూముల నుండి విష పురుగులు వచ్చే ప్రమాదం ఉందని విద్యార్థులు చెబుతున్నారు. శిథిలావస్థలో ఉన్న భవనంలోనే వంటశాల నిర్వహిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు సూచిస్తున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

పట్టించుకునేదెవరు..?

పొదలకూరు మండలం ఇనుకుర్తిలో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రం అలంకారప్రాయంగా ఉంది. గత తెదేపా ప్రభుత్వం పేదలకు రూ. 2కే తాగునీరందించేందుకు ప్రతి గ్రామంలో వీటిని వినియోగంలోకి తెచ్చింది. తరువాత అధికారం చేపట్టిన వైకాపా వీటి నిర్వహణ పట్టించుకోలేదు. దీంతో స్థానికులు రూ. 20 వెచ్చించి డబ్బా నీరు కొనుగోలు చేస్తున్నారు. ఆకతాయిలు పలు చోట్ల ప్లాంట్లను ధ్వంసం చేసి అందులోని సామగ్రి అపహరిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా వినియోగంలోకి తేవాలని స్థానికులు విన్నవిస్తున్నారు.– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

కనీస వసతుల్లేక చిట్టడవిలా..

బుచ్చి మండలం దామరమడుగు వద్ద ముంబయి రోడ్డుకు సమీపంలో గత వైకాపా ప్రభుత్వంలో గృహాలు నిర్మించేందుకు పలువురికి స్థలాలు కేటాయించారు. మౌలిక వసతులు కల్పించకుండానే ఇళ్లపట్టాలిచ్చారు. నిర్మించకుంటే రద్దు చేస్తామని ప్రకటించడంతో పలువురు నిర్మించుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఎవరూ నివాసం ఉండడం లేదు. కూటమి ప్రభుత్వంలోనైనా అధికారులు స్పందించి మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.– న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

విజ్ఞాన మార్పిడికి సదస్సులు దోహదం

ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న రిజిస్ట్రార్

వెంకటాచలం, న్యూస్‌టుడే: పోటీ ప్రపంచంలో విద్యార్థులు సామర్థ్యాలను మెరుగుపరచుకోవడానికి ఆధునిక బోధనా పద్ధతులతో పాటు, సాంకేతికత అవసరమని వీఎస్‌యూ రిజిస్ట్రార్ సునీత తెలిపారు. విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో 'ఆంగ్ల భాష..సాహిత్య బోధనలో ఇటీవలి ధోరణులు' అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సు బుధవారం ముగిసింది. కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ మాట్లాడుతూ... విజ్ఞాన మార్పిడికి ఇలాంటి సదస్సులు దోహదపడతాయన్నారు. సదస్సుకు హాజరైన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌కేయూ ఆచార్యులు ఐజాక్, వీఎస్‌యూ ఆచార్యులు హనుమారెడ్డి, ప్రభాకర్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

యూరియాకు రైతుల బారులు

సహకార కార్యాలయం వద్దకు చేరుకున్న రైతులు

సైదాపురం, న్యూస్‌టుడే: సైదాపురం మండలం రైతులకు బుధవారం సహకార సంఘం ద్వారా యూరియా అందిస్తున్నారని తెలియడంతో వివిధ గ్రామాల నుంచి రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఒక్క లోడు మాత్రమే రావడంతో పాసుపుస్తకాలతో అక్కడికి చేరుకున్నారు. ఒక్కసారిగా కార్యాలయ ఆవరణ రైతులతో కిటకిటలాడింది. ఏవో హైమావతి మాట్లాడుతూ.. రైతులకు ఇప్పటికే రెండు విడతల్లో యూరియా అందించామన్నారు. మూడో విడతగా మరో 800 బస్తాలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

ఉరేసుకుని డ్రైవరు ఆత్మహత్య

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో డ్రైవరు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన నవాబుపేట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. పొదలకూరు మండలంలోని శానాయపాలేనికి చెందిన పి. బుజ్జయ్య (38) లారీ డ్రైవరుగా పనిచేస్తున్నారు. మద్యానికి బానిసయ్యారు. ఇటీవల నగరంలోని వేణుగోపాల్‌నగర్‌లోని బంధువు నాగరాజు ఇంటికి వచ్చారు. మంగళవారం రాత్రి బుజ్జయ్య ఒక్కరే ఇంట్లో ఉన్నారు. బుధవారం ఇంటికి వచ్చిన బంధువులు తలుపులు తట్టగా రాకపోవడంతో బలవంతంగా తెరిచేసరికి ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని కనిపించారు. అతని చెల్లెలు బుజ్జమ్మకు తెలియజేయగా.. ఆమె నెల్లూరుకు చేరుకుని నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వరిలో సస్యరక్షణపై అవగాహన

సైదాపురం, న్యూస్‌టుడే: వరిపంటకు వచ్చే వివిధ రకాల తెగుళ్లను సకాలంలో గుర్తించి నివారించుకోవాలని ఏడీఏ శ్రీదేవి సూచించారు. రామసాగరంలో బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వరిలో సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో హైమావతి, వ్యవసాయ సిబ్బంది గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

సమస్యలపై వినతులు

సైదాపురం, న్యూస్‌టుడే : సైదాపురం మండలంలోని చాగణంలో బుధవారం అధికారులు గ్రామసభ ఏర్పాటు చేశారు. గ్రామంలోని రైతులు రెవెన్యూ సమస్యలపై అధికారులకు వినతులు అందించారు. ప్రజలనుంచి అందిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించనున్నట్లు తహసీల్దారు సుభద్ర తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్‌రెడ్డి, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా వచ్చే నెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు తెలిపారు. గూడూరులోని ఆర్టీసీ డిపో వద్ద డీఎం లక్ష్మీకి సమ్మె నోటీసును బుధవారం కార్మికులతో కలిసి అందజేశారు. వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత, పని భారం తగ్గింపు, కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

డీఎంకు సమ్మె నోటీసు అందిస్తున్న సీఐటీయూ నాయకులు

నాయకులు రమణయ్య, మణి, ప్రసాద్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

శతశాతం ఫలితాలే లక్ష్యం

పొదలకూరు, న్యూస్‌టుడే: త్వరలో జరగబోయే పదోతరగతి పరీక్షా ఫలితాల్లో శతశాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు శోభారాణి అన్నారు. బుధవారం పొదలకూరు ఎస్సీ బాలుర వసతిగృహంలో ఆరు మండలాలకు చెందిన వసతిగృహాల సంక్షేమ అధికారులు, సచివాలయ వెల్ఫేర్ సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రేరణ తరగతులు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. గతేడాది 89 శాతం ఫలితాలు వచ్చాయని, ఈ ఏడాది శతశాతం సాధించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. విశ్రాంత సహాయ సాంఘిక సంక్షేమ అధికారి నరసింహారెడ్డి పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా విద్యాసామగ్రి అందజేశారు. కార్యక్రమంలో పొదలకూరు సహాయ సాంఘిక సంక్షేమ అధికారిణి సుధామణి, వసతిగృహాల సంక్షేమాధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినికి విద్యాసామగ్రి అందిస్తున్న డీడీ శోభారాణి

BEFORE THE HON'BLE
DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
TIRUPATI TOWN
Arbitration Claim Petition No. 130/2024

Between : Shriram Chits India Private Ltd., Tirupati-2 Branch, rep. by its GPA/Sr. Manager - Disputant
Vs
And : S.Ismail & others - Opponents
To 6) Sri Chemaladinne Malyadri, S/o C.Malakondaiah, Village Revenue Officer, Dy. Tahsildar, Sydapuram Mandal, SPSR Nellore District.

NOTICE TO OPPONENT - 6

The above named Disputant filed a case against you No: 6 for recovery of amount of **Rs. 9,04,586/-** and the above case is posted to **07.02.2026** for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 AM without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.

By order of Dy. Registrar of Chits
O/o The District Registrar(R & S)
Tirupati District

ఇసుక తరలిస్తాం.. ఎవరడ్డుకుంటారో చూస్తాం

విడవలూరు మండలం ముదివర్తిలోని పెన్నానదిలో అక్రమార్కులు అదును చూసి ఇసుక తవ్వకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. నదిలో తవ్వకాలకు ఎలాంటి అనుమతి లేదని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కుల దందా ఆగడం లేదు. అధికారుల సహకారంతోనే రెచ్చిపోతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్టవేయాలని పలువురు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, విడవలూరు

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

తోటపల్లిగూడూరు, మనుబోలు, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలయ్యాయి.. వివరాలిలా ఉన్నాయి... తోటపల్లిగూడూరు మండలం కోడూరు గురుకుల పాఠశాల సమీపంలో బుధవారం నిలిపి ఉన్న ఆటోను సౌత్‌ఆములూరు గ్రామానికి చెందిన నంబూరు వెంకటేశ్వర్లు ద్విచక్రవాహనంతో వేగంగా ఢీకొన్నారు. ఆటో ధ్వంసమవగా డ్రైవర్ మనోహర్‌కు గాయాలయ్యాయి. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు● ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటన మనుబోలు మండలం వీరంపల్లి అడ్డరోడ్డు సమీపంలో జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. గూడూరు నుంచి నెల్లూరు వైపు వెళుతున్న ద్విచక్రవాహనం ఇక్కడికి వచ్చేసరికి అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ఇద్దరికి గాయాలవడంతో చికిత్స నిమిత్తం గూడూరుకు తరలించారు.

ఆరు నెలలు గడిచినా కుట్టు యంత్రాలేవీ..!

న్యూస్‌టుడే, పొదలకూరు

కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పలు పథకాలు అమలు చేస్తోంది. అందులో భాగంగా ప్రతి మండలంలో మూడు నెలలు కుట్టు శిక్షణ నిర్వహించి తరువాత వారి హాజరు పరిశీలించి మిషన్లు అందజేస్తామని అధికారులు ప్రకటించడంతో ఎక్కువ మంది శిక్షణ పొందారు. గూడూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల్లో వేలాది మంది మహిళలు సద్వినియోగం చేసుకున్నారు. ఆరు నెలలు గడుస్తున్నా ఇంకా కుట్టు యంత్రాలు ఇవ్వలేదని మహిళలు వాపోతున్నారు. ● పొదలకూరు మూడో సచివాలయంలో బీసీ కార్పొరేషన్ ద్వారా గతేడాది జూన్‌లో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించారు. 120 మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో 40 మందికి శిక్షణ ఇచ్చారు. కుటుంబంలో భర్త సంపాదనకు తమ వంతు సహకారమందించాలని మహిళలు స్పందించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారితో మూడు నెలల పాటు శిక్షణ నిర్వహించి మెలకువలు నేర్పారు. పూర్తయిన వెంటనే ఉచితంగా కుట్టు మిషన్, రుణ సదుపాయం అందిస్తామని చెప్పిన అధికారులు సుమారు ఆరు నెలలు గడుస్తున్నా ఆ దిశగా చర్యలు చేపట్టలేదు.

కుట్టు శిక్షణలో మహిళలు

● ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ... నిధులు మంజూరైన వెంటనే శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కుట్టు మిషన్లు అందిస్తామన్నారు. త్వరలో మరో బ్యాచ్ శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

(c) eenadu

పరీక్షలను సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్న ఆర్ఐవో వరప్రసాదరావు

ప్రశాంతంగా ఇంటర్ ప్రయోగ పరీక్షలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం ఇంటర్ వృత్తి విద్య కోర్సుల ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 193 మందికి 160, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 164 మందికి 155 మంది వంతున హాజరయ్యారు. వీటిని జిల్లా ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు టి.వరప్రసాదరావు నిఘానేత్రాలను అనుసంధానం చేసిన కంట్రోల్ రూమ్ నుంచి పరిశీలించారు.

నెల్లూరు

•నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

పోటీల్లో నిలిచి.. బహుమతులు గెలిచి

బహుమతులతో విద్యార్థులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే : నగరంలోని సర్వోదయ కళాశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రాంతీయ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వీటిలో మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు పోటీపడి ప్రతిభ చూపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన నెల్లూరు అర్బన్ ఎంఈవో-2 గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్వోదయ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రజినీకుమారి, న్యాయనిర్ణేతలు బి.స్వర్ణలత, ప్రభాకర్, ఆర్.సంధ్య పాల్గొన్నారు.

పోటీల్లో విజేతలు :

వ్యాసరచన : వీబీఆర్ హైస్కూల్ విద్యార్థిని జి.లాస్యప్రియ, కేఎన్ఆర్ మున్సిపల్ స్కూల్ విద్యార్థి ఎం.మన్వితకృష్ణ, రత్నం హైస్కూల్ విద్యార్థి వి.సమన్విత ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. **చిత్ర లేఖనం :** లిటిల్ ఏంజెల్స్ స్కూల్ విద్యార్థిని ఎస్.కే. ఐమన్ ఫాతిమా, విశ్వ సాయి డాక్టర్ ఎస్ఆర్కే స్కూల్ విద్యార్థిని సి.మాన్యత, రత్నం రిత్విక్ హైస్కూల్ విద్యార్థిని జి.హార్తి రెడ్డి వరుస స్థానాల్లో నిలిచి బహుమతులందుకున్నారు. **ఉపన్యాసం :** కేఎన్ఆర్ మున్సిపల్ స్కూల్ విద్యార్థిని కె.శ్రీవచ్చలదేవి, వీబీఆర్ స్కూల్ విద్యార్థిని కె.చరణ్‌మన్విత, ఎల్ఎల్ఎఫ్ స్కూల్ విద్యార్థిని ఇ.కీర్తన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. **క్విజ్ :** బీవీఆర్ విద్యార్థి ఎం.నరేంద్ర, శ్రీగీతాంజలి హైస్కూల్ విద్యార్థి వై.దీరజ్, కేఎన్ఆర్ మున్సిపల్ స్కూల్ విద్యార్థిని పి.దీపిక వరుస స్థానాల్లో నిలిచి బహుమతులు గెలుచుకున్నారు.

గ్రీన్‌ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు చర్యలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు చెత్త సేకరణ, డీసిల్టేషన్, డ్రైన్ల మరమ్మతులు తదితర నమూనాలతో వివరాలను కచ్చితంగా పొందుపరచాలని కలెక్టర్ హిమాన్షుశుక్లా ఆదేశించారు. కలెక్టరేట్‌లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా నాలుగు రకాల మేజర్, మీడియం కాలువలు ఉంటాయన్నారు. మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని సిబ్బందితో సమావేశాలు నిర్వహించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాల మేరకు నిర్ణీత నమూనాలో వివరాలు పొందుపరచాలన్నారు. సమావేశంలో నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్, ఆరోగ్యాధికారి డాక్టర్ కనకాద్రి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్‌కుమార్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (విద్య): నగరంలోని గాంధీనగర్‌లో ఉన్న నందమూరి తారకరామారావు నైపుణ్యాభివృద్ధి సంస్థ, సాధికారత కేంద్రం (మహిళా ప్రాంగణం)లో జ్యూట్‌బ్యాగ్‌ల తయారీ, జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సుల్లో మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని జిల్లా మేనేజర్ కె.మాధవి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 నుంచి 40 సంవత్సరాల వయసు కలిగిన మహిళలు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన వారు 10వ తరగతి మార్కుల జాబితా, రెండు ఫొటోలు, ఆధార్ జెరాక్స్ కాపీలతో మహిళా ప్రాంగణంలో హాజరు కావాలన్నారు. ఫిబ్రవరి 6 నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. వివరాలకు మహిళా ప్రాంగణంలోని కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

పూడికతో కాలువలు..
అధ్వానంగా రహదారులు

అభివృద్ధి పనులకు తవ్వి మట్టితో నింపిన రోడ్డు

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

నగరంలో తిరుమల శ్రీనివాసుని పేరుతో ఏర్పాటైన శ్రీనివాస అగ్రహారంలో సమస్యలు తిష్ఠ వేశాయి. ఒక వైపు విజయమహల్ గేటు మరో వైపు నెల్లూరు మినీబైపాస్ రోడ్డుకు మధ్య పలు వీధుల కలయికతో ఈ ప్రాంతం ఏర్పడింది. విద్యా సంస్థలు, వైద్యశాలలు, కల్యాణ మండపాలు, వ్యాపార సంస్థలు విస్తరించిన ఇక్కడ కాలువల్లో నెలల తరబడి పూడిక తీయడం లేదు. రోడ్డుపక్కల పిచ్చిమొక్కలు పెరిగి పలు వీధుల్లో పర్యవేక్షణ సరిగా లేదు. కొన్ని సిమెంట్ రోడ్లను అభివృద్ధి పనుల పేరుతో తవ్వి మట్టితో నింపారు. కంకర రాళ్లు బయట పడుతున్నాయి. రాకపోకలకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.

దోమలకు నిలయంగా

ఈ ప్రాంతం దోమలకు నిలయంగా మారిపోయింది. స్థానికంగా ఉన్న రైల్వే లైను వద్ద అపరిశుభ్రత పరిస్థితులు నెలకొన్నాయి. కాలువల్లో పూడిక తీయక పోవడం, ఫాగింగ్ చేయకపోవడంతో దోమలకు నిలయంగా మారిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న ఇరిగేషన్ కాలువలు చెట్లతో నిండిపోయింది. కాలువ ఉన్నట్లు ఆనవాళ్లు లేవు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఫాగింగ్ చేయించాలి

– మహాలక్ష్మి, స్థానిక మహిళ

స్థానికంగా పలు ఇరిగేషన్, మురుగు కాలువలు పూడికతో నిండిపోయాయి. నెలల తరబడి కొన్ని వీధుల్లో పూడిక తీయలేదు. స్థానిక పారిశుద్ధ్య అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా దోమల సమస్య తీర్చాలి. అధికారులు ఫాగింగ్ చేయించాలి.

అవినీతికి తావులేని పాలన

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అవినీతికి తావులేని పాలన అందిస్తోందని శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి ఛైర్మన్ కొట్టే సాయి ప్రకటించారు. నెల్లూరు నగర జనసేన కార్యాలయానికి బుధవారం విచ్చేసిన ఆయన జనసైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 10 నుంచి 23వ తేదీ వరకు కాళహస్తిలో శివరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు సుజయ్‌బాబు, నాయకులు చంద్ర, సురేష్‌నాయుడు, విజయలక్ష్మి, షేక్ ఆలియా, అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

డివైడర్లు శిథిలం.. రాకపోకలకు భయం

న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

నగరంలోని డివైడర్లు ప్రమాదకరంగా మారాయి. నిత్యం రద్దీగా ఉండే పలు కూడళ్లలో వీటిని వాహనాలు ఢీకొనడంతో దెబ్బతిన్నాయి. వీటికి మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేయడంతో పలువురు వాహనచోదకులు ఢీకొని గాయపడుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

జీఎన్‌టీ రోడ్డు మీదుగా వచ్చే వాహనాలు ఆత్మకూరు బస్టాండుకు వెళ్లాలంటే బోసుబొమ్మ సెంటరులో మలుపు తిరగాలి. ఇక్కడ వాహనాలు ఢీ కొనడంతో సిమెంటు దిమ్మె పగిలి రాళ్లు రోడ్డు పైకి వచ్చాయి. మలుపులో వాహనాలను తిప్పే సమయంలో వాటిని గమనించక ప్రమాదాలు జరుగుతున్నాయి. నిప్పో ఫ్యాక్టరీ సాయిబాబా గుడి ఎదురుగా ఆరు నెలల క్రితం ఇసుక ట్రాక్టరు ఢీ కొనడంతో సిమెంటు దిమ్మె దెబ్బతింది. వాటిని తొలగించకుండా రోడ్డుపైనే వదిలేశారు. బట్వాడిపాలెం సెంటరులో ఇసుక లారీలు ఢీ కొనడంతో సెంట్రల్ లైటింగ్ స్తంభం పడిపోయింది. మినీబైపాస్ రోడ్డు, పొదలకూరు రోడ్డు ప్రాంతాల్లో మలుపుల్లో సూచికలు ఏర్పాటు చేయలేదు. అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు. మరమ్మతులు చేయిస్తామని కమిషనర్ నందన్ తెలిపారు.

బోసుబొమ్మ కూడలిలో పగిలిన డివైడర్

సహకార సంఘాలతో మహిళా సాధికారత

సభ్యులకు రిజిస్ట్రేషన్, బైలాలు అందజేస్తున్న డీసీవో గురప్ప

నెల్లూరు (స్టోన్‌హౌస్ పేట), న్యూస్‌టుడే: మహిళల ఆర్థిక, సామాజిక సాధికారిత కోసం జిల్లాలో మహిళా పరస్పర సహాయ సహకార పొదుపు సంఘాలను రిజిస్ట్రేషన్ చేస్తున్నామని జిల్లా సహకార శాఖాధికారి బి.గురప్ప తెలిపారు. తన కార్యాలయంలో మహిళా పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం పాలకవర్గ కమిటీ సభ్యులకు సంఘ నిర్వహణపై బుధవారం శిక్షణ జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరి, సీనియర్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ముగిసిన సాయుధ బలగాల వార్షిక సమీకరణ

నెల్లూరు (నేర విభాగం) : నగరంలోని పోలీసు కవాతు మైదానంలో సాయుధ బలగాల వార్షిక సమీకరణ బుధవారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ అజిత వేజెండ్లకు సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాయుధ బలగాలు ఎల్లప్పుడూ పూర్తి స్థాయిలో శారీరక, మానసిక ఫిట్‌నెస్‌తో సిద్ధంగా ఉండి ప్రజల భద్రతకు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ సీహెచ్ సౌజన్య, నగర ఏఎస్పీ దీక్ష, ఎస్‌బీ, నెల్లూరు గ్రామీణ, ఆత్మకూరు, గూడూరు, ఏఆర్, డీటీసీ డీఎస్పీలు పాల్గొన్నారు.

అల్లీపురం ఆసుపత్రిలో డీఎంహెచ్‌ఓ పరిశీలన

నెల్లూరు(మార్కెట్ సెంటర్): అల్లీపురంలోని సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డీఎంహెచ్ఓ సుజాత తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు హజరత్‌రెడ్డి, బలరామనాయక్, సుశీల తదితరులు పాల్గొన్నారు. కుష్ఠు వ్యాధి నివారణకు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 13వ తేదీ వరకు గ్రామగ్రామాన స్పర్శ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కుష్ఠు నివారణ అధికారి ఖాదర్‌వలీ తెలిపారు. నెల్లూరులో బుధవారం సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ సురేంద్రబాబు, శాలిని, నరసింహులు, సతీష్ పాల్గొన్నారు.

ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు: నెల్లూరు (జీజీహెచ్): ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ కె.మాధవి బుధవారం ఆసుపత్రిలోని పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు ఓపీలో సక్రమంగా ఉండడం లేదన్న ఆరోపణల నేపథ్యంలో పరిశీలించారు. క్యాజువాలిటీ, ఓపీ, మందు విభాగం, రక్త పరీక్షల ల్యాబ్ తదితర విభాగాలను పరిశీలించారు. కొన్ని ఓపీల్లో జూనియర్ డాక్టర్లు వైద్యసేవలు అందిస్తుండడంతో ప్రశ్నించారు.

నీటి వృథా.. కనిపించదా!

నగరంలో తాగునీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పొదలకూరు రోడ్డు నిప్పో సెంటర్‌లో తాగునీరు పైపు లీకై రోడ్డుపై నీరు పారుతుంది. రోడ్డుపై వెళ్లే వాహనదారులు జారి పడి ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతి సెంటర్)

మురుగులోనే కుళాయి పైపులు

నగరంలోని భక్తవత్సలనగర్‌లో మురుగు కాలువలోనే కుళాయి పైపులు ఉండటంతో తాగునీరు కలుషితమవుతోంది. రైల్వే ట్రాక్ పక్కన కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఈ కాలువలోనే పైపులు ఉండటంతో నీరు దుర్వాసన వస్తోందని స్థానికులు అంటున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

వేడుకగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

నగరంలోని అయ్యప్ప స్వామి ఆలయం 40వ వార్షికోత్సవం బుధవారం వేడుకగా జరిగింది. కేరళ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

అధిక వెలుగు బల్బులుంటే చర్యలు

అధిక వెలుగులు విరజిమ్మే బల్బులను వాహనాలకు ఏర్పాటుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ అధికారులు హెచ్చరించారు. నెల్లూరు నగరంలోని ముత్తుకూరు రోడ్డు వ్యవసాయ పరిశోధనా స్థానం సమీపంలో బుధవారం రవాణా శాఖ అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు బాలమురళీకృష్ణ, పూర్ణచంద్రరావు, షఫీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (రవాణా)

ఉగాది లోపే గృహ నిర్మాణాలన్నీ ప్రారంభం: పీడీ

జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలోని ఆరు నియోజక వర్గాలు, అలాగే నెల్లూరు కార్పొరేషన్‌లో ఉన్న నెల్లూరు నగర, గ్రామీణ నియోజక వర్గాల్లో ఇటీవల ప్రారంభమైన కొత్త గృహ నిర్మాణ పనులు ఉగాది లోపే ప్రారంభించాలని ఇన్‌ఛార్జి గృహనిర్మాణ శాఖ పీడీ, జడ్పీ సహాయ సీఈవో మోహన్‌రావు అధికారులను ఆదేశించారు. బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఈలు, డీఈలు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

ఆర్ఐలుగా ముగ్గురు నియామకం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరపాలకసంస్థ రెవెన్యూ విభాగం ఇన్‌స్పెక్టర్లుగా ఎన్.కృష్ణకిషోర్, సీహెచ్ కృష్ణంరాజు, ఎస్.అజయ్‌ను నియమిస్తూ కమిషనర్ వైవో నందన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే 10 మంది ఆర్ఐలు ఉండగా.. గతంలో పని చేసిన మరో ముగ్గురికి బాధ్యతలు అప్పగించారు. రెవెన్యూ వసూళ్లను పెంచడమే లక్ష్యంగా అదనంగా నియమించినట్లు తెలిపారు. ఈ మేరకు 13 మంది ఆర్ఐలకు డివిజన్లను కేటాయించారు. వీరు ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్‌ను కలిసి సత్కరించారు.

సామాజిక బాధ్యతగా జంతు సంరక్షణ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: జంతు సంరక్షణను ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్ అన్నారు. నెల్లూరు పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో బుధవారం జంతు సంరక్షణ పక్షోత్సవాలు జరిగాయి. జిల్లా పంచాయతీ అధికారి వసుమతి మాట్లాడుతూ జంతువులను ఆదరిస్తే విశ్వాసం చూపుతాయన్నారు. పక్షోత్సవాల కరపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో డాక్టర్ యశోద, అధికారులు పాల్గొన్నారు.

రథయాత్రకు విరాళాల సేకరణ

నెల్లూరు (బీవీ నగర్): వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇస్కాన్ రథయాత్ర కోసం విరాళాలు సేకరించారు. రూ.20,201 నగదును ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కె.మల్లెం కొండా రెడ్డి, కార్యదర్శి ఆరి ప్రసాద్, ట్రెజరర్ ఖలీల్ బేగ్, అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మేకల నరేంద్ర రెడ్డి, రాఘవేంద్రశెట్టి పాల్గొన్నారు.

నగరవ్యాప్తంగా దోమల నివారణ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరవ్యాప్తంగా సమస్యగా ఉన్న దోమల నివారణకు డివిజన్ల వారీగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు కృషి చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. బుధవారం నగరపాలకసంస్థ కార్యాలయంలో పారిశుద్ధ్య విభాగంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలువలతో పాటు చెట్లు, పొదల్లో దోమల మందు పిచికారీ చేయడంతో పాటు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని, కాలువల్లో ఆయిల్‌బాల్స్ వదలాలన్నారు. సమావేశంలో కమిషనర్ వైవో నందన్, వెటర్నరీ అధికారి డాక్టర్ మదన్‌మోహన్, మలేరియా విభాగం అధికారిణి జిజియాబాయి, టీపీఆర్వో వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు

నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష ఎమ్మెల్సీ విమర్శలు చేస్తున్నారని నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ మండిపడ్డారు. బుధవారం నగరంలోని 40వ డివిజన్ పరిధిలోని వెంగన్న కాలువ ఆధునికీకరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

తొలి మూడు స్థానాల్లో నిలవాలి

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరపాలకసంస్థ పరిధిలోని మున్సిపల్ పాఠశాలల్లో పదో తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ ఏడాది పరీక్ష ఫలితాల్లో మొదటి మూడు స్థానాలు సాధించే వసతులు కల్పిస్తామని నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ప్రకటించారు. బుధవారం కస్తూర్బా కళాక్షేత్రంలో మున్సిపల్ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షల్లో అవలంబించాల్సిన విధానాలు, హ్యాండ్ రైటింగ్ అంశాలపై శిక్షణ తరగతులను నిర్వహించారు. కమిషనర్ వైవో నందన్ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు మిగతా పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. శిక్షకులు, ప్రఖ్యాత హ్యాండ్ రైటింగ్ నిపుణులు మల్లికార్జునరావు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

సర్కారు స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలోని కాలువలు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ హెచ్చరించారు. బుధవారం నగరంలోని సిరి సినిమా హాలు సమీపంలో రోడ్డు ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాన్ని పరిశీలించి పనులు ఆపేసేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. ప్రజా మరుగుదొడ్లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నగరంలోని వీధుల్లో సంచరించే పశువులు, శునకాలు, ప్రజలకు ఇబ్బంది కలిగించే జంతువులను నియంత్రించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ వెటర్నరీ అధికారి డాక్టర్ మదన్‌మోహన్ తెలిపారు. బుధవారం గుప్తా పార్కు, వాకర్స్ రోడ్డు, అయ్యప్పగుడి ప్రాంతాల్లో రోడ్లపై సంచరిస్తున్న అయిదు పశువులను కల్లూరుపల్లి గోశాలకు తరలించారు.

కొత్త కార్మిక చట్టాల రద్దుకు ఉద్యమం

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : కొత్త కార్మిక చట్టాలు రద్దు చేయాలంటూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయనున్నామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె అజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని శ్రీహరిభవన్‌లో జిల్లా ట్రేడ్ యూనియన్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేపట్టనున్నామని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి శంకర్‌కిషోర్, యానాదయ్య, రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య, షేక్ షానవాజ్, సీఐటీయూ నాయకులు రెహానా బేగం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: నిర్ణీత వేళల్లోనే మద్యం విక్రయాలు జరపాలని, లేదంటే చర్యలు తప్పవని మద్యం వ్యాపారులను బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్ కె.సాంబశివరావు హెచ్చరించారు. స్టేషన్ పరిధిలోని బార్ అండ్ రెస్టారెంట్లు, మద్యం దుకాణ యజమానులతో బుధవారం రాత్రి తన ఛాంబర్‌లో సమావేశమయ్యారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి గంటల వరకు, బార్‌లలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు మాత్రమే విక్రయాలు సాగాలన్నారు. తెల్లవారు జాము నుంచి విక్రయాలు సాగిస్తే కేసులు నమోదు చేస్తామని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన హరనాథపురంలోని పీకాక్ బార్ అండ్ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశామన్నారు.

వలస పక్షులపై విద్యార్థులకు అవగాహన

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని వెంగళరావునగర్ మున్సిపల్ స్కూల్లో బుధవారం ఫ్లెమింగో పక్షులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ కార్టూన్ ప్రదర్శన నిర్వహించారు. బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి మాట్లాడుతూ విద్యార్థులు వలస పక్షుల గురించి తెలుసుకోవాలన్నారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA
I.P. No.25/2024
Migada Srinivasulu Reddy ...Petitioner
Vs
K.Samba Siva Rao & others ...Respondents
The hon'ble court directed the Petitioner to publish summons of Respondent 16: M.Siva Reddy, S/o M.Yella Reddy, Sale Executive, Door No:15-1820, James Garden, Nellore City. Under Order V Rule 20 C.P.C. Hence you are directed to appear in I.P. No.25/2024 before this Hon'ble on 05.02.2026 at 10:00 AM and submit his reply failing which the case will be proceeded ex-parte as per law.
V.Subba Reddy
Advocate for Petitioner

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న బండారుపల్లి వెంకటేశ్వర్లు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, గాదిరాజు రామకృష్ణ తెలిపారు. బుధవారం నెల్లూరులోని ఎన్జీవో భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 8న జరిగే ఎన్జీవోస్ రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర అధ్యక్షుడిగా అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా డీవీ రమణ ప్యానల్‌కు, నెల్లూరు జిల్లాలో అలపర్తి విద్యాసాగర్ ప్యానల్‌కు మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశారు. సమావేశంలో నాయకులు ఆంజనేయవర్మ, ఎల్.పెంచలయ్య, కిరణ్, ప్రసాద్‌రెడ్డి, రమ్య, కరుణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేయకుంటే ఆమరణ దీక్ష

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : 48 గంటల్లోగా నూతన మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేకుంటే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని గిరిజన సంఘ నాయకుడు జయవర్ధన్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని వీఆర్‌సీ సెంటర్‌లో గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి అర్జీ సమర్పించారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు బాపట్ల వెంకటపతి, యానాది సంఘాల మహా కూటమి రాష్ట్ర అధ్యక్షులు బీఎల్ శేఖర్, గిరిజన సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధానకార్యదర్శి యండేటి సురేంద్ర, చౌటూరు శ్రీనివాసులు, యాకసిరి లోక్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

పార్వీ సినిమాస్ (ఎం.I) షెడ్యూల్ : స్క్రీన్ 1.. నారీ నారీ నడుమ మురారి, అనగనగా ఒక రాజు (తెలుగు) స్క్రీన్ 2.. మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్ 3. నారీ నారీ నడుమ మురారి, అనగనగా ఒక రాజు (తెలుగు), **పార్వీ సినిమాస్ (స్పైస్) :** స్క్రీన్..1. నారీ నారీ నడుమ మురారి, అనగనగా ఒక రాజు (తెలుగు) స్క్రీన్ 2. నారీ నారీ నడుమ మురారి, అనగనగా ఒక రాజు, (తెలుగు) బార్డర్ (హిందీ) స్క్రీన్ 3. రాజాసాబ్ (తెలుగు), మెర్సి 3డి, ప్రైమేట్ (ఇంగ్లిష్) స్క్రీన్.4.. మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్.5.. మన శంకర వరప్రసాద్ (తెలుగు) **రైన్ సినిమా షెడ్యూల్ :** స్క్రీన్..1. నారీ నారీ నడుమ మురారి, (తెలుగు) మెర్సి 3డి (ఇంగ్లిష్), బార్డర్ (హిందీ) స్క్రీన్ 2. అనగనగా ఒక రాజు, నారీ నారీ నడుమ మురారి (తెలుగు) స్క్రీన్ 3. మనశంకర వరప్రసాద్ (తెలుగు), స్క్రీన్.4.. ది రాజా సాబ్ , (తెలుగు) ప్రైమేట్ (ఇంగ్లిష్), భర్త మహాశయులకు విజ్ఞప్తి

అవిశ్రాంత సేవలు

ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు అన్నదానం

"ఉద్యోగ విరమణ తరువాత ఎక్కువ మంది ఇంటికే పరిమితమై మనవళ్లు, మనుమరాళ్లతో కాలక్షేపం చేస్తుంటారు. అందుకు భిన్నంగా నెల్లూరు నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగులు.. తమవంతుగా సమాజసేవ చేస్తూ స్ఫూర్తిగా నిలిచారు. పేద రోగులు, వారి సహాయకులకు నిత్యం భోజనం పెడుతున్నారు."

– న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వివిధ హోదాల్లో అధికారులుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన.. పల్లగంటి బాలవరదరాజులు, చలువాది పూర్ణచంద్రరావు, అత్తులూరు రామప్రసాద్, సికాకొల్లు శివానంద, కేవీ రవికుమార్, కొండపల్లి శ్రీధర్, మునగా సుబ్బారావు, చిన్ని రామకోటయ్య సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్ని చేపట్టాలని నిర్ణయించుకున్నారు. నెల్లూరు నగరంలోని జయభారత్ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు మధ్యాహ్నం సమయంలో భోజనానికి ఇబ్బందులు పడకుండా అన్నదానం చేయాలని తలచారు. ఇదే సమయంలో ఆ ఆసుపత్రి మేనేజర్ గురుప్రసాద్ సహకారం తీసుకున్నారు. ఎస్పీఎస్సార్ నెల్లూరు సేవా సంఘం పేరుతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. మొదట్లో వీరి పింఛన్ డబ్బులతో కార్యక్రమాన్ని చేపట్టగా.. ప్రస్తుతం దాతలు సహకరిస్తున్నారు. అనంతరం మరో ఇద్దరు విశ్రాంత ఉద్యోగులు సీహెచ్ హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి కలిశారు.

అన్నదాన కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు

వారంలో 6 రోజులు

గత ఏడాది ఉగాది రోజున కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదట్లో వారంలో ఒకరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఆ తరువాత వారంలో రెండు, మూడు రోజులు చేసేవారు. దాతలు పెరగడంతో ఆదివారం, పండగ రోజులు మినహా మిగతా అన్ని రోజులు వితరణ జరుగుతోంది. ప్రతిరోజూ 130 నుంచి 150 మందికి పెడుతున్నారు. ఆహారంలో పెరుగు అన్నం కచ్చితంగా ఉంటుంది. రోజును బట్టి సాంబారు, టమాటా, కూరగాయలు, పులిహోర తదితర రైస్, వడియాలు అందిస్తారు. ఇలా రోజుకు రూ.3,800 ఖర్చు అవుతోంది.

ఎంతో మంది సహకారం

మొదట్లో తమ పింఛన్ డబ్బుతో రోగులు, వారి సహాయకుల కడుపు నింపేలా కార్యక్రమాన్ని చేపట్టాం. ఇప్పుడు ఎందరో దాతల సహకారంతో ఈ కార్యక్రమం నిత్యం జరుగుతోందని విశ్రాంత ఉద్యోగి పల్లగంటి బాల వరదరాజులు తెలిపారు.

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) TIRUPATI TOWN
Arbitration Claim Petition No. 130/2024
Between : Shriram Chits India Private Ltd., Tirupati-2 Branch, rep. by its GPA/Sr. Manager - Disputant
Vs
And : S.Ismail & others - Opponents
To 1) Sri Shaik Ismail, S/o Shaik Abdul Khuddus, R/at D.No. 26-2-160A, 3rd Street, Thyagaraya Nagar, Vedayapalem, Nellore.
5) Sri Indla Nanda Krishna, S/o I.Jayaramaiah, R/at D.No. 11-253, Gandhi Girijana Colony, Venkateswara Puram Nellore.
NOTICE TO OPPONENTS - 1 & 5
The above named Disputant filed a case against you Nos : 1 & 5 for recovery of amount of Rs. 9,04,586/- and the above case is posted to 07.02.2026 for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 AM without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.
By order of Dy. Registrar of Chits O/o The District Registrar(R & S) Tirupati District

(c) eenadu

ఈనాడు శ్రీ సత్యసాయి

గుట్టుగా తవ్వేసి.. గుట్టలు కరిగించి

భారీగా మట్టి తరలింపు

యంత్రంతో టిప్పరుకు మట్టి నింపుతూ..

గాండ్లపెంట, న్యూస్‌టుడే: జిల్లాలో మట్టి దందా ఆగడం లేదు. అక్రమార్కులు అధికారం అండతో రెచ్చిపోతున్నారు. కొండలు, గుట్టలు, చెరువులను లక్ష్యంగా చేసుకొని భారీగా తవ్వేస్తూ జేబులు నింపుకొంటున్నారు. అధికార యంత్రాంగానికి తెలిసినా కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. గాండ్లపెంట మండలంలోని కదిరి-రాయచోటి ప్రధాన రహదారి నుంచి వద్దిరెడ్డిపల్లి మీదుగా బోగాదమ్మ కనుమకు 2 కిలోమీటర్ల మేర రూ.కోటితో రోడ్డు పనులు ప్రారంభించారు. ఇందుకోసం గుత్తేదారుడు కదిరి-రాయచోటి ప్రధాన రహదారిలో ఉన్న గుట్టలను నిత్యం పొక్లెయిన్‌లతో తవ్వి మట్టిని టిప్పర్లు, ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. వీటికి ఎలాంటి అనుమతులు లేవు. తవ్వకాలతో గుట్టలు కాస్త కనుమరుగై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈ విషయమై పీఆర్ జేఈ రెడ్డివరప్రసాద్‌ను అడగగా మండల అధికారుల నుంచి మట్టి తరలింపునకు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. రహదారి పనుల్లో కొంత సొమ్ము మైనింగ్ అనుమతులకు తీసుకోవడం జరుగుతుందన్నారు. విషయాన్ని తహసీల్దార్ బాబురావు దృష్టికి తీసుకెళ్లగా ఎవరు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, సిబ్బందిని పంపి నిలిపి వేయిస్తామని చెప్పారు. అనుమతి పొందిన తర్వాతే మట్టి తరలింపు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.

రైల్‌వన్ యాప్

సేవలు సులభం

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: రైలు ప్రయాణికులు రిజర్వేషన్, సాధారణ, ప్లాట్‌ఫాం టికెట్లను యాప్‌లో పొందే సౌకర్యాన్ని రైల్వేశాఖ తీసుకొచ్చింది. తొలిసారి ప్రయాణికుల కోసం 'రైల్ వన్' యాప్‌ను రూపకల్పన చేసింది. ప్రయాణికులు ఈ యాప్ నుంచే టికెట్లు తీసుకోవచ్చు. ఏ మార్గంలో ఏఏ రైళ్లు వెళుతున్నాయో.. రైళ్ల లభ్యత, ఏ రైలు ఎక్కడ వస్తుందో తెలుసుకోవచ్చు. యాప్‌తో అనేక సౌకర్యాలు ఉన్నాయి. రిజర్వు టికెట్లు, సాధారణ టికెట్లు పొందవచ్చు. ప్రయాణికులతోపాటు సహాయకులుగా రైలు ఎక్కించడానికి వెళ్లిన వారు ప్లాట్‌ఫాం టికెట్‌ను ఇందులోనే తీసుకోవచ్చు.

డౌన్‌లోడ్ ఇలా..: యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్‌కు వెళ్లి రైల్ వన్ అని టైప్ చేయాలి. యాప్ డౌన్‌లోడ్ అవుతుంది. అందులో మొబైల్ నంబరు నమోదు చేసి రిజిస్టర్ చేసుకోవాలి. తర్వాత యాప్‌నకు ఒక పిన్ నంబరు లేదా బయోమెట్రిక్‌ను జోడించాలి. తర్వాత యాప్ ఓపెన్ అవుతుంది. యాప్ తెరపై రిజర్వ్డ్, అన్ రిజర్వ్డ్, ప్లాటుఫాం అని 3 చిహ్నాలు ఉంటాయి. వాటిపై మీటితే ఆయా టికెట్లను పొందవచ్చు. వాటి కిందనే సెర్చ్ ట్రైన్, పీఎన్ఆర్ స్టేటస్, కోచ్ పొజిషన్, ట్రాక్ యువర్ ట్రైన్, ఆర్డర్ ఫుడ్, ఫైల్ రీఫండ్ (రద్దు చేసుకున్న టికెట్ల నగదు వెనక్కి వచ్చిన స్థితి) లాంటి వివరాలు యాప్‌లో అందుబాటులో ఉంటాయి.

✦ ఏ నగరానికి వెళ్లడానికి ఏఏ సమయాల్లో ఏఏ రైళ్లు ఉన్నాయో రైళ్ల లభ్యత సమాచారం లభిస్తుంది. ప్రయాణం చేసే సమయంలో ఆహారాన్ని ఆర్డర్ చేయవచ్చు. సీజన్ టికెట్లు (పాస్) తీసుకోవచ్చు. వెయింటింగ్ లిస్టులో ఉన్న టికెట్ పీఎన్ఆర్ స్థితిని తెలుసుకోవచ్చు.

ఫిర్యాదులకూ ఆప్షన్..

రైల్ మదద్ అనే ఆప్షన్ ఉంటుంది. ఫిర్యాదులు చేయడానికి వీలుగా ఆప్షన్లు ఏర్పాటు చేశారు. తొలుత మీకు సహాయం రైలులోనా, లేక రైల్వేస్టేషన్‌లోనా అనే ప్రశ్న అడుగుతుంది. తర్వాత వీడియో, ఆడియో, ఫొటో పంపడానికి మూడు రకాల సౌలభ్యాలు ఉన్నాయి. సమస్య ఏ తరహా విభాగానికి చెందినది అంటూ 17 రకాల ఐచ్ఛికాలు వస్తాయి. ఉదాహరణకు మెడికల్, సెక్యూరిటీ, మహిళల ప్రత్యేక సౌకర్యాలు ఇలా 17 విభాగాలు కనిపిస్తాయి. వాటిపై నొక్కి తర్వాత సమస్యను డిస్క్రిప్షన్‌లో రాయడానికి అవకాశం ఉంది. ఈ ఫిర్యాదులపై రైల్వేశాఖ సకాలంలో స్పందించి సహాయాన్ని అందిస్తోంది.

కలల వనంలో విరబూసిన కొలువులు

గ్రూప్-2 ఉద్యోగాలకు పలువురి ఎంపిక

"వారంతా రైతులు, కూలీల బిడ్డలు. తల్లిదండ్రుల రెక్కల కష్టంతో చదువుకున్నారు. కొందరు ప్రభుత్వ కొలువులే లక్ష్యంగా సాగారు. మరికొందరు ఉద్యోగం చేస్తున్నా.. సంతృప్తి చెందలేదు. కష్టపడి చదివి గ్రూప్-2 పరీక్షలు రాశారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. తమ బిడ్డలు ఉద్యోగాలు సాధించడంతో ఆ కుటుంబాల్లో ఆనందాలు విరబూశాయి."

నాన్న కష్టాన్ని చూసి..

- విజయకుమార్‌నాయక్

మాది నల్లచెరువు మండలం బాలేపల్లి తండా. తల్లిదండ్రులు వెంకటరమణనాయక్, ప్రమీల. నాన్నకు మాటలు రావు. కూలీ పనులు చేస్తూ నన్ను, చెల్లి గీతాబాయిని చదివించారు. చెల్లికి పెళ్లి చేశారు. ఆయన పడిన కష్టాన్ని చూసి ఐఏఎస్ సాధించాలనుకున్నా. ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించి అమ్మానాన్నను బాగా చూసుకోవాలనుకున్నా. పట్టుదలతో చదివి గ్రూప్-2లో ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగం సాధించా. తల్లిదండ్రులు ఎంతో సంతోషించారు.

- న్యూస్‌టుడే, నల్లచెరువు

మారుమూల గ్రామం నుంచి..

- తేజేశ్‌రెడ్డి

మాది గోరంట్ల మండలంలోని గుంటిపల్లి. అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న మారుమూల గ్రామం. తల్లిదండ్రులు రామిరెడ్డి, రాజేశ్వరి. వ్యవసాయమే జీవనాధారం. తిరుపతిలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ చేశా. హిందూపురం మున్సిపాలిటీలో వార్డు శానిటరీ సెక్రటరీగా ఉద్యోగం సాధించా. ఆ ఉద్యోగం చేస్తూనే గ్రూప్-2కు సిద్ధమయ్యా. ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్‌వో)గా ఎంపికయ్యా. గ్రూప్-1 సాధించడమే నా లక్ష్యం.

- న్యూస్‌టుడే, గోరంట్ల

కన్నవారి శ్రమకు ఫలితం

- నారాయణనాయక్

నల్లమాడ మండలంలోని కుటాలపల్లి తండా స్వగ్రామం. తల్లిదండ్రులు జయరాంనాయక్, బోడికమ్మ దినసరి కూలీలు. మేము నలుగురు సంతానం. ముగ్గురు ఆడపిల్లలు, నేను మూడోవాడ్ని. పదోతరగతి రెండుసార్లు తప్పాను. అయినా బాధపడలేదు. కసిగా చదివి పీజీ పూర్తి చేశాను. మొదట రైల్వేలో ఉద్యోగం వచ్చింది. 2018లో పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం సాధించాను. ప్రస్తుతం వేళ్లమద్దిలో పని చేస్తున్నా. గ్రూప్-2లో ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యాను. తల్లిదండ్రుల కష్టమే నన్ను ఈ స్థాయికి చేర్చింది.

- న్యూస్‌టుడే, నల్లమాడ

అన్న పంపిన డబ్బుతో..

- మహేశ్

మాది తలుపుల మండలం గుండువారిపల్లి. తల్లిదండ్రులు కొండయ్య, యంగమ్మ. నాలుగు ఎకరాల పొలం ఉంది. ఆరుగాలం శ్రమించి వ్యవసాయం చేస్తే అప్పులే మిగిలాయి. అన్న రాజేశ్ చెన్నైలో మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ప్రతి నెలా నాకు రూ.10 వేలు పంపేవాడు. ఆ డబ్బుతో హైదరాబాద్‌లో ఉంటూ కోచింగ్ తీసుకున్నా. పట్టుదలతో చదివి అమరావతి సెక్రటేరియట్‌లో ఉద్యోగం సాధించా. గ్రూప్-1 సాధించాలన్నదే నా లక్ష్యం.

- న్యూస్‌టుడే, తలుపుల

పచ్చదనానికి నిప్పు.. ఏదీ కనువిప్పు!

పర్యావరణం, జీవవైవిధ్యానికి ప్రమాదం

"సోమందేపల్లిలోని మణికంఠకాలనీ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో వారం రోజుల కిందట ఆకతాయిలు బోదగడ్డికి నిప్పుపెట్టడంతో ఆ ప్రాంతమంతా మంటలు చెలరేగి దాదాపు 50 ఎకరాల వరకు అందులో ఉన్న సమస్తం కాలిబూడిదైంది."

పుట్టపర్తి మండలం అమగొండపాళెంలో చెట్ల కొమ్మలతో మంటలు ఆర్పుతున్న అటవీశాఖ సిబ్బంది, రైతులు

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, బుక్కపట్నం: దేశ భూభాగంలో అటవీ ప్రాంతం కనీసం 33 శాతం ఉండాలని జాతీయ అటవీ విధానం (నేషనల్ ఫారెస్టు పాలసీ) సూచిస్తోంది. ఇది అమలుకు నోచుకోకపోతే వాతావరణంలో అసమతుల్యత, తీవ్ర వర్షపాత లోపం, భూసార పరిరక్షణ కరవు, జీవవైవిధ్యం లోపించడం, నీటి వనరుల కొరత తదితర పరిణామాలు చోటుచేసుకుంటాయని హెచ్చరిస్తోంది. దీన్ని ప్రభుత్వం, ప్రజలు సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఉమ్మడి అనంత జిల్లా దేశంలోనే అత్యంత తక్కువ వర్షపాతం నమోదవుతున్న ప్రాంతాల్లో రెండోది. ఈ కారణంగా ఇక్కడ అటవీ విస్తీర్ణమూ తక్కువే. శ్రీసత్యసాయి జిల్లా మొత్తం విస్తీర్ణం 8925.65 చదరపు కిలోమీటర్లు ఉండగా ఇందులో అటవీ ప్రాంతం 1261.05 చ.కి.మీ. మాత్రమే. అంటే 14.1 శాతం ఉంది.

జిల్లాలో ఆయా రేంజ్‌ల పరిధిలో అటవీ విస్తీర్ణం (హెక్టార్లలో..)
బుక్కపట్నం: 43,340
కదిరి: 51,174
పెనుకొండ: 31,636

కొండలు, గుట్టలు బూడిద: కొందరు ఆకతాయిలు, గొర్రెల కాపరులు, మద్యపానప్రియులు గడ్డికి నిప్పు పెడుతుండటంతో వందల ఎకరాలు కాలిబూడిదవుతున్నాయి. అంతే కాక.. మొక్కలు, చెట్లు, పక్షులు, జంతువులు, వివిధ క్రిమికీటకాలు నశించిపోతున్నాయి. ఇప్పటికే తక్కువ వర్షపాతంతో నష్టపోతున్న జిల్లాకు పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరం ఉండగా.. దీనికి విరుద్ధంగా ప్రకృతిపరంగా సిద్ధించిన పచ్చదనాన్ని కొందరు తమ స్వార్థం కోసం తగలబెడుతున్నారు.

సిబ్బంది, పరికరాల కొరత : జిల్లాలో అటవీశాఖ పరిధిలో మొత్తం మూడు రేంజ్‌ల పరిధిలో 48 బీట్లు ఉన్నాయి. ఇందులో 166 మందిని కేటాయించగా.. క్షేత్రస్థాయి సిబ్బంది 150కిగాను కేవలం 55 మంది మాత్రమే ఉన్నారు. ఎక్కడైనా ప్రమాదం జరిగితే మంటలు ఆర్పడానికి ఆధునిక పరికరాలు అందుబాటులో లేవు. కొండ ప్రాంతాల్లో అగ్నిమాపక దళం చేరుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈలోపు నష్టం జరుగుతోంది.

★ వేసవిలో అడవులు, పర్యావరణ, జంతుజాల సంరక్షణ తదితర పనులకు సంబంధించి రూ.3.03 కోట్ల మంజూరుకు గతేడాదే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నేటికీ మంజూరు కాలేదు.

నిధులు మంజూరైతే పనులు చేపడతాం

- చక్రపాణి, జిల్లా అటవీశాఖ అధికారి

అడవులు నాశనమైతే వర్షాలు తగ్గుతాయి. ఫలితంగా భూగర్భ జలాలు పడిపోతాయని రైతులకు చెబుతున్నాము. చెట్లు, గడ్డికి నిప్పు పెట్టకుండా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. నిధులు మంజూరైతే అటవీ సంరక్షణ పనులు చేపడతాం.

అసలు చెల్లిస్తే వడ్డీ మాఫీ

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన షెడ్యూల్డ్ కులాల వారు ఎన్ఎస్ఎఫ్‌డీసీ (నేషనల్ షెడ్యూల్ క్యాస్ట్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్), ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ (నేషనల్ సఫాయి కర్మ చారిస్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) పథకాల ద్వారా రుణాలు పొందిన వారు అసలు చెల్లిస్తే రుణాలు మాఫీ చేసే అవకాశం కల్పించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎస్సీ వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్లు గంగాధర్, కమలమ్మ, కార్యనిర్వాహక కార్యదర్శి కుముదలు వెల్లడించారు.

ఎప్పటి నుంచి ఎప్పటిదాకా: 2015-2016 నుంచి 2018-2019 వరకు రుణాలు పొందిన వారు

వడ్డీ మాఫీ కావాలంటే ఎప్పటిలోగా చెల్లించాలంటే: 30 ఏప్రిల్ 2026 లోపు

అంశం	ఎన్ఎస్ఎఫ్‌డీసీ	ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ
రుణాలు పొందిన వారిసంఖ్య:	686	354
మొత్తం:	రూ.14,85,20,186	రూ.9,26,07,088
అసలు:	రూ.12,82,18,928	రూ.7,33,35,047
మాఫీ అయ్యే వడ్డీ:	రూ.2,03,01,258	రూ.47,00,150

సాయీ.. ఎప్పటికీ మీ విద్యార్థులమే

పుట్టపర్తి, న్యూస్‌టుడే: "సాయి.. మానవత విలువల విద్యను అందించి ఉన్నతికి బాటలు వేశారు. మేము ఎప్పటికి మీ విద్యార్థులమే. మీరు చూపిన మార్గంలో పయనిస్తాం'' అనే సందేశాన్ని విద్యార్థులు తెలియజేశారు. పుట్టపర్తిలోని సాయికుల్వంత్ మందిరంలో బుధవారం ఈశ్వరమ్మ ఆంగ్ల పాఠశాల విద్యార్థులు పదో తరగతి విద్యాభ్యాసం ముగించుకుని కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా నృత్య కార్యక్రమాన్ని ప్రదర్శించారు. భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. 2024-25 సంవత్సరం పది, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విజితసాయికుమార్(95.40), విద్యావాహిని(94.60), ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో సిద్ధిక (93.40), సీహెచ్ చంద్రిక (93.40), మాహ్రిన్ తాజ్(91.40)లకు ప్రోత్సాహక బహుమతులను ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జేరత్నాకర్ సతీమణి హిమవాహిని ప్రదానం చేసి, అభినందించారు.

విద్యార్థుల నృత్య ప్రదర్శన

ప్రమాద రహిత జిల్లా లక్ష్యంగా పనిచేద్దాం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయిని ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో రహదారి భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎన్‌హెచ్ 42 రహదారిపై తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో రూ.9.2 కోట్లతో తగు చర్యలు చేపడుతున్నామని వివరించారు. రహదారి భద్రతా చర్యల కోసం కియా పరిశ్రమ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.30 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్రవాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించాలన్నారు. హెల్మెట్ లేకుంటే ఫిబ్రవరి 1 నుంచి పెట్రోల్ వేయరాదని, వీటితో పాటు అపరాధ రుసుము విధించాలన్నారు. ప్రమాదాల బారిన పడిన వ్యక్తులకు నగదు రహిత చికిత్స అందించాలని జిల్లా వైద్యాధికారిణి ఫైరోజాబేగంను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో కరుణసాగర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్

చిగురించిన ఆశలు

మామిడి రైతుల్లో ఆనందం

ముదిగుబ్బ, కదిరి, పుట్టపర్తి పట్టణం, కొత్తచెరువు, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఈసారి మామిడి పూత విరగ్గాసింది. తోటలన్నీ పూత, పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. గత కొన్నేళ్లుగా వాతావరణ మార్పులు, తెగుళ్ల బెడద, ధరల పతనం కారణంగా మామిడి రైతులు తీవ్ర నష్టాలు చవి చూశారు. ఈ సీజన్‌లో మాత్రం పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, దిగుబడులు కూడా మెరుగ్గా వచ్చే అవకాశాలున్నట్లు అధికారులు చెబుతున్నారు.



గుంజేపల్లిలో విరబూసిన పూత

జాగ్రత్తలు పాటిస్తే మంచి దిగుబడి..

ఉమ్మడి అనంత జిల్లాలో మామిడి సాగు విస్తీర్ణం ఏటా పెరుగుతోంది. మార్చి నెలాఖరులో కోతలు ప్రారంభమై జూన్ నెలాఖరులో ముగుస్తాయి. ధరలు ఆశాజనకంగా ఉంటే గతంలో ఎదురైన నష్టాలకు భిన్నంగా ఈసారి మామిడి రైతుకు మంచి లాభాలు దక్కే అవకాశముంది. రైతన్నకు వాతావరణం అనుకూలించి తెగుళ్ల బెడద తగ్గిందని, హెక్టారుకు పది టన్నుల కాయల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

సాగు విస్తీర్ణం
- అనంతపురం జిల్లా: 21 వేల హెక్టార్లు
- శ్రీసత్యసాయి : 22 వేల హెక్టార్లు

రకాలు
బేనీశా, తోతాపురి (బెంగళూరు రకం), మల్లిక, ఖాదర్, కేసర్, హిమయత్తు.

ఏయే మండలాల్లో అంటే..

శ్రీసత్యసాయి జిల్లా: పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం, నల్లమాడ, ముదిగుబ్బ, కదిరి డివిజన్, రొద్దం, చిలమత్తూరు.

అనంతపురం జిల్లా: బ్రహ్మసముద్రం, గుమ్మఘట్ట, కళ్యాణదుర్గం, కంబదూరు, శెట్టూరు, కుందుర్పి, రాయదుర్గం, డి.హీరేహాళ్, గార్లదిన్నె, ఆత్మకూరు, పామిడి.

దిగుబడి ఎగుమతి: బెంగళూరు, నాగ్‌పూర్, దిల్లీ, చెన్నై

సస్యరక్షణే కీలకం - చంద్రశేఖర్, జిల్లా ఉద్యాన అధికారి

మందులు పిచికారీ చేస్తే పూత, పిందె నిలుస్తాయి. పూత విచ్చుకున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ మందులు పిచికారీ చేయకూడదు. అలా చేస్తే చెట్టు కొమ్మలపై ఒత్తిడి పెరిగి పూత రాలిపోయి పిందె రాకుండా ఉండే ప్రమాదముంది. ఈసారి వాతావరణంలో మార్పుల కారణంగా తేనెమంచు పురుగు తక్కువగా వ్యాపించింది. బూప్రొఫిజన్ 1.2 మి.లీ, హెక్సాకొనజోల్ 2.మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే బూడిద తెగులు, రసం పీల్చే పురుగులను నివారించవచ్చు. తేనెమంచు పురుగు కనిపిస్తే మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ. సల్ఫర్ 2గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. దీంతో మామిడిపూత ఆరోగ్యవంతంగా ఉండి దిగుబడి బాగా వస్తుంది.

లేఖ తెచ్చుకో.. సర్దుబాటు చేసుకో!

➥ నిబంధనలకు విరుద్ధంగా వైద్యఉద్యోగుల విధులు

ధర్మవరం, గుంతకల్లు తదితర ప్రాంతీయ, సామాజిక ఆసుపత్రుల్లో పని చేయాల్సిన ఆరుగురు ఉద్యోగులు.. అనంతలోని డీసీహెచ్ఎస్ కార్యాలయంలో పని సర్దుబాటు పేరిట విధులు నిర్వర్తిస్తున్నారు.

హిందూపురం ప్రాంతీయ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ ఉద్యోగికి నల్లమాడ, తనకల్లు సీహెచ్‌సీలో వారంలో ఒక రోజు పని చేసేలా వర్క్‌ఆర్డర్ ఇచ్చారు. సుదూర ప్రాంతం నుంచి కాకుండా కదిరి ప్రాంతీయ ఆసుపత్రి నుంచి సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. అలా చేయలేదు.

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: డీసీహెచ్ఎస్ పరిధిలో ఉన్న జిల్లా, ప్రాంతీయ, సామాజికే ఆసుపత్రుల్లో పని చేసే శాశ్వత, ఒప్పంద ఉద్యోగులకు నిబంధనలకు విరుద్ధంగా పని సర్దుబాటు (వర్క్ అడ్జస్ట్‌మెంట్) ఉత్తర్వులు ఇవ్వటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సర్దుబాటు చేయాలని కోరే ఉద్యోగులకు మంత్రి లేదంటే ఎమ్మెల్యే సిఫార్సు లేఖ తెచ్చుకోవాలని అధికారులు చెబుతుండటం గమనార్హం. లేఖలు తెచ్చుకున్న వారికి ఉత్తర్వులు జారీ చేస్తున్నారు. ఇప్పటివరకు ఉమ్మడి అనంత జిల్లాలో 30 మందికిపైగా ఉత్తర్వులు ఇవ్వటంపై ఆరోపణలు వస్తున్నాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం

- డాక్టర్ డేవిడ్ సిల్వరాజ్, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త, అనంతపురం

కొంతమందికి ఉత్తర్వులు ఇచ్చింది వాస్తవమే. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. వారి ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటాం.

3నే పింఛన్ల పంపిణీ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 1న ఆదివారం కావడంతో ఈ నెల 31వ తేదీన సామాజిక భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో పంపిణీకి సర్వం సిద్ధం చేశామని డీఆర్‌డీఏ పీడీ నరసయ్య తెలిపారు. ఆరోజు ఉదయం 7 గంటల నుంచి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి 2,61,898 మందికి రూ.115.09 కోట్లు పంపిణీ చేస్తారని వివరించారు. 31వ తేదీ తీసుకోని వారికి ఫిబ్రవరి 2న పంపిణీ చేస్తారని పీడీ తెలిపారు.

అంచుకు వెళ్తే అంతే..

పెద్ద కొండ.. దానిపై మలుపుల దారి.. భీతిగొలుపుతున్న ఘాట్ రోడ్డు.. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ప్రదేశం. రోడ్డు ఎంతో పటిష్ఠంగా ఉందనుకుంటే పొరపాటే. రెయిలింగ్ కూలి అధ్వాన స్థితిలో ఉంది. పొరపాటున రోడ్డు అంచుకు వెళ్తే అంతే సంగతులు.. గతంలో ఇలా అంచువరకు వచ్చి పలు వాహనాలు ప్రమాదాలకు గురైనా రోడ్డు మరమ్మతులు చేపట్టనేలేదు. రాత్రివేళ ఈ దారిలో రావడం మరీ కష్టమైన వ్యవహారమే. వెంటనే రెయిలింగ్ గోడ నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

- ఈనాడు, అనంతపురం

పారిశ్రామిక హబ్‌కు అడుగులు!

■ జిల్లాకు భారీగా పెట్టుబడులు

"**ఈనాడు, అనంతపురం:** వేలాది ఎకరాల భూమి, కర్ణాటక రాజధాని సమీపానే ఉండటం ఉమ్మడి జిల్లాకు కలిసొస్తున్నాయి. మ్యానుఫ్యాక్చరింగ్, డిఫెన్స్, ఆటోమొబైల్, రెన్యువబుల్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు అనుకూలంగా ఉండటంలో కంపెనీలు వరుస కడుతున్నాయి. భూసేకరణ సమస్య లేకపోవడంతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా రాష్ట్రప్రభుత్వం సైతం జిల్లా వైపే చూస్తోంది. విమానాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది."

రేమండ్ గ్రూపు రాప్తాడు సమీపంలో రూ.497 కోట్లతో అపెరెల్ పార్కు, సోమందేపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంటు, టేకులోడు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయనున్నారు.

మడకశిరలో మీడియా మ్యాట్రిక్స్ సంస్థ రూ.1200 కోట్లతో మందుగుండు సామగ్రి తయారీ ప్లాంటు.. ఆగ్నేయ ఎనర్జిటిక్ లిమిటెడ్ రూ.1400 కోట్లతో రక్షణ పరికరాల పరిశ్రమను ఏర్పాటు చేయనున్నాయి.

అందుబాటులో భూములు

ఉమ్మడి జిల్లాలో ఏపీఐఐసీ ఇప్పటికే 7 వేల ఎకరాలను సేకరించగా 5 వేల ఎకరాలు ఖాళీగా ఉన్నాయి. 33 పారిశ్రామిక పార్కులను పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా తీర్చిదిద్దారు. రెండు జిల్లాల అధికారులు భూబ్యాంకును సిద్ధం చేసి ఉంచారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే వారికి గంటల వ్యవధిలోనే భూమి కేటాయించేలా సన్నద్ధమై ఉన్నారు.

పొరుగునే బెంగళూరు..

బెంగళూరుకు అతి సమీపంలో శ్రీసత్యసాయి జిల్లా విస్తరించి ఉండటం పరిశ్రమల ఏర్పాటుకు కలిసొస్తోంది. పెనుకొండ, హిందూపురం, మడకశిర ప్రాంతాల నుంచి గంట, గంటన్నరలో ప్రయాణిస్తే బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం వస్తుంది. బెంగళూరు నుంచి చిక్కబళ్లాపుర వరకు భూమి అందుబాటులో లేకపోవడంతో భారీ పరిశ్రమల ఏర్పాటుకు ఉమ్మడి జిల్లా అనువైన ప్రాంతంగా మారనుంది. ఇప్పటికే నాసిన్, బీహెచ్ఈఎల్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటయ్యాయి.

మార్గాలు అనుసంధానం

ఉమ్మడి జిల్లాలో గుంతకల్లు రైల్వే జంక్షన్ ఉండటం అత్యంత అనుకూల అంశం. తమిళనాడు, కర్ణాటకలోని పోర్టులను కలిపేలా గుంతకల్లు నుంచి రైలు మార్గాలను అనుసంధానం చేశారు. కృష్ణపట్నం పోర్టును కలిపే ఎన్‌హెచ్-67, బళ్లారి నుంచి ఏపీ మీదుగా చెన్నైను కలిపే ఎన్‌హెచ్-42 ఉమ్మడి జిల్లా మీదుగానే వెళ్తున్నాయి. ఇక్కడే ఏర్పాటయ్యే పరిశ్రమలకు సంబంధించి సరకు రవాణాకు సులువుగా ఉండనుంది.



(c) eenadu

శేష వాహనంపై రంగనాథుడు

పూజలందుకున్న దేవతామూర్తులు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శేషవాహనంపై స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. వేకువజామున నుంచి రంగనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు రవికుమార్, నవీన్ కుమార్, లిఖిల్‌వర్మ, ఉదయ్‌కుమారులు శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించారు. అనంతర ఉత్సవ విగ్రహాలకు అర్చనలు, అభిషేకాలు, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి ఇచ్చారు. సాయంత్ర ఉత్సవ విగ్రహాలను చిన్న రథంపై ప్రతిష్ఠించి గ్రామ సమీపంలోని జమ్మి చెట్టు వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కదిరి ఆలయ సమాచారం

కదిరి: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి దర్శనం గురవారం ఉదయం ఆరు నుంచి 6.30 గంటల వరకు ఉంటుంది. ఖాద్రీశునికి 7 గంటల నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణ కవచ సేవలు. తర్వాత 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం ఉంటుంది.

ప్రయోగ పరీక్షలకు 89 మంది గైర్హాజరు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు బుధవారం నిర్వహించినట్లు డీఐఈవో చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు. ఉదయం జరిగిన ప్రథమ ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 553 మంది విద్యార్థులకుగాను 488 మంది హాజరయ్యారు. ద్వితీయ ఇంటర్ పరీక్షలకు 500 మందికి 476 మంది హాజరయ్యారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

పదోతరగతి విద్యార్థినులతో చర్చిస్తున్న డీఈవో ప్రసాద్‌బాబు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబు ఉపాధ్యాయులను ఆదేశించారు. డీఈవో బుధవారం నగరంలోని కేఎస్ఆర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. పదోతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక ఆరా తీశారు. విద్యార్థులకు నిర్వహించే ప్రత్యేక తరగతులు పరిశీలించారు. విద్యార్థులంతా ఉత్తీర్ణులు కావడానికి అవసరమైన బోధన అందించాలన్నారు. పరీక్షలపై సాధన చేయించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్

రొళ్ల, న్యూస్‌టుడే: రొళ్ల ఎంపీపీతో పాటు ఇద్దరు ఉప ఎంపీపీల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ఎంపీడీవో నాగేశ్వరశాస్త్రి తెలిపారు. నాలుగు నెలల క్రితం వైకాపా ఎంపీటీసీ సభ్యులు తమ పార్టీకే చెందిన ఎంపీపీ, ఉప ఎంపీపీలపై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన విషయం తెలిసిందే. ఎంపీపీ కవిత, ఉప ఎంపీపీలు నాగరాజు, నాగరత్నమ్మ ఒప్పందం మేరకు తమ పదవులకు రాజీనామా చేసి, మిగిలిన వారికి అవకాశం ఇవ్వకుండా నాలుగేళ్ల పాటు కొనసాగుతూ వచ్చారు. విసుగు చెందిన ఆ పార్టీ ఎంపీటీసీలు అవిశ్వాసం పెట్టాలని జిల్లా అధికారులకు విన్నవించి గెలిచారు. గత నెలలో రెండుసార్లు మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినా ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరవడంతో నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 31 వరకు దరఖాస్తుల పరిశీలన, ఫిబ్రవరి 4న ఎన్నికలు ఉంటాయని ఎంపీడీవో వెల్లడించారు.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓవైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner
ఈనాడు.నెట్

TV Partner
ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by
ఈనాడు ఛాంపియన్ క్లబ్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

FINANCIAL SERVICES
సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

JOBS
గూడ్స్ ఆటో డ్రైవర్ - 1 No. (టౌన్‌లో డెలివరీ చేయుటకు) Tally బిల్లింగ్ person -1 no. సేల్స్ పర్సన్స్ - 2 No's కావలెను. Con: 9703402722

మా ఆఫీస్ నందు వర్క్ చేయుటకు యువతి, యువకులు కావలెను. Q: 10th to డిగ్రీ. శాలరీ 08K to 30K. Contact: 9703131570

అనంతపురంలోని ప్రముఖ Jr. కాలేజిలో Maths/ Physics/ Chemistry/ Botany/ Zoology/ Civics/ Economics/ Commerce/ Sanskrit/ English Sr & JR Faculty, Accountant, Computer Operator Hostel Incharge, Receptionist, Wardens, Attender, MEOs కావలెను. ✆ 9704271270

అనంతపురం, ధర్మవరం టౌన్‌లో ఎడ్యుకేషన్ ఆఫీసులో జాబ్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Q:Any డిగ్రీ, జీతం: 10K-15K+ఇన్సెంటివ్స్ ✆ : 7416471633.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు
8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

'శిశుగృహ'కు 12 దరఖాస్తులు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఐసీడీఎస్ అనుబంధ శిశుగృహలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి 12 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పీడీ అరుణకుమారి తెలిపారు. పార్ట్‌టైం డాక్టర్, ఆయా పోస్టులు రెండు, చౌకీదార్ పోస్టుకు ఈనెల 22 నుంచి 28 దాకా దరఖాస్తులు స్వీకరించామన్నారు. పార్ట్‌టైం డాక్టర్ పోస్టుకు ఒక్క దరఖాస్తు రాలేదు. త్వరలోనే మౌఖిక పరీక్ష నిర్వహిస్తామన్నారు.

రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని గుంతకల్లు రైల్వే డివిజన్ వినియోగదారుల కౌన్సిల్ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం సభ్యుల సమావేశం డీఆర్ఎం కార్యాలయంలోని సమావేశపు మందిరంలో సీనియర్ డీసీఎం మనోజ్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి కౌన్సిల్‌కు చెందిన 15 మంది సభ్యులు హాజరయ్యారు. డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు, స్టేషన్ల ఆధునికీకరణ, డివిజన్ ఆర్జించిన ఆదాయం, చేపడుతున్న పనుల గురించి సభ్యులకు డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడీఆర్ఎం సుధాకర్ తెలియజేశారు. అనంతపురం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల కోసం ఎస్కలేటర్లను ఏర్పాటు చేయాలని, రాజధాని, బీదర్, దురంత్, లాథుర్ రైళ్లను అనంతపురంలో ఆపాలని సభ్యులు విజ్ఞప్తిచేశారు. గుంతకల్లులోని ధర్మవరం, బళ్లారి రైల్వే గేట్ల స్థానంలో వంతెనలు నిర్మించాలని సభ్యులు సూచించారు. కరోనా సమయంలో రద్దుచేసిన హుబ్బళీ - విజయవాడ, బెంగళూరు - విజయవాడ రైళ్లను పునరుద్ధరించాలని, ప్రస్తుతం హుబ్బళీ - విజయవాడ మధ్య రాత్రి సమయంలో నడుపుతున్న ఎక్స్‌ప్రెస్ రైలును పగటి సమయంలో నడపాలన్నారు. వైఎస్సార్ కడప జిల్లా నుంచి రాజధానికి రైతులు తాజా పండ్లు, కూరగాయలను తరలించడానికి కిసాన్ రైలును ప్రవేశపెట్టాలని సభ్యులు కోరారు. గతంలో కొత్త రైల్వే లైన్ల నిర్మాణం కోసం చేసిన సర్వేలతో సరిపెట్టకుండా కొత్తలైన్లను నిర్మించాలన్నారు. అన్నింటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు సమాధానమిచ్చారు. సీనియర్ డీఓఎం శ్రావణ్‌కుమార్, డీసీఎం మోహన్‌కృష్ణ, ఇతర అధికారులు, కౌన్సిల్ సభ్యులు కోటిరెడ్డి, వెంకట్రామయ్య, శివప్రసాద్, రమేష్‌బాబు, శ్రీనివాసులు, విజయకుమార్ రెడ్డి, సహదేవ్‌రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కియాకు రెండోసారి జీపీటీడబ్ల్యూ పత్రం

బల్బీర్‌సింగ్ నుంచి ధ్రువపత్రం అందుకుంటున్న కియా ఇండియా ఎండీ, సీఈవో గ్వాంగులీ

పెనుకొండ: ప్రజలు వారి అభిప్రాయాలు వ్యక్తం చేసేలా, ఉద్యోగులు బాధ్యతతో వ్యవహరించేలా విశ్వాసం కల్పించినప్పుడే ఏ్వైనా సంస్థలు పురోగమిస్తాయని కియా ఇండియా ఎండీ, సీఈవో గ్వాంగులీ పేర్కొన్నారు. ఈ నెల 26న గురుగ్రామ్‌లోని సేల్స్ హెడ్ ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో జీపీటీడబ్ల్యూ (గ్రేట్ ప్లేస్ టు వర్క్) ధ్రువపత్రం వరుసగా రెండోసారి పొందినట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గుర్తింపు తమ బృందాలు రోజూ తీసుకునే నిర్ణయాలు, చూపే సమష్టితత్వం, పరస్పర సహకారం, ఉన్నత ప్రమాణాలపట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తోందని అన్నారు. కియా ఇండియా ఉద్యోగులు ఆత్మవిశ్వాసంతో ఎదగడానికి, గొప్ప విజయాలు సాధించడానికి అనుకూలమైన పని వాతావరణాన్ని సృష్టించడంపై నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జీపీటీడబ్ల్యూ ధ్రువపత్రం పొందిన సంస్థల్లో పనిచేయడానికి ఉద్యోగులు ఆసక్తి చూపుతారన్నారు. ఈ పత్రం పొందిన సంస్థల్లో సంతృప్తికర వేతనాలు, అభివృద్ధి, పదోన్నతి అవకాశాలు రెండింతలుంటాయని జీపీటీడబ్ల్యూ సీఈవో బల్బీర్‌సింగ్ పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్

విజేతలతో డీఐజీ షిమోషీ

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: చిలకలూరిపేటలో జరిగిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో జిల్లాకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ దక్కింది. పలువురు క్రీడాకారులు పతకాల పంట పండించడంతో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. సీనియర్ విభాగంలో వినీల, వాణి, రాఘవేంద్ర, నవీన్‌నాయక్‌లు జూనియర్ విభాగంలో అనూష, ఎస్.స్పందన, వెంకట్‌మనోజ్, జగన్నాథం, శాంతులు పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. అలాగే ప్రకాశ్‌రెడ్డి, చంద్రకాంత్, హమాన్‌వలి, యశస్విని, పి.నాగమణిలు రజత పతకాలు కైవసం చేసుకున్నారు. గౌతమి, నందిని, మౌనేశ్వర, నాగరాజు, రమాదేవి, ఎస్.మాబులు కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను డీఐజీ షిమోషీ, డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు క్రాంతి, ధరణికిశోర్, డీఎస్‌డీఓ మంజుల అభినందించారు.

వైభవం.. కొండమీదరాయుడి బ్రహ్మోత్సవం

అలంకరణలో కొండమీదరాయుడు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : కొండమీదరాయుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీనివాసుడు బుధవారం రాత్రి శేషవాహన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మైసూరు దత్త పీఠం ఉత్తరాధికారి విజయానందస్వామి బుధవారం ఉదయం దేవరకొండపైకి ఎక్కి శ్రీవారిని దర్శించుకున్నారు. దేవాదాయశాఖ అధికారి రమేష్‌బాబు, నారాయణస్వామి ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం రాత్రి లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శ్రీవారిని శేషావాహన అలంకరణలో గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి హనుమద్వాహనంపై విహరిస్తారని అర్చకులు శ్రీనాథ్ స్వామి తెలిపారు.

మైసూరు దత్త పీఠాధిపతి పర్యటన

అనుగ్రహ భాషణం చేస్తున్న గణపతి సచ్చిదానంద స్వామీజీ

అనంత సాంస్కృతికం: మైసూరు దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ, పీఠం ఉత్తరాధికారి విజయానంద తీర్థ స్వామీజీలు బుధవారం జిల్లాలో పర్యటించారు. పామిడి, అనంతపురం, బొమ్మేపర్తిలలో జరిగిన పలు వైదిక కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. నగరానికి చేరుకున్న స్వామీజీలకు స్థానిక జ్ఞానసాగర దత్తాత్రేయ పీఠం నిర్వాహకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్థానిక దత్తమందిరంలోని 'అనంత వేదిక' కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. రాప్తాడు మండలంలోని జయలక్ష్మీ పురం బొమ్మేపర్తిలో 29 నుంచి 31 వరకు జరిగే దత్త క్రియా తరగతులకు వెళ్లారు.

'రాయలసీమ ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి'


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిర, న్యూస్‌టుడే: 'వైకాపా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కేసీఆర్ నివాసానికి వెళ్లి ఉమ్మడి రాష్ట్రాల ఆస్తులు మాకొద్దంటూ సంతకాలు చేసి ఏపీకి తీరని అన్యాయం చేశారు. అతడు రాయలసీమ ద్రోహి' అని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మండిపడ్డారు. బుధవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో తిరుమల కొండపై దళితులు, భక్తుల మనోభావాలను ఏరకంగా దెబ్బతీసిందో అందరికీ తెలుసన్నారు. గత ప్రభుత్వం అనుమతులు తీసుకోకుండా కమీషన్ల కోసం ఎత్తిపోతలను ప్రారంభించిందని, అప్పటి తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చిందని, దీన్ని చంద్రబాబుకు ఆపాదించడం దుర్మార్గమన్నారు.

భోజనంలో విషగుళికలు: ఏడుగురికి అస్వస్థత

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మరువపల్లిలో నివసిస్తున్న దేవరాజు అనే గ్రామస్థుడి ఇంట్లో ఊహించని సంఘటన చోటుచేసుకుంది. మంగళవారం రాత్రి ఇంట్లో ఆహారం వండుతుండగా కిటికీలో ఉంచిన విషపు గుళికల (మొక్కజొన్నలో పురుగుల నియంత్రణకు వాడే గుళికలు) డబ్బా దొర్లి అందులో పడ్డాయి. తెలియకుండా అలాగే వండేశారు. అనంతరం ఆ భోజనాన్ని తిన్న ఏడుగురు కుటుంబ సభ్యులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం మడకశిర ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ఆసుపత్రికి తీసుకెళ్లారు. బుధవారం ఆసుపత్రి నుంచి ముగ్గురు బాధితులు డిశ్చార్జ్ కాగా, మిగిలిన నలుగురు కడుపులో మంట తగ్గకపోవడంతో చికిత్స కొనసాగుతున్నట్లు బంధువులు తెలిపారు.

MADAKASIRA NAGARA PANCHAYAT

ULB Name : Madakasira
Address : Commissioner, Madakasira Nagara Panchayat
Telephone No : 9515108814
Email Id : mdksnagarapanchayat@gmail.com

E- Tender	1.Street lighting 2.Roads, Drains	1.General Funds 3 No's : 6.26 lakhs 2.15th FC 5 No's : 28.89 lakhs
Tender Notification No.	165/2024/E1, Dated : 28-01-2026	
E- Tender Download start, Date and Time	29-01-2026 11.30 AM	
Bid submission end, Date and Time.	16-02-2026 05.30 PM	
E- Tender Website.	https://www.apeprocurement.gov.in	
E-Mail ID for Clarifications/ Communication	mdksnagarapanchayat@gmail.com	

The details of Name of the work, Tender Document, Eligibility Criteria, Bid submission & Price Bid opening date and E.M.D. datails etc., may be seen on e-procurement place available @ **www.apeprocurement.gov.in**
Sd/- Commissioner, Madakasira Nagara Panchayat.

ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జననం

అనంత సర్వజన వైద్యశాలలో ఘటన

శిశువులతో తల్లిదండ్రులు, సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, వైద్యుల బృందం

అనంతపురం(వైద్యం),న్యూస్‌టుడే: ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు (ఇద్దరు మగ, ఒక ఆడపిల్లకు) తల్లి జన్మనిచ్చిన సంఘటన అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చోటు చేసుకుంది. ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి వివరాలను వెల్లడించారు. బ్రహ్మసముద్రం మండలం నంజాపురం గ్రామానికి చెందిన కవిత(36), రమేశ్ దంపతులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి నలుగురు కుమార్తెలు. కుమారుడు కావాలన్న ఉద్దేశంతో అయిదోసారి ఆమె గర్భం దాల్చారు. ఆమె గతేడాది డిసెంబరు 30న సర్వజన వైద్యశాలలో చేరగా పరిశీలించిన వైద్యులు గర్భంలో ముగ్గురు శిశువులు ఉన్నట్లు గుర్తించి వైద్యసేవలు అందించారు. 19న సిజేరియన్ చేయగా ఇద్దరు మగ శిశువులు (1.75కేజీ చొప్పున), ఒక ఆడ శిశువు 1.4కేజీ ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఒక శిశువు ఎస్ఎన్‌సీయూలో చికిత్స పొందుతోందని అందరి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని ఆమె వివరించారు. దీంతో వీరిని బుధవారం డిశ్చార్జ్ చేసినట్లు సూపరింటెండెంట్ చెప్పారు.

రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం


రోడ్డు భద్రత పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ట్రైనీ ఐపీఎస్ అశ్విని మణిదీప్, డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రమాద రహిత అనంతపురం సాధనలో భాగంగా పోలీసు శాఖ రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టింది. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. పాఠశాలు, కళాశాలలకు వెళ్లి అక్కడి విద్యార్థులకు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. వాణిజ్య సముదాయాలు, మాల్స్, వాహన విక్రయ దుకాణాలు, బ్యాంకుల యజమానులు వారి యాజమాన్యంలో పనిచేసే ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ఉపయోగించేలా అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలోని సర్కిళ్ల వారీగా సీఐలు, ఎస్సైలు స్థానిక ఆటోలు, లారీలు, ఇతర వాహనాలకు పోస్టర్లను అతికిస్తున్నారు. అనంతపురం నగరంలో ఇండియన్ డ్రైవింగ్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అశ్విని మణిదీప్, డీఎస్పీ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్‌నాయక్, టూటౌన్ సీఐ శ్రీకాంత్‌లు పాల్గొని పోస్టర్లను విడుదల చేశారు. నాలుగో పట్టణ సీఐ జగదీశ్ ఆధ్వర్యంలో ఆటోలకు రోడ్డు భద్రతను సూచించే పోస్టర్లను అతికించారు. అనంతపురం గ్రామీణంలోని ఎస్ఆర్ డిఫెన్స్ అకాడమీలో స్థానిక విద్యార్థులు, ఆటో డ్రైవర్లతో సీఐ శేఖర్, ఎస్సై రాంబాబులు కలిసి అవగాహనతో పాటు పోస్టర్లు రిలీజ్ చేశారు.

సెల్‌ఫోన్ చోరుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ, పోలీసులు

అనంతపురం(రైల్వే), న్యూస్‌టుడే: వ్యసనాలకు అలవాటు పడి రైళ్లలో సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్న ముఠాను రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు వివరాలను ఆర్పీఎఫ్ సీఐ నాగేశ్వరావు, జీఆర్పీ ఎస్సై వెంకటేశులు వెల్లడించారు. నిందితులు కంబదూరు మండలం ఎర్రమల్లెపల్లెకు చెందిన ముత్తరాసి వెంకటేశు, తాడిపత్రికి చెందిన రాయచోటి మణికంఠలుగా గుర్తించారు. నిందితులు రైళ్లలో ప్రయాణిస్తూ నిద్రిస్తున్న ప్రయాణికుల సెల్‌ఫోన్లను చోరీ చేస్తూ వాటిని విక్రయించగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. పోలీసులు నిందితులపై నిఘా ఉంచి అనంతపురం రైల్వే స్టేషన్‌లో అరెస్టు చేశారు. వారి నుంచి 19 చరవాణులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

పోషించలేక.. ఆడశిశువును మరొకరి చేతికి

గంటల వ్యవధిలోనే చెంతకు చేర్చిన పోలీసులు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నాలుగో సంతానంగా జన్మించిన ఆడ శిశువును పోషించలేక ఓ తండ్రి చిన్నారిని సంతానం లేని జంటకు ఇచ్చిన ఘటన బుధవారం అనంతపురం నగరంలో చోటు చేసుకుంది. రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు. . కంబదూరు మండలం నూతిమడుగుకు చెందిన శివలక్ష్మి, సూరి దంపతులు నగరంలోని బీజేపీ కొట్టాల్లో నివాసముంటున్నారు. వీరికి ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు సంతానం. శివలక్ష్మి నాలుగోసారి గర్భం దాల్చగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తీసుకెళ్లారు. గత సోమవారం మహిళ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అప్పటికే ముగ్గురు పిల్లలు ఉండటం, ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో పోషించలేమని, ఎవరికైనా ఇవ్వాలని భార్యాభర్తలు నిర్ణయించుకున్నారు. బీజేపీ కాలనీకి చెందిన మహిళ మెహతాజ్‌ను సంప్రదించారు. ఆమెకు సమీప బంధువు హిందూపురంలో నివాసమున్నారు. సంతానం లేని రహీమ్‌కు ఇవ్వాలని సమాచారం ఇచ్చారు. రహీమ్, తన భార్య శిశువును తీసుకెళ్లడానికి బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు కారులో వచ్చారు. ఆసుపత్రిలో డిశ్చార్జి అవకుండానే శిశువును బయటకు తీసుకువచ్చి కారులో ఉన్నవారికి ఇచ్చారు. వారు చిన్నారిని హిందూపురం తీసుకెళ్లారు. శిశువు తల్లిదండ్రులు సైతం ఆసుపత్రిలో సిబ్బందికి సమాచారం ఇవ్వకుండానే వెళ్లిపోయారు. తల్లీబిడ్డ లేకపోవడం సిబ్బంది గమనించారు. ఆ సమాచారం సోషల్ మీడియాలో హల్‌చల్ కావడంతో టూటౌన్ సీఐ శ్రీకాంత్, ఔటు పోస్టు ఎస్సై త్రిలోక్‌నాథ్‌లు సిబ్బందితో వెళ్లి. సీసీ పుటేజీలు పరిశీలించారు. తల్లిదండ్రులను విచారించి శిశువును వారి చెంతకు చేర్చారు.

(c) eenadu

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

కంటి సమస్యలపై నిర్లక్ష్యం తగదు

హిందూపురం, న్యూస్‌టుడే: బస్సు చోదకులకు కళ్లు ప్రధానమైనవి, వాటిని జాగ్రత్తగా సంరక్షించుకోవాలని పురపాలిక ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా ఆర్టీసీ ఆసుపత్రిలో బుధవారం రోటరీక్లబ్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని ఆయన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, జిల్లా రవాణాధికారి కరుణసాగర్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కంటి వైద్యులు గోవర్ధన్‌రెడ్డి, సుబ్బారావు 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం శ్రీకాంత్, ఎంవీఐలు ఆర్.స్వాతి, భాగ్యశ్రీ, ఉదయ్‌కుమార్, రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కళ్యాణ్‌కుమార్, శ్రీధర్‌గౌడ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు-2లో ఉపాధ్యాయుడి సత్తా

చిలమత్తూరు, న్యూస్‌టుడే: టేకులోడు పంచాయతీ ఆరుమాకులపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న **చంద్రమౌళి** గ్రూపు-2లో విజయం సాధించారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో ఆయనకు ఏపీపీఎస్‌ఈలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చింది. పదమూడేళ్లుగా ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న చంద్రమౌళి తల్లిదండ్రులు నాగప్ప, తిప్పమ్మ సాధారణ రైతులు. చిలమత్తూరు మండలం కోడూరులో ఎకరా పొలంలో వివిధ రకాల పంటలను పండిస్తూ జీవనం సాగిస్తున్నారు. గ్రూపు-2 కోసం రెండేళ్లుగా కష్టపడుతున్న తనకు ఈ విజయం ఎంతో ప్రత్యేకమన్నారు. ఆయనకు గ్రామస్థులు, మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: కాపుచెన్నంపల్లి క్రాస్ సమీపంలో రోడ్డు పక్కన కోళ్ల వ్యర్థాలు పడేస్తున్నారు.
-నారాయణస్వామి, స్థానికుడు

సమాధానం: హరిత రాయబారులను పంపించి శుభ్రం చేయిస్తాం. **-సావిత్రి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి**

సమస్య: మరవకొత్తపల్లి బీసీ కాలనీలో వీధిదీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం.
-సదాశివప్ప, కాలనీవాసి

సమాధానం: క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. **-సంధ్యారాణి, సర్పంచి**

సమస్య: మొరంపల్లిలో రోడ్డు పక్కన మురుగు పారుతోంది. **-శ్రీనివాసులు, గ్రామస్థుడు**

సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపించి శుభ్రం చేయిస్తాం. **-మురళీమోహన్, సర్పంచి, కోడూరు**

సమస్య: కొడికొండ చెక్‌పోస్టులో బస్సుల కోసం వేచిఉండటానికి నీడలేక అవస్థలు పడుతున్నాం. **-చంద్రశేఖర్, స్థానికుడు**

సమాధానం: ప్రయాణికులు వినతిపత్రం ఇస్తే బస్‌షెల్టర్ ఏర్పాటు చేస్తాం. **-నాగేంద్ర, నేషనల్ హైవే అధికారి**

-న్యూస్‌టుడే, చిలమత్తూరు

సమస్య: రామయ్యనహట్టి గ్రామంలో నీటి ట్యాంకు వృథాగా మారింది. **-చిక్కీరప్ప, గ్రామస్థుడు**

సమాధానం: వెంటనే నీరు నింపి వినియోగంలోకి తెస్తాం. **-నరసమ్మ, సర్పంచి, జమ్మలబండ**

సమస్య: వీరజ్జనపల్లి బీసీ కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. **-హనుమంతరాయప్ప, స్థానికుడు**

సమాధానం: మూడు రోజుల్లో కొత్తవి వేస్తాం.
-తిప్పేస్వామి, సర్పంచి, మోరుబాగల్

-న్యూస్‌టుడే, గుడిబండ

లక్షలు వెచ్చించారు.. తాళాలు వేశారు

సముదాయంలో నిరుపయోగంగా ఉన్న దుకాణాలు

ఇది మార్కెట్ సముదాయం తీరు..

హిందూపురం, న్యూస్‌టుడే: పట్టణ పురపాలిక పరిధిలోని శ్రీకంఠపురం, డీబీకాలనీ, డీఆర్ కాలనీ, లక్ష్మీపురం, నానెప్ప నగర్, పులమతిరోడ్ మోడల్ కాలనీ-1, 2 వాసులకు కాయగూరల మార్కెట్ అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో డీబీ కాలనీలో రూ.47.17లక్షలు వెచ్చించి కల్లూరు సుబ్బారావు పేరు మీదుగా మార్కెట్ సముదాయం నిర్మించారు. 2014లో నామమాత్రంగా ప్రారంభించారు. పలుమార్లు పురపాలిక దుకాణాలకు వేలం చేపట్టినా ఎవరూ ముందుకు రాకపోవడంతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోతోంది. ఈ సముదాయంలో 37 దుకాణాలుండగా రెండింటిలో 8, 9 వార్డులకు సంబంధించిన సచివాలయాలు కొనసాగుతుండగా మిగిలినవి నిరుపయోగంగా మారాయి. ఈ సముదాయాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రారంభించి 12 ఏళ్లు గడుస్తున్నా, నేటికీ వినియోగంలోకి రాకపోవడం గమనార్హం. కొంత కాలం క్రితం మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య సముదాయాన్ని పరిశీలించి, దుకాణాలను వాడుకలోకి తెచ్చేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఇకనైనా సముదాయాన్ని వినియోగంలోకి తెస్తే పురపాలికకు అదనపు ఆదాయం వచ్చే అవకాశముంది. మరికొన్నేళ్లు ఇలాగే వదిలేస్తే దుకాణం గదులు శిథిలావస్థకు చేరి ఎందుకూ పనికి రాకుండాపోతాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

త్వరలోనే వినియోగంలోకి తెస్తాం

డీబీ కాలనీలోని కూరగాయాల మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులో తేవాలయని పలుమార్లు వేలం నిర్వహించాం. వేలంలో పాల్గొనేవారు దుకాణాలకు తక్కువ ధర కోడ్ చేస్తుండటంతో ప్రయత్నం వాయిదా పండుతోంది. ఎలాగైనా త్వరలోనే మార్కెట్‌ను వినియోగంలో తెచ్చేందుకు గట్టి చర్యలు తీసుకుంటాం.
-డీఈ రమేశ్‌కుమార్, పురపాలిక ఛైర్మన్, హిందూపురం

రోడ్డు పనులకు భూమిపూజ

హిందూపురం సాంస్కృతికం: ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో నింకంపల్లి నుంచి పైపులైను రహదారికి అనుసంధానం చేస్తూ కిలోమీటరు మేర చేపట్టిన కొత్త రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, శ్రీనివాసులు, బాలాజీలు భూమిపూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 'పురం'లో అభివృద్ధి పనులకు ఇటీవల రూ.92.50 కోట్ల నిధులు వచ్చిన విషయం తెలిసిందేనన్నారు.ఇందులో భాగంగా కొత్త రోడ్డు వేస్తున్నామని, ఇది పూర్తయిన తర్వాత ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

గోశాలకు గోవుల తరలింపు

హిందూపురం పట్టణం: పట్టణ ప్రధాన రహదారులపై గోవులను వాటి యజమానులు వదిలేస్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీనిపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. గోవులను రోడ్లపై వదలకూడదని పురపాలిక అధికారులు పలుమార్లు వాటి యజమానులకు నోటీసులిచ్చినా ఫలితం లేకుండాపోయింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆదేశాలతో రోడ్లపై వదిలేసిన పశువులను బుధవారం పురపాలిక సిబ్బంది బంధించి, కర్ణాటకలోని తుమకూరులో ఉన్న గోశాలకు తరలించారు.

హంద్రీనీవా జలాలతో చెరువులు నింపండి

మాట్లాడుతున్న వేమయ్య యాదవ్ తదితరులు

లేపాక్షి, న్యూస్‌టుడే: హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను జిల్లాలోని అన్ని చెరువుల్లో నింపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. స్థానికంగానున్న ఓ ఫంక్షన్ హాల్‌లో పార్టీ నియోజకవర్గ సమితి విస్తృతస్థాయి సమావేశం పట్టణ కార్యదర్శి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేమయ్య పార్టీ మండల కార్యదర్శి గౌతమ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, తాలూకా నాయకులు బాబు, మారుతిరెడ్డి, రవికుమార్ తదితరులతో కలిసి మాట్లాడారు. మోదీ నాయకత్వంలోని కేంద్ర సర్కారు ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ వాటాను పెంచి నిర్వీర్యం చేసేందుకు చూస్తోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికే పీపీపీ విధానాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. విభజన చట్టంలో పేర్కొన్నట్లుగా రాయలసీమ జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కోరారు.

తెదేపాలో వైకాపా నాయకుల చేరిక

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని చిగతుర్పి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు డి.తిప్పేస్వామి, శివన్న, సి.తిప్పేస్వామి, రంగధామప్ప, గుట్టేరంగప్ప, ఈరన్న, లక్ష్మీనరసింహప్ప, నరసింహమూర్తి, రంగప్ప, రాజు, శ్రీరంగయ్య, ఈరలక్ష్మప్ప, శ్రీరంగప్ప, రంగనాథ్, రంగప్ప తెదేపాలోకి చేరారు. బుధవారం ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, సింగిల్‌విండో అధ్యక్షుడు మద్దనకుంటప్పల సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

తాగునీటి వెతలు తీర్చడమే లక్ష్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మడకశిర, న్యూస్‌టుడే: మడకశిరలో 50 ఏళ్లుగా నెలకొన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అన్నారు. ఆయన బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, ఎంపీడీఓలతో సమీక్షా సమావేశం జరిపి మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తాగునీటి సమస్యను అధిగమించడానికి ఇప్పటివరకు 216 బోర్లు వేయించామన్నారు. సొంత నిధులతోనూ బోర్లు తవ్వించి తాగునీరు ఇచ్చామన్నారు. దాదాపు రూ.26 కోట్లు నిధులు తెచ్చి, రూ.12 కోట్లతో చేపట్టిన పైపులైన్లు, కొత్త మోటార్లు, 42 తాగు నీటి ట్యాంకుల నిర్మాణం పూర్తి కావస్తోందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో కమీషన్ల పేరిట జేజేఎం పనులను చేయనీయకుండా ఆపేస్తే, వాటినీ పూర్తి చేస్తున్నామన్నారు. బైపాస్ కెనాల్, రిజర్వాయర్లను అందుబాటులోకి తెచ్చి త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ముఖ్యమంత్రి దళితుడైన తనకు మూడు పదవులిస్తే, ఓర్వలేని వారు బురద చల్లాలని చూస్తే ఊరుకోమన్నారు. నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, గత ప్రభుత్వ అవినీతిపై వైకాపా నాయకులు చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. సమావేశంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్ నాగరాజు, సింగిల్‌విండో ఛైర్మన్ నరేష్‌కన్నా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాన్ని తప్పించారు

రొళ్ల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో రైతు సతీష్‌కు చెందిన పొలంపై వెళుతున్న 11కేవీ విద్యుత్తు తీగలకు అదనపు స్తంభాన్ని నాటి ఎత్తు పెంచారు. అంతకుముందు సమస్యపై 'పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికన సోమవారం చిత్రకథనం ఈనాడులో ప్రచురితమైన విషయం తెలిసిందే. స్పందించిన విద్యుత్తు ఏఈ నిజాముద్దీన్ బుధవారం పొక్లెయిన్ ద్వారా కంపచెట్లు తొలగించి అదనపు స్తంభం వేయించి తీగలను సరిచేయించారు.

హిందూపురం సాంస్కృతికం : పట్టణంలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను 'ఈనాడు'లో ప్రచురించగా అధికారులు స్పందించి పరిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ సిబ్బందిని పంపి ఎన్టీఆర్ సర్కిల్‌లో ఏర్పడిన గుంతను మట్టితో పూడ్పించారు.

కంది కొనుగోలు కేంద్రం పరిశీలన

కందుల నాణ్యతను చూస్తున్న జేసీ మౌర్య భరద్వాజ

రొద్దం, న్యూస్‌టుడే: మండలంలోని రాగిమేకలపల్లిలో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాన్ని జేసీ మౌర్యభరద్వాజ ఆర్డీవో ఆనంద్‌కుమార్, మార్క్‌ఫెడ్ డీఎం, వ్యవసాయ సంచాలకుడితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ కంది దిగుబడి సాధించిన రైతుల వివరాలు వ్యవసాయ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కర్షకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని రైతులకు సూచించారు. కంది నాణ్యతను పరిశీలించారు. అక్కడి నుంచి రెడ్డిపల్లికి వెళ్లి రీసర్వే సమస్యలపై జరిగిన గ్రామసభలో పాల్గొని పలు సూచనలు చేశారు.

తహసీల్దారు కార్యాలయాల తనిఖీ...

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండల రెవెన్యూ కార్యాలయాన్ని జేసీ మౌర్యభరద్వాజ్ తనిఖీ చేశారు. పీజీఆర్‌ఎస్‌కు వచ్చిన వినతులు, మండలంలో జరుగుతున్న రీసర్వే తదితరాలపై తహసీల్దార్ మారుతిప్రసాద్, సిబ్బందితో మాట్లాడారు. చాలా అంశాల్లో వెనుకబడి ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

పెనుకొండ: స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని జేసీ తనిఖీ చేశారు. అడదాకులపల్లికి సంబంధించిన రీసర్వే రికార్డులు పరిశీలించారు. వీఆర్వో లాగిన్ డేటా ఎంట్రీని సమీక్షించారు. రీసర్వేలో ఇప్పటి వరకు చేపట్టిన ప్రక్రియపై తహసీల్దారు స్వాతితో వివరాలు తెలుసుకున్నారు.

ఊరూరా పశువైద్య శిబిరాలు

కొడిగెనహళ్లి (పరిగి): మూగజీవాలకు సోకే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో వైద్యం చేయించాలని పశుసంవర్ధక శాఖ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డా.బి.భూపాల్‌రెడ్డి పాడి రైతులకు సూచించారు. ఆయన బుధవారం మండలంలోని ఊటుకూరులో జరిగిన పశువైద్య శిబిరాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. గోరాముల నివారణకు మందు ఎలా పిచికారీ చేయాలో చూపించారు. గొర్రెలు, మేకలు, ఆవు దూడలకు నులిపురుగు మందును నేరుగా తాగించారు.

లేపాక్షి: గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ రాష్ట్ర నోడల్ అధికారి భూపాల్‌రెడ్డి సూచించారు. చోళసముద్రంలో జరిగిన శిబిరాన్ని ఆయన జిల్లా పశుసంవర్ధక శాఖ శుభదాస్, డీడీ మెంచలయ్యతో కలిసి పరిశీలించి పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలే ధ్యేయం

ఖాతాదారులకు మెరుగైన సేవ లందించడంలో కెనరా బ్యాంకు ముందుంటుందని తిరుపతి సర్కిల్ కార్యాలయ జీఎం ఐ.పాండురంగ మిథంతయ అన్నారు. ఆయన బుధవారం స్థానిక తెదేపా కార్యాలయం ఎదురుగా బ్యాంకు నూతన శాఖను ప్రారంభించి మాట్లాడారు. పరిశ్రమలకు రుణాల మంజూరీలో తమ బ్యాంకు అగ్రగామిగా ఉందన్నారు. పెనుకొండ, పరిసర గ్రామాల ప్రజలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అనంతపురం రీజియన్ హెడ్ ఐ.శ్రీనివాసులు, పెనుకొండ శాఖ మేనేజర్ సి.ఓబులేసు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, పెనుకొండ**

విద్యుత్తు తీగలు.. తాకుతున్న కొమ్మలు

కంబాలపల్లి రామదేవాలయం ఆవరణంలో వేప, రావి చెట్లలో విద్యుత్తు తీగలు వెళ్లాయి. తీగల కారణంగా ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వేరేచోటకు మార్చాలని కోరుతున్నారు. ఈ విషయమై లైన్‌మెన్ మురళి మాట్లాడుతూ తీగలు మార్చేందుకు చర్యలు చేపడతామన్నారు.
-న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

తొట్టె కట్టారు.. నీరు మరిచారు

మండలంలోని మందలపల్లి శివాలయం వద్ద నిర్మించిన పశువుల నీటి తొట్టె నిరుపయోగంగా మారింది. అందులో నీటిని నింపకపోవడంతో పశువుల దాహార్తి తీర్చేందుకు పాడిరైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అందులో నీటిని నింపి వినియోగంలోకి తేవాలని పాడి రైతులు కోరుతున్నారు. దీనిపై సర్పంచి అశ్వర్థ దృష్టికి తేగా త్వరలోనే తొట్టెకు నీరు నింపుతామన్నారు. **-న్యూస్‌టుడే, గుడిబండ**

అక్కరుకురాని తాగునీటి పథకం

హిందూపురం గ్రామీణ మండలం బాలంపల్లిలో ఏర్పాటు చేసిన రక్షిత నీటి పథకం నిరుపయోగంగా మారింది. దానికి బిగించిన కుళాయిలు పాడై నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీని వల్ల నీటి కొరతతో అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. ఎంపీడీవో దామోదరమ్మ దృష్టికి సమస్య తేగా.. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తామన్నారు. **-న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం**

ఎన్నాళ్లీ మట్టి రోడ్డుపై రాకపోకలు

పులమతి పంచాయతీ తిలక్‌నగర్‌లోని పలు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే రహదారి మొత్తం బురదమయమై వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎంపీడీవో శ్రీనివాస్‌ని వివరణ కోరగా వెంటనే రోడ్లు, కాలవులకు సంబంధించి ప్రతిపాదనలను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. **-న్యూస్‌టుడే, లేపాక్షి**

టమాటా వాహనం బోల్తా

మడకశిర సమీపంలో టమాటా లోడ్‌తో వెళుతున్న బొలెరో వాహనం బుధవారం బోల్తాపడింది. టమాటాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడటంతో స్థానికులు ఎగబడ్డారు. చేతికి దొరికినన్ని సంచుల్లో తీసుకెళ్లారు. అనంతపురం జిల్లా శెట్టూరు మండల రైతు టమాటా బాక్సులను కర్ణాటకలోని కోలార్ మార్కెట్‌కు తీసుకెళుతుండగా బేగార్లపల్లి క్రాస్ వద్ద డివైడర్‌ను ఢీకొనడంతో వాహనం బోల్తాపడింది. ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ స్వల్పగాయాలతో బయటపడ్డారు. **-న్యూస్‌టుడే, మడకశిర**

ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నం

హిందూపురం, న్యూస్‌టుడే: ఆస్తి విషయంలో తనకు న్యాయం జరగలేదంటూ గ్రామీణ మండలం కగ్గల్లుకు చెందిన జమురుద్దీన్ అనే వ్యక్తి బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. స్పందించిన స్థానికులు అడ్డుకొని పోలీసులకు అప్పగించారు. వారు అతడిని డిప్యూటీ తహసీల్దార్ మైనుద్దీన్ ఎదుట హాజరుపరిచారు. తోబుట్టువులు మోసం చేసి 1.09 ఎకరాల భూమిను నకిలీ ధ్రువపత్రంతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, రెవెన్యూ అధికారులను సంప్రదించినా న్యాయం జరగలేదని బాధితుడు వాపోయాడు. స్పందించిన మైనుద్దీన్ విచారణ చేసి బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకొంటామన్నారు.

ప్రమాదంలో వెలుగు సీసీకి గాయాలు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: వెలుగు సీసీ నాగమ్మ బుధవారం ఉదయం ద్విచక్ర వాహనంలో విధులకు వెళుతూ కోడిగానపల్లి వద్ద వాహనం అదుపుతప్పి కిందపడటంతో గాయపడ్డారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను స్థానికులు చికిత్స నిమిత్తం కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఉపాధి హామీ పనుల్లో అవినీతి రూ.50వేలే..!

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం కింద రూ.10.54 కోట్లతో జరిగిన పలు పనుల్లో రూ.50 వేలు మేర అక్రమాలు జరిగినట్లు అధికారులు సామాజిక తనిఖీ ప్రజా వేదికలో తేల్చారు. హిందూపురం గ్రామీణ మండలంలోని 14 పంచాయతీల్లో 2024, ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు ఉపాధి హామీ పథకం కింద వివిధ అభివృద్ధి పనులు జరిగాయి. 2025 నవంబరు 11 నుంచి జనవరి 12 వరకు ఈ పనులను సామాజిక తనిఖీ బృందాలు పరిశీలించాయి. బుధవారం ఎంపీడీవో దామోదరమ్మ అధ్యక్షతన డ్వామా పీడీ విజయేంద్రప్రసాద్ పర్యవేక్షణలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఫారంపాండ్లు, ప్లాంటేషన్, కొబ్బరి తోటల పెంపకం తదితర పనులకు ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ నిధులు రూ.10.54 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. బిల్లుల చెల్లింపు, ఇతరత్రా రూ.50వేలు అక్రమాలు జరిగినట్లు ప్రకటించారు. ఈ మొత్తాన్ని బాధ్యుల నుంచి రికవరీ చేస్తామని ఏపీడీ శివానందనాయక్ చెప్పారు.

ప్రజావేదికలో వివరాలను తెలుపుతున్న ఉపాధి సిబ్బంది

మట్టి అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధం

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల పెద్దచెరువు నుంచి అక్రమంగా తరలిపోతున్న మట్టి అంశంలో మంత్రి సవిత ప్రమేయం ఉన్నట్లు వైకాపా జిల్లా అధ్యక్షురాలు ఉష చేసిన వ్యాఖ్యలను తెదేపా, భాజపా నాయకులు ఖండించారు. వారు బుధవారం తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మట్టి తరలింపులో మంత్రికి సంబంధం ఉందంటూ ఆరోపించడం తగదన్నారు. ఆధారాలుంటే నిరూపించాలని, దీనిపై తాము బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఎవరి పాలనలో ఎవరు అక్రమాలకు పాల్పడ్డారో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా ఉష కొనసాగిన సమయంలో జరిగిన సంఘటనలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. సమావేశంలో తెదేపా మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నాయకులు సోమశేఖర్, గిరిధర్‌గౌడ్, రవి, అజ్మతుల్లా, నాగేనాయక్, జయరాం, భాజపా నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, జనసేన నాయకులు సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వేశారు.. గుంతలు తీశారు

నీటి నిల్వను చూపిస్తున్న కాలనీవాసులు

రొద్దం, న్యూస్‌టుడే: రొద్దం పంచాయతీ పెద్దగువ్వలపల్లి గ్రామంలోని బీసీ కాలనీ వద్ద ఇటీవల పంచాయతీ ఆధ్వర్యంలో తారు రోడ్డు నిర్మాణం పూర్తిచేశారు. డ్రైనేజీ నిర్మించకుండా గుంతలు తీసి వదిలేయడంతో కాలనీలోని వృథా నీరు బయటకు వెళ్లేందుకు మార్గం లేకుండా పోయింది. ఆ నీరంతా ఇళ్ల ముందు నిల్వ ఉంటోందని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ అధికారులకు సమస్యపై విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన జడ్పీటీసీ మాజీ సభ్యుడు చిన్నప్పయ్య సంబంధిత పంచాయతీ కార్యదర్శి గోవిందప్పతో చర్చించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరగా, ఆయన తాను జిల్లా కలెక్టర్ చెబితేనే పనులు పూర్తి చేస్తాననడంతో ఇరువురి మధ్య వాగ్వాదం తలెత్తింది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

'మీ భవిష్యత్తు..మీ చేతుల్లోనే'

గోరంట్ల, న్యూస్‌టుడే: జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకోవాలంటే పాఠశాల స్థాయిలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని సోమందేపల్లి సీడీపీవో డాక్టర్ శాంతలక్ష్మి సూచించారు. స్థానిక గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం ఆమె ఆధ్వర్యంలో భేటీ పడావో-భేటీ బచావో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందన్నారు. పోటీ ప్రపంచంలో రాణించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. కిశోరబాలికల దశలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగరాణి, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చంద్రకళ, సిబ్బంది పాల్గొన్నారు.

దుకాణాల తొలగింపునకు వినతి

హిందూపురం: గ్రామీణ మండలం కిరికెర గ్రామ పంచాయతి బసవనపల్లి సమీప ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలంటూ ఆ కాలనీవాసులు రెవెన్యూ అధికారులకు వినతి చేశారు. బుధవారం కాలనీవాసులు హరీశ్, బాలాజీ, ఆంజనేయులు, నాగమ్మ తదితరులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేసిన తర్వాత విలేకరులతో మాట్లాడారు. కొందరు ఇనుప పెట్టెల దుకాణాలు ఏర్పాటు చేశారని, వాటిని తీయించి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని కోరారు.

చెరువులో మట్టి తరలింపుపై ఆందోళన

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల పెద్దచెరువు నుంచి అక్రమంగా సాగుతున్న మట్టిదందాలో మంత్రి సవిత అనుచరుల పాత్ర ఉందంటూ వైకాపా జిల్లా అధ్యక్షురాలు ఉష ఆరోపించారు. ఆమె బుధవారం చెరువును పరిశీలించి అక్కడే బైఠాయించి ఆందోళన చేపట్టారు. పొక్లెయిన్లు, టిప్పర్లతో రాత్రింబవళ్లు తెదేపా నాయకులు మట్టి తరలిస్తున్నారని మండిపడ్డారు. కలెక్టర్ స్థాయిలో స్పందించి వాహనాలు జప్తుచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల శాఖ నుంచి మట్టి తవ్వకానికి ఎలాంటి అనుమతులు తీసుకోలేదన్నారు. అక్కడి నుంచి తహసీల్దారు కార్యాలయాన్ని చేరుకొని తమ డిమాండ్లతో కూడిన జూనియర్ సహాయకుడికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకోగా, అక్కడ ఎంపీడీవో కమలాబాయి లేకపోవడంతో వచ్చేవరకు నిరీక్షించారు. మండల పరిషత్తుకు మంజూరైన నిధుల వినియోగంలో జరుగుతున్న జాప్యంపై ఎంపీడీవోతో చర్చించారు. ఆమె వెంట పార్టీ మండల కన్వీనర్ వెంకటేష్, జడ్పీటీసీ సభ్యుడు జయరాంనాయక్, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు ఉన్నారు.

చెరువులో బైఠాయించిన వైకాపా నాయకురాలు ఉష, తదితరులు

బహిరంగ ప్రకటన

కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానము, లేపాక్షి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.

పై దేవస్థానము నందు 14-02-2026వ తేది నుండి 18-02-2026 వ తేది వరకు జరుగు బ్రహ్మోత్సవములకు గాను ఈ క్రింద తెలిపిన పనులకు గాను కొటేషన్లు ఆహ్వానించడమైనది. సదరు పనుల వివరములను కార్యాలయము నందు తెలుసుకొని 4 దినములలోపు కొటేషన్లు అందజేయవలయునని కోరడమైనది. కర్నూలు ఉపకమిషనరు వారి కార్యాలయపు **RC No. A3/5519/2017** తేది: **25-7-2017** ఉత్తర్వుల మేరకు **సున్నము పూతలు, నీలి వగైరాలు, వస్త్రములు కొనుట, లైటింగ్ డెకరేషన్, పూజా ద్రవ్యములు, పూలమాలలు, హారములు, వంట కూలీలు, పాలు, పెరుగు, అచ్చుపనులు, తేరు రిపేరి, మెటల్ పాలిష్ మరియు సప్లయర్స్, "క్యూ"లైన్లకు.**
తేది: 28-01-2026

సం/- M.H.నరసింహమూర్తి,
కార్యనిర్వహణాధికారి

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

కల్యాణం నిర్వహిస్తున్న రుత్వికులు

కనుల పండువగా కల్యాణం

ధర్మవరం: ధర్మవరం పట్టణంలో బుధవారం శ్రీ భద్రావతి, భావనారుషి స్వామి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. మార్కండేయస్వామి ఆలయం ఆవరణలో పద్మశాలి బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు పుత్తా రుద్రయ్య, జింకా నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివారు.. ఉద్యోగాలు సాధించారు

ఉన్నత ఉద్యోగాలు సాధించాలి.. జీవితాల్లో స్థిరపడాలన్నది వారి లక్ష్యం. ఆవిధంగానే కష్టపడి చదివారు. గ్రూప్‌-2 పరీక్షలు రాశారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో కొలువులు సాధించి స్ఫూర్తిగా నిలిచిన అభ్యర్థుల గురించి కథనం.

భర్త సహకారంతో..

- అపర్ణ

ప్రస్తుతం నేను పెద్దవడుగూరు మండలంలో పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నా. నా భర్త సాయిమనోహర్ ధర్మవరం ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఒకవైపు చంటి బిడ్డను చూసుకుంటూ.. ఉద్యోగం చేస్తూనే గ్రూప్‌-2కు సిద్ధమయ్యా. ఎక్సైజ్ ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికయ్యా. ఇందుకు భర్త సహకారం మరువలేనిది. తల్లిదండ్రులు అప్పేచెర్లలో వ్యవసాయం చేస్తారు. ఇద్దరు ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించారు. అవకాశం వస్తే ఉన్నత ఉద్యోగం సాధిస్తాను. **- న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం**

అమ్మ కోరిక మేరకు..

- దాదాపీర్

ధర్మవరం 12వ వార్డు సచివాలయ అడ్మిన్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నా. గ్రూప్‌-2 ఫలితాల్లో నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేష్ విభాగంలో ఉద్యోగం సాధించా. అమ్మ 15 ఏళ్ల క్రితమే మరణించింది. నాన్న చాంద్‌బాషా, మామ రజాక్ నన్ను, అక్కను పెంచి పోషించారు. అమ్మ చనిపోయే ముందు మంచి ఉద్యోగం సాధించాలని చెప్పింది. ఆమె కోరిక మేరకు వార్డు సచివాలయంలో ఉద్యోగం సాధించాను. ఉన్నత ఉద్యోగమే లక్ష్యంగా గ్రూప్‌-2కు సిద్ధమయ్యా. ఉద్యోగానికి ఎంపికవ్వడం సంతోషంగా ఉంది. **- న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం**

ఆన్‌లైన్ తరగతులు చూస్తూ..

- జబివుల్లా

మాది అనంతపురం జిల్లా పామిడి. తల్లిదండ్రులు మహమ్మద్‌జాఫర్, షంషాద్ బేగం. 2019లో సివిల్ పోలీస్‌కు ఎంపికయ్యాను. అమడగూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నా. 2023లో సివిల్ ఎస్సై ఉద్యోగం నాలుగు మార్కులతో మిస్ అయ్యింది. అప్పటి నుంచి గ్రూప్స్‌కు సిద్ధమయ్యాను. గ్రూప్‌-2 మెయిన్స్‌కు ఆన్‌లైన్ తరగతులు చూస్తూ చదివాను. మొదటి ప్రయత్నంలోనే ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికైనందుకు సంతోషంగా ఉంది.

- న్యూస్‌టుడే, అమడగూరు (ఓబుళదేవరచెరువు)

కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే..: గౌతమి

మాది నల్లమాడ మండలంలోని గోపేపల్లి. బీటెక్ పూర్తి చేసి హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకుంటున్నా. తల్లిదండ్రులు సోమశేఖర్‌రెడ్డి, ప్రభావతి, భర్త నరేష్‌కుమార్‌రెడ్డి ప్రోత్సాహంతో గ్రూప్‌-2 పరీక్షలు రాసి ఎక్సైజ్ ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికయ్యాను.

- న్యూస్‌టుడే, నల్లమాడ

కలెక్టర్ కావాలన్నదే లక్ష్యం

- శ్రీవాణి

తలుపుల మండలం పెన్నబడివాండ్లపల్లి స్వగ్రామం. తల్లిదండ్రులు శ్రీధర్‌రెడ్డి, వసుంధర. వారికి ఒక్కగానొక్క కుమార్తెను. కలెక్టర్ కావాలన్నదే నా లక్ష్యం. బీటెక్ పూర్తి చేసి హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకుంటున్నా. గ్రూప్‌-2 ఫలితాల్లో అమరావతిలోని సెక్రటేరియట్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్(ఏఎస్‌వో)గా ఎంపికయ్యా. ఉద్యోగం చేస్తూనే లక్ష్య సాధనకు కృషి చేస్తా.

- న్యూస్‌టుడే, తలుపుల

మురుగు తొలగదు.. చెత్త ఎత్తరు

వీధుల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

కదిరి పట్టణం: పట్టణంలోని మురికివాడలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. ప్రధానంగా మశానం పేట, కంచుకోట ప్రాంతాల్లో మురుగు పొంగి వీధుల్లో మడుగులా మారుతున్నాయి. పరిసరాల్లో సేకరించిన చెత్తను తరలించకుండా నివాసాల మధ్య పడేయటంతో అడుగడుగునా వ్యర్థాల దిబ్బలు కనిపిస్తున్నాయి. 12, 13వార్డులలోని విఠల్‌రాయునిచెరువు పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారి పరిస్థితి అధ్వానంగా మారింది. సమీపంలోని హోటళ్లు, కుటీర పరిశ్రమల నిర్వాహకులు వ్యర్థాలను వాగులో వేస్తున్నారు. ఇళ్ల నుంచి వెళ్లే మురుగు, వ్యర్థాలు వాగుకు అడ్డంగా ఉండటంతో నివాసాల మధ్యనే మడుగులు ఏర్పడుతున్నాయి. ఫలితంగా చెత్తకుళ్లి దుర్వాసన వెదజల్లడం, దోమలు ఉద్ధృతంగా పెరగడంతో స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారు. నానాదర్గా వెనుక భాగం, కంచుకోట ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. క్రమంగా కాలువల్లో పూడిక తీయని కారణంగా పూడిపోయి నీరు రోడ్డుపై పిల్ల కాలువలను తలపించేలా ప్రవహిస్తోంది. ఇరుకైన వీధుల్లో చెత్తను సేకరించే వాహనాలు రాకపోవడంతో, నివాసాల సమీపంలోనే చెత్తను పడేస్తున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని కోరిన ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాదచారులు, ప్రయాణికులు అటుగా ప్రయాణించాలంటే ఆ మురుగులోనే వెళ్లాల్సి వస్తుందని వాపోతున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. అలాగే స్థానికంగా నివాసం ఉంటున్న వారు అనారోగ్య బారిన పడుతున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు.

పురపాలిక	కదిరి
వార్డులు	36
మురికివాడలు	15
పట్టణ జనాభా	1.08 లక్షలు

18 వార్డులో రోడ్డుపై పారుతున్న మురుగు

చర్యలు తీసుకుంటాం

- కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్, కదిరి

ప్రతి ఇంటి నుంచి రోజు చెత్తను సేకరించి వాటిని డంప్‌యార్డుకు తరలించే విధంగా సంబంధిత సిబ్బందిని ఆదేశిస్తాం. మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వీధిలోకి చేరకుండా తగిన చర్యలు తీసుకుంటాం. ప్రధానంగా మురికివాడల్లో పర్యటించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

ఉపాధి పనుల తనిఖీ

బుక్కపట్నం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పనులను సక్రమంగా చేపట్టాలని ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. మండలంలోని అగ్రహారం, కొత్తకోట పంచాయతీల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మస్టర్లను పరిశీలించి, కూలీల హాజరును నమోదు చేశారు. కూలీలు చేసిన పలు పనులకు కొలతలు వేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: మండలంలోని జింకలవంక కాలనీకి వెళ్లే మట్టిదారిపై గుంతలు ఏర్పడటంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. దారి బాగు చేయాలి. **- శివశంకర్‌రెడ్డి**

సమాధానం: దారిని పరిశీలించి బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. **- చంద్రిక, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: మండలంలోని నాగసముద్రం గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన తీగలు నివాసాలను తాకే విధంగా ఉన్నాయి. తీగలు పైకి లాగాలని కోరుతున్నాను. **- రాము**

సమాధానం: గ్రామంలో ఎత్తైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి కిందకు ఉన్న తీగలను పైకిలాగే విధంగా చర్యలు తీసుకుంటాం. **- రామాంజనేయులు, మండల విద్యుత్ ఏఈ**

– న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన డీఎల్ఎంఎంసీ సమీక్ష సమావేశం జరిగింది. స్కానింగ్ కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని, పారా మీటర్ల పనితీరును గమనించాలని సూచించారు. ఎస్పీ సతీష్‌కుమార్, జిల్లా వైద్యాధికారిణి ఫైరోజాబేగం, ఆర్‌డీటీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, ఉప జిల్లా వైద్యాధికారి సునీల్, డీఐవో సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

నల్లచెరువు, న్యూస్‌టుడే: నల్లచెరువులోని బసవన్న కట్ట సమీపంలో ఉన్న పురాతన సీతారాముల ఆలయ పునర్నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన రూపా వెంకటచలమయ్య, రెడ్డెమ్మ దంపతుల కుమారుడు దినేష్ కుమార్, కోడలు ఉమాశ్రీ రూ.లక్ష విరాళం ఇచ్చారని ఆలయ కమిటీ సభ్యుడు కేసీ వెంకటనారాయణ బుధవారం తెలిపారు. ఆలయంలో గ్రానైటు పనులు కోసం నగదును అందజేశారని వెల్లడించారు.

విరాళం అందజేస్తున్న దాతలు

పూరిలో చిక్కుకున్న కుటుంబానికి మంత్రి సాయం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని శారదానగర్‌కు చెందిన లక్ష్మీదేవి, ఆమె కుటుంబ సభ్యులు ఐదుగురు ఒడిశాలోని పూరిజగన్నాథ దర్శనానికి వెళ్లి లగేజీ, సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. పూరి రైల్వేస్టేషన్‌కు చేరుకున్న లక్ష్మీదేవి ధర్మవరంలోని మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయానికి ఫోన్ చేసి సమస్యను బుధవారం తెలియజేశారు. విషయాన్ని కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్ బాబు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా విజయవాడలో ఉన్న మంత్రి వెంటనే స్పందించి పూరీ నుంచి లక్ష్మీదేవి కుటుంబం ధర్మవరం వచ్చేందుకు రైలు టికెట్లు, ప్రయాణ ఖర్చుల కోసం నగదు అందేలా ఏర్పాట్లు చేశారని కార్యాలయ ఇంచార్జ్ తెలిపారు.

జూడో పోటీల్లో సత్తా

వైష్ణవి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జీవన్ జ్యోతి పాఠశాల్లో 8వ తరగతి చదువుతోన్న వైష్ణవి జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపికైంది. బుధవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ.. గతేడాది నవంబర్‌లో చిగిచెర్ల ఉన్నత పాఠశాల్లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జూడో పోటీలు జరగగా వైష్ణవి అండర్‌-19 విభాగంలో ఉత్తమ ప్రతిభను కనబర్చింది. ఫలితంగా దిల్లీలో ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగే జాతీయస్థాయి జూడో పోటీలకు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం క్రీడాకారిణిని అభినందించారు. రెండు నెలలు క్రితం జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది.

దొరిగల్లు ఘాట్‌రోడ్డుకి మరమ్మతులు

స్పందనకు వందనం

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని దొరిగల్లు ఘాట్ రోడ్డుకు ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు. 2014లో ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మించిన అనంతరం అధ్వానంగా మారడంతో ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టలేదు. దీనిపై 'ఈనాడు'లో అనేక కథనాలు ప్రచురితమయ్యాయి. దొరిగల్లు క్రాస్ నుంచి తిమ్మనేని పాళ్యం వరకు గుంతలు పడిన చోట మరమ్మతులు, మలుపుల్లో కంపచెట్లు తొలగించామని గుత్తేదారు శంకర్ తెలిపారు.

ఉపాధ్యాయుడిపై చీటింగ్ కేసు

ధర్మవరం, న్యూస్‌టుడే: చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పసల కృష్ణమూర్తిపై ధర్మవరం రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో బుధవారం చీటింగ్ కేసు నమోదైంది. సీఐ రెడ్డప్ప తెలిపిన మేరకు వివరాలిలా.. కృష్ణమూర్తి వద్ద ధర్మవరంలోని మారుతీనగర్‌కు చెందిన గట్టు ఆంజనేయులు రూ. 10 లక్షలు, రూ. 2 లక్షలు చీటీలు వేశాడు. రూ. 10 లక్షల చీటీకి ప్రతినెలా రూ. 26 వేలు ప్రకారం 30 నెలలు కట్టాడు. రూ. 2 లక్షల చీటీకి సంబంధించి ప్రతినెలా రూ. 10వేలు చొప్పున 17 నెలలు కట్టాడు. చీటీ డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

జాతీయస్థాయి గోల్‌షాట్‌బాల్ పోటీలకు ఎంపిక

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని సెయింట్ థామస్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి గోల్‌షాట్‌బాల్ పోటీలకు కె. యశ్వంత్, జి. జశ్వంత్, ఎస్.బి. లోకేశ్, రాజేశ్‌లు ఎంపిక ఎంపికైనట్లు ప్రిన్సిపల్ షబ్బీర్ వెల్లడించారు. త్వరలో తిరుపతిలో జరిగే పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు. ఇన్‌ఛార్జ్ పద్మజ, పీఈటీ జగదీశ్, మాస్టర్ షేక్షావలిలు విద్యార్థులను అభినందించి, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలన్నారు.

ఎంపికైన విద్యార్థులు

ప్రమాదకరంగా స్తంభం

తనకల్లులోని 42 జాతీయ రహదారిలో ఓ చోట ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారింది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒక పక్కకు ఒరిగింది. నిత్యం జన సంచారం ఉండటంతో తమ మీద పడుతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు సరఫరా ఉన్నందున వాహనాల రాకపోకల సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ విషయంపై 42 జాతీయ రహదారి ఏఈ మంజులను వివరణ కోరగా పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, తనకల్లు

మొక్కలను ఇలా వదిలేస్తే ఎలా?

నంబులపూలకుంటలోని మండల పరిషత్తు కార్యాలయంలో కొన్ని రోజులుగా కానుగ మొక్కలను తీసుకువచ్చి వృథాగా పడేశారు. పచ్చదనంను పెంపొందించాల్సిన అధికార యంత్రాంగం మొక్కలు భూమిలో నాటకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రమేష్‌ను వివరణ కోరగా పంచాయతీ పరిధిలో మొక్కలను నాటడానికి తీసుకొచ్చామని, ప్రతి వారం వాటికి నీరు అందిస్తున్నామని, ఉపాధి హామీ పథకం కింద గుంతలు తీసి నాటిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, నంబులపూలకుంట

నాలుగేళ్లుగా లీకేజీ.. దెబ్బతింటున్న గోడ

చెన్నేకొత్తపల్లి సీహెచ్‌సీ భవన సముదాయంలోని ఓ గోడపై అమర్చిన పైపుల నుంచి నీరు నిత్యం లీకవుతోంది. ఆస్పత్రి మొదటి అంతస్తులోని శౌచాలయాలు, ఇతర గదుల నుంచి వచ్చే నీరు గుంతల్లోకి చేరేలా పైపు లైన్లు ఏర్పాటు చేశారు. దాదాపు నాలుగేళ్ల నుంచి నీరు లీకవుతుండటంతో గోడపై పాచిపేరుకుపోయి గోడ దెబ్బతింటుందని రోగుల బంధువులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఆస్పత్రి పర్యవేక్షకురాలు విజయలక్ష్మీ దృష్టికి తీసుకెళ్లగా పైపులకు మరమ్మతులు చేయిస్తామన్నారు. –న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

కొరుగుట్టపల్లిలో తాగునీటి కష్టాలు

తలుపుల మండలంలోని కొరుగుట్టపల్లిలో వారం రోజులుగా నీటి పథకం విద్యుత్తు మోటారు మరమ్మతుకు గురైంది. దీంతో వ్యవసాయ బావి నుంచి నీటిని పట్టుకోవాల్సిన దుస్థితి నెలకొందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తాగునీటి సమస్య లేకుండా చూడాలని స్థానికులు కోరారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి రమణప్పనాయుడును వివరణ కోరగా రెండు రోజుల్లో విద్యుత్తు మోటారు మరమ్మతు చేయించి, తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. –న్యూస్‌టుడే, తలుపుల

వినికిడి యంత్రాలు అందజేత

తలుపుల, న్యూస్‌టుడే: తలుపులకు చెందిన స్నేహితుల గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 60మంది దివ్యాంగులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. బుధవారం ఆ సంస్థ అధ్యక్షుడు మన్సూర్ తలుపుల సొసైటీ కార్యాలయం వద్ద అందజేశారని వారు వివరించారు.

ఉత్తమ అధికారులకు సన్మానం

ఏపీవో, టీఏలను సన్మానం చేసిన ఎంపీడీఓ రంగారావు, తోటి ఉద్యోగులు

తాడిమర్రి: విధుల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన అవార్డులు అందుకున్న అధికారులకు తోటి ఉద్యోగులు సన్మానం చేశారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఏపీవో అనిల్, టెక్నికల్ అసిస్టెంట్ సుధీర్‌బాబులకు జిల్లా ఉన్నతాధికారులు అవార్డులను అందజేసారు. ఈ సందర్భంగా బుధవారం తాడిమర్రి ఎంపీడీవో కార్యాలయంలో వారిని సన్మానించారు.

చెరువులు నింపడానికి భూ సేకరణ చేపట్టండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని 193 చెరువులను నింపడానికి త్వరగా భూసేకరణ చేపట్టాలని మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడును మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కోరారు. నియోజకవర్గంలోని వివిధ సమస్యలపై బుధవారం పలువురు మంత్రులను కలిశారు. భూసేకరణ చేపట్టి రాయల కాలం నాటి చెరువులను పునరుద్ధరించాలని మంత్రులను కోరారు. పురాతన దేవాలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కోరారు. విద్యుత్తు సబ్‌స్టేషన్లు, పరికరాలు మంజూరు చేయించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కోరారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన గ్రామాలు, కాలనీలు నియోజకవర్గంలో అధికంగా ఉన్నాయని, అందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మంత్రి డోలా బాలవీరాంజనేయులును కోరారు. మసీదుల మరమ్మతులు, శ్మశానవాటికల నిర్మాణాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి పార్కను కోరారు.

జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో చర్చిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

అనంతరెడ్డి సేవలు మరువలేనివి

బత్తలపల్లి న్యూస్‌టుడే: ధర్మవరం మాజీ ఎమ్మెల్యే అనంతరెడ్డి సేవలు మరవలేనివని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. బుధవారం మాల్యవంతంలో అనంతరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని సమాధికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వాణిజ్య ఒపందాలు రద్దుచేయాలని నిరసన

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: దేశానికి నష్టం తెచ్చిపెట్టే యురోపియన్ యూనియన్ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని సీపీఎం నాయకుడు రాంభూపాల్ డిమాండ్ చేశారు. బుధవారం కదిరి పట్టణంలోని పులే కూడలిలో నిరసన ప్రదర్శన చేపట్టారు.

ధర్నా విజయవంతానికి పిలుపు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న వీబీ జీ రామ్ జీ, విద్యుత్తు చట్టాల సవరణ, లేబర్‌కోడ్లు, సీడ్‌బిల్లు, మినీ అణువిద్యుత్తు ప్లాంట్ల వల్ల పేదలపై భారం పడుతుందని సీపీఎం రాష్ట్రకార్యవర్గ సభ్యుడు రాంభూపాల్ విమర్శించారు. బుధవారం కదిరిలో సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 30న గ్రామాలలో ప్రతిజ్ఞ, సంతకాల సేకరణ, ఫిబ్రవరి 2న సచివాలయాలలో వినతిపత్రాలు, ఫిబ్రవరి 5న మండల కార్యాలయాల వద్ద ధర్నా చేపట్టేందుకు తీర్మానించామన్నారు.

రబీ ఈ-పంట త్వరితగతిన నమోదు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: రబీలో ఈ-పంట నమోదును త్వరగా పూర్తిచేయాలని జిల్లా వ్యవసాయాధికారి కృష్ణయ్య తెలిపారు. బుధవారం ముదిగుబ్బలో ఆయన పర్యటించారు. రాళ్లఅనంతపురం, మల్లేపల్లిలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ఎంతమంది రైతుల నుంచి ఎన్ని క్వింటాళ్లు కొనుగోలు చేశారని ఆరా తీశారు. ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. మలకవేములక్రాస్‌లో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. వ్యవసాయాధికారి రవీంద్ర, వీహెచ్ఏలు ప్రియాంక, జహీర్, ఎంపీఈవోలు నాగరాజు, అనీల్ పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ అదనపు కార్మికులతో పాటు, కరోనా సమయంలో విధుల్లోకి తీసుకున్న కార్మికుల వేతనాలను పెంచాలని సీఐటీయూ, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ, మున్సిపాలిటీ కార్మిక సంఘాల నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కమిషనర్ వెంకటరమణయ్యకు వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, నాయకులు బాబు, ముకుంద పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ పరిశీలన

బత్తలపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 65 ఏళ్లు పైబడిన వృద్ధుల ఇంటి వద్దకే బియ్యం పంపిణీ పథకాన్ని బుధవారం బత్తలపల్లిలో ధర్మవరం ఆర్డీవో మహేశ్ పరిశీలించారు. బియ్యం పంపిణీపై వృద్ధురాలిని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వృద్ధులందరికీ రేషన్ సక్రమంగా అందేలా జాబితాలు సరిచూసుకొని పారదర్శకంగా అందించాలని అధికారులను ఆదేశించారు.

బత్తలపల్లిలో వృద్ధురాలితో బియ్యం పంపిణీపై ఆరా తీస్తున్న ఆర్డీవో మహేశ్

ఇళ్ల పట్టాలు ఉన్నట్లా... లేనట్లా..!?

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు మండలంలోని లోచర్ల పంచాయతీ కేంద్రంలోని లేఔట్‌లో పేదలకు ఇళ్ల పట్టాలు ఉన్నట్లా... లేనట్లా?! అన్న అనుమానాలు స్థానికుల్లో తలెత్తుతున్నాయి. పంచాయతీ కేంద్రంలో సర్వే నంబరు 326లో 31 ప్లాట్లు వేశారు. ఆన్‌లైన్‌లో 31 మంది అనర్హుల పేర్లు నమోదు చేశారు. తరువాత ఆరోపణల నేపథ్యంలో ఇళ్ల పట్టాలు రద్దు చేసినట్లు అప్పట్లో అధికారులు ప్రకటించారు. అప్పటి నుంచి ఒక ప్లాటులో కూడా నిర్మాణం చేపట్టలేదు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొందరు స్థానిక వైకాపా నాయకులు తమకు పట్టాలు ఇచ్చారంటూ నిర్మాణాలు చేపట్టారు. ఒక్కొక్క ప్లాటు ఐదు నుంచి పది సెంట్ల విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టడంపై స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అర్హులైన పేదలకు ఒకటిన్నర లేదంటే రెండు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వడానికి కొర్రీలు వేసే అధికారులు.. పది సెంట్ల విస్తీర్ణంలో నిర్మాణాలు జరుగుతున్నా పట్టనట్లు వ్యవరించడంపై స్థానిక తెదేపా వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రెండు, మూడు నిర్మాణాలు పూర్తి చేయగా పునాది పనులు చేయడానికి ఇసుక, రాళ్లు ప్లాట్లలోకి చేర్చారు.

సౌకర్యాలు కరవు

దశాబ్దాల క్రితం పంచాయతీ పరిధిలో లోచర్ల, గుంటిపల్లి గ్రామాల మధ్య శ్యాంపురం అనే గ్రామం ఉండేది. ఈ గ్రామం ఖాళీ అవడంతో పూర్తిగా కనుమరుగైంది. ఈనేపథ్యంలో గత వైకాపా పాలనలో పేదల ఇళ్ల పట్టాలకు మళ్లీ అదే గ్రామ కంఠం ప్రాంతం సర్వే నంబరు 418-2లో లేఔట్ వేసి 59 మంది లబ్ధిదారులకు పట్టాలిచ్చారు. దీంతో పేద లబ్ధిదారులు అప్పులు చేసి 13 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తుకున్నారు. 12 పైకప్పులు నిర్మించారు. 21 ప్లాట్లు పునాది దశలో ఉన్నాయి. నేటికీ నూతన లేఔట్లలో రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలను కల్పించక పోవడంతో నివాసం ఉండడం లేదని పలువురు వాపోతున్నారు.

లోచర్ల లేఅవుటులో చేపడుతున్న నిర్మాణాలు

నోటీసులు జారీ చేస్తాం

లోచర్ల లేఅవుటులో నిర్మాణాలు చేస్తున్న వారికి నోటీసులు జారీ చేస్తాం. గతంలో నూతన లేఅవుటు వేశారు. అయితే గతంలో మంజూరు చేసిన ఇళ్ల పట్టాలు రద్దు చేశారా, లేదా అన్నది రికార్డులను పరిశీలిస్తాం. నిర్మాణాలు చేస్తున్న వారి దగ్గరున్న ఆధారాలను పరిశీలించి తగుచర్యలు తీసుకుంటాం. అలాగే ఇళ్లు నిర్మించుకున్న లేఅవుటులో సౌకర్యాలు కల్పించడానికి మండల అధికారులకు నివేదిక పంపుతాం.

- బాలాంజినేయులు, ఇన్‌ఛార్జి తహసీల్దార్, కొత్తచెరువు

సర్వే చేస్తున్నారని మహిళ ఆత్మహత్యాయత్నం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం మండలం సుబ్బరావుపేటలో రెండు వర్గాల మధ్య కొంత కాలంగా ఉన్న స్థల సమస్యను సర్వే నిర్వహించేందుకు బుధవారం గ్రామానికి వెళ్లిన రెవెన్యూ సిబ్బందితో ఒక వర్గానికి చెందిన వారు వాగ్వివాదానికి దిగారు. సర్వే నిర్వహించి మరో వర్గానికి అనుకూలం చేస్తారా అంటూ వెంకటనరసమ్మ అనే మహిళ పురుగుల మందు డబ్బా తీసుకొని ఆత్మహత్యాయత్నానికి యత్నించింది. అక్కడే ఉన్న ధర్మవరం గ్రామీణ ఎస్సై రాజశేఖర్, పోలీసులు మహిళ చేతిలో పురుగుల మందు డబ్బాను లాగేశారు. ధర్మవరం గ్రామీణ సీఐ ప్రభాకర్ అక్కడికి చేరుకొని సర్వే మాత్రమే జరుగుతోందని, నివేదికను కోర్టుకు రెవెన్యూ అధికారులు అందజేస్తారని వారికి తెలిపారు. పోలీసు బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు.

వెంకటనరసమ్మ చేతుల్లో నుంచి పురుగు మందు డబ్బా లాగేస్తున్న పోలీసులు

నలుగురికి గాయాలు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండలంలోని బందారుచెట్లపల్లి గ్రామశివారులో ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ క్రిష్ణమూర్తి తెలిపారు. బుధవారం నంబులపూలకుంటలో పని ముగించుకుని రామాంజులు, వెంకటరమణ కలిసి ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్నారు. దనియాన్‌చెరువు నుంచి షబ్బీర్, మునాఫ్, పురుషోత్తం వీరి ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. వీరిలో వెంకటరమణ తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు చెప్పారు. వెంటనే స్థానికులు వారిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వివరించారు.

మైదానం మరమ్మతుకు విరాళం

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని తంగేడుకుంట జడ్పీ ఉన్నత పాఠశాల మైదానం మరమ్మతుకు తంగేడుకుంట గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ హెబ్బార్ అమరనాథ్ రూ. 50వేలు విరాళం అందజేశారు. రాజేశ్, తిరుపాల్‌నాయక్, ఖలీ ముల్లా, జనార్దన, వెంకటేష్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, K. LAXMI NARAYANA (Old Name) S/o. K. NARASIMHULU, Residing at D.No. 6-52, Kummaravandlapalli (V), Rayachoti Road, Kadiri (M), Sri Satya Sai District - 515 591, A.P. I have changed my name from K. LAXMI NARAYANA (Old Name) to **K. LAKSHMI NARAYANA** (New Name). Henceforth, my name being called as **K. LAKSHMI NARAYANA** for all purposes.

(c) eenadu

ఈనాడు శ్రీకాకుళం

గురువారం జనవరి 29, 2026

శ్వేతగిరిపై ఆధ్యాత్మిక శోభ..!

వేణుగోపాలస్వామికి కనుల పండువగా క్షీరాభిషేకం

క్షీరాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

దర్శనం చేసుకుంటున్న భక్తులు

గార, న్యూస్‌టుడే: గార మండలం శాలిహుండంలో శ్వేతగిరి ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోతోంది. కాళీయ మర్దన వేణుగోపాలస్వామి తిరుకల్యాణ మహోత్సవాలు బుధవారం ఉత్సవమూర్తుల శోభాయాత్రతో ప్రారంభమైంది. అర్ధరాత్రి 12.30 గంటల తర్వాత ధర్మకర్త సుగ్గు మధురెడ్డితో కలిసి ఎమ్మెల్యే గొండు శంకర్ స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం కనుల పండువగా క్షీరాభిషేకం నిర్వహించారు. అర్చన పూర్తి కాగానే క్యూలైన్లలో బారులు తీరిన భక్తులను దర్శనానికి అనుమతించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గురువారం చక్రతీర్థ స్నానం, జాతర సందర్భంగా పోలీసులు వాహనాల క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టారు.

నేడు చెట్లతాండ్రలో అరటి గెలల పండగ

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: చెట్లతాండ్ర గ్రామంలో పరవస్తు అయ్యవారు కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు భీష్మ ఏకాదశి వేడుకలు నిర్వహించనున్నారు. ఏటా వేల మంది భక్తులు ఉత్సవాలకు తరలివస్తారు. స్వామికి ప్రీతికరమైన అరటి గెలలు పందిరిలా కట్టి మొక్కులు చెల్లించుకుంటారు.

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో రేపు జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు జరగనున్నాయి. శ్రీకాకుళం నగరంలోని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయి. ప్రాంతీయ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు ఆరోజు ఉదయం 9 గంటలకు కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

డీఎల్ఎస్ఏలో ఉద్యోగాల దరఖాస్తుకు గడువు పెంపు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ)లో ఉద్యోగాల దరఖాస్తుకు ఈ నెల 30 వరకు గడువు పెంచినట్లు డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.హరిబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఫ్రంట్ ఆఫీసు కో-ఆర్డినేటర్, రికార్డు అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు కోర్టు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తును నింపి శ్రీకాకుళం నగరంలోని డీఎల్ఎస్ఏ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

వీరి విజయ రహస్యం.. అహోరాత్రుల కష్టం..!

వీరంతా అధికారులు కావాలని కలలు కన్నారు.. కృతనిశ్చయం.. దృఢసంకల్పంతో ముందుకు సాగారు. పట్టుదలతో శ్రమించి దాన్ని సాకారం చేసుకున్నారు. గ్రూప్-2 ఫలితాల్లో విజయ కేతనం ఎగురవేశారు.

కష్టాల కడలి నుంచి విజయ తీరానికి

జలుమూరు మండలం కరవంజకు చెందిన పాతికేళ్ల **తండ్యాల ఇందుమతి** మొదటి ప్రయత్నంలోనే ఉప తహసీల్దారుగా ఎంపికయ్యారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివారు. ట్రిపుల్ ఐటీలో సీటు దక్కడంతో బీటెక్ పూర్తి చేశారు. ఆరో తరగతిలో ఉండగా తండ్రి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. తల్లి సరోజిని కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఇందుమతి ట్యూషన్ చెబుతూ వచ్చిన ఆదాయంతో విశాఖలోని ఓ శిక్షణ కేంద్రంలో తర్ఫీదు పొందారు.

– న్యూస్‌టుడే, జలుమూరు

24 ఏళ్లకే సెక్షన్ ఆఫీసర్

సంతబొమ్మాళి మండలం బోరుభద్ర పంచాయతీ గోదాలం గ్రామానికి చెందిన **బర్ల శారదారాణి** సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ)లో సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. డిగ్రీ వరకు చదివిన ఆమె తొలి ప్రయత్నంలో (24 ఏళ్లకే) కొలువు దక్కించుకుని సత్తా చాటారు. తండ్రి వెంకటరమణ రైతు, తల్లి సరస్వతి గృహిణి.

– న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

సూచిక: ◆ పేరు, ✿ గ్రామం, ➡ ప్రస్తుతం ఏం చేస్తున్నారు ✌ ఎంపికైన పోస్టు, ● తల్లిదండ్రులు, ☛ కుటుంబ నేపథ్యం

◆ ఎన్.జగదీశ్వరరావు
✿ మజ్జిరాయుడుపేట, రేగిడి ఆమదాలవలస
➡ కానిస్టేబుల్ (కాశీబుగ్గ పోలీసు స్టేషన్)
✌ ఉప తహసీల్దారు(జోన్-1)
● సూర్యనారాయణ
☛ వ్యవసాయం
– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

◆ పైల వెంకటరమణ
✿: సీరపువానిపేట, సంతబొమ్మాళి మండలం
➡ పోటీ పరీక్షలకు హాజరవుతున్నారు
✌ ఉప తహసీల్దారు
● బారికమ్మ, గౌరమ్మ
☛ వ్యవసాయం
– న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

◆ గుర్జా జయప్రకాశ్
✿ వీరమల్లిపేట, సరుబుజ్జిలి మండలం
➡ ఓ శిక్షణ కేంద్రంలో గ్రూపు-2 ఫ్యాకల్టీ
✌ ఉప తహసీల్దారు (జోన్-1)
● రాజేశ్వరి, రామరాజు
☛ వ్యవసాయం
– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

రైతు సేవా కేంద్రమే అడ్డా..!

ఆమదాలవలస మండలం బెలమాంలో రైతు సేవా కేంద్రం వెనక భారీగా కొందరు ఇసుక అక్రమంగా నిల్వ చేస్తున్నారు. పగలు ట్రాక్టర్లలో నాగావళి నది నుంచి తీసుకొచ్చి కుప్పలుగా పోస్తున్నారు. రాత్రి వేళ లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దారు రాంబాబును 'న్యూస్‌టుడే' సంప్రదించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

భల్లూకాల భయం

మందస మండలం దున్నూరు పంచాయతీ పరిధి పితాలి, కొత్తపితాలి పరిసరాల్లో బుధవారం రెండు ఎలుగుబంట్లు సంచరించాయి. రెండు గ్రామాలకు చెందిన కొందరు రైతులు తోట పనులకు వెళ్తుండగా కనిపించడంతో భయాందోళనలకు గురై కేకలు వేశారు. ఎలుగుబంట్ల భయం లేకుండా అటవీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.– న్యూస్‌టుడే, హరిపురం (మందస)

అడ్డగోలుగా తినేస్తున్నారు..!

వసతిగృహ విద్యార్థుల సొమ్ము దోపిడీ

● జిల్లాలో వరుసగా రెండో రోజు అనిశా అధికారులు వల విసిరారు. మంగళవారం శ్రీకాకుళం నగరంలోని ఉప ఖజానా కార్యాలయంలో మంగళవారం సచివాలయ ఉద్యోగిని వేతన బకాయిల దస్త్రం విషయంలో రూ.15 వేలు తీసుకుంటూ ఇద్దరు అధికారులు అడ్డంగా దొరికిపోయిన విషయం విదితమే.

కంచిలి బీసీ వసతిగృహంలో అనిశా అధికారులు స్వాధీనం చేసుకున్న సొమ్ము

న్యూస్‌టుడే, సోంపేట

సంక్షేమ వసతి గృహాలు అవినీతికి కేంద్రాలుగా మారుతున్నాయి. వాటిని పర్యవేక్షించాల్సిన అధికారులు కలెక్షన్ ఏజెంట్లుగా అవతారమెత్తి విద్యార్థుల సంఖ్య ప్రకారం మామూళ్లు వసూలు చేస్తున్నారు. కంచిలిలో బుధవారం సోంపేట డివిజన్ ఇన్‌ఛార్జి ఏబీసీడబ్ల్యూవో గడ్డి బాలముకుంద రావు వార్డెన్ల నుంచి రూ.1.84 లక్షలు వసూలు చేస్తూ అనిశా అధికారులకు చిక్కడంతో అడ్డగోలు వ్యవహారం వెలుగు చూసింది. సంక్షేమాధికారులు ఎవరికి ఎంత మొత్తం ఇస్తున్నారనే వివరాలు నమోదు చేసిన ఎక్సెల్ షీటు అక్కడ లభించడం చర్చనీయాంశంగా మారింది.

ఎవరికి ఎంతంటే..

జిల్లాలో 60 బీసీ సంక్షేమ వసతి గృహాలుండగా 5 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఒక్కో విద్యార్థికి భోజనం సమకూర్చడానికి ప్రభుత్వం రోజుకు రూ.46 మంజూరు చేస్తోంది.

● బియ్యం, చిక్కీలు సరఫరా చేస్తుండటంతో రూ.5 మినహాయిస్తోంది. మిగిలిన రూ.41లో మామూళ్లు, ఇతర వ్యవహారాలకు విద్యార్థికి రోజుకు రూ.3 వరకు కోత వేస్తున్నారు. రూ.38కే మెనూ అమలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

● ఒక్కో వార్డెన్ విద్యార్థికి నెలకు రూ.70 పైగానే చెల్లింపులు, ఖర్చులు భరిస్తున్నారు. చందాలు, ఇతర వ్యవహారాల పేరిట మరో రూ.10 వరకు వ్యయం చేస్తున్నారు.

● ఒక్కో విద్యార్థికి నెలకు జిల్లా కేంద్రానికి రూ.20 ఏబీసీడబ్ల్యూవోకు రూ.15 సిబ్బందికి రూ.5 ఉపఖజానాకు 1 శాతం ఉత్సవాలు, ఇతర కార్యక్రమాలు, పర్యటనల పేరిట మరికొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నారు. రాత్రి పూట పిల్లలు ఉండని వసతి గృహాల్లో కొంత ఎక్కువ ఇస్తున్నారు.

● ఈ లెక్కన జిల్లాలో బీసీ వసతిగృహాల పరంగా ఏటా రూ.40 లక్షలకు పైగా పిల్లల సొమ్ము దారి మళ్లుతోందని అంచనా. పిల్లలకు అందించే భోజనం నాణ్యత ప్రశ్నార్థకమేనని చర్చ సాగుతోంది.

● సోంపేట మండలం వాడపాలెం బాలికల వసతిగృహంలో 80 మంది పిల్లలు నమోదయ్యారు. కొన్నేళ్లుగా ఇన్‌ఛార్జి సంక్షేమాధికారి ఆధ్వర్యంలో నడుస్తోంది. రాత్రి వేళ భోజనాలకు 20 మంది కూడా హాజరు కాకపోయినా.. సరిగా మెనూ పాటించకపోయినా బిల్లులు యథాతథంగా మంజూరు కావడం గమనార్హం.

పర్యవేక్షణ లోపం ..

జిల్లాలో ఒక్కో వార్డెన్ సగటున రెండు వసతిగృహాల బాధ్యత నిర్వహిస్తున్నారు. నలుగురు ఏబీసీడబ్ల్యూవోలకు ఒక్కరే ఉన్నారు. నరసన్నపేట డివిజన్‌కు పూర్తిస్థాయి ఏబీసీడబ్ల్యూవో ఉండగా సోంపేట డివిజన్నూ ఆయనే చూస్తున్నారు. టెక్కలి డివిజన్‌కు నిమ్మాడ, శ్రీకాకుళానికి ఆమదాలవలస వార్డెన్లు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నిర్వహణ లోపాలు, ఇతర అంశాలు, పిల్లల బాగోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉన్నా సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో వ్యవస్థ గాడి తప్పుతోంది.

ఇటు చూడట్లేదు.. ఇటుకలు పేర్చట్లేదు

● లేఅవుట్లలో మౌలిక వసతులు కరవు


లావేరు మండలం తామాడ పంచాయతీకి సంబంధించి నడుపూరిపేట సమీపంలో కొండ వద్ద ఇళ్ల నిర్మాణానికి కేటాయించిన స్థలం

న్యూస్‌టుడే, లావేరు

వైకాపా పాలనలో పేదల సొంతింటి కల నెరవేరుస్తామని చేతులెత్తేశారు. ఇష్టానుసారం ఇళ్ల స్థలాలు కేటాయించడం..సకాలంలో బిల్లులు అందక లబ్ధిదారులు పునాదులకే పరిమితం చేయడంతో ఎక్కడికక్కడ అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఆయా నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయించి గృహ ప్రవేశాలు చేసేలా పర్యవేక్షించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. లేఅవుట్లలో మౌలిక వసతులు లేకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు.

● టెక్కలి నియోజకవర్గంలోని 110 లేఅవుట్లలో 4,913 స్థలాలు కేటాయించగా 2,146 మందికి ఇళ్లు మంజూరు చేశారు. 839 మంది మాత్రమే నిర్మించారు. ● ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 3,597 మందికి ఇళ్లు మంజూరు చేయగా 1,470 పూర్తయ్యాయి.

● జిల్లాలో లేఅవుట్లు	690
● నివాస స్థలాలు	47,304
● మంజూరైన ఇళ్లు	23,322
● పూర్తయినవి	12,448

● కొండలు, గుట్టల వద్ద స్థలాలు కేటాయించడంతో లబ్ధిదారులు సిమెంటు, ఇసుక, ఇనుము, ఇటుకలు ఇతర సామగ్రి తరలించడానికి సరైన రోడ్డు లేదు. బొడ్డపాడు, బెజ్జిపురం, బుడుమూరు తదితర లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పించలేదు.

ఇదీ పరిస్థితి

● ఎచ్చెర్ల నియోజకవర్గానికి సంబంధించి 112 లేఅవుట్లలో 4,310 స్థలాలు కేటాయించగా 2,375 ఇళ్లు మంజూరయ్యాయి. ఇప్పటివరకు 1,213 మంది ఇళ్లు నిర్మించారు. చాలాచోట్ల లబ్ధిదారులు ఆసక్తి చూపలేదు. లావేరు, తామాడ పంచాయతీలకు సంబంధించి ఒక్క పునాదీ వేయని పరిస్థితి నెలకొంది. ● పాతపట్నం నియోజకవర్గ పరిధి 92 లేఅవుట్లలో 2,936 స్థలాలు కేటాయించారు. 1,398 మందికి ఇళ్లు మంజూరు చేయగా 534 మంది నిర్మించారు.

● 13.35 కోట్ల అదనపు సాయం

లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం అదనంగా ఆర్థిక సాయం అందించింది. బీసీ, ఎస్సీ, మైనార్టీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.70 వేలు మంజూరు చేసింది. జిల్లాలో అదనపు సాయానికి 17,086 మంది ఎంపిక కాగా 5,761 మందికి రూ.13.35 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో 2,591 మంది ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. మరో 11,325 మంది బ్యాంకు ఖాతాలకు నగదు జమ కావాలి. 10,218 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఉగాది నాడు గృహ ప్రవేశం చేసేలా పర్యవేక్షిస్తున్నామని గృహ నిర్మాణ సంస్థ పీడీ డి.రమాకాంతరావు తెలిపారు.

జాతీయ స్థాయి లేఖా రచన పోటీలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: విద్యార్థులకు జాతీయ స్థాయి లేఖా రచన పోటీలు నిర్వహించనున్నట్లు తపాలా శాఖ సూపరింటెండెంట్ వి.హరిబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 9 నుంచి 15 సంవత్సరాల మధ్య వయసున్న వారు పాల్గొనొచ్చని పేర్కొన్నారు. 'డిజిటల్ ప్రపంచంలో మానవ సంబంధాల ప్రాముఖ్యత' అనే అంశంపై స్నేహితుడికి ఓ లేఖ రాయాలని, విద్యార్థి స్వదస్తూరితో 800 పదాల నిడివి ఉండాలని స్పష్టం చేశారు. ఆంగ్లంతో పాటు ఇతర భాషల్లోనూ లేఖ రాయొచ్చన్నారు. పాఠశాలలు ఎంపిక చేసిన లేఖను మార్చి 18 లోగా సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, శ్రీకాకుళం డివిజన్, శ్రీకాకుళం-532001 చిరునామాకు పంపాలని సూచించారు.

చూసారా అక్రమం..!

న్యూస్‌టుడే, కంచిలి, ఇచ్ఛాపురం గ్రామీణం

ఇటీవల స్వాధీనం చేసుకున్న నాటుసారా ప్యాకెట్లను సోంపేట అబ్కారీ కార్యాలయం వద్ద చూపుతున్న అధికారులు

ఇచ్ఛాపురం నియోజకవర్గం పరిధి గిరిజన, సముద్ర తీర ప్రాంతాల నుంచి నాటుసారా యథేచ్ఛగా అక్రమ రవాణా సాగుతోంది. సోంపేట, ఇచ్ఛాపురం అబ్కారీ స్టేషన్ల సిబ్బంది, పోలీసులు అడ్డుకుని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ అమ్మకాలు ఆగడం లేదు. మందస, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లోని గిరిజన, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో పెద్దఎత్తున ఉత్పత్తి చేస్తున్నారు. అక్కడి నుంచి ప్యాకెట్లను రాత్రి వేళ గమ్యస్థానాలకు తరలిస్తున్నారు.

సొమ్ము ఆశ చూపి..

ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో అమాయకులైన గిరిజనులకు సొమ్ము ఆశ చూపి సారా ఉత్పత్తి చేస్తున్నారు. వారితోనే కొండలపై నుంచి మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి గ్రామాలకు పాలిథిన్ కవర్లలో ప్యాక్ చేసి ద్విచక్ర వాహనాలపై తీసుకెళ్తున్నారు. లీటరు సుమారు రూ.150 నుంచి 200 వరకు విక్రయిస్తున్నారు. అక్కడ కొందరు దుకాణదారులు అమ్మకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు. మందస, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో ఎక్కువగా విక్రయాలు సాగుతున్నాయి. ఇటీవల పోలీసులు నాటుసారా ఊట ధ్వంసం చేసి విక్రేతలపై కేసులు నమోదు చేశారు.

ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి తరలింపు

2024 నుంచి 2026 జనవరి 22 వరకు జిల్లా వివరాలు

నమోదైన కేసులు	నిందితులు	జప్తు చేసిన నాటుసారా	ధ్వంసం (లీటర్లలో..)	స్వాధీనం చేసుకున్న వాహనాలు
852	562 మంది	13,558 లీ.	3,70,150	48

కఠిన చర్యలు తీసుకుంటున్నాం.. నాటుసారా ఉత్పత్తి, విక్రయాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. టోల్‌ఫ్రీ నంబరు 14405కు ఫోన్ చేసి సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి దాడులు చేస్తున్నాం. ఇటీవల ఒడిశా పోలీసులతో కలిసి సరిహద్దు గిరిజన ప్రాంతాల్లో పెద్దఎత్తున బెల్లం ఊట ధ్వంసం చేశాం.

– జీవీ రమణ, అబ్కారీ సీఐ, సోంపేట

కాసారం.. అభివృద్ధికి దూరం

గార మండలం తోణంగి గ్రామంలో సర్వే నం. 109లో 4.26 సెంట్లలో విస్తరించి ఉన్న (పీడబ్ల్యూడీ) పెద్ద చెరువు అభివృద్ధికి దూరంగా ఉంది. గడ్డిజాతి మొక్కలు పెరగడంతో ఉపాధి పనులు చేపట్టలేదు. నీటి నిల్వ సామర్థ్యం తగ్గి సమస్యలు తలెత్తుతున్నాయి. 200 ఎకరాల ఆయకట్టు ఉన్న చెరువును అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఉపాధి హామీ పథకం ఏపీవో సంధ్యారాణిని 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, గార (తోణంగి)

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి నుంచి జూనియర్ ఇంటర్, 6 నుంచి 10 వరకు రెగ్యులర్, బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయకర్త వై.యశోదలక్ష్మి తెలిపారు. ఆన్‌లైన్‌లో రూ.100 ప్రవేశ రుసుంతో వచ్చే నెల 19 వరకు https://apbragcet.apcfss.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 1 నుంచి 5వ తరగతి, ఇంటర్‌కు మార్చి 1న, 6 నుంచి 10 వరకు మార్చి 2న పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షకు 10 రోజుల ముందు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు.



10 బార్లకు గెజిట్ నోటిఫికేషన్

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: నూతన బార్ పాలసీ (2025-28)లో భాగంగా గత నోటిఫికేషన్‌లో మిగిలిన 10 బార్ల కేటాయింపునకు సంబంధించి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని జిల్లా అబ్కారీ అధికారి సీహెచ్ తిరుపతినాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో 5, పలాసలో 2, ఆమదాలవలసలో 1, ఇచ్ఛాపురంలో 2 బార్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. శ్రీకాకుళం, పలాస ప్రాంతాలకు రూ.41.25 లక్షలు, ఆమదాలవలస, ఇచ్ఛాపురంకు రూ.26.25 లక్షలుగా నిర్ణయించామని తెలిపారు. దరఖాస్తులను https://oc.hpfsproject.com లో.. ఆఫ్‌లైన్‌లో శ్రీకాకుళం నగరంలోని అబ్కారీ కార్యాలయంలో ఫిబ్రవరి 4 లోపు అందజేయాలని సూచించారు. 5న లాటరీ విధానంలో బార్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

బ్యాంకులు కిటకిట

వరుస సెలవులు, మంగళవారం సమ్మె కారణంగా జిల్లాలో నాలుగు రోజుల నుంచి బ్యాంకుల్లో లావాదేవీలు నిలిచిపోయాయి. బుధవారం తెరవగానే ఖాతాదారులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఏటీఎం కేంద్రాలూ రద్దీగా కనిపించాయి. వివిధ పనులపై వచ్చిన వారితో ఇచ్ఛాపురం ఎస్బీఐ శాఖ కిటకిటలాడింది. ఆ చిత్రమే ఇది. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కొబ్బరి సీమకు ఊపిరి..!

రైతులకు మేలు

న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కవిటి వద్ద తోటలో తెగులు ఆశించిన కొబ్బరి చెట్టును తొలగిస్తున్న రైతులు

ఉద్యాన శాఖ - కొబ్బరి అభివృద్ధి బోర్డు (సీడీబీ) సంయుక్తంగా అమలు చేస్తున్న పునరుద్ధరణ పథకం రైతులకు మేలు చేస్తోంది. ఉద్దానంలో పైలాన్, తిత్లీ తుపాన్ల సమయంలో తోటలు చాలా వరకు దెబ్బతిన్నాయి. పిడుగుపాటు, చీడపీడలు ఆశించి మరికొన్ని చెట్లు చనిపోయాయి. ఎక్కువ తోటల్లో దశాబ్దాల కిందట నాటినవి ఉన్నాయి. ఏటా కనీసం 10 కాయలు కూడా దిగుబడి ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో కొత్త కళ తీసుకురావడానికి ఉద్యాన శాఖ కార్యాచరణ చేపట్టింది.

● రైతులు పాత చెట్లు తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలు వేయడం లేదు. తోటలు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొనడంతో 2016లో తెదేపా ప్రభుత్వం కొత్త మొక్కలు నాటుకోవడానికి, నాణ్యమైన దిగుబడులు సాధించడానికి ఉద్యాన శాఖ- కొబ్బరి అభివృద్ధి బోర్డు ద్వారా పునరుద్ధరణ పథకాన్ని తీసుకొచ్చింది.

● పునరుద్ధరణ పథకంలో 1.50 లక్షల మొక్కల పంపిణీ

11,500 ఎకరాల్లో అమలు

● పునరుద్ధరణ పథకాన్ని ఉద్దానం ప్రాంతంలో 7 మండలాల పరిధి 11,500 ఎకరాల్లో అమలు చేస్తున్నారు.

● రైతులు హెక్టారుకు గరిష్ఠంగా 30 చెట్లు తొలగించుకోవచ్చు. ఒక్కో చెట్టు తొలగింపునకు ప్రభుత్వం రూ.వెయ్యి అందజేస్తుంది.

● మొక్కలు నాటిన తర్వాత వాటికి, మిగతా తోట అభివృద్ధికి మందులు, పొటాష్, యూరియా వేయడానికి, చీడపీడలు తొలగించడానికి హెక్టారుకు రూ.8,750 చొప్పున రెండేళ్ల పాటు సమకూరుస్తుంది.

● పథకం ప్రారంభించినప్పటి నుంచి 1.50 లక్షల చెట్లు తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటించారు.

● ఉద్దానంలో కొబ్బరి తోటలు పరిశీలించి కాలం చెల్లిన, పాడైన చెట్లు తొలగించి పునరుద్ధరణ పథకం కింద మొక్కలు పంపిణీ చేశామని ఉద్యాన శాఖ కవిటి మండల అధికారిణి పి.మాధవీలత తెలిపారు. వాటి సంరక్షణకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

(c) eenadu

అన్నదాతల బిడ్డలు.. అధికారులయ్యారు..!

గ్రూప్-2 ఫలితాల్లో సిక్కోలు అభ్యర్థులు సత్తా చాటారు. కష్టపడి సర్కారు కొలువుల కలను సాకారం చేసుకున్నారు. పంచాయతీ కార్యదర్శులుగా, ఉపాధ్యాయులుగా పని చేస్తున్నవారు అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు(ఏఎస్‌వో)గా అయిదుగురు, ఎక్సైజ్ ఎస్సైలుగా నలుగురు ఎంపికయ్యారు. విజేతల్లో ఎక్కువ మంది వ్యవసాయ కుటుంబాలకు చెందినవారే ఉండటం గమనార్హం.

– న్యూస్‌టుడే, గార, రణస్థలం, ఎచ్చెర్ల, మందస, కోటబొమ్మాళి, సారవకోట, లావేరు, జలుమూరు

ఎక్సైజ్ ఎస్సైలు..

- ఎరువాక ప్రత్యూష
- ☆ సొండిపూడి(మందస)
- ✦ తులసీదాసు, శోభారాణి

- చెట్టు రామారావు
- ☆ టెక్కలిపాడు(జలుమూరు)
- ✦ తాతయ్య, నీలమ్మ

- జీరు రమణమ్మ
- ☆ కొత్తకుర్మినాయుడుపేట (ఎచ్చెర్ల మండలం)
- ✦ కుమారి, రామారావు

- ఆబోతుల రమేష్
- ☆ అంతకాపల్లి(రాజాం మండలం)
- ✦ మోహనరావు, దమయంతి

ఏఎస్‌వోలు..

- పేరు: కొండాల రమేష్
- ☆ ఊరు(మండలం): మణినాగేశ్వరపురం (కోటబొమ్మాళి)
- ✦ తల్లిదండ్రులు: తల్లి లక్ష్మీ

- దొండపాటి జగదీష్
- ☆ పాతకుంకాం(లావేరు)
- ✦ కాశీ, సావిత్రి

- గొంటి వాసు
- ☆ కొమ్ముసరియాపల్లి(సారవకోట)
- ✦ సింహాచలం, సుశీల

- కొరుపోలు రాము
- ☆ అంపోలు (గార మండలం)
- ✦ తండ్రి జగ్గారావు



- తమ్మినేని ధర్మారావు
- ☆ పితాతొలి(మందస మండలం)
- ✦ త్రినాథ్, అనసూయ

పురుగు మందు తాగి ఆత్మహత్య

గార(వమరవల్లి), న్యూస్‌టుడే: గార మండలం వమరవల్లి పంచాయతీ సుగ్గుదాలినాయుడుపేట గ్రామానికి చెందిన కల్లి రామన్న(51) పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్న కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. ఏం చేసినా నయం కావట్లేదని మనస్తాపానికి గురై మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనంలో శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. వ్యవసాయ కూలిగా జీవనం సాగిస్తున్న రామన్నకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారుడి ఫిర్యాదు మేరకు ఏఎస్సై జి.సుందరరావు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కంచిలి మండలం నారాయణబట్టి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముండ్ల గ్రామానికి చెందిన దుర్యోధన ప్రధాన్ (35) స్థానికంగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి పని ముగించుకుని తన ద్విచక్రవాహనంపై ఎంఎస్‌పల్లి నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా నారాయణబట్టి వద్ద వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. ఈ మేరకు కంచిలి ఎస్సై పి.పారినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగులు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్ TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్ Organised by ఈనాడు ఉత్సాహంతోఫ్లేక్స్

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)	గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్	మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్	మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

విద్యార్థుల్లో పోటీతత్వం అవసరం

పోటీలకు హాజరైన విద్యార్థులు

విజేతలతో ఎంఈవో పి.సుజాత, న్యాయనిర్ణేతలు జి.రాజేంద్రప్రసాద్, ఎస్.వి.రమణ తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: నైపుణ్యంతో పాటు విద్యార్థుల్లో పోటీతత్వం అవసరమని, అందుకు ప్రతిభా పాటవ పోటీలు దోహదపడతాయని శ్రీకాకుళం ఎంఈవో పి.సుజాత పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే కార్యక్రమాల్ని 'ఈనాడు' నిర్వహించడం అభినందనీయమన్నారు. న్యాయనిర్ణేతలుగా విశ్రాంత ఎంఈవో జి.రాజేంద్రప్రసాద్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎస్.వి.రమణ, రమణ వ్యవహరించారు.

తొలి మూడు స్థానాల్లో విజేతలు

వ్యాసరచన: కె.తేజశ్రీ(10)(ఆక్స్‌ఫర్డ్), పి.సత్యఇందు(10)(ఎంసీహెచ్, అరసవల్లి), పి.కావ్యాంజలి(10)(ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల)

చిత్రలేఖనం: ఆర్.చైత్రసాయి(9)(సిద్దార్థ), జి.శ్రీవల్లి(10)(ఏవీఎన్ఎంసీ హైస్కూల్), ఎస్.నిఖిలాచాందిని(9)(న్యూసెంట్రల్ స్కూల్)

ఉపన్యాసం: వి.శ్రీలాస్య(7) (గీతాంజలి పాఠశాల), ఐ.హర్షవర్ధన్(9)(ఏవీఎన్ఎంసీ హైస్కూల్), బి.రక్షిత్(8)(ఆక్స్‌ఫర్డ్)

క్విజ్: పి.కోమలి(8) (ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల), కె.చంద్రకళ(7)(బాష్యం), ఎం.రామ్‌చరణ్(9)(ఆక్స్‌ఫర్డ్)

అన్ని రంగాల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలను అభినందిస్తున్న ఎస్సై రాము, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోవిందమ్మ తదితరులు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టెక్కలి ఎస్సై కె.రాము అన్నారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా బుధవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రాంతీయస్థాయి ప్రతిభా పాటవ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి 'ఈనాడు' సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు. న్యాయనిర్ణేతలుగా డీఏ స్టాలిన్, మూల తాతయ్య, బొడ్డ అయ్యబాబు వ్యవహరించారు.

సత్తా చాటింది వీరే...

వ్యాసరచన: బి.కావ్యశ్రీ(10వ తరగతి)(ఏపీఎంజేపీ గురుకులం, టెక్కలి), కె.శ్రీజ (10)(జడ్పీహెచ్ఎస్, సీతాపురం), పి.యశ్వంత్ (10)(ఆల్ఫాజెన్, టెక్కలి)

చిత్రలేఖనం: ఎస్.జ్ఞానేశ్వరి(10) (జడ్పీహెచ్ఎస్, చాకిపల్లి), పి.జ్యోత్స్న(9) (ఏపీఎంజేపీ గురుకులం, టెక్కలి), జి.సాయిశేఖర్(9)(జీహెచ్ఎస్, టెక్కలి)

ఉపన్యాసం: వై.షర్మిల(10)(జడ్పీహెచ్ఎస్, సీతాపురం), బి.లిఖిత్‌కుమార్(10)(జడ్పీహెచ్ఎస్, సీతాపురం), ఎస్.లక్ష్మి(7)(జడ్పీహెచ్ఎస్, నందిగాం)

క్విజ్: ఎస్.భరత్ (10)(జెడ్పీహెచ్ఎస్, సీతాపురం), ఎన్.నిఖిల్‌వినాయక్(10)(ఆదర్శ స్కూల్, టెక్కలి), ఎస్.గౌతమ్(9)(జడ్పీహెచ్ఎస్, సీతాపురం)

రూ.3 కోట్లతో కూర్మనాథ క్షేత్రం అభివృద్ధి

శ్వేతపుష్కరిణి వద్ద సంస్థ అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

గార(శ్రీకూర్మం), న్యూస్‌టుడే: కూర్మనాథ క్షేత్రం అభివృద్ధికి రూ.3 కోట్లు విడుదలైనట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. ఆలయ సుందరీకరణ, మౌలిక వసతుల కల్పనకు తొలి విడతగా ఇండిగో సంస్థ నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రాన్ని ఇండిగో సంస్థ ఆర్కిటెక్ట్, ఇతర ప్రతినిధులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. శ్వేతపుష్కరిణి ఆధునికీకరణతో పాటు చేపట్టాల్సిన ఇతర పనులపై అధికారులతో చర్చించారు. కూర్మనాథుడి దర్శనానంతరం శాలిహుండం కొండపై జాతర ఏర్పాట్లు పరిశీలించారు. ఆయన వెంట దేవాదాయశాఖ ఏసీ ప్రసాద్ పట్నాయక్, ధర్మకర్త మధురెడ్డి, సీఐ పైడపునాయుడు, సర్పంచి కొంక్యాణ ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

మధ్యవర్తిత్వంతో సమన్యాయం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వం ద్వారా సత్వర పరిష్కారంతో పాటు సమన్యాయం లభిస్తుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం మధ్యవర్తిత్వంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు కక్షిదారులకు అవగాహన కల్పించి.. ఇరువర్గాలను రాజీకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ శిక్షకులు, అడ్వకేట్‌లు వి.పి.తన్‌కచన్, పి.జి.సురేష్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తంగి శివప్రసాదరావు, పిట్టా దామోదరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కార్గిల్ పార్కు పనులు వేగవంతం చేయండి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం హెచ్‌బీ కాలనీలో చేపడుతున్న కార్గిల్ పార్కు పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. బుధవారం పార్కు పనులను పరిశీలించిన ఆయన సిబ్బందికి సూచనలు చేశారు. బ్యాడ్మింటన్, పికెల్‌బాల్, బాక్స్ క్రికెట్ కోర్టులు, ఇతర నిర్మాణాలు క్రీడాకారులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా.. నాణ్యతతో నిర్మించాలని ఆదేశించారు. ఓపెన్ థియేటర్‌తో పాటు కార్గిల్ యుద్ధ చరిత్ర తెలిసేలా నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమాధికారి శైలజను ఆదేశించారు.

EENADU e Classifieds

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

HOUSE FOR SALE

Independent House for Sale in 4 Cents Visakha B Colony Srikakulam Contact : 9849673855.

JOBS

శ్రీకాకుళంలోగల స్కానింగ్ & డయాగ్నోస్టిక్ సెంటర్లో టైపిస్ట్‌గా పనిచేయుటకు MS వర్డ్ / టైపింగ్ అనుభవంగల యువతులు కావలెను ✆ 9441123788.

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్ ఉచితం 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232328

శ్రీరామ్ లైఫ్‌ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్స్‌గా టెక్కలి పలాస పాలకొండ రణస్థలం మండలాల్లో పనిచేయుటకు Q:డిగ్రీ 2yr Exp 25-35 ఏజ్ గలవారు కావలెను జీతం 25000/-+TA, DA ఇన్సెంటివ్ కలదు ఇంటర్వ్యూ 2-2-26 ✆9441622775

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. Weekly 5000 to10,000 సంపాదించుకునే అవకాశం. ✆ 79951 40296

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

పాడి రైతుకు వరం..

మినీ గోకులం

– న్యూస్‌టుడే, రణస్థలం

పాడి పశువుల వసతికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. గతంలో పల్లెల్లో పశువుల పాకలు వేసి అక్కడే వాటికి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసేవారు. ఆర్థిక భారం మోయలేక రైతులు వెనకడుగు వేయడంతో వాటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దీన్ని గుర్తించిన ఎన్డీయే ప్రభుత్వం గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా గోకులం షెడ్ల నిర్మాణానికి అవకాశమివ్వగా.. విశేష స్పందన లభించింది. తర్వాత వైకాపా ప్రభుత్వం నిలిపేయగా.. కూటమి సర్కారు 'మినీ గోకులం' పేరుతో పునరుద్ధరించింది. పల్లె పండుగ 2.0లో పనులు చేస్తున్నారు.

పథకం వివరాలిలా..

పశువులు	యూనిట్ ధర (రూ.లక్షల్లో..)	ప్రభుత్వ సాయం
2	1.15	1.03
4	1.85	1.66
6	2.00	1.80

వీఎన్‌పురంలో నిర్మించిన గోకులం షెడ్డు

- పశువుల సంఖ్యను బట్టి షెల్టర్ల ఏర్పాటుకు యూనిట్ ధర నిర్ణయించారు. 90 శాతం నిధులు ప్రభుత్వం సమకూర్చగా, 10 శాతం లబ్ధిదారులు పెట్టుకుంటున్నారు.
- జిల్లాలోని 912 గ్రామ పంచాయతీల్లో 1,245 గోకులం షెడ్లు నిర్మించాలని అధికారులు లక్ష్యం విధించగా.. రైతుల నుంచి మంచి స్పందన రావడంతో అదనంగా మరో 647 యూనిట్లు మంజూరు చేశారు.
- వాటిల్లో 1,480 నిర్మాణం ప్రారంభించగా.. 749 పూర్తి చేశారు. వీలైనంత త్వరగా లక్ష్యాన్ని చేరుకుంటామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ లవరాజు తెలిపారు.

ఏఎన్ఎం ఉద్యోగోన్నతుల్లో ఎస్టీలకు అన్యాయం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో ఏఎన్ఎంల ఉద్యోగోన్నతుల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, రిజర్వేషన్ నిబంధనలను ఉల్లంఘించి ఎస్టీలకు అన్యాయం చేశారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి ఆరోపించారు. బుధవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. 2019లో ఏఎన్ఎం పోస్టుల భర్తీలో స్థానిక ఎస్టీలకు కేటాయించిన కోటాను సరైన విధంగా చూపలేదన్నారు. సమాచారం హక్కు చట్టం(ఆర్‌టీఐ) వివరాల ప్రకారం ఉద్యోగోన్నతుల్లో 154 ఖాళీలున్నప్పటికీ ఎస్టీ అభ్యర్థులకు ఉద్యోగోన్నతులు నిరాకరిస్తున్నారని వివరించారు. జరిగిన అక్రమాలకు ఏసీబీ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సీనియార్టీ జాబితాను సరిదిద్దాలని కలెక్టర్‌ను కోరారు.

అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తేజేశ్వరరావు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: రెండో అదనపు జిల్లా న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్(టెన్యూర్)గా శివ్వాల తేజేశ్వరరావును నియమిస్తూ రాష్ట్ర న్యాయశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన 28 ఏళ్ల నుంచి జిల్లా న్యాయస్థానంలో న్యాయవాదిగా పని చేస్తున్నారు. ఈ కోర్టు పరిధిలో మూడేళ్ల కాలానికి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా న్యాయసేవలందించనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తంగి శివప్రసాదరావు, పిట్టా దామోదరరావు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

సమన్వయంతో పని చేయండి

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగేశ్వరస్వామి క్షేత్రం అభివృద్ధికి దేవాదాయశాఖ అధికారులు, పాలకమండలి సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఆలయ ప్రాంగణంలో పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రూ.20 లక్షలతో మాడ వీధుల నిర్మాణం, కరకట్టపై రూ.80 లక్షలతో సీసీ రహదారులు నిర్మించినట్లు తెలిపారు. ఈవో ఏడుకొండలు, పాలకమండలి అధ్యక్షుడు శివప్రసాద్ పాడి, తెదేపా మండలాధ్యక్షుడు వెలమల రాజేంద్రనాయుడు, సర్పంచి టి.సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణం చేస్తున్న శ్రీముఖలింగేశ్వరస్వామి పాలకమండలి సభ్యులు, చిత్రంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

పూర్తిస్థాయిలో ధాన్యం కొనాల్సిందే: దువ్వాడ

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకుంటే రైతుల తరపున ఆందోళనకు దిగుతామని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం లింగాలవలస పంచాయతీలో ఆయన పర్యటించారు. రైతులతో మాట్లాడి ఇబ్బందుల్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో గుట్టలుగా ధాన్యం బస్తాలు పేరుకుపోయాయని, ప్రభుత్వం సేకరించిన వాటికి సైతం కొన్నిచోట్ల ఇంకా ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు సమస్యలపై దృష్టి సారించకపోవడంతోనే ఈ పరిస్థితి ఎదురైందని పేర్కొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	165	285	305

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

శాస్త్రోక్తంగా సరస్వతీదేవికి కుంకుమ పూజలు

సరస్వతీదేవి పూజాపీఠం వద్ద మహిళలు సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు. రత్తకన్న నాయుడువీధి, ఒరియా వీధి కూడలిలో వసంతపంచమి నుంచి ఈ పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం కుంకుమార్చనలు జరిపారు. రెండు వీధుల మహిళలు, పెద్దలు, యువత పూజల్లో పాల్గొన్నారు. రాత్రి శాస్త్రీయ నృత్యప్రదర్శనలు చేశారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

తెరపై ఈనాడు

పలాసలో.. ఎస్వీ మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు హరిశంకర్: అనగనగా ఒక రాజు (మార్నింగ్, ఫస్ట్‌షో), భర్తమహాశయులకు విజ్ఞప్తి (మ్యాట్నీ, సెకండ్‌షో) **ఇచ్ఛాపురంలో..** పూర్ణ: మన శంకర వరప్రసాద్‌గారు, మణికంఠ ఎల్‌మ్యాక్స్: అనగనగా ఒక రాజు (మార్నింగ్, ఫస్ట్‌షో), భర్తమహాశయులకు విజ్ఞప్తి (మ్యాట్నీ, సెకండ్‌షో), **సోంపేటలో..** ఎస్ఎస్‌మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు, శివ: అనగనగా ఒక రాజు - న్యూస్‌టుడే బృందం

అల్పాహారం పంపిణీ

ఈనాడు కథనానికి స్పందన

డోకులపాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం ప్రధానోపాధ్యాయుడు సూర్యప్రకాశరావు సొంత ఖర్చులతో దోసకాయ, ఉల్లిపాయ ముక్కలు, శనగలతో కూడిన పౌష్టికాహారం అందించారు. డిసెంబరు 19న 'సత్తువ లేకుండా సత్తా చాటేదెలా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందిస్తూ వారం రోజులపాటు దీన్ని పంపిణీ చేస్తామన్నారు. మిగిలిన రోజులు మన ఊరు మన బడి ఎడ్యుకేషనల్ సొసైటీ, శ్రీస్నేహ కళామండలి సంఘం సంయుక్తంగా అల్పాహారం అందించనున్నట్లు ఆ సంఘాల ప్రతినిధులు రామకృష్ణ, శ్రీనివాసరావు, లోకనాథం, బాలు తెలిపారు. పీఎంసీ ఛైర్మన్ కర్రి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ సూచించారు. బుధవారం కవిటిలో ఉషోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శిబిరంలో వైద్యులు 216 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఉషోదయ యువజన సంఘం అధ్యక్షుడు ఆరంగి కృష్ణారావు, సర్పంచి లక్ష్మణరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాసుదేవు ప్రధాన్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బి.రమేష్ పాల్గొన్నారు.

వైద్య సేవలు పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

ఆక్రమించేస్తే.. ఆడుకునేదెలా..?

- న్యూస్‌టుడే, సోంపేట

సోంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానం ఆక్రమణలు తొలగించాలని క్రీడాకారులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. పట్టణ నడిబొడ్డున ఖరీదైన ప్రాంతంలో మైదానం ఉండటంతో ఇక్కడ అడుగు స్థలం రూ.4 లక్షల వరకు పలుకుతోంది. దీంతో ఆ ప్రాంతం వివిధ రూపాల్లో ఆక్రమణలకు గురైంది. వీటి తొలగింపు విషయమై దశాబ్ద కాలంగా క్రీడాకారులు, పాఠశాల యాజమాన్యం అధికారులను కోరుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

పట్టణం నడిబొడ్డున 75 సెంట్లకుపైగా మాయం

చిక్కిపోయిన క్రీడామైదానం

★ కూటమి ప్రభుత్వం వచ్చాక ఆక్రమణలు తొలగించాలంటూ వివిధ వర్గాల ప్రతినిధులు కలెక్టర్ మొదలు మండల స్థాయి అధికారుల వరకు వినతిపత్రాలు అందజేయడంతో కదలిక వచ్చింది. సర్వే నిర్వహించి ఎక్కడెక్కడ ఆక్రమణలున్నాయో మార్కింగు ఇచ్చేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. అందులో భాగంగా ప్రాథమికంగా పరిశీలించి కొంతమేర ఆక్రమణలున్నట్లు నిర్ధారించారు.

★ ప్రధాన రోడ్డుకు 10 అడుగుల దూరంలో మైదానం ఉండటంతో గతంలో సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు వేదికగా ఉపయోగపడేది. హైస్కూలు అర కి.మీ దూరంలో ఉండటంతో విద్యార్థులు ఇక్కడకు రావడం లేదు.

★ మొగిలికొత్తూరు సర్వే నంబరు 222లో విజయనగరం మాన్సాస్ సంస్థకు సంబంధించి 3.94 ఎకరాల భూమిని హైస్కూలుకు కేటాయించింది. చుట్టుపక్కల నివాసిత గృహాలు ఉండటంతో 75 సెంట్లకు పైగా భూమి ఆక్రమణలకు గురైనట్లు అధికారులకు ఫిర్యాదు అందింది.

★ ప్రస్తుతం దీన్ని ప్రైవేటు విద్యా సంస్థల పిల్లలే వినియోగిస్తున్నారు. ఏడాదికి నాలుగైదు సార్లు క్రికెట్ పోటీలు నిర్వహించేందుకు, క్రికెట్ ఆడేందుకు ఉపయోగిస్తున్నారు. క్రీడాకారులతోపాటు కొందరు పెద్దలు అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో మైదానం చదును చేసి ఉదయం, సాయంత్రం నడక, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు.

★ రూ.25 లక్షలతో మైదానం అభివృద్ధి చేసేందుకు రోటరీ సభ్యులు ముందుకు రాగా స్థల సమస్యతో నిలిచిపోయాయి. ప్రస్తుతం ఇండోర్ స్టేడియం నిర్వహణపరంగా కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

★ బీఎస్ కాలనీ, కొత్తపేట, కొత్తూరు వారి వీధులకు క్రీడామైదానం భూమి నుంచే రహదారి ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఇండోర్ స్టేడియం ఏర్పాటులో భాగంగా కొంతస్థలం వినియోగించాల్సి వచ్చింది. దీంతో విస్తీర్ణం తగ్గింది.

'క్రీడామైదానంలో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రహరీ నిర్మాణం చేపడితే మేలు. విషయాన్ని ఉన్నతాధికారులకు సమస్య వివరించామ'ని ప్రధానోపాధ్యాయుడు బి.మల్లేశ్వరరావు అన్నారు.

మురుగు వీడదు.. సమస్య తీరదు

సోంపేటలో పలు వీధుల నుంచి వచ్చే మురుగు బయటకు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల విద్యావనరుల కేంద్రం నుంచి ఎగువ భాగానికి కాలువ నిర్మించకపోవడంతో మురుగు నిలిచిపోతోంది. సమస్యపై పంచాయతీ అభివృద్ధి అధికారిణి ఎం.శాంతికుమారిని వివరణ కోరగా కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, త్వరలో పనులు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, సోంపేట

కష్టపడ్డారు.. గ్రూప్-2 సాధించారు

సూచిక: ✪ పేరు ▼ ఊరు ☛ తల్లిదండ్రులు ★ సాధించిన ఉద్యోగం: ❒ కుటుంబ నేపథ్యం

✪ దివాకర్
▼ బూర్జపాడు (ఇచ్ఛాపురం మండలం)
☛ ఉమాపతి (లేటు), లోలాక్షి, భార్య: ప్రభ
★ జూనియర్ అసిస్టెంట్ (బీసీఏ)
❒ తల్లి వ్యవసాయ కూలీ

✪ మాదిన స్నేహ
▼ పెద్దశ్రీరాంపురం(కంచిలి)
☛ మన్మథరావు, పద్మావతి
★ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్
❒ వ్యవసాయం

✪ శిష్టు బాలకృష్ణ
▼ గుల్లలపాడు(వజ్రపుకొత్తూరు)
☛ శిష్టు చంద్రయ్య, లేటు జయలక్ష్మి
★ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేటివ్ (సీసీఎల్ఏ)లో అధికారి
❒ వ్యవసాయ ఆధారిత కుటుంబం

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం, కంచిలి గ్రామీణం, వజ్రపుకొత్తూరు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: ఇచ్ఛాపురం పుర పరిధి వసంతంవీధి కూడలిలో కల్వర్టుపై సిమెంటు పలకలు సక్రమంగా లేక ఇబ్బంది పడుతున్నాం. - పి.రామారావు, ఇచ్ఛాపురం

సమాధానం: కాలువ శుభ్రం చేయడానికి పలకలు తొలగించారు. పరిశీలించి సిబ్బందితో సరి చేయిస్తాం. - ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

వృథాగా భవనాలు..



కవిటి మండలం యర్రగోవిందపుట్టుగ గ్రామంలో పాఠశాల భవనాలు వృథాగా ఉన్నాయి. గతంలో ఇక్కడ ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నప్పుడు 5 భవనాలు నిర్మించారు. ప్రస్తుతం పిల్లలు తగ్గిపోవడంతో ప్రాథమిక పాఠశాలగా మారడంతో భవనాలు వృథాగా ఉండిపోయాయి. దీనిపై ఎంఈవో ధనంజయ మజ్జిని వివరణ కోరగా పరిశీలించి ఇతర అవసరాలకు వినియోగిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

పేద విద్యార్థులకు అండ

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: పేద విద్యార్థులకు హైదరాబాద్ చింతామణి ట్రస్ట్ అండగా నిలుస్తోందని సర్పంచి పూడి లక్ష్మణరావు అన్నారు. బుధవారం కవిటి పంచాయతీలోని 9 మంది నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులకు ట్రస్ట్ ద్వారా రూ.2 లక్షలు ఆర్థిక సాయం చింతామణి ఆలయ ప్రాంగణంలో అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ ఇందిరాదేవి ఔనత్యాన్ని అందరూ కొనియాడారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు బి.రమేష్, మాజీ సర్పంచులు బి.వెంకటేశ్వరరావు, ఆరంగి మధు, పాండవ శేఖర్, పి.లక్ష్మణమూర్తి, బి.సురేష్, ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రెపరెపలాడుతున్న జాతీయ పతాకం

ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ ముఖద్వారంలో జాతీయ పతాకం రెపరెపలాడుతోంది. అమృత్ భారత్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పెద్ద రైలునిలయాల్లో ఏర్పాటు చేసినట్లే ఇచ్ఛాపురం స్టేషన్‌లోనూ భారీ జాతీయ పతాకం ఏర్పాటుచేశారు. ముఖద్వారానికి ఎదురుగా వంద అడుగుల ఉక్కు స్తంభాన్ని అమర్చి, భారీ పతాకాన్ని కొలువుదీర్చారు. పట్టణంలో పలు వీధుల నుంచి దీన్ని వీక్షించొచ్చు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కాలువల్లో వ్యర్థాలు వేస్తే చర్యలు

పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లోని కాలువల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవని పుర కమిషనర్ ఇ.శ్రీనివాసులు హెచ్చరించారు. జంటపట్టణాల పరిధిలో కె.టి.రోడ్డులో కాలువల్లో మురుగు తొలగింపు పనులను బుధవారం పరిశీలించారు. ప్రధాన కాలువల్లో మురుగు ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. శానిటేషన్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పలాస

చెత్త సేకరణకు తొలగిన ఇబ్బంది



ఇచ్ఛాపురం పురపాలక సంఘంలో ఇంటింటి చెత్త సేకరణకు కొత్తగా పది తోపుడు బండ్లు వచ్చాయి. పుర సాధారణ నిధులతో వీటిని కొనుగోలు చేశారు. గతంలో 46 తోపుడు బండ్లు ఉండగా, 10కి పైగా తుప్పుపట్టి, శిథిలం కావడంతో వాటి స్థానంలో కొత్తవి తీసుకొచ్చారు. ప్రస్తుతం 45 బండ్లు ఉన్నాయని, అన్ని వీధుల్లోనూ తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించేందుకు వినియోగిస్తామని కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు. చెత్తను రోడ్డుపైనా, కాలువల్లో వేయొద్దని, తమ సిబ్బంది సేకరిస్తారని పారిశుద్ధ్య అధికారి పి.ఉపేంద్ర కుమార్ ప్రజలను కోరారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మలుపులు.. ప్రమాద ఘంటికలు

బలరాంపురం, కమలాయిపుట్టుగ, రాజపురానికి వెళ్లే రోడ్డులో మలుపు వాహనదారులను భయపెడుతోంది. మూడురోడ్ల కూడలి కావడం మరో వైపు రోడ్డుపై రాళ్లు తేలడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ జేఈ ధనంజయను వివరణ కోరగా రోడ్డు కోసం అంచనాలు పంపించామని, మంజూరు కాగానే పనులు ప్రారంభించి సమస్య పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

బోధనకే పరిమితం చేయండి..

ఎంఈవోలకు వినతిపత్రం అందిస్తున్న ఏపీటీఎఫ్ ప్రతినిధులు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీటీఎఫ్-257 కవిటి మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎంఈవోలు ధనంజయ మజ్జి, ఎస్.రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ పనులను వీలైనంత వరకు తగ్గించాలని, ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. సర్వీస్ రిజిస్టర్లు అప్‌డేట్, ఎన్నికల డ్యూటీకి సంబంధించిన ఈఎల్‌లు మంజూరు చేయాలన్నారు. ఏపీటీఎఫ్ కవిటి మండల శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకలికి ఆరాటం.. కొంగలకు ప్రాణ సంకటం!

ఈ కొంగలకు దుక్కు పొలంలో లభించిన ఆహారంతో ఆకలి తీర్చుకోవాలనే ఆరాటమే తప్ప.. ట్రాక్టర్ కింద పడితే ప్రాణాలు పోతాయని తెలియదేమో. ఇది వజ్రపుకొత్తూరు మండలం రిట్టపాడు సమీప పొలంలో ఓ రైతు ట్రాక్టరుతో దుక్కు వేస్తుండగా.. వందల కొంగలు వెంబడించి, తర్వాత బయటకు వస్తున్న వానపాములు, చిన్న చిన్న పురుగులను తినేందుకు పోటీ పడుతున్నాయి. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

అలరించిన హరికథా గానం

లొళ్లపుట్టుగలో వెలసిన కల్యాణ వేంకటేశ్వర స్వామి 45వ తిరు కల్యాణ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎంవీ సింహాచలం శాస్త్రి భాగవతార్ హరికథా గానం శ్రోతులను అలరించింది. త్యాగరాజు స్వామి జీవిత చరిత్రను వివరించారు. వయోలిన్ లొళ్ల జయరాం, మృదంగం బొంతలకోటి సత్యవరప్రసాద్ సహకార వాయిద్యాలు అందించారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఇదేనా పరిసరాల శుభ్రత?

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో హరిజన వీధి కూడలి వద్ద బావి పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. అక్కడికి వెళ్లేందుకు కాలువలపై పలకలు సక్రమంగా లేకపోవడం, బావి చుట్టూ మట్టి పేరుకుపోవడంతో నీరు సేకరించేందుకు స్థానికులు అవస్థలు పడుతున్నారు. బావి వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని పారిశుద్ధ్య విభాగ ఇన్‌ఛార్జి వెంకటేశ్ తెలిపారు. - న్యూస్‌టుడే, పలాస

ఇచ్ఛాపురంలో రైతు బజారు ఏర్పాటుకు ప్రతిపాదనలు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురంలో రైతు బజారు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి.మణిచంద్ర ప్రకాశ్ తెలిపారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన ఆరో సాధారణ సమావేశం నిర్వహించారు. ఇందులో సభ్యులు రైతు బజారు ఏర్పాటుపై చర్చించి, ఇచ్ఛాపురంలో ఏర్పాటుకు తీర్మానం చేసి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించడానికి నిర్ణయించారు. ఆదాయ, వ్యయాలపై చర్చించారు. వైస్ ఛైర్మన్ దాసరి శేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

ఈ-గవర్నెన్స్‌పై శిక్షణ.. పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: పలాస మండల పరిషత్తు కార్యాలయంలో ఈ-గవర్నెన్స్, ఈ-ఆఫీస్, పీజీఆర్ఎస్, ఈ-గ్రామ్ స్వరాజ్ అభియాన్, మేరీ పంచాయతీ అప్లికేషన్, వాట్సాప్ గవర్నెన్స్ తదితర అంశాలపై డీపీఆర్సీ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్లు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఏవోలకు శిక్షణ ఇచ్చారు. కాగితాలతో పనిలేకుండా ఆన్‌లైన్ ద్వారానే పరిపాలన, ప్రజలకు సేవలు అందించేందుకు అనుసరించాల్సిన విధానాలపై శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో వసంతకుమార్, ఎంవోటీలు ఆనందరావు, గోపీనాథరావు పాల్గొన్నారు.

అధిక మోతాదు మందులతో నష్టం

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: జీడి పంటకు అధిక మోతాదు పురుగు మందుల వినియోగంతో నష్టం జరుగుతుందని ఉద్యాన శాఖాధికారి శంకర్‌దాసు సూచించారు. పీఎంపురం, అమలపాడులో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. జీడి దిగుబడులపై అవగాహన కల్పించారు. పురుగు మందుల వాడకం-పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సర్పంచి గొరకల వసంతస్వామి, వ్యవసాయాధికారి ధనంజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

పీఎంపురంలో జీడి రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానశాఖాధికారి శంకర్‌దాసు

శరవేగంగా పుర కార్యాలయానికి మరమ్మతులు



ఇచ్ఛాపురం పురపాలక సంఘ భవనానికి సుదీర్ఘకాలం తర్వాత మరమ్మతులు చేస్తున్నారు. 2013లో కౌన్సిల్ సమావేశ మందిరం, పురాధ్యక్షులు, కౌన్సిలర్లు వేచి ఉండే గదులకు మరమ్మతు పనులు చేపట్టారు. తాజాగా రూ.13 లక్షలతో పనులు జరిపిస్తున్నారు. ఆర్థిక సంఘ ప్రణాళికేతర నిధులు దీనికి కేటాయించారు. ప్రస్తుతం భవనానికి ఉన్న కిటికీలు తొలగించి, కొత్తవి అమర్చుతున్నారు. సమావేశ మందిర సభావేదిక నూతనంగా నిర్మిస్తున్నారు. పైకప్పు అలంకరణ (సీలింగ్), విద్యుత్తు దీపాల అమరిక, పంకాలు ఏర్పాటుచేయనున్నారు. ఇవన్నీ పై అంతస్తులో కాగా, దిగువ కార్యాలయ విభాగాల వద్ద కూడా మార్పులు చేస్తున్నారు. పై భాగంలో పిట్టగోడ నిర్మాణం చేపడుతున్నారు. కార్యాలయ అంతర్గత రహదారి అధ్వానంగా ఉందని, దీనిని కూడా అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

తప్పుడు ప్రచారాలపై ఫిర్యాదు

కాశీబుగ్గ, వజ్రపుకొత్తూరు, మందస, న్యూస్‌టుడే: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతోపాటు ఆమె భర్త, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెదేపా నాయకులు కోరారు. ఈ మేరకు కాశీబుగ్గ, వజ్రపుకొత్తూరు, మందస పోలీసులకు ఆయా ప్రాంతాల స్థానిక నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. రాజకీయ దురుద్దేశంతో ఎమ్మెల్యే, కుటుంబ సభ్యుల ప్రతిష్ఠను దెబ్బ తీసే ప్రయత్నం చేస్తుండటంపై మండిపడ్డారు. తెదేపా పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, ఏఎంసీ ఛైర్మన్ మల్లా శ్రీనివాసరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు, గాలి కృష్ణారావు మోహనరావు, బి.దుర్యోధనరావు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదరించిన ప్రాంతం.. అనాథగా మిగిలింది

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఒకప్పుడు గోదావరి జిల్లాల నుంచి ఒడిశాలోని భువనేశ్వర్ వరకు యువత, నిరుద్యోగులకు చదువులతో నిమిత్తం లేకుండా, వారి సామర్థ్యాన్ని అనుసరించి ఇచ్ఛాపురం రవాణారంగ కేంద్రం ఉపాధినిచ్చేది. సుమారు 550 ట్రాన్స్‌పోర్టు కంపెనీలు, 400 వరకు లారీ సప్లై ఆఫీసులు, ఇతర అనుబంధ సంస్థలు, వేల సంఖ్యలో వ్యాపార కేంద్రాలుండేవి. నిత్యం రూ.కోట్లలో లావాదేవీలు జరిగేవి.

పాలకులకు పట్టని రవాణారంగ కేంద్రం

● దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల వారూ ఇక్కడ కనిపించేవారు. ముంబయి, చెన్నై, కోల్‌కతా, దిల్లీ మహానగరాల్లోని రవాణా సంస్థలకు ఆంధ్రా బోర్డర్ మంచి గుర్తింపుగా ఉండేది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 20వేలమందికి ఉపాధిని అందించిన కేంద్రం ఇదే.

● 1965లో 5 సంస్థలతో ప్రారంభమైన రవాణారంగ కేంద్రం కొద్దికాలానికే, దేశంలో కేంద్రీకృత రవాణారంగ కేంద్రంగా రెండోస్థానం పొందింది. మొదటిస్థానంలో ఉత్తర్‌ప్రదేశ్ ఉండేది.

● రూ.కోట్లు చేతులుమారే ప్రాంతంలో ప్రస్తుతం రూపాయి కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం 50లోపు కంపెనీలు, లారీ సప్లై ఆఫీసులున్నాయి.

సుమారు పది మందికి ఉపాధినిచ్చే తూనిక యంత్రం.. మొక్కల మధ్యలో చేరి

● నాడు గోదామును రోజు అద్దెకు ఇచ్చేవారు. ఒకరి సరకు తీయగానే, మరో కంపెనీ అద్దెకు తీసుకుని నిల్వ చేసేది. ఇప్పుడు గోదాములన్నీ కళావిహీనంగా, శిథిలావస్థలో ఉన్నాయి. వ్యాపార కేంద్రాల పరిస్థితి అలానే తయారైంది.

● గతంలో ఈ కేంద్రంలో పని చేసే వారికి ఉపాధి లేకుండా పోయింది. వారిపై గంజాయి అక్రమార్కులు వల విసిరి, పనులు చేయించుకుంటున్నారు. ఇలాంటివి మరింత పెరగకుండా ఉండాలంటే, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి.

● గతంలో ప్రభుత్వ ఐటీఐ సంస్థను ఇచ్ఛాపురంలో నెలకొల్పేందుకు ప్రతిపాదించారు. అది జరిగి ఉంటే, వెల్డింగ్, ఫిట్టర్, ప్లంబర్ తదితర పనుల్లో శిక్షణ పొంది విదేశాలకు వెళ్లడమో, స్వయం ఉపాధి పొందడమో జరిగేది.

● ఉద్దానంలో లభించే కొబ్బరి ఉత్పత్తులు, అనుబంధ సాగు దిగుబడులకు మార్కెట్ అవసరం. వాటి నుంచి లఘు పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించొచ్చు. తద్వారా రైతులకు, యువతకు ఆదాయ మార్గాలు వృద్ధి చెందుతాయి.

ప్రణాళికగా చేస్తే.. యువతకు నైపుణ్య శిక్షణను ప్రభుత్వం ద్వారా ఇప్పించి, వారి స్వశక్తితోనో, ఇతర ప్రాంతాలకు వెళ్లో కుటుంబ పోషణ చేసుకోగలరు. ప్రస్తుతం ఉన్న కేంద్రాలకు అయినా ప్రోత్సాహమందివ్వాలి. మత్స్యకారులు, రైతుల ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు చేరవేసేలా ఈ రవాణారంగ కేంద్రాన్ని తీర్చిదిద్దితే వేలాది మందికి ఉపాధి లభిస్తుంది. - సాలిన మామయ్య, రవాణారంగ కేంద్ర ప్రతినిధి, ఇచ్ఛాపురం

మృతులకు సంతాపం



మార్కండేయ (పాత చిత్రం)

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈదుపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మార్కండేయ బిసాయి(59) మంగళవారం రాత్రి అస్వస్థతకు గురై మృతి చెందారు. కవిటి మండలం కుసుమపురం గ్రామానికి చెందిన ఈయన ఈదుపురం పాఠశాలలో అయిదేళ్లగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన కిడ్నీ సమస్యతో బాధపడుతూ డయాలసిస్ చేసుకుంటునే విధులకు హాజరవుతున్నారు. ఆయన మృతికి ఎంఈవోలు కురమార అప్పారావు, విశ్వనాథం, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాలు సంతాపం తెలిపారు.



గుణవంతు (పాత చిత్రం)

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: పలాస మండలం బొడ్డపాడుకు చెందిన రైతు కూలీ, రజక సంఘాల నాయకుడు రాజాం గుణవంతు(78) అనారోగ్యం కారణంగా బుధవారం మృతి చెందారు. ఈయన కొన్నాళ్లపాటు ఉద్యమంలో పనిచేస్తూ అజ్ఞాతంలో, అనంతరం కొన్నాళ్లు జైలు జీవితం గడిపారు. గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఈయన మృతికి సంతాపం తెలిపారు.

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

తరచూ ఇంతే.. మురుగుతో చింతే

టెక్కలి ఎన్టీఆర్ నగర్‌లోని రహదారి మధ్యలో మురుగు నిల్వ ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే కాలనీకి చెందిన ఓ వ్యక్తి ఇటీవల ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఆ మురుగులో పడిపోవడంతో ఎడమకాలు విరిగిపోయింది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు స్పందించాలని కోరుతున్నారు. చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, టెక్కలి

కొత్తూరు కోర్టు ఏజీపీగా శ్రీరామదూతం

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు కోర్టు ఏజీపీగా **ఎల్.శ్రీరామదూతం** నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి నుంచి బుధవారం ఉత్వర్వులు వెలువడినట్లు ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నందిగాం మండలం రధజనబొడ్డపాడు గ్రామంలోని ప్రధాన వీధిలో కాలువలేక మురుగు నీరు రహదారిపై పారుతోంది. దుర్గంధం, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. **- ఎ.వాసు, స్థానికుడు**

★ ఈ విషయాన్ని సర్పంచి దృష్టికి తీసుకెళ్లి, కాలువల నిర్మాణానికి కృషి చేస్తాం. - **సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి, రధజనబొడ్డపాడు**

?: కర్లపూడి గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం మోటారు 6 నెలలుగా పనిచేయడం లేదు. మరమ్మతులు చేపట్టి తాగునీరందించాలి. **- గంటం విజయకుమార్, స్థానికుడు**

?: క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- రాఘవ, పంచాయతీ కార్యదర్శి, కర్లపూడి** – న్యూస్‌టుడే, నందిగాం

ఎఱ్ఱ చెరువు పనుల పరిశీలన

పాతపట్నంలోని ఎఱ్ఱ చెరువును అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. అధికారులతో కలిసి కాసారం పనులను బుధవారం ఆయన పరిశీలించారు. తటాకం చుట్టూ ప్రస్తుతం వాకింగ్ ట్రాక్ నిర్మిస్తున్నారు. చెరువును భవిష్యత్తులో సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కూటమి నాయకులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

నిరంకుశ చట్టాలను రద్దుచేయాలి

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు

టెక్కలి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిరంకుశ చట్టాలను రద్దుచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టం (వీబీజీ రామ్‌జీ)ని పునరుద్ధరించాలన్నారు. ఈనెల 30న గ్రామాల్లో ప్రతిజ్ఞలు, సంతకాల సేకరణ చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొల్లి ఎల్లయ్య, లక్ష్మణరావు, ఈశ్వరరావు, వాసుదేవరావు, షణ్ముఖరావు పాల్గొన్నారు.

ఏసీ టెక్నీషియన్ కోర్సు ప్రారంభం

టెక్కలి పట్టణం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏసీ టెక్నీషియన్ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నెలరోజుల కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన వారికి ధ్రువపత్రాలు అందిస్తామన్నారు.

సాధనకు సవాలక్ష అడ్డంకులు

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

టెక్కలిలో అభివృద్ధికి నోచుకోని ఎన్టీఆర్ క్రీడావికాస కేంద్ర మైదానం

యువతలో క్రీడా నైపుణ్యం, ఆటలంటే ఆసక్తి ఉన్నప్పటికీ సరైన మైదానం లేక ముందడుగు వేయలేకపోతున్నారు. గోతులు, రాళ్లు తేలిన క్రీడా స్థలాల్లో సాధనకు సవాలక్ష అడ్డంకులు ఎదురవుతున్నాయి. టెక్కలిలోని ఎన్టీఆర్ క్రీడావికాస కేంద్ర మైదానం అభివృద్ధి కలగానే మిగిలింది. ఇక్కడ 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్ నిర్మించాలని ఏళ్లుగా క్రీడాకారులు, శిక్షకులు కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు.

మరుగున పడిన ప్రతిపాదన

మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో రూ.2.10 కోట్లు వెచ్చించి టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో 2019, జనవరి 1న ఎన్టీఆర్ క్రీడావికాస కేంద్రాన్ని ప్రారంభించారు. ఇండోర్ స్టేడియం, పెవిలియన్ భవనం నిర్మించారు. మైదానంలో కొంతమేర అభివృద్ధి పనులు చేపట్టారు. పక్కనున్న ఐదెకరాల దేవాదాయశాఖ భూమిని క్రీడా మైదానానికి బదలాయించి పూర్తిస్థాయి వసతులు కల్పించాలనుకున్నారు. 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్‌తో పాటు కబడ్డీ, వాలీబాల్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్ కోర్టులు నిర్మించాలని ప్రతిపాదన చేశారు. రెవెన్యూ, క్రీడాభివృద్ధి అధికారులు అప్పట్లో కసరత్తు చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం దీని గురించి పూర్తిగా పట్టించుకోలేదు.

క్రీడాకారుల ఎదురుచూపులు

జిల్లాలో అథ్లెటిక్స్ పోటీల్లో ఎప్పుడూ టెక్కలి, ఇచ్ఛాపురం క్రీడాకారులే ప్రతిభ చూపుతుంటారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాల పంట పండిస్తున్నారు. జిల్లా కేంద్రంలో తప్ప మరెక్కడా 400 మీ. ట్రాక్ లేకపోవడంతో క్రీడాకారులు వ్యయ, ప్రయాసలతో పోటీలకు వెళ్లాల్సి వస్తోంది. దీన్ని అభివృద్ధి చేస్తే చుట్టుపక్కల నియోజకవర్గాల క్రీడాకారుల సాధనకు సైతం అనుకూలంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

తరచూ గాయపడుతున్నాం

మైదానం సాధనకు అనుకూలంగా లేక తరచూ గాయపడుతున్నాం. క్రీడాకారులతో పాటు రక్షణ రంగ ఉద్యోగాల సాధనకు నిత్యం ఇక్కడికి వచ్చేవారి సంఖ్య అధికమవుతోంది. ఆటస్థలం అభివృద్ధితో పాటు వ్యాయామశాల వినియోగంలోకి తీసుకొస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

\- అనూష, అథ్లెటిక్స్ క్రీడాకారిణి, టెక్కలి

నిధులు మంజూరయ్యాయి

టెక్కలిలో ఎన్టీఆర్ క్రీడావికాస కేంద్రం అభివృద్ధికి ఇటీవల నిధులు మంజూరయ్యాయి. అథ్లెటిక్ ట్రాక్ ప్రతిపాదన ఏ స్థాయిలో నిలిచి పోయిందో పరిశీలించి, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. వారి ఆదేశాల మేరకు ముందుకెళ్తాం.

\- మహేశ్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి

వెంకటాపురంలో అధికారుల పర్యటన

కొత్తూరు, న్యూస్‌టుడే: వెంకటాపురం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన మండపం కొంతమేర స్థానికులు తవ్వేసిన ఘటన రెండు రోజుల కిందట వెలుగుచూసింది. సమస్య బుధవారం రెవెన్యూ, పోలీసు అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో తహసీల్దార్ జోగారావు, ఎస్ఐ వెంకటేశ్, ఇతర సిబ్బంది వెంకటాపురంలో పర్యటించి, వివరాలు తెలుసుకున్నారు.

కనిపించడం లేదా.. నీటి వృథా..!

నరసన్నపేట మండలం బడ్డవానిపేట సమీపంలో పోలాకి కాలువ వంతెన వద్ద లుకులాం సమగ్ర రక్షిత నీటి పథకం పైపులైన్ పగిలి పోయింది. దీంతో తాగునీరు వృథాగా పోతోంది. కొన్ని రోజులుగా పరిస్థితి ఇలాగే ఉందని, తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని శివారు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. సమస్యను గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ కనకేశ్వరరావు వద్ద ప్రస్తావించగా. . వృథా అరికడతామన్నారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

బోరు మంటున్నా బాగుచేయరా.!

నందిగాంలోని కర్లపూడి పంచాయతీ పోతులూరు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి ఎదురుగా ఉన్న చేతి పంపు సుమారు 5 నెలలుగా పనిచేయడం లేదు. దీంతో తాగునీటికి తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే బోరు బాగు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రాఘవను వివరణ కోరగా.. క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తెలియజేస్తామని స్పష్టం చేశారు. – న్యూస్‌టుడే, నందిగాం

ఎప్పుడు వెళ్లినా డబ్బులు రావు

సారవకోటలోని ఎస్బీఐ ఆవరణలో ఉన్న ఏటీఎం పనిచేయక ఇబ్బందులు పడుతున్నట్లు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసరమైనా బ్యాంకుకు వెళ్లి నగదు తెచ్చుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. 10 రోజులుగా పరిస్థితి ఇలాగే ఉందని వాపోతున్నారు. ఈ విషయమై సారవకోట ఎస్బీఐ శాఖ మేనేజర్ శ్రీను మాట్లాడుతూ.. నగదు నిల్వలు లేక పనిచేయడం లేదని, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, సారవకోట

నిరుపయోగం.. శ్రద్ధ పెడితే ఉపయోగం

కొత్తూరు మండలం వీరనారాయణపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు లేక మూతపడింది. గ్రామంలోని పిల్లలు ప్రైవేటు విద్యాలయాల బాట పట్టడంతో ఈ పరిస్థితి నెలకొంది. భవనం నిరుపయోగంగా ఉందని, అధికారులు స్పందించి దానిని సామాజిక భవనంగా ఉపయోగించుకుంటే మేలు జరుగుతుందని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంఈవో కె.గోవిందరావు పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, కొత్తూరు

ప్రైవేటు స్థలం కాదు.. ప్రయాణ ప్రాంగణం

కోటబొమ్మాళి మండలం కొత్తపేట సర్వీసు రహదారిలోని ప్రయాణ ప్రాంగణంలో కొంత మంది ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిలుపుదల చేస్తుండటంతో అవస్థలు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. ప్రైవేటు స్థలంలా కాంప్లెక్స్‌ను వినియోగించు కోవడంతో బస్సులు వచ్చేంత వరకు బయటే వేచి ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇక్కట్లు తీరుస్తామని టెక్కలి ఆర్టీసీ డీఎం శ్రీనివాసరావు చెప్పారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడిగా ఎన్నిక

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: జాతీయ బీసీ సంక్షేమ సంఘ మండల కమిటీ అధ్యక్షుడిగా ఇప్పిలి కృష్ణారావు నియమితులయ్యారు. మెళియాపుట్టిలో బుధవారం సంఘ జిల్లా అధ్యక్షుడు కూటికుప్పల సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇప్పిలి జగదీశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి కన్నంనాయుడు పాల్గొన్నారు.

అధికారుల అత్యుత్సాహం తగదు

టెక్కలి, న్యూస్‌టుడే: సివిల్ వివాదాల్లో రెవెన్యూ, పోలీసు అధికారుల అత్యుత్సాహం తగదని సీపీఎం డివిజన్ కార్యదర్శి నంబూరు షణ్ముఖరావు అన్నారు. బుధవారం బాధితులతో తహసీల్దార్ సత్యంను కలిసి పరిస్థితి వివరించారు. చింతలగార రెవెన్యూ గ్రామం సర్వేనంబరు 7/2ఏలో 62 సెంట్ల భూవివాదానికి సంబంధించి తమ వద్ద ఉన్న ఆధారాలను సత్తారు ధనలక్ష్మి, గురువెల్లి పురుషోత్తం తహసీల్దార్ చూపించారు. న్యాయస్థానాల్లో వివాదం ఉండగా నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని షణ్ముఖరావు ఆరోపించారు.

వాడుక ఒడిశాలో.. మురుగు ఆంధ్రాలో..!

ఇదీ పరిస్థితి..

రాష్ట్రాలు వేరైనా పర్లాఖెముండి, పాతపట్నం పక్కపక్కనే కలిసే ఉంటాయి. పర్లాఖెముండి మీదుగా మహేంద్రతనయ నది పాతపట్నం వరకు ప్రవహిస్తోంది. పాతపట్నం మండల ప్రజలు తాగునీటికి దీని పైనే ఆధారపడుతున్నారు. పాతపట్నం, గోపాలపురం, బూరగాం, కాగువాడ, కొరసవాడ, సీదితో పాటు పలు గ్రామాల ప్రజలకు ఈ నదీ జలాలు ఎంతో కీలకం. అయినా ఒడిశాలో మురుగునీరు నేరుగా మహేంద్రతనయ నదిలో కలిసేలా అనుసంధానం చేస్తున్నారు.

ఒడిశా అధికారుల అనాలోచిత నిర్ణయం ఆంధ్రాలో ప్రజలకు నష్టం కలిగిస్తోంది. ఆంధ్ర, ఒడిశాలకు తాగు, సాగునీటిని అందిస్తున్న మహేంద్రతనయ నదిలో మురుగు విడిచి పెట్టేందుకు కాలువలు నిర్మిస్తుండటంతో నీరు కలుషితమై తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముందని పాతపట్నం మండల వాసులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

తీవ్ర ఇబ్బందులు

ఇప్పటికే గోపాలపురం మీదుగా వస్తున్న మురుగునీరు సమీపంలో ఉన్న రక్షిత పథకం నీటిని కలుషితం చేస్తోంది. జాతీయ రహదారికి ఆనుకుని పర్లాఖెముండి నుంచి పాతపట్నం వరకు మరో కాలువను నిర్మిస్తున్నారు. పనులు చివరి దశలో ఉన్నాయి. త్వరలో అనుసంధానం చేస్తే నేరుగా పాతపట్నం రక్షిత నీటి పథకం వరకు మురుగునీరు వచ్చి చేరుతుంది. వేసవిలో నదిలో నీటి నిల్వలు తగ్గితే వచ్చిన మురుగునీటి ద్వారా తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. భవిష్యత్తు తరాలకు నష్టం కలగకుండా ముందుగానే సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

పర్లాఖెముండిలో నిర్మించిన కాలువ

ఉన్నతాధికారులకు తెలియజేస్తాం

పాతపట్నం మేజర్ పంచాయతీతో పాటు పలు గ్రామాలకు రక్షిత నీరు మహేంద్రతనయ నది నుంచి సేకరిస్తున్నాం. ఈ నేపథ్యంలో ఒడిశా అధికారులు కాలువల ద్వారా మురుగునీరు నదికి అనుసంధానం చేస్తే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. – ఉదయ్, జేఈ, ఆర్‌డబ్ల్యూఎస్, పాతపట్నం

డిప్యుటేషన్ రద్దుచేయాలి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: తిర్లంగి ఆదర్శ ప్రాథమిక పాఠశాల నుంచి పెద్దరోకళ్లపల్లికి వెళ్లిన ఉపాధ్యాయురాలి డిప్యుటేషన్‌ను తక్షణమే రద్దుచేయాలని తిర్లంగి గ్రామస్థులు కోరారు. ఈమేరకు బుధవారం స్థానిక మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈవో తులసీరావుకు వినతి పత్రం అందజేశారు. విద్యా కమిటీ ఛైర్మన్ అశ్విని, వైస్ ఛైర్మన్ హేమలత పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిని కలిసిన అరుణ్‌కుమార్

కొత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యామంత్రి నారా లోకేశ్‌ను బుధవారం అమరావతిలో తెదేపా జిల్లా కార్యదర్శి ఎ.అరుణ్‌కుమార్ కలిశారు. పార్టీ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు పేర్కొన్నారు. కష్టపడి పనిచేయాలని లోకేశ్ సూచించారన్నారు.

పర్యవేక్షణ పెరగాలి

సారవకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయడానికి పర్యవేక్షణ పెంచాలని ఎంపీడీవో మోహన్‌కుమార్ సూచించారు. తన కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

వైభవంగా వార్షికోత్సవాలు

సారవకోట, ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: సారవకోటలో కొలువైన వల్లీదేవ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ ధర్మకర్త తులగాపు సింహాచలం, దాక్షాయణి దంపతులు పందిరి రాట వేసి ప్రారంభించారు. ★ ఎల్ఎన్‌పేట మండలం బొర్రంపేటలో బొర్ర శంకర గిరి క్షేత్రం వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కల్యాణం వైభవంగా నిర్వహించారు. మహిళల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

అపరాల సాగులో మెలకువలు పాటించాలి

జోనంకిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

జలుమూరు, న్యూస్‌టుడే: అపరాల సాగులో రైతులు మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని వ్యవసాయాధికారి కింజరాపు రవికుమార్ అన్నారు. జలుమూరు మండలం జోనంకిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సేంద్రియ ఎరువులు వినియోగించి భూసారాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఈవో కె.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు అభినందనలు

ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసినందుకు గానూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టరు గారి చేతుల మీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందుకున్న "గౌ॥శ్రీ కొర్రాయి శ్రీనివాసరావు" గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ...

ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు అందుకున్న

గౌ॥శ్రీ కొర్రాయి శ్రీనివాసరావు,

HM, GTWAH School, చిన్నబగ్గ

మామయ్య: సున్నాపురం రామారావు SA (Maths) లింగాలవలస అత్త: సున్నాపురం తులసమ్మ

చెల్లి: రోహిణి మేనల్లుడు: నేతాజీ

వదిన- అన్నయ్య: కొర్రాయి క్రిష్ణవేణి - కీ॥శే॥ అప్పారావు - సోమశేఖర్, వినీత

SA (Maths) కొరసవాడ Ag M.Sc., MBBS

అన్నయ్య: కొర్రాయి మోహన్ SA (PD) - ధనలక్ష్మి

తోటి తమ్ముడు: జంజక శ్రీను - మణి - నివదీప్, వాజ్ఞయిశ్రీ

SA (PD), PL పురం, SGT, అచ్చన్నాపురం

లేగ దూడల పోషణ లాభదాయకం

కోటబొమ్మాళి: నారాయణవలసలో ఉచితంగా మందులు అందిస్తున్న ఏడీ లోకనాథం

టెక్కలి పట్టణం, ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), జలుమూరు, న్యూస్‌టుడే: సంకర జాతి లేగదూడల పోషణ పాడి పరిశ్రమకు లాభదాయకమని డీఎల్‌డీఏ పశువైద్యురాలు పద్మావతి తెలిపారు. బుధవారం లింగాలవలస పంచాయతీ సతివాడ గ్రామంలో సంకరజాతి లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. పశువైద్యాధికారి మెట్ట పూర్ణచంద్రరావు ఉన్నారు. ✦ పశుసంవర్ధకశాఖ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలతో పాడిపరిశ్రమకు మేలు జరుగుతుందని ఏడీ లోకనాథం అన్నారు. తిలారు పశువైద్యశాల పరిధిలో నారాయణవలసలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పశువైద్యాధికారిణి ప్రజ్ఞాచైతన్య ఉన్నారు. ✦ జలుమూరు మండలం పెద్దదూగాంలో పాడి పశువుల టీకాల పంపిణీ కార్యక్రమంలోనూ ఏడీ లోకనాథం పాల్గొన్నారు.

కోరం లేక ఏఎంసీ సమావేశం వాయిదా

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలం మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహణలో స్పష్టత కొరవడింది. బుధవారం ఉదయం 10 గంటలకు ఏఎంసీ కార్యాలయంలో అధ్యక్షుడు ఎం.రామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు కార్యదర్శి అసిన్ ప్రకటించి, సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఏఎంసీ గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎం.గోవిందరావు కూడా హాజరవుతారని తెలియజేశారు. సభ్యులంతా వస్తారని కార్యాలయం వద్ద భోజన సౌకర్యం కూడా కల్పించారు. ఎమ్మెల్యే హాజరు కాకపోవడంతో కార్యవర్గ సభ్యుల్లో కొంతమంది మాత్రమే వచ్చి సంతకాలు చేసి వెనుదిరగడంతో ఎటువంటి చర్చ జరగలేదు. దీనిపై కార్యదర్శి మాట్లాడుతూ 20 సభ్యుల్లో 8 మంది మాత్రమే హాజరవడంతో కోరం లేక సమావేశం వాయిదా పడినట్లు చెప్పారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

కీ॥శే॥ డాక్టర్ కోరాడ సోమేశ్వరరావు గారు

జననం: 20-06-1947 మరణం: 19-01-2026

మీరు మా నుండి భౌతికంగా దూరం అయినా మీ జ్ఞాపకాలు మా నుండి వీడలేదు..

మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకురాలని మనసారా అశ్రునయనాలతో భగవంతుని ప్రార్థిస్తున్నాం.

భార్య: కోరాడ అరుణ మరియు కుటుంబ సభ్యులు

వైకుంఠ సమారాధన: తేది. 29-01-2026 గురువారం మధ్యాహ్నం 12.00 గం॥ల నుండి విశాఖపట్నంలో గల మా స్వగృహము నందు జరుపబడును. సెల్: 9880199580, 7396495577

దరఖాస్తుల ఆహ్వానం

నందిగాం, న్యూస్‌టుడే: స్థానిక అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మంజుల బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 19 తేదీ లోగా వాటిని పంపాలని పేర్కొన్నారు. 6 నుంచి 10 తరగతి వరకు మిగులు సీట్లు ఉన్నాయని ఆసక్తి గల అభ్యర్థులు వీటికి సైతం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

తెలుగు యువత అధ్యక్షుడిగా పోలినాయుడు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: పాతపట్నం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా బొత్తాడ సింగి గ్రామానికి చెందిన అంపిలి పోలినాయుడు నియమితులయ్యారు. బుధవారం పాతపట్నం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావును ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చునని డివిజనల్ ఉద్యాన శాఖాధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని శ్రీకృష్ణచంద్రపురంలో ఆయిల్ పామ్ రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం వంద శాతం రాయితీ అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖాధికారిణి ప్రియాంక పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి యోగా పోటీలు

పోలాకి, న్యూస్‌టుడే: మండల కేంద్రం పోలాకిలో తాడి దాలమ్మ, ఎర్రయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి యోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకుడు తాడి ఎర్రయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ స్థానిక గ్రామీణ బ్యాంకు ఎదురుగా ఉన్న గ్రంథాలయం వద్ద ఈ పోటీలు జరుగుతాయన్నారు.

జీవామృతంతో చీడపీడలు దూరం

నరసన్నపేట, న్యూస్‌టుడే: జీవామృతంతో చీడపీడలు దూరమవుతాయని తద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ శిక్షకుడు తోట రమణ తెలిపారు. మాకివలసలో బుధవారం ఘన, ద్రవ జీవామృతాల తయారీతో పాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు, ఐసీఆర్పీలకు అవగాహన కల్పించారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

పోలాకి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో అనర్థాలు తప్పవని పీహెచ్‌సీ విస్తరణాధికారి నల్లి రవికుమార్ అన్నారు. బుధవారం పరిషత్తు కార్యాలయంలో పోలీసులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ ఉద్యోగులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హెచ్.పద్మలత, ఎంపీడీవో రవికుమార్, ఐసీడీఎస్ అధికారిణి అనురాధ పాల్గొన్నారు.

సంఘాల బలోపేతానికి కృషి

సారవకోట, న్యూస్‌టుడే: మహిళా సంఘాల బలోపేతానికి ఈ- నారీ సీఆర్పీలు కృషి చేయాలని ఏపీఎం శ్రీనివాస్ బాబా సూచించారు. 10 సంఘాలకు ఒకరు చొప్పున నియమితులైన సీఆర్పీలకు స్థానిక సెర్ప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీసీలు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారి చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తున్న నరసన్నపేట MEO శ్రీ ఉప్పాడ శాంతారావు గారు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు స్వీకరిస్తున్న నరసన్నపేట MEO ఉప్పాడ శాంతారావు గారికి మా హార్దిక శుభాకాంక్షలు.

పైడి వెంకట రావు H.M., GHS, నరసన్నపేట	D. గోదావరిరాజు MPPS, న్యూ శివరామపురం
బరాటం రమాదేవి రిటైర్డ్ టీచర్, నరసన్నపేట	M. రాజారత్నం Z.P.H.S., దేశవానిపేట
H.M. & Staff మోడల్ ప్రైమరీ స్కూల్, మాకివలస	H.M & Staff మోడల్ ప్రైమరీ స్కూల్, మడపాం
బోర రాజేంద్రనాయుడు SA PS, GHS, నరసన్నపేట	పంగ రమేష్-హైమవతి Z.P.H.S., చిన్నబమ్మిడి
దంత లక్ష్మణరావు SA (B.S), GHS, నరసన్నపేట	పూడి మాలతి శ్రీధర్ MPPS, చింతువానిపేట
ధర్మాన శంకరనారాయణ H.M., MPPS, లుకలాం	మెరక శంకరరావు H.M., MPPS, బాలసీమ
H.M. & Staff MPPS, యారబాడు	B. బుచ్చిబాబు ZPHS, దేశవానిపేట
ఆవల అప్పన్న SA SS, ZPHS, బొరిగివలస	జామి రమేష్ H.M., MPPS, తండ్యాలవానిపేట

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

శ్రమించారు... కొలువులు సాధించారు..

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అర్ధరాత్రి విడుదల చేసిన గ్రూప్-2 తుది ఎంపిక జాబితాలో ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో పలు గ్రామాలకు చెందిన అభ్యర్థులు సత్తాచాటారు. రైతు, కూలీల కుటుంబాలకు చెందిన పలువురు వివిధ విభాగాల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల, పొందూరు గ్రామీణం, లావేరు, ఆమదాలవలస గ్రామీణం

- ☛ అన్నెపు శేషాద్రి నాయుడు
- ● తోలాపి(పొందూరు)
- ◆ అన్నెపు ధర్మారావు, జగదాంబ(ప్రభుత్వ ఉపాధ్యాయులు)
- ■ జూనియర్ అసిస్టెంట్ (డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్)
- ➡ ప్రభుత్వ ఉపాధ్యాయుడు

- ☛ మల్లిపెద్ది నీరజ
- ● బొంతలకోడూరు(ఎచ్చెర్ల)
- ◆ మల్లిపెద్ది లక్ష్మి(కూలీ)
- ■ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇన్ కోఆపరేటివ్ సొసైటీ
- ➡ ప్రైవేటు అధ్యాపకురాలు

- ☛ తమ్మినేని దుర్గాప్రసాద్
- ● చీమలవలస
- ◆ తమ్మినేని లక్ష్మి (కూలీ)
- ■ ఆడిటర్(ఆడిటింగ్ అండ్ ఫైనాన్స్ డిపార్టుమెంట్)
- ➡ కానిస్టేబుల్ (సైబర్‌క్రైం, విశాఖ)

- ☛ మీసాల సాయికుమార్
- ● మెట్టవలస(లావేరు)
- ◆ రాజారావు, సన్యాసమ్మ, (వ్యవసాయ కూలీలు)
- ■ పబ్లిక్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ జూనియర్ అసిస్టెంట్
- ➡ పోటీ పరీక్షలకు సన్నద్ధత

సూచిక: ☛ పేరు ● ఊరు ◆ తల్లిదండ్రులు ■ ఎంపికైన పోస్టు ➡ ప్రస్తుతం

వైభవంగా కమ్మసిగడాం జాతర

రణస్థలం, న్యూస్‌టుడే : కమ్మసిగడాం మహాలక్ష్మి అమ్మవారి జాతర బుధవారం వైభవంగా సాగింది. ఆలయానికి భక్తులు పెద్దఎత్తున పోటెత్తారు. పసుపు, కుంకుమలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు విద్యుద్దీపాలతో కళకళలాడుతున్నాయి.

పూజలందుకుంటున్న మహాలక్ష్మి అమ్మవారు

కలెక్టర్‌కు సత్కారం

అరసవల్లిలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించినందుకు జిల్లా యంత్రాంగాన్ని హోటల్ రెస్టారెంట్, బేకర్స్, ఫంక్షన్ హాల్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం సత్కరించారు. కలెక్టర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, డీఎస్‌వో సూర్యప్రకాశరావులను వారి కార్యాలయాల్లో కలిసి సన్మానించారు. సంఘ ప్రతినిధులు మురళి, నాగరాజు, తిరుమలరావు, శ్రీను, సతీష్, రాజశేఖర్, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

–న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

తెరపై ఈనాడు

✦ ఎస్‌వీసీ (రామలక్ష్మణ), కీర్తిక, సన్ మ్యాక్స్: **మన శంకరవరప్రసాద్ గారు** ✦ మారుతి: **దండోరా** ✦ కిన్నెర: **భర్త మహాశయులకు విజ్ఞప్తి** ✦ సూర్య: **అనగనగా ఒక రాజు** ✦ కీర్తన: **నారీ నారీ నడుమ మురారీ** ✦ సరస్వతి: **రాజాసాబ్.**

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మొక్కజొన్నపై మనసు

వ్యవసాయాధికారుల సూచనలతో రబీలో రైతుల ఆసక్తి

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి, ఆమదాలవలస గ్రామీణం, పొందూరు

సరుబుజ్జిలి: కొత్తకోట వద్ద సాగు చేస్తున్న మొక్కజొన్న పంట

ఆమదాలవలస నియోజకవర్గంలోని రైతులు వరిని ప్రధాన పంటగా సాగు చేస్తున్నా ప్రస్తుత కాలంలో పెట్టుబడులు, తెగుళ్లు, పురుగులబెడద అధికమై తీవ్రంగా నష్టపోతున్నారు. గిట్టుబాటు ధరలేక, ప్రకృతి వైపరీత్యాలతో అప్పులు తీర్చుకోలేని పరిస్థితిలో లబోదిబోమంటున్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి కలిగిన ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని అధికారుల సూచనలతో రబీలో మొక్కజొన్నపై దృష్టిసారిస్తున్నారు.

★ గతేడాది కంటే ఈ సంవత్సరం అధిక విస్తీర్ణంలో జొన్న సాగు చేస్తున్నారు. నీరు పుష్కలంగా ఉండటంతో పంట దిగుబడి బాగుంటుందని రైతులు భావిస్తున్నారు. గతేడాది ఎకరాకు 30 నుంచి 35 బస్తాలు దిగుబడి వచ్చినట్లు అధికారులు లెక్కల ప్రకారం అంచనా. ఈ ఏడాది అపరాల వైపు దృష్టి తగ్గించి ఈ పంటవైపు రైతులు మొగ్గు చూపారు.

★ సరుబుజ్జిలి మండలంలో షళంత్రి, కొత్తకోట, మర్రిపాడు, చాపలవలస, వీరమల్లిపేట, చిగురువలస, నక్కలపేట, రావివలస, యరగాం, పెద్దవెంకటాపురం, తెలికిపెంట, చిన్నకాకితాపల్లి, ఆమదాలవలస మండలంలో నిమ్మతొర్లాడ, కొత్తవలస, వంజంగి, చింతాడ, లంకాం, గేదెలవానిపేట, ఈసవానిపేట దూసి, అక్కివలస, తొగరాం, తదితర గ్రామాల్లో మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు.

★ పొందూరు మండలంలో కోటిపల్లి, దల్లవలస, కృష్ణాపురం, తుంగపేట, తండ్యాం, బురిడికంచరాం, లోలుగు, రాపాక, కొంచాడ, లైదాం, కేసుదాసుపురం, బూర్జ మండలంలో గతేడాది పెద్దలంకాం, నారాయణపురం, గుత్తావల్లి, తోటవాడ, వైకుంఠపురం, అన్నంపేట, జంగాలపాడు తదితర గ్రామాల్లోనూ అధిక విస్తీర్ణంలో పంట వేశారు.

ఆమదాలవలస నియోజకవర్గ వివరాలు (ఎకరాల్లో)

మండలం	గతేడాది	ప్రస్తుతం
సరుబుజ్జిలి	1,112	2,012
ఆమదాలవలస	151	426
పొందూరు	2,800	5,260
బూర్జ	110	437

అవగాహన కల్పిస్తున్నాం..: వంశధార కుడి ప్రధాన కాలువ, నాగావళి నదికి అనుసరించి ఉన్న పిల్లకాలువల కింద సాగునీటి సౌకర్యం ఉన్నందున ఈ ఏడాది మొక్కజొన్న సాగుచేయాలని రైతులు సూచనలిచ్చాం. వరి కంటే మొక్కజొన్న ద్వారానే రైతుకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు ఆదాయం వస్తోంది. వచ్చే ఏడాది ఈ పంట విస్తీర్ణాన్ని మరింత పెంచేలా ఇప్పటి నుంచే అన్నదాతలకు అవగాహన కల్పిస్తున్నాం.

- మన్మథరావు, మోహనరావు, ఉషారాణి, శ్రీనివాసరావు నాలుగు మండలాల వ్యవసాయాధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

? బొడ్డేపల్లిపేట స్వర్గధామంలో ముళ్ల పొదలు పెరిగి ఇబ్బందులు పడుతున్నాం. **- శంకర్, ఆమదాలవలస** ● పరిశీలించి పొదలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- జాన్సన్, పుర ఏఈ, ఆమదాలవలస**

? పట్టణంలోని ఎరువులు దుకాణాల్లో యూరియా లేదని చెబుతున్నారు. **- హరి, స్థానికుడు** ● అన్నిచోట్లా యూరియా అందుబాటులో ఉంది. **- మెట్ట మోహనరావు, మండల వ్యవసాయాధికారి, ఆమదాలవలస**

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

చక్రతీర్థ స్నానాలకు సర్వం సిద్ధం

గార మండలం శాలిహుండంలో చక్రతీర్థ స్నానాలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. వేణుగోపాలస్వామి ఆలయానికి కిలోమీటరున్నర దూరంలోని వంశధార నదిలో కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టారు. – న్యూస్‌టుడే, గార(శాలిహుండం)

రోడ్డుపై నిలుస్తోంది..

పొందూరు మండలం తాడివలస గ్రామ పంచాయతీ పరిధిలో మంచినీటి ట్యాంకు పక్కన మురుగునీరు రోడ్డుపైకి వస్తోంది. దీంతో దుర్వాసన, దోమల బెడదతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి కాలువలు శుభ్రం చేయించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద వివరణ కోరగా పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు.– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

మరుగుదొడ్డే పాత సామాన్ల గది?

బూర్జ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న రెండు మరుగుదొడ్లలో ఒకటి వినియోగంలో లేకపోవడంతో అధికారులు ఇలా దస్త్రాలు, పనికిరాని వస్తువులను భద్రపరుస్తున్నారు. దీంతో అత్యవసర సమయాల్లో అవస్థలు తప్పడం లేదని, వినియోగంలోకి వచ్చేలా చూడాలని పలువురు సిబ్బంది కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో ఆర్.తిరుపతిరావుతో ప్రస్తావించగా వినియోగంలోకి వచ్చేలా చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, బూర్జ

అవస్థల దారి..

లావేరు మండలంలో బొంతుపేట కూడలి నుంచి పిన్నింటిపేట, బుడతవలస, మెట్టవలసతోపాటు రణస్థలం మండలం సుమారు 20 గ్రామాలకు వెళ్లే 7 కి.మీ. రోడ్డు ఎక్కడికక్కడ గుంతలమయం కావడంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. రాత్రి సమయంలో ఈ దారిలో ప్రయాణం నరకప్రాయంగా ఉందని వాహనదారులు వాపోతున్నారు. పంచాయతీరాజ్‌శాఖ పీఐయూ విభాగం ఏఈఈ పోలినాయుడు మాట్లాడుతూ త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, లావేరు

కంపు.. కంపు..

శ్రీకాకుళం నగరం అరసవల్లి ఆదిత్యనగర్ కాలనీలో పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా చేపట్టడం లేదు. దీంతో స్థానికులు వ్యర్థాలను ఇలా రహదారుల పక్కన పడేస్తున్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా తయారై స్థానికులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ కమలాకరరావును వివరణ కోరగా వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

మేల్కోండి.. పట్టించుకోండి

శ్రీకాకుళం నగరం సీపన్నాయుడుపేట సమీపంలోని భైరివానిపేటలో శిర్డీసాయి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రారంభంలో కాలువపై ఉన్న కల్వర్టు శిథిలావస్థకు చేరుకుంది. ఇది కూలితే ఆ ప్రాంతానికి వెళ్లేందుకు ప్రత్యామ్నాయ దారి కూడా లేదు. అధికారులు ముందుగా మేల్కొని కల్వర్టు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ కమలాకరావు మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, సీపన్నాయుడుపేట(శ్రీకాకుళం నగరం)

ఆదిత్యుని సేవలో సినీ నటులు

అరసవల్లి సూర్యనారాయణస్వామిని సినీ నటులు సుజాత, సన బుధవారం దర్శించుకున్నారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అనివెట్టి మండపంలో అర్చకులు ఆశీర్వదించి.. తీర్థ ప్రసాదాలు అందించారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

రథసప్తమి వేడుకల నిర్వహణలో విఫలం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: అరసవల్లిలో రథసప్తమి వేడుక నిర్వహణలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సనపల అన్నాజీ అన్నారు. శ్రీకాకుళం నగరం ఇందిరావిజ్ఞాన్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రథసప్తమిని రోడ్ షోగా మార్చారని విమర్శించారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రెల్ల సురేష్, డీసీసీ ఉపాధ్యక్షురాలు కె.వి.ఎల్.సి.ఈశ్వరి, నాయకులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

లావేరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇనపకుర్తి తోటయ్యదొర అన్నారు. బుధవారం లావేరు మండల కేంద్రంలో పశు సంవర్ధకశాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. డీఎల్‌డీఏ డీడీ సత్యప్రకాశ్ మాట్లాడుతూ పశువులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రణస్థలం డివిజన్ ఏడీ డా.బి.దుర్గారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ★ పొందూరు మండలం కృష్ణాపురం గ్రామంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచి అంబళ్ల శ్రీనివాసరావు, జనసేన కార్యనిర్వహణ సభ్యుడు గార బాబూరావు, పంచాయతీ కార్యదర్శి సునీత పాల్గొన్నారు.

అక్రమాలపై ఉన్నతాధికారులకు నివేదిక

సామాజిక తనిఖీ ప్రజావేదికలో మాట్లాడుతున్న అధికారులు

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాలపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని డ్వామా పీడీ డి.లోవరాజు అన్నారు. ఆమదాలవలస మండల ఉపాధి హామీ కార్యాలయం వద్ద బుధవారం ఆయన అధ్యక్షతన సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. రామచంద్రాపురం పంచాయతీలో రూ.60 వేలు రికవరీకి, నెల్లిపర్తి పంచాయతీలో రూ.2 లక్షలు, తోటాడ పంచాయతీలో రూ.50 వేలు రికవరీకి సిఫార్సు చేసినట్లు అధికారులు వెల్లడించారు. బినామీ మస్తర్ల ద్వారా రూ.2.58 లక్షలు, మొక్కలు నాటినట్లు రూ.58,189, పనుల్లో కొలతలు తేడాలు కారణంగా రూ.23.74 లక్షలు, బోర్డులు ఏర్పాటు చేసినట్లు 1.27 లక్షలు, వీటితోపాటు మరికొన్ని గుర్తించినట్లు తెలిపారు. త్వరలో దీనిపై జిల్లా అధికారులకు నివేదిస్తామని ఏపీడీలు పంచాది రాధ, లోకేశ్వరరావు తెలిపారు. హెచ్‌ఆర్ మేనేజర్ శ్రావణి, జడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, ఎంపీడీవో రామ్మోహన్, ఏపీవో లక్ష్మీనర్సమ్మ, క్షేత్రస్థాయి పరిశీలకులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెస్ట్‌లో విజేతలకు బహుమతుల అందజేత

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: సైన్స్ ఫెస్ట్‌లో గెలుపొందిన గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం క్యాంపు కార్యాలయంలో బహుమతులు అందజేశారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించి మాక్ పార్లమెంట్ నిర్వహించారు. దీంట్లో గెలిచిన విద్యార్థులకు కలెక్టర్‌తో పాటు ఐటీడీఏ పీవో పవర్ స్వప్నిల్ జగన్నాథం తదితరులు బహుమతులు అందజేశారు. గిరిజన సంక్షేమ శాఖ డీడీ అన్నాదొరై, ఉప విద్యాశాఖాధికారి పి.నారాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాధాగోకులానందస్వామి మందిర వార్షికోత్సవం

రణస్థలం మండలం కోష్ట సమీపంలోని ఎస్‌కేసీఎం గోసేవ ఆశ్రమం, రాధాగోకులానంద స్వామి మందిర వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ సంస్థాపకాచార్యుడు త్రిదండిస్వామి భక్తి సౌధవ్ కేశవ గోస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, రణస్థలం

గేటు పడితే గుబులే..

పొందూరు రైల్వే స్టేషన్ పక్కన ఉన్న రైల్వే గేటు రాత్రి, పగలు తేడా లేకుండా వేస్తున్నారు. దీంతో రద్దీ పెరిగి ప్రయాణికులు గంటలు కొద్దీ వేచి చూడాల్సి వస్తోంది. సరైన సమయానికి గమ్య స్థానాలకు చేరుకోలేకపోతున్నామని వాపోతున్నారు. పొందూరు, సంతకవిటి మండలాల్లో పలు గ్రామాల ప్రజలు దీనివల్ల అవస్థలు పడుతున్నారు. వంతెన నిర్మించాలని కోరుతున్నారు. ఈ విషయమై రైల్వే అధికారులను వివరణ కోరగా వంతెన నిర్మాణ అంశం రైల్వే బోర్డు అధికారుల పరిధిలో ఉందన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

విధుల్లోకి తీసుకునే వరకు పోరాటం

వర్సిటీలో ఆందోళన చేస్తున్న పొరుగుసేవల ఉద్యోగులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో పొరుగు సేవల విధానంలో బోధనేతర సిబ్బందిగా ఏడాదిపాటు పనిచేసిన తమను అన్యాయంగా తొలగించారని, తిరిగి విధుల్లోకి తీసుకునేవరకు పోరాటం సాగిస్తామని పలువురు హెచ్చరించారు. తొలగింపును నిరసిస్తూ పొరుగు సేవల ఉద్యోగులు బుధవారం వారి నిరసన కొనసాగించారు. వర్సిటీ రిజిస్ట్రార్ బిడ్డికి అడ్డయ్యను కలిసి విన్నవించుకున్నారు. అధికారులు పునరాలోచించి తిరిగి తమను విధుల్లోకి తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

బాల్య వివాహాలు అరికట్టండి

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహలను అరికట్టాలని పొందూరు సివిల్ కోర్టు జడ్జి బి.జ్యోత్స్న అన్నారు. బుధవారం స్థానిక బీసీ వసతి గృహంలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కె.రమణమూర్తి, బ్రహ్మజీ, కిరణ్‌బాబు, అశోక్, రాము, వార్డెన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి జ్యోత్స్న

ఉపాధి అవకాశాలు లభించే కోర్సులకు ప్రాధాన్యం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సూర్యచంద్రరావు తదితరులు

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కళాశాల విద్య అనంతరం విద్యార్థులు ఉపాధి అవకాశాలు లభించే కోర్సులకు ప్రాధాన్యం ఇస్తామని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అకడమిక్ కౌన్సిల్ ఛైర్మన్ కె.సూర్యచంద్రరావు పేర్కొన్నారు. కళాశాలలో బుధవారం ఏడో అకడమిక్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సింగిల్ మేజర్ కోర్సులకు సంబంధించి సిలబస్, బ్లూ ప్రింట్, ప్రశ్నపత్రంలో మార్పులు, చేర్పులు ఇంటర్నల్ పరీక్షలు స్కిల్ తదితర కోర్సులకు సంబంధించి సభ్యులతో సుదీర్ఘంగా చర్చించారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ అకడమిక్ అఫైర్స్ కె.స్వప్న, కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపల్ ఎం.అనురాధ, డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్.ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మురుగుతో ముప్పు..

సరుబుజ్జిలి మండలంలోని తురకపేటకాలనీలో వీధి కాలువలు మురుగునీటితో అధ్వానంగా మారాయి. వాడుకల నీరు రహదారుల పక్కన నిల్వ ఉండటంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయకపోవడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ రాజ్‌శాఖ ఏఈ కూర్మనాథరావు వద్ద ప్రస్తావించగా ప్రతిపాదనలు చేశాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. –న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

యువకుడిపై కేసు నమోదు

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం భైరివానిపేటకు ఓ ఇంజినీరింగ్ విద్యార్థినితో అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆరునెలలుగా విద్యార్థిని వెంట పడుతూ ఇబ్బంది పెడుతుండటంతో పాటు తమను చంపేస్తామని బెదిరించినట్లు ఆమె తల్లి బుధవారం ఫిర్యాదు చేశారు. దీనిపై రెండో పట్టణ సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిర్ణయం భేష్.. ఆచరణ తుస్

మూడేళ్లుగా ప్రారంభానికి నోచుకోక విద్యుత్తు దహన సంస్కార వాటిక

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

పనికిరాని మొక్కల మధ్య నిరుపయోగంగా ఉన్న భవన నిర్మాణాలు

కొవిడ్ రెండో దశ ఉద్ధృతి ఎక్కువగా ఉన్న రోజుల్లో శ్రీకాకుళం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని కొత్త వంతెన వద్ద గల స్వర్గధామం సమీపంలో నిర్మించిన విద్యుత్తు దహన సంస్కార వాటిక మూడేళ్లుగా ప్రారంభానికి నోచుకోలేదు. దీనిని 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.47 కోట్లు వెచ్చించి నిర్మించారు. అన్ని సౌకర్యాలు కల్పించినా నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి, కలెక్టర్‌తో పాటు నగరపాలక సంస్థ అధికారులు దృష్టి సారించకపోవడంతో ప్రజలకు అందుబాటులోకి రాకుండా పనికిరాని మొక్కలు పెరిగి నిరుపయోగంగా ఉంది.

★ నాలుగేళ్ల కిందట చేపట్టిన పనులు మూడేళ్ల క్రితం పూర్తయ్యాయి. గుత్తేదారుడికి బిల్లులు సైతం చెల్లించేశారు. ఇక్కడ మృతదేహాలు దహనం చేసేందుకు అనువుగా భవనాలు, యంత్రాలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించారు. ఈ శ్మశాన వాటిక నిర్వహణ బాధ్యతలు రోటరీక్లబ్, ఇతర స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాల్సి ఉండగా నేటికీ వరకు ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

★ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు చొరవతో ఇండిగో విమాన సంస్థ సామాజిక బాధ్యతగా ఈ శ్మశాన వాటికను మరింత ఆధునికీకరించేందుకు ప్రాథమికంగా సంసిద్ధత వ్యక్తం చేసినా అడుగులు పడలేదు. కాలుష్య రహిత దహన సంస్కారాలకు అవసరమైన జనరేటర్ సౌకర్యంతోపాటు ఇతర పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నా వినియోగంలోకి తీసుకురావడం లేదు.

★ ఈ ప్రాంతంలో రోజూ పెద్ద ఎత్తున ఆరుబయట పాత విధానంలో చేపడుతున్న దహన సంస్కారాలతో శ్మశాన వాటికకు సమీప ప్రాంతాల్లోని నివాసితులు, కొత్తవంతెన ప్రాంతంలో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పొగతో కాలుష్యం ఏర్పడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

అందుబాటులోకి తెస్తాం..: శ్మశాన వాటిక నిర్వహణను స్వచ్ఛంద సంస్థ అప్పగిస్తాం. సాధ్యమైనంత త్వరగా వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటాం.

- కమలాకరరావు, నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్, శ్రీకాకుళం

అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయం

నాగంపాలెంలో అంబేడ్కర్‌విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పీఎంజే బాబు తదితరులు

లావేరు, న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని డిప్యూటీ కలెక్టర్, ఏపీ విద్య సంక్షేమ మౌలిక అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పీఎంజే బాబు అన్నారు. లావేరు మండలం నాగంపాలెంలో బుధవారం ఆయన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సోషల్‌వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ డీడీ మధుసూదనరావు, దళిత ఆదివాసీ ఐకాస కన్వీనర్ పోతల దుర్గారావు, దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు అంపోలు ప్రతాప్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దండాసి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతకు అభినందనలు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో విశిష్ట సేవలందించినందుకు గాను ఉత్తమ అధికారి అవార్డును జిల్లా కలెక్టర్ గౌ॥ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, IAS వారి చేతుల మీదుగా స్వీకరించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కళింగ రోడ్డు బ్రాంచ్ మేనేజర్ శ్రీ ముద్దాడ భాస్కరరావు గారికి ఇవియే శుభాకాంక్షలు.

ఉత్తమ అధికారి అవార్డు స్వీకరిస్తున్న గౌ॥ శ్రీ ముద్దాడ భాస్కరరావు గారు బ్రాంచ్ మేనేజర్, UBI, శ్రీకాకుళం



రాజమండ్రి సిల్క్స్ & సూటింగ్స్
G.T. రోడ్డు, శ్రీకాకుళం
ప్రొ॥ వైశ్యరాజు నాగరాజు Cell: 9247127639

(c) eenadu

ఈనాడు తిరుపతి

గురువారం జనవరి 29, 2026 5

ప్రతిభాపాటవ పోటీలు రేపు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాస్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు శుక్రవారం జరగనున్నాయి. నాలుగు నెలలుగా తిరుపతి, శ్రీకాళహస్తి, పుత్తూరు, చిత్తూరు, పలమనేరు, మదనపల్లి కేంద్రాల్లోని 24 జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో పోటీలు జరిగాయి. ప్రతినెలా జరిగిన ఈ పోటీల్లో ఒక్కో కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు బహుమతులు అందుకుని జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. పోటీల అనంతరం జిల్లాస్థాయి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేయనున్నారు.

వేదిక: తిరుపతిలోని ఓరియంటల్ కళాశాల | **సమయం:** ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు

ఆటల సందడి

తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా మైదానంలో మూడ్రోజుల పాటు జరిగే రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థుల 28వ క్రీడోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఆటలతో సందడి చేశారు. – న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)

వ్యర్థాలు కాసులు కురిపించేలా..

■ ఐఐటీ విద్యార్థుల పరిశోధన

రోజురోజుకూ పీల్చే గాలి మొదలు తినే ఆహారం, తాగే నీరు కలుషితమవుతుండటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడంతో పాటు వ్యర్థాలతో కాసులు కురిపించే పరిశోధనతో సత్ఫలితాలు సాధిస్తున్నారు తిరుపతి ఐఐటీ విద్యార్థులు. – న్యూస్‌టుడే, ఏర్పేడు

● ఐఐటీలోని పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ నిప్పట్లపల్లి నరసమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులు పలు పరిశోధనలు చేసి కలుషిత నీటిని తాగునీరుగా మార్చడంతో పాటు వ్యర్థాలను వినియోగంలోకి తెస్తున్నారు.

స్లాగ్ నిర్వహణతో సత్ఫలితాలు

పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను చిన్న ముక్కలుగా చేసి.. రసాయనాల్లో వేసి.. స్లాగ్ నిర్వహణతో శుద్ధి చేస్తారు. ఆపై అధునాతన పద్ధతుల్లో తక్కువ ఖర్చుతో వినియోగంలోకి తెస్తారు.

వస్త్ర పరిశ్రమకు అనువుగా

వస్త్ర పరిశ్రమల్లోని మౌలిక వసతులు సరిగా లేని డైయింగ్ క్లస్టర్లు పర్యావరణ పరిరక్షణకు సవాళ్లు విసురుతున్నాయి. ఈ క్రమంలో ఉక్కు, మెటలర్జికల్ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను స్లాగ్ ప్రభావంతో ఖనిజ సంపన్న ఉపరితల రంగులను ఎలక్ట్రోక్యాటలిస్ట్, ఫొటోక్యాటలిస్ట్ సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు వీలుంటుంది. ఈ విధానంతో టెక్స్‌టైల్స్ డైయింగ్ క్లస్టర్‌కు ఎంతగానో ఉపయోగపడుతుంది.

సేంద్రియ ఎరువుల తయారీ

పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలతో వ్యవసాయానికి ఉపయోగపడే సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్నాం. ఇదే రీతిలో మరిన్ని పరిశోధనలతో వికసిత్ భారత్‌లో భాగస్వాములుగా మారుతాం. – ప్రొఫెసర్ నిప్పట్లపల్లి నరసమ్మ, ఐఐటీ ఆచార్యులు

హంద్రీ-నీవాకు మంచి తరుణం

● ప్రాజెక్టు పూర్తికి ప్రపంచ బ్యాంకు నిధులు | ● 10 నెలల్లో ప్రధాన, నీవా కాలువను కొలిక్కి తేవాలని ప్రణాళిక

ఈనాడు– చిత్తూరు, తిరుపతి: ఉమ్మడి చిత్తూరు జిల్లా వరప్రదాయినిగా ఉన్న హంద్రీ- నీవా సుజల స్రవంతి (హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్) ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే కుప్పం బ్రాంచి కాలువ (కేబీసీ) పెండింగ్ పనులు పూర్తి చేసి కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని చెరువులను నింపుతున్నారు. అనంతరం పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లోని జలవనరులకూ నీరందించనున్నారు. ఇదేక్రమంలో మిగిలిన ప్రధాన, నీవా బ్రాంచి కాలువలనూ పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నిధుల కొరత ఉన్నా ప్రపంచ బ్యాంకు నుంచి రుణం తీసుకుని పనులు చేపట్టాలని నిర్ణయించారు.

అధ్వానంగా ఉన్న నీవా బ్రాంచి కాలువ

రెండింటికి రూ.925 కోట్లు

ప్రధాన కాలువలో పెండింగ్ పనులకు రూ.420 కోట్లు, నీవా కింద రూ.505 కోట్లు అవసరమని హెచ్‌ఎన్ఎస్ఎస్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికే సాగునీటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు నిధులు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సమాలోచనలు చేశారు. ఈనేపథ్యంలోనే హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్‌కు అటవీ భూమి సేకరణ, పునరావాసం లాంటి సమస్యలు లేనందున ఆ సంస్థ కూడా సానుకూలంగా స్పందించే అవకాశముంది. ఒక్కసారి నిధులు మంజూరైతే 10 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తద్వారా 1.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.

ఇప్పటికే శంకుస్థాపన

నీవా బ్రాంచి కాలువ పూర్తయితేనే తిరుమలకు నీరందించే కల్యాణి జలాశయానికి కృష్ణా జలాలు చేరుకుంటాయి. చంద్రగిరి మండలం మూలపల్లి వద్ద సీఎం చంద్రబాబు ఈనెల 13న ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఇందుకు రూ.126 కోట్ల వ్యయమవుతుందని పేర్కొన్నారు. తద్వారా తిరుమల, తిరుపతిలో 5 లక్షల మందికి తాగునీరుతోపాటు 1,154 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

వైకాపా హయాంలో పట్టించుకోక

2014- 19 మధ్య తెదేపా హయాంలో ప్రధాన కాలువ, నీవా కాలువలను దాదాపు 80 శాతం పూర్తి చేశారు. వైకాపా ప్రభుత్వం ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తోన్న కుప్పానికి తామే కృష్ణా జలాలు అందిస్తున్నట్టు చెప్పుకోవడానికి అంతం తమాత్రంగానే చేసిన కేబీసీలోకి నీరు వదిలారు. రామకుప్పం మండలంలో సీఎం హోదాలో జగన్ నీళ్లు వదిలిన తర్వాత 10- 15 రోజులే పంప్‌హౌస్‌లు పనిచేశాయి. ఈ ప్రభుత్వం కేబీసీ పనులు పూర్తి చేసింది. పీలేరు, చంద్రగిరి, పూతలపట్టు, గంగాధర నెల్లూరు, చిత్తూరు నియోజకవర్గాలు, పుంగనూరులోని పులిచెర్ల, సదుం మండలాలకు ప్రధాన, నీవా కాలువలపైనా శ్రద్ధ తీసుకోనున్నారు.

డిస్ట్రిబ్యూటరీలపై దృష్టి పెడితే

ప్రధాన, నీవా బ్రాంచి కాలువలు పూర్తి చేస్తే చెరువుల్లోకి కృష్ణా జలాలు వెళతాయి. అదే చివరి ఆయకట్టుకు నీరందాలంటే డిస్ట్రిబ్యూటరీలనూ అందుబాటులోకి తేవాలి. అప్పుడే హంద్రీ- నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ఏర్పాటుకు సార్థకత చేకూరుతుంది.

కెమెరా నిఘా.. డ్రోన్ నీడ

● సాంకేతికత వినియోగంతో శేషాచలం రక్షణ
● స్మగ్లర్ల ఆగడాలకు అడ్డుకట్ట
● వన్యప్రాణుల సంచారంపైనా దృష్టి

డ్రోన్ ఎగరేస్తున్న అటవీశాఖ సిబ్బంది

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: శేషాచలం అడవులపై మూడో కన్ను నిఘా పెట్టింది. ఎర్రచందనం చెట్ల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్మగ్లర్లకు అడ్డుకట్ట వేయడంతో పాటు.. ఎర్రచందనం చెట్ల నరికివేతను జీరో ఫెల్లింగ్ స్థాయికి తీసుకొచ్చేందుకు అటవీ శాఖ, ఏపీ టాస్క్‌ఫోర్స్ బలగాలు నిరంతరం శ్రమిస్తున్నాయి.

సిబ్బందికి శిక్షణ

శేషాచలం అడవుల రక్షణ, భద్రత వ్యవస్థల నిర్వహణ, వన్యప్రాణుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడానికి డ్రోన్ల ప్రయోగాన్ని అటవీశాఖ కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. డ్రోన్ సాంకేతికత వినియోగానికి ఇతరులపై ఆధారపడకుండా, అధికారులు, సిబ్బందికే శిక్షణ ఇప్పించింది. స్మగ్లర్లు ఉపయోగించే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లలో రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశారు.

జీపీఎస్‌తో పని చేసేలా..

● 200 కి.మీ.ల పరిధిలోని 35 పాయింట్లలో జీపీఎస్‌తో పనిచేసే 40 కెమెరాలను ఏర్పాటు చేశారు. ● వన్యప్రాణుల గుర్తింపు, లెక్కింపు కోసం మరో 70 లైవ్ కెమెరాలు అమర్చారు. ● రాత్రిళ్లు చిరుత పులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి ప్రమాదకర జంతువులు జనావాసాల్లోకి రావడాన్ని గుర్తించేలా థర్మల్ కెమెరాలు పెట్టారు. ● 5 మైక్రో డ్రోన్లు, ఒక థర్మల్ డ్రోన్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ డ్రోన్ 400 మీటర్ల ఎత్తులో 1 నుంచి 5 కి.మీ.ల వరకు అటవీ పరిధిని కవర్ చేస్తుంది. ● తిరుపతి, తిరుమలలోని బేస్ కేంద్రాల ద్వారా డ్రోన్లు, లైవ్ కెమెరాలను నిరంతరం పర్యవేక్షిస్తారు. ● స్మగ్లర్లు కనిపించినా, అడవుల్లోకి అన్యులు ప్రవేశిస్తున్నా బేస్ స్టేషన్ నుంచి తక్షణమే అటవీ, టాస్క్‌ఫోర్స్ బలగాలకు సమాచారం వెళ్తోంది.

సిద్ధమవుతున్న ప్రతిపాదనలు

తిరుపతి డివిజన్‌లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్లలోనూ ఈ సాంకేతికతను వినియోగించుకోవాల్సి ఉంది. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి, కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ల ప్రయోగాలు నిర్వహించాలి. ఇందుకు అటవీశాఖ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు చేస్తున్నారు. – సాయిబాబా, తిరుపతి జిల్లా అటవీఅధికారి

కోర్టు ఉద్యోగాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక ఆదేశాల మేరకు.. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి దరఖాస్తు గడువు ఈ నెల 30 వరకు పొడిగించామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎస్.భారతి బుధవారం తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన నియామకానికి డేటా ఎంట్రీ ఆపరేటర్, రికార్డు అసిస్టెంట్, ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

బాధ్యత కనుమరుగు.. పొంగిన మురుగు

ఈ చిత్రం చూడండి.. మ్యాన్‌హోల్ నుంచి తీస్తున్న వ్యర్థాలివి. కొంతమంది బాధ్యత లేకుండా చెత్తాచెదారం, ప్లాస్టిక్ వస్తువులు కాలువల్లో వేస్తుండటం ఇబ్బందికరంగా మారుతోంది. తిరుపతి గాంధీరోడ్డు నాలుగుకాళ్ల మండపం కూడలి వద్ద కరుమారియమ్మ ఆలయం ముందు రహదారిలో ఉన్న మ్యాన్‌హోల్స్ పొంగడంతో రహదారిపై భారీగా మురుగు పొంగి పొర్లింది. వాహనదారులు, పాదచారులు అందులోంచే దుర్వాసన భరిస్తూ రాకపోకలు సాగించారు. నగరపాలకసంస్థ పారిశుద్ధ్య కార్మికులు వ్యర్థాలను తొలగించి మురుగు నీరు పారేలా చర్యలు తీసుకున్నారు. – ఈనాడు, తిరుపతి

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో దర్శనం లభించనుంది. శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద బుధవారం 10 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి గురువారం ఉ.11 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది.

1న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని శ్రీరామకృష్ణ తీర్థం సందర్శనకు తితిదే ఏర్పాట్లు చేస్తోంది. ఫిబ్రవరి 1న నిర్వహించే రామకృష్ణ తీర్థ ముక్కోటి ఏర్పాట్లపై పద్మావతి అతిథి గృహంలో అదనపు ఈవో వెంకయ్యచౌదరి బుధవారం సమీక్షించారు.

వీరికి అనుమతి లేదు: అధిక బరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని, చిన్నపిల్లలను అనుమతించరు. పాపవినాశనం వద్ద భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాతే అనుమతించనున్నారు. అత్యవసర వైద్య చికిత్సలకు 2 అంబులెన్సులు, 4 వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు.

ప్రయాణం ఇలా..: ఆరోజున ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలను పాపవినాశనానికి అనుమతించరు. గోగర్భం పాయింట్ నుంచి యాత్రికులను తరలించేందుకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయనున్నారు.

సందర్శన సమయం: ఆరోజు ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.

పట్టు తప్పిన మగ్గం..

చుక్కలు చూపుతున్న ముడిసరకు ధరలు

ఈనాడు డిజిటల్, తిరుపతి, న్యూస్‌టుడే, వెంకటగిరి: జిల్లాలో చేనేత రంగానికి జాతీయ స్థాయి గుర్తింపు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం కళాకారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. విపరీతంగా పెరిగిన ముడిసరకు ధరలు, బ్యాంకుల నుంచి రుణాలు అందకపోవడం, కుటుంబమంతా కష్టపడినా అరకొర ఆదాయమే మిగలడం వంటి సమస్యలు నేతన్నల బతుకులను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

ఇదే జీవనోపాధిగా

జిల్లాలో వెంకటగిరి, శ్రీకాళహస్తి, నారాయణవరం, సత్యవేడు చేనేతకు ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి. వెంకటగిరిలో ప్రత్యేకంగా జాందానీ రకాన్ని నేసే నిష్ణాతులైన కళాకారులు ఒక వీధిలోనే సుమారు 30 మంది వరకు ఉండడం గమనార్హం. జిల్లా వ్యాప్తంగా దాదాపు 3,000 మంది క్రియాశీలక నేతన్నలు, 2,400 మంది అనుబంధ వృత్తిదారులు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు.

పరిశ్రమ మనుగడే కష్టం

రోజురోజుకి పట్టు, జరీ ధరలు ఆకాశాన్ని అంటడం వల్ల కార్మికులకు పని తగ్గుతుంది. ఇదే పరిస్థితి నెలకొంటే భవిష్యత్తులో కార్మికులకు పని కూడా దొరకదు. నా చిన్నతనం నుంచి మగ్గం వేస్తున్న, ప్రస్తుతం ఇలాంటి పరిస్థితి ఎన్నడూ చూడలేదు. – శ్రీనివాసులు, బంగారుపేట, వెంకటగిరి

సాయం గోరంతే..

చేనేతకారులకు తక్కువ వడ్డీతో పెట్టుబడి సాయం అందించాల్సిన 'ముద్ర' రుణాలు ఆశించిన స్థాయిలో మంజూరు కావడం లేదు. జిల్లాలో 613 మందికి రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 145 మందికి మాత్రమే అందాయి. నేతన్నలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినా, అది ఇంకా కార్యరూపం దాల్చలేదు. దీనికి సంబంధించిన విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదని అధికారులే చెబుతున్నారు. జిల్లాలో సుమారు 48 సొసైటీలు ఉండగా, అందులో 28 మాత్రమే పనిచేస్తున్నాయి. వాటికి కూడా పాలకవర్గాలు లేవు, ఎన్నికలు జరగలేదు.

కూలి పనులకు వెళ్తూ..

ప్రస్తుతం చేనేతల్లో ఎక్కువ మంది 50 ఏళ్లు పైబడిన వారే. పెట్టుబడి పెరగడం, మార్కెటింగ్ లేకపోవడంతో ఇప్పటికే వెంకటగిరి ప్రాంతంలో 30 శాతం పనులు నిలిచిపోయాయి. దీనిపైనే ఆధారపడ్డ దాదాపు 2,400 కుటుంబాల పరిస్థితి దారుణంగా మారింది. నిపుణులైన కళాకారులు పొట్టకూటి కోసం టీ కొట్టుల్లో, కూలి పనుల్లో చేరుతున్నారు.

అంతకంతకూ పెరిగి..

గతంలో కిలో పట్టు ధర రూ.4,500 నుంచి రూ.5,000 మధ్య ఉండగా, ప్రస్తుతం రూ.8 వేలకు చేరింది. వెండి ధరల పెరుగుదలతో చీరలకు వాడే 'జరి' ధరలూ రెట్టింపయ్యాయి. ముడిసరకుల పెరుగుదలతో ఒక్కో చీర తయారీ వ్యయం రూ.1,200 నుంచి రూ.1,500 వరకు అదనంగా పెరిగింది. రూ.7,000 పలికే సాధారణ డిజైన్ చీర ధర ఇప్పుడు రూ.8,500 దాటడంతో ట్రేడర్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడం లేదు.

ఆరోగ్యం.. ఆహ్లాదం.. ఆనందం

జిల్లాలో ఐదు నగర వనాల ఏర్పాటు

పుత్తూరు, న్యూస్‌టుడే: ప్రజల జీవనశైలి మారుతోంది. దీంతోపాటు పలు వ్యాధులు చుట్టుముడుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం, ప్రకృతిని సంరక్షించాలన్న ఉద్దేశంతో జిల్లాలో ఐదుచోట్ల నగరవనాలు ఏర్పాటు చేస్తోంది.. ఈ మేరకు తొలి విడత నిధులు మంజూరయ్యాయి.. తాజాగా జంగిల్ క్లియరెన్స్ పనులు మొదలుపెట్టారు.. ఈ ఏడాదిలో ఐదు నగరవనాలు అందుబాటులోకి రానున్నాయి.

అంజేరమ్మ కనుమ వద్ద నగరవనం ఏర్పాటుకు తొలగిస్తున్న కంప

● **ఎక్కడ:** పుత్తూరు-తిరుపతి చెన్నై హైవేలో అంజేరమ్మ కనుమ వద్ద ▫ **విస్తీర్ణం:** 35 హెక్టార్లు. ◆ **మొత్తం ఖర్చు:** రూ.1.4 కోట్లు ✻ **తొలివిడత మంజూరు:** రూ.73.92 లక్షలు

● మామండూరు(శ్రీకాళహస్తి) ▫ 50 హెక్టార్లు ◆ రూ.2.05 కోట్లు ✻ రూ.1.03 కోట్లు

● సత్యవేడు ▫ 50 హెక్టార్లు ◆ రూ.2.05 కోట్లు ✻ రూ.1.1 కోట్లు

● శ్రీనివాసులు బూదనం (నాయుడుపేట) ▫ 50 హెక్టార్లు ◆ రూ.2 కోట్లు ✻ రూ.1.17 కోట్లు

● పుదూరు(నాయుడుపేట) ▫ 50 హెక్టార్లు ◆ రూ.2.05 కోట్లు ✻ రూ.1.17 కోట్లు

వసతులు ఇవే..

నగరవనాల్లో మొక్కలు పెంచి ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తారు. వాటితో పాటు ఓపెన్ జిమ్ పరికరాలు కొన్నింటిలో ఏర్పాటు చేస్తారు. ప్లే ఎక్విప్‌మెంట్ ఏరియా అభివృద్ధి చేస్తారు. పిల్లల పార్కు ఉంటుంది. సందర్శకులకు అన్ని వసతులు అందుబాటులో ఉంటాయి.

పలమనేరు ఏఎంసీకి 33 ఎకరాల బదలాయింపు

ఈనాడు– తిరుపతి: శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి పలమనేరులోని పశు పరిశోధన కేంద్రంలో ఉన్న భూమిలో 33 ఎకరాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ)కి బదలాయిస్తూ బుధవారం కేబినెట్‌లో తీర్మానం చేశారు. ఎకరా భూమికి రూ.4.40 లక్షల పరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న ఏఎంసీని రైతు బజార్ సొసైటీకి అప్పగించారు. తిరుపతి శిల్పారామంలో కన్వెన్షన్, అతిథి గృహాలు, స్పా ఏర్పాటుకు గతంలో గార్డెన్ సిటీ రియాలిటీ సంస్థకు జారీ చేసిన ఎల్‌వోఐ(లెటర్ ఆఫ్ ఇంటెంట్) రద్దు చేశారు. తితిదే వైద్య విభాగంలో ల్యాబ్ టెక్నీషియన్, రేడియోగ్రాఫర్, ఫిజియోథెరపిస్ట్ పోస్టులను సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్, చీఫ్ రేడియోగ్రాఫర్, చీఫ్ ఫిజియోథెరపిస్ట్ పోస్టులుగా అప్‌గ్రేడ్‌కు అనుమతి ఇచ్చారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం వలసపల్లెలోని 6.09 ఎకరాలు కేంద్రియ విద్యాలయ సంఘటన్‌కు కేటాయించారు.



తిరకాసు ఎందుకో..?

సమగ్ర శిక్షాలో పోస్టుల భర్తీలో జాప్యం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: కీలకమైన సమగ్రశిక్షా విభాగం వివాదాలకు వేదికగా మారింది. విద్యార్థులకు అనేక అంశాల్లో మార్గదర్శనం చేస్తూ వారిలోని నైపుణాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.18-25 కోట్ల నిధులు కేటాయిస్తోంది. తద్వారా ఉపాధ్యాయ శిక్షణలు, విద్యార్థులకు పోటీలు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించడంతోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంటుంది. వైకాపా ప్రభుత్వంలో అన్నీతానై చక్రం తిప్పిన ఓ అధికారి, ఆయనకు అనుకూలంగా ఉన్న మరో ఇద్దరు ఇతరులను బదిలీ చేయిస్తూ ఈ విభాగంలో తిష్ఠ వేశారు. మూడేళ్లలో రూ. కోట్లకు పడగలెత్తినట్లు ఆరోపణలున్నాయి.

నెలలు గడుస్తున్నా భర్తీ చేయక..

పలు పోస్టుల భర్తీకి గత ఏడాది జూన్ 29వ తేదీన ప్రకటన జారీ చేశారు. ఐదు పోస్టులకు సంబంధించి 43 మంది దరఖాస్తు చేయగా నేటికీ వాటిని భర్తీ చేయకపోగా సమగ్రలో పాతుకుపోయిన వారే పెత్తనం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. విద్యా సంవత్సరం ముగుస్తున్నప్పటికీ ఇంతవరకు ఆ ఖాళీలు భర్తీ కాకపోవడంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

వాయిదాలపై వాయిదాలు

సెక్టోరల్, సహాయ సెక్టోరల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లుగా 5-10 ఏళ్ల సర్వీసు కలిగి, 55 సంవత్సరాలలోపు వయసు కలిగిన వారు అర్హులు. జనవరి 8వ తేదీన ఐదు పోస్టులకు సంబంధించి ముఖాముఖి నిర్వహిస్తామని 43 మందికి సమాచారం చేరవేశారు. అయితే ఆరోజున ముఖాముఖి నిర్వహించకపోగా తిరిగి ఈనెల 29వ తేదీన నిర్వహిస్తామని ప్రకటించారు. ఇప్పుడు మళ్లీ వాయిదా వేస్తున్నట్లు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడంపై ఉపాధ్యాయుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

104FM Tirupati

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

MIOT HOSPITALS OUTREACH CLINIC TIRUPATI

MIOT హాస్పిటల్స్, చెన్నై నుంచి స్పెషలిస్ట్‌లు విచ్చేయుచున్నారు

@ MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్, తిరుపతి

న్యూరాలజీ

రోగ లక్షణాలు మరియు రుగ్మతలు: • స్ట్రోక్ / పక్షవాతం • తలనొప్పితో కూడిన వాంతులు • ఫిట్స్ / మూర్ఛ • ఆకస్మిక అంధత్వం • ముఖం / మెడ / వెనుక భాగాలలో నొప్పి • శరీర అవయవాల బలహీనత • చెవుల్లో శబ్దం / వినికిడి లోపం • డిప్రెషన్ • నిద్ర రుగ్మతలు • ఆందోళన • వణుకు/ అసాధారణ కదలికలు • పార్కిన్సన్స్ • మెదడు కణితులు

Dr. Chandan Y S MBBS, MCh Neurosurgery
Neurosurgeon

నెఫ్రాలజీ

రోగ లక్షణాలు: • ముఖం వాపు/ కాళ్ళ వాపు • మూత్రంలో రక్తం పడటం • మూత్ర విసర్జన చేసేటప్పుడు మంట / నొప్పి • ఆకలి లేకపోవడం • అధిక రక్త పోటు • కిడ్నీ వైఫల్యం / కిడ్నీ మార్పిడి సమస్యలు

Dr. Sanjeev V Nair MD, DM, FISN
Senior Nephrologist & Transplant Physician

సంప్రదించవలసిన చిరునామా: MIOT హాస్పిటల్స్ అవుట్రీచ్ క్లినిక్

D No 20-3-129/1, తిరుమల బైపాస్ రోడ్, శివజ్యోతి నగర్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517501

తేదీ మరియు సమయం: 30 జనవరి 2026 శుక్రవారం (10am - 4pm)

కన్సల్టేషన్ ఫీజు: Rs. 400/-

అపాయింట్‌మెంట్‌ల కొరకు*: +91 70953 85111 +91 70953 85333

*ముందస్తు అపాయింట్‌మెంట్ తప్పనిసరి. ఒకవేళ అవసరం అనుకుంటే, దయచేసి ఇంతకు ముందు వైద్య రికార్డులను, తీసుకుని రావలసినదిగా మనవి

Email: tic@miotinternational.com | www.miotinternational.com

(c) eenadu

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్ TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM

Organised by ఈనాడు ఉత్సాహం క్లబ్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రేహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి అదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)

మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ **X** నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ **X** హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)

మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ **X** నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ **X** హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

శ్రీవారి సేవలో గూగుల్ ఉపాధ్యక్షుడు

తిరుమల: శ్రీవారిని బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో గూగుల్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ తోట, తోమాల సేవలో తమిళ సినీనటుడు ధనుష్ ఇతర కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వైకాపా మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తమిళనాడు మాజీ ఎంపీ అన్బుమణి రాందాస్ తదితరులు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

▸ శ్రీవారి ఆలయం ఎదుట తమిళ సినీ నటుడు ధనుష్, ▸ గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట కుటుంబం

తితిదేకు రూ.10 లక్షల విరాళం

తిరుమల: తితిదే శ్రీబాలాజీ ఆరోగ్యవరప్రసాదిని పథకానికి గుంటూరుకు చెందిన ఏఎస్ఆర్ కన్వెన్షన్ సంస్థ రూ.10 లక్షల విరాళం అందించింది. స్థానిక కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరిని కలిసి విరాళం డీడీ సమర్పించారు.

అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళం డీడీ అందిస్తున్న ఏఎస్ఆర్ కన్వెన్షన్ సంస్థ ప్రతినిధులు

8 నుంచి కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీకపిలేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8 నుంచి 17వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ముందురోజు శాస్త్రోక్తంగా అంకురార్పణ, 4వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం 7 నుంచి 9 వరకు, తిరిగి రాత్రి 7 నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరగనున్నాయి.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో డిసెంబరులో నిర్వహించిన బీటెక్ సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్ కోర్సులకు సంబంధించిన నాలుగో సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను బుధవారం విడుదల చేశారు. విద్యార్థినులు ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని పరీక్షల కార్యాలయం అధికారులు తెలిపారు.

ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 685 మంది హాజరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఇంటర్ ఒకేషనల్ విద్యార్థుల ప్రాక్టికల్స్ పరీక్షలు బుధవారం కొనసాగాయి. జిల్లాలోని 9 కేంద్రాల్లో మొదటి సంవత్సరం విద్యార్థులు ఉదయం 409 మందికి గాను 362 మంది, మధ్యాహ్నం 348 మందికి గాను 323 మంది హాజరయ్యారు.

సీఐ సతీమణి బ్యాంకు లాకర్ల తనిఖీ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట ప్రభుత్వాసుపత్రి ఆనుకుని ఉన్న ఎస్‌బీహెచ్‌లో లాకర్లను బుధవారం తిరుపతి ఏసీబీ అధికారుల బృందం తనిఖీ చేసింది. ఆదివారం స్థానిక అర్బన్ సీఐగా పని చేస్తున్న బాబి, హెడ్‌కానిస్టేబుల్ రామ్మోహన్ రాజులు ఓ మద్యం దుకాణం సిబ్బంది నుంచి రూ.30వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన సంగతి తెలిసిందే. దీంతో ఏసీబీ బృందం బ్యాంకు వద్దకు చేరుకుని సీఐ సతీమణి పేరిట ఉన్న లాకరులోని బంగారు నగలు, నగదు వివరాలను తెలుసుకున్నారు.

ఆర్టీసీ చోదకుల వివరాలు పంపించండి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: తిరుపతి, చిత్తూరు, మదనపల్లె జిల్లాల్లోని డిపోల్లో పనిచేసే 25 మంది సీనియర్ డ్రైవర్లకు ఏడీసీ, కంట్రోలర్లుగా ఉద్యోగోన్నతి కల్పించేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టింది. సిబ్బందికి ఉద్యోగోన్నతి కల్పించాలని కోరుతూ ఆర్టీసీ బోర్డు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి మంగళవారం విజ్ఞప్తి చేశారు. దీనిలో భాగంగా యాజమాన్యం ఆదేశాల మేరకు జిల్లాలోని డ్రైవర్ల వివరాలను పంపించాలని తిరుపతి జిల్లా ప్రజారవాణాధికారి జగదీశ్ డీఎంలను ఆదేశిస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

అగ్నిప్రమాదాల నియంత్రణకు సాంకేతిక సహకారం

ఏర్పేడు, న్యూస్‌టుడే: అగ్నిప్రమాదాల నియంత్రణకు అవసరమైన సాంకేతిక సహకారం అందించేందుకు చెన్నైలోని ఆదిత్ ఫైర్ టెస్టింగ్ ల్యాబొరేటరీ సంస్థతో తిరుపతి ఐఐటీ ఒప్పందం కుదుర్చుకుంది. బుధవారం తిరుపతి ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణని కలిసి ఆ సంస్థ డైరెక్టర్ జ్యోతి రామలింగం పొన్నుస్వామి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

విద్యార్థులు రహదారి భద్రతకు కట్టుబడాలి

విద్యార్థికి శిరస్త్రాణం అందజేస్తున్న డీటీసీ మురళీమోహన్, యంగ్ ఇండియా సంస్థ కోఛైర్మన్ ప్రణీత్

తిరుపతి (నేరవిభాగం): సాంకేతిక యుగ వారసులైన ఇంజినీరింగ్ విద్యార్థులు వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రతకు కట్టుబడాలని జిల్లా రవాణా శాఖాధికారి కొర్రపాటి మురళీమోహన్ కోరారు. యంగ్‌ఇండియా సంస్థ ఛైర్మన్ నితిన్, కోఛైర్మన్ బాలాజీ హేచరీస్ డైరెక్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో అమర హాస్పిటల్ సౌజన్యంతో రహదారి భద్రత.. అత్యవసర సేవలపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. డీటీఓ మాట్లాడుతూ.. వాహనాలతో రోడ్డుపైకి వచ్చిన ప్రతిఒక్కరూ మోటారు వాహన నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. యువత అధిక వేగానికి ఆకర్షితులై తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయవద్దని హితవు పలికారు. హెల్మెట్‌ను భారంగా భావించకుండా జీవితాలకు భరోసాగా తలవాలని సూచించారు. అంతకుముందు అమర ట్రామా అండ్ ఎమర్జెన్సీ సిస్టమ్ నిపుణులు సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు. అమర్‌రాజ ఎనర్జీ అండ్ మొబిలిటీ అందజేసిన 50 హెల్మెట్లను విద్యార్థులకు అందజేశారు. ఎంవీఐలు శ్రీనివాసులు, స్వర్ణలత, అమర వైద్యుడు అశోక్, రహదారి భద్రతా వైద్యురాలు పూజవాణి, యంగ్ ఇండియా ప్రతినిధులు హోషిమ, హర్షద్, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

వైకల్యం అడ్డు కాదని నిరూపించారు

నరసయ్యకు ప్రోత్సాహక నగదు అందిస్తున్న ఎస్పీ

వెంకటగిరి, న్యూస్‌టుడే: అంధులు క్రీడారంగంలో వైకల్యం అడ్డుకాదని నిరూపించడం అభినందనీయమని ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో రాష్ట్ర అంధుల క్రీడా సంఘానికి తనవంతుగా రూ.25 వేల ప్రోత్సాహక నగదు ఆ సంఘం అధ్యక్షుడు నరసయ్యకు అందించారు. అంధ క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకు ఈ ప్రోత్సాహకం అందించామని ఎస్పీ అన్నారు.

మార్కెట్లోకి సుజుకి ఈ-యాక్సెస్

స్కూటర్‌ను ఆవిష్కరిస్తున్న షోరూమ్ ప్రతినిధులు

తిరుపతి (ఆటోనగర్): తిరుపతి నగరంలోని ఎస్‌అండ్‌ఎస్, గరుడ సుజుకి షోరూమ్ నిర్వాహకులు సరికొత్త సుజుకి ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ-యాక్సెస్‌ను బుధవారం తిరుపతి స్టేట్‌బ్యాంకు ఎస్ఎంఈ బ్రాంచి ఏజీఎం విజయరాఘవన్ మార్కెట్లోకి విడుదల చేశారు. ఎలక్ట్రిక్ స్కూటర్ల విభాగంలో ఈ-యాక్సెస్ అత్యుత్తమమైనదిగా నిలుస్తుందని షోరూమ్ డైరెక్టర్లు జి.సురేష్, ఎస్.సురేష్ తెలిపారు. ఎస్బీఐ రిలేషన్‌షిప్ మేనేజర్ శ్రీనివాస్, క్రెడిట్ ఆఫీసర్ ప్రణీత్, సుజుకీ మోటార్స్ ఏరియా మేనేజర్ శివప్రసాద్, రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను నడిపించుకుంటూ కోర్టుకు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులను రోడ్డుపై నడిపించుకుంటూ కోర్టుకు తీసుకెళ్లారు. అలిపిరి ఎస్సై దుర్గాప్రసాద్ వివరాల మేరకు.. 'తిరుపతి వరదరాజనగర్‌కు చెందిన కుహల్, వంశీకృష్ణలు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మంగళం బీటీఆర్‌పురానికి చెందిన లక్ష్మీనారాయణ అడ్డుకుని దాడికి పాల్పడ్డారు. ఇరు ఫిర్యాదుల మేరకు నలుగురిపై కేసులు నమోదు చేశారు. వారిని బుధవారం అలిపిరి పోలీస్‌స్టేషన్ నుంచి రోడ్లపై నడిపించుకుంటూ కోర్టుకు తీసుకెళ్లారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి **ఇ-వేలం ప్రకటన**

Roc. No. TTD-27021(37)/1/2026-SRI PAT-TTD తేది: 28.01.2026

ఇ-వేలం ఐడి: 25515

01 సంవత్సర వ్యవధికి అనగా 19.03.2026 నుండి 18.03.2027 వరకు అఖిలాండం, శ్రీ పద్మావతి అమ్మవారి దేవస్థానం, తిరుచానూర్ వద్ద భక్తులచే సమర్పించబడిన కొబ్బరి చిప్పలు తరలించుట (తొలగించుట) కొరకు ఆం.ప్ర కొనుగోలు పోర్టల్‌పై 05.02.2026న మ.2.00 గం.నుండి సా.5.00 గం.వరకు ఇ-వేలం టిటిడి నిర్వహించనుంది. ఆన్‌లైన్‌లో చెల్లించవలసిన ఇఎండి: రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే). వివరాలకు http://www.tirumala.org మరియు http://www.konugolu.ap.gov.in లో లాగాన్ చేయగలరు లేదా మొబైల్ నెం.9849584514, 9985233509, 0877-2264585పై సంప్రదించండి. ఇ-మెయిల్: dyeosripat@gmail.com

కార్యనిర్వహణాధికారి

TTD-40021/10/2025-PRO SEC (Adv.No.378), Dt: 28-01-2026

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి **టెండరు ప్రకటన**

శ్రీ కే.టి దేవాలయాల సమూహం, టిటిడి, తిరుపతి

శ్రీ శేషాచల లింగేశ్వర స్వామి దేవాలయం, కందులవారిపల్లి (పి), తిరుపతి జిల్లా

తిరుపతి జిల్లా, కందులవారిపల్లి (పి) శ్రీ శేషాచల లింగేశ్వర స్వామి దేవాలయానికి సత్వర (వివిధ) ఐటమ్‌లు అనగా పాలు, పెరుగు, తమలపాకులు మరియు అరటిపండ్లు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూళ్ళ జారీ ప్రారంభ తేది: 28.01.2026 నుండి మరియు టెండరు దాఖలుకు చివరి తేది: 02.02.2026 ఉ.11.00 గం.వరకు. టెండరుదారు ఏవేని తదుపరి వివరాలకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కార్యాలయం, శ్రీ గ్రూప్ ఆఫ్ టెంపుల్స్, కపిలతీర్థం దేవాలయం, తిరుపతిని 9703008737పై సంప్రదించవచ్చును.

కార్యనిర్వహణాధికారి

TTD-40021/10/2025-PRO SEC (Adv.No.377), Dt: 28-01-2026

గురిపెట్టారు.. గ్రూప్స్ కొట్టారు

ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షల్లో పలువురు అభ్యర్థులు సత్తాచాటారు. పేదరికం కష్టాలు చూస్తూ ఉద్యోగమే లక్ష్యంగా శ్రమించి విజయం సాధించారు. పలువురు ఉపాధ్యాయులు సైతం కలల కొలువుల వేటలో ముందడుగు వేసి మురిపించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు ఎంపికై మెప్పించారు.

- న్యూస్‌టుడే, కేవీబీపురం, వరదయ్యపాళెం

తొలి ప్రయత్నంలోనే విజయం

సామాన్య కుటుంబంలో పుట్టిన మారుమూల పల్లెకు చెందిన వెంపల్ల మోహన్ తొలి ప్రయత్నంలో అమరావతి సచివాలయంలో ఏఎస్‌వోగా నియామకం పొందారు. వరదయ్యపాళెం మండలంలోని సీఎల్ ఎన్‌పల్లి పంచాయతీ మిట్ట ఎస్సీకాలనీకి చెందిన రామయ్య, బుజ్జమ్మ దంపతుల కుమారుడు మోహన్ బీఏ పూర్తి చేశాడు. రామయ్య మద్యం దుకాణంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఉద్యోగాన్వేషణలో ఉన్న మోహన్‌కు తొలి ప్రయత్నంలోనే గ్రూప్-2 పరీక్షల్లో విజయం సాధించాడు. అమరావతి సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ అధికారి(ఏఎస్‌వో)గా నియమితులయ్యాడు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి అతనికి ఉత్తర్వుల అందాయి. గ్రామానికి గర్వకారణంగా నిలిచి పల్లె నుంచి రాజధానికి వెళ్తున్న అతణ్ని గ్రామస్థులు అభినందిస్తున్నారు.

కూలీ ఇంట.. గణశేఖరుడు

కూలీకి వెళ్తేకానీ పూటగడవని పరిస్థితి ఆ కుటుంబానిది. తల్లిదండ్రుల కష్టాన్ని ప్రత్యక్షంగా చూసిన యువకుడు గ్రూప్స్2లో కష్టపడి ఉద్యోగం సాధించాడు. కేవీబీపురం మండలం కళత్తూరు ఎస్సీకాలనీకి చెందిన జ్ఞానసుందరం, పుష్పలత దంపతుల కుమారుడు గుణశేఖర్. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూలీ పనులకు వెళ్తూ చదువుకొని మొదటి ప్రయత్నంలోనే రాష్ట్ర వెల్ఫేర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా కొలువు సాధించాడు. యువకుడిని మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

సత్తాచాటారు.. బహుమతి పొందారు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఉన్నతమైన లక్ష్యాలుండాలని ఎంఈవోలు భువనేశ్వరి, బాలయ్యలు అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఆర్‌పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రాంతీయ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో లిఖిత (జడ్పీ బాలికోన్నత పాఠశాల), లక్ష్మీప్రసన్న (భాష్యం), సుశాంత్ (శ్రీస్వామి వివేకానంద), చిత్రలేఖనంలో కీర్తి (సరస్వతీబాయి స్కూలు), యక్షమైత్రి (ఎంజీఎం ఉన్నత పాఠశాల), లిఖితారెడ్డి (ది స్కూల్), ఉపన్యాసంలో చందన, నాగశ్రీదుర్గ (శ్రీస్వామి వివేకానంద), వర్షిత (భాష్యం), క్విజ్‌లో భార్గవ్ శంకర్ (బాబు అగ్రహారం పాఠశాల), సుదీప్ (శ్రీచైతన్య), గుణశేఖర్ (శ్రీస్వామి వివేకానంద)ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచి బహుమతులు దక్కించుకున్నారు. ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయుడు తీగల వెంకటయ్య, ఎన్‌సీసీ అధికారి మునిరత్నంనాయుడు బహుమతులు అందించారు.

గెలుపొందిన విజేతలతో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు

పాలిటెక్నిక్ కళాశాలల క్రీడాపోటీలు ప్రారంభం

పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ కళాశాలల 28వ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు బుధవారం తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడురోజులపాటు జరగనున్న ఈ పోటీలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సాంకేతిక విద్యాశాఖ అధికారులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆర్జేడీలు నిర్మల్‌కుమార్ ప్రియా, జీవీ రామచంద్రరావు, అకడమిక్స్ డీడీ బెహ్రా శ్రీనివాస్, ప్రిన్సిపాళ్లు ద్వారకనాథరెడ్డి, పద్మావతమ్మ, పీడీ రాజీవ్, 13 జిల్లాల నుంచి 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

సిద్ధార్థలో సిల్వర్ జూబ్లీ వేడుకల ప్రారంభం

నారాయణవనం, న్యూస్‌టుడే: సిద్ధార్థ ఇంజినీరింగ్ విద్యాసంస్థల సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఆ కళాశాల ఛైర్మన్ కొండూరు అశోకరాజు బుధవారం ప్రారంభించారు. 12 రోజుల పాటు ఫిబ్రవరి 8 వరకు సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్ ఇన్నోవేషన్ తదితర అంశాలపై సంబరాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరి 5న జొన్నవిత్తుల వెంకట్రామశర్మ ప్రవచన కార్యక్రమం, 6న కథానాయిక మీనాక్షి చౌదరి, 7న కథానాయిక నిధి అగర్వాల్, 8న కథానాయిక శ్రీలీల, హీరో తేజ సజ్జా, సంగీత దర్శకుడు తమన్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు.

పూజలో పాల్గొన్న ఛైర్మన్ అశోక రాజు, వైస్ ఛైర్మన్ ఇందిరావేణి

ఇదే చివరి రోజంటూ స్టేటస్

కళాశాల వసతిగదిలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

తులసిరెడ్డి (పాత చిత్రం)

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థి కళాశాల వసతిగృహంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు వివరాల మేరకు.. ఉప్పరపల్లిలోని ఎస్వీ డిఫెన్స్ అకాడమీ బీఎస్ఆర్ కళాశాలలో వెదురుకుప్పం మండలం పాతగుంట గ్రామానికి చెందిన తులసిరెడ్డి (17) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లిన విద్యార్థి మంగళవారం మధ్యాహ్నం హాస్టల్‌కు వచ్చాడు. సహచర విద్యార్థులు సాయంత్రం 5.30 గంటలకు క్లాసుకు వెళ్లగా తులసిరెడ్డి అలసటగా ఉందని.. వైస్ ప్రిన్సిపల్ మురళి అనుమతి తీసుకున్నానని చెప్పి గదిలోనే ఉండిపోయాడు. రాత్రి 10 గంటలకు సహచరులు తిరిగివచ్చి పిలిచినా స్పందించకపోవడంతో కిటికీ నుంచి చూడగా లోపలకు ఉరికి వేలాడుతూ కనిపించాడు. తలుపులు పగులగొట్టి రుయా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడు తండ్రి మునిరత్నంరెడ్డికి ముగ్గురు కుమారులు. మొదటి అబ్బాయి బీటెక్ పూర్తిచేసి అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉన్నాడు. చిన్న కుమారుడు పదో తరగతి చదువుతున్నాడు. రెండో కుమారుడైన తులసిరెడ్డి చదువుపై అనాసక్తితో ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అయితే తులసిరెడ్డి తన ఫోన్ స్టేటస్‌లో లాస్ట్‌డే, ఐలవ్ యూ దెయ్యం, నేను వచ్చేస్తున్నా అని మెసేజ్ పెట్టినట్లు సమాచారం. మంగళవారం రాత్రి విద్యార్థి మృతి చెందితే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంలో జాప్యం చేశారని, న్యాయం చేయాలంటూ బాధిత కుటుంబ సభ్యులు, విద్యార్థులు బుధవారం కళాశాల వద్ద ధర్నాకు దిగారు.

తెలుగుగంగ కాలువలో పడి మహిళ మృతి

రమణమ్మ (పాతచిత్రం)

వెంకటగిరి, న్యూస్‌టుడే: మండలంలోని కలపాడు గ్రామ సమీపంలోని తెలుగుగంగ కాలువలో బుధవారం మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెలికితీసి పంచనామా కోసం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ఏడుకొండలు తెలిపారు. గ్రామానికి చెందిన రమణమ్మ రెండు రోజుల క్రితం గ్రామ సమీపంలోని కాలువ వద్దకు దుస్తులు ఉతికేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ కాలువలో పడి మృతిచెందిందని ఎస్సై తెలిపారు. రమణమ్మకు ఇద్దరు చిన్నారులున్నారు.

పట్టణ ప్రాంతాల భూములకు రెక్కలు

నేడు అభ్యంతరాల స్వీకరణ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో భూముల మార్కెట్ విలువల సవరణకు రంగం సిద్ధమైంది. జేసీ అధ్యక్షతన సమావేశమైన మార్కెట్ విలువల సవరణ కమిటీ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. గరిష్ఠంగా 28 శాతం పెంచాలని నిర్ణయించగా పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా పెరగనున్నాయి. నివాస ప్రాంతాల్లో వాటి ప్రాముఖ్యతను బట్టి 5 - 25 శాతం వరకు, వాణిజ్య ప్రాంతాల్లో 5 - 10 శాతం వరకు పెరుగుదల ఉంటుంది. మాస్టర్‌ప్లాన్ పరిధిలోకి వచ్చే గ్రామ పంచాయతీలను పట్టణ పరిధి కిందనే పరిగణిస్తారు. హైవేలు, లేఅవుట్ల వద్ద బహిరంగ మార్కెట్ ధరలను పరిగణలోకి తీసుకోవాలని.. జాతీయ, రాష్ట్ర రహదారుల పక్కనున్న భూముల విలువలు 20 శాతం పెంచాలని ప్రతిపాదించారు. అపార్ట్‌మెంట్ల విషయంలో కాంపోజిట్ విలువలను నిర్ణయించడానికి ఫార్ములా ఖరారు చేశారు. నివాస గృహాలకు స్థల విలువలో 20 వంతకు నిర్మాణ రేటును కలిపి లెక్కించారు. వాణిజ్య సముదాయాలకు అంతస్తుల ఆధారంగా నిర్మాణ రేటును రూ.1,700 - 1,900 వరకు నిర్ణయించారు. పెరగనున్న ధరల పట్టికను సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ నోటీసు బోర్డు, వెబ్‌సైట్‌లో ప్రదర్శించనున్నారు. అభ్యంతరాలను ఈ నెల 29వ తేదీ వరకు సమర్పించవచ్చు. మరుసటిరోజు చర్చించి 31వ తేదీ ఆమోదం తెలపనున్నారు. ఫిబ్రవరి 1 నుంచి నూతన మార్కెట్ విలువల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయనున్నారు.

విలువలు పెరగనున్న ప్రాంతాలు

తిరుపతి అర్బన్: రవీంద్రనగర్, చింతలచేను మెయిన్, కొరమేనుగుంట, శ్రీనివాసపురం, కొంకాచెన్నయ్యగుంట, కొరమేనుగుంట, రాధాగోవిందనగర్, ధనలక్ష్మి నగర్, మారుతినగర్, వైకుంఠపురం ప్రాంతాల్లో పెరగనున్నాయి.

తిరుపతి రూరల్: అవిలాల, పేరూరు, రామానుజపల్లి, తుమ్మలగుంట, వేదాంతపురం, కూపుచంద్రపేట, పాడి, దుర్గసముద్రం, చిగురువాడ నార్త్, సౌత్ కండ్రిగ, కయ్యం, పత్తిపుత్తూరు గ్రామ పంచాయతీలు.

రేణిగుంట సబ్ రిజిస్ట్రార్: తిమ్మినాయుడుపాళెం, మంగళం, తిరుచానూరు, దామినీడు, యోగిమల్లవరం, చెన్నయ్యగుంట, తూకివాకం, కరకంబాడి ప్రాంతాల్లో పెరగనున్నాయి.

EENADU e Classifieds

EDUCATION

DISTANCE EDUCATION

10th/Inter, BA, B.Com., B.Sc,BBA, BCA, BLIS, MA,M.Com, M.Sc, MCA, MBA,MLIS, Dip, B.Tech,M.Tech, Ph.D, BNYS, BPT, Pharmacy, LLB, BA LLB. 9032030124

B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc(IT&CS), B.Sc (Ag), BBA, BCA, D.Pharm, B.Pharm, LLB, Ph.D, 10th, Inter. Noble Institute, Nellore. Ph: 8008303655, 9440278681

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, SIVAKUMAR AMMULURU, S/o Murali Naidu Ammuluru, Residing at D.No.19-9-61, Jaya Lakshmi Colony, Opp to Current Office, Tirupati, Tirupati District - 517505, India. Henceforth be known as SIVAKUMAR AMMULURU (New Name)Instead of AMMULURU SOMA SIVA KUMAR(Old Name).

FINANCIAL SERVICES

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

JOBS

Wanted MPT/ BPT/ M.Sc. Bio-Chem/ M.Sc. MLT/ MA-Psychology/ M.A.- Sociology, Qualified Lecturers for Vijayawada. ✆ 9133340140.

ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థ నందు Job చేయుటకు Male/ Female (House Wifes) & లైసెన్స్ కలిగిన LIC & Bank ఏజెంట్స్ కావలెను. Q: 10th & Above, తిరుపతి. ✆ 9505850438.

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. Weekly 5000 to10,000 సంపాదించుకునే అవకాశం. ✆ 99593 78908.

THE EENADU CLASSIFIEDS WAY

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-

Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే

తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు...

80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరుపతి

• తిరుపతి • చంద్రగిరి

రైతన్నల సంక్షేమాభివృద్ధే లక్ష్యం

చంద్రగిరి, న్యూస్‌టుడే: రైతన్నల సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్‌గా ఎస్.గౌస్‌బాషా, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం బుధవారం అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముందుగా మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఛైర్మన్‌తోపాటు కమిటీ సభ్యులు వినోద్‌కుమార్, కామేశ్వరి, సిద్ధారెడ్డి, రమణారెడ్డి, దొమ్మలపాటి శాంతి, అనంతలక్ష్మి, మురళి, నాగరాజ, రాణి, మురుగేష్, మునిగీత, శాంతమ్మ, నాగేశ్వరి, తోట వెకటరాయల్‌తో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శ్రీవీరబ్రహ్మంగారి దేవాలయం వద్దనున్న పుష్కరిణిలో ఎమ్మెల్యే శ్రమదానం చేశారు.

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న గౌస్‌బాషా

రహస్య విచారణకు.. రాచమర్యాదలు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అవినీతి వ్యవహారంపై రెండురోజులపాటు రహస్య విచారణ జరిగింది. విభాగంలోని సహాయ పట్టణ ప్రణాళికాధికారులు, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్లు, ఇన్‌ఛార్జి బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు భవన నిర్మాణదారుల నుంచి పెద్దఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటిపై కమిషనర్‌తోపాటు ముఖ్యమంత్రి కార్యాలయం వరకు ఫిర్యాదులు వెళ్లడంతో విభాగం సంచాలకులు విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. అనంతపురం ఆర్డీతో కూడిన బృందం మంగళవారం తిరుపతికి చేరుకుని విచారణ చేపట్టింది. సహాయ పట్టణ ప్రణాళికాధికారులకు కేటాయించిన డివిజన్లు, సూపర్‌వైజర్ పరిధి, ఖాళీగా ఉన్న బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల్లో పనిచేస్తున్న వార్డు ప్రణాళిక కార్యదర్శులకు కేటాయించిన డివిజన్ల వివరాలు, వారు విధుల్లో చేరిన తేదీల వివరాలు సేకరించారు. ముఖ్యంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న భవనాలను సైతం పరిశీలించినట్లు సమాచారం. బి.పి.ఎస్.కు దరఖాస్తు చేసుకున్న భవనాల స్థితి, ఆగస్టు 31 తరువాత కొనసాగుతున్న అదనపు అంతస్తుల వివరాలు ఆరా తీసినట్లు చెబుతున్నారు. ప్రణాళిక విభాగం ఆరోపణల్లో పూర్వపు అధికారుల పాత్ర గురించి కూడా విచారణ జరిగినట్లు తెలుస్తోంది. అంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు విచారణకు వచ్చిన బృందానికి రాచమర్యాదలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కపిలతీర్థం సమీపంలోని ప్రముఖ హోటల్‌లో అతిథ్యం సమకూర్చడంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

చిరుధాన్యాల ఆహారంలో పోషక విలువలు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: చిరుధాన్యాలతో తయారుచేసే ఆహార పదార్థాల్లో అధికశాతం పోషక విలువలు ఉంటాయని మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ డా.ఫర్జానా అన్నారు. బుధవారం శ్రీపద్మావతీ మహిళా వర్సిటీ, మహిళా అధ్యయన కేంద్రం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యూమన్‌సైన్ సంయుక్త ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో ఆహార పదార్థాల తయారీ, విక్రయంపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వచ్చేనెల 11 వరకు కార్యక్రమం జరగుతుందని.. ఆసక్తిగల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వర్సిటీ అధ్యయన కేంద్రం ప్రాజెక్టు అసోసియేట్ డా.కోనప్రభ, ప్రాజెక్టు అసిస్టెంట్ ఇంద్రాణి, కార్యాలయం సహాయకురాలు డా.సుచరిత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ డా.ఫర్జానా

అన్నమాచార్యలో ఆన్‌లైన్ రూఫింగ్‌పై శిక్షణ

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: నగర సమీపంలోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఐటీయూ కన్‌స్ట్రక్షన్ అకాడమీ సహకారంతో ఆన్‌లైన్ రూఫింగ్ అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక రూఫింగ్ సాంకేతికత, అంతర్జాతీయ నిర్మాణ ప్రమాణాలు, పరిశ్రమల్లో ఉన్న అవకాశాలపై యూకేకు చెందిన నిపుణుడు జోర్డాన్ ఎయిర్ట్ వివరించారు. కళాశాల ఛైర్మన్ సి.గంగిరెడ్డి, జాయింట్ సెక్రటరీ సి.పూజిత, ప్రిన్సిపల్ సి.నాదమునిరెడ్డి, డి.అభిరామ్ పాల్గొన్నారు.

(c) eenadu

పన్ను మదింపు పక్కాగా

- స్వర్ణ పంచాయతీలో వివరాల నమోదు
- మార్చిలోపు వందశాతం పూర్తికి సన్నాహాలు

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: పన్ను వసూళ్లతోనే పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి సాధ్యం. దీన్ని దృష్టిలో ఉంచుకుని స్వర్ణ పంచాయతీ పేరుతో కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ఆస్తి మదింపు చేపడుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంటి పన్ను చెల్లింపులు కొంత మందగించినా పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నారు. గతంలో పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఇంటిపన్ను మదింపునకు కొలతలు తీయడంలో చేతివాటం చూపించి ఇంటి యజమానికి మేలు చేకూర్చి లంచాలకు పాల్పడేవారు. నూతన యాప్‌తో ఇటువంటి వాటికి చెక్ పడనుంది. కొలతలు పక్కాగా నమోదు చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇంటి యజమానులు ఎంత పన్ను చెల్లిస్తున్నారు, మిగతా ఎంత చెల్లించాల్సి ఉంది అన్న విషయం చూపిస్తుంది. స్వర్ణ పంచాయతీ యాప్‌లో నమోదైన వివరాలు స్వామిత్వకు అనుసంధానిస్తున్నారు. ఇందుకు డ్రోన్ కెమెరాతో కొలతలు తీయాల్సి ఉంటుంది. ఇప్పటికే కొన్ని పంచాయతీల్లో ఈ యాప్ అమలు చేస్తున్నారు. ఎక్కడైనా పన్ను మదింపులో తేడాలు ఉంటే ఇట్టే తెలిసిపోతుంది. నూతన విధానంలో మార్చి నెలాఖరుకు వందశాతం పన్నులు వసూళ్లు చేయాలని అధికారులు లక్ష్యం నిర్దేశించారు.

ఆయా మండలాల్లో వసూళ్లు ఇలా..

మండలం	పంచాయతీలు	(రూ.లక్షల్లో)
చంద్రగిరి	21	87.21 (38%)
చిన్నగొట్టిగల్లు	13	19.29 (63%)
పాకాల	22	49.76 (38%)
రామచంద్రాపురం	14	24.58 (46%)
తిరుపతి రూరల్	34	875.46 (41%)
యర్రావారిపాలెం	12	6.75 (38%)

పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: విద్యార్థినులు ఉద్యోగం కోసం వెతకడంకంటే వ్యాపార రంగం వైపు దృష్టి సారించాలని, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని యూనియన్ బ్యాంకు మహిళా వర్సిటీ శాఖ మేనేజరు స్వాతి పేర్కొన్నారు. మహిళా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం విద్యార్థినులకు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ బ్యాంకు తిరుపతి చీఫ్ మేనేజర్ మహ్మద్‌అలీ మాట్లాడుతూ యువతలోని ఆలోచనలను ఆవిష్కరణలుగా మలుచుకోవడానికి ప్రభుత్వం, బ్యాంకులు మద్దతు ఇస్తాయన్నారు. కళాశాల సంచాలకులు మల్లికార్జున, ఫార్మసీ విభాగం ఆచార్యులు విద్యావతి, తదితరులు ప్రసంగించారు.

మాట్లాడుతున్న ఇంజినీరింగ్ కళాశాల సంచాలకులు మల్లికార్జున

మంగళం పీహెచ్‌సీకి ఐడీబీఐ విరాళం

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: మంగళంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఐడీబీఐ బ్యాంకు యాజమాన్యం తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా రూ. 210452 విలువ చేసే పరికరాలను బుధవారం అందజేసింది. తిరుపతి బ్రాంచి అసిస్టెంట్ మేనేజర్ పల్లిరమేష్, జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి వి.బాలకృష్ణనాయక్, బ్రాంచి మేనేజర్ రాజేష్ దుడాల, శ్రీకాళహస్తి బ్రాంచి హెడ్ కె.సూర్యప్రకాష్, సీనియర్ రీజనల్ హెడ్ సాయికృష్ణ, డాక్టర్ జి.స్రవంతి, డాక్టర్ పి.జయంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరికరాలు అందజేస్తున్న బ్యాంకు అధికారులు

శ్రవణం చిన్నారులకు ప్రగతి నివేదికలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే ఆధ్వర్యంలోని శ్రీవేంకటేశ్వర శ్రవణం సంస్థలో శిక్షణ పొందుతున్న చిన్నారుల పురోగతి, దశలపై చార్టులు రూపొందించాలని తితిదే జేఈవో డా.ఎ.శరత్ అధికారులకు సూచించారు. శ్రవణం ప్రాంగణాన్ని బుధవారం అధికారులతో కలసి పరిశీలించారు. వినికిడిలోపం గల పిల్లలు శ్రవణంలో చేరగానే వీడియో రికార్డ్ చేసి శిక్షణ దశలను వీడియో తీసి పిల్లల సంరక్షకులకు ఇస్తే వారిలో మరింత ఆనందం కన్పిస్తుందన్నారు. ఆధునిక పద్ధతుల్లో మరింత ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. పిల్లలకు బోధిస్తున్న బోధనా పద్ధతులు పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. మరింత సరళమైన విధానంలో శిక్షణ ఇవ్వాలన్నారు. అనంతరం పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించారు. డీఈవో టి.వెంకటసునీలు, ఎస్ఈలు వెంకటేశ్వర్లు, మనోహరం, అదనపు వైద్యాధికారి డా.సునీల్, ఏఈవో అమ్ములు, డీఈ సరస్వతి పాల్గొన్నారు.

చిన్నారుల కృత్యాలు పరిశీలిస్తున్న జేఈవో డా.ఎ.శరత్

కృష్ణతేజ ఫార్మసీ కళాశాలలో జాతీయ సదస్సు

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: రేణిగుంట-తిరుపతి మార్గంలోని కృష్ణతేజ ఫార్మసీ కళాశాలలో ఈనెల 29 నుంచి 31 తేదీ వరకు మూడురోజులపాటు రీసెంట్ ఫ్రంటీయర్స్ ఇన్ ఫార్మా అండ్ క్లినికల్ ఇన్నోవేషన్స్ అనే అంశంపై జాతీయస్థాయి సదస్సున నిర్వహిస్తున్నట్లు కళాశాల విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపల్ డా.కె.రమేష్‌రెడ్డి తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సదస్సులో విజేతలుగా నిలిచినవారికి రూ. 75 వేల బహుమతి అందజేయనున్నామన్నారు. ఆచార్య ఎ.కిరణ్‌కుమార్, డా.కె.ఉమాశంకర్ పాల్గొన్నారు.

ఓంశక్తి అమ్మవారి గ్రామోత్సవం

రామచంద్రపురం: అనుపల్లి గ్రామంలో ఓంశక్తి అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. బుధవారం గ్రామదేవత అయిన సత్తెమ్మ ఆలయం వద్ద అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పీఠంపై ఉంచి పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించాక గ్రామోత్సవం చేపట్టారు.

నాలుగు బార్లకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(నేరవిభాగం): జిల్లాలో నాలుగు మద్యం బార్ల అనుమతుల మంజూరుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈఎస్ నాగమల్లేశ్వరరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి 1, గూడూరు 2, సూళ్లూరుపేట 1 బార్లకు ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు ఆన్‌లైన్, హైబ్రిడ్, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. వచ్చేనెల 5వ తేదీన డ్రా నిర్వహించి.. ఎంపికైన అభ్యర్థులకు సమాచారం ఇస్తామని తెలిపారు. వివరాలకు ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

ఎస్వీయూ వసతిగృహంలో నీటి కష్టాలు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ ఇ-బ్లాక్‌లోని విద్యార్థులకు రెండు రోజులుగా నీటి కష్టాలు తప్పడం లేదు. బ్లాక్ ముందు భాగంలో రోడ్డు మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో పైప్‌లైన్ సరిగా లేక సరఫరా నిలిచిపోయింది. ముందు భాగంలోని ఓ సంపు వద్ద ఆరుబయట స్నానాలు చేస్తున్నారు. వసతిగృహ ఇన్‌ఛార్జికి సమాచారం చేరవేసినా స్పందించడం లేదంటూ వారు వాపోయారు.

లెక్కలవారిపల్లెలో రైతు సదస్సు

మైదుకూరు, న్యూస్‌టుడే : వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు మండలం లెక్కలవారిపల్లెలో బుధవారం రైతు సదస్సు నిర్వహించారు. ఇందులో అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట ఉద్యాన కళాశాల, అనంతపురం శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. రైతుల నుంచి తెలుసుకున్న విషయాలపై ప్రదర్శన చేశారు. పసుపు, మిరప, అరటిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అనంతరాజుపేట ప్రొఫెసర్ కె.గిరిధర్ కృష్ణ అడిగి తెలుసుకుని పరిష్కార మార్గాలను చూపారు. వనిపెంట కేవీకే అధిపతి ఎం.బాలకృష్ణ గ్రామీణ పని అనుభవంతోపాటు సంప్రదాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులకు వివరించారు. సదస్సులో వనిపెంట కేవీకే శాస్త్రవేత్తలు టి.విజయ నిర్మల, ఎన్.విద్యారాణి, బి.ఎస్.కాంతిశ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేంద్ర, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయం ఎదుట ఫొటోషూట్

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయం ఎదుట నిబంధనలకు విరుద్ధంగా తమిళనాడుకు చెందిన నూతన వధూవరులు ఫొటోషూట్ చేయడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆలయం ఎదుట ప్రైవేటు ఫొటో, వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేసుకుని అక్కడే ముద్దులు పెట్టుకుంటూ హడావుడి చేయడంపై సామాజిక మాధ్యమాల్లో బుధవారం వైరల్ అయ్యింది. ఇటువంటివారిపై భద్రతా సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని భక్తులు సూచిస్తున్నారు.

ఎల్ఆర్ఎస్ సద్వినియోగం చేసుకోండి

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: అనధికారిక లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం గడువును మూడునెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తుడా ఉపాధ్యక్షుడు ఆర్.గోవిందరావు కోరారు. బుధవారం ప్రణాళిక విభాగం అధికారులతో సమావేశమైన ఆయన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, వాటికి ఆమోదం, ఇబ్బందుల గురించి ఆరాతీశారు. అనధికారిక లేఅవుట్లను గుర్తించి ఐపీఎల్‌పీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అనధికారిక భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులను నిర్ణీతకాలంలో పరిష్కరించాలని, దరఖాస్తుదారులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన సూచించారు.

ఎస్‌జీఎస్ కళాశాలలో వివాదం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే ఎస్‌జీఎస్ కళాశాలలో జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు వేధిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వసతిగృహంలోని జూనియర్ విద్యార్థులను ఓ హాల్లో కూర్చోబెట్టి సీనియర్ విద్యార్థులు బలవంతంగా చదివిస్తున్నారంటూ కొందరు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశంపై తితిదే విజిలెన్స్ విభాగం, అక్కడ విధులు నిర్వహించే సిబ్బందికి మధ్య ఓ విద్యార్థి సంఘం నేతకు వాగ్వాదానికి దిగినట్లు తెలుస్తోంది.





(c) eenadu

నిరుపయోగంగా వసతి గృహాలు

- సీట్లు దొరక్క సంఘ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థినులు
- రూ.లక్షల్లో వెచ్చించి బాగు చేయించినా దక్కని ఫలితం

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో వసతి సదుపాయాల విషయంలో కళాశాల అధికారుల నిర్లక్ష్యం బయటపడుతోంది. అందుబాటులో 9 వసతి గృహాలు ఉన్నప్పటికీ వివిధ కారణాలతో గత రెండేళ్లుగా 3 వసతి గృహాలను మూసివేశారు. దీంతో ప్రథమ సంవత్సరంలో కళాశాల సీటు పొందిన విద్యార్థినుల్లో అధికశాతం వసతి సీటు దొరక్క ప్రైవేటు వసతి గృహాలను ఆశ్రయించగా..మరికొందరు బీసీ వసతి గృహాల్లో చేరుతున్నారు. ఉచిత విద్య, వసతి సదుపాయాలను కల్పిస్తుండటంతో సీటు దొరికితే చాలని పేద, మధ్యతరగతి విద్యార్థినులు ఏటా పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకుంటున్నారు. కళాశాల అధికారులు ముందస్తుగానే తగిన చర్యలు తీసుకోకపోవడంతో ఈ ఏడాది దాదాపు 400కుపైగా విద్యార్థినులు వసతి సీటును కోల్పోయారు.

ఖాళీగా ఉన్న న్యూబ్లాక్

నిరుపయోగంగానే... : వసతి గృహాలను అందుబాటులోకి రాకపోవడంతో కళాశాలలో సీటు పొంది వసతి సీటు లభించని విద్యార్థినుల్లో దాదాపు 150మందికిపైగా ప్రైవేటు వసతి గృహాల్లో ఉంటున్నారు. మరో 2వందల మందికిపైగా విద్యార్థినులు సంఘ సంక్షేమ వసతి గృహాల్లో వసతి పొందుతున్నారు. ప్రైవేటు వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినులకు వసతి సీటు ఇచ్చి...ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న వీరికి కళాశాల వసతి గృహంలో సీటు ఇవ్వడం కుదరదని కళాశాల అధికారులు చేతులెత్తేశారు. ఫలితంగా రూ. లక్షలు వెచ్చించి మరమ్మతులు చేసిన వసతి గృహాలు నిరుపయోగంగానే ఉన్నాయి. వీటిలో దాదాపు 150మంది విద్యార్థినులకు వసతి కల్పించే అవకాశం ఉన్నా.. కళాశాల అధికారుల అనాలోచిన నిర్ణయాల వల్ల తాళాలు వేసిన భవనాలుగా మిగిలిపోయాయని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. బయట సంఘ సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ ప్రతిరోజూ కళాశాలకు వచ్చి వెళ్లాలంటే ఆర్థిక భారంతోపాటు భద్రతాలోపంతో పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని, తమకు కూడా కళాశాల వసతి గృహాల్లోనే సీటు కల్పించాలని కోరుతున్నారు. అంతే కాకుండా డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థినులు ఇంటర్న్‌షిప్ కోసం వసతి గృహాలను ఖాళీ చేయడంతో అదనంగా మరో 900 వసతి సీట్లు ఖాళీగా ఉన్నాయని, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని విద్యార్థినులు కోరుతున్నారు.

రూ.5 లక్షలతో మరమ్మతులు చేసినప్పటికీ....

వసతి సమస్యపై గతంలో 'ఈనాడు'లో వచ్చిన కథనాలకు తితిదే అధికారులు స్పందించారు. మూతబడిన వాటిలో ఒక్క వసతి గృహాన్ని మాత్రమే తెరిచారు. ఇందులో దాదాపు 4వందల మంది ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు వసతి కల్పించారు. అయితే మిగిలిన పద్మావతి వసతి గృహం, న్యూ బ్లాకులు మూసివేసిన స్థితిలోనే ఉన్నాయి. దీంతో అనేక మంది విద్యార్థినులు వసతి లేక బయట అద్దె గదులు, ప్రైవేటు వసతి గృహాలు, సంఘ సంక్షేమ వసతి గృహాలను ఆశ్రయించాల్సి వచ్చింది. 'ఈనాడు' కథనాల ప్రభావంతో స్పందించిన తితిదే అధికారులు దాదాపు రూ.5లక్షలు వెచ్చించి మూతపడిన పద్మావతి వసతి గృహానికి మరమ్మతుల చేసి ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చారు.

2న కేసీపేటలో పేటోత్సవం

తిరువతి (గ్రామీణం), న్యూస్‌టుడే: మాఘపౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని కూపుచంద్రపేటలోని కోదండరామస్వామి ఆలయంలో ఫిబ్రవరి 2న పేటోత్సవం నిర్వహించనున్నట్లు తితిదే ఓ ప్రకటనలో పేర్కొంది. నగరంలోని కోదండరామాలయం నుంచి ఉత్సవమూర్తులు ఊరేగింపుగా రాయలచెరువు రోడ్డుమీదుగా తీసుకురానున్నారు.

లడ్డూ కౌంటర్ల పరిశీలన

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయ ఆవరణలోని లడ్డూ కౌంటర్లను ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం కౌంటర్లకు వెళ్లి ప్రసాద నిల్వలు పరిశీలించారు.

In the Court of the Vth Addl. Junior Civil Judge of Tirupati
I.A.No. 360/2025, O.S.No.804/2024
T.Prabhavathi ...Petitioner/Plaintiff
Vs.
T.Ramachandraiah, Rtd. Railway Employee S/o T.Desaiah, D.No.14/D, Korlagunta, Renigunta Road, Tirupati Town ...Respondents/Defendants
Notice to Respondent / Defendent
ఇందుమూలముగా మీకు తెలియజేయడం ఏమనగా నా కక్షిదారు టి.ప్రభావతి గారు మీ అక్కగారి కూతురై నందున నీకు ఇచ్చి వివాహం చేయడం జరిగినది. మీకాపురానికి గుర్తుగా ఒక కుమార్తె (వివాహం అయినది) కొడుకు (మేజర్) కల్గియున్నారు. నా కక్షిదారు కోర్టువారిని సంప్రదించి నీకు భార్యగా నిర్ధారించమని దావా వేసియున్నారు. సదరు దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం కోర్టు వారు పలుమార్లు నోటీసు పంపినా తీసుకోనందున పత్రికా ముఖముగా నోటీసు జారీ చేయమని ఐ.ఎ.నెం.360/2025 పిటిషన్ ద్వారా మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 05.02.2026 న ఉదయం 10.30 గం॥లకు కోర్టువారు వాయిదా వేసియున్నారు. సదరు తేదిన నేరులోగానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపకొనవలసి తెలియజేయడమైనది.
టి.వి.ఎస్.నవీన్ ప్రసాద్
పిటీషనర్ / వాది తరుపు న్యాయవాది, తిరుపతి
Cell: 98665 04850, 94901 91949

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
TIRUPATI TOWN
Arbitration Claim Petition No.131/2024
Between : Shriram Chits India Private Ltd., Tirupati-2 Branch, Rep by its GPA / Sr. Manager ... Disputant
Vs
And : T.Sridhar & others ... Opponents
To
1) T.Sridhar, S/o Late T.Kucheladasu, R/at D.No.5-157, Ullipatteda, M.R. Palli, Tirupati, Tirupati District.
3) K.Damodaram, S/o K.Munaswamy, R/at D.No.18-2-69D, Ashok Nagar, Tirupati, Tirupati District.
NOTICE TO OPPONENT-1 & 3
The above named Disputant filed a case against you No.1 & 3 for recovery of amount of Rs.1,21,240/- and the above case is posted to 07.02.2026 for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 A.M without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.
By Order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S), Tirupati District.

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
TIRUPATI TOWN
Arbitration Claim Petition No. 137/2024
Between : Shriram Chits India Private Ltd., Tirupati-2 Branch, rep. by its GPA/Sr. Manager - Disputant
Vs
And : C.Subramanyam & others - Opponents
To 5) Sri Challa Nagoor Babu, S/o C.Subramanyam, R/at D.No. 1-27/2, Thurupu Veedhi, Mamunduru, Chittoor District.
NOTICE TO OPPONENT - 5
The above named Disputant filed a case against you No: 5 for recovery of amount of Rs. 1,98,358/- and the above case is posted to 07.02.2026 for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 AM without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.
By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S) Tirupati District

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
TIRUPATI TOWN
Arbitration Claim Petition No.106/2024
Between : Shriram Chits India Private Ltd., Tirupati-1 Branch, Rep by its GPA / Sr. Manager ... Disputant
Vs
And : G.Yuvaraj & others ... Opponents
To
2) Sri M.Ramesh, S/o Lakshmaiah, R/at D.No.20-2-536/5A, Maruthi Nagar, Korlagunta, Tirupati Town.
NOTICE TO OPPONENT-2
The above named Disputant filed a case against you No.2 for recovery of amount of Rs.1,10,035/- and the above case is posted to 07.02.2026 for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 A.M without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.
By Order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S), Tirupati District.

IN THE COURT OF THE III ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION): TIRUPATI
O.S.NO. 1013 OF 2024
UCO Bank, rep. by its Senior Branch Manager, T.P.Area, Tirupati ...Plaintiff
Vs.
1) M/S. ANNAFI MARKETERS Rep. by its Proprietor M.Baba malik
2) M.Baba malik
3) Shaheena Sulthana ...Defendants
SUIT SUMMONS TO DEFENDANTS NO.1 to 3
D1) M/S. ANNAFI MARKETERS Rep. by its Proprietor M.Baba malik s/o Mahammad Maqbul Business at Shop No.3, Srinivas complex, Thummalagunta Road, Tirupati Rural Mandal, Tirupati District- 517502. Mobile No: 9000066046 D2) M.Baba malik s/o M.Mahammad Maqbul Residing at D.No: 2-1-59/A, Kola street, Tirupati Town & Tirupati urban Mandal, Tirupati District- 517502. Mobile No: 9000066046
D3) Shaheena Sulthana W/o Mahamad Baba malik Residing at D.No: 2-1-59/A, Kola street, Tirupati Town & Urban Mandal, Tirupati District.
Please take suit summons that the above suit filed by the plaintiff Bank for recovery of money and matter is posted to 17.02.2026 for your appearance either in person or through your Counsel at about 10.30AM before the above mentioned court without fail. Failing which the matte will be decided exparte
Hearing Date; 17.02.2026
KATTAMANCHI RAMANAIAH
Advocate For Plaintiff, Tirupati

తెదేపాలో వైకాపా ఎంపీటీసీ సభ్యుడి చేరిక

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: సి.రామాపురం ఎంపీటీసీ సభ్యుడు కొట్టే చంద్రశేఖర్‌రెడ్డి వైకాపాను వీడి తెదేపాలో చేరారు. బుధవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సింగల్ విండో ఛైర్మన్ జనార్దన్ చౌదరి, నాయకులు కేశవుల నాయుడు, నరసింహారెడ్డి, జెడి జగన్, గిరిబాబు, గిరిధర్ రెడ్డి, హరి, ముని రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన నాయకులు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో జరిగిన పార్లమెంటరీ కమిటీల వర్క్‌షాపులో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్‌ను బుధవారం నగరానికి చెందిన పలువురు నాయకులు కలిశారు. తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రూపేష్‌వర్మ, రాష్ట్ర అధికారి ప్రతినిధి డా. కోడూరు బాలసుబ్రహ్మణ్యం, నాయకులు బుల్లెట్ రమణ, కృష్ణయాదవ్, ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'అవినీతి ఆరోపణపై ప్రమాణానికి సిద్ధమా'

చంద్రగిరి, న్యూస్‌టుడే: అవినీతి ఆరోపణలపై కాణిపాకంలో ప్రమాణం చేయడానికి ఎమ్మెల్యే పులవర్తి నాని సిద్ధమా అంటూ వైకాపా నియోజకవర్గ బాధ్యుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సవాలు విసిరారు. చంద్రగిరిలోని వైకాపా కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపోటములు సర్వసాధారణమని, కూటమి పాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై తమవద్ద పక్కా ఆధారాలు ఉన్నాయన్నారు.

వేద వర్సిటీలో శిల్పశాస్త్ర కార్యశాల

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో ఏడురోజులపాటు జరగనున్న శిల్పశాస్త్ర కార్యశాల బుధవారం ప్రారంభమైంది. కులపతి ఆచార్య రాణీ సదా శివమూర్తి, అధ్యాపకులు డా.బ్రహ్మాచార్యులు, డీన్‌లు డా. రాజేష్‌కుమార్, సుబ్రహ్మణ్యశర్మ మాట్లాడారు. రిజిస్ట్రార్ డా. భాస్కరుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
TIRUPATI TOWN
Arbitration Claim Petition No.121/2024
Between : Shriram Chits India Private Ltd., Sri Kalahasthi Branch, Rep by its GPA / Sr. Manager ... Disputant
Vs
And : D.Ramesh Babu & others ... Opponents
To
1) Sri Dharamabotla Ramesh Babu, S/o D.V.Subramanyam, R/at F.No.329, Radhashyam Apartments, Mangalam Road, Tirupati.
3) Guntumadugu Subramanyam Raju, S/o Krishnama Raju, R/at D.No.5-256/3, Ullipattedi, M.R. Palle, Tirupati.
NOTICE TO OPPONENTS-1 & 3
The above named Disputant filed a case against you No.1 & 3 for recovery of amount of Rs.6,32,457/- and the above case is posted to 07.02.2026 for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 A.M without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.
By Order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S), Tirupati District.

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
TIRUPATI TOWN
Arbitration Claim Petition No.122/2024
Between : Shriram Chits India Private Ltd., Sri Kalahasthi Branch, Rep by its GPA / Sr. Manager ... Disputant
Vs
And : N.Mohan & others ... Opponents
To
1) Sri N.Mohan, S/o Raja Gopal, R/at D.No.19-1-318, Srinivasapuram, Old Renigunta, Tirupati.
2) N.Kavitha, W/o N.Mohan, R/at D.No.19-3-1677, Postal Colony, Renigunta Road, Tirupati.
NOTICE TO OPPONENTS-1 & 2
The above named Disputant filed a case against you No.1 & 2 for recovery of amount of Rs.9,34,900/- and the above case is posted to 07.02.2026 for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 A.M without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.
By Order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S), Tirupati District.

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
TIRUPATI TOWN
Arbitration Claim Petition No.91/2024
Between : Shriram Chits India Private Ltd., Tirupati-1 Branch, Rep by its GPA / Sr. Manager ... Disputant
Vs
And : V.Divya Sree & others ... Opponents
To
1) Smt V.Divyasree, W/o K.Chandrasekhar Raju,
3) Sri K.Chandrasekhar Raju, S/o K.L.N.Raju, Both R/at D.No.9-8-116A/8, Yadava Colony, Tirupati.
NOTICE TO OPPONENT-1 & 3
The above named Disputant filed a case against you No.1 & 3 for recovery of amount of Rs.7,00,688/- and the above case is posted to 07.02.2026 for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 A.M without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.
By Order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S), Tirupati District.

పోటాపోటీ.. ఎవరో మేటి

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ కళాశాలల రాష్ట్ర స్థాయి క్రీడలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఎస్వీ కళాశాలలో బుధవారం మొదటిరోజు జరిగిన పలు క్రీడల్లో యువత నువ్వానేనా అన్నట్లు తలపడ్డరు. ఆయా కళాశాలల నుంచి 1500 మంది వరకు క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కర్నూల్, విశాఖపట్నం జట్ల మధ్య కబడ్డీ మ్యాచ్

లాంగ్ జంప్

కడప, విజయనగరం జట్ల మధ్య ఖో-ఖో

సంపద కేంద్రం వృథా

భాకరాపేట - చిత్తూరు వెళ్లే మార్గంలోని దేవపట్లవారిపల్లి వద్ద నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిరుపయోగంగా మారింది. కేంద్రం నిరుపయోగంగా ఉండడంతో భాకరాపేట గ్రామంలో సేకరించిన చెత్తను సమీప అడవిలో వేస్తున్నారు. దీంతో మేతకు వెళ్లే పశువులు చెత్త ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలు తింటూ చనిపోతున్నాయి. ఇటీవల కొన్ని పశువులు మృత్యువాత పడటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, భాకరాపేట**

ఇలా వెళ్తే ఎలా?

తిరునగరిలో పలువురు వాహనదారులు రహదారి నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. పరిమితికి మించి వాటిలో సరకులు తరలిస్తూ ఇతరులను సైతం ప్రమాదాల్లోకి నెడుతున్నారు. ప్రమాదం పొంచి ఉందని తెలిసినా.. ఓ ద్విచక్ర వాహనదారుడు శ్రీనివాసం సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఇలా వెళ్తూ కనిపించారు.

- న్యూస్‌టుడే, తిరుపతి (బైరాగిపట్టెడ)

తిరుచ్చిపై ఊరేగిన శ్రీకృష్ణస్వామి

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయంలో కొలువుదీరిన శ్రీకృష్ణస్వామి బుధవారం సాయంత్రం తిరుచ్చిపై తిరుమాడ వీధుల్లో ఊరేగారు. స్వామివారి జన్మనక్షత్రం రోహిణి పురస్కరించుకుని ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారు రుక్మిణీ, సత్యభామ సమేతంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

తెప్పపై కల్యాణ వెంకన్న కటాక్షం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: గోవిందరాజస్వామి తెప్పోత్సవాల్లో భాగంగా మూడోరోజు బుధవారం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు ఉభయదేవేరులతో కలిసి పుష్కరిణిలో విహరించిన అనంతరం మాడవీధుల్లో భక్తులను అనుగ్రహించారు.

వైభవంగా నడివీధి గంగమ్మ జాతర

చంద్రగిరి, న్యూస్‌టుడే: మల్లయ్యపల్లి, మడపంపల్లి గ్రామాల్లోని నడివీధి గంగమ్మ జాతర మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. తుడా ఛైర్మన్ సి. దివాకర్‌రెడ్డి, వైకాపా నియోజకవర్గ బాధ్యుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలు వేర్వేరుగా మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి గ్రామోత్సవంగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

మల్లయ్యపల్లిలో నడివీధి గంగమ్మకు మెక్కులు తీర్చుకుంటున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

తలకోన సిద్ధేశ్వరాలయ హుండీ లెక్కింపు

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: తలకోన సిద్ధేశ్వరస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం జరిగింది. దేవాదాయ ఇన్‌స్పెక్టర్ శశికుమార్ పర్యవేక్షణలో కార్యక్రమం చేపట్టారు. 60 రోజులకు రూ.2,45,511, అన్నదానం కోసం రూ.23,766 వచ్చిందని ఈఓ రవీంద్రరాజు తెలిపారు. గదుల బహిరంగ వేంలో దేవస్థానం ముందున్న షెడ్డుకు రూ.3,00,000 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఛైర్మన్ సోమనాథరెడ్డి తెలిపారు.

నెలలుగా తాగునీటి లీకేజీ

దామలచెరువులోని బజారువీధి వద్ద డీఎన్‌రోడ్డు ఆనుకుని తాగునీటి పైపులైను దెబ్బతినడంతో రెండు నెలలుగా తాగునీటి లీకేజీ కొనసాగుతోంది. నిత్యం అధికారులు ఇదే మార్గంలో వెళ్తున్నా పట్టించుకోవడం లేదు. బజారువీధి, మకానువీధి ప్రాంతాలకు ఈ పైపుల నుంచే నీటి సరఫరా జరుగుతోంది. పక్కనే చికెన్ సెంటర్, మురుగు కాలువ ఉండటంతో కలుషితం అవుతోందని, అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పాకాల

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

పాకాల, న్యూస్‌టుడే: బడిఈడు పిల్లలు విధిగా బడిలో చేరి చదువుకోవాలని ఎంఈవో బాబ్జీ పేర్కొన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి చెన్నుగారిపల్లికి వెళ్లి ఇటుకబట్టీల వద్ద ఉన్న ఇద్దరు బడిఈడు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాల దుస్తులతో పాటు పుస్తకాలు, సంచిని వారికి అందజేశారు. హెచ్ఎం భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పరశురామేశ్వరస్వామి సేవలో ప్రముఖులు

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని గుడిమల్లం శ్రీ పరశురామేశ్వరస్వామి ఆలయాన్ని ఎన్ఆర్ఈడీఏ అధికారి అశితోష్ దర్శించుకున్నారు. బుధవారం ఆలయానికి చేరుకున్న ఆయనకు ఛైర్మన్ గిరినాయుడు స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలతో ప్రసాదాలు అందజేశారు. తిరుపతి డీపీఆర్ఈవో మధుసూదన్‌రావు, నెల్లూరు పీఐయూ సత్యనారాయణరెడ్డి ఆలయాన్ని దర్శించుకున్నారు.

బలవర్ధక ఆహారంతోనే పిల్లల్లో ఎదుగుదల

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: బలవర్ధక ఆహారంతోనే పిల్లల్లో ఎదుగుదల మెరుగ్గా ఉంటుందని అదనపు సీడీపీవో జ్యోతి పేర్కొన్నారు. బుధవారం తిరుపతి గ్రామీణ మండలంలోని అంగన్‌వాడీ సహాయకులకు బలవర్ధక (ఫోర్టిఫైడ్) ఆహారంపై ఐసీడీఎస్, టాటాట్రస్టు, విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సాధారణ ఆహారంలో విటమిన్లు, ఖనిజాలు కలిపిన ఆహారంతో రక్తహీనత తగ్గి పిల్లల ఎదుగుదల మెరుగుపడుతుందన్నారు. గంజి వంచేయకుండా సాధారణ బియ్యంలాగే వండుకోవాలని సూచించారు. సూపర్‌వైజర్ తులసి, పవనశ్రీ, భారతి, ట్రస్టు సభ్యులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏసీ డీపీవో జ్యోతి

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

సమస్య : అవిలాల పంచాయతీ (వాణినగర్ వద్ద) రాయలచెరువు రోడ్డుపై ఉన్న మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు పొంగుతోంది. నిత్యం రద్దీగా ఉండటంతో వాహన చోదకులు, పాదచారులు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు.

-గణేష్, స్థానికుడు

సమాధానం: చర్యలు తీసుకుంటాం.

- సుబ్బరాయుడు, పంచాయతీ కార్యదర్శి
- న్యూస్‌టుడే, తిరుపతి (గ్రామీణం)

డిప్యుటేషన్‌పై నియామకం

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డి.లక్ష్మిని విద్యుత్తుశాఖకు డిప్యుటేషన్‌పై పంపుతూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఏడాదిపాటు పనిచేసేలా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

శ్రీవాణి కరెంట్ బుకింగ్ కౌంటర్ తెరవాలి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుమలలో శ్రీవాణి కరెంట్ బుకింగ్ కౌంటర్‌ను తిరిగి తెరవాలని భాజపా సీనియర్ నాయకుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నగరంలో ఆయన మాట్లాడారు. శ్రీవాణి టిక్కెట్లను 48 గంటలకు ముందే ఆన్‌లైన్‌లో విడుదల చేస్తే భక్తులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

రూ.52 లక్షల సైబర్ మోసం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్ల మోసానికి ఓ వృద్ధురాలు గురైంది. అలిపిరి సీఐ రామ్‌కిషోర్ వివరాల మేరకు.. తిరుపతి ఆర్‌సీనగర్‌కు చెందిన వృద్ధురాలు (66)కు డ్యూరో క్యాపిటల్ నెట్ అనే టెలిగ్రామ్ ఛానల్ ద్వారా తెలియని వ్యక్తులు పరిచయం అయ్యారు. స్టాక్ మార్కెట్ నిపుణుల పేరుతో ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెట్టించారు. మొదట రూ.25 వేల లాభం చూపించి రూ.52.13 లక్షలు ఆర్‌టీజీఎస్ ద్వారా బదిలీ చేయించుకున్నారు. ఆ నగదు ఉపసంహరించుకునేందుకు యత్నించగా మరింత పెట్టుబడులు పెట్టాలని ఒత్తిడి చేశారు. దీంతో మోసపోయామని గుర్తించిన వృద్ధురాలు 1930కు ఫిర్యాదు చేసి పోలీసులను ఆశ్రయించారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఎర్రచందనం కేసులో ఏడాది జైలు

తిరుపతి (లీగల్): తిరుపతి ఫ్లైయింగ్ స్క్వాడ్ డివిజన్ పరిధిలో నమోదైన ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందితులు ఒక్కొక్కరికి ఏడాది జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ తిరుపతిలోని ఎర్రచందనం ప్రత్యేక మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి ఎస్.శ్రీకాంత్ బుధవారం తీర్పు వెలువరించినట్లు కోర్టు ఏపీపీ ఎం.శాంతి, కోర్టు లైజన్ అధికారులు తెలిపారు. 2010లో కేసు నమోదు చేసి చిత్తూరు మురకంబట్టు గ్రామం పాతవీధికి చెందిన సుబ్రహ్మణ్య గణేష్, అదే ప్రాంతం అగ్రహారం గ్రామానికి చెందిన షేక్ మౌలానాలను అరెస్టుచేసి వారి నుంచి 12 దుంగలు స్వాధీనపరచుకుని కోర్టుకి అప్పగించారు.

మొబైల్ స్టోర్‌లో చోరీ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి లీలామహల్ కూడలి సమీపంలోని వోడాఫోన్ షోరూమ్‌లో చోరీ జరిగింది. మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు షట్టర్ తెరిచి రూ.40 వేల విలువైన నాలుగు సెల్‌ఫోన్లు కాజేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

రిజిస్ట్రేషన్ వసూళ్లలో పారదర్శకత

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: వాహన కొనుగోలుదారుల నుంచి నిర్దేశిత రుసుం కంటే అధికంగా వసూలు చేస్తే కఠినచర్యలు తప్పవని డీటీఓ కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. బుధవారం మోటార్ వాహన డీలర్లు, రవాణా, రవాణేతర వాహనాల సంబంధిత డీలర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం పర్యవేక్షిస్తున్న రియల్ టైం గవర్నెన్స్ ద్వారా వాహన సేవలపై సమీక్షించారు. వాహన కొనుగోలుదారులతో సరైన ప్రవర్తన నియమావళి పాటించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ఛార్జీల పట్టికను ప్రదర్శించాలని చెప్పారు. ఎంవీఐలు శ్రీనివాసరావు, స్వర్ణలత, ఏఓ విజయ్‌కుమార్, విజయ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్, ట్రాఫిక్ కేసుల్లో జరిమానాలు

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన నలుగురు వాహన చోదకులకు రూ.10వేల చొప్పున జరిమానా విధిస్తూ తిరుపతి ప్రత్యేక కోర్టు రెండో తరగతి న్యాయమూర్తి వి.ధనలక్ష్మి బుధవారం తీర్పు వెలువరించారు. ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో పట్టుబడిన మరో 43 మందికి రూ.21,500 జరిమానాను కోర్టు విధించింది. చంద్రగిరి, రేణిగుంట, గాజులమండ్యం, తిరుచానూరు, తిరుపతి రూరల్ పోలీసుస్టేషన్ పరిధిల్లో నమోదైన డ్రంకన్ డ్రైవ్, పబ్లిక్ న్యూసెన్సు కేసుల్లో పట్టుబడిన నిందితులకు రూ.29వేల జరిమానా విధిస్తూ ప్రత్యేక రూరల్ కోర్టు రెండో తరగతి న్యాయమూర్తి షేక్ కరీముల్లా మస్తాన్ తీర్పు వెలువరించినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు.

విద్యుదాఘాతంతో రెండు దుకాణాలు దగ్ధం

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరి పట్టణంలో బుధవారం అర్ధరాత్రి విద్యుదాఘాతంతో రెండు దుకాణాలు అగ్ని ప్రమాదానికి గురయ్యాయి. పాతపేట బజారువీధిలో బాషా నిర్వహిస్తున్న పిండి మిషన్‌లో మంటలు చెలరేగి యంత్రాలు, నూనె.. పక్కనే సుబ్బలక్ష్మికి చెందిన దుకాణంలో పూజాసామగ్రి అగ్నికి ఆహుతైంది. పోలీసు, అగ్నిమాపక అధికారులు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

దశలవారీగా కార్యాచరణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేయబోయే పోరాటాలపై సమావేశం అయ్యారు. జిల్లా అధ్యక్షుడు వి. సుధాకర్ యాదవ్ కరపత్రాలు ఆవిష్కరించారు. దశలవారీగా ఈ నెల 30న తహసీల్దారు కార్యాలయాల వద్ద, ఫిబ్రవరి 10న కలెక్టరేట్ల వద్ద, 25న విజయవాడలో రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. **వరదయ్యపాలెం, న్యూస్‌టుడే:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఉద్యమించనున్నట్లు ఎస్టీయూ జిల్లా కార్యదర్శి వెంపళ్ల చిన్నయ్య తెలిపారు.

పంటలపై ఏనుగుల దాడులు

భాకరాపేట, న్యూస్‌టుడే : చిన్నగొట్టిగల్లు మండలంలో ఇటీవల ఏనుగుల దాడులు అధికమయ్యాయి. దేవరకొండ, తుమ్మచేనుపల్లిలో పంటలను నాశనం చేసిన ఏనుగులు మంగళవారం రాత్రి భాకరాపేటలో దాడులు చేశాయి. వెంకటరత్నంకు చెందిన బీర, కాకర, బీన్స్, చిక్కుడు, మిరప, వంకాయ తోటలను సుమారు నాలుగున్నర ఎకరాల్లో నాశనం చేశాయి. కుమార్‌బాబు, చిన్నప్ప, నరసింహులుకు చెందిన మామిడి చెట్లను పూర్తిగా విరిచేశాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

భాకరాపేట గ్రామంలో ఏనుగులు ధ్వంసం చేసిన పంట

దహనక్రియలు

శ్రీ సి.బి.గోపాల్ రెడ్డి గారు
జననం : 01.01.1936
Retd. Teacher, SV High School
మరణం : 28.01.2026
మంచికి మారుపేరుగా నిలిచి మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మా ఇంటిదైవం శ్రీ సి.బి.గోపాల్ రెడ్డి గారు 28.01.2026 తేది స్వర్గస్తులైనారు. తదుపరి బంధుమిత్రుల సందర్శనార్థం కొరకు తిరుపతి, బైరాగిపట్టెడలోని రామానాయుడు మున్సిపల్ స్కూల్ ఎదురుగా మా స్వగృహం నెం. 416 నందు ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 3.00 గం॥ల వరకు ఉంచి, తదుపరి దహనక్రియలు 29.01.2026 గురువారం సాయంత్రం 4.00 గంటలకు మా స్వగ్రామం తనపల్లి గ్రామం నందు జరుగునని తెలియజేయడమైనది. శోకతప్త హృదయాలతో...
ఇట్లు... కుటుంబ సభ్యులు, Cell: 93999 39390, 90005 50981

(c) eenadu

శ్రీకాళహస్తి

●శ్రీకాళహస్తి ● సత్యవేడు ● రైల్వేకోడూరు

జేఈవోను అభినందిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

కల్యాణ మండపం నిర్మించండి

నాగలాపురం, న్యూస్‌టుడే: కేవీబీపురంలో తితిదే నూతన కల్యాణ మండపం నిర్మించాలని జేఈవో శరత్‌కుమార్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. తిరుపతిలోని తితిదే పరిపాలన భవనంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జేఈవోను ఆయన బుధవారం కలిసి సన్మానించారు. సత్యవేడులో మండప నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. వేదనారాయణ స్వామి ఆలయ మహాకుంభాభిషేకాన్నికి రావాలని కోరారు.

శిరస్త్రాణం తప్పనిసరి

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎంవీఐ దామోదరనాయుడు తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఆయన పాత్రికేయులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటేష్, వినోద్ పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, POTTAPATI SAILAJA (OLD NAME), W/o POTTIPATI SANKARA NARAYANA REDDY, R/o D.No:3/33, RAGHAVARAJUPURAM (Vi & Po), RLY KODUR (M), TIRUPATI DIST., A.P.-516105. HAVE CHANGED MY SURNAME TO POTTIPATI SAILAJA (NEW NAME). HENCE FORTH, I SHALL BE KNOWN AS POTTIPATI SAILAJA (NEW NAME).

క్రీడా పోటీల్లో పుల్లంపేట దివ్యాంగుల ప్రతిభ.. పుల్లంపేట: రాష్ట్ర స్థాయిలో జరిగిన దివ్యాంగుల పారా క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వాహిద్‌ను అభినందించారు. ఇటీవల నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పుల్లంపేటకు చెందిన వాహిద్ జావలిన్‌త్రోలో ప్రథమ బహుమతి సాధించినట్లు మండల విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షుడు సుబ్బనరసారెడ్డి తెలిపారు. వాహిద్‌ను ఎస్‌బీవీడీ సభా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలాజీరాజు సత్కరించారు.

ఆలయాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయం, దానికి అనుబంధంగా ఉన్న ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. ఎనిమిది ఆలయాలకు అనుబంధ కమిటీలు నియమించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బి.రేణుకాదేవి (ముత్యాలమ్మ ఆలయం), సునీత (అర్ధనారీశ్వర ఆలయం), బి.సోమశేఖర్ (బంగారమ్మ ఆలయం), ఎన్.సుబ్రహ్మణ్యం (కుమారస్వామి ఆలయం), హరిబాబు (చక్రేశ్వరస్వామి ఆలయం), ఎం.ఎస్.రెడ్డి (ద్రౌపతీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయం), హేమంత్ రాయల్ (కనకదుర్గమ్మ గుడి), పి.భాగ్యలక్ష్మి (శ్రీప్రసన్న వరదరాజస్వామి ఆలయం)లను ఛైర్మన్లుగా నియమించారు. కమిటీ సభ్యులను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు.

దశాబ్దాల అనుబంధం

బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబంతో దశాబ్దాల అనుబంధం ఉందని మాజీ స్పీకర్ ప్రతిభాభారతి అన్నారు. కుమార్తె ఎమ్మెల్సీ గ్రీష్మతో కలిసి బుధవారం వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఊరందూరులోని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. బృందావన టైలర్స్ కాలనీలో ఇళ్లపై వెళ్తున్న

మాజీ స్పీకర్ ప్రతిభాభారతితో సుధీర్‌రెడ్డి కుటుంబీకులు

33 కె.వి విద్యుత్తు తీగలను పక్కకు మళ్లించి వారి కష్టాలు తీర్చినందుకు టైలర్లందరూ ఎమ్మెల్యేని కలిసి సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు విజయకుమార్, ప్రతాప్‌రెడ్డి, రమేష్, శ్రీనివాసులరెడ్డి, బాలయ్య, గోపాల్, మునీంద్ర పాల్గొన్నారు.

కుప్పయ్య మృతి బాధాకరం

తొట్టంబేడు : గుర్రప్పనాయుడుకండ్రిగకు చెందిన తెదేపా నాయకుడు ముప్పాల కుప్పయ్య బుధవారం మృతి చెందారు. ఆయన లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చేరుకుని మృతదేహంపై తెదేపా జెండా కప్పి నివాళులర్పించారు. కుప్పయ్య కుటుంబీకులను పరామర్శించారు.

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
TIRUPATI TOWN

Arbitration Claim Petition No.92/2024

Between : Shriram Chits India Private Ltd., Tirupati-1 Branch, Rep by its GPA / Sr. Manager ... **Disputant**

Vs

And : S.Mich Talin & others ... **Opponents**

To
1) **Sri Sathyavedu Mich Talin**, S/o Devaraj, R/at D.No.10-365, G.M. Street, Renigunta.

NOTICE TO OPPONENT-1

The above named Disputant filed a case against you No.1 for recovery of amount of **Rs.11,51,936/-** and the above case is posted to **07.02.2026** for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 A.M without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.

By Order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S), Tirupati District.

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
TIRUPATI TOWN

Arbitration Claim Petition No. 137/2024

Between : Shriram Chits India Private Ltd., Tirupati-2 Branch, rep. by its GPA/Sr. Manager **- Disputant**

Vs

And : C.Subramanyam & others **- Opponents**

To 3) Sri Challa Hariprasad, S/o C.Subramanyam, R/at D.No. 1-27/2, Thurupu Veedhi, Mamunduru, Renigunta Mandal, Tirupati District.
4) Sri Chinthakayala Subramanyam, S/o C.Chengalrayulu, R/at D.No. 4-36, Venkatapuram, Pillapalem, Renigunta.

NOTICE TO OPPONENTS - 3 & 4

The above named Disputant filed a case against you Nos : 3 & 4 for recovery of amount of **Rs. 1,98,358/-** and the above case is posted to **07.02.2026** for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 AM without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.

By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S) Tirupati District

విద్యార్థినులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్థులు

రంగోత్సవ పోటీల్లో తృతీయ స్థానం

పెనగలూరు(పుల్లంపేట) : సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ఈ నెల 23న విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి రంగోత్సవ పోటీల్లో నల్లపురెడ్డిపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థినిలు తృతీయ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం స్థానిక పాఠశాలలో ప్రతిభ చూపిన యూన్సీ, హిమజ, తులసిని సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

సత్యవేడు: అక్రమార్కులు ఓ ఇంట్లో దాచిన సుమారు రూ. 1,050 కిలోల రేషన్ బియ్యాన్ని బుధవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సమాచారం అందడంతో ఎస్సై సాయినాథ్ చౌదరి బృందం తనిఖీ చేశారు. ఏఎస్ఐ ప్రతాప్, కుప్పారావు, ఈశ్వర్ ఉన్నారు.

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS
(O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
TIRUPATI TOWN

Arbitration Claim Petition No.119/2024

Between : Shriram Chits India Private Ltd., Sri Kalahasthi Branch, Rep by its GPA / Sr. Manager ... **Disputant**

Vs

And : K.Muragaiah & others ... **Opponents**

To
1) **K.Muragaiah**, S/o Venkataiah, R/at Ginthalapalem Village, Yerpedu Mandal, Tirupati District.
2) **Gorripati Tirupalu**, S/o Pondaiah, R/at 2-51, Chinthalapalem, Yerpedu Mandal, Tirupati District.

NOTICE TO OPPONENT-1 & 2

The above named Disputant filed a case against you No.s 1 & 2 for recovery of amount of **Rs.39,727/-** and the above case is posted to **07.02.2026** for your appearance. Hence, you are hereby appear on the above date by sharp 11 A.M without fail. In case of your failure to attend before this office, the matter will be decided on ex-parte.

By Order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S), Tirupati District.

14వ వర్ధంతి

అజరామరమైన కీర్తిప్రతిష్ఠలు,
ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని అణువణువుగా
నింపుకున్నమహామనిషి, మా ఉన్నతికై
శ్రమించిఅందరికి ప్రేమానురాగాలు
పంచి మీరు మా నుండి భౌతికంగా
దూరమై నేటికి 14 సంవత్సరాలు
గడిచిననూ ప్రతిక్షణం మీ జ్ఞాపకాలు
మా హృదయాలలో పదిలమై ఉంటాయి.
మీ ఆదర్శవంతమైన జీవితం
మాకు మార్గదర్శకం.
మీ ఆశీస్సులతో ముందుకు
సాగిపోతామని
తెలుపుకుంటూ..
మీ పవిత్ర ఆత్మకు శాంతి
కలగాలని భగవంతుని
ప్రార్థిస్తూ..

కీ॥శే॥ పెద్దిశెట్టి జనార్ధన్ రావు గారు

జననం 5-1-1965 | మరణం 29-1-2012

Prop: Sri Prakash Timber Traders
Renigunta Road, Tirupati

కుమారుడు: పి.ఉదయ్‌ప్రకాష్ మరియు కుటుంబసభ్యులు

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in/auction.
కార్యాలయ చిరునామా: డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్‌కాలనీ, కడప - 5160032 & శాఖ కార్యాలయం: రైల్వే కోడూరు

పుల్లంపేట ఎస్.ఆర్.ఓ (ఆర్.ఓ) ప్రకారం డాక్యుమెంట్ నెం.290/2023 పూలసునందా దేవి గారికి చెందినది.

స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 9(1) & 8(6)తో చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు (లు)లకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు / గ్యారంటార్లకు చెందిన ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / ఛార్జిలో వుంచి పొందిన బకాయి మొత్తము తేది: **25.01.2025** నాటికి రూ.**1,47,30,566/-** లను + తేది:**25.01.2025** నాటి నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకునేందుకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది **26.01.2025**న జారీ చేసి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే స్వాధీనం చేసుకున్న ఆస్తులను "ఎక్కడ ఎలా వున్నదో అక్కడ" "అక్కడ ఎలా ఉన్నదో" అలానే మరియు "అక్కడ ఏమి ఉన్నదో" అనే పద్ధతిపై తేది: **13.03.2026** ఉదయం 11.గం॥లకు నుండి మ.1.00 గం॥ల మధ్య విక్రయించుటకు నిర్ణయించినారు.

అగ్రిమెంటు నెం.: **KODR2TF2302020001**, రుణగ్రహీతలు/గ్యారంటార్ల యొక్క పేర్లు,చిరునామా :-1) **శ్రీ సిద్దేశ్వర వైష్ణవి ఫిలిమ్స్** ప్రొప్రయిటర్ శ్రీ పూల మధుబాబు, తండ్రి సిద్దయ్య డి.నెం.6/425, మెయిన్‌రోడ్డు, రైల్వేకోడూరు కడప జిల్లా - 516101 2) **పూలమదుబాబు**, తండ్రి పూల సిద్దయ్య, డి.నెం.3/127, కొత్త బజారు, రైల్వేకోడూరు, కడప జిల్లా - 516101 3) **పూలసునందా దేవి** భర్త పూల మధుబాబు డి.నెం.3/127, కొత్త బజారు, రైల్వేకోడూరు, కడప జిల్లా - 516101 4) **కుప్పం సూర్యప్రకాష్ రావు** తండ్రి కుప్పం వెంకటసుబ్బయ్య, డి.నెం.24/8, రెసిడెన్షియల్ కాలనీ, తిరుపతి - 517501

స్థిరాస్తుల యొక్క వివరణ: (పుల్లంపేట ఎస్.ఆర్.ఓ(ఆర్.ఓ) నందు పూల సునందాదేవి పేరున రిజిష్టరు కాబడిన పత్రంనెం.290/2023 ప్రకారం):-అన్నమయ్య జిల్లా, మునుపటి వైయస్ఆర్ కడప జిల్లా పుల్లంపేట సబ్ జిల్లా, కోడూరు మండలం, కోడూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా సర్వేనెంబర్లు 641 మరియు 642 వార్డునెం.6 వసంత నగర్‌కు సమీపంలో, కడప-తిరుపతి హైవే రోడ్డుకు తూర్పువైపు, డి.నెం.6/392కు సమీపంలోని ఖాళీ స్థలం హద్దులు: తూర్పు: విక్రయదారుని స్థలం, పి.సుబ్బలక్షుమ్మ, పడమరం పి.మధుబాబు స్థలం, ఉత్తరం:.పి.శ్రీధర్ స్థలం, దక్షిణం: 20అ. వెడల్పు గల రోడ్డు. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 130 అ. లేదా 39.63మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 40అ. లేదా 12.19మీ. వెరశి మొత్తం 577.77 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే తాకట్టు రుణభారాలు: లేవు.

అగ్రిమెంటు నెంబరు	ఆస్తి యొక్క రిజర్వు ధర	ధరావత్తు	ధరావత్తు సమర్పణ విధానం	బిడ్ ఇంక్రిమెంటు మొత్తము	వేలం తేది	ధరావత్తు సమర్పణ తేది	ఆస్తుల తనిఖీ తేది:
KODR2TF 2302020001	రూ.1,24,00,000/- (ఒక కోటి ఇరవై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)	రూ.12,40,000/- (పన్నెండు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిపేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా	రూ.25000/-	13.03.2026	12.03.2026	11.03.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, శ్రీ గౌరవ్ నంబూద్రి సెల్: 9833922941**, ఈమెయిల్ **<gaurav.n@samil.in>** మరియు ఆస్తి సంబంధిత వివరాలకై **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీఎం.గంగాధర, సెల్: +91 9959463246** సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేక అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ రియు వేలము కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడగలరు. పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు. **గమనిక:** ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ " ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్" గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది.

ప్రదేశము: కడప, తేది:**28.01.2026** సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

S & S SUZUKI	TIRUPATI (AIR Bypass Road) 7093129333 / 6304906917	CHITTOOR (Palamaner Road) 6304906918 / 6304906927	CHITTOOR Branch (Kattamanchi) 6304906927 / 6304906918	MADANA PALLI (Sri Sai Enterprises) 8179213999 / 9948091929	SRIKALAHASTI (Sri Sivasai Enterprises) 9908030011 / 9390030011
TIRUPATI (Renigunta Road) 7995012592 / 9866999313	PILERU (Raghavendra Automobiles) 8106829345 / 9581017048	PUNGANUR (Sunethra Automobiles) 8142333777 / 7799967666	PALAMANERU (Sapthagiri Automobiles) 8985137132 / 9688881147	PUTTUR (Eagle Automobiles) 9985076288 / 8074775398	CHANDRAGIRI (S&S Suzuki) 7995012595 / 0877-2236999

(c) eenadu

మకరందం

■ makarandam@eenadu.in



గురువారం శిరిడీ సాయి భక్తులకు విశేషమైన రోజు. అర్చన, హారతి, అన్నదానాలతో ప్రతి గురువారం బాబా మందిరాలు కళకళలాడతాయి. మరణం శరీరానికే కానీ ఆత్మకు కాదని సద్గురుసాయి నిరూపించినట్లయ్యింది. భౌతికంగా తాను ఈ లోకాన్ని వీడినా.. నిరంతరం భక్తులపై తన అనుగ్రహాన్ని వర్షిస్తూనే ఉంటానని అభయమిచ్చారు సాయి. ఎందరెందరో భక్తులు తమకు బాబా దర్శనమైందని, ఆ సాయినాథుడు ప్రశాంత చిత్తాన్ని ప్రసాదించాడని చెబుతుంటారు.

కర్మ, భక్తి, జ్ఞాన యోగాల సమన్వయం సద్గురు సాయినాథుడు. నిరాడంబరత, మానవీయత, శ్రద్ధ, సహనాలు పరమ ఆదర్శాలని ఆచరించి చూపిన ఆధ్యాత్మిక పురుషుడు. 'దైవం మానుష రూపేణ..' అని అశేష భక్తజనుల ఆరాధనలు అందుకున్న మహనీయుడు. మతాలకు అతీతమైన వారి బోధనలు ఎప్పటికీ అనుసరణీయమే. శిరిడీలో భౌతికంగా దాదాపు అరవై ఏళ్ల తన మాహాత్మ్యాన్ని ప్రదర్శించిన బాబా 1918లో తనువు చాలించారు. మృత్యువు మహోన్నతం, పర్వదినంతో సమానమని నిరూపించారాయన. వారు ఈ లోకాన్ని విడిచిన రోజును సమాధి మహోత్సవంగా జరపడం ఆనవాయితీ.

అజ్ఞానమే పెద్ద జబ్బు..

శిరిడీ సాయి ప్రబోధాలు పారలౌకిక జీవితానికే కాదు, లౌకిక జీవనానికి కూడా మార్గదర్శకాలు. 'జీవితం దుఃఖమయం కావటానికి అజ్ఞానమే కారణం, జ్ఞానం కొరవడటం పెద్ద జబ్బు'- అనేవారు. 'వ్యాధి శరీరాన్నే బాధపెడుతుంది. అజ్ఞానం జీవితాన్నే నాశనం చేస్తుంది' అని హెచ్చరించేవారు. అందుకే వ్యాధులు తగ్గించమని అడిగే భక్తులను ప్రోత్సహించకపోయేవారు. బాధలను ధైర్యంగా ఓర్చుకోవడం అలవాటు చేసుకోవాలనేవారు. ఒకరోజు విజయానందస్వామి అనే సాధువు తమిళనాడు నుంచి మానససరోవరానికి వెళ్తూ బాబా దర్శనార్థమై శిరిడీ వచ్చారు. అతను కుటుంబం గురించే ఆలోచించటం చూసి 'ఇంటిపై ఇంత మమకారముంటే ఎలా సన్యసించావు? వసతి గృహంలో ద్వారాలు గట్టిగా బిగించు. ఓర్పుతో, జాగ్రత్తగా నిరీక్షించు. దొంగలు సర్వం దోచుకుపోతారు. ధనం, శరీరం అశాశ్వతాలని గుర్తుంచుకో. సుఖాపేక్షను వదిలిపెట్టు. భాగవతం శ్రద్ధగా పారాయణం చేయి. సత్ఫలితాలను పొందుతావు' అని ఉపదేశించారు. ఆ ఉపదేశాలను పాటించి ఆధ్యాత్మిక సాధనలను కొనసాగించిన సాధువు.. మూడురోజుల్లో బాబా చెంతనే ప్రాణాలు విడిచారు. విజయానందతో బాబా చెప్పిన వసతిగృహం మరేదో కాదు, నశించిపోయే ఈ శరీరమే! యమదూతలే దొంగలు. ఆయన మూయమన్న ద్వారాలు ఇంద్రియాలు. భాగవత పారాయణం ద్వారా భగవంతునిపై మనసు నిలిపి, శరీరాన్ని విడవమని నర్మగర్భంగా చెప్పారు సాయిబాబా. ఆయా సందర్భాల్లో భగవద్గీత, రామాయణ, భారత, భాగవతాలను ప్రబోధించేవారు.

దైవం.. మానుష రూపంలో!

వాటిని అర్పిస్తేనే ఆత్మజ్ఞానం..

ఒక శ్రీమంతుడు శిరిడీ వచ్చి ఆత్మజ్ఞానం ప్రబోధించమని అడిగాడు. సాయి అతనితో మాట్లాడుతూనే.. అప్పుగా 5 రూపాయలు తీసుకురమ్మని తన సేవకుడిని ఊళ్లోకి పంపారు. అతడొచ్చి అప్పు లభించలేదని చెప్పాడు. ఆ తతంగమంతా చూసి కూడా శ్రీమంతుడు స్పందించలేదు, తన వద్దనున్న ధనాన్ని బయటకు తీయలేదు. పైగా 'బాబా! నేను వెళ్లాలి. దయచేసి జ్ఞానభిక్షను ప్రసాదించండి' అని తొందర పెట్టసాగాడు. బదులుగా సాయి- 'నేను బోధిస్తూనే ఉన్నాను. కానీ నువ్వు అర్థం చేసుకోవడం లేదు. ఆత్మజ్ఞానం పొందాలంటే పంచప్రాణాలు, జ్ఞానేంద్రియాలు, మనసు, బుద్ధి, అహంకారం- వీటన్నింటినీ భగవంతుడికి అర్పించాలి. అదెంతో కష్టం. నీ వద్ద నేను చెప్పిన దాని కంటే యాభై రెట్ల పైకం ఉంది. కానీ నేను ఫకీరుని కనుక.. నీకు అప్పుగా ఇవ్వబుద్ధి కాలేదు. డబ్బే నీకు సర్వస్వం. దానిపై మోహం నశిస్తే గానీ జ్ఞానం కలగదు' అని వివరించారు. 'అశాశ్వతమైన ధనాన్ని ఇంకొకరికి ఇవ్వటానికే అర్హత ఉందో లేదో చూస్తారే! మరి శాశ్వతమైన ఆత్మజ్ఞానం ప్రసాదించాలంటే ఎదుటివారికి అర్హత ఉందో లేదో ఆలోచించకూడదా?' అని ఎదురుప్రశ్న వేశారు.

కోరికలు తీరాకే..

భక్తుడు ప్రాథమిక దశలో భగవంతుణ్ణి ధర్మబద్ధమైన ప్రాపంచిక కోర్కెల్ని కోరటంలో తప్పులేదనేవారు సాయిబాబా. శిరిడీకి వచ్చిన ఓ గృహస్థ భక్తుడు కష్టాలు ఏకరువు పెడుతూ, ఆ బాధల నుంచి తనను బయటపడేయమని ప్రార్థించాడు. అక్కడే ఉన్న సాయి సేవకుడు బాబాని అలాంటి కోర్కెలు కోరవద్దని సూచించాడు. అప్పుడు బాబా 'అలా అనకు. నా వద్దకు మొదట అందరూ కోరికలతోనే వస్తారు. కష్టాలు తీరి జీవితంలో ఓ స్థాయికి వచ్చాక.. నన్ను అనుసరిస్తారు' అన్నారు. ఆ భక్తుడి కష్టాలు త్వరలోనే తీరతాయని అభయమిచ్చారు. ప్రాపంచిక జీవితంలో సంతృప్తి చెందాక, ఆధ్యాత్మిక సాధన వైపు మరలాలని అన్యాపదేశంగా ఉపదేశించారు.

స్వధర్మాచరణ.. సద్గురు సేవ

పుస్తకాలు చదివినంతలో లాభం లేదని, ఆ జ్ఞానాన్ని జీవితానికి అన్వయించుకుని ఆచరించినప్పుడే సార్థకత చేకూరుతుందని సాయి తరచూ చెబుతుండేవారు. అలాగే 'స్వధర్మాన్ని విడిచిపెట్టిన వారి ఆధ్యాత్మిక సాధనలు ఫలించవు' అనేవారు. తన వద్దకు వచ్చిన ఓ గృహస్థ భక్తుడితో 'కేవలం గ్రంథ పాండిత్యం వ్యర్థం. స్వధర్మాన్ని ఆచరిస్తూ, గురువుపై విశ్వాసంతో, ఆయన బోధనల్ని అనుసరించినప్పుడే ఆధ్యాత్మిక పురోగతి' అన్నారు. గురుకటాక్షం, అనుభవజ్ఞానం కలిగినవారే ఆ మార్గంలో సాగగలరని ఉద్ఘాటించారు.

అమిత ఆకర్షణ శక్తి..

శిరిడీసాయి తన హృదయలాలిత్యంతో, అవ్యాజమైన ప్రేమతో, అంతులేని కారుణ్యంతో ఆబాలగోపాలాన్నీ అక్కున చేర్చుకున్నారు. ఓ సందర్భంలో బాధాతప్తుడైన భక్తుడితో 'నా దృష్టి ఎవరి మీద పడుతుందో.. వారు ఎక్కడున్నా సరే.. పిచ్చుక కాలికి దారం కట్టి లాక్కున్నట్టుగా నా వద్దకు చేర్చుకుంటాను. కాపాడమంటూ చేతులు చాపితే.. రాత్రింబవళ్లు మీ చెంతనే ఉంటాను. మీ హృదయమే నా నివాసస్థలం' అన్నారు. నిర్మలమైన మనసు, ఆడంబరాలు లేకపోవడం ఆధ్యాత్మిక జీవనానికి అత్యంత ఆవశ్యకమని తెలియజెప్పేవారాయన. అలాగే సహనం, వినయం, ప్రేమ కలిగినవారే లౌకికంగానైనా, పారలౌకికంగా నైనా పురోగతిని సాధించగలరని హితవు పలికేవారు సాయిబాబా.

– బి.సైదులు

గద్దకు నమస్కరించిన సాధువు!

ఒక గద్ద ముక్కున చేపను కరచుకొని ఎగిరిపోతోంది. అది చూసిన అనేక కాకులు గద్ద వెంటబడి అరుస్తూ, ముక్కులతో పొడుస్తూ.. చేపను లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అది చెట్టు చుట్టూ తిరుగుతూనే ఉంది. కాకులు దాన్ని తరుముతూనే ఉన్నాయి. ఆ బాధ పడలేక విసిగిపోయిన గద్ద ముక్కున ఉన్న చేపను నేల మీదికి జారవిడిచింది. అది చూసిన మరో గద్ద వెంటనే ఆ చేపను అందుకుని వాయువేగంతో చెట్టుకొమ్మపై చేరింది. అందాకా మొదటి గద్దను వెంబడించిన కాకులు ఇప్పుడు రెండో గద్దను వెంటాడాయి. ఇక మొదటి గద్ద ఏ భయమూ, బాధా, అలజడీ, ఆందోళనా లేకుండా నిశ్చింతగా కొమ్మ మీద వాలి, శాంతంగా చూస్తోంది. ఆ చెట్టు కిందే ఉండి.. ఈ తతంగమంతా చూస్తున్న సాధువు చిరునవ్వు చిందించాడు. 'ఇప్పుడు నీ ముఖంలో ఎంత ప్రశాంతత పక్షిరాజా! నువ్వే నా గురువు. ఐహిక విషయాల పట్ల వ్యామోహం అనే భారాన్ని విడిచిపెట్టనంత వరకూ మనిషికి శాంతి, సౌఖ్యం ఉండదు. సంసార బాధల నుంచి విముక్తి లభించదు. ఆందోళనే తప్ప ఆనందం అనుభూతికి రాదు- అని బోధించావు. ఇంతకంటే తత్వజ్ఞానం ఇంకేముంటుంది?!' అంటూ ఖగరాజుకు చేతులెత్తి నమస్కరించాడు.

అనునిత్యం అనేక విషయాల గురించి మనం యుద్ధం చేస్తుంటాం. భక్తుడైన పౌలు చెప్పినట్లు.. జీవితాన్ని పాడుచేసే వ్యతిరేక శక్తులతోనే పోరాడాలి. మన శత్రువైన సాతానుతో చేసే యుద్ధంలో ఆయుధాలు కనిపించవు. మనల్ని కాపాడేందుకు ఏసుక్రీస్తు మానవరూపంలో జన్మించాడు. కంటికి కనిపించని ఆయుధాలతో పోరాడాడు. మనం కూడా ఆ స్ఫూర్తిని పొందాలి. మానవత్వం మరచి రాక్షస కృత్యాలు సాగిస్తున్న వారిపై పోరాటం సాగించాలి. ఏసును విశ్వసించినప్పుడు మన శక్తియుక్తులకు తోడు ఆయన అనుగ్రహం లభిస్తుంది. అలా దేవుడు కరుణించిన కొన్ని ఉదంతాలు...

యుద్ధం ఎవరితో?

క్రీస్తువాణి

జెరుబ్బాబెల్ అనే భక్తుడికి పర్వతం అడ్డు వచ్చింది. అప్పుడతడు దేవుని సహాయం కోరగా.. ఆ పెద్ద పర్వతం కాస్తా చదునుభూమిగా మారిపోయింది. (జెకర్యా 4:7) జెరుబ్బాబెలును అడ్డగించేందుకు వచ్చిన శత్రువులు పర్వతం లేకపోవడం చూసి ఆశ్చర్యపోయారు. దైవశక్తి తోడైనప్పుడు అనుకున్నవి నెరవేరతాయి. కాబట్టి ఆందోళనకు గురైనప్పుడు ఏసును ప్రార్థించాలి.

గిద్యోను అనే భక్తుడు రాజుగా ఉన్నప్పుడు.. సైన్యాన్ని వెంటబెట్టుకుని యుద్ధభూమికి వెళ్లాడు. ఎదురుగా ఉన్న మహాసైన్యాన్ని చూసేసరికి తమ సేన చిన్న గొర్రెల మందగా కనిపించింది. దేవుడి వాగ్దానాన్ని గుర్తు చేసుకుని.. ఆ మహా సైన్యాన్ని ఎదిరించాడు, విజయం పొందాడు. (న్యాయాధిపతులు 7:16)

యెహోషాపాతు యుద్ధభూమికి వెళ్లినప్పుడు 'నువ్వు పోరాడాల్సిన అవసరం లేదు. కేవలం నిలబడు! యుద్ధం చేసేది నేనే' అన్నాడు దేవుడు. రాజైన యెహోషాపాతుతో పాటు యూదా యెరూషలేం ప్రజలు కూడా దేవునికి హృదయపూర్వకంగా నమస్కరించారు. ఆ యుద్ధంలో వాళ్లు విజయం సాధించారు.

ఫరో ఇశ్రాయేలీయులను సంహరిద్దామని.. ఐగుప్తీయులతో కలిసి బయల్దేరాడు. ఎర్రసముద్రం వద్దకు వెళ్లాక.. ఇక ముందుకు సాగలేకపోయారు. తమ పనైపోయిందని ఇశ్రాయేలీయులు నిరుత్సాహం చెందినప్పుడు.. దేవుడు 'మీరు నిలబడి చూస్తుండండి. ఈ ఐగుప్తీయులు ఇక మళ్లీ మీకు కనిపించరు' అన్నాడు. దైవాజ్ఞ ప్రకారం సముద్రం రెండు పాయలుగా చీలింది. దైవప్రజలైన ఇశ్రాయేలీయులకు దారి ఇచ్చింది. వారు ఆ సముద్రంలో పొడినేల మీద నడిచి.. ముందుకు సాగారు. వారిని ఐగుప్తీయులు తరుముతూ అనుసరించారు. ఇశ్రాయేలీయులు సముద్రం దాటేశారు. ఐగుప్తీయులు సముద్రం మధ్యలో ఉన్నప్పుడు దారి మూసుకు పోయింది. ఫరోతో సహా అందరూ సముద్రంలో జలసమాధి అయ్యారు. మనం సన్మార్గాన్ని అనుసరిస్తే.. దైవం శక్తి సామర్థ్యాలను అందిస్తుంది. అలా ప్రేమ, భక్తి అనే ఆయుధాలతో జీవన సమరంలో పోరాడి విజయం పొందుదాం.

– మర్రి ఎ.బాబ్జి

అల్లాహ్ క్షమాపణ పొందే అరుదైన రాత్రి

ఫిబ్రవరి 4 షబ్-ఎ-బారాత్

ఇస్లాం సందేశం

మనం ఎంత నియమ నిష్ఠలతో ఆధ్యాత్మిక క్రమశిక్షణతో జీవితాన్ని గడుపుతున్నా.. తెలిసో తెలియకో చేసిన తప్పులు, పాపాలు మనల్ని వెంటాడుతుంటాయి. వాటిని గుర్తించి పశ్చాత్తాపం చెందినవారు అల్లాహ్ క్షమాపణ పొందుతారు. అలాంటి అవకాశాన్ని 'షబ్-ఎ-బారాత్' ఇస్తుంది. ఇది ఇస్లామిక్ క్యాలెండర్‌లో ఎనిమిదోది అయిన షాబాన్ నెలలో 15వ తేదీన వస్తుంది. దీన్ని ప్రాయశ్చిత్తం, ప్రార్థన, క్షమాపణలకు సంబంధించిన రాత్రిగా పరిగణిస్తారు. రాబోయే సంవత్సరానికి మన జీవన గమనాన్ని అల్లాహ్ నిర్ణయించేదిగా, పాపాలను క్షమించే అదృష్ట రాత్రిగా విశ్వసిస్తారు. రాబోయే పవిత్ర రంజాన్ మాసానికి ఆధ్యాత్మిక సన్నాహకంగా ఇది పనిచేస్తుంది. ఓ రోజు రాత్రి దైవ ప్రవక్త ముహమ్మద్ (స) భార్య ఆయిషా (ర.అ.) నిద్ర నుంచి మేల్కొని చూడగా ఆయన కనిపించలేదు. మృతుల క్షమాపణ కోసం ప్రార్థిస్తూ మదీనాలోని జన్నత్- అల్- బాఖీ శ్మశాన వాటికలో ఉండటాన్ని గుర్తించారు. ఈ కారణంగానే ఆ రాత్రికి పవిత్రత చేకూరింది. అదేరోజు రాత్రి దైవ ప్రవక్త మక్కాలో విజయవంతంగా ప్రవేశించారని మరికొన్ని కథనాలు సూచిస్తున్నాయి. ఈ రోజున అల్లాహ్ అపార కరుణను ప్రసాదిస్తాడు, పాపాలను క్షమిస్తాడు, పశ్చాత్తాపం చెందినవారి బాధలను తొలగిస్తాడు- అని ముస్లింలు విశ్వసిస్తారు. అందుకే దీన్ని క్షమాపణ రాత్రి (లైలత్-అల్-బారాత్) అంటారు. రాబోయే సంవత్సర కాలానికి మన విధిరాత ఈ రాత్రికే నిర్ణయం అవుతుందని, అందులో జనన, మరణ వివరాలు, జీవనోపాధి అంశాలు ఉంటాయని ఇస్లామిక్ గ్రంథాలు పేర్కొన్నాయి. షబ్-ఎ-బారాత్ రోజు రాత్రి మసీదుల్లో లేదా ఇళ్లలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. దివ్య ఖురాన్ పఠిస్తారు. మరణించిన తమ ఆత్మీయుల ఆత్మశాంతి కోసం వారి సమాధులను సందర్శించి ప్రార్థిస్తారు. రాత్రంతా దైవ చింతన, ధార్మిక కార్యకలాపాల్లో గడిపి మరుసటిరోజున ఉపవాసం ఉంటారు. షియా ముస్లింలు దీనిని 12వ ఇమామ్ ముహమ్మద్ అల్ మహ్దీ జన్మదినంగా జరుపుతారు. ఆయనను శాంతి, న్యాయాన్ని పునరుద్ధరించే విమోచకుడిగా భావిస్తారు. ఇది దైవం నోహ్ ఓడను జలప్రళయం నుంచి రక్షించిన రాత్రిగా సున్నీలు భావిస్తారు. షబ్-ఎ-బారాత్ సందర్భాన్ని వ్యక్తిగతంగా ప్రత్యేక ప్రార్థనలు ఆచరించటం కంటే నిర్దిష్ట, వ్యవస్థీకృతమైన వేడుకగా జరపాలని కొందరు ఇస్లామిక్ పండితుల సూచన. దానధర్మాలకు సరైన సమయమిది. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక తీపి వంటకాలు చేసి బంధుమిత్రులు, పేదలకు పంచుతారు. పూర్వీకుల సమాధుల సందర్శన, దైవ ప్రార్థనలు, ఉపవాసం, మిఠాయిలు పంచటం వంటివి దీనిలో భాగమైనా.. చేసిన పాపాలకు అల్లాహ్ క్షమాపణను పొందటమే ఈ పవిత్ర రాత్రి అసలైన పరమార్థం.

– ఖాసిం పీరా

రథోత్సవంలో తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త, దాత కూరపాటి శంకర్‌రెడ్డి, రథ నిర్మాణ దాత బింగిమళ్ల సురేష్‌లు తదితరులు

వేడుకగా పల్లికొండేశ్వరుని రథ మహాకుంభాభిషేకం

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరుని మహారథ మహాకుంభాభిషేకం బుధవారం వేడుకగా జరిగింది. ఉదయం శైవాగమ శాస్త్రానుసారం ఆలయం వద్ద అర్చకులు మహాహోమం చేపట్టారు. అనంతరం రథంపై మరగదాంబికాదేవి సమేత వాల్మీకేశ్వరులను ఆసీనులు చేసి వేడుకగా రథోత్సవం నిర్వహించారు. శ్రీకాళహస్తికి చెందిన బింగిమళ్ల సురేష్, సుగుణలు రూ.26 లక్షలతో రథం చేయించారు. మరో రూ.7 లక్షలు రథ మండప నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. నియోజకవర్గ తెదేపా కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి రూ.45 లక్షలు, పిచ్చాటూరుకు చెందిన మునిశేఖర్‌నాయుడు రూ.10 లక్షలు ఇవ్వగా వాటితో రథ మార్గంలో అడ్డంకులను తొలగించి సిమెంటు రోడ్డు వేశారు. ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజు, ఈవో లత, ప్రధానార్చకులు కార్తికేశన్ పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా.. పతకాల పంట

✦ సహకారాలే విజయానికి సోపానం

✦ బీచ్ గ్రాప్లింగ్ పోటీల్లో రాణిస్తూ..

రేణిగుంట, న్యూస్‌టుడే: అమ్మాయిలమని ఇంట్లో కూర్చోలేదు. పుస్తకాలకే పరిమితమవ్వలేదు. పట్టుదలతో క్రీడలు నేర్చుకున్నారు. గుర్తింపు తెచ్చుకున్నారు. ఒకరు జాతీయస్థాయిలో పతకం తెచ్చుకుంటే.. మరొకరు అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.. అరకొర వసతులతోనే ఈ స్థాయికి ఎదిగారు. అదే వీరికి ప్రత్యేక శిక్షణ ఇస్తే తప్పకుండా దేశానికి పేరు తీసుకొస్తారని స్థానికులు అంటున్నారు. ఇటీవల నిర్వహించిన బీచ్ గ్రాప్లింగ్ పోటీల్లో రేణిగుంట జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ ఇంటర్మీడియట్‌కు చెందిన విద్యార్థినులు అద్భుత ప్రతిభ చూపి అందరి మన్ననలు అందుకుంటున్నారు.

మెలకువలతో శిక్షణ..

జూడో, రెజ్లింగ్, గ్రాప్లింగ్ క్రీడల్లో ప్రధానంగా ప్రత్యర్థి అడుగును ముందే గ్రహించాలి. అందుకు తగ్గ మెలకువలపై ప్రత్యేకంగా శిక్షణ పొందడమే నాకు కలిసి వచ్చింది. క్రీడలు, చదువు రెండిట్లో రాణించే విధంగా మొదటి నుంచి శిక్షణ పొందుతున్నాను. చిన్నతనం అమ్మ అందించిన సహాయసహకారాలే విజయాలకు కారణం. క్రీడల్లో నా ఆసక్తిని గుర్తించిన ఉపాధ్యాయులు పాఠశాల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. దీంతో జోనల్, జిల్లా, రాష్ట్రస్థాయిలో జరిగిన బీచ్ గ్రాప్లింగ్ పోటీల్లో వరుసగా విజేత నిలిచాను. ఈ నెల 3, 4, 5 తేదీల్లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో కాంస్య పతకం పొందాను. గత ఏడాది సాధించలేని పతకాన్ని ఈసారి కైవసం చేసుకున్నాను. భవిష్యత్తులో పోలీసు కావాలని ఉంది.

– గ్రేసి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం

అంతర్జాతీయ స్థాయికి

జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ ఏడాది మార్చిలో థాయిలాండ్‌లో నిర్వహించే అంతర్జాతీయ పోటీలకు ఎంపికవడం సంతోషంగా ఉంది. అందుకు తగ్గ శిక్షణ పొందుతున్నాను. తల్లిదండ్రుల నుంచి మంచి ప్రోత్సాహం, ఉపాధ్యాయు నుంచి అందుతున్న సహకారం నాలో ధైర్యాన్ని పెంచుతోంది. చిన్నతనం నుంచి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నాను. పలు ఆటల్లో పాఠశాలలో శిక్షణ పొందాను. ఇటీవల నిర్వహించిన జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి బీచ్ గ్రాప్లింగ్ పోటీల్లో రాణించాను. గతంలో కూడా జూడో క్రీడల్లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాను. భవిష్యత్తులో వ్యాయమ ఉపాధ్యాయురాలిగా పనిచేయాలనుంది. చాలా మందిని క్రీడాకారులుగా తయారు చేస్తాను.

– ఉష శ్రీ, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం

నిబంధనలు పాటించాలి

సత్యవేడు, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడ్‌తో వెళ్లే వాహనాలకు జరిమానా విధించడంతో పాటు సీజ్ చేస్తామని పుత్తూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి చంద్రశేఖర్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని మదనంబేడు, వీర్ కండ్రిగ, అమాసరెడ్డి కండ్రిగ వద్ద తనిఖీ చేశారు. ఆరు టిప్పర్లకు రూ.2లక్షల జరిమానా విధించారు.

వైకాపా నుంచి తెదేపాలోకి చేరిక

పెనగలూరు(పుల్లంపేట): పెనగలూరు మండలం ఈటమాపురం పంచాయతీ మూగవారిపల్లె, నాయుడవారిపల్లె గ్రామాలకు చెందిన వారు కూడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సమక్షంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కోమటిరెడ్డి యానాదిరెడ్డి, పలువురు వైకాపా కార్యకర్తలు బుధవారం తెదేపాలో చేరారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తెదేపాలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు.

'ఉపాధిహామీ పథకాన్ని రక్షించుకుందాం'

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఫిబ్రవరి 2న స్థానిక ఎంపీడీవో కార్యాలయం ధర్నా చేస్తున్నామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్నిరాజ్ తెలిపారు. బుధవారం మండలంలోని కళత్తూరు, మావిళ్లపాడు, అంబూరు పంచాయతీలలో పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు.

సహజ ఎరువులతో భూమికి సారం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: సహజ సిద్ధ ఎరువులు వినియోగించడం వల్ల భూసారం పెరుగుతుందని, ప్రకృతి విధానాలతో పండించే పంటలకు మంచి ధర ఉంటుందని వ్యవసాయ శాఖ ఏడీఏ మణి, ఏవో సందీప్ పేర్కొన్నారు. మండల పరిధిలోని రాఘవరాజపురంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఎరువులు, పురుగు మందుల వినియోగంపై అవగాహన కల్పించారు.

దశలవారీగా కార్యాచరణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేయబోయే పోరాటాలపై సమావేశం అయ్యారు. జిల్లా అధ్యక్షుడు వి.సుధాకర్ యాదవ్ కరపత్రాలు ఆవిష్కరించారు. దశలవారీగా ఈ నెల 30న తహసీల్దారు కార్యాలయాల వద్ద, ఫిబ్రవరి 10న కలెక్టరేట్ల వద్ద, 25న విజయవాడలో రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. **వరదయ్యపాళెం, న్యూస్‌టుడే:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఉద్యమించనున్నట్లు ఎస్టీయూ జిల్లా కార్యదర్శి వెంపళ్ల చిన్నయ్య తెలిపారు. మండలంలోని గోవర్ధనపురం జడ్పీఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయల సంఘ ఉద్యమ కార్యాచరణ కరపత్రాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

వేదికపై నృత్యాలు చేస్తున్న చిన్నారులు

విద్యార్థుల వికాసంలో తల్లిదండ్రులే కీలకం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద మహారాజ్ తెలిపారు. మంగంపేట ఏపీఎండీసీ పాఠశాల వార్షికోత్సవంతో బుధవారం ఆయన మాట్లాడారు. పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో లంకిపల్లె మహేష్‌బాబు, ప్రసాద్‌మూర్తి, ప్రధానోపాధ్యాయురాలు రేవతి, తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా నిర్మించిన మరుగుదొడ్డిని ప్రారంభిస్తున్న ఎంఈవో, దాతలు

దాతల చేయూత

వరదయ్యపాళెం: వెంగారెడ్డికండ్రిగ ప్రాథమిక పాఠశాలలో బుధవారం రూ.2లక్షల వ్యయంతో నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు. పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆనంద్ దీని నిర్మాణానికి రూ.లక్ష సాయం అందించగా, లోకాఫౌండేషన్, విశ్రాంత ప్రిన్సిపల్ దయాకర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి(ఆర్ఆర్ రెసిడెన్సీ), అల్లు పార్థసారథి, స్థానికులు ఇందుకు సహకరించారు. ఎంఈవో-2 గున్నయ్య, ఉపాధ్యాయుడు శివ, పాఠశాల కమిటీ ఛైర్మన్ రంజిత్, ప్రభాకర్‌రెడ్డి, పరంధామ్‌రెడ్డి ఉన్నారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పుల్లంపేట బజారువీధిలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, వడమాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన

ఓబులవారిపల్లె, చిట్వేలి, న్యూస్‌టుడే: చిట్వేలి మండలం పోలోపల్లె ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్‌టచ్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అమ్మ, అక్క, చెల్లి, భార్య.. ఇలా ఎన్నో పాత్రల్లో స్త్రీ మానవ జీవితంలో ఒదిగిపోయే గొప్ప శక్తి అని ఎస్సై వినోద్‌కుమార్ అన్నారు. బాలికలపై వివక్ష చూపడం అంటే కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అన్నారు.

గ్రామస్థాయి కమిటీలే పార్టీకి పునాదులు

నాగలాపురం, న్యూస్‌టుడే: గ్రామస్థాయి కమిటీలే పార్టీ పునాదులని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ పేర్కొన్నారు. స్థానిక జైన్‌బిల్డింగ్స్ ఆవరణలో బుధవారం పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కమిటీలను నేతలందరి సమన్వయంతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నేతలు అపరంజిరాజు, చిన్నదురై, శ్యామన్, జగదీష్‌రెడ్డి, మహేష్‌కుమార్‌రెడ్డి, వజ్రవేలు, మోహన్‌మొదలియార్, ఉదయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నాలుగు బార్లకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(నేరవిభాగం) : జిల్లాలో నాలుగు మద్యం బార్ల అనుమతుల మంజూరుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈఎస్ నాగమల్లేశ్వరరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి 1, గూడూరు 2, సూళ్లూరుపేట 1 బార్లకు ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు ఆన్‌లైన్, హైబ్రిడ్, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. వచ్చేనెల 5వ తేదీన డ్రా నిర్వహించి.. ఎంపికైన అభ్యర్థులకు సమాచారం ఇస్తామని తెలిపారు. వివరాలకు ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

లడ్డూ కౌంటర్ల పరిశీలన

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయ ఆవరణలోని లడ్డూ కౌంటర్లను ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం కౌంటర్లకు వెళ్లి ప్రసాద నిల్వలు పరిశీలించారు.

శ్రీ పరశురామేశ్వరస్వామి సేవలో ప్రముఖులు

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి ఆలయాన్ని ఎన్ఆర్ఈడీపీ అధికారి అశితోష్ దర్శించుకున్నారు. బుధవారం ఆలయానికి చేరుకున్న ఆయనకు ఛైర్మన్ గిరినాయుడు స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలతో ప్రసాదాలు అందజేశారు. తిరుపతి డీపీఆర్ ఈవో మధుసూదన్‌రావు, నెల్లూరు పీఐయూ సత్యనారాయణరెడ్డి ఆలయాన్ని దర్శించుకున్నారు.

సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలి

ఏర్పేడు, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ సర్వేయర్లు తహసీల్దారు భార్గవికి బుధవారం వినతిపత్రం అందజేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ ఛానల్ ఉత్తర్వులను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పృథ్వీ, సాగర్, ఆయూబ్, వంశీకృష్ణ, కిరణ్‌కుమార్ ఉన్నారు.

పెళ్లికి వెళుతూ.. తిరిగి రాని లోకాలకు ..



దివ్య

నాగలాపురం: తలపై లారీ ఎక్కటంతో వివాహిత దుర్మరణం చెందిన ఘటన మండలంలోని సురుటుపల్లి మలుపు వద్ద చోటు చేసుకుంది. ఎస్సై సునీల్ కథనం మేరకు.. తమిళనాడులోని పొన్నేరికి చెందిన రామరాజు, దివ్య(28)లకు రెండు సంవత్సరాల క్రితం వివాహమైంది. తిరుపతిలో తమ బంధువుల వివాహానికి ఇద్దరూ ద్విచక్రవాహనంపై పొన్నేరి నుంచి బుధవారం ఉదయం బయల్దేరారు. మార్గమధ్యలోని సురుటుపల్లి వద్ద దివ్య ధరించిన చున్నీ వాహనచక్రానికి ఇరుక్కోవడంతో ఆమె కిందపడిపోయింది. అదే సమయంలో వెనుక వేగంగా వచ్చిన లారీ ఆమె తలపై నుంచి వెళ్లింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. పంచనామ నిమిత్తం సత్యవేడు వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెరకు కట్టలు పడి రైతు మృతి.. కేవీబీపురం, న్యూస్‌టుడే: చెరకును ట్రాక్టర్‌లో నింపుతున్న సమయంలో ప్రమాదవశాత్తు రైతు మృతి చెందిన ఘటన కేవీబీపురం మండలం వేములపూడిలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన మునస్వామి(55) చెరకు సాగు చేశారు. బుధవారం కూలీలతో కలిసి నరికిన చెరకుకట్టలను ట్రాక్టర్‌లో నింపుతున్నాడు. పైన ఉన్న చెరకు కట్టలు కుప్పగా ట్రాక్టర్ క్రింద ఉన్న అతడిపై పడటంతో మరణించాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు.. తొట్టంబేడు, న్యూస్‌టుడే: విద్యార్థి అదృశ్యమైన ఘటనపై శ్రీకాళహస్తి రెండో పట్టణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామానికి చెందిన పవన్ కుమార్(19) పట్టణంలోని ఓ ప్రైవేటు ఇంటర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 25న అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించినా ఆచూకీ లభ్యంకాలేదు. తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం.. శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయ ఆవరణలో త్రుటిలో ప్రమాదం తప్పింది. వెండిని కరిగించేందుకు గ్యాస్ పైపును సరిచేస్తున్న క్రమంలో బుధవారం గ్యాస్ లీకైంది. మంటలు వ్యాపించడంతో అక్కడ విధి నిర్వహణలో ఉన్న మదనమోహన్ చేతులు, కాళ్లు కొంత మేర కాలిపోయాయి. మెరుగైన వైద్య సేవల కోసం తిరుపతిలోని ప్రైవేటు ఆస్పత్రికి అతణ్ని తరలించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఈవో బాపిరెడ్డి అధికారులను ఆదేశించారు.

కూడలిలో మినిలారీ బోల్తా.. రేణిగుంట, న్యూస్‌టుడే: నాయుడుపేట-పూతలపట్టు జాతీయ రహదారిలో స్థానిక వాజ్‌పాయీ కూడలి వద్ద మినిలారీ బోల్తా పడింది. స్థానికుల కథనం మేరకు.. బుధవారం నాయుడుపేట నుంచి తిరుపతికి వెళ్తున్న మినిలారీ అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో చోదకుడికి, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాజులమండ్యం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

భావనారుషి కల్యాణోత్సవం

వెంకటగిరి: మూలసాలెవీధిలోని భావనారుషి ఆలయంలో బుధవారం రాత్రి స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. చేనేత వార్డుల్లో కలశాలను పుర వీధుల్లో ఊరేగించగా భక్తులు హారతులు పట్టి మొక్కులు చెల్లించారు. యువత కత్తి చేతపట్టి పఠించిన ఖడ్గస్తోత్రం ప్రత్యేకాకర్షణగా నిలిచింది.

బోట్ అంబులెన్సు కోసం వినతి

తడ, న్యూస్‌టుడే: దీవి ప్రజల అత్యవసర వైద్యం కోసం బోటు అంబులెన్సు వసతి కల్పించాలని బెస్త సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ బొమ్మన శ్రీధర్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు బుధవారం అమరావతిలో వినతిపత్రం అందించారు.

ఐదుగురు సంక్షేమ కార్యదర్శులకు మెమోలు

వాకాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలో కుటుంబ సర్వే నత్తనడకగా సాగుతోందని రెండు రోజుల క్రితం కలెక్టర్ వెంకటేశ్వర్ మండల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో మండల జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిణి ప్రతిభారాణి మండలంలోని కొండాపురం, బాలిరెడ్డిపాలెం, కల్లూరు, దుగరాజపట్నం, కొండూరు గ్రామ సచివాలయాలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సమయంలో అక్కడ సర్వే చేయాల్సిన సంక్షేమ కార్యదర్శులు అందుబాటులో లేకపోవడం, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఐదుగురికి మెమోలు ఇచ్చినట్లు ఎంపీడీవో సాయిప్రసాద్ మీడియాకు తెలిపారు.

శీతాకాల అతిథులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పులికాట్ సరస్సులో విదేశీ విహంగాలు సందడి చేస్తున్నాయి. ఇటీవల పక్షుల పండగ సమయంలోనూ పర్యాటకులు, పక్షి ప్రేమికులు వీటిని వీక్షించి ఆనందించారు. ఈ శీతాకాల అతిథులు అందరినీ ఆహ్లాదపరుస్తున్నాయి. వాటిలో కొన్నింటి విశేషాలు..

గ్రేటర్ ఫ్లెమింగో

❖ **ఎక్కడి నుంచి వస్తాయి:** ఆఫ్రికా, భారత ఉపఖండం, దక్షిణ ఐరోపాలోని మధ్యధరా దేశాల నుంచి వలస వస్తాయి.

● **బరువు:** సగటున 3-5 అడుగుల ఎత్తు, 2-4 కిలోల బరువు, రెక్కలు పొడవుగా ఉంటాయి.

✷ **ప్రత్యేకత:** విలక్షణమైన గులాబీ రంగు ఈకలు. సామాజిక పక్షులు, పెద్ద సమూహాలలో. మందలలో కనిపిస్తాయి. ఫ్లెమింగో కుటుంబంలో అత్యంత పెద్ద జాతి. ఒకే ఒక గుడ్డు పెడుతుంది.

రడ్డీషెల్డక్

❖ : ఆగ్నేయ ఐరోపా, పశ్చిమ చైనా, భారత ఉపఖండం.

● : సగటున 2 అడుగుల ఎత్తు, 1-2 కిలోల బరువు

✷ : ఒక రకమైన నీటి పక్షులు. అనాటిడే కుటుంబానికి చెందినవి. వీటిని బాహ్మణబాతులు అని కూడా పిలుస్తారు. నారింజ గోదుమరంగు శరీర ఈకలు, పాలిపోయిన తలతో ఉంటుంది. 6-12 గుడ్లు పెడుతాయి. 28 రోజుల పాటు పొదుగుతుంది.

గ్రేహెరాన్

❖ : బ్రిటన్, నార్వే, జపాన్, దక్షిణాఫ్రికా, భారత ఉపఖండం నుంచి వలస వస్తాయి.

● : 3 అడుగుల ఎత్తు, 1-2 కిలోల బరువు

✷ : నారాయణపక్షి అని కూడా పిలుస్తారు. బూడిద రంగు శరీరంతో ఉంటుంది. నెమ్మదిగా ఎగురుతుంది. దాని పొడవాటి మెడను ఎస్-ఆకారంలో వెనక్కి ముడుచుకుంటుంది.

గూడకొంగ

❖ : సైబీరియా, ఆస్ట్రేలియా నుంచి వలస వస్తాయి.

● : 4-5 అడుగుల ఎత్తు, 4-6 కిలోల బరువు

✷ : స్పాట్ బిల్డ్ పెలికాన్ అని పిలుస్తారు. గులాబీ రంగులో ఉండే పెద్ద సంచి వంటి ముక్కు ఉంటుంది. దవడపై ప్రత్యేకమైన ముదురు మచ్చలు ఉంటాయి. బాగా ఈత కొడతాయి. ఎగురుతాయి. 3-4 గుడ్లు పెడతాయి.

రచ్చబండే మండలాల సరిహద్దు

మీకు తెలుసా

దొరవారిసత్రం మండలంలోని వేణుంబాక పంచాయతీలో ఉన్న వేణుంబాకరాజుపాలెం, పెళ్లకూరు మండలంలోని రోసనూరు పంచాయతీలో ఉన్న రోసనూరురాజుపాలెం గ్రామాలకు చెందిన నాలుగు రోడ్ల కూడలి వద్ద ఓ రచ్చబండ ఏర్పాటు చేశారు. దీన్నే రెండు గ్రామాలకు, రెండు మండలాలకు సరిహద్దుగా భావిస్తున్నారు. **-న్యూస్‌టుడే, దొరవారిసత్రం**

మరుగున ఆశయం

పరిశీలన

నాయుడుపేట పట్టణం, సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: పురపాలికల్లో సరిపడా ప్రజా మరుగుదొడ్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రయాణికులు అత్యవసరానికి ఆరుబయటకు వెళ్లాల్సి వస్తోంది. నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులు వృథా అవుతున్నాయి. పాత మరుగుదొడ్ల నిర్వహణ గాలికి వదిలేశారు. కొత్తవి నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నిర్మించిన కొంతకాలానికి మూలన పడుతున్నాయి. ప్రభుత్వ ఆశయం 'మరుగు' పడుతోంది.

సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మరుగుదొడ్లు

పురపాలిక	జనాభా	వార్డులు	ప్రజా మరుగుదొడ్లు
నాయుడుపేట	65 వేలు	25	01
సూళ్లూరుపేట	54 వేలు	25	04
వెంకటగిరి	60 వేలు	25	02

స్థల సేకరణలో జాప్యం

పురపాలక సంఘాల పరిధిలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా తాజాగా మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.17 లక్షలు చొప్పున మంజూరు చేశారు. నాలుగు నెలలుగా మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ జరుగుతోంది.

❖ నాయుడుపేట కమిషనర్ ఎస్‌కే ఫజుల్లాను వివరణ కోరగా.. ఆర్టీసీ ఆవరణ, గడియారం సెంటర్లలో నిర్మించేలా పాలకవర్గం తీర్మానించిందన్నారు.

నిర్వహణ లోపం

పురపాలక సంఘాల్లో మరుగుదొడ్ల నిర్వహణపై శ్రద్ధ చూపడం లేదు. నాయుడుపేట అగ్రహారపేట వద్ద మరుగుదొడ్లను నిర్మించి తర్వాత తొలగించారు. ప్రస్తుతం అందులో సచివాలయం నడుపుతున్నారు. ప్రభుత్వాసుపత్రి ఆవరణలో మరుగుదొడ్లు నిర్మించారు. తాజాగా ఆర్టీసీ ఆవరణలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సూళ్లూరుపేట, వెంకటగిరి పురాల్లోనూ ఇదే పరిస్థితి. మరుగుదొడ్లు వినియోగిస్తున్నామని చెబుతున్నా సక్రమంగా వాడటం లేదు.

అటవీ ఆక్రమణల తొలగింపు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: అటవీ ఆక్రమణలను సబ్ డీఎఫ్‌వో వెంకట శ్రీకాంత్ ఆధ్వర్యాన బుధవారం తొలగించారు. చుట్టూ సోలార్ ఫెన్సింగ్ మధ్యలో పైప్‌లైన్ వేసుకుని కొంత భాగం నిమ్మ మొక్కలు నాటిన పొలాలు అటవీ పరిధిలోనివని గుర్తించారు. చిలమనూరు అటవీ బీట్‌లో పిగిలాం-కరిమెనగుంట మధ్య కంపార్టుమెంటు 146లోని భూముల్ని ఆక్రమించారనే సమాచారంతో సబ్ డీఎఫ్‌వో ఆధ్వర్యాన ఈ చర్యలు తీసుకున్నట్లు డిప్యూటీ రేంజ్ అధికారి సుహాసిని తెలిపారు. ఆక్రమణలు తొలగించేటప్పుడు అటవీ అధికారులతో ఒకరిద్దరు వాగ్వాదానికి దిగారు. అటవీ సిబ్బంది వారిని అక్కడ్నుంచి బలవంతంగా తీసుకెళ్లారు.

ముందస్తు పరీక్షలతో వ్యాధులు దూరం

వెంకటగిరి, న్యూస్‌టుడే: ముందస్తు పరీక్షలతో వ్యాధులు దూరం చేసుకోవచ్చని వైద్యులు పేర్కొన్నారు. బుధవారం పుర కార్యాలయంలో విజయవాహిని చారిటబుల్ ట్రస్ట్, టాటా ట్రస్ట్, పురపాలిక సంయుక్తంగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు కమిషనర్ సాంబశివయ్య తెలిపారు.

ముక్కు మూసుకోవాల్సిందే!

పట్టణంలోని న్యూకాలనీలో ఉన్నత పాఠశాల నుంచి శివాలయం వెళ్లే మార్గంలో మురుగు కాలువ సరిగా లేదు. దీంతో వీధిలోకి మురుగు చేరుతోంది. ఆ మార్గంలో పాదచారులు ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోంది. దోమల బెడద ఎక్కువగా ఉందని వాపోతున్నారు. **-న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం**

రేషన్ దుకాణంగా గ్రంథాలయం

మేనకూరు ఎన్‌జేఆర్ ఎస్సీ కాలనీలో సాక్షర భారత్ ఆధ్వర్యంలో గ్రంథాలయం నిర్వహిస్తున్నారు. నిర్వహణను పంచాయతీ గాలికొదిలేయడంతో దుస్థితికి చేరింది. ఈ భవనంలో డీలరు నిబంధనలకు విరుద్ధంగా రేషన్ సరకులు నిల్వ చేసుకుని సరఫరా చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, నాయుడుపేట**

చెరువు కలుషితం.. రైతులు సతమతం

అత్తివరం, కారూరు సమీపంలో ఉన్న భారీ పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాల మురుగు నీటిని పెద్ద చెరువులోకి వదిలేస్తున్నారు. తాగు, సాగు నీరు కలుషితమవుతోందని రైతులు వాపోతున్నారు. చెరువు నీటిని పశువులు, ప్రజలు తాగడం వల్ల రోగాల బారిన పడుతున్నామన్నారు. **-న్యూస్‌టుడే, ఓజిలి**

నీరు నిలిచి.. పర్యవేక్షణ మరిచి

గొల్ల వీధిలో అంతర్గత రోడ్లపై నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. వ్యర్థాలు నిల్వ, దోమల వ్యాప్తితో అనారోగ్యం పాలవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. **-న్యూస్‌టుడే, సూళ్లూరుపేట పట్టణం**

ప్రమాదం అంచున రాకపోకలు

వాకాడులోని గురుకుల పాఠశాలకు వెళ్లే మార్గంలో ఎమ్మెల్యే సునీల్‌కుమార్ చొరవతో 25 ఏళ్ల తర్వాత సిమెంటు రోడ్డు నిర్మించారు. రోడ్డుకు అంచుల్లో బర్మ్ పోయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. **-న్యూస్‌టుడే, వాకాడు**

సంక్షిప్త సమాచారం

● **వేలంతో చెంగాళమ్మ ఆలయానికి ఆదాయం.. సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే:** శ్రీచెంగాళమ్మ ఆలయంలో గూడూరు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.సుధీర్‌బాబు, ఆలయ ఈవో సమక్షంలో పది లైసెన్స్ హక్కులకు బుధవారం వేలం నిర్వహించారు. పూల అంగడి, పెళ్లిళ్ల డెకరేషన్ హక్కుకు రూ.8,15,000, ల్యామినేషన్ ఫొటోల విక్రయానికి రూ.2,26,000 వేలం పాడారు. మిగిలిన 8 హక్కులు వాయిదా వేశారు.

● **30న ప్రవచనాలు:** శ్రీచెంగాళమ్మ ఆలయంలో శుక్రవారం ఉదయం జగన్మాత లీలావిలాసంపై నైమిశారణ్య శ్రీవారాహి పీఠాధిపతులు శ్రీబాల బ్రహ్మానంద సరస్వతి ప్రవచనం ఉంటుందని ఈవో బి.ప్రసన్నలక్ష్మి తెలిపారు.

● **విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ.. వాకాడు, న్యూస్‌టుడే:** మూలపడవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెదేపా మండల అధ్యక్షుడు మధురెడ్డి దాతృత్వంతో ఇచ్చిన పరీక్ష సామగ్రిని తహసీల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్ పంపిణీ చేశారు.

● **వివాదాస్పద భూముల పరిశీలన.. డక్కిలి, న్యూస్‌టుడే:** ఎగువ లింగసముద్రంలో వివాదాస్పద భూములను తహసీల్దారు మోపూరు శ్రీనివాసులు సిబ్బందితో కలిసి బుధవారం పరిశీలించారు. ఏడున్నర ఎకరాల ఈ భూములపై హిమావతి లింగాల స్వామి దేవస్థానానికి పూర్తి హక్కులు కలిగి ఉన్నట్లు తేల్చారు. సాగు అనుమతికి వీలుందన్నారు.

● **బాధిత కుటుంబానికి చేయూత.. బాలాయపలి, న్యూస్‌టుడే:** అంబలపూడిలో విద్యుదాఘాతంతో పూరిల్లు కాలి నిరాశ్రయులైన బుజ్జమ్మ కుటుంబానికి యువతరం ఫౌండేషన్ నిర్వాహకుడు సీహెచ్ శ్రీనివాసులు కొంత నగదు, నిత్యావసరాలు, దుప్పట్లు అందించారు.

● **నేడు ఎలుకల నివారణ కార్యక్రమం.. నాయుడుపేట పట్టణం:** కోట, వాకాడు, నాయుడుపేట, చిట్టమూరు, పెళ్లకూరు మండలాల పరిధిలోని 68 రైతు సేవా కేంద్రాల్లో గురువారం ఎలుకల నివారణ కార్యక్రమం జరుగుతుందని ఏడీఏ నాగార్జునసాగర్ పేర్కొన్నారు.

● **క్రీడలపై అవగాహన సదస్సు.. చిట్టమూరు, న్యూస్‌టుడే:** గునపాడు పాఠశాలలో క్రీడలపై అవగాహన కల్పించారు. నెల్లూరు కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సతీష్‌కుమార్, ఎస్‌ఐ నాగరాజు, ఎంఈవో భూపయ్య, మ్యాజిక్ బస్ మేనేజరు ఆనంద్ పాల్గొన్నారు.

● **కార్మికులకు వైద్య పరీక్షలు.. తడ:** ఇండస్ కాఫీ పరిశ్రమ కార్మికులకు సూళ్లూరుపేట ఈఎస్ఐ డయాగ్నస్టిక్ సెంటరు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు పద్మజ, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

● **ప్రభుత్వ భూమి చదును.. వెంకటగిరి, న్యూస్‌టుడే:** పారవోలు పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్-1లోని అటవీ పోరంబోకు భూమి చదును చేశారని స్థానికులు ఆరోపించారు. నేతలు ఈ స్థలంపై కన్నేసి మంగళవారం రాత్రి చదును చేసి దుక్కి దున్నారన్నారు.

● **ఆహ్వానం.. తిరుపతి(నేరవిభాగం):** సూళ్లూరుపేటలో బారు అనుమతికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈఎస్ నాగమల్లేశ్వరరెడ్డి పేర్కొన్నారు.

మా ఇష్టం.. ఎప్పుడైనా వస్తాం

అత్తివరం గ్రామ సచివాలయాన్ని బుధవారం పరిశీలించగా కేవలం మహిళా పోలీస్, డిజిటల్ సహాయకులు మినహా మిగిలిన సిబ్బంది కానరాలేదు. ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. సమస్యలతో కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. **-న్యూస్‌టుడే, ఓజిలి**

సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయినగర్, సరసమ్మకట్ట తదితర ప్రాంతాల్లో 'మార్నింగ్ వాక్ విత్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు. సరసమ్మకట్ట సమీపంలో కాలువల్లోని వ్యర్థాలను తొలగించే చర్యలు చేపట్టాలని కమిషనర్ చిన్నయ్యకు చెప్పారు. ఇళ్ల పట్టాల మంజూరు విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే విజయశ్రీ

రోడ్డు పనుల అడ్డగింత

వాకాడు, న్యూస్‌టుడే: కూటమి అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే సునీల్ కుమార్ చొరవతో రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు విడుదల చేయించారు. ఆదివారం ర.భ.శాఖ అధికారులు, తెదేపా నేతలు కలిసి రావిగుంటపాలెం నుంచి నిడిగుర్తి వరకు 8 కి.మీ మేర పనులు ప్రారంభించారు. అంతే అటవీ అధికారులు అడ్డుకొని పనులు సాగనివ్వలేదు. దాంతో తీరం వాసులు అటవీ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్లుగా వైకాపా పాలనలో రోడ్డు పనులను పట్టించుకోలేదని కూటమి అధికారంలోకి వచ్చాక 24 గ్రామాలకు అవసరమైన రోడ్డు పనులు చేస్తుంటే అధికారులు అడ్డుకోవడమేంటని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ శాఖ రేంజర్ రమణయ్యను వివరణ కోరగా రోడ్డు పనులకు అనుమతులు లేకపోవడంతో నిలిపామని, త్వరలో అనుమతులు రాగానే చేస్తారన్నారు.

రావిగుంటపాలెంలో నిలిచిన పనులు

క్రీడా సామగ్రి అందజేత

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: జనరల్ పాఠశాల 100 మంది విద్యార్థులకు క్రీడా సామగ్రిని బుధవారం రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగూరయ్య, ప్రధాన కార్యదర్శి బి.సుబ్రహ్మణ్యం, విద్యాదాత పెసల జయరాజగోపాల్, సభ్యులు అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

సూళ్లూరుపేట: 88979 08890
నాయుడుపేట: 80085 73970
వెంకటగిరి: 80085 73966

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: ? పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో స్తంభాలకు ఉన్న వీధి దీపాలు వెలగడం లేదు. **- రాజు, స్థానికుడు** ● వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **-చిన్నయ్య, కమిషనర్ వాకాడు, న్యూస్‌టుడే:** ? స్వర్ణముఖి బైపాస్ రోడ్డుపై వీధి దీపాలు వెలిగించాలి. **-సత్యనారాయణ, వాకాడు** ● పలుచోట్ల దీపాలు ఏర్పాటు చేశాం. వెలగని చోట వెలిగించేలా చర్యలు తీసుకుంటాం. **-ప్రవల్లిక, పంచాయతీ ఈవో సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** ? పట్టణ పరిధిలోని కావలి వీధిలో ప్రాథమిక పాఠశాల ముందున్న కాలువలో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు ముందుకు కదలడం లేదు. **- బాలయ్య, స్థానికుడు** ● సిబ్బందితో పూడిక తొలగిస్తాం. **-కె.చిన్నయ్య, కమిషనర్**

'గిరి'లో దోమలకు పొగ

స్పందనకు వందనం

వెంకటగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈనెల 25న 'ఈనాడు'లో 'పెరిగిన చలి.. దోమల గిలి' శీర్షికన కథనం ప్రచురితమైంది. పుర కమిషనర్ సాంబశివయ్య స్పందించారు. బంగారుపేట, బీసీ కాలనీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణలో పొగపెట్టారు.

క్రైం కార్నర్

దొంగలు పడ్డారు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: అయ్యపాలెంలో పట్టపగలే దొంగలు పడ్డారు. రైతులు పొలంలో పనులు చేసుకుంటుండగా దొంగలు రెండిళ్లలో చోరీకి పాల్పడ్డారు. బీరువాలు ధ్వంసం చేశారు. రూ.1.5 లక్షల నగదు దోచుకెళ్లారు. బాధితులు చేవూరి శ్రీనివాసులు, మాయారి బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై అజయ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

● **పెళ్లకూరు, న్యూస్‌టుడే:** కానూరు రాజుపాళెం గ్రామంలో చింతాలమ్మ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి తరువాత దొంగలు చొరబడ్డారు. హుండీ పగలగొట్టి భక్తులు కానుకల రూపంలో సమర్పించిన రూ.పది వేల నగదు చోరీ చేసినట్లు స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై ఆదిలక్ష్మి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

● **వాకాడు, న్యూస్‌టుడే:** కాకివాకం గ్రామంలో ఆక్వా రైతు నూర్ అహ్మద్ రొయ్యల గుంతల వద్ద రెండు రోజుల క్రితం రూ.2.20 లక్షల యంత్ర పరికరాలు చోరీ జరిగినట్లు బుధవారం బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారిస్తున్నట్లు ఎస్ఐ అఖిల్‌బాబు తెలిపారు.

మద్యం అక్రమ రవాణా కేసులో ఏడాది జైలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: అక్రమంగా మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన బికాష్ కాంజిలాల్‌కు బుధవారం న్యాయమూర్తి విష్ణువర్మ రూ.2 లక్షలు జరిమానా, ఏడాది జైలుశిక్ష విధించారని ఎక్సైజ్ సీఐ సూర్యనారాయణ తెలిపారు. 2022లో తనిఖీల సమయంలో మద్యం రవాణా చేస్తూ కాంజిలాల్ పట్టుబడ్డారన్నారు.

అత్యాచార యత్నంపై కేసు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: వడ్డికంద్రిగకు చెందిన యనమల అశోక్ ఓ మహిళపై అత్యాచారానికి యత్నించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మంగళవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు.

నారీమణులు.. ఉద్యాన సారథులు

మహిళ

వెంకటగిరి గ్రామీణం(బాలాయపల్లి), న్యూస్‌టుడే: ప్రభుత్వ కొలువుల ద్వారా ప్రజాసేవ అందివ్వాలని లక్ష్యం పెట్టుకున్నారు. చదువులో ప్రతిభ చాటి పీహెచ్‌డీ పట్టాలతో శాస్త్రవేత్తలయ్యారు. ఉద్యానరంగంలో పరిశోధనలు చేస్తూ శాస్త్రీయ పద్ధతులను క్షేత్రస్థాయిలో వివరిస్తూ.. రైతన్న సేవలో తరిస్తున్నారు వెంకటగిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు.

ఉపాధిపరంగా సేవలందిస్తూ..

మాది బాపట్ల జిల్లాలోని రేపల్లె. అమ్మానాన్నలు ఉపాధ్యాయులు. గ్రామీణులకు సేవలందించాలనేది లక్ష్యం. 2022లో వెంకటగిరి కృషి విజ్ఞాన కేంద్రంలో గృహవిజ్ఞాన శాస్త్రవేత్త అయ్యాను. ఉద్యాన దిగుబడులు నిల్వ, ప్రాసెసింగ్ అంశాలతో పాటు ఆధారిత ఉత్పత్తుల తయారీకి శాస్త్రీయ పద్ధతులతో అనేక ప్రదర్శనల ద్వారా మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించా. వారికి మెరుగైన జీవనోపాధిని కల్పించడానికి తోడ్పాటిస్తున్నా. ప్రభుత్వ పథకాలకు అనుబంధంగానూ ఈ తరహా ప్రదర్శనలతో ప్రజలకు ఉపాధిపరంగా సేవలందిస్తున్నా. **-బి.విజయశ్రీ, గృహవిజ్ఞాన విభాగం శాస్త్రవేత్త**



సూక్ష్మపోషకాల వినియోగంపై అవగాహన

నాన్న పోలీసు హెడ్‌కానిస్టేబుల్. మృతి చెందారు. అమ్మ గృహిణి. మాది నంద్యాల జిల్లా బనగానపల్లె. పరిశోధనలపై ఆసక్తి. తిరుపతి ఎస్వీ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సాయిల్ సైన్స్‌లో పీహెచ్‌డీ పట్టా పొందా. 2022లో భూసార పరీక్షల విభాగంలో తాడేపల్లిగూడెం వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌నయ్యా. అప్పుడే వెంకటగిరి కృషి విజ్ఞాన కేంద్రంలో సాయిల్ సైన్స్ శాస్త్రవేత్తగా బాధ్యతలు తీసుకున్నా. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఎక్కువగా నిమ్మ తోటలకు సంబంధించి నేలల్లో మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేశాం. 1500 ఎకరాల్లో అడుగున సున్నపు నీళ్లున్నట్లు తేలింది. ఆ లోపాన్ని తట్టుకునేందుకు సూక్ష్మపోషకాల వినియోగంపై సాగుదారులకు అవగాహన తీసుకొచ్చాం. **-ఐ.రాజీవన, సాయిల్ సైన్స్ విభాగం శాస్త్రవేత్త**

ఐటీఐ చదువు.. ఉపాధి సులువు

యువ

వాకాడు, న్యూస్‌టుడే: నాడు వాకాడు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లో విద్యార్థులు సాంకేతిక విద్య అభ్యసించినా ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందక అగచాట్లు పడుతుండేవారు. కానీ నేడు అలా కాదు. సూళ్లూరుపేట డివిజన్‌లో పారిశ్రామికవాడలు అందుబాటులోకి రావడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. దాంతో ఐటీఐ కోర్సులకు ప్రస్తుతం డిమాండ్ పెరిగింది.

వాకాడు ఐటీఐలో శిక్షణలో విద్యార్థులు

కళాశాలలోనే ప్రాంగణ నియామకాలు

అనంతరం తడ, మేనకూరు, మాంబట్టు కంపెనీల వారు నేరుగా కళాశాలకు వచ్చి విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నారు. ఆయా కంపెనీల్లో నెలకు రూ.15-19 వేల వేతనంతో ఉద్యోగం ఇస్తున్నట్లు ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు.

మూడేళ్లలో ఉద్యోగాల్లో చేరిక 360 మంది

ప్రథమ సంవత్సరం విద్యార్థుల సంఖ్య 108

ద్వితీయ సంవత్సరం 88 మంది

కోర్సులు: ఎలక్ట్రికల్, ఫిట్టర్, మెకానిక్ మోటర్ వెహికల్, ఎలక్ట్రానిక్ మెకానిక్, వెల్డర్

నియంత్రికల తయారీ సంస్థలో..

మొదటి ఏడాది చదువుతున్నా. మేనకూరులో ప్రైమ్ మేడ్ విద్యుత్తు నియంత్రికల తయారీ కంపెనీలో మూడు నెలల పాటు శిక్షణకు పొందా. కోర్సు పూర్తి చేయడంతో ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి. **-బి.పుష్పక్ సాయితేజ, ఎలక్ట్రికల్**

కార్ల కంపెనీలో శిక్షణ



నేను రెండో సంవత్సరం చదువుతున్నా. మొదటి ఏడాది మాంబట్టులోని కార్ల కంపెనీలో మూడు నెలల పాటు శిక్షణ పూర్తి చేశా. మిగతా కోర్సు పూర్తికాగానే కంపెనీలో ఉద్యోగంలో చేరేందుకు సిద్ధంగా ఉన్నా. **-వై.శివ, మెకానిక్ మోటారు వెహికల్**

(c) eenadu

ఆకట్టుకునే స్వాగత ద్వారం

మనోహరం.. పరిమళభరితం!

మూడు రోజుల 'ఫ్లవర్ షో'కు ఏర్పాట్లు

ఈనాడు, విశాఖపట్నం: 'విశాఖ ఉత్సవ్'లో భాగంగా సెంట్రల్ పార్క్‌లో ఈ నెల 29 నుంచి మూడు రోజుల పాటు పుష్ప ప్రదర్శన(ఫ్లవర్ షో) నిర్వహించనున్నారు. విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ఆధ్వర్యంలో జీవీఎంసీ, ఉద్యానశాఖ నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో భారీ సంఖ్యలో పూలను వినియోగిస్తున్నారు. విదేశాల నుంచి తెప్పించిన కొన్ని రకాలతో పాటు బెంగళూరు, పశ్చిమబెంగాల్, కడియం నుంచి పలు రకాలు తీసుకొచ్చారు. వీటితో ప్రవేశ మార్గాలను సుందరీకరించారు. శిలాతోరణం, ఏనుగులు, సీతాకోకచిలుక, నెమలి, పడవ, ఎండ్లబండి, కామధేనువు, సింహాద్రి అప్పన్నస్వామి, లైట్‌హౌస్, పుట్టగొడుగులు, ఫ్లవర్‌వాల్, ఫ్లవర్‌బాల్, ఫ్లవర్ బాస్కెట్, ఫ్రూట్ బాస్కెట్ నమూనాలను పూలతో అందంగా తయారు చేశారు.

ఫలాలతో ఇలా..

★ మొసలి, డ్రాగన్, డైనోసార్, పాండా నమూనాలను పండ్లు, కూరగాయలతో ప్రత్యేకంగా మలిచారు. సైకత శిల్పాలు, పండ్లు, పూలతో వివిధ రకాల ఆకృతులతో సెల్ఫీ పాయింట్లు మనోరంజకంగా ఏర్పాటు చేశారు.

★ కొబ్బరి ఆకులతో తీర్చిదిద్దిన పచ్చని తోరణాల అలంకరణ ప్రత్యేకంగా ఉంది. కొబ్బరి ఆకులతో సెల్ఫీ పాయింట్లు కూడా ఏర్పాటు చేశారు. చామంతులతో చేసిన వేదికలు ఆకట్టుకున్నాయి. బొప్పాయి, పైనాపిల్, నారింజ, దానిమ్మ, యాపిల్, జామ, ద్రాక్షతో అలరించేలా నమూనాలున్నాయి.

ప్రవేశం ఉచితం: 'మూడు రోజుల పాటు సందర్శకులకు కనువిందు చేసేలా ఫ్లవర్‌షో నిర్వహిస్తున్నాం. గురువారం ఉదయం పది గంటలకు ప్రారంభిస్తాం. సందర్శకులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నాం. ఉదయం పది గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉంటుంది' అని వీఎంఆర్‌డీఏ కమిషనర్ **తేజ్‌భరత్** పేర్కొన్నారు.

నగరానికి చేరుకున్న ఉపముఖ్యమంత్రి

విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న పవన్‌కల్యాణ్

ఎన్ఏడీకూడలి (కాకానినగర్), న్యూస్‌టుడే : ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి బుధవారం రాత్రి చేరుకున్నారు. దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడికి చేరుకున్న ఆయనకు.. జిల్లా ఉన్నతాధికారులు, పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. పవన్ కల్యాణ్ మూడు రోజుల పాటు ఉత్తరాంధ్రలో పర్యటించి, ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు.

స్టేడియంలో అభిమానుల కోలాహలం

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో బుధవారం భారత్- న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన నాలుగో టీ-20 మ్యాచ్‌లో భారత జట్టు పరాజయం పాలైనా, భారత్ క్రీడాకారుడు శివమ్‌దూబె ఆటకు అభిమానులు ఫిదా అయ్యారు. అతడు 23 బంతుల్లో 3 బౌండరీలు, 7 సిక్సర్లతో 65 పరుగులు చేశాడు. మరి కొద్దిసేపు క్రీజులో ఉంటే జట్టు విజయం సాధించేదని అభిమానులు అభిప్రాయపడ్డారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన వాహనం

బ్యాటర్ల వీరవిహారం!!

నగరంలో భారత్-న్యూజిలాండ్ టీ-20 కోలాహలం

అర్ధ సెంచరీ చేసిన శివమ్‌దూబెకు హర్షిత్ రాణా అభినందన

★ మ్యాచ్‌ను తిలకించేందుకు 22,233 మంది ప్రేక్షకులు స్టేడియానికి వచ్చారు. జాతీయ జెండాలు చేత పట్టుకుని, భారత్ క్రీడాకారుల జెర్సీలు ధరించి అభిమాన క్రికెటర్లకు మద్దతుగా నిలిచారు. ★ హనుమంతువాక నుంచి స్టేడియానికి వెళ్లే మార్గంలో భారత జట్టు జెర్సీలు, టోపీలు, జెండాలు విక్రయించారు. ఉదయం ఉంచి రాత్రి వరకు ఈ మార్గం రద్దీగా మారింది.

★ న్యూజిలాండ్ బ్యాటర్ సీఫర్ట్ 62 పరుగులు చేశాడు. ఆ జట్టు బ్యాటర్లు వీరవిహారం చేసి 200కు పైగా పరుగులు చేశారు.

★ ఇతర ఆటగాళ్లు రింకూసింగ్, సంజు శాంసన్ సిక్సర్లు, బౌండరీలు కొట్టినప్పుడు అభిమానులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు.

న్యూజిలాండ్ జట్టు సభ్యులు విజయానందం

అప్పన్న సన్నిధిలో భారత క్రికెటర్లు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

★ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, ఎంపీలు కేశినేని శివనాథ్, సానా సతీష్‌బాబు బుధవారం మ్యాచ్ ప్రారంభానికి ముందు స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించారు. ప్రేక్షకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తాగునీరు, వైద్యశిబిరాలు, మరుగుదొడ్లతో పాటు, అగ్నిమాపక భద్రత అంశాలపై ఆరా తీశారు. వారి వెంట ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, ఐసీఏ ప్రతినిధి చాముండేశ్వరినాథ్ తదితరులు ఉన్నారు.

స్టేడియం వద్ద ఏసీఏ అధ్యక్ష, కార్యదర్శులు కేశినేని శివనాథ్, సానా సతీష్‌బాబు

కృత్రిమ మేధ.. సేవల్లో యోధ!

విద్యార్థుల ఆవిష్కరణలకు ప్రశంసలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: కృత్రిమ మేధ అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తోంది. వివిధ ప్రజా సమస్యల పరిష్కారంలోనూ కీలకపాత్ర పోషిస్తోంది. బుధవారం గీతం డీమ్డ్ వర్సిటీలో జరిగిన 'ఏఐ ఫర్ పబ్లిక్ గుడ్ డెమో డే' కార్యక్రమంలో విద్యార్థులు ఆయా అంశాలపై ఆవిష్కరణలు చేశారు.

★ టెక్ భారత్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (ఏఐసీవోఈ) చేపట్టిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రధాన ప్రజారంగ భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వ పాలన, పౌరసేవల కోసం ఇప్పటికే అభివృద్ధి చేసి అమలుకు సిద్ధంగా ఉన్న 10 కృత్రిమ మేధ(ఏఐ) వ్యవస్థలను విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రదర్శించి వాటి ఉపయోగాలను వివరించారు.

తెలుగు అనువాద వ్యవస్థ: ఆంగ్లంలో ఉన్న ప్రభుత్వ జీవోలను తెలుగులోకి అనువాదం చేసే ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు టెక్‌భారత్ ఇంజినీర్ **సాయితేజ,** గీతం విద్యార్థి **మిత్రాచాడ.** ఇది ప్రభుత్వ ఉత్తర్వులను ఇంగ్లిష్ నుంచి తెలుగులోకి కచ్చితత్వంతో అనువదిస్తుంది.

వాట్సప్ ఆధారిత మున్సిపల్ వ్యవస్థ: నగరాల్లోని రహదారులపై గుంతలు, పేరుకుపోయిన చెత్త, రక్షణలేని మ్యాన్‌హోల్స్ వంటి సమస్యలపై పౌరులు సులువుగా ఫిర్యాదు చేసేలా గీతం బీసీఏ, సీఎస్ఈ విద్యార్థులు **ముస్తఫా, జాహిద్,** ఐఐటీ మద్రాస్ విద్యార్థి సహక్ష వాట్సప్ పోర్టల్‌ను రూపొందించారు. ఏఐ సదరు సమస్యల తీవ్రతను అంచనా వేసి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు చేర వేస్తుంది.

పోలీసులకు ఫిర్యాదు చేయొచ్చు: మహిళలు, వృద్ధులతోపాటు ఎవరైనా సరే భయం లేకుండా పోలీసులకు ఫిర్యాదు చేయడానికి అనువుగా ఏఐ ఆధారిత రిమోట్ సిస్టమ్‌ను టీకేఆర్ కళాశాల (హైదరాబాద్) సివిల్ ఇంజినీరింగ్, ఎంవీఆర్‌జీఆర్ కళాశాల (విజయనగరం), గీతం సీఎస్ఈ విద్యార్థులు **ఎన్.శివప్రసాద్, ఎన్.వర్షిణీ, ఎం.యోషిత** రూపొందించారు. ఇది ఫిర్యాదు చేసిన వారి గోప్యతను కాపాడుతుంది.

విద్యాశాఖ కోసం..: రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ 1964 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు జారీ చేసిన జీవోలను వివిధ కళాశాలల సీఎస్ఈ విద్యార్థులు **సీహెచ్.నితిన్, ఎం.కేశవరెడ్డి, పి.నమిష్, ఎం.ప్రణవ్‌రాజ్** సేకరించారు. అధికారులు ఆయా జీవోలను సులభరీతిలో పరిశీలించేలా ఏఐ పాలసీ కరఫ్టర్ వ్యవస్థను అభివృద్ధి చేశారు.

స్వదేశానికి మత్స్యకారుల పయనం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : బంగ్లాదేశ్ జైలు నుంచి విడుదలైన 9 మంది మత్స్యకారులు బుధవారం అక్కడి మెంగ్లా పోర్టు నుంచి ఏపీ వీఎస్ఎం 735 బోటులో బయలుదేరారు. బంగ్లాదేశ్ కోస్టుగార్డు అధికారుల పర్యవేక్షణలో గురువారం ఉదయానికి భారత సరిహద్దు సముద్ర జలాల్లోకి ప్రవేశిస్తారు. అక్కడ బంగ్లాదేశ్ అధికారులు బోటుతో సహా మత్స్యకారులను భారత్ కోస్టుగార్డు అధికారులకు అప్పగిస్తారు. 30వ తేదీ ఉదయానికి విశాఖ చేరుకునే అవకాశాలు ఉన్నాయని తూర్పుకోస్తా మరపడవల ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు వాసుపల్లి జానకిరామ్, ఏపీ మరపడవల ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు తెలిపారు.

సందడిగా 'ఉత్సవ్'..!

గీతామాధురి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: విశాఖ ఉత్సవ్‌లో భాగంగా బుధవారం ఆర్కేబీచ్‌లోని కాళీమాత ఆలయం వద్ద ఉన్న వేదికపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రముఖ గాయని గీతా మాధురి తన గాత్రమాధుర్యంతో ప్రేక్షకులకు కట్టిపడేశారు. ఆమె పాడిన 'మగాళ్లు ఒట్టి మాయగాళ్లు... ప్రియతమా నీవచట కుశలమా... నీనిచట కుశలమే.. మహానుబావుడవేరా.. తదితర పాటలు ఉర్రూతలూగించాయి. స్థానిక కళాకారుడు సురేష్..ప్రేమికుడు చిత్రంలోని ముక్కాలా... ముక్కాబులా పాటకు, రోజా చిత్రంలోని నా చెలి రోజావే... పాటకు చేసిన నృత్యాలు, నాయుడు ఆలపించిన గీతాలు యువతను ఆకట్టుకున్నాయి.. మరో వైపు బీచ్ కబడ్డీ, వాలీబాల్ పోటీలు కొనసాగాయి. పర్యాటకశాఖ ఛైర్మన్ బాలాజీ, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

సిగ్నల్స్ అందక ఇబ్బందులు..: విశాఖ ఉత్సవ్ జరుగుతున్న ఆర్కేబీచ్‌లో సెల్‌ఫోన్లు పనిచేయడం లేదు. సిగ్నల్స్ అందకపోవడంతో ఉత్సవ్‌కు వచ్చినవారు వివిధ వస్తువులు కొనుగోలు చేసిన తర్వాత ఫోన్ పే, ఇతర యూపీఐ చెల్లింపులు చేయలేకపోతున్నారు. డబ్బులు తీసుకురాకుండా, ఆన్‌లైన్ పేమెంట్ ఉంది కదా అని వచ్చినవారు ఇబ్బందులు పడ్డారు. కొందరు విక్రేతలు తినుబండారాల ధరలు పెంచేయడంపై సందర్శకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

బీచ్ కబడ్డీ పోటీలో..

ఆర్కే బీచ్‌లో కార్యక్రమాల వీక్షణకు హాజరైన ప్రజలు

మెడ్‌టెక్ జోన్‌లో.. మరో కోర్సు

ఈనాడు, విశాఖపట్నం: వైద్య పరికరాల తయారీలో ప్రపంచ దృష్టిని ఆకర్షించి.. 2030 నాటికి 30 బిలియన్ డాలర్ల ఎగుమతి కేంద్రంగా భారత్ మారడానికి అనుగుణంగా విశాఖ మెడ్‌టెక్ జోన్ కీలకంగా వ్యవహరించనుంది. ఇక్కడి కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ టెక్నాలజీ (కేఐహెచ్‌టీ) ఆధ్వర్యంలో వైద్య పరికరాల విదేశీ వాణిజ్య కార్యకలాపాలు, మార్కెట్ యాక్సెస్ కోసం పీజీ డిప్లమో కోర్సును ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ విధానంలో సాగే బోధనలో వైద్య సాంకేతికతపై చర్చలు కూడా నిర్వహించనున్నారు. కోర్సు పూర్తయిన తర్వాత ధ్రువపత్రాలు అందిస్తారు.

కోర్సు పేరు: పీజీ డిప్లమో ఇన్ ఫారిన్ ట్రేడ్ మేనేజ్‌మెంట్ ఫర్ మెడికల్ డివైజెస్

ప్రారంభం: 2026 జూన్

వ్యవధి: 6 నెలలు

అర్హులు: ఎగుమతి, దిగుమతిదారులు, ఎంఎస్ఎంఈలు, ఆంత్రప్రెన్యూర్స్, విద్యార్థులు, అధ్యాపకులు (అంతర్జాతీయ వ్యాపారం).

లక్ష్యం: వాణిజ్య వ్యూహాలను రూపొందించడంలో నైపుణ్యాభివృద్ధి, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, నాన్-టారిఫ్ అడ్డంకులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులతో సహా అంతర్జాతీయ వాణిజ్య పరిస్థితులను అర్థం చేసుకునేలా శిక్షణ ఇవ్వడం.

ప్రయోజనాలు: అంతర్జాతీయ విద్యావేత్తలు, అధ్యాపకులతో 12 వారాల పాటు 24 సెషన్లు, ఎంపికైన అభ్యర్థులకు 2026 డిసెంబరులో జరిగే వరల్డ్ హెల్త్ ఇన్నోవేషన్ ఫోరంలో ఉచితంగా భాగస్వాములయ్యే అవకాశం

ఓపీ టికెట్ల జారీకి అంతరాయం

సాంకేతిక సమస్యతో రోగులకు ఇక్కట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్ ఓపీ విభాగంలో బుధవారం సాంకేతిక పరమైన ఇబ్బందులు తలెత్తడంతో ఓపీ టికెట్ల జారీ ప్రక్రియ దాదాపు గంటకుపైగా నిలిచిపోయింది. దీంతో రోగులు, వారి సహాయకులు నిరీక్షించాల్సి వచ్చింది. ఓపీ టికెట్లు లేకుండా వైద్యసేవలు అందవు. టికెట్లకు సంబంధించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసేందుకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ అందుబాటులో ఉన్నప్పటికీ ప్రయోజనం లేకపోయింది. సిబ్బంది స్పందించి తగిన చర్యలు తీసుకుని, సేవల్ని పునరుద్ధరించారు. తరచూ ఇదే సమస్య ఎదురవుతోందని, ఉన్నతాధికారులు దృష్టిసారించి శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు కోరారు.

కేజీహెచ్ ఓపీ విభాగం వద్ద నిరీక్షిస్తున్న రోగులు, సహాయకులు

వస్తాయ్.. మరిన్ని బోగీలు!

'డివిజన్'లో రైల్వే మార్గాల విస్తరణకు భారీ ప్రణాళిక

విశాఖ స్టేషన్‌లో పెరగనున్న ప్లాట్‌ఫాంల సంఖ్య

ఈనాడు, విశాఖపట్నం: కొత్త రైల్వే లైన్ల నిర్మాణంతో వాల్తేరు డివిజన్‌కు మహర్దశ కలగనుంది. ప్రధాన రైల్వే స్టేషన్‌ను 14 ప్లాట్‌ఫాంలకు విస్తరించనున్నారు. ప్లాట్‌ఫాంల కొరత వల్ల ఇప్పటి వరకు దువ్వాడ, అనకాపల్లికే పరిమితమవుతున్న ప్రత్యేక రైళ్లు... ఈ పనులు పూర్తయితే నేరుగా విశాఖ స్టేషన్‌కు చేరుకుంటాయి. ఫలితంగా ఎంతో మందికి ప్రయోజనం కలగనుంది.

అలా సమస్య తీరినట్లే..

కొత్త లైన్లు లేకపోవడంతో వివిధ ప్రాంతాల నుంచి విశాఖ రైల్వేస్టేషన్‌కు వచ్చే రైళ్లు గమ్యానికి చేరుకోవడంలో ఆలస్యమవుతోంది. కొన్ని పాసింజర్ రైళ్లను పెందుర్తి, గోపాలపట్నం, సింహాచలం స్టేషన్లలో చాలా సమయం నిలిపేస్తున్నారు. సరకు రవాణా రైళ్లకూ జాప్యం తప్పడం లేదు. అందుకే కొత్త లైన్లపై దృష్టిసారించారు. భూసేకరణ కొలిక్కి రావడంతో పనులు ఊపందుకున్నాయి.

దువ్వాడ-ఉత్తర సింహాచలం : ఈ మార్గంలో 20.5 కిలోమీటర్లలో మూడు, నాలుగో లైన్‌ను రూ.302.25 కోట్లతో నిర్మిస్తారు. విజయవాడ వైపు రాకపోకలు వేగవంతమవుతాయి. ఇది అత్యంత ప్రయోజనకర మార్గం.

దువ్వాడ వద్ద నూతన లైన్ పనులు

విశాఖ-గోపాలపట్నం: ఈ రెండు స్టేషన్ల మధ్య 15.31 కి.మీ.లలో మూడు, నాలుగో లైన్లు రూ.159.47 కోట్లతో నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ మార్గంలో కొన్ని రైళ్లను అవుటర్‌లో నిలిపేస్తున్నారు. ఒకేసారి రెండు, మూడు రైళ్లు రాలేకపోతున్నాయి. కొత్త లైన్లతో ఆ సమస్య తీరుతుంది.

పెందుర్తి- ఉత్తర సింహాచలం : ఈ మార్గంలో 7.13 కి.మీ.లలో ఒక భారీ 'పైవంతెన మార్గం' నిర్మించనున్నారు. దీనికి సంబంధించి సర్వే పనులు పూర్తయ్యాయి. భూసేకరణ దాదాపు పూర్తయింది. ఉత్తర సింహాచలం నుంచి దువ్వాడ వెళ్లే సరకు రవాణా రైళ్లను ఆపకుండా పంపొచ్చు. దీన్ని రూ.183.65 కోట్లతో నిర్మిస్తారు.

వడ్లపూడి- గేట్ కేబిన్ కూడలి: గంగవరం పోర్టు, విశాఖ స్టీల్‌ప్లాంట్ మీదుగా ఈ మార్గంలో మూడు, నాలుగో లైన్లను రూ.154.28 కోట్లతో నిర్మిస్తున్నారు. 12.5 కి.మీ. పరిధిలోని ఈ కొత్త లైన్లతో పోర్టు, స్టీల్‌ప్లాంట్, రైల్వే మెకానికల్ డిపోలకు ప్రయోజనం చేకూరనుంది.

8 నుంచి 14కు: ప్రస్తుతం విశాఖ స్టేషన్‌లో 8 ప్లాట్‌ఫాంలు మాత్రమే ఉన్నాయి. ఇవి ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదు. ఇటీవల రైల్వేబోర్డు అధికారులు క్షేత్రస్థాయిలో రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసి 8 ప్లాట్‌ఫాంలను 14కు పెంచాలని నిర్ణయించారు. రెండు రైల్వే ట్రాక్‌లు అదనంగా నిర్మించనున్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో ప్రహరీ వైపు 13, 14 నంబరు ప్లాట్‌ఫాంల నిర్మాణానికి మార్కింగ్ వేశారు.

శ్రద్ధాంజలి



జననం : 15-07-1939

మరణం : 21-01-2026

కీ.శే. శ్రీ గట్రెడ్డి అప్పారావు గారు

రిటైర్డ్ టీచర్, కొత్తకోట

కుటుంబ అభ్యున్నతికి అహర్నిశలూ కృషిచేసి, మమ్ములను ఉన్నతులుగా తీర్చిదిద్ది, ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన శ్రీ గట్రెడ్డి అప్పారావు గారు తేది 21-01-2026 బుధవారం స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటూ.. శోకతప్త హృదయాలతో..

భార్య : శ్రీమతి : గట్రెడ్డి సరోజిని

కుమారులు - కోడళ్ళు, కుమార్తెలు - అల్లుళ్లు

మనుమలు, మనుమరాళ్లు, ముని మనుమరాళ్లు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ : తేది. 31-01-2026 శనివారం ఉదయం : 10:00 గం॥ల నుండి ఫ్లాట్ నెం. 78, VJ రెసిడెన్సీ ఎదురుగా, రత్నగిరి కాలనీ, సుజాత నగర్, విశాఖపట్నం వద్ద జరుగును.

బీటలు చూస్తే.. మాటలు రావ్!

స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం ఆధునికీకరణ తీరుపై విమర్శలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు ద్వారా రూ.16.90 కోట్ల వ్యయంతో ఆధునికీకరించిన స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం పనుల్లో నాణ్యత ప్రమాణాలు లోపించాయి. ప్రారంభించిన రోజునే డొల్లతనం బయటపడడం గమనార్హం.

మెట్లమార్గం దుస్థితి ఇలా...

ఇదీ పరిస్థితి..!

★ గోడలు, మెట్ల మార్గాలకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టలేదు. స్టేడియం లోపల ఫ్లోరింగ్ అంచుల ఎక్కడికక్కడ కుంగిపోయి, బీటలు వచ్చాయి. విద్యుత్తు సరఫరా పనులు అరకొరగానే ఉన్నాయి.

★ పాత భవనానికి అవసరమైన నూతన హంగులు సమకూర్చేందుకు రూ.కోట్లు ఖర్చు చేశారు. స్టేడియాన్ని సందర్శించిన పలువురు ప్రజాప్రతినిధులు పనుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

★ స్టేడియం అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు తయారు చేసిన ఇంజినీరింగ్ అధికారులపై విచారణ చేపట్టాల్సి ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ★ నాటి వైకాపా హయాంలో అప్పటి జీవీఎంసీ కమిషనర్ ఒకరు తీసుకున్న వివాదాస్పద నిర్ణయాల్లో స్టేడియం పునరుద్ధరణ ఒకటి.

★ సాధారణంగా ఓ ఇండోర్ స్టేడియాన్ని రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించొచ్చని నిపుణులు అభిప్రాయపడుతుండగా, రూ.16.90 కోట్లతో గోడలకు మెరుగులద్ది, 1750 సీట్లు అమర్చి, ల్యాండ్ స్కేపింగ్, సీసీ కెమెరాలు, ఫాల్స్ సీలింగ్, ప్లంబింగ్ పనులు మాత్రమే చేపట్టారు.

★ పనుల్లో నాణ్యతా ప్రమాణాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని మేయర్ పీలా శ్రీనివాసరావు గతంలోనే కమిషనర్ కేతన్‌గార్గ్‌కు లేఖ రాశారు.

కుంగిపోయి, బీటలు వారిన ఫ్లోరింగ్

ఆశ నిరాశై.. అంచనాలు తారుమారై..!

తగ్గిపోతున్న జీవీఎంసీ బడ్జెట్ ప్రతిపాదనలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: విశాఖ నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించకపోవడంతోనే జీవీఎంసీ బడ్జెట్ అంచనాలు తగ్గాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. వీఎంసీ(విశాఖ మున్సిపల్ కార్పొరేషన్)కు గ్రేటర్ హోదా వచ్చిన తర్వాత 2005 నుంచి 2012 వరకు మాత్రమే అభివృద్ధి పనులు చకచకా సాగాయని, ఆ తర్వాత కేంద్రం నుంచి ఆర్థిక చేయూత తగ్గిందని, నగరానికి అవసరమైన భారీ ప్రాజెక్టులు రావడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అప్పట్లో ఇలా...!: జేఎన్ఎన్‌యూఆర్ఎం (జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ పథకం)లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నగరంలో పలు ప్రాజెక్టుల కోసం రూ.2,300 కోట్లు మంజూరు చేశారు. ఆయా నిధులతో శీఘ్ర బస్సు రవాణా వ్యవస్థ, పేదల కోసం 14 వేల గృహాలు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ, పైవంతెనలు, సబ్‌వేల నిర్మాణం, గెడ్డల ఆధునికీకరణ... ఇలా అనేక ప్రాజెక్టులు చేపట్టారు. ★ ఈ పరిణామాలతో జీవీఎంసీ బడ్జెట్ రూ.1,500 కోట్ల నుంచి రూ.3,500 కోట్లు, ఆ తర్వాత రూ.5 వేల కోట్లకు చేరింది. అనంతరం స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు పేరుతో కేంద్రం నిధులు రూ.500 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం, జీవీఎంసీ నిధులు రూ.500 కోట్లతో వివిధ ప్రాజెక్టులు రూపొందించినా... వాటితో నగరవాసులకు పెద్దగా ప్రయోజనాలు ఒనగూరలేదు.

అందుకే తగ్గింపు: స్మార్ట్ సిటీకి సంబంధించిన నిధులను పూర్తిగా విడుదల చేసిన కేంద్రం, ఆ తర్వాత పలు అభివృద్ధి పనులకు సంబంధించి మొండిచేయి చూపుతోంది. దీంతో బడ్జెట్ అంచనాలు క్రమేపీ తగ్గించుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతందాదాపు రూ. 3,500కోట్లుగానే ఉంది.

★ ఆన్‌లైన్‌లో చెల్లించే పన్నుల సొమ్ము అంతా రాష్ట్ర ప్రభుత్వానికి జమ అవుతుంది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆయా నిధులు తిరిగి చెల్లించాల్సి ఉన్నా, తీవ్ర నిర్లక్ష్యం వహించడంతో నిధులన్నీ పీడీ (పర్సనల్ డిపాజిట్) ఖాతాలోనే ఉండిపోతున్నాయి.

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..

పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి, అభినందన చందనాలు. వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ, ఈనాడు ద్వారా వారికి అందించండి, పదవీ విరమణ శుభాకాంక్షలు.

మరిన్ని వివరాలకు :

8008709638

(c) eenadu

161 ఆమోదం... 11 వాయిదా

జీవీఎంసీ స్థాయీ సమావేశంలో 172 అంశాలపై చర్చ

సమావేశంలో సభ్యులు, మేయర్ పీలా శ్రీనివాసరావు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థలో బుధవారం నిర్వహించిన స్థాయీ సమావేశంలో 172 అంశాలపై చర్చించిన సభ్యులు... 161కి ఆమోదం తెలిపి, 11 అంశాలను వాయిదా వేశారు. ★ 2019లో నీటి ట్యాంకు కొనుగోలు అంశాన్ని అజెండాలో చేర్చడంపై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే రద్దు చేయాలని ఆదేశించారు. ★ పూర్తిస్థాయిలో వివరాలు సమర్పించని వాటితో పాటు, జాతీయ రహదారి విభాగిని పై గ్రిల్స్‌కు రంగులు వేసిన అంశాన్ని వాయిదా వేశారు. ★ వివిధ అభివృద్ధి పనులకు, భాగస్వామ్య సదస్సు సందర్భంగా చేపట్టిన పనులకు స్థాయీ సభ్యులు ఆమోదం తెలిపారు. 13వ వార్డులో సైక్లింగ్ ట్రాక్‌ల ఏర్పాటుకు, తెలుగు తల్లి పైవంతెన సుందరీకరణకు నిధులు కేటాయించారు. ★ యోగాంధ్ర కార్యక్రమంలో వినియోగించిన వీఎంపీ మరుగుదొడ్లు, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బండరాళ్లు పగలగొట్టి తరలించిన అంశాలను వాయిదా వేశారు. ★ గత సమావేశంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ సెలవులో ఉండడంతో, కొన్ని అంశాలు వాయిదా పడ్డాయి. వాటికి సంబంధించి ఇప్పటికీ పూర్తిస్థాయిలో సమాచారం సేకరించకపోవడంతో... వాటిని ప్రస్తుత సమావేశంలో చర్చించలేదు. ★ ఇటీవల మృతి చెందిన జీవీఎంసీ ఎస్ఈ గోవిందరావు, రెండో వార్డు కార్పొరేటర్ భర్త గాడు అప్పలనాయుడుకు స్థాయీ సభ్యులు నివాళి అర్పించారు.

డాక్టర్ ఆదినారాయణరావు సేవలు మరువలేనివి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, దివంగత డాక్టర్ ఎస్వీ ఆదినారాయణరావు అందించిన సేవలు మరువలేనివని నగర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం జడ్పీ కూడలి సమీప అంకోసా సమావేశ మందిరంలో ఆదినారాయణరావు సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన భార్య, విశ్రాంత డీఎంఈ డాక్టర్ శశిప్రభ, కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వైద్యులు, సహచరులు హాజరై ఘననివాళి అర్పించారు. కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు, కిమిడి మృణాళిని, మాజీ ఎమ్మెల్యే కిమిడి గణపతిరావు, వైకాపా జిల్లా అధ్యక్షుడు కేకే.రాజు, ప్రముఖ వైద్యులు టి.రవిరాజు, రామ్‌దాస్, కేవీజీకే.తిలక్, బి.ఉదయ్‌కుమార్, ఇ.పెదవీర్రాజు, టి.రాధ, జి.బుచ్చిరాజు, సంధ్యాదేవి, ఐ.వాణి, జి.శాంతారావు, అంకోసా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎస్‌కేఈ.అప్పారావు, డాక్టర్ పీవీ.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదినారాయణరావు చిత్రపటం వద్ద ఆయన కుటుంబసభ్యులతో కలిసి నివాళి అర్పిస్తున్న ఎంపీ శ్రీభరత్

సంతాప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, తదితరులు

పెట్టుబడులు, ఉపాధి అంశాలపై దృష్టి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖకు పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమీక్ష సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి, పారిశ్రామికవేత్తలకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఎంఎస్ఎంఈ నానో పార్కుల ఏర్పాటు, పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, రవాణా సౌకర్యాలపై దృష్టి సారించాలన్నారు. ఇటీవల జిల్లాలో ఉద్యోగాలు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలన్నారు. పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేష, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

'వీల్ ఆన్ బూమ్ రీక్లైమర్' యంత్రం ప్రారంభం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3)న్యూస్‌టుడే : ఉక్కు కర్మాగారంలోని ఐరన్ ఓర్, కోక్, సింటర్‌లను బ్లాస్ట్ ఫర్నేస్‌కు సరఫరా చేయడంలో కీలకంగా వ్యవహరించే 'వీల్ ఆన్ బూమ్ రీక్లైమర్' యంత్రం గత ఏడాది మూలకు చేరింది. ఈ యంత్రం కొత్తది కొనాలంటే రూ. 2 కోట్లు అవుతుండటంతో అధికారులు కొనే ఆలోచన పక్కనపెట్టారు. అయితే ఉక్కులోని కొందరు ఉద్యోగులు తమకు అందుబాటులో ఉన్న వనరులతోనే ఆ యంత్రాన్ని పునరుద్ధరించారు. దీంతో ఉక్కు సీజీఎం(వర్క్స్) ఇన్‌ఛార్జి రంజన్ మహంతి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సింటర్‌ప్లాంటు, బ్లాస్ట్ ఫర్నేస్, ఎస్ఎంఎస్, ట్రాఫిక్, ఇంజినీరింగ్ షాప్స్, పీపీఎం, ఎఫ్ఎండీ, సీఎంఎం, మెకానికల్, ఎలక్ట్రికల్ తదితర విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

యంత్రం పునఃప్రారంభించిన ఉక్కు సీజీఎం(వర్క్స్) ఇన్‌ఛార్జి రంజన్ మహంతి

కళా ప్రదర్శనలతో ఒత్తిడి మాయం

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు మనిషిలోని ఒత్తిడిని తగ్గిస్తాయని రైల్వే డీఆర్ఎం లలిత్‌బోహ్రా అన్నారు. బుధవారం రైల్వేస్టేషన్ సమీప శ్రీనివాస్ కల్యాణ మండపంలో తూర్పు కోస్తా రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో ఇంటర్ డివిజనల్ కల్చరల్ కాంపిటేషన్ (ఐడీసీసీ -2025) పేరిట నృత్య పోటీలు నిర్వహించారు. రైల్వే ఉద్యోగులు, వారి పిల్లలు ఉత్సాహంగా పాల్గొని పలు ప్రదర్శనలు ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలతో ఉద్యోగుల మధ్య సాంస్కృతిక ఐక్యత ఏర్పడుతుందని డీఆర్ఎం లలిత్‌బోహ్రా అభిప్రాయపడ్డారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా చాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Hospitality Partner
CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Man of the Series
Hero
Digital Partner
ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner
ETV ఆంధ్రప్రదేశ్
Organised by
ఈనాడు

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా చాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

కయాకింగ్ పోటీలు ప్రారంభం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: విశాఖ ఉత్సవ్‌లో భాగంగా రుషికొండ బీచ్‌లో బుధవారం కయాకింగ్ పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోటీల విజేతలకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. వివిధ విభాగాల్లో 50 మంది క్రీడాకారులు తలపడుతున్నారు. డీటీవో మాధవి, డీఎస్‌డీవో జూన్ గాలియట్, వాటర్ స్పోర్ట్స్ సీకేఏపీ అధ్యక్షుడు బి.బలరామ్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

నిబంధనలపై చోదకులకు అవగాహన కల్పించండి

మాధవధార, న్యూస్‌టుడే: నూతన వాహనాలు కొనుగోలు చేసే చోదకులకు నిబంధనలపై అవగాహన కల్పించాలని సాంకేతికంగా వచ్చిన భద్రతా పరమైన అంశాలను తెలియజేయాలని రవాణా శాఖ డీటీవో ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలియజేశారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం రవాణా శాఖ కార్యాలయంలో పలు షోరూంల వాహన డీలర్లు, రిప్రజెంటేటివ్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఒక్కరికి జీవిత కాలపు పన్ను విధానాలు, డ్రైవింగ్ లైసెన్సు ఫీజులు ఇతర వాహన సేవల గురించి చోదకులకు అవగాహన కల్పించాలన్నారు. వాహన బదిలీలు చేసేటప్పుడు ఫైనాన్సియల్ క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని దీని గురించి వివరించాలన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆర్టీవో దేవి, వెహికల్ ఇన్‌స్పెక్టర్ బుచ్చిరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న డీటీవో ఆర్.సి.హెచ్.శ్రీనివాస్, సిబ్బంది

ఫ్యాప్సీ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం



మాట్లాడుతున్న అవార్డుల కమిటీ ఛైర్మన్ మల్లికార్జునరావు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫ్యాప్సీ) ఎక్స్‌లెన్స్ అవార్డుల నామినేషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అవార్డుల కమిటీ ఛైర్మన్ కంకటాల మల్లికార్జునరావు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని హోటల్ మేఘాలయలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పరిశ్రమలు, వ్యాపారవేత్తల ప్రతిభ, స్థిర అభివృద్ధిని గుర్తించి, ప్రోత్సహించాలన్న లక్ష్యంతో వివిధ విభాగాలోల అవార్డులు అందజేయనున్నామని పేర్కొన్నారు. వివిధ సంస్థల ప్రతినిధులు ఫిబ్రవరి 25వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. వాటిని జస్టిస్ చల్లా కోదండరామ్, జస్టిస్ డీవీఎస్ఎస్.సోమయాజులు, డి.చంద్రశేఖర్‌వర్మ, ఎర్రోల్ డిసౌజా, జి.జానకిరామయ్య పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటారన్నారు. వారు ఇచ్చే నివేదిక ఆధారంగా అవార్డులు అందజేస్తామని స్పష్టం చేశారు. దరఖాస్తులు, ఇతర ప్రశ్నావళిని www.fapcci.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, అవసరమైన పత్రాలను జత చేసి, గడువులోపు అందించాలన్నారు. సమావేశంలో ఫ్యాప్సీ అధ్యక్షుడు ఎ.సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కిశోర్‌కుమార్, వ్యవస్థాపక అధ్యక్షుడు సీవీ.అచ్యుతరావు, అవార్డుల కమిటీ ప్రతినిధి సీవీ.ప్రద్యుమ్న పాల్గొన్నారు.

వసతులు కల్పిస్తే.. సేవలకు సిద్ధం..!

శిక్షణ శిబిరానికి హాజరైన వారితో వైద్యాధికారులు సంధ్యాదేవి, వాణి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల, కేజీహెచ్ తో పాటు ఇతర బోధన ఆసుపత్రుల్లో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (ఈహెచ్ఆర్) డిజిటలైజేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా మౌలిక వసతులు కల్పించి, మానవ వనరులను సమకూర్చాలని ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం.సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి కోరారు. నగరంలోని బోధన ఆసుపత్రుల వైద్యులు, ఉద్యోగులు, నర్సులు, ఇతర సిబ్బందికి బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏఎంసీలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) సంచాలకులు కె.శ్యామలరావు, అదనపు డీఎంఈ డాక్టర్ వెంకటేశ్వరరావు, నోడల్ అధికారులు డాక్టర్ అనూరాధ, ఎం.ప్రేమ్ హాజరై డిజిటలైజేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

నూతన నియామకం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ కమిషనరేట్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏడీసీపీ)(క్రైం)గా **ఎన్.విష్ణు**ను నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇన్నాళ్లు ఆయన అడిషనల్ ఎస్పీ సివిల్ వెయిటింగ్‌లో ఉన్నారు.

అప్పన్నస్వామి సన్నిధిలో ఉప లోకాయుక్త

సింహాచలం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప లోకాయుక్త, ఇన్‌ఛార్జి లోకాయుక్త పి.రజని దంపతులు బుధవారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. వారికి ఏఈవో కె.తిరుమలేశ్వరరావు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడా మండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఏఈవో తిరుమలేశ్వరరావు వారికి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు, చిత్రపటం అందజేశారు.

ఉప లోకాయుక్త రజని దంపతులకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఏఈవో తిరుమలేశ్వరరావు

ప్రయాణికుల రద్దీకి ప్రత్యేక రైళ్లు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఫిబ్రవరి నెలలో విశాఖ-బెంగళూరు (08581/82), సంబల్‌పూర్-ఈరోడ్ (08311/12), తిరువనంతపురం నార్త్- సంత్రాగచ్చి (06081/82) ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

SOLAR PRODUCTS

Franchise Partner Opportunity to promote Renewable Energy Projects. For more details email to franchise@mslsolar.in

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

FLAT FOR SALE

TAGARAPUVALASA

2 BHK & 3 BHK Flats for Sale, Beside ANITS College, Tagarapuvalasa. ✆: 96429 78696, 94406 75916.

GENERAL

3 BHK Flat for Sale Near Swarna Bharathi Indoor Stadium Resapuvanipalem Contact: 9948477979.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

EENADU Classifieds

PLOT FOR SALE

ATCHYUTAPURAM

DTCP Approved Plot (1120 Sq.Yds) Cheemalapalli, Atchutapuram, Vizag. Contact: 9923879631

JOBS

Wanted (1) Accounts Manager - (M) having knowledge in Tally (2) Executive Manager - (M/F) having fluency in English. Email Resume to: info@premcoals.in

@@ Multinational Co. Needs 1. Admn. Manager (Rtd./VRS) Experience in Office. 2. Telecaller. Good Salary. Ph: 9848551846.

Wanted Maths Teacher for Classes: VII to IX Timings 8:25AM to 4:30PM. Contact: MSM School Ph: 2711649, 93915 88015

Require Managers for Vizag Corporate Office, Housewives above 35 Years with experience or interested to earn & work from Office. Interviews: 29, 30 & 31 Jan. ✆ 9121519874, 8885435455.

WANTED
Steel Trading Company Requires
MANAGER/ OFFICER (Accounts & Taxation)
ACCOUNTANT (GST& E Invoicing & E Waybill)
MANAGER/ OFFICER (Sales)
OFFICE ATTENDER cum DRIVER
CONTACT: saisampathprofilespvtltd@gmail.com
B.S.LAYOUT, SEETAMMADHARA, VSP

ప్రైవేటు బ్యాంకులోకి 10th, ఇంటర్, All (డిగ్రీ, B.Tech., Dip. & ITI) కావలెను. Sal:18-25K, Age: 35 లోపు స్పాట్ జాయిన్. ✆ 7995439539.

డాక్‌యార్డ్‌లో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. PVC తప్పనిసరి. జీ: 16,000 (26 రో) + PF. ✆ 8332968270, 8686026333.

డెంటల్ క్లినిక్‌లో పని చేయుటకు డెంటల్ అసిస్టెంట్స్ కావలెను. (ఫుల్‌టైం / పార్ట్‌టైం) సీబీఎం కాంపౌండ్, వైజాగ్. 6300442703.

MARKETING/ SALES

Experienced sales executives required for Sleepzing manufacturing company, Autonagar, Vizag. Ph: 6303817808

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

క్రికెట్ స్టేడియం వద్ద బ్లాక్ టికెట్ల పట్టివేత

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య టీ-20 మ్యాచ్‌కు సంబంధించి రెండు బృందాలుగా బ్లాక్ టికెట్లు విక్రయిస్తున్న 19 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి మొత్తం 38 ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ టికెట్లు స్వాధీనం చేసుకుని పీఎంపాలెం స్టేషన్‌కు అప్పగించారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలకృష్ణ పేర్కొన్నారు.

స్టేడియం చుట్టూ హెలికాప్టర్ చక్కర్లు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం చుట్టూ బుధవారం సాయంత్రం మ్యాచ్ ప్రారంభానికి ముందు హఠాత్తుగా ఓ హెలికాప్టర్ చక్కర్లు కొట్టడంతో పోలీసులు ఆందోళనకు గురయ్యారు. ఇరు జట్ల క్రీడాకారులు బస్సుల్లో స్టేడియం వద్దకు చేరుకుని డ్రెస్సింగ్ గదుల్లోకి వెళ్లారు. ఆ సమయంలో తక్కువ ఎత్తులో హెలికాప్టర్ స్టేడియం చుట్టూ రెండు సార్లు తిరిగి మధురవాడ ఐటీ హిల్స్ మీదుగా సముద్ర తీరం వైపునకు వెళ్లడంతో పోలీసులు ఆరా తీశారు. విశాఖ ఉత్సవ్‌లో భాగంగా రుషికొండ బీచ్‌లో ఏర్పాటు చేసిన హెలిరైడ్‌కు సంబంధించిన హెలికాప్టర్‌గా తెలుసుకున్నారు. స్టేడియం వైపు రాకపోకలు చేయకుండా సంబంధిత నిర్వాహకులను హెచ్చరించారు.

మిగిలిన బార్‌లకు రీనోటిఫికేషన్

మాధవధార, న్యూస్‌టుడే: విశాఖ నగరంలో మిగిలిపోయిన 52 బార్‌లకు లైసెన్సులు జారీ కోసం బుధవారం రీనోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎక్సైజ్ డీసీ డి.శ్రీరామచంద్రమూర్తి తెలియజేశారు. ఫిబ్రవరి నెల 4వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని, 5న వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో లాటరీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి బార్‌కు కనీసం 4 దరఖాస్తులు వస్తేనే లాటరీ తీస్తారు. ఉదయం 10 నుంచి రాత్రి 12 గంటల వరకు బార్ తెరుచుకోవచ్చు. 50 వేల నుంచి 5 లక్షల వరకు జనాభా ఉండే ప్రాంతాల్లో రూ.55 లక్షలు, 5 లక్షలకుపైగా జనాభా కలిగిన ప్రాంతాల్లో రూ.75 లక్షలు చొప్పున ఏడాదికి లైసెన్సు రుసుము చెల్లించాలి. దరఖాస్తు రుసుం రూ.5 లక్షలు, దరఖాస్తు ప్రాసెసింగ్‌కు రూ.10వేలు చెల్లించాలి. ★ అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని రెండు బార్‌లకు నోటిఫికేషన్ జారీ చేశారు. గతంలో రెండుసార్లు ఇచ్చిన నోటిఫికేషన్‌కు ఒక్క దరఖాస్తు కూడా రాకాపోవడంతో మళ్లీ రీనోటిఫికేషన్ ఇచ్చినట్లు డీసీ తెలిపారు.

షిప్‌యార్డు సీఎండీగా చంద్రశేఖరన్ రఘురామ్



సింధియా, న్యూస్‌టుడే : హిందుస్థాన్ షిప్‌యార్డు ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా భారత నౌకాదళానికి చెందిన అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ మెటీరియల్‌గా కొనసాగుతున్న **చంద్రశేఖరన్ రఘురామ్** నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం న్యూదిల్లీలో పబ్లిక్ ఎంటర్‌ప్రైజస్ సెలక్షన్ బోర్డు (పీఎస్ఈఎస్‌బీ) నిర్వహించిన ఇంటర్వ్యూలో ఆయనను ఎంపిక చేశారు. 2010లో షిప్‌యార్డు కేంద్ర రక్షణ ఉత్పత్తుల విభాగంలో విలీనం అయినప్పటి నుంచి భారత నౌకాదళానికి చెందిన వారినే సీఎండీగా ఎంపిక చేస్తుండటం విశేషం.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	135	130
లైవ్	162	150
డ్రెస్డ్	235	270
స్కిన్‌లెస్	267	280

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్క్రీన్-1: **అనగనగా ఒకరాజు**
స్క్రీన్-2: **మన శంకర వరప్రసాద్ గారు**

డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు జిల్లాలోని మింది, దువ్వాడ, లంకెలపాలెం, గాజువాక, కొత్త గాజువాక పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్ల ఉష్ణోగ్రతలు, ఫ్రిజ్‌లు పరిశీలించారు. ప్రతిరోజు కోల్డ్ స్టోరేజ్ యూనిట్ రిజిస్టర్‌లో ఉష్ణోగ్రతలు నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఓపీ సేవలు, అ.భ. ఐడీ రిజిస్ట్రేషన్, ఏఎన్ఎం సేవల గురించి సమీక్షించారు. గర్భిణుల వివరాలు నమోదు చేయాలని సూచించారు.

ఫోన్ చేయండి.. సమస్య తెలపండి

పెందుర్తి జోనల్ కమిషనర్‌తో 'ఫోన్‌ఇన్' నేడు

ఈనాడు మీతోడు

వేపగుంట, న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గం, జీవీఎంసీ పెందుర్తి జోనల్ కార్యాలయం పరిధిలోని 93, 94, 95, 96, 97 వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఆయా ప్రాంతాల ప్రజలు జోనల్ కమిషనర్ హెచ్.శంకరరావు దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' అవకాశం కల్పిస్తోంది. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, అర్హులైన వారికి అందని సంక్షేమ పథకాలు తదితర వాటిపై జెడ్సీకి నేరుగా తెలియజేస్తే ఆయన తగు సమాధానాలు ఇస్తారు.

తేదీ: 29-01-2026 (గురువారం)
సమయం: ఉదయం 9.00 నుంచి 10.30 గంటల వరకు
ఫోన్ చేయాల్సిన నంబరు: **93472 79909**

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం న్యూస్‌టుడే: ?: సబ్బవరం-వంగలి రహదారి విస్తరించకపోవడంతో మారిటైం, పెట్రో యూనివర్సిటీలకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. **-ఆకుల గణేశ్, వంగలి** ✓: ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. **-పి.పద్మజ, ఎంపీడీవో, సబ్బవరం**

?: సబ్బవరం సాయినగర్ కాలనీకి వెళ్లే దారిలో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద అధికంగా ఉంది. **-వై.రామారావు, సబ్బవరం** ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం. **-పి.ఆనంద రావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం**

వేపగుంట, న్యూస్‌టుడే : ?: పల్లినారాయణపురంలో యూజీడీ పనులు సక్రమంగా జరగక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **-నాగేశ్వరరావు** ✓: స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరిగేలా చర్యలు తీసుకుంటాం. **-శంకరరావు, జోనల్ కమిషనర్**

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ సంతబయలు సమీప ఉద్యానవనం పిచ్చిమొక్కలు, తుప్పలతో అధ్వానంగా తయారైంది. ఆట పరికరాలు తుప్పు పడుతున్నాయి. **-శేఖర్, పరవాడ** ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి శుభ్రత చర్యలు చేపడతాం. **-మల్లికార్జునరావు, ఎంపీడీవో, పరవాడ**

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

మణికంఠ (పాతచిత్రం)

పరవాడ, న్యూస్‌టుడే: ఊటగెడ్డ కూడలి-వాడచీపురుపల్లి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందినట్లు పరవాడ ఎస్సై కృష్ణారావు తెలిపారు. ఆ వివరాలిలా.. పరవాడ మండలం వాడచీపురుపల్లికి చెందిన వడ్లపూడి మణికంఠ (26) కొంతకాలంగా ముత్యాలమ్మపాలెంలో సెలూన్ దుకాణం నిర్వహిస్తున్నాడు. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో స్వగ్రామం నుంచి పని మీద ద్విచక్రవాహనంపై పరవాడ వెళ్తుండగా ఎన్టీపీసీ స్వాగత బోర్డు సమీపంలో అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి తల్లి, తమ్ముడు ఉన్నారు. ఈ ఘటనతో కుటుంబీకులు బోరున విలపించారు. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురీలో బుధవారం పోస్టుమార్టం జరిగాక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందడుగు

పరవాడ, న్యూస్‌టుడే

విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి పరీక్షలు కీలకం. అందుకే మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తోంది. గత నెల 6న ప్రారంభమైన ఈ ప్రక్రియ మార్చి 15వ తేదీ వరకు కొనసాగనుంది. నియోజకవర్గంలోని 33 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 2297 మంది పదో తరగతి చదువుతున్నారు. వీరికి అదనపు తరగతులు నిర్వహించి పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. ఒత్తిడిని దూరం చేయడానికి యోగా, ధ్యానంతోపాటు ఆటలాడిస్తున్నారు. ఈ సందర్భంగా 100 రోజుల ప్రణాళిక, పరీక్షల సన్నద్ధతపై పలువురు విద్యార్థుల మనోగతం వారి మాటల్లోనే..

నియోజకవర్గంలోని ప్రభుత్వ బడుల్లో చదువుతున్నవారి వివరాలు ఇలా..

మండలం	పాఠశాలలు	విద్యార్థుల సంఖ్య
పెందుర్తి	12	1032
పరవాడ	13	793
సబ్బవరం	08	472
మొత్తం	33	2297

పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి..

లంకెలపాలెం పాఠశాలలో అదనపు తరగతుల నిర్వహణ

అదనపు తరగతులు నిర్వహించడం వల్ల సబ్జెక్టులో సందేహాలు నివృత్తి చేసుకుంటున్నా. దీనివల్ల భయం లేకుండా పరీక్షలు రాయగలనన్న ధైర్యం కలుగుతోంది. ప్రతిరోజు ఉదయాన్నే నిద్ర లేచి చదవడం వల్ల పాఠ్యాంశాలు గుర్తుంటున్నాయి. పరీక్షల్లో పదికి పది పాయింట్లు సాధించడానికి ప్రణాళికతో చదువుతున్నా. *-ఈగల ప్రణీత, లంకెలపాలెం జడ్పీ హైస్కూల్*

మెరుగైన మార్కులు సాధించడానికి 100 రోజుల ప్రణాళిక ఉపయోగపడుతోంది. పాఠ్యాంశాలు రివిజన్ చేయడం వల్ల సందేహాలన్నీ తొలగిపోతున్నాయి. విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా కేటగిరీ వారీగా విభజించి చదివిస్తున్నారు. మంచి మార్కులు సాధిస్తానన్న నమ్మకం కలిగింది. *-లాలం శివజాహ్నవి, పరవాడ జడ్పీ ఉన్నత పాఠశాల*

సబ్జెక్టుల్లో ఉపాధ్యాయులు నేర్పించే మెలకువలు మంచి మార్కుల సాధనకు దోహదపడతాయి. భయం, ఒత్తిడితో చదివితే మర్చిపోయే అవకాశం ఉంది. అందువల్ల ఏ భయం లేకుండా ఉండేందుకు ప్రత్యేక తరగతులకు హాజరై సాధన చేస్తున్నా. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపి పరీక్షలంటే భయాన్ని పోగొడుతున్నారు. *-రాంగి దినేష్, లంకెలపాలెం జడ్పీ హైస్కూల్*

గురువులు సూచించిన మెలకువలు ఎంతో సహకరిస్తున్నాయి. దస్తూరి పట్ల అవగాహన కల్పిస్తున్నారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించి ఆహారం కూడా సమకూరుస్తున్నారు. విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నారు. ప్రతి సబ్జెక్టుపై మాదిరి పరీక్షలు నిర్వహించడంతో తప్పులు సరిదిద్దుకుంటున్నాం. *-దుంగల విఘ్నేష్‌నాయుడు, పరవాడ జడ్పీ ఉన్నత పాఠశాల*

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పరిధి పురుషోత్తపురంలోని గౌరీవిశ్వేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు లక్ష పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని గౌరీపరమేశ్వరులను దర్శించుకున్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆయా పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, నాయకులు దాట్ల మధు, శ్రీనుయాదవ్, కోరాడ శ్రీను, దాకారపు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గౌరీవిశ్వేశ్వరుని సన్నిధిలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, తెదేపా నాయకులు

అప్పన్నస్వామి హుండీ ఆదాయం రూ.1.85కోట్లు

హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది, సేవా కార్యకర్తలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి హుండీల ఆదాయం లెక్కింపు బుధవారం సింహగిరి పరకామణి కేంద్రంలో జరిగింది. ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పర్యవేక్షించారు. 21రోజులకుగాను రూ.1,85,15,811 నగదు, 55.500గ్రాముల బంగారం, 6.140కిలోల వెండి, 11దేశాలకు చెందిన విదేశీ నగదు లభ్యమైనట్లు ఈవో వివరించారు.

1న అధివాస మహోత్సవం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఆరిపాక పంచాయతీలో వెలసిన భువనేశ్వరి అమ్మవారి అధివాస మహోత్సవం ఫిబ్రవరి 1వ తేదీన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆ రోజున అమ్మవారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపడతామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పాఠశాలకు సామగ్రి వితరణ

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 77వవార్డు పరిధి ఇస్లాంపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు అగనంపూడికి చెందిన శ్రీపద్మమార్కండేయ సేవా సంఘం, వాసవీ క్లబ్ ప్రతినిధులు సంయుక్తంగా రూ.23వేల విలువ గల జెండా పోల్స్, జెండాలు తదితర సామగ్రిని వితరణగా సమకూర్చారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొలిపాక అప్పారావు, క్లబ్ అధ్యక్షుడు వరహాలుశెట్టి చేతులమీదుగా వీటిని హెచ్ఎం ప్రమీలకు అందజేశారు. ఈసందర్భంగా దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం, క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయినికి సామగ్రి అందజేస్తున్న దృశ్యం

సంప్రదాయబద్ధంగా లక్ష్మీనరసయ్యమ్మ తీర్థం

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: సుజాతనగర్ పరిసర ప్రాంతాల ఆరాధ్య దైవం శ్రీలక్ష్మీనరసయ్యమ్మ పేరంటాలు అమ్మవారి తీర్థం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారు కొలువైన వేపచెట్టుకు పసుపు కుంకుమలతో అలంకరించారు. విద్యుద్దీపాలతో ఆలయాన్ని ముస్తాబు చేశారు. తెల్లవారుజాము నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. మహిళలు నూతన వస్త్రాలు, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణం, 80అడుగుల రహదారి ప్రాంతాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

శారదాపీఠంలో ముగిసిన వార్షికోత్సవాలు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: విశాఖ శారదాపీఠంలో అయిదు రోజుల పాటు జరిగిన వార్షికోత్సవాలు బుధవారం రాజశ్యామల యాగం మహాపూర్ణాహుతితో ముగిశాయి. తొలుత పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పండితులు వేదమంత్రాల నడుమ యాగశాలలోని హోమగుండంలో యజ్ఞ ద్రవ్యాలు సమర్పించి మహా పూర్ణాహుతి జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాగశాల ప్రదక్షిణ చేశారు. పండితులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి యజ్ఞ ప్రసాదం వితరణ చేశారు.

సంపత్ వినాయకుడికి జేజేలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయతీ పందివానిపాలెం గ్రామంలో బుధవారం శ్రీసంపత్‌వినాయక ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, ఆలయ కమిటీ ప్రతినిధులు స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 12గంటల నుంచి అన్న సమారాధన చేపట్టారు. సాయంత్రం ఊరేగింపు నిర్వహించారు. రాత్రి 7 గంటల నుంచి ఆలయం వద్ద పరస నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఇలా ఉంటే రాకపోకలెలా..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ-లంకెలపాలెం ప్రధాన మార్గంలో తహసీల్దార్ కార్యాలయ సమీపంలో రోడ్డు అంచులు ప్రమాదకరంగా మారాయి. బెర్ముల కోసం వేసిన మట్టి వర్షాలకు కొట్టుకుపోవడంతో ప్రస్తుతం ఇలా తయారైంది. ఎదురెదురుగా వాహనాలు వచ్చేటపుడు ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

తవ్వారు.. వదిలేశారు..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం-గుల్లేపల్లి రోడ్డు నుంచి రావులమ్మపాలెం, అంతకాపల్లి మీదుగా లా యూనివర్సిటీకి వెళ్లే రహదారి మరమ్మతులకు ప్రభుత్వం రూ.1.94 కోట్లు మంజూరు చేయడంతో పనులు చేపట్టేందుకు రోడ్డు తవ్వి వదిలేశారు. రెండు వారాలుగా పనులు కొనసాగించకపోవడంతో పాదచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డు పనులు తొందరగా పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

పునరావాస కేంద్రానికి తరలింపు

పెందుర్తి, న్యూస్‌టుడే: మద్యానికి బానిసై భార్యను వేధిస్తున్న వ్యక్తిని బుధవారం పునరావాస కేంద్రానికి తరలించినట్లు సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. వేపగుంట సమీప కృష్ణరాయపురం ప్రాంతానికి చెందిన జగదీశ్ అనే వ్యక్తి మద్యానికి బానిసై తరచూ భార్య భారతిని కొడుతూ వేధిస్తున్నాడు. ఈ మేరకు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు జగదీశ్‌కు కౌన్సెలింగ్ నిర్వహించి చినముషిడివాడలోని న్యూలైఫ్ డ్రగ్ పునరావాస కేంద్రంలో అతడిని చేర్పించారు.

ఘనంగా క్రీడా సంబరాలు

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

విజేతకు బహుమతి అందిస్తున్న అతిథులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి భాష్యం పాఠశాలలో బుధవారం జోనల్ క్రీడా సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ దీపిక ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వేడుకలను బ్యాడ్మింటన్ కోచ్ ఎం.వి.మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ విభాగాల్లో జరిగిన క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందిన పలువురు బాధితులకు తెదేపా నాయకులు బుధవారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. రాంపురంలోని పెందుర్తి తెదేపా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో 13మంది లబ్ధిదారులకు రూ.9లక్షలకు సంబంధించిన చెక్కులు, మంజూరు పత్రాలు అందజేశారు. తెదేపా నాయకులు రెడ్డి నారాయణరావు, కునిగంటి కనకరాజు, గొలగాని సత్యనారాయణ, గండి వంశీదీప్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తున్న తెదేపా నాయకులు

అవీఇవీ

నేడు పరవాడలో చుక్క అక్కులు తీర్థం

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ సీతారామ కల్యాణ మండపం వద్ద గురువారం శ్రీచుక్క అక్కులు తీర్థ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గండి నమోబాబు తెలిపారు. ఈ సందర్భంగా తీర్థంలో సప్తస్వర భక్తి గీతాంజలివారిచే సంకీర్తనలు, కోలాటం, భజనలు, తోడ పెద్దు గరిడీలు, కూచిపూడి నృత్యం తదితర ప్రదర్శనలు ఉంటాయన్నారు. సాయంత్రం 7గంటల నుంచి అన్నసమారాధన ఉంటుందన్నారు. భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

విద్యుత్తు సరఫరా ఉండని ప్రాంతాలు

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం వాడచీపురుపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ పి.మురళీకృష్ణ తెలిపారు. దీనివల్ల వాడచీపురుపల్లి, దళాయిపాలెం, తిక్కవానిపాలెం, నాయుడుపాలెం, ముత్యాలమ్మపాలెం, దోసూరు, ఊటగెడ్డపాలెం తదితర ప్రాంతాలకు ఆయా సమయాల్లో సరఫరా ఉండదని వెల్లడించారు.

1 నుంచి మండల స్థాయి వాలీబాల్ పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక గ్రామంలో శ్రీదుర్గమాంబ పండగను పురస్కరించుకుని ఫిబ్రవరి 1 నుంచి మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు యూత్ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేత జట్లకు వరుసగా రూ.6వేలు, రూ.4వేలు, రూ.3వేలు నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ఆసక్తి గలవారు 84999 34031 నంబరుకు ఫోనులో సంప్రదించాలని కోరారు.

ముత్యాలమ్మపాలెం బీచ్ ఫెస్టివల్‌కు ఏర్పాట్లు

పరవాడ, న్యూస్‌టుడే: అనకాపల్లి ఉత్సవ్‌లో భాగంగా ముత్యాలమ్మపాలెం తీరం వద్ద నిర్వహించనున్న బీచ్ ఫెస్టివల్‌కు పక్కాగా ఏర్పాట్లు చేయాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు సూచించారు. ఈనెల 30, 31 తేదీల్లో రెండు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలకు సంబంధించి ఆయన బుధవారం స్వయంగా తీరాన్ని సందర్శించి జరుగుతున్న ఏర్పాట్లపై ఆరా తీసి పలు సూచనలు చేశారు. ప్రజలు కుటుంబ సమేతంగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. పలువురు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏర్పాట్ల వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పంచకర్ల


తీరంలో సిద్ధం చేస్తున్న విద్యుత్తు దీపాలు

పశుబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పరవాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం 85 శాతం రాయితీపై అందిస్తున్న పశు బీమా పథకాన్ని పాడి రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని పరవాడ పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు కీర్తి రామకృష్ణ అన్నారు. వెన్నెలపాలెం గ్రామంలో బుధవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడిరైతుల సంక్షేమం నిమిత్తం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వాడచీపురుపల్లి పశువైద్యాధికారి సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో మూగజీవాలకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జె.గ్రిపోతులపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: జె.గ్రిపోతులపాలెంలో బుధవారం పశు వైద్య శిబిరం జరిగింది. నరవ, జె.గ్రిపోతులపాలెం పశువైద్య కేంద్రాల వైద్యులు మూగజీవాలకు చికిత్స చేశారు. తొలుత సర్పంచి మడక అప్పలరాజు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుబీమా, వ్యాధి నిరోధక టీకాలపై రైతులకు అవగాహన కల్పించి సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు.

మూగజీవాలకు ఆరోగ్య పరీక్షలు..

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో ఈ నెల 19 నుంచి ప్రారంభమైన పశు వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. మండలంలోని నారపాడు గ్రామంలో బుధవారం మూగజీవాలకు చికిత్స చేశారు. నట్టల నివారణ మందులు ఇచ్చారు. అనంతరం ఈ శిబిరాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. డాక్టర్ ఎస్.స్వర్ణలత, పశుసంవర్ధక శాఖ సహాయకులు లక్ష్మణరావు, సంతోష్‌కుమార్, రమణరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సాగర తీరాన.. సాంస్కృతిక సంబరాలు

గ్రామీణభీమిలి, భీమునిపట్నం, న్యూస్‌టుడే: విశాఖ ఉత్సవ్‌లో భాగంగా భీమిలి తీరాన బుధవారం సాయంత్రం సాంస్కృతిక సంబరాలు ఘనంగా నిర్వహించారు. బీచ్‌లోని కళావేదికపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. పెందుర్తికి చెందిన జోషితశ్రీ బృందం చేసిన నేపాలీ నృత్యం, అనకాపల్లి నుంచి వచ్చిన లక్ష్మి, స్నేహిత బృందం ప్రదర్శించిన అస్సామీ నృత్యం, శ్రీకాకుళానికి చెందిన విష్ణుప్రియ, గీతికల తెలంగాణ జానపద నృత్యం, ఇందిరా బృందం చేసిన బెంగాలీ నృత్యాలు ఆహూతులను అలరించాయి. విశాఖ గాయకులు ఆలపించిన సినీ గీతాలు ఆహ్లాదం కలిగించాయి. భీమిలి మండలం తాటితూరు గ్రామానికి చెందిన జానపద నృత్య కళాకారుడు చినరెడ్డి బృందం చేసిన జాలరి, రైతన్నల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలువురు హీరోలను అనుకరిస్తూ రాజు చేసిన మిమిక్రీ, ప్రదీప్ మ్యాజిక్ షో ఆకట్టుకున్నాయి. నాగరాజు పట్నాయక్, హేమ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. జూనియర్ రాజబాబు జోక్‌లతో నవ్వించారు. పోటాపోటీగా సాగిన నృత్యాలు, గీతాలాపనలు, వైవిధ్య సాంస్కృతిక ప్రదర్శనలు మైమరిపించాయి. తహసీల్దారు రామారావు, డీడీవో నిర్మలాదేవి, మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు, ఎంపీడీవో నరసింహరావు, జెడ్సీ నాగేంద్ర కుమార్, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్నికుమారిలక్ష్మి, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

నవ్వులు పూయిస్తున్న జూనియర్ రాజబాబు

జానపద నృత్య ప్రదర్శన

నేడు పడవల పోటీలు

గ్రామీణభీమిలి, భీమునిపట్నం, న్యూస్‌టుడే: విశాఖ ఉత్సవ్‌లో భాగంగా భీమిలి తీరంలో గురువారం పడవల పోటీలు నిర్వహించనున్నారు. మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు, జిల్లా పర్యాటక అధికారి మాధవి, జిల్లా క్రీడాధికారి జూన్ గాల్లోయట్ సంబంధిత ఏర్పాట్లను బుధవారం పర్యవేక్షించారు. పోటీల సన్నాహాల్లో భాగంగా నిర్వహించిన ట్రయల్ రన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీలను మోటరైజ్డ్, నాన్ మోటరైజ్డ్ విభాగాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. భీమిలి ఎగువపేట, బోయివీధి ప్రాంతాలకు చెందిన పదిహేను మోటారు ఫైబర్ బోట్లు, తెప్పలు మంగమారిపేట గంభీరం గెడ్డ నుంచి భీమిలి ఉప్పుటేరు వరకూ సముద్రంలో సాగే పోటీల్లో పాల్గొంటాయన్నారు. అదేవిధంగా నాన్ మోటారు తెప్పలు, పడవల పోటీ గోస్తనీ నది ఉప్పుటేరులో నిర్వహిస్తామన్నారు. ఇందులో తోటవీధి మత్స్యకార గ్రామానికి చెందిన 15 మంది పోటీ పడనున్నారన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరై పోటీలను ప్రారంభించనున్నారు.

జనచైతన్య కాలనీలో ఎట్టకేలకు రహదారి నిర్మాణం

ఈనాడు కథనానికి స్పందన

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పరిధిలోని జనచైతన్య లేఅవుట్ శ్రీరామ్ నగర్ కాలనీలో రహదారులు అధ్వానంగా మారడంతో స్థానికులు కొన్నేళ్లుగా ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యపై 'రోడ్లు అధ్వానం.. వీధుల్లో అంధకారం', 'ఈ రహదారిలో ప్రయాణం నరకం' శీర్షికలతో గతంలో 'ఈనాడు'లో ప్రచురించిన కథనాలకు వార్డు కార్పొరేటర్, మేయర్ పీలా శ్రీనివాసరావు స్పందించారు. సంబంధిత కాలనీలో రోడ్ల నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేశారు. తర్వాత గుత్తేదారు కారణంగా నిర్మాణంలో తీవ్ర జాప్యం తలెత్తింది. ఆ సమస్యపైనా 'ఈనాడు'లో కథనాలు వెలువడడంతో సంబంధిత యంత్రాంగంలో కదలిక వచ్చింది. ఇటీవల జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు బీటీ రహదారి నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

కొత్తగా రోడ్డు నిర్మించాక ఇలా..

అభివృద్ధి పనుల తీరుపై ఆరా..

వేపగుంట, న్యూస్‌టుడే: ప్రజాధనంతో వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టకుంటే సంబంధిత గుత్తేదారులను బ్లాక్‌లిస్టులో పెట్టేందుకు వెనుకాడబోమని కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు హెచ్చరించారు. 'కాలువల పనుల్లో నాణ్యతకు తిలోదకాలు' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో వెలువడిన కథనానికి కార్పొరేటర్, ఇంజినీరింగు విభాగం అధికారులు స్పందించారు. వేపగుంట బీసీకాలనీలో శిథిలావస్థకు చేరిన పాత కాల్వలను తొలగించి కొత్తగా నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఆ మేరకు మళ్లీ పనులు జరగడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

(c) eenadu

సి ని మా లు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్ - మన శంకర వరప్రసాద్ గారు
రాములమ్మ - భర్త మహాశయులకు విజ్ఞప్తి
తాతా - అనగనగా ఒకరాజు
సప్తగిరి - నారీ నారీ నడుమ మురారీ

భూ సేకరణపై గ్రామసభ

పద్మనాభం, న్యూస్‌టుడే: వీఎంఆర్‌డీఏ నేతృత్వంలో పద్మనాభం మండలం కొవ్వాడ గ్రామంలో చేపడుతున్న భూసేకరణకు సంబంధించి తహసీల్దార్ కె.ఆనందరావు నేతృత్వంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో వీఎంఆర్‌డీఏ లేఅవుట్ కోసం 250 ఎకరాలు సేకరించగా ఇందులో 130 ఎకరాలు ప్రభుత్వ భూమి, మిగిలిన 120 ఎకరాలు రైతుల ఆక్రమణలో ఉండగా వారి పేర్లను చదివి వినిపించారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భీమిలి

స్టేడియం పరిసరాల్లో సందడే సందడి

క్రీడా ప్రాంగణం వద్ద అభిమానుల కోలాహలం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద బుధవారం సందడి వాతావరణం నెలకొంది. తమ అభిమాన ఆటగాళ్ల బ్యాటింగ్, బౌలింగ్ విన్యాసాలు తిలకించేందుకు పెద్ద ఎత్తున అభిమానులు వచ్చారు. మధ్యాహ్నం 2 గంటల నుంచే స్టేడియం వద్దకు చేరుకుని అటూ ఇటూ కలియ తిరుగుతూ సందడి చేశారు. జాతీయ పతాకాలు, టీషర్టులు, టోపీలు, తల, చేతికి కట్టే బ్యాండ్లు విరివిగా కొనుగోలు చేశారు. సాయంత్రం 4 గంటల నుంచి స్టేడియంలోకి అభిమానులను పంపించారు.

ప్రతి గేటు వద్ద సీఐ స్థాయి పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు వాలంటీర్లు టికెట్లు తనిఖీ చేసి అనుమతించారు.

అవీ.. ఇవీ.. ✦ స్టేడియం పరిసరాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహించారు.

ముఖంపై రంగులు వేసుకుని జాతీయ పతాకంతో యువకుడు

✦ ప్రత్యేక వాహనంలో ఎల్ఈడీ స్క్రీన్ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణ, జాగ్రత్తలపై పోలీసులు అవగాహన కల్పించారు.

✦ ఇరు జట్ల క్రీడాకారులు లోపలకు ప్రవేశించే సమయంలో అభిమానులు కేరింతలు కొడుతూ సందడి చేశారు.

✦ జాతీయ రహదారి, సేవా మార్గాలకు మధ్య ఇనుప బారికేడ్లు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తలేదు.

✦ బ్లాక్ టికెట్ల విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిఘా పెట్టి పలువురిని అరెస్టు చేసి టికెట్లు స్వాధీనం చేసుకున్నారు.

✦ టికెట్లకు పెద్దగా గిరాకీ లేకపోవడంతో కొనుగోలు చేసిన ధరకే స్టేడియం బయట విక్రయించడం కనిపించింది.

✦ ఎప్పటికప్పుడు స్టేడియంలోకి అభిమానులను అనుమతించడం వల్ల గేట్ల వద్ద రద్దీ సమస్య తలెత్తలేదు.

✦ గతంలో ఎన్నడూ లేని విధంగా టీషర్టులు, టోపీల విక్రయ కేంద్రాలు ఈసారి ఏర్పాటు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: మిథిలాపురి వుడా కాలనీ (మధురవాడ)లో శివాలయం దగ్గర రోడ్డంతా గుంతలమయంగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. - జగన్నాథ్ రావు ✓: పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాస్, ఏఈ.

?: రుషికొండ తారకరామానగర్ పరిసరాల్లో వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం.- తారకరామానగర్ వాసులు. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - సాయి రామ్, విద్యుత్ ఏఈ.

?: సాగర్‌నగర్ నుంచి బీచ్‌కు వెళ్లే దారిలో ఎక్కడికక్కడ వాహనాలు నిలిపివేయడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - సాగర్‌నగర్ వాసులు. ✓: రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు చేపడుతాం. - ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు

?: ఎండాడ - రుషికొండ మార్గంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. - మోహనరావు ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. - రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి.

?: ఆనందపురం పూల మార్కెట్ రోడ్డంతా ఆక్రమించేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.- రమేష్ ✓: రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. - ఆనందపురం ట్రాఫిక్ పోలీసులు

స్పందనకు వందనం

విద్యుత్తు దీపాలకు మరమ్మతులు

ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడ - రుషికొండ 100 అడుగుల మార్గంలో సెంట్రల్ విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో పలువురు ఈ సమస్యను 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా' దృష్టికి తీసుకురాగా విద్యుత్తు అధికారులు స్పందించి దీపాలకు మరమ్మతులు చేపట్టారు.

యాత్రికుల సత్రం.. మరమ్మతులకు శ్రీకారం..!

భీమునిపట్నం, న్యూస్‌టుడే

భీమిలి సౌమ్యగిరిపై ఉన్న పురాతన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, ఇతర బాటసారులకు ఆశ్రయం కల్పించేందుకు వీలుగా నిర్మించిన సత్రం పాడైపోయింది. ఈ అంశంపై 18న 'ఈనాడు'లో 'చారిత్రక వారసత్వ సంపదపై శీతకన్ను' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించి.. మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ✦ ప్రస్తుతం సరైన పర్యవేక్షణ లేక సత్రం శిథిలావస్థకు చేరింది. ఈ పరిస్థితిపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. చారిత్రక వారసత్వ సంపదైన సత్రాన్ని పరిరక్షించేందుకు బాధ్యతగా ముందుకొచ్చారు. రూ.15 లక్షల నిధులు కేటాయించి, ఆయా పనులను గుత్తేదారుకు అప్పగించారు.

పైకప్పు పెంకులు తొలగిస్తున్న కార్మికుడు

✦ సత్రం పైకప్పులో పెంకుల్ని పూర్తిగా తొలగించి కొత్త వాటిని అమర్చనున్నారు. సిమెంట్ గచ్చును తొలగించి, ఆకర్షణీయమైన టైల్స్ వేయనున్నారు. గోడలకు ప్లాస్టరింగ్‌తో పాటు, విరిగిపోయి దూలాలు మార్చేందుకు సిద్ధమవుతున్నారు. మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్తు దీపాలు, ఇతర సదుపాయాలపై దృష్టి సారించారు.

ఆధునిక హంగులతో నూతన శోభ

సత్రానికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాం. ఆధునిక హంగులతో నూతన శోభ తీసుకొస్తాం. ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు బస చేసేందుకు వీలుగా ఆఫీసు గదితో పాటు, విశ్రాంత గదులు సిద్ధం చేస్తున్నాం. సాధారణ భక్తులు, యాత్రికులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో ఈ సత్రాన్ని పలు సంస్థలకు అద్దెకు ఇవ్వడంతో నిర్వహణ కొరవడింది. ఇకపై జీవీఎంసీ ఆధ్వర్యంలోనే నిర్వహణ కొనసాగిస్తాం. - సురేష్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్, భీమిలి జోన్.

సింహాద్రినాథుడికి వైభవంగా సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి బుధవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కమనీయంగా జరిపించారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

అప్పన్నస్వామి హుండీ ఆదాయం రూ.1.85కోట్లు

హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది, సేవా కార్యకర్తలు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి హుండీల ఆదాయం లెక్కింపు బుధవారం సింహగిరి పరకామణి కేంద్రంలో జరిగింది. ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పర్యవేక్షించారు. 21రోజులకుగాను రూ. 1,85,15,811 నగదు, 55.500గ్రాముల బంగారం, 6.140కిలోల వెండి, 11దేశాలకు చెందిన విదేశీ నగదు లభ్యమైనట్లు ఈవో వివరించారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

'ఈనాడు- డయల్ యువర్ జెడ్సీ'కి స్పందన

కొమ్మాది, న్యూస్‌టుడే : జీవీఎంసీ మధురవాడ జోన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, వార్డుల వారీగా మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టామని జెడ్సీ వి.అయ్యప్పనాయుడు తెలిపారు. 'ఈనాడు- డయల్ యువర్ జెడ్సీ' కార్యక్రమంలో భాగంగా ప్రజలు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు.

సమస్య: పీఎంపాలెం రామాలయం వద్ద డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదు. ఆఖరిబస్‌స్టాప్ వద్ద థెరిస్సా పాఠశాల రోడ్‌లో శారదాహైట్స్ సమీపంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. 499/బి12 వీధిదీపం వెలగడం లేదు. 34/2 సర్వేసంఖ్యలో అన్యాక్రాంతమవుతున్న స్థలాన్ని సంరక్షించండి. - పి.వెంకటరమణమూర్తి, వి.వి.రత్నాకరుడు

జ: ఆయా సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటాం.

స: పీఎంపాలెం మూడో బస్‌స్టాప్ వద్ద ఎల్ఐజీల్లో భూగర్భ మురుగునీటి వ్యవస్థ అధ్వానంగా ఉంది. వృద్ధాలు సైతం బయటకు వస్తున్నాయి. రెండవ బస్‌స్టాప్ సమీపంలో షుగర్‌ఫ్యాక్టరీ లే-అవుట్‌లో పార్కును అభివృద్ధి చేయండి. - ఎం.కే.ప్రసాదరావు

జ: యూజీడీ అధికారులతో పర్యటించి సమస్య పరిష్కరిస్తాం.

స: 5వ వార్డు కొమ్మాది పార్క్‌వ్యూ అపార్ట్‌మెంట్ వద్ద ఒక వైపు కాలువ నిర్మించి మరోవైపు విడిచిపెట్టారు. వాటిని పూర్తి చేయాలి. మధురవాడ పైవంతెన సమీపంలో సేవారహదారిలో ఏబీసీ అపార్ట్‌మెంట్ ముందు కాలువలపై పలకలు లేక ప్రమాదకరంగా ఉన్నాయి. - చంద్రశేఖర్, ఎం.ప్రసాద్

జ: క్షేత్రస్థాయిలో పరిశీలించి కాలువల నిర్మాణంతో పాటు పలకలు ఏర్పాటు చేస్తాం.

ఈనాడు మీతోడు

స: 6వ వార్డు సాయిప్రియాగార్డెన్స్‌లో శ్రీనివాస్‌నగర్‌లో రహదారిని అభివృద్ధి చేసి కాలువలను నిర్మించలేదు. దీంతో వర్షాలు పడే సమయంలో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. అన్నంరాజునగర్ లే-అవుట్‌లో లోటస్ అపార్టుమెంట్ వద్ద అంతర్గత రహదారులు, కాలువలు నిర్మించాలి. - జె.శత్రుఘ్నసిన్హా, కె.రామారావు

జ: మౌలిక వసతుల కల్పనకు ఇంజినీరింగ్ అధికారులతో అంచనాలు తయారు చేయించి చర్యలు తీసుకుంటాం.

స: 5వ వార్డు సద్గురుసాయినాథ్‌కాలనీలో కుళాయిలు సక్రమంగా రావడం లేదు. కార్పెంటర్‌కాలనీలో రెండు వీధులకు మంచినీటి పైపులైన్లు ఏర్పాటు చేయకపోవడంతో నీటి కోసం అవస్థలు పడుతున్నాం. - శేఖర్, ఆనంద్

జ: మంచినీటి విభాగం ఏఈ సురేష్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తాం.

దాతల దయ ఉంటేనే ప్రసాదం

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభంలోని అనంత పద్మనాభ స్వామి ఆలయం నిర్వహణ విషయమై భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొండపైన, కొండ దిగువన ఉన్న కుంతీమాధవ స్వామి ఆలయాల్లోనూ భక్తులు స్వామివారి దర్శనానికి వెళ్లాలంటే ఒక్కొక్కరు రూ.20 చెల్లించి టికెట్ కొనాల్సిందే. రెండు చోట్ల టికెట్లు తీసుకోవడానికి చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలలు క్రితం కొండ పైన స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ప్రసాదం పంపిణీ ప్రారంభించారు. దేవస్థానం తరఫున నిత్యం ప్రసాదం అందుబాటులో పెడతామని నాటి ఈవో నానాజీబాబు ప్రకటించారు. అన్నట్లుగానే కొంత కాలం పంపిణీ చేశారు. తరవాత కాలంలో దాతలు సమకూరిస్తేనే ప్రసాదం పెడుతున్నారు. ఈవో ఆలయ నిర్వహణపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

ఆలయానికి వెళ్లిన మహిళ అదృశ్యం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలస సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి వెళ్లిన వివాహిత అదృశ్యమైనట్లు ఆమె భర్త భీమిలి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తగరపువలస సమీపంలోని లింగాలవలస ప్రాంతానికి చెందిన జగదీశ్ మంగళవారం ఉదయం తన భార్యను ఆలయం వద్ద దించి విధులకు వెళ్లిపోయాడు. సాయంత్రం వచ్చి చూడగా ఆమె కనిపించకపోవడంతో ఫోన్ చేయగా పనిచేయలేదు. కొంత సేపటి తర్వాత ఆమే ఫోన్ చేసి తాను ఇంటి నుంచి వెళ్లిపోతున్నానని, తన కోసం వెతకవద్దని చెప్పినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ఆనందపురం, న్యూస్‌టుడే : పద్మనాభం మండలం మద్ది గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గడ్డి మందు తాగి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆనందపురం పోలీసులు బుధవారం తెలిపారు. ఆ వివరాలు.. టి.పైడినాయుడు(45) ఇటుకల బట్టీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలంగా మద్యానికి బానిసవడంతో కుటుంబంలో గొడవలు జరిగాయి. మంగళవారం మధ్యాహ్నం భోజనానికి ఇంటికి రాకపోవడంతో, భార్య ఆరా తీసింది. అప్పటికే పైడినాయుడు గడ్డి మందు తాగి, ఇటుకల బట్టీ వెనుక అపస్మారకస్థితిలో పడి ఉన్నాడు. కుటుంబీకులు వెంటనే 108 వాహనంలో విజయనగరం మహారాజా వైద్యశాలకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహానికి శవపరీక్షలు నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు సీఐ వాసునాయుడు తెలిపారు.

ఉత్తమ ప్రతిభకు ప్రశంసలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : అమరావతిలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపులో విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్ ఎన్.దీపిక పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపింది. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్.మంజుల పాల్గొని దీపికను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

తీర ప్రాంత పరిరక్షణపై అవగాహన

భీమునిపట్నం, న్యూస్‌టుడే : తీర ప్రాంతం పరిరక్షణ ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో తలపెట్టిన 'వందేమాతరం' కోస్టల్ సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ వికాస్‌కుమార్ సాహూ కోరారు. బుధవారం ఆయన భీమిలిలో మత్స్యకార నాయకులతో సమావేశమయ్యారు. సీఐఎస్ఎఫ్ జవాన్లు పశ్చిమబెంగాల్ నుంచి చేపట్టిన సైకిల్ యాత్ర ఫిబ్రవరి 6న భీమిలికి చేరుతుందన్నారు. ఆ తర్వాత ఇక్కడ నుంచి బయలుదేరి, ఫిబ్రవరి 22న కేరళ రాష్ట్రం కొచ్చిన్‌లో ముగుస్తుందన్నారు. ఫిబ్రవరి 6న జవాన్లకు ఘనస్వాగతం పలికి, వారికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. మత్స్యకార సంఘం నాయకులు గంటా నూకరాజు, మైలపల్లి షణ్ముఖరావు, వి.సత్యారావు, కాసరపు నాగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ వికాస్‌కుమార్ సాహూ

సాగర తీరాన.. సాంస్కృతిక సంబరాలు

జానపద నృత్య ప్రదర్శన

గ్రామీణభీమిలి, భీమునిపట్నం, న్యూస్‌టుడే: విశాఖ ఉత్సవ్‌లో భాగంగా భీమిలి తీరాన బుధవారం సాయంత్రం సాంస్కృతిక సంబరాలు ఘనంగా నిర్వహించారు. బీచ్‌లోని కళావేదికపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. పెందుర్తికి చెందిన జోషితశ్రీ బృందం చేసిన నేపాలీ నృత్యం, అనకాపల్లి నుంచి వచ్చిన లక్ష్మి, స్నేహిత బృందం ప్రదర్శించిన అస్సామీ నృత్యం, శ్రీకాకుళానికి చెందిన విష్ణుప్రియ, గీతికల తెలంగాణ జానపద నృత్యం, ఇందిరా బృందం చేసిన బెంగాలీ నృత్యాలు ఆహూతులను అలరించాయి. విశాఖ గాయకులు ఆలపించిన సినీ గీతాలు ఆహ్లాదం కలిగించాయి. భీమిలి మండలం తాటితూరు గ్రామానికి చెందిన జానపద నృత్య కళాకారుడు చినరెడ్డి బృందం చేసిన జాలరి, రైతన్నల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలువురు హీరోలను అనుకరిస్తూ రాజు చేసిన మిమిక్రీ, ప్రదీప్ మ్యాజిక్ షో ఆకట్టుకున్నాయి. నాగరాజు పట్నాయక్, హేమ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. జూనియర్ రాజబాబు జోక్‌లతో నవ్వించారు. పోటాపోటీగా సాగిన నృత్యాలు, గీతాలాపనలు, వైవిధ్య సాంస్కృతిక ప్రదర్శనలు మైమరిపించాయి. తహసీల్దారు రామారావు, డీడీవో నిర్మలాదేవి, మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు, ఎంపీడీవో నరసింహరావు, జెడ్సీ నాగేంద్రకుమార్, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్నికుమారిలక్ష్మి, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

నవ్వులు పూయిస్తున్న జూనియర్ రాజబాబు

నేడు పడవల పోటీలు

గ్రామీణభీమిలి, భీమునిపట్నం, న్యూస్‌టుడే: విశాఖ ఉత్సవ్‌లో భాగంగా భీమిలి తీరంలో పడవల పోటీలు నిర్వహించనున్నారు. మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు, జిల్లా పర్యాటక అధికారి మాధవి, జిల్లా క్రీడాధికారి జూన్ గాల్లోయట్ సంబంధిత ఏర్పాట్లను బుధవారం పర్యవేక్షించారు. పోటీల సన్నాహాల్లో భాగంగా నిర్వహించిన ట్రయల్ రన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీలను మోటరైజ్డ్, నాన్ మోటరైజ్డ్ విభాగాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. భీమిలి ఎగువపేట, బోయివీధి ప్రాంతాలకు చెందిన పదిహేను మోటారు ఫైబర్ బోట్లు, తెప్పలు మంగమారిపేట గంబీరం గెడ్డ నుంచి భీమిలి ఉప్పుటేరు వరకూ సముద్రంలో సాగే పోటీల్లో పాల్గొంటాయన్నారు. అదేవిధంగా నాన్ మోటారు తెప్పలు, పడవల పోటీ గోస్తనీ నది ఉప్పుటేరులో జరుపుతామన్నారు. ఇందులో తోటవీధి మత్స్యకార గ్రామానికి చెందిన 15 మంది పోటీ పడనున్నారన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరై పోటీలను ప్రారంభించనున్నారు.

చేపలుప్పాడ తీరంలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్న దృశ్యం

సమస్యలపై పీఎఫ్ ప్రాంతీయ కమిషనర్‌కు వినతి

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీఎఫ్ ప్రాంతీయ కమిషనర్ కె.అవినాష్‌కుమార్‌కు చిట్టివలస జ్యూట్‌మిల్ పింఛన్‌దారుల సంఘం నేతలు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ విరమణ చేసిన 400 మందికి పీఎఫ్ పింఛన్లు మంజూరు చేయాలన్నారు. బకాయిలు చెల్లించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దామోదర బాబ్జీ, ప్రతినిధులు మోర అప్పలరాజు, పంపాన సూర్యనారాయణ, సింగిడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న పింఛన్‌దారుల సంఘం నేతలు

నియామక పత్రాలతో పదవులు పొందిన సంఘం ప్రతినిధులు

జిల్లా అర్చక సంఘంలో చోటు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలస, తగరపువలస ప్రాంతాలకు చెందిన అర్చకులకు విశాఖ జిల్లా అర్చక సంఘంలో పదవులు లభించాయని ఆ సంఘం ప్రతినిధులు బుధవారం తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధిగా భోగాపురపు కార్తికేయ శ్రీనివాసశర్మ, ఉప కార్యదర్శిగా పెంటకోట వెంకటరమణశర్మ, కమిటీ సభ్యుడిగా రామాయణం మారుతీప్రసాద్ నియమితులయ్యారు. వీరికి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.కాళిదాసు, జిల్లా ప్రతినిధులు ఉత్తర్వులు అందించారు.

ముగిసిన తాజుద్దీన్ బాబా ఉత్సవం

దాకమర్రి (తగరపువలస), న్యూస్‌టుడే: దాకమర్రి నీలయమ్మ సత్రం వద్ద గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న తాజుద్దీన్ బాబా జయంతి ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగారరాజు, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు హాజరై పూజలు చేశారు. ఆఖరిరోజు భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఆశ్రమ ట్రస్టీలు రెడ్డిబాబా, రాజుబాబా ఆధ్వర్యంలో రాత్రి దీపారాధన, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

దీపారాధన చేస్తున్న దృశ్యం

విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్ఐవో మురళీధర్

క్రమశిక్షణతో చదివితే మెరుగైన ఫలితాలు

పద్మనాభం, న్యూస్‌టుడే: నిరంతర కృషి, క్రమశిక్షణతో చదివితే మెరుగైన ఫలితాలు సాధించగలరని ఇంటర్మీడియట్ ఆర్ఐవో మురళీధర్ అన్నారు. పద్మనాభంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రణాళిక పురోగతిని పరిశీలించారు. రైజింగ్ స్టార్స్, షైనింగ్ స్టార్స్ విద్యార్థులతో సంభాషించి వారి సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గ్రేస్‌లిల్లీ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఏఐతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. బుధవారం బీచ్‌రోడ్డులోని ఓ హోటల్లో బ్రో ఏఐ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహిస్తున్న ఏఐ ఒలింపియాడ్ పోటీలకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. వివిధ విద్యాలయాల్లో కృత్రిమ మేధతో విద్యాబోధన చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాని తెలిపారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, సంస్థ నిర్వాహకులు పృధ్వీతేజ్, ఇంటర్ బోర్డు ఆర్.ఐ.ఒ. మురళీధర్, అలయన్స్ కళాశాల డైరెక్టర్ సతీస్ కొల్లా, తదితరులు పాల్గొన్నారు.

31న ఏయూలో సంగీత సమ్మేళనం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఏయూ యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 31న సంగీత సమ్మేళనం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ రోజు సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు ఏయూ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా..

అందాల పోటీల్లో పాల్గొన్నవారు

ఎండాడ, న్యూస్‌టుడే: అందాల పోటీల్లో వందలాది మంది యువతీ, యువకులు, బాల, బాలికలు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. విశాఖ ఉత్సవ్‌లో భాగంగా 'క్రౌన్ ఆఫ్ విశాఖ' పేరిట ఎండాడలోని వుడా కన్వెన్షన్ కేంద్రంలో బుధవారం అందాల పోటీలకు ఎంపికలు నిర్వహించారు. మొత్తం 300 మంది పాల్గొన్న ఈ పోటీల్లో వివిధ కేటగిరీల్లో బాలురు(15), బాలికలు(15), జూనియర్స్(15), యువత(20), మిస్(30), శ్రీమతి(30), మిస్టర్ కేటగిరిలో 30 మంది ఎంపికయ్యారని నిర్వాహక డైరెక్టర్ ఎ.సతీష్ తెలిపారు. వీరికి రెండు రోజుల పాటు శిక్షణ అందిస్తామన్నారు. ఆపై సెమీఫైనల్ నిర్వహించి మరోసారి ఎంపిక ప్రక్రియ చేపడతామన్నారు. చివరిగా ఈనెల 31వ తేదీన ఆర్కేబీచ్‌లో జరిగే ఫైనల్స్‌లో కేటగిరీల వారీగా ప్రతిభ చాటుతారన్నారు.

ఆధ్యాత్మిక జ్ఞానంపై ప్రచారం

మధురవాడ, న్యూస్‌టుడే: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక విశాఖ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఏడోవార్డు పరిధి మానం ఆంజనేయులునగర్‌లో 'వేమన పద్యాల ఆధ్యాత్మిక జ్ఞానం'పై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగవద్గీత, అనుబంధ గ్రంథాల గురించి ప్రజలకు వివరించారు. వేమన పద్యాల సారాంశం ఆత్మజ్ఞానమేనని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు దేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సభ్యులు

కేంద్ర బడ్జెట్‌కు ప్రచారకర్తగా జీవీఎల్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి దక్షిణాది రాష్ట్రాల సమన్వయకర్తగా జీవీఎల్.నరసింహారావును కేంద్ర పార్టీ నియమించిందని పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. కేంద్ర బడ్జెట్‌లో రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలకు కల్పించిన ప్రయోజనాలను ప్రజలకు వివరించే బాధ్యతను జీవీఎల్ తీసుకుంటారన్నాయి. ఫిబ్రవరి 1 నుంచి బడ్జెట్‌పై దక్షిణాది రాష్ట్రాల్లో జరగనున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి ఆయన సారథ్యం వహిస్తారన్నాయి.

పట్టణ ప్రణాళిక డైరీ ఆవిష్కరణ

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్ర మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అధికారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ ఆవిష్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సభ్యులంతా బుధవారం విజయవాడలో మంత్రిని కలిశారు. టౌన్‌ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, ఇతర అధికారులు శ్రీనివాసులు, జీవీజీఎస్‌వీ.ప్రసాద్, మహాలక్ష్మి, దొర, అబ్దుల్ సత్తార్, పి.నాయుడు, కృష్ణ, ఐవీ.రమణమూర్తి, తేజ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మంత్రి నారాయణ, ప్రణాళిక అధికారులు

నెలవారీ వేతనాలు ఇప్పించాలని వినతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు నెలవారీ వేతనాలు ఇప్పించాలని సంఘం నాయకులు బుధవారం భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు కలిసి వినతి పత్రం అందించారు. సంఘం అధ్యక్షుడు సురేష్ మీనన్ పాల్గొన్నారు.

(c) eenadu

విశాఖ తూర్పు

అర్చక పురోహిత సంఘ కార్యవర్గం ఎన్నిక

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఏపీ ప్రైవేటు అర్చక పురోహిత సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం హనుమంతువాక విజయదుర్గమ్మ ఆలయంలో నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా రావూరి సుబ్రహ్మణ్యశర్మ, అధ్యక్షుడిగా అంబటిపూడి సుధీర్‌కుమార్ శర్మ, ఉపాధ్యక్షులుగా లింగం కామేశ్వరశర్మ, మంగిపూడి సంతోష్ సుబ్రహ్మణ్యం, ఇప్పిలి రామకృష్ణ, కార్యదర్శిగా మావుడూరు సంపత్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా ఏడిద గురునాథశర్మ, ఎర్రగుంట్ల సంపత్, పెంట వెంకటరమణ, పప్పుసాయి గణేష్, అధికార ప్రతినిధిగా బోగాపురపు కార్తికేయ శర్మ, గౌరవ సలహాదారుగా ఆర్‌బీబీ కుమారశర్మ, పట్నాల హరిప్రసాద్‌లను ఎన్నుకున్నారు.

ఆలయ ఛైర్మన్‌పై పోలీసులకు ఫిర్యాదు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు పోలమాంబ ఆలయ ఛైర్మన్‌గా నియమితులైన శ్రీనివాసరెడ్డి కుటుంబ వివాదం రచ్చకెక్కింది. కొంతకాలంగా ఆయన తనను పట్టించుకోవడం లేదని భార్య హేమవసుంధర బుధవారం కుటుంబ సభ్యులతో ఆలయం వద్దకు వచ్చి ఆందోళన చేపట్టారు. సుమారు 8ఏళ్లుగా 10 ఏళ్ల కుమార్తెతో కూలి పనులు చేసుకుంటూ పుట్టింట్లో ఉంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు జోక్యం చేసుకొని ఆరోపణ వాస్తమని తేలితే శ్రీనివాసరెడ్డితో ఛైర్మన్ పదవికి రాజీనామా చేయిస్తామన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో హేమ వసుంధర మూడో పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: విశాలాక్షినగర్ తీరంలోని నాగేంద్రస్వామి ఆలయం నుంచి హనుమంతువాక జాతీయ రహదారుల సంస్థ కార్యాలయం వరకు ప్రధాన రహదారిలో పశుసంచారం అధికంగా ఉంటోంది. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. – **భూలోకరావు, విశాలాక్షినగర్.** ✓: పశువులను పట్టుకుని సమస్యను పరిష్కరిస్తాం. – **డాక్టర్ రాజారవికుమార్, పశుసంవర్ధక అధికారి**

హనుమంతువాక (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: హనుమంతువాక పాత మేకల కబేలా వద్ద వాహనాలు నిలిపేస్తుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. – **సరళ, హనుమంతువాక** ✓: పరిశీలించి ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తాం. – **ధర్మేంద్ర, ట్రాఫిక్ ఎస్సై.**

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: ఈస్టుపాయింట్ కాలనీ బీచ్‌రోడ్డుకు సమీపంలో చెత్త పేరుకుపోయింది. - **మాధవి, ఈస్ట్‌పాయింట్‌కాలనీ** ✓: రెండు రోజుల్లో సిబ్బందిని పంపించి చెత్తను తొలగిస్తాం. –**ప్రకాష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 12వ వార్డు సాయిబాబా ఆలయం సమీపంలోని లిటిల్‌స్టార్ స్కూల్ వద్ద కాలువల్లో పూడిక తొలగించడం లేదు. దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. – **సన్యాసిరావు, స్థానికులు** ✓: సిబ్బందితో కాలువలో పూడిక తీయిస్తాం. – **బంగార్రాజు, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు పైనాపిల్‌కాలనీ సీఐడీ కార్యాలయం వద్ద రెండు నెలల నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. – **మాధవరావు, పైనాపిల్ కాలనీ** ✓: వెంటనే మరమ్మతులు చేయించి వెలిగేలా చూస్తాం. – **ఎం రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకులు**

స్పందనకు వందనం

ఆరిలోవ, న్యూస్‌టుడే: 12వ వార్డు తోటగరువు ఎర్ని దుర్గమాంబ ఆలయం ఎదురుగా ఉన్న కాలువలో మురుగు నిలిచిపోతోందని బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్లా స్పందించారు. సిబ్బందితో కాలువలో పూడిక తొలగించారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పెదవాల్తేరు రామలక్ష్మి అపార్టుమెంట్ ప్రాంతంలో చెత్త పోగులు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ స్పందించారు. సిబ్బంది చేత వ్యర్థాలను తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: హనుమంతువాక కొండవాలులో వీధి దీపాలు వెలగడం లేదని మంగళవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి వీధి దీపాల నిర్వహణ సూపర్‌వైజర్ రామ్‌శంకర్ స్పందించారు. వెంటనే సిబ్బంది చేత దీపాలకు మరమ్మతులు చేయించారు.

ఆ ఇల్లు.. పచ్చని పొదరిల్లు

★ మిద్దెతోట సాగులో 80ఏళ్ల కె.ఎం.రావు

★ ఏళ్లుగా కూరగాయలు, పూలమొక్కల పెంపకం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే

మలి వయసులోనూ మిద్దెతోట సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు లాసన్స్‌బేకాలనీకి చెందిన 80ఏళ్ల విశ్రాంత బీఎస్ఎన్ఎల్ డీఈ కె.ఎం.రావు. 12ఏళ్లుగా కూరగాయలు, ఆకుకూరలు, పూల మొక్కలు పండిస్తున్నారు. ఉదయం, సాయంత్రం సుమారు 2 గంటల సమయం తోటపనికి కేటాయిస్తున్నారు. మొక్కలకు కేవలం సేంద్రియ ఎరువులను మాత్రమే ఉపయోగిస్తున్నారు. పండిన కూరగాయల్లో తమ అవసరాలకు పోను చుట్టుపక్కల వారికి ఉచితంగా పంచిపెడుతున్నారు.

మొక్కల సంరక్షణను వివరిస్తున్న కె.ఎం.రావు

▶▶ ఏయే మొక్కలు ఉన్నాయంటే..: కూరగాయల మొక్కలు 15 రకాలు, పూల మొక్కలు 10 రకాలు, పండ్ల జాతికి చెందిన నిమ్మ చెట్టు, డ్రాగన్ ఫ్రూట్ పండిస్తున్నారు. తీగజాతి మొక్కల కోసం మేడపై పందిరి ఏర్పాటు చేశారు. చామంతుల్లో 12 రకాలు, కనకాంబరాలు 2, మందారాలు 7 రకాలు ఉన్నాయి. దొండ, బెండ, బీర, వంకాయ, టమాట, ముల్లంగి, కొత్తిమీర, తోటకూర, మెంతికూర, చిక్కుడు కాయలు విస్తారంగా పండిస్తున్నారు. ప్రతిరోజు ఒక్కో రకం కూరగాయలు కేజీ వరకు దిగుబడి వస్తున్నాయి.

మిద్దెపై పూలమొక్కలు

▶▶ ఎరువుల తయారీ

ఇలా: దేశీయ ఆవు పేడ తెప్పించుకొని దానికి ఆవు మూత్రం కలిసి ఎరువు తయారు చేస్తున్నారు. దానికి తగిన మోతాదులో మట్టి కలిపి మొక్కలకు వేస్తున్నారు. తద్వారా మొక్కలు అధిక దిగుబడి ఇస్తున్నాయి.. మొక్కలు మార్చినపుడు మట్టిని కూడా మార్పు చేస్తుంటామని కె.ఎం.రావు తెలిపారు. కొబ్బరి పొట్టు, వేప పిండితో గెత్తం తయారు చేస్తామని, మొక్కలకు పురుగులు పట్టకుండా వేప నూనె, విమ్ లిక్విడ్ కలిసి పిచికారీ చేస్తామన్నారు.

శారీరక, మానసిక ఆరోగ్యం

మొక్కలకు అవసరమైన నీటి కోసం ప్రత్యేకంగా ట్యాంక్ ఏర్పాటు చేశారు. ప్రతి రోజు భార్యాభర్తలు ఆయా ట్యాంకుల నుంచి నీరు పట్టుకొని మొక్కలకు పోస్తూ సంరక్షిస్తున్నారు. మలి వయసులో ఖాళీగా ఉండకుండా నిత్యం మొక్కల సంరక్షణలో ఉండటం ద్వారా ఆరోగ్యంగా ఉంటున్నామని, మానసిక ప్రశాంతత కూడా చేకూరుతోందని కె.ఎం.రావు చెప్పారు.

పోలమాంబ ఆలయ నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ధర్మకర్తలు భక్తులకు సదుపాయాలు కల్పిస్తూ ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు కోరారు. పెదవాల్తేరు శ్రీ కరకచెట్టు పోలమాంబ ఆలయం నూతన పాలకమండలి సభ్యుల చేత బుధవారం ఆయన ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయ సంప్రదాయాలు తూచా తప్పకుండా కొనసాగించాలన్నారు. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరామ్ మాట్లాడారు. ఛైర్మన్‌గా మద్ది శ్రీనివాసరెడ్డి, సభ్యులుగా ఎం.మంగరాజు, పి.అనిల్ కుమార్, పి.వాసు, సి.హెచ్.ఆనంద రెడ్డి, పి.శ్రీనివాస్, వి.పూర్ణ, కె.తస్య కౌసల్యారాణి, ఎస్.ఎస్.శ్రీనివాసాచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పాలక మండలి మాజీ ఛైర్మన్ మరడ శ్రీనివాసరెడ్డి, తెదేపా నాయకులు బొట్టా వెంకట రమణ, పీతల అమరేంద్ర, భైరెడ్డి పోతన్న రెడ్డి, వేంకటేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ గోవింద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి, పట్టాభిరామ్

గెడ్డ.. వ్యర్థాలకు అడ్డా..

దర్పణం

పీతలవానిపాలెం గెడ్డలో వ్యర్థాల మేట

జీవీఎంసీ 22వ వార్డు పీతలవానిపాలెం గెడ్డలో వ్యర్థాలు భారీగా నిలిచిపోతున్నాయి. మురుగు పారుదల కాకపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయి. సాయంత్రమైతే ఇళ్లల్లోకి చేరి రాత్రంతా జనాలను కుట్టేస్తూ నిద్రలేకుండా చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూడిక తొలగించడంతో పాటు దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని కోరుతున్నారు.
– మద్దిలపాలెం, న్యూస్‌టుడే

చుట్టేసిన తీగలు..ప్రమాదాలకు బాటలు..!

చినపోలమాంబ ఆలయం మార్గంలో..

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: శివాజీపాలెం చినపోలమాంబ ఆలయం మార్గంలో విద్యుత్తు తీగలు, కేబుల్ తీగలు ప్రమాదకరంగా మారాయి. ఇళ్ల మెట్ల మార్గంలో నడిచేందుకు అవకాశం లేకుండా వాటిని చుట్టేశారు. తలకు తగిలే ఎత్తులో ఉండటంతో నిత్యం నివాసితులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.

చోదకా చూసుకో..గుంతను కాచుకో..!

సిరిపురం కూడలి నుంచి ఆంధ్రవిశ్వవిద్యాలయానికి వచ్చే మార్గంలో పడిన గుంతకు ఇటీవల జీవీఎంసీ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. గుంతపై మట్టి, తర్వాత ఫ్లైయాష్ వేశారు. ఇది రోడ్డుకు అరడుగు ఎత్తుకు చేరుకుంది. వేగంగా వచ్చే వాహనాలు ఒక్కసారిగా పైకి ఎగురుతున్నాయి. రాత్రుళ్లు ప్రమాదాల బారిన పడుతున్నామని, అధికారులు స్పందించి గుంతను సరిగా పూడ్చి బీటీ లేయర్ వేయాలని చోదకులు కోరుతున్నారు.
– ఏయూ ప్రాంగణం(సిరిపురం), న్యూస్‌టుడే

మ్యాచ్ వేళ ట్రాఫిక్ ఇక్కట్లు..!

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : భారత్, న్యూజిలాండ్‌ల మధ్య బుధవారం జరిగిన టీ-20 మ్యాచ్‌ను చూడటానికి అభిమానులు తరలివెళ్లడంతో హనుమంతువాక, పాతడెయిరీఫారం, జూపార్కు, గ్రామీణ తహసీల్దారు కూడళ్లు కిటకిటలాడిపోయాయి. భారత్ ఆటగాళ్ల జెర్సీలు, టోపీలు, ఇండియా జెండాలు కొనేందుకు అభిమానులు ఎగబడ్డారు. నగర పోలీసులే కాకుండా ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసు సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రతి కూడలిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ముందుస్తుగా హైవే, బీచ్ పెట్రోలింగ్ వాహనాలు, 108 అంబులెన్స్‌లను కూడళ్లలో అందుబాటులో ఉంచారు.

వాహనాలతో రద్దీగా మారిన పాతడెయిరీఫారం కూడలి

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: నియోజకవర్గానికి చెందిన ఒమ్మిదారపు మౌనిక (పిఠాపురంకాలనీ)కు రూ.92,241, పి.దుర్గాప్రసాద్(రాజీవ్‌నగర్, శివాజీపాలెం)కు రూ. 45,018 చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైంది. బుధవారం ఎంవీపీకాలనీలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెలగపూడి ప్రతాప్‌రుద్ర, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ, నాయకులు కె.ఆనంద్, అప్పారావు, దువ్వి స్వామి తదితరులు పాల్గొన్నారు.

మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, తదితరులు

ఆరోగ్య నడక.. సామాజిక సేవ..!

ఆదర్శ పథంలో పాతడెయిరీఫారం నడక సంఘం

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: క్రమం తప్పని నడక, యోగాతో విశ్రాంత జీవనం ఆరోగ్యంగా సాగుతుందని భావించారు ఆదర్శనగర్ పాతడెయిరీఫారం నడక సంఘం ప్రతినిధులు. సంఘంలోని సభ్యులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం నడక సాధన చేసేలా ప్రోత్సహిస్తున్నారు. వారి ఆరోగ్య సంరక్షణకు తోడ్పాటు అందించడంతోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శ పథంలో సాగుతున్నారు.

నడకకు వచ్చే వారికి మొలకలు అందిస్తున్న సంఘం ప్రతినిధులు

☛ ఏడేళ్లుగా వడివడిగా సాగుతూ..: ఆదర్శనగర్, రవీంద్రనగర్, ఇందిరానగర్, విశాలాక్షినగర్ ప్రాంతాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర వృత్తుల్లో స్థిరపడిన వృద్ధులు 2018లో పాతడెయిరీఫారం నడక సంఘం ఏర్పాటు చేసుకున్నారు. సంఘం కార్యక్రమాలు నచ్చి స్థానికులు మరికొందరు చేరారు. వీరు నిత్యం విమ్స్ ఆసుపత్రి, పాతడెయిరీఫారం కూడలి నుంచి జోడుగుళ్లపాలెం తీరం వరకు, అలాగే సీతకొండ నుంచి విశాఖవ్యాలీ పాఠశాల మీదుగా తిరిగి పాతడెయిరీఫారం కూడలి వరకు నడక సాధన చేస్తున్నారు. అనంతరం యోగాసనాలు వేస్తున్నారు. ఏడేళ్లుగా క్రమం తప్పని ఈ దినచర్యతో సభ్యులు మధుమేహం, రక్తపోటు తదితర వ్యాధుల నుంచి ఉపశమనం పొందుతున్నారని సంఘం ప్రతినిధులు తెలిపారు.

» సభ్యుల ఆరోగ్యంపై దృష్టి:

“2018లో నడక సంఘం ఐదుగురితో ప్రారంభమైంది. కొవిడ్ రెండు దశలను సంఘం సభ్యులు సమర్థంగా ఎదుర్కొన్నారు. అప్పటి నుంచి స్థానికులు యోగా సాధనకు, సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చి సంస్థలో చేరారు. దీంతో ఏటికేడు సభ్యుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం సంఘంలో 45 మంది ఉన్నారు. సభ్యుల ఆరోగ్యంపై నిత్యం దృష్టి పెడుతున్నాం. తరచూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించి ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నాం. వ్యాధులను గుర్తించి అప్రమత్తం చేస్తున్నాం.
– అచ్చిబాబు, నడక సంఘం అధ్యక్షుడు

☛ సేవా కార్యక్రమాలు ఇలా..: ప్రతి రెండో శనివారం కాలనీల్లో ఉచిత వైద్య శిబిరం, ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి ఆదివారం విమ్స్ ఆసుపత్రి ప్రధాన మార్గం వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. పాతడెయిరీఫారం కూడలిలోని పైడిమాంబ అమ్మవారి వార్షిక జాతర సమయంలో మజ్జిగ, ఉచిత వైద్యశిబిరం, ప్రసాద వితరణ చేస్తున్నారు. ప్రతిరోజు నడకకు వచ్చేవారికి ఉచితంగా మొలకలు, రాగిమాల్ట్ పంపిణీ చేస్తున్నారు. యోగాసనాల ప్రయోజనాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేయడంతోపాటు ప్రతి ఆదివారం ఉచిత రాజయోగ శిక్షణ నిర్వహిస్తున్నారు.

అప్పన్నస్వామి హుండీ ఆదాయం రూ.1.85కోట్లు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి హుండీల ఆదాయం లెక్కింపు బుధవారం సింహగిరి పరకామణి కేంద్రంలో జరిగింది. ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పర్యవేక్షించారు. 21రోజులకుగాను రూ. 1,85,15,811 నగదు, 55.500గ్రాముల బంగారం, 6.140కిలోల వెండి, 11దేశాలకు చెందిన విదేశీ నగదు లభ్యమైనట్లు ఈవో వివరించారు.

పోటీల్లో విశాఖ క్రీడాకారుల సత్తా

తిరుపతి, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ కళాశాలల 28వ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు బుధవారం తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు జరిగిన బాలికల చదరంగం పోటీల్లో మొదటి బహుమతి జాహ్నవి (భీమునిపట్నం), బాలుర 1,500 మీటర్ల పరుగులో బి.రమేష్ (విశాఖపట్నం) ద్వితీయ స్థానం, 800 మీటర్ల బాలికల పరుగులో కె.చంద్రకళ (విశాఖపట్నం) ద్వితీయ స్థానం సాధించారు.

సత్తాచాటిన వెటరన్ అథ్లెట్

మురళీనగర్, న్యూస్‌టుడే: కేరళ రాష్ట్రం తిరువంతపురంలోని చంద్రశేఖరన్ నాయర్ స్టేడియంలో ఈనెల 28న జరిగిన 46వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌లో నగరానికి చెందిన సీనియర్ అథ్లెట్ వైజయంతిమాల పాల్గొని రజత పతకం సాధించారు. 5కె నడక పోటీల్లో ఈ పతకం సాధించినట్లు ఆమె తెలిపారు.

విశ్వరూప దర్శన యోగంపై ప్రవచనం

ప్రవచిస్తున్న సుశీలాజీ

ఏయూ ప్రాంగణం(సిరిపురం), న్యూస్‌టుడే: వేదాంత ఇన్‌స్టిట్యూట్ విశాఖపట్నం, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీఎంఆర్డీఏ బాలల ప్రాంగణంలో బుధవారం భగవద్గీతలోని 11వ అధ్యాయం 'విశ్వరూపం దర్శన యోగం'పై ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. స్వామి పార్థసారథి శిష్యురాలైన సుశీలాజీ ప్రవచన కర్తగా వ్యవహరించారు. ఆమె మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధన అర్జునుడి మోహాన్ని, భ్రమలను తొలగించిందన్నారు. మనకు శరీరం, మనసు, బుద్ధిని చైతన్యపరిచే ఆత్మ గురించి తెలియదని, అర్జునుడి లాగే మోహం, భ్రమలలో జీవిస్తున్నామన్నారు. మోహం, భ్రమలను తొలగించుకొని ఆత్మను చేరుకోవడమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలన్నారు. వేదాంత ఇన్‌స్టిట్యూట్ ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సింహాద్రినాథుడికి వైభవంగా సహస్రనామార్చన

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి బుధవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కమనీయంగా జరిపించారు.

వేంకటేశ్వరస్వామికి వార్షిక అభిషేకం

స్వామి వారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ సెక్టార్-6లోని శ్రీవేంకటేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి అర్చకులు వార్షిక అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామి వారికి యాగశాలార్చన, నిత్య పూర్ణాహుతి, పంచామృతాభిషేకం జరిపారు. గురువారం భీష్మ ఏకాదశి సందర్భంగా తులసీ దళార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యదర్శి కె.వి.ప్రసాదరావు తెలిపారు.

ఏయూ సమాచారం

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విద్యార్థులు నాయకులుగా ఎదగాలంటే సానుకూల ఆలోచనలను పెంచుకోవాలని ఏయూ ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ సూచించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన 'టెడ్ ఏయూసీఈ - 2026' కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలన్నారు. విశ్వవిద్యాలయంలో కెరీర్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ (సీపీడీసీ)ను ప్రారంభించామన్నారు. ఇది ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్‌లకు మాత్రమే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, ఇంక్యుబేషన్‌లకు అండగా నిలుస్తుందన్నారు. అనంతరం విజువల్ స్టోరీ టెల్లర్ సమీర మరువాడ, పర్యావరణ నిపుణులు ఆచార్య ఎస్.రామకృష్ణరావు, లీడర్‌షిప్ స్కిల్ ట్రైనర్ కె.సాకేట్ సుప్రజ్, జగదీప్ సింఘ్, ఆచార్య ఆమోద్ భట్, కమొడోర్ అతుల్ కుమార్ రస్తోగీ తదితరులు ప్రసంగించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.శశి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

31న ఏయూలో సంగీత సమ్మేళనం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం, ఏయూ యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 31న భారీ సంగీత సమ్మేళనం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న తరుణంలో ఈ సంగీత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆరోజు సాయంత్రం 4 నుంచి రాత్రి 8గంటలవరకు ఏయూ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో ఈ సమ్మేళనం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఏయూ విద్యార్థులు వివిధ సంగీత పరికరాలపై స్వరాలను పలికిస్తారన్నారు. విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎస్.హరనాథ్, అసోసియేట్ డీన్ ఆచార్య మేరీ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

నెలవారీ వేతనాలు ఇప్పించాలని వినతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు నెలవారీ వేతనాలు ఇప్పించాలని సంఘం నాయకులు బుధవారం భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు కలిసి వినతి పత్రం అందించారు. సంఘం అధ్యక్షుడు సురేష్ మీనన్ మాట్లాడుతూ యూజీసీ నిర్దేశించిన మేరకు జీతాలు ఇవ్వాలన్నారు. సమస్యలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకు వెళతానని మాధవ్ హామీ ఇచ్చారని మీనన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్, దాస్, పవన్, త్రినాథ్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో యువత చిత్తు..

ఏయూ అవుట్ గేట్ వద్ద ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థుల ప్రదర్శన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థులు బుధవారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, యువత డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిస కావద్దంటూ సంతకాల సేకరణ చేపట్టారు. ఎస్.ఎఫ్.ఐ. వర్సిటీ విభాగ కార్యదర్శి ఎం.కుసుమాంజలి మాట్లాడుతూ మాదకద్రవ్యాలను పూర్తి స్థాయిలో అరికట్టాలన్నారు. యువత డ్రగ్స్‌కు అలవాటుపడి చదువులను నిర్లక్ష్యం చేస్తూ పెడదారి పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో సంతకాలు చేశారు. ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి డి.వెంకటరమణ, ఏయూ అధ్యక్షులు ఆర్.హర్షిత, సహాయ కార్యదర్శి కె.తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఏఐతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. బీచ్‌రోడ్డులోని ఓ హోటల్లో బ్రోవ్ ఏఐ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహిస్తున్న ఏఐ ఒలింపియాడ్ పోటీలకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యాలయాల్లో కృత్రిమ మేధతో విద్యాబోధన చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, సంస్థ నిర్వాహకులు పృథ్వీతేజ్, ఇంటర్ బోర్డు ఆర్.ఐ.ఓ. మురళీధర్, అలయన్స్ కళాశాల డైరెక్టర్ సతీస్ కొల్లా పాల్గొన్నారు.

గోడపత్రిక విడుదల చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, తదితరులు

కేంద్ర బడ్జెట్‌కు ప్రచారకర్తగా జీవీఎల్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి దక్షిణాది రాష్ట్రాల సమన్వయకర్తగా జీవీఎల్ నరసింహారావును కేంద్ర పార్టీ నియమించిందని పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. కేంద్ర బడ్జెట్‌లో రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, మధ్య తరగతి ప్రజలకు కల్పించిన ప్రయోజనాలను కేంద్ర, రాష్ట్ర పార్టీలు సమన్వయంతో ప్రజలకు వివరించే బాధ్యతను జీవీఎల్ తీసుకుంటారన్నారు. ఫిబ్రవరి 1 నుంచి బడ్జెట్‌పై దక్షిణాది రాష్ట్రాల్లో జరగనున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి ఆయన సారథ్యం వహిస్తారన్నారు. నగరాలు, పట్టణాల్లో వివిధ వర్గాలతో చర్చావేదికలు, సమావేశాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

దాతల వితరణ..అధికారుల విస్మరణ..!

ఏడాదైనా ఆర్వో ప్లాంట్ల ఏర్పాటులో మీనమేషాలు

ఏయూ పరిపాలనా భవనంలో ఇదీ పరిస్థితి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం అధికారులు దాతలు విరాళంగా ఇచ్చిన వాటిని వినియోగించడంలోనూ శ్రద్ధ చూపడం లేదన్న విమర్శ ఉంది. 2024 డిసెంబరులో దివీస్ ఫార్మా ల్యాబ్ ఏయూకు రూ.2.39కోట్ల విలువ చేసే 72 ఆర్వో ప్లాంట్లను విరాళంగా అందించింది. వాటిని ఏయూలోని అన్ని విభాగాలు, వసతి గృహాలు, కళాశాలల్లో ఏర్పాటు చేసి విద్యార్థులు, ఉద్యోగులు, సందర్శకులకు శుద్ధి జలం అందించాలని సంస్థ ప్రతినిధులు నాడు కోరారు. అయితే ఏయూ అధికారులు ఏడెనిమిది నెలల వరకు వాటిని విభాగాలు, వసతి గృహాలకు అందించలేదు. దీనిపై 'ఈనాడు'లో కథనాలు రావడంతో ఎట్టకేలకు గత ఏడాది ఆగస్టు 16న వాటిని లాంఛనంగా ప్రారంభించి ఆయా విభాగాల్లో ఏర్పాటు చేయడం మొదలెట్టారు. ఇది కూడా జరిగి ఆరు నెలలైనా ఇంతవరకు ఏయూ పరిపాలనా భవనం, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం, ఆర్ట్స్ అండ్ కామర్స్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయాల్లో ఆర్వో ప్లాంట్లను బిగించలేదు. ప్రస్తుతం అవి స్టోర్ రూమ్‌లో మూలకు చేరాయి. ఏయూ పరిపాలనా భవనంలో వీసీ, రిజిస్ట్రార్, అకడమిక్ డీన్, ఫైనాన్స్, ఆడిట్ విభాగాలు ఇతర కార్యాలయాలు ఉన్నాయి. వీటిని సందర్శించేందుకు ఏయూలోని ఉద్యోగులతో పాటు, విద్యార్థులు, తదితరులు నిత్యం వందల మంది వస్తుంటారు. వీరికి కనీసం శుద్ధి జలం అందించలేని పరిస్థితి ఉంది. వేసవి కాలం సమీపిస్తుండడంతో ఇప్పటికైనా ఆర్వో ప్లాంట్లను మూడు విభాగాల్లో ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

వైజయంతిమాలను అభినందిస్తున్న నిర్వాహకుడు

సత్తాచాటిన వెటరన్ అథ్లెట్

మురళీనగర్, న్యూస్‌టుడే: కేరళ రాష్ట్రం తిరువంతపురంలోని చంద్రశేఖరన్ నాయర్ స్టేడియంలో ఈనెల జనవరి 28న ప్రారంభించిన 46వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌లో నగరానికి చెందిన సీనియర్ అథ్లెట్, వాకర్ వైజయంతిమాల పాల్గొని రజత పతకం సాధించారు. 70 ఏళ్ల పైబడిన విభాగంలో జరిగిన 5కె నడక పోటీల్లో ఈ పతకం సాధించినట్లు ఆమె తెలిపారు.

ఉత్తరం నియోజకవర్గంలో సమస్యలా..?

రేపు 'ఈనాడు' డయల్ యువర్ జెడ్సీ

మాధవధార, న్యూస్‌టుడే: విశాఖ ఉత్తరం నియోజకవర్గం జీవీఎంసీ పరిధిలోని 17 వార్డుల్లో రోడ్లు, కాలువలు అధ్వానంగా ఉన్నాయా? వీధుల్లో అంధకారమా? భూగర్భ డ్రైనేజీలు లీకు అవుతున్నాయా? శునకాలు స్వైర విహారం చేస్తున్నాయా? పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక ఇబ్బంది పడుతున్నారా? ఆయా సమస్యలను నేరుగా జెడ్సీ బి.రాము దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' తోడుగా నిలుస్తుంది. అవసరమైన వారు ఫోన్ చేసి ఆయా సమస్యలకు పరిష్కారం పొందవచ్చు.

తేదీ: 30.01.2026 (శుక్రవారం), సమయం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు, ఫోన్ నెంబరు: 9705086888

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: గురుద్వారా ఏపీఈపీడీసీఎల్ కార్యాలయానికి వెళ్లే దారిలో ఎడమ వైపు విద్యుత్తు స్తంభాలు పడేశారు. – శ్రీకాంత్, ✓: వీలైనంత త్వరగా వాటిని తరలిస్తాం. – గోపీనాథ్, విద్యుత్తు శాఖ ఏఈ

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: సెక్టార్-11 జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న 8ఏ/6 స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగడం లేదు. – త్రినాథరావు ✓: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేస్తాం. – అర్చన, వీధి దీపాల ఏఈ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే ?: జీవీఎంసీ 37వ వార్డు తెలుకల వీధి నుంచి పెయిందొరపేటకు వెళ్లే మార్గం మధ్యలో మురుగుకాలువ గట్లు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. – పద్మావతి, స్థానిక మహిళ ✓: పరిశీలించి, కాలువలకు మరమ్మతులు చేయిస్తాం. – శ్రీనివాసరావు, ఏఈ

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు రాజీవ్‌నగర్‌లో చెత్త కుండీలు వ్యర్థాలతో నిండి, తీవ్ర దుర్వాసన వస్తోంది. – ఎం.రాము ✓: సిబ్బందిని పంపించి వ్యర్థాలను తరలిస్తాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

గోతులు పూడ్చివేత: గురుద్వారా, న్యూస్‌టుడే: గురుద్వారా ప్రార్థన మందిరం పక్క వీధిలోని రహదారికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఈనెల 17న 'రహదారులు అధ్వానం.. ఒళ్లంతా హూనం' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు స్పందించారు. తారు, కంకరతో ఆ మార్గంలోని గోతులను మూసివేశారు.

కుటుంబ సర్వేకు సాంకేతిక సమస్య

మాధవధార, న్యూస్‌టుడే

మురళీనగర్‌లో సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బంది

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హుల గుర్తింపునకు చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వే(యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) ఉత్తరం నియోజకవర్గం లో నెమ్మదిగా కొనసాగుతోంది. గత వైకాపా ప్రభుత్వం నిర్వహించిన హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో తప్పిదాల వల్ల పలువురు ఈ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోలేకపోతున్నారు. ప్రతి కుటుంబంలో అర్హుల వివరాలు తెలిసేలా కూటమి ప్రభుత్వం ఈ సర్వే చేయిస్తోంది. దీనివల్ల ఎవరు ఏ పథకానికి అర్హులో తెలుస్తుంది. ఫలితంగా సంక్షేమ పథకాలు లబ్ధిదారులందరికీ దక్కే వీలుంటుంది.

వివరాలు నమోదుతో ఆలస్యం: వాస్తవంగా ఈ సర్వే జనవరి 12 నాటికి పూర్తి చేయాలన్నది ప్రభుత్వం ఆదేశం. యాప్ సంబంధించిన కొన్ని ఇబ్బందులు వల్ల ఫిబ్రవరి 10 తేదీ వరకు పొడిగించారు. అప్పటికి కూడా పూర్తయ్యే అవకాశం కనిపించడం లేదు. ఈ సర్వేకు ఎక్కడికక్కడ సాంకేతిక సమస్య ఏర్పడుతోంది. ఒక్కో ఇంటికి వెళ్లి 20 రకాల సమాచారం సేకరించాలి. కుటుంబ ఐడీ, సభ్యుల జాబితా, ఈకేవైసీ, వ్యక్తిగత సర్వే, ప్రాథమిక ప్రొఫైల్‌లో రుజువులు, జాబితాలు, ఓటరు ఐడీ, పాస్‌పోర్టు, రేషన్ కార్డు, వివాహ ధ్రువపత్రాలు, కళాశాల ఐడీలు, సామాజిక ప్రొఫైల్ నమోదు, విద్య, నైపుణ్యం, ఉద్యోగం, జీవనోపాధి, ఆదాయ వివరాలు ఇలా ప్రతిఒక్కటీ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇలా ఒక ఇంటికి సర్వే చేయాలంటే కనీసం 50 నిమిషాలు పడుతోంది. అన్ని వివరాలు పక్కాగా నమోదు చేశాక యాప్ పనిచేయకపోతే మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి ఉంటుంది. దీంతో సర్వే నెమ్మదిగా సాగుతోంది.

ఉత్తరం నియోజకవర్గంలో ఇలా..	
వార్డులు:	17
సచివాలయాలు:	89
ఉద్యోగులు:	708
సర్వే చేయాల్సిన మొత్తం ఇళ్లు:	105863
సర్వే పూర్తయిన ఇళ్లు:	8686
ఇంకా పెండింగ్‌లో ఉన్నవి:	97177
పూర్తయిన శాతం:	8.2

పురాతన చరిత్ర తెలుగు కథల సొంతం

మాట్లాడుతున్న భాగవతుల సత్యనారాయణ మూర్తి

సీతంపేట, న్యూస్‌టుడే: సహృదయ సాహితి ఆధ్వర్యంలో ప్రిజమ్ కళాశాలలో కథా కచేరి నిర్వహించారు. సభకు శేఖర మంత్రి ప్రభాకర్ అధ్యక్షత వహించగా భాగవతుల సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మన తెలుగు కథలకు చాలా పురాతన చరిత్ర ఉందన్నారు. అసహజంగా ఉన్నది సహజంగా చెప్పడమే కథ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రముఖ రచయిత డాక్టర్ డి.వి.సూర్యారావు మాట్లాడుతూ పాతతరం కథకులు ఆచంట సాంఖ్యాయణశర్మ, పూడిపెద్ది వెంకటరమణయ్య మొదలగు రచయితలు కథా సాహిత్యానికి దోహదం చేశారన్నారు. డాక్టర్ కేజీ వేణు పలు కథలను చదివి వినిపించారు. కార్యక్రమంలో సీహెచ్ చిన సూర్యనారాయణ, చల్లా రాంబాబు, డాక్టర్ కె.వి.ఎస్.మూర్తి, అయ్యల సోమయాజుల ప్రసాద్, డాక్టర్ ఎస్.కృష్ణబాబు, కుప్పిలి భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'సౌకర్యం' కేంద్రం ఏర్పాటు

మాధవధార, న్యూస్‌టుడే: నార్త్ జోనల్ కార్యాలయంలో వివిధ రకాల పన్నులు చెల్లించుకునేందుకు సౌకర్యం కేంద్రాన్ని అందుబాటులోకి వచ్చిందని ప్రజలందరూ దీన్ని వినియోగించుకోవాలని జెడ్సీ బి.రాము తెలియజేశారు. జనవరి 1 నుంచి ప్రారంభమైన నూతన కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, కంప్యూటర్లు, దస్త్రాలు రావడంతో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. నార్త్ జోన్ ప్రజలకు ఏమైనా సమస్యలుంటే నేరుగా కార్యాలయంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

రూ.6 లక్షలతో రోడ్డు నిర్మాణం

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే

జీవీఎంసీ 42వ వార్డు రైల్వేన్యూకాలనీ మార్కెట్ ప్రాంతంలో ఎట్టకేలకు జీవీఎంసీ అధికారులు నూతనంగా రోడ్డు నిర్మాణాలు చేపట్టారు. పైపులైన్ల నిర్మాణం కోసం ఏడాది క్రితం రహదారి తవ్వేసి వదిలేశారు. పాదచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఈ సమస్యపై ఇటీవల ఈనాడులో 'పనుల్లో జాప్యం ప్రజలకు శాపం' శీర్షికతో ప్రచురించిన వార్తకు 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి స్పందించి రూ.6 లక్షలతో ప్రతిపాదనలు చేసి నిధులు మంజూరు చేయించారు. దీంతో ఎట్టకేలకు జీవీఎంసీ అధికారులు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వీటికి సంబంధించిన పనులు గత రెండు రోజులుగా చురుకుగా కొనసాగుతున్నాయి.

రైల్వేన్యూకాలనీ మార్కెట్ ప్రాంతంలో నిర్మిస్తున్న రోడ్డు

విద్యుత్తు లైన్లకు మరమ్మతులు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే

సాలగ్రామపురం ప్రాంతంలో విద్యుత్తు లైన్లకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

జీవీఎంసీ 45వ వార్డు సాలగ్రామపురం నుంచి నరసింహనగర్‌కు వెళ్లే దారిలోని విద్యుత్తు లైన్లకు ఈపీడీసీఎల్ అధికారులు మరమ్మతులు చేపట్టారు. ఈ ప్రాంతంలో విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేసి చాలా కాలం అవ్వడంతో తీగలు తరచూ తెగిపోవడం, మరమ్మతులకు గురవ్వడం జరుగుతోంది. సరఫరాలో హై, లోవోల్టేజీ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. స్థానికుల ఫిర్యాదు మేరకు ఈపీడీసీఎల్ అధికారులు చర్యలు చేపట్టారు. గత రెండు రోజులు నుంచి పాత తీగలు, స్తంభాలు తొలగించి, వాటి స్థానంలో కొత్తవి అమర్చుతున్నారు.

ఇంటి తాళాలు పగలు కొట్టి చోరీ

గురుద్వారా, న్యూస్‌టుడే

ఇంటి తాళాలు పగలు కొట్టి బీరువాలో ఉన్న నగదు చోరీ చేసిన ఘటన గాంధీనగర్‌లో బుధవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గాంధీనగర్ అభయాంజనేయ స్వామి ఆలయం సమీపంలో నివాసముంటున్న పవన్ ఉదయం 9.30 గంటలకు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం ఒంటిగంటకు అతని తల్లి ఇంటికొచ్చి చూడగా తాళాలు పగలు కొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూసే సరికి బీరువాలో ఉన్న రూ.20 వేలు నగదు దొంగలించినట్లు గుర్తించారు. వెంటనే ద్వారకా క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై శ్రీనివాసరావు, క్లూస్ టీంతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్రలు సేకరించారు. సమీపంలోని సీసీ కెమెరాల ఆధారంగా దొంగను కనిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

మురళీనగర్, న్యూస్‌టుడే

సెక్టార్-8 వైశాఖి స్పోర్ట్స్ పార్కు వద్ద రెండు నెలలు క్రితం భూగర్భ విద్యుత్తు లైన్ల పనులు చేపట్టి మధ్యలో నిలిపేశారు. పనుల కోసం తీసుకొచ్చిన ఫ్లైయాష్ బూడిద గుట్టగా రహదారి పక్కన పోసేశారు. దీంతో వాహనదారులు రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పార్కుకు నడకకు వచ్చేవారు తమ వాహనాలను పార్కింగ్ చేయడానికి స్థలం సరిపోకపోవడంతో దూరంగా ఉంచుతున్నామన్నారు. సాయంత్రం వీస్తున్న గాలులకు బూడిద ఎగిరి కళ్లలోకి పడుతోందని వాకర్స్ వాపోతున్నారు. అధికారులు స్పందించి బూడిద తొలగించేలా చూడాలని కోరుతున్నారు.

దర్పణం

పట్టణ ప్రణాళిక డైరీ ఆవిష్కరణ

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్ర మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అధికారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ ఆవిష్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సభ్యులంతా బుధవారం విజయవాడలో మంత్రిని కలిశారు. టౌన్‌ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, ఇతర అధికారులు శ్రీనివాసులు, జీవీజీఎస్‌వీ.ప్రసాద్, మహాలక్ష్మి, దొర, అబ్దుల్ సత్తార్, పి.నాయుడు, కృష్ణ, ఐవీ.రమణమూర్తి, తేజ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మంత్రి నారాయణ, ప్రణాళిక అధికారులు

అప్పన్న స్వామి హుండీ ఆదాయం రూ.1.85కోట్లు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి హుండీల ఆదాయం లెక్కింపు బుధవారం సింహగిరి పరకామణి కేంద్రంలో జరిగింది. ఈవో ఎన్.సుజాత ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పర్యవేక్షించారు. 21రోజులకుగాను రూ.1,85,15,811 నగదు, 55.500గ్రాముల బంగారం, 6.140కిలోల వెండి, 11దేశాలకు చెందిన విదేశీ నగదు లభ్యమైనట్లు ఈవో వివరించారు.

వృద్ధులకు ఆహారం, చీరల పంపిణీ

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: శ్రీమమత వెల్ఫేర్ సొసైటీ, గెట్ ఆన్ డయల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కప్పరాడ మాతృప్రేమ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆహారం, చీరలు బుధవారం పంపిణీ చేశారు. సొసైటీ డైరెక్టర్ డాక్టర్ సత్యశేఖర్, ప్రతినిధి అనురాధ, ఫౌండేషన్ ఈసీవో షణ్ముఖ పవన్‌కుమార్ చేతులమీదుగా చీరలు అందజేసి, భోజనాలు వడ్డించారు. వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు.

వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న మమత సొసైటీ, గెట్ ఆన్ డయల్ ఫౌండేషన్ ప్రతినిధులు

బాధిత మహిళకు న్యాయం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాధిత మహిళకు న్యాయం జరిగిందని మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ బుధవారం తెలిపారు. ఆ వివరాలు.. స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న ఓ వివాహిత ప్రైవేటు సంస్థలో పని చేస్తూ, అనారోగ్యం కారణంగా నెల రోజుల పాటు సెలవు పెట్టింది. ఆ తర్వాత విధులకు వెళ్తే, సంస్థ యజమాని నిరాకరించారు. దీంతో పెండింగ్‌లో ఉన్న నెల వేతనాన్ని ఇవ్వాలని బాధిత మహిళ కోరగా, యజమాని దురుసు సమాధానం ఇచ్చారు. ఈ సమస్యపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో, సంస్థ యజమానితో మాట్లాడి వేతనం మంజూరు చేయించామని సీఐ దివాకర్ తెలిపారు.

వైభవంగా వేంకటేశ్వరుడి కల్యాణం

స్వామిఅమ్మవారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 26వ వార్డు లలితానగర్‌లోని లలితా పీఠంలో సిద్ధేశ్వరానంద భారతి స్వామి ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భూ నీలాసమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉదయాస్తమాన సేవ నిర్వహించారు. పీఠం అర్చకుల మంత్రోచ్ఛారణ నడుమ సుప్రభాతం, తోమాల, స్నపనం, సహస్రనామార్చన పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం సహస్ర దీపాలంకరణ, స్వామిఅమ్మవార్ల కల్యాణం జరిపించారు. పీఠం ఉత్తరాధికారి దత్తేశ్వరానంద భారతి, పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ దగ్గరుండి పర్యవేక్షించారు.

నేడు వైభవుడి దివ్యక్షేత్రంలో భీష్మ ఏకాదశి పూజలు

మురళీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌జీజీఓస్‌కాలనీ కప్పరాడ వైభవ వేంకటేశ్వరుడి దివ్యక్షేత్రంలో గురువారం భీష్మ ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటలకు శ్రీవారికి తులసిదళార్చన, అనంతరం సామూహిక విష్ణుసహస్రనామ పారాయణం జరుగుతుందన్నారు. భక్తులందరూ ఇందులో పాల్గొనవచ్చునని ఆలయ ఈఓ బండారు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

సాయినాథుడి మందిర వార్షికోత్సవం

మురళీనగర్, న్యూస్‌టుడే: మురళీనగర్‌లోని శిర్డీ సాయినాథుడి ధ్యాన మందిరం 19వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అయిలూరి రామశాస్త్రి స్వామివారికి పంచామృతాలతో అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథుడిని ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు.

ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు

భువనేశ్వరి మాతకు అదివాసం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సబ్బవరం మండలం యాతపాలెంలో కొలువైన శ్రీ భువనేశ్వరి అమ్మవారికి ఫిబ్రవరి 1న చిక్కుడిపత్రితో అదివాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని దేవీ ఆరాధన పీఠం నిర్వాహకులు మురళీకృష్ణ తెలిపారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

మాధవస్వామి సన్నిధిలో నేడు..

మాధవధార, న్యూస్‌టుడే: భీష్మ ఏకాదశి సందర్భంగా గురువారం మాధవధారలో వెలసిన సింహాచలం దేవస్థానం ఉప ఆలయాలైన శ్రీలీలా మాధవస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాల్లో నిర్వహించనున్న కల్యాణ మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం అధికారులు, ఆలయం అర్చకులు తెలిపారు. కల్యాణం అనంతరం ప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను తిరువీధి మహోత్సవం నిర్వహించనున్నారు. వేడుకల్లో పాల్గొనే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

విద్యుత్తు దీపాల అలకరణలో మాధవ స్వామి ఆలయం

గీతం భూముల రద్దుకు విన్నపం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : గీతం డీమ్డ్ యూనివర్సిటీకి 54.79 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు, కౌన్సిల్ అజెండాలో పొందుపరిచిన అంశాన్ని రద్దు చేయాలని వైకాపా నాయకులు కోరారు. బుధవారం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఇతర నాయకులు జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. ఆ సమయంలో కమిషనర్ లేకపోవడంతో, అదనపు కమిషనర్లు ఎస్ఎస్.వర్మ, డీవీ.రమణమూర్తి, నల్లనయ్య, పీఎం.సత్యవేణి, మేయర్ పీలా శ్రీనివాసరావుకు వినతులు అందించారు. రూ.5వేల కోట్ల విలువైన భూములను గీతం విశ్వవిద్యాలయానికి కట్టబెట్టడం దారుణమని వారు పేర్కొన్నారు. వైకాపా ఫ్లోర్ లీడర్ బి.శ్రీనివాసరావు, ఉప మేయర్ కె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మేయర్ పీలా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందిస్తున్న వైకాపా నాయకులు

సమస్యల పరిష్కారానికి కృషి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : అర్హులైన పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కోరారు. బుధవారం ఎన్జీఓ సంఘం సమావేశ మందిరంలో నిర్వహించిన ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య (ఏపీడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంఘంలో 600 మంది సభ్యులు ఉన్నారని, వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పి.నారాయణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో పాల్గొన్న ప్రతినిధులు

ఉత్తమ ప్రతిభకు ప్రశంసలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : అమరావతిలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపులో విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్ ఎన్.దీపిక పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపింది. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్.మంజుల పాల్గొని దీపికను అభినందించారు. కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే శిబిరాల్లో పాల్గొనడం ద్వారా దేశభక్తి, నాయకత్వం, క్రమశిక్షణ తదితర లక్షణాలు అలవాటు అవుతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ మంజుల, తదితరులు

డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు జిల్లాలోని మింది, దువ్వాడ, లంకెలపాలెం, గాజువాక, కొత్త గాజువాక పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు ఉష్ణోగ్రతలు, ఫ్రిజ్‌లు పరిశీలించారు. ప్రతిరోజు కోల్డ్ స్టోరేజ్ యూనిట్ రిజిస్టర్‌లో ఉష్ణోగ్రత నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఓపీ సేవలు, అభ ఐడీ రిజిస్ట్రేషన్, ఏఎన్ఎం సేవలు గురించి సమీక్ష చేశారు. గర్భిణుల సేవలు నమోదు చేయాలని సూచించారు.

దువ్వాడ యూపీహెచ్‌సీలో దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు

నెలవారీ వేతనాలు ఇప్పించాలని వినతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు నెలవారీ వేతనాలు ఇప్పించాలని సంఘం నాయకులు బుధవారం భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు కలిసి వినతి పత్రం అందించారు. సంఘం అధ్యక్షుడు సురేష్ మీనన్ మాట్లాడుతూ యూజీసీ నిర్దేశించిన మేరకు జీతాలు ఇవ్వాలన్నారు. సమస్యలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకు వెళతానని మాధవ్ హామీ ఇచ్చారని మీనన్ తెలిపారు.

గోతుల దారిలో అవస్థలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే

జీవీఎంసీ 31వ వార్డు డాబాగార్డెన్స్ సమీప అల్లూరి విజ్ఞాన కేంద్రానికి వెళ్లే రహదారి గోతులతో అధ్వానంగా మారింది. ఇక్కడికి సమీపంలోనే బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు ఉన్నాయి. దీంతో నిత్యం జనసంచారం అధికంగా ఉంటుంది. రాత్రి సమయంలో రాకపోకలు సాగించే వారు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గుట్టుగా తెచ్చి../గుట్టలుగా పోసేసి

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే

తాటిచెట్లపాలెం 80 అడుగుల రోడ్డులో గుట్టలుగా పోసిన భవన నిర్మాణ వ్యర్థాలు..

నగరంలో భవన నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. పాత, శిథిల భవనాలను తొలగించి కొత్తవి నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో వెలువడిన భవన నిర్మాణ వ్యర్థాలు, మట్టిని కొంతమంది నిర్మాణదారులు, గుత్తేదారులు తమ వాహనాల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా రహదారుల పక్కన గుట్టలుగా పోసేసి వెళ్లిపోతున్నారు. ఉత్తరం నియోజకవర్గంలోని సాలగ్రామపురం సమీపంలోని పాత పోర్టు క్వార్టర్స్ పరిసర ప్రాంతాల్లో రహదారులను చూస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోంది. ఇక్కడి రహదారికి ఇరువైపులా కుప్పలుగా మట్టి, వ్యర్థాలు పోయడంతో ఇటువైపు రావడానికి స్థానికులు భయపడుతున్నారు.

✦ తాటిచెట్లపాలెం 80 అడుగుల రోడ్డులో కూడా ఇదే దుస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు. రైల్వే న్యూకాలనీ, తాటిచెట్లపాలెం పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణ పనులు ఎక్కువగా జరుగుతుండడంతో బిల్డర్లు రోడ్ల మీదనే నిర్మాణ సామగ్రిని ఉంచి వాటికి సంబంధించిన పనులు చేస్తున్నారు. స్లాబులు వేసేటప్పుడు ఏకంగా రోడ్డు మూసివేస్తున్నారు. దీంతో కాలనీవాసులు తమ ఇళ్లకు వెళ్లాలంటే చుట్టూ రెండు మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

అల్లిపురం, న్యూస్‌టుడే : నగర ప్రజలంతా సకాలంలో ఆస్తి, కుళాయి పన్నులను జీవీఎంసీకి చెల్లించి, నగరాభివృద్ధికి సహకరించాలని జెడ్సీ ఎం.మల్లయ్య నాయుడు కోరారు. బుధవారం ఆయన 27, 31, 36 వార్డుల్లో పర్యటించి, పన్నుల వసూళ్లపై సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న పన్ను బకాయిలపై దృష్టి సారించాలన్నారు. అనంతరం రామాటాకీస్, శ్రీనగర్, గొల్లలపాలెం, జగదాంబకూడలి, ఏవీఎన్ కళాశాల తదితర ప్రాంతాల్లో పర్యటించి... వ్యర్థాలు సేకరణ, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. టౌన్‌కొత్తరోడ్డులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తక్షణమే తరలించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు టీఎస్ఎన్.రాజు, వీరబాబు, పద్మావతి, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న జెడ్సీ మల్లయ్యనాయుడు

శ్రీ జగన్నాథ స్వామివారి దేవస్థానము

దేవాదాయ ధర్మాదాయశాఖ, మెయిన్‌రోడ్, విశాఖపట్నం – 530001

టెండరు కం బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం సిటీ, మెయిన్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం హక్కు భుక్తములో గల ఈ క్రింద తెలిపిన షాపునకు అనగా తేది. 13-02-2026 శుక్రవారం ఉదయం 11:00 గం॥లకు శ్రీ జగన్నాథస్వామి వారి దేవస్థానం వద్ద టెండరు కమ్ బహిరంగ వేలంపాట నిర్వహించబడును.

వ.నెం.	వేలం వివరములు	ప్రథమ ధరావత్తు	లైసెన్స్ కాలము
1.	డో.నెం. 21-32-4, టౌన్ కొత్తరోడ్డు దగ్గర గల షాపు	20,000/-	తేది. 01-03-2026 నుండి తేది. 28-02-2029 వరకు

సీల్డు టెండర్లు దాఖలు చేయువారు టెండర్లతోపాటుగా పైన తెలిపిన ధరావత్తు సొమ్మును బ్యాంకు డ్రాఫ్టు ద్వారా కార్యనిర్వాహణాధికారి, శ్రీ జగన్నాథ స్వామివారి దేవస్థానము, విశాఖపట్నం వారి పేరున తీసుకొని జతపరచవలెను. హెచ్చు పాటదారుడు పాట ముగిసిన వెంటనే ఒక సంవత్సరం శిస్తు సొమ్మును డిపాజిట్‌గా చెల్లించవలెను. మిగిలిన పాట షరతులు మరియు వివరములు శ్రీ జగన్నాథ స్వామివారి దేవస్థానము కార్యాలయమునందు పనిచేయు వేళలలో తెలుసుకొనగలరు. ఫోన్. 9951139429.

విశాఖపట్నం, తేది. 28-01-2026 టి. రాజగోపాల్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి

రణభేరి విజయవంతానికి పిలుపు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సభ్యులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఈనెల 30న విజయవాడలో నిర్వహించనున్న నిరుద్యోగ రణభేరిని విజయవంతం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అచ్యుతరావు కోరారు. గాజువాకలో బుధవారం నిరుద్యోగ భేరి గోడపత్రికను ఆవిష్కరించారు. సభ్యులు శివ, వంశీ, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

పాఠశాలకు వెళ్లిన బాలిక అదృశ్యం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: న్యూపోర్టు పోలీసుస్టేషన్ పరిధి లైఫ్‌వే స్కూల్లో 6వ తరగతి చదువుతున్న **బంగారి వైష్ణవి**(11) అదృశ్యమైనట్లు న్యూపోర్టు పోలీసులకు బుధవారం ఫిర్యాదు అందింది. వెంపల్లినగర్‌లో ఉంటున్న బాలిక ఉదయం ఇంటి నుంచి స్కూలుకని వెళ్లింది. రాత్రి 10 గంటలు దాటినా చిన్నారి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అంతటా గాలించారు. ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. నగరంలోని అన్ని పోలీసుస్టేషన్లకు ఆచూకీ కోసం సమాచారం ఇచ్చారు. న్యూపోర్టు సీఐ కామేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా మహా పూర్ణాహుతి

గాజువాక, న్యూస్‌టుడే: శ్రీనగర్‌లోని పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మాతంగీశ్వరి (రాజశ్యామల) ప్రథమ నవరాత్రి యోగ మహోత్సవాలు బుధవారం సాయంత్రంతో ఘనంగా ముగిశాయి. శివాచార్యులు సుబ్రహ్మణ్య ఫణిశర్మ, బ్రహ్మశ్రీ చంద్రమౌళి సీతారామకృష్ణ శర్మ పర్యవేక్షణలో పూర్ణాహుతిని సంప్రదాయబద్ధంగా జరిపారు. యాగ సంకలనకర్తలు వల్లూరి బ్రహ్మనాయుడు, అప్పిని సతీష్‌బాబు దంపతులు యాగశాలలో ఆచార్యపూజ, శాంతి కల్యాణంలో పాలుపంచుకున్నారు. నాయకులు పప్పు రాజారావు, డి. కృష్ణంరాజు, పప్పు శంకరరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఉత్సవ నిర్వాహకులను ఆచార్యులు ఘనంగా సత్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య : నడుపూరు నుంచి బర్మాకాలనీకి వచ్చే దారిలో ఖాళీ స్థలంలో ఎక్కడెక్కడి నుంచో మట్టి తెచ్చి గుట్టలుగా పోస్తున్నారు. –అన్నాజీరావు, నడుపూరు, **సమాధానం:** సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటాం. –వెంకటరావు, ఏసీపీ, టౌన్‌ప్లానింగ్, **?:** బీసీ రోడ్డు సీతారామ్‌నగర్, కొత్తగాజువాక గణేశ్‌నగర్‌లో పందుల సంచారం మళ్లీ మొదలైంది. –కామేశ్, గాజువాక, ✔: సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ చేపడతాం. –కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

గోపాలపట్నం, న్యూస్‌టుడే: **?:** జీవీఎంసీ 90వ వార్డు రవీంద్రనగర్‌లో పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. – చినతల్లి, రవీంద్రనగర్, ✔: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. –బుచ్చిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ **?:** జీవీఎంసీ 52వ వార్డు సాకేతపురంలో రోడ్డులో వీధిదీపాలు వెలగడం లేదు. – సూరి, సాకేతపురం, ✔: దీపాల మరమ్మతులు చేపడతాం. – గోవిందరావు, వీధిదీపాల నిర్వాహకులు

స్పందనకు వందనం

మెరుగుపడ్డ కాలువలు

గాజువాక, న్యూస్‌టుడే : ఉక్కు నిర్వాసితకాలనీల్లో వ్యర్థాలతో పేరుకుపోయిన కాలువలను జీవీఎంసీ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ పేరుతో శుభ్రం చేశారు. చినగంట్యాడ, పెదగంట్యాడ, నెల్లిముక్కు కాలనీల్లో కాలువల్లో పూడికను తొలగించడంతో మురుగు ప్రవాహానికి ఆటంకాలు తొలిగాయి.

అ.. అతివ..! ఆ.. ఆరోగ్యం..!!

మహిళా, బాలిక సురక్ష కార్యక్రమాలు షురూ..!

గాజువాకలో ఇలా..	
పట్టణంలో మొత్తం స్వయం సహాయక బృందాలు	8257
సభ్యులు	84,162
ఎస్ఎల్ఎఫ్	247
టీఎల్ఎఫ్	3

అంగన్‌వాడీల్లో..	
మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు: 130	సిబ్బంది: 210

గాజువాక, న్యూస్‌టుడే : ఇటీవల కాలంలో మహిళలకు ఇంటా, బయట పనిఒత్తిడి, మానసిక సమస్యలు ఎక్కువవుతున్నాయి. దీని కారణంగా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుండడంతో వారి జీవన విధానంలో మార్పునకు జీవీఎంసీలోని నగర సామాజిక అభివృద్ధి (యూసీడీ), సమగ్ర శిశు అభివృద్ధి సేవల (ఐసీడీఎస్) విభాగాలు శ్రీకారం చుట్టాయి. దీనిలో భాగంగా గాజువాక పట్టణంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నారు.

కొత్త బంగారు లోకం..: గాజువాక జోన్‌లో వార్డుల వారీగా డ్వాక్రా పొదుపు సంఘాలు, మహిళా సంఘాలను కలుపుకొని అవగాహన కార్యక్రమాలు, విస్తృత ప్రచారాలు చేపడుతున్నారు. రెండు రోజులుగా జోన్ స్థాయిలో టౌన్ లెవెల్ ఫెడరేషన్(టీఎల్ఎఫ్), స్లమ్ లెవెల్ ఫెడరేషన్ (ఎస్ఎల్ఎఫ్) పేరుతో మహిళలకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పోషకాహార ప్రాధాన్యం, రోజువారీ జీవన విధానం, ఒత్తిడి నుంచి ఉపశమన మార్గాలు, స్వయం ఉపాధి, ఆర్థికాభివృద్ధికి వ్యక్తిత్వ వికాస నిపుణులు, బ్యాంకర్లు, ప్రముఖ వైద్యులతో మెరుగైన సూచనలు, సలహాలు ఇప్పిస్తున్నారు.

★ పట్టణంలో 107 సచివాలయాల పరిధిలోనూ మహిళా సమాఖ్యలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇవే కాకుండా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఈనెల 24న జాతీయ బాలికల దినం పురస్కరించుకుని ప్రచార ర్యాలీలు, మానవ హారాలను నిర్వహించి కిశోర బాలికలు, మహిళలకు పలు జాగ్రత్తలను తెలియజేశారు. బాల్య వివాహాలు, మహిళా చట్టాలు, ప్రధానమంత్రి మాతృత్వ యోజన పేరుతోనూ ప్రముఖులతో చర్చలు, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

ఒకటే లక్ష్యం.. ఒకటే గమ్యం..! : సమాజంలో ఏ మహిళా అనారోగ్యంతో మరణించరాదని, ఏ బాలిక అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడకూడదన్న బలమైన విశ్వాసంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో సంయుక్తంగా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ పెందుర్తి సెక్టార్, యూసీడీ విభాగం అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

బాలికలతో సామూహిక ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

నేడు ప్రసన్నగిరి ఆలయ వార్షికోత్సవం

వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న భక్తులు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : బీహెచ్‌పీవీ కూడలిలోని ప్రసన్నగిరి వార్షికోత్సవం గురువారం జరుగుతుందని ఆలయ ఈవో కె.పద్మావతి తెలిపారు. వార్షికోత్సవంలో భాగంగా బుధవారం ప్రసన్నగిరి పరిసర ప్రాంతాల్లో ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను మేళతాళాల నడుమ ఊరేగించారు. స్వామి వారిని సుందరంగా అలంకరించి విశిష్ట పూజలు చేపట్టారు. ప్రసన్నగిరిపై వేంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి, బాల వినాయకస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపడతామని ఈవో తెలిపారు. ఈ సందర్భంగా ప్రసన్నగిరికి విద్యుత్తు దీపాలంకరణ ఏర్పాటు చేశారు.

ట్యాంకర్ల టెర్రర్

నేటి చిత్రం

ఐవోసీ టెర్మినల్ కూడలి మధ్యలో వాటర్ ట్యాంకరు నిలిపి నీటిని తోడుతున్న వైనం

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం ఐవోసీ టెర్మినల్ రోడ్డు కూడలిలోనే వాటర్ ట్యాంకర్లతో నీటి తోలకం జరుగుతుంటోంది. ఒక వాహనం నుంచి ఇంకో వాహనంలోకి నీటిని మారుస్తుంటారు. రోడ్డుపైనే ఈ వాహనాలు ఉంటుండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ఈ వాహనాలు ఇక్కడ నిలవకుండా చూడాలి.

స్వయం సహాయక సంఘాలకు రుణాలు

సభ్యులకు నమూనా చెక్కు అందజేస్తున్న అధికారులు

గాజువాక, న్యూస్‌టుడే: యూకో బ్యాంక్ హెచ్‌జెడ్ఎస్ఎఫ్ విశాఖ బ్రాంచి ఆధ్వర్యంలో గాజువాక జీబీఆర్ కల్యాణ మండపంలో స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.3కోట్ల రుణ పరిమితికి చెందిన శాంక్షన్ లేఖలను అందజేశారు. ఈ సందర్భంగా 18 గ్రూపుల సభ్యులకు నమూనా చెక్కును యూకో బ్యాంక్ డీజీఎం ఎస్.శరవణన్ చేతుల మీదుగా అందజేశారు. చీఫ్ మేనేజర్ ప్రభు ప్రేమ్‌కుమార్, బీఎం కనకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓరోజు.. పరిసరాల పరిశుభ్రత కోసం..

కూర్మన్నపాలెం (తిరుమలనగర్), న్యూస్‌టుడే: సామాజిక బాధ్యతతో వ్యవహరించి పరిసరాలు శుభ్రం చేసుకోవాలని జోన్-9 ఏఎంహెచ్‌వో కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం 87వ వార్డు తిరుమలనగర్ వాకర్ పార్కులో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమలనగర్ సంఘం చేపడుతున్న కార్యక్రమాలు మిగిలిన సంఘాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పరమానందం, సన్యాసిరావు, వసంతరెడ్డి, భద్రరావు, ఉదయ శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, శానిటరీ కార్యదర్శి దేవుడుబాబు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలనగర్ వాకర్స్ పార్కును శుభ్రం చేస్తున్న సంఘ ప్రతినిధులు

సమస్యల పరిష్కారానికి సంప్రదింపులు జరపండి

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రాంతీయ లేబర్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా జాబ్ రొటేషన్ విధానం, పెండింగ్ జీతాలు, ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించే ఉత్తర్వుల రద్దు, హెచ్ఆర్ఏ, విద్యుత్తు ఛార్జీల పెంపు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. యాజమాన్యం తరపున పాల్గొన్న ప్రతినిధులు తమ వాదనలను వినిపించారు. సమస్యల పరిష్కారానికి పరస్పర సంప్రదింపులు కొనసాగించాలని, తదుపరి సమావేశంలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని ప్రాంతీయ కార్మిక కమిషనర్ సూచించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో యాజమాన్యం తరపున సువేందుఖర్, శంకర్, సుందర్, కార్మిక నాయకులు కె.ఎస్.ఎన్.రావు, డి.ఆదినారాయణ, మాటూరి రాము, పి.వి.రమణమూర్తి, జె.అయోధ్యరాము తదితరులు పాల్గొన్నారు.

హమ్మయ్య చెత్త తొలగించారు

ఈనాడు కథనానికి స్పందన

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : బీహెచ్‌పీవీ విద్యుత్తు ఉపకేంద్రం ముందు బీహెచ్‌పీవీ మీదుగా శీలానగర్ వెళ్లే రహదారి సేవామార్గంలోని కాలువలో చెత్తను బుధవారం ఉదయం జీవీఎంసీ యంత్రంతో తొలగించారు. చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు నిల్చిపోవడంతో బుధవారం 'ఈనాడు'లో 'చెత్త ఈ తీరు... వెళ్లేనా నీరు' శీర్షికతో కథనం ప్రచురించడంతో స్పందించిన అధికారులు యంత్రంతో చెత్తను తొలగించారు. చెత్త తొలగించడంతో అటుగా ప్రయాణించే వారు ఆనందం వ్యక్తం చేశారు.

ఉచిత శిక్షణ వినియోగించుకోవాలి

సింధియా, న్యూస్‌టుడే : గ్రామీణ యువతకు ఉచిత వసతి, శిక్షణ, ఉపాధికి ఫిబ్రవరి 3వ తేదీలోగా అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపాలని విశాఖపట్నంలోని సెట్స్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన 27 ఏళ్ల వయసు ఉన్న గ్రామీణ యువత అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొంది. పదో తరగతి, ఇంటర్, డిప్లమో పూర్తయిన వారికి 3 నెలలపాటు మెరైన్ ఫిట్టర్, కంప్యూటర్ సీఎన్‌సీ కోర్సుల్లో నైపుణ్య శిక్షణ ఉంటుందని సంస్థ సీవోవో గోపీకృష్ణ శివ్వం విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు సింధియా దరి తమ కార్యాలయంలో గాని, 7794840934, 8331901237, 8688411100 ద్వారా సంప్రదించాలని కోరారు.

విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని వినతి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని 87వ వార్డు వైకాపా నాయకులు గోవింద్, శ్రీను, దామోదర్, దానప్పలు వడ్లపూడి సబ్‌స్టేషన్ ఏఈ వీర్రాజుకు వినతిపత్రం సమర్పించారు. గవరవీధి, వడ్లపూడి సీడబ్ల్యూసీ కూడలిలోని రోడ్డుకు అడ్డంగా విద్యుత్తు స్తంభం ఉండడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతోందన్నారు. విద్యుత్తు నియంత్రికలకు రక్షణ ఏర్పాటు చేయాలని కోరారు. స్తంభం తరలించేందుకు చర్యలు తీసుకుంటామని ఏఈ హామీ ఇచ్చినట్లు వీరు తెలిపారు.

జాబ్ రొటేషన్ విధానానికి టీఎన్‌టీయూసీ వ్యతిరేకం

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన జాబ్ రొటేషన్ విధానాన్ని తెలుగునాడు స్టీల్ వర్కర్స్ యూనియన్ (టీఎన్‌టీయూసీ) తీవ్రంగా అభ్యంతరం తెలుపుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ మేరకు ఉక్కు సీఎండీ కార్యాలయానికి గురువారం లేఖ అందజేసినట్లు తెలిపారు. ఉక్కు కర్మాగారం వంటి ప్రమాదకర పరిశ్రమలో ప్రత్యేక సాంకేతిక నైపుణ్యం అత్యంత కీలకమన్నారు. బలవంతపు ఉద్యోగ మార్పుల వల్ల సాంకేతిక నైపుణ్యాలకు నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రమాదాలు జరిగి ఉత్పాదకత తగ్గుదలకు దారితీస్తాయన్నారు. ఈ విధానంలో కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా అమలు చేయడంతో పరిశ్రమలో అసంతృప్తి, అశాంతి నెలకొనే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి పెదమడక కాలనీలోని శ్రీ మాతా దుర్గాభవాని ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం మూడో వార్షికోత్సవాల్లో భాగంగా భక్తులు సంతానలక్ష్మి, కల్యాణలక్ష్మి, నూకాలమ్మలకు పసుపు, కుంకుమలను సమర్పించారు. శ్రీ బ్రొమాంబ పారాయణ సేవాసమితి ఆధ్వర్యంలో పారాయణం చదివి వినిపించారు. ఆలయ ధర్మకర్త బల్ల పైడిరాజు, ప్రతినిధులు కరణం అప్పారావు, బి. తరుణ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వోబీ పనుల్లో కదలిక

జూన్‌లోపు అందుబాటులోకి...

అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్), న్యూస్‌టుడే : ఆటోనగర్‌కు డీబ్లాక్ వద్ద రైల్వే క్రాసింగ్ సమస్య ఎట్టకేలకు కొలిక్కి వచ్చేలా ఉంది. ఆర్‌వోబీ పనుల్లో కదలిక రావడంతో జూన్ లోపు అందుబాటులోకి వస్తుందని పారిశ్రామికవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి గేటు పడితే సుమారు 20 నిమిషాల వరకు వందలాది వాహనాలు నిలిచిపోతాయి. దీంతో అటుగా ప్రయాణమంటేనే హడలిపోయేవారు. సమస్యను అప్పట్లో పారిశ్రామికవేత్తలు రైల్వే దృష్టికి తీసుకెళ్లడంతో వారు క్రాసింగ్ ప్రాంతంలో వంతెన నిర్మాణం చేశారు.

సుమారు 10 ఏళ్ల క్రితం నిర్మాణం పూర్తయింది. క్రాసింగ్ నుంచి ఇరువైపుల రోడ్డుకి వంతెనను అనుసంధానం చేయడం రాష్ట్ర ప్రభుత్వం పని. నిధులు లేవంటూ పనులు చేయక పోవడంతో స్థానిక పారిశ్రామికవేత్తలు(ఐలా) ప్రస్తుత, పాత సంఘాల ప్రతినిధులు సమస్యను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలు, పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం సేతుబంధు పథకంలో ఆటోనగర్ వంతెన నిర్మాణానికి రూ. 17.23 కోట్లు నిధులు కేటాయించింది.

గేటుకు ఒకవైపు దాదాపు చివరి దశకు చేరుకున్న నిర్మాణం

పనులకు తొలగిన ఆటంకాలు..

★ 2024 ఫిబ్రవరి 23న పనులకు వైకాపా ప్రభుత్వంలో భూమిపూజ జరిగింది. కొన్ని అడ్డంకులు రావడంతో పనుల్లో జాప్యం జరిగింది. అడ్డంకులు తొలగడంతో అప్పటి నుంచి పనులు చురుగ్గా జరిగాయి. గత ఏడాది జనవరికి స్తంభాలు ఓ మోస్తారు ఎత్తుకు రాగా, ఫిబ్రవరికి ఒక వైపు, ఏప్రిల్‌కి వంతెనకు ఇరువైపుల స్తంభాల నిర్మాణం దాదాపు పూర్తయింది.

★ ఆ తర్వాత తరచూ వర్షాలు పడటంతో పనులు నత్తనడకన సాగాయి. ఇదే సమయంలో ఆర్‌వోబీ నిర్మాణానికి అడ్డంగా విద్యుత్తు స్తంభాలు ఉండటంతో వాటిని తొలగించేందుకు అప్పట్లో పారిశ్రామికవేత్తలు విద్యుత్తు అధికారులను సంప్రదించారు. స్తంభాలు తొలగించి పనులు ప్రారంభమైనప్పటికీ చురుగ్గా పనులు జరగలేదు. వంతెన నిర్మాణ ప్రాంతంలో కొందరు నివాసం ఉన్నారు. వారు సైతం పనులు జరగాలంటే తమకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేయడంతో పనులకు మళ్లీ గ్రహణం పట్టింది.

★ ఇటీవల అధికారులు వారికి కొంత భరోసా కల్పించడంతో పనులకు ఆటంకాలు తొలిగాయి. ఎటువంటి ఆటంకాలు లేకుండా పనులు జరిగితే ఐదు నెలల్లో ఆర్‌వోబీ పూర్తి చేస్తామని గుత్తేదారు ఇటీవల ఉన్నతాధికారుల వద్ద హామీ ఇచ్చారని సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏపీఐఐసీ కమిషనర్ కిశోర్ ప్రకటించారు. దీంతో పారిశ్రామికవేత్తలు హర్షం వ్యక్తం చేశారు. అవకాశం ఉంటే మరింత ముందుగా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తామని కిశోర్ పేర్కొన్నారు.

మెరుగైన రవాణా సేవలే లక్ష్యం

అగనంపూడి, న్యూస్‌టుడే : వాహనదారులకు మెరుగైన రవాణా సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆర్టీవో వి.జయప్రకాశ్ తెలిపారు. అగనంపూడిలో కార్యాలయం ఏర్పాటై తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన తొమ్మిదేళ్లలో 1,23,150 వాహనాలకు వివిధ రకాల సేవలు అందించామన్నారు. లారీ యజమానుల సంఘ ప్రతినిధులు నెల్లి శ్రీనివాసరావు, లక్కరాజు గోవిందరాజు, పీకె ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు పల్లా కార్తిక్, తెదేపా నాయకులు బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎవరి నెత్తిన పడతాయో..

దర్పణం

వుడాకాలనీ (గాజువాక), న్యూస్‌టుడే : రద్దీ మార్గాల్లో ఇనుప చువ్వలతో వెళుతున్న వాహనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మంగళవారం పెదగంట్యాడ నుంచి సమతానగర్ మీదుగా టాటాఏస్ వాహనంపై ఇనుప చువ్వలతో లోడును తరలించడం వాహనదారులకు వణుకు పుట్టించింది. దారి మధ్యలో స్పీడు బ్రేకర్లు, గుంతల వల్ల ఊగుతూ వాహనం వెళ్లగా ఎవరి నెత్తిన చువ్వలు పడతాయోనని అంతా భయపడ్డారు. ఇలాంటి వాహనాలు నిబంధనలు పాటించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

మొక్కే.. ప్రమాద సూచిక..

ఫోకస్

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం సేవా రహదారి మల్కాపురం బస్టాపు వద్ద పెద్ద గొయ్యి తవ్వేసి వదిలేశారు. దూరం నుంచి వచ్చే వాహన చోదకులకు సమీపానికి చేరువైతేగాని కనిపించడం లేదు. వాహనదారులు అప్రమత్తం కావాలని స్థానికులు అక్కడ కొన్ని మొక్కలు వేశారు. అయితే శాశ్వత చర్యలు తీసుకోవాలి.

నిత్యం ట్రాఫిక్ కష్టాలే..

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : శీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి ముందు రోడ్డులో నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఆసుపత్రికి నిత్యం వందలాది వాహనాలు వస్తుంటాయి. అటుగా ఆటోనగర్, వడ్లపూడి వైపు వేలాదిగా వాహనాలు వెళ్తుంటాయి. ఇటువంటి రద్దీ ఉన్న ఈ రహదారిలో రోడ్డుపైనే చిల్లర దుకాణాలు ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో కారు పార్కింగ్ లేకపోవడంతో కార్లు మొత్తం రోడ్డుపైనే నిలిపేస్తుంటారు. దీంతో రోజూ వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నాయి. అధికారులు స్పందించి రోడ్డుపై అనధికార పార్కింగ్, దుకాణాలను తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ భారీ చక్రాలు కదిలేదెప్పుడో?

న్యూస్‌టుడే, సింధియా : పారిశ్రామిక ప్రాంతం కొత్త నక్కవానిపాలెంలో నెలల తరబడి సేవా రహదారిపై నిలిపిన భారీ చక్రాలను ఎప్పుడు కదిలిస్తారోనని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భూగర్భ విద్యుత్తు తీగల పనులు నత్తనడకన సాగుతున్నాయని వాపోతున్నారు. సంబంధిత విభాగం సిబ్బంది కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు దుకాణదారులు, అటు వాహన చోదకులు ముఖ్యంగా రాత్రిపూట ప్రమాదాల బారిన పడుతున్నామని చెబుతున్నారు. తక్షణం ఈ భారీ చక్రాలను తరలించాలని కోరుతున్నారు.

పడకముందే పట్టించుకోండి..

క్లిక్ క్లిక్

కరాస, న్యూస్‌టుడే : కంచరపాలెం నుంచి ఎన్ఏడీ వరకు ఉన్న బీఆర్టీఎస్ రహదారిపై కంచరపాలెం రైతుబజారు సమీపంలో ఓ విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగి ఉంది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఎవరిమీద అయినా పడే ప్రమాదం ఉంది. పడక ముందే పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులతో నిర్వాహకులు

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడిలోని శ్రీ శిర్డీసాయి ధ్యానమందిరం 25వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ నృత్య కళాంజలి సంప్రదాయ అకాడమీ, లయ డ్యాన్స్ అకాడమీల ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన చేశారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ మనీషా త్రిపాఠితో పాటు అధిక సంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త కె.వెంకటరమణారెడ్డి, సభ్యులు డి.వ్యాసశర్మ, శంబుడు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు జిల్లాలోని మింది, దువ్వాడ, లంకెలపాలెం, గాజువాక, కొత్త గాజువాక పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు ఉష్ణోగ్రతలు, ఫ్రిజ్‌లు పరిశీలించారు. ప్రతిరోజు కోల్డ్ స్టోరేజ్ యూనిట్ రిజిస్టర్‌లో ఉష్ణోగ్రత నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఓపీ సేవలు, అభ ఐడీ రిజిస్ట్రేషన్, ఏఎన్ఎం సేవలు గురించి సమీక్ష చేశారు. గర్భిణుల సేవలు నమోదు చేయాలని సూచించారు.

దువ్వాడ యూపీహెచ్‌సీలో దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు

ముగ్గురు అంతరాష్ట్ర నిందితుల అరెస్టు

గాజువాక, న్యూస్‌టుడే : నగర వ్యాప్తంగా ఇళ్ల తాళాలు పగులగొట్టి నేరాలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న మహారాష్ట్రకు చెందిన ముగ్గురు అంతరాష్ట్ర నిందితులను సౌత్ సర్కిల్ క్రైం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. గాజువాక సౌత్ సబ్ డివిజన్ క్రైం సీఐ కె.శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గత ఏడాది ఆగస్టులో దువ్వాడ పీఎస్ పరిధిలోని శాతవాహననగర్‌కు చెందిన సిరపనశెట్టి శ్రీనివాసరావు కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. ఆ తర్వాత వచ్చి చూస్తే తాళం పగలగొట్టి ఆగంతకులు బీరువాలోని 6 తులాల బంగారు ఆభరణాలు, రూ.2.50 లక్షలు తస్కరించుకుపోయినట్లు గుర్తించారు. దువ్వాడ క్రైం పోలీసులకు బాధితులు అప్పుడే ఫిర్యాదు చేయగా.. విచారణ జరిపిన క్రైం సిబ్బంది నిందితులు మహారాష్ట్రకు చెందిన వారని గుర్తించారు. అక్కడికి వెళ్లి షోలాపూర్‌కు చెందిన పంచాక్షరి సంగయ్యస్వామి(38), అంగద్ వాల్మీకి బండగర్ (33), ప్రవీణ్ రాధాకిషన్ నిమిశే(40)లను అరెస్టు చేశారు. వీరు ముగ్గురు గతంలో ఆరిలోవలో ఓ ఇంటి తాళాలు పగలగొట్టి కొంత బంగారం కాజేసినట్లు విచారణలో తేలింది. నిందితుల నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు. క్రైం డీసీపీ లతామాధురి, ఏసీపీ ఎ.నర్సింహమూర్తి పర్యవేక్షణలో క్రైం సీఐ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న క్రైం సీఐ శ్రీనివాసరావు

గోపాలపట్నంలో సినిమాలు	
శ్రీనరసింహ	మన శంకర వరప్రసాద్‌గారు
నరసింహ	అనగనగా ఒకరాజు
మౌర్య	నారీనారీ నడుమ మురారి

(c) eenadu

ఈనాడు జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు నేడు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాస్థాయి జూనియర్ కళాశాలల ప్రతిభా పాటవ పోటీలకు రంగం సిద్ధమైంది. విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఏజీఎల్ డిగ్రీ కళాశాలలో గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానున్నాయి. గత నాలుగు నెలలుగా విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పరిధిలో వివిధ కేంద్రాల్లోని 16 కళాశాలల్లో వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో కళాశాల స్థాయిలో(ప్రభుత్వ, ప్రైవేటు) పోటీలు జరిగాయి. ప్రతి నెలా ఒక్కో కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది బహుమతులు అందుకుని జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. విజయనగరం, రాజాం, పాలకొండ, సాలూరు, పార్వతీపురం, బొబ్బిలి, గజపతినగరం కేంద్రాల్లోని 16 కళాశాలల నుంచి విద్యార్థులు సిద్ధమయ్యారు. గురువారం ఉదయం 9 గంటలకల్లా విద్యార్థులు వేదిక వద్దకు చేరుకోవాలి. పోటీల అనంతరం జిల్లా స్థాయి విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బార్ల కేటాయింపునకు దరఖాస్తుల స్వీకరణ

ఫిబ్రవరి 5న లాటరీ ప్రక్రియ

	బార్లు	ధర (రూ.లక్షల్లో)
విజయనగరం	08	55
బొబ్బిలి	01	55
రాజాం	02	35

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: బార్ల కేటాయింపులో భాగంగా ప్రభుత్వం రీ-నోటిఫికేషన్ జారీ చేసింది. జిల్లాకు సంబంధించి గతంలో 28 బార్ల మంజూరుకు దరఖాస్తులు ఆహ్వానించగా.. 17 కేంద్రాలే ఏర్పాటయ్యాయి. తాజాగా పట్టణాల్లో మిగిలిన 11 బార్లను పెట్టుకునేందుకు అవకాశం కల్పించింది. వచ్చేనెల 4వ తేదీ సాయంత్రం ఆరు గంటల్లోపు విజయనగరంలోని అబ్కారీ శాఖ జిల్లా కార్యాలయానికి వివరాలు అందించాలి. 5న కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ తీస్తారు. సందేహాలకు 94409 02362, 94409 02361, 94409 02360ను సంప్రదించవచ్చని శాఖ జిల్లా అధికారి శ్రీనాథుడు తెలిపారు.

గ్రూప్స్‌లో మెరిశారు.. విజయంతో మురిశారు..

చిన్నచిన్న ఉద్యోగాలు వదులుకున్నది కొందరు.. విధులు నిర్వర్తిస్తునే సాధన విడవనది మరికొందరు. కావాల్సిన కొలువు కోసం త్యాగాలు చేశారు.. ఏళ్లుగా శ్రమించారు.. అనుకున్నది సాధించారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ఫలితాల్లో ఉమ్మడి జిల్లా అభ్యర్థులు ప్రతిభ చూపారు. వారిలో కొందరి విజయప్రస్థానమిది.

లక్ష్యం కోసం నాలుగేళ్ల సాధన

దత్తిరాజేరు: ఎప్పటికైనా ఉన్నతోద్యోగం సాధించాలి.. ఆ పట్టుదలే ఎస్.చింతలవలసకు చెందిన **అల్లి వాసు** ఉప తహసీల్దారు అయ్యేలా చేసింది. పదో తరగతి వరకు దత్తి గ్రామంలో తాతగారి ఇంటి వద్ద చదువుకున్నారు. తండ్రి బంగారునాయుడు ఆర్ఎంపీ. వాసుకు 2019లో కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చినా చేరలేదు. 2022లో రైల్వేలో గ్రూప్-డి కొలువు సాధించారు. అనుకున్న లక్ష్యానికి దూరమవుతున్నాననే ఉద్దేశంతో కొద్ది రోజులకే దాన్ని విడిచిపెట్టి నాలుగేళ్లు గ్రూప్స్‌నకు సాధన చేశారు. అమ్మమ్మ, తాతయ్యల ప్రోత్సాహం, అమ్మానాన్నల స్ఫూర్తే ఈ విజయానికి కారణమని చెప్పారు.

డీఏ కొలువు వదిలి.. డీటీగా ఎదిగి

మెంటాడ: పిట్టాడ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సిరిపురం కృష్ణమూర్తి, సత్యవతిల కుమార్తె **రేణుక** మొదటి నుంచి గ్రూప్స్ సాధించాలనే కల. దీంతో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఉద్యోగానికి రాజీనామా చేసి మరీ గ్రూప్స్‌నకు సిద్ధమయ్యారు. 2023లో జరిగిన గ్రూప్-1 ఇంటర్వ్యూను సైతం పూర్తి చేశారు. అవకాశం త్రుటిలో తప్పినా.. కుంగిపోకుండా పట్టుదలతో చదివి నేడు ఉప తహసీల్దారు ఉద్యోగానికి ఎంపికయ్యారు.

ఈ ఉపాధ్యాయుడు.. ఎక్సైజ్ ఎస్ఐ

గజపతినగరం: ఇటీవల మెగా డీఎస్సీలో మూడు ఉద్యోగాలకు ఎంపికైన వేమలి గ్రామానికి చెందిన **కొప్పల లక్ష్మణరావు** కృష్ణా జిల్లా పులిగెడ్డ గురుకుల పాఠశాలలో పీజీటీ గణితం ఉపాధ్యాయుడిగా చేరారు. గ్రూప్ 2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు. వీరిది వ్యవసాయ కుటుంబం.

పోలీసు.. పట్టువదలని విక్రమార్కుడు

దత్తిరాజేరు: కోమటిపల్లికి చెందిన **సుంకరి సురేష్** అసిస్టెంటు సెక్షన్ అధికారి ఉద్యోగాన్ని సంపాదించారు. చింతలవలస 5వ బెటాలియన్‌లో 2010 నుంచి కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఎస్ఐగా గానీ, గ్రూప్-2 ఉద్యోగిగా గాని పనిచేయాలని పట్టుదల సురేష్‌ది. దీంతో విధులు నిర్వర్తిస్తునే.. మరోవైపు పోటీ పరీక్షలకు సాధన చేశారు. తల్లిదండ్రులు లక్ష్మి, అప్పన్న వ్యవసాయం చేస్తూ కుమారుడిని కష్టపడి చదివించారు.

సాఫ్ట్‌వేర్ వదిలి... డీటీగా నిలిచి..

చీపురుపల్లి గ్రామీణం: దేవరపొదిలాం గ్రామానికి చెందిన **గుణిదాపు సురేష్** గ్రూప్స్ సాధన కోసం ఓ ప్రముఖ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి రాజీనామా చేశారు. నేడు డిప్యూటీ తహసీల్దారుగా ఎంపికయ్యారు. తల్లిదండ్రులు సింహాచలం, వెంకటలక్ష్మి. వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూనే పిల్లలను ఉన్నతంగా చదివించారు.

నాడు వదులుకున్నా... నేడు వరించింది..

పాలకొండ: పాలకొండ మండలం వాటపాగు గ్రామానికి చెందిన **గొర్లె రాంబాబు** ఏఎస్‌వో పోస్టు సాధించారు. 2008లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపికై ప్రస్తుతం పాలకొండ పట్టణంలో పనిచేస్తున్నారు. 2010లో గ్రూప్ 2లో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. తన తరువాత ఓ యువకునికి ఉద్యోగం అత్యవసరం కావడం, అప్పటికే తాను ఉపాధ్యాయుడిగా పనిచేస్తుండడంతో అప్పట్లో ఆ కొలువు వదులుకున్నారు. ఈయన తల్లిదండ్రులు రెయ్యమ్మ, దుర్గారావులకు వ్యవసాయమే జీవనాధారం.

సీఎంల ప్రశంసలు పొందినంత ప్రతిభ

చీపురుపల్లి గ్రామీణం: పెదనడిపల్లికి చెందిన **టొంపల రాంబాబు** ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యారు. నాలుగేళ్ల క్రితం పోస్టల్‌శాఖ భర్తీ చేసిన ఉద్యోగాల్లో బీపీఎంగా ఎంపికై ప్రస్తుతం నిమ్మలవలసలో విధులు నిర్వర్తిస్తున్నారు. రాంబాబు 8వ తరగతిలో ఉన్నప్పుడు 20 సూత్రాల పథకంపై అనర్గళంగా మాట్లాడి అప్పటి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి నుంచి పురస్కారం అందుకున్నారు. పదిలో చూపిన ప్రతిభకు 2015లో ప్రస్తుత సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పురస్కారం పొందారు. త్రుటిలో గ్రూప్ 1 అవకాశం కోల్పోయిన ఆయన ఆత్మవిశ్వాసంతో గ్రూప్2కు సిద్ధమై అనుకున్నది సాధించారు.

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికైన రాంబాబుకు మిఠాయి తినిపిస్తున్న తల్లి సన్యాసమ్మ, పిన్ని రమణమ్మ

ఉమ్మడి జిల్లాలో ఇలా..

పరీక్ష	రాసినవారు	అర్హత
ప్రాథమిక	25,181	21,043
ప్రధాన	6,565	5,292

ఫలితాల్లో మనోళ్ల సత్తా

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్(ఏపీపీఎస్సీ) విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో ఉమ్మడి జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్రవ్యాప్తంగా 899 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారు. ప్రాథమిక పరీక్ష 2024 ఫిబ్రవరి 5న, మెయిన్స్ 2025 ఫిబ్రవరి 23న జరిగింది. అబ్కారీ ఎస్సై, జూనియర్ సహాయకులు, జూనియర్ అకౌంటెంట్, ఏఎస్‌వో, అసిస్టెంట్ సెక్షన్ అధికారి, డిప్యూటీ తహసీల్దార్లుగా పలువురు ఉద్యోగాలు కైవసం చేసుకున్నారు.

రెండు ఉద్యోగాలు వదులుకుని..

సంతకవిటి: జీఎన్ పురం పంచాయతీ పరిధిలోని పనసపేట గ్రామానికి చెందిన **సింగిపురపు బలరాంనాయుడు** గ్రూప్స్ కోసం రెండు ఉద్యోగాలను వదులుకుని మరీ సాధన చేశారు. 2018లో విజయవాడ సిటీ పోలీసు స్టేషన్‌లో సివిల్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించారు. 2023లో దానికి రాజీనామా చేశారు. 2024లో శ్రీకాకుళం కోర్టులో ఉద్యోగం వచ్చినా దాన్నీ వదులుకున్నారు. ప్రస్తుతం గ్రూప్2లో ఓపెన్ కేటగిరిలో సబ్ రిజిస్ట్రార్ పోస్టుకు ఎంపికయ్యారు. నమ్మకం, పట్టుదల, లక్ష్యం పెట్టుకుని చదవటం వల్లే ఇది సాధ్యమైందని చెబుతున్నారు.

నేడు వైద్య శిబిరం

విజయనగరం అయ్యన్నపేట: 18 ఏళ్లలోపు వయసున్న గ్రహణ మొర్రి బాధితులకు విజయనగరంలోని ఘోషాసుపత్రి సమీపంలో ఉన్న బాలల సత్వర చికిత్స కేంద్రంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పిల్లల వైద్యనిపుణురాలు కె.భవ్యశ్రీ తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొంటారని, పరీక్షల అనంతరం ఉచితంగా శస్త్ర చికిత్సలకు అవకాశం కల్పిస్తామన్నారు. అవసరార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

30న ఉద్యోగ మేళా

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: విజయనగరంలోని శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 30న మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ప్రబంధకుడు ప్రశాంత్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీలో ఉత్తీర్ణత సాధించి, 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు గలవారు అర్హులన్నారు. 18 బహుళజాతి సంస్థలు కొలువులు ఇవ్వనున్నాయని, వివరాలకు 80994 61303, 79898 26953ను సంప్రదించాలని కోరారు.

31న పింఛన్ల పంపిణీ

మయూరి కూడలి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పథకం కింద ఫిబ్రవరి నెలకు సంబంధించి ఈనెల 31నే నగదు అందించనున్నట్లు డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ తెలిపారు. ఒకటో తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లాలోని 2,70,753 మందికి రూ.114.99 కోట్లు విడుదలయ్యాయని, సచివాలయాల ద్వారా అందిస్తామని చెప్పారు.

అమ్మవారికి ఉయ్యాల కంబాల

ఉత్సాహం నిండుగా.. ఉయ్యాల కంబాల

మక్కువ, న్యూస్‌టుడే: శంబర పోలమాంబ అంపకోత్సవ కార్యక్రమం బుధవారం కన్నులపండువగా సాగింది. ఘటాలను ప్రత్యేకంగా అలంకరించి చదురుగుడి నుంచి యాత్రా స్థలానికి మేళతాళాలతో తీసుకువచ్చారు. అక్కడ ఉన్న గద్దెలో అమ్మవారి ఘటాలకు ప్రత్యేక పూజలు చేశారు. పాలచావిడితో ఘటాలకు ఉయ్యాల కంబాల నిర్వహించారు. వనం గుడికి తప్పెడుగుళ్లు, సాంస్కృతిక పాటలతో ముందుకు సాగారు. ఫిబ్రవరి 3న మారు జాతర జరగనుంది.

విజయం వైపు పరుగు తీశాయి

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని బల్లంకి గ్రామంలో మరిడిమాంబ జాతర సందర్భంగా బుధవారం ఎడ్ల పరుగు పోటీలు నిర్వహించారు. నరసయ్యపేటకు చెందిన ముమ్మన బాలకృష్ణ, ఎం.కోటపాడుకు చెందిన పాగల రవి, వల్లంపూడి సిద్ధి వినాయకులకు చెందిన ఎడ్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. సర్పంచి బల్లంకి వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు గొంప తులసి, నిర్వాహకులు బహుమతులు అందజేశారు. వేపాడలో పరదేశమ్మ - ముత్యాలమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన టైరు బళ్ల పోటీల్లో వేపాడకు చెందిన ఆదపురెడ్డి రమణ విజేతగా నిలిచారు.

నయా మోసాలు.. నమ్మొద్దు నిరుద్యోగి

☛ నగరంలోని రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో నిరుద్యోగ యువకుడికి టెలిగ్రామ్ యాప్ ద్వారా విదేశీ ఫోన్ నంబరుతో ఒక వ్యక్తి పరిచయమయ్యాడు. వర్క్‌ఫ్రం హోం ఉద్యోగం ఇప్పిస్తామంటూ మొబైల్‌కు రూ.100 రీఛార్జి చేయమన్నాడు. పలు టాస్కులు ఇస్తామని రూ.2,85,265 దోచేశాడు.

☛ ఇన్‌స్టాగ్రామ్‌లో ఉద్యోగ ప్రకటన చూసి విజయనగరం జిల్లాకు చెందిన ముగ్గురు యువకులు ఉత్సాహం చూపారు. మోసగాళ్లు వీరిని మయన్మార్ తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టి ఆన్‌లైన్‌లో సైబర్ మోసాలు చేయించారు. కేంద్రం చొరవతో యువకులు బయటపడ్డారు.

☛ హోటల్ రివ్యూ పేరిట రేటింగ్ ఇస్తే కమీషన్ ఇస్తామన్న ప్రకటన చూసి విజయనగరం గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడొకరు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కాడు. తొలుత వారే యువకుడి బ్యాంకు ఖాతాకు రూ.5 వేలు చెల్లించారు. ఆ తర్వాత ఆయన నుంచి రూ.1.82 లక్షలు గుంజేశారు.

ఉమ్మడి జిల్లాలో ఈ తరహా నేరాలు పెరుగుతున్నాయి. నిరుద్యోగులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు వల విసురుతున్నారు. నకిలీ యాప్‌లతో నిలువునా ముంచేస్తున్నారు. -ఈనాడు, విజయనగరం

సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు

ఉద్యోగావకాశాలు కల్పిస్తామని వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్, ప్రత్యేక యాప్‌ల ద్వారా ప్రకటనలిస్తున్నారు. వర్క్ ఫ్రం హోం అని నమ్మబలుకుతారు. ఇంటర్వ్యూ నిర్వహించి.. విద్యార్హత ధ్రువపత్రాలు తీసుకుంటున్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచి నిరుద్యోగులను ఝార్ఖండ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని మారుమూల ప్రాంతాలకు తీసుకెళ్తున్నారు. అక్కడ రహస్య ప్రదేశాల్లో మరికొంత మందికి వల విసురుతున్నారు. వారి ద్వారా ఆన్‌లైన్‌లో ఉద్యోగాల ప్రకటన జారీ చేయిస్తున్నారు. ఏ భాష మాట్లాడే వారైతే ఆ ప్రాంతవాసులను నమ్మించి ఉచ్చులోకి దించుతున్నారు.

లింక్ నొక్కితే ఖాతా ఖాళీ

యూపీఐ ఖాతాలు తెరిపించి మరీ నగదు కాజేస్తున్నారు. ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో లాభాలు ఎరచూపి మహిళలనూ మోసగిస్తున్నారు. ఏపీకే లింక్ పంపి వ్యక్తిగత సమాచారం చోరీ చేస్తున్నారు. ఉద్యోగాలు, రుణాలిప్పిస్తామని మాయ మాటలు చెబుతున్నారు.

గతేడాది రెండు జిల్లాల్లో ఉద్యోగాల పేరిట నమోదైన కేసులు: విజయనగరం: 5 మన్యం : 10

తస్మాత్ జాగ్రత్త

- ఆస్తి పత్రాలు తాకట్టు పెడితే పెద్ద మొత్తంలో అప్పులిస్తామంటూ నమ్మించి మోసం చేస్తారు.
- ఖాతాలో డబ్బు వేస్తారు. ఆ తర్వాత మీ ఖాతాలోని నగదు మాయం చేస్తారు.
- పార్సిల్ తీసుకోండంటారు. వద్దంటే ఆర్డర్ క్యాన్సిల్ చేయమంటారు. డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలు అడుగుతారు. ఓటీపీ చెప్పమంటారు. ఈ అంటే ఖాతా ఖాళీ చేసేస్తారు.
- క్యూఆర్ కోడ్ స్కాన్ చేయమంటారు. ఆ ఖాతాకు సంబంధించిన సమస్త సమాచారాన్ని తస్కరిస్తారు. ఇలాంటి మోసాలపై నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి.

- ఏఆర్ దామోదర్, ఎస్పీ, విజయనగరం

కన్నోళ్లలా స్పందిస్తారు.. కన్నీళ్లు తుడుస్తారు

'నగరానికి చెందిన పదహారేళ్ల బాలుడు ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. బాధితులు 1098కు కాల్ చేశారు. సిబ్బంది అప్రమత్తమై.. పోలీసులు, క్షేత్రస్థాయి ఉద్యోగుల సాయంతో వివరాలు సేకరించారు. దేశంలో ఉన్న మిగిలిన డీసీపీయూ(డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్)లకు సమాచారం అందించారు. ఈక్రమంలో రాంచీలో ఉన్నట్లు గుర్తించి, తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. మరో బాలుడు తెలంగాణ రాష్ట్రం జడ్చర్లకు వెళ్లిపోగా.. వెతికి తీసుకొచ్చారు'

- న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

విజయనగరంలో విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న అధికారులు

తెలిసీ తెలియని వయసు.. ఇంట్లో ఇబ్బందులు.. పాఠశాలల్లో సమస్యలు.. సామాజిక మాధ్యమాలకు బానిస కావడం.. తదితర కారణాలతో కొందరు పిల్లలు ఇళ్ల నుంచి వెళ్లిపోతున్నారు. ఇంకొందరు తప్పిపోతున్నారు. ఇలాంటి సమయాల్లో అండగా నిలుస్తున్నారు చైల్డ్ లైన్ సిబ్బంది. కన్నోళ్లలా మారి.కన్నీళ్లు తుడుస్తున్నారు.

తప్పిపోయినా..

కేవలం కాల్స్‌తోనే కాకుండా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జాతర్లు, రద్దీ ప్రాంతాల్లో తప్పిపోయిన వారికి అండగా నిలుస్తున్నారు. తొలుత వారికి తాత్కాలిక ఆశ్రయం కల్పిస్తారు. ఆహారం, వైద్య సాయం అందిస్తారు. అనంతరం కౌన్సెలర్లు చిన్నారులతో స్నేహ పూర్వకంగా మాట్లాడి కుటుంబ సభ్యుల గురించి తెలుసుకుంటారు. వారి సమాచారం మేరకు తల్లిదండ్రుల వద్దకు చేర్చుతున్నారు. ఇలా 20 మందికి అండగా నిలిచారు.

బాధితులకు పిల్లలను అప్పగిస్తున్న చైల్డ్‌లైన్

అన్నివిధాలా అండగా..

ఆపదలో ఉన్న బాలలకు 1098 సంజీవనిలా మారుతోంది. ఈ టోల్‌ఫ్రీ నంబరును సంప్రదించగానే అధికారులు వెంటనే అప్రమత్తమై కుటుంబాల దరి చేర్చుతున్నారు. గత రెండేళ్లలో ఇలా 28 కేసులను పరిష్కరించినట్లు చెబుతున్నారు.

స్నేహపూర్వకంగా ఉండాలి..

తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండాలి. ఎటువంటి ఇబ్బందులున్నా వెంటనే చెప్పే విధంగా చూసుకోవాలి. వారు ఏఏ రంగాల్లో ఆసక్తి చూపుతున్నారో గ్రహించాలి. మార్కులు, ర్యాంకుల పేరుతో ఒత్తిడి తీసుకు రావొద్దు. ముందుగానే సమస్యలు గుర్తించి మాకు తెలియజేస్తే కౌన్సెలింగ్ ఇస్తాం. ఆర్థిక కష్టాలు వెంటాడితే చిల్డ్రన్స్ హోమ్, ప్రభుత్వ వసతిగృహాల్లో చేర్పిస్తాం.

- టి.విమలారాణి, ఐసీడీఎస్ పథక సంచాలకురాలు

పాసు పుస్తకాల్లో దిద్దుబాటుకు అవకాశం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: కొత్త పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పులు సరిచేయడానికి తహసీల్దార్ల లాగిన్‌లో ఐచ్ఛికం(ఆప్షన్) ఇచ్చినట్లు కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు అధికారులంతా సిద్ధంగా ఉండాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మండలస్థాయి అధికారులతో బుధవారం దూరదృశ్య సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎంపిక చేసిన 12 గ్రామాల్లో తప్పులను సరిచేసి, వచ్చేనెలలో అందజేయాలన్నారు. మంజూరు చేసిన గృహాలను ఉగాది నాటికి పూర్తిచేయాలన్నారు.

పల్లె నిద్రతో ప్రజలకు భరోసా

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచడం, క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణలో పౌరులను భాగస్వాములను చేయడమే లక్ష్యంగా జిల్లాలో 'పల్లెనిద్ర' కార్యక్రమాన్ని మరింత సమర్థంగా అమలు చేస్తున్నట్లు ఎస్పీ దామోదర్ తెలిపారు. సీఐ, ఎస్సై స్థాయి అధికారులు, కానిస్టేబుళ్లు దత్తత గ్రామాల్లో పర్యటించాలని, నెలలో రెండుసార్లు పల్లె నిద్ర చేయాలని ఆదేశించారు. స్టేషన్లకు వెళ్లలేని వారు అక్కడ సమస్యలను తెలియజేసే అవకాశం ఉంటుందని చెప్పారు. గతేడాది 480 కార్యక్రమాలు జరిగాయని, ఈ ఏడాదిలో మరిన్ని చేపట్టాలన్నారు. సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్టులపై అప్రమత్తం చేయాలని, 1930 లేదా 100/112ను సంప్రదించేలా చూడాలన్నారు. మహిళా భద్రత కోసం శక్తి యాప్ వాడకంపై అవగాహన కల్పించాలని చెప్పారు. వాట్సప్ ఈ- గవర్నెన్స్‌ను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.

పల్లెగొంతు తడిపే ప్రణాళిక సిద్ధమా..

ముందస్తు కార్యాచరణతోనే నీటి కష్టాలకు చెక్

న్యూస్‌టుడే- రాజాం

వేసవి వచ్చిందంటే చాలు గ్రామాలు, పట్టణాలు తేడాలేకుండా జనం తాగునీటికి కటకటలాడుతుంటారు. బిందెడు నీటి కోసం సుదూరంలోని నదులకు వెళ్లి చలమల నుంచి నీళ్లు పట్టుకుంటున్న గ్రామాలూ ఉన్నాయి. ఉన్న బోర్లు పనిచేయక, తాగునీటి పథకాలు పడకేసి ఇబ్బందులు పెడుతుంటాయి. తాగునీటి బోర్లలోనూ నీళ్లింకిపోతుంటాయి. ఏటా తీవ్ర సమస్యలు ఎదురవుతున్నా.. అధికారులు సరైన ప్రణాళికలు వేసి, గట్టెక్కించడంలేదు. ఈ ఏడాదైనా సమస్య అధిగమించాలంటే ముందస్తు ప్రణాళిక అవసరం.

జిల్లాలో తాగునీటి పథకాలు, చేతి పంపుల పరిస్థితిని పరిశీలించి మరమ్మతులు చేపట్టేందుకు ఫిబ్రవరి 1 నుంచి 'క్రాస్' కార్యక్రమం అమలు చేయాలని నిర్ణయించారు. ఇందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఇప్పటికే ఆదేశించారు. ఇక్కడ జిల్లా, మండల పరిషత్తు, పంచాయతీలు సమన్వయం కీలకం. భూగర్భ జలాలు అడుగంటే చోట్ల చేతి పంపులకు అదనంగా రెండు పైపులు జోడించాలి. ఏటా రూ.లక్షల్లో మరమ్మతులకు వెచ్చిస్తున్నా.. సమస్య ఎందుకొస్తోందో గమనించాలి.

సమస్య రాకుండా చూస్తాం..

జిల్లాలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాం. ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీలు ఆర్థిక సంఘం నిధులు మరమ్మతులకు వినియోగించుకోవాలని చెప్పాం. పథకాల మరమ్మతులకు రూ.2.50 కోట్ల వరకు జడ్పీ నిధులు కావాలని కోరుతున్నాం.

- కవిత, ఎస్ఈ, గ్రామీణ నీటి సరఫరా విభాగం

ఇవీ పాటించాల్సినవి..

చేతి పంపులు మరమ్మతులకు గురైతే 48 గంటల్లో మండల పరిషత్తు నిధులతో పునరుద్ధరించాలి. ★ గ్రామీణ నీటి సరఫరా పథకాలు మొరాయిస్తే పంచాయతీల నుంచి ఆర్థిక సంఘం నిధులు వెచ్చించుకోవచ్చు ★ ఇతర తాగునీటి పథకాలకు జడ్పీ నిధులు సమకూర్చుతుంది. ★ అవసరమైన స్పేర్‌పార్ట్‌లను సిద్ధం చేసుకోవాలి. ★ అవసరమైన చోట థర్డ్ పార్టీతో సిబ్బందిని సిద్ధం చేసుకోవాలి.

జిల్లాలో తాగునీటి పథకాల వివరాలు..

★ సీపీడబ్ల్యూఎస్: **30** ★ పీడబ్ల్యూఎస్: **934** ★ ఎంపీడబ్ల్యూఎస్: **185** ★ నేరుగా పంపింగ్: **157** ★ చేతి పంపులు: **15,807**
★ ఆధారపడిన గ్రామీణ కుటుంబాలు: **4,15,374** ★ కుళాయి కనెక్షన్లు ఉన్నవి: **1,95,622** ★ కనెక్షన్లు లేనివి: **2,19,752**

పారాది వద్ద నిలిచిన వాహనాలు

3 గంటలు.. కిలోమీటర్లు

పడిపోయిన లారీని తీస్తూ..

బొబ్బిలి మండలంలోని పారాది సమీపంలో లారీ బోల్తా పడడంతో బుధవారం ఆ దారిలో రాకపోకలకు వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడ్డారు. పారాది నుంచి మెట్టవలస వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర వందలాది వాహనాలు నిలిచిపోయాయి. బొబ్బిలి-విశాఖ మార్గంలో లారీలు, బస్సులు ఇతర వాహనాలు దాదాపు మూడు గంటల పాటు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పోలీసులు వచ్చి లారీని తొలగించి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి వాహనాల రాకపోకలు పునరుద్ధరించారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

(c) eenadu

వెల్లివిరిసిన ప్రతిభ

బహుమతులు పొందిన వారితో ఎంఈవో సత్యవతి, ఏజీఎల్ కళాశాల ప్రధానాచార్యుడు రామచంద్రరావు తదితరులు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజయనగరం విద్యావిభాగం, గజపతినగరం, న్యూస్‌టుడే: ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ రీజనల్ స్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థులు అదరగొట్టారు. విజయనగరంలోని ఏజీఎల్, గజపతినగరం డిగ్రీ కళాశాలల్లో బుధవారం ఈ పోటీలు జరిగాయి. గడిచిన నాలుగు నెలల్లో 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు పాఠశాల స్థాయిలో వ్యాసరచన, క్విజ్, ప్రసంగం, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. తొలి మూడు స్థానాలు నిలిచిన వారు రీజనల్ స్థాయిలో పాల్గొన్నారు.

● విజయనగరం ఏజీఎల్ కళాశాలలో విజేతలకు ఎంఈవో-2 సత్యవతి, కళాశాల డైరెక్టర్ ఎస్.రవికిరణ్, ప్రధానాచార్యుడు రామచంద్రరావు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. బాలల్లో ప్రతిభను వెలికితీసేందుకు 'ఈనాడు' చేస్తున్న కృషిని ఎంఈవో అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలతో పోటీతత్వం పెరుగుతుందన్నారు.

తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారు

వ్యాసరచన: ఎన్.నీలశ్రీ (పదోతరగతి, చాణుక్య పాఠశాల), జి.ఉదీష(తొమ్మిదో తరగతి, పోర్టు సిటీ పాఠశాల), షేక్ హసీనా(తొమ్మిదో తరగతి, సెయింట్ మేరీస్ పాఠశాల)

చిత్రలేఖనం: ఎస్.కె.హఫ్రిజా సుహానా(ఏడో తరగతి, భాష్యం), బి.లాస్యశ్రీ(పదో తరగతి, గీతాంజలి), టి.షరిష్మా(ఎనిమిదో తరగతి, శ్రీలక్ష్మి గణపతి)

ఉపన్యాసం: ఆర్.ఎన్.ఎస్.నందిని(పదో తరగతి, నేషనల్), బి.రోహిత తనీషా(పదో తరగతి, నేషనల్), ఎస్.కె.ఫాతిమా(తొమ్మిదో తరగతి, శ్రీఆదిత్య)

క్విజ్: బి.కార్తీక్ (ఏడోతరగతి, శ్రీలక్ష్మి గణపతి), ఎస్.ఎన్.ఎస్.రాంకుమార్(ఎనిమిదో తరగతి, విజ్ఞాన భారతి), పి.లఖిత(తొమ్మిదో తరగతి, విజ్ఞాన భారతి పాఠశాల)

బహుమతులు, ప్రశంసాపత్రాలతో విజేతలు

● గజపతినగరంలోని డిగ్రీ కళాశాలలో జరిగిన పోటీల్లో విజేతలకు ఎంఈవో బి.సాయి చక్రధరరావు, కళాశాల ప్రిన్సిపల్ రావాడ సత్యనారాయణ తదితరులు బహుమతులు ప్రదానం చేశారు. న్యాయనిర్ణేతలుగా కళాశాలకు చెందిన అధ్యాపకులు కె.పైడిరాజు, జి.విజయదుర్గ, ఎస్.శ్రీనివాసరావు వ్యవహరించారు.

వీరే విజేతలు..

వ్యాసరచన: ఎస్.ప్రమీల(జడ్పీహెచ్ఎస్, జిన్నాం), ఎం.నందిని(జీజీహెచ్ఎస్, గజపతినగరం) ఇ.ఇందు(జడ్పీహెచ్ఎస్, జిన్నాం).

చిత్రలేఖనం: జి.హరి (ఏపీ మోడల్, మరుపల్లి), కె.భానుప్రసాద్(ఎస్‌కేపీ, గజపతినగరం), ఎస్.బాలుప్రసాద్ (జడ్పీహెచ్ఎస్, లోగిస).

ఉపన్యాసం: ఎస్.తేజస్విని (జడ్పీహెచ్ఎస్, జిన్నాం), ఎ.జాహ్నవి(జీజీహెచ్ఎస్, గజపతినగరం), జి.హరి(ఏపీమోడల్, మరుపల్లి).

క్విజ్: జి.జ్ఞానేశ్వర్(ఎస్‌కేవీపీ, గజపతినగరం), యు.శివకుమార్(జడ్పీహెచ్ఎస్, జిన్నాం).

బీఎల్ఏలను నియమించాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎల్ఏల (బూత్‌స్థాయి ఏజెంట్లు)ను నియమించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఇ.మురళి సూచించారు. నగరంలోని తన ఛాంబర్లో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఓటర్ల జాబితాలో తప్పులను గుర్తించడానికి వీలుగా ఉంటుందని, మార్పులు, తొలగింపులు, మరణించిన వారి వివరాలను సరి చూసుకోవాలన్నారు.

ఆవిష్కరణల మార్గదర్శకురాలు

జాతీయ, రాష్ట్రస్థాయి సైన్సు ఫెయిర్‌లో ఉపాధ్యాయిని ప్రతిభ

న్యూస్‌టుడే, శృంగవరపుకోట

బహుమతి అందుకుంటున్న స్వప్న

ఓ విద్యార్థి అద్భుత ప్రతిభ కనబర్చాలన్నా.. చదువులో రాణించాలన్నా.. నిబద్ధత గల గురువుండాలి. సైన్స్ విజ్ఞానంలో అవగాహన కల్పిస్తూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తూ.. తమ ప్రాజెక్టులతో రాష్ట్ర, జాతీయస్థాయిల్లో అవార్డులు, ప్రశంసలు సాధిస్తున్నారు.. ఉత్తమ గురువుగా పురస్కారాలు అందుకుని స్ఫూర్తిగా నిలుస్తున్నారు శృంగవరపుకోటకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు పొట్టా స్వప్న. తెలంగాణలోని కొల్లూరులో ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు జరిగిన దక్షిణ భారతస్థాయి సైన్స్ ప్రాజెక్టు ప్రదర్శనలో ఉపాధ్యాయ విభాగంలో తృతీయ స్థానం సాధించారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు..

స్వప్న ప్రస్తుతం కొట్టాం జడ్పీ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. విద్యార్థులకు ఓ వైపు పాఠాలు బోధిస్తూనే, విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి కలిగేలా ప్రాజెక్టులు తయారు చేయిస్తున్నారు. మన్యం జిల్లా జియ్యమ్మవలస బీజేపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 2009లో విధుల్లో చేరారు. ఏడేళ్లలో జాతీయ స్థాయి చిల్డ్రన్ సైన్సు కాంగ్రెస్‌లో ఈమె గైడ్ టీచర్‌గా విద్యార్థులతో నాలుగు ప్రాజెక్టులు ప్రదర్శించారు. రాజస్థాన్, జైపూర్, బెంగళూరు, దిల్లీలో జరిగిన ప్రదర్శనల్లో మొబైల్ ఫోన్ మైక్రోస్కోప్, సస్టైనబుల్ అగ్రికల్చర్, రీఛార్జివెల్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఇవి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపిక కావడంతో ఇద్దరు విద్యార్థులకు రెండేళ్లపాటు రూ.5వేలు చొప్పున ఉపకారవేతనం మంజూరైంది.

రాష్ట్రపతి చేతులమీదుగా..

ఈమె జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా ఉన్న బీజేపురం పాఠశాలకు వరుసగా మూడేళ్ల పాటు పర్యావరణ మిత్ర, మిత్ర ప్లస్, మిత్ర ప్లస్ ప్లస్ అవార్డులు వరించాయి. 2012లో అప్పటి రాష్ట్రపతి చేతులమీదుగా వీటిని అందుకున్నారు. ● ఎస్.కోట జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఉన్నప్పుడు 2017 నుంచి 22 వరకు అయిదు సార్లు రాష్ట్రస్థాయి సైన్సు ఫెయిర్‌లు, రెండుసార్లు ఇన్‌స్పైర్ కార్యక్రమాల్లో విద్యార్థులతో ప్రాజెక్టులు ప్రదర్శింపజేశారు.

ఉత్తమ ఉపాధ్యాయినిగా..

గతేడాది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకున్నారు. అంతకు ముందు రెండుసార్లు దక్కించుకున్నారు. ఈమె 'ఈటీవీ లైఫ్'లో మానస, దూరదర్శన్‌లో ప్రసంగాలిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో మోటివేటర్‌గానూ పాల్గొంటున్నారు. ఈ ఏడాది 6వ తరగతి సైన్స్ సిలబస్‌లో ఈమె రాసిన పాఠ్యాంశానికి చోటుదక్కింది.

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్సులు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series: Hero

Digital Partner: ఈనాడు.నెట్

TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)

మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)

మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్

మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

మండలంలో పరిష్కరిస్తే.. కలెక్టర్ వరకు రావు!

ఉద్యోగులతో ప్రభాకరరెడ్డి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ప్రభుత్వ విప్ తదితరులు

కొమరాడ, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వస్తున్న సమస్యలను సంబంధిత శాఖాధికారులు మండలంలోనే పరిష్కరిస్తే తన వరకు రావని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. బుధవారం కొమరాడ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల నుంచి 113 వినతులను స్వీకరించారు. మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్తు సరఫరా ఉచితమైనప్పుడు రూ.వేలల్లో బిల్లులు ఎలా వస్తున్నాయని ఆ శాఖ అధికారులను ప్రశ్నించారు. వారు పదేళ్లగా చెల్లింపులు చేయలేదని అధికారులు చెప్పగా.. బిల్లులు ఒకటికి పదిసార్లు పరిశీలించి సరిచేయాలని ఆదేశించారు. గుణానపురం ఆర్అండ్ఆర్ కాలనీలో ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సబ్‌కలెక్టర్‌కు చెప్పారు. రీసర్వేలో వివాదాలు తలెత్తే చోట రెవెన్యూ కోర్టు న్యాయవాది సలహాలను తీసుకొని తదుపరి చర్యలు చేపట్టాలని తహసీల్దారు సత్యనారాయణకు సూచించారు. ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, ఎంపీడీవోలు తదితరులు ఉన్నారు.

సిబ్బంది తీరుపై మండిపాటు

ఆరోగ్య కార్యకర్త పేరు, చరవాణి నంబరు ప్రతి ఇంటి వద్ద ఉండేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందని కలెక్టరు అన్నారు. సంచి వైద్యుడి వద్దకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫీడర్ అంబులెన్సులు వెళ్లాల్సిన చోట డోలీ మోతలపై మండిపడ్డారు. సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. ఓ తాత్కాలిక ఉద్యోగిని విధుల నుంచి తొలగించాలన్నారు.

భాజపా సీనియర్ నేత మృతి



గజపతినగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి విజయనగరం జిల్లాలో భాజపా నాయకుడిగా సేవలు అందించి, నాలుగున్నర దశాబ్దాల కిందట రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పనిచేసిన నాగుమల్లి సుబ్రహ్మణ్యం(75) బుధవారం సాయంత్రం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఏఎంసీ అధ్యక్షుడు గోపాల రాజు, ఇతర నేతలు నివాళులు అర్పించారు. గురువారం అంత్యక్రియలు జరపనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బస్సు పాసుకోసం వెళ్లి విగతజీవిగా మారి

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

సోమేశ్వరరావు (పాత చిత్రం)

కొత్తవలస, న్యూస్‌టుడే: బస్సు పాసు కోసం వెళ్తానని చెప్పిన కుమారుడు విగతజీవిగా మారడంతో ఆ తల్లి గుండెలవిసేలా రోదిస్తోంది. అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. సీఐ సీహెచ్.షణ్ముఖరావు వివరాల మేరకు.. రాజపాత్రునిపాలెనికి చెందిన వానపల్లి సోమేశ్వరరావు అలియాస్ చిట్టి(36) గాజువాకలోని ఓ కార్ల వీల్ అలైన్మెంట్ దుకాణంలో పని చేస్తున్నాడు. ఈయనకు వివాహమై కుమారుడు ఉన్నాడు. ఏడేళ్లకే భార్యతో విడాకులయ్యాయి. బస్సు పాసు కోసమని తల్లి సరస్వతి వద్ద డబ్బులు తీసుకుని మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. తమ కుమారుడు మృతి చెందాడని ఆమెకు కంచరాన అశోక్‌కుమార్ బుధవారం చెప్పారు. రాత్రి తుమ్మికాపల్లి పంచాయతీ శివారు జనార్దన్ నగర్‌లోని తన రూమ్‌లో నిద్రించేందుకు వచ్చాడని, మరునాడు ఉదయం నిద్ర లేపినా లేవలేదని, ఆర్ఎంపీ వచ్చి పరీక్షించి సోమేశ్వరరావు చనిపోయినట్లు చెప్పాడని తెలిపాడు. మృతుడి ఎడమ కన్ను పైభాగం, మెడపైన గాయాలున్నాయని, ముక్కు నుంచి రక్తస్రావం అవుతోందని, దీంతో పలు అనుమానాలకు తావిస్తోందని సీఐ పేర్కొన్నారు. మద్యం మత్తులో ఇద్దరూ తోసుకున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయని చెప్పారు. సోదరుడు నర్సింహమూర్తి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాన్ని ఎస్.కోట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించామన్నారు. అందొచ్చిన కుమారుడి మృతితో ఆ తల్లి కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది.

యువకుడి మృత్యువాత..

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరంలోని రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ యువకుడు మృతిచెందిన ఘటన బుధవారం వెలుగు చూసింది. ఎస్సై కృష్ణమూర్తి వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం మద్రిపాలెం గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్(20) ఏడాది క్రితం నగరంలోని ఎన్‌వీఎన్ బ్లడ్ బ్యాంక్‌లో పనికి చేరాడు. మంగళవారం రాత్రి భోజనం అనంతరం సమీపంలోని గదికి వెళ్లాడు. బుధవారం ఉదయం బయటకు రాకపోయేసరికి తోటి సిబ్బంది పరిశీలించగా.. ఉరికి వేలాడుతూ కనిపించాడు. పోలీసులు చేరుకుని మృతదేహాన్ని మహారాజా ఆసుపత్రికి తరలించారు. మృతిపై అనుమానాలు ఉన్నాయని, గురువారం ఫిర్యాదు చేస్తామని అతడి తండ్రి నారాయణస్వామి చెప్పినట్లు ఎస్సై వెల్లడించారు. ప్రాథమికంగా ఆధారాలు లభించలేదని తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గజపతినగరం, న్యూస్‌టుడే: పురుగు మందు తాగి అస్వస్థతకు గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడు వివరాల ప్రకారం.. బూడిపేట గ్రామానికి చెందిన మజ్జి పెంటయ్య(50) అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురై సోమవారం పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు ఆయనను విజయనగరంలో ఓ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై భార్య సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

చింత చెట్టు పైనుంచి జారిపడి దుర్మరణం

గజపతినగరం, న్యూస్‌టుడే: సాలిపేట గ్రామానికి చెందిన కొడిసి ఆదినారాయణ(54) సోమవారం చింతచెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఆయనను విశాఖ కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడు తెలిపారు. అతని తల్లి పైడితల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆదినారాయణకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	270	280

EENADU e Classifieds

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

REAL ESTATE

PLOT FOR SALE

విజయనగరం- వైజాగ్ NH-26 & రాయపూర్ హైవేకు ప్రక్కన VMRDA అప్రూవ్‌తో గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో పాత ధరలో 70% లోన్‌తో ప్లాట్లు అమ్మబడును. ఈ ఆఫర్ 3 రోజులు మాత్రమే. ✆ విజయ: 9502911068.

600, 180 N/F VUDA Appro. Plots for Sale at Pedatadiwada, Vizianagaram. Ready to construction. ✆ 9848276236, 9346723486.

JOBS

VZM, ఆక్వాగార్డ్ షోరూంలో పనిచేయుటకు సిస్టం ఆపరేటర్ (F) కావలెను. సాయి వాటర్ సొల్యూషన్స్, M.G.రోడ్, 9AM-3PM & 3PM-9PM Cont: 9885980790

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్ ఉచితం 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిష్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232328

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

డెయిరీ ఫారంనందు పనిచేయుటకు అనుభవం కలిగిన భార్యాభర్త రెండు జంటలు కావలెను. ఇంటి సదుపాయం వసతి కల్పించబడును. Cont:94409 81322.

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్ టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. Weekly 5000 to10,000 సంపాదించుకునే అవకాశం. ✆ 79951 40296

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బాలలతో డీఈవో యు.మాణిక్యం నాయుడు తదితరులు

జాతీయస్థాయి విజేతలకు అభినందన

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఫెడరేషన్ కప్ జాతీయస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు సాధించిన నగరానికి చెందిన సయ్యద్ నిఖత్, బి.ఉన్నత్ కార్తికేయను బుధవారం డీఈవో యు.మాణిక్యం నాయుడు అభినందించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఇటీవల జరిగిన మీట్‌లో సబ్ జూనియర్ విభాగంలో నిఖత్ స్వర్ణం, మినీ సబ్ జూనియర్‌లో కార్తికేయ రజత పతకం దక్కించుకున్నారు. వీరిద్దరూ డిసెంబరులో తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయిలో ఆరు బంగారు పతకాలు సాధించారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

విద్యావిభాగం, న్యూస్‌టుడే: ధనిక్ భారత్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో గురువారం విజయనగరం కొత్తాగ్రహారంలోని ఇన్‌స్పైరో పాఠశాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉచితంగా కెరీర్ కౌన్సెలింగ్ సదస్సు నిర్వహించనున్నట్లు కరస్పాండెంట్ రవి మండా తెలిపారు. 9, 10 తరగతుల విద్యార్థులకు ఐఐటీ, జేఈఈ, నీట్ వంటి లక్ష్యాలను చేరుకునేందుకు విద్యాసంస్థల డైరెక్టర్, సివిల్స్ ర్యాంకర్, రక్షణ మంత్రిత్వశాఖ మాజీ ఉప సంచాలకురాలు బాలలత దిశానిర్దేశం చేస్తారన్నారు.

వసతి గృహాల పునరుద్ధరణకు చర్యలు

'న్యూస్‌టుడే'తో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అన్నపూర్ణమ్మ

– న్యూస్‌టుడే, కొత్తవలస

ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం విద్యార్థులుంటే గతంలో మూసివేసిన వసతి గృహాలను పునరుద్ధరించే అవకాశాలు ఉన్నాయని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు(డీడీ) ఎం.అన్నపూర్ణమ్మ తెలిపారు. వసతి గృహానికి 100 మంది విద్యార్థులుండాలని, కనీసం 70 మంది ఉన్నా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. ప్రీ మెట్రిక్ కన్నా పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలకు డిమాండు ఎక్కువగా ఉందన్నారు. ఇటీవల తహసీల్దారు కార్యాలయంలో 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో మాట్లాడారు.

ముఖాముఖి

విద్యార్థుల సంఖ్య పెంచుతాం..

జిల్లాలో 30 వసతి గృహాలున్నాయి. ఇందులో 14 ప్రీ మెట్రిక్, 16 పోస్ట్ మెట్రిక్. వీటిలో 20 బాలురు, పది బాలికల వసతి గృహాలు. మొత్తం మూడు వేల మంది విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో 2,098 మంది ఉన్నారు. వచ్చే ఏడాదిలో ఈ సంఖ్య పెంచడానికి కృషి చేస్తున్నాం.

మరమ్మతులు చేశాం..:

జిల్లాలోని వసతి గృహాలన్నింటినీ రూ.4.65 కోట్లతో మరమ్మతులు చేయించాం. మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పించాం. కార్పెట్లు, బ్లాంకెట్లు, చాపలు ప్రభుత్వం అందించింది. మంచాలు ఇచ్చాం. కొరత ఉన్న చోట్లకు అధికంగా ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం.

కొత్త హాస్టళ్లకు ప్రతిపాదనలు..

పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు విజయనగరంలో నాలుగు, కొత్తవలస, ఎస్.కోట, గజపతినగరం, బొబ్బిలిలో రెండేసి, చీపురుపల్లి, రాజాంలో ఒక్కోటి ఉన్నాయి. వీటిలో ఇంటర్‌తో పాటు డిగ్రీ, బీఈడీ, డైట్, పాలిటెక్నికల్, ఐటీఐ, బీపీడీ, డీపీడీ విద్యార్థులున్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మాత్రమే వీటిలో ప్రవేశాలు కల్పిస్తున్నాం. కళాశాల విద్య అభివృద్ధి చెందుతుండడంతో ఆ వసతి గృహాలకు డిమాండు ఉంది. విద్యార్థుల సంఖ్య పెరిగితే కొత్తవాటికి ప్రతిపాదనలు చేస్తాం.

❖ వసతి గృహాల్లో ఉంటున్న పది, ఇంటర్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. పదో తరగతిలో 136 మంది, ఇంటర్‌లో 500 మంది వరకు విద్యార్థులున్నారు.

ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు

వసతి గృహాల్లో ఉండేందుకు విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రతి సోమవారం వసతి గృహ సంక్షేమాధికారులు సంబంధిత పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, ప్రగతి తెలుసుకునేలా చూస్తున్నాం. మంగళవారం పోటీలు, బుధవారం హెల్త్ అండ్ హైజనిక్, గురువారం లైబ్రరీ డే, శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు, శనివారం క్రీడలు అమలుచేస్తున్నాం. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, స్పోర్ట్స్ కిట్ టెన్నికాయిట్, క్యారమ్ బోర్డులను ప్రభుత్వం అందించింది. ఆదివారం 25 మార్కులకు స్లిప్‌టెస్ట్ నిర్వహిస్తున్నాం. ప్రతిభ చూపే వారికి బహుమతులిచ్చి ప్రోత్సహిస్తున్నాం.

యోగా అమలు చేయాలి

రోజూ యోగా అమలు చేసేలా సూచిస్తున్నాం. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన హెచ్‌పీటీఎఫ్ యాప్ ద్వారా రోజు, వారం, నెలరోజులకోసారి అప్‌లోడ్ చేయాల్సిన అంశాలున్నాయి. సీఎం డాష్‌బోర్డుకు అనుసంధానం చేయడంతో విధుల్లో నిర్లక్ష్యానికి అవకాశమే లేదు. ముస్తాబు అమలుచేస్తున్నాం.

(c) eenadu

బొబ్బిలి

● బొబ్బిలి ● రాజాం ● గజపతినగరం ● చీపురుపల్లి

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో బుధవారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో).. ★ టమాటా: 27 ★ వంకాయలు: 32 ★ దొండ: 38 ★ బీర: 51 ★ బెండ: 50 ★ కాకర: 52 ★ చిక్కుడు: 30 ★ ఆనపకాయ (ఒకటి): 25 ★ అరటి (జత): 20 ★ మునగ: 80 ★ ఉల్లి: 30 ★ బంగాళదుంపలు: 24 ★ అల్లం: 80 ★ వెల్లుల్లి: 120 ★ పచ్చిమిర్చి: 58 ★ క్యాబేజీ: 10/25 ★ క్యారెట్: 40
– న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

రాజాంలో.. ✦ ఎస్వీసీ సీతారామా: **అనగనగా ఒక రాజు, భర్త మహాశయుకులకు విజ్ఞప్తి** ✦ ఎస్వీసీ సీతారామా మినీ: **నారీ నారీ నడుమ మురారి** ✦ ఎస్వీసీ అప్సర: **మన శంకరవరప్రసాద్‌గారు** ✦ **బొబ్బిలిలో..** ✦ లక్ష్మీ: **అనగనగా ఒక రాజు** ✦ వాసవి: **భర్తమహాశయులకు విజ్ఞప్తి** ✦ టీబీఆర్ స్క్రీన్-1: **మన శంకరవరప్రసాద్‌గారు** ✦ టీబీఆర్ స్క్రీన్- 2: **నారీ నారీ నడుమ మురారి**

లక్ష్యంతో సాగారు..
కొలువులు కొల్లగొట్టారు

వీరంతా పేద, మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చిన వారు. తల్లిదండ్రులు పనికెళ్తే గానీ ఇల్లు గడవదు. పిల్లల ఉన్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న కన్నవారి కష్టాన్ని కళ్లారా చూసిన వీరు పట్టుదలతో లక్ష్యం దిశగా సాగారు. అనుకున్న కొలువు సాధించి కన్నవారి కళ్లల్లో ఆనందం నింపారు. గ్రూప్-2లో విజేతలుగా నిలిచారు.

– న్యూస్‌టుడే, గజపతినగరం, బొండపల్లి, పెదమజ్జిపాలెం, మెంటాడ, వంగర, గుర్ల, రాజాం గ్రామీణం, బొబ్బిలి గ్రామీణం, మెరకముడిదాం

➤ వేమలి కుసుమ
● రాచకిండాం, బొండపల్లి మండలం
▲ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారిణి
★ సన్యాసమ్మ (గృహిణి), అప్పలరాజు (టైలర్)
■ అమ్మానాన్నలకు ఏకష్టం రాకుండా చూసుకుంటా.

➤ పిన్నింటి శ్రీపతి
● చింతలవలస, మెంటాడ మండలం
▲ పౌరసరఫరాలశాఖ జూనియర్ సహాయకుడు
★ పిన్నింటి శ్రీను, కాశీ (వ్యవసాయ కూలీలు)
■ కొలువు సాధించడం ఆనందంగా ఉంది.

➤ బోడసింగి రమణ
● కొండగండ్రేడు, గుర్ల మండలం,
▲ ఉప తహసీల్దారు సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు
★ లక్ష్మి (గృహిణి) అప్పలనాయుడు (వ్యవసాయ కుటుంబం)
■ లక్ష్యాన్ని చేరుకున్నాను.



➤ నల్ల తిరుమల సురేష్‌కుమార్
● పటువర్ధనం, వంగర మండలం
▲ డిప్యూటీ తహసీల్దారు
★ సత్యవతి(గృహిణి), కృష్ణారావు(అధ్యాపకుడు)
■ పాలనా విధులతో ప్రజలకు మరింత సేవ చేస్తాను.

➤ మునకాల గణపతి ● మునకాలపేట, గుర్ల మండలం
▲ ఉప తహసీల్దారు
★ సూర్యకాంతం(లేటు) అప్పలనాయుడు (వ్యవసాయ కుటుంబం)
■ గ్రూప్-2లో కొలువు సాధించాలన్న తపనతో కష్టపడి చదివి సాధించాను.

➤ వెంకట సత్య రామనోహర్
● కారాడ, బొబ్బిలి మండలం
▲ డిప్యూటీ తహసీల్దారు
★ మంగ, లక్ష్మణదొర(ఎంఈవో)
■ రోజుకు 12 గంటలు సాధన చేశాను. రైతులకు సేవ చేయడమే నా ధ్యేయం.

➤ నెల్లి జగదీశ్వరరావు
● మజ్జిరామునిపేట(రేగిడి)
▲ డిప్యూటీ తహసీల్దార్
★ సూర్యనారాయణ (రైతు, ఆర్‌ఎంపీ)
■ ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు.

➤ తిర్లంగి గాయత్రి
● దమరసింగి, గుర్ల మండలం.
▲ రాజధాని కేంద్రంలో పశుసంవర్ధకశాఖ జూనియర్ అకౌంటెంట్
★ కొండమ్మ(గృహిణి), అన్నయ్యలు రామకృష్ణ, హరి (సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు).
■ తొలి ప్రయత్నంలోనే కొలువు సాధిండం ఆనందంగా ఉంది.

➤ తుర్ల దుర్గారావు
● గార్రాజు చీపురుపల్లి (రాజాం మండలం)
▲ అసిస్టెంటు సెక్షన్ అధికారి
★ అప్పన్న, సూరమ్మ.
■ మాది వ్యవసాయ కుటుంబం. మరింత ఉన్నత స్థానానికి చేరుకోవడమే లక్ష్యం.

➤ రెడ్డి సత్యశ్రీ
● చీపురుపల్లి మండలం ఇటకర్లపల్లి
▲ సాధారణ పరిపాలనశాఖ (జీఏడీ)లో ఏఎస్‌వో
★ ప్రస్తుతం సాలూరు మండలంలోని పెదబోరబంద పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు.
■ భర్త, సోదరుడి సహకారంతో విజయం సాధించాను.

సూచిక : ➤ పేరు ● ఊరు ▲ ఉద్యోగం ★ కుటుంబం ■ విజేత మాట

➤ సువ్వాడ రాములనాయుడు
● మెరకముడిదాం మండలం శాతాంవలస గ్రామం
▲ ఏఎస్‌వో(రెవెన్యూ శాఖ)
★ రైతు కుటుంబం
■ నాకు ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు ఆనందంగా ఉన్నారు. వారికి కష్టం రాకుండా చూసుకుంటాను.

తాగునీరో రామచంద్రా!

సంతకవిటి : గుళ్లసీతారాంపురంలో తాగునీటి కోసం వీధి పొడవునా వేసి చూస్తున్న మహిళలు

గుంతలోని నీరే దిక్కు

సంతకవిటి మండలం గుళ్లసీతారాంపురంలో ప్రజలను తాగునీటి సమస్యల కొన్నాళ్లుగా వేధిస్తోంది. సుమారు మూడు వేల జనాభా గల ఈ గ్రామానికి ఇదే మండలంలోని జావాం గ్రామం వద్ద నాగావళి నదిలో ఉన్న సమగ్ర రక్షిత మంచినీటి పథకం పైపులైను ద్వారా తాగునీటి సరఫరా అవుతోంది. పథకానికి శివారున ఉండడం, మధ్యలో పైపులైన్ల లీకేజీల కారణంగా నీరందని పరిస్థితి. పురాతన పైపులైను కావడంతో తరచూ మరమ్మతులకు గురవుతోంది. దీనికితోడు భూమికి లోతున ఉండడంతో కుళాయిలకు నీరందడం లేదు. ఎగువనున్న సోమరాజుపేట, అంబఖండి గ్రామాల్లో ఇంటింటి కుళాయిలకు నీరిస్తుండడంతో గ్రామానికి రెండురోజులకు ఒకసారి, అదీ మూడు గంటలు మాత్రమే సరఫరా అవుతోంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వీధుల్లో సంపులు ఏర్పాటు చేసుకుని పైపుల నుంచి నీరు తోడుకుంటున్నారు. దీంతో కలుషితమవుతోందని, రోగాల బారిన పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్లు బాగుచేసి, గ్రామస్థులకు తాగునీరిచ్చేలా చర్యలు తీసుకుంటామని గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ఏఈ సంతోష్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

రాజాం, గ్రామీణం న్యూస్‌టుడే: మండలంలోని పోగిరి సబ్‌స్టేషన్ మరమ్మతుల పనులలో భాగంగా గుయ్యానవలస, రామానుజులపేట, బొడ్డవలస, వి.ఆర్.అగ్రహారం గ్రామాలకు ఉదయం11నుంచి 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఈఈ జి.సురేష్‌బాబు తెలిపారు.

సంతకవిటి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గుళ్లసీతారాంపురం 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల పనులలో భాగంగా ఈ నెల 30న ఉదయం 8నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు విజయనగరం గ్రామీణ ఈఈ జి.సురేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో సంతకవిటి మండలంలోని 11 గ్రామాలకు, రేగిడి మండల పరిధిలోని 10 గ్రామాలకు అంతరాయం కలగనుంది.

సైనికులకు అండగా 'వీర్ పరివార్ సహాయతా'

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శారదాంబ

రాజాం, న్యూస్‌టుడే: సైనికుల సంరక్షణకు వీర్ పరివార్ సహాయతా పథకం అండగా నిలుస్తుందని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు కె.శారదాంబ అన్నారు. స్థానిక కోర్టు హాలులో మాజీ సైనికులకు బుధవారం 'న్యాయ అవగాహన సదస్సు' నిర్వహించారు. సైనికులు, మాజీ సైనికులు ఆస్తి, చట్టపరమైన సమస్యలతో ఇబ్బంది పడకుండా రక్షణ కల్పించేందుకు ఈ పథకం దోహదపడుతుందన్నారు. న్యాయవాది ఎం.శ్రీనివాసరావు, జిల్లా సైనిక సంక్షేమాధికారి కె.వెంకటసాయిప్రసాదరావు, మాజీ అధ్యక్షుడు సురేశ్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

బొబ్బిలి	80085 74367
గజపతినగరం	80085 74332
రాజాం	80085 74308
గరివిడి	80085 74348

? రామభద్రపురంలోని చొక్కాపువాని చెరువును ఆనుకొని ఉన్న ఎన్‌హెచ్ మలుపు ప్రమాదకరంగా ఉంది. **- స్థానికులు**
● రహదారి మలుపు వద్ద పరిశీలించి, సూచికలు ఏర్పాటుచేస్తాం. - **ప్రసాదరావు, ఎస్సై**
– న్యూస్‌టుడే, రామభద్రపురం

? రాజాంలోని వైఎస్ఆర్ ఉద్యానం వద్ద కాలువలో చెత్త పేరుకుపోయింది.
● కాలువలో గడ్డి, చెత్తను తొలగిస్తాం.
- **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
– న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? లక్కిడాం మీదుగా చంద్రంపేట వెళ్లే రహదారి రాళ్లుతేలి అధ్వానంగా ఉంది.
-స్థానికులు ● రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం.- **కృష్ణమూర్తి, పీఆర్ ఏఈ.**
–న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

ప్రయాణికుల కష్టాలు

రైల్వే స్టేషన్‌లో రైలు వచ్చే ప్లాట్‌ఫాం నంబరు ప్రకటనలో పొరపాటుతో ప్రయాణికుల్లో గందరగోళం నెలకొంది. వారి వివరాల ప్రకారం.. బుధవారం రాయగడ-గుంటూరు వెళ్లే రైలు 'వేర్ ఈజ్ మై ట్రైన్'లో 2, 3 నంబరు ప్లాట్‌ఫారాలకు వస్తుందని చూపించిందని, ఆ మేరకు అంతా అక్కడే వేచి ఉన్నారు. కొన్ని నిమిషాల ముందు ఒకటో నంబరుకు వస్తుందని అనౌన్సు చేయడంతో ఒక్కసారిగా ఆందోళనకు గురైన ప్రయాణికులంతా మెట్ల మార్గంలో వెళ్లలేక సామగ్రి, పిల్లా పాపలతో పట్టాలు దాటుకుంటూ అవస్థలు పడి వెళ్లారు. దీనిపై స్టేషన్‌మాస్టర్ సుధాకర్‌ను వివరణ కోరగా 2, 3 ప్లాట్‌ఫారానికి వస్తుందని అనౌన్సు చేయలేదని చెప్పారు. –న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

ప్రమాదమన్నా.. పలకరేం!

రాజాంలోని గొల్లవీధి ప్రధాన రహదారిలో కల్వర్టుపై పలకలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ దారిలో వాహనచోదకులు, పాదచారులతోపాటు ఆటోల రాకపోకలు ఎక్కువగా సాగుతాయి. రాత్రి వేళల్లో ఏమాత్రం ఆదమరచినా ప్రమాదమేనని భయాందోళన చెందుతున్నారు. ఎస్సీ కాలనీకి ఇదే ప్రధాన మార్గం. ఈ విషయమై కమిషనర్ రామచంద్రరావు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించంగా పరిశీలించి, పలకలు వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

అడుగడుగునా అవస్థలే

గంట్యాడ మండలంలోని లక్కిడాం, రావివలస గొడియాడ మీదుగా నీలావతి వెళ్లే రహదారి రాళ్లుతేలి అధ్వానంగా మారింది. కొటారుబిల్లి, నరవ గ్రామాలకు దగ్గర దారి కావడంతో ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తుంటారు. గోతుల కారణంగా చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై పీఆర్ ఏఈ కృష్ణమూర్తి వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.
– న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

సారూ.. చూడండి పారిశుద్ధ్యం తీరు

రాజాంలోని బుచ్చెంపేటలో అస్తవ్యస్త పారిశుద్ధ్య నిర్వహణకు ఈ చిత్రం అద్దం పడుతోంది. కాలువల్లేక, ఉన్నవీ నిర్వహణ లేక రాజాం-గడిముడిదాం దారిలో రోడ్డుపైకే మురుగు చేరుతోంది. సమీపంలోని స్వర్ణ సచివాలయానికి వివిధ పనులపై వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఈ ప్రాంతాన్ని సందర్శించిన పుర కమిషనర్ రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా, రోడ్లు, కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం

కుళాయిలకు ట్యాప్‌లు బిగించారు

స్పందనకు వందనం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సిరిపురం గ్రామంలో కుళాయిలకు మూతలు బిగించారు. మూతలు లేక తాగునీరు వృథా అవుతున్నా పట్టించుకోకపోవడంతో ఈనాడు వార్త ప్రచురించింది. దీంతో అధికారులు స్పందించి ట్యాప్‌లు ఏర్పాటు చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

రాజాం గ్రామీణం, సంతకవిటి: బొద్దాం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఏపీడీ సన్యాసమ్మ పరిశీలించారు. బుధవారం 'ఈనాడు'లో వచ్చిన 'పర్యవేక్షణ కొరవడి- గాడితప్పుతున్న బాలబడి' అనే శీర్షికన కథనం వెలువడడంతో ఆమె స్పందించారు. కలెక్టరు ఆదేశాలతో కేంద్రాలు పరిశీలించి, ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

గుర్ల: వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ చూపించాలని డీఈవో మాణిక్యంనాయుడు సూచించారు. వల్లాపురం, కెల్ల, మన్యపురిపేట పాఠశాలలను సందర్శించారు. హాజరు శాతం పెంచాలన్నారు. ఎంఈవో భానుప్రకాష్ పాల్గొన్నారు.

12న సమ్మెకు సిద్ధం

బొబ్బిలి గ్రామీణం: లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ పుర కార్మికులు ఫిబ్రవరి 12న జరగనున్న సమ్మెలో పాల్గొంటామని కమిషనర్‌కు సిటూ నాయకులు శంకరరావు, గౌరీ, సాంబ, వాసు నోటీసులు అందజేశారు.

లెక్కల్లోనే మొక్కలు..
కనపడక చిక్కులు!

● నిధులు వ్యయమైనా దక్కని ఫలితం

– న్యూస్‌టుడే, రేగిడి, సంతకవిటి, రాజాం గ్రామీణం

పచ్చదనం.. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రహదారి పక్కన వనాల నిర్వహణ క్షేత్రస్థాయిలో కానరావడం లేదు. మొక్కల లెక్కలు కాగితాలకే పరిమితమైంది. ఉపాధి పథకంలో నిధులు వెచ్చించంగా.. అటవీ శాఖ మొక్కలు సమకూర్చగా.. నాటిన మొక్కల నిర్వహణ కొరవడడంతో కొన్నాళ్లకే లక్ష్యం నీరుగారింది. రూ.లక్షలు ప్రభుత్వ ధనం వృథా అయ్యాయి. రాజాం నియోజకవర్గంలో పథకం అమలే ఇందుకు నిదర్శనం.

ఇదీ పరిస్థితి...

● రేగిడి మండలంలోని ఉంగరాడలో 200 మీటర్ల పొడవునా 75 మొక్కలు నాటారు. ఇందుకోసం రూ. 17,048 ఖర్చుచేశారు. ప్రస్తుతం రోడ్డుపక్కన ఆ మొక్కలు ఒక్కటీ కనిపించడం లేదు.

● రాజాం మండలం శ్యాంపురం నుంచి తోటపల్లి పిల్లకాలువ వరకు రోడ్డుకు ఇరువైపులా 100 మొక్కలు నాటారు. ఇందుకు రూ. 9వేలు వెచ్చించారు.

● కేఆర్‌పురం రహదారిలో 100 మొక్కలు నాటారు రూ. 13,500 ఖర్చుచేశారు. 50 శాతం మాత్రమే ఉన్నాయి.

50 శాతం కానరావే..

రేగిడి మండలం ఉంగరాడ, అంబకండి రెడ్డిపేట, కొండవలస పంచాయతీల్లో 1.9 కిలోమీటర్ల పరిధిలో మొక్కలు నాటారు. సంతకవిటి మండలం కేఆర్‌పురం గోవిందపురం, మండాకురిటి, జీఎన్‌పురం తదితర తొమ్మిది పంచాయతీల్లో 2 కి.మీ., రాజాం మండలం సోపేరు అంతకాపల్లి, గుయ్యానవలస కంచరాం, బొమ్మినాయుడువలస, ఎంజోగివలస, శ్యాంపురం, నందబలగ పంచాయతీల్లో 7.5 కి.మీ. మేర 4,610 మొక్కలు నాటారు. వీటిల్లో పలుచోట్ల వాటి చిరునామా లేదు. మరి కొన్ని చోట్ల 50 శాతానికి పైగా కనిపించని పరిస్థితి. ప్రణాళిక ప్రకారం నాటినా, వాటి పెంపకంలో యంత్రాంగం నిర్లక్ష్యం స్పష్టమవుతోంది. ఫలితంగా మొక్కలు ఎండిపోయి, పశువులు మేతగా మారాయి.

చేయాల్సింది ఇలా..

మొక్కలు నాటిన తర్వాత వాటికి కంచెలు ఏర్పాటు చేయాలి. నీరు పోసి పెంచేలా ఉపాధి కూలీలను నియమించుకోవాలి. సుమారు నాలుగేళ్లు వాటి పెంపకం బాధ్యతను ఉపాధి క్షేత్రస్థాయి సిబ్బంది అధికారులు పర్యవేక్షించాలి. ఇవేవీ పక్కాగా అమలు కాలేదు. దీంతో లక్ష్యం దూరమైంది.

మండలాల వారీగా ఇదీ పరిస్థితి...

మండలం	మొక్కలు	ఖర్చు (రూ.లో)
రేగిడి	710	73,678
సంతకవిటి	900	1,21,084
రాజాం	3000	1,30,000

పరిశీలించి చర్యలు చేపడతా..

గతంలో నాటి మొక్కల కంచెల ఏర్పాటుకు నిధులు వచ్చేవి. ప్రస్తుతం ఇవ్వడం లేదు. అయినా వేసిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత సిబ్బందికి ఉంది. దీనిపై పరిశీలించి ఉపాధి ఏపీవోలకు ఆదేశాలిచ్చి, ఉన్నవాటని పూర్తిస్థాయిలో సంరక్షిస్తాం. – పి.చంద్రకుమారి, ఏపీడీ

పరీక్షా సామగ్రి అందజేత

గరివిడి: పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని కొండలక్ష్మీపురం సర్పంచి పి.కామేశ్వరరావు బుధవారం పాఠశాలలో అందించారు. పరీక్షల్లో ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటించారు. సర్పంచిను ఉపాధ్యాయులు అభినందించారు.

తపాల సేవలు ప్రజలకు చేరువ చేయాలి

గజపతినగరం: తపాలాశాఖ ద్వారా అందుతున్న సేవలు ప్రజలకు మరింత చేరువ చేసేలా సిబ్బంది పనిచేయాలని గజపతినగరం పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర అన్నారు. మార్కెట్ కమిటీ ఆవరణలో సబ్ పోస్టుమాస్టర్లు, సిబ్బందితో సమావేశమయ్యారు.

'అవాస్తవాలు మాట్లాడొద్దు'

గజపతినగరం: నియోజకవర్గంలో గత వైకాపా హయాంలో చేసిన అభివృద్ధిపై తెదేపా నేతలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని వైకాపా మండలాధ్యక్షుడు వెంకటరావు అన్నారు. ఏఎంసీ అధ్యక్షుడు గోపాలరాజు, తెదేపా మండలాధ్యక్షురాలు శ్రీదేవి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. త్రినాథరావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

తహసీల్దారుకు ఫిర్యాదు

గుర్ల: సదానందపురంలో మాజీ సైనికులకు కేటాయించిన భూమిని చదును చేయడంతో స్థానికులు బుధవారం తహసీల్దారు ఆదిలక్ష్మికి ఫిర్యాదు చేశారు. ఈ కొండప్రాంతంలో తాము చాన్నాళ్లుగా పశువులు, గొర్రెలు మేపిస్తున్నట్లు తెలిపారు. పశుపోషణకు ఇబ్బంది పడతామన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

గుర్ల: కలవచర్ల పరిధిలోని చంపావతి నదిలో ఇసుక తవ్వకాల కారణంగా పెద్ద గోతులు ఏర్పడి, సాగునీటి బోర్లు పాడవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై మాజీ సర్పంచి సుబ్రహ్మణ్యం తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

బాడంగి, రామభద్రపురం: ఆకులకట్ట గ్రామానికి చెందిన రావిపల్లి అప్పారావు ఇటీవల మృతి చెందడంతో అతని కుమారుడు నాగరాజును బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన బుధవారం పరామర్శించారు. సర్పంచి సత్యనారాయణ, ఎస్సై తారకేశ్వరరావు ఉన్నారు. ● ఆరికతోటకు చెందిన పల్లా ఈశ్వరరావు కుమార్తె మౌనిక అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు

వసతిగృహానికి ఇన్వర్టర్ వితరణ

బాడంగి: జడ్పీ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న టైప్-4 కేజీబీవీ బాలికల వసతి గృహానికి 1997-98 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి పూర్వ విద్యార్థులు రూ.45వేలు విలువైన 400 ఏహెచ్ కెపాసిటీ గల ఇన్వర్టర్‌ను హెచ్‌ఎం సత్యనారాయణకు అందించారు.

హోటళ్లలో తనిఖీలు

రాజాం, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు హోటళ్లలో బుధవారం పౌరసరఫరాల అధికారులు తనిఖీ చేపట్టారు. వాణిజ్య అవసరాలకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తున్నారన్న ఆరోపణలతో రాజాం, రేగిడి డీటీలు అనంత్, ఈశ్వర్‌ల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. రెండు చోట్ల నిబంధనలకు విరుద్ధంగా గృహ వినియోగ గ్యాస్ వినియోగిస్తున్నట్లు గుర్తించి, కేసు నమోదు చేసినట్లు డీటీ అనంత్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ముగ్గురికి గాయాలు

రాజాం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీకాకుళం రహదారిలో బుధవారం జరిగిన రహదారి ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఏఎస్సై జనార్దనరావు వివరాల ప్రకారం... జి.సిగడాం మండలం జాడ గ్రామానికి చెందిన ఎల్.అశోక్, పి.అప్పారావులు బుల్లెట్‌పై వస్తూ మెయిన్ రోడ్డు దాటుతుండగా రహదారిపై వెళ్తున్న పట్టణానికి చెందిన కె.రాధారాణిని ఢీకొనడంతో పడిపోయారు. దీంతో ముగ్గురికీ గాయాలయ్యాయి. వీరిని రాజాంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఏఎస్సై తెలిపారు.

నిందితుడి అరెస్టు

రామభద్రపురం: పాతరేగ గ్రామానికి చెందిన పి.తిరుపతిరావును బుధవారం అరెస్ట్‌చేసి కోర్టుకు తరలించినట్లు సీఐ నారాయణరావు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యాసర్ల సింహాచలం, తిరుపతిరావుకు రూ.400 అప్పుగా ఇచ్చాడు. ఆ మొత్తం చెల్లించాలని సింహాచలం తిరుపతిరావును అడగగా అతనిని నెట్టేయడంతో సమీపంలోని కుళాయి దిమ్మెకు తల తగలడంతో మృతిచెందాడు. ఆరికతోట కూడలి వద్ద నిందితుడిని పట్టుకున్నట్లు సీఐ తెలిపారు.

వివాదం.. నిలిచిన బస్సు

బొబ్బిలి గ్రామీణం: ఆర్టీసీ కాంప్లెక్సులో బస్సు డ్రైవర్, కండక్టర్ మధ్య వివాదం జరగడంతో వాహనం కొద్దిసేపు నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్వతీపురం నుంచి విశాఖ వెళ్తున్న బస్సు ఇక్కడ ఆగింది. ఇక్కడ వారి మధ్య మాటామాటా పెరిగి వాగ్వావాదానికి దారితీసింది.

గంజాయికి దూరంగా ఉండండి

రామభద్రపురం: గంజాయికి ప్రజలు దూరంగా ఉండాలని సీఐ నారాయణరావు తెలిపారు. రామభద్రపురం మండలం పాతరేగ గ్రామంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో గొడవలు చేస్తే, మహిళలపై దాడులు చేస్తే చర్యలు తప్పవన్నారు.

పాతరేగలో మాట్లాడుతున్న సీఐ నారాయణరావు

సంగమేశ్వరస్వామి ప్రసాదం వేలంపాట

వంగర: మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సంగమేశ్వరాలయంలో పులిహోరా, లడ్డు ప్రసాదం విక్రయించేందుకు బుధవారం ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ఈవో శ్యామలరావు ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. గ్రామానికి చెందిన రాంబాబు రూ.1,07,500 దక్కించుకున్నారు.

ప్రభుత్వ బడుల్లోనే చదివిద్దాం

ప్రచార ప్రతులు ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు తదితరులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిద్దామని యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు బుధవారం పిలుపునిచ్చారు. చీపురుపల్లి బస్టాండు ఏరియా పాఠశాలలో యూటీఎఫ్ మండల కార్యవర్గం సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా 'పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం... ఊరి బడిని కాపాడుకుందాం' అనే ప్రచారపత్రులను ఆవిష్కరించారు. సంఘ ప్రతినిధులు రామకృష్ణ, శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, బలరాం, తవిటిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల గుర్తింపు

మెంటాడ, న్యూస్‌టుడే: గుర్లగెడ్డ సర్‌ప్లస్ వీర్ దిగువ భాగంలో రొంపల్లి రెవెన్యూలో ఎడమ కాలువలో కొంత భాగం ఆక్రమణకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించామని ప్రాజెక్టు డీఈఈ కె.నవీన్ తెలిపారు. నీటిపారుదలశాఖ అధికారులు, అనంతగిరి సర్వే, సిబ్బందితో కలిసి రైతులు, సీపీఎం, రైతు సంఘాల నాయకులు గతంలో అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా డీఈఈ నవీన్ మాట్లాడుతూ.. ఎడమ కాలువ పరిధిలో సర్వే నంబరు-11లో కొంత భాగం ఆక్రమణకు గురైనట్లు గుర్తించామని, పూర్తి స్థాయిలో సర్వే నిర్వహిస్తేనే స్పష్టత వస్తుందన్నారు. నీటిపారుదలశాఖ ఏఈ రాకేష్, సర్వేయర్ తేజేశ్వరరావు ఉన్నారు.

సర్వే చేస్తున్న నీటిపారుదల, రెవెన్యూ అధికారులు

బాల్య వివాహాలు నిర్మూలించాలి

మాట్లాడుతున్న వన్‌స్టాప్ ప్రతినిధి అనిత

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు గ్రామాల్లో జరగకుండా అంగన్‌వాడీ కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని విజయనగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం వన్‌స్టాప్ సెంటర్ ప్రతినిధి అనిత కోరారు. మండల ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మహిళలకు అవసరమైన టోల్‌ఫ్రీ నెంబర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు, రాజు, రమాకుమారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్త ఉపాధిహామీ చట్టం అమల్లోకి తీసుకురావడం వల్ల చట్టం యొక్క స్ఫూర్తిని దెబ్బతీసిందని సీఐటీయూ నాయకులు శంకరరావు అన్నారు. మండలంలోని వెలగవలస, సీహెచ్ బొడ్డవలస గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల వద్ద కార్మికులతో కలిసి నిరసన చేశారు. కొత్త పథకాన్ని వ్యతిరేకిస్తూ గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30న ప్రతిజ్ఞ, ఫిబ్రవరి 2న సచివాలయాల 5న తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు, 12న జాతీయ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలం పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఉపాధి కార్మికులు

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

కష్టానికి కొలువు కిరీటం

వారంతా పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు.. అయితేనేం కష్టపడి చదివారు.. అనుకున్న కొలువు సాధించారు.. తమ భవితకు మార్గం వేసుకున్నారు.. గ్రూప్- 2 పరీక్షా ఫలితాల్లో పలువురు సత్తా చాటారు. వారిలో చాలామంది రైతు కుటుంబాల వారే.

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్, గ్రామీణం, నెల్లిమర్ల, డెంకాడ, ఎల్.కోట, భోగాపురం

పేరు: ❑ ఊరు: ➡ ఉద్యోగం: ▼ కుటుంబం : ✪ విజేత మాట : ⤺

❑: విజినిగిరి గౌరీశంకర్
➡: జరజాపుపేట
▼: అసిస్టెంట్ సెక్షన్ అధికారి
✪: అప్పలనాయుడు (కార్మికుడు), లక్ష్మి (గృహిణి)

❑: సుంకర శ్రీనివాస్
➡: సుంకరిపేట, వియనగరం
▼: సహాయ సెక్షన్ అధికారి
✪: గుర్రమ్మ, పైడితల్లి
⤺: గతంలో వైమానిక దళంలో పనిచేశా. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం దక్కింది.

❑: బొల్ల లక్ష్మి ➡: గంగాడ
▼: అబ్కారీశాఖ ఎస్సై
✪: భర్త మోహనరావు(వ్యాపారం), ఇద్దరుపిల్లలు
⤺: డెంకాడ మండలంలో కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యోగం సాధించా

❑: పతివాడ మనీష్
➡: అరుంధతీనగర్
▼: సహాయ సెక్షన్ అధికారి
✪: అన్నపూర్ణమ్మ, గోవిందరావు
⤺: సివిల్స్ సాధించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నా. ఓ శిక్షణ సంస్థలో పనిచేస్తూ ఈ ఉద్యోగం పొందా.

❑: గనివాడ సతీష్
➡: చందులూరు గ్రామం, ఎల్.కోట మండలం
▼: అసిస్టెంట్ సెక్షన్ అధికారి
✪: దేవుడమ్మ, సూరిదేముడు
⤺: ఉన్నత చదువులే గుర్తింపునిస్తాయి. యువత వాటిపై దృష్టిసారించాలి

❑: తిర్లంగి గాయత్రి
➡: దమరసింగి
▼: జూనియర్ అకౌంటెంట్
✪: కొండమ్మ(తల్లి)
⤺: కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యోగం సాధించా. సంతోషంగా ఉంది.

❑: దాసరి రమణమ్మ
➡: సవరవిల్లి గ్రామం, భోగాపురం మండలం
▼: అబ్కారీ శాఖలో ఎస్సై
✪: భర్త పైడిరాజు ఎలక్ట్రికల్ విజిలెన్స్ కానిస్టేబుల్.
⤺: వీఆర్వోగా పని చేస్తూ కొలువు సాధించాం

ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆందోళన

ఆక్రమిత ప్రాంతంలో నినాదాలు చేస్తున్న దబ్బగుంట గిరిజనులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ కాపు సోంపురం రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 8లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు కంచె వేస్తున్నారంటూ దబ్బగుంట గ్రామ గిరిజనులు బుధవారం ఆందోళనకు దిగారు. ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు జరత గౌరీష్ మాట్లాడుతూ మూడెకరాల స్థలంలో 70 ఏళ్లుగా పండగలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇటీవల ఓ వ్యక్తి ఆక్రమించుకుని స్తంభాలు వేస్తున్నారన్నారు. ఈ సర్వే నంబరులో డి.పట్టా భూములు కూడా ఉన్నాయన్నారు. చర్యలు తీసుకోవాలని తహసీల్దారు డి.శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు.

ఆనుకునే ఉంటాయ్.. అందితే కాటేస్తాయ్!!

ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభాలు

శిథిలస్థితికి చేరడంతో పొంచిఉన్న ముప్పు

➤ గతేడాది వినాయక చవితి సందర్భంగా దాసన్నపేటలో జరిగిన వేడుకల్లో నిమగ్నమైన ఓ యువకుడు పొరపాటున ఇనుప స్తంభాన్ని పట్టుకోగా.. షాక్ కొట్టి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.

➤ రింగురోడ్డు సమీపంలో రెండు పశువులు విద్యుదాఘాతానికి గురై మరణించాయి.

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

37వ డివిజన్ పరిధిలోని బీసీ కాలనీలో ఓ ఇంటిని ఆనుకుని ఉన్న విద్యుత్తు స్తంభం

రెండు రోజుల కిందట ఎల్.కోట మండలం రంగాపురంలో విద్యుత్తు స్తంభం కూలడంతో ఓ వృద్ధురాలు దుర్మరణం చెందింది. విజయనగరంలోని రింగురోడ్డు, దాసన్నపేట, పూల్‌బాగ్, వైఎస్సార్ నగర్‌లోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంతో నగరవాసులు గగ్గోలు పెడుతున్నారు. ఒరిగిపోయి ఉండడం, తుప్పు పట్టడం, అడుగులు వదిలేయడం, ఎక్కువ సర్వీసులు కలపడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

జిల్లా కేంద్రంలో ఇదీ పరిస్థితి..

వినియోగదారుల సంఖ్య	: 1,30,500
నియంత్రికలు	: 3912
వివిధ రకాల స్తంభాలు	: 20 వేల పైబడి
33 కేవీ లైన్లు	: 65.27 కి.మీ
11 కేవీ	: 314.05 కి.మీ
ఎల్టీ లైను	: 625.91 కి.మీ

ముందుగా గుర్తిస్తే మేలు..

నగరపాలిక పరిధిలో 11 కేవీ పరిధిలోనివి ఎక్కువగా కూలిపోతున్నాయి. దసరా రోజు నాయుడు కాలనీ దారిలోని డిగ్రీ కళాశాలలో చిన్నపాటి గాలికే మూడు స్తంభాలు కుప్పకూలాయి. ఆ సమయంలో అక్కడెవరూ లేకపోవడంతో ముప్పు తప్పింది. తోటపాలెం, అంబేడ్కర్ కాలనీ, స్టేడియం కాలనీ, వుడా కాలనీ, ఆర్టీసీ కాలనీ, రామారాయుడు రోడ్డు తదితర ప్రాంతాల్లో ఇలా శిథిలస్థితికి చేరినవి ఉన్నాయి. ప్రతి శుక్రవారం నిర్వహణ పనులు చేపడుతున్నా తొలగించడం లేదనే విమర్శలున్నాయి.

తొలగింపు ఎప్పుడో..

విస్తరణ పనుల్లో భాగంగా వేసిన ప్రణాళికల కారణంగా కొన్నిచోట్ల రోడ్ల మధ్యనే స్తంభాలున్నాయి. పాత కాలనీలు, ప్రధాన కూడళ్లలోనూ కనిపిస్తున్నాయి. కొన్ని ఇళ్లకు ఆనుకుని దర్శనమిస్తున్నాయి. వీటితో ముప్పు పొంచి చూస్తోంది. గతంలో ఇలాంటి వాటిని తొలగించాలని ఆదేశాలు వచ్చినా చర్యలు తీసుకోలేదు. ఇనుప స్తంభాల స్థానంలో సిమెంటు ఏర్పాటు చేయాల్సి ఉన్నా స్పందన కరవవుతోంది. వీటీ.అగ్రహారం, గంజిపేట, లంకాపట్నం, అయ్యన్నపేటలో ఈ పరిస్థితి ఉంది.

దృష్టిసారిస్తాం..

పాడైన, అడుగులు వదిలేసిన వాటిని పరిశీలించి, వాటి స్థానాల్లో కొత్తవి వేస్తాం. ఇళ్ల మధ్య ఉంటే ఆయా యజమానులు కొంతమేర నగదు చెల్లిస్తే మార్పు చేస్తాం. ప్రమాదకరంగా ఉన్నవాటిపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తాం. ఒరిగిన వాటిని సరిచేస్తున్నాం. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

– పి.త్రినాథరావు, ఈఈ, టౌన్ డివిజన్

★ ఎస్వీఎస్: ది రాజాసాబ్ ★ శ్రీకృష్ణ: అనగనగా ఒక రాజు ★ ఆదిత్య: నారీ నారీ నడుమ మురారి ★ లీలామహల్: మన శంకరవరప్రసాద్‌గారు ★ రంజనీ స్క్రీన్- 1: మన శంకరవరప్రసాద్ గారు ★ శివరంజనీ స్క్రీన్-2: నారీ నారీ నడుమ మురారీ, అనగనగా ఒక రాజు ★ హిమగిరి: మన శంకరవరప్రసాద్‌గారు ★ సప్తగిరి: భర్త మహాశయులకు విజ్ఞప్తి

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

తెరపై ఈనాడు

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)	
విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	8008574326
భోగాపురం	70959 54646

?: మేదరవీధిలోని పది అడుగుల రోడ్డు అపరిశుభ్రంగా మారింది. - **గురునాథరావు, స్థానికుడు** ★ కార్మికులతో శుభ్రం చేయిస్తాం. **- కె.అప్పలరాజు, కమిషనరు, నగరపాలిక**

?: వుడాకాలనీ ఫేజ్- 2లో స్తంభం దెబ్బతింది. కొత్తది వేయాలి. **- జి.మురళీకృష్ణ, స్థానికుడు** ★ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- అప్పలరాజు, కమిషనరు**

?: కేవెల్‌పురం ప్రాంతంలో తాగునీరు వృథాగా పోతోంది. - **స్థానికులు** ★ పరిశీలించి, అడ్డుకట్ట వేస్తాం. - **నరసింహారెడ్డి, డీఈఈ** – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

?: ఎల్.కోటలోని పలు వీధుల్లో వీధిదీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతున్నాయి. - **స్థానికులు** ★ పరిశీలించి, సరిచేస్తాం. **- పి.రామారావు, ఇంజినీరింగు అధికారి** – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

?: పినవేమలిలో నీటి సమస్య వేధిస్తోంది. **- స్థానికులు** ★ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. **- జి.వెంకటరావు, ఎంపీడీవో**

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

నీటివృథాకు అడ్డుకట్ట

స్పందనకు వందనం

విజయనగరం పట్టణం: పాతబస్టాండ్ సమీపంలో తాగునీటి పైపులైను దెబ్బతిని నీరు వృథాగా పోయేది. స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను డీఈఈ నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

తక్షణమే పీఆర్సీ ప్రకటించాలి

జామి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు సంబంధించి పీఆర్సీ కమిటీని వెంటనే ప్రకటించాలని యూటీఎఫ్ జామి మండలాధ్యక్షుడు వి.వాసుదేవరావు డిమాండు చేశారు. బుధవారం జామిలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ బదులను కాపాడుకుందామని, ఆర్థిక బకాయిల చెల్లింపు, శేషగిరి విజ్ఞాన కేంద్రాలకు రావాల్సిన నిధుల వంటి వాటిపై తీర్మానాలు చేశారు. దిల్లీ పర్యటనను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యకర్త సభ్యుడు జె.ఈశ్వరరావు, మండల నాయకులు రాజారావు, పైడపునాయుడు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థంలో రాములోరి కల్యాణానికి అంకురార్పణ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రామతీర్థం దేవస్థానంలో స్వామివారి కల్యాణానికి బుధవారం అంకురార్పణ పూజలు నిర్వహించారు. ఏటా మాఘ శుద్ధ ఏకాదశి నుంచి పౌర్ణమి వరకు వైఖానస ఆగమం ప్రకారం అయిదు రోజుల పాటు కల్యాణ మహోత్సవం జరిపిస్తారు. దీనిలో భాగంగా ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించి కోదండరామ స్వామి కొండకు తీసుకువచ్చి పూజలు చేశారు. అనంతరం ధ్వజారోహణ చేపట్టారు. ఈవో వై.శ్రీనివాసరావు, అర్చకస్వాములు పాల్గొన్నారు.

భళా నీలిమ

రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్- 2026 (సీనియర్స్) పోటీల్లో జిల్లా కబడ్డీ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. జట్టులో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సత్యా కళాశాలకు చెందిన బి.నీలిమను బుధవారం కళాశాల సంచాలకుడు ఎం.శశిభూషణరావు, ప్రధానాచారిణి ఎం.వి.సాయిదేవమణి అభినందించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

కోడి రామ్మూర్తి ఆరాధనోత్సవం

కలియుగ భీముడు కోడి రామ్మూర్తినాయుడు ఆరాధనోత్సవాలు బుధవారం నగరంలోని మున్సిపల్ పార్కులో జరిగాయి. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర స్థాయిలో తైక్వాండో పోటీలు నిర్వహించారు. అంతకుముందు నగరంలో ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు, యువత, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. కోడి రామ్మూర్తి వ్యాయామ సమాజం అధ్యక్షురాలు పి.విజయలక్ష్మి, పి.లక్ష్మీనారాయణ, ఒలింపిక్ సంఘం కార్యదర్శి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం బాబామెట్ట

అప్పుడు ఆగింది.. ఇంకా కదలనంటోంది

కొత్తవలస మండలంలోని మంగళపాలెం సమీపంలో ఉన్న మేహాద్రి గెడ్డపై నిర్మిస్తున్న వంతెన అసంపూర్తిగా దర్శనమిస్తోంది. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.కోటి అంచనా వ్యయంతో వంతెన, అనుసంధాన రోడ్డు పనులు ప్రారంభించారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగిపోయాయి. చేసిన వాటికి రూ.70 లక్షలు బిల్లులు చెల్లించారు. మళ్లీ కూటమి రాకతో కొత్తగా రూ.1.50 కోట్లతో ప్రతిపాదనలు చేసినా, మంజూరు కాలేదు. దీంతో ఆరేళ్లవుతున్నా పిల్లర్లే కనిపిస్తున్నాయి. త్వరలో స్లాబ్ పనులు చేస్తామని పంచాయతీరాజ్ శాఖ డీఈ సీహెచ్.వి.స్వామినాయుడు తెలిపారు. **– న్యూస్‌టుడే, కొత్తవలస**

నిధులు విడుదల కాకపోవడంతో మధ్యలోనే నిలిచిపోయిన వంతెన నిర్మాణ పనులు

అసలే మలుపు.. ఆపై కుదుపు

ఎస్.కోట మండలంలోని సంతగవిరమ్మపేట గ్రామంలో ఉన్న మద్దిగెడ్డపై నిర్మించిన కాజ్‌వే ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. దీనికి ఆనుకుని ఉన్న రోడ్డు కోతకు గురైంది. దీనికి తోడు మలుపు కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. చుక్కవానిపాలెం గ్రామం నుంచి మలుపు తిరిగి కాజ్‌వే మీదుగా బీఎస్ రోడ్డుకు వస్తారు. రాత్రిళ్లు రహదారి కనిపించక తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ జేఈ కె.వీరభద్రస్వామిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. కాజ్‌వే నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, ప్రమాదాలు జరగకుండా చూస్తామన్నారు. **– న్యూస్‌టుడే, శృంగవరపుకోట**

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, BOBBILI Branch, Bobbili**, I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. SUNKARI DIVYA** W/o Sunkari Eswara Rao by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vizianagaram District, Gajapathinagaram Sub-District, Dattirajeru Mandalam, Pachalavalasa Gram Panchayat and village accounts covered by S. No 37-4 vacant site measuring East to West 68.3 feet and North to South 40 feet totaling 195.03 sq. yards or 164.052 Sq. meters of vacant site is bounded by: **EAST**: Wet land of Kosireddy Srinivasa Rao; **SOUTH**: Water flowing batti; **WEST**: Road; **NORTH**: Remaining land of vendor Kosireddy Lakshmana Rao

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Mobile No.9885166648
Dt. 28.01.2026 Mail: sreenivaskoduri@gmail.com

సమ్మె విజయవంతానికి పిలుపు

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

మయూరి కూడలి, న్యూస్‌టుడే: కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు కార్మికుల కోడ్లను రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండు చేశారు. బుధవారం విజయనగరంలోని ఎన్‌పీఆర్ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. వచ్చేనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఒకటో తేదీన రౌండ్ టేబుల్ సమావేశం, 4, 5వ తేదీల్లో అధికారులకు నోటీసులు ఇవ్వడం, 9న ద్విచక్రవాహన ర్యాలీ, 10, 11న ఆటో ప్రచారాలు ఉంటాయన్నారు. అనంతరం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. నాయకులు టి.వి.రమణ, యం.అప్పలరాజు, అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.

320 మందికి ఉచిత వైద్య సేవలు

రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

కొత్తవలస, న్యూస్‌టుడే: కంటకాపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద శారద మెటల్స్ అండ్ అల్లాయీస్ లిమిటెడ్ సంస్థ బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహించింది. ఇందులో 320 మందికి పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు యాజమాన్య ప్రతినిధులు వెల్లడించారు. వైద్య నిపుణులు ఆర్.వి.ఆర్.సంతోష్, రాకేష్, అశోక్, శేఖర్‌బాబు, ఉమా మహేశ్వరరావు, అనురాధ ధరణిరెడ్డి, టి.సుబ్బారావు పరీక్షించారన్నారు. పరిశ్రమ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాత్ మోహన్, డీజీఎం(హెచ్‌ఆర్) హెచ్.సన్యాసిరావు, డిప్యూటీ మేనేజర్(హెచ్‌ఆర్) జి.శంకరరావు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

నా క్లయింటు అయిన, శ్రీ అదపాక సూర్యనారాయణ, విశాఖపట్నం సిటీ, పాత మధురవాడ, మిథిలాపురి ఉడా కాలనీ కాపురస్థులు, నాకిచ్చిన భోగట్టా ప్రకారం., విజయనగరం జిల్లా, పూసపాటిరేగ మండలం, కొనాడ రెవిన్యూ పరిధిలో ఉన్న వెల్దురు గ్రామంలో గల సర్వే నెంబరు: 256/21నలో యు.0-13 సెంట్లు, 256/24నలో యు.0-10 సెంట్లు, 256/46 దులో యు.0-05 సెంట్లు, 256/47నలో యు.0-37 సెంట్లు, 257/11నలో యు.0-06 సెంట్లు, మరియు 256/70నలో యు.0-04 సెంట్లు, జిరాయితీ మెట్టు భూమి కలదు. సదరు భూమిని ప్రస్తుతం విజయనగరం జిల్లా, పూసపాటిరేగ మండలం, కొనాడ రెవిన్యూ పరిధిలో ఉన్న వెల్దురు గ్రామ కాపురస్థులైన 1.అదపాక సూరిబాబు మరియు వారి ముగ్గురు అన్నదమ్ములు ఉమ్మడిగా నా క్లయింట్‌కు వారసత్వంగా వచ్చిన పై తెలిపిన భూమిని అక్రమముగా అమ్ముటకు ప్రయత్నము చేస్తున్నారని తెలిసినందున సదరు భూమిని ఇతరులు కొనుటకు ప్రయత్నించినచో వారిపై తగు క్రిమినల్ మరియు సివిల్ చర్యలు తీసుకొనబడును అని యిందుమూలముగా ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

శ్రీ గొర్రజాన కృష్ణమూర్తినాయుడు
అడ్వకేట్ – నోటరీ పబ్లిక్
తేదీ: 28-01-2026 మధురవాడ, విశాఖపట్నం.
విశాఖపట్నం సెల్: 9440419145

రైతుల సమ్మతితోనే ప్రాజెక్టుల ఏర్పాటు

జేసీ సేధు మాధవన్‌తో మాట్లాడుతున్న రైతులు

భోగాపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఐటీ హబ్ ఏర్పాటుకు స్థల పరిశీలనకు వచ్చిన జాయింట్ కలెక్టర్ సేధుమాధవన్‌కు రైతుల నుంచి వ్యతిరేకత ఎదురైంది. బుధవారం పలు పరిశ్రమల ప్రతినిధులతో ఆయన రావడంతో అన్నదాతలు అడ్డుకున్నారు. పంట పొలాలే తమ జీవనాధారమని, భూములు ఇవ్వలేమని చెప్పారు. ఉద్యోగాలు వస్తాయని జేసీ వివరించినా అంగీకరించలేదు. వారి అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు. రైతుల సమ్మతి లేకుండా ఎటువంటి నిర్ణయం తీసుకోబోమని హామీ ఇచ్చారు.

ఉద్యోగాలు కల్పించాలని వినతి

మంత్రితో ఎమ్మెల్యే

భోగాపురం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు భోగాపురం విమానాశ్రయంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే నాగమాధవి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడును కోరారు. బుధవారం దిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. వాణిజ్య దుకాణాలు, కియోస్క్‌లను స్థానికులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఎస్.కోట, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ సురేష్‌బాబు తెలిపారు. ఎల్‌డీపాలెం, ఎంబీవర, కొత్త మరుపల్లి, మరుపల్లి, కొత్తపాలెం, భవానీనగర్, గౌరీపురం, జడ్.కుమరాం, కాపుసోంపురం, దబ్బగుంట తదితర ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ★ **జామి:** జామి, భీమసింగి, వెన్నె, శాసనాపల్లి, వెంకటరాజుపాలెం, జన్నివలస, లక్ష్మీపురం, జాగరం, పావాడ, తానవరం, తాండ్రంగి, కొత్తూరు, విజినిగిరి, అప్పన్నపాలెం, ఎస్.కోట మండలం కొట్టాం, ఎల్.కోట మండలం వీరభద్రపేటకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 నుంచి 12 వరకు కొత్తవలస, గవరపాలెం, చింతలపాలెం, మంగళపాలెం, తాడివానిపాలెం, గనిశెట్టిపాలెం, గులివిందాడ, దెందేరు, సబ్బవరం రోడ్డులో సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.

30 నుంచి దశల వారీ పోరాటం

మయూరి కూడలి: ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు ఈనెల 30 నుంచి దశల వారీగా పోరాటాలు చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ తెలిపారు. బుధవారం నగరంలోని ఎల్‌బీసీ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రతిజ్ఞ, నిరసన, వినతిపత్రాల అందజేత తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.

పిల్లల భవితకు వైవిధ్య శిక్షణ

– న్యూస్‌టుడే, జామి

భవిత కేంద్రాలు ప్రత్యేకావసరాల పిల్లల పాలిట వరంగా మారుతున్నాయి. ప్రత్యేక శిక్షణ, వైద్యం అందిస్తూ అండగా నిలుస్తున్నాయి. శృంగవరపుకోట నియోజకవర్గంలో అయిదు కేంద్రాలున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక టీచింగ్ లెర్నింగ్ కిట్లు అందుబాటులోకి తీసుకొచ్చింది.

జామి: భవిత కేంద్రంలో విద్యార్థికి ఫిజియోథెరపీ సేవలు

ప్రతి మండల కేంద్రంలో ఒక భవిత కేంద్రం ఉంది. ఇక్కడికి 6 నుంచి 18 ఏళ్ల వయసున్న ప్రత్యేకావసరాల పిల్లలను తీసుకొస్తుంటారు. ప్రతిచోట 20 మంది వరకు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఫిజియోథెరపిస్ట్, ఇద్దరు ఐఈ ఆర్పీలు, ఆయా ఉంటారు. ఆటపాటల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తుంటారు. టీచింగ్ అండ్ లెర్నింగ్ కిట్లలో ఉన్న ఆట వస్తువులతో బోధన చేపడుతున్నారు. వారిని ఇక్కడికి తీసుకొస్తున్నందుకు తల్లిదండ్రులకు ఏడాదికి రూ.6 వేలు, బాలికలు అయితే అదనంగా మరో రూ.2 వేలను ప్రభుత్వం ఇస్తోంది.

వారానికోసారి ఫిజియోథెరపీ..

చదువుతోపాటు వారానికోసారి నిపుణులైన ఫిజియోథెరపిస్ట్ ద్వారా ప్రత్యేక చికిత్స అందిస్తుంటారు. శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఒక్కో కేంద్రంలో ఒక్కో రోజు ఉంటుంది. వీటితో పాటు ప్రత్యేకావసరాల పిల్లలకు ట్రై సైకిళ్లు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, సీపీ కుర్చీలు, రోలేటర్లు ఎసఎస్‌ఏ ద్వారా అందజేస్తున్నారు. కదల్లేనివారు, మంచానికే పరిమితమైన వారి ఇంటి వద్దకే ఐఈ ఆర్పీలు వెళ్లి సేవలందిస్తుంటారని జామి ఎంఈవో జయశ్రీ తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మండలం	బాలలు	సేవలు (పొందుతున్నవారు)	వారం
జామి	132	20	మంగళ
ఎస్.కోట	132	20	సోమ
వేపాడ	115	20	బుధ
కొత్తవలస	210	21	గురు
ఎల్.కోట	126	18	మంగళ

గెలుపునకు కృషి చేయాలి

విజయనగరం పట్టణం: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వీరభద్ర స్వామి అన్నారు. నగరంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు.

ఆత్మహత్యాయత్నం

అయ్యన్నపేట: తాగిన మైకంలో ఓ వ్యక్తి ప్రాణాలు తీసుకునేందుకు ప్రయత్నించాడు. కొత్తపేటకు చెందిన కె.సంతోష్(38) బుధవారం పూటుగా తాగి బ్లేడుతో గొంతు కోసుకున్నాడు. స్థానికులు 108లో మహారాజా ఆసుపత్రికి తరలించారు. ఫిర్యాదు అందలేదని పోలీసులు తెపారు.

స్వచ్ఛతకు అవార్డు

విజయనగరం గ్రామీణం: మలిచర్ల ఉన్నత పాఠశాలకు స్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయం అవార్డు దక్కింది. విజయవాడలో సమగ్ర శిక్షా రాష్ట్ర డైరెక్టర్ చేతులమీదుగా అందుకున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలిపారు.

బాధితులకు అండ

డెంకాడ: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే నాగమాధవి అన్నారు. ఆరు కుటుంబాలకు రూ.4,03,706 విలువైన చెక్కులను పార్టీ కార్యాలయంలో అందజేశారు.

సంక్షిప్త సమాచారం

కొత్తవలస: రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా కొత్తవలస కూడలిలో ఏర్పాటు చేసేందుకు రూ.35 వేల విలువైన పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, 5 ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు, అవగాహన బ్యానర్లను శారద పరిశ్రమ యాజమాన్యం సమకూర్చింది.



ఆలయంలో చోరీ

కొత్తవలస, న్యూస్‌టుడే: విశాఖపట్నం- అరకు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న దుర్గాదేవి ఆలయంలో మంగళవారం రాత్రి దొంగతనం జరిగింది. 500 గ్రాముల విలువైన వెండి కిరీటం, శఠగోపం, త్రిశూలం, అయిదు గ్రాముల బంగారు ముక్కుపుడక, అడ్డు కమ్మి చోరీ అయినట్లు ఆలయ కమిటీ సభ్యుడు విజయవర్ధన్ తెలిపారు. కేసు నమోదు చేసినట్లు సీఐ షణ్ముఖరావు తెలిపారు. ఏఎస్సై యువరాజుతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

నిధులు విడుదల

భోగాపురం: పోలిపల్లి పీహెచ్‌సీ అభివృద్ధికి కృషి చేస్తామని ఆసుపత్రి అభివృద్ధి సంఘం ఛైర్మన్ ఉప్పాడ అనూషారెడ్డి అన్నారు. 2025-26 ఏడాదికి సంబంధించి డీఎంహెచ్‌వో ద్వారా రూ.88 వేలు విడుదలయ్యాయని వైద్యాధికారిణి కె.మనస్వి తెలిపారు.

కానరాని సౌకర్యాలు

నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీ అభివృద్ధికి దూరమైందని, సౌకర్యాలు కానరావడం లేదని కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. ఛైర్‌పర్సన్ సరోజిని అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశంలో మాట్లాడారు. వార్డుల్లో పారిశుద్ధ్య పనులు జరగడం లేదన్నారు.

ఉత్సవాలకు ఏర్పాట్లు

మయూరి కూడలి: బాబామెట్టలోని హజరత్ ఖాదర్ బాబా దర్గాలో గురువారం నుంచి జరిగే ఉరుసు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మహమ్మద్ మొహిద్దీన్ తెలిపారు.

(c) eenadu

ఈనాడు
పశ్చిమగోదావరి
గురువారం జనవరి 29, 2026

నరసన్న పరిణయోత్సవం.. భక్తజన పారవశ్యం

• వైభవంగా అంతర్వేది లక్ష్మీనృసింహుడి దివ్య కల్యాణోత్సవం

కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

న్యూస్‌టుడే, అంతర్వేది, మామిడికుదురు

అంతర్వేది లక్ష్మీనరసింహుడి దివ్య కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఓం నమో నారసింహాయ నమః నామం ప్రతిధ్వనించింది. బుధవారం రాత్రి 1.56 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం అత్యంత రమణీయంగా సాగింది. రాత్రి 11 గంటలకు దివ్యాభరణాలతో అలంకరించిన మూర్తులను పుష్పశోభిత వేదిక వద్ద కొలువుదీర్చింది మొదలు ప్రతిఘట్టం పరమానందభరితంగా అలరించింది. సుముహూర్త సమయాన జీలకర్ర, బెల్లాన్ని కల్యాణమూర్తుల శిరస్సులపై పెట్టగానే భక్తజనం గోవింద నామస్మరణలు చేశారు. మాంగల్యధారణ, తలంబ్రాల ఘట్టాల మహత్కార్యం అందర్నీ పులకింపజేసింది. సాయంత్రం 5.20 గంటలకు ఉత్సవమూర్తులను పంచముఖ అంజనేయస్వామి వాహనంపై, రాత్రి 10.05 గంటలకు కంచుగరుడ వాహనంపై అధిరోహింపజేసి మంగళ వాయిద్యాలతో మాడవీధుల్లో ఊరేగించారు. అంతకుముందు జరిగిన ఎదుర్కోలు ఉత్సవం ఆధ్యాత్మిక సందడిని నెలకొల్పింది. వివిధ జిల్లాల నుంచి లక్షలాదిగా తరలివచ్చి కల్యాణోత్సవాన్ని వీక్షించిన భక్తులు సముద్ర స్నానాలకు భారీగా తరలివెళ్లారు.

కంచుగరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

విద్యుత్తు వెలుగుల్లో ఆలయం

నేటి రథోత్సవానికి ఏర్పాట్లు

కల్యాణం జరిగిన మరుసటి రోజు స్వామి, అమ్మవార్ల దివ్యమూర్తులకు రథోత్సవం నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. దీనికిగాను ఆలయానికి సమీపంలోని మెరకవీధిలో సిద్ధం చేసిన రథాన్ని పలురకాల పూలు, అరటిగెలలు, వివిధ అలంకారాలతో తీర్చిదిద్దారు. గురువారం మధ్యాహ్నం 2.05 గంటలకు రథయాత్ర ప్రారంభం కానున్నందున మార్గం పొడవునా పటిష్ఠమైన రక్షణ చర్యలు చేపట్టారు. దీనికిగాను ప్రత్యేక పోలీసు బందోబస్తు సిద్ధమైంది. గుర్రాలక్కమ్మ ఆలయం నుంచి పదహారు కాళ్ల మండపం వరకు రథోత్సవం జరగనుంది.

31న జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం

ఈనాడు డిజిటల్, భీమవరం: జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం(డీఆర్‌సీ) శనివారం జరగనుంది. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో వివిధ అంశాలపై చర్చ ఉంటుంది. కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, జలవనరుల శాఖ మంత్రి రామానాయుడుతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కానున్నారు. గతేడాది మేలో తొలి డీఆర్‌సీ సమావేశం జరిగింది ఆర్నెల్ల తర్వాత రెండో సమావేశం ఏర్పాటుచేసినా వివిధ కారణాలతో వాయిదా పడింది. చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మొత్తం 21 శాఖల అధికారులతో.. చర్చించనున్నారు. ఇప్పటికే వీటికి సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. జిల్లాలో పర్యాటకం, గోదావరి ఘాట్ల ఆధునికీకరణ, ఇతర అంశాలపై చర్చించనున్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.24 కోట్లు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో హుండీల ఆదాయం అధిక మొత్తంలో లభించింది. దేవస్థానం కల్యాణ మండపంలో అత్యంత భద్రతా ఏర్పాట్ల నడుమ ఆలయ అధికారులు బుధవారం హుండీలను తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. గడిచిన 20 రోజులకు రూ.2,24,23,765 , బంగారం 174 గ్రాములు, వెండి 3.594 కిలోలు లభించినట్లు ఆలయ ఈవో వై.భద్రాజీ తెలిపారు. చెల్లని పాత కరెన్సీ నోట్లుతోపాటు, పలు దేశాల కరెన్సీ కూడా సమకూరినట్లు ఆయన పేర్కొన్నారు.

పాపికొండలు అభయారణ్యంలోకి పులి?

గుమ్ములూరు సమీపంలో పాదముద్రలు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: అభయారణ్యాన్ని వీడి వారం రోజులకు పైగా కొయ్యలగూడెం, బుట్టాయగూడెం మండలాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన పెద్ద పులి పోలవరం మండలం పాపికొండల సమీపంలోకి చేరినట్లు తెలుస్తోంది. మంగళవారం సాయంత్రం వరకు బుట్టాయగూడెం మండలం లంకపల్లి సమీపంలో ఉన్నట్లు పాదముద్రలు గుర్తించిన అటవీశాఖ అధికారులు బుధవారం దాని గమనాన్ని పరిశీలిస్తూ వెళ్లారు. లంకపల్లి నుంచి పోలవరం మండలం రామసింగవరం దాటి రెండు కి.మీ మీటర్లు దూరంలో బాటదిగి పూరెళ్ల గండి వరకు వెళ్లినట్లు తెలుస్తుంది. సమీపంలోని గుమ్మలూరు దగ్గర పులి పాదముద్రలను గుర్తించినట్లు చెబుతున్నారు. పాపికొండలు ఇంకా ఐదు కి.మీ దూరంలో పులి సంచారానికి సంబంధించి ఆనవాళ్లు ఉన్నందున మరో ఐదు కి.మీ వెళితే నేషనల్ పార్కు పరిధిలోకి చేరినట్లేనని భావిస్తున్నారు. సబ్ డీఎఫ్‌వో వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రస్తుతానికి పాపికొండల అభయారణ్యం వరకు వెళ్లినట్లు తెలుస్తుందన్నారు.

పొరుగు అరుగులే దిక్కు!

సమావేశాల నిర్వహణకు ప్రతినెలా వెతుకులాట

అసంపూర్తిగా మహిళా సమాఖ్య భవన నిర్మాణాలు

పెనుమంట్ర మండలం నెగ్గిపూడిలో తొమ్మిదేళ్ల కిందట చేపట్టిన గ్రామ సమాఖ్య భవన నిర్మాణం ఇలా పునాదుల దశలోనే ఆగిపోయింది. వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ పనులను పూర్తిగా గాలికి వదిలేయడంతో బేస్‌మెంట్‌తో పాటు పిల్లర్లు సైతం దెబ్బతిన్నాయి. సత్యవరం గ్రామంలోనూ గ్రామ సమాఖ్య భవనానికి శ్లాబు చేయకుండా వదిలేయడంతో ఎక్కడిక్కడ దెబ్బతింది.

మార్టేరు, వీరవాసరం, నరసాపురం గ్రామీణ, వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: గ్రామాల్లో మహిళా స్వయం సహాయ సంఘాల కార్యకలాపాల నిర్వహణకు సొంత భవనాలు లేకపోవడంతో సభ్యులతో పాటు, సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా గతంలో తెదేపా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల కోసం గ్రామ, మండల సమాఖ్య వ్యవస్థను తీసుకొచ్చింది. అప్పట్లో మండల కేంద్రాల్లో సమాఖ్య కార్యాలయాలు నిర్మించి సభ్యులు ప్రతి నెలా సమావేశాల నిర్వహణ, సమస్యలను చర్చించుకోవడం, శిక్షణ తరగతులకు ఉపయోగించేవారు. ఇవి సత్ఫలితాలనివ్వడంతో అప్పట్లో తెదేపా ప్రభుత్వం గ్రామ స్థాయిలోనూ సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. 2017లో ఉపాధి హామీ పథకం నుంచి రూ.7 లక్షలు, డీఆర్‌డీఏ ద్వారా రూ.6 లక్షల చొప్పున కేటాయించి వీటిని నిర్మించేలా మార్గదర్శకాలు జారీ చేసింది. కొన్ని చోట్ల ఈ నిర్మాణాలు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురాగా.. మరికొన్ని చోట్ల అసంపూర్తిగా మిగిలాయి. వైకాపా ప్రభుత్వం వచ్చాక ఈ నిర్మాణాలను పూర్తిగా గాలికి వదిలేయడంతో క్రమంగా శిథిలావస్థకు చేరాయి.

వీరవాసరం మండలం వడ్డిగూడెంలోని గ్రామ సమాఖ్య భవనం ఇది. కొద్దిపాటి పనులు చేస్తే దీనిని వినియోగంలోకి తెచ్చే అవకాశం ఉన్నా అధికారులు పట్టించుకోలేదు. ఫలితంగా నిర్మాణం క్రమంగా దెబ్బతింటుంది. ప్రాంగణంలో పిచ్చిమొక్కలు పెరిగి చిట్టడవిలా మారింది.

జిల్లాలో మంజూరైన భవనాలు	372
నిర్మాణం పూర్తయినవి	144
గ్రామ సమాఖ్యలకు అప్పగించినవి	81
ఇతర శాఖలు వినియోగిస్తున్నవి	43
ఇంకా ప్రారంభం కానివి	20
వివిధ దశల్లో ఉన్నవి	228

ఉన్నవీ ఇతర అవసరాలకు

వైకాపా ప్రభుత్వం వచ్చాక నిర్మాణాలు పూర్తయిన మహిళా సమాఖ్య భవనాలను కూడా సచివాలయాలు, ఆర్‌ఎస్‌కేలకు కేటాయించారు. దీంతో డ్వాక్రా మహిళలు ప్రతి నెలా సమావేశాల నిర్వహణకు సమీప ఆలయాలు, మండపాలు, పాఠశాలలను ఆశ్రయిస్తున్నాయి. ఈ భవనాల పరిస్థితిని ప్రభుత్వానికి నివేదించామని డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్ తెలిపారు.

శిరస్త్రాణాలతో వాహన ప్రదర్శనలో ఉప సభాపతి రఘురామ, ఎమ్మెల్యే రామాంజనేయులు కలెక్టర్ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయిం, జేసీ రాహుల్‌కుమార్ తదితరులు

శిరస్త్రాణం.. ప్రాణాలకు రక్షణ కవచం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: శిరస్త్రాణధారణ ప్రాణాలకు రక్షణ కవచంలా నిలుస్తుందని శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీసు, రవాణా శాఖల ఆధ్వర్యంలో భీమవరంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు బుధవారం ద్విచక్రవాహనాలతో ప్రదర్శన నిర్వహించారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణరాజు మాట్లాడారు. శిరస్త్రాణం, సీటు బెల్టు ధరించకుండా వాహనాలు నడిపేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని జరిమానా విధించాలన్నారు. జనవరి మాసమంతా సడక్ సురక్ష - జీవన రక్ష పేరిట రహదారి భద్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ వాహన చోదకుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలతో కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నారన్నారు. డీఆర్వో బి.శివ్నారాయణరెడ్డి, జిల్లా రవాణాధికారి కృష్ణారావు, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డీఎస్పీ రఘువీర్, కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుంచే.. ఫిర్యాదు చేయొచ్చు..

ఆన్‌లైన్‌లోనూ పీజీఆర్‌ఎస్ అర్జీలు

నూజివీడు, న్యూస్‌టుడే: సమస్యలపై ఫిర్యాదులు అందజేసేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్)కు ప్రజలు బారులు తీరుతున్నారు. వ్యయప్రయాసలకు ఓర్చి జిల్లా, డివిజన్ కేంద్రాలకు వెళ్తున్నారు. ఆ అవసరం లేకుండా ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో, టోల్ ఫ్రీ నంబరు ద్వారా ఫిర్యాదులు అందజేసే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పిస్తోంది. కొందరు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలకు పరిష్కారం పొందుతున్నారు. మరికొందరు నేరుగా అధికారుల్ని కలిసి ఫిర్యాదు చేస్తేనే న్యాయం జరుగుతుందన్న అపోహలో ఉన్నారు.

దరఖాస్తు ఇలా..

తొలుత https://pgrs.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు అందజేసి తిరుగు రసీదు పొందవచ్చు. పీజీఆర్‌ఎస్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి హోంను క్లిక్ చేసి తర్వాత లాగిన్ క్లిక్ చేయాలి. సిటిజన్‌ను ఎంపిక చేసుకోవాలి. ఆధార్ నంబరు నమోదు చేయగానే ఓటీపీ వస్తుంది. దాని ద్వారా లాగిన్ అవ్వాలి. ఫిర్యాదు వ్యక్తిగతమా లేక సమాజానికి సంబంధించిందో తెలియజేయాలి. ఫిర్యాదు చేయగానే సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారికి చేరుతుంది. గొడవలు, నేరాలకు సంబంధించినదైతే పోలీస్ స్టేషన్‌కు వెళ్తుంది. విచారణ చేసి నిర్దేశిత గడువులోపు సమస్యను పరిష్కరిస్తారు.

టోల్ ఫ్రీ నంబరు ద్వారా..

చరవాణితో 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే వారు ఫిర్యాదు స్వీకరిస్తారు. తర్వాత తగిన చర్యలు తీసుకుంటారు. టోల్ ఫ్రీ నంబరు ద్వారా కూడా సమస్యల్ని తెలియజేయవచ్చని ఏలూరు జిల్లా అధికారులు ప్రచారం చేస్తున్నారు.

ఆక్వాలో మెలకువలతో మంచి లాభాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆక్వాలో మెలకువలు పాటిస్తే మంచి లాభాలు ఆర్జించవచ్చని సింగపూర్ కెమిన్ ఆక్వాసైన్స్‌కు చెందిన గ్రీన్ అన్నారు. భీమవరం కేజీఆర్‌ఎల్ కళాశాలలో రెండ్రోజులుగా కొనసాగుతున్న అంతర్జాతీయస్థాయి ఆక్వా సదస్సులో రెండో రోజు బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యాంటీ బయోటిక్స్ వాడకం, మైక్రో బయోమ్‌తోపాటు సాగుకు సంబంధించిన మెలకువలు వివరించారు.

మెరిసేదెంతో తెలుసుకో!

బంగారం కొనుగోలు వేళ జాగ్రత్తలు అవసరం

ఈనాడు డిజిటల్, భీమవరం, చింతలపూడి, నరసాపురం, తణుకు, న్యూస్‌టుడే: బంగారం, బంగారు ఆభరణాల విక్రయాల్లో మోసాలను అరికట్టేందుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) చర్యలు చేపట్టినా కొందరు అడ్డదారులు తొక్కుతూనే ఉన్నారు. బంగారం ధర పెరగడం, కొనుగోళ్లు తగ్గిన నేపథ్యంలో కొందరు వ్యాపారులు నాణ్యతలోనే కాదు తూకాల్లోనూ మోసాలకు దిగుతున్నారు.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 800 దుకాణాలు ఉన్నాయి. వాటిలో సాధారణ రోజుల్లో రూ.15 కోట్ల వరకు క్రయ, విక్రయాలు జరిగితే సీజన్లో రెండింతలు ఉంటుంది. గతంలో తణుకు పట్టణంలో బంగారు దుకాణాల్లో తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించగా 25 మంది మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నరసాపురంలో పట్టణంలో ఓ మహిళ బంగారు ఆభరణాలు కొనుగోలు చేశారు. రెండు నెలల తర్వాత తనఖా పెట్టేందుకు వెళ్లగా నిర్ణీత బరువు కంటే తక్కువగా ఉంది. వ్యాపారి వద్దకెళ్లినా మోసం లేదంటూ వాటిపైన ఉన్న గుర్తులను చూపించారు. ఇలాంటివి నిత్యం ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి.

గతేడాది భీమవరం, తణుకు, నరసాపురం, ఇతర ప్రాంతాల్లో పలు దుకాణాలను తనిఖీలు నిర్వహించగా హెచ్‌యూఐడీ అమలు చేయకపోవడంతో అపరాధ రుసుము విధించారు.

ఇవి తప్పనిసరి

నగల దుకాణాల్లో విక్రయించే గోల్డ్ జ్యూయలరీపై ఆరు డిజిట్ల హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్(హెచ్‌యూఐడీ) నంబరుతో పాటు బీఐఎస్, బంగారం స్వచ్ఛత(కేడీఎం) ఉండాలి. విక్రయదారులు విధిగా వీటిని ముద్రించాలి. ఇవి ప్రతి నగపై వేర్వేరుగా ఉంటాయి. నగలకు సంబంధించి బంగారం స్వచ్ఛత, హాల్‌మార్కింగ్‌పై ఖాతాదారులు ఏవైనా ఫిర్యాదులు లేవనెత్తితే పరిష్కరించేందుకు ఈ కోడ్ ఉపయోగపడుతుంది. నగలు ఎక్కడ తయారు చేశారు, హాల్‌మార్క్ ఎక్కడ వేశారు, స్వచ్ఛత వంటి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

✪ కొనుగోలు సమయంలో స్వచ్ఛతా ప్రమాణాల గురించి ఆరా తీయాలి అని తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు అన్నారు.

అవగాహన లేక: వినియోగదారుల రక్షణకు బీఐఎస్ కేర్ యాప్, వెబ్‌సైటు అందుబాటులో ఉన్నాయి. వాటిపై అవగాహన లేకపోవడంతో ఎవరూ ఉపయోగించడం లేదు.

క్యూఆర్ కోడ్‌కి దూరం

ఎగుమతులకు తప్పనిసరని తెలిసినా ముందుకు రాని ఆక్వా రైతులు

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, న్యూస్‌టుడే: ట్రంప్ సుంకాల బాదుడుకు నష్టాల బాట పడుతున్న ఆక్వా రంగానికి అండగా నిలిచేందుకు ప్రభుత్వాలు దృష్టి సారించినా కొందరు రైతులు దూరంగానే ఉంటున్నారు. చెరువులను రిజిస్ట్రేషన్ చేసుకుంటే వాటికి ఆధార్ తరహాలో యూనిక్ ఐడీని, ఉత్పత్తులకు క్యూఆర్ కోడ్‌ని కేటాయిస్తున్నారు. రొయ్య ఎగుమతులకు ఇది తప్పనిసరని తెలిసినా జిల్లాలో 36 శాతమే నమోదు చేయించుకున్నారు. భీమవరం, ఉండి, ఆకివీడు, నరసాపురం, మొగల్తూరు, పాలకొల్లు ఇతర ప్రాంతాల్లో ఆక్వా జోన్, నాన్ ఆక్వాజోన్ల పరిధిలో అరెకరం నుంచి అయిదెకరాల విస్తీర్ణం వరకు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు సాగులో ఉన్నాయి. అనుమతి పొందిన చెరువులు, వాటిలో ఉత్పత్తి చేస్తున్న రొయ్యల వివరాలను మత్స్యశాఖ అధికారులు ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. విశిష్ట సంఖ్య, క్యూఆర్ కోడ్ కేటాయిస్తున్నారు. ప్రత్యేకడ్రైవ్‌నిర్వహిస్తున్నా 25వేల ఎకరాలకుపైగా నమోదు కాలేదు.

భయంతో వెనుకంజ

రొయ్య పిల్లలను ఏ హేచరీ నుంచి తెచ్చి వేశారు, వినియోగిస్తున్న మేత, ఇతర మినరల్స్, మందులు, ప్రో బయోటిక్స్ ఇతర వివరాలను యాప్‌లో పొందుపరిచి, క్యూఆర్ కోడ్ కేటాయిస్తారు.. ఎగుమతుల సమయంలో తనిఖీల్లో ఎక్కడైనా యాంటీ బయోటిక్ అవశేషాలు గుర్తిస్తే క్యూఆర్ కోడ్ ఆధారంగా ఎక్కడి నుంచి వచ్చాయో తెలుస్తుంది. దీంతో కొందరు భయపడుతున్నారు.

ఎందుకంటే:

అమెరికా మన రొయ్యలపై 58.26 శాతం సుంకం విధించింది. ప్రత్యామ్నాయంగా రష్యా, దక్షిణ కొరియాతోపాటు యూరప్ దేశాలకు రొయ్యలు పంపించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే జపాన్, చైనా దేశాలకు ఎగుమతి చేస్తుండగా ఈ వాటాను మరింత పెంచే దిశగా చర్యలు చేపట్టారు. ఎగుమతి చేసే సమయంలో ఆయా దేశాల నాణ్యతా పరీక్షలకు మన రొయ్య దీటుగా నిలబడాలి. విదేశాలకు ఎగుమతి చేసే సమయంలో రొయ్యల్లో యాంటీ బయోటిక్ అవశేషాలు ఉండకూడదు. గతంలో అవశేషాలున్నాయంటూ కంటైనర్లు వెనక్కి వచ్చిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో హేచరీల నుంచి తీసుకొచ్చే రొయ్య పిల్లలను తనిఖీలు చేపడుతున్నారు. దీంతో పాటు చెరువుల వద్దకెళ్లి అక్కడ ఏ మందులు వాడుతున్నారనే అంశాలను మత్స్యశాఖ పరిశీలిస్తోంది. ● సాగులో ప్రతికూల పరిస్థితుల నుంచి గట్టెక్కాలంటే సాగుదారులంతా విధిగా ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలని మత్స్యశాఖ ఏడీ ఎల్ఎల్ఎన్ రాజు సూచించారు.

ఆక్వా విస్తీర్ణం	చెరువుల సంఖ్య	నమోదైనవి
1.32 లక్షల ఎకరాలు	42 వేలు	15 వేలు

సంతృప్తి ముప్పావు.. అసంతృప్తి పావు!

శ్రీవారి క్షేత్రంలో సేవల తీరుపై భక్తుల మనోగతం

జంగారెడ్డిగూడెం(ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయంలో ద్వారకాతిరుమల దేవస్థానం గతం కంటే కొంత మెరుగుపడింది. రాష్ట్రంలో ఏడు ప్రధాన దేవాలయాల్లో దర్శనం సంతృప్తికరంగా ఉందా.. తాగునీటి సదుపాయం బాగుందా.. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా.. ఆలయాల్లో పారిశుద్ధ్యం ఎలా ఉంది అని ఐవీఆర్‌ఎస్ ద్వారా ప్రభుత్వం భక్తుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టింది. శ్రీవారి ఆలయంలో ఆ సేవలన్నింటిపై సరాసరి సంతృప్తిశాతం గత నెల కంటే మెరుగుపడింది. చిన వెంకన్న ఆలయం తర్వాత శ్రీకాళహస్తి, అన్నవరం, కాణిపాకం, సింహాచలం, విజయవాడ, శ్రీశైలం ఆలయాలు నిలిచాయి.

భక్తుల అభిప్రాయాలు శాతాల్లో...

విభాగం	సంతృప్తి	అసంతృప్తి	స్థానం
అన్ని సేవలపై సరాసరి	75.6	24.4	1
దర్శనం సంతృప్తికరంగా జరిగిందా	67.7	32.3	3
తాగునీటి సదుపాయం	73.5	26.5	2
ప్రసాదం తాజాగా, రుచిగా	83.4	16.6	2
పారిశుద్ధ్యం	71.2	28.8	1

భూ రికార్డుల పరిశీలన రైతుల బాధ్యత: జేసీ

పాలకోడేరు, న్యూస్‌టుడే: భూములకు సంబంధించిన రికార్డు, వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకోవడం రైతుల బాధ్యతగా భావించాలని జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం గరగపర్రులో రైతుల సదస్సులో మాట్లాడారు. కొత్తగా పంపిణీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులు ఉంటే సరిచేయించుకోవాలని సూచించారు. విస్తీర్ణం, సర్వే నంబరు, ఖాతాదారు పేరు, ఆధార్ నంబరు, పంట వివరాలు, బ్యాంక్ వివరాల్లో తప్పులు ఉంటే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. తప్పుల సవరణకు అధికారులు కూడా పూర్తి స్థాయిలో సహకరిస్తారని తెలిపారు.

విధుల్లో ఉన్నా వివరణ ఇవ్వాల్సిందే

బయోమెట్రిక్ హాజరు వేయని వారికి మెమోలు

ఆకివీడు, భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: గత వైకాపా హయాంలో ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ నేటికీ గాడిన పడలేదు. ఈ కార్యాలయంలో పని చేసే ఉద్యోగులు ఎక్కడ పని చేస్తున్నారు. అసలు విధులకు హాజరవుతున్నారా.. అనేది ప్రశ్నగానే ఉంది. కొంతమంది సిబ్బంది వ్యవహార శైలితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల పనితీరు, ప్రవర్తన, అందుబాటులో ఉంటున్నారా అనే అంశాలపై చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో 20 శాతానికిపైగా వ్యతిరేకత వెలుగుచూసింది.

● ఇటీవల వీరవాసరం మండలంలోని నలుగురు సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వేయనందున ఉన్నతాధికారులు మెమోలు జారీ చేశారు. వీరిలో కొందరు డిప్యుటేషన్‌పై ఇతర ప్రాంతాల్లో పని చేస్తుండగా మరి కొందరు రీసర్వేలో పాల్గొంటున్నారు. నిత్యం విధులకు హాజరవుతున్నా.. సాంకేతిక సమస్యల కారణంగా బయోమెట్రిక్ హాజరు వేయలేకపోతున్నామని పేర్కొంటున్నారు.

వివిధ పనుల్లో: గత ఏడాది డిసెంబర్ నెలలో 20 రోజులకు పైబడి ప్రభుత్వ పని దినాల్లో బయోమెట్రిక్ హాజరు వేయని సిబ్బందికి అధికారులు మెమోలు జారీ చేశారు. కొంతమంది ఉద్యోగులు జిల్లా స్థాయి పీజీఆర్‌ఎస్, మండల స్థాయి స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల్లో పని చేస్తున్నారు. కొందరు వీఆర్వోలు, సర్వేయర్లు రీసర్వే పనుల్లో వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్నారు. కొందరు ఏకీకృత సర్వే, ఈ-క్రాప్ నమోదు పనుల్లో నిమగ్నమయ్యారు. స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సిబ్బంది పోస్టింగ్ ఎక్కడో అక్కడే బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉంది. డిప్యుటేషన్‌పై పని చేసే వారంతా మరో చోట బయోమెట్రిక్ హాజరు వేసేందుకు అవకాశం లేదు. బయోమెట్రిక్ హాజరు పని చేసే చోట వేయాలంటే సిబ్బంది జియోకోర్డినేషన్లను మార్పు చేయాల్సి ఉంది.

గాడిన పెట్టే దిశగా..

డిప్యుటేషన్‌పై పని చేసేవారు వారి పని చేసే ప్రాంతంలో బయోమెట్రిక్ హాజరు వేసేలా సాంకేతిక మార్పులు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని జిల్లా సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి తెలిపారు.

సత్తా ఉన్నా.. సానబట్టేదెవరు!

➠ జూనియర్ కళాశాలలకు పీడీలు కరవు ➠ క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు

పాలకొల్లు, న్యూస్‌టుడే

పాలకొల్లుకు చెందిన డిగ్రీ విద్యార్థి దిల్లీలో గణతంత్ర దినోత్సవం కవాతులో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. అక్కడికి వెళ్లాక అక్కడ దక్షిణ భారతదేశం నుంచి వచ్చిన ఆరుగురిలో క్రీడల్లో రాణించిన ఇద్దరికి మాత్రమే కవాతులో పాల్గొనే అవకాశం ఇవ్వడంతో పాలకొల్లు విద్యార్థికి నిరాశ ఎదురైంది. ఉన్నత పాఠశాల స్థాయిలో క్రీడల్లో రాణించినా.. తర్వాత ఇంటర్మీడియట్ దశలో కళాశాలలో పీడీ లేకపోవడం క్రీడల్లో వెనుకబడటానికి కారణమని ఆ విద్యార్థి వాపోయారు.

✿✦ పాలకొల్లు ఏఎస్ఎన్ఎం కళాశాల క్రీడా మైదానం ఇది. విశాలమైన ప్రాంగణం ఉన్నా నిర్వహణ లేక క్రీడా సాధనకు అవకాశం లేక ఇలా వెలవెలబోతోంది. ఈ కళాశాలలో పీడీ కొలువు ఖాళీగా ఉండటంతో విద్యార్థులకు క్రీడా శిక్షణ ఊసే లేకుండా పోయింది.

చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పాలకులు, అధికారులు చెబుతున్నా జూనియర్ కళాశాలల స్థాయిలో ఇది అమలు కావడం లేదు. పదో తరగతి వరకు జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థులు ఇంటర్‌కు వచ్చేసరికి వారి ప్రతిభకు మెరుగులు దిద్ది సానబెట్టేవారు ఉండటం లేదు. క్రీడల్లో రాణించాలన్నా.. జాతీయ. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకోవాలన్నా యువతకు ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకం. క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం 2 శాతం రిజర్వేషన్ కల్పించాక క్రీడల ప్రాముఖ్యం మరింత పెరిగిన నేపథ్యంలో జూనియర్ కళాశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల నియమకాలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది.

ఉన్నది ఇద్దరే

పశ్చిమలో మొత్తం 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలుండగా తణుకు, తాడేపల్లిగూడెంలో మాత్రమే పీడీలు అందుబాటులో ఉన్నారు. మిగిలిన 14 కళాశాలల్లో పీడీ కొలువులు ఏళ్ల తరబడి ఖాళీగానే ఉన్నాయి. క్రీడలకు సంబంధించి వారానికి ఒక్క తరగతి కూడా ఉండటం లేదు. దీంతో విద్యార్థులకు ఖాళీ సమయం లభిస్తే చరవాణులకే పరిమితమవుతున్నారు.

జూనియర్ కళాశాలల్లో సబ్జెక్టు అధ్యాపకులను ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేస్తున్నారు. పీడీలను కూడా ఇదే తరహాలో నియమిస్తే విద్యార్థులకు మేలు జరుగుతుందని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో.. ➡ ప్రభుత్వ కళాశాలలు 34 ➡ ఎయిడెడ్ 04 ➡ విద్యార్థులు 5 వేలు (సుమారు)

బౌండరీలు బాదేసి..సిక్సర్లు దంచేసి.. 6లో

(c) eenadu

సరిలేరు మాకెవ్వరు!

క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినులు

తణుకు, న్యూస్‌టుడే: ప్రతిభకు సదుపాయాల కొరత అడ్డంకి కాదని.. సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తున్నారు కొమరవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు. సరైన క్రీడా మైదానం లేకున్నా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.సీతారామమూర్తి ప్రోత్సాహం, వ్యాయామ శిక్షకురాలు కె.సుజాత ఇస్తున్న ప్రత్యేక శిక్షణ సద్వినియోగం చేసుకుని కబడ్డీ, అథ్లెటిక్స్, ఖోఖోలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటుతున్నారు. ఈ ఏడాదిలో మూడు సార్లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తినిస్తున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ నేపథ్యం, సాధించిన విజయాలు, భవిష్యత్తు లక్ష్యాల గురించి 'న్యూస్‌టుడే'కు ఇలా వివరించారు.

ఉపాధ్యాయినిగా స్థిరపడాలని..

తొమ్మిదో తరగతి చదువుతున్నా. తండ్రి వ్యవసాయం చేస్తుంటారు. తల్లి గృహిణి. కబడ్డీలో 2024, 25లో అండర్‌-14 ఎస్‌జీఎఫ్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించా. ఈ ఏడాది కబడ్డీ, అథ్లెటిక్స్, కోకోలో కర్నూలు, గుంటూరు, బాపట్ల, చీరాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చూపించా. క్రీడల్లో రాణించి ఉపాధ్యాయినిగా స్థిరపడాలని నా ఆశయం.

- తంగెళ్ల అనూష, మహాలక్ష్మిచెరువు

ఐపీఎస్ లక్ష్యం

తొమ్మిదో తరగతి చదువుతున్నా. నాన్న వ్యవసాయ కూలీ. రైట్ బ్లాక్‌గా ప్రావీణ్యం సంపాదించా. 2024, 25లో ఎస్‌జీఎఫ్ అండర్‌-14లో రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించా. ఈ ఏడాది కబడ్డీ, అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయిలో గుంటూరు, బాపట్ల, చీరాలలో జరిగిన పోటీల్లో సత్తా చాటా. ఐపీఎస్ అవ్వాలనే ధ్యేయంతో చదువుతో పాటు క్రీడల్లో తర్ఫీదు పొందుతున్నా.

- జంగా అనుపమ, కొమరవరం

పోలీసు శాఖలో కొలువు తీరాలని..

తొమ్మిదో తరగతి చదువుతున్నా. నాన్న వ్యవసాయ కూలీ. 2025లో అన్నమయ్య జిల్లా చిట్‌వెల్, ఏలూరులో జరిగిన అండర్‌-17 ఎస్‌జీఎఫ్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించా. ఈ ఏడాది కబడ్డీ, అథ్లెటిక్స్, ఖోఖోలో గుంటూరు, బాపట్ల, చీరాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటా. క్రీడా కోటాలో పోలీస్ శాఖలో ఉన్నతమైన పదవి అధిరోహించాలని నిత్యం సాధన చేస్తున్నా.

- తంగెళ్ల అనీష, మహాలక్ష్మిచెరువు

బాలల ప్రతిభ.. భళా

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు భీమవరంలోని ఎస్.సి.హెచ్.బి.ఆర్.ఎం. పాఠశాలలో బుధవారం నిర్వహించారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఆయా అంశాల వారీగా బాలబాలికలు తమలోని సృజనాత్మకత, ప్రతిభను చాటారు. బహుమతుల ప్రదానోత్సవానికి డీఈవో ఇ.నారాయణ, పాఠశాల కరస్పాండెంట్ కూనపరాజు రామకృష్ణంరాజు, ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాసరావు, హాజరయ్యారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో డీఈవో నారాయణ తదితరులు

↑ **విజేతలు వీరే..** (ఎడమ నుంచి కుడికి).. వక్తృత్వంలో షేక్ షర్మీన్(సెయింట్ మేరీస్ పాఠశాల), కె.దర్శిక(నారాయణ ఆంగ్ల మాధ్యమ), పి.గాయత్రి(జేఎల్బీ పురపాలక బాలికోన్నత), క్విజ్‌లో పి..కార్తికేయ (శ్రీకాకతీయ మెరిట్), పి.నిఖిలేశ్(ఆదిత్య ఆంగ్ల మాధ్యమ), కె.శ్యామ్ సాయి(సంస్కార్ ఆంగ్ల మాధ్యమ), చిత్రలేఖనంలో పి.అనుశ్రీ(శ్రీవిద్య ఆంగ్ల మాధ్యమ), ఎన్.జెస్సీ(రవీంద్ర ఆంగ్ల మాధ్యమ), కె.కీర్తన(డీఎన్నార్ ఆంగ్ల మాధ్యమ), వ్యాస రచనలో ఎం.మనస్విని(శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ), బి.భవ్యశ్రీ(డీఎన్నార్ ఆంగ్ల మాధ్యమ), ఎ.వి. మల్లేశ్వరి(రవీంద్ర ఆంగ్ల మాధ్యమ పాఠశాల)

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్‌ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్స్‌లు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner
ఈనాడు.నెట్

TV Partner
ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్, ఈ FM Mee FM

Organised by
ఈనాడు ఉత్సవ్ క్లబ్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్‌-1 (జూనియర్స్)
మ్యాచ్‌-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్‌-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్‌-2 (సీనియర్స్)
మ్యాచ్‌-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్‌-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

లక్ష్యం ఛేదించి.. కొలువు సాధించి

వీరవాసరం, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం రాత్రి వెల్లడించిన గ్రూప్‌-2 ఫలితాల్లో వీరవాసరం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు, భీమవరం మండలం దొంగపిండి గ్రామానికి చెందిన మహిళ సత్తా చాటారు. మొత్తం నలుగురిలో ముగ్గురు మహిళలు కావడం విశేషం. భవిష్యత్తులో సివిల్స్ తమ లక్ష్యమని వారంతా పేర్కొన్నారు.

● పేరు ● తల్లిదండ్రులు ● రోజుకి ఎన్ని గంటలు శ్రమించారు ● విజయానికి దోహదపడిన అంశాలు ● వరించిన కొలువు

● ఆదిరెడ్డి ధరణి ● మృత్యుంజయ అప్పారావు (ఉపాధ్యాయుడు), సీతారామలక్ష్మి (గృహిణి) ● 8 గంటలు ● కుటుంబ ప్రోత్సాహం ● అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్

● ఆదిరెడ్డి పావని ● రామకృష్ణారావు (విశ్రాంత ఉపాధ్యాయుడు), లక్ష్మి (గృహిణి) ● 10 నుంచి 11 గంటలు ● కొలువులు సాధించిన వారిని స్ఫూర్తిగా తీసుకోవడం ● పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో జూనియర్ అసిస్టెంట్

● గోనమండ సుజిత్ ● జాషువారాజు (సబ్ ఇన్‌స్పెక్టర్), శాంతి (ఐసీడీఎస్‌లో జూనియర్ అసిస్టెంట్) ● 6 నుంచి 7 గంటలు ● బేసిక్స్ క్షుణ్నంగా తెలుసుకోవడం వల్ల కష్టమైన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వగలిగాను. ● అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్

● అంద్రాజు అనూష **భర్త :** రేవు జయసింహవర్మ(ఆక్వా రైతు) ● 5 గంటలు ● హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకోవడం బాగా ఉపయోగపడింది ● ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్

యాత్రికుల రక్షణకు పటిష్ఠ చర్యలు: ఐజీ

నరసాపురం, న్యూస్‌టుడే: అంతర్వేది క్షేత్రంలో లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మహోత్సవాలకు వెళ్లే యాత్రికుల రక్షణకు పటిష్ఠ చర్యలు తీసుకున్నట్లు ఏలూరు రేంజి ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ వెల్లడించారు. బుధవారం నరసాపురం వచ్చిన ఆయన ఎస్డీపీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంతర్వేది తిరునాళ్లలో బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం పట్టణంలో పంటురేవును అదనపు ఎస్పీ భీమారావు, డీఎస్పీ జి.శ్రీవేద అరవిందలతో కలిసి సందర్శించారు. యాత్రికుల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యాత్రికుల రద్దీ దృష్ట్యా ఈ నెల 28న రాత్రి వేళ కూడా పంటు రాకపోకలకు అనుమతి ఇచ్చామన్నారు. అనంతరం ఆయన అంతర్వేది తరలివెళ్లారు.

ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజలతో మమేకమై పీజీఆర్ఎస్ ఫిర్యాదులను కచ్చితత్వంతో పరిష్కరించాలని కలెక్టర్ నాగరాణి అధికారులకు సూచించారు. పలువురు అర్జీదారులకు ఆమె తన ఛాంబర్ నుంచి బుధవారం ఫోన్ చేసి స్వయంగా మాట్లాడారు. వారి సమస్యలపై అధికారులు ఎలా స్పందించారు? ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. పాలకొల్లు మండలం అరట్లకట్లకు చెందిన లక్ష్మీకాంతం, పెంటపాడుకి చెందిన మహ్మద్‌జెరీనా, కవిటంకి చెందిన కోట వెంకట గోవింద సత్యనారాయణ, పెనుగొండకి చెందిన సత్తి సీతాదేవి, అత్తిలికి చెందిన విజ్ఞకిషోర్‌తో ఆమె మాట్లాడారు.

★ అప్పుడాలో ఆక్వా రైతుల నమోదు ప్రక్రియ మొత్తం ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. సంబంధిత అధికారులతో ఆమె బుధవారం గూగుల్ మీట్ నిర్వహించి మాట్లాడారు. ఇంకా 39,413 ఎకరాల వివరాలు నమోదు కావాల్సి ఉందన్నారు. ★ ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం అయినందున ఈ సారి ఒక రోజు ముందుగానే జనవరి 31న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తామని కలెక్టర్ నాగరాణి తెలిపారు. దానికి సంబంధించిన డబ్బును బ్యాంకుల నుంచి 30వ తేదీకి తెచ్చుకోవాలని.. ఇతర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

భవనంపై నుంచి జారిపడి మహిళ మృతి

సుబ్బారావుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఆరబెట్టిన దుస్తులు తీసుకువస్తూ ప్రమాదవశాత్తు భవనం రెండో అంతస్తు నుంచి జారిపడి మహిళ మృతి చెందిన ఘటన తాడేపల్లిగూడెం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై బాదం శ్రీను బుధవారం తెలిపి వివరాల ప్రకారం.. పట్టణంలోని సుబ్బారావుపేటకు చెందిన అడపా కృష్ణయ్య భవనంలో నక్కా సింహాచలం(48) కుటుంబం అద్దెకు ఉంటున్నారు. ఆమెకు రక్తపోటు ఉంది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఆరిన దుస్తులు తీసుకువస్తూ కళ్లు తిరిగి పైనుంచి జారి కింద పడిపోయారు. కొన ఊపిరితో ఉన్న ఆమెను ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. మృతురాలి పెద్ద కుమారుడు నక్కా ఏసురత్నం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు..



పోసియ్య (పాతచిత్రం)

చేబ్రోలు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: కోళ్ల షెడ్డు కాపలాదారుగా పని చేస్తున్న యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. రాచూరుకు చెందిన భోగారపు శ్రీనివాసరెడ్డి చేబ్రోలులో కొంత స్థలం లీజుకు తీసుకుని కోళ్లు పెంచుతున్నారు. పెంటపాడు మండలం చింతపల్లికి చెందిన దొడ్డి పోసియ్య(32) షెడ్డు వద్ద ఇటీవల కాపలాదారుగా చేరారు. బుధవారం తెల్లవారుజాము యజమాని శ్రీనివాస్ రెడ్డి మకాం వద్దకొచ్చే సరికి పోసియ్య విగతజీవిగా పడి ఉన్నారు. పూటుగా మద్యం తాగారా? ఇతర కారణాలతో మృతి చెందారా? అన్నది తెలియాల్సి ఉంది. పోసియ్య మృతిపై అనుమానాలున్నాయని, తమకు న్యాయం చేయాలని బంధువులు ఆందోళన చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని తాడేపల్లిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు చేబ్రోలు పోలీసులు తెలిపారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి...

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పెన్నాడ - భీమవరం రైల్వే ట్రాక్ మధ్యలో రైలు ఢీకొని ఒకరు మృతి చెందాడంటూ బుధవారం పెన్నాడ రైల్వే స్టేషన్ మాస్టర్ సమాచారం మేరకు కేసు నమోదు చేశామని భీమవరం రైల్వే ఎస్సై ఎం.సుబ్రహ్మణ్యం తెలిపారు. మృతుడి వయసు 40 సంవత్సరాలు, నలుపు రంగు ప్యాంటు, షర్ట్ ధరించాడని.. కుడి చేతిపై షన్ముఖరావు, లక్ష్మి అని పచ్చబొట్టు ఉన్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 99084 48729 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఉప ఉత్పత్తులు సద్వినియోగంపై దృష్టి సారించండి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రైస్‌మిల్లుల నుంచి వచ్చే ఉప ఉత్పత్తుల సద్వినియోగంపై దృష్టి సారించాలని జేసీ రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. పౌరసరఫరాల సంస్థ, పరిశ్రమలశాఖ, రైస్‌మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. వాటిని ఉపయోగించి పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలపై దృష్టి పెట్టాలన్నారు. పలు అంశాలపై చర్చించి సూచనలు చేశారు. పౌరసరఫరాల సంస్థ డీఎం ఇబ్రహీం, డీఎస్‌వో సరోజ, పరిశ్రమల శాఖ జిల్లా అధికారి మంగపతి రావు, మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరామరాజు తదితరులు పాల్గొన్నారు. ★ ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి సిద్ధంగా ఉండాలని జేసీ రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన ఛాంబర్ నుంచి బుధవారం గూగుల్‌మీట్ నిర్వహించారు. నాలుగో దశ రీసర్వే నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. డీఆర్వో శివన్నారాయణరెడ్డి, ఆర్డీవోలు దాసి రాజు, ఖతిబ్‌కౌసర్‌భానో, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్వే ఏడీ జాషువా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

తల్లి మందలించిందని యువతి ఆత్మహత్య

వెల్లమిల్లి(ఉంగుటూరు), న్యూస్‌టుడే: తేనీరు పెట్టలేదని తల్లి మందలించడంతో మనస్తాపానికి గురైన యువతి ఆత్మహత్య చేసుకున్నారు. వెల్లమిల్లి పంచాయతీ చింతాయిగూడేనికి చెందిన దండుబోయిన ఏసుబాబు, కృష్ణవేణి దంపతుల కుమార్తె అనూష(22) ఇంటర్ వరకు చదివి ఇంటి వద్దే ఉంటున్నారు. ఈ నెల 27న తేనీరు పెట్టాలని తల్లి కోరగా.. పెట్టనని అనూష మొండికేశారు. తల్లి మందలించడంతో.. అలిగి గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. ఎంతసేపటికీ రాకపోవడంతో.. కుటుంబ సభ్యులు కిటికీలో నుంచి చూడగా పంకాకు చీరతో ఉరేసుకొని వేలాడుతూ కనిపించారు. వెంటనే తలుపులు పగులగొట్టి బాధితురాలిని తాడేపల్లిగూడెంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అనూష (పాత చిత్రం)



ముత్యాలపల్లి: కొపనాతి కృష్ణమ్మ విగ్రహం వద్ద యాత్రికులు

వైభవంగా గజమాల యాత్ర

మొగల్తూరు, నరసాపురం గ్రామీణ, పట్టణం న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి సమర్పించే గజమాల యాత్రను బుధవారం వైభవంగా నిర్వహించారు. స్వామి ఆలయ నిర్మాణకర్త కొపనాతి కృష్ణమ్మ వంశీయులను దేవస్థానం అనువంశిక ధర్మకర్తలుగా నియమించాలని కోరుతూ 16 ఏళ్ల నుంచి గజమాల యాత్ర నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం కృష్ణా జిల్లా లక్ష్మీపురం పంచాయతీ పరిధి పల్లవపాలెంలోని కనకపెన్నమ్మ ఆలయం వద్ద నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన యాత్ర భీమవరం మండలం లోసరి, నాగిడిపాలెం, కాళీపట్నం, మొగల్తూరు, నరసాపురం, చిట్టవరం, చించినాడ, శివకోడు మీదుగా సాయంత్రానికి అంతర్వేది చేరింది. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ఉన్న కృష్ణమ్మ విగ్రహానికి పల్లవసేన, నిర్వహణ కమిటీ సభ్యులు పూలమాలలు వేశారు.

1న గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రమాణ స్వీకారం

ఉండి, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ఫిబ్రవరి ఒకటో తేదీన ఉండి కోట్ల ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 12 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కొత్తగా నియమితులైన ఛైర్మన్ జుత్తిగ నాగరాజు తెలిపారు. ఉండిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, రాష్ట్ర మంత్రులు మనోహర్, రామానాయుడు, దుర్గేష్, సుభాష్‌తోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరవుతారని వివరించారు.

గ్రావెల్ అక్రమ రవాణా చేస్తున్న లారీలపై దాడి

తణుకు, న్యూస్‌టుడే: అక్రమ మార్గంలో గ్రావెల్ రవాణా అవుతున్న లారీలను విజిలెన్స్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఏలూరు విజిలెన్స్ ఎస్పీ కె.నాగేశ్వరరావుకు వచ్చిన సమాచారం మేరకు బుధవారం విజిలెన్స్, మైనింగ్, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా తాడేపల్లిగూడెం, తణుకు పరిసర ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. తణుకు మండలం తేతలి పరిధిలో మూడు యూనిట్ల ఒక గ్రావెల్ లారీ, ఆరు యూనిట్ల అయిదు గ్రావెల్ లారీలకు మైనింగ్ అనుమతులు, బిల్లులు లేకుండా అధిక లోడుతో రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. వాటి యజమానులకు అనుమతి లేకుండా తవ్వినందుకు అపరాధ రుసుము రూ.66 వేలతోపాటు అధికలోడుకు అపరాధ రుసుము రూ.2,56,000 విధించారు. ఎవరైనా గ్రావెల్ అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ ఎస్పీ కె.నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఏజీ పి.శ్రీధర్, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ డి.ప్రసాద్‌కుమార్, విజిలెన్స్ ఎస్సైలు సీహెచ్.రంజిత్ కుమార్, కె.సీతారాము, మైనింగ్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ పి.అన్నపూర్ణ, రవాణా శాఖ అధికారి కె.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

బార్‌లకు దరఖాస్తుల స్వీకరణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో బార్‌ల నిర్వహణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా మద్య నిషేధ, అబ్కారీ అధికారి ప్రసాదరెడ్డి తెలిపారు. గతంలో నిలిచిపోయిన బార్‌లకు ప్రస్తుతం గెజిట్ విడుదలైందన్నారు. నరసాపురంలో 1, తణుకులో 3, తాడపల్లిగూడెం మునిసిపాలిటీలో 4 బార్లు ఉన్నాయన్నారు. దరఖాస్తులను ఫిబ్రవరి 4లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు.

పంట చేలు పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

వీరవాసరం, న్యూస్‌టుడే: వాతావరణ పరిస్థితులు, భూమిలో సల్ఫైడ్ గ్యాస్ కారణంగా వరి పైరులో జింకు లోపం, పైరు రంగు మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వీరవాసరం తోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఈ పరిస్థితి గమనించిన వ్యవసాయ శాఖ అధికారులు ఉండి కృషి విజ్ఞాన కేంద్రం అధికారులకు సమాచారం ఇవ్వడంతో శాస్త్రవేత్తల బృందం బుధవారం గ్రామంలో పర్యటించింది. జింక్ లోపం నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున ఎకరానికి 400 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను 200 లీటర్లలో నీటిలో కలిపి నేరుగా పిచికారీ చేయాలన్నారు. అలాగే సల్ఫైడ్ గ్యాస్‌ను పోగొట్టేందుకు పంట చేలల్లో నీటిని తొలగించి కొత్త నీరు పారించి గంధకం లేకుండా యూరియా, పొటాష్ వంటి సూటి ఎరువులను నేరుగా వేయాలని కేవీకే అధిపతి మల్లికార్జునరావు సూచించారు. శాస్త్రవేత్తలు వినయలక్ష్మి, బిందు ప్రవీణ, ఏవో బీస్సీబాబు, సొసైటీ అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న కేవీకే శాస్త్రవేత్తలు

లింగ నిర్ధారణ నేరం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన శిక్షలకు గురికావాల్సిందేనని డీఎంహెచ్‌వో జి.గీతాబాయి హెచ్చరించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ జిల్లాస్థాయి కమిటీ సలహా సంఘ సమావేశం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. స్కానింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామన్నారు. వైద్యులు ఎం.సుబ్బలక్ష్మి, కె.ప్రవీణ్‌కుమార్, యూవీ రమణ రాజు, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -143 రిటైల్ ధర 170 చికెన్ విత్ స్కిన్ - 247 చికెన్ స్కిన్‌లెస్ - 281. **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 162, 171, 182 చికెన్ విత్ స్కిన్ - 314 చికెన్ స్కిన్‌లెస్ - 324.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE

వెహికల్ ఫర్ సేల్ In as is where is condition 2022 మోడల్ Leyland ecomet 1615 రి.జి.నెం. AP39 UH6148 కాంటాక్ట్: సుందరం ఫైనాన్స్ లి., ఏలూరు, ✆ 94409 09793, 08812-233433.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph : 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్ట్‌ల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.

REAL ESTATE
LAND FOR SALE

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

JOBS

తణుకు- లక్ష్మీ మోటార్స్ (YAMAHA షోరూం)లో పనిచేయుటకు లేడీ క్యాషియర్, సేల్స్ టెలికాలర్, సర్వీస్ టెలికాలర్ కావలెను. కాంటాక్ట్ సెల్: 96667 14613.

ఒకప్రముఖ సంస్థలో సాఫ్ట్ వేర్ ట్రైనింగ్ఇచ్చి on Diff Technologies like Python, ML etc ప్లేస్‌మెంట్ చూపబడును. Based on Performance & టెలికాలర్స్ కావలెను(F). 7569395518

రాజమండ్రి ఆశోక థియేటర్‌వద్ద గోదావరి ఫిష్ షాపునందు పనిచేయుటకు డ్రైవర్ మరియు వర్కర్స్ కావలెను. భోజనం+వసతి కల్పించబడును. Cell: 9000 33 9911

మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ఫుల్‌టైం చేస్తూ అధిక ఆదాయం. అందరూ అర్హులే. Weekly 5000 to 10,000 సంపాదించుకునే అవకాశం. ✆ 95157 06838

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry ★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.15 పై॥ తణుకు ఆఫీసు: 08819-224254

నేడు సీఎస్ఎన్ కళాశాలలో ఉద్యోగ మేళా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం సీఎస్ఎన్ కళాశాలలో ఉద్యోగమేళా గురువారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎస్. సత్యనారాయణ తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఫార్మసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఉదయం 9 గంటలలోపు పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

కొనసాగుతున్న పశు ఆరోగ్య శిబిరం

సిద్దాపురం (ఆకివీడు), న్యూస్‌టుడే: మండలం పరిధిలో గ్రామాలవారీగా ఉచిత పశుఆరోగ్య శిబిరాలు కొనసాగిస్తున్నారు. బుధవారం సిద్దాపురం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. పశువులను పరీక్షించి, మందులు అందజేశారు. పశు బీమా గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి కె.భార్గవిసత్య, పశువైద్య సహాయకులు, రైతులు పాల్గొన్నారు. గురువారం గుమ్ములూరు, మందపాడు గ్రామాల్లో శిబిరాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.

భీమవరం

•భీమవరం •ఉండి

చలి తీవ్రత వల్లే జింక్ లోపం

విస్సాకోడేరు(పాలకోడేరు), న్యూస్‌టుడే: ప్రస్తుతం చలి, మంచు తీవ్రత వల్ల వరి పంటలో చాలా చోట్ల జింక్ లోపం, సల్ఫైడ్ కుళ్లు తెగుళ్లు కనిపిస్తున్నాయని ఉండి కేవీకే సీనియర్ శాస్త్రవేత్త మల్లికార్జునరావు తెలిపారు. బుధవారం విస్సాకోడేరు ప్రాంతాల్లో పంట పొలాలను శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా స్థానిక రైతులకు సలహాలు, సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సల్ఫైడ్ ఇంజూరు కనిపిస్తున్న పొలాల్లో నీటిని పూర్తిగా తొలగించి ఆరబెట్టిన అనంతరం కొత్త నీరు పెట్టాలని తెలిపారు. ఎరువులు వేసినా దుబ్బు చేయకపోతే జింక్ లోపంగా గ్రహించి జింక్ పిచికారీ చేయాలని సూచించారు. ఆకులు పూర్తిగా తడిచే విధంగా ఇతర ఎరువులతో కలపకుండా జింక్ ద్రావణాన్ని పిచికారీ చేయాలని తెలిపారు. శాస్త్రవేత్తలు శ్రీదేవి, శ్రీనివాసరావు, వ్యవసాయాధికారిణి బి.సంధ్య పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	భీమవరం గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

ఆకివీడు, న్యూస్‌టుడే: ? శాంతినగర్ ప్రాంతంలో డ్రెయినేజీల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారడం లేదు. **-స్థానికుడు.**

✔ ఆటంకాలను తొలగించి, మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
-సాకేత్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఆకివీడు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? రెండో పట్టణం శ్రీరామపురం రహదారిపై నిర్మాణ సామగ్రి ప్రమాదకరంగా ఉంది. వాహన చోదకులు పడిపోతున్నారు. **- రాజేంద్రకుమార్**

✔ రహదారులపై ఇసుక, కంకర వేయకూడదని హెచ్చరిస్తున్నాం. **- యం.శ్రీలక్ష్మి, ఏసీపీ**

? శ్రీరామపురంలో చెత్తను ఎప్పటికప్పుడు తీయడం లేదు. నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. **- లక్ష్మీకుమారి, గృహిణి**

✔ పారిశుద్ధ్య కార్మికులతో వెంటనే శుభ్రం చేయిస్తాను. **- శ్రీనివాసరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ? పొట్టిశ్రీరాములు కూడలి నుంచి రెస్టుహౌస్ రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలు, దుమ్ముతో బాటసారులు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు
- ఎస్.రామ్‌కుమార్, స్థానికుడు

✔ గుంతలు పూడ్చి సమస్య పరిష్కరిస్తాం
- వి.మణి, పురపాలక ఏఈ

నిర్వహణ డొల్ల.. సంపద సృష్టి కల్ల

✪ భీమవరం మండలం చిన అమిరం డంపింగ్ యార్డు వద్ద నిర్మించిన ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఇది. ఆదిలో కొంత కాలం ఎరువు తయారు చేశారు. తర్వాత నిర్వహణ చేయలేక చేతులెత్తేయడంతో నిరుపయోగంగా మారింది. ఫలితంగా చెత్త కొండలుగా పేరుకుపోతోంది.

✪ ఉండి మండలం పెదపుల్లేరు పంచాయతీలో ఏర్పాటు చేసిన సంపద సృష్టి కేంద్రం ఇది. సరిపడా సిబ్బంది లేకపోవడం, ఖర్చు భారంగా మారడంతో కేంద్రాన్ని దాదాపు మూసివేశారు. గ్రామంలో సేకరించిన వ్యర్థాలు, చెత్తను కేంద్రం వద్దే గుట్టలుగా పోసి తగలబెడుతున్నారు. దీంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

న్యూస్‌టుడే, విస్సాకోడేరు(పాలకోడేరు), ఉండి, భీమవరం గ్రామీణం: పల్లెల్లో చెత్త సమస్య పరిష్కరించడంతోపాటు పంచాయతీలకు ఆదాయ వనరుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంపద సృష్టి కేంద్రాలను ఏర్పాటు చేసింది. మండల కేంద్రంలో రూ.15 లక్షలు, పంచాయతీల్లో రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వెచ్చించి షెడ్లు నిర్మించారు. వాటి నిర్వహణకు పలు పంచాయతీల్లో అదనంగా సిబ్బందిని కూడా నియమించారు. కానీ నిర్వహణ భారంగా మారడంతో ప్రస్తుతం అవి నిరుపయోగంగా మారి ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది. దీంతో చాలా చోట్ల షెడ్లు దెబ్బతినడంతో సేకరించిన చెత్త, వ్యర్థాలు ఆయా కేంద్రాల వద్దే పారబోస్తుండడంతో డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి.

తూతూమంత్రంగానే.. తడి, పొడి చెత్త, వ్యర్థాలను వేర్వేరుగా సేకరించేందుకు చెత్త కుండీలు(డస్ట్‌బిన్లు), రిక్షాలు, ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నా ఫలితాలు మాత్రం రావడం లేదు. చెత్త రవాణాకు గత ఏడాది అందజేసిన ట్రాక్టర్లు నేటికీ చాలా చోట్ల నిరుపయోగంగా మారాయి. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాల్లో భాగంగా అక్కడక్కడ అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించి మమ అనిపించడంతో ప్రభుత్వ లక్ష్యం గాడి తప్పిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా రూ.కోట్లలో ప్రజాధనం చెత్తపాలైందని పలువురు ఆవేదన చెందుతున్నారు. దీనిపై డీపీవో రామ్‌నాథ్‌రెడ్డి వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా సంపద కేంద్రాలు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉండి, భీమవరం నియోజకవర్గాల్లో ఇలా..
మొత్తం పంచాయతీలు - 118
ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాల సంఖ్య - 90
వినియోగంలో ఉన్నవి - 8

జాతీయ సమైక్యత సదస్సుకు ఎంపిక

పాలకోడేరు, న్యూస్‌టుడే: బిహార్‌లోని భాగల్పూర్‌లో వచ్చే నెలలో జరిగే జాతీయ సమైక్యత శిబిరానికి కళాశాలకు చెందిన ఇద్దరు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు పెన్నాడ బైట్ ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాధ్యాపకుడు కొప్పర్తి సురేశ్ తెలిపారు. రాష్ట్రం నుంచి 10 మంది విద్యార్థులు ఎంపిక కాగా కళాశాలకు చెందిన జి.ధరణిరాణి, బి.భావన యాదవ్ ఉన్నారని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులతో కలిసి సంస్కృతి, సమైక్యత, నైపుణ్య లక్షణాలు, దేశభక్తి తదితర అంశాలపై విస్తృత చర్చలు, సామూహిక కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు.

మొగల్లు విద్యార్థికి కాంస్య పతకం

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీల్లో మొగల్లు ఉన్నత పాఠశాలకు చెందిన కె.రామకృష్ణ కాంస్య పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్రినాధులు తెలిపారు. నెల్లూరులో ఏసీ రెడ్డి స్టేడియంలో జరిగిన 400 మీటర్ల రన్నింగ్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు సూర్య, ఉమా ప్రోత్సాహం వల్లే విజయం సాధించినట్లు విద్యార్థి రామకృష్ణ తెలిపారు.

పేదలకు అండగా తెదేపా: తోట

తోపుడుబండి అందజేస్తున్న సీతారామలక్ష్మి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా ఎప్పుడూ పేదల పక్షాన ఉంటుందని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. తెలుగు యువత పట్టణాధ్యక్షుడు గొలగాని రమేష్ ఆర్థిక సౌజన్యంతో 12వ వార్డుకి చెందిన పెదవేంకమణికి జీవనోపాధి నిమిత్తం తోపుడుబండిని బుధవారం అందజేశారు. కార్యక్రమంలో కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకురాలు మెరగాని నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత.. మత్స్యపురి (వీరవాసరం), న్యూస్‌టుడే: ఇటీవల మత్స్యపురిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితులను రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు బుధవారం పరామర్శించారు. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఆదేశాలతో ఇళ్లు కోల్పోయిన తోకల కృష్ణకుమారి, గండి రత్నంరాజు కుటుంబాలకు రూ. 10 వేల చొప్పున రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో తెదేపా భీమవరం పట్టణ అధ్యక్షుడు మద్దుల రాజు, పట్టణ కార్యదర్శి చల్లబోయిన గోవింద్, నాయకులు యలమంచిలి శ్రీనివాస్, విన్నకోట వినాయక్‌బాబు, ఏఎంసీ డైరెక్టర్ చింతా కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక: ఉపసభాపతి

అన్నక్యాంటీన్‌లో సుందరీకరణ పనులు ప్రారంభిస్తున్న రఘురామకృష్ణరాజు, కలెక్టర్ నాగరాణి

ఉండి, న్యూస్‌టుడే: ఒకేసారి మూడు బస్సులు వచ్చినా సరిపడే విధంగా ఉండి బస్టాండ్‌లో సీసీ రహదారి, మౌలిక సదుపాయాలు కల్పించామని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు తెలిపారు. బస్టాండ్‌లో సీసీ రహదారి, మరుగుదొడ్లు, పంట కాలువ వెంబడి బాహ్య వలయ రహదారి, అన్న క్యాంటీన్‌లో సుందరీకరణ, రక్షణ కంచె పనులను కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నామన్నారు. ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించేందుకు బాహ్య వలయ రహదారులను ఏర్పాటు చేశామన్నారు. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా ఉండిని అందంగా తీర్చిదిద్దుతామన్నారు. అన్నక్యాంటీన్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ సాగిరాజు అన్నక్యాంటీన్‌లో సుందరీకరణ పనులు చేయించారని కలెక్టర్‌కు వివరించారు. కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మా.. దీవించమ్మ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మావుళ్లమ్మ ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా ఆకివీడు లక్ష్మీగణపతి పండ్లు, పువ్వుల వర్తక సంఘం అధ్యక్షుడు షేక్ బాజీ ఆధ్వర్యంలో అమ్మవారికి భారీ గజమాల సమర్పించారు. బుధవారం ఉదయం సుమారు 160కిలోల వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన గజమాలను అమ్మవారికి అలంకరించారు. సంఘం ప్రతినిధులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి ఆశీస్సులు అందించారు. వారికి ధర్మకర్తలు రామాయణం శ్రీనివాసరావు, పాపోలు ఏడుకొండలు ఆలయ తరఫున శేషవస్త్రం, ప్రసాదం అందించినట్లు ఆలయాధికారి నగేష్ తెలిపారు.

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మావుళ్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు గురువారం ఉదయం 7 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు దేవస్థానం సహాయ కమిషనర్ బి.ఎం.నగేష్ బుధవారం తెలిపారు.

స్వచ్ఛమైన నీరందించడమే లక్ష్యం

పల్లిపాలెం(కాళ్ల), న్యూస్‌టుడే: నియోజకవర్గంలో శివారు ప్రాంతాలకు స్వచ్ఛమైన నీరందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. కాళ్ల మండలం పల్లిపాలెం వద్ద బుధవారం ఆయన పంట కాలువ ప్రక్షాళన పనులు ప్రారంభించారు. కాలువకు ఇరువైపులా భూస్వాములు గట్లు ఆక్రమించడంతో తవ్వకానికి వీల్లేక పాడైపోయిందన్నారు. రైతుల సహకారంతో పల్లిపాలెం, కలవపూడి, ఎస్సీబోస్ కాలనీ బ్రాంచి కెనాల్ వరకూ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో సుమారు 700 ఎకరాలకు సంబంధించిన రైతులు ముందుకు వచ్చారన్నారు. నెల రోజుల వ్యవధిలో పని పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ గ్రామస్థులు, స్నేహితులు, బ్యాంకర్స్, పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ సహకారంతో 80శాతం పనులు పూర్తి చేస్తున్నామని ఆయన తెలిపారు.

ప్రత్యేక సమావేశం

ఉండి, న్యూస్‌టుడే: ఉన్నత పాఠశాలలున్న గ్రామాల్లోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ప్రధానోపాధ్యాయులతో ఉండిలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నామని ఎంపీడీవో ఎంవీఎస్ఎస్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ నాగరాణి ఆదేశాల ప్రకారం పదో తరగతి పరీక్షల 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలులో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులతో కార్యక్రమాలు రూపొందించాల్సి ఉందన్నారు. ఎంపీపీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

పాలకవర్గ సభ్యులతో..

ఆకివీడు, న్యూస్‌టుడే: నగర పంచాయతీ పాలకవర్గ సభ్యుల సాధారణ సమావేశాన్ని ఈ నెల 31న శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు కమిషనర్ కృష్ణమోహన్ తెలిపారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మావుళ్లమ్మ ఆలయ మహోత్సవాల్లో భాగంగా ఆలయ కళా వేదికపై ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. బుధవారం సాయంత్రం ఆరాధ్యుల తేజస్వి (తెనాలి) వారి శిష్య బృందం చిన్నారుల కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ముదపాక బాల సుందరం (తాడేపల్లిగూడెం) వారిచే హరికథా గానం అలరించింది. రాత్రి ఆకాశ ఆర్కెస్ట్రా, ఈవెంట్స్ (భీమవరం) వారిచే సినీ సంగీత విభావరిలో గాయనీ, గాయకులు ఆపాత మధురాలు, నేటితరం పాటలతో యువతను ఉర్రూతలూగించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయానికి విరాళం

కాళ్లకూరు(కాళ్ల), న్యూస్‌టుడే: వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అన్నదానం, అన్నదాన భవన నిర్మాణం కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఆలయ ఛైర్మన్ అడ్డాల శివరామరాజు అన్నారు. కాళ్లకూరుకు చెందిన పెన్మెత్స సుబ్బరాజు, వెంకట నర్సమ్మ రూ. 1.16 లక్షల రూపాయలు, తాడేపల్లిగూడేనికి చెందిన కొప్పెల్ల సూర్యకాంతమ్మ కుటుంబం అన్నదానానికి రూ. 50వేలు, కందుల హైమావతి రూ.25వేలు అందజేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం అందించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి అరుణ్‌కుమార్ దాతలు ఉన్నారు.

నగదు అందిస్తున్న దాతలు

ఆడపిల్ల భవిష్యత్తుకు సుకన్య సమృద్ధి యోజన

పాస్ పుస్తకాలు అందజేస్తున్న రేణుక

తణుకు, న్యూస్‌టుడే: పేద కుటుంబాల్లో ఆడపిల్లల భవిష్యత్తుకు ప్రధానమంత్రి సుకన్య సమృద్ధి యోజన (పీఎస్ఎస్‌వై) ఎంతగానో ఉపయోగపడుతుందని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపూడి రేణుక పేర్కొన్నారు. తపాలా శాఖ భీమవరం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ కె.హరికృష్ణ ప్రసాద్, అల్లు సురేష్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేడ్కర్ భవనంలో ఏర్పాటు చేసిన పీఎస్ఎస్‌వై పథకం లబ్ధిదారులకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 100 మందికి పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాసాబత్తుల అనుకుమార్, నాయకులు పాల్గొన్నారు.

లెక్కకొచ్చేలా.. చిక్కులు తొలగేలా

స్వయం సహాయక సంఘాల నిర్వహణకు ప్రత్యేక యాప్

ఉండి, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల్లోని నగదు చెల్లింపు, పొదుపు ఖాతాల నిర్వహణలోనూ ప్రతి రూపాయి లెక్కకొచ్చేలా ప్రభుత్వం 'మన డబ్బులు.. మన లెక్కలు' అనే యాప్‌ను తీసుకొచ్చింది. సెర్ప్, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన ఈ యాప్‌పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తోంది. జిల్లాలో ఎంపిక చేసిన ఆదర్శ మండలాల్లోని ప్రతి సంఘ సభ్యురాలి చరవాణిలో ఈ యాప్‌ని డౌన్‌లోడ్ చేసి నగదు చెల్లింపులో పారదర్శకతను పెంచేందుకు తోడ్పాటునందిస్తోంది. ఎస్‌హెచ్‌జీలకు నిధుల మంజూరు, చెల్లింపుల్లో అవకతవకలు, అక్రమాలు ఈనాటికీ వెలుగుచూస్తునే ఉన్నాయి. వీటికి అడ్డుకట్ట వేయడమే దీని ప్రధాన లక్ష్యం. నిరక్షరాస్యులకు కూడా అర్థమయ్యేలా దీన్ని రూపొందించింది.

అవకతవకలకు అడ్డుకట్ట

డిగ్రీ చదువుకున్నా. జీవనోపాధి పెంపుదలకు సెర్ప్, డీఆర్‌డీఏలు ఆర్థిక తోడ్పాటునిస్తున్నాయి. రుణం ఎంత చెల్లించాం. ఎంత కట్టాలనే లెక్కలు గతంలో తెలిసేవికావు. మన డబ్బులు.. మన లెక్కలు యాప్‌తో చిక్కులు తొలగనున్నాయి. **- కర్రి జయలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు, ఉండి.**

నమ్మకమొచ్చింది



ఆర్థిక లావాదేవీల్లో లోటుపాట్లుంటే ఈ యాప్‌లో ఫిర్యాదు చేయొచ్చు. పొందిన రుణంపై చెల్లింపులు కచ్చితంగా జరుగుతాయనే నమ్మకమొచ్చింది. ఈనారీ, సీఆర్‌పీల నియామకంతో సంఘాలకు మరింత తోడ్పాటు లభిస్తోంది.
- ఓగిరాల ప్రిస్కిల్ల, ఆరేడు

ఆర్థిక వివాదాలుండవు

20 సంవత్సరాలుగా డ్వాక్రాలో ఉన్నా. రూ. 5లక్షలు రుణం తీసుకున్నా. చెల్లింపుల లెక్కలు ఇంతకుముందు తెలిసేవి కావు. సభ్యుల మధ్య ఆర్థిక వివాదాలకు ఆస్కారముండేది. కొత్త యాప్‌తో సంఘ లావాదేవీలు తేటతెల్లమవుతున్నాయి. **- కలిదిండి రాజేశ్వరి, పెదపుల్లేరు**

కచ్చితమైన లెక్కలు

తొమ్మిదో తరగతి చదువుకున్నా. బేకరి వ్యాపారం చేస్తున్నా. రూ.2 లక్షల అప్పు తీసుకున్నా. నెలకు రూ.6 వేలు అప్పు, రూ.200 పొదుపు ఖాతాలో జమచేస్తున్నా. అప్పు, పొదుపు లెక్కలపై ఇంతకుముందు సందేహాలుండేవి. ఈ యాప్‌తో అవి తొలగనున్నాయి. **- కె.రహిత, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, ఉండి**

ప్రారంభమైన గోస్తనీ తీర్థం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు శివారు మోగల్లులో గోస్తనీ నది తీర్థం బుధవారం ప్రారంభమైంది. ఉదయం గణపతి పూజ నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం శ్రీరామ చంద్రమూర్తి, వేంకటేశ్వరస్వామిని పెండ్లి కుమారులను చేశారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహిళా భక్తుల భజన మండలి ఆధ్వర్యంలో భజన చేశారు. రాత్రి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన నిర్వహించారు.

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కోనా



శ్రీనివాసరావు

కైకరం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడిగా కైకరానికి చెందిన కోనా శ్రీనివాసరావు నియమితులయ్యారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఆయన సేవలందించారు. ఫిబ్రవరి 1న తాడేపల్లిగూడెం కమ్మ కల్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని శ్రీనివాసరావు తెలిపారు.

రెండో రోజు 190 మంది గైర్హాజరు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలోని పది కేంద్రాల్లో ఇంటర్మీడియట్ వృత్తివిద్య ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రెండో రోజైన బుధవారం మొత్తం 1,502కి 1,312 మంది విద్యార్థులు హాజరయ్యారు. 190 మంది పరీక్ష రాయలేదని ఆర్ఐవో, కన్వీనర్ కె.యోహను తెలిపారు.

చికిత్స పొందుతూ హెడ్‌కానిస్టేబుల్ మృతి

ఆకివీడు, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దేవరకొండ ఏడుకొండలు గత ఏడాది మార్చి 31న సెలవుపై స్వగ్రామమైన బాపట్ల వెళ్లారు. గ్రామ సమీపంలో ద్విచక్రవాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. చికిత్స పొందుతూ అప్పటి నుంచి దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి 11 గంటలకు మృతి చెందారు. ఎస్సై నాగరాజు, సిబ్బంది బుధవారం బాపట్ల వెళ్లి ఏడుకొండలు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ధ్రువపత్రాల్లో తప్పిదాలపై ఆందోళన



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ఉప్పులూరు (ఉండి), న్యూస్‌టుడే: తల్లిదండ్రుల ఇంటి పేరు లేకుండా వచ్చిన మార్కుల మెమోలతో తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని గతేడాది ఉప్పులూరులో పదోతరగతి చదివిన విద్యార్థులు నిరసన వ్యక్తంచేశారు. ఉప్పులూరు ఉన్నత పాఠశాల ప్రవేశ ద్వారం ఎదుట తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులు పదో తరగతి మార్కుల మెమోలు పట్టుకొని బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో 20 మంది విద్యార్థుల మార్కుల మెమోలో ఇంటి పేర్లు లేకుండా ప్రచురించారన్నారు. దీంతో ఇతర విద్యా కళాశాలల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ అంశాన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన కరవైందని వాపోయారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు కె.కృష్ణకుమార్ మాట్లాడుతూ తాను ఈ విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలకు వచ్చానన్నారు. అది గత ప్రధానోపాధ్యాయుడి హయాంలో జరిగిన లోపమన్నారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. విద్యార్థులందరూ ధ్రువపత్రాలను అందజేస్తే పాత ప్రధానోపాధ్యాయుడి లేఖతో కలిపి ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. వీలైనంత త్వరలో కొత్తవి వచ్చేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

నేడు కోపల్లె వంతెన పనుల ప్రారంభం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాళ్ల మండలం కోపల్లె వద్ద బొండాడ డ్రెయిన్‌పై రూ.12కోట్ల వ్యయంతో చేపడుతున్న వంతెన నిర్మాణ పనులు గురువారం ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడ పాత వంతెన తొలగించి తాత్కాలికంగా మళ్లింపు రోడ్డు నిర్మించనున్నామన్నారు. దానిపై తేలికపాటి వాహనాలను మాత్రమే అనుమతిస్తామని వెల్లడించారు. భారీ వాహనాలు జాతీయ రహదారి మీదుగా వెళ్లాలన్నారు.

లలిత కళల్లో ప్రతిభావంతులకు పురస్కారాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: లలిత కళల్లో ప్రతిభావంతులకు జిల్లా, రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాలు అందించనున్నామని నిర్వాహక కమిటీ సభ్యులు వెల్లడించారు. నర్సయ్య అగ్రహారంలో బుధవారం విజ్ఞాన వేదిక కార్యాలయంలో ఉగాది పురస్కారాల ఆహ్వాన కమిటీ ప్రతినిధులు బ్రోచర్లను ఆవిష్కరించి మాట్లాడారు. విజ్ఞాన వేదిక, జైత్ర సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ వారి సహకారంతో ఉగాది పురస్కారాలు అందించేందుకు అందరికీ ఆహ్వాన పత్రికలు పంపిస్తున్నట్లు తెలిపారు. నెలరోజుల లోపు ఆయా రంగాల్లో సత్తా చాటిన వారు సాధించిన ప్రగతి, అవార్డులు, ఫొటోలను తమకు పంపించాలని కోరారు. వివరాలకు 94906 49293, 99123 22269, 92907 71998లకు ఫోన్ చేసి సంప్రదించాలని కమిటీ అధ్యక్షులు కె.వెంకట్రాజు, ఎ.సుబ్రహ్మణ్యం, కన్వీనర్ సీహెచ్.రంగసాయి కోరారు.

సజావుగా జేఈఈ మెయిన్స్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్-2026 మొదటి విడత పరీక్షలు బుధవారం భీమవరంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో కొనసాగాయి. డీఎన్నార్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 200 మందికి ఒకరు, విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 100 మందికి ఒకరు గైర్హాజరయ్యారని పరీక్ష కేంద్రం పర్యవేక్షకులు తెలిపారు.

వరిలో విషప్రభావం నివారించుకోవాలి

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖ అధికారుల సూచనలతో వరిలో సల్ఫైడ్ విషప్రభావాన్ని నివారించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సల్ఫైడ్ విషప్రభావాన్ని నివారించేందుకు మడిలోని నీటిని బయటకు పంపి రెండు మూడు రోజులు నేలను గాలికి ఆరేలా చూడాలన్నారు. హెక్సాకొనజోల్ లీటరు నీటికి 2 మిల్లీ గ్రాములు కలిపి పిచికారీ చేయాలని సూచించారు. సల్ఫైడ్ విషప్రభావంతో పైరు రంగుమారి, పంట ఎదుగుదల ఆగిపోతుందన్నారు. పొటాష్ ఎరువు వాడటం వల్ల వేర్లు బలం పుంజుకొని విషప్రభావాన్ని తట్టుకుంటాయన్నారు.

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రస్తుతం వరి పంటలో సల్ఫైడ్ దుష్ప్రభావం ఎక్కువగా కనిపిస్తోందని మండల వ్యవసాయాధికారి ప్రసాద్ అన్నారు. భీమవరం మండలంలోని పలు గ్రామాలను ఆయన బుధవారం సందర్శించారు. చేలల్లో నీరు ఎక్కువగా నిల్వ ఉండి వేర్లకు తగినంత గాలి లభించకపోవడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుందన్నారు. దీని వల్ల వరి ఆకులు పసుపు రంగులోకి మారి పంట ఎదుగుదల ఆగిపోతుందన్నారు. పొలంలో నీరు మొత్తం బయటకు పంపి రెండు రోజులు ఆరబెట్టాలని.. ఒక లీటరు నీటిలో 2 మిల్లీలీటర్ల హెక్సాకొనజోల్ కలిపి ఎకరాకు 200 లీటర్ల ద్రావణం పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ✦ గణతంత్ర వేడుకల్లో కలెక్టరేట్ నుంచి అవార్డులు అందుకున్న భీమవరం డివిజన్ వ్యవసాయాధికారి కె.శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి ప్రసాద్‌ను వ్యవసాయ ఉద్యోగులు, డీలర్లు బుధవారం సత్కరించారు.

సమ్మె విజయవంతానికి పిలుపు



మాట్లాడుతున్న రామ్మోహన్‌రాయ్

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: లేబర్ కోడ్లు రద్దు, కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాజారామ్మోహన్‌రాయ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. వాసుదేవరావు, జేఎన్‌వీ.గోపాలన్, పీవీ.ప్రతాప్, ఎస్.రంగారావు, రామకృష్ణ, డి.కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

స్థలం చూపండి.. గుడి నిర్మించుకోండి

ఆలయాల నిర్మాణానికి తితిదే ఆర్థిక సాయం

కాళ్ల, న్యూస్‌టుడే: వెనుకబడిన గ్రామాల్లో శాంతి సామరస్యాలు వృద్ధి చెందేలా తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఆలయాల నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. దాతలు ఇచ్చిన స్థలమైనా.. ప్రభుత్వ పోరంబోకు భూమి అయినా అధికారులు అనుమతి ఉంటే స్థలం ఆధారంగా నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉంది. దీనిపై జిల్లా కేంద్రానికి అందిన మార్గదర్శకాలతో ఇప్పటికే దేవాదాయశాఖ అధికారులు దరఖాస్తులు స్వీకరించి అనుమతి కోసం ప్రతిపాదనలు పంపేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

స్థలం (సెంట్లలో)	5	10
నిధులు (రూ.లక్షల్లో)	8	15
	10	20

వీటికే ప్రాధాన్యం: జిల్లాలో ఏ గ్రామమైనా బీసీ, ఎస్సీ, ఎస్టీ మత్స్యకార కాలనీలకు మొదటి ప్రాధాన్యం ఇస్తారు. దాతలు ఇచ్చిన స్థలం అయితే చెక్ స్లిప్‌పై దానంగా ఇచ్చినట్లు నిర్ధారించాలి. ప్రభుత్వ పోరంబోకు స్థలం అయితే పంచాయతీ తీర్మానం చేయాల్సి ఉంటుంది.

42 గుడులకు ప్రతిపాదనలు: వేంకటేశ్వరస్వామి, శివాలయం, రామాలయం, గ్రామ దేవత గుడులు ఈ పథకం కింద నిర్మించుకోవచ్చు. ఇందుకోసం గుర్తించిన స్థలాన్ని స్థానిక వీఆర్వోకు చూపించాలి. ఏదైనా పాత గుడి ఉన్నా, శిథిలమైనా కట్టుకోవడానికి అవకాశముంటుంది. జిల్లాలో ఇప్పటి వరకూ 42 ఆలయాలకు ప్రతిపాదనలు పంపించాం. ప్రతిపాదన పంపాలంటే ఇన్‌స్పెక్టర్, ఇంజినీర్, దేవాదాయశాఖ అధికారులు వెళ్లి ఫొటోలు తీసుకుని పరిశీలించాల్సి ఉంది. ఇంకా ప్రతిపాదనలు వస్తున్నాయి.
- వి.హరి సూర్యప్రకాశ్, జిల్లా దేవాదాయశాఖ కమిషనర్.

CHANGE OF NAME

I, MUTYALA SUVARNA RAJU S/o. Salmanraju, Resident of D.No.2-120, Harijanapeta, Elurupadu, Juvvalapalem, Kalla Mandal, West Godavari District. A.P. 534 236. Have changed my Name from MUTYALA SUVRNARAJU to MUTYALA SUVARNA RAJU (NEW NAME) Hence forth I am being called as MUTYALA SUVARNA RAJU (NEW NAME) for all purposes.

ఎమర్జెన్సీ సర్టిఫికెట్ పోయినది.

బాలం సురేంద్రబాబు, S/o.సామ్యేలు, డోర్‌నెం.2-165, గొప్పిచెరువు, చెరుకువాడ, ఉండి మండలం, పశ్చిమగోదావరి జిల్లా., నా యొక్క ఒరిజినల్ ఎమర్జెన్సీ సర్టిఫికెట్ నెం.X1069180 ను ఒక బ్యాగులో పెట్టుకుని జిరాక్స్ తీయునిమిత్తం ఆకివీడు వెళ్ళు చుండగా మార్గమధ్యంలో సదరు నా యొక్క ఒరిజినల్ ఎమర్జెన్సీ సర్టిఫికెట్ పెట్టిన బ్యాగ్ జారిపడి పోయినది.ఎంత వెదికననూ దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు.

బాలం సురేంద్రబాబు, S/o.సామ్యేలు, సెల్: 90140 21529

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, ముత్యాలపల్లి గ్రామం, కొత్తోట. D.No. 4-95 కాపురస్తులు కొపనాతి చంద్రశేఖర్‌రావు S/o కొపనాతి ముత్యాలరాజుకు చెందిన పాస్‌పోర్టు నెంబరు M9769432 గల ఒరిజినల్ పాస్‌పోర్టు ది. 20-01-2026న ఫ్యాంటు బ్యాక్ పాకెట్‌లో పెట్టుకుని షాపు నుండి ఇంటికి వెళ్ళే మార్గమధ్యలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌కు తెలియజేయగలరు.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

మాదక ద్రవ్యాలతో అనర్థాలు

చైతన్య ప్రదర్శనలో విద్యార్థులు

జిన్నూరు (పోడూరు), న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలతో అనర్థాలు తప్పవని.. యువత, విద్యార్థులు వీటికి దూరంగా ఉండాలని హెచ్‌ఎం సీహెచ్ శివజ్యోతి పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలతో తలెత్తే అనర్థాలపై జిన్నూరులో అల్లూరి సత్యనారాయణరాజు జడ్పీ పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం చైతన్య ర్యాలీ నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	: 80085 74504	ఆచంట:	90631 44737
పాలకొల్లు	: 80085 74510	వాసవీ పెనుగొండ:	80085 74469
పోడూరు	: 90631 44741	పెనుమంట్ర:	91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? స్టీమర్ రోడ్డులో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. - పి. నాగబాబు, నరసాపురం

✔ మరమ్మతులు చేయిస్తాం. - ఆర్. గంగా వరప్రసాద్, పురపాలక డీఈ

నరసాపురం, న్యూస్‌టుడే: ? పురపాలక కార్యాలయ రోడ్డులోని డ్రెయిన్లో పూడిక సక్రమంగా తొలగించడం లేదు. మురుగు నిలిచిపోతోంది. - బి.సత్యనారాయణ, నరసాపురం

✔ డ్రెయినులో పూడిక తీయిస్తాం. - కృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల లూథరన్ చర్చి వద్ద డ్రెయిన్ పూడిపోయి మురుగు నిలిచిపోతోంది. - సందీప్, స్థానికుడు

✔ చర్యలు తీసుకుంటాం. - ఎస్. సుధారాణి, పంచాయతీ కార్యదర్శి

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే ? రామన్నపాలెం- తామరాడ ప్రధాన రహదారి వెంబడి చెత్త వేస్తున్నారు. వ్యర్థాలు రోడ్డుపైకి వచ్చి పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. - నాగేశ్వరరావు, రామన్నపాలెం

✔ పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - శివరాం, ఇన్‌ఛార్జి కార్యదర్శి

వీధిదీపాలకు మరమ్మతులు.. వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: యర్రానారాయణస్వామి కాలనీలో వీధి దీపాల సమస్యపై ఈ నెల 25న 'ఈనాడు- మేమున్నాం..మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి శ్యామలాసోని, పంచాయతీ కార్యదర్శి టి.కృష్ణారెడ్డి స్పందించి మరమ్మతులు చేయించారు.

సమష్టి కృషితో గ్రామాభివృద్ధి

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధే ధ్యేయంగా పాలకమండలి సభ్యులంతా సమష్టి కృషి చేయాలని వాసవీ పెనుగొండ పంచాయతీ సర్పంచి నక్కా శ్యామలాసోని పిలుపునిచ్చారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సాధారణ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామంలో అనుమతి లేని భవన నిర్మాణాలు, పంచాయతీ పేరు మార్పు అంశంపై సభ్యులు అధికారులు, సర్పంచిని ప్రశ్నించారు. పంచాయతీ పేరు మార్పు అంశంపై సర్పంచి సందిస్తూ దీనిపై గ్రామస్థుల అభిప్రాయాలను డీపీఆర్‌వోకు లేఖ ద్వారా తెలియజేశామన్నారు. అనుమతి లేని భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు 27 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

భావ వ్యక్తీకరణ నైపుణ్యాలే కీలకం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: కొలువుల సాధనలో భావ వ్యక్తీకరణ నైపుణ్యాలే కీలకమని వక్తలు పేర్కొన్నారు. నరసాపురం వైఎన్ కళాశాలలో కామర్స్, మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యశాలను ప్రిన్సిపల్ సీహెచ్ కనకరావు ప్రారంభించారు. వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొని కమ్యూనికేషన్ స్కిల్స్‌పై విద్యార్థులకు సూచనలు చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు.

శ్రమ ఫలించి.. కొలువు వరించి!

మొగల్తూరు, న్యూస్‌టుడే: లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే అవరోధాలు ఎదురైనా విజయ తీరాలకు చేరుకోవచ్చని నిరూపించారు పశ్చిమ యువత. తాజాగా విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో మెరిసిన వీరు వివిధ కొలువులకు ఎంపికయ్యారు. మొగల్తూరు మండలం పేరుపాలెంనార్తులో కుటుంబాలకు చెందిన పాలెపు సత్యనారాయణ సబ్‌రిజిస్ట్రార్‌గా, శేరు తాతయ్య డిప్యూటీ తహసీల్దారుగా ఎంపికయ్యారు. తమ ప్రయత్నం ఇంతటితో ఆగదని ఉన్నత లక్ష్యం సాధించే వరకు కొనసాగుతుందని వీరు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

అమ్మ ప్రోత్సాహంతో..

నాన్న వెంకటేశ్వరరావు నా చిన్నతనంలోనే మృతి చెందారు. అమ్మ వరలక్ష్మి కుటుంబాన్ని పోషించేందుకు చాలా కష్టపడ్డారు. అందుకే నేను ఇంటర్మీడియట్ అనంతరం ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ దూరవిద్య ద్వారా బీకాం పూర్తిచేశా. తరువాత సచివాలయ కార్యదర్శిగా ఎంపికై సరిపల్లి, వేలేరుపాడు గ్రామాల్లో పనిచేశా. ప్రస్తుతం గ్రేడ్ - 3 పంచాయతీ కార్యదర్శి హోదాలో మడుగు పోలవరంలో పనిచేస్తున్నా. గ్రూప్-2 పరీక్ష కోసం సొంతంగానే మెటీరియల్ తయారు చేసుకుని చదివి సబ్‌రిజిస్ట్రార్‌గా ఎంపికయ్యా. అమ్మ కష్టానికి తగిన ఫలితం దక్కింది. - పాలెపు సత్యనారాయణ, పేరుపాలెంనార్తు

ఐఏఎస్ సాధనే లక్ష్యం

నాన్న నరసింహస్వామి, ముగ్గురు అన్నలు చేపల వేట చేస్తారు. అమ్మ మంగమ్మ గృహిణి. కుటుంబ సభ్యులంతా కలిసి నన్ను విద్యావంతుడిని చేశారు. బీఎస్సీ పూర్తిచేశా. తరువాత పోటీ పరీక్షలపై దృష్టి సారించి పంచాయతీ కార్యదర్శిగా ఎంపికయ్యా. ఇప్పుడు గ్రూపు-2లో డీటీగా ఎంపికయ్యా. భవిష్యత్తులో ఐఏఎస్ సాధనే నా ధ్యేయం.
- శేరు తాతయ్య, ఏటిమొండి (పేరుపాలెంనార్తు)

తొలి ప్రయత్నంలోనే..

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లులోని వడ్లవానిపేట పేట పరిధి సరోజని నగర్‌కు చెందిన పెచ్చెట్టి యురేక్ గ్రూప్- 2 ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. అతడి తండ్రి రంగారావు, తల్లి జ్యోతిలక్ష్మిలు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. 2023లో ఎన్ఐటీ వరంగల్‌లో బీటెక్ పూర్తి చేసిన యురేక్ ఎలాంటి కోచింగ్ లేకుండా ఇంటి వద్దే ఉంటూ సాధన చేసి తొలి ప్రయత్నంలోనే గ్రూప్-2లో విజయం సాధించారు.

గ్రామ సచివాలయం నుంచి

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం చించినాడ గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గెద్దాడ చంద్రకళ గ్రూప్-2లో అర్హత పొంది ఏపీ సచివాలయంలో జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో సహాయ సెక్షన్ ఆఫీసర్‌గా కొలువు సాధించారు. ఈమె స్వగ్రామం పాలకొల్లు మండలం ఆగర్రు. తండ్రి వ్యవసాయం చేస్తుంటారు.

వాసవీ శాంతిధాంలో సంకల్ప మందిరం

ప్రారంభోత్సవంలో ప్రజ్ఞానంద సరస్వతి, గోవిందరాజులు తదితరులు

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: వాసవీశాంతిధాంలో అమ్మవారి 90 అడుగుల పంచలోహ విగ్రహ ప్రతిష్ఠాపన వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం అఖిల భారత శ్రీవాసవీ పెనుగొండ టెంపుల్ ట్రస్టు అధ్యక్షుడు పీఎన్ గోవిందరాజులు, ఉమా దంపతులు ధ్వజారోహణ, వాసవీమాత మరకత ప్రతిమకు అభిషేకాలు, విశేష పూజలు చేశారు. అనంతరం ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించిన సంకల్ప మందిరాన్ని పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి(బాలస్వామి), ట్రస్టు అధ్యక్షుడు గోవిందరాజులు, కర్ణాటక ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కేవీ రాంప్రసాద్, ఏపీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ తదితరులు ప్రారంభించారు. ట్రస్టు ఉపాధ్యక్షులు బొండాడ రాంపండు, ఎస్.సతీశ్, ప్రధాన కార్యదర్శి కేఆర్ కృష్ణ, కోశాధికారి ఎన్.ఎస్ శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో పారదర్శకత లేకుంటే చర్యలు

మాట్లాడుతున్న డ్వామా పీడీ అప్పారావు

మొగల్తూరు, న్యూస్‌టుడే: ఉపాధి పనుల్లో పారదర్శకత లోపిస్తే చర్యలు తప్పవని డ్వామా పీడీ సీహెచ్ అప్పారావు హెచ్చరించారు. మొగల్తూరు మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో బుధవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక గ్రామసభను ఎంపీడీవో సీహెచ్ త్రిశూలపాణి అధ్యక్షతన నిర్వహించారు. మొత్తం 1047 పనుల్లో సుమారు 6వేల మంది కూలీలకు రూ.5.20 కోట్లు చెల్లించినట్లు పీడీ తెలిపారు. పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో 59 అభివృద్ధి పనులకు రూ.2.98 కోట్లు వెచ్చించామన్నారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల పరిశీలనకు, కొత్తగా చేపట్టే పనుల గుర్తింపునకు సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆ పథకం డీఆర్పీ కుమార్ బాబు పేర్కొన్నారు. నరసాపురం మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎంపీపీ మైలాబత్తుల సోని, జడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

అంతర్వేదికి ప్రత్యేక బస్సులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: అంతర్వేదిలో లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవాలకు వెళ్లే భక్తుల కోసం నరసాపురం డిపో నుంచి 16 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సుబ్బన్నరెడ్డి తెలిపారు. పాలకొల్లు, చించినాడ మీదుగా ఈ బస్సులు రాకపోకలు సాగిస్తాయని పేర్కొన్నారు.

వాహనాలతో బారులు తీరిన యాత్రికులు

పంటు రేవులో కొనసాగిన రద్దీ

అంతర్వేదిలో కల్యాణోత్సవాలకు వెళ్లే యాత్రికుల రాకపోకలతో నరసాపురంలోని పంటు రేవులో బుధవారం కూడా రద్దీ కొనసాగింది. రద్దీ నియంత్రణ కోసం అక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. పోలీసులు భక్తులను వరుస క్రమంలో పంటు ఎక్కిస్తున్నారు.

నేత్రపర్వం.. వేంకన్న కల్యాణం

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అంకురార్పణ చేసి గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం పాంచాహ్నిక దివ్య కల్యాణం వైభవంగా జరిగింది. గురువారం మధ్యాహ్నం రథోత్సవం నిర్వహించనున్నట్లు ఈవో ఏవీ సత్యనారాయణ తెలిపారు.

రాజగోపాల స్వామికి తోమాల సేవ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలో రుక్మిణీ సత్యభామ సమేత రాజగోపాల స్వామి, కుమ్మరి వీధి కోదండ రామాలయాల్లో బుధవారం పంచామృతాభిషేకాలు, తోమాల సేవ, సహస్ర నామార్చనలు వైభవంగా నిర్వహించారు. అష్ట బుధవార ప్రదక్షిణ దీక్ష చేపట్టిన భక్తులు రాజగోపాల స్వామికి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామికి అటుకులు, బెల్లం, తులసి మాలలు సమర్పించారు.

గరుడ వాహనంపై లక్ష్మీనరసింహుడు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కల్యాణోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం స్వామి వారి ఉత్సవమూర్తిని గరుడ వాహనం కొలువుదీర్చి పుర వీధుల్లో ఊరేగించారు.

నేత్రపర్వంగా పుష్పోత్సవం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు కోడిగట్టు ప్రాంతంలో ఉన్న సూర్యనారాయణ స్వామి ఆలయంలో పాంచాహ్నిక కల్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం హోమాలు చేసి మహాపూర్ణాహుతి సమర్పించారు. సాయంత్రం స్వామికి పుష్పోత్సవం, ఊయల సేవ నేత్రపర్వంగా జరిగాయి.

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: చెరుకువాడలోని చెన్నకేశవస్వామి ఆలయంలో బుధవారం రాత్రి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది.

ఆమోదించినా.. పనులు చేయరా!

● అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు
● నరసాపురం అభివృద్ధే ముఖ్యం

ఛైర్‌పర్సన్ శ్రీవెంకట రమణ

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పురపాలక పాలకమండలి సాధారణ, బడ్జెట్ సమావేశాలను ఛైర్‌పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. తొలుత 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.13 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన బడ్జెట్‌పై చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సవరించిన బడ్జెట్ అంచనాలకు ఆమోదం తెలిపారు. సవరణ బడ్జెట్‌లో మిగులు చూపారని.. గతంలో పాలకమండలి ఆమోదించిన పనులు చేపట్టకపోవడమే దీనికి కారణమని సభ్యులు అభిప్రాయ పడ్డారు. ఆయా పనులకు ఎందుకు టెండర్లు పిలవలేదని వైస్ ఛైర్మన్ కొత్తపల్లి నాని అధికారులను ప్రశ్నించారు.

మాట్లాడుతున్న వైస్ ఛైర్మన్ నాని, హాజరైన సభ్యులు

● చినమామిడిపల్లి పాఠశాలకు సుమారు రూ.2 కోట్ల విలువైన భూమిని దానం చేయడంతో పాటు 31వ వార్డు కౌన్సిలర్‌గా సేవలు అందించిన నిప్పులేటి హైమావతి, బాబ్జి దంపతుల విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వార్డు కౌన్సిలర్ వన్నెం రెడ్డి శ్రీనివాస్ కోరారు. దీనికి సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

● ఏటిగట్టు మార్గాన్ని శుభ్రం చేయించాలని సభ్యుడు కేసరి గంగరాజు అధికారులను కోరారు. పారిశుద్ధ్యం, వీధిదీపాలు, తాగునీటి సమస్యలపై పలువురు సభ్యులు మాట్లాడారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి తెలిపారు.

ప్రయాణం.. నరకప్రాయం

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం- వాసవీ పెనుగొండ ప్రధాన రహదారి ఇలా రాళ్లు తేలి అధ్వానంగా మారడంతో వాహన చోదకులు, ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు. దాదాపు పది కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ మార్గంలో పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. తారు పొర దెబ్బతిని రాళ్లు తేలడంతో భారీ వాహనాల రాకపోకల సమయంలో దుమ్ము, ధూళి ఎగిసిపడుతోంది. ఈ మార్గంలో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయని స్థానికులు చెబుతున్నారు. ఈ అంశంపై ఆర్అండ్‌బీ ఏఈ ప్రసాద్ స్పందిస్తూ త్వరలోనే మరమ్మతులు చేయిస్తామన్నారు.

మురుగు పారే దారి లేక!

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాలకొల్లు పరిధిలోని లజపతిరాయపేట వీధుల్లో డ్రెయిన్లు పూడిపోయి, శిథిలావస్థకు చేరడంతో మురుగు ఇలా రోడ్డుపై నిలిచిపోతోంది. కొన్ని సార్లు దారులన్నీ మురుగుతో నిండిపోవడంతో ఆయా ప్రాంతాల నివాసితులు ఇళ్ల నుంచి బయటకు వచ్చే అవకాశం లేక ఇబ్బంది పడుతున్నారు. ఏడాది పొడవునా మురుగు నిలిచిపోవడంతో దుర్వాసన, దోమల బెడద తప్పడం లేదని స్థానికులు చెబుతున్నారు.

ఆక్రమణల చెరలో గుర్రాల కోడు

పోడూరు, న్యూస్‌టుడే: పెనుమదం శివారు రాజులగరవు ప్రాంతంలో ఉన్న గుర్రాల కోడు గట్టు ఆక్రమణలకు గురైంది. కొందరు రైతులు తమ పొలాలకు ఆనుకుని ఉన్న గట్టును ఆక్రమించి చెరువులు తవ్వడంతో పాటు కొబ్బరి, ఇతర చెట్లు వేశారు. దీంతో ఈ కాలువ ప్రవాహ సామర్థ్యం కోల్పోయి వర్షాకాలంలో మురుగు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రభావం దాదాపు 500 ఎకరాలపై పడుతోందని రైతులు చెబుతున్నారు. ఈ అంశంపై వీఆర్వో రాజ్‌కుమార్ స్పందిస్తూ త్వరలో రీ సర్వే చేసి ప్రభుత్వ భూములు, డ్రెయిన్లు, చెరువులకు హద్దులు నిర్ణయిస్తామన్నారు. గుర్రాలకోడు పరిధిలో ఆక్రమణదారులకు నోటీసులిస్తామన్నారు.

నిర్లక్ష్యం.. వేళ్లూనుకుని!



వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక భాగంలో ఓ గది శిథిలావస్థకు చేరి ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. ఈ గది పైకప్పు, గోడలపై రావిచెట్లు పెరిగి వేళ్లు గోడల్లోకి చొచ్చుకుపోయాయి. ఈ వేర్లు కార్యాలయంలో ఇతర గదుల గోడలకు విస్తరిస్తున్నాయి. గోడల్లో పగుళ్లు రావడంతో ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని ఉద్యోగులతో పాటు రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

రహదారి పక్కన వ్యర్థాల తొలగింపు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణంలో టిడ్కో గృహ సముదాయాలకు వెళ్లే మార్గానికి ఇరువైపులా చెత్త పేరుకుపోయిన తీరుపై 'వ్యర్థాలు చేరి.. అధ్వానంగా మారి' శీర్షికతో బుధవారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి లక్ష్మణ్ స్పందించి ఆ ప్రాంతంలో వ్యర్థాల తొలగింపు పనులు చేయించారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మల్లవరం పెదలంక సంపద కేంద్రం వద్ద వ్యర్థాల సమస్యపై ఈ నెల 25న 'చెత్తకు నిప్పు.. కాలుష్యంతో ముప్పు' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి ఈవోపీఆర్డీ కె.నాగేంద్రకుమార్ స్పందించారు. అక్కడ ఘన వ్యర్థాల నిర్వహణకు చర్యలు చేపట్టేలా సిబ్బందికి సూచనలిచ్చారు.

క్షీరారామం గోశాలలో ఆవు మృతి

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి దేవస్థానం గోశాలలో పుంగనూరు జాతి ఆవు మంగళవారం రాత్రి మృతి చెందింది. 2024లో దాతలు రెండు పుంగనూరు జాతి ఆవు దూడలను ఆలయ గోశాలకు సమర్పించారు. వీటిలో ఒకటి మృతి చెందగా బుధవారం ఖననం చేశారు. ఈ అంశంపై ఈవో ముచ్చర్ల శ్రీనివాస్‌ను సంప్రదించగా ఈ గోవుకు మంగళవారం ఉదర సంబంధిత సమస్య తీవ్రమైందని.. పశువైద్యులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని పేర్కొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ముందుకు ఒరిగిన డ్రైవర్ క్యాబిన్

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండలోని ఎస్‌వీకేపీ కూడలిలో బుధవారం ఉదయం రొయ్యల లోడు కంటైనర్ లారీ స్పీడ్ బ్రేకర్ వద్ద ఏర్పడిన కుదుపుతో అదుపుతప్పి డ్రైవర్ క్యాబిన్ ముందుకు ఒరిగిపోయింది. స్థానికులు అక్కడికి చేరుకొని క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటకు తీసి కాపాడారు. ఆ సమయంలో ఇతర వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చెప్పారు.

శునకాల బెడదతో బెంబేలు!

పాలకొల్లులో వీధికుక్కల పట్టివేత

పాలకొల్లు మార్కెట్, నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శునకాలు స్వైరవిహారం చేస్తున్నాయి. అవి ఎప్పుడు ఎటునుంచి వచ్చి దాడిచేస్తాయో అని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. పాలకొల్లు పట్టణంలోని పలు కూడళ్లలో పదుల సంఖ్యలో శునకాలు సంచరిస్తూ రాత్రి వేళ వాహనదారులు, పాదచారులను వెంబడిస్తున్నాయి. పాలకొల్లు, నరసాపురం ప్రాంతీయ ఆసుపత్రిల్లో ప్రతి నెలా సగటున సుమారు 300 మంది కుక్కకాటు వ్యాక్సిన్లు వేయించుకుంటున్నారు. ఈ అంశంపై పాలకొల్లు పురపాలక కమిషనర్ బి.విజయసారథి స్పందిస్తూ పట్టణంలోని 95 శాతం కుక్కలకు సంతాన నిరోధక ఆపరేషన్లు చేయించామన్నారు. ప్రమాదకరంగా ఉన్న కుక్కలను పట్టుకొనేలా సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

☛ యలమంచిలి మండలం ఆర్యపేటకు చెందిన యువకుడు ఈ నెల 12న ద్విచక్రవాహనంపై బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా వీధికుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి పడిపోయారు. ఈ తీవ్ర గాయాలపాలైన ఆ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందారు.

గత ఆరు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీకాలు పొందిన వారి సంఖ్య

పట్టణం	బాధితులు
పాలకొల్లు	1,092
నరసాపురం	1,242

☛ నరసాపురం కంబాలవారివీధిలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. రాత్రి వేళ ఈ వీధిలో రాకపోకలు సాగించాలంటే స్థానికులు హడలెత్తిపోతున్నారు. పట్టణంలో రాయపేట, కావలి ఆదినారాయణవీధి, అరుంధతీ పేట, ఆదర్శ నగర్ తదితర ప్రాంతాల్లోనూ శునకాల బెడద తీవ్రంగా ఉంది.

యాత్రికులకు ప్రసాదం పంపిణీ

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం నుంచి అంతర్వేది ఉత్సవాలకు తరలివెళ్లిన యాత్రికులకు హైదరాబాద్‌కు చెందిన హెచ్ఆర్ ఇంజినీరింగ్ సంస్థ ప్రతినిధులు కొల్లాటి హేమంత్, ప్రవీణ్ సోదరులు బుధవారం సాయంత్రం పులిహోర, తాగునీరు సమకూర్చారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు ప్రసాదం పంపిణీని ప్రారంభించారు.

సూక్ష్మ నీటిపారుదల సాంకేతికపై శిక్షణ

ఆచంట, న్యూస్‌టుడే: నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆచంట ప్రభుత్వ ఐటీఐలో సూక్ష్మ నీటి పారుదల సాంకేతికపై శిక్షణ తరగతులను త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపల్ ఎం.ఉమాదేవి తెలిపారు. ఈ కోర్సుకు శిక్షకులుగా పనిచేందుకు తగిన అర్హతలు, ఆసక్తి ఉన్న వారు ఐటీఐలో సంప్రదించాలని సూచించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

అవి ఇవి అన్నీ

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: వాహనదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని ఏఎంవీఐ అజ్మీర బద్దు పేర్కొన్నారు. పాలకొల్లులోని ఓ ప్రైవేటు కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే విద్యార్థులు తప్పనిసరిగా లైసెన్సు పొందాలన్నారు.

పేదలకు నిత్యావసర సరకుల పంపిణీ

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం వల్లూరులో పేదలకు జనసేన ఆధ్వర్యంలో ప్రతినెలా నిత్యావసర సరుకులు పంచుతున్నారు. దీనిలిట భాగంగా బుధవారం శీలంవారిపేటలో 10 మంది పేదలకు సరకుల కిట్లు అందించారు. దీనికి ఆర్థికసాయం అందించిన దాతలకు జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

I నుంచి సాగునీటి వంతులు

నరసాపురం డివిజన్‌లో సరఫరా ఇలా..

ఎ.వేమవరం శివారులో పంట కాలువ

ఆచంట, న్యూస్‌టుడే: నరసాపురం డివిజన్ పరిధిలో రబీ వరినాట్లు దాదాపు పూర్తయ్యాయి. ప్రస్తుతం నీటి ఎద్దడి లేకపోయినా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఫిబ్రవరి 1 నుంచి వంతుల వారీ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. డివిజన్ పరిధిలోని ఆచంట, పాలకొల్లు, నరసాపురం ప్రాంతాల్లో పంట కాలువలను రెండుగా విభజించారు. కాకరపర్రు, నరసాపురం కాలువలు, బ్యాంక్ కెనాల్‌కు సంబంధించి.. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఏప్రిల్ 19 వరకు వంతులవారీ విధానంపై సాగునీరందించేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు జలవనరుల శాఖ ఏఈ నరేశ్ తెలిపారు.

☛ తొలి వంతులో బ్యాంక్‌కెనాల్ ద్వారా సిద్ధాంతం లాకు నుంచి లక్ష్మీపాలెం వరకు 22,534 ఎకరాలకు, నరసాపురం కాలువ ద్వారా పెరవలి లాకు నుంచి కవిటం వరకు 52,722 ఎకరాలకు నీరందిస్తారు. ఈ కాలువ పరిధిలో తేదీల వారీగా ఫిబ్రవరి 1-7, 14- 20, 27- మార్చి 5, 12- 18, 25- 31, ఏప్రిల్ 7- 13 తేదీల మధ్య నీటి సరఫరా ఉంటుంది.

☛ రెండో వంతులో కాకరపర్రు కాలువ ఆయకట్టులో 23,423 ఎకరాలకు, బ్యాంక్ కెనాల్ పరిధిలో 23,589 ఎకరాలకు, నరసాపురం కాలువ ద్వారా 34,562 ఎకరాలకు సాగు నీరందిస్తారు. వీటి పరిధిలో ఫిబ్రవరి 7- 13, 20- 26, మార్చి 5- 11, 18- 24, మార్చి 31- ఏప్రిల్ 6, 13- 19 తేదీల మధ్య నీరందించేలా ఏర్పాట్లు చేశారు.

గంటల వ్యవధిలో తోటికోడళ్లు మృతి

మొగల్తూరు, న్యూస్‌టుడే: కొత్తపాలెంలో ఇద్దరు తోటికోడళ్లు గంటల వ్యవధిలో మృతి చెందారు. గ్రామానికి చెందిన ఆకన సత్యవతి మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఉదయం ఆమె తోటికోడలు ధనలక్ష్మి కూడా అనారోగ్యంతో మృతి చెందారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మొగల్తూరులో శతాధిక వృద్ధుడు.. మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు పంచాయతీ పరిధి పడమటిపాలెనికి చెందిన శతాధిక వృద్ధుడు గురుజు భూషణం (105) బుధవారం మృతి చెందారు. ఆయనకు కుమారుడు, ఇద్దరు మనవరాళ్లు ఉన్నారు.

ఆక్వా చెరువులో విష ప్రయోగం

మొగల్తూరు, న్యూస్‌టుడే: ఆక్వా చెరువులో విష ప్రయోగంపై రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వై.నాగలక్ష్మి తెలిపారు. ఆమె కథనం ప్రకారం.. కాళీపట్నంపడమరకు చెందిన మోకా గంట్లమ్మకు చెందిన ఆక్వా చెరువులో సుమారు రూ.5 లక్షల విలువైన చేప పిల్లలు బుధవారం మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు విష ప్రయోగం చేయడమే దీనికి కారణమంటూ గంట్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

భూమి పూజ చేస్తున్న పితాని వెంకట్

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సమ ప్రాధాన్యం ఇస్తోందని తెదేపా యువ నాయకుడు పితాని వెంకట్ పేర్కొన్నారు. వాసవీ పెనుగొండ పరిధిలో కోడిపందేలదిబ్బ కాలనీలో గ్రామ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి, రెండు ప్రాంతాల్లో తాగునీటి ట్యాంకుల పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. సర్పంచి నక్కా శ్యామలాసోని, సొసైటీ ఛైర్మన్ నక్కా వేదవ్యాసశాస్త్రి, ఏఎంసీ ఛైర్మన్ బడేటి బ్రహ్మాజీ, జనసేన మండల అధ్యక్షుడు కొండవీటి శ్రీనివాసరావు, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి చంటి పాల్గొన్నారు.

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం పెదమల్లం, భీమలాపురం గ్రామాల్లో రూ.72 లక్షల అంచనా వ్యయంతో ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలకు ఆ పార్టీ నాయకుడు పితాని వెంకట్ శంకుస్థాపన చేశారు.

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు 4వ వార్డులోని పురపాలక పాఠశాలలో రూ. 4.60 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులు బుధవారం శంకుస్థాపన చేశారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు జీవీ మాట్లాడుతూ మంత్రి నిమ్మల సారథ్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. నాయకులు పెచ్చెటి బాబు, ఉన్నమట్ల కబర్ధి, తులా రామలింగేశ్వరరావు, శిడగం సూరి, మహ్మద్ జానీ పాల్గొన్నారు.

ఎల్బీచర్ల సొసైటీ మాజీ అధ్యక్షుడి మృతికి ప్రముఖుల సంతాపం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఎల్బీచర్ల సొసైటీ మాజీ అధ్యక్షుడు, డీసీసీబీ పూర్వ డైరెక్టర్ చీర్ల సర్వేశ్వరరావు (81) బుధవారం ఆయన నివాసంలో కన్నుమూశారు. సొసైటీ అధ్యక్షుడిగా 25 ఏళ్ల పాటు బాధ్యతలు నిర్వర్తించిన ఆయన రైతుల సంక్షేమానికి, సహకార వ్యవస్థ బలోపేతానికి కృషి చేశారు. ఆయన మృతికి పలువురు ప్రముఖులు, నాయకులు సంతాపం తెలిపారు. భౌతికకాయాన్ని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, డీసీఎంఎస్ ఛైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ఎల్బీచర్ల సొసైటీ ఛైర్మన్ గుబ్బల వీరాస్వామి సందర్శించి నివాళులర్పించారు.

CHANGE OF NAME
I, INDUKURI BHASKAR RAJU (New Name), S/O VENKATA SURYANARAYANA RAJU, Previously Called INDUKURI BHASKER RAJU (Old Name), Resident of D.No. 1-126-1, MAIN ROAD, ODURU Village, PENUMANTRA Mandal, W.G.Dt., Pin-534126, Andhrapradesh. I have changed my name from INDUKURI BHASKER RAJU (Old Name) To INDUKURI BHASKAR RAJU (New Name) for all practical purposes.

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

సైకిల్‌పై కమిషనర్ పర్యటన

సైకిల్‌పై పర్యటిస్తున్న ఏసుబాబు, అధికారులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు బుధవారం తెల్లవారుజామున పట్టణంలో సైకిల్‌పై పర్యటించారు. జయలక్ష్మి థియేటర్ నుంచి డి-మార్ట్ వరకు సైకిల్‌పై తిరుగుతూ పారిశుద్ధ్య సిబ్బందికి సూచనలు ఇస్తూ పరుగులు పెట్టించారు. ఆయన వెంట టౌన్‌ప్లానింగ్ అధికారి జగదీష్, మున్సిపల్ ఇంజినీరు వెంకటరమణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, శానిటరీ సూపర్‌వైజర్ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
అత్తిలి	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్ పరిసరాలు పందుల సంచారంతో కాలుష్యం అవుతున్నాయి **- రమణ, స్థానికుడు**

✔ చర్యలు చేపడతాం. **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

? తాడేపల్లిగూడెం కొండయ్య చెరువు వద్ద నూతన రహదారి నిర్మాణానికి తవ్వి రోజుల తరబడి వదిలేయడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **- సంతోష్, స్థానికుడు**

✔ నూతన రహదారి పనులు జరుగుతున్నాయి. త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు చేపడతాం. **- ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

మాట్లాడుతున్న ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి చంద్రశేఖర్

పరిశోధన కార్యకలాపాలు పెంచడమే లక్ష్యం

ప్రత్తిపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పరిశోధన కార్యకలాపాలను గణనీయంగా పెంచడమే లక్ష్యంగా విశ్వవిద్యాలయం పని చేస్తోందని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి పి.చంద్రశేఖర్ అన్నారు. పెంటపాడు మండలం ప్రత్తిపాడులోని ఏఎస్ఆర్ హోమియో కళాశాలలో బుధవారం కళాశాల ఛైర్మన్ ఆకుల విజయ్ వర్ధన్ అధ్యక్షతన నిర్వహించిన వైట్‌కోట్ సెరమని, సమగ్ర టెక్ ఇంటిగ్రేషన్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా హోమియోపతి వ్యవస్థాపకుడు శామ్యూల్ హానిమాన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ వర్సిటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన వారికి బంగారు పతకాలు అందించారు. ఏఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఆనందకుమార్ పింగళి, తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరంకి రవిపాల్, ఎముకల వైద్య నిపుణుడు విజయ్ సృతిత్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ జరగాలంటూ ర్యాలీ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి బస్టాండు కూడలిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ జరగాలంటూ బుధవారం అత్తిలి హనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. కొంతకాలంగా గ్రామంలోని ఆలయాల వద్ద సుబ్బారాయుడు సంకీర్తనల సేవలను భక్తులు నిర్వహిస్తున్నారు. అత్తిలి బస్టాండు కూడలిలో ఇటీవల విగ్రహాల ఏర్పాటులో జరిగిన వివాదం కారణంగా విగ్రహ ప్రతిష్ఠ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆ ప్రాంతంలో పోలీసు, పంచాయతీ, రెవెన్యూ, జలవనరుల శాఖల సిబ్బంది పహారా కొనసాగుతోంది.

రోడ్డు భద్రత నియమాలు పాటించండి

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా తణుకు మండలం దువ్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలు, సురక్షిత ప్రయాణ పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించి విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ టీమ్ లీడర్ ఎ.శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్సై త్రిమూర్తులు, సేఫ్‌వే ప్రాజెక్ట్ మేనేజర్ కె.బాలసుబ్రహ్మణ్యం, టోల్ మేనేజర్ ఇంతియాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

30న సామూహిక ఎలుకల నివారణ

తణుకుగ్రామీణం న్యూస్‌టుడే: రబీ సీజన్‌కు సంబంధించి ఈ నెల 30న సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తణుకు మండల వ్యవసాయ అధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. తణుకు మండలం పైడిపర్రులో రైతులకు బుధవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది'లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 29న పొలం గట్లు, ఖాళీ ప్రదేశాలు, రహదారుల పక్కన ఉన్న ఎలుక బొరియలను గుర్తించాలన్నారు. రైతులకు అందజేసిన మందును ఎలుకల బొరియల వద్ద పొట్లాలు కట్టి వేయాలని పేర్కొన్నారు.

నేడు ఆర్‌జీఎస్‌ఏపై శిక్షణ

ఇరగవరం, న్యూస్‌టుడే: ఆర్‌జీఎస్ఏ కార్యాచరణ ప్రణాళిక, ఈ-గవర్నెన్స్ అమల్లో భాగంగా ఈ నెల 29న ఉదయం 10 గంటలకు అత్తిలి, పెనుమంట్ర, ఇరగవరం మండలాలకు సంబంధించి ఇరగవరం మండల పరిషత్తు కార్యాలయంలో క్లస్టర్ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎ.శ్రీనివాసు బుధవారం తెలిపారు. కార్యదర్శులు, డిజిటల్ అసిసెంట్లు హాజరుకావాలని సూచించారు.

మళ్లీ అధికారం అందుకుంటాం: వడ్డి

మాట్లాడుతున్న రఘురామ్ నాయుడు

తాడేపల్లి గూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని ప్రజలను, నాయకులను అందరినీ సమన్వయం చేసుకుని, రాబోయే ఎన్నికల్లో అధికారం అందుకుంటామని వైకాపా తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి వడ్డి రఘురామ్ నాయుడు అన్నారు. బుధవారం తాడేపల్లిగూడెం పట్టణంలోని మాగంటి కల్యాణ మండపంలో జరిగిన వైకాపా నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రఘురామ్ మాట్లాడారు.

శిథిల భవనాలు.. బిక్కుబిక్కుమంటూ విధులు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరాయి. అవి బ్రిటిష్‌వారి కాలంలో నిర్మించిన భవనాలు కావడంతో ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరడంతో కార్యకలాపాలు నిర్వహించే ఉద్యోగులు, వివిధ అవసరాల నిమిత్తం అక్కడకు వెళ్లే ప్రజలు పలు అవస్థలు పడుతున్నారు.

★ తణుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పాడవడంతో ఇటీవల తాత్కాలిక అద్దె భవనంలోకి తరలించారు. ఏడాదికి ఈ కార్యాలయం ద్వారా సుమారు రూ.50 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుంది. నిత్యం వందల సంఖ్యలో కక్షిదారులు ఇక్కడకు వచ్చి క్రయ, విక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు చేయించుకుంటారు. దీనిపై ర.భ శాఖ ఏఈ యశ్వంత్ మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుతన భవన నిర్మాణానికి రూ.2 కోట్లు అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.

☛ తణుకు నీటిపారుదల శాఖ కార్యాలయ భవనం పూర్తిగా దెబ్బతింది. పెంకులు పగిలి, గోడలు బీటలు వారాయి. దీంతో కొద్దిపాటి వర్షం కురిసినా ఆవరణ మొత్తం నీటితో మునిగి పోయే పరిస్థితి నెలకొంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని సిబ్బంది భయపడుతూ పని చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

☛ తణుకు ఆర్అండ్‌బీ శాఖ కార్యాలయ భవనాన్ని బ్రిటిష్‌వారి కాలంలో నిర్మించారు. ప్రస్తుతం శ్లాబు పెచ్చులు ఊడి పడుతోంది. రహదారులు, భవనాల శాఖ తణుకు సబ్ డివిజన్ పరిధిలో తణుకు, పెనుమంట్ర, అత్తిలి, పెనుగొండ మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 323 కి.మీ. మేర రహదారులు విస్తరించి ఉన్నాయి. దీనిపై ర.భ శాఖ ఏఈ యశ్వంత్ మాట్లాడుతూ రహదారులు, భవనాల శాఖ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.3 కోట్లు అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

మురుగు కదలదు.. కునుకు ఉండదు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పురపాలక సంఘ పరిధి ఇరగవరం కాలనీని పలు సమస్యలు వేధిస్తున్నాయి. కాలనీలో సుమారు మూడు వేల మంది జనాభా ఉన్నారు. 12, 13 వార్డులు, 11వ వార్డులో కొంత భాగం ఇందులో ఉన్నాయి. కాలనీ ఏర్పడి సుమారు నాలుగు దశాబ్దాలు అవుతున్నా పారిశుద్ధ్య సమస్యలు వెంటాడుతున్నాయి.

☛ గృహాల్లో వినియోగించిన నీటిని నేరుగా పంట కాలువలోకి మళ్లిస్తున్నారు. ప్రధాన డ్రెయినేజీలపై నిర్మించిన కల్వర్టుల వద్ద పాలిథిన్ కవర్లు, చెత్త అడ్డుపడి మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది.

☛ కొన్ని ప్రాంతాల్లో ఆక్రమణల కారణంగా డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. దీంతో కొద్దిపాటి వర్షానికి రహదారులు నీట మునిగి ప్రయాణికులు, స్థానికులకు అవస్థలు తప్పడం లేదు.

☛ కాలనీలో సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం రోడ్డు అధ్వానంగా ఉండటంతో వర్షాకాలంలో మురుగు నీటిలో నడవాల్సి వస్తోందని విద్యార్థినులు వాపోతున్నారు.

☛ ఇందిరమ్మ ఇళ్ల పేరిట గతంలో నిర్మించిన సుమారు 150 గృహాలు శిథిలావస్థకు చేరాయి. గత్యంతరం లేక కొంతమంది బిక్కుబిక్కుమంటూ వాటిలోనే నివాసాలు ఉంటున్నారు. తుప్పలు పెరిగి, డ్రెయినేజీలు పూడిపోవడంతో దోమలు విజృంభించి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాయి మాట్లాడుతూ కాలనీలో వెంటనే పారిశుద్ధ్య పనులు చేపడతామని తెలిపారు.

పంట కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్

కడకట్ల,పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: జాతీయ విద్యా సంస్థల్లో ప్రవేశాలకు గాను తాడేపల్లిగూడెం పట్టణం కడకట్లలోని శశి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న జేఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలు బుధవారం కొనసాగుతున్నాయని ప్రిన్సిపల్ మహ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం పరీక్షలకు 228 మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. ★ తాడేపల్లిగూడెం మండలంలోని వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో ఉదయం, మధ్యాహ్నం జరిగిన జేఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలకు 273 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ రత్నాకర్‌రావు తెలిపారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

పెంటపాడు, జట్లపాలెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించి పొంది జిల్లాలో పెంటపాడు మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి సూచించారు. పెంటపాడు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో రామప్రసాద్ అధ్యక్షతన మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళికను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఉత్తమ సేవాపురస్కారం అందుకున్న కె.పెంటపాడులోని బైరాగిమఠం ఫిట్‌పర్సన్ కె.చంద్రశేఖర్‌ను ఘనంగా సత్కరించారు. ముందుగా జట్లపాలెంలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాన్ని పరిశీలించి రైతులకు అందుతున్న సేవలకు సంబంధించిన గోడపత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎం.శ్రీనివాస్, టీవీ రామకృష్ణ, పోస్ట్‌బేసిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేష్, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటలక్ష్మి

పెంటపాడు (తాడేపల్లిగూడెం టూటౌన్), న్యూస్‌టుడే : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పదో తరగతి ఫలితాలు పునాది వేస్తాయని తాడేపల్లిగూడెం డీవైఈవో ప్రభాకర్ అన్నారు. పెంటపాడులోని పోస్ట్ బేసిక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు బోధన. ప్రత్యేక తరగతులు, ఉత్తీర్ణత అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి వాహనదారుడు శిరస్త్రాణం ధరించాలి

శశి కళాశాలలో మాట్లాడుతున్న నాయక్

కడకట్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రతి వాహనదారుడు తప్పని సరిగా శిరస్త్రాణం ధరించాలని తాడేపల్లిగూడెం వాహన వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి.సురేంద్ర సింగ్ నాయక్ సూచించారు. 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని శశి కళాశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఆచార్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ బుధవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో చంద్రబాబును కలిసిన ఆయన తణుకు నియోజకవర్గంలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, ఎండీ ఫరూఖ్, సవిత, డోలా బాల వీరాంజనేయస్వామి, అనగాని సత్యప్రసాద్, పి.నారాయణ, సత్యకుమార్‌లను కలిసి ఆయా శాఖలకు సంబంధించి నియోజకవర్గానికి అవసరమైన నిధులు తదితర అంశాలపై చర్చించి వినతిపత్రాలను అందజేసినట్లు రాధాకృష్ణ వెల్లడించారు.

ఆడపిల్ల భవిష్యత్తుకు సుకన్య సమృద్ధి యోజన

పాస్ పుస్తకాలు అందజేస్తున్న రేణుక

తణుకు, న్యూస్‌టుడే: పేద కుటుంబాల్లో ఆడపిల్లల భవిష్యత్తుకు ప్రధానమంత్రి సుకన్య సమృద్ధి యోజన (పీఎస్ఎస్‌వై) ఎంతగానో ఉపయోగపడుతుందని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపూడి రేణుక పేర్కొన్నారు. తపాలా శాఖ భీమవరం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ కె.హరికృష్ణ ప్రసాద్, అల్లు సురేష్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేడ్కర్ భవనంలో ఏర్పాటు చేసిన పీఎస్ఎస్‌వై పథకం లబ్ధిదారులకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 100 మందికి పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాసాబత్తుల అనుకుమార్, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సరస్వతి

బాల్య వివాహాలతో అనర్థాలు

పెంటపాడు (తాడేపల్లిగూడెం టూటౌన్), న్యూస్‌టుడే : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సీడీపీవో సరస్వతి తెలిపారు. బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో పెంటపాడు సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెంటపాడు మండల సూపర్‌వైజర్లు భవాని, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎల్.అగ్రహారం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: బాల్య వివాహ ముక్త్ భారత్‌లో భాగంగా లింగ సమానత్వం, లింగ వివక్షపై ఎల్.అగ్రహారంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని బాలికలకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్తేరు రాణి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దత్తత స్వీకరణ, సామాజిక, ఆర్థిక అభివృద్ధి తదితర విషయాలను వివరించారు. అంగన్‌వాడి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు.. దోమలకు నిలయాలు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే

తణుకు పురపాలక సంఘ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తులకు చెందిన ఖాళీ స్థలాలతో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిలో పిచ్చి మొక్కలు పెరిగి చిట్టడవులను తలపిస్తున్నాయి. అంతే కాకుండా తుప్పలు పెరిగి విష సర్పాలకు ఆవాసాలుగా మారుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకొన్న నాథుడు లేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి

పట్టణ పరిధిలో బ్యాంక్, హౌసింగ్ బోర్డు, ఇరగవరం, ఎన్జీవో కాలనీలు ఉన్నాయి. వీటిలో పురపాలక సంఘానికి చెందిన రిజర్వు స్థలాలు 250 ఉన్నాయి. ప్రైవేట్ వ్యక్తులకు చెందిన ఖాళీ స్థలాలు సుమారు వెయ్యి వరకు ఉన్నాయి. వీటిలో పిచ్చి మొక్కలు పెరగడం, నివాసాల మధ్యలో ఇవి ఉండటంతో రాత్రి సమయాల్లో స్థానికులు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. చుట్టు పక్కల ఉండే చెత్తా చెదారాలను సైతం ఖాళీ స్థలాల్లో వేయడంతో కంపోస్టు యార్డుల్లా మారి కంపు కొడుతున్నాయి. దీనికితోడు స్థలాల సమీపంలో విద్యుత్తు కాంతులు లేక రాత్రి సమయాల్లో ఆకతాయిల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు.

మురుగు కూపాలుగా..

పట్టణంలో పలు ఖాళీ స్థలాలు మురుగు కూపాల్లా మారాయి. ఇవి పల్లంగా ఉండటంతో చుట్టు పక్కల ఉండే మురుగంతా వాటిలోకి చేరి దుర్వాసన వస్తోంది. పందులు సంచరించి మరింత దుర్గంధం చేస్తున్నాయి. దీంతో దోమలు విజృంభించి అనారోగ్యాల పాలవుతున్నామని స్థానిక వాసులు వాపోతున్నారు.

బ్యాంకు కాలనీలో పిచ్చిమొక్కలతో ఇలా..

యజమానులకు నోటీసులిచ్చాం

ప్రైవేట్ ఖాళీ స్థలాలు ఉన్న యజమానులకు నోటీసులు జారీ చేశాం. వాటిలో తుప్పలు తొలగించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేశాం. మున్సిపల్ రిజర్వు స్థలాల్లో వెంటనే తుప్పలు తొలగించేందుకు చర్యలు చేపడతాం. **- టి. రామ్ కుమార్, మున్సిపల్ కమిషనర్, తణుకు**

అవగాహన కల్పిస్తున్న అధికారులు, నాయకులు

పరిసరాల శుభ్రత అవసరం

ఇరగవరం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రా కార్యక్రమంలో భాగంగా గోటేరులో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. తడి, పొడి చెత్తలపై ప్రజలకు అవగాహన కల్పించి పరిసరాల శుభ్రతకు సహకరించాలని ఎంపీడీవో శ్రీనివాసు కోరారు. కార్యక్రమంలో భాగంగా వీధులు, మురుగు కాలువలు శుభ్రం చేశారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి గాయత్రీదేవి, కార్యదర్శి గణేష్ కుమార్, కూటమి నాయకులు గోపిశెట్టి రామకృష్ణ, కాశీ పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో కండరాల్లో మార్పు

దివ్యాంగ విద్యార్థికి ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: సుబ్బారావుపేటలోని భవిత కేంద్రంలో బుధవారం వైద్యుడు అల్లు శ్రీకృష్ణ మహేష్ ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రతీరోజు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేస్తే పిల్లల కండరాల్లో మార్పు వస్తుందని తెలిపారు. ప్రత్యేక ఉపాధ్యాయుడు కె.బాల ఈశ్వరయ్య పాల్గొన్నారు.

'ప్రజలను తప్పుదోవ పట్టించడం బాధాకరం'

తణుకు, న్యూస్‌టుడే: కూటమి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం మాని ప్రజల్ని తప్పుదోవ పట్టించే విధంగా ప్రవర్తించడం బాధాకరమని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంతులు.. ఉపాధి కాంతులు

డ్వాక్రా రుణాలతో స్వయం సమృద్ధి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని ఇంతులు..ఉపాధి కాంతులుగా మారుతున్నారు. పలు వ్యాపారాలు చేస్తూ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. తాడేపల్లిగూడెం మండలంలోని మహిళలు పీఎం స్వయంఉపాధి, స్త్రీనిధి తదితర రుణాలతో వ్యాపారాలు చేస్తూ లాభాల బాట పడుతున్నారు. ఆ వివరాలు వారి మాటల్లోనే..

కుటుంబానికి చేదోడుగా..

స్త్రీనిధి నుంచి రూ.లక్ష రుణం తీసుకుని పచ్చళ్ల వ్యాపారం ప్రారంభించా. తొలుత అంతగా లాభసాటిగా లేకపోయినా ప్రస్తుతం నాణ్యత బాగుండటంతో కొనుగోళ్లు పెరిగాయి. కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నా. **- బేవర లక్ష్మి, జగన్నాథపురం**

నాటు కోళ్ల పెంపకం

గ్రామాల్లో నాటు కోళ్లకు మంచి డిమాండ్ ఉంది. దీంతో మరో ఇద్దరితో కలిపి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నుంచి రూ.3 లక్షల రుణం తీసుకుని నాటు కోళ్లను పెంచుతున్నాం. ప్రస్తుతం ఆదాయం బాగుండటంతో ఉత్సాహంగా కొనసాగిస్తున్నాం. **-మందపాటి పద్మశ్రీ, జగన్నాథపురం**

సేంద్రియ ఆహారం

ఏపీఎం లక్ష్మి సహకారంతో పీఎంఈజీపీ ద్వారా రూ.5 లక్షల రుణంతో సోయా పన్నీరు వ్యాపారం ప్రారంభించా. ఇది పూర్తిగా ఆర్గానిక్ ఆహారం కావడంతో ఆర్డర్లు బాగానే వస్తున్నాయి. భవిష్యత్తులో ఆదాయం బాగుంటుందని భావిస్తున్నాను. **-కట్టా శ్రీదేవి, ఆరుగొలను**

లాభసాటిగా వ్యాపారం

డ్వాక్రా సంఘం ద్వారా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నుంచి ప్రధాన మంత్రి స్వయం ఉపాధి పథకం ద్వారా రూ.5 లక్షలు రుణం పొంది పిండి మిల్లు, కారం, గానుగ మిల్లు ఏర్పాటు చేసుకున్నా. రెండు సంవత్సరాలుగా బాగా వ్యాపారం సాగుతోంది. దీంతో కుటుంబ పోషణ పోను రుణ బకాయిలు తీర్చగలుగుతున్నాను. వ్యాపారం లాభసాటిగా ఉంది. **-వీరమల్లు అరుణ, చినతాడేపల్లి**

తణుకు: గోడపత్రాలను ప్రదర్శిస్తున్న సీఐటీయూ నాయకులు

'రద్దు చేసే వరకు పోరాటం ఆగదు'

తణుకు, తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్ అమలుకు నిరసనగా ఫిబ్రవరి 12న తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కామన మునిస్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఇరగవరంలో సమ్మెకు సంబంధించిన గోడపత్రాలు ప్రదర్శిస్తూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. లేబర్ కోడ్స్ రద్దు చేసేవరకు పోరాటం ఆపేదిలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, అరుణకుమారి, రామలక్ష్మి, నాగేశ్వరరావు, నాగభూషణం, వెంకటేశ్వరరావు, గంగాధర్‌రావు పాల్గొన్నారు. ★ కేంద్రప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన నూతన నాలుగు లేబర్ కోడ్లను కార్మికులు అందరూ వ్యతిరేకించాలని తాడేపల్లిగూడెంలో సీఐటీయూ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబుకు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు తదితరులు ఉన్నారు.

అదుపు తప్పితే అంతే

వేల్పూరు (తణుకు గ్రామీణం), న్యూస్‌టుడే: తణుకు పట్టణం నుంచి కొమరవరం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో పశు వైద్యశాల సమీపంలో పిల్ల కాలువపై ఉన్న వంతెన రెయిలింగ్ కొంత మేర కూలిపోయింది. తణుకు పట్టణం, కొమరవరం, వేల్పూరు రోడ్డుకు వెళ్లే ప్రధాన కూడలి కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ఇటుగా రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రమాదకరమైన మలుపు ఉండటం, రెయిలింగ్ పాక్షికంగా కూలిపోవడంతో చోదకులు ఈ మార్గంలో వెళ్లేందుకు ఆందోళన చెందుతున్నారు. గతంలో కొన్ని వాహనాలు అదుపు తప్పి కాలువలో పడిన ఘటనలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. దీనిపై ర.భ శాఖ ఏఈ యశ్వంత్ మాట్లాడుతూ రెయిలింగ్ మరమ్మతులకు చర్యలు చేపడతామని తెలిపారు.

అంచు జారితే.. కాలువలోకే

తణుకు, న్యూస్‌టుడే: తణుకు నియోజకవర్గంలోని పలు కాలువ గట్ల అంచుల్లో మట్టి జారి ప్రమాదకరంగా మారాయి. పట్టణంలోని కొండాలమ్మ ఆలయ రోడ్డు నుంచి ఇరగవరం కాలనీకి వెళ్లే దారిలో ఉండ్రాజవరం పంట కాలువ రోడ్డు కాలువను అనుకుని పలు చోట్ల అంచులు తెగిపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం ఈ దారుల్లో అధిక సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో అంచుజారి కాలువలోకి వెళ్లే ప్రమాదం ఉందని చోదకులు వాపోతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఏఈ మురళీకృష్ణ తెలిపారు.

సుందరీకరణ ఏదీ?

తుప్పలు పెరిగి అధ్వానంగా ఇలా..

తణుకు, న్యూస్‌టుడే: సుందరీకరణలో భాగంగా పట్టణ శివారులో ఏర్పాటు చేసిన ఆర్మీ జవానుల విగ్రహాలు నేడు అధ్వానంగా మారాయి. వాటి చుట్టూ తుప్పలు పెరిగి చిట్టడవిని తలపిస్తున్నాయి. వాటి చుట్టూ ఏర్పాటు చేసిన స్టీల్ గ్రిల్ సైతం వొరిగిపోయింది. ఏటా సుందరీకరణ నిర్వహణకు రూ.లక్షల్లో నిధులు ఖర్చు పెడుతున్నా.. పనులు నామమాత్రంగానే ఉంటున్నాయి. దీంతో రూ.లక్షల ప్రజాధనం వృథాగా పోతోందని పలువురు విమర్శిస్తున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్ తెలిపారు.

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) తాడేపల్లిగూడెం

డెబిటర్ ఐ.పి. నెం. 1/2026

Between:

దేవిరెడ్డి శ్రీనివాస్ మరియు ...పిటిషనర్/డెబిటర్స్

కారంపూడి హరిబాబు మరియు వగైరాలు... రెస్పాండెంట్స్/క్రెడిటర్స్

ఇందుమూలముగా ప్రజలకు తెలియ జేయునది ఏమనగా తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దేవిరెడ్డి శ్రీనివాస్ గారు దాఖలు చేసిన డెబిటర్ ఇన్సాల్వెన్సీ పిటిషన్ (ఐ.పి.నెం. 1/2026) కేసులో ది.02-01-2026 తేదీన కోర్ట్ వారు జారీ చేసిన ఆదేశాల ప్రకారం రెస్పాండెంట్లు కారంపూడి హరిబాబు మరియు వగైరాలు గార్లకు నోటీసు జారీ చేయబడినది. అందువలన పై రెస్పాండెంట్లు కోర్టులో ది. 16-02-2026న స్వయముగా గానీ లేదా తమ తరపున లాయరు ద్వారా గాని ఉదయం 10.30 ని॥కి హాజరు సమాధానం ఇవ్వవలసినదిగా తెలియజేయబడుచున్నది. అట్లు హాజరు కాని యెడల సదరు IP విచారించబడి, తీర్మానించబడునని మీకు తెలియజేయుచున్నారు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సం/- వెంపలి వెంకట సత్యనారాయణ మూర్తి

తాడేపల్లిగూడెం పిటిషనర్ తరపు న్యాయవాది

Dt. 27-01-2026 తాడేపల్లిగూడెం, Cell No: 9848758777

(c) eenadu

పుష్పయాగం.. ముగిసిన బ్రహ్మోత్సవం

మారుతీనగర్(కడప), న్యూస్‌టుడే: దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు పద కొండు రోజుల పాటు అంగరంగ వైభ వంగా సాగాయి. బుధవారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామికి పుష్పయాగం నిర్వహించారు. భక్తులు గోవింద నామ స్మరణ చేస్తూ స్వామి వారి సేవలో పాల్గొన్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు.

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో.. జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు రేపు

కడప విద్య, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం జర గనున్నాయి. కడప నగరం కొత్త బస్టాండ్ సమీపంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. నాలుగు నెల లుగా కడప నగరం, ప్రొద్దుటూరు, ఖాజీపేట, మైదుకూరు, రైల్వేకోడూరు, రాయ చోటి పట్టణాల్లోని 16 ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రతి కళాశాల నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 12 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు హాజరవుతారు. మొత్తంగా 192 మంది ఈనాడు ప్రతిభా పాటవ పోటీ లకు హాజరు కావాల్సి ఉంది. విద్యార్థులు ఉదయం తొమ్మిది గంటలకల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుందని నిర్వాహకులు సూచించారు.

ఆరోగ్యానికే కాదు ఆర్థికానికీ వెరీగుడ్డు

ప్రతి పురపాలక పరిధిలో ఎగ్‌మార్ట్

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: అతి వల ఆర్థిక ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఇప్పటికే పలు పథకాలు, కార్యక్రమా లను అందుబాటులోకి తెచ్చింది. మహిళలు తమ కాళ్లపై తాము నిలి చేలా ఆర్థిక వనరులు సృష్టిస్తోంది. నైపుణ్యంతో వ్యాపారం చేసుకునేం దుకు అనేక సదుపాయాలను కల్పి స్తోంది. ముఖ్యంగా స్వయం సహా యక సంఘ సభ్యులకు ప్రాధాన్యమి స్తోంది. వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పుడు మరో అవకాశాన్ని వారికి అందించేందుకు కార్యాచరణ ప్రణా ళిక రూపొందించింది.

ఎగ్‌మార్ట్ కియోస్క్

- **ఒంటరి మహిళలకు మంజూరు:** స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండే ఒంటరి మహిళలకు ఏర్పాటులో అధికారులు ప్రాధాన్యమిస్తారు.
- ఉత్పత్తుల తయారీలో అను భవం ఉన్న వారినే ఎంపిక చేస్తారు. ఇందుకుగాను అల్పాహార సెంటర్లు నిర్వహించిన అనుభవం ఉండాలని సూచిస్తున్నారు.
- ఎంపిక తర్వాత శిక్షణ ఇస్తారు.
- జిల్లాలో కడప నగరంతో పాటు, కమలాపురం, మైదుకూరు, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేలు, రాజంపేట పురపాలకల్లో వీటిని ఏర్పాటు చేస్తారు.
- **మహిళామణులకు మరో వనరు:** నగర, పురపాలకల పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన(మెప్మా) సంస్థ ఆధ్వ ర్యంలో ఎగ్‌మార్ట్‌లను ఏర్పాటు చేయనుంది. ఇందులో కోడి గుడ్డుతో తయారు చేసే ఉత్పత్తులను విక్రయించేలా చర్యలు చేపడుతుంది. ఈ మేరకు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ఈ విధానం తెస్తోంది.

31నే సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్లను ఈ నెలా ఖరునే పంపిణీ చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకురాలు రాజ్యలక్ష్మి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,81,615 మందికి రూ. 122,39,29,500 ప్రభుత్వం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి నెల ఒకటిన ఆదివారం కావడంతో ఈ నెల 30న బ్యాంకుల నుంచి నగదు తీసుకోవాలని సూచించారు. 31వ తేదీ ఉదయం నుంచి పంపిణీ చేపట్టాలని ఉత్తర్వుల్లో తెలిపారు.

కృషి + పట్టుదల సాకారమైన కల

వారంతా విభిన్న నేపథ్యాలు కలిగినవారు. కష్టాలు ఎదుర్కొన్నారు.. కఠిన పరిస్థితులకు ఎదురొడ్డారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివారు. అపజయాలు ఎదురైనా వెరవలేదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో ప్రతిభతో మెరిశారు. అనుకున్న లక్ష్యం మేరకు విజేతలుగా నిలిచారు. కృషి ఉంటే అధికారులుగా కొలువుదీరవచ్చని నిరూపించారు. ఇతర యువతకు స్ఫూర్తిగా నిలిచారు.

● పేరు ◆ ఊరు ▼ నేపథ్యం

● కయాల రాము
◆ ఫరీదా నగర్, కడప నగరం
▼ తల్లిదండ్రులు సంజీవులు, వెంకట లక్ష్మి. తండ్రి తోపుడు బండిపై పండ్లు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వారి కష్టాన్ని చిన్నప్పటి నుంచి చూసిన రాము.. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చదివారు. గ్రూప్-4లో రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికై ప్రస్తుతం కమలాపురం తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం గ్రూప్-2లో ఏఎస్‌వో(ఫైనాన్స్)గా ఎంపికయ్యారు.



● లీలారాణి
◆ విజయదుర్గ కాలనీ, కడప
▼ రెడ్డెప్ప, లక్ష్మీదేవిల కుమార్తె లీలారాణి. భర్త వంశీ. ఆమె ప్రస్తుతం వీఆర్వోగా కడప కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. తాజా ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైగా ఉద్యోగం సంపాదించారు. మదనపల్లె మిట్స్ కళాశాలలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. మూడో దఫా గ్రూప్-2లో ప్రతిభ చూపారు.

● జింకా శశిధర్
◆ ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి
▼ శశిధర్ తల్లిదండ్రులు శ్రీనివాసులు, దుర్గమ్మ. కన్నవారి కష్టాన్ని కళ్లారా చూస్తూ పెరిగిన అతను ఎలాగైనా ప్రభుత్వ కొలువు సాధించాలని చదివారు. సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. తాజా గ్రూప్-2 ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు.

● అమ్మిరెడ్డి గంగాధర్‌రెడ్డి
◆ ప్రొద్దుటూరు మండలం నక్కలదిన్నె
▼ తండ్రి శ్రీనివాసులరెడ్డి, తల్లి నాగమ్మ. వ్యవసాయ కుటుంబం. రాజంపేటలోని జవహర్ నవోదయలో పదో తరగతి, నెల్లూరులో ఇంటర్, పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలోని బీటెక్ పూర్తిచేశారు. సొంత మండలం ఉప్పరపల్లె గ్రామ పంచాయతీలో వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా 2023 వరకు పని చేశారు. అనంతరం రైల్వే పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎర్రగుంట్లలో మేనేజర్‌గా విధుల్లో చేరారు. తాజా గ్రూప్-2 ఫలితాల్లో ఎక్సైజ్, ప్రోహిబిషన్ ఎస్సైగా ఎంపికయ్యారు.

● లెక్కల రమణారెడ్డి
◆ బి.మఠం మండలం
▼ రమణారెడ్డి తండ్రి నడిపి నారాయణరెడ్డి. తల్లి ఆదిలక్షుమ్మ. వీరిది వ్యవసాయ కుటుంబం. ఇంజినీరింగ్ పూర్తిచేసిన తరువాత ప్రభుత్వ కొలువు సాధించాలనే లక్ష్యంతో సన్నద్ధమయ్యారు. తాజా ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపిక

● దూదేకుల నీరజ
◆ జమ్మలమడుగు మండలంమోరగుడి
▼ నీరజ తండ్రి చిన్న హుసేనయ్య బేల్దారీగా కుటుంబాన్ని పోషిస్తున్నారు. కడు పేదరికం బాధపెడుతున్నా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న తపనతో ఇంట్లో పనులు చేస్తూనే నీరజ చదువు సాగించారు. పదో తరగతి వరకు మోరగుడిలో., ఇంటర్, డిగ్రీ జమ్మలమడుగులో పూర్తి చేశారు. ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగం సాధించి ఒంగోలులో శిక్షణ పొందుతున్నారు. ఇప్పుడు గ్రూప్-2 విజేతగా నిలిచి ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖలో ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికయ్యారు.

● దినేష్ కుమార్ రెడ్డి
◆ వేంపల్లె మండలం అయ్యమవారిపల్లె
▼ తల్లిదండ్రులు దేవిరెడ్డి ప్రేమావతి, శివశంకర్‌రెడ్డి. తండ్రి ఉపాధ్యాయుడు. దినేష్‌కుమార్‌రెడ్డి పులివెందుల పురపాలికలోని చిన్నరంగాపురం సచివాలయ వార్డు పరిపాలనా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. విధులు నిర్వర్తిస్తూనే పరీక్షలకు సన్నద్ధమయ్యారు. ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు.

● భూమిరెడ్డి మోక్షజ్ఞ
◆ మైదుకూరు పురపాలక పరిధి వెంకటాపురం
▼ మోక్షజ్ఞ తల్లిదండ్రులు మాధవ్, కృష్ణవేణి. వీరిది వ్యవసాయ కుటుంబం. మోక్షజ్ఞ ఏడో తరగతి వరకు మైదుకూరు, 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విజయవాడలో చదివారు. చెన్నైలో బీటెక్ పూర్తి చేశారు. గ్రూప్-2 కోసం మూడేళ్లు శ్రమించారు. మొదటి ప్రయత్నంలోనే ఉప తహసీల్దార్‌గా ఎంపికై సత్తా చాటారు.

● సునీల్ కుమార్
◆ ఎన్టీఆర్ కాలనీ, కడప
▼ సునీల్ కుమార్ తండ్రి సుధాకర్, తల్లి లక్ష్మీదేవి గృహిణి. ఆటో డ్రైవర్‌గా తండ్రి శ్రమను చిన్నప్పటి నుంచి చూస్తూ పెరిగిన సునీల్ కుమార్ చదువుపై దృష్టిసారించారు. తొలుత అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా ఎంపికై ప్రస్తుతం ఖాజీపేట మండలం కొత్తపల్లెలో పనిచేస్తున్నారు. 2019లో గ్రూప్-2లో కొలువు దక్కకున్నా.. మరింత పట్టుదలతో చదివారు. ప్రస్తుతం ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికై విజేతగా నిలిచారు.

● గురుమోహన్
◆ పోరుమామిళ్ల మండలం పుల్లివీడు
▼ గురుమోహన్ తల్లిదండ్రులు ఎద్దులయ్య, రాములమ్మ వ్యవసాయ కూలీలు. వారి కష్టాన్ని చూసిన అతను కష్టపడి చదివారు. ఇంటర్ అనంతరం తపాలా శాఖలో ఏబీపీఎంగా పనిచేశారు. ఉద్యోగం చేస్తూనే ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత ఉద్యోగం వదిలి గ్రూప్స్‌నకు సిద్ధమై ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు.

● గంగవరం దినేష్‌కుమార్ రెడ్డి
◆ పెండ్లిమర్రి మండలం మిన్నయ్యగారిపల్లె
▼ దినేష్‌కుమార్‌రెడ్డి తల్లిదండ్రులు వెంకటరెడ్డి, లక్ష్మీదేవి. వ్యవసాయ కుటుంబం. దినేష్ వేంపల్లెలో పదో తరగతి, విజయవాడలో ఇంటర్, తంజావూరులో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తూ గ్రూప్- 2కు సన్నద్ధమయ్యారు. ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు.

- న్యూస్‌టుడే, జిల్లా సచివాలయం, విద్య, పెండ్లిమర్రి, వేంపల్లె, మైదుకూరు, పోరుమామిళ్ల, జమ్మలమడుగు, బి.మఠం

రోడ్డు పక్కన నుయ్యి.. ఉపేక్షే ప్రమాదకరమోయి!

చిత్రంలో రోడ్డు పక్కన కనిపిస్తున్న నుయ్యి దువ్వూరు మండలం మనేరామ్‌పల్లిలోనిది. రహదారికి అత్యంత సమీపంలో నీటితో ఉంది. అయినా అక్కడ ఎలాంటి హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయలేదు. ఇటువైపు కొత్తగా వచ్చేవారికి నుయ్యి ఉందనే విషయం తెలియక ప్రమాదాల బారిన పడుతున్నారు.

- ఈనాడు, కడప

బలమున్నోడిదే భూమి.. తవ్వుకున్నోడిదే మట్టి

మూలపల్లెలో అక్రమార్కుల రీతి

మూలపల్లె రెవెన్యూ పరిధిలోని భూముల్లో కుప్పలుగా నిల్వ చేసిన మట్టి

కాశినాయన, న్యూస్‌టుడే: కాశినాయన మండలంలో కొందరు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. సహజ వనరులను కొల్లగొడుతున్నారు. ఎసైన్డ్ భూముల్లో వాలిపోతున్నారు. నకిలీ పట్టాలతో తమవని బుకాయిస్తున్నారు. నేలతల్లిని చెరబట్టి స్వైరవిహారం చేస్తున్నారు. బలమున్నోడిదే భూమి.. తవ్వుకుని తరలించే వాడిదే మట్టి అన్నట్లు వ్యవహరిస్తున్నారు. బాధితులు అదేమని అడిగితే బెదిరింపులకు దిగుతున్నారు. ఈ క్రమంలో అధికారులనూ లెక్క చేయడం లేదు. ఈ పరిస్థితి మండలంలోని మూలపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలో మరీ ఎక్కువగా ఉంది. గంగనపల్లె చెరువు నుంచి రేయింబవళ్లు మట్టిని అక్రమంగా తోలి తరలిస్తూ జేబులు నింపుకొంటున్నారు.

- **దొంగ పుస్తకాలతో బెదిరింపులు:** మూలపల్లె రెవెన్యూ పరిధిలో ఆర్ఎస్ఆర్ 1,085 ఎకరాల భూమి ఉంది. ఇందులో 200 సర్వే నంబరు వరకు గతంలో పట్టాలు ఇచ్చి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. మిగతా భూమికి ఎటువంటి రికార్డుల్లో నమోదు చూపలేదు. ఇదే ఆసరాగా కొందరు వ్యక్తులు కుయుక్తులు పన్నారు. గతంలో కాశినాయన మండల తహసీల్దార్‌గా బాలయ్య పని చేశారు. అప్పట్లో ఆయనతో అనుకూలంగా ఉన్న కొందరు సదరు అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి దొంగ పాస్ బుక్‌లు తయారు చేసుకున్నారు. వీటిని అడ్డుపెట్టుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. మరి కొందరు మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. భూముల రీ సర్వేకి కూడా మోకాలడ్డుతున్నారు. తవ్వకాలపై ఏఈ కొండారెడ్డి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. ఫిర్యాదులు అందాయని, గతంలో అడ్డుకున్నప్పటికీ మళ్లీ కొనసాగిస్తున్నారని చెప్పారు. తవ్వకాలు నిలిపివేయాలని చెబుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కలిసి తిని.. కష్టాలు తెలుసుకుని

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ కడప శివారులోని పోలీస్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు. కాబోయే కానిస్టేబుళ్లతో కలిసి భోజనం చేశారు. శిక్షణ తీరు.. అందుతున్న వసతులపై ఆరా తీశారు. కష్టాలు.. ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శిక్షణ పొందిన వారు జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఆయన వెంట డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీం, సీఐ వినయ్ కుమార్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

ఇడుపులపాయలో చిరుత సంచారం

వేంపల్లె, న్యూస్‌టుడే: ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ సమీపంలో బుధవారం రాత్రి చిరుత పులి సంచరించింది. వేంపల్లె పట్టణానికి చెందిన ట్రిపుల్‌ఐటీ సెక్యూరిటీ గార్డ్ అలీ అక్బర్ విధుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై ట్రిపుల్‌ఐటీకి వెళ్తున్నారు. అదే సమయంలో కుమ్మరాంపల్లెకు చెందిన సెక్యూరిటీ గార్డులు ఉడుము రాజశేఖర్, కిరణ్ కుమార్ విధులు ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వెళ్తున్నారు. మార్గం మధ్యలోని వైఎస్సార్ ఘాట్ సమీపంలో వీరికి చిరుత పులి కనిపించింది. ఆ విషయాన్ని ఆర్కే వ్యాలీ పోలీసులు, ట్రిపుల్‌ఐటీ అధికారులకు తెలిపారు. ఇక్కడ సుమారు 8,000 మంది విద్యార్థులున్నారు. చిరుత సంచారంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు.

రిమ్స్‌లో అక్రమ వసూళ్లపై విజిలెన్స్ విచారణ

ఈనాడు, కడప: కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(రిమ్స్)లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు అవసరమైన సదరం ధ్రువీకరణ పత్రాలను అక్రమంగా జారీ చేశారంటూ పీజీఆర్ఎస్‌కు ఫిర్యాదులు వచ్చాయి. వీటిపై కలెక్టర్ శ్రీధర్ ప్రాథమిక విచారణ చేయించారు. ఈ సందర్భంగా పలువురు చిరుద్యోగుల బ్యాంకు ఖాతాల్లో అనుమానాస్పద లావాదేవీలు సాగినట్లు తేలింది. దీంతో ఆసుపత్రి జూనియర్ అసిస్టెంట్ ప్రభుకర్, రికార్డ్ అసిస్టెంట్ మునీంద్ర, అటెండర్ నాగేంద్రపై వేటేశారు. వీరితో పాటు ఆసుపత్రికి చెందిన కీలక అధికారుల పాత్ర ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో విచారణ వ్యవహారాన్ని విజిలెన్స్‌కు అప్పగించారు.

కలిసికట్టుగా సంపూర్ణత లక్ష్యాల సాధన

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీధర్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: వచ్చే నెల 2 నుంచి ప్రారంభమయ్యే సంపూర్ణత అభియాన్ 2.0ను కలిసికట్టుగా విజయవంతం చేయాలని కలెక్టర్ శ్రీధర్ సూచించారు. కడప కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించి సూచనలు చేశారు. వైద్య, ఆరోగ్యం, గర్భిణులు, బాలింతల పోషకాహార సమస్యలు, విద్య, మౌలిక వసతులు, వ్యవసాయంలో భూసార కార్డుల పంపిణీపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో 1.0లో వంద శాతం లక్ష్యం సాధించామని గుర్తు చేస్తూ.. 2.0 కూడా విజయవంతం చేయాలన్నారు. సమీక్షలో సీపీవో హజరత్తయ్య, ఏడీపీ నోడల్ అధికారి విజయ్ కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ నాగరాజు, ఐసీడీఎస్ పీడీ రమాదేవి, వినీల్ కుమార్, శ్రీకాంత్, జ్యోతిక తదితరులు పాల్గొన్నారు.

కడప తరలించేలోపే కడతేరుతున్నారు

ఈనాడు, కడప: రోడ్డు ప్రమాదాలు నానాటికీ పెరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఏటా 651 మంది వరకు మృత్యువాత పడుతున్నారు. వీరిలో పలువురు సకాలంలో వైద్యం అందకే ప్రాణాలు కోల్పోతున్నారు. క్షతగాత్రుల ప్రాణాలు నిలపడానికి తొలి గంట (గోల్డెన్ అవర్)లో అందించే అత్యవసర వైద్యమే చాలా కీలకం. ఈ మేరకు అవసరమైన ట్రామా కేర్ సెంటర్లు ఉమ్మడి కడప జిల్లాలో అందుబాటులో లేకపోయాయి. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసినప్పటికీ సిబ్బంది లేక పని చేయడం లేదు. ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలోనూ ఆ ఊసేలేదు.

రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపయోగంగా ట్రామా కేర్ సెంటర్

కానరాని ట్రామా కేర్ సేవలు

కడప రిమ్స్‌లో తాత్కాలిక ట్రామా కేర్ కేంద్రాన్ని నాలుగు పడకలతో నడుపుతున్నారు. ఇక్కడా శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదు. దీంతో ఏదేని ప్రమాదం చోటుచేసుకుంటే ఇవే దిక్కవుతున్నాయి. దూర ప్రాంతం నుంచి ఇక్కడికి తీసుకొచ్చేలోపే పలువురి ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి.

- **ఈ చర్యలు అవశ్యం:** ఎన్‌హెచ్ఏఐ నిర్వహిస్తున్న టోల్ ఫ్రీ నంబరు 1033ను 108 అంబులెన్స్ సేవలతో అనుసంధానం చేయాలి. తద్వారా రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్న వెంటనే అంబులెన్స్ అందుబాటులోకి వచ్చి బాధితుడికి త్వరగా వైద్య సహాయం అందించడానికి వీలవుతుంది.
- ట్రామా కేంద్రాల వివరాలు, అందుబాటులో ఉన్న వైద్య సౌకర్యాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలి. దీంతో క్షతగాత్రులకు గోల్డెన్ అవర్‌లోనే అవసరమైన సదుపాయాలు అందించేలా సమీపం ఆసుపత్రికి తరలించవచ్చు.
- డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది సహా అన్ని స్థాయి వైద్య సిబ్బందికి ట్రామా కేర్ నిర్వహణపై శిక్షణ ఇవ్వాలి.
- ప్రతి ట్రామా రోగికి సంబంధించిన పూర్తి వైద్య వివరాలను ఆసుపత్రిలో చేరిన సమయం నుంచి డిశ్చార్జ్ వరకు నమోదు చేసి భద్రపర్చాలి. ఇది డేటా విశ్లేషణకు ఉపయోగపడుతుంది.

- **ఇదీ రహదారుల చిత్రం:** ఉమ్మడి కడపలో 8 జాతీయ, నాలుగు, ఆరు వరుసల రహదారులు మొత్తం 706.50 కి.మీ పొడవున్నాయి.
- రాష్ట్ర రహదారులు 467.76 కి.మీ, ఎండీఆర్ రోడ్లు 2,515.96 కి.మీ చొప్పున 3,690.22 కి.మీ వరకు ఉన్నాయి.
- అత్యధిక ప్రమాదాలు కృష్ణపట్నం- హుబ్లీ రహదారి(బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రొద్దుటూరు పరిధి వరకు)., రేణిగుంట- ముద్దనూరు., కర్నూలు- రాణిపేట మార్గాల్లో చోటుచేసుకుంటున్నాయి.



చూసొద్దాం.. ప్రథమ పౌరుని నివాసం

గోపవరం న్యూస్‌టుడే: దేశ ప్రథమ పౌరుని నివాసం.. పదిహేను ఎకరాల్లో విస్తరించిన ఉద్యాన వనం.. కనువిందు చేసే అందం.. రా రమ్మంటూ ఆహ్వానిస్తోంది దిల్లీలోని రాష్ట్రపతి భవన్. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి మార్చి 31 వరకు ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నది భారత ప్రభుత్వం. ఉదయం 10 గం. నుంచి సాయంత్రం 6 గం. వరకు ఉద్యానవనాన్ని సందర్శించొచ్చని రాష్ట్రపతి భవన్ సచివాలయం తెలిపింది. ఇక్కడ ఎన్నో అరుదైన మొక్కలున్నాయి. వాటి వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఆ వివరాలన్నీ పూర్తిగా తెలుస్తాయి.

నమోదు.. సందర్శన ఇలా

- ప్రవేశం ఉచితమైనా ముందస్తుగా www.visit.rashtrapatibhavan.gov.in వెబ్ సైట్‌లోకి వెళ్లి టికెట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది లేదా అక్కడ ఏర్పాటు చేసిన కియోస్క్‌ల ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు.
- ఒక మొబైల్ నంబరు ద్వారా కేవలం ఒకరికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.
- బృందాలుగా వెళ్లే వారు 30 మంది వరకు ఒకే సారి నమోదు చేసుకోవచ్చు. అదే పాఠశాల విద్యార్థులైతే వంద మంది వరకు అవకాశం ఉంది.
- ఉద్యానంలోకి మొబైల్ ఫోన్లు, పర్సులు, చేతిసంచులు, నీళ్ల సీసాలు, పాల సీసాలు, గొడుగులు తీసుకెళ్లొచ్చు. ఎటువంటి ఆయుధాలను అనుమతించారు.
- తోట నిర్వహణ నిమిత్తం ప్రతి సోమవారం, సెలవు దినాల్లో సందర్శకులకు అనుమతి ఉండదు.
- సందర్శకుల సౌకర్యార్థం సమీప మెట్రో స్టేషన్ నుంచి బస్సు సౌకర్యం అందుబాటులో ఉంటుంది.

మంత్రి, ఆర్టీసీ ఎండీ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న ఆర్ఎం గోపాల్‌రెడ్డి

లక్ష్యాన్ని మించిన కడపకే అందలం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: 2025 డిసెంబరు 20 నుంచి జనవరి 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాకు 10,644 సామగ్రిని డోర్ డెలివరీ లక్ష్యంగా ఉన్నతాధికారులు నిర్ణయించారు. జిల్లా ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు అంతకుమించి 17,626 సామగ్రిని డోర్ డెలివరీ చేసి(166 శాతం) రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిపారు. ఈ మేరకు విజయవాడలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎండీ ద్వారకా తిరుమలరావు చేతుల మీదుగా ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డి బుధవారం అవార్డు అందుకున్నారు.



(c) eenadu

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

కోలాట ప్రదర్శనలో చిన్నారులు

కల్పవృక్ష వాహనంపై శ్రీవారు

పులివెందుల, న్యూస్‌టుడే: స్థానిక కల్యాణ వెంకట రమణస్వామి బ్రహ్మోత్సవాలు మూడో రోజైన బుధవారం వైభవంగా జరిగాయి. ఉదయం స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతగా సర్వాలంకరణ భూషితులుగా కల్పవృక్ష వాహనంపై కొలువుదీరారు. పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవలో దేవీదేవరులు తాండవ క్రిష్ణ అలంకారంలో పూజలందుకున్నారు. అనంతరం రాత్రి సర్వభూపాల వాహనంపై ఊరేగారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా పోటీలు ప్రారంభం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ కళాశాలల 28వ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు బుధవారం తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడురోజులపాటు జరగనున్న ఈ పోటీలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సాంకేతిక విద్యాశాఖ అధికారులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.
★ రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 1000 బాలురు, 500 మంది బాలికలు పాల్గొన్నారు. మొదటిరోజు జరిగిన పోటీల్లో బాలికల చందరంగం పోటీల్లో జాహ్నవి (భీమునిపట్నం), బాలుర 1,500 మీటర్ల పరుగులో వై.మహేష్ (అనంతపురం), వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి (వైఎస్సార్ కడప).. 800 మీటర్ల బాలికల పరుగులో సీహెచ్ శిరీష (వైఎస్సార్ కడప)లు బహుమతులు గెలుపొందారు.

క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు

రౌడీషీటర్లపై నిత్యం నిఘా అవసరం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో మహిళలపై నేరాలకు అడ్డుకట్ట వేసేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సూచించారు. జిల్లా నేర సమీక్షా సమావేశం కడపలోని పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. చోరీ కేసుల్లో రికవరీ శాతం పెంచాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాల్లో ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డివిజన్ల పరిధిలో గడిచిన నెల రోజుల్లో చోటుచేసుకున్న నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో కడప, రాజంపేట ఏఎస్పీలు ప్రకాష్‌బాబు, మనోజ్ రామనాథ్ హెగ్డే, ఎస్బీ డీఎస్పీ సుధాకర్, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ నచికేత్, చిత్రంలో కడప, రాజంపేట ఏఎస్పీలు ప్రకాష్‌బాబు, మనోజ్ రామనాథ్ హెగ్డే

బౌండరీలు బాదేసి.. సిక్సర్లు దంచేసి..

ఉత్సాహంగా ఈఎస్ఎల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఓ వైపు సీనియర్స్ బౌండరీలు, సిక్సులు కొడితే.. తామేమీ తక్కువ కాదన్నట్లు జూనియర్స్ సైతం గ్యాలరీల్లోకి బంతులు తరలించి సత్తా చాటారు. జూనియర్స్ విభాగంలో బౌలర్లు నిప్పులు చెరిగారు. గుంటూరుకు సమీపంలోని మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మైదానంలో జరుగుతున్న 'ఈనాడు' స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలు రెండో రోజు బుధవారం ఉత్సాహంగా సాగాయి. సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్, తెలంగాణ టైగర్స్, హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా నింజాస్ జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లోనూ తలపడ్డాయి.

క్రీడాకారులకు అభినందన: క్రీడాకారులను చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందించి ప్రోత్సాహకంగా బ్యాగ్‌లు అందజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఏపీ క్లస్టర్ బిజినెస్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి.. హైదరాబాద్ హీరోస్, నార్త్ ఆంధ్రా జట్ల క్రీడాకారులను అభినందించారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET

Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Hospitality Partner
CITY Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)

Man of the Series
Hero

Digital Partner
ఈనాడు.నెట్ ETV BHARAT

TV Partner
ETV ఆంధ్రప్రదేశ్

Organised by
ఈనాడు ఛాంపియన్ క్లబ్

బ్యాటింగ్‌లో సత్తా చాటి..

సీనియర్స్: విజేత సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ జట్టు

సీనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (రావూస్ డిగ్రీ- పీజీ కాలేజీ నెల్లూరు), తెలంగాణ టైగర్స్ (వాగ్దేవి డిగ్రీ- పీజీ కాలేజీ) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేశారు. తర్వాత తెలంగాణ టైగర్స్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే చేయగలిగారు. సెంట్రల్‌ఆంధ్రా ఛాలెంజర్స్ బ్యాటర్ లీలా సాయి 29 బంతుల్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది మ్యాచ్

రెహాన్ లీలాసాయి ఆదిత్య

29న (నేడు) జరిగే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

గ్రౌండ్-1 (జూనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

గ్రౌండ్-2 (సీనియర్స్)
మ్యాచ్-1: సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ X నార్త్ ఆంధ్రా నింజాస్
మ్యాచ్-2: రాయలసీమ రాకర్స్ X హైదరాబాద్ హీరోస్

జూనియర్స్: విజయానందంలో తెలంగాణ టైగర్స్ జట్టు

బౌలింగ్‌తో కట్టడి చేసి.. జయకేతనం ఎగురవేసి..

జూనియర్స్ విభాగంలో తెలంగాణ టైగర్స్ (ఎస్ఆర్ఆర్ జూనియర్ కాలేజీ), సెంట్రల్ ఆంధ్రా ఛాలెంజర్స్ (ఎన్ఆర్ఐ కాలేజీ విజయవాడ) జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచిన తెలంగాణ టైగర్స్ మొదట బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేశారు. తర్వాత సెంట్రల్ ఆంధ్రా బ్యాటర్లు చేతులెత్తేశారు. తెలంగాణ టైగర్స్ బౌలర్లు నిప్పులు చెరగడంతో సెంట్రల్ ఆంధ్రా 15 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. తెలంగాణ టైగర్స్‌కు చెందిన ఆల్‌రౌండర్ రెహాన్ 15 బంతుల్లో 3 బౌండరీలు, 2 సిక్సర్లతో 29 పరుగుల చేయడంతో పాటు మూడు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. బౌలర్ సిద్ధార్థ సైతం నాలుగు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు.

జూనియర్స్: గెలుపొందిన హైదరాబాద్ హీరోస్ జట్టు

8.1 ఓవర్లలోనే ముగించేశారు..

జూనియర్స్ విభాగంలో హైదరాబాద్ హీరోస్ (భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ), నార్త్ ఆంధ్రా జట్ల మధ్య రెండో మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన నార్త్ ఆంధ్రా జట్టు మొదట బ్యాటింగ్ చేసి 15.1 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రవీణ్ 19 బంతుల్లో మూడు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు చేశాడు. నవీన్ 10 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ హీరోస్ జట్టు ఓపెనర్లు 8.1 ఓవర్లలో 111 పరుగులు కొట్టి జట్టును గెలిపించారు. ఆదిత్య 27 బంతుల్లో ఐదు బౌండరీలు, ఆరు సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరో ఓపెనర్ ప్రణయ్ ఐదు బౌండరీలు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేశాడు. ఆదిత్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

హైదరాబాద్ హీరోస్ సీనియర్స్ జట్టు

నార్త్ ఆంధ్రా నింజాస్ గైర్హాజరీతో..

సీనియర్స్ విభాగంలో రెండో మ్యాచ్ హైదరాబాద్ హీరోస్ (టీకేఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ మీర్‌పేట), నార్త్ ఆంధ్రా నింజాస్ (గీతం డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నం) జట్ల మధ్య జరగాల్సి ఉంది. అనివార్య కారణాలతో నార్త్ ఆంధ్రా నింజాస్ జట్టు రాకపోవడంతో హైదరాబాద్ హీరోస్ జట్టును విజేతగా ప్రకటించారు.

వైవీయూ విద్యార్థులు రోల్‌మోడల్ కావాలి

వైవీయూ, న్యూస్‌టుడే: యోగి వేమన విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఇతర విద్యార్థులకు రోల్ మోడల్‌గా నిలిచేలా కృషి కొనసాగాలని వైవీయూ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. వైవీయూలో పీజీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం బుధవారం ఏపీజే అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తెలుగు మాట్లాడినంత సులువుగా ఆంగ్లం నేర్చుకోవాలని తద్వారా ప్రపంచ అవకాశాలను సొంతం చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, నగరపాలక కమిషనర్ మనోజ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయభారతి, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ లలిత విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రెరా నిబంధనలపై అవగాహన సదస్సు నేడు

కడప నగరపాలక, న్యూస్‌టుడే: రియల్ ఎస్టేట్ నిబంధనల చట్టం-2016 అమలుపై గురువారం కడప నగరపాలక కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపీ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) రాష్ట్ర ఛైర్మన్ కార్యాలయం అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెరా ఉన్నతాధికారి నాగసుందరి పాల్గొంటారని అందులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థిరాస్తి ప్రాజెక్టుల నమోదు, ప్రమోటర్ల బాధ్యతలు, స్థిరాస్తి వ్యాపార లావాదేవీల్లో పారదర్శకత, గృహ కొనుగోలుదారుల హక్కులపై అవగాహన కల్పిస్తారు. జిల్లాలోని స్థిరాస్తి వ్యాపారులు, ఆయా సంస్థల ఏజెంట్లు, ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్, ఛార్టర్డ్ అకౌంటెంట్, ప్రణాళికా విభాగం సిబ్బంది, కొనుగోలుదారులు తప్పక పాల్గొనాలని తెలిపారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in/auction కార్యాలయ చిరునామా: డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్‌కాలనీ, కడప - 5160032 & శాఖ కార్యాలయం కడప -1
సవరణ
తేది:28.01.2026న ఈనాడు దినపత్రిక నందు ప్రచురితమైన రుణగ్రహీత దేవరశెట్టి మోహన్‌బాబు గారికి చెందిన స్థిరాస్తుల ఈవేలం విక్రయ నోటీసు నందు రుణ అగ్రిమెంటు నెం. CUDP4TF2203280002గా ప్రచురితమైనది. దానిని అగ్రిమెంటు నెం. CUDP2TF2203280002 గాను చదువుకోగలరు. ఇతర నియమ నిబంధనలన్నీ దినపత్రిక ప్రకటనలో యథాతథం
కడప, తేది:28.01.2026 సం॥ అధీకృత అధికారి

GOVT. DENTAL COLLEGE & HOSPITAL : KADAPA
NOTIFICATION No:01/2026, Dated: 27-01-2026
FOR THE POST OF ONE YEAR SENIOR RESIDENTS FOR THE YEAR 2025-26
Applications are invited from the eligible candidates for one-year Senior Residency programme in Govt. Dental College & Hospital, Kadapa for the year 2025-26. For details, please visit official website of Govt. Dental College & Hospital, Kadapa. www.gdchkadapa.com & www.kadapa.ap.gov.in Candidates are requested to submit the applications along with educational qualification certificates in the Walk-in-interview scheduled on 09-02-2026 at 10.00 A.M in Govt. Dental College & Hospital, Kadapa.
Sd/- PRINCIPAL, GOVT. DENTAL COLLEGE & HOSPITAL, KADAPA.

సమ్మెకు సిద్ధం!

● జిల్లా ఆర్టీసీ ఎన్ఎంయూ కమిటీ తీర్మానం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులు ఆర్ఎం కార్యాలయం ఎదుట ఎన్ఎంయూ ఆధ్వర్యంలో 70 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా జిల్లా అధికారి ఏమాత్రం పట్టించుకోలేదని.. ఇక చేసేది లేక సమ్మె అస్త్రాన్ని ప్రయోగిస్తున్నామని ఆర్టీసీ ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివారెడ్డి స్పష్టం చేశారు. నేడే, రేపో ఆర్టీసీ ఆర్ఎంకు సమ్మె నోటీసు ఇవ్వనున్నామని.. నోటీసు ఇచ్చిన 14 రోజుల లోపు ఎప్పుడైన సమ్మెలోకి వెళ్తామని చెప్పారు. కడప సింహపురి కాలనీలోని ఆర్టీసీ ఎన్ఎంయూ కార్యాలయంలో బుధవారం జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన తీర్మానించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు రాకూడదనే ఉద్దేశంతో శాంతియుతంగా దీక్షలు చేస్తున్నామని చెప్పారు. కానీ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎన్ఎంయూ జిల్లా అధ్యక్షులు నాగముని, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జోనల్ నాయకులు సుబ్బారావుతో పాటు పలువురు నాయకులున్నారు.

మాట్లాడుతున్న ఆర్టీసీ ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివారెడ్డి, చిత్రంలో జిల్లా నాయకులు

ఇల్లు కూల్చిన ఘటనలో పలువురిపై కేసు నమోదు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప ఒకటో పట్టణ ఠాణా పరిధిలో ఈ నెల 26వ తేదీ రాత్రి ఓ ఇంటిని కూల్చిన ఘటనలో పలువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ చిన్నపెద్దయ్య తెలిపారు. కడప ఎర్రముక్కపల్లెకు చెందిన భాస్కర్ అతని సోదరులకు సంబంధించిన ఇంటిని 26వ తేదీ రాత్రి పలువురు రెండు జేసీబీ యంత్రాలతో వెళ్లి కూల్చివేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు లక్కిరెడ్డిపల్లె ద్వారకానాథ్‌రెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదు చేశారు.

ఉరేసుకుని యువతి బలవన్మరణం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: పట్టణంలో నివాసం ఉంటున్న మేకల శిరీష (24) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ హైమావతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ శిరీష డిగ్రీ పూర్తి చేసుకుని సాఫ్ట్‌వేర్ కోర్సులు నేర్చుకుంటూ ఉద్యోగ అన్వేషణలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తనకు ఉద్యోగం రాకపోవడం, తోటి స్నేహితులు స్థిరపడడంతో మనస్తాపానికి గురయ్యారు. ఈ నెల 27వ తేదీ రాత్రి కుటుంబ సభ్యులు నిద్రించిన తర్వాత బాత్‌రూమ్‌లో ఉన్న కిటికీకి చున్నీతో ఉరేసుకోగా కుటుంబసభ్యులు గుర్తించారు.

దాడి కేసులో ఐదేళ్లు జైలు శిక్ష

లింగాల, న్యూస్‌టుడే: వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో నేరం రుజువు కావడంతో వ్యక్తికి కడప ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ప్రత్యూషకుమారి అయిదేళ్ల జైలు శిక్ష, రూ.3 వేల జరిమానా విధించారని ఎస్సై జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు తాతిరెడ్డిపల్లెకు చెందిన ఆకుల లక్ష్మీనారాయణకు అదే గ్రామానికి చెందిన వెన్నపూస నారాయణరెడ్డి మధ్య పాత కక్షలు ఉన్నాయి. ఈ క్రమంలో 2024 మార్చి 24న లక్ష్మీనారాయణపై నారాయణరెడ్డి కత్తితో దాడి చేసి గాయపరిచాడు. అప్పటి ఏఎస్సై ప్రభాకర్ కేసు నమోదు చేయగా..ఎస్సై కృష్ణయ్య దర్యాప్తు చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. నేరం చేసినట్లు నిరూపణ కావడంతో జడ్జి శిక్ష విధించినట్లు ఎస్సై వెల్లడించారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తికి..

రాజంపేట: కులం పేరుతో దూషించి, దాడి చేసిన కేసులో కల్యాణ్ అనే వ్యక్తికి నాలుగేళ్ల సాధారణ జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ ఎస్సీ, ఎస్టీ 4వ ఏడీఏ న్యాయమూర్తి జి.దీనబాబు తీర్పు ఇచ్చినట్లు పట్టణ సీఐ నాగార్జున తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. మస్తాన్ అనే వ్యక్తికి పురపాలకలో స్వీపర్‌గా పనిచేస్తున్న సురేష్ రూ.1000 బాకీ పడ్డారు. ఈ విషయంపై 2021 జూలై 7న వారి మధ్య వాదన జరుగుతున్న సమయంలో కల్యాణ్ కల్పించుకుని సురేష్‌ని కులం పేరుతో దూషించి, దాడి చేశారు. దీనిపై అప్పటి ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి కేసు నమోదు చేయగా నాటి డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి కేసు విచారణ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయమూర్తి బుధవారం తీర్పు ఇచ్చినట్లు సీఐ వివరించారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

గీత

పులివెందుల, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మండలంలోని నల్లపురెడ్డిపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు బుధవారం ప్రధానోపాధ్యాయుడు రవిచంద్రారెడ్డి తెలిపారు. ఇటీవల ప్రకాశం జిల్లా సింగరాయకొండలో జరిగిన ఎస్జీఎఫ్ పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎం.గీత ప్రతిభ చూపినట్లు వివరించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో అండర్ -19 విభాగంలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు.

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

మారుతీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని ఎర్రముక్కపల్లె ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులు తక్షణం పూర్తి చేసి వంతెనకు ఇరువైపులా ఉన్న ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సీపీఐ నగర కార్యదర్శి రామ్మోహన్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మనోహర్ డిమాండు చేశారు. స్థానిక రైల్వే వంతెన వద్ద బుధవారం సంతకాల సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేసి స్థానిక ప్రజలతో కలిసి వంతెన వద్ద నిరసన తెలిపారు. వంతెనకు అవతల నుంచి చింతకొమ్మదిన్నె మండలంలోని దాదాపు 70 వేల మందికి ఇది ప్రధాన దారి అని.. ఈ దారిలో ప్రతి రోజూ 35 నుంచి 40 గ్రామాల ప్రజలు నగరంలోకి రాకపోకలు సాగించే వారని.. ప్రస్తుతం దారిలేక ఇబ్బందులు పడుతున్నా పాలకులకు పట్టడం లేదన్నారు. సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

మారుతీనగర్, న్యూస్‌టుడే: జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శాఖలో అకౌంటెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ జిల్లా సెక్రటరీ, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 5వ తేదీలోగా నేరుగా గానీ.. పోస్టు ద్వారా కానీ బయోడేటాతో సహా దరఖాస్తు పూర్తి చేసి నగరంలోని మట్టిపెద్దపులి బొమ్మ వద్ద నున్న రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం కార్యాలయానికి చేర్చాలన్నారు. కలెక్టర్ శ్రీధర్ అధ్యక్షతన అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు..

నందలూరు: మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి, జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ హైమావతి కోరారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. 6 నుంచి 9వ తరగతుల్లో ఖాళీల సీట్లకు అర్హులైన బాలికలు ఫిబ్రవరి 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణ అవశ్యం

కడప భాగ్యనగర్ కాలనీ, న్యూస్‌టుడే: ప్రతి మనిషి పర్యావరణాన్ని కాపాడుకునేందుకు నడుం బిగించాలని శిక్షకుడు శ్రీనివాస్ అన్నారు. పచ్చదనం-పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మెప్మా పట్టణ కార్యాలయంలో ఆర్పీలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్, కాగితం, వ్యర్థ ఆహార పదార్థాలు, గాజు, లోహ, ఇలా అనేక వ్యర్థాలు వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. కార్యక్రమంలో మెప్మా యంత్రాంగం, సిబ్బంది పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీలకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న శిక్షకుడు శ్రీనివాస్

ఉద్యోగావకాశాలు కల్పించడమే వైవీయూ లక్ష్యం

వైవీయూ, న్యూస్‌టుడే: విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా వైవీయూ పని చేస్తుందని వీసీ ఆచార్య రాజశేఖర్, ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్‌లు అన్నారు. వైవీయూలో బుధవారం క్యాంపస్ డ్రైవ్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో పాల్గొనడం వల్ల ఉద్యోగ నైపుణ్యాలు అలవడతాయని, విశ్వవిద్యాలయం కల్పించే అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 144 మంది విద్యార్థులు పాల్గొనగా నెలకు రూ.31 వేల వేతనంతో 24/7ఏఐ ఎంఎన్‌సీ కంపెనీ, రిలయన్స్ సంస్థలలో పది మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న వైవీయూ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్, ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in/auction.
కార్యాలయ చిరునామా: డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్‌కాలనీ, కడప - 5160032 & శాఖ కార్యాలయం: రైల్వే కోడూరు
పుల్లంపేట ఎస్.ఆర్.ఓ (ఆర్.ఓ) ప్రకారం డాక్యుమెంట్ నెం.290/2023 పూలసునందా దేవి గారికి చెందినది.
స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 9(1) & 8(6)తో చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన
ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు (లు)లకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు / గ్యారంటార్లకు చెందిన ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / ఛార్జిలో వుంచి పొందిన బకాయి మొత్తము తేది: 25.01.2025 నాటికి రూ.1,47,30,566/- లను + తేది:25.01.2025 నాటి నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకునేందుకు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది 26.01.2025న జారీ చేసి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే స్వాధీనం చేసుకున్న ఆస్తులను "ఎక్కడ ఎలా వున్నదో అక్కడ" "అక్కడ ఎలా ఉన్నదో" అలానే మరియు "అక్కడ ఏమి ఉన్నదో" అనే పద్ధతిపై తేది: 13.03.2026 ఉదయం 11.గం॥లకు నుండి మ.1.00 గం॥ల మధ్య విక్రయించుటకు నిర్ణయించినారు.
అగ్రిమెంటు నెం.: KODR2TF2302020001, రుణగ్రహీతలు/గ్యారంటార్ల యొక్క పేర్లు,చిరునామా :-1) శ్రీ సిద్దేశ్వర వైష్ణవి ఫిలిమ్స్ ప్రొప్రయిటర్ శ్రీ పూల మధుబాబు, తండ్రి సిద్దయ్య డి.నెం.6/425, మెయిన్‌రోడ్డు, రైల్వేకోడూరు కడప జిల్లా - 516101 2) పూలమధుబాబు, తండ్రి పూల సిద్దయ్య, డి.నెం.3/127, కొత్త బజారు, రైల్వేకోడూరు, కడప జిల్లా - 516101 3) పూలసునందా దేవి భర్త పూల మధుబాబు డి.నెం.3/127, కొత్త బజారు, రైల్వేకోడూరు, కడప జిల్లా - 516101 4) కుప్పం సూర్యప్రకాష్ రావు తండ్రి కుప్పం వెంకటసుబ్బయ్య, డి.నె.24/8, రెసిడెన్షియల్ కాలనీ, తిరుపతి - 517501
స్థిరాస్తుల యొక్క వివరణ: (పుల్లంపేట ఎస్.ఆర్.ఓ(ఆర్.ఓ) నందు పూల సునందాదేవి పేరున రిజిస్టరు కాబడిన పత్రంనెం.290/2023 ప్రకారం):-అన్నమయ్య జిల్లా, మునుపటి వైయస్ఆర్ కడప జిల్లా పుల్లంపేట సబ్ జిల్లా, కోడూరు మండలం, కోడూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా సర్వేనెంబర్లు 641 మరియు 642 వార్డునెం.6 వసంత నగర్‌కు సమీపంలో, కడప-తిరుపతి హైవే రోడ్డుకు తూర్పువైపు, డి.నెం.6/392కు సమీపంలోని ఖాళీ స్థలం హద్దులు: తూర్పు: విక్రయదారుని స్థలం, పి.సుబ్బలక్షుమమ్మ, పడమరం పి.మధుబాబు స్థలం, ఉత్తరం:.పి.శ్రీధర్ స్థలం, దక్షిణం: 20అ. వెడల్పు గల రోడ్డు. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 130 అ. లేదా 39.63మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 40అ. లేదా 12.19మీ. వెరశి మొత్తం 577.77 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే తాకట్టు రుణభారాలు: లేవు.

అగ్రిమెంటు నెంబరు	ఆస్తి యొక్క రిజర్వు ధర	ధరావత్తు	ధరావత్తు సమర్పణ విధానం	బిడ్ ఇంక్రిమెంటు మొత్తము	వేలం తేది	ధరావత్తు సమర్పణ తేది	ఆస్తుల తనిఖీ తేది:
KODR2TF 2302020001	రూ.1,24,00,000/- (ఒక కోటి ఇరవై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)	రూ.12,40,000/- (పన్నెండు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిపేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా	రూ.25000/-	13.03.2026	12.03.2026	11.03.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, శ్రీ గౌరవ్ సంబ్యాల్ సెల్: 9833922941, ఈమెయిల్ <gaurav.n@samil.in> మరియు ఆస్తి సంబంధిత వివరాలకై అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ.ఎం.గంగాధర, సెల్: +91 9959463246 సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేక అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ రియు వేలము కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.In/home ను చూడగలరు. పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు. గమనిక: ఇందుమూలముగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ " ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్" గా మార్పు చెందింది. ఇది తేది: 30.11.2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికెట్ ఇన్ కార్పొరేషన్ తేది: 30.11.2022 ద్వారా మార్పు చెందింది.
ప్రదేశము: కడప, తేది:28.01.2026 సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds
BUSINESS SERVICES
FINANCIAL SERVICES
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.
సింగో కంపెనీ: అన్ని రకాల వ్యాపార, ప్రాజెక్టుల, వ్యక్తిగత, వ్యవసాయ, మార్టిగేజ్, బిజినెస్, రుణాలు ఇప్పించబడును. ఏజెంట్స్ వెల్‌కం. ✆ 9050130793.
REAL ESTATE
EDUCATION
అర్జున అకాడమీ కడప DSC వ్యాయామ అభ్యర్థులకు మెగా గ్రాండ్ టెస్ట్ 01-02-2026, PET & SA [P.E] / PD. Cont: 6302642219.
FLAT FOR SALE
Flat For Sale 1 BHK No Car Parking, 20 Lakh Negotiable Om Shanthi Nagar, Kadapa. Contact: 8247201079, 9133670912.
ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 330/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

కలల కొలువు.. సాధించారు

బద్వేలు, గోపవరం, కలసపాడు, సుండుపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ కొలువును సాధించాలని కష్టపడ్డారు. ఎన్నో అడ్డంకులు దాటి ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్‌-2 పరీక్షల్లో ప్రతిభచూపి వారి కలల కొలువును సాధించిన యువత మనోగతం ఇలా...

❖ **పేరు:** అడప లక్ష్మీసృజన
❖ **ఊరు:** పోరుమామిళ్ల
❖ **నేపథ్యం:** లక్ష్మీసృజన తండ్రి కొండిశెట్టి ప్రభుత్వ ఉపాధ్యాయుడు. తల్లి విజయకుమారి గృహిణి. సృజన పోరుమామిళ్లలో పదో తరగతి వరకు చదివారు. ఇంటర్మీడియట్ నెల్లూరులో, బీటెక్ రాజంపేటలో పూర్తి చేశారు. 2018లో పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం సాధించారు. ఉన్నత కొలువు సాధించాలనే ధ్యేయంతో విధులు నిర్వహిస్తూనే గ్రూప్‌-2కు సన్నద్ధమయ్యారు. ప్రస్తుతం జిల్లా సీనియర్ అకౌంటెంట్ అధికారిణిగా ఎంపికయ్యారు.

❖ **పేరు:** బయ్యారం రవీంద్ర
❖ **ఊరు:** గోపవరం మండలం కాలువపల్లె
❖ **నేపథ్యం:** రవీంద్ర తల్లి దండ్రులు బాలచెన్నయ్య, చెన్నమ్మ. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రవీంద్ర వేంపల్లె ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో బీటెక్ పూర్తి చేశారు. విజయవాడలోని కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా గ్రూప్‌-2లో ఎంపికయ్యారు. భవిష్యత్తులో సివిల్స్ సాధించి తీరుతానని విశ్వాసం వ్యక్తం చేశారు.

❖ **పేరు:** గుండ్లపల్లి సురేంద్ర
❖ **ఊరు:** సుండుపల్లి
❖ **నేపథ్యం:** సురేంద్ర తల్లి దండ్రులు వెంకటేశు, లీలావతి. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. సురేంద్ర హైదరాబాద్‌లో బీటెక్ పూర్తి చేశారు. సివిల్స్‌లో నాలుగు సార్లు ఇంటర్వ్యూ వరకు వెళ్లి ఉద్యోగం పొందలేకపోయారు. తొలిసారి గ్రూప్‌-2 పరీక్ష రాసి ఉద్యోగం సాధించడంతో సంతోషంగా ఉందని చెప్పారు. భవిష్యత్తులో మళ్లీ సివిల్స్‌లో ఉద్యోగం పొందడమే తన లక్ష్యం అన్నారు.

మరమ్మతు లేక.. పడకేసిన చెత్త సేకరణ

మూలకు చేరిన 12 వాహనాలు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట పురపాలకలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. పురపాలకను శుభ్రంగా ఉంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చెత్తను సేకరించడానికి రూ.కోట్లు వెచ్చించి వాహనాలను కొనుగోలు చేశారు. అయితే ఆ వాహనాలు మరమ్మతులకు గురికావడంతో వాటిని మూలకు చేర్చారు. ఈ వాహనాలను వినియోగంలోకి తీసుకురావాల్సిన అధికారులు చిన్నపాటి మరమ్మతులు చేయడంకుండా గాలికి వదిలేయడంతో కోట్లు విలువ చేసే వాహనాలు నిరుపయోగకరంగా మారాయి. వాహనాలు వినియోగంలోకి వస్తే చెత్త సేకరణ సులువుగా మారుతుంది.

నిరుపయోగంగా ఉన్న వాహనాలు

- పురపాలక వార్డుల సంఖ్య: 29
- జనాభా: సుమారు 80 వేలు
- రోజులో సేకరించే చెత్త: 29.5 టన్నులు
- పని చేయని వాహనాలు: 13

● మూడేళ్లుగా మరమ్మతులకు నోచుకోని వాహనాలు: పురపాలక పరిధిలోని 29 వార్డుల్లో తడి, పొడి చెత్తను సేకరించడానికి 15 ఈవీ ఆటోలను కేటాయించారు. చిన్న వీధుల్లో చెత్తను సేకరించడానికి అనువుగా ఉండేలా వీటిని రూపొందించారు. గత వైకాపా ప్రభుత్వంలో ఇచ్చిన వాహనాలు ఆరు నెలలకే మూలకు చేరాయి. అధికారులు మరమ్మతులు చేపట్టలేదు. దీంతో రూ.1.5 కోట్లు విలువ చేసే వాహనాలు నిరుపయోగంగా మారాయి.

అధికారులకు నివేదించాం

దీనిపై పురపాలక కమిషనర్‌ను వివరణ కోరగా.. వాహనాలకు మరమ్మతులు చేయాలని రాష్ట్ర పురపాలక అధికారులను నివేదించామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం ఉన్న వాహనాలతో చెత్తను సేకరిస్తున్నాం అన్నారు. **- లక్ష్మీనారాయణ, పురపాలక కమిషనర్**

భజన గురువులకు గౌరవ వేతనం చెల్లించాలి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రాలు, తితిదే విలీన ఆలయాల్లో భజనలు చేయడానికి వస్తున్న కళాకారులు, గురువులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా వసతి కల్పించాలని అన్నమయ్య కళా క్షేత్రం రాయలసీమ అధ్యక్షుడు హరినాథ్, జిల్లా అధ్యక్షుడు సాంబయ్య, గౌరవాధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి కోరారు. ఒంటిమిట్టలో భజనమండలి గురువులతో బుధవారం సమావేశం నిర్వహించారు. భజన గురువులకు ప్రతి నెలా రూ.10 వేలు గౌరవ వేతనం చెల్లించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM) రాజంపేట : 9441872651 బద్వేలు గ్రామీణ : 8008573493

?: సండ్రపల్లెలో కొన్ని వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ ఇబ్బందిగా ఉంది. **- స్థానికులు, సండ్రపల్లె**

✓: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- వేమయ్య, పంచాయతీ కార్యదర్శి**

?: బెడుసుపల్లెలో మురుగు కాలువల్లో పూడిక తొలగించ దుర్వాసన వస్తోంది. **- మోహన్, స్థానికుడు**

✓: పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తొలగిస్తాం. **- విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి, - న్యూస్‌టుడే, గోపవరం**

?: బద్వేలు పురపాలికలోని పూలబావి వీధిలో మురుగు కాలువలో పూడిక నిండిపోయింది. దీంతో నీరంతా రోడ్డుపై పారుతోంది. **- శ్రీనివాసులు, పూలబావివీధి, బద్వేలు**

✓: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయిస్తాం.

?: పురపాలికలోని రూపరాంపేటలో కొన్ని వీధి దీపాలు వెలగడం లేదు. **- గంగమ్మ, రూపరాంపేట**

✓: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **(పై సమస్యలకు బద్వేలు పురపాలిక కమిషనర్ నరసింహారెడ్డి సమాధానం చెప్పారు)**

?: మండలంలోని పుట్టాయపల్లెలోని మురుగు కాలువల్లో చాలా రోజులుగా పూడిక తీయలేదు. దీంతో దుర్వాసన వస్తోంది. **- శంకర్‌రెడ్డి, పుట్టాయపల్లె**

✓: పుట్టాయపల్లెకు పారిశుద్ధ్య కార్మికులను పంపి పూడిక తీయిస్తాం.

?: మండలంలోని కొత్తచెరువులో వీధి దీపాలు వెలగడం లేదు. లంకమల్ల అభయారణ్యానికి సమీపంలో ఈ గ్రామం ఉండటంతో విష పురుగులు సంచరిస్తున్నాయి. **- డేనియల్, కొత్తచెరువు గ్రామం, బద్వేలు**

✓: గ్రామ సర్పంచితో మాట్లాడి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

?: మండలంలోని పాపిరెడ్డిపల్లెలోని ప్రాథమిక పాఠశాల పక్కనే పేడదిబ్బలు ఉన్నాయి. దీంతో దుర్వాసన వస్తోంది. **- విద్యార్థుల తల్లిదండ్రులు, పాపిరెడ్డిపల్లె**

✓: పారిశుద్ధ్య కార్మికులను పంపి పాఠశాల పక్కన ఉన్న పేడ దిబ్బలును తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

(పై సమస్యలకు బద్వేలు ఎంపీడీవో మల్లేశ్వరి సమాధానం చెప్పారు.)

- న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ

వైద్యసేవలు సద్వినియోగం చేసుకోండి

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: చంద్రన్న సంచార చికిత్స ద్వారా వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని బద్వేలు మండల వైద్యాధికారి డా.రాజేశ్ కుమార్ చెప్పారు. మండలంలోని తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. అందరూ పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. మండల వైద్యాధికారులు చంద్రకళ, వెంగయ్య, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజంపేట, బద్వేలు సబ్ జైళ్ల పరిశీలన

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే: రాజంపేట, బద్వేలు సబ్ జైళ్లను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి బాబా ఫకృద్దీన్ బుధవారం తనిఖీ చేశారు. లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను, అక్కడి దస్త్రాలు పరిశీలించారు. ఖైదీల కేసుల వివరాలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయం పొందే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో రాజంపేట, బద్వేలు జైలు సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

శ్రామికుల హాజరు సంఖ్య పెంచండి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ప్రస్తుతం అమలులో ఉన్న ఉపాధి హామీ పథకంలో శ్రామికుల హాజరు సంఖ్య చాలా తక్కువగా ఉందని, ఈ వారం నుంచి మరింత పెంచి లక్ష్యాన్ని చేరుకోవాలని కమలాపురం ఏపీడీ ఆజాద్ అన్నారు. ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలకు చెందిన అధికారులు, సిబ్బందితో బుధవారం ఇక్కడ సమీక్ష నిర్వహించారు. ఏపీడీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలు అడిగిన వెంటనే పనులు చూపాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో పర్యవేక్షణ చేయకపోతే ఎలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.

అలా పట్టుకున్నారు.. ఇలా వదిలేశారు!

అధికారులు స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టరు

సిద్దవటం, న్యూస్‌టుడే: మండలంలోని మాచుపల్లెలో ఇసుక అక్రమ రవాణాను రెవెన్యూ, పోలీసులు అడ్డుకున్నారు. పెన్నా నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో అధికారులు బుధవారం దాడులు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు ఆర్ఐ ప్రసాద్, వీఆర్ఏ గౌస్, హెడ్‌కానిస్టేబుల్ కొండయ్య స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పారు. రాజకీయ నాయకుల జోక్యంతో మొదటి హెచ్చరికగా ట్రాక్టరు యజమానులకు సూచిస్తూ వదిలేశారు. చాలాకాలంగా మాచుపల్లె, టక్కోలు పెన్నానది నుంచి పరిసర గ్రామాలతో పాటు కడప, చలమారెడ్డిపల్లె ప్రాంతాలకు చెందిన ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక లోడు చేసుకుని కడపకు తరలించి విక్రయించుకునేవారు. ఇలా రోజూ వందల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను కడపకు తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. అధికారులు దాడులు చేసి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోగానే రాజకీయ నాయకులు కలుగజేసుకుని అక్రమ రవాణాను ప్రోత్సహించేలా.. వారికి అండగా అధికారులతో మాట్లాడి ట్రాక్టర్లను విడుదల చేయించుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నియంత్రిక.. ప్రమాదం పట్టదా!

బి.కోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధి మేకవారిపల్లెకు వెళ్లే మార్గం పక్కనే ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక కంపచెట్లు, తీగలు అల్లుకుని ప్రమాదకరంగా మారింది. అంతేగాక రహదారి మలుపు వద్దనే నియంత్రిక తక్కువ ఎత్తులో ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

భూముల సాధనకు ఐక్య పోరాటం

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: నిరుపేదల సాగు భూముల సాధనకు ఐక్య పోరాటం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి.చంద్రశేఖర్ అన్నారు. స్థానిక షాదీఖానాలో వ్య.కా.స, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి సంయుక్త ఆధ్వర్యంలో మండల భూ సదస్సును బుధవారం నిర్వహించారు. హక్కులను సాధించడానికి కార్మిక, కర్షక, శ్రామికులు కదలిరావాలని కోరారు. మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు పెద్దల ఆధీనంలో ఉన్నాయని చెప్పారు. కట్టడి చేయాల్సిన అధికారులు నిద్రావస్థలో ఉన్నారని విమర్శించారు. వ్య.కా.స మండల కార్యదర్శి కె.నరసయ్య, నాయకులు పి.సురేష్‌బాబు, సి.రాము, ఎస్.నరసింహులు, అములమ్మ, వెంకటేష్, రవీంద్ర, వెంకటేష్ నాయక్, శివ, సుమతి, పార్వతి, వరాలు, మహేశ్వరి, రామాంజనేయులు పాల్గొన్నారు.

పశుపోషణలో అప్రమత్తత అవసరం

రైతులకు మందులు పంపిణీ చేస్తున్న జిల్లా అధికారులు

కలసపాడు, న్యూస్‌టుడే: పశువులకు సకాలంలో చికిత్సలు అందించాలని జిల్లా మానిటరింగ్ అధికారి సుధాకర్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డీడీ రాజతిమ్మారెడ్డి తెలిపారు. మండలంలోని రెడ్డిపల్లెలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు గర్భకోశ, చూలు తదితర పరీక్షలు చేశారు. దూడలు, పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో కడప డివిజన్ ఉపసంచాలకులు శ్రీనివాసులరెడ్డి, ఏడీ చంద్రశేఖర్, పశు వైద్యాధికారులు వెంకటేశ్వరరావు, చెన్నారెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

● మాచిరెడ్డిగారిపల్లి(సుండుపల్లి): పశు పోషణలో అప్రమత్తత అవసరమని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు విజయకుమార్ అన్నారు. మాచిరెడ్డిగారిపల్లిలో నిర్వహించిన పశు వైద్య శిబిరంలో పాల్గొని రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

ఎరువుల అమ్మకాలను పరిశీలిస్తున్న ఏడీఏ మురళీధర్‌రెడ్డి

కలసపాడు: ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ మురళీధర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏవో విజయకుమార్ పాల్గొన్నారు.

సీఎం దృష్టికి సమస్యలు

సిద్దవటం, న్యూస్‌టుడే: స్థానికంగా ఉన్న ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెదేపా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగమునిరెడ్డి బుధవారం పేర్కొన్నారు. మంగళగిరిలోని కార్యాలయంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి మాచుపల్లె- ఖాదర్‌బంగ్లాల పెన్నానదిపై వంతెన నిర్మాణం, కడపాయపల్లెలో ఎస్సీ కాలనీ ప్రజల భూముల విషయాలను వారికి వివరించినట్లు ఆయన చెప్పారు.

సామాజిక సమరసత పాదయాత్ర

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: బోయనపల్లి నుంచి పుల్లంపేట మండలం తిరుమలయ్యగారిపల్లిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు ఈ నెల 30న సామాజిక సమరసత పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు పోకల ప్రభాకర్ తెలిపారు. పాదయాత్రకు సంబంధించిన గోడ పత్రాలను బుధవారం విడుదల చేశారు. బోయనపల్లి 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద నుంచి రాజంపేట, ఎన్టీఆర్ కాలనీ, దేవ సముద్రం మీదుగా ఈ పాదయాత్ర సాగుతుందన్నారు.

29న ఉచిత వైద్య శిబిరం

వీరబల్లి, న్యూస్‌టుడే: స్థానిక ఏపీజీబీ బ్యాంకు సమీపంలోని వివేకానంద పాఠశాలలో కడప విద్యాసాగర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సిద్దవటం, న్యూస్‌టుడే: ఇటీవల మృతి చెందిన సిద్దవటంకు చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అతికారి వెంకటయ్య కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు, భాజపా రాష్ట్ర జనరల్ సెక్రటరి నాగోతు రమేష్ నాయుడు పరామర్శించారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కృష్ణ, దినేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

నూతన కమిటీ సభ్యులతో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు

రాజంపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో ఆలయ నూతన కమిటీ ఛైర్మన్‌గా తలిశెట్టి రమేష్, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి హాజరైన తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు హాజరై మాట్లాడారు. నూతన కమిటీ సభ్యులంతా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ రాజంపేట డివిజన్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్, ఈవో సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

తిరుమల లడ్డూలో కల్తీని నిగ్గుతేల్చిన సిట్

తెదేపా ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుమల లడ్డూపై అనుమానం వ్యక్తం చేశామని, ఇప్పుడు అది నిజమైనందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో లడ్డూలో కల్తీ జరిగినట్లు తేల్చిందన్నారు. దీన్ని కూడా వైకాపా తప్పుడు ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కూడా కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ఆగ్రహం ఎలా ఉంటుందో రుచి చూస్తారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వసతుల్లేవు

ఆరు బయటే మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని టేకూరుపేట ప్రాథమిక పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ 70 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయిదు మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీరికి సరిపడా బోధనకు గదులు లేవు. పాఠశాలలో తాగునీటి మోటారు లేదు. మరుగుదొడ్ల నిర్వహణ లేక నిరుపయోగంగా ఉన్నాయి. కనీసం మధ్యాహ్నం భోజనం చేసేందుకు కూడా గదులు లేవు. దీంతో విద్యార్థులు భోజనం చేసేందుకు ఆరుబయట కూర్చుంటున్నారు. నాడు-నేడు పథకంలో నిర్మాణం చేసిన మరుగుదొడ్లు ఫ్లోరింగ్ పగిలి నిరుపమోగంగా మారింది. తాగునీటి కోసం ఇచ్చిన ఆర్వో ప్లాంట్ పాడైపోయింది. ఈ విషయమై హెచ్‌ఎమ్ బాలచంద్రను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పాఠశాలలో సమస్యలు ఉన్నాయని చెప్పారు. వీటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అధికారులు స్పందించి పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఎఫ్‌డీపీ ప్రచార పత్రాలు విడుదల

పోస్టర్లు విడుదల చేస్తున్న వీసీ సాయిబాబారెడ్డి, సిబ్బంది

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో అధునాతన సాంకేతిక తలపై ఎఫ్‌డీపీ పోస్టర్లు వీసీ సాయిబాబారెడ్డి, కళాశాల వైస్ ఛైర్మన్ ఎల్లారెడ్డి బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలపై ఐదు రోజుల పాటు ఆన్‌లైన్ ద్వారా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ మల్లికార్జున, ప్రిన్సిపల్ నారాయణ, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ బాల చెన్నయ్య, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా కళాశాల వార్షికోత్సవం

ఆకట్టుకున్న కళాకారుల నృత్యం

రాజంపేట, న్యూస్‌టుడే: చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి చెప్పారు. స్థానిక శ్రీషిర్డీసాయి జూనియర్ కళాశాల, శ్రీచక్ర ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అక్కడ ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కాకతీయ విద్యా సంస్థల అధినేతలు పోలా వెంకటరమణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

వివాహిత ఆచూకీ లభ్యం

కాశినాయన: మండలానికి చెందిన ఓ వివాహిత అదృశ్యంపై ఈ నెల 12న అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. ఆమె ఆచూకీ లభ్యం కావడంతో బుధవారం స్టేషన్‌కు తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ

రాజంపేట: మన్నూరు, ఎర్రబల్లికి చెందిన ఇరువర్గాల మధ్య బుధవారం రాత్రి ఘర్షణ చోటుచేసుకుంది. వారి మధ్య పాత గొడవలున్నాయి. ఈ క్రమంలో వాగ్వాదం జరిగింది. దీంతో ఘర్షణగా మారి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు ఇరువర్గాలను పట్టణ పోలీస్‌స్టేషన్‌కి తీసుకెళ్లారు.

అదుపుతప్పి లారీ బోల్తా

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలో లారీ అదుపు తప్పి బోల్తాపడింది. చెన్నై నుంచి గుంతకల్లుకు బుధవారం వెళ్తున్నారు. వాహన చోదకుడు నరసింహ నిద్రమత్తులోకి జారుకోవడంతో లారీ అదుపు తప్పి పడిపోయింది. డ్రైవరుతోపాటు, క్లీనరు గంగన్నకు గాయాలయ్యాయి.

మండల సమావేశం నేడు

బి.కోడూరు, న్యూస్‌టుడే: బి.కోడూరు మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కరరావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు నివేదికలతో హాజరు కావాలని తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

యూరియా కోసం తోపులాట

● ఆర్ఎస్‌కేల్లో సిబ్బంది అలసత్వం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలో రైతులు యూరియా కోసం పరుగులు తీశారు. సాలాబాదు రైతు సేవా కేంద్రానికి 11.970 మెట్రిక్ టన్నులు (266 బస్తాలు) వచ్చింది. ఈ సమాచారాన్ని అందుకున్న సాలాబాదు, మలకాటిపల్లె, చెర్లోపల్లి, నడింపల్లి గ్రామాలకు చెందిన కర్షకులు బుధవారం ఉదయం 8.30 గంటలకే చేరుకున్నారు. అక్కడ ఉదయం 10.40 గంటలైనా ఎవరూ తలుపులకు వేసిన తాళాలు తీయలేదు. సిబ్బంది కోసం నిరీక్షణ చేసి సహనం కోల్పోయిన అన్నదాతలు ఆర్ఎస్‌కే ద్వారం వద్దకెళ్లి నిరసన తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించలేదని ఏవో మంజులరాణి, డీఏవో చంద్రానాయక్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. 10.50 గంటలకు చేరుకున్న వీఏఏ వేణును రైతులంతా చుట్టుకున్నారు. ఒక్కో పాసు పుస్తకానికి రెండు బస్తాలు చొప్పున ఇచ్చారు.

గోపవరం న్యూస్‌టుడే: మండలంలోని బ్రహ్మణపల్లె రైతు సేవా కేంద్రం వద్ద యూరియా కోసం రైతులంతా ఒక్కసారిగా రావడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బ్రాహ్మణపల్లె రైతు సేవా కేంద్రం వద్ద బుధవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఎరువుల కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులు అక్కడ యూరియా ఇస్తున్నారని తెలియడంతో రైతులంతా ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో కాస్త ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఏవో విజయారావు కలుగజేసుకుని రైతులకు కావలసినంత యూరియా ఉందని చెప్పడంతో విషయం కాస్త సర్దుమనిగింది.



బ్రహ్మణపల్లెలో యూరియా కోసం ఎగపడుతున్న రైతులు

శ్రద్ధాంజలి



మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి రాజంపేటలో మొట్టమొదటిగా MBBS డాక్టర్‌గా 50 సంవత్సరాల పాటు సేవలందించి ఎందరో పేదలకు ఉచిత వైద్యంతో పాటు రాజంపేట, పరిసర ప్రాంత ప్రజలకు ఉత్తమ వైద్యం అందించి ప్రాణదానం చేసిన కీ॥శే॥ మడతనపల్లి ఓబుళపతి గారు భౌతికంగా మా నుండి దూరమైనప్పటికీ మీ తీయని జ్ఞాపకాలు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ డా॥ మడతనపల్లి ఓబుళపతి గారు
రాజంపేట, తిరుపతి.

గమనిక : 29-01-2026వ తేదీ గురువారం తిరుపతి పట్టణం, రేణిగుంట - తిరుచానూరు రోడ్డు, హార్వెస్ట్ హిల్స్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం. 207, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ దగ్గర పెద్దకర్మ జరుగును. కావున తెలపడమైనది.

ఇట్లు :
భార్య : ఎం.సీతమ్మ
కుమారులు, కుమార్తెలు, అల్లుళ్లు, కోడళ్లు, మనవళ్లు, మనుమరాళ్లు
Cell : 7702988036, 9966645291.

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447

?: ప్రొద్దుటూరు దస్తగిరిపేటలోని కాలువలు మురుగుతో నిండాయి. పూడిక తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. **- రియాజ్, దస్తగిరిపేట**

✓: పూడికతీతకు చర్యలు తీసుకుంటాం. **- జి.ప్రసాద్, పారిశుద్ధ్య అధికారి, పురపాలక సంఘం**

?: పట్టణంలోని నెహ్రూ రోడ్డులోని వీధుల్లో దోమల బెడద ఉంది. **- వెంకటేష్, నెహ్రూరోడ్డు**

✓: దోమలనివారణకు చర్యలు తీసుకుంటాం. **- నూర్ బాషా, పారిశుద్ధ్య విభాగ సూపర్‌వైజర్**

?: గాంధీపార్కులో ఆకులు రాలిపోయాయి. వాటిని తొలగించలేదు. **- కుమార్, స్థానికుడు**

✓: పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటాం.

?: గాంధీపార్కులో మరుగుదొడ్లలో సాయంత్రం వేళ నీరు ఉండడం లేదు. **- రవి, స్థానికుడు**

✓: పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటాం.

(పై రెండు ప్రశ్నలకు పురపాలక ఏఈ దస్తగిరి సమాధానాలిచ్చారు) **- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం**

స్పందించారు.. పరిష్కరించారు

◆ కొండాపురం కిట్టయ్య స్వామి కాలనీలో రోడ్డుపై చెత్త పేరుకుపోయిందని 'మేమున్నాం మీకు తోడుగా'లో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో నాగప్రసాద్ చెత్తను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, కొండాపురం**

◆ వెదురూరు ఎస్సీ కాలనీలో వీధి దీపాల్లేక అంధకారం నెలకొందని ఈ నెల 20న మేమున్నాం మీకు తోడుగాలో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో వీరకిషోర్, కార్యదర్శి ఉమ వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, చాపాడు**

◆ చౌడూరులో స్వచ్ఛత పనులు చేపట్టారు. సమస్యపై ఈ నెల 18న చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో రామాంజనేయరెడ్డి చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ**

నేటి నుంచి పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం

అలంకరణలో దేవతామూర్తులు

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు పట్టణం పాతూరులో గురువారం నుంచి పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం వేడుకలు ప్రారంభంకానున్నాయి. ఈ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మొదటిరోజు బ్రహ్మీదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమివ్వనున్నారు.

శుద్ధిజలం.. చిత్తశుద్ధే లోపం..!

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి శుద్ధి జలం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఇందుకు రూ.లక్షలు ఖర్చు చేశారు. అయితే ఇవి మరమ్మతులకు గురికావడంతో నెలలుగా మూలకు చేరి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాకపోవడంతో కొన్నిచోట్ల ఉపాధ్యాయులు సొంత ఖర్చుతో బాగు చేయించినా మళ్లీ పనిచేయకపోవడంతో విద్యార్థులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

విద్యార్థులకు అవస్థలు

ఆర్వోప్లాంట్లు మూలకు చేరడంతో పలు ప్రభుత్వ బడుల్లో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో విద్యార్థులు ఇళ్ల వద్ద నుంచి నీటిని ప్లాస్టిక్ బాటిళ్లతో పాఠశాలలకు తీసుకెళ్తున్నారు. మరికొందరు బడిలో కుళాయి ద్వారా వచ్చే ట్యాంక్ నీటితో దాహం తీర్చుకుంటున్నారు.

రూ.లక్షలు నీటిపాలేనా?

ప్రొద్దుటూరు పట్టణ, మండల పరిధిలో మొత్తం 111 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు దాదాపు 13 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. గత ప్రభుత్వంలో నాడు-నేడులో భాగంగా 50 పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా రూ.38 లక్షలు ఖర్చు చేసి ఆర్వోప్లాంట్లు అందుబాటులోకి తెచ్చారు. ఏర్పాటు చేసిన కొన్ని రోజులకే ఒక్కొక్కటిగా మరమ్మతులకు గురయ్యాయి. ప్రొద్దుటూరు మండల పరిధిలో మొత్తంగా 70 శాతానికి పైగా ఆర్వోప్లాంట్లు పనిచేయడం లేదు. పట్టణంలోని వసంతపేట పుర ఉన్నత పాఠశాల నీటిశుద్ధియంత్రం పనిచేయక పోవడంతో హెచ్ఎం సొంత డబ్బుతో ఇటీవల బాగు చేయించారు. అయినా మళ్లీ పనిచేయడం లేదు. ఇదే పరిస్థితి అనేక పాఠశాలల్లో ఉంది.

హోమస్‌పేట పురపాలక ప్రాథమిక పాఠశాలలో పనిచేయని నీటిశుద్ధి యంత్రం

ఉన్నతాధికారులకు నివేదించాం

ప్రొద్దుటూరు మండల పరిధిలోని చాలా పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు పనిచేయడం లేదు. బడుల్లో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రాల పనితీరుపై వివరాలు సేకరించాం. సమాచారాన్ని ఇప్పటికే ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. **- శోభారాణి, ఎంఈవో, ప్రొద్దుటూరు**

కష్టాల కడలి దాటి.. కలల కొలువు సాధించి

ఏపీపీఎస్సీ గ్రూప్-2 తుది జాబితాలో ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గాలకు చెందిన కొందరు సత్తా చాటారు. కష్టాల కడలి దాటి వారు కలలు కన్న కొలువులు సంపాదించారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి.
- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు విద్య, గ్రామీణ, జమ్మలమడుగు, మైదుకూరు, ఖాజీపేట

● గ్రూప్-2 ఫలితాలలో మెరిసిన యువత

పేరు: మేఘా సుస్మిత
ఊరు: మైదుకూరు
నేపథ్యం: సుస్మిత భర్త నరసింహ గ్రామ సచివాలయం కార్యదర్శి. ఈమె వీఏవోగా విధులు నిర్వహిస్తున్నారు. తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏజీ బీఎస్సీ పూర్తి చేశారు. గ్రూప్-2 పరీక్షలో ప్రతిభ చూపి ఏఎస్‌వోగా ఎంపికయ్యారు.

● **హృషికేశవ రెడ్డి**
● బి.కొత్తపల్లె, ఖాజీపేట మండలం ● హృషికేశవరెడ్డి తల్లిదండ్రులు ముత్తూరు శివరామిరెడ్డి, పద్మావతి. 2019 నుంచి 2023 వరకు పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు. 2023 నుంచి బ్రహ్మంగారిమఠం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ సహాయకునిగా పని చేస్తున్నారు. తాజా ఫలితాల్లో ఎస్‌వో(జీఏడీ) పోస్టుకు ఎంపికయ్యారు.

● **సుప్రియ**
● గొల్లపల్లె, మైదుకూరు
● సుప్రియ తల్లిదండ్రులు వెంకటసుబ్బయ్య, లక్ష్మీదేవి. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఈమె ఇంటర్ వరకు మైదుకూరులో చదివారు. బీటెక్ పూర్తి చేశారు. గ్రూప్-2లో సత్తా చాటి భూపరిపాలన విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు

● **అగ్గారపు నితిన్‌కృష్ణ**
● ప్రొద్దుటూరు పట్టణం
● నితిన్ కృష్ణ తల్లిదండ్రులు శ్రీనివాసులు, రాధ. ప్రొద్దుటూరు వైఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదివారు. గ్రూప్-2 ఫలితాల్లో జీఏడీలో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు. గ్రూప్-1 ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమని నితిన్‌కృష్ణ తెలిపారు.

● **ద్వారకచర్ల పావని**
● నవాబుపేట, మైలవరం మండలం ● పావని తల్లిదండ్రులు జగదీశ్వరరెడ్డి, సుజాత. ఇంటర్ వరకు జమ్మలమడుగులో చదివారు. తిరుపతిలో బీటెక్ పూర్తి చేశారు. ప్రభుత్వ కొలువుపై ఆసక్తితో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగం వదులుకుని సన్నద్ధమయ్యారు. గ్రూప్-2 ఫలితాల్లో ఏఎస్‌వోగా ఎంపికయ్యారు.

● **విజయసింహారెడ్డి**
● త్రిపురవరం, ఖాజీపేట మండలం
● విజయసింహారెడ్డి తల్లిదండ్రులు పాలగిరి వెంకటసుబ్బారెడ్డి, తులశమ్మ. గ్రూప్-2 పోటీ పరీక్ష తుది ఫలితాల్లో అటవీశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. దీనిపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

తిరుమల పాదయాత్ర ప్రారంభం

పాదయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక శివాలయం ఛైర్మన్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భక్తులు తిరుమలకు పాదయాత్రగా బుధవారం బయలుదేరారు. ఈ మేరకు తితిదే కల్యాణ మండపం వద్ద పాదయాత్రను ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి ప్రారంభించారు. ప్రొద్దుటూరు, మైదుకూరు నుంచి 750 మంది భక్తులు తిరుమలకు బయలుదేరారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్‌యాదవ్, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి

వీఆర్వోలతో మాట్లాడుతున్న ఆర్డీవో సాయిశ్రీ

చాపాడు, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ వీఆర్వోలకు సూచించారు. బుధవారం పల్లవోలు రెవెన్యూ పరిధిలో భూ మార్పిడికి దరఖాస్తు చేసుకున్న పొలాలను ఆర్డీవో పరిశీలించారు. అనంతరం చాపాడు తహసీల్దారు కార్యాలయంలో దస్త్రాలను పరిశీలించి వీఆర్వోలతో సమావేశమయ్యారు. తహసీల్దారు రమాకుమారి, డీటీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రతిభా పాటవ పోటీల్లో సత్తా

ప్రొద్దుటూరు విద్య, వైద్యం, గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణం గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో రీజనల్ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో ప్రవసిని (బాలాజీ పాఠశాల), బాలాజీ (శ్రీసరోజిని), హర్షిణిశ్రీ (గౌతమ్), చిత్రలేఖనంలో షన్ముక రిషిక (గౌతమ్), మహిధర్‌రెడ్డి (టీవీఆర్), లోకేష్ (ఎస్.వి.వి బాయ్స్), ఉపన్యాస పోటీల్లో కీర్తి (టీవీఆర్), హర్షిణిశ్రీ (గౌతమ్), తన్విప్రియా (శ్రీరవీంద్ర), క్విజ్‌లో నేహ (సంఘమేశ్వర), కార్తికరెడ్డి (శ్రీరవీంద్ర), చైతన్యతేజ (టీవీఆర్) విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి ప్రొద్దుటూరు ఎస్పీడీసీఎల్ ఈఈ రమణారెడ్డి, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విజేతలతో ఎస్పీడీసీఎల్ ఈఈ రమణారెడ్డి, కళాశాల కరస్పాండెంట్ హరినారాయణ

చెరువు కాదు.. రహదారే..!

మైలవరం మండలం తొర్రివేముల- గంగులనారాయణపల్లె దారి అధ్వానంగా మారింది. దీంతో రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ ట్యాంకు నుంచి వృథాగా నీరు రోడ్డుపైకి వచ్చి గోతుల్లో నిలుస్తున్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, మైలవరం**

ఇది కాలువే నమ్మండి

కేసీ కాలువలో భాగమైన ఏటూరు నుంచి దాదాపు 600 ఎకరాలకు నీరందించే కృష్ణంపల్లె పంట కాలువ సలువ తీగ, పిచ్చిమొక్కలతో నిండిపోయింది. నీటి సరఫరాకు ఆటంకంగా మారింది. ఆయకట్టు కింద కొందరు వరిసాగు చేస్తున్నారు. సాగునీటి వినియోగదారుల సంఘాలున్నా పూడికతీత చర్యలు చేపట్టలేదు. **- న్యూస్‌టుడే, మైదుకూరు**

లీకేజీలతో తాగునీరు కలుషితం

చాపాడు-కమలాపురం వెళ్లే ప్రధాన రహదారి కొత్తరాజువారిపేట వద్ద తాగునీటి గొట్టాలు తరచూ దెబ్బతింటున్నాయి. భారీ వాహనాలు, ఇసుక ట్రాక్టర్లు ఈ మార్గంలో నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ క్రమంలో పైపులైన్ల మీద వాహనాలు వెళ్లడంతో అవి దెబ్బతిని నీరు లీకేజీ అవుతోంది. **- న్యూస్‌టుడే, చాపాడు**

తొలగని వ్యర్థాలు.. రాకపోకలకు ఆటంకం

ప్రొద్దుటూరు పాత మార్కెట్‌వీధిలోని పురపాలక గదుల వద్ద కొన్నాళ్లుగా మట్టికుప్పలు నిల్వగా ఉన్నాయి. ఇరుకైన వీధిలో మట్టిని తొలగించకపోవడంతో రాకపోకలకు ఆటంకంగా మారింది. మట్టి తొలగించేలా పురపాలక అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం**

అతి అంతా అనర్థదాయకం

పశువుల మేత కోసం జొన్న చొప్పను రైతులు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ప్రొద్దుటూరు నుంచి జమ్మలమడుగు మీదుగా ముద్దనూరు వైపు ప్రతి రోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఓవర్ లోడ్‌తో ప్రమాదకరంగా వెళ్తున్నాయి. రోడ్డు పట్టలేనంతగా తీసుకెళ్తుండటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. గతంలో పశుగ్రాసంతో వెళ్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్తు తీగలు తగులుకోవడంతో పూర్తిగా కాలిపోయింది. **- న్యూస్‌టుడే, జమ్మలమడుగు**

సీమ ఎత్తిపోతల పథకంపై అసెంబ్లీలో గళమెత్తండి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై మాజీ సీఎం జగన్ అసెంబ్లీలో కూటమి ప్రభుత్వాన్ని నిలదీసి పనులు పునరుద్ధరించేలా చొరవ తీసుకోవాలని రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జమ్మలమడుగులో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అక్కడి అసెంబ్లీలో లిఫ్టు ప్రాజెక్టుపై ప్రకటన చేసి నెల అవుతున్నా వైకాపా నాయకులు నిలదీయక పోవడంపై మండిపడ్డారు. సీమ ఎత్తిపోతల పథకంతోపాటు ఇతర ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబునాయుడు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, ఆ దిశగా వైఎస్ జగన్ డిమాండ్ చేయాలని హితవుపలికారు. రాష్ట్రంలో సమస్యలున్నాయంటూ గొంతుచించుకునే జగన్ ఎత్తిపోతల పథకం విషయంలో ఎందుకు ఉద్యమించడంలేదని ప్రశ్నించారు.

లెక్కలవారిపల్లెలో రైతు సదస్సు

రైతు సదస్సులో పాల్గొన్న విద్యార్థులతో శాస్త్రవేత్తలు

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు మండలం లెక్కలవారిపల్లెలో బుధవారం రైతు సదస్సు నిర్వహించారు. ఇందులో అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట ఉద్యాన కళాశాల, అనంతపురం శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. రైతుల నుంచి తెలుసుకున్న విషయాలపై ప్రదర్శన చేశారు. పసుపు, మిరప, అరటిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అనంతరాజుపేట ప్రొఫెసర్ కె.గిరిధర్ కృష్ణ అడిగి తెలుసుకుని పరిష్కార మార్గాలను చూపారు. గ్రామీణ పని అనుభవంతో పాటు సంప్రదాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులకు వనిపెంట కేవీకే అధిపతి ఎం.బాలకృష్ణ వివరించారు. కార్యక్రమంలో వనిపెంట కేవీకే శాస్త్రవేత్తలు టి.విజయనిర్మల, ఎన్.విద్యారాణి, బి.ఎస్.కాంతిశ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేంద్ర, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గోపవరంలో కిసాన్ మేళా 30న

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గోపవరం ప్రభుత్వ పశువైద్య కళాశాలలో జాతీయ మాంస పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో సుస్థిర పశుఉత్పాదన-పోషణ, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడానికి ఈ నెల 30న కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేట్ డీన్ డాక్టరు శ్రీనివాస ప్రసాదు తెలిపారు. అన్ని వర్గాలతో పాటు ముఖ్యంగా ఎస్సీ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు పురపాలక కౌన్సిల్ సమావేశం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని ఈ నెల 29వ తేదీ గురువారం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రవిచంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు హాజరు కావాలని కోరారు.

ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలొద్దు

మైదుకూరు, న్యూస్‌టుడే : స్థానిక నాయకత్వాన్ని పక్కన పెట్టి ఇతర ప్రాంతాల వారితోపాటు పీఏలతో పరిపాలన చేస్తున్న ప్రజాప్రతినిధిని తానెక్కడా చూడలేదని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఎమ్మెల్యే పుట్టాసుధాకర్ యాదవ్‌ను ఉద్దేశించి విమర్శించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో లేరన్నారు. ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం తగదన్నారు.

హామీలు నెరవేర్చకపోతే ఉద్యమమే

మైదుకూరు, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల ఆర్థికపరమైన హామీలను నెరవేర్చకపోతే ఉద్యమం తప్పదని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కూశెట్టి పాలకొండయ్య హెచ్చరించారు. బుధవారం స్థానిక విద్యాశాఖ ఆవరణలో దశలవారీ ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎస్టీయూ నాయకులు కిరణ్‌కుమార్, ఈశ్వరయ్య, రమణయ్య, వెంకటేశ్వరరాజు, విజయుడు, మీర్‌సాబ్, నాగరాజకుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతం

దువ్వూరు, న్యూస్‌టుడే : ఉపాధి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. దువ్వూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉపాధి క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. జలసంరక్షణ పనుల లక్ష్యాలను సాధించాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో రమణారెడ్డి, ఏపీవో లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కూటి కోసం.. వలస కూలీల పోరాటం

తిప్పిరెడ్డిపల్లె పొలాల్లో వలస కూలీలు వేసుకున్న గుడిసెలు

చాపాడు, న్యూస్‌టుడే: 'కోటి విద్యలు కూటి కొరకే' అన్న సామెతను నిజం చేస్తున్నారు వలస కూలీలు. తమ ప్రాంతంలో పనులు లేకపోవడంతో బతుకుతెరువు కోసం ప్రతి ఏటా చాపాడు మండలం తిప్పిరెడ్డిపల్లె, వి.రాజుపాళెం, నరహరిపురం, వెదురూరు తదితర ప్రాంతాలకు అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి వలస వస్తున్నారు. ఇక్కడ పొలాల్లో కోత కోసే పనులు చేస్తున్నారు. తమ ప్రాంతాల్లో వర్షాధారిత సాగు భూములుండటంతో ఎలాంటి పనుల్లేక జీవనాధారానికి కష్టంగా ఉండటంతో చిన్నబిడ్డలు, చదువుకునే విద్యార్థులతో కలిసి తరలివచ్చారు. దాదాపు 500 మంది పొలాల్లోనే గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. రోజుకు రూ.300 కూలీ సంపాదిస్తున్నామని మూడు నెలల పాటు ఇక్కడ పనులు చేసుకుని తిరిగి వెళ్తామని వారు చెబుతున్నారు. తమ ప్రాంతంలో పనులుంటే తాము ఇంత దూరం రావాల్సిన దుస్థితి ఉండదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పిల్లలతో వలస కూలీలు

తాగడానికి నీళ్లు లేవు

మా స్వస్థలం కర్నూలు జిల్లా, పత్తికొండ మండలం, చక్రాళ్ల. మా గ్రామంలో 1000 ఇళ్లు ఉన్నాయి. ఇప్పటికీ బావి నీరే తాగుతున్నాం. మా ప్రాంతంలో 500 అడుగుల వరకు భూగర్భజలాలు లేవు. మాకు ఆరు ఎకరాల పొలం ఉంది. వర్షం వస్తేనే పంట పండుతుంది. ప్రస్తుతం మా ప్రాంతంలో పనులు లేకపోవడంతో ఇక్కడికి వలస వచ్చాం. **- బసమ్మ**

అతివ.. స్వయం ఉపాధి తోవ

కొండాపురం, న్యూస్‌టుడే: మహిళలను స్వయం ఉపాధి వైపు అడుగేయించే లక్ష్యంతో పొదుపు సంఘాలు ఏర్పాటయ్యాయి. ప్రభుత్వం అందించే రుణాలు సద్వినియోగం చేసుకుంటూ తమదైన ముద్ర వేస్తున్నారు. స్వయంగా వ్యాపారాన్ని సమర్థంగా నిర్వహిస్తూనే మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నారు. చిన్న తరహా పరిశ్రమలు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఆదాయం పొందుతూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న కొండాపురం మహిళలపై 'న్యూస్‌టుడే' కథనం.

వక్క ఆకుతో తయారు చేసిన ప్లేట్లు

జీవన స్థితిగతుల్లో మార్పు

శ్రీ సాయిబాబా సంఘం ద్వారా పొందిన రూ.2 లక్షల రుణంతో 2021లో వస్త్ర దుకాణాన్ని ప్రారంభించాను. బ్యాంకు రుణం చెల్లింపు, ఖర్చులు పోనూ నెలకు రూ.15 వేల వరకు ఆదాయం వస్తోంది. జీవన స్థితిగతుల్లో మంచి మార్పు వస్తోంది. **- సుపద్ర**

పేదలకు అండగా డ్వాక్రా సంఘాలు

డ్వాక్రా సంఘం నుంచి తీసుకున్న రూ.లక్ష రుణంతో అయిదేళ్ల కిందట పేపరు ప్లేట్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేశాను. ఇద్దరు మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాను. ఖర్చులు పోను నెలకు రూ.15 వేలు మిగులుతోంది. సంఘాలు పేదలకు చేయూతగా ఉన్నాయి. **- సునీత**

వక్క ఆకులతో పేపర్ ప్లేట్ల తయారీ

కార్తీక్ మహిళా సంఘం ద్వారా పొందిన రుణంతో యంత్రాలు తీసుకొచ్చి కాగితపు ప్లేట్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేసుకున్నాం. జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, తాడిపత్రి ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నాం. నెలకు ఖర్చులు పోనూ రూ.18000 రాబడి వస్తోంది. **- బేబీ**

క్షయ నిర్మూలనకు చర్యలు

ఆరోగ్య ఉపకేంద్రంలో దస్త్రాలు పరిశీలిస్తున్న డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి నితీష్ రామ్, చిత్రంలో వైద్య సిబ్బంది

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: క్షయ బాధితులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ రాష్ట్ర ప్రతినిధి డాక్టరు నితీష్ రామ్ తెలిపారు. బుధవారం స్థానిక పెద్దశెట్టిపల్లెలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఈసీ అధికారి నాగరాజుతో కలిసి పరిశీలించారు. ఖరీదైన మందులను ఉచితంగా ఇవ్వడంతోపాటు ఆర్థికంగా చేయూత అందజేస్తామన్నారు. క్షయ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కామనూరు పీహెచ్‌సీ సూపర్‌వైజరు వరప్రసాదు, టీబీ విభాగం పర్యవేక్షకుడు హుస్సేన్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

సమావేశమైన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ముద్దనూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కొర్రపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 1985-86లో పదో తరగతి చదివిన విద్యార్థులు బుధవారం గండికోటలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 40 ఏళ్ల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అప్పటి గురువులను పూర్వ విద్యార్థులు సత్కరించారు.

భాజపా బలోపేతానికి కృషి

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: భాజపా మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారి సీవీ జయలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక శ్రీరాములపేటలో ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల పరిధిలోని 30 కుటుంబాలు బుధవారం భాజపాలోకి చేరాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు నరేంద్ర, నాయకులు సంజీవ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తృతీయ వర్ధంతి

మా కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మా నాన్న గారు కీ॥శే॥ కందుల వెంకటసుబ్బయ్య గారు మా నుంచి దూరమై 3 సం॥లు గడిచినను వారి జ్ఞాపకాలు మా మదిలో స్మరించుకుంటూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బాధాతప్త హృదయాలతో...
కుమారులు :
కందుల హరీష్ - కందుల హిమజ
కందుల హేమంత్, కందుల సాయినాథ్
కుమార్తెలు - అల్లుళ్లు :
యస్.లక్ష్మి సుదీప - యస్.ఓబులేసు
యస్.సునంద - యస్.రవి
మనుమళ్లు - మనుమరాండ్లు :
కె.సన్నిహిత్, కె.తన్విత, యస్.భువన్‌బాబు, యస్.శరణ్ మణికంఠ, యస్.సాహిత్, యస్.సాహిత్య
మరియు కుటుంబ సభ్యులు ప్రొద్దుటూరు.
కీ॥శే॥ కందుల వెంకటసుబ్బయ్య గారు
మాజీ అధ్యక్షులు, మేదర మహేంద్ర సంఘం, ప్రొద్దుటూరు.
మరణం : 29-01-2023

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

ఆ మాటలకు మోసపోవద్దు

- సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు
- 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న చిన్నచౌక్ ఎస్సై రాజరాజేశ్వరరెడ్డి, చిత్రంలో ఆర్టీసీ ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివారెడ్డి తదితరులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇటీవల డిజిటల్ అరెస్ట్‌లు ఎక్కువయ్యాయని. . ప్రతి ఒక్కరూ అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని.. లేదంటే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంటారని కడప చిన్నచౌకు ఎస్సై రాజరాజేశ్వరరెడ్డి అన్నారు. కడపలోని ఆర్టీసీ ఎన్ఎంయూ కార్యాలయంలో బుధవారం కడప 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడే కానీ డిజిటల్ అరెస్ట్‌లు లేవని.. తాము ఫలానా పోలీసులమంటూ మీ అబ్బాయి ఫలానా కేసులో ఇరుక్కున్నాడని.. మాకు కొంత డబ్బులిస్తే కేసు నుంచి బయట పడేస్తామంటూ చెబుతూ ఎవరైనా వీడియో కాల్.. సాధారణ కాల్ చేస్తే నమ్మి మోసపోవద్దు.. అలా చెప్పే వారందరూ సైబర్ నేరగాళ్లే అన్నారు. అనవసరమైన ఎస్ఎంఎస్‌లు, మిస్ కాల్స్‌కు స్పందించవద్దు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దన్నారు. బాధితులు దాచుకున్న సొమ్మును నిమిషాల్లో కాజేస్తున్నారని.. ప్రజలకు అవగాహన లేకపోవడంతో వారి సొమ్మును నిలువు దోపిడీ చేస్తున్నారు. కొత్తగా డిజిటల్ అరెస్టులంటూ విశ్రాంత ఉద్యోగులను లక్ష్యంగా ఎంచుకుని మోసానికి పాల్పడుతున్నారు.

ఎలా మోసం చేస్తారో తెలుసుకున్నా

నా పేరు వల్లీ. ఆర్టీసీలో మెకానిక్ ఉద్యోగం చేస్తున్నా. సైబర్ మోసాల గురించి విన్నా. కానీ ఎస్సై వివరిస్తుంటే ఇన్ని మోసాలున్నాయా అనిపించింది. చాలా కొత్త విషయాలు తెలుసుకున్నా. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం సంతోషకరం. ప్రస్తుతం చాలా మంది సైబర్ మోసాలకు గురవుతున్నారు. నేనైతే చాలా కొత్త విషయాలు తెలుసుకున్నా. డిజిటల్ అరెస్ట్‌లు లేవని తెలుసుకున్నా.

బంధువులకూ తెలియజేస్తాం

నా పేరు సుధాకర్. ఆర్టీసీలో కండక్టర్‌గా పని చేస్తున్నాను. జిల్లాలో తరచూ ప్రతి ఒక్కరూ సైబర్ మోసాలకు గురవుతున్నారు. 'ఈనాడు-ఈటీవీ' యాజమాన్యం వారు ముందుకు వచ్చి తమ లాంటి వారి కోసం ఇలాంటి అవగాహన సదస్సులు పెట్టడం చాలా మంచి నిర్ణయం. మా బంధువులు కూడా ఇటీవల సైబర్ మోసానికి గురయ్యారు. నేను తెలుసుకున్న విషయాలను బంధు మిత్రులకు తెలియజేస్తాను.

మరింత అప్రమత్తంగా ఉంటాం

నా పేరు సుబ్బారావు ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేస్తున్నా. చదువుకున్న వారు సైతం సైబర్ మోసాలకు గురవుతున్నారు. రెండు రోజుల కిందట విశ్రాంత ఐఏఎస్ అధికారి సతీమణి సైతం సైబర్ మోసానికి గురి కావడం ఆశ్చర్యంగా అనిపించింది. ఎస్సై చెప్పిన వాటిల్లో చాలా విషయాలను నేర్చుకున్నాం. ఇకపై మరింత అప్రమత్తంగా ఉంటాం. ఈ స్థాయిలో మోసాలు జరుగుతున్నాయా అనిపించింది.

చిరుధాన్యాల వినియోగం ఆరోగ్యకరం

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి చిత్రంలో ఏపీడీ వెంకటేశ్వరప్రసాద్

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు రాజ్యలక్ష్మి అన్నారు. జిల్లా సమాఖ్య భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆహారంతో పాటు తాగునీరు విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుని శుభ్రమైన నీటిని తీసుకోవాలన్నారు. ఏపీడీ రాధిక, ఏపీఎం గంగాధర్, మండల, జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రమించారు.. కొలువులు సాధించారు

గ్రూప్-2 ఫలితాల్లో యువత సత్తా

ఏపీపీఎస్సీ గ్రూప్-2 తుది జాబితాలో కడప, పులివెందుల నియోజకవర్గాలకు చెందిన యువత సత్తా చాటారు. జీవితంలో కష్టాలను అధిగమించి వారు కలలు కన్న కొలుసాధించారు. తోటి యువతకు స్ఫూర్తిగా నిలిచారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. - న్యూస్‌టుడే, కడప విద్య, వేముల

● పేరు ◆ ఊరు ▼ నేపథ్యం

● చెన్నూరు హేమలత ◆ శివానందపురం, కడప

▼ తండ్రి చెన్నూరు బాలయ్య స్థిరాస్తి వ్యాపారి. తల్లి వెంకటలక్షుమ్మ గృహిణి. వీరికి నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు. హేమలత శివానందపురంలో ప్రాథమిక, గాంధీనగర్‌లో పాఠశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, వివేకానంద కళాశాలలో డిగ్రీ పూర్తిచేశారు. గ్రూప్- 2లో ప్రతిభ చూపి జూనియర్ అకౌంటెంట్‌గా ఎంపికయ్యారు.

● ఆసం జవహర్‌రెడ్డి ◆ కడప నగరం

▼ జవహర్‌రెడ్డి తండ్రి సంజీవరెడ్డి గుత్తేదారు. తల్లి ఉమామహేశ్వరి గృహిణి. జవహర్‌రెడ్డి పదో తరగతి వరకు కడప నగరంలో, ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లో, బీటెక్ రాయ్‌పూర్‌లో పూర్తిచేశారు. గ్రూప్-1 పోస్టు సాధించడమే లక్ష్యంగా ఎటువంటి శిక్షణ కేంద్రాలకూ వెళ్లకుండా స్వతహాగా సన్నద్ధమయ్యారు. తాజా గ్రూప్- 2 ఫలితాల్లో పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు.

● ఎద్దుల మురళీధర్‌రెడ్డి ◆ గొల్లలగూడూరు

▼ తండ్రి జగన్‌మోహన్‌రెడ్డి కడపలో చిన్న వ్యాపారి. తల్లి గృహిణి. కుమారుడు మురళీధర్‌రెడ్డి గ్రూప్-22లో ప్రతిభ కనబరిచి అసిస్టెంట్ సెక్షన్ అధికారి ఉద్యోగం సాధించారు.



● బాలంరెడ్డి శివారెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి ◆ గ్రామం: వేల్పుల

▼ తల్లిదండ్రులు బాలంరెడ్డి రామాంజనేయరెడ్డి, జయలలిత వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరి ఇద్దరు కుమారులు. బాలంరెడ్డి శివారెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డిలు గ్రూప్2లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఒకరు జూనియర్ అసిస్టెంట్, మరొకరులు ఉప తహసీల్దార్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. దీంతో వారు ఎంతగానో సంతోషిస్తున్నారు. గ్రామస్థులు సైతం హర్షం వ్యక్తం చేశారు.

పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

బిల్టప్, కడప న్యూస్‌టుడే: నగరంలోని పెద్ద దర్గాను సుమతి శతకం చిత్రబృందం బుధవారం సందర్శించారు. దర్గా నిర్వాహకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. పూలచాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దర్గా విశిష్టతను వివరించారు. నటులు అమర్‌దీప్, టేస్టీ తేజా, విట్టా సాయి పాల్గొన్నారు.

ప్రార్థనల్లో పాల్గొన్న సుమతి శతకం చిత్ర బృందం

రేపు యూరియా పంపిణీ

కమలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని కమలాపురం-2, చదిపిరాళ్ల, దేవరాజుపల్లె, చిన్నచెప్పలి రైతు సేవాకేంద్రాల్లో శుక్రవారం నుంచి యూరియా పంపిణీ చేస్తామని ఏవో సరస్వతి ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకుని ఉండాలని, చేసుకోని వారు ఆర్ఎస్‌కే సిబ్బంది దిని సంప్రదించాలన్నారు. పాసు పుస్తకం నకలు, ఆధార్ కార్డుతో అవసరమైన మేరకు యూరియా తీసుకెళ్లాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

కడప: 8008573428, 8074174832 పులివెందుల: 8008573466 కమలాపురం: 8008573475

?: మండలంలోని జె.కొత్తపల్లెలో మురుగు కాలువలు చెత్తాచెదారం పేరుకుని దుర్వాసన వెదజల్లుతున్నాయి.
- వెంకటసుబ్బయ్య, స్థానికుడు

✓: తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.
- కుళాయిబాబు, ఎంపీడీవో
- న్యూస్‌టుడే, సీకేదిన్నె

?: కర్ణపాపాయపల్లె ప్రధాన రహదారిలో పైప్‌లైన్ కోసం గొయ్యి తీసి పూడ్చకుండా వదిలేశారు. దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. - అరుణ, కర్ణపాపాయపల్లె

✓: ప్రమాదాలు జరగకుండా గొయ్యిని పూడ్చివేస్తాం. - మహమ్మద్, ఆర్‌అండ్‌బీ ఏఈ
- న్యూస్‌టుడే, లింగాల

పాలిటెక్నిక్ కళాశాలలో ఇద్దరికి ఉద్యోగాలు

కమలాపురం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా నిర్వహించిన మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్ నియామక ప్రక్రియలో పట్టణ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈఈఈ విభాగానికి చెందిన కనాలా బెనోనిప్రకాశ్, వినకోటి ధీరజ్‌లు విశాఖపట్నంలో జరిగిన ఎంపికల్లో ప్రతిభ చూపారన్నారు. కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం హర్షణీయమన్నారు. వారిని అధ్యాపకులు అభినందించారు.

In the Court of the Hon'ble Principal Senior Civil Judge, Kadapa.
S.O.P. No. 1/2026
1. Syed Hussain Bee,
2. Syed Moulali,
3. Syed Zainab (Minor).
...Petitioners
V/s
Nil ...Respondents
NOTICE
Kuwaitలో Aleemar Ready Mix Company నందు పనిచేయుచున్న Late Syed Akbar గారు Kuwaitలో Duty చేస్తూ Road Accidentలో చనిపోయినందున ఆతనికి రావలసిన Death Benefits మరియు పై తెలిపిన Petitioner / పిటీషనర్లు పై తెలిపిన కేసు Number S.O.P. No.1/2026 వేసి వుంటూ వున్నారు. ఎవరికైనా ఆక్షేపణలు లేదా అభ్యంతరము వున్న యెడల 02.02.2026వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టు నందు హాజరై అభ్యంతరములు తెలుపుకొనవచ్చును.
K.Shahabuddin Khan
Advocate for Petitioners,
Shalimar Complex, Kadapa.
Cell No.9440711708

నిరుద్యోగ భృతి అందించాలి

కమలాపురం, న్యూస్‌టుడే: విద్యావంతులైన మాదిగ యువతీ యువకులకు నిరుద్యోగ భృతితో పాటు బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నిరుద్యోగ బాధ్యుడు ఆరోగ్యం మాదిగ కోరారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మాదిగ రైతులకు ఉచిత విద్యుత్తు అందించాలన్నారు. మిగిలి ఉన్న అసైన్డ్ భూములను వారికి పంపిణీ చేయాలన్నారు. డప్పు కళాకారులకు రూ. 6వేల పింఛను ఇవ్వాలని వివరించారు. అమలు చేయకపోతే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దండు వీరయ్య ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వెల్లడించారు. మండల నాయకులు పుల్లయ్య, అబ్రహం, ఉత్తయ్య పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్, ఏవో తదితరులు

పంట నమోదు పక్కాగా చేపట్టాలి

వెల్లటూరు(పెండ్లిమర్రి), న్యూస్‌టుడే: సాగులో ఉన్న ప్రతి పంటకు రైతులతో డిజిటల్ నమోదు చేయించాలని జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ సిబ్బందిని ఆదేశించారు. వెల్లటూరులో డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు పంట వివరాలను నిర్ధారించుకుని, సరిచేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల ఏవో అరవింద నాయక్, టెక్నికల్ ఏవో గోవర్ధన్ పాల్గొన్నారు.

అంతర పంటలతో అదనపు ఆదాయం

లింగాల: సెనగ పంటలో అంతర పంటలుగా నువ్వులు, అలసంద, పెసర, ఆవాలు, సజ్జలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని వ్యవసాయాధికారి రమేష్ అన్నారు. కొమన్నూతలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన పంటలను పరిశీలించి, రైతులకు పలు సూచనలు ఇచ్చారు.

పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించండి


రిమ్స్ ఠాణాను తనిఖీ చేస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, చిత్రంలో సీఐ రామకృష్ణారెడ్డి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప రిమ్స్ ఠాణాను బుధవారం జిల్లా పోలీసు అధికారి నచికేత్ విశ్వనాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. రిమ్స్ పరిధిలోని ప్రతి కాలనీని సందర్శించాలన్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఆయన వెంట సీఐ రామకృష్ణారెడ్డి సిబ్బంది ఉన్నారు.

పురాతన ఆలయాలు పునరుద్ధరించాలి

అరవిందనగర్ (కడప): కడప నగరంలోని పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు నిధులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరినట్లు తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. విజయవాడలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయంలో బుధవారం మంత్రిని ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. కడపలోని ఆలయాల వద్ద భక్తులకు మెరుగైన వసతులు కల్పించేలా ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు.



సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమం

చేతివృత్తి కార్మికులకు గుర్తింపు కార్డులు అందిస్తున్న అధ్యక్షుడు మునికుమార్, తదితరులు

వేంపల్లె, న్యూస్‌టుడే: సమస్యల సాధనకు చేతివృత్తి కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని వేంపల్లె ఎలక్ట్రికల్ ప్రైవేటు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మునికుమార్ అన్నారు. స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. పలువురికి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. అనంతరం సీనియర్ ఎలక్ట్రీషియన్స్ జిలాన్, అబ్దుల్‌హకీంలను సత్కరించారు. గాయపడిన ఇద్దరు కార్మికులకు ఆర్థిక సాయం చేశారు. స్వయం ఉపాధి చేసుకొనే వారికి ప్రభుత్వం 90 శాతం రాయితీతో రుణాలు ఇప్పించాలని కోరారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో రఘురామ్

యూరియా అందుబాటులో ఉంచాలి

వల్లూరు, న్యూస్‌టుడే: మండలంలో చాలా మంది రైతులు వరి పంట సాగు చేశారని, యూరియా అందుబాటులో ఉంచాలని ప్రజాప్రతినిధులు కోరారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ఎంపీపీ మల్లేశ్వరి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు ఎంపీపీ దృష్టికి తెచ్చారు. అంబవరం, దిగువపల్లె, గోటూరు, గోటూరు వెంకటేశాపురం గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థాని నాయకులు విన్నవించారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని ఎంపీడీవో రఘురామ్ సభ్యులకు సూచించారు. వివిధ శాఖల అధికారులు అభివృద్ధి నివేదికలు వివరించి సమావేశాన్ని ముగించారు.

ఎమ్మెల్యేకు సంబంధం లేదు

అరవిందనగర్ (కడప): ఎర్రముక్కపల్లె సమీపంలోని ఇంటిని కొంత మంది దుండగులు కూల్చిన ఘటనకు కడప ఎమ్మెల్యే మాధవికి ఎలాంటి సంబంధంలేదని తెదేపా నేత చెన్నంశెట్టి మురళి స్పష్టం చేశారు. కడపలోని తన కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అనుచరులు తప్పు చేసి ఉంటే వారి గురించి మాట్లాడాలే తప్ప.. ఎమ్మెల్యేపై నిందలు వేయడం సరికాదన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

ప్రాంతీయ కార్యాలయం- కడప, బ్రాంచ్: వేంపల్లి, వైఎస్ఆర్ కడప జిల్లా

బంగారు ఆభరణముల వేలము ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా బ్యాంకు నందు ఈ దిగువ తెలుపబడిన వ్యక్తులు బంగారు నగలు తాకట్టుపెట్టి అప్పు తీసుకొనియున్నారు. అట్టి అప్పును వీరు ఎటువంటి నోటీసులు ఇచ్చినప్పటికీ సకాలములో చెల్లించనందున వారి ఆభరణములు తేదీ: 03-02-2026న మా బ్రాంచ్ ఆవరణలో మధ్యాహ్నం 2.00 గంటలకు వేలము వేయబడును.

వేలము నియమ నిబంధనలు :
1) వేలములో పాల్గొనదలచిన వారు రూ.10,000/-లు సెక్యూరిటీ డిపాజిట్ చేయవలెను.
2) పోటీదారులు డబ్బు మొత్తము వెంటనే చెల్లించి ఆభరణములు తీసుకోవలెను.
3) ఆభరణములు వేలము సమయంలో మాత్రమే తనిఖీ చేసుకోవలెను.
4) సరియైన విలువ రానిచో లేదా ఏ కారణం లేకుండా అయినా వేలము రద్దు చేయుటకు బ్రాంచ్ మేనేజర్ వారికి అధికారము కలదు.
5) మిగతా వివరములకు బ్రాంచ్ మేనేజర్ వారిని సంప్రదించగలరు.

S.No.	ఖాతా నెం.	అప్పుదారు పేరు చిరునామా	బంగారం గ్రాములలో గ్రా॥ మి॥గ్రా॥
1.	557330003455723	తాడిపత్రి సులోచన, W/o నాగరాజు, D.No. 689, రాజీవ్ కాలనీ, వేంపల్లి - 516329, కడప.	26.30

వేంపల్లి
సెల్: 9490158115
ఇట్లు: బ్రాంచ్ మేనేజర్ APGB, వేంపల్లి.

అయిదుగురికి జైలు శిక్ష

వేముల, న్యూస్‌టుడే: మురుగు నీటి విషయమై జరిగిన ఘర్షణ కేసులో ముగ్గురికి ఏడాది జైలుతో పాటు రూ. 1000 జరిమానా, మరో ఇద్దరికి రెండేళ్ల జైలు శిక్ష, రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ.. పులివెందుల జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఎం. చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం తీర్పు ఇచ్చారు. 2021 నవంబరు 8న ఇంటివద్ద మురుగు నీటికి కట్టవేసే విషయంలో గొందిపల్లెకు చెందిన రమణ, రామాంజనేయులు కుటుంబాల మధ్య ఘర్షణ జరిగింది. ఈక్రమంలో రామాంజనేయులతో పాటు అతని కుటుంబ సభ్యులు గాయపడ్డారు. ఆయన ఫిర్యాదు మేరకు అప్పట్లో రమణతోపాటు నలుగురిపై కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో ఈ మేరకు కోర్టు తీర్పునిచ్చింది.

సర్వసభ్య సమావేశ నిర్వహణకు చర్యలు

కడప నగరపాలక: నగరవాసుల సమస్యలను అధికార యంత్రాంగం, ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత నగరపాలక సంస్థ పాలకవర్గంపై ఉందని మేయర్ పాకా సురేష్ అన్నారు. ఆయన కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఈ విషయాలపై త్వరలోనే సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామన్నారు. అజెండాను సిద్ధం చేయాలని జనవరి 12, 28 తేదీల్లో అధికారులకు లేఖలు రాశామన్నారు. సర్వసభ్య సమావేశంతో పాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాల్సి ఉందన్నారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

పులివెందుల, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేశామని సీఐ సీతారామిరెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం బాలిక ఇంటి నుంచి వెళ్లిపోయిందని, ఆచూకీ తెలియకపోవడంతో ఆమె తల్లిదండ్రులు బుధవారం పోలీసులను ఆశ్రయించారు.

ఇంటి కూల్చివేత కారకులపై చర్యలకు డిమాండ్

మారుతీనగర్, న్యూస్‌టుడే: ఎర్రముక్కపల్లె కూడలిలోని కందిపాలెంలో ఓ ఇంటి కూల్చివేతకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర డిమాండ్ చేశారు. మహారాజ్యం పార్టీ నాయకులు సంగటిమనోహార్, ఎస్సీ,ఎస్టీ రాయలసీమ హక్కుల నేత జేవీ రమణ, తెదేపా దళిత నాయకులు జయచంద్ర, కొండా సుబ్బయ్య, వైకాపా నాయకులతో కలిసి కూలిన ఇంటి పరిసర ప్రాంతాన్ని బుధవారం పరిశీలించారు. ఇంటిని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇళ్లు కూల్చడం వెనుక కడప ఎమ్మెల్యే అనుచరుల హస్తం ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు వెంకటశివ, సహాయ కార్యదర్శి మద్దిలేటి, న్యాయవాది అమీన్‌పీరా, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కూల్చిన ఇంటి వద్ద అఖిలపక్ష నాయకులు, దళిత సంఘాల నాయకులు





(c) eenadu